UNIVERSAL
LIBRARY
OU_206134
UNIVERSAL
LIBRARY

OSMANIA UNIVERSITY LIBRARY

Call No. T425 V13V Accession No. T4044

Author వజ్ఝల చిన సీతారామశాస్త్రి

Title వ్యాకరణ సంస్కృత సంస్కృతము

This book should be returned on or before the date last marked below.

ఆంధ్ర
వ్యాకరణసంహితా సర్వస్వము

కారక సమాస తద్ధిత క్రియా కృత్ ప్రకీర్ణక పరిచ్ఛేదములు

రెండవ సంపుటము

గ్రంథకర్త:

కళా ప్రపూర్ణ

వఝ్ఝల చినసీతారామస్వామిశాస్త్రి

ఆంధ్ర బుక్ హౌస్

బుక్ సెల్లర్సు అండు పబ్లిషర్సు

సుల్తాన్ బజారు, హైద్రాబాద్.

ఆంధ్రవిశ్వకళాపరిషత్

ప్రచురితము

వావిళ్ల రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్ వారిచే

వావిళ్ల ప్రెస్సు నందు ముద్రితము

1952

కాపీరైట్]

[వెల. రూ. 25-0-0.

ముఖ్యవిషయసూచిక

విషయసంఖ్య.		పుట.
	కారకపరిచ్ఛేదము	
౨౩౪	తెల్లునందలి కారకాదివిధులు ప్రాయికముగ సంస్కృతోక్తములె.	౯౪౯
,,	సంబోధన ప్రథమ కారకవిభక్తి కాదు.	౯౫౦
,,	ప్రాతిపదికార్థముల వివరణము.	౯౫౧
,,	ఉక్తార్థప్రథమ వివరణము.	౯౫౨
,,	'బా-సా-వే' 'గాణ' వ్యాఖ్యలు సరికావు.	౯౫౩
,,	కృత్తద్ధితసమాసములచే నుక్తార్థతను సూచింపలేదు.	౯౫౫
,,	తెల్లునను గర్మకర్మములు భావార్థకాదులచే నుక్తములగును.	౯౫౬
౨౩౫	వివిధకర్మకారణోదాహృతులు.	౯౫౮
,,	ద్వికర్మకధాతువులు. ఇట్టివి తెల్లున నరుదు.	౯౬౦
,,	సంస్కృత ప్రసిద్ధవిభక్తులు కొన్ని తెల్లున నిల్వవు.	౯౬౧
,,	కర్మప్రవచనీయదోక్తార్థవివరణము.	౯౬౨
,,	వైషయిక సప్తమిచోటఁ బర్యాయముగ 'కూర్చి' విభక్తి నిల్చును.	౯౬౩
,,	కూర్చి విభక్తి. ఇది ద్వితీయవై నిల్చు నసెడి ప్రౌఢవ్యాకరణోక్తి సరికాదు.	౯౬౫
,,	ఆంధ్రభాషాచరిత్రకర్తగారి యభిస్త్రీయ ప్రసంగము.	౯౬౬
౨౩౬	అప్రేరణకర్త ప్రేరణంబునఁ గర్మంబగు.	౯౬౮
,,	అంతర్గత ప్రేరణార్థకోదాహృతులు.	౯౭౦
౨౩౬ I	'బా-గు-ప్ర' వ్యాఖ్య సరికాదు.	౯౭౨
౨౩౭	"తత్ర తృతీయా షష్ఠీ చ....." అనుదాని వ్యాఖ్య.	౯౭౪
,,	దీని కవులోబలపతి చేసిన యపవ్యాఖ్య.	౯౭౫
౨౩౭ I	ఆపలోబాగునుసారి సూరిగారి యపమార్గము.	౯౭౭
,,	'బా-గు-ప్ర' బాలవ్యాకరణముల ప్రమాదములు.	౯౭౭

విషయసంఖ్య.		పుట.
౩౫౧	'కి-కు'లు శేషషష్ఠ్యర్థమున నిల్చును.	౧౦౩౩
,,	శేషషష్ఠి యర్థవిశేషబోధకమును నగును.	౧౦౩౪
౩౫౧ I	'ది-దు-వి' ప్రత్యయములు 'యొక్కా' ర్థకములు.	౧౦౩౫
,,	'నీదుగొడుకులు' తిక్కన. ఇది నన్నయసమ్మతము కాదు.	౧౦౩౬
,,	అహోబలపండితుని పొరపాటు.	౧౦౩౭
౩౫౨	సూరి బ్రాహ్మణద్వేషి యనుట సరికాదు.	౧౦౩౮
,,	"భా-సా-పే"—'లోపు + ఉల = లోపల' అనువ్రాత సరికాదు.	౧౦౩౯
,,	'నిర్ధారణమునకు' షష్ఠినిల్చుట ముద్రణసంస్కర్తృసాహస కృతము. నిర్ధారణషష్ఠీ సప్తములు.	౧౦౪౦-౧౦౪౧
౩౫౩	త్రివిధాధారలక్షణోదాహరణములు.	౧౦౪౨-౧౦౪౩
,,	'చర్మముందు ద్వీపిని జంపెన్' ఇట్టివి తెల్గునఁ జూపట్టవు.	౧౦౪౪
,,	విషయనిమిత్తాదిజ సప్తమి. అహోబలుని ప్రమాదము.	౧౦౪౫
,,	'అహో' 'గాణ' - 'ఆం-భా-చ' గ్రంథములలోని ప్రమాదములు.	౧౦౪౬
,,	అధికరణసప్తమి-సతిసప్తమి.	౧౦౪౭
,,	కవిజనమందన టీకాప్రమాదము.	౧౦౪౮
౩౫౩ II	సప్తమీ 'న' ప్రత్యయము నిల్చు స్థలములు.	౧౦౪౯
౩౫౪	"అస్యాస్యాః క్వచి దృషే చ్ఛాన్యా" సూత్రవివృతి.	౧౦౫౦
,,	కారకములు వివక్షావశమున మాఱుచుండును.	౧౦౫౧
,,	ఒక కారకము మఱొక కారకము నడఁచి నిల్చుట.	౧౦౫౨
౩౫౫	'ఇతరత్ర చ ద్వితీయా' సూత్రవివరణము. 'పనుపుఁజేసి' అనురీతి వానిలోనిది తృతీయార్థకద్వితీయ కాదు.	౧౦౫౩
,,	అజడసప్తమిచోటను సైతము ద్వితీయ నిల్చును.	౧౦౫౪
,,	'పశువులకు మేటి' అను షష్ఠీ ముద్రణ సంస్కార ప్రమాద కృతము.	౧౦౫౫
౩౫౫ I	తృతీయాసప్తములచోటి ద్వితీయ. తృతీయాసప్తముల చోట 'న' వర్ణకము నిల్చు స్థలములు.	౧౦౫౬-౧౦౫౭
౩౫౬ I	అజడతృతీయకు 'న' వచ్చు ననెడి 'ప్రౌఢ' నిరాధారము.	౧౦౫౮
౫౭	జడద్వితీయకుఁ బ్రథమ.	౧౦౬౦

విషయసంఖ్య.		పుట.
౩౫౭ I	పేటికావాఖ్యాత చెప్పినది ప్రౌఢవ్యాకరణాశయము కాదు.	౧౦౬౧
,,	అజడద్వితీయుచోఁ బ్రథమ నిల్పు నను 'ప్రౌఢ' సరికాదు.	౧౦౬౨
౩౫౮	అన్యవిభక్తులచోఁ బ్రథకు నిల్పు స్థలములు.	౧౦౬౩
,,	సంస్కృతమందును నధ్వావాచకములకు సప్తమీప్రథకు లగును.	౧౦౬౪
,,	ఉదంతదేశవాచకముల సప్తమికే ప్రథకుయగును.	౧౦౬౫
౩౫౮ I	దేశాధ్వకాలవాచకముల పాఠీకసప్తమి.	౧౦౬౬
౩౫౯	విశేషణవిశేష్యముల లింగవిభక్తివచనతౌల్యము.	౧౦౬౭
,,	సూరిపైని 'బా-గు-ప్ర' చేసిన యాక్షేపణము సరికాదు.	౧౦౬౮
,,	విశేషణవిశేష్యముల లింగవచనవ్యత్యాస ప్రయోగ విశేషములు.	౧౦౬౯
౩౬౦	విశేషణ విశేష్యలింగవచన వ్యత్యాసములు.	౧౦౭౦
,,	విశేషణ విశేష్యవచన వ్యత్యాసము. ఆధర్వణము.	౧౦౭౧
,,	కవిశిరోభూషణవ్యాఖ్య నన్నయాభిప్రేతముకాదు.	౧౦౭౨
,,	విశేషణ విశేష్యముల వచన వ్యత్యాసము.	౧౦౭౩
౩౬౦ I	సూరి పద్ధతిలోఁగల్గు దుర్వారములగు ననిష్టరూపములు.	౧౦౭౪
,,	'బా-గు-ప్ర' వ్యాఖ్యయు సూరకవి తిమ్మకవుల లక్షణములును నీ విషయమున సరికావు.	౧౦౭౫
౩౬౧ I	'సర్వనామ సంఖ్యాభిధానేకాద్యా' సూరి సూత్రమందలి దోషములు.	౧౦౭౬
,,	ఈ విషయమందలి పేటికాశయము సరికాదు.	౧౦౭౭
౩౬౨	ఎల్లవిభక్తుల విశేషణములును బ్రథమాంతములు కానోపును.	౧౦౭౮
,,	'ప్రౌఢ' కారక-౩౧-౩3 సూత్రము లనావశ్యకములు.	౧౦౭౯
,,	ఈ విషయమునందలి 'ఆం-భా-చ' కర్త గారి యాశయము సరికాదు.	౧౦౮౦
౩౬౩	విశేషణ విశేష్యముల విభక్తి వ్యత్యాసము.	౧౦౮౧
౩౬3-౩౬3 I	భ్వాద్యర్థ వ్యవధానమునందగు విశేషణ విభక్తి వ్యత్యాసము.	౧౦౮౨

విషయసంఖ్య.		పుట.
౨౬3-౨౬3 I	బాల-కార-ఆ మొ. 3౨ సూత్రములు సిద్ధాంతానువాదములు.	౧౦౮3-౧౦౮౬
,,	భావార్థకాదియోగజ ప్రథమకుఁ బ్రయోగములు.	౧౦౮౭
౨౬౪	అస్మద్యుష్మ దర్థకముల విధేయ విశేషణములు.	౧౦౮౮
,,	అహోబలపండితుని భ్రాంతి.	౧౦౮౯
,,	అస్మద్యుష్మ దర్థముల యుత్తరోత్తరప్రాబల్యము.	౧౦౯౦
,,	ఈ విషయమున సంస్కృతాంధ్రములకుఁ గల భేదము.	౧౦౯౧
,,	యుష్మదస్మదాత్మార్థక కర్తల సహోక్తిలోని విశేషములు.	౧౦౯౨-౧౦౯3
,,	యుష్మదస్మ దర్థ విశేషణ ప్రయోగ విశేషములు.	౧౦౯౪
,,	ఈ విషయమునందలి 'ఆం-భా అ' సూత్రము సరికాదు.	౧౦౯౫
,,	యుష్మదస్మ దర్థక విశేషణ ప్రయోగ విశేషములు.	౧౦౯౬-౧౦౯౭
౨౬౪ II	అన్యయుష్మదస్మ దర్థముల యుగపదుక్తిలోని విశేషములు.	౧౦౯౮
౨౬౫	వాక్యగత పదముల యన్వయక్రమ రాహిత్యము.	౧౦౯౯
,,	ప్రకృతార్థప్రకాశకమగు వ్యవధానమె సాధువు.	౧౧౦౦
,,	వాక్య మధ్యగత పదద్వయమును సాధువె.	౧౧౦౧
,,	వాక్యములందలి పదముల యథాన్యాహారము.	౧౧౦౨
,,	సూచ్యర్థిసుఖావహములగు నథాన్యాహారములు.	౧౧౦3
,,	సంస్కృతమందలి యథాన్యాహారముల విశేషములు.	౧౧౦౪
౨౬౫ I	వాక్యగతపదములు క్రమ నిరపేక్షములు కానోపు ననెడి సూరి సూత్రము.	౧౧౦౫
	కారకపరిశిష్టము.	
౨౬౫ II	భావార్థకాదుల విశేషణములు కర్తృకములె.	౧౧౦౬
,,	విశేషణవిశేష్యముల భిన్నవిభక్తులు.	౧౧౦౭
,,	భావార్థక టవర్ణకాదులచోటి యాభాసకర్తృత్వము.	౧౧౦౮
	సమాసపరిచ్ఛేదము.	
౨౬౬	సమాసలక్షణము. సాపేక్ష్య వైవిధ్యము.	౧౧౦౯
,,	'ప్రణమతి' అనుచో 'ప్ర' వ్యస్తమని పాణినీయులు.	౧౧౧౦
౨౬౬ I	సమాసైకదేశాన్వయ మెట్టిచో సాధువు?	౧౧౧౧

విషయసంఖ్య.		పుట.
౨౬౬ I	ప్రౌఢవ్యాకర్తృ తదనుయాయుల ప్రమాదములు.	౧౧౧౭
,,	నన్నయాదుల యేకదేశాన్వయ ప్రయోగములు.	౧౧౧౩
,,	'ముల్లోకవంద్య' మొ. వైరిసమాసములు కావు.	౧౧౧౪
౨౬౬ II	సమాసము సాధారణముగా నైచ్ఛికము.	౧౧౧౫
౨౬౭	సమాస-సమాసక-లక్షణములు.	౧౧౧౬
౨౬౭ I	సూరి వచించిన త్రివిధసమాసములు.	౧౧౧౭
,,	సమాసక మనుసంజ్ఞను సూరి వచింపలేదు.	౧౧౧౮
౨౬౮	ద్విగుకర్మధారయాది సమాసములు.	౧౧౧౮
౨౬౮ I	కృదాది పంచవృత్తులు.	౧౧౧౯
,,	'పూర్వపదార్థప్రాధాన్యవ్యయీభావః' అనునది మొదలగు లక్షణములు ప్రాయికములు కాన నవి సరికావు.	౧౧౨౦
,,	అట్టి ప్రాయికలక్షణమె యిందు వివరింపబడుచున్నది. తత్పురుషాదులు. పూర్వనిపాతాగ్రహము.	౧౧౨౧
,,	సమాస విభక్తిలోపము.	౧౧౨౨
౨౬౮ II	అవ్యయీభావము.	౧౧౨౨
,,	ఉపసర్జన శబ్దార్థగతభేదములు.	౧౧౨౩
౨౬౮ III	ద్వితీయాతత్పురుషాదుల లక్షణములు.	౧౧౨౪
,,	చతుర్థీ తత్పురుషాదులు.	౧౧౨౫
,,	ప్రథమాతత్పురుషము.	౧౧౨౬
౨౬౮ IV	కర్మధారయము.	౧౧౨౬
,,	కర్మధారయము-ఉత్తరపదలోపి సమాసము	౧౧౨౭
,,	"శతాబ్దము" మున్నగునవి యుత్తరపదలోపి సమాసములు. (చూ. విస్తర II ౨౯ IV విష.)	౧౧౨౮
,,	ఉపమితాదిసమాసములు (౨౬౮ V విషయము.)	౧౧౨౯
,,	ఉపమానపూర్వపద కర్మధారయముల సాధుత్వము. (చూ. ౨౬౮ XIII విష. ౧౧౩౪ పుట.)	౧౧౩౦
,,	ఉపమితరూపకసమాసముల సాధక బాధకములు.	౧౧౩౧
,,	ఉపమారూపకసంకరము = నరసింహసంకరము.	౧౧౩౨
,,	ఖ్యాపితపుంస్కములు, పుంవద్భావము.	౧౧౩౩
౨౬౮ V	ద్విగుసమాసము.	౧౧౩౩

విషయసంఖ్య.		పుట.
తిక్కవ V	ద్విగు త్రైవిధ్యమున నాంధ్ర వైయాకరణ వైమత్యము.	౧౧౩౪
,,	'చేతుర్ముఖాబ్దములో' అనుదాని సాధుత్వము.	౧౧౩౫
తిక్కవ VI	తద్గుణాతద్గుణ సంవిజ్ఞాన బహువ్రీహులు.	౧౧౩౬
,,	వ్యధికరణ బహువ్రీహి భాష్యసమ్మతము కాదు.	౧౧౩౭
,,	శ్రీపోతుకుచ్చి సుబ్రహ్మణ్యశాస్త్రులుగారి యాక్షేపము సరికాదు.	౧౧౩౮
,,	వీరి మతికొన్ని యపసిద్ధాంతములు.	౧౧౩౯
,,	వీరి ప్రసంగ మప్రయుక్తతా దోషమునకై నిర్విషయత్వమును ఘటించును, మేకాధీశ శబ్దార్థ శతకోటి.	౧౧౪౦
,,	భాషితపుంస్కములు పుంవద్భావము.	౧౧౪౧
,,	పుంవద్భావవిధులు. సమాసాంత ప్రత్యయములు.	౧౧౪౨
,,	వివిధములగు బహువ్రీహి విశేషములు.	౧౧౪౩
తిక్కవ VII	ద్వంద్వసమాసము.	౧౧౪౩
,,	సాహిత్యము క్రియా నిష్పత్తియందును లేకపోవచ్చును.	౧౧౪౪
,,	ద్వంద్వ సమాసమందలి పూర్వనిపాతవిధులు.	౧౧౪౫
తిక్కవ VIII	సమూహారద్వంద్వసమాసము.	౧౧౪౫-౧౧౪౬
,,	ఋవన్తాది ద్వంద్వమున వచ్చు 'ఆనఙ్'	౧౧౪౭
తిక్కవ IX	ఏకశేషవృత్తి.	౧౧౪౮
తిక్కవ X	అలుక్సమాసవిధులు.	౧౧౪౯
తిక్కవ XI	సర్వసమాసాంతవిధులు.	౧౧౫౦
తిక్కవ XII	సమాసాశ్రయవిధులు	౧౧౫౦
తిక్కవ XIII	'సమాహి' మున్నగు కొన్ని వింతప్రయోగముల సమర్థనము - ఉపమానపూర్వపదకర్మధారయ సమాస సమర్థనము. (చూ. తిక్కవ IV విష. ౧౧౨౮ పుట.)	౧౧౫౩-౧౧౫౪
తిక్కవ	సూరి వివరించిన తత్పురుషాదులు.	౧౧౫౫
,,	ద్విగుకర్మధారయావిద్యాది చింతామణినె సూరి వివరించెను.	౧౧౫౬
,,	'దొంగశ్వయము' అనునది సూరి పంచమీతత్పురుష మనరాదు. (చూ. తిక్క I విష. ౧౦౧౨ పుట.)	౧౧౫౮

విషయసంఖ్య.		పుట.
౨౭౦	చింతామణి వచించిన సమాసకము. చింతామణి వివరించిన షష్ఠీ తత్పురుషము.	౧౧౫౯
,,	పయింకారికలకు గాణపత వివరణముంచేసిన యపవ్యాఖ్య.	౧౧౬౦
,,	సమాసకములందును "షష్ఠీ భవే ద్వితీయాతుల్యా తత్పురుషసంస్థితేత్యాదికము వర్తిల్లును.	౧౧౬౧
,,	సమాసకేతరస్థలములందు జ్ఞాపకసిద్ధ మిశ్రసాంస్కృతిక సమాసములు సయితము చెల్లును.	౧౧౬౨
,,	ఆట్లు పోలె ప్రభృతులతోడి సమాసములు. 'ప్రౌఢ' వ్యాకృతిలోనివి.	౧౧౬3
,,	సప్తమీ న వర్ణకము లోపింపని యలు కసమాసములు.	౧౧౬౬
,,	షష్ఠీ భవే ద్వితీయాతుల్యా తత్పురుషసంస్థితేత్యాది సూత్రార్థ వివరణము.	౧౧౬౬-౧౧౬౭-౧౧౬౮
౨౭౦ I	సూరి ప్రక్రియలోని సమాస విభక్తిలోపము - ఇది కేవల మపమార్గము.	౧౧౬౯-౧౧౭౦
౨౭౧	తత్పురుష సమాసవిధులు. తచ్ఛబ్దాకారలోపము.	౧౧౭౧
,,	నీ-నా-తా-మన-శబ్దముల సమాసము.	౧౧౭౧
,,	అహోబలపండితుఁడీ నన్నయాధర్వణుల యాశయమును గ్రహింపలేదు.	౧౧౭౭
,,	కవిజనమండనాదుల యపవ్యాఖ్యలు.	౧౧౭3
౨౭౧ I	బాలవ్యాకృతిలోని సంబంధార్థమందలి తచ్ఛబ్దముతోడి సమాసము. అది - ఇది శబ్దముల యనుప్రయోగము. అట్టిదు మొ.	౧౧౭౪-౧౧౭౫
,,	తచ్ఛబ్దానుప్రయోగవిషయక ప్రయోగవిశేషములు.	౧౧౭౬
,,	'నీదుకరుణ' మున్నగుచోటులందలి 'దు' వర్ణకము షష్ఠ్యర్థకము. సమాసముకాదు.	౧౧౭౭
౨౭౨	ఆచ్ఛికవిభక్త్యంతముల సమాసములు యథేచ్ఛముగ నగు.	౧౧౭౮
౨౭౨ I	శుద్ధ సంస్కృతపద మాచ్ఛికపదముతో సమసింపదు.	౧౧౭౯
,,	పాల్కురికి సోమనారాధ్యుఁడు వైరిపదమును బ్రయోగించె ననుబసవపురాణ పీఠిక సరికాదు.	౧౧౮౦
,,	సోమనారాధ్యుని వింతవింత పోకడలు.	౧౧౮౧

విషయసంఖ్య.		పుట.
౨౭౨ I	'పజ్ - ప'వర్ణకములు. 'జనుపనార' ఇందు 'జనుము' పూర్వపదముకాదు.	౧౧౮౨
౨౭3	కర్మధారయ సమాసవిధులు:—వైరిపదము దుష్టముకాని స్థలములు.	౧౧౮3
,,	పేటికావ్యాఖ్యాత యపమార్గము.	౧౧౮౪
,,	బిరుదాద్యుత్తరపదక వైరి సమాసములు సాధువులనెడి యధర్వణుని సమర్థనము.	౧౧౮౫
,,	'కృష్ణరాయ - నన్నపార్య' మున్నగువాని ప్రక్రియ.	౧౧౮౬
,,	'అహహో'-'ఆం-భా-చ' గ్రంథములలోని యపవ్యాఖ్యలు.	౧౧౮౭
౨౭౪	ఆర్యాంబాదిక శబ్దపౌనరుక్త్యము సాధువు కాదు.	౧౧౮౮
,,	కవిజనాశ్రయ - నారాయణీయా ద్యపవ్యాఖ్యలు.	౧౧౮౯
౨౭౫	బిరుదాదులలోని వర్ణవ్యత్యాసాదికము దుష్టముకాదు.	౧౧౯౦
,,	బిరుదశబ్దార్థవిమర్శము.	౧౧౯౧
,,	బిరుదాదులందలి వర్ణవ్యత్యాసాద్యుదాహృతులు.	౧౧౯౨
,,	బిరుదాది సమాసములందలి యాంధ్రనికారములు.	౧౧౯3
౨౭౬	సిద్ధసమాసస్థ జీబంతముల హ్రస్వవిధి.	౧౧౯౪
,,	సంస్కృతళోళకారుల దూతి శబ్దకల్పనము సరికాదు.	౧౧౯౫
,,	తత్పురుషసమాసాశ్రయ విధులు.	౧౧౯౬
౨౭౭	సూరికృత కర్మధారయపూర్వపదనియమ సూత్ర విమర్శనము.	౧౧౯౭-౧౧౯౯
,,	సాధ్వసాంస్కృతిక మిశ్రసమాస స్థలములు.	౧౧౯౯
,,	సరసపుష్పచయనములు మున్నగువాని ప్రక్రియ.	౧౨౦౦
౨౭౮	కర్మధారయాభాస సమాసములు. కర్తృత్వ మనఁగాఁ గర్తృగత క్రియాసామాన్యాధికరణ్యము.	౧౨౦౧
,,	ఆభాస కర్మధారయమందలి-'న-ని' వర్ణకములు తక్కిన ధాతుజవిశేషణములకును సుపలక్షణములు.	౧౨౦3
,,	'నల్లవాఁడు' మున్నగు వేఱువిధములగు కర్మధారయాభాసములు.	౧౨౦౪
౨౭౮ I	కారకములతోఁ గ్రియ యన్వయించు స్థలములు.	౧౨౦౫
,,	'భా-గు-ప్ర' అపవ్యాఖ్య. 'భా-సా-వే' భ్రాంతి.	౧౨౦౬

విషయసంఖ్య.		పుట.
౨౭౯	విశేషణ విశేష్యముల వ్యవధానము సాధువు.	౧౨౦౭
,,	పదాంతర వ్యవధాపిత విశేష ణోభయపద కర్మధారయము.	౧౨౦౮
౨౭౯ I	'అయ్యయ్యికాలము' మున్నగువాని సాధనము.	౧౨౦౯
౨౮౦	నన్నయోపదిష్ట త్రికసమాస సంధి.	౧౨౧౦
,,	సమాసకేతరస్థల త్రికసమాసము.	౧౨౧౧
,,	త్రికసమాససంధిలోని 'ఋ-ౠ' వర్ణముల విశేషములు.	౧౨౧౨
,,	త్రికసమాససంధిలోని సంయుక్తవర్ణ ద్విత్వము.	౧౨౧౩
౨౮౦ I	సూరిగారి హ్రస్వద్విత్వవిధి మార్గాంతరము.	౧౨౧౪
,,	సూరిగారి యీ సూత్రనమార్గము బాధితము.	౧౨౧౫
౨౮౧	'అచ్చొటు - అచ్చటు' మున్నగువాని సాధనము.	౧౨౧౬
౨౮౧ I	ముచ్చొటులు-ముచ్చట్లు మొ. వీని ప్రయోగములు.	౧౨౧౭-౧౨౧౮
౨౮౧ II	చోట శబ్ద టాఱ్ఱరలోపము - ప్రయోగములు.	౧౨౧౯
౨౮౨	కర్మధారయమందలి నివర్ణకము బహుళము.	౧౨౨౦
,,	చక్కఁచాయ సాధువు. 'బా-సా-వే' వ్యాఖ్య భ్రాంతి.	౧౨౨౦
౨౮౨ I	సూరిగారి నల్లాదిగణముల విమర్శము.	౧౨౨౧
,,	'వ్రేఁతని' అసాధువు. ఈ 'ని' వర్ణకము భావార్థక 'న' వర్ణకజన్యము కాదు.	౧౨౨౨
,,	అప్పకవీయ ప్రామాదిక వివరణము.	౧౨౨౩
,,	"కమ్మందేనె - చక్కఁబడు" సాధువులు.	౧౨౨౪
౨౮౨ II	ధ్వన్యనుకరణములకు నీ 'ని' గాగమము వచ్చుటగలదు.	౧౨౨౫
౨౮౩	ఇతరములగు కర్మధారయసమాసాశ్రయవిధులు.	౧౨౨౫
౨౮౩ I	ద్విగుసమాసము. ఇందలి 'మూఁడు' శబ్దము సంధి.	౧౨౨౫
,,	సూరి మూఁడు లోనిది డుజ్వర్ణకమనియె సూత్రించెను.	౧౨౨౬
,,	ద్విగుసమాసవిషయకములగు సాధునిక వ్యాకర్తల ప్రామాదిక ప్రసంగములు.	౧౨౨౭
,,	మధ్యమపద లోపి ద్విగువునందె హ్రస్వద్విత్వాది నిత్యత.	౧౨౩౦
౨౮౪	ఆచ్ఛికసమాహారద్విగువు - ప్రయోగములు.	౧౨౩౯
,,	'పదునొకండు' మున్నగునవియు ద్విగువులె.	౧౨౩౦
౨౮౫	'ముల్లోకములు' మున్నగునవి యాచ్ఛికద్విగువు లనెడి కవిసిద్ధూషణాశయము సరికాదు.	౧౨౩౧

విషయసంఖ్య.		పుట.
ఆంధ్ర I	ఆచ్చికద్విగువు = అమిశ్రద్విగువు - న్యాయికముగా నేక వచనాంతమగును.	౧౩౧
	బ హు వ్రీ హి.	
ఆంధ్ర	ఆభాసబహువ్రీహులును సాధువులె.	౧౩౨
,,	ఆభాసబహువ్రీహి ప్రథమాంతమె యై యుండవలెననెడి కవిశిరోభూషణవ్యాఖ్య సరికాదు.	౧౩౩
,,	'అ-ఇ-ఉ' అనునని తుదిని గల బహువ్రీహులు.	౧౩౪
,,	ఔపవిభక్తికవర్ణములు తుదిని నిల్చు బహువ్రీహులు.	౧౩౪
,,	కవిశిరోభూషణాపవ్యాఖ్యలు.	౧౩౫
ఆంధ్ర I	సూరిగారి బహువ్రీహ్యుదాహృతుల సమన్వయము.	౧౩౬
ఆంధ్ర II	సూరి 'ఔపవిభక్తికవత్' అనుదళము నుపేక్షింపరాదు.	౧౩౭
ఆంధ్ర III	"ననం బోడీ" త్యాది సమాసపదవిమర్శనము.	౧౩౪
,,	సూరి వాడినది బోడిశబ్దమా? బోడిశబ్దమా?	౧౩౯
	ద్వం ద్వ స మా స ము.	
ఆంధ్ర	ద్వంద్వసమాసవిధులు.	౧౪౧
,,	'వచ్చురాములు' మున్నగు భావద్వంద్వములు.	౧౪౨
,,	'వచ్చి రాములు' అనురీతి నెన్నుట సరికాదు. (అహోబల తదనుయాయులు వ్రాసిరి.)	౧౪౩
,,	'నమ్మినమ్మక' తప్పు. 'నమ్మిన్ నమ్మక' సాధువు (భార)	౧౪౪
,,	ద్వంద్వ గసడదవాదేశము.	౧౪౪
,,	ద్వంద్వరేఫాదేశ మానజ్ సమానస్థానికము.	౧౪౫
,,	బుదంత సర్వావయవద్వంద్వమందే 'ఆనజ్-రేఫా' దేశములు.	౧౪౬
,,	కవిశిరోభూషణ ప్రామాదికవ్యాఖ్య.	౧౪౭
,,	'కవి-సం' 'కవిసం-వి' 'భా-గు-ప్ర' గ్రథములలోని యప సిద్ధాంతములు.	౧౪౮
,,	తృతీయశబ్ద మేకతకారకమును గలదు.	౧౪౯
,,	'భా-గు-ప్ర' వ్యాఖ్యలోని యశాస్త్రీయ ప్రసంగములు.	౧౫౦
ఆంధ్ర	ఆనజ్ రేఫాదేశస్థల విమర్శనము.	౧౫౧
,,	రామతర్కవాగీశ మతమునం బ్రయోగసమర్థనము.	౧౫౩

విషయసంఖ్య.		పుట.
౨౮౬	అహ్నరద్వంద్వ స్త్రీసమత సాధువు.	౧౨౫౪
౨౮౬ I	బాలవ్యాకరణములోని ద్వంద్వసమాస నియమములు.	౧౨౫౫
,,	ప్రౌఢవ్యాకర్త నూపిన కొన్ని ద్వంద్వవిశేషములు.	౧౨౫౬
౨౮౬ II	బాలవ్యాకరణములోని లేఖాదేశము.	౧౨౫౭
౨౮౭	ద్వంద్వాంతశబ్దమన్నిటితోను నన్వయించును.	౧౨౫౭
౨౮౮	సామాసికవిషయములను బూర్తిగ నిరూపింప శక్యముకాదు.	౧౨౫౮
౨౮౮ I	సామాసికవర్ణాదేశాదులగు మార్పులు మహాకవి ప్రయోగైక వేద్యములు.	౧౨౫౯
,,	ప్రౌఢవ్యాకర్త చూపిన సమాసకార్యవిశేషములు.	౧౨౬౦

తద్ధితపరిచ్ఛేదము

౨౮౯	నన్నయాధర్వణుల తద్ధిత దిఙ్మాత్ర ప్రదర్శనము.	౧౨౬౧
,,	తన ప్రత్యయపరకత్వమందును షష్ఠి ద్వితీయాతుల్యమె.	౧౨౬౩
౨౮౯ I	భావార్థక తనవర్ణక విధానము. (బాలవ్యాకృతిలోనిది)	౧౨౬౪
,,	సూరిగారి తద్ధితప్రత్యయ ప్రక్రియ.	౧౨౬౫
౨౮౯ II	విశేషము సామాన్యమును బాధించుట వైకల్పికము.	౧౨౬౫
,,	తన పరకత్వమున "పుం పులు - నుక్కు" వచ్చుట శాస్త్రీయముకాదు. 'ఆక' ప్రత్యయము. 'బా-గు-ప్ర' వ్యాఖ్య సరికాదు.	౧౨౬౬
,,	ఆక పరకత్వమున నుత్వమున కత్వ మగుననెడి సూరి సూత్రమునకు మూలము కానరాదు.	౧౨౬౭
౨౮౯ III	'ఇమి' ప్రత్యయము - దాని ప్రయోగములు.	౧౨౬౮
౨౮౯ IV	నవర్ణకము, ఇది ధర్మవాచక మనఁదగును.	౧౨౭౦
,,	సూ-రా-నిఘంటుకారులు 'ధర్మి' వాచక మనరాదు.	౧౨౭౧
౨౮౯ V	'ఇక' ప్రత్యయము.	౧౨౭౨
౨౮౯ VI	సిపతిత మగటిమ్యాదుల ప్రయోగములు.	౧౨౭౩
,,	'బా-గు-ప్ర' వ్యాఖ్య 'నుడికారము' భావప్రత్యయాంత మనరాదు.	౧౨౭౪
,,	కొల్పు మున్నగునవి ధర్మివాచకము లనరాదు.	౧౨౭౫
౨౯౦	స్వార్థిక 'క' ప్రత్యయము. ఇది ప్రాతిపదికముపై నిల్చును.	౧౨౭౬

విషయసంఖ్య.		పుట.
౨౯౦	మెలఁతుక కాదు. మెలుతుక.	౧౨౭౭
,,	కవిశిరోభూషణోదాహృత తద్ధితములు సూరికి మూలము.	౧౨౭౮
౨౯౦ I	అరమరాదులకు 'ఇక' వర్ణకముస్వార్థమందగును. దీని ప్రయోగములు.	౧౨౭౯
౨౯౦ II	'ఉక' ప్రత్యయము చిఱుతాదుల కగును (స్వార్థికము.)	౧౨౮౧
౨౯౧	కాఁడు-గాఁడు-ఆఁడు-ఆఁడి వర్ణకములు, అస్త్రీలింగకములు.	౧౨౮౧
,,	'కత్తె' అస్త్రీలింగకము. స్త్రీవాచకము. దీనిని "ఒకతె-ఎవతె" మున్నగువానినివలెనె సాధించుకొనవచ్చును.	౧౨౮౨
,,	'అంకకాఁడు' శబ్ద పరిశీలనము.	౧౨౮3
౨౯౧ I	'కా-కత్తె. గా-గత్తె' అనువాని సూత్రవిధానము.	౧౨౮౪
,,	'కా-కత్తె' లకు 'వాఁడు-అది' అనునవి పర్యాయములు.	౧౨౮౫
,,	'కా-కత్తె'ల ప్రయోగములు. తత్పరిశీలనము.	౧౨౮౬
,,	'కా-కత్తె, గా-గత్తె' అనువానిలోని 'క.గ' ల నియమ రాహిత్యము.	౧౨౮౮
౨౯౧ II	కా-కత్తెలు, స్వార్థికములు.	౧౨౮౯
,,	'ఇబ్బంది-ఇబ్బందిగాఁడు' వీనిలో 'శ-ర' అర్థము సరికాదు.	౧౨౯౦
౨౯౧ III	'ఈ' ప్రత్యయము - దాని ప్రయోగములు.	౧౨౯౧
,,	'ఈ' ప్రత్యయార్థ ద్వయప్రయోగములు.	౧౨౯౨
౨౯౧ IV	'అరి' ప్రత్యయము - దాని ప్రయోగములు.	౧౨౯3
,,	'అతి' అని శకటము గలదను "బా-గు-ప్ర" 'బా-సా-వే' వ్యాఖ్యలు సరికావు.	౧౨౯౪
౨౯౧ V	'ఇ' ప్రత్యయము-అస్త్రీలింగకము-దానిప్రయోగములు.	౧౨౯౫
,,	'కైవారము' దేశ్యమనెడి, శబ్దరత్నాకరము సరికాదు.	౧౨౯౭
,,	తిమ్మకవికన్న శ్రీనాథుఁడు ప్రామాణికుఁడు.	౧౨౯౮
,,	'సర్వంకష' 'సూ-రా-ని' గ్రంథముల వాదము సరికాదు.	౧౨౯౯
౨౯౧ VI	మతుబర్థక కులవాచక 'త' ప్రత్యయము. 'చాకిచాకల జాతి' అనెడి సూరి యాశయము సరికాదు.	౧3౦౦
,,	'చెంచెత' సరికాదనెడి 'ప్రౌఢవ్యా' సరికాదు.	౧3౦౨
,,	'సుబ్బత' మున్నగు నిపాతముల ప్రయోగములు.	౧3౦3

విషయసంఖ్య.		పుట.
౨౯౧ VII	మతుబర్థకములగు 'ఆడు-ఆడి' ప్రత్యయములు. ప్రయోగములు.	౧౩౦౪
,,	'మాయలాడు' మిశ్రమనెడి 'శ-ర' సరికాదు.	౧౩౦౫
,,	'మాయలాడి' సాధువనెడి 'శ-ర' సరికాదు.	౧౩౦౬
౨౯౧ VIII	'ఇడి' ప్రత్యయము—భావార్థకము.	౧౩౦౬
౨౯౨	పరిమాణార్థక ప్రత్యయములు.	౧౩౦౭
,,	ప్రసృక్యాదేరికాదికారిక యాధర్వణము కాదు.	౧౩౦౮
,,	పరిమాణార్థక ప్రత్యయాంతోదాహృతులు.	౧౩౦౯
౨౯౨ I	బాలవ్యాకృతిలోని పరిమాణార్థక ప్రత్యయ విధులు. 'సందిలి' శబ్దార్థవిమర్శనము.	౧౩౧౦
౨౯౩	'బంటి-కొలఁదులు' దఘ్నార్థకము లనుట సరికాదు.	౧౩౧౧
,,	'బంటి-కొలఁదులు' ప్రత్యేకపదములును గలవు.	౧౩౧౨
,,	'మయట' ప్రత్యయార్థక 'మయ' శబ్దమును గలదు	౧౩౧౩
౨౯౩ I	బాలవ్యాకృతిలోని 'బంటి-కొలఁదుల' విధి.	౧౩౧౩
,,	పేటికావ్యాఖ్యాత యధర్వణకారికను మార్పరాదు.	౧౩౧౪
౨౯౪	అవప్రత్యయము—పూరణార్థకము.	౧౩౧౪
౨౯౫	తద్ధితములను సాకల్యముగఁ జెప్ప శక్యముకాదు.	౧౩౧౫
౨౯౫ I	సూరి వచించిన యారీతి సూత్రము. 'మారి-పోతు' వర్ణకములు కాచ్ఛిల్యార్థకములు.	౧౩౧౫
,,	'అడప' మతుబర్థకమగు 'అ' ప్రత్యయాంతము. దీనికి శ్రీనాథుని నైషధప్రయోగము మాత్ర మూతారము.	౧౩౧౬
,,	సర్వంకషావ్యాఖ్యయు 'సూ-రా-ని'ఘంటువును సరికావు.	౧౩౧౭
,,	ప్రౌఢవ్యాకర్త వివరించిన తద్ధిత ప్రత్యయములు.	౧౩౧౮-౧౩౨౦

క్రియాపరిచ్ఛేదము.

౨౯౬	చింతామణి క్రియాపరిచ్ఛేదము తత్సమక్రియాసాధన ప్రవణము.	౧౩౨౧
,,	ధాతువులె తద్ధర్మవర్తమానాది కాల పురుషాదివాచకములు. లడాదిప్రత్యయములు ద్యోతకములు.	౧౩౨౨
,,	'భూ-సా-వే' ప్రమాదములు - తద్ధర్తార్థ వివరణము.	౧౩౨౩

విషయసంఖ్య.		పుట.
౨౯౬	తద్ధర్మార్థవిషయమున నధర్వణ కారిక కహలోబలపతి చేసిన యపవ్యాఖ్య.	౧౩౨౪
,,	ధాతువుల కాలాదివిషయ నిరూపణమునఁ గేతన పెద్ది రాజుల ప్రమాదికవిధులు.	౧౩౨౫
,,	'ఉండు-కలుగు' అనునవి యనుబంధములు.	౧౩౨౬
,,	'చేయుచున్న వాఁడు - చేయుచున్న వాఁడవు' మున్నగు నవి సమాపక క్రియారూపములును ననఁదగును.	౧౩౨౭
,,	'ఉండిన' శబ్దమయ్యు 'ఉన్న' శబ్దము వర్తమానార్థకము.	౧౩౨౮
,,	'చేయనున్న - చేయఁబోవు' అనునవి భావ్యర్థకములు.	౧౩౨౯
,,	నన్నయ 'చేయుచున్న వాఁడు' మున్నగువానిలోని వకారమునకు లోపమును వాడఁడు.'వా' కారలోపమును బ్రాప్త్యర్థక కలుగు ధాత్వాదులందు వాడును. (ఎఱుకగలఁడు = ఎఱుకగలవాఁడు).	౧౩౩౦
,,	చేయఁగలవాఁడు మున్నగు భావ్యర్థములందు నన్నయ తచ్ఛబ్ద 'వా' లోపమును బ్రయోగింపఁడు. చేయఁగలఁడు. మొదలగువానిని వాడఁడు.	౧౩౩౧
,,	సంస్కృతమందలి లడాది లకారములు - వానియర్థములు.	౧౩౩౨
,,	పాణినీయోక్త పరోక్షానద్యతనాదులను సంస్కృతకవులె యుపేక్షించిరి.	౧౩౩౩
,,	"అత్త్వాదితత్సమానా" మిత్యాదు లాచ్ఛిక ధాతువుల కును నగును.	౧౩౩౪
,,	నన్నయ వాడని క్రియలను బంతాఁటి సాధింపదు.	౧౩౩౫
,,	'ఇ-తి' అనునవి భూతార్థద్యోతకములు. 'దు' తద్ధర్మార్థ ద్యోతకము.	౧౩౩౬
,,	పునరాగమసూత్ర విస్తృత వ్యాప్తి.	౧౩౩౭
౨౯౬ I	ప్రథమపురుష క్రియారూపసాధనము.	౧౩౩౮
,,	'వచ్చెన్' మొదలగువాని యహోబలప్రక్రియ సరికాదు.	౧౩౩౯
,,	'డు-డ్యాది వర్ణ' ఇత్యాదిసూత్రముల యహోబలసమన్వయము సరికాదు.	౧౩౪౦

విషయసంఖ్య.		పుట.
౨౯౬ I	తిర్యగ్జడకర్తృకత్వమునఁ గర్తృబహుతయందును నేక వచనమే నిల్చును.	౧౩౪౧
,,	వ్యతిరేక భావి వర్తమాన ప్రథమపురుష క్రియలు.	౧౩౪౨
,,	మధ్యమోత్తమ పురుషక్రియారూపసాధనము.	౧౩౪౩
,,	అవలోబఁపతిసాధితమును 'వైచెనవు' అసాధువు, 'ఆ-భా-చ' కర్తగారి పరిహాసరూపములు.	౧౩౪౫
౨౯౭	బాలవ్యాకృతిలోని లడాది లకారముల విధులు.	౧౩౪౬
,,	అభావ చతుష్టయ నిరూపణము.	౧౩౪౭
,,	తద్ధర్తాద్యర్థములు - 'లాట్టు - లూట్టు - లజీ' మున్నగు వానివిధులు.	౧౩౪౮
,,	'బా.గు.ప్ర' వ్యాఖ్యాతచేసిన యాక్షేపము సరికాదు.	౧౩౪౮
,,	'బా-సా-వే' వ్యాఖ్యలోని యపరిశీలనమూలకవిషయ ములు.	౧౩౪౯
౨౯౮	బాలవ్యాకరణమందలి పురుషవచనాది ప్రత్యయములు.	౧౩౪౯
,,	ఇట్టి ప్రత్యయముల కళా ద్రుతప్రకృతికత్వముల విషయమునఁ బింతామణి' బాలవ్యాకృతులకుఁ గల భేదము.	౧౩౫౦
౨౯౯	బాలవ్యాకరణములోని లడ్రూపసాధనవిధులు.	౧౩౫౧
,,	ధాతువులెల్ల సాధారణముగ నుదంతములె.	౧౩౫౨
,,	'వండుచున్నాఁడు' మున్నగునవి మూఁడువిధములుగా సాధింపనగును.	౧౩౫౩
,,	'ఉన్నాను' మున్నగువానిని సాధించుచు సూరి యవలో బలప్రామాదికమార్గమునె యనుసరించెను.	౧౩౫౪
,,	నారాయణీయగాణపత వివరణకర్తల పొరపాటులు.	౧౩౫౫
,,	'నాను-నాము-నావు' ప్రాచీనకవి సమ్మతములుకావు.	౧౩౫౬
,,	సమూపక క్రియలు విధేయ విశేషణములు (వర్తమా నార్థమున) నేకాకారములు.	౧౩౫౭
,,	'చేయుచున్నాఁడు' మున్నగువానిలోని 'చు' అనుచోటి స్వరయతి సమూనపదకా భంజకము కాదు.	౧౩౫౮
,,	'చేయుచున్నాఁడు' మొ. వ్యస్తశబ్దములు.	౧౩౫౯

విషయసంఖ్య.		పుట.
౨౯౯	'పలికినాఁడు - పలికినారు' మున్నగునవి, విశేషణములుగను విధేయ విశేషణములుగను వాడఁబడుచున్నవి.	౧౩౬౦
౩౦౦	భూతార్థకరూపముల సాధించు సూత్రములు. (ఆయెఁ = ఆయఁ).	౧౩౬౧
,,	'ఆయలె' అనుచోటి శబ్దరత్నాకర సమర్థనము సరికాదు.	౧౩౬౩
,,	వింత వింత భూతకాలికరూపముల ప్రయోగములు.	౧౩౬౩-౧౩౬౪
౩౦౧	భవిష్యదర్థకరూపసాధన విధులు.	౧౩౬౫
,,	ఆంధ్రభాషానుశాసనములోని ప్రామాదికరూపములు.	౧౩౬౫
,,	బాలవ్యాకరణములోని భావిరూపసాధనము.	౧౩౬౬
,,	'బా-సా-వే' వ్యాఖ్య ప్రామాదిక ప్రసంగములు.	౧౩౬౭
,,	తచ్ఛబ్దఘటిత రేఫ డకార లోపరూపము లర్వాచీనములు. (చేయఁగలను - చేయఁగలము)	౧౩౬౮
,,	భవిష్యదర్థక క్రియాప్రయోగములు.	౧౩౬౯
,,	అస్త్యర్థక కలుగుధాతురూప ప్రయోగములు.	౧౩౭౦
౩౦౨	తద్ధర్మాద్యర్థకరూపసాధనవిధులు.	౧౩౭౦
,,	లాట్టునందలి దుగాగమరూప ప్రయోగములు.	౧౩౭౧
,,	సూరిగారి తద్ధర్మాదర్థముల ప్రయోగములు.	౧౩౭౨
,,	'అంధ్ర'భూతార్థకమునెడి 'బా-గు-ప్ర' వ్యాఖ్య పొరపాటు.	౧౩౭౩
,,	లాట్టునందలి 'ఎద' గాగమ రూపసాధనము.	౧౩౭౪
,,	'బా-సా-వే' వ్యాఖ్యాత వ్రాసిన ప్రామాదిక ప్రసంగములు.	౧౩౭౪
,,	'పలికెను' అనుదాని 'బా-గు-ప్ర' రూపసాధన ప్రక్రియ సరికాదు.	౧౩౭౫
,,	తద్ధర్మార్థకరూప ప్రయోగములు.	౧౩౭౬
,,	'ఎద-ఎడు-ఎడి' అను ప్రయోగముల విమర్శనము.	౧౩౭౭
,,	తద్ధర్మక్రియల కాలత్రయవాచిత్వమునకుఁ బ్రయోగములు.	౧౩౭౮
,,	తిర్యగ్జడ బహుకర్తృక క్రియల యేకవచనప్రయోగములు.	౧౩౭౯
౩౦౩	తద్ధర్మమధ్యమపురుష 'వు' లోప పాక్షికత.	౧౩౮౦
,,	కవిశిరోభూషణ ప్రామాదికరూపసాధనము (వై చెదువు మొ).	౧౩౮౧

విషయసంఖ్య.		పుట.
303 I	భూత తద్ధర్మమధ్యము 'వి-వు' లోప ప్రయోగములు.	౧౩౮౭
,,	ఆఖ్యాద్యర్థపరక తద్ధర్మ క్రియాప్రయోగవిశేషములు.	౧౩౮౩
,,	'చన్-చన్నె-కొన్-కొన్నె' మొ. ప్రయోగములు.	౧౩౮౪
303 II	వ్యతిరేక క్రియలు - వ్యతిరేక క్రియ కాలత్రయ బోధకము.	౧౩౮౫
,,	వ్యతిరేక సమాపక క్రియల యర్థముల ప్రయోగములు.	౧౩౮౬
305	ఆశీరాద్యర్థక క్రియా నిరూపణము.	౧౩౮౬
,,	నారాయణీయాంధ్రవ్యాకర్త ప్రమాదములు.	౧౩౮౭
,,	ఆశీరర్థక డుము ప్రత్యయము. 'కాతన్' లోని నకారము మకారము కాదు.	౧౩౮౮
,,	'ఎడుము' ఆశీరర్థకమనెడి యనుశాసనము నిరాధారము.	౧౩౮౯
,,	'డుము-కాత-కావుతల' ప్రయోగములు.	౧౩౯౦
,,	'అడి' శబ్దాంతక్రియ మొ. విధ్యర్థకమాత్రములని సూరి వచించుట సరికాదు.	౧౩౯౧
305 I	బాలవ్యాకరణములోని యాశీరర్థక రూపసాధనము. ఇది యధర్వణసూత్ర విలక్షణము. సూరిగారి యాసంద ర్భమునందలి ప్రామాదిక విధులు.	౧౩౯౩
,,	ఆశీరర్థకములు మధ్యమోత్తమములు గలవనెడి "బా-గు-ప్ర" వ్యాఖ్య సరికాదు.	౧౩౯౩
,,	"బాలవ్యా; సూ-రా-ని" గ్రంథముల ప్రమాదములు.	౧౩౯౪
,,	'డుము' ఆశీరర్థకము. 'ఎడున్' కాదు.	౧౩౯౫
306	ప్రార్థనాద్యర్థక రూపసాధనము. స్వరపరకత్వమందును 'ము' లోపమును దిక్కనాదులు ప్రయోగించిరి.	౧౩౯౬
306 I	బాలవ్యాకరణమందలి ప్రార్థనాద్యర్థకరూప విధులు.	౧౩౯౬
,,	'బా-గు-ప్ర'; 'బా-సా-వే' టీకల యపవ్యాఖ్యలు.	౧౩౯౭
,,	"బా-గు-ప్ర" వ్యాఖ్య, తు మున్నంత మాశీరర్థక మనరాదు.	౧౩౯౮
306	అర్థవిశేషముల 'దు'వర్ణకమువాఁది 'అ' త్వ విధి విమర్శము.	౧౩౯౯
,,	కవిశిరోభూషణములోని యుదాహృతిపాఠము తప్పు.	౧౪౦౦
,,	ఉభయకర్తృక ప్రార్థనాద్యర్థక ప్రయోగములు.	౧౪౦౧
,,	'పోదము' అనుదానికి 'పొద ము' రూపాంతర మనరాదు.	౧౪౦౨
,,	'పొదము-పొదఁడు' అనువాని యర్థవిశేషములు.	౧౪౦౩
,,	ఏతద్విషయక సూరి సూత్రమందలి పొరపాటులు.	౧౪౦౪

విషయసంఖ్య.		పుట.
30ఓ	బసవపురాణ పీఠికాకర్తగారి వ్రాత సరికాదు.	౧౪౦౫
30ఓ I	సూరిగారి యుభయకర్తృక ప్రార్థనార్థకవిధి. ఇందలి 'అత్త్వ' విధానము సామర్థ్యమున 'దు' వచ్చుననికల్పింపవలయును.	౧౪౦౬
302	వ్యతిరేక ప్రార్థనాద్యర్థక రూపవిధి.	౧౪౦౬
,,	కవిశిరోభూషణముందలి యపవ్యాఖ్య.	౧౪౦౭
,,	అహోబలపండిత, తదనుయాయుల ప్రమాదములు.	౧౪౦౪
,,	"బా-సా-వే" లోని ప్రామాదిక వ్యాఖ్య.	౧౪౦౯
30౪	ప్రార్థనాద్యర్థకరూపములకును ప్రయుక్తములగు "ఈ" దాదిస్వరములు. వ్యతిరేకార్థకరూపము ప్రార్థనార్థక మగుట.	౧౪౦౯
,,	అచ్చు తుమ్ము మిత్యాద్యర్థధర్వణకారిక.	౧౪౧0
,,	సంప్రార్థనార్థకాదిత్యాది చింతామణి కారికాపాఠ విమర్శనము.	౧౪౧౧
,,	అహోబలపతి సవరించిన యపపాఠము.	౧౪౧౩
,,	కవి శిరోభూషణవాక్య మొక చింతామణి కారికాభాగముగా భ్రమించుట.	౧౪౧3
,,	చింతామణికారికకుఁ గల్గిన ప్రతీప్తపాఠములు.	౧౪౧౪
,,	వ్యతిరేక క్రియలు ప్రార్థనార్థ మిచ్చెడి ప్రయోగములు.	౧౪౧౫
30౪ I	ప్రార్థనార్థక ముజ్జునకు 'ఉ' దాద్యనుప్రయోగము. బాల వ్యాకరణములోనిది. ఇందు 'ఇ' కారమును సూరి చేర్చుట సరికాదు.	౧౪౧౬
,,	'బా-గు-ప్ర' వ్యాఖ్యలోని ప్రతీప్తోదాహృతులు.	౧౪౧౭
,,	సూరి పద్ధతి మహాకవి ప్రయోగవిరుద్ధము.	౧౪౧౪
30౪ II	"చుమ్ము-చూ-చుండు" మొదలగువాని నిరూపణము.	౧౪౧౯
,,	కవిజనముండనకర్త చేసికొన్న యపార్థము.	౧౪౨0
,,	"చుమ్ము" (చూడుము) మున్నగువాని ప్రయోగములు.	౧౪౨0
30౪ III	'ర-రా'-(రమ్ము) అనువాని వివరణము (ఏమిర).	౧౪౨౧
,,	'ఏలు+అ+ర=ఏలర' మొదలగువాని విమర్శము.	౧౪౨౨
30౪ IV	'కదా-కద-కా' మున్నగువాని వివరణము.	౧౪౨3
,,	'అటఁ-కద' శబ్దముల ప్రయోగవిశేషములు.	౧౪౨౪

విషయసంఖ్య.		పుట.
30వ IV	'కదవె-కదరె' మొదలగు ప్రయోగములు.	౧౪౩౫
,,	ప్రార్థనాద్యర్థకరూప విశేషములు.	౧౪౩౬
30వ V	"ఇమ్ము=ఈ-ఇ" అనువాని యనుప్రయోగము (కాసీ=కాని).	౧౪౩౭
,,	కదార్థక 'క' శబ్దము ద్రుత ప్రకృతికమునెడి శబ్దరక్షాకరము సరికాదు. పో-లే-అవధారు మున్నగు శబ్ద విశేషములు.	౧౪౩౮
30వ	భావార్థక ట ప్రత్యయా ద్యసమాపక క్రియలు. వీనిని గ్రియాపరిచ్ఛేదమునఁ జెప్పుట సుసంగతమె.	౧౪౩౯
,,	"ఉవర్ణకః క్రియా న్తే స్యా" త్తని కవిజనమండనకర్త సవరించుట సరికాదు.	౧౪౩౦
,,	'అంట-వింట' మున్నగు రూఢములు నన్నయాధర్వణ సమ్మతములు కావు. తిక్కన ప్రయోగించెను.	౧౪౩౧
,,	అహోబలపతి యట్టి తిక్కనాదుల నిరసింపరాదు.	౧౪౩౨
,,	సూరి యానంతర్యార్థక 'డున్' విధి యనావశ్యకము.	౧౪౩౪
,,	భావార్థక 'ట' వర్ణకమువంటిది 'డు' వర్ణకము. ఇది యరుదుగ వాడఁబడును.	౧౪౩౫
,,	అహోబలుఁడు 'అడాంత'ము లెల్ల గ్రామ్యము లనరాదు. కేరడా ద్యడాంత కవి ప్రయోగములు.	౧౪౩౬-౧౪౩౮
,,	'అన్' అనెడి భావార్థక ప్రత్యయము.	౧౪౩౯
,,	దీనిపైని 'పట్టి' విభక్తిమాత్రము నిల్చును.	౧౪౩౯
30వ I	సూరిగారి భావార్థక ట ప్రత్యయాది విధానము.	౧౪౩౯
,,	'బా-సా-వే' వ్యాఖ్యలోని ప్రమాదములు.	౧౪౪౦
,,	సూరిగారి పురార్థప్రయోగ 'కజి' విధి సరికాదు. దీని చరిత్రము.	౧౪౪౧
,,	వలయ్యాది క్రియాప్రయోగము. అన్ ప్రత్యయము.	౧౪౪౨
,,	నన్నయ యిట్టిచోట్ల షష్ఠిని దఱుచుగ వాడును-బ్రథము యరుదు.	౧౪౪౩
,,	వలయ్యాదిప్రయోగ కవి ప్రయోగములు.	౧౪౪౪-౧౪౪౫
,,	'నేరఁబోలునె' ఇందలి 'నేరన్' భావార్థకము, 'చేయ నేర్తురు' ఇందలి 'చేయన్' తుమర్థకము.	౧౪౪౬

విషయసంఖ్య.		పుట.
3౧౦	నన్నయాధర్వణుల వ్యతిరేకక్త్వార్థకవిధి, వ్యతిరేక 'మి' వర్ణకవిధి.	౧౪౪౭
3౧౦ I	సూరిగారి వ్యతిరేకభావార్థక "మిజి" విధి.	౧౪౪౮
3౧౧	క్త్వార్థక 'ఇ' ప్రత్యయవిధి. (నన్నయాధర్వణీయ).	౧౪౪౮
,,	క్త్వాంతముల యేకకర్తృకతా నిర్వాహము. ఉండు థా త్వథ్యాహారము.	౧౪౪౯-౧౪౫౦
3౧౧ I	బాలవ్యాకృతిలోని క్త్వా ప్రత్యయవిధి. 'సమానాశ్రయములకు" అను సవరణము. ఈ సవరణమునందలి యవ్యా ప్తి వ్యాప్తులు.	౧౪౫౧-౧౪౫౭
,,	ఉండు థాతుజరూపాథ్యాహారమున నర్థవిశేష సంగ్రహము.	౧౪౫3
,,	'మిక్కిలి' శబ్దవిమర్శము.(ఎత్తుక ఎత్తుకు) 'క-కు' వర్ణకములు.	౧౪౫౪
3౧౭	వ్యతిరేక క్త్వార్థక నిరూపణము. ఉండు థా త్వథ్యాహారము. బాలవ్యాకృతిలోని వ్యతిరేకార్థక నిరూపణము.	౧౪౫౫
3౧3	నన్నయాధర్వణీయ తుమర్థాదుల వివరణము.	౦౪౫౬
,,	తుమర్థముల వివరణము	౧౪౫౭
,,	'మి' సమాసము = వ్యతిరేక సంక్షేపవాక్యము. అహో బలుని యపవ్యాఖ్య.	౧౪౫౮
,,	అత్వము వచ్చుచోటులు. వలయ్వాదులు.	౧౪౫౯
,,	'చాలన్' అనునది విశేషణముగను వాడఁబడును.	౧౪౬౦
3౧3 I	బాలవ్యాకరణములోని తుమర్థభావలక్షణార్థక నిరూపణము - వివిధభావలక్షణోదాహృతులు.	౧౪౬౧
3౧౪	వర్తమానార్థక చువర్ణక విధానము.	౧౪౬౧
,,	గౌణక్రియలు ప్రధానక్రియలకాలమం దెల్పును.	౧౪౬౨
3౧౪ I	బాలవ్యాకరణ 'చు' వర్ణకవిధానము.	౧౪౬౨
3౧౪ II	బాలవ్యాకరణములోని యానంతర్యార్థక 'డున్' విధి ప్రత్యాఖ్యేయము.	౧౪౬3
3౧౫	భూతార్థక 'న' వర్ణకవిధానము. తద్విషయ నాథర్వణ విశేషవిధులు.	౧౪౬3
,,	భూతార్థక 'న' వర్ణక చాతుర్విధ్యము.	౧౪౬౪

విషయసంఖ్య.		పుట.
3౧౫	ఉండినన్ = ఉన్నన్, మొ. నవర్ణకోదాహృతులు.	౧౪౬౫
,,	'న' వర్ణక పరకత్వమునందలి 'డి - డు' లోపాదికము.	౧౪౬౬
,,	'నన్' అనుదానిఁ బర్యాయముగ "ఏఁ వ్యాదు"ల వాడుక.	౧౪౬౭-౧౪౬౮
3౧౫ I	బాలవ్యాకరణములోని 'న' వర్ణకవిధానము.	౧౪౬౯
,,	బాలకవిశిరణ్యక ర్త, చేదర్థక 'నన్' ప్రత్యయమును నన్నయ వాడఁడనఁట కల్ల.	౧౪౭౦
,,	శిరణ్యక ర్త ననుసరించి 'బా-సా-వే' వ్యాఖ్యాత మోస పోవుట.	౧౪౭౧
,,	"'వాఁ డొ స్తే' అనియు వాడవచ్చును. 'అయినచో' అని వాడరాదు" అను శిరణ్యక ర్తగారి యాశయములు.	౧౪౭౨
,,	చేదర్థయోగమున భావిని భూతార్థక క్రియ నిల్చుట. ఇది నిత్యమని సూరి సూత్రించుట సరికాదు.	౧౪౭౩
3౧౫ II	బాలవ్యాకరణములోని 'ఉన్న-కల-న' వర్ణకముల సాధనము.	౧౪౭౩
,,	ప్రథమాసామానాధికరణ్యమందును 'శతృ' ప్రత్యయము వచ్చును.	౧౪౭౪
,,	అట్టిసంస్కృతకవి ప్రయోగములు.	౧౪౭౫
,,	శత్రంతవిషయమున సంస్కృతాంధ్రములకుఁ గల భేదములు - ప్రయోగములు.	౧౪౭౬
,,	"ఉన్న=న" అను ప్రత్యయములు రెండును నభిన్నములు.	౧౪౭౭
,,	'ఉన్న' అనుదానికి భూతార్థకత్వము లేదనవచ్చును-ప్రయోగములు.	౧౪౭౮
3౧౫ III	'ఉన్న' శబ్దపరకత్వమున 'ఉండు' ధాతులోపము. చేదార్థమున 'ఉన్నన్' ఆనియు నగును.	౧౪౭౯
,,	'ఉన్నాను-ఉన్నాము-ఉన్నావు' సాధువులె. అర్వాచీనములు.	౧౪౮౦
3౧౫ IV	'బాలవ్యా' - పడిన = పడ్డ, కొనిన = కొన్న.	౧౪౮౧
,,	'తగిన = తగ్గ' మహాకవి ప్రయోగములు లభింపలేదు.	౧౪౮౨
,,	అన్న-పడ్డ-చన్న-మొ. ప్రయోగములు.	౧౪౮3
3౧౬	తద్ధర్మార్థకమగు 'ఎడు' ప్రత్యయాంతపు విశేషణము.	౧౪౮3
,,	ఇది పాఠీకము, 'ఎడి' అనియుఁ గలదనఁదగును. ప్రయోగములు.	౧౪౮౪

విషయసంఖ్య.		పుట.
,,	బాలవ్యాకరణములోని "ఎడు-ఎడి-తల్లోపము" అనువిధులు.	౧౪౮౫
,,	తద్ధర్మార్థకవిశేషణముల త్రికాలవాచిత్వము.	౧౪౮౬
3౧౭	వ్యతిరేకార్థక నివర్ణకము.	౧౪౮౭
3౧౮	లడాదులు వచ్చు పాణినీయవిధులు.	౧౪౮౮
,,	భావార్థకసమాపకక్రియ, (సంస్కృతమునందలిది).	౧౪౮౯
,,	అహోబల తదనుయాయుల ప్రామాదిక వ్యాఖ్యలు. సకర్మకాకర్మకత్వముల వ్యత్యాసము.	౧౪౯౦
3౧౮ I	సమాపకములును నసమాపకములు గర్తృకర్మార్థంబులందు వచ్చును.	౧౪౯౧
,,	పంచమీ విషయమందలి ప్రయోగములు.	౧౪౯౨
,,	ఆర్థవిశేషములందు ధాతువిశేషములు మూలధాతువు నుండి యేర్పడుట తెల్లునందును గలదు.	౧౪౯3
3౧౯	కర్మార్థద్యోతక పడ్వనుబంధము.	౧౪౯3
,,	అకర్మక క్రియలందలి 'పడు' అనునదిభుటనార్థకము.	౧౪౯౪
,,	కర్మార్థక ప్రయోగము తెల్లునకు సహజము కాదనరాదు. భారతమున లేదనరాదు. ప్రయోగములు.	౧౪౯౫
,,	కర్మార్థక క్రియలందలి విశేషప్రయోగములు.	౧౪౯౬
,,	ఆంధ్రభాషానుశాసనాదుల యపమార్గపు విమర్శనము.	౧౪౯౭
3౨౦	ఇదాగమ (ఇయాడాగమ-రచియించు)రూపసాధన విధానము	౧౪౯౮
,,	'నుతియించు' మున్నగునవి నన్నయాధర్వణ సమ్మతములు కావు. ఇతరమహాకవి ప్రయుక్తములే.	౧౪౯౯
,,	నప్రాద్యవ్యయేకార్థ ద్యధర్వణుని సవరణము. కవిజనమండన కర్తసాహసము.	౧౫౦౦
,,	సూచిచేసిన ద్విస్వరధాతువుల 'ఇ' దాగమవిధి నిర్వాహలము, (నగియించు).	౧౫౦౧
,,	'ఇత్ స్యాదికార్యాద్యధర్వణకారికల వ్యాఖ్య (కనియెన్ మొ).	౧౫౦౨
,,	అహోబలపతి "కనెన్-వినెన్" మున్నగునవి నన్నయ సమ్మతములనుట సరికాదు.	౧౫౦3 ౧౫౦౪
,,	'కనియెన్' అనుదానినుండి 'కనెన్' అనుదానిని సాధించుట.	౧౫౦౫
,,	'కనెన్' - అనెన్ మున్నగురీతివి భారతమున లేవు.	౧౫౦౬
,,	తద్ధర్మార్థకరూపములందలి 'ఇ' దాగమము. ప్రయోగములు.	౧౫౦౭

విషయసంఖ్య.		పుట.
3 ౨౦ I	బాలవ్యాకృతిలోని "ఇయు" డాగము విధానము.	౧౫౦౪
,,	"ఇయు" డాగమవిధి సమన్వయము.	౧౫౦౯
3 ౨౦ I	'బా-సా-వే' సాధించిన 'పడించు' అపశబ్దము.	౧౫౧౦
,,	సూరి యుదాహరించిన 'నగియించు' మహాకవి సమ్మతము కాదు.	౧౫౧౦
3 ౨౧	ఆత్మనే పదార్థకరూపసాధనము. తదర్థవివరణము.	౧౫౧౧
,,	కొనుపరకత్వముందలి 'ఇ'త్వ ప్రవృత్తి	౧౫౧౨
,,	ఇత్వము రాని యతిష్టానగత ప్రయోగములు ప్రాచీనములు లేవు. ప్రయోగములు.	౧౫౧3
3 ౨౧ I	సూరిగారి యాత్మనే పదార్థకరూపసాధనము.	౧౫౧3
,,	స్వార్థిక 'కొను' పరకత్వమున 'ఇ'త్వము రాదు.	౧౫౧౪
,,	అనుశాసనకర్తగారు చూపిన 'కలసుట' మున్నగు ప్రయోగములు సామాన్యకవులవై యున్నవి.	౧౫౧౫
,,	'క-కు' = (కొను.) అనువాని (రక్షించుక = రక్షించుకు = రక్షించుకొని) ప్రయోగములు ప్రాచీనమహాకవి సమ్మతములు కావు. వీనిచో 'చున్' అనుదానిని నిల్పవచ్చును.	౧౫౧౬-౧౫౧౭
,,	బాలకవి శరణ్యకర్త క్వాంతముపై 'కొను' నిల్పుననుట సరికాదు.	౧౫౧౮
,,	శరణ్యకర్తగారి భాషాశాస్త్రజ్ఞమ్మన్యత-అజ్ఞత-సాహసము.	౧౫౧౯
,,	స్వార్థిక 'కొను' శబ్దప్రయోగము.	౧౫౨౦
3 ౨౨	నన్నయాథర్వణు లాచ్ఛిక క్రియలను విస్తరించి సాధింపలేదు	౧౫౨౧
3 ౨౨ I	ఇద్వ్యక్షరక 'యా' కు సకారము వచ్చు ప్రయోగములు (చేసికొను - మొ).	౧౫౨౨
3 ౨3	శత్రర్థక 'చు' వర్ణకపరకత్వమున 'ను' వర్ణమునకు బిందువులు వచ్చుట (అంచున్).	౧౫౨3
3 ౨3 I		
3 ౨౪	'అంట వింట' మున్నగునవి నన్నయాథర్వణసమ్మతములు కావు. తిక్కనాదులువాడిరి గాన నవి సాధువులే.	౧౫౨3-౧౫౨౪
,,	"అండ్రు" మున్నగు డాదేశకలితరూపములు.	౧౫౨౪

విషయసంఖ్య.		పుట.
3.3ర	నన్నయ, 'ఉందురు' మున్నగు 'డు' లోపరూపములను సమ్మతింపఁడు.	౧౫౩౫
,,	'మనుడురు = మందురు' 'కనితిని = కంటిని' మున్నగునవి నన్నయ సమ్మతములు.	౧౫౩౫
,,	'ఆకొందును' మున్నగుచోట్ల 'డ'కారఘటితరూపములు నన్నయ సమ్మతములుకావు. అట్టివి తిక్కన థాకార ముగాఁ బ్రయోగించెను.	౧౫౩౫
,,	'విండును' మున్నగు 'డ' త్వఘటితరూపములకుఁ దిక్కయజ్వగారి ప్రాసప్రయోగములు.	౧౫౩౬
,,	'ఉందురు' మున్నగు 'డ' లోపరూపములు దిక్కనయు వాడలే దనెడి శరణ్యకర్తగారివ్రాత సరికాదు.	౧౫౩౭
,,	'ఉంటిని' అనురీతిగల 'ఉండు' థాతురూపములను దిక్కయజ్వయు వాడలేదు.	౧౫౩౮
3.3ర I	'తి-దు-ట' లు పరమగునప్పటి సూరివిధానములు.	౧౫౩౯
3.3ర II	'అనితిని = అంటిని' 'ఉంటిని = ఉండితిని' అనురూపముల బాలవ్యాకరణము సాధించుచున్నది.	౧౫౩౦
3.3ర III	రు వర్ణకపరకత్వమందలి 'ఉ'త్వలోపము. (పోషింత్రు - కొందు - కొండు.)	౧౫౩౧
,,	ఆధునికవ్యాకర్తల యవిమర్శితవ్యాఖ్యలు.	౧౫౩౨
3.3ఱ	'కొను'థాతు ప్రార్థనాద్యర్థకరూపములు. (కొమ్ము = కొనుము, కొండు = కొనుఁడు.)	౧౫౩౩
,,	నారాయణీయాంధ్రవ్యాకర్త చూపిన "గృహ్ణాతావిత్యాది కారిక యాధర్వణము కాదు.	౧౫౩౪-౧౫౩౫
,,	'కో' అను నాదేశపు ప్రయోగములు.	౧౫౩౫
3.3క	ఉపకృతి - పరిణతి - సంవృతి - క్రియలు (చింతామణి.)	౧౫౩౬
3.3ట	అవోబలవతి కృదంతమె 'యుపకృతి' యనరాదు.	౧౫౩౭
,,	'పుషణ్వాది రుపకృతిః' అనుటలోని స్వారస్యము.	౧౫౩౮
,,	ఉపకృత్యాది రూపసాధన ప్రక్రియ.	౧౫౩౯
,,	కొన్ని యుపకృతులు పరిణతులు నగును. సంవృతులు నగును.	౧౫౪౦

విషయసంఖ్య.		పుట.
3.౩౬	ఉపకృత్యాదులు ప్రయోగానుసారముగనె గ్రాహ్యములు.	౧౫౪౧
,,	కవిశిరోభూషణోదాహరణ విమర్శము.	౧౫౪౩
,,	"భూ - కృ" మున్నగు కొన్ని ధాతువులు గతి సమాస మందె కెల్లునఁ బ్రయోజ్యములు.	౧౫౪3-౧౫౪౪
,,	ఇంచుగాగమము నిల్చుస్థలములు.	౧౫౪౫
,,	ప్రేరణార్థము. అంతర్భావితప్రేరణార్థము. నామధాతువు.	౧౫౪౬
,,	'కరుణించు' మున్నగునవి "ఉపకృతులు" కానేరవు.	౧౫౪౭
,,	'అస్తమ్' మొదలగునవి యుపకృతులు కావనెడి యహో బలపతి మతము.	౧౫౪౮
,,	ఈయహోబలపతి మతము సరికాదు.	౧౫౪౯
,,	సంస్కృత సనాద్యంతధాతువులపయి నించుకుఁ జేరదు.	౧౫౫౦
,,	'స్థాపించు' మున్నగు 'పు'గాగమాంతముల ప్రయోగము.	౧౫౫౧
3.౩౬ I	బాలవ్యాకృతిలోని తత్సమధాతువులయు నంగలాద్యా చ్చికధాతువులయు నిరూపణము.	౧౫౫౧
,,	చింతామణిమార్గమును మార్చుటచేత సూరికిఁగల్గిన చిక్కులు.	౧౫౫౩
,,	అంగలాదిధాతువుల విమర్శనము.	౧౫౫3
,,	'గాలము - గాలించు' అనునవి తత్సమములు.	౧౫౫౪
,,	'గాలించు' దీని యాచ్చికధావిమర్శము.	౧౫౫౫
,,	'తిలకించు' అనునదియుఁ దత్సమధాతువె.	౧౫౫౬
,,	ఇంచుగంతముల కొన్ని విశేషముల ప్రయోగములు.	౧౫౫౭
,,	'అవధారు' అనుటకన్న 'అవదారు' అనుట లెస్స.	౧౫౫౮
3.౩౬ II	'ఇ-ఉ-ఋ' అనునవి తుదినిగల సంస్కృతధాతువులకుఁ దత్సమధాతువులను సాధించుట.	౧౫౫౮
,,	ఈసూరి పద్ధమున 'నవించు' (ను) అను ననిష్టరూపము దుర్వారము.	౧౫౫౯
3.౩౬ III	జ్ఞాపకసిద్ధమగు నామధాతు నిరూపణము.	౧౫౫౯
,,	'ఎదురుచు - చిగురుచు' మున్నగువాని ధాతుత్వమును జ్ఞాపకసిద్ధమె యనఁదగును.	౧౫౬౦
3.౩౬ IV	ఒమూపధ సంస్కృతధాతువులనుండి తత్సమధాతురూప సాధనము.	౧౫౬౧

విషయసంఖ్య.		పుట.
3.2.5 V	కొన్ని ధాతువిశేషముల రూపసాధనము.	178.1
3.2.5 VI	సూరిగారి ప్రేరణేంచు గ్వితాగమము.	178.3
,,	"తత్ర తృతీయా సప్తమ్యౌ" చేత్యాదద్యధర్వణకారిక ప్రేరణ విషయకమె. కవిశిరోభూషణమున వ్రాయఁబడినట్లు కర్త్రర్థవిషయకము కాదు.	178.3
3.2.5 VII	'అగతికంబులగుభ్వాదుల కింమఁ బ్రయోగంబులేదు' అను బాలవ్యాకరణసూత్రము.	178.8
,,	"బా-గు-ప్ర" వ్యాఖ్యాతకు సూరివాక్య మర్థము కాలేదు.	178.11
,,	'బా-గు-ప్ర' గ్రంథములోని యఁచటి యపవ్యాఖ్య.	178.15
3.2.8	నన్నయాధర్వణీయములోని లద్వ్యాదేశవిధులు.	178.18
,,	ఇవి రంజాదిధాతువుల కగును. (రఁజిల్లు+ఇంచు = రజించు.)	178.19
,,	కర్మకర్తృత్వవివక్షయందు 'ఇంచు'కు-నకు 'ఇల్లు'. నన్నయ పాటించిన సంస్కృతపద్ధతి.	178.20
,,	'వర్తించు=వర్తిల్లు' అనురీతిని ద్వివిధరూపస్థితికిని ప్రయోగములు గలవు.	180
3.2.8	ఇట్టి ద్వివిధరూపస్థితి నన్నయ సమ్మతము కాదు. అధర్వణతిక్కనాది సమ్మతము.	178.21-179.1
,,	"ఇంచు-ఇల్లు" అనువాని నియమము.	178.23
3.2.8 I	బాలవ్యాకర్త సూత్రించిన లకారద్వయాదేశవిధులు. సూరి యుదాహృతుల విమర్శము (కంపిల్లు మొ.)	178.25
,,	"బా-గు-ప్ర"లో సంధిల్లు నామధాతువనుట సరికాదు.	178.28
,,	'ఇల్లు'లోని యొక లకారము లోపించునని యధర్వణుఁడు చెప్పియున్నను సూరి చెప్పకుఁజెను.	178.29
3.2.9	నన్నయాధర్వణులు ప్రేరణార్థకాది విశేషరూపములను విస్తరించి సాధింపలేదు. సూరి కొంత వివరించెను.	178.32
3.2.9 I	ప్రేరణార్థక చు గ్వితాగమము. (బాలవ్యా.)	178.34
,,	'బా-సా-వే' వ్యాఖ్యాత 'వినుచు' ఆసాధువనుట సరికాదు.	178.35
,,	'కాన్పు=కాంచు' అనునవియుఁ బ్రేరణరూపములె.	179.0
,,	'అదురుచు' అనునది 'అదురు'ధాతు ప్రేరణరూప మనరాదు.	179.1

విషయసంఖ్య.		పుట.
3వ I	'అద్రుచు - ఎద్రుచు' అప్రేరణరూపములు. 'విద్రుచు - పద్రుచు' ప్రేరణరూపములు.	౧౫౨౨
,,	బాలకవి శరణ్యాకర్తగారి యపరిశీలిత సాహసపుప్రాతలు.	౧౫౨3
,,	శరణ్యాకర్తగారి భ్రాంతి.	౧౫౨౪
,,	ప్రేరణార్థక 'చుక్కు' ప్రయోగములు.	౧౫౨౫
3వ II	ప్రేరణార్థక-"చుక్-పుక్కు"ల విధానము.	౧౫౨౬
3వ III	'చుక్ - పుక్' పరకర్తృమున 'ఇత్వ'మున కుర్వ మగుట. చుక్ పుక్కులు వచ్చు ధాతువుల యుదాహృతులు.	౧౫౨౭
,,	'బా-సా-వే' వ్యాఖ్యలోని "వ్రాలునకు" కేవల మపశబ్దము.	౧౫౨౮
,,	'సూ-రా-ని'ఘంటుకారులు ప్రేరణించుక్కుపై ని స్వార్థం చుక్కు నిల్చుననుట సరికాదు.	౧౫౨౯
,,	ప్రయోగములు. (చుక్ - పుక్కులకు) కలఁచు = కలంచు; కలుచు=కల్చు.	౧౫౩౦
3వ IV	ప్రేరణరూపములలోని వర్ణలోపాదులు. (నన్నయాధర్వణీయము.)	౧౫౩౦
,,	కవిశిరోభూషణుండలి 'ననీ మతా' అనుపాఠము (అధర్వణకారికలోనిది) తప్పు.	౧౫౩౧
3వ V	బాలవ్యాకృతిలోని ప్రేరణరూపములండలి వర్ణాగమాదేశాదివివరణము.	౧౫౩౩-౧౫౩3-౧౫౩౪
,,	అనుచు మొదలగునవి పనుచుధాతురూపాంతరము లనుట లెస్స. పోవుధాతు ప్రేరణరూప విపర్యయము.	౧౫౩౫-౧౫౩౬
,,	ప్రేరణరూపనిశేషప్రయోగములు.	౧౫౩౬-౧౫౩౭
3వ VI	ప్రేరణార్థకములండలి 'పు'గాగమవిధి.	౧౫౩౭-౧౫౩౮
3వ VII	ప్రేరణార్థకములండలి 'గు'గాగమవిధి. 'కోపగించు'తత్సమధాతువనఁదగును. (కోపగ+ఇంచు.)	౧౫౩౯-౧౬౦౦
3వ VIII	ప్రేరణమునందు "ఆడోడు కూడుల" డాకు రేఫాదేశము.	౧౬౦౧
,,	"సూ-రా-ని"ఘంటువులోని యళాస్త్రీయోదాహృతులు.	౧౬౦౨
,,	'కూరు' ధాతువు గలదుగాన 'కూడు' 'డా'కు రేఫాదేశవిధి ప్రత్యాఖ్యేయము.	౧౬౦3
3వ IX	చెడుధాతు ప్రేరణరూపవిధులు.	౧౬౦3

విషయసంఖ్య.		పుట.
330 X	పదుథాతు ప్రేరణరూపవిధులు.	౧౬౦౪
,,	'పఱచు-పఱుచు' అనువాని విమర్శము.	౧౬౦౫
,,	శబ్దరత్నాకరమున 'పసువరించు' శబ్దమే లేదు.	౧౬౦౬
,,	'సూ-రా-ని'ఘంటువులోని "నిలువరము+ఇంచు" "నిలువరించు" తప్పు.	౧౬౦౭
330	ప్రేరణముపైని ప్రేరణము నియమములు.	౧౬౦౮
330 I	ప్రేరణించుకు-మీఁదఁ బ్రేరణించుకు- నిల్వదు.	౧౬౦౯
330	ఇత్వంబుగాని 'ఎ'త్వంబుగాని కుఁదుచో నపదాదిస్థమగు 'ఇ'త్వమునకు 'ఉత్వము' గల్గును.	౧౬౦౯
330	ఇంచుగాదుల 'చ'కారమునకు 'ప'త్వము.	౧౬౧౦
,,	కవిశిరోభూషణమందలి ప్రమాదములు. (రఱింపు చున్నాఁడు.)	౧౬౧౧
,,	శతృర్థక 'చు'వర్ణక పరకత్వమునందలి 'ప'త్వ మర్వాచీనము.	౧౬౧౨
,,	నేఁటిముద్రణసంస్కర్తల ప్రామాదిక సంస్కరణము(అర్వాచీన పత్వమును బ్రాచీనగ్రంథములఁ జొన్పిరి.)	౧౬౧3
330 I	ప్రేరణించుక్ పరకత్వమునందలి 'ప'త్వము. (రఱింపించు.)	౧౬౧౪
,,	'మెప్పించు'లోని 'ప'త్వమునకుఁ బ్రాచీనప్రాసప్రయోగము లభింపలేదు.	౧౬౧౪
,,	బాలవ్యాకృతిలోని ముత్సంజ్ఞ.	౧౬౧౫
330 II	పత్వ పాఱీకత. వత్వ నిత్యత.	౧౬౧౬
,,	పత్వ వత్వముల ప్రయోగములు.	౧౬౧౭
,,	ద్విరుక్త చకార 'ప'త్వము.	౧౬౧౮
,,	విడు థాతుప్రేరణరూపము 'విపుచు.'	౧౬౧౯
,,	విఱుచు = విఱుపన్. విడుచు-విడుపన్.	౧౬౨౦
,,	"కాల్పన్-అద్రువన్ - ఎదురుపన్-విద్రుపన్ - మున్నగు రూపముల విమర్శము.	౧౬౨౧
330 III	ఖండబిందువుమీఁది సిద్ధచకారమునకు 'ప'త్వము ప్రాయికము.	౧౬౨౧
,,	'తోఁచు' థాతువు నిర్బింపక మునెడి 'శరణ్య' కర్తగారి వ్రాత ప్రామాదికము.	౧౬౨౨

విషయసంఖ్య.		పుట.
33౨	'రఱింతురు' మున్నగు వానిలోని 'ర'కారాదేశము.	౧౬౨౨
,,	'గెలుతురు' మున్నగుచోట్ల బిందుపరము కాకున్నను 'కా' దేశము గల్గును. ధాతువులోని 'చు' లోపించునపుడే 'కా' దేశము గల్గును. (చంపుతురు కానేరదు) ప్రాచీనకాలమున 'కా' దేశము నిత్యము.	౧౬౨3
33౨ I	'ఆకర్ణింపుదురు' బాలవ్యాకరణము సాధించుచున్నది. బాలవ్యాకృతిలోని 'కా' దేశవిధి.	౧౬౨౪
,,	'ఆకర్ణింపుదురు' అనురీతి పత్వమును 'కా' దేశాభావమును నర్వాచీనములు. భారతమునందలి 'పూఢింపుదుము' అనుపాఠము ప్రక్షిప్తము.	౧౬౨౫-౧౬౨౬-౧౬౨౭
,,	'చేతురు-కోతురు' మొదలగునవి ప్రాచీనరూపములు కావు. ఇట్టి వానిని దిక్కున ప్రయోగించెనా?	౧౬౨౮-౧౬౨౯
,,	'చేతురు' మున్నగు వాని యర్వాచీనత్వవి ప్రయోగములు.	౧౬౩౦
,,	పెద్దిరాజు-తిమ్మకవియు నంగీకరించిన యపశబ్దములు.	౧౬౩౧
333	అగు-వచ్చు చొచ్చు చూచులకు వరుసగా కా-రా-చొరు-చూడులు ముత్వరకత్వమున నగు.	౧౬౩౧
,,	'కమ్ము' మొదలగు కాద్యాదేశముల ప్రక్రియోదాహృతులు.	౧౬౩౨
,,	శ్రీకృష్ణభారతములోని చొరి-చొఱతిని-తప్పులు.	౧౬33
33౪	ఇచ్చునకు-'ఈ' యగును. 'ఈయ - ఇయ్య' అనువాని విమర్శము.	౧౬3౪
,,	'ఇవ్వక' అను దాని విమర్శము.	౧౬3౫
,,	కోశములలోని 'కానీ' శబ్ద మవ్యయము	౧౬3౬
33౫	తెచ్చునకు 'తే-తేరు' లగును.	౧౬3౭
33౬	'చావు-చా. నోవు-నో' చచ్చు నొచ్చుల కగును.	౧౬3౮
33౭	కమ్ము-అగుము. నాఁడు-అనఁడు. కనఁడు-కానఁడు.	౧౬3౯
,,	ఈ బాలవ్యాకరణసూత్రము హారికారికాకర్తృకర్థము కాలేదు, తప్పగ గీర్వాణించెను.	౧౬3౯
,,	హారికారికాపద్యమునఁ గల్గు ననిష్టరూపములు.	౧౬౪౦
,,	'అగు-అను-కను' అనువాని ము జ్జీ త్వరక రూపములు.	౧౬౪౧

విషయసంఖ్య.		పుట.
33ఎ	వేచిన=నేరిచిన. నేచి=నేరిచి ప్రయోగములు.	౧౬౪౨
33ఘ	పోదురు = పోవుదురు, పోవుము = పొమ్ము, పొదము = పదము. మొ.	౧౬౪3
,,	"పొమ్ము" అనుదానికి 'పదము' పర్యాయము కాదు.	౧౬౪3
,,	పోదండు=పోవుదండు-చూతండు. మొ.	౧౬౪౪
,,	(పోయితివి) 'పోతివి' ఇట్టివి యర్వాచీనకవి సమ్మతములు.	౧౬౪౪
,,	అనుజ్ఞాపనోదాహృత బసవపురాణ ప్రయోగము పొర పాటు. కవి ప్రయుక్తము కాదు.	౧౬౪౫
3౪౦	'అవు-పోవు'ల కడవ్రాయి లోపించుట (అయి-పోయి.)	౧౬౪౫
3౪౧	గెలువుము = గెలుము. పిలువన్ = పిలన్-మఱివకుము = మఱకుము. చావనేసెన్ = చానేసెన్.	౧౬౪౬-౧౬౪౭
3౪౧ I	బాలవ్యాకరణములోని యంత్యవర్ణలోపవిధి. లేవ నెత్తన్ = లేనెత్తన్.	౧౬౪౮
,,	'తలఁడు' తలఁచు ధాతురూపము కాదు.	౧౬౪౯
,,	తలఁగు ధాతురూపములు. తలము-తలఁడు.	౧౬౫౦
3౪౨	ముద్ధిన్నపరకర్తృకమందును 'కా' దేశాదులు వచ్చును.	౧౬౫౧-౧౬౫౨
3౪3	వాయి రవుర్వ్యక్రతమూవితి సూత్రవ్యాఖ్య. ప్రయోగములు.	౧౬౫3
3౪3 I	దీనిని సూరి వివరించిన వివరణము.	౧౬౫౫
3౪౪	కలుగునకు 'కల' అస్తీత్యర్థమున నాదేశమగు.	౧౬౫౫
,,	ప్రాప్త్యర్థక 'కలుగు' ధాతునకును 'కలా' దేశము.	౧౬౫౬
,,	'కలసు-కలము-కలవు' నన్నయ వాడఁడు.	౧౬౫౭
,,	ప్రాప్తమున 'కలుగు' ధాతునకు 'ఎడ్యెడులు' లేవనరాదు.	౧౬౫౮
3౪౫	కలుగు ధాతువునకు వ్యతిరేకమున 'లే' అగుట.	౧౬౫౯
3౪౬	వలచునకు 'ఒల్ల' వ్యతిరేకమునం దగుట.	౧౬౬౦
,,	"వల-వల్ల, సంవరణే" అను సంస్కృతధాతువు దీనికిఁ బ్రకృతి-'బా-గు-ప్ర' వ్యాఖ్యాత-'ఒల్లఁబాటు' కర్తార్థక మనరాదు. 'వలవదు=వలదు' అకర్తృకము.	౧౬౬౧-౧౬౬౨
3౪౭	అర్థవిశేషఘటక క్రియలు-'భూగమి' ప్రభృతులు.	౧౬౬3-౧౬౬౪
,,	కొన్ని జంటశబ్దముల వివరణము.	౧౬౬౫

విషయసంఖ్య.		పుట.
౩౪౭	రూఢ్యా ద్యర్థవిశేషముల వివరణము. అన్వయము గమ్యము నగును. ఉక్తార్థ పునఃప్రయోగము:— చేసినఁ జేయుఁ-వచ్చిన రానీ. మొ.	౧౬౬౬-౧౬౬౭
౩౪౭ I	పై యాథర్వణవిషయముల సూరి వివరణము.	౧౬౬౭
౩౪౭ II	ప్రౌఢవ్యాకర్త వివరించిన యాథర్వణ విషయములు.	౧౬౬౮
౩౪౭ III	ప్రౌఢవ్యాకర్త వివరించిన యాథర్వణ విషయములు.	౧౬౬౯
౩౪౭ IV	బాలవ్యాకర్త వివరించిన యాథర్వణ విషయములు.	౧౬౬౯
,,	'తోఁచు' ధాతువు నిర్బిందుక మను శరణ్యాకర్త యాశయము సరికాదు.	౧౬౭౦-౧౬౭౧
,,	'తెంచు' ధాత్వనుప్రయోగమున గత్యర్థక మాగమనార్థక మగును.	౧౬౭౨
,,	అనుప్రయుక్త 'తెంచు' ధాతురూపములు.	౧౬౭౩
౩౪౭ V	లజికి లిడం తాను ధాత్వనుప్రయోగము - లాడం తాను ధాత్వనుప్రయోగమును గలదు.	౧౬౭౪-౧౬౭౫
౩౪౭ VI	నుజ్యం తాను ధాతురూ (కన్-కాన్) పానుప్రయోగము.	౧౬౭౫
,,	'కాన్-కన్' శబ్దానుప్రయోగ విమర్శనము.	౧౬౭౬
,,	క్రియావిశేషణము, ప్రథమాంతమును గావచ్చును.	౧౬౭౭
,,	'కాన్-కన్' శబ్దానుప్రయోగ విశేషములు.	౧౬౭౮-మొ-౧౬౮౨
౩౪౭ VII	'ఉన్న-కల-న' వర్ణకములవిూఁది తచ్ఛబ్ద వకార లోపము.	౧౬౮౨
౩౪౭ VIII	వలయాద్యాకియలకుఁ గర్తయను భావంబున 'నుజీ' యగును.	౧౬౮౨
౩౪౮	శబ్దపల్లవములు. (నన్నయాథర్వణీయము).	౧౬౮౨
,,	కవిజనమండనము గాణపత్యవివరణము వివరించిన యప మార్గము.	౧౬౮౩-౧౬౮౪
,,	కవిజనమండన టీకానుకారి సూరి శబ్దపల్లవ లక్షణము.	౧౬౮౫
,,	శబ్దపల్లవ విషయమున సూర్యాదుల మత వైవిధ్యము.	౧౬౮౬
,,	అథర్వణ శబ్దపల్లవ లక్షణ వివరణము. ప్రయోగములు.	౧౬౮౭-౧౬౮౮
,,	శబ్దపల్లవములందలి గసడదవాదేశాభావము.	౧౬౮౯

విషయసంఖ్య.		పుట.
3౮౨ I	సూరిగారి శబ్దపల్లవ లక్షణము.	౧౬౯౦
,,	"బా-గు-ప్ర" వ్యాఖ్య మున్నగువానిలోని యపవ్యాఖ్యలు.	౧౬౯౧
,,	శబ్దపల్లవమున నర్థవైలక్షణ్య ముండ నక్క ఱలేదు.	౧౬౯౩
,,	బాలవ్యాకరణములోని శబ్దపల్లవోదాహృతుల వివరణము.	౧౬౯3-౧౬౯౮
,,	'ఏరుపడు' అనుదాని విమర్శము.	౧౬౯౫
,,	సూరిగారి శబ్దపల్లవోదాహృతుల వివరణము.	౧౬౯౬
,,	ప్రౌఢవ్యాకర్త చెప్పిన శబ్దపల్లవక్రియలు-ద్వ్యవయవ క్రియలు.	౧౬౯౭
3౮౯	చేదర్థయోగమున లృట్టునకు లిట్టగును.	౧౬౯౭
3౫౦	ఆత్మార్థాభిహిత క్రియా లింగవచనములు.	౧౬౯౮
,,	గాణపత వివరణసూత్రము సరికాదు.	౧౬౯౯
,,	ఆత్మార్థాభిహిత క్రియా ప్రయోగములు.	౧౭౦౦
3౫౧	అగతికంబులగు భ్వాదుల కిందుఁ బ్రయోగంబు లేదు.	౧౭౦౧
3౫౨	వలయ్యాది క్రియల కర్తయగు ధాతువు నుజ్యంత మగును.	౧౭౦౧
3౫3	అప్రేరణకర్త ప్రేరణంబునఁ గర్మంబగును.	౧౭౦౧
,,	అనభిహితకర్త కొకానొకచో షష్ఠి యగును.	౧౭౦౧
,,	స్వరూప ప్రేరణాద్యర్థ విశేష రూపోదాహృతులు.	౧౭౦౨
,,	పునఃప్రేరణమందలి రూపవిశేషములు.	౧౭౦3-౧౭౦౪

కృదంతపరిచ్ఛేదము.

3౫౪	నన్నయాథర్వణీయమునఁ గృత్తులు విస్తరింపఁబడలేదు.	౧౭౦౫
3౫౫	తెల్గునఁ గృత్తులు శిష్టప్రయోగైకవేద్యములు.	౧౭౦౬
,,	సంస్కృతవ్యాకర్తలును గృత్తులసంతము లనియె చెప్పిరి.	౧౭౦౭
3౫౫ I	ఇంచుగాదులందుఁ గృత్సంజ్ఞ యతివ్యాప్తమా ?	౧౭౦౮
,,	లోకవ్యవహారస్థ కృత్తులెల్ల సాధువులు కావు.	౧౭౦౯
,,	సూరి యుదాహరించిన భావాద్యర్థముల వివరణము.	౧౭౧౦
3౫౬	కృద్యోగమునఁ గల్గు ధాత్వంతవర్ణలోపము.	౧౭౧౧
3౫౭	'క' వర్ణకం బలుగ్వాదుల కగు.	౧౭౧౩
,,	'అలుక' మున్నగు సుదాహృతుల వివరణము.	౧౭౧3

విషయసంఖ్య.		పుట.
3౫౭	కృత్తులకెల్లఁ బ్రయోగములు కోశములం గనఁదగును.	౧౭౧౪
3౫౮	'ఇమి' వర్ణకంబు కలుగ్వాదుల కగును.	౧౭౧౫
,,	'వ్రేఱ్ఱు' కాదు-వేల్చు. 'కలిమి' కలియుధాతుజము కాదు.	౧౭౧౬
,,	బడిమి=దిగఁదుడుచు. 'ఓడ్డిమి' శబ్దమును 'సూ రా-ని' విడిచెను.	౧౭౧౭
3౫౯	తఱ్ వర్ణకంబు చేయ్వాదుల కగును.	౧౭౧౭
,,	'తఱ్' వర్ణకము 'ట' ప్రత్యయమువంటిది కాదు.	౧౭౧౮
,,	'బా-గు-ప్ర' 'గీత' అనునది 'వ్రేత' వంటిది కాదా?	౧౭౧౯
3౬౦	'కువ' వర్ణకం బడంగ్వాదుల కగు.	౧౭౧౯
,,	'బా-గు-ప్ర', 'లోకువ' శబ్దము విశేషణ మనరాదు.	౧౭౨౦
3౬౧	'ట' వర్ణకం బొడ్వాదుల కగు.	౧౭౨౦
,,	క్రియాప్రకరణ ట ప్రత్యయమున కీ 'ట' వర్ణకము భిన్నము.	౧౭౨౧
,,	ఇట 'బా-సా-వే' వ్రాత యపరిశీలన మూలకము.	౧౭౨౨
3౬౨	'టు' వర్ణకంబు పడ్వాదుల కగును. ఇచటను 'బా-సా-వే' వ్యాఖ్య కేవలము పొరపాటు.	౧౭౨3
3౬3	ప వర్ణకంబు తిరియ్వాదుల కగు.	౧౭౨౪
,,	కలయు ధాతువు సూరిగారికి స్ఫురింపలేదా?	౧౭౨౪
,,	'తిరిపము=భిక్షకుఁడు' అను విశేషణార్థము సరికాదు.	౧౭౨౫
3౬౪	'ఆవులించు' మున్నగువానికి 'త' వర్ణకంబగు.	౧౭౨౬
,,	'త' వర్ణకము 'ఇంచు' మొఁదనేకాక, 'కలఁచు' మున్నగు చోట్ల సఖండములమొఁదను నిల్చును.	౧౭౨౬
,,	'మడఁత' నిర్బిందుకమునెడి 'శ-ర' సరికాదు.	౧౭౨౭
3౬౫	'మాయు' మున్నగువానికి 'పు' వర్ణక మగును.	౧౭౨౮
,,	'మెచ్చు' మున్నగుచోట్ల ద్విరుక్తము 'ప్ప' అగును.	౧౭౨౮
,,	'రఱింపు' మొదలగు 'ఇంప్వం' తములు కేచిన్మతము లని యథర్వణుఁడు వచించెను.	౧౭౨౯
3౬౬	'అంజు' ప్రభృతులకు 'ఇక' ప్రత్యయ మగును.	౧౭3౦
3౬౭	అప్వాదులకు 'ఏక' యగును.	౧౭3౧

విషయసంఖ్య.		పుట.
౩౬౭	'ఆప్పన' మున్నగునవి 'అర్పణా'ది శబ్దభవము లనుట యుక్తము.	౧౭౩౧
,,	'నజీ' జీత్తుగాన 'అ' త్వమును-ము త్వఫలములును నగును.	౧౭౩౨
౩౬౮	'బడి' యేల్వాదుల కగును. ఇది సహజ సరళాదికము.	౧౭౩౩
,,	'బడి' వర్ణకమునకు భారతప్రయోగము లభింపలేదు.	౧౭౩౪
౩౬౯	'గడ' చేర్వాదుల కగును.	౧౭౩౫
౩౭౦	'ఖికి' కోర్వాదుల కగును.	౧౭౩౫
౩౭౧	వు వర్ణకంబు మన్వాదుల కగును. 'చచ్చు-చావు' అనుచో 'చ్చు' లోపించుటచేత నాద్యక్షర దీర్ఘమయ్యెను.	౧౭౩౬
౩౭౨	'అ' వర్ణకంబు గీఱ్వాదుల కగును.	౧౭౩౭
౩౭౩	'ఆక' వర్ణకంబు మాఱ్వాదుల కగును.	౧౭౩౯
౩౭౪	ఆఱ్వాదులకు 'డు' వర్ణకం బగు.	౧౭౪౦
౩౭౫	అడుగ్వాదులకు 'ఉ' వర్ణకం బగును.	౧౭౪౨
౩౭౬	'వడి' మున్నగు కృత్ప్రత్యయములు.	౧౭౪౩
,,	'వడి-వి-అవు' అనుకృత్తుల యుదాహృతులు.	౧౭౪౪
,,	ప్రౌఢవ్యాకరణమునందలి కృత్ప్రత్యయములు.	౧౭౪౫
,,	ప్రౌఢవ్యాకరణము బాలవ్యాకరణమునకు శేషగ్రంథము.	౧౭౪౬
,,	గాణపతవివృతిలోఁ జూపఁబడిన కృత్తులు.	౧౭౪౭
,,	కృత్తులను సాకల్యముగ వచింప శక్యముకాదు.	౧౭౪౮

ప్రకీర్ణకపరిచ్ఛేదము.

౩౭౭	పదాద్యంబులు ఋ వర్ణంబులు 'ర-ఱ' తుల్యంబులు.	౧౭౪౯
౩౭౮	'నల్లేరు=నల్లెరు' మున్నగువాని ప్రాస్వవిధి.	౧౭౫౦
౩౭౯	డోలాభూమేఱ్యా ద్యర్ధర్వణ కారికా వ్యాఖ్య.	౧౭౫౨
,,	దీనిపై నప్పకవిచేసిన విమర్శనము సరికాదు.	౧౭౫౩
,,	పై యప్పకవి విమర్శమును సూరి యుపేక్షించెను.	౧౭౫౪
,,	తిమ్మకవి విమర్శము ప్రసక్తముకాదు.	౧౭౫౫
౩౮౦ I	'ఊయేల' మున్నగువాని వివరణము.	౧౭౫౬
,,	ఊయేలాదుల కవి ప్రయోగములు.	౧౭౫౭

విషయసంఖ్య.		పుట.
3౭౯ I	'ఆయి=అయ్యి' అనుదాని వివరణము.	౧౭౫౫
,,	"ఆయి=అయ్యి" మున్నగువాని కవిప్రయోగములు.	౧౭౫౯
3౮౦	వివిధములగు వర్ణలోపముల విధులు.	౧౭౬౦
,,	ఆరాటాదుల హ్రస్వోదాహృతులు.	౧౭౬౧-౧౭౬౩
3౮౧	ఓయూ౯దుల పదాదిదీర్ఘమునకు హ్రస్వము.	౧౭౬3-౧౭౬౮
3౮౨	ఏఁతాదులందలి దీర్ఘవిధి.	౧౭౬౫
,,	'ఏఁతము' శబ్దము నిర్బిందుకముకాదు.	౧౭౬౫
,,	అనునాసిక తమిళి ద్విత్వముల సామ్యము.	౧౭౬౬
3౮3	'ద=త' లయు, 'డ=ణ' లయు, 'డ=ద' లయు మార్పులు.	౧౭౬౭
,,	'క్వచి డ్డుస్తు' లేదా 'క్వచ్చి డ్డస్తు' అను సహోబల పండితీయ పాఠము సరికాదు.	౧౭౬౮-౧౭౬౯
,,	'ద=డ' లయు 'డ=ణ' లయు మార్పులు.	౧౭౭౦
3౮౪	అడంగ్వాదుల 'డా' కు 'ణ' కారాదేశము.	౧౭౭౧
,,	జూదాదుల 'దా' కు 'ఙ' కారాదేశము.	౧౭౭౧
,,	దకారమునకుఁ బాఠీక 'డ' కారాదేశము.	౧౭౭౩
,,	'ద=డ' లయు 'ద=జ' లయు మార్పులు.	౧౭౭3
,,	బాలవ్యాకరణ గ్రంథాంత మంగళము.	౧౭౭౪

ప్ర కీ ర్ణ క ప రి చ్ఛే ద శే ష ము.

3౮౫	సాహిత్యదర్పణమందలి వాక్యలక్షణము. ప్రౌఢవ్యాకరణానుకరణము.	౧౭౭౫
,,	వాచక - లక్షక - వ్యంజక - వాచ్య - లక్ష్య వ్యంగ్యములయు సభిధా లక్షణా వ్యంజనలయు వివరణము.	౧౭౭౬
3౮౬	ఉద్దేశ్య విధేయ వివరణము. సమీపక ర్తయొక్క లింగవచనములు క్రియ కగును.	౧౭౭౭
3౮౭	పదత్వమును బొందని ప్రకృతికిఁ బ్రయోగములేదు. వాక్యగతశబ్దము లన్వయయోగ్యమగు వరుసతో నుండవలయును. ఇందలి విశేష విధులు.	౧౭౭౮
3౮౮	కావ్యాదరోక్తములగు శ్లేషాది గుణరూప వాక్యలక్షణ విశేషములు.	౧౭౭౮-౧౭౭౯

విషయసంఖ్య.		పుట.
3౮౮	కాంతి - సమాధి గుణముల వివరణము.	౧౭౮౦
3౮౯	ఆశ్ధదీప్తి పునరుక్తపుష్టార్థాదులు కొన్నియెడల దుష్టములు కావు. పండిత కవీంద్ర చేతస్సుఖావహమగు పునరుక్తి దుష్టము కాదు.	౧౭౮౧
,,	'వూవులు వూచెన్' మున్నగుచోట్లఁ బునరుక్తి దుష్టము కాదు.	౧౭౮౧
,,	దార్ఢ్య ప్రదర్శన పునరుక్తియు దుష్టము కాదు.	౧౭౮౩
3౯౦	శ్లేషస్థలములందు సఖం డాఖండ శబ్ద మేళనము దుష్టము కాదు. అర్థభేదక స్వర మేళనమును దుష్టము కాదు.	౧౭౮3
3౯౦ I	'కాదుదారె' మున్నగు ప్రయోగవిశేషములు. అందలి లోపాదేశాదులు.	౧౭౮3
3౯౦ I	ప్రౌఢవ్యాకరణోక్తములగు స్వయ మర్థకాదుల వివరణము.	౧౭౮౪
3౯౦ II	'అ-ఎ-వీ' అను నవధారణార్థక శబ్దములు.	౧౭౮౪
,,	పేరు శబ్దము వైపుల్యవాచకము.	౧౭౮౫
,,	'సహితము - సయితము' మొ. శబ్దముల ప్రయోగ నియమము.	౧౭౮౫
,,	లక్షక శబ్ద ప్రయోగము. (చాలు పడి వేలు)	౧౭౮౫
3౯౦ III	సాదృశ్యవాచక ముత్కర్షవాచియు నగును. (కమలజు నట్టిండు).	౧౭౮౬
3౯౦ IV	సంస్కృతానుకారి శబ్దకల్పనము. (వాగ్దేవి=మూటల తొగ కంటి).	౧౭౮౬
,,	స్వతంత్రశబ్దకల్పనము. (ఇంచు విల్తుఁడు) ఇతఁ డన్వాఁడు. తుంటవిలుకాఁడు. మొ.	౧౭౮౬
,,	లోకోక్తులయుఁ జుల్కని శబ్దములయుఁ బ్రయోగము ల సాధుత్వము.	౧౭౮౭
3౯౧	(నీ వెట్టే బంగారు గాను. కొళ్ళు - బుగ్గలు - మొ). అర్థ విశేషఘటక శబ్దప్రయోగము. (చూ. 3౮౭ వి.)	౧౭౮౮
3౯౨	సంక్షేపార్థక వాక్యములు. (మిసమూహము) (చూ. 3౧3 విష.)	౧౭౮౮

విషయసంఖ్య.		పుట.
3౯3	అవధారణార్థ కావ్యయ పునరుక్తి.	౧౭౮౮
,,	'ర' శబ్దప్రయోగ విశేషము. (సత్యము సుస్థిర.)	౧౭౮౮
3౯౪	'కాన్-కన్' శబ్దములు పెక్కిటి కొక్కటి నిచ్చినను జాలును. మఱికొన్నిశబ్దములకును నిట్టివిధి కలదు.	౧౭౮౯
3౯౫	అయి మున్నగు 'అగు' ధాతురూపములకు 'ఱగు' మున్నగు నర్థముల ప్రయోగములు.	౧౭౮౯
3౯౬	కృత్రర్థక 'చు' వర్ణక ప్రయోగమున సంస్కృతాను సరణము.	౧౭౮౯
3౯౭	వ్యస్తరూపక వాక్యమందలి విశేషణముల ప్రయోగము లోని వింతపద్ధతులు.	౧౭౯౦
3౯౮	మణిప్రవాళరీతిగల తెల్గువాక్యము గలదా యను విమర్శము. అహోబలుని యపవ్యాఖ్య.	౧౭౯౦
3౯౯	కొన్ని వింతలగు వాక్యముల ప్రయోగములు.	౧౭౯౧-౧౭౯౩
౪౦౦	యత్తచ్ఛబ్దాన్వయ వాక్యవిశేషములు.	౧౭౯3-౧౭౯౪
,,	గురుదేవతానుస్కారము.	౧౭౯౫



ఆంధ్ర
వ్యాకరణసంహితా సర్వస్వము
కారకపరిచ్ఛేదము.

సర్వవిభక్తిస్సంస్కృతతుల్యా. (ఆం. చిం. హాలం. ౧౫ కారి. అహో. ౪౩ పుట)

ప్రాతిపదికార్థ లిఙ్గ పరిమాణ వచనమాత్రే ప్రథమా. (౨-3-౪౬) నియతోపస్థితికః ప్రాతిపదికార్థః (సి. కౌ. కారక. ౫3౨ సూ.)

నన్నయ భర్వణీయము. ౨3౪ విషయము.

ల్యర్థసంబుద్ధ్యుక్తార్థే ప్రీ. (వృత్తి) లేః ప్రాతిపదిక స్యార్థే, సంబోధనే, తైక్యైః = ప్రత్యయైరుక్తార్థే, కేసతిచ. ప్రీ = ప్రథమా స్యాత్. కృష్ణః - శ్రీః - జ్ఞానమ్ - హేవిష్ణో - సర్వో ఒర్ష్యో జీవనః పాతా దానీయః ప్రభవో లయః. (ముగ్ధ. వ్యా. కారక. ౨౮౦ సూ.)

కల్పతరువు. ౨3౪ విషః—సర్వవిభక్తిః = సకుస్తకుగు విభక్తియు, సంస్కృత తుల్యా = సంస్కృతవ్యాకరణోక్తరీతిని తెలుఁగునందును నగును. ఇట్లు భట్టారకుఁడు సంక్షేపించిచెప్పుటచేత నీప్రకరణమున సంస్కృతవ్యాకరణములలోఁ జెప్పఁబడిన విభక్త్యర్థబోధకసూత్రములు మూలముగాఁ జూపఁబడుచున్నవి. తఱుచుగాఁ బాణినీయసూత్రము లుదాహరింపఁబడును, సుబోధములగు ముగ్ధబోధ సూత్రములును నచ్చటచ్చట జూపఁబడును.

తత్సమాచ్ఛికపరిచ్ఛేదములలో సుబ్విభక్త్యంతరూపములు సాధింపఁబడెను. ఇందు విభక్త్యర్థములు వివరింపఁ బడుచున్నవి. "క్రియాజనకం కారకమ్. కరోతి క్రియాం నిర్వర్తయతీతి ఖాప్యే వ్యుత్పత్తిదర్శనాత్" (సి. కౌ. ౫3౨ సూ. వ్యాఖ్య.

బాలము.) అనురీతిని క్రియాజనక మనఁగాఁ క్రియాకాంక్షను గలిగించునది కారక మనఁబడును. 'దేనదత్తుఁడు' అనినపిదప వాక్యమున వచ్చెను మున్నగు నేదేని క్రియ యాకాంక్షితముకాకతీరదు గాన నది కారక మనిపించుకొనును. "కర్మ కరణ కర్తృ సంప్రదానాపాదానాధికరణానా మేకతమత్వం కారకత్వో మితియావత్ - క్రియా నిమిత్తం కారకం లోకసిద్ధమితి దుర్గసింహాః - చైత్రస్యేత్యాదౌ ధనాదికమే వాకాంక్షితంస్యా న్నతు గచ్ఛేత్యాదికమ్. తేన సంబన్ధస్య క్రియానిమిత్తత్వా భావా న్నకారకత్వమ్. ఏవం లిఙ్గార్థసంబోధనయో రపీతి." (దుర్గా. వ్యా. ముగ్ధ. వ్యా. కార. 3౧౬ సూ. వ్యాఖ్య.) అనుచొప్పునఁ గ్రియానిమిత్తములగు కర్మ కరణ కర్తృప్రభృతు లాతీటిలో నన్యతమము కారకమనిపించుకొనును. 'చైత్రుని యొక్క' అని ప్రయోగించినవెంటనే వాక్యమున 'ధనము - గుణము' మున్నగు నవియె యాకాంక్షితములగునుగాని క్రియ యాకాంక్షితము కానేరదు. కావున సంబంధార్థము (శేషషష్ఠి) కారకము కానేరదు. అట్లె వాక్యగతమునుకాని లింగార్థ మనఁగాఁ బ్రాతిపదికార్థమగు ప్రథమయు నిరాకాంక్షమగు సంబోధనమును గారక విభక్తులు కానేరవు. ఇంక 'ఉక్తార్థప్రథము' మాత్రమె కారకవిభక్తి యనిపించు కొనును.

"నను కృష్ణఇత్యత్ర క్రియారహితం వాక్యం నాస్తీతిన్యాయాత్ భవత్యాది క్రియాథ్యాహారేణైవ ఉక్తార్థత్వాత్ ప్రథమాప్రాప్తా లిఙ్గార్థ (ప్రాతిపదికార్థ) గ్రహణం కథమితిచేత్, సత్యమ్. యత్ర అసమాపక క్రియాపదం కర్త్రాదిపదయుక్తం తత్రైవ తన్న్యాయాత్ భవత్యాదిక్రియాథ్యాహారః. యత్రతు కేవలో రూఢ శబ్దః ప్రయుజ్యతే తత్ర వాక్యత్వాభావాత్ తన్న్యాయస్యావసరో నాస్తి." (ముగ్ధ. తృం సూ. దుర్గా. వ్యాఖ్య.) అనుచొప్పున వాక్యేతరస్థలములం దనఁగాఁ గోళాదులందుఁ బ్రయుక్తమగు ప్రథమ ప్రాతిపదికార్థమాత్ర మెకాని "ఉక్తార్థము" కానేరదుగాన నది కారకవిభక్తికానేరదు. అస్తి భవత్యా ద్యధ్యాహారమున నట్టిదియు వాక్యగతమై యుక్తార్థప్రథమ కానోపు ననరాదు. అసమాపక క్రియాది ప్రయోగముచే వాక్య మసమాప్తమై నిల్చిపోయినపుడుమాత్ర మె "అస్తి - భవత్యాద్యధ్యాహారము" కల్గుట శాస్త్రసిద్ధము.

ప్రాతిపదికార్థేత్యాదిః—ప్రాతిపదికార్థ = ప్రాతిపదికార్థ మాత్రమందును, లిఙ్గ = లిఙ్గమాత్రాధిక్యమందును, పరిమాణ = పరిమాణమాత్రమందును, వచన మాత్రే = సంఖ్యామాత్రమందును, ప్రథమా = ప్రథమావిభక్తి యగును. నియతోపస్థితికః = నియతమగు నుపస్థితిగలది, ప్రాతిపదికార్థః = ప్రాతిపదికార్థ మనిపించు

కొనును. "యస్మిన్ ప్రాతిపదికే ఉచ్చారితే యస్యార్థస్య నియమే నోపస్థితిః స తదర్థ ఇత్యర్థః" (సి. కౌ. ౫౩౨ సూ. బాలమ. వ్యాఖ్య.) ఏ ప్రాతిపదిక ముచ్చరింపబడు నప్పటి కేయర్థము నియతముగా స్ఫురించునో యదియె యా ప్రాతిపదిక మున కర్థమని తాత్పర్యము. "ప్రవృత్తినిమిత్తం వ్యక్తిశ్చేతి ద్వికం ప్రాతిపదికార్థః; ప్రవృత్తినిమిత్తం - వ్యక్తిః - లిఙ్గంచేతి త్రికం ప్రాతిపదికార్థః; ప్రవృత్తినిమిత్తం - వ్యక్తిః - లిఙ్గం - సంఖ్యాచేతి చతుష్కం ప్రాతిపదికార్థః; ప్రవృత్తినిమిత్తం - వ్యక్తిః - లిఙ్గం - సంఖ్యా - కారకంచేతి పఞ్చకం ప్రాతిపదికార్థః. ఇత్యేతే పఞ్చాః 'సరూపాణామేకశేష ఏకవిభక్తౌ' 'స్త్రియామ్' ఇత్యాదిసూత్రేషు భాష్యే స్థితాః" (సి. కౌ. ౫౩౨ సూ. బాలమ. వ్యా.) ప్రవృత్తినిమిత్త మ్మనఁగా జాతి. 'ఘట' అను ప్రాతిపదికమునకు 'ఘటత్వ' రూపజాతియె యర్థ మనునది యొకపక్షము, ఘటత్వజాతియు దానికాశ్రయమగు ఘటవ్యక్తియుఁ బ్రాతిపదికార్థము లనునది మఱియొకపక్షము. ఘటత్వజాతియు ఘటవ్యక్తియు దానిపులింగమును బ్రాతిపదికార్థము లనునది మఱొకపక్షము. సంఖ్యయనఁగా వచనము, కారకమ్మనఁగాఁ కర్తృకరణాదికము. కాన వచనమును గల్పిన యర్థచతుష్కమును బ్రాతిపదికార్థమనునది యింకొకపక్షము. కారకమును గలిపిన యర్థపంచకమును బ్రాతిపదికార్థమె యనునది యైదవపక్షము. ఈయైదుపక్షములును మహాభాష్య సమ్మతములె యగుటచేఁ బ్రమితములె యనఁదగును. ఈపందర్భమున నేపక్షము నాశ్రయించినను నట్టి ప్రాతిపదికార్థముల కచటి ప్రత్యయము ద్యోతకమగుననియుఁ దక్కినయర్థములకుఁ బ్రత్యయము వాచకమగుననియు నెఱుంగఁగను. అగ్ని యందుండు దహనశక్తి ప్రకటితమగుటకు శుష్కేంధనము సాధనమయినట్లె ప్రాతిపదికార్థములకుఁ బ్రత్యయము ద్యోతకమగుట విరుద్ధము కానేరదు. "తటః - తటీ - తట మిత్యాద్యనియతలిఙ్గేషు నియమేన కస్యాపి లిఙ్గస్యోపస్థిత్యభావాత్ ప్రాతిపదికార్థశబ్దేనా ఽగ్రహణాత్ పృథక్ లిఙ్గగ్రహణ మావశ్యక మితిభావః" (సి. కౌ. ౫౩౨ సూ. బాలమ. వ్యా.) అనుచోప్పున ననియతలింగశబ్దములకు లింగము ప్రాతిపదికార్థము కానేరదుగానఁ బ్రత్యయార్థమే యని యొన్ననగును. పయిపక్షములలోఁ బరిమాణసామాన్యప్రతీతి లేకుండుటచేఁ బరిమాణమాత్రమునఁ బ్రథమయగుననునదియు నావశ్యక మనిభావము. "ద్రోణో వ్రీహిః" అని పరిమాణోదాహృతి. (విస్తరI.). "అనియతలిఙ్గాస్తు తటాదిశబ్దాః లిఙ్గమాత్రాధిక్య స్యోదాహర

విస్తర I ౫౩౨ విషఁ:—ద్రోణ మనఁగాఁ గుంచమువంటి పరిమాణము. ధాన్యరాశి యనియర్థము. "జాలసూర్యమరీచిస్థం । త్రసరేణు రితి స్మృతమ్ । తే

ణమ్. తత్ర లిఙ్గానా మనియతోపస్థితికతయా ప్రాతిపదికా ర్థానన్తర్భావాత్" (సి. కౌ. ౫౩౧ బాలమ. వ్యా.). ముగ్ధబోధవ్యాకరణకర్తయగు వోపదేవుఁడు ప్రాతిపదికార్థ సంబు ద్ధుక్తార్థములందుఁ బ్రథమయగునని యీక్రిందిరీతిని సూత్రం చెను. లఙ్ర్థేత్యాదిః—లఙ్ = ప్రాతిపదికార్థమందును, సంబుద్ధి = సంబోధన మందును, ఉక్తార్థే = తిఙాదిప్రత్యయముల చే నుక్తమగు నర్థమందును, ప్రీ = ప్రథమ యగును. కేసతి = కారకమందే యుక్తార్థమునఁ బ్రథరువచ్చును. కృష్ణః = కృష్ణుఁడు. శ్రీః = లక్ష్మి. జ్ఞానమ్ = జ్ఞానము. అనునవి ప్రాతిపదికార్థమున వచ్చుప్రథము కుదాహృతులు. 'కృష్ణః' అనునపుడు - 'కృష్ణత్వము - తదాశ్రయకృష్ణవ్యక్తి - పుంస్త్వము - 'ఏకత్వసంఖ్య' అనునవి ప్రాతిపదికార్థములు. ఇట్లె యంతటను నెఱుంగునది. హేవిష్ణో = ఓవిష్ణువా. ఇది సంబోధనప్రథమోదాహారణము. ప్రత్య యములచే (తిఙ్-కృత్తద్ధిత) నుక్తమగు నర్థమందుఁ బ్రథరువచ్చుట కుదాహృతులుఃసర్వో రోచ్యో జీవన ఇత్యాదిక ముదాహారణము. సర్వః = ఈశ్వరుఁడు, అర్చ్యః = అర్చింపఁదగినవాఁడు. జీవనః = జీవింపఁజేయువాఁడు. పాతా = రక్షించువాఁడు. దానీయః = భక్తితోఁ బత్రపుష్పఫలాదిక మీఁదగువాఁడు. ప్రభవః = ప్రపంచో త్పత్తికిఁ గారణమైనవాఁడు. లయః = ప్రపంచము తనయందె లయించువాఁడు. ఇట - "అర్చ్యతే అయమితి అర్చ్యః" అనువ్యుత్పత్తి (ఇతఁ డర్చింపఁబడు ననివ్యుత్పత్త్యర్థము) చొప్పున కర్మార్థమున ఘ్యణ్ ప్రత్యయము వచ్చినది. ఇట 'సర్వః' అనునది కర్మము. ఇట్టియెడల ("సర్వః శివఃఅర్చ్యః - అర్చ్యతేఽయమితికర్మణి ఘ్యణి... అత్రసర్వఇతికర్మోక్తమ్." ముగ్ధ. కార. ౩౮౦ సూ. దుర్గాదాసవ్యాఖ్య.) ద్వితీయ (సర్వమ్) రావలసియున్నది. అట్లయినను నచటి ఘ్యణ్ ప్రత్యయము కర్మార్థమును జెప్పుచుండుటచేఁ బునరుక్తముగ "ఉక్తార్థానా మప్రయోగః" అను న్యాయము చొప్పునఁ గర్మార్థకద్వితీయ మరల రానేరదు. అట్టియెడల "న కేవలా ప్రకృతిః ప్రయోక్తవ్యా, నాపి ప్రత్యయః" అనున్యాయము చొప్పునఁ గేవలప్రాతిపదికము వాక్యమునఁ బ్రయోజ్యము కామించేసి శబ్దసాధుత్వార్థముగఁ బ్రాతిపదికార్థప్రథ

ఽష్టౌ లిక్షాతు తా స్త్రిస్రో। రాజసర్షప ఉచ్యతే। గౌరస్తు తే త్రయ ష్షష్టే। యవో మధ్యస్తు తే త్రయః। కృష్ణలః షఞ్చతే మాష। స్తే సువర్ణస్తు షోడశ। పలం సువర్ణా శ్చత్వారః। పఞ్చ వాపి ప్రకీర్తితమ్। పలద్వయంతు ప్రసృతం। ద్విగుణం కుడబం మతమ్। చతుర్భిఃకుడవైఃప్రస్థః। ప్రస్థా శ్చత్వార ఆఢకఃఆఢకై స్తై శ్చతు ర్భిస్తు। ద్రోణ ఇత్యభిధీయతే। కుమ్భా ద్రోణద్వయం శూర్పః। ఖారీ ద్రోణాస్తు షోడశ ఇతిస్మరణాత్" (సి. కౌ. బాలమ. కార. ౫౩౨ సూ. వ్యా.)

మయి యనువాదముగ నిల్చెనని యొఱుంగునది. ఇట్లె యంతటను సమన్వయించునది. (విస్తర II) సంబోధనమునందును నుక్తార్థమునందును బ్రథమవచ్చునని పాణినీయులును వచించిరి.

"సంబోధనేచ. (అ-3-౪౭) ఇహ ప్రథమాస్యాత్ - హే రామ" (సి. కౌ. కార. ౫౩3 సూ.) "అనభిహితే (అ-3-౧) ఇత్యధికృత్య. 'కర్మణిద్వితీయా' (అ-3-అ) అనుక్తే కర్మణి ద్వితీయాస్యాత్ - హరిం భజ - అభిహితేతు కర్మణి 'ప్రాతిపదికార్థమాత్రే' ఇతి ప్రథమైవ. అభిధానంచ ప్రాయేణ తిఙ్కృత్తద్ధిత సమాసైః....." (సి. కౌ. ౫౩౬-౫౩౭ సూ.). (విస్తర III) సంబోధన మనఁగా నభిముఖీకరణము. "అన్యత్ర వ్యాపక్తస్య కార్యాన్తరే నియోజనార్థ మాభిముఖ్యవిధానం సంబుద్ధిః - హే వృక్ష - హే లతే - ఇత్యాదా వచేతనేతు

విస్తర II ౩౭౪ విషఁ:—"కర్తాదీనా ముక్తార్థత్వే 'ఉక్తార్థానా మప్రయోగ ఇతి న్యాయాత్ ద్వితీయాదీనా మప్రాప్తౌ లిఙ్గార్థ (ప్రాతిపదికార్థ) మాత్రత్వే ప్రథమైవ భవిష్యతి." (ముగ్ధ. ౨౦౦ సూ. దుర్గా. వ్యాఖ్య.). "విభక్తి రితోనువాదికా. శబ్దసాధుత్వార్థం ప్రయోజ్యా. 'న కేవలా ప్రకృతిః ప్రయోజ్యా-నాఽపి ప్రత్యయః' ఇతి. అనభిహితసూత్ర భాష్యసిద్ధాన్యా యాదితిభావః." (బాలమ. వ్యాఖ్య. ౫౩౨ సూ.). ఉక్తార్థతావిషయమునఁ బేటికావ్యాఖ్యాత "నామవాచక శబ్దార్థ ముక్తార్థ మగుటంజేసి" (అ౬౫ పు.) మున్నగురీతిని మిక్కిలి సంప్రదాయ విరుద్ధముగ వ్రాసెను. ఈక్రిందిగాణపతవివరణపంక్తు లుక్తార్థతా స్వరూపము నీక్రిందిరీతిని సంప్రదాయవిరుద్ధముగా వివరించుచున్నవి. "ఉక్తార్థము = క్రియా దులచేఁ జెప్పఁబడిన యర్థముగలది. అనఁగా నాకాంక్షయందు.....ఎవఁడు సంహరించెను? అని యాకాంక్షగలిగినపుడు (సంహరించెనను క్రియ) రామునిఁ జెప్పుచున్నది. కాన రామశబ్దముకన్నఁ బ్రథమావిభక్తిపచ్చినది. రామునిచే రావణుఁడు సంహరింపఁబడెను. ఇట ఎవఁడు సంహరింపఁబడియె? అను నాకాంక్షచే రావణుఁడు చెప్పఁబడెను. కాన రావణశబ్దముకన్నఁ బ్రథమవచ్చినది..... ఆదిచేఁగృత్తద్ధిత సమాసములు గ్రహింపఁబడు. కృత్:—రాముఁడేలిక, తద్ధిత:—వాఁడువగ కాఁడు, సమాస:—శివుఁడు ముక్కంటి"(గాణ కార. ౧౭౦ సూ. వివ.)

విస్తర III. ౩౭౪ విషఁ:—"తిఙ్-హరి సేవ్యతే. కృత్-లక్ష్మ్యా సేవితఃతద్ధిత-శతేనక్రీత శ్శత్యఃసమాస - ప్రాప్తఃఆనందో యస్య ప్రాప్తానందఃక్వచి న్నిపాతే నాభిధానమ్. యథా - 'విమృష్టోపి సంవర్ధ్య । స్వయం చేత్తు మసాంప్రతమ్.' సాంప్రత మిత్యస్యహి యుజ్యత ఇత్యర్థఃఁ" (సి. కౌ. కార. ౫౩౭ సూ. వివరణము.)

ఇతిశబ్దముచేత నైత ముక్తార్థత కలదు. ఉదా:—దశరథుఁ డన్ని చెప్పఁబడిన వాఁడు. "ఇతిశబ్దేనా ప్యుక్తార్థతా యథా:—కృష్ణ ఇత్యవ్యయం నాము..... దశరథ ఇత్యుదాహృతః. ఇత్యాది" (ముగ్ధ. దుర్గా. వ్యాఖ్య. ౩౦౦ సూ.).క. నిను సామ్యుఁడవని యెఱిఁగితి.....(శాంతి. 3 ఆ. ౫౬ ప.). 'హరి స్సేవ్యతే' అనుచో "తిఙ్ఞు" చేతను, 'లక్ష్మ్యా సేవితః' అనుచో 'క్త' ప్రత్యయముచేతను (కృత్తుచేతను) గర్మార్థము చెప్పఁబడుటచే 'హరి' అనుదానికర్మత్వ ముక్తమగుటచేఁ గర్మార్థమున రావలసినద్వితీయ రాక ప్రాతిపదికార్థప్రథమయే వచ్చినది. 'శతస్యః అశ్వాఃʼ అనుచోఁ గర్మార్థమున యత్ ప్రత్యయము విధింపఁబడెనుగాన నట్టితద్ధితముచే నశ్వమునందలికర్మత్వ ముక్తమైనదికానఁ గర్మార్థద్వితీయ రాక ప్రాతిపదికార్థ ప్రథమయె వచ్చెను. 'ప్రాప్తఃʼ ఆనన్దో యంసః = ప్రాప్తానందః గ్రామఃʼ అనుచో నే గ్రామము నానందము పొందెనో యా గ్రాము మనుజప్పుడు ద్వితీయాబహు ప్రీహిచే గ్రామమునందలి కర్మత్వ మభిహిత మైనదిగాన నటఁ గర్మార్థద్వితీయ రాక ప్రాతిపదికార్థప్రథమయె వచ్చెను. 'ప్రాప్తానందʼ అనునది ప్రాతిపదికము. 'నయుజ్యతే'అను కర్మార్ధముగల "అసాంప్రతమ్" అను నిపాతముచే విషవృక్షమందలి కర్మత్వ ముక్తమగుటచేఁ గర్మార్థద్వితీయ రాక ప్రాతిపదికార్థప్రథమయె వచ్చినది. ఇట్లె కర్తృకరణాదికారకము లభిహితము లగునపుడును బ్రథమయె వచ్చును. కల్పతరువున నుదాహృతమగు ముగ్ధబోధశ్లోకమునకు దుర్గాదాసుఁడుదాహరించెను. అందలి 'అర్హ్యాఃʼ అనునది కల్పతరువున నుదాహరింపఁబడెను. "జీవ్యతే ఽనేనేతి జీవనః. కరణే ఽనట్. అత్ర సర్వఇతి కరణ ముక్తమ్. పాతీతి పాతా-కర్తరి తృన్-అత్ర సర్వఇతి కర్తా ఉక్తః. దీయతేఽస్మైఇతి దానీయః. అత్ర కృద్యోఽభావ ఇత్య నేన సంప్రదానే ఽనీయఃʼ అత్ర సర్వఇతి సంప్రదానముక్తమ్. ప్రభవత్యస్మాదితి ప్రభవః-అపాదానే అచ్ - అత్ర సర్వఇత్యపాదాన ముక్తమ్ - లీయతే ఽస్మిన్నితి లయః-అధికరణే అచ్-అత్ర సర్వ ఇత్యధికరణ ముక్తమ్.....సంబన్ధస్యా ప్యుక్తార్థత్వే పీతమమ్బరం యస్యాసౌ పీతామ్బరో హరి రిత్యాదౌ ప్రథమాస్యాత్....." (ముగ్ధ. ౩౦౦ సూ. దుర్గా. వ్యాఖ్య.) పీతాంబరుఁడు 'ఎవ్వనియొక్క యంబరము పచ్చనిదో యతఁడు' అనుబహువ్రీహిచే సంబంధ ముక్తమైనది గాన "పీతాంబరʼʼఅను ప్రాతిపదికముపైని శేషషష్ఠి నిలుపక ప్రాతిపదికార్థ ప్రథమయె నిల్చినది. "పీతామ్బరʼʼ అనుసమాసము ప్రాతిపదికము.

అనభిహితత్వమం దన్నో కర్మాదికారకములకు ద్వితీయాదివిభక్తులు వచ్చును. అపుడవి యీ ప్రాతిపదికార్థప్రథమ కపవాదములగును. 'కృష్ణుని స్మరించెదనుʼ అను

ఉపచారః." (ముగ్ధ. దుర్గా. వ్యాఖ్య. కార. ౨౧౦ సూ. వ్యాఖ్య.) అచేతనముల సంబోధనమునం దభిముఖీకరణ మౌపచారిక మనితాత్పర్యము.

ప్రాతిపదిక సంబోధనోక్తార్థంబులం బ్రథమయగు. ౧. ప్రాతిపదికార్థమునందు:—రాముఁడు - రావణుఁడు. నియతోపస్థితికము ప్రాతిపదికార్థము. సంబోధనమునందు:—ఓరాముఁడ, ఓరావణుఁడ. ఉక్తార్థమందు:—రాముఁడు రావణుని సంహరించెను. ఉక్త మనఁగాఁ జెప్పఁబడినది. ఈవాక్యమునం దాఖ్యాతము కర్తను జెప్పినదిగావునఁ దద్వాచకమగు రామశబ్దము నకుఁ బ్రథమయయ్యెఁ. రాముని చే రావణుఁడు సంహరింపఁబడియె. ఈవాక్యమునం దాఖ్యాతము కర్మమును జెప్పినదిగావునఁ దద్వాచకంబగు రావణశబ్దంబునకుం బ్రథమ యయ్యెఁ ననియెఱుంగునది.

బాలవ్యాకరణ వివరణము ౨౩౪ I విష.

సంజీవని. ౨౩౪ I విష:—ఈసూరిసూత్రము కల్పతరువులో నుదాహరింపఁబడిన ముగ్ధబోధవ్యాకరణసూత్రమునకు సరిగనున్నది. ఏప్రాతిపదిక ముచ్చరింపఁబడఁగానే, యేయర్థము నియతముగా స్ఫురించునో యా ప్రాతిపదికమున కది యర్థమని యెఱుంగనగును. ఉక్తార్థమనునది కల్పతరువున విపులముగా వివరింపఁబడెను. ఆఖ్యాత మనఁగాఁ డిజ్ప్రత్యయము. లేదా తిబ్ప్రశబ్దము ననవచ్చును. "ఆఖ్యాతమ్" త్రి. కథితే-వ్యాఖ్యాతే. న-తిజి,....." (శబ్దా. చిం.) "ఆఖ్యాత. త్రి. (ఆ+ఖ్యా+కర్మణి క్తః) కథితే - ఆఖ్యాతే - వ్యాకరణప్రసిద్ధే తిబాదౌ పదేచ..." (శబ్దస్తో) "అభిధానంచ ప్రాయేణ తిఙ్కృత్తద్ధితసమాసైః" (సి. కౌ. కార. ౫౩౭ సూ. వివ.). సూత్రి, యుదాహృతులు రెంటను సమాపక క్రియాపదస్థతిఙ్తుచేత మాత్రమె కర్తృకర్మము లభిహితములగుటను జూపెను. ప్రత్యయాంతరములచే నభిహితములగుట నేలొకో యుదాహరింపలేదు. భావార్థకాదికృత్తులచేఁ గర్తృకర్మము లభిహితమగుట లెల్లను విపులముగా నున్నది. ఉదా:—చైత్రుఁడు చదువఁగా మైత్రుఁడు వినెను. ఇచట కర్తృక భావలక్షణార్థ నుజీచేఁగర్త యభిహితమయ్యెను. అట్లగుటచేఁ గర్తృవాచకచైత్రశబ్దముపైఁ గర్తృకతృతీయ నిలువక ప్రాతిపదికార్థ

నభుడు స్మరణక్రియకుఁ గర్మము 'కృష్ణుని' అనునది. అది తిజాదిప్రత్యయములచే నభిహితము కాలేదు. కాన నటఁ గర్మార్థమున ద్వితీయ వచ్చినది. తిఙ్తుచే నభిహితముకర్త కాన 'నేను' అనునది ప్రథమాన్తమై యైనది.

ప్రథమయై నిల్చినది. చైత్రునిచేఁ బాఠము చదువఁబడుట మైత్రునకు వినఁబడలేదు. అనుచో 'చదువఁబడుట' అనుకర్మార్థక భావ్యర్థక ప్రత్యయముచేఁ గర్మ ముక్త మాయెను. గానఁ గర్మవాచిపాఠశబ్దముపైఁ గర్మార్థద్వితీయ నిల్వక ప్రాతిపదికార్థ ప్రథమయై నిల్చినది. "లకారాదులు సకర్మకంబునకుం గర్తృకర్మంబులందును లాఁతికిఁ గర్తయందును నగు." (బా. క్రియా. ౪౮ సూ.) అనుసూత్రమునందలి యాది శబ్దముచే లఁడాదులవలెనె భావార్థకాదులును గర్తృకర్మనందును కర్మార్థమునందును విధింపఁబడిన వనుటకు సందియము లేదు. ఇట్లు భావార్థకాదిప్రయోగమునఁ గర్తృ కర్మవాచకములకుఁ బ్రథమ సిద్ధించుచుండఁగా సూరి "భావార్థకాదియోగంబునం గర్తకుం బ్రథమయగు" (బా. కా. 3౨ సూ.) అని పునరుక్తముగా సూత్రించెను. ఇటఁగర్తనుమాత్రము ప్రథమనువిధించుట నరయఁగా నీతఁడు తిఙ్ముచేమాత్రమె యభిహితత్వము గలదనియు భావార్థకాదులచే నభిహితత్వము లేమింజేసి యిట్టి యెడలఁ గర్తృవాచకముపైఁ దృతీయ నిల్వవలసివచ్చుననియుఁ దలఁచి యీసూత్ర మును రచించెనని తోఁచకమానదు. బా క్రియా. 3౫ సూ. మొ. ౪౫ సూ. వఱకును భావార్థకాది ప్రత్యయములు విధింపఁబడెను. అట్లె బా. క్రియా. ౧౨౨ సూత్రముచేత విధింపఁబడిన నుజీయు నీభావార్థకాదులలోఁ జేర్పఁదగినదె. (విస్తర I)

సూరిగారి యుదాహృతుల సమన్వయము:—'రాముఁడు రావణుని సంహరించెను.' అనువాక్యమున ఁదిజ్వోభక్తియగు లిట్టు 'రాముఁడు' అను కర్తను జెప్పుచున్నది. అనఁగా "లకారాదులు సకర్మంబునకుం గర్తృకర్మంబులందును లాఁతికిం గర్తయందును నగు" (బా. క్రియా. ౪౮ సూ.). అనుసూత్రముచే లిట్టు కర్తార్థముగ విధింపఁబడినది గాన లిట్టుచేఁ గర్తచెప్పఁబడినది. కావున గర్తృవాచకముగు రామశబ్దముపైఁ గర్తృార్థమున నిలువవలసిన తృతీయ (బా. కార. 3 సూ.) 'ఉక్తార్థానామప్రయోగః' అనున్యాయముచొప్పునఁ బునరుక్తముగ నిలువదయ్యె. అట్టి

విస్తర I ౨3౪ I విమ:—బా. క్రియా. ౧౨౨ సూత్రపు నుజీ వాడినచోటఁ గర్తకుఁ బ్రథమయైకాక షష్ఠియువచ్చుట గలదు. ఉదా: ఇది నేను జేయఁగాదు. ఇది నాకుఁ జేయఁగాదు. నుజ్యంతముతో నన్వయింపక కర్తవలయాద్యులతో నన్వయించుటచే షష్ఠ్యంత మగపడు చున్నది. క. వీరికిఁ జొరనగు। వీరికిఁ గాదను విచారవిషయము గలదే. (ఆది. ౬ ఆ. 3౮.) ఆ-వె. కాన నింక వేఁడఁగాదు నాకు (సభా. ౨ ఆ. ౨౬ 3.) ప్రమకు:—ఉ.....।దైవముతోడ్పడన్ వలయు,.....(ఉద్యో. 3 ఆ. ౭ 3.) క.....నాకు నీవేమియుఁ జెప్పనువల వదు. (ద్రోణ. ౧ ఆ. ౯౪.). మొ.

యెడఁ బ్రయోగయోగ్యతకై "(న కేవలా ప్రకృతిః ప్రయోక్తవ్యా-నాపి ప్రత్యయః" అనున్యాయముచొప్పున) ప్రాతిపదికార్థప్రథయై నిల్చినది. ఇట్లె 'రామునిచే రావణుఁడు సంహరింపఁబడియె' అనునపుడును లిట్టు కర్మార్థమునందు విధింపఁబడెను గాన (బా. క్రియా. ౪౮ సూ.) లిట్టుచే గర్మార్థ మభిహితంబయ్యె. అక్కా రణమునఁ గర్మవాచక రావణశబ్దముపైఁ గర్మార్థక ద్వితీయ (బా. కార. ౨ సూ.) పునరుక్తముగ నిలువక ప్రాతిపదికార్థప్రథమయి నిల్చినది. ఇట్లె భావార్థకాది కృత్తులును బా. క్రియా. ౪౮ సూత్రముచొప్పునఁ గర్తృకర్మార్థములందు విధింపఁ బడుటంజేసి వానిప్రయోగమునందును గర్తృర్థమునఁ దృతీయయుఁ గర్మార్థమున ద్వితీయయుఁ బునరుక్తముగ నిలువక ప్రాతిపదికార్థప్రథమయె నిల్చును. ప్రయోగ ములు:—చ. అమలినతారకాసముదయంబుల నెన్నను సర్వవేదశా। స్త్రముల యశేషపారము మదంబునఁ బొందను బుద్ధిభావంబవి। క్రమమున దుర్గమార్థజల గౌరవభారతభారతీసము।ద్రము దరియింగ నీఁదను విధాత్రృనకైనను నేరఁబోలునే (ఆది. ౧ ఆ. ౧౯.) ము.....భూపతి సహాయింప నోపునె (సభా. ౨ ఆ. ౯౦.) సీ.....నన్నిట్లు వీతదయుండవై విడిచి చనఁగఁబడునె నీకు.....(ఆర. ౨ ఆ. ౮౨.). ఉ.....వాయసుకుండు మల్లయు। ద్ధమ్మున నోర్చు నాతని నుదగ్ర మహాభుజశక్తి యేర్పడన్. (సభా. ౧ ఆ. ౧౬౨.) చ. తడయక యేఁగి నీతిబల దర్పము లొప్పఁగ... .....(సభా. ౧ ఆ. ౧౬౪.) చ.....మా కధికశక్త్రు జయం బగుటేమిపెద్ద.....(సభా. ౧ ఆ. ౧౬౬.) చ.....నవసౌరభప్రసవ చిత్రవనావళి గల్గుదాని (సభా. ౧ ఆ. ౧౭౩.) చ.....హంసుఁడు డింభకుండు నంతక। తృయగతులైన నిప్డు.....(సభా. ౧ ఆ. ౧౬౧.) శా. ఆదురోర్ధనుఁ డుద్భవిల్లుడును,.....(ఆది. ౫౫ ఆ. ౧౦౬.) గీ. ఉత్తమజ్ఞానవృద్ధు నా నుండె నేని (సభా. ౨ ఆ. ౨౫.). ఆచ్చికశబ్దములకుసైతము ప్రాతిపదికార్థసంబోధనము లందుఁ బ్రథమ యగును. ఉదా:—తండ్రి - తల్లి - గోడ - ఓతండ్రీ - మొ. 'తండ్రి' అనుచో "తండ్రితనమును జాతియుఁ దదాశ్రయమగు పితృవ్యక్తియు మహాదర్థకత్వ మును ననునవి ప్రాతిపదికార్థము లగుచున్నవి. తెలుఁగున మహత్త్వామహత్త్వ మహతీత్వములె లింగస్థానీయములు. కాన నవియుఁ బ్రాతిపదికార్థములె యనుటలో విప్రతిపత్తిలేదు. తెల్లునందును మిత్రుఁడు - మిత్రము - కంధర - కంధరము - దూత - దూతుఁడు మున్నగు ననియతలింగసమములు గలవు. అట్టియనియతలింగసమత్వమును వచనాదులును ప్రత్యయార్థములనియు, ప్రాతిపదికార్థములు కావనియు నాంధ్ర వైయాకరణుల యాశయము. "ఇట్లనేకలింగంబులుగల శబ్దంబులయొద్ద (మిత్రము -

మిత్రుఁడు) లింగము ప్రాతిపదికార్థములలో నంతర్భూతమని యంగీకరింపక విభక్త్యర్థమే యని గ్రహించుకొనునది" (బా. గు. ప్ర. కా. ౧ సూ. వ్యాఖ్య. ౨౦౪ పుట. ద్వి. ము.). (విస్తర II)

సర్వవిభక్తిః సంస్కృతత్వాత్. (ఆం. చిం. హాలం. ౧౫౫ అహో. ౪౨3.)

కర్తురీప్సితతమం కర్మ. (౧-౪-౪౯.) కర్తుః క్రియయా ఆప్తుం ఇష్టతమం కారకం కర్మసంజ్ఞం స్యాత్. కర్మణి ద్వితీయా (౭-3-౭) అనుక్తే కర్మణి ద్వితీయా స్యాత్. హరిం భజతి. (సి. కౌ. ౫32 సూ.)

తథా యుక్తం చానీప్సితమ్ (౧-౪ ౫౦.) ఈప్సితతమవత్ క్రియయా యుక్త మనీప్సితమపి కారకం కర్మసంజ్ఞం స్యాత్-గ్రామం గచ్ఛం స్తృణం స్పృశతి. నన్నయా విషం భుఙ్క్తే. (సి. కౌ. ౫3౮ సూ.)

అ3౫ విషయము అకథితం చ. (౧-౪-౫౧.) అపాదానాదివిశేషై రవివక్షితం కారకం కర్మసంజ్ఞం స్యాత్. శ్లో. దుహ్యాచ్-పచ్-దణ్డ్-రుధి-ప్రచ్ఛి। చి-బ్రూ-శాసి-జి-మథ్ముషామ్। కర్మయుక్ స్యా దకథితంతథా స్యా న్నీ-హృ-కృషవహామ్. దుహాదీనాం ద్వాదశానాం తథా నీ ప్రభృతీనాం చతుర్ణాం కర్మణా యద్యుజ్యతే తదే వాఽకథితం కర్తేతి పరిగణనం కర్తవ్యమిత్యర్థః. గాం దోగ్ధి పయః.....(సి. కౌ. ౫3౯ సూ.)

కర్మప్రవచనీయకే కూర్చిః (ఆం. చిం. అజం. ౫ కారి. అహో. ౨౬౦ పుట.)

విస్తర II అ3౪ I విషః—సూరి కారకశబ్దార్థమును వివరింపక యుపేక్షింపఁగాఁ ద్రిలింగలక్షణశేషమునఁ బూరింపఁబడెను. "కారకంబులనం గర్తాదులు. అవి యాఱు. కర్తృకారకము-కర్మకారకము - కరణకారకము - సంప్రదానకారకము - అపాదానకారకము - అధికరణకారకము. క్రియాన్వయము గలిగించునది యనఁగాఁ గ్రియాన్వయము కలదియని కారకశబ్దార్థము." (ప్రౌఢ. కార. ౧ సూ.). ఉదాః—దేవదత్తుఁడు వంటకమును వండెను. మొ.

కల్పతరు. ౩౩౫ విమ:—సర్వవిభక్తి రిత్యాదికారిక ౩౩౮ విషయమున వ్యాఖ్యాత మయ్యెను. కారకప్రక్రియలో సంస్కృతవ్యాకరణసూత్రములను మూలముచేయుట కిదియే కారణము. కాన నిది యెల్లెడల వానిమొదటఁ జూపఁ బడును.

కర్తురిత్యాది. కర్తుః = కర్తకు, క్రియయా ఆప్తుమ్ = క్రియతో వ్యాపరించుటకు, ఇష్టతమరి కారకమ్ = మిక్కిలియిష్టమైనది కారకమై, కర్మ = కర్మసంజ్ఞ గలదగును. అనుక్తే కర్మణి = అనభిహితకర్మవాచకముపైని ద్వితీయాస్యాత్ = ద్వితీయ నిల్చును. ఉదా:—హరిం భజతి = భక్తుడు హరిని భజించుచున్నాఁడు. భక్తుని భజనవ్యాపారమున కీప్సితతముఁడు హరి గావున హరి కర్మమయ్యెను. అట్టి యనుక్తకర్మమునకు వాచకమగు హరిశబ్దముపై ద్వితీయావిభక్తి నిల్వఁగా '(భక్తో) హరిం భజతి' అని సిద్ధించినది.

తథా యుక్తంచేత్యాది:—తథాయుక్తంచ = ఈప్సితతమమువలెఁ గ్రియతో సంబంధించునట్టియు, అనీప్సితమ్ = కర్తకిష్టతమము కానిదియుఁ గారకమై కర్మసంజ్ఞ గలదగును, గ్రామం గచ్ఛన్ = గ్రామమునుగూర్చి పోవుచు, తృణం స్పృశతి= తృణమును దాఁకుచున్నాఁడు. తృణస్పర్శము కర్తకిష్టతమము కాకున్నను గర్మసంజ్ఞ కల్గుచున్నది. విషం భుఙ్క్తే = విషమును రోగి దినుచున్నాఁడు. ఇందును వైరీతినె గ్రహింపనగును. సామాన్యముగా విషాశన మీప్సితము కాదు సరేకదా యనిష్టమును నైయుండును.

"యత్క్రియతే తత్కర్తేతి ప్రసిద్ధమ్. కరోతేర్ధాత్వర్థక్రియావాచకత్వాత్ కర్తుర్వ్యాపారేణ యత్ సాధ్యతే తత్ కర్మేత్యర్థ:."(కర్తయొక్క వ్యాపారముచే సాధింపఁబడినది కర్మమనియర్థము. దేవదత్తుని పచనవ్యాపారముచేఁ బాకము సాధింపఁబడెను. అట్టిపాకమున కాశ్రయమగు నన్నము కర్మసంజ్ఞిత మగును.) "అతఏవ క్రియావ్యాప్యం కర్మేతి క్రమదీశ్వర:. కర్తు రీప్సితతమం కర్మేతి పాణిని:. తద్ధిన్న త్వేవసతి క్రియాజన్యఫలశాలిత్వం కర్తృత్వ మిత్యపరే." (ముగ్ధ. ఉణా సూ. దుర్గా-వ్యా.) క్రియాభిన్నమై క్రియాజన్యఫలమున కాశ్రయమైనది కర్మసంజ్ఞగలదను నీమూఁడవపక్షముచేఁ బాణినీయలక్ష్యము లెల్ల సంగ్రహింపఁబడుచున్నవి.

అకథితం చేత్యాది:—అకథితంచ = అపాదానాదివిశేషములచే వివక్షింపఁబడని యనఁగా నపాదానాదిరూపమున వివక్షింపఁబడక కర్మరూపమున వివక్షింపఁబడిన యట్టికారకము నైతము కర్మసంజ్ఞగలదగును. ఉదా:—గాం దోగ్ధి పయ:= గొల్లఁడు గోవును బాలను బిదుకుచున్నాఁడు. అనుచో నీప్సితతమకర్మము పాలు.

క్రియతో వస్వయించు గోశబ్దవాచ్యమునం దపాదానము వివక్షింపక కర్మత్వమును వివక్షించుటచే నదియుఁ గర్మమయ్యెను. అపాదానవివక్షయందు 'గొల్లఁడు గోవు నుండి పాలను బిదుకుచున్నాఁడు' అనియే యేర్పడును. ఇట్టి ద్వికర్మకక్రియలు కొన్ని పరిగణింపఁబడినవి. అవియే దుహాదులు. దుహ్ = పిదుకు, యాచ్ = యాచించు, పచ్ = పచించు = వండు, దణ్డ్ = దండించు, రుధి = ఆవరించు = నిరోధించు, ప్రచ్ఛి = పృచ్ఛించు, చి = ఫలాదులనుగోయు, బ్రూ = వచించు = చెప్పు, శాసి = శాసించు, జి = జయించు, మథ్ = మథించు, ముష్ = దొంగిలించు, నీ = తీసికొనిపోవు, ఇత్లె హృ = కృష్ - వహ్. మొ. ముగ్ధబోధవ్యాకరణమున "యాచ్ఛార్థ - దుహా - చి - ప్రచ్ఛ । రుధ్ - బ్రూ - శాస - జి - నీ - వహాం । హృ - దణ్డి - గ్రహ - కృష్ - మన్థ । ముష్ - పచాద్యా - ధవో - ద్విధాఃం." అని చెప్పఁబడెను. కౌముదిలోఁ బరిగణింపఁబడినట్లు పదునాఱేకాక యింకను 'ద్విధాఃం' = ద్వికర్మకములు గలవని 'పచాద్యాఃం' అనుచు గణము వచింపఁబడెను. "ఆదన్యశ్చోద్భాహిన = వర్థనే - గతౌ - గురుఃం శిష్యం గ్రామం ప్రాహిణోతీత్యాది.....వృక్షం నాకాం కరోతీత్యాది. ఏకమేవ కర్మ ప్రకృతివికృతిభేదేన భిన్నం సువర్ణం కుణ్డలం కరోతీత్యాదివత్." (ముగ్ధ. ఎఅశి సూ.) దీనినిబట్టి వర్థకి వృక్షము నోడను జేసెను. కమసాలి సువర్ణమును గుండలమును జేసెను. మున్నగురీతిని స్థలాంతరములందును ద్వికర్మకత్వము గల్గుననియొన్ననగును.

మైత్రుండు చైత్రునిగూర్చి యిట్లనియె. (ఇట్లనఁగా నీవాక్యమును.) ఇందు 'ఇట్లు' అనునది ముఖ్యకర్మము. 'చైత్రుని' అనునది యముఖ్యకర్మము. "వచ్యర్థాముఖ్యకర్మంబునకుఁ దోడ కు వర్ణకంబులు ప్రాయికంబుగ నగు. ఉదా:—మైత్రుండు చైత్రునితోడ నిట్లనియె. మైత్రుండు చైత్రున కిట్లనియె. ప్రాయికంబగుటచే నొకానొకచో ద్వితీయయు నగు." (బా. కార. ఒ సూ.) అని సూరి సూత్రించెను. ఒకానొకచో ననఁగా—'మైత్రుండు చైత్రునిగూర్చి యిట్ల నియె' అనియుఁ గ్వాచిత్కముగా నుండనగునని యొఱుంగునది.

'సన్వినిభక్తి స్సంస్కృతతుల్యా'అని భట్టారకుఁడు వచించుటచేఁ బయిరీతిని ద్వికర్మకక్రియలు నిరూపింపఁబడెను గాని యిట్టి ద్వికర్మకతా ప్రయోగము తెల్గున మిక్కిలియరుదు. సై సుదాహరించిన సూరిసూత్రముచొప్పునఁ బయిచోటులందుఁ బ్రాయికముగా "తోడ-కు" వర్ణకములు వచ్చుచే తెలుఁగు సంప్రదాయము. సీ.....గీ. అధికి । బలుఁడు శూరుండు గట్టుము పట్ట మతని (ద్రోణ. ౧ ఆ. ఒఅ ప.) చ. పలుకఁడె నిన్న నేఁడు నినుఁ బట్టుము గట్టెదనంచు బొంకొకో (భాస్క.

రా. అయో. ౪౯ ప) (విస్తర I, II). ఇట్టి ద్వికర్మకము లరుదు. వచ్యర్థకథాతు ప్రయోగమునఁ బయి సూరిసూత్రముచొప్పున 'తోడ-కు' వర్ణకము లనుఖ్యకర్మ

విస్తర I ౩౩౫ విషఁ:—సంస్కృతభాషాప్రసిద్ధవిభక్తులు కొన్ని తెలుఁగునఁ బ్రయుక్తములగుట సంప్రదాయముకాదు. కావున "సర్వవిభక్తిస్సంస్కృతతుల్యా" అనుభట్టారకసూత్రము ప్రాయోఽభిప్రాయమున వచింపఁబడెను. కావుననె దాని వెంటనె "అన్యస్యాఃక్వచి దభవే చ్చాన్యా" అనిసూత్రించినవాఁడయ్యెను. "ఉపాన్వధ్యాజ్వసఃు" (౧-౪-౪౮.) ఉపాదివ్యూర్వస్య వసతే రాధారఃకర్మ స్యాత్-ఉపవసతి-అనువసతి - అధివసతి - ఆవసతి - వా - వైకుణ్ఠం హరిఃు." (సి. కౌ. ౫౪౪ సూ.) ఉపాదిపూర్వక వస్ధాతువున కధికరణము కర్మసంజ్ఞగల దగును. "ఉపవసతి వైకుంఠం హరిఃు" = వైకుంఠమును హరి యధివసించుచున్నాఁడనియర్థము. తెలుగున నిట్టిప్రయోగ ముండదు. వైకుంఠమందు హరి యధివసించుచున్నాఁడని ప్రయోగించుటయె సంప్రదాయము. ఇట్లె "ఉభ సర్వతసోఃు కార్యాధి గుపర్యాదిషు త్రిషు। ద్వితీయా ఽమ్రేడితాన్తేషు। తతో ఽన్యత్రాపి దృశ్యతే. (సి. కౌ. ౧౪౪౪ వార్తికము.) 'ఉభయతఃసర్వతఃు.' అనువాని ప్రయోగమునందును ధిక్శబ్దప్రయోగమునందును నామ్రేడితములగు "ఉపరి - అధఃు - అధి" అనువానియోగము నందును నిట్టి మఱికొన్నిటి యోగమునందును ద్వితీయ వచ్చును. ఉభయతఃు కృష్ణం గోపాఃు = కృష్ణునిని రెండుప్రక్కలను గోపకులు గలరు. ఇట్టి ద్వితీయ తెల్గున వాడఁబడదు. ఇట్టయెడల షష్ఠి మున్నగునవియె తెల్గున వాడఁబడును. మఱియు ధిగాదిశబ్దములకుఁ దెల్గునఁ దత్సరూపప్రయోగమును లేదు. కృష్ణున కిర్వంకలను గోపకులు గలరు. ఈరీతినె "అకర్మకథాతుభి ర్యోగే దేశఃకాలో భావో గన్తవ్యోధ్వా చ కర్మసంజ్ఞక ఇతివాచ్యమ్. కురూన్ స్వపితి - మాస మాస్తే - గోదోహ మాస్తే - క్రోశ మాస్తే." (సి. కౌ. ౫౩౯ సూ. ౧౧౦3-౧౧౦౪ వార్తి.) అకర్మకథాతుప్రయోగమున దేశకాలాదులు కర్మసంజ్ఞ గలవగును. దేవదత్తుఁడు గ్రామసమూహమును నిద్రించుచున్నాఁడు. ఇట్టివాడుక తెలుఁగున లేదు. దేవదత్తుఁడు గ్రామసమూహమందు నిద్రించుచున్నాఁడని ప్రయోగించుటయె సంప్రదాయము. "కాలాధ్వనో రత్యన్తసంయోగే. (అ-3-౫) ఇహ ద్వితీయా స్యాత్. మాసం కల్యాణీ. మాస మధీతే. మాసం గుడధానాఃు. క్రోశం కుటిలా నదీ. క్రోశ మధీతే....." (సి. కౌ. ౫౫౮ సూ.) గుణక్రియాద్రవ్యములచేఁ గాలాధ్వముల కవిచ్ఛిన్నసంయోగము గమ్యమగుచుండఁగా ద్వితీయ యగును. "మాస మధీతే = ఒకనెలను విచ్ఛేదము లేకుండఁ జదువుచున్నాఁడు." ఇట్టివాడుకలు తెల్గున

మునకు రాకుండుటయుఁ బ్రయోగదృష్టమగుచున్నది. క. అని వెండియు నాపతి కురు। జననాథుఁగుఱించి పలుకు శుక్రుఁడుతోడై.....(శల్య. ౨ ఆ. ౫౦.). చ. అనవిని యన్న రేశ్వరుఁడు హాసముతోఁ నతనిఁగుఱించి యి। ట్లను.....(శల్య. ౨. ఆ. ౭౩.) గీ. ఆతఁ డారణ్యకోద్గీతమైన వాక్య। సంచయము విష్ణుఁగుఱించి

లేవు. ఒకమాసమున విచ్చేసెదము లేకుండఁ జదువుచున్నాఁడనురీతిని ప్రయోగించుటయే సంప్రదాయము. ఇంకను "కాలాధ్వములకుం బ్రాయికంబుగఁ బ్రథమయగు." (బా. కా. ౨౫ సూ.) అనుచోప్పున "వాఁడు నిన్న వచ్చెను - వాఁడు క్రోశము నడచెను." అనురీతిని ప్రథమ వచ్చుటయుఁ సంప్రదాయమై యున్నది. చ. పలుకఁడె నిన్న నేఁడు నినుఁ బట్టముఁ గట్టెద నంచు.....(భాస్క. అయో. ౪౯ ప.)

కర్మప్రవచనీయక ఇత్యాది చింతామణిసూత్ర మీపఱకు ౧౩౫ విషమున వ్యాఖ్యాత మయ్యెను. సంస్కృతవ్యాకరణములలో "ప్ర - పరా - పీత్యాది ప్రాదుల లోని కొన్నిటికి—"అను - ఉప - ప్రతి - అభి - అధి - సు - అతి-అపి" - అనువానికిఁ గొన్నిటికి—గత్యుపసర్గసంజ్ఞ కపవాదముగఁ గర్మప్రవచనీయసంజ్ఞ గలదనియు నట్టి వానియోగమున ద్వితీయావిభక్తి వచ్చుననియుఁ జెప్పఁబడెను. "లక్ష్యేత్థంభూతాఖ్యానభాగ వీప్సాసు ప్రతిపర్యనువఃఁ. (౧ ౪-౯౦.) ఏష్వర్థేషు విషయభూతేషు ప్రత్యాదయ ఉక్తసంజ్ఞాఃస్యుఃఁ." (సి. కౌ. ౫౫౫ సూ.) "కర్మప్రవచనీయ యుక్తే ద్వితీయా (౨-3-౮.) ఏతేన యోగే ద్వితీయా స్యాత్. పర్జన్యో, జపమను, ప్రావర్షత్" (సి. కౌ. ౫౭౮ సూ.) "జపమను ప్రావర్షత్ - ఇచట 'అను' అనుదానిచే లక్షణము (హేతువు) ద్యోత్యమగును.....జపజ్ఞానముచే వర్షము జ్ఞానవిషయమగును." (కౌముదీశేఖరదాగమము. ౨౭ పుట.) "లక్షణమున లక్ష్యలక్షణభావము. (జ్ఞాప్యజ్ఞాపకభావము.)" (కౌ. శేఖ. ౨౯ పు.) "కర్మక్రియాం ప్రోక్తవన్తఃఁ= కర్మప్రవచనీయాఃఁ.....క్రియానిరూపితమగు సంబంధవిశేషమును ద్యోతనము చేయునవి యనియర్థము." (కౌము. శేఖ. ౨౭ పు.) (విభక్త్యర్థప్రకరణము.). పైసందర్భమునుబట్టి "పర్జన్యో, జపమను, ప్రావర్షత్." అనఁగా నింద్రుఁడు జప హేతువుచే వర్షించె ననునర్థము విశదమగుచున్నది. ఇట్టియెడల హేత్వర్థకతృతీయ సాధారణముగా రావలసియుండఁగా (పర్జన్యో జపేన ప్రావర్షత్.) ద్వితీయ, కర్మప్రవచనీయయోగమునఁ గల్గెనని యొఱుంగునది. ఇట్టి వ్యస్తములగు కర్మప్రవచనీయములకుఁ (అను. మొ) చెల్లునఁ దత్సమప్రయోగము లేదు. ఇట్టి కర్మప్రవచనీయార్థకములగు తెల్గువిభక్తులకును దెనుఁగుప్రబంధములందు సాధారముగాఁ బ్రయోగము

[బౌ. కార. ఎ. సూ.] వైషయికస్తమిచోటఁ బర్యాయముగ 'కూర్చి' విభక్తినిల్చును పఠించె నధిప. (శాం. ఉ ఆ. 3౬ఎ.). ఇట్టియెడల గుఱించిప్రభృతులు గుఱించు ధాతుక్ష్వార్థకరూపంబు లనియు నవి పరమగునపుడు ద్వితీయావిభక్తినిల్చుననియు నెఱుంగునది. క. ఇందుముఖి వేఁడు మెద్దియిష్టము నీకున్. (సభా. ఎ ఆ. ఎ౫౭.) ఎద్దియిష్టమో దానిని నన్ను వేఁడుమని యర్థము. ఇట్లు యాచ్ఞార్థకములెల్ల ద్వికర్మకము లగును.

లేదు. కాని "కర్మప్రవచనీయకే కూర్చిఃఁ" (౧3౫ విష.) "కూర్చి - ల - ను - నయోభవేద్ద్వితీయా తు." (౧౧౯ విష.) "కర్మప్రవచనీయజవిభక్తిఃఁ" (౪౭ విష.) అని భట్టారకుఁడును "అందు - పట్టి - కూర్చి - విభక్తిషు" (౮౮ విష.) అని యథర్వణాచార్యుఁడును వచించియుండుటఁజేసి కర్మప్రవచనీయ ద్యోత్యార్థములలో నేదానినైన "కూర్చి" యను తెఱుఁగువిభక్తి నంగీకరింపక తీరదు. నేటి ముద్రణములలోఁ బ్రాచీనకావ్యములందు "కూర్చి" అను విభక్తియె యుల్లాలితమైనది. నన్నయాథర్వణులు పేర్కొన్న యీవిభక్తి ప్రాచీనకావ్యములలో లేదనుట విశ్వసనీయము కాదు. కాన లేఖకపారకాదికృతముగు నీసాహస ముపేక్ష్యము. నాచూచిన తాళపత్రమాతృకలలో భారతమందే కొన్నియెడల నయ్యది యుపలబ్ధ మగుచువచ్చెను. నన్నయాథర్వణీయములలోని 'కూర్చి'కి సరియగు 'గుఱించి - గుఱించి' అనునవి 'విభక్త్యర్థాభిధాయకశబ్దములు నంగీకార్యములె. ఇంక నియ్యది కర్మప్రవచనీయార్థములలో నెట్టియర్థమున వచ్చుచున్నదో పరిశీలింపవలసి యున్నది.

పయి నుదాహరించిన లక్షణేత్థంభూతాఖ్యానేత్యాది సూత్రోపదిష్టార్థములలో నొకటియగు నిత్థంభూతాఖ్యానార్థమునఁ గూర్చివిభక్తి వచ్చుట నన్నయాథర్వణసమ్మతమని తోఁచుచున్నది. "కస్యచిత్ ప్రకార స్యాపత్తిఃఇత్థంభావఃఁ..... భక్తో విభుమభి (అభిరభాగే) = ఽభో విషయే భక్తిభావాపన్నఃఁ....."(ముగ్ధ. దుర్గా. వ్యాఖ్య. అఎక సూ.) "భక్తో విష్ణుంప్రతి.....విషయతాసంబన్ధఃప్రత్యాదిద్యోత్యోఽర్థఃఁ.....విష్ణు విషయకభక్తిమా నిత్యర్థఃఁ. అత్ర భక్తఃభక్తిరూపం ప్రకారవిశేషం ప్రాప్తత్వా దిత్థంభూతఃఁ..." (సి. కౌ. ౫౫౭ సూ. బాలమ. వ్యాఖ్య.) "భక్తో విష్ణుంప్రతి" అనఁగా విష్ణు విషయకమగు భక్తిగలవాఁడని యర్థము. ఈకానొకప్రకారవిశేషము నొందినవాఁడిత్థంభూతుఁ డనిపించుకొనును. అట్టివానిరీతి యిందుఁ జెప్పఁబడెను గాన నిది యిత్థంభూతాఖ్యాన మననగును. విష్ణువు విషయము. భక్తి విషయి. విష్ణునకును భక్తికిని గల విషయవిషయిభావరూపసంబంధము 'అభి' 'ప్రతి' మున్నగు కర్మప్రవచనీయములచే ద్యోతిత మగుచున్నది. ఇచట వైషయికసప్తమి రావలసియుండఁగాఁ

గర్మప్రవచనీయయోగమున ద్వితీయవచ్చినది. తెల్లున నిట్టియర్థమునఁ గూర్చివిభక్తి ప్రయోగదృష్ట మగుచున్నది. ఆ-వె. ఆశమీకపుత్త్రుఁ డంబుజసంభవుఁ। గూర్చి భక్తితోడ ఘోరతపము। సేయుచున్న సుప్రసిద్ధుండు.....(ఆది. ౨ ఆ. ౧౬౯ ప) ('అంబుజసంభవు।గుఱించి'అని ముద్రణపాఠము.) ఈభట్టారకుని పద్యమునందలి కూర్చివిభక్తి యిత్థంభూతాఖ్యానమున వచ్చినది. అంబుజసంభవునకును భక్తి పూర్వకతపశ్చరణమునకును గలవిషయవిషయిభావ మిందు గ్రహింపవలయును. అంబుజసంభవవిషయకము తపశ్చరణమని యర్థము. ఇట్లె యంతటను "కూర్చి - గుఱించి - గుఱించి" యనువాని కర్మప్రవచనీయతను సమన్వయించుకొనునది. సంస్కృతభాషాప్రసిద్ధవిభక్తులకుఁ బర్యాయముగాఁ దెలుఁగు విభక్తులవాడుకలను జూపునభినివేశముతోఁ భట్టారకుఁ డిట్లు కర్మప్రవచనీయజ విభక్తిని జూపెనే కాని యిట్టిస్థలములందలి కూర్చి ప్రభృతుల కుద్దేశకారకత్వమున సమర్థనము కుదురకపోదు. పైయాదిపర్వపద్యమున శమీకపుత్త్రుఁ డంబుజసంభవు నుద్దేశించి భక్తితోడఁ దపముచేయుచున్న వాఁడని సమన్వయించుటలో విరోధములేదుగదా, 'కు' విభక్తితోఁ గుదురుపడుచున్నను సంస్కృతభాషాప్రసిద్ధ తాదర్థ్యార్థకాది స్థలములందుఁ జతుర్థివిభక్తి నంగీకరించి భట్టారకుఁడు "కొఱకు-కై" అనువాని నుపదేశింపలేదా? శేషషష్ఠీ నిర్వాహమునకయి తా నెప్పటివాడనట్టి యొక్క విభక్తి నుపదేశింపలేదా? ఆరీతినె కర్మప్రవచనీయవిభక్తి ద్యోత్యార్థమునందు 'కూర్చి' విభక్తి పర్యాయముగా నిల్చునని భట్టారకునియాశయము నెన్నఁగలుగును. విషయవిషయిభావము వ్యక్తమగుస్థలములందలి కూర్చి విభక్తి కర్మప్రవచనీయార్థకమనియుఁ దద్భిన్నములగు కేవలోద్దేశార్థకస్థలములందలి "కూర్చి" ప్రభృతులు కర్మప్రవచనీయార్థకములు కాక ద్వితీయాంతముల కయిని "పరే షూండ్యాది శబ్దేషు। సప్తమ్యాద్యా విభక్తయః" (అరి విష.) అనునధర్వణవచనముచొప్పున ననుప్రయుక్తములగుశబ్దము లనఁదగుననియు నెఱుంగనగును. ఈద్వివిధములగు కూర్చి ప్రభృతులు నిల్చుటలోని ప్రక్రియయు భిన్నముగనేయున్నది. కర్మప్రవచనీయార్థక కూర్చి ప్రత్యయము ప్రాతిపదికముపై నిల్చునపుడు "అందు పట్టి కూర్చి విభక్తిషు" (౨౮ విష) అను నధర్వణవచనముచొప్పున నుమాగమముఁ గాఁగా "అంబుజసంభవ+కూర్చి = అంబుజసంభవు+కూర్చి = అంబుజసంభవు+నుమ్+కూర్చి = అంబుజసంభవుం గూర్చి" అనురీతిని రూపసిద్ధికల్గును. అనుప్రయుక్తకూర్చి శబ్దమునిల్చునపుడు ద్వితీయాంతశబ్దముపయి "తన్నున్+కూర్చి = తన్నుఁగూర్చి" అనురీతిని 'కూర్చి' శబ్దమునిల్చుటచే రూపసిద్ధిగల్గును. ఇట్టి 'తన్నుఁగూర్చి - ననుగూర్చి' మున్నగు

చోటులం దెన్నఁడును గర్మప్రవచనీయకూర్చి విభక్తియని భ్రమింపరాదు. మఱియు నీక్రిందిరీతిగల ప్రయోగములందు సయితము వైషయికసప్తమికిఁ బ్రసక్తిలేమిం జేసి కర్మప్రవచనీయార్థము కాదని గ్రహింపవలయును. క. అని వెండియు నాపతికుపు జననాథుఁగుఱించి పలుకు.....(శల్య. ౨ ఆ. ౫౧.). ఇట్లె సీ. అబ్దాసనుఁడు తన్ను నర్థితోఁగుఱిచియ, ఁంచుటఁగోరి సృజించె సురల (హరి. పూ. ౧ ఆ. ౯౭.) అనురీతి ప్రయోగములందును గర్మప్రవచనీయ విభక్తియని తలంపఁరాదు.

"ఉద్దేశార్థమునందు ద్వితీయకు గుఱించియునను ప్రయుక్తంబగు..... సముచ్చయగ్రహణము కూర్చి జ్ఞాపనార్థము" (ప్రౌఢ. కార. ౨ సూ.). ఈతఁడు 'గుఱించి' అనుదానిని జూచికొనలేదు. ఇందు 'కూర్చి' జ్ఞాపనార్థమునుటచే నీతఁడు చింతామణ్యుపదిష్ట కూర్చి విభక్తిని స్పృశించెనని తోఁచుచున్నది. కాని కర్మప్రవచనీయార్థకకూర్చి ప్రభృతులు ద్వితీయా విభక్తిమాత్ర నిల్చునఁట కేవలము నసంగతము. విభక్తిప్రత్యయములు ప్రాతిపదికములపై నిల్చుటగదా వైయాకరణ సంప్రదాయము! కావుననేకదా 'రాముంగూర్చి భక్తితోఁదపముఁచేసె' మున్నగువాని సిద్ధికయి యధర్వణాచార్యుఁడట్టియెడల నుమాగమమును విధించినవాఁడయ్యెను.

ఉద్దేశార్థమున 'గుఱించి' ప్రభృతులసుప్రయుక్తములు కానుంపటయుఁ (లోపించుటయు) గలదు. చ.....సుతున్ హతుఁడయ్యె ననంగ విన్నయంతన యితఁ డాయుధంబు దిగఁద్రావి యచేష్టతఁబొందు (ద్రోణ. ౫ ఆ. 3౦౫) (సుతుని గూర్చి విన్నయంతనె యనియర్థము.). "ఆ-వె. వేఁటఁ బోయినారు విభు లిట్లు వత్తురు (ఆర. ౬ ఆ. ౧౬3.). అవ్విభుండు పొల మేఁగెను." (వి పు. ౭ ఆ. ప్రౌఢ. కార. ౧3 సూ. వివ.). క.....బల మెక్కఁడికి నరుగు నందుఁ బోవఁగడఁగి వెడలితిన్, (శాంతి. 3 ఆ. ౧౪౪.) ఉ.....ఎందుఁ బోయిరొకో వారనినన్. (ఆది. ౪ ఆ. ౨౭.) ఇట్టియెడల "వేఁటంగూర్చి పోయినారు - పొలముఁగూరిచి యేఁగెను. అందుఁ గూర్చి పోవఁగడఁగి - ఎందుగుఱించి పోయిరో" అనురూపములలోని కూర్చి ప్రభృతులలోపించెనని యెఱుంగునది. తాదర్థ్యచతుర్థికి షష్ఠివచ్చినచో వేఁటకుఁ బోయిరనియు నుండవచ్చును.

విస్తర 11 ౨3౫ విష:—కర్మప్రవచనీయముల విషయమున నహోబల పండితుఁ డీక్రిందిరీతిని వ్రాసెను. "ఆద్యవ్యాకరణే కర్మప్రవచనీయయుక్తే ద్వితీయేతి సూత్రేణ యా ద్వితీయా విహితా తత్ర కూర్చీతి స్యాత్. జపముంగూర్చి వర్షము....." (అహో. ౨౬౦ పు.). సంస్కృతమునందలి కర్మప్రవచనీయ ద్వితీయాస్థలములందెల్లఁ గూర్చివిభక్తి వచ్చుననుట సరికాదు. ఇత్థంభూతాఖ్యా

నేతరస్థలద్వితీయకుఁ దెలుఁగునఁ గూర్చివిభక్తి నిల్చిన ప్రయోగ మెచ్చటను లేదు. 'జపమను ప్రావర్షత్' అనుదానికి సరిగ నహోబలపతి 'జపముంగూర్చి వర్షము'అని యుదాహరించుట సరికాదు. హేతుభూతజపోల్లిఖితము వర్షమను నర్థమున నట్టి ప్రయోగ మెంతమాత్రమును దెలుఁగుకావ్యములందు లేదు. తుదికిఁ దెలుఁగు వాడుకలందును నట్టిప్రయోగము లేదు. అట్లయినను నహోబలపతి యుదాహరించె ననుచు నర్వాచీనులు కొందఱిట్లె యుదాహరింపసాగిరి. ఈవిషయమున నాంధ్ర భాషాచరిత్రకర్తగారు వ్రాసినవిషయములు మిక్కిలి పింతగనున్నవి. "ఇత-కర్మప్రవచనీయకే కూర్చిఁ. కర్మప్రవచనీయార్థమున "కూర్చి" (యనునదివచ్చును)" (ఆం. భా. చ. ఇఓ౭౭ పు.) అనుసూత్రమున కింతటను "నదీ మన్వవసితా నేనా.....వృక్షం ప్రతి (పరి-అను) విద్యోతతే విద్యుత్ = మెఱుపు చెట్టువంక (ప్రక్క-వైపు) మెఱయుచున్నది. భక్తో విష్ణుం ప్రతి (పరి-అను) = విష్ణునియెడ (వంక-యందు) భక్తుఁడు....." అనియిట్లు సంస్కృతవ్యాకరణవాక్యములును, వానియర్థములును నుదాహరింపఁబడెను. చింతామణిసూత్రమునకు వ్యాఖ్యచేయుచున్న విషయమును మఱచి కూర్చివిభక్తితోడి యుదాహృతి నొకచోటనైనఁ జూపలేదు. తుదికి విష్ణుని యెడ భక్తుఁడని చూపఁబడెనేకాని 'విష్ణువ్రసుకూర్చి భక్తుఁడు' అనియేని చూపఁ బడలేదు. "అంబుజసంభవుఁగూర్చి" మున్నగుచోట్ల 'కూర్చి'కిఁ బూర్వమునసున్న ద్రుతము "పట్టకూర్చివిభక్తిషు"అను నధర్వణవచనముచొప్పున వచ్చిన సుమాగమ సంబంధియని గ్రహింపక యది ద్వితీయా'ను'పర్ణకమనియు నచటికూర్చి యట్టి ద్వితీయపై నిల్చిన కర్మప్రవచనీయశబ్దమనియు ననుకొని యట్లు నన్నయ నిరూపింప కుండుట చింత్యమనుచు నీక్రిందిరీతిని విమర్శించిరి. "పై వివరణమునుబట్టి కర్మప్రవచనీయకము లనునవి సాధారణముగఁ గర్మమును దెలుపుపదముల ద్వితీయావిభక్త్యంత రూపములపైఁ జేరుచుండుననియు తాముమాత్రము విభక్తిప్రత్యయములు కావనియుఁ దెలిసికొనవచ్చును. కాని చింతామణి 'కూర్చి'ని ద్వితీయావిభక్తి ప్రత్యయముగాఁ దెలుపుచున్నది. అట్లు చెప్పుట వైయాకరణసంప్రదాయవిరుద్ధము. కూర్చియెప్పుడును ద్వితీయావిభక్త్యంతపదములమీఁదనే వచ్చుచుండుటచే దానికిఁ గర్మప్రవచనీయసంజ్ఞ తగియున్నది. కాని యది ద్వితీయావిభక్తిప్రత్యయము కానేరదు. "కూర్చి"అను నొక్కదానినె కర్మప్రవచనీయార్థమునఁ జెప్పి తత్తుల్యములగు 'వంక - ఎడ - అందు - వెంబడి - ప్రక్క - వైపు - పట్టి - చేసి - మొదలగువానిని గూడఁ గర్మప్రవచనీయసంజ్ఞికములుగ నుదాహరింపకుండుట చింత్యము." (ఆం. భా. చ. ఇఓ౮౮ పుట.) వీరువ్రాసిన కర్మప్రవచనీయ శబ్దార్థము శాస్త్ర

కర్మంబున ద్వితీయ యగు. ౩.
ధాత్వర్థఫలాశ్రయంబు కర్మము నాఁబడు. దేవ
దత్తుఁడు వంటకమును వండెను. ఇట వండె నను
బాలవ్యా మాటకు వంటచేసె ననియర్థము. వంట ఫలము.
౩౫౫ I విషయము చేయుట, వ్యాపారము. వంటయనఁగాఁ బాకము.
పాకమున కాశ్రయము కావుటంజేసి వంటకము
కర్మంబయ్యెనని యెఱుంగునది.

సంజీవని ౩౫౫ I విష:—కర్మంబునన్ = కర్త్రర్థమునందు ద్వితీయ యగును. తిజాదిప్రత్యయములచే ననుక్తమగు కర్మంబున ద్వితీయానిధక్తి యగును. (విస్తర) తిజాదిప్రత్యయములచేఁ గర్మం బుక్తమైనచోఁ ద్వితీయ రానేరదనియుఁ బ్రథమయే వచ్చుననియు నీనఱకు సవిస్తరముగాఁ జెప్పఁబడెను. (౩౫౪ I విష.). ధాతువులకు 'ఫలము - వ్యాపారము'నని యర్థములు రెండు. అందు ఫలాశ్రయము కర్మము. వ్యాపారాశ్రయము కర్త. ధాత్వర్థమగు ఫలమున కాశ్రయము కర్మంబనం బడునని సూరి కర్మస్వరూపమును నిరూపించెను. ఈలక్షణము నుదాహృతియందు సూరియె 'ఇట.....' ఇత్యాదివాక్యముచే సమన్వయించెను. దేవదత్తుఁడు

విరుద్ధము. సంస్కృతపద్ధతిని దెలుఁగువ్యవహారము లేఁపు డంతయు దానిరీతినె యుండు నెట్లుపాసఁగును. వంకప్రభృతులు కర్మప్రవచనీయార్థకము లని యెవ్వరును వచింపలేదు. 'కూర్చి' అమ్ప్రత్యయమువంటి ద్వితీయాప్రత్యయ మగుట సంప్రదాయవిరుద్ధ మెట్లగును? దానికి ముందటి ద్రుతకార్యములు ద్వితీయాప్రత్యయ'ను'వర్ణక సంబంధులనుకొనుట భ్రాంతిమూలకము. 'వెంబడి - వైపు - వంక - ప్రక్క' మున్నగునని యుదాహృతవాక్యములలో షష్ఠ్యంత ములపై నిల్చియున్నవి. వానికి 'కూర్చి'తో సామ్యమెట్లు? ఉదాహృతసంస్కృత వాక్యములలోని "నదీ మన్వవసితా.....భక్తో విష్ణుం ప్రతి" మున్నగువాక్య ములలోని—నదీవిష్ణుప్రభృతులు ద్వితీయాంతములు కర్మవాచకము లనుకొనుట కేవలభ్రాంతిమూలకము. శాస్త్రవిరుద్ధము. అచటిద్వితీయకర్త్రర్థమున వచ్చినది కాదు. కర్మప్రవచనీయయోగమున వచ్చినదయియున్నది.

విస్తర. ౩౫౫ I విష:—"క్రియచే జెప్పఁబడని కర్త కర్మలకు, (వింత ప్రయోగము) తృతీయవచ్చును. ఉదా:—రాముని చేత బాణము చేత వాలిహల్వం బడెను." (ఆం. భా. అ. కార. ౨౮ సూ.) అనభిహితకర్మమునకుఁ దృతీయవచ్చు ననుట కేవలము ప్రామాదికము.

వంటకమునఁగా నన్నమును వండెననుచో వంటచేయుట యనువ్యాపారమున కాశ్ర యుఁడు దేవదత్తుఁడు కర్త. వంటయనఁగాఁ బాకము (మెత్తన) ఫలము. దాని కాశ్రయము వంటక మనఁగా నన్నము కాన వంటకము కర్మంబయ్యె. అట్టి కర్మం బున ద్వితీయవచ్చి 'వంటకమును'అని సిద్ధించెను. 'వండెను' అనుక్రియలోని తిజ్విభక్తి కర్తృకర్మకమగుటచేఁ గర్తను శెప్పుచున్నదిగానఁ గర్తృవాచిదేవదత్త శబ్దముపైఁ గర్తృకర్మకమై యగు తృతీయ రాక ప్రాతిపదికార్థక ప్రథమావిభక్తి నిల్చెను. కాఁగా 'దేవదత్తుఁడు వంటకమును వండెను' అనునది సిద్ధించెను.

సర్వవిభక్తి స్సంస్కృతతుల్యా (ఆం. చిం. హాల ౧౫౫ కా. అహో. ర౨౩ పు.)

గతి - బుద్ధి - ప్రత్యవసానార్థ - శబ్దకర్మ - కాకర్మ కాణా మణికర్తా సణౌ. (౧-ర-౫౨) గతార్థబుద్ధ్యర్థానాం

నన్నయా శబ్దకర్మణా మకర్మకాణాం చాణౌ యఃకర్తా స ణౌ

౨౩౬ విషయము కర్మస్యాత్. శత్రూ నగమయత్ స్వర్గం। వేదార్థం స్వా నవేదయత్ । ఆశయ చ్చామృతం దేవాన్ । వేద మథ్యాపయ ద్విధిమ్। ఆసయ త్సలిలే పృథ్వీం। య స్స మే శ్రీహరి ర్గతిః. (సి. కౌ. కార. ౫౭౦ సూ.).

కల్పతరు. ౨౩౬ విష:—సర్వవిభక్తి రితాద్యాదిసూత్రము ననుసరించి గతి బుద్ధ్యాద్యాది పాణినిసూత్ర మిటవివరింపఁబడుచున్నది. 'ణిచ్' అనునది సంస్కృత మునఁ బ్రేరణార్థకప్రత్యయము. గత్యర్థకాదిక్రియల కప్రేరణమునఁ గర్త యగునది ప్రేరణమునఁ గర్మంబగును. గత్యర్థకములనఁగా గమనార్థకములు. బుద్ధ్యర్థకములన జ్ఞానార్థకములు, ప్రత్యవసానార్థకములన భోజనార్థకములు. శబ్దకర్మ కములనఁగా మాట = పలుకు మున్నగునవి కర్మముగాఁగల ధాతువులు. అకర్మకము లనఁ గర్మాకాంక్ష లేనివి. ఉండు - కలుగు - అగు - మేల్కాను - వర్ధిలు - లజ్జించు - క్షీణించు - భీతిల్లు - జీవించు - చచ్చు - శయనించు - మున్నగునవి. కొన్ని యర్థ ములుగల ధాతువు లకర్మకములగునని వైయాకరణులు వివరించిరి. శ్లో. సత్తా - లజ్జా - స్థితి - జాగరణం। వృద్ధి - క్షయ - భయ-జీవిత మరణమ్। శయన - క్రీడా- రుచి - దీప్త్యర్థా। నైతే కర్మణి ధాతవ ఉక్తాః" (ముగ్ధ. గిరిశచంద్రకృతవ్యాఖ్య. ౧౬౦ పుట.) ఇట్లె యింకను ననేకధాతువులు చెప్పఁబడినవి. విస్తరభీతి సుదాహరింప లేదు. (ముగ్ధ. దుర్గాదాసవ్యాఖ్య. ౯౩౨ సూ.).

శత్రూనిత్యాదిః—ఏహరి శత్రులను స్వర్గమును బొందించెనో (గత్యర్థోదాహృతి), తనవారిని వేదార్థము నెఱుంగునట్లుచేసెనో (బుద్ధ్యర్థ), దేవతల నమృతమును దినిపించెనో (అశనార్థ), బ్రహ్మను వేదమును జదివించెనో (శబ్దకర్మక), సముద్రజలమున భూమి నుండునట్లు చేసెనో (అకర్మక), యట్టిశ్రీహరియె నాకుగతి యని యుదాహృతశ్లోకార్థము. 'శత్రువులు స్వర్గమును బొందిరి' అనునది యప్రేరణ వాక్యము. 'శ్రీహరి శత్రువులను స్వర్గమును బొందించెను' అనునది ప్రేరణ వాక్యము. శత్రులు స్వర్గమును బొందువట్లు శ్రీహరి చేసెను గాన శ్రీహరి ప్రేరణ కర్త. అప్రేరణమునఁ గర్తయగు 'శత్రువు' ప్రేరణమునఁ గర్మంబయ్యెను. కాన్ఁ గర్మవాచకమగు 'శత్రువులు' అనునది 'శత్రువులను' అనెడి ద్వితీయాంతరూపమునందెను. ఇట్టిపద్ధతిచే నప్రేరణమున నకర్మకమగు క్రియ ప్రేరణమున సకర్మకమగును. ఉ. సముద్రజలమందు భూమి నుంచెను. అప్రేరణమున సకర్మకమగు క్రియ ప్రేరణమున ద్వికర్మకమగును. ఉ. హరి శత్రులను స్వర్గమును బొందించెను. అప్రేరణమున ద్వికర్మకమగునది ప్రేరణమునందును ద్వికర్మకముగనే యుండును. అప్రే:—దేవదత్తుఁడు రాజును ధనమును యాచించెను. ప్రేర:—యజ్ఞదత్తుఁడు దేవదత్తునిచే రాజును ధనమును యాచింపించెను. ఇందు దేవదత్తుఁడనభిహితకర్త యగుటచే - బా - కార - 3 సూత్రముచొప్పున ననభిహితకర్తృవాచకము తృతీయాంత మయ్యెను. అభిహితకర్తృవాచకమగు యజ్ఞదత్త శబ్దము ప్రథమాంత మయ్యెను. అప్రేరణకర్తయగు దేవదత్తుఁడు యజ్ఞదత్తునిచేఁ బ్రయోజ్యుఁడు గానఁ బ్రయోజ్యకర్తయు ననఁబడును. యజ్ఞదత్తుఁడు ప్రయోజకకర్త. ప్రయోజ్యకర్త = అనభిహితకర్త = అప్రేరణకర్త. ప్రయోజకకర్త = అభిహితకర్త = ప్రేరణకర్త.

ప్రయోగములు:—తే-సీ. విదగుఁడు.....నిన్ గఱపె బుద్ధి. (ఆది. ౬ ఆ. ౧౪౫). సీ ద్రోణగాంగేయులు దురితవిదూరులు నిన్నెద్ది గఱపరి నెమ్మితోడ (ఆది. ౮ ఆ. ౪౩.) క. తడయక యబ్బూపతి శుక్రుఁ ద్రావించి రొగన్. (ఆది. 3 ఆ. ౧౧౪) క. వినుఁ మాచామ్యులు సూర్వురు।.....అజ్జనపతి వినిపింతురు తత్త్వనిరూపకశాస్త్రములు.....(శాంతి. ౪ ఆ. 3౪౦.) చ.....నీవు మున్ । కనినది విన్నయట్టిది ప్రకామకుతూహలచిత్తుఁడైన కృ।ష్ణుని వినిపింపు నావుడు (ఆను. ౪ ఆ. ౪౧3.) (ప్రాసప్రయోగము). (పయి వానిలోని - శాస్త్రములు. వినినది మున్నగునవి ద్వితీయార్థకప్రథమలు.) క. విమలాత్ముఁడు పారాశ్। ర్యముసీంద్రుఁడు శిష్యులను మహాభారతపం। చమములగు వేదముల మే। రుమహీధరవాసియై కరుణఁ జదివించెన్. (శాంతి. ౬ ఆ. 3౯౯.).

అంతర్గతప్రేరణార్థకములు:—ఆ-వె...విధులఁ గడచి యొందు।'ఆ' గఁబడినవాని లోఁగక చేయుట।యథమగతికి మూర్ఛము.....(ఆది. 3 ఆ. ౨౨౦.) (ఆఁగు. ప్రే. ఆఁగు = ఆఁపు. ఆఁగఁబడిన = నిషిద్ధ.). క. కఱచునెడ నేయునెడ వడిఁ। బఱచునెడం బెనఁగునెడ నపారబలంబుల్ । మెఱయునెడ.....(ఆది. ౫ ఆ. ౧౬౪) "మెఱయు—దే - అ - క్రి - ప్రకాశించు.....అం - ప్రే - బయలుపఱుచు." (శ-ర). ఆ-వె.....। కలయ బెరసినపుడు కలితనంబు। మెఱుఁగుదురు మహాత్ములు ..... (విరా. ౪ ఆ. ౨౨3.) (కలితనము = సాముర్థ్యము.). సీ. అరుణాంబుదంబులు పరఁగి పెన్నెత్తురుఁ, గండలుఁ గురిసె మార్తాండబింబ। ము..... (అశ్వ. ౪ ఆ. 3౯ ప.) "కురియు దే - అ - క్రి - ౧ వర్షించు. అం-ప్రే-కురియించు." (శ-ర). సీ.... ...వీను శంతనుసుతుండు। గురుఁడును విదురుఁడు కూర్మొఁని కూర్మొఁని, చెవులలోఁ బోయమె సనిశేషకార్య (తే-గీ.) వచనములు..... (స్త్రీ. ౧ ఆ. ౧౪౨.) "కూరుకొను - దే - అ-క్రి - చొచ్చు, అంప్రే, చొప్పించు, క్రుక్కు. (రూ - కూర్మొఁను.)." (శ-ర).

గతి - బుద్ధి - ప్రత్యవసానార్థ - శబ్ద - కర్మ - కాకర్మకం
బుల కప్రేరణంబునం గర్తయగునది ప్రేరణంబునం
గర్మంబగు. ౧౨3. (క్రియాపరిచ్ఛేదము)

బాలవ్యా వివరణము. ౨౨౬ I విషయము.

పొందు మొదలగునవి గత్యర్థకంబులు. తెలియు మొదలగునవి బుద్ధ్యర్థకంబులు. తిను మొదలగునవి ప్రత్యవసానార్థకంబులు. విను - చెప్పు - చదువు - మొదలగునవి శబ్దకర్మకంబులు. అకర్మకంబులు ప్రసిద్ధంబులు. మైత్రుండు గ్రామంబుం బొందెను. చైత్రుండు మైత్రుని గ్రామంబుం బొందించెను. లాతిచోసహిత మిక్కార్యంబు గానంబడియెడి. మైత్రుండు పుడమి నేలెను. చైత్రుఁడు మైత్రునిం బుడమి నేలించెను.

సంజీవని. ౨౨౬ I విష:—గత్యర్థకములు = గమనార్థకములు, బుద్ధ్యర్థకములు = జ్ఞానార్థకములు, ప్రత్యవసానార్థకములు = భోజనార్థకములు, శబ్దకర్మకములు = పాఠము మాట మున్నగునవి కర్మముగాఁ గలవి. అకర్మకములు = కర్తాకాంక్ష లేని ధాతువులు. ఉండు - కలుగు - అగు - చచ్చు - లజ్జించు - భీతిల్లు - మేలొఁను - మొదలగునవి. 'మైత్రుండు గ్రామంబుం బొందెను' అనునది గత్యర్థకమగు నప్రేరణవాక్యము. ఇందలి కర్తయగు మైత్రుఁడు ప్రేరణమున గర్మంబయ్యెను.

కాఁగా నట్టికర్మవాచకము 'మైత్రుని' అనుద్వితీయాంతరూపము నంది ప్రేరణవాక్య మున నిల్చెను. అట్టియెడలఁ మైత్రుని గ్రామమును బొందించిన చైత్రుఁడు ప్రేరణ కర్త యయ్యెను. అట్టికర్త 'పొందించెను'అను క్రియలోని కర్తృక లిట్టుచే నభిహిత మయ్యెను గానఁ గర్తృకతృతీయ రాక ప్రాతిపదికార్థప్రథమయె వచ్చినది. కాఁగా 'చైత్రుండు మైత్రుని గ్రామంబుం బొందించెను'అను ప్రేరణవాక్యము సిద్ధించినది. పొందుధాతువు సకర్మకము గానఁ బ్రేరణంబున ద్వికర్మక మయ్యెను.

లాతిచోసహిత మనఁగా గత్యర్థకాదులలోఁ జేరనిధాతువుల ప్రయోగము లందును నిక్కార్యం బనఁగా 'అప్రేరణంబునఁ గర్తయగునది ప్రేరణంబునం గర్మం బగుట' అనునట్టి కార్యము సంభవించుట కవిప్రయోగంబులం గలదని యర్థము. వీలుధాతువు గత్యర్థకాదులలో నిది కాకున్నను నట్టికార్యము గల్గెనని యుదాహా రించుచున్నాఁడు. మైత్రుండు భూమి నేలె ననెడి యప్రేరణస్థలములోని కర్తయగు మైత్రుఁడు ప్రేరణమునఁ గర్మంబయ్యెను. అచటఁ బ్రేరణకర్తృవాచక చైత్రశబ్దము ప్రథమాంతముగనుఁ బ్రేరణంబునఁ గర్మంబయిన మైత్రునకు వాచకమైనశబ్దము ద్వితీ యాంతముగను నిల్వఁగా 'చైత్రుఁడుమైత్రునిం బుడమి నేలించెను.' అను ప్రేరణవాక్యము సిద్ధించెను. (విస్తర 1. 11). గురువు శిష్యునిచే నక్షరములను బలికించెను. మున్నగునవియు లాతస్థలములలోనివె యనఁదగును.

విస్తర 1 ౨3౬ 1 విషఁ:—సంస్కృతమునందును నిల్చె లాతిచో సహిత మిక్కార్యము గలదని శ్రీరామగంగాధర తర్కవాగీశభట్టాచార్యుఁడు ముగ్ధబోధ వ్యాకరణ వ్యాఖ్యలో వ్రాసియున్నాడు."ఏవం జ్ఞానార్థత్వేఽపి శ్రద్ధార్థిహాణం క్వచి దన్యత్రాపీతి జ్ఞాపనార్థమ్. తేన—'పురుహూతద్విషో ధుర్షు। యుక్తాన్ యానస్య వాజినఃl ఆయూంషి త్వత్తు నిర్భిద్య। ప్రాభఞ్జని రమోచయ దితిభిట్టిఃl శూరసేనం పౌరుషం త్యాజయతి. ముక్తాజాలం చిరపరిచితం త్యాజితో దైవగత్యా. దేవ దత్తం శతం దాపయతీత్యాది స్యాత్." (ముగ్ధ. వ్యాఖ్య. ౨౮౯ సూ. ౧౮౧ పుట.) ఇట్లుగుటచేతనే భట్టారకాదులును లాతిస్థలములందు సైతమిక్కార్యమును బ్రయో గించిరి. క.....అవనీశ్వర మాతనిఁ బూన్చి (సభా. ౧ ఆ. ౫౯ ప.) (ప్రాస గతము.). మ.....భువనేశత్వభరంబుఁ బూన్పఁదగునే పూరున్ జఘన్యాత్మ జున్. (ఆది. 3 ఆ. ౧౯౬.). చ. మద మడఁగించి భూపతిసమాజము నెల్లను నిన్నుఁ గొల్వఁజే। యుదు సని పూని.....నీసుతులు మంత్రులు సొబలు జూద్రహార్చి సం। పదఁగొని.....(ఉద్యో. 3 ఆ. ౨౮౦.) మ.....షడ్వక్త్రుండు..... .....చేవతల నే లించుం ద్రిలోకంబులన్. (నన్ని. శు. ౧౦ ఆ. ౫౦౬ ప.)

మ. మునులవ్వీరు భజింపరే క్రతువు లామోదంబుతో నమ్మహా। త్మునిఁ జేయింపరె (శాంతి. ౧ ఆ. ౨౮౭.) (ప్రాసప్రయోగము.) క. మాతలి పాణిగ్రహణం। బాతనిఁ జేయించి.....(ఉద్యో. 3 ఆ. ౨౯3.)

విస్తర. II ౩౬౬ I విష:—పాణినీయులును గత్యర్థకాదులలోఁ జేరిన కొన్నిటి ప్రయోగమున 'నీవహోర్య'మున్నగు వార్తికాదులచొప్పునఁ బ్రైకార్యములు రావనియు, గత్యర్థకాదులలోఁ జేరని కొన్ని ధాతువుల ప్రయోగమున "దృశేశ్చ. దర్శయతి హారిం భక్తాన్ (గురుః)","హృక్రోరన్యతరస్యామ్(౧ ౪-౫3) హారయతి-కారయతివా భృత్యం భృత్యేన కటమ్" (సి-కౌ). మున్నగురీతిని ప్రైకార్యములు వచ్చుననియు వచించియున్నారు. (అనుబంధము I) "ప్రభుః భృత్యేన భారం వాహయతి" (ప్రభువు భృత్యునిచే భారమును వహింపించుచున్నాఁడు) అనునది మొదలగుచోట్ల వహ్ ధాతువునకు గత్యర్థకత్వమే లేదు. అట్లయినను నద్దాని కైప్రైటోగత్యర్థకత్వమును గల్పించి యాసిద్ధమును వైయాకరణులు సమర్థించిరి— "యద్యపి నీవహోర్యః ప్రాపణ మర్థః తథాపిగత్యనుసారివ్యాపారార్థకే ప్రాపణే గతే ర్విశేషణత్వేన ప్రవిష్టతయా గత్యర్థత్వాత్ ప్రాప్తి రిత్యర్థః. (బాలమ.

ఆనుబంధము I విస్తర II ౩౬౬ I విష:—"దృశ్చేశ్చ" మున్నగునవి తత్తద్ధాతుమాత్రపరములెకాని తత్తదర్థకధాతుపరములు కావు. అట్లె కానిచో గత్యర్థకములు మున్నగురీతిని జెప్పినట్లె దృశ్యర్థకములు మున్నగురీతిని జెప్పియుండరా? ఇంతయేల! "గతిబుద్ధ్యాదిసూత్రే (సి. కౌ. ౫౭౮) జ్ఞానసామాన్యార్థానా మేవ గ్రహణమ్-నతు తద్విశేషార్థానా మితిన్యేన జ్ఞాప్యతే. తేన స్మరతి జిఘ్రతిత్యాదీనాం న." (సి. కౌ. కార. ౫౭౦సూ. భట్టోజీదీక్షి) "ఆదినాప్రేక్షణాదీనాం సంగ్రహ:" (బాలమ.వాఖ్య.) అని కంరోక్తముగనే చెప్పఁబడెను.ఇట్లగుటంజేసి దృశ్యర్థకములకు వచ్చునని వ్రాసిన యీక్రింది-బౌ-గు-ప్ర-వాక్యాద్యులు నిర్మూలములు. "దృశేశ్చ-అనువార్తికముచేత సంస్కృతవ్యాకరణానుసారంబుగా నాంధ్రభాషయందుం జూడ గత్యాదర్థకధాతువులకుఁ బ్రేరణంబున, నప్రేరణంబందలి కర్త కర్మంబగుట ప్రసక్తంబగుచుండ—" (బా.గు.ప్ర.క్రియా.౧౨౮ సూ.వ్యాఖ్య.) "సంస్కృతవ్యాకృతి ననుసరించి (దృశేశ్చ) దృశ్యర్థధాతుయోగమునను నప్రేరణకర్తకుఁ బ్రేరణమునఁ గర్మత్వము గలుగవలసియున్నది"(బౌ-సా=పే.క్రియా-౧౨౮ సూ-వ్యాఖ్య). ఇట్లగుట చేతనే "కన్వాదియోగంబునం బ్రయోజ్యకర్తకు షష్ఠి నిత్యంబుగ నగు" (బా.క్రి. ౧౨౮ సూ.) అని సూరిసూత్రింపఁగల్గెను.

౧౧౦౯ వార్తికవ్యాఖ్య) గమనము లేక వహనముగాని ప్రాపణముగాని సంభవింపదుగాన నయ్యివి గమనార్థకములుగాఁ గల్పింపఁబడుచున్నవని తాత్పర్యము. ఈకల్పనమును గొందఱు నిరసించుచున్నారు "ఇట్టికల్పనమునం దరుచిచేతనే మతాంతరము వెలసియున్నది. "నీవహ్-ధాతువులు ప్రాపణార్థకములుగాని గత్యర్థకములు కావు. అని కొందఱమతము. వీరిమతమున 'నీ వహోర్న్న' అను నిషేధ మనావశ్యకమని గ్రహించునది" (కౌముదీశరదాగమము.విభక్త్య. ౧౮పు) ఇట్టి యభిప్రాయభేదములచేతనే (అనుబంధ II) సూరి లాఁతిచో సహిత మిత్యాది వివరణము చేయుటయు భట్టారకాదులు గత్యర్థకాదితరస్థలములందును నేతత్సూత్ర కార్యములను బ్రయోగించుటయు సంభవించెనని యెఱుంగునది. ఇట్లు గతిబుద్ధ్యాది సూత్రమునకు విషయములుకాని "పూను ఏలు" మున్నగుధాతువుల ప్రయోగమున సయిత మ్ప్రేరణకర్తకుఁ గర్మత్వము ప్రయోగింపఁబడుటయేకాక యయ్యిది యనభిహితకర్తయగుటచేఁ దృతీయాంతముగాఁ బ్రయోగింపఁబడుటయుఁ బ్రయోగదృష్ట మగుచున్నది. "ద్విపద-క్రతు వమ్మహాత్మునేఁ గావించెనేని" (రంగ. రా. యూ. ము. ౧౪పు.) "మైత్రుండు పుడమి నేలె ననుదానికిఁ జైత్రుండు మైత్రునిచేఁ బుడమి

అనుబంధము II విస్తర II ౩౩౬ I పేప. గుప్తార్థప్రకాశికాకర్తలాఁతిచో సహిత మిత్యాది సూరివివరణమునకుఁ వ్యాఖ్యచేయక యుపేక్షించి గత్యర్థకాదులలోఁ జేరని యట్టి లాఁతివానియందు గత్యర్థకత్వాదులను గల్పింప యత్నించెను. "మ...భార్గవదౌహిత్రుఁడు పాత్రుఁ డీయదుఁడు లోకఖ్యాతుఁ డుండంగ నీ/భుంనే శత్వాభరంబు పూన్పఁదగునే పూరున్ జగున్యాత్మజున్ (ఆది. 3 ఆ. ౧౯౬)...ఇచ్చటను 'బూను'నకుఁ బొందుట యర్థము చెప్పవలయును.....వహించుట యర్థము చెప్పుకొన్నచో 'నీ వహోర్న్న' అనువార్తికముచే...కర్తృత్వనిషేధ మున్నందున... తృతీయావిభక్తి వచ్చి 'పూనుచే' అని ప్రయోగింపవలసివచ్చును....ఈప్రయోగంబు గ్రామాదికంబని చెప్పవలసివచ్చునుగాన నిచట సందర్భవశమునఁ బూన్పుటకుఁ బొందించుట యర్థంబని యూహించునది" (బా. గు. ప్ర. క్రియా. ౧౩౩ సూ. వ్యాఖ్య.). గ్రామాదిక మనవలసివచ్చు ననిలేని గత్యర్థమును గల్పింపవలయునఁట! అపుడు గ్రామాదికత్వము తప్పి పోవునఁట! ఇట్టి లేనిపోని కల్పనములను జేయుట కంటె సంస్కృతమునందే యీవిషయమున నభిప్రాయభేదము లుండుటచేతను సంస్కృతమునందును గత్యాదర్థకేతరస్థలములందును నేతత్సూత్ర కార్యములు కవి ప్రయుక్తములయి యుండుటచేతను (విస్తర. I ౩౩౬ I పేప.) భట్టారకాదులు లాఁతిచో సహితము ప్రయోగించి రనుట యుక్తముకాదా?

నన్నయా తత్ర తృతీయా షష్ఠీచ । విభక్తీ సమ్మతే ఉభే (వికృ.
త్రి3౮ విష. క్రియా. త్రి3 కారి. అహో. ౫౦3 పుట.)

కల్పతరు-త్రి3౮ విషః—ఈకారిక "నతు ణౌ భవేచ్చ లోపోన్యార్థే యో వర్తతే పరే తస్మిన్" అను చింతామణిసూత్రమును సవరించుసందర్భములోనిది గాన నిందలి 'తత్ర' అనుదాని కాణిజ్ఞమందని యర్థము చెప్పనలయును. తత్ర = ఆప్రేరణార్థమునందు, అప్రేరణకర్తకుఁ బ్రేరణమున ద్వితీయ రానప్పుడు దానికి, తృతీయా - షష్ఠీ-చ ఉభే-విభక్తీ = తృతీయ-(ఒకిప్పుడు) షష్ఠి (ఒకప్పుడు) అనెడి రెండువిభక్తులును, సమ్మతే = సమ్మతములగును. అప్రేరణకర్తృవాచకము ప్రేరణమున ద్వితీయాంతము కానపుడు కొన్నియెడలఁ తృతీయాంతమును గొన్ని యెడల షష్ఠ్యంతమును నగుట సమ్మతమని తాత్పర్యము - 'సర్వవిభక్తి స్సంస్కృత తుల్యా' అను చింతామణి చొప్పున నప్రేరణకర్తృవాచకము ప్రేరణమున ద్వితీయాంత మగుటయుఁ గానపుడు తృతీయాంతమగుటయు సంస్కృత వ్యాకరణములనుండియె తెలియఁగలదు. అట్లు ద్వితీయరానపుడు తృతీయ మాత్రమె వచ్చుటకాక కొన్నియెడల షష్ఠి వచ్చుటయుఁ గలదని చకారస్వారస్యమున నెన్ననగును-(వి సర.) ఉదా.—అప్రే:—దేవదత్తుఁడు

నేలించెననియు వాక్యములు గలుగనేరవని తేలుచున్నది" (బా. సా. పే. క్రియా. ౧౭3 సూ. వ్యా.) అను పేటికావాక్యము నిరాధారము. "లాతిచోసహిత మిక్కార్యంబు గానంబడియెడి" అని మాత్రమే సూరి వివరించెనుగాని యక్కార్యంబు నిత్యంబని నచింపలేదు. ప్రయోగములును దాని నిత్యతను నిర్వహింపఁజాలవు. కావున నట్టికార్యమున కనిత్యతను బాటించునపు డట్టి యనభిహిత కర్తకుఁ దృతీయ వచ్చుటయే సహజముగదా! (బా. కార. 3సూ.). కావుననే కదా సూరి. "చైత్రుఁడు మైత్రునిచేత వంటకమును వండించెను" అని యుదాహరించెను (బా. క్రియా. ౧౭౭. సూ. వివ.). మ...సమదదేవారాతిరించోళిచేఁ । దినిపించెన్ దృణరాజి...(దశా. ౭ ఆ. ౪౦౦. సూ. రా. ని.) అను నిట్టి యళినార్థకథాతు ప్రయోగము నందును నప్రేరణకర్తకుఁ బ్రేరణమునఁ గర్మత్వము లేకుండుటనరయ నార్షచీనులెల్లెడ నిక్కార్యము బహుళమని తలంచి రననగును.

విస్తర త్రి3౮ విషః— ఈ తత్రేత్యాదికారిక కర్మార్థకవాక్యపరముగా నహోబలపతిచేతను దదనుయాయి కవిజనమండనకారాదులచేతను నన్వయింపఁబడెను. "తత్ర తృతీయా షష్ఠీచ.. ...ఇత్యధర్వణవచనాత్ విభక్తిద్వయమ్.

వంటకమును వండెను. ప్రే:—యజ్ఞదత్తుఁడు దేవదత్తునిచే వంటకమును వండించెను. అ-ప్రే-భరతుఁడు రాజ్యము నేలెను. ప్రేర:—రాముఁడు భరతుని రాజ్యము నేలించెను. = రాముఁడు భరతునిచే రాజ్యమునేలించెను. షష్ఠివచ్చుటకు:—అప్రే. అర్జునుఁడు తత్త్వముం దెలిసెను (తెలిసికొనెను). కృష్ణుఁ డర్జునునిఁ దత్త్వముం దెలిపెను - కృష్ణుఁ డర్జునునకుఁ దత్త్వముం దెలిపెను. అ-ప్రే:—రాముఁడు రామాయణమును వినెను. ప్రేర:—కుశలవులు రాముని రామాయణమును వినిపించిరి. కుశలవులు రామునకు రామాయణమును వినిపించిరి. (ప్రేర) అర్జునుఁడు తనయన్నలఁ దమ్ముల నుత్తరుని గానిపించెను. (ఉత్తరుఁ డర్జునునియొక్క యన్నలఁ దమ్ములఁ గనెనని యప్రేరణవాక్యము). అర్జునుఁ డుత్తరునకుఁ దనయన్నలఁ దమ్ములఁ గానిపించెను. (కనుధాతు ప్రేరణరూపము కానిపించు). ప్రయోగములు:—మ. ఈవచ్చు నన్నదవీరావళికిం భుజావిభవవిన్యాసంబు గాన్పించి (విరా. ౪. ఆ. ౨౬3). ఉ. అత్తతి లేచివచ్చి తన యన్నలఁ దమ్ములఁ గానిపించెన। యుత్తరు నర్జునుండు...(విరా. ౫ఆ. 3౪౨) క. వానిం దోడ్కొనిచని యా।భూనాథునిఁ గానిపించి...(ఆగ. 2ఆ. 2ప.) క. చనుదెంచి పేడితనమును। వనితారూపమ్ము సమర వాసవసుతుఁడా।మనుజాధీశునకు సభా। జనులకుఁ దనుఁ జూపి మందసంచారమునన్ (విరా. ౧ఆ. ౨౨౯).

ఈసూత్రమునందలి తత్ర శబ్దము చింతామణిలోని నతు నణా విత్యాది నాకర్షించుచున్నది. కావున వికృతివివేకము చింతామణి శేషగ్రంథమునుట స్పష్టమగుచున్నది.

అనభిహితకర్త కొకానొకచో షష్ఠి బహులంబుగా
నగు. ౧౩౪ (క్రియాపరిచ్ఛేదము). రాముఁడు మిథిలం

మాచే ఘటింపఁబడియెన్ = మాకు ఘటింపఁబడియెన్." (అహో. ౫౦3 పు) (కృ. క్రియా. ౨3. సూ. వ్యాఖ్య; నారా. గాణ. ౨౯౪. కారి. ౧౪. ప. కారక). మాచే ఘటింపఁబడియె ననుదానికి మాకు ఘటింప బడియె ననునది పర్యాయమనుట యెంతమాత్రము సరికాదు. 'మాచే ఘటింపఁబడియె' అను నర్థమునందు మాకు ఘటింపఁబడియె నని యెచ్చటను బ్రయోగింపఁబడి యుండలేదు. అచటి 'మాకు' అనుదానికి 'మానిమిత్తము' అనునర్థము వచ్చునేకాని 'మాచే' అనునర్థము రానేరదు. ఆవాక్యమున ఘటింపఁబడియె ననుదానికి వేఱొకకర్త యథార్థాహార్యము కావలసియున్నది. "మాకు నీచే ఘటింపఁబడియె" అనురీతి నాన్వాక్యముండవలసి యున్నది.

గనియె. రామునకు మిథిల గనంబడియె. రామునిచే మిథిల గనంబడియెను. మైత్రుఁడు తత్వంబుం దెలిసెను. చైత్రుండు మైత్రునకుం దత్వంబుఁ దెలిపెను. కన్యాది యోగంబునం బ్రయోజ్యకర్తకు షష్ఠి నిత్యంబుగా నగు. విశ్వామిత్రుఁడు రామునకు మిథిలం గానిపించెను. కృష్ణుం డగ్గసునకు విశ్వరూపంబుం జూపెను.

బాలవ్యాకరణ వివరణము. ౩౩౭ I విషయము

సంజీవని. ౩౩౭ I విష:— తిజాదిప్రత్యయములచేఁ గర్మగ్ర మభిహితము కానపు డట్టికర్మవాచకమున కొకానొకప్పుడు షష్ఠివచ్చునని సూత్రార్థము. బా. కార 3 సూత్రముచొప్పున నట్టికర్మవాచకమున్నపు డ్వితీయ వచ్చుట సహజమె. 'రాముఁడు మిథిలను గనియె' అనునది కర్మకర్తకవాక్యము. 'రామునిచే మిథిల గనంబడియెను' అనునది బానికర్తృకవాక్యము. 'కనంబడియెను' అను క్రియలోని తిజ్జు కర్తృకర్మగాన నీకర్తృకవాక్యమునఁ గర్మం బభిహితమయ్యెను గాని కర్త యభిహితముకాలేదు. కావున నట్టి యనభిహితకర్మవాచకము బా. కార. 3. సూత్రము చొప్పునఁ ద్వితీయాంతమగుట సహజమె. అట్టికర్మవాచకము షష్ఠ్యంతమును నగునని ప్రకృతసూత్ర ముపదేశించుచున్నది. కాని యిట్టియర్థమున షష్ఠివచ్చుట కవిప్రయోగములం దెచ్చుటను లేదు. (విస్తర-I) ఇట్టిసూరిగారి యపమార్గమున కహోబలపండితీయములోని వెనుకవివరింపఁబడిన (విస్తర. ౩౩౭ విష.) ప్రామాదిక సమన్వయమును "మాచే ఘటింపఁబడియె=మాకు ఘటింపఁబడియె" (అహో. ౫౦౩ పు) అను ప్రామాదికోదాహృతిగు మూలములై యున్నవి. 'రామునకు మిథిల గనంబడియె' అనుదానిలోని 'రామునకున్' అనునది "రాముచేతన్" అనుదానికిసరి యగు నర్థముగలది కాకున్నను ఘుణాక్షరన్యాయమున సూరిచే నుదాహరింపఁబడిన వాక్యములు రెండును దుల్యమయిన యర్థము గలవానివలెఁ గన్పట్టును. తుల్యార్థము లనునపుడు సూరి యుదాహృతిలోని 'కనంబడియె' అనునది యకర్మకమును 'ప్రత్యక్షమగు - గోచరించు' అనునర్థము గలదియు నగు వేఱొకథాతువునుండి

విస్తర I ౩౩౭ I విష:—గుప్తార్థప్రకాశకా వేటికావ్యాఖ్యలును నీ ప్రామాదికమార్గమునఁ యున్నవి. "రామునకు మిథిల గనంబడియె.....కర్తయైన రాముఁడు ఆఖ్యాతముచే నభిహితుండు కానందున - కార - 3 సూత్రముచే 'చేత' వర్ణకము ప్రాప్తించుచుండఁగా నీ సూత్రముచే 'చేత' వర్ణకంబునకు మాత్రము బాధకంబై షష్ఠివచ్చి వైవిధంబుగా వాక్యంబయ్యె" (బా. గు. ప్ర. ౪౩౪ పుట. ద్వి. ము.) వేటికయు నిట్లేయున్నది (బా. సా. వే. ౯౯౩ పుట.)

యేర్పడిన రూపమెకాని సకర్మకమగు 'కను' ధాతువుయొక్క కర్మార్థకరూపము కాదు. "కనఁబడు = కానఁబడు. అ. క్రి (కనన్ + పడు) అగపడు - కనుపట్టు - గోచరించు" (సూ.రా. ని.) ("కనఁబడు=కనుటనుబొందు=కనుటకుఁబడు=గోచరించు".) ఇంకఁ బ్రేరణమున నసభిహితకర్తృవాచకమున కనఁగాఁ బ్రయోజ్యకర్తృవాచకమునకుఁ బైఁగాషష్ఠివచ్చుటకు ఉదా:—"అప్రే:—మైత్రుండు తత్వంబుం దెలిసెను. ప్రేర:—చైత్రుండు మైత్రునకుం దత్వంబు దెలిపెను" అని సూరి యుదాహరించెను. ఇచట నప్రేరణమున బుద్ధ్యర్థకమగు 'తెలిసెను' అనుదాని కర్త మైత్రుఁడు. ప్రేరణవాక్యమునఁ 'తెలిపెను' అనుచోటి యాఖ్యాతముచే నభిహితంబు గాకుండు టంజేసి యట్టి ప్రయోజ్యకర్తృవాచకమునకుఁ బ్రకృతసూత్రముచే షష్ఠి పాఱీకముగ వచ్చెను. చైత్రుండు మైత్రునిఁ దత్వంబుం దెలిపె నని ద్వితీయయుఁ బక్షాంతరమున రావచ్చును. (విస్తర II)

"కన్యాదియోగంబునం బ్రయోజ్యకర్తకు షష్ఠి నిత్యంబుగ నగు. విశ్వామిత్రుఁడు రామునకు మిథిలం గానిపించెను. కృష్ణుఁడు డగ్గుననకు విశ్వరూపంబుం జూపెను" అని సూరి వివరించెను. అనభిహితేత్యాది ప్రకృతసూత్రములోని బహుళగ్రహణముచే 'కను - చూచు' మున్నగు ధాతువుల ప్రయోగమునఁ బ్రేరణవాక్యమునందలి ప్రయోజ్యకర్తృవాచకమున కనఁగా నసభిహితకర్తృవాచకమునకు రావలసిన తృతీయ పాఱీకముగానైన రాదనియు షష్ఠియె నిత్యముగా వచ్చుననియు సూరిగారి వివరణమునకుఁ దాత్పర్యము. ఇందులకు సూరిగారిచ్చిన రెండుదాహరములందును దృశ్యర్థకధాతువులచే నీఁబడినస్వారస్యముచేఁ గన్వాదులిటఁ 'కను - చూచు' మున్నగుదృశ్యర్థకములుమాత్రమె యని సూరియాశయము

విస్తర II పే32 I విష:— "సూత్రములోని బహుళగ్రహణమున నొకానొకచో ద్వితీయము నగు ఉదా. క. కడుఁదడవు నిద్రపోయితిఁ। బడఁతి ననుఁ దెలుపవలదె..... (ఆర 2 ఆ. పే13) (బా. గు. ప్ర. రహిళ పు. ద్వి. ము.)" అనెడి గుప్తార్థప్రకాశిక వ్రాత సరికాదు. ఈ పద్యములోని తెలియుధాతు వకర్మకము. సూరివాక్యములోనిదన్నినో సకర్మకము. "తెలియు. దే. ఆ. క్రి.....3. మేల్కాను' (శ. ర). అకర్మక మగుటచే ప్రేరణకర్త కర్మంబయ్యెను గాన 'చైత్రుఁడు మైత్రునకుఁ దత్త్వంబు దెలిపెను' అను సూరియుదాహృతికిది పక్షాంతరము కాదు. సూత్రములోని బహుళగ్రహణమున షష్ఠికి మాఱుగ రాలేదు. షష్ఠికిచటఁ బ్రసక్తియే లేదు.

నభివర్ణింపనగును. (విస్తర III). ఈ సూరిగారి షష్ఠీనిత్యతావివరణము నీక్రింది మహాకవిప్రయోగములు ప్రతిఘటించుచుండుటంజేసి షష్ఠీనిత్యత పొసఁగదు. పాఱీకషష్ఠి యంగీకార్యమె యగుట కీవఱకుఁ బ్రయోగములు చూపఁబడెను. ఉ. ఆ త్తఱి లేచివచ్చి తనయన్నలఁ దమ్ములఁ గానిపించె నయ్యిత్తరు నర్జునుండు.....(విరా. శి ఆ. 3ర.ఎ ప.) క. వానిం దోడ్కొనిచని యా భూనాథునిఁ గానిపించి (ఆర - 2 ఆ - 2 ప) క. ఆసమయమునఁ గుమారిం। గైసేసి తదీయజననిఁ గాన్పించి చకో। రీసుదతి సుప్రయాణ। శ్రీసూచనచేసి ప్రణతి నేఁ యించుటయున్ (విక్ర. ర ఆ. ంఎ ప). "కానిపించు" అనుదానికి 'గోచరించు' అను నర్థమందుకు వాడుకలు గన్పట్టుటంజేసియు నట్టియెడల షష్ఠీనిత్యత యగ్రామగుటం జేసియు సూరి యిట్లు భ్రమింపవలసె ననితోఁచెడిని. "కానిపిం(న్పిం)చు. కనిపించు స. క్రి. (కానుచు) చూపు - చూపించు - దర్శింపఁజేయు.....అ. క్రి. కన్పడు - ప్రత్యక్షమగు..... శా. ఈచందంబునఁ బంక్తికంఠునకు వాఁకేశుండు గాన్పించి (ఉ-రా. ఎ ఆ. ంవీ)" (సూ. రా. ని.)

విస్తర III త్రి3 I విష:—"కను - విను - తిను. ఇత్యాదులు కన్వాదులు" (బా - గు - ప్ర. క్రియా - ంఎర సూ - వ్యా) అనియిట్లు గుప్తార్థప్రకాశికాకర్త కన్వాదిగణమున దృశ్యర్థకములు కానట్టి 'విను - తిను' మున్నగువానిని సూరియభిప్రాయమునకు విలక్షణముగాఁ బరించుటంజేసి యీక్రింది తిక్కయజ్వప్రయోగములు బాధకములు కావలసివచ్చెను. చ.....నీవుమున్। కనినది విన్నయట్టిగ ప్రకామకుతూహలచిత్తుఁడైన కృ।ష్ణుని వినిపింపు నావుడు (అను. ర ఆ. ర౧3) (ఇందలి ద్వితీయ ప్రాసస్థలగతము). క. విను మాచార్యులు సూర్యుఁడు।.....అజ్జన పతి వినిపింతుఁ త। త్త్వనిరూపకశాస్త్రములు.....(శాంతి. ర ఆ. 3ర౦.) షష్ఠి నిత్యముగా రావలసిన కన్వాదిగణములో వినుధాతువును జేర్చుటంజేసి యీద్వితీయాప్రయోగములు బాధకములగుచున్నవి. ఇంక 'తిను' ధాతుస్థలమున నిత్యముగాఁ గాకున్నను బాఱీకముగా సైతము షష్ఠిపొసఁగ నేరదు. మ..... సుదదేవారాతిరించోళిచేఁ। దినిపించెం దృణరాజి (దశా. ఎ ఆ. ర౦౦.). గతి బుద్ధిత్వాదిసూత్రముచే నిట ద్వితీయవచ్చుట సహజమే కాన "దేవారాతిరించోళినిం। దినిపించెం దృణరాజి" ననియుండినను నుండనగును. దేవారాతిరించోళికిం దినిపించెం దృణరాజి నను సంగతముకానేరదు.

గుప్తార్థప్రకాశికాకర్త విను-తినుల షష్ఠి శ్రుతికటువుకాకుండు స్థలములను రెండిటిని గల్పించి యీక్రిందిరీతిని జూపెను. "భీష్ముండు ధర్మజునకు ధర్మంబుల

సంజీవని. ౩౩౭ II విష:—ప్రసంగవశమున నిట ' గనుధాతుప్రేరణరూప ములు సాధింపఁబడుచున్నవి. బా - క్రి - ౭౦ సూత్రముచే 'కను' ధాతువునకుఁ బ్రేరణార్థమున నించుకుఁ రాఁగా "కను+ఇంచు" అని యేర్పడును. బా. క్రి. ౭౮ సూత్రముచొప్పున "పు"గాగమము రాఁగా 'కను+పు+ఇంచు' అగును. బా. క్రి. ౭౩ సూత్రపు వివరణములోని "బాహుళకంబుచేఁ గొన్నింటికిఁ జుగాగమంబు లేదు. అను - అనుపించు, తిను - తినుపించు, కను - కనుపించు, దీనియత్వంబునకు దీర్ఘంబు నగు కానిపించు." అనుచొప్పున 'కనిపించు - కానిపించు' అనురూపము లేర్పడును. వీని యందలి 'ను' అనువాని ఉకారము బా. క్రి. ౮౫ సూత్రము చొప్పున 'ఇ' కారమయ్యెనని గ్రహింపవలెను. బా. క్రి. ౭౩ సూత్రములోని బహుళగ్రహణముచే 'కను' ధాతువునకుఁ బ్రేరణమున 'చుక్కు' వికల్పముగా వచ్చుననియు నట్టియెడ 'కను' ధాతు 'క' కారముమీఁది 'అ' కారమునకు నిత్యముగా దీర్ఘమిగుననియు నెంచినచో "కను+చు = కాను+చు = కానుచు"అను ప్రేరణరూప మేర్పడును. బా - క్రి - ౭౭ సూత్రముచొప్పున నందలి 'ను' వర్ణస్థాన మున నిండుసున్న నిల్వఁగా 'కాంచు' అను ప్రేరణరూపాంతర మేర్పడును. క. మానంబుతోడ నర్థిస్నానంబొనరించుచున్న సాత్యవతేయుం। గానించి..... (వి. పు. ౮ ఆ. 30౯ ప. సూ. రా. సి.). (ప్రాసస్థల ప్రయోగము.) గీ. కాన్పు మతనికి (ఉద్యో. ౧ ఆ. ౭౭౦.). ఇట్టిప్రేరణరూపములలో 'కానిపించు' అనుదాని యప్రేరణకర్త ప్రేరణంబునఁ గర్మంబగుట యీవఱకు విపులముగా నుదాహృత మయ్యెను. (౩౭౭-౩౭౭ I విష.) 'కానిపించు - కనిపించు' అనువానికి 'గోచరమగు= ప్రత్యక్షమగు'అనుసర్థమును గలదని యీవఱకు వ్రాయఁబడెను. (౩౭౭I విష.) అట్టి వినిపించెన్. జనని పుత్రునకు నన్నమును దినిపించెన్. ఇత్యాదిప్రయోగంబులు కారకము ౩౧ సూత్రమున (ఒకానొకచో నొకవిభక్తికి మఱియొకవిభక్తియు నగు. కార. ౩౧ సూ.) కర్మార్థంబున షష్ఠివచ్చి సాధువులైనవని తెలియవలయును. అథవా 'కన్వాదియోగంబున .....' అనుసూత్రంబున.....షష్ఠి యయ్యె." (బా. గు. ప్ర. ౮౩ పు. ద్వి. ము.) అనుగుప్తార్థప్రకాశికాపంక్తులు విమర్శసహా ములు కావు. ఇట్టియెడల నిత్యషష్ఠి యనభిహితకర్తకుఁ జెప్పుట సరికాదుగాని పాక్షికషష్ఠివచ్చుట కాటంక మేమున్నది? ఇట్లు షష్ఠి ౧౩౮ సూత్రముచేఁ బాక్షిక ముగ సాధ్యమగుచుండఁగా బా-కార-౩౧ సూత్రమునకుఁ బ్రవృత్తియెట్లు? ఉక్త సూత్రముల సాధ్యముకాని కవిప్రయోగముల విషయమునఁగదా యగతికగతిగా బా. కార. ౩౧ సూత్రము నుపయోగించుట సంప్రదాయము!

యర్థమునందును నవి ప్రేరణరూపములె యనఁదగును. అచటి ప్రేరణార్థము నీక్రింది రీతిని గ్రహింపనగును. ఉదా:—అకే:-చైత్రుఁడు మైత్రుని గనెను. ప్రే:-మైత్రుఁడు తన్నుఁ జైత్రుని గనునట్లు చేసెను=మైత్రుఁడు తన్నుఁ జైత్రుని గానిపించెను = కని పించెను = మైత్రుఁడు చైత్రునికిఁ గానిపించెను=కనిపించెను=(మైత్రుఁడు చైత్రునకు గోచరించెను.). 'కానుచు - కాంచు' అనువాని ప్రేరణార్థమునుసైత మిక్రిందిరీతి నెన్నవలయును. ఉదా:—ప్రే—చైత్రుఁడు మైత్రుని గాంచెను = కానిచెను = చైత్రుఁడు తన్ను మైత్రుని గనునట్లుచేసెను. తన్ను మైత్రుఁడు చూచుటలోఁ దాను మైత్రునిజూచుట సంభవించునుగదా. ఇంక ప్రేరణక ర్తృవాచక తానశబ్దము ప్రేరణ మునఁ గర్మవాచకమయ్యెను. దీనియందలి ప్రేరణరూపమునుబట్టి యిట్టి యర్థకల్పన చేయవలసెను. ఇట్టిప్రేరణార్థమును గ్రహింపక యో రుచింపక యో "కానుచు = కాంచు" అనువానిని ప్రేరణార్థకములుగాఁ గోశక ర్తలంగీకరింపలేదు. (విస్తర.)

సర్వవిభక్తి స్సంస్కృతతుల్యా. (ఆం. చి. హల. ౧౫౫
కారి. అహో. ర౨౩ పు.).
స్వతన్త్రః కర్తా. (౧-ర-౫౪) క్రియాయాం స్వాత

విస్తర. అ32 II విష:—"కాంచెనను రూపము కానిపించెనను ప్రేరణరూప మును దరియింపఁగా....." (బా. సా. పే. ర౯3 పుట.) అనుపేటి కావ్యాఖ్య ప్రామాదికము. "కానిపించు" అనునది "కను" ధాతుప్రేరణరూపము. (బా. క్రి. 23-2౮ సూ.). "కానిపించునుదాని కప్రేరణార్థమును ప్రయోగసిద్ధముగుటంజేసి యట్టిరూపము యోగమునమాత్రము ముందటివివరణమునంజేసి ప్రేరణార్థా భావమున షష్ఠి కర్తకుఁగలుగదు." (బా. సా. పే. ర౯3-ర౯౪ పుటలు.). ఈపేటి కా పంక్తులు కేవలము నసంగతములు. ముందటిసూత్రపు వివరణమున 'అనభిహితకర్తకు షష్ఠి విధింపఁబడినది. రామునకు మిథిల గాలిపించె ననఁగా గోచరించె ననియర్థము చేయునపుడు ప్రేరణార్థాభావమున మిథిలగదా కర్త. అది యభిహితమే యగు చున్నది. దానికి షష్ఠి యొట్లును రాదు. అభిహితకర్త గాన నటఁ బ్రథమవచ్చినది. ఆప్రయోజ్యకర్తృవాచకము షష్ఠ్యంతముగ నేయున్నది (రామునకు). కాన నీపేటి కావాక్యము లసంగతార్థములు, ఇంక నా నిరూపించినరీతిని "రామునకు మిథిల తన్నుఁ గానిపించె" నని ప్రేరణము నెన్ని యచట నప్రేరణమునందలి కర్త రాముఁడు కానఁ దద్వాచి రామశబ్దము (అనభిహితకర్తృవాచి) షష్ఠ్యంతమయ్యె నని గ్రహింపవలెను.

స్వేన వివక్షితో ఽర్థః కర్తా స్యాత్. (సి. కౌ. నన్నయ. ౫౫౯ సూ.)

౩౭౮ విషయము కర్తృకరణయో స్తృతీయా (అ-3-౧౮) అనభిహితే కర్తరి కరణేచ తృతీయా స్యాత్. (సి. కౌ. ౫౬౧ సూ.) రామేణ హతో వాలీ.

టాసశ్చేతః. (ఆం. చిం. అజం. ౬ కారి. అహో. ౩౬3 పు.)

కల్పతరువు. ౩౭౮ విష:—సర్వవిభక్తి రిత్యాదికారిక ౩౭౮ విషయమున వ్యాఖ్యాతము. పాణినిసూత్రములను మూలముగాఁ గొనుట కిదియె మూలము. స్వతన్త్ర ఇత్యాది:—క్రియాయామ్ = క్రియయందు, స్వాతన్త్ర్యేణవివక్షితః అర్థః = స్వతంత్రతతో వివక్షింపఁబడినయర్థము, కర్తా స్యాత్ = కర్త యనిపించుకొనును. 'దేవదత్తుఁడు వంటకమును వండెను.' 'దేవదత్తునిచే వంటకము వండఁబడెను'. అను వాక్యములలోఁ బచనక్రియాజననమందు దేవదత్తునకే స్వాతంత్ర్యము గలదు. కాన దేవదత్తుఁడు కర్త. ధాతువునకు వ్యాపారము, ఫలము ననునవి యర్థములు. ఇందుఁ బ్రధానమైన పచ్ ధాత్వర్థమగు పచనక్రియ దేవదత్తునందున్న వ్యాపారము, దాని కాశ్రయుఁడగు దేవదత్తుఁడు కర్త. "యఃకరోతి స కర్తా ఇతిసర్వవర్మా, కృత్యాశ్రయఃకర్తేతి తార్కికాఃా" (ముగ్ధ. కార. ౨౮౮ సూ. దుర్గా. వ్యా.) కృత్యాశ్రయుఁడు = ధాత్వర్థీభూత వ్యాపారాశ్రయుఁడు. ప్రకృతోదాహృతిలో వండుట యను వ్యాపారమున కాశ్రయుఁ డగుటంజేసి దేవదత్తుఁడు కర్త. అట్టికర్తృవాచి దేవదత్తశబ్ద ముత్తరసూత్రముచొప్పున తృతీయాప్రత్యయరూప చేత వర్ణాంత మగుచున్నది.

కర్తృకరణయోరిత్యాది:— కర్తరి = కర్తయు, కరణేచ = కరణమును, అనభిహితే=చెప్పఁబడనివై యుండఁగా తృతీయాస్యాత్ = తృతీయావిభక్తి యగును. రామేణ హతో వాలీ = రామునిచే వాలి చంపఁబడినవాఁడు. హనన క్రియాశ్రయుఁడు రాముఁడు కర్త. కానఁ గర్తృవాచక రామశబ్దము తృతీయాంత మయ్యెను. హననఫలాశ్రయుఁ డగు వాలి కర్మంబు. ఇందు 'హతః' అను దానియందలి కర్తార్థక క్తప్రత్యయముచేఁ గర్మం బభిహితమగుటం జేసి కర్మవాచకవాలిశబ్దముపయిఁ బ్రాతిపదికార్థప్రథమ నిల్చినది. ఇట్లే దేవదత్తుని చేత వంటకము వండఁబడె ననుచోటను సమన్వయించుకొనునది. ప్రయోగము:— చ. ఈ యవనిపులెల్ల నాతనిదయం బరిముక్తులు వానిచేత నా। హవజితులున్..... (సభా. ౨ అ. ౨౮ ప.) ఇందు 'పరిముక్తులు' అనునది 'ముచ్' ధాతువునుండి పుట్టిన

కర్తార్థక క్తప్రత్యయాంతరూపము. 'జితులు' అనునది 'జి' ధాతువునుండి పుట్టిన కర్తార్థక క్తప్రత్యయాంతరూపము. మోచనవ్యాపారాశ్రయము కృష్ణునిదయ. జయవ్యాపారాశ్రయుఁడు తచ్ఛబ్దార్థకృష్ణుఁడు. కావునఁ గర్తృవాచకములు రెండును ('ఆతనిదయన్ = ఆతనిదయచేత, వానిచేతన్' అనునవి) దృతీయాంతము లయ్యెను. ధాత్వర్థఫలాశ్రయత్వమునఁ గర్మసంజ్ఞగల 'అవనిపులు' కర్తార్థక క్తప్రత్యయముచేఁ జెప్పఁబడుటంజేసి యట్టికర్మవాచకమగు 'అవనిప' శబ్దముపైఁ బ్రాతిపది కార్థప్రథమ నిల్చినది.

ద్వికర్మకధాతువులు కర్తార్థకము లగునపు డారెండుకర్మములలోను నొకటి యభిహితమై ప్రథమాంతమగును. తక్కినది ద్వితీయాంతమఁగనె యుండిపోవును. అందేది యభిహితమగునో యనువిషయము మహాకవ్యధీనము. (విస్తర.) ఇట్టివాడుకలు లెనుఁగున మిక్కిలియరుదు. ఆ-వె..... రాజుఁ బెద్దదొరలుఁ। జీర లొలువఁబడిరి. (విరా. ౫ ఆ. ౨౨౨) "మనము రాజులను బెద్దదొరలను జీరల నొలిచితి మనునది కర్తృప్రథమావాక్యము. 'ఒలుచు' ధాతువు పచాదిగణములోనిది గాన ద్వికర్మకం బయ్యె. ఇందు గౌణకర్మములు రాజులును - బెద్దదొరలును. ముఖ్యకర్మము చీరలు. ఇందు గౌణకర్మము లభిహితములయ్యెను. కానఁ దద్వాచకములు ప్రథమాంతము లయ్యె. ముఖ్యకర్మము ద్వితీయార్థక ప్రథమగనె నిల్చెను. కాఁగా 'మనచే రాజును బెద్దదొరలును జీరల నొలువఁబడిరి' అనువాక్య మేర్పడెను.

టాసఙ్ఞేతిత్యాదిః—ఈసూత్రము ౧3౫ III విషయమున వ్యాఖ్యాత మయ్యెను. 'టా - భ్యామ్ - భిస్' అనతృతీయకు 'చేత - చే' వర్ణకములు తెల్లున వచ్చునని యర్థము.

విస్తర. ౩3౮ విషః—ఈవిషయమున సంస్కృతవ్యాకరణములయం దీక్రింద వివరింపఁబడిన రీతిగల నియమముగలదు. "న్యాది ఞ్యన్తాద్ధ గత్యర్థా। ముఖ్యే ధే ధత్వ మాప్నుయుఃి గౌణే యాచాదయో ఽన్యేతు। యథేష్టం ద్విధధుష్మితి. (ముగ్ధ. వ్యా. ౯3౨ సూ.). (ధ=కర్మము. ఞ్యన్త=ణిజన్తము =ప్రేరణార్థకము. త్య= ప్రత్యయము. ధు = ధాతువు. ఇవిముగ్ధబోధవ్యాకరణసంజ్ఞలు.) న్యాది=నీ-వహ్-హృ - దణ్డ - గ్రహ - కృష్ - మన్థ - ముష - ధాతువులును 'పచా'దిధాతువులును (పచాదికమాకృతిగణము.) నకర్తృక ణిజంతములును గత్యర్థకణిజంతములును, ముఖ్యే ధే = ముఖ్యకర్మమందు, ధత్వ మాప్నుయుః = కర్తార్థకప్రత్యయముల నందును. యాచాదయుః = యాచ్ఛార్థకధాతువులు, గౌణే = గౌణకర్మమందుఁ గర్తార్థకప్రత్యయము నందును. అన్యేతు = తక్కినద్వికర్మకధాతువులు, యథేష్టమ్ = కవిసమ్మతముగఁ, గర్తార్థకప్రత్యయమునందును,

చేతవర్ణకంబు కర్తకము. 3.
ధాత్వర్థవ్యాపారాశ్రయంబు కర్త నాఁబడు. దేవదత్తు
బాలవ్యా. నిచే వంటకము వండఁబడియె. వండఁబడియె ననఁగా
౩౩౮ I విష. వంటచేయఁబడెనని యర్థము. చేయుట కాశ్రయుం
డగుటంజేసి దేవదత్తుఁడు కర్త యయ్యెన్.

సంజీవని. ౩౩౮ I విష:—తిజాదులచే నభిహితము కానట్టి కర్తకు వాచక మైనది చేత వర్ణకాంతమగునని యర్థము. 'చే' అనునది చేతవర్ణక సంక్షేపరూపమె కాన నదియుఁ గర్తృవాచకముపై నిల్చును. 'తోడ - తో' వర్ణకములు కరణసహా ద్యర్థములలో వచ్చునని ముందు విధింపఁబడును. ధాత్వర్థమగు పచనాదివ్యాపార మున కాశ్రయుండు కర్త యనఁబడును. దేవదత్తునిచేత వంటకము వండఁబడియె ననుచోటఁ బచనవ్యాపారమున కాశ్రయుఁడు దేవదత్తుఁడు కర్త. అట్టి కర్తృవాచ కముపైఁ దృతీయావర్ణకములలో 'చెన్ - చేతన్' అనునవి నిల్చునని సూత్రార్థము.

సర్వవిభక్తిః సంస్కృతతుల్యా (ఆం. చిం. హాలం. ౧౫౫
కారి. అహో. ౮౩3 పు.)
నన్నయా సాధకతమం కరణమ్. (౧-౪-౪౨.) క్రియాసిద్ధౌ
భర్వణీయము. ప్రకృష్టోపకారకం కారకం కరణసంజ్ఞం స్యాత్.....
౩౩౯ విషయము. (సి. కౌ. ౫౬౦ సూ.) రామేణ బాణేన హతో
వాలీ. హేతౌ (౨-3-౨3.) హేత్వర్థే తృతీయా
స్యాత్. దణ్డేన ఘటః. (సి. కౌ. ౫౬౨ సూ.)

కల్పతరు. ౩౩౯ విష:—సర్వవిభక్తి రిత్యాగికారిక ౩౩౪ విషయమున వ్యాఖ్యాతము. పాణినీయసూత్రాదికమును మూలముగాఁ గొనుట కిదియె మూలము. క్రియాసిద్ధౌ = క్రియాఫలసిద్ధియందు, ప్రకృష్టోపకారకం కారకమ్ = అతిశయితోపకారియగు కారకము, కరణసంజ్ఞం స్యాత్ = కరణసంజ్ఞగల దగు చున్నది. కరణార్థమున "కర్తృకరణయోస్తృతీయా" అనుచొప్పున (౩౩౨ విష.) తృతీయావిభక్తి నిల్చును. ఉదా:—'రామేణ బాణేన హతో వాలీ.' అనుచో బాణము వాలిహననమున ముఖ్యసాధన మయ్యెనుగాన నట్టికరణార్థకబాణశబ్దము తృతీయాంత మయ్యెను.

హేత్వావిత్యాది:—హేత్వర్థే=హేతుమాత్ర మర్థమగునపుడు, తృతీయా స్యాత్ =తృతీయా విభక్తియగును. ఉదా:—దణ్డేన ఘటః=దండముచే ఘటము నిర్మిత మగుచున్నది. ఘటనిర్మాణమునకు దండము ప్రకృష్టసాధనముగాదు. సాధనమాత్ర

మగుచున్నది. 'హేతుః ఫలసాధనయోగ్యః' (ముగ్ధ. కార. అ౮౮ సూ. శ్రీరామ తర్కవాగీశ వ్యాఖ్య.)ఫలమును సాధించుట కర్హమైనదెల్ల హేతు వనిపించుకొనును. కరణము:—"క్రియాయాం సాధ్యాయాం బహూనాం కారణానాం మధ్యే కారణాన్తరవ్యవధానాభావే యద్వస్తు క్రియానిష్పత్తికారణం వివక్షితం తదేవ సాధనం భవతి.....'కారణాఽవ్యవధానేతు। క్రియానిష్పత్తికారణమ్। యదైవ వివక్షితం తేషు। కరణం తత్ప్రకీర్తితమ్.' (ముగ్ధ. అ౮౮ సూ. దుర్గా. వ్యాఖ్య.) ఏహేతువు కారణాంతరవ్యవధానము లేకుండఁ గ్రియానిష్పత్తికారణముగ వివక్షిత మగునో యది కరణ మనిపించుకొనును. రామేణ బాణేనేత్యాది స్థలమున వాలి హననమునం దనేక కారణములున్నను బాణము కారణాంతరవ్యవధానము లేకుండఁ గ్రియానిష్పత్తిజనక మయ్యెను గాన బాణము కరణ మయ్యెను.

బాలవ్యా. వివరణము అ3౯ I విషయము

చేతవర్ణకంబు హేతుకరణంబులకు, గ్రహ్యాదియోగజంబగు పంచమికిని బహుళంబుగ నగు. ౮.

ఫలసాధనయోగ్యంబగు పదార్థంబు హేతువు. క్రియాసిద్ధిం బ్రకృష్టోపకారకంబు కరణంబు. హేతువునకు:—ధనముచే సౌఖ్యంబుగలుగు. విద్యచేత యశంబుగలుగును. పఱుంబున వలన వర్ణకంబగు. కరణంబునకు:—ఖడ్గంబుచేత ఖండించె. కోలచేతఁ గూలనేసె. పఱుంబునం దోడవర్ణకంబగు. గ్రహ్యాదియోగంబునందు:—జరాసంధుండు రాజులచేతఁ గప్పంబు గొనియెఁ. మైత్రుండు చైత్రునిచేత ఋణంబు గొనియెఁ. ఈయర్థంబును నీచేత నెఱింగితి. ఈవృత్తాంతంబు వాని చేత వింటి. పఱుంబున వలన వర్ణకంబగు.ఇత్యాదికంబు లెఱుంగునది.

సంజీవని. అ3౯ I విష:—కల్పతరువున నుదాహరింపఁబడిన లక్షణములలో హేతుకరణములకు సూచిచే వివరింపఁబడెను. సౌఖ్యరూపఫలమును సాధించుట కర్హమైనది ధనము గాన నది హేతువు. కాన నట్టి హేత్వర్థకముపైని బ్రకృత సూత్రముచేఁ దృతీయ నిల్చెను. 'ధనముచేత సౌఖ్యంబుగలుగు' అని యేర్పడెను. ఇట్లె 'విద్యచేత యశంబుగలుగు' అనుచోటను గ్రహింపవలెను. తృతీయరానిపఱుంబున వలన వర్ణంబువచ్చునని వివరించుచున్నాఁడు. దీనిమూలమునఁనే హేత్వర్థమున న వర్ణకమువచ్చునని గ్రహింపవలెను. బా. కార. ౧౪ సూత్రము వివరణమున

సైతము"పట్టివర్ణకంబు హేత్వర్థకపులగు సూక్ష్మయలకగు...ఇచట వలన వర్ణకంబునగు. జ్ఞానమువలన ముక్తుండగు" (బా.కా.౧౪సూ.) అని హేత్వర్థకమ్మువై వలన వర్ణకము నిల్చునని వచింపఁబడెను. 'ఖడ్గంబు చేత ఖండించె' అనుచో ఖండన క్రియాసిద్ధియందు ఖడ్గము సాధకతమమగుచున్నదిగాన నమ్యాది కరణ మనిపించుకొనును. దాని వైని ప్రకృతసూత్రముచేత 'చేత' వర్ణకమును బా. కా. ౫ సూత్రముచొప్పున తోడ' వర్ణకమును నిల్చును. ఖడ్గముతో ఖండించెననియుఁ జెప్పవచ్చును. బా. కా. ౯ సూత్రమున "గ్రహణమునకు:—మైత్రునివలన ధనంబు గొనియె."అని వివరింపఁబడును. అట్టి గ్రహణశబ్దముచేత 'ఎఱుఁగు - వినుఁ' మున్నగునవియు నుద్దేశింపఁబడెనని ప్రకృతసూత్రము వివరణమునల్లనే విశదపఱుచుచున్నది. అట్టి యుద్దేశము తోనె గ్రహ్యాదియోగజపంచమికి 'చేత' వర్ణకంబగునని ప్రకృతసూత్రమున వచింపఁబడెను. కావున "జరాసంధుండు రాజులచేతఁ గప్పంబుగొనియె. రాజులవలనఁ గప్పంబు గొనియె" అని రెండువిధములుగాను నుండనగును. "ఈయర్థంబు నీచేత నెఱింగితి. ఈయర్థంబు నీవలన నెఱింగితి" అను ద్వివిధప్రయోగములును సమ్మతములె యగును. (విస్తర. I)

ప్రయోగములు:—మ. పరఁగన్ దక్షిణదిఙ్మహీపతులచేఁ గొలస్యుచే..... కప్పముల్ గొనియె. (సభా. ౧ ఆ. ౩౬౪.) తరువోజ.....।భూనాథ నీగుణం బులు హింసచేతఁ బొలుపుగా విని .....(ఆర. ౨ ఆ. ౪౭.) సీ. ధర్మతనయుఁ। డాదిగాఁగల తమ్ములందఱు నాచేత నెఱిఁగి.....(ఉద్యో. ౪ ఆ. ౨౯.) సీ.....ఆ-వె..... .ఆ। క్కథకువలన మునినికాయమెల్ల । వివిధపుణ్య కథలు వినుచేడ్క.....(ఆది. ౧ ఆ. ౩౧.)

నిస్తర I. ౩౬౯ I విమ:—"నీచేత నెఱింగితి - వానిచేత వింటి" అను నిట్టివి సంస్కృతము నకుసరించి నిర్దిష్టములుగాని లేనుఁగున సహజమగువాడుకకు మాత్రము విరుద్ధముగఁ దోఁచెడిని. వలన వర్ణకయోగమె సహజముగఁ దోఁచెడిని" (బా. సా. పే. ౩౭౦ పుట.) అను వేటికావ్యాఖ్య కేవలము ప్రమాదికము. సంస్కృతమున నట్టి తృతీయాప్రయోగ మెంతమాత్రము సమ్మతముకాదు. ఇట్టి తృతీయ యాంధ్రమహాకవిసమ్మతమయియున్నది. సీ. ధర్మతనయుఁ। డాదిగాఁగల తమ్ము లందఱు నాచేత, నెఱిఁగి. (ఉద్యో. ౪ ఆ. ౨౯.) తరువోజ. భూనాథ నీగుణం బులు హింసచేతఁ బొలుపుగా విని.....(ఆర. ౨ ఆ. ౪౭.) గీ. నన్నుఁ గొని పోయె నాచేత నిన్ను వినిన । యపుడె. (ఉద్యో. ౪ ఆ. ౨౧౦.) ఆ-వె..... నీచేత । నేఁడు వినఁగవలసె వేడిపలుకు. (భీష్మ. 3 ఆ. ౧౭౭ ప.). గీ నారదుచేత వింటి (హరి. ఉభా. ౨ ఆ. ౧౨౬.)

చే - చేత - వర్ణకములకు మాత్రముగా జడవాచకములపై ద్వితీయావిభక్తి (ఇతరత్రచ ద్వితీయా. ఆం. చిం.) యు, నుదంతజడవాచకములపై నేకత్వమున 'న' వర్ణకమును, (ఇది చింతామణిమతమున సప్తమీప్రత్యయముకాన 'అన్యస్యాః క్వచి ద్భవే చ్చాన్యా' అనుచింతామణిసూత్రముచొప్పున వచ్చును.) నౌపవిభక్తికములపై నేకత్వమున 'అన్' అనునదియు('కేషాంచి దుదన్తానామ్ .....ఔపవిభక్తికనామ్నా మత్వం స్యాత్.' అనుచొప్పున వచ్చునది.) దృతీయాసప్తములందు వికల్పముగా వచ్చుట మహాకవిప్రయోగసమ్మతమై యున్నది. (వి స్తర II) క.....భీమా సురసం। ఘాతంబు తత్ క్షణంబ ని। పాతింతుము దిగ్గజేన్ద్రపటుఘాతములన్. (ఆర. 3 ఆ. 3౬.). తే-గీ. విద్యయొసఁగును వినయంబు వినయమునను। బడయుఁ బాత్రత పాత్రత వలన ధనము। ధనమువలనను ధర్మంబు దానివలన। నైహికాముష్మిక సుఖంబులందు నరుఁడు. చ. అనఘుఁడు ధర్మజుండనియొ సత్యవనంబున దేవభావమున్। గను నవనీసుపర్వుఁ డధికవ్రతశీలత సాధుభావమున్..... (ఆర. 2 ఆ. 83ం.). శా. భళ్లంబొక్కటి విల్లుద్రుంచి రయమొప్ప న్నాల్గిటన్ వాజులన్। ద్రెళ్ళం బెట్టుగనేసి సూతుతల సంధిల్లైక బాణాహతిన్। డొల్లంజేసి... (ద్రోణ. ర ఆ. 33 ప.)

వి స్తర. II వి3ద I విష:—"తృతీయాసప్తమ్యో జాడ్యముచేత బద్ధుఁడు. కర్తృకరణయోస్తృతీయా ఇత్యాదిసూత్రవిహిత తృతీయాస్థానే టాస్థానేత ఇతి విధానాత్. తత్వం తు:—జడప్రకృతిభ్యస్తృతీయాస్థానే "అన్యస్యాః క్వచి ద్భవే చ్చాన్యా" ఇతి సూత్రోక్తరీత్యా విహితే ద్వితీయా సప్తమ్యావేవ (ఇందలిసప్తమి'న' వర్ణకరూపము.) హేతుతృతీయేతి వ్యక్తజహార స్వయమాచార్యః. తత్రాపి 'చేసి' శబ్దప్రాయశః ప్రాయుజ్యత." (అహో. 2ద3 పు. పట్టికతిరు పఞ్చమీత్యాదిసూత్ర వ్యాఖ్య.) జడవాచకములగు ప్రకృతులపైని హేతు తృతీయచోట 'చే - చేత,' వర్ణకములు రావనియు ద్వితీయగాని 'న' వర్ణకముగాని నిల్చుననియు నట్టివాని పైని 'చేసి' శబ్దము తఱుచుగానిల్చుననియుఁ గై కవిశిరోభూషణపంక్తుల తాత్పర్యము. ఇది సరికాదు. "అన్యస్యాః క్వచి ద్భవే చ్చాన్యా." "ఇతర త్రచ ద్వితీయా తస్యాః ప్రథమాచ జడపదానాం స్యాత్." అను సూత్రములచొప్పున జడవాచకములపైఁ దృతీయాదర్థములందు ద్వితీయాదులు నిల్చుటయుఁగలదని మాత్రమె చెప్పఁ బడెనుగాని "చే-చేతలు" నిల్వరాదని చెప్పఁబడలేదు. క. తనవిద్యాతపముల చే। త నుపార్జినమైన పేర్మి. (హరి. ఉత్త. ర ఆ. 2ం0. సూ. రా. ని.)

"పరే షూండ్యాదిభిర్ధేట్ । సప్తమ్యాద్యా విభక్తయః । క్వచిన్నిత్యాః క్వచిద్వాస్యుః....." (వికృ. అజం. ౮౨ కా. అహో. 3౬౨ పు.) (౨౮౭ విష.) అనుచొప్పునఁ జేత విభక్త్యర్థక ప్రత్యయమును వలన వర్ణకమును బూర్వమందు గలదై చేసి శబ్దము నిలుచుట తఱుచుగాఁ బ్రయోగములయందు వెలయుచున్నది. ఉ. భారతభారతీ శుభగభవ్యస్థిచయంబులఁజేసి (ఆది. ౧ ఆ. ౨౨.) సీ. తత్త్రియుల చేత । సంశుద్ధ రత్నపుంజములఁజేసి పూజితుండయి (సభా. ౧ ఆ. ౨౧౫.) చ. తన గదఁజేసి రాక్షసుల దారుణ శస్త్రచయంబు నశ్రమం । బున నతినీరుఁడై నిలిచి (ఆర. 3 ఆ. 3౬౭. ఆర. ౪ ఆ. ౧౮.). ఉ. ఈసున నీశుఁడొట్టి సురలెల్ల నభీష్టవరంబు లిచ్చుటం । జేసి కృతార్థుఁడైన కురుసింహము (ఆర. ౨ ఆ. ౨౯౫) గీ. ఇందఱకు నిన్నిభంగుల నిడుమఁ గుడువ । వలసె ధర్మతనూభవునలనఁజేసి (విరా. ౨ ఆ.౨౨౫.). (విస్తర. III)

విస్తర III ౨3౯ । విష:—చేసి శబ్దానుప్రయోగవిషయమునఁ బ్రౌఢవ్యాకర్తయిన్కిందిరీతిని సూత్రించియున్నాఁడు. "కొన్నియెడలఁ జేతవిభక్త్యర్థక వర్ణకంబులకును వలన వర్ణకంబునకును దఱుచుగఁ జేసి యనుప్రయుక్తంబగు. ఉ..... వీకవిపుత్రిసం । బోదనఁ జేసి.....(ఆర. ౨ ఆ.).....సంప్రయోగమునఁ జేసి (సభా. ౧ ఆ).....)" (ప్రౌఢ. కార. ౪ సూ.) చేత విభక్త్యర్థక వర్ణకంబుల కనుటంజేసి 'చే - చేత' వర్ణకములకు "చేసి" శబ్దానుప్రయోగము కల్గనేరదనఁ దగును. "ద్విపద. మహనీయపాయస మహిమచేఁ జేసి (రంగ. రా. బాల. ౨౧ పుట. ౫౪౦ ప.) ద్వి. మహనీయ రావణ మహిమచేఁ జేసి. (రంగ. రా. యుద్ధ. 3౮౬ పుట. ౭౮౧ ప.) (యూ. ము.)." ఇట్టిప్రయోగములకుఁ బ్రామాణిక కవిప్రయోగాంతర హస్తావలంబము లభింపలేదు. రెండిటను "మహిమనుజేసి" అనిసవరింపుట కవకాశము కిన్పట్టుచున్నది. "అమ్మోది యొక్కచోఁ బెక్కుచోట్ల నొక్కటియ చాలెడి. సీ.....కర్కశ స్తనములఁ గరమువాఁడి । చూడ్కుల నతిరాగ సురుచిరాధరముల మదవిలాసాలస మందగతుల । వక్రాలకంబుల వలుద పిఱుందుల దర్ప గద్గదభాషితములఁ జేసి. (ఆది. ౮ ఆ. ౭౪ ప.). (ప్రౌఢ. కార. ౫ సూ.) చ. సతతైకృతోపవాసముల, శాకఫలోదకమూల పారణ । వ్రతముల, దేవ పూజల నపారజపంబులఁ జేసి నిష్ప[4]తో । నతుల తపంబునేసె. (ఆర. 3 ఆ. ౭౮ ప) ఒకట 'న' వర్ణకమునకును నొక్కటఁ జేత వర్ణకార్థకద్వితీయకును 'చేసి' యొక్కటియె యను ప్రయుక్తమగుటగలదు. తే-గీ. అనఘ యేము ముప్పురము మూఁడగ్నులట్లు। సీమ మాయజ్ఞ కార్యంబు సిద్ధిఁ జేతు । మాజరాసంధ శోవున సఖులకై త్ర । వాహు

సర్వవిభక్తి స్సంస్కృతతుల్యా. (ఆం. చిం. హలం. గీ. కా. అహో. రత్న 3 పు.)
సాధకతమంకరణమ్ (గ-ర-ర త). కర్తృకరణయో స్తృతీయా. (అ-3-గుర). సహయుక్తే ఒప్రధానే. (అ-3-గద) ,సహార్థేనయుక్తే అప్రధానే తృతీయా స్యాత్. పుత్రేణ సహాగతః పితా, ఏవం - సాకం సార్థం - సమంయోగేపి. వినా పితర్యోగం తృతీయా-
సన్నయా. వృద్ధోయూనేత్యాది దర్శనాత్. (సి. కౌ. గఒర సూ.)
తృతీయ విషయము. తుల్యార్థై రతులోపమాభ్యాం తృతీయాన్యతర స్యామ్. (అ-3-ఒత) తుల్యార్థై ర్యోగే తృతీయావా స్యాత్. పక్షే - షష్ఠీ. తుల్య స్సదృశ స్సమోవా కృష్ణస్య - కృష్ణేనవా. అతులోపమాభ్యాంకమ్ - తులా - ఉపమా వాకృష్ణస్య నాస్తి. (సి. కౌ. సూ. ఒ30.)

తులఁ, జేసి తృప్తులమగుచు బలిమి." (సభా. ర ఆ. రవిఒ.). పైస్థలములందు "ఉప వాసములన్ = ఉపవాసములచేతను,..... ..జపములంజేసి = జపములచేతను" అని యిట్లర్థముచేసి 'పెక్కిటి కొక్కటి చాలు' అనుసూత్రము సుజ్జగింపరాదా యను శంకపొడముచున్నది. కాని "సీ. రత్నంబులను వధూరత్నంబులను జేసి, తత్తపోనిష్ఠ విధాననిరతు । లయి (ఆది. ర ఆ. ఒఒ.) "అట్టిగౌతమాను గ్రహం బునను సీదుర్గబలంబుననుం జేసి యీ మాగధుల నెవ్వరును జయింపనోపరు (సభా. ర ఆ. రవిఒ గద్య.) మున్నగుచోటులందలి చేసి శబ్దమునకు ముందటి సముచ్చ యార్థక 'ను' శబ్దములచే నట్టి మార్గాంతరము సరికాదని తోఁచెడిని, స్థలాంతరము లందును 'చేత' వర్ణకార్థక ప్రత్యయములకు వ్యవహితముగ 'చేసి' శబ్దప్రయోగము చూపట్టుచున్నది. ఉ. చేయము రాజసూయమెడ నేయకి దానన లసి దోషములో । వాయు...(సభా. ర ఆ. ఒర.) ద్వి. నాకును నీకారణమునఁగా చేసిచేకూరె. (బసవ. 3 ఆ. ఒ30.) ద్వి. కాన నాతప్పునఁగా చేసి (బసవ. 3 ఆ. ఒఒ.) (కా = కదా.). ఆ-వె. తండ్రిపనుపుఁ జేసి ముదిమిగొని. (ఆది. 3 ఆ. ఒగి.) ఆ-వె. భీష్మపనుపుఁ జేసి బెలవైతి (సభా. ఒ ఆ. రర.) ఇట్టిచోటులందలి ద్వితీయ "ఇతరత్రచ ద్వితీయా" అను చింతామణిచేఁ జేత వర్ణకార్థమగుచున్నదని ప్రౌఢ వ్యాకర్త సమర్థించెను. అది చింత్యము. (ప్రౌఢ. కార. ర సూ. పీఠిక.). (సూ. పుస్త 1, ఆగిగి ముద్ర.)

తోడసహార్థే టాసః. (ఆం. చిం. అజం. ౭ కారి.
నన్నయా. అహో. ౨౬౯ పు.)
౨౪౦ విష శబ్దా యేచ సముత్పన్నా ఆద్యాయామ్ర తేఖిలాః।
కథితా వైకృతే శ్శబ్దే ర్భవన్తి సదనుగ్రహాత్. (విక్ర.
అజం. ౧౮ కారి. అహో. ౨౭౦ పు.)

కల్పతరు. ౨౪౦ విష:—సర్వవిభక్తి రిత్యాదిసూత్రము ౨౩౪ విషయమున వ్యాఖ్యాతము. పాణినీయాదుల మూలముగాఁ గొనుట కిదియె మూలమగుచున్నది. 'కర్మకరణయో స్తృతీయా' అను పాణినీయసూత్రము ౨౩౮ విషయమునందును 'సాధకతమం కరణమ్' అనుసూత్రము ౨౩౯ విషయమునందును వ్యాఖ్యాతము లయ్యెను. కరణకారకమందు వచ్చిన తృతీయకుఁ దెలుంగున "టాసశ్చేతః" అను దొప్పున 'చే - చేత' వర్ణకములే కాక (౨౩౮ విష.) మహాకవిప్రయోగములందుఁ బ్రసిద్ధము లయియుండుటచే 'తో - తోడ' వర్ణకములును వచ్చును. 'బాణేన హతోవాలీ' అనునది కరణకారకమునవచ్చు తృతీయ కుదాహరణ మిందుఁ జూపఁబడెను. దానికిఁ దెలుఁగున బాణముచేత వాలి హతుఁడయ్యె ననుటయే కాక బాణముతో వాలి హతుఁడయ్యె ననియుఁ జెప్పవచ్చును.

సహాయుక్తఖ్యాదిః—సహార్థేనయుక్తే = సహార్థకశబ్దములతోఁగూడిన, అప్రధానే=అప్రధానాన్వయముగల శబ్దముందును దృతీయ యగును. పుత్రేణ సహాగతఃపితా=పుత్రునితోఁగూడఁదండ్రివచ్చినాఁడు. ఇందుఁ బిత కాగమనక్రియాసంబంధము శబ్దసిద్ధము. పుత్రునకన్నను పితృసాహిత్యమున గమ్యముగుట నర్థసిద్ధమై యున్నది. కావున దాని కప్రధానత్వము గల్గెనని గ్రహించునది. "పితు రత్రాగమన క్రియాసంబన్ధ శ్శబ్దః. పుత్రస్యతు తత్సాహిత్య (కూడిక) గమ్య ఆర్థికఇతి తస్యా ఽప్రాధాన్యమ్" (బాలమ. వ్యాఖ్య. ౫౬౪ సూ.). సహార్థకశబ్దము లనుటచేత "సాకం - సార్ధం - సమం=సహ" మున్నగువాని యోగమందును దృతీయవచ్చును 'పుత్రేణసాక (సార్ధం - సమంవా) మాగతఃపితా'అనియు నుదాహరింపనగును. వినాపి తద్యోగం తృతీయా. వృద్ధోయూనేత్యాది దర్శనాత్=సహార్థకశబ్దయోగము లేకున్నను దృతీయవచ్చును. వృద్ధోయూనా తల్లక్షణశ్చే దేవ విశేషః. (౧-౩-౬౫.) యూనాసహోక్తౌ గోత్రం శిష్యతే....." (సి. కౌ. ౯౩౧ సూ.) అను సూత్రమునందలి గ్రంథకర్తగారి ప్రయోగము చూపట్టుచున్నది. తెల్గునందును సహార్థకమగు 'కూడన్' మున్నగునవి లేకున్నను దృతీయవచ్చును. పుత్రునితోఁ దండ్రివచ్చెను = పుత్రునితోఁగూడఁ దండ్రివచ్చెను.

తుల్యార్థైరితాద్యాది:—తుల్యార్థైః = తుల్యార్థకశబ్దయోగమునందుఁ దృతీయ వైకల్పికముగా వచ్చును. తృతీయరానపుడు షష్ఠివచ్చును. "తులా - ఉపమా" అనుశబ్దములయోగమునఁ దృతీయ రాక షష్ఠిమాత్రమె వచ్చునని "అతులోపమాభ్యామ్" అను పర్యుదాసమునకుఁ దాత్పర్యము. ఉదా:—తుల్య - స్సదృశోఽ సమో వాకృష్ణస్య - కృష్ణేనవా = కృష్ణునకు (లేదా) కృష్ణునితోఁ దుల్యుఁడు, సదృశుఁడు, (లేదా) సముఁడు. అతులోపమాభ్యాం కిమ్ - తులా - ఉపమావాకృష్ణస్యనా స్తి = అతులోపమాభ్యా మననేల కృష్ణునకుఁ దుల (లేదా) ఉపమ లేదు. ఇటఁ దృతీయ రాదు. 'కృష్ణునితోఁ దుల (లేదా) ఉపమలేదని' ప్రయోగింపరాదు.

తోడ సహార్థఇతాద్యాది:—ఈసూత్రము ౧3౫ III విషయమున వ్యాఖ్యాత మయ్యెను. 'సహయుక్తేఽప్రధానే' అనుసూత్రముచొప్పున వచ్చు సహార్థ తృతీయకుఁ దెలుఁగున తోడవర్ణకమగునని యర్థము. 'సహ-సాకమ్' మున్నగు సంస్కృతశబ్దములకు మాఱుగఁ దెలుఁగున 'కూడన్' మున్నగు శబ్దములు ప్రయుక్తములగును. ఉ. తండ్రితోఁ గూడఁ బుత్రుండు వచ్చెను. 'కూడన్' అను నది లేకున్నను "తండ్రితోఁ బుత్రుండు వచ్చెను"అని వాడుటయె కవిప్రసిద్ధము. కూడన్ - అర్వాచీనము. తుల్యార్థైరితాద్యాదిసూత్రముచొప్పున వచ్చు తృతీయా షష్ఠులను గవిప్రయోగసిద్ధములగుటచే సర్వవిభక్తిరితాద్యాది సూత్రముచొప్పునఁ దెల్గున రావచ్చునని యెఱుంగునది. అట్టియెడలఁ దుల్యాదిశబ్దములకు మాఱుగాఁ దెలుఁగున "సరి - సాటి - ఉద్ది" మున్నగునవి నిల్చునని యథర్వణుఁడు వివరించు చున్నాఁడు.

శబ్దా యేచేతాద్యాది:—ఆద్యాయామ్ - సంస్కృతభాషయందు, యేచశబ్దాఃసముత్పన్నాఃఽ = సదృశ - తుల్యాదిశబ్దములు సహ-సాకం ప్రభృతిశబ్దములు ననునవి యేవిగలవో? ఆఖలాఃతే = అవియెల్ల, సదసుగ్రహాత్ = సత్కవులయనుగ్రహమున, వైకృతైఃఽ శబ్దైఃఽ = 'సరిసాటి - ఉద్ది - కూడన్' మున్నగు నాచ్చికశబ్దములచేత కథితాఃఽ భవన్తి = చెప్పఁబడుచున్నవి. "ఆచార్యప్రయోగే కథం సరీతాద్యాది కేవల వికృతిపదం సంగచ్ఛత ఇతిచేన్నైష దోషఃఽ. వికృతిపదై స్సంస్కృతపదార్థాభిధాన స్యాపి 'సర్వవిభక్తి స్సంస్కృతతుల్యేతి సూత్రస్వరసప్రాప్తత్వాత్" (అహో. ౨౭౦ పుట.)

కరణ సహార్థ తుల్యార్థయోగంబులం దృతీయకుం దోడ
వర్ణకంబగు. ౫౫.

బాలవ్యాకరణ వివరణము ౨౯౦ I విష.

కరణంబునందు:—కోలతోడఁ గూలనేసె. సహార్థము నందు:—రాజు సేనలతోడ వచ్చె = సేనాసహితుండయి వచ్చె నని యర్థము. తుల్యార్థయోగంబు నందు:—చైత్రునితోడ మైత్రుండు తుల్యుండు. తృతీయ కనుటంజేసి చైత్రునకు మైత్రుండు తుల్యుండని తుల్యార్థయోగంబున షష్ఠియు నగు.

సంజీవని. ౨౯౦ I విష:—కరణశబ్దార్థ మిావఱకు ౨౩౯ విషయమున విశదీకరింపఁబడెను. కరణకారకమున వెలుఁగ వ్రాసినరీతిని (౨౩౯ విష.) చే - చేతవకర్ణములును ప్రకృతసూత్రముచే 'తో - తోడ' వర్ణకములును వచ్చును. సూత్రములోని తోడశబ్దము 'తో' అనుదానికిని నుపలక్షణము. ఉదా:—రాముఁడు వాలిని గోలచేతఁ గూలనేసెను. కోలచేఁ గూలనేసెను. కోలతోడఁ గూలనేసెను. కోలతోఁ గూలనేసెను. కూలనేయుసాధనములలోఁ గోల యనఁగా బాణము సాధకతమ మనఁగాఁ బ్రకృష్టసాధనము గాన నది కరణ మనిపించుకొనును. ఇట్లు సహార్థకశబ్ద యోగమునందును, తుల్యార్థకశబ్దయోగమునందును 'తో - తోడ' వర్ణకంబులగును. ఉదా:—'రాజు సేనలతోడ వచ్చెను - సేనలతో వచ్చెను - సేనాసహితుఁడై వచ్చె నని యర్థము.'అని సూచియే యుదాహరించెను. అట్లు తుల్యార్థకయోగమున 'తోడ - తో'వర్ణకములే కాక కువర్ణకము నగును. చైత్రునితోడన్ - చైత్రునితోన్ - చైత్రునకున్ - మైత్రుండు తుల్యుండు. తుల్యార్థకములు:—సీ. ప్రత్యనీక - ప్రతిపక్ష - సమాన - ప్రతిద్వంద్వి - నిభ - సజాతీయములును। ..... । సహలక్షణ - ప్రతిచ్ఛంద - విరోధి - సదృక్ష - సవర్ణ - సపక్షములును।..... (కావ్యాలం. ౫౫ ఉల్లా. ౧౫౫ ప.) ఇట్లు ఎదురు - ఎదురొక్కను - మారొక్కను మున్నగునవియుఁ దుల్యార్థకములలోనివె.

ప్రయోగములు:—ఉ.....ఈ। బాహాబలంబుకోఁ గడఁగి పార్థుని దాఁకెడుబుద్ధి.....(విరా. ౫౫ ఆ. ౨౧౭). ఇది హేతు తృతీయ. ఇంక సహార్థయోగతృతీయకు:—క. దేవసమూలైన యనుజుల। తో విప్రులతో రథాలితో వచ్చి. (ఆర. ౩ ఆ. ౫౫ ప.) క. గీర్వాణప్రభుఁ డాదిగ। గీర్వాణగణంబు కాల కేయులతోడన్। గర్వించి రణముసేసిరి.....(ఆర. 3 ఆ. ౪౧.) తరల. దివిజ ముఖ్యులతోడ నేనును దివ్యబాణము లిచ్చితిన్. (ఆర. ౧ ఆ. 3౭౪.). క. విపరీత మతిని సుందుఁడు। నుపసుందుఁడు దాఁకి పొడిచి రొండొరుతోడన్. (ఆది.

ర ఆ. ౧౧౩.). ఆ-వె. బాలుఁ డొంటి యిట్లు పలువురతోడఁ బో।రంగ (ద్రోణ. ౨ ఆ. ౬౧.).

తుల్యార్థయోగతృతీయాషష్ఠులకుఁ:—క. సురసిద్ధమునీంద్ర తప।శ్చరణలు నాతపముతోడ సరిగావంటిన్. (ఆది. 3 ఆ. ౨౧౬.)క....।...మునిగణ ప్రవరులభా।సురతపములు నాదగు దు।ష్కరఘోరతపంబు సరియుఁ గా వమరేంద్రా (ఆది. 3 ఆ. ౨౧౦.). తపంబు+యొక్క+సరి = తపంబుసరి = తపమునకు సరియని యర్థము. "కువర్ణకంబును గొన్నియెడల సంబంధంబునందగు" (బా. కార. ౧౫ సూ.) ఇట్లు శేషషష్ఠిచోట "కు" వర్ణకంబు వచ్చుటయుఁ గలదు. క. సతు లీభార్గవికి భాగ్య సంపద నెనయే (ఆది. 3 ఆ. ౧౭౧ ప.) క.....దివ్యసభలెల్ల నరే।శ్వర చూచితి నవి దీనికి। సరిగా వత్యంశవిభవసౌందర్యమునన్. (సభా. ౧ ఆ ౬౦.) క. నీదుకులమునకుఁ దగఁగఁ బ్ర।తోదము గొని. .....(ఆది. ౬ ఆ. ౫౬.) తగన్ = సదృశముగ. మాఱు - మార్కొను - ఎదుర్కొను మున్నగునవియు సదృశార్థకములె:—మ... .....అ।య్యనినాతోడఁ జతుర్దశాబ్దమున మాతై పోరు కర్ణాది (సభా. ౨ ఆ. ౨౯౭.) శా. నాతోమార్కొనలేరు (ఉ. హరి. అప్ప. 3 ఆ. 3౧౯.) వీనియోగమున కర్మకారకద్వితీయయునగు. క. నను మార్కొని నెలువఁగ న।య్యనిమిషులకు (భీష్మ. ౧ ఆ. ౧౫౭ ప్రాసస్థలగతము) మ..... ఈ।తని దేవావళియైన మార్కొననె దుర్దాంతుండు భీష్ముండు పో।రిన యన్నా శ్యను. (ద్రోణ. ౧ ఆ. ౧3౦.) (ప్రాస) (విస్తర. I). క. వీనికి మార్కొనఁ జాలెడు। దానికి (విరా. ౧ ఆ. ౯.) చ... . ...పాండుపుత్త్రు నై।న్యమునకు

విస్తర. I తులo I విషఁ:—"కర్తృకర్మాదులందప్ప నెల్లయర్థముల నీతుల్యార్థ మందేగాక సామాన్యముగఁ దెలుఁగున 'కు' షష్ఠియె ప్రాచీనకావ్యములందును సహజమై చూపట్టెడి. (చూ. ప్రౌఢ. కా. ౧3 సూ) సంస్కృతవ్యాకరణకారక ప్రకరణము ననుసరించి కారకము విధించుటేగాని తెలుఁగున కవి యసహజ ములై....." (బా. సా. వే. కార. ౫౫ సూ. వ్యాఖ్య.) ఈవ్రాత కేవలము నపరిశీలనమూలకము. పయిరీతిని సంస్కృతవ్యాకరణోక్తకారకాదివిభక్తులు నన్నయ లిక్కనాదుల గ్రంథములలో వేలకొలఁదిగఁ బ్రయుక్తము లగుచుండ నవి యసహా జము లెట్లగును? "కు షష్ఠియే ప్రాచీనకావ్యములందు సహజమై చూపట్టెడి" అనుట యెట్లు పొసఁగును?

మూర్ఖానం దలఁచె (ద్రోణ. ౧ ఆ. ౯.) చ. కనియెదు సైంధవుం గడచి క్రందుగ నాకు నెదిర్చురాజులన్. (ద్రోణ. ౨ ఆ. 3౧౨.) (విస్తర. II).

విస్తర II. ౨౪౦ I విషఁ:—త్రిలింగలక్షణశేషమున 'తోడ' వర్ణకవిషయమునఁ గొన్నివిశేషము లీట్లు సూత్రింపఁబడెను. "ఒకానొకచోఁ దోడకుఁ బ్రత్యేక ప్రయోగంబునుం జూపట్టెడి. తే-గీ. స్తంభగతరత్నపుత్రికతనమబోఁటియని విలోకించి తోడ మాటాడకునికి। నలుగడలు చూచి తెలిసి యచ్చెలున బెదరి।..... (తోడన్ = తనతోడ) (రామా. ౪ ఆ. ౧౫౮.) (ప్రౌఢ. కా. ౬. సూ.). చ.... హలాయుధప్రభృతియాదవలోకము తోడరా (ఉద్యో. ౧ ఆ. ౪౭ ప.) చ. పరువడి నన్నిహోత్రములు బంధులు శిష్యులు తోడరా.....(ఆర. ౧ ఆ. ౧౧.) సీ.....ఆ-వె. ఒడలితోడ నీకు నూర్ధ్వలోకమునకు। నరుగవచ్చు; నెప్పుడగుగు తలఁపు। దోఁచె నప్పు డిదియుఁ దోడిదగై ప్రీతి। నరుగుదెంచు ననియెఁ గురువరేణ్య (ఆను. ౧ ఆ. ౮౦.) (తోడన్ +ఆది = తోడన్ +ఇ+అది = తోడిది) (బాల. సమా. ౯. సంధి-౪3-౪౫ సూ.)

"కొన్నియెడల 'ను' శబ్దప్రయోగంబునం దోడకు లోపంబును వ్యవహితత్వంబును బహుత్వంబునుం గానంబడియెడి. గీ...అతనికిఁ బరలోక।విధుల శాస్త్రదృష్టి వెలయఁజేసె। నాపగాశనూఁజుఁ డఖిలబాంధవులయు। బ్రాహ్మణులయుఁ దోడ భానునిభుఁడు (ఆది. ౪ ఆ. ౩౧౬.) క. నెన్నిని ధర్మజు నలువురు। తమ్ములుఁ దమవస్త్ర ములయుఁ దమశస్త్రగరూ। థమ్ములతోడను సకలహి। తమ్ముగఁ బాయంగవలయు దాస్యమువలనన్. (సభా. ౨ అ. ౨౬౧.) (ప్రౌఢ. కా. ౭ సూ.). (అనుబంధ)

అనుబంధ - విస్తర. II ౨౪౦ I విషఁ:—"తమ యాయుధముల తమవర్మవరూ। థమ్ములయుఁ దోడ" అనుపాఠము వావిళ్ళవారిముద్రణమందును సూ-రా నిఘంటునందును జూపట్టుచున్నది. వర్మవరూథశబ్దములు రెండును గవచవాచకములన్న తలంపునఁ బునరుక్తిలేకుండ 'వస్త్ర' శబ్దమును బొనిపి ప్రౌఢవ్యాకర్త సవరించెననఁదగును. కాని వరూథశబ్దము రథపర్యాయము గలదు. "వరూథః - పుం - రథగుప్తా.....వరూధోరథగుప్తిర్గా। తిరోధత్తే రథస్థితమితి సజ్జనః....." (శబ్దార్థచిం.) మ. నరనాగాశ్వవరూథయూథములతో (ఆది. ౪ ఆ. ౨౦౧.) వ భీష్ముండును దనరథంబు నివర్తింపించి.....నిలిచిన.....చ.....కుడుసింహవరూథము నిట్లు క్రమ్మఱిం। చునె యితఁ డంచు .....(ఆది. ౪ ఆ. ౨౦౭.) అని భట్టారకుఁడె రథపర్యాయముగఁ బ్రయోగించెను గాన నిందుఁ బునరుక్తిలేమిం జేసి ప్రౌఢవ్యాకర్త సవరణము సరికాదని యెఱుంగునది.

వచ్యర్థాఽముఖ్యకర్మంబునకుఁ "దోడ - కు" వర్ణకం
బాలవ్యా. బులు ప్రాయికంబుగా నగు. ౬.
౨౪౧ విషయము. మైత్రుండు చైత్రునితో నిట్లనియె. మైత్రుండు చైత్రున కిట్లనియె. ప్రాయికం బనుటచే నొకానొకచో ద్వితీయయు నగు.

సంజీవని. ౨౪౧ విష:—"దుహ్ - యాచ్ - పచ్ - దణ్డ్ - రుధి - ప్రచ్ఛి - చి - బ్రూ - శాసు - జి - మథ్ - ముషామ్ । కర్మయుక్ స్యా దకథితం । తథా స్యా సీ్మ - హృ - కృష్ - వహామ్" (౨౩౫ విష.) అనుచొప్పున బ్రూథాతు ప్రయోగమున, నకథితత్వప్రయుక్తకర్మంబును కస్తూరిప్రితతమం కర్మేతి సూత్రసిద్ధ కర్మంబును (౨౩౫ విష.) వెలయుచుండును. "అకథనిబద్ధనే యం సంజ్ఞా... ..... మాణవకం ధర్మం భాషతే - అభిధత్తే - వక్తీత్యాది" (సి. కౌ. ౫౩౯ సూ. వివృతి.) అను దీక్షితులవారి వివరణముచొప్పున వచ్యాదులెల్ల ద్వికర్మకములే యగును. (మాణవకం ధర్మం భాషతే=అభిదత్తే - వక్తి = బాలకునిగూర్చి గురువు ధర్మమును భాషించుచున్నాఁడు. పల్కుచున్నాఁడు - వచించుచున్నాఁడు.). వానిలో 'కర్తు

పైప్రయోగములలో రెండవదానినిబట్టి యొక్కచోట నుశబ్దమున్నను జాలునని విశదమగుచున్నది. "తోడ = తో.....ఇది కొన్నిప్రయోగములందు సముచ్చయపూర్వకమై వ్యవహితముగాను కాన్పించుచున్నది." (సూ. రా. ని.). ఇట్లు ప్రౌఢవ్యాకర్తయుఁ దదనుసారి సూ. రా. నిఘంటుకర్తలును సముచ్చయ'ను'శబ్ద ముండవలయునని వచించిరేకాని 'సు'శబ్దము లేకయు నట్టిప్రయోగము గలదు. క.....అధి। కుల, హీనులతోడ నైనఁ గొఱగా దధిపా. (ఉదో్యో. ౨ ఆ. ౪౬.) కంఠెవర్ణకముసకును నిట్టి ప్రయోగము గలదు. ఉ. సూతసుతుండు వీడనక సూనుల తమ్ములకంఠె నాకు సం। ప్రీతి యొనర్చి. (ఉదో్యో. ౪ ఆ. ౩౯.)

"ఒకానొకచోఁ దోడకుఁ దోడుత నని రూపాంతరంబును గలదు. అయినను దానికివలె దీనికి నితరకార్యంబు గలుగదు. ఉ. చ. పగతురచేతిలోఁబడక ప్రాణము తోడుత నున్నవాఁడవే" (భాగ. ౧౦ స్కం. పూ.) (ప్రౌఢ. కార. ౮ సూ.). ఇతర కార్యంబు = ప్రత్యేకప్రయోగాదికము. తిక్కనయె ప్రయోగించియున్నాఁడు. సీ. త్రాసులుంబోని చిత్తంబులతోడుతఁ, బ్రజవివాదములెడఁ బఱ్ఱు ముడిగి (శాంతి. ౨ ఆ. ౩౭౪.) గీ. ఓర్చి యడఁకువతోడుత నునికి యరిది (విరా. ౧ ఆ. ౧౧౨.) (సూ. రా. ని.) ('తోడన' వాడిన్నవారిముద్రణము.). ఉ.....బొ। ద్ధత్యము తోడుతన్ సమరధర్మము.....(జై. భా. ౧ ఆ. ౫౬. సూ. రా. ని.)

రీప్సితతమం కర్మేతి సూత్రసిద్ధకర్మము ముఖ్యకర్మము. అకథితత్వమున సిద్ధించుకర్మ ముముఖ్యకర్మము. దీనిని గౌణకర్మమనియు వ్యవహరింతురు. సంస్కృతమున నీద్వివిధ కర్మంబులకును ద్వ్యాయికముగా ద్వితీయయే వచ్చును. తృతీయ రానేరదు. షష్ఠి యరుదుగా నగును. "కింకుర్మః, కస్యవాబ్రూమః ఇత్యాదిశిష్టప్రయోగదర్శనాత్" (ముగ్ధ. 3౦౩ సూ. వ్యాఖ్య. దుర్గా.) తెల్లునం దన్నలో ముఖ్యకర్మకు ద్వితీయయె వచ్చును. గౌణకర్మంబునకు 'తోడ కు' వర్ణకంబులు పర్యాయంబుగ నగును. ద్వితీయయు నరుదుగ నిల్చును. ఈవిషయమునే సూరిగారు "ప్రాయికంబనుటచే" నిత్యాదివాక్యముతో వివరించిరి. ప్రయోగములు. సీ. ఓడకుమని నన్ను నూఱడఁ బలికిన (ఆర. ౨ ఆ. ౮౨ ప.) ఉ.....అప్పు డే । మంటి వుపేంద్ర నన్నని రణాగ్రమున న్నిను మూదలించెదన్. (ఉద్యో. 3 ఆ ౫౯.) ద్విపద. చేయుదు నన్నింత చెప్పంగ నేల (బసవ. ౧ ఆ. ౨౭౭.) ము.....గోవింద ని । న్ననుమా నింపక యాడుమన్న తెఱఁగే మారాజు వాక్యంబుగా (హరి. ఉ. భా. ౧ ఆ. ౭.) ఉ.....ఉసురోర్వఁజుఁడీ యను నింతిబోఁటులన్. (హరి. ఉ. భా. 3 ఆ. ౪౪.) ఇట్లు వచ్యర్థక ప్రయోగమున ద్వికర్మకత్వము కవిప్రయోగసిద్ధము. కూర్చి - గుఱిచి - గుఱించిశోబ్దము లనుప్రయుక్తములగునపుడును వచ్యర్థకముల ద్వికర్మక ప్రయోగము ౨౩౫ విషయమున సుదాహరింపఁబడెను. 'తోడ-కు' వర్ణకములకుఁ బ్రయోగ ములు. క. రురునకు నిట్లనియె మునివరుం డనుకర్షిన్. (ఆది. ౧ ఆ. ౧౫౬.) ఉ.....ఎమ్మెయి గెల్చితి నాకుఁ జెప్పుమా ? (విరా. ౫ ఆ. ౨౨౭) క..... ఇ । ట్లను నత్యాదరము మెఱయ నాతనితోడన్. (విరా. ౫ ఆ. ౨౭౪.) ఉ..... ఇట్లను నర్హాజనంబుతోఁ దగన్. (విరా. ౫ ఆ. ౨౬౫.) క.....కుంతీ । తన యాగ్రజుఁ డిట్టు లనియె.....న । జ్జననాయకుతోడ.....(విరా. ౫ ఆ. ౨౫౬.) (విస్తర.)

విస్తర. ౨౪౧ విష:—పయిరీతి నముఖ్యకర్మంబునకు మూఁడువిభక్తులు వచ్చిన ప్రయోగములు వెలయుచుండఁగా నీక్రిందిరీతి నపరిశీలితముగాఁ బేటికా వ్యాఖ్యాత వ్రాయుట సరికాదు "చైత్రునితోడ నిట్లనియె. చైత్రున కిట్లనియె. అని రూపద్వయము గలుగును. ద్వితీయయైనఁ జైత్రు నిట్లనియె నని రూప మేర్పడును. తోడవర్ణకయోగమే యాంధ్రభాషాసహజముగఁ దోఁచెఁ" (బా. సా. వే. కార. ఉ సూ. వ్యా.) ఈవ్యాఖ్యలోనె "అనియె - అనుదానికి మాటలాడెననియు నర్థము కాన నిది సామాన్యముగా నంతర్గతకర్మార్థకమయ్యెఁడి" అనుట వింత. అకర్మకముగాఁ బ్రయోగింపఁబడునని తలంచెనేమో !

సర్వవిభక్తి స్సంస్కృతతుల్యా. (ఆం. చిం. హ. ౧౫౫

నన్నయా కా. అహో. రత3 పు.

తరత విషయము. ఆఖ్యాతోపయోగే (౧-ర-౭౯.) నియమపూర్వక విద్యాస్వీకారే వక్తాప్రాక్ సంజ్ఞఃస్యాత్. ఉపాధ్యా యా దధీతే. (సి. కౌ. ౫౯౩ సూ.)

కల్పతరువు. తరత విషః—సర్వవిభక్తిరిత్యాదికారిక తృతీయ విషయమున వ్యాఖ్యాతము. పాణినీయసూత్రాదికమును మూలముగాఁ గొనుట కిదియె మూలము. ఆఖ్యాతేత్యాదిః—నియమపూర్వకవిద్యాస్వీకారే = నియమముతో శిష్యుఁడు విద్యనుగ్రహించునపుడు, వక్తా = ఆఖ్యాత యనఁగా గురువు, ఉక్త సంజ్ఞఃస్యాత్ = అపాదానసంజ్ఞకలవాఁడగును. అట్టి యపాదానత్వమునఁ బంచమీ విభక్తి (అపాదానే పంచమీ) వచ్చును, ఉపాధ్యాయా దధీతే = ఉపాధ్యాయుని వలననుండి యధ్యయనముచేయుచున్నాఁడు. "ఉపాధ్యాయా దధీతఇతిః—నియమ విశేషపూర్వకం ఉపాధ్యాయస్యోచ్చారణ మనూచ్చారయతీత్యర్థః" (సి. కౌ. బాల మనోరమావ్యాఖ్య.) ఉపాధ్యాయుఁ డుచ్చరించినతోడనే దాని యనూచ్చారణము చేయుచున్నాఁడని యర్థము. సీ.....భూసురవరుల వలన । వేదంబులును ధనుర్వేదాదివిద్యలు, గఱచుచు.....(ఆది. 3 ఆ. ౧౫ ప.) ఇట్లిచట సంస్కృత పద్ధతి ననుసరించి పంచమి ప్రయోగింపఁబడినను దెలుఁగున 'తోడ' వర్ణక మిట్టి యెడలఁ దఱచుగాఁ బ్రయోగింపఁబడుచుండును.

ఉపయోగమునం దాఖ్యాతకుం దోడవర్ణకంబగు. ౭.

బాలవ్యా. నియమపూర్వకవిద్యాస్వీకారం బుపయోగం బనం

తరత I విషయము. బడు. రామకృష్ణులు సాందీపనితోడ వేదంబులం జది

విరి. సాందీపనివలన నని యర్థము.

సంజీవని. తరత I విషః—శాస్త్రోక్తములగు నియమములతో నుపాధ్యా యునియొద్దనుండి శిష్యుఁడు విద్యాగ్రహణముచేయునపు డుపాధ్యాయున కపాదాన సంజ్ఞగలుగుననియు నక్కారణమునఁ దద్వాచకము పంచమ్యంత మగుననియు సంస్కృతమునఁ జెప్పఁబడెను. ఉపయోగమనఁగా నియమపూర్వకవిద్యాస్వీకారము. ఆఖ్యాత యనఁగా వక్త = ఉపాధ్యాయుఁడు. ఇచటిది యాఖ్యాతశబ్దము.

పయిరీతిని బంచమి సంస్కృతవ్యాకరణముచొప్పున రావలయుండుటఁ జేసి యట్టి పంచమిని భట్టారకుఁ డొకచోఁ బ్రయోగించెను. సీ.....భూసురవరుల వలన । వేదంబులును ధనుర్వేదాదివిద్యలు గఱచుచు (ఆది. 3 ఆ. ౧౫). ఇట్లు

ప్రయోగించినను నిట్టియెడల గురునితోడి యసూచ్చారణమున కనుకూలముగ 'తోడ'వర్ణక ప్రయోగము రుచించుటంచేసి భట్టారకుఁడును దత్ప్రతివారును నట్టిప్రయోగమును దఱుచుగాఁ జేసిరి. అదిచూచి సూరి భట్టారకుని పంచమీ ప్రయోగమును జూచికొనక తోడవర్ణకవిధానమును మాత్రమె నిత్యముగ సూత్రించెను. (విస్తర. I).

'రామకృష్ణులు సాందీపనితోడ వేదంబులం జదివిరి'అని సూరి యుదాహరించెను. సందీపనపుత్త్రుఁడైన మునివలననుండి బలరామకృష్ణులు విద్యాగ్రహణమును జేసిరని యర్థము. (విస్తర. II) వలన వర్ణక ప్రయోగ ముదాహృతమయ్యెను. తోడ - తోవర్ణకములకు:—సీ. సాంగంబులగుచుండ సకలవేదంబులు, సదివె వసిష్ఠుతో.....(ఆది. ర ఆ. ౧౬౯.) తే-గీ. చ్యవనసుతుఁడైన ప్రమతితోఁ జదివె సకల। వేదవేదాంగములు .....(ఆది. ౨ ఆ. ౧౬3.) సీ..... ద్రోణుండు.....ధనుర్వేద మగ్నివేశులతోడ నర్థిఁ గఱచి। (ఆది. 2 ఆ. ౫౫.) సీ. చిత్రసేనుడ నగంధర్వపతితోడ గారవమున (ఆ-వె.) వజ్రధరుఁడు గీతవాద్య నృత్యంబులు గఱవఁబంచెఁ బార్థు. (ఆర. ౧ ఆ. 3౬౯.). వ అభిమన్యుండు. మత్త కోకిల.....ధ్వామ్యుతో । వేదముంగయుతంబుగాఁ జదివెన్ ధనంజయుతో ధను। ర్వేద మిమ్ముగ నభ్యసించె (ఆది. ర ఆ. ౨౩౬-౨౨౭.). క. విలువిద్య గఱచుచుండిరి। బలయుతులు కుమారకులు కృపద్రోణాచా। ర్యులతోడ (ఆది.

విస్తర. I ౨౪౨ 1 విష:—"తోడ = తో.....నియమపూర్వక విద్యా స్వీకారమున గురువాచకశబ్దముల కనుప్రయుక్తము" (సూ. రా. ని.) ఇది సరికాదు. విభక్తిప్రత్యయముల ననుప్రయుక్తములనుట సంప్రదాయవిరుద్ధము.

విస్తర. II ౨౪౨ 1 విష:—బాలవ్యాకరణపుస్తకములు పెక్కిటియందు 'సాందీపునితోడ - సాందీపునివలన' అనియె యున్నది. బాలవ్యాకరణ ప్రథమ ద్వితీయముద్రణములందును నట్లె యున్నది. గుప్తార్థప్రకాశికాపేటికావ్యాఖ్యాతలును నట్టియపపాఠమునె యనుసరించిరి. "ఇచ్చో సాందీపుఁడు.....సాందీపుని తోడ ననఁగా సాందీపునివలన నని యర్థము." (బా. గు. ప్ర. ౨౧౨ పుట. ద్వి. ము. ౧౪౭ పు. ప్ర. ము.)"సాందీపునిం జెప్పు సాందీపశబ్దమునకు.....సాందీపునితోఁ గలసి" (బా. సా. వే. ౨౭3 పు.) ఇది కేవలము ప్రామాదికము. "సాందీపని - పు. సందీపనస్యాపత్యమ్. ఇఞ్. రామకృష్ణయోరాచార్యే" (శబ్దస్తో) "సాందీపనిః - పుం - మునివిశేషే.....అవంతి పురవాసిని రామకృష్ణయోర్గురౌ. సందీపన స్యాపత్యమ్. అతఇఞ్" (శబ్దా. చిం.)

౫ ఆ. ౧౪౧ ప.) క. కడఁక విలువిద్య శివుతో । నెడపక కావించునప్పు డీసున... .....(భాస్కర. రా. బాల. ౭3౪ ప.) ద్విపద. కరమొప్ప విలువిద్యఁ గడిమిమై నేను । హరునితోఁ దొల్లి యభ్యాసంబు సేయ । (రంగ. రా. ౪౪ పు. యుద్ధ. ము.) (విస్తర. III)

సర్వవిభక్తిః సంస్కృతతుల్యా. (ఆం. చిం. హాలం. ౧౫౫ కా. అహో. ర౪3 పు)

కర్తృకర్మణోః కృతి (అ 3 ౬౫) కృదుభయేకర్తరి కర్మణిచ షష్ఠీస్యాత్. (సి. కౌ. ౬౪3 సూ.)

కృష్ణస్యకృతిః. జగతః కర్తా కృష్ణః.

నన్నయ కృత్యానాంకర్తరివా. (అ-3-౭౧.) మయా మమవా
౮౪3 విషయము. సేవ్యో హరిః. (సి. కౌ. ౬౪౯ సూ.)

ప్రకృత్యాదిభ్య ఉపసంఖ్యానమ్. ప్రకృత్యా చారుః (సి. కౌ. ౧౪౬౬ వా. ౫౬౧ సూ.)

సహావారణ సమోనాన్యార్థేనా పృథఙ్నానాద్యైః (ముగ్ధ. ౪౪౯ సూ.)

కల్పతరువు. అ౪3 విషః—సర్వవిభక్తిరిత్యాదిసూత్రము అ3౪ విషయమున వ్యాఖ్యాతము. పాణినీయాదిసూత్రములను మూలముగాఁ గొనుట కిదియొ మూలము.

సంస్కృతవ్యాకరణప్రసిద్ధములగు విషయములు సూరి సంగ్రహింపనివి పెక్కుగలవు.

విస్తర. III అ౪౭ I విషః—పయిరీతినున్న మహాకవిప్రయోగముల నరయని కతంబునఁ బెటికావ్యాఖ్యాత యీక్రిందిరీతిని మిక్కిలి పొరపాటుగ వ్రాసెను. "ఇట్టిచోటుల గ్రహణార్థమున నాఖ్యాతకు 'వలన' వర్ణకముగలుగుటయే తెలుఁగు వాడుకకు సహజము. కాని తొడవర్ణకము సహజముగాదు.....సంస్కృతము నందును సంస్కృతలక్షణానుసారులగు లాక్షణికప్రయోగములందును దప్ప..... తెలుఁగు వాడుకకు విరుద్ధవిషయ మిది యన సందియము లేదు" (బా. సా. పే. కార. ౭ సూ. వ్యాఖ్య.) ఏమివింత! "సంస్కృతమునందును సంస్కృతలక్షణాను సారులగు లాక్షణికకవులప్రయోగములందును దప్ప" అనుటనుబట్టి చూడఁగా నీవ్యాఖ్యాత "అఖ్యాతోపయోగే" అనుసూత్రమును స్మరించినట్లు కన్పట్టదు.

"కర్తృకర్మణోః కృతి. (అ-3-౬౫.) కృదోగే కర్తరి కర్మణిచ షష్ఠీస్యాత్." (సి. కౌ. ౬౨3 సూ.) కృత్ప్రత్యయాంతముతోడి యోగమునఁ గర్తృకర్మలందును గర్తార్థమందును షష్ఠివచ్చును. కృష్ణస్య కృతిః = కృష్ణునియొక్కకృతి. కృతిశబ్దము భావార్థక క్తిన్ ప్రత్యయాంతము. కృతి కృష్ణకర్తృకమగుటచే రావలసిన తృతీయ రాలేదు. జగతః కర్తా కృష్ణః = కృష్ణుఁడు జగమునకుఁ గర్త. ఇటఁ గర్తార్థమున ద్వితీయ రాలేదు. "కృత్యానాం కర్తరి వా (అ-3-౭౧) మయూమమవా సేవ్యో హరిః" (సి. కౌ. ౬౨౯ సూ.) కృత్యప్రత్యయయోగమున షష్ఠి వైకల్పికముగ నగును. "తవ్య - అనీయ - య" మున్నగునవి కృత్యప్రత్యయములు. హరి నాచేత సేవ్యుఁడు - నాకు సేవ్యుఁడు. క. లోకో త్తరచరితుండగు । నాకావ్యతనూజ నీకు నారాధ్యను. (ఆది. 3 ఆ. ౧3౫.) "ప్రకృత్యాదిభ్య ఉపసంఖ్యానమ్. ప్రకృత్యా చారుఃి" (సి. కౌ. ౧౪౬౬ వార్తి ౫౬౧ సూ.) ప్రకృత్యాదిశబ్దములకుఁ బరముగాఁ దృతీయ నిల్చును. ప్రకృతిచేత సుందరుఁడు = స్వభావముచేతనే సుందరుఁడని యర్థము. "సహావారణసమోఽనార్థార్థ వినా పృథఙ్నానాద్యైః." (ముగ్ధ. అవ్యయ సూ.) సహార్థకములతోను వారణార్థకముతోను, తుల్యార్థకములతోను, 'ఋనార్థక' ములతోను ప్రయోజనార్థకములతోను వినాశబ్దముతోను బృథక్‌శబ్దముతోను నానాదిశబ్దములతోను యోగముగల్గునపుడు తృతీయవచ్చును. సహార్థములు తుల్యార్థములును నీవఱ కుదాహరింపఁబడెను. (అ౪౦ విష.) నానాదులకుఁ దెల్గునఁ బ్రయోగము లేదు. అట్టి యర్థముగల యాచ్చికశబ్దములయోగమునఁ దృతీయవచ్చును. క. తుషిఁ గృష్ణుఁడు పాండుసుతులతో వేఱుగునే. (ఉద్యో. 3 ఆ ౧౬3.) మొ.

సయితము - సైతము - మున్నగుశబ్దములతోడి యోగమునఁ దృతీయయుఁ బ్రథమాద్వితీయలును వచ్చుననెడి "సహితాదిపదానాం స్యా" దిత్యాద్యధర్వణ కారిక యీవఱకె వివరింపఁబడెను. ఉదా:—దానితో సైతము - దానితో సయితము - దానితో సహితము. దానిని సయితము. మొ. (అ33 III విషయము.)

ఈవిషయములను బాలవ్యాకర్తృప్రభృతులు సంగ్రహింపలేదు.

సర్వవిభక్తి స్సంస్కృతుల్యా. (ఆం. చిం. హాలం. ౧౫౫ కారి. అహో. ౪౭3 పుట)

కర్మణా యమభిప్రైతి స సంప్రదానమ్. (౧-౪-3౨)

దానస్య కర్మణా యమభిప్రైతి స సంప్రదాన సంజ్ఞ స్యాత్. (సి. కౌ. ౫౬౯ సూ.)

చతుర్థీసంప్రదానే. (౨-3-౧3) విప్రాయ గాం దదాతి.
అనభిహిత ఇత్యేవ. దీయతేఽస్మై దానీయో విప్రః.
నన్నయా క్రియయా య మభిప్రైతి సోఽపి సంప్రదానమ్.
భర్వణీఁయము. (వా. ౧౮౮౫.) పత్యేశేతే. (సి. కౌ. ౫౭౦ సూ.)
౨౪౪ విషఁయము. తాదర్థ్యే చతుర్థీవాచ్యా. (౧౪౫౮ వా. ౫౮౦ సూ.)
ముక్తయే హరిం భజతి.
క్రియార్థోపపదస్య కర్మణి స్థానినః. (౨-3-౧౪) క్రియార్థా క్రియా ఉపపదం యస్య తస్య స్థానినోఽప్రయుజ్యమానస్య తుమునః కర్మణి చతుర్థీస్యాత్. ఫలేభ్యో యాతి - ఫలాన్యాహర్తుం యాతీత్యర్థః.....
(సి. కౌ. ౫౮౧ సూ.)

కల్పతరువు. ౨౪౪ విషఁ:—సర్వవిభక్తి రిత్యాదిసూత్రము ౨3౪ విషయమున వ్యాఖ్యాతము. పాణినీయాదిసూత్రములను మూలముగాఁ గొనుట కిదియె మూలము.

దానస్య కర్మణా = దానమయొక్క కర్మపదార్థముచేత, యమభిప్రైతి = భోక్తృత్వమున నెవ్వని నుద్దేశించుచున్నాఁడో యతఁడు సంప్రదానసంజ్ఞ నొందుచున్నాఁడు. సంప్రదానే=అనభిహితసంప్రదానమున, చతుర్థీస్యాత్ = చతుర్థీవిభక్తి యగును. విప్రాయ = విప్రునికొఱకు, గామ్ = గోవును, దదాతి = ఇచ్చుచున్నాఁడు. విప్రు నుద్దేశించి గోవు నిచ్చుచున్నాఁడని యర్థము. అనభిహిత ఇత్యేవ = అనభిహితత్వముండే చతుర్థివచ్చును. దానీయఁ విప్రఁ = గోవు నీఁదగు వాఁడు విప్రుఁడు -వీనికొఱ కియ్యఁబడు ననునర్థమున 'అనీయ' అనుప్రత్యయము సంప్రదానార్థమున వచ్చినది. కావున నిట 'అనీయ' ప్రత్యయముచే సంప్రదానము చెప్పఁబడుచుండుటంజేసి "ఉక్తార్థానా మప్రయోగఃా" అనుచొప్పున సంప్రదాన చతుర్థి కాదయ్యెనుగానఁ బ్రాతిపదికార్థప్రథమయే వచ్చినది. అకర్మక క్రియలయందు గర్మచే నుద్దేశించుట సంభవింపదుగాన నట్టియెడల "క్రియయా = క్రియచేత, యమభిప్రైతి = ఎవ్వని నుద్దేశించునో, సోఽపి = వాఁడును, సంప్రదానసంజ్ఞఃస్యాత్ = సంప్రదాన సంజ్ఞికుండగును." అనువార్తిక మారంభింపఁబడెను. ఉదాఁ:—పత్యే = పతికొఱకు, శేతే=శయనించుచున్నది. పతి నుద్దేశించి శయనించుచున్నదని యర్థము.

తాదర్థ్యఇత్యాదిఁ:—తస్మై కార్యాయ ఇదం తదర్థమ్. తస్య భావఃా = తాదర్థ్యమ్. తాదర్థ్యే = తదర్థత్వమున, ఉపకార్యవాచిపయి చతుర్థీవాచ్యా = చతుర్థి

వచ్చునని వచింపఁదగును. తాదర్థ్యము = ఉపకార్యోపకారకభావరూపము సంబంధము. ఇది పెక్కువిధములు. కార్యకారణభావము ప్రకృతివికృతిభావము మొదలగునవి 'ముక్తయే హరిం భజతి = ముక్తికొఱకు హరిని భజించుచున్నాఁడు'అనునపుడు ముక్తికార్యము. హరిభజనము కారణము. ఈతాదర్థ్య చతుర్థిచేతనే సంప్రదానచతుర్థియు సిద్ధించుచున్నది. 'విప్రాయగాం దదాతి' అనునపుడును, విప్రుఁడుపకార్యుఁడు-గోవుపకారకము. ఇట్లగుటచేత సంప్రదానసంజ్ఞాకరణమును, నందుఁ జతుర్థివచ్చు ననుటయు నేల యని శంకింపరాదు. రుచ్యర్థానాం ప్రీయమాణ ఇత్యాదులందు దానికి సార్థక్యముగలదని యొఱుంగునది. "సత్యైవ మపి అనేనైవ సిద్ధే చతుర్థీసంప్రదానే ఇతిసూత్రం సంప్రదానసంజ్ఞావిధానంచ వ్యర్థమితివాచ్యమ్. హరయే రోచతే భక్తిః-ఇత్యాదౌ 'రుచ్యర్థానాం ప్రీయమాణః' ఇత్యాదర్థ్యం తదావశ్యకత్వాదితిభాష్యే స్పష్టమ్" (బాలమ. వ్యా. శీరం సూ. వ్యాఖ్య.) రుచ్యర్థానాం ప్రీయమాణ ఇత్యాదులందలి సంప్రదానత్వము ముస్తుందు వివరింపఁబడును. (౨౮౬ విష.).

క్రియాగ్రహణాదిః—క్రియాగ్రహోపపదస్య=క్రియయర్థముగాఁ గలది క్రియయొ. క్రియ యుపపదమగుట యసంభవముగానఁ గ్రియావాచక ముపపదముగాఁగల, స్థానినః = అప్రయుజ్యమానమగు (దీని కీయర్థము నైయాకరణసంప్రదాయసిద్ధము.) తుమున్నంతమయొక్క, కర్మణి=కర్మమును బోధించెడి ప్రాతిపదికముకంటెఁబరముగా, చతుర్థీస్యాత్ = చతుర్థీవిభక్తి యగును. ఉదా:—ఫలేభ్యోయాతి = పండ్లకొఱకు వెళ్ళుచున్నాఁడు = ఫలాన్యాహర్తుం యాతీత్యర్థః = పండ్లు తెచ్చుటకొఱకు వెళ్ళుచున్నాఁడని యర్థము. ఇందు 'యాతి' అనునది ఉపపదము. ఇట్టి యుపపదములగల ప్రయోగింపఁబడని "ఆహర్తుమ్" అను తుమున్నంతమునకుఁ గర్మ ఫలములు. కావున ఫలశబ్దము చతుర్థ్యంతమయ్యెను.

సంప్రదానంబునకుం జర్థియగు. ౮.

త్యాగోద్దేశ్యంబు సంప్రదానంబు నాఁబడు. జనకుండు రామునికొఱకుఁ గన్య నిచ్చెను. కొన్నియెడల నుద్దేశ్య మాత్రంబునకగు. పురుషార్థముకొఱకు యత్నింప వలయు. చతుర్థికి మాఱుగా షష్ఠియే తఱుచుగాఁ బ్రయోగంబులం గానంబడియెడి. జనకుండు రాము నకుం గన్య నిచ్చెను. పురుషార్థంబునకు యత్నింప వలయు.

బాలవ్యా. ౨౪౪ I విష.

సంజీవని. ౩౪౪ I విష:—త్యాగోద్దేశ్యము సంప్రదానమనఁగా చేయ ద్రవ్యోద్దేశ్యము సంప్రదానమని యర్థము. జనకుఁడు రాము నుద్దేశించి కన్య నిచ్చెను గాన రామశబ్దమునకుఁ జతుర్థివచ్చినది. ఉద్దేశ్యవాచకమాత్రమునకె చతుర్థి యగుననుపక్షము నాశ్రయించునపు డింక "క్రియాద్యోపపదస్యేత్యాది" సూత్రలక్ష్యములు సైతము దీనిచే సిద్ధించు ననఁదగును. ఫలేభ్యోయాతి = ఫలముల నుద్దేశించి యనఁగా ఫలములను దెచ్చుట నుద్దేశించి వెళ్ళుచున్నాఁడని సమన్వయింప నగును. తాదర్థ్యార్థకచతుర్థిలక్ష్యమగు "ముక్తయే హరిం భజతి" అనుచోట సైతము ముక్తి నుద్దేశించి హరిని భజించుచున్నాఁడని సమర్థింపవచ్చును. (వి స్తర. I). ఆంధ్ర శబ్దచింతామణియందుఁ జతుర్థికి "కయి-కొఱకు" అనునవి ప్రత్యయములుగఁ జెప్పఁ బడినను నారెండిటికిని 'కు' ప్రత్యయమె (కున్ +అయి = కయి - కొఱ+కున్ = కొఱ కున్) మూలమగుటచేతను జతుర్థిచోట షష్ఠిని బ్రయోగించు నలవాటు విస్తరించుట చేతను (వి స్తర. II) జతుర్థ్యర్థమున "కు" ప్రత్యయమూలమునఁ గల్పించిన "కయి - కొఱకు"లె కాక "అర్థము - తదర్థము - పొంకెన్" అనునవియు సమర్థ

వి స్తర. I ౩౪౪ I విష:—"అథా చ్చతుర్థీ విధానే నై వేష్టసిద్ధా తాదర్థ్యఖ్యా శబ్దార్థయో ర్గౌరవ జ్ఞాపయతి. అర్థశబ్దస్యాత్ర ప్రయోజనం నివృత్తిశ్చేతి ద్వావర్థా గ్రాహ్యా. తథాచ 'అర్థోభిధేయే నై వస్తు ప్రయోజన నివృత్తిషు' ఇత్య మరః.....జ్ఞానాయపఠతి = పాఠస్య జ్ఞానం ప్రయోజన మిత్యర్థః, మశకాయ ధూమః = మశకస్య నివృత్తయే ఇత్యర్థః." (ముగ్ధ. దుర్గా. వ్యాఖ్యా. ౩౮౪ సూ.) ఇట్టియెడల సైతము "జ్ఞానము నుద్దేశించి పఠించుచున్నాఁడు. మశకముల నుద్దేశించి యనఁగా మశకబాధానివృత్తి నుద్దేశించి పొగవేయుచున్నాఁడు." అనురీతి నుద్దే శార్థక ప్రయోగముచే నర్థసిద్ధిని సంగ్రహింపనగును. "గత్యర్థకర్మణి ద్వితీయా చతుర్థ్యౌ చేష్టాయా మనధ్వని (౩-3-౧౩).....గ్రామం గ్రామాయవాగచ్ఛతి" (సి. కౌ. ౫౮౫ సూ.) గమనార్థధాతువుల కర్మమునందు, ద్వితీయాచతుర్థులగును. గ్రామమునుఁగూర్చి (లేదా) గ్రామముకొఱకు వెళ్ళుచున్నాఁడని యర్థము. ఇట్టి చోటులందు సైతము గ్రామము నుద్దేశించి వెళ్ళుచున్నాఁడని యుద్దేశార్థకచతుర్థిని సమర్థింపనగును. ఉద్దేశార్థమున ద్వితీయవచ్చుననియు నద్దానిపయి 'కూర్చి - గుఱించి- గుఱించి' అనునవి యనుప్రయుక్తములగుననియు సీవఱకు వచించియొయున్నాను. (౩౫౫ విష.)

వి స్తర. II ౩౪౪ I విష:—సంస్కృతమునందే చతుర్థిచోట షష్ఠీప్రయోగ మారభ్యమయ్యెను. "ఏవం శిష్ట ప్రయోగానుసారా దన్యత్రాపి - యథా - మాసా

ముల్లై యుండుటచేతను భట్టారకుఁ డట్టివానినె ప్రయోగించుచువచ్చెను, కొఱ కును, యిక్కును వలెనె ప్రయోగింపలేదు. కయి విభక్తిని ప్రయోగించియున్నాఁడు. తర్వాతి తిక్కన "కొఱకును" థారాళముగాఁ బ్రయోగించెను. అట్లని భట్టారకుని నాఁటికి 'కొఱకు' అనుదానికి మూలమగు 'కొఱ' శబ్దము లేకపోలేదు. క..... నీకున్ । మడవక మాయట్టివారి మాటలు కొఱయే (సభా. ౨ ఆ. ౧౯౦.)

ప్రయోగములు:—ఆ వె.....మీకు సకలవృద్ధి । రాజులొద్ద నర్థి రాజ్యమిచ్చితి (ఆది. ౮ ఆ. ౬౬) ము.....గాండీవమున్ చాపర । త్నము నిచ్చెన్ వరుణుండు పార్థునకు నుద్యద్విక్రమోద్భాసికిన్. (ఆది. ౮ ఆ. ౨౫౩.) మ త్తకోకిల:—నీతదర్థమ కాఁగ దేవవినిర్మితంబిది.....(ఆది. ౨ ఆ. ౨౦౮.) సీ. నీతదర్థంబులై నిఖలవేదంబులు వ ర్తిల్లు. (సభా. ౧ ఆ. ౨౫౯.) తే-గీ. నాతదర్థ । మాచరింపుము బ్రహ్మహత్యాప్రతంబు (ఆరణ్య. 3 ఆ. ౨౭౫.) గీ. ఏను గుర్వర్థ మర్థినై మానవేశ । కడఁగి వచ్చితి. (ఆది. ౧ ఆ. ౯౫.) ఆ-వె. సురహితంబు పొంచె (ఆది. ౮ ఆ. ౯౬.) ఆ-వె. కార్యసిద్ధి పొంచె (ఆర. 3 ఆ. 3౮౮.) సీ. చైద్యునకై పూని సన్నద్ధులైయున్న. (సభా. ౨ ఆ. 3౮.) గీ. అనఘు మా మామ శకుని నాకై కడంగి । జూదమాడెడి. (సభా. ౨ ఆ. ౧౭౮ యతిస్థానము.) క.....ఎఱఁగిం । చితి నీపరిపాటి కర్మశీలత కొఱకున్. (శాంతి. ౪ ఆ. ౯౮.) క.....స । మ్మానిత శాంతికొఱకు వి । జ్ఞానంబున (శాంతి. ౫ ఆ. ౯౦.) క.....త్రి । భువనములం బరమహితము పొంచెం గరుణన్. (ఆను. ౫ ఆ. ౨౭౨.) (విస్తర. II।) ఇట్టిచోటులం దెల్ల "కు" వర్ణకమును నిల్పినను సహజముగనె యుండును. కాపునె సూరి "చతు

నా మశ్నీయా దితిభాష్యమ్. నచోపలేభే వణిజాం పణాయాఞితిభట్టిః. సాలక్ష్మీ రుపకురుతేయయా పరేషా మితికిరాతే. నారాయణ స్యానుకరోతి. గురువిప్రతపస్విదుర్గ తానాం । ప్రతికర్షిత భిషక్ స్వభేషజైః. శ్రుతసోపకరోతియః. కింకుర్మః కస్య వాబ్రూమో నాస్తీహభూతలే ఇత్యాది దర్శనాత్. (దుర్గా. వ్యాఖ్య.) "నచ స్మి ష్యతి కస్యచిదితిభట్టిః. సాలక్ష్మీ రుపకురుతే యయా పరేషామితిభారవిః....." (శ్రీరామతర్కవాగీశవాఖ్య. ముగ్ధ. 3౦౩ సూ.) చతుర్థ్యా అపిషష్ఠీ స్యాత్ (షడ్భా. ౪ పుట.) అనియిట్లు ప్రాకృతమున షష్ఠియే ప్రయోగింపఁబడును.

విస్తర. III ౩౪౪ । విష:—"కై కొఱకులను నన్నయ వాడలేదనియు నాతని కాలపు శాసనములందయినను నవి కానరావనియు నింతకుముందు తెలుపఁ బడినది." (ఆం. భా. చ. ౧౬౨౯ పు.) "కొఱకు - కై (అనునవి) చతుర్థికిగును..... .....వీనిలో కొఱకును నన్నయ వాడలేదు. అతనికాలపు శాసనములందును నది

ర్థికిమాఱుగ షష్ఠియే తఱుచుగాఁ బ్రయోగంబులఁ గానంబడియెడి"అని వివరించి యుదాహరించెను. కు షష్ఠికిఁగల ప్రయోగప్రాచుర్యము ముందు విపులముగ నుదాహరింపఁబడును. (౨౮౫ II. III విష.) గీ. వలసినప్పుడు చేత కైవలన యొక్క। యందు ననునవి యగుఁ దృతీయాదులందు । ..... క. కమియంగ నికి నకులు త । త్సమములఁ బోఁ ద్రోచి నిలుచు షష్ఠి చతుర్థిన్..... (ఆం. భూ. 8౬ పద్య.) కానరాదు. 'కై' అనుదాని కొకటి రెండు ప్రయోగము లున్నను వానిని 'కు+అయి' అని ఛేదము చేయవచ్చును. అస్థలములం దచ్చు నకే ప్రాధాన్య మీయఁబడినది. కాఁబట్టి 'కై' కూడ చతుర్థీవిభక్తి ప్రత్యయముగ నన్నయ యంగీకరించి యుండఁడు." (ఆం. భా. చ. ౧౬౩3 పు.) ఇట్లాంధ్రభాషాచరిత్రమున వ్రాయఁ బడెను. అచ్చునకుఁ బ్రాధాన్య మీయఁబడుట విభక్తిత్వన్యపదేశమునకుఁ బ్రతి బంధక మెట్లగును? ద్విపద. ఆదట ద్వాపరమందు విష్ణుండు. (బసవ. ౬ ఆ ౮౦౯.) సీ.....ప్రజాపతు, లం దచింత్యాకుం డైనయట్టి (తే.గీ.) విష్ణుఁ డెక్కుడు నాకంబె వినుఁడు తెలియ. (అశ్వ. ౨ ఆ. ౧౬౩.) ఆ-వె. అంతరంగంబు । నందుఁ జిక్కి కినుక నలఁతఁ జేసె. (సౌ ప్తి. ౧ ఆ. ౮౭.) స్వరయతిలోఁ బ్రయోగింపఁబడిన "అందు" అనునది ప్రత్యయము కాదందురా? "కొఱకుకయి చతుర్థ్యాఃస్థుఃస్థుఃస్థు

సర్వవిభక్తి స్సంస్కృతతుల్యా. (ఆం. చిం. హల. ౧౫౫ కా. అహో. ౪౩ పు.)

నన్నయ ౪౪౫ విషయము

యస్మై దిత్సా ఽసూయా క్రోధేర్ష్యా రుచిద్రోహ స్థాహ్నా శ్లాఘుప్నృహీ శప్రాధీక్షా ప్రతిశ్రుప్రత్యనుగ్యాథా ర్థ్యార్థా భం చీ తాదర్థ్యేచ. (వృత్తి) యస్మై దాతు మిచ్ఛా, అసూయాదయః స్థాదేరర్థశ్చ యస్మై తత్ భసంజ్ఞం స్యాత్. తత్రచీ - తాదర్థ్యేచ. (ముగ్ధ. ౩౯౪ సూ.)

కల్పతరువు. ౪౪౫ విషః—సర్వవిభక్తిరిత్యాదికారిక ౪౩౪ విషయమున వ్యాఖ్యాతము. యస్మై దిత్సా=యస్మై దాతు మిచ్ఛా=ఎవనికొఱకు ఇచ్చెడి యిచ్ఛయో? యస్మై = ఎవనికొఱకు, అసూయాదయః = అసూయాదులో? యస్మై = ఎవ్వని కొఱకు, స్థాదేరర్థశ్చ = స్థాదులగు ధాత్వర్థముల ప్రయోగమో? తత్ = ఆపదార్థము, భసంజ్ఞంస్యాత్ = సంప్రదానసంజ్ఞ గలదగును. తత్ర = ఆసంప్రదానమున, చీ = చతుర్థీవిభక్తి, స్యాత్ = అగును. తాదర్థ్యేచ = తాదర్థ్యమందును చతుర్థి యగును. "భ = సంప్రదాన. చీ = చతుర్థి" అనునవి ముగ్ధబోధవ్యాకరణసంజ్ఞలు. "రుచ్యర్థానాం ప్రీయమాణః. (౧-౪-33.) రుచ్యర్థానాం ధాతూనాం ప్రయోగే ప్రీయమాణోర్థః సంప్రదానసంజ్ఞః స్యాత్." (సి.కౌ.౫౭౧ సూ.)అనునది మున్నగు బొలియుటకు నై, సుఖంబులఁ బొందు దుఃఖ। మొందుటకు నై, పదార్థము లెందు నధిప (శాంతి. ౧ ఆ. ౬౦౬.) భట్టారకుఁడు "గీ. అనఘు మా మామ శకుని నాకై కడంగి" అని స్వరప్రధానయతిని బ్రయోగింపఁగా "క. భూతమ్ముల సృజియించుట। కై తోయములందు మునిఁగి యత్యుగ్రతపః। స్థితుఁడనై..... (సౌప్తి. ౨ ఆ. ౧౧౪.) అని సోమయాజియు స్వరప్రధానయతినె నిల్పెను. పై సోమయాజి ప్రయోగములలో "కై" అనునది వైయాకరణుల వచనముచొప్పునఁ జతుర్థీవిభక్తియనియు, "కునై" అనెడివ్యస్తపదముల జంట విభక్త్యర్థాభిధాయక మనియు, గ్రహింపవలెను. ఇట్లు చతుర్థీవిభక్త్యర్థమున 'కునై' అను జంటనేకాక "కుఁగాన్" అనుజంటను సైతము తాదర్థ్యసూచకయి తిక్కయజ్వ ప్రయోగించి యున్నాఁడు. తే-గీ. అనుజతనుజులుఁ జెలఁగలు వియ్యములు నడుగు। మాలిపోదురు నీకుఁగా మనుజనాథ. (ఉద్యో. 3 ఆ. 3౮౧.) సీ.....అడుగుము నీకుఁగా నని నేయు టొక్కటి। దక్కంగ. (భీష్మ. ౧ ఆ. ౧౫౭.) మ. ఉ। త్కటదుఃఖంబుల మీరలొందితి రభేద్యస్థైర్యు లై నాకుఁగాన్. (శాంతి. ౧ ఆ. 3౯౮ ప.)

పెక్కు-పాణినీయసూత్రముల నీయొక్క-సూత్రమె సంగ్రహించునదగుటచేతను నీసూత్రములలోని యలంతివిషయములుమాత్రమె తెలుఁగునకు పచరించునవగుట చేతను నట్టి పాణినీయసూత్రములనెల్ల నిచట నుదాహరించి వ్యాఖ్యానింపలేదు. ఈముగ్ధబోధసూత్రములోని "యస్మైదాతుమిచ్ఛా - తాదర్థ్యేచ" అనువిషము లీవఱకుఁ బాణినీయసూత్రోదాహరణపూర్వకముగ వివరింపఁబడినవి. ఇంక మిగిలిన యీసూత్రములోని విషయములంతను "దేనికొఱ కసూయాదులో యది సంప్రదానసంజ్ఞగలదగునను విషయమునూత్రమె తెల్లునకు పచరించును."అసూయ-క్రోధము - ఈర్ష్య - రుచి-ద్రోహము - శ్లాఘ - స్పృహ"-అనునవి యొవ్వనికొఱకో యట్టివానిని దెల్పుశబ్దము చతుర్థ్యంతమగును. ఉదా:—గోపీగణః కృష్ణాయ అసూయతి, కుప్యతి, ఈర్ష్యతి, రోచతే, ద్రుహ్యతి, స్పృహయతి = కృష్ణునికొఱకు గోపికాగణము, అసూయపడుచున్నది, క్రోధించుచున్నది, ఈర్ష్యపడుచున్నది, ప్రీతి పడుచున్నది, ద్రోహముచేయుచున్నది, శ్లాఘించుచున్నది, స్పృహపడుచున్నది. మొ. ఇట్టి చతుర్థిచోట సయితము భట్టారకుఁడు మున్నగువారు 'కు'షష్ఠినె ప్రయోగించిరి. క. ఆక్షణమ మునీంద్రుఁ డగ్ని కతిరోషమునన్. వచనము. నీవతిక్రూరుండవు పర్వభక్షకుండవు గమ్మనిశాపం బిచ్చిన. (ఆది. ౧ ఆ. ౧౩౫-౧౩౬.) తే-గీ,..... । జగదనుగ్రహ నిగ్రహ శక్తియుక్తుఁ । డయిన యట్టి యయాతికి నలిగి యేమి । కారణంబున శాపంబు కావ్యుఁ డిచ్చె. (ఆది. 3 ఆ. ౯౮) క..... రాజును విప్రుల । కలిగి చెఱుపఁబోయి తాన యనయంబు చెడున్. (శాంతి. ౨ ఆ. ౧౭౨.) చ. ఇతనికిఁ గూర్తురేని ధనమిత్తురుగాక.....(సభా. ౨ ఆ. ౧౦.) గీ. ఱుడిచినచోటికిఁ గూర్పఁ వెపుడు. (సభా. ౨ ఆ. ౧౮౮.) అసూయాదిస్థలము లందేకాక స్థలాంతరములందును నిట్టి చతుర్థి గలదు. క. నిష్ఫణుఁడవై నీమఱఁదికి!నప రాధశతంబు సైఁపుచయ్య యుపేంద్రా. (సభా. ౨ ఆ. ౫౯.) పైవిషయములను బాలవ్యాకర్త సంగ్రహింపలేదు.

సర్వవిభక్తీస్సంస్కృతతుల్యా. (ఆం. చిం. వాలం. ౧౫౫ కా. ఆహో. ౮౨3 పుట.)

చతుర్థీచా శిష్యాయుష్య మద్ర భద్ర కుశల సుఖార్థ హితైః. (౨-3-23.) ఏతదర్థైర్యోగేచతుర్థీవాస్యాత్. పక్షే షష్ఠీ.....చిరంజీవితం కృష్ణస్య కృష్ణస్య వా భూయాత్. ఏవం మద్రం - భద్రం - కుశలం నిరామయం సుఖం శం అర్థః ప్రయోజనం హితం

పథ్యం వా భూయాత్. (సి. కౌ. ౬౩౧ సూ.)
దూరాన్తికార్థైష్షష్ఠ్యన్యతరస్యామ్.(అ-3-3౪.) ఏభి
నన్నయ. రోగే షష్ఠీస్యాత్ పఞ్చమీచ. దూరం - నికటం
౩౪౫ I విషయము. గ్రామస్య గ్రామాద్వా. (సిద్ధా. కౌ ౬౨౧ సూ.)
నమః స్వస్తి స్వాహాస్వధాలం వషడ్యోగాచ్చ
(అ-3-౧౬.) ఏభిర్యోగే చతుర్థీస్యాత్. హరయే
నమః - ఉపపదవిభక్తేః కారకవిభక్తిర్బలీయసీ. (ప.
౧౦3.) నమస్కరోతిదేవాన్. ప్రజాభ్యః స్వస్తి.
అగ్నయేస్వాహా - పితృభ్యః స్వధా. అలమితి పర్యా
ప్తగ్రహణమ్. (వా. ౧౪౬౭.) తేన దేవేభ్యో
హరిరలం. ప్రభుః - సమర్థః శక్తఇత్యాది. ప్రభ్వాది
యోగే షష్ఠ్యపిసాధుః. తస్మై ప్రభవతి. (౧౭౬౫
సూ.) స ఏషాం గ్రామణీః. (౧౮౭౮ సూ.) తేన
ప్రభుర్భూషు ర్భువనత్రయస్య ఇతి సిద్ధమ్. వష
డిన్ద్రాయ.....(సి. కౌ. ౫౮3 సూ.)

కల్పతరువు. ౩౪౫ I విషః—సర్వవిభక్తిరిత్యాదిసూత్రము ౩౪౪ విషయ
మున వ్యాఖ్యాతము. పాణినీయాదిసూత్రములను మూలముగాఁ గొనుట కిదియె
మూలము.

చతుర్థీచేత్యాదిః—ఆశీరర్థాదులయోగమునఁ జతుర్థియు షష్ఠియు
నగును. ఆశీర్విషయక క్రియతో నన్వయించు నర్థముగల ప్రాతిపదికమునకును జతుర్థీ
షష్ఠులగును. ఆయుష్యము చిరంజీవితమును గృష్ణునికొఱకు లేదా కృష్ణున కగుఁ
గాక, కృష్ణునకు హితము. మొ. దూరాన్తికార్థేరిత్యాదిః—'దూరము-సమీపము'
అనునర్థములుగల శబ్దములతోడియోగమున షష్ఠీపంచములగును. దూరం - నికటం
గ్రామస్య - గ్రామాద్వా = గ్రామమునకు గ్రామమువలన దూరము లేదా సమీ
పము. ఇందలి పంచమి తెలుఁగునలేదు. గ్రామమునకు దూరమనియె యుండును.

నమఃస్వస్తీత్యాదిః—నమః ప్రభృతిశబ్దయోగమునఁ జతుర్థి యగును.
హరయే నమః = హరికొఱకు నమస్కారము. హరికి నమస్కారము. దేవాన్
నమస్కరోతి = దేవతలను నమస్కరించుచున్నాఁడు. ఇటఁ గర్మకారకమున ద్వితీయ
వచ్చినది. ఉపపదేత్యాది = ఉపపదవిభక్తికన్నఁ గారకవిభక్తి బలవత్తరమను
న్యాయముచొప్పునఁ గారకవిభక్తి బలీయము. ఒకశబ్దముతోడి కూడికవలన వచ్చు

విభక్తి యుపపదవిభక్తి. లెలుఁగున నిట్టిభేదములేక కారకవిభక్తిచోట నైతము చతుర్థి పాఠీకముగ వచ్చును. ఉదా:—రామునకు నమస్కరించి-రాముని నమస్కరించి. మొ. ప్రజాభ్యః స్వస్తి = ప్రజలకొఱకు స్వస్తియగుఁగాక. స్వాహాస్వధా వషట్ శబ్దములకుఁ గర్మకురూపమునఁ బ్రయోగములేదు. అలంశబ్దార్థములనుటచే శక్తసమర్థాదిశబ్దయోగమునఁ జతుర్థి యగును. 'స ఏషాం గ్రామణీఃఇత్యాది పాణినిసూత్రప్రయోగముచొప్పున "గ్రామణీ - ప్రభుః" అనునది మున్నగువాని యోగమునఁ జతుర్థీస్థములగును. 'ప్రభుర్భూషుః భువనత్రయస్య' = ముల్లోకములకుఁ బ్రభువు గాఁగోరువాఁడై అనిభారవిప్రయోగము. ఇన్ద్రాయవషట్ = ఇంద్రోద్దేశ్యకము హవిర్దానమని యర్థము. ఇట్లె స్వధాస్వాహోస్థలములందును నర్థము నెన్నునది.

ప్రయోగములు:—క. కరమిష్టముచేసితి మా। కరిసూదన దీన నీకు నగు సత్ఫలముల్. (ఆది. ౧ ఆ. ౧౩౦.) మనకుఁ గుశలముచేయు. (ఆర. ౧ ఆ. ౧౪3.) "ఆ-వె. మీరు నాకు నేకు మీకు నెన్నండు ము। న్నహిత మాచరించినదియు లేమ. (సభా. ౧ ఆ. ౧౮౬.) నాకిదియు యిష్టము. (ఆది. ౬ ఆ. ౫౧౧.) క. హరికిఁ బడయన్। దూరము. (ఆర. ౧ ఆ. 3౭౧.) క. మాకు సమీపస్థుండవ। దూరంబున నుండియుం జతుర్భుజ మాకున్. (సభా. ౨ ఆ. ౮౨ ప.) తరల. గిరిసుతాదికదేవతా తతికి న్నమస్కృతిసేసి. (ఆది. ౧ ఆ. ౨౧.) ఆ-వె. అమ। రేశ్వరునకు మ్రొక్కి యిట్టు లనియె. (ఆది. ౪ ఆ. 3౬.) ఉ.....వం। ద్యుమ్నుని నప్పరాశర సుతుం బ్రణమిల్లి. (ఆది. ౧ ఆ. ౭౭.) క..... . ..అస్మదాదుల కెల్లన్। స్వస్తి యొనర్పుంగ.....(ఆది. ౨ అ. ౨౧౯.) క.....బ్రాహ్మణులకుఁ గా। క.....ఱులకలవియె. (ఆర. ౪ ఆ. ౧౨౫.) చ.....నాకపకారము నేసె. (ఆది. ౧ ఆ. ౧౨౨.) ఇది హితశబ్దగ్రహణమునఁ సంగ్రహింపఁబడును. 'హితము - అహితము - ఉపకృతి - అపకృతి'మున్నగునవెల్ల దానిచే సంగ్రహింపఁదగినవె. ఇట్లె శక్తార్థములనుటచే "అర్హము - తగు - తగదు - పోలును - అగును - కాదు - నేరదు-చాలదు." మున్నగునవెల్ల సంగ్రహింపఁదగును. (విస్తర I ౨3౪ I). ఉ.....ధర్మ వెఱుంగ వీనికిం। బోలునె.....(సభా. ౨ ఆ. ౨౨.) చ.....విధాతృనకైనను నేరఁబోలునే. (ఆది. ౧ ఆ. ౧౯.) ఎ - గీ.....ఱుపమీ సేయనేర్తు రిందుకులుండ. (సభా. ౨ ఆ. 3౧3). సీ. కాంత నీ కెఱిఁగింపఁగాని యట్టి. (ఆను. ౪ ఆ. ౪౨౨.) ఆ-వె. కాన యింక వేఱఁగాదు నాకు. (సభా) ౨ ఆ. ౨౬3.) ఆ-వె. చనునె నీకు నిట్టిసాహస క్రియఁజేయ. (ఆర. 3 ఆ. 3౭౭..

క.....నీకు దురాగ్రహమగునే. (ఉద్యో. 3 ఆ. 330 ప.) ఆర్థార్థ:—
క. నీదుకులమునకుఁ దగఁగ. (ఆది. ౬ ఆ. ౫౬ ప.)

గత్యర్థకర్మణీత్యాదిసూత్రసిద్ధపాఠీకచతుర్థి (విస్తర I ౩౮౪ I విష.):—పీ. ఆతన్వి యమునానదీతీరమున కేఁగి. (ఉద్యో. ౪ ఆ. 3౬3.) చ. అడవికి వేఁటకై యరిగి. (పాండు. ౫ ఆ.) చ అతఁ డొకనాఁడు వేఁటకొఱకై.....పైన మాటఁ గని. (భల్లా. ౭ ఆ.) ఇది తాదర్థ్యచతుర్థిగున్నను సరియె. ఇట వేఁటకుఁ బయన మగుటఁ గని యన్నను నన్వయించును. ద్విరర్థకములలోని యముఖ్యకర్మస్థల'కు'షష్ఠి:—
ఎ-పీ.....అధిక ! బలుఁడు శూరుఁడు గట్టుము పట్ట మతని (ద్రోణ. ౧ ఆ. ౬౭.) శా. భగ్నంబైన బలాధిపత్యమునకుం బట్టంబు గట్టుండు. (ద్రోణ. ౧ ఆ. ౭౪ ప). "వీప్సయందును గాలపరిమితియందును నామంబులకుఁ గువర్ణకంబగు..... వీప్సయందు - మ్రానికి మ్రానికి నరిగి. (ఆక. ౩ ఆ.)" (ప్రౌఢ. కార. ౧౪ సూ.) ఇట వీప్సయందు రా లేదు. గత్యర్థయోగమునఁ నె వచ్చినది. దేశాధ్వకాలములకు షష్ఠి:—గొండొకసేపునకుఁ దెలిసి. (వారి. ఉ. ౧ ఆ.) నా మగుడివచ్చునంతకు. (ఆక. 3 ఆ. 3౧) క్రిందికి ఓగెను. మీఁది కెగసెను. రేపటికి వచ్చును. ఇత్యాదు లెల్ల గత్యర్థయోగమునకె లక్ష్యము లనుట లేస్స.

సర్వవిభక్తిః సంస్కృతతుల్యా. (ఆం. చిం. వ్యా. ౧౫౫ కా. అపో. ౪౩3 పు.)
ధ్రువమపాయేఽపాదానమ్. (౧-౪-౭౪) అపాయో విశ్లేషః - తస్మిన్సాధ్యే ధ్రువమవధిభూతం కారక మపాదానం స్యాత్. (సి. కౌ. ౫౭౬ సూ.)
నన్నయా. అపాదానే ౫ఞ్చమీ. (అ-3-౭౨) గ్రామాదాయాతి.
౭౪౬ విష. (సి. కౌ. ౫౭౭ సూ.)
యతోఽపాయ భీజుగుప్సాపరాజయ ప్రమాదాదాన భూత్రాణ విరామా న్తర్థివారణం జుం పీ. (వృత్తి) యత ఏతే తజ్జ సంజ్ఞం స్యాత్ -తత్రపీ-విభీషణః పదా ద్భ్రష్టో! భ్రాతు ర్భీతో జుగుప్సితః! .....(ముగ్ధ. కార. ౭౯ సూ.)

కల్పతరువు. ౭౪౬ విష:—సర్వవిభక్తిరిత్యాదిసూత్రము ౭3౪ విషయ మున వ్యాఖ్యాతము. పాణినీయాదిసూత్రములను మూలముగాఁ గొనుట కిదియె మూలము. ధ్రువమిత్యాది:—అపాయ మనఁగా విశ్లేషము. అట్టి విశ్లేషము

సాధ్యమగుచుండఁగా స్థిరమై నిల్చునది యనఁగా నట్టివిభాగమున కవధియగునది యపాదానసంజ్ఞ గలదగును. అపాదానే పఞ్చమీ = అపాదానవాచకము పంచమ్యంతమగును. ఉదా:—గ్రామాదాయాతి = దేవదత్తునకు గ్రామమునకు విశ్లేషము కలుగునపుడు గ్రామము ధ్రువమైయుండెను గానఁ దద్వాచకము గ్రామ శబ్దము పంచమ్యంతమగును. గ్రామాదాయాతి = దేవదత్తుఁడు గ్రామమునుండి వచ్చుచున్నాఁడు. యతోఽపాయేతద్భవతి=దేనినుండి యపాయము కల్గునో, దేనినుండి భయమో; దేనినుండి జుగుప్సాదులో యది, జమ్ = జసంజ్ఞగల దనఁగా నపాదాన సంజ్ఞగలదగును. తద్వాచకముకంటెఁ బరముగ, పీ = పంచమి, స్యాత్ = అగును. 'జం పీ' అనునవి ముగ్ధబోధసంజ్ఞలు. పెక్కు పాణినీయసూత్రాదుల నిరి యొక్కటే సంగ్రహించుచుండుటచే నిది యుదాహృతమయ్యెను. మఱియు నించుకేని వరుస దప్పక సూరి దీనినె యనుకరించి సూత్రించుటచేత స్పష్టమిది చూపఁబడెను. ఉదా:—విభీషణః పదాద్భ్రష్టః = పదమువలననుండి విభీషణుఁడు భ్రష్టుఁడయ్యెను. భ్రాతుః = అన్నయగు రావణునినుండి, భీతః = భీతుఁడయ్యెను. జుగుప్సితః = వీవగించెను. మొ. ఈసూత్రములోని ఆదాన మనఁగా గ్రహణము. (రాజు జనుల నుండి కప్పములఁ గొనెను. మొ). పాణినీయమున వచింపఁబడలేదు. "విప్రాద్వస్త్రం గృహ్ణాతీత్యాదౌ గౌణాపాయావధిత్వేన వివక్షితత్వాత్ జత్వమ్." (ముగ్ధ. శ్రీరామతర్కవాగీశవ్యాఖ్య. ౬౯ సూ) విప్రునినుండి వస్త్రమును గ్రహించుచున్నాఁడనుచో విప్రునినుండి వస్త్రమున కపాయము గౌణముగా నున్నందున జత్వ మనఁగా నపాదానత్వము గల్గునని తాత్పర్యము. "బుద్ధిపరికల్పితమగు నపాదానము నాశ్రయించియే "జుగుప్సావిరామ" అనువార్తికమును 'భీత్రార్థానాం భయహేతుః' మున్నగు వక్ష్యమాణసూత్రములను భాష్యకారుఁడు ప్రత్యాఖ్యానముఁ జేసెను." (కౌ. శేఖ. ౬౮ పుట.)

> అపాయభయ జుగుప్సాపరాజయ ప్రమాదగ్రహణ
> భవనత్రాణ విరామాంతర్ధివారణంబు లెద్దాన నగు
> దానికి వలన వర్ణకంబగు. ౯.

అపాయము = విశ్లేషము, భయము = వెఱపు, జుగుప్సా = వీవ, పరాజయము = డయ్యుట, ప్రమాదము = పరాకు, గ్రహణము = కొనుట, విరామము = విరమించుట, అంతర్ధి = మఱుఁగగుట, వారణము = వారించుట. అపాయంబునకు - మైత్రుండు రాజ్యంబు

బాలవ్యా వివరణము. ౩రఁ I విషయము.

వలన భ్రష్టుండయ్యె. భయంబునకు - చోరునివలన భయపడియె. జుగుప్సకు - పాపంబువలన నేవగించె. పరాజయమునకు - అధ్యయనమువల్లన డస్సెను, ప్రమాదంబునకు - పాడివలనం బరాకుపడియె. గ్రహణంబునకు - మైత్రునివలన ధనంబు గొనియె. భవనంబునకు - మనువువలనం బ్రజలు పుట్టిరి. త్రాణంబునకు - చోరునివలనం గాచె. విరామంబునకు - భోగంబువలన విరమించె. అంతర్ధికి - కృష్ణుండు తల్లివలనఁ దాఁగె. వారణంబునకు - శోకంబువలన వారించె. ఈపంచమికి షష్ఠియుం గొండొకయెడలనగు. చోరునకు వెఱచె. పాపంబున కేవగించె. అధ్యయనంబునకు డస్సె. పాడికిం బరాకుపడియె, మనువునకు నిక్ష్వాకుండు పుట్టె. ఇత్యాదు లూహించునది.

సంజీవని:—౩రఁ I విష:—అపాయాదులెద్ది యవధిగా జరుగునో యది యపాదానకారకమనిపించుకొనును. తద్వాచకము పంచమ్యంతమనఁగా వలన వర్ణాంతమగును. రాజ్యకలితుఁడై యుండిన మైత్రుఁడు రాజ్యమునుండి తొలఁగెను. రాజ్యము ధ్రువమై నిల్చెనుగాన నయ్యది యపాదానమయ్యెను. కావున రాజ్యశబ్దము వలన వర్ణాంతమయ్యెను. "ద్వయో స్సంయుక్తయో రన్యతరస్య చలనాద్విశ్లేష ఇతిస్థితిః.తత్ర తా దృశచలనాఽనాశ్రయభూతం ధ్రువమ్"(సి.కౌ.౫౮౬సూ. బాలమ. వ్యా.) ఇట్లె భయాదులును దేనివలనఁగలుగునో యది యపాదానసంజ్ఞగలదగునుగానఁ దద్వాచకము వలన వర్ణాంతమగును. అపాయాదులకెల్ల సూరివరుసగ నుదాహృతులనొసంగెను. ఉదాహృతులు ప్రాయికముగా సిద్ధాంతకౌముదిలోనివి. భయమునకు - "చోరాద్బిభేతి" చోరునివలన భయపడియె. భయము చోరునివలనఁగల్గెనుగానఁ జోరశబ్దము వలన వర్ణాంతమయ్యెను. జుగుప్సకు - "పాపాజ్జుగుప్సతే" పాపమువలన నేవగించె. ఏవ పాపమువలనఁ గల్గెనుగాన పాపశబ్దము వలన వర్ణాంతమయ్యెను. (విస్తర.) పరాజ - "అధ్యయనా త్పరాజ

విస్తర. ౩రఁ I విష:—"ఈసూత్రంబువలన....."చోరభీతి" ఇత్యాది స్థలములయందుఁ బంచమీతత్పురుషంబే తప్పక చెప్పికొనవలయును. షష్ఠీతత్పురుషాదు లశాస్త్రీయంబులు.....కావుననే సమాసపరిచ్ఛేదంబునందలి తృతీయా

యతే - గ్లాయతీత్యర్థః". అధ్యయనంబువలన డస్సె. డయ్యుటయనఁగా బడలిక యధ్యయనమువలనఁ గల్గెనుగాన నధ్యయన శబ్దము వలన వర్ణకాంతమయ్యెను. ప్రమాద - "ధర్షాత్ ప్రమాద్యతి" పాడివలనం బరాకుపడియె. పాడియనఁగా ధర్మము - నీతి. గ్రహణఁ:—మైత్రునివలన ధనంబుగొనియె. బా. కా. ర సూత్రపు వివరణమున, నెఱుఁగు - విను మున్నగునవి గ్రహ్యములేయనియు నకారణమున "ఈయర్థంబు నీచేతనెఱిఁగితి. ఈవృత్తాంతము వానిచేతవింటి. పశుంబున వలన వర్ణకంబగు" అని యుండనగుననియు వచింపఁబడెను. భవనమునకు - "బ్రహ్మణఃప్రజాఃప్రజాయన్తే" మనువునలనం బ్రజలు పుట్టిరి. త్రాణ - "చోరాత్త్రాయతే" చోరునివలనం గాచె. విరామ - "పాపాద్విరమతి". భోగంబులవలన విరమించె. అంతర్ధి - "మాతు ర్నిలీయతే కృష్ణఁ". కృష్ణుండు తల్లినలనఁ దాఁగె. వారణ - శోకంబువలన వారించె. ఈసూత్రమునఁ బేర్కొనఁబడిన యపాయాదిస్థలములలోఁ గొన్నిటఁ బంచమికి మాఱుగా 'కు' షష్ఠియు నిల్పుట గలదనుచు సూరి భయ జుగుప్సాపరాజయప్రమాదభవనముల స్థలములలో షష్ఠి నుదాహరించెను. చోరునకు వెఱచె. మొ.

సూత్రంబునొద్ద "దొంగభయము" అనునది పంచమీతత్పురుషంబునకు నుదాహరణమ్ముగా నీయఁబడినది" (బా. గు. ప్ర. కా. ౯ సూ. వ్యా. ౩౧౪ పుట. ద్వి-ము.) గుప్తార్థప్రకాశికా ప్రథమముద్రణమునందును నిట్లెయున్నది. 'దొంగ భయము' అనునది పంచమీతత్పురుషమనుట చింతామణి విరుద్ధము. సూరి నిర్బాధమగు 'రామునిబాణము' అనునదితప్పఁ దక్కినయుదాహృతులెల్ల సమాసపరిచ్ఛేద తృతీయసూత్రవివరణమున నాచ్ఛికతత్పురుష సమాసములనె యుదాహరించుట నరయఁగాఁ జింతామణి విరుద్ధముకాని 'దొంగభయము' అను నాచ్ఛికసమాసమునె యుదాహరించెనని తోఁచుచున్నది. చింతామణిలోని "లోపశ్చ విభక్త్యాదేశ్శబ్దేషు స్యా త్సమాసకార్డేషు" అనుసూత్రము సాధ్యసాంస్కృతిక సమాసములందును మిశ్రసమాసముఁదును సమాసవిభక్తిలోపమును వచింపఁజాలదు. ఈరెండువిధములగు (సాంస్కృతిక-మిశ్ర.) తత్పురుషములందును షష్ఠీతత్పురుషమూత్ర మె చింతామణి సమ్మతమగునుగాని తక్కిన ద్వితీయాతత్పురుషాదులు సాధ్యములు కానేరవు. షష్ఠీతత్పురుషములందుమాత్రము "షష్ఠీభవేద్ద్వితీయాతుల్యా । తత్పురుష సంస్థితానామ్నామ్" అనుచొప్పున, "రామునియొక్క+బాణము = రామునిన్+బాణము - దొంగయొక్క+భయము = దొంగన్+భయము" అని యేర్పడును. పిదప "ద్రుతస్యసర్వత్ర లుక్ సమానేమ" అనుచొప్పున నట్టి ద్వితీయాద్రుతము లోపించి "రామునిబాణము - దొంగభయము" అనునవి సిద్ధించును.

ప్రయోగములు:—ఆ. వె. మనునిభుండు ధర్మతనయుండు దాస్యంబు । వలనఁ బాయవలయు వసుమతీశ. (సభా. ౩ ఆ. ౨౫౯.) క. నెమ్మిని ధర్మజు నలు వురు । తమ్ములు.....పాయంగవలయు దాస్యముపలనన్ (సభా. ౩ ఆ. ౨౬౧ ప.) చ. అనిమిషు లెల్లవానికి భయంపడుచుండుదు రట్టి (ఆది. ౪ ఆ. 32.) తే-గీ. వీరు లని పాండుసుతులకు వెఱతు నేను (ఆది. ౬ ఆ. ౧౨౧.) క. విను కర్ణునకే నోడితి । నన నేటికి నీవు నోడి తనిలజమాద్రీ । తనయులు మున్నే యోడిరి । మనతోఁ గూడంగఁ గంపమర్దియు నోడెన్ (కర్ణ. 3 ఆ. ౫3.) కం. । పాండవులవలని కీడొ । ల్కొండును లే దధిప.....(స్త్రీ. ౧ ఆ. ౮3.) క. క్షితిపతులవలన సముపా । ర్జిత మైన ధనంబు.....(సభా. ౧ ఆ. ౨౭౭.) చ. నరవరుఁడైన భీమువలనం బ్రభ వించె హిడింబకున్ సుతుం । డు (ఆది. ౬ ఆ. ౨3౫.) కం. చ్యవనునకు సుకన్య కకు। ద్భవమయ్యె ఘనుండు ప్రమతి.....(ఆది. ౧ ఆ. ౧౮౫.) తే-గీ. నన్ను ననుచిత కృత్యంబునకుఁ దొలంగఁ। ద్రోచితివి.....(కర్ణ. 3 ఆ. ౭౯ ప.) గీ. విద్య యొసఁగును వినయంబు వినయమునను । బడయుఁ బాత్రత పాత్రతవలన ధనము । ధనము వలనను ధర్మంబు దానివలన । నైహికాముష్మికసుఖంబు లందు నరుఁడు.

నన్నయ. ౭౪౭ విషయము. పరేషాండ్యాదిశబ్దేషు । సప్తమ్యాద్యా విభక్తయః
క్వచిన్నిత్యం క్వచిద్వాస్యా । దమీ తేషాం ప్రకారితా. (విక్రి. అజం. ౮3 కారి. ఆమో. 3౬౭ పు.)

కల్పతరు. ౭౪౭ విషు:—ఉండ్యాదిశబ్దేషు పరేషు = ఉండ్యాదిశబ్దములు పరములగునపుడు, సప్తమ్యాద్యాఃవిభక్తయః = సప్తమీప్రభృతులగు విభక్తులు, ప్రయుక్తములగుచుండును. ఈవిధమైన యనికి, క్వచిన్నిత్యమ్ = ఒకప్పుడు నిత్యముగాను, క్వచిద్వాస్యాత్ = కొన్నియెడల వైకల్పికముగాను సంభవించును. ఆసప్తమ్యాదులపై నుండ్యాదులు నిల్వకుండుటయుఁ గలదనియర్థము. తేషామ్ ప్రకారితా = ఆవిభక్తులయు, నాయుండ్యాదుల యునికియొక్కయుఁ బ్రకారిత యనఁగా (ప్రకారమె) రీతి, అహో = వింతయైనది. ఉండ్యాదియను చోటియాది శబ్దముచేత, ఉంచి - కూర్చి - గుఱించి - గుఱిచి-చేసి-తొట్టి - కోలెన్ - కొలెన్-వంటి - బోఁటి - పోని - అట్టి - పోలెన్ - బలెన్ - వలెన్ - అట్లు - కరణి - రీతి - భాతి - ప్రభృత్యర్థకములు మున్నగునని గ్రహింపనగును. 'సప్తమ్యాద్యాఃʼ అనుట చేత, సప్తమి - ప్రథమ - ద్వితీయ - పంచమి - తృతీయ యనువిభక్తులు చెప్పఁబడు చున్నవి. 'వలనన్ - అందున్ - నన్ - లోన్ʼ అనునవి యుండి శబ్దపరకల్పమున నిల్చును. ఉంచి శబ్దము పరమైనపుడు ద్వితీయావిభక్తి నిల్చును. కూర్చి - గుఱించి

గుఱిచి శబ్దములు పరమగునపుడును ద్వితీయయే నిల్చును. ఇవి కర్మప్రవచనీయార్థ మునవచ్చు విభక్తులగునపుడు వీనికిఁ బూర్వాగమముగా నుమ్మనచ్చునుగాన నది ద్వితీయ యని భ్రమింపరాదు. (౨3౫ విష.). చేసి శబ్దము పరమగునపుడు తృతీయా విభక్తి (౨3౯ I విష.) యనఁగాఁ జేతవర్ణకార్థములు నిల్చును. క్వాచిత్కముగా వలనవర్ణకమును నిల్చును. తొట్టిశబ్దము పరమగునపుడు ద్వితీయావిభక్తి నిల్చును. 'కొలెన్ - కోలెన్' శబ్దములు పరమగునపుడు సప్తమి నిల్చును. కొన్నియెడల నివి పరమగునపుడు సప్తమ్యంతదానన్ శబ్దలోపమునంజేసి భూతార్థవిశేషణము పూర్వపదముగా నిల్చినట్లు తోఁచుటయుఁ గలదు. (ఇతఁడు పుట్టినకోలె = పుట్టిన దానంగోలె౨౧౦ VIII విష.).వంటి మున్నగు నుపమానవాచకములు పరమగునపుడు, షష్ఠీద్వితీయా ప్రథమలు యథాప్రయోగముగ నిల్చును. ప్రథమ నిల్చునపుడది ద్రుత పరకమై నిల్చుటయుఁగలదు.తెక్కిన మొదలు మున్నగు ప్రభృత్యర్థకములు పర మగు నపుడు ప్రథమావిభక్తి నిలుచును. ఇట్లివి సదా తత్తద్విభక్తులకుఁ బరముగా నియత ముగాఁ బ్రయుక్తములగుచువచ్చుటంజేసియు త్తరోత్తరవైయాకరణులు కొంద ఱట్టి శబ్దములు తత్తద్విభక్తుల కనుప్రయుక్తము లనుచు సూత్రించుట సంభవించెను. కాని యవెల్ల ననుప్రయుక్తము లనిపించుకొనవు. వానిలోఁ గొన్ని సాధారణ ముగా నర్థవంతములై తత్తద్విభక్తులతో నదికి తత్తద్వాక్యములందలి క్రియాదు లతో నన్వయించుచుండుటంజేసి యధగ్వణుఁడు వీని నట్లుపదేశింపఁడయ్యె. కాని 'చేసి'శబ్దమున కన్వయ మిపుడు స్ఫురింపలేదు. అది లోపించినను దృతీయావిభక్త్యర్థ స్ఫూర్తికి భంగములేదు. కావున దాని ననుప్రయుక్తశబ్ద మన్న ననవచ్చును. 'తొట్టి - కోలెన్ - కొలెన్' అనునవియుఁ బ్రభృత్యర్థకములును నుపమానవాచకము లగు పోలె ప్రభృతులును లోపించినచో నన్వయభంగమె కల్గునుగాన వాని ననుప్రయుక్తశబ్దము లనరాదు. 'కూర్చి - గుఱించి - గుఱిచి' అనునవియు నర్థ వంతములై సుసమన్వితము లగుచున్నను నవి లోపించినను నర్థభంగములేదు గాన వీని ననుప్రయుక్తశబ్దములన్నను ననవచ్చును. (౨3౫ విష.).ఇవి ద్వితీయావిభక్తిపయి ననుప్రయుక్తము లగునని ౨3౫ విషయమున విశదీకరింపఁబడెను. 'చేసి' శబ్దము చేతవర్ణకార్థకప్రత్యయములపై ననుప్రయుక్తమగుననియు వలన వర్ణకముపైని సయిత మరుదుగ ననుప్రయుక్తమగుట గలదనియు ౨3౯ I విషయమున స్పష్ట పఱుపఁబడెను. (విస్తర. 1)

విస్తర. I ౨౪౭ విష:—"పరేషాండ్యాదిశబ్దేషు । సప్తమ్యాద్యా విభక్తయః" అనుకారికలో "సప్తమ్యాద్యే విభక్తయః" అనుపాఠ మహాబలపండితీయ

తొట్టి - గొలెన్ - గోలెన్ - మొదలు - మొదలగునవి పరమగునపుడు ద్వితీయాదులు నిల్చుట కీక్రిందిప్రయోగములు కన్పట్టుచున్నవి. క. త్రిదశేంద్రుం దొట్టి యప్పదిక్పాలవరుల్. (ఆర. ర ఆ. 32.) చ.....నిన్నుఁ దొట్టి యీ। యనిమిషులెల్ల.....(ఆది. ర ఆ. 32.) తరల.....ఉ। స్థిరకుమూ ష్తముఁ దొట్టి యుత్తరథారుణీశులు. (సభా. ౧ ఆ ౨౪౧.) సీ .....ఆ వె. పరముఁ దొట్టి పాశుపత మాదిగా దివ్య। శరము లిచ్చి రట్టె. (ఆర. ౧ ఆ. ౧౭౮.) చ. హిమ కరుఁ దొట్టి పూరుభగతేశకుఁగ్ర్భపాండు భూ ఁకుల్. (ఆది. ౧ ఆ. ౧౪.) సీ. జననుత దానివత్సంబు నిన్నటఁగోలె, నుడుగక యడిగి చనున్న ఁ దిగ్గు. (ఆది. ౪ ఆ. ౧౧౮.) సీ. గోగ్రహణంబునఁగోలె నెంతయు మె ్చఁబడగుండుదురే వాఁ.....(ఉదోగ్. 3 ఆ. ౯౨.) సీ.....తే-గీ. ఇతఁడు పుట్టెఁగోలెను నెపక మెసఁగు। దర్పమునన వర్తిలు. (విరా. ౧ ఆ. ౭౪.) (పుట్టినగోలెను = పుట్టినాఁగం గోలెను.) శా.....భూపాలుఁ డా। గామఁ్రోణికి జన్మనాఁటఁగోలి (వసు. ర ఆ. ౭౬.) క. ఇదిమొదలుంగాన్. (ఆది. ౪ ఆ. ౫౯.) క. భూసురు లాదిగఁ గల జను। లీసుర సేవించిరేని యిదిమొదలుగఁ బా। పాస్ ్తిఁ బతితు లగుదురు। ..... (ఆది. 3 ఆ. ౧౨౧.) "నాఁటఁగోలె.....అది సుత (మొదలొఁ్కని) నినుఁ దొట్టి బంధుజనములు ఇత్యాది" (అహో. 3౬3 పు.) సంస్కృతమునఁ బ్రభృత్యర్థక యోగమునఁ బంచమి వచ్చును. "ఆ ర్తికాయాఃప్రభృతీతి భాష్యప్రయోగాత్. ప్రభృత్యర్థయోగే పంచమీ. భవాత్ప్రభృతి ఆరభ్య వా సేవోస్యే హరిః." (సి. కౌ. ౫౯౫ సూ.) వంటి మున్నగునవి పరమగునపు డీక్రిందితీతి విభక్తులు నిల్చునని ప్రౌఢవ్యాకర్త సూత్రించెను. (విస్తర. II)

మునసుదాహృతమయ్యెను. "పరేషాండ్యాదిశబ్దేషు। సప్తమ్యాద్యే విభక్తయః।..... .....ఆద్యే ప్రథమా ద్వితీయే ఇత్యర్థః. నిన్నుండి....." (అహో. 3౬౩ పు.) ఈపాఠము పఱమున "చేసి వలన" శబ్దములకు ముందు దృతీయ నిల్చుట(౩౬౨వపు.) యుపమానవాచకములకు ముందు షష్ఠ్యాదివిభక్తులు నిల్చుట మున్నగువిషయములు సంగ్రహింపఁబడఁజాలవుగాన "సప్తమ్యాద్యాః" అనుపాఠమె యథర్వణాభిప్రేత మనఁదగును.

విస్తర. II ౨౪౭ పుట:—"అట్లు పోలె బలె వలె శబ్దంబు లివార్థకంబులు. ఉపమేయము ప్రథమాంతమగునపు డట్లు పరంబగుచో నుపమానంబులగు నామత దస్మద్యుష్మదాత్తార్థములకు షష్ఠియు, పోలె బలెలు పరంబు లగుచో నామతచ్ఛబ్దార్థ ములకుఁ బ్రథమయు నస్మదర్థప్రభృతులకు ద్వితీయయు, వలె పరంబగుచో నాము

ఉండి - ఉంచి:—వీనిని బ్రమాదముగాఁ గొంద ఆధునికులు 'నుండి-నుంచి' అని వాడుటయుఁ గలదు. ఇవి పంచమీవిభక్తి ప్రత్యయములె యని కొందఱును పంచమీవిభక్త్యర్థప్రకాశకములను ప్రయుక్తశబ్దములని కొందఱును నద్యతనులు తలంచుచున్నారు. ఇవి ప్రయుక్తములగునపుడు సప్తమ్యాదివిభక్తులు వీనికిఁ బూర్వమున నిల్చి వీనితోఁ నన్వయించును. ఉండుధాతు క్త్వార్థకరూపము 'ఉండి' అనునది ఈధాతువునకుఁ బ్రేరణరూపము 'ఉంచు' అనునది. దీని క్త్వార్థకరూపము

తచ్ఛబ్దార్థములకు షష్ఠియు నస్మదర్థాదులకు షష్ఠీద్వితీయలయం దెద్దియే నొక్కటియుఁ గ్రమంబుగ నగు. ఉపమేయము ద్వితీయాద్యంత మగునపుడు పోలె ప్రభృతులు పరంబగుచో నుపమానంబుల కుపమేయవిభక్తుల యగు. పోలినయెడఁ దచ్ఛబ్ద మేతవాదులకు నుపలక్షణముగా గ్రహించునది. అట్లు కరణ్యాదులకు గ్రాహకము. ఉ. పాయకపాకశాసనికి భారతభూధరణంబునందు నా । రాయణునట్లు.....(ఆది. ౧ ఆ. తిక్క.).....పరిఢాడుబోలె. (ఆది. ౪ ఆ.) .....శా. కానీరా యిటువంటిపీతము లనేకంబుల్ నిసుంబోలె వి । న్నాఁడన్నేను (శకుం. 3 ఆ.) తామరపాకు నీరుబలె. (హరి. 3 ఆ.).....ఉ. భీరులఁ బోలె నేల వెఱపించెదు మాటల మమ్ము.....(ఆర. ౬ ఆ.) క. జ్ఞానులచేవ మానులచే । .....బద్ధుం డగునే । శ్రీనాథుఁడు భక్తియుతులచేతంబోలెన్. (భాగ ౧౦ స్కం. పూ.) ఉ.....దేవరకుంబలె నవ్వధూటికిం । దొత్తగుచున్ బనుల్ సలుపుదున్. (కళా. ౪ ఆ.)" (3౮ సూ.)."ప్రథమాంతములమీఁద పోలె బలె పోనిశబ్దంబులు వ్రుతపూర్వకంబులు విభాషనగు. ఉదా:—సమిద్ధహవ్యవహుఁడుం బోలెన్. (హరి. ఉ. ౧౦ ఆ.).. ...అమృతధారాపాతంబునుబోలె. (ఆర. ౨ ఆ.)" (3౯ సూ.)."అట్టి పోని బోఁటి వంటి శబ్దంబులు వదర్థకంబులు. బోఁటి తనంతఁ బ్రత్యయార్హంబునగు. అట్టి ప్రభృతులు పరంబులగుచో నట్లు ప్రభృతిపరకనామాదులకుం బలెఁ బూర్వపదంబులకు విభక్తులు త్రివిధంబులం బరఁగు. అందు బోఁటివంటులు సమానంబులు. అవి పరంబులగుచో నాత్మార్థమునకు నామతచ్ఛబ్దంబులకుంబోలెఁ గార్యంబు. పోని పరంబగుచో డు వర్ణకంబుమీఁద ద్రుతంబు నిత్యంబు. ఉదా:—.....రెండవమన్మథుండునుంబోనివాని. (ఆర. ౨ ఆ. వ.) నీయట్టి పుణ్యాత్ములఁ గలరే (భాగ. ౧౦ పూ.) ఎ-గీ. వరుణేంద్ర దేవియుఁ । బోని దాని దేవయానిఁ గనియె. (ఆది. 3 ఆ.).....నినుబోంట్లను నమ్మక యేనును బ్రదికెద (శాంతి. 3 ఆ.) ఎ-గీ. నాకు మిమ్మువంటి లోకోత్తరుల కియ్యఁ । గలిగె (వి. పు. ౭ ఆ.) క. మీవంటిగృహస్థుల సుఖ । జీవనము (మను. ౧ ఆ.)" (ప్రౌఢ. ౪3 సూ).

'ఉంచి' అనునది. "ఉంచి కూడా వల్ల వలన । వంకయుం డీతిపంచమీ" (అథర్వణ వ్యాకరణము. IV కాండ.) అని శరణ్యకర్తగా రొక్క ప్రమాణవాక్యముగా దీనిం జూపిరి. తిక్కనకు సమకాలికుడును వికృతివివేకకునెడి యథర్వణకారికావళిని రచించినవాడును నగు నథర్వణుడీయంచికూడా కారికాకర్త కాడు. ఇతడు కేవల మాధునికుడు. ఇది భ్రమింపఁజేయుటకుఁ జూపిన రొక్కయర్వాచీనవ్యాకరణకారిక. "ఉంచికన్న పట్టికంటే నుండివలన వంకోండ్యోఃజసిసఃు. ఏతేపంచమ్యాఃస్యుఃు" ఇది మఱొక్కప్రమాణమట. ఇది కేవలము నాధునికమని యనుటలో విప్రతిపత్తియేలేదు. (ఆంధ్రకౌముది. బాలక. ౧౯3-౧౯౮ పు.). "గీ. కాంచి యమ్మంత్రి యెచ్చోటినుంచి వచ్చె" (కృష్ణరాయవిజయ. IV ఆ.) (బాలక. ౧౯౮ పు.) ('ఎచ్చోటనుంచివచ్చె' అని శరణ్యమునఁ బొరపాటుగఁబడినది.). ఈయొక్కటం దప్పఁ దక్కినప్రయోగములందెల్ల (బాలకవిశరణ్యము లోనివి. ౩౦౧ పు.) 'ఉండి' శబ్దము నిల్చి నసుపైసప్తలనుఁ లె. "శా. న । న్నుంచే" అప్పప్పటు. పైకృష్ణరాయ విజయపద్యమునందఁ గలిగెనె "ఉంచి" అనుదానికి ముందు ద్వితీయమాత్రమె నిల్చి సుసమన్వితముగుఁ. ఎచ్చోటిని 'ఉంచి' = వదలివచ్చె నని యన్వయము. ఎచ్చోట నుంచి యన్నచో నన్వయము కుదురదు. ఎచ్చోటను నమ్మంత్రి దేనిని నుంచి రాలేదుగదా. 'ఇంట నుంచివచ్చెను' అన్నచో నింటియం దేదేని యుంచివచ్చెనను ననభిప్రేతార్థము సిద్ధించును ఇట్లె "వనమునుండి వచ్చెను, అచ్చోటనుండివచ్చెను, నీటిలోనుండి వచ్చెను." మున్నగు పెక్కు సప్తమీ స్థలములలో "ఉండి" అనునది నిల్చునపు డన్వయము కుదురుపడినట్లు "ఉంచి" అనునది నిల్చినచోఁ గుదురుపడదు. కావుననే సూరి 'ఉండి' శబ్దానుప్రయోగము నంగీకరించి 'ఉంచి' శబ్దానుప్రయోగము నంగీకరింపఁజాలఁడయ్యెను. (విస్తర. III) ద్వితీయావిభక్తిమీఁది యుండి శబ్దప్రయోగమునుగాని యుంచిశబ్దప్రయోగమునుగాని నిర్వహింపఁజాలు ప్రాచీన మహాకవిప్రయోగము లభింపలేదు. శరణ్యకర్తగా రుదాహరించిన యర్వాచీనకవి ప్రయోగములు పెక్కుప్రకృతమగు నపాదానపంచమీస్థలములు కావు. ఆప్రయోగములలో సప్తమిని 'ఉండి' శబ్దమును నిల్చినచో, సుసమన్వితముగా నుండును.

విస్తర. III ౨౮౭ విమ:—పైసందర్భమునుబట్టి "వాఁడు ఇంటిలోనుంచి పుస్తకము తెచ్చెను, అని ప్రయోగించడమే సహజముగా కనబడుతున్నది" (బాలక. ౧౯౧ పు.) అనువాక్యము సరికానని స్పష్టపడుచున్నది. "ఉంచి"కి వదలి అనే అర్థ మెట్లు చెప్పఁగలిగిరో మాకు తెలియదు" (బాలక. ౧౯౭ పు.) వీల తెలియదో ఉండునట్లుచేయు = ఉంచు, ఉండిపోవునట్లుచేయుట యనఁగా వదలివేయుటయేకదా.

ఉ.....పురివెల్వడినప్పటనుండి నీమొగం। బున్న లెఱఁగుఁ గాంచి దిగులొందుచు నుందు....." మొ. (బాలక. గద్య పు.). క. అప్పటనుండియు నెవ్వగ (ఉదో్య. ఆ ఆ. గద్య.) (అప్పటన్+ఉండి యిప్పటికిని నెవ్వగఁ గప్పికొనిన.) సంస్కృతమున నపాదానార్థమున "గృహా దాజగామ-వనా దాజగామ" అనురీతి నపాదానపంచమి వచ్చుచుండును. లెల్లునందును నక్లె బాల- కారక- ద్ర సూత్రము చొప్పున గృహము వలన వచ్చెను. వనమువలన వచ్చెను. అనురూపములు సంస్కృతానుకారులయి సాధువులు కానోపును. ప్రయోగములు:—క. విద్యయొసఁగును వినయంబు వినయమునను। బడయుఁ బాత్రత పాత్రతవలన ధనము । ధనమువలనను ధర్మంబు దానివలన । నైహికాముష్మికసుఖంబు లందు నరుఁడు చ. నరవరుఁ డైన భీమువలనం బ్రభవించె హిడింబకున్ సుతుం। డు (ఆది. ఓ ఆ. ఆ3శ.) (ఆరణ్య I విమ.). ఇట్టి వలనవర్ణకముయొక్క యర్థమును బ్రకాశింపఁజేయుచు దీనిపై 'ఉండి' శబ్ద మనుప్రయుక్తమగునని సూరి సూత్రించెను. అది సరికాదు. అట్టి ప్రయోగములు మృగ్యములు. ఒకటి రెండు ప్రయోగము లున్నను నందలి 'వలనన్' అనునది యాపవిభక్తిక వలసుశబ్దపు సప్తమ్యంతరూపమనియు నట్టి సప్తమి యధికరణార్థకమయి యచటి యుండుథాతు క్త్వార్థముతో నన్వయించుననియు గ్రహింప వలయును. ఆ-వె. విష్ణుపదమువలన విధునివలన సూర్యు । వలన మేయరూపకలితుఁ డైన । విష్ణువలనఁ ద్రిపురవిజయిమాళివలన । నుండి హిమనగమున నొలసె గంగ. (ఆను. ఆ ఆ. గంగా.). వలసుశబ్దమున కిట్టి యాపవిభక్తికస ప్తమ్యర్థక ప్రయోగములు ప్రసిద్ధములెయైయున్నవి. సీ. కమలాక్షి యెవ్వరిఁయింటఁ దానుండె నయ్యింటివలనఁ। బెఱవారు సనకుండ. (ఆది. ఛ ఆ. గగశ.) సీ. వడి దాని పోయినవలనిఁ జూచు. (ఆర. ఆ ఆ. ఎఓ.) సీ. వర్ణత్రయంబున వలనను సప్తాంగములయందుఁ బ్రత్తంబు మెలఁగుచుండ. (శాంతి. ఓ ఆ. ఎంం.)

సప్తమీవిభక్తి ప్రత్యయంబు లన్నిటియందును 'ఉండి' శబ్దము సుసమన్వితమై యుండును. ఇయ్యది మహాకవి ప్రయోగసమ్మతము. సీ.....గీ. ఇతఁ డపూర్వమనుజుఁ డెందుండివచ్చెనో.....(ఆర. ఆ ఆ. 3ద.) సీ.....కావున దేవి యిద్దేవపథము । నందుండి వసుమతి కొందంగఁ జనుదేరవలయు. (ఆర. 3 ఆ. ఛం ప.) సీ.....హరుశిరంబు । నందుండి భువనైకవందిత సురనది, ధరణీతలంబున కరుగుదెంచి. (ఆర. 3 ఆ ఛ3.) గీ. అద్దనుజవరుని తనువునందుండి.....పురుషుండు వెడలిన. (శాంతి. 3 ఆ. గశగ.) క.....సనత్కుమారుఁడు మహీకిం । జనుదెంచె బ్రహ్మలోకం । బునసుండి

(ఆది. 3 ఆ. ౯౧.) క.....వచ్చెన్ గగనం । బునసుండి కమలమిత్రుఁడు (ఆది. ౫ ఆ. ౩౦.) సందర్భయోగ్యపదవ్యవధానమును గలదు. వచన. ఎంచేనినుండి యొక్కమహామునివచ్చి. (ఆది. 3 ఆ. ౧౮౦.) వచన.....ఋషు లెంచేనినుండి యాత్రాపరులై కురుక్షేత్రంబునకుం బోదురు. (ఆర. ౨ ఆ. ౨౬౪.)

ద్వితీయమొదలగు యుండికిఁ బ్రాచీనమహాకవి ప్రయోగములు కన్పట్టలేదు. "వనమునుండి వచ్చెను - గృహమునుండి వెడలెను" మున్నగు వ్యావహారికవాక్యములు సాధువులనువారు సయితము "వనమున్+ఉండి - గృహమున్+ఉండి"అని ఛేదముచేసి యచటి ద్వితీయకు "ఇతరత్రచద్వితీయా" అనుచింతామణిసూత్రము చొప్పున (ప్రౌఢ. కార. ర సూ. వివరణము.) సప్తమ్యర్థము చెప్పుకొనుటకన్న వేఱగు ప్రాచీనవైయాకరణసమ్మతమార్గము లేదుగదా. కావున నెచ్చటనైన 'ఉండి' శబ్ద పూర్వసప్తములెల్ల నధికరణార్థకములె యనియు నవి యుండుధాత్వర్థకమగు 'ఉండి' శబ్దముతో నన్వయించుచున్నవనియు నెన్నవలెను. వాని నపాదాన పంచమి కాదేశములుగా సూరి సూత్రించుటయు, నచటి 'యుండి' శబ్దము విభక్త్యర్థద్యోతకమగు ననుప్రయుక్తశబ్ద మనుటయు సరికాదు. ఈక్రింది యుదాహరణములలోని "ఉండి" శబ్దములేని యుదాహృతసప్తమీవిభక్తి ప్రత్యయములును ద్వితీయాప్రత్యయములును నపాదానార్థకపంచమికాదేశములె ('అన్యస్యాః క్వచి దృవేచ్చాన్యా' అనుచొప్పున) యనియు నధికరణార్థకములుగాని కర్తార్థకములుగాని కానేరవనియుఁ జెప్పుట యుక్తము. ఉండిశబ్దము లేని సప్తమికిఁ బ్రయోగములు:—క. పడినది వీపున వెడలిన (అశ్వ. ౪ ఆ. ౬౪.) ఉ.....తస్తుఖనేత్ర నాసికా । ద్వారములందు వెల్వడియె దారుణవహ్నిశిఖాకలాపముల్. (ఆర. ౪ ఆ. ౪౧౦.) (ద్వారము లందున్ = ద్వారములవలన) (అపాయార్థపంచమి.). క. నలుఁ దొల్లి యాక్రమించిన । కలి కర్కోటకవిషంబుఁ గ్రక్కుచు నొడలన్ । వెలువడి..... (ఆర. ౨ ఆ. ౧౭౯.) వ. నాయం దధికథనంబుఁ గొనిపొమ్ము. (ఆది. ౨ ఆ. ౧౯3.) (ఇది గ్రహ్యాదియోగజపంచమి.) క.....ముఖనేత్రనాసికా రంధ్రములం । దనవరతరోషపావక । జనితశిఖావితతు లక్కజంబుగ వెడలెన్. (ఆర. ౬ ఆ. 3౧౬.) చ.....నూతిలో । వెలువడఁ గోమలిం దిగిచె. (ఆది. 3ఆ. ౧౪౪.) (విస్తర. IV) చ.....నీరిలో । ను వెడలకుండి కూర్మ మతనుస్థితి. (ఆను. ౧ ఆ. ౨3౨.) సీ.....నరేంద్ర.....మునువర్యునీయందుఁ బడయు నెన్నిక...

విస్తర. IV ౨౪౭ విషయము:—"వలన కాదేశంబగు ద్వితీయాసప్తములమొదలి యుండికి లోపంబు బహుళంబుగానగు. (ద్వితీయమొదలనున్న యుండి కొక్క

.....వచ్చితి, ననురాగవతినైన ననువరించి । పడయుము నాయం దపత్యంబు. (మనుచ. ౬ ఆ. ౯౨.) ఇట్టియెడల "అందు" విభక్తికి లేని 'వలన' వర్ణకార్థము నంగీకరించి, సూ. రా. నిఘంటుకర్త లుదాహరించిరి. (చూ. సూ. రా. ని. అందు శబ్దమునొద్ద.) ఈపఱుమున నీక్రిందిప్రయోగములచొప్పున ద్వితీయా 'ను' ప్రత్యయమునకును వలన వర్ణకార్థము నేల యంగీకరింపలేదో తెలియకున్నది. ఉండిలేని ద్వితీయాప్రయోగములు. చ.....చే దినం । దను తనువున్ బృహద్రుధిరధారలు బోరన మీఁది కొల్కఁగన్. (సభా. ౨ ఆ. ౬౨ ప.). (విస్తర V) ఉ.....పృథుదేహము వెల్వడి తేజమంబరం । బెల్ల వెలుంగవచ్చి. (సభా. ౨ ఆ. ౬౯.) క.....విద్యాధరసములు పురము వెల్వడిరి. (ఆర. ౧ ఆ. ౧౫౪.) ఉ.....కూ । ర్మ్ము గడంగి నీర్వెడలి. (ఆను. ౧ ఆ. ౨౩౩.) (నీర్వెడలి = నీరిని వెడలి = నీరివలన వెడలి.). ఖా.....మృత్యువున్ । గావం గోరు బహుప్రకారముల లోకంబు.....(నిర్వ. 3 ఆ. ౬౯.) (మృత్యువున్ గావన్=మృత్యువు వలనఁ గావన్. త్రాణార్థకపంచమి.)

ప్రయోగమైనఁ గలదా.). బహుళగ్రహణముచే నందు మీఁదయిండికి లోపంబు కలుగదని యెఱుంగునది. ఈసూత్రము నిట్లు చెప్పుట కంద్వితరసప్తమ్యర్థకవర్ణకం బులమీఁది యుండికి లోపంబు వచ్చుట ప్రయోజనంబు" (ప్రౌఢ. కార. ౧౧ సూ.) పైరీతి నందువర్ణకముమీఁది యుండిలోపమును జూచికొనక ప్రౌఢవ్యాకర్త ప్రమాదపడి వ్రాసెను. గుప్తార్థప్రకాశికాకర్త యీప్రౌఢవ్యాకరణవిషయములఁ దనగ్రంథములో నెక్కించెను. "బహుళగ్రహణముచేత వనమందుండి వచ్చెను ఇత్యాదులందలి యుండికి లోపంబు గలుగదు....." (బా. గు. ప్ర. కార. ౧౧ సూ. వ్యాఖ్య.)

విస్తర. V ౩౪౭ విష:—పయిరీతి నుండి లేనిస్థలములందు బహుళముగా వలనకు ద్వితీయా సప్తమ్యాదేశములుగల ప్రయోగములు వెలయుచుండఁగాఁ బేటికావ్యాఖ్యాత యీక్రిందిరీతిని వ్రాయుట కేవల మపరిశీలనమూలకము. "ఉండి లేని వలన వర్ణకమున కీవిధి గలుగదని గ్రహించునది. (౩౭౭ పుట.). "ద్వితీయ మీఁద నున్న యుండికిని సప్తవ్యర్థకముమీఁద నున్న యుండికిని లోపము ప్రాచీన ప్రయోగములం దగపడమిం జేసి (యు) సూరి త్రిలింగలక్షణశేషమార్గము నాదరింపఁ డయ్యెను.....ఇట్టి యుండి లోపించిన ప్రయోగములు తొలుతటి తెలుఁగుఁ గబ్బముల మృగ్యములయ్యె. నన్నయప్రయోగముల నుండి పరముగా సప్తమియే దృష్టము." (౩౭౮ పు.) (బా. సా. వే. కార. ౧౧ సూ. వ్యాఖ్య.)

ఉండిపదం బొకానొకచో వలనవర్ణకంబున కను ప్రయుక్తం బగు. ౧౦.

హిమగిరివలననుండి గంగ వొడమె. నాకంబువలన నుండి నారదుండు వచ్చె.

బాలవ్యాకరణ వివృతి. ఉండిశబ్దము పరంబగునపుడు వలనకు ద్వితీయాసప్తములు ప్రాయికంబుగ నగు. ౧౧.

౨౪౭ I విష. వనమునుండి వచ్చె, వనమందుండి వచ్చె, ఊరినుండి వచ్చె, ఊరనుండి వచ్చె. వనమునుంచి - ధనమునుంచి యని యుంచి శబ్దానుప్రయోగంబుతోఁ గొందఱు వ్యవహరించెదరు. కాని యది సాధుకవిప్రయోగారూఢంబుగాదని యొఱుంగునది.

సంజీవని. ౨౪౭ I విష:—౧౦ సూ. వ్యాఖ్య:—వలన పై ననుప్రయుక్తమగు "ఉండి" శబ్దమునకుఁ బ్రయోగములు మృగ్యంబులనియు నేదే నొకటి రెండుస్థలములు దొరకినను నందలి 'వలనన్' అనునది యూపవిభక్తిక వలయశబ్ద సప్తమ్యంతరూపమె యనఁదగియుండుననియు నీవఱకు వ్రాయఁబడెను. (౨౪౭ విష.). ఆ-వె. విష్ణుపదమువలన విధునివలన సూర్యు । వలన మేరురూపకలితుఁడైన । విష్ణు వలనఁ ద్రిపురవిజయిమౌళివలన । నుండి హిమనగమున నొలసె గంగ. (ఆము. ౩ ఆ. ౧౧౮ ప.). ఇందుఁ బొక్కు వలనల కొక్కు యుండిశబ్దము నిల్పఁబడుటయు నిందలి 'వలనన్' అనునది ప్రత్యేకపదమనుటకు సహకారియగుచున్నది. వివిధసప్తమ్యంతముల మీఁదను 'ఉండి' శబ్దము నిల్చుచుండుటయు నద్దానితో నట్టి సప్తమ్యంతము లన్వయించుచుండుటయు బహుప్రయోగప్రదర్శనపూర్వకముగా నీవఱకుదాహరింపఁబడెను. (౨౪౭ విష.). అట్టి విషయమునె "పరేషాండ్యాదిశబ్దేషు । సప్తమ్యాద్యా విభక్తయః" అను నధర్వణకారిక వివేచీకరించుచున్నది.

౧౧ సూ. వ్యాఖ్య:—"వనమందుండివచ్చె - ఊరనుండివచ్చె" అనురీతి సప్తమ్యంతప్రయోగములు మహాకవిసమ్మతములు నధర్వణసమ్మతములు (౨౪౭ విష.) నయి యున్నవిగాని వానిలోని యందువర్ణకము వలన కాదేమొగా వచ్చినదనుట సరికాదు. ఉండిశబ్దముతో నన్వయించుచున్న యటుటి 'అందు' వర్ణక మధికరణార్థకము. సంస్కృతములోని యపాదానపంచమీస్థలములు పయిరీతిని 'ఉండి' శబ్దముతో నన్వయించు నధికరణార్థకసప్తమిచేఁ దెలుఁగున వచింపఁబడునని యొఱుంగునది. కా.....నన్నుఁ జూడఁ బనుదే వెన్నాళ్ళనో యుండి" (పాండు. 3 ఆ.)

అనురీతి ప్రయోగములందలి 'ఉండి' శబ్దము ప్రభృత్యర్థకముగానఁ బ్రకృతమగు నపాదానార్థస్థలవిషయకము కాదని కొందఱయాశయము. "ఉండి - అవ్య..... ౪. ప్రభృతి (మొదలుకొని) అనునర్థమును దెలుపును. ఉ.....సుధారసము చింది పయిం దిగువాఱ నంతనుం। డి న్నెల సన్నగిల్లు. (విజ. వి. ౧ ఆ. ౭.) (అంత నుండిన్..,.....అదిమొదలుకొని) (అంతన్, అనునది ప్రథమాంత మెట్లగును?)" (సూ. రా. ని.). "వాటనుండి - నేఁటనుండి - ఇంతటనుండి - అంతటనుండి. అవని రాజ్యభరంబుఁ బూనిన యంతనుండి.....ఇత్యాది వచన మాచార్యస్య. అందుండి పలికి రప్పుడు ఇత్యాదౌ 'ఉండి' శబ్దస్య స్థిత్వేత్యస్య పర్యాయత్వమ్..." (అహో. 3౬3 పు.) అని యహోబలపతి వ్రాసెను. పైవానియందును నుండిశబ్ద మునకు సప్తమితో నన్వయము కుదురకపోలేదు. ప్రభృత్యర్థకములకుముందుఁ బ్రథమ నిల్చుట యుక్తము. ఇంక, "వనమునుండివచ్చె-ఊరినుండివచ్చె" అనురీతిని ద్వితీయమీఁద నుండిశబ్దము నిలిచి యపాదానపంచమ్యర్థమును వచించు ప్రయోగ ములు ప్రాచీనమహాకవి గ్రంథములందుఁ గన్పట్టలేదు. "గుడినుండే గుడిరాళ్లు మ్రింగుట-అని రుక్మాంగదచరిత్ర ప్రయోగము కనబడుతున్నది" (బాలక. ౧౯3 పు.). అని శరణ్యకర్తగారు వ్రాసిరికాని యీప్రయోగము ప్రకృతమగు నపాదాన పంచమీస్థలముకాదు. అధికరణార్థకము. ఏవేని యర్వాచీనప్రయోగములలో "వనమునుండివచ్చె - ఊరినుండివచ్చె" అనురీతిని బ్రయోగింపఁబడినను నచటి ద్వితీయ "ఇతరత్రచ ద్వితీయా" అనుచొప్పున సప్తమ్యర్థకమెకాని యపాదాన పంచమ్యర్థకముకాదని యచటి "ఉండి" శబ్దముతోడి యన్వయము విశదపఱుపఁ గలదు. వనమున్ = వనమందు, ఉండి = ఆవఱకునుండి, వచ్చె ననునర్థ మచట సుసంగతముగా నుండును. ఇట్లె యంతటను నెఱుంగునది. "నన్నుండి - నిన్నునుండి - వారినుండి - వీరినుండి - మమ్ముండి - మమ్మునుండి - అందుండి - ఎందుండి - ఇందుండి....." (అహో. 3౬౨ పు.) అని కవిశిరోభూషణమున నుదాహరింపఁ బడెను. వీనియందలి 'అందుండి' మున్నగునవి సప్తమ్యంతములె. 'నన్నుండి' మున్నగునవి కవిప్రయుక్తములయినచోఁ నట "ఇతరత్రచ ద్వితీయా" అనుచింతామణి సూత్రముచొప్పున సప్తమ్యర్థమునవచ్చిన ద్వితీయలే యని చెప్పవలసి యుండును. "ఉండి - అవ్య.....3 హేత్వర్థకము. క. నిన్నుండి వీనిరూపముఁ। గన్నులఁ జూడంగఁ గలిగె.....(అని. ౨ ఆ. ౧32.) (నిన్నుండి = నీవు కారణ ముగా.....)" (సూ. రా. ని.). ఇచట "నిన్నున్ = నీయందు = నీసహాయ మందు, ఉండి = ఉండుటచేత" అని యర్థముచేసినచో హేత్వర్థకత్వము లభింపఁ

గలదు. అజడస్థలములందును ద్వితీయవచ్చుట కవిప్రయుక్తమగుట నది విరుద్ధము కాదు. "ఒక్కొకచో భూతార్థకాసమాపక్రియ హేత్వర్థకంబగు. ఉదా:—రాహు కంతము దెగి దేహము ధరణిఁబడియె. (భార. ఆది. ౩ ఆ.)" (ప్రౌఢ. క్రియా. ౧౫౬ సూ.). "వనమునుంచి - ధనమునుంచి....." అనుచోట్ల యుక్తమే కాని కొన్నియెడల ద్వితీయమీఁది 'ఉంచి' శబ్దప్రయోగము సుసమన్వితమగుచుండుట చేత నట్టియెడల నర్వాచీనకవిప్రయోగములనుబట్టి సాధుత్వము నంగీకరించుట యుక్తము. 'మంచమునుంచి దిగెను' అనుచో మంచము నచట నుంచివేసి దిగె ననునర్థము సుసమన్వితమగుచున్నదిగదా. పరేషాండ్యాదిశబ్దేష్వితాద్యధర్వణ సూత్రములోని యాదిశబ్దముచే 'ఉంచి' శబ్దమును ప్రయోగానుసారముగ గ్రహించుట యావశ్యకము. "కాంచియమ్మంత్రి యెచ్చోటినుంచివచ్చె" (కృష్ణ రాయవిజయము. IV ౩౬ం బాలక. ౧౯౪ పు.) ('ఎచ్చోటనుంచి' అనుపాఠము ముద్రణసంస్కర్తృప్రమాదకృతము.). ౩౪౭ విషయమున "ఉండి - ఉంచి' అను వానినిగుఱించి విపులముగ వివరింపఁబడెను. (విస్తర.)

సర్వవిభక్తిః సంస్కృతతుల్యా. (ఆం. చిం. హలం. ౧౫౫ కారి. అవో. ౪౨3 పుట)

అన్యారాదితరర్తేదిక్ శబ్దాంచూత్తర పదాజాహి యుక్తైకే. (౨-3-౨౯.) ఏభిర్యోగే పఞ్చమీ స్యాత్. అన్యేత్యర్థగ్రహణమ్. ఇతరగ్రహణం ప్రపఞ్చార్థమ్ - అన్యో భిన్న - ఇతరో వాకృష్ణాత్. ఆరాదన్యాత్ - బుతేకృష్ణాత్ - పూర్వోగ్రామాత్.....వైత్రా త్పూర్వఃఫాల్గునః.....ప్రాక్ప్రత్యగ్వా గ్రామాత్.....(సి. కౌ. ౫౯౫ సూ.)

నన్నయా. ౩౪౭ విషయము.

కంటేఽన్యారాదాదేః. (ఆం. చిం. అజం. ౮ కారి. అవో. ౩౪3 పు.)

విస్తర. ౩౪౭ I విషః—"ఉండిపదంబు పరంబగుచో వలన కందువర్ణక మట్లు నవర్ణకంబు నగు" (ప్రౌఢ. కా. ౧౦ సూ.). "వలన కాదేశంబగు ద్వితీయాసప్తముల మీఁది యుండికి లోపంబు బవాంశేంబుగా నగు.....బవాంశగ్రహణంబుచే నందు మీఁదియుండికి లోపంబు కలుగదు....." (ప్రౌఢ. కార. ౧౧ సూ.) అని యిట్లు బాలవ్యాకరణమును సవరించుచుఁ ద్రిలింగలక్షణశేషకర్తయు ద్వితీయాసప్తములు వలన కాదేశమనియె వచించెను.

కల్పతరు. తరా విమ:—సర్వవిభక్తి రిత్యాదిసూత్రము తెలి విషయమున వ్యాఖ్యాతము - పాణినీయాదిసూత్రములను మూలముగాఁ గొనుట కిదియే మూలము. అన్యారాదిత్యాది:—అన్య = అన్యశబ్దార్థకములగు 'ఇతర - భిన్న' మున్నగుశబ్దములయోగమందును, ఆరాత్ = దూరసమీపార్థకశబ్దములయోగ మందును, ఇతర - ఋతే - దిక్శబ్దాఞ్చూత్తరపద - ఆచ్ - ఆహియుక్తే = 'ఇతర - ఋతే' అనుశబ్దములయు, ఆఞ్చూత్తరపదకములగు దిక్శబ్దములయు, ఆచ్ - ఆహి ప్రత్యయాంతములయు, యోగమునందును బంచమీస్యాత్ = పఞ్చమీ విభక్తియగును. అన్యశబ్ద మన్యార్థపరమగుటచే సూత్రములోని 'ఇతర' శబ్దమన్యా దుల విస్తృతిని దెల్పును. ఉదా:—అన్యో - భిన్న - ఇతరోవాకృష్ణాత్ = కృష్ణు కంటె = కృష్ణునకు - నన్యుఁడు - భిన్నుఁడు - ఇతరుఁడు. ఆరాద్వనాత్ = వనము కంటె = వనమునకు - దూరము సమీపము. ఋతేకృష్ణాత్ = కృష్ణునికంటె = కృష్ణునకుఁ దప్ప, పూర్వోగ్రామాత్ = గ్రామముకంటె = గ్రామమునకుఁ బూర్వము. పైత్రా తూర్వ: ఫాల్గునః = పైత్రమునకంటెఁ=పైత్రమునకు-బూర్వము ఫాల్గునము. ప్రాక్ - ప్రత్యగ్వా వనాత్ = వనముకంటెఁ = వనమునకు - దూర్పు - పడమర, మొ. పైస్థలములందుఁ దెల్గున "కు" వర్ణకమునకును వాడుకగల్గుటంజేసి యట్లు చూపఁబడెను.

కంటెఒన్యారాదిత్యాది:—అన్యారాదాదేః = అన్యారాదిత్యాది పాణినీయ సూత్రసిద్ధమగు పంచమిచోట, కంటె = కంటెవర్ణకమగును. సంస్కృతమున హ్రస్వ వక్రములు లేమింజేసి భట్టారకునిచే "కంటే" అని ప్రయోగింపఁబడినను నచట 'కంటెన్' అనునదియే యుద్దేశింపఁబడినదని యెఱుంగునది. ఉదా:—రామునికంటె నితరుఁడు, వనముకంటె = వనమునకు దగ్గఱి. మొ. ప్రయోగములు:—చ..... అంబుజనాభునిఁ బ్రీతుఁజేయుకంటె మొకటిం గలదే..... (ఉద్యో. 3 ఆ. 61వ.) ఒకటి = వేఱొకటి, ఒకటి యన్యార్థకము. "ఏకే ముఖ్యాన్య కేవలాఃు" అని యమరము. ఒకటిశబ్ద మేకశబ్దార్థకము. సీ. ఇంత కంటెను గష్టంబు గలదె యొండు. (సభా. 3 ఆ. 36వ.) అధికహీనాదిశబ్దయోగమునందును "కంటె" వర్ణకమగును. ఉదా:—నీకంటె నధికుఁడు. మొ. ఇట్టి 'కంటె' వర్ణకముచోట'కు' వర్ణ కము నిల్చుటయుఁ గలదు. "అధికశబ్దేనయోగేసప్తమీ పఞ్చమ్యావిష్యేతే." 'తస్మి న్నధికమ్' (సి. కౌ. 6వరఒ సూ.) ఇతి, 'యస్మాదధికమ్' (సి. కౌ. ఒరళి సూ.) ఇతి చ సూత్రనిర్దేశాత్" (సి. కౌ. ఒర3 సూత్రవివరణము.) అని సంస్కృతమునందును నధికశబ్దయోగమునఁ బంచమి యంగీకరింపఁబడెను. క.....ప్రజా । పరిపాలనంబు

కంచెను । ధరణీశ విశేష మొండు ధర్మము గలదే. (ఆర. ౧ ఆ. ౨౫౫.). పెక్కు శబ్దముల కొక్క 'కంచె' వర్ణకము నిల్చుటయుఁ గలదు. ఉ. సూతసుతుండు వీఁ డనక సూనుల తమ్ములకంచె నాకు సం । ప్రీతి యొనర్చి. (ఉద్యో. ౪ ఆ. ౩౯ ప.) కువర్ణక స్థితికిఁ బ్రయోగము:—గీ.....జలపూర్ణముంగళకలశమునకుఁ । బాద్యమునకును గుశలసుప్రశ్నమునకు । మిగుల నొండు జనార్దను మెచ్చుగాదు. (ఉద్యో. 3 ఆ. ౧౬౧.) ఉ..... . ఉ । ర్వీవరుఁ డాత్మశక్తి కతిరిక్తనులైన సముద్యమం బులన్. (శాంతి. 3 ఆ ౧౭౩.) క. విలువిద్య కొరులు నీక । ర్గలముగ లేకుండ నిన్నుఁ గఱ్ఱను .....(ఆది. ౫౬ ఆ ౨౩౯.). కంచె వర్ణకమున కర్వాచీన రూపము 'కన్న' అగుచున్నది. చ.....అ । న్నినదముకన్నఁ దిన్ననయి. (ప్రసుచ. ౨ ఆ. ౫౬) ఉ నిన్నఁ జెఱ గొన్న ప్రాహాయు । క్తన్నం దోర్వీర్య మెక్కుడఁగు భార్గవ పో । ల నిన్నిట్టి చిరకర్మనుఁ । కన్నను శూరుండు ముజ్జగంబులఁ గండే. (చమత్కారరాఘవాభ్యుదయము అప్పు. 3 ఆ. ౨౩౮ ప.)

కంచె వర్ణకం బన్యార్థాదియోగజంబగు పంచమి కగు. ౧౨.

బాలవ్యు. రామునికంచె వస్యుండు ధానుష్కుండు లేఁడు.

వివరణము. శోభనంబుకంచె నితరంబు దోషంబులేదు. ఇచట

తర్క I విషయము షష్ఠియు నగు. రామున కస్యుండు ధానుష్కుండు లేఁడు. అన్యము - ఇతరము - పూర్వము - పరము - ఉత్తరము ఇత్యాదు లన్యాదులు.

సంజీవని. తర్క I విష:—అన్యార్థాదియోగజంబగు అన్యారాదిత్యాది పాణినీయసూత్రోక్తశబ్దయోగమునఁ గల్గుపంచమికి "కంచె" వర్ణకంబగు ననియర్థము. ధానుష్కుండు = ధనుర్విద్యాకుశలుండు. ప్రయోగాదులెల్ల తర్క విషయమున విస్తరింపఁబడెను.

సర్వవిభక్తి స్సంస్కృతతుల్యా. (ఆం. చిం. ౧౫ కా. హాలం. అహో. ౪౩ పు.)

నన్నయ. షష్ఠ్యవిభావిభక్తే (అ-3-౪౩.) విభాగోవిభక్తమ్. నిర్ధా
తర్క విష. ర్యమాణస్య యత్ర భేద ఏవ తత్ర షష్ఠ్యవిభా స్యాత్. మాధురాః పాటలిపుత్రకేభ్య ఆఢ్యతరాః. (సి. కౌ. ౬౩౯ సూ.)

కల్పతరు. తృతీ విభ:—సర్వవిభక్తిరిత్యాదిసూత్రము తృతీ విభక్తియందున వ్యాఖ్యాతమయ్యెను. పాణినీయాదిసూత్రములను మూలముగాఁ గొనుట కిదియొ మూలము.

షష్ఠ్యమిత్యాది:—విభక్త మనఁగా విభాగము. నిర్ధారణావధికిని నిర్ధార్య మాణమునకును నెచట భేదమె యుండునో యచట నిర్ధారణావధివాచకముకంటెఁ బంచమి వచ్చునని యర్థము. ఉదా:—మాధురాఃమధురాదేశీయులు పాటలి పుత్రకేభ్యఃపాటలిపుత్రవాసులకంటె, ఆఢ్యతరాఃఅధికధనవంతులు. ఇచట మాధురులు పాటలిపుత్రవాసులును బరస్పరము భిన్నులు. నిర్ధార్యమాణులు మాధు రులు. నిర్ధారణావధిభూతులు పాటలిపుత్రవాసులు. కాన నిర్ధారణావధివాచక పాటలిపుత్రశబ్దమునకంటెఁ బంచమి యయ్యెను. "అత్ర మధురాదేశీయత్వ పాటలి పుత్ర దేశీయత్వయోఃగోత్వాశ్వత్వవత్ విరోధాత్ కథంచిదపి తద్రూపేణ నాఽభేదఇతి నిర్ధారణావధేఃషష్ఠ్యమితిభావఃఃః

తతి, నర్చించి దేవేంద్రుఁడై వెలింగె। నిఖలదేవాళియు నీకంటె నవివేకులయియొ సేవించి భోగాత్ములైరి। ..... (నన్ని. కు. ౨ ఆ. ౧౬౪ ప.) (ఇందు హరి ప్రభృతులు నీకంటె నెక్కువవారని యర్థము నెన్నునది.) షష్ఠికిఁ బ్రయోగములు:— తే-గీ. వి త్తరశుకుఁ గడుమేలు వృ త్తరశు. (ఆర. ౪ ఆ. ౧౩౦.) క.....నాక కాదీ। త్రిలోకముల కధికుఁ జూచితిమి యొకయెఱుఁగునున్. (ఆది. ౨ ఆ. ౨౬౫.) క.....పుణ్య। ప్రతచర్యను నీవ యెల్లవారికి నత్యు। న్నతుఁడవు..... (ఆర. ౨ ఆ. ౨౩౮ ప.) తే-గీ. సాధ్యులకు దేవతలకుఁ బ్రజాపతులకు। శాశ్వతుఁ డితండ యని. (ఉ. హరి. ౬ ఆ. ౧౪ ప.)

కంటె వర్ణకంబు నిర్ధారణ పంచమికగు. ౧౩.

బాలవ్యాకరణ విషయము. ఎచ్చట నిర్ధార్యమాణంబు జాత్యాదులచే భేదంబె కలిగియుండు నచటం బంచమి యగు. ఆపంచమికిం గంటె వర్ణకం బగునని యర్థము. జానపదులకంటె నాగరులు వివేకులు. మానహానికంటె మరణము మేలు.

సంజీవని. ౨౪౯ I విష:—జానపదులు పల్లెలయందు వసించువారు, నాగరులు = పట్టణవాసులు. జానపదత్వనాగరత్వములు పరస్పరము కేవలము విభిన్నములు. నాగరులు వివేకులుగా నిర్ధారణము చేయఁబడెను గాన నిర్ధార్యమాణ నాగరులు జాతిగుణక్రియాద్రవ్యములచే నిర్ధారణావధిభూతజానపదులకంటె భేదమే కలిగియుండుటం జేసి నిర్ధారణావధివాచకజానపదశబ్దము కంటె వర్ణకాంత మయ్యెనని గ్రహింపవలయును. ఇట్లె యంతటను నెఱుంగునది. ఇందులకు మహాకవిప్రయోగములు ౨౪౯ విషయమునఁ జూపఁబడెను. అట్టి ప్రయోగములనుబట్టి "జానపదులకు నాగరులు వివేకులు - మానహానికి మరణము మేలు" అని షష్ఠియు నుండవచ్చును. సూరి యట్లు వచింపకుండుటకుఁ గారణము తెలియకున్నది.

సన్నయా. ౨౫౦ విష.

సర్వవిభక్తి స్సంస్కృతతుల్యా. (ఆం. చిం. హాలం. ౧౫౫ కారి. అహో. ౪౭౩ పుట.)
విభాషాగుణేఽస్త్రియామ్. (౭-3-౭౫.) గుణే హేతా వస్త్రీలిఙ్గే పఞ్చమీవాస్యాత్. జాడ్యా జ్జాడ్యేన వా బద్ధః - గుణేకిమ్ - ధనేన కులమ్ - అస్త్రియామ్ కిమ్- బుద్ధ్యా ముక్తః - 'విభాషా'ఇతి యోగవిభాగాదగుణే స్త్రియాంచ క్వచిత్ - ధూమా దగ్నిమాన్ - నా స్తి ఘటోఽనుపలబ్ధేః. (సి. కౌ. ౬౦౭ సూ.)

పట్టితిను పఞ్చమీగుణేహేతౌ. (ఆం. చిం. అజం. ౭ కారి. అహో. ౨౭౧.)
కేచి న్నాన్తాచ్చ గుర్వాదే ర్ద్వ్యక్షరా త్పట్టి మూచిరే.
(వికృ. క్రియా. ౧౯ కారి. అహో. ౪౯౯ పు)

కల్పతరు. ౨౫౦ విష:—సర్వవిభక్తిరిత్యాదిసూత్రము ౨౩౪ విషయమున వ్యాఖ్యాత మయ్యెను. పాణినీయాదిసూత్రములను మూలముగాఁ గొనుట కిదియె మూలము.

గుణే = గుణము, హేతౌ = హేతువగుచుండఁగా, అస్త్రియామ్ = స్త్రీలింగే తరస్థలమున, పఞ్చమీ = పంచమీవిభక్తి, వాస్యాత్ = వైకల్పికముగా నగును. ఉదా:—జాడ్యాత్ - జాడ్యేనవా బద్ధః = జాడ్యమునంబట్టి, (లేదా) జాడ్యము చేతను, బద్ధుండగుచున్నాఁడు. గుణేకిమ్ = 'గుణము' అనినేల? ధనేనకులమ్ = ధనముచేత కులము గల్గునని యగునేకాని ధనముంబట్టి కులము గల్గునని సిద్ధింపదు. అస్త్రియామ్ కిమ్? బుద్ధ్యా ముక్తః=అస్త్రియామ్మని చెప్పనేల? బుద్ధిచే ముక్తుఁడగును. బుద్ధిశబ్దము స్త్రీలింగముగాన 'బుద్ధేః ముక్తః' అనురీతిని బంచమి కలుగదు. గుణవాచకే తరస్థలములందును స్త్రీలింగవాచకస్థలములందును బంచమి "ధూమా దగ్నిమాన్ - నా స్తి ఘటోఽనుపలబ్ధేః" అనురీతిని బ్రమోగింపఁబడుటంజేసి - ప్రకృతసూత్రమున 'విభాషా" "గుణేఽస్త్రియామ్" అని యోగవిభాగముచేసి యట్టివానిని సమర్థింప నగునని "విభాషా' ఇతియోగవిభాగా"దిత్యాదివాక్యమునకుఁ దాత్పర్యము. "విభాషా" (వ్యాఖ్య) హేతౌపఞ్చమీవాస్యాదిత్యర్థః.....గుణేఽస్త్రియామ్ (వ్యాఖ్య)...గుణే హేతౌ వస్త్రీలిఙ్గే పఞ్చమీ వా స్యా దిత్యుక్తోఽర్థః" (బాలమ. వ్యాఖ్య. సి. కౌ. ౬౦౭ సూ.)

పట్టిత్యాదిః—గుణేహేతౌ = గుణము హేతువగుచుండఁగా, వచ్చు పఞ్చమీతు = పంచమీవిభక్తి, పట్టితి = 'పట్టి' అను ప్రత్యయముచే వాచ్యమగును. "జాడ్యము+పట్టి - బద్ధుఁడు" అనుచో "అందు పట్టి కూర్చి విభక్తిపు"అను నధర్వణ సూత్రముచొప్పున (౮౮ విష.) సుమ్మురాఁగా "జాడ్యము+ను+పట్టి = జాడ్యముంబట్టి బద్ధుఁడగు" ననురూపము సిద్ధించును. సంస్కృతమునందలి యొక్కొక్కవిధమగు విభక్తి యర్థమునఁ దెలుఁగున నొక్కొక ప్రత్యయమగునని చూపుట కిట్లు వచింపఁబడెనేకాని తెలుఁగునఁ బ్రాయికముగా హేత్వర్థమునఁ దృతీయాపంచమి లెట్లును సిద్ధించునుగదా? గీ. విద్య యొసఁగును వినయంబు వినయమునను। బడయుఁ బాత్రతవలన ధనము।.....

కేచిదిత్యాది - ద్వ్యక్షరాత్ = రెండక్షరములుగల్గినట్టియు, గుర్వాదేః = గుర్వక్షరము పదాదిని గల్గినట్టియు; నాన్తాచ్చ = భావార్థక నకారాంతశబ్దమునకుఁ బరముగాను, కేచిత్ = కొందఱు, పట్టిమాచిరే = పట్టి విభక్తివచ్చునని పల్కిరి. నకారాంతమనఁగా నుజ్యంతమని యర్థము. నాంతపదము విభక్తియోగయోగ్యము కాకున్నను బ్రత్యేకవిధాన సామర్థ్యమున దాపైనిపట్టి' మాత్రము నిల్చును. (విస్తర.) (౩౦వ విష. చూ.) ఉదా: నీవుగలుగంగఁబట్టి

పట్టివర్ణకంబు హేతువులగు గుణక్రియల కగు. ౧౪.

బాలవ్యా. ౩౫ం I విషయము. జ్ఞానముంబట్టి ముక్తుఁడగు. నీవు వచ్చుటంబట్టి ధన్యుఁడ నయితిని. ఇచట వలన వర్ణకంబు నగు. జ్ఞానమువలన ముక్తుండగు.

సంజీవని. ౩౫ం I విష:—సంస్కృతమునందె గుణవాచకేతరస్థలములందును బంచమి యంగీకరింపఁబడుటంజేసియుఁ గ్రియ హేతువగునపుడును బంచమి ప్రయోగ దృష్టమగుటంజేసియు "హేతువులగు గుణక్రియలకు" అని సూరిగారు సవరించిరి. కాని దేనికిని మహాకవిప్రయోగము లభింపలేదు. గుణమునకు:—జ్ఞానముంబట్టి ముక్తుఁడగు. క్రియకు:—నీవు వచ్చుటంబట్టి ధన్యుఁడనైతిని. ఇట్టియెడల వలన వర్ణకమును వచ్చునని వివరించి 'జ్ఞానమువలన ముక్తుండగు'అని యుదాహరించిరి. బా. కార. ౪ సూత్రముచొప్పున 'చేత'వర్ణకము నగునని యేల యుదాహరింప రైరో తెలియకున్నది. జ్ఞానముచేత ముక్తుండగుననియు నుండనగును.

విస్తర. ౩౫ం విష:—"కొన్నియెడల హేతువునం దన్నంతక్రియల మీఁదను బట్టివర్ణకంబు విభాషనగు. ఉదా:—గీ.....ఎట్టు సమకూరు వీరికి నీప్రభావ। మీవు గలుగంగఁబట్టి కాకిందువదన (కాశీ. 3 ఆ. ౪౪.) పత్నుంబునఁ గలుగుటంబట్టి, మొ." (ప్రౌఢ. కా. ౧౩ సూ.) ఈశ్రీనాథప్రయోగమున కీక్రింది శంభుదాసప్రయోగము మూలము కానోపును. మ. గతవిద్వేషుఁడు ధర్మనందనుఁడు గల్గంబట్టి యిప్పాట దు। ర్గతికిందప్పితి. (ఆర. ౬ ఆ. ౬౧ ప.) ప్రాచీనకాలమున నిట్లు రెండక్షరములుగల క్రియలమీఁదమాత్రమె, పట్టివర్ణకము మాత్రమె భావార్థక నుజ్యంతములపై నిల్చుచుండుటంజేసి యథర్వణుఁడట్లు వచించెనుగాని కాలక్రమమున, "విడువఁబట్టి" మున్నగురీతిని త్ర్యక్షరాదుల మీఁదను "పట్టి" ప్రయుక్తము కాఁజొచ్చెను. భావార్థకమయ్యును నద్దానిపై బట్టీతరవిభక్తులు నిలువనేరవని పట్టివర్ణక ప్రత్యేకవిధానము నియమించుచున్నది. (చూడు. ౩౦వ విష.)

సర్వవిభక్తి స్సంస్కృతతుల్యా. (ఆం. చిం. హలం. ౧౫౫ కారి. అహో. ర౩3 పు.)

నన్నయ. షష్ఠీశేషే. (అ-3-౫౦.) కారకప్రాతిపదికార్థవ్యతిరిక్తః

౨౫౧ విషయము. స్వస్వామిభావాదిసంబన్ధః శేషః. తత్ర షష్ఠీస్యాత్.

రాజ్ఞః పురుషః. (సి. కౌ. ౬౦౬ సూ.)

యొక్కచ శేషే షష్ఠీ. (ఆం. చిం. అజం. ౮ కా.)

కల్పతరు. ౨౫౧ విష:—సర్వవిభక్తి రిత్యాదిసూత్రము ౩3౮ విషయమున వ్యాఖ్యాతము. పాణినీయాదిసూత్రములను మూలముగాఁ గొనుట కిదె మూలము.

షష్ఠీత్యాదిః—కారకప్రాతిపదికార్థవ్యతిరిక్తః = కర్త్రాదికారకవ్యతిరిక్తమును నట్టియుఁ బ్రాతిపదికార్థవ్యతిరిక్తమునునట్టియు, స్వస్వామిభావాదిసంబన్ధః = స్వస్వామి భావము మున్నగుసంబంధము శేష మనిపించుకొనును, అట్టి యర్థమునందు షష్ఠి యగును. ఉదా:—రాజ్ఞః పురుషః = రాజియొక్క పురుషుఁడు. రాజు స్వామి-పురుషుఁడు వాని స్వమ్ము. కాన రాజపురుషులసంబంధము స్వస్వామిత్వరూపము. "విశిష్టధీహేతుః సంబన్ధః - సచానేకప్రకారః - స్వస్వామిత్వ జన్యజనకత్వావయ వావయవిత్వ ప్రతియోగ్యనుయోగి త్వాథారాధేయత్వాదిః. సంబన్ధస్యోభయనిష్ఠ త్వేపి సంబన్ధస్య నిరూపకత్వాత్ స్వామ్యాదేః షష్ఠీస్యాత్. యదుక్తమ్ - భేద్యభేద కయోఃశ్లిష్టః। సంబన్ధోఽన్యోన్య మిష్యతేద్విష్ఠో యద్యపి సంబన్ధః। షష్ఠ్యుత్పత్తిస్తు భేదకాత్." (ముగ్ధ. శ్రీరామతర్కవాగీశ వ్యాఖ్య. 30౩ సూ.) సంబంధము ద్విష్ఠ మైనను నసఁగా వస్తుద్వయమందును నుండునదెయైనను స్వామ్యాదిసంబంధివాచ కముపైని షష్ఠీప్రత్యయము నిల్చునని యర్థము. 'రాజియొక్క పురుషుఁడు' అనుచో రాజిశబ్దము భేదక మనఁగా విశేషణము. పురుషశబ్దము భేద్య మనఁగా విశేష్యము. రాజనిష్ఠస్వామిత్వనిరూపిత స్వత్వాత్మకసంబంధశాలి పురుషుఁడని శాబ్ద బోధము కిల్లును. 'దశరథునియొక్క పుత్రుఁడు రాముఁడు' అనుచో జన్యజనకభావ రూపము సంబంధము. ఇట్లె యితరసంబంధములను నరయునది. కర్త్రాదివివక్షచేయక సంబంధసామాన్యవివక్షచేయునపుడు శేషషష్ఠివచ్చునని యొఱుంగునది.

యొక్కచేత్యాదిః—శేషేషష్ఠీ = శేషార్థములం దనఁగా స్వస్వామిత్వరూపాది సంబంధార్థమునఁ పాణినీయసూత్రమునవచ్చు షష్ఠి, తెల్లున - యొక్కచ = యొక్క ప్రత్యయవాచ్యమును నగుచున్నది. చకారస్వారస్యముచేఁ బ్రాయికముగా యొక్క ప్రత్యయము ప్రయోగింపఁబడదనియు నసఁగా లోపించుననియుఁ గొన్నియెడల 'యొక్క' అనుదానిచోట 'కి-ను' ప్రత్యయములు నిల్చుననియు, గ్రహింపవలయును.

(విస్తర.). సమాసమందుఁగాని వ్యస్తతయందుఁగాని యేకవచనముండయినను బహువచనముండైనను యొక్క ప్రత్యయము నిలువక లోపించుటయే ప్రాచీనవైయాకరణ కవీంద్రసంప్రదాయము. చ. ద్రుపదతనూజులం గెలిచి.....క। ర్ణుఁబడుట భీష్మలేమిని గురుండు మృతుండగుటం ధరాధిపా. (శల్య. ౨ ఆ. ౬౯ ప్రాసస్థలము.)

విస్తర. ౬౫౧ విష:—"యద్యపి యొక్కమప్రత్యయార్థప్రతిసంధానం సమాసవేవ, వాక్యస్య తు ప్రయోగः ప్రబన్ధేషు ప్రాయశోనదృశ్యతే. తథాపి తస్య ప్రయోగఇష్టవేవ, కళామధ్యేతత్వాశేన ప్రయోగస్య జ్ఞాపి తత్వాత్. కి-కు ఇతి విభక్తిస్తు అసమానే కారకషష్ఠీతి జ్ఞేయమ్." (అహో. ౨౭౪ పు.) అను కవిత్రిరో భూషణవ్యాఖ్య సరికాదు. "ప్రాయశోన దృశ్యతే" అననేల? ప్రాచీనమహాప్రబంధములందు మచ్చునకేని యొక్కప్రత్యయప్రయోగము లేదు సమాసములందు సైతము విగ్రహమున నిల్చునేకాని సమాసమున "యొక్క" అనుదానిచోట "షష్ఠీ భవే ద్ద్వితీయాతుల్యా। తత్పురుషసంస్థితా నామ్నామ్" అనుచొప్పున ద్వితీయావిభక్తితుల్యమగునాకారమే నిల్చును. అట్టి ద్వితీయారూపమును' ప్రత్యయసంబంధద్రుతము "ద్రుతస్య సర్వత్ర లుక్ సమాసేషు" అనుచొప్పున లోపించును. లప్రత్యయమును లోపింపదు. దానిద్రుతమువాత్రమె సమాసమున లోపించును. ఉదా:—రామునియొక్కగుణములు = రామునిన్+గుణములు=రామునిగుణములు. రాములయొక్కగుణములు = రాములన్+గుణములు = రాములగుణములు. వ్యస్తస్థితిలోను యొక్క లోపించును. "చ.....తన చిన్ని రామచంద్రుని నగు నగుమోము" (రాఘవ. ౨.ఆ.౯.) (తనయొక్క+చిన్ని రాముయొక్క+చంద్రుని నగుమోము. (భార.) తనయొక్క చిన్ని రామచంద్రునియొక్క+నగుమోము. (రామా.) అట్లయినఁ గళలలో యొక్కను బరిగణింప నేల యని యహోబలపతి శంకించెను. వైరీతి వ్యస్తప్రయోగములలో "చిన్ని రాము" అను లుప్తశేషము కళ యని తెలియుట, యొక్కకళాత్వకథనమునకుఁ బరమప్రయోజన మగుచున్నదిగదా. మఱియు, సంస్కృతవ్యాకరణోక్తవివిధవిభక్తులకును బ్రతిగా జాతి కొకటిగఁ దెనుఁగువిభక్తుల నుపదేశించుటకై యాంధ్రవ్యాకర్తలు యొక్కాదులను కొన్నిటిని వచించిరేకాని యొక్కవిభక్తి నెవ్వరును ప్రయోగించియుండలేదు. "ఒడయండు షష్ఠియు (ఆం. భూ. ౬౭ గద్య.) ఒడయఁడనఁగా స్వామిగాన దీనిచే స్వస్వామిభావాదిసంబంధమును దెల్పు యొక్కషష్ఠి చెప్పఁబడెనని యెఱుంగునది. ఇందు యొక్కషష్ఠికి "సుతునిధనము - సుతుధనము-సుతులధనము" అనునవి యుదాహరింపఁబడినవి. (ఆం. భూ. ౨౨-౨౩ ప.) "షష్ఠికిం గి కుకారంబులును యొక్క లోపలయనుశబ్దములును.....అయ్యె." (కావ్యాలం. ౯౭ గద్య. ౫౩ పుట)

క. మనవారి కపుడు భీష్ముని । చనుటయుఁ గోదండపాణిచని సమయుటయును గ । ర్ణుని పాలియుటయును గ్రొత్తై. (శల్య. ౧ ఆ. 303.) క..... । తమమును చూపిన । యాతం డగుటకు. (ఆర. ౪ ఆ. ౧౮౪.) చ. కురుకులజుండు పాండునకుఁ గుంతికిఁ బుత్రుండు.....(ఆది. ౬ ఆ. ౪౫.) ఇట్టివి పెక్కు విస్తరమునఁ జూపఁబడినవి.

యొక్క లోపించిన ప్రయోగములు:—"యొక్క కులోపంబు బహువ్రీహిసమాసంబు. క. నెమ్మినిధర్మజు నలువురు । తమ్ములు.....(సభా. ౨ ఆ. ౩౬౧.) (నలువురు - ప్రథమాబహువచనరూపము.) ఎ-గీ. ఆపుడు సమ్మెట కోలల యంకుశముల । చేఱు కోలల వ్రేటుల. (ద్రోణ. 3 ఆ. ౪౮.) క. నరగోమృగసింహంబుల । కరుణము లను.....స్వగనులు. (హరి. పూ. ౬ ఆ.) ఉ. ఇమ్ముగ సర్వలోకజను లెవ్వని యేని ముఖామృతాంశుబిం । బమ్మున.....(ఆది. ౧ ఆ. ౭౭.)" (ప్రౌఢ. కార. ౧౬ సూ.) ఏకత్వమునందును బహుత్వమునందును సమాసమునందును వ్యస్తత యందును యొక్కపర్ణకము నిలువనేరను. ఎ గీ. వరుస । తోడ దుర్వర్ష ణునియును దుర్ముఖునియు । నిండ్లు గవలకు సంప్రీతి నిచ్చె నృపతి. (శాంతి. ౧ ఆ. 3౯౬.) క.....తా । నచ్చట నంతర్హితుఁడై । యిచ్చో జనియెఁ దోఁచు నేఁటి యొల్లిటి లోనన్. (విరా. ౫ ఆ. 300.) (ఇందలి 'లోనన్' అనునది యాపవిభక్తిక లోను శబ్దరూపము.) వచ. ఇప్పాండవులయు ద్రౌపదియు వస్త్రంబు లపహరింపుము. (సభా. ౨ ఆ. ౩౭౯.) మ. విను నీ నా యొడఁబాటు నెల్లఁ. (ఆను. ౧ ఆ. ౩౬3 ప.) ద్విపద. దాన సందియమై గౌతముని దధీచి । వ్యాసుని శాపంబు వహ్నిపాలైన । భూసురులకు భక్తి వొలుపొంద నగునె. (బసవ. ౧ ఆ. ౪౯౩ ప.) సర్వజ్ఞు నెట్టన శరణుల కాక । కు.....(బసవ. ౭ ఆ. ౭౫౯ ప.) "గీ.....మనుజవిభుని । సరులు లేని దృక్ఖంజనశాబకములు." (నైష. 3 ఆ. ప్రౌఢ. కార. ౧౬ సూ.) బహువ్రీహిసమాసత్వమునఁ:—సీ. అంగనాజనులయుత్తుంగసంగతకుచ, కుంకుమచందనపంకములయు।.....నవపుష్పదామములయు । .....సురభినిశ్వాసములయు । ..... ధూపములయు । విలసితసౌరభావళులు దాల్చి. (ఆది. 3 ఆ. ౧౫౬.) చ..... భూ । పతులయు విప్రముఖ్యుల సభన్.....(సభా. ౨ ఆ. ౧౦.) క. అనుజుల తనుజుల చావులు । గనుఁగొని.....(ఉద్యో. ౪ ఆ. ౩౦౯.) క. మనవారల వారి వారి మానము లధిపా.(ఉద్యో. ౪ ఆ. ౩౧౯.)క. వారి తమ కొలఁదు లెఱుఁగరు. (భీష్మ. యుద్ధ. ౧33.) క. నీ మాఁహృదయములు. (భీష్మ. యుద్ధ.౧3౮.)"భ్రాతృజవిశేషణభావార్థక పూర్వవ్యవహితావ్యవహితకర్తృపద ప్రథమకుఁ దఱచుగ యొక్క షష్ఠియగు" (౧౮౦౧.) భ్రాతృజవిశేషణపూర్వవ్యవహితకర్తృపద ప్రథమకు.....

తెలుఁగున శేషషష్ఠి యర్థవిశేషబోధకము నగుచున్నది. ఆ-వె. కఱకు దర్భ పూరి పఱపులు. (ఆది. ౭ ఆ. ౨౭౬.) దర్భయొక్క పూరి = దర్భపూరి = దర్భరూప చ. తన మును పడ్డబన్నములు.....(ఉద్యో. 3 ఆ.) .....(అలో౧.) భావార్థకపూర్వవ్యవహితక్రియాపదప్రథమకు.....వచ. మన పుట్టి బుద్ధి యెఱుఁగుట మొదలు. (హరి. పూ. ౫౫ ఆ.) (అలో౨.) భావార్థకపూర్వవ్యవహితక్రియాపదప్రథమకు.....క.....పరీక్షి । జ్జనపాలు చనుట.....(ఆది. ౨ ఆ.) తఱుచుగ నసుటచే భావాఖండు రథంబు గడపు నేర్పునకు ఇత్యాదు లెఱుంగునది. క. మేము ప । రింపనిళాస్త్రములె మాఁ౭ింపనిశ్రుతులే. (ఆము. ౬ ఆ.)" (ప్రౌఢ. కార. ౧౫౫.) "యొక్కకు లోపంబు బహుళంబు.....బహుళగ్రహణంబుచే ధాతుజవిశేషణభావార్థకముల ముంగటిక్రియాపదంబుల యొక్కకు నిత్యంబుగ లోపం బని యెఱుంగవలయు." (ప్రౌఢ. కార. ౧౬ సూ.) ఇట్లు వ్రాయుటకు మఱెచ్చట యొక్కలోపము గల్గదో తెలియకున్నది. ఇట్టి ప్రయోగము లింకను ననేకములు గలవు క.....భీ । మునిచేసిన యది సంజయ । ..... । విని పింపుము. (శల్య. ౨ ఆ. 3౮౮ ప్రాసస్థలము.) క.....తము మును చూపిన । యాతం డగుటకు (ఆర. ౪ ఆ. ౧౬౮.) చ. ద్రుపదతనూజులం గెలిచి..... క । ర్ణుపడుట భీష్మలేమిని గురుండుమృతుం డగుటం ధరాధిపా. (శల్య. ౨ ఆ. ౬౯ ప్రాసస్థలము.) క. మనవారి కపుడు భీష్ముని । చనుటయుఁ గోదండగురుని సమయుట యును గ । ర్ణుని పొలియుటయును గొత్తె.....(శల్య. ౧ ఆ. 3౦3.) (ప్రాస స్థలము.) ప్రథమ నిల్పుటకు:—సీ. రోదసీకుహరంబు రుచిరాంశుతతిఁజేసి, యర్కుండు వెలిఁగించునట్లు లమృత । సందోహనిష్యందచంద్రికఁజేసి శీ, తాంశుఁ డానందించు నట్లు... .....(సభా. ౨ ఆ. ౬.) (ఆనందించు = ఆనందింపఁజేయు.) ద్విప. నందీశ్వరుఁడు చేయునవ్యతపంబు. (బసవ. ౧ ఆ. ౨౭౧.)

కి - కులు శేషషష్ఠ్యర్థమున నిల్పుటకు:—ఉ. ఈతఁడు మీకు నాపదలకెల్లను మూలము. (ద్రోణ. 3 ఆ. ౧౮3.) (మీకు నాపదలకెల్ల = మీయొక్క యాపదల కెల్ల) చ. కురుకులజుండు పాండునకుఁ గుంతికిఁ బుత్రుఁడు. (ఆది. ౬ ఆ. ౪౫.) సీ. నీవు రాజవుగాక నీ కేను రాజనే. (ఆశ్వ. ౧ ఆ. 3౪.) ఆ-వె .....యజ్ఞ మునకు । విఘ్ను మాచరించె..... । బభ్రుభార్యఁ దనకుఁ భార్యఁజేసె. (సభా. ౨ ఆ. ౬౫.) క... .....నాకుఁ జిత్త మూరడి యుండున్. (సభా. ౨ ఆ. ౨౮౮.) క.....కిన్ను మాయదు నాకున్. (ఆర. ౧ ఆ. ౨౭౦.) ఇట్టి వింతవ్యవధానము గల ప్రయోగములును గన్పట్టుచున్నవి.

మగు గడ్డి. దర్భపూరియొక్క+పటిపులు = దర్భరూపమగు గడ్డితోనిర్మించిన పటిపులు. ఉ.....దృఢదీర్ఘబాహు వీ । ర్యవ్యములవారు.....(ఆది. 2 ఆ. 1౮౦.) బాహువీర్యవ్యములయొక్క+వారు = బాహువీర్యవ్యములు గలవారు. సీ..... కవలవారు.....(ఆది. 2 ఆ. 1౯౫.) కవలయొక్క+వారు = జంట జన్మము గలవారు = యమళులు. క..... ....నాగాయుత బలంబువాఁడు. (ఆది. 2 ఆ. ౨౨౪.) అయుత = పదివేలు. నాగాయుత బలంబు యొక్క వాఁడు = పదివేల యేనుఁగుల బలము గలవాఁడు. క. కడుఁ బేదమనసు వా డని । చెడనాడుదురు.....(శాంతి. 1 ఆ. 1౯౭.) పేదమనసుయొక్క+వాఁడు = పేదమనస్సుగల వాఁడు = అనుద్ధతుఁడు. చ.....నృపుఁ డెట్టిభంగి వా । నియెడ. (శాంతి. ౨ ఆ. 3౫౦.) ఎట్టిభంగియొక్క+వానియెడ = ఎట్టిరీతిగలవానియెడ. మ. సుతుఁవాఁడై వినయంబు నేర్కొనక.....(ఉద్యో. 3 ఆ. ౨౫.) సుతుయొక్క+వాఁడు = సుతపక్షపాతము గలవాఁడు. ఇట్టి షష్ఠీ సమాసమునె యధర్వణుఁ డాభాస బహువ్రీహి యని వ్యవహరించెను. "త్రినేత్రః - పీతాంబరః - ఇత్యాదయస్తుసారేణ మూఁడు కన్నులవాఁడు - పీతాంబరమువాఁడు - పట్టుపుట్టముదొర - ఇత్యాద్యాఆభాస బహువ్రీహయః పుంసి. స్త్రీత్వేతు - మూఁడుకన్నులయది - పట్టుపుట్టమునది. ఇతాద్యాః, స్యాదాభాసబహువ్రీహిః । ప్రథమాది ప్రయోగత ఇత్యథర్వణః - ప్రథమాన్తాచ్ఛాత్ర - తచ్ఛబ్ద శ్చానన్యశబ్దశ్చ, వేఁడివెలుంగు ఇత్యాదావపి షష్ఠ్యర్థ వివక్షాయాం ప్రథమాంత ప్రయోగ ఇష్టమేన. వేఁడివెలుఁగువాఁడు ఇత్యాది" (అహో. ర 3౬ పు.)

దిః స్యాత్సంబన్ధార్థే । సర్వస్మా ద్యుష్మదస్మదాత్మభ్యః ।
ద్వితివర్ణకః. (ఆం. చిం. హలం. ౧౦ కా. అహో.
నన్నయా ర౦౨-ర౦3 పు.)

అసం I విషయము. ఏకత్వేచ బహుత్వేచ । సంబన్ధే దివి వర్ణకా. (విక్ర. అజం. 3౬ కారి. అహో. 3౧౦ పు.)
క్వచిత్ప్రత్యయయోగేచ । తథాత్వ మభిధీయతే.
(విక్ర. సంధి. ౨౫ కా. అహో. ౧౮౯ పు.)

కల్పతరువు. అసం I విష:—సంబన్ధార్థే = శేషషష్ఠ్యర్థమున, సర్వస్మాత్ = ప్రాతిపదికము లన్నిటికంటెను బరముగ (దివి ప్రత్యయములనుబట్టి యమహత్త్వ మిందనున్నర్థము వ్యక్తమగుచున్నది.) దిఃస్యాత్ = దిప్రత్యయమగును, యుష్మదస్మదాత్మభ్యః = నీ - నా - తా మన శబ్దములకంటెఁ బరముగ, ద్వితివర్ణకః = 'మ' అను

ప్రత్యయమగును. అధర్వణుఁడు సవరించుచున్నాఁడు:—ఏకత్వేచ బహుత్వేచ = సంబంధివస్తువుల యేకత్వమునందును బహుత్వమునందును, సంబన్ధే = సంబంధార్థమున, ది వి వర్ణకౌ='ది-వి' అను ప్రత్యయములు వరుసగ నగును. సంబంధివస్తువుల యేకత్వమున 'ది' ప్రత్యయమును బహుత్వమున 'వి' ప్రత్యయమును నగును. సంబంధివస్తువులమహత్తులై యున్నపుడే యీ ప్రత్యయము లగునని యొఱుంగునది. యుష్మదస్మదాత్మశబ్దములకు నుభయార్థమునకును బరముగ సంబంధివస్తుబహుత్వమునఁ బ్రత్యయవిధానము లేకని విశేదపఱుచుట కధర్వణుఁడు 'దు'సర్వకమును విడిచి 'ది'వర్ణకమును మాత్ర మనువదించెనని యొఱుంగునది.

క్వచిదిత్యాది:—క్వచిత్ = క్వాచిత్కముగ, ప్రత్యయయోగేచ ప్రాతిపదికము (ది-వి) ప్రత్యయములతోఁ గూడునపుడును, తథాత్వమ్ = షష్ఠీ ద్వితీయాతుల్యాకారముతో నిల్చుట, అభిధీయతే=చెప్పఁబడుచున్నది. "షష్ఠీ భవేద్ద్వితీయాతుల్యా తత్పురుషసంస్థితా నామ్నా"మ్మనుసూత్రమునుండి పయియర్థము లభించును 'నీ-నా-తా'మశబ్దములచోటి షష్ఠీ ద్వితీయాకారమునందదు.(౨౭౦విష.) ఉదా:—రామునియొక్క = రామునిన్+ది = రామునిది (గుణము) 'ద్రుతస్య సర్వత్ర లుక్ సమానేషు' అనుచొప్పున నంతటను ద్వితీయాకారము తుదిని నిల్చిన తిజ్ముధ్యశాస్త్ర సిద్ధమగు ద్రుతము లోపించును. రాములయొక్క = రాములన్+ది = రాములది (శక్తి) రామునియొక్క = రామునిన్+వి = రామునివి (గుణములు) రాముల యొక్క = రాములన్+వి = రాములవి (అవతారములు). "దా।నిది కలరూపు" (ఆది. ౪ ఆ. 30.) అనుచో దానియొక్క+కలరూపు = దానిన్+ది+కలరూపు = దానిది కలరూపు" అని రూపసిద్ధి నెఱుంగునది. 'ది-వి-దు' అనునవి సంబంధార్థక ప్రత్యయము లనుటచేత షష్ఠ్యంతములవలెనె యీ ప్రత్యయములతోఁగూడిన శబ్దములు వ్యస్తములని గ్రహింపవలెను. ఇవి వ్యస్తములనుటను "శబ్దేభ్యో యుష్మదాదిభ్య। స్సకూసోఽపి గురు ర్భవే" త్తనుకారికయు విశేదపఱుపఁగలదు. (చూ. ౨౭౧-౨౭౧ I విష.) నాయొక్క=నా+దు=నాదు.(గుణము)ఇచటి'యొక్క' స్థానమున 'దు' ప్రత్యయము నిల్చెను. ద్వితీయాకారము (నన్నున్) రాలేదు. (౨౭౦ విష.) ఇట్లె "మాదు (గుణము) నీదు (గుణము) మీదు (గుణము)తనదు (గుణము) తమదు (గుణము) మనదు(గుణము)"అపరూపములు సిద్ధించును. 'నాదుగుణములు' అనురీతి ప్రయోగములు భట్టారకునిమతమున సాధువులు కావు, ప్రయోగములు:—చ.....దా।నిది కలరూ పెఱుంగ నవనీపతి..... (ఆది. ౪ ఆ. 30.) (దానియొక్క = దానిన్+ది = దానిది = ఆశీకుంతలది (కలరూపు) సీ.....వా-

వ థమ్మిల్లభారావకలితదివ్యామోదనవపుష్పదామములయు । వారివ.....నిశ్వా
సములయు । వారివ.....ధూపములయు.....(ఆది. 3 ఆ. ౧౫౬.)
(వారియొక్క = వారిన్+ని+అ = వారిన.) (పుష్పదామములు.) మథ్యాహ్నరము.
ద్వాదశమాసిక .....। నీదు మనోరథ మెట్లు సలుపంగనేర్చు.....(ఆది.
౪ ఆ. ౧33.) నీ.....ఆ-వె.....నెమ్మి నడపెఁ దనదు నేర్పు పేర్మి. (ఆది.
3 ఆ. ౧౧౦.) క..... ...తనదుకీర్తి వెలుంగన్. (ఆది. ౫ ఆ. 32.) చ. సదయము
నీషఁ బంచశ్శిఖసంయమిమోహముఁ దెల్పె నంటి నీ। హృదయము నాదు చొచ్చుటకు
నెంతయు రోసితి..... ...(శాంతి. ౬ ఆ. ౩౦౭.) శేషషష్ఠి విశేష్యముతోనె
యన్వయించునుగాన 'నీదు మనోరథము' మున్నగుచోట్ల 'మనోరథము'మున్నగునవి
నిల్పినవి. కావున నవి(నాదుమనోరథము-మొ)షష్ఠీసమానములని భ్రమింపరాదు.క...
జనంబులదయిన.....(సభా. ౨ అ. 2౧.) మున్నగుస్థలములందువలెనే నీ.....
ఆ-వె. తనదైన దివ్యదీప్తి. (అర. ౧ ఆ. 3౮౮.) మున్నగుస్థలములందును 'తనది+ఐన'
అనియే పదచ్ఛేదము చేయవలెను. 'తనదు' అని ఛేదము చేయరాదు. 'తనదు' =
(తనయొక్క) అనునది విశేష్యముతో నన్వయించునేకాని 'అయిన' మొదలగు
ధాతుజనితవిశేషణములతో నన్వయింపదు. తనయొక్కయయిన 'దివ్యదీప్తి' అనురీతి
ప్రయోగములసంభవమగులగదా. చ. అనుపమశౌర్య నీదుసముద్యగ్రగుణంబులు...
(ఆర. ౧ ఆ. 3౬౨) అను నన్నయపద్యమునందలి 'నీదు సముద్యగ్రగుణంబులు'
అనుచో 'నీదుసముద్యగ్రగుణావళి' అని తాళపత్రప్రతులలోఁ గన్పట్టుచున్నది.
అదియొ నన్నయప్రయుక్తపాఠమనఁ దగును. అది - అవిశేష్యబహువచనాంతపదమై
ది-వి-ప్రత్యయములనియుఁ బ్రాచీనకాలమందుఁ దెలుఁగున సైతము ముండెడిదని
యూహింపఁదగిన "అదు" (= అది) అనుదాని సంక్షేపరూపమె 'దు' ప్రత్యయ
మనియు శబ్దతత్త్వశాస్త్రపద్ధతిని నెన్నఁగను. నన్నయప్రయోగములలో నీపద్ధతికి
విరుద్ధములగు బలమయిన ప్రయోగములు కానరాలేదుగాని తిక్కయజ్వప్రయోగ
ములలో 'దు' ప్రత్యయము విషయమున వైరుద్ధ్యము కన్పట్టుచున్నది. "అదు-అవు"
(అది-అవి) అనురూపములు తెల్గునఁ గన్పట్టమిం జేసి యట్టివాని యర్థస్ఫూర్తి తెలుఁ
గునఁ గల్గకపోవచ్చును. సంబంధిపదంబు మహాద్వాచియగునపుడును బహువచనాంతమై
యున్నపుడును 'దు' ప్రత్యయమువచ్చుట కవిబ్రహ్మగారిప్రయోగములలోఁ జూపట్టు
చున్నది. క. పాండవులవలని కీడొ । కొండును లే దధిప నీదు కొడుకులు
ధరణి.....(స్త్రీ. ౧ ఆ. ౮3.) ఆ-వె. కోరియిచ్చెఁ దనదుకూఁతుల మువ్వుర.
(నిర్వ. ౨ ఆ. ౮౨.) తే-గీ.....నీదుగర్భమున వాఁడు.....(ఆది. ౪

ఆ. ౬౨.) అను నన్నయప్రయోగమునందలి 'నీదు' అనునది 'గర్భము' అనుదానితో నన్వయించుచున్నది. గాని 'వాఁడు' శబ్దముతో నన్వయింపలేదు గాన విరోధము లేదు. తర్వాతికవులు సోమయాజి ననుసరించిరి. ద్విపద. తమతమవీథులఁ దమదు లోఁగిళ్ళ. (రంగనా. రా. యుద్ధ. ౬౦౭ ప.) తే-గీ. తమదు పంచమములు తృతీయ ములు నగుచు. (అప్పక. 3 ఆ. 3౨౭ ప.) తే-గీ. అట్టిపని నీదుచే నేలయగు।... (స్త్రీ. ౧ ఆ. ౧౩౭.) అనుపాఠము సరికాదు. దీనిటిప్పణములో "అట్టిపని యేల నీచెత నగు" అనుపాఠాంతరము వావిళ్ళవారిముద్రణమునఁ జూపఁబడెను. అచ్చె తాళపత్రమాతృకలో నున్నది. కాన నదియొ కవిప్రయుక్తపాఠము కానోపును. అహోబలపతి యీసందర్భమునఁ బొరవడెను. "ప్రాతిపదికమాత్రా దస్యవిధిః" అనుట సరికాదు. (అహో. ౪౦3 పు.) తానే యీవ్యాఖ్యలోనే 'తనదుకీర్తి' అని యుదాహరించెను. ద్విపద. మద్భక్తదేహంబు మాదుదేహంబు. (బసవ. ౪ ఆ. ౧౧౨ ప.) బాలవ్యాకర్త యీవిషయములను సంగ్రహింపలేదు.

శేషషష్ఠీకి యొక్కయు నగు. ౧౫.

బాలవ్యా. ఇచట శేషం బనఁగా సంబంధంబు. రామునియొక్క
౨౫౧ II విష. గుణములు. నాయొక్క మిత్రుఁడు. వానియొక్క
తమ్ముఁడు. కువర్ణకంబును గొన్నియెడల సంబంధంబు
నందగు. నాకుం దమ్ముఁడు. మీకు నెచ్చెలి.

సంజీవని. ౨౫౧ II విష:—రామునియొక్కగుణము లనఁగా రాముని సంబంధమైనగుణములని సూరిగారియాశయము. వ్యవస్థితుండు 'యొక్క' శబ్ద ప్రయోగము ప్రాచీనవైయాకరణకవీంద్రసమ్మతము కాదని కల్పతరువున విపులముగా వివరింపఁబడెను. అట్లయినను "తథాపి తస్య (యొక్కస్య) ప్రయోగ ఇష్టవేవ, కథా ముధ్యే తత్ప్రాచేన ప్రయోగస్య జ్ఞాపితత్వాత్ ....." (అహో. ౨౭౪ పుట.) అను నహోబలపతివాక్యములచొప్పున నాధునికులవాడుక ననురోధించి వ్యవస్థితలో యొక్కశబ్దము నుదాహరించిరి. యొక్కస్థలమున "కికు-ల" ప్రయోగము కల్పతరువునఁ జూపఁబడెను. నాకుందమ్ముఁడు = నాయొక్క తమ్ముఁడు - నీకు నెచ్చెలి = నీయొక్క నెచ్చెలి.

సర్వవిభక్తిః సంస్కృతతుల్యా. (ఆం. చిం. ౧౫ కా. అహో. ౪౨3 పు.)

యతశ్చ నిర్ధారణమ్. (పా-3-రగ) జాతిగుణక్రియా
నన్నయా. సంజ్ఞాభిః సముదాయాదేకదేశస్య పృథక్కరణం నిర్ధా
థర్వణీయము. రణం యత స్తతః షష్ఠీసప్తమ్యౌ స్తః. నృణాం నృషు
తృతీ విషయము. వా ద్విజః శ్రేష్ఠః. గవాం గోషు వా కృష్ణా బహూ
నీరా. గచ్ఛతాం గచ్ఛత్సు వా థావన్ శీఘ్రః.
ఛాత్రాణాం ఛాత్రేషు వా మైత్రః పటుః. (సీ. కౌ.
౬౩౮ సూ.) (విస్తర. I) లోపల నిర్ధారణోద్భవా
షష్ఠీ. (ఆం. చిం. అజం. ౮కారి. అహో. ౩౭౮ పు.)

కల్పతరు. తృతీ విష:—సర్వవిభక్తి రిత్యాదికారిక ౩౭౮ విషయమున వ్యాఖ్యాతమయ్యెను. పాణినీయాదిసూత్రములను మూలముగాఁ గొనుట కిదియె మూలము. సముదాయాత్ = ఒకసమూహమునుండి, ఏకదేశస్య = ఆసముదాయము లోని యొకభాగమునకు, జాతిగుణక్రియాసంజ్ఞాభిః = జాతిగుణక్రియాసంజ్ఞలలో దేనిచేతనయినను, పృథక్కరణమ్ = వేఱుచేయుట, నిర్ధారణమ్ = నిర్ధారణ మని పించికొనును, అట్టి నిర్ధారణము, యతః = దేనినుండి కల్గునో, తతః = దానికంటెఁ బరముగ, షష్ఠీసప్తమ్యౌ = షష్ఠీసప్తములు, స్తః = అగుచున్నవి. జాతిచేఁ:—నృణాం నృషు వా ద్విజః శ్రేష్ఠః = మనుష్యులలోపల (లేదా) మనుష్యులందు ద్విజుఁడు శ్రేష్ఠుఁడు.గుణముచేఁ:—గవాం గోషు వా కృష్ణా బహూనీరా=గోవులలోపల(లేదా) గోవులందు నల్లనిగో వధికక్షీరములు గలది. క్రియలచేఁ:—గచ్ఛతాం గచ్ఛత్సు వా

విస్తర I తృతీ విష:—"ఈసందర్భమున సిద్ధాంతకౌముదిని గలయుదాహరణములనెల్ల మక్కీకి మక్కీగా నాంధ్రీకరించిన సూరి 'నృణాం నృషు వా బ్రాహ్మణః శ్రేష్ఠః' అను నుదాహరణమునుమాత్ర మట్లుచేయక 'మనుష్యుల లోపల క్షత్రియుండు శూరుండు' అనిక్రొత్తదానిని సృజించుటంజేసి యీతఁడు బ్రాహ్మణద్వేషియగుట స్పష్టమని యండ్రు" (బా. సా. పే. ౨౦౬ పు.) అనునభిప్రాయము సరికాదు. ఇంతమాత్రమున బ్రాహ్మణద్వేషియనుట న్యాయముకాదు. మనుష్యులలో బ్రాహ్మణులె యుత్తములను ప్రాచీనాభిప్రాయమునందు వైమత్య ముండిన నుండవచ్చును. "నరాణాం నరేషు నరేభ్యః క్షత్రియ శూరతమః. గవాంగోషు గోభ్యో వా కృష్ణా గౌః క్షీరిణీ. అధ్వగానా మధ్వగేషు అధ్వగేభ్యో వా థావన్తః శీఘ్రతమాః....." (ముగ్ధ. ౩౧౩ సూ. శ్రీరాతర్క-వాగీశవ్యాఖ్య.) అనురీతి నుదాహరించుటయుఁ బ్రసిద్ధమేకదా. మఱియు ద్విజుఁడనఁగా బ్రాహ్మణుఁడు మాత్రమే యనరాదుగదా.

థావన్ శీఘ్రః = పోవుచున్న వారిలోపల (లేదా) పోవుచున్న వారిలోనుండు పరుగిడు వాడు శీఘ్రుగామి. సంజ్ఞాచేః—ఛాత్రాణాం ఛాత్రేషు వా మైత్రః పటుః = శిష్యుల లోపల (లేదా) శిష్యులందు మైత్రుడు పటువాడు బలమైనవాడు. నిర్ధార్యమాణ వస్తువుపయిత మవధిభూతవస్తువులలోనిదే యగుచుండఁగా నిర్ధార్యమాణవస్తువు నందలి విశేషధర్మమునుబట్టి వేఱుచేయుట ప్రకృతసూత్రమునందలి నిర్ధారణమునకు లక్షణము. ఇట్టి నిర్ధారణమున నవధిభూతవస్తువాచకమునకుఁ బరముగా షష్ఠీ సప్తములలో నొకవిభక్తి నిల్చును. నిర్ధార్యమాణవస్తు వవధిభూతవస్తువులలో నంతర్భూతముకాక వానికంటెఁ గేవలము భిన్నమై యొయ్యనుండునప్పటి నిర్ధారణము ఇతర విషయములోనిది. అవధివస్తు నిర్ధార్యమాణవస్తువులలో నిర్ధార్యమాణ వస్తువు నాధిక్యముగాని హైన్యముగాని పై రెండుస్థలములందును నిర్ధారితమగును. కాన నధికాదిశబ్దప్రయోగ మున్నను నీద్వివిధనిర్ధారణస్థలములంచును ఇతర విష మునకుఁ బ్రసక్తి కలుగదు. "జాతిగుణక్రియాణా మన్యత్వే ణాపకర్షేణ వా సజా తీయా త్పృథక్కరణం నిర్ధారః. యథా మనుష్యాణాం బ్రాహ్మణః శ్రేష్ఠః. మనుష్యాణాం చణ్డాలో హీనః" (ముగ్ధ. 30౭ సూ. దుర్గాదాసవ్యాఖ్య.)

లోపలేత్యాదిః—నిర్ధారణోద్భవా = యతశ్చ నిర్ధారణమ్మను పాణినీయ సూత్రముచొప్పునఁ గల్గు, షష్ఠీ = షష్ఠీవిభక్తి, లోపల = లోపలవిభక్తి ప్రత్యయ వాచ్యమగును. ఇందలి షష్ఠి యనునది సప్తమికిని నుపలక్షణము. 'లోపలన్-లోనన్' అనుశబ్దములు సమీత మాపవిభక్తికములగు 'లోపల - లోను' శబ్దముల సప్త మ్యంతరూపములె. ఉ..... ..కాలకేయులు బయల్వడి తోఁచి దానిలోపలన్. (ఆర. 3 ఆ. 3౯.) అట్లైనను నిర్ధారణమునందలి సంస్కృతవ్యాకరణోక్తషష్ఠిని సంగ్రహించుటకై చింతామణికర్త 'లోపలన్' అనుశబ్దమును నిర్ధారణషష్ఠీప్రత్యయ ముగా నుపదేశించినవాఁడయ్యెను. కావున 'లోపలన్' అనుదానిచరిత్రమునుబట్టి యీనిర్ధారణమున సంస్కృతవ్యాకరణోక్తరీతిని సప్తమియు వచ్చుననుట యుక్త ప్రాయమె యగుచున్నది. ఇట్లు 'అందున్' అనెడి సప్తమీప్రత్యయమేకాక 'నన్' అనుసప్తమీప్రత్యయమును, సప్తమ్యర్థకములగు ద్వితీయాప్రత్యయములును (బా. కార. ౨౨ సూ.) నీనిర్ధారణమున రావచ్చును. ఏకత్వార్థకమగు 'నన్' ప్రత్యయ మీనిర్ధారణమున నెట్లు సంభవించునని శంకింపరాదు. నన్ప్రత్యయాంశసమూహా ర్థకశబ్దము లీవిషయమునఁ బ్రయుక్తము లయియున్నవి. (విస్తర. II) ప్రయోగ

విస్తర. II ౪౫౭ విషఁ:—"అందులవా రనునట్టి ప్రాచీనరూపములందువలెనే లోపుశబ్దముపై 'ఉల' చేరి పలుకుబడిలో నుకార మకారమై వికృతినంది ప్రత్య

ములు:—సీ.....ఆ-వె. పూజనీయులైన పురుషులలోపల । నెవ్వఁ డయ్యెఁ గృష్ణుఁడు. (సభా. ౨ ఆ. ౧౧.) పూజనీయులగు పురుషులలోపలఁ గృష్ణుఁ డెవ్వడును గాఁడనఁగా నవ్వూజ్యుఁడని భావము. సీ. జ్యోతిష్ములందు వర్యుఁడు రవి భూతంబు, లం దగ్ని వరుఁడు విద్యలఁ బ్రధాన । సావిత్రి చేవతాసమితిఁ బ్రజాపతి, ఘనుఁడు వేదముల ముఖ్యంబు ప్రణవ । మనిలచయస్థునఁ బ్రాణ మగ్ర్యము ఛంద, ములను గాయత్రి యగ్గలము పశువు । లను మేటియజ ముఖులచతుష్పదములను, ధేనువు మిక్కిలి మానవులను. తే॥ గీ. బ్రాహ్మణుండు వరిష్ఠుండు పతులందు । శ్లేష్ఠ మధికంబు యజ్ఞవిధానముల హాం । తంబు పెద్ద యుగములఁ గృతంబు మేలు । ధాతు వర్గములోన నుత్తమము పసిఁడి. (అశ్వ. ౨ ఆ. ౧౬౧.) సీ. యవలోషధులలోన నన్నంబు భక్ష్యభో,జ్యములందు జలము వేయములలోన । నమరాచలము పర్వత ములలోఁ బ్లక్షంబు, దరువులలోన నూర్థ్వంబు దిశల । జాహ్నవి నదులందు సాగరంబు సరస్సులందు గృహస్థత్వ మూశ్రమముల । నెక్కు డరయ నెక్కు డేను బ్రజాపతు లం దచింత్యాత్మకుం డైనయట్టి. తే-గీ. విష్ణుఁ డెక్కుడు నాకంబె విసుఁడు లెలియ । నీశ్వరుఁడు దేవతావళినెల్ల నెక్కు । డతఁడు నా నేననఁగ విష్ణుఁ డనఁగ వస్తు । వొకఁడు మూర్తిత్రయంబున నుల్లసిల్లు. (అశ్వ. ౨ ఆ. ౧౬౨.) వీనిలో మొదటి పద్యమున "పశువులను మేటి యజము, చతుష్పదములను ధేనువు మిక్కిలి, మానవులను బ్రాహ్మణుండు వరిష్ఠుండు" అను స్థలముల నజడస్తమిచోట ద్వితీయలక్షణవిరుద్ధమనుకొని కావలయును (ఇతరత్రచ ద్వితీయా తస్యాఃప్రథమాచ జడపతానాం స్యాత్. ఆం. చిం.) ముద్రాపకులు కుషష్ఠిని నిల్పిరి. "పశువులకు మేటి యజ ముఖుల చతుష్పదములకు ధేనువు మిక్కిలి మానవులకు। బ్రాహ్మణుండు వరిష్ఠుండు." (వావిళ్ళ. ముద్ర. అశ్వ. ౨ ఆ. ౧౬౧ పు.) అది సరికాదు. అజడవాచకస్తమిచోట సయితము ద్వితీయ మహాకవిసమ్మతము. (ప్రౌఢ. కార. ౧౮ సూ.) సీ..... గీ.....నలుగాలివాన గోవును.....మనుజుల విప్రుండు । సమధికత్వభాజనము లండ్రు. (శాంతి. ౧ ఆ. ౭౧.) ఆ వె. వ్రతజముఖులు పురుషులను దృష్టి బొందఁట । గలుగ దండ్రు కోవిదులు మునీంద్ర. (ఆను. ౨ ఆ ౧౭౫ ప్రాసస్థలము.(మఱియుఁ బై "పశువులను మేటి....." మున్నగుస్థలములు ప్రకృతమగు

యత్వమునందిన శబ్ద మిది యని తోఁచెడి" (బా. సా. వే. ౨౮౬ పు.) ఈ వ్రాత పొరపాటు. 'లోపు' శబ్ద మేకోశకుందును లేదు. అందులశబ్దమున 'ఉల' చేరె ననుట సరికాదు. అందుశబ్దము మిగాదివిభక్తులకు లట్టుగాఁగా "అందులకు" మున్నగునని సిద్ధించును. వెలుపల మున్నగువానిలోవలెనే 'లోపల' శబ్దము లోనిది 'పల' శబ్దము.

"యతశ్చ నిర్ధారణ"మ్మను నిర్ధారణమునకు లక్ష్యములగుటంజేసి యట్టిగొడల 'కు' షష్ఠి ప్రాచీనవైయాకరణకవీంద్రసంప్రదాయవిరుద్ధమునుగాఁ యున్నది. చ. పురుష విశేషవిత్తముఁడు భూజ్యాఁడు రాజులలోన సీయుధిష్ఠిరుఁడు (సభా. ౨ ఆ. ౧౨ ప.) సీ అప్సరో, గణములలో నగ్రగణ్యయైన । దాని మేనక.....(ఆది. ౪ ఆ. 3౫.) క. అమరవరులందుఁ బురుషో।త్తముఁ డెట్లు విశేషుఁ డట్ల ధరణిం గల తీ। ర్థములందుఁ బుష్కరత్రిత । యము గరము విశేష మధికఫలార్థప్రదమై. (ఆర. ౨ ఆ. ౨౮౨.) సీ. ఏపురయందును ద్రోవది ప్రీతితో, నొక్కొక్క నింటఁ దా నొక్కయేఁడు। క్రమమున నుండఁగ (ఆది. ౪ ఆ. ౧౧౫.) క. మాయం. దొక్కరు నభీష్టమతి వరియింపన్ । దోయజముఖఁ బ్రార్థింపుము. (ఆర. ౨ ఆ. ౪౫.)

నిర్ధారణషష్ఠికి లోపల వర్ణకంబగు. ౧౬.

జాతిగుణక్రియాసంజ్ఞలచేత సముదాయంబునుండి యేక
దేశంబునకుఁ బృథక్కరణంబు నిర్ధారణం బనంబడు.
ఎద్దానివలన నిర్ధారణంబగు నచ్చటి షష్ఠికి లోపల
బాలవ్యా. వర్ణకంబగునని యర్థము. మనుష్యులలోపల ఋత్రి
౨౫౨ I విషయము యుండు శూరుఁడు. గోవులలోపలఁ గపిల బహుక్షీర.
అధ్వగులలోపలం బాఱువాఁడు శీఘ్రగామి. ఛాత్రుల
లోపల మైత్రుండు సమర్థుండు. ఇట సప్తమియుఁ
గలదు. మనుష్యులయందు ఋత్రియుండు శూరుఁడు.
ఇత్యాదు లెఱుంగునది.

సంజీవని. ౨౫౨ I విష:—ఇందలివిషయమెల్ల సంస్కృతవ్యాకరణోక్తమె. కాన నిందలి నిర్ధారణాదులవివరణము కల్పతరువునఁ గనందగు. అధ్వగులు = బాట సారులు, పాఱువాఁడు = పరుగిడువాఁడు. ఈనిర్ధారణమున సప్తమివచ్చుట ప్రచురము.

సర్వవిభక్తిస్సంస్కృతతుల్యా. (ఆం. చిం. హాలం. ౯౫ కారి. అహో. ౪౨3 పుట.)
ఆధారోఽధికరణమ్. (౧-౪-౪౫.) కర్తృకర్మద్వారా తన్నిష్ఠ క్రియాయా ఆధారః కారక మధికరణసంజ్ఞం స్యాత్. (సి. కౌ. ౬3౨ సూ.)
సప్తమ్యధికరణేచ (౨-3-3౬.) అధికరణే సప్తమీ స్యాత్. ఔపశ్లేషికో, వైషయికో, ఽభివ్యాపక

శ్చేత్యాధార స్త్రిధా - కటే ఆస్తే - స్థాల్యాంపచతి.
మోక్షే ఇచ్ఛా అస్తి - సర్వస్మి న్నాత్మాస్తి.....
నన్నయా. నిమిత్తాత్కర్మయోగే (వార్తి. ంర్ద౦.) నిమిత్త
అ॥3 విషయము. మిహ ఫలమ్. యోగ స్సంయోగ స్సమవాయాత్మకః.
చర్మణి ద్వీపినం హన్తి । దన్తయో ర్హన్తి కుఞ్జరమ్ ।
కేశేషు చమరీం హన్తి । సీమ్ని పుష్కలకోహతః. ఇతి
భాష్యమ్. హేతౌ తృతీయాత్ర ప్రాప్తా. సీమా అణ్డ
కోశః - పుష్కలకో గన్ధమృగః" (సి. కౌ. ౬33 సూ.)
విషయ నిమిత్తాదిజా తథై వాన్యా. (ఆం. చిం. అజం.
ర కా. అహో. ౨౭౫ పుట.)
భావాదిజన్య జీవ్తుల్యాః । సుసా స్యా దత్ర సర్వదా ।
సత్యర్థజా స ప్తమీచ । వర్తమానార్థకాం గతా. (విక్ర.
అజం. ంర కారి. అహో. ౨౭౬ పు.)

కల్పతరు. అ॥3 విష:—సర్వవిభక్తిరిత్యాదికారిక ౨3౮ విషయమున వ్యాఖ్యాతమయ్యెను. పాణినీయాదిసూత్రములను మూలముగాఁ గొనుట కిదియె మూలము.

ఆధారఇత్యాది - ఆధారః = ఆధారము, అధికరణమ్ = అధికరణ మనిపించు కొనును. 'ఘటమందు జలమున్నది' మున్నగువ్యవహారములలో జలాదికమునకు ఘటాదిక మాధారము. జలాదిక మాధేయము. కర్తృకర్మములును క్రియ కాశ్రయ ములె. కానఁ గర్తృద్వారమునఁగాని కర్మద్వారమునఁగాని కర్తృకర్మములందుండు క్రియ కాధారమగునది కారకమగుచు నధికరణసంజ్ఞగల దగునని కర్తృకర్మద్వారే త్యాదివృత్తికిఁ దాత్పర్యము. ఇట్లు పరమ్పరగాఁ క్రియ కాధారమగునది యధికరణ సంజ్ఞగలదని యెఱుఁగునది.

అధికరణేచ = అధికరణమందు, సప్తమీ = సప్తమీవిభక్తి యగును. అధికరణ వాచకమునకుఁ బరముగా సప్తమీవిభక్తి యగునని యర్థము. ఆధారః = ఆశ్ర యము, ఔపశ్లేషికః = ఏకదేశసంబంధముగలది యనియు, వైషయికః = విషయతాస బంధమున గోచరించునదనియు, అభివ్యాపకః = సర్వావయవములందును వ్యాపిం చియుండునదనియు, త్రిధా = మూఁడువిధములుగలది. ఉదా:—ఔపశ్లేషిక:— కర్తృద్వారమునఁ క్రియ కాధారము:—కటే ఆస్తే = చాపయందున్నాఁడు. చాపయొక్క యేకదేశమున నున్నాఁడని యర్థము. కర్మద్వారమునఁ క్రియ కాధా

రము:—స్థాల్యాంపచతి = గిన్నెలో నేకదేశమున వండుచున్నాఁడని యర్థము. వైషయిక:—మోహో ఇచ్ఛాస్తి = మోహమం దిచ్ఛగలదు. కిర్తయగు నిచ్ఛకు మోహము గోచరమగుచున్నది. అభివ్యాపక:—సర్వస్మి న్నాత్మాస్తి = అంతటను నాత్మ గలదు. అన్నివస్తువులం దన్నియవయవములందును నాత్మ వ్యాపించి యున్న దని యర్థము.

"వస్తు తస్తు ఉప సమీపే శ్లేషః, సంబన్ధః, తత్కృత మౌపశ్లేషికమితి వ్యుత్పత్త్యా సామీపిక మేవాధారత్వ మౌపశ్లేషికమ్.....ఏవంచ కటే ఆస్తే .. ...ఇత్యాదౌ గౌణ మప్యధికరణం సప్తమ్యర్థఏవ" (సి. కౌ. ౬33 సూ. బాలమ. వ్యా.) "అభివ్యాపకఇతి - సకలావయవవ్యాప్తికృత ఆధారః." (సి. కౌ. ౬33 సూ. బాలమ. వ్యా.) వైషయికసప్తమి మిక్కిలి విస్తృతము. "గోవిన్దః కేళౌ కుశలః=కేళివిషయే పటురిత్యర్థః." (ముగ్ధ. 3౦౯ సూ. దుర్గా. వ్యా.) "ఆకాశే శబ్దో జాయతే - ధర్మే వేదాః ప్రమాణమ్ - తీర్థేవసతి-గురౌవసతి-ఇత్యాది. ఆకాశ శబ్దయో రవినాభావ స్సంబన్ధః - ధర్మ వేదయో ర్బోధ్యబోధకభావ స్సంబన్ధః తీర్థవాస యో రాశ్రయాశ్రయిభావ స్సంబన్ధః. గురుశిష్యయో రుపాస్యోపాసకభావ స్సంబన్ధః- ఇతి సర్వస్యాత్ర విషయతా." (ముగ్ధ. 3౦౯ సూ. శ్రీరామతర్క-వాగీశవ్యాఖ్య.) ఆకాశే శబ్దోజాయతే = ఆకాశమందు శబ్దము పుట్టును = శబ్ద మాకాశగోచరమని యర్థము. ధర్మే వేదాః ప్రమాణమ్ = ధర్మవిషయమున వేదములు ప్రమాణము. తీర్థే వసతి = తీర్థవిషయమున వసించుచున్నాఁడు. గురౌ వసతి = గురునేవావిషయ మున వసించుచున్నాఁడు. ఇట్లనేకస్థలములం దీవైషయికసప్తమి విలసిల్లుచుండును.

ఔపశ్లేషికాధారస్థలమున నాధారాధేయముల సంబంధము సంయోగ రూపముగాని సమవాయరూపముగాని కావలయును. ఘటమందు జలము సంయోగ సంబంధమున నుండును. శరీరమందు జీవుఁడు సమవాయసంబంధమున నుండును. ద్రవ్యద్రవ్యములసంబంధము సంయోగరూపము. అవయవావయవులకును, జాతి వ్యక్తులకును, గుణగుణులకును, క్రియాక్రియావంతములకును గలసంబంధము సమ వాయరూపము. "రూపే రూపత్వమస్తి-శరీరే చేష్టాస్తీత్యాదౌ సమవాయేన ఔపశ్లేషికమాధారత్వ మిత్యాది జ్ఞేయమ్." (సి. కౌ. ౬33 సూ. బాలమ. వ్యా.)

నిమిత్తాదిజేత్యాది:—"నిమిత్త మనఁగా ఫలము. ఫలమునకుఁ గర్మమందు సంయోగసంబంధమునఁగాని సమవాయసంబంధమునఁగాని వృత్తి యుండఁగా ఫలరూపహేతువాచకముకంటె బరముగా సప్తమి యగునని యర్థము. "కర్మ యోగే హేతువాచకాత్ శబ్దాత్ సప్తమీ వాచ్యేత్యర్థః." (సి. కౌ. ౬33 సూ.

బాలమ. వ్యా.) "నిమిత్తముతో నన్వయముగల క్రియయందు కర్మయగుదానితో సంబంధ మున్నప్పుడు నిమిత్తవాచకముకంటె సప్తమి యగును" (కౌముదీశరదా గమము. ఉ3ఉ సూ.) హేతుతృతీయప్రాప్తిపఁగా నిది వచింపఁబడెను. చర్మణి = చర్మనిమిత్తమున, ద్వీపినమ్ = పులిని, హన్తి = చంపుచున్నాఁడు. దన్తయోఃన్ = దంతములనిమిత్తమున, కుఞ్జరమ్ = ఏఁనుగును, హన్తి = చంపుచున్నాఁడు. కేశేషు = కేశములనిమిత్తమున, చమరీమ్ హన్తి = చమరీమృగమును జంపు చున్నాఁడు. సీమ్ని = అండకోశనిమిత్తమున, పుష్కలకః = గంధర్వమృగము (బూతుపిల్లి) హతః = చంపఁబడెను. పులినిజంపుట చర్మముకొఱకుఁగాన నిటఁ జర్మము నిమిత్త మనఁగాఁ గ్రియాఫలము. ద్వీపి కర్మము. ద్వీపిచర్మములకును నండ కోశగంధర్వమృగములకును సంబంధము సమవాయము. తక్కినవాని సంబంధము సంయోగము. 'చర్మమందు ద్వీపిని జంపెను' అనురీతి సంస్కృతానుసారప్రయోగ ములు తెనుఁగుకావ్యములందు లభింపలేదు.

విషయేత్యాదిః—విషయనిమిత్తాదిజా = వైషయికాద్యధికరణవాచకముల కును, 'నిమిత్తా త్కర్మయోగే' అనువార్తికముచొప్పున నిమిత్తవాచకమునకును బరముగావచ్చు, అన్యా = ఈనఱకు వివరించినవిభక్తులకంటె భిన్నమైనసప్తమియు, తథైవ = ఆసంస్కృతవ్యాకరణోక్తప్రకారముగనే తెల్లునందును నగును. ఉదాహరణమ్:—విషయాదిః—మోక్షమం దిచ్ఛగలదు. ఘటమందు జలమున్నది. అంతట నీశుఁడు గలఁడు. నిమిత్తాదిః—చర్మమందు పులినిజంపెను = జర్మము విషయముననఁ జంపెనని యర్థము.

ఇట్లు సప్తమివచ్చునని చెప్పుటచేత, 'అధికరణ - నన్ - అన్' అను సప్తమీ ప్రత్యయములును, లోపలన్ - లోనన్ - లోన్ మున్నగు సప్తమ్యర్థకశబ్దములును సప్తమ్యర్థకద్వితీయాప్రత్యయములును యథాసంభవముగ నగునని గ్రహింపనగును. అనఁగా సుదంతజడవాచకముల యేకవచనమున నవర్ణమును నౌపవిభక్తికములపై 'అన్' అనునదియు నిట్లు యథార్హముగఁ దక్కినవియు నగునని యెన్ననగును. (విస్తర. I)

విస్తర I అ॥3 విషఃఁ—అహోబలపండితుఁ డిచించామణిసూత్రమునకు వ్యాఖ్యచేయుటలో మిక్కిలి పొరపాటుపడెను. "విషయనిమిత్తాదయర్థా, అన్యా విభక్తిః, సప్తమీత్యర్థకః. తథైవ = తేన ప్రకారేణ ప్రథమాంతత్వలక్షణేన తిఙ్ఞ తీత్యర్థకః. ఆదిశబ్దేన సత్యర్థసప్తమీగ్రాహ్యా. తద్వ్యాఖ్యాయకంచ శాస్త్రం యస్యచ భావేన భావలక్షణమిత్యాది. ఇతరయోర్వ్యాఖ్యాయకంతు నిమిత్తా త్కర్మయోగే.

ప్రయోగములు:—ఔపశ్లేషికము—తే. గీ. ఎల్లయందును దా వసియించు మెల్ల । యదియుఁ దనయందు వసియించుట...(ఉద్యో. ౨ ఆ. 3౭౬.) ఇందు "ఎల్ల యదియుఁ దనయందు వసియించుట" అనునది యౌపశ్లేషికసప్తమీలక్ష్యము. విశ్వమెల్లయు వాసుదేవునిబొజ్జలో నేకదేశమునఁగదా వసించియుండును.

సప్తమ్యధికరణేచ. ఇత్యాదిశాస్త్రమ్.....భృత్యులవిషయము గౌరవమత్యంత చలంబు సత్య మవనీశులకున్. చర్మము నిమిత్తము ద్వీపిం జంపెన్ । వాలము నిమిత్తము చమరిం జంపెన్ ।.....భృత్యుఁ డాపులఁ బిదుకఁగ వచ్చెన్..... షష్ఠీచానాదరే - పుత్రుఁడు దుఃఖింప సన్న్యసించెన్ ఇత్యాది.....ప్రథమాన్తత్వంతు సర్వత్ర సమానమ్. విషయనిమిత్తశబ్దయోః ప్రయోగవైవాయం విధిః. అన్యత్ర మోహముసం దిచ్ఛగలదు. ఇత్యాదిరూపం భవత్యేవ."(అహో.౨౭౫-౨౭౬ పు.) అహోబలపండితుఁడు "ఆదిశబ్దేన సత్యర్థసప్తమీగ్రాహ్యా"అని వ్యాఖ్యచేసి, చింతామణిమం దొక్కనైషయికసప్తమిమాత్రమె సంగ్రహింపఁబడినట్లును నౌపశ్లేషికాభివ్యాపకాధారసప్తములు స్మరింపఁబడనట్లును వ్యాఖ్యచేయుట పొరపాటు. చింతామణిలోని యాదిశబ్దముచే సంగ్రహింపఁబడకుండుటచేత నేకదా యథర్వణుఁడు సత్యర్థసప్తమిని సంగ్రహింపవలసెను. మఱియు నాపైషయికసప్తమియందును 'నిమిత్తాత్కర్మయోగే' అనువార్తికముచొప్పున వచ్చుసప్తమియందును 'అంద్వాదిసప్తమీ ప్రత్యయములె యంతటను వచ్చుననిచెప్పక విషయనిమిత్తశబ్దప్రయోగమునఁ బ్రథమావిభక్తియే నిల్చుననుచు "తథైవ" అనుదానికి "ప్రథమాన్తత్వలక్షణేనైవ తిష్ఠతీత్యర్థః"అని వ్యాఖ్యచేయుటయు "భృత్యులవిషయము గౌరవమత్యంత చలంబు. చర్మమునిమిత్తము ద్వీపిని జంపెన్" ఇత్యాదిరీతి నుదాహరించుటయు మిక్కిలి ప్రమాదికములు. 'తథైవ' అనుచింతామణికి "ప్రథమాన్తత్వలక్షణేనైవ"అను నర్థమితని కెట్లు లభించెనో తెలియకున్నది. మఱియు విషయనిమిత్తశబ్దముల ప్రయోగమునందును సప్తమీస్థలములందు "విషయమున - నిమిత్తమున" అని ప్రయోగించుటె వైయాకరణసంప్రదాయము. కావున "భృత్యులవిషయమున గౌరవము, చర్మమునిమిత్తమున ద్వీపిని జంపెను" అనురీతినే యిట నుదాహరింప వలసియుండును. సంస్కృతమునందును "క్రీడావిషయే నిపుణః" (ముగ్ధ. దుర్గా. వ్యా.) అనియు 'చర్మణి ద్వీపినం హన్తి అనియు సప్తమ్యంతముల' నుదాహరించుటే సంప్రదాయముగాని ప్రథమాంతము నుదాహరించుట సమ్మతముకాదు. ఒకప్పుడు తెల్గున "అన్యస్యాఃక్వచిదపి వేచ్చాన్యా" అనుపద్ధతిని "భృత్యులవిషయము" అని ప్రథమాంతవ్యవహారముండుటచే నహోబలపతి యట్లు భ్రమించెనేమో? మఱియు

సీ. ద్రోవది ప్రీతితో, నొకొక్కఁ నింటఁ దా నొక్కయేఁడు। గ్రమమున నుండును గమలాక్షి యెవ్వరియింటఁ దానుండె నమ్యింటివలనఁ। బెఱవారు సనకుండ (ఆది. ౮ ఆ. ౧౧౫.) వ. ఇవ్వర్షాకాలంబు మాయందయుండి (ఆది. ౮ ఆ. ౧౮౦ వచ.) (మాయంద = మాస్థలమునంద) గీ. అతిథివై వచ్చి నీవు మాయంద కుడిచి (ఆర. 3 ఆ. 3౯౦.) క. పగవారియింటఁ గుడిచిన (ఉద్యో. 3 ఆ. ౨౫౪.) గీ. ఇండు మీయందుఁ గలవస్తు వెద్దియైన (సభా. ౧ ఆ. ౪3౯.) చ...రాజసూయమఖ

"నిమిత్తము - అర్థము - తెదర్థము" మున్నగునవి ప్రథమాంతములుగఁ బ్రయుక్త ములగునపు డవి 'కొఱకు' శబ్దార్థకములై తాదర్థ్యచతుర్థీవాచకములగునే కాని సప్తమ్యర్థకములుకావు. తే. గీ. వీను గుర్వర్థ మర్థినై మానవేశ !...(ఆది ౧ ఆ. ౯౫ ప.) మత్తకోకిలము. సీతదర్థమ కాఁగ దేవనిర్మితం బిది...(ఆది. ౩ ఆ. ౨౦౮) (౨౪౪ 1 విప.). సప్తమ్యర్థమున "అందున్"మున్నగు సప్తమ్యర్థక ప్రత్యయముతో నిట్టినిమిత్తాదిశబ్దములు ప్రయోగింపఁబడుట సంప్రదాయము. "నీవును గుర్వర్థంబు నందు ఋణవిముక్తుండ వైతివి." (ఆది. ౧ ఆ. ౧౩౧ గద్యము.). కవిజనమండన గాణపతవివరణకారాదు లీకవిశిరోభూషణమూర్ధమునె యనుసరించిరి. ఆంధ్ర భాషాచరిత్రకర్తగా రీ "విషయనిమిత్తాదిజా తత్రైవాన్యా" అను చింతామణిసూత్ర ము న వర్ణకవిధానార్థకమనిరి. "అన్యా" అనుపదము సప్తమీ ప్రత్యయమగు 'న' వర్ణకమును మాత్రము తెలియఁజేయునని తలంపవచ్చును.....అన్య ప్రత్యయము 'న' అనునది.....మహాద్వాచకపదములపై 'న' వర్ణక మెప్పుడు చేరు ననునదియే ప్రస్తుతసూత్రవిషయ మనుటకు సందేహము లేదు.....విషయమునన్ - నిమిత్త మునన్.....మొదలగు నవర్ణకయుతసప్తమ్యంతపదములతోఁ గలసియుండునని యీసూత్రమున సూత్రకారుఁడు వివరించియున్నాఁడు. నీకృతమునఁ (శాసితరి త్వయి) గౌరవాన్వయ మకిల్బిషకీర్తిఁ బ్రకాశితంబగున్ (ఆర. ౧ ఆ. ౫౧ ప.(మొ." (ఆం. భా. చ. ౧౬3౨ పుట.) ఇది విమర్శసహమై యుండలేదు. 'అన్యా' అనుదాని కన్యప్రత్యయమగు 'నవర్ణకమని' యర్థముఁట. 'విషయనిమిత్తాదిజా' అను దానికి విషయమునన్ - నిమిత్తమునన్ - కారణమునన్ మొదలగుపదములు లక్ష్యములఁట. మహాద్వాచకపదములపై 'న' వర్ణకము చేరునఁట. 'నీకృతమునన్' అను (భారతపద్యమందలి) పదము సప్తమీప్రత్యయాంతమఁట. ఔపశ్లేషికాదర్థాధికరణ సప్తమిని నన్నయాధిర్వాణులు స్మరింపనే లేదని యీసమన్వయమునఁ బర్యవసిత మగుచున్నది. నన్నయాధర్వాణులు నవర్ణకమును స్మరింపలేదని వీరియాశయము. అది సరికాదు. (చూడు. తృ3 II విషయము.)

మున్నతిఁ జేసినధన్య లింద్రునం । దునికియు (సభా. ౧ ఆ. ౮౯.) (ఇంద్రునుగుఁ - ఇంద్రుసన్నిధిని.)

వైషయికము:—చ. అనుపమకార్ముకాది వివిధాయుధ విద్యలయందుఁ గోవిదుం । డనఁగ...(ఆది. ౬ ఆ. ౯౬.) సీ. చామరవిభూషణాహార విహారశయ్యాసన భోగంబులందు విముఖ (ఆర. ౨ ఆ. ౨౬.) క. ఇం దీవరలోచన నీ । యందే నభినందితాత్మ నైనట్టులు నీ । నందనులయందుఁ బౌత్రుల । యందును నభిసంధ్య వగుము యని దీవించెన్. (ఆది. ౮ ఆ. ౬.) వచన. నీమందులు మంత్రంబులు నాయందుఁ బనిసేయవు (ఆది. ౨ ఆ. ౧౯౧.) వ. నీవును గుర్వ్యనుమనందఁ బ్రాణిముక్తుండ వైతివి (ఆది. ౧ ఆ. ౧౨౧.)

అభివ్యాపకము:—తే. గీ. ఎల్లయందును దా వసియించుట...(ఉద్యో. ౨ ఆ. 3౭౬.) వ. ఎక్కడఁ జూచినం దానయ్యె...(భీష్మ. ౨ ఆ. ౧32.)

నిమిత్తాదిసప్తమి:—చర్మం దేనుఁగును బులిని జంపెను. జన్మనిమిత్తమున బులినిజంపెను. మొ.

భావాదీత్యాది:—భావాదిజన్యజిప్ = "యస్యచ భావేన భావలక్షణమ్. (౭-3-37) యస్య క్రియయా క్రియాన్తరం లక్ష్యతే తతః సప్తమీస్యాత్ - గోషు దుహ్యమానాసుగతః..." (సి. కౌ. ౬3౪ సూ.) అనునది మొదలగుసూత్రముల చొప్పున వచ్చుసప్తమి ('జి. ఓన్. సుప్' అను సప్తమీప్రత్యయముల ప్రతిజ్ఞాహారము 'జిప్' అనునది.) సుసా = ప్రథమావిభక్తితో ('సు. ఔ. జస్' అను ప్రథమాప్రత్యయముల సమాహారము.) తుల్యః = సరియై, అత్ర = ఈ తెనుఁగుభాషయందు; సర్వదా = అంతటను బ్రయుక్తమగును. సత్యర్థ...గతా = ఇట్టిచో నీసత్యర్థజ సప్తమి వర్తమానార్థకమగును. ఇట్టియెడల భావలక్షణార్థక నుజ్యంతక్రియ యంతటను బ్రయుక్తమగును గాన దానిచే నచటి కర్తృకర్మము లభిహితము లగుటఁ జేసి యచటఁ బ్రాతిపదికార్థ ప్రథమయె కర్తృకర్మవాచకములకుఁ బరముగా వచ్చును. "భావార్థకాదియోగంబునం గర్తకుఁ బ్రథమయగు" అని సూరి సూత్రించెను. (బా. కా. 3౭ సూ.) గోషు దుహ్యమానాసు గతః దేవదత్తః = గోవులు పిదుకఁబడుచుండఁగా దేవదత్తుఁడు వెడలినాఁడు. ఇది కర్మవాచకమునకుఁ బరముగా సప్తమివచ్చినస్థలమున కుదాహరణము. కర్తృవాచకస్థలమునకు:— బ్రాహ్మణే ష్వధీయానేషు గతః = బ్రాహ్మణులు చదువుచుండఁగా వెడలినాఁడు. ఇట్టి యెడల సంస్కృతమునవచ్చు సప్తమి తెల్లునందలి ప్రథమకు సరియైయుండునని యథర్వణాశయము. సర్వదాయనుటచే నీసందర్భములోని సప్తము లన్నిటియెడలను

నిక్లె ప్రథమయె నిల్చునని విశదమగుచున్నది. "అర్థానాం కర్తృత్వే నర్థానా మకర్తృత్వే తద్వైపరీత్యేచ" సత్సు తరత్సు అసత్సు ఆసతే = సత్పురుషులు వెడలు చుండఁగా నసత్పురుషులు నిల్చుచున్నారు. (సి. కౌ. వా. ఒ3ర సూ.) షష్ఠీ చానాదరే (అ.3-3౮.) అనాదరాధిక్యే భావలక్షణే షష్ఠీసప్తమ్యౌస్తః. (పుత్రాదౌ) రుదతి రుదతోవా ప్రావ్రాజీత్ =రుదన్తం పుత్రాదిక మనాదృత్య సన్న్యస్తవానిత్యర్థః= పుత్రాదులు శోకించుచుండఁగా (వారి ననాదరించి) తండ్రి సన్న్యసించెను. అధికరణ సప్తమీస్థలములందును నిట్టిభావలక్షణనుజ్ఞాప్రయోగము సత్యర్థజసప్తమిమూల మున సంభవించునని సూత్రములోని సర్వదా శబ్దస్వారస్యమున నెన్నునది. "ఉదితే ఆదిత్యేజుహోతీత్యత్రతు సామీపిక మధికరణత్వం సప్తమ్యర్థః. ఉదితాదిత్యసమీప కాలే ఇత్యర్థః. ఆదిత్యోదయోత్తరసమీపకాల ఇతి పర్యవసన్నోర్థః." (సి. కౌ. ఒ3శ సూ. బాలమ. వ్యా.) 'ఉదితే ఆదిత్యే జుహోతి = ఆదిత్యుఁ డుదితుఁ డగు చుండఁగా హోమముచేయుచున్నాఁడు' అనుచోటి యధికరణసప్తమీస్థలమందును నీభావలక్షణను సప్తమ్యర్థక నుజ్ఞాంత ప్రయోగము గల్గెనని యెఱుంగునది. (విస్తర II.)

విస్తర. II అశ్వ 3 విమ:—వికృతివివేకటీకాకర్త యీయధర్వణకారికను దిద్ది యపాఠ్యమునుజేసెను. "భావాదిజన్యజీప్రుల్య । సుస్నాస్యాదత్ర సర్వదా ।..... టీక. అత్ర = ఈతెలుఁగునందు, సర్వదా = ఎల్లపుడు, సా = ప్రసిద్ధమైన, భావాది జన్యజీప్ = భావాదర్థమువలనఁ బుట్టిన, సప్తమీవిభక్తి, తుల్యసుఃసమానమైన ప్రథమైకవచనముగలది. స్యాత్...తా. విషయనిమిత్త సత్యర్థంబులఁబుట్టిన సప్తమీ విభక్తి ప్రథమాతుల్యం బగును. అందు సతిసప్తమి వర్తమానార్థమును బొందును. భృత్యులవిషయముగారవ । మత్యంతచలంబుసత్య మవసీళులనున్. చర్మనిమిత్తము దుప్పిం జంపెన్.....(విక్ర. అజం. ౧౮ కా.) చింతామణిలోని "విషయనిమిత్తాది జాతద్వైవాన్యా" అను సూత్రవ్యాఖ్యయగు నహోబలపండితీయమున నీయధర్వణ కారికయుండుటచే నట్టి కవిశిరోభూషణగ్రంథము సరిగా నర్థముచేసికొనక యీతఁ డీరీతి నపవ్యాఖ్యాచేసినవాఁ డయ్యెను. 'గోవులు పిదుకఁబడుచుండఁగా' అనుచోటి ప్రథమాబహువచనమునైనఁ జూచికొనక సుప్రత్యయమాత్ర మును నపార్థము గలపాఠమును బ్రజేపించుట మిక్కిలి వింతగా నున్నది. చింతామణి సూత్రముచే సిద్ధింపని భావలక్షణార్థసప్తమి నధర్వణుఁడు వివరించుచున్నాఁడని గ్రహింపక చింతామణ్యుదాహరణములుసయిత మీయధర్వణసూత్రమునకు లక్ష్యములని తలంచుట మిక్కిలి వింత.

ప్రయోగములు:—మ. కురువృద్ధుల్ గురువృద్ధబాంధవ్య లనేకుల్ సూచు చుండన్.....(సభా. ౨ ఆ. ౨౩౩.) మ. గురుభీష్మాదులు సూచుచుండ సభ మీకుం గీడు నాడట్లు.....(ఉద్యో. 3 ఆ. 3౬.)

"స్వామిశ్వరాధిపతి దాయాదసాక్షిప్రతిభూప్రసూతైశ్చ (అ 3-3౯) వైశ్య స్సప్తభి ర్యోగే షష్ఠీసప్తమ్యౌ స్తః. షష్ఠ్యా మేవ ప్రాప్తాయాం పాక్షిక సప్త మ్యర్థం వచనమ్. గవాంగోషు వా స్వామీ" (సి. కౌ. ౬౩౬.) ఇత్యాదిసూత్ర ముల లక్ష్యములందుఁ దెలుఁగున షష్ఠియె కన్పట్టుచున్నది. తెలుఁగున 'గోవులకు స్వామి' అనియె ప్రయోగింపఁబడుట సహజము. గోవులయొక్క-స్వామి. ఇట శేషషష్ఠి యని యెఱుంగునది.

అధికరణంబునకు సప్తమియగు. ౧౭.

బాలవ్యాకరణ అధికరణంబు నా నాధారంబు. ఔపశ్లేషికంబు - వైషయికం బభివ్యాపకంబని యాధారంబు త్రివిధంబు,
వివరణము ఘటమందు జలమున్నది. మోక్షమం దిచ్ఛగలదు.
అ౩౩ I విషయము. అన్నింటియం దీశ్వరుండు గలండు.

సంజీవని. అ౩౩ I విషయము:—చింతామణిచెప్పిన వివిధసప్తములలో నధి కరణార్థకసప్తమినిమాత్రము సూరి యిట్లు సంగ్రహించెను. ఔపశ్లేషికాదుల స్వరూ పము అ౩౩ విషయమున విస్తరించి వివరింపఁబడెను. ఔప:—ఘటమందు జల మున్నది. వైష:—మోక్షమం దిచ్ఛ గలదు. అభివ్యా:—అన్నింటియం దీశ్వ రుండు గలండు.

జేర్ష్యాస్యా తోఽపి ముద్వాన్తం । వినా వుప్రత్యయా
నన్నయా. న్వితమ్ । అమహాన్నామ జడగం । చోదన్తం చాన్యతో
అ౩౩ II విష. విధిః॥ (వికృతి. అజం. ౧౬ ౧౭ కారి. అహో.
౨౬౭.)

కల్పతరువు. అ౩౩ I విష:—ఈకారికలు ౧౩౭ విషయమున వ్యాఖ్యా తము లయ్యెను. అ౩౭-అ౩౩ విషయమునందును నీవిషయము కొంత ప్రసంగింపఁ బడినది.

బాలవ్యా. ఉకారాంతజడంబునకు 'న' వర్ణకంబగు. ౧౮.
అ౩౩ III విష ఘటంబున జలంబున్నది - దేవదత్తునకు మోక్షమున నిచ్ఛ గలదు.

సంజీవని. తొలి III విష:—నవర్ణకము సైతము సప్తమీప్రత్యయమై యగుటచేత నది పూర్వసూత్రముచొప్పున నధికరణార్థమున వచ్చునని వేఱె చెప్పనక్కఱలేదు. కాని 'అందు' వర్ణకమువచ్చుచోటులందెల్ల 'స'వర్ణకము రానేరదు. కావున 'స'వర్ణకము వచ్చుస్థలము లిందు నిరూపింపఁబడినవి.

నన్నయా. అన్యస్యాః క్వచి ద్భవే చ్చాన్యా (ఆం. చిం. హాలం, తొలి విషయము. ౧౫ కా. అహో. ౪౨ పు.)

కల్పతరు. తొలి విష:—బా. కా. ౧౯-౨౦ సూత్రములు కారకపరిచ్ఛేదములోని విశేషణముల విభక్తివచనప్రసంగమున నుండుట యుక్తమని తోఁచి వానిని బా. కా. ౨౬ సూత్రమునకుఁ బూర్వమున నిల్పి నెఁచి యిచటఁ గ్రమము తప్పించి యీ ౨౧ సూత్రపుమూలము నిల్పఁబడెనని యొఱుంగునది.

అన్యస్యాః = ఒకవిభక్తిచోట, అన్యా = మఱొకవిభక్తి, క్వచిత్ = ఒకానొకప్పుడు, భవేచ్చ = అగుటయుఁ గలదు. సంస్కృతవ్యాకరణసూత్రముల చొప్పున నొకవిభక్తి రావలసియుండఁగా నద్దానిచోట వేఱొకవిభక్తివచ్చుటయు నాంధ్రమహాకవిప్రయోగములందుఁ గన్పట్టుచున్నదని యర్థము. చింతామణికర్త సూరివలె సంస్కృతవ్యాకరణసిద్ధవిభక్తులకు భిన్నములగు విభక్తులు తెల్గునవచ్చుటఁ గలదని యాయావిభక్తులస్థలములను నిరూపింపలేదు గానఁ జింతామణిసూత్రమున కర్థముచేయుటలో సంస్కృతవ్యాకరణసిద్ధవిభక్తులచోట నితరవిభక్తులు తెల్గునవచ్చుటయుఁ గలదనుటయె యుక్తము. అట్టివానిఁ గొన్ని తానె (చింతామణికర్త) వివరించును. "ఇతరత్రచ ద్వితీయా। తస్యాః ప్రథమాచ జడపదానాం స్యాత్". మొ. "ఉపయోగమునం దాఖ్యాతకుఁ దోడవర్ణకంబగు" (బా. కార. ౭ సూ.) "చతుర్థికి మాఱుగ షష్ఠియె.....కానంబడియెడి" (బా. కా. ౮ సూ.) "ఉదంతజడంబు తృతీయకు నవర్ణకంబగు" (బా. కా. ౨౩ సూ.) మున్నగు సూరిచెప్పిన మార్పులెల్ల నీచింతామణిసూత్రమునకు లక్ష్యములు కానోపును. అవ్విభుండు పాల మేఁగెను. (వి. పు. ౭ ఆ. ప్రౌఢ. కార. ౧౩ సూ.) చ. చిరముగఁ బ్రహ్మకుం దపమునేసి (ఆది. ౨ ఆ. ౧౫౯.) మున్నగు బాలవ్యాకరణాసాధ్యవిభక్తులును దీనికి లక్ష్యములు కానోపును. ఇట్లె "క్వచి దన్యవిభక్త్యర్థే। ప్రథమాపి ప్రదృశ్యతే." (విక్ర. అజం. ౮౭ కా. అహో. ౩౬౫ పు.) అను వికృతివివేకకారికకు లక్ష్యములు వేఱయుండుటచేత నీక్రిందిప్రయోగములు ప్రకృతచింతామణిసూత్రమునకు లక్ష్యములనుటయె యుక్త మనఁదగును. చ...దు। ర్తులు.....తీర్థము

లాడనోపరు (ఆర. ౨ ఆ. ౨౮౬.) ఆ. వె. ఎట్లకు నన్ను నుంక నేసినశరములు। నెట్టకులాడి...వేదనఁగావించు (ఆర. ౧ ఆ. 3౧౪ ప.)

సంస్కృతవ్యాకరణాసాధ్యవిభక్తులును నీక్రిందిరీతిని దీనికి లక్ష్యములు కాఁదగును. "స్వాగతాపృత్తము. ఆగిరీంద్రసుత హర్షముతో నై । వాగమోదిత విధాయతితో సు । స్వాగతాభిమతవాక్యములం ద । భ్యాగతోచిత సపర్యలఁ దన్పెన్ (నన్ని. కు. ౭ ఆ. ౮3౬.) శా...వకాంగములు సోకుం బుష్కరాగ్రం బునం । దాటోపం బొనరించు...(నన్ని. కు. ౧ ఆ. ౧౦౦.) గీ ముప్పురముగూడ నీశిలీముఖమునందుఁ । దెగితిమి (భాస్కర. అయో. ౧౮౧ ప.)" (సూ. రా. ని. అందు శబ్దము.) ఈపద్యములందలి 'అందు' విభక్తికిఁ బైరీతిని వివక్షావశమునఁ బ్రయోగము నంగీకరింపక సూ. రా. నిఘంటుకర్తలు 'అంకు' శబ్దమునకుఁ దృతీయార్థమె కలదని వ్రాయుట సరికాదు. సంస్కృతమునందును నిట్లె వివక్షావశమునఁ గారకవిశేషములను ప్రయోగించుటఁ గలదు. "ఏవం వివక్షావశా దన్యత్ర వస్తుతో దానం తత్రాపి న - సమమ బ్రాహ్మణే దానం । ద్విగుణం బ్రాహ్మణబ్రువే । ఆఢీతే శతసాహస్ర । మనన్తం వేదపారగ. ఇతి మనుః." (ముగ్ధ. కార. ౨౯౪ సూ. వ్యాఖ్య.) "గృహే ప్రవిశతీత్యత్ర గృహస్య కర్మతయా ద్వితీయా ప్రాప్తే అధికరణస్య వివక్షయా సప్తమీ, వివక్షావశాద్ధి కారకాణి భవన్తీతి న్యాయాత్.....తపో వనేషు స్పృహయాళురేషా ఇతి రఘుః ఇత్యాదౌ సంప్రదానే అధికరణవివక్షా. ఇత్యాదయో మహాకవిప్రయోగాత్ వివక్షయా సమాధాతవ్యాః. స్థితేర్గతి శ్చిన్తనీయేతి న్యాయాత్. తేన స్వేచ్ఛయా—గ్రామే గచ్ఛతీత్యాది ప్రయోగోనకర్తవ్య ఇతి సాంప్రదాయికాః" (ముగ్ధ. దుర్గా. వ్యాఖ్య. 3౧౬ సూ.) ఇట్లె కవిప్రయుక్తములగు విభక్తులు వైవక్షికములని సమాధానము చేసికొనవలయును. మ. అభిజాతుండవు ధర్మశీలుఁడవు నీయం దైనసంబంధము (ఆది. ౮ ఆ. ౫౨.) సీ. కారవైశ్వర్యంబు గౌరవంబున సమ్మిత మయ్యె నీయంద పేర్మితోడ (సభా. ౨ ఆ. ౧౦౨.)

ఏకవాక్యమున నపునరుక్తముగఁ బ్రయుక్తమైన యొక్కపదమె రెండుచోట్ల నన్వయించునపు డందొకకారకమె రెండవదాని నడంచి నిల్చును. "ద్వయోస్యగ పత్ ప్రాప్తౌ, కర్తృకర్త్రధికరణంకరణం సంప్రదానకమ్!అపాదానంచ సందేహేపరం పూర్వేణ బాధ్యతే ఇతి వచనా ద్వ్యవస్థా. గంగాం గత్వా స్నాతి (గంగనుగూర్చి యేఁగి స్నానముచేయుచున్నాఁడు.) ఇత్యాదౌ అధికరణం బాధిత్వాకర్మప్రవృత్తమ్. గృహం ప్రవిశ్య నిస్సరతి (గృహమును బ్రవేశించి వెడలుచున్నాఁడు) ఇత్యత్ర

అపాదానం బాధిత్వా కర్మ ప్రవృత్తమ్. వర మాహరాయ కన్యాం దదాతి (వరు నాహ్వానించి కన్య నిచ్చుచున్నాఁడు).....ఇత్యత్ర సంప్రదానం బాధిత్వా కర్మ ప్రవృత్తమ్. అశ్వే స్థితో గచ్ఛతి (అశ్వమందుఁ గూర్చుండి పోవుచున్నాఁడు.) ఇత్యాదౌ కరణం బాధిత్వా అధికరణం ప్రవృత్తమ్. ఏవ మన్యద వ్యూహ్యమ్" (ముగ్ధ. కార. 3౧౬ సూ. దుర్గా. వ్యా.) పైవానిలో 'గంగనుగూర్చి యేఁగి గంగలో స్నానముచేయుచున్నాఁడు' మున్నగురీతిగల వాక్యములలో నధికరణము నడంచి కర్మకారకము నిల్చెనని యిట్లు గ్రహింపవలయును. సీ...సుందరి నీపతు లందుఁ బ్రీతిఁ । బతిభక్తి యొప్ప నపత్యంబుఁ బడయుము. (ఆది. ౮ ఆ. ౪.) ఇటఁ "బతులందుఁ బతిభక్తి యొప్పఁ బతులవలన నపత్యంబుఁ బడయుము" అనఁదగి యుండ నపాదానము నడంచి యధికరణము నిల్చినది. సీ...ఎద్ది చెప్పుఁ డిష్టంబు... (ఆది. ౮ ఆ. ౨౧.) ఎద్ది యిష్టంబు దానిని జెప్పు డని యుండవలసియుండఁగాఁ గర్మకారకము నడంచి కర్తృకారకము నిల్చినది. త్రిలింగలక్షణశేషకర్త యిట్టి యొడలఁ బైరీతిని గ్రహింపక విభక్తి విపరిణామాన్వయము నంగీకరించెను. "ఁగొన్నియొడల విభక్తి విపరిణామంబు గ్రాహ్యంబు ఉదా:—ఉ...ఈతనితో సాటి యనంగ మేలన...(నిర్వ. 3 ఆ.)...ఇక్కడఁ దృతీయకుఁ బంచమిగా మార్పు గలిగెనని తెలియవలయును. మొ." (ప్రౌఢ. కార. ౩౬ సూ.) "ఈతనితోసాటి; ఇతనికంటె మేలు" అనుచో నేకవాక్యప్రయోగమునఁ బంచమి నడంచి సహార్థతృతీయ నిల్చెననుట యుక్తము. ఉ...నీ । యేపున ఘోర్వ దేవతల కేనియు దైత్యుల కేని రాదు భా । స్మీపగజేసి గెల్వుము.....(శాంతి. ౨ ఆ. ౪౩౭.) 'వీపగ తెదిర్చిరేని వారిని గెల్వుము' అని యుండవలసియుండఁగా గర్మకారకము నడంచి కర్తృకారము నిల్చినది.

బాలవ్యాకరణ వివరణము. తిరు I విషయము.

ఒకానొకచో నొకవిభక్తికి మఱియొకవిభక్తియునగు.

౩౧. మైత్రుండు గృహామును వెడలెను. గృహము నుండి యని యర్థము. వాఁడు వాహనమును దిగెను. వాహనమునుండి యని యర్థము. వారు సుఖమున్నారు. సుఖముతో నని యర్థము. ఇత్యాదులెఱుంగునది.

సంజీవని. తిరు I విష:—"అన్యస్యాఃక్వచిద్భవే చ్చాన్యా" అను చింతామణిసూత్రమె దీనికి మూలమైనను సంస్కృతవ్యాకరణోక్తవిభక్తులను నాంధ్రమహాకవి ప్రయోగారూఢములగు సంస్కృతప్రసిద్ధవిభక్తినిలక్షణములగు విభక్తు

లను జాలవఱకు సూరి సూత్రించినవా డగుటంజేసి సూరిగారి యీసూత్రమున కర్థము చేయునపుడు సంస్కృతవ్యాకరణోక్తవిభక్తులకును సూరి సంగ్రహించిన విభక్తి విశేషములకును విలక్షణములగు విభక్తులు వచ్చుటయుఁ గలదని వ్యాఖ్య చేయవలసియుండును. 'మైత్రుండు గృహమును వెడలెను' అనుచో నపాదాన పంచమి రావలసియుండుననియు నట్టియెడల "ఉండి" శబ్దానుప్రయోగమును బంచమీవిభక్తి వలనకు ద్వితీయాదేశమును రాఁగా 'గృహమువలననుండి=గృహమునుండి' (బా. కా. ౯-౧౦-౧౧ సూ) అని యేర్పడుననియు నట్లగుటచే నిట 'గృహమువలన' అను పంచమీవిభక్తికి మాఱుగ నుండి శబ్దరహిత ద్వితీయయొ ప్రకృతసూత్రముచొప్పున వచ్చెననియు సూరిగారియాశయము. ఇట్లె వాహనమును దిగె ననుచోటను గ్రహింపవలయును. వాఁడు సుఖముతోనున్నాఁడని సహార్థ తృతీయ రావలసియుండఁగా నద్దానికి మాఱుగఁ బ్రథమవచ్చి ప్రకృతసూత్రమునకు లక్ష్యమగుచున్నదని యొఱుంగునది. సూరి 'కాలాధ్వములకుం బ్రాయికంబుగఁ బ్రథమయగు' (బా. కా. ౩౫.) అనిమాత్రము సూత్రించుటచేత దేశ (ప్రదేశ) వాచకముల సప్తమ్యర్థక ప్రథను సంగ్రహింపఁబడదయ్యె. అద్దానిని ప్రౌఢ వ్యాకర్త పూరించుటకై "ఒళ్ళొకచో జడంబు సప్తమికిం బ్రథమయుఁ గను (ప్రౌఢ. కా. ౩౦ సూ.) అని సూత్రించి తీర్థమాడి (తీర్థమందాడి = స్నానముచేసి) నెఱఁకులాడి (మర్మస్థానములందు గ్రుచ్చుకొని) పేరోలగముండి (పెద్దసభయందుండి) మున్నగువాని నుదాహరించెను. బా-గు-ప్రకర్త యట్టి కవిప్రయోగపద్యముల నెల్ల స్వీకరించి ప్రకృతసూత్రమునకు లక్ష్యములనుగా నుదాహరించెను.

సూరి పయిరీతిని వివరించెనేకాని "గృహమునుండి వెడలెను - వాహనమునుండి దిగెను" అనురీతి ప్రయోగములు మృగ్యములు. అపాదానపంచమ్యర్థమున వచ్చిన ద్వితీయకుఁ ('గృహమును వెడలెను' అనురీతిని) బ్రయోగములు గలవు. క...।కలి కరోఁటకవిషంబుఁ గ్రక్కుచు నొడలన్ వెలువడి (ఆర. ౩ ఆ. ౧౯౩.). 'సుఖముండె' అనుటకు "సుఖముండు మింక" (అది. ౭ అ. ౧౩౯ ప.) అనురీతి ప్రయోగములు గలవు.

సన్నయ. ఇతరత్ర చ ద్వితీయా (ఆం. చిం. అజం. ౧౫ కారి. ౩౫౫ విషయము. అహో. 3౩౦ పు.)

కల్పతరు. ౩౫౫ విష:—"అన్యస్యాఃక్వచి ద్భవేచ్చాన్యా" అను సూత్రపు స్థలములనె కొన్నిటిని వివరించుచున్నాఁడు. జడపదానామ్ = జడవాచకములకు, (ఉత్తరసూత్రమునుండి యనువృత్తివచ్చును.) ఇతరత్ర = ద్వితీయేతర తృతీయాదివి

భక్తులచోట, ద్వితీయా=ద్వితీయావిభక్తి, స్యాత్=అగును. ఇట్లితరవిభక్తు లన్నిటిచో టను ద్వితీయవచ్చునని చెప్పఁబడినను తృతీయాసప్తమీవిభక్తులచోట మాత్రమె ద్వితీయ నిల్చుటమహాకవిప్రయోగదృష్ట మగుచున్నది. అహోబలపండితుఁడు నిశ్లే యభిప్రాయపడెను. "ద్వితీయావిభక్తిః స్వవిషయవ్యతిరిక్తవిషయేఽపిస్యాత్ రాముఁడు హేతి నమరారుల నఱకెన్, రాముఁడయోధ్య నున్నవాఁడు. ఆద్యే (ఉదాహరణే)తృతీయాస్థానే "అమ్" (ద్వితీయ), ద్వితీయే(ఉదాహరణే)సప్తమీస్థాన ఇతి.వివేకఃపఱీ. హేతిచే నఱకెన్ ఇత్యాదికం రూపం సంస్కృతన్యాయే.నజడవిషయ ఏవాయమ్." (అహో. 3౨౦ పు.) (పంచమిచోట ద్వితీయ యరుదు. ఎఱ౭ I విష.) అందును బహువచనమునందే యంతటను ద్వితీయ నిల్చును. ఏకత్వమున నను దంతములకు మాత్రమె తృతీయాసప్తములచోట ద్వితీయనిల్చును. ఉదంతముల కన్ననో తృతీయాసప్తములచో 'నన్' అనునది యే నిల్చును. ఔపవిభక్తికములకు 'అన్' అనునది నిల్చును (బా. కా. ౧౮-౨౩ సూ. ఆచ్చి. 3౮ సూ. ఎఱ3 I విష. ఎఱ౬ విష. ౨౨౭-౨౩౩ విష.). (విస్తర. I) ఉదా:—వనములన్ = వనముల చేతన్ - వనములందున్. త్రాడులన్ = త్రాడులచేతన్ - త్రాడులందున్ - హేతు

విస్తర. I ఎఱఴ విష:—త్రిలింగలక్షణశేషకర్త యుదంతజడములకు సైతము కొన్నియెడలఁ దృతీయాసప్తములచోట ద్వితీయ యగునని వివరించెను. "ఒకానొకచో నేకవచనంబున నుకారంబుమీఁది ద్వితీయయుఁ దృతీయాంవిభక్త్యర్థక మయ్యెడునని తెలియవలయు. ఈయర్థమునకు 'ఇతరత్ర చ ద్వితీయా' అను స్థాననియమశూన్యవిధియు నవకాశ మిచ్చుచున్నది. ఉ:—ఎ. గీ. తండ్రి పనుపుఁ జేసి.....(ఆది. 3 ఆ. ౯౫.) సీ. దాశకన్యకేళి తప్పుఁజేసి (స్వా. ౨ ఆ. ౭౩.) మొ. ఇట్లనుటచే ఇవ్విధము నాననముల్ గలవార (నిర్వ ౪ ఆ. ౮౭.) అను నిట్టి ప్రయోగములును నిర్దుష్టము లగుచున్నవి" (ప్రౌఢ. కార. ౪ సూ.) ఇట్లె ఆ. వె. భీష్మపనుపుఁజేసి జేలవైతి. (సభా. ౨ ఆ. ౧౧.) అనిభట్టారకుఁడు స్థలాంతరమునందును బ్రయోగించెను. అరయ నరయ నీప్రయోగములందలి 'చేసి' శబ్దము 'దుర్గబలంబునంజేసి' (సభా. ౧ ఆ. ౧౭౬ గద్య) మున్నగుచోటులందువలెనె యన్వయశూన్యమై యనుప్రయుక్తమయ్యెననియు, 'పనుపునన్ - తప్పునన్ -' అను తృతీయలచోట 'పనుపున్ - తప్పున్' అను ద్వితీయ నిల్చుటచేత వానిపైనను ప్రయుక్తమయ్యెననియుఁ జెప్పుట న్యాయ్యమని తోఁచునుగాని 'ఁడు' దంతములపై మఱెచ్చటను దృతీయార్థమున నిట్లు ద్వితీయ నిల్చు ననుటను నిర్వహింపఁజాలు ప్రామాణికప్రయోగములు లేమిఁజేసియు నీప్రయోగములకు మార్గాంతరమున

లన్ = హేతులచేతన్ - హేతులందున్ హేతిన్ = హేతిచేన్ - హేతి యందున్. వనమునన్ = వనముచేతన్ - వనమునందున్. త్రాటన్ = త్రాటిచేతన్ - త్రాటియందున్. మొ. ఉదంతములు సహజముగా నుకారాంతశబ్దములు కావ చ్చును. లేదా "స్యా దమహతాం విభక్తౌ" "సర్వ త్రోదోతో ద్వ్య ర్థనతి మువత్" అను చింతామణిసూత్రములచొప్పున వచ్చునాగమ 'ము - వు' లం గూడుటచే నేర్పడు 'ఉ' కారాంతములును గానచ్చును. ఉదా:—చిగురునన్ - వనమునన్ - తరువునన్ - మొ. చకారముచే నీసూత్రము పాఠ్యకమని గ్రహింపవలెను. ఉ. లతన్ = లతచేతన్ - లతయందున్ - మొ. ఉదంతజడవాచకములయు నౌప విభక్తికజడవాచకములయు ద్వితీయాంతరూపములకుఁ దృతీయాప్తర్థములు కల్గనేరవు. ఉదా:—వనమున్ = వనమును, త్రాటిన్ = త్రాటిని. మొ 'వన మున్.' అనుదానికి 'వనముచేతన్ - వనముందున్' అనియు, 'త్రాటిన్' అనుదానికి "త్రాటిచేతన్ - త్రాటియందున్" అనియు నర్థములు లేవని యెఱుంగునది.

కొన్నియెడల బహుత్వమున నజడవాచకముల తృతీయాప్తములచోట సంయుతము ద్వితీయావిభక్తి నిల్చుట నన్నయేతరకవిప్రయోగదృష్ట మగుచున్నది. సీ...తే-గీ. అనిన నలుగాలి వాన గోవును నశేషశబ్దముల మంత్రమును లోహజాతిఁ గాంచ। నమును మనుజుల విప్రుండు సంధికర్త్వ। భాజనము లండ్రు వేదప్రపంచ విదులు. (శాంతి. ౧ ఆ. ౭౧.) 'మనుజులన్ = మనుష్యులయందు' అని తిక్కయజ్వ ప్రయోగించెను. స్థలాంతరములందును నిట్టి ప్రయోగములు గలవు. సీ...ఆ-వె. వనజముఖులు పురుషులను దృష్టిఁబొందుట। గలుగదండ్రు (ఆను. ౨ ఆ. ౧౭౫.) సీ...పశువు। లను మేటి యజ మఖులచతుష్పదములను। ధేనువు మిక్కిలి మాన వులను. తే గీ. బ్రాహ్మణుండు వరిష్ఠుండు పశులందు। శ్రేష్ఠనము.....(ఆశ్వ. ౨

సమాధానను చూపట్టుచుండుటంజేసియు నీత్రిలింగలక్షణశేషకర్తయాశయము నంగీకరించుట కవకాశము చాలకున్నది పై ప్రయోగము లీక్రిందిరీతిని సుసమాధేయములై యున్నవి. "తండ్రిపనుపున్ = తండ్రియాజ్ఞను, చేసి = నెఱవేర్చి" "దాశకన్యాకేళి తప్పఁజేసి = దాశకన్యాక్రీడ యనుతప్పిదము గావించి" "భీష్మ పనుపుఁజేసి = భీష్మునియాజ్ఞను జరపి" అని యిట్లచటిద్వితీయలు చేసి శబ్దముతో నన్వయించుచున్న ఎనుటలో ఱుతి కానరాదు. ఇట్లె "ఇవ్విధములొక్క+ఆననముల్ = ఇవ్విధమున్+ఆననముల్ = ఇవ్విధము లాననముల్ = ఈవిధముగల ముఖములు" అని శేషషష్ఠీసమాసముచే (౨౫౧ విప.) నిర్వచనోత్తర రామాయణపద్యమును నిర్బాధమగుచున్నది.

ఆ. ౧౬౧.) (ఇందు - పశువులకు - మున్నగురీతిని నుష్ఠానమున 'కు' వర్ణకము ముద్రణములందుఁ బ్రక్షిప్తములని యచటి ౧౬౧-౧౬౭ పద్యములలోని ప్రక్రమము విశదపఱుపఁబడినది.) మఱియు నచట "యతశ్చనిర్ధారణమ్" అను పాణినీయ సూత్రముచొప్పున వర్తిల్లు నిర్ధారణషష్ఠికి (తృతీ-౨౫౭ II విష.) 'కు' వర్ణకము వచ్చుట శాస్త్రవిరుద్ధము. (విస్తర. II) తృతీయాసప్తమ్యర్థక ద్వితీయకును, 'ఱు' దంతస్థలమున నవర్ణకమునకును బ్రయోగములు:—ఉ. ఆశ్రిత పోషణంబున ననంతవిలాసమునన్ మనీషి వి। ద్యాశ్రమ తత్త్వవిత్త్వమున దాన

విస్తర. II తృతీ విష:—కొన్నియెడల నజడంబు తృతీయాసప్తములకును బహుత్వంబున ద్వితీయ చూపట్టెడి. ఉదా:—తృతీయకు. ఎ-గీ..... । ఘనతర స్తన చక్రవాకముల నలరు । నంబను.....(హరి. ఉ. భా. ౭ ఆ.) సప్తమికి సీ...ఆ-వె. బలిమిఁ గొనినధనముఁ । బడివేలయొంకెలఁ । బెఱికిరాఁగ.....(సభా. ౧ ఆ. ౩౬౮.) మనుజుల విప్రుండు (భార. శాంతి. ౧ ఆ.) (ప్రౌఢ. కా. ౧౭ సూ.)

పయి యుదాహృతులలో మొదటి రెండును సరికావని యీక్రిందిరీతిని బేటి కావ్యాఖ్యాత వ్రాసెను "స్తనములందుఁ జక్రవాకత్వ మారోపిత మగుటంజేసి చక్రవాకనిష్ఠమగు నజడత్వమున కిటఁ బ్రసక్తి యంతగ లేమిని స్తనధర్మము ననుసరించి చక్రవాకములనుగూడ జడములుగఁ దలంపనగుం గాన నిది యంతగా సీవిధి కుదాహరణము గాఁజాలదేమో? యని తోఁచెడి. 'పెఱికిరాఁగ' అనుక్రియల కొంకెలు కర్తలైనట్లు స్పష్టపడుచున్నది గాన నిట నొంకెలనునది సప్తమ్యర్థక ద్వితీయగాక ప్రథమాబహువచనాంతమని యనవలెను. కాన నిదియు సీవిధికి సరియైన యుదాహృతి కాఁజాలదనియే తోఁచెడి.....శబ్దరత్నాకరమున నొంకెలనునది గర్తృకముగనే యుదాహృత మయ్యెను. చూ. శ. ర. పెఱుకుశబ్దము. (౫౧౬ పుట) ఇంక మిగిలినది మనుజుల విప్రుం డనునదే" (భా. సా. వే. కార. ౨౨సూ. వ్యాఖ్య.)"మనుజులవిప్రుండు" అను సోమయాజిప్రయోగము నంగీకరింపక తీరనపు డింకఁ దక్కినవాని నేవేవో యపమార్గముల నాశ్రయించి నిరాకరించుట వృథా ప్రయాసముగదా. ఇంక నట్టి నిరాకరణమును బ్రమాదభూయిష్ఠముగనే యున్నది. స్తనములందుఁ జక్రవాకత్వము నారోపించుటచేఁ జక్రవాకముల నజడములనుగా భావింపనగు ననుట కేవలము పొరపాటు. ఇట్లయిన నీక ముఖ చంద్రుఁ డనుచోఁ జంద్రుఁడును జడవాచకమె యగును గాన "ముఖచంద్రము" అనవలసినదేనా! ఆరోపితవస్తుధర్మావభాసమె యారోపణఫలమగుచుండ నద్దాని యందు విషయధర్మము లెట్లు భాసిల్లును?

గుణాభిరతిన్ సమస్త వ । ర్ణాశ్రమ ధర్మరక్షణమహామహిమన్ మహి నొప్పు సర్వలో । కాశ్రయుఁ డాదిరాజనిభుఁ డత్యకలంకచరిత్రసంపదన్ (ఆది. ౧ ఆ. ౬ ప.) క. మనుజేంద్ర వానిఁ బెడఁచెవు । లను బెట్టుము వేఱుగాఁ దలంపక దయతో (కర్ణ. 3 ఆ. ౯3 ప.) ఉ. ధనార్థులఁ దన్పి దిక్కులన్ । నించె యశంబు... (సభా. ౧ ఆ. ౧౭.) క. విపులమణిమయములగు దూ । లములం గంబముల గోడ లను వేదులఁ గు । ట్టిమములఁ జుట్టినప్రాకా । రములను గరమొప్పుచుండ రచి యించె సభన్. (సభా. ౧ ఆ. ౧౧.) సీ. సురుచిరహరినీలకిరణజలంబులఁ బర్వారాగారుణపద్మములను । రాజితరాజీవరాజహంసావళి నిర్మలసౌవర్ణకూర్మములను । కమనీయవైదూర్యకుముదంబులను వజ్రమీనమౌక్తిక నవఫేనములను । మరకతశైవలోత్కరముల విలసిల్లఁ గొలను (సభా. ౧ ఆ. ౧3 ప.) ఈసూత్రమునకు "ఆం - భా - చ - కర్తగారుచేసిన యపార్థము విస్తర. II ౧౮౫ విషయమున నిరసింపఁబడినది.

జడంబు తృతీయాసప్తములకు ద్వితీయ బహుళంబుగానగు. ౨౨.

రాముఁడు వాలి నొక్కఁకోలం గూలనేసె. కోలతో నని యర్థము. లంకం గలకలంబుపుచ్చె. లంకయందని
బాలవ్యా. ౬౫౫ I విషయము. యర్థము. బాహుళకంబుచే నిక్కార్యం బుదంతంబునకు బహుత్వమందె యగు. అర్జునుండు శత్రుసేనలను బాణంబులను రూపుమాపె. బాణంబులచే నని యర్థము. మీనంబు జలంబుల నుండు. జలంబులందని యర్థము.

సంజీవని. ౬౫౫ I విష:—"ఒకానొక చో నొకవిభక్తికి మఱియొకవిభక్తియు నగు" (బా. కా. ౨౧ సూ.) అనుసూత్రమునఁ జెప్పఁబడినరీతిని వచ్చువిభక్తి వ్యత్యాసములను గొన్నిటిని వివరించుచున్నాఁడు. చింతామణికర్త "ఇతరత్రచ ద్వితీయా" అని చెప్పినను నట్టి ద్వితీయ తృతీయాసప్తములచోటనె బహుళముగాఁ గన్పట్టుటంజేసి యట్టిరీతిని సూత్రమును మార్చి యుపదేశించుచున్నాఁడు. జడములనఁగా నచేతనవాచకములు. అట్టివాని తృతీయాసప్తములచోట ద్వితీయావిభక్తి వైకల్పికముగా నిల్చును. 'ఒక్కకోలన్' అను ద్వితీయ కొక్కకోలతో నని తృతీయార్థమును సూచిగానే వివరించిరి. అట్లె "లంకన్" అను ద్వితీయకు "లంకయందని" యర్థ మనుచు వివరించిరి. బహుళగ్రహణముచే నుదంతములకు నేకవచనమునఁ

దృతీయాసప్తమ్యర్థములు లేవనియు బహువచనమునందు మాత్రమే యట్టి యర్థములు ద్వితీయకుఁ గల్గుననియు "బాహుళకంబుచే" నిత్యాదివాక్యముతో వివరించి యుదాహరించిరి. 'బాణంబులను' అనుదానికి బాణంబులచే ననియు, 'జలంబులను' అనుదానికి జలములందనియు నర్థములని వివరించిరి. దీనినిబట్టి యుదంతములగు వీని ద్వితీయైకవచనముచోటఁ దృతీయాసప్తమ్యర్థములు లేవని స్పష్టమగుచున్నది. ఉ:—"బాణంబున్ = బాణమును; జలంబును = జలమును" అనియే యర్థము. తృతీయాసప్తమ్యర్థములు లేవు.

సన్నయా. అన్యస్యాఃక్వచిద్భవేచ్ఛాన్యా. (ఆం. చిం. హాలం.
అశి విష ంశి కారి. అహో. ర-అ2 పుట.)

కల్పతరు. అశి విష:—ఈసూత్రమునకు అశిర విషయమును వ్యాఖ్యచేయఁబడెను.

బాలవ్యాకరణ ఉదంత జడంబు తృతీయకు నవర్ణకంబగు. అ3.
వివరణము రాముఁ డొక్క-బాణంబున వాలిఁ గూలనేసె. బాణ
అశి I విషయము ముచే నని యర్థము.

సంజీవని. అశి I విష:—'అందు - న - సప్తమి' అని బా. తత్స. 2 సూత్రమునఁ జెప్పఁబడుటచే 'న' వర్ణకము సప్తమీవిభక్తి ప్రత్యయసూత్రమే యగుట చేత నిటు తృతీయార్థమునందును వచ్చునని సూత్రిపవలసెను. ఇట్లు నవర్ణకము వచ్చుట వైకల్పికమనియె యెఱుఁగునది. బా. కా. ంఅ సూత్రముచే సప్తమ్యర్థమున నుదంతజడంబులకు 'అందు' విభక్తికిఁ బర్యాయముగా నవర్ణకముఁవచ్చునని యుపదేశింపఁబడెను. (అశి3 II విష.) అట్టిస్థలములందే తృతీయార్థమునందు సైతము నవర్ణకమువచ్చునని ప్రకృతసూత్రమున కర్థము. ఉదంతత్వము 'చిగురు' మున్నగువానియందు సహజము. ముగాగమ వుగాగమములచో సైతము (బా. తత్స. ర0-రఱ సూ.) నుదంతత్వము నంగీకరించి వానిసైన వర్ణకమును నిల్పనగును. ఉ. 'బాణంబునన్' అనుదానికి 'బాణముచే' నని యర్థ మనుచు సూరిగారే వివరించిరి. 'బాణమునన్' అనుదానికి 'బాణమందున్' అనియు బా. కా. ంఅ సూత్రము చొప్పున నర్థము సిద్ధించును. ఉదంతజడంబులకు సైతము 'సన్' ప్రత్యయము రానపుడు 'బాణముచేతను - బాణముతోడను' అనురీతిని 'చేత - చే - తోడ - తో' ప్రత్యయములును వచ్చును. ఈయుదంతములకు బహుత్వమున నవర్ణకము రానేరదు. ఉదా:—"బాణంబులన్ = బాణంబులచేతన్, తరువులన్ = తరువుల చేతన్, చిగురులన్ = చిగురులచేతన్" అని యిట్లు బా. కా. అఅ సూత్రము

చొప్పునఁ దృతీయాసప్తమ్యర్థములందు ద్వితీయయే వచ్చును. బా. కా. ౨౨ సూత్రమునందు బహుళగ్రహణముచే నుదంతముల దృతీయాసప్తములచోట ద్వితీయ రానేరదని వివరింపఁబడుటంజేసి యట్టి యుదంతజడములకుఁ బ్రకృత సూత్రముచేతను బా. కా. ౧౮ సూత్రముచేతను నవర్ణకము పాక్షిక ముగా వచ్చునని యుపదేశింపఁబడెను. (విస్తర.). ప్రయోగములు:—ఉ. ఆశ్రిత పోషణంబున ననంతవిలాసమునన్ మనీషి వి! ద్యాశ్రమతత్వవిత్త్వమున .....మహి నొప్పు సర్వలో। కాశ్రయుఁడు.....(ఆది. ౧ ఆ. ౬ ప.) చ. అన విని యమ్మహీ రమణుఁ డాతని కిట్లను మీకు నాకతం। బున బహుదుఃఖముల్ గలిగె..... నీమనం। బునఁ గృపవుట్టి కాచినను బోయెడ నిప్పుడ యేను గానకున్ (కర్ణ. 3. ఆ. ౯౭) (ప్రాసస్థలము.) క. విని క్రడి.....డూరుతలము కరతలం। బున నప్పుడించె.....(శల్య. ౨ ఆ. ౨౭౨ ప.) (ప్రాసస్థలము).

నన్నయా తస్యాః ప్రథమా చ జడపదనాం స్యాత్. (ఆం. చిం. ౨౫౭ విషయము. అజం. ౧౫ కారి. ఆహో. 3౨౧ పు.)

కల్పతరు. ౨౫౭ విష:—జడపదానామ్ = జడవాచకములయొక్క, తస్యాః = ఆద్వితీయకు ('ఇతరత్రచద్వితీయా' అను పూర్వసూత్రములోని ద్వితీయా' అనుపది 'తస్యాః' అనెడి యీతచ్ఛబ్దముచేఁ బరామృష్ట మగుచున్నది.) ప్రథమాచ = ప్రథ మయు, స్యాత్ = అగును. చకారముచేతఁ బ్రథమ వికల్పముగ వచ్చునని యొసఁగునది. జడవాచకద్వితీయకుఁ బ్రథమ వికల్పముగ నాదేశమగు నని యర్థము. ఉదా:—నీరు త్రాగెను = నీటిని ద్రాగెను. ఇల్లు నేసెను = ఇంటిని నేసెను. మొ. ప్రయోగములు:—సీ. గరుడధ్వజుం డప్పు డరుణాసమేతుఁడై యమ్మాగధుల కిచ్చి నభయ మిచ్చిఁ (సభా. ౧ ఆ. ౨౧౫.) క...భరతా। మ్నాయులగు పాండ వేయుల। శ్రీ యిమ్మెయిఁ గొనిన నిన్నుఁ జీ యనరె యెయిల్ (సభా. ౨ ఆ. ౧౨౫.) (శ్రీ = శ్రీని - ప్రాసస్థలము.) చ. అనిలుఁడు పఱియుగ్మ మమృతాంశుఁడు వీఁ పున లుండు మస్తకం। బినుఁడు సమస్తదేహమును నెప్పుడుఁ గాచుచు నీ కభీష్టముల్।

విస్తర. ౨౫౬ I విష:—"ఒక్కచో నుదంతంబగు నజడంబు తృతీయకును నవర్ణకంబు గానంబడియెడి. ఉదా:—ఉ ఏపునఁ గిట్టి యేనుఁగున నేనుఁగు వైచుచు వాఁజి వాఁజిచే। రూపడఁగంగ మోదుచును. (భాస్క. యుద్ధ.) దీనికిఁ బ్రయోగాం తరంబు మృగ్యంబు" (ప్రౌఢ. కార. ౧౭ సూ.) "ఉ. ఏపునఁ గిట్టి యేనుఁగుల నేన్గుల వైచుచు"అనియొ_గ్రంథకర్తప్రియ క్తమున్నను ఋతిలేదుగాన నీప్రయోగము సమర్థముకాదు.

ఘనముగఁ జేయుచుండెడు జగన్నుత యున్నతియుం జయంబుఁ జే । కొనుమని యిచ్చె దీవనలు గోరి ఖగేంద్రునకుం బ్రియంబునన్ (ఆది. ౩ ఆ. ౫౭.) ఇందు 'దేహమును' అనుచోటి 'ను' అనునది సముచ్చయార్థక మనఁదగును. లేదా 'దేహమును' అనునది ద్వితీయయొ యని యించి ద్వితీయాంతములును ద్వితీయార్థక ప్రథమలును నేకవాక్యమునఁ గలసియుండనోపునని యంగీకరించినను నంగీకరింప వచ్చును. ఈవిషయమును నిర్వహించు మార్పరానిప్రయోగము గలదు. ఉ:—మాకు నతిప్రియుండవు సమస్తవిదుండవు చెప్పుమయ్య యీ । లోకములోని వర్తనములుం దగువారి నెఱుంగుదు.....(ఆది. ౭ ఆ. ౧౫౬.) ఇందు 'వర్తనములున్' అనుచో 'వర్తనములన్' అని సవరింపరాదు. 'వర్తనములు' అనుచోటి 'లు' అనునది యతిస్థలము.

జడంబు ద్వితీయకుం బ్రథమ బహుళంబుగా నగు. ౨౪.

వాఁడు పూవులు దెచ్చె = వాఁడు పూవులను దెచ్చె.

బాలవ్యా. ఆకె సొమ్ములు దాల్చె = ఆకె సొమ్ములను దాల్చె.

త్రి౭ I విషయము, వాఁ డిల్లు వెడలె = వాఁ డింటిని వెడలె. బాహుళకముచేఁ దృతీయాసప్తములకు విధించిన ద్వితీయకుం బ్రథమరాదు.

సంజీవని. త్రి౭ I విష:—జడంబు ద్వితీయకు = జడవాచకముచే నున్న ద్వితీయకు, ప్రథమ = ప్రథమావిభక్తి బహుళముగా నాదేశమగునని యర్థము. ద్వితీయైకవచనమునకుఁ బ్రథమైకవచనమును ద్వితీయాబహువచనమునకుఁ బ్రథమా బహువచనమును నాదేశములగునని యొఱుంగునది. ఆకె = ఆమె. 'వాఁ డింటి వలన వెడలె' అనుచోటి యపాదానపంచమికి, బా. కా. ౧౦ సూత్రముచొప్పున 'ఉండి' శబ్దానుప్రయోగమును, బా. కా. ౧౧ సూత్రముచొప్పున వలనకు ద్వితీయాదేశమును రాఁగా 'ఇంటినుండి వెడలె' అని సిద్ధించును. అట్టి ద్వితీయకు 'ఉండి' శబ్దముతోడి దానికిఁ బ్రకృతసూత్రముచేఁ బ్రథమావిభక్తి యాదేశము కాఁగా 'ఇల్లు వెడలె' అనురూపము సిద్ధించును. ప్రథమాదేశము రానపుడు "ఇంటినుండి వెడలె" అని యుదాహరించుటయొ న్యాయ్యము. కాని బాలవ్యాకరణపుస్తకము లన్నిటియందును 'వాఁడింటిని వెడలె' అనురూపమే కన్పట్టుచున్నది. ఉండిలోపమును సూరి వచింపలేదు. ఉండి పరమగునపుడే వలనకు ద్వితీయాదేశమును బా. కా. ౧౧ సూత్రము విధించుచున్నది. కావున "ఇంటిని వెడలె" అనుచో 'ఇంటినుండి వెడలె' అని యుండనగును. ఆచటి 'ఉండి' శబ్దము ప్రథము

ముద్రణమందె భ్రష్టమయ్యెను. లేదా "వాఁ డింటివలన వెడలె" అను పంచమ్యంత రూపమున కుండి పదానుప్రయోగము లేనిదానికి బా. కా. ౩౧ సూత్రముచొప్పున వచ్చెడి 'ఇంటిని వెడలె' అను ద్వితీయాంతరూపము సూరిగారిచే నుదాహృత మయ్యెనని యైన గ్రహింపవలయును. కాని సూరి యట్లు వివరింపలేదు. పంచమి కాదేశమయిన ద్వితీయకుఁ బ్రథమ యాదేశ మయినట్లె తృతీయాసప్తములకు బా. కా. ౩౨ సూత్రముచొప్పున నాదేశ మగు ద్వితీయకును బ్రథమ యాదేశమగుననియు 'లంకం గలకలంబు పుట్టె' అనుచో "లంక కలకలంబు పుట్టె" అను ప్రథమాఘటితరూపమును సాధువే యనియు భ్రమింపరాదనుచు సూరి "బాహుళకముచేఁ దృతీయాసప్తములకు విధించినద్వితీయకుం బ్రథమ రాదు" అని వివరించెను (విస్తర. I) సూరి యుదాహరించినస్థలము వంటిదె యనందగు నీక్రిందిచోటఁ బంచమ్యాస్థలమున "అన్యస్యాఃక్వచి"దిత్యాది సూత్రముచొప్పున వచ్చుద్వితీయస్థాననునఁ బ్రథము కన్పట్టుచున్నది. ఉ...కూ! ర్మ్మ గడంగి నీర్వెడలి (ఆను. ౧ ఆ. ౨౩ ప.) 'నీటివలననుండి వెడలి' అనుచో నపాదానపంచమి. నీటినుండివెడలి - అపాదానపంచమ్యాస్థలమున వచ్చినద్వితీయ. అట్టి ద్వితీయచోట వచ్చినప్రథమ:—నీరు వెడలి=నీర్వెడలి. (విస్తర. II, III).

విస్తర. I ౩౫౭ I విష:—ఇట్లు స్పష్టముగను గంరోక్తముగను సూరి వచించుచుండఁగాఁ బేటికావ్యాఖ్యాత "ఒక్కొకచో జడంబు సప్తమికిం బ్రథమయగు" (ప్రౌఢ. కార. ౩౦ సూ.) నని దీనిని సవరించుటను గమనించునది. దీనఁ దృతీయాసప్తములకుఁ గల్గినద్వితీయలలో సప్తమికిఁ గల్గినద్వితీయ ప్రథమాంతమై సప్తమ్యర్థకముగావచ్చుననుట తెల్లము" (బా. సా. పే. కార. ౩౮ సూ.వ్యాఖ్య. ౪౬ పు.) అని యిట్లువ్రాయుట సరికాదు. ప్రౌఢ. కార. ౩౦ సూత్రమునందలి "ఒక్కొకచో" అనుదాని కందలి యుదాహరణముల స్వారస్యమునుబట్టి యుదంతస్థలములందె యట్లు సప్తమికిఁ బ్రథమావిభక్తి వచ్చునని యర్థమనుచు వ్యాఖ్య చేయవలసియున్నది. కావున నుదంతముల సప్తమికి (౩౫౭ I విష.) ద్వితీయవచ్చుట వైయాకరణ కవిప్రయోగసమ్మతము కామించెసి పేటికావ్యాఖ్యాత యాశయము పరాస్తముగుచున్నది. మఱియు సప్తమికిఁ బ్రథమ వచ్చుస్థలములలో నొక్కటి నైన ద్వితీయవచ్చిన ప్రయోగము మచ్చునకేని లేదుగదా. ఉదంతేతరశబ్దములందు సప్తమికిఁ బ్రథమవచ్చులక్ష్యములు ప్రౌ. కా. ౩౦ సూత్రమునఁ జూపఁబడలేదు.

విస్తర. II ౩౫౭ I విష:—స్త్రీలింగలక్షణశేషకర్త యీసూత్రమున రెండు విషయములు కొఱవడినవగుచు నీక్రిందిరీతిని బూరించెను.

"ఒక్కొకచో జడంబు సప్తమికిం బ్రథమయునగు. ఉదా:—వాహికమునాఁగఁ బరఁగు తీర్థమాడి మేథాసరున్వితులగుదురు. చ. వ్రతములు లేనివారు...తీర్థము లాడనోపరు. (భార. ఆర. ౩ ౨౮౬ ప.) ఉర్విం గల్గుతీర్థంబు లెల్లను నే నాడుచు. (హరి. పూ. భా. ౫ ఆ.) క. ఎఱుకు నన్ను నుఱక యేసినళరములు। నెఱుకులాడి... (భార. ఆర. ౧ ఆ.) చ. పొరిఁబొరి మోము బాష్పజలపూరము గ్రమ్మఁగ..... (భార. శల్య. ౧ ఆ.) ఆనమిడినఁ బగిలిపోవుటయు (భార. స్త్రీ. ౧ ఆ.) ఎ-గీ. ముట్టి కందమల్ వడిఁ గత్తి పెట్టిపెట్టి (హరి. పూ. ౬ ఆ.) శా. భావంబుల్ భయ ముజ్జగించి చొరుఁ డీ.....(హరి. పూ. ౭ ఆ.) మ.....సురసంఘు బేకతం బుండఁగన్ (హరి. పూ. ౫ ఆ.) ఎ-గీ. లీలఁ బెరొలగంబున్న నీలవర్ణ (ఉ. హరి. ౪ ఆ.) శార్ఙ్గగుణగాఢరవంబు నభంబు నిండఁగన్ (నిర్వ. 3 ఆ.) అదియున్ మే నుచ్చి (రా. ఆర. ౩ ఆ.) జనయిత్రి చిచ్చుపాకిన (జై. ౮ ఆ.) తే గీ.....
పంకము గొరిజ దిగఁబడి పఱువలేవు (స్వా. ౪ ఆ.) పశ్చాంతరమునఁ దీర్థయుందాడి. మొ. ఇట్టి ప్రయోగములచేత 'అన్యస్యాః క్వచి దభవే చ్చాన్యా' అను శబ్దానుశాసనుల సూత్రము సార్థకమగుచున్నది" (ప్రౌఢ. కార. ౨౦ సూ.) ఈ ప్రౌఢవ్యాకరణ సూత్రములోని 'ప్రథమయు' అనుచోటి 'యును' అనుదానిచేత సప్తమియు నిల్చు ననియుఁ బ్రథమ పాఙ్కికమనియు విశదమగుచున్నది. "సప్తమికిని" అనుచోటి 'ను' శబ్దము చేత బాలవ్యాకరణము కా-౩౪ సూత్రముచొప్పున ద్వితీయకేకాక సప్తమికిని బ్రథమ వచ్చునను గ్రంథకర్త యాశయము స్పష్టపడుచున్నది. పరిశీలింపఁగా నేతత్సూత్రవిషయము - బా - కార - ౩౫ సూత్రమునకు సవరణముగాఁ జెప్పుట యుక్తము. ఉత్తరసూత్రమున నిది వివరింపఁబడును.

విస్తర. III ౩౫౭ I విష:—"కొన్నియెడల నజడఁబు ద్వితీయకును బ్రథమ కానఁబడియెడి. ఉదా:—చ. అని లజవంబునం బఱుప నమ్మదనాగ మెదిర్చి క్రమ్మరిం। చిన పరికాఁడువోలెఁ గురుసింహవరూథము నిట్లు క్రమ్మఱిం। చునె (భార. ఆది. ౪ ఆ. ౨౦౭ ప.) చ. తన వారణేంద్రమఱిక్కురుకుల వీరుమీఁద నెస కొల్పిన (భార. ఆర. ౬ ఆ.) తత్క్రీతుహయోత్తమ మొక్కొడఁ గట్టఁ బంపుచున్ (జై. ౫ ఆ.) మొ." (ప్రౌఢ. కార. ౧౯ సూ.) ఇట్లు చింతామణికి సరియగు బాలవ్యాకరణసూత్రమును సవరించుటను నిర్వహింపఁజాలు ప్రమాణములుగ నీలతృణములు కన్పట్టకున్నవి. మొదటి యుదాహృతిలో "అమ్మదనాగ మెదుర్పఁ గ్రమ్మఱిం। చిన" అని గ్రంథకృత్ప్రియ క్షపాఠ మన్నచో ఱుతి కానరాదు. రెండవ యుదాహృతిలో "తనవారణేంద్రు నక్కడ్కురుకులవీరుమీఁద" అని గ్రంథకృదుద్దిష్ట

సన్నయా. క్వచి దన్యవిభక్త్యర్థే । ప్రథమాపి ప్రదృశ్యతే
విషయము. ౩ ౫౮ (విక్ర. అజం. ౮౭ కా. అహో 3౬౫ పు.)

కల్పతరువు. ౩౫౮ విష:—ఈకారికకు ౩౭౦-౩౭౪ విషయమున వ్యాఖ్య చేయఁబడెను. అచట సమాసమందె దీని కుదాహరణములు సూపఁబడెను. ఇచట వ్యస్తతయందును సమాసమందును నుదాహృతులు చూపఁబడినవి. అన్యవిభక్త్యర్థే = ఇతరవిభక్తులయర్థమున, ప్రథమాపి = ప్రథమాపి, క్వచిత్ = కొన్నియెడల, ప్రదృశ్యతే = కనఁబడుచున్నది. అపిశబ్దముచే నీనిధి పాఠీకకుని గ్రహింపవలయును. I దేశాధ్వకాలవాచకముల సప్తమికిఁ బ్రథమయు, II విశేషణ విశేష్యములలోఁ బ్రథమ ప్రయుక్తమునకు ద్వితీయాదిస్థానమునఁ బ్రథమయు, III విశేషణముల ద్వితీయాదిస్థానమునఁ బ్రథమయు బహుళముగా నగును. I ఉదా:—వేరోలగముండె. తీర్థములాడె, నిన్నవచ్చె, తెల్లవారెను, క్రోశమునడచె. II ఉదా:—మనుష్యులందఱకు దేవుఁడు పూజ్యుఁడు-పుస్తకములునాల్గిటిని దెమ్ము - III ఉదా:—తల్లి ద్రౌపదితోడన్. మొ. ప్రథమానపుడు వేరోలగమండుండె, తీర్థములందాడె (స్నానముచేసె) నిన్నటియందు వచ్చె. తెల్లవారియందుఁ జనియెను. క్రోశమునందు నడచె. మనుష్యులకందఱకు దేవుఁడు పూజ్యుఁడు. పుస్తకములను నాల్గిటిని దెమ్ము. తల్లితో ద్రౌపదితో. మొ. దేశాధ్వకాలవాచకములకు సంస్కృతమున ద్వితీయాసప్తములు వచ్చును. "అకర్మకధాతుభి ర్యోగే దేశ: కాలో భావో గన్తవ్యోఽధ్వాచ కర్మ సంజ్ఞక ఇతి వాచ్యమ్....." (సి. కౌ. ౫3౯ సూ. ౧౧03-౧౧0౪ వార్తి) (విస్తర. I ౩3౫ విష.). "సప్తమ్యధికరణేచ (అ. 3-3౬) (సి. కౌ. ౬33 సూ.)" అనుచొప్పున దేశాధ్వకాలవాచకములకు సంస్కృతమున ద్వితీయాసప్తములు వచ్చును. తెల్లునందన్ననో యట్టియెడలఁ బ్రకృతసూత్రమునఁ బ్రథమయుఁ బ్రథము రానపుడు సప్తమియు నగును. ఉదా:—వేరోలగ ముండె వేరోలగమందుండె. క్రోశము నడచె-క్రోశ

పాఠమని చెప్పినఁ జెప్పనచ్చును. ఇట్టిపాఠమె వావిళ్ళవారిముద్రణమునఁ గన్పట్టుచున్నది. మూఁడవయుదాహృతిలో "క్రతుహవిర్భాగము నొక్కెడఁ గట్టఁ బంచినన్" అని గ్రంథకృదభిప్రేతపాఠమునుటలో బాధ చూపట్టదు- "అశ్వోత్తమున్ దవ్వులన్" (ఆది. ౩ ఆ. 3౦.) అని యిట్టి ప్రయోగము మహాకవిసమ్మతమె యైయున్నది. పైరీతిని మార్పరానిప్రమాణాంతరము దీని నిర్వహించుటకుఁ గన్పట్టలేదు.

మందు నడచె - నిన్నవచ్చె - నిన్నటిదినమందువచ్చె. ఇట్టియెడల సంస్కృతమందు వలె ద్వితీయ రానేరదు. (విస్తర I. II.).

దేశవాచకములకుఁ బ్రయోగములు:—విస్తర. II ఆశీ॰ I విషయము నందలి త్రిలింగలక్షణశేషోదాహరణములెల్ల నిందలి దేశవాచకముల ప్రథమకుదాహృతులగుచున్నవి. ప్రౌఢవ్యాకర్తయాశయముచొప్పున బా-కా-ఆర సూత్రమునకు సవరణముగా నయ్యది యుదాహృతమయ్యెనుగాని యది బా-కా-ఆశీ

విస్తర. I ఆశీ॰ విష:—"కాలాధ్వనో రత్యన్తసంయోగే. అనుదాని ననుసరించి యీసూత్రము గలిగెనని యనుమానింపఁదగును." (బా. సా. వే. ఆ॰ పు.). అను వేటికావ్యాఖ్య సరికాదు. అత్యంతసంయోగాభావమున సప్తమీద్వితీయలు పర్యాయముగా వచ్చును. తెలుఁగునందు సప్తమి పాఠీకముగా నయినవచ్చును. పై పాణినిసూత్రముచే నత్యంతసంయోగమున ద్వితీయ నిత్యమగుటంజేసి సప్తమి యైనను బాఠీకముగా సముచితము రానేరదు. ఇట్టి పాణినీయసూత్రము ననుసరించి ప్రకృతసూత్రము గలిగెననుట యసంగతము.

విస్తర. II ఆశీ॰ విష:—అధ్వవాచకములకు సూత్రము సప్తమీ ప్రథమలీక్రిందిరీతిని సంస్కృతమున వచ్చునని వోపదేవుఁడుపదేశించియున్నాఁడు. "సీమాంతమార్గాత్ ప్రీచాంతే. ఉదా:—సోమనాథాచ్ఛతం క్రోశాః। కృష్ణః క్రోశేషు చాయుతే। గఙ్గాయమునయోర్మధ్యే। కతిక్రోశాశ్చ జాహ్నవీ." (ముగ్ధ. కార. 3౧౪ సూ.) "అవధిభూతయోరన్తర్వర్త్యధ్వవాచినః ప్రథమా సప్తమ్యా స్యాతామిత్యర్థః." (ముగ్ధ. శ్రీరామతర్కవాగీశవ్యాఖ్య.) "సీమాద్వ్యయమధ్వవర్తి మార్గపరిమాణవాచకాత్ శబ్దాత్ అన్తే గమ్యమానే ప్రథమా - చకారాత్ సప్తమీ చస్యాదిత్యర్థః. అన్తగమ్యమానాభావేతు కేవలం ప్రథమాస్యాదిత్యర్థశ్చ వక్తవ్యః" (గిరిశచంద్ర విద్యారత్నవివరణము) అంతమం దనునర్థము గమ్యమానమగుచుండఁగా సరిహద్దులనడుమనుండు నధ్వ (మార్గ) వాచిశబ్దముకంటెఁ బరముగాఁ బ్రథమాసప్తములు పర్యాయముగ వచ్చునని యర్థము. ఉ. సోమనాథక్షేత్రము మొదలొకొని నూఱుక్రోశములు కృష్ణుఁడున్నాఁడు = నూఱుక్రోశములతుదిని కృష్ణుఁడున్నాఁడని యర్థము. (ఆయూరి కీయూరు నాల్గుక్రోశములు, అనురీతి నెన్నునది.) పదివేలక్రోశములం దున్నాఁడనియుఁ జెప్పవచ్చును. 'గంగాయమునలనడుమ గంగ యొన్నిక్రోశములు' అని యుత్తరార్థమునకర్థము. "గంగాయమునయోర్మధ్యే జాహ్నవీ కతిక్రోశాః-కతిక్రోశాన్ వ్యాప్య తిష్ఠతీత్యర్థః - అత్ర కేవలం ప్రథమా" (గిరిశచంద్రవిద్యారత్న వివరణము.)

సూత్రమునకు సవరణముగాఁ బ్రౌఢవ్యాకర్త సూత్రించుట యుక్తము. ఆసూత్ర మును "ఒక్కొకచో నుదంతదేశవాచకముల సప్తమికిని బ్రథము వైకల్పికముగనగు" అని సూత్రించుట యర్హము. ప్రదేశవాచకములకుమాత్రమె యుదంతములకు మాత్రమె యట్టి ప్రథమ కొన్నియెడలఁ గన్పట్టుచున్నది. ఉదంతేతరశబ్దములం దట్టిప్రథమ ప్రయోదృష్టము కాలేదు. వాఁ డడవినుండె ననుచోట వాఁ డడవి యుండె ననరాదుగదా. ఉదంతదేశవాచకములకు సైత మంతటను బ్రథము నిలువదు. చంద్రుఁడు తూర్పునఁ గలఁ డనుచోఁ జంద్రుఁడు తూర్పు గలఁడని చెప్పరాదు గదా. మఱికొన్ని ప్రయోగము లిటఁ జూపఁబడుచున్నవి:—మథ్యాహ్నము మాయన్నయాదేశమునఁజేసి సర్వతీర్థములాడుచు (ఆది. ౮ ఆ. ౧33.) (తీర్థములు = తీర్థములందు, ఆడుచు = స్నానముచేయుచు.) ఆరణ్యపర్వ ద్వితీయాశ్వాసమున నిట్టివి యనేకప్రయోగములు గలవు. తే-గీ. కొల్వుండు బుద్ధి (విరా. ౫ ఆ. 3౧౭.) గీ. వచ్చి యిమ్మెయిఁ దపమున్నవార మేము (ఆర. ౭ ఆ. ౯౯౨.) చ. కడువడి నాథనంజయుని కాంక్షిత మెక్కడ నక్కడెల్ల.....తేరుపఱిచెన్ (ద్రోణ. ౧ ఆ. ౨౮౮.) మ. తమదికార్కొల్పులుఁ దూర్యనాదములు నత్యంతంబు శోభిల్ల (శల్య. ౧ ఆ. ౨౭౧.) సీ. అంత దేవాహితులు.....మంతనం బుండి (ఆది. ౨ ఆ. ౩౧.) (మంతనంబు = ఏకాంతము) ఇట్టివియుఁ గలవు. చ. వెలయఁగ నొక్కఁడున్ రిపుని వీ డవిశంకతఁ జొచ్చె (హరి. ఉ. భా. ౨ ఆ. ౧3౫.) కాలవాచకములకు:— క. అనవిని యయూరడి నిద్రా । జనితసుఖం బంది జేపు జనపతి యనికిం । జను టయు.....(భీష్మ. 3 ఆ. ౯.) (జేపు = ప్రాతఃకాలమందు.) క.....వఱిపు ధరిత్రీ । తాపంబుఁజెసె జనముల । పాపంబున వత్సరములు పండ్రెండధిపా (శాంతి. 3. ఆ. ౨౭౯.) చ.....సురాసురయుద్ధమునాఁడు దైత్యులన్ వెలయఁగ నోర్చి.....(ఆది. ౮ ఆ. ౨౮౭.) ఆ-వె...ముంద రింద్రుపంచిన మహా । దారు ణాంబుధరశతంబుచేత (ఆది. ౮ ఆ. ౨3౮.) (ముందర = ముందటిసమయమున) ఉ. జాను సెడంగ నీఱణము చంపరె కోపపరీతచిత్తులై (ఆర. ౨ ఆ. ౨౧౫.) అధ్వ వాచక:—"వచన - నీయుత్తరీయంబు పడినయెడ యిచ్చోటికి నొక్కయోజనంబు గలదు (ఆర. ౨ ఆ. ౧౭3.) వచ. అది యిచ్చటికి లక్షయోజనంబులు గల దగుమునిన (ఆది. ౨ ఆ. ౭౯.) క. నరవరుఁడు నలుఁడు గా కై । వ్వరు శతయోజనము లొక్కవాసరమున వ । త్తురు.....(ఆర - ౨ ఆ - ౨౧౮.)

కాలాధ్వములకుం బ్రాయికంబుగాఁ బ్రథమ యగు.

బాలవ్యాకరణ ఆశీ.

వివృతి. వాఁడు నిన్నవచ్చె. వీఁడు నేఁడు వోయె. మాపు
ఆశీర I విషయము. నిలుపుము. తెపు పొమ్ము. వారు క్రోశము నడచిరి.
వీ రామడ వోయిరి.

సంజీవని. ఆశీర I విష:—నిన్న = పూర్వదినము, నేఁడు = ఈదినము, మాపు = రాత్రి, తెపు = మఱుసటిదినము లేదా ప్రాతఃకాలము. ఇవి కాలవాచక ముల ప్రథమ కుదాహరణములు. ప్రథమ రానపుడు 'వాఁడు నిన్నటిదినమందు వచ్చె' అనురీతి నన్నిటను సప్తమి యగును. 'క్రోశము - ఆమడ' అనునవి యధ్వ వాచకోదాహరణములు. ప్రథమ రానపుడు. 'వారు క్రోశమందు నడచిరి' మున్నగురీతిని సప్తమివచ్చును. దేశవాచకముల ప్రథమను సూరి సూత్రింప మఱి చుటచేతఁ గ్రిలింగలక్షణశేషకర్త (కార. ౩౦ సూ.) "ఒక్కొకచో జడంబు సప్త మికిం బ్రథమయు నగు.....(విస్తర. II ఆశీర I విష.) అని సూత్రించెను. (ఆశీర విష.) (విస్తర.)

విశేష్యంబునకుంబోలె విశేషణంబునకును లింగవిభక్తి వచనంబులగు. ౧౯.

బాలవ్యా. నందతనయుండు కృష్ణుండు నాకు దిక్కు. దేవకీపుత్త్ర
ఆశీర విషయము. హారిని నుతింతు నెపుడు. శుభవిధాయుల రాము
కృష్ణులఁ భజింతు. భువనవంద్యను రుక్మిణిఁ బ్రస్తు
తింతు.

విస్తర. ఆశీర I విష:—"కాలపరిమితియందు నామంబులకు "కు" వర్ణక మగునని ప్రౌఢవ్యాకర్త ఆఱునెలలకు అను మొదలగునుదాహృతుల నిచ్చియుం డుటను గమనించునది." అనుపేటికావ్యాఖ్య సరికాదు. ప్రౌఢ. కా. ౧౪ సూత్ర మున కయ్యవిలక్ష్యములు. "కొండొకనేపునకుఁ దెలిసి - వర్షావధికిఁ బెట్టంగల యప్పనములు - పార్థశిర మాఱునెలలకుఁ ద్రెళ్ళు" అను తత్సూత్రలక్ష్యము లవధి ప్రభృత్యర్థములందు వచ్చినవి. కావునను యీయుదాహృతులచోటఁ బ్రకృత సూత్రము చొప్పునఁ బ్రథమావిభక్తిని నిల్పుటకు వలనుపడదు. "కొండొకనేపు తెలిసి - వర్షావధి పెట్టంగల యప్పనములు - ఆఱునెలలు త్రెళ్ళు" అనునవి సంగ తార్థములు కావుగదా! "ఆమడకు నడచెను" అని చెప్పరాదుగదా! ఆమడ నడచె ననియే వ్యవహార మగపడుచున్నది.

సంజీవని. అథ విషః—విశేష్యలింగవిభక్తివచనములె విశేషణమునకు నగు. కృష్ణుండు పుంలింగము మహద్వాచకము ప్రథమావిభక్తి యేకవచనము నగుటచే విశేషణమగు 'నందతనయుండు' అనునదియు నట్లె పుంలింగము మహద్వాచకము ప్రథమావిభక్తి యేకవచనము నయియున్నది. ప్రథమావిభక్తిని మార్చి ద్వితీయావిభక్తిగల విశేష్యవిశేషణములను జూపుటకై దేవకీపుత్త్రు నిత్యాది ద్వితీయోదాహరణము చూపఁబడెను. బహువచనవిశేష్యవిశేషణములఁ జూపుటకయి శుభవిధాయుల నిత్యాది తృతీయోదాహృతి చూపఁబడెను. స్త్రీలింగవిశేష్యవిశేషణములను జూపుటకయి నాల్గవయుదాహరణము ప్రదర్శింపఁబడెను. విశేష్యవిశేషణము లిట్లు సమానలింగవిభక్తివచనకములై సాధారణముగ నుండవలయునను సంస్కృతభాషాప్రసిద్ధమగుటచే నన్నయాదిభర్వణులు వేఱుగ నుపదేశింప లేదు. సూరి యట్టి విషయమును బైరీతిని సూత్రించెను. (విస్తర I)

విస్తర. I. అథ విషః—"నందతనయుండు. అనుపదార్థంబునకు 'కృష్ణుండు' అను ప్రథమా కారక ద్వారంబుననే క్రియాన్వయంబు కాని సాక్షాదన్వయంబు లేదనుకొని విశేషణంబుపైఁ బ్రథమాదివిభక్త్యాదులు ప్రాప్తింపకపోవుచుండఁగా నీసూత్రంబుచే నవి యపూర్వంబుగా విధింపఁబడినవి.' "శాస్త్రంబున నాలోచింపఁగా విశేష్యంబునకుంబోలె విశేషణంబునకును 'కృష్ణుండు దిక్కగున్' 'నందతనయుండు దిక్కగున్' అని ప్రత్యేకంబుగాఁ గ్రియాన్వయంబుకలదని యంగీకరింపక తీరదు. కావుననే గీర్వాణాదిభాషలలో విశేషణంబులపైనిఁ గూడఁ గారకవిభక్తిగలుగుచున్నది. కారకవిభక్తి పుట్టినపిమ్మట విశేషణవిశేష్యభావము కల్పింపవలెను." (బా. గు. ప్ర. కా. ౧౯ సూ. వ్యాఖ్య.) అని గుప్తార్థప్రకాశికలో వ్రాయఁబడెను. దీని ననుసరించియే పేటికావ్యాఖ్యాతయు విశేషణంబులకు లింగవిభక్తివచనములు "సిద్ధింపవను నపోహమును నిర్హరింపఁగ నీసూత్ర మూరబ్ధమయ్యెనని (బా. సా. పే. అరార పుట.) వ్రాసెను. కాని యిచట సూరిగారు విశేషణములక్రియాన్వయము విషయమున నేమియు వ్రాయలేదు. విశేషణవిశేష్యములు సాధారణముగ సమానలింగవిభక్తివచనకము లయియుండు ననువిషయమును మాత్రమె సూత్రించిరి. అట్లు వచించుట గీర్వాణభాషయందును గలదు. "ఉదితే విధా=విధో రుదయక్రియానంతరం, అనేన విధావితి 'ప్తీ'. (సప్తమీ. ముగ్ధబోధసంజ్ఞా.). ఉదిత ఇతి తద్విశేషణత్వాత్ 'ప్తీ' (సప్తమీ.). యదుక్తమ్. విశేష్యస్యచ యల్లిఙ్గం। విభక్తివచనేచయే। తాని సర్వాణి యోజ్యాని విశేషణపదేష్వపీతి." (మహామహోపాధ్యాయ శ్రీరామతర్కవాగీశ భట్టాచార్యవ్యాఖ్య. ముగ్ధ.

తెలుఁగున మహత్త్వమహతీత్వాదుహత్త్వములె లింగమునకు మాఱు వాడఁబడుననియు నట్లగుటచేతనే మహద్వాచకవిశేషణములును మహత్తులె యని యిట్లు విశేషణవిశేష్యముల మహత్త్వాదికమును దుల్యముగనె సాధారణముగా నుండుననియు నీవఱ కుపదేశింపఁబడెను. (ఁఆశి-ఁఆశి I - II - III - IV - విషయములు.)

పయిరీతిని వ్యవహరింపఁబడు పుంలింగాదికమును మహత్త్వాదికమును విశేషణవిశేష్యములకుఁ దుల్యముగా నుండుట సాధారణ నియమము. వానికి వ్యత్యాస ముండు గలదు. లింగవ్యత్యాస మీవఱకుఁ గొన్నియెడల వివరింపఁబడెను. (ఁఆఒ-ఁఆఒ I - II - III - IV - విష.) అట్లె మహత్త్వమహత్త్వముల వ్యత్యాసమును లింగవ్యత్యాసమును ఁఆఒ-ఁఆఒ I మొ. ఁఆఒ VIII వ. విషయములలో వివరింపఁబడెను.

ఆచ్ఛికశబ్దములపట్ల లింగవ్యవహారములేమింజేసి యవి పుంలింగసరుములు స్త్రీలింగసరుములు నపుంసకలింగసరుములు నని వ్యవహరింపఁబడుననియు వానివిష

వ్యాక. కార. 30ఓ సూ.) ఇంతయేల ? "పాణి న్యమర జయనేన్ద్రా । జయత్వష్టాది ళాబ్ధికాఃˮ అనుచొప్పున నాదిళాబ్ధికులలో గణింపఁబడిన యమరసింహుఁడును నిట్లె వచించెను. "స్త్రీ దారాద్యైర్య దద్విశేష్యం । యాదృశైః ప్రస్తుతం పదైః । గుణద్రవ్యక్రియాశబ్దా । స్తథాస్యుస్తస్య భేదకాఃˮ (నామలింగానుశాసనము. 3 కాం. విశేష్యనిఘ్నవర్గము. 3 శ్లో.) వ్యాఖ్యః—"అస్మిన్వర్గే లిఙ్గజ్ఞానోపాయమాహ. యాదృశైః = యాదృశ్యుపలిఙ్గవచనవిభక్తియుక్తైః, స్త్రీదారాద్యైః = స్త్రీదారకళత్రాదిభిస్సుబన్తశబ్దైః, యద్విశేష్యమ్ = కర్తృత్వకరణత్వాదర్థ విశేషసంఖ్యావచ్ఛిన్నమర్థస్వరూపం భార్యాదికమ్, ప్రస్తుతమ్ = ఉపస్థాపితమ్, తస్య = తాదృశపదోపస్థాపితస్య తథా భూతవిశేష్యరూపార్థస్య, భేదకాః (విశేషణములు) గుణద్రవ్యక్రియాశబ్దాః = గుణద్రవ్యక్రియా యోగోపాధిలక్షణస్వార్థద్వారేణ అవచ్ఛేదకాః శబ్దాః, తథాస్యుః = విశేష్యవాచకస్త్రీదారాదిశబ్దవత్ లిఙ్గసంఖ్యోపాధికరూపవిశేషభాజోభవన్తి." (లింగయసూరి విరచితపదవృత్తి వ్యాఖ్య.) "యాదృశైః = ఏలింగములగలైన, స్త్రీదారాద్యైఃపదైః = స్త్రీదారకళత్రాదిపదములచేత, యద్విశేష్యమ్ = ఏవిశేష్యమైన యర్థము, ప్రస్తుతమ్ = ఉపక్రమింపఁబడెనో, తస్య = ఆవిశేష్యమునకు, భేదకాః = విశేషణములైన, గుణద్రవ్యక్రియాశబ్దాః = గుణవాచక ద్రవ్యవాచక క్రియావాచకశబ్దములు, తథాస్యుః = ఆవిశేష్యలింగము గలవే యగును." (గురుబాలప్రబోధిక. టీక)

యమున విశేషణవిశేష్యములకు లింగసమత్వవిషయక సామ్యము నియతము కాదనియు వ్యత్యాసమె ప్రాయికమనియు ౧౯౦-౧౯౦ I విషయములందును ౧౮౬ విషయమునందును వివరింపఁబడెను. కొన్ని సంస్కృతసమశబ్దములకును బుంలింగాది సమత్వ వ్యవహారముగలదని తత్సమప్రకరణమున ౧౬౪ మున్నగు విషయములలో సుపదేశింపఁబడెను. అట్టివాని విశేషణవిశేష్యముల లింగవ్యత్యాసము సయుక్తము ౧౮౬ మున్నగువిషయములలో వివరింపఁబడెను. వివిధవిశేషణ విశేష్యవచనవిభక్తి వ్యత్యాసములు ౨౬౦ మున్నగు విషయములలో ముందు వివరింపఁబడును. (విస్తర II.)

విస్తర. II ౨౫౯ విషఁ:—లింగవచనవిషయకములగు కొన్నిప్రయోగవిశేషములుఁ:—క.....నీవలి । గిన నడ్డమె పురహారాజకేళివు లైనన్. (ఆది. ౪ ఆ. ౧౮౫ ప.) క.....అడ్డంబగువా । రాయతభుజశక్తి నడ్డముగుఁడు.....(ఆది. ౪ ఆ. ౧౯౯.) తే-గీ. హరుఁడు వానికిఁ బ్రత్యక్షమయి (ఆర. ౪ ఆ. ౨౪౪.) క.....రావణుఁడు సమ్ముఖమై (నిర్వ. ౫ ఆ. ౨౯.) సీ. అడఁగె నీ వాదిమధ్యాంత మగుట (ఉ. హరి. ౨ ఆ. ౨౧౨.) క.....మదనుఁడు భస్మం బయ్యెన్ (నన్ని. కు. ౫ ఆ. ౫౨౯.) ఉ.....మీ । రెక్కడ మాయమైతిరి (నన్ని. కు. ౫ ఆ. ౫౫౯.) చ. హరునకు రెండు రెండొకొ గజాజినముం దహనాంబకంబు నాఁ. చ. ...గం గయుఁ జంద్రుఁడు రెండురెండు నా । శిరమునఁ బొంది రబ్జపథసింధుసుధాకరు లమ్బుతంబుగాఁ (నన్ని. కు. ౮ ఆ. ౨౬.) ద్వి. హరియును గిరియును నజుఁడును గిజుఁడు । సురలును గిరలును హరుని సముఁచె (బస. ౬ ఆ. ౭౪౧ ప.) "సమానార్థకంబులైన యీఁడైన సరిసాటి లోనగు దేశ్యవిశేషణశబ్దములును. (నిత్యైకవచనాంతములు.) సభలెల్ల.....దీనికి సరిగావు.....(సభా. ౧ ఆ).....సరులులేని దృక్ఖంజన శాబకములు. అని యొకచోఁ బ్రయోగముకానంబడుచున్నది....." (ప్రౌఢ. శబ్ద. ౩౨ సూ.).

"కొన్నియెడల విధేయవిశేషణమొండ బహువచనాంతంబయి విశేష్యంబులు పెక్కిటి కన్వయయోగ్యంబగు. క. ఇది దక్షిణాపథంబున । కిదియు విదర్భపుర మున కిది కోసలకిం । దిది యుజ్జయనికిఁ దెలువులు.....(ఆర. ౨ ఆ. ౭౦.) బహువచనాంతముకాక యేకవచనాంతమైనచోఁ దెలుపు లైదుండవలెను. (ప్రౌఢ. కా. ౨౫ సూ.) క. కరులకు నై రావతమును । హరులకు నుచ్చైశ్శ్రవంబు నవనీస్థలికై । నరులకు నృపతియుఁ బికుగిరి । గిరులకు నేఱు లకుధిముఁ గీర్తితభర్తల్ (హరి. పూ. భా. ౧ ఆ. ౬౬ ప.) ఉ. ఎవ్వతనేని ధాత సృజియించెఁ దగన్ మగ

ఏకత్వం భేదకగతబహువచనానాంచ దృశ్యతే వికృతౌ
నన్నయా (ఆం. చిం. హాలం. ౧౫౫ కారి.) (అహో. ౪౩౦.)
౭౬౦ విషయము. క్వచిదేకత్వమిష్టం స్యా । దప్రాణి స్త్రీవిశేషణే । సిద్ధ

వానిఁగాఁగ నా । కొవ్వమిఁజేసి యట్టి నిను నుగ్మలినేయఁగ నొల్ల.....శిఖండినీ (భీష్మ. 3 ఆ. 3౭౭) కం. నినుఁ గూల్చెదఁ । జూ యొవ్వత నై తి నేమి చూచెదు నన్నున్. (భీష్మ. 3 ఆ. 3౭౫.) క. మానవపతి నన్నెక్కఁడి । దానవు నీవనియొనేని ద్రౌపదికిడ సన్తానంబువడసి మెలఁగుదు । నానగరుల నృత్యగురువ ననఁగలవాఁడన్ (విరా. ౧ ఆ. ౯౦.) (పేడియగు నర్జునవాక్యము.) చ. నలదమయంతు లిద్దఱు మనఃప్రభవానల దహ్యమానలై.....(ఆర. ౩ ఆ. ౩౪.) "పుమాన్ స్త్రియా. (౧-౩-౬౭.) స్త్రియాసహోక్తౌ పుమాన్ శిష్యతే - తల్లక్షణ మీవ విశేషశ్చేత్." (సి. కౌ. ౯33 సూ.) అనుచొప్పున 'నలదమయన్తోౌ' అనుదాని విశేషణమగు 'దహ్యమాన' శబ్దము "దహ్యమానశ్చ - దహ్యమానాచ = దహ్యమానౌ" అని పుంలింగముగనే నిల్చునుగాన "దహ్యమానులై" అని యుండవలయు ననుకొని కొంద ఱట్టిపాఠమును బ్రతిష్ఠము గావించుచున్నారు. కాని "పరవల్లిఙ్గం ద్వన్ద్వ తత్పురుషయోఃు. (౩-౪-౩౬.) ఏతయోఃు పరపదస్యైవ లిఙ్గం స్యాత్" (సి. కౌ. ౮౧౩ సూ.) అను సూత్రముచొప్పునఁ బరపదమగు దమయన్తీశబ్దస్త్రీలింగమె కలు గఁగా 'దహ్యమానలై' అనురూపమే యచట సాధువని యెఱుంగనగును. "కుక్కుటమయూర్యా విమే ఇతి. అయంచ ఇయంచ ఇమే ఇత్యత్ర..... విశేష్యనిఘ్నతైవ.....ద్వన్ద్వవిశేషణస్య తత్పురుషవిశేషణస్య చానుప్రయోగే తదేవలిఙ్గమితి భాష్యకైయటయోఃు స్థితమ్. తతశ్చ - కుక్కుటమయూర్యా విమే ఇత్యుదాహరణే 'అయంచ ఇయంచ' ఇతి విగ్రహే 'పుమాన్ స్త్రియా' ఇతి పుంశేషేపి 'పరవల్లిఙ్గమ్' ఇతి విశేషణత్వాత్ స్త్రీలిఙ్గత్వే....." (సి. కౌ. ౯3౫ సూ. బాలమ. వ్యాఖ్య. ౪౧౬ పు.)

"ప్రకృతే ర్వికృతే ర్వాపి । యత్రోక్తత్వం ద్వయోరపి । వాచకఃు ప్రకృతే స్సంఖ్యాం । గృహ్ణీయా ద్వికృతే ర్నతు॥ యథా ఏకోవృకఃు పఞ్చనోకా భవతి. పఞ్చవృకాఃు ఏకా నౌ ర్భవ న్తీత్యాది" (ముగ్ధ. ౯౬౪ సూ. దుర్గా. వ్యాఖ్య.) అను చొప్పున తెల్లునందును "ఒక మ్రాకు పదిబల్లలగుచున్నది. పదిబల్ల లొకతలుపగు చున్నవి" అని యిట్లు ప్రకృతి వికృతులలోఁ బ్రకృతియొక్క యేకత్వాదివచనమె నిల్చును. దీనికి విరుద్ధప్రయోగములును గలవు. "ద్వౌద్వౌ మాఘాదిమాసౌ స్యా దృతుఃు స్యా ద్వసన్తాదిరయనమ్" (నామలిం. కాల. ౧3.) (చూ. ౧౧౯ పేజీ.)

మ్వన్త స్త్రీసమయోా । స్సద్విశేష్యక యోా స్తథా.(వికృ.
హలం. ౧౫-౧౬ కా. అహో. ౪౩౦.)

కల్పతరు. ౩౬౦ విష:—విశేషణ విశేష్యముల లింగవ్యత్యాసము. ౧౮౬-౧౮౬ II విషయములలోఁ జూపఁబడెను. వచనవ్యత్యాసము నుపదేశించు చున్నాఁడు. భేదకగతబహువచనానామ్ = విశేషణగతబహువచనములకు, ఏక త్వమ్ = ఏకవచనము, దృశ్యతేచ=కవిప్రయోగములందుఁ గన్పట్టుచున్నది. ఇట్టిది సార్వత్రికముగా నుండరాదనుచు నది యుండెడిస్థలముల నథర్వణుఁడు చార్థవిపరిణ ముగాఁ జూపుచున్నాఁడు:—క్వచిత్ = ఒకప్పుడనఁగా నీక్రింద వివరింపఁబడిన స్థలములందు, అప్రాణి=అప్రాణివాచక 'ము' వర్ణకాంతమగునట్టిదియు (మువర్ణకాంత త్వ ముత్తరార్థమునుండి యాక్షిప్తమగుచున్నది.) స్త్రీ = స్త్రీసమమగునట్టియు, విశే షణే = విశేషణమందు, ఏకత్వమ్ = చింతామణిలోఁ జెప్పఁబడిన యేకవచన మునఁగా విశేషణగతమగు బహువచనమునకు వచ్చు నేకత్వము, ఇష్టం స్యాత్ = పాక్షికముగా నగుట సమ్మతమగును. "సిద్ధమ్వన్త స్త్రీసమయోా." అను దానిచొప్పున "అప్రాణి స్త్రీవిశేషణే" అనుస్థలమందలి 'అప్రాణి' శబ్దమునకు మువర్ణకాంతజడవాచకమని యర్థము చేయఁబడెను. అట్టి మువర్ణకాంతజడవాచ కము తత్సమయిన గావచ్చును. ఆచ్ఛికమైనను గావచ్చును. స్త్రీసమమునునది యాచ్ఛికమె కావలయును. ఉదా:—ఇష్టమగుపదార్థనులు. కులిశధారలు కుంఠిత మయ్యెఁ. బా. తత్స. ౮౬ సూ. ౧౮౬ విష. చొప్పున గులిశధారా శబ్దవిశేషణ మగు కుంఠితాశబ్దమునకుఁ బాక్షికక్లీబత్వము రాఁగాఁ బ్రకృతసూత్రముచే నేక వచనము వైకల్పికముగఁ గల్గెను. అందమగువస్తువులు, మాటలు పెక్కేల? "తాపహార్తలగు నుద్యానములు" అనుచోఁ బా. తత్స. ౫౨ సూ. చొప్పున (౧౫౬ I విష.) "తాపహార్తలు" అను విశేషణమునకు స్త్రీత్వ మతిదిష్టమైనను నాచ్ఛికము కామింజేసి యేకవచనము రానేరదు.

ఉత్తరార్థ వ్యాఖ్య:—సిద్ధమ్వన్త స్త్రీసమయోారిత్యాది—సద్విశేష్యక యోాఃఁ (సచ్ఛబ్దము ప్రాణిపరము.) ప్రాణివాచకము విశేష్యముగాఁగల, సిద్ధమ్వన్త = సహజ (సిద్ధశబ్ద మాచ్ఛికమాత్రపరము) సిద్ధ'ము'వర్ణకముతోఁగూడిన యనఁగా నపుం సకలింగసమమగు విశేషణమునకును, (సిద్ధ) స్త్రీసమయోాఃఁ=ఆచ్ఛిక స్త్రీసము విశేషణ మునకును, తథా = ఆప్రకారముగానే బహువచనమున కేకవచనము పాక్షికముగ నగుట సమ్మతమగును. "తద్విశేష్యక యోా రప్రాణి స్త్రీవిశేష్యక యోా రిత్యర్థ:. 'అందము - చొక్కము' ఇత్యాదయ: సిద్ధమ్వన్తా: - ఇంపు సొంపు ఇత్యాదయ:

స్త్రీసమాఃʼʼ (అహో. ౪౩౦ పు.) ఇందలి 'తద్విశేష్యకయోఃʼ అనుచోటి 'తత్' అనునది ప్రక్షిప్తపాఠము. అహోబలపతి వ్రాతచొప్పున నద్దాని యర్థ మప్రాణి స్త్రీవిశేష్యకమనియొ యంగీకరించినచో నది పూర్వార్థమునకె పునరుక్తమగుట నుత్తరార్థము వ్యర్థ మనవలసివచ్చును. కావునఁ బూర్వార్థ మప్రాణివిశేష్యపర మనియు నుత్తరార్థము ప్రాణివిశేష్యపరమనియు నర్థముచేసికొనుట యుక్తము. ఉదా:—పెక్కేనుంగులు - వీనుంగులు పెక్కు. ఇంపయినజవరాండ్రు - ʼʼఇంపయిన ప్రియురాండ్రుʼʼ (అహో. ౪౩౦ పు.) మొ. తత్సమప్రాణి విశేషణములకు రాదనునియమముచే ʼʼవంద్యములగు దైవతములు - జితసింహము లగు నేనుంగులు, జగద్భర్తలగు సురలుʼʼ ('భర్త' అనుదానికి స్త్రీత్వ మతిదిష్టము. బా. తత్స. ౫౨ సూ) (౧౫౬ విష) మున్నగుచోటులందు 'వంద్యమగుదైవత ములు' మున్నగు ననిష్టరూపములు కల్గనేరవు. 'అన్న - తండ్రి' మున్నగు విశేష్యస్త్రీసమములు విశేషణములుగా వాడఁబడినపు డీవిధి వర్తిల్లనేరదు. ఉదా:— అన్నలగుమానుసులు - ఇట 'అన్నయగుమానుసులు' అనురీతి ననిష్టరూపము సిద్ధింపనేరదు.

మహాస్మహతీవాచక స్త్రీసమవిశేష్యకతత్సమ విశేషణము (తల్లిసదయ-తండ్రి సదయుఁడు. మొ.) లకు ʼʼవికృతౌచస్త్రీలిఙ్గాఃస్త్రీలిఙ్గక సర్వనామధేయాఃస్యుఃʼʼ (౧౭౬ విష.) (౧౯౦ విష.) మున్నగుసూత్రములచొప్పున మువర్ణకాంతత్వమె సంభవింపఁదుగాన, మనోహరులగు కొడుకులు - మనోహరలగు నింతులు - బల్లిదులగు కొడుకులు మున్నగుచోట్ల నీవిధికిఁ బ్రసక్తియేలేదు. ʼʼఏకత్వం భేదకగత బహుత్వవచనానాంచ దృశ్యతే వికృతౌ...ఇంపైనప్రియురాండ్రు - ఒప్పైనసీరులు- ఇత్యాది. వికృతి పదప్రయోగస్వారస్యేన శుద్ధాంధ్రే ష్వేవైకత్వ మాచార్యస్యసమ్మ తమితి విజ్ఞాయతే...ʼʼ (అహో. ౪౩౦ పు) ఇదిసరికాదు. ʼʼగుణవద్గణో ద్వితీయైక వచనతుల్యో భవే ద్వికృతౌʼʼ అని యిట్లు వికృతిశబ్దమును గేవల సంస్కృతసమశబ్ద విషయమునఁ జింతామణికర్త యుపయోగించుటచేతను ʼʼకులిశధారల్ కుఁతితం బయ్యెʼʼ అని భట్టారకుఁడు ప్రయోగించియుండుటచేతను పై యహోబలపతి వ్యాఖ్య సరికాదనియుఁ బ్రయోగానుసారముగా నేకవచనమువచ్చునని చింతామణి వచింపఁగా నట్టి విషయము నథర్వణుఁడు వివరించెననియుఁ జెప్పుట యుక్తము. ప్రయోగములు:—లింగవిభక్తివచనసమతకు:—సీ. తనకుల బ్రాహ్మణు ననురక్తు నవిరళ, జనహోమతత్పరు విపులశబ్ద। కోసను సంహితాభ్యాసు బ్రహ్మాండాది, నానా

పురాణవిజ్ఞాననిరతుఁ। బాత్రు నాప స్తంబసూత్రు ముద్గలగోత్రజాతు.....నన్న పార్యఁ జూచి.....(ఆది. ౧ ఆ. ౯ ప.) ఉ. రాజకులైకభూషణుఁడు రాజ మనోహరుఁ డన్యరాజతే। జోజమళాలిశౌర్యుఁడు.....రాజకుహేంద్రుఁ డున్నతిన్. (ఆది. ౧ ఆ. 3 ప.) ఆ-వె.....వరుణేంద్రదేవియ। పోనిదాని దేవ యానిఁ గనియె (ఆది. 3 ఆ. ౧౪౦.) ఉ. రాజకులాగ్రగణ్య మృగరాజపరాక్రమ రాజరాజ.....(ఆది. ఆ. ౧ ఆ. ౧౬౨.) కం. ఓంకారవాచ్యునకు నన। హుంకార విరూఢభావనారాధ్యునకున్ ।.....హరిహరనాథునకు..... (విరా. ౧ ఆ. 3౨ మొ. 3౬ వ).

విశేషణవిశేష్యముల వచనవ్యత్యాసమునకు:—ఉ. యోధుల సింహనాదము మదోత్కటవారణబృంహితంబు వే। గాధికవాజిహేషితమహారవమున్ రథనేమి ఘోషమున్ । బాధితకర్ణరంధ్రమయి పర్వె.....(సభా. ౧ ఆ. ౨౬౬.) చ.....అనివారితమై చెలఁగెన్ మదీయవా। హిని భటసింహనాదహయహేషిత సింధురబృంహితధ్వనుల్ (సభా. ౧ ఆ. ౧౪౬.) మ.....మూతై పోరుకర్ణాది దు। ర్జనసంఘంబుల (సభా. ౨ ఆ. ౨౯౭.) స్రగ్ధర.....కులిశధారల్ గుంఠితం బయ్యె.....(ఆది. ౨ ఆ. ౮౨.) కం.....పెక్కులు పలుకుల్ । పలుకంగనేల (సభా. ౨ ఆ. ౧౭౨.) సీ. మాటలు పెక్కేల మానిసిగుట్టి మేనుంగసుపేరెల్లఁ ద్రుంగె (సౌప్తి. ౧ ఆ. ౩౦౨.) కం.....మాయట్టివారిమాటలు కొఱయే (సభా. ౨ ఆ. ౧౯౦.) ప్రాణివిశేషణముల బహువచనమున కేకవచనప్రయోగ ములు:—సీ. ఏనుంగు నెక్కి పెక్కేనుంగు లిరుగడ రాఁ బురవీథులఁ గ్రాలఁగలదె (విరా. ౫౫ ఆ. ౩౦౪ ప.) (పెక్కు లేనుంగులు - ఏనుంగులు పెక్కు.) ఇంపైన జవరాండ్రు. "మదికింపులు నింపుకలస్వనంబుతో" (వసు. ౨ ఆ. ౧౯.) అని యింపు శబ్దమునకు బహుత్వప్రయోగమును గలదు.

"మ. అదె నక్తంచరులందు నిందును (ఆర. ౭ ఆ. ౨౫౫.)" (అరుగో నక్తంచ రులని వ్యవహారము) మున్నగుచోటులందు 'అదె' అనుదానికి 'చూడుము' అను నర్థాన్యాహృతక్రియతో నన్వయముకాన నట్టివి దీనికి లక్ష్యములు కానేరవు (౧౧౫ II విమ.). 'సరసములు+వచనములు' మున్నగుచోట్లఁ బ్రకృతకారికలోని పూర్వార్థముచొప్పున నప్రాణి మ్వంత విశేషణమున కేకత్వము రాఁగా "సరసము+ వచనములు" అని సిద్ధించును, పిదప "మోస్తువిభక్త్యేకవచనకే పు-ంవూ" అను చొప్పున 'పు-ంపులు' రాఁగా "సరసపువచనములు - సరసంపువచనములు" అనురీతి రూపములు సిద్ధించును. (౯౪ విమ.)

స్త్రీసమంబులగు విశేషణంబులయు మువర్ణకాంత విశే
షణంబులయు బహువచనంబున కేకవచనంబు బహు

బాలవ్యా. ళంబుగానగు. ౫౦.

౫౬౦ I విషయము. మాటలు పెక్కేల - మాటలు పెక్కులేల, కులిశధార
లుంబితంబయ్యె, కులిశధార లుంబితంబులయ్యె.
ఇష్టమగుపదార్థములు - ఇష్టములగు పదార్థములు.

సంజీవని. ౫౬౦ I విష:—"మాటలు పెక్కేల - మాటలు పెక్కులేల" అనునవి స్త్రీసమవిశేషణోదాహరణములు. "ఇష్టమగుపదార్థములు - ఇష్టములగు పదార్థములు" అనునవి 'ము'వర్ణకాంత విశేషణోదాహరణములు. 'కులిశధారల్ కుంబితంబయ్యె' (కులిశ = వజ్రాయుధముయొక్క, ధారల్ = దారులు, కుంబిత మయ్యె = మొక్కవోయెను = వ్యర్థములయ్యెను.) అనుచో బా. తత్స. ౫౬ సూత్రముచొప్పున మహతీతర స్త్రీలింగవిశేషణమగు కుంబితశబ్దమునకు వైభాషిక క్లీబత్వముకాగా "కుంబితములు" అనురూప మేర్పడెను. పిదపఁ బ్రకృతసూత్ర ముచే బహువచనమున కేకవచనము రాగా "కుంబితము" అనురూపము సిద్ధించెను. బా. తత్స. ౫౬ సూత్రముచొప్పునఁ క్లీబత్వము రానిపక్షమున బా తత్స. ౫౫౫ సూత్రముచొప్పున స్త్రీలింగకులిశధారాశబ్దవిశేషణమగు కుంబితశబ్ద మాకారాంత మగుచు రమాశబ్దమువలె రూపముల నంది 'కులిశధారలు కుంబితలయ్యె' అనియే నిల్చును. కుంబితశబ్దమునకుఁ క్లీబత్వము వచ్చినపుఁ బ్రకృతసూత్రముచే బహువచ నమున కేకవచనము రానిపక్షమున 'కులిశధారలు కుంబితములయ్యె." అనురూపము గల్గును.

సూరి యథర్వణవచనమునంబలి 'అప్రాణి' శబ్దమును సూత్రమున సంగ్ర హింపకుండుటచే "వంద్యములగుదైవతములు - జితసింహములగు నేనుఁగులు - జగ ద్భర్తలగుసురలు" మున్నగుచోటులందును సూరి సూత్రముచొప్పున నేకత్వము కల్గి "వంద్యమగుదైవతములు - జితసింహమగు నేనుఁగులు - జగద్భర్తయగుసురలు" మున్నగు ననిష్టరూపములు దుర్వారము లగుచున్నవి. ఇట్లె "అన్నలగు మాను సులు లేరె యితరుల్ నీలీలకుం బాత్రముల్" మున్నగుచోటులందును "అన్న యగుమానుసులు - లేరె యితరుల్ నీలీలకుం బాత్రము" మున్నగురీతి ననిష్టరూప ములు సూరి సూత్రమున దుర్వారము లగుచున్నవి.

గుప్తార్థప్రకాశికాకర్త "ఈసూత్రంబునందు స్త్రీసమంబులును మువర్ణకాంతం బులును జడవిశేషణంబులె గ్రహింపవలెను." (బా. గు. ప్ర. ౫౫౫ పుట. ద్వి.

ము.) అని వ్రాసి యీక్రింది తిమ్మకవి సూరకవి లక్షణములను బ్రమాణముగాఁ జూపెను. ఈ బా-సు. ప్ర. పఱమున "సుస్థితులగు కొండలు" అనుచో "సుస్థితి యగుకొండలు" అనెడి యనిష్టరూపము దుర్వారమగుచున్నది. ఈతనిపఱమున వీనుంగులు పెక్కు - ఇంపైనప్రియురాండ్రు మున్నగురూపములెల్ల నసాధువులు కావలసివచ్చును. ఈతఁడు చూపిన సూరకవి తిమ్మకవి లక్షణములును సరిగా నుండలేదు. క. తెలుఁగునఁ బ్రాణిపదంబులు । వెలిగా బహువచనమునకు విస్పష్ట ముగా । నిలుచును విశేషణంబై ।పొలుపొందఁగ నేకవచనము ముఖధ్వంసీ (సర్వల. ౨ ఆ. ౧౧ ప. ౫౮ పు.) క. జడపదబహువచనములకు । నిడఁదగును విశేషణము లనేకవచనముల్ । మృడుని ఘనకీర్తులు చెడం । గడరెం దట్టరుయి దిశల నన్నవిధ మునన్ (కవిసం. ౯ తరం. ౨౦ లక్ష.) వీ రీవిధి పాఠీకమనకుండుటచేత "ఇష్టము లగు పదార్థములు" మున్నగురూపములె దుర్లభములగుచున్నవి. ఇంతియకాక వీరు స్త్రీసమముల కనువిషయమునె స్మరింపకుండుటచేత 'మాటలు పెక్కేల' మున్నగు తిక్కనాదులప్రయోగములును (సౌప్తి. ౧ ఆ. ౨౦౨.) నసాధువులె కావలసివచ్చును. మఱియు "మనోహరయగులతలు" అనురీతిగల యసాధు ప్రయోగములు సయితము వీరిలక్షణముచొప్పున సాధువులె యనవలసియున్నది.

బా. సా. పే. వ్యాఖ్య యీవిషయమున బొత్తిగాఁ బ్రమాదభూయిష్ఠమై యుండుటచే విస్తరభీతి నద్దాని విమర్శ ముపేక్షితమయ్యెను.

నన్నయ. క్వచిదన్యవిభక్త్యర్థే। ప్రథమాపి ప్రదృశ్యతే (విక్ర: అజం. ౮౭ కారి. అహో. ౩౬౫ పుట.)

కల్పతరు. ౩౬౧ విష:—ఈకారిక. ౫౫౮ విషయమున వ్యాఖ్యాతము సర్వనామ సంఖ్యాభిధాన తద్విశేష్యంబులయం దెయ్యది ముందు ప్రయోగింపంబడు దాని ద్వితీ యాదులకుం బ్రథమ బహుళంబుగానగు. ౩౬.

బాలవ్యాకరణ వివరణము. అన్నిగుట్టములకు = అన్నింటికి గుట్టములకు, గుట్టము లన్నిఁటికి=గుట్టముల కన్నింటికి, సాహిణులు మువ్వురు. ౩౬౧ I విషయము. రెండుగుట్టములకు = రెండింటికి గుట్టములకు, గుట్టి ములు రెండింటికి = గుట్టులకు రెండింటికి సాహిణులు నలుగురు, లఱుగుట్టిములకు = లఱుకు గుట్టములకు, గుట్టములు లఱుకు = గుట్టములకు లఱుకు రవుతులు లఱు. ఇత్యాదు లెఱుంగునది.

సంజీవని. ౩౬౧ I విష:—ఇతరవిభక్తివిశేషణము ప్రథమాంతముగా నుండు స్థలము చూపఁబడుచున్నది. సర్వనామము దానివిశేష్యము నను జంటలో నేది ప్రథమప్రయుక్తమగునో యది ప్రథమాంతమై తక్కినది ప్రథమేతరవిభక్త్యంతమై యుండునగును. ఈవిధి బహుళముగానఁ బ్రథమప్రయుక్తము సైతము తక్కిన దానితో సమానవిభక్తిక మయియున్నను నుండవచ్చును. ఉదా:—గుఱ్ఱము లన్నింటికి = గుఱ్ఱముల కన్నింటికి, అన్నిగుఱ్ఱములకు = అన్నింటికి గుఱ్ఱములకు, సాహిణు లనఁగా రవుతులు మువ్వు రనునది యన్వితవాక్యమగుటకయి నిల్పఁబడెను. సంఖ్యావాచకము తద్విశేష్యము నను జంటలో నేది ప్రథమప్రయుక్తమగునో యది ప్రథమాంతమై తక్కినది ప్రథమేతరవిభక్త్యంతమై యుండనగును. బహుళవిధిగానఁ బ్రథమ ప్రయుక్తము సైతము తక్కినదానితో సమానవిభక్తికమయి యున్నను నుండవచ్చును. ఉదా:—రెండుగుఱ్ఱములకు = రెండింటికి గుఱ్ఱములకు, గుఱ్ఱములు రెండింటికి = గుఱ్ఱములకు రెండింటికి 'సాహిణులు నలుగురు' అను దానితో నన్వయము. తెలుఁగున సంఖ్యావాచకమెల్ల సర్వనామమె యైనను సంస్కృతమున నట్లు కాదింజేసి తత్సమసంఖ్యావాచకములందును సీవిధి వర్తించుటకై 'సంఖ్యాభిధాన' శబ్దము సూత్రమున వచింపఁబడెను. అద్దాని కుదాహరణము:—లఱ్ఱగుఱ్ఱము లకు = లఱ్ఱకు గుఱ్ఱములకు, గుఱ్ఱములు లఱ్ఱకు = గుఱ్ఱములకు లఱ్ఱకు 'రవుతులు లఱ్ఱ' అనుదానితో నన్వయము. 'రవుతులు లఱ్ఱ' అనుచోటి మహద్విశేషణ లఱ్ఱశబ్దమునకు "లఱ్ఱసంఖ్యవారు" అని యర్థము. (౩౭3 విష.). ద్వితీయాదుల కనెడి సూత్రములోని వచనముచొప్పున, "గుఱ్ఱము లన్నిటిని = గుఱ్ఱముల నన్ని టిని, గుఱ్ఱము లన్నిటియందు = గుఱ్ఱములం దన్నిటియందు" మున్నగులఱ్ఱ్యములను గ్రహింపనగును. సూరి యమహత్తులను మాత్రమె యుదాహరించినను సూత్రమున నట్టి నియమము లేమింజేసి "మనుష్యులందఱను = మనుష్యుల నందఱను, జనులంద ఱయందును = జనులయం దందఱయందును మొదలగులఱ్ఱ్యములను సైత మెన్న నగును.

'రెండుగుఱ్ఱములు' అనుదానిలోని రెండుశబ్దమును 'అన్నిగుఱ్ఱములు' అను దానిలోని 'అన్ని' శబ్దమును బ్రథమాంతములనుచు నుదాహరించుటంజేసి యవి వ్యస్తములె యను సూరియాశయమును గ్రహింపవలయును. అవి సమాసగతము లన్నచో బ్రకృతసూత్రమునకు లఱ్ఱ్యములు కానేరవు. సూరి యట్లు సూత్రించెనే కాని కొన్నిచోటుల సీవిధి వర్తిల్లనేరదు. 'మాయిద్దఱిలో = మాలో నిద్దఱిలో' అనుచో 'మేమిద్దఱిలో' అనురీతి ప్రయోగములు గన్పట్టలేదు. ఇట్లె 'మనయంద

ఱలో' అనుచో "మనయందఱలో" అని సిద్ధింపనేరదు. (విస్తర.) ప్రయోగములు:—కం.....మన। కీచకులందఱను రాత్రి గీటడఁచె రహా। సోచిత..... (విరా. ౫ ఆ. 33ం.) ఉ. ఆరయ సీకు నాకుఁ గులమంతకు సీనృపకోటి కుర్వికిన్ (ఉద్యో. 3 ఆ. ౩౬౨) ఉ...పార్థివసూను లిద్దఱు। గ్రీడయపోలెఁ గిట్టి..... (ఆర. ౭ ఆ. ౧౧౧.) సీ. దివ్యదేహోద్ధత దీప్తిసంతానంబు దిశలు పదింటను దీటు కొనఁగ (మహా. ప్ర. ౧ ఆ. ౪౨.) చ. అతఁ డొకరుండ లోకముల కన్నిటికిన్ మహనీయ వై। వతము.....(ఆను. ౫ ఆ. 3౧౭.) తే-గీ. వానియన్నింటి కంటె మేలైనళాంతి (ఉద్యో. ౨ ఆ. ౮౫.) క. మాయిరువురతోఁ గయ్యము। సేయ (ఉద్యో. ౨ ఆ. ౧3౫.) తే గీ ఏతిఱొను మీవు మాయేవురందు (శల్య. ౨

విస్తర. ౩౬౧ I విష:—"సంఖ్యాప్రయుక్తవిశేషణము.....అని సూత్రించి సూరియొక్క యీసందర్భమును ద్రిలింగలక్షణశేషకర్త సవరించుట నరయునది" (బా. సా. వే. కార. ౩౬ సూ. వ్యా. ౩౯౯ పు.) అను వేటికి వాఖ్య సరికాదు. సూరిగారి యీసందర్భమునకును ద్రిలింగలక్షణశేషకర్తగారి యీసూత్రములకును నేమియు సంబంధము లేదు. ఆప్రౌఢవ్యాకరణసూత్రము బా. కా. ౩౬ సూత్రమును సవరింప లేదు. "ఒకటి = ఒకఁడు, ఒకండ్రు." అను శబ్దములయు 'అర - పావు - మున్నగు సంఖ్యార్థకశబ్దములయుఁ బ్రయోగము సమాసవ్యస్తతలలో నుండు వచనములరీతినిమాత్రమె యీప్రౌఢవ్యాకరణసూత్రము వివరించుచున్నది. అట్టి వివరణమునైతము చాలవఱకు నిరాధారము. (ప్రౌఢ. శబ్ద. ౮-౫ సూ.) 'డెబ్బదియొక్క రథము' అనవలెనుగాని 'డెబ్బదియొక్క రథములు' అనరాదఁట - వ్యస్తతలో 'రథములు డెబ్బది యొక్కటి' అని యిట్లు విశేష్యము పూర్వపదమే కావలెనఁట. ఇట్లనుట కాధారమేమో తెలియకున్నది. రెండున్నర రూపాయవంటి ప్రయోగములు బొత్తిగా లభింపవు. "సంఖ్యాప్రయుక్తవిశేషణమే కాంతంబయి యమహద్విశేష్యకమయ్యు, తదంశాంతంబయి మహదమహద్విశేష్యకమయ్యు, సమస్తంబు వ్యస్తంబు నగుచో విశేష్యంబు క్రమంబుగ నుత్తరపదంబు నేకవచనాంతంబును, పూర్వపదంబు బహువచనాంతంబునగు. ఉదా:—డెబ్బదియొక్కరథము = రథములు డెబ్బదియొక్కటి; రెండున్నరమాసి = మాసులు రెండున్నర; రెండున్నరరూపాయ = రూపాయలు రెండున్నర. మొ." (ప్రౌఢ. శబ్ద. ౮ సూ.) ఇట్టిసూత్రము ప్రకృతసూత్రమును (బా. కార. ౩౬ సూ.) సవరించునటుల యెట్లు? "రథములు డెబ్బదియొక్కటికి" అని ప్రకృతసూత్రము చొప్పున వచించుటకుఁ బ్రతిబంధ మేమున్నది?

ఆ. ౧౦౨ ప.) క. అనేకములు గలవు వాని యన్నిటిలోనన్ (అను. ౨ ఆ. ౧౩౮.) క. తమ మువ్వురుఁ బూర్వజ పూ। ర్వముగఁ బ్రమోదంబుతోఁ వివాహంబైనన్ (నిర్వ. ౨ ఆ. ౮౩ ప.) ఇట్టియెడల "అని యన్నిటికంటె-మే మిరువురతో-మే మేవు రందు-అవి యన్నిటిలోనన్ - మున్నగురీతి బ్రయోగములు కన్పట్టలేదు.

షష్ఠీ విశేషణానాం। ప్రథమాస్యాత్ ఆం. చిం.
నన్నయా అజం. ౧౪ కారి. అహో. 3౧౫ పు.)
౫౬౭ విషయము. విభాషయా సుసన్తం స్యా। దత్ర షష్ఠీవిశేషణమ్
(విక్ర. అజం. ౪౧ కారి. అహో. 3౧౫ పు.)

కల్పతరు. ౫౬౭ విష:—షష్ఠీ విశేషణానామ్ = షష్ఠ్యన్తములకు విశేషణము లగు శబ్దములకు, ప్రథమాస్యాత్ = ప్రథమావిభక్తి యగును. ఉదా:—సుగు ణాభిరామునకు రామునకు వందనము. ఈవిధి పాణీకమని చింతామణి చెప్ప కుండుటంజేసి యథర్వణుఁడు సవరించుచున్నాఁడు:—అత్ర = ఈ తెల్లుఁభాషయందు, షష్ఠీ విశేషణమ్ = షష్ఠ్యంతవిశేషణము, విభాషయా = వైకల్పికతచేత, సుసన్తం స్యాత్ = ప్రథమాంతము నగును. ఉదా:—సుగుణాభిరామునకు రామునకు నమస్కారము - సుగుణాభిరామునకు రామునకు నమస్కారము. "భ్వాద్యర్థవ్యవ థానేతు। భేదస్యస్య నిఖిలం భవేత్" (౫౬౩ విష.) ఆను నథర్వణవచన స్వారస్య ముచే షష్ఠీతరవిభక్త్యంతముల విశేషణములకు భ్వాద్యర్థవ్యవథానము లేనపుడు ౫౬౧ ౫౬౧ I విషయములచొప్పునఁ బ్రథమావిభక్తి నిల్చుట కొన్నిచోట్ల నగునని యు షష్ఠీవిశేషణములుమాత్రము విభాషగఁ బ్రకృతసూత్రముచొప్పునఁ బ్రథమాం తము లగుట సార్వత్రికములనియు గ్రహింపవలెను. చ. కురుకులజుండు పాండునకుఁ గుంతికిఁ బుత్రుఁడు రాజధర్మ బం। ధురచరితుండు నీ వితనితోడ రణం బొనరించె దేని (ఆది. ౬ ఆ. ౪౫ ప.) చ. మదుకఁడనైన నాదుబలముం జలముం వివిధాస్త్ర సం। పదలును బోయి మీగురుఁడు భార్గవుచే వినుము. (ఉద్యో. ౪ ఆ. ౨౬౬.) ప్రయోగము లిట్లుండ సహోబలపతి యీక్రిందిరీతిని వ్రాయుట సరికాదు. "ఆద్యుఁడు హిరణ్యగర్భనం దంతకంటె - నిత్యాదికవిపితామహాద్యుక్తిస్తు నిర్వా లైవ." (అహో. 3౧౫ పు.) (బా. గు. ప్ర. కర్త. యిట నసంగతముగా వ్రాసెను. చూ. ౨3౬ పు. ద్వి. ము.) అనెడి కవిశిరోభూషణవ్యాఖ్య సాహసైకమూలము. "క్వచిదన్య విభక్త్యర్థే। ప్రథమాపి ప్రదృశ్యతే" (౫౬౮ విష.) అని యథర్వణుఁ డట్టిప్రయోగములను సంగ్రహించియున్నాఁడు. "కొన్నియెడల విశేషణంబు ద్వితీ యాదులకును బ్రథమ చూపట్టెడి. చ అహీనబాహుబలసారఘనుల్ మధుకైటభాది

జై । త్యపతులనెల్లఁ ద్రుళ్ళడఁచె (నిర్వ. ౫ ఆ. ౧౩ ప.) క. తండ్రీ ఘటోత్కచుఁడు మీ । తండ్రి గలుగఁగాదె తల్లి ద్రౌపదితోడన్ । .....(జైమి. ౧ ఆ. ౯౭.)" (ప్రౌఢ. కా. ౨౨ సూ.). ఆథర్వణమున కుదాహరణాంతరములు. ఎ-గీ. ఆద్యుఁడు హిరణ్యగర్భునం దంతకంబె (ఆము. 3 ఆ. ౨౦ ప.) క.....రున । కీచకులందఱను రాత్రి గీటడఁచె రహ । స్యోచిత.....(నిరా. ౫ ఆ. 33౧.) క. మాతండ్రి పరాశరసుతు । చేతం బడసితి ననుజ్ఞ (ఆశ్ర. ౧ ఆ. ౮౩ ప.) సీ. దివ్యదేహోద్ధత దీప్తిసంతానంబు, దిశలు పదింటను దీటుకొనఁగ (మహా. ప్ర. ౧ ఆ. ౪౨.) మ... ప్రయో । జన.....దుశ్చారిత్రకుం డాసు యో । ధనున్'.....(ఉద్యో. 3 ఆ. ౯౨.) సీ.....ఆ-వె.....అస్త్రకళాస ము । జ్జలుఁడు పార్థుతోడ (కర్ణ. ౨ ఆ. ౪౩.) ఉ.....పార్థివసూను లిద్దఱుం । గ్రీడయపోలె.....(ఆర. ౭ ఆ. ౧౧౧.) బాల. కార. ౨౬ సూత్రమును ప్రౌఢ. కార. ౨౨ సూత్రమును సంగ్రహించుచున్న పై యథర్వణకారికకుఁ బహుప్రయోగములు మూలమగుచున్నవి.

సమాసపూర్వావయవమగు షష్ఠ్యంతవిశేష్యమునకు విశేషణమయినను బ్రథమాంతమగుట మహాకవిప్రయోగదృష్ట మగుచున్నది. "విశేష్య స్యాభిన్నత్వేపి ఇదం విశేషణమ్. ఉ. ప్రల్లదుఁడైన యొక్కకులపాంసను చేసినదానఁ దత్కులం బెల్లను నిశ్శా ద్యాచాంద్యోక్తి రత్ర మానమ్" (అహో. 3౧౫ పు.) ఈప్రయోగము భ్వాద్యర్థవ్యవధానము గల్గియున్నది. ఇట్లుగాకున్నను బ్రథమాంతమగుట కలదు. "ఓక్కచో సమాసాంతర్గతవిశేష్యంబులకగు విశేషణంబుల షష్ఠికిని బ్రథమ చూపట్టెడి. ఉదా:—ఉ.....పార్థివ । ప్రాగ్రసరుండు ధర్మసుతుపన్నిది నీకు నలంఘ్యము (ఆర. ౫ ఆ. ౪౧౬.) చ. లసదగణ్యగుణౌఘవిచిత్రుఁ డమ్మహా । త్ము చరితంబులు ము. ఉత్పుల్ల లోచనుఁ డావిష్ణునిమూ ర్తితో (హరి. ఉ. ౫ ఆ.) ఉ. విస్ఫురన్మహా । విక్రముఁ డైనదేవుఁడు త్రివిక్రముసొమ్ములు (హరి. ఉ. ౬ ఆ.)" (ప్రౌఢ. కార. ౨౧ సూ). క.....భుజా । టోపభయంకరుఁ డర్జును । కోపానల మడరి ముట్టికొనదే వారిన్ (ఉద్యో. ౧ ఆ. ౪౬.). అహోబలపత్యాదుల యను రోధమునఁ బయిరీతిని వ్యాయఁబడెనేకాని బాగుగఁ బరిశీలించినచో నట్లు చెప్పవలసిన ప్రసక్తి యగపడదు. పై ప్రయోగములందలి శేషషష్ఠ్యంత విశేష్యములెల్ల యొక్కవిభక్తిలోపించిన వ్యస్తరూపములె యని చెప్పుటలో బాధ యగపడదు. అట్టివి పెక్కుప్రయోగములు ఆశ్వ విషయమునఁ జూపఁబడెను. మఱియు నహో బలపండితీయ త్రిలింగలక్షణశేషాదుల వ్యాఖ్యలచొప్పున "భుజా । టోపభయంకరుఁ

డర్జునకోపానలము" అనురీతి ప్రయోగములును సాధువులనవలసివచ్చుచున్నది. అట్టివి సాధువులు కానేరవు, సిద్ధసమాసగతషష్ఠ్యంత విశేష్యముయొక్క విశేషణము నకుఁ బ్రథమవచ్చు ప్రయోగములు కానరావు. ఇచటి నారాయణీయగాణపత వివరణములును సరిగ లేవు (నారా. ౨౮౭ కారిక. ౮ పద్య.).

"క్రియాన్వయంబున రెండుపదంబులకు స్వస్వామిసంబంధంబుగలచో సంబంధి పదంబు షష్ఠికి ద్వితీయయగు. క. కొన్ని వెడమాటలాడుచు। నన్ను నతఁడు చెట్టవట్టినన్ (విరా. ౨ ఆ. ౧౭౮.) ఉ. కట్టియ వైచె నెన్నుదురు గాఁడ భవత్తన యండు మాద్రిలేఁ। బట్టిని (శల్య. ౧ ఆ. 3౭౭.) ము. రాముతమ్మునిన్ లవుం। డిరు మూఁడమ్ములఁ జాపముం దునుమ (జై. ౬ ఆ.) క. నరసూను నపుడు కర్ణజుఁ। డిరుమూఁడు శిలీముఖము లెదసించిన (జై. ౭ ఆ) మొ." (ప్రౌఢ. కా. ౨3 సూ.). ఈ ప్రౌఢవ్యాకరణసూత్రముసైత మనావశ్యకమె. రెండవయుదాహృతిలో "మాద్రిలేఁబట్టి నుద్ధేంచి కట్టియవైచె"నని యన్వయింపనగును. మొదటియుదాహృతిలో "నన్నుఁ గొన్ని వెడమాటలాడుచు నతఁడు చెట్టవట్టినన్" అని యన్వయింపనగును. మూఁడవయుదాహృతిలో "తమ్మునిన్ లవుండు" అనుచో 'తమ్ముని' అనునది 'యొక్క' షష్ఠి లోపింపఁగా మిగిలినవ్యస్తపదము. అట్లె నాల్గవయుదాహృతియందును "నరసూను" అనునదియు 'యొక్క' విభక్తి లోపింపఁగా మిగిలినవ్యస్తపదము. (౨౫౧ విష.) రెండిటియందును నజయ్యతారూపార్థవిశేషబోధకచార్థక 'ను' శబ్దయోగమున "రాముతమ్మునిన్ - నరసూనున్" అనురూపములు సిద్ధించును. (౨౪ విష.)

షష్ఠ్యంతవిశేష్యము 'కు' విభక్త్యంతమగునపుడు దానివిశేషణము వైకల్పికముగాఁ బ్రథమాంతమగుటలో వివాదమే లేదు. ము.....ఉద్దండగం। డక వేదండవరాహావాహారిపుడ్డవ్యాప్రు మీమనుచుకొం। డకు రాఁజెల్లునె (మనుచ. ౨ ఆ. ౧౬ ప. ప్రాసస్థలము.). "నన్నయ యీరీతిగ 'అయిన' అగు మొదలగు థాతుజవిశేషణములతో వ్యవ్యవహితము లయినప్పుడే షష్ఠీవిశేషణములకుఁ బ్రథమావిభక్తిని వాడియున్నాఁడు. 'అనఘచరితుఁడు రఘునందనునకుఁ బ్రణతి' అను నిట్టి ప్రయోగముల నాతఁడుచేయలేదు." (ఆం. భా. చ. ౧౬32 పుట.) అను భాషాచరిత్రవ్రాత కల్ల. క. ఆచార్యుఁడు ద్రో। ణునకున్ శిష్యుఁడ నెందును। నన వద్యుఁడ నేకలవ్యుఁ డనువాఁడ మహిన్ (ఆది. ౫౫ ఆ. ౨32.) ఉ.....పార్థివ। ప్రాగ్రసరుండు ధర్మసుతు పన్విది (ఆర. ౫౫ ఆ. ౪౧౬.) ఇట్లు నన్నయప్రయోగించి యున్నాఁడు.

ఒకానొకచో విశేషణంబుల షష్ఠికిం బ్రథరు విభాష

బాలవ్యా. నగు. ౩౭.

౩౬౭ I విషయము. సుగుణాభిరామునకు రామునకు జోహారు వొనర్చెద-

సుగుణాభిరామునకు రామునకు జోహారు వొనర్చెద.

సంజీవని. ౩౬౭ I విష:—స్పష్టార్థము. ప్రౌఢ. కార. ౨౧ సూత్రము దీనిని సవరించుటకై యుపదేశింపఁబడినది. ఆవిషయమును బా. గు. ప్ర. వ్యాఖ్యాత యీసూత్రవృటీకలో సవిస్తరముగా విమర్శించి సంస్కృతవ్యాకరణవిషయము లను బెక్కిటి నెక్కించెను. వానినెల్ల బా. సా. పే. వ్యాఖ్యాత స్వీకరించెను. కల్పతరువులో వివరించినరీతిని "భుజాటోపభయంకరుఁ డర్జును కోపానలము" మున్నగుస్థలములు వ్యస్తములె యగుటచే వారివిమర్శమెల్ల వృథయగుచున్నది.

నన్నయా భ్వాదర్థవ్యవథానేతు । భేద్యస్య నిఖిలం భవేత్

౩౬౭ విషయము (వికృ). అజం. ౪౧ కారి. అహో. 3౧౫ పు.)

కల్పతరువు. ౩౬౭ విష:—భ్వాదర్థ = భూప్రభృతిధాతు వులరూపముల వ్యవథానేతు = వ్యవథానమందైనచో, విశేషణవిశేష్యములకు భూప్రభృతి ధాతురూపముల యన్వయవ్యవథాన మున్నచో, భేద్యస్య = విశేష్యమునకు, నిఖిలంభవేత్ = సకలవిభక్తులు నగును. విశేషణము ప్రథమాంతముగాను విశేష్య మితరవిభక్తులుగలదిగాను వికల్పముగ భ్వాదర్థవ్యవథానమందు యథేష్టముగాఁ బ్రయోగింపవచ్చునని యర్థము. భ్వాదర్థవ్యవథానముచేయక విశేషణవిశేష్య ములను సమానలింగవిభక్తివచనములు గల్గునట్లును బ్రయోగింపనగును. భ్వాదర్థము లనఁగా, భూధాత్వర్థకము 'అగు' మున్నగుధాతువులు. ఆది శబ్దముచే 'అను' ధాతువు మున్నగునవి గ్రాహ్యములు. అట్టిధాతువులనుండిపుట్టిన విశేషణరూపము లనఁగా అగు-కాని మున్నగు ధాతుజవిశేషణములు. వ్యవథానమనఁగా విశేషణము ధాతుజవిశేషణముతో నన్వయించుచుండఁగా నట్టి ధాతుజవిశేషణము విశేష్య ముతో నన్వయించుటయని తాత్పర్యము. సమాపకక్రియలందలి తిఙ్ఞుచే కర్తృకర్మాదు లభిహితము లగునపుడట్టి కర్తృకర్మాదివాచకములకుఁ దృతీయ ద్వితీయ మున్నగు నవిరాక ప్రాతిపదికార్థప్రథరు వచ్చునట్లె ధాతుజవిశేషణాన్వయమునందును గర్తృ కర్మాదులు కృత్తుచే నభిహితములగునుగాన నట్టిస్థలములందలి కర్తృకర్మాదు లకును బ్రథమయేవచ్చునని "కర్తాదేః కర్తృత్వం ప్రథమాచ నవర్ణకళ్చ తద్వత్ స్యాత్" అను చింతామణిసూత్రముపదేశించుచున్నది. (బా. సమా. ౩౬ సూ. ౩౭౮. విష.) కాననట్టిపద్ధతిచొప్పున విశేష్యమేవిభక్తితోనున్నను ధాతుజవిశేషణా

న్యాయమున విశేషణవాచకము ప్రథమాంతమెయగునని తాత్పర్యము. విశేష్యము లకువలెనె విశేషణములకును క్రియాన్వయము సంస్కృతాంధ్రవైయాకరణ సమ్మ తమైయున్నది. (౨౫౯ విష.). ఇట్లగుటంజేసి ప్రకృతాధర్వణకారిక సిద్ధార్థానువాదకమెయని యొఱుంగునది. ఉదా:—సుగుణుఁడగు మనజునకు శ్రేయము గల్గును. సుగుణుఁడయిన మానవుని. సుగుణుఁడుకానియనుష్ణునకు శ్రేయస్సు దుర్లభము. మొ. ఇవి భూతార్థత్వర్థకముల కుదాహృతులు. ఆదిశబ్దముచే - పండితుఁడను ప్రసిద్ధిగలరాముని కి - పండితుఁడని యొన్నికగన్నరాముని చే - పండి తుఁడు నాఁబరఁగురాముని - పండితుఁడనఁబడని దేవదత్తునికై. మొ. ప్రయోగ ములు. చ.....ప్రసిద్ధులై విమలపద్మనాభోద్భితులైన పాండవో । త్తముల చరిత్ర (ఆది. ౧ ఆ. ౧౪.) చ. అనులసువర్ణశృంగఖురమై కపిలంబగు గోశతం బును.....(ఆది. ౧ ఆ. ౧౫.) ఉ.....తనకిష్టుఁడున్ సహా । ధ్యాయుఁడు నైనవాఁడు. క. దేవసములైన యనుజుల। తో విప్రులతో రథాళితో వచ్చి..... (ఆర. ౨ ఆ. ౫ ప.) క. వినుఁడే బుణ్యశ్లోకుం । డనఁగ సదా యజ్ఞనిరతుఁ డనఁగ ధరిత్రిం । దనరిన నలుభార్యను స । జ్జనుతదమయంతియనఁగఁ జనియెడు దానన్ (ఆర. ౨ ఆ. ౯౯.) ఉ. తే । బోలలితుండు నిర్మలయశోమండగు ధర్మత నూజుపాలికిన్ (ఆర. ౨ ఆ. ౨౯౨.)

భవత్యర్థవ్యవహితంబులగు విశేషణంబులకుం బ్రథమయగు. ౨౮.

అగు మొదలగునవి భవత్యర్థములు విద్యాశాలియగు పురుషుని సకలజనులు సన్మానింతురు. భూతదయాళురగు మహాత్ములకు శ్రేయంబుగలుగును. అతిమానుషమత్యద్భుత । మతిదుష్కరమయిన కేశవార్జునకృతి.

భవత్యర్థకంబు సన్నిహితవిశేషణంబునకు నద్దాని ముందువిశేషణంబుల కంతపదంబును బహుళంబుగా ననుప్రయుక్తంబగు. ౨౯.

బాలవ్యాకరణ వివరణము. అతులుఁడయి యప్రమేయుఁడౌ హరిని గొలుతు. అయిపదానుప్రయోగంబు లేనిచోఁ దుది ౨౬3 I విషయము. విశేషణంబునకేని విశేషణంబు లన్నింటికేని మీఁద సముచ్చయార్థంబు విభాషం బ్రయోగింపఁబడు. 30. ఆద్యుఁడప్రమేయుఁడు నగు హరినిగొలుతు.

ఆద్యుఁడు నప్రమేయుఁడునౌ హరినిగొలుతు.
ఆద్యుఁ డప్రమేయుండగు హరిని గొలుతు.

ధాతుజవిశేషణవ్యవధానంబున విశేషణంబు లన్నిటి కయి పదం బనుప్రయుక్తంబగు. 3౧.

బాలవ్యా. ౩౬3. I విషయము ఆద్యుఁడయి యప్రమేయుఁడై యఖలసేవ్యుఁడై యొసఁగెడు దేవుని నభినుతింతు. ఇచట మఱియుం బ్రయోగవైచిత్ర్యంబు గల దది ప్రయోగంబుల నెఱుంగునది.

భావార్థకాదియోగంబునం గర్తకుం బ్రథమ యగు. 3౨.

రాముఁడు వచ్చుట, రాముఁడు రాఁగా లక్ష్మణుండు గాంచె. రాముఁడు విల్లందినం త్రిలోకంబు లాకు లంబులగు. రాముండు పట్టినప్రతిన వారింపం దరంబుగాదు.

సంజీవని. ౩౬3 I విష:—బా. కా. ౩౮ మొ. 3౨ సూత్రమువఱకుఁగల బాలవ్యాకరణవిషయములు సయితము సిద్ధార్థానువాదకములే యనఁదగునుగాని వానివై ఖరినిబట్టి చూడఁగా సూరి యట్లు తలంచెనని తోఁచకున్నది. భావార్థకాదిప్రత్యయములెల్ల బా. క్రి. ర౮ సూత్రముచొప్పునఁ గర్తృర్థమందును గర్మార్థమందును విధింపఁబడిన వగుటంజేసి వానిచేఁ గర్తృకర్మార్థము లభిహితములే యనఁదగును గాన నట్టి కర్తృకర్మవాచకములకుఁ బ్రాతిపదికార్థ ప్రథమయై వచ్చును. కావున "భావార్థకాదియోగంబునం గర్తకుం బ్రథమ యగు" (బా. కా. ౩౮ సూ.) అనుసూత్రము సిద్ధార్థానువాదకమె యనుటలో సందేహములేదు. బా. కా. ౩౮ సూత్రమునఁ బేర్కొనఁబడిన భవత్యర్థవిశేషణ ములును ౩౯-30-3౧ సూత్రములలోఁ బేర్కొనఁబడిన భవత్యర్థధాతుజవిశేషణ ములును 'అయి' పదంబును భావార్థకాదులలోనివె (బా. కా. 3౨ సూ.) యగుటం జేసి వానితో నన్వయించు విశేషణములును బ్రథమాంతములగుట సిద్ధార్థమెకాని యవూర్వవిషయముకాదు.

౩౮ సూత్రవృత్తిక:—ఇందుఁ బేర్కొనఁబడిన భవత్యర్థము లనఁగా "అగు" ధాతుజన్యములగు విశేషణములుమాత్ర మె యని గ్రహింపవలయును. ౩౯-30-3౧ సూత్రములలో వచింపఁబడిన 'అయి' పదంబుసయితము భవత్యర్థకరూపమె

యయినను నద్దానిని సూరి యిం దుద్దేశింపలేదు. అ-30-3ం సూత్రములలో 'అయి' పదప్రయోగమునఁగల్గు వాక్యన్యాయసిద్ధవిషయములు వివరింపఁబడును. భ్వాదర్థేత్యాదర్థధర్వణ వచనమునందలి 'ఆది' శబ్దము నర్థము సూచిచే సంగ్రహింపఁబడనే లేదు. అనుథాతుజన్యములగు విశేషణములు విశేషణవిశేష్యములకు వ్యవథాయకము లగునప్పుఁడు విశేష్యమే విభక్తితో నున్నను విశేషణము ప్రథమాంతమగునని సూత్రార్థము. 'పురుషునిన్' అనువిశేష్యము ద్వితీయాంతమయినను 'అగు' అనెడి భవత్యర్థకవిశేషణముచే వ్యవథాపితమగు 'విద్యాశాలి' అనువిశేషణము ప్రథమాంతమైయున్నది. ఇట్లె తక్కినస్థలములందును లక్ష్యలక్షణసమన్వయమును గ్రహింపవలయును. అనుథాతుజవిశేషణము పెక్కువిశేషణముల కొక్కటియే వ్యవథాయక మగుటకు 'అతిమానుష' మిత్యాది భట్టారకపదభాగ ముదాహరింపఁబడెను. క. అతిమానుష మత్యద్భుత । మతిదుష్కరమైన కేళవార్జునకృతి గో । పతి చూచి మెచ్చి సురపరి । వృతుఁడయి చనుదెంచెఁ గృష్ణవిజయుల కడకున్ (ఆది. ౮ ఆ. 3౯౯ ప) (గోపతి = స్వర్గపతి. 'కృతిన్' అనిభేదము.) "అతిమానుష మత్యద్భుత । మతిదుష్కరమైన కేళవార్జునకృతి ఇత్యాదిస్థలంబులయందు" (భా. గు. ప్ర. 232 పుట. ద్వి. ము.) అని ప్రకాశికాకర్త యుదాహరించుట పొరపాటు. ఈవాక్యమున ద్రుతలోప మసంభవము.

అ॥ సూత్రపువ్యాఖ్య:—'అయి' అనునది యనుథాతుక్త్వార్థకరూపము. 'ఔ' అనునది 'అగు' థాతుతద్ధర్త్రర్థకవిశేషణరూపము. కాన రెండును భవత్యర్థ రూపములు భావార్థకాదులలోనివియు నగుచున్నవి. అయిపదముతో నన్వయించు 'ఆద్యుఁడు' అనువిశేషణమును, 'ఔ' పదముతో నన్వయించు 'అప్రమేయుఁడు' అనువిశేషణమును ప్రాతిపదికార్థప్రథమాంతములయినవి. 'అయి' అనుక్త్వార్థకము 'ఔ' అనుథాతుజవిశేషణముతోను నట్టిథాతుజవిశేషణమగు 'ఔ' పదము "హరిని" అనువిశేష్యముతోను వాక్య సామాన్యన్యాయసిద్ధముగా నన్వయించుచున్నవి. ఇట్టివాక్య న్యాయసిద్ధవిషయములను సూరి ప్రత్యేకముగా సూత్రించుట కేవల మనావశ్యకము. బహుళమనుటచే "ఆద్యుఁడప్రమేయుఁడౌ హరిని గొలుతు" అనియు నుండవచ్చును. చ. అనిలజవాశ్వయుక్తమయి హాటక రత్నవిచిత్రతార్క్ష్యకే । తనమయి మేఘనాదమయి దారుకసారథి యైన దివ్యకాం । చన రథమెక్కి (సభా. ౩ ఆ. ౮౪.)

30 సూత్రపువ్యాఖ్య:—పయిరీతిని 'అయి' పదప్రయోగము లేనపుడు ప్రథమాంతవిశేషణములు పెక్కులున్నచో వానియన్నిటి తుదిని సముచ్చయార్థక

'ను' శబ్దము నిల్చుటయు లేక రా I విషయములోని "అయుతా వపి సంయుతై" అను నధర్వణసూత్రముచొప్పున యథాసంభవముగా 'ను' శబ్దము నిల్చుటయు వాక్యన్యాయసిద్ధములై యున్నవి. అట్టి విషయములను బ్రత్యేకముగా సూత్రించుట యనావశ్యకము. సూరి యిట్లు సూత్రించెనేకాని తానే యుదాహరించిన "అతిమానుష మత్యద్భుత। మతిదుష్కరమైన కేళీవార్జునకృతి (నీ)" (ఆది. రా ఆ. 30ర్ప.) అను భట్టారకపద్యమున నొక్కటేని సముచ్చయార్థక 'ను' శబ్దము ప్రయోగింపఁబడలేదే! తానును 'ఆద్యుఁడప్రమేయుఁడగుహరిని గొలుతు' అని యుదాహరించెనుగదా. మొదటియుదాహృతిలోఁ దుదివిశేషణముమాత్ర 'ను' శబ్దాంతమై యుండునట్లును రెండవయుదాహృతిలో విశేషణములన్నియు 'ను' శబ్దాంతములై యుండునట్లును మూఁడవయుదాహృతిలో విభాష ననుదానికి సరిగ నొక్క విశేషణమేని 'ను' శబ్దాంతము కాకుండునట్లును సూరి తనసూత్రము నకు నుదాహరించెను.

30 సూత్రపువ్యాఖ్య:—అగుథాతు భిన్నమగు వేఱొండుథాతువునుండి పుట్టినవిశేషణము వ్యవథాయకమగునపు డనఁగా నట్టి యితరథాతుజవిశేషణము విశేష్యమునకు సన్నిహితమయి దానితో నన్వయించునపు డట్టి విశేష్యపువిశేషణములెల్ల 'అయి' పదముతో నదుకునని యర్థము. ఉదా:—ఆద్యుఁడయి యప్రమేయుఁడై యఖిలసేవ్యుఁడై యెసంగెడుదేవుని నభినుతింతు = ఇందు 'దేవునిన్' అను విశేష్యమునకు విశేషణములయ్యు - 'అయి' పదముతో నన్వయించున వగుటంజేసి 'ఆద్యుఁడు' మున్నగువిశేషణములు ప్రథమాంతములయ్యెను. అట్టి యగుథాతుక్త్వాంతరూపములగు 'అయి' పదంబులన్నియు 'ఎసంగెడు' అనుథాతుజ విశేషముతో నన్వయించుచున్నవి. అట్టి థాతుజవిశేషణము 'దేవునిన్' అను విశేష్యముతో నన్వయించుచున్నది. ఇట్టి వాక్య న్యాయసిద్ధవిషయములను సూరి ప్రత్యేకించి సూత్రించుట యనావశ్యకము. వాక్యమున నర్థవంతమయి ప్రత్యేకాన్వయముకల్గిన 'అయి' పదంబు ననుప్రయుక్తమని వచించుట సరికాదు. ఇంకను వివిధములగువింతలు మహాకవులవాక్యములందుఁ గలవనియు వాని నట్టి ప్రయోగంబుల నెఱుంగ నగుననియు సూరి యింతతో విరమించుట ప్రశస్యమే.

ప్రయోగములు:—మథ్యాత్తరము - అని ననివృత్తులై పుణ్యచరితులై యాత్మప్రబోధ। వినిహితచిత్తులై సర్వథర్థార్థవిదులయి తృప్తిఁ। దనరెడు రాజర్షి వరులకు.....(ఆర. 1 ఆ. 13ర.) మఱియుం బ్రయోగవైచిత్ర్యంబు:—

క. నీ యడిగిన యర్థాభి । ప్రాయములకు నుత్తరంబు పరువడిఁ జెప్పన్ । ధీయుత బ్రాహ్మణులకుఁ గా । కాయతమతులయ్యు నొరుల కలవియె చెప్పన్. (ఆర. ర ఆ. ౧౩౫.) 'ఆయతమతులయియు' అనురీతిని విశేషణ మయి పదాంతమయి యుండఁగా నొరులకు ననువిశేష్యమునను ముందేదేని థాతుజవిశేషణముకాని 'ఉండినను మున్నగు సుగ్రహ్యాయముగల పదములుగాని లేకుండుట వింత. సీ. చక్రధరుండయ్యు జలరుహనాభుండు గాండీవధరుఁడయ్యుఁ బొండవుండు । నుండిరి. (ఆది. ౪ ఆ. ౨౬౧.) క. పంబి యజనాధ్యయనదా । నంబుల వర్తిల్లె బ్రాహ్మణప్రియమయి ధ । ర్మ్యంబయి క్షత్రియవైశ్యకు । లం బరిగతపుణ్యకర్మలాలసమగుచున్ (ఆది. ౪ ఆ. ౨౫౫ ప.) వీనియందెల్ల 'అయి' పదప్రయోగ మున్నను విశేష్యమునకు ముందు థాతుజవిశేషణప్రయోగము లేకుండుట విశేషము.

3౨ సూత్రపువ్యాఖ్య:—బా. క్రియా. 3౫ సూత్రము మొదలు ర౭ సూత్రమువఱుగుల విధులచేఁ జెప్పఁబడిన "ట - కజి మిజి - ఇ - కజి - నుజి - న - డును - చును - ఎడి - ఎమ - తల్లోపము - ఉన్న - కల - న - నిజి" అనువర్ణకములును, బా - క్రి - ౧౩౨ సూత్రముచే విధింపఁబడిన నుజవర్ణకమును భావార్థకాదులు. అట్టివర్ణకములయోగంబున ననఁగాఁ దత్తద్వర్ణకాంతములతో నన్వయించు కర్తృవాచకమునకుఁ బ్రథమయగునని యర్థము. బా - క్రియా - ర౮ సూత్రముచొప్పున లడాదులును భావార్థకాదులును గర్తృకర్మార్థములందు విధింపఁబడుటంజేసి కర్తృకర్మము లభిహితములగును గాన బా - కా - ౨-3 సూత్రముల చొప్పునఁ గర్తృకర్మవాచకములపైని దృతీయయు ద్వితీయయు నిల్వనేరవు. కావున నవి ప్రాతిపదికార్థప్రథమాంతములె యగునని ప్రకృతసూత్రము సిద్ధార్థానువాదక మగుచున్నది. సూరిగారి యుదాహృతులలో 'రాముఁడు వచ్చుట' అనునది టవర్ణకోదాహరణము. 'రాముఁడురాఁగా' అనునది భావలక్షణార్థక నుజికి నుదాహృతి. 'రాముఁడు విల్లందినన్' అనునది వృత్తంబగుభావలక్షణమునందలి నవర్ణకమున కుదాహరణము. 'రాముఁడు పట్టినప్రతిన' అనునది క్తనదర్థకనవర్ణకోదాహృతి. (ఓరులు) 'వారింప' అనునది తుమర్థకనుజికి నుదాహరణము. ఇట్లె తక్కినస్థలములకు నుదాహృతుల నరయునది. అ॰ మొ. 3౨ వ. సూత్రముల రచనము నరయఁగా నీ సూత్రములు పయిరీతిని బ్రత్యాఖ్యేయములని సూరి తలంచినట్లగపడదు. (అ3౮ I విష.). ప్రయోగములు:—తే-గీ. ఉత్తమజ్ఞానవృద్ధు నా నుండెనేని । బాలుఁడయ్యును బూజ్యుండు బ్రాహ్మణుండు (సభా. ౨ ఆ. ౨౫). ఉ.....వాయసుతుండు మల్లయు । ద్ధమున నోర్చు నాతని సుదగ్రమహాభుజశక్తి

యేర్పడన్ (సభా. ౧ ఆ ౧౬౨.) శా. ఆదుర్యోధనుఁ డుద్భవిల్లుఁడును.....(ఆది. ౫ ఆ. ౧౦౬) ము.....కర్ణుఁడు దర్పహీనుఁడగుచున్ ద్రోణాత్మజుం డెయ్దు యా । త్మరథస్థుండుగఁజేసి యేసె విజయున్ (ద్రోణ. ౪ఆ. 3౦౨.) చ...నిన్ను శాశ్వతవిభుండుగ (నిర్వ. ౮ ఆ ౧౫.) ఉ. భీమకృష్ణకుఁ బ్రచయమిశ్రితసుండుగఁ జేసె నాతఁ డాభూమిపునిట్లు (భీష్మ.౨ఆ.3౦౯.) సీ నిన్ను బాధితుండుగఁజేసె(అశ్వ. ౧ ఆ. ౮౪.) ఇట్లగుథాతు నుజ్జ్యంత యోగమున విశేషణద్వితీయచోఁ బ్రథను నిల్పు టయేకాక ద్వితీయయె నిల్చిన ప్రయోగములును గన్పట్టుచున్నవి (చూ ప్రౌఢ.కార. ౨౪ సూ.) సీ. వీపుణ్యశాలోకో యిప్పుడు నినుఁ బుత్త్రుఁగాఁ గాంచుటకు...(ఆర. ౭. ఆ. 3౪౪.) ఉ.....మహాభుజంగము నదృశ్యతమంత్రనిరస్తసర్పముం । గా నొనరించునట్లు.....। (ద్రోణ. ౧ ఆ. ౪౭.) క. ననుఁ దగియెడు నతిథిగా । (కర్ణ. ౨ ఆ. ౨౮౬.) ఇట్టియెడల 'కిన్ - కాన్' అనునవి యను ప్రయుక్తములనియు (బా. క్రి. ౧౧౫ సూ.) విశేష్యవిభక్తి విశేషణమున కయ్యెననియు నెఱుంగునది. క. అనఘా యగ్నిహోముల । ననుఁగా భావింప.....(శాంతి. ౬ ఆ. ౪3౦.) కొన్ని కృదంతములయోగమునందును నిట్టి ప్రయోగములు చూపట్టుచున్నవి. సీ.....చూడు । తే.గీ. మామహాత్ములు దక్కు నున్నార్గచరుల । దండితులఁ జేత వినమె.....(శాంతి. ౧ ఆ. ౧౦౨). (చేత = చేయుట.) క. నకులము నులూకమును బోకకు సంతస మందియుండి గ్రక్కున నమ్మా । షికము..... (శాంతి. 3 ఆ. ౨౧౦.) (పోకకు = పోవుటకు.) ఉ. వీరు సుమూలికూతుర మునీశ్వర మిమ్ములఁ దండ్రిపంపునన్ । జూడఁగరాక యంచు (నిర్వ. 3 ఆ. ౫౦ ప.) (రాక = వచ్చుట) ద్విపద..... । ఎసఁగ లంజెతీకమే నీరాత్రి నేత (బసవ. 3 ఆ. ౨౧౭ ప.) (చేత = చేయుట.). వలయ్వాదిక్రియా కర్తృభూతక్రియల నుజ్జ్యంత ములతోడి యోగమునఁ గర్తృవాచకముపైని షష్ఠీవిభక్తియె భట్టారకప్రయో గములందుఁ గన్పట్టుచున్నది. అట్టి షష్ఠి వలయ్వాదులతోడి యన్వయమునఁ గల్గు ననఁదగును. ఉదా:—ఈపని నీకుఁజేయవలయును. ఇచటఁ బనిచేయుట నీకు వలయునని యన్వయము నెన్నునది. "ఈపని నీవు చేయవలయు." అనుచో 'నీవు' అనునది చేయుథాతువునకుఁ గర్తయగుటచేఁ బ్రథమాంతమయ్యెనని యెన్న నగును. షష్ఠికి—ఉ.....ధర్మ మెఱుంగ వీనికిం । బోలునె (సభా. ౨ ఆ. ౨౨.) ఆ-వె.....। కాన యింక వేఁడఁగాదు నాకు (సభా. ౨ ఆ. ౨౬3) క. పితృ సంకల్పము సేయఁగ । సుతుల కవశ్యమును వలయు.....(సభా. ౧ ఆ. ౯౪.)

ప్రభుకు:—క.....నాకు నీవేమియుఁ జె । ప్పను వలవదు.....(ద్రోణ. ౧ ఆ. ౬౪.) క. వినవలయు వానినెల్లను । జననాయక వింటి వీవు.....(అశ్వ ౧ ఆ. ౮ ప.) ఉ... । దైవముతోడ్పడన్ వలయు (ఉద్యో. 3 ఆ. ౭3.)

అస్మద్యుష్మద్వాచ్యా । దేకత్వ ఇతో నివీ పరేషాంతు।
ధర్మోత్తమమధ్యమవ, ద్బహుషు న మధ్యవదుతోచ్చ
సరేషు. (ఆం. చిం. హలం ౧౪ కా. అహో. ౪౨౦.)

నన్నయా. ఇతో స్మద్యుష్మ దర్థాత్ స్యా । న్నామ్నో ని ర్విశ్చ
౩౬౪ విషయము. వా క్వచిత్ । ఉభయార్థే విశేష్యేతు । భేదకాత్
స్యా న్నువర్ణకః. (విక్ర. హలం. ౧౪ కా. అహో.
౪౧౯-౪౩౧) వాఁ ప్యుక్తోఽగాకే । (విక్ర. అజం.
3౯ కా. అహో. 3౧౧ పు.)

కల్పతరువు. ౩౬౪ విష:—అస్మద్యుష్మద్వాచ్యాత్ = అస్మద్యుష్మదర్థక మగు నఁడగా నస్మద్యుష్మద్విశేషణమగు, ఇతః = ఇకారాంతమునకుఁ బరముగా, ఏకత్వే = ఏకవచనమందు, నివీ = 'ని - వి' అనునవి యగును. అనఁగా నస్మదర్థక విశేషణవాచకప్రథమాంతముపై 'ని' అనునదియు, యుష్మదర్థకవిశేషణవాచక ప్రథమాంతముపై 'వి' అనునదియు నిల్చునని యర్థము. ఉదా:—నేను రవిని (౧3౪ విష.) నీవు రవివి. 'నేను, రవిని' అనునవి ప్రథమాంతములు గాన కళలు. వీని తుదిస్వరము కవిభల్లటసూత్రముచొప్పున వికల్పముగ (౩౧౦ II విష.) లోపించును. ఉదా:—నేన్, రవిన్. మొ. ఇవి ద్రుతాంతములు.

పరేషాంతు = ఇకారాంతవ్యతిరిక్తములగు నస్మద్యుష్మ ద్విశేషణవాచక ప్రథమాంతములపై నేకవచనమున, ధర్మోత్తమమధ్యమవత్ = తద్ధర్మార్థక క్రియల మధ్యమమధ్యము పురుషైకవచనముల వచ్చుప్రత్యయములవంటివి యనఁగా 'ను - వు' అనునవి వరుసగా నగును. అనఁగా నేకత్వమున నస్మద్విశేషణ ప్రథమాంతముపై 'ను' వర్ణకమును యుష్మద్విశేషణప్రథమాంతముపై 'వు' వర్ణకమును నిల్చునని యర్థము. ఉదా.—నేను పండితుఁడను, నీవు పండితుఁడవు. ఇచట సైతము 'నేను - పండితుఁడను' అనునవి ప్రథమాంతములు గానకళలు. వీని తుది యుకారము కవిభల్లటసూత్రముచొప్పున (౩౧౦ II విష.) వైకల్పికముగా లోపించును. ఉదా:—నేన్ బండితుఁడన్ - మొ. ఇపు డివి ద్రుతాంతములు. బహుషు = బహువచనములందు, నమధ్యవత్ = మధ్యమపురుషేతరములగు నుత్తమప్రథమ పురుషములందలి ప్రత్యయములవంటి వనఁగా 'ము - ము' లగును. బహువచన

మున నస్మదర్థకవిశేషణవాచక ప్రథమాంతముపై 'ము' వర్ణకమును యుష్మదర్థక విశేషణవాచకప్రథమాంతముపైని 'రు' వర్ణకమును నగునని పర్యవసితార్థము. ప్రథమమధ్యమోత్తమపురుషము లనెడివరుసను మనంబున నిడికొని యహోబలపతి "నమధ్యవత్." అనుదానిచేఁ బ్రథమోత్తమవత్తనునర్థము లభించుననియు నక్కారణమునఁ జింతామణిలోని "అస్మద్యుష్మత్తి"ను వరుస యవివక్షితమనియు యుష్మదస్మదర్థకవిశేషణములకు 'రు - ము' లు వచ్చునని గ్రహింపవలయుననియు నీక్రింది రీతి నసంగతముగా వ్రాసెను. "సూత్రే అస్మచ్ఛబ్దస్య పూర్వనిర్దిష్టత్వ మువివక్షిత మితి యుష్మచ్ఛబ్దా దేవ ప్రథమపురుష 'రు' వర్ణక ఇతిధ్యేయమ్. ఆచార్యప్రబన్ధేషు ప్రయోగ శ్చాత్రమానమ్." (అహో. 2-313 పు.) కాని భట్టారకుఁ డుత్తమ మధ్యమ ప్రథమపురుషములనెడి వరుస నీసందర్భమున నుద్దేశించెనని "అస్మద్యుష్మద్వాచ్యాత్తి" నెడి ప్రక్రమమే విశదీకరించుచున్నది.

సర్వేషు = ఈసందర్భమునఁ జెప్పఁబడిన ప్రత్యయములెల్లఁ బరమగునపుడు, ఉతః = పూర్వస్థితోకారమునకు, అచ్చు = హ్రస్వాకారాదేశము నగును. ఉదా:—పండితుఁడు+ను = పండితుఁడ+ను = పండితుడను. పండితుఁడు+వు = పండితుఁడ+వు = పండితుఁడవు. పండితులు+ము = పండితుల+ము - పండితులము, పండితులు+రు = పండితుల+రు = పండితులరు. 'ని - వి' అనునవి పరమగునపుడు పూర్వమున "ఉ" కారము (కవిని - కవివి.) లేమించేసి వాని కిచటఁ బ్రస్క్తిలేదు.

ఇతోఽస్మదిత్యాదిః—అస్మద్యుష్మదర్థాత్ = అస్మద్యుష్మదర్థక విశేషణమగు, ఇతః = ఇకారాంతపదము తుదినున్న 'ఇ' కారమునకుఁ బరమగ, నిఃవిళ్ళ = నివర్ణక వివర్ణకములువచ్చుట, నామ్నుః = తచ్ఛబ్దాను ప్రయోగములేని శబ్దములకు మాత్రమె. ఇట్లనుటచేత "ను - వు - ము - రు" అనునవి ద్రవ్యగుణవాచక విశేషణములకును క్రియాజన్య విశేషణములకును బరముగా సయితము నిలుచుచుండునని వ్యక్తమగుచున్నది. ఉదా:—నేను రవిని నీవు రవివి, నేను గృహస్థుఁడను - నేను నల్లనివాఁడను - నేను వచ్చిన వాఁడను - వచ్చినాఁడను - నేను రానివాఁడను. మొ. వాక్వచిత్ = పయిని వివరించినరీతిని యుష్మదస్మద్విశేషణములకు వచ్చెడి - "ని - వి; ను - వు, ము - రు." అను ప్రత్యయములు, క్వచిత్ = కొన్నియెడల, వా = వికల్పముగానగును. ఉదా:—గర్వగరిష్ఠుఁడవగునిన్ను - గర్వగరిష్ఠుఁడగునిన్ను. మొ. (విస్తర. I)

విస్తర. I ఆఱవ విష:—ఇతోఽస్మదిత్యాద్యర్ధవ్యాఖ్యాకారికకు "ఇకారాంతములకుమాత్రమె 'ని-వి' అనునని వైకల్పికముగవచ్చునని యర్థముచేసికొని యహోబల

ఉభయార్థ ఇత్యాదిః—ఉభయార్థే = అస్మద్యుష్మ దుభయవాచకమగు "మనము" అనునది, విశేషేత్ = విశేష్యమైయున్నపుడు, భేదకాత్ = వాని విశేషణమునకుఁబరముగా, 'మువర్ణకః='ము' అను ప్రత్యయము, స్యాత్ = అగును. ఉదా:—మనము పండితులము. దీనినిబట్టి, అన్యయుష్మదస్మ త్సమా ప్రయోగమున నుత్తరోత్తరము బలీయమగునని విశదమగుచున్నది. ఉదా:—వాఁడును నీవును నేనును బండితులము. ఇట్టి బలిష్ఠత పురుషవిషయమున నిత్యమనియువచనవిషయ మునఁ బాతీకమనియు నెన్ననగును. పాతీకతయనఁగాఁ గర్తృబహుత్వమున బలిష్ఠపురుషముసందు బహువచనమునిల్చుట యొకపఱ్ఱు. యుష్మదస్మదన్యతర సంబంధివచనముమాత్రమె నిల్చుటపఱ్ఱొంతరము. ఉదా:—నేనును నీవును బండితులము. వాఁడును నీవును బండితులరు. వాఁడును నీవును నేనును బండితులము. ఇవి మొదటిపఱ్ఱుమునకు లక్ష్యములు. వజ్రము నీవును బిడికిటితాఁకున నొఱగుదువు. (శాంతి ౪. ఆ 3౯౮) నీనును నాదళమును చెనఁగెదను. మొ. (విస్తర II.).

పతి యీక్రిందిరీతినివ్రాసెను. "ఇతోఽస్మద్యుష్మదర్థాత్ స్యా। న్నామ్నో ని ర్విశ్చ వాక్యచిత్. ఇత్యథర్వణః. తేన నేమహాకవివచ్చితి నిన్నుఁజూడ ఇత్యాదిసిద్ధమ్" (అహో. ౪౧౯ పు.). క్వాచిత్కమగు నీవైకల్పికత "ని-వి" అనువానికేకాక యన్నిటి పట్లనుగలదని నావ్రాసినరీతి నర్థముచేసికొనమింజేసి "పాండుభూ।వరునకుఁ గోడలైతి॥ (ఉద్యో. 3 ఆ. ౧౦౮.) ఇత్యాదివచనం త్వనాకరమేవ" (అహో. ౪౨౦.) అని యిట్లు కవిబ్రహ్మదులప్రయోగముల నహోబలపండితుఁడు నిరసింపవలసినవాఁడ యొ్యను. ఇట్టి యీయహోబలుని యపవ్యాఖ్యనే కవిజనమండన నారాయణీ యాదులును ననుసరించెను. "తే. అతివ, 'వి-ను' లిదంతమా యుష్మదస్మదర్థ। (ఛందోభంగము.) భేదకములయందు విభావ వెలయు నొకెడ (నారా. కార. ౩౯౮ కారి. ౧౭ ప.)

ఈసందర్భమునందలి చింతామణిసూత్రములలోఁ దద్ధర్మక్రియా ప్రత్యయ ములవంటి వర్ణకములువచ్చునని చెప్పఁబడుటచే "నస్యాత్తద్ధర్మోక్తః" అనుచొప్పున వీనికి సంధికాకపోవలసివచ్చునని యహోబలపతి చర్చించెను. (అహో. ౪౨౧ పు) ఇదియాతిదేశికవిధి యగుటచే నట్టి యనుపపత్తి కలుగదు. మఱియును దర్శార్థకము లందలి థాతూకారమునకుమాత్రమె సంధిని దత్సూత్రము నిషేధించునుగాన నీప్రత్యయముల యుకారమునకు సంధివచ్చుట నిర్బాధము (౭3 విష.)

విస్తర. II ౩౬౪ విష:—మొదటిపఱ్ఱుమునకుఁ బ్రయోగములు. తే గీ...। విదురుఁడును నీవు నుండుఁడు ముదముతోడ (సభా ౨ ఆ. ౧౨౭.) క...రాథా।

తనయుని నరుఁ డేఁ గుంభజు । ననిఁ జంపుదు మేల వగవ నంబుజసేత్రా (ఆర. ౧ ఆ. ౧౮౫.) మ.....విజయుండు నేను దగ.....భూచక్రరా । జ్యముసేకొందుము... (ఆర. ౧ ఆ. 3౯౪.) క...పార్థుండు నీవు.....విజయా । స్పద బాహుల రగుడు ధగ్మపరిరక్షకులై (ఆర ౧ ఆ. 3౯౭.) చ. అనుపమశౌర్యవంతుల రనంతబలాఢ్యుల రీవు నీజనా । ర్దనుఁడును.....(ఆర. 3 ఆ. ౧౬౫.) క. నీవును భీష్ముఁడు ద్రోణుఁడు । భూవినుత విశుద్ధధర్మబుద్ధుల రగుటన్ । (ఆది. ౮ ఆ. ౫౦.) పఱిఁతర మునకుం బ్రయోగములు:—చ.....నేను బుత్త్రులును బంధులుఁ దమ్ములు కొల్చి యుండెదన్ (విరా. ౫౫ ఆ. 3౪౮.) క. ఏసును నాదళమును ద్రుప । దానీకవి రాటసైన్యయాదవబల సం । తానములతోడఁ బెనఁగెదఁ । బూనుఁడు మీరెల్లఁ బాండుపుత్త్రుల గెలువన్ (భీష్మ. 3 ఆ. ౧౮౧ ప.) క..... వజ్రము నీవును బిడి । కిటితాఁకున నొఱగు దేను కినిసితినేనిన్ (శాంతి. ౪ ఆ. 3౯౮.) అస్మదర్థమువంటి ప్రాబల్య మాత్మార్థమునకు నిత్యముగ గన్పట్టుచున్నది. క.....విహరించుచుండె సఖులుం దానున్ (ఆది. ౪ ఆ. ౪3 ప.)

ఈవిషయమునకు బా. గు. ప్ర. వ్యాఖ్యాత సంస్కృతముతోఁ బోలిక గలదనుచు "త్యదాదీనా మ్మిథ స్సహోక్తౌ యత్పరం తచ్ఛిష్యతే" (వార్తి. ౮౦౧. సి. కౌ. ౯3౮ సూ.) అను వార్తికపద్ధతితో దీనిని సమీకరించెను. "త్యదాదులు:—త్యద్ - తెద్ (వాఁడు - అది) యద్ (ఎవఁడు - ఏది) ఏతద్ - ఇదమ్ - అదస్ (వీఁడు - ఇది) ఏక - ద్వి (ఒకటి - రెండు) యుష్మద్ (నీవు) అస్మద్ (నేను) భవత్ (నీవు).....ఈశబ్దార్థంబులకు సముచ్చయంబు సంభవించినప్పుడు పై గణ పాఠములోఁ జూపినక్రమమున నేశబ్దంబు పరమో యది శేషించి తక్కినశబ్దంబు లోపించు. 'యూయమ్' అనునప్పుడు 'తేచ+యూయంచ' (వారును మీరును) అన్నవృత్తి పైనిం జూపఁబడియె." (బా. గు. ప్ర. బా. కా. 3౬ సూ. వ్యా. ౩౮౮ పుట. ద్వి. ము.) ఈవార్తికము ప్రకృతోపయోగికాదు. సంస్కృతమున "తేచ+యూయంచ = యూయమ్" అను నేకశేష మేర్పడినట్లు తెలుఁగున "వారును+మీరును" అనుచో 'మీరు' అని శేషింపదు. 'వారును మీరునువచ్చితిరి' అన వలెనుగాని సంస్కృతమందువలె నట్టియర్థమున 'మీరువచ్చితిరి' అని తెలుఁగునఁ బ్రయోగింపరాదుగదా. మఱియు సంస్కృతమునందుసైతము 'రామశ్చ+త్వంచ' అనుచోఁ బై వార్తికమునకుఁ బ్రవృత్తిలేదు. ఇట్లని 'అన్యయుష్మదస్మత్స మోక్తిలో నుత్తరోత్తరంబు బలీయము' అనుపద్ధతి సంస్కృతమునలేదని నాయభిప్రాయముకాదు. "లిఙ్గయుష్మదస్మదాం యుగపదుక్తౌ తిఙాదిత్రయ, సిఙా

దిత్రయ, మిబాదిత్రయాణాం యుగపత్ ప్రాప్తౌ యత్ పరంభవతి తదేవస్యాత్ - తథాపి సముదాయస్య సంఖ్యానుసారేణ ద్వివచనం బహువచనంవేతి. కిఞ్చాత్రలిఙ్గాదీనాం పాఠక్రమ మనాదృత్య భవిష్య ద్విభక్తీనాం పరత్వమేవ గ్రాహ్యమ్. (లిఙ్గ మనఁగా యుష్మదస్మద్భిన్నము.) (బా. కా. 3౬ సూత్రమునకిదియే మూలమా యసునట్లున్నది.).....అహంచ భాష్యకారశ్చ। కుశాగ్రీయధియా వుభౌ। నైవ శబ్దాబ్ధేః పారం। కిమన్యే జడబుద్ధయ ఇతి - అత్ర 'నైవ' ఇతి క్రియా పదమ్." (ముగ్ధ. ౬౬౮ సూ. దుర్గాదాసవ్యాఖ్య.) లిఙ్గయుష్మదస్మదామ్ = అన్య యుష్మదస్మదర్థములకు, యుగపదుక్తౌ = ఒక్కటఁజెప్పబడుటలోను, తిబాది..... యుగపత్ ప్రాప్తౌ = తిప్ మున్నగు పురుషత్రయవిభక్తులకు నొక్కటఁ బ్రాప్తిగల్గు చుండఁగా, యత్ పరంభవతి తదేవ స్యాత్ = వానిలోనవఁగాఁ బ్రథమ మధ్య మోత్తమపురుషములలో నుత్తరోత్తరము ప్రబలమై వర్తిల్లును. తథాపి..... వచనంచేతి = కర్తృద్విత్వ బహుత్వములంజేసి ద్వివచన బహువచనములగును. కిఞ్చాత్ర.....గ్రాహ్యమ్ = అన్యయుష్మదస్మదర్థక ప్రయోగములోని వరుస భేదమున మార్పేమియులేదు. అహంచేత్యాది = కుశాగ్రబుద్ధులమగు నేనును భాష్యకర్తయు ననునిద్దఱము శబ్దసముద్రపారమును, నైవ = న+ఐవ ('ఇగతౌ'అను ధాతువు, లఙుత్తమపురుషద్వివచనరూపము) పొందము = పొందలేదు - ఇతరజడ బుద్ధులమాట యేమి?" అని తాత్పర్యము.

సంస్కృతమునలేని విశేషమొకటి యీవిషయమునఁ దెలుఁగునందుఁగలదు. యుష్మదర్థకకర్తతోఁ బ్రథమపురుషకర్తలకు సహోక్తి గల్గునపుడు యుష్మదర్థక కర్తకు సరిపడు పురుషవచనాదులతోఁ గ్రియయు విశేషణమును ప్రయోగింపఁ బడుటయు నటఁ బ్రథమపురుషాదులకు సరిగఁ బ్రయోగము లేకుండుటయు నల్లె యస్మదర్థకకర్తతో నన్య యుష్మదర్థకకర్తలకు సహోక్తిగల్గునపు డస్మదర్థకకర్తకు సరి పడునట్లు క్రియయు విశేషణమును ప్రయోగింపఁబడుటయు నటఁ బ్రథమపురుషాదు లకుఁ బ్రయోగము లేకుంటయుఁ బాఠికముగాఁ గవిప్రయోగములందుఁ గన్పట్టు చున్నది. ఆత్మార్థకము కర్తయగునపుడు పైపద్ధతి నిత్యముగాఁ ప్రాచీనమహాకవి ప్రయోగములందుఁ జూపట్టుచున్నది. "ఒకానొకచో సహోర్థంబున యుష్మదస్మ దర్థంబు లభిహితంబులగునపుడు క్రియలు తత్కర్తృకంబులు (అనుబం.) విభావనగు ఉదా:—ఉ. విప్రకులుండ వెల్వడుము వేగమ నీవును నీనిపాదియున్ (ఆది. ౨ ఆ.

అనుబంధము. విస్తర. ౩౬౮ విష:—తత్కర్తృకంబులనఁగా యుష్మ దస్మదర్థకములకు సరియగు పురుషవచనములుగలవియనియర్థము. బా. గు. ప్ర.

దాన ఇత్యాదిః—సంబోధనాదికే = తదర్థకమగు 'ఆ' శబ్దముయొక్క యము హద్రూపమగు 'అది' అనునది విశేషణములకు విధేయతావివక్షయం దనుప్రయుక్తమగునపుడు దాని సంబోధనరూపమందును నాదిశబ్దముచే యుష్మదస్మద్విశేషణములందును 'అది' శబ్దమునకు, దాసఃఁ = దానాదేశమగును. ఉదాహరణములు:—ఓ చిన్న దాన - నేను చిన్నదానను - నేను వచ్చినదానను - నీవు చిన్నదానవు - నీవు వచ్చినదానవు - మొ. (౨౧౫ I విష.)

ప్రయోగములు:—ప్రత్యయము వచ్చుటకు:—క. లోకో త్తరచరితుండగు। నాకాన్వ్య తనూజ నీకు నారాధ్యను నే. । బ్రాకటభూసురకన్యక । నీకట్టినమైల కట్ట నేర్తునె చెపుమా. (ఆది. 3 ఆ. ౧3౫.) క. అనవద్యధర్మచరితం । బున నున్నతుఁ ౬౮.) క.....ముకుం । దుని నాశ్రయింపవయ్య య । తనిఁబొందినఁ బ్రదుకు దీవ్రఁ దమ్ములు సుతులున్ (ఉద్యో. ౨ ఆ. 3౨౧.) ఉ.....నేను నా । సేనయు దాడివెట్టిద విశృంఖలతన్ (హరి. ఉభా. 3 ఆ. ౯౮ ప.).....పక్షమున - మ.....మోహాంధుండు భీష్ముండు కే। శవనీవుం గడఁగుండు. (సభా. ౨ ఆ. ౬3.) (ప్రౌఢ. క్రియా. ౩౬) "ఆత్మార్థం బభిహితంబగుచోఁ దల్లింగసంఖ్యాభిధాయి వచనంబు ధాతువిశేషణంబుల కగు రాముఁడు రావణుంబరిమార్చి సీతయుందాను సౌమిత్రిసహితంబుగఁ బుష్పకారూఢుండయి సాకేతంబునకేతెంచె" (బా. క్రియా. ౧౨౦ సూ.) ఇట్టిప్రయోగములు వెక్కుగలవు:— సీ.....। అసుజులు దానును జనుదెంచె (ఆది. ౮ ఆ. ౬3.) మొ. (చూ. 3౫౦ విష).

కర్తయీసూత్రమునందలి ప్రయోగములను స్వీకరించి యట్టిప్రయోగములందు "పురుషవిపరిణామం బూహించుకొనవలయు"ననియు "భిన్నవాక్యంబుచేసి సమన్వయించుకోవలయు"ననియు వ్రాసి కర్తృబహుత్వమున్నను క్రియ యేకవచనమం దుండుట గీర్వాణభాషయందునుగలదని యప్రస్తుతముగఁ గొన్నిశ్లోకముల నుదాహరించెను. కాని పురుషవిపరిణామము నుదాహరింపఁజాలఁడయ్యెను. (బా. గు. ప్ర. ౩౮౬-౩౮౭ పుటలు. ద్వి. ము.) మఱియునట్టి ప్రయోగము తెలుఁగున సమ్మతముకాదు. పురుషభేదము లేనపుడుమాత్రమే కర్తృబహుత్వమున భిన్నవాక్యకల్పనముచేసికొని విరోధమును దొలఁగించికొనుట సంప్రదాయము (చూ. 3౦౭ విష.)

ైన నవాంఘపుత్త్రుండ్డఁ బూరుం । డను మధ్యమలోకేశ్వరు । జనకుండ యయాతి యనఁగఁ జనియెడువాఁడన్. (ఆది. 3 ఆ. ౨౧౪.) క. ఈ త్రియులము పాండు ప్రియ । పుత్త్రుల మైనగ్రజుండ్డ.....(ఆది. ౭ ఆ. ౨౩౮.) ఉ. మాకు నతి ప్రియుండ్డవు సమస్తవిదుండ్డవు చెప్పుమయ్య.....(ఆది. ౭ ఆ. ౧౫౬.) చ. భరతకులప్రసూతులను భాసుర శస్త్రమహాస్త్రవిద్యలం । గరము ప్రసిద్ధుఁడై పరఁగు గౌతమశిష్యుల రిట్టిమీరు.....(ఆది. ౫౫ ఆ.౨౧౦ ప.)సీ. వినవయ్యనవాంఘుఁడన్ జనపతి నేను మీ, పూర్వజులకునటఁ బూర్వజుండ।ననఘు సుత్రాముఁ కైనయగు వాఁడ.....ఆ-వె. కలశోభవుఁ డగస్త్యుఁ డలిగి యత్యుగ్రాహి । వగుమనియును శాప మొగిన యిచ్చె । .....నవయుచున్న వాఁడ నాఁటఁగోలె (ఆర. ౪ ఆ. ౧౧౯ నన్నయపద్యము.) సీ.....పాండవులధర్మపత్నినై గోవిందు, చెలియలనై వీనిచేత నిట్లు । పరిభూతనగుచు...ఆ-వె. ధన్యులార యేన దాసినే దాసినే ।యిఱుఁగఁజెప్పి ...(సభా. ౨ ఆ. ౨౪౪.) సీ. సర్వధర్మజ్ఞుల ర్విశ్వపూజ్యుల ర్ధనోన్యనిత్యసౌహార్ద యుతుల । రగణితగుణయుక్తిఁ బొగడంగఁదగువార లిట్టి మీకేపురకు.....(ఆది. ౪ ఆ. ౯3.) ఇందు "మీరుపొగడంగఁదగువారలనిఁ బ్రత్యయము లేకుండుట ముద్రణసంస్కర్తృసాహసకృతము. ప్రత్యయమునుమానుట భట్టారక భారత భాగమం దెచ్చటను లేదు. క. వలవదు చనుఁ డీరు చిఱుతవారల రనినన్ (ఆర. 3 ఆ. ౨౪౭.) ఇట్లెల్లయెడలను భట్టారకుఁడు ప్రత్యయమును ప్రయోగించుటయే సంప్రదాయము. చ. అవినయబుద్ధివై వారికి నర్ఘ్య మయోగ్యము యంటి నీవు మూ । ర్ఖపు శిశుపాల.....(సభా. ౨ ఆ. ౨౪. ప్రాసగతము.) ఉ. పూజ్యుఁడ వెల్ల వంశముల భూపతులందును ధర్మనిర్మల । ప్రాజ్యవిభూతి నద్ది విజపాలకునట్టిఁడ నీకయొప్పె.....(సభా. ౧ ఆ. ౨౭౯.). ఇట "దివిజపాలకు నట్టిఁడ వీకయొప్పె" అని కాని పాఠాంతరముగాఁ జూపఁబడినట్టియుఁ దాళపత్త్రమాతృలలోనున్నట్టియు ప్రాజ్యవిభూతి యద్ధివిజపాలకు నట్టిద" అనునదికాని నన్నయప్రయుక్తమనఁ దగును.

తిక్కనాదులప్రయోగములలోఁ బ్రత్యయాభావమును మిశ్రగతియు బహుళముగఁగలదు. తే-గీ. నరుఁడు నారాయణుండు ననంగఁబరఁగు । నిత్యపురుషులు నీవును నేనుఁ జుమ్ము । భువనహితమాచరింపఁగాఁ బూని వేడ్క । వచ్చి యిమ్మహిఁ బుట్టిన వారమనఘ (శాంతి. ౬ ఆ. ౪౧౯.) క. గురుఁడును నీవును ముద్రే । శ్వరుఁ డును గర్ణుండుఁ గృపుఁడు సౌబలుఁడు ననున్।ధర యేలింపఁగ నున్నా । రరు మీకుం

దగునె సంగరములోఁగలఁగన్ (ద్రోణ. ౫౫ ఆ.౧౧౧ ప్రాసస్థలము.)చ.జననుత మీరు దివ్యులరు సమ్మతి దేవహితార్థ మిమ్మహిన్ । జననము నొందినారరు.....(ఆర. ౪ ఆ. ౧౪౧.) చ. వరమునఁ బుట్టితిన్ భరతవంశముఁజొచ్చితి నందుఁ బాండుభూ । వరునకుఁ గోడలైతి.....। సరసిజనాభ యిన్నిటఁ బ్రశస్తికి నెక్కినదాన నెంత యున్ (ఉద్యో. 3 ఆ. ౧౦౨.) ఉ. సీతలఁ బేను గంటి.....ఇంత బే । లైతి గదే.....(ఉద్యో. 3 ఆ. ౧౫౯.) (బేల వైతివిగదే యని యర్థము. ప్రాస స్థలము.) చ. జననుత నీవు నిక్కముగ శక్రుఁడవో యల కాధిపుండవో । యన లుండవో సమీరుఁడవొ యట్లులుగాక జగన్ను తుండు మ । జ్జనకుఁడు ధర్మదేవ తవొ సత్కృపఁ జెప్పము సాకు నేర్పడన్ (ఆర. ౭ ఆ. ౪౬౦.) ఇట్లు యుష్మదస్మ దర్థకవిశేషణములకుఁ బ్రత్యయములు కొన్నిటఁ జూపట్టలేదు. ఆ-వె. ఎఱుఁగ వలయుదాని నెఱిఁగి కోవిదుఁడగు । నట్టి నీకు భగవనగునె పార్థ. (ద్రోణ. ౨ ఆ. ౨౫౨.) క. గురుఁడవుగాక పగతుఁడవె । దురమునఁ గుపితుఁడగు ని న్నెదుర్కొన (ద్రోణ. 3 ఆ. ౭౩.) చ...ఇయ్యెడ నీవ యొక్కఁడుం । దక్క నొరుండు..... (ద్రోణ. 3 ఆ. ౨౭౯.) క.....బాహువిక్రమ । ఘనుఁడగు నాకాది జయము గలుగుం జూలుకన్ (కర్ణ. ౧ ఆ. ౫౨) తే-గీ. అతుల ధర్మశీలుండగు నన్ను..... (కర్ణ. 3 ఆ. 3౪3.) సీ...గీ. అది నిజంబుగఁ గొనక బేలైతి నాదు । బేలతనమున (కర్ణ. 3 ఆ. ౬౧.) ఉ.....నీ । వొక్కరుఁ డున్న వాఁడవు.....(శల్య. ౨ ఆ. ౪౦౧.)

"అగు థాతురూపములతోఁ జేరనపుడు 'నీవు ధన్యుఁడు - నేను కృతార్థుఁడు - మేము పుణ్యాత్ములు' అని ప్రయోగింపరాదు" (ఆం. భా. అ. కార. ౫౭ సూ. వివ.) అని యనుశాసనమున వ్రాయఁబడెనుగాని యది సరికాదు. "తే-గీ. నరుఁడు నారాయణుండు ననంగఁ బరఁగు । నిత్యపురుషులు నీవును నేను జుమ్ము । భువనహిత మాచరింపఁగాఁ బూని వేడ్క।వచ్చి యిమ్మహిఁ బుట్టినవార మనఘు (శాంతి. ౬ ఆ. ౪౧౯.) చ.....నీదగుకూర్మికేను భా । జనమునె (కర్ణ. 3 ఆ. 3౮౯.) క. ఏ మిందఱుఁ దలఁప నొక్క యొత్తు కుమారా (శల్య. ౧ ఆ. ౫3.) మ..... ఏ మీమువ్వురున్ మన్ననల్ । వడయంగాఁ దగునట్టివారము (ఉద్యో. ౨ ఆ ౨౨౭ ప.)" అనురీతి నగు థాతురూపములతోఁ జేరకున్నను ప్రత్యయములు నిల్వకుండుట కవి ప్రయోగసిద్ధమైయున్నది. ఉభయార్థకమునకు:—తే-గీ. నరుఁడు నారాయణుండు ననంగఁ బరఁగు । నిత్యపురుషులు నీవును నేను జుమ్ము । భువనహిత మాచరింపఁగాఁ బూని వేడ్క।వచ్చి యిమ్మహిఁ బుట్టినవార మనఘు(శాంతి. ౬ఆ.౪౧౯)

తే-గీ. నరుఁడు నారాయణుండు నాఁ బరఁగునాది|మునుల మిగ్దఱ మందు నీ వనఘ నరుఁడ । వేను నారాయణుండ ననూనశక్తి । యుతులమై మర్త్యయోనిఁ బుట్టితిమి వేర్మి (ఆర. ౧ ఆ. ౧౩౧.) క. మన మిందఱు పైఁబడి (భాస్కర.యుద్ధ. ౯౧.) క.....। క్షమాయుతులమైన మనలఁ గౌరవులు (ఆర. ౧ ఆ. ౩౪౩.) ఆ-వె.... అందఱుఁ దగ । వైనపనుల నిలుచు టభిమతంబు. క. మనలోన.....(విరా. ౧ ఆ. ౬౪-౬౫.) 'అందఱము' అనలేదు. ఆ-వె.....ఎవ్వరి । దాన వేమిపనికిఁ బూని యిప్పు । డు.....(విరా. ౧ ఆ. ౩౧౩.) (దానాదేశము ప్రాసయతిగతము.) తే గీ. నీవు దుర్జాతి గామికి నీవ సాక్షి । (విరా. ౨ ఆ. ౫౩.) చ. ఇనకులమఖ్యుఁ డుత్సుకత నెవ్వరివారల రీప్రబంధ.....(నిర్వ. ౧౦ ఆ. ౧౩౩.) చ..... ధన్యుఁడఁ బుణ్యుఁడఁ డగణ్యవస్తు సం । భరణుఁడ నేన యంచు (హరి. పూ. భా. ౪-౪౫.) ద్విపద - ముల్లోకములకెల్ల ముత్తవ వ్నాకు (బసవ. 3 ఆ. 3౯.) ఇట వు ప్రత్యయమున్నకై యశాస్త్రీయము వకారముమీఁది యుల్లోపము నంగీకరించుట ముద్రణ సంస్కర్తృప్రమాదకృతము. 'ముల్లోకముల కెల్ల ముత్తవ్వ నాకు' అనియె కవ్యభిప్రేత పాఠ మనఁదగును. వు ప్రత్యయము లేకుండుట విరుద్ధము కాదు గదా. ఆ-వె.....నిన్ను నధముఁడగుట । .....ఎఱింగియుఁ దగ । నాపు లస్తు మనుమఁ డని తలంచి.....(నిర్వ. ౫ ఆ. ౧౫ ప.) (అధముఁడవగుట - మనుమఁడవని.) ఉ...నీకు మృత్యువై । .....అయోనిజమూర్తిఁ దాల్చెదన్ (నిర్వ. ౫ ఆ. ౧౯.) (మృత్యువనై.)

ప్రథమాంతంబులగు యుష్మదస్మ ద్విశేషణంబుల కేక త్వంబున వు - ను - లును, బహుత్వంబున రు - ము - లు సంతాగమంబులు ప్రాయికంబుగ నగు. 33.

ఈ యాగమంబులు పరంబులగునపు డుత్వంబున కత్వం బగు. 3౪.

నీవు ధన్యుఁడవు - నేను ధన్యుఁడను - మీరు ధన్యు లరు - మేము ధన్యులము. ఇకారంబుమీఁది కు -

బాలవ్యాకరణ వివృతి ౩౬౪ I విషయము

ను - వు క్రియావిభక్తుల యుత్వంబున కిత్వంబగునను సూత్రముచేత వు - ను - ల కిత్వంబగు - నీవు సుకృతివి - నేను సుకృతిని. ఆర్తిహరుఁడవు నినుఁగొల్తు నంబుజాక్ష - గర్వగరిష్ఠుండగు నన్ను - మీరలు పెద్దలు - ఇద్యాదులు ప్రాయికగ్రహణముచే రఙీతంబులయ్యె.

అది శబ్దంబునకు వు ను లు పరంబులగునపుడును సంబో
ధనంబునందును దానయను నాదేశంబగు. 3౫.
నీవు చిన్నదానవు - నేను జిన్నదానను - ఓచిన్నదాన.

సంజీవని. ౨౬ర I విష:—33-3ర సూత్రములవ్యాఖ్య:—యుష్మదస్మద్విశేషణంబులకు 'వు - ను' లగుననుటచే యుష్మద్విశేషణమునకు 'వు' వర్ణకమును నస్మద్విశేషణమునకు 'ను' వర్ణకము నగునని యర్థము నెన్నునది. అట్లై బహుత్వమున రు - ము లంతాగమములగు ననుటచే యుష్మద్విశేషణమునకు 'రు'వర్ణకమును, నస్మద్విశేషణమునకు 'ము' వర్ణకమును నంతాగముములగునని యర్థము గ్రహింప నగును. తెలుఁగున యుష్మదర్థకము 'నీ' శబ్దము. అస్మదర్థకము 'నా' శబ్దము. ప్రథమాంతంబులకు ననుటచే షష్ఠ్యర్థము నవచ్చు ప్రథమ యయినను సీసూత్రము వర్తిల్లునని యెఱుఁగనగును. ఉదా:—మహోత్సుఁడవగు నీకు - మొ. నీశబ్దమున కుదాహృతులు - నీవు ధన్యుఁడవు - మీరు ధన్యులరు. 'ధన్యుఁడు+వు' అని యుండఁగా 3ర సూత్రముచొప్పున 'డు' అనుదానిమీఁది 'ఉ' కారమునకు 'అ' కారాదేశముకల్గఁగా "ధన్యుఁడవు" అయ్యెను. అట్లై - "ధన్యులు+రు = ధన్యులుగు = ధన్యులరు" అనురూపము సిద్ధించును. అస్మదర్థకమున కుదాహరణములు:— నేను ధన్యుఁడను - మేము ధన్యులము. వీనిప్రక్రియను బైరీతినె గ్రహింపవలెను. ఇకారాంతవిశేషణములమీఁద నేకత్వమున యుష్మదర్థకమునకుఁ దుదిని 'వు' అను నదియు నస్మదర్థకము తుదిని 'ను' అనునదియు నిల్చునపుడు బా. తత్స. ౨౬ సూత్రముచే 'వు ను' లు 'వి - ని' అనురూపమును వరుసగా నందువని "ఇకారంబు మీఁదీత్యాది"వాక్యముచే సూరియేవివరించెను. "నీవు సుకృతి+వు = నీవు సుకృతివి. సుకృతి+ను=సుకృతిని" అని ప్రక్రియ నెన్నునది. ఇట్లుదాహరణములుపూర్తియయినపిమ్మట మరల 'ఆర్తిహరుఁడవు+ఔ=ఆర్తిహరుఁడవౌ' అను యుష్మదర్థకమును సూరియుదాహరించెనని విశ్వసింపరాదు. కాని బాలవ్యాకరణ ప్రథమముద్రణము నందుసైత మిట్లేయున్నది. అట్లయినను బైకారణముచే నిట "ఆర్తిహరుఁడు+అవు = ఆర్తిహరుఁడవు" అనురీతినె సూరి వు ప్రత్యయరహితమునె ప్రాయికగ్రహణ రహితముగ 'గర్వగరిష్ఠుండగునన్ను' అను 'ను' ప్రత్యయవిరహితరూపమును వలెనె యుదాహరించెనని గ్రహించుటయుక్తము. ఇట్లగుటచేఁ బ్రత్యయరాహిత్యమున యుష్మదర్థకమునకు "ఆర్తిహరుడవు నిన్ను....." అనుదానిని నస్మదర్థకమునకు "గర్వగరిష్ఠుండగు నన్ను" అనుదానిని నుదాహరించెనని తలంపనగును. మ..... గర్వగరిష్ఠుండగు నన్ను నిద్దెసకుఁ దేరన్ జాలుటన్ వాసవీ (నిర్వ. ౭ ఆ. ౯౧.)

అను పద్యమునుండి తీసి "గర్వగరిష్ఠుండగు నన్ను" అనుదానిని సూరి యుదాహరించెను. అట్లె "ఆర్తిహరుఁడవు నినుఁగొల్తు నంబుజాక్ష" అను గీతిచరణము నేదేని కవిపద్యమునుండియే తీసి యుదాహరించెనని విశ్వసింపనగును.

3౫ సూత్రపువ్యాఖ్య:—క. జననుత దమయంతియనఁగ జనియెడుదానన్ (ఆర. ౨ ఆ. ౯౯.) ఆ-వె.....ఎన్నరి । దాన వేమి పనికిఁ బూని యిప్పుఁడు (విరా. ౧. ఆ. 3౧౨. ప్రాసగతము.)

అన్యయుష్మదస్మత్కార్యంబులం దుత్తరోత్తరంబు బలీ

బాలవ్యా. యంబు. 3౬.

శ్రీ II విష. వారును మీరును ధన్యులరు. మీరును మేమును ధన్యులము.

సంజీవని. శ్రీ II విష:—'ఉభయార్థేవిశేష్యే తు । భేదకాత్ స్యా స్మ వర్ణకః' అను (శ్రీ విష.) నధర్వణకారికలో యుష్మదస్మదర్థకములలో నస్మదర్థకము నకుఁ బ్రాబల్యమునంగీకరించి 'ము'వర్ణకమును విధించినస్వారస్యము నాశ్రయించి "లిఙ్గయుష్మదస్మదాం యుగప దుక్తౌ.....యత్ పరం భవతి తదేవ స్యాత్..... (శ్రీ విష.) అను సంస్కృతభాషా ప్రసిద్ధవిషయమును సూరిగారిట్లు సూత్రించిరి. అన్యమనఁగా యుష్మదస్మద్భిన్నము. పై సంస్కృతసూత్రములోని లిఙ్గశబ్దమునకును యుష్మదస్మద్భిన్నమనియే యర్థము. లిఙ్గయుష్మదర్థకముల యుగపదు క్తిలో యుష్మదర్థకమునకును లిఙ్గయుష్మదస్మదర్థకములలో నస్మదర్థకమునకును సరియగు పురుషబోధక ప్రత్యయములు క్రియకును విధేయ విశేషణమునకును నగుననియు కర్తృబహుత్వ మూలకమగు బహూపచనము గల్గుననియు గ్రహింపవలయును. ఉదా:—సమాపక క్రియకు:—రాముఁడును నీవును నేనును జదివితిమి-విధేయవిశేషణమునకు:—రాముఁడు నీవు నేనును బండితులము. రాముఁడు నీవును బండితులరు-'రాముఁడు నీవును జదివితిరి' అని క్రియాపక్షమునందలి యుదాహృతి. యుష్మదస్మదర్థకముల యుగపదు క్తి యందుఁ దెలుఁగున నుభయార్థక'మన' శబ్దమును దదనుసారి సమాపక క్రియయు విధేయవిశేషణమును బ్రయుక్తములగును. ఉదా:—నీవును నేనును ననఁగా మనము చదువుదము. నీవును నే ననఁగా మనము పండితులము. ఉభయార్థ కర్తృకస్థలమునఁ బైరీతిని విశేషరూపము గల్గుట "ఉభయార్థే భవే దత్వ! మర్థభేదే క్వచి న్న తత్" అను నధర్వణకారికచొప్పున నర్థవిశేషమందుమాత్రమె యనఁగా "ఉభయప్రార్థనంబున దుగాగమంబున కర్తవ్యంబగు" (బా. క్రి. 3౦ సూ.) అను చొప్పున నుభయకర్తృక ప్రార్థనాదర్థములందుమాత్ర మెయని యెఱుంగునది.

తక్కినచోట్ల నిట్టివిశేషము లేదు. మనము లేక మేము చదువుదుము - చదివితిమి = చదువవము. మొ.

వ్యవహితాశ్చ సర్వే స్యుః. (ఆం.చిం. అజం. ౧౪ కా. అహో. 3౧౬ పు.)

వ్యవధానంచ సాధు స్యాత్। ప్రకృతార్థప్రకాశకమ్।
క్రియాయాస్తు ప్రయోగః స్యా। త్కారకాదన్త
భాగయోః। మధ్యభాగే తత్ప్రయోగో। నసాధు
హృదయఙ్గమః। (విక్ర. అజం. ౪౫ కా. అహో. 3౧౬ పు.)

క్వచిత్కాలకసంబన్ధో౽। పత్ర నాహితకృద్భవేత్।
అథాన్యాహారస్య సంయోగ। స్త్వత్ర నైవ సుఖా
వహః (విక్ర. అజం. ౯3 కారి. అహో. 32౭ పుట.)

ననువ్యాకరణీయము. అన్యుల విషయము.

కల్పతరు. ౪౬౫ విష:—వ్యవహితా ఇతి. సర్వే = విశేషణ విశేష్యములే కాక వాక్యగతపదములెల్ల, వ్యవహితాశ్చ స్యుః = అన్వయక్రమముగా నుండక పరస్పరవ్యవధానముకల్గియు నుండవచ్చును. ఇట్లనుటచే నన్వయక్రమముగా నుండుట సహజమెయని తాత్పర్యము. "సర్వే = సర్వవిధ శ్రీ విశేషణములును, వ్యవహితాశ్చ = విశేష్యముతో వ్యవధానము గల్గియును" (బాలస.) అని యట్లే వ్యవధానాంగీకారము విశేషణ విశేష్యమాత్రవిషయకమె యని బాలసరస్వతులు వివరించిరి. "సర్వే శబ్దాః వ్యవహితాశ్చ భవేయుః చా దవ్యవహితాశ్చ. రాముఁ దలఁచెద సద్గుణా రాము నెపుడు. రాము నభిరాము సద్గుణా రాముఁ దలఁతు నిత్య మ్యుదాహరణ" మ్మని యహోబలపతి వ్యాఖ్యానముచేసెను. "గీ. చను వ్యవహిత ముగను విశేషణములెల్ల" (నా రా. కార. ౩౮౭ కారి. ౮ పద్య.) అనురీతిగల బాలసరస్వతీయానుసారివ్యాఖ్యయు సరికాదు. "ఉ.....భ। గ్నోరుతరోరుఁ జేసెద సుయోధను నుగ్రరణాంతరంబునన్" (సభా.౩౪ ౩౯౯)అనురీతిని బహుళముగనున్న భట్టారకాది ప్రయోగము లీవ్యవధానాంగీకారము విశేషణ విశేష్యమాత్రవిషయకము కాదని విశదీకరించుచున్నవి. భారతాదినున్న మొదటిశ్లోకము మొదలుకొని 'చతుర్ముఖస్య వ్యాకరణఁ డిట్టులనియెఁ గరుణతోడ" (ఆది. ౧ ఆ. ౯ ప.) అనుదానితో ముగిసిన యేకవాక్యము దీని కుదాహరణము కానోపును. ఈవ్యవధానాంగీకారముచే వాక్యగతపదముల పూర్వోత్తరస్థితి వ్యత్యాసముసయిత ముక్తప్రాయమగుచున్నది. పైనుదాహరించినవాక్యములో "కరుణతోడ నిట్టులనియె" అనుటకు

మాఱుగా "ఇట్టులనియెఁ గరుణతోడ" అని ప్రయోగింపఁబడెను.ఇట్టి వ్యవధానాంగీకారము ఛందోనుశోధమునఁ సంభవించెనుగాన వచనములం దిట్టివ్యవధానము ప్రచురముకాదని యెఱుంగునది. అథర్వణుఁ డీసూత్రమును సవరించుచున్నాఁడు.

వ్యవధానంచేత్యాదిః—వ్యవధానంచ = అంగీకృతమగు వాక్యగతపదముల పరస్పర వ్యవధానమునయితము, ప్రకృతార్థప్రకాశికమ్=ప్రస్తుతవివక్షితార్థప్రకాశకమగునదే, సాధుస్యాత్ = సాధువగును - ఇట్లనుటచే "రాముఁడు దండెత్తి చనఁబెను లంకపై గపిసేనతో రావణుని" అనురీతివాక్యములు సాధువులుకావని విశదమగుచున్నది. ప్రకృతార్థప్రకాశికమగు వ్యవధానమున కీక్రిందిభట్టారకపద్యము నహో బలపతి యుదాహరించెను. "చ... ..భవజ్జనకుఁ బరీక్షితున్ భుజగజాల్ముఁ డసహ్య విషోగ్రధూమకే। తన హతిఁజేసి చేసె నతిదాంతుఁ గృతాంతనికేతనాతిథిన్. ఇత్యాద్యా వాగనుశాసనానాం వాచఃఁ" (ఆది. ౧ ఆ. ౧౩౪ అహో. 3౧౬ పు) క. అక్కొడుకు నబ్జనాభుం। డక్కజముగ నెత్తికొనుడు నందఱు చూడన్। గ్రక్కున నొక్కట నడఁగెను। మిక్కిలి చేతులును వాని మిక్కిలి కన్నున్ (సభా. ౨ ఆ. ౫౭.) "అబ్జనాభుం డెత్తికొనుడు.....అక్కజముగ.....నడఁగెనని యన్వయక్రమమున నుండవలయును. ఉ. కర్మఫలంబు నర్పితముగాఁ దగ నీశ్వరునందుఁ జేత స। ద్ధర్మము.....(శాంతి. ౧ ఆ. ౧౯౮.) ఈశ్వరునం దర్పితముగాఁ జేత సద్ధర్మము." అనునది యన్వయక్రమము. ఉ .....ఆసరో। జాసనుఁ దొట్టి వారితెఱఁ గారయ వచ్చి రమర్త్య లందఱున్ (నిర్వ. ౫ ఆ. ౬౭ ప.) ఆసరో జాసనుఁదొట్టి యమర్త్య లందఱును వారి తెఱఁ గారయ వచ్చిరని యన్వయక్రమము. సీ. వంశవృద్ధులు పుత్రవర్గవియుక్తులై, యున్నవా రేమిట నుమ్మలింతురో యనుపు యిలోట నాయుధిష్ఠిరుఁడు దమ్ములకును దగు నమాత్యులకు నిష్ట। భృత్యులకును "మీరు ప్రీతియు భక్తియు, నాంబికేయునిఁ దెసఁ నతిశయిల్ల । నారాజుపంచినయట్లచేసి చరింపుఁ, డతని నారాధించు టస్మదీయ. ఆ-వె. చిత్తమునకుఁ బ్రియముసేయుట యతనికి। మనసుగాని యట్టిపనియెనర్చు। టగ్గలంపుదుఃఖ మావహించుట"యని। యనుదినంబుఁ జెప్పు మనుజనాథఁ. (ఆశ్ర. ౧ ఆ. ౧౦.) ఇట్టివాక్యాంతర గర్భిత వాక్యములును మహాకవిప్రయుక్తములని యెఱుంగునది. (చూ. ప్రౌఢ. వాక్య. ౨౧సూ.)

క్రియాయాశ్చేత్యాదిః—కారకాద్యన్తభాగయోఃన = తనతో నన్వయించుచున్న కారకముల కాదియందుఁగాని యన్తమందుఁగాని, క్రియాయాఃన = క్రియయొక్క, ప్రయోగశ్చ = ప్రయోగముసైతము, స్యాత్ = సమ్మతమగును, మధ్యభాగఃఅట్టిస్వాస్వతి కారకములనడుమి,తత్క్రియాయోగఃఅక్రియయొక్క ప్రయోగము

నసాధుహృదయజ్ఞమ! = మహాకవిసమ్మతముకాదు. దీని కహోబలపతి యీ క్రిందిరీతి నుదాహరించెను. "నడచె నేనుఁగు గుఱ్ఱము, వీనుఁగు గుఱ్ఱమునడచెను. ఇత్యాది వూర్వార్ధ ఉదాహరణమ్. వీనుఁగునడచెను గుఱ్ఱము ఇత్యాదిప్రయోగో న్న సాధు సమ్మతః" (అహో. 3౧౬ పుట.) ఇట్టికారికచే "గాలివీచెను జల్లగా - చల్లగా వీచెనుగాలి" అను సూరిగారి యుదాహృతులు దుష్టములగుచున్నవనియు "అధర్వ ణో క్తిననుసరించి యిందలి యైదా ఉదాహరణము లసాధువులగుచున్నవి" (బా. సా. పే. 3౧౫౫ పుట.) అనియు వ్రాసినవ్రాత పొరపాటు. ఆవాక్యములలో నట్టి కారకముల నడుమఁ గ్రియ నిల్వలేదు. 'గట్టిగా' అనునది కారకముకాదు.

క్వచిదిత్యాది:—శ్లోకసంబన్ధోఽపి = ఏకవాక్య గతానేకపదా సంబంధము సైతము, అత్ర = ఈ తెల్లుభాషయందు, క్వచిత్ = ఒకానొకచో, న - అహిత కృత్ = సమ్మతముకాకపోదు - దీని కహోబలపతి యీ క్రిందిరీతి నుదాహరించెను. "ఉ.....తత్కలావళుల్! వారలకెల్లఁ బెట్టి యనవద్యుఁడు దానొకపండుచెచ్చెరన్" క. కొని వ్రచ్చుడు,.....(ఆది. ౩ ఆ. ౧౯౯-౨౦౦ ప.) ఇత్యాచార్యస్య శ్లోకమిప్యతేవ" (అహో. ౩౭౩ పుట.) ఈ యహోబలపతి లక్ష్యములె గాణపతి వివరణమున స్వీకరింపబడెను (గాణ. ప్రకీర్ణ. ౪౩౭ కారి. ౭ ప.) త్రిలింగలక్షణ శేషకర్తృపయివిషయములను వాక్య. ౩3 సూత్రమున వివరించెను. అహోబల పతి పైరీతి నిచట (3౭౩ పుటలో) వివరించియు ౪౧౧ పుటలో నీక్రిందిరీతిని వ్రాయుటవింత. "భాగవతే:—నృపశుకుమారులఁ జదివింప నేర్పుగలుగు. ఇతివిశేషణాం తత్వేన పద్యాంసమాప్య - గురుజనంబులు విను మూఁడుశ్లోట్లమీఁద" ఇతివిశేష్యా దిత్వేన పదోద్యోపక్రమః ప్రామాదిక ఇత్యవ ధేయమ్" (అహో. ౪౧౧ పు.) అని వ్రాయుట సరికాదనఁదగును. సంస్కృతమున నర్థాన్వయాంతమునందును శ్లోకాంతము నందును సమానపదమును సమాసమును దెగిపోవలయునుగాని తెలుఁగున నట్టినియ మము లేదు. ఉ. దైన్యముదక్కి దూతయుచితంబుగఁ! బాండునృపాలుపాలు రా!జన్య వరుండు ధర్మజుండు సమ్మతివేఁడెను నన్న లోకసా!మాన్యవిధిం దగంగ...(ఉద్యో. ౧ ఆ. 3౭ ప.) ఉ. శ్రీయన గౌరినాఁ బరఁగు చెల్వకుఁజిత్తము పల్లవింప భ! ద్రాయితమూర్తి యై హారిహరంబగు రూపము దాల్చి విష్ణురూ ! పాయ నమశ్శివాయయని పల్కెడు భక్తజనంబు వైదికి ! శ్థాయితె కీర్తిమెచ్చు పరతత్వముఁ గొల్చెద నిష్టసిద్ధికిన్ (విరా. ౧ ఆ. ౧ ప.) ఉ.....మనోహర ! ద్యోతికగోస్త నీఫలమధుద్రవగో ఘృతపాయస ప్రసా ! రాతిరస ప్రసారరుచిర ప్రసరంబుగ సారెసారెకున్ (కవిపితా మహుని యుత్పలమాలిక. ౩౫-౩౬ ౩౭ చరణములు.)

"ఛన్దోబద్ధపదంపద్యం। తే నైకేనచ ముక్తకమ్। ద్వాభ్యాం తు యుగ్మకం జ్ఞేయం। త్రిభిః శ్లోకైర్విశేషకమ్। కాలాపకం చతుర్భిఃస్యా। త్తదూర్ధ్వం కులకం స్మృతమ్" (సాహిత్య. ఉ పరి. ౫౫౮ కారి.). "కులక - న. (కుల+అచ్ - సంజ్ఞాయాం కన్.) ..... ఏకవాక్యతాపన్నే పద్యాద్యేక శ్లోకసముదాయే....." (శబ్దస్తో.) అని చెప్పఁబడియున్నను వెనుకనుదాహరించిన యహోబలపతి యుదాహృతులచొప్పున శ్లోకద్వయసముదాయము నైతము కులకముగానె యిటఁ దలంపఁబడుచున్నది. లేదా యథర్వణకారికలోని కులకశబ్దము యుగ్మకాదులకును సులక్షణమని గ్రహింపనగును.

శ్లో. శ్రీవాణీగిరిజా శ్చిరాయ దధతో వక్షోముఖాఙ్గేషు యే। లోకానాంస్థితి మావహన్త్యవిహతాం స్త్రీపుంసయోగోద్భవామ్। తే వేదత్రయమూర్తయ స్త్రిపురుషాః సంపూజితా వస్తు నై। ర్భూయాసుఃపురుషోత్తమాంబుజభవ శ్రీకన్ధరా శ్చైర్యసే. (ఆది. ౧ ఆ. ౧.) అనునది మొదలు ౯ పద్యములవఱకుఁగులక మె. అల్లె ఆది, 3 ఆశ్వా. ౮ వచనము "ఆవైశంపాయనుండు....." అనునది మొదలు ౧౧ పద్యము వా.....నానావేదవేదాంత విద్యా। యుక్తంబగుదానిఁ జెప్పఁ దొడఁగెం దద్భారతాఖ్యానమున్" అనుదానివఱకుఁ గులక మె. ఇట్టివి పెక్కుగలవు.

అథ్యాహారస్యేత్యాదిః—అథ్యాహారస్య = వాక్యమునఁ బ్రయుక్తములు కానిపదముల, సంయోగః = యోజన, అత్ర = ఈతెలుఁగునందు, నైవసుఖావహః = సమ్మతమైయుండదు. ఉదా:—వీఁడు దేవదత్తుఁడు - రాముఁడు బ్రాహ్మణుఁడు ఇది కర్తవ్యము - రాముఁడు వచ్చినవాఁడు - మున్నగువాక్యములలోఁ వీఁడు దేవదత్తుఁడైయున్నాఁడు - రాముఁడు బ్రాహ్మణుఁడగును - ఇది కర్తవ్యమగుచున్నది. రాముఁడు వచ్చినవాఁడైయున్నాఁడు మున్నగురీతిని సమాపక్రియాథ్యాహారము తెలుఁగున హితముకాదని యెఱుంగునది. సుఖావహము కాదనుటచే ననఁగా సిద్ధింపకుండుటచేతఁ గ్వాచిత్కముగా సుఖావహమగు నథ్యాహారముండిన నుండుననునర్థము తోఁచుచున్నది. (వి స్తర.) "సంస్కృతభాషాయామివాన్వయానుపపత్తిబలే నాథ్యాహారస్య సంకల్పః సుఖావహో నైవభవతి" (అహో.

వి స్తర. అ॥శ్లో॥ విషః—సుఖావహములగు నథ్యాహారములు కొన్ని త్రిలింగలక్షణశేషమునఁ జూపఁబడెను. "౧౧. కొన్నియెడలం దదాదులు విశేషణంబు లథ్యాహార్యంబు లగు. క. కలకంఠకంఠి కన్నీ। రొలికిన సిరి యింట నుండ నొల్లదు సుమతీ (ఇంటన్ = ఆయింట). క. పురుషుండు రెండు తెఱఁగుల। ధర

32-ఏ పుట.) అని యహోబలపతి వ్రాసినేకాని సంస్కృతమునందును నభ్యాహార విషయమున మతభేదములు గలవు. "కోరామః - కా సీతా ఇదం జ్ఞాన మిత్యాదౌ ఉక్తార్థత్వాఽభావేపి లక్ష్యార్థే (ప్రాతిపదికార్థే) ప్రీ. (ప్రథమా.). యేతు సర్వం హి వాక్యం క్రియయా పరిసమాప్యతే ఇతినాన్వయా దస్తీత్యా దభ్యాహరన్తి తన్మతే

ను త్తముఁ డనఁగఁ బరఁగు.....(రెండు తెఱఁగులన్=ఈ క్రింది రెండు తెఱఁగుల చేత.) (ఉద్యో. 3 ఆ. 87.). 13 కొన్నియెడల సంబంధంబునం బూర్వవాక్యంబు నందలి పదం బభ్యాహార్యం బగు. ఉదా:—గొంతి సంకటపాటుఁ గోడలిబన్నంబు.....(భార. భీష్మ. 3 ఆ.) (కోడలిబన్నంబు = గొంతికోడలిబన్నంబు.)..... దానవేళ్వరునకుఁ దమ్ములకును (నిర్వ. 3 ఆ. 73.) (ఆతనితమ్ములకని యర్థము). 13 నూనవచోవాక్యంబునఁ దద్వచనంబు లభ్యాహార్యంబులగు. (నూనవచనంబులు - ఐన - వీని - ఎ - ఓ - మొ. ఉదా:—ఎత్తెఱఁగున ధర్మక్రియఁ। జిత్తం బునఁ జేర్పవలయు.....(ఎత్తెఱఁగునన్ = ఎత్తెఱంగుననైనను లేక ఎత్తెఱఁగుననేని.).....కర్మములు మేలునిచ్చును (కర్మములు = కర్మములే.....)..... .....17. కొన్నియెడలం గర్తృకర్మక్రియ లభ్యాహార్యంబు లగు. ఉదా:—కర్తకు:—నన్నుఁ జూచి నగరె. (జనులు. కర్త. అభ్యాహార్యము) (భార. ఆగ. 3 ఆ.) చ. దవదహనం బుద్గ్రతనుదాహము నేయుచు నున్నఁ జూచి..... (చూచి = దాహముచేయుటను జూచి-కర్మ అభ్యాహార్యము) (భార ఆర. 3 ఆ)" (ప్రౌఢ. వాక్య.). వీనిని గాణపతవివరణకర్త స్వీకరించెను (గాణ. ప్రకీ. 8.32 కారి వివరణము. 8 36-8 36½ సూ.). "ఒక్కొకచో సమాసగతపూర్వపదంబు వ్యవహితోత్తరపదం బొంటితోడను వానిపెక్కింటితోడను నన్వయించెడి. ఉదా:—రాహుకంఠము దెగి దేహము ధరణిఁ బడియె. (భార. ఆది 3 ఆ.) క. ఒక్కొక కన్నును జెవియును। జెక్కునుఁ.....। అక్కజముగ మనుజశకల మపుడుద యించెన్ (సభా. 1 ఆ.) క. పరులధనమునకు విద్యా। పరిణతికిం దేజమునకు బలమునకు మనం। బెరియఁగ.....(భార. ఉద్యో. 3 ఆ) క. నాయింటం బడిగడవల। నేయిఁ బెరుఁగుఁ బాలు వ్రావె.....(హరి. పూ. 3 ఆ) (ప్రౌఢ. సమా. 36 సూ.)" దీనిని జాలవఱకు యథాస్థితముగ గాణపతవివరణకర్త స్వీకరించెను (గాణ. సమా. 3-3f సూ.). పై వానిలోని "రాహు ఒక్కొక - పరుల-పడిగడవల -" అను సమాసపూర్వావయవములు వ్యస్తపదములతో నన్వయించుచున్నవనుటకంటె నవి యామూచోటులం దభ్యాహృతము లగుచున్నవనుట యుక్తమనితోఁ దెడిని.

లక్షణగ్రహణమ్ (ప్రాతిపదికార్థగ్రహణమ్). కృష్ణః - శ్రీః - జ్ఞానమిత్యాదౌ లక్షణ మాత్రప్రతీత్యాం ప్రీ (ప్రథమా) విధానార్థమ్'' (ముగ్ధ. ౨౮౦ సూ. శ్రీరామ తర్కవాగీశవ్యాఖ్య. ౧౭౦ పుట.) (౩౪౪ విష. చూ.). ''కోరామః = ఎవడు రాముడు? కా సీతా = ఎవతె సీత? ఇదం జ్ఞానమ్ = ఇది జ్ఞానమ్'' మున్నగు వాక్యములలో 'అస్తి - భవతి' త్యాది క్రియాధ్యాహారము చేయనివారిపక్షమునం దాఖ్యాతము లేమింజేసి యుక్తార్థత్వము లేకున్నను ప్రాతిపదికార్థప్రథమావిభక్తి - 'కః - కా - ఇమ్' మున్నగుచోట్లం గల్గుననియు - ''అస్తి - భవతీ'' త్యాద్యధ్యాహారపక్షమున ౩౪౪ విషయముచొప్పున నట్టియెడలఁ ప్రాతిపదికార్థప్రథమ వచ్చునని యుఁ బై వ్యాఖ్యకుఁ దాత్పర్యము.

'అస్తి - భవతి' త్యాదధ్యాహారపక్షమందును ''ఆఖ్యాతే వాక్య సమాప్తిః..... క్తక్తవతు కృత్యైర్చేత్యేకే ప్రాహ్ణుః, కృత్యాస్తవ్యాదయః - తథాహి - రామేణ వనం గతమ్ - రామో రావణం హతవాన్ - సాధుభిః రామః స్మర్తవ్యః - వీషు భవత్యాది క్రియాధ్యాహారో నాస్తి. రామో జగతాంకర్తా - రామో జగతాం సంహారకః - రామేణస్వర్గః సుగమః - ఇత్యాదౌ భవతీత్యాది క్రియాణా మధ్యాహారం వినా వాక్య సమాప్తి ర్నాస్తీత్యర్థః.'' (ముగ్ధ. ౩౧౬ సూ. దుర్గా. వ్యాఖ్య.) అనుచొప్పున - క్త ప్రత్యయాంతములయు 'క్తవతు' ప్రత్యయాంతములయు ''తవ్య - ఆసీయ - య' మున్నగు కృత్యప్రత్యయాంత ములయుఁ బ్రయోగమున ''అస్తి - భవతీ'' త్యాదుల యధ్యాహార మక్కఱ లేదనియుఁ దక్కిన తృనాదిప్రత్యయముల ప్రయోగమున 'అస్తి - భవతి' త్యాదుల యధ్యాహార మావశ్యకమనియుఁ గొంద అభిప్రాయపడుచున్నారు. వింతలగు నధ్యాహారములును సంస్కృతమునఁ గలవు. ''శ్లో. అనుభవతి శచీత్థం సాధుతాచీ ముఖాభి । ర్న సహ సహచరీ భి ర్నన్దనాన్ద ముచ్చైః । ఇతిముతి రుదయాసీ త్పక్షిణః ప్రేక్ష్య భైమీం । విపిన భువి సఖిభిః సార్ధ మాబద్ధఖేలామ్.'' (నైష. ౨ సర్గ. ౧౦౯ శ్లో.) అత్ర, దమయన్తీం ప్రేక్ష్య పక్షిణః మతి రుదయాసీ దిత్యన్వయః. సఖులతోఁ గ్రీడించు దమయంతిని జూచి హంసకు శచీదేవియు నిట్టియానందము ననుభవింప లేదనుమతి యుదయించెననియర్థము. ''భైమీమ్ = భీమనన్దినీం, దమయన్తీ మిత్యర్థః, ప్రేక్ష్య = దృష్ట్వా, పక్షిణః = హంసస్య-ప్రేక్షేతి క్త్వా ప్రత్యయాన్తస్య అనన్తరక్రియయాసహ ఏకకర్తృకత్వనియమాత్ స్థితస్యేతి పక్షిణ ఇత్యస్య విశేషణ మధ్యాహార్యమ్'' (జీవానందవిద్యాసాగర భట్టాచార్య వ్యాఖ్య) దమయంతిని

జూచి పక్షి కట్టి బుద్ధి కల్గెనుహో "దరుయంతిని జూచియున్నట్టి పక్షిక"నుటిని 'ఉన్నట్టి' (స్థితస్య) అనునది యథార్థార్థమని పై వ్యాఖ్యకుఁ దాత్పర్యము.

ఏకవాక్యంబునం దొకానొక్కండు దక్క సర్వపదం
బులు క్రమనిరపేక్షంబుగం బ్రయోగింపంజను. 32.

బాలవ్యాకరణ వివృతి. పూర్వమిది పరమిది యను నియమ మపేక్షింపక వాక్య మంద లెల్లపదంబులు వలచినట్లు ప్రయోగింపం దగును.

అఒగి I విషయము ఏని ప్రభృతిశబ్దంబులు కొన్ని నియమ సాపేక్షంబు లయియుండు. గాలి చల్లగా వీచెను. వీచెను జల్లగా గాలి. చల్లగా గాలి వీచెను. వీచెను గాలి చల్లగా. గాలి వీచెను జల్లగా. చల్లగా వీచెను గాలి.

ఇది కారకపరిచ్ఛేదము.

సంజీవని. అఒగి I విషఃసూత్రములో "ఒకానొక్కండు దక్క" అనుదానిని "ఏని ప్రభృతిశబ్దంబులు కొన్ని నియమ సాపేక్షంబులయి యుండు" అను వాక్యముతో సూరిగారే వివరించిరి. 'ఏని ప్రభృతి' అనుటచే - అగు - వలెను - పోలెను - పోని - వంటి - అట్లు - కరణి - మున్నగుశబ్దములు గ్రాహ్యములు. ఇట్టివి తమ సంబంధిపదముతోడి వ్యవధానమును సహింపవని గ్రహింపవలయును. ఉ. 'రాముఁడేని కృష్ణుఁడేని వచ్చెను.' అనుచో 'ఏని రాముఁడు వచ్చెను' మున్నగు రీతిని ప్రయోగింపరాదు. ఇట్లె తక్కినవానినిసయితము చూచుకొనవలెను.

పేటికావ్యాఖ్యాత యీసూరియుదాహృతులలోని "యైదా ఉదాహరణము లసాధువులని వ్రాయుట (బా. సా. వే. 3౧౫ పుట.) సరికాదనియు నటఁ గారకములనడుమ క్రియాప్రయోగము లేదనియుఁ గల్పతరువున విశదీకరింపఁబడెను.

సూరి తన సూత్రమునఁ బ్రకృతార్థప్రకాశకమగు వ్యత్యాసముండ నగునని యథర్వణవచనమును సంగ్రహింపకుండుట సరికాదు. ఏన్యాదులకేకాక యెల్లపదములకును వివక్షితార్థప్రకాశనక్షమమగు స్థాననియమ ముండకతీరదు. 'వలచినట్లు' అనెడి సూరివచనముచొప్పున "రాముఁడు దండెత్తిచంపెను లంకపైఁ గపిసేనతో రావణుని" అని వాక్యము నిల్పరాదుగదా. అట్టివాక్యము "రాముఁడు కపిసేనతో లంకపై దండెత్తి రావణునిజంపెను" అనువాక్యము నర్థము నీయఁజాలదు గదా.

ఇది కారకపరిచ్ఛేదము = కారకపరిచ్ఛేద మింతటితో ముగిసినదని యర్థము.

కారకపరిశిష్టము

అష్టా II విషయము:—"భ్వాదయ్యర్థవ్యవథానేతు। ధేదయ్యస్యనిఖలం భవేత్" అనునథర్వణవచనమును దానినిసరణమే యనఁదగు "భవత్యర్థవ్యవహితంబులగు విశేషణంబులకుం బ్రథను యగు.....విద్యాశాలియగు ఫుషుమని....." "భావార్థకాదియోగంబునం గర్తకుం బ్రథమయగు.....రాముఁడు పట్టినప్రతిన వారింపం దరంబుగాదు....." (బాల. కార. అ౨ మొ. 3౨ వ). అను సూరి సూత్రములును సిద్ధార్థానువాదములెకాని యపూర్వములు కావని యీయా విషయములలో వ్రాయఁబడెను. అథర్వణుఁడుద్దేశించిన భ్వాదయ్యర్థములెల్లఁ గృదంత రూపములు:—అగు - ఆయెడు - అయ్యెడి - అవుచున్న - అయిన = ఐన - కాఁగల - కాని - అయి = ఐ - కాక - అగుచున్ - అయినన్ - కాన్ - అగుట - కామి - అను - అనెడు - అనెడి - అనఁగన్ - అనిన - అనన్ - నాన్ - మొ. సూరి వేరొక్కొన్నభవత్యర్థకములు పైనివ్రాసిన భూథాతుకృదంతరూపములె, భావార్థ కాదులుసయితము పైనివ్రాసినకృదంతములతుదిని నిల్చియున్నకృత్ప్రత్యయములు మాత్రమె.

పయినివ్రాసిన కృత్తుల వ్యవథానమున విశేషణముపయిని బ్రథమావిభక్తి నిల్చునని భ్వాదయ్యర్థ ఇతాభ్వాదయ్యథర్వణవచనమునకుఁ దాత్పర్యము. భ్వాదయ్యర్థ వ్యవథాన మనఁగా భ్వాదయ్యర్థకకృదంతములతోడి యన్వయమున విశేషణము ప్రథమాంతమగునని యర్థము. అట్లె భావార్థకాదియోగమున ననఁగా భావార్థకాది కృత్తులతో నన్వయించుటచేతఁ గర్తృవాచకము ప్రథమాంతమగునని సూరి సూత్రమునకును దాత్పర్యము. పైవానిలో "న - చున్న - కల - ని - ఎడి - ఎడు - తల్లోపము" అను విశేషణతాఘటకములగు కృత్తులు కర్తృార్థకము లనుటలో విప్రతిపత్తియే లేదు. "కర్తరికృత్ (3. ౪. ౬౭.) కృత్ ప్రత్యయాఃకర్తరిస్యాత్." (సి. కౌ. అ౨3౨ సూ). అనుచొప్పున నవి కర్తృార్థకము లనుటలో సందేహమే లేదు. రాముఁడు పట్టినప్రతిన మున్నగుచోటులందలి 'పట్టిన' అనుక్తవదర్థక 'న' ప్రత్యయము కర్తృార్థకమె యగుటచేత నట్టికృత్తుచే 'రాముఁడు' అనుకర్త యభిహితమగుటంజేసి కర్తృవాచకమగు 'రాముఁడు' అనునది తృతీయాంతము కానేరక ప్రతిపదికార్థప్రథమాంతమయ్యెను. ఇట్లె థాతుజవిశేషణములెల్లఁ గర్తృార్థకకృదంత

ములె యగుటచేత వానితో నన్వయించుకర్తృవాచకము ప్రథమాంత మగుననువిధి సిద్ధార్థానువాదమె యనుటలో సందియ మేమున్నది?

ఈవిషయమున సంస్కృతాంధ్రములకుఁ జాలభేదము గలదు. సంస్కృత మున సాధారణముగా విశేషణవిశేష్యములు సమానలింగవిభక్తివచనకము లయి యుండుటయు నట్టివిశేషణము విశేష్యముతోనె యన్వయించుటయు సంప్రదా యము. తెల్లున నట్లుగాక విభక్త్యంతములగు విశేషణములు క్రియాజన్యవిశేషణాదు లతో నన్వయించుటయు నట్టిక్రియాజన్యరూపములు విశేష్యములతోఁగాని క్రియాంతరములతోఁగాని యన్వయించుటయు విశేష్యవిశేషణములు భిన్నవిభక్తి వచనకము లయియుండుటయు ననెడిపద్ధతిపయిత మతిప్రచురముగ నున్నది. సీ. గుణవంతులగుచున్న కొడుకులుగలవాఁడు.....(ఆది. ౮ ఆ. ౨౫) ఉ. తెన కిష్టుఁడున్ సహాధ్యాయుఁడు నైనవాఁడు. (ఆది. ౧ ఆ. ౨౫) క. దేవసముఁలైన యనుజులతో (ఆర. ౨ ఆ. ౫౬ ప). ఇట్టి ప్రయోగము లనంతముగాఁగలవు. విశే షణము ప్రత్యేకముగాఁ గ్రియతో నన్వయించు పద్ధతి సంస్కృతమున వివాదగ్రస్త మైనను (చూ. అనభిహితసూత్రభాష్యము) దెలుంగున థారాళముగా నున్నదని పయిరీతిగల ప్రయోగశతము లిర్ణయించుచున్నవి. అట్లగుటచేతఁ బయిప్రయో గములలోని "అగుచున్న - అయిన - ఐన" మున్నగు కర్తృార్థకథాతుజనిశేషణముల తుదినున్న 'చున్న - న' మున్నగుకృత్తులచేత "గుణవంతులు - సహాధ్యాయుఁడు" మున్నగుకర్త లభిహితములగుటంజేసి యట్టి కర్తృవాచకము లతీయాంతములు గానేరక ప్రాతిపదికార్థప్రథమాంతము లయియున్నవనుట యుక్తముగాని యవి వాచనికప్రథమాంతములనుట యుక్తముకాదుగదా. ఇట్లె యనేకస్థలములందుఁ బ్రసిద్ధమయియున్న సామాన్యపద్ధతిచే లభించుచున్న ప్రథమను విధించుట సిద్ధా ర్థానువాదకమెకాని యపూర్వవిధి కానేరదుగదా.

ఇంక - ట - అమి - క్త్వా - మున్నగు భావార్థకకృత్తులచేఁ కర్తృత్వ మభి హితమయ్యె ననుట విరుద్ధమగుటంజేసి 'రాముఁడువచ్చుట' మున్నగుస్థలములందలి కర్తృవాచకప్రథమయైన వ్వాచనిక మనకతీరదుగదాయని శంకింపరాదు. క్రియ నిరాశ్రయమైయుండుట యసంభవమగుటంజేసి "రాముఁడువచ్చుట" అనుస్థలము నందలి గమనక్రియకాశ్రయుఁడగు రాముఁడనుకర్తతో నన్వయించుచున్న 'వచ్చుట' అనుస్థలముఁదలి భావార్థక'ట' ప్రత్యయాదిస్థలములం దాభాసకర్తృత్వ మంగీ కార్యమగుచున్నది. 'రాముఁడు చంపిన రావణుఁడు - గోవు నిచ్చిన విప్రుఁడు' మున్నగుచోటులందు 'చంపిన - ఇచ్చిన' మున్నగువానికి లేని విశేషణత్వము

నాభాసరూపముగా నంగీకరించి యట్టిస్థలములు "స్యాత్కర్మధారయాభాసః। కర్తృత్వే కారకాశ్రితే" అనుచొప్పున నాభాసకర్మధారయములని యథర్వణాచార్యుఁడంగీకరించియుండలేదా?

చ. అమలసువర్ణశృంగఖురమై కపిలం బగుగోశతంబును.....(ఆది. ౧ ఆ. ౧౫) క. వినుఁ డేఁబుణ్యశ్లోకుం। డనఁగ సదాయజ్ఞనిరతుఁ డనఁగ ధరిత్రిం। దనరిన నలుభార్యను స। జ్జనుత దమయంతి యనఁగఁ జనియొడు దానన్ (ఆర. ౨ ఆ. ౯౯) మ. గురువృద్ధుల్ గురుపృద్ధబాంధవు లనేకుల్ సూచుచుండన్ ముదో। ద్ధురుఁడై ద్రౌపది నట్లుచేసినఖలున్ దుశ్శాసనున్ లోకభీ। కరలీలన్ వధియించి తద్విపుల వక్షఃశైలరక్తౌఘని। ర్ఝర ముర్వీపతి సూచుచుండ నని నాస్వాదింతు నుగ్రాకృతిన్ (సభా. ౨ ఆ. ౩౩) మున్నగుప్రయోగశతములందు "సువర్ణశృంగఖురమై - కపిలం బగు - పుణ్యశ్లోకుఁ డనఁగ - యజ్ఞనిరతుఁ డనఁగ - దమయంతి యనఁగ - బాంధవులు చూచుచుండఁగా - ఉర్వీపతి చూచుచుండన్" అనురీతిగలచోటులందెల్లఁ గ్రియలు నిరాశ్రయములనియు నచటి ప్రథమావాచికమునియుఁ జెప్పుట యుక్తము కాదుగదా.

క. పదపడి దుస్తరమగు నీ। పదమూఁడవయేఁడు కడవఁబడుట యరిది... (ఉద్యో. ౧ ఆ. ౯) మున్నగుచోటులందు "పడ్వ"నుబంధమునెడి నిపాతముచేఁ గర్తయభిహితమయ్యెనుగానఁ గర్తృవాచి ప్రాతిపదికార్థప్రథమాంతమయ్యెనని యెఱుంగునది.

ఆంధ్ర
వ్యాకరణసంహితా సర్వస్వము

స మా స ప రి చ్ఛే ద ము

కల్పతరువు ఎఱక విషు:—సమాసలక్షణము సంస్కృతవ్యాకరణప్రసిద్ధమె యనుతలంపునంగావలయు నన్నయాథర్వణులు వచింపలేదు. "వైక్యం సోఽన్వయే. ద్వయోర్బహూనాం వా దానా మైక్యం ससंज्ञं स्यात్ (ముగ్ధ. ౩౧౭ సూ). ('ద=పద; స=సమాస.' అనునవి ముగ్ధబోధవ్యాకరణసంజ్ఞలు) రెండుపదముల యైక్యముకాని పెక్కుపదముల యైక్యముకాని సమాస మనఁబడును. పరస్పరాన్వయముగలపదములు సముదాయశక్తిచే నేకార్థబోధకంబులగుట సమాసమునకు నర్థము. ఇచటిపదములనఁగా సుబంతములనియె యర్థము, కావున "వచ్చును+పోవును" మున్నగుస్థలములందు సమాసము కానేరదు. "దంపదమ్, తచ్చ స్యా (స్యా) దన్యత్తమేవ.....అన్యథా లిఖతిచ పఠతిచ ఇత్యాదావపి సమాసాపత్తిः స్యాత్. అతఏవ 'నామ్నాం సమాసో యుక్తార్థ। స్తత్స్థా లోప్యా విభక్తయ' ఇతి సర్వవర్త్మా. ప్రణమతి, నిషేధతీత్యాదౌ సమాసస్తు 'వ్యస్య గ్యనుకా'రేత్యాది విధ్యన్తరాత్....." (ముగ్ధ. దుర్గా. వ్యాఖ్య. ౩౧౭ సూ). నిషేధతి = నిషేధించుచున్నాఁడు మున్నగుచోట్ల సుబన్తతిజన్తముల సమాసము "వ్యస్య గ్యనుకారేత్యాది విశేషవిధిచే (ముగ్ధ. ౫౫౮ సూ). సంభవించునుగాన సామాన్యముగా సుబంతపదములకే సమాసమని యెఱుంగనది. (విస్తర). 'రామునియొక్క+పుత్త్రుఁడు' అనురీతి భిన్నభిన్నములగు పదములు సామర్థ్యముగలవై సముదాయశక్తిచే 'రామసంబంధి పుత్త్రుఁడు' అను నేకార్థమునుబోధించుచు 'రామునిపుత్త్రుఁడు' అనురీతి నేర్పడునని యెఱుంగనగును.

విస్తర. ఎఱక విష:—సుబంతములు తిజంతములతో సమసించువిశేషవిధి— "వ్యస్య గ్యనుకార డాచ్వ్యకిణోలంసన్తనోఽదోన్తः పురోఽస్తం తిరస్ కారిణో రాదేర్ధా సः. వృత్తి:—"ఏషాం వ్యానాం (అవ్యయానామ్) ధా (ధాతో) పరదే

సామర్థ్యము రెండువిధములు. ౧ వ్యపేక్షాసామర్థ్యము. ౨ ఏకార్థీభావసామర్థ్యము. 'కాష్ఠములతో స్థాలియం దోదనమును వండుచున్నాఁడు' అనురీతివాక్యములలో నాకాంక్షావశమునఁ బరము లస్వితములయియుండుట వ్యపేక్షాలక్షణసామర్థ్యము. పృథగ్భూతములగు నర్థములుగల పదములు సముదాయశక్తిచే నేకార్థప్రతిపాదకములగుట యేకార్థీభావలక్షణసామర్థ్యము. ఇది సమాసములందే కిల్లును. "సామర్థ్యం ద్వివిధమ్. వ్యపేక్షాలక్షణమ్ - ఏకార్థీభావలక్షణంచ, తత్ర స్వార్థపర్యవసాయినాం పదానా మాకాంక్షాదివశా దన్యః పరస్పరాన్వయః తత్ వ్యపేక్షారూపం సామర్థ్యమ్.....ఇదం రాజ్ఞః పురుష ఇత్యాది వాక్యమేవ భవతి.....ఏకార్థీభావలక్షణసామర్థ్యంతు ప్రక్రియాదశాయాం ప్రత్యేకమర్థవత్త్వేన పృథగ్గృహీతానాం పదానాం సముదాయశక్త్యా విశిష్టైకార్థప్రతిపాదకతారూపమ్.....ఇదంచ సామర్థ్యం రాజపురుష ఇత్యాది వృత్తావేవ." (బాలమ. ఒరఴ సూ. వ్యాఖ్య.). వాక్యగతపదములకును నన్వయముండునుగాని యందుఁ బరస్పరాకాంక్ష లేనివానికి సమాసము కలుగనేరదు. "కాష్ఠైఃస్థాల్యా మోదనం పచతీత్యత్ర పచన క్రియాయాఃకరణం కాష్ఠమ్ - ఏవం పచనక్రియాయా అధికరణం స్థాలీ. పచనక్రియాయాఃకర్మ ఓదనఃతేన కాష్ఠైఃస్థాల్యా మోదన మితిత్రయాణాం పరస్పరాకాంక్షాఽభావా న్న సమాసః." (ముగ్ధ. 3౧౭ సూ. దుర్గా. వ్యా.)

(ఒరపదే) సఃస్యాత్ (సమాసఃస్యాత్)"(ముగ్ధ. ౫౫౦ సూ.) దీనివ్యాఖ్యః—"అత్ర సమాసఃఏఒపదీభావమాత్రమ్. ద్వన్ద్వాదిసంజ్ఞాస్తు స్యాదన్యాన్యాపేవ....." ప్రాదులకును ముతోకొన్ని యవ్యయములకును (ని+అనుకార+డాచ్+చ్వి+కణే+అలమ్+నత్+మనస్+అదస్+అన్తర్+పురస్+అస్తమ్+తిరస్+కారికా + ఊర్యాది) ధాతువు పరమగుచుండఁగా సమాసంబగునని యర్థము. "ప్రణమతి - నిషేధతి - ఇత్యాదౌ వ్యవస్థ్యా యేత్యాదినా సమాసేఽపి తిబాదేర్న లోపః....." (ముగ్ధ. 3౧౯ సూ. వ్యాఖ్య).

"ప్రణమతి - నిషేధతి" అనునవి మున్నగునవి సముస్తపదములు కావనియు వ్యస్తములనియు నట్లు వ్యస్తములయిన వానికట్టిదొడలఁ బదాంతరవ్యవధాన ముండదనియుఁ బాణినీయుల సిద్ధాంతము. కాని యీపట్టమున "అనుభవించెను - ఉపసించెను" మున్నగు కరిణతి సంవృతి క్రియారూపము లందలి "అను - ఉప" మున్నగుప్రాదులు తొల్లిన వ్యస్తముగాఁ బ్రయుక్త మగుననుట సరికామించేసి యిట్టివి పైరీతిని సముస్తపదములనుటయె యుక్తమనితోఁచుచున్నది.

నన్నయ సమాసయు గ్భవే దాద్య । ఆఖ్యాదిగ విభక్తిగః. (విక్ర.
భర్వణీయము. హాలం. ౧౩ కారి. అహో. ౪౧౭ పు).
౨౬౬ I అభిన్నస్యాపి నాదేః స్యా । ద్భిన్నేనాపి సనున్వయః (విక్ర.
హాలం. ౨౫ కా. ఆహో. ౪౫౩ పు).

కల్పతరువు. ౨౬౬ I విషః—ఆఖ్యాది గ = 'తా' మున్నగుశబ్దములపై నిల్చిన, విభక్తిగః=విభక్తులతో నన్వయించునట్టి, ఆద్యః = సంస్కృతపదము, సమాసగుగ్భవేత్ = సిద్ధసమాసగతమగుటయుఁ గలదు. వ్యస్తములగు తనయొక్క - నీయొక్క - నాయొక్క మున్నగువానితో నన్వయించు సంస్కృతపదము సిద్ధసమాసాద్యవయవ మగుటయుఁ గలదని యర్థము. ఉ. తన నామగుహిమ. అభిన్నస్యాపి, నాదేః = సమాసగతములగు నవర్ణకాంతాది విశేషణశబ్దములకు, భిన్నేనాపి సనున్వయః = వ్యస్తపదముతో సనున్వయము కలుగవచ్చును. ఉదా: నేనుజేసినపని - నేనుజేయు పని - మొ. ఇచట 'నేను' అనువ్యస్తపదము 'చేసిన' అను సమాసపూర్వావయముతో నన్వయించుచున్నది. దీని నేకదేశాన్వయ మందురు. "సీ. తనధర్మవిభవపు తతసంస్త వామోదపరివూర్ణులైన భూసురులు గొలువ. ఇత్యాద్యాకారేణ సమాసో న కార్యః. వికారేతు,తతసంస్తవప్రీతిఁ బరివూర్ణులైన. ఇత్యాద్యాకారేణ సమాస స్సాధురేవ" (అహో. ౪౧౭ పు). దీనినిబట్టి - తన - నీ - నా మున్నగువానితో సమాసముండు నపుడు సమాసోత్తరపదము తన ప్రభృతులతో నన్వయించు నర్థసందర్భ ముండ వలయునని యహోబలపతి తలంచిన ట్లగపడుచున్నది కాని యట్టినిర్బంధము కవి ప్రయోగములలోఁ గానరాదు. సంస్కృతమందును నేకదేశాన్వయము గన్పట్టు చున్నది. సముదాయశక్తిచే నేకార్థబోధకములగు పదములలో నొకదానికి సమాస గతిలేనిచోఁ దక్కినవానికిని సమాసము గల్గనేరదు. "బుద్ధస్య రాజ్ఞో మాతఙ్గా ఇత్యత్ర బుద్ధస్యేతి విశేషణస్య రాజ్ఞ ఇతి విశేష్యేణ సమాసాభావే రాజ్ఞ ఇతి పదస్య మాతఙ్గా ఇతిపదేన సమాసో నస్యాత్. తేన బుద్ధస్య రాజమాతఙ్గా ఇతి నస్యాదితి. యత్ర ప్రతియోగిపద (ప్రతియోగిః.....సంబంధః) (శబ్దా. చిం.) కారకపదయోరపేక్షా వర్తతే తత్రస్యాదేవ. యథా రామస్య నామగుహిమా-కృష్ణ మాశ్రితగునాః - బాణేన భిన్నహృదయః - రామేణ హతభర్తృకా - విప్రాయ దత్త భూమిః - వ్యాఘ్రాల్లబ్ధభయః - సిద్ధో నిమగ్నసర్వస్వ ఇత్యాది. తథాచ - ప్రతి యోగిపదా దన్యద్ । యదన్య త్కారకాదపి । వృత్తిశబ్దైకదేశస్య । సంబన్ధస్తేన నేష్యతే - ఇతి ప్రాఞ్చః - ఏవం వృద్ధస్య బాహోరపత్య మిత్యత్ర వృద్ధస్య బాహావి రితి నస్యాత్ - వీరం పుత్ర మిచ్ఛతీత్యత్ర వీరం పుత్రకామ్య తీత్యపి నస్యాత్"

(ముగ్ధ. దుర్గా. వ్యాఖ్యా. 3౧౭ సూ). శ్రీరామతర్క-వాగీశ భట్టాచార్యుఁడును నిట్లే యుదాహరించెను. "ప్రతియోగిపదా దన్య । దన్యదన్య త్కారకాదపి । వృత్తి శ్చైకదేశస్య । సంబన్ధస్తేన నేష్యతే ॥ యథా:—శకునీ్యా వృషలీభార్యః । ప్రవీరం పుత్రకామ్యతి । బుద్ధస్య రాజమాతఙ్గా । ఇతి న స్యుఃప్రయుక్తయః ॥ చైత్రస్య దాసభా ర్యేయం । లూనచక్రరథో మమ । శీరైఃశాతితపత్రోయం । వృక్షో దితి సతాప్యతమ్.....అసమానాధికరణ సాపేక్షస్య గమకత్వేన సాభ్యుపగమాత్ (సమానాభ్యుపగమాత్) సమానాధికరణసాపేక్ష్య మసమర్థం భవతీతి కశ్చిత్. అన్యేతు "సమస్త స్యాసమస్తేన । నిత్యాపేక్షేణ సంగతిః" (ముగ్ధ. శ్రీరామ. వ్యాఖ్యా. 3౧౭ సూ). సిద్ధసమాసగతవిశేష్యమునకు విశేషణము వ్యస్తముగా నుండరాదనియు శేషవష్ఠ్యంతపదముగాని కారకపదముగాని వ్యస్తముగా నుండ వచ్చుననియుఁ బర్యవసితార్థము. ఉదా:—బుద్ధుఁడయిన రాజియొక్క మాతం గములనుచో బుద్ధుఁడగు రాజమాతంగము లనరాదు. (బుద్ధుఁడగు రాజి మాతం గము లనుట నిర్బాధము.) దేవదత్తుని యుపాధ్యాయుని కులమునుచో దేవదత్తుని యుపాధ్యాయకుల మనవచ్చును. రామునియొక్క నామమయొక్క మహిమ యనుచో రాముని నామమహిమ యనవచ్చును. బాణముచే భిన్నమగు హృద యము గలవాఁడనుచో బాణముచే భిన్నహృదయుఁ డనవచ్చును (విస్తర.)

విస్తర. అఱఓ I వివ:—"కొన్నియెడల సిద్ధసమాసమధ్యగతపదంబులతోఁ దద్భిన్నపదంబుల కన్వయంబు చూపట్టిడి.....ఒకటిచే జనితాధరపీడయై..... (కళా. ౫ ఆ)." (ప్రౌఢ. సమా. 3౫ సూ). వైసూత్రము నుదాహృతులలోఁ బ్రౌఢవ్యాకర్త "వారి యస్మదీయోరు చమూసమూహాములు (హరి.ఉ. ౨)"అనియుఁ బ్రామాదికముగా నుదాహరించెను. గాణపత వివరణకర్త యలవాటు చొప్పున నట్టి యుదాహృతిని స్వీకరించి "లాఙిచో సహిత మిందేకదేశాన్వయంబు చూప ట్టిడి" (గాణ. సమా. ౨౨౮ సూ). అని సూత్రించి యాప్రయోగమును దానితో పాటు మఱికొన్ని ప్రామాదికోదాహరణములను నొసంగెను. "వారి = వారి యొక్కయు, అస్మదీయ = మాయొక్కయు, ఉరుచమూసమూహములని యర్థ మునియు, 'వారియొక్క' అనువ్యస్తమష్ఠ్యంతము 'చమూసమూహములు' అను సమాసైకదేశమగు నుత్తరపదముతో నన్వయించుచున్నదనియుఁ బ్రవారియాశ్ర యము. ఇట్టి ద్వంద్వసమాసైకదేశము వ్యస్తముగానుండుట కేవలము నసంభ వము. ఇది కవ్యభిప్రేతమునుగాదు. ఈవిషయము విశదపడుటకయి యిట పద్యము పూర్తిగాఁ జూపఁబడుచున్నది. ఉ. వైరి యవధ్యుఁ డాతనికి వారక

ప్రయోగములు:—భా. "ఆనారాయణపాండవేయగుణమూహోత్థాయుల జ్యోత్స్న (ఆది. 3 ఆ ౨౧ ప). ఇత్యాదివచనమాచార్యస్య" (అహో. ౪౧౭ పు). అని నన్నయ ప్రయోగమునుజూపి వెనుక వ్రాసినరీతిని సిద్ధసమాసోత్తరపదము "తన - నీ - నా - ఆ - ఈ" అనురీతి శబ్దములతో నన్వయింపఁదగిన యర్థసందర్భము గల్గియుండ బలయునని యహోబలపండితుఁడు తలంచెనేకాని యట్టియర్థసందర్భములేని యేక దేశాన్వయములు నన్నయప్రయోగములందును గన్పట్టుచున్నవి. సీ. ఆ. వె. అవనీశులెల్ల నీ । యనుజనీర్యవిజితులయి (సభా. ౧ ఆ. ౨౭౨). సీ...ఆ. వె. అతని కరతల ద్వ్యూహవిద్రుద్రితములై । కండియును మహాసుగంధికుసుము । తతులు..... (ఆర. ౩ ఆ. ౧౯౭). క. నా వీర్యప్రభువులైన నలువురుసుతులన్ (ఆది. ద్వ. ఆ. ౩౦౧). తే. గీ. నా యథాశక్తిఁజేసి యన్యాయపథము । బరిహరించి (సభా. ౧ ఆ. ౫౭). చ...బహువేదఘోషములఁజేసి నిర్వ్యస్తసమస్తక్లిబిషో । త్కరులగు చున్న ధన్యులు.....(ఆర. ౧ ఆ. ౧౧). సీ. హరుచేత సంప్రాప్తవరుఁడయ్యె నరుఁడని, యొజ్జి (ఆర. ౧ ఆ 332) ఉ...ప్రధానవరులందు సమర్పితరాజ్య భారుఁడై (ఆర. 3 ఆ. ౨౦౦). క...ఇక్ష్వాకుని । కులతిలకుఁడు.....(ఆర. 3 ఆ. 3౫౫). భా. నీ కంఠాశ్లేషకాలపాశము.....(భాస్కర. సుందర.) ద్విపద. ఆ యగ్రహార మహాజనోత్తుని । కాయవూజిత పాదకమలద్వయుండు (బసవ. ౧ ఆ. ౫౬ ప, ఇట్టి విచట నయిదాఱుచరణములుగలవు). ఆ మహాత్ముని సముద్యత్కృపాపూరి । తామృత హస్తకృతావతారుండు (బసవ. ౧ ఆ. ౬౪ ప). ఇతని

యొన్నఁగఁ బెద్దసైన్యములో; । సారబలోద్ధతిం దొడరి చంపుమమేని ననేకవర్ష వి । స్తారములందునుం దెగవు; సంశయమొందును వాలి యస్మదీ । యారుచమూ సమూహ; మిటులూరక యేటికి నిందుఁ జావఁగన్. (హరి. ఉభా. ౨ ఆ ౧౦౫) వ్రాలుధాతురూపాంతరము వాలు. 'వాలి'యనఁగా యుద్ధమునకు దిగియని యర్థము. యుద్ధమునకుఁగడగి సేనలు తీయ మొందు ననెడి సముచితమైనయర్థము కవిప్రయుక్తమునఁదగియున్నది. గాణపతసూత్రవివరణకర్తయు నిట్లుదాహరించెను. "లసదగణ్యగుణౌఘ విచిత్రుఁ డమ్మహాత్ము చరితంబులు. ఉత్ఫుల్లలోచనుఁ డా - విష్ణుని మూర్తితో, (హరి. ఉ. ౫౫ ఆ). భుజాటోపభయంకరుఁ డర్జును కోపానలము (భార. ఉద్యో. ౧ అ)." ఇవి యేకదేశాన్వయోదాహృతులుకావు. ఇందలి "మహాత్ము - విష్ణుని - అర్జును" అనువి శేష షష్ఠ్యంతములె యనవచ్చును. (౨౬౨ విమ). ప్రౌఢవ్యాకర్తయు నిట్టివి యేకదేశాన్వయోదాహృతులని తలంపలేదు. కావునసే వీనిని వేఱుసూత్రముతో సమర్థించెను (ప్రౌఢ. కార. ౩౧ సూ).

పాదోదకాయత సిద్ధించగాదె. (బసవ. 3 ఆ. రా౬౭). సీ. ఆ పర్వతాగ్రహేమైక శృంగంబునా । నమరు జటామకుటాది భాతి । ఆ తుంగశృంగ శిలావూర్ణ సరసినా బొంగారు..... । ఆ నిమ్ననరసి విహారమురాళికాపంక్తినా..... । ఆ, వె. ఆ మహామరాళికాఽబర్హినా బొల్చు.....(నన్ని. కు. ౧ ఆ. ౨ ప). క. అనిపలుక సంత సిలి, యూ । ఘనవిద్యాకలితుండగుచుఁ గౌసల్యానం । దనుఁడు..... వెలిఁగె..... (భాస్కర. బాల. ౨౧౭ ప). సీ...తే. గీ. అరయ భూమి కుచాగ్రహారాభమైన । శ్రీతెనాల్యగ్రహారనిర్ణేతవు (పాండు. ౧ ఆ. ౨3). 'అసమూనాధికరణసాపేక్షస్య గమకత్వేన సా (స = సమాస) భ్యుపగమూ" త్తనుచొప్పనను (ముగ్ధ. 3౧౭ సూ. శ్రీకాము. వ్యా). 'ఆత్మాదిగ విభక్తిగఁ' అను నాధర్వణ విభక్తిదళ స్వారస్యమునను బుణరీతిగల "ఆరథాధిరూఢుఁడు" (ఆర. ౨ ఆ. ౧౮3). మున్నగు సాధుసమానాధికరణ సమాసస్థలములు లక్షణసమ్మతములు కాకున్నను మహాకవిప్రయుక్తములగుటచేఁ బ్రమితములనకతీరదు.

కావున ద్వి-అచ్చుగాఁ దాఁ జొదళొబ్బంబు గడచి (బసవ. ౧ ఆ. 3౮ ప.) ద్వి-అల్లవో బసవయ్య ముల్లోకవంద్య (బసవ. ౧ ఆ. ౬౦౭.) మున్నగు సోమనారాధ్య ప్రయుక్తములగు సాధ్యకర్మధారయకలితములయిన "చొదళాజ్ఞ - ముల్లోకవంద్య" ప్రభృతులును బ్రమితములెయనియు నవి బసవపురాణ పీఠికాకర్తగారు తలంచినట్లు (బసు. పీ. ౯౭. ౯౮ పు.) వైరిసమాసములని భ్రమింపరాదనియుఁ దెలియనగును. ఇట్టి వింకను నిందుఁగలవు. ద్వి. ముల్లోకనాథుని ముట్టఁగొల్చియును (బసవ. ౭ ఆ. ౭౬౮.) మొన్నఁబల్కించిన ముల్లోకనుతుఁడు (బసు. ౨ ఆ. ౯౦.). మఱియొకవిధమగు నేకదేశాన్వయము:—ద్వి - కఱకంరు (టు) శ్రీపాదకమలాంతరంగ (బసు. 3 ఆ. 3౧3.) అనుచో "అతనికరతల ద్వయామర్దితములై (ఆర. ౨ ఆ. ౧౯౭.) నావీర్యప్రభవులు (ఆది. ౮ ఆ. 3౦౧.)" మున్నగు నన్నయాదిప్రయోగముల చొప్పనను లాక్షణిక సమ్మతిచొప్పనను "కఱకంరు (టు)" అను షష్ఠ్యంత వ్యస్త పదము సిద్ధసమాపగతపదములతో నన్వయించుట సాధువైయుండును. "కఱకంఠ శ్రీపాదకమలాంతరంగ" అను వైరిసమాసచ్ఛందోభంగదోష దూషితపాఠము ముద్రణసంస్కర్తృ ప్రమాదకృతమెకాని సోమనారాధ్య ప్రయుక్తముకాదని యెఱుఁగునది. పయిరీతిని భట్టారకుఁడే పెక్కుచోట్లఁ బ్రయోగించియుండఁగాఁ దిమ్మకవి - తన సీ నా శబ్దముల స్థలములందుమాత్రమె యేకదేశాన్వయము గలదని వ్రాయుట సరికాదు. క. తన నా సీ యను పదముల । కొన సంస్కృతశబ్దవితతిఁ గూర్చి సమాసం । బొనరింపఁజెల్లుఁ గృతులన్ । ధనపతిసన్నిత్ర కరటివానవశైత్రా.

సీ. తనయశో విశదముక్తా సౌధపాళికి, నంబుదాయనము వాతాయనముగ (వసుచరిత్ర) (సర్వల. 3 ఆ. ౧౭ - ౧౮ ప.). కేతన యీ క్రిందిరీతి నొక్క 'సీ' శబ్దము చోటుమాత్రముచూపుట మఱియు వింత. "క. 'సీ' సంస్కృతంబుతోడ స । మాసించును నీ వినూత్నమణి నూపురశో । భ్దాసక్త చిత్తహంస । త్రాసకరాంబుదము నాఁగఁ దఱుచై యుసికిన్ (ఆం. భూ. ౧3౪ ప.)

అభిన్నస్యాపి నాదే రిత్యాది కుదాహృతులు:—చ...వాఁడు దానవికిఁ జేసినసెయ్య మెఱింగి.....(ఆది. 3 ఆ. ౧౮౬.) చ...దానముచేసిన తత్ఫలంబు (ఆది. ౧ ఆ. ౧౫.)

కల్ప. ౨౬౬ II విష:—సమాసము సాధారణముగా నైచ్ఛికము—సుగుణాభిరామునకు రామునకు వందనము = సుగుణాభిరామరామునకు వందనము. కొన్నియెడల సమాసముకల్గదు. ఉదా. సీత జానకి. కొన్నిట సమాసము నిత్యము. ఉదా:...నమస్కరించెను. నమస్కారము. "సర్వ స్సమాసో వికల్పితఃచత్వారో భుజా యస్య తస్మై నమః = చతుర్భుజాయ నమః. నీల ముత్పల మిదమ్=నీలోత్పల మిదమ్.....పఞ్చభి ర్గోభిః క్రీతోయ మశ్వః = పఞ్చగు రశ్వః. కృష్ణ మధికృత్య కథా = అధికృష్ణం కథా ఇత్యాది. క్వచిన్నిత్యః - యథాకృష్ణసర్పః. లోహిత శాలిః ఇత్యాదౌ సమాసయోగ్యవాక్యం నతిష్ఠతీతి. క్వచిత్ సమాసో న స్యాత్ - తేన - రామో జామ దగ్న్యః, వ్యాసః పారాశర్యః.....తథా చ - నితోయో ఽనితోయో వికల్పశ్చ । సమాసః కర్తు రిచ్ఛయేతి ప్రాఞ్చుఃవ (ముగ్ధ. 3౧౭ సూ. దుర్గా. వ్యాఖ్య.) "విభాషా. (ఆ. ౧. ౧౧.) అధికారోఽయమ్. (దీనినే మహావిభాషాధికారమందురు) తతశ్చ ఉత్తరత్ర సమాసవిధిషు ఏతదనువర్తతే. ఇతిలభ్యతే" (సి. కౌ. బాలమ. ౬౬౫ సూ.)

కల్పతరువు. ౨౬౬ III విష:—సంస్కృతమందువలెనె తెల్గునందును నలుక్సమాసములును గలవు. "ఇచ్ఛ విభక్త్యన్తస్యజేరలిచ" అను చింతామణిసూత్ర జ్ఞాపకముచే "చేతాదులకు" లోపము లేదు. నాచేతిసొమ్ము - నీతోడిచెలిమి. వాని వలనిశ్చయము. నాయందలికరుణ. షష్ఠీ థవే ద్వితీయేత్యాది సూత్రసిద్ధద్వితీయకు లోపము లేదు. ఉదా:— రామునిబాణము - గుణముల ప్రోక - మొ.

బాలవ్యాకరణ	సమర్థంబులగు పదంబు లేకపదంబగుట సమాసంబు. ౧.
వివృతి.	పృథగూహ్యతంబులగు నర్థంబుల కేకార్థీభావంబు సాము
౨౬౬ IV విష.	ర్థ్యఁబు. పృథక్సిద్ధార్థంబులగు పదంబుల కేకార్థము నందు వృత్తి సామర్థ్యము.

నంజీవని. ౬౬౬ IV వివ:—సఅర్థంబులగు = సామర్థ్యముగల, పదంబులేక పదంబగుట సకూసంబనంబడు. వేర్వేఅుగఁ బ్రసిద్ధములగు నర్థములుగల పదము లేకార్థమునందు వర్తించుట సామర్థ్యమనఁబడును. దీనినె భేదాన్వయరూపముగ సూరి వచించెను. పృథగ్భూతఁబులగు నర్థంబుల కేకార్థీభావంబు సామర్థ్యంబు. 'రాజు యొక్క+పురుషుఁడు' అని వేర్వేఅుగఁ బ్రసిద్ధంబులగు నర్థంబులుగల యాపదంబులు 'రాజపురుషుఁడు = రాజసంబంధిపురుషుఁడు' అను నేకార్థమును బోధించుట సామర్థ్యము. ఇట్టి సమాసములందలి సామర్థ్య మేకార్థీభావసామర్థ్యమనఁబడును. 'రాముఁడు రావణుని జంపె' ననురీతివాక్యములందలి సామర్థ్యము వ్యపేక్షాలక్షణ సామర్థ్య మనఁబడును.

ప్రౌఢవ్యాకర్త "సమాసమునఁగా సంయోగదశయందుఁ గలిగెడు విభక్తి లోపాత్మకపదస్వరూప సంగ్రహము. ఇది లుక్ సకూసవిషయము" అని లక్షణము చూపెను. "పళ్యతోహరుఁడు" మున్నగుచోటులందు విభక్తి లోపరూపసంగ్రహము లేదుగాన నీలక్షణము "అలక్స"మాసములయెడ సరిపడదని యాతఁడు తలంచెను.

నన్నయా	కేవల వికృతిపదై ర్యః । సమాసకం తం బ్రువన్తి
భర్వణీయము	వాక్యజ్ఞాః । సంస్కృత వైకృత శబ్దై । ర్మిశ్రసమాస స్స
౬౬౭ విషయము.	ఏవ విజ్ఞేయః. (ఆం. చిం. ౧౮౯ కారి. అహో. ౪౪౮ పు.)

కల్పతరువు ౬౬౭ వివ:—కేవల వికృతిపదైః = అచ్చాంధ్రపదములతోఁ బరస్పరముజరగు, యః = ఏసమాసముగలదో, తమ్ = దానిని, వాక్యజ్ఞాః = వైయాకరణులు, సమాసకమ్ = సమాసకమను సఁజ్ఞగలదానినిగ, బ్రువన్తి = వచించుచున్నారు. ఉదా:—౧. ముక్కంటి - ౨. అరపదిమోముల వేలుపు - మొ. సంస్కృత వైకృతశబ్దైః = సాంస్కృతికాచ్చికముల మిశ్రణముగాజరగు సమాసమేది గలదో, సఏవ = అదియే, మిశ్రసమాసః = మిశ్రసమాసమని, విజ్ఞేయః = తెలియఁదగినది. ఇంక కేవల సంస్కృతపదములతోఁ జరగుసకూసము సాంస్కృతికమని యర్థసిద్ధ మగుచున్నది. మిశ్రసకూసము రెండువిధములుగ నున్నది. ౧. శుద్ధ సంస్కృతవిభక్త్యంత మాచ్చికపదముతో సమసించునది. ఇది కవిప్రయుక్తరీతి గలది మాత్రమె సాధువు. ఉదా:—సిద్ధ+అన్న = సిద్ధన్న = సిద్ధన - మొ. ౨. తత్సమ పద మాచ్చికముతో సమసించునది. తెల్లయశ్వము. సరసపుమాట. ఇవియెల్ల సాధ్వసకూసములె. ఇంక సాంస్కృతికమును రెండువిధములె. ౧. సంస్కృత

వ్యాకరణముచొప్పున సంస్కృతమందె సిద్ధించునది. ఇయ్యది సిద్ధసమాసమునఁ బడును. ఎ. తెలుఁగువ్యాకరణపు విధులచొప్పున సాధింపఁదగినది. ఇది 'సాధ్య సాంస్కృతికము' అనఁబడును. ఉదా:—సాంస్కృతికము - సిద్ధము:— రాజపురుషుఁడు - సరసవచనము - మొ. సాంస్కృతికము సాధ్యము:— రాజుపురుషుఁడు - సరసపువచనము - మొ.

సాంస్కృతికాచ్ఛిక మిశ్రభేదంబుచే సమాసంబు త్రివిధంబు. ఎ.

సాంస్కృతికంబని యాచ్ఛికంబని మిశ్రంబని సమాసంబు త్రివిధంబు. అందు సాంస్కృతికంబు సిద్ధంబని సాధ్యంబని ద్వివిధంబు. కేవల సంస్కృతశబ్దంబుల సమాసంబు సిద్ధంబు నాఁబడు. రాజాజ్ఞ, తటాకోదకము, లక్ష్మీవల్లభుఁడు. సంస్కృతసమంబుల సమాసంబు సాధ్యంబు నాఁబడు. రాజునాజ్ఞ - తటాకంబునుదకము, లక్ష్మీవల్లభుఁడు. తక్కినతెలుఁగుల సమాసం బాచ్ఛికం బనంబడు. తేనియూనతి - చెఱువునీరు - సిరిచెలువుఁడు. ఉభయంబులు గూడినది మిశ్రం బనంబడు. రాజిముదల - చెఱువునుదకము. సిరినల్లభుఁడు.

బాలవ్యాకరణ వివరణము ఎ౬౭ I విషయము.

సంజీవని. ఎ౬౭ I విష:— సాంస్కృతికేత్యాది వాక్యమునకు "సాంస్కృతికంబని....." అను వాక్యముతో సూరిగారే వివరణము వ్రాసిరి. కేవల సంస్కృతపదంబులనఁగా సంస్కృతవిభక్త్యంత శబ్దములని యర్థము. కావున "రాజులొక్క+ఆజ్ఞ, రాజునాజ్ఞ" మున్నగునని సిద్ధసమాసములు కావనియు, "రాజ్ఞఃఆజ్ఞా = రాజాజ్ఞా" (దీనితత్సమము రాజాజ్ఞ) అనునదిమున్నగురీతివే సిద్ధము లనిపించుకొను ననియుఁ దాత్పర్యము. అర్థభేదము లేకున్నను బదముల భేదములచే సిద్ధత్వ సాధ్యత్వ సాంస్కృతికత్వాదిభేదములు కల్గుటను సూరిగారు నిపుణముగా నుదాహరించిరి. 'రాజాజ్ఞ - తటాకోదకము - లక్ష్మీవల్లభుఁడు' అనునవి సంస్కృతవిభక్త్యంత విగ్రహములచే నేర్పడినవిగాన సిద్ధసమాసములని భావము - సమాసార్థబోధక వాక్యము విగ్రహమనఁబడును. రాజ్ఞఃరాజులొక్క) ఆజ్ఞా (ఆజ్ఞ) 'రాజాజ్ఞా' ఇది సిద్ధసమాసరూపము. దీని తత్సమరూపము 'రాజాజ్ఞ' అనునది. వీని సాధ్యసమాసరూపములు 'రాజునాజ్ఞ' మున్నగునవి. ఇవి యాంధ్రవిభక్త్యంతములయి

నను (రాజియొక్క+ఆజ్ఞ) సంస్కృతశబ్దములె యగుటచే సాంస్కృతికములె. 'తేనియొక్క+ఆనతి = తేనియానతి' మున్నగునవి మూఁడును గేవలాచ్చికపద ఘటి తములగుటచే నాచ్చికసమాసము లనిపించుకొనును. ఇంక 'రాజియొక్క ముదల'అను రీతి విగ్రహములుగల 'రాజిముదల' మున్నగు మూఁడును సంస్కృతాచ్చిక మిశ్ర తములగుటచే నవి మిశ్రసమాసము లనఁబడును. సూరి చింతామణి వచించిన 'సమా సక'మును నాచ్చికసమాససంజ్ఞను వివరింపలేదు. విభక్తిలోపాదిక విషయమున సమాసకములకును సమాసములకునుగల కొన్నిభేదములను సూరిగ్రహించినట్లగ పడదు. ఆవిషయములు మున్ముందు విశదీకరింపఁబడును. "సాధ్యములుగాని మిశ్రములుగాని తత్పురుషకర్మధారయములె యయ్యెడిఁగాని యితరములుగాఁజాలవు" (బా. సా. వే. 3౧౮ పు.) అను వేటికావ్యాఖ్య సరికాదు. ముల్లోకములు - మున్నగు ద్విగుసమాసములు సంతతము మిశ్రములగు సాధ్యములగుటలో విప్రతిపత్తి యేమున్నది? మఱియు నితఁడు 'సాధ్యములుగాని మిశ్రములుగాని' అనుట సరికాదు. మిశ్రములు సాధ్యములేకదా? ఇంతియకాక సాధ్యములు "ముక్కంటి - తల్లిదండ్రులు" అనునవి వరుసగా బహువ్రీహి ద్వంద్వము నయి యున్నవిగదా. రెండుగుపదముల విగ్రహమునుండి యేర్పడు సమాసము సాధ్య సమాసమనంబడును.

సన్నయ తెఱగ విషయము.

> ద్విగుకర్మధారయౌ తత్పురుష ద్వన్ద్వౌ బహువ్రీహిః। అన్యేచ కేచిదుపమానోత్తరపదలోపరూప కాఖ్యాద్యాః. పరిదృశ్యన్తఇహ.....(ఆం. చిం. హలం. ౧౬ - ౧౭ కా.) (అహో! ౪౩౧).
>
> పూర్వత్వమపరత్వం స్యా। న్నామ్నాం నేతు ప్రయోగతః. (విక్ర. హలం. ౩౫ కా. అహో. ౪౪౪ పుట.)

కల్పతరువు. తెఱగ విషః—ద్విగుకర్మధారయౌ = ద్విగుసమాసమును కర్మధారయసమాసమును, తత్పురుష ద్వన్ద్వౌ = తత్పురుషసమాసమును, ద్వన్ద్వసమాసమును, బహువ్రీహిః = బహువ్రీహిసమాసమును, అన్యే = ఇతరములైన, సంస్కృతభాషా ప్రసిద్ధములగు, ఉపమానోత్తరపదలోపరూపక కాఖ్యాద్యాః = 'ఉపమితము, ఉత్తరపదలోపము, రూపకము' అను పేర్లుగలవి, ఆద్యాః = మొదలగు, కేచిత్ = ఱఱికొన్ని, సమాసములును, ఇహచ = ఈ యాంధ్రభాషయందును, పరిదృశ్యన్తే = కనఁబడుచున్నవి. సిద్ధసమాసము లెట్లును వెలయుచునే

యుండును. 'ఇహాచ' అను దళము స్వారస్యముచే నామసమాసముల లక్షణములు సంస్కృతవ్యాకరణోక్తములై ప్రాయికముగా నిందును గ్రాహ్యములని విశదపరుచుచున్నది. ద్విగుప్రభృతులను జెప్పి యవ్యయీభావమును వచింపకుండుటచేఁ దెలుఁగున నవ్యయీభావసమాసములేదని విశదపరుచుచున్నది. అట్లయినను సిద్ధసమాసములద్వారమున దానికిఁ దెల్గున ప్రయోగము గలదు. ఉదా:—ప్రతిదినము వచ్చును. (దినేదినే = ప్రతిదినమ్.)

సేతు = సమాసమును, నామ్నామ్ = శబ్దములకు, ప్రయోగతః = కవిప్రయోగానుసారముగ, పూర్వత్వమ్ = సమాసపూర్వావయవముగుటయు, అపరత్వమ్ = సమాసోత్తరావయవమగుటయు, స్యాత్ = అగును. సంస్కృతమునఁదె పూర్వనిపాతాదిశాస్త్ర మునిత్యమని యంగీకరింపఁబడెనుగాన నచ్చె యాద్ధిక సమాసములందును సమాసపదముల పూర్వాపర్యము కవిప్రయోగానుసారముగ నెన్నవలెను. (చూ. అమర VII విభ.)

కల్ప. అమర I:—పయిరీతిని ద్విగుప్రభృతిసమాసములు తెల్గునఁ గలవనినిసూత్రమెచెప్పఁబడెనుగాని యా ద్విగుప్రభృతుల లక్షణములు నన్నయాధర్వణీయమున వివరింపఁబడలేదు. "శాస్త్ర మపౌరుష మాద్యమ్....." అను చింతామణికారికచొప్పున నట్టిలక్షణములు సంస్కృతవ్యాకరణమునుండి తెలిసికొనవలసినదే యని నన్నయాధర్వణుల యాశయము. కావున వానిలక్షణముల నిట దిఙ్మాత్రముగా వివరించుచున్నాను.

"కృత్తద్ధిత సమా ధైకశేష సనాద్యన్తధాతురూపాః షడ్భ వృత్తయః పరార్థాభిధానం వృత్తిః। వృత్త్యర్థావబోధకం వాక్యం విగ్రహః. సద్విధాః—లౌకికోఽలౌకికశ్చ. పరినిష్ఠితత్వా త్కాన్ధ ర్లౌకికః। ప్రయోగానర్హోఽసాధు రలౌకికః- యథా - రాజ్ఞః పురుషః (ఇది లౌకికవిగ్రహము). రాజన్+జస్+పురుష+సు. ఇతి (ఇది యలౌకికవిగ్రహము) - అవిగ్రహో నిత్యసమాసః - అస్వపదవిగ్రహోవా" (సి. కౌ. ౬౨౯ సూత్రము తరువాయి. సర్వసమాసశేష ప్రకరణము). "విగ్రహవాక్యావయవపదార్థేభ్యః పరః అన్యః యోయం విశిష్టైకార్థః తత్ ప్రతిపాదికా వృత్తిరిత్యర్థః. (బాలమ. ౪౧౭ పుట.) వృత్త్యవయవ పదార్థములకంటె భిన్నముగు నర్థముతోఁ గూడిన స్వార్థమును (వృత్త్యవయవ పదార్థమును) బోధించునది వృత్తియని తాత్పర్యము. "కృద్వృత్తిః...భేజన్త ఇతిభక్తాః.....తద్ధితవృత్తిః.....అదితేర పత్యాని పుమాంసః = ఆదితేయాః.....(సమాసవృత్తి మందు వివరింపఁబడును) సనాద్యన్తధాతువృత్తిః..... వైరమాచ రతివైరాయతే.

మేకశేషవృత్తిః.....పూర్వాచార్య పితాచ = పితరౌ." (సమాస కుసుమావళి.) కృద్వృత్తియందు "భజ్+క్త" భక్త అను ప్రాతిపదికమేర్పడును. తద్ధితవృత్తి యందు "అదితి+జస్+ఏయ=ఆదితేయ" అనుచో "సుపో ధాతు ప్రాతిపదిక యోః" (సి. కౌ. ఒళం సూ.) అనుచొప్పున 'జస్' అనుసుప్పు లోపించును. సనాద్యన్త ధాతువృత్తియందు "స్మర+అమ్+య" అనుచో "అమ్ము" (ద్వితీయైకవచనము) "సుపోధాతు ప్రాతిపదిక యోః" అనుచొప్పున లోపించును.

కృదాదివృత్తు లయిదిటియందును, వృత్త్యవయశబ్దములలోఁ బ్రధానశబ్దము గాని యప్రధానశబ్దముగాని యన్యతరశబ్దార్థసంవలితమగు స్వార్థమును బోధించు చుండుననియు గ్రహింపనగును. రాజపురుషశబ్దములలో నొక్కటే యితరశబ్దార్థ సంవలితస్వార్థమును బోధించునని సంప్రదాయము. శబ్దసముదాయరూప సమూస మందలి యభిధాశక్తియె వృత్తియనఁబడును. అట్టిశక్తికి లేదా వృత్తి కాశ్రయ మగుటచేత సమూసము వృత్తి యనఁబడుచున్నది. కాన వృత్త్యాశ్రయము సమూస మని ఫలితార్థము.

సమాసవృత్తి యింక వివరింపఁబడుచున్నది. "సమాస కృతుర్థేతి ప్రాయోవాదః. అవ్యయీభావ తత్పురుష బహువ్రీహి ద్వన్ద్వాధికార బహిరఙ్గాణామపి 'సహసుపా' ఇతి (సి. కౌ. ఒర్ద సూ.) విధానాత్. పూర్వ పదార్థప్రధానోఽవ్యయీ భావః. ఉత్తరపదార్థప్రధాన స్తత్పురుషః; అన్య పదార్థప్రధానో బహువ్రీహిః. ఉభయపదార్థప్రధానో ద్వన్ద్వః." ఇత్యపిప్రాయో వాదః = ప్రాయోఽభిప్రాయః. సూపప్రతి - ఉన్మత్తగఙ్గ సూపస్యశేషః = సూప ప్రతి, (సి. కౌ. ఒఒ3 సూ.) ఉన్మత్తాగఙ్గాయస్మిన్ సదేశః = ఉన్మత్తగఙ్గమ్ (సి. కౌ. ఒ2శి సూ.) మిత్యాద్యవ్యయీభావే, అతిమూలాదౌ తత్పురుషే, ద్విత్రాః (ద్వౌవా త్రయోవా) ఇత్యాది బహువ్రీహౌ, దన్తోష్ఠమి (దన్తానామోష్ఠయోస్స మూహారః) త్యాదిద్వన్ద్వేచాఽభావాత్. (పూర్వపదార్థప్రధాన్యాది లక్షణములు లేవనిభావము) తత్పురుషనిశేషకర్మధారయః - తద్విశేషోద్విగుః - అనేకపదత్వం ద్వన్ద్వ బహువ్రీహ్యోరేవ. తత్పురుషస్య క్వచిదేవేత్యుక్తమ్. (సి. కౌ. బాలమ. రఁగా పుట.) (ద్వే అహనీజాతస్య = ద్వ్యహజాతః - ఇట్టివి త్రిపద తత్పురుషము లరుదు.)

అవ్యయీ భావాదులు నాలుగే సమాసములనుటయుఁ బూర్వపదార్థ ప్రధానమవ్యయీ భావమనునది మొదలగువాని లక్షణములును బ్రాయోభి ప్రాయమునఁ బెద్దలచేఁజెప్పఁబడినవనియు నవి విమర్శసహములు కావనియు భట్టోజీ

దీక్షితులవారు వచించిరి. అట్లయినను నిందు సంక్షేపముగాఁ దెలుపఁదలఁచి యుండుటచేత నిట నట్టి ప్రాయోవాదమె చూపఁబడుచున్నది. ఇటఁ బ్రాథాన్యమునఁగాఁ గ్రియాన్వయిత్వమును దెలుపుచున్నది. "యథాశక్తి వచించెను" అను నవ్యయీభావమునందుఁ బూర్వపదీభూత యథాశబ్దార్థము క్రియతో నన్వయించుచున్నది. కర్మధారయమును దదంతబహువ్రీహిని ద్విగువును దత్పురుషాంత బహువ్రీహిలె కావున నమ్మూఁటియందును—"రాజపురుషుఁడు - నీలోత్పలము - త్రిలోకములు"అను మూఁడిటియందును—నుత్తరపదము క్రియతో నన్వయించును. ఉదా:—తత్పు - రాజపురుషుఁడు వచ్చెను. కర్మ - నీలోత్పలమును జూడుము. ద్విగు - త్రిలోకములు భీతిల్లెను - మొ. వ్యధికరణము తత్పురుషము. రాజత్వము రాజునందును బుధత్వము పురుషునందును వర్తిల్లునుగాన నిది వ్యధికరణ సమాసము - కర్మధారయము సమానాధికరణము. 'నీలోత్పలము' అనుచో నీలత్వమును నుత్పలత్వమును నుత్పలమునందే వర్తిల్లునుగాన నిది సమానాధికరణ సమాసము. 'త్రిలోకములు' అనుచోఁ ద్రిత్వమును లోకత్వమును లోకమందే వర్తిల్లునుగాన నిదియు సమానాధికరణ సమాసమె. సంఖ్యావాచకము మొదటఁ గల్గియుండుట కర్మధారయముకన్న నిందలి విశేషము. బహువ్రీహియందు సమాస పదములలో నొకదానికిని ప్రాథాన్యముండదు. 'పీతాంబరుఁడు వచ్చెను' అనుచోఁ బచ్చని యంబరముఁగల 'విష్ణువు' అనునదే క్రియతో నన్వయించుచున్నది ద్వంద్వ సమాసమున సమాసపదములన్నియుఁ గ్రియతో నన్వయించును. 'బ్రహ్మ విష్ణు మహేశ్వరులకు నమస్కరింతును' అనుచో మూఁడుపదములును క్రియతో నన్వయించుచున్నవి. "హరిహరా విత్యాది ద్వన్ద్వైతు పరస్పరసాపేక్షత్వమే వాన్వయః" (ముగ్ధ. 3౧౭ దుర్గా. వ్యా.) అనుచొప్పున సమాసగతపదార్థముల సాపేక్షత్వమే ద్వంద్వసమాసమందలి యేకార్థీభావలక్షణసామర్థ్యమని గ్రహింపనగును.

"ప్రథమానిర్దిష్టం సమాస ఉపసర్జనమ్ (౧. ౨. ౪౩.) సమాసశాస్త్రే ప్రథమానిర్దిష్టముపసర్జనసంజ్ఞం స్యాత్. ఉపసర్జనం పూర్వమ్. (౨. ౨. 30) సమాసే ఉపసర్జనం ప్రాక్ ప్రయోజ్యమ్" (సి. కౌ. ౬౫3 - ౬౫౪ సూ.). సమాసవిధాయక సూత్రములలోఁ బ్రథమావిభక్తితో నిర్దేశింపఁబడినది సమాసమునఁ బూర్వపదముగాఁ బ్రయోగింపఁదగును. "విశేషణం విశేష్యేణ బహులమ్" (౨. ౧. ౫౦) అనుచొప్పున నీలోత్పలాదిస్థలములలో విశేషణము సమాసపూర్వావయవముగుచున్నదిగదా.

"సుపో ధాతు ప్రాతిపదికయోః. (౨. ౪. ౭౧) ఏతయో రవయవస్య సుపో లుక్ స్యాత్." (సి. కౌ. సమా. ౬౫౦ సూ.) అనుచొప్పున ధాతువునకుఁగాని

ప్రాతిపదికమునకుఁగాని యవయవములగు సుబ్విభక్తులు లోపించును. "రాజన్ + జస్+పురుష+సు" అను నలౌకిక ప్రక్రియాచాక్యమున నేకార్థీభావసామర్థ్యవివక్షచే సమాసము సంభవింపఁగా నట్టి సమాసరూపమగు (కృత్తద్ధిత సమాసాశ్చ - అనుచొప్పున) ప్రాతిపదికమున కవయవములగు సుబ్విభక్తులు లోపించునని వైయాకరణసంప్రదాయము. అట్లులోపింపఁగా 'రాజపురుష' అను ప్రాతిపదికము నిల్చును. "కృత్తద్ధితసమాసాశ్చ(౧-౨-౪౬) కృత్తద్ధితాన్తా సమాసాశ్చ ప్రాతిపదికసంజ్ఞాః స్యుః (సి. కౌ. ౧౭౯ సూ.) అను సూత్రముచొప్పున "రాజన్+జస్+పురుష+సు" అను సమాసమునకే ప్రాతిపదికసంజ్ఞకలుగునని గ్రహింపనగును.'ఆత్మనః పుత్రమిచ్ఛతి'అను నది మున్నగు నామధాతుస్థలములందు"పుత్ర+అమ్+య"అను రీతిగలచోటులందు ధాత్వవయవమగు సుప్పలోపించి 'పుత్రీయతి' మున్నగురూపములు సిద్ధించును. "స్వాజిసమాట్ ఛష్టాభ్యాంభిస్ ఙేభ్యాంభ్యస్ జసిభ్యాంభ్యస్ ఙసోసాం ఙ్యోసుప్" (౪.౧. ౩) (సి. కౌ. ౧౮3 సూ.) అను సూత్రముచొప్పున నట్టి సమాసాదిరూప ప్రాతిపదికములపై సుబ్విభక్తులు నిల్చునని యెఱుంగునది.

అవ్యయీభావము

కల్పతరు. అష్టా II విష:—"అవ్యయం విభక్తి సమీప సమృద్ధి..... (అ. ౧. ౬) అవ్యయం సదృశార్థేన సహ సమస్యతే. సోఽవ్యయీభావః." (సి. కౌ. ౬౫౭) అను సూత్రముచొప్పున సప్తమీవిభక్త్యర్థమును, సమీప సాదృశ్య వీప్సా పర్యంతాదర్థములును, గలయవ్యయము సామర్థ్యముగల పదముతో సమసించును. అట్టి సమాస మవ్యయీభావ మనిపించుకొనును. అందుఁ బ్రథమానిర్దిష్టమగుటం జేసి యవ్యయము సమాసమునఁ బూర్వావయవమగును. "దినేదినే = ప్రతిదినమ్= ప్రతిదినము" దినదినమందును నని యర్థము. "అవ్యయీభావశ్చ (అ. ౪. ౧౮) అయం నపుంసకమ్ స్యాత్" (సి. కౌ. ౬౫౯ సూ.) అనుచొప్పున నవ్య యీభావ సమాసము నపుంసకమగును. "అవ్య యీభావశ్చ" (౧. ౧. ౪౧) (సి. కౌ. ౪౫౧ సూ.) "అవ్యయసంజ్ఞాః స్యాదితి శేషః" (బాలమ వ్యా.) అను సూత్రముచొప్పున నవ్యయీభావసమాస మవ్యయ మియగును గాన "అవ్యయా దాప్ సుపః (౪.౪.౮౩) అవ్యయా ద్విహిత స్యాపః సుపశ్చ లుక్ స్యాత్" (సి.కౌ.౪౫౩ సూ.) అను సూత్రముచొప్పున నవ్యయమువిూఁది సుబ్విభక్తులు లోపించుటంజేసి దానికి నపుంసకత్వవిధాన మేలయని శంకింపరాదు. "అధిగోపమ్" మున్నగుస్థలములందుఁ బ్రాతిపదికదీర్ఘమునకు హ్రస్వమువచ్చు ప్రయోజనముగలదుగదా. (సి. కౌ. ౬౫౯ సూ.) "అవ్యయీభావశ్చ. (అ. ౪. ౧౮.) అయం నపుంసకంస్యాత్" "హస్వో

నపుంసకే ప్రాతిపదికస్య." (సి. కౌ. 3౧౮ సూ.) (గోపాశబ్దము 'ఆ' కారాంతము - విశ్వపా శబ్దమువంటిది.) అనుచొప్పున హ్రస్వమయ్యెను.

అవ్యయీభావమందు హ్రస్వమువచ్చెడి వేఱొకస్థలము:—"దిశ యోర్మధ్యే= అపదిశమ్" = అపదిశము = రెండుదిక్కుల నడిమిభాగము. విదిక్కనియర్థము. అపదిశమ్మును చో "నాస్త్రియా రుపసర్జనస్య. (౧. ౨. ౪౮.) ఉపసర్జనం యో నాశబ్దః స్త్రీప్రత్యయా న్తంచ తదన్తస్య ప్రాతిపదికస్య హ్రస్వాః స్యాత్" (సి. కౌ. ౬౫౬ సూ.) అను సూత్రముచొప్పున 'దిశా' శబ్దమునకు హ్రస్వము వచ్చును. (నిస్వర.) ఇటమథ్యార్థకమగు "అప" అను నవ్యయము సమసించినది.

పయిరీతి నవ్యయములగు నవ్యయీభావసమాసములు తత్సరుములగునపుడు వానిపై మరలఁ దెనుఁగువిభక్తులు నిల్పుటయుఁ గలదు. (౧౧౭ విమ.) నాయథాశక్తిఁజేసి. (సభా. ౧ ఆ. ౫౭.) మొ. అవ్యయీభావసమాసము తుదిని 'అ' ప్రత్యయము సమాసాన్త మగును. ఉదా:—"అక్ష్ణోఃసమీపమ్=సమక్షమ్ (సమ్ + అక్షిన్ + అ) సమక్షము (కన్నులయెదుట). నీసమక్షమున మొద లగురీతి ప్రయోగముల నరయునది, సాధ్యసమాసము లవ్యయీభావము లుండనే యుండవు. సిద్ధసమాసములందును మహాకని ప్రయుక్తములే ప్రయోజ్యములని యిటుంగనగును.

కల్పతరు ౭౬౮ III తత్పురుషము: ఉత్తరపదము క్రియతో నన్వయించు చుండఁగాఁ బూర్వపదము విభక్త్యన్తరుగుచు నుత్తరపదముతో నన్వయించుట

విస్తర. ౭౬౮ II విమ:—ఇట నుపసర్జనమునఁగా సాధారణముగా లోక ప్రసిద్ధమయిన యప్రధానరూపము కాదనియు విగ్రహవాక్యమున నియతవిభక్తి గలది యుపసర్జన మనఁబడుననియుఁ బాణినీయుల సిద్ధాంతము. (చూ. "ఏకవిభక్తిచా పూర్వనిపాతే. (౧. ౨. ౪౪.) విగ్రహే యన్నియత విభక్తికం తదుపసర్జనసంజ్ఞం స్యాత్ నతు తస్య పూర్వనిపాతః." సి. కౌ. ౬౫౬ సూ.) బాల. వ్యాఖ్య:— "ప్రకృతేచ దిశో యో ర్మధ్యః, మధ్యం మధ్యేవేత్యాది విగ్రహవాక్యేషు దిశా శబ్దస్య నియతవిభక్తికత్వాత్ ...". 'దిశో యోర్మధ్యే' అనుచో దిశాశబ్దము నియత షష్ఠ్యంతముగానే నిల్చును. కాని యీనిర్వచనముసైతము లోకసాధారణనిర్వచ నమునకు సాధారణముగా సరిపడుచునేయుండును. ముగ్ధబోధవ్యాకరణమున నిట "అప్రధాన"రూపమెయని సూత్రింపఁబడెను. "గవా బాదేః స్వైస్తై గాద్యైఽనీయ సః. (వృత్తి) అస్తే స్థితస్యగోః, ఆప-ఈప - ఊపశ్చ స్వాః (హ్రస్వాః) స్యాత్. అప్ర ధానత్వేసతి - నత్వీయసః" (ముగ్ధ. 330 సూ.)

సాధారణముగా నిందు సంభవించుచుండును. ఇందుఁ బూర్వోత్తరపదార్థములకు సామానాధికరణ్య ముండదు. కాన దీనిని వ్యధికరణసమాస మందురు. రాజపురుషుఁడు వచ్చుచున్నాఁడు. ఇట 'రాజుయొక్క పురుషుఁడు' అన్నది షష్ఠీతత్పురుష (లౌకిక) విగ్రహము. రాజత్వము రాజునందును బురుషత్వము పురుషునందునే యుండును. కావున రాజత్వపురుషత్వములు సమానాధికరణములు కావు. విభిన్నాధికరణములు.

"ద్వితీయా శ్రితాతీత పతిత గతాత్యస్త ప్రాప్తాపన్నైః (అ-ఇ-౩౮) ..... ద్వితీయాన్తం శ్రితాదిప్రకృతిభిః సుబన్తైః సహ వా సమస్యతే. కృష్ణం శ్రితఃకృష్ణశ్రితః (కృష్ణు నాశ్రయించినవాఁడు). దుఃఖ మతీతో దుఃఖాతీతఃదుఃఖము నతిక్రమించినవాఁడు)....." (సి. కౌ. సమా. ౮౫౬ సూ.) సమాసవిధాయక సూత్రమున శ్రితాది శబ్దములు తృతీయాంతములుగ నుపదేశింపఁబడినవిగాన నవి సమాసమున నుత్తరపదములుగ నిల్చును. ద్వితీయాంతము సమాస పూర్వపదమై యుండును. ఇట్లె యంతటను బూర్వోత్తరస్థితి నరయుచుండునది. ఇంకను సీవిషయమునఁ బెక్కు సూత్రములున్నవి. విస్తరభీతి నొక్కొకటిమాత్రమె చూపెదను.

'పూర్వసదృశసమోనార్థకలహనిపుణమిశ్రశ్లక్ష్ణైః" (అ-ఇ-౩౦) తృతీయాన్తమేతైఃప్రాగ్వత్. మాసపూర్వః (మాసముచేఁ బూర్వుఁడు) 'మాసేన + పూర్వః' అని విగ్రహము). మాతృసదృశః, (మాత్రా + సదృశః = తల్లితో సదృశుఁడు)" "అవరస్యోపసంఖ్యానమ్ (వార్తి). మాసేన అవరో మాసావరః = (నెలచేతఁ జిన్నవాఁడు) (సి. కౌ. సమా. ౬౨౩ సూ). ఇచట కారకసూత్రములచేఁ గొన్నియెడలఁ దృతీయకుఁ బ్రాప్తి లేకున్నను నీసూత్రవిధానమునఁ దృతీయ వచ్చును. మాసపూర్వుఁడు మొ. "అన్నేన వ్యఞ్జనమ్ (అ-ఇ-౩౪) సంస్కార్యద్రవ్యవాచకం తృతీయాన్తమన్నేన ప్రాగ్వత్. దధ్నా + ఓదనః = (దధి + ఓదన) దధ్యోదనః (దధ్నా = పెరుఁగుచేతఁ దడుపఁబడిన, ఓదనః = అన్నము) ఇహాన్తర్భూతోపసేకక్రియాద్వారా సామర్థ్యమ్"=(దధ్యోదనములకు నంతర్భూతమగు నుపసేకక్రియ మూలమున నేకార్థీభావసామర్థ్యమును గ్రహింపవలెను). (సి.కౌ. ౬౨౬ సూ.)

"చతుర్థీ తదర్థార్థ బలిహిత సుఖ రక్షితైః(అ-ఇ-౩౬)చతుర్థ్యన్తార్థాయ యత్ తద్వాచినా, అర్థాదిభిశ్చ చతుర్థ్యన్తం వా ప్రాగ్వత్ .....యూపాయదారుః = యూపదారుః" (యూప స్తంభమునకై యగుదారువు). (సి కౌ. ౬౨౭ సూ.) ఇచట యూపము కొఱకగు దూలమని యర్థము. సూత్రమున బలి రక్షితశబ్దముల పృథగ్గ్రహణజ్ఞాపనముచే ('భూతేభ్యో+బలిః'=భూతములకొఱకు బలి. బలి, తదర్థార్థమై

గదా). తదర్థశబ్దమునఁ బ్రకృతివికృతిభావమును గ్రహింపవలయును. యూపము వికృతి - దారువు ప్రకృతి. ఇట్టి జ్ఞాపకముచేత 'రన్ధనాయస్థాలీ' (వంటకొఱకుగా ఇన్న యనుచోఁ బ్రకృతి వికృతిభావము లేమింజేసి చతుర్థీతత్పురుషసమాసము కల్గనేరదు. బలిరక్షితశబ్దములకుఁ బృథగ్విధానముచేత సమాసము గల్గును—'భూతేభ్యోబలిః = భూత బలిః' (భూతములకొఱకు బలి) మొ. "అర్థేన నిత్యసమాసో విశేష్యలిఙ్గతాచేతి వక్తవ్యమ్" (సి. కౌ. వార్తి. ఉత్త సూ.). చతుర్థీతాద్యర్థసూత్రములోని 'అర్థ' శబ్దముతోడి సమాసము నిత్యము - మహావిభాష దీనియందు వర్తింపదు. నిత్యసమాసములందలి విగ్రహము 'అస్వపదము'. అనఁగా సమాసగతపదములకన్న భిన్నమైనపదములును విగ్రహమున నిలుచును. మఱియు నిందు విశేష్యలింగము వర్తిల్లును. అనఁగా "పరవల్లిఙ్గా ద్వన్ద్వతత్పురుషయోఃరి. (అ-౪ ౩౬) ఏతయోఃపరపదస్యైవ లిఙ్గం స్యాత్" అనుచొప్పునఁ దత్పురుషసమాసమున నుత్తరపదలింగమె వర్తిల్లునన్న నియమముచొప్పున,నర్థశబ్దముతోడి సమాసమున నుత్తరపదీభూతార్థశబ్దమునొక్క పుంలింగము నిలువదనియు విశేష్యలింగమె కల్గుననియు భావము. 'ద్విజాయ + అయమ్ = ద్విజార్థఃసూపఃి' = (పప్పు) 'ద్విజాయ + ఇదమ్= ద్విజార్థమ్ పయఃి' = (పాలు) ఇచటఁ బయశ్శబ్ద నపుంసకత్వమె యర్థశబ్దమునకుఁ గల్గినది.

"పఞ్చమీ భయేన (అ - ౧-౩౭)" పఞ్చమ్యన్తము భయశబ్దముతోఁ ననఁగా "భయ భీత భీతి భీ భిరితి వాచ్య" మ్మనుచొప్పున భయ - భీత - భీతి - భీశబ్దములతోఁ సమసించు ననియర్థము. 'చోరాత్ + భయమ్=చోరభయమ్.' (సి. కౌ. ఉత్త సూ. (ఇట్లె చోరభీతి మొ.). "అపేతాపోఢ - ముక్త-పతితాపత్రస్తైరల్పశఃి (అ-౧-౩౮) (అపేతాదిశబ్దములతోఁ బంచమ్యన్తములు కొన్నిమాత్రమె సమసించును) సుఖాత్ + అపేతఃి = సుఖాపేతఃి" సుఖమునుండి తొలఁగినవాఁడు. కొన్నిపంచమ్యన్తము లనుటచేతఁ బ్రాసాదపతితుఁడను సమాసము లేదు. (సి. కౌ. సమా. ౭౦౦ సూ.)

"షష్ఠీ"(అ-౩-౮)"షష్ఠ్యన్తం సుబన్తేన సమస్యతే, సతత్పురుషఃి ఇత్యర్థఃి. రాజపురుషఃిఇతి రాజన్+ఙస్+పురుష+సు-ఇత్యలౌకికవిగ్రహవాక్యే సమాసేసతి సుప్లుకి అన్తర్వర్తినీం విభక్తిం ప్రత్యయలక్షణేన ఆశ్రిత్య నలోపఃి (నకారలోపము)" (సి. కౌ. ౭౦౩ సూ. బాలమ.) అని షష్ఠీతత్పురుషవిధి. "పూర్వాపరాధరోత్తర మేకదేశినైకాధికరణే. అవయవినాసహ పూర్వాదయఃి సవస్యన్తే. ఏకత్వసంఖ్యావిశిష్టశ్చేదవయవీ. షష్ఠీసమాసాపవాదఃి-పూర్వం + కాయస్య=పూర్వకాయఃి..." "సర్వోవ్యేకదేశోఽహ్న సమస్యతే."...మధ్యాహ్నఃి (అహ్నోసుధ్యమ్). కేచిత్తు

సర్వైకదేశః కాలేన సమస్యతే-నత్వైహ్నైవ...మధ్యరాత్రః (మధ్యం రాత్రేః)" (సి. కౌ. ౭౧౨ సూ.). ఏకత్వ సంఖ్యావిశిష్టుఁగు నవయవితో పూర్వాదులు సమసించును. పూర్వకాయము = శరీరపూర్వభాగమని యర్థము. 'అహన్' శబ్దముతో సమస్తములగు నేకదేశవాచకములు సమసించును. కొందఱు 'అహన్' శబ్దముతో ననేల? కాలవాచకముతో నేకదేశవాచి సమసించు నందురు. మధ్యాహ్నము = అహమ్మయొక్క మధ్యభాగము కాలమునకు:—మధ్యరాత్రము = రాత్రియొక్క మధ్యభాగము. ఈయేకదేశిసమాసము షష్ఠీసమాసమున కపవాద మనఁగా నిందు షష్ఠ్యంత ముత్తరపదమై యుండును. ప్రథమాంతమగు నేకదేశవాచకము సమాస పూర్వపదమై యుండును. ఇట్లగుటచే నిది ప్రథమాతత్పురుషమనియు 'కృష్ణాశ్రితుఁడు' మున్నగునవి ద్వితీయాదితత్పురుషములనియు సమాస కుసుమావళీకారుఁడు వ్యవహరించెను. "తత్పురుషోఽష్టధోఽభూ। త్ప్రథమాద్విభక్తి సఖ్యాదైర్భేదైః...ప్రథమా తత్పురుషః...ఉత్తరః + కాయస్య = ఉత్తరకాయః..." (సమాసకుసుమావళి ౧౦౮ పుట.) ఇందు సమాసపూర్వపదము క్రియతో నన్వయించును. కావుననే "పూర్వపదార్థ ప్రధానోఽవ్యయీభావః - ఉత్తరపదార్థ ప్రధానస్తత్పురుషః" ఇత్యాదిలక్షణములు ప్రాయికములని చెప్పబడెను. అహో బలపండితుఁడిట్టివాని నేకదేశిసమాసములని వ్యవహరించెను. "ఆదిశబ్దేన - అరగన్ను - క్రేగన్ను - సామేను - కొనచేయి - పెడతల - ఇత్యాద్యా ఏకదేశిసమాసా గ్రాహ్యాః" (అహో. ౮౮౮ పుట.)

"సప్తమీ శౌండైః. సప్తమ్యన్తం శౌండాదిభిః ప్రాగ్వద్వా - అక్షేషు శౌణ్డః = అక్షశౌణ్డః = (పాచికలయాటయందు సమర్థుఁడు). ఇది సప్తమీతత్పురుషము. విభక్తి కొకటిరెండుసూత్రములుమాత్రము పైరీతిని దిఙ్మాత్రముగఁ జూపితినిగాని యిట్టివి పెక్కువిధులు గలవు.

కల్ప అష్టా IV విషయము:—కర్మధారయము:—"తత్పురుషః సమానాధికరణః కర్మధారయః" (౧-౨-౪౨)((సి-కౌ ౭౮౫ సూ). సమానమైన యాధారముగల పదార్థములు సమానాధికరణము లనిపించుకొనును. అట్టిపదములు సమసించు తత్పురుషమనఁగా నుత్తరపదార్థప్రాధాన్యము ప్రాయికముగాఁగల సమాసము కర్మధారయమనిపించుకొనును. ఉదా:—నీలోత్పలము. (నీలంచ తత్ ఉత్పలంచ=ఉత్పలమందు నీలత్వమును నుత్పలత్వమును నున్నవి.)'నీలోత్పలము వికసించెను' అనుచో నుత్తరపదము క్రియతో నన్వయించుచున్నదిగదా. "విశేషణం విశేష్యేణ బహులమ్ (౨ - ౧ - ౫౭). భేదకం సమానాధికరణేనభేద్యేన బహులం ప్రాగ్వత్ (సమస్యతే). నీలముత్పలమ్ = నీలోత్పలమ్. బహులగ్రహణాత్ క్వచిన్నిత్యమ్ - కృష్ణసర్పః.

క్వచిన్న - రామో బాహుదగ్నిః" (సి.కౌ. 236 సూ). కర్మధారయమునఁ బ్రాయిక ముగా విశేషణము సమాసపూర్వావయవమై యుండు నపుటకై యీవిధియందు విశేషణశబ్దము ప్రథమాంతముగ నిర్దేశింపఁబడెను. "పూర్వాపర ప్రథమ చరమ జఘన్య సమాన మధ్య మధ్యమ వీరాశ్చ (2-1 శి). పూర్వనిపాతనియమార్థమిదమ్. పూర్వవైయాకరణః.....అపరస్మాద్ధే సశ్చ భావో వక్తవ్యః (వార్తి. 3వశి3). అపర శ్చాసా వర్థశ్చ=పశ్చార్థః. కథ మేకవీరఇతి.....బహుంగ్రహణా ద్భవిష్యతి" (సి. కౌ. 232 సూ). ఇట్లు కొన్ని కర్మధారయములందు విశేషణము సమాసోత్తరపద మయి యుండుటయుఁ గలదు ఇందు 'పూర్వా'దిశబ్దములు ప్రథమాదివిభక్తితో నిర్దేశింపఁబడుటచే వానికిఁ బూర్వనిపాతత్వము నియతమని తాత్పర్యము. వైయాకరణశబ్దము విశేషణముగా వివక్షితమయినను "వైయాకరణపూర్వః" అనరాదని తాత్పర్యము.

"శ్రేణ్యాదయః కృతాదిభిః (2-1-శి). శ్రేణ్యాదిషు చ్వ్యర్థవచనం కర్తవ్యమ్. (వార్తి. 1శి5). అశ్రేణయః శ్రేణయః కృతాః శ్రేణికృతాః" "చ్విప్రత్యయార్థే భూతతద్భావే గమ్యే శ్రేణ్యాదీనాం సమాసోవక్తవ్య ఇత్యర్థః. శిల్పేన పణ్యేన వా జీవినాం సమూహారః శ్రేణయః....." (సి. కౌ. 23ఆ సూ. బాలబో.) అభూతతద్భావమునఁగా పూర్వమున లేకయుండఁ దర్వాతఁ గల్గుట. అభూతతద్భావార్థమున "చ్వి" ప్రత్యయము తద్ధిత ప్రకరణమునఁ జెప్పఁబడును. పూర్వము శిల్పముచే జీవించుట కసమర్థులు లిపుడు దానిచే జీవింప సమర్థులుగాఁ జేయఁ బడిరి యనునర్థమున "అశ్రేణయః శ్రేణయః కృతాః." అనువిగ్రహముగలదై "శ్రేణికృతాః" అను సమాసము సిద్ధించునని భావము. ఇట శ్రేణిశబ్ద మికారాంతము. చ్విప్రత్యయ మిట వచ్చినచో "చ్వౌచ" అనుచొప్పున దీర్ఘమువచ్చును. 'శ్రేణీకృతాః' అను నిత్యసమాస మేర్పడును. (చూడు. "కు గతి ప్రాదయః" (2 2 18) (సి. కౌ 2ఓ1 సూ).

"శాకపార్థివాదీనాం సిద్ధయే ఉత్తరపదలోప స్యోపసంఖ్యానమ్ (వార్తి 1311ం - 236 సూ)." "శాకః ప్రియః యస్యసః శాకప్రియః..... శాకప్రియశ్చాసౌ పార్థివశ్చేతి విగ్రహే బహువ్రీహిగర్భే విశేషణసమాసః. తత్ర పూర్వఖణ్డే బహువ్రీహా ఉత్తరపదస్య ప్రియశబ్దస్యలోపః. దేవబ్రాహ్మణఇతి. దేవాః ప్రియాః యస్య స దేవప్రియః, సచాసౌ బ్రాహ్మణశ్చేతి విగ్రహః. పూర్వవదుత్తరపదలోపః. దేవపూజకో బ్రాహ్మణఇతి వా విగ్రహః" (సి. కౌ. 236 సూ. బాలమ.) శాకపార్థివుఁ డనఁగా శక్తి ప్రియ మైనదిగాఁగల రాజని యర్థము. ఇందు

ప్రియశబ్దము లోపించినది. దీని నుత్తరపదలోపసమాసమనియొ నన్నయ వ్యవహరించెను. దీనిని మధ్యమపదలోప సమాసమనియు వాడుదురు. ఈసమాసము పెక్కుస్థలములం దుపచరింపవలసిన విస్తృతవ్యాప్తి గలది. "లోకశబ్దోత్ర లోక సముదాయపరః. త్రయీవయవో లోక స్త్రీలోకఇతి మధ్యమపదలోపీ సమాసః. ఏతచ్చ 'ద్విగో ర్లు గనపత్యే' ఇతి సూత్రే భాష్యే స్పష్టమ్. పోడశపదార్థానా మిత్యుత్తరతు 'పోడశస ష్కాకాః పదార్థాఇతి మధ్యమపదలోపీ సమాస ఇత్యలమ్" (సి. కౌ. 8౨౨ సూ. బాలమ.) (విస్తర)

"ఉపమానాని సామాన్యవచనైః. (౨ - ౧ - ౫౫) ఘన ఇవ శ్యామో ఘన శ్యామః. ఇహ పూర్వపదం తత్సదృశే లాక్షణిక మితి సూచయితు మాకారవిగ్రహే ఇవశబ్దః ప్రయుజ్యతే. పూర్వనిపాత నియమార్థం సూత్రమ్" (సి. కౌ. 8౩౪ సూ.)

విస్తర I తత్పు IV విష:—"శాకపార్థివాదాయ్యాః—శాకపార్థివాదాన్య నిపాత్యన్తే. శాకః శక్తిః ప్రధానం యస్య సః శాకప్రధానః పార్థివః = శాకపార్థివః. మేరునామా మహీభృత్ = మేరుమహీభృత్. సుగ్రీవనామా కపిః = సుగ్రీవకపిః, శ్రీహర్షనామా నృపతిః = శ్రీహర్షనృపతిః, ముఖయుక్తా నాసికా = ముఖనాసికా, త్రిగుణీకృతా జగతీ = త్రిగతీ, అర్ధావశిష్టం ఘృతమ్=అర్ధఘృతమ్. ఇత్యాది శాకపార్థివాది రాకృతిగణః"(ముగ్ధ 3౮౯ సూ. శ్రీరామతర్కవాగీశ వ్యాఖ్య.) "పక్షే శాకపార్థివాదిత్వా దధికపదస్య లోపే ద్విచత్వారింశత్. శాకపార్థివాది ర్వ్యుత్పత్తిః—శాకప్రధాన శ్చాసౌ పార్థివశ్చేతి శాకపార్థివః, అత్ర ప్రధానశబ్దస్య లోపః, శాకః శక్తిః (అనుబంధ) ఏవం దధ్నా మిశ్రితః ఓదనఃదధ్నోదన ఇత్యాది" (ముగ్ధ. 3౫౧. సూ. దుర్గా. వ్యాఖ్య.)"ద్వి అధికా దశ ఇతి శాకపార్థివాదిత్వాత్ అధికశబ్దలోపే ద్వాదశ్యాదేశః. ఏవం ద్వావింశతిః - త్రయోవింశతిః - అష్టావింశతిః - ద్వాత్రింశత్ - త్రయస్త్రింశత్ - అష్టాత్రింశత్ - ద్వాచత్వారింశదిత్యాది..." (ముగ్ధ. 3౫౧ సూ. శ్రీరాము. వ్యాఖ్య.) ఇట్లే - శతాబ్దము మున్నగునవియు సాధ్యములగును - (చూడు. విస్తర. II తత్పు IV)

అనుబంధము-విస్తర I తత్పు IV:—"జవ్యాదిసెట్టి పచ్చళ్ళబాపత మొదలైనవి యుత్తరపదలోపములు" (బాలసరస్వతీయ టీక. ద్విగుకర్మధారయావిత్యాది కారిక). "జవ్యాదిసెట్టి - పచ్చళ్ళబాపత - గాజులసెట్టి ఇత్యాద్యా ఉత్తరపద లోపాః..." (అహో. 8౮౮ పుట.) పై వ్యాఖ్యలలోని 'పచ్చళ్ళబాపత' అనునుదాహృతి నరయఁగా బాలసరస్వత్యహోబలపండితులు "శాకపార్థివుఁడ"నుదానికి "కూరలు ప్రియమైనవిగాఁగలవాఁడ"ని యర్థము చేసికొన్నట్లు తోఁచుచున్నది.

ఉపమానవాచిపదములు సాధారణధర్మవాచకపదములతో సమసింపను, ప్రథమా నిర్దిష్టమగు నుపమానవాచిపదము సమాసపూర్వావయవమై యుండును. 'ఘనః = మేఘము, శ్యామ్యః = నల్లనివాఁడు' అనుచో నేకార్థీభావలక్షణ సామర్థ్యము లేదు గావున నద్దాని సిద్ధికై "ఘనసదృశుఁడు శ్యాముఁడు" అని యర్థము సెప్పవలెను. అనఁగా ఘనశబ్దము ఘనసదృశార్థమును లక్షణాశక్తిచే సొసంగునని గ్రహింప వలెను. ఈనియమమును విశదపఱుచుటకే "ఘన ఇవ శ్యామ్యః" అను లౌకికవిగ్రహ మేర్పడినది. 'ఘనసదృశ - శ్యామ'అను రెండిటిలో నొకటిమాత్రమె విశేషణమను టకు వినిగమకము లేనందున నుపమానవాచిపదమునకుఁ బూర్వనిపాతనియమమును బ్రథమానిర్దేశముచే సూత్రకర్త విశదపఱిచెను.

"ఉపమితం వ్యాఘ్రాదిభి స్సామాన్యాఽప్రయోగే. (అ - ౧ - ౫౬). ఉప మేయం వ్యాఘ్రాదిభి స్సహ ప్రాగ్వత్ (వా సమస్యతే) సాధారణధర్మ స్యాఽ ప్రయోగేసతి. పూర్వనిపాతార్థం సూత్రమ్. పురుషవ్యాఘ్రః, నృసోమః,వ్యాఘ్రా దిశాకృతిగణః - సామాన్యప్రయోగేకిమ్-పురుషో వ్యాఘ్రఇవ శూరః" (సి. కౌ. ౭౩౫ సూ.) ఉపమితమనఁగా నుపమేయము. ఉపమానోపమేయ సమభివ్యాహార మున నుపమానమె విశేషణమును నను నియమము చొప్పనను"విశేషణం విశేష్యేణ బహులమ్" అను విశేషణ సమాస విధాయకశాస్త్రముచొప్పనను "వ్యాఘ్రపురు షుఁడు" అను ననిష్టరూపము కలుగకుండుటకయి యీసూత్ర ముపదేశింపఁబడినది. కావునఁ బ్రథమానిర్దిష్టమగుటచే నుపమేయమే పూర్వపదమైయుండునని యెన్న నగును. వ్యాఘ్రశబ్దమునకు వ్యాఘ్రసదృశుఁడని యర్థము. 'శూరః' మున్నగు సాధారణధర్మవాచకము ప్రయోగింపఁబడునపుడు సమాసము కానేరదు. 'పురు షుఁడు వ్యాఘ్రమువలెఁ గ్రూరుఁడు' అనియె ప్రయోగింపవలయును.

'వ్యాఘ్రమువంటి పురుషుఁడు =వ్యాఘ్రపురుషుఁడు' అనురీతి సమాసము సాధువుకాదని యీసూత్రమె విశదపఱుచుచున్నది. ఉపమానోపమేయ శబ్దము లకు సమాసమఁగల్గినపు డుపమేయవాచియే సమాస పూర్వపదమై యుండునని కదా ప్రకృతసూత్రమునకుఁ దాత్పర్యము. (విస్తరII) "భాష్యాబ్ధిం క్వాతిగమ్భీర ఇతికై యట ప్రయోగస్తు వయూర వ్యంసకాదిత్వా త్సమాధేయః - భాష్యమే

విస్తర II తఱువా IV విషయం:—కొంద ఱాంధ్రకవు లుపమాన పూర్వపదకర్మ ధారయములను ప్రయోగించిరి. ద్విపద - బింబోష్ఠములు చంద్రబింబాననములు (రంగ. రా. యుద్ధ ౫౩౩౮ పద్య. ౫౭౮ పు. ౬ పం. యూ. ముద్ర). కం..... పసిఁడి కంబము లనఁగాఁ । గరమొప్పు నగతనూజకుఁ । గరభోరులుఁ బోలుచు

వాగ్ధిరితి రూపకం వా." (సి. కౌ. 234 సూ. బాలబో. వ్యాఖ్య). 'అతిగంభీర మగు భాష్యాబ్ధి యొచ్చట' అని పై కైయటప్రయోగమున కర్థము. సాధారణ ధర్మప్రయోగ ముండుటచే నుపమితసమాసము కానేరదనియు మయూరవ్యంస కాదులలోఁ జేర్చి సాధుత్వము నెన్ననగుననియుఁ దాత్పర్యము.

"మయూరవ్యంసకాదయశ్చ (౨ - ౧ - ౭౨). ఏతే నిపాత్యన్తే. మయూరో

మదనకరికరలీలన్.।(నన్ని. కు. 3 ఆ. 87౧). సీ. అలికేశి లక్తకా ధరపాదతలములు నమృతాంశు ముఖశుక్తికాంఘ్రియుగము। కంబుకంధర ప్రీహిగర్భాభ జంఘలు బిసహస్త రంభోరు లసితరుచియుఁ। బూర్ణకుంభ స్తన పులిననితంబంబు హరిమధ్య వేదిమధ్యాభినుతియుఁ। గుంభికుంభనితంబ కోక స్తనస్ములు కరభోరు మృదు లతా కరయుగంబు. ఆ. వె. కామశరధిజాను క్రముకకంఠంబును। గమలపాద వికచ కములముఖముఁ। బల్ల వాంఘ్రితల సుబర్హ్యాలకములు। నజునకైనఁ బొగడ నరిది గాదె. (నన్ని. కు. ౮. ఆ. ౧౮ ప). చ. సరసిజోస్త హస్తములఁ జంద్రనిభాస్యముఁ గంబుకంఠమున్...గ్రసించిరి మాంసభక్షకుల్. (భాస్క. రా. ఆరణ్య. ౨ ఆ. ౨౭౨ ప). పయివానిలోని "అలికేశి-అమృతాంశుముఖ-మున్నగు నుపమానపూర్వ పద బహువ్రీహులు నిర్దుష్టములు. అట్లె సరసిజోస్త హస్తములు మున్నగు నుప మానసాధారణ ధర్మసమాసములును లక్షణసమంచితములె. ఇంక - రంభోరులు - కోక స్తనములు కంబుకంఠము మున్నగు నుపమానపూర్వపద కర్మధారయములు లక్షణసమ్మతములు కానేరవు. ఇట్టిప్రయోగములు కవిత్రయమువారు నాచన సోముఁడు శ్రీనాథుఁడు మున్నగువారి గ్రంథములలోఁ గానరాలేదు కాని కాళి దాసే యిట్టి ప్రయోగమును జేసియున్నాఁడు. "అముం పురః పశ్యసి దేవదారుం। పుత్త్రీ కృతోసౌ వృషభధ్వజేన। యోహేమకుమ్భస్తన నిఃసృతానాం। స్కన్దస్య మాతుఃపయసాం రసజ్ఞః" 'ఏ దేవదారువృక్షము పార్వతీదేవిచేతఁ బుత్త్రునిగాఁ చేయఁబడినదో యట్టిదాని నెదుటఁ జూచితివా' యని తాత్పర్యము (రఘువంశము. ౨ సర్గము 3౬ శ్లో.) (దేవదారుపక్షమున):—"హేమ్నుఃకుమ్భ ఏవస్తనఃతస్మాన్ని స్సృతానాం పయసా మమ్బానాం రసజ్ఞఃఁ". (స్కన్దపక్షమున) "హేమకుమ్భ ఇవస్తన ఇతి విగ్రహఃపయసాం క్షీరాణామ్.....స్కన్దసమానప్రేమాస్పద మితిభావఃం..." (మల్లినాథవ్యాఖ్య) ఇట్టియెడల "చంద్రసదృశం ముఖమ్" = చంద్రముఖము అను రీతిని మధ్యమలోపసమాసమును బై మహాకవు లంగీకరించిరా యని యాలోచింప వలసియున్నది.

వ్యంసకః=మయూరవ్యంసకః. వ్యంసకో ధూర్తః,..."(సి. కౌ. 2౫౮ సూ). "వ్యంసక శ్చాసౌ మయూరశ్చ" అని విగ్రహము. ధూర్తుడను నెమిలి. ఏశేష్యమునకుఁ బూర్వనిపాతము సిద్ధించుటకయి సూత్ర ముపదేశింపఁబడెను. "ముఖమేవ పఙ్క జమ్ = ముఖపఙ్కజమ్" = "ముఖపంకజము" అనుచో ముఖమువంటిపంకజమని విగ్రహము చేయరాదు. ఇంక, పంకజమువంటి ముఖమని యుపమితసమాసమును గాని 'ముఖమునెడి పంకజము' అని రూపకసమాసమునుగాని గ్రహింపవలయును. ఆ మూస్థలముల ందలి సందర్భమునుబట్టి యుపమితరూపకములను నిర్ణయించుకొనవల యును. (విస్తర III) 'మయూరవ్యంసకాదయశ్చ' అను ప్రకృతసూత్రమె రూపక సమాసవిధాయకశాస్త్రమును నని గ్రహింపవలయును.

"నాస్తి కించన యస్యసః=అకించనః, నాస్తి కుతో భయం యస్య సః=అకుతో భయః"అనునవి మొదలగు నన్యపదార్థప్రధానములు సయితము బహుప్రీహికపవా

విస్తర III. ౩౬౮ IV వివ:—"ముఖచన్ద్రం పశ్యామీత్యత్ర కిం ముఖం చన్ద్రో ఇవే త్యుపమా. ఉత ముఖమేవేతి రూపక మితి సన్దేహః. సాధకబాధకయో ర్ద్వయో రేకతరస్య సద్భావే పునః న సన్దేహః. యథా 'ముఖచన్ద్రం చుమ్బతి' ఇత్యత్ర చుమ్బనం ముఖస్యానుకూల మిత్యుపమాయా స్సాధకమ్. చన్ద్రస్య తు ప్రతికూలమితి రూపకస్య బాధకమ్. "ముఖచన్ద్రః ప్రకాశతే" ఇత్యత్ర ప్రకాశా ఖ్యో ధర్మ రూపకస్య సాధకో ముఖే ఉపచరితత్వేన సమ్భవతీతి నోపమా బాధకః.... .....'సున్దరం వదనామ్బుజమ్' ఇత్యాదౌ సాధారణ ధర్మప్రయోగే 'ఉపమితం వ్యాఘ్రాదిభి స్సామాన్యాప్రయోగే' ఇతి వచనాత్ ఉపమా సమాసో న సంభవ తీతి ఉపమాయా బాధకః - ఏవం చాత్ర మయూరవ్యంసకాదిత్వా ద్రూపకసమాస ఏవ" (సాహిత్యదర్పణము ౧౦ పరి. 2౫౭ కారిక. ౬౭3 - ౬౭౮ పుటలు). ఇయరీతిని సాధకబాధకముల పరిశీలనమునకు వలనుపడకుండునట్లుగ నుపమారూపక ముల సాంకర్యమును మాఘకవి ప్రయోగించియున్నాఁడు—లిలఙ్ఘయిషతో లోకా । నలఙ్ఘ్యా నలఘీయసః । యాదవానామ్భో నిధీన్ రున్ధ్వీవేలేవ భవతః ప్రమా (శిశుపాలవధ. ౩ సర్గము. ౫౮ శ్లో). యాదవులనెడి సముద్రములను నీయొర్మి చెలియలికట్టవలె నరికట్టుచున్నదని యర్థము. "జలపూరణముచే లోకముల నాక్ర మించునవి సముద్రములు. పరాక్రమముచే లోకముల నతిక్రమించునవి యాదవ సైన్యములు" అనురీతిగల సాధారణ ధర్మప్రయోగముచే నుపమితము బాధితము గాన యాదవులనెడి యంభోనిధులని రూపకసమాసమును గ్రహింపవలయును గాని "వేలేవ"=చెలియలికట్టవలె నను కంఠోక్తము నుపమ సంగీకరింపకతీరదు "వస్తుతస్తు

సాధారణధర్మప్రయోగా త్తత్ర రూపక మేవ. వేలేవే త్యుపమైవ." (అహో 2రగ పు) (అనుబం) "యాతవ్యపార్ష్ణిగ్రాహాది । మాలాయా మధికద్యుతిః । ఏకార్థతస్తు ప్రోతాయాం । నాయకో నాయకాయతే" (శిశు. ౨ స. ౯3 శ్లో) ఇందును 'నాయకాయతే' అనెడి యాచారార్థ కృజ్ఞుచే నుపమను గ్రహింపకతీరదు. ఏకార్థతస్తు ప్రోతాయా మ్మరుదానిచే మాలికయందే గ్రుచ్చబడుట సరియగును గాన రూపక మున కనుకూలత గలదు. కాన నిందును రూపకోపమసంకరము చెప్పఁదగియున్నది. ద్వాదశ రాజమండల మనెడి మాలికయందు విజిగీషువు నాయకమణివంటివాఁ డని తాత్పర్యము. "ఏకార్థతన్వి త్యత్ర రూపకత్వే అధిష్ఠాన తిరోధానేన ఆరోప్యమాణ తన్తుత్వసైవ ఉపోద్బలకత్వా త్పోష్యతత్వసిద్ధిః. తద్బలాదేవ పార్ష్ణిగ్రాహాది మూలాయామి త్యత్రాపి రూపక మేవ.నాయకాయత ఇత్యత్రతూపమైవ.ఆన్యథాను పాసనవిరోధాత్." (అహో. 2రగ పు). (సి. కౌ. కృజ్విధి ౩౬౫౫ సూ). ఇట్టి యెడల నరసింహసంకర మనఁదగు నని విన్నకోట పెద్దన వచించెను. "నరసింహ సంకరము,.....ము. పనితో దగ్గుఁడు విశ్వనాథుఁ డనిలోఁ బర్జన్యుచందంబు నన్ । గనుపట్టున్ బటహారవంబు మెరయం గర్జోపమానోద్ధతిన్ । దనరించున్ రుధిరాపగా నికరమున్ దదోర్యోధభావాభ్రము । ద్భునకోదండపయోధర ప్రవిగళ ప్కాడావళీవర్షము ల్" (కావ్యాల. ౬ ఉల్లా. ౧౦ ప) రూపకోపమాసంకరము.

అనుబంధము. విస్తర III ౩౬౫ IV విషము:—ఈక్రింద నుదాహరింపబడు యాతవ్యేత్యాది శ్లోకమందువలెనే యిందును నుపమారూపక సంకరమును మల్లినా థుఁడు వ్రాయకుండుట సరికాదని యహోబలపతి చర్చించెను (అహో. 2రగ పు).

ఇట్టియెడల శబ్దసాధర్మ్యమే కాని యర్థసాధర్మ్యము లేమిఁజేసి సాధారణ ధర్మప్రయోగము లేదనియే తలంచి యుపమిత సమాసము చేయనగునని వైయా కరణులు చెప్పుచున్నారఁ—"సాధారణధర్మస్యానుగామిత్వ మేవేతియతే, నాత్ర విశేషణ స్యానుగామిత్వమ్. ఏకత్ర లఙ్లునం జఙ్ఘూణే నాక్రమణమ్. అన్యత్ర విజయ ఇత్యాద్యర్థభేదస్య విద్యమానత్వాత్. అత ఏవ భాష్యాబ్ధిః క్వాపిగమిష్యారః, క్వచాల్పవిషయా మతిరితి కైటోక్తా ఏకత్ర గాంభీర్యం దుష్పరిజ్ఞేయత్వమ్, అన్యత్ర దుర్విజ్ఞేయత్వమితి నానుగామిత్వ మిత్యభియుక్తై రుక్తమ్. మనోరమా యాంతు 'అత్ర గామ్యాచార్యేణ సాదృశ్యం న వివక్షితం. కింతు వితతదురవగాహ త్వాదినా, తస్య ప్రయోగోనాస్త్యేవేతి సమాసో నిర్బాధ ఏవేత్యుక్తమ్. అశ్రిత్య శబ్దమాత్రం సాధర్మ్య మిహాపి సంభవతీత్యాలంకారికైరుక్తమ్....." (అహో 2రగ పు.).

దములగుచుఁ ద్రిపదతత్పురుషములనుపేర దీనికి (మయూరవ్యంకాదిశ్యాస్త్రమునకు) లక్ష్యములగుచున్నవి. "న బ్రాహ్మణోఽబ్రాహ్మణః" (బ్రాహ్మణుఁడు కానివాడు.) 'న అశ్వోఽనశ్వోఽ'=అశ్వము కానిది.ఇత్యాదులు నఞ్ తత్పురుషములు "అతి క్రాన్తో మాలా మతి మాలః" మాల నతిక్రమించినవాడు. మున్నగునవియు (పూర్వపదార్థ ప్రధాన తత్పురుషములు) "ప్రగతః ఆచార్యఃఽప్రాచార్యఃఽ" (ప్రాదిసమాసములు) మున్నగునవియుఁ(ఉగతిప్రాదయఃసి-కౌ.౭౬౧సూ.)దత్పురుషభేదములలె."పుంవత్కర్మధారయజాతీయదేశీయేషు (౬-3 ౪౨) కర్మధారయే జాతీయదేశీయయోశ్చ పరతః భాషితపుంస్కాత్పరః ఊఙభావోయస్మిం స్తథా భూతం పూర్వం పుంవత్ ..... మహానవమీ (మహతీ నవమీ) కృష్ణచతుర్దశీ (కృష్ణాచ సా చతుర్దశీ)." (సి. కౌ. ౭౪౬) ఇత్యాదిసూత్రములచొప్పునఁ గర్మధారయమునఁ బుంవద్భావమగును. మహచ్ఛబ్దతకారమునకు 'ఆ'కారాదేశ మగును.

భాషితపుంస్క మనఁగాఁ బున్నపుంసకత్వములందుఁగాని పుంస్త్రీత్వములందుఁ గాని (తుల్యప్రవృత్తినిమిత్తకము) యర్థభేదములేక వర్తించునది. (౩౬౮ IV. బహువ్రీహి). ఉదాఃఽ—"శుక్లఃఽ పురుషఃఽ - శుక్లాస్త్రీ. మృదుఃఽ పురుషఃఽ - మృదు వస్త్రమ్." ఇట్లు శుక్ల - మృదు ప్రభృతిశబ్దములు భాషితపుంస్కములు. 'శుక్లాచ సా తనుశ్చ = శుక్లతనుఃఽ. (శుక్లయగు తనువు = శుక్లతనువు) ఇందు స్త్రీలింగశుక్లాశబ్దము పుంలింగమువంటిరూపముతో నిల్చెను. ఇట్లు పైనుదాహరించిన "కృష్ణచతుర్దశీ - మహానవమీ" అనుస్థలములందును బుంవద్భావము నరయునది. ఊఙన్తమునకుఁ బుంవద్భావము రాదు. ఉదాఃఽ—"వామోరూభార్యఃఽ"=వామోరు వగు ననఁగా రమ్యమగు "ఊరు" వనఁగాఁ దొడగలభార్యగలవాఁడు=వామోరూ భార్యుఁడు. మొ. "రాజాహస్సఖిభ్యష్టచ్ (౫-౪-౯౧) ఏతదన్తాత్ తత్పురుషాట్టచ్ స్యాత్ - పరమరాజఃఽ - అతిరాజఃఽ - కృష్ణసఖఃఽ (సి. కౌ. ౭౮౮ సూ.)" ఇత్యాది విధులచొప్పునఁ దత్పురుషసమాసమున ననఁగాఁ దత్పురుష కర్మధారయ ద్విగువుల సనేకములగు సమాసాన్తప్రత్యయములు మున్నగునవి వచ్చును. విస్తరభీతిని వివరింపలేదు.

కల్ప. ౩౬౮ V విషఃఽ—ద్విగుసమాసమఃఽ—సమానాధికరణతత్పురుషసమాసములలో సంఖ్యావాచక పూర్వపదకసమాసములు ద్విగుసమాసములు. ౧ తద్ధితార్థ ద్విగువు. ౨-ఉత్తరపదద్విగువు. 3 సమాహారద్విగువు.

"సంఖ్యాపూర్వోద్విగుఃఽ(౫-౧-౫౨)తద్ధితార్థ (౭౫౧ సూ.) ఇత్యత్రోక్తః త్రివిధఃసంఖ్యాపూర్వో ద్విగుఃఽ స్యాత్." "బాలమఃఽ—తద్ధితార్థే విషయే, ఉత్తరపదేచ

పరతః, సమూహారేచ వాచ్యే ఇత్యేవం త్రిప్రకారో యః సంఖ్యాపూర్వః సమూస ఉక్తః స ద్విగురితియావత్."(సి. కౌ. 230సూ.) "తద్ధితార్థో త్తరపదసమూహారేచ" (ఆ-గ-౫గ) అనుసూత్రమునఁ(సి. కౌ. 2౨౮ సూ.) దద్ధిత ప్రత్యయార్థముఁవిషయ మగునపుడును నుత్తరపదము పరమగునపుడును సమూహారమందును (సమూహాము-మొత్తము) దిగ్వాచక సంఖ్యావాచకములు సమానాధికరణపదముతో[1] సమసించునని చెప్పఁబడెను. అట్టి మూఁడువిధముల స్థలములందలి సంఖ్యాపూర్వపదస్థలములు ద్విగుసంజ్ఞగలవని యర్థము. ఉదా:—"షష్ఠభి ర్గోభిః క్రీతః = షష్ఠిగుఃు." ఇది తద్ధితార్థద్విగువు. ఇందు "క్రీతః"అనునర్థమును ద్విగుసమాసము చెప్పుచున్నది గానఁ దద్ధితప్రత్యయము నిల్వలేదు. (ఉక్తార్థానా మప్రయోగః). ఇంక నుత్తరపదపరక ద్విగువు:—"పంచ గావో ధనం యస్యేతి త్రిపదే బహువ్రీహా అవాన్తరతత్పురు షస్య వికల్పే ప్రాప్తే - 'ద్వన్ద్వ తత్పురుషయో రుత్తరపదే నిత్యసమాసవచనమ్' (వా ర్తి. ౧౨౮౭).....షష్ఠిగవధనః" = పంచగవధనుఁడు = ఐదుగోవులు ధనముగాఁ గలవాఁడు. ఈబహువ్రీహిలోని 'పంచగవమ్' అనునది తత్పురుషము. మహావిభాషచే నట్టితత్పురుషమునకు వైకల్పికత్వము కల్గుచుండఁగాఁ బైవార్తికము చొప్పున నిత్యత గల్గినది. కాఁగా నట్టి యుత్తరపదపరకరుగు సమాస ముత్తరపద పరద్విగువున కుదాహరణమగుచున్నది.సమూహారద్విగువునకు:—"షష్ఠానాంగవాం సమూహారః = షష్ఠిగవమ్ = అయిదుగోవుల మొత్తమని యర్థము. "ద్విగురేక వచనమ్. (ఆ ర-ం) ద్విగ్వర్థః సమూహారః ఏకవత్ స్యాత్" (సి. కౌ. 230 సూ). "స నపుంసకమ్. (ఆ-ర-౧౭) సమూహారే ద్విగు ర్ద్వన్ద్వశ్చ నపుంస కంస్యాత్. పరవల్లి ఙ్గాపవాదః - షష్ఠిగవమ్....." (సి. కౌ. ౮౨౧ సూ.) అనుసూత్రముల చొప్పున సమూహారద్విగువు నపుంసకము నేకవచనా న్తము నగును. (విస్తర I) షష్ఠి గవము=అయిదుగోవుల సమూహము. "అకారాన్తో త్తరపదో ద్విగుఃు స్త్రియా మిష్టఃు" (వా ర్తి. ౧౫౫౬ ౮౨౧ సూ.) ద్విగువులోని యుత్తరపదము 'అ'కారాంత మగునపు డాద్విగువు స్త్రీలింగమగును. "ద్విగోఃు. (ర-ం-౨౧) అదన్తా ద్విగోర్ఙీప్ స్యాత్" (సి. కౌ. ర౭౧ సూ.). స్త్రీత్వమునం దదంతద్విగువునకు జీప్ప్రత్యయము

విస్తర. I ఆఱవ V విషఃు—ఆంధ్రలాక్షణికులు పైమూఁడువిధములలోఁ జేరనిచోటులందును సంఖ్యాపూర్వపదకర్మధారయమును (ముల్లోకములు) సంఖ్యా పూర్వపదమధ్యమపదలోపిసమాసములను సైతము (ముప్పది) ద్విగువులని వ్యవహరింతురు. (విమ. ఆర3) "ద్విగోరమిశ్రతాయాంతు। ప్రాయ ఏకత్వ మిష్యతే। మిశ్రతాయాం బహుత్వం స్యాత్" (అథర్వణుఁడు). (చూ. ఆర౮ విమ).

వచ్చును. "త్రయాణాం లోకానాం సమాహారః త్రిలోకీ"=త్రిలోకములు "పఞ్చానాం నలానాం సమాహారః=పఞ్చ+నల = పఞ్చనలీ" "పాత్రాద్యన్తర్యన" (వా క్తి. ౧౫౫౯. సూ. ౮౩౧.). "బాలమ:—పాత్రాదిర్గణ:-తదన్తర్య సమాహారద్విగోశ్చ స్త్రీత్వమితి వక్తవ్య మిత్యర్థ:" (సి. కౌ. ౮౩౧ సూ.). పాత్రాదులను 'అ'కారాంత శబ్దము లుత్తరపదములగునపు డాద్విగువు స్త్రీలింగము కాదు. ఇంక నపుంసక మే యగును. ఉదా:—ద్విపాత్రము - త్రిపాత్రము - త్రిభువనము. మొ.

పయిరీతిని ముప్విధములను స్థలములందే ద్విగురూప మంగీకరింపఁబడుట చేత చతుర్యుగములు - త్రిపురుషులు - త్రిలోకములు - పంచపాండవులు - శతాబ్ద ములు మున్నగునవి ద్విగువులు కానేరవు. అయ్యవి తత్పురుష భేదములే (కర్మధార యములే) యనవలయును. (విస్తర. II)

విస్తర. II ఆఁట V విష:—చతుర్యుగములు మున్నగు సమూహములే యసాధువులని కొందఱు యాశయము. 'తద్ధితార్థోత్తరపద సమూహేచ' (సి. కౌ. ౭౩౮ సూ.) అనుసూత్రమునఁ జెప్పఁబడిన మూఁడువిధములలోను బహువాని సమాస మేదియుఁ గాకుండుటచేత వానిద్విగుసమాసమునకే సాధుత్వము లేదని వారి యాశయము. "దిక్‌సంఖ్యే సంజ్ఞాయామ్. (౨-౧-౫౦)" "బాలమ:—దిక్‌సంఖ్యే సమూనాధికరణేన సుబన్తేన సమస్యేతే స తత్పురుష ఇత్యర్థ:" (సి.కౌ.౭౩౭ సూ.). అనుచొప్పున దిగ్వాచకములు సంఖ్యావాచకములును సంజ్ఞావాచిత్వముఁదే సమూ నాధికరణమును సుబంతముతో సమసించునని చెప్పఁబడుటచేత నవి "సప్తర్షయ: = సప్తర్షులు" అనుదానివలెనే సంజ్ఞావాచకములే యనఁదగును. (చతుర్యుగములు = కృత త్రేతా ద్వాపర కలియుగములకే సంజ్ఞ). కాన వానిసమాసము సాధువనఁ దగును. చతుశ్శ్లోకులు నేకయున్నవి నాకు శక్యమే (నిర్వ. ౧ ఆ. ౧౮ ప.) మ.....వినరు నెవ్వారుం త్రిలోకంబులన్. (ద్రోణ. 3 ఆ. ౧౬౩.) 'చ. కొను మిదె సీమనఁ బ్రియుని గో మలి వీడు చతుశ్శతాబ్దములో । మను నిటమీఁద.....(ఆర. ౭ ఆ. ౩౫౧.) 'చతుశ్శతాబ్దములో' అనునది తక్కినవానివలె సంజ్ఞావాచి కాదనక తీరదు. కాన నిట "చతుశ్శతసంఖ్యాఃఅబ్దాఃశ" అనురీతి విగ్రహముగల యుత్తరపదలోప మనఁదగును. (చూడు. విస్తర II ఆఁట IV విష.) (ఆఁట IV విష.) "పోడశపదార్థానా మిత్యత్రతు పోడశసంఖ్యాకాఃపదార్థా ఇతి మధ్యమపదలోపీ సమాసఃశ" (సి. కౌ. ౭౩౭ సూ. బాలమ. వ్యాఖ్య.) ఇంకఁ బాత్రాదుల లోనిదగు 'త్రిభువనమ్' అనుదానికి "త్రిభువనీ" అనురూప మెట్లు సిద్ధించునని యాలోచింపవలసియున్నది. చ.....కలితప్రభవస్థితి సంహృతిక్రియా । నిరతి,

ఇవి సంజ్ఞావాచకములు కావు గాన "దిక్ సంఖ్యే సంజ్ఞాయామ్" (౨-౧-౫౦) సి. కౌ. ౭౨౭ సూ.) అనుసూత్రముచొప్పునఁ గర్మధారయములం కానేరవనియు "త్రిసంఖ్యాకాః లోకాః త్రిలోకాః" అనురీతిని మధ్యమపదలోప సమాసము నంగీకరింపనగుననియుఁ బ్రామాణికుల యాశయము. "త్రిలోకశబ్దస్య అసంజ్ఞాత్వాత్ త్ర్యవయవోలోకః ఇతి మధ్యమపదలోపీ సమాసః" (సి. కౌ. ౭౨౭ సూ. బాలమ. వ్యాఖ్య.) ఇట్లె 'శతాబ్దములు - శతాబ్దము' అనురూపములును సాధువు లగుచున్నవి. "శతసంఖ్యాకాః అబ్దాః శతాబ్దాః = (శతాబ్దములు) శతావయవో అబ్దః శతాబ్దః = (శతాబ్దము)" దీనివలన 'శతాబ్ది' అనుసమూహార్థద్యోతకార్థము నిర్వహింపఁబడుచున్నది. "దిక్ సంఖ్యే సంజ్ఞాయామ్" అనుసూత్రముచేఁ కర్మధారయసమాసము రాఁగా "త్రయశ్చ తే లోకాశ్చ । త్రిలోకాః-(త్రిలోకములు)..... అనురీతిని నీశబ్దములు పాణినీయముచేతనే సాధితములైనవి" అనెడి బ్ర॥ శ్రీ. పోకుఱుచ్చి సుబ్రహ్మణ్యశాస్త్రిగారివ్రాత పైసందర్భమునుబట్టి సరికాదనుట స్పష్టము (పాణినీయము - కావ్యవాఙ్మయము. ౮౧ పు.).

కల్ప. తత్పు VI విష. బహువ్రీహిసమాసము:—సమానాధికరణములగు పదముల కన్యపదార్థ బోధకత్వమునఁ గల్గునది బహువ్రీహిసమాసము. ఉదా:— "పీతమ్+అమ్బరమ్+యస్య సః=పీతామ్బరః" = (పీతాంబరుఁడు - పచ్చనివస్త్రముగల వాఁడు. ఇది తద్గుణసంవిజ్ఞానబహువ్రీహి యనఁబడును. పీతాంబరుఁడు వచ్చె ననుచోఁ బీతాంబరునితో నంబరము సయితము వచ్చును. "దృష్టః సాగరోయేనసః= దృష్టసాగరః" = దృష్టసాగరుఁడు = చూడఁబడిన సాగరముగలవాఁడు. ఇది యతద్గుణసంవిజ్ఞాన బహువ్రీహి యనఁబడును. దృష్టసాగరుఁడువచ్చె ననుచో దృష్టసాగరుఁడు మాత్రమె వచ్చును. సాగరము రానేరదుగదా. బహువ్రీహిసమాసము సమానాధికరణములగు ప్రథమాంతములకే కల్గును. అయ్యవి ప్రథమేతరమగు ద్వితీయాదులయర్థమును జెందుచుండును. ద్విపదబహువ్రీహి బహుపదబహు

వివర్తితత్రిభువనీ మహనీయుని, దైత్యమర్ది .....(శల్య. ౧ ఆ. ౩౬౫). స్రగ్ధర. భువనీ చక్రాచలేంద్రాంబుధి కుహరదిశాపూర్ణమై.....(ఖేరీరవ) (నన్నె. ఉ. ౧౧ ఆ. ౬౩౩). ఇట్లు భువనీశబ్దము వెలయుచుండుటచేత "తిస్రః భువన్యః = త్రిభువన్యః - తాసు మహనీయః." అనురీతి నర్థము చేయనగును. మ. ధరణీనాథ.....ఈ। యరదం బెక్కి వధింపు మీవును మదీయస్ఫారసారథ్యని। ర్భరభంగిన్ దశకంధరుం త్రిభువనీభంగోన్నతక్కింధరున్. (ఆర. ౭ ఆ. ౧౪౭ పు.)

వ్రీహియు నుండును. ఉదా:—"ఆరూఢో వానరో యం సః = ఆరూఢవానరో వృక్షః." (వానరము చేని నధిరోహించెనో యది యనఁగా నట్టివృక్షము "ఆరూఢవానరము" అనిపించుకొనును. ఇట్లె తృతీయాగ్రహమునందు;—"ఊఢో రథో యేన సః = ఊఢరథః = "(ఊఢరథము వృషభము). దేనిచే రథము వహింపఁబడెనో యది యూఢరథ మనిపించుకొనును. ఇట్లు ద్వితీయావిభక్త్యన్తాన్యపదార్థముల బహువ్రీహులు సంభవించునని పాణినీయుల యాశయము. కాని ప్రథమావిభక్త్యర్థ మందును బహువ్రీహిగలదని ముగ్ధబోధవ్యాకరణాశయము. "ద్వితీయాన్తాదన్యపదార్థా బహువ్రీహయ ఇతి సర్వే మున్యన్తే. స్యమతేతు ప్రథమాన్తాన్యపదార్థోపి, యథా సహ మాత్రా వర్తతే యోఽసౌ = సమాతృకః = (ఎవఁడు తల్లితోఁ గలసి యున్నాఁడో వాఁడు సమాతృకుఁడని పించుకొనును) ఏవం సమృద్ధికః - సనామకః" (ముగ్ధ. 3వ. దుర్గా. వ్యాఖ్య). పాణినీయులమతమున వ్యధికరణ పద బహువ్రీహి సమ్మతముకాదు. "సమానాధికరణానాం బహువ్రీహి ర్వక్తవ్యః, కింప్రయోజనమ్. వ్యధికరణానాం మాభూదితి. పఞ్చభిః భుక్త మస్యేతి" (మహా భాష్యము. ఎ. అ. ఎ. పా. ఎ. ఆహ్ని. రశిం. పు.). 'సప్తమీ విశేషణే బహువ్రీహౌ' (ఎ. ఎ. 3శి). "సప్తమ్యన్తం విశేషణంచ బహువ్రీహౌ పూర్వం ప్రయోజ్యమ్. కణ్ఠేకాలః, అతఏవ జ్ఞాపకా ద్వ్యధికరణపదో బహువ్రీహిః" ('సి. కౌ. ఆఁ. సూ). అను దీక్షితులవారివృత్తిచొప్పున వ్యధికరణపదబహువ్రీహి పాణినీయసమ్మతమే కాదా యని శంకింపరాదు. "సప్తమ్యుపమాన పూర్వ పద శ్రోత్తరపదలోపశ్చ. సప్తమ్యన్తం ఉపమానంచ యస్య తస్య పదాన్తరేణ సమాసః ఉత్తరపదలోపశ్చ భవతీత్యర్థః. కణ్ఠేస్థః కాలః యస్య సః కణ్ఠేకాలః. ఉష్ట్రముఖమివ ముఖం యస్య సః ఉష్ట్రముఖః....." (ఎ. అ. ఎ పా. ఎ. ఆహ్ని. రశిం. పు. ప్రదీపోద్యోతసహిత మహాభాష్యము). (బాలమనోరమాసహిత. సి.కౌ. అనేకమున్యపదార్థే. (ఎ. ఎ. ఎవ.) పుట. ఆ30. సూత్రమునొద్ద). అనుచొప్పునఁ బాణినీయు లట్టియెడల సామానాధికరణ్యమునే సంపాదించుచున్నారు. "యద్యపి కణ్ఠేస్థశబ్దః ప్రథమాన్త ఏవాత్ర బహువ్రీహౌ పూర్వపదమ్. తస్య కాలశబ్దేన సామానాధికరణ్య మస్త్యేవేతి (విస్తర I) కథం సప్తమీగ్రహణం వ్యధికరణపద బహువ్రీహి జ్ఞాపకమ్. కించ విశేషణత్వా దేవసిద్ధే కిం వా సప్తమీగ్రహణేన."

విస్తర I. ఆఁ. VI విభ:—ఇట్టిస్థితిలో బ్రహ్మశ్రీ పోతుకుచ్చి సుబ్రహ్మణ్య శాస్త్రులుగారు "మనుమూర్ధ' అనునది.....'ఉష్ట్రముఖః' అనుదానివలె సమానాధికరణబహువ్రీహిగానే సాధితమైనది. దీనిని శ్రీశాస్త్రిగారు వ్యధికరణ

(బాలమ. సి. కౌ. ౮౯౮. సూ. వ్యా.). పయిరీతిని వ్యధికరణబహువ్రీహి నంగీకరింప నక్కఱలేకున్నను పాణిన్యాచార్యసూత్రములోని సప్తమీ గ్రహణము వ్యర్థము కావలసివచ్చు ననుభీతిచేతఁ బాణినీయవ్యాఖ్యాతలు వ్యధికరణబహువ్రీహినిసయింత మంగీకరించిరి. పాణినిమునిసూత్రములోని సప్తమిశబ్దము సప్తమ్యంత

బహువ్రీహి యనుట ప్రమాదము. వ్యధికరణబహువ్రీహులు కంఠేకాలాదులు." (పాణినీయము, కావ్యవాజ్మయము 3౯. పుట). అని యెట్లు వ్రాయఁగడంగిరో తెలియకున్నది. పైనుక నుదాహరించిన మహాభాష్యోదాహరణములనుబట్టి "ఉష్ట్ర ముఖః" అనుదానివలెనె "కణ్ఠేస్థః కాలో యస్యసః కణ్ఠేకాలః"అనునదియు సమానాధికరణబహువ్రీహియనుటలో విరోధమేమియుఁ గన్పట్టదు. ఇట్లు "సప్తమీ విశేషణే బహువ్రీహౌ" అను పాణినిసూత్రములో సప్తమీ గ్రహణమున సప్తమ్యంతపద ఘటితోపపదసమాసమునకే పూర్వనిపాతము విధింపఁబడెనని గ్రహింపవచ్చును. వ్యధికరణబహువ్రీహి జ్ఞాపిత మగుచున్నదని వ్యాఖ్యాతలు వ్రాసిరేకాని మునిత్రయమువారు వచింపలేదు. ఇట్లె "ప్రహరణార్థేభ్యః పరే నిష్ఠాసప్తమ్యా" (వార్తి. ౧౮౩౫). "(వాహితాగ్న్యాదిషు." (అ. ౩. 32) అను సి. కౌ. ౯౦౦. సూత్రమునొద్దది). మున్నగుస్థలములందును "దణ్డాః పాణిగతాః యస్యసః దణ్డపాణిః" అనురీతిని విగ్రహము నంగీకరించి సామానాధికరణ్యమును సంపాదింపనగును. ఇట్టి వానినిబట్టి సప్తమ్యంతపదఘటితోపపదసమాసమునకుఁ బరనిపాతము జ్ఞాపితమగు చున్నదని వ్యాఖ్య చేయవలసియుండును. ఇట్టిస్థితిలో వ్యధికరణబహువ్రీహి పాణినీయసమ్మతముకాదని నేను వ్రాయుటలో (చిం. వి. ప. ౧౧౫౫. పు. ౮౧. విప). నేమి విరోధ మున్నదో తెలియకున్నది.

ఇట్లగుటచేత నీక్రిందిరీతిని వ్రాసిన శ్రీసుబ్రహ్మణ్యశాస్త్రులుగారివాక్యములు సరికావని గ్రహింపవలెను. "శ్రీశాస్త్రిగారియాశయ మేమో నాకుఁ దెలియదు. పాణినీయానుశాసకులగు ముగ్గురు మహర్షులును నేకకంఠముగా వ్యధికరణబహువ్రీహి పాణినీయసమ్మతమని చెప్పియున్నారు." (పాణినీయము - కావ్యవాజ్మయము. 32 పుట) మహాభాష్యకర్త సామానాధికరణ్యమును జూపుచు వివరించిన "సప్తమ్యుపమాన పూర్వపద సోత్తరపదలోపశ్చ" "సప్తమ్యన్తం ఉపమానంచ యస్యతస్య పదాన్తరేణ సమాసః ఉత్తరపదలోపశ్చ భవతీత్యర్థః. కణ్ఠేస్థః కాలో యస్యసః కణ్ఠేకాలః....."(మహాభాష్యము. ౩ అ. ౩ పా ౩ ఆహ్ని. ౮౫౦ పుట. ప్రదీపోద్యోతసహితమహాభాష్యపుస్తకము.) అనుభాష్యపంక్తులను గొంత మార్చి స్వవాదానుకూలము లనుకొనుచు సుబ్రహ్మణ్యశాస్త్రులుగా రుదాహరించుట వింతగ నున్నది. వీరి మతికొన్ని యపసిద్ధాంతములు:—

"త్రిలోకీ - త్రిలోకాః - త్రిభువనమ్ - త్రిభువనీ - త్రిభువనాని" ఇవెల్ల మహాకవిప్రయుక్తములగునపుడు పాణినీయసూత్రములతో సమర్థించుటకయి యిట్టివెల్ల సంజ్ఞావాచకములని బ్రహ్మశ్రీ. సుబ్రహ్మణ్యశాస్త్రిగారు స్థారాళముగా వచించిరి. (పాణినీయము - కావ్యవాజ్మయము ౭౦ పు.) "త్రిలోకశబ్దస్య అసంజ్ఞాత్వాత్" (బాలమ. వ్యా. సి. కౌ. ౭౨౭ సూ.) అని వాసుదేవదీక్షితులవారు చెప్పిరి. (చూ-విస్తర II ౩౬౮ V విష.) సామాన్యధర్మప్రయోగమునందును సుపమిత సమాసములు మహాకవిప్రయుక్తము లుండుటయు, నపాణినీయములగు కుంభస్తన ములు మున్నగు సుపమానపూర్వపదకర్మధారయములు మహాకవిప్రయుక్తము లగుటయు నీవఱకుఁ బ్రదర్శింపఁబడెను. (౩౬౮ IV విష. విస్తర II, III). శ్రీసుబ్రహ్మణ్యశాస్త్రిగారు స్వవాదానుకూల్యమునకయి వింతవింతలు వ్రాసిరి: కావ్యకర్తలు ప్రమాదపడినపుడు శాస్త్రకర్తలు గౌరవార్థమై వానిని ఛాందసములు సార్షములు నని చెప్పుదురఁట! మహాకవిప్రయోగములను ప్రయోగశరణులగు వైయాకరణులు దప్పులనిచెప్పుట యెట్లు పొసఁగును? (పాణి. కావ్య. ౬౮-౯౦-౯౧ పు.)

పాణినీయమునకు మంచివ్యాఖ్యలు పుట్టనికాలపుఁబ్రాచీనమహాకవులు సాధువులనుకొని కొన్నియపప్రయోగములను జేసిరఁట!(పాణి.కావ్య.౪౬-౫౭పుట.)సూత్రములను గల్పించి పిత్తులగు ప్రత్యయములను విధించి గాత్రనేత్రాదిశబ్దములను సాధించికొన్నచో జీప్ప్రత్యయము సుప్రాపమగునఁట! (పాణి. కావ్య. ౫౦-౫౧ పుటలు.) ఒకొక్కవ్యాఖ్యాత యొకొక్కరీతి సూత్రములను సమన్వయించునపుడందు దేనిచేతఁ బ్రయోగము సరిపడినను సరిపడిన దనుకొననగునఁట! అందేదియు శాస్త్రవిరుద్ధ మనరాదఁట! దేనిచేఁ గుదిరినప్రయోగమును దానిచే సాధించుకొనవలసినదే. (పాణి. కావ్య. ౪౭ పుట.) పాణిని సంయోగోపధములకు జీప్ప్రత్యయము రాదని చెప్పి యైదిటికిసూత్రము వచ్చు ననెను. (ఋష్మ. జబ్ఝ. దన్త. కర్ణ. శ్వఫ్ఘ). కాత్యాయనుఁడు పుచ్ఛశబ్దమునకును వచ్చు ననెను. ఇంకను "అజ్ఘ - ఆన్త్ర - నేత్ర - గాత్ర - కర్ణ" అనునవి కొఱవడినవి. పైరీతిని పాణినిచెప్పని యాఱేటిని బేరొక్కనునపుడు కాత్యచ్యుచిహ్నములనడుమ నిల్పి పుచ్ఛశబ్దమును నేను బేరొక్కనఁగా "పుచ్ఛాచ్ఛ" అనునది వార్తికమని తెలియక వ్రాసినట్లుగ నిరసించిరి. అది కాశికాకారునిసూత్రమనియె నేను దలంచియున్నచో దానిని గాశికావాక్యములఁ బేర్పక వేఱుపంక్తిలోఁ దాచ్యచ్యుచిహ్నములనడుమ నిల్పుదునా? (చిం. వి. పరి. ౧౧౧ పుట.) పాణినిసూత్రములు కానివాని నచటఁ బ్రదర్శించుటయే యచటి సాయుద్ధేశము.

"పుపుత్రీయిషతి. (ముగ్ధ. ౧౪౯ సూ.) యనుదానివంటి ప్రయోగ ములు లేవనుట యెట్లు? ఎచటఁ బ్రయోగింపఁబడెనో? చూచితిరా? సర్వవేద పారిషదం హీదం శాస్త్రమ్.....సప్తద్వీపా వసుమతీ. త్రయో లోకాః. వాఙ్మో వాక్య మితిహాసః పురాణం వైద్యకమ్ము మహాభాష్యకర్త శాస్త్రమునకు విషయ మును జూపెను. ఈనాఁడు వైదికవాఙ్మయమున బాహ్యాచారములలో నొక్కళాఖ రైనను లభింపకున్నది. లౌకికవాఙ్మయమున నైనను సప్తద్వీపా వసుమతీ యని యతఁ డుదాహరించెను. సప్తద్వీపములలోని భాషమాట యటుండ సప్తద్వీపములలోని యొక్క ద్వీపమునైనను శ్రీశాస్త్రిగారు చూడలేదు. (వీరి యీ యభిప్రాయమును బట్టి పాణినియసాధితశబ్దములను దెలిసికొనవలెనన్న దేశాంతరములను ద్వీపాంతర ములను దిరుగుటయేకాక స్వర్గమునకుఁ బోవలయునని పర్యవసిత మగుచున్నది. అట్టి పండితుఁడు దుర్లభుఁడుగదా.) తుద కిప్పటికి సంస్కృతమునకుఁ బేరువడియున్న నేపాళకాశ్మీరాదిదేశములనైన వీరు చూచియుండరే. ఏయే దేశమున నెట్టిశబ్దము లెట్టివ్యవహారమునఁ గలవో? ఎంత వాఙ్మయ మెక్కడ నెక్కడ దిగఁబడియున్నదో? శిథిలమైపోయిన వాఙ్మయ మెంతకలదో వీరి కెట్లు తెలియును?....." (పాణి. కావ్య. ౧౩౦ పు.) అని వ్రాసిరి. ఇంకఁ బాణినీయసాధితరూపములకుఁ బెక్కిటికిఁ బ్రయోగములు లేవనుట తప్పకాదా? ఇంక "మేకాధీశా శబ్దార్థశతకోటి"లోని ప్రయోగములవిషయమున సయుక్తమప్రయుక్తా శ్శంకాంకూరమునకైనఁ బ్రసక్తి యుండఁబోదు. దానిరీతి దిఙ్మాత్రముగఁ జూపెదను. "ధీశాః = అనుభవబుద్ధిమన్తః - వ్యా. లోమాదిత్వాత్ 'శ' ప్రత్యయః" (3 పుట.) "మూ. మేకాధీశా మేకాధీశా - పదచ్ఛేదము:—మేకా ధీశాః, మేకాధీశ—ఆ. (మేకా ధిశేత్యస్య తన్త్రేణ ఆవృత్తిః). వ్యా. హే మేకాధిశ = మేకావంశాధినాథ, ఆ = ఆనన్దః - ధీశాః = ధీశా ఇతి విభక్తిః, మేకా = పఞ్చమీవిభక్తిః, అనుపదం వ్యాఖ్యాత మేతత్:—మఞ్చ+ ఆఞ్చ+ఈఞ్చ = మయఃమడాగమ డట్ ప్రత్యయ జీప్ప్రత్యయాః; తే, ఏ = ఆఙ్గణే, యస్యాస్నా = మేకా = మడాగమ డట్ ప్రత్యయ జీప్ప్రత్యయ పురస్సరా, మ+సు, అ+సు, ఈ+సు, ఇత్యలౌకికే విగ్రహే సుపోలుకి, మే ఇతి జాతే తతః, మే+జస్, అ+జీ ఇతిస్థితే సుపోలుకి పూర్వరూపే శేషా ద్విభాషేతి కప్ - టాపి సుప్రత్యయే లుకి చ - మేకా ఇతి రూపనిష్పత్తిః - యద్యప్యత్ర మడాగమ డట్ ప్రత్యయ జీప్రత్యయ పురస్సరత్వం పఞ్చమీవిభక్తే నాస్తి. పరం తు పఞ్చమీ విభక్తిప్రతి పాదకపఞ్చమీపదే వర్తతే. తథాపి ద్విరేఫో భ్రమర ఇతివత్ లక్షితలక్షణయా పఞ్చమీపదప్రతిపాదక మేకాపదేన పఞ్చమీవిభక్తి ర్లక్ష్యతే.ఏవంచ ధీశానాం =

పదఘటికోపపదసమాసపదపరమని వారేల తలంపరైరో తెలియకున్నది. పయిరీతిని వ్యధికరణబహువ్రీహి నంగీకరించుపక్షమునం బ్రథమాంతములకే బహువ్రీహియను తనసిద్ధాంతమును పాణినీయులు నిడిచికొనవలసినదే. ఇంతమాత్రమే కాదు. వెనుక నుదాహరించినరీతినున్న "సమానాధికరణానాం బహువ్రీహిర్వక్తవ్యః కిం ప్రయోజనమ్. వ్యధికరణానాం మా భూదితి" (అ. అ. ఎ. పా. ఎ. ఆహ్ని. రశం. పుట. ప్రదీపోద్యోతసహిత మహాభాష్య పుస్తకము). అను మహాభాష్యసిద్ధాంతమును సైతము విడిచికొనవలసినదే. ఈ క్రిందిరీతిని బాలమనోరమావ్యాఖ్యాత వ్రాసెను. "తథాపి 'స్థ' పద మనాద్యత్వ కర్ణే ఇత్య స్యాధికరణత్వం. తస్యచ కాల రూపే ఉత్తరపదార్థే ఉపసంక్రమః. తదా కర్ణే ఇత్యస్య అప్రథమాన్తత్వాత్ బహువ్రీహే రప్రసక్తేః తత్ర సప్తమ్యన్తస్య పూర్వ నిపాతవిధి రభిత్తిచిత్రాయితః స్యాత్. తతశ్చ సప్తమీ గ్రహణాత్ అప్రథమాన్తేపి బహువ్రీహిః క్వచిదస్తీతి విజ్ఞాయతే ఇతి యోజ్యమ్. తేన సచ్ఛాస్త్రజన్తాహి వివేకలాభః ఇత్యాది సిద్ధమ్" (బాలమ. సి. కౌ. రాం. సూ. వ్యాఖ్య). "సచ్ఛాస్త్రజన్తాహి వివేకలాభః" అనుచో సైతము "సచ్ఛాస్త్రగతమగు జన్మముగలది," అనురీతిని సామానాధికరణ్యము సుఘటమే యగుచున్నది.

బహువ్రీహిసమాసమునందు భాషితపుంస్కములకుఁ (విశేష్యనిఘ్నశబ్దము లకు)బుంవద్భావము వచ్చును. "స్త్రియాః పుంవద్భాషితపుంస్కాదనూఙ్ సమానాధికరణే స్త్రియా మపూరణీ ప్రియాదిషు. (ఱ-3-3ర) తుల్యే ప్రవృత్తినిమిత్తే యదుక్త పుంస్కం తస్మా త్పరః ఊఙ్ోఽభావో యత్ర తథా భూతస్య స్త్రీవాచకస్య పుంవాచకస్యేవ రూపం స్యాత్ సమానాధికరణే స్త్రీలిఙ్గే ఉత్తరపదే. న తు పూరణ్యాం ప్రియాదౌ చ పరతః" (సి. కౌ. ర3ం సూ.) స్త్రీత్వమందును పుంస్త్వ మందును దుల్యప్రవృత్తినిమిత్తకమగునది (విశేష్యనిఘ్నము) భాషితపుంస్కమునఁ బడును. (చూ. కర్మధా.) ఏయర్థమునఁ బురుషుఁడు చెప్పఁబడునో యాయర్థము

పణ్డితానామ్, అః = భావః = ధీశాః = పాణ్డిత్యమ్, అకారః ప్రశ్లిష్యతే - తస్మాత్ - ధీశాఃపాణ్డిత్యా దితి తదర్థః. హాహావత్ పఞ్చమ్యన్తమిదమ్. ఏవంచ న వ్యాకరణ విరోధ ఇతి తదాశయ ఇతి సిద్ధాన్తః" (ంం-ం౩ పుటలు.) "మా. మేకాధీశా." పదచ్ఛేదః—మా+ఇ+కా+ధీశ+అ. వ్యాఖ్యాః—ఇ ఇతి సంబోధనే. ధీశ = పాణ్డిత, మా = మితిః = ఆనుమితిః, పూర్వోక్తా, మేకాః - ధీశాః. ధీశా ఇత్యనుమితిః, కా = కథమ్ - అ = అదభ్రతమ్. సాధ్యహేతోర్వైకాధ్యా దియ మనుమితిః సోపపద్యత ఇత్యాశ్చర్యమితి" (ం౩ పు.)

భాషితపుంస్కపదార్థము. భాషితపుంస్కశబ్దమునకంటె బరమగు, "ఊఙ్" ప్రత్యయము లేని స్త్రీవాచకశబ్దమునకుఁ బూరణీ ప్రియాది భిన్నమగు స్త్రీలింగశబ్దము పరమగుచుండఁగాఁ బుంలింగమునకువలె రూపము కల్గునని సూత్రార్థము. ఉదా:— "చిత్రా ఃగావో యస్యసః (చిత్రవర్ణమగు గోవులుగలవాఁడు.) = చిత్రగుఃు," ఇచటఁ జిత్రశబ్దము పుంస్త్వమందును స్త్రీత్వమందును (తుల్యప్రవృత్తినిమిత్తకము) నర్థభేదము లేక వర్తించును గాన నది భాషితపుంస్కము. (చూ. అష్టా IV విష. కర్మధా.) కాన నది పుంలింగమువంటి రూపముతో నిల్చెను. పిదప "గోస్త్రియోరుపసర్జనస్య. (౧-౨-౪౮) ఉపసర్జనం యో గో శబ్దఃు స్త్రీప్రత్యయాంతంచ తదన్తస్య ప్రాతిపదికస్య హ్రస్వఃు స్యాత్" (సి. కౌ. ఒళఒ సూ) (ఉపసర్జనత్వమున గోశబ్దమునకును స్త్రీప్రత్యయాన్తమునకును హ్రస్వమగును. (ఓకారమునకు హ్రస్వము కారమే.) అనుసూత్రముచేఁ బైస్థలమున హ్రస్వము రాఁగా "చిత్రగు" (చిత్రగో) అనురూపము సిద్ధించినది." రూపవతీ భార్యా యస్యసఃు=రూపవద్భార్యఃు" (రూపవతియగుభార్య గలవాఁడు.) ఇట్టి పుంవద్భావవిధులు పెక్కుగలవు.

సమాసాంతప్రత్యయములును గలవు:—"నదృతశ్చ. (౫-౪-౧౫౩) నద్యృత్తరపదా దృదన్తోత్తరపదాచ్చ బహువ్రీహేః కప్స్యాత్" (సి. కౌ. ౮౩౩. సూ.). నదీసంజ్ఞగల (ఈదన్తములును 'ఊ'దన్తములును నగు నిత్యస్త్రీలింగశబ్దములు నదీసంజ్ఞగలవి.) శబ్ద ముత్తరపదముగాఁ గల్గినట్టియు ఋదన్తముత్తరపదముగాఁ గల్గినట్టియు బహువ్రీహికంటెఁ బరముగా 'కప్' ప్రత్యయ మగును. "బహవఃు కర్తారఃు యస్యసఃు = బహుకర్తృకఃు (అనేకులగు కర్తలు గలది.) పూజితా గౌరీ యేన సఃు = పూజితగౌరీకఃు. (పూజింపఁబడిన గౌరిగలవాఁడు.)" "సమాసాన్తవిధిరనిత్యఃు. పూజితగౌరిఃు." (నిత్యముగా విధింపఁబడిన సమాసాన్తప్రత్యయములు సైతము కొన్నియెడల రాకుండుట గలదు.)

"శేషాద్విభాషా (౫-౪-౧౫౪). అనుక్తసమాన్తాచ్ఛేషాధికారస్థా దబహువ్రీహేఃకాద్వా స్యాత్. మహాయశస్కఃు-మహాయశాఃు....." (సి. కౌ. ౮౯౧. సూ. మఱొకసమాసాన్త ప్రత్యయము చెప్పఁబడనట్టియు శేషాధికారములోని దగునట్టియు బహువ్రీహికంటెఁ బరముగ 'కప్పు'త్యయము వైకల్పికముగ నగును. 'మహత్+యశఃు+యస్యసఃు' = అనుచో 'మహాయశస్కుండు = మహాయశుఁడు' అను ద్వివిధరూపములు గల్గును. (సమానాధికరణసమాసములలో 'మహత్' అను దాని తకారము 'ఆ'కార మగును). ఇంక సమాసాన్తములును ననేకములు గలవు.

'దశానాం సమీపే'యే సత ఉపదశాః=పదిసమీపమున నుండు సంఖ్యలు-తొమ్మిది - లేదా పదునొకండని యర్థము 'ఆసన్నవింశాః'. = వింశతికి సమీపగత ములు. 'ద్వౌ వా త్రయో వా ద్విత్రాః' = రెండుగాని మూఁడుగాని. "వార్థే బహువ్రీహిః" (బాలమ. సి. కౌ. ౮౮౬. సూ). ఇట్టివానికి బహువ్రీహిసంజ్ఞ మాత్రముగలదు కాని యివి యన్యపదార్థ ప్రధానములుగావు. 'దక్షిణస్యాశ్చ పూర్వస్యాశ్చ దిశో రన్తరాళం = దక్షిణపూర్వా.' (ఆగ్నేయదిక్కు) సర్వనామము లకు వృత్తిమాత్రమునఁ బుంవద్భావము గల్గును గాన 'దక్షిణాపూర్వా' అని కానేరదు. "కేశేషు కేశేషు గృహీత్వా ఇదం యుద్ధం ప్రవృత్తం తత్ కేశాకేశి - దణ్డైశ్చ దణ్డైశ్చ ప్రహృత్య ఇదం యుద్ధం ప్రవృత్తం తత్ దణ్డాదణ్డి," ఇట్టివి వ్యతీహారబహువ్రీహులు, "ముష్టాముష్టి ఇతి పూర్వపదాంతస్య ఆత్వ ముపాణినీయమ్" (సి. కౌ. ౮౮౬. సూ. బాలమ. వ్యా). 'ముష్టీముష్టి' అనురీతిని బూర్వస్వరకీర్ష్ణు మాత్రమె సాధువని తాత్పర్యము. కాని ముగ్ధబోధవ్యాకర్త "ముష్టాముష్టి" అను దానికిని సాధుత్వమును సూత్రించెను. "వ్యతీహారే చిః పూర్వో ర్ఘోన చ్యావా. (వృత్తి) వ్యతీహారే యో హః (బహువ్రీహిః) తస్తా చ్చిః స్యాత్. పూర్వస్య చ దీర్ఘః స్యాత్ - ఆ. వా, నత్వచి" (ముగ్ధ. 3౮౯. సూ). "యుద్ధా దన్యత్రాపి దృశ్యతే. కర్ణాకర్ణి జపన్తి మన్త్ర నిభృతమితి మహానాటకే. పరస్పర మేకజాతీయ క్రియాకరణం వ్యతీహారః" (దుర్గా. వ్యాఖ్య). క. భీరూసుర వీరులము! ష్టామముష్టి రణచ్ఛటాచ్ఛటా శబ్దంబు ! ద్దామంబై.....(ఆర. 3. ఆ. 3౯౫. ప) "పుత్త్రేణ సహావర్తత ఇతి సపుత్రః (ఇందు సహశబ్దమునకు 'స' అనునది వికల్పముగ నాదేశమగును) సహ పుత్రః. అవిద్యమానాః పుత్రో యస్య సః = అపుత్రః = అవిద్యమాన పుత్రః = (పుత్రులులేనివాఁడు) ప్రపతితం పర్ణం యస్తాత్ సః = ప్రపర్ణః = ప్రపతితపర్ణః" (రాలిన యాకు గలచెట్టు) అనురీతి వివిధబహువ్రీహులును గలవు. విస్తరభీతిని వాని లక్షణములను వివరింపలేదు.

కల్పతరువు. ౮౬౮ VII విభ:—ద్వన్ద్వసమాసము:—"చార్థే ద్వన్ద్వ్వ:. (అ. ౩. ౫౯.)" (సి. కౌ. ౯౦౧. సూ). చార్థమందు వర్తించు సుబన్తములకు వైకల్పిక ముగా సమాసము కల్గును. అది ద్వంద్వసంజ్ఞ గలదగును. ఫముచ్చ యాన్వాచ యేత రేతరయోగ సమాహారములు చార్థములు. పరస్పరనిరపేక్షములగు సనేకపదముల కొక క్రియయందు వేర్వేఱుగ నన్వయము సముచ్చయము. ఉదా:—'ఈశ్వరం గురుంచ భజస్వ' అనుచో, 'ఈశ్వరుని, భజింపుము - గురునిసైతము భజింపుము' అని యర్థము. భజనక్రియయందు సహాన్వయము లేదు' ఈశ్వరం గురుం' అనువానికిఁ

బరస్పరాపేక్ష లేదు. భవనక్రియతోఁ గర్మముగా 'ఈశ్వరమ్' అనునది యన్వయించిన పిదపఁ గ్రియయొక్క యావృత్తిచే 'గురుమ్' అనునదియు నన్వయించును. కావు నసే సముచ్చయమం దేక 'చ' శబ్ద ప్రయోగము మాత్ర ముండును. రెండువస్తువు లలో నొకటి ప్రధానమై మఱొకటి యప్రధాన మగునపు డాచశబ్దార్థ మన్వా చయ మనఁబడును. (భోజ నట - గాం చానయ) భిక్ష కేగుము - గోవును సైతము దెమ్ము. ఇచట భిక్ష కేగు మనునదియే ప్రధానము. అ ట్లేఁగినపుడు మార్గమున లభించెనేని గోవును సైతము దెమ్మని తాత్పర్యము. ఈసముచ్చ యాన్వాచయములు రెండిటియందును నేకార్థీభావలక్షణరూపసామర్థ్యము లేమింజేసి సమాసము కానేరదు.

పరస్పరాపేక్షగల యనేకపదార్థముల కొకక్రియయం దన్వయ ముండు నప్పుడు చార్థ మితరేతరయోగము. పరస్పరసాహిత్యసూచనమునకై యిందు'చ'శబ్ద ద్వయప్రయోగ ముండును. "ఇతరేతరయోగంలక్షయతి మిళితానామితి పరస్పరా పేక్షితానాం సముదితానా మేకస్మిన్ క్రియాపదేఽన్వయో యత్ర, తత్రేతరేతర యోగః. పరస్పరసాహచర్యం చార్థః ప్రత్యేతవ్య ఇత్యర్థః. యథా ధవశ్చ ఖదిరశ్చ ధవఖదిరావితి అత్ర పరస్పరసాహిత్యసూచనాయ చకారద్వయప్రయోగః" (బాలమ. వ్యాఖ్య. సి. కౌ. ౯౦౧ సూ.) కొన్నియెడల ద్వంద్వసమాసాంతపదార్థ ముల సాహిత్యము శాబ్దబోధమునందుమాత్ర మె వర్తిల్లును. క్రియానివృత్తియం దద్దానికిఁ బ్రసక్తి లేకపోవచ్చును. "మాతాపిత్రోర్మృతేఽహనీతిచ ద్వంద్వే సాహిత్యం న తు క్రియానివృత్తౌ" (నృద్ధిసూత్ర ప్రదీపోద్యోతము.) ఇందు మాతాపితృ మరణముల కేక కాలికత్వము వక్తృతాత్పర్యసిద్ధము కాదుగదా. శాబ్దబోధముందును సాహిత్యము కొన్నికవిప్రయోగములందుఁ బాటింపఁబడలేదు. 'రామలక్ష్మణులు రావణేంద్రజిత్తులను వధించిరి.' అనువ్యవహారమున రావణేంద్రజిత్తుల హాననమున రామలక్ష్మణు లిద్దఱకు సహవ్యాపారము భాసిల్లుటచే రాముఁడు రావణుని లక్ష్మణుఁ డింద్రజిత్తును వధించిరను ప్రత్యేకార్థము లభింపనేరదు. భావ్యసమ్మతము కాకున్నను ప్రయోగానురోధమున యథాసంఖ్యాన్వయమును వీఱుగ వ్యాఖ్యానించుకొనవల సినదె యని యొయ్యుంగునది. ఇతరేతరద్వంద్వము బహుపదఘటితమును గావచ్చును. ఉదా:—'రాముఁడును+లక్ష్మణుఁడును+భరతుఁడును+శత్రుఘ్నుఁడును=రామలక్ష్మణ భరత శత్రుఘ్నులు.' ఇందు 'చ' శబ్దార్థము సమాసశక్తిచే బోధ్యమగునుగాన విగ్రహ వాక్యములోని చశబ్దములు సమాసమున లోపించును. సమాసఘటితపదార్థ ముల సంఖ్యనుబట్టి యిందు వచన మేర్పడును. సమాసచరమావయవశబ్దమఁటియొక్క

లింగము నిల్చును. "సీతాచ+రామశ్చ = సీతారామౌ" = సీతయు రాముఁడును = సీతారాములు, ద్వంద్వాంతమున నిల్చుశబ్దము ద్వంద్వఘటితపదము లన్నిటితోను బ్రత్యేకముగ సంబంధించును. ఉదా:—కృష్ణార్జున ప్రభావము వర్ణనాతీతము = కృష్ణప్రభావము నర్జునప్రభావమును వర్ణనాతీతములు. ద్వంద్వఘటితపదముల పౌర్వాపర్యము విషయమున వైయాకరణులు పెక్కునియమములను వచించిరి. కాని యవెల్లఁ బ్రాయికములు. అట్టినియమములకు విలక్షణములగు ప్రయోగములును గలవు. అట్లయినను వానిలోఁ గొన్ని యిటఁ బ్రదర్శింపఁబడుచున్నవి. "ద్వంద్వే ఘి (౨-౨-3౨) ద్వన్ద్వే ఘి సంజ్ఞం పూర్వం స్యాత్ - హరిశ్చ+హరశ్చ = హరిహరౌ" (సి. కౌ. ౯౦3 సూ.) నదీసంజ్ఞికములు కాని (స్త్రీప్రత్యయాంతములు కాని) యిసుదన్తములు ఘిసంజ్ఞకల వగును. సఖిశబ్దమునకు ఘిసంజ్ఞ లేదు. రవి - హరి - గురు-విష్ణు - మొ. "అనేకప్రాప్తౌ వేకత్ర నియమోఽనియమ శ్చేనే (వార్తి. ౧౪౧౦) హరిగురుహరాణాం - హరిహరగురవః" - పెక్కుఘిసంజ్ఞికము లున్నపు డొక్క-చోటనే యీనియమము చెల్లునని వార్తికార్థము. (సి. కౌ. ౯౦3 సూ.)

"అజాద్యదన్తమ్ (౨-౨-33) ఇదం ద్వన్ద్వే పూర్వం స్యాత్. ఈశకృష్ణౌ, బహ్వ్యనియమః. అశ్వగర్దభేన్ద్రాగ్నీ=ఇన్ద్రాగ్నీశ్వరథాః". "ఘ్వన్తాదజాద్యదన్తం విప్రతిషేధేన (వార్తి. ౧౪౨౬) ఇన్ద్రాగ్నీ" (సి. కౌ. ౯౦౪) అచ్చు పదాదియందును 'అ'కారము పదాంతమందును గలది యజాద్యదన్త మనిపించుకొనును. అట్టిది ద్వంద్వమునఁ బూర్వపద మగును. ఘ్వన్తకుకన్నను నజాదన్తము పూర్వపద మగును. ఈశకృష్ణులు ఇంద్రాగ్నులు. "అల్పాచ్తరం పూర్వమ్. (౨-౨-3౪) (అల్పసంఖ్యాకస్వరములు గలది మొదట నిల్చును. శివకేశవులు.) శివకేశవౌ..... లఘ్వక్షరం పూర్వమ్ (వార్తి. ౧౪౧3) కుశకాశమ్ - అభ్యర్హితంచ. (వార్తి. ౧౪౧౭) తాపసగర్హితే (పూజార్హము = శ్రేష్ఠము = అభ్యర్హితము - కృష్ణార్జునులు) - (మాతాపితలు (గర్భధారణపోషాభ్యాం । పితుర్మాతాగరీయసీ)" (సి.కౌ ౯౦౫ సూ.) "మాతాపితరా పితృమాతృగతా ప్రాయేణ ద్వన్ద్వే స్త్రీలిఙ్గసైవ పూర్వస్థితి రితి సూత్రమ్. తేన.....పథూవరౌ ఇత్యాది. క్వచిన్న..... తేన "సోదర్య ద్వన్దసధూ సమూఢకుః.....ఇతిరధూ" (ముగ్ధ. 3౨౧ సూ. దుర్గా. వ్యాఖ్య.)

కల్పతరు. ౨౬౨ VIII సమా హారద్వంద్వము:—సమూహార మనఁగా సమూహము. ద్వంద్వఘటితపదార్థముల సమూహము సమూహి ద్వారమునఁ గ్రియతో నన్వయించును. ప్రధానమగు సముదాయ మొక్కటే సమాసబోధ్య మగుటచే నిది

యేకవచనాంతమె యగును."స నపుంసకమ్. (అ-ర-ం,౭) సమాహారే ద్విగు ర్ద్వన్ద్వశ్చ నపుంసకం స్యాత్ - పరవల్లి జ్ఞాపవాదః." (సి. కౌ. ఎ౩ం సూ.) పయిసూత్రము చొప్పున సమాహారద్వంద్వ మేకవచనాంతము నపుంసకలింగము నగును. "ద్వన్ద్వశ్చ ప్రాణితూర్య సేనాఙ్గానామ్ (అ-ర-౩) ఏషాం ద్వన్ద్వ ఏకవత్ స్యాత్. పాణి పాగమ్." "(పాణ్యోశ్చ పాదయోశ్చ సమాహారః" అని విగ్రహము. ఇది ప్రాణ్యంగ సమాహారణము) 'మార్దఙ్గికపాణవికమ్' (ఇది తూర్యాఙ్గ సమాహారణము. 'మార్దఙ్గికపాణవికయో స్సమాహారః' అని విగ్రహము. మృదంగవాదక పణవ వాదకుల సమాహారమని యర్థము) 'రథికాశ్వారోహమ్' (ఇది సేనాంగ సమాహారణము. 'రథికానాం అశ్వారోహాణాం సమాహారః' అని విగ్రహము. రథికులయు అశ్వారోహులయు సమాహారమని యర్థము.) (సి. కౌ. ౯౦౬ సూ.) ఇట్లు ప్రాణ్యంగ తూర్యాంగ సేనాంగముల కేకవద్భావ మనంగా సమాహారద్వంద్వము నెన్నగలను. బహుపదసమాహారమును నుండును. రథగజతురగపాదాతము. "సమాహార మేకరూమే కాన నచట నేకవద్భావము సిద్ధముగుచుండ సమాహార ద్వన్ద్వవిషయకమగునీ ప్రకరణము నియమార్థ మగును. ప్రాణ్యంగాదులకు సమా హారమందే సమాస మగునుగాని యితరేతరయోగమున లేదని నియమస్వరూపము" (కౌము శర. ౩ర౩ పుట.) "విభాషా వృక్ష మృగ తృణ ధాన్య వ్యఞ్జనపశు శకు న్యశ్వ బడబ పూర్వాపరాధరోత్తరాణామ్. (అ-ర-ం౩) వృక్షాదీనాం సప్తానాం ద్వన్ద్వ, ఆశ్వబడబేతరాది ద్వన్ద్వ స్త్రయంచ ప్రాగ్వద్వా (ప్రాగ్వత్ = సమాహారద్వన్ద్వ ఏకవత్ స్యాత్) .....ప్లక్షన్యగ్రోధమ్, ప్లక్షన్యగ్రోధాః, (ప్లక్షశ్చ న్యగ్రోధాశ్చ అని విగ్రహము) (వృక్ష). రురువృషమమ్ రురువృషతాః (మృగ). సుశకాశకమ్- సుశకాశకాః (శకు). వ్రీహియవమ్ - వ్రీహియవాః (ధాన్య). దధిఘృతమ్ - దధిఘృతే (వ్యఞ్జన). గోమహిషమ్ - గోమహిషాః (పశు). శుకబకమ్ - శుకబకాః (శకుని)..." (సి. కౌ. ౯౦౬ సూ.) ఇట్టి యేకవద్భావవిధులు చెప్పుకొనవలయు.

సమాసాన్తవిధులు-సమాసాశ్రయవిధులును నీద్వంద్వమందుఁ జెప్పుకొనవలయు. "ఆనఙ్ ఋతో ద్వన్ద్వే (౬ - 3 - ౨౫), విద్యాయోని సంబన్ధవాచినాం ఋదన్తానాం ద్వన్ద్వే ఆనఙ్ స్యాత్ ఉత్తరపదే.....మాతాపితరౌ పితాపుత్రౌ. హోతృపోతృ నేష్టృపోతృనక్తారః - హోతాపోతానేష్టాపోదాతారః" (పుత్రేన్యతరస్యామ్ను సూత్రము నుండి మండూకప్లుతిచే పుత్రశబ్ద మనువర్తించును) (సి. కౌ. ౯౩౧. సూ.). విద్యా సంబంధవాచకములు యోనిసంబంధవాచకములు నయిన ఋదంతశబ్దములకు ద్వం ద్వము దట్టిసంబంధమేగల ఋదంతముగాని పుత్రశబ్దముగాని యుత్తరపద మగు

నపుడు 'ఆఙా'దేశ మగును. "మాతాచ పితాచ = మాతాపితరౌ" అనుచో, బుత్త్వోత్పాదనమందు వారికి యోనిసంబన్ధము గలదు. 'ఆనఙ్' అనునది బుత్త్వ స్థానమున నాదేశమయ్యెను. ఙకార మిద్వర్ణము - అకార ముచ్చారణార్థము - ఆకారము సమాసమున లోపించును. 'పితాచ పుత్రశ్చ = పితాపుత్రౌ' అనుచో వారికి జన్యజనకభావరూపము యోనిసంబన్ధము గలదు గాన నానఙ్గు వచ్చినది. "హోతాచ+పోతాచ+నేష్టాచ+ఉద్గాతాచ = హోతృపోతృనేష్టోద్గాతారః" అనుచో వారికి కేవలజ్ఞానమందు విద్యాబ్వారమున బుత్త్విగ్రూపసంబన్ధము గలదు గాన 'ఆనఙ్' వచ్చినది. హోత = హోమముచేయువాడు - పోత = బుత్త్విజులలో నొకడు - నేష్ట = బుత్త్విజులలో నొకడు - ఉద్గాత = బుత్త్విజులలో సామవేదపఠనము నడపువాడు. వీనిలో నుత్తరపదపఠకత్వము నేష్ట శబ్దమునకే గలదు గాన దానికి మాత్ర మీ 'ఆనఙ్' వచ్చినది. "హోతాచ+పోతాచ = హోతాపోతారౌ, నేష్టాచ+ఉద్గాతాచ = నేష్టోద్గాతారౌ, హోతాపోతారౌచ + నేష్టోద్గాతారౌచ" అనుద్వన్ద్వ ద్వయగర్భముగు ద్వన్ద్వసమాసమున నన్నిటికిని నుత్తరపదపఠకత్వము సంభవించునుగాన మూడుచోటులందును 'ఆనఙ్' రాగా 'హోతాపోతానేష్టోద్గాతారః' అనురూపము సిద్ధించును.

"దేవతాద్వన్ద్వేచ (ఈ - 3 - 33) (సి. కౌ. 623). విద్యాయోనిసంబన్ధములు బుదంతత్వము లేమింజేసి యీసూత్ర మారంభింపఁబడెను. వేదమందుఁగాని లోకమందుఁగాని సుప్రసిద్ధముగు సంబన్ధముగల దేవతావాచకద్వన్ద్వమందు నట్టి దేవతావాచియగు నుత్తరపదము పరమగుచుండఁగా 'ఆనఙ్' వచ్చును. ఉదా: — 'మిత్రశ్చ+వరుణశ్చ = మిత్రావరుణౌ' 'సూర్యశ్చ+చన్ద్రమాశ్చ = సూర్యాచన్ద్రమసౌ' మొ. "మాతరపితరావుదీచామ్. (ఈ - 3 - 34). మాతరపితరౌ" (సి. కౌ. 624). "మాతాచ+పితాచ" అనుద్వన్ద్వసమాసమున 'మాతరపితరౌ' అనియు రూపము గలదని తాత్పర్యము. ఆనఙ్గువచ్చుటచే 'మాతాపితరౌ' అనురూపమును సిద్ధించుచున్నది.

"ద్వన్ద్వా చ్చుదషహాన్తా త్సమాహారే (ఈ - ర - 106). (సి. కౌ. 630.) చవర్గాంతములకన్నను దకార షకార హకారాంతములకిన్నను సమాహారద్వన్ద్వమున 'టచ్' ప్రత్యయ మగును. "వాక్చ+త్వక్చ తయోస్సమాహారః = వక్త్వచమ్. త్వక్చ+స్రక్చ - తయోస్సమాహారః = త్వక్స్రజము. శమీదృషదమ్ - ఛత్రోపానహమ్" మొ. ఇట్టివి పెక్కుగలవు. అహోరాత్రము వాజ్జన సము - మొదలగునవి పెక్కుసమాసాంత ప్రత్యయాన్తములు గలవు - విస్తరిభీతి నుదాహరింపలేదు.

కల్పతరువు. తద్ధి IX విష:—ఏకశేషవృత్తి:—ఏకశేషవృత్తి ద్వంద్వాపవాదము. ఏకశేషమునకు ద్వంద్వసంజ్ఞయు సమూహసంజ్ఞయు లేవు. 'రామశ్చ+రామశ్చ' అనుచో 'రామరామా' అని కానేరదు. ఇంక 'రామా' అనియే రూపసిద్ధి కల్గును. అట్టి యేకశేషస్థలములు పరిహరింపఁబడుచున్నవి. "సరూపాణా మేకశేష ఏకవిభక్తౌ (ప. ఆ-౬౭) ఏకవిభక్తౌ పరే నిసరూపాణ్యేవ దృష్టాని తేషా మేక ఏవ శిష్యతే.....రామా (రామశ్చ+రామశ్చ). (సి. కౌ. ౧౭౨ సూ.)" ఎల్ల విభక్తులందును సమానరూపమే కలశబ్దములలో నొకశబ్దమే మిగులును. "రామశ్చ+రామశ్చ=రామా" (రామఁడును+రామఁడును=రాములు) అని రూప మేర్పడును. కొన్నివిభక్తులందు రూపభేదము లేకున్నను నెందేని భేదమున్నచో నేకశేషము కానేరదు - "మాతాచ + (పరిచ్ఛేత్త) (పాలుచువాఁడ) మాతాచ (ఎల్లి) మాతృమాతరౌ" అని ద్వంద్వమే యగును. "మాతా - మాతరౌ - మాతరః" అని జననీవాచకత్వమందును 'మాతా - మాతారౌ - మాతారః' అని పరిచ్ఛేత్తృవాచకత్వమందును బ్రథమావిభక్తియందు రూపభేదము వీకిఁ గన్పట్టుచున్నదిగదా. "మాతృశబ్దస్తావజ్జననీవాచీ. పరిచ్ఛేత్తృవాచీచ, తత్ర మాతృభ్యా మితిభ్యామాదౌ క్వచిత్సారూప్యే సత్యపి, ఔజసాదిషు మాతరౌ - మాతారావితి వైరూప్యదర్శనాత్ నైకశేషః" (బాలమ. వ్యా. సి. కౌ. ౧౭౨. సూ.) "పుమాన్ స్త్రియాం (౧ - ౩ - ౬౭). స్త్రియా సహోక్తౌ పుమాన్ శిష్యతే, తల్లక్షణ మేవ విశేషశ్చేత్ - హంసీచ హంసశ్చ = హంసౌ" (సి. కౌ. ౯33 సూ.) స్త్రీవాచకముతోడి సహోక్తియందుఁ బుంవాచకము శేషించును. ఆరెండిటికిని బుంస్త్వస్త్రీత్వ భేదముమాత్ర మేయున్నపుడె యట్లు సంభవించును. "హంసశ్చ వరటాచ - హంసవరటే" అనుచో నేకశేషము కానేరదు. వరట యనఁగా హంసి యనఁగా నాఁడుహంసము. "పితామాత్రా. (౧ - ౩ - ౭౦). మాత్రా సహోక్తౌ పితా వా శిష్యతే - మాతాచ పితాచ = పితరౌ - మాతాపితరౌ" (సి. కౌ. ౯3౬). మాతృశబ్దముతోడి సహోక్తియందు పితృశబ్దము వైకల్పికముగా శేషించును. "పితరౌ = మాతాపితరౌ = మాతరపితరౌ" = తల్లిదండ్రులు. ఇచటి లింగవిశేషములనుగూర్చి తద్ధి విష. విస్తర II చూడవలెను. "గ్రామ్యపశుసంఘే వ్యతరుణేషు స్త్రీ (౧ - ౩ - ౭3) ఏషు సహ వివక్షాయాం స్త్రీ శిష్యతే. పుమాన్ స్త్రియే త్య స్యాపవాదః. గావ ఇమాః" (సి. కౌ. ౯3౯. సూ.) అనేకశేషములగు గ్రామ్యపశువుల సంఘములలో (లేతవి కానపుడు) పుంల్లింగములతోడి సహోక్తియందు స్త్రీలింగము శేషించును. "గావశ్చ (ఎద్దులును) గావశ్చ (ఆవులును) గవః" అని యగును. అట్టి 'గావః' అనునది

స్త్రీలింగమును విశదీకరించుటకు 'ఇమాః' అనునది నిల్పఁబడెను. అశ్వము లేకశఫ ములు (ఒకడెక్కఁగలవి) గాన నవి గ్రామ్యపశుసంఘములైనను నీవిధి వర్తింపదు. "అశ్వాశ్చ + (మగగుఱ్ఱములు) అశ్వాశ్చ = (ఆడుగుఱ్ఱములు) అశ్వా ఇమే" అని యగును. పుంలింగము శేషించెనని తెల్పుటకై 'ఇమే' అగునది నిల్పఁబడెను. "నపుంసక మనపుంసకే నైకవ చ్చాన్యతరస్యామ్. (1 - 3 - 72)" (సి. కౌ. 833 సూ) నపుంసకమునకు నపుంసకేతరములతోడి సమానవిశేషణము నపుంసకమే శేషించును. ఇట్టి నపుంసకశిష్టత నిత్యమై యగును. ఆ శేషించినది యేకవచనాంతము వైకల్పికముగ నగును. వానికి లింగకృతమగు భేదముసూత్రము గల్గునపుడెయావిధి వర్తిల్లును "శుక్లశ్చ + (పటము) శుక్లాచ+(పటి) శుక్లంచ = (పటమ్) శుక్లమ్—శుక్లాని" అని రెండువిధములుగాను శేషించును.

కల్పతరు. తృతీ X విభ:—అలుక్సమాసములు కొన్నియెడల సమాస విభక్తికి "సుపోధాతు....."అను (తృతీ I విభ.) సూత్రముచొప్పున లోపము కల్గకుండుటయుఁ గలదు. అలుక్సమాసవిధాయకసూత్రములు సుపోధాత్వితాద్యాది కపవాదములు. అట్టివి "అలుక్సమాసములు" అనఁబడును. అట్టివి తెల్పున "సీ. వనజేక్షణాభ నోధన పళ్యతో హారుండు" అనురీతిని బ్రయోగింపఁబడుచుండును.

"పుంసానుజో జనుషాన్ధ ఇతిచ (వార్తి. 3తృతీ.) యస్యాగ్రజః పుమాన్ సపుంసానుజః (పురుషునిచేత ననుజుఁడు = పురుషుఁడగ్రజుఁడు గాఁగలవాఁడు) జనుషాన్ధో = జాత్యన్ధః" (జనుషా = జన్మముచేతనే, అన్ధః = అంధుఁడు) (సి. కౌ. 866 సూ.) "వైయాకరణాఖ్యాయాం చతుర్థ్యాః (ఓ-3-2) ఆత్మనః, ఇత్యేవ ఆత్మనే పదమ్" (సి. కౌ. 868 సూ) "పరస్యచ (ఓ-3-7) పరస్మైపదమ్....." (సి. కౌ. 864.) "వాగ్దిక్ పళ్యదణ్డ్యః యుక్తిదండహారేషు. (వార్తి. 3తృతీ 2) షష్ట్యాలుక్. వాచోయుక్తిః (యుక్తియుక్తముగుమాట), దిశోదణ్డాః (దిక్కులయొక్క దండము=దిక్కునందలి దణ్డము) పళ్యతోహారః" (పళ్యన్త మనాదృత్య హరతీత్యర్థః) = (చూచుచున్నవానిని వంచింది దొంగిలించువాఁడు) (సి. కౌ. 828 సూ.) "ఋతో విద్యాయోని సంబన్ధేభ్యః (ఓ-3-34)" (సి. కౌ. 870 సూ.) ఋదన్తములగు విద్యాయోనిసంబంధవాచకములకంటెఁ బరముగనున్న షష్ఠి విద్యాయోని సంబంధవాచకములు పరమగునపుడు లోపింపదు. "పితు రన్తేవాసీ (తండ్రికిశిష్యుఁడు). పితుః పుత్రః" (తండ్రికిఁగుమారుఁడు). అన్యతరపరత్వి మంగీకృత మగుటచేత "హోతుః పుత్రః" (హోతయొక్క పుత్రుఁడు) అనియు నలుక్సమాసము సాధు

వగును. "భ్రాతృజాయా" మ్మను మేఘసందేశ ప్రయోగము 'పితామహాః పితృపితా' అనునమరో క్తియు వీని కన్యథాత్వమును జూపుచున్నవి. పితుఃస్వస (మేనత్త)మాతుఃస్వస(పినతల్లి) 'పితృష్వస-మాతృష్వస' అనుపాణినీకరూపములును వైయాకరణసమ్మతములు. "ఇవేన సమాసోవిధక్ర్యలోపశ్చ (వార్తి.౧౩౭౬ ౧౩౮౧) జీమూతస్యేవ" (మేఘమునకువలె) (సి. కౌ. ౬౫౦ సూ.) ఈసూత్రసమము వైకల్పికమనుట భావ్యసమ్మతము కావునసే 'ఉద్బాహురివ వామనః' (రఘు. ౧ సర్గ)అను కాళిదాస వ్యస్తప్రయోగము సాధువగుచున్నది. దేవానాం ప్రియుఁడు = మూర్ఖుఁడు (బొద్దులబిరుదము.) దాస్యాః పుత్త్రుఁడు = నింద్యుఁడు మొదలగుననియును వైయాకరణసమ్మతములు. "అమూర్ధమస్తకాత్ స్వాఙ్గాదకామే (౬-3-౧౨) కర్ణేకాలః" (కంఠమున నల్పుగల వాఁడు = శివుఁడు) (సి. కౌ. ౯౭౦ సూ) (విస్తర II. తెఱ VI-విష.) మూర్ధమస్తకశబ్దభిన్నములయిన స్వాంగవాచకములకంటెఁ బరమగు సప్తమికిఁ గామశబ్దేతరము పరమగుచుండఁగా సంజ్ఞయందు లోపము గల్గదని సూత్రార్థము. కంఠేకాలుఁడు. మొ. "హలదన్తా త్సప్తమ్యా స్సంజ్ఞాయామ్. (౬-3-౯) ..... యుధిష్ఠిరః (యుధి+స్థిరః = యుద్ధమందు స్థిరుఁడు) హలన్తమునకంటెను 'అ'దన్తము కంటెను బరమగు సప్తమికి సంజ్ఞయందు లోపము కల్గదని యర్థము. దివిజులు - సరసిజము మున్నగు పెక్కులగు సలుక్కు లింకను గలవు. విస్తరభీతిని జూపలేదు.

కల్పతరు. తెఱ XI విష:—సర్వసమాసాంతప్రకరణము:—ఆయాప్రకరణములం దాయాసమాసములందు వచ్చు సమాసాన్తప్రత్యయము లీవఱకుఁ జూపఁబడెను. ఇందు సర్వసమాసముల తుదిని వచ్చు ప్రత్యయములు మిశ్రముగఁ జెప్పఁబడుచున్నవి. "బుక్ పూరబ్ధూః పథా మానక్షే (౫-౪-౭౪) అ-అనక్షే ఇతి ఛేదః. బుగాదన్తస్య (బుక్ పూర్ అప్-ధూర్-ఋధిన్) సమాసస్య అప్రత్యయోఽన్తావయవః స్యాత్. అక్షేయూధూస్తదన్తస్య తు న. అర్థర్చుఃవిమలాపం సరః." (సి. కౌ. ౯౭౦ సూ.) "అర్థ+ఋచ్+అ = అర్థర్చుఃవిమల+అప్+అ = విమలాపమ్ = (నిర్మలజలముగలది సరస్సు.) విష్ణు+పుర్+అ=విష్ణుపురమ్. రాజన్+ధుర్+అ = రాజధురా (రాజ్యభారము) రమ్య+పథిన్+అ = రమ్యపథః" అని రూపము లేర్పడును. ఇట్టివి పెక్కుగలవు. "స్త్రీచ+పుమాంశ్చ = స్త్రీపుంసమ్-వాక్చ+మనశ్చ = వాఙ్మనసమ్ - పురుషస్య+ఆయుస్=పురుషాయుషమ్" మున్నగు నిపాతములు నింకనేకవిశేషములునుగలవు. విస్తరభీతి నుదాహరింపలేదు.

కల్పతరువు. తెఱ XII విష:—సమాసాశ్రయవిధులు:—సమాసపదముల నడుమ జరిగెడి పెక్కుకార్యవిశేషములు సంస్కృతవ్యాకరణమున నుపదేశింపఁబడినవి. అట్టి విట దిక్ప్రదర్శనముగఁ జూపఁబడుచున్నవి.

"ఇతో హ్రస్వోఽజో గాలవస్య (ఽ-3-ఽ౧) ఇగన్త స్యాజ్యన్తస్య హ్రస్వో వాస్యాత్ ఉత్తరపదే. గ్రామణిపుత్త్రః - గ్రామణీపుత్త్రః" (సి. కౌ. ౯౯౯ సూ.) జన్నన్తము కాని ణక్ ప్రత్యాహారాన్తముల (ఇ-ఉ-ఋు) కు త్తరపదము పరమగు చుండఁగా హ్రస్వము వైకల్పికముగ నగును. "గ్రామణి యగు పుత్త్రుఁడు లేదా గ్రామణియొక్క పుత్త్రుఁడు" అని కర్మధారయమునుగాని తత్పురుషమునుగాని గ్రహింప వలయును. గ్రామణీశబ్దములోనిది 'నీ' ధాతువుయొక్క 'ఈ'కారమే కాని జీస్తత్ప్ర యసంబంధి కాదు. "గ్రామణీఃపుత్త్రః = గ్రామణీపుత్త్రః" అని రూపము కల్గినది. "జ్ఞాపోః సంజ్ఞా ఛన్దసోర్బహులమ్ (ఽ-3-ఽ3) రేవతిపుత్త్రః - అజఖీరమ్" (సి. కౌ. ౧౦౦౧ సూ.) జన్నన్తమునకు నాబంతమునకు ను త్తరపదము పరమగుచుండఁగా సంజ్ఞావాచిత్వమునను ఛందస్సునందును హ్రస్వము కల్గును. "రేవత్యాఃపుత్త్రః = రేవతిపుత్త్రః" అనుచొప్పున సిద్ధించిన రేవతిపుత్త్రుఁడనునది యొకనిపేరు. అజాయాఃఖీరమ్ = అజఖీర మ్మనునది తై త్తిరీయమున సంజ్ఞగాఁ బ్రయోగింపఁబడెను. "జ్యోతిర్జనపదరాత్రినాభినామగోత్రరూపస్థానవర్ణవయోవచనబన్ధుషు (ఽ-3-౭౫) ఏషు ద్వాదశ సూత్తరపదేషు సమానస్య సః స్యాత్. సజ్యోతిః" (సి. కౌ. ౧౦౧3 సూ.) జ్యోతిః ప్రభృతులు పరమగునపుడు పూర్వపదమగు 'సమాన' అనుదానికి 'స' అనునది యాదేశమగును. "సమానం గోత్రం యస్య సః = సగోత్రః" = (సమాన గోత్రజాతుఁడు) "సమానం వయః యస్య సః సవయస్కః "(సమానమగువయస్సు గలవాఁడు.) అనురీతిని విగ్రహములఁ జెన్నునది. "విశ్వస్య వసురాటోః (ఽ-3-౧౭౮) విశ్వశబ్దస్య దీర్ఘోన్తాదేశః స్యాద్వసౌ రాట్ శబ్దేచ పరే విశ్వం వసు యస్య సః = విశ్వావసుః.....విశ్వారాట్" (సి. కౌ. 3౭౯ సూ.) విశ్వావసు వనువాఁ డొకగంధర్వుఁడు. విశ్వావసు వనున దొకసంవత్సరము "విశ్వారాడ్ విశ్వేషాం రాజని పరమేశ్వరేచ" (శబ్దస్తో) "మిత్రే చర్షౌ (ఽ-3-౧3౦) విశ్వామిత్రః. ఋషౌకిమ్ - విశ్వమిత్రో మానవకః" (సి. కౌ. ౧౦౯౯ సూ.) మిత్రశబ్దము పరమగు చుండఁగా ఋషి యర్థమగుచుండఁగా పూర్వపదమగు విశ్వశబ్దమునకు దీర్ఘమగునని సూత్రార్థము. "పృషోదరాదీని యథోపదిష్టమ్. (ఽ-3-౧౦౯) పృషోదరప్రకారాణి శిష్టై ర్వ్యత్థోచ్చారితాని తత్తైవ సాధూని స్యుః - పృషత్+ఉదరమ్ (పృషోదరము) తలోపఃవారివాహో వలాహకః - పూర్వపదస్యవః - ఉత్తరపదాదేశ్చ లత్వమ్..." (సి. కౌ. ౧౦3౯ సూ.) పృషోదరశబ్దమువంటివి శిష్టప్రయోగమునుబట్టి యే సాధువు లగును. "పృషతఃఉదరమ్ = పృషోదరమ్. వష్టీసమాసే సుబ్లుకి తలోపే - ఆద్గుణః ఇతిభావః." (బాలమ.) అనురీతిని వీనిరూపసాధనప్రక్రియ నూహించుకొనఁగలను.

సమాసాశ్రయవిధులు వ్యాకరణమున నసేకములు గలవు. విస్తరభీతి నుదాహరింపలేదు.

పయిరీతి సిద్ధసమాసములు సంస్కృతవ్యాకరణమున సవిస్తరముగా విశదీకరింపఁబడెను. ఎంతచెప్పినను గొంత యుండక తీరదు "కృత్తులు - తద్ధితములు - సమాసములు" అనువానిలక్షణము పూర్ణముగఁ జెప్ప శక్యముకాదు. "కృత్తద్ధిత సమాసానాం । అభిధానం నియామకమ్ । లక్షణం త్వనభిజ్ఞానాం । తదభిజ్ఞాన సూచకమ్. ఇతి ప్రాఖ్యుఃఁ." (ముగ్ధ. ౧౧౮3 సూ. వివ.)

ఆఱవ XIII వివ:—కొన్ని సిద్ధసమాసాదివిశేష ప్రయోగములు.—తే-గీ. మున్న కొనివచ్చు గణికాసమాహితోడ. (నన్ని. పు. 3 ఆ. 3౫౧.౧౦ ఆ. 3౮౫-3౮౬ పు.) ద్విపద - భక్తసమాహికి బసవయ్యకుహిమ. (బసవ. ౨ ఆ. ౬౪౭ పు.) పనిఁగొని సకలభక్తసమాహి చూడ. (౭ ఆ. ౯౪౪ బసవ.) సమాహిశబ్దము దుష్టమగు వైరిపదమువంటి యసాధారణప్రయోగముగ బసవపురాణపీఠికలో నుదాహరింపఁబడెను. (బసవ. పీ. ౯౯ పు) కాని యిది సాధువె యనందగును. "సు ష్మజాతౌ జినిస్తాచ్ఛీల్యే. (3-౨-౭౮) అజాత్మగ్రే సుపి థాతోర్ణిని స్న్యాత్ - కాచ్ఛీల్యే ద్యోత్యే, ఉష్ణభోజీ. (ఉష్ణం భోక్తుంశీల మస్య).....ఇహ వృత్తి కారేణ ఉపసర్గభిన్న వేవ సుపి జినిరితి.....తచ్చ భాష్యవిరోధా దుపేక్ష్యమ్, ప్రసిద్ధ శ్చోపసర్గే జినిఃస బభూ వోపజీవినామ్, అనుయాయివర్గః, పత త్యధోధామ విసారి. నవఇచ్ఛనీయాఃప్రభవోనుజీఁభి ర్యాదా" (సి. కౌ. కృదన్త. ౩౯౮౮ సూ) "భాష్యవిరోధాదితి - సుబ్గ్రహణ ముపసర్గగ్రహణానువృత్తి నివృత్త్యర్థమ్ - ఉపసర్గే అనుపసర్గేచ సుబన్తే ఉపపదే థాతోర్ణిని రిత్యేవ భాష్యే ఉదాహృతత్వా దితిభావఃఁ" (బాలమ.) అనురీతిని 'సమాహితుం పరస్పర మేకీభవితుం శీలమస్య = సంఘస్య సమాహీ' అనువ్యుత్పత్తిచొప్పున సమాహిశబ్దము సిద్ధించుచున్నది. ఏకీభవించు శీలముగల సంఘ మని యర్థము.

ఆ ద్విపద. మతీయును నిను బెజ్జ మహాదేవి యనఁగ (బసవ. 3 ఆ. 3౧3). ఇట్టిచోటులందలి మహాశబ్దము మహచ్ఛబ్దభవ మని (మాశబ్దమువలెనె) బసవ పురాణపీఠికలో వ్రాయఁబడెను. (బస. పీ. ౧౦౭ పు.) ఇది సరికాదు. మహాశబ్దము మహచ్ఛబ్దభవమైన స్త్రీసరుమెయ్యైనచో 'తెల్ల+వాఁడు' మున్నగురీతిని 'మహావాఁడు' మున్నగు నసిష్టరూపములు దుర్వారములు కావలసివచ్చును. కావున 'అ' కారాంత మగు మహాశబ్ద మిట్టియెడల కవ్యభిప్రేతమని యొన్ననగును. "మహా - పు. (మహ+ ఘఞర్థే క) ఉత్సవే సతకానందజనకవ్యాపారే. తేజరి - యజ్ఞే....." (శబ్దస్తో).

'శ్లో. మ్రవైా। ర్నన్ద్దస్యన్ మమహాన్దసాహి రయతే సాత్థాభిథా మస్వామ్' (వేంకట పతిరాయల శాసనము.) "మహా = తేజో యుక్తయగు దేని. లేదా ఆనందయుక్త యగుదేవి" అని మధ్యమపదలోపసమాసము నంగీకరింపనగును. 'మాకేమి పట్టుము మహాలింగదేవ' (బసవ. 2 ఆ 6౫0) అని యిట్లు పెక్కుచోట్ల దీనిని సోమనారాధ్యుడు ప్రయోగించి యున్నాడు. పయిరీతి మధ్యమపదలోపసమాసములును సోమనారాధ్యునకు సమ్మతములె. "అనురాగచిత్తుడు (బసవ. ౧ ఆ. ౧౫౪-౬౧౧ ప.) ఆశ్చర్యహృదయుడై (౫ ఆ ౧౬౮). సంతోషచిత్తుడై (౫ ఆ. ౩౨). సంతాపచిత్తులై చయ్యన నేగి (2 ఆ. 3౯౪) (2 ఆ. 2౪3-2౮2.)

3 ద్వి. ఇది సుమహాతత్త్వము.....(బస. ౧ ఆ. ౩౬౮). ఇట 'సుమహాతత్త్వ'మని సవరింప నగునుగాని సోమనారాధ్యునకు "మహత్" అనుదానిని గర్మధారయమునఁ బ్రయోగించుట యభిలషితము. ద్వి. 'ప్రోద్గతసూత్రమహద్గురుపుత్ర। మండలిలో భవన్మహదాజ్ఞ...(పండితా) అని ప్రసాదిస్థలములలోఁ బ్రయోగించినాఁడు (బస. పీ. ౯౯ పు.). అట్లైన "ఆన్మహతః సమానాధికరణజాతీయయోః (౬-3-౪౬) మహతః ఆకారోఽన్తాదేశః స్యాత్ సమానాధికరణే ఉత్తరపదే, జాతీయేచ పరే.మహాదేవః....." (సి. కౌ. ౮౦2 సూ.) అనుచొప్పున 'మహాతత్వము - మహాగురుపుత్ర' అనురీతిని నాకారాదేశము రావలదా యని శంకింపరాదు. ఇచటిది విపులబృద్ధా దర్థకమహచ్ఛబ్దము కాదు. ఇంకఁ బయిసుదాహరించిన యుత్సనతేజః ప్రభృత్యర్థక మహశబ్దమునుండి యేర్పడిన యూచార్థకక్వింబంతకాదు థాతువుయొక్క శత్రంతరూపము. "పర్వప్రాతిపదికేభ్యః క్విబ్వా వక్తవ్యః" (వార్తి. ౧౭౨౭) (సి. కౌ. ౩౬౬౫ సూత్రమునొద్ద) అనుచొప్పున "మహఇవాచరతి = మహతి = నిత్యానందివలె నొప్పుచున్నాఁడు. దీని శత్రంతరూపము. 'మహత్' అని యేర్పడును. నిత్యానందియగుచున్న యని యర్థము. తేజోవన్త మగుచున్న యనియు నర్థము చెప్పనచ్చును. ఇట్టి నిరవద్యములగు వింతప్రయోగములచేఁ బ్రతిపత్తులను భ్రమింపఁజేసి ధిక్కరించుట వీరశైవమతాచార్యుఁడగు సోమనారాధ్యున కఖిలషితము. ఇట్టి యీతనిప్రయోగము లిం దనేకము లీవఱకుఁ జూపఁబడెను. ఇంకను జూపఁబడును. ఆచారార్థక క్విబంతనామధాతుప్రయోగములు:—

"శ్లో. వాదీ మూకతి రఙ్కతి క్షితిపతి ర్వైశ్వానర శ్శీతతి। క్రోధీ కామ్యతి దుర్జన స్సుజనతి క్షీ ప్రానుగః ఖఞ్జతి। గర్వీ ఖర్వతి సర్వవిచ్చ జడతి త్వన్నన్త్రణాయన్త్రితః। శ్రీనిత్యే వనజస్థ ప్రతిదినంకల్యాణితుభ్యంనమః" (ముగ్ధ. లిఖు. ౮౮౮ సూ. దుర్గా. వ్యా.) ఈతీరొందలు మహాకవులును నిట్టిప్రయోగము నంగీకరించి

యున్నారు. దళితాంభోరుహాస్యపత్ర సురుహాత్కాశాసనోద్ఘాబు.....
.....(నన్ని. ఉ. ౬ ఆ. ౭౬౯ ప). సీ. దహనకుండోపము యువదతీ నివ
హంబు (భాస్క. యుద్ధ. ౧౯౯౫ ప.) క. అతితపోరుషనిధి హా। ర్యతిపరాక్ర
ముఁడు మహాదహంకృతితోడన్. (భాస్క. యుద్ధ. ౨౦౩౧ ప.) క. కంఠీరవముఖ
వివరా। కుంతకరోరారవాతిఘూర్ణితసహితో। త్కంశోభదహనసుహృదుప। కంఠము
వై దేహి దఱిసి కళవళపడుచున్. (జై. ఆశ్వ. ౬ ఆ.)

ర. మ.....నా। దమొ నా దిగ్బధిరీకృతం బగుచు నిత్యంబున్
జెలంగుం బురిన్. (నన్ని. కు. ౭ ఆ. ౯౬౨) క. మునితతి కరముకుళితులై। విను
తించుచు.....(నన్ని. కు. ౭ ఆ. ౯౧౪). చ.....శంఖకాహళా। దికనిన
దంబు లెల్లఁ గడు దిగ్బధిరీకృతమై చెలంగఁగా. (నన్ని. కు. ౮ ఆ ౩౪.) 'బధిరీకృత
దిక్కమ - కుముకుళితకరము' అనురీతిని 'క్త'ప్రత్యయాంతము బహువ్రీహిని పూర్వ
పదమై యుండుట సామాన్యవిషయము. "వాహితాగ్న్యాదిషు. (౨-౨-౩౭)"
(సి. కౌ. ౯౦౧ సూ.) అనుచొప్పున నది సమాసోత్తరపదమై 'అగ్న్యాహితః'
అనున ట్లుండుట విశేషప్రయోగము. "అహితాః = ఆధానేన సంస్కృతాః
అగ్నయః యేన సః = అగ్న్యాహితః = ఆహితాగ్నిః" అని ద్వివిధప్రయోగ
ములును శాస్త్రసమ్మతములె.

౫ మ. ఆళిధమ్మిల్ల మృణాళహస్తఁ గమనీయావర్తనాభిన్ సుహో। త్పల
గంధిం గలహంసయాన విలసద్బంధూకగర్భోష్ఠ ను। త్పలనేత్రం గమలాస్య నంగజర
సాంభఃపూరఁ దత్పార్వతిన్। జలజావాసముఁ జొచ్చి యాడక మనోజాతానలం
బాఱునే (నన్ని. కు. ౬ ఆ. ౮౩౪.) 'పార్వతిన్ జలజావాసమున్ = పార్వతియనెడి
సరస్సును' అని వ్యస్తరూపకము నెన్నునది. ఇట 'పార్వతీ జలజావాసము' అని
రూపకసమాసపాఠము నంగీకరించి బ్రహ్మ. శ్రీ. మానవల్లి రామకృష్ణకవిగా రిట్లంది
రీతిని టిప్పణమున వ్రాసిరి. "ఉపమానోపమేయవిపర్యయమును విశేషణవిశేష్య
లింగభేదము ను దోషములుగా గ్రహించి వానిఁ దొలఁగింపనని కాఁబోలును తెన్నాలి
రామలింగకవి తవకందర్పకేతువిలాసములో నిట్లు మార్చి పద్యమును గూర్చు
కొనెను. మ. లలిత స్నానబుకుహంబు నీలకచరోలంబంబు నేత్రాసితో।। త్పల ముచ్చై
స్తనకోక మోష్ఠపిలసద్బంధూక ముద్యత్కటీ। పులినం బుద్గతచిత్తజాతరసవాహ
వూరంబు ప్రాణేశ్వరీ। బలజావాసము సొచ్చి యాడక మనోజాతానలంబాఱునే॥
ఇది సరికాదు. టిప్పణకర్తగారు చొక్కణాదిత్యునిపద్యమున దోషము లున్నవని
తలంచిరేకాని రామలింగకవి యట్లు తలంచియుండఁడు. ఆతఁడు రచనాభేదమున

నన్నిచోడునిపద్యము ననుకరించెను. మతీయుఁ డిప్పణకర్తగా రనకొన్నతోమ ములు వారంగీకరించిన 'పార్వతీజలజావాసము' అనెడిపారమున నున్నవి. నన్నిచోడుఁ డందు వ్యస్తరూపకము నంగీకరించెను. "కలిధమ్మిల్ల - మృగాల హస్త" మున్నగుచోటులందు "అళులవంటి ధమ్మిల్లముగలది. మృగాళమువంటి హస్తములుగలది" అనురీతి నుపమానపూర్వపదబహువ్రీహి నన్నిచోడ కవిప్రయుక్తము. ఆపద్యమున దోషలేశమునులేదు. ఆయాస్థలములందలి యుపమానములనుండి యారోపితవస్తు సాధర్మ్యము లుపచరితములు కాఁగలవు. కొకణాదితిక్కని పద్యమున నుపమారూపకాలంకారములు రెండును వర్తిల్లును. రామలింగకవిపద్యమున రూపకాలంకారముమాత్రమె విలసిల్లును. "పార్వతిన్ = పార్వతినినెడి, జలజావాసమును," "అనుచో 'ఏవార్థక' మథ్యాహృతమగునట్లై 'ఉమ=ఉమయనెడి, బోటి=స్త్రీ' అనుచో 'ఇత్యర్థక' మథ్యాహృతమగును. ద్విపద. ఉమబోటి యాత్మలో నుత్తలపడఁగ. (బసవ. 3 ఆ. 282 ప) (మూ-282 విమ. దానివిస్తరము).

తత్పురుషాదులకు లక్షణంబు ప్రాయికంబుగ సంస్కృతోక్తం బయ్యెడు. 3.

తత్పురుషబహువ్రీహిద్వంద్వంబులని సమాసంబు లెల్లం ద్రివిధంబు లయియుండు. అవి ప్రాయికంబుగా నుత్తరానోన్యభూయపదార్థప్రధానంబు లయియుండు. అందుఁ దత్పురుషంబు వ్యధికరణంబని సమానాధికరణంబని ద్వివిధంబు. ద్వితీయాదులకు మీఁది పదంబుతోడ సమాసంబు వ్యధికరణంబు నాఁబడు. నెలతాల్పు - నెలతకు నవాఁడు - దేవరమేలు - దొంగభయము. రామునిబాణము - మాటనేర్పరి. విశేషణంబునకు విశేష్యంబుతోడ సమాసంబు సమానాధికరణంబు నాఁబడు. ఇదియె కర్మధారయంబు నాఁబడు. సుసపు వచనము - తెల్లగుఱ్ఱము - మంచిరాజు, ఇది సంఖ్యాపూర్వకంబు ద్విగువునాఁబడు. ముజ్జగములు - ముల్లోకములు. బహువ్రీహి-ముక్కంటి-చలివెలుఁగు. ద్వంద్వము - తల్లిదండ్రులు. అన్నదమ్ములు. ప్రాయికంబుగా ననుటచే సంస్కృతలక్షణంబు తొడరని సమా

బాలవ్యాకరణ వివరణము 283 విషయము.

సంబుం గలదని సూచింపంబడియె. దానంజేసి చిగురుఁ గేలు - జొంటిమోవి యిత్యాదులయిన యుపమాన పూర్వపదకర్మధారయంబులు గ్రాహ్యంబులు. ముఖ పద్మము చరణకమలములు. ఇట్టియుపమానోత్తరపదం బులు గలవుగాని విపరీతంబులు సిద్ధంబులు లేవని యెఱుంగునది. సిద్ధంబు సర్వంబు గ్రాహ్యంబు. రాజ పురుషుఁడు - నీలోత్పలము - పీతాంబరుఁడు - రామ లక్ష్మణులు. కేవలసంస్కృతశబ్దము వికృతిశబ్దముతోడ సమసింపదు. దానంజేసి యనేకమాఱు లల్పదండు లిత్యాదులు దుష్టములని తెలియఁబడినది.

సంజీవని. ౩౬౯, విష:—తత్పురుషాదులకు లక్షణంబు ప్రాయికంబుగ సంస్కృతోక్తం బనిచెప్పియు "సిద్ధంబు సర్వంబు గ్రాహ్యంబు" అనిచెప్పియు సూరి గారు సిద్ధములగు తత్పురుషాదులకు వరుసగ "రాజపురుషుఁడు - (తత్పు.) - నీలోత్పలము (కర్మ.) పీతాంబరుఁడు (బహు.) రామలక్ష్మణులు (ద్వంద్వ.)"అని యుదాహరించిరి. సిద్ధద్విగువునకు "త్రిలోకి" అనియు నవ్యయీభావమునకు 'యథాశక్తి' అనియు నెల యుదాహరింపలేదో తెలియకున్నది. మఱియు "ద్విగుకర్మధారయా" విత్యాదికారికలను భట్టారకుఁ డాచ్ఛికసమాసముల విషయమున నుపదేశించెనే కాని తదితరసాధ్యసమాసముల విషయమున— 'సాధ్యసాంస్కృతిక సమాసము - మిశ్రసమాసము' అనువానివిషయమున—నుపదేశింపలేదు. సూరి యీకారికలను వివరించునుద్దేశముతోనే ప్రకృతసూత్రమును దీనివివరణమును వ్రాయసాగెనుగాని యీసూత్ర వివరణములలో నాచ్ఛికములనే కాక "రామనిభౌమము—సరసపువచ నము' అను సాధ్యసాంస్కృతికములను "దొంగభయము - ముజ్జగములు - ముల్లోక ములు" అను మిశ్రసమాసములను సైత ముదాహరించినవాఁడయ్యెను. అవ్యయీ భావము నుజ్జగించుట యుపమారూపకాదులను బ్రసంగించుట మున్నగువానినిబట్టి ద్విగుకర్మధారయావిత్యాదికారికల ననుసరించియే యీసూత్రమును దీనివివరణ మును నుపదేశించెననుటలో సందియములేదు. తత్పురుషభేదముల నుదాహరించు టలో సూరి యపోబలపతినే యనుసరించెనుగాని యొకటిరెండుచోటులందు సవ రింపఁబోయి పొరపడెను. చింతామణియాశయముచొప్పున ద్విగుకర్మధారయా విత్యాదికారికల కాచ్ఛికసమాసములనే యుదాహరించుట యుక్తమగుటంజేసి యపోబలపతి యట్లే యుదాహరించెను. "పడగకాల్పు - లేనెలిండి (పడగను

దాల్పునది - తేనెను తినునది) ఇత్యాదౌ ద్వితీయాతత్పురుషః - అత ఏవ ధరిత్రి చాచుగరుతాల్చినకేల నిత్యాదయః కవీరా ముక్తయఃసంగచ్ఛన్తే.పట్టుపుట్టముతాల్పు ఇత్యాదావలుగ్ద్వితీయాతత్పురుషః. (ని స్తర I) ఊలితునుక-నెలత్తావ బిడ్డ ఇత్యాదౌ తృతీయాతత్పురుషః - '(ఊలిచేతఁ దునుక. నెలచేతఁ దక్కువ.' అని విగ్రహములు) .....దేవరమేలు ఇత్యాదౌ చతుర్థితత్పురుషః.....దొంగయలుకు ('దొంగవఁనన్+అలుకు = భయము' అని విగ్రహము) ఇత్యాదౌ పంచమీతత్పురుషః. దొరమానిసి - తేటిపిల్ల - మల్లెపూవు - జాబిల్లి- వెన్నెల - గట్టుపట్టి - రాచకొలము - నేతిముంత - కూటికుండ - ఇత్యాద్యాః షష్ఠీతత్పురుషాః - మాటనేర్పరి ఇత్యాదౌ సప్తమీతత్పురుషః" (అహో ర3ర పుట). ఇట్లంతటను నాచ్చికసమాసములనే యహోబలపతి యుదాహరించెను - అట్టియహోబలపతి యుదాహృతులనె స్వీకరించి యుదాహరించుటలో సూరి యించుక సవరించెను. ముద్రితాహోబలపండితీయమున 'దొంగయలుక ఇత్యాదౌ పంచమీతత్పురుషః' అని ప్రమాదముగఁ బడినది. భద్రాద్రికాస్త్రిగారిటీకయందును నట్లె యున్నది కాన సూరిచూపిన కశిరోభూషణమునందును నట్లెయుండునని తోఁచెడిని. "అలుక = కోపము" అనుదాని కట్టి పంచమీతత్పురుషమునలో సుదర్భము లేనందున సవరించి "దొంగభయము" అను

వి స్తర. I ఆఁడి విషఁ:—తిండిశబ్దమునకు "తినువాఁడు" అనునర్థము కానరాదు. తినుట యనియెయర్థము కల్పట్టుచున్నది. కాన ద్వితీయావిభక్తికి కిచటఁ బ్రసక్తిలేదు. "తేనెతిండి = తేనెతిండిగాఁగలది తుమ్మెద" అనువిగ్రహమున నది బహువ్రీహి యనవలెను. లేదా "తేనెతిండి = తేనెయొక్క+తిండి = తేనెతిండి"అని యర్థముచేసినచో షష్ఠీతత్పురుషము కావలెను. అట్లె "పట్టుపుట్టముతాల్పు" అనుచో 'పట్టుపుట్టమును+తాల్పు = ధరించువాఁడు' అనినచో ద్వితీయ లోపించిన తత్పురుషమె యగును. అలుక్సమాసముకాదు. లేదా "పట్టుపుట్టముయొక్క+తాల్పు" అనినచో షష్ఠికాదేశముగావచ్చిన ద్వితీయావిభక్తిరూపము లోపింపలేదనియు ద్రుతమాత్రము లోపించెననియుఁ జెప్పినచో నలుక్షష్ఠీతత్పురుషమునుటయుక్తము. "పట్టుపుట్టముయొక్క+తాల్పు=('షష్ఠీ భవే ద్ద్వితీయాతుల్యా తత్పురుష సంస్థితా నామ్నామ్' అనుచొప్పున ద్వితీయాతుల్యరూప మాదేశము కాఁగా) "పట్టుపుట్టమునున్+తాల్పు"అగును. "నిరమో మహతాం లుక్చ స్యా" త్తనుచొప్పున 'ను' వర్ణకలోపమును "ద్రుతస్య సర్వత్ర లుక్నూనేషు' అనుచొప్పున ద్రుతలోపమును రాఁగా "పట్టుపుట్టముతాల్పు" అని యేర్పడునుగాన ద్వితీయ లోపింపలే దనుట సరికాదు. షష్ఠి లోపింపలే దనవలెను.

దానిని సూరి నిల్పెనని విశ్వసింపరాగును. సమాసకముల ననఁగా నాచ్చికసమాసములను మాత్రమె యీకారికలచోట నుదాహరించుట యావశ్యకమని తలంపనివాఁడగుట చేతనే సూరి రామునిబాణము మున్నగువానిని సైత ముదాహరించినవాఁడయ్యెను. (విస్తర II).

సమానాధికరణాదుల స్వరూప మీవఱకు విశదీకరింపఁబడెను.(అఓ IV విష.) 'చిగురుఁగేలు' మున్నగువానివంటి యుపమానపూర్వపదకర్మధారయములు సంస్కృ

విస్తర II అఓ విష:—చింతామణిపద్ధతులచొప్పున 'దొంగభయము' అను పంచమీతత్పురుషసమాసము సాధువు కాదు. సమాసకమునందుమాత్రమె సమాస విభక్తికి లోపమును చింతామణి యుద్దేశించినది. తక్కిన సాధ్యసాంస్కృతికము లందును మిశ్రసమాసములందును సమాసవిభక్తిలోపమును చింతామణి యుద్దేశింప లేదు. తత్పురుషములలో షష్ఠీతత్పురుషమును సూత్రమె సాధ్యసాంస్కృతికమిశ్ర సమాసములలో "షష్ఠీ భవే ద్ద్వితీయాతుల్యా తత్పురుషసంస్థితా నామ్నామ్" అను సూత్రమున నంగీకరించెను. ఎల్ల కారకములందును శేషషష్ఠీ వివక్షా నిర్బాధము గావున "దొంగయొక్క+భయము = దొంగనున్ = దొంగన్+భయము" అని యుండఁగ "ద్రుతస్య సర్వత్ర లుక్ సమాసేషు" అనుచొప్పున ద్రుతలోపము రాఁగా 'దొంగభయను' అనుషష్ఠీతత్పురుషమాత్రము సిద్ధించును. అచటి షష్ఠి ద్వితీయాతుల్యరూపముతో నిల్చి లోపింపమించి "అలుక్ షష్ఠీతత్పురుష" మనఁ దగును. బాలవ్యాకరణకర్త యట్టి చింతామణియాశయమును గ్రహింపలేక "సమాసవిభక్తికి లోపంబగు లట్టునకుఁ గాదు" (బా. సమా. ఱఴ సూ.) అని యిట్లు సాధ్యసమాసముల విభక్తులకెల్ల లోపమును విధించెను. కావున "దొంగ వలనన్+భయము = దొంగభయము" అను సాధ్యమిశ్రపంచమీతత్పురుషము బాల వ్యాకరణపద్ధతిని సాధువగుచున్నది. కాని యీసూరిరచనమునందు "నెలయ వరుఁడు (నెలచేతన్+అవరుఁడు) నెలప్రభవుఁడు. (నెలవలనన్+ప్రభవుఁడు=బుధుఁడు) మున్నగు ననిష్టరూపములు దుర్వారములగును. మఱియు "సమాసవిభక్తికి లోపం బగు....." (బా. సమా. ఱఴ సూ.) అనెడి సూరిసూత్రము నిర్మూల మగుటం జేసి యశాస్త్రీయము. "లోపశ్చ విభక్త్యాదేః శబ్దేషు స్యాత్సమాసకాశ్రేషు" అని యిట్లు చింతామణి సమాసకములందే విభక్తిలోపమును వచించెనుగాని తక్కిన సాధ్యసమాసములలో విభక్తి లోపము నంగీకరింపలేదు. సమాసకవిభక్తి లోపము సైతము కవిప్రయుక్తములందె చెల్లును. ఈసందర్భమున సూతనపద్ధతి నవలంబించిన సూరిమార్గము కేవల మపమార్గమని ముందు నిరూపింపఁబడును.

తమునందును బ్రయుక్తమయ్యెనియు నట్టి సిద్ధసమాసము లాంధ్రకవిప్రయుక్త ములు గలవనియు నీవఱకు విశదీకరింపఁబడెను. (నిస్తర. II ఉఓ IV విష.) కేవల సంస్కృతశబ్దము వికృతిశబ్దముతోడ సమసింపఁ దనఁగా నాంధ్రవిభక్త్యాదుల నందని సంస్కృతశబ్ద మట్లు సమసింపదని యర్థము. కాన 'అనేకమాఱులు' అనునది యసాధువు. 'అనేకముమాఱులు'అను తత్సమరూపముల సమాసము సాధువగును. ఇట్లె 'అల్పపుదండులు' అనురీతిని సైతము సాధువె యగును.

లోపశ్చ విభక్త్యాదేః శబ్దేషు స్యాత్సమాసకాఙ్గేషు.
(ఆం. చిం. హలం. ౧౭ కారి. అహో. ౪౪౭ పు)
షష్ఠీ భవే ద్వితీయా, తుల్యా తత్పురుష సంస్థికా సా
మ్నామ్. (ఆం. చిం. ౧౩ కారి. అహో. ౪౧౭ పు.)
స్యా దుత్తరస్య లోపేపి ద్వితీయా నియతా మతా ।
సన్నయా. అన్యత్రాపి తదిష్టి స్స్యాత్ । ప్రయోగ స్తత్ర కార
ఉ౭౦ విష. ణమ్॥ (విక్ర. హలం. ౩౦ కారి. అహో ౪౪౪ పు.)
క్వచిత్ ప్రత్యయయోగేచ । తథాత్వ మభిధీయతే.
(విక్ర. సంధి. ౩౫ కారి. అహో. ౧౮౯ పు.)
క్వచి దన్యవిభక్త్యర్థే । ప్రథమాపి ప్రదృశ్యతే. (విక్ర.
అజం. ౮౭ కారి. అహో. 3౬౫ పు.)

కల్పతరు. ఉ౭౦ విష:—సమాసకాఙ్గేషు = ఆచ్ఛికసమాసావయవములగు (సమాసక = ఆచ్ఛికసమాస) నఁగా సాచ్ఛికసమాసరూపప్రాతిపదికమునకు నవయవ నములగు, విభక్త్యాదేః = సుబ్విభక్తులు-ఉత్తరపదములు మున్నగువానికి, లోపశ్చ= లోపముసయితము, స్యాత్ = అగును. చళబ్దముచే నీలోప మరుదుగను బ్రయోగానుసారముగను గల్గును. ఈసూత్ర మిట్లాక్రింపిసంస్కృతవ్యాకరణవిషయముల నుద్దేశించుచున్నది. కావున నట్టిసంస్కృతపద్ధతిచే సమాసవిభక్తిలోపము నుత్తపదాది లోపమును జేయపలయునని దిఙ్మాత్రముగా నువదేశింపఁబడెను.

"సుపో ధాతు ప్రాతిపదికయోః.(౩-౪ ౭౧) (వృత్తి.) ఏతయోరవయవస్య సుపో లుక్ స్యాత్. (సి. కౌ. ౬౫౦.) కాకపార్థివాదీనాం సిద్ధయే ఉత్తరపదలోప సోపసంఖ్యానమ్. (వార్తి. ౧౩౧౦-౨౩౯ సూ.)" మున్నగుసూత్రములచేత సమాసోత్తరపదాదిలోపమును వచింపఁబడెను. అలౌకవిగ్రహమునందే సామానాధి కరణ్యాదివివక్షచేత సమాససంజ్ఞ కల్గఁగా నట్టి సమాసమునకు "కృత్తద్ధిత సమాసాశ్చ (౧-౩-౪౬) కృత్తద్ధితాన్తా సమాసాశ్చ ప్రాతిపదికసంజ్ఞాః స్యుః" (సి. కౌ. ౧౭౯ సూ.)

అనుసూత్రముచొప్పునఁ బ్రాతిపదిక సంజ్ఞ కల్గఁగా నట్టి ప్రాతిపదికమున కవయవ భూతములగు శబ్దములలోని సుబ్విభక్త్యాదులు "సుపో ధాతు ప్రాతిఁదికా౯" అను సూత్రముచొప్పున లోపించును. లోపింపఁగా మిగిలిన ప్రాతిపదికముపైని వాక్యా న్వయయోగ్యములగు సుబ్విభక్తులు నిల్చును. ఇట్లె తద్ధితాదివృత్తులందును విభక్త్యాదిలోపము నరయునది. ఆచ్ఛికసమాసాదులందును బైరీతినే 'కృతద్ధితసమా సాశ్చ' అనుచొప్పునఁ బ్రాతిపదికత్వము గల్గిన సమాసక తద్ధితాద్యవయవములగు శబ్దములందలి విభక్త్యాదులు ప్రకృతమగు "లోపశ్చవిభక్త్యాదేః శబ్దేషు స్యా త్స మాసకాఙ్గేషు" అనుసూత్రముచే లోపించుటయు మిగిలిన ప్రాతిపదికరూపశబ్దము పైని వాక్యాన్వయయోగ్యసుబ్విభక్తులు నిల్చుటయు సంభవించును. వేల్పు+ఆమ్+ దొర+సు = (వేల్పులయొక్కదొర) అనుచో సమాసరూప ప్రాతిపదికావయవములగు 'ఆమ్ సు' అనునవి లోపింపఁగా "వేల్పుదొర" అను ప్రాతిపదికభాగము నిల్చెను. దొంగ+భ్యస్+అలుకు+సు = (దొంగవలనియలుకు) అనుచో "దొంగయలుకు" అను ప్రాతిపదికభాగము లుప్తశేషమగును. మూఁడు+జస్+కన్ను+జస్ (మూఁడు కన్ను లెవనికిఁగలవో వాఁడు) 'మూఁడుకన్ను = ముక్కన్ను+ంటి = ముక్కంటి' అను ప్రాతిపదికము నిల్చును. ప్రయోగసిద్ధములగు కొన్నియాచ్ఛికసమాసకములం దును గొన్నిజ్ఞాపకసిద్ధసమాసముల (శ్రీకార్తపుటొడలులతో) యందును దప్పఁ దక్కినసాంస్కృతి కాచ్ఛిక మిశ్రసమాసములం దీసంస్కృతవ్యాకరణప్రసిద్ధ సమాససామాన్యపద్ధతి యుపచరింపదు. "రాజన్+జస్+ఆన+సు అనుచో "రాజ యాన' అను ననిష్టరూప మేర్పడును. కావుననే యట్టిచోటులందు నన్న యాధర్వణులు "షష్ఠీ భవే ద్ద్వితీయాతుల్యే"త్యాది చొప్పున మార్గాంతరమున రూపసిద్ధి నుపదేశించిరి.

లోపశ్చ విభక్త్యాదేరిత్యాది కాండ్రీకరణము "లోపమును సమాసకగత మౌ పదములపయి విభక్తికి....." అనుదానికి గాణపతవివరణకర్త "ఉక్త రార్థోదాహృతి.....తమ్మునికొడుకు - ననలదండ - వేల్పులదొర. విభక్తి పరముగనపుడు ప్రకృతికి విధింపఁబడిన 'ని-ల'లు విభక్తి సంబంధులుగాక ప్రకృత్యవ యవములగుటంజేసి వానికి లోపముగాదు" అని వివృతిచ్చెను. (గాణ. ౩౦౮ కారి. ౭ పద్య) ఇది సరికాదు. అలౌకికవిగ్రహవాక్యములోనె సమాససంజ్ఞ కల్గఁగా నట్టిసమాసరూప ప్రాతిపదికమున కవయవములగు సుబ్విభక్తులు లోపించుటచేత 'ని-ల' లు వచ్చుటకుఁ బ్రసక్తిలేదు. ప్రతీయ గాణపతవివరణకర్త యిచ్చిన యుదా హృతులు "షష్ఠీ భవే ద్ద్వితీయాతుల్యే" త్యాదిసూత్రమునకు లక్ష్యములుగాని

లోపశ్చ విభక్త్యాదే రిత్యాదిసూత్రమునకు లక్ష్యములు కానేరవు. అలౌకికవిగ్రహ మునందే సుబ్విభక్తులు లోపించుటచే "తమ్ముకొడుకు - ననదండ - వేల్పుదొర" అనియే సిద్ధించును. ఇట్లె "కన్ను+ఓస్+కవ+సు" అనువిగ్రహమున సుబ్విభక్తులు లోపింపఁగా "కన్నుఁగవ" అని సిద్ధించును. "ఉ.....మున్నుఁగొంటి మేవ న్న నదండ యొక్క మగవాఁ డిడ....." (ఆము. ౧ ఆ. ౧౪). మథ్యా..... ఉవిద కన్నుంగవ మొగిచి తెఱవక యుండె భయమున. (ఆది. ౪ ఆ. ౩౫౪) ఉ..... .....క । న్నుంగవ యాక్రమించుకొనునో ముఖచంద్రునటంచు.....(మను. ౨ ఆ. 3౨.)

సమాసకములం దిట్లు విభక్తిలోపము గల్గుసమాసములు మహాకవి ప్రయో గానుసారముగ నెన్నవలెను. "షష్ఠీ భవే ద్వితీయా తుల్యేత్యాదిసూత్రము (చిం. హలం. ౧3 కా) చొప్పున నన్నతో సాంస్కృతిక మిశ్రసమాసములేకాక యాచ్ఛిక సమాసములును థారాళముగా నేర్పడును. ఉదా:—తమ్మునికొడుకు - ననలదండ- వేల్పులదొర - కన్నులకవ మొ. ఇట్టియెడల "కన్ను+ఓస్+కవ+సు" అనునపుడు షష్ఠీ భవే దిత్యాదిచొప్పున రూపసిద్ధి చికీర్షితమగునపుడు సమాసరూపప్రాతిపదికము యొక్క యవయవములోని "ఓస్" ప్రత్యయము లోపింపక దానిచో "ఖ్యాట్" ప్రత్యయరూపద్వితీయాకారము నిల్చును. కవ శబ్దమువిూఁది సుప్రత్యయము మాత్రములోపించును - కాఁగా "కన్నులకవ' అని రూప మేర్పడును.

సమాసకేతరస్థలములందు "షష్ఠీ భవే"దిత్యాద్యుత్తరసూత్రసిద్ధ షష్ఠీతత్పురు షమునకుఁ దప్పఁ దక్కినతత్పురుషకర్మథారయాదులకు సాంస్కృతికమిశ్రరూపసాధ్య సమాసస్థితి లేదని పయిసందర్భమువలనఁ దోఁచుచున్నను - "సరళే పరుషే చైవ... వికారాచ్చాపి కేవన" (రా. విష). "దారార్థేత ఉదపి రో మోస్తు విభక్త్యేకవచ నకే పుంవూ" (ఴ3. ఴర. విష). "సామానాధికరణ్యేషు....." (ఴ౧. విష). "ద్విగో రమిశ్రతాయాంతు । స్రాయ ఏకత్వ మిష్యతే । మిశ్రతాయాం బహుత్వం స్యా దన్యత్రాపి క్వచి ద్భవేత్" (౨౮ర. విష). "ఇచ్ఛ విభక్త్యన్తియస్య....." (౧౦౫. విష). అనునవి మొదలగు విష్ణులచేత నితరవిధములను తత్పురుష కర్మ థారయ ద్విగువులకును నభ్యనుజ్ఞ త తద్ధిథానసామర్థ్యమున జ్ఞాపిత మగుచున్నది. కావున నట్టి జ్ఞాపకసిద్ధసమాసములందుఁ దద్ధితథుల కనుకూలముగాఁ దద్ధితథుల ననుసరించి శాస్త్రకవిప్రయోగవిరోథము లేనిరీతిని విభక్తిలోపాదికమును "సుపో థాతుప్రాతిపదిక యోఃు" (సి. కౌ. ౬౫౦. సూ). అనురీతిని ననుక్తన్యాయమునఁ

గల్పించికొనవలయును. "సుపో ధాతు ప్రాతిపదిక యోః" అనుదానినే యుద్దేశించు చున్న "లోపశ్చ విభక్త్యాదేః....." (చిం. హలం. ౧౭. కా) అనుసూత్రము శైరీతిసమాసములందును "శోకార్తపుటొడలులతో-చేసిన తత్ఫలము" మున్నగు కవి ప్రయోగజ్ఞాపకసిద్ధ సాంస్కృతికాచ్చిక మిశ్రసమాసములందునుమాత్రమే యుపయోగింపనగునుగాని యెల్లయెడలను నుపయోగింపరాదు. జ్ఞాపకసిద్ధములందు "రామ+జి+భక్తి+సు" అనుచో 'రామునందలిభక్తి' అనునర్థమును వివక్షించునపుడు "జేరలిచ" అనుసూత్రపుజ్ఞాపకమున నందలి 'జి' లోపింపదు, 'సు'ప్రత్యయము లోపించును. జ్ఞాపకసిద్ధసమాస స్థలములం దిట్లాయా సూత్రముల ననుసరించి దీని నుపయోగించుకోవలెను. సీ. ఉల్లకెల్లని తురగోత్తము వాలంబు (ఆది. ఆ. ఆ. 3౮. ప). క. శోకార్తపు టొడలులతో (స్త్రీ. ఆ. ఆ. ౧౩౮. ౪. ప). మున్నగు ప్రయోగములనుబట్టియు, "సామానాధికరణ్యే షూదన్తానాం టుగాగమోచి స్యాత్..... మోస్తు విభక్త్యేకవచనకే పుంవూ" మున్నగునిధులనుబట్టియు సాంస్కృతికమిశ్ర రూప సాధ్య సమానాధికరణ సమాసము లభ్యనుజ్ఞాతము లగుచున్నవని యెఱుంగునది. సమాసకములందేకాక సాంస్కృతిక మిశ్రసమాసములందును విధానసామర్థ్యమున జ్ఞాపకసిద్ధసమాసములు చెల్లును. వానిప్రక్రియను బయిరీతినె గ్రహింపవలెను. శోకార్త+జస్+ఒడలు+జస్ = శోకార్త+జస్+ఒడలు = శోకార్తములు+ఒడలు = శోకార్తము+ఒడలు = శోకార్తపుటొడలు - శోకార్తపుటొడలులతో. ఆ+జి+పురుష+జి = ఆపురుష—ఆపురుషునందు = అప్పురుషునందు-మొ. పుంలింగములును బుంలింగసమములునగు సంస్కృతములు సమాసపూర్వావయములు కారాదు. శోకార్తుడగడు' అనరాదు. అట్టిప్రయోగములులేవు. వేల్పులదొర - కొమరుని వేర్మి మున్నగుచోటులందలి షష్ఠి ద్వితీయాకారమున నిశ్చయుండుటచే నట్టివి "అలుక్‌షష్ఠీసమాసములె" అని చెప్పనగును. (తి౭౦. విషయము). వానితోడన్+ఇ+చెలిమి = వానితోడిచెలిమి. వీనియందన్+అలి+వేర్మి = వీనియందలి వేర్మి. (౧౦౩.విష).ఇట్టివి తృతీయాద్యలుక్ సమాసలు. "ఇవేన సమాసో విభక్త్యలోపశ్చ" అనుచొప్పున (౨౬౮. విష). నుపమానవాచకములతోడి సమాసమున విభక్తి లోపాభావము సాధ్యసమాసములఁదును గలదు. "క...। తిరముగ వాక్య సమాసా। చరణంబుల ద్వివిధ యగుచు శ్రోతియుఁ దనరున్ (నరస. ౫. అ. ౧౦. ప). శా = నీదోఃఖడ్గమహీంద్రుఁడో యనఁదగు న్నీదివ్యతేజోభరం। బాదిత్యుండును బోలెఁ బొల్చు....."(నరస. ౫.ఆ.౧౮.ప). ఇటఁ బ్రథమావిభక్తి 'ఇవార్థకము

తోడి, సమాసమున లోపింపలేదు. (విస్తర). తలన్+పోయు+ప్రాలు = తలంబ్రాలు- ఒడిన్+కట్టు+ప్రాలు = ఒడిఁబ్రాలు. ఊరన్+తిరుగు+పంది = ఊరఁబంది. మొదలగు మధ్యమపదలోపి సమాసములందును (౨౭౦. విమ) ద్వితీయాది ద్రుతము కొన్ని యెడల లోపింపక "అపరాస్త" ఇత్యాదిచే బిందువుకాఁగా 'తలంబ్రాలు' మున్నగు నలుక్సమాసములు సిద్ధించును. (రూ. III. ౮౭. ౯౦. ౯౦ I విమ). సప్తమీ

విస్తర. ౨౭౦. విమ:—వలె ప్రభృతిశబ్దములతోడ సమాసము గల్గునపుడు తెలుఁగునఁ గొన్నివిశేషములు గలవు. సంస్కృతమున 'ఇవ' శబ్దముతోడి ప్రయోగ మున నుపమానోపమేయములు సమానవిభక్తికములుగనె యుండును. "ముఖం చంద్ర ఇవ భాతి - ముఖస్య చన్ద్రస్యేవ విలాసః" అనురీతినే యుండును. తెల్లున నట్లుకాదు - ఉపమేయము ప్రథమేతరవిభక్తులతో నున్నపు డుపమానమును నట్టి విభక్తులతోనె యుండును. ఉపమేయము ప్రథమాంతమైయున్నపు డుపమాన మీక్రిందిరీతిని షష్ఠ్యాదివిభక్తులతో నుండును. సంస్కృతమునందు సదృశాదిశబ్ద ములతోడి సమాసమున నిట్టిభేదమె యుండును. "ముఖం చన్ద్రసదృశమ్=చన్ద్రేణ సదృశమ్ = చన్ద్రస్య సదృశమ్" మొ. ఈవిషయమునఁ ద్రిలింగలక్షణశేషకర్త యీక్రిందిరీతిని సూత్రించియున్నాఁడు. "అట్లు - పోలె, బలె - వలె శబ్దంబు లివార్థకంబులు. ఉపమేయము ప్రథమాంతమగునపు డట్లు పరంబగుచో నుపమానం బులకు నామతదస్మద్యుష్మదాత్మార్థములకు షష్ఠియు, పోలె బలె లు పరంబు లగుచో నాము తచ్ఛబ్దార్థములకుఁ బ్రథమయు; నస్మదర్థప్రభృతులకు ద్వితీయయు, వలె పరంబగుచో నామతచ్ఛబ్దార్థములకు షష్ఠియు, నస్మదర్థాదులకు షష్ఠీద్వితీయల యం దే దియే నొక్కటియుఁ, గ్రమంబుగ నగు. ఉపమేయము ద్వితీయాద్యంతమగు నపుడు పోలె ప్రభృతులు పరంబులగుచో నుపమానంబుల కుపమేయ విభక్తుల యగు. పోలినయెడఁ దచ్ఛబ్దమే తదాదులకు నుపలక్షణముగా గ్రహించునది. అట్లు కరణాద్యాదులకు గ్రాహకము" (ప్రౌఢ. సమా. 3౮. సూ). ఉదా:—మీరు బకు నట్లు చత్తురు. మీరు బకునికరణిఁ జత్తురు. ఉపమేయము ద్వితీయాద్యంత మగునపుడు 'అట్లు-కరణి - మున్నగువాని వాడుక వీలుపడదు. ముఖము పద్మము వోలె (పద్మముబలె) నున్నది. నేను నినుంబోలె, (నినుంబలె) విన్నాను. ముఖము చంద్రునివలె నున్నది. వాఁడు నావలె (లేదా) నన్నువలె నున్నాఁడు- భీరులఁబోలె మమ్మునేల వెఱపించెదు. మొ.

"ప్రథమాంతములమీఁది పోలె - బలె - పోనిశబ్దంబులు ద్రుతపూర్వకం బులు విభాషనగు". (ప్రౌఢ. సమా. 3౯. సూ). ఉదా:—నిధిఁ గన్న వేదయుఁ

బోలె. ఇది యాగమము కాదనియు నర్థవిశేషబోధకమనియు నీవఱకు వ్రాయఁబడెను. (౮౪. I విమ). వేదవోలె - పుణ్యజనాఖ్యుంబలె - పుణ్యజనాఖ్యబలె - మున్న థుండునుంబోనివాని - వీండ్రును వాండ్రును బలె. మొ. "కొన్నిమొడల నుపమానం బులు పెక్కులగుచో నివి కిడదాని కొక్కటిగ చూపఁబడి (ప్రౌఢ. సమా. ౪౦)."

"అట్టి - పోని - బోటి వంటి - శబ్దంబులు పదార్థకంబులు. బోటి దనంతఁ బ్రత్యయార్హంబునగు. అట్టి ప్రభృతులు పరంబులగుచో నట్లు ప్రభృతిపరకనామా దులకుంబలెఁ బూర్వపదంబులకు విభక్తులు త్రివిధంబులం బరఁగు, అందు బోటి వంటులు సమానంబులు. అవి పరంబులగుచో నాత్మార్థమునకు నామతచ్ఛబ్దంబులకుం బోలెఁ గార్యంబు. పోని పరంబగుచో డువర్ణకంబుమీఁద ద్రుతంబు నిత్యంబు". (ప్రౌఢ. సమా. ౪౩. సూ). ఉదా:—రామునియట్టి - నీయట్టి; మున్నథుండునుంబోని వాని - దేవివోని - దేవియుంబోనిదాని - నన్నుఁబోని - తన్నుఁబోని - నిన్నుఁబోని వానికి - రామునిబోటి - రామునివంటి - వానిబోటి - వానివంటివానికి - నాబోటి- ననుబోటి - నీబోటి - నినుబోటివాఁడు. తనబోటివాఁడు - తనవంటివానికి ('తన్ను వంటి' అనరాదు). మనుబోంట్లకు - పల్కులవంటి = పల్కుల్వంటి (పాండు. ౧. ఆ. ౫౯. ప). వీనికిఁ బ్రమాణములగు కవిప్రయోగములు త్రిలింగలక్షణశేషంబున నాయాసూత్రంబులకడఁ జూపఁబడెను - ఈసూత్రము విషయము లుపమేయ మే విభక్తిలో నున్నను వర్తిల్లును - ఉదా:—"నాబోటివాఁడు. నాబోటివానికి - నాబోటివానిచే మొ. పోనిశబ్దము పోలనిశబ్దసంక్షేపరూపము కానోపును. కావు నచే దానికి ముందు'ను' శబ్దస్థితి యంతటను నిత్యమై యుండుట యావశ్యకముగ నుండఁదు. మున్నథుండునుంబోనివాని = మున్నథుఁడు సైతము పోలఁజాలనివాని నని యర్థము. నాయకరత్నంబునుంబోని రాజమహేంద్రవరంబునన్ (ఆది. ౧. ఆ. ౮).

కొన్నివిశేషప్రయోగములు:—ఇవశబ్దముతోడి సమాసము సంస్కృతము నందె నిత్యముకామించేసి (౫౬వ X విమ.) లెల్లునందును నివార్థకశబ్దములతోడి సమాసమున కనిత్యత నంగీకరించుట వింతకాదు. మఱియు 'ఆదిత్యుండునుబోలె. మున్నథుండునుంబోనివాని' మున్నగుచోటులందలిది ద్రుతాగమము కాదనియు నర్థ విశేషబోధక నుశబ్ద మనియుఁ (౮౪ I విమ.) జేసిన సిద్ధాంతము సైతము దీనివ్యవస్థ తను నిర్ణయింపఁజాలును. కావున నివార్థకములతోడిప్రయోగములం దవధారణార్థక శబ్దప్రయోగమును దుష్టము కానేరదు. 'నదివోలె' మున్నగుచోటులందలి వాదేశ మునను సిచటి వ్యవస్థతను దెల్పును. క.....హిమమయయూథుఁడ పోలెన్. (ఆది. ౩. ఆ. ౧౩౫.) చ.....వైశ్యులపోలె వశ్యులై. (సభా. ౨ ఆ. ౯౬.) చ. అన

విని సూతసూనుఁడు భయం బెదఁ గూరినవాఁడపోలె నై । వెనుక కొదింగి. (ద్రోణ. ౨ ఆ. ౧౦౬.) మ.....ఆఱుంగల దీపమట్లతఁడు మండుంగాక (కర్ణ. 3 ఆ. ౧౯.) ('దీపమట్లు' అనుచో ఏష్టీసమాస ముమ్ము రాలేదు). క. అనిన.....అమృత ధారాపాతం । బునుబోలె నైన. (ఆర. ౨ ఆ. ౧౫). (నుశబ్దము ప్రాసగతము) సీ. రంగదుత్తుంగతరంగహస్తంబుల నాడెడునదివోలె.....వఱలెడునదివోలె .....తొడరెడునదివోలె.....నగియెడునదివోలె.....ఓపనియుది వోలె నుచ్చభీమ. (ఆ-వె.) నినదమగుచునున్న నీరధియొద్దకు..... (ఆర. 3 ఆ. 3౮ ప.) 'అనుచో అగుచునున్న' అనుదానికర్థ 'సుద్రము' అను నుపమేయము ప్రథమాంత మథ్యాహృత మగుచున్నదిగాన బాధలేదు. సీ. అనఘ సోమము లేని యధ్వరంబును శశి లేని రాత్రియు రవి లేని నభము । ..... పుష్ప సంపద లేని భూజమునుబోలె. (ఆను. ౨ ఆ. ౧౦౬.) ఇట్లు పెక్కిటి కొక్కవాచకమును బ్రయోగించుట గలదు. (ద్రోణ. ౧ ఆ. ౪౯ ప.). క. పెనుమంట నుఱుకు శలభం । బును బోలెన్.....(ద్రోణ. ౪ ఆ. ౧౧౬.) (నుశబ్దము ప్రాసగతము.) సీ. త్రాసులుంబోని చిత్తంబులతోడుత.....(శాంతి. ౨ ఆ. 32౪). మ..., ...ఐరావతం । బునుబోలెన్. (నిర్వ. ౭ ఆ. ౪౭.) చ.....మలపఁగనున్న కల్పలత, మన్మథునారి నమర్పనున్న కో । మలతరపుష్పబాణ మహిమద్యుతిఁ జూడఁగ నున్న పద్మకు । ట్మల, మలరంగనున్న మధుమంజరి, నా మధుజృంభితాంగదో । హలరుచి నొప్పె గౌరి...(నన్ని. కు. 3 ఆ. ౨౮ 3 ప.) (పెక్కిటికొక్కనాన్శబ్దము) (ప్రౌఢ. క్రియా. 3౦ సూ. చూ.) తే-గీ. విగతజీవుఁడై పడియున్న వేదమూర్తి । యతనిచేత సంజీవితుఁడై వెలింగె । దనుజమంత్రి యుచ్చారణదమ్ముచేత । నభిహితం బగుశబ్దంబు నట్లపోలె. (ఆది. 3 ఆ. ౧౨౭.)(వాచకద్వయ) ఆ-వె. అతనిమేను కుంతి యట్టుల కైవడి । యరయ నేను జూచి...(శాంతి. ౧ ఆ. ౧౨ ప.)గీ. ఆర్తుఁడైనట్లు వోలె. (హరి. వ్రూ. భా. ౫ ఆ. ౧౫౦.) 'ద్వి. వచ్చు వహిత్రంబు వడువునుబోలె.' (బసవ. ౨ ఆ. ౨౫౫.) కరమర్థి నందిచ్చుకరణియుఁబోలె. (బస. ౨ ఆ. ౨౭౦). ఆ-వె.....అర్చన లిచ్చుపగిదివోలె. (నన్ని. కు. ౧ ఆ. ౪౯.) తే-గీ. బలసి కుల గిరుల్ గొలువున్నభంగివోలె. (నన్ని. కు, 3 ఆ. ౨౫౬.) శారద సీరద సమూహ చాడ్పునఁబోలెన్. (నన్ని. కు,౧౦ఆ. 3౮౫). సీ.....ఉదయించువడువవోలె। .....కరణివోలె । .....అట్లుపోలె । రమణవోలె । .....లెఱుఁగు వోలె । .....(నన్ని. కు. 3 ఆ. ౨౭౨). ఆట్టిప్రభృతులకు:—ఉ. శ్వేత వనంబు నట్టి సుఖవాసము గోవుల కెందు లేదు (ఆర. ౫ ఆ. 3౬౦). గీ. అనఘ

సవర్ణకము లోపింపని మధ్యమపదలోపిసమాసములును నలుక్సమాసములుగ నెన్నఁ దగును. ప్రౌఢవ్యాకరణమున నివి వేర్వేఅువిధములుగ సూత్రింపఁబడినవిఁ—కొన్ని యెడల సప్తమీతత్పురుషమునందు సవర్ణకంబునగు (అలుక్సమాసము) ఉదా:— కువలయంబునవారు మొ. కువలయంబునన్+గల+వారు = కువలయంబునవారు- ఇట్లె వారాణావతంబునవారు. - చిత్తమునదుఃఖంబుల్ - మొ. (ప్రౌఢ. సమా. 32. సూ). షష్ఠీతత్పురుషంబులందు నగాగమంబు విభాషనగు. ఉదా:—ఎలజ న్యనంబున వీఁసరంబు (ప్రౌఢ - సమా. 1. సూ) 'జన్యనంబునన్+కలుగు+విలసనఁబు' అనురీతిని వీనిని సప్తమ్యలుక్కులుగానె సమర్థింపనగును. ఒకానొకచోఁ మతుబర్థంబున సవర్ణంబు చూపట్టెడి. ఉదా:—క. అనిలజ.....ఇట్టి దివ్యతేజంబున వాఁ డధమాన్వయమునఁ బుట్టునె...(ప్రౌఢ తద్ధి. 1ఴ. సూ). ఇట్టి వి సైతము నలుక్కులుగానె గ్రహింపనగును. దివ్యతేజంబునన్+వెలుంగు+వాఁడు = దివ్యతేజంబునవాఁడు. ఇట్లె సీ. వర్ణత్రయంబునవలననును సప్తాంగములయందుఁ జిత్తంబు మెలఁగుచుండ.....(శాంతి. ఓ ఆ. 3oo. ప). మున్నగుప్రయోగాంతరము లందును నలుక్సమాసము నెన్ననగును. 'వర్ణత్రయంబునన్+గల+వలనను' (వలను= నేర్పు). అనురీతిని సమర్థింపనగును.

షష్ఠీభవేదిత్యాదిఁ—తత్పురుషసంస్థితా = తత్పురుషసమాసగతమగు, నామ్నామ్ = ప్రాతిపదికములపయి నిల్చియున్న, షష్ఠీ = షష్ఠీవిభక్తి, ద్వితీయాతుల్యా= ద్వితీయావిభక్తితుల్యమగు నాకారముగలది, భవేత్ = అగును. లోపళ్ళ విభక్త్యాదేరితిత్యాదిసూత్ర మాచ్ఛికసమాసమాత్రవిషయకము జ్ఞాపకసిద్ధసమాసవిషయకము నగుటచేతఁ దక్కినసాంస్కృతిక మిశ్రరూప సాధ్యపమాసముల విభక్తిలోపము చింతామణి సమ్మతముకాదు. అట్టియెడల సర్వకారకబాధకమగు శేషషష్ఠి నంగీకరించి యట్టిసమాసమునుమాత్రము చేయనగుననియు నట్టి షష్ఠి ద్వితీయాతుల్యాకారమునంది నిల్చుననియు, నట్టియెడల ద్వితీయకు లోపము ప్రకృతసమాసవిధిచేఁ గల్గనేరదనియు నచ్చోటి ద్వితీయాసంబంధియగు తిజ్మధ్యశాస్త్రసిద్ధమగు ద్రుతము మాత్రము (ర.ఆ విమ.) 'ద్రుతస్య సర్వత్ర లుక్సమాసేషు' (ర.ఆ విమ.) అను

మాబోఁటులకుఁ బ్రియంబైనపనికి. (ఆర. 2 ఆ. 3ఓ.) సీ.....తే.గీ. సిద్ధులకు ననుఁబోంట్లకుఁ జెప్పనేల. (ద్రోణ. 1 ఆ. 13ఴ). తే.గీ. అలిగి జమునాలుకయుఁ బోని యతులశక్తి. (కర్ణ. 3 ఆ. 1ఓ.ఆ ప.) సీ. గిరిశృంగములఁబోని కరిశిరముల (కర్ణ. 3 ఆ. 12ఓ). ఆ-వె. 'తన్నబోనిదానిఁ దన్వి' అనుచో 'తన్నపోలుదానిఁ దన్వి'యని కవిప్రయుక్తమైయుండు. (ఆది. ర ఆ. 23ర.)

సూత్రముచొప్పున లోపించుననియు నెఱుంగనగును. ఉదా:—రామునియొక్క + బాణము = రామునిన్ + బాణము = రామునిబాణము. రాముయొక్క + బాణము = రామున్ + బాణము = రాముబాణము. రామునియొక్క + కొడుకు = రామునిన్ + కొడుకు = రామునికొడుకు. రాముయొక్క కొడుకు = రామున్ + కొడుకు = రాము కొడుకు. మొ. "లోపశ్చవిభక్త్యాదేః" అనునది సార్వత్రికముకాదు. సమాసకము లందు సైతము విభక్త్యాదిలోపము సార్వత్రికముకాదు. (౨౭౦ విష) అయ్యాది సమాసకములందును జ్ఞాపకసిద్ధసమాసములందును బ్రయోగానుసారముగాఁ జెల్లును. ఉదా:—'కొమరునియొక్క యునికి = కొమరయునికి' అని యుండనేరదు. 'కొమరుని యునికి'అనియే నిల్చును. కావున సమాసకములందును మిశ్రాదిసమాసములందును నెల్లయెడల నీషష్ఠీభవేదిత్యాదిసూత్రము వర్తిల్లును.

సూత్రమునందలి 'ద్వితీయాతుల్యా' అనుదానికిఁ దంత్రముచే నావృత్తి నంగీకరించి, షష్ఠి, ద్వితీయాతుల్యా కారము గలదగునపుడె, ద్వితీయాతుల్యా = అట్టి ద్వితీయాంతమువంటి రూపముతో నిల్చునని వ్యాఖ్య చేసికొనవలయును. అనఁగా 'యొక్క' లోపించిన షష్ఠీరూపము తిఙ్మథ్యసూత్రముచేత ద్రుతముచేరక ముందటి ద్వితీయాంతరూపమును బోలియున్నపుడే యీసూత్రము వర్తిల్లునని తాత్పర్యము ఉదా:—సీతయొక్క + శక్తి = సీతనున్ + శక్తి = (పాతికనులోపము) సీతన్ + శక్తి = సీతశక్తి. ఇట్లే రూపసిద్ధి నంగీకరింపవలయునుగాని 'సీతనుశక్తి' మున్నగు ననిష్టరూపసిద్ధి నంగీకరింపరాదు. 'సీతనున్' అనుద్వితీయారూపములోని 'ను'అనునది "లుక్చ్సాత్మ్యా"త్తను సూత్రముచొప్పున విభాషను లోపింపఁగా (చూడు. ౧౩౧ విష.)'సీతన్' అనియేర్పడును. అట్టిరూపములోని తిఙ్మథ్యసూత్రసిద్ధద్రుతము చేరక ముందటి 'సీత'అనునది 'సీతయొక్క'అనుదానిలోని 'యొక్క' లోపించినదానిని బోలియుండునేకాని 'సీతనున్' అనుదానిలోని ద్రుతముచేరక ముందటి 'సీతను' అను నది యద్దానినిబోలి యుండదుగదా. కాన నిట్టి ద్వితీయాతుల్యాకారము (సీతనున్) నిల్వనేరదు. ఇట్లె నీ-నా-తా-మనశబ్దములయొక్క విభక్తి లోపించిన షష్ఠీరూపములు 'నీ-నా-తా-మన' అనునవి వానిద్వితీయారూపములను, 'నిన్ను-నన్ను-తన్ను-మనల' అను వానిని బోలియుండమిచేత 'నీ-నా-తా-మన'శబ్దములయెడల ప్రకృతమగు షష్ఠీ భవేదిత్యాదిసూత్రము వర్తిల్లనేరదు. మనలన్ - ద్వితీయ. (ఆది. ౬ ఆ. ౧౫౭ ప.) మనయొక్క షష్ఠి. (ఆది.౩ ఆ. 3౮).(౨౧౯ I విష.)ఉదా:—నావాఁడు-మావాఁడు-తనమాట - తమమాట - మనవాఁడు - మనవినత. తక్కినసర్వనామములచోట ద్వితీ యాతుల్యతయె గల్గును. ఉదా:—వానిమాట - వారిమాట. మొ. 'నీయొక్క

పుత్త్రుఁడు' మున్నగుచోటులందలి షష్ఠికి ద్వితీయాతాల్యము లేనప్పుడు 'యొక్క'కు సాంస్కృతిక మిశ్రసమాసములలో లోప మెట్లు కల్గునని శంకింపరాదు. "శబ్దేభ్యో యుష్మదాదిభ్య ఇత్యాది సూత్రము విశేషవిధిగ వానికి 'యొక్కలోపము' కల్గుట కథర్వణుఁడిచే సూత్రింపఁబడెను. (౭౭౧ విష.) ఇట్టిచోట్ల "యొక్క చ శేషేషష్ఠీ" అనుచోటి చకారముచేత "యొక్క" నిల్వదన్నను సనవచ్చును. కావున' నీయొక్క+పుత్త్రుఁడు = నీపుత్త్రుఁడు' మున్నగురూపములు నిర్బాధముగా సిద్ధించును. షష్ఠి ద్వితీయాకారముతో నుండువానికే యీవిధి చెల్లునపు డింక ద్వితీయాతుల్యాకార విధానము చేయ నేల యని శంకింపరాదు. సాహ్యములగు సాంస్కృతికమిశ్ర సమాసములలో సమాసావయవపదముల విభక్తులకెల్ల సమాసకముండువలెనే లోపము నంగీకరించినచో 'రామునియొక్క+కొమారుఁడు' అనుచో రామకొమారుఁడు" అనురీతి ననిష్టరూపము లుప్పతిల్లును. (విస్తర II ౩౬౯-౭౭౦-౭౭౧ విష.) యొక్కవిభక్తి వ్యవస్థలోను నిత్యముగా లోపించునుగాన రామునికొడుకు మున్నగురూపములకై షష్ఠీతత్పురుషమునుసూత్ర మంగీకరింపనేల యని శంకింపరాదు. రాజుయొక్క+ఆజ్ఞ = రాజుసాజ్ఞ మున్నగుచోట్ల సామాసిక 'సు' మాగమము సమాసాంగీకారములేక సిద్ధింపనేరదుగదా. ముతీయు నుత్తరపదలోప రూపకాదుల యర్థముల సిద్ధికి సమాసాంగీకార మత్యావశ్యకముగదా.

స్యా దుత్తరస్యేత్యాదిః—ఉత్తరస్యాపి = ఉత్తరపదలోపమందును సమాసపూర్వపదమునకు, ద్వితీయా అనియతా=ద్వితీయా తుల్యాకారము నియతము కానిదై యనఁగా గొన్నియెడలసూత్ర మువచ్చునని యర్థము. సుకా=సమ్మతమగును. అన్యత్రాపి=ఉత్తరపదలోపేతరసమాసస్థలములందును, తదిష్టిఃస్యాత్ = ఆద్వితీయాతుల్యాకారస్థితి గొన్నియెడల సమ్మతమగును. తత్ర=ఆవిషయమున, ప్రయోగః = మహాకవి ప్రయోగమె, కారణమ్=మూలము. ఉదాః—'జవ్వాది యమ్మకపు సెట్టి = జవ్వాదిన్+సెట్టి = జవ్వాదిసెట్టి. ఊరన్+తిరుగు+పంది = ఊరఁబంది. ఇట ద్వితీయారూపము లేదు. రెండువే లధికమగు నలువది = రెండువేలన్+నలువది = రెండువేల నలువది. ఇట్టివి సైతము త్తరపదలోపసమాసోదాహృతులె. మోమునెడి తమ్మి = మోముతమ్మి. తీఁగెవంటి కౌను = తీఁగెకౌను. వ్రేపల్లె యను వాడ = వ్రేపల్లెవాడ. ఇట్టివెల్ల 'అన్యత్రాపీత్యాది కుదాహరణములు. క్వచి త్ప్రత్యయేత్యాదికారిక ౭౭౧ I విషయమున వ్యాఖ్యాతమయ్యెను. ఉదాః—షష్ఠి ద్వితీయాకారముతోనె నిల్చుటక:—దానియొక్క+కలరూపు = దానిన్+ది+కలరూపు = దానిదికలరూపు. వారియొక్క+నిశ్వాసములు = వారిన్+వి+నిశ్వాసములు = వారివి నిశ్వాసములు.

రామునియొక్క+శక్తి = రామునిన్+ది+శక్తి = రామునిది శక్తి. తథాత్వ మ్మనుట చేత "సీతనుదిశక్తి - నిన్నుదుశక్తి" మున్నగు ననిష్టరూపములు గల్గనేరవు. 'సీత యొక్క+శక్తి = సీతన్+ది+శక్తి = సీతదిశక్తి' అనురీతినిమాత్రమె రూపసిద్ధి గల్గును. నీ-నా-తా-మనశబ్దములచోటసైతము షష్ఠి ద్వితీయాకారముతో నిల్వదు. కాఁగా 'యొక్క' నిభక్తివలెనె వానికి 'దు' ప్రత్యయము చేరును. ఉదా:— నీయొక్క+శక్తి = నీదుశక్తి - మీయుశక్తి. మొ.

క్వచిదసన్నివిభక్తేర్లోప ఇత్యాదికారిక ౨౭౦ మొ ౨౭౨ విషయమున వ్యాఖ్యాతము. 'ఇరువది యధికమును నొకటి' అనువిగ్రహముగల యుత్తరపదలోపిసమాసమున షష్ఠిచోట ద్వితీయాకారము నిల్వక ప్రథమయొక్క యాకారము నిల్చును. 'ఇరువదియొకటి' అనియే యగును. ఇరువదిటియొకటి యని కానేరదు. ఈసూత్రము "స్యాదుత్తరస్య లోపేపి....."అనుసూత్రమున కపవాదము. ఉత్తరపదలోపిసమాసమున షష్ఠి ద్వితీయాకారమున నిల్వక ప్రథమాకారమున సైతము నిల్చునని యర్థము.

బాలవ్యా. సమాసవిభక్తికి లోపం బగు లట్టునకుఁ గాదు. ఎఴి.

౨౭౦ I రామునిబాణములు. సరసపువచనములు. వేవెలుఁగు.

విషయము. గుణముల ప్రోక.

సంజీవని. ౨౭౦ I విష:—సమాసావయవపదముల విభక్తికి లోపంబు గలుగును. బా. తత్స. 3౧ సూత్రముచే విభక్తికి లడాగమంబు విధింపఁబడుటచే 'లట్టు' సైతము విభక్తిగ గణింపఁబడునుగాన దానికిని లోపము ప్రకృతసూత్రముచే సూరిమతమున బ్రాప్తించుచుండఁగా నట్టి లట్టునకు లోపంబు గలుగదని వచింప వలసెను. "రామునియొక్క+బాణములు" అనుచో 'రాముని' అనుదానియందలి 'ని'అనునది బా. తత్స. ౨3 సూత్రముచేఁ బ్రకృతికి విధింపఁబడినది గాన నయ్యది లోపింపదని సూరి యాశయము. కాన 'రామునిబాణములు' అనుచో విభక్తులకు లోపము రాఁగా 'రామునిబాణ' అనుదానికిఁ బ్రాతిపదికత్వముకలిగి ప్రథమా విభక్తి రాఁగా 'రామునిబాణములు' అనురూపము సిద్ధించె నని సూరి తాత్పర్యము. ఇట్లె 'సరసములు వచనములు' అనుచో విభక్తిలోపము కల్గఁగా 'సరసము వచనములు' అని సిద్ధించెను. ముగాగమము ప్రకృత్యవయవము గాన నయ్యది లోపింపదని సూరితలంపు. బా. సంధి. 3౭ సూత్రము చొప్పున ముగాగమ, ముపర్ణముసకు 'పు'వర్ణాదేశము రాఁగా 'సరసపువచనములు' అనురూపము సిద్ధించెను. 'వే+వెలుఁగులు (గలవాఁడు)' అనుచో బహువ్రీహిని బ్రథమావిభక్తిలోపముకల్గి

ప్రాతిపదికత్వము కల్గఁగా ప్రథమావిభక్తి యుదయించి 'వేవెలుఁగు' అనురూపము సిద్ధించెను. 'గుణములయొక్క ప్రోక' అనుచోఁ బయిరీతినె రూపసిద్ధి నొన్నది. ప్రకృతసూత్రముచొప్పున లట్టునకు లోపము కల్గలేదని యొఱుంగనగును. సూరి 'ల' అనుదానినిఁ జింతామణిచొప్పున ద్వితీయావిభక్తి ప్రత్యయముగా నంగీకరింప కుండుటచేతను 'టా'ది పరకత్వమునఁ బ్రకృత్యాగమముగా నంగీకరింపకుండుట చేతను 'షష్ఠీ భవే ద్ద్వితీయాఽల్యేత్యాదికమగు ప్రక్రియను మార్చుటచేతను బయిరీతిని సూత్రించుకొనవలసివచ్చెను. ఈసూత్రములోని యనుపపత్తు లీవఱకే కొన్నిచూపఁబడినవి. (వి స్త. II ౩౬౯-౭౭౦ పుట.)

అలౌకికవిగ్రహవాక్యములోనే సమాససంజ్ఞకల్గి యట్టి సమాసమునకుఁ బ్రాతిపదికత్వము సిద్ధించి తదవయవీభూత సుబ్విభక్తిలోపము కల్గునపుడు 'లట్టునకుఁ బ్రాప్తి యొట్లు? "లట్టునకుఁ గాదు" అనువిధానము సానుస్వముచేసది రాదగినచోటి విభక్తులు లోపింపవన్నచో నందును ననుపత్తులు తోఁచుచున్నవి. లట్టు లోపింప నపుడు దాని మూలములగు విభక్తులును లోపింప వనక తీరదుగదా. ఇంక లట్టు రానిస్థలముల సమాసవిభక్తులే లోపించునని సూత్రమున కర్థముచేయవలసివచ్చును. 'గుణములప్రోక' అను నుదాహరణమునుబట్టి విభక్తిప్రత్యయము లోపించి 'ల' మిగులు ననుట దుర్ఘటము. 'ల' అనుదానితోఁగూడిన మొత్తము విభక్తియగునపు డందుఁ గొంతభాగము లోపించునను నర్థ మెట్లు లభించును.ఉదాహృతినిబట్టి యంగీకరింతమన్నను 'గుణములప్రోకలతో' అనుచో "గుణములప్రోకల" అనుదానికిఁ బ్రాతిపదికత్వము సిద్ధించి యనిష్టరూపోత్పత్తి దుర్వారమగును. సమాసపూర్వపద విభక్తి లోపముమాత్రమె సూరికి సమ్మతమన్నచో నుత్తరపదస్థ విభక్తితోఁ గూడిన భాగమునకే యసిష్టమగు సామాసికప్రాతిపదికత్వము సిద్ధింపవలసివచ్చును. సమాస మున నుత్తరపదస్థవిభక్తియే లోపింపదన్నచో సముదాయమున కేకపదీభావమే దుర్ఘటమై సమాసమునకుఁ బ్రాతిపదికసంజ్ఞ లేకపోవలసివచ్చును. మఱియు మధ్యమ పదలోపిసమాసమున నుత్తరపదలోపము నుపమానవాచకలోపము మున్నగునవి సిద్ధింపమింజేసి యనేకములగు కవిప్రయోగము లీసూరిమార్గమున సంగ్రహింపఁ బడనేరవు. కాన నీసూరిమార్గ మపమార్గ మనకతీరదు.

తత్పురుష కర్మధారయ ద్విగు సమాసవిధులు.

అందుఁ దత్పురుషసమాసము.

శబ్దా త్తచ్ఛబ్దాతః. (ఆం. బిం. సంధి. ౪ కా. అహో ౧౯౩ పుట)

నన్నయాభ. సంబన్ధే క్వచిదర్థః స్యా । దసంబన్ధే విలక్షణః (విక్ర.
౨౩౧.విష. సంధి. ౩౬. కారి. అహో. ౨౩౪. 3౮౬. పు).
శబ్దేభ్యో యుష్మదాదిభ్యో । స్వమాసోపి గురు ర్భవేత్.
32. (విక్ర. అజా. ౧౯. కా. అహో. ౨౭౮. పు)

కల్పతరు. ౨౭౧ విష:—'శబ్దాత్.....' అను నన్నయకారికయు 'సంబన్ధే.....'అను వికృతివివేకకారికయు ౧౦౭ విషయమున వ్యాఖ్యాత ములు. యుష్మదంతపదములకుఁ దచ్ఛబ్దార్థకము లుత్తరపదములగునపు డట్టి తచ్ఛబ్దా ర్థకములగు "అది - అవి" శబ్దములు స్వార్థమునె యనఁగా నచటి సంబంధార్థమునే బోధించుననియు వాని 'అ' కారము బహుళముగా లోపించుననియు నట్లె కొన్ని విశేషణములు తచ్ఛబ్దార్థకములతో కర్మధారయ మగునపు డట్టివిశేషణములు విధేయకోటి నధిరోహించుననియు నట్టియెడల సైతము 'అది - అవి' శబ్దముల 'అకారము' వికల్పముగ లోపించుననియు "శబ్దాత్.....సంబన్ధే....." అనుకారికలకుఁ దాత్పర్యము. ఉదా:—రామునిఁయొక్క+అది = రామునిది, తెల్ల+అది = తెల్లది మొ. 'తెల్లది'. మున్నగునవి కర్మధారయాభాసములు. తెల్లది-తెల్లదానిన్ - తెల్లదానిచేన్ - చిన్నవి - చిన్నవానిచేన్. చదువుచున్నవాఁడు చదువుచున్నవానిచేన్ - మొ. ఆ. వె.....స్వయం । వరము చేయుచున్న వాఁడు వాఁడు (ఆది. ౭. ఆ. 3౬). "నల్లనివాఁడు.....నల్లనియది..... ఇత్యాద్యాః కర్మధారయాభాసాః". (అహో. ౪33. పు.) కడు మొదలగు కొన్ని విశేషణముల కిట్టి సమాసము చూపట్టలేదు.

శబ్దేభ్య ఇత్యాది:—యుష్మదాదిభ్యః = 'నీ - నా - తా - మన' అనెడి, శబ్దే భ్యః = శబ్దములకంటెఁ బరముగ నున్నశబ్దములకు, సమాసోఽపి = సమాసము సైతము, గురు ర్భవేత్ = సాధువగుచున్నది. యుష్మదాదిశబ్దముల షష్ఠి ద్వితీయా కారమున నుండదుగాన వీని షష్ఠీసమాసము "షష్ఠీ భవే ద్ద్వితీయాతుల్యా....." అనువిధికి (౨౭౦. విష.) విషయము కాదు. సమాససామాన్యనిర్వచనప్రతిపాదకమగు నలో కికవిగ్రహమునందె సమాససంజ్ఞ కల్గెడిపద్ధతి చొప్పునఁ బ్రక్రియ నడచినచో - మీఁయొక్క+ఆన - తమయొక్క+ఆన" మున్నగుచోటులందు "నీయాన - తాయాన" అనురీతి నసిద్ధరూపములు గల్గవలసివచ్చును. మఱియు మిశ్రసమాసము నన్నయాధర్వణీయసమ్మతము కామించేసి నీ యాజ్ఞ మున్నగునవి సాధువులు కాక పోవలసివచ్చును. కాఁగా వాని సమాస మిట్లు ప్రత్యేకముగ నుపదేశింపఁబడినది. ఇట్టి ప్రత్యేకవిధానజ్ఞాపకముచేత 'నీయాన'మున్నగు సమాసకము లేకఁక 'నీయాజ్ఞ'

మున్నగు మిశ్రసమాసములును సిద్ధించుచున్నవనియు, వీనియెడల సమాససామాన్య పద్ధతి సయితము వర్తిల్లనేరదనియు (వర్తిల్లినచో 'మీయాజ్ఞ'యనుచోట 'నీయాజ్ఞ' అని యేర్పడవలసివచ్చును) నిదియునొక జ్ఞాపకసిద్ధసమాసమె యనియు, వీని యీ సమాసవిధి యపి శబ్దముచేఁ బాఠీకమునియు, నీసమాసవిధానము సప్రయోజన మగుటకై సమాసవిభక్తిలోపము మాత్రయు జరుగుననియు విశదమగుచున్నది. ఉదా:—నీయొక్క+ఆజ్ఞ = నీయాజ్ఞ. నీయొక్క+ఆన = నీయాన. మీయొక్క+ ఆజ్ఞ = మీయాజ్ఞ - మీయొక్క+ఆన = మీయాన, మొ. ఇట్టిసమాసము కలుగని పక్షమున 'నీయొక్కశక్తి = నీదుశక్తి - నీశక్తి మీదుశక్తి - మీశక్తి మున్నగు వ్యస్తరూపములును సమ్మతములగును. వ్యస్తతయందును యొక్క విభక్తిలోపించునుగాన 'నీశక్తి - మీశక్తి' మున్నగునవి వ్యస్తరూపములును నగుచున్నవి. ఇట్లీరూపములు సిద్ధించునపు డింక నేతత్సమాసవిధాయకసూత్ర మేల యని శంకింపరాదు. వీనిసమాసమునే యుపదేశింపనిచో 'నీయొక్క+అది = నీది - మీయొక్క+ అది = మీది - నాయొక్క+అవి = నావి మున్నగుస్థలములందు "శబ్దాత్తచ్ఛబ్దాతః" (౧౦౭ పుట, ౩౭౦. పుట,) అనుసామాసికసంధిశాస్త్రము వర్తిల్లమించేసి 'అది - అవి' శబ్దముల 'అ' కారమునకు లోపము సంభవింపకపోవలవచ్చును. యుతీయు సంబన్ధే క్వచి దిత్యాదిచొప్పున నిష్టార్థసిద్ధియుఁ గల్గకపోవలసివచ్చును. (విస్తర) వీనిసమాసము వైకల్పికముగాన సమాసాభావపక్షమునఁ బయి నుదాహరించిన

విస్తర. ౨౭౧పుట:—అహోబలపండితుఁడు "శబ్దేభ్య" ఇత్యాదికారికయొక్క యుపయోగమును సరిగ గ్రహింపక దీనిని "విషయ నిమిత్తాది జేత్యాది చింతామణి సూత్రసందర్భమున నుదాహరించెను. అట్లయినను 'నీ నా తా మున' శబ్దముల సమాసమునకు సాధుత్వ మెట్లని శంకించుకొని (షష్ఠీ భవే ద్ద్వితీయాతుల్యేత్యాది చొప్పున ద్వితీయాతుల్యాకారము లేమ. సమాసక మనుటకు విభక్తిలోపము ప్రాతిపదికము నిల్పుట మున్నగునవి లేవు) నన్నయప్రయోగములనుబట్టి వానిసమాసము సాధువని యీక్రిందురీతిని వ్రాసెను. "నీ నిమిత్తంబున నిత్యాది తత్పురుషసమాసో ఒపి సాధుఃనీ । కారణంబునఁ జేసి సర్వజగంబులోఁగల భూపతుల్. తనకుల బ్రాహ్మణు. తమ తమకులముల్ ఇత్యాద్యాచార్యప్రయోగాత్. సమాసస్య తత్పురుషత్వే వారల కారణమునఁ నెగ్గుపుట్టెఁ గొవ్వులకున్. ఇత్యాద్యాచార్య ప్రయోగ వీన - అథర్వణాచార్యేణ తు. శబ్దేభ్యో యుష్మదాదిభ్య । స్సమాసోపి గురు ర్భవే దిత్యుక్తమ్" (అహో. ౨౭౮ పుట.) కవిజనసుండసకర్త పైయహోబల పంక్తుల తాత్పర్యమును సరిగ గ్రహించికొనక మిక్కిలి యసంగతముగ వ్యాఖ్యచేసెను.

"నీళ్ + క్తి - మీళ్ + క్తి - నీదుళ్ + క్తి మీదుళ్ + క్తి" అనువానివలె. "నీయది - నాయది - మీయది - మూయవి - తమయవి మున్నగురీతిని "శ్చ్వా త్తచ్ఛబ్దాతః" అనుసూత్రము (౧౦౭ పు.) చొప్పున 'అ' కారలోపము కల్గని రూపములు సిద్ధించును. నీదుళ్ + క్తి - మీదుళ్ + క్తి" అనునని సమాసరూపములని భ్రమింపరాదనియు "నీళ్ + క్తి - మీళ్ + క్తి" అనురీతిని మాత్రమె సమాసరూపములన్న ననవచ్చుననియుఁ బ్రకృతళ్ఛబ్దేభ్య ఇత్యాదిసూత్రమె విశదీకరించుచున్నది. దువర్ణ కాంతములు వ్యస్తములగుటచేతనే స్వరపరకసంధిలో "షష్ఠ్యా ఉతోఽచి నుమ్ నేచ" అను సామాసిక నుమ్ము రానేరదు. ఉదా:—నీదు+ఆజ్ఞ = నీదాజ్ఞ, నీదు నాజ్ఞ అని కానేరదు. చ.....నీదయ సముగ్రత యాపరిపాటి యేమనన్ (రాఘు. ౧ ఆ, ౪౪ ప.) 'నీదు+అయసమగ్రత+ ఆపరిపాటి (అయ శుభావహోవిధిః)' అని భారతపఱిమున ఛేదము. 'నీయొక్క+దయ యొక్క+సముగ్రత' అని రామాయణపఱిమున నర్థ మెన్నునది. మఱియు 'ది-వి-దు' ప్రత్యయములు 'యొక్క' విభక్తి పర్యాయములు గాన నివి సదా విశేష్యముతోనె యన్వయించును. క.....తనదుకీర్తి వెలుంగన్. (ఆది. ౫ ఆ. 32.) నీ..... వారివ ధమ్మిల్ల భారావకలిత దివ్యామోద నవపుష్ప దామములయు!.....వారివ .....వారివ (ఆది. 3 ఆ. ౧౫౬.) ఇందు "వారి+వి+అ = వారివ" అనురీతి

"యుష్మదాదిశబ్దములకంటెఁ బరమైన సమాసముందును నిమిత్తపర్యాయపదంబులకు సర్వవిభక్తుల ప్రయోగము శ్రేష్ఠమగును. ఉదా:—నీ నిమిత్తంబున్ - ఇచ్చటఁ దృతీయ - నీకారణంబునఁజేసి సర్వజగంబులోఁ గలభూపతుల్ - ఇచ్చటఁ బంచమి. అలుక్సమాసముందును గలదు. వారల కారణమున నెగ్గు పుట్టెఁ: గౌరవ్యులకున్ - ఇత్యాదులు గ్రహింపవలయును." అని యిట్లు శబ్దేభ్యోయుష్మదాదిభ్య ఇత్యాది కారికకు వ్యాఖ్యచేయఁబడెను. (నిక్క. అజం. ౧౯ కారికాత్వ.) నారాయణీయాంధ్ర వ్యాకరణగ్రాణపతివివరణకర్తలు పయియహోబలపండితీయపంక్తులనె యనుసరించిరి. "తే గీ.....। సాధువు సమాసమున్ యుష్మదాదులపయి" వివృతి = '..... నీ। కారణంబునఁజేసి సర్వజగంబులోఁ గలభూపతుల్. వారలకారణమున నెగ్గు పుట్టుఁ గౌరవ్యులకున్' మొ. (నారా. గాణ. 30౫ కారి. సమా. 3 పద్య. ౩౬౦ పుట.) "వారలకారణమున....." ఇత్యాదిపద్యభాగ మిట నహోబలపండితీయమునఁ బడియున్నదని యొక్కింతఁబడెనే కాని దీని కిటఁ బ్రస్తుతిలేదు. 'వారలన్' అనునది యుష్మదాదులలోఁ జేర్పఁదగినది కాదు, దానిని 'షష్ఠీ భవే ద్వితీయే' త్యాది చొప్పున 'వారలయొక్క + కారణము = వారలన్ + కారణము = వారలకారణము' అని సాధింపనగును.

నవధారణార్థకశబ్దవ్యవధానము సైతము వీని వ్యాప్తతను విశదీకరించుచున్నది. (చూడు, ౨౫౧ I విష.).

సర్వశబ్దంబులు సంబంధంబునందుఁ దచ్ఛబ్దంబుతోడ సమసించును. ఆ.

నావాఁడు - నాయది. ఇంటివాఁడు - ఇంటిది. రామునివాఁడు - రామునిది.

ధాతుజనితశేషణంబులకు విభక్తి వివక్షించునపుడు తచ్ఛబ్దం బనుప్రయుక్తం బగు. ౯

బాలవ్యాకరణ. వచ్చినవాఁడు - వచ్చినది. రానివాఁడు - రానియది.

వివరణము. ఎల్లయెడల ధాతుజనితశేషణంబుల కట్టి యను పదంబు

౨౭౧ I విషయము. విభాషననుప్రయుక్తంబగు. ౧౦.

వచ్చినట్టిరాముఁడు - వచ్చినరాముఁడు - వచ్చునట్టి వాఁడు - వచ్చువాఁడు.

యుష్మదస్మదాఖ్యార్థకంబుల కుత్తరపదంబు పరంబగు నపుడు దుగాగమంబు విభాషనగు. ౧౧.

నీదుకరుణ - నీకరుణ - నాదు నేరిమి - నా నేరిమి.

తనదు రూపు - తనరూపు.

సంజీవని. ౨౭౧ I విష:—సమస్తపదములును సంబంధార్థమున తచ్ఛబ్దార్థకములగు "అది - అవి - వాఁడు" మున్నగుపదములతో సమసించునని యర్థము. శేషషష్ఠ్యంతపదము సంబంధార్థకమై యగుచుండఁగా మరల నట్టి యర్థమందే తచ్ఛబ్దము సమసించు ననఁగా నట్టి తచ్ఛబ్ద మచట స్వార్థమునే బోధించునని తాత్పర్యము. 'నాయొక్క+వాఁడు = నావాఁడు' మున్నగు నుదాహృతులలో "సమాసవిభక్తికి లోపంబగు....." (౨౭౦ I విష.) అను ౨౫ సూత్రముచే యొక్కవిభక్తి లోపమును జేయనగునని సూచి యాశయము. 'ఇంటియొక్క+అది = ఇంటి+అది' అని యేర్పడఁగా, బా. సంధి. ౪౫౫ సూత్రముచొప్పున 'అది' శబ్దాకార లోపము రాఁగా 'ఇంటిది' అనురూప మేర్పడును. ఇట్లె "రామునియొక్క+అది = రామునిది" అనియు సిద్ధించును. ఇంటిది మున్నగువానినుండి 'ఇంటివి - ఇంటి దానిన్ - ఇంటిదానిచేతన్' మున్నగురూపముల సూహించునది.

౯ సూ-వ్యాఖ్య:—ఆచ్ఛికవిశేషణములకు విభక్త్యంతరూపభేదములుండవు. అవి స్త్రీపుంసములు గాన వానికిఁ బ్రథమైకవచనలోపము కల్గి పదత్వము సిద్ధించును.

అట్టి విశేషణము విశేష్యముతోఁ గర్మధారయముగ సమసించును. ఉదా:—చదివిన పుస్తకము. మొ. ఇట్లె థాతుజవిశేషణములు తచ్ఛబ్దార్థకములగు 'అది - అవి - వాఁడు' మున్నగువానితో సమసించును. కాని యంశలి తచ్ఛబ్దార్థకమున కర్థవిశేషముండదు. ఉదా:—వాఁడు వచ్చినవాఁడు = వాఁడు వచ్చినాఁడు. మొ. ఇంక నిట్టి తచ్ఛబ్దార్థకముతోడి సమాసమునూలమున- నట్టి థాతుజవిశేషణమునకు విభక్తి యోగయోగ్యత వాక్యమున విధేయ మగుట మున్నగు ప్రయోజనములు గల్గును. ఉదా:—వచ్చిన+అది = వచ్చినది. (బా. సంధి. ౪౫ సూత్రముచే 'అ' కారలోపము) దీనినుండి 'వచ్చినవి - వచ్చినదానిన్ - వచ్చినదానికిన్ - వచ్చినదాన' మున్నగురూపము లేర్పడును. "అది వచ్చినది" అనుచో "అది వచ్చెను" అను రీతిని విధేయతయుఁ గల్గును. ఇట్లె 'రానివాఁడు - రాని యది' మున్నగువాని నరయునది. బా. సంధి. ౪౫ సూత్రముచొప్పున 'అది' శబ్దపు 'అ' కారము లోపింపనపుడు 'రాని యది' అనురూప మేర్పడును. సూత్రములోని "థాతుజ విశేషణంబులకు" అనునది పెక్కువిశేషణంబుల కుపలక్షణము. ఉదా:—చిన్న + వాఁడు = చిన్నవాఁడు - చిన్నవానిన్. చిన్న+అది = చిన్నది-చిన్నదానిన్ - రెండవది - రెండవదానిన్ - రెండవవాఁడు - రెండవవానిన్. మొ.

౧౦ సూ-వ్యా:—అట్టిశబ్దము తాదృశార్థకమగు విశేషణము. అయ్యది థాతుజవిశేషణముల తుది నర్థవిశేషబోధము లేకయే విభాషగ నిల్చునని యర్థము. ఉదా:—వచ్చినట్టివాఁడు - వచ్చినవాఁడు. వచ్చినట్టిది = వచ్చినది. సీ. అనవుడు నద్దేవి యాదరభరితయై బాలార్కబోధితపద్మజాత। యైనట్టి దాన శ్రీయున లక్ష్మి నా భూతి యనఁగ వెలుంగుదు. (శాంతి. ౫ ఆ. ౮ ప. సూ. రా. ని.). అట్టి - ఇట్టి-ఎట్టి శబ్దములు మహాద్వాచకతచ్ఛబ్దముతో సమసింపఁగాఁ దచ్ఛబ్దలోపమున "అట్టిఁడు - అట్టిరు - ఇట్టిఁడు - ఇట్టిరు - ఎట్టిఁడు - ఎట్టిరు" అనురూపములు సిద్ధించును. (ఆం VIII విష) 'అట్టిది' అనుదానినుండి 'అట్టియందు' ఇట్లె 'ఇట్టియందు' అని యేర్పడును. (ఆం VIII విష) ఉ.....దుష్టనిగ్రహము పూని జగంబులు గాచునట్టి తో। బుట్టువు. (ఉద్యో. 3 ఆ. ౧౧౮) థాతుజవిశేషణములకు 'అట్టి' శబ్దమువలెనె "ఇట్టి" శబ్దమును 'అది' శబ్దమువలెనె 'ఇది' శబ్దమును ననుప్రయుక్తము లగుట గలదు. తే-గీ. అనఘ యీర్ష్యాశి యిచ్చిన యట్టిశాప। ము.....(ఆర. ౧ ఆ. 3౬౭.) సీ. ఒక్కకర్ణంబు నీలోత్పలశ్యామమై తనువెల్ల శశిహంసధవళమైన। యిట్టిగుఱ్ఱములు వే యిక్కన్యకుంకువ.....(ఆర. 3 ఆ. ౧3౭.). క. ఏ నిన్ను మామ యనియెడు। దీనికిఁ దగ నిమ్ము భారతీకన్యక (నిర్వ ౧ ఆ. 3.) ప్రయోగ

ములు:—ధాతుజవిశేషణములమీఁది తచ్ఛబ్దానుప్రయోగమునకు:—క..... వీని విడువరు। యని నోడినవాని హీనుననయశోవీర్యున్. (ఆది. 2 ఆ. 82.) ('వీనిన్' అనునపుడు 'ఓడినవానిన్' అనుచోటి తచ్ఛబ్ద మర్థవంతము కానేరదుగదా) వ. వీరి నిందఱి రక్షించుట నీకుఁ బ్రియంబని .....తే. వీరి సుఖసుప్తులై యున్న వారి నిద్ర। నెడఁగ బోధింపనోప.....(ఆది. 4 ఆ. 187). ఉ.....వాఁడిట వచ్చువాఁడొ యే। నందుల కేఁగుదాననొ.....(ఆర. 3 ఆ. 303.). విధేయకోటి నధిరోహించునపుడేకాక నిశేషణ మగునపుడును దచ్ఛబ్దవకార లోపము గలదు. క. మున్నిట్టి భవదనుగ్రహ। మెన్నఁడు గన్నారు గలరె యెవ్వారలు.....(హరి. ఉ. భా. 4 ఆ. 218 ప.) క. ఎంత యెఱుక గలవారును దు। ర్వారవికారముఁబొందెదు। వారు.....(ఆర. 1 ఆ. 34.) చ.....తీర్థ యాత్ర చనువాఁడు పరాశరుఁ డన్నసీఁ ద్రుఁడు.....(ఆది. 3 ఆ. 36.) (చను పరాశరుఁ డని యర్థము.). విశేష్యమును దొలి నిలిపి కొంతవాక్యము నడువనిచ్చి విలంబాసహనమునఁ దద్విశేషణమును దద్ధర్మార్థకముగను దచ్ఛబ్దానుప్రయోగము గలదానిగనుఁ బ్రయోగించుట నన్నయసంప్రదాయము. "అయ్యుదంకుండు గురు కార్యధురంధరుండై గురుపత్నినియోగంబునఁ బౌష్యం డనురాజు దేవికుండలం బులఁ బ్రతిగ్రహించి తేరం బూని వనంబులో నొక్కరుండ చనువాఁ డెదుర..... నొక్కదివ్యపురుషుం గని.....(ఆది. 1 ఆ. 87. ఇట్టిదె ఆది. 1 ఆ. 103 పద్యమునఁ గలదు.) ఇతరులవాడుకలో నిచట చనువాఁ డనుచో 'చనుచు' నని ప్రయోగింపఁబడును. (ఇట్టి దింకను ఆది. 2 ఆ. 32. ఇందు రెండుస్థలములు గలవు.) సీ.....ఏ మరుదెంచు। వారము త్రైలోక్యవర్తి నంబుజభవప్రభవు నారదుఁ గని (ఆది. 4 ఆ. 118.). సీ.....ఆ-వె. కోడులాంగి యిపుడు గుఱుగొని పాంసుల। స్థలమునందు నిద్రతగిలెనదియు. (ఆర. 3 ఆ. 22 ప.) (తగిలె నది=తగిలెనును) ఆ-వె. నీరుఁ బొంబు దీర్ఘనిశ్వాసధూమరం। బాతులఁ జేసి కలుషమైన యదియు (సభా. 3 ఆ. 68) (కలుషమైన యదియు=కలుషమయ్యెనును.) విశేషణ ములకుఁ దచ్ఛబ్దానుప్రయోగము:—ఉ. ఒక్కొక్కవానివాకిట. (భాస్క. యుద్ధ. 18 ప.) ఒక్కొక్కవాని (భాస్క. యుద్ధ. 304 ప.) ఆ-వె. ఇట్టిదేని మనకు నిం దుండఁగా నేల (ఆది. 4 ఆ. 184.) ఆ వె. చెలఁగి లేవ నేడ్చు చిఱుతుకదాని. (ఆది. 8 ఆ. 82.) ఉ. మూనముకంబులు బ్రాణములు మంచివియే.....(ఉ. హరి. 4 ఆ. 132.) ఆదిశబ్దానుప్రయోగము లేని విశేషణప్రయోగము మత్తకోకిలము:- ...పూజనీయులు వీరిలోఁ। బ్రీతి నెవ్వఁడు సద్గుణంబులఁ బెద్ద యట్టి మహాత్ము...

(సభా. ౩ ఆ. ౪ ప.) క...పెద్దల। చరితం బల్పులకు నెఱుఁగ శక్యమె యెందున్. (సభా. ౩ ఆ.౧౯ ప.) ఉ...సూర్యభాణమే। నేసితి నింద్రుఁ దొట్టి సుర లెంతయు సంతస మందఁగా జగ। త్త్రాసి తమిస్రరాశి నిహతంబుగ దిక్కులు తెల్లగా మహో గ్రాసురు లాహవంబున భయంబడ మాతలి మెచ్చి యూర్వఁగాన్. (ఆర. ౪ ఆ. ౭౩ ప.) (తెల్లగా = తెల్లవిఱిగా.)

౧౧ సూ-వ్యా:— యుష్మదస్మదాత్మార్థకంబుల కనఁగా నీ-నా-తా శబ్దంబుల కుత్తరపదంబు పరంబగునపు డనుటఁజేసి సమాసమం దనునర్థము లభించుచున్నది. సూత్రి యుదాహృతులందును 'నీదుకరుణ = నీకరుణ' అని దుగాగమరహిత పాఠిక సమాసకూప ముదాహృతమగుటయు దుగాగమము సమాసాశ్రయవిధియే యని విశదపఱుచుచున్నది. 'నీయొక్క+కరుణ' అనుచో బా - సమా - ౩౫ సూత్రము చొప్పున యొక్కవిభక్తి లోపింపఁగా, యుష్మదర్థకాచ్ఛకశబ్దమునకు 'నీ' అనుదాని కంత్యావయవముగా 'దు' అనునది యాగమంబుకాఁగా 'నీదుకరుణ' అని యగును. దుగాగమాభావపక్షమున 'నీకరుణ' అని యేర్పడును. ఇట్లె 'నాదు నేరిమి' మున్నగు తక్కినవాని ప్రక్రియ నెన్నఁదగి.

'నీదుకరుణ' మున్నగు రూపములు సమాసములని సూరి తలంచుటసరికాదు. 'దు' అనునది యాగమమనుటయు సరికాదు. చింతామణి "దిః స్యాత్ సంబన్ధార్థే, సర్వస్మా; ద్యుష్మ దస్మ దాత్మభ్యః। ద్వితివర్ణకః" అని 'ది-దు' అనువానిని సంబంధార్థక ప్రత్యయములుగా నుపదే శించెను. అథర్వణాచార్యుఁడును "ది-వి-వర్ణకా" అని వీని ప్రత్యయములనియే వచించెను. కాఁగా నివి "యొక్క చ శేషే షష్ఠీ" అనుదాని కపవాదములగు ప్రత్యయములనుట స్పష్టము. కాన 'దు' అనునది సమాసాశ్రయ విధికాదు. నీను-నాదు మున్నగునవి షష్ఠ్యర్థకములగుటంజేసి యవి సమాసగతములె యన్నచో "నీను+ఆజ్ఞ" మున్నగుచోట్ల "షష్ఠ్యా ఉతోచి నుమ్ నేచ" అనుచొప్పున నుమ్మురాఁగా "నీదు నాజ్ఞ" అనురీతి ననిష్టరూపములు గలుగవలసి వచ్చును. "చ.....నీదయ సకుగ్రత యూపరిపాటి యేమనన్. (రాఘు. ౧ ఆ. ౪౪.) "నీదయ+యొక్క+సమగ్రత" అని రామాయణార్థము. "నీదు+అయసమగ్రత" అని భారతార్థము. (మూ. ౩౫౧ I విప.) క. ఆదట నీ-నా-తనయను। చోదుత్వము గలుగు షష్ఠి చూపెదు నెడలన్। నాదు కళాసంపదయును। నీదు వివేకంబుఁ దనదు నిపుణతయు ననన్. (కావ్యాలం. ౯ ఉల్లా. ౧౩౨ ప.) అని 'దు' అనునది షష్ఠీవిభక్తి యనియె పెద్దిరాజు వచించెను.

స్వస్వవిభక్తి వికారై ర్బహువశ్చ యథాతథం సమ
స్యన్తే. (ఆం. చిం. హాలం. ౧౯ కా. అహో. ౪౫౩ పు.)
సంస్కృతాన్ధ్ర పదాన్యత్ర । సముస్యన్తే యథాతథమ్।
సన్నయా. శ్రుతిరఞ్జన మాదాయ । విభక్త్యుపవిభక్తిభిః. (విక్ర.
౨౭౨ విషయము హాలం. ౨౪-౨౫ అహో. ౪౫౩ పుట.)
పూర్వత్వ మపరత్వం స్యా । న్నామ్నాం నేతుప్రయో
గతః. (విక్ర. హాలం. ౨౨ కారి. అహో. ౪౪౪ పు.)

కల్పతరువు. ౨౭౨ విషః— బహువశ్చ = అనేకములయిన శబ్దములు, స్వస్వ విభక్తివికారైః = తమతమ విభక్తులు మున్నగువాని వికారముతోఁ గూడినవై, యథా తథమ్ = యథేచ్ఛముగా సంస్కృతము లాచ్ఛికములతోను నాచ్ఛికములు సంస్కృతములతోను యథేష్టముగ, సముస్యన్తే = సమసించుచున్నవి. అధర్వణుఁడు దీనియర్థము విస్తరించి వివరించుచున్నాఁడు. సంస్కృతాంధ్రపదాని = తత్సమాచ్ఛిక పదములు, అత్ర = ఈ తెనుఁగుభాషయందు, విభక్త్యుపవిభక్తిభిః = సుబ్విభక్తుల తోడను సుపవిభక్తులతోడను సంకలితములై, శ్రుతిరఞ్జన మాదాయ = పండిత కవీంద్ర సమ్మతముగ, యథాతథమ్ = యథార్హముగా, సముస్యన్తే = సమసించు చున్నవి. సమాసగతపదముల పూర్వనిపాత (పరనిపాత) విషయము సంస్కృత వ్యాకరణమందే నిర్ణయింపఁబడియున్నను గాన సాధ్యసమాసములందును ప్రయో గానుసారముగా నిల్ప నగునని యథర్వణుఁడుపదేశించుచున్నాఁడు. నేతు = సమాసమందును, నామ్నామ్ = శబ్దములయొక్క, పూర్వత్వమ్ = పూర్వస్థితియు, అపరత్వమ్ = ఉత్తరపదస్థితియు, ప్రయోగతః = పండితకవీంద్రప్రయోగానుసార ముగ, స్యాత్ = అగును. ఉదా:— తటాకము నుదకము - తటాకమునీరు - చెఱువు నుదకము - చెఱువునీరు - అంచలరాయఁడు - రాయంచ. మొ. (౨౬౭-౨౬౭ I విష.) (౨౬౮ I విష.) ఆంధ్రవిభక్త్యుపవిభక్తిచిహ్నితములు కాని శుద్ధసంస్కృత పదము లాచ్ఛికములతో సాధారణముగ సమసింపనేర వని తాత్పర్యము. "బహు వశ్చానేకశబ్దాశ్చ యథా తథం వైకృతా స్సంస్కృతై స్సంస్కృతా వైకృతైశ్చ స్వస్వవిభక్తిభి రాపవిభక్తివికారైశ్చ మిళిత్వా సముస్యన్తే. మేటిమునిరాజు-బ్రహ్మదండపుఁ గైదువు - తెలితమ్మికంటి గేహిని పుట్టినింటి సంపత్తిపెంపు - కలువకంటి కటాక్షంపు గుంపులు. ఇత్యాదయో జ్ఞేయాః, ఏతేన-పాపరాజో (పాములయొక్క+ రాజు)పాపవిషము (పాముయొక్క+విషము) వేఁపగంధము (వేముయొక్క+గంధము) ఇత్యాది సమాసా అపి సాధవః" (అహో. ౪౫౩ పు.) "ప-ఁప-ంప" అను నాపవిభక్తి

కములు సమాసముండే వచ్చునని యీవఱకు వివరింపఁబడెను. ఇనుపముక్క - వేప చెట్టు - అంపశయ్య - ఎంపముక్క. మొ. (౨౨౭ మొ. ౨౩౩ వ. విప.)

సంస్కృతమునందువలెనె తెలుఁగుసమాసములందును ననేకవిధములగు సమాసాశ్రయవిధులు గలవు. పైని వివరింపఁబడిన వేపచెట్టు మున్నగుచోటులందు వచ్చు 'పఁపుఁంప' అనునవి సమాసాశ్రయకార్యములె. అట్లె ౧౭ విషయమునందలి సామాసిక ద్రుతలోపము ౧౮ II విషయమునందలి 'సింగపుఁగొదరు' మున్నగు చోటులందువచ్చు ద్రుతాగమము, ౯౬ విషయమునందలి సుమ్ము, (రాజినాజ్ఞ) ౧౦౫ విషయమందలి 'ఇ'దాగమము 'అ'ల్యాగమము (సీతోడిచెలిమి) (నాయందలి కరుణ), ౧౦౭ విషయమునందలి తచ్ఛబ్దాకారలోపము (నాది), మున్నగునవెల్ల తత్పురుషమున వచ్చు సమాసాశ్రయవిధులె యనఁదగును. ఇట్లె యీయాస్థలము లందలి సమాసాశ్రయవిధులు ముస్తుందుఁ జూపఁబడును.

> కేవల సంస్కృతశబ్దము వికృతిశబ్దముతోడ సరుసింపదు. దానంజేసి యనేకమాఱులు అల్పదండిత్యాదులు దుష్టము లని తెలియనది. (బాల. సమా. 3 సూ. వివృతి.)

బాలవ్యాకరణ వివరణము

కొండొకచో సమాసంబులందు నామ్వాది కనుమ్వాదుల ముపవర్ణంబులు పబ్బవర్ణంబులగు. ౧౯.

౨౭౨ I విషయము. నాఁపచేను - పాఁపత్రోడు, కనుపపులు - జనుపనార, నాము - పాము, ప్రేము - వేము, అమ్ము - ఎమ్ము. ఇవి నామ్వాదులు. కనుము - ఇనుము, ఉడుము, ఎనుము - జనుము - మినుము, ఇత్యాదులు కనుమ్వాదులు.

సంజీవని. ౨౭౨ I విష:—కేవల సంస్కృతేత్యాదికము బా - సమా - 3 సూత్రము వివరణములోని వాక్యము. అయ్యది ౨౬౯ విషయమున వ్యాఖ్యాత మయ్యెను. ఆంధ్రవిభక్త్యాదిచిహ్నితము కాని శుద్ధసంస్కృతశబ్దము వికృతిశబ్దముతో సమసించినచో దానిని వైరిపదముందురు. క. తుద వేఱుచేసి మఱి చ। క్కఁదనపుఁ దెనుఁగున నమర్చి కలవంబుజముల్। పదియు ననక కల వంబుజాపది యని కృతిఁ జెప్ప వైరిపద మనఁబరఁగున్. (కవిజనా. దోపా. ౨౭ ప.) క. తీర్ణవకూతురు సం। పూర్ణవరోడ శుభ మొసఁగు మీ కనఁగా। వైరిపదంబగుఁ దెనుఁగునఁ। గూరని సంస్కృతముఁ దెనుఁగుఁ గూర్చుటచేతన్. (కావ్యాలం. ౯ ఉల్లా. ౧౩౫ ప.) క. దినకరకోడుమినుగు [illegible] యని [illegible] చెప్పవసకు సాటి యన [illegible] ని।

దెనిఁగింప సంస్కృతములం। దెనుఁగులు సంధించిరేనిఁ దెగడుదు రార్యుల్. (ఆం. భూ. ౧౩౧ ప.) ఇట్లు లాక్షణికులెల్ల వైరిపదదోషమును నిరాకరించియున్నారు. పాల్కురికి సోమనారాధ్యుఁడు తనపండితారాధ్యచరిత్రమున "ద్విపద. జల్లి పూరక మపళోద్ధ మక్రమము.....వైకల్య మక్కుక్షి వైరిపదంబు.....ద్రాభ ఛందోవిరుద్ధం బాదియగు న। లాభప్రలాపోక్తి లాఘవం బనక। వసి గూర్చు కృతులు...బిలిబి లికృతుల్ కృతులె" అని వైరిపదమును నిరసించియున్నాఁడు.ఇట్టి సోమనారాధ్యుఁడె తనబసవపురాణమున వైరిపదదోషదూషితప్రయోగములు చేసె నని బసవపురాణపీఠికాకర్తగా రిట్లు వ్రాసిరి. "సోమనారాధ్యుఁడు బసవపురాణ మున మాత్రము ప్రయోగించిన వైరిపదములఁ జూపుచున్నాఁడను. పుట ౬ దీప గంభంబులు. పుట ౧౫ చౌదళాబ్జంబు. పు - ౩౬ ముల్లోకవంద్య - పుట 3౦ ముల్లోకనుతుఁడు - పు - ౩౪౦ ముల్లోకనాథుని - పు - ౪౪ నిత్యనేమంబు పు. ౫౫ నిత్యపడి. పుట ౧౩౪ నిత్య; (ఇట్టిని పెక్కుమార్లు) పు - ౫౫ పుడమిరాళ. పు - ౬౦-౬3 సర్వాంగకచ్ఛడము - పు - ౧౩౪ భక్తకూటులు. పు - ౧౭౮ మజ్జనబావి- పు- ౨౦౧ ఇతరవేల్పులు- పు- ౪౫-౨౦౫ తవనిధి- పు- ౩౪౦ తవరాజు- పు- ౧౫౮ తవరాజవల్లభుఁడు-పు - ౨౦౧ సిరిమహాదేవాదిసురలు-పు - ౧౪౦ ధర్మకవిలె ఇత్యాదులు." (బసవ. పీఠిక. ౯౭-౯౮ పుటలు.) సోమనారాధ్యునివంటివాఁడు తాను నిరసించిన వైరిపదమును పలుచోటులఁ బ్రయోగించె ననుట విశ్వసనీయము కాదు. పై నుదాహరింపఁబడినవానిలో 'దీపగంభము' అనుచోఁ గకారాదేశము ముద్రణ స్ఖాలిత్యమునియు 'కంభ'శబ్దము సంస్కృతమునఁ గలదనియు నీఅంశ వివరింపఁ బడెను. (విస్త. ౬౦ II విష.) నిత్యనేమము మున్నగుచోటులందలి 'నిత్య'శబ్దము 'నిత్య'శబ్దభవమగు నాచ్చికము. (కన్యాశబ్దము కన్య యయినట్లె) (విస్తర. ౬౦ III విష.). పుడమిశబ్దము సంస్కృతమని యీఅంశ నిరూపింపఁబడెను. (విస్తర. ౬౦ II విష.) 'సర్వాంగకచ్ఛడము' అనునది ముద్రణసంస్కారలోపకృతము - రెండు స్థలములందును వరుసగ 'కచ్ఛట - కచ్ఛటిక' అనునవి కవిప్రయుక్తము లననగును. "కచ్ఛా కచ్ఛటికా కక్షా పటీ - కౌపీన మిత్యపి" అని యమరము (త్రికాండశేషము). "కట్టితి సర్వాంగకచ్ఛట యనుచు" "అంతకుఁదగిన సర్వాంగకచ్ఛటిక" అని కవి ప్రయుక్తపాఠములు కానోపును. 'భక్తకూటులు' ముద్రణసంస్కారలోప కృతము. 'భక్తకూటములు' అని కవిప్రయుక్తము కానోపును. 'మజ్జనబావి'అను చోటి జకారము దంత్యమనిచో [illegible] 'ఇతరవేల్పులకు' అనుచో [illegible] ఇతరమతము

వాని వేల్పున కని యర్థము. "కాన కర్తల కర్త మానీలగళుండు" (బసవ. ఉ ఆ. 222 ప.) అని యిట్లు 'తనవేల్పు - ఇతరునివేల్పు' అనురీతి వాడుక కవి కల్పితము. 'తవనిధి-తవరాజు - తవరాజవల్లభుండు' అనురీతి వానిలో 'తప' అను సంస్కృతశబ్దమును దాని తద్భవమగు 'తవము' అను శబ్దమును గ్రహించి సమర్థింప నగును. తపధాతువునుండి 'పచాద్యచ్' ప్రత్యయమును నిల్పినను "తప"శ్శబ్దము నుండి 'అర్శ ఆద్యచ్' ప్రత్యయమును నిల్పినను 'తప' అను 'అ' కారాంతశబ్ద మేర్పడును. కాన "తపనిధి - తపరాజవల్లభుండు - తపరాజు" అనునవి సుసాధము లగును. "భూవి జను లెల్లను బొగడుచు నుండఁ। గవ్వనిది లేడరదాసయ్యకిడె. (బస. ఉ ఆ. ౯౯౨.) అను సీస్రాసస్థలమున 'తపనిధి' శబ్దభవము 'తవనిది' యని సమర్థింప నగును. 'తపస్వి' అనుదానికిఁ దద్భవము 'తపసి' అనియు 'కపిల' అనుదానికిఁ దద్భవము 'కవిల' అనియు భట్టారకుఁడె ప్రయోగించెఁగదా. (ఉ3 III విమ.) (తద్భవవికృతులు. విస్తర. ఓం II విమ. విస్తర. ఓం III విమ. చూచునది.) 'ధర్మ కవిలె' అనునది ముద్రణసంస్కారలోపకృతము. 'ధర్మకపిల' అని కవిప్రయుక్తమనం దగును. "మీరదత్తి మీ ప్రాత మీధర్మకపిల" (బసవ. ర ఆ. ౧౦౩3 ప.) ధర్మా ర్థము విడిచిన (వృషోత్సర్జనము) కపిలధేనువు. దీని తద్భవరూపము 'దమ్మకవిల'. 'ఆవుదల ల్వంచుచు నయ్య మీ దమ్మ। కవిలల మంచును గడుదైన్యపడుచు' (బస. 2 ఆ. 3౯2.) ధర్మకపిల నెన్నఁడును హింసింపరు. 'దమ్మకవిలె' అనిచెప్పి 'ధర్మముల చిట్టాపుస్తకము' అనుటయు సుసంగతముగా నుండదు. (విస్తర. IV ఉ3 III విమ.) ఇంక 'చౌదళాబ్జంబు-ముల్లోకవంద్య - ముల్లోకనుతుఁడు - ముల్లోకనాథుని-సిరిమనో దేవాదిసురలు.' మున్నగువానిలోని 'చౌ - సిరి' మున్నగునవి 'చతుర్ - శ్రీ' మున్నగువాని వికృతిరూపములు - మోఁడు అనునది దేశ్యము. ఇవి సాధ్యసమా నాధికరణసమాసగతములయి సిద్ధసమాసవ్యూహ్యావయవముతో నన్వయించుచున్నవి. కాన వైరిపదదోషమునకుఁ బ్రసక్తి లేదు. ఇట్టివి సాధువులె యని నిర్ణయించు నేకదేశాన్వయవిషయ మీవఱకు వివరింపఁబడెను. (అఱక I విమ.) పాల్కురికి సోమ నారాధ్యుని వైదుష్యము వర్ణనాతీతము. ఆతఁడు నియమోల్లంఘనము చేయువాఁ డని భ్రమింపరాదు. మతవిషయమునందువలెనె భాషావిషయమునందును నాతని పోకడలు వింతవింతలుగా నుండును. (చూ. విస్త. ఓం II విమ. విస్త. ఓం III విమ. తద్భవములు. విస్తర. IV ఉ3 III విమ. మూఱుమూలశబ్దముల ప్రయోగములు.)

బా. సమా. ౧౮ సూ - వ్యాఖ్య:— నానాద్యాది కనుబంధాదులకు సమాసము లుండు త్ర మాటు జే వ్యవహారవిధ క్రియలె యని వన్న యాధ్వ

ణీయాశేయము. (అ.అ 2 మొ. అ 33 వ. విమ.) తక్కిన యాపవిభక్తికములవలె నివి విభక్తులకు ముందు నిలుపవుగాన వీనివిధి సమాసాశ్రయవిధులలోని దనుటయొ యుచితమని సూరి యాపవిభక్తికప్రకరణమున వీని నుపదేశింపక ణిట సకారాస ప్రకరణమున వచించెను. నాము+చేను = నాఁపచేను (లేఁతచేను) జిత్తుబిందు పూర్వక మగునుగాన నామ్వాదులకు వచ్చు పవర్ణము బిందుపూర్వకమైయుండును. 'నాఁపచేను' అనుచో దీర్ఘపూర్వకమగుటచే పూర్ణపూర్వకత్వము లేదయ్యెను. ఇట్లె 'అమ్ము+శేయ్య = అంఁశేయ్య. ఎమ్ము+ముక్క = ఎఁపముక్క.' అనుచో మ్ముపర్ణస్థాన మున పజ్ఞురాఁగా నుడి తొలియిచ్చుమీఁది దగుటంజేసి ఖండబిందువురాదయ్యెను. పూర్ణము రాఁగా 'అంపశేయ్య' అని సిద్ధించెను. ఇట్లె యంటతనెఱుంగునది. 'కనుము+పులు' అనుచో మువర్ణస్థానమున 'ప' అనునది నిల్వఁగా 'కనుపపులు' (రెల్లుగడ్డి) అని యేర్పడెను. ఇత్యాదులు కనుమ్వాదులనుటచే గనుమ్వాదు లాకృతి గణమని తెలియునగును. నామ్వాదులు కనుమ్వాదులు స్త్రీసముఱె యని తోఁచెడి. "నాము = దే-వి-జొన్న లోనగువాని కొయ్యగాలుఁనఁ బిగిరించిన మొలక. దీనిని పసులు తిన్నను మృతినొందును" "జనము-వై-వి-ఒకవిధమైనపైరు. 'స్త్రీ—జనము గలంగె రాజనము మలంగె. (విష్ణు. పూ. 3 ఆ.) (దీనికట్టెలయందు నారతీయు దురు.)" (శే-ర) 'జనుము' అనునది కోశేములందు లేదు. పైప్రయోగములోని శేబ్దాలంకారనియమమునుబట్టియు శేణశేబ్దప్రకృతినిబట్టియు 'జేనము' అనియొ యుండవలయునని కోశకారుల యాశేయము. పయిఁకారణములచే నిదిమాత్రము నపుంసకసమ మనవలసియున్నది. కాని "జేనమ్ము - జేనంబు" అను ప్రయోగములు కానరావు. "శేణ-పు. (శేణ-అచ్) స్వనామఖ్యాతే తుపభేదే" "తుప-పు (తుప+ఱక్) హ్రస్వాకాశిషాయుక్తే కాశోటాదిద్రుమే" (శేబ్దస్తో) అనుచొప్పున పొట్టికొమ్మ లును నూడలును గలచెట్టు జనుము (జనము) కామింజేసి శేణశేబ్దభవము జేన మనుట విశ్వసనీయమై యుండలేదు. కాన 'జనుము' అని యుకారమధ్యమె యాశేబ్ద మునియు నిదియు స్త్రీసముమె యనియుఁ దోఁచెడిని.

కర్మధారయము

సంస్కృతపదేన పరిమిత, మూర్ధ్నిపదం కర్మధారయో భవతి. (ఆం. చిం. హాలం. ౧౯ కారి. అహో. ౮౫౩ పుట.)

ద్వ్యాద్యాది చతుర్వర్ణ । పర్యన్తజనామసు । లోపః
సాన్నా డ్వాదివర్ణానాం । శేబ్దే రా (యా) జాదికే పరే ।
అ.అ 33 వ. సూత్రము. క్వచి దత్త్వం క్వచి చాప్య త్త్వం । క్వచి దత్త్వం క్వచి

తృతా। క్వచిన్నత్వం యథాయోగ। మన్యచ్చ వ్యవ
హారతః. (విక్ర. అజం. 1౧౦౪-౧౦౯-౧౧౦ కారి.
అహో. 32౬ పు.)

కల్పతరు. 323 విభ:—పరిమితమ్ - ఆర్ధ్రిపదమ్ = అల్పాక్షరములుగల యాచ్ఛికపదము, సంస్కృతపదేన = ఆంధ్రవిభక్తిచిహ్నితముకాని శుద్ధసంస్కృత పదముతో, కర్మధారయో భవతి = కర్మధారయముగ సమసించును. ఉత్తర సూత్రమందలి "స్వస్వవిభక్తి వికారైః" అనుదాని స్వారస్యముచే నిందలి సంస్కృత పద మాంధ్రవిభక్తిసంపర్కము లేని దనునర్థము లభించును. ఉదా:—రామ:+సు+ అన+సు = రామన (౬౯ I విభ.) భీమ+అన = భీమన. పరగెను దొల్లి శ్రీపతి పండితయ్య (పండితా) భక్తయ్య (బసవ. ౪ ఆ. 1౧౪.). మొ. 'ఆర్ధ్రిపదమ్' అనునది యుపసర్జన సంజ్ఞకలదనియు సమాసపూర్వావయవము కావలెననియు నన్నయ యుపదేశింపలేదు. అన-అయ్య మున్నగునవి పూజ్యతావాచకములు. రామన = పూజ్యుడగు రాముడు. శ్రీపతి పండితయ్య = శ్రేష్ఠుడగు శ్రీపతిపండితుడు. ఈసూత్రమున కహోబలపతి వేఱువిధముగ వ్యాఖ్యచేసెను. అది సరికాదు. "స్వల్పం కేవలవికృతిపదం సంస్కృతపదేన సమస్య కర్మధారయసమాసో భవతి-వేఁడి పదోత్తారలు - వాఁడిమ యూఖములు - కలికి భుజంగకన్యకలు - వేల్పువీరభట వర్గము ఇత్యాది. కఱకు దర్భపూరిఱఱపులు. (ఆది. 2 ఆ. 3౩౬ పు.) ఇత్యాచార్య ప్రయోగే 'దబ్బపూరిపఱపులు' ఇత్యేవ పాఠ: - నాచులతలు ఇతి ప్రయోగే షష్ఠీతత్పురుషేణ కథంచి త్సాధుత్వ మున్నేయమ్.....స్వల్పత్వంచ షడ్వర్ణపరి మిత మితి నియమ: ఆర్ధ్రం షడ్వర్ణపర్యన్తం। పదం స్యా త్కర్మధారయే ఇత్యా ధర్వణవచనాత్. తేన - అతనిఁ దాఁకె, వేయిమున్నూఱు దంతావళములు ఇత్యాది తిక్కయజ్వాదికవిజనవచనాని సాధూని." (అహో. 8౫౩-8౫3 పు.) ఈయపవ్యాఖ్యనే "బా-గు-ప్ర" వ్యాఖ్యాతయు (బా. గు. ప్ర. 3౬౧ పు) గానపతవ్యాఖ్యాతయు (3౦౮ కా. ౧౧ ప. సమా.) ననుసరించిరి. ఈయహోబలవ్యాఖ్య సరికాదు. అహోబలపతి యిచ్చిన యుదాహృతులెల్ల నాంధ్రవిభక్తికార్యచిహ్నిత సంస్కృతపద ముల సమాసము లె యగుటంజేసి యవెల్ల "స్వస్వవిభక్తివికారై ర్బహువచ్చ యథా తథం సమస్యన్తే" (323 విభ) అను నుత్తర సూత్రమునకును దానివివరణమగు సంస్కృతాంధ్రపదా న్యత్ర। సమస్యన్తే యథా తథమ్....." ఇత్యా ద్యధర్వణకా రికకును లక్ష్యము లయియున్నవి. "వాఁడి-వేఁడి" మున్నగునవియు మయూఖములు-పదోత్తారలు మున్నగునవియు నాంధ్రవిభక్త్యన్తములె. ఈసూత్రములోని

సంస్కృతపదశబ్దము లెనుఁగు విభక్తుల సంపర్కము లేని శుద్ధసంస్కృతపరము. 'వేయి మున్నూఱు' అనునది నైదఱురములది గాన దాని సమూసము సాధు వనలేల ? 'తొమ్మిదివేల తొమ్మున్నూట యెనుబదిశ్లోకములు' (ఆది. ౧ ఆ. 3౫.) "నాలుగువేల మున్నూట పదునొకొండు శ్లోకంబులు. (ఆది. ౧ ఆ. 32.) ఇట్టి వీసందర్భమున నసేక ప్రయోగములు గలవు. ఇవియెల్ల సాధువులు కావా ? 'కటికి చీఁకటి తిండి కరములు' అను కవిపితామహ ప్రయోగము సాధువు కాదా ? మఱియు నాంధ్రవిభక్త్యంతముల సమూసములలోఁ గర్మధారయమె యనలేల ? తత్పురుషద్విగువులు మాత్రము సాధువులు కావా ? వేయి మున్నూఱు దంతావళము లనెడిది ద్విగు సమూసమేకదా ? పయినుదాహరించిన తొమ్మిదివేల తొమ్మున్నూట యెనుబదిశ్లోకంబులు మున్నగునవెల్ల ద్విగువు లేకదా ? 'పంటచెలిపట్టికూఁతు మహిమ' ఇత్యాదులగు తత్పురుషములు సాధువులు కావా ? కావున సంస్కృతపదే నేత్యాదిసూత్రములోని సంస్కృతపదము లెల్లువిభక్తుల సంపర్కమునందని సంస్కృతపదముల పరమె యనుటలో సందేహము లేదు (వి స్తర.) అట్టిచో-రామన-భీమన - సీతమ్మ - కృష్ణరాయఁడు మున్నగునవె యీసూత్రమునకు లక్ష్యములనియు నీ విశేషవిధిచేతనే యిట్టి సామాన్యశాస్త్రవిరుద్ధము శుద్ధసంస్కృతపదముతోడి మిశ్రసమూసము సాధువని విశద మగుచున్నదనియు నెఱుంగనగును.

అధర్వణనిసవరణము:—ద్వ్యష్టరాది = రెండఱురములు మొదలొకొని, చతుర్వర్ణపర్యన్త = నాల్గువర్ణములవఱకుఁ బరిమితిగల, జనసామసు = జనుల

విస్తర. I ౨౭3 విష:—పేటికావ్యాఖ్యాత పైసిద్ధాంతము నంగీకరించియు నిటఁ బహుంతరము యుక్తతరమునుచు నీక్రింకిరీతిని వ్రాసెను. "నిపుణముగఁ బరిశీలింప నన్నయ కాఁ బ్రయోగించిన 'కపిలకన్నులు - కపిలజడలు - కపిలగడ్డము'అను మొదలగు నాంధ్రవిభక్తి చిహ్నితములుకాని శుద్ధసంస్కృతపదములకుఁ దెలుఁగు పదములతో నైన కర్మధారయసమూసములను సంగ్రహించి సాధుత్వ మొసంగ నీసూత్రము ప్రత్యేకించి యారంభించెనేమో యని యనుమానము గలిగెడి" (ఖా. సా. వే. 3౭౬ పు.) ఇట్లనుమానించుట సరికాదు. ఇట్లంగీకరించినచో నింక శ్వేతకన్నులు - విపులగడ్డము మున్నగు నసంతము లగు ననిష్టరూపములు దుర్వారము లగును. ఇంక వైరిపదము దోషమె కాదనవలసివచ్చును. సంస్కృతపదేనేత్యాది నన్నయసూత్రములోని పరిమితశబ్దమె నిష్ఫల మగును. ఇంతకును నన్నయ కపిలకన్నులు మున్నగువానిని ప్రయోగింపనే లేదు. (౬3 III విష.) అవి యనింద్యగ్రాహ్యములు కావు. కేవలము నింద్యగ్రాహ్యములు.

బిరుదనామములలోని, రాజా (యూ?) దికే - శబ్దే = రాజు - రావు - రాయఁడు - అన్న - అన - అమ్మ - అమ - దేవి - శాస్త్రి - సెట్టి మున్నగు పూజ్యతను శైష్ట్యమును దెలుపుపదము, పరే = పరమైయుండఁగా, డ్వాదివర్ణానామ్ = సుబ్విభక్తులను, లోపః = లోపము, స్యాత్ = కలుగును. (డ్వాదు లనునది మూలభూత సుప్పులకే వాచకము) వానిలోఁ బూర్వపదము తుదిని - క్వచిత్ = కొన్నియెడల, అత్త్వమ్ = అత్త్వమును, క్వచిచ్చ = మఱికొన్ని చోటులందు, ఆత్త్వమ్ = ఆకార మును, క్వచి దిత్వమ్ = వేఱొక కొన్నియెడల 'ఇ'కారమును, క్వచిత్ = ఇంకొక కొన్ని చోటులందు, పతా = పవర్ణము, క్వచిత్ = కొన్నియెడల, మత్వమ్ = మవర్ణ మును, వ్యవహారతః = పండితవ్యవహారానుసారముగ, అన్యచ్చ = ఇతరకార్యజాత మును, యథాయోగమ్ = యథార్హముగ నగును. సంస్కృతపదేన పరిమిత మిత్యాది చింతామణిసూత్రసిద్ధ కర్మధారయములు జననామములందె కన్పట్టు చుండుటచే నధర్వణుఁ డిట్లు వివరించెను. సామానాధికరణ్యే స్వీత్యాదిసూత్ర ముచే సమానాధికరణ సాంస్కృతిక మిశ్రసమాసము లభ్యనుజ్ఞాతము లగు చున్నను (చూ. ౨౭౦ విష.) నితరశుద్ధసంస్కృతశబ్దము (తెల్గునిభక్తిసంపర్కము లేనిది) మహత్ పుంలింగముగాని మహత్ పుంలింగసమాచ్ఛిశబ్దముగాని కర్మధారయసమాస పూర్వావయవముగ నిల్చు ప్రయోగములు లేమిఁజేసి యట్టి సమాసము లట్లు జ్ఞాపకసిద్ధములు కానేరవని యీవఱకే వ్రాయఁబడెను. (చూ. ౨౭౦ విష.) "శ్లోకార్హ+సు+మగ+సు = శ్లోకార్హమగఁడు" అనరాదు. అట్టి కవి ప్రయోగములులేవు. అవి వైరిపదసమాసములు. కాని బిరుదజననామములం దట్టి వైరిపద సమాసములును కవిప్రయోగదృష్టము లగుటచే సాధువులే యని విశదపఱుచుటకై ప్రకృతసూత్ర మారంభింపఁబడెను. 'అ-ఆ ఇ ప-మ' మున్నగునని యట్టిసమాసమునందలి పూర్వపదాంతమున నిల్చుననియు వచిం చెను. పురుషవాచకముల తుదిని 'అమ-అప' అనునవి నిల్చెననుట సరికా దనియు, 'కృష్ణరాజు' మున్నగురీతిని 'అమ' మున్నగువానిపై మరల 'రాజు' మున్నగునవి నిల్చుట సరికాదనియుఁ దలఁచి కావలయు, పత్వ మత్వముల నుపదేశించినవాఁడయ్యెను. ఉదా :— రామ+సు+(రాముఁడు) ఆన+సు+ = రామన. భీమ+సు+అన+సు=భీమున. కృష్ణ+సు+రాయ+సు = కృష్ణరాయఁడు. సుబ్బ+సు+శాస్త్రిన్+సు = సుబ్బశాస్త్రి - సుబ్బాశాస్త్రి. రామ+సు+రెడ్డి+సు = రామరెడ్డి - రామారెడ్డి - రామిరెడ్డి. అప్ప+సు+సెట్టి+సు = అప్పిసెట్టి. సుబ్బ+సు+సెట్టి+సు = సుబ్బిసెట్టి - సుబ్బ+సు+రాయ+డు = సుబ్బారాయఁడు - సుబ్బరాయఁడు. శంకర

దాసు+సు+ము+అయ్య = శంకరదాసమయ్య. కృష్ణ+సు+ము+రాజు+సు = కృష్ణము రాజు. వెంక+సు+ప+శాస్త్రిన్+సు = వెంకపశాస్త్రి. మొ. ద్వి. కట్టుగ్రలీల శంకర దాసమయ్య. (బసవ. ౪ ఆ. 33౫.౪ ఆ. 33౭.౬ ఆ. ౭౭౭.౫ ఆ. ౧౭౫.) కృష్ణమురాజు నున్నతిన్. (కళా. ౧ ఆ.). సడి సన్న శరణుండు శంకరదాసి. (బసవ. ౪ ఆ. ౭౭3.) కాక శబ్దభవము కాకి యయినట్లె దాసశబ్దభవము 'దాసి' కానోపును. పిదప 'శంకర+సు+డు+దాసి+సు = శంకరదాసి' అనురీతిని సరూపము నెన్నగును. లేదా 'కాళిదాసు' అనురీతిని 'శంకరదాసు' అను తత్సమరూపమునె (వృద్ధు-వంటిదె దాసు.) యంగీకరింపవచ్చును. (విస్తర II.) కర్మధారయముసం బూర్వావయవముగ మహత్పుంలింగములు పుంలింగసమాచ్ఛికశబ్దములను నిల్పుట లాక్షణిక కవిసమ్మతముకామింజేసి యిట్టివానిసిద్ధికయి యిట్టి విశేషవిధి యత్యానశ్యమని యొఱుంగునది. 'నన్నపార్యుఁడు' తిక్కనామాత్యుఁడు మున్నగనవి యీసూత్రములకు లక్ష్యములు కావు. అట్టియెడల 'నన్న+అప = నన్నప - తిక్క+అన=తిక్కన' అనువానిని సంస్కృతములుగ ననుకరించి 'నన్నప శ్చాసా వార్యశ్చ - తిక్కన శ్చాసా వమాత్యశ్చ' అనురీతిని సిద్ధసమాసములుగ నంగీకరింపనగును. "లక్ష్మమావరతనయా" (పాండు. ౧ ఆ. ౨౪ ప). పై సందర్భమునుబట్టి "ఆద్యర్థం షడ్వర్ణపర్యన్తం। పదం స్యాత్కర్మధారయే" ("ఆద్యర్థైః షడ్వర్ణపర్యన్తం। సంస్కృతేన సమస్యతే" పాఠాంతరము) అనుకారిక యధర్వణాభిప్రేత ప్రక్రియావిలక్షణ మగుటంజేసియు ద్వ్యక్షరాదీత్యాదికారికను బునరుక్తమె యగుటంజేసియు

విస్తర. II ౭౭3 విమ:—పదవిషయములను బాలవ్యాకరణకర్త సంగ్రహింపకుండఁగాఁ బ్రౌఢవ్యాకర్త యీక్రింకిరీతిని సంగ్రహించెను.

౭ "కర్మధారయంబు బిసుదాద్యుత్తరపదంబగునేని ద్వ్యక్షరాదంతస్త్రీపుంసంజ్ఞావాచకంబగు పూర్వపదంబు నంత్యాక్షరంబున కంతట దీర్ఘంబు బహుళంబుగా నగు. అంతట నఁగా సాంస్కృతికాదులు మూఁట నని యర్థము. ఉ. రామాశాస్త్రి - సుబ్బాశాస్త్రి. రామారెడ్డి - సుబ్బారెడ్డి"

3 "ఇటఁ బూర్వపదంబు నత్వంబున కిత్వంబు బహుళంబుగ నగు. ఉ. సుబ్బినాయుఁడు - ఎల్లిసెట్టి."

౪ "కొన్నియెడల నిచ్చో నవాపామాయాగమంబులగు. తిక్కన సోమయాజి."

౫.....౬ "కర్మధారయం బియ్యది మిశ్రంబు సిద్ధసమాసం బట్లయగు. ఉ.....కృష్ణరాయఁడు. రామరావ.....మొ." (ప్రౌఢ. సమా.)

నధర్వణ ప్రోక్తము కాదనియు నధర్వణకారికలను సమగ్రముగా నెఱుంగనట్టియు కేవలొకొన్ని కారికలను బండితపరంపరాయతముగ వచ్చినవానిని మాత్రమె యెఱింగి నట్టియు బాలసరస్వత్యాదులచేఁ బ్రతీక్షము చేయఁబడినదే యనియు గ్రహింప నగుగ. (మా చిం. వి. ప. 2క్ష విమ.). (విస్తర. III)

విస్తర. III పవ3 విమ:—అహోబలపండితుఁడు భిన్నమార్గముగ గావున "ద్వ్యక్షరాదీత్యాది" కారిక "సంస్కృతపదేనేత్యాదికారికకు సవరణమని గ్రహింప లేము. ఇటీయు ద్వ్యక్షరాదీత్యాదికారికలు బిసదశామాత్రవిషయకములని గ్రహిం పక సమాసపూర్వపదీభూత సంజ్ఞానామపరములుగాఁ దలంచి యుదాహరించెను. "ద్వ్యక్షరాదిచతుర్వర్ణ.....ద్వ్యక్షరేషు రామరాజు.....త్ర్యక్షరేషు-బసవరాజు.....బసుసీమ.....చతురక్షరేషు - నరసింగరాజు....." (అహో. 3వక-3వవ పు.) ఈ యహోబలపంక్తులె యన్యూనానతిరిక్తముగ నారాయణీయగాఁగతవివరణకర్తలచే స్వీకరింపఁబడెను. "తే గీ. సంస్కృతపదం బుతోఁగూడ సాధ్వి పరిమి । తరుగు నాంధ్రపదము కర్మధారయ మగు । ఆఱు వ్రాలు మీఱి యాంధ్రపదమె । తనకుఁ గావలె ననియె నధర్వణుండు. వివృతి - వేఁడిపయోధారలు - వాఁడిమయూఖములు - కలికిభుజంగకన్యలు. మొ. ఉత్తరార్ధ - అతఁడు దాఁకె వేయి మున్నూఱు దంతావళములు ఒక్కచో నాఱు వ్రాలకు మీఱిన పూర్వపదములు గనుపట్టుచున్నవి. కటికిచీఁకటి తిండికరముల గిలింత..... (మను. ం ఆ.) పాలకడలి పట్టి రామణీయకము..." (నారా. గాణ. 3ంవ కారి. సమా. ంం పద్య.) "తే-గీ. రాయఁడు మొదలైన నుడల్ పరంబులైన । రెండు మొదలు నాల్గుపఱకు నుండు.....వివ. రెండు లిపులుగల.....రామరాయఁడు.....మూఁడు లిపులు.....బసవ రాజు.....నాలుగు లిపులుగల:- నరసింగరాజు....." (నారా. గాణ. సమా. 3ంక కారి. ంవ పద్య.) ఈయహోబలపత్యాదులవివరణముల చొప్పున నింక "వీరవేంకటనరసింగరాజు" మున్నగునవి లక్ష్మీసమ్మతములు కావనవలసి వచ్చునుగదా !

ఆంధ్రభాషాచరిత్రకర్తగా రిచటఁజేసిన విమర్శమెల్ల నపరిశీలనమూలకమె యని పైసందర్భనువల్ల విశదమగుచున్నది, వారి విమర్శవాక్యముల నిట మచ్చు నకై యొండు రెండు చూపెదను. "ఆంధ్రః షడ్వర్ణపర్యన్త" మనుకారిక యధర్వ ణునిగ్రంథములో నుండుట చింతామణి యాశయమునకు విరుద్ధమగుటకుఁ గారణ మేమి ?.....కృష్ణరాయఁడు - అంచయాన - కటకంఠుఁడు (కలగాయపులగ ముగ నుదాహరించిరి.)

ఆర్యామ్బాదికశబ్దాః స్యుః । శ్రేష్ఠతావాచకా యతః।
తత స్తదన్తశబ్దేభ్యో । నైవ శ్రేష్ఠత్వగోచరాః. (వికృ.
అజం. ౧౧౧ కారి. అహో. 322 పుట.)

నన్నయా. ౨౭౪ వివ ముఖ్యాన్తాదపి శబ్దాచ్చ । ముఖ్యశబ్దః ప్రయుజ్యతే.
(అహో. 32౮ పుట)

ఉపమానానువాదేతు । విధి రన్యస్య సమ్మతః । స్యా
ద్విశేషవిహితాయాం । పునరుక్తిః క్వచిద్భిదా. (వికృ.
హాలం. ౧౯-౨౦ కా. అహో. ౪౪౦ పుట.)

కల్పతరు. ౨౭౪. వివ:—ఆర్యామ్బాదికశబ్దాః = "అయ్య-అమ్మ" మున్నగు శబ్దములు, యతః = ఏకారమునకుఁ బరముగాసిల్చి శ్రేష్ఠతావాచకాః = శ్రేష్ఠత్వమును దెలుపునవి, స్యుః = అగుచున్నవో, తదన్తశబ్దేభ్యః = అట్టి - "అయ్య - అయ అన్న - అన - అమ్మ - అమ" మొదలగు శబ్దములు తుదినిగలశబ్దములకంటెఁ బరముగ, శ్రేష్ఠత్వగోచరాః = శ్రేష్ఠతావాచకములు, నైవ = మఱల బ్రయోజ్యములు కావు. ఉదా:—కోన+అమ = కోనమ. దీనిని సంస్కృతముగా ననుకరించి "అమ్బా" శబ్దమును జేర్చఁగా "కోనమామ్బా" అని యేర్పడును - ఇట్టిని ప్రాచీన మహాకావ్యములలో లేవు. అర్వాచీనమహాకవు లట్టివానిని బ్రయోగించిరి. క. తేజమున రాఘవుని యంభోజేక్షణ తిమ్మమాంబఁ బోల్పంఁగనునా (పాండు. ౧. ఆ. ౫౫.)

క.....శ్రీరంగితకొండమాంబ చిరపుణ్యముఁన్ (పాండు. ౧. ఆ. ౫౬). మొ. ప్రభుశబ్దాదులు సమితమును శ్రేష్ఠతావాచకములె యనుచు నహోబలపతి యిట్లు వ్రాసెను. "రామయప్రభుఁడు-రామయమంత్రి-రామయప్రధానుఁడు-కోనమాంబ" ఇత్యాదయో న ప్రయోగార్హాః శబ్దాః, కింతు-రామప్రభుఁడు కోనాంబ ఇత్యాదయోక్తకారేణ ప్రయోగార్హాః....." (అహో. 32౮. పుట.) ఇది సరికాదు. ఈపఱిచ్ఛేదమున "నన్న పార్యుఁడు నన్నయభట్టు - తిక్క-నామాత్యుఁడు మున్నగునవికూడ లక్షణవిరుద్ధములె యనవలసివచ్చును. కావున, "నన్నయప—తిక్కనయ్య" మున్నగు నార్యామ్బాదిశబ్ద పౌనరుక్త్యమాత్రమె సాధువు కాదని యథర్వణాశయమును గ్రహింప వలయును. సీ.....అనఘులు కేతన, మల్లన సిద్ధనామాత్యవరుల (నిరా. ౧. ఆ. ౧౦. ప.) సీ....గీ....నన్న పార్యు...(ఆది. ౧. ఆ. ౯ ప.)

ఇత్యాదిసమాసములు 'సంస్కృతవైకృతశబ్దైః.....' అనుసూత్రమునఁ జెప్పఁబడిన మిశ్రసమాసముల కుదాహరణములగును." (ఆం. భా. చం. ౧౬౬3 పుట.)

ముఖ్యాన్తాదపి శబ్దాచ్చ=ఉత్తమప్రథానాదిశబ్దములు తుదినిగల శబ్దములపై మరల - ముఖ్యశబ్దః = ఉత్తమప్రథానాదిశబ్దములు, ప్రయుజ్యతే = ప్రయోగింపఁ బడుచున్నవి. ఉదా:—ఉత్తమోత్తముఁడు - ఈకారికలోని ప్రయుజ్యతే' అనుపది యహోబలపండితీయమున లేదు, సందర్భమునుబట్టి నాచేఁ జేర్పఁబడినది - "ముఖ్యాన్తాదపి శబ్దాచ్చ ముఖ్యశబ్ద ఇతివచనంతు సంస్కృతసిద్ధార్థానువాదకమ్. ముఖ్యాన్తాత్ ముఖ్యాదిత్యర్థః. ఎట్టి యాపదవచ్చిన గట్టిపడుచుఁ జిత్త ముండుట యత్యుత్తమోత్తమంబు ఇత్యుదాహారణమ్....." (అహో. 3౭౮. పు.) ఇట్లగుటం జేసి కవిజనమండన టీకాకర్త ప్రతీపముచేసిన "న ముఖ్యార్థపదాద్యుక్తం। కర్తృ (కర్తుమ్: = ప్రయోక్తున్) ప్రభ్వాదికం సదా। ఏషార (గ?) తి స్సదా గ్రాహ్యా। సావధానం విచక్షణైః" (విక్ర. అజు. ౧౧౩. కారి) అనుకారిక యాథర్వణముకాదని యొన్ననగును. ఈకారిక యహోబలపండితీయమున లేదు. వికృతివివేకటీకాకర్త పయి యహోబలపండితీయ పంక్తులను వివరించుటకయి యిట్లు ప్రక్షేపించె ననియు, దోఁచుచున్నది. ఈప్రక్షిప్తకారిక యర్థవంతమును గాదు. న ముఖ్యార్థేత్యాది పూర్వార్థము ముఖ్యాన్తాదపీత్యా ద్యర్ధర్వణకారికకు విరుద్ధము కావునసె దానిని కవిజనమండనకర్త త్రోసిపుచ్చుచు సుత్తరార్థమును బ్రక్షేపించి యిట్లు దానికిఁ దాత్పర్యము వ్రాసెను. "ముఖ్యార్థపదముకంటెఁ బరమందుఁ బ్రభ్వాదివాచక ప్రయోగము యుక్తమైనదిగాదు; ఈపంయోగము పండితులచేత నిర్మళముగా గ్రహింపఁదగినది. ఉదా:—రామయ్యప్రభుండు - రామార్యప్రభుండు ఇత్యాదులు. సంస్కృతసిద్ధార్థానువాదక ముఖ్యార్థవాచకంబుకంటెఁ బరంబునఁ బ్రయోగింప వచ్చును. గీ. "ఎట్టి యాపదవచ్చిన గట్టిపడుచుఁ। జిత్త ముండుట యత్యుత్తమోత్త మంబు" ఇత్యాదులు. రామప్రభుండు ఇత్యాదులు నిర్వివాదంబులు....." (విక్ర. టీక. ౧౩౬. ౧౩౭. పుటలు). నారాయణీయగాణపతవివరణకర్త లీకవిజనమండనము లోని యవలక్షణములనెల్ల స్వీకరించి యీప్రక్షిప్తకారికను వివరించిరి. "తే-గీ. వలదు ముఖ్యార్థముపయిఁ బ్రభ్వాదికర్త। లిద్ది సావధానముగ గ్రహింపవలయు... ఉదా:—రామప్రభువు మొ. రామయ్యప్రభువు ఇత్యాదులు తగవు. (ఇట్లు తగవని కవిజనమండనకర్త వ్రాయలేదు)....." (నారా. గాణ. సమా. 3౧౮. కారి. ౩౧. పద్య.)

ఉపమానేత్యాదిః—ప్రసక్తానుప్రసక్తముగ నిట యుపమానపౌనరుక్త్య విషయకముగు నథర్వణకారిక వివరింపఁబడుచున్నది. ఉపమానానువాదేతు = ఉప మానము ననువదించునపుడు, అన్యస్యవిధిః = మఱొకయుపమానమును బ్రయో

గించుట, సమ్మతః = సమ్మతమగును. ఉదా:—చంద్రుని నగు మోమునతామరసిరులు (రాఘు. ౩. ఆ. ౯. ప.) మొ. (రాచుచంద్రు నగుమోము తామర. (రామాయ) తన చిన్ని రామ=మాద్రి. చంద్రుని నగు మోము తామర. (భారతా) విశేషనివహొయామ్= గుణవిశేషమును నివహించునపుడు పునరుక్తిః = దానితోడనే మరలం బోల్చుట, క్వచిత్ = ఒకానొకచో, హితా = సమ్మతమగును. ఉదా:—ప్రసన్నచంద్రునిబోలు నాపె ముఖచంద్రబింబము. ప్రసన్నత - వర్తులత్వము ననెడి సమానధర్మములభేద మించేటి బునరుక్తి లేదు—"నను నెత్తమ్ములతమ్ము లైన కనుదమ్ముల నిత్యాదేః కవివచనస్య పౌనరుక్త్యగ్రస్తత్వాత్కథం సాంగత్య మితిచేత్ 'ఉపమానువాదేతు విధి రనన్వస్య సమ్మతః। స్యా ద్విశేష వివక్షాయాం। పునరుక్తిః క్వచి ద్ధితా' ఇత్య థర్వణోక్త్యా తత్సాధుత్వ మవధేయమ్. విశేషనివక్షాయాం గుణవిశేషనివక్షాయా మిత్యర్థః. ప్రకృతే వైపుల్యలక్షణగుణవిశేష వివక్షాయాం పునర్విశేషణ ప్రయోగ ఇతి న పౌనరుక్త్యమ్. తన చిన్ని రాచుచంద్రుని నగుమోము తామరసిరుల్ ఇత్యాది దికం (రాఘు. ౩. ఆ. ౯). కవివచన మనువాద ఆనర్థక్యవీనామ్. ఉభయత్రాపి న సంస్కృతకవీనా మనుస్వరసః. ముఖమబ్జమిజం భవతి చన్ద్రసన్నిభమ్.....ప్రసన్నేన్దుని భ స్తస్యా స్తదాసీ న్ముఖచన్ద్రిమా ఇత్యాదిర్" (హరి. ౪౪౦. పు.)

భవే ద్బిరుదశబ్దేషు। యథేచ్ఛం వర్ణకల్పనా। గ్రామ
మానుష్య బిరుద। శబ్దానామపి సో మతః। గ్రామ
నామ్నః సమానేషు। వికారోపి క్వచిద్ధితః। క్వచిత్
స్యా దత ఈదిచ్చ। యణ్చాన్యస్మిన్ న యణ్మతః।
స్వరూపత స్సమాప స్యా। ద్విరారస్య శ్రుతావపి।
క్వచి దన్తిమవర్ణస్య। సమాసే స్యా త్పరిగ్రహః।
క్వచి దేవ న్తతాయాం తు। స్యాదవ్యయ సమస్థితిః।
క్వచి దాన్ధ్రివికారస్తు। సమాసే స్యా ద్విరోధకృత్.
(విక్ర. హాలం. ౯. మొ. ౧౩. కా. అహో. ౪౧౩. పు.)

కల్పతరు. ౭౭౫. విమ:—బిరుదశబ్దము ప్రసిద్ధసంస్కృతకోశములలోఁ గాన రాదు—"గద్యపద్యమయీ రాజ। స్తుతి ర్బిరుద ముచ్యతే." (సాహి. ద. ఉ. పరి. ౫౭౦. శ్లో) "వ. బహ్వో రభేదః" అనుచొవ్వున 'బిరుద' శబ్దము నంగీకరింపనగును. "బిరుదము. సం. వి. అ. పుం. సామర్థ్యచిహ్నము" (శ. ర) "బిరుదు (నిక్కతి) – (శూరుఁడు-సమర్థుఁడు - శూరచిహ్నము) బిరుదః ప్రకృతి (వైకృతదీపిక.)" "బిరుదు -

వై. వి. ం. సామర్థ్యచిహ్నము.....ఎ. శౌర్యచిహ్నము.....విణ. ం. సమర్థుఁడు - సమర్థము.. .....ఎ. శూరుఁడు....." (శ. ర) బిరుదుశబ్దము నర్థ ములకు శబ్దరత్నాకరమున భారతప్రయోగములు చూపఁబడెను. "సీ. నవ్వెడు తల లను గ్రొవ్వారుచేతుల బిరుదులు వెట్టిన చరణములను (భార. కర్ణ. 3. ఆ)" (శ. ర.) మొ. కాని ప్రామాణిక సంస్కృతశోశములలో బిరుదశబ్దము కన్పట్టలేదు. "క. బిరు శబ్దంబు విరోధో । త్కరము మహారాష్ట్రిభాషఁ దత్ప్రదవిధులన్ । బిరుదములనఁ జనువానిన్ । ధర బిరుదావళి యెనర్వఁ దగు నండ్రు బుధుల్. ఎశి. చ. అతులపుల క్రమాగతములై, భుజవిక్రమసంభవంబులై । ప్రతిపదసార్థకంబులయి పార్థివకర్ణ కఠోరకంబులై।వితరణశబ్దపూర్వపృథ్వీవరచిహ్నములై తనర్చు నుదగ్రతబిరు దాళిచేత బిరుదార్థము చెప్పుట యొప్పు నెప్పుడున్. ఎఒ. క. వినయభుజవిక్రమక్రమ । ఘనవితరణరణవిహారకరుణాదికళా।జననస్థలులగు గుణములఁ। బెనుపొందఁగఁ జెప్పవలయు బిరుదావళికిన్. ఎ2. ....."(కావ్యాలం. ర. ఉల్లా.) ఇట్టి పెద్దిరాజువివరణ మునుబట్టి బిరుదశబ్దమునకు విరోధమును బుట్టించునది యనఁగా నొకవీరుని శూరతా చిహ్నమునుగాని శూరతా ప్రతిపాదకశబ్దముగాని మఱొకవీరునకు హృదయద్వేషక మగుచు విరోధమును బుట్టించునది యని యర్థము విశేద మగుచున్నది. కాఁగా 'వైరద (సం) = బిరుద (మహారాష్ట్రిప్రాకృత) = బిరుదు. (తె. తద్భవ)' అనురీతి నద్దానిచరిత్రము నరయఁదగునని తోఁచెడిని. ఇట్లగుటనే యిది (బిరుద) ప్రసిద్ధ సంస్కృతశోశము లలో లేదయ్యె ననియుఁ దోఁచుచున్నది. ఆప్టేనిఘంటువున "బిరుదం. Proclaiming 2 Crying aloud 3. Panegyric laudatory poem; గద్యపద్యమయీ రాజ । స్తుతి ర్బిరుద మున్యతే. (G D ఒ20) నదన్తి మద దన్తినః పరిలసన్తి వాజిప్రజాః । పతన్తి బిరుదావళీ ముహిత ఎన్దిరే వన్దినః. (R G)" అని యున్నది - ఈపట్టికమున విపూర్వక'రుద్'ధాతువునుండి 'బిరుద'శబ్ద మేర్పడిన దనుట సరికాదు. 'రుడిర్' అశ్రువిమోచనే' (సి. కౌ. తత్త్వ. అదాది. 32ఴ. పు) 'రుద రోదనే' (శబ్దస్తో) అనుచొప్పున 'రుద్' ధాతువుతోడి రూపము ప్రకృతార్థ బోధనక్షమముగ నగపడదు. ఇంక 'వి' పూర్వక'రు'ధాతువునుండి 'విరు'అను క్విబన్త రూపమును సాధించి 'విరు+ద=బిరుద'అనురీతి సమర్థింపవలసియున్నది. అపుడు "రు - ధ్వనౌ - అదా..." (శబ్దస్తో) అసి'రు'ధాతువున కర్థముగుటంజేసి "రాజస్తుతిరూపధ్వని నిచ్చునది బిరుద మనునర్థము సంగతము కాఁగలదు. క్విబన్త విరుశబ్ద మప్రసిద్ధమగు టంజేసి వైని వివరించినరీతిని "వైరద"శబ్దమూలకత్వము నంగీకరించుటయె యుక్త మని యొన్ననగును.

భవేదిత్యాదిః—బిరుదశబ్దేషు = పౌరుషనామములం దనఁగా గ్రామ-మను ష్యాదుల సామర్థ్యాది స్తావక సంజ్ఞలందు, వర్ణకల్పనా = అక్షరములవ్యత్యాసము, యథేచ్ఛమ్ భవేత్ = వక్తయిచ్ఛానుసారముగ నిల్పనగును. అట్టి సంజ్ఞలయందు వుత్పత్తి సరిగడకున్నను క్షతిలేదని భావము. ఈసిద్ధాంతముచేతనే "అహోబలుఁడు అథర్వణుఁడు మున్నగువి నిర్విచికిత్సముగ గ్రాహ్యములని యెఱుంగనగును. గ్రామమానుష్యబిరుదశబ్దానామపి = అట్టి లక్షణాతిక్రమవర్ణవ్యత్యాసకలిత వ్యుత్పత్తివిదూర బిరుద భాషాంతరశబ్దములకును, సః - మతః = సిద్ధసమాసఘటన కవిసమ్మతము. ఈసమాసములందును వైరిపదదోషము లేదని తాత్పర్యము. ఉదాః—మనుమనృపతి - మన్మభూపాలుఁడు తిరుమలమహారాయాగ్రణి - సిరంగ రాయవసుధేంద్రుఁడు - చౌహత్తమల్లుఁడు - జగనొబ్బగండఁడు (జగదేకవీరుఁడు). జగదేకదండనాయకుఁడు (బసవ. ౭ ఆ. ౭౫౮ ప.) 'గ్రామనామ్నః' అనునదిమున్నగు వానితోడి సహచరితన్యాయమున నిచటి బిరుదశబ్దము సంజ్ఞానామమాత్ర పరమును ననవచ్చును. సమాసేషు - సమాసములయందు, గ్రామనామ్నః = గ్రామ నామములకు, విభాషాపి = ఆంధ్రవిభక్త్యుపవిభక్తిరూపవికారముసయితము, క్వచిత్ = ఒకప్పుడు, హితః = సమ్మతమగును. ఇందలి గ్రామశబ్దము మనుష్యాదిశబ్దములకును నుపలక్షణము. భాషాంతరసంజ్ఞ లనుకృతములయి సంస్కృతమున వాడంబడునపు డట్టి గ్రామాదినామములం దాంధ్రభాషాసహజములకు విభక్త్యుపవిభక్త్యాదుల సమ్మేళనము సిద్ధసమాసము లయందుఁ గల్గినను గల్గవచ్చునని తాత్పర్యము. ఉదాః—మాగల్లుపురము - మాగంటిపురము. అట్టి విగ్రహమును విస్తరించి చూపుచున్నాఁడు. క్వచిత్ = ఒకానొకచో, ఉతః = నాదము తుదినున్న 'ఉ'కారమునకు ఈత్ +ఇత్ + చ = ఈకారము - ఇకారమును, యణ్ చ = యణాదేశమును. స్యాత్ = అగును. ఉదాః—విరూపాక్షవేదాద్రిపతి-కూనూరిపురి. తెనాల్యగ్రహారము. మొ. అన్యస్మిన్ = ఆచ్ఛికపదాదన్యచ్చు పరమగునపుడు, నయణ్ - మతః = యణాదేశము సమ్మతము కాదు. తెనాలి యనుపురము. తెనాల్యనుపుర మనరాదు. వికారస్య = ఆంధ్ర వికారమయొక్క, శ్రుతావపి = శ్రుతియందును, స్థలాంతరములం దాంధ్రవికారము ప్రయుక్తమైయున్నను, స్వరూపతః = ఆంధ్రవికారముచేరని స్వస్వరూపముతో, సమాసః స్యాత్ = సమాసమగుటయుఁ గలదు. ఉదాః—మాగంటిపురము = మాగల్లుపురము. క్వచిత్ = ఒకానొకప్పుడు, అంతిమవర్ణస్య = పదాంతమం దుండెడి 'ము' వర్ణాదికమయొక్క, పరిగ్రహః = ప్రయోగమును, సమాసే = సిద్ధసమాసమందు, స్యాత్ = సంభవించును. ఉదాః—గుట్టమువఁళము - జమ్ముల

వంశేము. మొ. క్వచిత్ = ఒకప్పుడు వీదన్తకాయాంతు = హ్రస్వమగు 'ఎ'కారము పరమందుఁ గల్గుట సంభవించుచుండఁగా, సంస్కృతమున 'ఎ' అను హ్రస్వము లేమింజేసి 'ఏత్త' న్నను 'ఎ' అని యర్థముచేయు సాంప్రదాయమును గలదు. 'ఏదన్తకాచ నామ్నామ్' అని నన్నయ వాడెను. అవ్యయసమస్థితిః=అవ్యయముతో సమానస్థితియు, స్యాత్ = అగును. అవ్యయమును యథాస్థితముగా నిల్పినట్లె దానిని సైతము 'ఏ' కారముగా మార్పక సిద్ధసమాసమందును 'ఎ'కారమె నిల్పఁబడునని తాత్పర్యము. వ్రేపల్లెవాడనగరి. తెనాల్యగ్రహారము. క్వచిత్=ఒకప్పుడు-సమాసే = సిద్ధసమాసమున, ఆన్ధ్రవికారస్తు=ఆంధ్రభాషాసహజమగు వికారము, విరోధకృత్ = కవిసమ్మతివిరుద్ధము, స్యాత్ = అగును. ఉదా:—'తిర్మలరాయఁడు వంశభూషణుఁడు' అనరాదు. 'తిర్మలరాయవంశభూషణుఁడు' అనవలయును. మొ. ప్రయోగములు:—శా... .....విరూపిపట్టణపతిన్ వేదాద్రిమంత్రీశ్వరున్. (పాండు ౧ ఆ. ౧) సీ.. .....తే-గీ.....। భద్రగుణసీరి విరుదవేదాద్రిశౌరి (పాండు. ౧ ఆ ౨౮ ప.) చ.....కున్నభూ । వరుఁడు దగంగ.....(నిర్వ. ౧ ఆ. ౩ ప.) ఎ-గీ.....మనుమనృపతి. (నిర్వ. ౧ ఆ. ౪ ప.) శా.....సీ । తాభామాఽతి ప్రోచుతన్ దిరునులేంద్ర శ్రీరుహారాయునిన్. (వసు. ౧ ఆ. ౧.) 'తిరు - మల - రాయ' అనునవి యాచ్ఛికములె యైనను సంస్కృతములుగా ననుకరింపఁబడి సిద్ధసమాసగతములైనవి. మ.....తిర్మలమహారాయమహామావల్లభున్. (వసు. ౧ ఆ. 3 ప.) బత్తీసాదిరాగములు (బసవ. 3 ఆ. ౯౧౬) చ..... ఆరఘురాథనృపాలు కూర్మిసో । దరుఁడు సిరంగరాయ వసుధావరుఁ డాత్మ..... (వసు. ౧ ఆ. ౭౧ ప) "మాగంటి పట్టణ మహేశేమ్.....మానూరిపట్టణం గతఃఁ.....అధికొండవీడు రిక్షవఃఁ.....అగ్రహీత్ కొండవీడొ.....జమ్ముల వంశపావనుఁడు. గుట్టిమువంశపావనుఁడు.....రేపల్లెపాడనగరి....." (అహో. ౮౧3 పు). (అహోబలపండితీయాదాహృతకవిప్రయోగములు.).

సంస్కృతపదేనేత్యాదిసూత్రలక్ష్యములందువలెనె (౭౭3 విమ.) యీబిరుదశబ్ద సమాసములందును వైరిదశోమము లేదని సైసందర్భమునుబట్టి పర్యవసిత మగుచున్నది.

వన్న చూ. హ్రస్వోఽదీర్ఘసమాసేపి । క్వచిన్ జీపఃఁ ప్రయోగతఃఁ.
౭౭౬ విమ (నిర్వ అజం. ౧౯ కారి. అహో. ౪౯ పు)

కల్పతరు. ౭౭౬ విమ:—అదీర్ఘసమాసేఽపి = పొడుగయినదికాని సిద్ధసమాసమునఁగా పొట్టిసమానముందును, జీపఃఁ = జీప్పగ్రిశ్యయమునకు, (ఇది 'జీవ్' మున్నగు

వానికి నుపలక్షణము) క్వచిత్ = క్వాచిత్కముగా, ప్రయోగతః = మహాకవి ప్రయోగానుసారముగ, హ్రస్వోఽపి = హ్రస్వమువచ్చుటయు సమ్మతమగును. దీర్ఘసమాసమందుఁ జెప్పెడి దేమి యని భావము. ఇట్లు సిద్ధసమాసాశ్రయవిధుల నాంధ్రవైయాకరణు లుపదేశించుట మిక్కిలి యరుదు. (మా. ౭౮౬ విశ.) ఉదా:—క. నది సుతగురు కర్ణశల్యనాగపురీశుల్. (ఆది. ౧ ఆ. ౬౯ ప.) ఈపద్యము కొన్ని తాళపత్రమాత్సకలలో లేదనియు "తరల:—పదినిసంబులు భీష్మం డాహవభారకుండు....." (ఆది. ౧ ఆ. ౬౮) అనుపూర్వపద్యమున కిది పున రుక్తి యనియు నిది ప్రక్షిప్తమనియు. గొందఱు దలంచుచున్నారఁ. అది సరి కాదు. ఇది పునరుక్త మనుభ్రాంతిచేఁ గొందఱు తాళపత్రమాత్రకాలేఖకు దీనిని వ్రాయ మానియుండవచ్చునుగాని యిది ప్రక్షిప్తము కాదు. మహాకవు లుక్తార్థ మునె భంగ్యంతరముగాఁ బునరుక్తిచేయుట సంప్రదాయమై యున్నది. "స్వకేళిలే శస్మిత నిర్జితేన్దునో। నిజాంశదృక్ తర్జిత పద్మసంపదః। అశబ్దవ్యయానిర్జితసున్దరాన్తరే। న తస్ముఖస్య ప్రతిమా చరాచరే. సకోరుహం తస్య దృశైవ నిర్జితం। జిహ్మాః స్మితే నైవ విధోరపి శ్రియః। కుతః పరం భవ్య మహో మహీయసీ। తదానన సోమపమితో దరిద్రతా" (శ్రీహర్ష. నైషధము ౧ సర్గము. ౩౩-౩౪ శ్లోకములు)

తే గీ. ఎంతయును సంతసంబునఁ గుంతిదేవి. (ఆది. ౬ ఆ. ౬ప.) అని పోతో నన్నయప్రయోగము కప్పట్టుచున్నదిగాని హ్రస్వోకారాంత కుంతిశబ్దమును జూపట్టు చున్నది. "కున్తిః - స్త్రీ - యుధిష్ఠిరాదిపాణ్డవానాం మాతరి.....(శబ్దా. చిం) కున్తి.....యుధిష్ఠిరాది మాతరి-స్త్రీ - వాజీప్".....(శబ్దస్తో) వనవాస క్లేశంబున కోపము కుంతిదేవి.....(సభా. ౨ ఆ. ౩౮౧) ఇట్లయిన ను హ్రస్వో దీర్ఘసమాసే పీత్యాదికి మూలముగ నన్నయప్రయోగము పేరొకటి లేకపోలేదు. క..... త్రిదశాలయమునకు మూర్ధ్రిదేవియుఁ దానున్. (ఆది. ౫ ఆ. ౧౫౭) సీ ..... సింధు। వారకంకేళి ఖర్జూరశాల్మలిఘన, సారచంపకబీజపూరదేవ। దారు సల్లకికర వీర.....(నన్ని. కు. ౪ ఆ. ౪౬౫ ప) "సల్లకీ. స్త్రీ..... గౌరాదిత్వాత్ జీప్".....(శబ్దస్తో) "సల్లకీ. స్త్రీ..... గౌరాది (శబ్దా. చిం.)" క..... గం। గానదితీరమునఁ గాంచె గౌరీవనమున్. (నన్ని. కు. ౬ ఆ. ౭౪౪ ప.) దీనిని బట్టి నన్నిచోడుఁడు 'నది సుతగురుకర్ణశల్యేత్యాది పద్యభాగము నన్నయప్రయుక్త మని తలంచియుండు నని తోఁచకమానదు. ఆ-వె. గౌరివనమునందు గౌరీదేవి. (నన్ని. కు. ౬ ఆ. ౭౪౬.) "గౌరిదేవి - మూర్ధ్రిదేవి" మున్నగుచోటులందు "జ్యాపో స్సంజ్ఞాచ్ఛన్దసో ర్బహులమ్. (౬.3-౬3)" (సి. కౌ. ౧౦౦౧ సూ.) అను

పాణినిసూత్రముచొప్పున హ్రస్వము వచ్చునటుట సరికాదు. జీబంతములగు గౌరీ - మాద్రీశబ్దములె సంజ్ఞావాచకములు, దేవీశబ్దముతోడి సమాసమున సంజ్ఞాత్వము కల్గలేదు. "జ్యాబోః - ఉత్తరపదే హ్రస్వః స్యాదితిశేషః - రేవతిపుత్ర ఇతి - కస్యచి త్సంజ్ఞేయమ్....." (బాలమ. వ్యా.).....విపంచిసమంచితము. (జై. ౧ ఆ.) సీ. భావజ్ఞులకుఁ బరాపశ్యంతి మధ్యమా.....(జై. ౧ ఆ. ౪ ప.) సీ..... తే-గీ. ప్రళయపరంభశుంభదారభటిపటిము । భయదఫాలాక్షభాలసంభవదభంగ । దహనమహనీయదివ్యప్రతాపవిసర। దసరుజయహారి కొడ్డయ యళ్ళశౌరి. (కాశీ. ౧ ఆ. ౩౮ ప.) స్రగ్ధర. జంఝారాతీభశోభాచకచకనిభముల్ శాంభవీయాట్టహాసా । రంభావస్తంభిరేఖారభటిపటిముల్.....యశః శ్రీనధూవిభ్రమంబుల్. (కాశీ. ౧ ఆ. ౪౬.) "ఆరభటీ - స్త్రీ (ఆరభ్యతేఽనయా - ఆ+రభ+అటి+జీప్) నాట్యే - రచనాభేదే" (శబ్దస్తో.).

సంస్కృతమునందే యిట్టి హ్రస్వప్రయోగము కన్పట్టుచున్నది. "రతిదూతి పదేషు కోకిలాం । మధురాలాపనిసర్గమఞ్జుళామ్. (కుమా. సం. ౪. స. ౧౬. శ్లో.)" "జీబన్తస్యాపి దూతీశబ్దస్య ఛన్దోభఙ్గభయా ధ్రువస్వః - అపి మాషం మషం కుర్యా। చ్ఛన్దోభఙ్గం త్యజే ద్ధిరామ్ ఇతి కేచిత్ - ఊఙాదయో బహుళమితి బహుళగ్రహణా ద్ధ్రువస్వ ఇతి వల్లభః" (మల్లినాథసూరి సంజీవనీవ్యాఖ్య) కాళిదాసు ఛందస్సు కుదురక హ్రస్వప్రయోగము చేసె ననుట పరిహాసనీయము. ఊఙాదుల బాహుళ్యము స్త్రీప్రత్యయపాక్షికతను ఘటించునా? సంస్కృతకోశకారులు కాళిదాసప్రయోగప్రామాణ్యమున వ్రాస్వాన్తదూతిశబ్దమును సైతమంగీకరించిరి. "దూతి (తీ) స్త్రీ. దూ+క్తిచ్, వాజీప్.....రతిదూతిపదేషు ఇతి కుమారః" (శబ్దస్తో) "దూతీ - స్త్రీ...గౌరాది-జీష్" "దూతిః - స్త్రీ - దూతికాయామ్ (దూయతే - దూఙ్ + క్తిచ్")" (శబ్దా చిం.) "షిద్గౌరాదిభ్యశ్చ" (౪ - ౧ - ౪౧) (కలా. సూ) అనుసూత్రము పాక్షికము కామింజేసి కోశకారుల 'దూతి' శబ్దకల్పనము సరియని తోఁచదు. కావున నిట్టియెడల నధర్వణునిమార్గమె సముచితమని యిన్నగును. ఈవిషయమున నహోబలపతి యీక్రిందిరీతిని వ్రాసెను. "దీర్ఘాణాం హ్రస్వః స్యాన్న చ దోష్యపదే న చైకవర్ణేపి (ఆం. చిం.) వ్యాఖ్య.....అత్రేయం చిన్తా:—హ్రస్వవిధాయకం శాస్త్రం (రమా = రమ - విశ్వపా = విశ్వప - మొ) భిన్నవిషయకమేవ నతు సమానవిషయకమపి. సమానే తాదృశేప్రయోగ స్యాదృష్టత్వాత్, న చ గ్రామణిపుత్ర ఇత్యాది స్తద్విషయ ఇతి వాచ్యమ్. ఇహో హ్రస్వోజ్యో గాలవస్య. (జీప్రత్యయాంతము కానట్టి యిగంతమున కుత్తరపదము పరమగుచుండఁగా హ్రస్వము వికల్ప

ముగా నగును. గ్రామణిపుత్త్రుఁడు గ్రామణీపుత్త్రుఁడు) (సి. కౌ. ౯౯ సూ. ౬. 3. ౬౧ సూ.) ఇతి శాస్త్రీణ తత్సిద్ధేఃతర్హి-నది సుతగుకర్ణశల్యనాగపురీ శుల్. ఇత్యాదౌ కథం హ్రస్వ ఇతిచేత్ హ్రస్వో దీర్ఘసమానేపి క్వచి న్నీరః ప్రయోగతః - ఇత్యథర్వణోక్తేః హ్రస్వాః - న చాత్ర ద్వితీయాతుల్యతా ప్రతిపాదకశాస్త్ర ప్రవృత్తిః-యత్ర సమాసాంతగతపదస్య వ్యక్తత్వే సాన్వయ స్తత్రైవ తత్ప్రవృత్తేః. న చ జ్ఞాపో స్సంజ్ఞాచ్ఛన్దసో ర్బహులాళ మితిసూత్ర (జ్ఞంతములకు, ఆబంతములకును సంజ్ఞయందు ఛందస్సునందును నుత్తరపదము పరమగుచుండఁగా బహులాళముగా హ్రస్వమగును) మత్రవర్తతే. శబ్దస్యాస్య సంజ్ఞాత్వేన రేవతిపుత్త్రాదివత్ హ్రస్వవిషయత యాద్యప్రకృత్యాం వ్యవహారాభావాత్. అథర్వశివచనం చాత్రమానమ్. ప్రయోగత ఇత్యనేన స్థితి నిర్వాహార్థమిదం వచనమ్ - నాపూర్వశబ్దకల్పనార్థ మపీత్యయ మర్థోద్యోత్యతే. వాగనుశాసన స్యాప్యత్ర రుచి రస్తీతి జ్ఞాయతే ఆదిపర్వణి। చ - నలినరజస్సుగంధియమునానదితుంగతరంగసంగతా। నిలశిరస్థశాంతరవినిర్మిత నిర్మలహర్మ్యరేఖలన్ ఇతి పాఠస్య బహుషు పుస్తకేషు దర్శనాత్" (అహో. ౯౯. పు.) (ఈయాదిపర్వపదర్శనున నేటిముద్రణములందు "యమునానదితుంగ....." అనుచో' యమునాహ్రదతుంగ" అని యున్నది (ఆది. వ. ఆ. ౨౩౭. ప.) ఇట 'నది' అను హ్రస్వప్రయోగము సరికాదని ముద్రణసంస్కర్తలు 'హ్రద' అని ప్రతీప్తము చేసియుందురని విశ్వసింపనగును. (క. నది సుతగుకర్ణ...ఆది ౧ ఆ ౬౯).

సంస్కృతమునందువలెనె తెలుఁగుసంస్కృతమును సమాసాశ్రయవిధులు గలవు. (౭౭౭ విష) పయినుదాహరించిన సామాన్యిక హ్రస్వము మున్నగునవి సమాసాశ్రయ విధులె యనఁదగును. సంధిప్రకరణమునందలి సమాససంధికార్యములెల్ల సమాసాశ్రయవిధులె, యనఁదగును. ౬౬ విషయమునందలి నుక్కు (రాజొన్నాజ్ఞ) ౧౦౫ విషయమునందలి 'ఇన్ - అలి' అనునవి ౧౦౭ విషయమునందలి యది యవి శబ్దముల 'అ' కారలోపము (నీచేతిరక్షణము - నీవలనిరక్ష - నీతోడిబాంధవము-నాయందలి కరుణ - రామునిది - రామునివి మొ.) తత్పురుషాశ్రయవిధులె.

	ఆ - ఈ - ఏ - యను సర్వనామంబులు త్రికంబునాఁ బడు. ౮.
బాలవ్యాకరణ వివరణము	కర్మధారయంబు త్రికస్త్రీసమ ముగంత ధాతుజసంజ్ఞ పూర్వపదంబయి యుండు. ౫.
౭౭౭ విషయము.	ఆచందము - ఈచిందము - ఏబృందము, వాఁడిమూట - పోఁడిపాటు - బెడిదపుటడిదము, మడిసెడుదడములు.

ఈనియమముచే బల్లిదుఁడు - మల్లుఁడు - కావలుఁడు-
రావణుఁడు - ఇత్యాదుల సమాసంబు లేదు.

సంజీవని ౨౭౭ వివ:—'ఆ - ఈ - ఏ' అనుమూఁడు సర్వనామశబ్దములకుఁ ద్రికమని సూత్రకర్త సంజ్ఞను సూచి కల్పించెను. కర్మధారయసమాసమునందలి పూర్వపదము త్రికములో నొకటిగాని స్త్రీప్రత్యయముగాని ముపర్ణక ముగాగమాంతములలో నొకటిగాని క్రియాజన్యవిశేషముగాని కావలయును. తద్భిన్నశబ్దము కర్మధారయమునఁ బూర్వావయవమై యుండరాదని భావము. ఇట్లనుటచేతఁ బుంలింగసమాసికము పూర్వావయవము కారాదని తాత్పర్యము. ఈనియమమునే "ఈనియమముచే" నిత్యాదివాక్యమున సూత్రకర్తయే వివరించెను. కావున 'బల్లిదల్లుఁడు - కావల రావణుఁడు' మున్నగునవి సాధువులు కావని తాత్పర్యము. త్రికపూర్వకత్వమునకు:— ఆచందము - ఈచిందము. ఏబృందము. స్త్రీప్రత్యపూర్వకత్వమునకు:— వాఁడిమాట - పోఁడిమాట. (వాఁడి = తీక్ష్ణము, పోఁడి = ఒప్పిదము) ముగన్తపూర్వకత్వమునకు:— బెడిదము+అడిదము = బెడిదపుటడిదము. (సంధి. ౩౨. సూత్రముచొప్పున 'పు'వర్ణాదేశము, సంధి ౩౮ సూత్రముచొప్పున 'టు'గాగమము వచ్చెను) ఇవటిది ముపర్ణకము. 'బెడిదము+అడిదములు = బెడిదపుటడిదములు' అనునది ముగన్తోదాహరణము - కావున సూత్రమునందలి 'ముగంత' శబ్దము 'ముపర్ణకాంతము'నకు నుపలక్షణము. ధాతుజవిశేషణపూర్వకత్వమునకు:—మడిసెడుదడములు. సూత్రపఠిత మున ధాతుజవిశేషణములు స్త్రీప్రత్యములు కావు కావుననే వేఱుగ సూత్రమునఁ బేర్కొనఁబడెను. ఇట్లగుటఁ జేసియే (౨౮ 11వివ.) బా-సంధి ౩౫ సూత్రముచొప్పున 'మడిసెడుదడములు' అనుచో నుక్కు రాలేదని యెఱుఁగునది. 'మడిసెడుదడములు' అనునది యనిష్టరూపమని సూరి తలంపు. ర. సూత్రములోని 'ఆ - ఈ - ఏ' అనువానికి సంధిచేసి హరికారికాకర్త "అయే" అని వచించెను. (ఆ+ఈ = ఏ+ఏ = అయే) అతఁడు త్రికసంజ్ఞను గల్పింపలేదు. "ముగన్త, సర్వనామాఽయే, స్త్రీప్రదృగ్ధాతు భేదనకైః। సపూర్వపదకః కర్మ। ధారయోఽన్యత్ర దృశ్యతే" అని తెలిఁగించెను. (హరికా. సమా. 3 కా. బా. గు. ప్ర. ౫౫2 పు. ద్వి. ము.) ఈ స్థితినిబట్టి హరికారికావళియే మూలగ్రంథమునియు సూరి యిట్లు సవరించి తెలిఁగించె ననియు బా. గు. ప్రకర్త యొకదుర్బలయుక్తిని జూపెను (బా. గు. ప్ర. ౫౭౭ పు. ద్వి. ము.) తత్సంనిర్ణయమున కిది యొకయుక్తి యగునా? త్రికసంజ్ఞను సూరి మఱి రెండుచోటులందుమాత్ర మె (బా. సమా. ౧౪. ౧౫. సూ.) యుపయోగించుకొనెను. ఈమాత్రమునకు సూత్రసంజ్ఞావిధానగౌరవ మేల యని హరికారి

కాకర్త యువేఱ్ఱించుట యర్థముకాదా? "ఆచిఖ్యా థాతుభ్యో వాం యోర్వా రియజు వజో." (ఓ. ర. ౭౭) (సి. కౌ. అజన్త. ౭౭౧ సూ.) అను పాణినీయార్థము ననుస రించి (ఖ+ఉ = యు. దీని షష్ఠీద్వివచనము = యోర్వాం) యా త్రికమునకు సంధిని ఘటించుట సుసంభవమేకదా.

ఈసూత్రద్వయమునకును నన్నయాథర్వణీయమూలము చూపట్టదు. ఇది సూరిగారు కల్పించినదె. ఇం దయిదవసూత్రము (కర్మధారయంబుత్రిక...) సరిగా నున్నట్లగపడదు. పదములకు సమాసము సమ్మతముకాని 'ఆ-ఈ-ఏ' అను ప్రాతిపది కములకు సమసించు నర్థాంతలేదుగదా. సూత్రికము విభక్త్యంతమని యెచ్చటను నిరూపింపలేదు (౭౭౦ విమ.). బా. తత్స ౭౧ సూత్రముచొప్పున మువర్ణకమున కేదేని కార్యము విధించుటయు ; ట్టికార్యము ముగాగమమునకును నగుటయు నర్థమై యుండఁగాఁ బ్రకృతసూత్రమున 'ముగంత'ము నుపదేశించుట సరికాదు. 'వాఁడి - పోఁడి'మున్నగు విశేషణములతోపాటుగ థాతుజవిశేషణములును స్త్రీసమములె యైయుండఁగా వానిని వేఱుగ వచించుటయు సరికాదు. మఱియుఁ గర్మధారయమే యనఁనేల? మూఁడులోకములు, నాలుగువిథములు మున్నగు ద్విగు వులు సంతత మిట్లుదాహరింపఁదగినవెకదా, ఇంతియే కాక సూరి యీసూత్రమున కాచ్ఛికసమాసములనే యుదాహరించుటలో నభిప్రాయ మేమో తెలియకున్నది. సరస పుటలుక (బా. సంధి. ౭౭ సూ.) సరసపువచనము (బా. సంధి. 3౭. సూ.) మున్నగు వానిని గర్మధారయములుగ నీవఱకు నాహరించియుండెనే. మఱియు 'వాఁడి-పోఁడి' మున్నగు విశేషణములు మాత్రమే స్త్రీసమములనుటయెట్లు? "వికృతైసర్వైశ్శబ్దాః..... .....స్త్రీవత్ స్యుః స్త్రీసమాః" (౧౮౯ విమ.) అనుచొప్పున 'వాఁడి-పోఁడి' అనురీతి విశేషణములేకాక మిడిసెడు - మిడియుచున్న మిడిసిన మున్నగు థాతుజవిశేషణ ములు ఇది తుదికి చేసి - చేయక - చేసినన్ మున్నగు లాఖణికావ్యయ ములు కటకట - అక్కట - ఔర - ఆహా మున్నగు ప్రతిపదోక్తావ్యయములును స్త్రీసమములెకదా? వానికి స్త్రీసమత్వము నంగీకరించి స్త్రీలింగ ప్రథమైకవచన లోపముచేయనిచో నని పదములె యనిపించుకొనక వాక్యప్రయోగార్హములె కాకపోవును (౭౭ I విమ. ౧౧౯ I విమ.). ఇట్లగుటంజెసి కర్మధారయమున స్త్రీసమ మాత్రము పూర్వావయవమై యుండనగుననుట సరికాదు. ఇంక సామానాధిక రణ్యమునఁ గర్మధారయ మగుననుటయె యుక్తము కాఁగలదు. విశేషణములె యగు డుమంతములు పూర్వపదములు కాకాదన్నచో నట్లు విశేషవిధి నంగీక రించుట యుక్తము.

నన్నయాధర్వణీయమున "లోపశ్చ విభక్త్యాదే, శ్నద్వేషు స్యా త్సమాసకా ర్థేషు" అనుచొప్పున సమాసకములం దనఁగా నాచ్చికసమాసములందుమాత్రమె విభక్త్యాదిలోపము వదింపఁబడుటంజేసి సాధ్యసాంస్కృతిక మిశ్రసమాసముల స్థితి కవకాశము లేకున్నది. అట్లయినచో "స్వస్వవిభక్తి వికారైః....." "సంస్కృతాన్నార్థపదాన్యత్ర....." అను (౨౭౨ విమ.) విధులు నిర్విషయములు కావలసివచ్చునని శంకింపఁగాదు. "షష్ఠీ భవేద్ద్వితీయాతుల్యే"త్యాదిచే (౨౭౦ విమ.) సార్వత్రికముగా షష్ఠీతత్పురుష మంగీకరింపఁబడుచుండుటచే సాధ్యసాంస్కృతిక మిశ్రషష్ఠీసమాసములు సైతము నన్నయాధర్వణాభ్యనుజ్ఞాతము లగుచున్నవి. "ఇద మద ఏత దన్యశ్చ్ఛబ్దాః..." (౩౮౦ విమ.) అనుసూత్రమును "నుమ్మోచతః పరుషే సరళే చైవ। సమాసే నుముతో భవేత్.....స్వరసాత్.....వికారాచ్చాపి....." అను (౮౮ విమ.) సూత్రములును "దారాశ్చేత ఉదపిరో, మోస్తు విభక్త్యేకవచనకే పుంవూ" (౯3-౯౪ విమ.) అనువిధులును "సామూనాధికరణ్యే। మూదన్తానాం టుగాగమోఽచిస్యాత్" (౯౧-విమ.) అనువిధియు మిశ్రాదికర్మధాయ సమాసస్థితి కభ్యనుజ్ఞ నొసఁగుచున్నవి. "ద్విగో రమిశ్రతాయాంతు। ప్రాయ ఏకత్వ మిష్యతే। మిశ్రతాయాం బహుత్వం స్యా। దన్యత్రాపి క్వచి ద్భవేత్" (౮౮౪ విమ.) అను నధర్వణకారిక మిశ్రద్విగువును గంరోక్తముగ నంగీకరించుచున్నది. "ఇచ్ఛ విభక్త్య న్తిమస్య। డే రలిచ" "అల్యా గమస్యాన్య దం ద్విందోర్। గ్భవే దిన్ జసిచేత యోః। ....." (౧౦౫ విమ.) అనుసూత్రములచే నలుక్తృతీయాదితత్పురుషములును మధ్యమపదలోపసమాసమును సాధ్యసాంస్కృతికమిశ్రసమాసములందు సంమతము నభ్యనుజ్ఞాతము లగుచున్నవి. కావున 'స్వస్వవిభక్తివికారై' రిత్యాది (౨౭౨ విమ.) సూత్రములు నిర్విషయములు కానేరవు. ఇంకను బయిరీతి కర్మధారయాభ్యనుజ్ఞా జ్ఞాపకసూత్రములు పెక్కుగలవు. (౨౭౮ విమ. అభిన్నస్యాపీత్యాది. చూ.). మువర్ణకాంతముల సమానాధికరణసమాసములు చికీర్షితము లగునపుడు సమాసావయవపదములను బ్రథమాంతములుగా విగ్రహము నిల్పి సామాసికప్రాతిపదికమును సంపాదించి పిదప దత్తద్వాక్యానుకూలవిభక్తివచనములతోడి రూపములను యథాసంభవముగా గ్రహింపవలయునని "మోస్తు విభక్త్యేకవచనకే పుంవూ" అను నన్నయవచనము జ్ఞాపకము చేయుచున్నది. అట్టి సమానాధికరణసమాసములో సమాసపూర్వపదవిభక్తి "సుపో ధాతు ప్రాతిపదిక యోః" అనుదానిరీతిగల "లోపశ్చ విభక్త్యాదే"రిత్యాది సూత్రము చొప్పున (౩౬౮ I విమ.) లోపింపదగినయు దానిచోట 'ము'వర్ణకమును దానిచోట

'పుం-పు' లును నాదేశము లగుననియు, "మోస్తు విభక్త్యేకవచనకే పు-ంపూ"అను 'పుం ంపు'ల విధానము జ్ఞాపకముచేయుచున్నది. ఉదా:—'సరస+సు+వచన+సు' అను లౌకికవిగ్రహమున సమాససంజ్ఞ కల్గి దానికిఁ బ్రాతిపదికత్వము కల్గఁగా 'లోపశ్చ విభక్త్యాదేరి'త్యాదిసూత్రముచే సుప్తరపదస్థవిభక్తి లోపించి పూర్వపద విభక్తిచోట మువర్ణకము దానిచోట "పు"వర్ణాదేశము రాఁగా "సరసపువచన" అను ప్రాతిపదిక మేర్పడును. దానినుండి సరసపువచనము - సరసపువచనములు - సరసపువచనముచేన్ మున్నగురూపములు సిద్ధించును. 'సరస+జస్+వచన+జస్' మున్నగు లౌకికవిగ్రహస్థలములందుఁ బూర్వపదవిభక్తికి "మోస్తు విభక్త్యేకవచనకే పుం-పూ" అనుజ్ఞాపకముచొప్పున లోపము కల్గనేరదు. ఱఆయ ౩౬౦ విషయము చొప్పున బహువచనమున కేకత్వమును గల్గును. కాన 'సరస+సు+వచన' అను ప్రాతిపదిక మేర్పడును. కావున దానినుండి 'సరసపువచనములచేన్' ఇత్యాదిరూపములు సుసాధము లగును. ఇట్లె "శోకార్తపుటొడలులతో" (స్త్రీ. ౨ ఆ. ౧౨౮.) మున్నగుస్థలములందును రూపసిద్ధి నరయునది. ఇట్లె జ్ఞాపకసిద్ధములగు "మూఁడు లోకములు - ఆచోటులందు - ఆపురుషుఁడు - ఆపురుషులచేన్" మున్నగురూపములను సాధించికొనవలెను. పైచోట్ల "ఆ+సుప్+చోటు+సుప్" అనురీతి నలౌకికవిగ్రహమును, గల్పించికొనవలెను. గుణవంతుఁడాండ్రు మున్నగుచోటులందు 'గుణవంత+జస్+ఆలు+జస్' అనురీతి నలౌకికవిగ్రహమును, గల్పింపనగును. ఇట్లు సమానాధికరణసమాసములు సాధ్యములగును. కాని యిట్టి కర్మధారయములలో మహత్పుం లింగములు మహత్పుంలింగసదృశములు మున్నగునని కవిప్రయోగాభావముచే సమాసపూర్వపదములు కానేరవని గ్రహింపనలయును.

కర్మాదేః కర్తృత్వం, ప్రథమాచ నవర్ణకశ్చ తద్వత్ స్యాత్ (ఆం. చిం. హలం. ౧౨ కా. అహో. ౪౦౬ పుట.)

నన్నయ భూతార్థే ప్రతిషేధార్థే। నశ్చ నిశ్చ భవేత్కృ భట్టారకుని ధర్మనీయము. మాత్। కర్మాదికర్తృకాయాం చ। తాత్క్రియాచ విశేషణమ్। (విక్ర. హలం. ౮౬ కారి. అహో. ౪౦౮ పు.) ౪౭౬ విషయము.

స్యాత్ కర్మధారయాభాసః। కర్తృత్వే కారకాశ్రితే। (విక్ర. హలం. ౧౭ కారి. అహో. ౪౩3 పు.)

అభిన్నస్యాపి నాదేః స్యా। ద్భిన్నేనాపి సమన్వయః। (విక్ర. హలం. ౩౫ కారి. అహో. ౪౫3 పు.)

కల్పతరు. ౩౭౮ విమ:—కర్తాదేః = కర్తాదికారకములకు, కర్తృత్వమ్ = ఆభాసకర్తృత్వమును, ప్రథమాచ = యథార్థమగు కర్తృవాచకమునకుఁ బ్రథమా విభక్తియును, తవ్వత్ - నవర్ణకశ్చ - స్యాత్ = 'భూకార్థానాం తు నఃక్రియాణాం స్యాత్' అనుపూర్వసూత్రముచొప్పున యథార్థముగాఁ గ్రియయొక్క కర్తకు విశేషణ మగునపుడు వచ్చు నవర్ణకమువలెనే (సామానాధికరణ్యేపి సమాసః సాధుః - తేన 'ఇంతుల నేచుపాతక మదింతటఁ బోవదు సుమ్ము పాంథలోకాంతక - దీనులఁ బ్రోచు పుణ్యము.....అహో. ౮౧౦. పు.) యీయాభాసకర్తృవిశేషణమగు క్రియకు నవర్ణకమును నగును. 'రాముఁడు రావణుని జంపెను' అనునపుడు హనన క్రియాశ్రితుఁడు రాముఁడుగాన "రావణుని జంపిన రాముఁడు" అని యట్టియర్థమున న్వ్యవహరించినను గర్తృత్వమునకును క్రియకును సామానాధికరణ్యము సరిగనే యుండును. అట్టియెడలఁ గర్మకారకము విశేష్యముగను క్రియ విశేషణముగను నుండునట్లు "రాముఁడు చంపిన రావణుఁడు"అను రీతిని సైతము తెలుంగున వ్యవహరించుట ప్రసిద్ధము - ఏరావణుని రాముఁడు చంపెనో యారావణుఁ డని యావాక్యమున కర్థము. అట్టియెడల నావాక్యమున విశేషణమగు క్రియకును విశేష్యమునకును సామానాధికరణ్యము సరిపడమిఁజేసి (చంపినరావణుఁడు—రావణుఁడు చంపలేదు గదా) యచటి విశేషణవిశేష్యభావ మాభాసరూపమే యనియు నచటి సమాసము కర్మధారయాభాసరూపమే యనియు నట్లయినను సహజసామానాధికరణ్యముగల స్థలములందువలెనే యిచట సైతము క్రియ భూకార్థక నవర్ణకాంతమగుననియుఁ దాత్పర్యము. కావున నిచట "కర్తాదేః కర్తృత్వ మిత్యాదిసూత్రములోని కర్తృత్వ మునఁగాఁ గర్తాదికారకములకుఁ గర్తృగతక్రియతో సమానాధికరణాన్వయము మాత్రమె యనఁగా విశేషణవిశేష్యభావము శాబ్దముమాత్రమె యని యర్థము. ఇచట సయితము గర్తృత్వము భూకార్థక ప్రత్యయముచే నభిహితమె కావునఁ గర్తకుఁ దృతీయ రాక ప్రథమయే వచ్చునని తాత్పర్యము. ఇట్లె "ఎట్టి సాధ్వులకును బుట్టినయిఁడ్లను బెద్దకాల మసికి తద్ద తగదు (ఆది. ౪ ఆ. ౬౬ ప.) అనుచోట "ఇంటఁ బుట్టిన సాధ్వులు" అను సహజముగు సామానాధికరణ్యముగల స్థలమందు వలెనే యధికరణమునకు విశేష్యత్వము (కర్తృత్వము) గల్గునట్లు "సాధ్వులు పుట్టిన యిఁడ్లను" అనుసామానాధికరణ్యాభాసముగలచోట (వీయిండ్లను సాధ్వులు పుట్టిరో యాయిఁడ్ల నని యర్థము) (కర్మధారయాభాసస్థలమునందు) సైతము క్రియ 'న'వర్ణకాంత విశేషణ మగుటయు నధికరణమునకుఁ గర్తృత్వము (విశేష్యత) గల్గుటయుఁ గర్తకుఁ బ్రథమ వచ్చుటయు సంభవించునని యొఱుంగునది. ఇట్లె కర్తృత్వము

నందువచ్చు 'న'వర్ణకాంతస్థలములందేకాక, కర్తృార్థమునవచ్చు 'న'వర్ణకాంత వికే షణస్థలములందును రూపసిద్ధి నెఱుంగునది, "రాముఁడు పళ్యములో నన్నము తినెను" అనుచోఁ గర్మార్థమున, "పళ్యములో నన్నము తినినవాడు" అను యర్థా మును సామానాధికరణ్యము గల రూపమును "రాముఁ డన్నము తినిన పళ్యము (వీపళ్యములో నన్నము తినెనో యాఁపళ్యమని యర్థము)" అనియు, "రాముఁడు పళ్యములోఁ దినిన యన్నము" అనియుఁ గర్మధారయాభాసరూపములును వెలసి నట్లె కర్తార్థమునందు "వానిచే నన్నము తినఁబడిన పళ్యము" "వానిచేఁ బళ్యములోఁ దినఁబడిన యన్నము" అను నాభాసకర్మధారయరూపములు వెలయుచుండును. అహో బలపండితుఁడును జాలవఱకు దీని కిట్లె వ్యాఖ్యచేసెను. "కర్తాదికారకార్థానాం కర్మర్థ తా స్యాత్, కర్తృార్థతాప్రయుక్తాయాఁ స్మృతీయాయాఃప్రథమాచ స్యాత్. తద్వ ద్భూతార్థే న వర్ణకళ్చ స్యాత్. కర్మర్థతాయాం (ఇట 'కర్తార్థతామ్' అని తప్పుపడి నది. 'భద్రాద్రిశాస్త్రిగా రాతప్పునకే టీక వ్రాసిరి) చ ద్వయం త్రయాణాం సముచ్చ యదోతకమ్ (కర్తృత్వము ప్రథమ నవర్ణకము) ఇతరత్రతు ద్వయోఁ స్సముచ్చయ దోతకమ్. కర్మర్థత్వం చాత్ర కర్తృగతక్రియా ('వాచకక్రియా అని యిట నధికముగాఁ బొరపాటు పడినది) సామానాధికరణ్యం వివక్షితమ్. నీచేత నుతింపంబడిన రాజు ఇత్యాదయఃకర్తార్థాఃఆసిన్గాధితసూజుచే సగము సేయం బడ్డ మిన్నేఱు. ఇత్యాద్యాఃకవీనాంవాచఃకర్మణ్యనుబన్ధాస్యా త్పతిథాతు రితి సూత్రేణ 'పదు'ఖితి పతిథాత్యర్థస్య కర్మణ్యనుబన్ధతా. త్వయా రాజానుత ఇత్యాదౌ ప్రకృత్యా మావ్యాయాం యథా కర్మణిక్త విధానాత్ క్తప్రత్యయేన రాజాదిపద గతార్థ కర్మత్వేఽభిహితే కర్తృకరణయోఃస్మృతీయేతి తృతీయా 'ప్రాతిపదికార్థేతి సూత్రేణ ప్రథమాచ భవతి తథాత్రాపి పదుథాతునా కర్మత్వేఽభిహితే విభక్తి ద్వయమ్" (అహో. ర౦౬ పు.). 'నీచేత' అనుచోఁ దృతీయయు-'రాజు' అనుచోఁ బ్రథమయు వచ్చెనని భావము. కర్మర్థమునందలి "నీవు నుతించిన రాజు" అనురీతి యుదాహృతినిగాని యందువచ్చెడికర్తృత్వ ప్రథమా నవర్ణకముల వివరణముగాని యహోబలపతి చూపకుండుట మిక్కిలి వింతగానున్నది. మఱియు నీతఁడిచ్చిన ప్రయోగముసంజ్ఞతము కర్మధారయాభాసోదాహరణము కాదు. సామాజికము సామానాధికరణ్యమె యందు వెలయుచున్నది.

చింతామణిలోని పూర్వసూత్రమందుఁ "ప్రతిషేధవాచినాం ని। ర్భూతార్థా నాంతు నఃక్రియాణాం స్యాత్" అని నవర్ణక నివర్ణకములు రెండు చెప్పఁబడి యుండఁగా నొక్క నవర్ణకమునకే చెప్పనేలయని. యథర్వణుడు 'ని' వర్ణకస్థలము

లందును నిట్టికార్యములు గల్గునని వూరించుచున్నాఁడు. భూతార్థ ఇత్యాది:— భూతార్థే - ప్రతిషేధార్థే = భూతార్థమునందును వ్యతిరేకార్థమునందును, క్రమాత్ = వరుసగా, నళ్చ - నిళ్చ = నవర్ణకము నివర్ణకము నగునుగాన, కర్త్రాది కర్తృతాయాంచ = కర్త్రాదికారకములకుఁ గర్తృత్వరూపంగాఁ గర్తృగతక్రియా సామానాధికరణ్యముగల్గు నపుడు సైశము, తౌచ = ఆ నవర్ణక నివర్ణకములను 'చ'కారముచే 'ఉన్న' మున్నగువానిని బొంది, క్రియా = క్రియ, విశేషణమ్ = విశేషణమగుటయు సంభవించును. కర్త్రాదికారకములకుఁ గ్రియ విశేషణమగుట శాబ్దమేకాని యర్థసిద్ధముకామించేసి యట్టిచో వచ్చు నవర్ణక నివర్ణకములు పృథగుక్తములు కావలసివచ్చెనని యొఱుంగునది.

అథర్వణుఁడు 'ఉన్న' అను వర్తమానార్థకము 'తొండిన' అనుదానిరూపాంతరమె యనుచు 'క్వచిన్నవర్ణే డేర్లోపః। క్వచిడ్డోశ్చ తథా భవేత్। క్వచిత్తదర్థే డయుగం। క్వచిన్నస్యేచ్చ లోపవాన్" (నిక్ష. హాలం. 2-వ కారి. అహో. 207 పుట. 3౧౫౫ప.) అని ముస్తుండు వివరించును. తద్ధర్మార్థక విశేషణములను "డోశ్చ శేషకతాపి స్యా" త్తని ముందు (నిక్ష. క్రియా. ౧౦ కారి. అహో. 207 పు.) (3౧౬ప.) వివరింపనున్నాఁడు. 'కలుగు' అనుదాని రూపాంతరమె కలయను విశేషణము, కావున నిట్టి ధాతుజవిశేషములచోటులందెల్లఁ బ్రకృతసూత్రోక్త ప్రయోగవిశేషములు సంభవించును. అట్లగుటంజేసి పైయథర్వణకారికలోని నవర్ణక నివర్ణకములు తక్కినధాతుజవిశేషణములకెల్ల నుపలక్షణములని యొఱుంగునది. "క్రియాజన్యవిశేషణే ప్యేవం ప్రయోగః - దానిం బుచ్చుకొనువిధంబు - సుతుల విద్యాప్రవీణతఁ జూచువేడ్క - ఇత్యాద్యాచార్యవచన మత్ర మానమ్" (అహో. 207 పు.) 'క్రియాజన్యవిశేషణేపి' అనునది సరికాదు. నవర్ణక నివర్ణకాంతములు మాత్రము క్రియాజన్యవిశేషణములు కావా ?

"కర్త్రాదేః" అనుటచేఁ గర్త్రాదికారకస్థలములందేకాక షష్ఠీస్థలమునందు నిట్టి ప్రయోగము గలదు "క. తెక్కలు విఱిగినపులుఁగులు.....ఇతి నవర్ణకే షష్ఠ్యా ముదాహరణమ్" (అహో. 202 పు.) "గీ. నీనుపదభక్తి లేని యన్నీచమతికి,.....ఇతి (నివర్ణకే) షష్ఠ్యా ముదాహరణమ్." (అహో. 207 పు.) తే-గీ. 'నీదు పదభక్తి లభియించు నిర్మలులకు .....ఇతి (తద్ధర్మవిశేషణే) షష్ఠ్యా ముదాహరణమ్!' (అహో 2౧౦ పుట).

ఇట్లు సామానాధికరణ్య మయథార్థమై శాబ్దమాత్ర మగుటచే నిది కేవలము కర్మధారయ మనిపించుకొనదని యథర్వణుఁడు వచించుచున్నాఁడు - స్యాత్కర్మధా

రయేత్యాదిః—కర్తృత్వే = కర్తృగతక్రియా సామానాధికరణ్యరూప కర్తృత్వము, కారకాశ్రితే = కర్మాది కారకగత మగుచుండఁగాఁ గ్రియ కర్మాది కారకములకు విశేషణమగుచుండఁగానని యర్థము. కర్మధారయాభాసః = కర్మధారయ మాభాస రూపమైనది, స్యాత్ = అగును. ఉదాః—'వాఁ డన్నము తినిన పళ్ళెము' అనుచో 'తినినపళ్ళెము' అనెడి పళ్ళెరము తినుట యథార్థము కామించి యచటి విశేషణ విశేష్యభావ మాభాస రూపమని తాత్పర్యము - అహోబలపతి యిక్కారిక నీసందర్భమున నుదాహరింపక స్థలాంతరమున నుదాహరించుట సరికాదు. "నల్లని వాఁడు - తచ్ఛబ్దోత్ర పురుషవాచకః - నల్లనియది-అదిశబ్దః స్త్రీత్వాదిపరః. ఇత్యాద్యాః కర్మధారయాభాసాః-స్యా త్కర్మధారయాభాసః। కర్తృత్వే కారకాశ్రిత ఇత్యధికర్ణోక్తేః" "కన్నులు మూఁడు గలవాఁడు ఇత్యాదౌ కర్మధారయాభాస ఏవ"(అహో ౪౩౩-౪౩౬ పుట). 'నల్లనివాఁడు, నల్లనియది' మున్నగు చోటులందు "కర్తృత్వే కారకాశ్రితే" అనుదానికి సంగతియే లేమించేసి యిటదీనిని బ్రమాణముగాఁ జూపుట కేవలము నసంగత మనకతీరదు. కాని యిట్టివి యాభాసకర్మధారయములు కావన రాదు. విశేషణములకు విభక్తియోగమును సంఘటించి విధేయతా సంపత్తిని గల్గించుటే యిచటి తచ్ఛబ్దవిశేష్యతకు ఫలముగాన నిచటి విశేషణవిశేష్యభావ మాభాస రూప మనుటకు సందియము లేదు. (౨౭౧ విష) కాపున "స్యా త్కర్మధారయాభాస ఇత్యాదికారిక యిట్టివాని కుపలక్షణ మనుట యుక్తము. సీ...ఆ. వె..... తత్స్వయం। వరము సేయుచున్నవాఁడు వాఁడు. (ఆది. ౭ ఆ. ౩౬) ఇందలి రెండవ వాఁడుశబ్దము విశేష్యమగుటంజేసి మొదటిదగు 'వాఁడు' శబ్దము విశేష్యాభాసమే యన నగునుగదా. చ...సు। వ్రతుఁడయి తీర్థ యాత్ర చనువాఁడు పరాశరుఁ డస్తునీంద్రుఁ డ। య్యతివ (ఆది. 3 ఆ. ౩౬) సీ...తన్ వినుచున్నవారల। కభియత శుభకరం బయినదాని.....(ఇందిట్టి "అయిన దాని" అనునవి పెక్కు) చ...విదితంబగుదాని సభాంతరంబులన్. కా...వేదాంత వి। ద్యాయుక్తం బగుదానిఁ జెప్పఁదొడఁగెన్ దద్భారతాఖ్యానమున్ (ఆది. 3 ఆ. ౯-౧౦-౧౧ పద్య.)

అభిన్నస్యాపీత్యాదిః—దీనికివఱకె ౨౬౬ I విషయమున వ్యాఖ్యచేయఁ బడెను. తాదృజవిశేషణములు విశేష్యములతోఁ గర్మధారయముగ సమసింపఁ ననియు నట్టిసమాసపూర్వాయవములతో వ్యస్తములగు పదము లన్వయింపనగు ననియు (నేను జదివినపాఠము - వాఁ డన్నముఁ దినిన పళ్ళెము మొ.) నీకారికకుఁ దాత్పర్యము - ఈకారికచే నంగీకరింపఁబడిన సమాస మాచ్ఛికమే కావలయుననుటకు

సూచనము లేఖించేసియు నీక్రింది నన్నయాది ప్రయోగములంజేసియు పాధ్యసాం స్కృతిక మిశ్రరూపకర్మధారయమును సమ్మతమగుచున్నది. ప్రయోగములు:- చ... దానము చేసిన తెత్పలంబు...(ఆది. ౧ ఆ. ౧౫ ప). చ...వాఁడు దానవికిఁ జేసిన నెయ్యు మెఱింగి (ఆది. 3 ఆ ౧౮౬). ఆ. వె. ఎట్టిసాధ్వులకును బుట్టినయిండ్లను। బెద్దకాల మునికి తద్ద తగదు (ఆది. ౪ ఆ. ౬౬). క.....ఎఱుఁగని నాఁడెల్లపాట నెఱిఁగింపఁదగున్ (ఆది. ౪ ఆ. ౭౨) క. నా యెఱి గినట్ల యిన్నియు । నీ యిచ్చిన వరము నెఱుఁగు (ఆది. ౪ ఆ. ౮౧)ఱే.....ఓడతోఁ । గట్టిన యోడవోలె (సభా. ౨ ఆ. ౪౦) సీ. అర్జును నోర్చెద ననిలోన నేనని, యతనితోఁ బలికిన ప్రతిన నెఱుప.....జమదగ్నిసుతు కృపాశ్రయమునఁ బడసిన విలువిద్య కలరూపు వెలయఁజేయుఁ ॥ఆ-వె॥ గనుట...(విరా. ౪ ఆ. ౨౦౫) క.....చేవ చెడిపోయి నప్పుడు (విరా. ౪ ఆ. ౨ ౧౧). క. నిను నీవ బొగడికొని పల్కిన పల్కులు పెక్కు గలవు (విరా. ౫ ఆ. ౨౨) ఱే.....సుతులు చేరని చెందని యట్టిచోట... (ఉద్యో. ౨ ఆ. ౧౨౦ ప.)

బాలవ్యాకరణ వివరణము. ౨౭౮. I విష.

కర్తాదులకుఁ బ్రాథాన్యవివక్షయందు ధాతుజ విశేష ణంబులు కర్తతోడంబోలె వానితోడ సమసించు. ౨౬. రాముఁడు రక్షించిన భృత్యుఁడు - రాముఁడు వాలి నేసిన బాణము, రాముఁడు గోవు నిచ్చిన విప్రుఁడు రాముఁడు వెడలిన వనంబు. రాముఁడు వసించిన పర్ణగృహము. రాముఁడు వసించిన చోటు.

సంజీవని. ౨౭౮ I విష:—వాక్యమునందుఁ గ్రియ ప్రధానము. తర్వాత నట్టి క్రియతో నన్వయించునది ప్రధానము. ('ఉత్తరపదార్థ ప్రధాన స్తత్పురుషః' ౨౬౮ I విష.) కాఁగాఁ గర్తాదికారకములు క్రియతో నన్వయించును గానఁ గర్తాదికారక ముల యపేక్షచేఁ గ్రియయే ప్రాథాన్యము గలదగుచున్నది. అట్టిక్రియకన్నఁ గర్తాది కారకములకే ప్రాథాన్య ముండునట్లు వివక్షించుట యనఁగాఁ గర్తాదికారకములతోఁ గ్రియ యన్వయించునట్లు ప్రయోగించుట యని యర్థము. క్రియ విశేషణముగను గారకము విశేష్యముగను నుండునట్లు ప్రయోగించుట యని పర్యవసితార్థము. అట్టిప్రయోగము లెల్లున సుప్రసిద్ధము - అట్టివివక్షయం దట్టిధాతుజవిశేషణములు కర్తతోడంబోలె సనఁగాఁ గర్తతో సహజముగా నర్థవంతముగా సమసించినట్లె వానితో సనఁగాఁ గారకములతో సంబంధము సమసించు ననియర్థము. ఉదా:— 'రాముఁడు భృత్యుని రక్షించెను' అనుచో 'భృత్యుని రక్షించిన రాముఁడు' అని

ప్రయోగించుటలో వింత లేదు - ధాతుజవిశేషణ మిట్లు కర్తతో నన్వయించి సరు సించినట్లె కారకములతో సమసించుట యీసూత్రమునఁ జెప్పఁబడిన విశేషము. కర్మకారకముతో సమసించునప్పుడు 'రాముఁడు రక్షించిన భృత్యుఁడు' అనురూప మేర్పడును. ఇట్లు వాచనికమగు నన్వయము వెలసినను రక్షించినవాఁడు భృత్యుఁడు కామించేసి యీవాక్యమందలి విశేషణ విశేష్యభావము కుదురుపడి యుండలేదు. (విస్తర) ఇట్లగుటచేతనే యథర్వణాచార్యుఁ డిట్టిసమాసమును గర్మధారయా భాసమని వచించెను. (౩౭౮ పేజీ.) సూరిఁయట్లు నన్నయాథర్వణుల యాశయమును సంక్షేపముగా వచించెనేకాని నన్నయాథర్వణులు తలంచిన యీప్రయోగముల లోని యనుపపత్తిని గ్రహించినట్లగపడదు. గ్రహించియున్నచో 'న'వర్ణకాదుల ప్రాప్తిని సయుక్తము విధించియుండఁడా?

విస్తర.౩౭౮ I పేజీ:— బా-గు-ప్ర-వ్యాఖ్యాత కర్తృగతక్రియావ్యాపారము కర్తాదులం దారోపితమగుచున్న దనుచు నీక్రిందిరీతిని వ్రాసెను. "కర్తముఖ్యముగా నెఱవేర్చునట్టి వ్యాపారంబు కర్తాదికారకంబులపై నారోపింపఁబడినచో ధాతుజ విశేషణంబులు కర్తకుంబలెఁ గర్తాదికారకములకును విశేషణంబగునని యర్థము." (బా. గు. ప్ర. ౨౮౫ పుట. ద్వి. ము.) వాచనికమగు విశేషణ విశేష్యభావ మాభాసరూపముగాఁ జెల్లునని నన్నయాథర్వణులు వచించిరేకాని క్రియావ్యాపార మారోపిత మగునని వచింపలేదు. 'రాముఁడు రక్షించిన భృత్యుఁడు' మున్నగు వాక్యములం దారోపణము భాసిల్లలేదు. రాముఁ డేభృత్యుని రక్షించెనో యా భృత్యుఁడని యావాక్యమునకుఁ బ్రామాణికమహాకవి వివక్షితార్థమెకాని యందా రోపణ మేమియు లేదు. ఇట్లె 'రాముఁ డన్నము తినిన పళ్ళెరము'ను వాక్యమునకు "రాముఁ డేపళ్ళెరమున నన్నముతినెనో యాపళ్ళెర మని యాంధ్ర వ్యవహర్తలు వివక్షించు నర్థము.

పేటికావ్యాఖ్యాత, బా-గు-ప్ర-వ్యాఖ్యావిషయములను సూరి వాక్య ములను నూతగాఁ గొని ప్రాథాన్యశబ్దమునే యంతటను వాడుచువచ్చెను. ఆతఁ డీసందర్భమును సరిగా నవగాహించిన ట్లగపడదు. "రాముఁడు వాలి నేసిన బాణము - రాముఁడు బాణముచే నేసిన వాలి యనునది సహజవాక్యము. ఇట బాణముచే ననుకరణమునకుఁ బ్రాథాన్యము వివక్షిత మయ్యెఁ గాన బాణము ప్రథమాంతమై యేసిన యను ధాతుజవిశేషణముతో సరుసించుటంజేసి పయి ప్రయోగము గలిగెనని గ్రహించునది" (బా. సా. పే. ౩౫౭ పు.) "ధాత్వర్థ వ్యాపారాశ్రయః కర్తా" అనుచొప్పునఁ గర్తకుఁ దత్క్రియాజన్య విశేషణము భేదక

నవర్ణకాదే స్తద్ధర్మాత్ । క్వచిత్ స్యా ద్వ్యవథానతా।
నిర్ధారణాదౌ మాత్రం స్యాత్ ।క్వచి న్మాత్రాచ కథ్యతే.

సన్నథూ. (విశ్వ. హాలం. ౩3 కారి. అహోబ. ౪౫౦ పు)

౩౭౯ విష. విశేషణ సమాసోఽపి । క్వచి దిష్టో భవే న్మరు. (విశ్వ. అజం. ౭౪ కారి. అహోబ. 3౫౬ పు.)

కల్పతరువు. ౩౭౯ విష:—నవర్ణకాదేః = భూతార్థక నవర్ణకము మున్నగు దానికంటెను, తద్ధర్మాత్ = తద్ధర్మార్థకవిశేషణముకంటెను, క్వచిత్ = ఒకానొకప్పుడు, వ్యవథానతా = విశేష్యమునకు శబ్దాంతరముతో వ్యవథానమునైతము, స్యాత్ = కలుగును. (చూ. విస్తర. ౩౭౯ విషయు) నిర్ధారణాదౌ = నిర్ధారణాదర్థములందు, మాత్రంస్యాత్ = మాత్రశబ్దము నపుంసకమగును, క్వచిత్ = ఒకానొకప్పుడు, మాత్రాచ కథ్యతే = స్త్రీలింగమాత్రాశబ్దమును బ్రయుక్తమగును. ఉదా:—"ఎ. గీ. గగనమను రుద్రభూమి నేకతమ తిరుగు!నదరు లుమిసెము కొనిదయ్యంబు వీడె (నైష. ౩ ఆ)" అనురీతి ప్రయోగము లథర్వణనిశాటికే విసమ్మతములయ్యె నేమో యని యాలోచింపవలసియున్నది."ఇచ్ఛినయంతమాత్రము.....నచ్ఛిన యంతమాత్రలోన్ - ఇచ్ఛుమాత్రలోన్.....తత్ ఋణమాత్రనె ముక్తజీవుఁడై - దీనిమాత్రము-ఒక్కమాత్రలోన్ ఇత్యాదయో వాగనుశాసనానాం వాచ:"(అహోబ. ౪౫౦). 'మాత్రచ్' ప్రత్యయమేకాక (౩౯3 విష). 'మాత్రమ్ మాత్రా' అను పదములును సంస్కృతమునఁ గలవు. "మాత్రమ్-న 'కార్త్స్న్యే యథా-జీవమాత్రం నహింస్యాత్' అవధారణే - యథా - పయోమాత్రం భుంక్తే....."మాత్రా - స్త్రీ - కర్ణభూషణే - విత్తే - ద్రవ్యే - మూనే - అల్పరావయవే. హాస్త్యశ్వాదౌ పరిచ్ఛదే - స్వల్పే....." (శబ్దా - చిం).

మగునపుడు మాత్రమె సహజవాక్య మేర్పడును. కావున గర్భిణ్యుడగు వాని విశేష్యమగు నపుడు సహజవాక్య మెట్లేర్పడును. 'ఏసిన వాని' అనుచో నేసిన వాఁడు వాని కాఁడుగదా. ఏసినవాఁడు రాముఁడుగదా. అది సహజవాక్య మెట్లగును? మఱియు "బాణము ప్రథమాంతమై యేసిన యను ధాతుజవిశేషణ ముతో సమసించుటం జేసి" అనుట కేవలము పొరపాటు. బాణము ప్రథమాంత మేల కావలయు? 'రాముఁడు వాలినేసిన బాణమందు శక్తిగలదు' మున్నగు రీతిని బ్రథమేతరవిభక్తులు తత్తద్వాక్యానుకూలముగా నుండుటలో బాధ యేమున్నది? "కర్తాదేః కర్తృత్వం ప్రథమాచేత్యాది చింతామణి సూత్రములోని ప్రథమాశబ్ద మితని కిట్టిభ్రాంతిని గల్గించియుండును. 'అచటఁ గర్తకుఁ బ్రథమ వచ్చునని చెప్పఁబడెను గాని కర్తాదికారకములకుఁ బ్రథమవచ్చునని చెప్పఁబడలేదు.

విశేషణ సమాసోఽపి = విశేషణోభయపదకర్మధారయము సాధితము, క్వచిత్ = క్వాచిత్కముగా - మరు=నాకు (అథర్వణునకనుట.) ఇష్టః భవేత్ =సమ్మత మగును. ద్విగుకర్మధారయా విత్యాదికారికలోని 'రూపకాఖ్యాద్యాః" అనుచోటి యాదశబ్దముచేతనే సంస్కృతమున 'స్నాతానులిప్త' ఇత్యాదిస్థలములందుఁ బ్రసిద్ధ మయియున్న యీవిశేషణసమాసము సిద్ధించుచున్నను స్పష్టప్రతిపత్తికయి యథ ర్వణుఁ డిట్లు ప్రత్యేకముగ వివరించెనని యొఱుంగునది "విశేషణసమాసోపి । క్వచి దిష్టో భవేన్మత. ఇత్యథర్వణవచనాత్ విశేషణసమాసః - మెత్తనివలుదపొదుఁగు- వినని కనని మహిమలఁ-సంస్కృతభాషావిదో విశేషణస్యాపి విశేష్యత్వ వివక్షాయాం స్నాతానులిప్త ఇత్యాదౌ 'విశేషణం విశేష్యేణ బహుళే' మితిసమాస నిర్వాహమితి వదన్తి,సూరిచే తోరుచిరాబ్జబోధనరతుండగు దివ్య నిత్యాదౌ ప్రయోగా దాచార్య స్యాపి సమ్మతవేవాయం సమాసః—" (అవో. 3౫౬ పు) (స్నాత = స్నానము చేసిన వాఁడు. అనులిప్త = చందనము పూసికొనినవాఁడు అని రెండును విశేషణములే) ప్రయోగములు:—క. మృగయరోచనములగు నేక్ష । ర్వంబులను భీష్మపర్వము । (ఆది. ౧ ఆ. ౪౬) క...ద్రోణాభిషేక మాదిగఁ గల య । యొక్కనిమిది పర్వములను.... .....(ఆది. ౧ ఆ. ౪౮) ఆ-వె.....శల్యాదికములైన నాల్గుపర్వముల వినంగఁజాలి...(ఆది ౧ ఆ. ౫౩). ఉ.....సుతులు చేరని చెందని యట్టిచోట... .....(ఉద్యో. ౨ ఆ. ౧౨౦). ఉ.....కడుతియ్యని కమ్మని పండులు..... (ఆర. ౭ ఆ. ౧౧) (విస్తర.)

విస్తర. ౭౭వ విభ:—"ఆయాత్యాదిఘటితంబులు విశేషణోభయపదకర్మధార యంబులు. ఉదా:-ఆయా, నేరములు" (ప్రౌఢ. సమా. ౧౭ సూ). ఈ యా దేశం బన నేల (స్వా. ౧ ఆ).....''కొన్ని యొడల విశేషణోభయపదంబులు త్రికక్రియా జన్యవిశేషణ ఘటితంబులు సందర్భయోగ్య పదవ్యవహితంబులగు. క - ఈ కన్నులు లెఱవని శిశు । వే కీడొనరించె.....(భోజ. ౬ ఆ). నీ.....గీ..... నెఱులుగల మరునీలంపు టురుల సిరుల । నరులుగొనఁజాలి నరులను మరులు గొలుపు నిరులు గెలిచిన తుమ్మెద గఱులఁ దెగడు । కురుల నులివీర్చి విసలిడి కొప్పువెట్టి(భాగ. ౧౦ స్కం ఉ). ఎ - గీ - గగనమను రుద్రభూమి నేకతమ తిరుగు । నదరులు మిసిమి కొఱవిదయ్యంబు వీఁడె. (నై. ౨ ఆ) చ. బలిమిఁ గుజేసునిం గెలిచి బాసుగఁ గొన్న రవిప్రకాశమై । యలరుచునున్న పుష్పకమునందు రమింపురు కోర్కులారఁగన్(రా. ఆర. కాం. ౨ ఆ).....క. చిక్కని చక్కని నున్నని । స్రుక్కని తోలూడ్వఁ బడని చుల్లిసెగలచే । నొక్కఁబడని దండంబులు । తక్కక యుపనయనవేళఁ దాల్చఁగ

ఆకారంబున కామ్రేడితంబునకుం దదర్థంబున కయి
యాయి యను శబ్దములు విభాష నగు. ౩౧

బాలవ్యా. వహ్యమూణవిధిచేత నయి యను దాని కైకారాదే
వివరణము. శంబు నగు. ఆయయికాలము - ఆయాయికాలము.

౩౭౯ I విషయము అయ్యాయికాలము - అయ్యాయికాలము - ఆయ్యై కాలము - అయ్యైకాలము - ఆయాకాలము - ఆయక్కాలము - అయ్యక్కాలము - అయ్యక్కాలము.

సంజీవని. ౩౭౯ I విషఁ:—నిశేషణోభయపద కర్మధారయమును నిరూపింప కున్నను నేతత్సూత్రము విశేషణోభయపదకర్మధారయ విషయకమే యనఁ దగును. ఈసూత్రము మొదలు గర్మధారయ సమాసాశ్రయవిధు లుపదేశింపఁబడు చున్నవి. 'ఆ+ఆ+ఈ = ఆ యా యీ' అనుదాని సంక్షేపరూపములే-'ఆ యా యి-ఆ య యి' అనురూపములని తోఁచెడిని. ఈ యా దేశంబనకేల (స్వా. ౧ ఆ.) మున్నగురీతి ప్రయోగములు గలవుఁ. కా. ఆ యా వేళల నాసరోజముఖి నా యా లీలలం దేల్చి (పారి. ౧ఆ ర౦. సూ. రా.) ఆ యా యీ విషయములు మున్నగు వాడుకలనుగలవు. సూరి శబ్దస్థిత్యనుసారముగాఁ బ్రక్రియ చూపుచున్నాఁడు. 'ఆ+ఆ' అనుచో నామ్రేడిత తదర్థకము రెండవ 'ఆ' శబ్దము. దానిచోట 'ఆయి' అనియు, 'అయి' అనియుఁ బర్యాయముగా నాదేశములు వికల్పముగా నగును. బా - క్రియా - ౧౦3 సూత్రముచొప్పున 'అయి' అనుదానికి 'ఐ' అను నాదేశము వైకల్పికముగా నగునని వహ్యమూణవిధిచే నిత్యాదివాక్యమున సూరియే వివరించెను ఉదా:—'ఆయాకాలము (తత్తత్కాలమని యర్థము.). 'ఆయాయి కాలము - ఆయయికాలము - ఆయైకాలము' అనునవి ప్రకృతసూత్రముచే సిద్ధించును. పిదప నంతటను బా - సమా - ౧3-౧౮ సూత్రములచేత వీర్యోఅగఁ ద్రికస్వర పరమాల్లునకు ద్విత్వమును ద్రికహ్రస్వమును రాఁగా "ఆయాకాలము - అయ్యాకాలము - ఆయక్కాలము - అయ్యక్కాలము - అయ్యాయికాలము - అయ్యయికాలము - అయ్యైకాలము" అనురూపములు సిద్ధించును. (విస్తర.)

వలయున్ (విజ్ఞా. ఆచా) (శిష్టిప్రయోగములు కవిత్రయమువారి గ్రంథముల యందు దొరకినవికావు)" (ప్రౌఢ. సమా. ౧౮ సూ).

విస్తర. ౩౭౯ I విషఁ:—తిల్లింగలక్షణశేషమునఁ గొన్ని కర్మధారయ విషయములు చూపఁబడినవి. (విస్తర. IV ౯౮ I విష. చూ.). క్రొత్తాదులు లుప్త శేషంబులు దేశ్యంబులతోడంబలెఁ దత్సమంబులతోడం గొన్నియెడలఁ గర్మ

ప్రయోగములు. ఉ.....తదీ । యానుమతిం దగం బడసి యయ్యనిచోటుల నాచరింపరే (ఆను. 3 ఆ. 3౯౪.) క. అయ్యెన్ కర్మంబులదెస । నెయ్యం బెసలార... (ఆను. 3 ఆ. 3౦౬ ప.). ఆయూయి లోకంబులు. (కాశీ. 3 ఆ. ౧౪౧.) కా. ఆయా వేళల నాసరోజముఖ నాయూలీలలం దేల్చి. (పారి. ౧ ఆ. ౪౦ సూ. రా. ని.).

ఇద మద ఏత ద్యత్త । చ్ఛబ్దా శ్ఛబ్దాన్తరాన్వయే బహు
శమ్ । హ్రస్వం ప్రపద్య దీర్ఘా । ద్వితయ ముపర్యత్ర
నన్నయ. రస్య జనయన్తి (ఆం. చిం. హలం. ౯. కా. అహో.
తత్పు విష. ౪౦౧ పు)
ఊష్మరేఫా న్వినా ద్వితయ । మయుక్తస్య హలో యుతమ్।

ధారయంబగు. ఉదా:—క్రొంబులకలు. క్రొంబులకల్ జనించె సభకున్. (ఉ. రా. ౬ ఆ.) క్రొన్నారాచములు. క క్రొన్నారాచములు మూడు గొని సుదురేయన్. (రా. ఆర. కాం. ౧ ఆ.) నెమ్మనము చ. అనుపమయోగలీల నమృతాంబుధియం దుదయించు దేవు నె । మ్మనమున నావహించి.....(లక్ష్మీ. 3 ఆ) పెన్నగము. వీడు పెన్నగములు సంచలించె.....(రా. ఆర. కాం. ౫ ఆ.) ముంగోపము. ఆ-వె. మొగముఁ బొడువలేని ముంగోప మీఁక నెప్పుడు. (ఉ. రా. 3 ఆ.) విందామురము. ఎ-గీ. రమణ శ్రీదేవి విందామరంబు వీర. (శేష. ౫ ఆ.) ఇవి ఇలాది విషయ మునఁ జేరఁదగినవె.....(ప్రౌఢ. సమా. ౭ సూ.). ధాతుజవిశేషణంబులు తత్పురుషాన్వయంబుతోడం గర్మధారయంబగు. ఉదా:.....చదువునట్లు..... (ప్రౌఢ. సమా. ౮ సూ.). ఇది యసావశ్యకము. 'అట్లు' అనునది యవ్యయము కాదు. అదియు విశేష్యమె. (౫౧౧ విష. దాని విస్తరము). సమాసఘటితం బీశబ్దం బొక్కచో సూచనార్థకం బగు. ఉదా:—ఈయున్న పొమ్మ్యపాలికిఁ । బోయి (ఈయున్న = ఇదిగో నున్న యని యర్థము.) (భార. ఆది. ౧ ఆ.). ఒకా నొకచో గుణవాచక ధాతుజవిశేషణంబు లవయవవిశేష్య పూర్వకంబులై యవయవితో సమసించెడి. ఉదా:—ఒడలు తెల్లని తురగోత్తము వాలంబు. (ఒడలు తెల్లని-= తెల్లని యొడలుగల యని యర్థము.) (భార. ఆది. ౫ ఆ.). తనువు మిన్ పొల వల్పు జాలరిదాన(తనువు మిన్ పొల వల్పు=మిన్ పొల వల్పు తనువుగల యని యర్థము.) (భార. ఆది. 3 ఆ.). తమ్ముఁ గుట్టలు - చిలుక మొకరి యిత్యాదులు విశేష్యపూర్వ పద కర్మధారయంబులు. ఉదా:—తమ్ముఁ గుట్టలు సీవుఁ దగ విపినంబున । కరిగితిరి. (భార. ఆర. ౭ ఆ.) క. ప్రభావతి । మోదము.....చిలుక మొకరిం బలికెన్. (శుక. ౫ ఆ.). (ప్రౌఢ. సమా. ౧౬ సూ.)

. ఋకారంచ విముచ్యాస్యా । క్వాణినాం ద్విత్వ
సంగతిః. (విక్ర. హాలం. ౬-౭ కా. అహో. ౪౦౧ పు)

కల్పతరువు. తత్ర వివ:—హాలంతములగు నిద మాదిశబ్దముల కర్మధారయ రూప మిశ్రసమాసమున కథ్యనుజ్ఞ నొసఁగుచుఁ దదాశ్రితవిధుల నుపదేశించు చున్నాఁడు. శబ్దాన్తరాన్వయే = తత్సరు తద్భవదేశ్యములలో దేనితోనైనను సమా నాధికరణ సమాసము నందునపుడు, ఇకమ్.....శబ్దాఃఇదమాది సంస్కృత శబ్దములకుఁ బర్యాయములగు 'ఆ. ఈ. ఏ' అను నాచ్చికశబ్దములు, దీర్ఘాఃదీర్ఘ రూపములగు తమతము ప్రాతిపదికరూపములతో సనఁగా 'ఆ.ఈ.ఏ' అనురూపములతో సమాసపూర్వావయవములై నిల్చి, బహులమ్ = బహులముగా, హ్రస్వం ప్రపద్య= హ్రస్వరూపమునందినది, ఉపర్యధరస్య = ఉత్తరపదాది హల్లునకు, ద్విత్వమ్ = ద్విత్వ మును, జనయన్తి=పుట్టించుచున్నవి. "శబ్దాన్తరాన్వయే" అనుచు శబ్దమాత్రముతో సరుసించుఁపుడని సచించుటచేత సమాసముండేకాక మిశ్రసమాసమందును నిట్టివిధి వర్తిల్లునని జ్ఞాపిత మగుచున్నది. 'ఇదమ్ - అదస్ - ఏతద్' అనుమూఁటికిని దెల్గున నొక్క 'ఈ'శబ్దమె పర్యాయముగలదని తెల్పుటకయి వానిమూఁటిని బేర్కొనెను. ఇట్టి మిశ్రసమాసము సంగీకరించుట కీక్రిందిరీతి ప్రయోగములు ప్రమాణములగు చున్నవి. క. ఈయగ్ని దేవుఁడనుకు । ..... । ఆయనుక నన్ను...(ఆది. ౧ ఆ. 3౪ ప)కి. అప్పురుషం డింద్రుఁడయ్యెఁ మైరావతంబు...అయ్యార్యుఁడు॥ ఆ-వె॥ ఆ తురంగమున్ని.....(ఆది.౧ ఆ. ౧౧౯). ఇట్టియెడల "ఇతఁడు+అగ్ని దేవుఁడు= ఈయగ్ని దేవుఁడు" అనురీతిని సమానాధికరణ విగ్రహము నెన్నునది.

బహులశబ్దార్థము నథర్వణుఁడు వివరించుచున్నాఁడు. (విస్తర.) ఉష్మరేఫాన్ విసా = రేఫఊకారములను శిషసహలను విడువఁగా, అయుక్తస్య హలఃహలం తర సంయుక్తము కాని హల్లునకు, ద్విత్వమ్ = ద్విత్వము, బహుతమ్ = కవిసమ్మతము,

---

విస్తర. తత్ర వివ:—"బహులగ్రహణా దేకాక్షరేపి ద్విత్వమ్. ఎద్ది అద్ది-ఇద్ది - వీది - ఇక్కాది" (అహో. ౪౦౧ పు.) అను కవిశిరోభూషణ వివరణము సరికాదు. ప్రకృతసూత్రము త్రికసమాసవిషయకము మాత్రమె. 'ఆ+ది' మున్నగు వానిలోని 'ది' వర్ణము ప్రత్యయము గాన 'శబ్దాన్తరాన్వయే' అను భట్టారక వచనమునకు విషయము కానేరదు. అద్ది మున్నగుచానికే కాక 'అవ్వి-ఇవ్వి-ఎవ్వి' మున్నగువానికిని, ఉయ్యేల = ఊయెల, ఆయెన్ = అయ్యెన్, ఏలిచము = ఎల్లి దము. (బా. ప్రకీ. ౬ సూ.) మున్నగువానికిని "అవ్వీత్వంచ భవే ద్ద్విత్వం । దీర్ఘో హ్రస్వశ్చ కేషుచిత్." (౨౧౫ విష.) అనునది గతియనుట యుక్తము.

ఋకారంచ = ఋౠవర్ణములను సైతము విడువఁగా, ప్రాణానామ్=అచ్చుల కనఁగా సంధికానిచోట్ల నచ్చులకు ముందునిల్చు ఱము యకారమునకును, ద్విత్వసంగతిః = ద్విత్వము, స్యాత్ = అగును. పూర్వస్థిత్రద్రుతలోపాదుల విషయమున ఋౠవర్ణములకు హల్తుల్యత కవిప్రయోగసమ్మత మగుచున్నను, నీక్విత్వవిషయమున హల్తుల్యత లేదనియు ఋౠపరకత్వమున ఱము యకారాగమమె రాదనియు ఱకారపఱుచుటకై ఋకారంచేత్యాదిక ముపదేశింపఁబడెను. ఉదా:—ఆ+ముదితను = అమ్ముదితను. ఉ. అమ్ముదితన్ విభీతహరిణాక్షీ కలాపవిభాసి కేళిభా। రమ్మున నున్నదాని (సభా. ౨ ఆ. ౨౪౭.) ఆ+అమలాత్మ = అయ్యమలాత్మ. ఏ+అని = ఎయ్యని. ఉ. అయ్యమలాత్మతోడఁ బవనాత్మజుఁ డిట్లను ధర్మపుత్రు నీ। వెయ్యది యుక్త హేతువుగ నిమ్మెయి బాసెను నీదు పన్పరం। గయ్యము సేసి భూపతి సకాయములం బరిమార్చెఁ దల్లి నీ। కియ్యన లక్ష్మినూఁది చరియింపక యిప్పుడు వాయఁ బాడియే. (ఆశ్వ. ౧ ఆ. ౧౫౯.) ౿. అమ్మానిసి ప్రయ్యలు గని। యమ్ముదితలు వెఱఁది వీని సాత్మజుఁడని నె। య్యమ్మున నెట్టులు చూపుదు। మిమ్మనుజేశ్వరున కనుచు నె.తయు లజ్జన్. (సభా. ౧ ఆ. ౧౪౬) ఉ.....ఎజ్జగఁబులన్. (విరా. ౧ ఆ. ౨౯౫.) ము.....ఎక్కాలము.....(విరా. ౫౫ ఆ. ౩౪౭.) ఋల్ ప్రత్యాహార వర్ణములు ద్విరుక్తము లగునపుడు వానిలోని మొదటివర్ణమునకు జశ్త్వ చర్త్వములుస్వాభావికముగఁ గల్గును. "ఋలాం జశ్ ఋఖి. (౮-౪-౫౩) ఋలాం స్థానే జశ్ స్యాత్ ఋఖిపరతః. (సి. కౌ. ౫౬ సూ.) ఖరిచ (౮-౪-౫౫) ఖరి ఋలాం చరః స్యుః. (సి. కౌ. ౧౨౧ సూ.). క. వృద్ధు లొక లక్షయున్నను। బుద్ధియె యెవ్వరికిఁ వారిఁ బూజింపంగా। నిద్ధరణీశులలో గుణ। వృద్ధని పూజించితిమి త్రివిక్రము భక్తిన్. (సభా. ౨ ఆ. ౨౭.) ఈ+ధరణీశులలో = ఈ+ధ్+ధరణీశులలో = ఈ+ద్+ధరణీశులలో = ఇద్ధరణీశులలో. మొ. భా.....। అద్ధీరాగ్రణి గెల్పు టుత్సవము నం దయ్యెన్.....(ఆ. ము. ర ఆ ౬ప.) ఇట్టి భట్టారకాది ప్రయోగములను జూచిగొనక బా-సా-పే-వ్యాఖ్యాత "వర్గద్వితీయములకును జతుర్థములకును సాధారణముగా ద్వితీయరాహిత్యమె శ్రౌత్యమై గనుపట్టుటంజేసి వలసినయెడల నదియు బహుళఫలము క్రిందనే యాదరించుట తగును." (బా. సా. పే. 33౯ పు.) అని వ్రాయుట పొరపాటు.

అసంయుక్త హల్లునకే యిట్లు ద్విత్వము వచ్చుననుచు నథర్వణుఁడు వచించినను దదనుయాయులు సంయుక్త హల్లునకును ద్విత్వమును బ్రయోగించిరి. ఈ గీ. "ఆలు నవ్యాప్తి ఱాళ్ళాతి వర్ణితాతు। లప్పుడిప్పటి సిట్లలరు నివిప్పటిభావ।

మెందుఁ బెట్టని కోటగా నెసఁగుచు.....(రాఘు. ౨ ఆ. ౧౦౪ ప) ఇందు రామాయణార్థమున "నీ+విప్పిభావము = విప్రత్వము = బ్రాహ్మణత్వము." అని పదచ్ఛేదము. భారతార్థమున "నీవు+ఈ+ప్రభావము = నీవు+ఇప్+ప్రభావము = నీవిప్పిభావము" అని పదచ్ఛేదము. 'ప్రభావము' అనుచోటి పకారము లోప సంయుక్తమై యున్నను బ్రకృతసూత్రము చొప్పున ప్రాస్వద్విత్వములు వచ్చినవి. రామాయణార్థమున 'విప్పి' శబ్దములోని పకారమునకును దాని ప్రాసయతి స్థలమగు 'అతిలప్పిదీప్తి" అనుచోటి పకారమునకును -ద్విత్వము 'అనచిచ' అను పాణినీయ సూత్రముచే లభించును. "అనచిచ (౮-౪-౪౭) అచః పరస్య యరో ద్వే వా స్తో నత్వచి." (సి. కౌ. ౪౮ సూ.) లేదా ౧౯౯ I విషయము చొప్పునఁ ద్రికసంధిలో వచ్చిన ద్విత్వములోని యొకవల్లునకు లోపము నంగీకరించినయైన నిచటి యర్థాంతరమును సమర్థించుకొన నగును. ఉదా:—ఆ+ప్రముద = ఆ+ప్+ప్రముద = ఆప్పిముద = అప్రముద. మొ. ఇట్లు సంయుక్తాక్షరమునకు ద్విత్వము కల్గుట ద్వ్యర్థి కావ్యములందు మాత్రమే యని బా - సా - పే వ్యాఖ్యాతి వ్రాయుట సరికాదు. "ద్వ్యర్థి కావ్యప్రయోగములందు సంయుక్తము తొలిదానికిని ద్విత్వము త్రికము మీఁదఁ నగపడెడి." (బా. సా. పే. 33౯ పు.) ద్వ్యర్థికావ్యములందే కాక స్థలాంతరములందును విమర్శకు లంగీకరించుచున్నారు. బసవపురాణమునందును సోమనారాధ్యుఁడు ప్రయోగించెనని యిట్లు చూపఁబడెను. ద్విపద. అక్ష్మతధూప దీపాదులొనర్చి । యక్ష్మణంబునఁ బంచభక్ష్ములు గుడిచి. (బసు. ౧ ఆ. 30౮ ప.) ఆ+క్ష్మణంబునన్ = అ+క్+క్ష్మణంబునన్ = అక్ష్మణంబునన్. ఇందలి 'క్ష్మ' అనుదాని ప్రాసస్థానమగు 'అక్షత' శబ్దములోని కకారమునకు 'అనచిచ' అనుపాణిని సూత్రముచే ద్విత్వముచేసి ప్రాసమును సమర్థించుకొన నగును. ఇట్లే సోమనారాధ్యుఁడు స్థలాంతరమునందును బ్రయోగించెను. ద్వి. అక్ష్మణమాత్ర నెయ్యంబుతోఁ దనదు । వక్ష్మంబుదెఱవి యీ వరలింగ మూర్తి. (బసు. ౬ ఆ. ౬౭౨.) కారదామూర్తియుఁ బ్రయోగించెను. "అనుచు నక్ష్మత్రకులసిత" (హరిశ్చంద్ర. నలో. 3 ఆ. ౨౬.) (హరిశ్చం. నక్ష్మత్రకు+లసిత. నలో:—ఆ+క్ష్మత్రకులసిత=అ+క్+క్ష్మత్రకులసిత యని యర్థద్వయము నెన్నునది.) "అక్షత..... । ఆక్షణంబున" అని యిట్లు కవిప్రయోగించెనన్నను క్షతి కానరాదు. ఊష్మరేఫా న్వినేత్యాది చొప్పున 'ఆశంభుఁడు - ఈ షండుఁడు - ఏ సాధువు - ఆ హాయము - ఆ రామఁడు - ఈ శ్రేక్ష - ఆ ఋషి' అనురీతి స్థలములందు ప్రాస్వద్విత్వములు కానేరవు. ఇచటి రేఫశబ్దముచే శకటమును గ్రహింప నగును.

ద్విరుక్తంబగు హల్లు పరంబగునపు డాచ్చికంబగు దీర్ఘంబునకు హ్రస్వంబగు. ౧౩.

త్రికంబుమీఁది యసంయుక్త హల్లునకు ద్విత్వంబు బహుళంబుగా నగు. ౧౪.

బాలవ్యా. వివరణము అం I విషయము.

అక్కన్న, ఆకన్న, ఇక్కాలము - ఈకాలము, ఎల్లోకము - ఏలోకము, అయ్యశ్వము - ఆయశ్వము, బాహుళకముచే సూత్రశేషంబులకు ద్విత్వంబు గలుగదు. ఆరూపము - ఈశబ్దము - ఏమఁడము. ఆసుకృతి - ఆహాయము.

సంజీవని. అం I విష:—౧౩ సూ. వ్యాఖ్య:—త్రికసమాసస్థలములందే కాక ముజ్జగములు ముల్లోకములు మున్నగుస్థలములందును, బా. ప్రకీ. ఒ సూత్రము స్థలములగు - ఓయేల - ఉయ్యేల = ఆయెన్ = అయ్యెన్ - వీలికము = ఎల్లిదము మున్నగు సమానపదములందును నీహ్రస్వద్విత్వములు వచ్చునని విశేదపఱుట కయి మూర్ధాంతరముగ సూరి సూత్రించుచున్నాఁడు. ఆచ్చికదీర్ఘమునకు హ్రస్వము కల్గుననిమాత్ర మె చెప్పుటచేత మిశ్రసమాసమునందును ననఁగాఁ సంస్కృతసమశబ్దపు హల్లుపరమైనను హ్రస్వముకల్గుట నిర్బాధము - 'అక్కన్న - ఇక్కాలము' అను సూరి యుదాహృతులును బయినిషయమున కనుకూలముగ నున్నవి. ఈవిధి బహుళ ముగాన 'ఆకన్న'మున్నగు రూపములును నిల్చును.

౧౪. సూ-వ్యాఖ్య:—బా. సయూ. ౪ సూత్రముచొప్పునఁ త్రికమునఁగా—'ఆ-ఈ-ఏ'. అనుశబ్దములు. త్రికంబుమీఁది యసంయుక్తహల్లున కనఁగా సమానాధికరణ సమాసమందలి త్రికంబుమీఁది హల్లున కనియె యర్థము. సమానాధికరణ సమాసేతరస్థలమునఁ త్రికమునకుఁ బ్రయోగమే యుండదుగదా. సమానాధికరణ సమాసమందును విశేష్య మవ్యవహితముగాఁ బరమగునపుడే హ్రస్వద్విత్వములు గల్గునుగాన "ఈ చంద్రుని నగు మోము"అనుచో "ఇచ్చంద్రుని నగు మోము" అని కానేరదు. ఇట 'ఈ'శబ్దము 'మోము' అనుదానికి విశేషణము. కాని 'చంద్రుని' అనుదానికి విశేషణము కాదుగాన 'చంద్రుని' అనుదానిలోని 'చ' కారము నకు ద్విత్వము రానేరదు - ద్విత్వమె రానపుడు పూర్వస్థదీర్ఘమునకు హ్రస్వ ప్రసక్తియే లేదు. 'ఈ చంద్రుని నగు మోము' అనియె నిల్చును. (౨౭ విష. విస్తర). అజాదిశబ్దపరకత్వమున సంధిలోనిల్చు యకారమునకె ద్విత్వము కల్గి పూర్వస్థదీర్ఘమునకు హ్రస్వము కల్గునని విశేదపఱుచుటకయి 'ఆయశ్వము=అయ్య

శ్వము' అని సూరి యుదాహరించెను. ఈవిషయమునకై మూలసూత్రము "అజాదిశబ్దా నాద్యేతు లఘు యకారస్యైవ ద్విత్వమ్. అయ్యార్యుడు....." (అహో. ౪౦౧ పు.) అనుకవిశిరోభూషణపంక్తి కపార్థముచేసి బా - సా - వే - వ్యాఖ్యాత "సంధి వశమునసైన యడాగమ యకారమునకే యిట్లు ద్విత్వముగునని యహో బలుఁడనుట విచార్యము" (బా. సా.వే. 33౮ పు.) అని వ్రాయుట యుక్తముకాదు. 'ఆ + యతుఁడు=అయ్యతుఁడు' అనురీతిని నలఘు యకారమునకు ద్విత్వము రాదని యాయహోబల పంక్తి కర్థము కాదు.

సూరిగారి యీసహజసూత్రసమ్మతమగు ప్రక్రియచే (విస్తర) ప్రకృతసూత్రము త్రికసంధిరూపములేకాక ముల్లోకములు - ఉయ్యేల (ఊయేల) మున్నగురూపములును సరుర్థితములగుచున్నవి - కాని - వేన్నీళ్ళు - మూన్నాళ్ళు - నాన్నాళ్ళు (ప్రౌఢ. సంధి. ౧౫ సూ.) నీళ్ళు - త్రాళ్ళు - కాళ్ళు - నాళ్ళు - మున్నగు స్థలములఁదనుగల్గు హ్రస్వమును వైయాకరణులు సమ్మతింపరు. అట్టియెడల హ్రస్వమును నిర్ణయించుప్రయోగము దుర్లభము. కాన సూరిగారి యీమార్గము బాధితమగుచున్నది. క. రులు డుదు లంత్యములైనన్ । లులనెనయు తదంత్య ములకు ళ్ళుట్లగు బహుతన్ ।బలుగోళ్లును కొనవ్రేళ్ళును గల గూళ్ళున్ లేళ్ళు చాఁగఁ గ్రమమై యునికిన్. (ఆ. భూ. ౭౭ ప.) అనుచొప్పున 'ళ్లు' నిల్వదు. (చూ. ౩౦౧ విష. ౧౯౯ విష.) "ఆద్విత్వంచ భవే ద్ద్విత్వం । దీర్ఘో హ్రస్వశ్చ కేషుచిత్" (౩౧౫ విష.) అని యిట్లు 'కేషుచిత్' అనుచు వచించిన యథర్వణవచనమె యర్థ మగుచున్న దనఁదగును. 'ఆడ - ఈడ - ఏడ' అనుస్థలములందుఁ బ్రకృతసూత్రముల చేత 'అడ్డ - ఇడ్డ - ఎడ్డ' అను నసిద్ధరూపములు గల్గునని భ్రమింపరాదు. ఉత్తర పదాద్యక్షర మా మూఁటియందును లోపించినది. సీ.....ఆ-వె.....ఆడ నీడ యేడ.....కాఁగ గ్రామ్య మయ్యె" (ఆం. భూ. ౩౫ ప.) అనుకేతనవాక్య ము పరిశీలనమూలకము-తరువోజ, ఏనేడ నిండ్రాదు లేడ వారలకు నెప్పుడు మ్రొక్కుఁదు నేను నీధనము । భూనాథ.....(ఆర. ఆ. ఆ. ౪౭ ప.) చ. అసమున మిగాఁదె ఱుంగక మహాగ్రహావృత్తిఁ గడంగి చెచ్చెరన్ । బసులకుఁ గూయింగాఁ జనియెఁ

విస్తర. ఆం । విష:—సమానపదమున నిట్టిహ్రస్వము కల్గుట ప్రాకృతమం దును గలదు, "సంయోగే (౧. ౩.౪౦). సంయోగే పరే పూర్వస్య హ్రస్వో భవతి... (పుర్వ:) = పువ్వో..... (షడ్భా. ౩౧-౩౩ పుట.) (ఏళో = ఎళ్కో, రాజ్యమ్ = రజ్జం. మొ.) ప్రాకృతమున ద్విత్వేతర సంయోగము నిల్వనేరదుగాన నీసూత్రములోని సంయోగశబ్దమునకు ద్విత్వమె యర్థము.

బాపడు కారవసేన యేడ యిం। టిసనుట యేడ (వి రా.శిఆ.3 ర). ('ఆడ-ఈడ' అనువానికిట్టి భారతప్రయోగములు లభింపలేదు) ఆ-వె. ప్రాకటముగఁ గృతుల సాకడ నీకడ। యనుచుఁ బల్కుచోట నాడ నీడ। యనినవర్ణలోప మగు..... (సర్వల. ౧ ఆ. 3 ప. ౮ పుట.) అను తిమ్మకవి పద్యము నుదాహరించి వాని సాధుత్వమునకుఁ బయి భారతపద్యములు బా-గు-ప్రవ్యాఖ్యాతచే నుదాహరింపఁబడెను. పయిభారతపద్యములచే 'ఏడ' అనుశబ్దము సాధువని నిర్ణీతమగునుగాని మఱియేమియు నిర్ణయింపఁబడదు. సూ-రా-నిఘంటువునందును 'ఆడ - ఈడ - ఏడ' అను శబ్దములు 'ఆకడ - ఈకడ - ఏకడ' అనువాని సంక్షేపరూపములనియె చూపఁబడెను గాని 'ఆడ' మున్నగునవి 'ఆయెడ' మున్నగువాని సంక్షేపరూపములనుట యుక్తమని తోఁచుచున్నది.

భాషేయ మమితా తత్ర। దేశ్యా చిత్ర స్వభావయుక్
తచ్చిత్రతాను మంతవ్యా। పూజ్యపాద సుభాషితే॥
వన్నచూ. (విక్ర. క్రియా. 3౬ కారి = ఆహో శి౧3 పు.)
తెలు I విష. భూయసీ దేశ్యశబ్దేషు। లోపవర్ణాగమ శ్రుతిః (విక్ర అజం. ౯౪ కా. అహో. 3౭౨ పు)

కల్పతరువు. తెలు I విష:—ఈ కారికలకు తెలు I తెలు విషయములలో వ్యాఖ్యచేయఁబడెను. కర్మధారయాది సమాసాశ్రయవిధులు కొన్ని సూచిచే నీక్రిందిరీతిని జూపఁబడెను. అట్టివానికెల్లఁ బైయధర్వణకారికలె మూలమని యెఱుంగునది.

కృతహ్రస్వంబగు త్రికంబువీఁది చోటుశబ్దంబు
నోత్వంబున కత్వహ్రస్వంబులు విభాషనగు. ౧శి.
అచ్చోటు - అచ్చటు - అచ్చోటు, ఇచ్చోటు -
బాలవ్యా. ఇచ్చటు - ఇచ్చోటు, ఎచ్చోటు - ఎచ్చటు -
వివరణము. ఎచ్చోటు. వీని ద్వితీయబునకు వక్ష్యమాణ విధిచేఁ
తెలు I విషయము. బాహుళకంబుగ లోఁబగు. అచటు - అచోటు, ఇచటు-
ఇచోటు, ఎచటు - ఎచోటు, ముచ్చోటులు - ముచ్చటులు - ముచ్చోటులు - అనురూపంబులు ప్రయోగంబులం గానంబడియెడి.

సంజీవని. తెలు I విష:—కృతహ్రస్వంబగు..... బా - సమా - ౧3-౧౪ సూత్రముల చొప్పున ద్వితీయహ్రస్వములు గల్గిన స్థలమునందలి చోటు శబ్దపు 'చో'

అనుదాని దోత్వము పోయి యచట "ఒత్వము" గాని 'అ'త్వముగాని పరాకృతి ముగా వికల్పమున నిల్చునని యర్థము. హ్రస్వాదేశంగా 'ఒత్వము' వచ్చునపుడు 'అచ్చోటు - ఇచ్చోటు - ఎచ్చోటు' అగును. 'అత్వము' వచ్చునపుడు 'అచ్చటు - ఇచ్చటు - ఎచ్చటు' అని యేర్పడును. అత్వ హ్రస్వములు రానిపక్షమున 'అచోటు. ఇచోటు - ఎచోటు' అను త్రికసమూస సంధిరూపములె యథాస్థితముగ నిల్చును. వక్ష్యమాణవిధిచే ననఁగాఁ బ్రకీర్ణము ఆ సూత్రముచొప్పున జడ్డకుఁ బాక్షిక లోపము కల్గఁగా 'అచొటు - ఇచొటు - ఎచొటు - అచటు - ఇచటు - ఎచటు' అనురూపము లేర్పడును. కృతహ్రస్వంబగు త్రికంబువిూఁది చోటు శబ్దంబరుటచేఁ ద్రికమునకు హ్రస్వము కల్గని పక్షమందలి, 'ఆచోటు - ఈచోబు - ఏచోటు' అనువాని చోటు శబ్దకు నోత్వమున కత్వ హ్రస్వములు రానేరవు గాన "ఆచొటు. ఆచటు" మున్నగు ననిష్టరూపములు కల్గనేరవు. "అచ్చోటు - ఇచ్చోటు - ఎచ్చోటు" అను నత్వ హ్రస్వములురాని రూపములు 'అక్కటాదులలోఁ' జేరమిం జేసి 'అచోటు - ఇచోటు - ఎచోటు' అను ననిష్టరూపములు కల్గనేరవు. "మూఁడు+ చోటులు = ముచ్చోటులు = ముచ్చోటులు=ముచ్చటులు = ముచ్చట్లు" అనురూప ములు ప్రయోగదృష్టము లగుచున్నవనుచు సూర్యాసైనేకాని యట్టిప్రయోగ ములను జూపలేదు. త్రికమువిూఁదనేకాక మూఁడుశబ్దమువిూఁద నిల్చునపుడు సైతము చోటు శబ్దము నోత్వమున కత్వ హ్రస్వములు గలవని సూరి యాశయము. "హ్రస్వతః స్థానాత్తా చ్చోటోఃహ్రస్వఃస్యా ద్వా త్రిసంఖ్యార్థతః" అను సూరిగారి సంస్కృతసూత్రాంధ్ర వ్యాకరణ సూత్రమున హ్రస్వము సూత్రమె విధింపఁబడెను. సూరిగారి యాంధ్రశబ్దాను శాసనమున "ముచ్చోటులు - ముచ్చోటులు - ముచ్చటులు" అను నిపాతసూత్రమున 'ముచ్చటులు' అనెడి "అత్వ" రూపము సైతము చేర్పఁబడెను. పరిశీలింపఁగా సూరిగారు వ్రాసికొనుచున్న యాంధ్రనిఘంటువును శిష్యులగు బ. సీతారామాచార్యులుగారు స్వీకరించి శబ్దరత్నాకరమును రచించిరను సూరిగారి చరిత్రము చొప్పున సంగ్రహించిన యీక్రిందిప్రయోగము శబ్దరత్నా కరమునఁ జేర్పఁబడెనని తోఁచెడిని. "ముచ్చట్లు. దే - వి - బ. (మూఁడు+చోట్లు) మూఁడుప్రదేశములు. తే. చరణములు కేళ్ళ గడిగి ముచ్చట్లు చఱచి । పీఠమున నుండి కాళ్ళిం దాఁ బృథివి మోపి । యర్థి నాపోశనమును బ్రాణాహుతులును । గొని గృహస్థుండు మానియై కుడువవలయు (ఇచట చఱచుటకు తుడుచుట యర్థము.) విజ్ఞా- ఆచా- కాం" (శ-ర). ఈశబ్దరత్నాకరోదాహృతినె బా-గు-ప్ర-వ్యాఖ్యాత స్వీకరించి యుదాహరించి యుండును. (బా. గు. ప్ర. ౩౭౨ పు.) సై విజ్ఞానేశ్వరీయ

పద్యములోని 'ముచ్చట్లు' అనునది 'మూఁడుచోటులు' అనుదాని సంక్షేపమని స్పష్టముగాఁ దోఁపకుండుటచేఁ గావలయు నద్దానిని బా - సా - వే - క ర్తలు స్వీకరింప లేదు. "చరణములు కేళ్యుఁ గడిగి ముచ్చట్లుపఱచి। (విజ్ఞా - ఆచా - కాం.) శుద్ధి యగు ముచ్చట్లున్. (విజ్ఞా - ఆచా - కాం - ౬౦.) ముచ్చాటులనియు నొకచోఁ జూపట్టెడి - ము। చ్చాటులు చఱపంగవలయు సద్ధర్మగతిన్. (విజ్ఞా - ఆచా - కాం - ౭౯.)" (గాణ. సమా. ౩౪౪ సూ. వివ. ౩౭౭ పు.) ప్రయోగములు:—క. చొటు చోటునఁ బొద పదయె। క్కటి యొక్కొటి.....చొటు:—క. కటకట వేరిన పెన్నె। త్తుట జొ త్తిలియున్న మోముతోడం గొడు కె। చ్చటఁ బడి యున్నాఁడో య। చ్చాటు చూపెడువారు లేరె చూచెద వానిన్. (ద్రోణ. ౨ ఆ. ౨౫౧ ప.)" (సర్వాల. ౨ ఆ. ౬౪-౬౫.) "మోముతోడఁ గొడుకే చ। క్కటిఁ బడి" అని నేటి ముద్రణముల పాఠము. బా - గు - ప్ర క ర్తలు యీ ప్రయోగమును జూపుటలో "మోముతోడం గొడు కె। చ్చటఁబడి" అని యుదాహరించుట నరయఁగా నతఁడు తిమ్మకవి ప్రయోగమును స్వీకరించెనని తోఁపకమానదు. క. సము। త్కట కాంచన రాసులు న। చ్చటఁ బొడమెన్ జూడ నక్కజంబగు భంగిన్. (ఆశ్వ. ౧ ఆ. ౨౩ ప.) చ. అచటన యుండి లోకముల నన్నిటి.....అట్లుగాన నా। కచటు నివాసమయ్యె విను మున్నతలంబులు దానిఁ బోలునే. (ఆను. ౪ ఆ. ౪౩౮). మ. ఇటకుం దోఁకొని రమ్ము నావుడు నతం డేతెంచి విచ్చేయ ము। చ్చాటికిన్ నిన్ను విభుండు రమ్మనియె నంచుం జెప్ప నాశీర్వచ । స్స్ఫుటనాదంబులతోఁ సుమిత్రకొడుకుం భూపుత్త్రియుం దాను నొ।క్కొటఁ దేరెక్కి నృపాల ఫాలముల మ్రొక్కుం గేలుదో యెప్పఁగన్. (భాస్క. అయో. ౩౧ ప.) క.....యూరక । చను టధిపతి నరసి తా నిచటఁ గానక యూ। తని (విరా. ౪ ఆ. ౨౫౯).

ఉత్తరపదంబగు చోట శబ్దము టాఁకరమునకు లోపంబు విభాష నగు. ౧౬.

బాలవ్యా. వివరణము. ఆంధ్ర II విషయము. చోటు శబ్దం బౌపవిభక్తికంబు గావున దాని యంతి మాఁకరంబు సప్తమ్యాదేశమయిన యకారంబుతోడం బాఁకీకంబుగ లోపించునని యర్థము. అచ్చో నున్నాఁడు - అచ్చోట నున్నాఁడు, ఒకచో నుండె - ఒకచోట నుండె.

సంజీవని. ఆంధ్ర II విష:—'ఉత్తరపదంబగు' అనుటచేతఁ ద్రికసమాస మాత్రమందె కాక యెల్లయెడలను సమాసమాత్రము దుత్తరపదమయినం జాలు

నను నర్థము లభించుచున్నది. ఉదా:—ఓకచోన్ - ఎల్లచోన్ - వచ్చినచో. మొ. చోట శబ్ద మునుటచేత నౌపవిభక్తికములకు సప్తమియందు వచ్చు (ఆచ్చి. 3ర సూ.) 'అత్వముతో' గూడిన శబ్దమున కను నర్థము లభించుచున్నది. ఉదా:—ఆచోటన్ = ఆచోన్. మొ. టాఙ్కరమునకు లోపమునుటచేత నట్టి యత్వమునకును శబ్దగత టకారమునకును బాఙ్కలోపము కల్గునని విశదమగుచున్నది. ఉదా:—అచ్చోటన్= అచ్చోన్ - ఇచ్చోటన్ = ఇచ్చోన్ - వచ్చినచోటన్ = వచ్చినచోన్ - ఆచోటన్ = ఆచోన్. మొ. చోట శబ్ద టాఙ్కరమునకు లోపమునుటచేత. "అచ్చోటన్ - అచ్చటన్" మున్నగు శబ్దములలోని టాఙ్కరములకు లోపముకాదని విశదమగు చున్నది. బా - ఆచ్చి - 3ర సూత్రమునందలి 'అత్వము' తృతీయా సప్తమ్యులలో విధింపబడినను "ఊరు చోటు మేన్వాదులకుఁ దృతీయయం దత్వము ప్రయోగ దృష్టము కామింజేసి (౨33 విమ.) సప్తమ్యాదేశమైన యకారంబని సూరి వివ రించెను. భట్టారకునకును నీ టాఙ్కరలోపము సమ్మతమె. ప్రయోగములు:— నీ.....ఆ-వె. అతని । యున్నచోన ప్రీతి నుండుద మిందుండ । నేలయనుచుఁ బొరులెల్లఁ దెరలి. (ఆది. ౬ ఆ. ౧౪3.) చ.....తా జరణ మెత్తె సభన్ సహ దేవుఁ డట్టిచో । నుడిగి సభాసదుల్ వలుకకుండిరి తద్దయు భీతచిత్తులై. (సభా. ౨ ఆ. 3౦.) క. దేవతలకైన నొక్కొక।చో వలయునకాదె శత్రుసూదనవిధి..... (విరా. ౧ ఆ. ౫3.) ఉ. తా వెసఁ బోవునప్డు బలదర్పసమగ్రులు పాండుపుత్రు ల।చ్చో వసియింపకున్కిఁ దనచూచినకార్య మతెండొనర్చె.....(సౌ ప్తి. ౧ ఆ. ౪౧౦.) శా.....ఇ। చ్చోనుండన్ సమకూరునే మనకు నంచున్. (ఉ. హరి. ౪ ఆ. ౬౫ ప.) ద్విపద. అచ్చోన పోవిడ్చి యవల వై చుడును. (బస. ౪ ఆ. ౯౧౪.) చొచ్చె నగ్గుడియ తా నెచ్చోనొ యడఁగె. (బసవ. ౧ ఆ. ౬౦౪.) 'ఎచ్చనో యడఁగె' అనునది ముద్రణసంస్కర్తృ ప్రమాదకృతమగు తప్పుపాఠము.

నన్నయా. నివర్ణకః స్యా ద్బహుళే । మదన్తా ద్గుణవాచకాత్.
త్రి॰ఆ విమ. (విక్ర. అజం. ౬౯ కారి. అహో. 3౫3 పు.)

కల్పతరువు. త్రి॰ఆ విమ:—అదన్తాత్ = అకారాంతమగు, గుణవాచకాత్ = గుణవాచకమగు శబ్దముకంటెఁ బరముగా, బహుళమ్ = బహుళముగా, గర్మ ధారయ సమాసమునందు, నివర్ణకః స్యాత్ = నివర్ణకమగును. ఉదా:—తెల్లని యశ్వము - తెల్లయశ్వము. మొ. "నివర్ణకః స్యా ద్బహుళే । మదన్తా ద్గుణవాచ కాత్ - గల్లనికలువ - గల్లకలువ, తెల్లనికలువ - తెల్లకలువ, తెల్లనితమ్మి - తెల్లతమ్మి, బహుళగ్రహణాత్ చక్కనివాఁడు ఇత్యేవ. ఉదన్తాదపి క్వచిత్ - సవురనివాఁడు -

ఇతిరూపమ్. తత్రోకార స్యాత్వంన, అదన్తా దిత్యుక్తేః వెలిదమ్మి - వెలిదామర - ఇత్యాదౌ న నివర్ణకః" (అహో. 3శ3 పు.) అని యిట్లహోబలపతి వివరించెను. దీని ననుసరించి యధునాతన వైయాకరణులు వెక్కురు ''చక్కశబ్దముకంటె ని ప్రత్యయము నిత్యమని వ్రాయసాగిరి. "బహుళగ్రహణమువలన చక్కనివాఁ డిత్యాదుల నివర్ణలోపంబు లేదు." (కవిజనముండనవ్యాఖ్య. ౯౬ పుట.) "బహుళంబని చెప్పుటచేత చక్క - చిక్క - ఇత్యాదిగుణవాచకంబుకంటె నిగాగమంబు నిత్యంబు." (బా. గు. ప్ర. ౩౬౯ పుట.) "బహుళ మనుటం జేసి యీ నిగాగమము చిక్క - చక్క మున్నగు గుణవాచకములకంటె నిత్యముగా నగుటయు....." (బా. సా. వే. 33౬ పు.) "బాహుళకముచేఁ జక్కనివాఁ డిత్యాదుల నివర్ణకము నిత్యము" (గాణ. ౨౭౪ పుట) "బహుళమనుటచే చక్క శబ్దమునకు నిత్యము. చక్కనిమాట - చక్కనిమొగము." (ఆం. భా. అ. సమా. 33 సూ. వివ.) ఇట్లహోబలపతివ్రాత విస్తరించినది. కాని చక్క శబ్దమునకు 'స'వర్ణకరాపిత్యము కవిప్రయోగములందుఁ గన్పట్టుచున్నది. "సీ. చక్క చామాఁ జరింప సముకూర కుండుట, నిడఁ బింగళను గాలి యొక్కు డిగ్గు. (కాశీ. ౨ ఆ. ౧౨౧). వ..... అప్పు డర్కుని రథంబు చక్కచాయ నడచె.....(కాశీ. ౨ ఆ. ౧౫౯) (సూ. రా. ని. చక్కశబ్దము). "నిగాగమమునందెడు గుణవాచకములకగు సమాసములు కర్మధారయములుగాక కర్మధారయాభాసములని 'స్యాత్కర్మధారయాభాసః। కర్తృత్వే కారకాశ్రితః (లేఁ) అని యధర్వణుఁడు వేరొక్కనుటను గమనించునది" (బా. సా. వే. 33౬ పు.) అను వేటికావ్యాఖ్యా భ్రాంతిమూలకము - నల్లనిగుఱ్ఱము మున్నగునవి కర్మధారయములె - అవి కర్మధారయాభాసము లెంతమాత్రము కావు. వేటికావ్యాఖ్యాత యీక్రింది యహోబలపండితీయ పంక్తులుచూచి సరిగా నర్థముచేసికొనక భ్రమించినట్లు తోఁచుచున్నది. "నల్లనివాఁడు తచ్ఛబ్దో త్ర పురుషవాచకః - నల్లనియది - అదిశబ్దః స్త్రీత్వాదిపరః - ఇత్యాద్యాః కర్మధారయాభాసాః - స్యాత్ కర్మధారయాభాసః। కర్తృత్వే కారకాశ్రితే ఇత్యధర్వణోక్తేః" (అహో. ౪౩3 పు.) నల్లనివాఁడు మున్నగునవి కర్మధారయాభాసము లనఁదగును. ఇట విశేషణములకు విభక్తి వివక్షించి తచ్ఛబ్దము ప్రయోగింపఁబడెను గాన వాఁడు శబ్దము సరియగు విశేష్యము కానేరదు. కావున సిచటి కర్మధారయ మాభాసరూప మనుట యుక్తము. (౨౭౧-౨౭౮ విష.) పై కవిశిరోభూషణపంక్తులలోని కారకాశ్రిత ఇత్యుక్తేః" అనుచోట "కారకాశ్రితః" అని ప్రామాదికముగాఁ బదచ్ఛేదము చెసికొనుటయుఁ గేవలము పొరపాటు.

గుణవచనంబులగు నల్లాదులకుం గర్మధారయంబు
బాలవ్యాకరణ. నందు నిగాగమంబు బహుళంబుగా నగు. ౧౩.
వివరణము. నల్లనిగుఱ్ఱము - నల్లగుఱ్ఱము, నల్ల - తెల్ల - పచ్చ -
ఆది I విషయము. ఎఱ్ఱ - చామ - తియ్య - కమ్మ - పుల్ల - విన్న - తిన్న -
అల్ల - ఇత్యాదులు నల్లాదులు.

సంజీవని. ఆది I విషః—అదన్తా ద్గుణవాచకాత్తని యుపదేశించినను "పెద్ద - చిన్న" మున్నగు కొన్ని యదంతగుణవాచకములకుఁ బరముగ నిగాగమము రాఁజేసి నల్లాదులనుచు సూరి యొక యాకృతిగణమునకు నిగాగమము వచ్చునని నేర్పుగా వివరించెను. ఇట్టి సూరి జాగ్రత్తను దెలిసికొనక గుప్తార్థప్రకాశికాకర్త "మూలంబునందు నదంతగుణవచనంబులసుట యావశ్యకంబు-అందున తెల్ల దమ్మి వెలిదామర ఇత్యాదులందు నిగాగమంబులేదు." (బా. గు. ప్ర. ౩౬౯ పు.) అని వ్రాయుట సరికాదు.

బాలవ్యాకరణమున నల్లాదిగణము ప్రకృతసమాససూత్ర వివరణముందును దద్ధితప్రకరణమునందలి యాఱవసూత్రపు వివరణమునందును బఠింపఁబడెను. అహో బలపత్యాదులు చక్క శబ్దమునకు నిగాగమము నిత్యమని యుద్ఘోషించుచుండఁగా సూరి దానిని ప్రకృతసూత్రపుగణమునఁ జూపనేలేదు. ఇంక "ఇత్యాదులు" అను దానిచే దానిని సంగ్రహించికొనవలయును. ఇట్లె తద్ధితసూత్రపు నల్లాదిగణమున నుదాహృతములగు 'చప్ప - ఒయ్య - తిమ్మ - వ్రేఁక' శబ్దములును ప్రకృతసూత్రమునఁ జూపఁబడలేదు. ఒక్కగణమునె యిట్లు పరస్పర భిన్నముగాఁ బఠించుట వింత. చిక్క - సున్న మున్నగు మఱికొన్ని శబ్దములు రెండిటను జూపఁబడలేదు. వానినెల్ల నాది శబ్దముచే సంపాదించికొనవచ్చును. రెండుచోటులందును నల్లాది గణ మాకృతి గణముగనె సూరిచేఁ జూపఁబడెను. "సవురు (సవురని) మనోజ్ఞము" అను నహోబలపత్యంగీకృతశబ్ద ముకారాంత మగుటచేతను సూరిపరించిన వెల్ల నకారాంతముఁ లె యగుటచేతను నది సూరిచే నుపేక్షితమేమో? సూరిగారు తద్ధి. ౬ సూత్రమున నధికముగఁ బఠించిన 'ఒయ్యన' శబ్దము ప్రత్యాత్మ్యే యమె యనఁదగును. "ఒయ్య - ఒయ్యని" అను విశేషణరూపములుగాని 'ఒయ్యన' అను విశేష్యరూపముగాని ప్రయోగదృష్టముకాలేదు. 'ఒయ్యన్-ఒయ్యనన్' అను క్రియావిశేషణరూపములు మాత్రమె ప్రయోగములందుఁ గన్పట్టుచున్నవి. శబ్దరత్నాకరకర్త దీనిని విశేష్యమని పొరపాటుగా వ్రాసినను దానికిఁ బ్రమాణముగాఁ జూపిన ప్రయోగము క్రియావిశేషణమనియె నిరూ

పించును. కావునసే సూ - రా - నిఘంటుకర్తలు 'ఒయ్యన్ - ఒయ్యనన్' అను క్రియావిశేషణరూపములనే యనఁగా నవ్యయములనే చూపిరి. అట్లె 'వ్రేఁకన' అను దానిని సయితము తద్ధిత సూత్రోదాహృతులనుండి తొలఁగించుట యుక్తుని తోఁచెడిని. 'వ్రేఁక' అను విశేషణరూపమే లేనపుడు దానిపై నిలువవలసిన నవర్ణక ములకుఁ బ్రసక్తియెట్లు? 'వ్రేకము' అను విశేషణరూపమును, (వ్రేకపుఁగీడుఁ నై. ౧ ఆ. శ్లో-ర) వ్రేకన (ధరిత్రికంటె వ్రేకనయగుదాని. ఆర. ౭ ఆ) యను విశేష్యరూపమును వ్రేగుధాతుజన్యము లుండుట విరుద్ధముకాదు. 'వ్రేకని బండి వానికిని - వ్రేకని మోపు' అని శబ్దరత్నాకరణమునఁ (కెక్లగొంటు శబ్దమునొద్ద) గేతనపదభాగముల నుదాహరించుట పొరపాటు. ఆరెండుచోటులందును 'చామున చాయ' అనురీతినె 'వ్రేకన' అను వ్రేగు ధాతుకృదంతరూపము నంగీకరించుటయె యుక్తము. "వ్రేకనయొక్క+మోపు = వ్రేకనగలమోపు = వ్రేకనమోపు. చామున యొక్క+చాయ = చామునగలచాయ = చామునచాయ" అనురీతి నీరెండుచోటు లందును నాభాస బహుళ్రీహి సంగీకరింపఁగును. సూరిగారు సమాస తద్ధిత సూత్ర వివరణములు రెండింటను చామశబ్దము నుదాహరించిరేకాని 'నల్లనగు' అనునర్థము గల "చామ - చామని (చాయ)" అను విశేషణరూపములను నిర్వహించు ప్రయోగములుగాని ప్రామాణికలాక్షణికోదాహృతులుగాని లేవు. శబ్దరత్నాకర సూర్యరాయాంధ్ర నిఘంటువులందును నట్టి విశేషణరూపములు లేవు. "చామన చాయ-వి. (చామన+చాయ) ౧ శ్యామవర్ణము - ఆపుఁబచ్చ" (సూ. రా. ని.) శబ్దరత్నాకరకర్త యీ నిగాగమవిషయమున భిన్నమార్గమును బ్రదర్శించెను. "తియ్య - దే - విణ - మధురము....." (శ-ర) "తియ్యన - దే - వి - తియ్యఁదనము. మాధుర్యము. (విశేషణమగుచో తియ్యనిపలుకులు. మొ. చూ. అలకన)" (శ-ర) "అలకిన దే - వి - సూక్ష్మత - విణ - సూక్ష్ముము. 'అలకనితెల్వి' హరి. ఉ. ౭ ఆ. 'అలకనిజీబు.' స్వా. ౬ ఆ. (విశేషణమైనప్పుడు సమాసమునందు కడపటి అకారమునకు ఇకారము వచ్చెడి.)" (శ-ర). ఈశబ్దరత్నాకరోదాహృతులనుబట్టి 'తియ్య - తియ్యన - తియ్యని' అను క్రమము 'మధుర - మాధుర్య - మాధుర్యిన్' అనురీతిని స్ఫురింపఁ జేయుచున్నది. ఈశబ్దరత్నాకరమార్గము స్వరసము కామిం జేసియే యాధునిక వైయాకరణు లెవ్వరును దీని నంగీకరింపలేదు. తుదికి సూ-రా-నిఘంటుకర్తలును నధర్వణుని నిగాగమమార్గమునె యాదరించిరి. "తియ్య = తియ - తీయ - విణ. (త-తీయం) ౧ మధురమైనది. (దీనికి కర్మధారయమందు నిగాగమము వైకల్పికము.)" (సూ. రా. ని). ఇట్లు కర్మధారయసమాసమున వచ్చు నొక

యాగమమె యీ 'ని' అనునదియని సర్వసమ్మతమైయున్నది. నివర్ణకస్థితికిఁ బ్రయోగములు:—క. కొని వ్రచ్చెడు లోపల న।ల్లని క్రిమియై.....(ఆది. ౨ ఆ. ౩౦౦ ప.) చ. అనయము.....ధర్మసూతి మె। త్తనిపులి.....(ఉద్యో. ౨ ఆ. ౧౯.) క.....ఎ। ట్టనికన్నులునై యశుచి।త్వనిరూఢుం డొకఁడు.....(శాంతి. ౨ ఆ. ౨౧౬.) మ. అని కోపంబున.....ఆ।ల్లని నవ్యాప్పఁగ.....(శాంతి. 3 ఆ. 3౯౧.) క.....ప్ర।న్ననితలము చందమునఁ దోఁ। చిన నూయింబోలె.....(ఆను. ౪ ఆ. ౪౦౯.) క. చిక్కని చక్కని నున్నని। స్రుక్కని.....దండంబులు. (విజ్ఞా. ఆచా.) నివర్ణకము చేరనివియుఁ గలవు. సీ. పరమైన చెలువంబు గరగరికయుఁ దియ్యఁ లెలినీరు గలిగిన దీర్ఘికలును. (ఉద్యో. ౧ ఆ. ౯3.) క.....ఆల్ల నవ్వునఁ। దనవదనము వింతచెన్ను దలకొనఁగా... హరి. ఉ. ౬ ఆ. ౧౦౯. (సూ. ర. ని. అల్ల శబ్దమునొద్ద.) క. నరుఁ డలుక వొడమి యును సు।స్థిరుఁడై తనయొట్టి సెలఁ చెలువున.....(ఉద్యో. ౨ ఆ. ౧3౨.) ఇట్టి 'ని' వర్ణకము ద్రుతమనియు "లెల్లని - నల్లని" మున్నగునవి వ్యస్తములగు ద్రుతప్రకృతికములైన విశేషణములనియు సమాసమున దీనికి లోపము గల్గుననియు నట్టిలోపము గల్గినను బరస్థిత పదములు సరళములుగా మాఱుననియు "ద్రుతస్య సర్వత్ర లుక్ సమాసేషు" అను సూత్రము ద్రుతలోపమునకు మూలమనియు నప్పకవి మిక్కిలి ప్రామాదికముగా నీక్రిందిరీతిని బ్రఁగించెను. "ద్రుతలోప సమాసములు:—మూ. సూ:—ద్రుతస్య సర్వత్ర లుక్ సమాసేషు. తే-గీ. వసధితనయేళ యయినటువంటి యనుచుఁ। బరపదవిశేషణము లేటపఱచుకొనుచుఁ। దొలుతటి పదంబు కొననుండు ద్రుతముగుడియు। సరుపనమునందుఁ జెందులోపములు కృతుల. (అప్పక. ౫ ఆ. ౧౬౭.) పరపదము విశేష్యమునుట యుక్తముగాన "పరపద విశేష్యతను దేటపఱుచుకొఱకు" అని ద్వితీయచరణపాఠముండుట గ్రంథకృదభిప్రేత మనఁదగును. క. కడపలి ద్రుతమును గుడియును। బొడవడఁగినఁ బయిని బరుషములు సరళములౌఁ। జెడవు పెఱ హల్లులెల్లను ।సడలక ప్రాణంబు లెల్ల సంధులు గాంచున్. ౧౬౫. తే-గీ. జగతిఁ జప్పనికూరకుఁ జప్పగూర। చును జక్కని చాయకుఁ జక్కఁజాయ। పోచ్చుపచ్చని టోపికిఁ బచ్చడోపి। గరియుఁ గమ్మని జాపికిఁ గమ్మదావి. ౧౬౬. ఆ-వె- చల్లగాలి తీయ విల్లు నా సరళ స్థిరాక్షరములు తొల్లి టట్ల నిలుచుఁ। బంచబాణజనక పచ్చావు నల్లావు। ననుచు నచ్చులెల్ల నడుకు నిట్లు. ౧౬౭. (అప్పక. ౫ ఆ. శ్రీ గిడుగువారు సవరించిన ముద్రణము.) 'లెల్లని' మున్నగునవి వ్యస్తపదములనుట కేవలము తప్పు. 'లెల్ల - నల్ల' మున్నగు విశేషణ

ములకుఁ గర్తృకారమునఁ బ్రాతిపదికముగ వచ్చునది యీ 'ని' వర్ణకమని యథర్వణుఁడు వచించుచుండఁగా నప్పకవి యిట్లు వచించుట కేవలము బొరపాటు. వ్యాకృతలో 'ని' వర్ణకము నిల్వనే నిల్వదు. "తెల్లనివస్త్రము" అనుదానికిఁ బదచ్ఛేదము చేసినచో "తెల్ల+వస్త్రము" అని నిల్పుటయె యథర్వణాశయము. "ద్రుతస్య సర్వత్ర లుక్సమాపేషు"అను చింతామణిసూత్రమున కిట్టివి లక్ష్యములు కావు(చూడుము. ౮౭-౯౦ విష.). ఇట్టి సమాసాశ్రయవిధి సిద్ధముగు 'ని' వర్ణకము ద్రుతమనుట యొకతప్పు. ఆదేశసరళపరకత్వముంగును ద్రుతలోపము గల్గెననుట రెండవతప్పు. "ద్రుతస్య సర్వత్ర లుక్ సమాసేషు" అనుచొప్పున నీ 'ని' వర్ణకము సమాసమున నిత్యముగా లోపించుననుట మూఁడవతప్పు. 'చక్కఁజాయ' మున్నగురీతిగల కళోపరిష్ఠగజడదబా దేశస్థితి నంగీకరించుట నాల్గవతప్పు. ఇట్టి ప్రమాదస్థితి యప్పకవివంటివాని కెట్లుతోఁచెనో తెలియకున్నది. ప్రకృతసూత్రోక్త (అచ్ విష.) ని వర్ణకము యొక్కయు బా - తద్ధి ఈ సూత్రమున విధింపఁబడిన నవర్ణకము యొక్కయు స్వరమునకు లోపము క్వాచిత్కముగఁ గల్గుటయు నట్టియెడల ద్రుతకార్యములు గల్గుటయుఁ గలదు. (చూ. ౪౪-అచ్ III విష.) "గుణవాచకంబులు కొన్నింటి నిగాగమంబునకుఁ బరుషంబులు పరంబులగునపుడు బిందువగు. ఉదా:—కమ్మఁదేనె - కమ్మందేనె. ము. మరువాలారు శరంబులం దొరఁగు కమ్మందేనె.....(నైష. ౨ ఆ. ౯౯ ప.)" (ప్రౌఢ. సమా. ౧౩ సూ.) ఇట్లు నివర్ణకమునకు బిందువు గల్గురూపంబులు భారతమునఁ గన్పట్టలేదు. "గుణవాచకంబు క్రియావిశేషణం బగుచో నొక్కెడ నవర్ణకంబునకు బిందువు గానంబడియెడు. ఉదా:—ము. ననీ చక్కంగఁ బ్రియంబు వర్థిలుటకై.....(కాళీ ౨ ఆ.)" (ప్రౌఢ. సమా. ౧౪ సూ.) (చక్కన+కన్ = చక్కంగన్.) క....మాకుం గుమ మిం। డిదె మీరు వ్రక్క గొనుఁడని। చమ రడిచిన మనసుపొందు చక్కంబడునే (ఉద్యో. ౧ ఆ. ౩౧౨.) క. వారలంగొని। యే చక్కంచెట్టువాఁడ నేఁ బాండవులన్ (ఉద్యో. ౨ ఆ. ౨౫౦.) తెల్లంగన్ - నల్లంగన్" మున్నగు ప్రయోగములు భారతాదిప్రాచీన ప్రబంధములం దెందును గానరావు. తెల్లంగ - తెల్లంగలున - నల్లంగలున - మున్నగురీతిని సయితము ప్రబంధములందుఁ జూపట్టలేదు - తెల్లగన్ మున్నగునవి (తెల్ల = తెలుపు. నల్ల = నలుపు) మున్నగు విశేష్యములకు నుజ్జ్వంతమగు నగు ధాతురూపము చేరుటచే నేర్పడెనని యెఱుంగునది.

సంజ్ఞ. అచ్ II విషయము:—ధ్వన్యనుకరణశబ్దములకు విశేషణత్వ వివక్షచే నీ నిగాగమము వచ్చుట గలదు. "ధ్వన్యనుకరణశబ్దంబులు కొన్నిటి కిందు నిగాగమం

బగు. (ఖండున్ = కర్మధారయసమాసమందని యర్థము.) ఉదా:—గగనగగనని నిప్పులు. (స్వా. ౪ ఆ.) తళతళని తళుకుమెఱుఁగులు. (౫ ఆ.) నిగనిగని కుంచనపుఁదగడు. (౪ ఆ.) మొ." (ప్రౌఢ. సమా. ౧౩ సూ.).

పయినుదాహరించినవె కాక సంధిప్రకరణమందును నసేకములగు కర్మధారయ సమాసాశ్రయవిధులు వివరింపఁబడెను.

౭౬ విష. ద్విరుక్త టకారవిధి, (కుట్టుసుకు.) ౮౭ I విష - ద్రుతలోపవిధి, (ఇది సమాసాశ్రయవిధి యనఁదగును.) ౮౭ IV విష:—నుగాగమవిధి, ౯౧ విష - టుగాగమవిధి, ౯౩ విష - రుగాగమవిధి, ౯౪ విష:—పుంస్వాదేశవిధి, ౯౫ విష:—సంధినిషేధవిధి (నుగాగమవిధి), ౯౮ విష:—ప్రాతాదిసంధివిధి, మున్నగునవెల్లఁ గర్మధారయ సమాసాశ్రయవిధులే యని యొఱుంగునది.

ద్విగుసమాసము

అద్విత్వంచ భవే ద్ద్విత్వం। దీర్ఘో హ్రస్వశ్చ కేషుచిత్.

నన్నయాభ (విక్ర. అజం. 32 కారి. అహో. 3౧౦. పు.)

౮౮3 విష భూయసీ దేశ్యశబ్దేషు । లోపవర్ణాగమశ్రుతిః ।
(విక్ర. అజం . ౯౪. కారి. అహో. 32౨. పు.)

కల్పతరువు ౮౮3. విష:—ఈ కారికలు ౮౮ I విషయమున వ్యాఖ్యాతములయ్యెను (౭౧౯, ౮౮౧, ౭౧౫. ౭౧౫ I విష. చూ.). వీనిచొప్పున మూఁడుశబ్దములకు సమాసాధికరణంబగు నుత్తరపదము పరమగునపుడు, బిందుపూర్వక డువర్ణకమునకు లోపమును బరిశిష్టమగు'మూ' అనుదానికి హ్రస్వమును నుత్తరపదాదిహల్లునకు ద్విత్వమును బహుళముగ నగునని గ్రహింపనగును. ఉదా:—మూఁడు +లోకములు = ముల్లోకములు - మూఁడు + వీడుమాఱులు = ముయ్యేడుమాఱులు - పఱిఁబున మూఁడులోకములు . మొ - ఇట్టియెడల నేకదేశాన్వయము కవిప్రయుక్తమగుచున్నదని యీవఱకు వివరింపఁబడెను. (౭౭౭ I విష. ౭౮౬ I విష.) బహుళమును వ్యాఖ్యచే - మిశ్రితలో హ్రస్వద్విత్వములు కవిప్రయుక్తములు మాత్రమె సాధువులని యొన్నవలెను.

సమాసాధికరణంబగు నుత్తరపదంబు పరంబగునపుడు
బాలవ్యా. మూఁడుశబ్దము డుజ్వర్ణంబునకు లోపంబును మీఁది
౮౮3 I హల్లునకు ద్విత్వంబు నగు. ౧౭.
విషయము. మూఁడు+జగములు = ముజ్జగములు, మూఁడు+లోకములు ముల్లోకములు.

సంజీవని. అ౩ I విష:—విశేష్యకుగు నుత్తరపదము పరముగుచుండఁగా విశేషణకుగు మూఁడుశబ్దపు డుజ్వర్ణంబున కనఁగా బిందుపూర్వక డునర్ణమునకు లోపంబగుననియు (వి స్తర I-II)ను త్తరపదాది హల్లుపరకు ద్విత్వము గల్గుననియు నర్థము. అట్టి ద్విరుక్తహల్లు పరముగునపుడు పూర్వస్థకుగు 'మూ' అనుదాని దీర్ఘమునకు బా - సమూ - ౧౩ సూత్రము చొప్పున హ్రస్వము కల్గునని సూత్రతలంచిన ప్రక్రియ నరయు నది. ఉదా:—మూఁడు+జగములు - మూ+డ్+జగములు = ముజ్జగములు. ఇట్లె యంతటను బ్రక్రియ నెన్నునది-సూత్రి యిట్లు హ్రస్వము వచ్చుట సార్వత్రికమని సూత్రించిరను నన్న యాథర్వణీయపద్ధతి చొప్పునఁ బండితకవీంద్ర లాక్షణిక ప్రసిద్ధిను సారముగ హ్రస్వము కల్గునని యెఱుంగునది. (చూ. అ౩ం. I విష-విస్తర. అ౩ం I విష.)

విస్తర I అ౩ I విష:—"కొన్నిపొత్తంబులలో మూలసూత్రంబునందు "డు జ్వర్ణకంబునకు"అని పాఠము గలదు. అయ్యది ప్రామాదికంబు. నకారాది యైన యుత్తరపదంబు పరంబగునపుడు పూర్వపదాంతిమ డకారంబునకు నకారంబగు ఉదా:—రెన్నాళ్ళు (రెండు+నాళ్ళు) మూన్నాళ్ళు (మూఁడు+నాళ్ళు)....." (బా. గు. ప్ర. సమాస. ౧౭ సూ. వ్యాఖ్య.) (ఇట్లు ప్రౌఢ. సంధి. ౧౫ సూత్రము స్వీకరింపఁబడెను.) "కొన్ని బాలవ్యాకరణప్రతులలో డు జ్వర్ణమునకని పాఠ మగపడెడి. కాని త్రిలింగలక్షణశేషము ముంచుచెప్పినరీతిని డకారమునకని యనుటను (ప్రౌఢ. సంధి. ౧౫ సూ).....దీనిని డుజ్వర్ణమని ప్రథమైకవచన ప్రత్యయమునఁ జెజిత్తుగా వ్యవహరింప నాధారములు లేవని.....డునర్ణమును టయే యుచితము.....ఏరో దిద్దియుండురు....." (బా. సా. వే. సమా. ౧౭ సూ వ్యాఖ్య. 3౪3 పు.) ఇట్లిద్దఱు వ్యాఖ్యాతలును గ్రంథకృత్ ప్రయుక్త పాఠమును డువర్ణంబునకని దిద్దివేసిరి. ఏపోకొన్ని బాలవ్యాకరణప్రతులలో "డుజ్వర్ణ" మను పాఠమున్నదనవేల? ఎల్లప్రతులలోను 'డుజ్వర్ణ'మను పాఠమె యున్నది. ఏరో యిట్లు దిద్దిరనుట సాహసము. ఆంధ్రసాహిత్యపరిషత్తువారి యొద్దనున్నట్టియు సూరిగారి జీవితకాలములో ముద్రితమయినట్టియుఁ బ్రథమముద్రణములోను నాయొద్దనున్న ద్వితీయముద్రణములోను డుజ్వర్ణమను పాఠమె కలదు. ప్రథమైకవచనము డుజ్వర్ణకము. ఇది డుజ్వర్ణము. ఖండబిందుసహితముగ లోపించుటకై బా-తత్స-౧౯ సూ-జిత్తు బిందపూర్వంబగునను బాలవ్యాకరణ సంప్రదాయానుకూలముగ సూరి డుజ్వర్ణమని యుపదేశించె ననుటయె సహజము - సత్యము - నిర్బాధము.

ఆంధ్రభాషానుశాసనమున "సంఖ్యావాచక శబ్దము పూర్వమందున్న కర్మధారయము ద్విగువనబడును." సప్తసముద్రములు - వీసులోకములు....." (ఆం. భా. అ. సమా. 3౫. సూ.) అని సూత్రించియు "కర్మధారయమున మూఁడులోని డువర్ణమునకు లోపమును ఊకారమునకు హ్రస్వమును మీదిహల్లునకు ద్విత్వమును బహుళముగా నగును. ముజ్జగములు....." (ఆం. భా. అ. సమా. ౪౦. సూ.) అని సూత్రించుట సుసంగతముగాఁ గన్పట్టదు. సంస్కృతవ్యాకరణసిద్ధాంతము చొప్పున సప్తసముద్రములు మున్నగునవి కర్మధారయ సమాసములే యనవలసి యున్నను "వీడుసముద్రములు" మున్నగువానిని నాంధ్రవైయాకరణులు ద్విగువులెయని వ్యవహరింతురు. (విస్తర. I ఆఱు V పిష) (ఆఱు V విష.). "ద్విగోరమిశ్రతాయాంతు। ప్రాయ ఏకత్వమిష్యతేఽమిశ్రతాయాం బహుత్వం న్యా। దన్యత్రాపి క్వఁడదృష్టవేత్త" (ఆఱ౪ విష.) నుశాధిర్వ్యాకారిక చొప్పున "వీడుసముద్రములు - ముల్లోకములు" మున్నగు మిశ్రసమాసములు ద్విగువులని కంఠోక్తముగ నంగీకరింపఁబడిన వసకతీఁదు. సూరి యుపదేశింపకున్నను నివిధి బహుళమే యనఁ

విస్తర II ఆఱ 3 1 విష:—"రెండు మొదలగు సంఖ్యలు బహుత్వబోధకములగుటంజేసి.....ద్విగుసమాసమున సుత్తరపద మేకవచనాంతమె యగునని శాసించుట ప్రసక్తమయ్యె....." (బా. సా. వే. 3౫3-3౫౫ పు.) అని యిట్లు వేటికావ్యాఖ్యాత యీ సందర్భమునఁ గొన్నిసంప్రదాయ విరుద్ధవిషయములను వ్రాసెను. 'ముచ్చిచ్చు' మున్నగుచోట్లు సమాహారద్విగువులనియు, నక్కారణమున నచట 'మూఁడుచిచ్చుల మొత్తము'అని విగ్రహమనియుఁ దలంపక 'మూఁడుచిచ్చులు'అని యర్థముచేసికొన్న వాఁడగుటచే నీతఁడు పయిరీతిని వ్రాయవలసినవాఁడయ్యెను. సంస్కృతభాషావాసనచే సమాహారద్విగువునందుఁ బ్రాచీనమహాకవులు "ద్విగు రేకవచనమ్." (ఆఱు V విష.) అను పాణినిసూత్రము చొప్పునఁ బ్రాయికముగ నేకవచనముగఁ బ్రయోగించుచువచ్చిరి. ప్రాచీనలాక్షణికులక్ష్మే యనుశాసించుచువచ్చిరి. మిశ్రద్విగువున సమాహారవిగ్రహము సందర్భపడమించేసి యద్దాన బహువచనము నంగీకరించిరి. మహత్సంఖ్యావాచకములగు "మువ్వురు - నలువురు" మున్నగువానితుదనున్న ప్రథమాబహువచన రువర్ణకము లోపించుటయు "ద్విగు రేకవచనమ్" "న నపుంసకమ" (ఆఱు V విష.) అను ద్విగుసమాసలక్షణములు గల్గుటయు నసుంభవమగుటంజేసి మహాకవిప్రయోగదృష్టము కాకుండుటచేత "ద్విగువు మహాదర్థఘటితం బదృష్టంబు" (ప్రౌఢ ముక్తలక్షణవివేచనము ౬౫ పు.) అని త్రిలింగలక్షణశేషమున సూత్రింపఁబడెను.

దగును. హ్రస్వద్వితీయాదులు డులోపము రాకుండుటకు:—క.....ఉ । ద్రామభుజ వీర్యసంపద । తోమూఁడుజగములు నోపుదురు సాధింపన్ (సభా. ౧. ఆ. ౧౧౫) తే-గీ. అసఘు యేము మువ్వురము మూఁడగ్నులట్లు । .....(సభా. ౧ ఆ. ౧౭౬). చ..... । కములహితుండు నేనునయి కాచితి మొక్కట మూఁడువర్ష ములో । .....(ఆర. ౨ ఆ. ౨౧౭). తే॥గీ మూఁడలోకంబులందు నెవ్వాఁడు (విరా. ౨ ఆ. ౫౬). ద్విపద - మూఁడుదినంబులు ముక్కంటియచట । లేఁడొ... లేమి...(బసవ ౬ ఆ. 32). మతియు - ము - పదుమూఁడేండులు నీవునుం దిరిగి రాఁ బాలీకపోవచ్చునే (ఉద్యో. 3 ఆ. ౯3 ప.) ఇట్టిచోటులందు "పదుముయ్యేఁడులు" అనురీతి రూపములు సమ్మతములు కావనియు నెన్న నగును.డులోపహ్రస్వ ద్వితీయములు వచ్చుటకు:—కొమ్మల్లోకంబుల మూర్తులన్ బటములన్ ముద్రించి—(ఉ-హరి. ౫. ఆ. ౧3౫). ఉ.....భీముఁ గొంచి ము । చ్చిచ్చును నేర్చునట్టులుగ (భీష్మ. ౨ ఆ. ౨౭౭) ఆ-వె. పార్థుండు శక్తిఁ బరఁగింప నతఁడు ము । త్తునియఁ జేసె మతియు ద్రుపదసుతుఁడు (భీష్మ. ౨ ఆ. ౫3 ప.) క.....బలువులు మున్నూ । ఱలఘు యశోమహిత.....(ఆశ్వ. ౪. ఆ. ౧౮౧ ప.) ద్విపద - నల్లవో బసవయ్య మల్లోకవంద్య (బసవ. ౧ ఆ. ౬౦౭) (నల్లోవో = ఓరా) మ ప్పూట నిమ్మార్గమునఁ జరింపంగ (బసవ. ౬ ఆ. ౧3 ప). ఉ. దక్షిణ లా చ్చె ముజగము దానగుణ ప్రవణుం డతండు.....(కాశీ. ౪ ఆ. ౧౭౯).

ఈ డుజ్‌లోప హ్రస్వ ద్వితీయములు కొన్నియెడల నిత్యముగ వచ్చుటయుఁ గలదు. "౧౬ ముయ్యేఁడ్వాదులందు హ్రస్వ ద్వితీయంబులు నిత్యంబులు. ఉదా:— రాముఁ డలుకన్ ముయ్యేఁడుమాఱుల్ రణ । ప్రీతిన్ వైరిధరాతలేశ్వరులఁ జుఁవెన్ బల్వారన్ (ఆది. ౧ ఆ. ౭౯.) క. ముయ్యామమార్గణంబుల (రా. యు. కాం.) సీ. దీని ముమ్మడుగఁగఁ; గణము (ఆది. ౧ ఆ. ౮౧ ప.)" (ప్రౌఢ. సమా. ౧౦ సూ.) ముయ్యేఁడ్వాదులు మధ్యమపదలోపసమాసములు - మూఁటిచే గుణితమగు నేడు = మూఁడు+ఏడు = ముయ్యేడు = ఇరువదియొక్కటి.

సన్నయా	ద్విగో రమిశ్రితాయాంతు । ప్రాయ ఏకత్వ ఇష్యతే
ధర్వణీయము.	మిశ్రితాయాం బహుత్వం స్యా । దన్యత్రాపి క్వచిద్భ
౩౮౪ విషయము.	వేత్ (విక్ర. హాలం. ౧౬-౧౭ కారి. అవలో. ౪3౧ పు.)

కల్పతరువు. ౩౮౪ విష:—ద్విగోః = సమూహగర్భద్విగువునకు, అమిశ్రితాయాం = మిశ్రిత లేనపుడనఁగా నాచ్చికసమాసమందు - ప్రాయః = తఱుచుగా,

ఏకత్వమ్ = ఏకవచనము, ఇష్యతే = సమ్మతముగుచున్నది. సంస్కృతమునందలి "ద్విగు రేకవచనమ్" అను సూత్రముచేఁ బ్రస్తుత సమాహారద్విగువునఁ గల్గు నేకవచన మాచ్ఛికసమాసమునందుఁ బ్రాయికముగఁ గల్గుననియుఁ బ్రాయికముగుట నాచ్ఛిక సమాసమునందును గ్వాచిత్కముగా బహువచనము వచ్చుట గలదనియుఁ దాత్పర్యము. ఉదా:—ముచ్చిచ్చు - (మూఁడగ్నుల సమాహారము) నల్లడ = నాలుగుదిక్కుల మొత్తము - నల్లడలనియుఁ గ్వాచిత్కముగాఁగలదని యెఱుంగునది. ఇట్టిది ద్విగుమాత్ర మే. సమాహారము కానేరదు. ముచ్చిచ్చు మున్నగుచోటులందు, మూఁడుశబ్దమునకు సబిందుక డులోపము, లుప్తశేషమునకు హ్రస్వము, పరమల్లు నకు ద్విత్వమును, (౨౪ 3-౨౪ 3 I విప.) (కవిప్రయుక్తస్థలములందు మిశ్రతలోఁ గల్గును) గల్గునని తెలియునది. మిశ్రతాయామ్ = మిశ్రద్విగువునందు, బహుత్వం స్యాత్ = బహువచనమె యగును. ఉదా:—ముల్లోకములు - ముద్విధములు - నాల్గుదిక్కులు - అన్యత్రాపి = సమాహారద్విగుసమాసేతరమగు సమాహారద్వన్ద్వీమునందును, క్వచిద్భవేత్ = క్వాచిత్కముగ నేకవచన మగును - ఉదా:—"తి కూడుసీరకై కాంచన మడిగి ఇత్యాదయ స్తిక్కయజ్వానికవిప్రయోగా స్సాధవ:" (ఆహో.ర౩౨ పుట.) ప్రయోగములు:—ఆచ్ఛిక ద్విగువునందు:—ము...తూలశిక లాకారబులై వారిద। ప్రతతుల్ సాల్పడి నల్లడన్ జెవరఁగా.....(ఆవి. ౨ ఆ. ౯౨.) ఇట సమాసాశ్రయవిధి సిద్ధము గనుడదవాదేశము. (౨౪ IV. ౨౯ విప.) చ.....భూరిశిఖావళి ఖాండవంబు న। ల్లడఁ గడుఁ బర్వఁగాఁ బెంఁగి కాల్పఁ దొడంగె (ఆది. ౪ ఆ. ౨౫౯.) ఉ. చిచ్చున నేయి వోసిన విశేషము దోఁపఁగ భీము నొంచి ము। చ్చిచ్చును నేర్పుచట్టులుగఁ జేసెఁ దదూర్జితసేన నంత... .(భీష్మ. ౨ ఆ. ౨౭౭.) చ...ళ్ళిం। బుగ వెస మాగధుం దుని మె భూస్థలి నయ్యెగ పీఁడగుం బడన్ (భీష్మ. ౨ ఆ. ౨౦౯.) ఆ. వె. పార్షతుఁడు శక్తిఁ బరఁగింప నతఁడు ము। త్తునియఁ జేసె.....(భీష్మ. ౨ ఆ ౫3 ప.) చ.....త్రిగర్తనా। థులు నిరుదెరుఁ దద్రథముతో గదియించి.....(ద్రో. 3 ఆ. ౨౦౦) చ. అనుటయు భీతి వేఁడికొని యావులు వేయును నెడ్డు లాఱునూ। ఱును రథముల్ శతం బును.....దంతిసప్తకముం గొని కాంతిఁ బొందవే। యిసినను మానఁడయ్యె.....(కర్ణ. ౨ ఆ. ౯౧ ప.) (ప్రాసస్థలము.). క. నలుగాలివాన, బఱుల। .....। పొలిచెం బశువులు మున్నూ। ఱులఘు యశోమహిత..... ...(అశ్వ. ౪ ఆ. ౧౮౧ ప.) ఉ.....నల్దెసఁ దూలి పాఱుగన్ (హరి. ఉ. ౨ ఆ. ౧౨౮.) ఆచ్ఛికమునబహుత్వము:—చ.....నల్ । గడలను విఱ్ఱులీఁగ ములు గప్పఁగ (ఆది. ౨ ఆ. ౧౫.) క. ఉఱుముచు మెఱుముచుఁ బిడుగులు । వఱలఁ

గ నలుగడలఁ బడ నవారిత వృష్టుల్ । గుఱుకొని..... ...(ఆది. ౪ ఆ. ౨౭౦.) క. పెలయింగ సశ్వమేధం । బులు వేయును నొక్క సత్యమును సరుగడలం । దులనిడి తూఁపఁగ.....(ఆది. ౪ ఆ. ౯౫.) మిశ్రద్విగువున బహుత్వమునకు:—శా. వీడ త్రోహిణు లెన్నఁ బాండవబలం । బు.....(ఆది. ౧ ఆ. ౭౦.) తరల - పదిదినం బులు భీష్ముఁ డాహవభారకుండు.....(ఆది. ౧ ఆ. ౬౮.) ఉ..... । ఆదిఁ దొడంగి మూఁడుకృతు లాంధ్రకవిత్వ విశారదండు వి । ద్యాదయితుం డొనర్చె..... (విరా. ౧ ఆ. ౬ప.) శా. ముల్లోకంబుల మూర్తులం బటములన్ స్తుద్రించి (ఉ. హరి. ౫ ఆ. ౧౩౫.) తే. గీ. అక్కుమాయిండు నలుదిక్కులందుఁ గాంచు (ముద్విధములు మొదలగుచోటులందువలెనె 'నాల్గు'నకు 'నలు'నిచ్చెను) (నైష. 3 ఆ. ౮౮.) (విస్తర). ౬౭౦ మొ. ౨౨౮ విషయపుఁ గల్పతరువునఁ బదునొకండు - పండ్రెండు - పదుమూఁడు - పదునాలుగు - పదునేను - పదునాఱు - పదునేడు - పదునెనిమిది. పందొమ్మిది - ఇరువది - ముప్పది - నలువది - ఏఁబది - అఱువది - డెబ్బది - ఎనుబది - తొంబది - మున్నగు మధ్యమపదలోప (౨౬౮ IV విష.) స్థలములఁ దలి సమాసాశ్రయవిధులు విపరింపఁబడెను. ఆంధ్రలాక్షణికుల పద్ధతి చొప్పున వీసిసిసైతము ద్విగువులనిన, ననవచ్చునని తలఁచి యిచట ప్రసంగింపఁ బడెను.

విస్తర. ౨౨౮ విష:— త్రిలింగలక్షణ శేషమునం దీ సందర్భమునఁ గొన్ని విశేషములు సూత్రింపఁబడెను:—"ఒక్కచో ద్విగువు మిశ్ర మేకవచనాంతఁబు నగుఁ క.....శివుఁడును.....న । ల్లిక్కులిందిరిగి నిలిచి యావురించుచు నుండెన్ (ఉ. హరి. ౬ ఆ. ౧౬౮) ఉ.....అ । స్తోకసిజప్రభాములు సూపెడి గద్దియ మీఁద నెక్కి ముల్లోకము దాన యేలుగతి.....(పారి. ౧ ఆ.) ముమ్ముహూర్త మునకు (జై. ౭ ఆ.)" (ప్రౌఢ. సమా. ౩౦ సూ.) "ప్రాయో లుక్కగ చజతదపమవామ్. (౧. 3. ౮) అసంయుక్తానా మనాదౌ వర్తమానా నాముచ్ఛ పరేషాం కాదీనాం ప్రాయో లక్ స్యాత్" (షడ్భా. ౧౧.పుట.)అనుచొప్పునఁ గల్గెడి కకారాదుల లోపము ప్రాకృతములలోఁ బైశాచియఁదు "ప్రాయో లుక్కాది ఛల్పట్ ఛర్యన్త సూత్రోక్తమ్ (3. ౩. ౬3) ప్రాయో లుక్కగేత సూత్ర మారభ్య ఛల్పట్ ఛమ్యన్త సూత్రపర్యన్తం యే విధయః ప్రాకృతే తే పైశాచ్యాం సభవన్తి (షడ్భా. ౧౯౦. పు.) అనుచొప్పునఁ గల్గనేరదుగ న - లోకము జగము మున్నగునవి పైశాచి ప్రాకృతసమత్వమున నాచ్చికములై ముల్లోకములు ముజ్జగములు మున్నగువాని కవిశేద్విగుత్వమును ఘటింపఁగలవను నాచ్చిసమానముఁదమాత్రమె హ్రస్వద్వి

	ద్విగువున కేకవచనంబు ప్రాయికంబుగానగు, మిశ్రంబు
బాలవ్యా.	నకుఁ గాదు. ౧౮.
౩౧౪ I వి.	ముచ్చిచ్చు - ముక్కారు - ముప్పాతిక - ముత్రోన - ముద్విధములు.

సంజీవని ౩౧౪ I వివ:—ఆచ్ఛికద్విగు సమాసకము ప్రాయికముగా నేకవచనాంత మగును. మిశ్రద్విగుసమాసము బహువచనాంత మగును. ముచ్చిచ్చు = మూఁడగ్నుల సమాహారము - ముక్కారు = మూఁడుకాపుల మొత్తము. ముప్పాతిక = మూఁడుపాతికల సమాహారము. ముత్రోన = మూఁడుత్రోనల సమాహారము. (ముత్రోనద్రిష్మరి = త్రిపథగ) ఇవి యాచ్ఛిక ద్విగువున కుదాహృతులు - ముద్విధములు - ఇది మిశ్రద్విగువున కుదాహరణము. ఈయుదాహరణములన్నిటియందును సమాసపూర్వపదము మూఁడుశబ్దమునకు డుజ్‌లోపము - లుప్తశేషమునకు హ్రస్వము నుత్తరపదాది హల్లునకు ద్విత్వమును బా-సమా-౧౩-౧౪-౧౭. సూత్రములచొప్పున నయ్యెనని యెఱుఁగునది.

బహువ్రీహి

స్యా దాభాస బహువ్రీహిః । ప్రథమాది ప్రయోగతః (విక్ర. హాలం. ౧౯ కా. అహో. ౪౩౬).

త్వములు గల్గునను తలంపునఁ గావలయు నహోబలపతి యాక్రింకిరీతిని వ్రాసెను—"ముల్లోకంబులు ముజ్జగంబులు ఇత్యత్ర అమిశ్ర సమాసత్వ మపి సూపపాదమ్. కథమితిచేత్—పైశాచీ సముత్వేన భవతి తత్ - నచ ప్రయోగలుక్కగ చజతదపయవామితి ప్రాకృతసూత్ర స్యాత్ర మహిమాన ప్రయోగలుక్కాది ఛల్ షట్ ఛక్ష్మత్ర సూత్రోక్తమితి తన్నిషేధాత్" (అహో. ౪౩౭, పు) ఇది సరికాదు. లోకము మున్నగు వికారలేశము లేని ప్రాకృతపదముల కాచ్ఛికత్వ మాంధ్రలాక్షణిక సమ్మత ముకాదు. 'జగము' సంస్కృతసమము - జగము=తద్భవము గాన 'ముజ్జగము' అనునది యాచ్ఛికసమాస మనుట సమ్మత మవఁదగును. "వాక్యార్థకంబు లద్విరుక్తంబులు తఱుచుగ సంఖ్యాపూర్వకంబు లగు - ఉదా:—ఒకతడవ - ఒకతూరి, ఒకతెప - ఒక మాటు - రెండుతడవలు.....అద్విరుక్తంబు లనుటచే తెప తెపకు, తఱుచుగ ననుటచే తడవకు ఇత్యాదు లెఱుంగునది." (ప్రౌఢ. సమా. ౨౧. సూ.) ప్రౌఢ - సమా - ౨౨. మొ - ౩౬ వ - గల సూత్రములలోని సంఖ్యానాచకముల సమాసముల నాశ్రయించిన విధానము లెల్ల విస్తరము ౩౨౨ విషయమున వివరింపఁబడెను.

కార్యా ద్యౌపవిభక్తికేవ దన్తవిధయశ్చ. (ఆ. చి.
నస్న చూ. హలం. ౧౬. కారి. అహో. ౪౬౧. పుట.)
ఆఖ్యా విషయము ఉత్వ మిత్వం తథైవాత్వం । సమానే మతు బ్భకమ్
(నిక్ష. హలం. ౨౧. కారి. అహో. ౪౪౪. పు.)
క్వచి దన్యది వర్ణస్య । సమాసా న్తత్వ మిష్యతే
(నిక్ష. హలం. ౨౨ కారి. అహో. ౪౪౬ పుట.)

కల్పతరువు. ఆఖ్యా విష:—నుక్కంటి (యూడుకన్నులుగల శివుడు) వేవెలుఁగు (వేయి కిరణములుగల సూర్యుడు) మున్నగు సమానాధికరణ బహువ్రీహులును కవ్వడి (౨౪౮ I విష. చేతుల కవయుంచు వడిగల యర్జునుడు) మున్నగు క్వాచిత్కవ్యధికరణ బహువ్రీహులును సంస్కృతములుంచువలెనే యచ్చాంధ్రము నందును గలవు. బహువ్రీహిఘటితపదములు సాధారణముగా స్త్రీసమములె యై యుండును. "ఆనందపు రూపుని విష్ణుని" అనుటానివంటి సాధ్యసాంస్కృతిక బహువ్రీహు లుండనేరవు. 'ఆనందపురూపము' అనియే యచట 'గవిప్రయుక్తము. (శాంతి. ౨ ఆ. 30). అట్లె మిశ్రబహువ్రీహియు నుండనేరదు. 'కఱకంయుడు ఇత్యత్రమిశ్ర బహువ్రీహిః' (౪౩౬ అహో.) అను కవిశిరోభూషణవాక్యము సరి కాదు. అందలి తకారమును నిర్వహించు ప్రయోగములేదు. "కఱకంటు - సంబోధనము - కఱకంటా" అను రూపములె యచట సాధువులుగ నంగీకరింప నగును (౬3 I విష. చూడు.)

ఆభాసబహువ్రీహులు త్రివిధసాధ్యసమాసములు నుండవచ్చును. ఆభాస బహువ్రీహి నుపదేశించుచున్నాడు:—ప్రథమాది ప్రయోగతః = తత్పురుష మున శేషషష్ఠీస్థానమున నిల్చు - ప్రథమా ద్వితీయాకార విభక్తుల ప్రయోగము మూలమున (౨౭౦ విష.), ఆభాసబహువ్రీహిః = బహువ్రీహ్యాభాస ము, స్యాత్ =అగును. బహువ్రీహ్యర్థము లభించుననియు నది బహువ్రీహిలక్షణ లక్షితము కామించేసి బహువ్రీహ్యాభాస మనిపించుకొనుననియుఁ దాత్పర్యము. 'షష్ఠీ భవే ద్ద్వితీయా తుల్యా తత్పురుష సంస్థితా నామ్నామ్.....క్వచి దన్య విభక్త్యర్థే । ప్రథమాపి ప్రదృశ్యతే" అను కారికలచొప్పున (౨౭౦ విష.) వచ్చు ద్వితీయా - ప్రథమా విభక్తుల ప్రయోగమున బహువ్రీహ్యర్థము భాసించు టయుఁ గలదని పర్యవసితార్థము - ఉదా:— పీతాంబరమువాయొక్క + వాఁడు = పీతాంబరమున్ + వాఁడు = పీతాంబరమువాఁడు = పీతాంబరము గలవాఁడు. ఇరువదింటియొక + రెండు = ఇరువది+రెండు = (ఇట షష్ఠి

ప్రథమాకారమున నిల్చినది.) ఇరువదిరెండు = ఇరువది యధికముగాగల రెండు. మూఁడుకన్నులవాఁడు = (ముక్కంటి) మొ. ఇట్టిచోటులందు వాఁడుమున్నగు తచ్ఛబ్దార్థకములకు స్వార్థబోధనుండే తాత్పర్య మనఁగా షష్ఠ్యర్థరూపసంబంధమే యర్థమని యొఱుంగునది. (చూ. ౨౭౧ విప. ౨౭౧ I విప.) ము. నరుఁడీమానము వాఁడనంగవళ్ళమే (ఉద్యో. ౪ ఆ. ౨౫౮) హర్ష నిమానసంహతులదాని (ఆర. ౧ ఆ. 3౪౮). "త్రినేత్రః - పీతాంబర ఇత్యాద్యన్వర్థసంజ్ఞాః - మూఁడుకన్నులవాఁడు - పీతాంబరమువాఁడు - పట్టుపుట్టముదోర-ఇత్యాద్యాశ్చ ఆభాసబహుప్రీహయః పుంసి. స్త్రీత్వేతు మూఁడుకన్నులయది - పట్టుపుట్టమునది - ఇత్యాద్యాః - స్యా దాభాస బహుప్రీహిః। ప్రథమాది ప్రయోగత ఇత్యన్వర్థకణాః - ప్రథమాన్త శ్చాత్ర తచ్ఛబ్ద శ్చాన్యశబ్దశ్చ. వేఁడివెలుఁగు ఇత్యాదావపి షష్ఠ్యర్థవివక్షాయాం ప్రథమాంత ప్రయోగ ఇష్టమేవ వేఁడివెలుఁగువాఁడు ఇత్యాది" (అహో. ౪౩౬). ఇంకలి 'ప్రథమాన్త శ్చాత్రేత్యాద్యహోబలవాక్యములు స్వామాదికములు. 'వాఁడు - అది' మున్నగు తచ్ఛబ్దార్థకములుగాని యట్టివానివలె నిల్చిన యన్యశబ్దములుగాని ప్రథమాంతములై యుండు ననుట సరికాదు. "పీతాంబరమువానిన్—పీతాంబరము దానిచేతన్ - పట్టుపుట్టము దోరకొఱకున్" మున్నగుచోటులందు మాత్రము బహుప్రీహ్యర్థ సిద్ధి లేకపోదుగదా - మఱియు వాక్యాన్వయయోగ్యముగ నుత్తర పదము దేవిభక్తి నిల్చిన నేమిఁ దానిమూలమున బహుప్రీహ్యర్థ మచట లభించు చున్నదనుట కేవలము నసంగతముకాదాఁ అచటి శేషషష్ఠీ సమాసాను గ్రహమునఁ గదా బహుప్రీహ్యర్థసిద్ధి గలుగుచున్నది!

కార్యాఇత్యాదిః—ఔపవిభక్తికవత్ - టి - ంటి - తి-ఇ-మున్నగు వానివంటి కార్యాఃకార్యములు, అన్తవిధయశ్చ = సమాసాంత ప్రత్యయములును నగు చున్నవి - టి ంట్యాదులు విభక్తులు పరమగునపుడు వచ్చుట - సమాసపూర్వపదము లందు నిల్చుట మాత్రమె కాక సమాసాంత ప్రత్యయములును నగుచున్న వనికాత్ప ర్యము. ఉదా:—మూఁడు+కన్నులుగలవాఁడు = ముక్కంటి. (అ౩ 3 విషయము చొప్పున నిచట సైతము మూఁడుశబ్ద డుఙ్వర్ణలోపాది కార్యములు గల్గును). మూఁడు+కన్ను = ముక్కన్ను + ంటి = ముక్కంటి మొ.

'ఔపవిభక్తికసంజ్ఞాఃతేహి విభక్తౌ సమాసేచ' (అ౭౭ మొ. ౨33 వ. విషయ.) అను చింతామణిచొప్పున - "కంటిచేతన్"మున్నగుచోట్ల విభక్తిపరకత్వ ముందును - 'కంటిపొర - వేఁపచెట్టు' మున్నగుచోట్ల సమాసపూర్వపదముందును నౌపవిభక్తికస్థితి యుపదేశింపఁబడెనుగానఁ బ్రకృతసూత్రముచే సమాసోత్తరపదము

తుదిని నిల్చు నౌపవిభక్తికవర్ణముంబంటి సమాసాన్తప్రత్యయము ముద్దేశింపబడెనని తలంపనగును. 'ఔపవిభక్తికవత్'అని ప్రాయికాభిప్రాయముతఁ జెప్పఁబడినను నౌపవిభక్తికముల నంటిని కానట్టి సమాసాన్తవిధులును గలవని యెఱుంగునది. "నాలుగు+వాయి = నలువా+అ = నలువ." అనుచో 'యి' వర్ణముఁలోపించినది. పిదప మత్వర్థీయము 'అ'త్వమును బ్బినది. 'వేవేలుఁగు చలివేలుఁగు' మున్నగు వానిలో సమాసాంత ప్రత్యయము నిల్వలేదు.

ఉత్వ మిత్వ మిత్యాది:—ఉత్వమ్ = 'ఉ' అనునదియు, ఇత్వమ్ = 'ఇ' అను నదియు, అత్వమ్ = 'అ' అనునదియు సమాసమునందు, మతుబర్థకమ్ = అస్త్యర్థక ములుగాఁ దుదిని నిల్చును. అనఁగా 'అ - ఇ - ఉ' అనునవి మతుబర్థకములయి సమా సాన్తమున నిల్చు ననియర్థము. ఉదా:—అలరు+నిల్లుగాఁగలవాఁడు—అలరు+ విల్లు = అలరునిల్లు+తి+ఉ = అలరువిల్తుఁడు. కమ్మనిల్తుఁడు - పచ్చనిల్తుఁడు మొ. అలరువిలుకాఁడు మున్నగుచోటులు నిష్టివిశేషమున్నను ననవచ్చును. సర్వధని మున్నగు సంస్కృతసమాసములందును నిట్లు మత్వర్థీయములు నిల్పుట గలదు. "చౌదంతీతి (చతుర్దన్తీ) సిద్ధావస్థయా నిష్పన్నం రూపమ్. సుకేశీ - హిరణ్మకేశీ త్యాది భాష్య వచనాత్—నకర్మధారయాన్తత్వర్థీయో బహువ్రీహిరితి నిషేధో ననిత్యఇతి చతుర్దన్తీతి రూపమపి సాధ్వితి వ్యాకరణపారీణాః. అతఏవ కోకప్రీతిచకోర పారణపటుర్ జ్యోతిష్మతీ లోచనే ఇత్యాదీని మహాకవి (ముకారి) వచనాని సామం జస్యంలభన్తే" (అహో. ౪౩౭) పయిరీతిని 'అలరువిల్తుఁడు' మున్నగుచోటులందు సమానాధికరణ బహువ్రీహియందు 'తి' అనుసమాసాంత ప్రత్యయముమీఁద మతుబర్థకముగు 'ఉ' ప్రత్యయము నిల్చినది - తమ్మి+చూలు = (పద్మము జననమూలగర్భముగాఁ గల వాఁడు) 'తమ్మిచూలు' దీనిపై మత్వర్థీయముగు 'ఇత్వము' నిల్వఁగా 'తమ్మిచూలి' యని యేర్పడును - నాలుగు+వాయి = (నాలుగుముఖములు గలవాఁడు) నలువా+ అ = నలువ. దీనిపై మత్వర్థీయముగు 'అత్వము' నిల్చినది. (నాలుగు = నలు - తురా విష.)

క్వచిదిత్యాది - క్వచిత్ = ఒకానొకప్పుడు, అన్తిమవర్ణస్య = శబ్దముతుది వర్ణమునకే, సమాసాన్తత్వమ్ = సమాసాన్తముండునిల్చు మత్వర్థీయ ప్రత్యయ త్వము, ఇష్యతే = అంగీకృతముగుచున్నది. ఉదా:—'చౌదంతి' అనుశబ్దముతుది 'ఇకారము' సమాసాన్తప్రత్యయమని కాత్యర్థము. "చౌదంతీత్యత్ర..... దన్తీతి సిద్ధావస్థయా నిష్పన్నం రూపమ్" (అహో. ౪౩౭ పుట.) 'ఇట్లె—'రాజ భారి' శబ్దభవముగు రాయభారి మున్నగునని దీనికి లక్ష్యములనఁదగును.

అహో బలపతి యీసందర్భమున భిన్నరీతిని వ్యాఖ్యచేసెను. "ఆదిశబ్దేన తావి మొల్ల (తావి+ఇ = తావిగల మొల్ల) పువ్వునీళ్ళు (పువ్వు+ఉ = పువ్వుగలనీళ్ళు)ఇత్యాద్యా మతుప్ సమాసా గ్రాహ్యా ఇతి సరస్వత్యోక్తమ్. "ఉత్వ మిత్వం తథ్థ వాత్వం। సమాసే మతుబర్థక మితి ఉకారాదే ర్మతు బర్థకతా సమాసేఽస్తీతి ద్వితీయాచార్య సిద్ధాన్తాత్. తత్ర మతుబన్తేన సహ కర్మధారయోబోధ్యః, రవ్వమానిసి ఇత్యాదిక మకారోదాహరణమ్ (రవ్వ+అ+మానిసి = రవ్వమానిసి=రవ్వగలమానిసి)"(అహో. ౪౪౪ పు.) "నడగుఱ్ఱము ఇత్యాదౌ అకారాదేః మతుబన్తస్యేనవా నిర్వాహః (నడ+అ = నడకగల)" (అహో. ౪౪౭ పుట.)సమాసమధ్యమునఁ బూర్వపదాంతిమ వర్ణమునె ప్రత్యయముగాఁ గల్పించి యున్నరూపునే సాధించి దానికిమతుబర్థమును గల్పించుట యనావశ్యకము. అచట షష్ఠీ సమాసముతోనే యట్టియర్థమును సంపాదింపవచ్చును. (అహో వి.) (అ౭౦ పిప.) (అ౫౧ విప.). రవ్వయొక్క మానిసి = రవ్వగలమానిసి = రవ్వమానిసి. "కుసుమరసపఙ్కే పువ్వునీరు ఇత్యత్ర షష్ఠీసమాసో బోధ్యః" అని యహోబలపతియే వచించెను. (అహో. ౪౪౪ పు.) సమాస పూర్వ పదాంతము సహజవర్ణమును సమాసాశ్రయవిధిసిద్ధప్రత్యయముగ బయిరీతిని వచించి నట్లె సమాసో త్తరపదాంతిమసహజవర్ణమునుసమాసాంత ప్రత్యయముగ, నీక్రిందిరీతి నసంగతముగ నుదాహరించి "క్వ చిదంతిమవర్ణస్యే"త్యాది కారికకు లక్ష్యములను గల్పించికొనెను. "వేడివెలుఁగు - ఉకార స్సమాసాంతః - క్వచి దన్తిమవర్ణస్య। సమాసా న్తత్వ మిష్యత ఇత్యధిర్వణ్ణః" (అహో. ౪౪౬ పు.)

"ముద్దగంబుల చూలిబొడ్డువాఁడు ఇత్యాదయః కవీనాంవాచ్యాః - ఉకారాంతపారే త్యధర్వణ్ణవచనానురోధేన ఉకారమేవ (చూలుశబ్దముతుది 'ఉకారమే') సమాసా న్త ఇతి ధ్యేయమ్" (అహో. ౪౪౬ పు.) "రాయబారులు ఇత్యత్ర త్రాధర్వణోక్త మిత్వమ్"(అహో. ౪౩౬) అని వేఱొకచోఁ బహోబలపతి వ్రాసెను. (రాయబారము+ ఇ = రాయబారి). ఔపవిభక్తిక 'వదన్త విధయశ్చ' అను చింతామణి సూత్రమున కుదాహరించుటలో బహోబలపతి "అఱవిల్లుఁడు ఇత్యత్ర తకారః, ముక్కంటి త్యత్ర బిన్దుపూర్వక షికారః.....నెత్తమ్మి చూలీత్యాదౌ ఇకారః....." (అహో. ౪౪౬ పు.) అనురీతి నుదాహరించెను - ఇందలి తకారమౌపవిభక్తికము కాదు, 'త' అనునది యౌపవిభక్తికము. ఇట్లు మఱికొన్ని విధములను నుదాహరణములు నసంగతముగాఁ జూపఁబడెను.

బాలవ్యాకరణ ప్రసిద్ధిపొందిన చూపట్టుడు. ఓ.

౭౫ ముక్కంటి - వేగంటి - చలివెలుఁగు - వెచ్చలుఁగు -

మోటబరి. ఇత్యాదులు వ్యవహారసిద్ధంబులు గ్రాహ్యంబులు.

సంజీవని. అరణ్య I విష:— ముక్కంటి = మూఁడుకన్నులు గలవాఁడు = శివుఁడు, వేగంటి = వేయికన్నులు గలవాఁడు = ఇంద్రుఁడు. (బా. సమా. ౩౦ సూత్రముఁచొప్పున 'ఱ'వర్ణలోపము) చలివెలుఁగు=చల్లని కిరణములు గలవాఁడు = చంద్రుఁడు. వేవెలుఁగు = వేయి కిరణములు గలవాఁడు = సూర్యుఁడు. "మోట బరి. ద్వ - వి. బరువుమోసెడియెద్దు". (శ - ర) ఇది ద్వయమునటచే బరిశబ్దము భారి శబ్దభవమె యని శబ్దరత్నాకరాశయము నెన్ననగును-కావున, "మోటయొక్క (ఎడ్లను గట్టి త్రోలుచు నీరెత్తెడి యంత్రవిశేషము) భారముగలది" యని వ్యధికరణ బహుప్రీహి విగ్రహము సూరి కభిప్రేతమా యని యాలోచింపవలసియున్నది. (వి సర.) మోటబరిశబ్దమునకు మహాకవిప్రయోగము కన్పట్టలేదు. పూర్వోత్తర పదంబులు రెండును నాచ్చికములె స్త్రీసమములె యైనను నెల్లయెడల బహుప్రీహి కానేరదు - ప్రయోగానుసారమగనే గ్రహింపవలయును. 'తెల్లకంటి' మున్నగు రీతిని యథేచ్ఛముగాఁ బ్రయోగింపరాదు. పూర్వపదము స్త్రీసమము కాకున్నను 'మచ్చికంటి' మున్నగునవి ప్రయుక్తములగుచున్నవి. "మచ్చికంటి - ద్వ - వి- (మచ్చెము+కన్ను) ౧ చేపలవంటి కన్నులుగల యాఁడుది. ౨ ఆఁడుది - మత్త - మచ్చికంటి మముందలంతువె మానసంబున (కళా. 3 ఆ.)" (శ - ర). క..... ఆనం। దపురూపుని విష్ణుఁ దలఁచెదను మోక్షార్థిన్ (శాంతి. ౨ ఆ. 30.) 'ఆనందపు రూపుని' అనునది (బహుప్రీహి) ముద్రణ స్ఖలిత్యము. 'ఆనం। దపురూపము విష్ణుఁ దలఁచెదను' అనుపాఠము కవిప్రయుక్తమునఁదగును. ప్రయోగములు:—

వి సర. అరణ్య I విష:—"మోటగు బరువు గలది యనుట. 'మోటు=బరువు' బరువుశబ్దమునందలి వుపర్ణకము లుప్తమై స్త్రీసమంబై బహుప్రీహిని బ్రవేశము నందె. కాన సీరెఁడును స్త్రీసమమ్మలె, సమాసాంతకార్య మివర్ణము తుదినిగల్గి మోటబరి యయ్యె, మోటుశబ్దమునందలి టువర్ణము సమాసమున టవర్ణమయ్యెను. లేదా 'మోట'యను వ్యవహారసిద్ధశబ్దమనియేని యనఁదగును" (బా. సా. వే. 3౨౭-3౭౮ పు.) (ఈ కల్పనమునకు బా. గు. ప్ర. ౨౬౮ పుటలోని గ్రంథము మూలము.) బరువుశబ్దములోనిది వుపర్ణకముకాదు. 'బరువు' అనుగది యే స్త్రీసమము. శబ్దరత్నాకరమున మోటశబ్దముసైతము కలదు. 'మోట - మోటు'అను రెండిటికిని 'దుర్భరమయిన' యనుఅర్థము కానరాదు.ఇవర్ణలోపాదికమునకు యుక్తి కన్పట్టదు.

క. మంటి హారుదేహా మంటంగంటి నుమాధీశు నసురకంటకు హారు ము । క్కంటిం గఱకంటుఁ జూడం । గంటిం గృతార్థుండ నైతిఁ గడుఁ బుణ్యమునన్ (ఆర. ౧ ఆ. 33ర.) క. ఎఱు కని యెఱుఁగక । ..... । కఱకంటా తిమియింపుము..... (ఆర. ౧ ఆ. 3౨క.) తరల..... । విడిచి పుచ్చుము యేను గృష్ణుండ వీఁడు భీముఁడు వాఁడు గ । వ్వడి.....(సభా. ౧ ఆ. ౯౯౨.)

ఒహుప్రీహిని సమాసాంత కార్యంబులు చూ

బాలవ్యా పట్టెడి ౨౨.

ఆంధ్ర II వి. ముక్కంటి - కడలిరాచూలి. నలువ - గట్టువిలు తుఁడు.

సంజీవని ఆంధ్ర II విషయము—ముక్కంటి = శివుఁడు, కడలిరాచూలి = కడలిరా = సముద్రము, చూలు = జననస్థానముగు గర్భముగాఁగలది = లక్ష్మి. నలువ = నాలుగు వాతులు (నోరులు) గలవాఁడు = బ్రహ్మ. గట్టువిలుతుఁడు = గట్టు = మేరు పర్వతము, విల్లుగాఁ గలవాఁడు = ఈశ్వరుఁడు.

చింతామణిసూత్రములోని 'బౌపవిభక్తికవత్' అనుదళముపేక్షితమయ్యెను- కాని తెలుఁగున వచ్చు సమాసాంత ప్రత్యయములు ప్రాయికముగా నౌపవిభక్తిక వర్ణములవంటివే కాన నట్లుపేక్షించుట సరికాదు - సూరి యట్లుగ నౌపవిభక్తికముల వంటినను దళము నుపేక్షించుటచేత 'ముక్కంట'అనుచో "ఆచ్చికము 33 చేసా 'టి' వర్ణముసకుముందు నిత్యముగ నిండుసున్నయగును" (బా. సా. పే. 3౮౨ పు. బా. గు. ప్ర. ౨౮౨ పు. ద్వి. ము.) అని వ్యాఖ్యాత లిద్దఱును వ్రాసిన నిండుసున్న లభింపనేరదు. బా. ఆచ్చి. 33 సూత్ర మౌపవిభక్తిక టివర్ణ మూత్ర విషయకము- అట్లైకానిచో 'అచటివారు' మున్నగుచోటులందును నిండుసున్న వచ్చి 'అచంటి వారు' మున్నగు నసిష్టరూపములు గల్గును. కావున బాలవ్యాకరణ పద్ధతిమున 'మాఁడు+కన్ను' అనుసమాసములో బిందుపూర్వక టివర్ణకమె సమాసాన్త మనవల యును. ఇట్లై - కడలిరాచూలి మున్నగుచోట్లను సమాసాన్తకార్యముల ప్రక్రియ నెన్నునది - "కడలిరాజో" అనుచోటి'జు'వర్ణలోపమును, 'నాలుగు' అనుదానిచో 'నలు' అను వికృతియు మున్నగునవి (బా. సమా. ౨౦ సూ) 'నిక్కలాదులు..... ...' అనుదానిచే సాధింపనగును.

బహుప్రీహిని స్త్రీవాచ్యంబగుచో నుపమానంబు

బాలవ్యా. వి. మీఁదిమేనునకు బోడి యగు. ౨3.

ఆంధ్ర III వి. అలరుబోడి - ననబోడి - పూబోడి - విరిబోడి.

సంజీవని అధ్యా III విషఁ:—ఈవిషయమునకు నన్నయాధర్వణీయమున మూలములేదు. "మెఱుఁగుఁబోఁడి లెమ్మికంటి ఇత్యాద్యా ఉపమాన గర్భ బహు వ్రీహయఃు" (ఆహో రశిక పుట.) అను కవివిరోధభూషణవాక్యమును "అలరు విలుతుఁడు కఱుఁరుఁడు మొదలైనవి బహువ్రీహులు - మెఱుఁగుఁబోఁడి మచ్చెకంటి మొదలయినవి యుపమానములు" (బాలసర. రఁగ పుట. ద్విగుకర్మధారయ వితీయాదిసూత్ర వ్యాఖ్య - వావిళ్ళవారి ముద్రణము) అనుబాలసరస్వతీయ వాక్యమును సీసూరికల్పనమునకు మూలములు కానోపును. 'మచ్చెకంటి' అనుదాని సాహచర్యమున "మెఱుఁగుఁబోఁడి" అనునదియు నుపమానగర్భ బహువ్రీహియనియె బాలసరస్వతులుసైతము బహువ్రీహి ప్రస్తావమున వ్రాసినట్లు విశదమగుచున్నది. అహోబలపతి దానినె విశదీకరించెను. సార్ధబిందుకమగు 'బోఁడి' శబ్ద మప్రసిద్ధమగుటంజేసి బాలసరస్వతీయ నహోబలపండితుఁడును "పోఁడి" శబ్దమునె యుచట నుద్దేశించిరనివిశ్వసింపనగును. మెఱుఁగువంటి పోఁడి = (ఒప్పు)గలది యనఁగా మనోజ్ఞ రూపము స్త్రీయనియర్థము. "పోఁడి - దే - వి - ఒప్పు. ఉత్సాహ.....చచ్చియుం బోఁడి దొఱఁగకున్నయట్టి పొల్పునన్.....(స్త్రీ. 3 ఆ. ఴ3) (ప్రాసస్థలము). విణ ఒప్పిదము. ఉ.....నిష్టమెయిన్ భవదగ్నిహోత్రములో । పోఁడిగవేల్వఁ గాఁబడియె (ఆది. 3 ఆ. ౧౧౩)" (శ-ర) అనుశబ్దరత్నాకరము చూపున "పోఁడి" శబ్దమునకు విశేష్యత్వమున "ఒప్పు" అనియు విశేషణత్వమున "ఒప్పిదమైనది" అనియు నర్థములు ప్రయోగదృష్టములయి యున్నవి. ఇందు విశేష్యత్వమున "మెఱుఁగుఁబోఁడి - నసఁబోఁడి - తీయఁబోఁడి - విరిఁబోఁడి" మున్నగు చోటులందు బహువ్రీహియు విశేషణత్వమున నుపమానపూర్వపద కర్మధారయమును (మెఱుఁగువలె నొప్పిదమైనది = స్త్రీ) పోఁడిశబ్దమునకు సందర్భపడుచున్నవి. ఇట్లు ప్రసిద్ధమగు 'పోఁడి'శబ్దముతోడి సమాసము మూలమునసే మెఱుఁగుఁబోఁడిత్యాదులు సిద్ధించుచుండఁజేసియే నన్నయాధర్వణులట్టివాని సిద్ధికై ప్రత్యేకముగ సూత్రింపరైరని యూహింపనగును. అలరుంబోఁడి - నసఁబోఁడి - తీయంబోఁడి - విరింబోఁడీత్యాది పూర్ణబిందుఘటితరూపములు భారతాదిప్రాచీనకవి ప్రయోగదృష్టములు కామించేసి కావలయు నట్టి సమాసములలోని యుత్తరశబ్దము 'బోఁడి'యని సూత్రీకరించెనని తోఁచుచున్నది. మఱియు 'బోఁడి'శబ్దమె యిట్లు సిద్ధిగఁజేసి యచట సంకర్షించుకొన్న 'పేను శబ్దమున కది యె దేశమసియు నుపదేశించియుండును. సూత్రనిర్మాణక్రమంలో ముఖ్యమైన [illegible]

కొన్ని ముద్రణములందును "మేనుసకు బోడియను, అనుబోడి, ననబోడి - పూబోడి - విరిబోడి" అనియు నున్నది. 'అలసుబోడి' శబ్దమునందున్నది. 'అలసు' అనుదానితరువాత ఖండబిందువు లేకుండుట సరయుగా "పూఁబోడి" శబ్దములో "పూ" అనుదానితరువాత ఖండబిందువు ముద్రణపాలిత్వకునియు నెల్లయెడలను 'బోడి'శబ్దమునకుఁ బూర్వమున ఖండబిందువు లేకుండుటయే సూచికగానికి సస్తుతమనియు నిశ్చయింపవచ్చును కావున "ఒకకాలపు బాలవ్యాకరణముద్రణము నను సరించి మేనుశబ్దమున కాదేశమగునది 'బోడి' అనునదిగాని 'పోడి' అనునది కాదను నొకవివాదమును వెడలియున్నది.....ఏలో యనలేల.....ముద్రణాలయములందలి సంస్కర్తలే 'మేనునకుఁబోడి' అనుపుడు 'ను'వర్ణమునకుఁ దరువాతి యర్ధబిందువును దొలఁగించియుందురు....." (బా. సా. పే. 3శి-3శిఐ పు) అనుపేటికావ్యాఖ్యాత వాక్యము కేవలము సత్యవిపరీతము. బాలవ్యాకరణ ప్రాచీనముద్రణములం దెందును 'పోడి'శబ్దమునకుఁ బూర్వమున (ముద్రణపాలిత్వముగఁబడిన పూఁబోడిశబ్దమునందక్క) ఖండబిందువు లేదు. అన్నియెడలను బోడిశబ్దమునకుఁ బూర్వమున ఖండబిందు వవర్ణాచీపులు ప్రక్షిప్తముచేసినదేకాని వేఱుకాదు. పరమసరళ పరకత్వమున వచ్చు నుకూ (గా) గమము సంభవించుట 'పోడి' 'బోడి' అను రెండిటికిని దుల్యమె. రెండిటిలో నేది పరమైనను నుదంతములకు ద్రుతాగమము (రూ విప. ఎరూ II విప.) "సరళే పరమే చైవే"త్యాద్యర్ధ ర్ణసూత్రముచేతను "సరూసంబుల నుదంతంబులకు..... ..(బా. సంధి. ఎశి సూ.)" అను బాలవ్యాకరణసూత్రముచేతను సిద్ధించును. ఉదంతేతరములకు రెండిటిచేతను లభింపదు. అచట బిందువు వలయునేని యుదంతేతరములకు రెండిటి యందును ద్రుతాగము ముపలక్షితమగుచున్నదని వ్యాఖ్య చేసికొనకతీరదు. నిర్బీదుక 'బోడి'శబ్దమశ్లీలతాసోపకమగు ముండితత్వాద్బోధకమగుటంజేసిసూరి(చక్కని స్త్రీని బోధించు సందర్భమున) యద్దాని నుజ్జగించి సబిందు 'పోడి'శబ్దము నాదేశించెనని విశ్వసింపనగును. 'పోడి'శబ్దము నాదేశముగా నంగీకరించుపక్షమునకు సాధకములుగాఁ బేటికావ్యాఖ్యాత చూపిన "వాజ్మయమున నెల్లయెడల నిట్టిసమాసముల బకారమున కికువంకల నర్ధబిందువు తోఁచుచుండుటయు....." మున్నగు యుక్తులెల్ల నకించిత్కరము లగుటచే విచారసహములుకావు. "చిగురుఁ బోడి మితోదరాత్త" అను ద్వ్యర్థివాక్యము పేటికావ్యాఖ్యాతృ కల్పితమే కాని కవి ప్రయుక్తముకాదు. "పోణి - దే - వి - వీణ - పోఁడియొక్క రూపాంతరము. ఎ. గీ. మేటి రతులకు సురతాణి మించుఁబోడి" (శశా. ర ఆ.)" (శ-ర) అను రీతిగల

'మించుఁబోణి' మున్నగు రూపముల సాధనమునకు "పోడి"శబ్దము నాదేశించు నపుడే — ని రూపాంతరమగు 'పోణి'శబ్దము విషయముననఁ బ్రకృతసూత్రకార్య ములు సంభవించుననెడి యుక్తియు సరికాదు. 'పోడి'యను ప్రత్యేకప్రయోగ సిద్ధమగు పదమునకే పోణి యనుపదము రూపాంతరమగునుగాని "పోడి"యను నాదేశమునకది రూపాంతరము కానేరదు. బాల ప్రకీర్ణ. ౧౩ సూత్రమునందలి యడంగ్వాదులలోనిది ప్రత్యేకప్రయోగార్హ ప్రసిద్ధ'పోడి' శబ్దమేకాని యాదేశ రూప'పోడి' శబ్దముకాదు. కాన నాదేశరూప 'పోడి' శబ్ద డకారము ణకారము కానేరదు. మఱియుఁ బ్రసిద్ధ'పోడి' శబ్దము వెలయుచుండఁగా నట్టిదానితో సమాస మును ఘటించుట యుక్తముగాని యట్టిరూపము నాదేశముగ విధించుట కేవలము నసంగతముగదా — 'రామలక్ష్మణులు' అనుదానిని సాధించుటకయి రామ సౌమిత్రులని నిల్పి యందలి మిత్రశబ్దస్థానమున లక్ష్మణశబ్దము నాదేశించుట కేవలము నసంగతము గదా. కావున సూరిగారు తలంచినట్లు 'బోడి'శబ్దము నాదేశముగా విధించుటే కొంతమేలు లేదా - బాలసరస్వత్యాహోబలపకాశాదులు వ్రాసినట్లు "అలరువంటి పోడియనఁగా నొప్పిదముగలది యనుచొప్పున నుపమానగర్భ బహువ్రీహి సంగీకరింపవచ్చును - లేదా 'అలరువలె నొప్పిద మైనది = యనఁగా మనోజ్ఞురాలగు స్త్రీ' అనురీతి నర్థము చేసికొని యీక్రింది త్రిలింగలక్షణశేషమార్గము నవలంబించుటయేని యుక్తము. "అలరుఁబోడీత్యాదు లుపమానపూర్వపద కర్మధారయంబులు. ఇటఁ బోడి పరంబగుచో నెల్లెడల నుమ్మగు. ఆకిపదంబుచే తియ్యఁబోడి - ననఁబోడి - విరిఁబోడి - ఇగురుఁబోడి - చిగురుఁ బోడి - తలిరు బోడి - పువ్వుఁబోడి - పూవ్వుఁబోడి - పూఁబోడి యిత్యాదులు గ్రామ్యంబులు - (అలరు+పోడి) దీనికిఁబువ్వువలె మనోజ్ఞురాలైనదని యర్థము. ఇట్లంతట నెఱుంగవలయు. ఉదా:—రు - చిగురుంబోడి యెఱుంగుదే యదుపతి స్త్రీ లెవ్వరే నిందు లే। రుగదా (కళా. 3 ఆ) ళా.....ద్రోవదన్। తీయంబోడి వరింపఁగా వసుధకేతేఁజూచు నాదిత్యులో। (పాంచా. 3 ఆ.) వేల్పుం బువ్వుంబోండ్లు (య. ౧ ఆ.) క. యౌవనము కలిగినప్పుడ। పూవుంబోఁడులకుఁ బతుల భోగంబు లుగా। క.....(కళా. ౪ ఆ. మొ.)" (ప్రౌఢ. సమా. ౧౯ సూ.) ఇట్టిప్రయో గములందు 'బోడి' శబ్దము పరమైనను ద్రుతాగమము రాఁగా - బా - సంధి - ౧౯ సూత్రము చొప్పునఁ బూర్ణబిందుస్థితి సుఘటమె కాఁగలదు. ఖండబిందుస్థితిని నిర్వ హించు నాధారము లెవ్వియు లేవు. పూర్ణబిందు స్థితికైతము భారతాది ప్రాచీన ప్రయోగములు లభింపలేదు. నైషధ వసుచరిత్రాది కావ్యముల ప్రయోగములు

మతికొన్ని యుదాహరింపఁబడుచున్నవి. ము. అలకుంబోఁడి.....నీకాంతాస్య ముంబోలఁగా। వలదా యాశశికిన్ (నైష. ౮ ఆ. ౧౯౫. సూ. రా. ని.) ము..... ...ఆచిరుతాకుంబోఁడి నీకే తగున్ (వసు. ౩. ఆ. ౫౨) కా. పూవుంబోఁడిసుధాంశు బింబసుషమా పూర్ణాభిషేక.....(వసు. 3 ఆ.)

ద్వంద్వసమాసము

ద్వన్ద్వ్యః కేషాంచి దిష్టః స్యాత్। తాస్థశబ్దేన కుత్రచిత్।
(విక్ర. హాలం.- ౧౮ కారి. అహో. ౪3౫ పు.)
పరుషాణాంగసడదవాః స్యుః పదాద్ ద్వన్ద్వే (ఆం. చిం. సంధి. ౧౦ కారి. ఆహో. ౨౨౨ పుట)
ఉర్ ద్వన్ద్వేరః (ఆం. చిం. అజం. ౧౬ కారి. అహో. 3౨౪ పుట.)

నన్నయ — 2౦౬ విషయము. ఆనఙ్ సాస్థ దృతో ద్వన్ద్వే। రేఫ శ్చాకారవే ర్గతే
(విక్ర. అజం. ౪౭ కారి. అహో. 3౨౪ పు.)
ద్వన్ద్వేతు స్త్రీవ దిష్టం స్యాత్। భవే ద్రూపం మునా పిచ (విక్ర. అజం. ౮౫ కారి. అహో. 3౬౫ పు)
అన్యత్రాఽపి క్వచి ద్భవేత్ (విక్ర. హాలం. ౧౭ కారి. అహో. ౪3౧ పు.)

కల్పతరువు. ౨౦౬ విష:—సుస్కృతమందువలెనె (౨౬౮ I విష. ౨౬౮ VII విష.) యచ్చతెల్లునందును 'చా'ర్థమున నితరేతరయోగ ద్వంద్వమును-సమూహారద్వంద్వమును నగును. తెల్లు విగ్రహమున చశబ్దార్థకము 'ను' శబ్దము నిలిచి సమాసమున లోపించును - సాధారణముగా ద్వంద్వమునఁ బూర్వపద మాచ్చిక స్త్రీసమపదము నుత్తరపద మాచ్చిక మాత్రమును నై యుండును. సాధ్యపాంస్కృతిక ద్వంద్వమును మిశ్రద్వంద్వము నుండనేరవు. ఇతరేతర యోగద్వంద్వమున సమాసఘటిత పదార్థముల సంఖ్యనుబట్టి వచనము నిల్చు ననఁగా బహువచనాంతమె యగును - సమూహారద్వంద్వ మేకవచనాంతమే యగును - ఉదా:—తల్లియుఁ దండ్రియును (వచ్చిరి)=తల్లిదండ్రులు (వచ్చిరి), కూడును జీరలు ననువాని సమూహారము = కూడుసీర. "తన కూడు సీరకై కాంచన మడిగి ఇత్యాదయ స్తిక్క-యజ్యాది కవిప్రయోగా స్సాధవః" (అహో. ౪3౨ పు.) సమూహార మనఁగా సమూహము లింవున సమూహారద్వంద్వ మేకవచనాంతమె యగును, ద్వంద్వఘటితపదములు భిన్నగాగకములెయైనను నుత్తరపదలింగమె సమాసమున కగును - ద్వంద్వఘటితపదముల

పొ గాపరత్వము సంస్కృతమందువలె నవ్యతెల్గులందును గ్రహింపఁబడును. (ఆఁఱ VII విభ.) ఏకశేషత్వ త్తియు సంస్కృతమందువలెనె తెల్గున నూహింపఁబడును (ఆఁఱ IX విభ.). ఉదా:—తల్లియు+తల్లి=లును=తల్లులు-ఇట "తల్లిదల్లు" అనరాదు. సమాహారద్వంద్వమును సయితము సాధారణముగ సంస్కృతమార్గమువనె యొప్పు నది (ఆఁఱ VIII విభ.)

ద్వన్ద్వ: కేషాంచిదిత్యాది:—త్యాద్యర్థశబ్దేన=భావార్థక కృదంత శబ్దములతో (ఏకవచన మవివక్షితము - లేదా "త్యాద్యర్థశబ్దైశ్చ" అనుపాఠ మంగీకరింపఁబడును.) ఘటితమగు ద్వంద్వసమాసము, కేషాంచిదిష్టః స్యాత్ = కొందఱకు సమ్మతమై యుండును. త్వప్రత్యయము భావార్థకతద్ధితముగాన నిట "త్యాద్యర్థశబ్దము" భావార్థ మాత్రపరము. లేదా కవిశిరోభూషణములోని "క్త్వార్థశబ్దేన" అనుపాఠమునె యంగీకరించినను నవ్యయములకు క్వాన్తులు భావార్థకములె కాన "క్త్వార్థశబ్దేన" అనుదానికి భావార్థకశబ్దముతో నని యర్థము నెన్ననగును. (సూ. 30ఎ విభ.) "టవర్ణకః క్రియాన్తే స్యాద్ । భావార్థే సాసమాపయోగే" అని ముందువచింపఁ బడును. ఉదా:—ఆటపాటలు - వ్రాతకోతలు - రాకపోకలు - వచ్చురాములు- (ఇట్టిచోటులందుఁ బూర్వపదాంత్యవర్ణలోపము గల్గునని వ్యాఖ్యానించునది) వచ్చుటయు రామియు). పొ గాములు (పొటయు+కామియు) విని వినములు (విని కియు+వినమియు) మొ. ఈ తుది యుదాహృతులందువలెనె యుత్తరపదము వ్యతి రేకభావార్థకముగనె యుండెడి భావార్థక ద్వంద్వసమాస మిక్రిందిరీతిని ద్రిలింగ లక్షణశేషమున సూత్రింపఁబడెను - "భావద్వంద్వంబునం దొలిపదంబు టవర్ణకంబు నకు లోపంబగు. టవర్ణకం బిటఁ గృత్ప్రత్యయంబున కుపలక్షణంబు. ఉదా:— పొ గాములు (పొట+కామి) (పర. 3 ఆ.) చెల్లుచెల్లములు (చెల్లుట+చెల్లిమి) (వేం. పంచ. ౧ ఆ.) వచ్చురాములు - (వచ్చుట+రామి) (పాండు. ౪ ఆ) వినివినములు (వినికి+వినమి) (సా. ౩ ఆ.) (వినికి = వినుట) " (ప్రౌఢ. సమా. 3౧ సూ.) కవిశిరో భూషణమునఁ బ్రకృతాధర్వణకారిక యిక్రిందిరీతి నుదాహరింపఁబడి యున్నది. "వచ్చిరాములు - చేసిచేయములు - చొచ్చిచొరములు - ఇత్యాదావపి ద్వన్ద్వ సమాసః సాధురేవ. ద్వన్ద్వ: కేషాంచి దిష్టః స్యా త్త్వార్థశబ్దేన కుత్రచిత్. ఇత్యా ధర్వణవచనాత్. వచ్చిరాని కుచంబులు ఇత్యాదౌ క్త్వార్థపదస్య భిన్నత్వ మేవ. వచ్చీ రానికుచంబులు ఇతి దీక్షుప్ర యోగస్తు న ప్రామాణికః" (అహో. ౪౩౫ పుట.) పై యహోబలపండితోదాహృతులలో ద్వంద్వఘటితపదార్థముల కేక క్రియాన్వయముగాని పరస్పరసాపేక్షత్వరూపమగు నేకార్థీభావరూపసామర్థ్యముగాని లేకుండుటంజేసి యట్టి

యెడల ద్వంద్వసమాసము దుర్ఘటమై యున్నది. "హరిహరావిత్యాది ద్వన్ద్వైతు పరస్పరసాపేక్షత్వ మేవాన్వయః (అమర I విష.)" "పరస్పరాపేక్షీతానాం సముదితానా మేకస్మిన్ క్రియాపదేఽన్వయో యత్రతత్రేతరేతరయోగః-పరస్పరసాహచర్యం,చార్థః, ప్రత్యేతవ్య ఇత్యర్థః, యథా ధవశ్చ ఖదిరశ్చ ధవఖదిరావితి-అత్రపరస్పర సాపేక్షత్వ సూచనాయ చకారద్వయప్రయోగః" (అమర VII విష) అను నిట్టి ద్వంద్వ సమాసలక్షణములు పయి యహోబలపతి యిచ్చిన "వచ్చిరాములు-చేసిచేయములు చొచ్చిచొరములు" మున్నగువానియం దెంతమాత్రమును లేవు. వీనియందు సమాసమునకు విషయముకానట్టి వ్యపేక్షాలక్షణసామర్థ్య మే చూపట్టుచుండుటం జేసి "వచ్చిరాని కుచంబులు ఇత్యాదౌ క్త్వార్థపదస్య భిన్నత్వమేవ" (అహో. ర 3శి పు.) అనురీతి నవి వాక్యగతములగు భిన్నపదములుగ "వచ్చియు రామి" అనురీతిని ప్రయోగింపఁదగినవె యననగును, లేదా వానియెడల "వచ్చురాములు (వచ్చుటయు+రామియు) చేయుచేయములు (చేయుటయు+చేయమియు) చొచ్చుచొరములు" (చొచ్చుటయు+చొరమియు.)" అనురీతిని నిల్పనగును. ఆర్వాచీనులగు కవిజనమండనకారాదులెల్ల నీయహోబలపతిమార్గమునే యనుసరించిరి. "ఏకథాతుసిద్ధన్నములైన క్త్వార్థకవ్యతిరేక భావార్థకములు ద్వంద్వ మగును. ఉదా:—చేసిచేయములు - ఒకఁబోకునట భిన్నథాతునిష్పన్నములు ద్వంద్వము క్వాచిత్కమునటకు - ఇచ్చిపుచ్చుకొనుటలు - మొ." (ఆం. భా. అ. సమా. 2ర సూ.) ఇట్టిసమాసములు శాస్త్రవిరుద్ధములగుటచే నగ్రాహ్యములు - గాణపతవివరణకర్త క్త్వాంతేమునక్తేట్ప్రత్యయ ఇతార్థమును జెప్పుచు నీక్రిందిరీతిని వివరించెను. "శోభిల్లు నొక్కెడఁ గలిప । యాభీష్టంబగుచు ద్వంద్వ మాక్త్వార్థముతో." (నా రా. 3ఆర కారి. 30 పద్య-సమా.) "ఉదా:—వచ్చి రాములు(వచ్చుట రాకపోవుట) చేసి చేయములు - చొచ్చిచొరములు - ఇచ్చిపుచ్చుకొనుటలు - చెల్లి చెల్లములు - వినివినములు - మొ. ఈ యుదాహరణములందు వచ్చి ప్రభృతుల క్త్వార్థక ప్రత్యయము భావార్థకము." (గాణ.) అవ్యయములగు కృత్తులు భావార్థకములనుటలో విరోధము లేకున్నను 'ఇచ్చి' మున్నగువానికి 'ఇచ్చుట' అను 'ట' ప్రత్యయాంతార్థము కవిప్రయోగములం దెచ్చటను నప్రసిద్ధముగుటంజేసి యిట్లు క్త్వాంతమును నిల్పి సమన్వయించుమార్గము గ్రాహ్యము కానేరదు. (విస్తర I).

విస్తర. 1 ఆర్ష విష:—"ఒకెడ ననుటచే బిగాములని యుండఁదగదు. ఔగాము లనరూపముండును - వచ్చిరాని కుచంబులిత్యాదుల వచ్చి మొదలగునవి వ్యస్తములు - వచ్చీరాని కుచంబులను దీర్ఘరూపము ప్రామాణికముకాదని

గసడదవాఃస్యు రిత్యాదికారిక ౭౯ విషయమున వ్యాఖ్యాతమయ్యెను. ఉదా:—తల్లిదండ్రులు - ఔగామలు - "కొన్నియెడల ద్వంద్వంబునం బదంబు మీఁది చతపలకు సదవలుగానంబడవు" (ప్రౌఢ. సంధి. ౬ సూ) (౭౯ I విష.) రాకపోకలు - అందచందములు - మొ. ఇట్టియెడలనున్న పదుషములనుగాని, వాని చోట రాఁదగిన గసడదవలనుగాని నిర్వహించు ప్రాసాదిగత ప్రయోగములు లభింప లేదు. (౭౯ విష. ౭౯ I విష.)

ఉర్ ద్వన్ద్వైక ఇత్యాది:—ద్వన్ద్వైక = ద్వన్ద్వసమాసమునందు, ఉఃఁ = ఋకారమునకు, రఃఁ = రేఫాదేశము, వా = వికల్పముగా నగును. ఉ ఁ :—మాత్రపితలు (మాతృ+పితృ.) ఈసూత్రమునర్థము నథర్వణుఁడు స్పష్టపఱుచుచున్నాఁడు.

ఆనజుఃస్యా దిత్యాది - ద్వన్ద్వైక = ఋవంతసర్వానయవ ద్వంద్వమునందు, ఋతుఃఁ = పూర్వపవాంత్య ఋకారమున కాదేశముగా సంస్కృతవ్యాకరణములందు

యహోబలపతివ్రాసెను పూర్వకవుల ప్రయోగములుగలవు. చ నియమిత దుందుభి ధ్వని వినీవినమిన్ బురిలోని సైనికుల్ (జైమిని. ౪ ఆ. ౧౧౬ ప.) దుర్భాషణముల్ వినీ వినని భంగిన్ (శృం. నై. ౬ ఆ. 33.) నమ్మానమ్మక. (భారతాంతి. ౨ ఆ. 3౫౧ Edn. ౧౯౦౧.)" (గాణ. అ౫౫ పుట.) అని గాణపతవివరణమున నవిమర్శితముగ వ్రాయఁబడెను. చేసిచేయమలు సాధువనుటకును 'ఐగామలు' అసాధువనుటకును బ్రమాణమేమో తెలియకున్నది. 'వచ్చీరాని కుచంబులు' అనుచో 'వచ్చిన్ రాని కుచంబులు' (వచ్చిన్ = వచియుని) అనియు, 'వీనీవినమిన్' అనుచోఁ వినిన్ వినమిన్ (వినిన్ = వినియున్ ౮౪ విష. ౮౪ I ష. చూ.) అనియు, 'వినీవినని' అనుచో 'వినిన్ వినని' (వినిన్ = వినియున్) అనియు 'నమ్మానమ్మక' అనుచో 'నమ్మిన్ నమ్మక' (నమ్మిన్ = నమ్మియున్) అనియుఁ గవిప్రయుక్తిపాఠములనుటలోఁ బ్రతిబంధమేమో తెలియకున్నది. ఆఁడితలేఖకులయు ముద్రణసంస్కర్తలయు వ్యావహారికభాషా వాసనా ప్రతీపములను బ్రమాణీకరించుచుఁ బండితకవీంద్ర సమ్మత భాషాలక్షణముల నన్యథాకరించుట యుక్తమా? "౬. నమ్మమి మృత్యువు పెద్దయు। నమ్మట యపమృత్యు వగుట నరపతి నమ్మా। నమ్మక పనిగొనునది నిత్యమ్మును సూక్ష్మమతిఁ దాను నరయఁగవలయున్. (భాఁతి. ౨ ఆ. 3౫౧.) అను పద్యమున 'నమ్మా' అనుచోట "మిత్రున్। నమ్మినలుగొనునది అని పెక్కుప్రతులు" అనుచుఁ డిప్పణమున వ్రాయఁబడెనుగాని యీపాఠము 'నమ్మట యపమృత్యువు'ను దానికి విరుద్ధముగాన గ్రాహ్యముకాదు. "నమ్మిన్। నమ్మక పనిగొనునది (నమ్మిన్ = నమ్మియున్)" అను పాఠమె సుసంగతమై కవిప్రయుక్తమని ఓళ్యసింహఁదగియున్నది.

విధింపఁబడిన, ఆనజః = ఆనజాదేశస్థానమున, రేఫః = రేఫాదేశము, శౌరిక వేర్మ తే = శౌరికవిమతమందనఁగా వైకల్పికత్వమున, స్యాత్ = అగును. ఉదా:— మాత్రపితలు - మాతాపితలు. (మాతృ+పితృ) సంస్కృతవ్యాకరణములం దానజాదేశము నిత్యమగుటచేత "మాత్రపితలు" మున్నగు నానజాదేశము లేని రూపము లసాధువులు కావలసివచ్చు ననుద్దేశముతో నట్టివాని సాధుత్వమున కయి నన్నయాధర్వణు లిట్లు సూత్రించిరని యెఱుంగునది. (వి స్తర. II) రేఫాదేశ మానజ్‌సమూసస్థానికమని యథర్వఁడవివృతికిఁ దాత్పర్యము.

సంస్కృతవ్యాకరణములం దానజాదేశవిషయమున నీక్రిందిరీతిని వ్రాయఁ బడెను. "ఆనజ్ ఋతో ద్వన్ద్వే. (ఱ 3-3౫.) విద్యాయోనిసంబన్ధవాచినాం ఋదన్తానాం ద్వన్ద్వే ఆనజ్ స్యా దుత్తరపదే పరే. హోతాపోతారౌ. హోతృపోతృనేష్టోద్గాతారః. (యజ్ఞమునందలి ఋత్విజులు) మాతాపితరౌ. పుత్రేన్యతరస్యామ్. (౮౮౦ సూ) (ఱ-3-3౯.) ఇత్యతో మఙ్ఞాఽప్లుఙ్యా పుత్రే ఇత్యనువృత్తేః - పితాపుత్రౌ" (సి. కౌ. ౯౩౧ సూ) దీని బాలమనోరమావ్యాఖ్య. "ఋదన్తానామితి.....ఋదన్త సర్వావయవకానా మిత్యర్థః.....హోతృపోతృతిః—అత్ర హోతృశబ్దస్య పోతృశబ్దస్యచ నానజ్. నేష్టృశబ్దేన వ్యవధానాత్- ఉత్తరపద పరకత్వాభావాత్. తథాచ నేష్టృశబ్దస్యైవ వానజ్. ఉత్తరపదేన తు న పూర్వపద మాక్షిప్యతే, సమర్థసూత్ర నేష్టృశబ్దస్యానజ్ దర్శనాత్.(వి స్తర. III) అథ యోనిసంబన్ధ ముదాహరతి, మాతాపితరావితి, పితృపితామహాః ఇత్యాదౌతు నానజ్, ఋదంతసర్వావయవక త్వాభావా దితిభావః." (సి. కౌ. ౯౩౧ సూ.

వి స్తర. II ౨౦౬ విష. 'మాతరపితలు' అనియుఁ బర్యాయరూపము గలదు. 'మాతరపితరా వుదీచామ్ (ఱ-3-3౭) (సి. కౌ. ౯౩౯ సూ.) చ. వరములు గన్న మోదమున వచ్చి కుమారయుగంబు మున్ను మా । తర పితృవందనంబును బదం పడి.....(ఉ. హరి. ర ఆ. ౧౭.) ఏకశేషవృత్తిపక్షమున 'పితలు' అనియు నానజాదేశపక్షమునందు 'మాతాపితలు' అనియు రూపములు గలవు.

వి స్తర. III ౨౧౬ విష:—"హోతృపోతృనేష్టోద్గాతార:. తర్హ్యాన సిద్ధ్యతి. హోతాపోతానేష్టోద్గాతార ఇతి (ఇత్యేవ) ప్రాప్నోతి" (సమర్థసూత్రమహా భాష్యము ౨-౧-౯.) దీని కైయటము:—"యదా బహూనాం సమాస స్తదా సర్వాన్తే ఉత్తరపదే పరత ఏకస్యైవ వానజ్ భవిష్యతి. ద్వయోర్ద్వయోస్తు సమాసే క్రియమాణే ఏకం (నాల్గవదానిని) వర్జయిత్వా సర్వేషా మానజా భావ్యమ్."

వ్యాఖ్య.) ద్వంద్వఘటితపదములు రెండను బుదంతము లెయ్యై యుండఁగా నా రెండిటికిని విశ్వాసంబంధముగాని యోనిసంబంధముగాని వెలయుచుండఁగా నట్టి బుదన్తోత్తరపద పరకత్వమున బుదస్తపూర్వపదీ భూత శబ్దముతుది బుకారము స్థానమున నానజాదేశము నిత్యముగా నగును. అట్టి యానడ్డు స్థానమున వైకల్పికముగా రేఫాదేశము లెల్లనఁ గల్గునని పైయధర్వణవచనమునకు భావము. ఇట్టి యేర్పాటుచేత గీ. మాత్రపితలను సేవించు పాత్రుఁడితఁడు" (కల్పితగీతిచరణము) మున్నగుచోటులందుఁ బ్రయోగబాధ తొలఁగునని నన్నయాధర్వణులు పయిరీతిని సంస్కృతవ్యాకరణవిధిని సవరించిరి. ఇట్లు సవరింపనిచో "మాతాపితలు" అనియే నిత్యమగు నానజాదేశరూపము గల్గి ప్రయోగబాధ గల్గునని గ్రహింపవలయును.

అహోబలపండితుఁడును జాలవఱ కీమార్గమునఁ బ్రాసెను. "బుకారాంత ద్వన్ద్వే పూర్వపదసంబన్ధి యో బుకారః తస్య స్థానే రఃస్యాత్. మాత్రపితృబుద్ధి వైదేవాపుత్రీదలతు ఇత్యాది (విస్తర IV). క్వచిద్ గ్రహణసోత్థభయ త్రాన్వయే ('ఉర్ ద్వన్ద్వే రఃక్వచిద్దకారోవః' అనుచోటి క్వచి చ్ఛబ్దమునకని భావము) మాతాపితృబుద్ధి సీతి మదిలో నెంతున్. ఇత్యాదిరూపాన్తరం సిధ్యతి. అనజఃస్థానే దృతో ద్వన్ద్వే । రేఫ శ్శాకటాయనస్య మతే. ఇతివదద్భి రధర్వణాచార్యై రన్యైరపి అత్యంత సిధ్యతీతి జ్ఞేయమ్. ఆనజ్ బుతో ద్వన్ద్వే ఇతిసూత్రే ఉత్తరపదేన పూర్వపదం నాఙ్ పరస్యతే. ఇతి మధ్యమపద స్థాపాన్యాయేన. తేన హోతాపోతానే ప్లోద్గాతార ఇతి భాష్యకైయటాదౌ స్థితమ్. తత్రాపి రేఫప్రయోగే హోత్రపోత్ర నేష్టృద్గాతలితి రూపం జ్ఞేయమ్. ఋత్రయవంశ్యాలై జగతి నిత్యాదిపర్వ ఏవ్యే చతుర్థపాదే మాంధాతృపదస్య సంయుతాసంయుతే ప్రాసత్వేన బుకారాంతత్వమేవ. న సరేఫత్వమితిజ్ఞేయమ్. పితాపుత్రా వితృత్రాపి రేఫే పితృపుత్రులు ఇత్యపి రూపం సమంజస మేవ" (అహో. 3 భర-3 భళ పు.)

ఈకవిశిరోభూషణచర్చయందుఁ గొన్ని విమర్శనీయాంశములు గలవు. "ఆనజ్ బుతో ద్వన్ద్వే ఇతసూత్రే ఉత్తరపదేన పూర్వపదం నాఙ్యతే ఇతి మధ్యమపదస్థా

విస్తర. IV అవ్య వివ:—పుత్రశబ్ద మేకతికారకమును సాధువగుటచేత "మాత్రపితృబుద్ధి వైదేవాపుత్రీదలతు" అనుచో ప్రాసము నిర్బాధము. "పుత్ర (త్ర) పు. పుతి స్త్రాయతే (పుత్+త్రై+క) 'పున్నామ్నో నరకా ద్యస్మా । త్పితరం త్రాయతే సుతః.....పూ+క్ర - హ్రస్వశ్చ....." (శబ్దస్తో.) "పుత్ర. (త్ర) పు.....పునాతి పిత్రాదీనితి. (పూ+క్ర) 'పవోహ్రస్వశ్చ' (ఉణాది. ర అ. ౧౬౮.) ఇతిక్ర:. థాతోఃహ్రస్వత్వంచ." (శబ్దకల్పద్రుమకోశము.)

నజ్" అను నిందలి పంక్తులనుబట్టి యహోబలపతి 'హోతాచ+పోతాచ+నేష్టాచ+ఉద్గాతాచ' అనెడి బహుపదద్వంద్వవిగ్రహము నాశ్రయించెనుట స్పష్టము కా నట్టియెడల 'హోతృపోతృనేష్టోద్గాతారః' అనుసమాసరూపమే సిద్ధించును గాని యీ క్రింద వివరింపబోవు ద్వంద్వద్వయగర్భ ద్విపద ద్వంద్వవిగ్రహమును సిద్ధింపవలసిన 'హోతాపోతానేష్టోద్గాతారః' అను సమాసరూపము సిద్ధింపనేరదు. కానఁ బహు కవిశిరోభూషణపంక్తులు ప్రామాదికములని తోఁచుచున్నది.

పాణినీయములమతమున నానఙ్లు బహుపదద్వంద్వమున మొదటిపదములకు రాకుండుటయు మాఁడవపదమునకు మాత్రము వచ్చుటయు (హోతృపోతృ నేష్టోద్గాతారః) బహునుదాహరించిన కౌముదీ బాలమనోరమా గ్రంథములనుబట్టి విశదమగుచున్నను ద్వంద్వద్వయగర్భ ద్విపద ద్వంద్వ విగ్రహక స్థలమున సమాసము లోని మాఁడుపదములకును నట్టి యానఙ్లువచ్చుట సమ్మతమయియున్నది. "అనోక్తేః హోతృపోతృనేష్టోద్గాతారః. ద్వయోర్ద్వయోర్ద్వంద్వం కృత్వా పునర్ద్వంద్వేతు హోతాపోతానేష్టోద్గాతారః" (సి.కౌ. "చార్థే ద్వంద్వః (2-2-29)" అను ౯౦౧ సూత్రపు వివరణము.) దీని బాలమనోరమా వ్యాఖ్యా:— "అనోక్తేరితి..... హోతాచ పోతాచ నేష్టాచ ఉద్గాతాచ ఇతివిగ్రహే బహూనామపి ద్వన్ద్వార్థమనేక గ్రహణమితిభావః. అనఙ్ఞతోర్ద్వన్ద్వే ఇతి నేష్టృశబ్దస్యైవ ఉత్తరపదపరకత్వాత్ 'ఆనఙ్'; నతు హోతృపోతృశబ్దయోరపి, ఉత్తరపదస్య మధ్యస్థపద వ్యవహితత్వేన హోతృపోతృశబ్దయోరుత్తరపదపరకత్వాభావాత్. ననుతర్హి హోతాపోతానేష్టో ద్గాతారఃఇతికథమిత్యత ఆహ, ద్వయోరితి:—హోతాచ పోతాచేతి ద్వయోర్ద్వ న్ద్వయోర్హోతృశబ్దస్యానఙ్. తతశ్చ నేష్టాచ ఉద్గాతాచేతి ద్వయోర్ద్వన్ద్వయోర్నేష్టృశబ్దస్య ఆనఙ్, తతఃహోతాపోతారౌచ నేష్టోద్గాతారౌచేతి ద్వన్ద్వద్వయగర్భో ద్వన్ద్వః. తత్ర నేష్టోద్గాతృశబ్దే ఉత్తరపదే హోతాపోతృశబ్దస్యానఙిత్యర్థః. ఆనఙి ఞకార ఇత్. జిత్త్వా దన్తాదేశః. అకార ఉచ్చారణార్థః. అన్తర్వర్తినీం విభక్తిమాశ్రిత్య పదత్వాన్నస్య లోపః" (బాలమ. సి.కౌ.౯౦౧ సూ). (విస్తర V.)

విస్తర V తాత్పర్యము:—పయిసందర్భమునుబట్టి బహుపదద్వంద్వ సమాస మధ్యమున నొక్కొకపదంతపద మున్నను నట్టి ఋకారమునకు రేఫాదేశ మగు ననుటఁ గవిసంశయవిచ్ఛేదమున నడిదము సూరకవి వ్రాయుట మిక్కిలి పొరపాటగుటకు సందియము లేదు. ఇట్టి యపమార్గమునే గుస్తార్థప్రకాశికా కర్తయు ననుసరించెను - ఇందలి ప్రమాదముల నిటఁ జూపుచున్నాను.

తే॥ ధర ఋకారాంత శబ్దంబు ద్వంద్వ మైన। రేఫమగుచుఁ బ్రవర్తిల్లు దృష్ట ముగాను। పత్త్రివరహయవాగ్వధూనేత్రముఖసు। రాభినందితపాదాబ్జ యన్నయట్లు.

(పక్షిరథహాయః = గరుడవాహనః+వాగ్వధూనేతా (తృ = బ్రహ్మ). ప్రయోగము. ఆదిపర్వము. నన్నయభట్టు. ఉ. క్షత్రియవంశ్యులై ధరణిఁ గావఁగఁ బుట్టినవారు బ్రాహ్మణ। క్షత్రియవైశ్యశూద్ర లనఁగా నుతికెక్కిన వాలుగుజాతులన్ స్వచా। రిత్రము దప్పకుండఁగఁ బరీక్షితు కాచినయట్లు రామమాం। ధాత్రరఘుక్షితీశులు ముదంబునఁ గాచిరె యేయుగంబులన్ (ఆది. ౩ ఆ. ౧౭౭) (కవిసం ౧ తరం-౧౩౨. ౧౩౩ ప.) ఇట్లీతఁ డీరేఫాదేశమును నిత్యముగా విధించెను. ఈపద్యమునఁ బైకల్ప తరువులో నుదాహరింపఁబడిన ప్రయోగములెల్లఁ బ్రతిఘటించుచున్నవి. పైనన్నయ ప్రయోగమహోబల పండితుఁడు వ్రాసినట్లు సంయుక్తసంయుక్త ప్రాసముచే సముర్థిత మగుచుండఁగా నట్టి యలక్ష్యమును మూలముగాఁగొని పై నన్నయాది ప్రయోగ ములకును నన్నయాథర్వణ వచనములకును విలక్షణముగా సూరకవి యిట్లు లక్షణ సృష్టి చేయుట కేవలము పొరపాటు (చూడు. ౧౯౨౦ క్రీ. శ. రౌద్రిసంవత్సర జ్యైష్ఠషాఢసూస సాహిత్యపరిషత్పత్రికలోని నారచించిన "ఆంధ్రచ్ఛందస్సు" అను వ్యాసము).

ఇట్టిసూరకవి యపసిద్ధాంతమును రాద్ధాంతీకరించుచు బాలవ్యాకరణసుప్తార్థ ప్రకాశికాకర్త యీక్రిందిరీతి నసంగతముగ వ్రాసెను. క్షత్రివంశ్యులై యను పద్యమునందలి ప్రాసము లో 'త్ర' అనునది ద్విత్వకారకమను నిశ్చయముతో సుప్తార్థ ప్రకాశికాకర్త యీక్రిందిరీతి నందు సంయుక్తా సంయుక్తప్రాస మనుట సరికాదని చర్చించెను. "ఆ-వె. క్రింద జడ్డలును బిఱుంద బిందువులును। నూఁది ప్రాసములకు నుండెనేని। హ్రస్వ మొకటి నిడుదయక్కరం బొక్కటి। వానిమొదల నిలుపవచ్చు నెందు. (అప్పక. 3 ఆ. ౨౨౪) అను లక్షణపద్యము ననుసరించి.....క్షత్రియ ఇత్యాదులందు హ్రస్వపూర్వకమైన సంయుక్తతకార ప్రాసంబునకు 'మాంధాతృ'అను నాల్గవపాదమందు సంయుక్తము కాని కేవల తకారప్రాసంబు దీర్ఘపూర్వకంబై ప్రతి ఘటంబుగా నెట్లు లుండఁజాలును?....." (బా.గు.ప్ర.ప్రకీర్ణ.౧౯౭ పు. ద్వి. ము.) ఈ సుప్తార్థప్రకాశికాచర్చ కేవలము నవిమర్శమూలకము. ప్రాసపూర్వాక్షర మొకయెడ గురువైనచోఁ దక్కినపాదంబులందును గురువే కావలయుననియు నొక యెడ లఘువైనచోఁ దక్కినచోట్లను లఘువే కావలయు ననియును సిద్ధాంతము. ఈసిద్ధాంతపువివరణమె పైనివ్రాసిన "క్రింద జడ్డలు" అను పద్యము. క. గురులఘు వులలో నెయ్యది। మురహర తొలిచరణమునకు మొదల నిలుచు ని। ర్ధర మాపైనిడు ప్రాసా। క్షరముల పూర్వమున నదియ కదియింప నగున్। (అప్పక - 3 ఆ. ౨౨౩ ప.) దీని మూలమె యనఁదగు ననంతుని లక్షణము. క.ఆదిని గురులఘువులలో। నేది నిలిచె

నదియొ మొదల నిడి పాదములు । త్వాదింపవలయు నుపజా । త్యాదుల మిశ్రములు దక్క నంబుజనాభా (ఛందోద. ౧ ఆ. 30). ఇట్లగుటచేత "ఋత్రియవంశ్యులై..... ....." అను నన్నయపద్యము సంయుతాసంయుత ప్రాసమునకు లక్ష్యమునుటలో విరోధమేమియు లేదు. కావుననే యీనన్నయపద్యమునఁ బ్రాసభంగము లేకుండుటచే "మాంధాత్రర్షుఋీతీశులు" అను రేఫాదేశపాఠము నంగీకరించి ఋత్రియశబ్దము ద్వితకారకమగుటచేఁ బ్రాసములందు ద్విత్వావృత్త్యనావశ్యకతా సిద్ధాంతమును నెఱకొల్పక తీరదనెడి గుప్తార్థప్రకాశికా వాదమునకుఁ బ్రసక్తి లేకున్నది. (బా. గు. ప్ర. ప్రకీర్ణ. ర్ద2 పు. ద్వి. ము.) "ఋతం నాశం శత్రూణాం రాతి దదాతీతి ఋత్రమ్ = (శత్రులకు నాశమును గలిగించువాఁడు.) ఋత్ + రా+క = ఋత్ర" అను ప్రక్రియచొప్పున నేకతకారక ఋత్రశబ్దమును సాధింపనగును. (రా = దానే - గ్రహణేచ - అదాది ..శబ్దస్తో). సర్వశబ్దసంబోధినీ శబ్దరత్నాకరాది కోశములలో ఋత్రశబ్ద మేకతకారకముగానె చూపఁబడినది. అట్లయినను ఋత్రశబ్దము ద్వితకారకమని ప్రామాణికులు తలంచుచున్నారు. 'ఋత్-పు. (ఋణ క్విప్. ఋత్) తత స్త్రాయతే (ఋత్ + త్రై+క) ఋత్రః, ఋతా తిఁల త్రాయత ఇత్యుద్భగ్రః । ఋత్రస్య శబ్దో భువనేషు రూఢః ఇతిరభసః" (శబ్దస్తో) ఇట్లు ఋత్రశబ్దము ద్వితకారకమె యన్న పక్షమునందును హలంతరసంయుక్తమగు ద్విత్వమునందలి యొకహల్లు లోపించుననెడి (ర్ద I విప.) పద్ధతిచొప్పున 'ఋత్ర' అను నేకతకారకరూపము సాధుపగుచున్నది. మఱియు ద్వంద్వసమాసఘటితమగాని మాంధాతృశబ్దము సయుతము 'ఋత్రియ' శబ్దపుప్రాసమున నీక్రిందిరీతిని గవిప్రయోగదృష్టి మగుచుండఁబట్టి ఋత్రియశబ్ద మేకతకారమగుటయుఁ గవిసమ్మత మేయని నిశ్చితమగుచున్నది. గుప్తార్థప్రకాశికాసిద్ధాంతమును నుల్లంఘిత మగుచున్నది. క. ఋత్రియధర్మంబున మాం । ధాతృఁడు రాజ్యంబు నీతిఁ దగఁ బాలించెన్ । (నందిసింగన బలరామ విజయములోని దని లక్షణచూడామణియను నామాంతరము గల రంగరాట్ ఛందమునఁ దృతీయాంకమున సంయుతా సంయుతప్రాససుందర్భములో నుదాహరింపఁబడినది).

గుప్తార్థప్రకాశికాకర్త సమాసపరిచ్ఛేదమునందలి ప్రకృతసూత్రమునకు వ్యాఖ్య చేయునప్పటికి "ఋత్రియవంశ్యులై యనుభారతాదిపర్వపద్యపు జక్కుర్థచరణమున 'మాంధాతృ' 'మాంధాత్ర' అను రెండుపాఠములు నుండవచ్చునను తలంపుతో నుండి యేవేవో యశాస్త్రీయవిషయములను (అరా. అరా. ద్వి. ము.) వ్రాసెను. తర్వాత గ్రంథాంతమునఁ (ర్ద2. ర్దరా. పు. ద్వి. ము.) బుణరీతి నడిదమ సూరకవిగారి "యడిదంబే బెడిదంబనుచు" నట్టి యపపూర్ణము ననుసరించి వ్రాసెను.

సమాసపరిచ్ఛేగమున నింకను ననేకములగు నశాస్త్రీయ ప్రసంగములు చేసెను. "ద్వన్ద్వైగై ర్వాణికే దీర్ఘా త్పరతోఽపి వికల్పనం" అనెడి యొక నిర్మూల నిరాధార కారికనాశ్రయించి "దీర్ఘంబంతరు వాత వచ్చు ఋకారంబునకు రేఫా దేశంబుకలుగునని చెప్పుటచేత 'మూత్రపితృబుద్ధి నంభోధి పుత్రిగొలుతు' ఇత్యాదికని ప్రయోగంబులు సాధువులయ్యె. హ్రస్వంబునకుఁ దరువాతవచ్చు ఋకారంబునకు నీసూత్రంబుచే రేఫా దేశంబుగలుగదు. అందున 'పితాపుత్రులు' అన్న యీనజా దేశయుక్తరూపంబే సాధునగునుగాని "పిత్రపుత్రులు' అని రేఫా దేశసంయుక్తరూపంబు శాస్త్రీయంబు కాదు.....కావుననే యీ క్రిందిపదర్శంబునఁ బితృశబ్దంబు రేఫా దేశాంతము కాలేదు. క. నాయముల 'బితృపితామహానామంబుల....." (అగ్ని పుట. బా. గు. ప్ర. ద్వి. ము.) అని యిట్లెన్నెన్నో యశాస్త్రీయ ప్రసంగములను నన్నయాధర్వణు లకు సమ్మతములు కానివానిని బ్రసంగించెను. దీర్ఘము తర్వాత నున్నచో—'మాత్ర పితామహులు'—అనునదిసమ్మతము ఋకారాంతపదకరకము కాకున్నసాధువే యని కదా యీయన యభిప్రాయము.సంధియేల? "శాస్త్రంబునమాంధాతృ రఘుహితిశుల అన్నద్వంద్వంబులో రఘుహితిశబ్దంబు సమాసచరమావయవంబు (కడపటిపదంబు) కాన దానికిఁ బూర్వంబునందున్న మాంధాతృశబ్దంబునకు రేఫా దేశంబు రావ చ్చును....." అని కందోక్తమగనే వ్రాసిరి. (అగ్ని పుట. బా. గు. ప్ర. ద్వి ము.) ఇట్టి వింతను నిట ననేకములగు నన్నయాధర్వణ సూత్ర విరుద్ధవిషయములు వెక్కు గలవు. విస్తరభీతిని జూపలేదు.

బా - సా - పే - వ్యాఖ్య (గ్రీ 32 క్రీ. శ. ముద్రితమైనది.) లో గ్రీ 30 సంవత్సరపు (క్రీ-శ) రౌద్రిసంవత్సర జ్యైష్ఠపాఢమాస పరిషత్పత్రికలోఁ బ్రచురితమగు నా రచించిన "ఆంధ్రచ్ఛందస్సు" అనువ్యాసము ననుసరించి యీసంద ర్భము వ్రాయఁబడుటచే "కాన సిద్ధద్వంద్వమునం దానజా దేశమున కవకాశము తోఁచెడి స్థలములందలి ఋకారమునకు రేఫము వికల్పముగ నగునని సూత్రార్థము" (బా. సా. పే. 3శి3 పు.) అని యిట్లుగ నధర్వణసిద్ధాంతానుకూలముగ వ్రాయబడి నను వ్యాఖ్యాత కానజ్ఞు వచ్చెడిస్థలము సరిగ బోధపడమిఁజేసి కావలయును కొన్ని యశాస్త్రీయ ప్రసంగములను వ్రాయఁబడెను. "బహుపదద్వంద్వమునను పూర్వపూర్వములగు ఋకారములకే రేఫంబగును....." (బా. సా. పే. 3శి3 పు.) అని వ్రాయఁబడెను. బహుపదద్వంద్వంబునఁ బూర్వపూర్వముల ఋకారమునకు రేఫాదేశముగాని యానజ్ఞుగాని రాదనుట యీవఱకు విశదీకరింపఁబడెను. ఈతఁడు గుప్తార్థప్రకాశికను విమర్శించుచు నీక్రిందిరీతిని వ్రాసెను. "మఱియుఁ

ఇంక నీవిషయమునఁ బ్రయోగవిమర్శము చేయవలసియున్నది. క..... నిజ మా । తా పితృ పక్ష్ప్రబల భ । యాపహుఁ డా స్తీకుఁడు.....(ఆది. 3ఆ. ౧౬౩.) క.....మాతాపితృ భా । వన నతఁడు వారిఁ బ్రోచిన.....(శాంతి. 3 ర33.) పయి పాణినీయసిద్ధాంతముఁ జొప్పునఁ బయి ప్రయోగముల నొకరీతిని సమర్థించుకొనఁగలను. తే-గీ. మాతృపితృపీనయైనను భ్రాతృరహిత । భావ మొందిన... (ఆశు. 3 ఆ. 3౨౭.) ఇంతఁ బయిపద్ధతిఁ జొప్పున "మాతాపిత్రహీన" అనినచో ఛందోభఙ్గమగునుగాన "గీ. మాత్రపితృహీన యైనను భ్రాతృరహిత" అని యిట్లు రేఫాదేశపాఠము నంగీకరించి సంయుక్తసంయుత ప్రాసమూలమున సాధుత్వమును గల్పించుకొనఁగలను. ఈరీతినే యీక్రిందివానిని సమర్థించుకొనవచ్చును. తే-గీ. మాతృపిత్రాదారపుత్రక భ్రాతృశ్వశు । హృస్రకంబులు..... ..(శాంతి. ౧ ఆ. 3౧౮.) ఇందును "మాత్రపిత్రాదారపుత్రక భ్రాతృశ్వశు" అను పాఠము నంగీకరించి పయిరీతిని సమర్థించుకొనవచ్చును. క. మృతుఁడయ్యెను భ్రాతృపుత్రమిత్ర యుతముగన్. (స్త్రీ. 3 ఆ. ౧32.) ఋకారాంతమునకు ఋపంతము పరమయినను బుత్రశబ్దము పరమైనను ఆనఙ్ఆగమము రేఫాదేశముగాని రావచ్చునుగాన నిట్టి యెడలసయితము "భ్రాత్రపుత్ర" అనురీతిని రేఫాదేశపాఠము నంగీకరించి సమర్థింపనగును. పయిదానిలోఁ గొన్ని ఋపంతసహ్యవయవ ద్వంద్వములు కాకున్నను మొదటి రెండిటికిని వేఱుగ నొక ద్వంద్వమును దక్కినవానికి వేఱుగ మఱొక ద్వంద్వమును సంగీకరించి యట్టి ద్వంద్వద్వయమునకును మరల ద్వంద్వమును ఘటించుటలోఁ బయిపాణినీయసిద్ధాంతమొప్పున విరోధము కల్గనేరదు. ఈరీతిని మొదటి

పైసందర్భమునుబట్టి గడపటిపదమునను ముందున్న ఋకారాంతసంబంధమైన ఋకారమునకే యీరేఫాదేశ మనియు, దీర్ఘాకారాంతములుగా నుదాహరించిన ప్రయోగములెల్ల రేఫాదేశాభావపక్షమున సంస్కృతవ్యాకృతి సిద్ధరుగు నానఙ్ఆదేశముచే నైనవనియు నిరూపింపశక్యరుగుచుండ....." (బా. సా. పే. 3౫౪ పు) ఈవ్రాత తాను విమర్శించుచున్న గుప్తార్ధప్రకాశికావాదము నవగాహనముచేసికొని వ్రాసినట్లు తోఁచదు. గుప్తార్థప్రకాశికాకర్త యుదాహరించిన "మాతృపితృగురులు" మున్నగుచోటులందు రేఫాదేశము సంభవము కాదని కదా యాతఁడుదాహరించెను. ఇట్టిస్థలములకుఁ దానేమియు సమాధానము వ్రాయలేదే. "దీర్ఘాకారాంతములుగా నుదాహరించిన ప్రయోగములు" అని వ్రాసెను. అట్టిప్రయోగము నొక్కటినైనఁ గుప్తార్థప్రకాశికాకర్త యుదాహరింపనే లేదు.

ఋవంత సర్వావయవద్వంద్వము తర్వాత నెట్టివానితో నెట్టిసమాసమునందినను ఈతిలేదుగదా.

ఇంక నీక్రిందిప్రయోగములు పయిరీతిగ సంగతము కుదురుపడకున్నవి. క....నె। మ్మది నట్లుగఁ దలఁపఁగవల। వదె పితృపుత్రాది బంధువర్గమునధిపా. (శాంతి. ౪ ఆ. ౧౦.) సీ. పితృమాతృహీనవై యతినైచ్యవృత్తి నే, నెబ్బంగి (కాశీ. ౫ ఆ. 3౧౧ ప.) వీనిలో మొదటిపదమును 'పిత్రపుత్రాది' అనియు రెండవపదమున "పిత్రమాతృహీనవై' అనియు సవరించినచో ఛందోభంగము వాటిల్లును, కాన నివి యానజ్దురాఁ దగిన స్థలములు గావని కవిబ్రహ్మ కవిసార్వభౌ ములు తలంచి రనకతీరదు. లేదా యీరెండు ప్రయోగములను నీక్రిందిరీతిని బాణి నీయపద్ధతిని గుదురుపాటు చేయవచ్చునేమో: "ధర్మధర్మిణో రభేదః" అను చొప్పున "మాతుఃపితుశ్చ సైన్యం యస్సా స్సా" అను త్రిపదబహువ్రీహియందు "చర్దవ్ తత్పురుషయో రుత్తరపదే నిత్య సమాసవచనమ్" అను (సి. కౌ. తద్ధితార్థో త్తరపద సమాహారేచ (౫-౧-౫౧.) అను 2౬౮ సూత్రముక్రింద) వార్తికమునొప్పున మాతృపితృశబ్దములకు నిత్యమగు ద్వంద్వసమాససంజ్ఞ (రుహా విభాష కపవాద) యున్నను నుత్తరపదపరకత్వాభావమున "ఆనజ్దు రానేరదు, కావున రేఫాదేశమును రాదు. ఇట్లై ఆనజ్ బుతో ద్వన్ద్వే" అను సూత్రమునఁ బుత్రశబ్దపరకత్వ ముపదే శింపఁబడఁలేదుగాన పుత్రశబ్దము ననువృత్తిచేసి వాక్యభేదమున నన్వయించుటచేత నట్టివిధి లక్ష్యానుసారముగ వర్తించునేకాని సార్వత్రికముకానేర దనెడి పాణినీయ పద్ధతిచొప్పున ననిత్యమనుటంజేసి "పితృపుత్రాదిబంధువర్గము" అనుచోట "ఆనజ్దు" రాకున్న రాకపోవచ్చును, కాన రేఫాదేశము నట్టిదేయనవచ్చును. అనియీరీతిని సమర్థింపనగుననియు నాలోచింపనగును.

లేదా! యిట్టిమార్గములం దరుచిచేతనే కావలయు నీక్రింకిరీతి నీయానజా దేశవిషయక పాణినీయ వ్యాఖ్యాతల మార్గములను శ్రీరామగంగాధర తర్క వాగీశ భట్టాచార్యుఁడును నంగీకరింపలేదు. "హోతాచ పోతాచ నేష్టాచ హోతృ పోతృ నేష్టారః. ఇత్యత్ర నస్యాత్. నే (సమూనే) సర్వాది దమ్ (ద = పద) ఆవిదమ్. సర్వాన్తద ముత్తరద మితి పూర్వాచార్యవ్యవస్థితమ్. అతః పోతృశబ్దేన వ్యవహిత త్వాత్. హోతృ పోతృ నేష్టారశ్చ ఉద్గాతాచ తే హోతృ పోతృ నేష్టోద్గాతారః ఇత్యత్రతు స్యాదేవ. సమస్తా సమస్త యోర్దయోః పునశ్చ ఇతి పూర్వోత్తర వ్యవ స్థాయా అవిరుద్ధత్వాత్" (ముగ్ధ సమాస. 3౬౧ సూ. వ్యాఖ్య.) ఈపఱుమున "బుకారాన్తద్వన్ద్వే పూర్వపదసంబన్ధీయో బుకారః....." అను నవాభల

పండితవ్యాఖ్య చొప్పున బుదంతో త్తరపద పరకత్వమున సమాస పూర్వపదీభూత బుదంతశబ్దమునకే యానజాదేశము వచ్చునని యంగీకరింప నగుటచేత "మాతృ పితృభావనే" త్యాది సమాస స్థలములందు మాతృశబ్దమే పూర్వపదమును భావనా శబ్దమే యుత్తరపదమును నగుటచేఁ నట్టియెడల నానజాదేశము రానేరదని సమాస పూర్వపదో త్తరపద వ్యవస్థచొప్పునఁ జెప్పనలసి యున్నది. 'మాతాపితరౌ - పితాపుత్రౌ' మున్నగు ద్విపదద్వంద్వములందు మాత్రమే యానజాదేశము వచ్చు ననియు నట్టిద్వంద్వము సమాసాంతర ప్రవిష్టరుగునపు డానజాదేశము రానేర దనియు నీమతమున నేర్పడుచున్నది. ఈపక్షమునఁ బైనుదాహరించిన నన్నయ తిక్కన ప్రయోగములలో "నిజమాతాపితృపక్షౌ ప్రబలభ । యా పవాఁడు..." (ఆది. ౨ ఆ. ౧౬౨.) "క.....మాతాపిత్ర్ భా । వన నతఁడు వారిఁ బ్రోచిన..." (శాంతి. 3 ఆ. ౪33 ప.) అనుచోటులు దానజ్జున కెట్లు ప్రసక్తియని శంకింప రాదు. ఆప్రయోగములలో నానజ్జు రాలేదనియు, నచటి 'మాతా' శబ్దమూకారాంత స్త్రీలింగమనియు నీపక్షమున నెన్ననగును. "మాతా-స్త్రీ. (మా+అతచ్) జనన్యామ్, విశ్వేశ్వరీం విశ్వమాతా మితిమద్గ్రాస్తవఃఁ" (శబ్దస్తో), "మాతా - ఆ - స్త్రీ, జననీ, యథా - విశ్వేశ్వరీం విశ్వమాతాం । చండ్యాం ప్రణమామ్యహమితి శివరహస్యే దుర్గాస్తవదర్శనాత్" (సర్వశబ్దసంబోధిని.) ఇట్లు యహోబలపండితీ యోదాహృతమగు 'మాతాపితృబుద్ధి సీత మనిలోనెంతున్' అనుప్రయోగము నందును నానాకారాంత స్త్రీలింగ మాతాశబ్దమె ప్రయుక్తమయ్యెనని గ్రహింపనగును. ఇట్లే యందలి "మాత్రపితృబుద్ధి వై దేహపుత్రే దలంతు" అనుచోట సంహితము "మాతృపితృబుద్ధి" అను పాఠము నంగీకరించి సంయుక్తాసంయుక్త ప్రాప్తిని సమర్థించికొననగును.

ద్వన్ద్వేవ్వతు స్త్రీనదిత్యాదిః—ద్వన్ద్వేవ్వతు = వర్ణనిర్దేశవిషయమున, వర్ణములను బదములుగ నంగీకరించి ద్వంద్వసమాసము చేయునపుడు, స్త్రీనత్ - ఇష్టంస్యాత్ = ద్వంద్వసమాసాంతవర్ణము స్త్రీసదృరూపముతో నిల్చుటయు సమ్మతమగును. అఱగ ము లమహత్తులుగాన మువర్ణకాంతములు కావలసియున్నను స్త్రీసదృరూపముతోఁ బ్రయోగింపఁబడుటయె తటుచని తాత్పర్యము. క్వచిత్ = ఒకానొకప్పుడు - మునాపిచ రూపమ్ = మువర్ణకము తోడిరూపమును గన్పట్టును. ఉదా:—చజలు = చకార జకారములు = చాయును జాయును = చజనులు. మొ. దీర్ఘుఃస్యా ద్వర్ణ నిర్దేశ ఇత్యాదికారికలు పరిశిష్టము. (౪౯ I విష.) ప్రయోగములు:—క.ధర జఱలను సీరెండ । ఱొరములు..... । మురఱిలవములను వే న । ఱొరములు.....

(కవిజ. సంజ్ఞాధి. ౭౨ ప.) క. పోలఁగ పుప్పుబుభులకు మూ। పోలికవడి. (కవిజ. సంజ్ఞాధి. ౭౩ ప.) క. అ ఆ లై ఔలకు మఱి । ఇ ఈ లు ఋకారసహిత మె వీలకు నౌ । ఉ ఊల్ దమలో నొడఁబడి । ఋ ఓ లకు వళ్ళగున్ నయోన్నచరితా. (కవిజ సంజ్ఞాధి. ౬౩ ప.) క. వలసినచో లళిమ్ములు డళ । ములు మఱి ఋకారంప వర్ణములు ప్రాసములై । ..... (కవిజ. సంజ్ఞాధి. ౯౦ ప) (ఇట్లు గణపగము లైన యక్షరముల ద్వంద్వమునందును స్త్రీపమరూపకులు మువర్ణాంతరూప ములును ప్రయోగదృష్టము లగుచున్నవి. ఉ. భానుసమాన విన్ భరనభారలగ బులఁ గూడి.....(కవిజ. వృత్తాధి. ౧౦౭ ప.) చ.....నజభజాజలు రేఫముఁ గూర్చి సత్కవుల్. (అప్పక. ర ఆ. ౩౮౬.) పంచచామరము. కనదశ్వా జరంబులో జకారమున్ రజంబులున్ । జగ గకారయుక్తిఁ బంచచామరంబగున్. (కవిజ. వృత్తాధి. ౮౭ ప.) 'ఆ ఐ-ఔలకు' మున్నగు ద్వంద్వకులలోని, విసంధులు. 'అ-ఆలు' మున్నగుచోటులందలి పూర్వాక్షరగౌరవకులు మున్నగునవి కేవలము వింతప్రయోగములు.

అన్యత్రాపీత్యాదిః—అన్యత్రాపి = సమాహార ద్విగుసమానేతరమగు సమా హారద్వంద్వసమాసమందును, క్వచిత్ = ఒకానొకప్పుడు, ఏకవచనము, భవేత్ = అగును. సమాహారద్వంద్వమున సంస్కృతపద్ధతి ననుసరించి ప్రాణితూర్యసేనాం గాదుల కేకవచన మెట్లును నగును. అదిగాక యితరస్థలములందును సమాహారద్వం ద్వము నపుంసకత్వమగును. "అన్యత్రాపి క్వచి ద్భవే దిత్యనేన కాలు సేయి ఇత్యాదా వేకత్వ మితి జ్ఞేయమ్. వస్తుతస్తు ప్రాణ్యంగత్వే నైవా త్రైకత్వం సిద్ధమ్. (తృతీ VIII విమ.) సూత్రారమ్భణతు 'తనకూడు సీరకై కాంచనమయిగి' (శాంతి. 3 ఆ. ౧౬౪) ఇత్యాదయస్తిక్కయజ్వాది కవిప్రయోగా స్సాధవః." (అమో. ర 3౨ పుట.) సంస్కృత సమాహారద్వంద్వపద్ధతులు తృతీ VIII విషయమున వివరింపఁబడెను. కాని యవి సాకల్యముగఁ దెనుఁగున నంగీకరింపఁబడలేదు. సంస్కృతమున ప్రాణ్యంగాదుల సమాహారద్వంద్వస్థలములం దితరేతరయోగ ద్వంద్వము వర్తిల్లదు. తెలుఁగున నట్లుకాదు. "ద్వంద్వం బప్రాణివాచక కృదంత శబ్ద ఘటితం బేకవచనాంతంబు నగు. ఉదా:—కూడు గుడ్డ. కూరగాయ (జై. ర ఆ.) దరిదాపు (భోజ. ౩ ఆ.) రేవగలు. (రామా. ౩ ఆ.) తాఁకుందగులు. (హరి. ఉ. ౫ ఆ.) ను శబ్దంబుచే కూరగాయ లిత్యాదులు బహువచనాంతంబులును నగునని యెఱుంగవలయు" (ప్రౌఢ. సమా. 3౦ సూ.). ప్రయోగములు సీ. కూడు గూరలు దొరకొల్పి.....(శాంతి. 3 ఆ. ౧౭౭.) ".....ఉ.....కూర

గాయలుం । గోయుచు..... (పన్ని. కు. సం. ౬ ఆ. ౬౬౩ ప.)" (సూ. రా. ని.) సీ.....ఆ-వె.....కూరగాయలును వంటకట్టియలును గడ్డి।..... (ఉద్యో. ౧ ఆ. ౯3 ప.) సీ. కూరగాయ కట్టియ విల్చి కొనఁగవలసి. (హరి. పూ. ౬ ఆ. ౫౫ ప. సూ. రా. ని. కూరళిబ్బరునొద్ద) "కాలుసేయుఁడుతలయందుఁ గదలవలయు" (కాళీఖండము. గాణ. ౨౨౩ పుట.) "కాలుసేయి ఇద్యాదావేకత్వమ్." (ఆహో. ౪3౨.) కాలు+చేయి = కాలుసేతులు. (బా. సంధి. ౧౫౫ సూ.) సీ. అడవులఁ గొండలఁ బడి యాలుబిడ్డ పఁ; బ్టెఱుఁగని వైరి థాత్రీశులందు. (నిర్వ. ౧ ఆ. 32 ప.) ఆ-వె. ఆలుబిడ్డ లేని యట్టి త్రిమ్మరి యగు. (ఉద్యో. ౨ ఆ. ౯.) పయిని జూపిన ప్రయోగములనుబట్టి ప్రాణ్యంగాదులకే సమాహారద్వంద్వ మనెడి సంస్కృతవ్యాకరణ నియమమును దెలుంగున లేదని విశదమగుచున్నది. "సీ. అత్త మామ నాఁగ నాలు మగండనఁ। గొడుకుగోడలనఁగఁ గొఱుచుఁజేసు (కొఱుచు = నాకిఱుదు. చేసు=కిఱుదు.) నాఁగ రేయి పగలు నాఁగ నిట్టి సమాస। ములును గలుగుఁ గవులు దెలియవలయు". (కావ్యాలం. ౯ ఉల్లా. ౧౪౧ ప.) ఆ-వె తల్లిదండ్రు లన్నదమ్ములు గూడ్రూర। లెలమి నాలుబిడ్డ లెద్దుబండ్లు। బంటుతేఁడు లాటపాటలు నుభయప్ర। థానమునకు నివి యుదాహారణలు. (ఆ. భూ. ౧౧౭ ప.)

	ఆచ్చికకంబ్బుంబుతోడ స్త్రీసముంబు ప్రాయికంబుగా ద్వం
బాలవ్యాకరణ	ద్వంబగు. ౭.
వివరణము.	అన్నదమ్ములు - తల్లిదండ్రులు - ఊరువల్లెలు - ఆలు
౭౮౬ I విషయము.	మగలు. మగఁడును+బిడ్డలును, పల్లమును+గల్లెమును, ఇత్యాదులు సమసింపవని యీ నియమంబున నెఱుంగునది.

సంజీవని. ౭౮౬ I విష:—'ఆచ్చికంబుతోడ' అను తృతీయాంతప్రయోగమునంజేసి ద్వంద్వమున నుత్తరపద మాచ్చికమాత్రమయినం. బాలుననియు 'స్త్రీసమంబు' అను ప్రథమాంతప్రయోగమునంజేసి ద్వంద్వమున మొదటిపదము స్త్రీసమమగు నాచ్చికమే కావలయుననియు స్పష్టపడుచున్నది. ఇట్టి లక్షణములుగల యాచ్చికద్వంద్వసమాసకమును సిద్ధద్వంద్వసమాసము సర్వము సాధువులనియుఁ దద్భిన్నములు సాధువులుకావనియుఁ దాత్పర్యము. ఈవిషయమునె "మగఁడును+బిడ్డలును" అనురీతి పుంలింగసమపూర్వపదకస్థలములును, 'పల్లము+కల్లెము' అనురీతి నపుంసకసమస్థలములును ద్వంద్వసమాసయోగ్యములుకావని సూరి వివరించెను. దీనినిబట్టి మిశ్రద్వంద్వసమాసములును సాధ్యసాంస్కృతిక ద్వంద్వములును

సాధువులు కానేరవని విశదముగుచున్నది. "స్త్రీపురుషులయిన తత్సమములు తత్సమముతోగలసి యొక్కొకచో ద్వంద్వములగును. ఉదా:—కర్తకర్మక్రియలు. మొ....." (ఆం. భా. అ. సమా. ౭౨ సూ.) అను వానుశాసన సూత్రోదాహరణములు సాధుశబ్దలుకానేరవు. 'కర్తకర్మక్రియలు' అనునది వ్యావహారికరూపమేకాని కవిప్రయుక్తముకాదు. ఇట్టి లక్ష్యలక్షణములకుఁ బ్రామాణికకవిప్రయోగముగాని ప్రామాణికలాక్షణిక సూత్రముగాని యాధారములేమింజేసి యివి గ్రాహ్యములుకావు. తల్లిదండ్రులు మున్నగుచోట్ల సంధి - ౧౫ సూ - చొప్పున గసడదవాదేశము నరయునది. పయి బాలవ్యాకరణనియమములకు లొంగని కొన్నివిధములగు ద్వంద్వసమాసములు కవిప్రయోగదృష్టములు త్రిలింగ లక్షణశేషమునఁ జూపబడినవి. 'ఒకానొకచో ద్వంద్వంబునం బూర్వపదంబు క్లీబసమంబగు. అగుచో నా ముపవర్ణకంబునకు లోపంబగు, ఉదా:—అందచంద ములు (ఆని. ౫ ఆ.) (అందము+చందము). వెచ్చనిచ్చములు (వేం. పంచ. ౧ ఆ)" (ప్రౌఢ. సమా. ౬౯ సూ.) (వెచ్చము+సచ్చము = చిల్లర రొక్కమప్పు) సీ. చెల్లుచెల్లమ్ముల కీయింపవచ్చిన సొమ్ము మగుడ నీలేని కోటిగలాము। చే నేత వీళ్ళసించినవారి వెచ్చనిచ్చనుల బేల్పుచు వైజాతితొండ (పంచ. వేం. ౧ ఆ.) (వైజాతితొండ శబ్దము నొద్ద. శ-ర) (వైజాతితొండ = ఊరవెల్లి - ఊరవెల్లి వంటి వేసాలమారియని యర్థము.) ("అందచందము = విణ (అందము.) అంద మైనది. మనోహరము. గీ....అందచందముగుచు। నొనరు నుచైశ్శ్రవంబు నేత్రోత్సవముగ (దశా. ౩ ఆ. ౩౨౭.)" (సూ. రా. ని.) "ఒకానొకచో ద్వం ద్వంబు మిశ్రంబును, అందలి పూర్వపదంబు క్లీబసరుంబునుగఁ గానంబడియెడి. ఉదా:—అవసరమక్కఱలు. క. అవసరమక్కఱలం గై। దువు కర్జములందు వేఁట దోఁటలయందన్। దవులైన ప్రాఁతవెంకల। మవుటన్ (రామా. ౩ ఆ)" (ప్రౌఢ. సమా. 33 సూ.) ఇది యనింద్యగ్రామ్య మనఁదగును. కావున దీనికిమాత్ర మే సాధుత్వ మెన్నునది. "కొన్నియెడల మహాద్వంద్వంబునం బూర్వపదాంత్య స్వరంబునకు దీర్ఘంబును జూపఁబడు. ఉదా:—అన్నాదమ్ములు. (ఉ. హరి. ౪ ఆ) అప్పాచెల్లెండ్రు. (నిర్వ. 3 ఆ.) తల్లిదండ్రులు (భల్లా. ౪ ఆ.)" (ప్రౌఢ. సమా. ౩౧.) ఈప్రయోగములు కవిప్రయుక్తములని విశ్వసింపరాకున్నవి. క. సన్నిధిఁ బన్నగభూషుఁడు। వెన్నిధిఁగని పొంగుచున్న వేదలక్రియ న। య్యన్నాదమ్ములఁ గని మీ। కెన్నఁగ నేవరము లిచ్చు యిచ్చెద వానిన్. (ఉ. హరి. ౪ ఆ. ౧౫ ప.) అను సీసోమునిపద్యమున "అ। య్యన్నందమ్మునిఁగని" అని కవిప్రయుక్తమునుటలో

ఉదాహరణాదులు. నిర్వచనోత్తర రామాయణపద్యము:—"క. వినుము మున్నది తియు దితియును। నన గశ్యపుభార్య లిరువు రప్పఁ జెలియ లి। ట్లనిమిషుల నసురగణముం। గనిరి....." అని తాళపత్రమాతృకలలో నున్నది. (విస్తర. ౭౯ I విమ.) ఇక్ష్వాకుచరిత్ర పద్యమునందును "తల్లిదండ్రియు" అని కవిప్రయుక్తమునుటలో బాధకానరాదు.

బాలవ్యాకరణ — ద్వంద్వంబునందు బుక్కారంబునకు ర వర్ణంబు విభాష

వివరణము — నగు. ౨౪.

౨౦౬ II విమ — మాత్రపితలు, మాతాపితలు, ఇత్యాదులు.

సంజీవని. ౨౦౬ II విమ:—"ఉర్ ద్వన్ద్వైకరః" అను చింతామణి సరిగ సూత్రమే భాషాంతరీకరింపఁబడినది. అథర్వణాహోబలపతి సమున్వయముల జాడ (౨౦౬ విమ.) యీసూత్రమునందుఁ గానరాదు. కాని వారి సమన్వయముల కనుకూలముగ వారిచ్చిన యుదాహృతులె సూత్రమే జూపఁబడినవి. అనఁగా రవర్ణాదేశ మానజాదేశ సమాన స్థానిక మున్న క్ష్మ్ర వర్ణాదేశముతోను 'అనజా' దేశముతోను నుదాహరింపఁబడెను.

కన్నయూ — క్వచిత్సమా సేఽన్తగస్య। శబ్ద స్యాదావపి స్థితిః. (విక్ర.

౨౦౭ విమ — హాలం. ౧౭ కారి. అహో. ౪౩౫ పు.)

కల్పతరువు. ౨౦౭ విమ:—క్వచిత్ = ఒకానొకప్పుడు, సమాసే = (ద్వంద్వ) సమాసాంతనమున, అన్తగస్య = తుదినున్న శబ్దముతో నన్వయింపఁదగినట్టి శబ్దస్య = శబ్దమునకు, అవాపి = సమాసపూర్వపదమునందును, స్థితిః = ఉనికి యనఁగాఁ బూర్వపదముతో సైత మన్వయించుట సమ్మతమగునని తాత్పర్యము. ఈవిధి ద్వంద్వసమాసమును విశేషోభయపద కర్మధారయమందును సుపచరించును. ఉదా:—కాల్సేయి వడఁకు, తొవదమ్మి విందు, పుట్టుగ్రుంకు గట్లు - కన్న పెంచినవారు - విన్న కన్నయది. మొ. "కన్న పెంచినవారు ఇత్యత్ర అంతగస్యాపి తచ్ఛబ్దార్థస్య పూర్వ త్రాప్యన్వయః - క్వచిత్సమా సేఽన్తగస్య.....ఇత్యాద్యథర్వణవచనాత్" "కన్న పెంచినవారు విన్నకన్నవారు ఇత్యాదౌ ద్వన్ద్వసమాసః" (అహో. ౪౩౫ పుట.) 'కన్న పెంచినవారు' ఇత్యాదులు విశేషణోభయపద కర్మధారయములనుట లెస్స. (౨౭౯ విమ.) (౨౭౧ విమ. ౨౭౧ I విమ.). "ద్వంద్వంబునం బూర్వపదాంత్యావ యవంబునకు లోపం బొండెనగు. ఉదా:—పుట్టుగ్రుంకు గట్లు. (య. ౫ ఆ.) తొవ దమ్మి విందు. (రామా. 3 ఆ.) విన్నకన్నది. (వి. పు. ౨ ఆ.)" (ప్రౌఢ. సూ. 3౨

సూ.) పుట్టు గ్రుంకుగట్లనఁగా పుట్టుగట్టు గ్రుంకుగట్టు = ఉదయాస్తాచలములని యర్థము.

భాషేయ మమితా తత్ర । దేశ్యాచిత్ర స్వభావయుక్ ।
తచ్చిత్ర కానుమన్తవ్యా । వూజ్యపాద సుభాషితే
(విక్ర. క్రియా.3ఓ కారి. అహో. 213 పు.) భూయసీ
సన్నయా. దేశ్యశబ్దేషు । లోపవర్ణాగమ శ్రుతిః (విక్ర. అజం.
తరా విషయము. 18 కా. అహో. 328 పు)
తత్తత్పదం పరిగ్రాహ్యం । యద్య త్సహృదయే
హితమ్. (విక్ర. అజం. 23 కారి. అహో. 328 పు.)

కల్పతరువు. తరా విష:—ఈ కారిక లీనఱకు వ్యాఖ్యాతములు. (తరా I విష. తరా విషయ.)

సమాసములం దనేకవిధములగు లోపవర్ణాగమాదేశాదులు సంభవించుచుండును. అట్టివి మహాకవిప్రయోగములు మూలమునఁ దెలిసికొనవలయును. "కృత్తద్ధిత సమాసానా । మభిధానం నియామకమ్ । లక్షణం త్వనభిజ్ఞానాం । తదభిజ్ఞానసూచకమ్" (ముగ్ధ. ౧౧౨3 సూ విగృతి) అని సంస్కృతవైయాకరణులు సైతము సమాసవిషయములు దిజ్మాత్రప్రదర్శన యోగ్యమాత్రములె యని వచించి యున్నారు. "పృషోదరాదీని యథోపదిష్టమ్ (పా-3-౧౦౯.) పృషోదర ప్రకారాణి శిష్టై ర్యథోచ్చారితాని తత్తథైవ సాధూని స్యుః - పృషత్+ఉదరమ్ = పృషోదరమ్ (తలోపః).....".(సి. కౌ. సమాసాశ్ర. ౧03౪ సూ.) ఉదా:—నలువది - అఱువది - ఇరువది - ఎనుబది - డెబ్బది - 'అలవడు' మున్నగు శబ్దపల్లవములందలి కార్యములును గట్టివె - అలవు+పడు = అలవడు - వెలుపల+పడు = వెలువడు - తలఁపు+పోయు = తలపోయు - తెల్లవాఱు - మొ. కవ్వడి - (కవ+వడి) = రెండుచేతులందును వడిగలవాఁడు - నిక్కల (నిక్కము+కల) = నిజముకల. మూఁడు+నాళ్ళు = మూన్నాళ్ళు - నాన్నాళ్ళు (నాలుగు+నాళ్ళు) అంత+దాఁక = అందాఁక ఆవు+తోఁక = ఆఁదోఁక. సగము+పాలు = సగపాలు = సాఁబాలు. ప్రయోగములు:—చ.....పిం । గళ నయనుం డుమేశ్వరుఁడు గవ్వడి డాయఁగ వచ్చెఁ జెచ్చెరన్ (ఆర. ౧ ఆ. 30౧.) క. నాకల నిక్కల యయ్యెడు । శోకింపకు మమ్మ (ఆర. ౬ ఆ. ౪౦౦.) సీ...తే-గీ...సు । థాంశులును వచ్చు మున్నాట యఱువదింట (శాంతి. ౫ ఆ. ౪౬.) క. ఎనుబదియెనిమిది వేవురు । దనుజుల కాధ్యుండు.....(ఉ. హరి. ౪ ఆ. ౬.) ఏ+నాఁడు = ఎన్నఁడు. క..... గ్రు । చ్చినఁడ్రెళ్ళి యొన్నఁడో చ । చ్చినయట్లు (ద్రోణ. ౨ ఆ. 21౧.) మొ.

బాలవ్యాకరణ నిక్కలాదులు యథాప్రయోగంబుగ గ్రాహ్యం

వివరణము. బులు. ౫౦.

ఆఱవ I విషయము. నిక్కల - కవ్వడి - పుచ్చిలుకాఁడు - ఇత్యాదులు.

సంజీవని. ఆఱవ I విష:—నిక్కల = సవ్యమైనకల. కవ్వడి = సవ్యసాచి. పుచ్చిలుకాఁడు = మున్నధుఁడు. 'నిక్కము+కల = నిక్కల.' అనుచో గతసూత్ర ములప్రకారము 'నిక్కపుఁగల' అని యేర్పడును. ఇటఁ బ్రాఁతాదిసంధిచొప్పున 'నిక్కల' అని కానేరదు. "నిక్కము+కల = ని+కల" అనుచో లుప్తశేషమునకు బా. సంధి. 32 సూత్రముచొప్పున నుగాగమముకాఁగా 'నింగల' అను ననిష్ట రూపము సిద్ధించును గావున 'నిక్కల' అనునది మహాకవిప్రయోగానుసారముగ సాధు వని ప్రకృతసూత్రమునకు లక్ష్యము కావలసెను. 'కవ+వడి' = కవయందు (చేతులజంటయందు) వడి = బాణము వేయుటలోని వేగము గలవాఁడను విగ్రహము చొప్పున వ్యధికరణ బహువ్రీహిచే నర్థసిద్ధి గల్గుచున్నది. కాని యట్టియెడ 'కవ వడి' అనియే కావలసియుండును. అట్టి ప్రయోగములులేవు. ఇంక 'కవ్వడి' అనురూపమే ప్రయుక్తమగుచున్నది గాన నిది ప్రకృతసూత్రమునకు లక్ష్యమగు చున్నది. (ఆఱవ విష.) ఱతీయు వ్యధికరణ బహువ్రీహి స్వరసము కామించెసి (విస్తర. II ఆఱవ VI విష.) యిది ప్రయోగానురోధమున సాధువగుచుఁ బ్రకృత సూత్రమునకు లక్ష్యమగుచున్నది. "కవశబ్దం బాద్యక్షరశిష్టంబగుటయు ఉత్తర పద వకారంబు ద్విత్వం బొందుటయు తద్ధితపరిచ్ఛేదంబులోని పదుకొకండవ సూత్రం బుచేనయిన 'కా'ప్రత్యయంబు లోపించుటయుఁగలిగె." (బా. గు. ప్ర. సమా. ౫౦ సూ. వ్యాఖ్య. ౩౭౬ పుట. ద్వి. ము.) బహువ్రీహి నంగీకరించుటచే సిద్ధించు చుండఁగా, 'కా' ప్రత్యయము ఘటింపనేల? దానికి లోపము చేయనేల? 'పువ్వు+ విలు+కాఁడు' అనుచో 'వ్వు' వర్ణలోపమును పరపదాదిద్విత్వమును బ్రకృత సూత్రముచొప్పుననే సంభవించెనని యొఱుంగునది. బా - సంధి - 3౯ సూత్రము చొప్పున (అన్యంబులకు సహితము.....) నీ సూత్రపులక్ష్యములు మాఁటిని సాధింపరాదాయని శంకింపఁబడదు. అన్యంబుల కిత్యాదిసూత్రము సైతము ప్రయోగమూలకమే కావున నిది ప్రకృతసూత్రపు ప్రపంచమెయని గ్రహింప నగును. త్రిలింగలక్షణశేషమున నీసూత్రార్థమే పునరుక్తముగ నీక్రిందిరీతి నుప దేశింపఁబడెను. "ఆచ్చికసమాసంబులం దఱువగ వర్ణలోపాగమాదేశ వికారంబులు నిత్యవైకల్పికములుగాఁ జెక్కలు గానంబడియెడి. ఉదా:—అందాఁక (అంత+ దాఁక) ఇట్లు ఇందాఁక - ఎందాఁక - అచ్చుతెల్పు (అచ్చము+తెల్పు) ఆదోఁక

(ఆవు+తోఁక) ఆవల (ఆ+వలను) ఇట్లు ఈవల. ఇబ్బంది (ఇరు+పంది) = (అడవి పందికిని డూరఁబందికిని బుట్టినప ంది). ఇరుసెవి (ఇరుగు+చెవి). ఉద్దరి (ఉద్ద+దరి) = (వాటమై మిక్కిలి పొడవైన గట్టు) ఎడవంక (ఎడము+వంక) ఇట్లు వలవంక. ఎగుదల (ఎగువ+తల). ఇట్లు - దిగుదల. ఏటవాలు (ఏటము+వాలు) కప్పురవీడెము (కప్పురము+వీడెము) కవ్వడి (కవ+వడి) కుఱుమాపు (కుఱుచ+మాపు) గందవొడి (గందము+పొడి) గుండ్రకడుపు (గుండ్రము+కడుపు) గొబ్బండు (గొప్ప+పండు) చిత్తరుబొమ్మ (చిత్తరువు+బొమ్మ) చిమ్మనగ్రోవి (చిమ్మనము+గ్రోవి.) చిఱుచప్పుడు (చిఱుత+చప్పుడు) చెంద్రకావి (చెంద్రము+కావి). ఇట్లు చందురకావి. చనుమఱి (చను + మఱి) చప్పరమంచము (చప్పరము + మంచము) చొక్కసగతులు (చొక్కము+సగతులు = గుఱ్ఱము కల్లముమీఁది చక్కనైన తీఁగమోడిపని). తెగుదారి (తెగువ+దారి) దట్టకెంపు (దట్టము+కెంపు) దొంతర (దొంతి+తరఁగ) నడుఁరేయి (నడుము+రేయి) నాల్నాళ్ళు (నాలుగు+నాళ్ళు) నాటకసాల (నాటకము+సాల) నిక్కల (నిక్కము+కల) నిడుమోము (నిడుద+మోము) నెత్తపలక (నెత్తము+పలక) పసిపట్టు (పసిమి+పట్టు) పెందఱుము (పెనుపు+తుఱుము) పెత్తనము (పెద్ద+తనము) పొంగట్టు (పొన్ను+గట్టు) బాపురె (బాపు+పురె) బొబ్బులి (పెద్ద+పులి) బెల్లమండెఁగ (బెల్లము+మండెఁగ) బొందళము (బొంత+దళము) బోనపుట్టిక (బోనము+పుట్టిక) మిండతపసి (మిండఁడు+తపసి) ముంగల (ముందు+కలను) ఇట్లు - వెనుకల. ముయ్యేడు (మూఁడు+ఏడు) ఇట్లు ముయ్యాఱు (ఈరెండు శబ్దములు నీవఱుపు సాధింపఁబడినవి. ప్రౌఢ. సమా. ౧౦ సూ. కాన నిటఁజేర్చుట సరికాదని తోఁచెడిని.) మోసల (మొగి+సాల) వలిపవెన్నెల (వలిపము+వెన్నెల) వలచెవి (వలను+చెవి) వాతెఱ (వా+తెఱపి) వాలుఱమ్ము (వాలు+అమ్ము) వేగుఱుఁజుక్క (వేగు+చుక్క) సగపాలు (సగము+పాలు) సాఁబాలు (సాము+పాలు) సుంకసరకు (సుంకము+సరకు) ఇత్యాదు లూహ్యంబులు....."(ప్రౌఢ. సమా. 3౬ సూ.)

ఇది సమాసపరిచ్ఛేదము = సమాసపరిచ్ఛేద మింతతో ముగిసెను.

ఆంధ్రవ్యాకరణసంహితా సర్వస్వము

తద్ధితపరిచ్ఛేదము

క్వార్థే తసశ్చ విభక్తౌ స్యాత్. (ఆం. చిం. హలం. ౧౦ కారి. అహో. ౪౦౪ పుట.)

క్వచి త్ప్రత్యయ యోగేచ । తథాత్వ మభిధీయతే.

వన్నయా. (విభ్ర సంధి. ౨౫ కారి. అహో. ౧౦౯ పు.)

తర్క విమ. అన్యేచ కేచిదుపమా।నో త్తర పదలోప రూపకాఖ్యా

ద్యాః.....లోపశ్చ విభక్త్యాదేః । శబ్దేషు స్యా

త్సమాస కాణ్డేషు. (ఆం. చిం. హలం. ౧౬-౧౭ కారి. అహో. ౪౩౧-౪౪౭ పు.)

కల్పతరువు. తర్క విమ:—"తద్ధితః - పుం - వృత్తివిశేషే, తద్ధితా ఇత్యధి కారవిహిత ప్రత్యయేషు. తేచ ద్వివిధాః - ప్రకృత్యర్థ భిన్నార్థాః - స్వార్థికాశ్చ, తేభ్యః ప్రయోగేభ్యో హితః" (శబ్దా. చిం) అనుకోశము చొప్పున నాయాయర్థ ములకుఁ బ్రకృత్యర్థ భిన్నార్థ స్వార్థములకు హితమైనవనఁగా నాయాయర్థము లను దెల్పునవి తద్ధితములని యర్థము. "తస్యభావ స్త్వతలౌ. (౫-౧-౧౧౯.) ప్రకృతి జన్యబోధే ప్రకారో భావః, గో ర్భావో గోత్వమ్, గోతా." (సి. కౌ. తద్ధి. ౧౩౮౧ సూ.) "గుణవచన బ్రాహ్మణాదిభ్యః కర్మణిచ. (౫-౧ ౧౨౪.) గుణోపసర్జన ద్రవ్య వాచిభ్యో బ్రాహ్మణాదిభ్యశ్చ షష్ట్యన్తేభ్యో భావే కర్మణి చార్థే ష్యఞితావర్థః (బాలము.) జడస్య కర్మ భావో వా జాడ్యమ్. మూఢస్య భావఃకర్మ వా మూఢ్యమ్, బ్రాహ్మణ్యమ్....." (సి. కౌ. తద్ధి. ౧౩౮౪.) - మున్నగు సూత్రములచేత భావాదర్థములందు సంస్కృతవ్యాకరణమున 'త్వ' ప్రత్యయాదు లనేకములు విధింపఁబడినవి. అట్టి తద్ధిత ప్రత్యయాంతము లెల్లఁ దెనుఁగునఁ దత్సమములుగ వాడుకొనఁ బడుచున్నవి. ఉదా:—గోత్వము - గోత - జాడ్యము - జడత్వము = జడత - మూఢ్యము - మూఢత్వము - మూఢత - బ్రాహ్మణ్యము - బ్రాహ్మణత్వము - బ్రాహ్మణత. మొ. "యావాదిభ్యః కన్. (౫-౪-౨౮.) యావ ఏవ యావకః మణికః." (సి. కౌ. తద్ధి. ౩౦౬.) మున్నగు సూత్రములచేత స్వార్థిక కన్ ప్రత్యయాదులును

జెప్పఁబడియున్నవి. ఉదా:—యావము = యావకము. (లక్క). మొ. ఇట్లె స్వార్థికాది తద్ధిత ప్రత్యయములును ననేకములు గలవు. అట్టివెల్ల బహుళ స్మృతము లగుటచే సంస్కృతవ్యాకరణములవలననె తెలిసికొనఁగలను. ఇంక నాచ్ఛిక తద్ధిత ప్రత్యయములఁగూడి స్మృతములె యగుటచేత వానిలోఁ జాతికొకటిగ భావార్థక స్వార్థిక ప్రత్యయములను దిక్ ప్రదర్శనముగా భట్టారకుఁ డుపదేశించుచున్నాఁడు. క్వార్థే= సంస్కృతభావార్థక 'త్వ' ప్రత్యయముయొక్క యర్థమందు, విక్రతౌ = తెలుఁగున, తనశ్చ స్యాత్ = తనప్రత్యయమును నగును. చ శబ్దముహీమచే 'ఇమి' మున్నగు ప్రత్యయములును భావార్థమునఁ గల్గునని యెఱుంగునది. సమాసవృత్తియందు వలెనె తద్ధితవృత్తియందును దద్ధితవిగ్రహవాక్యమందలి ప్రాతిపదికమున కవయవము లగు సుబ్విభక్తులు (౩౮౮ | వివ) సంస్కృతవ్యాకరణములోని "సుపోధాతు ప్రాతిపదికయోః꠰" అనుసొప్పున లోపించును. అట్టి తద్ధితాంత ప్రాతిపదికముపైని వాక్యాన్వయ యోగ్యములగు సుబ్విభక్తులు నిల్చును. ఈవిషయములకు లోఁబడ్డ విభక్త్యాదే రితాద్యాది చింతామణిసూత్ర ముపలక్షణ మనఁదగును. ఇట్లె కృత్తులవిషయమునను నంగీకరింపనగును. ఉ. బంటుయొక్క+భావము = బంటు తనము=భటత్వము. ఉ. బంటుతనంబు మాటలకుఁ బాఱకు (ఉద్యోగ. 3 ఆ. ౫౯.) "బానసీఁడు - ద్వ - విణ - (బానసము+ఈఁడు.) ఉ.....బానసీని నొకనిన్..... (భా. ర. విరా. ౧ ఆ.)" (శ-ర) "జోదరి, జోజేరి. విణ - జూచము+అరి. ౧ జూచ మూడువాఁడు. ము. అరయం దప్పొకయింత నావలన లే దాధర్మపుత్రుండు జూ | దరి వెంటన్...(భా. ఉద్యో. 3 ఆ, 3౫3.) (శ-ర)" కయి ప్రయోగములలో "బాన సము+ఈ+ఁడు = బానస+ఈ+ఁడు = బానసీఁడు ; జూదము+అరి = జూద+అరి = జూదరి" అని ప్రక్రియ నరయునది. శూరుఁడు ధర్మవాచకము. శూరత్వము ధర్మ వాచకము, శూరత్వ ధర్మముగలవాఁడు శూరుఁడు, శూరుని ధర్మము శూరత్వము. త్వప్రత్యయము వలెనే యీ తన ప్రత్యయముసైతము ధర్మవాచకములపైనె నిల్చును. కాన "బంటుతనము = భటత్వముగలవాఁడు = బంటు" అని యర్థము. ఇట్లగుటచే నీభావార్థక ప్రత్యయములు పోఁడిమి వాఁడిమి మున్నగు ధర్మవాచక ముల పయి నిలువనేరవు. పెద్దతనము = చిన్నతనము మున్నగుచోటులందు 'పెద్ద - చిన్న' మున్నగు ధర్మవాచకములు స్త్రీసమునిశేషణములుగాన వానిపయి షష్ఠీవిభక్తి నిలువనేరదు. కాన దద్ధితవృత్తి విగ్రహవాక్యమునకై వానికి విభక్తి వివక్షించునపుడు (౧౦౭-౭౭౧-౭౭౧ | వివ.) తచ్ఛబ్దముతో నవి నముసించును గాన నట్టిరూప ముతో విగ్రహవాక్యము చేయవలయుననియుఁ దద్ధిత ప్రత్యయము నిల్చునపు డా

విభక్తితోఁ దచ్ఛబ్దము సైతము లోపించి ప్రాతిపదికమై నిల్చుననియు నెఱుంగ నగును. ఉదా:—పెద్దదానియొక్క+తనము = పెద్దతనము. చిన్నదానియొక్క+తనము = చిన్నతనము. ఇట్లె 'ఆకొన్నదానియొక్క+తనము = ఆకొన్నతనము' మున్నగు క్రియాజన్యవిశేషణములును దనప్రత్యయాంతము లగునప్పటి ప్రక్రియను వర్ణింపనగును. తే-గీ. దుర్బుద్ధితనము మాని (కర్ణ. 3 ఆ ౮౯) (దుర్బుద్ధివాని తనము.). సూచియిట్లు వివరింపకున్నను గొప్పతనము మున్నగు నాతని యుదాహరణముల ప్రక్రియకు వేఱుమార్గము లేదు. ఇట్లు వీని ప్రక్రియ నెన్ననగునని తెలిసి కొనక ప్రౌఢవ్యాకర్త "తనవర్ణకంబు పరంబగునపుడు తచ్ఛబ్దార్థంబునకు లోపంబు విభాషనగు.....పెల్లాకొన్నతనాన" (భీమ. 3 ఆ.) (ప్రౌఢ. తద్ధి. 3 సూ.) అని పునరుక్తముగా సూత్రించెను. "తన. ప్ర. భావార్థమున వచ్చు తద్ధిత ప్రత్యయము. .....కొన్నిచోట్ల క్రియాజన్యవిశేషణములనొంద విభక్తి నిమిత్తకము తచ్ఛబ్దము లేకుండఁగనే యియ్యది కలుపుచున్నది. ఉదా:—ఆకొన్నతనము - బర్వలేతనము. మొ." (సూ. వృ. ని.) అని సూ - వృ - నిఘంటువు ప్రౌఢవ్యాకరణ విషయములను స్వీకరించెను. ఇది గాణపతవివరణమునందును స్వీకరింపఁబడెను. (గాణ. తద్ధి. ౩౬౭ పుట.) క్వచి త్ప్రత్యయయోగే చేత్యాది కారిక యీ (౩౪౧ I విమ. ౩౭౦ విమ.) వఱకు వ్యాఖ్యాతము. ది-వి ప్రత్యయపరకత్వమునందువలెనె (రామునిదిశక్తి - దానిదికలరూపు - వారివ—నిశ్వాసముల) యీ తనప్రత్యయపరకత్వమునందును షష్ఠి ద్వితీయాకారమునందును. ఉదా:—రామునియొక్క+తనము = రామునిన్+తనము = రామునితనము. సీతయొక్క+తనము = సీత తనము. "యొక్క లోపించినట్టి డుమంతేతరాచ్చిక రూపములు ప్రథమైకవచన తుల్యరూపులై యుండును గాన నీప్రకరణమున నెల్లరూపములు ప్రథమైకవచనములుగనే నిర్దిష్టములగును" (బా. సా. పే 3౬౦ పుట.) అను వేటికావ్యాఖ్య కేవలము భ్రాంతిమూలకము. ఎల్లయెడలను నీ తనప్రత్యయము షష్ఠ్యంతమునకుఁ బరముగా భావార్థమున వచ్చును. కొన్ని స్త్రీపుంశబ్దములకు వచ్చునపుడు మాత్రమె పయి నుదాహరించినరీతిని తనప్రత్యయము చేరిన ప్రాతిపదికమున కవయవముగు షష్ఠీవిభక్తి లోపించినట్లు కనఁబడు. తక్కిన పుంలింగ సమాసములకును నపుంసకలింగ సమాసములకును 'పెద్ద' మున్నగువానికిని దనప్రత్యయ పరకత్వమున నట్టి ప్రక్రియ యుపచరింపదు. క్వచిత్ ప్రత్యయయోగే చేత్యాది కారిక చొప్పున ద్వితీయాకారముతోనె నిల్చుటయు నచటి ద్రుతము ద్రుతస్య సర్వత్రేతి సూత్రముచే లోపించుటయు సంభవించును. తత్సమ శబ్దములకును నీ తనప్రత్యయము వచ్చు

టయు నచ్చటి వర్ణియు ద్వితీయాకారమునకై నిల్చుటయు ద్రుతలోపము వచ్చు టయు సంభవించును. ఉదా:—మనుమనియొక్క+భావము (ధర్మము) మనమనిన్+తనము = మనుమనితనము - విలుకానితనము - రామునితనము - సీత తనము. మొ. "ఉ. సుందరకుండు నేనును నసూయతనంబున.....(దశకు. ౫ ఆ. ౪౫)... ఇట్లు స్వార్థమున 'తనము' కనబడుచున్నది." (సూ. రా. ని. తనము శబ్దమునొద్ద.) ఇట్టి ప్రయోగములు-భారతకుండుఁ గన్పట్టవు. ఉదంత స్త్రీసమములకును నదంత గుణవాచకములకును 'తన' వర్ణకపరకత్వమున సమాగమము ద్రుతకార్యములు నగును. (అర్థ-౯౭ I విష) సొగసుందనము తెల్లఁదనము - పరుసందనము. (ఉద్యో. 3 ఆ. ౨౩.) 'పరస' అను స్త్రీసరూపమును గలమ. (చూ. శ. ర.) ప్రయోగ ములు:—క. నెట్టన సభలో నేవుర । కెక్కెదుర నశాతితనము గాకెంతయు వా। రెట్టి తులువలో ద్రౌపది । నట్టుల పఱి చెడిదె జూదమాడరె యిందున్. (ఉద్యో. ౧ ఆ. ౩౮౪.) తే.....దుర్బుద్ధితనములు మాని.....(కర్ణ. 3 ఆ అర్థ.) (దుర్బుద్ధి = దుష్టబుద్ధిగలవాఁడు.) క. అని కొలిచి యే బృహన్నల । యను నామముతోడఁ గన్య కాంతఃపురవ । ర్తన మొనరించుచు లానికతనమున నిపుణుండనై యతని మెప్పిం తున్. (విరా. ౧ ఆ. అర్థ.) "లానికా. స్త్రీ. (లస+ణ్వుల్) నర్తక్యామ్. లాసకా ఽన్యత్ర" (శబ్దస్తో.) క. వెఱ పెట్టిదియో యొన్నఁడు । నెఱుఁగని నీయట్టివాని కెవ్వరొకో యీ । పిఱికితన మింత యలవడఁ । గఱపినవా రనుచు శౌరి కలకల నవ్వెన్. (ఉద్యో. 3 ఆ. ౫౭.) అర్థ I విషయమున 'చెడుగుందనము-అల్లందనము-పరుసం దనము - ఎఱుకుందనము' అనువాని ప్రయోగములు గలవు.

	తనవర్ణకఁబు కార్థంబుఁ దగు. ౧. కార్థంబనఁగా
బాలవ్యా.	భావంబు. ప్రకృతిజన్యబోధంబునందుఁ బ్రకారంబు
వివృతి	భావంబు. రామునితనము, మనుమనితనము, సీత
అర్థ I విష	తనము - గొప్పతనము - కొఱతనము - నల్లఁదనము -
	పుల్లఁదనము.

సంజీవని. అర్థ I విష:—ప్రత్యయమునిల్చుటకుఁ బూర్వపుశబ్దము ప్రకృతి. రామునితన మనుచోటి ప్రకృతియగు 'రామునియొక్క' అనుదాని బోధ మున - "రామత్వా వచ్ఛిన్నో రామః=" రామత్వమును ధర్మముతోఁగూడినవాఁడు రాముఁడు = రామునితనముతోఁ గూడినవాఁడు రాముఁడు - రామునితనమును ధర్మము (రామత్వధర్మము) ప్రకారమగుచున్నది యని తాత్పర్యము. 'రాముని యొక్క+భావము (ధర్మము)' అనుచోటి యొక్క విభక్తి బా. సమా. ౨౫

సూత్రముచేత లోపించుననియు నా సూత్రములోని సమాసశబ్దము తద్ధితవృత్తికి నుపలక్షణమనియు లేదా "సమాసము మున్నగువాని, విభక్తికి = విభక్త్యాదులకు" అని యచట వ్యాఖ్యచేయవలయుననియు సూరియాశయము. కావున యొక్క విభక్తిలోపింపఁగా "రామునితనము" అని రూపసిద్ధియగునని కాత్పర్యము. ఇక్కడ - మనుమనితనము - సీతతనము - మున్నగుచోటులను సమన్వయించుకొనునది. గొప్పతనము మున్నగుచోటులందు 'గొప్పదానియొక్క+తనము' అను విగ్రహమెన్ని విభక్త్యాదులకు లోపము సై వ్యాఖ్యచొప్పునఁ దచ్ఛబ్దార్థకశబ్దము నకు విభక్తితోఁగూడ లోపముగల్గఁగా 'గొప్పతనము' మున్నగురూపముల సిద్ధి గల్గునని గ్రహింపనగును. త్రిలింగలక్షణశేషకర్త యీరీతిని గ్రహింపక "తద్ధిత ప్రత్యయంబులు పరంబులగునపుడు పదంబుల డువర్ణకాదులకు లోపంబగు" (ప్రౌఢ. తద్ధి. ౧ సూ.) అనియు "తనవర్ణకంబు పరంబగునపుడు తచ్ఛబ్దార్థంబునకు లోపంబు విభాషనగు." (ప్రౌఢ. తద్ధి. ౨ సూ.) అనియు సూత్రించెను. ఈమార్గముచే "ఆగొన్నతనము" మున్నగు క్రియాజన్య విశేషణస్థలములుమాత్రమె కాక గొప్పతనము (గొప్పదానితనము) నల్లఁదనము (నల్లదానితనము) మున్నగునవి సైతము సిద్ధించునుగాని యందట్లు స్పష్టపఱుపఁబడలేదు. సూ. రా. నిఘంటు కర్తలీవిషయములను స్వీకరించుటలోఁ గ్రియాజన్యవిశేషణస్థలములందు మాత్రమె యీరీతి గల్గునని వివరించిరి. (సూ. రా. ని. 'తన' శబ్దము) (అర్వా విమ.) కొఱతనము = అల్పత్వము. నల్ల+తనము - మున్నగుచోటులందు బా. సంధి. 3వ సూత్రముచొప్పున నుగాగమమును ద్రుతకార్యములను నరయునది. ఈతన ప్రత్యయము సంస్కృత సమశబ్దములవిూఁదసైతము నిల్చునని పండితులు హేతువులె విశదీకరించుచున్నవి. అట్టి కవిప్రయోగము లేవఱకు అర్వా విషయ మునఁ బ్రదర్శింపఁబడెను.

ఇట విశేషం బుత్సర్గంబునకు విభాషను బాధకంబగు.

౩ స్పష్టము.

బాలవ్యాకరణ వివరణము. చిన్నాదులకు ఆకవర్ణకంబగు. 3. చిన్నకము. కన్నెకము. చిన్న - కన్నె - చుట్టము - దొంగ -

అర్వా II విషయము వేప - మిండ - లంజె. ఇక్యాదులు చిన్నాదులు.

ఉత్వంబున కత్వంబు ఆకము పరంబగునపు డగు. ర

తొత్తకము - వెడ్డకము - వెజ్జకము.

సంజీవని. అర్వా II విమ:—ఇటనఁగా నీతద్ధితప్రకరణమున నుత్సర్గమున కనఁగా సామాన్యవిధికి విశేషంబు వైకల్పికముగా బాధకం బగును. విశేషవిధి

సామాన్యవిధికి నిత్యముగా బాధకము కావలసియున్నను నిచట వైకల్పికముగా మాత్రమె బాధకమగునని యర్థము. ఆకాదిప్రత్యయములు భావార్థమున విశేషవిధులు విధింపఁబడునుగాని యవి వైకల్పికముగామాత్రమె యగుననియు వానివానిచోటులందు సామాన్యవిధ్యుక్తమగు తన ప్రత్యయము ప్రయోగాను సారముగా నిల్చుచునేయుండుననియుఁ దాత్పర్యము.

3 సూ. వ్యాఖ్య. చిన్న-కన్నె మున్నగుశబ్దములకు భావార్థమున ఆకవర్ణకముపాఠీకముగా వచ్చును. ఆకవర్ణకము రాసిపఠీమునఁ దవవర్ణకము నిల్చును. ఉదా:—చిన్నదానియొక్క+భావము (ధర్మము) చిన్నఆకము-చిన్నతనము. కన్నెఆకము-కన్నెతనము. చిన్నాదులాకృతిగణమనుచుఁ గొన్నిటిని సూచియొ వివరించెను. చుట్టముయొక్క+భావము(ధర్మము) చుట్టఆకము చుట్టదనతనము. ఇట్టిచోటులందలి 'ము'నుదానికి "పుం-ళ్ళ"లను బా. సంధి. 3౫౫ సూత్రమునొప్పన నిత్యము గాగ కుండు నట్లుగా 'మట్టప్రదనము' మున్నగుతీని రూపము ల సాధింపఁకలసి యున్నది. కానిఁ స్త్రీకరకత్వమున 'ము'వర్ణకమునకు 'పు-ంపు'లు వచ్చుటయు వానిపై నుగాగమమువచ్చుటయు లాక్షణిక మహాకవిప్రయోగసమ్మతములు కావు. అధర్వణ కారికకుఁ బొరపాటుగా సూరి యర్థముచేసికొనుటచే నాతఁడీవిధిని సూత్రములో నిల్పెనని యీవఱకు వ్రాయఁబడెను. (౯౭ I వివ. అూా వివ.) (ని స్తగ.). కావున, 'చుట్టముతనము' అనియొ యుండనగును - చుట్టప్రదనము మున్నగురీతిరూపముల

వి స్తగము. అూా II వివ:—"తద్ధితప్రత్యయైనను 'తనవర్ణకంబు పరంబగుచోఁ దక్కిన ప్రత్యయంబులంపం బలెఁ బ్రథమావిభక్తి మువర్ణకంబునకు లోపంబు సామాన్యంబుగా రాదు. ఈయర్థంబు సంధిపరిచ్ఛేదములోని ముప్పది యేనవసూత్రముచే 'తన' వర్ణకంబు పరంబగునపుడు 'పుంపు'లకు.....నుగాగమంబు విధించుటంజేసి యనుమేయింపఁబడుచున్నది." (బా. గు. ప్ర. తద్ధి. 3 సూ. వ్యాఖ్య. అూా పు. ద్వి. ము.) భావార్థక తనప్రత్యయము నిల్చునప్పటి విగ్రహములోఁ బూర్వపదము ప్రథమాంతమగుట యసంభవము. చుట్టముయొక్క+భావము=తనము మున్నగుచోటులందలిది ప్రథమా 'ము'వర్ణకము కాదు. అది ముగాగమము. ఇతర తద్ధితములందును నంతటను బ్రథమాంతమె నిల్చుననుట పొరపాటు. "కుంచముయొక్క+పరిమాణము = ఎఁడు = కుంచెఁడు" మున్నగుచోటులందును బూర్వపదము షష్ఠ్యంతమె యగును. సమాసవృత్తియందే సమాసము నకుఁ బ్రాతిపదికత్వము నంగీకరించి తదవయవములగు సుబ్విభక్తులకెల్ల లోపము చేయు సంస్కృతవ్యాకరణపద్ధతి నంగీకరింపక సమాస మధ్యగత విభక్తికి మాత్రము

సంగీకరింపరాదు.) ఆఁక ప్రత్యయప్రయోగములు:—గీ...బాల్యమగుఁ జిన్నఁఆఁక మన..... ..(ఆ. శ. ౨-౧౧౭.) క... । కన్నెఆఁకపు రతియుఁబోలెఁ గడునిం పొసఁగెన్ (గసుచ. 3 ఆ. ౧౧౭.) ద్వి. కఱిపినవాఁడవో కన్నెర్క మిడఁగ - (పండితా. పురా. ౧౧౪౫ పూ.) గీ. పాండవులు ధార్తరాష్ట్రులు పుండరీక । నేత్ర చుట్టఆఁకంబున సీకు నొక్క । రూప (ఉద్యో. 3 ఆ. ౧౭౬.) సీ. కులముఁలో వన్నె తక్కువ యయ్యినే గాధి, పట్టికి మేరక చుట్టఆఁకము (మనుచ.౨౪. ౭౩.) కు. దుర ముం దుర్గము రాయబారము మఁఆఁన్ దొంగర్క మున్.....(కాళ. శ. ౧౧౧.) (పయిఆఁక ప్రయోగములు. సూ. రా. ని. లోనివి.) క. కడు వేదఆఁకంబుకంఱెఁ గష్టము గలదే (నిక్ర. ౨ ఆ. శ. ర.) మ్రిండఆఁకము = జారత్వము. ఎ-గీ..... ఈ వి । భుండు పదియాఱువే లాండ్ర పిండు నిండు । మిండఆఁకమున...(షాంచా. ౨ ఆ. శ. ర.) ద్వి. ఎసఁగ లంజెఆఁక మే నీరాత్రి నేత (బసవ. 3 ఆ-౨౧౬.). ఱిక మనియు నర్వాచీనలువాడిరి. "ఱికము - దే - అప.....చ. అరయఁగఁ దల్లి కక్క-సెలియుండ్రకు దక్కును గల్గినట్టి చు । ట్టరికము వారికిన్....." (ప్రభా.

ప్రత్యేకముగా లోపమును విధించుకొన్న సూరి ప్రక్రియలోఁ దద్ధితవృత్తిలోని విభక్తి లోపించునటెఁడి సంస్కృతవ్యాకరణపద్ధతి నుపయోగించుట యాతని యుద్దేశ మని విశ్వసింపరాదు. సూరి యీ తద్ధితవృత్తి విభక్తిలోప విషయమును స్మరింప కయె విడిచెనని తోఁచెడిని. ఇంక - బా - గు - ప్ర - వ్యాఖ్యపఱిమున "రామని తనము" మున్నగుచోటులయందు 'స' మున్నగువాని లోపాభావ మెట్లు పొసం గును? ఇట్టియెడల నట్టిజ్ఞాపకములు లేవే. "చిన్నదానియొక్క+తనము" మున్నగు చోటులందుఁ దచ్ఛబ్దార్థకలోప మెట్లు? ఆట్లు వృత్త్యర్థకల్పనము చేయక సంప్రదాయ విరుద్ధముగ బా - సా - వే - వ్యాఖ్యాతవలె "చిన్నయొక్కతనము = చిన్నఆఁకము - తద్ధితవృత్తిని విభక్తిలోపము." (బా. సా. వే. 3౬౧ పు.) అని వచింపరాదుగదా. ఆచ్ఛికవిశేషణములపైఁ 'యొక్క' మున్నగు విభక్తులు నిల్పుట యాంధ్రవ్యాకరణ కవిప్రయోగ విరుద్ధముగదా. ఇంక సూరిగారి నుగ్విధాన జ్ఞాపకముచే మువర్ణక లోపాభావమును సాధించుకొందు మన్నచో విరోధము లేదు గాని యట్టి నుగ్విధాన మును దానికి మూలమగు పుంపులస్థితియుఁ దనవర్ణకపరకత్వమున నిరాధారములై య గ్రాహ్యము లగుచుండుటచేత (౯౭ I విప. ౮౮ విప.) చుట్టపుఁ దనము - చుట్టంపుఁ దనము మున్నగురూపములు గ్రాహ్యములు కానేరవు. గుప్తార్థ ప్రకాశికాకారులేని యట్టి ప్రయోగములు చూపకయె వాని నుదాహరించుట యుక్తముకాదు. (బా. గు. ప్ర. తద్ధి. ౩౮౯ పుట.)

3 ఆ. శ-ర.) "ఆకిమ - దే. అప.....క.....గధిక్యసకుం బో । దఆకిక మొసఁగెనని యజు నం । దఱు దూఱుట.. .....(భో. 2 ఆ. శ-ర.) ఎఱుఁగమి చీఁకటి నీ పె । ద్దఆకింబు దలంప నేమి తప్పు కలిగిన్ । .....(ా. 3 ఆ. 3౫౭.) అని తిక్కన శకటము ప్రయోగించెనుగాన నదియె ప్రాచీనరూపము. ఇట్లు పెద్దశబ్దమును "చిన్నా"దులలోఁ జేర్పనగును.

౮ సూ. వ్యాఖ్య:—ఆకిమ పరంబగుచో ముందటి 'ఉ'కార మకార మగును. తొత్తు+ఆకిమ = తొత్తఆకిమ = తొత్తుందనము = దాస్యము. వెడ్డ ఆకిమ = వంచన = కాపట్యము. వెజ్జఆకిమ = వైద్యము. వీనిస్థితి కాథారముగఁ బ్రయోగములు లభింపలేదు. 'తొత్తఆకిమ' అనుదానికి శబ్దరత్నాకరములోఁ జూపఁబడుటయె ప్రమాణముగ సూ. రా. నిఘంటువున వ్రాయఁబడెను. తక్కిన రెండును శబ్దరత్నాకరమునందుసైతము చూపఁబడలేదు. అందు వెడ్డుశబ్దము ధర్మవాచకముగ శబ్దరత్నాకరమునఁ బ్రదర్శింపఁబడియున్నది. ఆపఱమున ఆకిమ నిల్చుటే సరికాదు. ఇంక నీసూత్రమున కాథారమేమో తెలియకున్నది.

బాలవ్యాకరణ	పేర్వాదుల కిమి వర్ణకంబగు. ౫౫.
వివరణము.	పేరిమి - కడిమి - పేరు - కడు - మ్రుచ్చు - మేలు
అర్థ III విష.	చెలి - పోడి - వాఁడి - వేఁడి - ఇత్యాదులు పేర్వాదులు.

సంజీవని. అర్థ III విష:—పేరు మున్నగు శబ్దములకు భావార్థమున 'ఇమి' అను ప్రత్యయము వచ్చునని యర్థము. తనవర్ణకమునుఁ బ్రయోగానుసారముగ నగును. అర్థములు:—పేరు = అధికము - పెద్దది, కడు=గొప్పది, మ్రుచ్చు = దొంగ, మేలు = శ్రేష్ఠము (మేలు = శుభము - శుభమైనది యని యిట్లిది యర్థవిశేషములలో ధర్మవాచకము - ధర్మివాచకము నయి యున్నది.) చెలి = మిత్రుఁడు పోడి = ఒప్పదమైనది. ('ఒప్పు' అను ధర్మవాచిత్వమును గలదు.) వాఁడి = నిశితము (నైశిత్యమును ధర్మవాచిత్వమును గలదు.) వేఁడి = ఉష్ణము ('ఔష్ణ్యము' అను ధర్మవాచియు.) పేరు+ఇమి = పేరిమి = పేర్మి = ఆధిక్యము - గౌరవము. కడు+ఇమి= కడిమి = పరాక్రమము - బలము. ఈరెండుచోటులందును 'తన' ప్రత్యయ ప్రయోగము కానరాదు. 'పేఱుతనము - కడుతనము' అనురీతిగల తనప్రత్యయాంత రూపములు లేవు. బలశబ్ద వికృతి బలిమి. కాన శంకాస్పదముకాదు. "కడిమి-యు - దే - వి. ౧ అతిశయము. గీ. కినిసి యాఁకటి కడిమి న య్యనిలసుతుఁడు. (ఉ. రా. ౫ ఆ. ౧౦౧.).....3 పరాక్ర. ము అవె. సీలుఁ డలతే గతిఁ దేలు

వెండ్రుకల రా। కాసిబంటుఁ బొడివి కడిమి నొక్క । కడిమిఁ బెఱికైచె గడి జేజేలు మి। న్నునఁ జెలంగి కన్గొనుచుఁ బొగడఁగ. (శ్రీచ్ఛ రా. యు.) (ఈ యర్థము ప్రశస్తముగాఁ దోచలేదు.)" (శి-ర) కడు శబ్ద భావార్థకరూపమగు కడిమి శబ్దమూ ధిక్యమును దెల్పుట సరికాని పరాక్రమమును నెట్లు తెలుపునని శబ్దరత్నకర్తయెట్లు తలంచెనో తెలియకున్నది. సూ - రా - నిఘంటుకర్తలు దీనిని మన్నింపక భట్టార కుఁడె పరాక్రమార్థమునఁ బ్రయోగించె ననుకొనుచు నిట్లుదాహరించిరి. "కడిమి (డ్రి)వి. (కడు-త - కడుమై) ౧ బలము - పరాక్రమము-శౌర్యము. నీ..... నాకడిమి వినుము.....ఉ. క్రచ్చఱి నొక్క రక్కసుఁడ కాఁడు సురాసుర లెల్ల నొక్కఁడై । వచ్చిన నీవచూడఁగ నవార్యబలోద్ధతిఁ జేసి వారలన్ । క్రచ్చి వధింతు.....(భార. ఆది. ౬ ఆ. ౧౯౨-౧౯౯.) కాని యీ భట్టారక ప్రయోగమున 'నా కడిమి వినుమునఁగా నాయాధిక్యము = నాగొప్పతనము-నిను మనునర్థము సుసంగతమై యున్నది. ఈరెండర్థములకు నిట్టి సాన్నిధ్య ముండుటచేతనే యర్వాచీనులు పరాక్రమార్థమునందును బ్రయోగింపసాగిరని యెన్నఁగును. బా - సంధి - ౧౨ సూత్రము (౭౬ విష.) సమాస సంధి మాత్ర విషయక మగుటచేత 'కడు+ఇమి' అనుసంధిలో ద్విరుక్త టకారము రానేరదు. "చెలి+ఇమి = చెలిమి" మున్నగుచోట్ల బా - సంధి - ౧౧ సూత్రముచొప్పున (౭౫ విష.) నపదాది స్వర సంధి నిత్యముగ వర్తిల్లును. కొన్ని ముఖ్యములగు ప్రయోగములు:— క. సత్యము । వలనన ములు సూపు గౌరవంబున వేర్మిన్. (ఆది. ౪ ఆ. ౯౫.) సీ. జను లొక్క తఱిఁ దొల్లి సమయంబుఁ దమలోనఁ జేసి క్రూరతయు మ్రుచ్చి మియు ఱంకు । సైఁపక. (శాంతి. ౩ ఆ. ౩౫౭ శే. ర.) చ.....పగకు మేలిమి లేమి ధ్రువంబు కేవా.(ఉద్యో. 3 ఆ. ౩౧.) క. చెలిమియు సంభాషణమును । బలిమి.....(ఉద్యో. ౩ ఆ. ౪౬.) చ.....ఘనముగఁ జెల్మి సేయుము... (ఆది. ౩ ఆ. ౧౩౬.) తరోజ. చెలితనంబున గంగ చెల్వ పార్వతికి,.....(హరి. ఉ. ౭ ఆ. ౭౫ సూ. రా. ని.) క. మూఁడఱొహిణు లిమ్మెయిఁ । బోఁడిమి సెడి పాఱఁ బవనపుత్త్రుని యెదురన్ । వేఁడిమి సూఁపగ నొకఁడున్ । వాఁడి మగఁడు లేఁడ యేమునం గల దధిపా. (కర్ణ. 3 ఆ. ౩౫౭.) క. వేఁడికొని కృపణుఁడై కను । పోఁడిమి యిదియేల రాజపుత్త్రులు దమమై । వాఁడిమి దప్పిన నిప్పలు । వేఁడిమి చెడినట్లు జనులు విసి యులుకుదురే. (ఉద్యో. 3 ఆ. ౧౯౭.)

నవర్ణకంబు గుణవచనంబులకు నల్లాదుల కగు. ౬.

బాలవ్యాకరణ నల్లన - తెల్లన - నల్ల - తెల్ల - పచ్చ - ఎఱ్ఱ - చామ -
వివరణము. తియ్య - కమ్మ - పుల్ల - చప్ప - విన్న - తిన్న - అల్ల -
అర్థ IV విష. ఒయ్య - తిమ్మ - చక్క - వ్రేక - ఇత్యాదులు
నల్లాదులు.

సంజీవని. అర్థ IV విష:—గుణవాచకములకు నల్లాదులకు భావార్థంబు నందు న వర్ణకమగునని యర్థము. సామాన్య విధ్యుక్తరుకు తనవర్ణకము సైతము పాఠీకముగా వీలికిని వచ్చునని యొఱుంగునది. అర్థములు. "విన్నన=వైవర్ణ్యము - అల్లన = ఒయ్యన = మెల్లన - తిన్నన. తిమ్మన = స్వాస్థ్యము - వ్రేకన = భారము." (శ-ర). సమాసపరిచ్ఛేదమునందును నీ నల్లాదిగణము పేర్కొనబడినది. కాని యిందు 'చప్ప - ఒయ్య - తిమ్మ - చక్క - వ్రేక' శబ్దము లధికముగఁ జూపఁబడినవి. చక్క చిక్క నున్న మున్నగునవి పేర్కొనఁబడలేదు. ఆకృతిగణమగుటచే నిట్టి వ్యత్యాసము విరోధింపదు. అట్లయినను నీగణమునుండి "ఒయ్య - వ్రేక - చామ" శబ్దములు తొలఁగింపవలసి యుండునని సమాసపరిచ్ఛేదమున సవిమర్శముగా నిరూపితమయ్యెను. (అర్థ I విష.). 'చామనచాయ' అనుచో 'చామన' శబ్దము శ్యామల శబ్దభవ మనఁదగును. బా - సంధి - 3ఖి సూత్రము చొప్పున (ద-ద I విష.) నదంతగుణవాచకములకు వచ్చు నుగాగమ మిం నల్లాదులలోని శబ్దములకు మాత్ర మె వచ్చును. నల్ల+తనము = నల్ల+ను+తనము = నల్లఁదనము = నల్లాదనము పెద్ద - చిన్న మున్నగువానికిరాదు. పెద్దతనము - చిన్నతనము. మొ.

"గుణవాచకంబు క్రియావిశేషణంబగుచో నొక్కొడ నవర్ణకంబునకు బిందువు గానంబడియెడి. ఉదా:—మ. ససీ చక్కంగఁ బ్రియుండు.....(కాశీ. ౨ ఆ.)" (ప్రౌఢ. సమా. ౧౮ సూ.) (చక్కన+కన్ = చక్కంగన్) క. మనసు పొందు చక్కంబడునే. (ఉద్యో. ౧ ఆ. 3౧౨.) క.....చక్కంబెట్టువాఁడ నేఁ బాండవులన్. (ఉద్యో. ౨ ఆ. ౨౫౦.) తెల్లగన్ - నల్లగన్ మున్నగుచోట్ల 'తెల్ల=తెలుపు' మున్నగురీతిని విశేష్యములకు తెల్లాదులపై 'కన్' శబ్దము నిలువఁగా గసడదవాదేశమయ్యెనని యొఱుంగునది. సూ - రా - నిఘంటువునందు నల్లాదుల న వర్ణకరూపములు విశేష్యములుగఁ జూపఁబడినవి కాని వానిప్రయోగములు చూపఁబడలేదు. కొన్నిటికి ఆంధ్రభాషార్ణవము ప్రమాణముగాఁ జూపఁబడెను. కొన్నిటికి శబ్దరత్నాకరము బ్రౌణ్యనిఘంటువును ప్రమాణములుగాఁ జూపఁబడెను. ఇఁక నీ న ప్రత్యయాంతరూపములెల్ల విశేషణము లనఁగా ధర్మవాచకములఁగాను నంగీకరింపఁబడినవి

అట్టి విశేషణత్వమునకుఁ బ్రయోగములు బహుళముగాఁ జూపఁబడినవి. కాని యా ప్రయోగములెల్ల నప్రత్యయాంతముల విశేష్యతకే యనఁగా ధర్మ్మవాచకత్వ మునకే లక్ష్యములనియు సూ - రా - నిఘంటుకారుల ప్రమాదమున నవి విశేష ణతా స్థాపకములుగా నుదాహృతము లయ్యెననియుఁ జెప్పుట సాహసముకాదు. నవర్ణకము ధర్మ్మవాచకమనియు నివర్ణకము ధర్మ్మివాచకమనియుఁ బ్రసిద్ధియున్న సంప్రదాయమును సూ - రా - నిఘంటుకారు లుల్లంఘించుట యుక్తముకాదు. "నల్లన. వి. (∠నల్ల) కృష్ణవర్ణము. సీ.....నల్లన నల్ల కప్పు కం దవఁగను నొప్పుఁ గృష్ణ ! వర్ణఁబు.....(ఆం. భా. ౧-౧౦౮.) విణ - నల్లనిది సీ..... శ్రీనారి తద్విషంబు । ధీరుఁడై యూరఁగిం చిన దేహ మెల్ల । నల్లనయ్యెను వ్యాపించి నాఁటనుండి. (గళా. ౩ ఆ. ౩౨౦.) సీ. మేరుశృంగములపై మేఘముల్ దిగుదీతి నాతి చూచుకములు నల్లనయ్యె. (ఉ. రా. ౨ ఆ. ౧33)" (సూ. రా. ని.) ఇచ్చెయంతటను వ్రాయఁబడెను. రెండుచారిత్రులుగాను "నల్లన+అయ్యెన్ - నల్లనిదయ్యెను నల్లనయ్యెను" అని పొగపాటుగా నర్థముచేసికొనుటచే నిట్లు వ్రాయవలసెను. అగు ధాతువునకు 'కలదిమిగు' అనుసర్గ మున్నదని వీరు తలంపరైరి. "దేహము నల్లనయ్యె = దేహము నల్లఁదనముగల దయ్యెను." "చూచుకములు నల్లనయ్యెను = చూచుకములు నల్లఁదనముగల వయ్యెను." అని యచటి కవి వివక్షితార్థముల నెన్ననగును. సూ - రా - నిఘంటుకర్తలు పూర్వోత్తర సందర్భ ములను జూచికొనక విస్తరించిరేకాని పై యర్థ మగుధాతువునకు వీరే చూపి యున్నారు. "అగు = (వు) బొ - అక్రి.....౧౫. కలదియగు - కలిగియుండు. క.....శంభుం । గనిసతి నివ్వెఱగై ని । ల్చెను వడఁకుచు (నన్ని. కు. సం. ౭ ఆ. ౮౯౬.) క.....ప్రతి పై । న్యము దెర మొగమయ్యెఁ బటుగుణధ్వని చెలఁగన్. (ద్రోణ. ౫౫ అ. ౧౧౭.) రు. ఖుసీమీరన్ సురథాజీ నిండకొలువై. (హర. పీఠి ౨౨ ప.) గీ. ఆలుబిగడును నొకకుత్తు కైనఁగాక । యిట్టి ధర్మంబు మిన్నక యొట్టు కలుగు. (హర. ౨ ఆ. ౬౦.)" (సూ. రా. ని.) శబ్దరత్నాకరకర్త యీ నవర్ణకాంతములు విశేష్యములె యనఁగా ధర్మ్మవాచకములె యనియు నవి 'ఇ' ప్రత్యయముతోఁ గూడి ధర్మ్మివాచకము లనఁగా విశేషణములగుచుండు ననియు స్థూలాశయముగా వ్రాయుచువచ్చెను. "నల్లన - నై - వి. నలుపు. కృష్ణవర్ణము. (విశేషణముగుచో ఉ. నల్లనివాఁడు పద్మనయనంబులవాఁడు.....(భాగ. ౧౦ స్కం. పూ.) (చూ అలకన) అలకన. దే. వి. సూత్మత.....విణ - సూత్మము. "అలకనికెల్వి" (హరి. ఉ. ౭ ఆ.) 'అలకనిజీబు' (స్వా. ౬ ఆ.) (విశేషణమైనప్పుడు

సమూహమునందు కడపటి అకారమునకు ఇకారము వచ్చెడి)." (శ-ర) ఇట్లే యంత టను వ్రాయఁబడియున్నది.

బాలవ్యా. ఇకవర్ణకం బగ్గలాదులకగు. 2.

తుర్ఫా V విషయము అగ్గలిక. ఒమ్మిక - అగ్గలము - ఒమ్ము.

సంజీవని. తుర్ఫా V విష:—అగ్గలము = అధికము, అగ్గలిక = ఆధిక్యము, ఒమ్ము = ఒప్పిదమైనది, ఒమ్మిక = ఒప్పు - పొలుపు. "అగ్గలము+ఇక=అగ్గలిక = అగ్గల మైనదాని భావము. (ధర్మము)" అనుచో 'ము' మున్నగు భాగము లోపించి 'అగ్గల' అను ప్రాతిపదికము నిల్వఁగా(తుర్ఫా I విష.) బా - సంధి - ౧౧ సూత్రముచొప్పున సవదాదిస్వర నిత్యసంధిచే "అగ్గలిక" అనురూపము సిద్ధించును. చ.....అ। గ్గలిక నెదిర్చి యిట్లనిరి. (భీష్మ. ౩ ఆ. 3౩౫.) అగ్గలికమని నపుంసక సమరూపమును గలదు. సీ. చతురంగబలపతి సాంద్రతఁ గవిసిన యగ్గలికమునకు బెగ్గడిలక। ..... (విరా. ౪ ఆ. ఒ౩.) సీ. ఆర్చినఁ బేర్చిన యగ్గలికంబున నాసూతనందనుఁ డతని సూతుఁ। జంపి కేతువు ద్రుంచి శాతశరంబుల నంగంబు నొప్పించె. (కర్ణ. ౩ ఆ. ౧౯౧.) "ఒమ్మిక - వి - (∠ - ఒమ్ము.) ౧ పొలుపు - అందము - వ. శ్రీకారంబుల బోకయుఁ దొమ్మిదింటి లెక్కల యొమ్మికయు మోదుగు విరుల సిరులును పోసరించి వాసివడయు శ్రుతిశిష్కలికలును (పాండు. 3 ఆ. ౧౭౯. ప్రబంధ. ౫౩.) (సూ. రా. ని.)" అని యిట్లొమ్మిక శబ్దమునకు 'ఒమ్ము' అను ధర్మవాచకము మూలమని యంగీకరించియు సూ - రా - నిఘంటుకర్తలు 'ఒమ్ము' శబ్దమునకు 'పొలుపైనది - అందమైనది' అనునర్థము నీయకుండుట యుక్తముకాదు. "ఒమ్ము.....విణ - (హొమ్ము) స్థూలము - పెద్ద.....క. కుసులో యొమ్మగు తుమ్మెద। గఱులో..." (సూ. రా. ని.) అనుపద్యమునఁ దుమ్మెదగఱుల కొమ్మగు ననఁగా నొప్పిదముగు నను నర్థమె సుసంగతమై యుండును.

మగఁటిమ్యాదులు యథాప్రయోగంబు గ్రాహ్యం
బులు. ౮.

బాలవ్యా. వివరణము. తుర్ఫా VI విష. మగటిమి - మగతనము - వేదఱిమి - ఒజ్జనము - కోటరము - కోడంట్రము - కోడంట్రికము - కోడ ఱికము - కోమలికము - చెలికారము - తెలుపు - ఎఱుపు - పసుపు - నలుపు - ఱికాదులు రానిపఱ్ఱు మందఁ దనప్రత్యయం బన్నింటి కగు. చిన్నతనము - ముచ్చుఁదనము - నల్లఁదనము - అగ్గలంపుఁ దనము - ఒజ్జతనము.

సంజీవని. ఆర్ VI విభ:—మగటిమి మున్నగు భావార్థకరూపములు సుసాధములు కామింజేసి మహాకవి ప్రయోగానుసారముగా వాని వాని రూపములను గ్రహింపవలయునని యర్థము. అట్టివానిలోఁ గొన్ని యిట సూరి ప్రదర్శించుచున్నాఁడు. మగటిమి = మగతనము = పౌరుషము=శౌర్యము. (మగ+ట్+ఇమి) నా। మగటిమిఁయు లావు మాన్పుట। తగవా గురునకు.....(ద్రోణ. ఆ ఆ. 3౫౯.) ఉ.....అగ్గునుం। డే విడిపించు మేదిని గడింది మగటిమి యుల్ల సిల్లఁగా। .....(ఉద్యో. ఆ ఆ. ఆఒ౭.) చ.....ఏ। డ్తెఱ నని నేయుఁ బూనితిఁ గడింది మగటిమి తోడు సాలదే. (ఉద్యో. ఆ. ఆ. ఆ౯౫.) "వేదతిమి - ద్వ - వి - ఁ దారిద్ర్యము (చూ. వేదర్శి.) ఆ పిఱికితనము. తే. దండివై లెమ్ము మనసు వేదతిమి విడిచి. (భీష్మ ఁ ఆ. ౯౯౭.) వేదర్శి - ద్వ - వి. వేదతిమియొక్క రూపాంతర ... ద్వ్యర్థము... కీ. కర్మఁ బున్నఁగాఁ బూతకిల లోపలనులేక వేదర్శికమును బొందిలేక. (పంచ. ... ౫ ఆ.)" (శ-ర) బా - తద్ధి-3 సూ - వేదతికము= వేదతనము. "ఒజ్జ ... - వి - (౭ ఒజ్జ ఒజ్జతనము. కీ.....నాపసాని। యొజ్జన మొనరిం ... నుపాకటంబున బుణాగ్రకాల్ గడఁ బ్రోలుచొచ్చి. (కళా. ౭ ఆ. ౮౩.)" (సూ. రా. ని.) ఒజ్జనము = ఉపాధ్యాయత్వము. బా - తద్ధి - 3 సూత్రము చొర్వున తికప్రత్యయము వచ్చుటయుఁ గలదు. "ఒజ్జతికము = ఒజ్జతనము. ఉ. చిత్తరు బిళ్లరుల్ నడ భఁజించి రగన్ జిగి నీలికాసె దళ్లో్ తెడు పాత్ర కత్తియల కొజ్జతికంబు వహించి..... ...(చం రా. 3 ఆ. ౬౮.)" (సూ. రా. ని.). కోటరము=కోడలితనము. చ.. .....చె। చ్చెరఁ జని కోటరంబు దగఁ జేయుదునో... (ఉద్యో. 3 ఆ. ౧౧౩.) కోట్రమనియుఁ గలదు. "సీ. వైవాహిక క్రియావ్యసనంబు గొన్నేండ్లు గొన్నేండ్లు కోడండ్ర కోట్రములును." (వి. పు. ౫ ఆ. ౧౮౭. సూ. రా. ని.) "కోడంట్రము. దే-వి - కోటతికము. క. ఓ। రమణీమణి నీకోడం। ట్రము నెఱుఁగరు వారు యోగ రసనిశ్చలతన్. (కళా. ౭ ఆ. ౮౯.) కోడంట్రికము. దే-వి-(కోడలికనము.) క. పకపక నగి దళకంరు డు। సకినా తనుజునకు నీవు సతివై కోడం। ట్రిక మెపుడు చేసితివి.....(ఉ. రా. ౪ ఆ. ౨౦౬.)" (శ-ర) "కోడతికము = కోడంట్రికము. (కోడలు+తికము).....కీ. కోడంట్రమనఁగఁ గోడతిక మంచన స్నుషాత్వ మలరును. (ఆ. భా. ౨-౧౧౧.) కోటతికమనియుఁ గలదు. "కోటతికము = కోడంట్రికము. వి (౭కోడలు).....చ. పలుకుఁ బడంతియే యువిదాజ్జలఁ గోటతికంబునే కుం. (రాసూ. ౧ ఆ. ౨ ప. శ్లో. ర. పా.)" (సూ. రా. ని.). ఈపద్యమున 'కోడతికంబు' అనియే కవిప్రయోగించి యుండు

ననుటలో బాధయగపడదు. ఈపదమందలి టకారస్థితికి బలమైన ప్రమాణము కానరాదు. "కోమలికము. వి - (∠కోమలి) సౌందర్యము - చక్కఁదనము. క. ఈ ము క్కీ చెవు లీమొగ। మీ మేలిమి పాలుపుగలదె యీ చెలువకు నీ। కోమలిక మెఱుఁగుటకు నై।..... (భాస్క. రా. ఆర. ౧ అ. ౧౮౮.) సీ. మెఱుఁగారు ముంజియు మేని కోమలికంబు. .. (కళా. ౪ ఆ. ౪౪.)" (సూ. రా. ని). కోమఁ శబ్దము సంస్కృతము. కోమలము = మృదువైనది కోమలా - కోమల = మృదువైనది. దీని ప్రక్కృతి. కోమలి = మృదువైన శరీరముగల స్త్రీ. దీని భావార్థకము. "కోమలికము = మార్దవము" అన్నను యుక్తమె. ఇట్టి స్థితిలో "కోమలి శబ్దంబుపైఁ గ ప్రత్యయంబు లేదా కోమలశబ్దంబుపై ఇక ప్రత్యయము గలుగఁ గోమలికమును రూపమయ్యెను" అని (బా. సా. పే. 3౬౪ పు.) పేటికావ్యాఖ్యాత వ్రాయుట సరికాదు. సంస్కృత కోమలశబ్దముపై నాచ్ఛికమును 'ఇక' ప్రత్యయ మగుటయు నట నపదాది స్వరసంధి వర్తించుటయు నసంభవములు. కోమలి శబ్దంబుపైఁగ ప్రత్యయం బనుపఱి మిక్కింది యసుగాగమము బా - గు - ప్ర - వ్యాఖ్య మూలమున సంభవించియుండును. "కోమలిశబ్దంబుపైఁ గ ప్రత్యయంబు- ఆపదాదిస్వరసంధి. (చూ. సంధి. ౧౧ సూ.)" (బా. గు. ప్ర. ౨౦౭ పుట. ప్రథమ ముద్రణము. ౨౯౩ పుట. ద్వి. ముద్ర.). హలాదిక ప్రత్యయవిధానమున నపదాది స్వరసంధి కేవలము నసంగతముకదా. "చెలికారము. వి. (చెలి+కారము) చెలిమి - స్నేహము. క. నెలకొను చుట్టఱికంబును। జెలికారము.....(యయా. 3 ఆ. ౮౯.)" (సూ. రా. ని.). బా - తద్ధి - ౫ సూత్రముచొప్పున "చెలిమి = చెలితనము" అని సిద్ధించును. ఇట్లు సూరి 'చెలికారము' అనురూపమును సాధించి యుండఁగాఁ ద్రిలింగలక్షణశేషకర్త దీనికిఁ బ్రత్యేకముగా సూత్రించుట (ఆంధ్ర V విస్తరము.) పునరుక్తమనఁదగును. "చెలికారము - చెలిశబ్దంబుపై భావార్థంబునందు 'కార' ప్రత్యయంబు. 'నయగారము (మృదుత్వము) నుడికారము, (మాట చమత్కృతి) కొలగారము' ఇత్యాదులుపై దానివలె గ్రహింపవలె." (బా. గు. ప్ర. ౨౯౩ పుట. ద్వి ముద్ర.) అను గుప్తార్థప్రకాశికా వ్యాఖ్య ప్రమాదికము. 'చెలికారము - నయగారము' అనునవి భావార్థకరూపములు. నుడికారములోని కార ప్రత్యయము స్వార్థికము. (చూ. ప్రౌఢ. తద్ధి. ౧౩ సూ.). తెలుపు మున్నగునవి తెల్ల మున్నగువాని భావార్థకరూపములు. ఇవి తెల్ల మున్నగువాని స్వార్థికరూప ములుగ నైతము వెలయుచున్నవని సూ - రా - నిఘంటువున వ్రాయఁబడెను. శబ్దరత్నాకరమందు నల్లె చాలవఱకు వ్రాయఁబడెను. 'ఎఱుపు' అనుదానికి

మూత్రము రెండిటను విశేషణార్థము చూపఁబడలేదు. "తెలుపు[2] (తెల్పు) వి. [∠ తెల్ల) ౧ భావశబ్దము - తెల్లఁదనము. సీ. తెలుపును గప్పును వెలయఁగ మెఱుఁ గెక్కు తారకంబులఁ గల్కితనము దొడరి. (విరా. ౧ ఆ. ౨౮౫.).....విణ - తెల్లనిది - భవశబ్దము. క. తెలుపులగు చీరలను బూఁ । తలఁ బువ్వులను నొప్పి... (విరా. ౫ ఆ. ౩౧౫)" ఇట్టియుదాహరణముల నంతటను "అగు" ధాతువుసకుఁగల "కలదియగు-కలిగియుండు" (చూ. అగు. ౧౫ అర్థము. సూ. రా. ని.) అను నర్థము తత్తత్ప్రకృతి వ్యభిచారిత మనియు నకారణమున 'తెలుపు' మున్నగు పుపర్ణాంతములు 'తెల్ల' మున్నగు ధర్మవాచకముల ధర్మమునే తెలుపుననియు (తెల్లన మున్నగు నప్రత్యయాంతములవలెనే) గ్రహింపఁబడును. (ఎఱాప్ IV విభ.). కాని వాని ధర్మవాచకతను స్థాపించుచు వనఁదగు కొన్ని ప్రయోగములు కోశకారులచే నుదాహరింపఁబడియున్నవి. గీ. జ్యోత్స్న నాఁగఁ దమిస్ర నానుభయ భార్య । లుడు పతికి నందు నొకతె తె ల్పొర్తు నలుపు । తాను వారికి మెచ్చుగాఁ దాల్పఁ బోలుఁ । దెలుపు నలుపును నగు మేను నెలఁత యితఁడు. (నైష. ౮ ఆ. ౧౭౪ సూ. రా. ని. తెలుపు శబ్దము నొద్ద) ఇం 'దొకతె తెల్పొర్తు నలుపు' అనుచో 'నొకతె తెల్లనిది యొకతె నల్లనిఁ' యని కోశకారుల యర్థము. కాని యచట నొకతె 'తెలుపైనది - యొకతె నలుపైనది' యనురీతి నంతర్భూతమై లోపించియున్న యగు ధాతురూపములచే 'తెలుపుగలది - నలుపుగలది' యను నర్థములు లభించును గాన నచటి తెలుపు నలుపు శబ్దములు ధర్మవాచకములుగనే కవ్యభిచారితములని తోఁచెడిని. పయి పద్యము నుత్తరార్థమున "తెలుపు - నలుపును నగుమేను" అని యగు ధాతువు తోనె ప్రయుక్తమగుటచే వివాదమే లేదు. గీ. కలయ జగమునఁ గల యట్టి నలుపులెల్లఁ । దెలుపులుగఁ జేసి నీడలు దెలుపు సేయఁ । గా వశేముగామి..... (రుచ. 3 ఆ. ౩౭ సూ. రా. ని. తెలుపు శబ్దము నొద్ద.) ఇందుఁ బూర్వార్థమున 'నలుపులు - తెలుపులు' అను మొదటి రెండును భావార్థకములె యనుటలో విప్రతిపత్తియే లేదు. ఇంక 'నీడలు తెలుపు సేయఁగా' అనుచో నీడలను దెల్ల నివిగాఁ జేయుటకను నర్థమును బట్టి యచటి తెలుపు శబ్దము ధర్మవాచకమనఁగా విశేషణమని కోశకారుల యాశయము. కాని యచటను సైతము 'నీడలను దెలుపగునట్లు'గా నని యర్థము చేయవచ్చునుగదా. శబ్దప్రణాళినిబట్టి చూచినను 'నల్లది - నల్లనిది' అనునవి విశేషణము లనియు 'నల్లన - నలుపు నల్లఁదనము' అనునవి విశేష్యములనియుఁ దోఁచుచున్నది. 'అగ్గలంపుఁదనము' అనుచో సూరి పఱ్ఱమున. "అగ్గలము+తనము = అగ్గలంపు+తనము = అగ్గలంపు+ను+తనము =

అగ్గలంపుఁదనము" అనురీతిని రూపసిద్ధి - బా - సంధి - 3౫ సూత్రము చొప్పున సంభవించును గాని తనవర్ణక పరకత్వమున నుగాగమమును, దానిచే జ్ఞాపితమగు పు - ంపుల విధానమును కవిప్రయోగసిద్ధములు కావని యీవఱకు నిరూపింపఁ బడెను. (అర్థ II విష.)

నామ్నఃక వర్ణకః స్యాత్ । స్వార్థే స్యా దుత్వమపి పరే తస్మిన్. (ఆం. చిం. పాలం. ౧౧ కారి. అహో. ౪౦౪ పుట.)

నన్నయా. అ౦ విష. భవే త్కఃస్త్రీ సమా న్నామ్న । ఉత్వా ఽస్మిన్ పరే భవేత్. (విక్రీ. క్రియా. ౩౧ అహో. ౫౦౩ పుట.) అన్యేచ బహవో దేశ్య । వర్ణకా అర్థభేదకాః । క్వచి దన్యస్య లోపః స్యాత్ । క్వచి ద్వర్ణాగమో మతః. (విక్ర. అజం. ౫౩-౫3 కారి. అహో. 3౯ పుట.)

కల్పతరువు. అ౦ విష:—నామ్నః = ప్రాతిపదికమునకఁ, స్వార్థే = స్వార్థమందు, కవర్ణకః = కప్రత్యయము, స్యాత్ = అగును. పూర్వసూత్రము నుండి చ శబ్దానువృత్తిచే నిది వైకల్పిక మననగును. తస్మిన్ పరే=ఆ 'క' ప్రత్యయము పరమగుచుండఁగా, ఉత్వమపి = ముందటి 'అ' కారమునకు 'ఉ' కారము నయితము. స్యాత్ = అగును. కొన్నియెడల 'ఇ' కారమునకును 'ఉ'త్వమగును. ఉదా:—వెలఁదుక - నాతుక. మొ. దీనిచేఁ బ్రాతిపదికమునకెల్లఁ గప్రత్యయము గల్గు ననుకొనరా దనుచు నధర్వణుఁడు నన్నయాశయమును వివరించుచున్నాఁడు. స్త్రీసమూత్ - నామ్నః = స్త్రీసము నామమునకంటెఁ బరముగా నఁగా నాచ్చికమగు స్త్రీసము ప్రాతిపదికమునకంటెఁ బరముగా, కః, భవేత్ = కప్రత్యయము వైకల్పికముగ నగును. తస్మిన్ పరే = ఆకప్రత్యయము పరమగుచుండఁగాఁ బూర్వమున, ఉత్వమ్ = ఉత్వము, భవేత్ = నిత్యముగా నగుటయుఁ గలదు. స్త్రీసము ప్రాతిపదికముపైని 'క - ఉక' అను ప్రత్యయములు పాక్షికముగా నిల్చునని పర్యవసితార్థము. బియ్యము మున్నగు నపుంసక సమూదులపై నివి నిల్వనేరవని యొఱుంగునది. తద్ధితములలో స్వార్థికములెల్లఁ బ్రాతిపదికముపై నిల్చును. భావార్థకాదులు సు బంతములపై నిల్చుట సంప్రదాయము. కావుననే నన్నయాధర్వణులు 'నామ్నః' అని స్వార్థిక కప్రత్యయమును విధించిరి. ఉదా:—ముంచుక - ఎముక - ఎమ్ముక - నిప్పుక - మెలిక - పొత్తిక - చిఱుతుక - నాతుక - నెలఁతుక - మెఱఁతుక - మొలుఁతుక - ఒడఁతుక - ముడఁతుక - పొలఁతుక - వెలఁదుక. మొ. ఉత్వము వచ్చెనా నిత్యము

గానే వచ్చును. లేదా రానే రాదు.(కాన, నెలఁతక - మడఁతక మున్నగురూపము లనిష్టములని యొఱుంగునది. అపిశబ్ద మపిమాటే 'క' ప్రత్యయమును బాహుళకమని వ్యాఖ్య చేయునగును. మంచు - ఎమ్ము - నిప్ప - మెలి - పొత్తి - చిఱుత - నాతి - నెఱఁత (మెలఁత) మెలుఁత - పడఁతి - మడఁతి - పొలఁతి - వెలఁది. మొ. "౨౧౭ II విష- ౨౯౧ విష-" అను వానిలో 'ఒకర్తు - ఒకర్తుక - ఎవత-ఎవతుఁ' మున్నగునవి చూపఁబడెను. ప్రయోగములు. ఉ. మా లి శరంబు లొక్కమొగి మంచుక గప్పిన మాడ్కి. (నిర్వ. 3 ఆ. ౨౬.) ఎలమి దధీచిచే నెముకబలసి. (నరస. ౧ ఆ. ౧౧౬.) సీ. మొగిని దధీచి యొమ్మునఁ బుట్టదయ్యెనే, వాసవాయుధమైన వజ్రముదియు. (ఆది. ౬ ఆ. ౫౯.) గీ. ఎమ్ముకలు చల్లనట్టి చో పెఱుఁగఁ డయ్యె. (కాశీ. ౫ ఆ. ౭౩) ద్వి. మఱుఁడ్డ నిప్పక మూడ్క నున్నాఁడు. (హరిశ్చం. ఉ త్త. ౧౩౩ - ౩౩౪ పం.) (సూ. రా. ని.) క.....కురిసెన్ । గ్గనగనగన మనుచు నిప్పకలు గుప్పలుగన్. (పాండు. ౫ ఆ. శ. ర.) క. నిప్పలఁ బొరలిన యట్లయి । చొప్పడ దించుకయు నిద్ర శుద్ధవిచారా. (ఉద్యో. ౨ ఆ ౯౯) చ. ఒకఁడు.....ని । ప్పకలఁ బొంర్చినట్లు మదిపొక్కెఁడు. (ఉ. హరి. ౫ ఆ. ౨౮౭) "పొత్తి-వై - వి - ౧ మెత్తని సన్నని ప్రాతవస్త్రము.....క. అత్తతి నరవీఱల నా । పొత్తులలో శిశువు.....(కళా. ౫ ఆ.).....పొత్తికి - వై - వి - మెత్తని సన్నని చిన్న వస్త్రము. క. కురువీరుల గెలిచి తదం । బరములలోఁ జిత్రవర్ణ భాసురములుగా।.....బొమ్మ పొత్తికలకుం దెండీ. (విరా. ౪ ఆ. ౪౭)" (శ-ర). ఆ-వె. చిఱుత వాని కింత తఱుసంటి పలుకులు. (సభా. ౨ ఆ ౨౨౮.) ఆ-వె. చెలఁగి లేవనీడ్చు చిఱుతుకదానిఁ గ్ర । వ్యాది భోరమృగము లశనబుద్ధి. (ఆది. ౪ ఆ. ౪౬.) క. ఇమ్ముగఁ దద్ధూమా ఘ్రా । ణమ్మున గర్భములు దాల్చి నాతులు.....(ఆర. 3 ఆ. ౨౧౬.) "క. నను మున్ననఁ జేసి యనుచు నాతుక మ్రొక్కెన్. (కళా. ౧ ఆ. ౬౧.)" (సూ. రా. ని.) ఉ. ఆపురి మించటో వరుల నాడు మెలంతల గానమూధురిన్. హం. న. ౧ ఆ.) క.....మని । లోకము నేరుటయు నమ్మెలుత యెలుఁ గెసఁగన్. (ఆను. 3 ఆ. ౨౨౧.) పయి యానుశాసనిక ప్రయోగమునుబట్టి యంతటను 'ఉ' కారమధ్యమున దిద్దుట యుక్తము. మెలుఁత - మెలుఁతుక. శబ్దరత్నాకరములోని 'అ' కార మధ్యత నిర్యాలము. క. ఈ నెలత గన్న మున్నథుఁ । డైన. (విరా. ౨ ఆ. ౨౮.) సీ. గంధర్వ్య లేవురు గఱరని చెప్పె నన్నెలతుక మాటలు నిక్క మొకొక్కొ. (విరా. ౨ ఆ. ౨౯౫ శ. ర.) క. వెలఁది జొదంబు పానంబు వేఁట.....(ఉద్యో. ౨

ఆ. రహ.) "క. వే। వే లింటం జేజే నవ। లా లుండఁగ నీకు నివ్వెలందుక కొఱఁతే. (అచ్చ. రా. సుం.) (స్వార్థమున ఉక)" (శ-క.) "స్త్రీ పరూత్ - స్త్రీ లింగా దై ర్వికృతాచ్చ ప్రాతిపదికాత్ స్వార్థే క వర్ణకోపి స్యాత్." (అహో. రంర పు.) అని యిట్లుగ నహోబలపతి వ్యాఖ్యచేయుటలో నాతని యభిప్రాయమేమో తెలియకున్నది. స్త్రీలింగా త్తని వ్యాఖ్యచేసెనెకాని యట్టి సంస్కృత స్త్రీలింగ శబ్దముల కప్రత్యయము నుదాహరింప నైన లేదు.

అన్యేచేతి (౨౧౭ I ౨౩౧ విప.) అన్యేచ = నన్నయాథర్వణులు ప్రత్యేకించి పేర్కొన్నవే కాక, బహవః = అనేకములైన, దేశ్యవర్ణకాః = దేశ్యములగు కృత్తద్ధిత ప్రత్యయములు, అర్థశేషకాః = అర్థవిశేషములుగలని, ప్రయోగ దృష్టములగుచున్నవి. భావార్థమున సూరి చూపిన ఆక - ఇమి - న - ఇక- మున్నగు ప్రత్యయములును ముం దుదాహరింపఁబోవు సూరి సంగ్రహించిన ప్రత్యయ విశేషములును, ద్రిలింగ లక్షణశేషమున నుదాహరింపఁబడిన ప్రత్యయవిశేష ములును నథర్వణోద్దిష్టములె యని గ్రహింపనగును. క్వచిత్ = ఒకానొకప్పుడు దేశ్య తద్ధిత ప్రత్యయము పరమగుచుండఁగా, అన్త్యస్యలోపః స్యాత్ = ప్రకృతి యొక్క తుదివర్ణమునకు లోపము గల్గును. క్వచిత్ = ఒకానొకప్పుడు, వర్ణాగమో మతః = వర్ణవిశేష మాగమ మగుట సమ్మతమగును. ఉదా:—అంత్య వర్ణలోప మునకు:—కోడలు+ఆకము = కోడఆకము, ఒండు+టి = ఒంటి, చెలిమి+కాఁడు = చెలికాఁడు. మొ. వర్ణాగమమునకు:—మగ+ఇమి = మగ+ట్+ఇమి = మగటిమి. పేద+ఱ్+ఇమి=పేదఱిమి. ఈసూత్ర మాదేశాదులకును సులక్షణము. తెల్ల+పు= తెలుపు. కోడలు+ఇకము = కోడంట్రికము. అందము+కాఁడు = అందగాఁడు. మొ. కవిశిరోభూషణమున నన్యేచేత్యాది కారికల కీ క్రిందిరీతి నుదాహరింపఁబడెను."కల్లరి-వెరవరి (అరి మత్వర్థీయము) ముక్కిఁడి - వెరవిఁడి కట్టిఁడి - (ఇఁడి తదభావార్థకము.) ఎద్దడి. (ఎరవు+తడి = ఎద్దడి నీటిదారిద్ర్యము.) (ఇందుఁ దద్ధితప్రత్యయ మెట్టిదో తెలియకున్నది.) చలిమిరి - వలిమిరి (మిరి. స్వార్థిక ప్రత్యయము) (శబ్దరత్నాకరమున వలిమిరి శబ్దము లేదు గాని వ లి శబ్దమునకును శైత్యమే యర్థము.) కన్నెఱికము. (ఱిక ప్రత్యయము భావార్థకము) 'పలువరము - కనికరము - వేగిరము - తేజరము' వీనిలోని ప్రత్యయములు శబ్దరత్నాకరమునఁ జూపఁబడలేదు. 'తేజరము' అను శబ్దమె చూపఁబడలేదు. 'పలు+వా = పలువ = దఁష్టుఁడు' అని శబ్దరత్నాకరమున నున్నది. పలుమాటలాడుఁవాఁడని యర్థము చేయనగును. 'అర' 'ఇర' ప్రత్యయ ములు స్వార్థికములని యహోబలపతి యాశయము కానోపును. 'పలువరము. వై-

వి - ప్రలాపము - పలువరింత' అని శబ్దరత్నాకరమునఁ గలదు. 'కనియు = పరిపక్వ మగు' అను ధాతువు కలదు. దీనికృదంతము 'కనిక = మెత్తదనము' కానోపును. కనికర మునఁగా మనసు మెత్తబడుటయేకదా. 'వేగ' అను తద్భవముగలదు. వేగ+ఇరము = వేగిరము. తేజు+అరము = తేజరము = ప్రకాశము - తేజరిల్లు.) కోమలికము (కోమలి+ఇకము - ఇక భావార్థకము) దొరతనము ఇత్యాద్యా బహువో వర్ణకాఁ - స్త్రీ త్వే - ఒక్కతె - ఒకఁగు - ఓగ్గు - ఎవ్వతె అవ్వతె - ఇవ్వతె (ఈసూత్రపు ప్రయోగములంచఁ గానరావు) ఇత్యాద్యాక్షఁ - చెలికాఁడు = చెలిమికాఁడు - గట్టివాతనము = గట్టివాయితనము. మిండఁగీఁడు ఇత్యాదౌ లోపాగమకార్యమ్." (మిండ+గ్+ఈఁడు = మిండఁగీఁడు.) (అహో. 3వ పు) ఈయహోబల పండితీయోక్తులనె మూలముగాఁ గొని సూరి కొన్ని తద్ధిప్రత్యయవిశేషములను సూచించెనని యొన్ననగును.

బాలవ్యా. అరమురాదులకు స్వార్థంబునం దిక వర్ణకం బగు. ౯.

వివరణము. అరమురిక - ఆమిక - అరముర - ఆము - అల్లి బిల్లి-గండి - ౯౦ I విషయము. నడవడి - నాడు - నివ్వాళి - పొత్తి - మూన - మెలి - వాలు - ఇత్యాదు లరమురాదులు.

సంజీవని. ౯౦ I విష:—"అరముర. ద్వ - వి (అర+మురలుట) సందేహము. భేదము (అరమురము - తా మది నమ్మకున్నది విదర్భ నరేంద్ర తనూజ నిన్ను సు। త్రామఁడ వంచు నీ యరమురంబునఁ బో మనసీకు నీకు.....(నైష. ౮ ఆ.౭౫.)" (శ-ర). "అరమురిక - ఆఱముర - భేదము.....అరమురికయు లేక యందఱలోన। నిరవొంద సుగ్రీవు నిష్టుఁడై యుండె. (గంగ. రా. ఉ. ౯౭ పొ. ౨౮ పం.)" (సూ. రా. ని.). 'ఆఱముర' అనియుఁ గోళికారులుదాహరించుచున్నారు. "ఆఱమర - ద్వ - వి - (ఆఱ+మరలుట.) ౧ సందేహము. క. మఱియు నొకమాట యెవ్వరు। నెఱుగని యది దశరథునకు నేకాంతమునం। దఱిమురలేక దృఢంబుగ। నెఱుకపడఁ జెప్పు వింటి నే నొకరుండన్. (నిర్వ. ౯ ఆ. ౫౭.)" (శ-ర). "ఆము = ఆమి. వి. (సం - అహమ్.) మదము - గర్వము. సీ. ఆము లేకుఁగు సామి ముద్దుల పట్టి.....(రసిక. ౧ ఆ. ౩.) ఆమిక = హామిక. వి. (సం - అహమహమికా.) గర్వము - మదము. సీ. గర్వంబు మేనులు గన్నట్టు లుండెడు దొరల యామిక లెందుఁ దొలఁగిపోయె. (విజ. వి. పీఠి. ౪౩.)" (సూ. రా. ని.) "అల్లిబిల్లి దే - వి - పెనఁకువ. ౩ ఒద్దిక. గీ. అరిగి తనకూర్మి చెలులతో నల్లిబిల్లి । యగుచు..... (పర. 3 ఆ.౩౭౪.)" (శ-ర). 'అల్లిబిల్లిక' అనురూపమును గోళికారులు చూపలేదు

గాని 'అల్లిక బిల్లిక' అను దానిని జూపిరి. "ఉ..... । అల్లిక బిల్లికం దనరు... .....(కృ. శకుం. ౨ ఆ. ౨౨౦ సూ. రా. ని.)" గండి=కంథ్రము - సందు. 'గండిక' శబ్దమునకుఁ బ్రయోగము దొరకక కావలయు సూ - రా - నిఘంటుకర్తలు "గండిక= గండి. (శ-గ)." అని వ్రాసిరి. నడవడి = నడక - ప్రవర్తనము - నడవడిక శబ్దమున కును బ్రయోగము లభింపక కావలయును "నడవడిక - వి.....(శ-ర. చి. ని.)" అని సూ - రా - నిఘంటుకారులు వ్రాసిరి. 'నాడు' శబ్ద మీ గణములో నిర్బిందువు గానే బాలవ్యాకరణ ప్రథమ ద్వితీయ ముద్రణములందు సైతము వెలయుచున్నది. శబ్దరత్నాకరకోశమున కాలవాచక మగునపుడు 'నాడు' శబ్దము సబిందుకముగను దేశవాచకమగునపుడు నిర్బిందుకముగను జూపఁబడెను. సూ - రా - నిఘంటువున రెండర్థములందును సబిందుక నిరబిందుక యుక్తమనియు దేశవాచకమగునపుడు తత్వనిర్ణాయక ప్రయోగము లేవియు గన్పట్టుచున్న దనియును వ్రాయఁబడెను. కాఁబట్టియే 'నాడి' అనుశబ్దము సైతము సబిందుకము గాఁ జూపఁబడెను. "శ. ఆనా తిమ్మ నొడగు మఁటు । లన్నారని నీవు కోన కగు దెనిచో । న న్ను మెచ్చఁడు సు । న్నన్నా యాఁగుకొనఁ జాలు నట్టిదె చెపుమా" (అచ్చ. రా. అయో. ౧౯౦ శ-గ. నాడిక శబ్దముకొఱ్ఱ.) నివ్వాళి = నీరాజనము. శబ్దరత్నాకరమున నివ్వాళికయనియుఁ జూపఁబడెనుగాని "ద్వి. వనజ లోచనలఁ నివాళిక లొసఁగ. (రంగ. రా. బాల. ౭౫ పేజీ.)" (శ-ర). అని నివాళిక శబ్దమునకు మాత్రమే ప్రయోగము చూపఁబడెను సూ - రా - నిఘంటువున "నివ్వాళిక" శబ్దమే చూపఁబడలేదు. నివ్వాళి శబ్దము సప్రయోగముగఁ జూపఁబడినది. పొత్తి = పొత్తిక=మెత్తని సన్ననివస్త్రము. "శ. బొమ్మ పొత్తికలకుం దెఁడీ. (విరా. ౪ ఆ. ౪౭) స్త్రీసమ 'మూన' శబ్దము శబ్దరత్నాకరమున కుడపార్థకముగఁ జూపఁబడెను. ప్రయోగము లేదు. కాని మూనిక శబ్ద మూచ్ఛికము మూన శబ్ద రూపాంతరముగాఁ జూపఁబడలేదు. 'మూన' అను నాచ్ఛికపు స్త్రీసమశబ్దము సంస్కృత మూనశబ్ద వైకృతమని వైకృతదీపికలో నున్నది. 'మూనిక' అను సంస్కృత మూనికా శబ్దము శబ్దరత్నాకరమునఁ జూపఁబడినది. "మూనికా - ఆ - స్త్రీ. అఞ్జలి ద్వయ పరిమాణమ్" మదర్థమ్. తె. ౧ మూనెఁడు" అని సర్వశబ్ద సంబోధినీ కోశమునఁ గలదు. "మెలిక - వై - వి - మెలి = మెలుసు = పెన" అని యిట్లు శబ్దరత్నాకరమున 'మెలి = మెలిక' అనునవి రెండును జూపఁబడినవే కాని ప్రయోగము చూపఁబడలేదు. వాలు = వాలిక = దీర్ఘము "శ. అకటకట యు త్తరుఁడు గొం । డొక కాంభోజుండునుం గడుం బాలుఁడు వా । లిక నైదువ లాడిన నే । ల

కొఱఁగి యొప్పి రభిమన్యు లక్ష్మణుల క్రియన్. (స్త్రీ. ౩ ఆ. ౮౪ ప.) గీ. వాలుగాఁ గైవ్రాలు.....(రామా. ౧ ఆ.)" (శ-ర). శా. ఆవాలుం గనుదోయి యానగు మొగం బాగుబ్బ పాలిండ్లు పెం। పావేణీ భరము.....(పి. శకుం. ౩ ఆ. ౧౮వ.) (శ్రీ. అప్పక. 3 ఆ. 32౪ ప.)

ఉక వర్ణకంబు చిఱుతాదులకు స్వార్థంబునం దగు. ౧౦.

బాలవ్యాకరణ వివరణము. చిఱుతుక - నాతుక. చిఱుత - నాతి - నెలఁత - మెలఁత - పడఁతి - మడఁతి - పొలఁతి - వెలఁది - అ౯ం II విషయము. నిప్పు - ఎమ్ము - ఇత్యాదులు చిఱుతాదులు.

సంజీవని. అ౯ం II విష:—"నిప్పు - ఎమ్ము" అను రెండిటిలో "ఉ"కార మున్నను వేఱుగ 'క' ప్రత్యయవిధాన మేలకుని తలఁచి సూరి వానికిని 'ఉక' ప్రత్యయమునె యుపదేశించెను, అంతటను బా - సంధి - ౧౧ సూత్రము చొప్పున నపదాది స్వరసంధి నిత్యముగా నగును. పఱు వానిలోఁ చెక్కిటి కీవఱకు విపులముగా అ౯ం విషయమునఁ బ్రయోగములు చూపఁబడెను.

కాఁడు ర్గాఁ డుర్భవే దీఁడు।ర స్తిత్వా ద్వ్యర్థబోధకాఃl
ఏకత్వ వాచకా త్ప్రుంసి। స్యా దాఁడు స్త్వన్యార్థా
మతః। స్త్రియా మూఁడి ర్బహుత్వే స్యాత్ । పుంసి
దీర్ఘా న్ని రుచ్యతే. (విక్ర. అజం. ౫౦-౫౧ కారి.
అహో. 3౪౯ పుట.)

కల్పతరువు. అ౯ం విష:—ఈ కారికలు ౧౯3 విషయమున వ్యాఖ్యాత ములు:—ఏకవచనాం తాచ్ఛిక శబ్దములకుఁ బరముగ నస్త్యర్థమునందును గొన్నియొడల స్వార్థమునందును బహుత్వమున 'కాఁడు' అని కొన్నిటికిని 'గాఁడు' అని కొన్నిటికిని, 'ఈఁడు' అని కొన్నిటికిని వచ్చును. ఆఁడు ప్రత్యయము ప్రథమా బహువచనమునకుఁ బరముగా వచ్చును. ఆబహు వచన ప్రత్యయము లోపింపదు. బహుతీత్వమున 'ఆఁడి' ప్రత్యయ మగును. అపు డును లుప్రత్యయము లోపింపదు. 'విల్లు కాఁడు - అందగాఁడు . కొండీఁడు - వగ లాఁడు' అనునవి పుంలింగ సబురూపములు. డుమంతరూపములు. ఇవి ఏకాదిగణము లోనివి.'దీర్ఘా న్ని రుచ్యతే' అనుటచేతఁ బయివిషయము స్పష్టపడుచున్నది. 'వగ లాఁడి' అను రీతిగల రూపములు మాత్రము స్త్రీసబురూపములు. ఆఁడి ప్రత్యయవిధి సందర్భమునకయి 'కాఁడు' ప్రభృతు లట్లు పేర్కొనఁబడినవి కాని యవి నిజముగా 'కా - గా - ఈ - ఆ' అను ప్రత్యయములె యని గ్రహింపనగును. మఱియు నీతద్ధి

తాంత ప్రాతిపదికముల దీర్ఘము హ్రస్వము కాదని విశదపఱుచుటకును బ్రథమైక వచనాంత పరినిష్ఠితరూపములు వేరొక్కనఁబడినవి. 'స్త్రియా మాఁడిఁ' అని యుపదేశించియు నథర్వణుఁడు 'కత్తె - కత్తియ - గత్తె - గత్తియ' ప్రత్యయముల నుపదేశింపకుండుట నరయఁగా నవి 'కా-గా' ప్రత్యయములపై ('ఎవ్వతె - ఒక్కతె' మున్నగువానియందు వలెనె) 'తె' అను దానిని నిల్పి సాధించుకొనవలయు ననియాతఁడు తలంచినట్లు విశదమగుచున్నది. ౬౯౨ | విషయమునందును ౬౯౧ విషయమునందును జెప్పఁబడినరీతిగా 'వేటకా+త్+ఎ = వేటకత్తె' "అందగా+త్+ఎ = అందగత్తె" అని సాధించికొనవలయును. ౬౯౦ విషయమునఁ జెప్పఁబడిన రీతిని దద్ధిత ప్రత్యయ పరకత్వమున ఖర్ణాగమాదులు ప్రయోగానుసారముగా నంగీకార్యము లగుటంజేసి కాప్రత్యయ దీర్ఘమునకు హ్రస్వమును తకారద్వయాగమమును గల్గఁగా 'వేటకత్తె' అను రూపమేర్పడును. ఇట్లె గాప్రత్యయ దీర్ఘమునకు హ్రస్వమును 'త' కారద్వయాగమమును గల్గఁగా 'అందగత్తె' అను రూపమేర్పడును. పిదప ౬౧౦ విషయము చొప్పున 'ఎ' కారమునకు 'ఇయ' అను రూపము గల్గఁగా (అంతె = అంతియ - ఇంకె = ఇంతియ) 'వేటకత్తియ - అందగత్తియ' అను రూపాంతరములును సిద్ధించును. 'వేటకత్తె - వేటకత్తియ' మున్నగునవి స్త్రీసమరూపములు. తత్సమ ప్రకృతులమీఁద సయిత మీప్రత్యయములు గన్పట్టుచున్నట్లు శబ్దరత్నాకరమందును సూ - రా - నిఘంటువునందును వ్రాయఁబడెను. (౧౯3 విమ.) "కోపకత్తె - మి - గ్రా - విణ - (కోపము+కత్తె) కోపముగలది, ఆడుది - "కోపకాఁడు - మి - గ్రా - విణ-(కోపము+కాఁడు) కోపముగలవాఁడు." (శ-ర). "కోపకత్తె, మి - విణ - (కోపము+కత్తె) కోపముగలది (స్త్రీ) సీ. సుఖత్రియకులంబు నిష్ఫత్రముగఁ జేయు | కోడుకుఁ గాంచిన యట్టి కోపకత్తె (క్రీడా. ౧౨౯.) కోపగాఁడు, మి - విణ - (కోపము+కాఁడు) కోపముగలవాఁడు. గీ. నినుఁ గలయు భర్త కోపగాఁ డనఁగ నేల. (సారం. ౩ ఆ. ౧౧౫.) క. ద్వైపాయనమునిఁ వెడలం | ద్రోపించిన కోపగాఁడు ధూర్జటి.....(భీమ. ౪ ఆ. ౧3.) గీ. అన్న మీతండ్రి కోపగాఁ డౌనొ కాఁడొ (కాశీ. ౪ ఆ. ౯౦). కార్యకాఁడు. మి - విణ - (కార్యము+కాఁడు) కార్యము నెఱవేర్చుకొనువాఁడు. ఆ-వె..... కార్యకాఁడో యంకకాఁడో నృపుఁడు.(ఆము. ౪ ఆ. ౩౬3.)" (సూ. రా. ని.) (విస్తర.) పయి. ప్రయోగములలో 'కోపకత్తె' అనుచో "కోపకర్త్రి" అనియు

విస్తర. ౬౯౧ విమ:—'కోపకత్తె' అనుచో 'క' కారమును "కోపగాఁడు" అనుచో 'గ' కారమును నిల్పుటలో యుక్తి యేమున్నది. ఇట్లె సూ - రా - నిఘంటు

'కోపకాఁడు' అనునెడల 'కోపకుండు' అనియు 'కార్యకాఁడు' అనుచో 'కర్జకాఁడు' అనియుఁ గవి ప్రయుక్త పాఠములు కానోపునని సరుర్థింపనగును. ("కోపకుండు - సం-విణ - (అ. పికా. అ.) కోపించువాఁడు)" (సూ. రా. ని.). కాని తిక్కయజ్వయే తత్సమమునై 'క' ప్రత్యయమును బ్రయోగించి యున్నాఁడు. "నీ..... గీ.....। ఆమిషము గాలకాని కెట్లు ట్ల.....(ఆను. ౫ ఆ. ౨౫౬.) (చూ. 3౭౬ । విమ.) 'అంకకాఁడు' అనునది యాచ్చికమె యనియు మిశ్రము కాదనియుఁ దలఁచుచు శబ్దరత్నాకరకర్త యొక్కకవి శ్లేష నిర్వహణమునకై 'అంకకాఁడు' శబ్దము మచ్చగలవాఁడను మిశ్రస్థలముగాఁ బ్రయోగించెనని వ్రాసియుండఁగా సూ-రా-నిఘంటుకర్తలు 'చలపాది' అను నర్థముగల స్థలములందెల్ల నదిమిశ్రపదమె యని వ్రాసిరి. "అంకకాఁడు. దే - విణ - (అంకము+కాఁడు) చేలముపట్టువాఁడు - చలపాది. గీ. ఎలసి యే ప్రొద్దుఁ గనువొంద నీక మరుఁడు। కలహమున కంకకాఁడయి కాలుద్రవ్వ. (ఆము. ౫ ఆ. ౮౮.) (అంకశబ్దమునకు వృత్తియందు చలమర్థమని యెఱుఁగవలెను. ఇది యొకానొక కవిచే శ్లేషయందు గుఱుతుగలవాఁడను నర్థమునఁ బ్రయోగింపఁబడియున్నది. చ. హిమకరుఁ డంకకాఁడు మధు వెప్పుడు జాతి విరోధి.....(కవిక. 3 ఆ. ౯౮.)" (శ-ర). "అంకకాఁడు. మి - విణ - (క - - అంకకాఱు. అంకకాండ్రు. ౧ మొనగాఁడు - ముఖ్యుఁడు - శూరుఁడు. ద్వి.....పండిత మల్లి కార్జున ప్రభువు। .....। గరడికెక్కిన యంకకాఁడును బోలె। నెడ విడిఁబడ్డ మత్తేభంబుఁ బోలె (పండితా. వాద. ౧౭౬ పా.) గీ. కలహమున కంకకాఁడయి కాలుఁద్రవ్వ. (ఆము. ౫ ఆ. ౮౮.) ౨ చలపాది-మాత్సర్యశీలుఁడు. ఆ వె. కార్యకాఁడో యంకకాఁడో నృపుఁడు. (ఆము. ౪ ఆ. ౨౬౩.) ము.....ప్రాణంబు దా। యలు గాడ్పుల్ శశి యంకకాఁడు పిక మయ్యెన్ గళ గ్రాహి.....(విజయసందన విలాసము ౨ ఆ. ౧౩౨.) చ. హిమకరుఁ డంకకాఁడు మధు వెప్పుడు జాతివిరోధి.....(కవిక. 3 ఆ. ౯౮.) ఇట 'అంకకాఁడు' అనఁగా నొకపక్షమున 'కళంకముగలవాఁడు' అనియు ఒకపక్షమున 'చలపాది' అనియు నర్థము." (సూ. రా. ని.) 'అంక' శబ్దము 'చేలము'ను నర్థమున నాచ్చికమని వ్రాసిన శబ్దరత్నాకరకర్త యాశయమును మార్చి యెల్లయర్థములందును నది సంస్కృతమె యని సూ - రా - నిఘంటుకారులు వ్రాసి "అంకకాఁడు" అనునది యెల్ల, యర్థములందును మిశ్రపదమెయని నిరూపించిరి. అట్లె 'అంక'

వున 'కొండెకత్తె - కొండెకాఁ (గా)డు' అని యొకచో ద్వివిధవర్ణములు నంగీకరింపఁబడెను. ఇట్టి యనియమము సిరాధారముగ నేల పాటింపవలయునో ?

శబ్దము పార్శ్వమును నర్థమున దేశ్యకుని వ్రాసిన శబ్దరత్నాకరపు వ్రాతయు నుపేక్షింపఁబడెను. పరిశీలింపఁగా "అంకము" అను తత్సరురూపమునకు 'అంక' అను స్త్రీసమరూపము తద్భవమునియు నక్కారణమున 'అంకకాఁడు' అనునది యెల్ల యర్థములందును శుద్ధమగు నాచ్చిక శబ్దమె యనియు నందు మిశ్రత లేదనియు నీమార్గమున శబ్దరత్నాకరోదాహృతములగు 'అంక - దేశ్యము' 'అఁకించు - దేశ్యము' మున్నగు స్థలములెల్ల నవిరుద్ధము లగుననియుఁ దోచుచున్నది. ఇంత యేల? సూ - రా - నిఘంటుకారులే "అంకించు" అను దేశ్యధాతువు నుదాహరించి దాని కనేకములగు నర్థవిశేషములను జూపిరి. అట్లె, అంకవన్నియ - అంకపొంక ములు - అంకాపొంకములు మున్నగు దేశ్యశబ్దములను నుదాహరించిరి. వానిని మిశ్రములనలేదు.

బాల్యా. ౬౯ I వి.

కా-కత్తియ వర్ణకంబులు పుంస్త్వ స్త్రీత్వంబుల మతు బర్థంబునం దాటాదుల కగు. ౧౧.

కా ప్రత్యయాంతంబునకు మగాది గణంబునంజేసి డుజ్జగు. ఆటకాఁడు - ఆటకత్తియ. ఆట - అడపము - ఎమ్మె - ఓయారము - కటారి - కొల్ల - చెలిమి - చేరువ - చొరవ - జట్టి - జాజర - జూదము - తిండి - తేర్ - దొడ్డ - నీటు - నేస్తము - బేరము - వగ - విలు - వెచ్చము - సొగసు - ఇత్యాదులాటాదులు.

కా కత్తియల కకారంబునకు గకారంబు కొండొక చోఁ గానంబడియెడి. ౧౨.

అందగాఁడు - అందగత్తియ - కొండెగాఁడు - కొండె గత్తియ - బేరగాఁడు - బేరగత్తియ - ఇత్యాదులు.

సంజీవని. ౬౯ I విషఁ:—ఆట మొదలగు శబ్దములకుఁ బరముగ మతుబర్థం బున మహదర్థము వాచ్య మగునపుడు కాప్రత్యయంబును మహత్యర్థము వాచ్య మైనపుడు, కత్తియప్రత్యయంబును నగును. 'తదస్యా స్త్యస్మిన్నితి మతుప్' (౫-౨-౯౪) (సి. కౌ. ౧౮౯౪ సూ.) అనుపాణిని సూత్రముచే వచ్చు మతుప్ప్రత్య యము యొక్క యర్థంబున 'కా-కత్తియ' లగునని కాత్పర్యము. "అది దీనికిఁ గలదు లేదా - అది దీనియందుఁ గలదు." అని మతుప్ప్రత్యయమున కర్థములు. "భూమ నిన్దా ప్రశంసాసు । నిత్యయోగే ఽతిశాయనేఽసంసర్గే ఽస్తి వివక్షాయాం । భవన్తి మతుబాదయః" (వా. త్రి. 3౧౮3.) అను శ్లోకరూప వార్తికము మతుబర్థములను

వివరించుచున్నది. 'తిండికాఁడు = తిండిగలవాఁడు' అనుచో నెల్లరును దిండి కలవారే యగుటచే నధికరుగు తిండిగలవాఁడని యిచటి ప్రత్యయము భూమార్థమును బోధించును. 'జూవకాఁడు' నిందార్థకు గలుగుచున్నది. 'సోగసు కాఁడు' అనుచోఁ బ్రశంసార్థము భాసిల్లుచున్నది. 'ఓయూరకాఁడు' అనుచో నిత్య యోగము భాసిల్లుచున్నది. బా - ఆచ్చి - ౨౩ సూత్రము చొప్పున (౭౧౦ విష.) 'ఇయ' అనుదానికి 'ఎ'కారము రాఁగా 'ఆటక త్తె' యగును. ఎకారము రానపుడు 'ఆటక త్తియ' అనియు యుండును. కాప్రత్యయము మగాదిగణములోని దగుట చేత బా - ఆచ్చి - ౮ సూత్రముచొప్పున (౧౯౧ I విష.) 'కా - ఈ - ఆ' అను ప్రత్యయములు తుపెనిగల శబ్దములు డుమంతంబులగును. 'ఆటకానిన్' మున్నగు రీతిని వీనికి నిత్యముగా నిగాగమంబగును. 'అడపము+కాఁడు = అడపకాఁడు - జూదము+కాఁడు = జూదగాఁడు' మున్నగుస్థలములందు బా - సమా - ౩౫ సూత్రముచొప్పున (౭౭౦ విష.) ముపవర్ణకము లోపించును. (౨౮౯ I విష.) జూదగాఁడు, కొండెగాఁడు మున్నగు నలంతస్థలములందు 'కా' ప్రత్యయ కకార మునకుఁ బ్రకృతిగు బా - తద్ధి - ౧౩ సూత్రముచే 'గ' కారమగును. కోశములలో 'జూదకాఁడు - జూదక త్తియ' అని కకారముతోనె యుదాహరింపఁబడెను. ఇట్లె 'కొండెకాఁడు - బేరకాఁడు' అనియే చూపఁబడెను. సూ - రా - నిఘంటువునందలి యేతద్విషయకముగు నియమరాహిత్య మీఁబఱకు విస్తర ౬౯౧ విషయమునఁ జూపఁబడెను. శబ్దరత్నాకరమందును దఱుచుగా "కా - క త్తియ"లే వ్రాయఁబడినను గొన్నియెడల 'అందగాఁడు - ఇబ్బందిగాఁడు.' మున్నగుచోట్ల 'గ'కారమును నిల్పు టలో యు క్తియేమియుఁ గానరాదు. ఈవిషయమును నిర్ణయింపఁజాలు ప్రాసాదిగత స్థలములు లభింపలేదు. అయినను నథర్వణుఁడు 'కాఁడు - ర్గాడుఁ' అని వచించుట చేతను నేఁటి వాడుకలో 'అందగాఁడు - కొండెగాఁడు' మున్నగుచోట్ల 'గ' కార మి వినఁబడుచుండుటచేతను సూరి యుదాహృతులు సరికావనుట యు క్తముకాదు. ప్రయోగములు:—గీ. అలరి తొలుకరి పేరిటి యాటకాఁడు ।.....(ఆటవాఁడు= నర్తకుఁడు) (రామా. ౬ ఆ. శ. ర.) సూ - రా - నిఘంటువున నీపద్యమె "అలరి తొలుకరి పేరిటి యాటవాఁడు।....." అని యుదాహరింపఁబడెను. 'ఆట యొక్క+వాఁడు = ఆటవాఁడు' అను నాభాసబహువ్రీహి రూపమగు షష్ఠీ సమా సము 'కలవాఁడు' అను నర్థము నిచ్చును. కాన నెల్లయెడల "ఆటకాఁడు - ఆటక త్తె - వేటకాఁడు - వేటక త్తె" మున్నగుచోట్ల "ఆటవాఁడు - ఆటది - వేటవాఁడు - వేటది" మున్నగునవి పర్యాయము లగుననుటకు సందియము లేదు. 'ఆ-వె' ఓరి

యాటకాఁడ యీరీతి యఱపులా' అను (ప్రభా. ౧ ఆ. ౧౦౬.) పద్యమున నాటకాఁడనఁగా దొమ్మరివాఁడు. అడపము = వక్కలాకులతిత్తి - మంగలతిత్తి. అడపము+కాఁడు = అడపకాఁడు = కాంబూలకరండవాహి. అడపకత్తె = కాంబూలకరండవాహిని. గీ. కప్పురపుఁ దావి చిలుకు బాగాలొసంగ । నడపకత్తెలు తెలనాకు మడుపులొసఁగ. (వైజ. ౧ ఆ. ౧౧3. సూ. రా. ని.). 'అడప = అడపకాఁడు' (బా. తద్ధి. ౨౮ సూ.) దీనికొక్క ప్రయోగము శబ్దరత్నాకరమునఁ గలదు: చ. కలికివరాటరా జడప కప్పురవీడెము.....(నైష. ౬ ఆ. ౧౪౧.) (చూడు. ఆం॥ I విష.) ఇందలి 'అడప' అనుచో 'అపుడు' అని సర్వంకషావ్యాఖ్యాపాఠము. అదియొ సూ - రా-నిఘంటువుచే నాదరింపఁబడినది. 'అడప' శబ్దము మతుబంత మను పథమున దీనివిూఁది కాప్రత్యయము స్వార్థిక మనవలెను. ఎమ్మె=విలాసము - 'ఎమ్మె కత్తె' అనునది కోశద్వయమునందును జూపఁబడలేదు. ఎమ్మెకాడు = విలాసవంతుడు. సీ. అనుపమచ్ఛాయావిహార మందఁగఁ గల్గెఁ, బిమ్మచీఁకటి బ్రింగు నెమ్మెకాని । కి.....(నరస. ౩ ఆ. ౬౨. సూ. రా. ని.) ఓయూరము = విలాసము. దీనిపైనిగాని దీనిరూపాంతరములగు 'ఒయ్యారము - ఒయారము' అనువాని విూఁదఁ గాని 'కా - కత్తియ' వర్ణకము లేకోశమందును జూపఁబడలేదు. "ఒయూరికాఁడు - ఒయ్యారికాఁడు - ఒయారికత్తె - ఒయ్యారికత్తె" అనురూపములు 'ఒయ్యారి' అను నర్థముగలవి లక్ష్మీనారాయణీయ కోశమునఁ జూపఁబడియున్నవి. "చ.....ఒకొక్కకతఱిం బువ్వఁబోండ్లు కటారికత్తియల్. (కళా. ౧ ఆ. 3౧.) చ. బిరుదు కటారి కాండ్రు. (కళా. ౮ ఆ. ౧౦౧.) గీ. బల్లిదుండయి చీఁకటి కొల్ల కాఁడ । వక్రవిక్రమగతి. (ఘటికా. ౨ ఆ. ౧౪౦.)"(సూ. రా. ని.) 'కొల్లకత్తియ' కలదనుటకు సూ - రా - నిఘంటువున, శబ్దరత్నాకరస్థితియొ ప్రమాణముగఁ జూపఁబడెను. "శ.....చెలిమికత్తెలు నగరే (ఉ. హరి. ౫ ఆ. ౧౬3.) గీ..... చెలిమికత్తియలు గాఁగ (వాల్మీకిచ. ౧ ఆ. ౨.) క.....। గతకల్మషతోడఁ జెలిమికాఁడై యుండెన్. (వేం. పంచ. ౨ ఆ. ౬3.)" (సూ. రా. ని.) "చేరువ (ర్వ) (∠చేరు).....క సేనాధిపతి. ద్వి.....ముప్పదిరెండుకోట్ల చేరువలు । నెమ్మి నందొక్కొక్కనికి వేయి వేయి. (రంగ. రా. యుద్ధ. 33౪ పొ. ౨౭ పం)" అని సూ - రా - నిఘంటువులోఁ జూపఁబడెను గాని "చేరువకాఁడు = సేనాధిపతి" అనుచోటి కాప్రత్యయము స్వార్థిక మె యనఁదగును. 'చేరువ = సమూహము' అను నర్థమును గలదు. గీ.....। కలరు సాట్టి చేరువకాండ్రు దేవ. (రామా. ౭ ఆ. ౨౭. సూ. రా. ని.) 'చేరువకత్తె' అను శబ్దము కోశద్వయమునందును జూపఁ

బడలేదు. చొరవకత్తె కలదనుటకు శబ్దరత్నాకరముగాఁ జూపఁబడుటే ప్రమాణముగ సూ - రా - నిఘంటువునఁ జూపఁబడెను. చొరవకాఁడు. విణ. (చొరవ+కాఁడు) ప్రవేశించువాఁడు. (చంద్రా. ర ఆ. ౬౧.) ౨ సాహసికుఁడు. గీ.....సభలెక్కఁ చొరవకాండ్రు. (ఆము. ర ఆ. ౬౧.) (సూ. రా. ని) (చొరవ = ప్రవేశము) 'జెట్టికత్తె' దీనికి శబ్దరత్నాకరస్థితియె యాథారము. "జట్టికాఁడు. విణ..... క్రేత = కొనువాఁడు. గీ. అనుచు గరుత్మ సరసోన్మాద వృష్టి। జట్టికాండ్రు.. ... (వసు. ౧ ఆ. ౧౦౯.) ౨ వ్యభిచారిణీ పురుషుఁడు.సీ... .ఆ-వె. జ ి ానికేది ర ప్రాణి (ఆము ౫ ఆ. ౭౫.) జాజర = జజ్జర = ఘంచన; కపటము. జజ్జర కత్తె - జాజరకత్తె అనువాని స్థితికి శబ్దరత్నాకరస్థితియే యాథారము - 'జజ్జరకాండ నీ చరుర్వేదము జరుము. (ద్వి. హరిశ్చం. ఉ. ౬౭౦ పం.) గీ. నడుము జాజరకాఁడు ముగ్ధుఁడునన్ని. (పి. శకుం. 3 ఆ. ౨౧౫.) (సాం. మూన. ౧౩.) (సూ. రా. ని). జాజరుఁ - జూదము= ద్యూతము - జూజకాఁడు - జూజకత్తియ యనునవి వేఱుగఁ జూపఁబడలేదు. 'జూదకత్తె' అనుదానిస్థితికి శబ్దరత్నాకరస్థితియె యాథారము. 'జూదకాఁడు' (ఆ. భా. ౨-30ర.) (సూ. రా. ని.). 'జూదరి' = (జూదకాఁడు) అనుదానికి భారత ప్రయోగములె ముందు చూపఁబడును. 'తిండికత్తె' అనుదానికి శబ్దరత్నాకర స్థితియే యాథారము. తిండికాఁడు = తిండిపోతు దురాశావంతుఁడు. క. వినుకొడుకు గొన్న వేదుఱ। కొని కొట్టిన తిండికాఁడు.....(ఉద్యో. ౧ ఆ. ౫౬) ఆ-వె.....। తీపుఁగోరి యుఱుకు తిండికాఁడును బోలె। .....(స్త్రీ. ౧ ఆ. ౧౯. సూ. రా. ని.) "తేరకత్తె.....అన్యకాలు. ఉ.....। ఖవ్వలఁ దేరకత్తె యగు. (ఆము. ౫ ఆ. ౫౬.) తేరకాఁడు..... ...అన్యుఁడు. క. ఉరు బాహుబలము కలిగియు। వెరవిండిసై తేరకాని విధమున.....(భాస్క. యుద్ధ. ౧3౯-౫ ప.) ౨ క్రొత్తవాఁడు - అపరిచితుఁడు. సీ ఆతఁడు వేఁటకై యరిగిన చో వజ్రి; దిగ్భాంతి పుట్టించి తేరకాఁడు। సనువట్లు నేయు. (ఆము. ౧ ఆ. ౨౨౭.) దొడ్డకాఁడు.....గీ.....। దొడ్డకార్లచేఁ బడిపోయిం దూర్పుదిక్కు. (శి. హరి. 3 ఆ. 3౪.)" (సూ. రా. ని.). 'దొడ్డకత్తె' అనుదానికి శబ్దరత్నాకరస్థితియె యాథారము. "నీటుకత్తియ.....విలాసముకల యాఁడుది - ఆఁడుది..... క.....మొ। క్కలపు దొరకరాసి నీటుకత్తియు యగుటన్. (కువల. ౨ ఆ. ౧3౯.) నీటుకత్తియ = నీటగు ఖడ్గము అని రెండవయర్థము. నీటుకా (గా)ఁడు..... అందగాఁడు.....ద్వి. కలికిరూపుఁడు నీటుకాఁడనుటింకె. (ద్వి. నల ౧ ఆ. ౬౫౧.) ..... గీ. నిక్కి నిక్కి నిరీక్షించు నీటుగాని। నందముల కెల్ల నెల్ల యా

నందగాని. (చంద్రా. ౨ ఆ. ౧౩౬)" (సూ. రా. ని.). సూ - రా - నిఘంటువున 'అందగాఁడు' అనుచో 'గ'కార మంగీకరింపఁబడెను. దానితోడి యంత్యాను ప్రాసమున 'నీటుగాఁడు' అనుచో 'గ'కారము సముచిత మగుచున్నదని కోశకారుల యాశయము. ఈయిడల 'క-గ'ల సందేహమును నిర్వహించు ప్రయోగము ప్రాసాదిగత మొక్కటేని నెచ్చటేనిఁ జూపఁబడలేదు. పంక్తి సమర్థనము కేవలము బలహీనమైనది. 'నేస్తకత్తె' శబ్దస్థితికి శబ్దరత్నాకరస్థితియె యాధారము. గీ. కటికి చీకటి నెఱ నేస్తకాఁడు దాను. (శుక. ౨ ఆ. ౧౮౯. సూ. రా. ని.) 'బెరకగాఁడు' అనుచోటి గకారము శబ్దరత్నాకరమునలేదు. 'బెరకాఁడు - బెరకత్తె' అనియె యుదాహరింపఁబడెను. ప్రయోగములు శబ్దరత్నాకరమునఁ జూపఁబడలేదు. 'వగకాఁడు - వగకత్తె' అనువానికిని శబ్దరత్నాకరమునఁ బ్రయోగములు చూపఁబడలేదు. "వగ = సంతాపము - శోకము - విలాసము." అనుదానికిఁ బ్రయోగములు గలవు. 'విలుకత్తె - వెచ్చకత్తె' అనుదానికిని బ్రయోగములు చూపఁబడలేదు. క. అరిది విలుకాని యుజ్జ్వల । శరమొక్కని నొంచు.....(ఉద్యో. ౨ ఆ. ౩౬) (విలుకాఁడు = ధన్వి) వెచ్చకాఁడు.....విటుఁడు - మిక్కిలి వెచ్చము (వ్యయము) చేయువాఁడు. తే-గీ. సురల యాఁకటికూడు మ్రుచ్చులకుఁ గీడు । ..... । లచ్చిసై దోడు రేబోటి వెచ్చకాఁడు. (కవిజనరంజనము. 3 ఆ.) సాగసుకత్తెకుఁ బ్రయోగము శబ్దరత్నాకరమునఁ జూపఁబడలేదు. చ.....వన్నెకాఁడవై । కలయ మెలంగు బల్ సాగసుకానికి నెత్తులు పెట్టలేము.....(చంద్రా. ౧ ఆ. శ-ర.) కోశద్వమునందును 'అందకత్తె - అందగాఁడు' అనురూపములు చూపఁబడెను. 'కత్తె' అనుచో 'గ'కారము రాకుండుటకును 'కాఁడు' అనుచో వచ్చుటకును యుక్తిగాని కవిప్రయోగముగాని ప్రమాణము చూపఁబడలేదు. తే-గీ అందముల కెల్ల నెల్లయా నందగాని. (చంద్రా. ౨ ఆ. ౧౩౬.) 'అందకత్తె' అనుదానికిఁ బ్రయోగము చూపఁబడలేదు. శబ్దరత్నాకరమునందు 'కొండెకాఁడు - కొండెకత్తె' అనియు సూ - రా - నిఘంటువున "కొండెకత్తె - కొండెకా(గా)ఁడు" అనియుఁ జూపఁబడెను. గకారస్థితి విషయమునందలి యిట్టి వ్యత్యాసమునకుఁ బ్రమాణ ప్రదర్శనమెందునులేదు. 'కొండెకత్తె' అనుటకుఁ బ్రయోగము చూపఁబడలేదు. సీ. కుమతియుఁ జుట్టంబుఁ గొండెకాఁడు ప్రియుండు । ..... (రాయలిం. ౧౧ ప. సూ. రా. ని.) ఆ-వె కొండెగాఁడు చావఁ గొంపదనుకఁ బోవ । వంతుకింతెగా(?)ని వగపు లేదు (వేమన. ౨-౫౮. ఆం. భా. ౭-౧౩ సూ. రా. ని.) 'బెరకత్తె - బెరకాఁడు' అనియె శబ్దరత్నాకరమునఁ జూపఁబడెను. ప్రయోగములు చూపఁబడలేదు. నాకి

యొక యేలినవాఁడని పూనికాఁడవై. (నన్ని. కు. సం. ౪ ఆ. ౪౧.) ఇందు 'పూనిక+వాఁడు = పూనికాఁడు' అని యొన్ననగును. వకారలోప మధర్వాణవచనము చొప్పున నయ్యె ననఁదగును. అభిమానకత్తె దానగుట నీవనుచు।.....(బరవ. ఆ.) అనుచో 'అభిమానకర్త్రిదానగుట' అని కవిప్రయుక్తపాఠ మనగును. అయ్య గారు - అత్తగారు. (౨౧౧ IV విమ.) గోపాలిగాఁడు. (౧౪౦ విమ.) మున్నగు స్థలములందు 'గారు - ఇగాఁడు' మున్నగునని వేఱు. ఇచ్చటి 'కాఁడు - గాఁడు' అనునవి వేఱు. "చ. పులియఁడు బూచిగాఁడు.....అను మంతిగాఁడు. (శుక. ౪ ఆ 3౨ ప) ఇయ్యవి శుకకథేదములు....." (బా. కు. ప్ర. బా. తద్ధి. ౧౪ సూ. వ్యా.) అని యిట్లు 'బూచిగాఁడు - అనుమంతిగాఁడు' అనువానిని బా - తద్ధి - ౧౪ సూత్రమునకు లక్ష్యములుగా గుప్తార్థప్రకాశికా వ్యాఖ్యాత చూపుట పొరపాటు.

	కా - కత్తియలు కొండొక వానికి స్వార్థంబునం జూపట్టెడు. ౧౩.
బాలవ్యా.	చెలికాఁడు - చెలికత్తియ, హొగ్గడికాఁడు - హొగ్గడి
వివరణము.	కత్తియ.
ఆం॥ II విష	కావర్ణకంబు తిర్యక్కులకుం గానంబడియెడి. ౧౪.
	ఇబ్బండిగాఁడు - ఒంటిగాఁడు - కొమ్ముకాఁడు - పరికాఁడు, ఇత్యాదులు మృగవిశేష వాచకంబులు.

సంజీవని. ఆం॥ II విష:—కొన్నియెడల నర్థవిశేషబోధము లేకుండఁగనే ప్రాతిపదికార్థమునందె 'కా - కత్తియ' ప్రత్యయములువచ్చును. చెలి = స్నేహితుఁడు స్నేహితురాలు. చెలుకాఁడు = స్నేహితుఁడు. చెలికత్తియ = స్నేహితురాలు. హొగ్గడి = అంతఃపురపుకావలివాఁడు - అంతఃపురపుకావలి యగుస్త్రీ. హొగ్గడికాఁడు = అంతఃపురపుకావలివాఁడు. హొగ్గడికత్తె = అంతఃపురపుకావలి యగుస్త్రీ. "సీ. చెలికత్తె నెలుఁగెత్తి చీరు తొయ్యలిఁ దమ కులమని కొయిలల్ గుంపు గూడ. (ఉ. రా. ౬ ఆ. ౨౭.) క. అత్తఱి మురిపపు నడఁ జెలి। కత్తియగమి గొలువ (మనుచ. ౬ ఆ. 3౦.) తే.గీ. కట్టికమిటారి మొకరిచెల్కత్తె గములు (కువల. ౪ ఆ. ౧3౯.) చ. అనవుఁడు నిట్లను న్వీదురుఁ డక్కట ధర్మసుతుండు బాంధవుం। డును జెలికాఁడునున్.....(ఉద్యో. ౨ ఆ. ౨౪౫)." (సూ. రా. ని). "ఉ.....సఖీ। వారముతో రమారమణి వచ్చెను హొగ్గడికత్తె లెందఱే। గోరి భజింప (కళా. ౨ ఆ)." (శ-ర).

౧౪ సూ:—తిర్యక్కులలో మగవానిని దెలుపుశబ్దములకుఁ బరముగా 'కా' ప్రత్యయము వచ్చును. ఉదా:—"ఇబ్బంది. దే - వి. (ఇరు+పంది) అడవిపంది కిని డొరబందికిని పుట్టినపంది" (శ-ర). అనివ్రాసియు "ఇబ్బందిగాఁడు - దే - వి. (ఇబ్బంది+కాఁడు) చెబ్బులికిని చిఱుతపులికిని పుట్టినపులి" (శ-ర). అని మాత్రము శబ్దరత్నాకరమున వ్రాయఁబడుట వింత. ఇబ్బందిశబ్దార్థమునుబట్టి 'ఇబ్బందిగాఁడు' అనుదానికి సంకరజాతిపంది యనిసైత మర్థము వ్రాయుట యుక్తము. చిన్నయసూరి (వ్రాతప్రతి) నిఘంటువులో "ఇబ్బంది = పెద్దపులికిని జిఱుతపులికిని బుట్టినపులి" అని యున్నదని సూ. రా. నిఘంటువున వ్రాయఁబడెను. దీనినిబట్టి సూరి బాలవ్యాకరణ మునఁ జెరీతినివ్రాయుట యొంతయు సుసంగతమగుచున్నది. పంచశబ్దరత్నాకరము లోని యసంగతి నరసియే సూ. రా. నిఘంటుకర్తలు 'ఇబ్బంది' శబ్దమునకు "సంకర జాతిమృగము" అని యర్థమును వ్రాసిరని యొన్ననగును. 'ఇబ్బంది - ఇబ్బందిగాఁడు' అనువానికిని గోశబ్దద్వయమునందును బ్రయోగము చూపఁబడలేదు. "ఒంటి = ఏకాకిత్వము" (శ-ర). ఒంటి+కాఁడు = ఏకాకిత్వముగలవాఁడు - అసహాయశూర త్వముగలది. "తే-గీ. క్రొవ్వి నడ గొండకైవడి గునుకు నొక్క యొంటికాని మహీ నాథుఁ డొదిఁగి యేయ । (మనుచ. ౪ ఆ. ౪౭ ప). ఒంటికా (గా)ఁడు = ఒంటరికా (గా)ఁడు. సీ. క్రమ్మి యొంటరిగాని దొమ్మి నొంచు యశంబు.....(చంద్రా. ౧ ఆ. ౨౦)." (సూ. రా. ని). "కొమ్ము - దే - వి.....క. పందికోఱ. సీ. నీటిలో మునిఁగిన నేలచేడియఁ గొమ్ము కొన నుబ్బ నెత్తిన ఘోడి వీవ (పారి. ౧ ఆ. ౪౯). కొమ్ము+కాఁడు = కొమ్ముగలది = అడవిపంది. "కొమ్ముకాఁడు .దే - వి. ౧ వరా హము. అగసాలెవాఁడు. సీ. నరకహేతు హిరణ్యాహరణవృత్తిఁ జరించు కొమ్ముకాని భఙించు కొదవ లెల్ల (వసు. ౧ ఆ. ౬౨ ప.)" (సూ. రా. ని). "పరి - దే - వి..... ౨ సమూహము. పరికాఁడు - దే - వి. లెగకు ముఖ్యమైన యేనుఁగు - యూథ పము. చ. దంతి ము । ట్టినఁ బరికాఱి మొత్తము వడిం పఱతెంచిన మూఁడ్కి.....(భీష్మ. ౧ ఆ).

'క్వచి దమహతోఽపి డుఙ్ స్యాత్' అను చింతామణిసూత్రముచొప్పున (౧౯౧ విప). కాప్రత్యయాంతము లిట్లు డుమంతములగునని యొఱుంగునది.

అటమటాదులకు మతుబర్థంబునం దీవర్ణకంబు పుం
స్త్వంబునం దగు. ౧౫౫.

'ఈ,' ప్రత్యయాంతంబు మగాదిగణంబు, అటము

బాలవ్యా. టీఁడు = కమ్మతీఁడు - అటమటము - కమ్మతము -
వివరణము కన్నడము - కొండెము - బూనసము - బూటకము -
౬౯ III విష. ముందడి - మున్నెము - సుంకము - ఉక్కిఁవంబుపకు
వలోపంబగు - ఉక్కీఁడు ఇత్యాదులు.
ఈ ప్రత్యయంబు కొన్నింటికి స్వార్థంబునందగు. ౧౬.
మొక్కలీఁడు - కల్లరీఁడు.

సంజీవని. ౬౯ III విష:—అటమటాది శబ్దములపై మతుబర్థంబున మహాదర్థము వాచ్యమగునపుడు 'ఈ' ప్రత్యయం బగును, ఈ ప్రత్యయంబు మగాదిగణములోనిది గాన బా - ఆచ్చి - ర సూత్రము చొప్పున (౬౯ I విష.) 'ఈ' ప్రత్యయాంతంబులు డుమంతంబు లగును. అటమటము = అటమట = మాయ - వంచన, కమ్మతము = నేద్యము - కృషి, కన్నడము = కన్నడభాష, కర్ణాటదేశము. కొండెము = చాడి, పైశున్యము. బూనసము = వంట, వంటసాల. బూటకము = మాయ, వంచన. ముందడి = అశ్వికుల, ముందర. మున్నెము = సమ్మానించి యిచ్చిన భూమి, సుంకము = పన్ను, ఉక్కిఁవము = కపటము, మౌర్ఖ్యము. మొక్కలము = ముష్కరత్వము, స్థైర్యము. కల్లరి = అసత్యముచెప్పువాఁడు. అటమటము గలవాఁడు = అటమటము+ఈ+ఁడు = అటమటీఁడు. ('అటమటకాఁడు - అటమట కత్తె' అనియు మత్వర్థీయరూపములు కోశములందుఁ జూపఁబడెను.) వంచకుఁడు - మోసగాఁడు. ఆ-వె. వాదులానితోడ.....। అటమటీనితోడ నడియరి (లోభి) తోడ ను। వెలకు నెత్తమాడ వెరవుగాదు. (ఉ. హరి. 3 ఆ. ౧౧౨.) సీ. శితికంఠునకును నెచ్చెలికాఁడు కాఁడొకో। యటమటీఁడైన యీ యఱుభర్త. (కాశీ. ౭ ఆ. ౬౦.) కమ్మతీఁడు = కమతీఁడు = నేద్యగాఁడు. '(కమ్మతగాఁడు = కమ్మతకాఁడు - కమతకాఁడు' అనియు రూపాంతరము లుదాహరింపఁబడెను.) సీ..... కల్పకంబుల పంట కమ్మతీఁడు. (మనుచ. ౫ ఆ. ౪౭.) తే-గీ. నమ్మిక వసంతు డనువేరి కమ్మతీఁడు.....(రామా. ౧ ఆ. ౧౬౮.) కన్నడీఁడు = ఉపేక్ష చేయువాఁడను నర్థమునందలి దీనిస్థితికి శబ్దరత్నాకరమె యాధారము. కర్ణాటకుఁడు - కన్నడదేశపువాఁడు. సీ. కన్నడీఁ డనఁగను గర్ణాటకుం డొప్పు. (ఆం. భా. ౨-౧౦౭.) సీ. ఆరెలు కన్నడీ లరవలుం దెలుఁగులు, తనబిరు దందియం దగిలి కొలువ. (ద్వా. ౧ ఆ. ౪౨.) కొండీఁడు = కొండెముచెప్పువాఁడు. సీ. కొండీని నాలుక రెండుగాఁ జీరెడు.....(మార్క. ౨ ఆ. ౬౫.) ('కొండెకాఁడు - కొండెగాఁడు - కొండెకత్తె - కొండెగీడు' అనురూపము లుదాహరింపఁబడెను. "కొండియుఁడు' అని భారతమున నొఁడు

బడెను. ఉ. క్రూరుఁడు లోభియున్ శరు డు కొండియుండున్ జడుండున్ గృతఘ్నుఁ డున్ .....। జేరువ నున్కి భూపతికిఁ జెట్టయొసగ్ప నరేశ్వరో త్తమా. (శాంతి. 3 ఆ. 96-ఓ.) (సూ. రా. ని.) (శబ్దరత్నాకరమందును గొండియుఁ డనియె యున్నది. 'కొండియముఁవాఁడు = కొండియఁడు' అనుట యుక్తమని తోఁచెడిని.) బానసీఁడు = వంటవాఁడు. ఉ.....నన్ । మీఅఁగ బానసీని నొకనిం బురిఁ గాననియట్లు. (విరా. ౧ ఆ. ౭౭.) బూటకీఁడు = మాయావి. ఆ-వె. బూటకీఁడు పాతిపోయె నండ్రు. (బస. ౧ ఆ.) (బూటకుఁడనియుఁ గలదు. ముందడీఁడు = గుఱ్ఱపు వాఁడు. ఎ-గీ.....। మాటిమాటికిఁ బలికించి ముందడీల। కెల్ల నూఱటు యగుచు వ స్త్రిల్ల నేర్తు. (విరా. ౧ ఆ. ౯౫.) తే. అంతఁ దనపట్టి యగువాలి నడఁగఁ జేసె । నీకొమరుఁడంచు వేల్పు మన్నీఁడు ప్రొద్దు । నలమి ముట్ట వేయించె ననఁగమబ్బు । తెగలు వడిఁ బర్వె చుక్కల తెరువునందు. (అచ్చ. రా. కిష్కి౦.) సుంకి డు = పన్ను తీయువాఁడు. ('సుంకరి - సుంకరీఁడు' అనియు రూపము లుదాహరింపఁబడెను.) (శ-ర) ('సుంకీ డు' అనుటకు బ్రయోగము శబ్దరత్నాకరమునఁ జూపఁబడలేదు.(ఉక్కీఁడు = మూర్ఖుడు. ఉ.....ఉ। క్కీని మనంబు గీడు పలికించునె క్రొవ్వినఁ జేటు దప్పనే. (విరా. 3 ఆ. 2 ప.) ఉ.....శి। క్కీలయి నేర్పు లేక తనుఁ గించి పయింబడి. (నిర్వ. 3 ఆ. ౧౧.) ఉక్కీవుఁ డనియుఁ గలదు. 'మొక్కలి' యనఁ గా మూఢుఁడని యర్థముగాన 'మొక్కలీఁడ'ను పదంబునందలి 'ఈ' ప్రత్యయము స్వార్థిక మె. "నీ. మంత్రి విద్వేషంబు మాన్య పరాభవంబును బ్రజాపీడనంబులును గలిగి। మొక్కలీఁ డగుటయు. (అశ్వ. ౧ ఆ.) (మొక్కలికాఁ డనియు నుదాహరింపఁబడెను.)" (శ-ర) 'కల్లరి = అసత్యమాడువాఁడు' ఇట్లగుటచే "కల్లరీఁడు" అను దానిలోని "ఈ" ప్రత్యయమును స్వార్థిక మె యనందగును. (దీనికి సాంబనిఘంటువుఁ ప్రమాణముగఁ జూపఁబడెను.) (సూ. రా. ని.)

అరివర్ణకంబు మతుబర్థంబున జాలాదుల కగు. ౧౭.

బాలవ్యాకరణ వివరణము. వ్యా IV వి. జాలరి - ఒఱిరి. జాల - ఒఱిపు. కల్ల - చదువు - జాడము - టక్కు - తగవు - తీరుపు - తెంపు - తెరువు - నేరుపు - మతకము - వెరవరి - వేట - సిగ్గు - సుంకము. ఇత్యాదులు.

సంజీవని. వ్యా IV వి:—'జాల'మున్నగు శబ్దములకుఁ బరముగా మతుబర్థముందు 'అరి'అను ప్రత్యయమగును. ఇది స్త్రీసమరూపముగుటచేత, మహాన్ మాత్యమహాదర్థంబులు ప్రయోగానుసారముగ వాచ్యములగుచుండును. ఉదా:—

"సీ. దొరలు గద్దింపఁ గల్లరివార్త నిజమని (శుక. ౧ ఆ. ౫౫). తనువు మిాన్ పొల వల్పు జాలరిదానను (ఆది. 3 ఆ. ౮౦). క. అల్లదె తాటకయని యెమ్ము । కల్లరి రాకాసి (అచ్చ రా. బాల. ౧౧౭ ప)." (సూ. రా. ని). తీర్పరి పలుకు. (అచ్చ. భార. ౧ ఆ. ౮). (అనుహాదర్థమువాచ్యము). జాల = చేఁపలనుబట్టువల. ఒఱపు = సౌందర్యము. కల్ల = అసత్యము. జూదము = దూ్యతము. చదువు = విద్య. టక్కు = మాయ. తగవు = న్యాయము. తీరుపు = న్యాయము - చక్కఁదొటు. తెంపు = తెగువ - సాహసము. తెరువు = దారి - మార్గము. నేరుపు = నేరిమి - సామర్థ్యము. మతికము = మాయ. వెరవు = ఉపాయము. వేఁట = మృగయ. సిగ్గు = లజ్జ. సుంకము = పన్ను - అరి - కరము. "జాలరి - కైవర్తుఁడు. క ..... అంత వేడుక । కాఱులు జాలరులు సొచ్చి క్రందు గొనంగన్ (భాంతి. 3 ఆ. ౧౯౩). తరలము.....తనువు మిాన్ పొల వల్పు జాలరిదాన (ఆది. 3 ఆ. ౮౦). ఒఱ పరి = సుందరుఁడు - విరాసి. చ. ఒఱపరిఁ గన్నఁ గూడఁజను.....జార ధారణిన్ (జై. 3 ఆ. ౨౮). కల్లరి = అసత్యమైనది - అసత్యకూడువాడు - దుష్టురాలు - దుష్టుఁడు. సీ. తచ్చుఁగొండి పోతరకత్తె కల్లరి .....(చెన్న. ౨-౨౮). సీ. దొరలు గద్దింపఁ గల్లరి వార్త నిజముగా నిర్వహింపనిచేటి సీటు కత్తె । (శుక. ౧ ఆ. ౫౫). (ఇంద మహాదర్థము వాచ్య మగుచున్నది). క. కల్లరి తొలువేలుపు తేఁ । డల్లనఁ జెఱువట్టి.....(అచ్చ. రా. ఆర. ౬౬ ప). చదువరి = విద్యావంతుఁడు. తే.గీ. చదువరులు గాని విప్రులు చాల ముగ్ధులు.....(హరి. ఉ. ౧౦ ఆ. ౨౪౮). జూదరి = జూజ మాడువాఁడు. మ. అరయం దప్పాకయింత నావలన లే దాధర్మ పుత్త్రుండు జూ । దరి వెంటం దమకింది సౌబలునిచేతం భూమి (ఉద్యో. 3 ఆ.3౫3). సీ. బొజ్జంగులాఁడి లడారి బొల్లిపల్లాకి జూదరి యొబ్బెరాసి గాతలకొంటారు. (చెన్న. ౨ ఆ. ౨౪). ('జూదరికత్తె - జూదకత్తె - జూదకాఁడు - జూజకత్తె - జూజకాఁడు' అనియు రూపము లుదాహరింపఁబడియున్నవి). టక్కరి = మాయావి. ఉ. టక్కరు లుక్కిపుల్ బలుతుటారులు స్త్రీరులు (సమార. ౪ ఆ. ౨౨). '(తక్కరి. తక్కరీఁడు - టక్కరికాఁడు' అనియు సుదాహరింపఁబడియున్నది). తగవరి = తీర్పరి = న్యాయాధిపతి. క. తగవరియగు కా సొంచినఁ । దగు దండము.....(విజ్ఞా. ప్రా. ౧౭౨). ('తగవులాఁడు = తగవరి' అనియు సుదాహరింపఁబడెను). "తీరుపరి = తీర్పరి = ధర్మజ్ఞుఁడు. తే-గీ...ఒజ్జ, బాపనయ్యలు తీర్పరుల్ బలసికొలువ (నీలా. ౨ ఆ. ౪౬)..... 3 కార్యకర్త. సీ. రాజుగ్రసేనుఁడై రాజిల్లఁ దాను దీర్పరి తనఁబెంతయుఁ బ్రభుతతోడ । నడపువాఁడయ్యె.....(హరి. ఉ. ౨ ఆ.

గఁడుఁ ఒ). ఒ మనోహరమైనది. క. జగడంపుఁ గూటి వేలుపు । తెగజడదారి గమి కాని తీర్పరిపలుకుం । బొగడితి నుబ్బెదు సామికి.....(అచ్చ. భార గ ఆ. ర). (ఇచట నిరుహదర్థము వాచ్యముగుచున్నది)." (సూ-రాని) తెంపరి = సాహసికుఁడు. సాహసికము. క.....చావునకుం । దెంపరివై పదరువాని తెఱఁగునఁ గుమతీ (భాగ-ఒ స్కం. ఒఒం). క. తెంపరిమాటలు పతికని । నింపగునో.....(రుక్మా. ఒ ఆ. గఒఒ). తెరువరి = బాటసారి. (తెర్వరి) క. కను బ్రమసిన తెరువరి తన । కన పాయంబైన మార్గ మరసి.....(ఉద్యో. ఒ ఆ. ఒరం). నేరుపరి = నేర్పరి = చతురుఁడు. క. అరిది విలుకాని యుజ్జ్వల । శర మొక్కనిఁ జంపుఁ దప్పి జనినం జనునే । ర్పరియైనవాని నీతి । స్ఫురణము పగరాజు నతని భూమిం జెఱుచున్ (ఉద్యో. ఒ ఆ. ఒఱ). మతకరి = మాయావి. చ. మతకరి చాలుఁ బాలు నిఁక మాదెస రాకు మటంచు నల్కతో । నతివ బొమల్ ముడించె (నరస. ఒ ఆ). చ. ...అ । మ్మ తకరి వేలుపుం దపసి మమ్ముఁ దలంపఁగ నేల యచ్చటన్ (పా రి. గ ఆ. ఴర). వెరవరి = ఉపాయశాలి. చ. వెరవరి గాక వీఁడు కురు వీరులకుం దల సూపువాఁడె (విరా. ర ఆ. ఴగ). చ. బళిరె పురే యరే యరె యరిరె బాపురె యంచు వచింప వేఁటరుల్ (చద్రా. ఒ ఆ. శ-ర). "సిగ్గరి = లజ్జగలవాఁడు - లజ్జగలది - సిగ్గరిక త్తియ యనియుఁగలదు. వ. ఎట్టకేలకుం బిట్టకాలకుం జెవియొగ్గిన సిగ్గరిక త్తియలు (వసు. ర ఆ). (రూ. సిగ్గరి క త్తె) (స్వార్థమున క త్తియ)" (శ-ర). "సుంకరి = సుంకరీఁడు = సుంకీఁడు. క. అడిగినఁ బతితో నిట్లనుఁ । గడవాయొను సుంకరీ ఁ తము లెక్కలకై । .....(హంస. ర ఆ. స్వార్థమున. ఈఁడు). ఆదిశబ్దముచే బొంకరి. మో. ఉ. నేరనివాఁడు బొంక రియు.....(శాంతి. ఒ ఆ. రఒఒ). ఉ. ఆ । బొంకరి దివ్యవాణియుఁ దపో ధనులున్ మము నిట్లలంతురే (కర్ణ. ఒ ఆ. ఴఒ ప) (వి సర).

విస్తర. భాగం IV విషయం—"అప్పటివి.....అకారసీసమాలికలో గద్దఆ శబ్దంబు శకటరేఫయుక్తంబని వచించెను. 'గద్దె (ఉన్నతపీఠము)+అరి' ఇట్లుండ... దిట్టతనంబు గలవాఁడని లాక్షణికార్థంబునందు నియ్యది ప్రయుంబుగాఁ బ్రయోగింపఁబడుచున్నదనియుఁ గొందఱు లాక్షణికుల మతంబు" (భా. గు. ప్ర. భాగం పు. ద్వి. ముం.) గద్దఆశబ్దము శకటరేఫయుక్తంబనుచు రేఫఘటితమగు 'అరి' ప్రత్యయము నదికి వ్యుత్పత్తివ్యాయట యసంగతము. 'గద్దఆ' శబ్ద మరి ప్రత్యయాంత మని యే కోశమునఁదను వ్రాయఁబడలేదు. అందు గద్దెశబ్దము ప్రకృతియనియు నెవ్వరును దలంపలేదు. గద్దరిశబ్దమును నెందును లేదు. ఈగుప్తార్థప్రకాశికలోని యసంగతవాక్యములను జూచి శబ్దరత్నాకరమును జూడఁగాయె యందీప్రత్యయము

ఇవర్ణకం బోయాదులకు మతుబర్థంబునం దగు. ౧౮.

ఓయారి - అక్కసి. ఓయారము - అక్కసము -
బాలవ్యా. వి. కడలు - చాగము - జోగము - తమకము - తుటా
ఆం౧ V విప. రము - బండారము - బిత్తరము - బిటారము -
బెహారము - మచ్చరము - మిటారము - విన్నాణము -
వెక్కసము - ఇత్యాదులు.

సజీవని. ఆం౧ V విప:—ఓయాదిశబ్దంబుల కస్వర్థంబున 'ళ' ప్రత్యయం బగును. సంస్కృతమునందును నిట్టి ప్రత్యయము గలదు. ఉదా:—'ధన-ధనిక్, గుణ-గుణిన్.' మొ. "శ్లో. ఉత్వ మిత్వం తథైవాత్వం । సరూపే మతుబర్థకమ్." (ఆంశి విప.) అనునవి సమాసాంతమున నిల్చు ప్రత్యయములుగాన నవి భిన్నవిషయకములు. ఇప్రత్యయాంతము లును స్త్రీరూపములెయ్యెను గాన నవి మహాన్మహా త్మ్యమహాదర్థములను ప్రయోగానుసారముగ బోధించును. (చూ. ఓయ్యారి.) ఓయారము = విలాసము. (ఓయ్యారము - ఓయారము.). "అక్కసము. దే - వి - సంతాపము." (శే-ర.) (ఇది యాక్రోశశబ్దభవమనుట లెస్స.) "కడలు = తరంగము. సీ. తూలెడు పయ్యోద దుఃఖాంబునిధిలోనఁ గడలుచందంబునఁ గడలుకొనఁగ (హరి. పూ. ౯ ఆ.). చాగము = త్యాగము, జోగము = యోగము - తమకము = త్వర - మోహము. తుటారము = దిట్టతనము. బండారము = పొక్కసము, బిత్తరము = శృంగారచేష్ట. (విలాసము). బిటారము = విలాసవిశేషము, బెహారము = వ్యవహారము - వర్తకము. మత్సరము = మాత్సర్యము - చలము. మిటారము = నిక్కు. విన్నాణము = విజ్ఞానశబ్దభవము = నేర్పు. వెక్కసము = దుర్సహత్వము." (శే-ర). ప్రయోగములు:—ఓయారి = ఓయ్యారి = ఓయారి = విలాసిని. విలాసి. క. ఆయంగన క్రేగన్నుల । యోయారపుఁ గలికిచూపు టుసులఁ బడి.....,(విక్ర. ౫ ఆ. ౧౭౧) శా.....ముసీంద్ర మాకు నెపుడున్ జేతోభవుం గన్న యొ।య్యారిన్ శౌరి వరించు వేడుకలు మల్లాడున్. (వరాహ. ౯ ఆ. ౩౦.) సీ. కలిమి యొయ్యారి నోముల ఫలంబు. (ఉ. రా. ౧ ఆ. ౮౦.) సి. వేలుపుఁ బూఁబోండ్లఁ గేలిసేయు నొయారి చెలువలు.....(యయా. ౪ ఆ. ౧౫౯.) శా.....నావలనఁ దప్పేమి యొయ్యారీ యయో । నావిూఁదం దయ లేదటే చెలి ననున్ మన్నింపవే కోమలీ. (సారంగ. ౩ ఆ ౩౧౦)

శకటరేఫవంతముగ నున్నదని యి నజాప్రత్యయమనియు పెటికావ్యాఖ్యాత వ్రాయుట కేవలము తప్పు. (బొ. సా. వే. 320.) అసత్యము.

సీ. చిన్ని క్రొన్నెల నెన్ను నె న్నొసళ్ళ నొయ్యారి యలఁతి కస్తురిరేక లసువుమీఱి. (అచ్చ. రా. బా. ౮౭.) ఇట్లిట అహన్మహత్వ మహాదర్థంబులు వాచ్యము లగుచున్నవి. అక్కసి = అక్కసుకాఁడు = ఆగ్రహముగలవాఁడు. కడలి = సముద్రము. సీ. కడలిమత్స్యంబవై నీవు కడలి నడురు. (నైష. ౪ ఆ. ౧౩౦.) చాగిఁ:— ఉ. చాగులు పుణ్యభాగులును శాశ్వతరాగులు.....(భాస్క. కిష్కిం. ౫౦ ప) జోగి = యోగి. (జోగము+ఇ = జోగి.) (జోగు+ఇ = జోగి = భిక్షుకుఁడు. శ-ర.) క.....। జోగులము మేము మా కట। రాఁగూడదు గాన రాజు రమ్మనుఁ డిటకున్. (ద్వా. ౧౩ ఆ. ౫౩.) ఆ-వె. రాచజోగి రిక్క రాయఁడ నీవు మా। నగరు నేరు లెల్ల మిగులమేలు. (అచ్చ. రా. బా. ౯౦.) (ఇట్టియెడల జోగి భిక్షుకుఁడు గాఁడు.) తమకి = లోభి. క. పతి ధరణీప్రజ। మనికిఁకిఁ దగ నడచునది తమకి గా కెపుడున్. (శాంతి. ౨ ఆ. ౧౭౯.). తుంటారి = దిట్టతనముగలవాఁడు. గీ. రాచ పుడమి। వేలు పు తుంటారి తాపసి వెంట నరుగు। మనుచు నీరాము నేరీతిఁ బనుచు వాఁడ. (చం. రా. ౨ ఆ. ౬౫). దిట్టతనముగలది. సీ. చానల తలమిన్నఁ గానరు గద గొర, వంకలార తుంటారి జింకలార. (అచ్చ. రా. అర. ౮౬) ఇట నమహాదర్థము వాచ్యము. చ. చిలుక తుంటారి బోటియును. (నీలా. ౧ ఆ. ౬ ప.) తుంటారి = దుష్టుఁడు. ఉ. టక్కరు లుక్కిపుల్ బలు తుంటారులు క్రూరులు.....(సవిూర. ౪ ఆ. ౨౨) (సూ. రా. ని.). "బండారి = బొక్కసమున కధికారి. ఎ-గీ. తనరు చలరు ర్తి గండ ప్రతాపరుద్ర। మనుజనరునకు బండారియును మహాధి। కారియును నాప్తుఁడును నయి.....(మార్క. ౧ ఆ.). బిత్తరి = విలాసిని - ఆఁడుది. క. వరుఁజిత్రలిఖితుఁ గని బి। త్తరి వెఱవ.. .. (నరస. 3 ఆ.) బిత్తరి వాలుఁ జూపులున్. (రాజ. 3 ఆ.) బిటారి = విలాసిని. ద్వి. రాజితశైవాల రమణీయ రోరు। రాజీలతల్ బిటారములు హాటింప. (విష్ణుమా. పూ. ౨ ఆ.) బేహారి= వ్యవహర్తుఁడు. క. సరకమ్మెడు బేహారులు। నరపతి సుంకరుల లెక్క నమ్మికతోడన్ । సరకమ్మిన సొమ్మునఁ దా। రిరువదియగుపాలు సుంక మీఁదగుఁ బ్రీతిన్. (విజ్ఞా. ప్ర. కాం.) (బేహారి బెహారి యనియు రూపములు గలవు.) మచ్చరి= చలపాది. చ. మదమున దేవదానవులు మచ్చరులై కడుఁ బిచ్చలించి సం। పదలను గోరి పోరునెడ.....(భాగ. ౬ స్క్రం.) మిటారి = నిక్కుగలది. "దే - వి - మదముగల యాఁడుది. ౨ ఆఁడుది. (ప్రమద.) విణ. ౧. మదముగలది. 'మిటారి తొత్తు' 'మిటారిమూపు' ౨ నిక్కుగలది 'మిటారిగుబ్బ' 3 ఉన్నతి గలది. 'మిటారి బల్‌పిఱుదు' విన్నాణి=సన్నాళ్ళసి. ఆ-వె. వేదవిదునిచేత విన్నాణిచేతను। దపసిచేతఁ

బిన్నవానిచేత । రాయబారిచేత రాయసుంకరులచేఁ । గూలి పుచ్చుకొనుట చాలఁ దప్పు. (విజ్ఞా. ప్రా. కాం.) విన్నాణి = నేర్పరి. ము. బహుసంవత్సరంబులు బ్రహ్మ తొల్లి జగ ముత్పాదింప విన్నాణి గాక. (భాగ. ౩ స్క.ం.). వెక్కసి. దే-విణ. (వెక్కసము+ఇ) దుస్సహుఁడు - దుస్సహులు. ము.....గో గోపక గోపికా నికరముల్ విభ్రాంతిమై బిట్టు మేల్ । కనిచూడం జనుదెంచి రర్భకులకెల్లన్ వెక్కసిన్ రక్కసిన్. (వి. పు. ౭ ఆ.)" (శ-ర.) ఇత్యాదులనుటచే 'జవ్వని' మున్నగువాని నెన్నునది. జవ్వనము+ఇ = జవ్వని = యువతి. చ. అనుపము దివ్యమూర్తి దరహాస విలాస విభాతి నిండు జ। వ్వని సుకుమారి.....(నన్ని. కు. సం. ౪ ఆ. ౧౨౯.) సూ. రా - నిఘంటుకర్తలు "కైవారము+ఇ = కైవారి" అనుదానిని సంగత ముదాహరించిరి. "కైవారి = కయివారి. వి. (కైవారము+ఇ) (ఇది ఒక యూరి వంటిది) స్తోత్రపాఠకుఁడు.....ము. కరులాశ్వరథుస్త్రాబ్జభవులుం గైవారులు...(హరి. పూ. ౧ ఆ. ౪.)"(సూ-రా-ని) క. నావుడు నిదియా సంజయ।కైవారమునేసె దీవు కొంతేయుల... .....(ఉద్యో. ౩ ఆ. ౩౨౭.) అనియిట్లు కైవారమునునది భారతకుందును గలదు. కాని శబ్దరత్నాకరకర్త 'కైవారము' అనునది సంస్కృత సమమునుచు నీక్రిందిప్రయోగముం జూపెను ము.....కైవారదుర్భాషణంబులకుం గాని యతండు మెచ్చుఁడు.....(నైష. ౭ ఆ. ౮౯.) ఇట్లు కైవారశబ్దము సంస్కృతమైనపు డస్త్యర్థకమగు 'ఇ' ప్రత్యయముచే 'కైవారి' అను తత్సరూపము సుసాధమగును. కావునఁనె శబ్దరత్నాకరకర్త 'కైవారము - కైవారి' అను రెండిటిని సంస్కృత సమములుగ నుదాహరించి పైలక్ష్యములనే చూపెను. మఱియు "లయగ్రాహి. రసాలములవేడ్కఁ గయివారములు సేయు చును ధీర ముకురాస్యల్. (భాను. ౩ ఆ.) అను ప్రయోగమును జూపి "కయివారము = కైవారము" అను పదములను సైత మంగీకరించి 'కైవారము' అనునది 'దేశ్యము తత్సమము' నయి యుండుటచే 'ఉభయము' అని వేరొక్కనెను. ఈసంద ర్భమున నీతఁడు త్రోక్కివమార్థము యుక్తతరముగనే యున్న దనఁదగును. కాని "కయివారము - కైవారము" అనునవి దేశ్యములనుట సరికాదవలసి యున్నది. శబ్దార్థసామ్యము పూర్తిగా నుండుటచేత 'కయివారము' అనునది తద్భవరూప మనుట యుక్తము. అట్లయినను 'కైవారము' అనునది యచ్చతెలుఁగుకావ్య ములలోఁ బ్రయుక్తమైయుండుట ("గీ. అనుచుఁ గైవార మొనరించు" నీలా. ౨ఆ. ౪౨ ప). చేతను దానిని దద్భవమనుట కందుఁ దత్సమముకన్న భేదమేమియుఁ జూపట్టమిచేతను నతఁ డద్దానిని దేశ్యముగ నంగీకరింపవలసినవాఁ డయ్యెనని

తోఁచుచున్నది. ఇట్లేల సంకోచపడవలెనో తెలియకున్నది. 'కయివారము' అను దానిని మాత్రము వైకృతముగా నంగీకరించి దాని స్థితిచే భ్రాంతుండై కూచిమంచి తిమ్మకవి 'కైవారము'నియుఁ దన యచ్చతెల్గు కావ్యములలోఁ బ్రయోగించెననుట యుక్తతరముకాదా? "భాషించినాఁడవు బహుదేశ బుధులతో విద్యాపరీక్షణ వేళలందు" (భీము. ౧ ఆ.) అనుచొప్పున వేమారెడ్డిగారి యాస్థానమున విద్యా పరీక్షాధికారి పదవి నలంకరించిన కవిసార్వభౌముఁడు భ్రాంతిపడె ననుటకన్నఁ దిమ్మకవికి భ్రాంతినంగీకరించుట యుక్తతరము కాదా? "కైవార దుర్భాషణంబులనుచో 'ము' లోపమును 'నెత్తపలక - చప్పరమంచము' ఇత్యాదులయందుంబోలె నొండె, రాహుత్తళ్బదమువలె కైవారశబ్దము సంస్కృతేతరమ్యుత్పన్నము సంస్కృత భ్రమచే సిద్ధసమాసమందు ఘటితమైనదనియుం దానంజేసి ములోపము కలిగినదనియు నొండె తలంపవలయును." (సర్వంకషావ్యాఖ్య. శ్రీశై పు. నైష. ౭ ఆ. రా ప. అని కీర్తిశేషులగు కళాప్రపూర్ణ వేంకటరాయశాస్త్రులవారు వ్రాయుట సరికాదని సందర్భమునుబట్టి చెప్పఁదగును. నెత్తపలక మున్నగునవి యాచ్చికసమాసములు. వానిపోలిక దీనికెట్లు పొసంగును. మఱియు నిట కైవారశబ్దము భాషాంతరములలో నున్నదని వ్రాయఁబడెను. అదియొక విశేషముకాదు. హిందూదేశభాష లన్నిటి లోను సంస్కృతశబ్దములు విస్తరించి యున్నవని యెల్లరకును విదితమెకదా. సూ - రా - నిఘంటుకర్తలును సర్వంకషామూర్ధమునె యనుసరించిరి. "శ్రీనాథుఁడసు సంస్కృత సమాసమున సంస్కృతేతరపదములఁ జేర్చు నలవాటు గలదు. ఇట్లు హేరాళపదమునుగూడఁ బ్రయోగించినాఁడు. క.. పసియించున్। హేరాళ క్రీడా సం।చారిణి నూకాంబ భర్త జనరక్షణకై. (భీము.౧ఆ. ౧౦౦.)"(సూ-రా-ని) శబ్దరత్నాకరకర్త యాపదమునె ప్రమాణముగఁ జూపి హేరాళశబ్దము సంస్కృతమని నిరూపించెను. రాహుత్తళ్బదము కవిపితామహునిచే సిద్ధసమాసమునఁ బ్రయోగింపఁబడెను. శా. ఓరాజన్య మహేంద్ర యోమణిగణ ప్రోతాసి వాతాశన। ప్రారబ్ధ తృటిచక్ర యోముఖరశార్ఙ్గ క్రూరబాహార్గళా। యోరుక్తాచలకల్ప యోకవిచితప్యూఢాంగ కావంగదే। యోరాహుత్త శిరోమణీ నిరవధి ప్రోద్యత్ప్రతాపారణీ. (మనుచ. ర ఆ. ౭౧.). ఈమహాకవు లీశబ్దములను సంస్కృతకావ్యములలో నరసియొ యిట్లు ప్రయోగించిరని నానమ్మకము. "రాహుత్తుఃఅ - భుం అశ్వారోహకుఃఅ" (సర్వశబ్దసంబోధిని). ఇట్లె యొకచో శ్రీనాథ కవిపితామహప్రయుక్తములగు "పణినాష్టత్య - పణినసూనుశబ్దములు ప్రాయూదికములని వేంకటరాయశాస్త్రులవారు భ్రమించి వ్రాసిరి. (చిం. వి. పరి. రా విమ.). కైవారశబ్ద మాచ్చిక

మనుటకు వీరిక్రిందిరీతి యుక్తులను జూపుదురు. "కయివారము అను రూపాంతర ముండుటచేతను అచ్చు తెలుఁగు గ్రంథములలో (కైవారశబ్దము) నుండుటచేతను సంస్కృత నిఘంటువులలో (కైవారశబ్దము) లేకపోవుటచేతను దీని నాచ్చికముగా గ్రహించుటయు యుక్తము" (సూ. రా. ని. "కైవారము I" శబ్దమునొద్ద.). కయివారమును రూపాంతరము గలదందురే కాని యట్టిరూపము భారతాది ప్రాచీన ప్రామాణికగ్రంథములలోఁ జూపఁగల్గిరా? ఉన్నను నట్టి వైకృతరూప మేమి నిర్ణయింపఁగలదు? సామాన్యకవియుఁగు తిమ్మకవిప్రయోగమునుబట్టి శ్రీనాథమహాకవికి భ్రాంతిని గల్పించుటగాని లక్షణస్థాలిత్యమును గల్పించుటగాని యుచితమా? ఇంక సంస్కృతనిఘంటువులలో లేదందురే! ఎన్నిశబ్దములు వాచస్పత్యాదులలో లేనివి సంస్కృతమున నున్నవో పరిశీలింతురుగాక "వీధి వహోళ్యో శ్చతుఃు. వీథతుఃు = పురుషః. వహాతు రనడ్వాన్" (సి. కౌ. ఉణాది. ౭౮ సూ.) "అజ్జీ ముది మున్దిభ్య ఆరన్...మదారో వరాహాఃు...(ఉణా. ౪౧౪. సి. కౌ.) "కుడి ఇమ్ప్యో ర్న లోప శ్చ...కుడి ర్దేహాఃు..."(సి. కౌ. ఉణా. ౫౮3 సూ.) "భ్రస్జిగమి నమి హని ఽశ్యోశాం వృద్ధిశ్చ.....గాన్త్రమ్ = శకటమ్, నాన్త్రమ్ = స్తోత్రమ్, హాన్త్రమ్ = మరణమ్, వైష్ట్రవ్ =పిష్టపమ్, ఆష్ట్ర మూకాశమ్." (ఉణా. ౫౯౯ సూ. సి. కౌ.) "కృదరాద యశ్చ - కృదరఃు = కూసూలఃు - స్మదరఃు = సర్పఃు." (సి. కౌ. ఉణాది. ౭౧౯ సూ.) ఈశబ్దములు వాచస్పత్యసార శబ్దస్తోమమహానిధిలో లేవు. ఇంకను బ్రసిద్ధము" లగు "ఆవళీ - ఆలోకన - లోకన - నిటల - థారుణి - పారావార - కవన - మున్నగు నెన్నెన్నియో యిందు విస్మృతములయ్యెను. మఱియు కైవారశబ్ద మునకు మూలమును వ్యాకరణమునఁ గన్పట్టుచున్నది. "కేవృ సేవే, కర్వ దర్వే" అని కవి కల్పద్రుమమున వాంతథాతువు కిన్పట్టుచున్నది. "కేవ - సేవఙ, భ్వాదిఃు ఆత్మ - సక-సేట్ - కేవతే....."(శబ్దస్తో.) ఉణాదులలో ౪౧౪ మొదలు ౪౩౦ వఱకుఁగల సూత్రములందు ఆరన్ ప్రత్యయ ముపదేశింపఁబడెను. అందు "తుషారాదయశ్చ" (ఉణా. ౪౧౯.) అనుచొప్పునఁ దుషారాదులలోనిదిగా "కైవార" శబ్దము సుసాధ మగుచున్నది. "కుక్షి మృదిభ్యాం చిత్.....కుంజ్జారో మయూరఃు - మార్జారఃు" (సి. కౌ. ఉణా. ౪౧౭ సూ.) అను సూత్రము సందర్భము మృజ్ థాతువునకు వలెనె యీ 'కేవ' థాతువునకు వృద్ధి బ్రయోగాను సృతి సంగీకరింపనగును. కేవ్+ఆర = కైవ్+ఆర = 'కైవార' అనురీతిని సాధింప నగును. "ఉణాదయో బహులమ్. (3-3 ౧) ఏతే వర్తమానే సంజ్ఞాయాంచ బహులం స్యుఃు - కేచిదవిహితా అప్యూహ్యాఃు. 'సంజ్ఞాసు థాతురూపాణి । ప్రత్య

యాశ్చ తతః పరే। కార్యా ద్విద్యా దనూబన్ధ। యేత చ్ఛాస్త్ర ముణాదిషు.' (భాష్యమ్)" (సి. కౌ. 3౧౬౯ సూ.) అని మహాభాష్యమునఁ జూపఁబడెను. స్తుతి పాఠకవంది సేవావిషయమని ధాత్వర్థమునకు సందర్భము నరయునది.

తవర్ణకంబు కులవాచకంబునకు స్త్రీ వాచ్యంబగునపు
డు మతుబర్థంబునం దగు. ౧౯.

బాలవ్యాకరణ వివరణము. కొఱవత - చాకిత - కొఱవ - చాకి - బోయ - వానె - వ్రే - సాలె ఇత్యాదులు కులవాచకంబులు.

అ౯౧ VI విషయము. తవర్ణకంబు పరంబగుచో నొకానొకచో నెర్వంబు చూపట్టెడు. ౩౦. చెంచెత - మాలెత. యానతి - విటీ - రబస్వలలు గుబ్బెత - మిండత - ముట్టుతలు నాఁ బడుదురు. ౩౧. స్పష్టము.

సంజీవని. అ౯౧ VI వివ:—కులవాచకశబ్దంబులకంటె బరముగా 'త'ప్రత్యయంబు స్త్రీత్వము వాచ్య మగునపుడు వచ్చునని యర్థము. 'ఎఱ్ఱత-ఱిక్కత' అను చోటులందువలెనె యిచటి 'త'ప్రత్యయము స్త్రీప్రత్యయం బనఁదగును. నన్నయా ధర్వణీయపఱిమున 'అ'ప్రత్యయంబు స్త్రీత్వవాచకంబనియు 'త'కార మాగమం బనియు గ్రహింపనగును. "కొఱవ = ఒకానొక తక్కువజాతి" (శ-ర). "కొఱవ = ఒకానొక కొండజాతి" (సూ. రా. ని.). 'కొఱవ+త = కొఱవత = కొండజాతి స్త్రీ' ఇట్లె యంతటను లక్ష్యలక్షణసమన్వయము చేసికొనవలెను. ఇట సూరిమార్గము సరియని తోఁచదు. 'చాకి' అనునది చాకలజాతికి వాచకముకాదు. చాకి యనుటకు రజకుఁడను నర్థము ప్రయోగములఁ గన్పట్టుచున్నది. క...కృష్ణుండు శి ము లెగి పడఁ గొట్టెన్। రొయల గుండెలు పగులఁగ। వీరోద్రేకిన్ ముదావివేకిన్ జాకిన్(భాగ. ౧౦ స్కం. పూ. ౧౩౬౦ ప. సూ రా. ని). "పుం యోగాదాఖ్యాయామ్ (౪-౧-౪౮). యా పుమాఖ్యా పుం యోగాత్ స్త్రియాం వర్తతే (పుం యోగ మాశ్రిత్య లక్షణయా స్త్రియాం వర్తతే) తతో జీప్ స్యాత్" గోపస్య స్త్రీ గోపీ (సి. కౌ. స్త్రీప్రత్యయ. ౫౦౪ సూ) అనరీతిని దత్తజాతి పురుషవాచకముకంటె: బరముగ 'త' ప్రత్యయము వచ్చు ననుట యుక్తము. ఉదా:—చాకియొక్క (చాకల వానియొక్క) స్త్రీ = త = చాకిత. ఇట్లె కొఱవ - బోయ మున్నగునవియును. 'కొఱవవాఁడు - బోయవాఁడు' మున్నగునవి పురుషులకును వాచకములె కాన వానిపయి 'త'ప్రత్యయము వచ్చుచున్నదని గ్రహింపవలయును. కొఱవయొక్క = (కొఱవవానియొక్క) స్త్రీ = కొఱవత. బోయయొక్క (బోయవానియొక్క) స్త్రీ =

బోయత. మొ. చాకల - కుమ్మర - మంగల-మున్నగునవి కొన్ని యోనీ రాదుల లోనివిగాన నా జాతిగలవాడును నర్థమున నవి భా. తద్ధి. ౧౮ సూత్రముచొప్పున 'ఇ'ప్రత్యయాంతము లగును. చాకలి = రజకుండు. (చాకల+ఇ), కుమ్మరి = కులాలుండు (కుమ్మర+ఇ). మంగలి = క్షౌరకుండు (మంగల+ఇ). ఇ ప్రత్యయ పరకత్వమున 'చాకల' శబ్దములోని 'ల'వర్ణమునకు లోపము విభాష నగును. దీనికిం ప్రయోగము మీఁద జూపఁబడెను. చాకలి=(చాకల=చాక) చాకి తే-గీ, వలయుఁ బ్రాహ్మణోదగ్ధుత్వముల నొకటి। తారకంబులు దిథులును వారములును। జోస్యు లెఱిఁగించినని మేలు సువ్రతైక। శీల మంగలిపనికిని దైలమునకు (ఆము. ౪ ఆ. ౧౩౧). క. తుదిఁ గుమ్మరి కొకయేఁడును। గుదికొక పెట్టన్నమూటకున్ సరిగచ్చెన్ (కాళ. ౨ ఆ. ౯౯. సూ. రా. ని), సీ. ఇంక నాల్గావంబు లిడనైతిఁగా యంచుఁ గుమ్మరి నెమ్మదిఁ గుంకికొనఁగ (శుక. ౨ ఆ. ౫౬3- సూ. రా. ని) బాలవ్యాకరణ ప్రథమ ద్వితీయ ముద్రణములందుసయిత మీకులవాచకములలో 'కుమ్మర' శబ్దము కన్పట్టలేదు. భా. గు. ప్ర. వాఖ్యాలో 'కుమ్మరి - గొల్ల' శబ్దంబులు రెండు చేర్పఁబడినవి. అందు 'కుమ్మరి' అని జాతివాచకము చూపఁబడుట సరికాదు. ఆట్లె బాల వ్యాకరణముచొప్పునఁ గులవాచకములకు 'త'ప్రత్యయము వచ్చునని నిశ్చయించుకొని సూ. రా. నిఘంటుకర్తలును శబ్దరత్నాకరకర్తయు "కుమ్మరత = కుమ్మరది" అని యుదాహరించుటయు సరికాదు. వారును "కుమ్మర = కుమ్మరజాతి" "కుమ్మరి= కులాలుండు" అనియు యుదాహరించిరి. పయిసందర్భమునుబట్టి "కుమ్మరిత = కులాల స్త్రీ" అని వ్రాయుట యుక్తమయియున్నది. స్త్రీ ప్రత్యయాంతములోనిది 'ఇకారమో' 'అకారమో' నిర్ణయించు యతిస్థానగతప్రయోగము లభింపలేదు. ఇట్లైన 'కుమ్మరసాన - కుమ్మరసారె' మున్నగుచోటులందును 'అ'కార ఘటితశేషము సూ. రా. నిఘంటువున (శబ్దరత్నాకరమునందును) సంగీకరింపఁబడుట సరికాదనియు చెప్పనగును. గీ. ధాత్రి కుమ్మరి సారె విధమునఁ దిరిగె (శివో. ౪ ఆ. ౧౧౬ సూ. రా ని). 'మంగలిత - చాకలిత - కుమ్మరిత' అనువానికిఁ బ్రయోగములు కోశద్వయమునందును జూపఁబడలేదు. ఆశబ్దములును జూపఁబడలేదు. 'చాకిత' అనుదానికి సూ. రా. నిఘంటువునఁ జూపఁబడెను. "సీ. మితి లేని కూలి చాకిత కిచ్చి వైకొను.....(శుక. ౨-౪౩౪. భోజరా. ౪ ౧౪౫౩ సూ. రా. ని). 'కొఱనత (సూ. రా. ని). వానెత' అనుశబ్దములు శబ్దరత్నాకరమునను నుదాహరింపఁబడెనే కాని వానికిఁ బ్రయోగములు చూపఁబడలేదు. కాని 'వానె' శబ్దముసయితము శబ్దరత్నాకరమునఁ జూపఁబడెను. "వానె. వై. వి. వైశ్యకులవిశేషము. క...

.....ఆనందవనమునం దొక । వానె వణిజు నింటనుండి వైశ్యుండు పదార్థానయ నార్థము.....(కాశీ. ౫ ఆ. శ. ర). 'సాలెత' శబ్దముసైతము శబ్దరత్నాకర మునఁ జూపఁబడలేదు. 'సాలె = సాలెకులము' అనిసూత్రమున్నది. బోయ, బోయత = బోయెత = బోయవాని స్త్రీ. "బోయ - దే - వి. కిరాతుఁడు. తే గీ.... ..... । అనఁగఁ గొందఱు బోయలు విని కడంగి । యుఱక మొఱకులై..... (సం. తతః కిరాతా స్తద్దృష్ట్వా.....) (ఉద్యో. ౨ ఆ)" (శ-ర). "బోయఁడు- దే. వి. బోయవాఁడు. (బోయయొక్క రూపాంతరము" "బోయత - దే - వి - బోయది = (బోయయొక్క స్త్రీ) ద్వి. తనువు జుమ్మన బోయతను బిట్టు గదిసి।..... (విష్ణుమాయా. పూ. 3 ఆ)." బోయెత - దే - వి. బోయతయొక్క రూపాం తరము. చ. అతినవపల్లవోజ్జ్వల తరాంబరయూ తొలుసంజ గబ్బిబో । యెత తతి వేచి వెంట గదియించిన.....(హ-న. ర ఆ)." (శ-ర). వ్రేత. "వ్రేఁడు-దే-వి- గొల్లవాఁడు - గోపకుఁడు" 'వ్రేత - దే - వి - గొల్లది - గోపిక. ఉ. వ్రేతలఁ గూడి యిట్లు వనవీథుల.....(వి. పు. ౭ ఆ)." (శ-ర). (వ్రేనియొక్క స్త్రీ = వ్రేత). ఇట్లె గొల్లని స్త్రీ = గొల్లత. "గొల్లత - వై - వి - గోపిక. గీ. అనఁగ వేఱొక్క గొల్లత, యమ్మవినుము ।....." (హరి. పూ. ౫ ఆ. శ. ర). "గొల్లత - వి. (గొల్ల I + త) గొల్లది - గోపిక. ఉ. గొల్లతలన్ విరాళి తగఁ గొల్వెదు కృష్ణుఁడు. (మొల్ల రా. పీఠి. 3 ప. హరి. పూ. ౫ ఆ. ౨౭3." సూ. రా. ని). పాఱుత = పాఱుని స్త్రీ - బ్రాహ్మణి - మొ.

బా. తద్ధి. ౩౦ సూ:—స్త్రీ ప్రత్యయముగు 'త'వర్ణకము పరముగునపుడు ముందటి యచ్చునకు 'ఎ'త్వము కొన్నియెడలఁ గన్పట్టుచున్నదని యర్థము. 'బోయ తకు రూపాంతరము బోయెత' అనునది సప్రయోగముగ మీఁదఁ జూపఁబడెను. అయ్యది సూచించే జూపఁబడలేదు. 'చెంచెత = చెంచిత' అను రెండురూపములును సూ..రా. నిఘంటువున నఁగీకరింపఁబడెను. శబ్దరత్నాకరమందును స్త్రీలింగలక్షణ శేషమునందును "చెంచిత" అను రూపమునూత్రమె గ్రాహ్యమని వ్రాయఁబడెను. 'ఇ-ఎ' అను రెండిటికిని స్వరయతిచెల్లునుగాన నీవిషయమును యతిస్థానగతప్రయోగ ములనబట్టి నిర్ణయింపశక్యముకాదు. గీ. చెంచు నింటికిఁ బోయి చెంచెతకుఁ బ్రియము । చెప్పి నమ్మించి.....(కాశీ. ౫ ఆ. ౭౧. సూ. రా. ని). ఇట్టిప్రయోగము లీట సందేహనిర్ణాయకములు కావలవు. శబ్దరత్నాకరకర్త స్త్రీలింగలక్షణ శేషమున నీక్రిందటిని నిర్ణయించెను. "ర. మతి ఒర్థంబునం జెంచుసకుఁ దవర్ణ కంబు పరంబగఁ జో నిత్వం బగు. ఉ. చెంచిత. క. చెంచితలన్ బించపత్రచేలాంచి

తలన్ (భాగ. ౧౦ స్కం. పూ. ౭౯౩ ప). గ్రామ్యజనుల పాటలమునను శ్రుంచీత యని యిత్కారదీర్ఘంబ విసంబడియెఁ" (ప్రౌఢ. తద్ధి). ఈరెండు శబ్దములు మిక్కిలి బలహీనములై యున్నవి. "చెంచెతలన్ బించపత్రచేలాంచితలన్" అనుపాఠము నందును నంత్యాను ప్రాసమునకు భంగములేదు. ఇంక దాసరివాండ్ర పాటలనుబట్టి గ్రాంథికభాషాశబ్ద నిర్ణయముచేయుట హాస్యాస్పదమైన విషయము. 'బోయెత - మాలెత - గుబ్బెత' మున్నగుచోట్లఁ బ్రసిద్ధమయి యంగీకరింపఁబడుచున్న 'ఎత' అనురూప మిత్రయకించిత్కర ప్రమాణములచే మార్పఁబడుట యుక్తముకాదు. మాలెత = మాలనిస్త్రీ "క. త్రోయక విప్పుఁడు మాలెతఁ। గాయజ సుఖకేళిఁ గలసి.....(విజ్ఞా. ప్రా. కాం. శి-ర.)

బా - తద్ధి - ౨౧ సూ:—గుబ్బెతశబ్దము యువత్యర్థకముగను (యువతి = యౌవనవతి.) మిండతశబ్దము నిటీశబ్దార్థకముగను ముట్టుతశబ్దము రజస్వలార్థక ముగను నీసూత్రముచే నిపతింపఁబడినవి. "నిజముగ నాలోచింప గుబ్బలుగలది గుబ్బెత యనియు, మిండఁడుగలది మిండతయనియు, ముట్టుగలది ముట్టుతయనియు నర్థము విశదమయ్యెడి" (బా. సా. పే. ౩౭౧ పుట.) కుచములుగల దనఁగాఁ గతినములను కుచములుగలది. ఇందలి మతుబర్థకము ప్రశంసార్థకమని యొన్నునది. "మిండత" (జారిణి) అనుచో 'మిండనియొక్కస్త్రీ' అని తద్ధిత విగ్రహమునెన్నుట యుక్తము. ముట్టుశబ్దమునకు శబ్దరత్నాకరమున 'రజస్సు' అనియు'రజస్వల'యనియు నర్థము వ్రాయఁబడెను. ముట్టుశబ్దమునకు సహజమైనయర్థము 'తాఁకుడు' అనుది గాన రజస్సుయొక్క తాఁకుడు గలదియని యర్థముచేయుట యుక్తుని తోఁచెడిని. ప్రయోగములు:—"గుబ్బ - కుచము. ఉ. కుప్పసముల్ వదల్చి వలిగుబ్బల నొత్తిరి.....(ఆము. శి ఆ. ౧౦౯. సూ. రా. ని.) "గుబ్బెత=గుబ్బలాఁడి. వి. (గుబ్బ+ఎత) యువతి. ఉ.....ఆ। గుబ్బెత రేపులెల్లఁ దఱిఁ గొంకు నిరంకుశ లజ్జ పెంపునన్. (ప్రభా. శి ఆ. ౯౯. సూ. రా. ని.)" "మిండత - ద్వ - వి - (మిండఁడు+త) జారిణి. ద్వి. ధనమంతయును మిండతలకిచ్చె." (హరిశ్చ. ౩ భా.) శబ్దరత్నాకరమున "ముట్టుత. దే - వి - ముట్టుది - రజస్వల" అని మాత్రము చూపఁబడెను. ప్రయోగము చూపఁబడలేదు.

వగాదులకు బహ్వవచనాంతంబులకు స్త్రీవాచ్యంబగు
నపుడు మత్వర్థంబునం దాఁడి వర్ణకంబగు. ౩౨.
వగలాఁడి. వగ - చిన్నె - కులుకు - వన్నె - దొమ్మి -
ఎమ్మె - ఇత్యాదులు వగాదులు.

బాలవ్యాకరణము. వగాదులకు బహువచనాంతంబులకుఁ బుంస్త్వంబున
వివరణము. మతుబర్థం బాకారంబగు. ౨౩.
సూ VII విష. ఆప్రత్యయాంతంబు మగాదిగణంబు. వగలాఁడు - చిన్నెలాఁడు.

సంజీవని. సూ VII విష:—ఈసూత్రములకు మూలమగు నధర్వకచనము సూ VII విషయమున వివరింపఁబడెను. ఆప్రత్యయాంతములు మగాదిగణములోనివి గాన నవి డుమంతరూపముల నందును. వగలాఁడు - వగలానిన్ - వగలాండ్రు - వగలాండ్రన్. మొ. ఆఁడిప్రత్యయాంతములు స్త్రీపుమములు - వగలాఁడి - వగలాఁడులు - వగలాఁడిని - వగలాఁడులను మొ. "వగలాఁడు - దే - విణ - (వగలు ఆడు) వగకాఁడు = విలాసవంతుఁడు." "వగలాఁడి - దే - విణ - (వగలు+ఆఁడి) ఉ. ఏవగఁ ద్రోసినన్ విడువ దీవగలాఁడి బళా రె.....(శకాం 3 ఆ.)" (శ-ర.) "చిన్నెల+ఆఁడు = చిన్నెలాఁడు = విలాసి. చిన్నెలు+ఆఁడి = చిన్నెలాఁడి = విలాసవతి" వీనికిఁ గోశద్వయమునందును ప్రయోగములు చూపఁబడలేదు. కులుకులు+ఆఁడి = కులుకులాఁడి = శృంగారపు కుదిలికలు గలది = విలాసము గలస్త్రీ. స్త్రీ. కులుకులాఁడు శబ్దము కోశద్వయమునందును జూపఁబడలేదు. "గి.....సింగార మొలుక ముద్దుఁ జిలుకకడ నిల్చెఁ గోమటి కులుకులాఁడి. (శుక. ౧ ఆ. ౧౮౮.) చ. అప్పలుకుల కుల్కులాఁడి నను భవ్య కవిత్వధురీణుఁ జేయుతన్. (భోజసుకా. ౧ ఆ. ౬.) వ.....చిలుకలవలెఁ బలుకనేర్చిన కొందఱు కులుకులాఁడులు..... (ఉ. రా. శి ఆ. ౨౮౮.)" (సూ. రా. ని.). "వన్నెలాఁడి. ద్వ - విణ - (వన్నెలు+ఆఁడి) విలాసవతి" "వన్నెలాఁడు. ద్వ - విణ - (వన్నెలు+ఆఁడు) విలాసవంతుఁడు. సీ. కలికిరో యీతఁడే కులుకుఁ బాయపు గొల్లకన్నెల వలపించు వన్నెలాఁడు. (రుక్మి. శి ఆ.)" (శ-ర) "దొమ్ములాఁడి - దొమ్ములాఁడు" అను శబ్దములు కోశద్వయము నందును జూపఁబడనేలేదు. ఎమ్మెలాఁడు శబ్దము శబ్దరత్నాకరమున లేదు. 'ఎమ్మెకాఁడు' శబ్దమును 'ఎమ్మెలాఁడి' శబ్దమును జూపఁబడినవి. సూ - రా - నిఘంటువునందును 'ఎమ్మెలాఁడు' శబ్దము చూపఁబడలేదు. "ఎమ్మెకాఁడు = అందగాఁడు - ఎమ్మెలాఁడి = విలాసిని" అను శబ్దములు సప్రయోగముగఁ జూపఁబడినవి. "సీ. అనుపమచ్ఛాయా విహార మందఁగఁ గల్గెఁ జిమ్మచీఁకటి మ్రింగు నెమ్మేకాని। కి.....(వరస. ౨ ఆ. ౯౨.) సీ. ఘుఘుఘుమూర్ఛితోడ ఘోషించు నదులైన, నీది పోవ నిదేటి యెమ్మెలాఁడి. (హంస. ౧ ఆ. ౧౨౭. శుక. ౧ ఆ. శిశి)" (సూ. రా. ని.). ఆదిశబ్దముచే "రజ్జులాఁడు-

రజ్జులాఁడి" మున్నగువానిని గ్రహించునది. (విస్తర.) ఉ.....వారి భూరి శౌ। ర్యాయుధ నైపుణ క్రియలయందుఁ బదాఱవపాలుఁ బోలఁడీ। వాయపు రజ్జులాఁడు .....(ఆర. ౬ ఆ. ౬3 ప. శ-ర).

విస్తర. తద్ధి VII విష:—"మాయలాఁడు - మాయలాఁడి" అనియు శబ్ద రత్నాకరమున సుపాహారింపఁబడియున్నవి. వీనిలోఁ బ్రకృతిభూత మాయాశబ్దము సంస్కృత మగుటచే దానిపై నీతద్ధితములు నిల్చెననుట యుక్తముగాదు. సీ..... ...తే-గీ. మానుషంబులు నడరంగ మాయగానిఁ। గాఁగ.....(ఆను. ౪ ఆ. 3౮౪ ప.) ఇట్టియెడల "మాయము+కాఁడు" అని తద్ధితవృత్తి విగ్రహము నంగీక రించి మాయాశబ్దవైకృతమగు 'మాయము' అను తద్భవమును (శబ్దరత్నాకరకర్త దీనిని దేశ్యమనెను) గ్రహించి తద్ధితవృత్తిలో 'ము' విభక్తిలోపమయ్యె ననఁ దగును. "మాయము. దే-వి. మాయ. క. వీమి యుపాయంబున నే। నీమాయపు పుర్వు వెస జఱంచి తొలఁగుదున్. (హరి. పూ. ౭ ఆ.) విణ - అదృశ్యము. వ..... ఇతఁ డెవ్వాఁడొకొ నేత్రోత్సవంబై డాయం జనుదెంచె నంతటను మాయంబయ్యెన్. (నైష. 3 ఆ.)" (శ-ర.) 'మాయలాఁడు' అనుదానికిఁ గవిప్రయోగంబు లగపడు చుండుటచే వానిగతి యేమని యాలోచింపవలసియున్నది. "మాయలాఁడు. మి - విణ. (మాయలు+ఆఁడు) మాయాశీలుఁడు - మాయావి. క. అనుఁడు దరహాసరస మునఁ। దనవదన జరద్విధుండు దారుణ్యము గై। కొన మందాందోళన మే। ళన మున శిరమురుర మాయలాఁ డిట్లనియెన్. (పాండు. ౫ ఆ.)" (శ-ర). మ. ఇవియెల్లం గల మాయలాఁడు. (హరి. పూ. ౮ ఆ. ౬3.) ఉ. ఓరి నిశాచరాధముఁడ యుగ్ర సముద్ధతి మాయలాఁడవై।.....(భాస్క. యుద్ధ. ౧౭౧3 ప.) అనియుఁ బ్రయోగములు గలవు. కాని శబ్దరత్నాకరకర్త పంథారీతిని సంస్కృత సరుములపై సాచ్ఛికప్రత్యయములను నిల్పి మిశ్రపదములనుచు ననింద్యగ్రామ్యుఁడనియైన వ్రాయ కుండుట సరియై యుండలేదు. ఇట్టి మిశ్రపదము లసాధువులనక తీరదు. కావున నిట్టి వాని సాధుత్వము వెనుకవ్రాసిన ౨౧౦ VIII విషయము చొప్పున "తచ్ఛబ్ద వస్య లోపః। స్యా" త్తనురీతిని వాఁడు శబ్దవకారలోపమునుజేసి సంపాదించి కవిప్రయోగ విరోధమును వారించికొనవలయును. (౧౯3 విష.). 'మాయలాఁడు' అనురీతి ప్రయోగములు బాలవ్యాకరణ సాధ్యములు గానేరవు. (చూ. బా. క్రియా. ౧౧౭.) పైయాథర్వవచనము చొప్పున సాధువులగుచున్నవి. కాని 'వగలాఁడు - వగలాఁడి' అనువాని సామ్యభ్రమచే శబ్దరత్నాకరమున "మాయలాఁడు" అను దానితోపాటు "మాయలాఁడి" అనుపదమును సాధువుగాఁ జూపుట పొరపాటు.

ముక్కు-లోనగువానికిం దదభావద్యోతకంబయి మతు
బాలవ్యాకరణ బర్థంబునం దిఁడి వర్ణకంబగు. ౨౮.
వివరణము. ముక్కిఁడి = ముక్కు లేనివాఁడని యర్థము. ముక్కు-
అ-౧ VIII విష. వాలు - సిగ్గు - ఇత్యాదులు ప్రయోగంబుల నెఱుం
గునది.

సంజీవని. అ-౧ VIII విష:—తదభావద్యోతకంబయి మతుబర్థంబున ననఁగా, ముక్కు మొదలగువానియొక్క "లేమి గలినది" యనురీతి మతుబర్థమును సందర్భపఱుచుకొనవలయును - తదభావవత్త్వ మిఁడి ప్రత్యయార్థము. 'వాలు' అనునది వాలశబ్దతద్భవము. (శబ్దరత్నాకరమున దీనికి లాంగూలార్థము వ్రాయఁ బడలేదుగాని శబ్దరత్నాకరకర్త వైకృతదీపికలో నిట్లువ్రాసెను. "వాలు = (కత్తి - తోఁక - దీర్ఘము), వాలః" (వైకృతదీపిక) "ముక్కిఁడి ద్వ - విణ - (ముక్కు+ ఇఁడి) ముక్కుపోయినవాఁడు - విగ్రుఁడు" "వాలిఁడి. ద్వ - వి. (వాలు+ఇఁడి) తోఁక లేనికోఁతి. తోఁకలేనిది" "సిగ్గిఁడి. దే - విణ (సిగ్గు+ఇఁడి) లజ్జచెడినవాఁడు - లజ్జచెడినది" (శ-ర). వీనికిందఁబ్రయోగములు చూపఁబడలేదు. అవలోబలపతి 'ముక్కిఁడి - వెఱవిఁడి - కట్టిఁడి' అనువాని నుదాహరించెను. (అ-౧ విష.) "వెర విఁడి - దే - విణ - (వెరవు+ఇఁడి) ఉపాయహీనుఁడు. చ. గురుని యుపేక్షఁజేసి తనకున్ సమరోద్ధతి సెల్లె దాని నీ । వెరవిఁడి గానలేఁడు దనవీరమ కాఁ గొని విజ్ఞులీఁ గెడున్ (ద్రోణ. ౨ ఆ. ౪౬)." (శ-ర), "కట్టిఁడి - దే - విణ. (కట్టు + ఇఁడి) క్రూరుఁడు. శా..... । కానం దెర్వులు గట్టియేఁగు ప్రజలం గట్టిఁడియై దోచి... .....(పాండు. ౫ ఆ.)" (శ-ర). ఉ. నెట్టన యాపగా సుకుఁడు నేలకు వ్రాలె ననంగ విన్న నా । కట్టిఁడి వీనులు.....(భీష్మ. ౧ ఆ. ౬౫). "వేఱిఁడి. దే - విణ. (వేఱు+ ఇఁడి) అవివేకి. ఉ. వేఱిఁడియైన మానిసికి వెండి వివేకము గల్గనేర్చునే (ఉద్యో. 3

మాయలాఁడి శబ్దము సాధువుకానేరదు. దానిని నిర్వహించు మహాకవిప్రయోగ మును లేదు. తే-గీ. మాయదైవము యేనేమి సేయుదాన. (విరా. ౨ ఆ. ౬౨.) చ. అలమటఁ బొందు మాయవిధియా యని దైవము దూఱు.....(విరా. ౨ ఆ. ౧౦౪ ప.) సీ.....మాయదైవంబని మఱుఁగువారు. (విరా. ౨ ఆ. ౧౪౬.) ఇట్టియెడల మాయాశబ్ద శేషషష్ఠ్యంతరూపమునకు నాభాసబహుప్రీహిచొప్పున నస్వర్థము లభించును గాన మాయగల దైవమని యర్థముచేయనగును. లేదా "మాయిదైవము" అనురీతిని గవిప్రయుక్తమునఁదగును. "మాయా - పుం..... మాయావిని (సప్తమ్యంతము)" (శబ్దా. చిం.)

ఆ. ౧౦౭ ప). ఉ.....వే । ఱండితనంబుచేత" (ఉ. హ. ర ఆ. ౧౪౮)." "వీఱేడి - దే - వి. వేఱేడియొక్కరూపాంతరము" (శ - ర). ముద్రణములలో 'వీఱేడి' అనియున్నది. కాని 'వీఱు' శబ్దమేని కన్పట్టదు. వేఱు = భేదము = స్వ పరభేదము - లేదా మంచిచెడుగుల భేదము లెలియనిదని యవయవార్థము సూపింపనగును. "పరువు.....వై..... ఎ గౌరవము." (శ-ర) 'పరువిడి' శబ్దము శబ్దరత్నాకరమునఁ జూపఁబడలేదు. సీ. పరమేష్టి నీకంఱెఁ బరువిడియే శిర మొప్పించి నిత్యుఁడై యున్నవాఁడు." (నన్ని. కు. సం. ౨ ఆ. ౧౬౮). పరువు+ ఱిడి = పరువిడి. గౌరవము లేనివాఁడు. బ్రహ్మదేవుఁడు నీకంఱెఁ బరువిడియే = నీపాటి గొప్పతనము లేనివాఁడా యని రతి మదనునితోఁ జెప్పిన సందర్భము.

మానార్హా న్నిత్య మేకత్వ। ఎడుఃస్యా త్పరిమాణకే।
(విక్ర. సంధి. ౭ కారి. అహో. ౧౯౧ పుట.)
క్వచి న్నిత్యం క్వచి ద్వా స్యాత్ ।క్వచి దేసేశ్చ పూర్వ
తఃమానార్థా చ్చైసి రత్ర స్యా।ద్భవే త్సోఽపి
వన్నయా. విభాషయా । (విక్ర. ౫౫ అజం. అహో. 33౫ పు.)
ధర్వణీయము. ప్రసృతార్థాదే ర్లివర్ణస్య । లోపశ్చ పరిదృశ్యతే (విక్ర.
౬౯ వ విషయము సంధి. ౭ కా. అహో. ? పుట.)
జసిచాత్ర భవే దేసి। రితార్థాహా మృదుభాషణఃవిక్ర.
అజం. 3౮ కా. అహో. 3౧౧ పు.)
కథితార్థాత్ క్వచి ల్లు ర్లుఃక్వచి ల్లు ర్తానవాచకాత్
(విక్ర. అజం. ౫౮ కారి. అహో. 33౫ పుట.)

కల్పతరువు. ౬౯ వ విష:—పరిమాణకే = పరిమాణార్థమునందు, మానార్హాత్ = కొలతచేయు నుపాధిని తెలుపుశబ్దముకంఱెఁ బరముగ, నిత్య మేకత్వే = సదా యేకవచనముమీఁదనే, ఎడుఃస్యాత్ = ఎడువర్ణక మగును. 'గంపయొక్క పరిమాణము = గంపెడు' అనునట్లె. 'గంపలయొక్క పరిమాణము = గంపెడు' అనియుఁ గావచ్చుననియుఁ దద్ధితవృత్తిలో విభక్తులు లోపించి ప్రాతిపదికమె నిల్చు ననియుఁ దలంపకుండుటకయి యిట్లు చెప్పఁబడెను. 'నాలుగు గంపల పెసలు' అనుచో ఎడు ప్రత్యయము రాదని తాత్పర్యము. "పరిమాణార్థంబునం బ్రథమైకవచనంబు నంద యొడు వర్ణకంబగు (ప్రౌఢ. తద్ధి. ౧౬ సూ.).....పుట్టిడు తవిదలకు..." అను ప్రౌఢవ్యాకరణ సవరణమును దీని నామోదించిన పేటికావ్యాఖ్యయు (బా. సా. పే. 3౭3 పు.) సుసంగతములు కావు. ఎడుప్రత్యయమునకుఁ బ్రకృతియగునది

బహూపచనాంతము కాఁగూడఁదని మాత్రమె యాశయము. విశేష్యవిభక్తివచనములతో నెట్లును బ్రసక్తిలేదు. క్వచిన్నిత్యమ్ = అట్టి యెడఁ ప్రత్యయము, కొన్నియెడల నిత్యముగాను, క్వచి ద్వా స్యాత్ = కొన్నియెడల వైకల్పికముగాను నగును. క్వచిత్ = ఒకప్పుడు - ఏసేశ్చ పూర్వతః = ఏసివర్ణకమునకు ముందుగాను నగును. ఏసిశ్చ = ఏసిప్రత్యయము సుయుతము, మానాన్థాత్ = పరిమాణార్థకశబ్దము నకుఁ బరముగ, అత్ర = ఈయాంధ్రభాషయందు, స్యాత్ = అగును. సోఽపి = ఆ యేసిప్రత్యయమునైతము, విభాషా భవేత్ = వైకల్పికముగనగును. 'ఏసి' వర్ణకము విభాగమందలి పరిమాణమును దెలుపును. ప్రసృత్యాదేః.....= 'పుడిసిలి' (అంజలి) పిడికిలి' మున్నగువానియొక్క, లివర్ణస్య=లివర్ణమునకు, లోపశ్చ= లోపమును గల్గును (ఇది నిత్యముగనె కల్గును) ప్రసృత్యాది దేరిత్యాదివచన మహాభాష్యబలపండితీయమునఁ గానరాలేదు. విక్రుతివివేకమునఁ గన్పట్టుచున్నది. కవిజనమండన టీకాకర్త కవిభాష్యబలపండితీయమె మూలమగుటచే నాతని గ్రంథమున నిది యుండుట యకించిత్కరము. కవిజనమండన టీకాకర్త యభాష్యబలపండితీయము లోని కారికలను యథేష్టముగా మార్చుచుండుట యనేకస్థలములందు చూపట్టుచున్నది. "అన్యేచ బహవోదోశ్యా। వర్ణకా అర్థభేదకాః। క్వచి దన్తస్య లోప స్స్యాత్। క్వచిద్వర్ణాగమో మతః" (అ-౦ విష) అని యథర్వణుఁడు వచించియె యున్నాఁడు కావున నీకారిక యథర్వణోక్తమని విశ్వసింపరాదు. ఉదా:..... బారెఁడు - మూరెఁడు - గంపెఁడు. బారెఁడుత్రాడు = బారత్రాడు. కోసెఁడు దూరము = కోసుదూరము. బారెఁడేసిత్రాడులు. నాలుగేసి పుస్తకములు = ఒకొక్కరికి నాలుగుపుస్తకములు. పిడికిలి+ఎఁడు = పిడికెఁడు - దోసిలి+ఎఁడు = దోసెఁడు - గుప్పెఁడు - పుడిసెఁడు - మొ. ఆమడదూరము, మున్నగుచోటులందు 'ఎఁడు' ప్రత్యయస్థితికానరాదు. ఇట్లె "పుక్కిలి - దోయిలి" మున్నగు చోటులందు లివర్ణలోపమును గానరాదు. వీనియం డెఁడు ప్రత్యయస్థితియుఁ గన్పట్టదు. 'జసి చాత్ర భవే'దిత్యాదికారికయు 'కథికార్థా'దిత్యాదికారికయు తంర విషయమున వ్యాఖ్యాతములు. ప్రథమబహూపచనమునీంద నేసి వర్ణకము నిల్చుటయుఁ గలదు. ఉదా:—ఇంతలేసి దొరలు. (ఉద్యో. 3 ఆ. ౯౫). ఇంతేసి దొరలు. 'అంత - ఇంత' మున్నగుశబ్దములే పరిమాణవాచకములు. వానిపైని 'లు-ల' వర్ణకములు మరలనిల్చుట గలదు. ఉదా:—అంతసేసి - అంతలుసేసి - తమ యంతలవారితోడ చెలిమిచేయనగును - గోరంత - గోరంతలు - కొండంత - కొండం తలు - మొ. ఇట్టివి తద్ధితప్రత్యయము లనరాదు. ఇవి సుబ్విభక్తులె. జసి చాత్ర

భవే దేనిరిక్యాదిపాఠమున కర్థమే లేదు. కావునసే "మృదుభాషణీయం రూపంతు న ప్రసిద్ధమ్" అని యహోబలపతి వ్రాయవలసెను. (అహో. 3౧౧ పు). ప్రయోగములు:—౩౦౪ విషయమున నిందలి 'అంత - ఇంత-లు - ల' అనువానికిఁ బ్రయోగములు చూపఁబడెను. "గీ. అతఁడు పుడిసెఁడు నీరన యప్పు డతనిఁ । దెలచి (అశ్వ. ౧ ఆ. ౮౪). చ. పిడికెఁడుకొనుఁ గొప్పు గని.....(ఆము. ౧ ఆ. ౮ ప). ము. కదిపెండేసి కొమాళ్ళఁ గూఁతులఁ దగన్ గన్నట్టి యిల్లాండ్రకున్ (కళా. ౭ ఆ. ౧౧౯ కదుపు = సంఘము). ఎఁడుప్రత్యయ మాపవిభక్తికముగ వ్యస్తముగాఁ బ్రయోగింపఁబడును. ద్వి. జేనెంట నొక్కొక్క శివమూర్తి గలదు। ..... మూరెంట నొక్కొక్క మునిపల్లె గలదు। ..... । బారెంట నొక్కొక్క పర్వతం బలర। .....(పండితా. పర్వ. 3౮౪ పొరట). చ. కెరలక క్రమ్మతీంప నడు గెంటనె నిల్పి నొకింత నూకినన్ । (పాండు. ౧ ఆ. ౧౧౪). సీ. ఇది గాలి కనిన మూకవరాహాదనుజేంద్రునైన జొచ్చొంటిలో నాఁగఁజాలు (మనుచ. ౪ ఆ. 3౧). జేనెంట జేనెంటన్ = జేనెఁడు జేనెఁడు దూరముండు. (కాశీ. 3 ఆ. ౧౦3)." (సూ. రా. ని). ద్వి. అందంద బారెంట నంతి మూరెంట (బసవ. ౪ ఆ. ౮౫౭). ఏసికిఁ:—"ఆ-వె. కృష్ణుఁడిచ్చు నాలుగేసిచీరలు కూర్మి । నింతులకును నాలుగేసి మణులు । రీనితోడ దోసెఁడేసిమాడలు కడు । నింపెసంగ గంపెఁడేసిసొమ్ము (కావ్య చింతామణి. అప్పక. 3 ఆ. ౨౨౦). క. ఆసమయంబుననను దివో । దాసుఁడుఁ గాశీశ్వరుండుఁ దరుణికి నిమ్మా । జేసి హాయంబుల నిచ్చె ము । హాసక్తుల సుతులఁ బడసి రధిక ప్రీతిన్ (ఉదో్య. 3 ఆ. 3౧౭)." అను నీరెండుపద్యములు "వంతు" అను నర్థమున కుదాహృతులుగ సూ. రా. నిఘంటువునఁ జూపఁబడెను. ఇందలి 'దోసెఁడేసి - గంపెఁడేసి' అనునవి 'ఎఁడు+ఏసి' అనుజంట కుదాహృతులె - ఇంక 'నాలుగేసి - నూఱేసి' అనునవియు విభాగార్థమునకేకాక పరిమాణమునకును నుదాహృతులె యనఁదగును. కావుననె యిందలి యతి కప్పటివి 'విభాగయతి' యని పేరిడెను. క. తులసీభూషణ సంఖ్యకుఁ । దెలుఁగునఁ బరిమాణసంజ్ఞ దెట కఱుచు ప । ట్టుల నేసి యనుపదమునకుఁ నలరు విభాగవడి యనఁగ నచ్చును హల్లున్ । (అప్పక. 3 ఆ. ౨౧౭ ప). ము. తలఁపంగూడునె యింతలేసి దొర లీదైన్యంబు (ఉదో్య. 3 ఆ. ౬౫). (చూ. ౩౦౪ విష). ఏసిలిమికిఁ:—క. ఇంతలు పుట్టిన చోటను।శాంతనునందన యహీనశాంతిపరుండై । కాంతేయాగ్రజుఁడాలము । పొంతం బో నొల్లఁ డనుము బుధు లియ్యకొనన్ (ఉదో్య. ౧ ఆ. 32౫).

మూనార్థంబున కేకత్వంబునం దెఁడు వర్ణకం బగు. ౩౫.

తూమెఁడు - ముంతెఁడు - ఎత్తెఁడు - వీసెఁడు -

బాలవ్యా జేనెఁడు - మూరెఁడు - కుండెఁడు - గంపెఁడు.

వ్యా I విష. ఎఁడు వర్ణకంబు పరంబగునపుడు లివర్ణకంబు లోపించు. ఆఁ.

కమికెఁడు - కొడిదెఁడు - దోసెఁడు - పిడికెఁడు - పుడిసెఁడు - సందెఁడు.

సంజీవని. వ్యా I విష:—ఎత్తు = రెండువీసెలు. "కమికిలి = వంపఁబడిన వ్రేళ్ళుగల పుడిసిలి." (శ-ర). "కొడిదిలి = కొణిదిలి = బొట్టనవ్రేలుగాక తక్కిన నాల్గువ్రేళ్ళును వంఁగఁగా నేర్పడిన చేర." (సూ. రా. ని.). "దోసిలి = దోయిలి = వంపఁబడిన రెండుచేరల చేరిక = అంజలి." "పిడికిలి = ముడువఁబడిన వ్రేళ్ళుగల ఆఁచేయి = ముష్టి." "పుడిసిలి = కుదియఁబట్టిన చేరలో సగము = ప్రసృతి" (శ-ర.) "సందిలి = దండచేయి ప్రగండము." "ప్రగండము = మోచేతికి మీఁదిభాగము = సందిలి." (శ. ర) అని శబ్దరత్నాకరమున 'సందిలి' అనుదాని కర్థము వ్రాయఁబడెను. కాని యీయర్థమునఁ బరిమాణము పొసఁగదు. లోకమున "సందెఁడుగడ్డి" మున్నగు చోటులందు వ్యాకు గ్రాహ్యపరిమాణ మను నర్థము ప్రసిద్ధమైయున్నది. వ్యాకుము= "తతయోర్బాహ్వోర్వ్యంతరం వ్యామ ఇత్యభిధీయతే". "వ్యాకు గ్రాహ్యస్తనీభిశ్చబరయువతిభిః" అని భట్టమురారి వ్యవహరించెను. ఇంచుకవంచి చాఁచిన రెండుచేతుల నడిమిప్రదేశము సందిలియనియు వ్యామమనియు గ్రహింపనగు. "వ్యాకు = తిర్యక్ పార్శ్వతో విస్తృతయోర్బాహ్వోర్వ్యంతరాళ పరిమాణే" (శబ్దస్తో). త్రిలింగలక్షణశేషకర్త యించుఁబోలు చేసిన సవరణము సుసంగతము గాదని యీవఱకు వ్రాయఁబడెను. (వ్యా విష.). వీసె+ఎఁడు = వీసెఁడు. ఈసందర్భపు లక్ష్యములం దంతటను బా - సంధి - ౧౧ సూత్రముచొప్పున నపదాది స్వరపరకసంధి (౭౫ విష.) నిత్యముగానె వర్తిల్లును. ప్రత్యయాచ్ పరకత్వమున నెకారమునకును బరరూప సంధి నిత్యముగానె వర్తిల్లును. ఇట్లె 'దోసిలి+ఎఁడు' మున్నగుస్థలములందును లివర్ణము లోపింపఁగాఁ బరరూపసంధి నిత్యముగా వర్తిల్లునని యెఱుంగునది.

సన్నయా. మాత్ర జర్థేతు బంట్యాది । స్తతః పూర్వత్ర నః

వ్యా 3 విష. క్వచిత్, (విక్ర. అజం. ౫౬ కారి. అహో. 33౫ పు.)

కల్పతరువు. వ్యా 3 విష:—మాత్ర జర్థేతు = మాత్రచ్ ప్రత్యయార్థమం దనఁగాఁ బరిమాణార్థమందు, బంట్యాదిః = బంటి మున్నగునవి యగును, తతః పూర్వత్ర = ఆ (బంటిమొ.) ప్రత్యయములకుఁ బూర్వమున, నఃన = 'న' అనునది, క్వచిత్ = క్వాచిత్కముగ నిల్చును. నిర్ధారణాదౌ మాత్రం స్యాత్ । క్వచి న్నాత్రాచ

కథ్యతే. (౨౭ విష.) అనుదానిని స్మరింపక కవిజనమండన టీకాకర్త యీకారిక పాఠమును "మాత్రో దఘ్నేతు బంట్యాది । స్తతః పూర్వత్ర నః క్వచిత్." (విశ్వ. అజం. ౫౬ కా.) ఆనురీతిగ మాచ్చుట కేవలము పొరపాటు. 'మాత్రము' అనునది సంస్కృతప్రత్యయము - సంస్కృతశబ్దమును నైయున్నది. ఆచ్ఛికప్రత్యయముగా దానికిఁ బ్రయోగము లేదు. (౯౩ I విష.). మాత్రచ్ ప్రత్యయము సయితము దఘ్నార్థకముగ సంస్కృతవ్యాకరణమునఁ జెప్పఁబడెను. "పరిమాణే ద్వ్యుర్దఘ్నఞ్ మాత్రచ్ఃు. (౫-౩-౩౭.) తదస్య ఇత్యనువర్తతే. ద్వౌ ద్రూణావస్య - ద్రుదద్వ్యసమ్ - ద్రువదఘ్నమ్ - ద్రువమాత్రమ్." (సి. కౌ. తద్ధిత. పాఞ్చమిక. ౧౮౩౮ సూ.) "ప్రథమశ్చ ద్వితీయశ్చ । ద్రూర్ధ్వమానే మతోర్లుప్." ఇతిభాష్యే ఉక్తమ్. ప్రమాణ మిహ పరిచ్ఛేదక మాత్రమ్ - తత్ర మాత్రచ్, ప్రస్థమాత్ర మూరుమాత్ర మిత్యాది. ఇతిసైయటఃు" (బాలబోధోరము) "యదప్యపి మాన మితి సామాన్యే నోక్తం తథాపి దఘ్నద్వ్యసాద్వూర్ధ్వమానే స్యాదామ్." (ముగ్ధ. శ్రీరామతర్కవాగీశ వ్యాఖ్య.) ఇట్లు దఘ్నప్రత్యయ మూర్ధ్వమాన మాత్రవాచక మనుటచేత దఘ్నార్థమున బంటి కొలఁది ప్రత్యయములను విధించుట యుక్తము కామించేసి యధర్వణాచార్యులు దఘ్ను ద్వ్యసములనుపేక్షించి "మాత్రజర్థేతు బంట్యాదిఃు" అని సూత్రించినవాఁడయ్యెను. 'బంట్యాదిఃు' అనుచోటి యాది శబ్దముచే 'కొలఁది' ప్రత్యయమును సంగ్రహింపవలయును. ఉదా:—ఱొమ్ముబంటి-ఱొమ్ముకొలఁది, ముక్కుబంటి - ముక్కుకొలఁది, ముక్కునబంటి. మొ. "ఆకిశబ్దేన ముక్కుకొలఁది - మోఁకాలిబంటి - మోఁకాలికొలఁది ఇత్యాదిశబ్దానాం సంగ్రహో బోధ్యఃు" (ఆహో. ౩౩౫ పు.) "బంటి. దే - అప. నీళ్ళకొలఁదిని దెలిపెడు ప్రత్యయము. (మోఁకాలిబంటి - మొలబంటి - పుక్కిటిబంటి - ఈఁతబంటి. మొ.)" (శే-ర.) ఇందలి మొలబంటి మున్నగుచోటులందలి బంటిప్రత్యయ మూర్ధ్వమానమును దెల్పుచున్నను 'ఈఁతబంటి = ఈఁదుటకుఁ దగినలోతు' అనుచో నధోమానమునె తెల్పుచున్నదిగదా. చ. మురహర పద్మజాదులకు ముక్కున బంటిగఁ గేరు లోకభీ। కరు.....(నన్ని. కు. సం. ౧౭ ఆ. ౯౭౭.) గీ. లస్తకంబున కొలఁదికి లక్ష్మ ణుండు । వెడఁద యమ్మున.....(భీష్మ. ౨ ఆ. ౨౫.) ఉ. జేతికొలందిఁ గౌఁగి టను జేర్చిన కన్నియ (పెద్దన యుత్పలమాల). ఇట ఊర్ధ్వమాన మనరాదుగదా. ఇట్లగుటచే బంటి కొలఁదులు దఘ్నార్థకము లనుటకన్న మాత్ర జఘ్నకములనుటయె యుక్తముగుచున్నది.మాత్రశబ్దము ప్రత్యయమగుటయే కాక"నిర్ధారణాదౌ మాత్రం స్యాత్ । క్వచి న్మాత్రాచ కథ్యతే" అను (౯౩ విష.) చొప్పునఁ బ్రత్యేకశబ్దమును

నగుచున్నట్లె బంటి కొలఁదులును మాత్రశబ్దమువలెను 'అందు' శబ్దమువలెను ప్రత్యేకపదత్వమును సైత మందుచున్న యవస్థలో నున్నట్లగపడుచున్నది. కావుననె యీ రెండును షష్ఠీసప్తమ్యంతోత్తర పదములవలెఁ గన్పట్టును. ఉదా:—కొలఁదిశబ్దము ప్రత్యేకపదముగ సైతము థారాళముగ నగపడుచున్నది. ఇట్లగుటచేతనే మోఁకాలి బంటి మున్నగుచోటులందుఁ బూర్వపదముమీఁద నౌపవిభక్తిక చిహ్నములును గన్పట్టును. కావుననె యివి తత్సమపదముల కుత్తరపదములయ్యును జూపట్టును. ఉదా:—మోఁకాలిబంటి - మోఁకాలికొలఁది - ఎంతబంటి - ఓమ్మలబంటి - కటిబంటి - శక్తికొలఁది. మొ. ప్రయోగములు:—క. బలశశిహారఖాషలకును । బొలుపుగ మితిలేనిమాడ్కి మొలబంగై తోఁమ్మలబంగై మెడబంగై । తలమునుకలు నయ్యె నరస ధరణిపుతిర్గుల్. (నరస. శి ఆ. ౮౫ ప.) సీ. నరకాసుర ప్రాణ నాళోత్తరణకేళి రణకేళి వలకేలి రమణుఁజూపె। ..... తే-గీ. వీర రససార కాసార విహరణంబు। విష్ణునకు నొప్పు నతనితో విగ్రహింప/దొరకొనిన వచ్చు మునకు ముద్దులు మునింగి। పాఱ వెంపళ్ళు తమకెంత బంటియనుట. (ఉ. హరి. ౪ ఆ. ౧౩౪ ప.) "దఘ్నార్థం బునం దత్సరుపదంబుల మీఁదను బంటి గానంబడియెడి. ఉ. కటిబంటి నెత్తురు కాలువల్. (రామా. ౮ ఆ.)" (ప్రౌఢ. తద్ధి. ౧౭ సూ.) (ఇట 'బంటి' శబ్దము తద్ధిత ప్రత్యయమునుగొనుట పొరపాటు.) ద్వి. బలువిడిఁబాఱు నేఱుల నట్టనడుమఁ। జలికాలమెల్లఁ బుక్కిటిబంటి నిలిచి. (బస. ౧ ఆ. ౨౦౩ ప.) ఉ.....పె। న్నోఁతకు భంగి మాంసములు మూకొన్న బంటిగ స్రుంగుచుండు. (భోజరా. ౧ ఆ. ౧౧౫ గాణపత్యవ్యాఖ్య. ౬౮౮ పు.) చ. మురహర పద్మజాదులకు మూకొనబంటిగఁ గేరు లోక భీ। కరు (నన్ని. కు. ౧౨ ఆ. ౬౭౭ ప.) తే-గీ. ల స్తకంబున కొలఁదికి లక్ష్మ ణుండు। వెడఁదయమ్మున నభిమన్యు విల్లు దనియ। నేసి యార్చిన. (భీష్మ. ౨ ఆ. ౮౫.) స్రగ్ధర. ఖద్దిన్ శెండాడు మ్రోఁతుల్ కవ్వఁగిటికొలఁదుల్ కత్తి నొకొక్కఁ ఘాతన్.....(మనుచ. ౪ ఆ. ౮ ప.) ఉ. చేతికొలందిఁ గొఁగిటను జేర్చిన కన్నియ చిన్ని పొన్ని మేల్। మాఁతల చన్నుదోయివలె.....(అల్లసాని పెద్దనార్యు నుత్పలమాల). కోశకారులు 'కొలఁది' శబ్దమును ప్రత్యయముగనె చూపలేదు. అదియొక ప్రత్యేకశబ్దముగనె చూపఁబడెను. "కొలఁది. దే - వి - పరిమితి. విణ - శేకర్మము:—ఇప్పుడు రాజకులంబులు కొలందికి మిగిలి నాకు భరియింపం గొలందిగాక యున్నయవి. (హరి. పూ. శి ఆ.)" (శే-ర.) "ఆ-వె. నిద్ర వెంపె, నిద్ర నిగ్రహించుటయును। గొలఁది మీఱు కుడుపు గుడువమియును. (ఆను. శి ఆ. ౨౬౩.) క. తలఁపఁగ రిపులకు నిమ్మగు। కొలఁది గడచి వచ్చిలిమి.....(నిరా. ౪ ఆ.

౯౩ ప.) చ. కొలఁది యెఱుఁగ కిట్టి పలుకులఁ బలుకందగు గాదు నాకఁ. (భార. ఆది. ౫ ఆ. ౨౦౩.)" (సూ. రా. ని.)

సంస్కృతమయట్ ప్రత్యయార్థక మయశబ్దము సైతము ప్రత్యేకపదముగ నాంధ్రకవులచేఁ బ్రయోగింపఁబడ సాగెనని చెప్పవఁగును. "మయడ్వైకృతయోర్బాహుళ్యాచ్ఛాకటాయనస్యాపి మయభక్ష్యాచ్ఛాదనయోఃఁ. (౪-3-౧౪౩.) ప్రకృతిమాత్రాత్ మయడ్వా స్యాత్ వికారావయవయోఃఁ." (సి. కౌ. ౧౫౭౩ సూ) "తత్ప్రకృతవచనే మయట్. (౫-౪-౨౧) ప్రాచుర్యేణ ప్రకృతం ప్రస్తుతమ్ తత్ప్రచనం ప్రతిపాదనమ్..... అన్నమయమ్ - అపూపమయఃఁ" (సి. కౌ. ౨౦౮౯ సూ.) ఇత్యాదిసూత్రములచే మయట్ ప్రత్యయము నుపదేశింపఁబడినది. "ప్రకృత మన్నమయమితి - ప్రచుర మన్న మిత్యర్థఃఁ.....అపూపమయమిత్యత్ర - ప్రచురోఽపూప ఇత్యర్థఃఁ." (బాలమ. వ్యా.). ఉత్సాహ. మానినీ జనంబు నేరి మగధనాథుఁడగు జయు। త్సేకచుట్టు నేడ్వ నధికదీన నాదములకు సా। మానసంబు సాంద్ర కరుణమయతఁ బొందె మోహనం। బైన యిట్టి యేడ్పు లెందు నంబుజాక్ష వింటిమే." (స్త్రీ. ౨ ఆ. ౧౪౧ ప.). ఈపద్యమందలి కరుణ శబ్దము రసపరమనుట పాసఁగమింజేసి కారుణ్యపరము స్త్రీలింగ తత్సమ రూపము ననకతీరదు. కాఁగా "కరుణామయతన్ = కరుణామయత్వమును." అని యర్థముగుటంజేసి 'మయట్' ప్రత్యయార్థక 'మయ' శబ్దము ప్రత్యేకపదముగాఁ బ్రయోగింపఁబడెనని యంగీకరింపవలసియున్నది. కాన "ప్రాచుర్యార్థంబునం దెనుఁగుపదంబులమీఁదను మయట్ ప్రత్యయముచూపఁబెట్టెడుఃఁ—తనమయము..." (ప్రౌఢ. తద్ధి. ౧౮ సూ.) అని త్రిలింగలక్షణశేషమునందు సూత్రింపఁబడుట సరికాదు. పైని వివరించినరీతిని 'మయము = ప్రచురము' అనునది ప్రత్యేకతత్సమ పదమని చెప్పుట యుక్తము. ప్రయోగములుఃఁ—"వ. విచ్చలవిడిని దనమయంబుగ గగనంబున నిగుడు నచ్చక్రంబుం గనుగొని. (హరి. 3 ఆ.) తమమయము. ఎ-గీ.....చదలు తమమయంబు గాఁగ (నిర్వ. ౬ ఆ. రచ.) తే-గీ. ప్రథనభూమి మెఱడు ప్రోగులమయమయ్యె మిక్కుటముగ. (హరి. ఉ. ౧౦ ఆ. ౫౮.)" (ప్రౌఢ. తద్ధి ౧౮ సూ.) ద్వి. ప్రథుల లోకమల్ తమమయంబుగను. (బసవ. ౫ ఆ. ౧౩౭.)

బాలవ్యా. దఘ్నార్థంబున బంటి కొలఁదు లగు. ౨౭.

౯౩ I విషయము. మోకాలిబంటి - మోఁకాలికొలఁది - ఱొమ్ముబంటి - ఱొమ్ముకొలఁది.

సంజీవని. ౯౩ I విషఃఁ—వెనుక నుదాహరించిన పాణినిసూత్రముచొప్పున (౯౩ విష). దఘ్నార్థమునఁగా పరిమాణము. పరిమాణార్థమున 'బంటి' 'కొలఁది'

అను ప్రత్యయము లాచ్చికశబ్దములకంటెఁ బరముగా నగునని యర్థము. ఉదా:— ఓమ్మకొలఁది - ఓమ్ముబంటి - దఘ్ను ప్రత్యయ మూర్ధ్వమానమును దెల్పును గాన "మాత్ర"జఘ్యమునం దనుట యుక్తుని యు బంటి కొలఁదు లూర్ధ్వరూపమునుండే కాక యధోమానమందును 'నాయామ' ది పరిమాణమాత్రముందును వర్తిల్లు ననియు నీవఱకుఁ బైకల్పతరువులో వివరించియె యున్నాను. కోసుకొలఁది - ఈఁత బంటి - మొ. బంటికొలఁదులు ప్రత్యేకపదములుగాను "మాత్రశబ్దమునలె" ('అందు' ప్రత్యయమునలెనె) మహాకవులచేఁ బ్రయోగింపఁబడుచున్న వనియు నీవఱకు సోదాహరణముగ వ్రాయఁబడెను. ఉదా:—మోకాలికొలఁది - మోకాలి బంటి = ఓమ్ములబంటి - వేలకొలఁది - కొంగిటికొలఁది - కొలఁదికిమిఁతి - మొ. ఇట్లివి వ్యస్తముగానైతము ప్రయోగింపఁదగిన వగుటచేతఁ దత్సమములమీఁద నిల్చుటయు వింతకాదు. ఉదా:—కటిబంటి - లస్తకంబుకకొలఁది - మొ. కవి జనమండన టీకాకర్త యీసందర్భమునందలి సూరిపారపాటులకు మూలముగా నథర్వణకారికాపాఠమును మార్చి యసంగతవ్యాఖ్య చేయఁగా దాని ననుసరించి వేటికావ్యాఖ్యాత యంతకన్నను నసంగతముగ వ్రాసెను. "మాత్రో దఘ్నోతు బంట్యాదిః" అని పాఠమును మార్చి "దఘ్నార్థమున మాత్ర బంట్యాదిశబ్దము లగును.....కటిమాత్ర మిచ్చటి పుష్కరములు - ముక్కునబంటి - ముక్కు బంటి - ఆదిశబ్దమువలన ముక్కుకొలఁది....." (విక్ర. టీక. ఆ2 పుట.) 'మాత్ర' అనునది సంస్కృతప్రత్యయము. దీని నీతఁడు చెప్పనేల? "మాత్ర" అనునది సంస్కృతశబ్ద మన్నచో నిచటఁ బ్రత్యయములతోఁ బోడించి చెప్పనేల? మఱియు సందర్భాంతరమున "నిర్ధారణాదౌ మాత్రం స్యాత్....." అని యీవఱకుఁ జెప్పఁబడిన విషయమును (ఆ2ఓ విమ.) మరలఁ బునరుక్తము చేయనేల? "మాత్రో దఘ్నోతు బంట్యాది। స్తతః పూర్వత్ర నః క్వచిత్. అను నాథర్వణము నూతగాఁ గొని యీసూత్రమును ప్రౌఢవ్యాకర్త రచించె ననుట స్పష్టము." (బా. సా. వే. 32శ పు.) వేటికావ్యాఖ్యాత యాథర్వణమని చూపిన కారిక యర్థముగల సూత్రము ప్రౌఢవ్యాకరణమున లేదు. ఆకారిక పూర్వార్ధ మాథర్వణముకాదు.

నన్నయా. సమా నేఽవస్తు సర్వదా. (విక్ర. అజం. ఆగ కా.
ఆగర విమ. అహో. 3ఓశ.)

కల్పతరువు. ఆగర విమ:—ఈకారిక. "అ30 మొ. అ3ర" విషయమునందు వ్యాఖ్యాతమయ్యెను. దీని బాలవ్యాకరణ వివరణమును అ3ర విషయమున వ్యాఖ్యాత మయ్యెను. సంఖ్యావాచకములపైని బూరణార్థమున 'అవ' ప్రత్యయము నిల్చును. ఉదా:—రెండవజాము. మొ.

నన్నయ. అన్యేచ బహవో దేశ్యా । వర్ణకా అర్థభేదకాః । క్వచి
౩౯౫ విష. దన్త్యస్య లోపః స్యాత్ । క్వచి ద్వర్ణాగమో మతః
(విభక్తి. అజం. ౫౩-౫3 కారి. ఆహో. 3౯౯ పుట).

కల్పతరువు. ౩౯౫ విష:—ఈకారికలు ౩౧౬ I - ౩౨౧ - ౩౯౦ విషయములందు వ్యాఖ్యాతములయ్యెను. నన్నయాధర్వణులు వచింపనివి యింకను నవీకము లాచ్ఛిక (దేశ్య) తద్ధితప్రత్యయములుగఁ బ్రయోగములందు వెలయుచున్నవనియు నట్టి ప్రత్యయములు పరమగునపు డాచ్ఛికప్రకృతులందు వర్ణాగమ వర్ణలోప వర్ణాదేశాది వికారములు పెక్కు విధములు గల్గుననియుఁ బైకారికల యభిప్రాయము. అట్టి ప్రత్యయములె కొన్ని సూరిచే వివరింపఁబడెను. త్రిలింగలక్షణ శేషమున నింకను మఱికొన్ని చూపఁబడెను. ఎవరెన్ని చెప్పినను బరిపూర్ణత గల్గ నేరదు. సంస్కృతవైయాకరణులె యది శక్యముకాదని యిట్లు వచించిరి. "కృత్తద్ధిత సమాసానా । మభిధానం నియామకమ్ । లక్షణం త్వనభిజ్ఞానాం । తదభిజ్ఞాన సూచకమ్" (ముగ్ధ. ౧౧౮3 సూ. వివ.) (అమర XII విష.). కృత్తద్ధిత సమాస విషయములను జెప్పుట నియమార్థ మాత్రము. పూర్తిగఁ జెప్పశక్యము కాదు. అట్లయిన వ్యాకరణప్రయోజన మేమని శంకింపరాదు. అభ్యాసకులకుఁ గృత్తద్ధితసమాస స్వరూపము సూచించుటకు మాత్రమె లక్షణ మనఁగా వ్యాకరణము ప్రవర్తించుచున్నదని కయ్యభియుక్తోక్తికిఁ దాత్పర్యము.

అర్థవిశేషంబుల వర్ణకాంతరంబులును మహత్ప్రయోగంబుల నెఱుంగునది. ౩౮.

మంటమారి - తిండిపోతు - తొచ్ఛీల్యంబున మారి - పోతు వర్ణకంబులు. అడప = తొంబూలకరండ వాహి - ఋతుబర్థంబునం ద ప్రత్యయంబు. పెండ్లమ్ము = ఊఢ - పెండ్లి శబ్దంబునకు ఋతుబర్థంబునం దము ప్రత్యయంబు. ఇత్యాదు లూహ్యంబులు.

బాలవ్యాకరణ వివరణము. ౩౯౫ I విషయము.

ఇది తద్ధిత పరిచ్ఛేదము.

సంజీవని. ౩౯౫ I విష:—తద్ధితప్రత్యయములను బూర్ణముగ వివరించుట యశక్యమని తలఁచి సూరియు నీక్రిందిరీతి నుపదేశించుచున్నాఁడు. కొన్ని కొన్ని యర్థములందుఁ గొన్ని కొన్ని యాచ్ఛికతద్ధిత ప్రత్యయములు వచ్చుచుండుననియు నట్టివి మహాకవిప్రయోగైకవేద్యములనియు సూరిసూత్రమునకుఁ దాత్పర్యము. అట్టివానిని గొన్నింటిని సూచించుచున్నాఁడు. తొచ్ఛీల్యంబున మారి, పోతు వర్ణ

కంబులగును. తాచ్ఛీల్య మునఁగాఁ దచ్ఛీలభావము = అట్టిశీలము గల్గియుండుటయని యర్థము. "మంటమారి - దే - విణ. ఁ జ్వలనశీలుఁడు. మ. రవిఁ దీవ్రద్యుతి యం ద్రు పావకుని నేతా (నిండైన) మంటనూ రండ్రు వా। రివిధంబుల్ పెనుపంజు (దివిటీ) క్రిందిదివియల్ రేరాజ నిన్నెన్నుచో। .....(చంద్ర. నేతా శబ్దము నొద్ద) 2 కోపశీలుఁడు. తే.....మఱియు నమ్మంటమారి '। గలయ నెక్కించు కొని వచ్చు మల యనఁగ' భు। జంగవిషదిగ్ధపవను నై ఁజలము వొడము (వసు.రఆ.)" (శ-ర). "తిండిపోతు = దే - విణ - తిండికాఁడు = (తనునట్టిస్వభావముగలవాఁడు) తిండికత్తె. (తిండీఁడనియుఁగలదు)" (శ-ర). ఆ-వె. తిండిపోత నీకు భండనం బేటికిఁ। గడవఁజేరి మనసు కాంక్షీదీఱు। నోపుకొలఁది మ్రింగి యూరక నీవింటికడన యుండు మింక నడిచిపడక (ద్రోణ. ర ఆ. ౩౩౯ ప). మతుబర్థంబునందు 'అ'ప్రత్యయంబు - అడపము+అ = (అడపము = తాంబూలకరండము) అడప = తాంబూలకరండవాహి = వక్కలాకులతిత్తిని బట్టుకొనువాఁడు. అట్టియాఁడుది యనియుఁ జెప్పవచ్చును. 'అడపమువాఁడు - అడపకాఁడు - అడపకత్తె' అనునవి యీసందర్భమున నిర్వివాదములు. 'అడప = తాంబూలకరండవాహి - తాంబూలకరండవాహిని' అను మతుబర్థకమున 'అ'ప్రత్యయమున కొక నైషధప్రయోగము గన్పట్టుచున్నది. అయ్యది వివాదగ్రస్తము.అయిననను సూరిపఱిమె యుక్తము. (విస్తర 1), మతుబర్థంబునందు 'ఆము' ప్రత్యయము.''పెండ్లము - దే-వి-(పెండ్లి +ఆము) వివాహమైనభార్య (డూఢ). క. అడ్డము చెప్పకు కడపటి। బిడ్డఁడు రామఁడు సుతులఁ జెండ్లము నచటన్। గొడ్డటం

విస్తర. 1 ఆశ్వా 1 విష:—"అడప. దే - వి - అడప ముంచుకొనియుండు ఆఁడుది. చ. కలికి వరాటరా జడప కప్పురవీడెము వెట్టి వంచనన్। నలు నడపంబు వానికి ఫణాధరవల్లి దళాంతరంబునన్। బలితపుఁ దేలు మైనమునఁ బన్నిన; యతం డడి సూచి భీతిఁ దమ్ముల మిల వైచిన న్నగరి మూఁగిన రాజకమారు లందఱున్ (నైష. ౬ ఆ. ౧౪౧ ప.)" (ఫణాధరవల్లి = నాగవల్లి). ఇందలి 'వరాటరా జడప' అనుచోట "వరాటరాజుయొక్క+అడప (= తాంబూలకరండవాహిని = అడపకత్తె) అని శబ్దరత్నాకరకారుల యాశయమైయుండును. అప్పుడు, 'వరాటరాజు+అడప' అనుచోట ౯౬ 11 విషయముచొప్పున 'నుకు్క' రాకుండుట వింతకాదు. ఇంతేఁబలుకు సూరి కనుకూలమె. ఈ నైషధపద్యమునకు మూలమగు సంస్కృతనైషధమున నిట్లున్నది. శ్లో. ముఖే సిథాయ క్రముకం సలాసూనై। రథోష్ఠి పర్ణాలి రవేక్ష్య వృశ్చికమ్। దమూర్పితా నర్మఖవాస సిర్మితం। భయావిలైః సంభ్రమవాసికాఖలైః (శ్రీహర్ష నైష. ౧౬ సర్గ. ౧౦౯ శ్లో.) ఇందలి దమూర్పితేత్యాదికి "దముఁడనువానిచే

నీయఁబడినట్టియుఁ బరిమళ ద్రవ్యముచే నిర్మింపఁబడినట్టియు వృశ్చికమును జూచి" అని విశేషణోభయపదకర్మధారయముగా నర్థముచేసికొనుటచే దముఁడను వరాటరాజే మూయావృశ్చికకలిత కాంబూలము నిచ్చెననుట మూలానుసారియై యుండుననియు నక్కారణమున "కలికివరాటరా జప్రడు" అను పాఠమె యంగీకార్యమనియు రెండవ పక్షమువారి (సూ. రా. ని.) యాశయము. ఈపక్షమున 'అడప' అనుమాత్రబంత రూపము నిరాధారమై యగ్రాహ్యమగుచున్నది. 'దమునిచేనీయఁబడిన పరిమళ ద్రవ్యముచే నిర్మింపఁబడిన వృశ్చికమును' అని మూలమున కర్థముచేసిచో (శ. ర. పక్షమున) దాంబూల మిచ్చినవాఁడు దముఁడు కాఁడను నర్థము లభింపఁగలదు సర్వం కషావ్యాఖ్యాత 'వరాటరా జడప' అనుపాఠమును స్మరింపక "వరాటరా జపుడు" అను పాఠమునే యంగీకరించి వ్యాఖ్యచేసెను. "వరాటరాజు = వరాట యువరాజు దముఁడు (కలికి = మనోజ్ఞము. ఇచ్చోట పెద్దరాజునకు ఈచేష్టలను ఆరోపించుట అనుచితముగాన, దానికిట 'చిన్న'యని లక్షణార్థమును చెప్పుకొనవలయు)." (నైష. సర్వంకష 3ర పుట.) సూ. రా. నిఘంటుకారులు చాలఁజుకీ సర్వంకషా వ్యాఖ్యనే యనుసరించిరికాని పద్యములో 'అడప' అనుచో 'అపుడు' అని నిల్పుట సత్యవిదూరమని కొంత సంకోచించిరి. "అడప అని కొన్నిపాఠములును 'అపుడు' అని కొన్నిపాఠములును గలవు. దీనికి (ఈనైషధపద్యమునకు) ముందటివచనము చివర 'అప్పుడు' అని అన్నిప్రతులలోను ఉండుటచే 'చి. ని. శ-ర కర్త'లు 'అడప' అను పాఠమును గ్రహించి యుందురు. కాని 'అపుడు' అను పాఠమే మూలానుసారముగానున్నది. శ్లో. దమూర్విశాంతర్ముఖవాసనిర్మితం. సం. నైష. ౧౬ స. ౧౧౦ శ్లో. ఇట దముఁడు = కలికివరాటరాజు. ఆపక్షమున పూర్వపువచనమందలి 'అప్పుడు'అను నది తీసివేయవలయును." (సూ. రా. ని. 'అడప' శబ్దమునొద్ద) పరిశీలింపఁగా "ఔచిత్యం బాదరించియు ననౌచిత్యంబు పరిహరించియు" (నైష. ర ఆ. ౨౦౨ వచ) అను తన నియమముచొప్పున శ్రీనాథుఁడు రా జడప కానితో హాస్యప్రచారము చేయుట యనుచితమని తలంచి వరాటరాజుగారి యడపకత్తెలని యడప కానితోఁ బరిహాస్యప్రచారము నడపెననుట యింతయు నుచితముగను రసపోషకముగను నుండుననుచు నిట 'అడప' అను పాఠమునె నిల్పి సవరించెననుట మిక్కిలి యుక్తముగాఁ గన్పట్టుచున్నది. "పెద్దరాజునకు ఈచేష్టలను ఆరోపించుట అనుచితము" అని వ్రాసిన (చూడుఁ. మీఁదు) సర్వంకషావ్యాఖ్యాతలు యువరాజునకు సూత్ర మీచేష్టలు తగునా యనియు నందును నలు నడపకానితో పరాటయువరాజు హాస్యప్రవర్తనము చేయుట తగునా? యనియు వివేకింపకుండుట చింత్యము.

దెగనడీచిన । జడ్డనఁ దలయూఁచి మెచ్చె జయదగ్ని మదిన్ (భాగ. ౯ స్క.)" (శే-ర) ఇక్కార్యము లూహ్యాంబులనుటచే 'చిచ్చుఅ - చిచ్చుఅ' మున్నగుచోటులందలి మయట్ ప్రత్యయార్థకంబులగు 'అఅ - ఉఅ' మున్నగు ప్రత్యయముల నెన్నునది. "చిచ్చుఅ - వై - విణ (చిచ్చు+అఅ) అగ్నిమయము. చ.....యఁదు చుండె. జి । చ్చుఅ పిడుగులఁ వడిం దొరఁగు ధాడ్పున నంబర వీథి నుగ్రమై. (విరా. ఱఅ ౧౪3)." (శే-ర). "చిచ్చుఅ - వై - విణ - (చిచ్చు ఉఅ). అగ్నిమయము. చ.....చి । చ్చుఅ పిడు గెట్టు లట్టహరి శూరుల గు త్తము నుగ్గు నేసెదన్ (విరా. ౪ ఆ. ౮3)." (శే-ర). ఇట్లె మఱికొన్ని తద్ధితప్రత్యయములు త్రిలింగలక్షణ శేషమునఁ జూపఁబడెను. (విస్తర II).

సంజీవని:—ఇది తద్ధితపరిచ్ఛేదము ∈ తద్ధితపరిచ్ఛేద మింతటితో ముగిసినది.

విస్తర. II ఆఱవ I ఏమ:—"3. మతుబర్థంబునం దరి వర్ణంబు పరంగునప్రదు పూజ సొన్నముల కడ యచ్చునకు వైకల్పికముగాను నిత్యముగాను దీర్ఘంబగు. ఉదా:—పూజారి - పూజరి - సొన్నారి" (ప్రౌఢ. తద్ధి). "పూజరి. ద్వ - వి - (పూజ+అరి). అర్చకుఁడు. సీ. పూజరి బ్రాహ్మణపుత్త్రి యొకర్తు సు - గాత్రినాఁ బరఁగెడు కాంత గలదు (కళా. ౪ ఆ). పూజారి. ద్వ - వి - పూజరియొక్క రూపాంతరము. ఉ.....పూ । జారి వధూటి వచ్చి జలజాతవిలోచనఁ జూచి యిట్లనున్ (విక్ర. ౬ ఆ.) సొన్నారి. ద్వ - వి - (సొన్నము+అరి) అగసాలెవాఁడు. మ. జత సొన్నారి కెఱుంగునం దనరె (చంద్రా. ౪ ఆ)." (శే-ర). "ఱి చెడుగు - దడుకు - నిడుపులకుఁ బుంస్త్వంబున మతుబర్థం బకారం బగు. ఉదా:—చెడుగఁడు - దుడుకఁడు - నిడుపఁడు" (ప్రౌఢ. తద్ధి). ఇయ్యవి మగాదిగణములోఁ జేర్చఁదగినవి - చెడుగనిన్ - దుడుకనిన్ - నిడుపనిన్ - మొ. "చెడుగఁడు - దే - వి - (చెడుగు + అఁడు) క్రూరుఁడు. మ..... అ । చ్చెడుగం డుగ్రతఁ దద్ధ్వజంబుఁ జెనకెన్..... (వారి. పూ. ౮ ఆ). దడుకఁడు - వై - విణ - (దడుకు+అఁడు) దుష్టుఁడు. క. ఉడుగఁడు మధురిపుకథనము । ..... । దడుకనిఁ జదివింప మాకు దుర్లభ మధిపా (భాగ. ౭ స్క.)." (శే-ర) "నిడుపఁడు. వి.....పాము. (చంద్రికా వర్ణనము) సీ. శశిమౌళి తిరపుచే జడఁజుట్టు నిడుపఁడు,..... ...(రా. వి. 3 ఆ. ౧౧)." (సూ. రా. ని) "ఓ. వేఱున కడవర్ణకంబు స్వార్థంబునం దగు. ఉదా:—వేఱడము" (ప్రౌఢ. తద్ధి.). "వేఱడము - దే - వి. భేదము. క.....ఆం । డ్రకు మగలకు నిట్టి వేఱడంబులు గలవే. (భో. ౬ ఆ)." (శే-ర). "౭ వెల్ల కడి వర్ణకంబు స్వార్థంబునం దగు. ఉ. వెల్లడి" (ప్రౌఢ. తద్ధి.). "వెల్లడి - వై - వి. ౧ బయలు. ౨ ప్రసిద్ధి." (శే-ర). ఎ. "కెలివి, విరివి, విసకి - లేమి - రాపులకు

స్వార్థంబునం దిడి వ్యాకరంబగు. ఉదా:—తెలివిడి - విరివిడి - వినికిడి లేమిడి - రాపిడి" (ప్రౌఢ. తద్ధి.). "తెలివిడి - వి - (౭ తెలివు) ం జ్ఞానము. గీ. తెలివియునఁగ నెఱుక యనఁ దెలివిడి యనఁ। బరఁగు జ్ఞానంబు. (ఆం. భా. ం ఆ. ం౦౭.)" (సూ. రా ని.). తెలివిడి పదమునకు 'తెలివి' అను ప్రాతిపదికము మూలమునుట యుక్తము. తెలియు ధాతువు జనకపదమని సూ - రా - నిఘంటుకారులు వ్యాయుటసరికాదు. "వివిడి - దే - వి - (వివి+ఇడి) విస్తృతి....." "వినికిడి - దే - వి - (విడికి+ఇడి) వినికి .." "లేమిడి - దే - వి - (లేమి+ఇడి) దారిద్ర్యము" (శ-ర.). 'వెల్లడి - తెలివిడి - వివిడి - వినికిడి' అనువానికి శబ్దరత్నాకరమునఁ బ్రయోగములు చూపఁబడలేదు. "రాపిడి - దే - వి - ఒరయుక (ఆమేడితమునుండు రారాపిళ్ళు) భా. రా రాపిళ్ళ భుజాగదంబుల మణుల్ రాలంగ (మను. ర ఆ.)" (శ-ర.). ఁ. "ఇతవర్ణకం బింపు బిగి పోరులకు స్వార్థంబునం దగు. ఉదా:—ఇంపితము - బిగితము - పోరితము" (ప్రౌఢ. తద్ధి.). ఇం దింపిత మనుదానికి సూ - రా - నిఘంటువునందు సైతము ప్రయోగము చూపఁబడలేదు. "బిగితము - దే - వి - (బిగి+ఇతము) దృఢము. సీ. బిగితంపు ముష్టిఁ గంపితమైన యసిధారవిమత కరాస్థులు విఱిచి విఱిచి. (హరి. ఉ. 3 ఆ.)" "పోరితము - దే - వి - (పోరు+ఇతము) కలహము. సీ. తనయులి కేభంగి ధనవిభాగములకై, పోరితంబులు లేక పొసఁగియుండురు. (కాశీ. 3 ఆ.) ఎ యుద్ధము. ఉ.....పోరితంబులే। కయ్యిడు కార్యసిద్ధి వెడఁగైనను కొల్లక యొండు సేయునే. (ఉదో్యో. ం ఆ.)" (శ-ర) "ం౦. ఇతవర్ణకంబొప్పు తప్పు పెల్లులకు స్వార్థంబునందును క్రొవ్వు చెట్టులకు మతుబర్థంబునందును నగు. ఉదా:—ఒప్పిదము - తప్పిదము - పెల్లిదము - క్రొవ్విదము - చెట్టిదము." (ప్రౌఢ. తద్ధి). "ఒప్పిదము. దే - వి - (ఒప్పు+ఇదము) ం అందము. సీ. కాళ్ళ యొప్పిద మాఁడు కట్ట నుజ్జ్వలము సేయుంగ. (విరా. ం ఆ. ఎఴరా.). క్రొవ్విదము. దే - వి - (క్రొవ్వు+ఇదము) దుష్కార్యము. గీ.....క్రొవ్విదంబులు సేయఁ। జొచ్చు టిచ్చగించి చూతురయ్యా. (ఉదో్యో. ఎ ఆ. ఁ.)" (శ-ర.) "తప్పిదము. వి - (౭తప్పు) ద్వి. తనయుండు సేసిన తప్పిదంబునకు। .....(ద్వి. శ-సా. ం ఆ. ర3 పొరట.)" (సూ. రా. ని.) "క. మంత్రంబున బెట్టిదముగఁ బడవైచిన యొ। ప్పిదమున. (భీష్మ. ఎ ఆ.)" (శ-ర.) "పెల్లిదము. ద్వ - వి - (పెల్లు+ఇదము) పెల్లు - అతిశయము. క. ఓడవెడు తృష పెల్లిదమున। వదనము వఱుపట్లు వచ్చె.....(నిరా. ఎ ఆ.)" (శ-ర.). "ం౧. స్వార్థంబునం దిరి వర్ణకంబు వాఁపున కగు. ఉదా:—వాఁపిరి" (ప్రౌఢ. తద్ధి.) "వాఁపిరి. ద్వ - వి - (వాఁపు+ఇరి) ఏకరుట - ఏఁకట (మిక్కిలి యలసట)" (శ-ర.) "ం౨. అర వర్ణకంబు నాయఁకశబ్దంబునకు భావంబునం దగు. ఉదా:—నాయఁకరము" (ప్రౌఢ. తద్ధి.) "నాయంకరము - ద్వ - వి - (నాయఁకుఁడు+కరము) ఆధి

పత్యము. శీ. దళవాయి నాయంకరపు పట్టమున నిలిచి (పాండు. ౧ ఆ.)" (శ-ర). కర ప్రత్యయ పరకత్వముచేఁ "నాయంక" అను నాచ్చికప్రకృతియొక్క కకారములోపించినది. "నాయంకుఁడు - వై - వి. ౧ అధిపతి. ఎ-శీ.....ఎఱుకనాయంకుఁడొక్కరుఁడు వచ్చి। పుడమిరాచేల్పు రాయనికడను నిల్చి (చం ద్రా. ౩ ఆ)." (శ-ర). "౧౩ కార వర్ణకంబు చెలినయములకు భావంబునందును, నుడికొలతలకు స్వార్థంబునందు నగు. ఈ కకారమునకుఁ గొన్నియెడల గకారంబగు. ఉదా:—చెలికారము-నయగారము, నుడికారము - కొలగారము." (ప్రౌఢ. తద్ధి). "చెలికారము. వి. (చెలి+కారము) చెలిమి - స్నేహము. క. నెలకొను చుట్టఱికంబును । జెలికారము.....(యయా. 3 ఆ. ౮౯.)" "నయగారము - వి. (నయము+కారము) మనోజ్ఞత - ఒప్పు - అందము. (ఋ)దుత్వము. శ-ర). క. ప్రియమై రమణీయమణి । యమై యతిచిత్రభిత్తియందిరు నయమై । నయమైన చిలుకపలుకుల । నయగార మునం జెలంగిన, యగారమునన్ (సారంగ. ౧ ఆ. ౧౩౫)." "నుడికారము - వి.....(నుడి+కారము స్వార్థమున) ౧ పలుకు - మాట మాట మొదలగువాని యందలి చమత్కారము - సరసత..... ..ఉ.....నుడికారము సొంపెసలార భారతం। బెట్టు రచించి తీవు..... (కాశీ. ౭ ఆ. ౧౯౨) శీ.....। పలుకు నుడికారమున నాంధ్రభాషయందు। రు.....(భీకు. ౧ ఆ. ౧౫)." (సూ. రా. ని.). "కొలగారము - దే - వి - ధాన్యము కొలత కిచ్చెడు కూలి (శ-ర). "౧౪ చలికి మిరి వర్ణకంబు స్వార్థంబునం దగు ఉదా:—చలిమిరి" (ప్రౌఢ. తద్ధి). "చలిమి (ల్మి)రి వి (< చలి) చలువ - శైత్యము. సీ. మలయానిలుం డింత, చలిమిరితోఁ గ్రాలి నడపాడునోజ యెన్నండొ పడసె (నన్ని. కు. సం. ౫ ఆ. ౬౦౦ ప)." (సూ. రా. ని). "౧౫. టినర్ణకం బొందు నంత్యవర్ణంబునకు భావంబునం దగు. ఉదా:—ఒంటి" (ప్రౌఢ. తద్ధి) "ఒంటి - విణ (< ఒండు).....ఏకాకి - ఒంటరి. చ.. .....కొరవసేనయేడ యొం । టి సనుట యేడ.....(విరా. ౫ ఆ. ౩౪)).....వి. ఏకాకిత్వము - ఒంటరితనము - అసహాయత్వము. క. ఒంటి మెయిఁ దాఁక నా ము । క్కంటికి వశమగునె కృష్ణగాండీవుల (కర్ణ. ౨ ఆ. ౮౫)." (సూ. రా. ని.). "౧౯ ఒకానొకచో మతుబర్థంబున నవర్ణకంబు చూపట్టెడి. ఉ. క.....ఇట్టి దివ్యతేజం । బున వాఁడధమాన్వయమునఁబుట్టునె చెపుమా. దివ్యతేజంబునవాఁడు=దివ్యతేజము గలవాఁడు (ఆది. ౬ ఆ.) ఇతరంబులు ప్రయోగ దృష్టంబులు గ్రాహ్యంబులు." (ప్రౌఢ. తద్ధి). ఇట్టిచోటులందలి 'న' అనునది యొక తద్ధిత ప్రత్యయ మనుట సరికాదు. ఇది స్పష్టముగు సప్తమీవిభక్తి ప్రత్యయముగఁ గన్పట్టుచున్నది. ఇట్టివి మధ్యమపదలోపి సప్తమ్యంతములు కర్మధారయసమాసములనుట యుక్తము. "దివ్యతేజంబు+నన్+వాఁడు = దివ్యతేజంబునం దుండువాఁడు = దివ్యతేజముగలవాఁడు" అని ప్రక్రియ నరయనది. (౨౭౦ విష).

ఆంధ్రవ్యాకరణసంహితా సర్వస్వము

క్రియాపరిచ్ఛేదము

ఆంధ్రశబ్దచింతామణిలో సంస్కృతధాతువులనుండి యేర్పడు క్రియాపదముల రూపనిష్పత్తి మాత్రమే ప్రధానముగా మొదట సాధింపబడెను. కావున సంస్కృతధాతువులు తత్సమములగుచుఁ దెలుఁగులోనికి వచ్చురీతి మొట్టమొదట "ఉపకృతి పరిణతి సంవృతి భేదా" దిత్యాదికారికచే నిరూపింపబడెను. అట్లు తుది ముట్టఁ దత్సమధాతు రూపసాధనమునై యుపదేశించి తుదిని "అత్యాది తత్సమానామివ దేశ్యానాం క్రియాపదానాంచ" అని యిట్లుగ నాచ్చికధాతువులనుండి క్రియారూపములను సైతమీ తత్సమ క్రియాసాధక సూత్రముల మూలమునసై సాధించికొనవలెనని భట్టారకుఁడు వచించెను. చింతామణి సంక్షేపాభిప్రాయముతో రచింపబడిఁదగుటంజేసియు నాచ్చికధాతురూపసాధనప్రక్రియ మిక్కిలి విస్తృతముగఁ జెప్పవలసి యుండుటంజేసియు నద్దాని నుపేక్షించి భట్టారకుఁడు వైరీతిని క్రియాపరిచ్ఛేదమును నడిపినవాఁడయ్యెను. ప్రకృతగ్రంథము విద్యార్థిలోకమున విద్వల్లోకమునఁ బ్రసిద్ధమైయున్న బాలవ్యాకరణపు వరుస ననుసరించి నడుపఁబడుచుండుటంజేసి యాంధ్రశబ్దచింతామణి క్రమమును వీడి బాలవ్యాకరణక్రమమున యథాపూర్వముగ సందర్భపఱుపఁబడుచున్నది. బాలవ్యాకరణమునఁ దత్సమాచ్చికసాధారణముగా భూతాద్యర్థములును నట్టి క్రియావిభక్తిప్రత్యయములును నుపదేశింపఁబడుటంజేసి వానికి మూలమునఁ దగు నన్నయాథర్వణకారిక లిటఁ బ్రదర్శింపఁబడుచున్నవి. ఆంధ్రశబ్దచింతామణిలోని క్రియావిభక్తి ప్రత్యయములు మొదటఁ దత్సమధాతువులకె యుపదేశింప బడినను నత్యాది తత్సమానామివ దేశ్యానామిత్యాది సూత్రముచే నట్టి ప్రత్యయములు తత్సమాచ్చికధాతు సాధారణములె యనఁదగును. అట్టి నన్నయాథర్వణోపదిష్ట తద్ధర్మాద్యర్థములును క్రియావిభక్తి ప్రత్యయములును నిటఁ బ్రదర్శింపఁబడుచున్నవి.

> తద్ధర్మ వర్తమానాతీతాగామ్యర్థకాః క్రియాశ్చోద్యాః। తత్ర ద్వితీయ తురీయా। యాతౌస్తః సానుబన్ధకా వేవ. (ఆం. చిం. క్రియా. 3 కారి. అహోబల. రహస్య-రక్షణ పు.)

వసతి రనుబన్ధకః స్యా । దన్యత్ర లడర్థో వివక్షిత స్తత్ర । అస్తి రనుబన్ధకః స్యా । దన్యత్ర లృడర్థో వివక్షితో ధాతోఃి. (ఆం. చిం. క్రి. ర కారి. అహో. ర౬౧ పు)

చురితి క్రియాపదానాం । సర్వేషాం వర్తమానకాలే స్యాత్. (ఆం. చిం. హలం. ౧౧ కారి. అహో. ర౦౫ పు)

నన్నయ ఆఁఓ విష అత్యాది తత్సమానా । మివ దేళ్యానాం క్రియాపదానాంచ. (ఆం. చిం. క్రియా. ౧౭ కారి. అహో. ౫౧౭ పుట.)

వ్యతిరేకాదౌ భావిని । చాత్ స్యాత్ క్త్వా భూతయోఃి క్రియాన్త స్యేత్. (ఆం. చిం. క్రియా. ౬ కారి. అహో. ర౭౩-ర౭ర పు.)

దుతి వర్ణకౌ క్రమాత్ స్తో । నాద్యా స్యాదౌ ద్వయోశ్చ భూతార్థే. (ఆం. చిం. క్రియా. ౧౧ కారి. అహో. ర౮౩ పుట.)

పున రాగమః క్రియాణాం । పర్యాప్తో మన్యతే తు సఙ్కేతః. (ఆం. చిం. క్రియా. ౧ర కారి. అహో. ర౯ర పు.)

కల్పతరువు. ఆఁఓ విష:—క్రియాఃి = క్రియలు = ధాతువులు, తద్ధర్మ వర్తమా నాతీ కాగామ్యర్థకాఃి = ధాత్వర్థీభూతవ్యాపారము, వర్తమానవ్యాపారము, భూతవ్యాపారము, భావివ్యాపారమును నర్థముగలవని, జ్ఞేయాఃి=తెలియఁదగియున్నవి. వెనుకఁ గారకపరిచ్ఛేదము ౩౩ర విషయమున వివరించిన రీతిని జాతి వ్యక్తి లింగ సంఖ్యా కారకము లైదును బ్రాతిపదికార్థములే యన్న ట్లిచట సయితము "క్రియాత్వము-క్రియ-(వ్యాపారము) వచనము - కాలము - అన్వయము." అను నైదిటికిని ధాతువులే వాచకములనియు లడాది ప్రత్యయములు ద్యోతకము లనియు నెఱుంగునని. (విస్తం. I) తత్ర = అట్టివానిలో, యా ద్వితీయా తృతీయా =

విస్తరము I. ఆఁఓ విష:—తద్ధర్మ శబ్దార్థ విషయమునఁ జింతామణికిని బాల వ్యాకరణమునకును జాలభేదము గలదు. "తత్ = ఆధాతువుయొక్క, ధర్మము = వ్యాపారము." అని చింతామణి పక్షమునందలి యర్థము. తద్ధర్మ - తచ్ఛీలాదయర్థ ములను దెలుపునది యని బాలవ్యాకరణ పక్షమున నర్థము. (చూ. బా. క్రి. ౨౨

వర్తమానార్థక భవిష్యదర్థకము లేవి గలవో, తౌ = అవి=ఆధాతువులు, సానుబంధకా వేవ = ఈక్రిందఁ జెప్పఁబడు ననుబంధములతోఁ గూడికొనియే, స్తుః = ప్రయోగింపఁబడును. తద్ధర్మ మనఁగా ధాత్వర్థమె. ధాతువులు వ్యాపారమాత్రార్థముండె క్రియావిభక్తులతోఁ గూడి పదములై వాక్యప్రయోగార్హము లగునని తాత్పర్యము. ధాతువు స్వార్థవ్యాపార మాత్రబోధకమగునపు డాయాస్థలములందలి సందర్భములనుబట్టి యాయా చోటులందు వర్తమాన భవిష్య దాద్యర్థములును దచ్ఛీల సంభావ నాశీరాద్యర్థములును గ్రాహ్యములగుచుండుననని యెఱుంగునది. ఉదా:—వాఁడు రేపు వండున్ = భావ్యర్థకము. వాఁడిదె వచ్చున్ = వర్తమానార్థకము. అన నతఁ డిట్లనున్ = ఇట్లనెన్ = భూతార్థకము. అగ్ని మండున్ = తచ్ఛీలార్థకము. నీకు శుభం బగున్ = ఆశీరర్థకము. వాఁడు చెప్పి యుండున్ = సంభావనార్థకము. మొ. "భూతా ద్యర్థత్రయ విలక్షణః కశ్చి దర్థ స్తద్ధర్మాఖ్య ఇతాద్యై ర్వ్యవహ్రీయతే, వికృతౌ. వర్తమాన భవిష్యదర్థయోః క్రియాయా స్సానుబన్ధకత్వమ్. భూతార్థే ఏకత్వే ఏత్వమ్. బహుత్వే ఇత్వంచ వర్తతే. ఇత్యేతద భావా దస్య తత్త్రితయ విలక్షణత్వమ్, తత్రాచార్యైః కాల మనివక్షితైర్వ ధాత్వర్థ మాత్రే వివక్షా క్రియతే. అతఏవ తద్ధర్మ ఇత్యన్వర్థా సంజ్ఞా. తస్యథాతోర్ధర్మః వాచ్యార్థ మాత్రమితి. ధర్మోత్తమ మధ్యమయ దిత్యత్ర తచ్ఛబ్దపరిత్యాగేన సోర్థో నిర్దిష్ట స్సూత్ర కారేణ, సవీవ నిర్దేశో ఒన్వర్థ సంజ్ఞాయాం మానమ్, కేవలసంజ్ఞాపక్షేతు తద

సూ. ౫ సూ.) ఇట్టి భేదమును గ్రహింపక పేటికావ్యాఖ్యాత పఱిద్వయ మిశ్రణ కలుషితముగా వ్రాయుచు వచ్చెను. "తత్రాచార్యైః కాల మనివక్షితైర్వ" వేత్యాది కవిశిరోభూషణపంక్తుల (అహో. ౧౫౯ పు.) నుదాహరించి "ఒకానొక ధర్మముగల యొకానొక పదార్థమని భావము. ధాత్వర్థమాత్రమున నీలకార మగునని ఫలితము." (బా. సా. పే. ౩౮౦ పుట) నన్నయలడాదుల విధింపలేదు. డుజాది ప్రత్యయములు పురుషవచనాదిద్యోతకములె కాని తద్ధర్మాదిద్యోతకములు కావు. ఇట్లె యీసందర్భమున మఱికొన్ని ప్రమాదములును గలవు. బా - గు - ప్ర - వ్యాఖ్యనుండి స్వీకరించుటలోఁ గల్గినవి కొన్ని. "భూతకాలికపదార్థము దేవదత్తుఁడు"(బా. సా. పే. ౩౭౯.). దేవదత్తుని వంటకము మిగిసెనుగాని దేవదత్తుఁడు ధ్వంసము నందలేదుగదా. "జాతి వ్యక్తి లింగ సంఖ్యా కారకంబులేనును ప్రాతిపదికార్థములే గాన ధాతువు వర్తమాన కాలికపదార్థ వ్యాపారబోధక మగుట యవిరుద్ధము....." (ఇట్లె యిచటి ధోరణి) (బా. సా. పే. ౩౭౮) ఇందలి కార్యకారణభావ మసంగతము. ధాతువు ప్రాతిపదికము కాదుగదా.

యోగా దితిధ్యేయమ్." (అహో. ౪౫౯ పు.). ఈసందర్భమున నవిమోబలపండితుఁడు "ప్రథరు శ్చోత్తరు శ్చైవేత్యా (౭౩ విష.) దథర్వణ కారికలనుబట్టి యథర్వణ మతమున నుదాత్తములు నానుదాత్తములు నగు తద్ధర్మక్రియాపదములకు మాత్రమే తద్ధర్మసంజ్ఞ చెల్లునని వ్యాఖ్యచేయుట సరికాదు. "న స్యా త్తద్ధర్మోతః" అను సూత్ర మునం (౭౩ విష.) దలి తద్ధర్మశబ్దమునకు వివరించిన యర్థము నచట యథర్వణుఁడు వివరించెనేకాని యంతటను దద్ధర్మశబ్దమున కదియే యర్థమని యథర్వణాశయము కాదు. (౭౩ విష.). అట్లై కానిచో 'ఘుటింతురు' మున్నగు క్రియారూపముల కథర్వణమతమున సిద్ధి యెట్లు? అథర్వణుఁడట్టివాని రూపసిద్ధిని వేఱుగ సాధింపలేదే! "తద్ధర్మప్రథమే స్యాతాండు డి వర్ణాచ నాంతకా" అనుచొప్పున నాతఁడు (విశ్వ. క్రియా. ౯ కారి. ౨౯౬ 1 విష.) 'డి' వర్ణకమును దద్ధర్మప్రత్యయముగ నెట్లంగీకరించెను? కావున "ప్రథమైకవచనా న్తయో ర్నా న్తయోః పదయో రేవ తద్ధర్మసంజ్ఞికత్వ ముక్తమ్.....తేన 'చేసెన్ - ఘుటించెదన్' ఇత్యాదౌ న తద్ధర్మసంజ్ఞా. కీతు భావిక్రియా వ్యవహారవీర, ఘుటింతు రిత్యాదా వపి నా న్తత్వా భావా న్న తద్ధర్మసంజ్ఞా. వాగనుశాసన మతే త్వేషాం తద్ధర్మార్థకత్వమేవేతి." (అహో. ౪౫౯ పు.) అను కవిశిరోభూషణపంక్తులు సరికావని గ్రహింపవలెను. (౪౭౧ పు. అహో. చూ.) అహోబలపతి వివేకింపక కొన్నియిడల నిట్లు నన్నయా థర్వణకారికలు వేర్వేఱు గ్రంథములని భ్రమించుచుండును.

తద్ధర్మక్రియలవంటివి విస్తృతమగు సంస్కృతభాషయందు సుమతము లేవు. సంస్కృతమునఁ దాచ్చీల్యసాతత్యదులందు ఒట్టునే వాడుదురు. 'వర్తమానే ఒట్' అనుచోటి వర్తమానశబ్దమునకు భూతభావివి లక్షణత్వ మర్థమని వ్యాఖ్యచేయుదురు. ఇట్లై వ్యతిరేకార్థక క్రియలవంటి ప్రత్యేకపదములును సంస్కృతమున లేవు. సంస్కృతమున వ్యతిరేకార్థము 'న' శబ్దముచే సంపాదింపవలసినదే. ఉదా:—(తె.) చదువఁడు = (సం.) నఽరతి. (తె) చదువకుము = (సం.) నఽర. (తె) చదువమి = (సం.) అఽతనమ్. (తె.) చదువఁబడనిది (చదువనిది) = (సం) అపఠితమ్. (తె.) చదువక = (సం.) అపఠిత్వా. మొ.

నన్నయాథర్వణులు తద్ధర్మశబ్దమున కిట్లర్థము చేసిరను సూరి తద్ధర్మాదర్థమునందు లాట్టును విధించుటచే లాట్టు రూపములకుఁ దద్ధర్మాదర్థకములనెడి వ్యవహారము ప్రసిద్ధమయ్యెను. తద్ధర్మార్థక క్రియ యనఁగాఁ దద్ధర్మాదర్థబోధక క్రియయని బాలవ్యాకరణపద్ధతిమున నర్థమునెన్నవలెను.

తెలుఁగునఁగల యీ యసాధారణరూపవిశేషములను సరిగా గ్రహింపక యాంధ్రభాషాభూషణ కావ్యాలంకార చూడామణి కర్తలు 'ద' గాగమయుక్త

తద్ధర్మరూపములను వర్తమానార్థకములుగను, 'దు'గాగమయుక్త తద్ధర్మరూపములను భావ్యర్థకములుగను నుపదేశించిరి. మఱియు, జింతామణ్యుక్త వర్తమానార్థక భావ్యర్థక రూపములు ప్రత్యేకపదములుగాక శబ్దవ్యయఘటితములను తలం పునఁ గావలయు వాని నుపేక్షించిరి. క. డును దరు లొయలకు నెరికిఁ। దవరంగా దు దవు దరులు తనకు దను దములో।చరునేఁబహుసచనములు। మనుసన్ని భ క్రియల వర్తమానార్థంబుల్. క. అడిగెడు నడిగెద రనఁగా। .....ఉనాహరణంబుల్ (ఆం. భూ. ౧౮౨-౧౮౩ ప.). క. ఉను దురు లొయలకుఁ జెప్పను। దనరఁగ దువు గురు లెరికిఁ దవకు దును దుములో। దనఁగ నివి యేక బహుస। చనములకు భవిష్యదర్థ సంసూచకముల్. క. పలుకును బలుకుదురనఁగా। ..... (ఆం. భూ. ౧౮౮-౧౮౫ ప). క. అరిగెడు నరిగెద రనఁగా। ..... నర్తమానషణిశార్థ ములున్. క. చేయుం జేయుదు రనఁగా... ..భవిష్యదర్థముఁ జెప్పున్ (కావ్యాలం. ౯ ఉల్లా. ౧౫౧-౧౫౫ ప.) కేతనయుఁ బెద్దిరాజును వచించిన యీవిషయములు ప్రామాణిక ములనియు, దగాగమ, ఉక్తరూపములు భావ్యర్థమును దుగాగయు యుక్తరూప ములు వర్తమానార్థమును రెండును భూతార్థమును దాచ్చిల్యాదులను బోధింప వచ్చుననియు సారచించిన చింతామణిపిషయ పరిశోధనమున సవిస్తరముగఁ జూపఁ బడెను. (చిం. వి. పరి. ౬౨ ౬౩-౬౮ పిష.) అథర్వణాచార్యుఁ డొకానొకసంద ర్భమున (ఎ) ద గాగమయుక్తరూపములు భావ్యర్థకములని వచించెను. "అథర్వణ గ్రంథేతు పోయెద నిత్యాదౌ 'భావిక్రియాసు యస్య స్యా। దేత్వ మేవ ప్రయోగతః".....' (అహో. ౧౫౩ పు.) అని కవిశిరోభూషణమున నుదాహరింప బడెను. 'ఏద' రూపము భవిష్యదర్థకమగుట:—సీ. ఏని యేమి పంచినఁ బదపఱి చేసెద ననక త స్పంచిన యాఱణంబ చేయుచు.....(ఆది. 3 ఆ. ౧౧౦). చ.....సుతు లార యీబిలము నొయ్యనఁ బోయి చొరుఁడు దీనిఁ గ। వ్వెద ఘనపాంసుజాల ముల భీమశిఖావళి దాఁకకుండఁగన్. (ఆది. ౮ ఆ. 3౦). "తతోఽహం పాంశునా చ్ఛిద్ర మపిధాస్యామి పుత్త్రకాః (ఆది. ౫౫౬ అధ్యా. ౧౬ శ్లో.)

దుగాగయుక్తరూపములు వర్తమానార్థకములగుట:—సీ. మీవంశమున నరి దేవోత్తములైన, సద్ధర్మసూర్గంబు సలుపుదయ్య। ధర్మవిదుండవై ధర్మకాముం బులొం, డొంటిని బాధింపకుండ నుచిత। కాలవిధిక్తముల్ గాఁజేసి సేఁతె ధర్మవు నందుఁ జిత్తంబు నిలిపి। యిమ్ముల నపరరాత్రంబులం దెప్పుడుఁ బింతిఁతె నిజబుద్ధిఁ జేయఁదగిన. ఆ-వె. రాజకృత్యములు.....(సభా. ౧ ఆ. ౫౬ ప). శ్లో. కచ్చి దాచరితం పూర్వై। ర్మరదేవ పితామహైఃా। వర్తసే వృత్తి మక్షుద్రాం। ధర్మార్థ

సహితాం త్రిషు। కచ్చి దర్థేనవా ధర్మం। ధర్మేణార్థ మథాపివా। ఉభౌవా ప్రీతి సారేణ। న కామేన ప్రబాధసే। కచ్చి దర్థంచ ధర్మంచ। కామంచ జయతాం వర। విభజ్యకాలే కాలజ్ఞ। సదా వరద సేవసే। కచ్చి చ్చా పరరాత్రేషు। చిన్తయ స్యర్థ ధర్మవిత్ (సభా. ౫ అధ్యా.)

దుగాగమరూపములు భూతార్థబోధకములగుట:—క. భూమిశ హంస డిభకులు। నామగథాధీశ్వరుండు నమ్మువ్వురఁను। ద్దామభుజవీర్యసంపద। తో మూఁడు జగఁబు నోపుదురు సాధింపన్ (సభా. ౧ ఆ. ౧౧౫) (హంసడిభకులా వఅకుఁ జచ్చిరి గాన (౧౧౬-౧౧౭.) నీట 'ఓపుదురు - ఓపెడివారు' అని యర్థము. ఇది భావ్యర్థ మెంతమాత్రమును గానేరదు.) చ. ఇది మునికన్యయేని వఆ యే లాఁగొ యీ లలి తాంగియందు నా। హృదయము దద్దయుం దవిలె నిప్పలు కింకను నమ్మనేరన। య్యొద విజితేంద్రియుం డనఁగ నిమ్మనిఁ బాయక వింద నంచు దా। నిది కల రూ పెఱుంగ నవనీపతి యుత్సకుఁ డయ్యెనాత్మలో (ఆది. ౪ ఆ. 30 ప.) ఇచట 'విందు'నను నది యెంతమాత్రమును భవిష్యదర్థము కాదుగదా.

వసతి రనుబంధక ఇత్యాది:—క్రియలు సానుబంధకములయియే క్రియావి భక్తుల నంది ప్రయోగింపఁబడుననని యీవఅకుఁ బెప్పెనుగాన నట్టి యనుబంధములను బేర్కొనుచున్నాఁడు. యత్ర = ఎచట, లడర్థః = వర్తమానార్థము, వివక్షితః = వివక్షింపఁబడునో, తత్ర = అచట, ధాతోఃధాతువునకు, వసతిః = వస్ధాత్వర్థకము (వస.నివాసే) 'ఉండు' ధాతువు, అనుబన్ధకః=అనుబంధము, స్యాత్ =అగును. యత్ర = ఎచట, లృడర్థః = భవిష్యదర్థము, వివక్షితః = వివక్షింపఁబడునో, తత్ర = అచట, అస్తిః = అస్ధాత్వర్థకము (అస్ = భువి = విద్యమానతాయామ్) కలుగుధాతువు, ధాతోఃధాతువునకు, అనుబన్ధకః = అనుబంధము, స్యాత్ = అగును. వర్తమానార్థమందు 'ఉండు' ధాతురూపములను భవిష్యదర్థమందు 'కలుగు' ధాతురూపములను నెల్లధాతువులను జేరునని తాత్పర్యము. వస్ధాతువునకు నివసించుట యర్థము. అస్ధాతువునకే, 'కలుగు - ఉండు' అను రెండర్థములు గలవు. అట్లయినను బ్రయోగములచేతను, 'అస్' ధాతువునకు 'కలుగు' అనుఅర్థము నిచటఁ జెప్పఁ దగియుండుటచేతను వస్ధాతువున కిచటఁ బ్రయోగానుసారముగా 'ఉండు' అను నర్థము చెప్పవఅసియున్నది. ఇట్టి యనుబంధములగు 'ఉండు - కలుగు' ధాతువుల మీఁదనే క్రియావిభక్త్యాదులు నిల్చును. వర్తమానార్థమున వచ్చు 'చు'వర్ణమును భావినివచ్చు 'అత్వమును' అనుబంధఏరకత్వమున మూలధాతువులకుఁ బరముగ నిల్చును. ఇన్నియ యొచ్చిక క్రియారూపములను బ్రత్యేకించి సాధింపలేదుగాన

'ఉండు - కలుగు' ధాతువుల కెట్టిరూపములు వర్తమాన భావ్యర్థములలోఁ గవి ప్రయుక్తములయి యుండునో యట్టిరూపము లెల్ల ధాతువులపైని నిల్పుటచే నామా ధాతువుల వర్తమానభావిరూపము లగుచుండునని తాత్పర్యము. ఆద్యశబ్దించా మణి నన్నయభట్ట ప్రణీతమగుటంజేసి యాతఁడు వర్తమానభావ్యర్థములలోఁ బ్రయోగించిన 'ఉండు - కలుగు' ధాతురూపముల చేరికచే నెల్లధాతువులును వర్తమానభావ్యర్థకము లగుచుండును. అట్లగుటంజేసి "వర్ణాగమో విశేషః । పురుషే ష్వర్థేషు చాపి వచనేషు" అను చింతామణివచనముంబొప్పన (3 అ౨-3 అ౪ విష.) వర్ణలోప వర్ణాగమ వర్ణాదేశాదులను గల్పించికొనుచు నాచ్చికధాతువులనుండి కవి ప్రయుక్తరూపములను సాధించుకొనవలయునని యెఱుంగునది. ఉదా:—వర్తమానము (రుహత్.) (ప్ర):—వండుచున్న వాఁడు - వండుచున్న వారు. (మ.) వండుచున్న వాఁడవు - వండుచున్న వారరు. (ఉ.) వండుచున్న వాఁడను - వండుచున్న వారము. (అనుహత్) (ప్ర.) వండుచున్నది - వండుచున్నవి. తిర్యగ్జడ కర్తృకత్వమున మధ్యమోత్తమపురుషములు రుహాద్యనటకులేక సంభవింపనేరవుగాన నట్టి యెడల రుహత్కర్తృకతాపటరూపములె వర్తిల్లును. ఏకత్వమున 'దాన' అను దానితోడిరూపములు రుహతీత్వమున నిల్చును. ఉదా:—నీవు చదువుచున్న దానవు - నేను - చదువుచున్నదానను - మొ. భవిష్యదర్థము:—(రుహత్.) (ప్ర.) వాఁడు చేయఁగలవాఁడు - వారు చేయఁగలవారు. (మ.) నీవు చేయఁగల వాఁడవు - మీరు చేయఁగలవారరు - నేను - చేయఁగలవాఁడను - మేము చేయఁ గలవారము. (అనుహత్) ప్ర. అది - చేయఁగలదు - అవి - చేయఁగలవు. తిర్యగ్జడ కర్తృకత్వమున మధ్యమోత్తమపురుషములు రుహాద్యనటకులేక సంభవింపనేరవు. కాన నట్టియెడల రుహత్ కర్తృకతాపటరూపములె నిల్చును. ఏకత్వమున 'దాన' అను దానితోడిరూపములు రుహతీత్వమున నిల్చును. ఉదా:—నీవు చేయఁగల దానవు - నేను+చేయఁగలదానను - మొ. ఇట్లు సాధించిన క్రియారూపములు ఒఱ విషయమున సాధింపఁబడిన క్రియాజన్యవిశేషణములకరూపములె యగు చుండుట యొకవిరోధమని తలంపరాదు. (౨౯ విష.) అహోబలపండితాదులు ప్రామాదికముగా సాధించిన నన్న యానభిమతములగు నర్వాచీనరూపములందును నిట్టి యాకారసామ్యము వర్తిల్లుచునేయున్నది. (౨౯ విష.) ఉదా:—వండు+చు+ఉండు+డుఁ = వండు+చు+ఉన్న+వా+డుఁ = వండుచున్న వాఁడు = వండుచున్నాఁడు. ఇట్లు సమాపకక్రియారూపసాధన ప్రక్రియ నరయునది. వండుచున్న+వాఁడు = వండుచున్న వాఁడు = వండుచున్నాఁడు. ఇట్లు విధేయవిశేషణరూప

సాధన ప్రక్రియ నశయునది. ఇట్లె యనుమాత్ర్కర్థకత్వముండును ద్వివిధరూపము లకును నేకాకారము సంభవించును. ఉదా: —వండు+చు+ఉండు+ది = వండు+చు+ఉన్న+ది = వండుచున్నది. ఇది సమీపక్రియా ప్రక్రియ. వండుచున్న+అది = వండుచున్నది. ఇది విధేయవిశేషణరూపప్రక్రియ. ఇట్లె వండుచున్న వారు = వండుచున్నారు - మొదలగురూపములను సాధించుకొనునది. వర్తమానభవి ష్యదర్థకములగు సమీపక్రియలు అ౬౮-౭౭౧-౭౭౧ I విషయములలో సాధింపఁ బడిన విధేయవిశేషణరూపములవలెనె యుండును. అట్టివానినె సమీపక్రియలుగఁ బ్రక్రియాంతరమున సాధించికొనవలయుననితలంచినవాఁడగుచు భట్టారకు డు సమీపక్రియావిభక్తి ప్రత్యయములను గా వ్యతిరేకార్థే ల్పటి లటి డుజ్ స్యా దిక్యాది రీతి (అ-ఆ I విష.) నుపదేశించినవాఁడయ్యెను. (అ-ఆ విష.) (చిం. వి. పరి. ౧౧3 విష.) పయిగద్యతి భట్టారకసమ్మత మనుటకు విధేయవిశేషణరూపసాధనవిషయమున, "ధర్మోత్తమమధ్యమవత్-బహుషు నమధ్యవత్" అని యాతఁడుపదేశించుట యొకని దర్శన మనఁదగును. ఉండు ధాతుభూతార్థక విశేషణము 'ఉండిన'అనుదాని రూపాంతరమె 'ఉన్న' అనునది యనుట నిజమె యైనను (చూ. 3౧౫వి) (ఉండినన్=ఉన్నన్.) 'ఉండిన' అనురూపము భూతార్థకముగను, 'ఉన్న' అనురూపము వర్తమానార్థక ముగను ప్రయోగములందుఁ—నన్నయ ప్రయోగములందుఁ - గన్నట్టుచున్నది. ఉ.....అ। వ్యాయజ సవ్యసాచుల నవార్యబలోన్నతిఁ బోలుచున్న మూ। ర్ధేయులు.....(ఆది. ౮ ఆ. ౪౭.) ఆ-వె. నేఁడు పుణ్యదినము నెమ్మితో రోహిణీ। యుక్తుఁడయి శశాంకుఁ డున్నవాఁడు. (ఆది. ౭ ఆ. ౨౯౨) చ. అలఘులు కృష్ణ పాండ్యులు మహోత్సులు యాదవ కౌరవాన్వయం। బులు వెలిగించుచున్న నృప పూజ్యులు వీరల.....(ఆది. ౮ ఆ. ౨౮౭.) ఉ ఆధృతకాష్ఠ చేసిన యనర్ఘమణి ప్రకరానుషక్త భో। భాధృతి నొప్పుచున్న సభ.....చూచి.....(సభా. ౨ ఆ ౧౬౨.) చ.....ఇప్డు గతగర్వమునన్ మగధేశ్వరుండు ని। శ్చేయమతి నున్నవాఁడు.....(సభా. ౧ ఆ. ౧౬౧.) తే-గీ. అయ్య యేము నీ పితరుల మధికనిష్ఠ। బ్రహ్మచారివై నీవు తపంబు నేయు। చున్నవాఁడవు.....(ఆర. ౨ ఆ. 3౫.) సీ. తపనతేజుండైన కపిలుతోపంబున గతజీవులై పుణ్య గతులయందు। నిహతులై మత్పితామహులున్నవారు.....(ఆగ. 3 ఆ. ౮౦.) 'ఉన్నవాఁడు - ఉన్నవారు' అనురీతినె నన్నయ ప్రయోగించుచుగాని 'ఉన్నాఁడు - ఉన్నారు' అనురీతిని వకారలోపము నెన్నఁడును ప్రయోగింపఁడు. ఏతాతుపయినను వర్త మానార్థక 'చు' వర్ణాంతమగుచు 'ఉన్నవాఁడు - ఉన్నవారు' మున్నగురూపముల చేరికవలన వర్తమానార్థక క్రియగా నేర్పడుచుండును.

భట్టారకుఁడు సూత్రింపలేకుగాని యేథాతువైనను 'అన్' అనుదానితోఁ గూడినపిదప 'ఉన్న - ఉన్నవాఁడు - ఉన్నవాఁ మున్నగువాని చేరికవలన (పోవు థాతువు చేరికవలనను భావ్యర్థము వచ్చును. నేఁ జెప్పఁబోవుదానిని ముందే గ్రహించి తివి) భావ్యర్థక క్రియగా నేర్పడును. ఉదా:—చ.....రాజసూయ ము । న్నతి నొనరింపనున్న యమునందను యత్న మెఱింగి. (సభా. ౧ ఆ. ౨౪౩.) సీ.....। మన చేత జితులైన మనుజేశులెల్లను.....ఆజి, వేచి ప్రాణములను విడువనున్న । వారు. (ఆర. ౧ ఆ. ౨౬౯.)వ్యవస్థితయందును నిట్టి ప్రయోగములుగలవు. తరలము । .....। తివిరి యీతఁడు మత్ప్రియంబున దేవకార్యము దీర్పఁగా । సవినయస్థితి నున్నవాఁడు .....(ఆర. ౧ ఆ. ౩౭౪.) తరలము.....భవత్కృతదారుణంబను వహ్ని నార్పఁగ నున్న య । క్కడిఁది వీకులు వీరలిద్దఱు.....(సభా. ౧ ఆ. ౧౯౩.) ఇట్టి 'ఉన్న' శబ్దమునకు సరియగురూపమే 'కల' యను కలుగు థాతుజన్యరూపము. 'కలవాఁడు. కలవారు' మున్నగువి 'అ'న్నంతమగు నేథాతువినిఁదనిల్చినను నది భావ్యర్థ క్రియఁగా నేర్పడును. (౩౦౧ విమ. ౩౪౪ విమ. ౩౧౦ VIII విమ. చూడుఁ.) ఉదా:—వ. అందులకుం బోవుచ మనినం గొడుకులెల్ల వల్లె యని విూపంచిన విధం బ చేయంగలవారమని యొడంబఱి.....(ఆది. ౭ ఆ. ౩౨ వచ.) తే-గీ. అనఘ మామామ శకుని నాకై కడంగి । జూద మాడెడి సీతోడఁ గాదు నాక । యీతఁడొడ్డిన ధనరాశు లెవ్వియైనఁ । బోఁడిగా నీకు నీఁగలవాఁడ నేను. (సభా. ౨ ఆ. ౧౭౪.) క.....మనుజులఁ । గావంగలవార మేము గౌరవయుక్తిన్. (ఆర. ౩ ఆ. ౩౮౪.) నన్నయప్రయోగము లిట్లే యుండును వకారలోప ముండదు. 'కావఁగలాఁడు' అనురీతి రూపమును నన్నయ ప్రయోగింపఁడు. అట్టివి సోమయాజి ప్రయోగించెను. ఉ. ఎవ్వరు సూచినం జగము లిన్నియు గెల్వఁగలారు లావునన్. (భీష్మ. ౨ ఆ. ౧౧.) క. క్రేపులు దో రా దుర్గతి । ప్రాపింపఁగలార.....(ఆను. ౩ ఆ. ౭౦.) ఎట్లాపైగడ 'కలఁడు - కలరు' అను తచ్ఛబ్ద వాకారలోపముగల (౩౧౦ VIII) వానిని సైతము భావ్యర్థకరూపములలోఁ బ్రయోగించెను. క. జపనియమస్వాథ్యాయ । ప్రపంచములు విడువఁగలరు బ్రాహ్మణులు జనా । ధిప శూద్రులు విపుల తపః । ఫలితులు గాఁగలరు వినవె కలికాలమునన్. (ఆర. ౪ ఆ. ౨౮౯.) ఆ-వె..... .....సం । కరము నేయఁగలరు కలియుగమున. (ఆర. ౪ ఆ. ౩౮౫.) క..... ధరణీ । సురులు గడఁగి వాణిజ్యము । గరిసనమును జేయఁగలరు కలికాలమునన్. (ఆర. ౪ ఆ. ౨౯౩.)

నన్నయ తిక్కనల భారత భాగములలో నిట్టి భావ్యర్థకరూపములు కన్పట్ట లేదు గాని కలఁడు - కలరు - కలదు - కలవు మున్నగు ప్రత్యేకరూపము లస్త్యర్థక

ములు చూపట్టుచున్నవి. చ. ఉఱుఁడు సురేంద్రుఁడైన బలియుండు హీనిబుఁడు వాని భూతికిన్ । వెఱవని వారలుం గలరె. (ఆది. ౬ ఆ. ౧౯౫.). క..... అనిష్ఠుఁడగు తనూజుఁడు గలఁడే. (ఆది. ౬ ఆ. ౨౭౭.) చ. బలయుతు లిట్టివారలకు భవ్యుల కెందు నసాధ్య మెద్దియుం । గలదె చరాచరాఖిలజగంబులఁ బెద్దల కారె సద్ద్విజుల్. (ఆది. ౭ ఆ. ౧౮౮.) క.....శరణాగతుఁ జంపఁగ నొడఁబడుదు । ర్మతి కిహమును బరము గలదె మదిఁ బరికింపన్. (ఆది. ౬ ఆ. ౨౭౪.) సీ..... భోగములు.....కలవు నీ కనుభవింప. (సభా. ౨. ఆ. ౧౦౨.) ఇట్టిని భావ్యర్థకములలో ననుబంధముగా నిల్వనేరవు. భావ్యర్థకములలో ననుబంధముగా నిల్చునది ప్రాప్తార్థకము కలుగుథాతువు. సామర్థ్యార్థకములలో నిట్టి యస్త్యర్థక కలుగుథాతు రూపములు నన్నయ ప్రయోగములందే కన్నట్టు చున్నవి. క. అహితులు మద్బాహుగదా । నిహతికి మార్కొనఁగఁ బోర నిలువం గలరే. (ఆర. ౧ ఆ. ౨౫౪.) క..... కార్ముకవిద్యం । దనరినవాఁడయి దీనికి। మొనసెం గా కన్యుఁ డిట్లు మొనయంగలఁడే. (ఆది. ౭ ఆ. ౧౪౧.) మథ్యాశ్రమము. నడుమఁ బ్జన్యుఁ డసుగ్రహింపని నాఁ డేమిసేయుఁ। గడఁగి చేయంగలదానిఁ జేయనుగాక కర్షకుఁడు. (ఆర. ౧ ఆ. ౨౩౫.) కలుగు థాతువునకుఁ బైరీతి నస్త్యర్థకత్వమున నకర్మకత్వమును ప్రాప్తార్థమున సకర్మకత్వమును నన్నయ భారతభాగమునను గలవు. కలఁడు = కలవాఁడు. తే-గీ. ఎఱుక గలఁడేని మఱి శక్తుఁడేని... (ఆది. ౭ ఆ. ౧౪౬) ఎ-గీ.....ఎఱుక గలరె మనువ లెందు. (ఆది. ౨ ఆ. ౩౪.) క.....ఎఱుక గలరె తరుణులు ధరణిన్. (ఆర. 3 ఆ. ౧౪౧ ప.) క..... జ్ఞానము । గలఁడేనిన్ బాలుఁడయినఁ గడువృద్ధు మహిన్. (ఆర. 3 ఆ. ౨౪౪.) ఇట్లు నన్నయ తచ్ఛబ్ద 'వా'కారలోపము (౨౧౦ VIII వివ.) చేయునేకాని డలోప రేఫ లోపములను జేయఁడు. అట్టిది నన్నయప్రయుక్తమని విశ్వసింపఁదగిన ప్రయోగమును లభింపలేదు. ఆ-వె. బలిముఖుండ దయయుఁ గలవేని.....నీకు। రూపుఁ జూడవలతు. (ఆర. 3 ఆ. 333.) ఇట 'దయయుఁ గలదేని' అనునది నన్నయ ప్రయుక్తపాఠము కానోపును. ఆ-వె. చనునె నీకు నిట్టి సాహసక్రియఁ జేయ। నెల్లవారికంటె నెఱుక గలవు. (ఆర. 3 ఆ. 3౭౭.) ఇందును 'ఎఱుకగలదు' అనునదె నన్నయప్రయుక్త పాఠ మనఁదగును. ఇట్లె "అంత యెఱుక లేనె." (ఆర. ౧ ఆ. ౨3౧) (లేనె = లేనిదానినె.) అనునెడలను 'యెఱుక లేదె' అనియె నన్నయ ప్రయుక్తపాఠ మనఁదగును. ఇట్లె నన్నయ డకారరేఫలోపముగలవానినె కాక వకార లోపము గలవానిని సైతము వాడఁడు. 'ఉన్నాను - ఉన్నాము - ఉన్నావు -

ఉన్నారు-ఉన్నాఁడు - ఉన్నారు' అనురూపములను నన్నయ ప్రయోగింపఁడు.నన్నయ భారతమున నస్త్యర్థకములగు 'కలఁడు - కలరు - అదికలదు - అనికలవు' అను రూపములు గన్పట్టునేకాని "కలను-కలము-కలవు' అనురూపములును గానిపింపవు. నన్నయ యస్త్యర్థక ప్రాప్త్యర్థక కలుగు ధాతురూపములగు 'కలఁడు - కలరు' అను వానిని ప్రయోగించువాఁడయినను గలుగు ధాత్వనుబంధముగల భవిష్యద్రూప ములలో నట్టి 'కలఁడు - కలరు' అనువాని నైత మాతఁడు ప్రయోగింపఁడు గాన 'ఘటింపఁగలఁడు - ఘటింపఁగలరు' అనునవి సయితము నన్నయ సమ్మతములు కానేరవు. "ఘటింపుచున్నాను - చేయుచున్నాను - ఘటింపఁగలను - చేయఁగలను." (అహో. ౪౮౦ పు.) "ఘటింపఁగలఁడు - చేయఁగలఁడు - ఘటింపుచున్నాఁడు." (అహో. ౪౭౬.) మున్నగురూపములు చింతామణి సమ్మతములు కానేరవని యెఱుంగనగును. అట్లయినను నట్టివి నేఁడసాధువు లనరాదు. అర్వాచీన మహాకవు లట్టివానిని నైతము ప్రయోగించియున్నారు. ప్రాచీనాంధ్రమహాకవులు ప్రాప్త్యర్థక కలుగు ధాతురూపములనే భావ్యర్థరూపములలో ననుబంధములుగాఁ బ్రయోగించి ప్రాప్త్యర్థకములగు "కలఁడు - కలరు" అనునవి "కలవాఁడు - కలవారు" అనువాని సంక్షేపరూపములయినను "కలను - కలము - కలవు" అనునవి ప్రాప్తర్థకములైన "కలవాఁడను - కలవారము - కలవాఁడవు" అనువాని సంక్షేప రూపములు కావనియు నవియు "కలఁడు - కలరు" మున్నగునవియు నస్త్యర్థక కలుగు ధాతువునుండి యేర్పడిన ప్రత్యేకరూపములె యనియు గ్రహింపవలయును.

"వసతి రనుబన్ధకః స్యా" త్తనుచోటి "వసతిః" అనుదానికి 'ఉండు' ధాతువని యర్థమె కాని 'ఉన్న' అనునది యర్థముకాదు. అట్లె 'అస్తిరనుబన్ధకః స్యా' త్తను చోటి 'అస్తిః' అనుదానికి "కలుగు" ధాతువని యర్థమెకాని 'కల' అనునది యర్థము కాదు. (విస్తర.) కావున "ఉన్న - కల" అనునవి యర్థమనుచుఁ దప్పుగఁ బ్రకృతియను జూపిన యహోబలవ్యాఖ్యను బట్టి చింతామణి నవ్యమునెడి నేటి విమర్శకుల వాదము సరికాదు.

సంస్కృతవ్యాకరణమునందుఁ గ్రియార్థములను గ్రియావిభక్తులను నిరూపించుటలో పదివిధముల లకారములు "లట్ - లిట్ - లుట్ - లృట్ - లేట్ -

---

విస్తర. II ౨౯౬ విషః—"ఇక్ శ్లిపౌ ధాతునిర్దేశే (వా. ౩౨౫౬.) పచిః - పచతిః." (సి. కౌ. ఉత్త. కృత్. 3౨౫౫ సూత్రమునొద్ద.). "ధాతుస్వరూపే నిర్దేష్టవ్యే 'ఇక్ - శ్లిపౌ' వక్తవ్యౌ విత్యర్థః - ధాతుస్వరూప మేవ వాచ్యమితి ఫలితమ్." (పయివార్తికపు. బాలమ.)

లోట్ - లఙ్ - లిఙ్-లుఙ్ - లృఙ్' ఏషు షష్ఠ్యమో లకార శ్చన్తో మాత్రగోచరః." (లఘుకౌముది. ౪౦౪ సూ.) అనునవి యుపదేశింపబడెను. వానిలోని లకారముల కెల్ల "తిప్ - తస్ - ఝి, సిప్ - థస్ - థ, మిప్ - వస్ - మస్, (పరస్మైపదథాతు వులకు.) త - ఆతామ్ - ఝ, థాస్ - ఆథామ్ - ధ్వమ్, ఇట్ - వహి - మహిఙ్." (ఆత్మనేపదములకు.), (3-౪-౭౮.) (సి. కౌ. ౬౧౪౯ సూ.)" అను క్రియావిభక్తి ప్రత్యయములు ప్రథమ మధ్యమమో త్తమ పురుషముల యేక ద్వి బహువచన ములం దాదేశింపఁబడినవి. వాని కాదేశాగమాది కార్యములను విధించుచు నాయా లకారముల సమాపక క్రియారూపములను సాధించుకొనిరి. వానిలోని మొదటి 'ల' అనునది తుది యిద్వర్ణముగు జకారముతోఁ జేర్చగా 'లిఙ్' అని క్రియావిభక్తి ప్రత్యయముల ప్రత్యాహార మేర్పడును గాన "లిఙ్ము" లనఁగా సమాపక క్రియా ప్రత్యయములని యెఱుంగునది. అట్టి లకారముల కీక్రిందిరీతి నర్థముల వివరించిరి. లట్టు వర్తమానార్థకము. "౩౧౩ - వర్తమానే లట్ - (3-౨-౧౨౩.)" (సి. కౌ.) వర్తమాన మనఁగా "ఆవఱ కారంభింపఁబడి ముగియకున్నది." పతతి = చదువు చున్నాఁడు. అట్టి యర్థమందే కాక తెనుఁగునందలి తద్ధర్మాదర్థములనంటి స్థలము లందును గొన్నిట నీ లట్టె సంస్కృతమున నుపయోగింపఁబడుచున్నది. ఉదా:— విహగా డయస్తే = పక్షు లెగురును. అగ్నిర్జ్వలతి = అగ్నిమండును. ఈశో రక్షతి = దేవుఁడు రక్షించును. మొ. కావునఁ వర్తమానశబ్దమునకు "కాలస్యతు వర్తమా నత్వం అతీతా నాగత భిన్న కాలత్వమ్. భూతభవిష్యతోః ప్రతిద్వన్ద్వీ వర్తమానః కాల ఇతిభావ్యమ్." (బాలమ.) అని వ్యాఖ్యచేయఁబడెను. "ఆరబ్ధాఽపరి సమాప్తి ర్వర్తమానః యథా మహాభారతం పఠతి - సోఽపి చతుర్విధః - ప్రవృత్తోపర తశ్చైవ। వృత్తావిరత ఏవచ। నిత్యప్రవృత్తి స్సామీప్యో। వర్తమాన శ్చతుర్విధః. మాంసం న ఖాదతి - ఆదౌప్రవృత్తం మాంసభోజనం నివర్తయతీత్యర్థః. (మాంస భోజనమును మానుచున్నాఁడు.) ఇహ కుమారాః క్రీడన్తి - తదానీన్తన క్రీడనా ఖ్యేఽపి పూర్వక్రీడాయా బుద్ధ్యా వర్తమానత్వాత్. (ఇట పిల్ల లాడుచుందురు.) పర్వతా స్తిష్ఠన్తి - నిత్యప్రవృత్తత్వాత్. (పర్వతములున్నవి.).....సామీప్యో ద్వివిధః - భూతసామీప్యో యథా 'కదాఽగతోఽసీతి ప్రశ్నే అధ్వశ్రమాదే ర్వర్త మానత్వాత్ ఏషోఽహ మాగచ్ఛామీతి ఆగతోఽపి వదతి - భవిష్యత్సామీప్యో యథా - కదా గమిష్యసీతి ప్రశ్నే ఏషోఽహం గచ్ఛామీతి గమనాయ క్రియ మాణోద్యమోపి వదతి." (ముగ్ధ. ౮౩౩ సూ. దుర్గాదాసవ్యాఖ్య.) లిట్ - లఙ్ - లుఙ్లులు భూతార్థకములు - భూతమనఁగా జరగిపోయినది. సంస్కృతవ్యాకరణమున

భూతకాలము దవాంతరభేదములు వివక్షితము లగుటచేత మూఁడు లకారము లుపదేశింపఁబడినవి. "లుఙ్ (3-౩-౧౧౦.) భూతార్థవృత్తే ర్ధాతో ర్లుఙ్ స్యాత్. (౩౫.౮ సి. కౌ.) అనద్యతనే లఙ్ - (3-౩-౧౧౧.) అనద్యతన భూతార్థవృత్తే ర్ధాతో ర్లఙ్ స్యాత్. (సి. కౌ. ౩౨౦౫.) పరోక్షే లిట్ - (3-౩-౧౧౫.) భూతానద్యతన పరోక్షార్థవృత్తే ర్ధాతో ర్లిట్ స్యాత్." (సి. కౌ. ౩౨౭ సూ.) "అతీతరాత్రే రన్త్యయామేన ఆగామిరాత్రే రాద్యయామేన సహితో దివసః అద్యతన ఇతి లుఙ్ సూత్రభాష్యే కైయటే స్థితమ్. పరోక్షత్వంతు వర్షశతవృత్తత్వ మిత్యేకే - వర్ష సహస్రవృత్తత్వ మిత్యపరే. ద్వ్యహవృత్తత్వం త్ర్యహవృత్తత్వం చేత్యన్యే - కుడ్య కటాదన్యన్తరితత్వ మితీతరే. ఏతే పక్షా భాష్యే స్థితాః - తత్ర ప్రత్యక్షా క్షు రింద్రియా ఽగోచరత్వం పరోక్షత్వ మిత్యేవ సర్వసమ్మత మిత్యలమ్." (బాలమ. ౩౧౭ సూ. వ్యాఖ్య.) ఇట్టి భూతకాలములోని యవాంతరభేదములను (నేఁటి భూతము - అనద్యతనభూతము - పరోక్షభూతము) సంస్కృతమహాకవులు పాటింపమిఁజేసి ముగ్ధబోధకారాదు లిట్టిభేదముల నుపేక్షించిరి. "అభూన్న పో విబుధసఖ ఇతిభట్టిః. స్వహస్తదత్తే ముని మాసనే ముని । శ్చిరన్తన స్తావ దభిన్యవీవిశే దితిమూఘుః. ఇత్యాదౌ అనద్యతనేఽపి 'టి' (లుఙ్. సంజ్ఞ) దర్శనాత్ (ఇట్టియెడల లఙ్లుండవలయును). ఏవమ్ - అద్యానద ద్దశేముఖై ర్దశేకస్థరో ఽసౌ ఇతి భట్టిః - ఇత్యాదా వద్యతనేపి 'ఝి' (లఙ్సంజ్ఞ) దర్శనాత్ (ఇట్టియెడల లుఙ్లుండవలయును). ఏవఞ్చ - వ్యాతేనే కిరణావళీ ముదయన । స్సత్తర్కతేజో మయాన్ - ఇత్యాచార్యః - ఇత్యాదా వపరోక్షేఽపి 'తి' (లిట్సంకు సంజ్ఞ) దర్శనాత్. ఏతా న్యనేన (వోపదేవేన) ఉపేక్షితాని - తతశ్చ చిరాతీతే - నికటాతీతేవా, పరోక్షే అపరోక్షేవా 'ఝి' (లఙ్) టి (లుఙ్) త్యః (లిట్) స్యురితి. ఏవ మద్యతన భవ్యే 'డి' (లుట్) దూరభవ్యే 'తి' (లృట్) ఇతి సంప్రదాయః" (ముగ్ధ. ౯33 సూ. దుర్గాదాసవ్యాఖ్య) భవిష్యదర్థక మనఁగా ముందు జరుగఁబోవుదానిని దెల్పునది. లుట్ లృట్టులు భావ్యర్థకములు. భూతార్థమందు వలెనె భవిష్యదర్థమందును నవాంతరభేదములు సంస్కృతవ్యాకరణమున వచింపఁబడెను. "అనద్యతనే లుట్ (3-3-౧౫) భవిష్య త్యనద్యతనే లుట్ స్యాత్ (సి. కౌ. ౩౧౮౫ సూ.). లృట్ శేషేచ (3-3-౧3) భవిష్యదర్థా ద్ధాతో ర్లృట్ స్యాత్. (సి. కౌ. ౩౧౯3)." వీని యవాంతరభేదముసైతము భూతార్థము నందువలెనె కవిసమ్మతిలేమిఁజేసి యుపేక్షణీయమె యనఁదగును. లృఙ్లుసైతము భావ్యర్థక మగుటయే కాక క్రియయొక్క యనిష్పత్తి గమ్యమానమగుట మున్నగు

విశేషము లిందుండును. "లిఙ్నిమిత్తే లృఙ్ క్రియాతిపత్తౌ. (3-3-139) హేతు హేతు మద్భావాది లిఙ్నిమిత్తం తత్ర భవిష్య త్యర్థే లృఙ్ స్యాత్ క్రియాయా అనిష్పత్తౌ గమ్యమానాయామ్." (సి. కౌ. 3౨౨౯ సూ.). ఈలృఙ్లు సూరిచే క్రియా. ౧౧౯ సూత్రమున నీమద్భేదముగా సంగ్రహింపఁబడెను. ఇంక సంస్కృ తము లో లిఙ్ లోట్లులు విధ్యాద్యర్థములం దగును. "౩౩౦౨. విధి నిమన్త్ర ణా మన్త్ర ణాధీష్ట సంప్రశ్న ప్రార్థనేషు లిఙ్ (3-3-161). లోట్ చ. (3-3-162). విధ్యాది ష్వర్థేషు థాతో ర్లోట్ స్యాత్." (సి. కౌ. ౩౧౯౪ సూ.) "ఆశిషి లిఙ్ లోటౌ. (3-3-173). (సి. కౌ. ౩౧౯౫ సూ.)" ఇట్టి లకారములలోనివే చింతామణికర్తచేఁ బ్రకృతసూత్రమున "లడర్థః - లృడర్థః" అని వ్యవహరింపఁ బడెను. అట్లె ముందును "వ్యతిరేకార్థే లృటి లటి డుఙ్ స్యాత్" అని వ్యవహ రింపఁబడును. సూరియు వీనిలోని 'లట్ - లిట్ - లృట్టులను వ్యవహరించెను (బా. క్రి. ౩-3-౮ సూ.) సూరి వీనిలోని లిఙ్లోట్టులు రెండిటికి మాఱుగా లూట్టును గల్పించెను. ఇట్లె యర్థవిశేషములందు 'లాట్టు - లజి' అనువానిని గల్పించెను.

చురితి క్రియాపదానా మిత్యాది:—వర్తమానకాలే = వర్తమానార్థ మందు, సర్వేషాం క్రియాపదానామ్ = ఎల్లవిధములగు క్రియలకును చురితి స్యాత్ = 'చు' అనునది నిల్చును. ఇది యనుబంధమునకు: బూర్వమున నిల్చును. ఉదా:—వచ్చు+చు+ఉండు+వా+ఁడు=వచ్చుచున్నవాఁడు. వచ్చు+చు+ఉన్న = వచ్చుచున్న. వచ్చు+చున్ = వచ్చుచున్ బలికెను. (౬౬ I విభ.) సర్వేషా మ్మనుటచే వర్తమానార్థక సమాపక క్రియలందును, వర్తమానార్థక విశేషణము లందును శతృర్థకముగు లాఋణికావ్యయరూపమునందును 'చు' అనునది నిల్చునని యెఱుంగనగును. అందు శతృర్థకము పదమగునుగాన 'కళాత్వము' లేమించేసి ద్రుతప్రకృతిక మగును. వర్తమానార్థక విశేషణమునైతము "వచ్చుచున్నన్" అనురీతిని చింతామణిపఱమున ద్రుతప్రకృతికమె యగును.

అత్వాదీత్యాది:—అత్వాది="వ్యతిరేకాదౌ భావిని చాత్-స్యాత్" అను చింతామణికారిక మొదలొ-న్న క్రియాపరిచ్ఛేదకారికలలోఁ జెప్పఁబడిన 'అత్' మున్నగుకార్యములు, తత్సమానామివ = తత్సమధాతువులకువలెనె, దేశ్యానాం క్రియాపదానాంచ = దేశ్యధాతువులకును నగును. కావున నింక క్రియాపరిచ్ఛేద సూత్రము లాచ్ఛికధాతువులచోటను నుదాహరింపఁబడును. చింతామణికర్త తన చింతామణిలో మొదటి నాల్గుపరిచ్ఛేదములందును దత్సమాచ్ఛికమిశ్రితముగా

వ్యాకరణ కార్యములను వచించి క్రియాపరిచ్ఛేదమునంపమూత్రము కేవల తత్సరు ధాతువులకుఁగల్గు వ్యాకరణకార్యములనుమూత్ర ముపదేశించుట ప్రధానముగా నిరూపించి యవి యథాసంభవముగా దేశ్యక్రియలకును గల్గునని యీసూత్రమున వచించెను. చింతామణి తత్సరురూపసాధనము ప్రధానముగాఁజేసికొని యుప దేశించుననుట కీయొక్కనిదర్శనమె చాలును. (ఆం. భా. చ. ౧౬౭౭-౧౬౭౮ పుటలవిషయము దీనిచే నిరస్తము.). ఇట్లు తత్సరుక్రియామూపసాధన ప్రధానమగు నిందు నన్నయభారత భాగప్రయుక్త తత్సరుక్రియామూపములుమూత్రమె సాధింపఁబడినవి. కావుననె "రఱించెఁ (రాముఁడు) రఱించెడు (రాముఁడు) రఱించెడున్ = రఱించుచున్" అను జాతికల తత్సమరూపములు నన్నయభాగమునఁ బ్రయుక్తములు కానివి చింతామణిలో సాధింపఁబడలేదు. నన్నయభారతభాగమున నరుదుగ ప్రయుక్తములగు రఱింపమి - అపేక్షించుడున్ - రఱించెడనున్ - రఱించుతము - రఱింపకుము - రఱింపక మున్నగునవిసయితము చింతామణిలో సాధింపఁ బడలేదు. అట్టివానిని సాధించుటకయి యీక్రింద వివరింపఁబడు "పునరాగమ" సూత్రమువుపదేశింపఁబడెను. చింతామణి నన్నయభారతభాగముల కిట్టి యాంతరంగిక సంబంధము పెక్కుచోట్లఁ గలదు. (౭౧ విష.) ఇవి వీని యేకకర్తృకత్వమునకుఁ బ్రబలనిదర్శనములు.

వ్యతిరేకాదావిత్యాదిః—వ్యతిరేకాదౌ = వ్యతిరేకాదర్థక క్రియామూప ములందును నాదిశబ్దముచేఁ దుమర్థభావలక్షణాదర్థములందును, భావినిచ = భవిష్య దర్థకరూపములందును ధాతువు తుదిని, అత్ స్యాత్ = 'అ' వర్ణము నిల్చును. ఉదా:—చేయు+అ+ఁడు = చేయఁడు. చేయు+అ+కల్గు+వాఁడు = (పునరాగమ క్రియాణా మితిసూత్రముచే 'అత్వము'నకుఁ దర్వాత నకారాగమము చేఁగా) చేయఁగలవాఁడు. 'భావినిచ' అనుచోటి చ శబ్దముచే సామర్థ్యార్థమునందును 'అత్' అనునది నిల్చును. కలుగు ధాత్వనుబంధమును నుపలక్షణత్వమునఁ గల్గును. చేయఁగలఁడు - నిలువంగలరే (ఆర. ౧ ఆ. ౩౫౮). మొనయంగలఁడే (ఆది. ౭ ఆ. ౧౮౧). చేయంగలదానిని జేయును. (ఆర. ౧ ఆ. ౩౩౫). అహోబలపండి తుఁడు పైస్థలములందుఁ బైరీతిని "పునరాగము" సూత్రముచే నకారమును సాధిం పక "అన్యేద్రుత ప్రకృతయ" ఇత్యాదిసూత్రముచే సంపాదించుట పొరపాటు. "పోషింపఁగలఁడు ఇత్యాది. భావ్యర్థే ఏతాదృశస్థలేషు సర్వత్ర అకథాకాత్వా ద్ద్రుత ప్రకృతికకార్యమ్." (అహో. ౪౭౩ పు.). విధ్యకర్తృస్థముకానిదే పదము కానేరదు. పదములకే కథాద్రుతప్రకృతికత్వ వివక్ష కావునఁ బ్రక్రియామధ్యమున నకథాత్వ

మూలక ద్రుతప్రకృతికత్వము కల్గనేరదు. పరుషాద్రుత ప్రకృతికా దిత్యాది సూత్ర ములోని ద్రుతప్రకృతికశబ్దము ద్రుతాంతములకును నుపలక్షణముగాన సరళా దేశాది ద్రుతకార్యములు గల్గును. వ్యతిరేకార్థకరూపములనుటచేత వ్యతిరేకార్థక సమాపక క్రియలందును, వ్యతిరేకార్థకములగు నసమాపక క్రియలయందును ధాతువు తుదిని 'అ' కారము నిల్చును. అట్లే యచటి యాదిశబ్దముచేత "కర్మార్థక తుమున్నా ద్యర్థకాదులందును నీయత్వము కల్గును. ఉదా:—చేయమి (చేయకుండుట.) చేయు నిది - చేయక. మొ. చేయఁబడెన్ - చేయున్. మొ. తు మున్నాద్యర్థకాది స్థల ములందుమాత్ర మయ్యది పదమునుగాన "అన్యే ద్రుతప్రకృతయ ఇత్యాదిచే ద్రుతప్రకృతిక మగును. 'చేయఁబడెన్' మున్నగుచోట్లఁ బునరాగమ సూత్రముచే నకారాగమము వచ్చును.

క్త్వా భూతయో రిత్యాది:—క్త్వా=క్త్వార్థకమందును, భూతయోః = భూతా ర్థక రూపములందును, క్రియాన్తస్య = ధాతువుతుదిని, ఇత్ = ఇవర్ణము నిల్చును. ఉదా:—వండు+ఇ = వండి - క్త్వార్థకము. తిజ్మధ్యాస్త్రముచే నిది కిత్యమగు చున్నది. వండు+ఇ+తి+వి = వండితివి. భూతార్థసామాన్యమున కిత్వము విధిం చుటచే వండినది - వండినన్ మున్నగుస్థలములందును 'ఇ'త్వ మగును.

దుతివర్ణకా విత్యాది:—దుతివర్ణకౌ = 'దు - తి' అనునవి తద్ధర్మభూతార్థము లందు, ('దౌచోర్లుక్ తద్ధర్మే-ప్రథమైక సై ద్భవేద్భూతార్థే' అను పూర్వసూత్ర ములనుండి యివి వరుసగా ననువర్తించును.) క్రమాత్ =వరుసగా నాగమము లగును. తద్ధర్మార్థమందు 'దు' వర్ణకమును భూతార్థమందు 'తి' వర్ణకమును నగునని యర్థము. ఆద్యస్య = తద్ధర్మార్థకముయొక్క, ఆదౌ = ప్రథమపురుషైకవచనము పరమగు చుండఁగా, న = దువర్ణకము నిలువదు. భూతార్థే = భూతార్థమందు, ద్వయోశ్చ= ప్రథమపురుషైకవచన బహువచనములు రెండును బరమగుచుండఁగా, న=తివర్ణకము నిలువదు. ఉదా:—చదువున్ - చదువుదురు, చదువుదువు - చదువుదురు, చదువు దునున్ - చదువుదుము, చదివెన్ - చదివిరి, చదివితివి - చదివితిరి, చదివితినిన్ - చదివితిమి. మొ.

పునరాగమేత్యాది:—క్రియాణామ్ = క్రియలకు, పునరాగమః = విశేషా గమమును బ్రయోగానుసారముగా నగును. సఙ్కేతః = శబ్దార్థసిద్ధి, మన్తతే = నామతమందు, పర్యాప్తః = కవిప్రయోగప్రసిద్ధి చొప్పుననె సప్తమగును. చింతామణి కర్త క్రియాపరిచ్ఛేదమునఁ దాను భారతమున నరుదుగఁ బ్రయోగించిన కొన్ని తత్సమక్రియారూపములను సాధింపలేదు. అట్టివానిని దీని చొప్పునఁ బ్రయో

గానుసారముగవర్ణవిశేషాగమాదేశాదులనుజేసి సాధించుకొనవలెనని తాత్పర్యము. 'చదువుమను' మున్నగుచోటులందలి 'దు' వర్ణముపైని దీనిచేఁ బూర్వమున 'ఏ' త్వము పరమున 'అ'త్వమును నాగమములుగాఁ జేసి 'ఏ+దు+అ = ఏద' అను దానిని సంపాదించి'రక్షించెదనున్' మున్నగురూపములను సాధించుకొనవలెను. ఇట్లే యీ సూత్రముచే రక్షింతము - రక్షింపకుము - రక్షింపమి - రక్షించుడున్ - రక్షింపక - రక్షించు (విశేషణము) మున్నగు తత్సమక్రియారూపములను నట్టి యాచ్చిక క్రియారూపములను సాధించుకొనవలెను. చదివెదనున్ - చదివెదము - చదివెదవు- చదివెదరు - చదువున్ - చదివెదరు. (బిం. వి. పరి. ౧౧౧ విష.). ఇట్టి 'ఏ'త్వమునె "భావిక్రియాసు యర్యస్యా। దేత్వమేవ ప్రయోగతః" (౫3 విష. ౯౯ I విష.) అనుకారికచే సధర్వణుఁడనువదించెను. రక్షింపక - (3౧౦ విష.) రక్షింపమి (3౧౦ విష.) రక్షింపకుము (౧౦౯-3౦౭ విష.) రక్షింతము (3౦౬ విష.)" అనుజాతిరూపములను చింతామణి పట్టమున నీ శ్లోకరాగమ సూత్రముచేతనే సంగ్రహింపనగును గాని యట్టి రూపముల సధర్వణుఁడు సాధించియుండుటచేత వానిని విడిచి తక్కిన నన్నయాధర్వణసూత్ర సాధ్యములుగాని రూపములనే యీసూత్రముచేత సంగ్రహించికొనగును. కలుగు పదు ధాత్వనుబంధములు పరమగునపుడు పూర్వస్థిత ధాతువుయొఁది వర్ణతిరేకాదా విత్యాది సూత్రసిద్ధమగు 'అ'త్వము పదాంతము కామించెరి తి్ధత్యశాస్త్రసిద్ధ ద్రుతము కల్గనేరదు. కాన నచట ద్రుతాగమ మీ సూత్రముచేతనే సంభవింపవలయును. ఉదా:—రక్షింప బడెన్-రక్షింపఁగలఁడు. మొ. కలుగు ధాతువులకు "త్రర్థశత్రర్థములందు 'అ'త్వమును 'గు'లోప మును నీసూత్రముచేతనే కల్పనలెను. ఈసూత్రము సంస్కృత సనుపరమె యనఁదగియున్నను 'అత్యాదితత్సూనా' మిత్యాది సూత్రముచొప్పున దీనిని దేశ్యక్రియల విషయమునందును నుపయోగించుట విరుద్ధముకాదు. కేవల దేశ్యక్రియల విషయమున ననుక్తములగు వర్ణాగమాదులు "వర్ణాగమోవిశేషః....." మున్నగు సూత్రములచే సంపాదింపఁదగును. ఎడ్డెడు ప్రత్యయాంతములగు తద్ధర్మార్థక విశేషణముల సధర్వణుఁడు వచించినను (3౦౬ విష) 'రక్షించు' మున్నగురీతిగల 'ఉ' ప్రత్యయాంత విశేషణములను సాధింపలేదు. కాన నట్టి 'ఉ' ప్రత్యయమును బ్రకృతసూత్రముచేతనే సంగ్రహింపనగును. ఇట్లె 'చేయుడు = చేయుట' అను రీతిగల భావార్థక డుప్రత్యయమును దీనిచేతనే సంపాదింపనగును. క. కానలఁ బరిభ్రమించెద.....(శర ౩ ఆ. ౯౯౫) క.....మనుజులఁ । గావంగల వారి మీము గావఁయు క్తిన్. (శర. 3 ఆ. 3౮౪.) తే గీ. పొరు లట్లు నివర్తింపఁ

బడిరి. (ఆర. ౧ ఆ. ౯.) ఉ. ధాత్రిఁ బరిభ్రమించు బలదర్ప పరాక్రమ దక్షుఁడు... .....(ఆది. ౧ అ. ౧౦౮.) క.....రక్షించు పురుషకారాన్వితులే. (ఆది. ౧ ఆ ౧32.) క. మడరత్ని ధనుర్ధరుఁ డె। య్యొడ నజితుఁడుగాన వాని హీనుంగాఁ జే। యుడు సాకుఁ జతుర్వర్గము.....(ఆది. ౭ ఆ. ౧౬). మొ.

ప్రథమైకవచనలోప స్తద్ధర్మాతీతయోఃక్రియాణాం స్యాత్ (ఆం. చిం. క్రి. ౬ కా. అహో. ౪౭౬).
తద్ధర్మ ప్రథమే స్యాతాం। డు డి వర్ణాచ నాస్తకౌ। (విక్ర. క్రియా. ౯ కారి. అహో. ౪౮౭ పు).
ప్రథమైక సైన్య ద్భవేచ్చ భూతార్థే (ఆం. చిం. క్రియా. ౧౦ కారి. అహో. ౪౮౩ పుట).
డు డ్యాదివర్ణే భూతార్థే। చాప్ తసైన్య ద్భవే త్సదా (విక్ర. సంజ్ఞా. ౩3 కారి. అహో. ౧౫౧ పు). (తద్వ ద్భవే త్సదా. అహో. ౪౮౭ పు).

నన్నయా. వ్యతిరేకార్థే ల్యటి లటి డుజ్ స్యాత్। స్త్ర్యర్థే పున ర్ద్వ
వాక్య I విషయము. దీ భవతః (ఆం. చిం. క్రియా. ౭ కా. అహో. ౪౭౬).
తిర్యగ్జడేషు కర్తృషు। బహ్వవచనం చైకవచన మే వ స్యాత్। భూతే తద్ధర్మే చ (ఆం. చిం. క్రియా. ౮ కారి. అహో. ౪౭౮ పు).
య ద్యన్యసహాయోగఃస్యా। ద్రూప మేవం నవిద్యతే (విక్ర. క్రియా. ౬ కారి. అహో. ౪౭౮ పు).
అన్యత్ర వు వీ స్త్రీవ దేకవచనంతు (ఆం. చిం. క్రియా. ౮ కారి. అహో. ౪౭౯ పు).
దుదీ తిర్యగ్జడస్త్రీషు। తే వ్యర్థే స్యేకతాం గతౌ। (విక్ర. క్రియా. ౫ కారి. అహో. ౪౭౭ పుట).

ప్రథమైకేత్యాదిః—తద్ధర్మాతీతయోఃక = తద్ధర్మమందును, భూతార్థమందును, క్రియాణామ్ = క్రియలకు, ప్రథమైకవచనలోపఃక = ప్రథమపురుషైకవచన ప్రత్యయమునకు లోపము, స్యాత్ = అగును. సంస్కృత ప్రథమపురుషైకవచన 'తిప్' ప్రత్యయమునె నిల్పి దానికి లోపమును జేయవలెను. "ప్రథమైక సైన్య ద్భవేచ్చ భూతార్థే" అనుచొప్పున 'ఎత్వము' భూతార్థమునందు వచ్చును. "అన్యే ద్రుతప్రకృతయఃక" అనుచొప్పున నీరెండును (తద్ధర్మ-భూత-క్రియలు) ద్రుతప్రకృతి

కము లగును ఉదా:—వచ్చు+ఎ+తిప్ = వచ్చు+ఎ+న్ = వచ్చెన్. ఇది భూతార్థ కము. వచ్చు+తిప్ = వచ్చు+న్ = వచ్చున్. మొ.

తద్ధర్మేత్యాదిః—తద్ధర్మప్రథమే = తద్ధర్మాద్యర్థక ప్రథమపురుషైకవచనము నందు, నాన్తకా - డు - డి - వర్ణౌవ = ద్రుతాంతములగు - డు - డి - వర్ణనములు వైకల్పికముగా, స్యాతామ్ = అగుచున్నవి. ఇందు 'నాన్తకా' అనునది "అన్యో ద్రుతప్రకృతయః" అను సూత్రముచే సిద్ధించు ద్రుతప్రకృతికత్వమున కనువాద మగుచున్నది. ప్రథమపురుషైకవచనములు 'డుఙ్' వర్ణకాంతములై కళలగుట సహజముగఁటచేత నిట నట్లు కాదని తెల్పుటకై యిట్లనువదింపఁబడెను.

ప్రథమైకస్యేత్యాదిః—భూతార్థే = భూతార్థమందు ప్రథమైకస్య = ప్రథమ పురుషైకవచనాంతమునకుఁ దదని 'ఏత్ - భవేత్' = హ్రస్వముగు 'ఎ'కారము'నల్చును (సంస్కృతమున హ్రస్వవక్రము లేమిఁజేసి 'ఏత్' అని పదచ్ఛేదము చేయవలసెను). 'క్త్వా భూతయోఃక్రియాన్తస్యేత్' అనుచొప్పున భూతార్థక ప్రథమపురుషైక వచనమున 'ఇత్త్వము' రాదనియు 'ఎత్వము' వచ్చుననియు నెఱుంగునది. (చూ. 3౨౦ విష). అథర్వణుఁడు సవరించుచున్నాఁడు.

డుడ్యాదీత్యాదిః—భూతార్థే = భూతార్థమందును, (ప్రథమైక స్యేత్యభవే త్తను సన్నయసూత్రమున కనువాదము) డు డ్యాదివర్ణేఽపిచ = తద్ధర్మాద్యర్థకము లగు 'డు - డి' మున్నగునవి పరమగస్థలములందును, తస్య = అట్టిక్రియకు సదా = నిత్యముగా, ఏత్ - భవేత్ = ఎత్వమగును. తద్వ ద్భవే త్తను పాఠము పఠమునను నిదె యర్థము. 'డు - డ్యాది' అనుచోటి యాదిశబ్దముచేత "పున రాగమః క్రియాణామ్" అను సూత్రముచొప్పున లభించు 'వచ్చెదను' మున్నగు రూపములందలి "ఎత్వమును" ననువదింపఁబడుచున్నది. ఉదా:—వచ్చు+ఎ+తిప్= వచ్చు+ఎ+డున్ = వచ్చెడున్ - వచ్చు+ఎ+డిన్ = వచ్చెడిన్. వచ్చెడువాఁడు - వచ్చెడివాఁడు - వచ్చెదనున్ - మొ. డోస్తు భేదకతాపి స్యాత్తనుచొప్పున ధాతుజ విశేషణరూపములందును, డు - డి వర్ణకములగును (చూ. 3౧౬ I విష).

'వచ్చెన్' మున్నగువాని ప్రక్రియ నడుపునపుడు 'క్త్వా భూతయోఃక్రియాన్తస్యే' త్తను చొప్పున 'ఇత్త్వము' చేసి పరిరూపసంధి నహోబలపతి వర్ణిల్ల జేసెను. "డు డ్యాదివర్ణే భూతార్థే। చాపి తస్యైష భవే త్సదా ఇతి ఎత్వమ్... అచో ఽచి కుత్ర చిల్లోపో। బహ్వాళం స్యాత్ ప్రయోగతః. ఇతి ఇకారలోపః - చనెన్ - ఇత్యాది." (అహో. ౧౫౧ పు.) ఈవిషయములు ప్రామాదికములు. (చూ. 3౨౦ విష.)

అహోబలపతి డు - డ్యాదివర్ణ ఇత్యాది సూత్రమును బయిరీతిగఁ ప్రథమైక సైక ద్భవే దిత్యాది చింతామణి సూత్రమునకు సవరణముగా సమన్వయింపక "భావి క్రియాసు యస్య స్యా" దిత్యా ద్యర్థధర్వణకారికకె తరువాయి సూత్రముగా సమన్వయించెను. "తద్ధర్మ ప్రథమే స్యాతాం। డు డివర్ణౌచ నాస్తకౌ। డోస్తు భేగతాపి స్యా। దితి కేషాంచి దీరితమ్। డు డ్యాదివర్ణే భూతార్థే। చాపి తద్వ ద్భవే త్సదా. ఇతిచోక్తమ్. పోయెడిన్ వచ్చెడుక్. నవు రాజిల్లెడు మోమువాఁడు ఇత్యాది. తద్వ ద్భవే దిత్యస్య ఏత్వం భవే దిత్యర్థః. "భావి క్రియాసు యస్య స్యా। దేత్వ మేవ ప్రయోగతః ఇతి పూర్వసూత్రాత్" (అహో. రూ2 పుట) ఈసమన్వయము సరికాదు. తెనుఁగు పదములలోని యకారమునీఁది స్వరము "ఎత్వమా? అత్వమా?" అను సందేహమునఁ దత్వనిర్ణయమునకై యుపదేశింపఁబడిన (౫౩ విష.) 'అకర్యః క్రియాస్వి'త్యాదిసూత్రమును సవరించుటకయి వచింపఁబడిన 'భావి క్రియా స్వి'త్యా ద్యర్థధర్వణకారిక సందర్భమున దాని యను పదముండె డు డి వర్ణకములను విధించు నట్టియు (యకారాంతములకే కాక యెల్లధాతువులకును) నవి పరమగునపుడు 'ఎత్వము'ను విధించునట్టియు సూత్రములను సంజ్ఞాపరిచ్ఛేదమున నథర్వణుఁ డుపదేశించెననుట కేవలవము నసంగతము. అని క్రియాపరిచ్ఛేదమునఁ బ్రథమపురుష ప్రత్యయమును విధించు చింతామణి సూత్రములకు సవరణముగా నుపదేశించుట యెంతయు సుసంగతమై యుండును. పయిరీతి నుదాహరింపఁబడిన 'ఎచ్చున్ - వచ్చెడున్ - వచ్చెడిన్ - వ న' మున్నగురూపములెల్ల 'అన్యే ద్రుతప్రకృతయ' ఇత్యాది సూత్రముచే ద్రుతప్ర తికము లయ్యెనని యెన్నునది.

వ్యతిరేకార్థ ఇత్యాదిః— భూత తద్ధర్మ ప్రథమపురుషైకవచన విషయము నుపదేశించి తక్కిన వ్యతిరేకాదు లందలి మహత్కర్తృక ప్రథమపురుషైకవచన విషయము నుపదేశించుచున్నాఁడు. వ్యతిరేకార్థే = వ్యతిరేకార్థమునందును, లృటి = భవిష్యదర్థమునందును, లటి = వర్తమానార్థమునందును, మహత్కర్తృక ప్రథమపురుషైక వచనమున, డుడ్ స్యాత్ = డుడ్ వర్ణకమగును. జిత్తుగాన బిందు పూర్వకమగును (౧౩౦ విష.). స్త్రీ ర్థేపునః = మహతీకర్తృకత్వమునం దన్నచో, దు దీ భవతః = వ్యతిరేకభావ్యర్థములందు 'దు' వర్ణకమును వర్తమానార్థమున 'ది' వర్ణకమును నగును. "వ్యతిరేకాదౌ భావిని చాత్ స్యాత్" అను దానిని బట్టి "వ్యతిరేకార్థే లృటి లటి" అనువాని లోని 'లృటి' అను దానిని "వ్యతిరేకార్థే" అను దానితో జోడించుట యుక్తమగుటచేతఁ బయిరీతిని వ్యాఖ్య చేయఁబడెను. వ్యతిరేక భావ్యర్థములలో "వ్యతిరేకాదౌ భావిని చాత్ స్యాత్త"ను

చొప్పున (౫౬ విష.) అత్వమువచ్చును. భావ్యర్థమున "పునరాగమః క్రియా ణామితి సూత్రముచే నట్టి 'అ'త్వమునకుఁ దర్వాతి నకారముచేరును. కావున వండు+అ+డు = వండఁడు. వండు+అ+న్+కలుగు = వండఁగలుగు+డు = వండఁ గలవాఁడు. ఇట 'అస్తి రనుబన్ధకః స్యా దన్యత్ర లృడర్థో వివక్షితో ధాతోరితి సూత్రముచే 'అస్' ధాతురూపము నిలువవలెనుగాన "వర్ణాగమో విశేష ఇత్యాది చింతామణిసూత్రముచే నిట్టిరూపములను సాధించుకొనవలెను. (౫౬ విష.) ఇక్లై వండు+చు+ఉండు = వండుచుండు+డు = వండుచున్నవాఁడు. ఇచట సంహితము పైని వ్రాసిన వర్ణాగమో విశేష ఇత్యాదిసూత్రముచేతనే రూప సాధనము చేసికొనవలెను. మహాతీక్ర్ణకత్వమున - వ్యతిరేకమున - "వండు+ అ+దు=వండదు" అనియు లృట్టు "వఁడు+అ+న్+కలుగు+దు=వండఁగలదు"అనియు లట్టు "వండు+చు+ఉండు+ది = వండుచున్నది" అనియు రూపముల సాధింపనగును.

తద్ధర్మ్మభూతార్థక ప్రథమపురుష బహువచనరూపముల సాధించుచున్నాఁడు. తిర్యగ్జడే ష్వితాద్యాది:—తిర్యగ్జడేషు కృష్ణ=తిర్యక్కులు జడములును గర్తలగు నపుడు, భూతే తద్ధర్మ్మేచ = భూతతద్ధర్మ్మములలో, బహువచనంచ = బహువచన రూపము సైతము, ఏకవచనమేవ స్యాత్ = ఏకవచనరూపమే యగును. ఉదా:— భూత - పక్షులు వచ్చెన్ (పక్షి వచ్చెన్). వృక్షములు కిదలెన్ (వృక్షము కదలెన్). తద్ధర్మ్మ-పక్షులు వచ్చున్ (పక్షి వచ్చున్). వృక్షములు కదలున్ (వృక్షము కదలున్.).

యదన్యన్నేత్యాది:—అన్య సహయోగఃస్యాదన్యది = తిర్యగ్జడేతరవాచక ములతోడఁ దిర్యగ్జడవాచకములును గర్తృవాచకములై యుండునపుడు, ఏవం రూపమ్ = ఇట్టిరూపము, న విధ్యతే=కలుగదు. ఉదా:—మృగములును వేఁటకాఁ డును జచ్చిరి. "కాంచిరి తామరయు నెలయు ఘన సుఖవృత్తుల్." (అహో. ౪౭౨ పుట). (నెల = చంద్రుఁడు - మహత్తు) "అనేక కర్తృకక్రియకు సమీప కర్త యొక్క లింగవచనంబులగు. ఉదా:—క. ఏవాని బంధుమిత్రులు । జీవధనంబులును డప్పిఁ జెందును గృశునిం । గా వాని నెన్నఁగాఁ దగు (శాంతి. ౧ ఆ. ౫౨). క. సుర గంధర్వ ప్రభృతులు । ధరణీ శైలాపగాబ్ధి ధాత్రీజాదుల్ । నరవర నీ కేయుపకృతి । నరయఁగఁ గావించె జగములందు.....(రా. అర. కాం. ౨ ఆ. ౩౮౨). తమ సేనలు వారును విశ్రమించిరి (ఉ. హరి. ౪ ఆ). వ. భూతంబులు దేవాసురులు విద్యాధరులు కారె. (రా. అర. ౨ ఆ.) మొ." (ప్రౌఢ. వాక్యపరి. ౧౫ సూ.) చ. ధరణియు సోమఁడున్ నభము ధాత్రియు గాడ్పును గాచుచుండెడున్. (ఆర. ౧ ఆ. ౨౨౫.) తే-గీ. ధరణియును ఋక్షములుఁ బరాశరుఁడు గోస । మూహములు

వత్సములు గౌతమండుఁ గఱలుఁ । దోయధియు నింత పుణ్యంబు సేయునే.....
.....(శాంతి. ౩ ఆ. ౯౮) ఇట్టివిశేషములు ప్రథమపురుషస్థలమందు మాత్రమె. (మూ. ౩౬౪ వి.) మధ్యమోత్తమపురుషవిషయము ముందుచెప్పఁబడును.

అన్యత్ర వు వీత్యాదిః—అన్యత్ర=భూతతద్ధర్తేతర స్థలములందనఁగా వ్యతిరేక భావివర్తమానములందుఁ దిర్యగ్జడంబుఁ గర్తలగునపుడు - వు వీ=వువర్ణక వివర్ణకములగు ననఁగా వ్యతిరేక భావ్యర్థములందు 'వు' వర్ణకమును వర్తమానార్థమునందు వి వర్ణకమును బహుత్వవచనమునం దగునని తాత్పర్యము. ఏకవచనంతు = తిర్యగ్జడక కర్తృకత్వమున వ్యతిరేక భావివర్తమానార్థములం దేకవచనము, స్త్రీవత్ = మహతీక కర్తృకత్వ మందువలెనె యగును. అనఁగా "స్త్రీ ర్ధే పున స్తద్ధీభవతః" అను చొప్పున వ్యతిరేక భావ్యర్థములందు 'దు' వర్ణకమును వర్తమానార్థమున 'ది'వర్ణకమును నగునని యర్థము. "వ్యతిరేకాదౌ భావిని చాత్ స్యాత్" అను సూత్రమునందు జోడించుటయే యంతటను నారెండిటి యేకక్వాకత్వమునకు సూచకమగుచున్నదని యీవఱకె వ్రాయఁబడెను. 'స్త్రీ ర్ధే పున స్తద్ధీభవతః' "స్త్రీనదేకవచనంతు" అను చింతామణి సూత్రములు సందర్భభేదముల నుపదిష్టము లగుటచేత స్పష్టప్రతిపత్తికయి యారెంటిని జోడించి యధర్వణుఁడు సూత్రించుచున్నాఁడు.

దుదీత్యాదిః—తిర్యగ్జడస్త్రీషు = తిర్యగ్జడమహత్కర్తృకములు కర్తలగునపుడు తేష్వర్థేషు = వ్యతిరేక భావివర్తమానార్థములందు, దు దీ = 'దు-ది'వర్ణకములు, ఏకతాంగతౌ = ఏకవచనద్యోతకము లగుచున్నవి. ఉదాహరణము:—ఆస్త్రీ పలుకదు - పలుకఁగలదు - పలుకుచున్నది; ఆపడీ పలుకదు - పలుకఁగలదు - పలుకుచున్నది. తిర్యగ్జడక కర్తృకత్వమున భూతతద్ధర్మార్థములం దేకవచనరూపమె బహుత్వమును బోధించును. మహతీక కర్తృకత్వమున నట్లు బోధింపదు. ఉదాహరణము:—ఆపడీ పలికెను - ఆపడులు పలికెను - ఆస్త్రీ పలికెను - ఆస్త్రీలు పలికిరి - ఆపడీ పలుకును - ఆపడులు పలుకును - ఆస్త్రీ పలుకును - ఆస్త్రీలు పలుకుదురు. మొ. సమాపక క్రియా ప్రత్యయములు సాధారణముగా సర్వనామశబ్దముల సంజ్ఞాపరూపములె యనఁగా వాని తుదివర్ణములె యనఁదగియున్నవి. మహతీవాచకసర్వనామముయొక్క యమహా దేకవచనరూపములగు దు-ది అనునవి వ్యతిరేక భావివర్తమానార్థక సమాపక క్రియలందు మాత్రమె భాసించుచున్నవి. (౨౫౫-౨౫౬ I ఉప.) 'అదు-ఇవు' శబ్దములు 'అది-ఇది' శబ్దములకుఁ బర్యాయములుగఁ బ్రాచీనకాలపు వ్యవహారమున వెలయుచుండెడివి. అయ్యవి వ్యవహారమున నశించినను వాని మూలమునఁ గల్గిన క్రియారూపములు నేటికిని బైరీతిని నిల్చి యున్నవని యొఱుంగునది.

ఉత్వయుతౌ వ న కారౌ । స్యాతాం మధ్యోత్తమైక
వచనానామ్ । సర్వేషాం బహువచనే రు ఇతి స్యా ।
నన్నుతూ దుత్త మస్యతు భవేన్ముః. (ఆం. చిం. క్రి. ౯ సూ.
ధర్వణీయము. అహో. రరాం-రరాగ పు.)
౯౯ II విషయము భూతా దుతాం పరేషా మిత్. (ఆం. చిం. క్రి. ౧౧
కారి అహో. రర3 పు.)

కల్పతరువు. ౯౯ II విష:—ఉత్వయుతౌ, వ న కారౌ = ఉకారముతోఁ గూడిన వకార నకారములనఁగా 'వు-ను' అనునని, మధ్యోత్తమైక వచనానామ్ = మధ్యమపురుషైక వచనమునకును నుత్తమపురుషైక వచనమునకును వరుసగా, స్యాతామ్ = అగును. ఉత్తమపురుషైక వచనమునకు 'ను' ప్రత్యయమును, మధ్యమపురుషైక వచనమునకు 'వు' ప్రత్యయము ను నగునని తాత్పర్యము. సర్వేషామ్, బహువచనే = అన్ని పురుషముల బహువచనములందును, రు ఇతి = 'ఱు' అనునది, స్యాత్ = అగును, ఉత్తమస్యతు = ఉత్తమపురుషముయొక్క బహువచన మున నన్నగో, ముఃమువర్ణకము. భవేత్ = అగును, ఉత్తమపురుష బహువచన మున 'ము' ప్రత్యయమును, ప్రథమోత్తమ పురుషముల బహువచనమున 'ము' ప్రత్యయమును నగునని యర్థము.

భూతాదితాద్యాది:—భూతాత్ పరేషామ్ = భూతకాలిక క్రియకంటెఁ బరముగనున్న, ఉతామ్ ప్రత్యయముల తుది 'ఉ'కారములకు, ఇత్ = 'ఇ'కార మగును. ఇట్లేర్పడిన ప్రత్యయములలో 'వు-ము-ము' అనునవి "తిజ్మధ్యశేష ఇమ్మీ తాద్యాది సూత్రము చొప్పునఁ దిజ్మధ్యములు గానఁ (౯౩ విష.) గళలగుచున్నవి 'ను' ప్రత్యయము మాత్రము "అన్యోద్భుతప్రకృతయ ఇతాద్యాది సూత్రము చొప్పున ద్భుతప్రకృతిక మగుచున్నది. (౯౩ విష.). ఉదా:—భూతకాలము:— వండు + తి + నున్ = వండు + ఇ + తి + ను+ఇ+న్ = వండితిసిన్. దుతి వర్ణకావితాద్యాదిచే (౯౯ విష.) 'తి' అనునది వచ్చును. క్త్వా భూతయోరితాద్యాది సూత్రముచే (౯౯ విష.) ధాతువు తుదిని 'ఇ' వర్ణమునిల్చెను. భూతా దుతా మిత్యాది సూత్రముచేఁ (౯౯ II విష.) ప్రత్యయముల మొదటి 'ఉ'కార మికార మగును. ఇట్లై "వండితిమి - వండితిని - వండితిరి." అను రూపముల ప్రక్రియ నడుపునది. "ద్వయోశ్చ భూతార్థే" (౯౯ విష.) అను చొప్పున భూతప్రథమపురుషమున 'తి' అనునది రాదుగాన భూతప్రథమపురుష బహువచనము 'వండిరి' అనియే యేర్పడును. భూతప్రథమపురుషైక వచనరూప

ములు (వండెన్ మొదలగునవి.) అ॥ I విషయమున సాధింపఁబడెను వర్తమాన:—ప్ర - వండుచున్నవారు, మ - వండుచున్నవాడవు - వండుచున్నవారరు, ఉ - వండుచున్నవాఁడనున్ - వండుచున్నవారము. వండు+చు+ఉండు+ము = వండుచున్నవారము. ఇట్టియెడలఁ గల్గు చింతామణ్యనుక్త వర్ణాగమాదులు "వర్ణాగమోవిశేషః । పురుషే ష్వర్థేషు చాపి వచనేషు (3అ॥-3ఆ॥ విష.) అను చింతామణి సూత్రము చొప్పున సంపాదింపఁదగును. భవిష్యద్దర్థకరూపములు:- వండు+అ+కలుగు+నున్=వండఁగలవాఁడనున్ - వండఁగలవారము, వండఁగలవాఁడవు, వండఁగలవారరు, వండఁగలవాఁడు (ఇది ప్రథమపురుష బహువచన క్రియ) ఈరూపములందును చింతామణ్యనుక్త వర్ణాగమాదులను "వర్ణాగమోవిశేష ఇత్యాది సూత్రము చొప్పున (3అ॥-3ఆ॥ విష.) సంపాదింపఁ దగినవె. తద్ధర్మార్థక రూపములు:—ఉత్త - వండు+అ+వుఁ-నుఁ = వండువుము. మ. వండుదువు - వండుదురు. ప్ర - బ - వండుదురు రూపాంతరములు:—వండు+ఎ+అ+నున్ = వండెదనున్. ఇట్లె వండెదము - వండెదవు - వండెదరు. మొ. ఇందలి 'ఎత్వాత్వములు' పునరాగమ ఇత్యాది సూత్రముచే (అ॥ విష.) సంపాదింపఁదగినవి. వ్యతిరేకార్థకరూపములు:—ఉత్త - వండు+అ+నున్ = వండనున్ - వండము - మ - వండవు - వండరు - ప్ర - బ - వండరు. పైవానిలో - వర్తమాన భావ్యర్థములం దనుబంధములుగాఁ జేసి 'ఉండు - కలుగు' ధాతువులరూపము లాచ్ఛికము లగుటం జేసి పునరాగమ సూత్ర సాధ్యములుకావు. ఆచ్ఛిక క్రియల సాధించునపుడు క్రియాపరిచ్ఛేద సూత్రానుక్త విషయములు "వర్ణాగమోవిశేషం ఇత్యాది సూత్రముచే సంపాదింపఁదగును. తత్సరూపములను సాధించునపుడు క్రియాపరిచ్ఛేద సూత్రానుక్త విషయములను "పునరాగమ" ఇత్యాది సూత్రముచే సంపాదింపవగును. (విస్తర) (చిం. వి. పు. ౧౧౧ విష.)

విస్తర. అ॥ II విష:—పయి నుదాహరించిన సమాపక క్రియారూపములు పయిరీతిని నన్నయాధర్వణీయ సమ్మతములని విశదపఱచుండఁగా నాంధ్ర భాషాచరిత్రకర్తగా నాంధ్రశబ్దచింతామణిని బరిహసించు నభినివేశముతోఁ జింతామణిసూత్రముల చొప్పున "రఙ్ఞీంపుపుండునున్ - రఙ్ఞీంపుపుండువు - రఙ్ఞీంచుపుండువు - రఙ్ఞీంపుచుండువు - రఙ్ఞీంచుచున్నను. (వర్తమానోత్తమ పురుషైకవచనము.) రఙ్ఞీంచుచున్నము - రఙ్ఞీంచుపున్నము - రఙ్ఞీంపుపున్నము - రఙ్ఞీంపకలుగువు - రఙ్ఞీంపకలుగరు." ముస్సగు క్రియారూపములు సిద్ధించుచున్న వనుచుఁ గొన్ని యవకతవక క్రియారూపముల పట్టికల నుదాహరించిరి. (ఆం. భా.

అహోబలపండితుఁడు - వండెదనున్ మున్నగువానిని పయిని వ్రాసినరీతిని బునరాగమసూత్రముచే సంపాదింపక భట్టారకుని ప్రయోగములు గలవు గాన నవి సాధువులని వ్రాసెను. "పోయెదన్ - వచ్చెదన్ - ఇత్యాది ప్రయోగాత్ దువర్ణక స్యాత్వం - తస్మిన్ పరే ఏత్వమ్—ఏతదేత్వ మత్వం చాచార్య ప్రబంధేషు దేశ్య క్రియా స్వేన ప్రాయశః శ్రూయతే. వై చెదువు ఇత్యాది రూపమపి తదిష్టమేవ. వై చెదవు ఇశ్శ్నత్వసహితం రూపం త్వాధర్వణామ్. 'క్వచి ద్వువర్ణకే చాపి । కేచిత్త స్యాస్తిత్వాజగుఃఇత్యాధర్వణం వచనమ్. తచ్ఛబ్దేనాత్వ ముచ్యతే. ఉభయార్థే భవే దత్వ మితి పూర్వసూత్రాత్." (అహో. ౮౨౫ పు.). 'వై చెదువు' అను 'ఉ'త్వ ఘటిత దకారరూపము సైతము నన్నయ సమ్మత మనుట సరికాదు. వువర్ణక పరకత్వ మున 'దకారముమీఁది 'ఉ'త్వమును నిర్వహించు ప్రయోగము నన్నయ భారత భాగమందె కాక మహాకవి ప్రబంధములం దెచ్చటను లేదు. 'వై చెదు' అనురూప మును బట్టి 'వై చెదువు' అని యుండునని యహోబలపతి భ్రమించినట్లు కన్పట్టు చున్నది. (౩౦౩ విష.)మఱియు 'వై చెదవు' అనుచోటి దకారముమీఁది 'అత్వము' క్వచి ద్వువర్ణకే చాపీ త్యాధర్వణ సూత్ర సిద్ధమనుటయు సరికాదు. ఈవిషయము ముందు విశదీకరింపఁబడును. (౩౦౩ విష.).

ధాతువున కర్థము. ౧.

ఇది యధికార సూత్రంబు, ఇంక నెయ్యది యుపక్ర మింపంబడు నయ్యది ధాతువున కగునని యెఱుంగునది.

వర్తమానంబున లట్టగు. ౨.

బాలవ్యా వివృతి ౨౯౭ విష

వర్తమాన క్రియావృత్తియగు ధాతువునకు లడ్వ ర్ణకం బగు. వర్తమానంబునాఁ బ్రారబ్ధా ఽపరిసమా ప్తంబు. అప్పటికి ముగియకుండునది.

భూతంబున లిట్టగు. 3.

భూతక్రియా వృత్తియగు ధాతువునకు లిడ్వర్ణకం బగు, భూతంబు నా విద్యమాన ధ్వంసప్రతియోగి. ముండుండి యప్పటికి లేకుండునది.

చ. ౧౬౭౨ A. ౧౬౭౨ B మొ. పుటలు.) హాస్యరసావేశమున వ్రాసిన విషయము విమర్శనయోగ్యములు కావుగదా. "పట్టికలందు వివరించిన యనేకరూపములకు నన్నయ భారతమునఁ బ్రయోగములు కానరావు." (ఆం. భా. చ. ౧౬౭౫ పు.) అని వ్రాసిరి. మఱియేగ్రంథమునైన నట్టిరూపములున్నవా? ఉండునా? నన్నయ భారతమున లేవనేల ?

భావిని లృట్టగు. ౪.

బాలవ్యా. భావిక్రియా వృత్తియగు ధాతువునకు లృడ్వర్ణకం
వివరణము. బగు. భావి నా విద్యమాన ప్రాగభావ ప్రతియోగి.
అ-౭ విషయము. అప్పటికిఁ బుట్టకుండునది.

తద్ధర్మాదులందు లాట్టగు. ౫.

తద్ధర్మాది క్రియా వృత్తియగు ధాతువునకు లాడ్వ
ర్ణకంబగు. తచ్ఛీల - సంభావనా - సంప్రశ్న - సా
తత్య - వర్తమాన భావ్యాశీరాదు లాదిపదగ్రా
హ్యంబులు.

ఆశీ ర్వ్యాప సంప్రార్థన విధులందు లూట్టగు. ౬.

ఆశీరాదులందు ధాతువునకు లూడ్వర్ణకంబగు.

వ్యతిరేకంబు న లజి యగు. ౭.

వ్యతిరేక విశిష్ట క్రియా వృత్తియగు ధాతువునకు
లజి వర్ణకంబగు.

సంజీవని. అ-౭ విష:—౧ సూ - వ్యాఖ్య:—క్రియాపరిచ్ఛేద సూత్రము లందుఁ గృదంతపరిచ్ఛేద సూత్రములందును వలసినపుడెల్ల 'ధాతువునకు' అనుపద మను వృత్తి యగుచుండునని సూరిగారి వివరణమున కభిప్రాయము. ఇయ్యది గంగా ప్రవాహ న్యాయమున నెల్లెడలను నసువృత్తియగును గాన దీనికి గంగాస్రోత మను సంజ్ఞ గలదు. "అధికారః - పుం.....వ్యాకరణమితే పూర్వసూత్ర స్థితపదస్య పరసూత్రే ష్వనువృత్తిర్" = అనువృత్తో, స త్రివిధో యథా:—శ్లో. సింహావలోకి తాఖ్యశ్చ। మండూక ప్లుతి రేవచ। గఙ్గాస్రోత ఇతి ఖ్యాత। అధికారా స్త్రయో మతా ఇతి" (శబ్దా. చిం.).

౨ సూ - వ్యాఖ్య:—ప్రవర్తమాన వ్యాపారమున బోధించుచున్న ధాతు వున కనఁగాఁ బ్రకృతికిఁ బరముగ లట్టు నిల్చునని యర్థము. 'లట్' అనువది సంస్కృతవ్యాకరణ ప్రసిద్ధసంజ్ఞయని యీవఱకు వివరింపఁబడెను. (అ-౬ విష.) కాలవచనాదులు ధాత్వర్థము లై యనియు నట్టి యర్థములకుఁ బ్రత్యయములు దో్య తకములనియుఁ బయిని గల్పతరువున వివరింపఁబడెను. (అ-౬ విష.). ప్రారబ్ధా ఽపరి సమాప్తంబు = ఆవఱకే యారంభింపఁబడి యప్పటికి ముగియకుండున దని యర్థము. అప్పటి కనఁగా వాక్య ప్రయోగ కాలమున కని యర్థము. ఉదా:—చదువు చున్నాఁడు = ఆవఱ కెప్పుడో చదువసారంభించి యింకను జదువుచున్నాఁడని

యర్థము. ఇచటి బా - సా - పే వ్యాఖ్య విమర్శనము ద్వితీయ విషయపు విస్తరమునం బ్రదర్శింపఁబడెను.

3 సూ - వ్యాఖ్య:—జరిగిపోయిన వ్యాపారమును గోధించు క్రమకు బరముగా లీట్లు నిల్చును. విద్యమాన ధ్వంసప్రతియోగి = అప్పటికున్న వస్తు ప్రధ్వంసాభావమునకుఁ బ్రతియోగి భూతమని యర్థము. అభావమునకు నను యోగి యనియు వస్తు స్థితికిఁ బ్రతియోగి యనియు వ్యవహారము. ప్రతియోగి యనఁగాఁ బ్రతిద్వంద్వి. అభావమునకుఁ బ్రతియోగి వస్తు స్థితి. అభావములు నాల్గువిధ ములు. ౧ ప్రాగభావము. ౨ ప్రధ్వంసాభావము. 3 అన్యోన్యాభావము. ౪ అత్యంతాభావము. ఇంక ''ఘటము పుట్టఁగలదు'' అను ప్రతీతికాలములో నుండెడి పుట్టనున్న ఘటమయొక్క 'అభావము' ప్రాగభావము. ఘటము ధ్వస్తుయొక్క నను ప్రతీతికాలమం దుండెడి ధ్వస్తుగు ఘటమయొక్క యభావము ప్రధ్వంసా భావము. 'ఘటము పటముకాదు - పటము ఘటముకాదు' అను ప్రతీతిలో నుండెడి ఘటమందలి పటత్వాభావమును బటమందలి ఘటత్వాభావమును అన్యోన్యా భావములు. ''వంధ్యాపుత్త్రుఁడు లేఁడు - శశవిషాణము లేదు - గగనారవిందము లేదు'' అను ప్రతీతులలోని వంధ్యాపుత్త్రాదద్యభావ మత్యంతాభావము. ఉదా:—'వాఁడు చదువఁగలవాఁడు = చదువనున్నవాఁడు' అను ప్రతీతులలో నప్పటికి వాఁడు చదువనారంభింపలేదు గావున నప్పుడున్న పఠనాభావము ప్రాగభావము. దానికిఁ బ్రతియోగి భవిష్యత్పఠనక్రియ. పఠనప్రాగభావ నిష్ఠానుయోగితా నిరూపిత ప్రతియోగితా శాలి భావిపఠనక్రియ యని నిష్కృష్టార్థము నెన్నునది. 'వాఁడు చదివెన్' అను ప్రతీతిలో నప్పటికిఁ బఠనక్రియలేదు. ఇంకఁ బఠన ప్రధ్వంసా భావమే కలదు. దానికిఁ బ్రతియోగి యతీతపఠనక్రియ. వర్తమాన పఠన ప్రధ్వంసాభావ నిష్ఠానుయోగితా నిరూపిత ప్రతియోగితాశాలి యతీత పఠన క్రియ యని నిష్కృష్టార్థము. లిట్టునకు సంస్కృతవ్యాకరణమున ననద్యతన పరోక్ష భూతమె యర్థమైనను నది సంస్కృతమహాకవులచేఁ బయోక్తృత్వమై యర్వాచీన వ్యాకరణకర్తలచే సుపేక్షితమగుటచే భూత మాత్రమె యర్థమను (ద్వితీయ విష.) సిద్ధాంతము నాశ్రయించి సూరి భూతంబున లిట్టగునని సూత్రించిన వాఁడయ్యెను. ఉదా:—వాఁడు నిన్న చదివెన్. మొ.

౪ సూ - వ్యాఖ్య:—భావిక్రియా వృత్తియగు ధాతువున కనఁగా జరుగ నున్న వ్యాపారమును దెల్పు ధాతువునకుఁ బరముగ లృట్టు నిల్చునని యర్థము. ధాతువునందుఁగల యట్టి భావిత్వమునకు లృట్టు ద్యోతకమగునని తాత్పర్యము.

ప్రాగభావ ప్రతియోగి యనుదాని యర్థము పూర్వసూత్రవ్యాఖ్యలో విశదీకృత మయ్యెను. ఉదా:—వాఁడు జేపు చదువఁగలవాఁడు = చదువనున్న వాఁడు.

౫ సూ:—తద్ధర్మ తచ్ఛీలాదులు తద్ధర్మాదులని సూరియే వివరించెను. తద్ధర్మ మన = ఆవస్తువుయొక్క లేదా ఆతనియొక్క వృత్తి మొదలగునవి. కులాలుఁడు కుండలు వానును. తచ్ఛీలము=ఆవస్తువుయొక్క స్వభావము - జ్వలనజ్వాల లుప్పరం బెగయును. (చూ. బా. క్రి. ౨౨ సూ. విస్తృతి) సంభావన=ఊహము - వాఁడచ్చటి కీపాటికిఁ జేరున్. సంప్రశ్నము - నీవు చదువుదువా?. పాతత్యము = సర్వదా వర్తిల్లుట. పర్వతము చలింపకయుండున్. వర్తమానము - నే నిప్పుడు వచ్చెదను. భావి - నేను రేపు వచ్చెదన్. ఆశీరాదులు - నీకు మంగళంబగున్. మొ. లాట్టును నది సూచించే గల్పితమగు లకారము - సంస్కృతమున నిట్టి యర్థములను దెల్పు లకార మొక్కటి లేమించేసి దీని కప్రసిద్ధ లకార కల్పనమె యుచితము.

౬ సూ - వ్యాఖ్య:—ఆశీస్సు = ఆశీర్వదించుట. శాపము = శపించుట. సంప్రార్థనము = ప్రార్థించుట. విధి = ఆజ్ఞాపించుట. ఇట్టి యర్థములందు ధాతువునకు లూట్టగును. లూట్టునకు లేని యర్థములు కొన్ని సంస్కృతపు లిజ్ లోట్టులకుఁ గలవు. లూట్టున కాదేశములగు 'ఎడున్ - తన్' అనునవి సర్వపురుషవచన సాధారణములు. మఱియు లూట్టున కాదేశమగు 'అది' వర్ణకము విధ్యర్థక మాత్ర మె. ముడుజ్జులు మధ్యమపురుష మాత్రమునకె వచ్చును. కావున లూట్టు సైతము లిజ్ లోట్టులకంటెఁ గొంత వైలక్షణ్యముగలదె యన నగును గాన దీనికిని లూట్టును నప్రసిద్ధ లకార కల్పన ముచితమె యన నగును. ఉదా:—నీకు మంగళంబయ్యెడున్ - వానికి రాజసత్వ మగుతన్ - వాఁడు నా చెప్పినపని చేయునది - నీవు ననుఁ గనిపింపుము - మీరు పొండు. మొ.

౭ సూ - వ్యాఖ్య:—వ్యతిరేక విశిష్టక్రియావృత్తి = ధాత్వర్థవిరుద్ధక్రియా వృత్తియగు ధాతువునకు లజియగును. ఉదా:—వాఁడు వండఁడు - వీరు చదువరు. మొ.ఇట్టి లకారము సంస్కృతమున లేదు గాన దీనికిని నప్రసిద్ధ లకారసంజ్ఞ యుచితమె యనఁదగును. ఈసందర్భమున బా - గు - ప్ర - వ్యాఖ్యాత "లజి" అను జీత్వకల్పనముచెయుట సరికాదని చేసిన యాక్షేప మీవఱకే నిరాకృత మయ్యెను. (౧౨౭ విప. విస్తర I - ౧౨౭ విప. చూ) ఇట్లె సూరి యీనూతన లకారములను గల్పించుటచే నితనికి సంస్కృతములోని లకారములు తెలియవనుట యుఁ దస్మూలమున నీతని గ్రంథము మూలము కాదనుటయు మున్నగు విషయములు కేవలము నసంగతములు. (బా. గు. ప్ర. ద్వి. ము. ౫౨౮ మొ. పుటలు.)

"మూలము-'తద్ధర్మ వ్యతిహా రాతీతా గామ్యర్థకాః క్రియా జ్ఞేయాః' అని సాలుగర్థములనే వివక్షించి ప్రక్రియను నడపెను. అమ్మునను సూరి బహుప్రయోగ దృష్టిం జేసి లూట్టు లజీమును మఱి రెంటిని గ్రొత్తగ నంగీకరించి....." (బా. సా. పే. 3౮౩ పు.) అని వ్రాయుట యపరిశీలన మూలకము. "వ్యతిరేకాదౌ భావిని చాత్ స్యాత్.....వ్యతిరేకార్థే లృటి లటి డుజ్ స్యాత్....." అనువి యాదిగాఁగల సూత్రములచే సూరిగారి లజీరూపములను బింతామణి సాధించియే యున్నది. "ప్రార్థనార్థే ము రేకత్వే.....ప్రార్థనే ము మ్ము డుజ్ స్థితిః..... తద్ధర్మ ప్రథమైకత్వా। వాచకాద్ధి క్రియా క్రియాపదాత్। అవిశేషప్రయోగః స్యా। ద్విశేషార్థే నిరీక్షితే.....డుము కాతౌ కావుతాద్యాః....." మున్నగు కారికలను నధర్వణుఁడు సూరి చెప్పిన లూట్టునకు మూలముగా వచించియె యున్నాఁడు. ఇంకను విస్తరించి యహోబలపండితుఁడు కవిశిరోభూషణమున నటేఁ విషయముల నుదాహరించియు నున్నాఁడు.

లకారంబునకు డుఁ - బ్రు - వు - రు - ను మున్నగు. ౮.
లడాది లకారంబులం దొక్కొక్కటికి డుజాదు లాదే
శంబులగు. ఇందు ఇకారంబు ప్రత్యాహారార్థంబు.
అంమ వరుసను రెండేసి ప్రథమ మధ్యమోత్తమంబు
బాలవ్యాకరణ లనంబడు. ౯
వివరణము. డుజ్ - రు ప్రథమము, వు - రు - మధ్యమము, ను -
౩౯ విషయము. ము, ఉత్తమము.
వానిలో రు - ము లు బహువచనంబులు - మిఱ లేక
వచనంబులు. ౧౦
నామ యుష్మ దస్మ దర్థంబులందుం బ్రథమ మధ్య
మోత్తమంబు లగు. ౧౧

సంజీవని. ౩౯ పిప:—ర సూ - వ్యాఖ్య:—లట్ - లిట్ - లృట్ - లాట్ - లూట్ - లఁ' అనెడి యాఱిటిలోని లకారములలో నొక్కొక్కదానికి 'డుజ్ - రు, వు - రు, ను - ము' అనునని యాదేశములగును. లడాదులలోని లకారేతరము లిద్వర్ణములు. సంస్కృతవ్యాకరణ వాసనచేఁ బ్రక్రియోపదేశ సౌలభ్యమునకయి సంస్కృతవ్యాకరణ రీతినె లడాదులు పేర్కొనఁబడినవి. సంస్కృతమున లడాదులకుఁ దిజ్విభక్తు లాదేశింపఁబడినట్లె యిందు డుఙ్విభక్తు లాదేశింపఁబడినవి. సంస్కృతమున బరస్మైపదులకు వేఱుగను నాత్మనేపదులకు వేఱుగను క్రియావిభక్తి

ప్రత్యయములున్నట్లు తెలుంగునలేవు. తెలుఁగున నాత్మనేపదికి 'కొను' ధాతు వసు బంధముగాఁ జేరుట మాత్రమె కలదు. డుబ్బులోని జకార మిక్వర్ణముగుటచే బా - తత్ప - ౧౯ సూత్రముచొప్పున 'డు' వర్ణకము బిందుపూర్వక మగును. 'ముష్' అను దానిలోని ఇకారము ప్రత్యాహార ఘటనకయి యిద్వర్ణముగాఁ జేర్పఁబడెను. (విస్తర. I, ౫ II ౬ష. ౧౨౭ విష.) కాన 'డుష్' అను ప్రత్యాహారముచే 'డుజ్ రు - వు రు - సు ము,' అను ప్రత్యయములు చెప్పఁబడును. ఇట్లె 'వుష్' అనుదానిచే 'వు రు - సు ము' అను ప్రత్యయములు చెప్పఁబడును. ఇందలి సుప్రత్యయము ద్రుతాంతమని సూరి వచింపలేదు. కాన నట్టి 'సు' ప్రత్యయమే ద్రుతస్వరూప మనియు దానికి స్వరలోపము గల్గఁగా 'స్' అను వ్యంజనరూపము నందుననియు (చదువఁగలను = చదువఁగలన్ - చదువుదును = చదువుదున్. మొ.) సూరి యాశయము. ద్రుతప్రకృతికముల ద్రుతమును సూరి కంరోక్తముగ వచించెను. బా - సంజ్ఞా - ౧౧-౧౭-౧౩ సూత్రముల చొప్పున వానికి ద్రుత మంతముండు చేరుట బాలవ్యాకరణ సంప్రదాయము కాదు. కావుననె "లూట్టు డుబ్బున కెవు త వర్ణంబులు ద్రుతాంతంబు లగు." (బా. క్రి. ౨౬ సూ.) అని యిట్లు సూరి వచించు చునే యుండును. ఇట్టి ప్రక్రియ చింతామణికి విలక్షణము. (౧౨౦ విష.) చింతామణిలో నుత్తమ పురుషైకవచనమున విధింపఁబడిన (ఉత్తమయోస్తౌ వనకారౌ స్యాతాం మధ్యోత్తమైక వచనానామ్.) 'ను' ప్రత్యయము 'అన్యేద్రుతప్రకృతయః' అనుచొప్పున ద్రుతప్రకృతిక మగును గానఁ జింతామణి ప్రక్రియ చొప్పున చేయఁ గలనున్ - చేయుదునున్ - చేయనున్ - చేసితినిన్ మున్నగురూపములు సిద్ధించును. తే.గీ. ఏను నీయింతియును గాని యొఱుఁగ రన్యులు.....తే.గీ. అన్యు లెఱుఁగమిఁజేసి లోకాపవాద । భీతి నెఱిఁగియు ని త్తన్విఁ బ్రీతి దప్పి । యొఱుఁగ నంటిని నిందఱు కిప్పు డెఱుఁగఁ। జెప్పె నాకాశవాణి యచ్చెరువు గాఁగ. (ఆది. ౪ ఆ. ౧౦౯ ప.) 'అంటినిన్' అనుచోటి నకారము ద్రుతమాత్రమె కాని యర్థవిశేష బోధక 'ను' శబ్దము కాదు. (ఆం. భా. చ, ౯౬౦౨ పుట.) 'ఎఱిఁగియున్' అనుచో 'చా'ర్థక 'ను' శబ్ద ముండుటచేత 'అంటినిన్' అనుచోట 'ను' శబ్దస్థితి సుప్రసక్తము కానేరదు. లూట్టుచోట నీప్రత్యయము లెల్ల నిలువవు. లూట్టు ముష్ణున కెడు త లాదేశింపఁబడును. (బా. క్రి. ౨౬ సూ.)

౯ సూ - వ్యాఖ్య:...ముష్ణునందలి ప్రత్యయను లాజీటిలోను వరుసగా రెండేసి ప్రథము మధ్యమోత్తము పురుషము లనంబడును. మొదటి 'డుజ్ - రు' అను రెండును ప్రథము పురుష ప్రత్యయములు. తరువాతి 'వు - రు' అను రెండును

మధ్యము పురుష ప్రత్యయములు. తుది రెండును 'ను - ము' అనునవి ఉత్తము పురుష ప్రత్యయములు.

౧౦ సూ - వ్యాఖ్య:—అట్టి ద్వికములు మూఁడిటిలోను మొదటి దేక వచనము - రెండవది బహువచనము. కాఁగా 'డుజ్ - వు - సు' అనునవి యేకవచన ప్రత్యయములు. 'రు - రు - ము' అనునవి బహువచన ప్రత్యయములు ఈవిషయమే సూరి నిపుణముగా సూత్రించెను.

౧౧ సూ - వ్యాఖ్య:—నాము మునఁగా యుష్మ దస్మ ద్భిన్నము. అస్మదర్థము కర్తగాఁగల క్రియోత్తమపురుషమగును. యుష్మదర్థము కర్తగాఁగల క్రియ మధ్యమ పురుషము. తక్కిన యేది కర్తయై యున్నను క్రియ ప్రథమపురుష మగును. ఉదా:—నేను వండుచున్నాను - మేము వండుచున్నాము - నీవువండుచున్నావు - మీరు వండుచున్నారు - వాఁడు వండుచున్నాఁడు - వారు వండుచున్నారు - రాముఁడు వండుచున్నాఁడు - రాములు వండుచున్నారు. మొ.

అయుహాదర్థంబునందు డుజ్రులకు దువులగు సున్నాను
బంధంబు మీఁద దివి యగు. ౧౨.
ఉదంతంబునకు లట్టు పరంబగునపు డున్నానుబంధం
బగు. ౧౩.
ఉదంతంబయిన ధాతువునకు లట్టు పరంబగునపుడు
బాలవ్యా. 'ఉన్న' అను శబ్దం బనుప్రయుక్తం బగు.
వివరణము. ఉన్న శబ్దంబు పరంబగునపుడు చువర్ణకంబగు. ౧౪.
ఆర్ష విష ది వీతరంబగు డుజ్లకు పరంబగునపు డున్నానుబంధంబు
నకు దీర్ఘంబగు. ౧౫.
ప్రథముము - వాఁడు వండుచున్నాఁడు - వారు వండు
చున్నారు - అది వండుచున్నది - అవి వండుచున్నవి -
మధ్యముము - నీవు వండుచున్నావు - మీరు వండు
చున్నారు. ఉత్తముము - నేను వండుచున్నాను. మేము
వండుచున్నాము.

సంజీవని. ఆర్ష విష:—౧౫ సూ - వ్యాఖ్య:—డుజ్ ప్రత్యాహారము లోని ప్రత్యయములయందలి 'డుజ్ - రు' అను ప్రథమపురుష ప్రత్యయము ల మహత్కర్తృక క్రియలపైని నిలువవు. కావున వాని విషయమున సూత్రించు చున్నాఁడు. అయుహాదర్థంబునందు = అయుహాదర్థము వివక్షిత మగుచుండఁగా ననఁగా

నమహత్కర్తృక స్థలములందని యర్థము. 'డుజ్ - రు' లకు 'దు - వు' లాదేశము లగును. ఉన్నానుబంధంబు మీఁది 'డుజ్ - రు'లకు 'ది - వి' అనునవి వరుసగా నాదేశము లగును. ఉదా:—అది వండఁగలదు - అవి వండఁగలవు - అది వండదు - అవి వండవు. ఉన్నానుబంధంబు మీఁద - అది వండుచున్నది - అవి వండుచున్నవి. మొ.డుజ్ఞానఁగా సమాపక్రియావిభక్తిప్రత్యయములు.అవి పురుషబోధక సర్వనామముల సంక్షేపరూపములె యనఁగా వాని తుది వర్ణములె యనఁదగును. ఉదా:— వాఁడు - డు, వాము - రు, నీవు - వు, మీరు - రు, నేను - ను, మేము - ము, అదు - దు, అవు - వు, అది - ది, అది - వి. 'అది - అవి' అనువానికిఁ బర్యాయములుగ "అదు - అవు" అనునవి పురాతనకాలమునందుఁ దెలుఁగు దేశమున నైతము వ్యవహరింపఁబడుచుండెడివి. నేఁటికిని కర్ణాటములో నవియె తచ్ఛబ్దార్థకాగమహ్రూపములయి యున్నవి. అమహత్కర్తృకత్వమునందును మధ్యమోత్తమ పురుషప్రత్యయములు మహత్కర్తృకత్వమునందలివె నిల్చును. మహన్మహత్త్వమహదర్థములు మాఁటను నీనా శబ్దరూపము లొక్కతీరుననే యుండును గాని వానికి భేదము లేదుగదా. అమహత్తులకు మహద్వివక్షలేనిదే యుష్మదస్మదర్థవ్యవహారము సంభవింపదుగదా.

౧౩ సూ - వ్యాఖ్య:—ధాతువులెల్ల సాధారణముగఁ దెలుఁగున నుదంతములె. "సంస్కృతంబున కంగలాదుల కించుక్కగు." (బా. క్రి. ౬౩ సూ.) అను చొప్పున "అంగల-అడక" మున్నగు ధాతువు లుదంతములు కాకున్నను నవి స్వార్థంచుక్కతోఁ గూడి 'ఉ'దంతములె యగును. ఇట్లె "అప్పాదులకు నజి యగు." (బా. కృదంత. ౧౩ సూ.) అను సూత్రమునఁ బేర్కొనఁబడిన 'అప్ప' మున్నగు ధాతువులును సంగలాదులలోనివె కాన స్వార్థంచుక్కతోఁ గూడి యుదంత ధాతువులె యగుచున్నవి. ఉదా:—అంగలించు - అడకించు - అప్పించు - అప్పగించు. మొ. ఇంక "కలుగున" కస్యర్థంబునందు లట్టు పరంబగునపుడు కలయగు. (బా. క్రి. ౧౦౪ సూ.) అనుచొప్పున నాదేశభూతమగు 'కల' అను నదంతమునకు "ఉన్నా"నుబంధమును వారించుట యీసూత్రములోని "ఉదంతంబునకు" అనుదళమునకుఁ బ్రయోజనము కల్పట్టుచున్నది.

౧౪ సూ - వ్యాఖ్య:—ఉన్నశబ్దంబు పరంబగునపుడు ధాతువునకు 'చు' వర్ణకం బగును. ఉన్నానుబంధమనక "ఉన్నశబ్దంబు" అనుటచేత ఉన్న కలజి న వర్ణకంబులు భవద్భావి కృత్యకృదర్థంబులం దగు." (బా. క్రి. ౪౬ సూ.) అను సూత్రము చొప్పున వచ్చు 'ఉన్న' అనునది పరమగునపుడును 'చు' వర్ణక మగునని

యొఱుంగునది. ఉదా:—వండు+లట్ = వండు+చు+ఉన్న+ఁడు = వండు చున్నాఁడు. వండు+(భవచ్ఛత్రర్థక) ఉన్న = వండు+చు+ఉన్న = వండుచున్న (రామఁడు.) మొ.

౧౫ సూ - వ్యాఖ్య:—అనుహత్కర్తృకత్వమున 'డు బ్రుల' కాదేశ మయిన (బా. క్రి. ౧౭ సూ.) 'ది-వి' అనునవి తప్పఁ దక్కిన డుష్టు పరమగునపు డున్నానుబంధమునకు దీర్ఘము వచ్చును. డుష్టులోని 'డు బ్రుల' కాదేశము లగుటచేత 'ది-వి' అనునవియును 'డుష్టు' లోనివె యనఁదగి యుండుటఁజేసి వానిని బృథక్కరింపవలసెనని యొఱుంగునది. వాఁడు వండుచున్నాఁడు:—వండు+లట్ = వండు+డుజ్ = వండు+ఉన్న+ఁడు = వండు+చు+ఉన్న+ఁడు = వండుచున్నాఁడు ప్రకృతసూత్రముచే 'ఉన్నా'నుబంధమునకు దీర్ఘమయ్యెనని యొఱుంగునది. ఇట్లె తక్కిన "వండుచున్నారు - వండుచున్నావు - వండుచున్నారు. - వండుచున్నాను - వండుచున్నాము." అను రూపముల ప్రక్రియ నెన్నునది అది వండుచున్నది:— వండు+లట్ = వండు+డుజ్ = వండు+ఉన్న+ది = వండు+చు+ఉన్న+ది = వండు చున్నది. ప్రకృతసూత్రమున "ది వీతరంబగు డుష్టు"నుటచేత 'ది' వర్ణక పరకత్వమున 'ఉన్న' అనుదాని తుదిస్వరము దీర్ఘము కాదయ్యెనని గ్రహింపవలెను. (ఈసమాపక క్రియలతో సూరిగారు నడపిన ప్రక్రియాంతరము చొప్పున సిద్ధించు ఉండు ధాతు రూపము (బా.క్రి.౫౬.) లేకాకారము గలవె. (వండు+చున్+ఉన్నాను.) కానివానికి భిన్నములు గావసుబుద్ధి నొదవించుచున్నవి. (అఁడ విష.). ఉదా:—ఉండు+లట్ = ఉండు+ఉన్న+డుజ్. (బా. క్రి. ౧౩ సూ. చొప్పున ఉన్నానుబంధము.) "ఉన్న శబ్దంబు పరంబగునపు డుండు ధాతువునకు లోపంబగు." (బా. క్రి. ౫౬ సూ.) అను సూత్రము చొప్పున 'ఉండు' ధాతువు లోపించుటఁజేసి బా - క్రి - ౧౫ సూత్రము చొప్పున 'చు'వర్ణకము రాకపోఁగా 'ఉన్నాఁడు' (బా. క్రి. ౧౫ సూత్రముచే 'ఉన్నా'నుబంధమునకు దీర్ఘము.) అని సిద్ధించును. ఇట్లె "ఉన్నారు - ఉన్నావు - ఉన్నారు - ఉన్నాను - ఉన్నాము." అను రూపములును సిద్ధించును. (ఈసూరిగారి ప్రక్రియను వఱచి కావలయు ననేకస్థలములందు 'ఉండుచున్న' మున్నగు రూపములను బా - గు - ప్ర వ్యాఖ్యాత ప్రయోగించెను. "వర్తమాన కాలంబునందు దాని ధ్వంసము ఉండుచున్నట్లు" "వస్తూత్పత్తికి నుండుండుచున్న యభావము." "వాక్యప్రయోగకాలంబునం దుండుచున్నట్లు." (బా. గు. ప్ర. ప్రథమముద్ర. ౨౧౨ పు. 3౨౨.పుట. ద్వి. ము.) ఇట్లు పెక్కుచోట్లఁ బ్రయోగించెను.) పైరీతి నేర్పడిన 'ఉన్నాను-ఉన్నది' మున్నగురూపములెల్ల ధాతువుల శత్ర

కక చువర్ణాంత శబ్దములతోఁ గూడి యా యా ధాతువుల వర్తమాన లట్టు రూప ములకు కర్మణ్యానాతిరిక్తాకారములు గలవగుచున్నవి. ఇట్లె 'ఉండు' ధాతువు యొక్క భవచ్ఛత్రర్థమున బా - క్రి - ౨౬ సూత్రము చొప్పున వచ్చు 'ఉన్న' పర్ణకము పరమగునపుడు బా - క్రి - ౫౬ సూత్రముచేత 'ఉండు' ధాతువు లోపింపఁగా నేర్పడిన 'ఉన్న' అను క్రియాజన్యవిశేషణము బా - సమా - ౯ సూత్రము చొప్పున విభక్తి వివక్షయందుఁ దచ్ఛబ్దాంతమై 'ఉన్నవాఁడు - ఉన్న వారు' మున్నగురూపముల నొదవింపఁగా బా - క్రి - ౧౧౭ సూత్రము చొప్పునఁ దచ్ఛబ్ద వకారలోపమువచ్చి 'ఉన్నాఁడు - ఉన్నారు' (ఉన్న+అది = ఉన్నది. ఉన్న+ ఆవి = ఉన్నవి.) మున్నగు రూపములు గల్గును. ఆట్టివాని మూలమున సైతము 'వండుచున్+ఉన్న వాఁడు = వండుచున్+ఉన్నాఁడు = వండుచున్నాఁడు.' మున్నగు రూపము లేర్పడును.

సూరి యిట్లుగ బాలసరస్వ త్యాహోబలపండితులు పడిన ప్రమాదమార్గ ముననే పోయి వయిరీతిగల "ఉన్నాను" మున్నగు రూపములను సాధించినవాఁ డయ్యెను. "వస నివాసే ఇతి ధాత్వర్థోనుబన్ధకః 'ఉన్న' ఇతి, అపరత్ర అస భువీతి ధాత్వర్థోనుబన్ధకః కలఇతి 'భవతి క్రియాపదానామ్.' (అహో. ౨౬౧ పు.) "వర్తమానార్థ వివక్షయా వసతి రనుబంధః - ఇంచుగాగమః - పాదేశః - చురితి క్రియా పదానా మితిచుః - వ్యతిరేకార్థ ఇత్యాది వర్తమాన సూత్రేణ డుఙ్ - అనుక్ న్యాయేన సానునాసికోచ్చారణం జిక్. నుతింపుచున్నాఁడు - పోషింపు చున్నాఁడు." (అహో. ౨౬౩ పు) "పునరాగమః క్రియాణామ్.....ఘటింపు చున్నాఁడు ఇత్యత్ర దీర్ఘో ప్యనేనైవ సిధ్యతీతి" (అహో. ౨౯౪ పు.) "ఘటింపు చున్నావు... .... ఘటింపుచున్నాను - చేయుచున్నాను." (అహో. ౨౮౦ పు.) బాలసరస్వ త్యాహోబల పండితులను సూరిని నను సరించి యర్వాచీనులెల్ల నీరూప ములనే సాధింపసాగిరి. ఇతరుల మాట యటుండగా నాగాయణీయాంధ్రీకర్త యక్కాంకారికల నాంధ్రీకరించుటలోఁ గవిజనాంజనములో నుదాహరింపఁబడిన వసుచ రెండు ప్రతీప్తకారికల నుదాహరించి వాని నాధర్వాములుగా విశ్వసించి యాంధ్రీకరించెను. వానికి గాణపతవివరణకర్త వ్యాఖ్యచేసి యాధునిక ప్రయోగ ములను బెక్కుటిని జూపెను. (కా కా. క్రియా. ౩౫౫-౩౫౬ కారి ౩౧-౩౨ పు.) ఇది సరికాదు. (విస్తర.). నన్నయాథర్వణ సూత్రముల నిర్వహించుటకు వారి

విస్తర. ౨౯౯ విమ:—కవిజనాంజన కారికలు:—శ్లో. లఘుపూర్వ నకారాన్త! క్వార్థోపరి భవేచ్చ యః।భూతార్థ సైష్యకవచనే। ప్రథమాయా మితీరితః।

క్త్వేశ్వ సైత్యంచ రిత్వంచ। భ్తో భూతే ప్రథమాద్యర్థయోః। తత్ర నాఁడ్వాదికం భూతే। సర్వేషా మితికేచన." వీని యాంధ్రీకృతి:—క. కని మొదలైన ఱఘూపధ। కనకారాంతముల క్త్వార్థకంబుల మీఁదన్। జను యత్వము ప్రథమపురుష। మున నేకవచనమునందు భూతార్థములోన్. ౨౧. 3౫౬. క. క్త్వేత్వంబునకంటె నెత్వము। రిత్వము భూతమున నగును రెండిటఁ బ్రథమై। కత్వాదుల నన్నిటికిన్। సత్వగుణా, యొక్కఁ రండ్రు నాఁడ్వాదికమున్. ౨౨. (నారా. క్రియా.) పయికారిక లాధర్వణములు కావు. ఆహోబలపండితీయమున నివి లేవు. ప్రథపురుషార్థమున 'బ్రథమాయామ్' అని స్త్రీలింగశబ్దమును బ్రయోగించుటచేత సయితము తత్కారికకర్త యధర్వణాచార్యుఁడు కాఁడని నిశ్చయింపనగును. ప్రథమపురుషము విషయమున నన్నయభట్టు "నాన్యస్య" అని 'దు ఱ' వర్ణకా విత్వాది కారికలోఁ బ్రయోగించెను. 'కనియెన్ = కనెన్ - కనిరి' మున్నగురూపములను సాధించుట కయి యధర్వణుఁడు "ఇత్ స్యాత్ భూత బహుత్వేతు। దేశ్య తూభయతో భవేత్। యః స్యా ద్దేశ్య క్రియా స్తేతు। భూత ఏకత్వ వాచకే। ఇత ఏవ ఏకః స స్యా" దిత్యాది కారికల నుపదేశించియే యున్నాఁడు. అట్టి కారికలు కవిశిఖా భూషణమున నుదాహరింపఁబడి యున్నవి. అట్టి కారికల నాంధ్రీకరించియుఁ బున రుక్తములగు కవిజనాంజన ప్రక్షిప్తకారిక లాధర్వణములని నారాయణీయాంధ్ర వ్యాకరణకర్త యెట్లు విశ్వసించెనో తెలియకున్నది. మతీయు నట్టి ప్రక్షిప్తకారికల ప్రక్రియయు కేవలము నవ్యుత్పన్నకృతముగాఁ గన్పట్టుచున్నది. క్త్వార్థకరూప పదమును బ్రకృతిగా నిల్పి దానినుండి 'కనియెన్' అనురీతి భూతార్థరూపములను సాధించుట కేవలము సంప్రదాయవిరుద్ధము. "క్త్వా భూతయోః క్రియా స్తన్యే" త్తని ప్రత్యేకముగా భట్టారకుఁడు సూత్రించి యుండెనుగదా. 'ఇత ఏవ పరః స స్యాత్త"ని కదా యధర్వణుఁడు వచించెను. ఇట్లాకారిక లుపేక్షణీయములె యైనను రెండవ శ్లోకము నుత్తరార్థమునకై వీనిని నారాయణీయాంధ్ర వ్యాకరణ కర్తగారు వీడఁజాలరైరి. కాని యందలి నాఁడ్వాదుల నధర్వణుఁ డుపదేశించె ననుట విశ్వసనీయము కాదని భావింపరైరి. 'నాఁడు - నారు, నావు నారు, నాను - నాము' అనునవి నాఁడ్వాదులు నన్నయ 'వచ్చినవాఁడను' అని వకారము తోనె ప్రయోగించును. అందు వకారలోపముగల 'నాఁడను - నారము, నాఁడవు - నారరు = నారు, నాఁడు - నారు.' అనురీతిగలవి తిక్కయజ్వచేఁ బ్రయోగింపఁబడినవి. అందలి 'డ-ర' వర్ణముల లోపముగల 'నాను - నాము, నావు' అను రూపములు ప్రాచీనప్రమాణిక కవిసమ్మతములు కావు. అట్టివి భూర్జటి మొద

లొక్కన్న మహాకవులచే నంగీకరింపఁబడినవి. ప్రాచీనకావ్యములలోని రంగనాథ రామాయణమునం దట్టి ప్రయోగములు కన్నట్టుచున్నవి. కాని యాకాలపు మహాకవులును దర్వాతి ప్రాచీనమహాకవులును నట్టి ప్రయోగముల నాదరింపలేదు. రంగనాథరామాయణ ప్రయోగములను బట్టి యాకాలమున నట్టివి వ్యావహారిక రూపములై యుండెడివని (నేఁడు వీనికిఁ బర్యాయములై మహాకవులచే నాదరింపఁ బడని, చేశాను = చేసేను, చేశావు = చేసేవు, మున్నగువానివలెనె.) తోఁచు చున్నది. రంగనాథరామాయణపు యూనివర్సిటీ ముద్రణసంస్కర్తలు వానిలోఁ బెక్కిటిని దిద్దివేసిరి. ఒకచో నట్లు దిద్దఁబోఁగాఁ బ్రమాదమున యతి భ్రష్టమైనది. నెమ్మది నున్నావు నీకిది తగునె. (వావి. ము. ౧౭౬ పు.) నెమ్మది నున్నాఁడ విది నీకుఁ దగునె. (యూని. ము. ౨౧౧ పు.) (చూ. విస్తర. IV ౬౩ III విష.) యూనివర్సిటీ ముద్రణమందు సైత మింకను గొన్ని సంస్కర్తల ప్రమాదమున మిగిలియున్నవి. "చిరకాల మమరేంద్రుఁ జెఱఁబెట్టిరావు। ..... । రాకంటె విక్రమోన్నతి మించినావు. (యూని. ము. ౩౦౭ పు.) ఎప్పుడు సూచినా నీభూము లెల్ల. (యూని. ము. ౨౬౧ పు.) విహత విక్రము సైన్య విభుఁ జేసినావె. (యూని. ము. ౧౫౫ పుట.) అర్వాచీన మహాకవులు వీనిని థారాళముగాఁ బ్రయోగించిరి. "ఇట్లె నాను - నాము - నావ్యంతములున్ను శిష్టవ్యవహారమందున్నందున కవులు ప్రయోగించినారు. రంగనాథరామాయణములో.....మునుపఁగా గడి దుర్గ ముల నుంచినావె.....అనిన్ని పిదుప ర్తి సోమన బసవపురాణములో 'బరిగి నావు' (పుట. ౬౮.) ధూర్జటి కాళహస్తిమాహాత్మ్యములో 'బరించినాను' (III ౨౧౮.) కోట శివరాయని సానందోపాఖ్యానములో 'తలంచినాను' (౩౭ పు.) వెళ్ళినాను. (౮౮ పు.) మొల్లరామాయణములో నేర్చినాను. (౧ ఆ. ౧౨.) కొఱవి రామయ్య ఘటికాచలమాహాత్మ్యములో 'ఒనరించినాను.' (౨ ఆ. ౧౫౮.) సవరంచిన నారాయణ కువలయాశ్వచరిత్ర - చదువుకొన్నాము. (౨ ఆ. ౭౯.) మల్లారెడ్డి పట్టుక్రవర్తి చరిత్రలో చూపించినాను. (3 ఆ. ౧౨౭.) శంకర కవి హరిశ్చంద్రో పాఖ్యానములో 'మోదినావు' (౨ ఆ. ౧౪౭.) రుద్రకవి నిరంకుశోపాఖ్యానములో ఒక్క సీసపద్యములోనే 'పట్టినావు - కోరినావు - నడచినావు - పడినావు కాచినావు' (3 ఆ. ౨౯.)కుందుర్తి వేంకటాచలకవి మిత్రవిందాపరిణయములో 'చదివినావు-రచి యించినావు-పుటియించినావు-చాటించినావు-తలరినావు.' (కవులచరిత్ర. ౪౪3 పు.) అప్పకవి-దాఁచినావు. (౨ ఆ. 3౦.) ఇచ్చినావు. (౪ఆ. ౪౧3-౪౧౪-౪౧౫ప.) కూచి మంచి తిమ్మకవి రాజశేఖరవిలాసములో 'చాలినావు' (౨ఆ. ౭.)కృష్ణయ ఇందుమతీపరి

[బా.క్రి.౧.౩మొ.౧౫సూ.] సమాపక క్రియలునిధేయవిశేషణములునేకాకారములు.

కాలములోని ప్రామాణిక కవి ప్రయోగములను జూపుట యావశ్యకము. "ఉన్నాను - ఉన్నావు - ఉన్నాము - చేయుచున్నాను - చేయుచున్నాము - చేయుచున్నావు." అను రీతిగల ప్రయోగములు నన్నయ భారత భాగమందేకాక తిక్కన శ్రీనాథాదుల గ్రంథములందును లేవు. అని ప్రాచీన ప్రామాణిక కవిప్రయుక్తములు కావు. వీనిని సూచి విడిచి తక్కినవానిని సాధించు టుచితము.

ఇంక ౨౯౬-౨౯౯ విషయములలో సాధింపబడిన సమాపక క్రియారూపములును ౩౬౮-౩౭౧-౩౭౧ I విషయములలో సాధింపబడిన విధేయ విశేషణ రూపములు నేకాకారము లగుట విరుద్ధముకాదు. విధేయ విశేషణముల నొక రీతిని సమాపక క్రియల నొకరీతిని సాధించుకొనుట సంప్రదాయము. విధేయ విశేషణములు నైతము సమాపక క్రియలవలెనె వాక్య సమాప్తిని జేయునవై యుండును. కాన వాని యందలి తచ్ఛబ్ద వకారలోపము గలిగి స్వరసంధి జరిగిన స్థలముందు సంహిత ముఖండపదమందు వలెనె ప్రాణి యతని మహాకవులు ప్రయోగించిరి. ఉ.....కొల్వఁబూని యు । న్నా రటుగాక మీ కది మనంబున కప్రియమేని. (ఉద్యో. 3 ఆ. ౨౮౪.) గీ. అబల నీమంత్రబలమున నరుగుదెంచి । నాఁడ నీవాఁడనైతి మనఁ జయంబు । (ఆర. ౭ ఆ. ౨౬౦.) సీ.....కల్పించి, నాఁడఁ గావున నీమనంబునందు । (ద్రోణ. ౨ ఆ. ౧౭౦.) తే-గీ. నాకు దక్షిణయమములో 'నేర్చినావు' (3 ఆ. ౪.) పాపకవి చెన్నబసవపురాణములో 'తలంచినావు' (౧౨౭ పుట.) పుష్పగిరి తిమ్మన సమారకుశూరవిజయములో 'పలికినాను' (3 ఆ. ౧౦౪.) వ్రాల్చినావు. (౪ ఆ. ౨౨౫) దిట్టకవి నారాయణ రంగరాయ చరిత్రములో 'నడచినాము - పంచినావు' (౨ ఆ. ౧౭౧.) కంకంటి పాపరాజు ఉత్తర రామాయణములో 'హసించినావు' (౪౭ పు.) వచ్చినావు. (౧౪౭ పు.) వచ్చినాను (౧౨౦ పు.) ఇట్లు ౧౬-౧౭-౧౮ శతాబ్దములలో అనేక కవులు.....ప్రయోగించినారు." (బాలక. ౨౭౭-౨౭౮ పు.). "నన్నయ తిక్కన నన్నిచోడుఁడు ఎఱ్రన-జక్కన - మూరన శ్రీనాథుఁడు మొదలు పూర్వాంధ్రకవులు ఇవి ఏవీ వాడలేదు." (బాలక. ౨౩౦ పు.) గాణపత వివరణకర్త చూపినవి చాలవఱ కీ ప్రయోగముల లోనివె. "చూచినావు" (శుక. ౧ ఆ. ౧౭.) 'కనుపట్టకున్నావు' 'తిక్కవయినాను' (పార్వ. 3 ఆ. ౭౯-౮౦.) శా. కానీరా.....వి । న్నా నేనున్. (కళాంక. 3 ఆ. ౬౯.)" అనునవి చేర్పఁబడినవి. (గాణ. 3౧౪ పు) ఇట్టి రూపముల నర్వాచీన కవులు ప్రయోగించుటచే నివి నేటి వైయాకరణులు సంగ్రహించు టుచితమె కాని యథర్వణుఁడు వీని నుపదేశించె ననుట సరికాదు.

ణగా నిచ్చినాఁడ వింక. (శాంతి. ౨ ఆ. ౮౭.) తే - నీ.....చెంది। నా డ లోభాదు లొందవు నన్ను నింక. (శాంతి. ౪ ఆ. ౫౨.) గీ. నన్నుఁ గనలించి బ్రతుకఁ గన్నారు లేరు. (ఉ. హరి. ౪ ఆ. ౬౦ ప.) భట్టారకుఁడు "చదువుచున్న వాఁడను" మున్నగువాని వంటి రూపములను విశేషణరూపములుగనె కాక సమూపక క్రియా రూపములుగను బ్రయోగించుచు వచ్చెను. ఆంధ్రశబ్దచింతామణి యట్టి రూపములనె సమూపక క్రియలుగ సాధించుచున్నది. తరువాతఁ దిక్కన యజ్ఞ మొదలొక్కొన్న మహాకవులు 'చదువుచున్న వాఁడను - చదువుచున్నాఁడను. చదువు చున్న వాఁడు - చదువుచున్నాఁడు.' అను రీతిగల వకార ఘటిత రూపములు లుప్త వకారక రూపములును విశేషణములుగను సమూపక క్రియలుగను బ్రయోగించిరి. కావున వారి కాలము వాఁడగు నధర్వణుఁడు తచ్ఛబ్ద వకార పాతీక లోపము నుపదేశించినవాఁ డయ్యెను. (అథ VIII విష.) పిదప ధూర్జటి మొదలొక్కొన్న మహాకవులు డకార రేఫ లోప ఘటిత రూపములను సైతము— చదువుచున్నాను - చదువుచున్నాము మున్నగు వానిని సైతము—ప్రయోగించిరి. నేటి కాలపు సూరి యిట్టి వానిని (బా. క్రి. ౫౬ సూ.) సంగ్రహించుట యుక్తమె కాని సూరి ప్రాచీన మహాకావ్యభాషను మాత్ర మె సంగ్రహింప సుద్యమించినవాఁ డగుటంజేసి యట్టి రూపములను సాధించుట సరికాదనక తీరదు. (చూ. ౨ విష.) ఇట్టి రూపములు చింతామణి సాధితము లనెడి భ్రాంతి బాలపరస్వ త్యహోబల పండితులు చేసిన యపవ్యాఖ్యల మూలమున (ఆంధ్ర విష.) సూరికి సంభవించుటచే సూరి యిట్టి పొరపాటునకు లోనయ్యెను. ప్రయోగములు:—నన్నయ:— ఆ-వె.....కృష్ణ యనఁగఁ బంకజాక్షీ।యుద్భవిల్లెఁ బెరుఁగుచున్నది తత్స్వయం। వరము సేయుచున్నవాఁడు వాఁడు. (ఆది. ౭ ఆ. ౩౬ ప.) సీ. విషయోపభోగా భిలషణ మింకను నాకు వదలక పెరుఁగుచున్నదియుఁ గాన। ..... (ఆది. 3 ఆ. ౯౫.) సీ.....ధృతరాష్ట్ర నందనుల్.....ఆ-వె. నిద్రలేక తమకు నిలుచు నుపాయంబు। లొండు దక్కి వెదకుచున్నవారు. (ఆది. ౬ ఆ. ౩౮౧.) (ఇచటి స్వరయతిచే నిది సమానపదము కాదని శంకింపరాదు. తే-గీ. అనఘు మా మామ శకుని నాకై కడంగి. (సభా. ౨ ఆ. ౧౭౮.) సీ.....ప్రజాపతు। లం దదింతాత్మకుండైన యట్టి. (అశ్వ. ౨ ఆ. ౧౬౨.) ఇట్టివెల్ల—నాకై - ప్రజాపతు లందున్—సమానపదములు కావనఁ జాలముగదా.) వ.....అట బకా సురుండును ఆ-వె. ప్రొద్దు నేఁడు పెద్ద వోయె నిత్యము నిట। తెచ్చి యిచ్చు బలియుఁ దెచ్చి యీఁగ। నొల్ల కెలుఁగు లిచ్చుచున్నవాఁ డమ్మను। జాధముండు

మెచ్చుఁ డయ్యె నగుచు. (ఆది. ౬ ఆ. ౨౯౨-౨౯౩.) ఈనర్థమున రూపములు వ్యస్తముగాఁ బ్రయోగింపఁ బడుటయుఁ గలదు. మిథ్యాశ్రమము.....తపము। మానుగాఁ జేయుచు నున్నవాఁ డేల మసలెనో రాక। ..... (ఆర. ౧ ఆ. ౩౯౨.) చేయుచున్నవాఁడు మున్నగు సమూపక క్రియలందు "చేయుచు+ ఉన్న" మున్నగు రీతిని సపదాది నిత్యస్వరసంధియని యొఱుంగునది. 'చేయుచు నున్నవాఁడు - చేయుచునుండె - చేయుచునున్న' మున్నగు చోటులందు శత్రర్థక చువర్ణక పాఠీకసంధ్యభావమని యొన్ననగును. 'ఉన్నవాఁడు' అనునది సమూపక క్రియ యన్నను ననవచ్చును. సీ.....ఆ-వె.....కందర్ప బాధిత యగుచు నున్నయది ధరాధినాథ. (ఆర. ౨ ఆ. ౩౬.) ఇచట సైతము 'అగుచున్'। అనునది వ్యస్తమే యనియు 'ఉన్నయది' అనునది విధేయ విశేషణమునియు గ్రహింపవలయును. ఋష్ట. భూరి సత్వాలు సర్వలోక విభుల్ విభూతి సమృద్ధు లి। ద్ధోరు తేజులు నిన్నుఁ గోరుచు నున్నవా రమరోత్తముల్. (ఆర. ౨ ఆ ౮౯.) చ.....నిన్ను నీ సహో। దరులు నిరంతరంబును ముదంబునఁ జూడఁగఁ గోరు చున్నవా। రరిముదభేది.....(ఆర. ౮ ఆ. ౮౮ ప). సీ.....ఆ-వె..... .....। మునివరేణ్య శాపమునఁ జేసి యిప్పాట। నవసు చున్నవాఁడ, నా టఁ గోలె. (ఆర. ౮ ఆ. ౧౧౯.) వ.....నీవు నధర్మ ప్రవృత్తుండవై..... కారవుల శాపద యాపాదించుచున్నవాఁడవు. (సభా. ౨ ఆ. ౮౮ గద్యము) ఇట్టివి సమూపక క్రియ లనుటలో బాధయేమియు లేదు.

తిక్కనాదుల వాక్యకలు:—క. కరమున్నహించుచున్నాఁ । డరయ నతని వచన రచన నంతయుఁ దెలిసెన్. (ఉద్యో. 3 ఆ. 3౯౯.) తే-గీ. భీతనయుండు మాయపుఁ బెరకువలను। గగ్గ లొప్పించుచున్నాఁడు.....(ద్రోణ. ౫౬ అ. ౨౧౨) క. లక్కలు గాలినది మొన। లక్కట మాతల్లి మాకునై నెవ్వగతోఁ। బెక్కిడు మలఁ బఱచున్నది... ....(ఉద్యో. 3 ఆ. ౧3౬.) తే-గీ.....ఆడుఁ। బుట్టువులతోడ నీవును బుట్టినాఁడ। వు.....(విరా. ౨ ఆ. ౫౧.) (పుట్టినాఁడవు = పుట్టితివి.) క. గోవులకు వెనుకయై వెసఁ। బోవుచు నున్నారు..... (త్రిగర్తులు కర్త) (విరా. 3 ఆ ౧3౮.) క.....ఁడు। న్నారయుని పలుకుదురు నిజ। మారయ.....(ఉద్యో. ౨ ఆ. ౬ ప) సీ దేవలోకంబున నీవిస్వా డెవ్వత.....లోలాత్మఁగాఁ జేయుచున్నాఁడవు.....(స్త్రీ. ౨ ఆ. ౮౧.) ము...,.....కౌతూహలం। బెలయంగాఁ బ్రియకామినీ సహితుఁడై యే లెంచు చున్నాఁడు.....(ఆరణ్య. ౫౫ ఆ. 3౮3.) చ. అనఘుఁడు మిమ్ముఁ జూచుటకునై

యిట వచ్చుచుచున్నవాఁడు.....(ఆర. ౪ ఆ. ౧౫౦.) (ఎట్టాప్రెగడ.) గీ. మతీయు నినఁ జూచుచున్నాఁడు మగువ వాఁడె । దీప్తభుజుఁడైన కాళింగదేశ విభుఁడు. (ఆర. ౬ ఆ. ౧౫౪.) ఉన్న కల న వర్ణముల మీఁది వకారము లోపిం పఁగా నేర్పడిన శబ్దములు పైరీతిగల సమాపక క్రియల వంటి యాకారముతోనె యుండి వాక్య సమాప్తి నొదవించును. సంస్కృతము నందును నిట్టియెడల "అస్తి భవతీత్యాది క్రియా ధ్యాహారము సైత మక్కఱలేదని చెప్పఁబడెను. "ఆఖ్యా తాస్తిభాదయః - తేషాంచ ప్రధానత్వం వాక్య సమాపకత్వాత్ - అతఏవా ఖ్యాతే వాక్య సమాప్తిః.....క్త - క్తవతు - కృత్యైశ్చే త్యేకే ప్రాఖ్యాః - క్త్వాన్ స్త్వాదయః - తథాహి రామేణ వనం గతమ్. రామో రావణం హత వాన్-సాధుభిః రామః స్మర్తవ్యః - ఏషు భవత్యాది క్రియా ధ్యాహారో నాస్తి." (ముగ్ధ. దుర్గా. వ్యాఖ్య. ౩౧౬ సూ. వ్యాఖ్య.)

పయిరీతిగల వానిని విశేషణములుగా వాడుటయుఁ గలదు. సీ..... కాలుఁడు చావ నేరి కెద్ది తే-గీ. తతి యతండప్డు తెగటార్చు దాని నీవు । చేసినాఁ డవుగా మదిఁ బంత సొనిపి । యుడుకు టొక వెట్టే. (శాంతి. ౧ ఆ. ౩౮౨.) తే-గీ .....రూప విహీనులు దారు రూపు । గలిగి తొలుమేనఁ గొనటులఁ బల్కినారు. (కొనటి = కురూపి.) (ఆను. ౫ ఆ. ౯౩.) 'పలికినారు' అనునది విశేషణమె. ఇది సమాపక క్రియ వంటిది కాదు. (ఎవరు తొలుమేనఁ గురూపుల (కొనటుల)ను వెక్కిరించిరో వారు రూపహీనులు.) చ. జ్వరమున గుల్మపీడ నతి సారమునన్ బలు పుండులన్ మహో । దరమున వాత పిత్త కఫదారుణ రోగములన్ నిరంతరా । తురు లగు వారు నిర్దయతఁ దొల్లి వినోదము గాఁగ జీవులం । దరమిడి చంపినారు గురుఁ దల్లడ పెట్టినవారుఁ బార్వతీ. (ఆను. ౫ ఆ. ౧౦౩.) (ఇందు 'చంపినారు' అనునది సమాపక క్రియా స్థానమున నిల్చినది కాదు. జీవులను దొలుమేన నిర్దయముగాఁ జంపినవారును, గురుని దల్లడ పెట్టినవారును రోగములచే నిరంతరాతురులగుదురని యర్థము.) ఈసందర్భమున నిట్టి ప్రయోగములు పెక్కు సోదయాజిచేఁ బ్రయోగింపఁబడెను. "పై పద్యములలో 'పలికినారు' ఉద్దేశ్యము. 'రూపవిహీనులు' విధేయము. అట్లే 'చంపినారు' 'తల్లడపెట్టినవారు' అనునవి యుద్దేశ్యములు. 'ఆతురులగువారు' విధేయము." అను విషయము పై యానుశాసనిక పర్యవసందర్భ ముసు బట్టి యంగీకరింపకతీరదు.

లిడ్లాట్టుల డుజ్జున కెను - సు-వర్ణంబు లగు. ౧౬.
లిడాదేశంబగు డుజ్జునకు - ఎను - అనునదియు

లాదాదేశంబగు డుజ్జునకు - ను - అనునదియు నాదే
శంబులగు.

బాలవ్యాకరణ వివరణము. భూతంబునం దిగాగమం బగు. ౧౭.
భూతార్థవృత్తియగు ధాతువున కిగాగమంబగు.

౩౦౦ విష. లిట్టు వుజ్జు పరంబగునపుడు తివర్ణకం బగు. ౧౮.
ఇకారంబు మొదలి కు - ను - వు - క్రియావిభక్తుల
యను సూత్రముచే రుజ్జున కిత్వంబు. ప్ర. వండెను -
వండిరి. మ. వండితివి - వండితిరి. ఉ. వండితిని -
వండితిమి.

సంజీవని. ౩౦౦ విష:—౧౬ సూ - వ్యాఖ్య:—భూతార్థమునందును దద్ధర్తాదర్థము లందును ప్రథమపురుషైక వచనమున డుజ్జు నిలువదు. కాన లిట్టున కాదేశమగు డుజ్జునకు 'ఎను' అనునదియు లాట్టున కాదేశమగు డుజ్జునకు 'ను' అనునదియు నాదేశము లగునని సూరి సూత్రించెను. బా - క్రి - 3 సూత్రముచే లిట్టును, ౫ సూత్రముచే లాట్టును విధింపబడెననియు నట్టి లిఙ్లాట్టుల ప్రథమపురుషైక వచనమున 'డుజ్జు' బా - క్రి - ౮ సూత్రమున విధింపబడెననియు నట్టి 'డుజ్జునకే' ప్రకృత సూత్రముచే 'ఎను - ను' వర్ణకము లాదేశము లయ్యెననియు నెలుంగునది. బాలవ్యాకరణము పఱిమున ద్రుతము ను స్వరూపము గాన 'ఎను-ను' వర్ణకములలోని 'ను' ద్రుతస్వరూపము. చింతామణి పఱిమున నిట్టి రూపములు సాధువులు కావు. 'చదివెన్ - చదువుదున్' అని రూపసిద్ధికల్గును. నన్నయ భారత భాగమున "చదివెను - చదువును" అను 'ను' స్వరూప ఘటిత ప్రయోగ మెచ్చటను లేదు. (చిం. వి. పరి. ౧౩౮-౧౩౫-౧౩౬ విష.)

యవర్ణము వచ్చు ధాతువుల భూతార్థ ప్రథమైక వచనములగు 'ఆయెన్ - పోయెన్' మున్నగు వాని లోని 'యె' అనునది వ్యవహారమున నపభ్రష్టమై 'య' అనునదిగా వినఁబడుటయుఁ గలదు. ఇట్టి యెడల 'అ'త్వ ముండరాదని "అద్యఃక్రియాసు భూతార్థద్యోతిన మాదర్థగం వినా సర్వః" అను చింతామణి వచనము విశదపఱుచుచునే యున్నది. అట్లయినను నట్టివాఁడుక యాముక్తమాల్యదా కారునిచే నాదరింపఁబడినది. చ.....వసంతుఁడు దా దయచేసెఁగాక యా। యలె నిజశక్తి నా యనుచు నా పసకుం గొదవెట్టె నీసునన్. (ఆము. ౫ ఆ. ౧౩౩) ఇట్లె యొకరిని జూచి యొకరు వాడసాగిరి. "ఖా. అయ్యో నీసుతు గ్రద్ద తన్నుకొని పోయన్. (పంచ. ౧ ఆ.) (వేంకటనాథకవి.) మ. అని ఖాపావధి చెప్పి ముద్దలుఁడు

పోయున్ బోవ నాలోన. (పంచ. ౪ ఆ.) శా. అయ్యో న్నాలనజాము చొచ్చెఁ దడ వాయున్ వచ్చి.....(పంచ. ౪ ఆ) ఇయ్యని ప్రాయూదికంబులు." (బా. గు. ప్ర. ౩౧౩ పు. ద్వి. ము.) కవు లిట్లు విశ్రమస్థానమున బుద్ధిపూర్వకముగఁ బ్రయోగించుటచే వీనికి సాధుశ్వము నాధునిక వైయాకరణులు ప్రసాదించుట యుక్తమని తోఁచెడిని. ఇందు 'ఆయలె' అను నామక్రమాల్యదా ప్రయోగమును ద్రోసి వేయఁ జాలక శబ్దరత్నాకరకర్త యీ క్రిందిరీతిని మార్గాంతరమున సమర్థించెను. "ఆయలే. దే - అవ్య. (ఆ+అ+లెమ్ము.) అనాదరమును దెలిపెడిని. చ.....ఆ। యలె నిజశక్తి నా.....(ఆము. ౫ ఆ.)" (శ-ర). కవులు కోరి చేసిన ప్రయోగము ని ట్లన్యథాకరించుట సరికాదని తలఁచి కావలయు సూ - రా - నిఘంటుకర్త లిట్లు వ్రాసిరి. "ఆయలె (లే) అవ్య (౭. అను. ఆయిన్+లే = అయినదిలే. ఇది క్రమముగా భ్రష్టమై 'ఆయలే - ఆయలె' అని యైయుండును. ('ఆ+అ+లెమ్ము' - అని - శ - ర.) ఆనాదరమును దెలుపును. చ.....ఆ। యలె నిజశక్తి నా..... ...(ఆము. ౫ ఆ. ౧౩౩.)....." (సూ. రా. ని.).

౧౭ సూ - వ్యాఖ్య:—భూతార్థవృత్తియగు ధాతువున కిగాగమం బగునని భూత సాధారణముగా వచించుటం జేసి 'వచ్చితిని' మున్నగు సమూపక క్రియలందే కాక "వచ్చినది - వచ్చినన్" మున్నగు భూతార్థక విశేషణ చేదాద్యర్థకములందు సైతము 'ఇ' గాగమం బగునని యెఱుంగునది. 'ఇక్' అని కిత్తుగా నుపదేశించుట చేత ధాతువునకుఁ దుదిని నిల్చునని గ్రహింపఁబడును. క్త్వార్థమందు వచ్చు 'ఇ' అనునది (బా. క్రి. ౩౮ సూ.) ప్రశ్లేయ మగుటంజేసి వేఱుగఁ జెప్పఁబడెను.

౧౮ సూ - వ్యాఖ్య:—లిట్టున కాదేశమగు 'వుష్ణు' అనఁగా 'వు - ఱు, ను - ము' అను వుష్ ప్రత్యాహారము. ఈ ప్రత్యయములలో నేది పరమైనను ధాతువునకు 'ఱి'వర్ణకము చేరును. 'వుష్ణు' పరమగునపు డనుటచేతఁ బ్రథమపురుషైక వచన బహ్వవచనములు పరమగునపుడు 'ఱి'వర్ణకము రానేరదని యెఱుంగునది. ప్ర. వండు+ఇ+ఎను = వండెను. అపదాది స్వరనిత్యసంధి (బా. సంధి. ౧౧ సూ.) యయ్యెను. వండు+ఇ+రు = వండిరి. ఇట, బా - తత్స - ౩౬ సూత్రమగు "ఇకారంబు మీఁది కు - ను - వు - క్రియావిభక్తుల యుత్వంబున కిత్వంబగు." అను సూత్రముచేఁ బ్రథమపురుష బహ్వవచన రుప్రత్యయోకార మికారమయ్యెను. ఇట్టి యిత్వము 'రుష్ణు' పరంబగునపు డనఁగా 'రు వు-ఱు-ను-ము' అను రుష్ ప్రత్యాహార ప్రత్యయములలో నేది పరమైనను వచ్చునని సూచియే వివరించెను. ము-వండు+ఇ+తి+వు = వండితివి. ఇట్లె తక్కినవాని ప్రక్రియ నరయునది. ఉత్తరు

పురుషైకవచన 'ను' ప్రత్యయము ద్రుతస్వరూప మగుటచే వాని యుత్వమున కిత్వము వచ్చిన 'వండితిని' మున్నగు వాని లోని 'ని' అనునదియు ద్రుతస్వత్వ రూపమె యని గ్రహింపవలెను. కావున బా - సంధి - ౨౦ సూత్రము చొప్పున 'వండితిన్ - వండితి' అను రూపములును లభించును. చింతామణి పట్టమున ద్రుతము నకార స్వరూపమె యయిననను 'వండితినిన్' అనునది చింతామణి సమ్మతరూపముగానఁ దత్పట్టమునందు 'వండితినిన్ - వండితిని - వండితిన్ - వండితి.' అను రూపములు సిద్ధించునని యొఱుంగనగును. ప్రయోగములు:—చ. ఉరుతర.....కాం। చిరి నవసౌరభ.....(సభా. ౧ ఆ. ౧౭౩). క.....యదో। ద్ధతిమైఁ బరాజితులఁ జే। సితి వారల కిట్లు.....(సభా. ౨ ఆ. ౧౮౬.) ఉ.....థారుణీతలం। బెల్లను నొడ్డి యోటువడియైన్.....(సభా. ౨ ఆ. ౧౯౪.) క. తెల్లము నేసితిరి బ్రదికితిమి మీకరుణన్. (విరా. ౧ ఆ. ౧౪౨.) క.....అతి నిర్మల సఖ్యము చేసితి బ్రహ్మాదులును...(శాంతి. ౬ ఆ. ౪౫౪.) భావిని వివఱించు భూతము:— క. మానవపతి నన్నెక్కఁ। డానవు నీవనియొనేని ద్రౌపదికడ స। మ్మానమ్ము వడసి మెలఁగుదు। నా నగరుల నృత్యగురువ నఁగలవాఁడన్. (విరా. ౧ ఆ. ౬౦.) సీ.....సిద్ధుఁ డయురుండు మీయేడ్పు, లాలించి దయ బాలు నసువు లొసఁగె ఆ-వె. నేని మేలకాదె యిది యేల పోయెద। రనిన.....(శాంతి. 3 ఆ. 322 గృధ్రజంబుకోపాఖ్యానము లోనిది.) కొన్ని వింతభూతములు:—క..... వంశహీనత మమ్ముం। జేరక యుండఁగఁ దగఁ బరిహారము నేసి తది యేల యవగుణ మయ్యెన్.('అది యేల యవగుణ మగును'అని వాడఁదగిన స్థలము.)(ఆను.౨ఆ.౨౧౬) క. నెయ్యము సెడినను మాటల। తియ్యఁ దనము వట్టి పగ యుదిన్ మఱచినఁ జా। వయ్యం జేటయ్యఁ గలఁ।యయ్యె నొకటి మూడుఁగాక యది మేలగునే. (శాంతి. 3 ఆ. ౨౫౬.) (ఇటఁ జావుగాని చేటుగాని కలఁకగాని యొకటి మూడు (సంభవించును) నని యర్థము) ఆ-వె. ఎచట మెలఁగె నేమి! యొట్లుండె నేమి! దా। నేమి నేసెనేమి యెల్ల సంగ। ములును విడిచెఁ గుడుపువలన నియతి గల్గు। యతికి మోక్ష వీథి యాట పట్టు. (ఆను. ౫ ఆ. ౮౩.) (ఎచట మెలఁగుఁ గాక - ఏమిచేయుఁ గాక..... ఏమిలోపము. సుఖానుభవమున నియతిగల మునికి మోక్షము సులభమని యర్థము.) సీ.....। ఎంత కోపించిరో యేమని పగచిరో, తృణనెట్లు తూలిరో దిక్కు మాలి। ర.....(భాస్క. అయో. ౧౭౧ ప.) (దశరథ బాణ హతుఁడై పలవించు బ్రాహ్మణకుమారుని వాక్యములు. ఆతని తలిదండ్రు లింకను వగచుచునే యుందురు గాన నిట వర్తమాన క్రియలు ప్రయోజ్యములు.). వర్తమానమున

భూతము:—కా.....వీఁడె వ। చ్చెం గుంతీసుత మధ్యకుండు.....(విరా. ర ఆ. ౯౫). "కొన్నియెడలఁ ద్వరితార్థ సూచకంబయి భావిని భూతంబు చూపట్టిడి. ఉదా: ఉ.....కా। వచ్చె సుదర్శనాయుధుఁడు.....(భాగ. ౧౦ స్క. ప్రౌఢ. క్రియా. ౭ సూ.)". యత్తచ్ఛబ్దాన్వయ భూతము:—ఈమంత్రంబునని వెయ్యేని సొక్క వేల్పు నారాధించి తవ్వేల్పు సీ కోరిన యట్టి పుత్త్రకుల నిచ్చు. (ఆది. ౫౫ ఆ. ౧౮ ప.) సీ.....। ద్రోణ గాంగేయులు దురిత విదూరులు ని న్నెద్ది గఱపిరి నెమ్మితోడ। దానిన చేయుట ధర్మవు.....(ఆది. ౮ ఆ. ౪౩) ఆ.వె. ఇందు లక్ష్య మెవ్వఁడేనె నాతని వరి। యింపు నెమ్మికోడ నిందువదన. (ఆది. ౭ ఆ. ౧౭౨.) సీ.....కములాఁ యెవ్వరి, యింటఁ దానుండె నయ్యింటి వలనఁ। బెఱవారు చనకుండ.....(ఆది. ౮ ఆ. ౧౧౫.) తే-గీ. వీర లిరువుర మాన్యులు వీరితోడి। కయ్యమున కీడ్వ మనమంత గాలుద్రవ్వ। వలవ దెచ్చోట నెదురుగా మెలఁగి రచట। మనరథం బల్లనల్లన చనఁగ నిమ్ము. (విరా. ౫౫ ఆ. ౧౦.) క. ధృతరాష్ట్రుం డిట మీఁదను। సుతులును శకునియును సూత సుతుఁడును దను నే। గతి నడపించిరి వారల। మతమె యనుష్ఠించుఁ గాక మరలం బడునే. (ఉద్యో. ౧ ఆ. ౩౧౭.) చ.....నీగురువు.....ఎట్లు నె। ప్పె నటుల భక్తిమై నడవు (ము) .....పెంపెసలార..... (విరా. ౧ ఆ. ౩౫౩.) చ.....ధీరతయున్ వెరవుం జలంబు నె। వ్వరి దెసఁ గాంచి తెక్కుడుగ వారి నుతింపుము.....(కర్ణ. ౩ ఆ ౩౮.) ఎ-గీ.....అచ్యుతుండు। నెట్లు దనకు రుచించెఁ దానట్లు సేయు. (ద్రోణ. ౫౫ ఆ. ౬౭౯.) క. మున సంవాదం బెవ్వరు। విసిరి నియతి నజ్జనులకు విభవము.....కల్లు నుత్పలనయనా. (ఆను. ౫౫ ఆ. ౩౦౮.) తే-గీ.....ఆహంస డిభకు లే నాఁట నేది। నడపి రది చెల్లుఁగాక వర్ణములకెల్ల. (ఉ. హరి. ౮ ఆ. ౧౦౩ ప.)

ధాతువుల భూతార్థక విశేషణ రూపములు సంయుతము విధేయతా విషయమందుఁ దచ్ఛబ్దంబుతోఁ గూడినవై భూతార్థక సమాపక క్రియల స్థానము నధిరోహించును. అయ్యవి విశేషణ మాత్రములుగను నుండవచ్చును. ఉ. ఆదిజుఁడైన బ్రహ్మ యుదయంబున కాస్పద మైనవాఁడు వే। దాది సమస్త వాఙ్మయములందుఁ బ్రశంసితుఁ డైనవాఁడు.....(సభా. ౩ ఆ. ౯౮.) తే-గీ.....ఆఁడుఁ। బుట్టువులతోడ నీవును బుట్టినాఁడ। వట్లు. (విరా. ౩ ఆ. ౫౦.) తే-గీ. నీతనూజుల నిక్కమ నిగ్రహింపఁ। దలఁచినాఁ డస్మహాత్ముండు.....(ఉద్యో. ౩ ఆ. ౩౧౮.) సీ. సంప్రీతి నొసగంగ జన్మించినాఁడవు. (ఉద్యో. ౮ ఆ. ౫౯.) చ.....ఇమ్ము

హిన్ । జననము నొందినారరు.....(ఆర. ౪ ఆ. ౧౪౧.) సీ.....కల్పించి। నాఁడఁ గాపుర సీమనంబునందు.....(ద్రోణ. ౨ ఆ. ౧౭౦.) విశేషణముగాఁ బ్రయోగించుట:—క. జనపతులు రాజసూయం । బొనరించినవారు శక్రు నొద్దన్ సురపూ । జ లొందుచుండుదురు. (సభా. ౧ ఆ. ౮౮.) సీ.....తే-గీ..... దాని నీవు । చేసినాఁడవుగా మదిఁ జింతసేసిపి యుడుగుట. (శాంతి. ౧ ఆ, ౨౮౭.)

కల జ్ఞానుబంధంబు లృట్టు పరంబగునపు డగు. ౧౯.

లృట్టు పరంబగునపుడు ధాతునపుగు 'కలజీ' అనునది యను ప్రయుక్తంబగు.

బాలవ్యా. జీత్తు పరంబగునపు డుత్వంబున కత్వంబగు. ౩౦.

వివరణము జీత్తు పరంబగునపుడు ధాతువు నుత్వంబున కత్వంబగు.

౩౦ విషయము కలజీ పదజులు పరంబు లగునపుడు నుగాగమం బగు. ౩౧.

ద్రుతకార్యంబు. ప్ర. వండఁగలఁడు - వండఁగలరు. వండఁగలదు - వండఁగలవు. మ. వండఁగలవు - వండఁగలరు, ఉ. వండఁగలను - వండఁగలము.

సంజీవని. ౩౦ విష:—౧౯ మొ. ౩౧ సూ:—లృట్టు పరంబగునపుడు ధాతువునకు 'కలజీ'అనునది యను ప్రయుక్తమగును. వర్తమానార్థమునందు 'ఉన్న' అనునది చేరునట్లె భవిష్యదర్థమున ధాతువు తుదిని 'శల' అనునది చేరును. జీత్తు పరంబగునపుడు ధాతువు తుది నున్న 'ఉ'కార మకార మగును. (విస్తర.) భవిష్య

విస్తర. ౩౦ విష:—ఆంధ్రభాషానుశాసనమున నీ జీత్తులగు ప్రత్యయము లెల్ల 'అ'కారాదులుగనె యుపదేశింపఁబడెను. అట్లగుటచేత పత్వ వత్వాది విధులు "అకారాది ప్రత్యయములను మధ్యమపురుష ము డు వర్ణకములును పరమగు నపుడు చే - ఇంచేల చేకారమునకును తలఁచే మున్నగు కొన్ని ధాతువుల చేకార మునకును పకారము బహుళముగా నాదేశమగును." (ఆం. భా. అ. క్రియా. ౭౬ సూ.) అనురీతి నుపదేశింపఁబడెను. కాని యీ చేసిన మార్పు ననేక స్థలము లందు గ్రంథకర్తఅటచే "చొరుక - చూడుక - తేరుక - (క్రియా. ౭౭ సూ.) ఏతేయక - (క్రి. ౭౮ సూ.) చాయక నోయక" (క్రియా. ౮౫.) మున్నగు ననిష్టరూపములు దుర్వారము లగుచున్నవి. "అకారాది ప్రత్యయములు పరమగు నపుడు అగు - వచ్చు - చొచ్చు - చూచు - ఇచ్చు - తెచ్చులకుఁ గ్రమముగా కా - రా - చొరు - చూడు - ఈ - తే - తేరు - లగును. అగుచోఁ బ్రత్యయ

దర్థము నందలి 'కలజీ' యనునదియుఁ గర్త్రర్థమునఁ దలి 'కడుజీ' అనునదియుఁ బరంబు లగునపుడు పైసూత్రము చొప్పున వచ్చిన 'అ'త్వమునకుఁ దర్వాత 'ను' అనునది యాగమంబగును. 'ను' అనునది ద్రుతస్వరూపము గాన బా - సంధి - ౧౬-౧౭ సూత్రముల చొప్పున 'కలా'నుబంధ కకారము గకారమగుటయు దానికి ముందున్న ద్రుతమునకు ఖండపూర్ణ బిందుసంశ్లేషములు పర్యాయమున వచ్చుటయు సంభవించును. ఉదా:—వండు+అ+ను+కల+డు=(బా. క్రి. ర-వ-౧౨ సూ.)వండఁగలఁడు-వండంగలఁడు-వండన్‌గలఁడు. మొ. ఇట్లె తక్కిన పురుషవచన రూపముల ప్రక్రియ నరయునది. జి+ఇత్ =జీత్ =జీత్తు. జకార మిత్తుగాఁ గలది బిందుపూర్వకంబగు. (బా. తత్స. ౧౯ సూ.). 'జీ' అనునది యిద్వర్ణముగాఁ గాది పరమగునపుడు ముందటి 'ఉ' కారము 'అ'కారమగును. (౧౨౭ విష. చూ.) తిర్యగ్జడ కర్తృకత్వమున - వండు+అ+ను+కల+దు (బా. క్రి. ౧౨ సూ.) = వండఁగలదు. ఇట్లె 'వండఁగలవు' అనురీతి రూపములను సాధింపనగును. ఋషాతీక కర్తృకత్వమున నేకవచనమందు 'వండఁగలదు' అనియుఁ, బహువచనమునందు 'వండఁగలరు' (బా. ఆశ్చ్. ౩౬ సూ.) అనియును రూపములను సాధించుకొనునది. "ఈ సుగాగమవిధాన మనాఁదికాల్పక మునియు మూల మొదటి యచ్చు లోపించును." (ఆం. భా. అ. క్రి. ౭౭ సూ) "ఏతేంచు మున్నగు వాని లోని తెంచునకును - తే - తెరులగును." (ఆం. భా. అ. క్రి. ౩౮ సూ.) ౭౭ సూత్రము నందువలె ౭౮ సూత్రమునఁ బ్రత్యయాది స్వరలోప మిందు విధింపఁబడలేదు. అనువృత్తి చేయుదు మందురేమో? అనువృత్తి చేసినచో "ఏతేరుక" అను ననిష్టరూప ముప్పతిల్లును. అనువృత్తి చేయనిచో 'ఏతేయక' అను రూపము సిద్ధింపఁదీరదు. ఇట్లె యీసందర్భమెల్లఁ జెడినది. "అకారాది ప్రత్యయములు ము - డు వర్ణకములును పరమగునపుడు - చచ్చు - సొచ్చులకుఁ గ్రమముగా 'చా (చావు - ముద్రణ భ్రష్టము కాఁబోలును.) నో, నోవు' బహుళముగా నాదేశములగును." (ఆం. భా. అ. క్రి. ౮౫ సూ.) ఇందును బ్రత్యయాది స్వరలోపము విధింపఁబడలేదు గాన 'చాయక - నోయక' అను ననిష్టరూపములు గల్గుచున్నవి. ప్రత్యయాది స్వరలోపము చెప్పినచో "నోవుక - చావుక" అను ననిష్టరూపములు గల్గుచున్నవి. బాలవ్యాకరణ సూత్రములకుఁ దలవిఱుపులుపెట్టి స్వీకరించునపుడు జాగ్రత్త యధికముగా నుండవలయును. ఈవిషయమును సంబంధించిన పెక్కు స్థలము లిట్లె దూషితము లయినవి. ఇట్లె ౮౬ సూత్రమునందును 'నాయక = నాయమి' మున్నగు ననిష్టరూపములగు. సూరి ప్రక్రియ కిట్టి చిక్కు లెంతమాత్రమును గల్గనేరవు.

నుబ్బంతములు మీఁదఁ గలఁ డిత్యాది కలుగు ధాతురూపములు చేరుటం జేసి పైరూపములు గలిగెనని యు ముందె యుక్తము." (బా. సా. పే. 3౯౧ పు). ముందె యుక్తమనఁగా 3౮౬ పుటలోఁ జెప్పఁబడెనని యాశయము. కాని పేటికా కర్త 3౮౬ పుటలో నీరూపము లనావశ్యకములని చెప్పలేదు. "శత్రర్థక చువర్ణ భావ లక్షణ నుజులకు వర్తమాన భావికాల స్పష్టీకరణశక్తి లక్షణము ననుసరించి కలదని చెప్ప నవకాశము లేమిఁజేసి లక్షణకర్త యిమ్మార్గము ననుసరించెనని తోఁచెడి." (బా. సా. పే. 3౮౬) అని వ్రాసెను, శత్రర్థక చువర్ణకాంతములతో నుండు ధాతు లద్రూపములు చేరునపుడు వర్తమానార్థ స్పష్టీకరణము సంభవింపదనుట సత్యముకాదు. భావలక్షణార్థక నుబ్బంతముతోఁ గలుగు ధాతు లద్రూపములు చేర భావ్యార్థము తోఁచునని తలంచుటయు నసంగతమె. "భావలక్షణము - చైత్రుండు వండ నతిథి వచ్చెను." (బా. క్రి. ౪౦ సూ. వి.) అనురీతిగల భావలక్షణార్థక నుబ్బంతముతోఁ గలుగు ధాతు లద్రూపములు చేరుననుట కేవలము నసంగతము. భావలక్షణార్థమున నేమో వివేకింపక పేటికాకర్త యట్లు భ్రమించెను.

కలుగు ధాతుజన్యరూపములు - కలఁడు - కలరు మున్నగునవి ప్రత్యేక ప్రయోగార్హము లయి వెలయుచున్నను నందు "కలను - కలము - కలవు" అను రూపములు భవిష్యదర్థక క్రియలలో నిల్పుట ప్రాచీనకవి సమ్మతము కాదు.

"కలుగున కస్త్యర్థంబునందు లట్టు పరంబగునపుడు కల యగు. ౧౦౪సూ. ప్ర. కలఁడు. కలరు. కలదు. కలవు. మ.కలవు. కలరు. ఉ. కలను - కలము". (బాల. క్రియా). "త్రర్థంబునంగలా దేశంబు విభాషనగు. ౧౦౫ సూ. ఎఱి యెడల లోపంబిట నిత్యంబు, కలవాఁడు - కలుగువాఁడు." (బా. క్రి. ౧౦౪-౧౦౫ సూ). ఈకలా దేశము కలుగుధాతువున కస్త్యర్థకత్వమందును బ్రాప్త్యర్థకత్వమందును లట్ పర కర్తృకమున నిత్యముగాఁ గల్గును. అస్త్యర్థకమగు నకర్మక కలుగుధాతురూపములు కలాదేశకలితములు:—"(వాఁడు) కలఁడు - (వారు) కలరు - (అది) కలదు - (అవి) కలవు - (నీవు) కలవు - (మీరు) కలరు - (నేను) కలను - (మేము) కలము" అనునవి ప్రత్యేకప్రయోగార్హములై యూత్రమే కన్పట్టుచున్నవి. అందు "కలను కలము కలవు" అనునవి నన్నయభారతభాగమునఁ జూపట్టలేదు. ఇంకఁ బ్రాప్త్యర్థక కలుగుధాతుజన్య కలాదేశకలితరూపములు:—"కలవాఁడను - కలవారము - కలాఁడను - కలారము - కలవాఁడవు - కలవారరు - కలాఁడవు - కలారరు - కలఁడు - కలరు - కలవాఁడు - కలాఁడు - కలవారు - కలారు" అనునవి ప్రత్యేకప్రయోగార్హములగుచును భవిష్యదర్థక క్రియానుబంధములగుచును మహాకవులగ్రంథము

లందు వెలయుచున్నవి. భవిష్యదర్థకక్రియలలో "కలను - కలము - కలవు". అను తచ్ఛబ్దరేఫ డకార లోపకలితరూపములను నన్నయతిక్కనలకాక ప్రాచీన మహాకవు లెవ్వరును బ్రయోగింపరు. అట్టి 'చేయుఁగలను - చేయుఁగలము చేయుఁగలవు' అనియెడు భవిష్యదర్థక సమూహక్రియారూపములను బ్రాచీన భాషాను శాసనతత్పరుఁడగు సూరి సాధించుట యుక్తముకా దనకతీరదు. అట్టి రూపములు చింతామణిచే సాధింపఁబడుచున్నట్లుగ బాలసరస్వత్యాహోబలపండితులుచేసిన చింతామణిసూత్రముల యపవ్యాఖ్యలే సూచించుచు యిట్టిరచనకు మూలమని గ్రహింపనగును. (అజ విమ). "ఘుటింపఁగలవు - చేయుఁగలవు - .....ఘుట్టింపఁగలను - చేయుఁగలను.....ఇత్యాది". (అహో. ర౮౦పుట). సోమయాజిసైతము భవిష్యదర్థకక్రియలను బ్రయోగించుచఁపుడు నన్నయరీతిని దచ్ఛబ్దవకారఘటితరూపములను మఱియు లుప్తవకారకరూపములను వాడెనేకాని రేఫ డకారలోపరూపములను (చేయుఁగలను. చేయుఁగలము. చేయుఁగలవు) దచ్ఛబ్దవాకార లోపరూపములను (చేయుఁగలఁడు. చేయుఁగలరు) వాడలేదు. ఎట్టాప్రెగడ వాకారలోపరూపములను వాడినను రేఫ డకారలోపరూపములను వాడలేదు. ఇట్లని "చేయుఁగలను - చేయుఁగలము-చేయుఁగలవు" అనురీతి రూపములు నేఁడసాధువు లనరాదు, అట్టివి సయిత మర్వాచీనకవులచే బ్రయుక్తములయి యున్నవి.

ప్రయోగములు:—నన్నయ—వ.....మాపంచిన విధంబ చేయుంగల వారము. (ఆది. ౭ ఆ. 3౨ వచ). తే-గీ. ఈతఁ డొడ్డిన ధనరాశు లెవ్వియైనఁ। బోడిగా నీకు నీఁగలవాఁడ నేను (సభా. ౨ ఆ. ౧౭౪ ప). క.....మనుజులఁ। గావంగలవార మేము గౌరవయుక్తిన్. (ఆర. 3 ఆ. 3౮౪). తిక్కన:—క... మానవపతి నన్నెక్కఁడి। దానవు నీ వనియెనేని ద్రౌపదికడ స। న్మానంబు వడసి మెలఁగుదు। సానగరుల నృత్యగురువ ననఁగలవాఁడన్ (విరా. ౧ ఆ. ౯౦). వ. అయ్యుర్వీశ్వరుండు మత్పూర్వ వృత్తం బడిగె నేనియు ధర్మపుత్రుతోడి మైత్రిం దగిలి యతని పాల వసియింతు ననఁగలవాఁడ. (విరా. ౧ ఆ. ౭3 వచ.) వ..... అమ్మహీపతి నీ వెవ్వరివాఁడవని యడిగెనేనిఁ బాండవాగ్రజునకు బానసంబు సేయుదు ననఁగలవాఁడ. (విరా. ౧ ఆ. ౮౪.) ఏవ్వరైనను మనవార్త లడిగిరేని వ్రైవృతనఁబున మమ్ము విడిచిపోయి రట యెఱుంగ ననఁగలవారు (విరా. ౧ ఆ. ౧౧౫ వచ). మ.....ఁడు। స్నతిఁ బొందంగలవారమై యునికిం కృష్ణా నేఁడుగా వచ్చెనే (ఉద్యో. 3 ఆ. ౮౦). చ. జనులు వినంగ రాజ్యమున సాము గొనంగలవార మన్న. (ఉద్యో. 3 ఆ. ౧౪౨). క. కియ్యము సేయక తగు సా। హాయ్యము సేయఁగలవాఁడ

నని పలికితి (భీష్మ. 3 ఆ. ౨౯౬). ము.....ఏతత్కూరతా ఘోరచే । ష్టలు మూనంగలవాఁడఁ బఱి గురువై సుధించె సద్బోధమున్ (శాంతి 3 ఆ. 3౨౫). ఉ. ఎవ్వారు సూచినం జగము లిన్నియు గెల్వఁగలారు లావునన్ (భీష్మ. ౨ ఆ. ౧౧). క. క్రేపులు, దోఁ, రా దుర్గతి । ప్రాపింపఁగలాఁడు (ఆను. 3 ఆ. ౭౦). ఆ-వె. సం । కరము సేయఁగలరు గలియుగమున (ఆర. ౪ ఆ. ౨౨౨). క. జపనియరుస్వా థ్యాయ । ప్రపంచములు విడువఁగలరు బ్రాహ్మణులు జనా । ధిప శూద్రులు విపు లతపః । తపితులు గాఁగలరు వినవె కలికాలమునన్. (ఆర. ౪ ఆ. ౨౧౯). క.....ధరణీ । సురులు గడఁగి వాణిజ్యము । గరిసనమును జేయఁగలరు గలి కాలమునన్ । (ఆర. ౪ ఆ. ౨౯3). ము. ధరణీరక్షణ మూచరింపక న్నపుల్ దర్పం బునం బళ్యతో । హారులై సాధులఁ ద్రోచి చేకుఱు తదీయ స్త్రీధనక్షేత్రముల్ । హరి యింపంగలవారు. (ఆర. ౪ ఆ. ౨౯౯). ఇట్టిరూపములను జూచి భ్రమించికా వలయు సర్వాచీనకవులు రేఫడకారలోపకలుషితరూపములను బ్రయోగింపరి. "కలఁడు మున్న గురూపముల మధ్యస్వరము దీర్ఘ మగుటయుఁ గలదు. ౧౭..... వై తాళికాఁబోలుఁ నీ । యన గానున్నఁ గలావె యున్నలకు నీ యంచత్పరిభావోన్న తుల్. (ఉ. రా. ౧౪౭ పుట). సకలమహీపులు నీము పట్టికిని జేకు । ఱంగలా వంగ లార్వఁ గురంగనయన.. .....కలాను (సమార. ౨ ౧౭౧; ౪-౪౦; 3-౨౫౪; ౫ ౧౭౯)". (ఆ. భా. అ. క్రియా. ౧౭ సూ). "కలాను ప్రభృతిరూపంబులుం గొన్నియెడలఁ జూపట్టెఁ. ఉదా:—ఒసి మొక్కింత గలాటొలేదో? (మల్లభూ. నీతి ౭౭).....ఇటువంటి ఛాందసము లెన్నైన్నం గలావు (దశా. 3 ఆ. ౬౬)... .....వియోగవేదనం బిక్కఁగలాని. (దశా. ౨ ఆ, ౨౪). ఇవి ప్రౌఢప్రయోగ ములు" (గాణ. క్రియా. ౩౪౭ సూ. వివ). ఇట్టిని ప్రౌఢప్రయోగము లనుట కంటె నప్రౌఢప్రయోగము లనుట లెస్స.

ప్రాచీనులు ప్రాక్తన్యర్థక కలుగు ధాతు రూపనులను "కలఁడు=కలవాఁడు" అనురీతిని బ్రత్యేకముగాను బ్రయోగించిరి. క. మగఁటిమి గలఁడనియెడు న । మ్మిగఁ జూచుచునుండు విషము మ్రింగిన యేఁడన్. (ఉదోగ్ ౧ ఆ. 3౧౫) నీ..... మహితవిభవ । ఖనియగు శిశుపాల తన యుండు దోర్దర్ప, ధుర్యుండు ధృష్టకేతుండు సమర. తే-గీ. లంపటుండు శిఖండియు లావు తెంపు । గలరు నీయెడ ననుర క్తి గలరు సాలఁ బెంపు గల రుక్కుముట్టిన తెంపు గలరు । కోరి పతులుగఁ జేయు మక్షోహి ణులకు. (ఉదోగ్. ౪ ఆ. ౧౦౯.) ఉ. పాడియు సత్యముం గలరు పాండు తనూ జులు.....(భీష్మ. ౨ ఆ. ౨౬౦.). అస్తర్థమునందలి "కలఁడు - కలరు - కలవు"

మున్నగు వానికి సయితము ప్రత్యేక ప్రయోగము గలదు గాని "కలవు - కలను - కలము" అను వానికి భవిష్యద్గర్థక సమాపక క్రియలలో ననుబంధరూపమగు ప్రయోగము లేదు. క.....భూవరులెల్ల నొక్కట । ద్రోవదికై తొడరి యత నితోఁ బెనఁగి కడుం । జేవ సెడి పోవునప్పుడు । నీ వచ్చుటఁ గలవొ లేవొ నిక్కము చెపుమా.' (విరా. ౪ ఆ. ౩౧౧.)ఆ-వె. ఎచట నున్నవాఁడ వేమైతిఁ బ్రాణానఁ గలవె యేను నిన్నుఁ గాన కునికి. (ద్రోణ. ౧ ఆ. ౩౬౨.) క. వసుదేవసుతుం । డా నేనఁ గలఁడు దత్సను । నీసేనం జూపుమా నరేశ్వర నాకున్. (ఉద్యో. ౨ ఆ. ౩౦౮). క.....దు । ర్మతి కిహమున్ బరమున్ గలదె.....(ఆది. ౬ ఆ. ౨౭౪.) చ.....వాని భూతికిన్ । వెఱఁగని వారునుం గలరె. (ఆది. ౬ ఆ. ౧౯౫.) (చూ. ౨౯౬ విమ. ౩౧౮ VIII విమ. 3౪౪ విమ.)

లాట్టు ధ్వని పరంబగునపుడు దుగాగమం బగు. ౩౨. ప్ర. వండును - వండుదురు. మ. వండుదువు - వండుదురు. ఉ. వండుదును - వండుదుము. లాడర్థంబుల యందోలి నుదాహరణంబులు వక్కాణించెద - తద్ధర్మంబు:—కులాలుఁడు కుండలు వానును. తచ్ఛీలంబు - జ్వలనజ్వాలంబు లుప్పరం బెగయును. సంభావన:—ఇప్పుడు వాఁడింట నుండును. సంప్రశ్నము:—ఉందునా? పోదునా? సాతత్యము:—సర్వంబునం దీశ్వరుండుండును. సర్వం బీశ్వరునియం దుండును. వర్తమానంబు:—మేన నిప్పుడుం బులకలు వొడమెడును.

బాలవ్యా. వర్త్యమానవిధిచే బ్రాయికంబుగ వర్తమానంబు
౩౦౩ విషయము. నం దెడుగా ద్యాగమంబులగు - భావి - తెప్పువచ్చును. ఆశీస్సు - శుభం బగును. వచ్యర్థంబుల కొకా నొకచో భూతంబున లాట్టు గానంబడియెడును.

లాట్టు ధ్వని పరంబగునపు డెదగాగమంబును బ్రథమ 'ను' వర్ణకంబు పరంబగునపు డెడు గెడి గాగమంబులును బవాళేంబుగా నగు. ౨౩.

ప్ర. వండెడును - వండెడిని - వండెదరు. మ. వండెదవు - వండెదరు. ఉ. వండెదను - వండెదము.

తిర్యగ్జడంబులు వాచ్యంబు లగునపుడు లిడ్లాట్టుల

ప్రథము బహువచనంబున కేకవచనంబగు. ౨౫.
చిలుకలు వలికెను - చిలుకలు వలుకును - చిలుకలు వలికెడును. మేఘములు గర్జిల్లెను-మేఘములు గర్జిల్లును. మేఘములు గర్జిల్లెడును.

సంజీవని. 30౨ విష:—౨౫ సూ - వ్యాఖ్య:—'డుజ్ రు వు రు ను ముఖ్' అను వానిలో (బా. క్రి. ౮ సూ.) డుజ్జునకుఁ దర్వాతి 'రు' అనునది తుది ఇకార ముతోఁ గూడి 'రఖ్' ప్రత్యాహారముగుచున్నది. కాన రుఖ్నఁగాఁ బ్రథమపురుషైక వచనేతరములగు పురుషబోధక ప్రత్యయములని యర్థము. అని పరమగునపుడు ధాతువునకు దుగాగమం బగునని యర్థము. దుక్కు కిత్తుగాన ధాతువు తుదిని జేరును. వండు+దు+రు = వండుదురు. మొ. 'వండు+డుజ్' అనుచో బా - క్రి - ౧౬ సూత్రము చొప్పున 'డజ్జుఁకు' 'ను' అనునది యాదేశము కాఁగా 'వండును' అని యేర్పడు. ఇది చింతామణి సమ్మతరూపము కాదు. చింతామణిచే 'వండున్' అనియే యేర్పడును. నన్నయ భారతభాగమున నెచ్చటను'వండును'అను ను స్వరూపమును నిర్వహింపఁజాలు ప్రయోగము లేదు. (చూ. 300 విమ. చి. వి. పరి. ౧౩౪-౧౩౫-౧౩౬ విష.) వండు+దు+వు = వండుదువు. ఇట్లె తక్కిన వాని ప్రక్రియ నరయునది. ఉత్తమ పురుషైక వచనమున 'వండుదునున్' అనురూపము చింతామణి చొప్పున నేర్పడును. (చూ. ౨౬౬ II విష.) బాలవ్యాకరణ పక్షమున 'వండుదును' అని మాత్రమె సిద్ధించును. తిర్యగ్జడ కర్తృకత్వమున లాట్టునందలి ప్రథమ పురుష బహువచన మేకవచన రూపముతోనే యుండును గాన (బా. క్రి. ౨౫ సూ.) "చిలుకలు వలికెను మేఘములు గర్జిల్లెను" అని యుండును. బా - క్రియా - ౨౩ సూత్రము చొప్పునఁ బ్రథమ పురుషైక వచనమున 'ఎడు గెడి' గాగమంబు లగును గాన 'చిలుక వలికెడును - చిలుకలు వలికెడును - మేఘము గర్జిల్లెడును - మేఘములు గర్జిల్లెడును' మున్నగు రూపములును గల్గును. లాడర్థంబులయం దనఁగా బా - క్రి - ౫ సూత్రమున నుదాహరింపఁబడిన తద్ధర్మాద్యర్థములం దోలి ననఁగా వరుసగా నుదాహరించుచున్నానని యర్థము. వరుసగా ననఁగా నట్టి ౫ సూత్రమునఁ బేర్కొనఁబడిన తద్ధర్మ తచ్ఛీల సంభావనా సంప్రశ్న సాతత్య వర్తమాన భావ్యాశీరాదు లనెడి వానిని వరుసగా నుదాహరించుచున్నానని యర్థము. తద్ధర్మంబు:—కులాలుఁడు = కుమ్మరవాఁడు. కుండలను వానుట కుమ్మరికి ధర్మము = విహితకృత్యము = వృత్తిగాన నిది తద్ధర్మార్థమున కుదాహరణ మని భావము. తచ్ఛీలంబు = దాని స్వభావము. జ్వలన జ్వాలంబులు = అగ్నిజ్వాలలు, ఉప్పరంబు=

ఆకాశమునందు, ఎగయును. "ప్రసిద్ధ మూర్ధ్వజ్వలనం హవిర్భుజః." (భారవి.) అగ్నిజ్వాలలు మీఁదికి లేచుట స్వభావము. సంభావన = డాఁపము. ఇప్పుడు వాఁడిఁట నుండును. సంప్రశ్నము = ప్రశ్నించుట. ఉండునా ? పోదునా ?. సాతత్యము= సతతత్వము = సదావర్తిల్లుట:—సర్వంబు నందీశ్వరుం డుండును. సర్వం బీశ్వరునియందుండును. వర్తమానము = మేన నిప్పుడుం బులకలు వొడమెడును = శరీరమునం దిప్పుడు సైతము గగుర్పాటు గలుగుచున్నది. బా - క్రి - ౩౩ సూత్రము చొప్పున 'ఎడు' గాగమము వచ్చిన తద్ధర్మాదర్థక ప్రథమ పురుషైక వచన రూపము. పొడము+ఎడు+ను = పొడమెడును = అంకురించుచున్నవి. వర్తమానవిధిచే ననఁగా బా - క్రి - ౩౩ సూత్రముచేఁ బ్రాయికంబుగ వర్తమానంబునం దెడు గాదాగమంబు లగునని సూత్ర వివరించెను. కాని ఎడు గెడి గాగమంబులు వర్తమానమునఁ గాక యర్థాంతరము లందును బ్రయుక్తము లయి యున్నవి. క. వన వాస పరిక్లేశం । బున కోర్వదు కుంతిదేవి భోజాత్మజ గా । వున నాగృహమున నుండెడు । ననవరతము భక్తితో మదభ్యర్చితయై. (సభా. ౩ ఆ ౩౧౧.) తరలము.....యాదవ సైన్య స । న్నహనదుందుభిరావముల్ గగనంబు దిక్కులు నిండ దు । స్సహము లయ్యెడు థార్తరాష్ట్రుల సైన్యవీర భటాళికిన్. మ.....యుదీయాస్త్రోఘమున్ థార్తరా । ష్ట్రనికాయోత్తమ కాయఖండన పటిష్ఠం బయ్యెడుం బోరిలోన్. (ఆర. 3 ఆ. ౧౬౬ ౧౬౭ ప.) ఈ తుది పద్యములు రెండును బలదేవ సాత్యకి ప్రభృతులు కౌరవులపై దాడి చేయ యత్నించు సందర్భములోనివి. భావ్యర్థము లాద్రూపములకు:—వాఁడు తేపు వచ్చును=రాఁగలఁడు. ఆశీస్సు - శుభంబగును = శుభంబగుఁగాక. వచ్యర్థంబు లనఁగా 'అను - చెప్పు - పలుకు - ఆడు' మున్నగు ధాతువులు. ఇట్టి ధాతువుల లాట్టు రూపము లొకానొకచో భూతంబునఁ బ్రయోగింప బడునని సూరి వివరణమున కాశయము. ఆశీరాదు లనుచోటి యాదిశబ్దమున కిట్టి స్థలము సూరిచేఁ జూపఁబడెను. క.....శైలతనయ.....ఈశా । నునితో మృదురీతి నిట్లనుం గమలేశా. (ఆను. ౫౫ ఆ. ౩౮౯.) (ఇట్లనున్ = ఇట్లు పలికెను.) (యతిస్థలము). ఒకానొకచో ననవేల ? ఇట్టిరీతినే తఱుచుగాఁ బ్రయోగింపఁబడును. 'అనెన్' అను రూపము ప్రాచీనమహాకవి సమ్మతము కామించేసి 'అన నతఁ డిట్లనున్' అను రీతినె ప్రయోగింపఁబడుచుండును. వచ్యర్థ స్థలములందే కాక పెక్కు స్థలముల భూతమందును లాట్టు రూపములు గన్పట్టుచున్నవి. బా - గు - ప్ర - వ్యాఖ్యాత వచ్యర్థంబుల లాట్టునకు భూతార్థ ప్రయోగమున కీ క్రిందిరీతి నుదాహరించెను.

తే-గీ. సర్వతీర్థాభి గమనంబు సర్వవేద । సమధిగమము సత్యంబుతో సమముఁ గావు । ఎఱుఁగు మెల్ల ధర్మంబులకెల్లఁ గాద్య । యండ్రు సత్యంబు ధర్మజ్ఞులైన మునులు. (భార. ఆది. ౪ ఆ) ఇట్టివే 'అండ్రు' అనునవి మఱికొన్ని యుదాహరింపఁ బడెను. పిదప "పై నుదాహరింపఁబడిన 'అండ్రు' ఇత్యాది లాట్ప్రత్యయాంతంబులకు 'అసిరి' అని భూతకాల మర్థము." (బా. గు. ప్ర. 3౧౪ పుట, ద్వి. ము.) అని వ్రాయఁబడెను. అట్టి సత్యాది ధర్మంబు లుత్కృష్టములని యప్పటి పెద్దలే కాదు, తర్వాతి పెద్దలును జెప్పుచునే యుందురు గాన నచటి లాట్లు భూతార్థక మనఁట సరికాదు. మునులు చెప్పుదురని శకుంతల పలుకుట భూతవ్యాపారము గాని పెద్ద లట్లు చెప్పుట భూతవ్యాపారము కానేరదు. ఇట్టి ప్రయోగము లనేకములు గలవు. ఇట్టివే భూతార్థ విషయమున లక్ష్యము లగునపుడు సూరి "వచ్యర్థంబుల కొకానొకచో భూతంబున లాట్లు గానంబడియెడును." అని వివరించుట యసంభవము కాదా ? 'ఒకానొకప్పుడు గానంబడియెడి' అని ప్రకాశికా కర్తయు వ్యాఖ్య చేసెను.

౨౩ సూ - వ్యాఖ్య:—ఇచటను 'ఋష్ణు'ను ప్రత్యాహారము మొదటి రువర్ణముతోనే ఘటింపఁబడెనని గ్రహింపవలెను. కాన - ప్ర - బ - రు ప్రత్యయము మధ్యమోత్తమ పురుషైకవచన బహువచన ప్రత్యయములకు బరమగు నపుడును ధాతువునకు ఎదగాగమంబు బహుళంబుగా నగునని యొన్నది. ఎదగాగమము కిత్తు గాన ధాతువు తుదిని నిల్చును. బా - క్రి - ౧౬ సూత్రముచే నాదేశింపఁబడిన ప్రథమపురుషైకవచనమునందలి 'ను' ప్రత్యయము పరమగునపుడని విశదపడుట కయి ప్రథమ 'ను' వర్ణకంబని సూరి వచించెను. లేనిచో ను త్తమైకవచనదోషక 'ను' ప్రత్యయ పరకత్వమునం దనెడి యపార్థము స్ఫురించునుగదా. ప్రథమ 'ను' వర్ణక పరకత్వమున "ఎఱుక్ - ఎఱిక్" అనెడి యాగమములు రెండును బహుళముగా నగును. ఈసూత్రమునందలి విధులకు బహుళత్వమును వచించుట లోని ప్రయోజన మంతగాఁ గన్పట్టకున్నది. నన్నయేతర కవుల ప్రయోగములం దివి వైకల్పికముగనే ప్రయోగింపఁ బడుచున్నవి. ఆంధ్రశబ్దచింతామణి యం దివి వచింపఁ బడలేదని కావలయు సూరి వీనిని బహుళమని సూత్రించెను. భట్టారకుఁడు తన భారత భాగమునఁ దత్సమ ధాతువుల పైని 'ఎద' గాగమమును మిక్కిలి యరుదుగఁ బ్రయోగించెను. ఎడు గెడి గాగమము లను దత్సమ ధాతువుల పైని నిల్పి ప్రయోగింపనేలేదు. (చిం. వి. పరి. ౫౮ విష. ౧౦౧ విష.) (విస్తర.) తిక్కనాదులు

విస్తర. 3౦౭ విష:—పేటికా వ్యాఖ్యాత నా రచించిన చింతామణి విషయ

దుగాగమయుక్త రూపములతోపాటుగ 'ఎడ' గాగమయుక్త తత్సమ ధాతు రూపములను, 'ఎడు గెడి' గాగమయుక్త తత్సమ ధాతురూపములను ధారాళ ముగాఁ బ్రయోగించియున్నారు. పయివిషయములను సరిగాఁ బరిశీలింపక యాంధ్ర భాషాభూషణకర్తయుఁ గావ్యాలంకార చూడామణికర్తయు దుగాగమయుక్త రూపములు కేవల భావ్యర్థకములనియు 'ఎడ' గాగమయుక్త రూపములును 'ఎడు' గాగమయుక్త రూపములును గేవల వర్తమానార్థకము లనియు వ్రాబసిరి. అట్టి వ్రాత కేవలము నపరిశీలన మూలకమని యీపఱుపు తగిన విషయమున సోదాహరణముగ విశదీకరింపఁబడెను. (ఈవిషయము నా రచించిన చింతామణి విషయ పరిశోధనమునందు విశదపఱుపఁబడెను. ఉ౭-ఉ3-ఉర విష.)

ప్రకృత సూత్రమున సూరి 'ఎడు గెడి' గాగమములు వర్తమానార్థకములని వచింపకున్నను బూర్వ సూత్ర వివృతిలో నట్టి యభిప్రాయమును జూపెను. అది సరికాదనియు నీ 'ఎడు గెడి' గాగమములు వర్తమానేతరార్థములందును బ్రయోగింపఁబడిన వనియు నచట కొంత విమర్శింపఁబడెను. ఈవిషయము ముందు ప్రయోగ ప్రదర్శన సందర్భమున నింకను విపులముగఁ జూపఁబడును.

౩౫ సూ - వ్యాఖ్య:—తిర్యగ్జడ కర్తృకత్వమున, భూత, తద్ధర్మాదర్థక ప్రథమపురుష బహువచన మేకవచన రూపములతోనె యుండునని యర్థము. అనఁగాఁ దిర్యగ్జడ కర్తృకత్వమున బా - క్రీ - ౧౬ సూత్రము మొప్పున నాదిష్ట మగు 'ఎను' వర్ణకమె భూతార్థక ప్రథమపురుషైకవచన బహువచన రూపములందు నిల్చుననియు, నట్లె యా సూత్రమునను డుఁ వర్ణకమున కాదేశింపఁబడిన 'ను'వర్ణ

పరిశోధనమును జూచియుఁ దడఁబడి యీక్రిందిరీతిని వ్రాయుట వింత! "తత్సమ ధాతువు లెడు గెడిగాగమములతోడను దుగాగమముతోడను నన్నయ భారత భాగమునఁ జూచట్టు టరుదు." (భా. సా. పే. 3౯౫ పు.) ఎడు గెడిగాగముల తోడి తత్సమ ధాతువు లరుదుగా మాత్రము నన్నయ భారత భాగమునఁ గలవా? ఒక్కటోని మచ్చునకైనఁ గానరాదే! ఇంక దుగాగమముతోడి తత్సమ ధాతు రూపములు నన్నయ భారతమునఁ ధారాళముగా వెలయుచుండఁగా నరుదనుట కేవలము పొరపాటు. ఇంకను ఎదగాగమయుక్త తత్సమ ధాతురూపముల నన్నయ మిక్కిలి యరుదుగా వాడె ననుట యుక్తము. నేవింతె - చింతింతె - రక్షింతె - వర్తింతురయ్య - పాలింతె - వీక్షింతె - ఉత్సహింతె. (సభా. ౧ ఆ. ౭౬-౫౨-33-ర౭-ర౯-౫ర పు.) కీర్తితువు - నిందింతువు. (సభా. ౭ ఆ. ౧౮౨.) అతిక్రమితురే. (సభా ౭ ఆ. ౭౭ర.) ఆస్వాదితున్. (సభా. ౭ ఆ. ౭33.). మొ.

కమె తద్ధర్త్రాద్యర్థక ప్రథమపురుషైకవచన బహూనవచనములందు నిల్చుననియుఁ గ్రహింపవలెను. భూత:—చిలుక పలికెను - చిలుకలు పలికెను. తద్ధర్మ:—చిలుక పలుకును - చిలుకలు పలుకులును. ఇవి తిర్యక్కర్తృకతోక్తానాహ్వాతులు. ఇంక జడకర్తృ కత్వమునందలి భూత:—మేఘము గర్జిల్లెను - మేఘములు గర్జిల్లెను. తద్ధర్మ:—మేఘము గర్జిల్లును - మేఘములు గర్జిల్లును. బా - గు - ప్ర. వ్యాఖ్యాత 'పలికెను' అనుదాని రూపసాధన ప్రక్రియలో "పలుకు+రు, ఇట్లుండఁ బ్రకృత సూత్రంబున నేకవచన డుజ్జురా 'పలుకు+ను' అయ్యెఁ, పదునాఱవ సూత్రంబున 'ఎను' వర్ణకంబు గలిగి 'పలుకు+ఎను' అయ్యెను. అపదాది స్వర నిత్యసంధియు, ఎనుబది యైదవ సూత్రంబుచే లకారంబు యొక్క 'ఱ'త్వంబున కిత్వంబును గలిగి 'పలికెను' అయ్యెఁ" అని చూపెను. (బా. గు. ప్ర. ౩౨౦ పు. ద్వి. ము.) కాని "భూతంబునం దిగాగమంబగు" (బా. క్రి. ౧౭ సూ.) అను సూత్రము చొప్పున ధాతువు తుదిని జేరు 'ఇ'గాగమము నేల చూపలేదో తెలియకున్నది. "పలుకు+ఇ+ఎను" అనురీతిని ప్రక్రియ చూపి యపదాది స్వర నిత్యసంధిని జేయుట యావశ్యకము. 'పలికిరి' మున్నగు చోటు లన్నిటను వచ్చెడి "ఇ"గాగమంబు ప్రథమపురుషైక వచనమున మాత్రము రాకుండునా? కొన్ని ధాతువులకుఁ బ్రథమపురుషైక వచనమునందును నీ 'ఇ'గాగమము (అనియెను - పడియెను. మొ.) వచ్చి నిల్చుచునే యున్నదిగదా. (చూ. ౩౨౦ విష.) "చిలుకలు పలుకును" అనుచో "పలుకు+లాట్ = పలుకు+రు= పలుకు+డుజ్ = పలుకు+ను = పలుకును" అని ప్రక్రియ నరయునది.

౩౨-౩౩-౩౫ సూత్రముల విధులకుఁ బ్రయోగములు:—క..... భుజవీర్య సంపద। త్తో మూఁడు జగములు నోపుదురు సాధింపన్. (సభా. ౧ ఆ. ౧౧౫) ఇందలి దుక్కు యతి స్థానగతము. ఓపుదురు సమర్థులగుదురు. తరలము. ఇది కుజేయ వనంబు దీనికి నెవ్వరుం జనుదేర నో। డ్డుదురు నీవిట వచ్చి యేల కడ్డుం బ్రమాదముఁ జేసి తిం। దు.....(ఆర. 3 ఆ. 3౬౦.) దీనిని బట్టి 'ఉదు' కాదు 'దు' అని విదితమగును. క. దయయంతి రోయిగా జూ। ద్రము నీతో నాడఁ గడఁగెదను ధరణీ రా। జ్యము.....(ఆర. ౩ ఆ. ౩౨౨.) 'ఎద' లోని 'ద' యతి స్థానగతము. ఇందలి 'ఎద'రూపము భావ్యర్థకము. చ. ఇదె ప్రళయాగ్నివోలె దెరలెల్లను గప్పఁగ విస్ఫులింగముల్। వదలక వాయు సారథి జవంబునఁ దానిట వచ్చె నేమి సే। యుదు సుతులార యీబిలము నొయ్యన పోయి చొరుండు దీనిఁ గ। ప్పెద ఘనపాంసు జాలముల భీముశిఖావళి దాఁక కుండఁగన్. (ఆది ౮ ఆ. ౩౦౫) ఇందు 'ఏ'దగాగమ దుగాగమ దకారములు ప్రాసగతములు. ఎదగా

గమము నందలి 'ఎ' కార ఘటిత ద్వితీయ పకారము ప్రాణి యతి స్థానగతము. కప్పెద ననునది భవిష్యదర్థకము. ఏమిచేయుదు ననునది యళ కృతను బరిశాపమును దెల్పు చున్నది. క. ఐరమాన్న భక్ష్య భిక్షా । పరిపూర్ణ తరంబులైన పాత్రముల య్యో । వురు నిత్యంబు నివేదిం । తురు దల్లికిఁ గరము భక్తితో వినయమునన్. (అది. ఈ ఆ. ౩౪౦ ప) 'నివేదించుచురు' అను దానినుండి యేర్పడిన 'నివేదింతురు' అను దాని లోని 'తు' యతి స్థానగతము నివేదింతురు = నివేదించుచుండెడివారు. (భూత వ్యాపారమె) చ.....నిజతేంద్రియుం డనఁగ నిమ్ముననిఁ బాయక విందు నంచు.. . ..... (ఆది. ౪ ఆ. 3౦.) (వింతున్ = వినుచున్నాను.). తే-గీ. పాండుపుత్త్రులకెప్పుడుఁ బక్షపాతి । వినురుఁ డనిచెప్పఁ దొల్లియు వింతు.....(సభా. ౨ ఆ. ౧౨౬). వింతున్ = వింటిని - భూతార్థకము. క.....జూదం । బునకుం బ్రియుఁడవు దతుఁడ । వన వింతము నిన్నుఁ బ్రీతి నక్షజ్ఞులచేన్ (సభా. ౨ ఆ ౧౬౪). వింతము = వినుచున్నాము. వర్తమానార్థకము. సీ. వివిధోపభోగముల్ దివిజేశునకుఁగల యట్టుల కలవు సీకనుధవింప । సకలభూపతులుఁ బాయక భక్తియుక్తులై యొలసి సీపనుపుసేయుదురు వేర్మి ।.....(సభా. ౨ ఆ. ౧౦౨). చేయుదురు = చేయుచున్నారు. సీ. ఐరులగుణంబులు పలుమారుఁ గీర్తింతు పతింబ పలుకుదుపాండవులకు । ధార్తరాష్ట్రుల సంతతంబు నిందింతువు.....(సభా. ౨ ఆ. ౧౮౨). దుర్యోధనుఁడు విదురుని నిరసించు సందర్భములోనిది. ఇందలి విదురునిగుణము లాతనిధర్మములుగా జెప్పఁబడెను గాన నిందలి దుగాగమ ఘటితరూపములు తద్ధర్మార్థకములు. తాచ్ఛీల్యమును బోధించుచున్నవన్నను ననవచ్చును. క. అన్న సహాదేవ నీవును । నన్నలతో నరిగె దయ్య యట యడవుల కీ । వున్నను సుతులందఱు నిం । దున్నట్టుల నాకుఁ బిత్త మూఁడి యుండున్ (సభా. ౨. ఆ. ౨౧౨). అరిగెదు+అయ్య = అరిగెదవా = పోవుచున్నావా ? చిత్తమూఁడియుండున్ = ప్రత్యాశాత్మక సంభావనార్థకము. చ. అమలచరిత్ర నిట్లు దమయంతిఁ బతివ్రతఁ బల్కఁదే నృపో । త్తము..... (ఆర. ౩ ఆ. ౨౧౭). పల్కుదువు+వే = పల్కుదు+వే = పల్కుదే = పల్కుదవునా? సంప్రశ్నార్థకము - పల్కరాదను వ్యతిరేకవ్యంజక ప్రశ్నార్థకము. చ. ఇతనికిఁ గూర్తురేని ధన మిత్తు రభీష్టములైన కార్యముల్ । మతి నొనరింతు రిష్టుఁడని మంతురు గాక.....(సభా. ౨ ఆ. ౧౦ ప.) కూర్తురేని = ప్రియపడుదురేని. ధనమిత్తురు గాక = ఇచ్చుట యుక్తము. ''ఎదకక్కు - డుక్కును'' సందర్భమునుబట్టి కాలత్రయ దోష్యైకములగునని యీవఱ కుదాహరణములు వెక్కు (ఆఁ ఖ విమ.) భట్టారక

ప్రయుక్తములు చూపఁబడెను. ఎవగాగమయుక్తరూపములు తత్సమములు మిక్కిలియరుదుగా భట్టారకునిచేఁ బ్రయోగింపఁబడెను క..... । కానలఁ బరిభ్రమించెదఁ । గానరె మీరు.....(ఆర. ౨ ఆ. ౧౦౫ ప.) క. త్ర్యంబక నాకు ననభీష్ట వ । రంబుఁ బ్రసాదించెదేని.....(ఆర. ౧ ఆ. 3౨౮ ప.) వచనములలో మఱి నాల్గు గనంబడుచున్నవి. రచియించెద. (ఆది. ౧ ఆ. ౨౦ వచ.) వివరించెద (ఆది. 3 ఆ. ౭3 గద్య.) ధరియించెద (ఆర. 3 ఆ. ౮౧ గద్య.) జీవించెద (ఆది. ౭ ఆ. ౫౧ వచ) ఎడు గెడి గాగమంబుల రూపంబులు తత్సమం బులు నన్నయప్రయుక్తములు గానంబడలేదు.

తర్వాతికవులు థారాళముగా 'ఎవ'గాగము ఘటితతత్సమరూపములను 'ఎడు'గాగము యుక్తరూపములను వ్యవహరించిరి. సేవించెదను - కీర్తించెదను - విస్తరించెద. (నన్ని. కు. ౧ ఆ. ౧౪-౧౫-౪౮). ఉ.....పద్యముల గద్య ములన్ రచియించెదం గృతుల్. (విరా. ౧ ఆ. 3౦). క. నృపధర్మములన్నియు నీ । కుపదేశించెద..... ...(శాంతి. ౨ ఆ. ౧౬౪). క.....కొలిచి వ । ర్తిల్లెడు తెఱంగులెంతయుఁ । దెల్లము.....(విరా. ౧ ఆ. ౧౪౨). ము..... నిర్దోషత్వమున్ రాజసం । బును శోభిల్లెడు నెవ్వఁడే నొకజగత్ పూజ్యుండు..... .....(విరా. ౧ ఆ. ౨3౧). క. చని వెడ వికసిల్లెడు నా । ననపద్మముతోడ..... .....(విరా. ౨ ఆ. ౨౭౦). ఇట్లు విశేషణములుగను సమాపక్రియలుగను దత్సమక్రియలు "ఎడు గెడి" గాగమయుక్తరూపములును నన్నయేతర ప్రాచీనకవుల గ్రంథములందుఁ గన్పట్టుచున్నవి. ఎడు గెడి గాగమములు వర్తమానకాలద్యోతకములేకాక భూతభావ్యర్థకములును గలవు. ఈ విషయమునందలి నన్నయప్రయోగము లీవఱకుఁ జూపఁబడెను. క. మనమొక యేపుర మీయం । గనయుం దోనరుగుదేరఁగా నెయ్యెడఁ బో । యిన నెఱుఁగకుండుదురె యి । ద్దినములు గడవంగ నెట్టి దెఱఁగయ్యెడినో. (విరా. ౧ ఆ. ౬౦). ఈదినములు గడచుట కేది యుపాయము కాఁగలదోయని యర్థము. చ. తడఁబడె దివ్యబాణముల తంత్రము మంత్రము దప్పెడున్ గడున్ । వడఁకెడుఁ జాపదండము మనంబును నాకు వశంబు గాదు వీ । డ్వడియెడు చెయ్యి లంగము గడంక దొఱఁగెడు నేటిభంగిఁ గ । వ్వడి దనపూన్కి దీర్పుట ధ్రువంబని బుద్ధి జనించెఁ బుత్రకా. (భీష్మ. 3 ఆ. 3౫౧). తనకు జరిగిన తడఁబాటులను ద్రోణుఁడు కొడుకుతోఁ జెప్పిన సందర్భముగాన నిందలి 'ఎడు గెడి' గాగము ఘటితరూపములు భూకార్థకము లనఁదగును. ఇంక వర్తమానార్థకప్రయోగములు:—చ.....ఈ । కొడు కిటు వోకకున్ మనము కుందెడు

నిన్గని యూరడిల్లెడున్. (విరా. ౨ ఆ. ౨౧౩). కుండెడున్ = సహదేవుఁడు డగ్గణ్ణా వాసమున కేఁగుటచేఁ దనమనసు కుందుచున్నదనియు సంరక్షించు ద్రౌపది యుండుటచే నూరడిల్లుచున్నదనియుఁ గుంతి పల్కినవాక్యము. చ. మనుజులు సేయ నెవ్వరు సమస్తము నీశ్వరు నాజ్ఞఁ జెల్లెడున్ (శాంతి. ౧ ఆ. ౨౭౭). చ. మునివర్గవాహనుఁ డవై చనుదెమ్మను మంత దీతెడున్ (ఉద్యో. ౧ ఆ. ౧౭౬). తీతెడున్ = చక్కఁబడఁగలదు. (ఉద్యో౧ఆ౧౭౬)ము. అదె కౌరవ్య లశక్తదుర్జనత నేయంబూని పై బాఱఁ జూచెద రమ్మే దమచేతఁ దీఱునె జయశ్రీకాంతు పై త్యాంతకున్।బొదువన్..... (ఉద్యో. 3 ఆ. 3౯౬). చూచెదరు = చూచుచున్నారు. చ.....వినాశము పొందెద రేమిసేయుదున్ (ఉద్యో. 3 ఆ. ౪౦3). (పొందెదరు = పొందఁగలరు - ఏమిచేయుదున్ = ఏమిచేయఁగలను). సీ. అదయుఁ। డని పల్కుదురు కొంద ఱి ప్పార్థుఁ జేరి గాం, గేయునిఁ ద్రోణుని గెడయఁ బొదువ ఆ-వె. బనుప నెట్లు నేర్చి తని పల్కుదురు కొంద। అతఁడు మోము వాంచి యనుచుండ. (స్త్రీ. ౧ ఆ. ౧౨౧). (యుద్ధానంతరమున యుధిష్ఠిరుని కేఁగిన ధర్మజునిఁ గురుకాంతలు తిట్టినసందర్భము.) (పల్కుదురు = పల్కిరి). ఉ. బకపుంగవుఁ డెట్లగు నొక్కొ దైవమా (శాంతి. 3 ఆ. ౫౦౨). (ఎట్లగునొక్కొ = ఏమయ్యెనొక్కొ). శా. తానున్ భార్యయు నేఁగుఁ బోరడవికిన్ దానొక్కఁడైనం జనున్ । .....వానప్రస్థధర్మములు. అడవికిఁ జనుట మున్నగునవి వానప్రస్థాశ్రమధర్మములు. ఇట్టిక్రియ లీసందర్భమునఁ బెక్కు గలవు. ము. హరిఫాలంబునఁ బుట్టి ధర్మమున కాలై యర్థమున్ పుత్రకున్। సిరిగాంచెన్ దగవారు మువ్వురను సుస్థేమోన్నతిన్ పంశ్రయిం। తురు భూపాలకు .....(శాంతి. ౨ ఆ. ౨౧౭). (ఆ మువ్వురను సశతుమును రాజు నాశ్రయింతురు. సాతతాశ్వికము). సీ.....పాండునందను లాంబికేయు। నెడ భక్తి వినయంబు లెసఁగంగ వర్తింతురు..... । తే-గీ. అతఁడును సాదరంబు। గాఢవత్స లత్వంబును గలిగియుండు. (ఆశ్రమ. ౧ ఆ. ౮ ప.). (వర్తింతురు = వర్తించిరి = వర్తించుచుండెడివారు. ఉండును = ఉండెను = ఉండెడివాఁడు). (యుద్ధానంతర మునందలి ధృతరాష్ట్రపాండవుల వర్తనము). కం. వాదున నీ హరి వేధయుఁ। గాదే యురు లింగమూర్తి కడగానక యే । డాఁగ వెదకెక రట్టి మ। హాదేవుఁడ పూజ్యుఁడఁగ నగునే నీకున్ (నన్ని. కు. ౨. ఆ. ౧౬౫) (వెదకెదరు = వెదకిరి). (ఈశ్వరశరీరము పొడవును బ్రహ్మవిష్ణులు తెలియ యత్నించి యసమర్థులైరని పురాణగాథ గలదిఁ).

బా-క్రి ౨౫ సూత్రము ప్రయోగములు. మాలిని. సురపతి సభఁ జూడం జూడ నంగారవృష్టుల్ । గురిసెఁ గలిశధారల్ గుంరితంబయ్యె దిక్కుం । జర

ముదము లడంగెన్ సర్వదిక్పాలకాంతఃఁ। కరణములు భయోద్వేగంబునన్ సంచలించెన్. (ఆది. ఎ ఆ. ఎఎ.) సీ. ధృతరాష్ట్ర విభుని మందిరమున నఱుచుచుఁ బఱచెడు గోమాయువుల్.....విద్యుత్ సహస్రముల్ విలసిల్లె.....(సభా. ఎ ఆ. 300) క. మూసె సభోమణి నక్కలు। కూసెన్ గలయంగ దెసలకుం బలు చాయల్। నేసెం బఱమొయిళ్ళు లడరి। మ్రోసెం దమయంతఁ దూర్యము లపథ్వనులై. క. ఇగ్గజములు మిన్నకయును। మ్రొగ్గెడు నుత్తమ తురంగములు బాష్ప జలం। బగ్గలము విడుచుచున్నవి। దగ్గెడుఁ గారణము లేక తడఁబడి పడగల్. (విరా. ర ఆ. ఎఒ-ఎ౭ ప.) ఈవిషయ మాచ్ఛిక పరిచ్ఛేదమున విస్తరింపఁబడెను. (౩౧౦ XII విష.) త్రిలింగ లఱుణ శేషమున "మహద్బహుకర్తృక క్రియకు నేక వచనంబు విభాషనగు. ఉదా:—క. తన యొజ్జఁగిన యర్థం బొయ్యఁ। డనఘూ యిది యొట్టు చెప్పుమని యడిగినఁ జె। ప్పని వాఁడును సత్యము సె। ప్పని వాఁడును ఘోర నరక పఁకమునఁ బడున్. (ఆది. ఁ ఆ. ఁ౩౭.) పఱమున. క బలవంతుఁడు పైనెత్తిన। బలహీనుఁడు ధనము కోలుపడిన యతఁడు మ్రు। చ్చిల వేఁగు నతఁడు కామా। కుల చిత్తుఁడు నిద్రలేక కుందుదు రధిపా. (ఉద్యో. ఎ ఆ. ఎఁ.) మొ." అని సూత్రోదాహృతులు వ్రాయఁబడెను. కాని 'తనయొజ్జఁగిన' యను పద్యమున "చె। ప్పని వాఁడును సత్యము సె। ప్పని వాఁడును ఘోరనరక పంకమునఁ బడున్' అని ముద్రణసంస్కర్తలు సవరించిరి. కాని యట్లు సవరించుట సరికాదు. ఇట్టియెడల 'పడున్' అను క్రియకుఁ బ్రత్యేకాన్వయమును ఘటించి భిన్నవాక్యములుగా సమర్థించుకొనుట యుక్తము. నన్నయ స్థలాంతరమునందును నిట్లు ప్రయోగించెను. అట సంస్కర్తలు సవరింపను లేదు. క. కులము గలవాఁడు శౌర్యము। గలవాఁడును నధికసేన గలవాఁడును భూ। తలమున రాజను నామము। వెలసిల్లఁగఁ దాల్చు మూఁడు విధముల వేర్మిన్. (ఆది. ఒ ఆ. ర౭ ప.) ద్వి. ఆరామ విభునకీ యంగనామణియు। నీరామ కారామ నృపతియుఁ దగును. (రంగ. రా. సుందర. యూ. ము. ఎరఒ పు. ర పం.). పురుషభేదము లేనపు డిట్టి భిన్నవాక్య కల్పనము సంస్కృత మున మిక్కిలి ప్రచురముగఁ గలదు. "పాఞ్చజన్యం హృషీకేశో। దేవదత్తం ధనఞ్జయః। పౌణ్డ్రం దధ్మౌ మహాశఙ్ఖం। భీమకర్మా వృకోదరః. (మహాభార. భీష్మ. భగవద్గీత. ఁ అధ్యా.) (చూ. బా. సు. ప్ర. కారక. ఒక సూ. వ్యా. ఎర౭ పు.) ఇట్టి భిన్నవాక్య కల్పనమునందు బహుకర్తృకత్వమె క్రియకు సంభవింప నేరదు గాన పై త్రిలింగలఱుణ శేష సూత్రము గ్రాహ్యము కాదని యెఱుంగునది.

నన్నయా.	భూతే తయోర్వికల్పత్వ। మితి కేచి ద్బభాషిరే।
303 విమ.	క్వచి ద్వచ్ఛ్రేచాపి। కేచి త్తత్సాస్తిత్వం జగుఃఁ.
	(విక్రి. క్రియా. ఎ కా. ఉపో. రరఒ-రంరఴ పుటలు.)

కల్పతరువు. 303 విష:—భూతే = భూతార్థమునందు, తయోః = ఆ రెండిటికిని ననఁగా 'ఉత్తయుతో/వనకారా' విత్యాది సూత్రోక్తములగు 'ను-వు' అను వాని యుత్వమున కిత్వము వచ్చిన (భూతా దుతాం పరేషా మిత్.) 'ని-వి' అను రెండిటికిని, వికల్పత్వమ్ = వైకల్పికత్వ మగును. ఇతి - అని, కేచి ద్బభాషిరే = కొందఱు చెప్పిరి. ఉదా:—వండితినిన్ = వండితిన్, వండితిని - వండితి. మొ. 'వండితినిన్' అను దానినుండి, 'వండితిన్' అను రూప మేర్పడుట 'కవిభల్లట' సూత్రముచేతనే సంభవించును. (౨౧౦ II విష.) ఈయధర్వణ వచనము నందలి 'ని'వర్ణకలోపకథన మనువాద మాత్ర మె యని యెన్నుటది. 'వండెదనున్ - వండుదునున్' మున్నగు రూపములనుండి, 'వండెదన్ - వండుదున్' మున్నగు రూపములు కవి భల్లట సూత్రముచే (౨౧౦ II విష.) సిద్ధించునట్లై, 'వండితినిన్' అను రూపము నుండి, 'వండితిన్' అను రూపము లభించుననుట కేవలము యుక్తముకదా. 'ఏ'వర్ణక లోపకథన సందర్భమున 'ని'వర్ణకమునకుఁ గల్గుచున్న లోపమును సయింత మను వదించుట సుసంగతమని యధర్వణుఁడు తలంచి యట్లు సూత్రించెనని యెఱుంగ నగును.

క్వచి ద్వువర్ణక ఇత్యాది:—క్వచిత్ = ఒక కొన్నియెడలను, వువర్ణకేచాపి= వువర్ణక విషయమునందును, తస్య = ఆ వికల్పస్థితికి, అస్తితామ్ = అస్తిత్వమును (వువర్ణకము నిల్చుట - పాఱీకముగా లోపించుట.) కేచిత్ = కొందఱు, జగుః = చెప్పిరి, కొన్నియెడల వువర్ణస్థితికిని పాఱీకత్వము కలదని భావము. ఉదా:—వండుదువు = వండుదు, చదువువువు = చదువును, రఱీంతువు = రఱీంతు. మొ. ఇట్టి వులోపము క్వచిత్తనఁగాఁ దద్ధర్మ క్రియలయందు మాత్ర మె సంభవించునని మహా కవిప్రయోగములను బట్టి వ్యాఖ్య చేయనగును. తద్ధర్మ క్రియల యందును వులో పము గల్గుతఱిని "పునరాగమ సూత్రము చొప్పున, 'వండెదవు' 'రఱీంచెదవు' మొదలగు చోటులందు వచ్చు 'ఏ'కారాత్వములలో అత్వము రానేరదనియుఁ బ్రయోగములను బట్టి వ్యాఖ్య చేసికొనవలయును. ఉదా:—వండుదువు = వండుదు, వండెదవు = వండెదు. రఱీంతువు = రఱీంతు, రఱీంచెదవు = రఱీంచెదు. మొ. వులోపపాఱీకస్థితి తద్ధర్మ క్రియలందు మాత్ర మె కల్గు ననుటచేత "వండఁగలవు - వండవు" మున్నగు చోట్ల వువర్ణకము నిత్యముగనె నిల్చునని యెఱుంగు నది. ఇట్లు సమన్వయించికొనక యహోబలపండితుఁడు 'వండెదు' మున్నగు రూప ముల స్థితికై "వండెదువు" మున్నగు రూపములు కూడ సమ్మతములె యని నిరా ధారముగా ననఁగాఁ బ్రయోగవిరుద్ధముగా వ్రాయుటయు, 'క్వచి ద్వువర్ణకే చాపీ

త్యాది ప్రకృత్యాధర్వణ వచనమునందలి 'తస్య' అను దానికి 'అత్వమునకు' అని యర్థముచేసి "చేసెదవు" అను రూప మూధర్వణ మనుటయు సమీచీనములు కానేరవు. 'చేసెదవు' అనుచోటి 'అత్వము' క్వచి ద్వువర్ణకే చాపీత్యాది వచనముచే సంపాదించునపుడు 'ఎత్వము'ను సంపాదించు నధర్వణ వచనమెద్ది? ఎత్వము పునరాగమసూత్ర సంపాద్యమై చింతామణిచే సిద్ధించుననన్నచో 'అత్వము' మాత్ర మేల తత్సంపాద్యము కారాదు. ఒక్కరూపమును సాధించుటలో నసంపూర్తిగా 'ఎత్వమును మాత్రము సంపాదింపనెంచి "అత్వము"ను స్మరింపక చింతామణికర్త విడిచెననుట విశ్వసనీయ మగునా? మఱియు "క్వచి ద్వువర్ణకేచాపి" అను ప్రకృత సూత్రముచే 'వండెదవు' అను మధ్యము పువర్ణక పరకస్థలమును మాత్ర మధర్వణుఁడు సాధించి "వండెదనున్ - వండెదము - వండెదరు - (మధ్యమపురుషము) వండెదరు. (ప్ర - పు.)" అనురీతిగల తక్కిన పురుషవచనముల రూపములనెల్ల సాధింపక యుపేక్షించె ననుట మిక్కిలి యసంభావ్యము కాదా? అట్లు మధ్యమ పువర్ణకమాత్ర పరకత్వమునందు మాత్రము 'అత్వము'ను విధించుటచే 'వండెదనున్ - వండెదము - వండెదరు' మున్నగు ప్రయోగ విరుద్ధములగు ననిష్ట రూప పరంపర దుర్వారము కాదా? వై సందర్భమును బట్టి యీక్రింది కవిశిరోభూషణ పంక్తులు గ్రాహ్యములు కావనకతీరదు. "వైచెదవు ఇత్యాది రూపమపి తదిష్టమేవ, వైచెదవు ఇత్యత్వసహితం రూపం త్యాధర్వణమ్. 'క్వచి ద్వువర్ణకేచాపి, కేచిత్తస్యాస్తితాం జగుః ఇత్యాధర్వణం వచనమ్. తచ్చ ద్జేనాత్వ ముచ్యతే. ఉభయూర్థే భవేదత్వమితి పూర్వసూత్రాత్. ఘుటియించెదవు - ఘుటియించెదవు - ఘుటియించెదన్ ఇతి తత్సమ రూపాణితు ద్వితీయాచార్యస్య సామాన్య వచనేన జ్ఞేయాని." (అహో. రూ౫౫-రూ౬౬ పు.) ఇట్లు యహోబలపండితుఁడు రూ౫౫ పుటలో వ్రాసిన 'తలంపుదయ్య - సేవించె.....ఇత్యాద్యాచార్య వచనాత్' అను వ్రాతయుఁ బ్రామాదిక మె. 'ఘుటియించెదవు' అనునది యపశబ్దము. 'తలంపుదయ్య' అనునది నన్నయ సమ్మతమునుట కేవలము బొరపాటు. అట్టి దానికి సరిమిగు నన్నయ సమ్మత రూపము 'తలంతయ్య' అనునది. (దౌ చోర్ల క్త తద్ధర్మే. బిందుపరస్య తకారో దోఃస్యాత్. 33౨. విమ.) 'తలంపుదువు' అను దాని లోని పత్వమునుగాని 'చుదు' అను వాని స్థితిని గాని నిర్వహించు ప్రయోగము భట్టారక భారత భాగమున మచ్చున కేని లేదు.

ప్రయోగములు:—భూతమునందలి 'వి' లేకుండుటకు:—క. ఆయతభుజ సీవు తాల్చి తభిషిక్తుఁడవై (ఆది. ౨ ఆ. ౭౦౨). (తాల్చితివి = తాల్చితి+అభిషిక్తుఁ

డవై). క.....ముంత్రులఁగా । నొనరించితై కార్యసంప్రయోగముపొంచెన్. (సభా. ౧ ఆ. ౨౭). సీ. ఋత్విజుండని విచారించి వూఁజించితే ద్వైపాయనుం డుండ ధర్మ్యు క్తి (సభా. ౨ ఆ. ౧౧). గీ. నీవివేకంబు నాప్తియు నెఱిపి తీవు । తల్లి దండ్రుల మూడ్కి హితంబు సెప్పి । తేను నారాక కెఱఁగెల్ల నేర్వడంగఁ । జెప్పు.....(ఉద్యో. 3 ఆ. ౨౩౬). 'వు' లేకుంటకు:—క.....దామో । దర దూ తెద్దుగాని తెగవు తలఁపవు కంటే. (ఉద్యో. 3 ఆ. 3౫౬). తే-గీ..... చెప్పవయ్య వాని । నెఱుఁగుదేని మాపడియిడు నీయవస్థ (ఆది. ౨ ఆ. ౧౮౫). (ఎఱుఁగుదువు = ఎఱుఁగుదు+ఏని). సీ.....శుద్ధర్తమార్గంబు సలుపుర్తయ్య । .....నేవింతె.....చింతింతె నిజబుద్ధిఁ జేయఁదగిన । .....(సభా. ౧ ఆ. ౨. ౬). (చలుపు+మ + వు = చలుపుదు+అయ్య, నేవింతువు = నేవింతు+ఎ, చింతింతువు = చింతింతు+ఎ). ఉ.....జీవితఁబులా । య త్తముసేసి యిత్తె.....(ఇచ్చు+దు+వు = ఇత్తె). చ. వినుము కిరీటి దివ్యశరవేదివి నాఁ జరు చేను లేనిచో । టను.....పాండురా । జనకు జనించితేనిఁ దెగి చూఱ్ఱము శౌర్య ము నస్త్రవీర్యమున్ (ద్రోణ. 3 ఆ. ౧౯౫).

లిడ్లాట్టుల వకారంబునకు లోపంబు విభాషనగు. ౨౪.

వండితి - వండితివి. వండుదు - వండుదువు. వండెదు -

1 బాలవ్యా. వండెదవు.

303 I విషయము. 30 సూ. వివృతి:—జీత్తుపరంబగునపు డుత్వంబున కత్వం బగునను సూత్రముచే లజీ పరంబగునపు డత్వం బు:—ప్ర - వండఁడు - వండరు - వండదు-వండవు ; ము. వండవు-వండరు; ఉ. వండను - వండము.

సంజీవని. 303 I విష. ౨౪ సూ. వాఖ్య:—లిడాదేశ ప్రత్యయముల లోని 'వి'వర్ణకమునొక్కయు లాడాదేశ ప్రత్యయములలోని 'వు'వర్ణకము నొక్కయు వకారరూపవ్యంజనమునకు లోపము వికల్పముగా నగును. అట్టి వకార వ్యంజనము లోపింపఁగా దానివిూఁదియచ్చుతోఁ బూర్వస్వరమునకు నపదాదిస్వర సిత్యసంధి కల్గును. ఉదా:—వండితి+వ్+ఇ = వడితి+ఇ = వండితి = వండితివి. వండుదు+వ్+ఉ = వఁడుదు+ఉ = వండుదు = వండుదువు. వండెద + వ్ + ఉ = వండెద+ఉ = వండెదు = వండెదవు. ఆహోబలకవి "వండెదవు" మున్నగు ననిష్ట రూపములను వెనుకవ్రాసినరీతి నంగీకరించినను (303 విష.) మహాకవిప్రయోగము లం ట్టిరూపములు మృగ్యము లగుటంజేసి సూరియట్టివాని నుపేక్షించెను. "వండి

తివి - వండుదువు" అను రెండుస్థలములందును 'వి - వు' వర్ణములకు స్వరసహిత ముగా లోపమువిధించిన రూపనిష్పత్తిలోను భేదముకల్గదుగాని,'వండెదవు' అనుచో 'వు'వర్ణమునకు స్వరసహితముగా లోపము కల్గెనేని 'వండెక' అను ననిష్టరూపము కల్గవలసివచ్చును. కావునఁ బ్రక్రియాతౌల్యమునకై వకారవ్యంజనమునకు మాత్రమె యన్నిటను లోపము విధింపఁబడెను. వండెదను - వండెనము - వండెదవు - వండెదరు మున్నగువానిని సాధించుటలో నన్నయాధర్వణీయమునకును బాలవ్యాకరణమునకు మార్గభేదముండుటచేత నన్నయాధర్వణీయమున నీరూపములలోని స్వరసహితవకారమునకు స్థితిలేదని (పాఠీకముగ) చెప్పుటలో విరోధము లేదయ్యెను. (విస్తర I). తద్ధర్మ ప్రథమపురుషైకవచనమగు 'చనున్' అనుదానికిఁ బర్యాయముగ 'చక్' అని నన్నయ ప్రయోగించెను (౨౧౦ II విమ.) ఆ-వె.

విస్తర. 303 I విమ:—త్రిలింగలక్షణశేషకర్తృక్రియాపరిచ్ఛేదమునఁ దద్ధర్మక్రియల ప్రయోగవిశేషములను గొన్నిటిని సూత్రించెను. "3 సూ-తద్ధర్మ భూతక్రియ లాకార్యాద్యర్థపరకంబులయి ప్రశ్నార్థకంబులగు. ఉదా:—సీ. మీవంశ మున నర। దేవోత్తములైన సద్ధర్మమార్గంబు సలుపుదయ్యె। (రభా. ౧ ఆ. ౭౬). క. సన్మానితులయి వర్తింతురయ్యె నీదైవజ్ఞుల్ (రభా. ౧ ఆ. 33). ర. సూ-ఒగ్గొకచోఁ దద్ధర్మక్రియ యాకార్యాద్యర్థపరకంబయి వ్యతిరేకవ్యంజక ప్రశ్నార్థకంబగు. ఉదా:—చ. తనయుఁడు తండ్రి యగ్రజుఁడు తమ్ముఁడనం జనునయ్యె రాజ్యముం। గొనునెడ.....(నిర్వ. 3 ఆ.) ఉ.....సురాంగనలెల్ల నిట్టి నీ। చేతకు మెత్తురమ్మ (స్వా. 3 ఆ.) ళ. సూ-ఆకార్యాద్యర్థ మొకచో నటుశబ్దపూర్వకంబు నగు. ఉదా:—చెల్లునటయ్య - చెల్లునటమ్మ. ఉ.....దయసేయక తిన్ననిమేనువెన్నెలన్। వేతురటమ్మ యిాత కనువేమరు సెల్లునటమ్మ యింతికిన్. (స్వా. 3 ఆ.) మొ." ర సూత్రమునకు భారతప్రయోగములును గలవు. ఉ.....అంతఁ బో। కేచిన సూతు లీయొడలి కింత యపాయ మొనర్తురమ్మ (విరా. 3 ఆ ౪౫). (ఒనర్తురమ్మ = ఒనర్పఁదగదనిభావము). చ.....ఇట్లనఁదగునయ్య యే నిచట నైనది యేటిది యింత యేటికిన్. (విరా. 3 ఆ. ౨౭౬). (అనఁదగునయ్య = అనరాదు). చ. తులువలుగాక యిట్టిదొర దున్నయవృత్తికిఁ జొత్తురయ్య.....(ఉద్యో. 3 ఆ. 330). (చొత్తురయ్య = చొరరు.). తద్ధర్మక్రియలకాక భూతక్రియలును వ్యతిరేకవ్యంజకము లగును. వ్యతిరేకక్రియలును నాకార్యాద్యర్థపరకములై వ్యతిరేకవిశిష్ట క్రియావ్యతిరేకము ననఁగా స్వార్థమును బోధించును. (దొ్వ నఞా స్వార్థం భుట యతః). సీ.....శరస్తంబ జన్ముఁడు గాఁడె ధర్మవిదుఁడు తే-గీ. గృపుఁడు,

విప్రసతికి నూఱు వేఁడఁ జన్ వరములు (సభా. ౨ ఆ. ౩౬3). దీనినిజూచికాలవయుఁ బాల్కురికి సోమనారాధ్యుఁ డనుప్రయుక్తమును 'గొనున్' అనుదానికిఁ బర్యాయముగ 'గొన్' అనుదానిని వ్యవహరించెను. ద్వి. అద్దుగొన్ వీరెవ్వరయ్యరో యనుచు. (బసవ. 3 ఆ. 3౮౬). (అద్దుగొన్ = అడ్డుగొనును). ఇట్టిరూపములను బట్టియొ, "చన్+ఎ = చన్నె' దొరగొన్+ఎ = దొరగొన్నె" మున్నగురూపములు బయల్వెడలినవి. ప్రయోగములు:—ఆ-వె. విప్రసతికి నూఱు వేఁడఁ జన్ వరములు (సభా. ౨ ఆ. ౩౬3). ద్వి. అద్దుగొన్ వీరెవ్వ రయ్యరో యనుచు. (బసవ. 3 ఆ. 3౮౬). క.....ధర్మ క్రియలకు । బాధ యగున్ గ్రోధిగాఁ దపస్వికిఁ జన్నే (ఆది. ౨ ఆ. ౧౭౮). చ.....ఱం । డొరులమొగంబు చూచి నగుచుండఁగ జన్నె యుపాయహీనతన్ (ఆది. ౫ ఆ. ౨౧౦). ఆ-వె. చిఱుతవాని కింత తఱుపంటి పలుకులు । సన్నె వృద్ధజనము లున్నచోట (సభా. ౨ ఆ. ౨౨౮). ఎ-గీ. నాపనుపు సేయకుండఁ జనునె నీకు (ఆది. ౬ ఆ. ౨౦౨). ఉ. మునీంద్ర నీకుఁ జ । న్నే నళినాక్షులందు మతి నిల్పఁగ నంచుఱు.....(ఆది. ౮ ఆ. ౧౭౯). ఉ..... అహితమున్ భయమున్ దొరగొన్నె నాకు నాపుత్త్రులకున్.....(సభా. ౨ ఆ. ౧33). క. నన్నెఱిఁగి యెఱిఁగి యిట్లనఁ । జన్నే.....(కర్ణ. 3 ఆ. ౮౭). ఉ.....నన్నెడఁబాయ నీకుఁ జ । న్నే యనుఁ దల్లి నేఁపఁ జనునేయను..... (ద్రో. ౨ ఆ. ౨౮౨). ద్వి. ముక్కంటి ముట్టెనే మూర్కొన్నె చెపురు (బసవ. 3 ఆ. ౮౬౫). 'మూర్కొనెనె' అనుదాని పరిణామ మనుట సరికాదని భావలయు 'మూర్కొనెనె' అను ఛందోభంగపాఠ మిఁబడెను. 'మూర్కొనునె' యనుదాని పరిణామమె యని యంగీకరించి యచటి తద్ధర్మక్రియ భూతార్థమందు వాడఁబడె ననుట యుక్తము.

పయి నుదాహరించిన విశేషరూపములలోఁ గొన్ని త్రిలింగలక్షణశేషకర్తచే నీక్రిందిరీతిని జూపఁబడెను. "ఓకానొకచోఁ దద్ధర్మార్థకంబులగు నుండు చను చేరు గొనులు ప్రశ్నార్థకైకారపరకంబు లగునపుడు వాని కడయచ్చులకు లోపంబు

ఘటసంభవుఁడుగాఁడె కీర్తిపరుఁడు । వరుఁడు ద్రోణుండు, విప్రులవలనఁ బుట్ట । రైరె సత్క్షత్రియప్రభు లవనిఁ గావఁ । గడఁగి, మీజన్మములు నిట్ల కావె వినఁగ (ఆది. ౬ ఆ. ౬౦). (కాఁడె = అగును. పుట్టరైరె = పుట్టిరి). గొన్నియెడల నామములపైని 'ఏ'దాదులిచ్చి వ్యతిరేకవ్యంజకములగును. ఉ.....వారి మూర్కొనుట కోర్చితి నేనొకబ్రాహ్మణుండనే. (ద్రోణ. ౫ ఆ. 3౭). (బ్రాహ్మణుండనే = బ్రాహ్మణుఁడను గాను).

విభాషనగు. అగుచో నుండు డకారంబునకు నకారంబగు. చేయుకొను అనఁగా వను ప్రయుక్తమగు కొను ధాతువని యర్థము. (ప్రౌఢ. క్రియా. ఎ సూ.)

303 II విమ. 30 సూ. వ్యాఖ్య. మూఁడు పురుషములందును బూర్ణముగా గతసూత్రములచేతనే సిద్ధించియుండుటచేత లజిరూపములు సూరిగారి వరుస తప్పించి ముందుగాఁ జూపుచున్నాను. చింతామణియందును నిట్టివరుసయే యనుసరింపఁబడెను. లజి జీత్తుగాన నయ్యది పరమగునపుడు ధాతువు తుది 'ఉ' కారము నకు 'అ' కార మాదేశ మగును. (బా. క్రి. ఎం సూ.) బా-క్రి-ఎ-ంఎ సూత్రముల చొప్పున నాదేశములగు పురుషవచన ప్రత్యయములను జేర్చఁగా వండఁడు మున్నగురూపములు సిద్ధించుచున్నవి. ఉదా:—నండు+అ+ఁడు = వండఁడు-మొ-ప్రథమపురుషమున మహత్కర్తృకత్వమునందు 'వండఁడు - వండరు' అను రూపములును నమహత్కర్తృకత్వమున 'వండదు - వండవు' అను రూపములును వరుసగా నేకవచన బహువచనములం దగుచున్నవని యెఱుంగునది. లజికిఁ గాలవిషయముపదేశింపఁబడమిచే నయ్యది కాలత్రయ ధాత్వర్థాది వ్యతిరేకములను బోధించునను నభిప్రాయము విశదమగుచున్నది, (విస్తర). ప్రయోగములు:—నీ..... ఆ వె. ఎఱిఁగి యెఱిఁగి వారి నేటికి వారింపరిట్టి గోత్రకలహా మేల పుట్టె (ఆది. 3 ఆ. ఴ ప.) (వారింపరు = వారింప లేదు). మత్తకోకిలము.....అన్యులు । ర్వీత లేశ్వర దీనిఁ జేయరు.....(ఆది. ఎ ఆ. ఎంఎ). (చేయరు = చేసినవారుకారు = చేయలేదు.) ఉ.....కచుండునేనియున్ । రాఁడు.....(ఆది. 3 ఆ. ంగ.ఎ) (రాఁడు = రాలేదు.) ఉ.....పార్థుఁడు వైరివాహినీ । వ్యూహము వ్రచ్చు చోట మధువుండును వానికి మారొక్కనంగ ను । క్సాహము సేయఁడు (ఆది. ఴ ఆ.

విస్తర. 303 II విష:—ఈవిషయమునె త్రిలింగలక్షణశేషకర్త యిట్లు వివరించెను. "వ్యతిరేక క్రియ యర్థత్రయ బోధకంబగు. అర్థత్రయము = వర్తమాన భూత భవిష్యదర్థములు:—ఉదా:—వర్తమానమునకు:—ఉ. పాఱఁడు లేచి దిక్కులకు (భాగ. ఴ స్కం). (పాఱఁడు = పాఱుచున్నవాఁడుకాఁడు.) పలుకదు సఖులతో లలితాంగి. (ఆర. ఎ ఆ.) (పలుకదు = పలుకుచున్నది కాదు). భూతమునకు:—క. నలుఁగాన మివ్వనంబున (ఆర. ఎ ఆ). (కానము=కనినవారముకాము.) తెక్కలు రావు పిల్లలకు (భాగ. ఽ స్కం.) (రావు = వచ్చినవి కావు). భవిష్యత్తునకు:—వాసుదేవుఁడున్ రాఁడను (భాగ. ంం స్కం. పూ.) (రాఁడు = రాఁగల వాఁడు కాఁడు). నలున కాని నళినదళనేత్ర వరియింప, దక్టె. (ఆర. ఎ ఆ.) (వరియింపదు = వరియించునది కాదు). ఇత్యాదులెఱుంగునది" (ప్రౌఢ. క్రియా. ఴ సూ.)

రఁట). (చేయఁడు = చేయుఁజాలఁడు చేయఁదలఁపఁడు). క. ధరణీధరు చక్రము నకుఁ । బురుహూతతనూజు బాణముల కని లోనై । వ్వరు మూర్ఛానకోపర (ఆది. ర అ. ఎ౨ర). (మూర్ఛానకోపర = మూర్ఛానఁజాలరైరి. భాండవదహన సందర్భము.) చ.....శూరులైన దీ । నిని మది మెచ్చ రిబలము నీదెసఁ దేఱియుఁ జూడ దింతకున్ । మును భయహేతువైనవిధముం దగఁ జెప్పము నాకు నిత్తఱిన్. (విరా. ర ఆ. ఓ౧). (ఉత్తరుఁడు దూరమునఁ గౌరవసైన్యముఁ జూచి వెఱచి పాఱు నప్పటి యర్జునవాక్యములు). (శూరులుమెచ్చుట స్వభావముకాదు. తేఱియుఁ జూడదు = నీవైపు చూడనైన లేదు). ఉ. కావలివారిఁ దోలి యొసకంబున గోవులఁ బట్టికొంటి నం । చీ వెడ మాటలేల? ధరణీశ్వర యింతకు మున్న వీటికిం । బోవవు శత్రు నేపుడిపి పోయెడు వాఁడవుకావు, నీవు సై । న్యావళియైనఁ జేడ్పడక యాతల కెక్కుటు లేదు నేనియున్ (విరా. ర ఆ. ౧౯౨). (వీటికిం బోవవు = వీపుగికిఁబోలేదు-పోయిన వాఁడవుకావు. పోయెడు వాఁడవుకావు = బోవుచున్న వాఁడవు కావు). చ. సవినయవృత్తిఁ గొల్వ మిటఁ జన్నఁటనంబుల.....(విరా. ౫ ఆ. 3౫౧). (కొల్వము-కొల్వలేదు). చ. అన విని నవ్వి యొక్కఁడు మదస్త్రబలంబున కోర్వఁడు .....(భీష్మ. ౨ ఆ. 3౨౭). (ఓర్వఁడు = ఓర్వఁజాలడు.) క. భూనాథుఁడు బొంకఁడు విను । మేనును ధర్మంబు దప్పను.....(ద్రోణ. ౫ ఆ. 3౬3). (బొంకఁడు = బొంకలేదు. తప్పను = తప్పలేదు). గీ. ఒరుల యున్నతి సైరింప నోపఁ డధిక । బలుఁడు..... . గాన వైరంబు విడువఁడు కౌరవేంద్ర (స్త్రీ. ౧ ఆ. ౭౯). (సైరింపఁడు = సైఁచు స్వభావముగలవాఁడుకాఁడు - విడువఁడు = విడువలేదు). చ.....తారకాసురున్ । గెలువఁడు పోరిలో.. .....(నన్ని. కు. ర ఆ. 3౮౬). (గెలువఁడు = గెలువఁజాలఁడు).

డుమ కాతో కావు కాదాన్య । ఆశీర్లేతు సమ్మతాః
(విక్ర. అజం. ౬౬ కా. అహో. 3౫3).

నిబన్ధనేషు ప్రాచాం చే । చ్ఛబ్దోన్యః పరిదృశ్యతే ।
సూత్రస్థితాద్యశబ్దేన । గ్రాహ్యాః సంఖ్యావదుత్తమైః.
(అహో. ౧౭౧ పు). (విక్రతివివేకమున నిదిలేదు).

నన్నయా. 3౦౪ విషయము. క్వచి ద్ధర్మక్రియామాత్ర । మార్యై రత్ర ప్రయుజ్యతే । (విక్ర. అజం. ౬౬ కారి. అహో. 3౫3).

తద్ధర్మప్రథమైకత్వ । వాచకాద్ధి క్రియాపదాత్ । అది శబ్దప్రయోగః స్యాద్ । విశేషార్థే సరీతీ తే । (విక్ర. క్రియా. ౧౮-౧౯ కారి. అహో. ర౯౬ పు).

కల్పతరువు. 30ర విషయము:—డుము కాతౌ = 'డుము' అనునదియు, 'కాతన్' అనునదియు, కావుతాద్యాః = 'కావుతన్' మున్నగునవియు, ఆశీరర్థకు సమ్మతాః = ఆశీర్వాదార్థకములుగ సమ్మతములగుచున్నవి. 'ఆద్యాః' అనుటచేతఁ చేయుతన్ (కళా. ౧ ఆ. ౧). (రాఘు. ౧ ఆ. ౩) మున్నగునని గ్రాహ్యములగుచున్నవి. 'డుము' అనునది ధాతువులపైని నిల్చు ప్రత్యయము. "కాతన్ కావుతన్" అనునవి ప్రత్యేకశబ్దములు. 'కావుతన్ - కాతన్' అనునని యాశీరర్థక 'త' ప్రత్యయాంతములగు 'అగు' ధాతురూపము లనఁదగును. వీనినిబట్టియే కాలక్రమమునఁ జేయుతన్ - మున్నగు 'త' ప్రత్యయాంతరూపములు వెలసిన వనఁదగును. ఆంధ్రసాహిత్య పరిషన్ముద్రిత బాలసరస్వతీయోపేత చింతామణియందును దదనుసారి నారాయణీయాంధ్రవ్యాకరణమునందును "ఆశిషి కావుత కాతా। వెడుతేత్యాద్యా భవన్తి కాకళ్చ" (బాలసు. ఓఓ పుట. నారా. క్రియా. 32ఓ కారి. ర౩ పద్యా). అనునది భట్టారకకృతముగాఁ జూపఁబడెను. వివరణములును వ్రాయఁబడెను. అయ్యది ప్రతీపస్థుని "డుము కాతా" విత్యాది ప్రకృతాధర్వణసూత్రమె విశదీకరింపఁజాలును. చింతామణిలోనె కాత కావుతాదులు చెప్పఁబడియున్నచో నీయధర్వణకారిక యారంభింపఁబడనేరదుగదా. పరిషత్తువారు మాతృకాంతరమునఁ గలదనుచుఁ జూపినం జూపుదురుగాక. నన్నయాధర్వణకారికల సంబంధము నరసిన నారాయణీయకర్త యెట్లు దీనిని నన్నయకృతుని తలంచెనో తెలియకున్నది. మఱియు నీతఁడు "డుము కాతా విత్యాది ప్రకృతసూత్రములోని 'డుము' ప్రత్యయమును బరిశీలింపక యీకారికను "డు జ్జు కారౌ కావుతాద్యాః" అనురీతిని దిద్దివేసి "322.....డు జ్జు కావుత ప్రభృతులు.....ర3" (నారా. క్రియా.) అని తెల్పించెను. డుజ్జులను చింతామణికర్తయే వచించియుండఁగా నధర్వణుఁడు మరల వాని నేల చెప్పుననియైనఁ దలంపకుండుట వింత! "ఈ డు జ్జులు మధ్యమపురుషమునందలి వని తెలియుచున్నది" అని గాణపతవివరణమున వ్రాయఁబడెను. (గాణ. 3ఓ౫ పు).

నిబన్ధనేష్విత్యాదిః— ప్రాచాం నిబన్ధనేషు = ప్రాచీనమహాకవుల ప్రబంధములందు, అన్యః శబ్దః పరిదృశ్యతేచేత్ = వికళంగా మఱేదేని శబ్దము కనఁబడినచో, సూత్రస్థితాన్యశబ్దేన = తజ్జ్ఞాధ్యసూత్రములోని యాద్యశబ్దగ్రహణముచేత, సంఖ్యావదుత్తమైః = పంతొమ్మిదులచ్చు గ్రాహ్యాః = వికళాశబ్దములుగా గ్రహింపఁదగినది. ఈకారికను వికృతివివేక టీకాకర్త చూచియోని గ్రహింపలేదు. ఈవిధమున చొప్పున "డుము - అది" అనునవి (ఆశీర్వాదార్థ ందర్భములోనివి) వికలని యెన్న

నది. ఇంకేవేనిం గవిప్రయుక్తములై యున్నచో వానిని గళలనుగా భావించునది. తక్కిన 'కావుత - కాత' - అనునవి 'అన్యేద్రుతప్రకృతయః' అనుచొప్పున ద్రుత ప్రకృతికములనియుం బ్రయోగానుసారముగ గ్రహింపనగును. డు డ్యాదినర్థే .....ఇత్యాదిసూత్రములోని యాదిశబ్దముచే (తర్క I విమ). 'డుము' పర కత్వమున ధాతువు తుదిని 'ఏ'త్వము నిల్చును. ఉదా:—బొందెము మంచు. (ఆది. 2 ఆ. ౧౮౩). ఉ.....శాంబరీ । భిల్లుఁడు కృష్ణరాయల కభీష్ట శుభ ప్రతిపాది గావుతన్ (మనుచ. ౧ ఆ. ౩). 'డుము' = అని కొన్నియెడలఁ దాళపత్రమాతృ కలలోఁ గన్పట్టుచున్నది.

క్వచిదిత్యాది - క్వచిత్ = ఒకానొకప్పుడు, అత్ర = ఈయాశీర్వాదార్థమందు, ధర్మక్రియామాత్రమ్ = తద్ధర్మక్రియామాత్రమె, ఆర్యైః = పూజ్యులగు కవు లచే, ప్రయుజ్యతే = ప్రయోగింపఁబడుచున్నది. ఉదా:—చ.....వాసుకి మాకుఁ బ్రసన్నుఁడయ్యెడున్ (ఆది. ౧ ఆ. ౧౦౬). ఇట్లె. ౧౦౫-౧౦౭-౧౦౮ పద్య ములలోసుఖితము ప్రయుక్తమయ్యెను. శా.....కా । జీవాతుండు గృతార్థుఁ జేయు శుభదృష్టిం గృష్ణరాయాధిపున్. (మనుచ. ౧ ఆ. ౧ ప). (చేయున్ - ఆశీరర్థ కము - తద్ధర్మక్రియ).

సూరిగారు 'ఏడు - త' - ల ద్రుతమున కచ్చుపరంబగునపుడు మకారంబగు (బా. క్రి. అ సూ). అని సూత్రించిరి. 'ఏడున్ - తన్ - కాతన్ - కావుతన్' అనున వెల్ల ద్రుతప్రకృతికములె యనియు నట్టిద్రుతము స్వరపరక మగునపుడు మకార మగుననియు సూరిగారి యాశయము. అధర్వణుఁడు వీసని వచించుటలో 'డుము' అనుదానినిమాత్రమె 'ము'వర్ణఘటితముగఁ బేర్కొని తక్కినవాని నట్లు పేర్కొన కుండుటచే "డు" మేతరములందు మవర్ణస్థితి లేదని తోఁచుచున్నది. వీనిలో నెద్దాని యందును మకారస్థితిని నిర్వహింపఁజాలు ప్రామాణిక కవిప్రయోగము కానరాదు. కాని ముద్రణములందేకాక తాళపత్రమాతృకలందును వీనిలో మకారస్థితి కన్పట్టు చున్నది. 'డుము' లోని మకారమునుబట్టి సామ్యభ్రమచే దక్కిన కావుతాదు లందును స్వరసంధిలో మకారస్థితి యర్వాచీనులచేఁ బ్రక్షిప్తమగుచువచ్చెనని తోఁచుచున్నది. తద్ధర్మక్రియల కాశీరర్థకత్వము సర్వసమ్మతమగుటచే "ఇష్టసిద్ధులఁ జేయు నెల్లప్ప డీశ్వరుఁడు" మున్నగుచోటులందువలెనె, 'చేసెడున్ - చేసెడిన్' మున్నగువానియందును స్వరసంధిలో మకారాభావము న్యాయ్యము. ఇట్లగుట చేతనేకదా 'డుము' అని మకారఘటితము నధర్వణుఁడు విధింపవలసెను. కాఁబట్టి కావుతాదుల ద్రుతమునకును స్వరపరకత్వమున మకారాదేశము రానేరదనుట యుక్తము.

తద్ధర్మప్రథమైకత్వేత్యాదిః—విశేషార్థే = అర్థవిశేషము, నిరీక్షితే = కనఁబడుచుండఁగా, తద్ధర్మప్రథమైకత్వ వాచకాత్ క్రియాపదాత్ = తద్ధర్మప్రథము పురుషైక వచనరూపముకంటెఁ బరముగ, అది శబ్దప్రయోగః = 'అది' అనుదాని ప్రయోగము, స్యాత్ = అగును. ఉదా:—చేయున్+అది = చేయునది = తప్పక చేయవలయునను విధివాచ్యమగుచున్నది. 'తద్ధర్మ' అనుటచేత 'చేసెడునది' మున్నగు రూపములును సాధువులే యననగును గాని యట్టి కవిప్రయోగములు లభింపలేదు. డుమాదులకు:—ము.....తత్కర్మసంసిద్ధి ను । త్తముఁడై పొందెడు మంచు నుండిరి.....(ఆది. ౭ ఆ. ౧౮౩ ప). వ. నీకు లగ్గయ్యెడుమని (సభా. ౩ ఆ. ౩౬౪ వచనము). వ. మిమ్ము చంద్రాదిత్యులు.....రక్షించుచుండెడు మెల్ల కార్యములయందును.....భవత్పునర్దర్శన మయ్యెడు మరుగుండు..... (సభా. ౩ ఆ. ౩౮3 వచనము). సీ.....ఇష్ట । సంసిద్ధి యయ్యెడు సర్వవిఘ్న ములును శాంతిఁ బొందెడుకుని (ఆర. ౧ ఆ. ౩౮3). క.....పు । ట్టువు కాకుండెడు..... . బ్రాహ్మణకులమునంద యయ్యెడు నాకున్ (అర.౧ ఆ. ౩౮౪). చ.....నభము థాత్రియుఁ గాడ్పును గాచుచుండెడున్ (అర. ౧ ఆ. ౩౮౫). (ఇవెల్ల ద్రౌపదీవాక్యములు). సీ.....ధర్మసందనుఁడు. ఆ. వె.....ఒనరించు । చుండుఁ గావుతమ యఖండితముగ (ఆది. ౮ ఆ. ౬3 ప). 'ఒనరించు । చుండుఁ గావు తన్నఖండితముగ' అని కవిప్రయుక్త మనఁదగు. వెనుకవ్రాసినరీతిని 'కావుతా' దుల లోని మకారస్థితి విశ్వసనీయముకాదు. క. దీవెన లగునెడఁ గాతయుఁ । గావు తయుం దెనుఁగుకవుల కబ్బంబులలో । శ్రీవెలిగెడు నధిపుడు మే । ల్గావించుంగాత మేలుగావుత యనఁగన్ (ఆం. భూ. ౧౬౦). (విస్తర). (ఇందు 'యనఁగన్' అనుట

విస్తర 3౦౪ వివ:—"ఎడము - తము - ఇవి ప్రాచీనరూపములు, క. 'దీవన కెడమయుఁ గాతయుఁ । గావుతమును దెలుఁగులందుఁ గల వండు మహిన్ । శ్రీ వెలుఁగెడ మధిపుఁడు మే । ల్గావించునుగాత, మేలుగావుత మనఁగన్' అను కేత నార్యుని లక్షణము ముద్రణములో మాఆపోయినది. 'అయ్యెడము - కావుతము' అనురూపములు పూర్వశాసన కాళపత్రగ్రంథములఁ గనవచ్చుచున్నవి....." (ఆం. భా. అ. క్రియా. ౩3౪ పు. తృతీయముద్రణము). విమర్శకులు చూచు కొనుట కనువుగాఁదుగట్లు పై ప్రమాణములు గల స్థలముల ననుశాసనకర్తగారు నిర్దే శింపరైరి. ఆశాసనములేవో? ఆకాళపత్రగ్రంథక లెచటివో? ఆకేతనపద్యము గల గ్రంథక యెచటిదో? తెలియదయ్యె - మఱియు నధర్వణకారికనుబట్టియు భారతప్రయోగములనుబట్టియు 'ఎడము' అనుస్థితి సరియైయున్నట్లు తోఁచదు. 'ఎడున్' అనుదానినిబట్టి 'ఎడుము' అనునదియె నిజరూపమనియుఁ దోఁచుచున్నది.

యచ్చుత స్పనకతీరదు. "కావుత సనఁగన్ లేదా కావుత మనఁగన్" అని యుండ వలెను. ఈపద్యము ధోరణినిబట్టి 'కాత - కావుత'ల తుదిని స్వరసంధిలో మకార స్థితిని బ్రాచీనుఁడగు కేతనము నుద్దేశింపలేదనుట స్పష్టము. కావున 'మేలు కావుత సనఁగన్' అనునదియే కవిప్రయుక్త మనఁదగును, విన్నకోట పెద్దిరాజును 'కాత' అను దానితుదిని మకారస్థితి నుద్దేశింపలేదు. ఆ-వె. ఉము - దురు - లకు - మీఁద నొగిఁ గాత యున్న నా । శీర్వచనమునకును జెల్లు నదియు । శివము చేయుఁగాత శివుఁడు శోభనము చే । యుదురుగాత మీకుఁ ద్రిదశు లనఁగ (కావ్యాలం. ౯ ఉల్లా. ౧౫౮ ప). తద్ధర్మ క్రియలమీఁదనేకాక ప్రత్యేకముగను "కాత - కావుతలు" ప్రయోగింపఁబడును. సీ. నీబుద్ధి ధర్మైకనిష్ఠ గావు తము । సమ్మదఱీఁ.....(ఆను. ౫ ఆ. ౪౪౨). (కావుతను అని కవిప్రయుక్తునఁదగును). చ. దైవము తోడుపాటునుం । గలిగెడుఁగాక.....(కర్ణ. ౧ ఆ. ౪౯). అనురీతిని 'కాక' శబ్దముసయితము తద్ధర్మక్రియలపై నిల్చి యాశీర్గ్రమును బోధించును. 'డుము' అనునది యట్టిదికాదు. అయ్యది ధాతువుపైనిల్చు ప్రత్యయము. సీ..... జిహ్వాస్ఫూర్తిలేక, రసాలినివేక మెడలి (తే-గీ,) యుండెడుము కప్పలు..... (శాపము) (ఆను. 3 ఆ. ౧౪3). డుములోని మకార మిట్లు తాళపత్రమాతృక లందును వెలయుచున్నది. కొన్నియెడలఁ గొన్ని తాళపత్రమాతృకలో 'ఉండెడుము కప్పలు' అనియున్నది. ఇట్టివానినిబట్టి యీప్రత్యయము 'డురు' అనియో 'డును' అనియో నిర్ణయింపరాకున్నది.

తే-గీ.....వార । లొక్క-మొగి వింటిగొనయంబు వెక్కు- తునియ । లయ్యెడురు యనవ్రడు నది యట్ల యయ్యె (సౌప్తి. ౨ ఆ. ౧౩౪) తే-గీ. కలుగ కుండెడు మెల్లలోకముల నని శ । పించె శక్తికర్త. (శాంతి. ౧ ఆ. ౪౧). తే-గీ..... .....విష్ణుఁడు । ఇష్టదాయి ప్రసన్నుఁ డయ్యెడురు నాకు (శాంతి. ౪ ఆ. ౨౨౨). తే-గీ. వైభవము నయ్యెడును నీకు.....(ఆను. ౨ ఆ. ౨౨౭). చ..... గోస ము । త్కరమును నన్ను నెప్డు గనుఁ గావుత మంచెద గోవులం దలం । తురు (ఆను. 3 ఆ. 3౪). ('కనుఁగావుతనంచెద' అని కవిప్రయుక్త మనఁదగును). పయి ప్రయోగములందెల్ల 'మ'కార ఘటితపాఠములె తాళపత్రమాతృకలందును గలవు. సీ.....ఇచ్చుచుండుఁ । గాత మివ్వసుమతి యీ రీతిఁగు (హరి. వూ. ౧ ఆ. ౧౨౪). ("ఇచ్చుచుండుఁగాత నివ్వసుమతి" అని కవిప్రయుక్తపాఠ మనఁదగును). తద్ధర్మక్రియమీఁది 'అది' శబ్దప్రయోగము:—క..... । ధర్మున తాత్పర్య ముగా । సిర్మలమతి నెగడునది వినీకాత్ములరై (ఆది. ౭ ఆ. 3౫). వ్యాసుఁడు

పాండవులతోఁ బల్కినమాట, ఇది విధి యన్న ననవచ్చును. సూరి దీనిని విధ్యర్థక మనెనెఁగాని విధిమలగు నర్థములు దీనియందు నిలసిల్లుననిచెప్పలేము. అది పోరపాటు. యయాతిపూరునకుఁ దనపుత్రునకుఁజేసిన సదుపదేశములు:—క. ఎఱుకగల వారిచరితలు। గఱచుచు సజ్జనులగోష్ఠి గదలక ధర్మం। బెఱుఁగుచు నెఱిఁగినదానిని। మఱవక కనుష్ఠించునది సమంజసబుద్ధిన్. (ఆ. 3 ఆ. ౨౦3). క. ఇచ్చునది ధనము పాత్రున। కిచ్చుగ నొరు వేఁడకుండునది యభిముఖులై। వచ్చిన యర్థుల వృథ। పుచ్చక చేయునది సర్వభూతప్రీతిన్. (ఆది. 3 ఆ. ౨౦౪). ఇట్టి వీరందర్భమునఁ బెక్కు గలవు. ప్రార్థనార్థమందు:—క. ద్వారవతి నుండియును నిట। యారసి యుండునది దానవాంతక. . . . .(సభా. ౨ ఆ. ౮౨). సమ్మతిని దెల్పుట:—క. ఇమ్మని వరునకు నన్నుఁ బ్రి। యమ్మున నిచ్చునది మీకు నతిచింతాభా। రమ్మేల.....(అర. ౨ ఆ. 33౨). హితము తెల్పుట. సీ.....। శాపంబు నీకిచ్చె..... ఆ-వె... .....। మంత్రతంత్రవిధు లమర్చి యేముఱకుండునది. (ఆది. ౨ ఆ ౧౮౧). పెద్దలు పిన్నవానిని వేఁడుట:—తే-గీ. కడఁగి నీకెగ్గు నేసెనా కొడుకు దీని। మఱచునది నీకు నేనొండ్లు గఱపనేల (సభా. ౨ ఆ. ౨౬౫). ఇట్టి యర్థవిశేషము లింకను ననేకములుగలవు. కాన దీనిని సూరివలె విధ్యర్థక మనుటకంటె నర్థవిశేష ద్యోతక మని యధర్వణుఁడు వచించుట యెంతయు సమంజసముగనున్నది. ఈరీతినె 'ఉండునది' అనునది 'ఉన్నది' అనురీతిగఁ బరిణమించుట 3౧౫ విషయమునఁ బ్రదర్శింపఁబడెను. (ఆది. 3 ఆ. ౨౧౬-౬ అ. ౨౭౦ శాంతి. 3 ఆ. ౨3౯ పద్యములు చూపఁబడెను.) సీ. ధనములు సెడిన బాంధవులు సచ్చినఁ దదీ, యములగు గుణములయందు మనసు। పెట్టక యున్నది యెట్టన్నఁ గడిన, దాపంబువొందుట దక్క నొండు। గలుగునే సుఖము.....(ఆను. ౫ ఆ. ౨౩౦). వలయాద్యిశబ్దములతోను నిట్టియర్థములు ప్రకాశితములఁ గును. నీవు నాచెప్పినపని చేయునది = నీవు నాచెప్పినపని చేయవలయును.

బాలవ్యాకరణ విషయము. ౩౦౪

లూట్టు డుష్టున కెడు - త - వర్ణంబులు ద్రుతాంతంబులగు. ౨౬.

వివరణము. ఆశీస్సు - మీకు మేలుగలిగెడును - మీకు మేలు గలుగుతను. శాపంబు-నీకు రాక్షసత్వంబు గలిగెడును. నీకు రాక్షసత్వంబు గలుగుతను. సంప్రార్థనంబు - హరి ననుఁ గృపఁ గాంచెడును. హరిననుఁ గృపఁ గాంచు

తను. విధియందు లూట్లుపకు మాఱుగ నది యను
తచ్ఛబ్దంబును ముందు నుగాగమంబు నగు. ౨౭.
మైత్రుండు నా నిర్దిష్టకార్యంబు చేయునది. వానికి నీవు
బాసటనైు యుండునది.
ఎడు తల ద్రుతంబున కచ్చుపరంబగునపుడు మకారం
బగు. ౨౮.
నీకు మేలు గలిగెడు మునియెను. నీకు మేలు గలుగుత
మునియెను.

సంజీవని. ౩౦౪ I విష:—౨౬ సూ:—విధ్యర్థమునందలి లూట్లు డుఞ్లున కు స్థగసూత్రముచే 'అది' శబ్దము నా దేశింపబడుచున్నందుగాన నీసూత్ర మాశీర్లింగ సంప్రార్థన మాత్రవిషయకమని (బా. క్రి. ౬ సూ. ఆ శీర్లింగపసంప్రార్థనవిధులు లూడర్థములు) సూరిగారియాశయము. ఆశీర్లింగ సంప్రార్థనార్థములందు ధాతు వునకు 'ఎడున్-తన్' అను రెండు ప్రత్యయములుమాత్ర మె వచ్చునని కాత్పర్యము. సూరి సన్నయాథర్వణీయ విలక్షణముగ లూడాదేశము లగు డుఞాది పురుషబోధక ప్రత్యయము లన్నిటికిని నాదేశముగా "ఎడు - త - అది" అనువానిని విధించుటచేత నయ్యవి పురుషత్రయమునందును బ్రయోగింప నర్హములను నపార్థము సూరి పక్షమున దుర్వార మగుచున్నది. సూరిగారి యుదాహరణ స్వారస్యమునుబట్టి ప్రథమపురుషమునందు మాత్రమె యేకత్వ బహుత్వభేదములేక 'ఎడు - త' లు వచ్చుననియు ద్రుతపూర్వకమగు 'అది' శబ్దము, ప్రథమ మధ్యమపురుషము లందుమాత్రమె వచ్చుననియు 'ఎడు - త' లాశీర్లింగ సంప్రార్థనములందు వచ్చు ననియు ద్రుతపూర్వకమగు 'అది' శబ్దము విధ్యర్థకుందుమాత్రము వచ్చుననియు సూరి తలంచినట్లు తోచుచున్నది. కాని 'ఎడు - త' లాశీర్లింగములందు మాత్ర మె ప్రథమపురుషమునందుమాత్రమె వచ్చుటయు ద్రుతపూర్వకమగు 'అది' శబ్దము విధ్యర్థకుండేకాక ప్రార్థనాద్యర్థవిశేషములందును మధ్యమపురుషమందుమాత్రమె వచ్చుటయు మహాకవిప్రయోగములందుఁ గన్పట్టుచున్నవి. (వి స్తర). సంప్రాన మందలి 'ఎడు - త' లకు సూరిగారు "హరినను గృపఁగాంచెడును - హరిననుఁ

వి స్తర. ౩౦౪ I విష:—"(౧) అతండు శుభప్రతిపాదిగావుతన్. (౨) వారు శుభప్రతిపాదులుగావుతన్. (3) నీవు శుభప్రతిపాదివిగావుతన్. (౪) మీరలు శుభప్రతిపాదులరుగావుతన్. (౫) నేను శుభప్రతిపాదినిగావుతన్. (౬) మేము శుభప్రతిపాదులుగావుతన్..."సంస్కృతభాషలోఁగూడ సమానప్రత్యయాంతమైన

[బా.క్రి.౩౬మొ.తాసూ.] ఆశీరర్థకమధ్యమోత్తమపురుషలుగలవను 'బాగు.ప్ర.తప్ప' గృహం గాంచుతను" అని యుదాహరించిరేకాని యవియును నాశీరర్థోదాహృతులే యనఁదగియున్నవి. 'హరి నన్ను దయతోఁ గాంచుఁగాక' అను నాత్మాశీర్వాదమే యందుఁ దోఁచుచున్నదిగాని ప్రార్థనార్థసూచ్యర్థి కానరాలేదు. యుష్మదర్థకశబ్దము కర్తగా లేనపుడు ప్రార్థనార్థ మెట్లు పొసఁగును? సూరిగారి యుత్తరసూత్రము విధ్యర్థకసూత్రవిషయకము కాదనియు నయ్యది విధిప్రార్థనాద్యర్థ విశేషవిషయక మనియు విశదపడునట్లు పూర్వవిషయంబున ననేకోదాహరణంబులు ప్రాచీనకావ్య ములనుండి (౩౦౪ విప.) ప్రదర్శింపఁబడెను, కాన నుత్తరసూత్రము విధ్యర్థమాత్ర విషయకమనుట పొరపాటు. ప్రకృతసూత్రమున 'మీకు మేలు గలిగెడును' అను నది యాశీరుదాహృతియు రాక్షసత్వము గలిగెడుననునది శాపమనియు స్పష్టముగు టచే విస్తరించి వివరింప నక్కఱలేదు. 'కలిగెడున్' మున్నగురూపములు లాట్లు ప్రథమపురుషైకవచనరూపములే యగుటచేతను (బా. క్రి. ౩౩ సూ.). లాడర్థ ములలో నాశీరర్థ మొకటి యగుటచేతను సూరి ప్రకృతసూత్రమునం దుపదేశించిన 'ఎడున్' అనునది పునరుక్తమని శంకింపరాదు. 'నీకు బహుపుత్త్రులు కలిగెడున్' అనురీతి వాక్యములందలి 'కలిగెడున్' మున్నగునవి లాడ్రూపములని సమర్థింపరాదు గదా. మహత్కర్తృక బహువచనమున 'కలుగుదురు' మున్నగురీతి నుండవలెను

శబ్దంబుల యర్థంబులకు యుష్మదస్మదాది శబ్దార్థంబులతోడి సంబంధంబు గానంబడు చుండు ..కాఁబట్టి సర్వపురుషంబులయందును నాశీరాద్యర్థవిషయంబున ద్రుతాంత మైన యెడు - త వర్ణంబులును విధ్యర్థవిషయంబున నది శబ్దంబును నిరాతంకముగాఁ బ్రవర్తిల్లవచ్చును...పూర్వకవిప్రయోగంబులలోఁ బ్రథమపురుషక్రియలయందుం బలె మధ్యమోత్తమపురుషక్రియలయందు 'ఎడు త'వర్ణంబులు గానంబడ వందురేని ...కవిప్రయోగంబులు గనుంగొనంజాలని స్వదౌర్బల్యదోషంబును శాస్త్రంబునం దారోపించుట యుక్తంబుగాదు గావున నిబ్బహుళాంధ్రోక్తియ ప్రపంచంబునఁ బండితపుంగవులు పరమశ్రద్ధాపూర్వకంబుగాఁ గవిప్రయోగంబుల గవేషింతురు గాక!" (బా. గు. ప్ర. ౩౯ పు. మొ. ౩౯ పు. వఱకు. ద్వి. ము) సంస్కృత భాషలోని భావార్థక ప్రథమపురుషైకవచనసామ్యము పట్టుచున్నదిగాన నీపద్ధతి నిరాతంకముగను నప్రతిహతముగను వర్తిల్లవలసినదేయంట! ఈపద్ధతి యుత్తమ పురుషాదులందు వర్తిల్లెడి ప్రయోగములు లేవన్నచో బహుళాంధ్రోక్తియ ప్రపంచములో వెదకికోవలెనంట, లేనిదానిని వెదకిన ప్రయోజనమేమి? చేతనయి నచోఁ దానట్టి ప్రయోగములను జూపి నిర్వహించుట యుక్తముకాని లేనివానిని వెదకికొమ్మనుట యుక్తమూ?

గదా. ఇట్లు సూరిగ్రంథము సురంగతరుగుచున్నను "నీకు బహుపుత్త్రులు కలి గెడున్" అనురీతి వాక్యములు నన్న యాధర్వణీయసమ్మతములు కామించేసియు నట్టి మహాకవిప్రయోగములు లేమించేసియు నవి సాధువులుకానేరవు. అట్టియెడల "నీకు బహుపుత్త్రులు కల్గెడును"అని ప్రయోగింపనగునని డుకృఞ్ కాశా విద్యా ద్యర్థ ర్వణవచనమువొప్పున గ్రహింపనగును. "వ.....మిమ్ము భూమియు గాడ్పును జంద్రాదిత్యులు నెల్ల కాలము రక్షించుచుండెడు మెల్ల కార్యంబులయందును నప్ర మత్తులరయి వర్తిల్లునది. భవత్పునర్దర్శన మయ్యెడు మరుగుండని కఱపిన ....." (సభా. ౨ ఆ. ౨౮3). కాళపత్త్రమాత్సర్యకయందును 'డుకు' అనునదియె యున్నది. కావున లాద్యూపేతరమగు 'కలిగెడున్' అను బాలవ్యాకరణ సమ్మతమగు లూప్రూ పము నన్న యాధర్వణీయ విరుద్ధమగుటంజేసి యసాధునని యొన్ననగును. ప్రకృత సూత్రోపదిష్టములగు "ఎడు-త"ల లో "త" ప్రత్యయముచే సిద్ధించు "కావృత-కాత" అను 'అగు' ధాతుజన్యరూపములు 3 or విషయమున విపులముగా నుదా హరింపబడెను. తక్కినచోటులందలి 'త' ప్రత్యయాంతరూపములకు భారతమునం బ్రయోగములు లభింపలేదు. కాన నర్వాచీనుల ప్రయోగములు నాహారింపబడు చున్నవి. శా.....నం। ద్యాల శ్రీనరసింహకృష్ణవిభు నిత్య శ్రీయుతుం జేయుతన్ (కళా. ౧ ఆ. ౧ ప). శా.....కృష్ణమేఘము జగత్ ప్రీతిం గడుం జేయుతన్. (రాఘు. ౧ ఆ. ౩ ప) "ఈవృత-వ్రు-ఇచ్ఛుథాతువుయొక్క ఆశీర్వర్థక రూపము. 'ఇచ్ఛుతన్' అనుదానికి రూపాంతరము. చ. సరస్వతీశ్వాసు డుదారత మాఱఁ జిరాయు వీవృతన్ (ఉ. రా. ౧ ఆ. ౫)" (సూ. రా. ని.) 'ఈవృతన్' అను నది సాధువగుటకు మూర్ధముకన్పట్టదు. అందలి "చకారము వకారమగుట మున్నగు నది శాస్త్ర విరుద్ధము - ప్రయోగవిరుద్ధము. "చిరాయు విచ్ఛుతన్" అనియె కవి ప్రయుక్తమునఁదగను. ఇట్లె నేటికిని ద్రాక్షములలోని 'ప్రోవృతన్' మున్నగునవియు నసాధువులె. 'ఈవెడున్ - ప్రోవెడున్' అనియు సూ. రా. నిఘంటుకారు లంగీకరిం తురు కాఁబోలును?

౨౭ సూ: వ్యాఖ్య:—విధ్యర్థమున లూఙాదేశములగు డుఙాదులస్థాన మున ద్రుసూపూర్వకమగు 'అది' శబ్దము నిల్చునని యర్థము. ఉదా:—మైత్రుండు నానిర్దిష్టకార్యము చేయునది = మైత్రుఁడు నేను జెప్పినకార్యము చేయవలయును. ఇట్లు మధ్యమపురుషేతరస్థలములందు దీనివాడుక మహాకవిప్రయోగములందుఁ గన్పట్టలేదు. "దేవదత్తా నీవు నానిర్దిష్టకార్యము చేయునది" అనురీతినే ప్రయో గములు మధ్యమపురుషమునందే వెలయుచున్నవి. 'నీవు వానికి బాసటయై యుండు

నది' అను సూరియుదాహృతి యిట్టిదె. ఇది విధ్యర్థముందేకాక ప్రార్థనాదర్థవిశేషములందును బ్రయుక్తమగుచున్నది. ఇట్టి యర్థవిశేషములందలి ప్రయోగములు 30వ విషయమున నానేకములు ప్రదర్శింపఁబడెను. ద్రుతవిధానము లేమిఁజేసి 'అది' శబ్దాంతక్రియ కళయని యెఱుంగునది.

౭౮ సూ. వ్యాఖ్య:—బా. క్రి. ౭౬ సూత్రమున విధిఁపఁబడిన 'ఏడు-త'లు ద్రుతాంతములుగ నుపదేశింపఁబడినవి. అట్టి ద్రుతమునకు హల్లుపరమగునపుడును నవసానమునందును ద్రుతకార్యములు గల్గుననియు నచ్చు పరమగునపు డాద్రుతము మకారముగాఁ బరిణమించుననియుఁ బ్రకృతసూత్రమునకుఁ దాత్పర్యము. ఉదా:—నీకు మేలు గలిగెడున్+అనియెను=నీకు మేలు గలిగెడు మనియెను. నీకు మేలు గలుగుతన్+అనియెను = నీకు మేలు గలుగుత మనియెను. "పొందెడుమంచు" (ఆది. 2 ఆ. 178). మున్నగు నన్నయ తిక్కనల ప్రయోగముల నరసియు సూరి "డుమకాకా విత్యాది" కారికను సరిగ గ్రహింఁపమించేసి యట్టి మకారస్థితిని సమర్థించుటకయి ప్రకృతసూత్రము నుపదేశించెనని యెన్ననగును. "పొందెడుమంచు" అనురీతిగల నన్నయాదుల ప్రయోగములలో "పొందెడున్+అంచున్' అని సూరి పఱుమందుఁ బదచ్ఛేదమనియు, 'పొందెడుమ+అంచున్' అని నన్నయాధర్వణీయ పఱుమునఁ బదచ్ఛేదమనియు నెఱుంగునది. ఇందిలి సూరిపఱుము నన్నయాధర్వణీయ విరుద్ధముగఁ టంజేసి నిర్మూలమని చెప్పనగును. ఈక్రింది ముగ్గురుకవిప్రయోగములును సూరిపఱుమును విరోధించుచున్నవి. తే-గీ.....వార। లోక్క మొగి వింటి గొనయంబు పెక్కుతునియ। లయ్యెడుమ యనవుడు నది యట్ల యయ్యె। (సౌ పి. 3 ఆ. 178వ ప.) తే-గీ.....। ఇష్టదాయి ప్రసన్నుఁడయ్యెడుమ నీకు (శాంతి. 8 ఆ. 333). తే-గీ వైభవము నయ్యెడుమ నీకు.....(ఆను. 3 ఆ. 372). ఇట్టి ప్రయోగము లధర్వణవచన సమ్మతములగుచుండఁగా సూరికై వీనిని సవరించి యన్యథాకరించుట యుక్తముకాదుగదా. ఈప్రయోగములన్నిటను దాళపత్రమాతృకలందు 'ము'కారస్థితి నియతముగఁ గన్పట్టుచున్నది.

ఏకత్వే ఽథ బహుత్వే, ము డుజో సంప్రార్థనార్థకే
షు స్తుతిః. (ఆం. చిం. క్రియా. 13 కారి. అహో.
నన్నయా ధర్వణీయము. 30వ విషయము. రుద్ర పు.)
ప్రార్థనార్థే ము రేకత్వే। కథ్యతే మధ్యమార్థకః।
విభాషాతో వదన్యేకే। న ప్రాణేతు కదాపిచ. (విక్ర.
క్రి. 2 కా. అహో. రుద్ర పుట.)

కల్పతరువు. 30వ వివ:—ఈ కారికలకు ౧౦౯ విషయమున వ్యాఖ్య చేయఁబడెను. 'సంప్రార్థనార్థకేషు' అను బహుపవచన స్వారస్యముచే ప్రార్థనార్థముండే కాక యాశీర్లింగాది విధ్యాదర్థములందును మధ్యమపురుషమున నేకత్వమున 'ము' వర్ణకమును బహుత్వమున 'డుఁజ్' వర్ణకమును నగుననియు జిత్త్వముచే 'డు' వర్ణకము బిందుపూర్వక మగుననియుఁ జింతామణి కారికకుఁ దాత్పర్యము. అందలి మువర్ణకము హ్వల్పరకత్వసుందును నవసానమునందును వైకల్పికమనియు స్వరపర కత్వమున నిత్యమనియు నధర్వణుఁడు సవరించెను. స్వరపరకత్వమునందును 'ము' వర్ణకలోపమును తిక్కనాదులు ప్రయోగించిరి. (౧౦౯ I వివ.) ఉదా:—నీవు నన్ను రక్షింపుము - రక్షింపు. మీరు రక్షింపుడు - రక్షింపుఁడు. రక్షింపు నన్ను - రక్షింపుము నన్ను. మొ. ప్రయోగములు:—క. తఱకుఁ డతిభీకుండై । యాఁకొణ మున నరిగె సురగణాధిప నన్నున్ । రక్షింపుము రక్షింపుమ । రక్షింపురు యనుచు నప్సరందరు కడకున్. (ఆది. ౨ ఆ. ౨౧౭ ప.) క. పుట్టిన విధమెట్లు చెప్పు, పాలు పుగ నాకున్. (సభా. ౧ ఆ. ౧3౪ ప.) ఆ-వె. ప్రియము హితంబును । నాత్మ గోరు వారి నడిగి చూడు. (ఉద్యో. ౧ ఆ. 3౦౦.) (క.....ము । త్సాయక ముల నినుఁ గూల్చెదఁ । జూ యెవ్వత నైతి నేమి చూచెదు నన్నున్. (భీష్మ. 3 ఆ. 3౨వ.) ఉ. ఆ డిడె నీదు పండెము. (కిరా. ౬ ఆ.) (ప్రౌఢ. సంధి. ౧౮ సూ.) వీనిలో స్వరపరక ము లోపము. చూడుఁ—(౧౦౯-౧౦౯ I వివ.) ము..... మోహాంధుండు భీష్ముండుఁ గే। శవ నీవుం గడఁగుండు నాకు నెమ్మరై సంగ్రామ రంగంబునన్. (సభా. ౨ ఆ. ౬3.) ము త్తరోత్తరము.. .....ఈతని బుద్ధి మీ। రేవగింపక చేకొనుం డిది.....(సభా. ౨ ఆ. ౨3౬.).

లూన్తాధ్యమ వురులకు, ము డుఁజ్లు లగు. ౨౯.

ఆశీస్సు - దీర్ఘాయు వగుము - దీర్ఘాయుల రగుఁడు.

బాలవ్యాకరణ. శాపంబు - రాక్షసుఁడ వగుము - రాక్షసుల రగుఁడు.

30వ I వివ సంప్రార్థనంబు - నన్ను రక్షింపుము-నన్ను రక్షింపుడు.

విధి - నా చెప్పినపని చేయుము - నా చెప్పనపని చేయుఁడు.

సంజీవని. 30వ I వివ:—లూన్తాధ్యమ వు రులకు = లూట్ +మధ్యమ+వు-రు లకు: బా - క్రియా - ర సూత్రము చొప్పున నాదేశింపఁబడిన లూట్లు మధ్యమ పురుష 'వు-రు' లకు వరుసగా 'ము డుఁజ్లు' లాదేశమగు నసఁగా 'వు' అనుదానికి 'ము'అనియు, 'రు' అనుదానికి 'డుఁజ్' అనియు నాదేశము లగునని తాత్పర్యము.

ఇట్టి ప్రక్రియ చొప్పున లూఢర్థములగు నాశీర్వాప సంప్రార్థన విధులయందు, మధ్యమపురుషమున 'ము డుద్దు' లగునని పర్యవసిత మగుచున్నది. సూరియే వరుసగ నుదాహరించుచున్నాడు. ఆశీస్సు:—దీర్ఘాయువు+అగు+వు = దీర్ఘాయువు+అ ఒ+ము = దీర్ఘాయువగుము. ఇచట బా - కా ర - 33-3౮ సూత్రముల చొప్పున 'దీర్ఘాయువ వగుము' అను రూపము సిద్ధింపవలసి యున్నను వాని వివరణములోని "మీరలు పెద్దలు ఇత్యాదులు ప్రాయిక గ్రహణముచే రఱీతంబు లయ్యె" అను చొప్పున 'వు' ప్రత్యయము రాకపోవుటచేత నట్టి రూపము కలుగ లేదు. బాలవ్యాకరణ ప్రథమ ద్వితీయ ముద్రణములందు సైతము "దీర్ఘాయువ వగుము" అను రూపము లేదు గాన నట్లు సవరింపరాదు. పయిని జూపిన ప్రక్రియ చొప్పుననే "దీర్ఘాయుల రగుడు" మున్నగు వాని ముడుద్దుల రూపములను సాధించుకొన వలయును. బా - క్రి - ౨౭ సూత్రము చొప్పున, ద్రుతపూర్వకమగు 'అది' శబ్దమును, బ్రకృతిసూత్రము చొప్పున 'ము డు'ద్దులును విధ్యాదర్థములం దగునని యెఱుంగునది. ఉదా:—నీవు నా చెప్పినపని చేయుదువు = చేయుము. మీరు నా చెప్పినపని చేయుదురు = చేయుఁడు. మొ. సూరి ప్రక్రియ చొప్పున "ఎడు తలును ము డుద్దులకుఁ బర్యాయములుగ వచ్చునని చెప్పవలసియున్నను నట్టి స్థితికి మహాకవి ప్రయోగ ప్రామాణ్యము గాని నన్నయాధర్వణీయ మూలకత్వము గాని లేమిం జేసి యుపేక్షణీయ మనఁదగును. కాన "ఆశీర్వాప సంప్రార్థనంబులందు "ఎడు-త-వర్ణంబులు ఇరువదియా అవ సూత్రంబుచే విధిఁపబడఁగా 'నీవు దీర్ఘాయువయ్యెడున్ - నీవు దీర్ఘాయువగుదెన్' ఇత్యాదికమైన రూపంబులును..... అగునని తెలిసికొనునది." (బా గ్రం. ప్ర. 3౭3 పు. ద్వి. ము.). "ఆశీర్వాప సంప్రార్థనము ల, నెడు - త, వర్ణములును గలుగ నగుననియుఁ గాన 'నీవు దీర్ఘాయువయ్యెడున్ - నీవు దీర్ఘాయువగుదెన్' అను మొదలగు రూపములును నుండునని గ్రహించునది." (బా. సా. వే. ౪౦౦ పుట.) అను వ్యాఖ్యలు సరికావని గ్రహింపనగును.

"కాతన్" అను రూపములోని 'త' వర్ణము లోపించిన 'కాన్' అను రూపమును నాశీర్వాపార్థములం దర్వాచీనకవులు ప్రయోగించుట గలదు. అట్లె "కలియుతన్" మున్నగు వానిలోని వ్యంజన తకారలోపము చేసి "కలియన్" మున్నగు వాని నాశీర్వాపార్థములం దర్వాచీనులు ప్రయోగించుటయుఁ గలదు. ఉదా:—నీవడి ధూళి పాలు గాను. నీచెలివిల్లు మంటఁ గలియ. ఇట్టి వాడుకలు వ్యావహారికాంధ్రమున ధారాళముగా నున్నవి. "నీవెట్టో భంగారుగాను ఇత్యాదీనాం

గ్రామ్యత్వేపి ప్రయోగార్హతేతి సరస్వత్కాశ్యపో వర్ణనీయుఁ." (అహో. ౧౭౭ పుట.) అను కవిశిరోభూషణ పంక్తుల చొప్పున "నీయిల్లు బంగారుగాను నీమొగాన పసుపు కుంకుము పెట్ట." మున్నగురీతి నాశీర్వర్థముండును నిట్టి వ్యావహారిక ప్రయోగములు పెక్కు గలవని గ్రహింపనగును. "కేవల తుమున్నంతంబు చేతను గూడ శాపార్థమును బ్రకటించుట వసుచరిత్ర కాలమునుండియుఁ జూపట్టిడి 'ధూళిపాలుగాన్ = ధూళిపా లగుఁగాక = అగుత = అయ్యెడి అని దీని యర్థము." (బా. సా. పే. ౪౦౦ పుట.) వేటి కార్థ యాక్రింది బా - గు - ప్ర. వ్యాఖ్యను స్వీకరించుటలోఁ బ్రమాదపడి "వసుచరిత్ర కాలమునుండి" అని వ్రాసెనే కాని వసుచరిత్రలో నిట్టి ప్రయోగము కానరాదు. బా - గు - ప్ర. వ్యాఖ్యాత ప్రమాద వశమునఁ జూపిన వసుచరిత్ర పద్యములోని నుజ్యంతమున కిట్టి యర్థము కాదు. మఱియు 'తు' మున్నంతమునకు శాపార్థము గల్గుననుటయు నసంగతమే. ఇదియు బా - గు - ప్ర. వ్యాఖ్యను స్వీకరించుటలోఁ గల్గిన ప్రమాదమె. "కేవల తుమున్నంతముచేతను సైతము శాపార్థము తెలుపంబడు.....చ..... పవమాన.....నీవడి ధూళిపాలుగాన్. (కవి. ౨ ఆ.) .....తే-గీ. నీరజా రాతి నినుఁ దన నెలవు గూల నేల సృజియించె విధి సృజియించుఁ గాక। యేల జైవాతృకునిఁ జేసె. (వసు. ౪ ఆ. 3శి ప) (ఇది యిట లక్ష్యముగఁ జూపఁబడుట పొరపాటు. ఇందు "తననెలవు గూలన్" అను దానికి "నెలవుకూలుంగాఁ" అని యర్థముకాదు. తననెలవు గూలిపోవునట్లుగా నీరజారాతి నిను నేల సృజియించెనని యర్థము.) తే-గీ.....ముగుదలఁ దెరువరులను। బూని యేతువె నీ పూర్వి బుగ్గిగాను। ....(నీలా. 3 ఆ.) క..... । మఱఁడా నీచేతివిల్లు మంటం గలియన్. (నీలా. 3 ఆ.) (ఇట్టి విచట నీలా సుందరీ పరిణయములోనివె పెక్కు చూపఁబడినవి.)" (బా. గు. ప్ర. 3౨౩-3౨౪ పుటలు. ద్వి. ముద్ర.). కేవలతు మున్నర్థమున కిట్టి శాపార్థము లభించుననుట సరికాదు. కావునసై రీతిని 'తన్' ప్రత్యయాంత సంజ్ఞాపరూపముగాఁ జూపఁబడెను. లేదా తుమున్నంతమున కనక 'నుజ్యం'త రూపమునకే యాశీశ్శాపార్థములు కవిప్రయోగాదులందు గలవన్నను విరోధములేదు. (చూ. 30శి II విమ.)

"ఇంద(ము) అవ్య. (తే-ఇంద) 'ఇదిగో పుచ్చుకొమ్ము' అను భావము దెలుపును. గీ. బొమ్మ పొత్తిక లడిగితి బొమ్మ యింద। మనుచు నిచ్చోఁ దాఁ దెచ్చిన యంబరములు. (భార. విరా. ౫ ఆ. 30౪.) ఆ-వె.....। శార్ఙ్గమింద నీవు సమరంబె కోరదు। .....(ఉ. హరి. ౧ ఆ. ౧౫౫.)" (సూ. రా. ని.). ఇందలి

'ము' ప్రత్యయ తల్లోపముల నరయఁగా నివి 'ఇఁద' అను ధాతువుయొక్క లూఁత్థర్థ మైకవచన రూపములనుట యుక్తుని తోఁచెడిని "సద్యశోం త్రిషు లిఙ్లేషు। సర్వాసుచ విభక్తిషు। వచనేషుచ సర్వేషు। ము న్నవ్యేతి త దవ్యయ మ్మ"ను రీతిగల యవ్యయ లక్షణ మిందుఁ జూపట్టలేదు.

నన్నయా. ఉభయార్థే భవే దత్వ। మర్థభేదే క్వచి న్న తత్.
30ఒ విష. (విక్ర. క్రి. ఒ కారి. అహో. రరార పు.)

కల్పతరువు. 30ఒ విష:—బాలవ్యాకరణపు వరుస చొప్పున నన్నయా ధర్వణ సూత్రములు చూపఁబడుచుండుటచే నీసూత్ర మిటఁ జూపనలసెను, గాని దీనిని "దు తి వర్ణకా క్రమాత్ స్తో। నాదవ్య స్యాదేః." అను దాని యొద్దఁ జూపుట యుక్తము. వండుదము' మున్నగు 'అ'త్వఘటిత రూపము లుభయకర్తృక ప్రార్థనార్థకములుగా సూచిఁచే నుద్దేశింపఁబడుటచే నాతఁ డీ ప్రార్థనార్థకరూప ప్రకరణ మున నిట్టి రూపముల ప్రక్రియను బ్రదర్శించెను. నన్నయాధర్వణులు "మనము వండుదము" అసురీతి రూపములను దగ్ధర్మక్రియలను గానె తలంచిరి. అట్లగుట చేతనే యీ రూపములందు "దు"క్కు నకుఁ బ్రసక్తి కల్గెను.

ఉభయార్థే = యుష్మదస్మ దుభయకర్తృకత్వమున, అత్వమ్ = దు తి వర్ణకా విక్యాది చింతామణిసూత్రముచే విధింపఁబడిన 'దు'వర్ణకముయొక్క 'ఉ'కారము నకు 'అ'కారము, భవేత్ = అగును. క్వచిత్ = కొన్నియెడల, అర్థభేదే = అర్థ విశేషమునందు, తత్ = ఆ 'అ'త్వము, న = కాదు. నన్నయాధర్వణులయుతమునఁ దగ్ధర్మమునఁగా ధాత్వర్థసూత్రమె యగుటచేతను (30ఒ విష) సందర్భవశమున నట్టియెడల దచ్ఛీలసంభావనా సంప్రశ్నసాతత్య వ్యక్తమాన భావ్యాశీరాద్యర్థము లను గల్పించుకొనవలసియుండుటచేతను 'మనము వండుదుము - మనము వండు దము' మున్నగువాక్యములలోని యర్థవిశేషములు కల్పించుకొనఁదగినవై యుండును. ఉత్తమపురుష బహువచనక్రియలకు సందర్భవశమున, 'మేము-మనము' అనువాని లో నేదేని కర్తృవాచకము కావచ్చును. ఁ. మనకు వండనలసియున్నదని తెలిసి యున్నచో మన మపుడే వండుదుము. ఁ. తరుణీ మన కీరాపము గల్గియుండునిచో నీదినములలో మనము భోగసక్తులమై యుండుదుము. ఇట్లుభయకర్తృకత్వమున 'దు'గాగరు ఘటితతద్ధర్మక్రియలును నిలువవచ్చును. 3. మనము వండుదరు. ఈవాక్యమున యుష్మదస్మచ్ఛబ్దవాచ్యా లిరువురును గలసి వచనవ్యాపారము జరపి రొనుట కభ్యనుజ్ఞ మాత్రమె బోధ్యమగుచున్నది. ర. మనము వీనిని రక్షింతము. ఈవాక్యమున రక్షణక్రియలో యుష్మచ్ఛబ్దవాచ్యుని సాహ్యము నస్మచ్ఛబ్ద

వాచ్యుఁడు ప్రార్థించుచున్నట్లు బోధ్య మగుచున్నది. ఇట్టిస్థలములనే సూరి యుభయకర్తృక ప్రార్థనార్థకములుగాఁ బేర్కొనెను. పరిశీలింపఁగా నిట్టిస్థలములం దెల్లఁ బ్రార్థన మంతగాఁ గన్పట్టదు. అస్మచ్ఛబ్దవాచ్యుఁడు యుష్మచ్ఛబ్దవాచ్యుని ప్రేరించుటమాత్ర మే తఱుచుగాఁ దోఁచుచుండును. ఇట్టి యర్థవిశేషముగల తద్ధర్మ క్రియలందలి 'దు'వర్ణకముయొక్క 'ఉ'త్వమునకై 'అ'త్వమును బ్రకృతసూత్రము విధించుచున్నది. ఇట్టివాక్యకలకు విలక్షణములగు పైని జూపినస్థలములవంటివాని యందలి (మొదటి. ౧-౨ వాక్యములవంటి స్థలములందలి) దువర్ణకోత్వమున కత్వము కల్గదు. ఈవిషయమునే "అర్థభేదే క్వచి" న్న తత్తను వచనము చెప్పుచున్నది. ఇట్లె "మనము వండుదము" మున్నగు నుభయకర్తృక ప్రార్థనస్థలములందెల్ల 'అ'త్వము కల్గుచుండునని యెఱుంగునది. ఉదా:—మనము వండుదము = (వండు+దు+అ+ము = వండుదము). ఇందలి "ము" ప్రత్యయ ము త్తమపురుష బహువచన సంబంధియని యెఱుఁగునది. (౨౬౪ II విభ). ఇట్లు వర్తమానాదులలో నైతము మనశబ్దవాచ్యకర్తృకత్వమున మనము వచ్చుచున్నాము - మనము వచ్చితిమి - మనము రాఁగలము - మనము వచ్చెదము మనము రాము మున్నగురీతిని ముప్రత్యయ మస్మత్కర్తృకత్వముంబవలెనె వచ్చును. దుగాగమము వచ్చు తద్ధర్మక్రియలందుమాత్ర మే వెనుక నుదాహరించినరీతి నర్థవిశేషములనుబట్టి 'అత్వ - తదభావములు (౧-౨-3-౪ వాక్యములు - వండుదుము - ఉండుదుము - వండుదము. రఱింతము) వచ్చుచుండును. అహోబలపండితుఁడు దుగాగమమున కత్వము నన్నయప్రయోగములనుబట్టి చింతామణిపక్షమున "వ్యతిరేకాదౌ భావిని చాత్స్యా" త్తనుచోప్పునఁ జేయవలెనని వ్రాసెను. "తద్ధర్మేతు (మనము) ఘటింతము - రంబిల్లుదము ఇతి విశేషః. 'సలుపుద మీ నిదఘదినసంబులు సీవును నేను' (ఆది. ౮ ఆ. ౨3౨). 'ఇత్తరుణిఁ బరిగ్రహింతము' (ఆది. ౭ ఆ. ౨౧౫). ఇత్యాచార్యప్రయోగాత్ వ్యతిరేకాదౌ ఇత్యనేన అత్వమ్. అథర్వణేనతు 'ఉభయార్థే భవే దత్వ । మర్థభేదే క్వచి న్న తత్' ఇత్యుక్తమ్. గీ. భూమిసందన సాకేతపురము నందు । మిగుల దీపించు కనకపుమేడలోన । చారుతర పుష్పరుయమైన శయ్య మీఁదఁ । బవ్వళింతుము మనము సంభ్రమముమీఱ. ఇత్యాదా వర్థభేదః (విస్తర)

విస్తర. ౩౦౬ విభ:—కవికిరోభూషణమున 'పవ్వళింతము మనము' అని తప్పుగ ముద్రితము యొయ్యెను. 'పవ్వళింతము మనము సంభ్రమము మీఱ-ఇత్యాదా వర్థభేదః' అను నహోబలపతివాక్యమె 'అర్థభేదే క్వ చి న్న త' త్తనుచోప్పున 'అ' త్వము రాలేదని విశదీకరించుచుండుటచేత "పవ్వళింతము' అను పాఠము తప్పు.

'ఇపుడు మన మొనరింతుమె యిట్టిపనులు' ఇత్యాదౌ వ్యతిరేకార్థో దోత్యత్యే క్వ చిత్. ఇపుడు మనమొనరింతుమె ఇత్యాదౌతు ప్రశ్నమాత్రం ప్రతీయతే" (అహో. రూర పు). "వ్యతిరేకాదౌ భావిని చాత్ స్యాత్త"ను చింతామణి సూత్రముచే థాతువులతుది నత్వము నిల్చుట మాత్రమె విధింపఁబడెను గాన నిట దువర్ణకోత్వమున కత్వమును వేఱుగ విధించుటయు యుక్తమని తలఁచి యథర్వ ణుఁడు ప్రత్యేకముగ సూత్రించెను. ఱతియుఁ జింతామణిగ్రంథమున 'వండుదము' మున్నగు నుభయకర్తృక ప్రార్థనార్థక్రియలయందలి 'అ'త్వము పునరాగమ సూత్రముచేత (చిం. వి. పరి. ౧౧౧ విమ) సంపాదింపనగును (తగ్ధ విమ). కాని పునరాగమసూత్ర మగతికగతి స్థలమగుటచేత నథర్వణుఁడు వేఱుగ నుపదేశించుట పునరుక్తము కానేరదు. ఱతియుఁ జింతామణిక్రియాపరిచ్ఛేదము సంస్కృతసము క్రియల రూపసాధనమె ప్రధానముగా రచింపఁబడిన దగుటచేతను నట్టి యుభయ కర్తృకప్రార్థనార్థక తత్సరుక్రియలు నన్నయభారతమున మిక్కిలి యరుదగుటచేతను జింతామణియందు వాని రూపసాధనప్రక్రియ సువిస్తరముగాఁ జూపఁబడదయ్యెను. నన్నయతిక్కనాదుల భారతాదులలో సాచ్చికములగు నీయుభయకర్తృక ప్రార్థ నార్థక్రియలు ప్రచురప్రయుక్తములై యుండుటచేత నట్టివాని రూపసాధన ప్రక్రియ సువిస్తరముగఁ బ్రత్యేకించి చూపఁబడుట యత్యావశ్యకమగుటచే నథర్వ ణుఁడు వేఱుగ సూత్రించెనని యెఱుఁగునది. ప్రయోగములు:—చ. జలరుహా నాథ రమ్యగిరిసానువనంబుల వేఁటలాడుచున్ । జలపుద్ర మీ నిదాఘదివసంబుల నీవును నేను.....(ఆది. ౮ ఆ. ౨౩౭). సీ. జనమేజయునిచేయు సర్పయాగ మునకు విఘ్నమందఱుము గావింతము. ....అమఘుద్ర మీ క్రతు వుడుగు మునియు .....దోషంబులని హేతువులు సూపి యుడిగింతము.....ఆ-వె..... ...వెఱపింతము.. .....(ఆది. ౨ ఆ. ౧౩౧). ఇందుఁ గొందఱు నాగకుమారులు దక్కినవారిని బ్రేరించుట మాత్రమె తోఁచును. క.....ఇ । త్తరుణిని బరి గ్రహింతము । .....(ఆది. ౭ ఆ. ౨౧౫). ఇందు ధర్మజుఁడు తన నిశ్చయ మును వచించెనుగాని ప్రార్థింపలేదు. పరిగ్రహించుటలోని ప్రేరణము మాత్రమె కలదు. ఉ. వీఁడొక మంత్రసిద్ధుఁడు.. .....ఇతనిం జని చూతము యంచు..... ...భూసురులాదిగ వచ్చిచూచిరి (ఆది. ౬ ఆ. ౩౦౯). ఇందొకరి నొక రాహ్వానింప నైనలేదు. వీని చూత మనుకొనుచు వచ్చి చూచిరి. మానసోద్దిష్టప్రేరణము

ఇది విచారింపక గాణపతవివరణకర్త 'పవ్వళింతము' అను తప్పు పాఠమునే యాదరిం చుట చింత్యము (గాణ. క్రియా. 3౬౨ కారి. 3౪ పద్యపు వివరణము).

మాత్రము తోఁచుచున్నది. "పారులెల్ల.....సీ.....లోభి దురోధ్యోధ నుండు। రాజుగా నీతని రాజ్యంబుఁగం దెట్టు। లుండంగ నేర్తు మాయుర్వి నింక। నేదిధర్మువు.....పాండుసుతుల । యరిగినచోటిక యరుగుదమని..... (ఆర. ౧ ఆ. ౫౬ప). ఇందును గారులు పాండవులవెంట నరుగుటను భావించికొను టలో మానసోద్దిష్టప్రేరణముమాత్ర మె తోఁచుచున్నది. మత్తశోకి ము - వీర భోజ్యముసుమ్ము రాజ్యము వించె నీవును నేను దు। ర్వారవృత్తి ధర్మబులెక్కి యనంధ్యనిక్రమ మేర్పడన్ । భూరి వీరరణం బొనర్తము.....(ఆర. ౩ ఆ. ౨౨3). నలుఁడు విరోధియగు పుష్కరునితోఁ జేసిన ప్రసంగమిమ్మ్యది. ఇందుఁ బ్రార్థనమునకుఁ బ్రస క్తిలేమగదా, డీ గానుటలోని ప్రేరణము గలదనిన, నవవచ్చును. క. ధీరమతి విదురుతోడ వి। చారింతము.....(సభా. ౩ ఆ. ౧౩౮). ధృత రాష్ట్రుఁడు దురోధ్యోధనునితోఁ బల్కినవాక్యము కావున నిందుఁ బ్రార్థన మున్నదన వచ్చును. క. వినుఁ నీ వదితిసుతుండవు । వినతకొడుక నేను విష్ణువీఁగెడు మనకున్ । జనకుఁడు కశ్యపుఁ డొక్కఁడ । ద్దనుజుల శోధించి చంపుదమ యిరువురమున్ (ఉద్యో. 3. ఆ. ౨౯౫). (అత్యఘటిత 'ద'వర్ణము యతిస్థానగతము).

ఈసందర్భమున బయల్వెడలిన వింత యొకటి యిటఁ బ్రదర్శింపఁబడుచున్నది. పోవు ధాతువునకు దుక్కు ముత్తును బరముగ నపుసు వు వర్ణలోపము కవిప్రయోగ సిద్ధమైనది. క. మేదిని నిలుతురె క్రమమునఁ । బోదురుగా కెల్లజనులుఁ బోవు తెరువునన్. (ద్రోణ. ౩ ఆ. ౨౯౮) సీ.. .....ఆ-వె. పాదలలోన డాఁగి పాడ సూప కిల్లేల । యున్నవాఁడ విట్టి యుగ్రభావ । మేల నీకు వలసె నెటవోదు నింకెట్లు । గాంతు నిన్ను నుగ్రకాననమున. (ఆర. ౩ ఆ. ౮౩.) ఇట్టి వులోప ము భయకర్తృక స్థలములందును ప్రయుక్తమయి యున్నది. చ. వలవదు వీని యిటఁ గుడువన్ మనకున్ ధన మిచ్చునేని ని। మ్ములఁ గొనిపోద మిప్పుడని.....(ఆర. ౩ ఆ. ౩౮౪.) క. అతులతపో వీర్యబలో । న్నతిఁ బోదము గంధమాదనంబునకు.. .....(ఆర. 3 ఆ. ౩౮౮.) క. మనదేశమునకుఁ బోదము । మునమల్లన తెరువు వట్టి.....(విరా. ౫ ఆ. ౨౨౦.) ఇట్టి 'పోదము' అను నుభయకర్తృక రూప మునకు సంక్షేప రూపమునెడు భాగింతి నొదవించుచున్న "పాదము - పదము" అను రూపము లర్థవిశేష బోధకము లగుచు మధ్యమపురుషైక వచనములుగాఁ దిక్కయజ్వాచేఁ బ్రయోగింపఁబడినవి. క. పలువురకుఁ బుట్టి నిచ్చలుఁ । గలుఁ ద్రావుచుఁ బెరిఁగి యొట్లు గఆతురు శీలం । బులు నుచితములకు భాషణ । ములు నీ విమ్మాట లుడిగి పాదపాద మనికిన్. (కర్ణ. ౩ ఆ. ౪౮.) క. పదపదఁ డంచు దిశలు

గ్రక్కదలఁగ.....(నిర్వ. ఉ ఆ. ౯౨.) (పోదము+పోదము = పోద పోదము. పోదఁడు+పోదఁడు = పోద పోదఁడు. సూ. ౧౧౧ i విప.) పోదము = మన మిద్దఱమును కలసి పోవుదము. పోదము=నీవు వెళ్ళుము. నీవెంట నేనును వచ్చెదను. 'పోద' మనునది యుభయకర్తృక ప్రార్థనాద్యర్థ కోత్తమపురుష బహువచన రూపము. "పోదము = పదము" అనునవి ప్రార్థనాద్యర్థక మధ్యమపురుషైక వచన రూపములు. (పదమా యెల దోఁటఁ జరింప కిటికిన్. మనుచ. 3 ఆ. 3౮.) ఇవి "పోవుము = పొమ్ము" అను వానికి రూపాంతరము లనుటకును వలనుపడదు. "పోవుము = పొమ్ము" అనుటకు 'నీవు వెళ్ళుము' అని మాత్రమే యర్థము. "పోదము = పదము" అను వానికి "నీవు వెళ్ళుము నేను నీవెంట వచ్చెదను" అని యర్థము. ఇట్టివి (పదము - పోదము) యుభయకర్తృక ప్రార్థనాద్యర్థక రూపములు ('పోదము' అను దానివలె) కాకున్నను గేవల ప్రార్థనాద్యర్థక మధ్యమపురుషైక వచనములె యైనను 'నేను నీవెంట వచ్చెద' నను నస్మదర్థ సహావస్థానమును సైతము బోధింపఁ జాలియున్నవి. అట్లే వీని బహువచన రూపములగు "పోదఁడు=పదఁడు" అనునవి సయితము "మీరు వెళ్ళుఁడు. మీవెంట నేనును వచ్చెదను" అను నర్థమును బోధించుచున్నవి. ఇట్లగుటచేత నివి సయితము "పోదము = పోవుదము" అను వానివంటి యుభయకర్తృక ప్రార్థనాద్యర్థ కోత్తమపురుష బహువచన రూప ములు కాక ప్రార్థనాద్యర్థక మధ్యమపురుష బహువచన మాత్రములె యగుచున్నవి. ఇట్లివి మధ్యమపురుష క్రియలె యైనను వీనియందున్న "అత్వ"సహిత దుద్ధార మహిమచే నివి "మీరు పదండు మీవెంట నేనును వచ్చెదను" అను నస్మదర్థ సాహిత్యమును బోధింపఁ గల్గుచున్నవి. ఇంతమాత్రమున వీని నుభయకర్తృక ప్రార్థనాద్యర్థక క్రియలని వచింతుము. ఈరీతిని సోమయాజి "పాదము=పదము. పొదఁడు=పాదండు =పదఁడు = పదండు" అను రూపముల నంగీకరింపఁగా సోమనారాధ్యాదులగు నితర కవులు వీని సామ్యమున "వెడకుదండు-మూతండు-చెప్పుదండు." మున్నగు రూపము లను బ్రయోగింపసాగిరి. కాని "పాదము - పదము" అను వాని వంటి యేకవచన రూప విశేషముల నెవ్వరును బ్రయోగింపలేదు. "వెడకుము-మూడుము-చెప్పుము" మున్నగునవి వాని యేకవచన రూపము లనరాదు. "వెడకుదండు" అను బహువచన రూపమునకు "మీరు వెడకుఁడు - మీవెంట నేనును వెడకెదను" అను నర్థవిశేష మున్నట్లు 'వెడకుము' అను నేకవచన రూపమునకు "నీవు వెడకుము - నీవెంట నేనును వెడకెదను" అను నర్థవిశేషము లేదుగదా. ఈవిషయములను సరిగాఁ బరిశీలింపక సూరి యీక్రిందిరీతిని సూత్రించెను. "పోవునకు దుద్ధుత్తులు,

ముఱ్ఱు, బరంబగునపుడు వుల్లోపంబుం బొంద పఱలును విభాష నగు. పోదురు - పోవుదురు, పోఁడు - పోవఁడు. పొదము - పదము - పొమ్ము." (బా. క్రి. ౯౮ సూ.). ఇందు ముఱ్ఱు పరమగునపుడు - పొద పదల నాదేశించుటయు, 'పొదము - పదము' అనునవి 'పొమ్ము' అను దానికిఁ బర్యాయములనుటయు సరికాదనక తీరదు. "పొమ్ము = నీవు వెళ్ళుము. పొదము = నీవు వెళ్ళుము. నీవెంట నేనును వచ్చెదను" అని యర్థమగుటచేత నివి వేర్వేఱు జాతుల రూపములే కాని పర్యాయములు కావు. 'పొద - పద' - ల లోని యుభయాద్య బోధకమగు 'అ'త్వ సహిత దుద్దకారపు మహిమచే వీనియం దస్మద్దగ్ధ సాహిత్య రూపార్థవిశేషము వెలయుచున్నది. ఈతిక్కన ప్రయోగములందలి రహస్యమును గనిపెట్టి యసాధారణ పాండిత్య ప్రతిభాశాలియగు పాల్కురికి సోమనారాధ్యుఁడు "పదంపు = పొదంపు" అను వాని సామ్యమును మూలముగాఁ గొనియే కావలయును "పోదండు - చూతండు - చెఱుపుదండు" మున్నగు వానిని ప్రయోగించెను. తర్వాతి కవులును దదనుసారముగ వెడకుదండు మున్నగు వానిని ప్రయోగించిరి. తిక్కన ప్రయోగించిన 'పొదండు' అను దానికి "పోదండు" అనునది పూర్వరూపమని సోమనారాధ్యుఁడు తలంచియుండును. పోదండు పదండు పొదంపుల యేకవచన రూపములు 'పొదము పదము' అనునవి వెలసినట్లు "చూతండు" మున్నగు వాని కేకవచన రూపములు వ్యవహారమున లేమిం జేసియు "చూతము - చెఱుపుదము" మున్నగునవి యుభయ కర్తృక ప్రార్థనాద్యర్థకోత్తమ పురుష బహువచనములుగ వ్యవహరింపఁబడును (చూతాము చెఱుపుదాము. మొ.) గనిప్రయోగములందును ప్రసిద్ధములయి యుండుటం జేసియు నట్టి యేకవచన రూపముల కల్పనమునకు సాహసింపఁ డయ్యెను. ఇట్లగుటచేతనే యుభయకర్తృక ప్రార్థనాద్యర్థకములందలి యుత్తమ పురుష బహువచన 'ము' ప్రత్యయమునకును గేవల ప్రార్థనాద్యర్థక మధ్యమ పురుషైకవచన 'ము' ప్రత్యయమునకును భేదము పాటింపక కవులు భ్రమించిరని శబ్దతత్వశాస్త్రజ్ఞులు వచించుటకు సాహసింపరాదు. పయి విషయములను సరిగా గ్రహింపక బసవపురాణ పీఠికాకర్త యీ క్రిందిరీతిని వ్రాసెను. "యుష్మదస్మ త్సమాహార సంప్రార్థనాద్యర్థక క్రియ:—పు. ౧౫౦ చెప్పదండు. పు. ౧౭౮ చెఱుపుదండు. పు. ౧౭౯ పోదండుగాక. పు. ౨౧౫ చూతండు. పండితారాధ్యచరిత్ర. ౨ వ. ప్రకరణమున పడుదండు - ఉండుదండు - తీర్తండు - ఇత్యాదులు వెక్కులు. ఇవి యితరకవుల కృతులలో - చెప్పదము - చెఱుపుదము - పోదము - పొదము-పదము-పదండు - చూతము - పడుదము - ఉండుదము - తీర్తము. అను రూపములతో

వ్యవహృతము లగుచున్నవి. ఒక్క 'పోవు' ధాతువునకు మాత్ర మీ కవి ప్రయోగించిన పోదండు - పొదండు - పొదరు - రూపము లిరకవులును ప్రయోగించిరి. తక్కిన ధాతువులపై నాకిట్టి రూపములు శివకవుల కృతులలోనే తక్క నిరక నెక్కడను గానరాలేదు. ఈరూపములు క్రొత్తగానున్నవి." (బసవపురాణ పీఠిక. ౧౨౭ - ౧౨3 పుటలు.). 'చెప్పదండు' మున్నగునవి 'చెప్పదము' మున్నగు వానికి రూపాంతరము లనుట సరికాదు. "చెప్పదండు" మున్నగు వాని లోని 'డుఁడ్లు' మధ్యమపురుష బహువచన ప్రత్యయము. 'చెప్పదము' మున్నగు వాని లోని 'ము' అనునది యుభయార్థకోత్తమపురుష బహువచన ప్రత్యయము. మఱియు 'పోదండు' అనుదానికి 'పొదము - పదము' అనునవి సైతము రూపాంతరము లనుట కేవలము భ్రాంతిమూలకము. 'పోదండు' అను దాని లోని డుఁడ్లు మధ్యమపురుష బహువచన ప్రత్యయము. 'పొదము - పదము' అను వాని లోనిది 'ము' అనునది మధ్యమపురుషైకవచన ప్రత్యయము. పోవు ధాతువు సంబంధమయిన సోమనారాధ్యుఁడు ప్రయోగించిన 'పొదరు' అనునది యితరకవులు ప్రయోగించిరని వ్రాసిరే కాని యిట్టి ప్రయోగమును జూపరైరి. అట్టి 'పొదరు' శబ్ద మత్యుత్తచరము. యుష్మదస్మత్సంభాషణ సంప్రార్థనాద్యర్థక క్రియలు "శివకవుల కృతులలోనే తక్క నిరక నెక్కడను గానరాలేద"నియు వ్రాసిరి. ఇదియు సత్యము కాదు. చ. అరయఁగ నుండశోభ గమలాకరమందు జలంబు ద్రాగి వే । ధరణి తనూభవన్ వెదకుదండు పదండు కపీంద్రులార యం । చరిగి.....(భాస్కర. కిష్కిం. ౬౪౧ ప.) క..... । పోవుఁ జుమీ పలక్రాయి పోదండనినన్. (ఉత్తరహరి. 3 ఆ. ౧3౯.) వావిళ్ల్వారి ముద్రణమున 'పోదండనినన్' అనుచోట "పొద పొదఁడనినన్" అని సవరింపఁబడియున్నది. బసవపురాణ ప్రయోగములు:—ద్విపద. కల్పవృక్షం బీగి ఘన మందమేని । యల్పభోగము కాక యపవర్గ మెద్ది । చింతామణుల యీగి చెప్పుదండేని । చింతింప శాశ్వత సిద్ధియం దెద్ది. (బసవ. ౫ ఆ. ౧౧3 ప. ౧౫౦ పుట.) (ఇట్టి ప్రయోగములె 'అందము' మున్నగు వాని వలెనె 'చెప్పదండు' మున్నగునవియు నుభయార్థకోత్తమ పురుష బహువచన రూపాంతరములనెడి భ్రమ నొదవించుచుండును.). జినసమయులు దీఁ జెఱుపుదఁ డనుచుఁ । గనుఁగొని పెక్కువిఘ్నములు గావింప. (బసవ. ౬ ఆ. ౧౨౮ పద్య. ౧౭౪ పుట.) (నాకులభించిన రెండు తాళపత్రమాతృకల లోను 'చెఱుపుదండు' అనియె యున్నది.) చచ్చు । నా, దీనఁ దప్పేమి పోదండు గాక. (బసవ. ౬ ఆ. ౨౫౦.) (తాళపత్రమాతృకలు రెంటను 'పోదండు' అనియె యున్నది.) ఱంపుడు బండి పోకుండఁ జూతండు. (బసవ. 2 ఆ. ౨౦3-౨౧౫ పుట.)

ఉభయ ప్రార్థనంబున దుగాగమంబున కర్త్వంబగు. 30.

బాలవ్యా. మునము వండుదము. (బాలవ్యాకరణమున నిచట

వివరణము. వ్రాయఁబడిన ఱజి రూపముల యుదాహృతి యీ

30ఓ I విషయము. వఱకు 303 I విషయమునఁ జేర్పఁబడెను గాన నిట

మఱల వ్రాయలేదు.)

సంజీవని. 30ఓ I విష:—ఉభయ ప్రార్థనంబుఁ=యుష్మదస్మ దుభయార్థక ప్రార్థనార్థమున మన శబ్దము ('నీవు నేను' అని కాని 'మీరు మేము' అని కాని యర్థము) కర్తగా నుండునపుడు, దాని సమాపక క్రియలోని "దుక్కు" చోట 'ద' వర్ణము నిల్చునని తాత్పర్యము. ఉదా:—మనము వండుదు+ము = మునము వండుదము. సూరి లాడర్థములలోఁ బ్రార్థనార్థమును బేర్కొనలేదు. లాడ్రూపముల కట్టి యర్థము నుదాహరింపనే లేదు. చింతామణికర్తనలె సూచి తద్ధర్మశబ్దమును థాత్వర్థ పరముగా వ్యవహరింపమిఁజేసి తద్ధర్మక్రియకు సందర్భసహకారమునఁ బ్రార్థనార్థమును గల్పించుట కవకాశము లేదు. మఱియు లూడర్థములలోఁ బ్రార్థనార్థమును జేర్చెను. కాని లూట్టు పరముగునపుడు థాతువునకు దుగాగమమును విధింపలేదు. ఇట్టి స్థితిలో 'ఉభయ ప్రార్థనంబున దుగాగమంబున కర్త్వంబగు'ననుట యెట్లు బాసగునో తెలియకున్నది. పేటికాకర్త "సంప్రార్థనము లాడర్థములలో నొకటి యని ముందే యుక్తము." (బా. సా. పే. 800 పుట.) అనుట సత్యవిదూరము. ఇంక సంస్కృత వ్యాకరణ వ్యాఖ్యల పద్ధతి ననుసరించి ప్రార్థనమున దుక్కున కర్త్వమును విధించిన సాముర్థ్యముచే "అత ఏవ దుక్" అనురీతి నుభయప్రార్థనార్థమున "దుక్కు"ను ఘటించికొనవలయును. మనము వండు+దు+అ+ము = మునము వండుదము. బా కార - 3ఓ సూత్రము చొప్పున దీనియుష్మదస్మదర్థములలో నస్మదర్థము బలీయము గాన నుత్తమపురుషబహుత్వము నందలి "ము" నిల్చెను.

నన్నయా వ్యతిరేకే ప్రార్థనార్థే । కుః స్యాన్ము పరశ్చ సః.

302 విషయము. (విక్ర. క్రి. ౯ కారి. అహో. 8౮౬ పుట.)

కల్పతరువు, 302 విష:—౧౦౯ విషయమున నిది వ్యాఖ్యాతము. ప్రార్థనార్థే - వ్యతిరేకే = ప్రార్థనార్థ వ్యతిరేకమునందు, కుః స్యాత్ =(ముడుజ్ పరకర్త్వమున) థాతువు తుకిని 'కు' అనునది నిల్చును. సః = ఆ 'కు' అనునది ముపుపరశ్చ = ముపర్ణక పరమే కాక వుపర్ణక పరమును నగును. ప్రార్థనార్థమున "ఏకత్వే ఽథ బహుత్వే । ముడుజౌ సంప్రార్థనార్థకేషు స్తః" అను చింతామణి చొప్పున నెట్లును 'ముడుజ్' వర్ణకములగును. అట్లయినను "ముపుపరశ్చ సః" అను ప్రత్యేక విధాన

ముచే నేకత్వమున ము వర్ణకమే కాక వు వర్ణకము సైతము నిల్చును. చ శబ్దముచే నందలి 'వు' వర్ణకము కవిప్రయోగ ప్రామాణ్యమున "ఎ - వీ" శబ్దములతోఁ గూడియే యుండునని వ్యాఖ్యానము చేసికొనవలయును. "చేయకుము" అనురీతిని 'చేయకువు' అని ప్రయోగింపరాదనియు 'చేయకువే చేయకువె' అనురీతి నెత్వ సహితేముగ మూత్రమే ప్రయోగింప వనునని యుఁ దాత్పర్యము. ము వు వ్యంజనములైని 3౦౮ విషయము చొప్పున 'అ-ఆ ఈ-ఊ' లను స్వరములు స్వార్థమున నిల్చును. "వ్యతిరేకాదౌ భావిని చాత్ స్మాత్" అను చింతామణి సూత్రము చొప్పున 'కు' వర్ణపరకత్వమున ధాతువు తుదిని 'అ' త్వమును నిల్చును. దుస్తు జిక్తుగాన బిందు పూర్వక మగును. (౧3౦ విష.). ఉదా:—చేయకుము - చేయకువె-చేయకుఁడు - చేయకుము - చేయనుమా - చేయకుమీ - చేయకుము. 'సంప్రార్థనార్థకేషు' అను బహువచన స్వారస్యముచేత విధ్యాద్యర్థ విశేషములందును నీరూపములు వర్తిల్లును. విధి - నీవు చేయకుము - మీరు చేయకుఁడు. మొ. హల్పరకత్వమందును నవసానమందును నీ 'ము' వర్ణకస్థితియుఁ బాఠీకమె. ఉదా:—చదువకుము+ దానిని = చదువకుము దానిని - చదువకు దానిని. దానిని జదువకుము - దానిని జదువకు, చదువకుమిప్పుడు. 'చదువకిప్పుడు' అనునది మూ భారతేతర కవిసమ్మతము. నన్నయాధర్వణ సమ్మతము గాదు. (చూ. ౧౦౯-౧౧౯ I-౧౧౧ విష) వ్యతిరేక ప్రార్థనార్థకువర్ణక పరకత్వమున "మఅవకుము"అను రూపము "మఅవుము" అను రూపముగాఁ బరిణమించుటయు మహాకవి ప్రయోగములందుఁ గన్పట్టుచున్నది. చ. అనుపమ సత్య విస్ఫురణ నాడిన మాట మఅవుమన్న.....(ఉద్యో. ౪౫ ౭౦ప.) ద్విపద. నమ్మి పోయెదము సుమ్మమ్మ మఅవు। మమ్మ. (బసవ. 3 ఆ. ౪౦౭ ప.) ఉ. బాంధవ మెల్ల ప్రాద్దుఁ దలఁపందగు నాత్మ మఅవుఁ మింక. (భాస్క. యుద్ధ. ౧౭౭౦ ప.) క. అమరఁగ నెప్పుడు మఅవకయ్య ముకుందా. (హరి. ఉ భా. ౯ ఆ. ౨౫౫.) 'అమరఁగ నెప్పుడు మఅవుమయ్య ముకుందా' అని పాఠాంతరము. "యమరంగ నెప్పుడును మరకుమయ్య ముకుందా" (తాళపత్ర్రమాతృక) "వ్యతిరేక ప్రార్థనార్థే। కుః స్యాన్ము పరస్తు సః ఇతి తేనైవ(అధర్వణేనైవ)కు వర్ణకో విహితః. కుః ప్రార్థనార్థవ్యతిరేకే మువర్ణక పూర్వః వ్యతిరేకమాత్రే వు వర్ణక పూర్వ ఇత్యర్థః. ము వు పర ఇత్యత్ర బహువ్రీహి సమాసః. 'ము వు' వర్ణకయో రుపలక్షణత్వేన 'డుజ్-రు' వర్ణకయో ర్బహువచనయోరపి గ్రహణమ్. ఘుటింపకుము - ఘుటింప కుఁడు. అలుగకువే ఇత్యాది" (అహో. ౪౮౬ పు.) అని యిట్లహోబలపతి యీ సందర్భమున నపమార్గమున వ్యాఖ్యచేసెను. ఈ యపమార్గమె కవిజనమండన

నారాయణీయాంధ్రవ్యాకరణముల ప్రమాదములకు మూలమయ్యెను. 3౦౮ I విషయమునఁ జూపఁబడు సూరి గారి తప్పుదారులకును మూలమయ్యెను. (విక్ర. క్రియా. ౯ కారి. వ్యాఖ్య. నారా. 3౨౦ పుట. క్రియా. 3౬౮ కారి. 3౪ ప.) వ్రవర్ణకమును మువర్ణక తుల్య కోటికముగా నహోబలపతి వ్యాఖ్యచేసెనే కాని ఎ-వీలతోఁ గూడునపుడే 'వు' వర్ణకము ప్రార్థనాద్యర్థక సుశబ్దము (చేయకువె) కాఁగలదు. ము వర్ణకము 'ఎ - వీ'లతోఁ గూడెనేని యత్రతత్రరసుగు వింతయైన (చేయుమే) యపశబ్దరుగును. ప్రార్థనాద్యర్థక బహువచన మునుటచేతనే సిద్ధించిన డుఙ్ వర్ణకమును లక్షణాశక్తి మూలమున సంపాదించుటేల? అట్టి డుఙ్ వర్ణక మునకుఁ బర్యాయముగా 'రు' వర్ణకము నుపలక్షణ మూలమున సంగ్రహించుటంజేసి లోకమందఁగాని వాఙ్మయమందుగాని యొన్నఁడును వినఁబడని "చేయకురు=(చేయ కుఁడు)" మున్నగు రీతిగల యపశబ్దపరంపర యవతరింపవలసి వచ్చెను. అహోబలపతి యుదాహరింపకున్నను 'అలుగకువే' (అహో. ౪౭౬ పు.) అను నుదాహృతి సామ్య మున చేయకురె=(చేయకుఁడు) అలుగకురె (=అలుగకుడు)మున్నగునవి యహోబల పత్యభిప్రేతములని యందరున్నను నట్టిరూపములకు సైతము ప్రాచీన ప్రామాణిక ప్రయోగ ప్రామాణ్యముగాని ప్రామాణిక లక్షణగ్రంథ సమ్మతిగాని లేమించేసి యట్టి శబ్దములు సైతము కేవలము నపశబ్దము లనుటకు సందేహములేదు. ఇట్టి నిర్మూల రూపములను లక్షణాశక్తిచే సంగ్రహించుటేమి? ప్రాచీన ప్రామాణిక ప్రయోగ ముండియు వ్యాకరణము సాధింపఁజాల నపుడుగదా యుపలక్షణత్వ కల్పనమునకుఁ బ్రసక్తి.

ప్రయోగములు:—క..... ...పరా। శరుఁ గని యందఱుఁ బ్రార్థిం। చిరి రాక్షసమారణంబు సేయకు మనుచున్. (ఆది. 2 ఆ ౧౫౪). క. బహుసార్థగజవాహన భట। సహితులు బలవంతులని విచారింపకు నీ। యహితులు.....(ఆర. ౧ ఆ. ౩౫౪). కం.....అట్టిది। యే చెప్పకు తద్విధాతి హీనవచనముల్ (విరా. ౧ ఆ. 3౨౭). ఉ. ఎన్నఁడు నిట్టిసాహసము లింక నొనర్పకుమయ్య.....। సన్నుత దీనిఁగొండొక విషాదముఁబొందకుమీ మనంబునన్ (ఆర. ౫ ఆ. ౪3౪). ఏశబ్ద సహిత వ్రవర్ణస్థితికి:—కం.....పా। పావేశము లేదు దీని కడ్డపడకువే.(శాంతి. 3 ఆ. ౨౯౭)—చ-.....విచారహీనవయి కంపము నొందకువే తలోదరీ (శ్రీ. హరి. ౫ ఆ. ౮౭). (కాగితపుప్రాత ప్రతిలో సయిత మిచ్లేయున్నది). మానిని. అంత ముదింపకువే యని పల్కిన నంత ముదింపకువే యనుచున్.(కళా. 3 ఆ. ౧౯౫). డుఙ్వర్ణకమునకు:—క.....ఓడకుఁ డోడకుఁ। డని పలుకుచుఁ దాఁకెఁ గర్ణుఁ

డమురేంద్రసుతున్ (ద్రోణ. ౧ ఆ. 3౮౭). చ. డిగకుండు వాహనంబులు గడింది మగంటిమి గోలుపోవ మీ । రు గడంక దక్కి పెట్టకుండు రూపఱు నాయుధముల్ (ద్రోణ ౫ ఆ. 3౮౧).

బాలవ్యాకరణ మధ్యమ ము డుజ్జులు ముజ్జు నాఁబడు. 30.
వివరణము. వ్యతిరేకంబున ము జ్జు పరంబగునపుడు కుజి
302 I విషయము యగు. 3౨.నీవు వండకుము, మీరు వండకుండు.

సంజీవని. 302 I విష:—30 సూ. వ్యాఖ్య. 'ము - డుజ్' అను రెండును 'ముజ్' అను సంజ్ఞ గలవని యర్థము. బా. క్రి. ౨౯ సూత్రమున విధింపబడిన 'ము - డుజ్' అనువానిలోని 'ము' అనునది 'డుజ్' అనుదానిలోని యిద్వర్ణముగు జకారముతోఁగూడి 'ముజ్' అను ప్రత్యాహారముగ నేర్పడునుగాన నది 'ము - డుజ్' అను రెండిటికిని సంజ్ఞయగుచున్నదని తాత్పర్యము.

3౨ సూ. వ్యాఖ్య:—బా. క్రి. ౨౯ సూత్రముచొప్పున ముజ్జు ప్రార్థనా ద్యర్థక మనుట స్పష్టము. వ్యతిరేకార్థమున నట్టి ముజ్జు పరమగునపుడు 'కుజి' యాగము అగును. బా. క్రి. ౩౧ సూత్రముచొప్పున జీత్తగు కుజి పరమగు చుండఁగా థాతువుతుది 'ఉ'కార మకార మగును. వండు+అ+కు+ము = వండ కుము. వండు+అ+కు+డుజ్ = వండకుండు - వండకుండు. డుజ్జు జీత్తుగాన బిందుపూర్వక మగుచున్నది. పయిరీతిని జీత్త్వ - జీత్త్వములు రెండిటికిని వేర్వేఱ ఫలద్వయము నరయునది. (విస్తర. I ౧౨౭ విష. చూ). "వ్యతిరేకమున ననఁగా లజియందు.....వండుథాతువుకు లజి మధ్యమపురుషైకవచనమున ౨౯ చే ముగర్ణకమను నది పరముగా నీవిధిచే కుజియు.....పైరూపము సిద్ధించె (వండకుము). ఇట్లె 'వండకుండు' అనురూపము ప్రక్రియ నరయునది" (బా. పా. వే. క్రియా. 3౨ సూ. వ్యాఖ్య. ౮౦౧ పుట). ఇది కేవలము పొరపాటు. 'వండ కుము-వండకుండు' అనునవి లజి వ్యతిరేకరూపములు గావు. అవి లూడ్ వ్యతిరేక రూపములు. బా. క్రి. ౨౯ సూత్రము లూట్లు పురులకె ముజ్జును విధించుచున్నది.

సంప్రార్థనార్థకా దీ, చ్ఛోదాతో ప్రశ్నలక్షణో భవతః।
వస్నయా ఏదోతో వ్యతిరేకా, దపి సంప్రార్థనపరౌ క్రియా
ధ్వనీయము. ణాం స్తుః. (ఆం. చిం. క్రియా. ౧౫ కారి. అహో.
300 విషయము. ౪౯౫ పుట).

అచ్చతుష్కం భవేత్ ప్రాణి । స్థితం ప్రశ్నాదివాచ
కమ్ । త త్రా దిచ్ఛ భవే ద్దీచ్ఛు । ఏదోతా పుభయా

త్మకా । క్వచి దూచ్చ భవే దర్థ। విశేష ఇతి కేచన.
(విక్ర. ఆజం. 22-23 కా. అహో. 3౫౭ పుట).
ఆర్యాదిశబ్దో యుక్తః స్యా । దసంబద్ధార్థ బోధనే
(విక్ర. క్రియా. 17౫ కారి. అహో. 1౯౬ పుట).

కల్పతరువు. 30వ విష:—౨౧౦ XII విషయమున నీకారికలు వ్యాఖ్యా తము లయ్యెను. సంప్రార్థనాదర్థక క్రియలమీఁద "ఈ-ఉ - అ - ఆ" శబ్దములు స్వార్థబోధకములె యగుచు నిల్చును. ఇవి అయ్యా - అమ్మ - అన్న - మున్నగువాని కిని నుపలక్షణములు. ఉదా:—చేయుము+ఈ - చేయుమీ, చేయుము+ఉ - చేయుము, 'ఉ' శబ్దవిధానముచే "ఈ - అ-ఆ" అనువాని పాఠీకత్వము విశదపడు చున్నది. చేయుము+అ = చేయుమ, చేయుమా+ఆ = చేయుమా, ఇవిమాత్రము చేరుననెడి యీవిధానముచేఁ దక్కినస్వరము లీక్రియలపై నిల్పుట సమ్మతముకాదని విశదపడుచున్నది. చేయుము+అయ్యా = చేయుమయ్యా. కలుగును+అమ్మ = కలుగు నమ్మ మొ. ఎ - ఏ - ఒ - ఓ - లు వ్యతిరేక క్రియలపయిని (వ్యతిరేక మధ్యమ పురుష)నిలిచి ప్రశ్నార్థకములగుచు: బ్రాహ్మణాదర్థములను దెల్పును. ఉదా:—చెప్పవె = చెప్పవే = చెప్పుము. చెప్పవో = చెప్పవో = చెప్పుము, ఇట్లె - చెప్పరె = చెప్పరే = చెప్పరో = చెప్పరో = చెప్పుము - మొ.

అచ్చతుప్మమిత్యాది:—పింగాక్షణికారికలోఁ బ్రసంగింపఁబడిన (అ. ఇ. ఉ. ఎ. ఒ.)స్వరము లైదిటిలోను 'ఉ' కారమునుగుఱించి వేఱుగ సూత్రకారికలోఁ జెప్పు చున్నాఁడు గాన నిందు "అచ్చతుప్మ-"మ్మనుట సుసంగతముగుచున్నది. అచ్చతుప్మ మ్మనఁగా 'అ-ఇ-ఎ-ఒ' అనునవి. హ్రస్వదీర్ఘములగు, నట్టి యచ్చులు—'అ - ఆ - ఇ - ఈ - ఎ - ఏ - ఒ - ఓ' అనునవి సుప్తిజంతపదముల తుదిహల్లులపై నిల్చి ప్రశ్నా దర్థవిశేషములను బోధించును. ఉదా:—చెప్పితివ - చెప్పితివా - చెప్పుమి - చెప్పుమీ - చెప్పితివె - చెప్పితివే - చెప్పితివొ - చెప్పితివో - ఇది పుస్తకమె - పుస్తకమా - నేనొక బ్రాహ్మణుండనే - వీఁడి - వీడీ (రాముఁడు). మొ. ఇవి కవి ప్రయోగానుసారముగ గ్రహింపవలెను. (౨౧౦ XII విష.) ఒకానొకప్పుడు ఉకారమును నర్థవిశేష బోధకముగును. ఉదా:—ఎట్టూ. మొ. అయ్యా - అమ్మ అన్న మున్నగునవి సైతము ముడుల్లులపై స్వార్థమున నిల్చును. ఉదా:—చెప్పు మయ్యా. మొ మఱియును నయ్యావి సుప్తిజంతపదముల తుదిహల్లులపై నిల్చి వ్యతిరేకార్థ మును బోధించును. ఉదా:—ఇది పుస్తకమయ్యా = పుస్తకముకాదు. నీవు పండితుఁడవయ్యా = పండితుఁడవు కావు. చెప్పితివయ్యా = చెప్పలేదు. చెప్పవయ్యా =

చెప్పుము = చెప్పరయ్య = చెప్పుడు. 'అచ్చుతుప్' మిత్యాది కారికలును "ఆత్యాది శ్చబ్ద" ఇత్యాది కారికయు నెల్ల సుప్తిజ్ఞ సాధారణములు గాన నివియు నట్టి యర్థ విశేషములలో నొక టగుదనము ప్రార్థనార్థమును సైతము బోధింపనగుటచే నిట నివి సుసంగతములని యొన్నగును. సంప్రార్థనార్థకా దిత్యాది చింతామణి కారిక కేవల ప్రార్థనాద్యర్థ విషయక మె. అట్టి దానిని సవరించుటలో నధర్వణుఁడు చింతామణి వేరొక్కన్న స్వరములె కాక మఱికొన్ని స్వరములు శబ్దములును బ్రార్థనాద్యర్థము లనే కాక యనేకములగు నర్థవిశేషములను సైతము బోధించునని వచియించెను. సంప్రార్థనార్థకా దిత్యాది చింతామణి కారికకు వివిధములగు పాఠాంతరములు గలవు. అవెల్ల నా రచించిన బాలసరస్వతీయ టీకయందు విపులముగ విమర్శింపఁబడెను. (చూ. బాలస. పీఠి. ౫౯ మొ. 3౩ విష) (విస్తర.). ప్రస్తుతము ప్రార్థనాద్యర్థ

విస్తర. 3౦౨ విష:—సంప్రార్థనార్థకా దిత్యాది చింతామణి కారిక పాఠ భేదముల విషయమునందలి చర్చ సంక్షేపముగా నిటఁ జూపఁబడుచున్నది. సంప్ర్ర నార్థకా దిత్యాదికారిక ప్రార్థనాద్యర్థ బోధక క్రియల ప్రపంచమును విశదపఱుచు టకు భట్టారకునిచే సుపదేశింపఁబడెను. ఏకత్వేత్థ బహుత్వే ముడుజా విత్యాది కారికనే బ్రార్థనాద్యర్థక క్రియా ప్రత్యయముల నుపదేశించి యట్టి క్రియలపై స్వార్థమాత్రముందు నిల్చు స్వకాది శబ్దములను, వ్యతిరేక క్రియలపై నిలిచి ప్రార్థ నార్థము బోధించు స్వకాది శబ్దములను, ని ర్ధారికతో నుపదేశించుచున్నాఁడు. పాఠభేదముల నెల్లఁ బరిశీలించి యుక్తమని తోఁచిన పాఠమె పైని మూలముగాఁ జూపఁబడెను. సంప్రార్థనార్థకా దీ। చ్ఛో దాతౌ ప్రశ్నలక్షణౌ భవతః। ఏవోతౌ వ్యతిరేకా। దఁ సంప్రార్థన పరౌ క్రియాణాం స్తుః. దీనిని నిర్వహించు తాళపత్ర మాతృకా పాఠములు:—"సంప్రార్థనార్థకా ధీ।శ్చో దాతౌ ప్రశ్నలక్షణౌ భవతః। ఏవోతౌ వ్యతిరేకా। దసి సంప్రార్థన పరౌ క్రియాణాం స్తుః. ప్రార్థనార్థకమైన ప్రత్యయము మొదలను ఈత్ = ఈకారము వచ్చును. రక్షింపుమీ - పొందింపుమీ - పొందుమీ - ఘటింపుడి - ఘటింపించుడి - దేళ్యక్రియలకు సేయుమీ - సేయింపుమీ - ఉదాతౌ = ఉకార అకారములు, ప్రశ్నలక్షణౌ = ప్రశ్నార్థ సూచకములు, భవతః = అవును. శేవింపుడు - పోషింపుడు - పోషింపుమీ - అనుసరింపుమీ - అనుభవింపుడా - ఏవోతౌ = ఏకార ఓకారాలు, వ్యతిరేకాదపి = వ్యతిరేక ప్రత్యయములమీఁద, సంప్రార్థనపరౌ = యాచ్ఞార్థపరములైన, క్రియాణాం = క్రియలకు. స్తుః = అవును. రక్షింపవే - రక్షింపవో - హరింపవే - హరింపవో - భజింపవే - భజింపవో." (విజయనగర మాతృక. బాలసరస్వతీయ టీక ౮౧ తాటాకు. ఒరకివలసమాతృకా పాఠమును బైరీతినే యున్నది.)

''సేవింపుఁడు+ఉ = సేవింపుఁడు, పోషింపుఁడు+ఉ = పోషింపుఁడు, పోషింపుము+ఆ = పోషింపుమా.'' అను సుబాహ్యాతులలోఁ బ్రశ్నార్థభానము లేమిఁజేసి ''ప్రశ్నలక్షణోభవతః'' అను దానిని 'ఉదాత్తో' అను దానితోఁ జేర్చి యన్వయించుట సరికాదు. 'ఉదాత్తో' అను దానిని ''ఈత్'' అను దానితో బోడించి, 'ప్రశ్నలక్షణోభవతః' అను దానిని ''ఏదోత్తౌ వ్యతిరేకా దపి క్వా'' ద్యుత్తరార్ధములోఁ జేర్చి సమన్వయించుట యుక్తము. ఆపట్టమున 'ఈ' శబ్దముఁ దలెసి ''ఉత్ + అ+ ఆత్ = ఉదాత్తో'' అను శబ్దములును బ్రార్థనార్థక్రియలమీఁద స్వార్థమునఁ జేసి ననుటయు, వ్యతిరేక క్రియలమీఁద ''ఏదోత్తు''లు చేరి ప్రశ్నార్థకములగుచుఁ బ్రార్థనార్థమును బోధించు ననుటయు సుసంగతములై యుండును. ఉదా:— చేయుమీ - చేయుము - చేయుమూ. చేయువు+ఏ = చేయవే = చేయుము. చేయువు+ఓ = చేయువో = చేయుము. 'చేయుము - చేయుము - చేయుమూ' అను స్థలములందుఁ బ్రశ్నార్థభాన మెంతమాత్రము లేదు. ''ఉత్'' అని వచించుటచే ''ఈత్ + అ-ఆత్'' అను వాని యోగము నిత్యము కాదని విశదముగుచున్నది. 'ఆత్' అనుచో 'అ+ఆత్' అని 'అ' కార ప్రశ్లేషము విరుద్ధముకాదు. ''రక్షింపురు - రక్షింపురు - రక్షింపుమ'' (ఆది. ౩ ఆ. ౨౧౭.) అని భట్టారక ప్రయోగమట్టి ప్రశ్లేషమునకు మూలమగుచున్నది. 'చేయఁ+ఏ = చేయవే' మున్నగు చోటులందు వ్యతిరేక క్రియలపైఁ బ్రశ్నార్థక స్వరము చెల్లుచేఁ బ్రార్థనార్థభానము స్పష్టమే కదా. బాలసరస్వతియు నిట్లే సమన్వయించి యున్నను 'అర్థర్చాంతమునకు సూత్రము లెగవలయునని తలఁచి ప్రైరితిని లేఖక పాఠకాదులు సవరించిరో బాల సరస్వతియే యట్లు బారపాటుగా వ్యాఖ్యచేసెనో తెలియకున్నది.

బాలసరస్వతీయములోని తప్పుపారము సరికాదని తలఁచి కావలయు నహోబలపండితుఁడు''ఉదాత్తో ప్రశ్నలక్షణోభవత.''అనుచో ''సంప్రార్థనార్థకా ।దేదాత్తో ప్రశ్నలక్షణోభవతం'' అని సవరించెను. ''చేసితివే? చెప్పితివా?'' మున్నగు ప్రశ్నార్థక స్థలములు దీని కుదాహృతులగును గాన నిది సుసంగతమువలె స్థూల దృష్టికిఁ దోచును గాని ప్రార్థనార్థక రూపోపదేశ సందర్భమునఁ బ్రశ్నార్థక రూపోపదేశము కేవలము నప్రస్తుతము కాదా? పూర్వోత్తర సూత్రములు రెండును (I-సంప్రార్థనార్థకాదీత్ - చేయుమీ, II ఏదాత్తో ప్రశ్నలక్షణోభవతః - చేసితివే? చేసితివా?; III ఏదోత్తౌ వ్యతిరేకా ।దపి సంప్రార్థనపరౌ క్రియాణాం స్తః - చేయవే = చేయుము - చేయవో = చేయుము) బ్రార్థనార్థక రూపములను పాధించునవై యుండఁగా వాని నడిమి సూత్రము ప్రార్థనార్థక రూపముల కెంత

మాత్రము సంబంధింపని కేవల ప్రశ్నార్థక రూప సాధకమయి యుండునా? "చేయుమీ" అనురూపము నెవ్వరును సమ్మతింపఁ జాలకుగదా. మఱియు నిట్టి పాఠమె చింతామణిలో నున్నచో నధర్వణుఁడు "అచ్చుతుమ్మమి" త్యాది కారికలలో 'ఏదాత్తులను' బ్రశ్నార్థకములుగాఁ బూరించి పునరుక్తముచేసి యుండఁడుగదా.

అహోబలపండితీయములోని పై యసంగత పాఠముల వ్యాఖ్య యిట చూపఁ బడుచున్నది. "సంప్రార్థనార్థకాదీత్ - వ్యాఖ్యః—సంప్రార్థనార్థక ముడుజ్ఞర్ణకాన్తాత్ క్రియాపదా దీత్ స్యాత్. నను రక్షింప్రమా.....రండి. నాయం నితోన్యవిధిః - వివాహా మొనర్పు మిత్యాద్యాచార్య వచనాత్. ('ఉదాతో' అనుపాఠమును విడిచి కొనుటచే నిట్టి వ్యాఖ్యకుఁ బ్రసక్తి కల్గెను.) 'అచ్చుతుమ్మం భవేత్ ప్రాణిస్థితం ప్రశ్నాదివాచకమ్' ఇత్యాద్యధర్వణ సామాన్యోక్తి మహిమ్నా ఏ డీ నీపాటి-వీరినీ సాటివారు - ఏఁడీ - ఏరీ ఇతి రూపాసిద్ధిసాధనీ" (అహో. ర్ఱఱి పు.) "ఏదాతో ప్రశ్నలక్షణో భవతః-వ్యాఖ్యః—ఏదాతో ప్రశ్నార్థకో భవతః - కాచితివే మమ్ము నిపుడు కమలజాక్షుఁ - ర్రీతివా మమ్ము నివుడు భువనాధీశా ఇత్యాది..... వ్యతిరేకేతు సుబన్తా దపీత్యుక్తే రధస్తాత్ - పల్కనిదేటికే వధూమణీ - ఏమే బాల శిరీషగాత్రి - ఇత్యాది." (అహో. ర్ఱఱ పుట.) "ఏదోతో వ్యతిరేకాఽపి సంప్రార్థనఽరో క్రిణాం స్తు-వ్యాఖ్యః—వ్యతిరేకాదపి క్రియాపదా దేదోతో సంప్రార్థనార్థకో స్తుః - నన్ను రక్షింపవో రాము నిన నయన, ప్రోవవే నన్ను....." (అహో. ర్ఱఱ పుట). ఇట్టి కవిశిరోభూషణ వ్యాఖ్య వెలసిన పిదప - బాలసరస్వతీయ మాతృకలందును నీపారమె విస్తరిల్ల సాగెను. ఇంకను విచిత్రముగా నహోబల వ్యాఖ్యాన పంక్తులతోడి పాఠాంతరము సైతము వెలసెను. అట్టి పాఠాంతర మసంగతమని యుపేక్షింపక యాంధ్రసాహిత్య పరిషత్పత్రిక బాలసరస్వతీయ పుస్తకములోఁ బాఠవిశేషముగఁ జూపఁబడెను. "సంప్రార్థనార్థకము డు। జ్ఞర్ణాదన్తాత్ క్రియాపదా దీత్ స్యాత్ ।వ్యతిరేకేతు సుబన్తా। దే దాతో ప్రశ్నలక్షణో భవతః" (పరిషత్పత్రిక. బాలసర. 3 పుట.). కవిశిరోభూషణ వ్యాఖ్యాన పంక్తులలోని "వ్యతిరేకేతు సుబన్తా దపీత్యుక్తేః." అను వాక్యము సైతము చింతామణి కారికా భాగముగా నీప్రతీప పాఠకర్త భ్రమించెను. ఆవాక్యము 'అచ్చుతుమ్మ మిత్యాద్యధర్వణ కారికార్థము నహోబలపతి ప్రదర్శించిన వాక్యములలోనిదే కాని చింతామణి కారికా భాగముకాదు. మఱియుఁ దైరీతిని జింతామణి కారికలో లేని వాక్యములను జింతామణి కారికా భాగములనుగాఁ గవిత్వము చెప్పుటచేఁ బ్రతీప కారికాకర్త చింతామణిలోని నిజమైన కారిక యుత్తరార్థముగు "ఏదోతో వ్యతిరేకా।

విషయకములగు ప్రయోగములు:—క.....కనుఁగొను। మీ నీవును బంధులును సమీపస్థులై. (భీష్మ. 3 ఆ. 11శ్లో.) (యథేష్టలగతెమలు) ము.....బిడిగినం దైన్యంబు వచ్చుఁ జుమ్మీ. (శల్య. 3 ఆ. 6౧ ప.) ఉ.....। సన్నుత దీని కొండొక విషాదముఁ బొందఁకమీ మనఁబుగన్. (ఆర. 11 ఆ. 93ర.) చ..... హితముఁ జుమ్మీ. (ఆర. 6 ఆ. 6ర.) క.....। మనకొక్కటి నిశ్చయింపుమా తగు బుద్ధిన్. (ఆర. 2 ఆ. 9ర) ఉ.....ని। ధారణ సేయుఁడా హితము ధర్మము.....(షడ్వో. ర ఆ. ౯౦.) క.....। ఎటవోయెదో పొమ్ము మాను మీ వలవని త్రుళ్ళు.....(శాంతి. ర ఆ. 3౯౨.) క. నీకట్టిన మైల గట్ట నేఁ బనినె చెపుమా. (ఆది. 3 ఆ ౧3శ్లో.) క.....పుట్టునె చెపుమా. (ఆది. 6 ఆ. 11౯ ప.) క..... సురగణాధిప నన్నున్। రతీంపురు రతీంపురు। రతీంపురు యనుచు నప్సరందరు కడకున్. (ఆది. 3 ఆ. 3౧2.) క..... పాండవాగ్రజుఁ డయ్యర్జునుఁ జూచి వీని విడువుము। యని నోడిన వాని హీను నయశో వీర్యున్. (ఆది. 2 ఆ. 9౭.) క. తన తన యదినున్న తెఱఁగు తథ్యము చెపుడా. (విరా. ౧ ఆ. 6శ్లో.) క..... .....దైవంబు కతం। బున నాకు నొక్క చందం। బనువై యున్నయది దీని నెఱిఁగా దనుఁడా. (విరా. ౧ ఆ. ౮౬ ప.) క. సుందరి మాయిద్దఱలో। నిందెవ్వరి వలతు చెప్పుమీ యనవుడుఁ బూ। ర్ణేందు ముఖ సూచి మీలో। నం దెవ్వఁడు బాడిచి యొడిచె నతనిన వలతున్. (ఆది. ౮

దపి సంప్రాప్తన ఏరో క్రియాణాం స్తుః" అనునది వేటూరి కాకినాడ పూర్వార్ధము నంగీకరింపవలసి వచ్చెను. (చూ. నా రచించిన బాలసరస్వతీయ పీఠిక. 3౮ పీఠ. 11౭-11౮ పుటలు. వావిళ్ల వారి ముద్రణము.) ఇట్టి ప్రతీప్తపాఠము చెన్న పురి ప్రాచ్యలిఖిత పుస్తక భాండాగారములోని '౧౧-౧3-1' నెంబరుగల బాల సరస్వతీయ మాతృకలోను 3-3౭ నెంబరుగల కవిజనాంజనమను వేరితో ముద్రింపఁ బడిన బాలసరస్వతీయ టీకా భాగములోను '౬-శే-రావుసాహేబు-కళా ప్రపూర్ణ-గిడుగు రామమూర్తి పంతులుగారు నాకొసంగిన బాలసరస్వతీయ మాతృకలోను వేటూరి కాకినాడ మాతృకలోను నున్నది. పరిమస్తుద్రణమున దీనిని బాఠాంతరముగఁ జూపుటలో "ఏదోకో వ్యతిరేకాదపి సంప్రాప్తనపరో క్రియా ణాం స్తుః" అను నర్థర్చ ముపేక్షింపఁబడెను. ఈయర్ధర్చమే వ్యతిరేక క్రియలు ప్రార్థ నార్థమును బోధించుట నిరూపింపఁబడిన (చేయువే = చేయుము. మో.) యీసందర్భ ములోని చింతామణి గ్రంథమునకు ముఖ్యవిషయమని సంస్కర్త వివేకింపకుండుట శోచనీయము!

ఆ. ౧౧౦.) వావిళ్ల వారి ముద్రణమున నిది పాఠాంతరముగాను "అందెవ్వరి వలతు చెప్పరూ" అనునది గ్రంథమున్థగాను బ్రదర్శింపబడెను. తిలో త్తమయు సుందోప సుందులును సమీపస్థులయి హస్త నిర్దేశ యోగ్యులుగా నుండుటచే నిట "ఇందెవ్వరి." అను పాఠమే యర్హము. పరోక్షస్థల ప్రయోజ్యకుడు "అందెవ్వరి" అనునది సంగతముకాదు. ఉత్తరార్థమున "అందెవ్వడు" అనునదే యర్హము. అందు = ఆయుద్ధ సందర్భ ముందని యర్థము.

వ్యతిరేక క్రియలు ప్రార్థనాద్యర్థముల నిచ్చుటకు:—తగలదు..... పిఱామహా వీరి కిచ్చుటఁ జిత్తశాంతి యొసర్పవే. (సభా. ౨ ఆ. 3౫ ప.) చ. వ్యసగత మైన జీవమిది వచ్చు సుపాయముసేయ కొక్కొ (ఆది. ౧ ఆ. ౧౫౦). ఆ-వె. నన్నుఁ జూచి నగరె నళినాక్షీ నాకేలవిప్రయోగమేల వినవె తొల్లి। (ఆర. ౨ ఆ. ౧౩౭). 'నగరె' అనుచోట (నవ్వుదురు జనులు) 'ఏ' శబ్దము వ్యతిరేక వ్యంజక ప్రత్యాస్థ కము. 'వినవె' అనుచో "ఓ జీవలుఁడా వినుము" అని యర్థము. (వినవు+ఏ = వినవె). క.....మత్పదముఁ గైకొనవే (విరా. 3 ఆ. ౨౨3). క. వినవలతుం జెప్పవే వివేకనిరూఢా (స్త్రీ. ౧ ఆ. ౫౦). అమ్యాదులు ముడుజ్ఞుల మీఁద నిల్పుటకును:—అయ్యాదుల యోగమున వ్యతిరేక క్రియలు ప్రార్థనార్థకము లగుటకును:—చ. అమలచరిత్రయేల చెప్పుమయ్య వినంగదు వేడ్క యయ్యెడున్. (ఆది. ౧ ఆ. ౧౩౪). తే. గీ.....చెప్పు। మయ్య తెపతి కపత్యులమైన కైఱు. (ఆది. ౭ ఆ. ౬౬ ప) తే. గీ. । ఆ జరత్కారుఁ డగని చెప్పవయ్య వాని। నెఱుగఁ దేని మాపడిపెట్టుఁడు సీయవస్థ (ఆది. ౨ ఆ. ౧౪౫). చ .....పడసె వారి రుపాయతనేత్రఁ గృష్ణ నీ। ధరణి సురాస్వయో త్తముఁడు ధర్మవిధిం జెప్పఁడయ్య యింక నె। వ్వరికిని జన్నె వీని నవవద్యపరాక్రము నాక్రమింపఁగా (ఆది. ౭ ఆ ౩౦౭). నీ.....। ఆ-వె.....। కరుణ గలుగుమమ్మ కమలనేత్ర. (ఆది. ౮ ఆ. ౪ ప.) ఆ-వె.....చేయకుమయ్య యిట్టి చెయ్యి లనఘు యింక (ఆర. 3 ఆ. 3౭౭). ఉ. వెన్నుఁడు ప్రీతి-జెప్పిన సనిస్తువాక్ ప్రచయంబుత్రోవఁ బో। వన్నకుమార.....(ఉద్యో. 3 ఆ. 3౪౨). చ. అనుపమ సత్యవిస్ఫు రణ నాడినమాట మఱవకుమన్న (శాంతి. ౪ ఆ. ౭౦ ప.) క. నాచిత్తము వసు దేవునిఁ। జూచుట: గోరియును నీవు సుమనోన్న త్తిం। జూచి యనుమతి యొసర్చుట। వైచినయది నన్నుఁ బుచ్చవే ద్వారకకున్. (చుచిస్థలరు.) (హరి. 3 ఆ. 3 ప.) క. వినుమయ్య శమధనాగ్రణి। వనగతులయు వేటలాడవల దెప్పాటన్ । (భారి. న. ౨ ఆ. 3౬). (వినుము+అయ్య = వినుమయ్య - శమధనాగ్రణి - నలకథాపఠము.

వినుము+ఆ+అశేషధనాగ్రణి = వినుమ య్యశేషధనాగ్రణి - హరిశ్చంద్ర కథా పీఠిక. క.....పురుషోత్తము నీ । వీ జన్మంబున సున్ని । రాజికి వెఱఁగగు తపశ్చరణ మొందవనా (ఆను. ర ఆ. 33శి ఇట్టివిపెక్కు). అచ్చతుపక్కమిత్యాదికి ౩౧౦ XII విషయమున ననేకప్రయోగములు చూపఁబడెను. సీ.....వీను శంతను సుతుండు । గురుఁడును విదురుండు గూర్మొని కూర్మొని చెపులఁ బోయ మె సవిశేషకార్య (తే-గీ.) వచనములు సంజయుఁడు పెక్కువరుస లుభయ । బల విధఁబులు తెలియఁగఁ బలుకఁడెట్లు । .....(స్త్రీ. ౧ ఆ. ౧౪౨). పోయమె = పోసితిమి - పలుకఁడెట్లు = పలికెను. ఆ-వె. నన్నుఁ జూచి నగరె.....(ఆర. ౩ ఆ. ౧౩౭). (నగరె = నవ్వుదురు). క..... । నీ వచ్చటఁ గలవొ లేవొని క్కము చెపుమా (విరా. ర ఆ. ౩౧౧). "అపిశబ్దాత్ క్వచి దన్యాత్రాపి. ఉ. వచ్చునొ రాఁడొ వాఁడనుచు.....సీ. వెలఁది యైరావతద్విప కుంభకుచకుంభ సంభార, హారిదదీశ్వరుని వలతొ. ఇత్యాదివచనాని సాధూని....."(అహో. ర౬౬ పు.) మొ.

సంప్రార్థనంబుల ముఁజున కదాదులు విభాష ననుప్రయుక్తంబు లగు. 33.

బాలవ్యాకరణ వివరణము. వండుము - వండుమా - వండుమి - వండుమీ - వండుఁడ - వండుఁడా - వండుఁడి - వండుఁడీ. అ-ఆ-ఇ-ఈ-ఎ-ఏ-ఒ-ఓ అమ్ము-అయ్య ఇత్యాదుల

30వ I విషయము. దాదులు.

ఎదాదు లనుప్రయుక్తంబు లగునపుడు ముఁజునకు వ్రజి-రుజీ యగు. 34.

వినవె - వినవే - వినరె - వినరే- వినకువె - వినకువే - వినకురె - వినకురే.

సంజీవని. 30వ I విష:—(౩౧౦ XIII విషయము చూడు). 'సంప్రార్థనం బులన్' అను బహువచనమునకు సూరిప్రయోజనమును వివరింపలేదు. చింతామణియందువలెనె యిందను బ్రార్థనాద్యర్థములందని సూరియాశయము కానోపును. అదాదులను సూరియే వివరించెను. ఇత్యాదు లనుటచేత 'అన్న' మున్నగువానిని గ్రహింపనగును. అదాదులలోని 'ఇ' శబ్దమును నిర్వహించు ప్రబల ప్రయోగము కానరాదు. నన్నయ 'సంప్రార్థనార్థకా దీ'త్తని వచించుటచేత 'ఇ' శబ్దమిట నన్నయకు సమ్మతముకాదని తోఁచుచున్నది. అదాదులలోని 'ఎ' శబ్దము

మొదలుగ నున్నవి "ఎదాదులని" యు త్తరసూత్రముచే విశదమగుచున్నది. కాన 'అదా'దర్థంతర్గణము 'ఎదాదు'లని యొన్ననగును. అదాదులెల్లఁ బ్రార్థనాదర్థగ్రక ము డుజ్జులపై స్వార్థముండె నిల్చు ననఁదగును. అదాదులలోని "ఎ వాదులు" చేసిన రూపములు నిలువవు. వానికి నిత్యముగా ను త్తరసూత్రము 'వుజి రుజు'లను విధించుచున్నది. కాన - ము డుజ్జులపై - అ. ఆ. ఇ. ఈ శబ్దములుచేసిన రూప ములె నిల్చి యుండునని తెలియనగును. 'అయ్యా - అమ్మ' అనువాని నదాదులలోఁ బఠించెనె కాని సూరి వానితోడిరూపముల సుదాహరింప లేదు. అయ్యాదు లెవాము లలోనిని గాన నవి పరమగునపుడు "వుజి రుజులు" వచ్చుననియొ సూరియూహ్యము మనక తీరదు గాని యు త్తరసూత్రములో సయితము వానితోడి రూపములను సూరి యుదాహరింపలేదు. బా - గు - ప్ర - వ్యాఖ్యాత "అయ్యా"దులు పరమగునపుడు "వుజి రుజు"లు వచ్చినరూపముల సుత్తరసూత్రమునందలి మూలములోఁ బ్రక్షిప్తము చేసెను. బాలవ్యాకరణ ముద్రణములం దెందును "వినవమ్మ - వినరమ్మ - వినవయ్య - వినరయ్య" అను సుదాహృతులు లేవు. వీనినిబట్టి యాతఁడు "వినకువమ్మ - వినకు రమ్మ - వినకువయ్య - వినకురయ్య" అనురూపములు సైత ము త్తరసూత్రమునకు లక్ష్యములని చెప్పుటకు వెనుదీయఁడని చెప్పనగును. వేటి కావ్యాఖ్యాత "అమ్మ - అయ్య" అనునవి యేగణమునందును జేరవని యీ క్రిందిరీతినివ్రాసెను. "అదాదు లె దాదు లనువిభాగ మచ్చులకు సఁబంధించినదేగాని యయ్య - యమ్మ - యప్ప - యన్న మొదలగు పూజ్యార్థకము లందుఁ జేరవనియు దాన నదాదులు (అ. ఆ. ఇ. ఈ) నాలుగనియు నెదాదులు (ఎ. ఏ. ఒ. ఓ.) నాలుగనియు గ్రహించి పైనాలు గచ్చులు పరమగునపుడె యీవిధి వ ర్తించునుగాని యయ్య మున్నగునని పరమగు నపుడు గాదనియు గ్రహించుట యు క్తరుని తోఁచుచున్నది. ఆపత్తుమున 'వినవమ్మ - వినవయ్య - వినరమ్మ - వినరయ్య' అనురీతిరూపములు కుసరవని శంకింప నగుం గానివాని నమ్మాదుల యోగముగల వ్యతిరేక క్రియారూపములనుండి సాధింప నగును....." (బా. సా. పే. ౮౦3 పు.) ఇట్లీశఁడు "అమ్మ - అయ్య" అనువానిని సూరియుదాహరించిన గణములనుండి ప్రత్యాఖ్యానము చేసెనేకాని యీ 33-3ర సూత్రములు రెండిటిని మేల ప్రత్యాఖ్యానము చేయఁడయ్యెనో తెలియకున్నది. "వినవమ్మ - వినరయ్య" మున్నగునవి వ్యతిరేక క్రియలనుండి సాధింపనగునపుడు "వినవె - వినవే - వినరె - వినరే - వినవొ" మున్నగు రూప ములుమాత్ర మేల వ్యతిరేక క్రియలనుండి సాధింపరాదు? నన్నయాధర్వణీయ మార్గ మదియేకదా. సూరి యట్టి యు క్తమార్గము నుపేక్షించి యీయపమార్గమున

నేల పడవలసెనో తెలియరాదు. ఈసూత్రపఱీమును "వినుమయ్య శమునాగ్రణి" (హ.న. ౩ ఆ. ౩౬). మఱొకమున్న (ఉద్యో., ౪ ఆ. ౭౦) ద్వి.....కుఱొము। మమ్మ.....(బసవ. ౩ ఆ. ౪౦౭). క.....మఱొకమయ్య ముకుందా (హరి. ఉభా. ౯ ఆ. ౨౪౪ ప.) చెప్రమయ్య (ఆది. ౧ ఆ. ౧౭౨, ౭ ఆ. ౬౬). చెప్పుడయ్య (ఆది. ౭ ఆ ౨౦౭). కలుగురుమ్మ (ఆది. ౮ అ. ౪ ప). చేయము మయ్య (ఆర. ౩ ఆ. ౩౭౭). మున్నగు వెనుక నుదాహరించిన (౩౦౭-౩౦౮ విష.) నన్నయతిక్కనాది మహాకవిప్రయోగములెల్ల విరోధించును. ఇక నహోబల పండితీయము ననుసరించి 'వినకురె వినకురయ్య - వినకురమ్మ' మున్నగురూపములును సాధువులె యనుకొని వానిసాధనముకయి సూత్ర యిట్టి యపమార్గమునఁ బడవలసె నని తోఁచుచున్నది. "ము వు వర్ణకయో రుపలక్షణత్వేన డు ము వర్ణకయో గ్రహణం వచనయోరపి గ్రహణమ్" (అహో. రరూ. పు.) (౩౦౭ విష.). మఱియు-'వినకువె' అను నేకవచనరూపము సాధువైనపుడు 'వినకురె' అను బహువచనరూప మేల సాధువుకాదని తోచుచుగాని యట్టి బహువచనరూపముల సాధుత్వమును నిర్వహించు ప్రామాణిక కవిప్రయోగములుగాని ప్రాచీన ప్రామాణిక లాక్షణికసమ్మతిగాని లేదు. 'వినకువె' అను నేకవచనరూపమునకు మహాకవిప్రయోగము లెకాక "ము వు పరశ్చ సః" అను నధర్వణాచార్య సమ్మతియు నాధార మగుచున్నది. ఏకవచనముందును "వినకువయ్య - వినకువమ్మ" అనురీతిగల ప్రయోగములు లేమిఁజేసి 'వు'వర్ణకము 'ఎ - ఏ' లతోఁ గూడిమాత్ర మె సాధు వగుచున్నదని వ్యాఖ్యచేయఁ బడెను. (౩౦౭ విష.). అయ్యాదు లేకవచనాంతములయినను డుఱ్ఱు పైనిసైతము 'అ-ఆ' మున్నగుస్వరములవలెనె నిలువనగును. వ. వారలఁ జూచి కృష్ణుం డిట్లనియె. చ.....పడసె వాఁ రుహాయతనేత్రఁ గృష్ణ నీ। ధరణి సురాన్వయోత్తముఁడు ధర్మవిధిం జెప్పుడయ్య యింక నె। వ్వరికిని జన్నె వీని ననవద్యపరాక్రము నాక్ర మింపఁగా. (ఆది. ౭ ఆ. ౨౦౬-౨౦౭ ప.) వ. వలవ దుడుగుండు.....(ఆది. ౭ ఆ. ౨౦౮, క.....। అనువై యున్నయది దీని నొఁ గాదనఁడా? (విరా. ౧ ఆ. ౮౬). సూత్రపఱీము "వినవె - వినరె - వినకువె - వినకురె - వినవయ్య" మున్నగుచోటులందు "వినుము+ఎ = వినవె; వినకుము+ఎ = వినకువె; వినుఁడు+ఎ = వినరె - వినకుఁడు+ఎ = వినకురె - వినుము+అయ్య = వినవయ్య" అనురీతిని బదచ్ఛేదము నరయునది. ఇదియెంతయు నస్వాభావికము - నసత్యము ననుటకు సందియము లేదు.

చు ర్దేశో ష్ఠ్య మూర్ధే స్యాత్ । ప్రాగ్గనే ము మ్ము
నన్నయ డుజ్ స్థితిః । ఏతి వాన్తో హ్రస్వ దీర్ఘౌ । ద్వ్యత్వ మూ
3౦౮ II విష. దన్తతా క్వచిత్. (వికృతి. క్రియా. ౧౬-౧౭ కారి.
అహో. ర౯౬ పుట.)

కల్పతరువు. 3౦౮ II విష:—చుః = 'చు' అనెడి నిశ్చయాద్యగ్గనిశేషబోధక శబ్దము, దేశ్యః=దేశ్యము, ష్ఠ్యమూర్ధే - ప్రార్ధనే = ప్రార్థనాద్యగ్గక ష్ఠ్యము పురుషమున, స్యాత్ = ప్రయుక్తరుగును. అట్టియెడల ష్ఠ్యమపురుషమున, ముమ్ముడ్ స్థితిః = ఏకత్వమున 'ము-మ్ము' అను ప్రత్యయములును, బహుత్వమున మజ్ఞాగ్గకమును నగును. ఉదా:—చుము - చుమ్ము - చుఁడు - చుండు - చేసెదను జుమ్మి = చేసెదనుజుమీ - చేసెదనుజుఁడీ - చేసెదవుసుమీ - చేసెదవుసుమ్మీ - చేసెదరుసుఁడీ - చేసెదరుసు డీ - (చేయవలదను ప్రార్థనము వ్యక్తరుగును). ఏతి = 'ఏ-ఏ' అనునవి పరమగునపుడు, వాస్తః - హ్రస్వదీర్ఘౌ స్యాత్ = 'చు' శబ్దము వకారాంతమై, హ్రస్వరూపము దీర్ఘరూపము గలదగును. ద్విత్వం స్యాత్ = ప్రయోగౌచిత్యమునుబట్టి హ్రస్వముగా నుండు నపు డా వకారము ద్విరుక్తమగును. ఉదా:—చువ్వె = చూవె. వకారము రేఫమునకు నుపలక్షణము గాన 'చూరె' అని బహువచన రూప మెన్నునది. వెళ్ళెదను జూరె - వెళ్ళెదవుసువ్వె - వెళ్ళెదవు సూవె - వెళ్ళుదురుసూరె, గసడదావాః స్యు రిత్యాది సూత్రము చొప్పున (౭౭ విష.) చకారము సకారమగును. క్వచిత్ = ఒకానొకప్పుడు, ఊదంతతా = చు శబ్దమున కూకారాంతత్వమును గల్గును. ఉ దా:—చూ - కూల్చెదం జూ - చేయుదువు సూ. మొ.

ఈయధర్వణ ప్రదర్శిత ప్రక్రియనుబట్టి 'చూ' అను దాని దీర్ఘము 'ము' వర్ణకలోప మూలకము కాదనియు 'చూ' అనునది ప్రత్యేకముగాఁ బైరీతిని సాధింపనగుననియు నిట్లు వెనుక నుదాహరించిన భారత ప్రయోగమున స్వరపరక 'ము' వర్ణకలోపము లేదనియు సమర్థించుట కవకాశము గోచరించుచున్నది. కాని 'ష్ఠ్యమూర్ధే - ప్రార్థనే' అని యధర్వణుఁడు వచించుటచేతను, 'ము - మ్ము - డుజ్' అను ప్రార్థనార్థక ష్ఠ్యమపురుష ప్రత్యయములను విధించుటచేతను నిట స్వర పరక ము లోపమున 'చూ' అను రూపము కల్గలేదనుట సరికాదని తోఁచుచున్నది.

కవిజనమండనకర్త కవిళిరోభూషణమును సరిగాఁ జూచికొనక "ఏతి ఁ పొందు చున్నది." అని టీక వ్రాసెను. "ఏతి = ఏకారేఽర ఇత్యర్థః - ద్విత్వఽఛే హ్రస్వాః - తదభావే దీర్ఘ ఇత్యర్థః." (అహో. ర౯౭ పు.) శబ్దతత్త్వమునుబట్టి పరిశీలించు

నపుము చుమ్ము - చూవె మున్నగునవి 'చూడు' ధాతు ప్రార్థనాదర్థక మధ్యరు పురుష రూప మూలకములని తోఁచును. ఉదా:—చూవుము = చూ+ము = చుమ్ము - చూడుఁడు = చూ+డుఁజ్ = చుఁడు. చూడవె = చూవె = చూడరె = చూరె. ఈరూపములందు మాత్రమె చూవు 'డు' లోపము కన్పట్టును. 'చూడుము = చుమ్ము.' మున్నగు వాని కర్థమునం దించుకంత భేదస్ఫూర్తి కన్పట్టు చున్నది. ప్రయోగములు:—క.....నిర్గత । శోకస్థితి నున్నదానఁ జూవె ఖగేంద్రా. (ఆది. ౩ అ. ౫౧.) క.....బన్నము వడి యొఁదఁ । దలఁపక యున్న తఁడ చూవె తత్త్వ్ఞఁడిలన్. (ఆది. 3 ఆ. ౧౪౭) చ. సురల వరప్రసాదమునఁ జూరె సుపుత్త్రులఁ బొందురాజు భా । సురముగఁ గాంచె.....(ఆది. ౫ ఆ. ౧౫౦) క.....భా । సురతేజుఁ డుపేంద్రసుఖుఁడు సువ్వె మునీంద్రా. (ఆర. ౧ ఆ. 3౭3.) ఉ. భావిపురాతనాద్యతన.....వీఁ । జూవె సహింప నోపక కృశోండ వివర్ణుఁడ నైతి నెంతయున్. (సభా. ౩ ఆ. ౧౧౪.) ము..... ఱిదిగిఁ ద్రైన్యంబు వచ్చుం జుమ్మీ. (శల్య. ౩ ఆ. ౬౧.) క.....రాఁదగు । పలుకు వినఁగదయ్య హితము కథ్యముఁ జుమ్మీ. (ఆర. ౬ ఆ. ౬౪.) క.....పం భా । పాతరళత నొందమి సూ । రే తెరవు వివేకి సుఖగరిష్ఠత వడయన్. (శాంతి. ౬ ఆ. 3౧౪.) క. ప్రజ్ఞయ నాకం బనంగఁ బ్రజ్ఞయ చువ్వే. (శాంతి. ౪ ఆ. ౬౨.) క. నావుడు సాత్యకి.....వచ్చుం । జూవె. (ఉ. హరి. ౫౫ ఆ. ౨౨౭.) ద్వి. నమ్మి పోయొదము సుమ్మ మఱొకు । మమ్మ.....(బభవ. 3 ఆ. ౪౦౭.) బాల వ్యాకరణ పద్ధమున 'చూవె' అనుచో 'చుమ్ము+ఎ' = చువ్వె - చూవె అనియు 'చూరె' అనుచో "చుఁడు+ఎ" అనియుఁ బదచ్ఛేద మసంగతముగఁ జెప్పవలసి యుండును. సూరి యీక్రింది వానిని సంగ్రహింపలేదు,

రయఙ్గం మధ్యమైకత్వే । క్వచి దర్థే ప్రయుజ్యతే ।
దీర్ఘో హ్రస్వశ్చ తత్రస్యా । దేకోప్యర్థ విశేషదః.
మధ్యమస్థే క్రియార్థేతు । నిత్య మత్వ మిహేష్యతే ।
నన్నయ. నైకవర్ణస్యతు తథా । రయోగస్య తథా గతేః.
3వ III విష. అన్యత్రాపి తదిష్టః స్యా । త్తద్వాక్యస్య తథా గతేః.
(నిరు. క్రియా. ౨౬-౨౭-౨౮-౨౯ కా. అహో. ౪౦౭ పు.).

కల్పతరువు. 3వ III విష:—మధ్యమపురుషైక వచనమునందు; రయఙ్ = అత్వవిశిష్ట రేఫద్వయము, క్వచిదర్థే = అర్థవిశేషమందు, నీచత్వము థ్ = కి

మైత్రి మున్నగు నర్థవిశేషములందు, ప్రయుజ్యతే = ప్రయోగింపఁబడును. దీర్ఘో హ్రస్వశ్చ=ఆ రయుగములో రెండవది 'అ'కారవంతము 'ఆ'కారవంతమును నగును. (చూడు. క్రి. 3గిగి కా. 30౦ V విభ. ప్రత్యయార్థే ఇత్యాది.) తత్ర = రద్వయ మున, ఏకోపి = ఒక్కటి సైతము, అర్థవిశేషదః=అర్థవిశేషము నిచ్చునది, స్యాత్ = అగును. ఉదా:—రారా, = రార, = రా = రమ్ము. ఒక్కటి ప్రత్యేకముగాఁ బ్రయుక్తమగునపుడు హ్రస్వాకారముండదు. "ర = రమ్ము" అని వాడరాదు. క్రియార్థే మధ్యమపురుషే తు = అట్టి యేకరా శబ్దము ర శబ్దమును వేఱొక మధ్యమ పురుష క్రియ తుదియక్షరము మీఁద నిల్పినచో, ఇహ = ఈసందర్భమున, అత్వం, నిత్యమ్, ఇష్యతే = పూర్వస్థిత క్రియాంత్య వర్ణమునకు, 'అ'త్వము సమ్మతమగు చున్నది. ప్రార్థనార్థమున మధ్యమ 'ము' వర్ణకము లోపించునపుడె క్రియాంత్యము రా శబ్దపరకమగుచుండఁ బూర్వస్థిత స్వరమునకు 'అ'కారాదేశ మగును. ఉదా:—పాలింపుము+రా = పాలింపు+అ+రా = పాలింపరా = పాలింపుము. మువర్ణక లోపము లేనపుడు ర శబ్దపరకత్వమున ము ప్రత్యయాకార ముకారము కానేరదు. ఉదా:—చ. జననముఁ దెల్పి యేఁ బిలువ సత్యము సుమ్ము ర కుంతి భాషణం। బని.....(శాంతి. ౧ ఆ. 3౯.) ఇట్లనుటచేతనే మధ్యమ పురుష క్రియల మీఁద 'అ'కారవంతము గాని 'ఆ'కారవంతము గాని రేఫము నిల్పుట గలదని వ్యక్తమగుచున్నది. ఏకవర్ణస్యతు = ఏకాక్షరకమగు క్రియ ర శబ్ద పరకమగునపుడు పూర్వ స్వరమునకు 'అ'కారాదేశము, న = కాదు. రయోగస్య తథా గతేః = ర శబ్దయోగ మట్లు కవిప్రయోగ సిద్ధమగుటవలన నట్లు చెప్పఁబడె నని యర్థము. "ప్రయోగస్య తథా గతేః" అను పాఠము యుక్తతరము. ఉదా:—పోరా - లేరా - తేరా. మొ. అన్యత్రాపి = మధ్యమపురుష క్రియేతర పదముల మీఁద సైతము, తదిష్టః స్యాత్ = ఆద్విధ ర శబ్దప్రయోగమును సమ్మతమగును. సద్వాక్యస్య తథా గతేః = కవిప్రయోగము లట్లుండుటవల్ల నని తాత్పర్యము. ఉదా:—నే నా పని చేసితినిరా - వాఁడు వెళ్లెనురా, ఏమిర కర్ణ. (ద్రోణ. ర ఆ. 3౮౨.) ప్రయోగములు:—చ. జననము దెల్పియేఁ బిలువ సత్యము సుమ్ముర కుంతి భాషణం। బని తనుజత్వ జాతకృప నంబుజ మిత్రుఁడు వల్కె.....(శాంతి. ౧ ఆ. 3౯.) ఉ. ఏమిర కర్ణ భీము నటు లేటికిఁ దిట్టి తతఁడు దోలఁ సి। గ్గే మియు లేక.....(ద్రోణ. ర ఆ. 3౮౨.) శా. అయ్యంబుగ పాంపరాయని తెలుంగాధీశ కస్తూరికా। భిక్షొ దానము సేయరా సుకవిరాడ్ బృందారక శ్రేణి కిన్।.....కవుల చరిత్రలోఁ 'బృందారకస్వామికిన్' (శ్రీనాథుఁడు) అను పాఠ

మంగీకరింపఁబడెను. మఱియు నందు రెండుచోటులం దీపద్య ముదాహృత మయ్యెను. రెండిటను 'చేయుఁరా' అని యకార ముత్వఘటితముగాఁ బఠియుండుట సరికాదు. (కవులచరిత్ర. రివైజ్డ్ ఎడిషను 3౪౪-3౫౭-౯౯౧-౫౧౦ పు.) మ..... .....కస్తూరికా । ఘన సారాది సుగంధి వస్తువుల వేగం బిచ్చి లాలింపరా. (కవు. రివై. 3౪3 పు.) ఉ. ఏలర యీ చలం బుడిగి యేలర బాల రసాల మాలతీ। జాలములో.....(మనుచ. 3 ఆ ౯3 ప.) ఇందలి శబ్దాలంకారము "ఏలు ము+రా = ఏలు+ర = ఏలు+అ+ర = ఏలర" అను చోటి 'అ'త్వమునకుఁ బ్రయోజన మగుచున్నది.

శబ్దతత్వమును బరిశీలించినచో వచ్చు ధాతు ప్రార్థనాద్యర్థక మధ్యమ పురుషైకవచన రూపమగు 'రమ్ము' అను దాని లోని 'ము' వర్ణకము పాఠికముగా లోపింపఁగా మిగిలిన రూపము 'రా' అని యేర్పడుననియు దానినుండి యేర్పడినదే 'ర' అనునది యనియు (సూ. 3౦వ V విభ. ప్రత్యయార్థ ఇత్యాది.) నట్టి రెండు శబ్దములును (రా - ర) వ్యవహారవశమున నర్థమునందును బరిణామము నంది వివిధస్థలములందుఁ బ్రయుక్తములగుచు వచ్చెననియుఁ దోచుచున్నది. ఇట్లు శక్తి మాఱుటచే నథర్వణాచార్యుఁడు ర శబ్దపరకత్వమున ధాతూకారమునకు 'అ'కారాదేశము చేసెనె కాని పరిశీలింపఁగా "ఏలన్+ర = ఏలుట నిమిత్తము రమ్ము" అనురీతి నత్వస్థలములం దెల్ల నుజ్యంత ధాతు రూపము నిలయుచున్నదని తోఁచక మానదు. అర్థశక్తి మాఱుటచేత నచట 'రమ్ము' అను నర్థమునకు సూచ్యర్థి బాగుగఁ దోఁచకున్నను సూక్ష్మముగ నరసినచోఁ గొంత వ్యక్తము కాకపోలేదు. కాలక్రమ మున నట్టి 'అ'త్వ మేదో పారపాటునకొని కొందఱు సామాన్య గ్రంథకర్తలును ముద్రణ సంస్కర్తలును నట్టియెడల 'ఏలుర' అనురీతి నుకార ఘటిత లకారాదులనే నిల్పుచున్నారు. అథర్వణాచార్య వచనమునైన స్మరింపకున్నారు. కవులచరిత్రము నందు 3౪3-3౪౪-3౫౭-౯౯౧-౫౧౦ పుటలలో 'చేయుఁరా' అనునది పడియున్నదని పైనివివరించియే యున్నాను. ఇట్లర్థమందుఁ బరిణామము గల్గుటచేతనే 'రా' శబ్ద మవ్యయము నపదము ('అపద' మనఁగాఁ బ్రత్యయాదికము) నని శబ్దరత్నాకరమున సీక్రిందిరీతిని వ్రాయఁబడెను. "ర.....దే - అప - ం సీచ మిత్రోద్దేశములు యందు ఉద్దేశ్య వాచకమునకు వీకత్వంబున అంతాగమంబగును. (నీచోద్దేశ మునకు:— ఉ. వంచన రాము దేవిఁ గొని వచ్చిన యట్టులు గాదు రోరి న। క్తం చర.....(రా. యు. కాం.) మిత్రోద్దేశమునకు:— "ఏలర యీచలం బుడిగి యేలర. (స్వా. 3 ఆ.). అవ్య-ప్రశంసార్థక శబ్దమున కనుప్రయుక్తమగును. (పౌర.

బలిర. మొ.)" (శ-ర). 'ఔను+ర - ఔర' అనుచోట "ఔను" శబ్దము ప్రశంసార్థకము కాదు. ర యోగమున నది ప్రశంసార్థక మయ్యెను. "రా - యు - దే - అప - ర అను దాని యొక్క రూపాంతరము. నీచోద్దేశమునకు:—'కానీరా' ఆము. ౬ ఆ. (కానీ = కానిమ్ము+గా.) మిత్రోద్దేశమునకు:—రారా నందకుమారక - ప్రశంసార్థక శబ్దములకు అనుప్రయుక్తరుగుటకు:—'ఔరా వలరాచ వేగిరము' ఉ. హరి. ౫ ఆ.)" (శ-ర). ఇంకను బ్రయోగములు:—"మ. బళిరా సత్కవి వౌదు...(కళా. ౧ ఆ. ౪౪.) శా. ఏరా తమ్ముఁడ నన్నుఁ జూడఁ జనుదే వెన్నాళ్ళనో యుండి..... (పాండు. 3 ఆ. 33.) "ఏరా = ఏర. అన్వ. (ఏమి+రా.) మైత్రీకోపాదులతో చేయు సంబోధనము దుపయుక్తము....." (సూ. రా. ని.) "ఏర = ఏరా - శివధ ౧ ఆ ౧౦3" (సూ రా. ని.) "క్వచిదర్థే - హీరత్వార్థే - ప్రియత్వార్థేచ - రారా శ్రీరామ మస్ము రక్షింపన్ - రారా ప్రల్లదము లేల రణ మొనరింపన్..... రార దాసుల రక్షింప రామచంద్ర..... రా యిఁకఁ బ్రల్లదము లేల రణ మొనరింపన్....." (ఆహో. ౫౦౭ పుట.) బాలవ్యాకరణమున నీవిషయాంశములు సంపూర్ణముగ సంగ్రహింపఁబడ లేదు.

నన్నయ భర్ణణీయము.

ప్రార్థనార్థే భవేన్నాన్తా । తత్కదేత్యర్థ విశేషదః ।
అన్యతశ్చాపి స భవేత్ । క్వచి దర్థ విశేషదః । ఉత్త
మాదావపి భవే । త్ప్రశ్నాద్యర్థ విశేషదః । (విక్ర.
క్రియా. ౧౪-౧౫ కారి. అహో. ౪౯౬).

౩౦౯ IV విష.

ఆర్యాదిశబ్దో యుక్తః స్యా । దసంబన్ధోర్థబోధనే ।
(విక్ర. క్రియా. ౧౫ కారి. అహో. ౪౯౬).
కిలార్థా దుభయోరోర్మో । నోభయోపరి వర్ణకః ।
(విక్ర. క్రియా. ౧౬ కారి. అహో. ౪౯౬).

కల్పతరువు. 3౦౯ IV విష:—ప్రార్థనార్థే = ప్రార్థనార్థమునందు, నాన్తాత్ = నుజ్యంతముకంటె బరముగ, కదేతి = 'కద' అనుశబ్దము, భవేత్ = అగును. అర్థ విశేషదః = అర్థవిశేషబోధకమును నగును. ఉదా:—ననుఁ గావఁగదే = కావుము. సః = ఆ 'కద' శబ్దము, క్వచి దర్థవిశేషదః = ఒకప్పు డర్థవిశేషము నిచ్చు నదై . అన్యతశ్చాపి = నుజ్యంతేతరములకంటె బరముగను, భవేత్ = అగును. ఉదా:—ఆపనిచేరీకదా రావలయును. అనిచేసినంగదా ఫలము గల్గును. దయాబ్ధి గదా. లే తగదమ్మ (రును. 3 ఆ,) మొ. సః = ఆకదశబ్దము, ప్రశ్నాద్యర్థ విశేషదః = ప్రశ్నాద్యర్థవిశేషముల నిచ్చునదై - ఉత్తమాదావపి భవేత్ =

ఉత్తరపురుషాదిక్రియలకంటె: బరముగాను నిల్చును. ఉదా:—నేను జేసి తినిగదా, నీవుచేసితివా? వాడుచేసెనుగదా, నీవేలచేయులేదు? మొ. ఇంకను వివిధములగు నర్థవిశేషములు దీని వాడుకయందు గన్పట్టును. వాడురాడుగదా, ఏమిచేయునగును? వీడువచ్చునుగదా, ఇంకనెవరురారు. ('కాదు+ఆ = కాదా = కదా = కద' అనురీతి నీశబ్దము వ్యుత్పత్తి నరయనగును). అర్థబోధనే, అసంబద్ధః = జనకాదిసంబంధార్థకముకాని, ఆర్యాదిశబ్దః = అయ్యా - అన్న మున్నగుశబ్దములు, యుక్తిప్రాప్తాత్ = అర్థవిశేషములందు ప్రయుక్తములగును. ఉదా:—చెప్పన్+కద+అయ్యా = చెప్పఁగదయ్యా = చెప్పుము. చెప్పన్+కదా+ఏ=చెప్పఁగదె=చెప్పుము. వచ్చితివిగదయ్యా - వచ్చితివిగదమ్మ - మొ. "ఆర్యశబ్దభవః అయ్యేతిశబ్దః ఏకారాది స్వరసంబన్ధరహితః. అర్థవిశేషే ప్రయుజ్యతే = ప్రోవవయ్యా - రావయ్యా - నను మఱుతువయ్యా - వినవమ్మా - వినరమ్మ ఇత్యాది - వీరెవ్వరయ్యా ద్రుపదమహారాజులె ఇత్యాచార్యవచనమ్" (అహో. ౪౯౭ పు) 'అసంబన్ధః' అనుదాని కేకారాదిసంబంధరహితమని యహోబలపతి యర్థముచేసెను. "అయ్యా+ఏ=అయ్యే" మున్నగునవి కేవలము నప్రసిద్ధములుకాన వానిని నిషేధించువ్యాఖ్య యప్రస క్తము. ఆర్యాదిశబ్దములతోఁగూడిన కదేతి శబ్దము నాంతక్రియలపై నిల్చి ప్రార్థనాదర్థకముగునని పర్యవసితార్థము. 'కద' అను శబ్దము "కాదు+ఆ = కాదా = కదా = కద" అని యేర్పడినదేయని యీవఱకు జెప్పఁబడెను. "రక్షింపఁగదయ్యా = రక్షింపన్+కాదు+ఆ+అయ్యా = రక్షించుటకాదయ్యా = రక్షించుటజరగదయ్యా = రక్షింపుము" అని యచటి యర్థక్రమము నరయనగును. (చూ. ౩౦వ V విభ. ప్రత్యయార్థ ఇత్యాది). కిలార్థాత్ = కిలశబ్దార్థవాచకముగు 'అట' శబ్దము నకుఁ బరముగ, ఉభయోర్యోగః = 'కద - అయ్యాదులు' అను రెండిటియోగము గల్గును. ఉదా:—వచ్చితివటకద - వచ్చితివటయ్యా - వచ్చితివటమ్మ - వచ్చితివటలె. మొ. 'వచ్చితివిగదయ్యా' అను రీతిరూపములు "ఆర్యాదిశబ్ద" ఇత్యాది సూత్రముచేతనే ('చెప్పఁగదయ్యా' అనుదానిరీతినే) సిద్ధించును. ఉభయోపరి = "కిలార్థకము (అట) మీఁదను, "కద" అనుదానిమీఁదను, వర్ణకః = మధ్యము 'వు'వర్ణకముకాని మధ్యము 'రు'వర్ణకముకాని, న = నిల్వదు. ఉదా:—'వచ్చితివఁలె, వచ్చితివిగదె వచ్చితిరఁలె - వచ్చితిరిగదె' అనియె యుండునుగాని 'వచ్చితివటవె - వచ్చితివిగదవె—నచ్చితిరటరె - వచ్చితిరిగదరె.' అనురీతిని రు - వు ప్రత్యయాంతము లుండనేరవని తాత్పర్యము. "మొదటి యుభయశబ్దముచే 'కద'శబ్దమును, అయ్యాదులును, జెప్పఁబడును. రెండవ యుభయశబ్దముచే "అట, కద" అనునవి చెప్పఁ

బమును. "అచటికి వచ్చితివఁటకద, వచ్చితివఁటయ్య, వచ్చితివటమ్మ, పరస్పరం దోహాపి - వచ్చితివివగదయ్య ఇతి ఉభయశబ్దేన కదా కిలార్థకా గృహ్యేతే. తదోహా రుపరి శ్చిత్ 'వు - రు' వర్ణకా ప్రయుజ్యేతే. నచ్చువగదవె - కదరె, వచ్చునటవె - వచ్చునఁటరే ఇతి-కాదృశం రూప మసమంజసమితి నిరాచష్టే, నోభ దోహాపరివర్ణక ఇతి. తత్ర వచ్చుంగదె ఇత్యాద్యేవ రూపం సమంజసమ్" (అహో. ౮౯౭ పుట). అధర్వణునినాఁటి కిట్లు 'కదవె - కదరె' "అఁటవె - అఁటరె" అను రూపములు లేమించేసి యాతఁడట్లు వచించెను. కాని తర్వాతికవులట్టి యధర్వణ నిరాకృతరూపములను బ్రయోగించిరి. అధర్వణుఁడట్టివానిని, నిరసించుట నవ యఁగా నాతనికాలమునకె యట్టివి వ్యవహారమున నుండెడివని తోఁచుచున్నది. ఉ.....పురంబుఁ జేర నిం । కెవ్విధిఁ గాంతుఁ దెల్పఁగదవే తెకువెద్ది శుభంబు సీకగున్ (మనుచ. ౩ ఆ. 3౯). "కదవె (కదవే) = కద. I ప్రార్థనమునకు. సీ.....చిఱునవ్వు నవ్వఁగదవె. (రసిక. ౫ ఆ. ౧౮౨). ఖా.....తెల్పఁగదవే యేతత్పురావృత్తమున్ (దశా. ౧ ఆ. ౨౨౭)" (సూ. రా. ని). "ఉ. వీయపురాల వైతిగదవే యిపుడు. (విజ ము. 3 ఆ.)" (ప్రౌఢ. క్రి. ౯౯ సూ.) "కదవయ్య - (య్యా) = కద. I ప్రార్థనమునకు. గీ. కావఁగదవయ్య యద్ధార్థికల్పళాళి (నైష. ౧ ఆ. ౧౦౭). ము.....ఆ । యరుదుల్ సీకెపురే జయింపఁగదవయ్యా..... (ఉ. రా. ౧ ఆ. ౭౨)." (సూ. రా. ని). "కదవమ్మ (మ్మా) = కద. I సంతాపమునకు. గీ. కమ్మనిలుకానితూపులఁ గ్రమ్ముకాఁక । ముమ్మరంబయ్యెఁ గదవమ్మ ముద్దుగుమ్మ (ఇందు. 3 ఆ. ౯ ప)." (సూ. రా. ని). "కదరె. దే. అవ్య. (కద+రె) సంతాపమును దెలిపెడి.....గీ..... ఎంత బడలెనో కదరె యయ్యెమ్మెకాఁడు (రసిక. ౪ ఆ. ౧౭౭). (రూ కదరే. ఖా. ఈ । వ్యాజస్వాంతుఁడు రుక్మి యబ్బు గదరే (రుక్మి. ౨ ఆ. ౭3)." (శ - ర). ("కద+ర+ఎ" అని ఛేదము చూపుట యుక్తము). "కదరయ్య - (య్యా) = కద. I ప్రార్థనమునకు. గీ.....మా పద్మగంధిఁ దోడ్తెచ్చి నన్నుఁ । గూర్పఁగదరయ్య మిము వేఁడుకొనెదఁగాక (సారంగ. ౩ ఆ. ౧౭౦)." (సూ. రా. ని). "కదరమ్మ - (మ్మా) = కద. I సంతాపమునకు. గీ.....ఎంత । వంత నడలెనో కదరమ్మ యింతులార (రసిక. ౪ ఆ. ౪౪)." (సూ. రా. ని). 'అఁటవె - అఁటరె' అనువానికిఁ బయిరీతిని సోభములలోఁ బ్రయోగములు చూపఁబడలేదు. కవిజనమండనకర్త 'కదవే' మున్నగునవి యధర్వణ నిరాకృతములు కావనియు, "సోభ దోహాపరి వర్ణకః" అనుటచే "చదివితివఁట కదవె" అనురీతిని "అఁటకద"ల యుభయయమునీఁద 'వు'వర్ణకము నిల్వదని యధర్వణాశయ

మనియు వ్రాసెను. (విక్ర. క్రియా. ౧౬ కాశి. టీక). త్రిలింగలక్షణశేషమున "ప్రార్థనంబునం దన్యర్థక్రియాంత క్రియలమీఁదఁ గగ కదవు పూర్వకంబు లన్నాదులనుప్రయుక్తంబు లగు" (ప్రౌఢ. క్రియా ౯ సూ). "తఱుచుగం గ్రియలమీఁది కద - కదవుల కన్నాదులు పర్యాయంబున ననుప్రయుక్తంబులగు.....తఱుచుగ ననుటచే లేఁత గదమ్మ. (మనుచ 3 ఆ) దయాంబుగాశి గదమ్మ (భాగ. ౧౦ స్కం. పూ.) ఇత్యాదులూహ్యంబులు (అనఁగాఁ గ్రియలమీఁదనేకాక నామముల మీఁదను కద కదవులు నిల్చును)" (ప్రౌఢ. క్రియా. ౯౯ సూ). అని సూత్రింపఁబడెను. నాంత క్రియలమీఁద అయ్యాదిశబ్దములతోఁగూడిన కదశబ్దము ప్రార్థనార్థ మిచ్చుటకు: క.....భవ। చ్చరణంబులు గనుఁగొనం బ్రసాదింపఁగదే (ఉషో్ష. 3 ఆ. ౪౦౮). ప్రసాదింపఁగనే = ప్రసాదింపుము. క.....పాండవులం। గలసి మనవయ్య నాదగు। పలుకు వినఁగదయ్య హితము పథ్యముఁ జిమ్మీ (ఆము. ౬ ఆ. ౬౪). ప్రాక్తనాదన్యార్థక్రియలు విశేషరూపములుగాఁ త్రిలింగలక్షణశేషమున నీక్రిందివి సూత్రింపఁబడెను. "ప్రార్థనాదులఁ దన్యర్థక్రియాంత క్రియలమీఁది యిమ్ము కిఁకారంబు విభాషనగు సీ. ఓప్పఁజెప్పి నుప్పిండి యుపవాసముండ సీ। మగనాలి పరిపోల్పఁదగదు విధవ. (ఉప్పిండి = ఉప్పిండిగ) (కాశీ. ౩ ఆ)..... ....." (ప్రౌఢ. క్రియా. ౧౦ సూ), "ఎంత జదుఁడైనఁగాని కానిమ్ము ఇత్యాదిస్వ న్నర్థే కానీశబ్దః.....ఇత్యాదిశబ్దా అన్యశబ్దేన గ్రాహ్యాః."(అహో. ౪౯౭ పు). అని యహోబలపతి సైరీతిశబ్దములను 'అన్యే ప్యర్థవిశేషే స్యు। రన్తే శ్రుతి మనోహారాః' (3వ V విప). అను సభర్మకాకర్మకక లక్ష్యములనుగా నుదాహరించెను. ఇట్టివి ప్రత్యేయార్థ (3వ V విమ) ఇత్యాదిలక్ష్యములనుట యుక్తము. "ఇమ్ము=ఈ - కానిమ్ము = కానీ" మున్నగునని ప్రాక్తనాదన్యార్థక మువర్ణకలోపమునవే (౧౦౯-౧౧౯ I విమ). తెమ్ము = తే - పొమ్ము = పో - రమ్ము = రా మున్నగువానివలెనే సమర్థింపఁగవచ్చును. ఇంక నిట నొక్కవిశేషము గలదు. 'కానిమ్ము = కానీ' శబ్దమె 'కాఁ' అనురూపమునతోఁ బ్రయోగింపఁబడుచున్నది. తే-గీ వీను నీయింతియును గాని యీయు గన్నా। లు.....(ఆది. ౪ ఆ. ౧౦౭ పు). "కికానొకచో రండు పొండులకు రాపొండని రూపఁబు గానంబడియెఁడి. క. నిండుదలంపునఁ దగ రా। పొండను గౌరవము లేని.....(యయా. 3 ఆ)" (ప్రౌఢ. క్రియా. ౧౧ సూ). బాలవ్యాకరణమున నీవిషయములు సైతము సంగ్రహింపఁబడలేదు.

నన్నయ. ప్రత్యయార్థేఽ విశేషేఽపిక్వచి ద్ధేత్వపేక్షం మతమ్।
3వ V విప అన్యే ష్యర్థవిశేషే స్యు। రన్తే శ్రుతిమనోహారాః.
(విక్ర. క్రియా. ౧౭ ౧౪ కా. అహో. ౪౯౬).

కల్పతరువు. 30వ V విప:—ప్రత్యయార్థే=ము ప్రత్యేకార్థము, అవిశేషేఽపి=అభిన్న మే యైనను, దేశ్యపదమ్=అట్టయర్థమందే దేశ్యపదము, క్వచిత్ = ఒకప్పుడు, మతమ్ = సమ్మతముగును. ఉదా:—కాస్మ్ము = కాని = కాని. 'కాని' అను దేశ్యపదము "కానిమ్ము = కానీ" అను ము ప్రత్యయాంత పదములకు భిన్నము కాకున్నను నట్టిది వ్యాకరణసాధ్యము కామించేసి ప్రత్యేకపదముగా నంగీకరింపబడుచున్నది. తే-గీ. ఏను నీయంతియును గాని యొయ్యుఁగ రస్యా । లు.....(ఆది. ర ఆ. ౧౨౭). వినుము నరేంద్ర పాండుపృథ్వీపతి యగ్రసుతుండు సంధిసే । యన తుఱఁగోరు మీరు తమయయ్య నగంబును భూమి యీక తక్కిన మతికాని ముంద యొక కీడు దలంపఁడు.....(ఉద్యో. ౨ ఆ. ౧౭౦). దండకము:—విద్వాంసులెల్లన్ పాకారంబెకానీ నకారంబెకానీ (అప్పా. ర ఆ. ౨౫౬ క). "రమ్ము=రా=ర" అను ర శబ్దమును నిట్టిదె. చ. జననముఁ దెల్పి యొఁ బిలువ సత్యము సుమ్మర కుంతి భాషణం । బని.....(శాంతి. ౧ ఆ. ౩౯). "కాదు+ఆ = కాదా= కదా = కిద" అనురీతిగల "కదా - కిద" శబ్దములును నిట్టివె. మ. అనుమానింపక తోడఁబుట్టులనె కాదా తున్మి.....( ) శా.....నుయిదాఁటి వానికిం జింత యా । కంపైనం గడమేనియుం గడము కాదా యంచు...(పాండు. ర ఆ. ౨౭౫). మ.....కూల వ్రే । సెద నా కోర్కిఁగదా గదారణము వచ్చెం బెద్దకాలంబునన్ (ఉద్యో. ౨ ఆ. ౩౧౮). క. కురుసేనఁగదా గెలుచుట । కరము భరం బర్జునకు.....(ఉద్యో. ౨ ఆ. ౧౯౭). ఉ.....నా । దయ్యము నెత్తికోలు తుదిఁ దాఁకుట గాదె భుజంగ భీఁజనా. (ఉద్యో. ౩ ఆ. ౬౭). అర్థవిశేషే = అర్థవిశేషములయందు, అన్యే = క్రియలతుసని నిల్చి, అన్యేషు=మతికొన్ని శబ్దములను, శ్రుతిమనోహారిణ = మహాకవి శ్రుతిపాతములయి ప్రయుక్తములగుచున్నవి. ఉదా:—'పొమ్ము = పో' అనురీతిగల 'పో' శబ్దము నిశ్చయార్థకముగాఁ బ్రయుక్త మగుచున్నది. శా.....లా పెతేఁగియుం జా వేఁడి మూర్ఖుండు రిం । తే పో తమ్ముఁ గపిధ్వజప్రభలె యంభీభూతులం జేయవే (ఉద్యో. ౧ ఆ ౩౧౧) "కాదు+ఆ = కాదా = కా" అనురీతిగల 'కా' అను నిశ్చయశబ్దము కదార్థకముగా వాడఁబడుచున్నది. సీ. నేఁడుగ్రా మూకనిందితపర్వసాముగ్రి.....(వసు. 3 ఆ. ౫౫). "కా.....అవ్య - కదా.....దే - ద్రుతప్రకృతికము. ఇది యవధారణార్థకా వ్యయము మీఁద వచ్చినపుడు ఇత్వర్థకము. 'అదియును దనకమ్మ నుజేశ్వరుం డపాయంబు సేయున కాఁ దలఁచి' (భార. ఆర. ౨ ఆ)." (శే - ర). సూ. రా. నిఘంటుకారులను నీపద్ధతినే యనుసరించిరి. కాని యీచోటులందలి 'కా'

శబ్దము ద్రుతప్రకృతిక మనుటను నిర్వహించు ప్రయోగము లెవ్వియుఁ జూపఁబడ లేదు. కాన నిట్టిచోటులందలి 'కా' శబ్దముసైతము కదార్థక కళాశబ్దమె యనియు నిత్యార్థ మథ్యాహార్య మనియు నఁగీకరించుట యుక్తమునితోఁచెడిని. "ఎంత జడుఁడైనఁగానీ - కానిమ్ము ఇత్యస్మిన్నర్థే కానీశబ్దః. అవధారింపుము ఇత్యస్మిన్నర్థే. అవధారు దేవీతి - చేయుఁడొక్కొ - చేయునొక్కొ - వచ్చులేవాఁడు - తనవె పో నేరములు-తనదె కాభక్తి - ఇత్యాదౌ ఒక్కో ఇత్యాదిశబ్దాః అన్యశబ్దేన గ్రాహ్యాః" (అహో. ర్ఘ8 పు). అని యహోబలపతి ప్రకృతసూత్రమును వివరించెను. ప్రార్థనార్థక మవర్ణకపరకత్వమున మందటిదీర్ఘమునకు హ్రస్వమును మవర్ణకమునకు మూముఁడియు నగును. మవర్ణకలోపమున నట్టి మ నిమిత్తక హ్రస్వద్విత్వములు పోయి యెప్పటిదీర్ఘమె నిల్చును. ఉదా:— లెమ్ము = లే. పొమ్ము = పో. తెమ్ము = తే. మొ. ఇట్టి క్రియల రూపసాధనము బాలవ్యాకరణ క్రియాపరిచ్ఛేదమున ఓ సూత్ర మున సంగ్రహింపఁబడెను. "అవధారు - అవధరింపుము" అను శబ్దము "అనిందర్య గ్రామ్యము" అని బాలవ్యాకరణపద్ధమున గ్రహింపనగును. ఇట్లాచ్చిక సమాపక క్రియల రూపములను వివరించి యసమాపక క్రియల వివరింప నారంభించుచున్నాఁడు.

నన్నయా ధర్వణీయము. 30వ విషయము.

భావే ట వర్ణలోప్తే । సర్వేషాంచ క్రియాపదానాం స్యాత్. (ఆం. చిం. క్రియా. ౧౬ కారి. అహో. ర్ఘ8 పు.)

టవర్ణకః క్రియాస్తే స్యాద్భావార్థే సాసమాసయోః।
పూర్వస్య నవికారోనో । స్తస్మిన్ లోపశ్చకస్యచిత్
విభక్తిమాత్రం సర్వత్ర । మహితం స్యాట్టవర్ణకాత్
ప్రతిక్రియ మడాన్తత్వం । ప్రతీతంతు నగీయతే ।
క్వచి దింప్వన్తతాం కేచి । దూచిరే నహి మే రుచిః
(విక్ర). క్రియా. ౧8-౩0 కారి. అజం. 8౨ కారి. అహో. ర్ఘ8 పు. 3౨౫ పు).

కేచిన్నాన్యాచ్చ గుర్వాదే । ర్ధ్వ్యాఢ్యరాత్పట్టి మూచిరే
(విక్ర). క్రియా. ౩0 కారి. అహో. ర్ఘ8 భుట).
వ్యతిరేకాదౌ భావిని చాత్ స్యాత్ (ఆం. చిం. క్రి. ౬ కా. అహో. ర౭3 పు).

కల్పతరు. 30వ వివ:— క్రియాప్రకరణమునందు సమాపక క్రియల రూపములను సాధించుటమాత్రమె సంప్రదాయము. చేయుట మున్నగు భావారకాది

రూపంబులు కృదంతములు. అట్టి కృత్ప్రిత్యయములు "కృదంత ప్రకరణమునందె చెప్పఁదగును. కాని నన్నయాధర్వణీయమునఁ గృదంతపరిచ్ఛేద మనునది వేఱుగ లేదు. మఱియు నీ 'ట'వర్ణకా ద్యసమాపక క్రియా సాధక ప్రత్యయములు సమాపక్రియా ప్రత్యయములవలెనె ప్రతిధాతువునకును, సాధారణముగా వచ్చున వగుటంజేసియు ననఁగాఁ దన్నవధాతువులపైని సంతతము నిల్చున వగుటంజేసియు వీనియర్థమునందు ధాత్వర్థవ్యాపారస్ఫూర్తి స్పష్టముగా సమాపక్రియలందువలెనె భాసిల్లుచుండుటఁజేసియు నీ ప్రత్యయములు నన్నయాధర్వణీయమునందును బాలవ్యాకరణమునందును క్రియాప్రకరణముననె యుపదేశింపఁబడెను. బాలవ్యాకరణమునఁ గృదంతపరిచ్ఛేదము వేఱుగ నున్నను గృత్తులు కేవల భిన్నవిషయములు. కృదంత శబ్దముల యర్థమునం దిట్లు వ్యాపారరూపార్థము సాధారణముగ స్ఫురింపమించేసి యని వీనికంటె విభిన్నస్వభావము గలవనటలో విప్రతిపత్తి లేదు. ఉదా: —'చేయు+ఇ=చేయి=హస్తము' పనులు చేయునదిగాన హస్తము 'చేయి' అయ్యెను. చేయిశబ్దమునకు "హస్తము" అనునర్థము స్ఫురింపుచుగాని 'చేయుట' అనుదానికివలె వ్యాపారార్థము స్ఫురింపదు. అట్లె "ఎండు+అ = ఎండ - తడివాని నెండించునది." ఎండ శబ్దమున కాతప మనునర్థము స్ఫురించునేకాని 'ఎండించుట' అను వ్యాపారము స్ఫురింపదు. కావున చేయుధాతువుపై నిల్చిన 'ఇ' ప్రత్యయము, 'ఎండు' ధాతువుపైనిల్చిన 'అ' ప్రత్యయము మున్నగునవి కృత్తులు. 'వ్రాత - కోత' మున్నగునవి సైతము "వ్రాయుట - కోయుట" మున్నగువానివలెనె భావార్థక తజ్ప్రత్యయాంతములగుచు వ్యాపారార్థస్ఫూర్తిగలవె యగుచున్నను నట్టి తజ్ప్రత్యయమెల్ల ధాతువులకును 'ట' ప్రత్యయమువలె వచ్చునది కాదు. కావున 'తజ్' ప్రత్యయము 'ట' ప్రత్యయాదికమువలె. క్రియాప్రకరణమునఁ బ్రసంగింపఁబడదయ్యె. (విస్తరI). క్రియాప్రకరణమునందలి యసమాపక క్రియలెల్ల సమాపకక్రియలవలెనె వ్యాపారార్థభానము గలవె యైయుండును. సమాపక్రియ యనఁగా వాక్యసమా

విస్తర I. 30ఓ విష:—ఇట్టి భావార్థక కృదంతములు మఱికొన్నిగలవు. తే-గీ. భవ్యసంభావనము నేఁత. (ఆను. 1ఆ.1ఓఅ) క. నకులము నులూకమును బో। కకు సంతస మంది.....(శాంతి. 3 ఆ. 4౧౨). ఉ. శత్త్రుల సాది నోర్చుటయు... .....కాచుటయున్..... । పాత్త్రుల కర్థ మీగియును.....। క్షత్త్రియ ధర్మముల్.....(ఆశ్వ. 1 ఆ. 3౪౭). ఊ. కర్మఫలంబు నర్పితముగాఁ దగ సీశ్వరునందుఁ జేత (శాంతి. 1 ఆ. 1౪ఓ). చ. క్రమమునైన శాత్త్రవుల..... చావఁ జేత ధ।ర్మము.....సంధి నేత దో। షము (శాంతి. 1 ఆ. 1౭౫).

పిని జేయు క్రియ, అసమాపకక్రియ యనఁగా వాక్యసమాప్తి చేయఁజాలని క్రియ. ఉదా: సమాపకం:—వాఁడు పాఠమును జదువుచున్నాఁడు అసమాపకం:—వాఁడు పాఠమును జదివిఁగా నేను వింటిని. మొ.

భావే టవర్ణక ఇత్యాది.—భావే = భావార్థమునందు, అస్తే = ధాతువు తుదిని, టవర్ణకః = ట ప్రత్యయము, సర్వేషాంచ క్రియాపదానామ్ = సమస్త ధాతువులకును, స్యాత్ = అగును. భావమనఁగా ధాత్వర్థము. ఉదా:—రక్షించు+ట = రక్షించుట, రక్షింపించుట - రక్షించికొనుట. చదువు+ట = చదువుట. చదువుధాతువునకు "చదువుట" యని యర్థము. అధర్వణుఁడీసూత్రమును సవరించుచున్నాఁడు. క్రియాస్తే = ధాతువు తుదని, టవర్ణకః = ట ప్రత్యయము, భావార్థే = భావార్థమందు, సాసమాసయోః = (సశ్చ+అసమాసశ్చ = సాసమాసౌ - తయోః) సమాసమందును సమాసమందనఁగా వ్యస్తమందును, స్యాత్ =నిల్చును. ఉదా:—అసమాపకం - వచ్చుట - పోవుట - మొ. సమాస. బొగాములు = (బోట - కాము). (చూ. ఆంధ్ర పీప). ఆటపాటలు (ఆడుట = ఆట. పాడుట = పాట.) నాచేయుట (నాయొక్క+చేయుట = నేను చేయుట). ఈ టవర్ణకముసు సూరి క్రియాపరిచ్ఛేదమందును (3శి సూ.) కృత్తిలందును (2 సూ) వెల్వోయుగాఁ బెరొక్కనెను. నన్నయాథర్వణీయమునఁ గృత్ప్రక్రియాకరణము వెఱుఁగ లేమిఁబెసి యిచ్చు టనే ద్విపదములును నుపదేశింపఁబడెను. "సాసమాసయోః.....అతఁడు వచ్చుట - మిమ్ము రక్షించుట - సమాసే సాటివచ్చుట ఇత్యాది". (అహో. ర్ద్ద). అను కవిశిరోభూషణవివరణము సరిగా నుండమిండెసి కాఁబట్టియుఁ గవిజనమండన కర్త ప్రకృతకారికను మార్చి "ఉవర్ణకః క్రియాన్తే స్యా ద్భావార్థే స్యా ట్ట వర్ణకః.....తా...క్రియాంతమం దుకారమును భావార్థమందు టకారము నగును. ఉదా:—కిను - చూచు - పోషించు - ఇత్యాదులు. కినుట - చూచుట - పోషించుట - ఇత్యాదులు' (విక్రీ. క్రియా. 20 కారి. తా.). 'కిను - చూచు - పోషించు' ఇత్యాదులు కృదంతనామములనుఁ గేవలము పొరపాటు. అట్టి వ్రాత సిద్ధాంతము. భావార్థక కృదంతములు సమాసపూర్వావయవముగా నుండునని యీవఱ కుపదేశించియున్నాఁడు. (చూ. ఆంధ్ర పీప). కావున దానిచొప్పునఁ బ్రకృతసూత్రమునకు "బొగాములు. (బోటయు+కామియు) వచ్చురాములు (వచ్చు టయు+రామియు)" మున్నగునవి యుదాహృతులు.

పూర్వస్యేత్యాది:— తస్మిన్ = ఆటవర్ణకము పరమయియుండఁగా, పూర్వస్య-నోః = పూర్వస్థితమగు 'ను'వర్ణకమునకు, వికారః = అనుస్వార రూపవికారము,

[బా. క్రి. 3శి మొ. 32.ంబి సూ.] అంట-మొ. నన్నయాథర్వశాస్తతములుకావు.

న = సాధువు ాదు కస్యచిత్ = ఒకానొకనస్తకమునకు (డు - మున్నగువానికి) లోపశ్చ = లోపమునైతము కల్గును. ఉదా:—'ఆనుట - విసుట కనుట' (ఇట్టి యెడల 'అంట - వింట - కంట' ఇత్యాదిరూపములు నన్నయ్యస్తకములు కామిం జేసి తనకును సస్తతములు కావని భావము. వ్యాఖ్యాతలోపమునకు:—ఆనుట = ఆట. పానుట = పాట. మండుట = మాట. గండుట = పంట. తేనుట = తేట. డూఅుట = డూట. ఉండుట = ఉంట. మొ. (బా. క్రమగత 2 సూ). ఆ-వె. .....ఇ । ప్పారకర్ను గుఱిచి పాడితెఱఁగు । తేట వడఁగ మాట లాట దా నేల మీ । రెక్కుడ డరదముల మహీంశులార (శేల్య. 3 ఆ. 3ం3 ప). (మాటలు+ ఆట = ఆనుట). ఉ. బంటుతగంబు మాటలకు.....అర్డమూడ రా । క్రుంట యెఱుంగవే మును సుయోధను.....(ఉద్యో. 3 ఆ. శి౯). ఉ. మంట యుబోని శాత్రవ.....యీ । వంటివానిచేసిన.....(విరా. 3 ఆ. ఒం౯). అథర్వణ సమకాలికకవులు 'అంట - వింట - తింట' మున్నగువానిని బ్రయోగించి యుండ నన్నయ ప్రయోగింపమించేసి యథర్వణుఁడట్టిరూపములను నిరసించెనో? అట్టివానిని బ్రయోగించిన తిక్కాశాదుల కథర్వణుఁడించుకవూర్వుఁడగుటనో? కాని తిక్కాశాదులు 'అంట - వింట' ప్రభృతులను బాషికముగాఁ బ్రయోగించియున్నారు. "పూర్వపస్య నవికారో నో రిత్యనేన "అంట-వింట-కంట' ఇత్యాది ప్రయోగస్య భావార్థేన సాధుత్వమ్, కింతు అనుట' ఇత్యాదిరేవ - ఏతేన "మధు వైటభారాతి మఱుఁది రమ్మని పిల్చి । పనిగొంట నీకుఁ బ్రాభవముగాదె" ఇత్యాది వచనస్య ప్రామాణికత్వ మేవేత్యవధేయమ్." (అహో. ర్ద౯ ప్ర) నన్నయాథర్వణులుపేక్షించినను (విస్తర. II) నీక్రిందిరీతిని గోరన తిక్కాశాదులాదరించిన 'ను'వర్ణాను

విస్తర. II 3ం౯ విష:—'ఉంట - అంట - నింట' మున్నగురీతిప్రయోగములు నన్నయభారతభాగమున నెంతమాత్రమును లేవు. అథర్వణునినాఁటి కట్టిరూపములు బయల్వెడలినను నాతఁడు తనకును నట్టిరూపములు సమ్మతములుకామిం జేసి "పూర్వపస్య న వికారో నోఁ....." అని వానిని నిరసించియుండును. తర్వాత నట్టిరూపములు థారాళముగాఁ గవులచేఁ బ్రయోగింపఁబడినవి. నన్నయాథర్వణు లంగీకరింపని యెన్నెన్నో ప్రయోగములు తిక్కాశాదులచే నంగీకృతములయి ప్రయోగింపఁబడుటయు నవి సాధువులుగా నంగీకరింపఁబడుచుండుటయుఁ గొత్తవిషయము కాదు. (చూ. విస్తర. I ఒ3 I విష). ఇంతమాత్రమునఁ దిక్కాశాదులప్రయోగములను జూపి శరణ్యకర్త యేదో గొప్పచిద్రము దొరకినట్లు ప్రగల్భించి యీక్రిందిరీతి నథర్వణుని నిరసించుట యుక్తము కాదు. "ఏమయినట్టు అథ

స్వార వికారమును నవ్యుఁడగు నహోబలపతి యసాధువనుట సరికాదు. (విస్తర. III).

క. తినుటకును దింట యగు మఱేఁ । గొనుటకుఁ గొంట యగుఁ గనుటకుం గంట
యుగున్ । వినుటకు వింట యగుం దా । ననుటకు నంటయగు వలసినప్పుడు గృతులన్
(ఆం. భూ. ౧౫౮ ప). ప్రయోగములు:—ఉ.....పాండునృపాలు పాలుఁ గై ।
కొంటయ చాలు నన్న నృపకుంజరయూటకు నడ్డమూడ రా । కుంట యొయ్యుగవే
.....(ఉద్యో. 3 ఆ. ౫౯ ప). క. పంటకీలను పొలికల నిడి । గంట నిధానంబు గంటకాదే మనకున్ (భీష్మ. ౧ ఆ. ౯౯) ఉ. మిత్రుల చెయ్యులన్ సుఖము మేకొను నంటయుఁ జెందు దుఃఖముల్ । శత్రులచెయ్ది నంటయును.....(శాంతి. ౧ ఆ. ౨౨౭). (శల్య. ౨ ఆ. ౧౧౫). (ఆను. ౧ ఆ. ౨౮-౨౨౩. ఆను. ౫౫ ఆ. ౬). మొ.

విభక్తిమాత్ర మిత్యాదిః—సర్వత్ర = అంతటను టవర్ణకాత్ = ఈ 'ట' ప్రత్యయమునకుఁ బరముగ, విభక్తిమాత్రమ్ = ప్రథమాదివిభక్తులు నిల్పుట మాత్రమే, మహితమ్ = సాధువైనది, స్యాత్ = అగును. ఉదా:—చదవుట చేతన్ - చదువ్రటకొఱకున్ - చదువ్రటకంటెన్ - మొ. ఇట్లుచెప్పుటచేత నీక్రిందిరీతి గలటవర్ణకలోప విధానప్రక్రియ గ్రాహ్యము కాదనియు "చేయుకంటె" మున్నగు
వర్ణాచార్యులంతవారు చెప్పినకారిక?" (బాలక. ౫౭ పుట). "అథర్వణుని అప్రమాదిత్వము ఎట్టిదో తెలిసినదికదా." (బాలక. ౬౧ పుట).

"అథర్వణుఁడు కేతనలక్షణము తప్పని ఎందుకుచెప్పినాడు? అంటే, ఆతఁడు తిక్కనకు పూర్వుడు అని కొందఱు చెప్పవచ్చినారు" (బాలక. ౫౯ పుట) అని యిట్లు వ్రాసి యథర్వణుఁ డాధునికుఁ డనుటకుఁ గొన్ని హేత్వాభాసములను శరణ్యకర్త గారు చూపిరిగాని తుదికి "పోనీ తిక్కనకు పూర్వుఁడే అయినా అథర్వణుని.....
...అథర్వణుఁడు ఎప్పటివాఁడో తెలియకపోయినా?" (బాలక. ౫౯ పు). అని యిట్లు తుసికట్టి వాదమునుండి మరలిరిగావున నిటఁ దద్విషయమును విస్తర భీతి నువేక్షించితిని.

విస్తర. III 3ం విషఃయం—త్రిలింగలక్షణశేషమునందు భావార్థక ప్రత్యయ విశేషములు కొన్ని వివరింపఁబడెను. ఆ. వె. పొగడికోలుఁ బ్రచ్చికోలు (సభా. ౨ ఆ. ౯౯). ఉ.....విల్చికోలు (సభా. ౨ ఆ. ౧౪౧), "౧౩. భావంబునందనుప్రయుక్తంబగు కొనుసకుం గోలు విభాషనగు. ఉదా:—ఇచ్చుకోలు = ఇచ్చుకొనుట.....(ప్రౌఢ. క్రియా)." క. నరు నప్పటి యొత్తికోలునకు (విరా. ౫ ఆ. ౬౮). చ.....ఎ । క్కటి దివి చూఱకోల్ ప్రియమ కాకిది యప్రియమే తలంపఁగా (ద్రోణ. ౨ ఆ. ౨౫౭).

రూపములు మూర్ధాంతరమున సమర్థింప నగునవియు నెఱుగునది. "కొఱకు-కంటె లు పరంబులగునపుడు భావార్థక టవర్ణకంబునకు లోపంబు విభాషనగు. ఉదా:—క. దానిఁ జూపుకొఱకునె కాదే। యీ రుయ్యఁ బట్టి తెచ్చుట (కళా. 3 ఆ). తే. భూమి పాలించుకొఱకునై పుట్టినాఁడ (వి. పు. ౧ ఆ). క. పతి కలుగుకంటె సౌఖ్యము। సతులకు నొండొకటి కలదె.....(విక్ర. ౬ ఆ). క. ఏపగిదిని బ్రతుకరాదె యిటు చెడుకంటెన్ (హరి. పూ. శి ఆ. ౨౨౦).....మొ. పఱిఁబున చూపుటకొఱకు - కలుగుటకంటె - పట్టుటపాంటె - మొ." (ప్రౌఢ. క్రియా. ౧౪ సూ). ఈ ప్రౌఢవ్యాకరణసూత్ర మిక్కింది కవిశిరోభూషణమును బట్టి యవతరించి యుండును. "సర్వత్ర టవర్ణకాదేవ విధక్తయః". ఏవంస్థితే. 'సుతులఁ గనియెడుకొఱకు (భాస్క. బాల. కాం. ౪౧). నీవు ఘటించుకంటె, ఇత్యాదీనాం భాస్కర తిక్కయజ్వాది కవివచనానాం కిం మూల మితి వయం న విద్మః". (అహో. శి౦౦ పు). ఈ యహోబలపండ్రులు కేవలము ప్రామాదికములు - పయి భాస్కర తిక్కయజ్వాది కవిప్రయోగముల కిక్కింది భట్టారక ప్రయోగములె మూలము. క.....। కరుణను శరణాగతులగు। పురుషుల రక్షించుకంటెఁ బుణ్యము గలదే. (ఆది. ౪ ఆ. ౨౯౧ పు). తే.....। ఎలుకచేఁ జచ్చుకంటె నీజ్వలన శిఖలఁ। గ్రాఁగి పుణ్యలోకంబులఁ గాంతుమీము (ఆది. ౪ ఆ. 3౦౪ పు). ఇట్టి భట్టార ప్రయోగముల మూలముగాఁ గొనియే సోమయాజి యిట్టిరూపముల నిక్కింది రీతిని థారాళముగఁ బ్రయోగించెను. చ.....అంబుజనాభునిఁ బ్రీతుఁ జేయుకం। టెసు హితమైన కృత్య మొకటిం గలదే (ఉద్యో 3 ఆ. ౧౫౮). ఆ. వె. పాండవులకుఁ దగిన పాలు మేదినిఁ బంచి। యిచ్చుకంటె. గార్య మెద్ది గలదు (ఉద్యో. 3 ఆ. ౨౭౫). కం.....। చేరం జనుకంటె నొప్పు చెప్పం గలదే (ద్రోణ. ౧ ఆ. 3౬). ఆ-వె. సత్యరక్షణంబు సలుపుపొంటె (కర్ణ. 3 ఆ. ౭౪). సీ.....। ఆ. వె.....అధర్మంబునఁ। జంపుకంటె... .....(శాంతి. ౨ ఆ. ౪౨౦). కం.....సం। జాత మనోదుఃఖభారసహుఁడఁగుకంటెన్ (శాంతి. 3 ఆ. ౪౬౪). ఇట్లున్న నింక "విధక్తిమాత్రం సర్వత్ర। మహితం స్యా ట్టవర్ణకాత్తను నధర్వణ కారిక విరోధింపదా యని శంకింపరాదు. భావార్థక టవర్ణకలోపము ప్రామాణిక సమ్మతము కాదు. "రక్షించుకంటె" మున్నగుచోటులందెల్ల 'రక్షించుదానికంటె' మున్నగువానిలోని తచ్ఛబ్దము "తచ్ఛబ్దనస్య లోప స్యా" త్తను నధర్వణసూత్రముచే లోపించుచున్నదని సమర్థించుకొననగును. (౧౧౦ VIII విప). ప్రౌఢవ్యాకర్త దదనుయాయి నారాయణీ యాంధ్రవ్యాకరణకర్త మున్నగువారిట్లు టకారలో

ముని సూత్రించిన దర్శబ్ధోప విధానమును సైత మిం క్రింగీతిగల ప్రయో గములకు యుపదేశించుచున్నవా తీర్మయ్యెను గదా. (ప్రాఫ. క్రి. 3౧ సూ. నా రా. గాణ. క్రియా. 3౮౫-3౮౬ సూ). క. సుతులు గనియెడుగొఱుకును । గతివడ వాయుమీథ మేసు గావింతు-దగన్ (భాస్కర. బాల. ౪౧ ప). సీ.....తే. గీ. కంటి తనయుల నీ వ్యక్తిం నొప్పి । యుండుమరు వాను .....(ఆశ్వ. ౩ ఆ. ౧3౧). ద్వి. ఇజ్జగం బాకసు నేలిపరంచె (బవన. ౩ ఆ. ౧౧). ద్వి పుట్టినమొద లుము బోకయుం బొగడు । (బవన. ౭ ఆ. ౬౨౯). సీ.....తే-గీ. ఇతఁడు పుట్టఁగోలెను నెం మెసఁగ (విరా. ౧ ఆ. ౭౧). సీ. ఈబాల తమ్ముఁ దా నెఱిఁగిన గోరె (నన్ని. కు. 3 ఆ. 3౪౫).

చింతామణిసూత్రము లోని "సర్వోపాంచ క్రియాపదా ాం" అనువాని స్వారస్యమును చేఁ గొన్ని యంగనిధానములనుఁ గుఱించి భావాత్మకుఁడు "డు" ప్రత్యయ మును నిల్పుఁ యుండఁ గల ము ము ర్థ కుఁ కుఁ గన్నది. ఇట్టి భావార్థక డుప్రత్యయము ఁ ఁ ఁ ఁ బట్టి-కొన్నది. క. మడతి ధనుర్ధరుఁ డె । యెన్నఁడ ఁజితుఁడను నాఁ ఁ హీనుఁగా నే । యనుప నాను జకుర్వ్వనుఁ । వడ ము యని ప్రభాతసుతుఁ ప్రార్థించె మునిన్ (ఆశ్వ. ౧ ఆ. ౧౬ క). (చేయుము = చెయు - మున్ = ఎదుట, ఱుగా ావము - ప్రాపగతము - నుశబ్దముతోఁ జేరినది.) ఎట్టుగనె - కేవలముగ నన్నిచో నిరపేక్షము బ్రయోగించెను. వ. వష్టి ద్విజశాలి ోష్ఠు ం ాంచాలి నీ ము గాఁగ ం ాంచెప్పుఁ పని నీవ్వు చేసిన తపోనిధ వంబున బ్రతు బ్రచే । ఒడసిని విద్యఁ గాక నిజబాహుబలం బని యూహ లే..... (నన్ని. కు ౧౧ ఆ ౫౧౬ ప్ర) ఇంగలి 'చెప్పుమిం' అనునాని కానంత క్యాగర్థక విశేషములు లేవ్ర ిజ్ఞా చె ప్పఁడనఁ = ిజ్ఞా ం చెప్పుట యను నొక బావాంశలమీనా యని యర్థము. ఈ నీస్వాగతశ్ర్ ాంగా ం కేవలభావార్థమె యనఁదగును. భావార్థకములు చూ్ 'సు' శబ్దాంతములే కొన్ని యెడ ం నానాంతర్యార్థ బోధకము లగును. "కొన్నియెడ ం భావ ం ర్థమును 'సు'శబ్దము ంబయి యానంతర్యార్థకం బయ్యెఁడి" (ప్రాఫ. క్రియా. ౧౩ సూ.) ప. దరోత్థితుఁడు..... ...ధర్మజు రాజ సూయంబు దన కసూయాజనకం బగుటయు ..... తత్సభాలక్ష్మి దన మనోనయ నంబుల కగ్ని జ్వాలలుఁ బోలె మహోదామాఁబు సేయు ము సుతప్తుండై ..... (సభా. ౩ ఆ. రా ా). చ. అనుటయుఁ బిన ం వ్వు నగి యంబుజనాభుఁ డు వల్కు.... .....(ఉదోగ్. 3 ు. ౫౩ ర) ఉ. ఆమని యట్లి చూచుటగు నాఁడణమాత్రన సోత్ర్థామణీ । ధర్మములు ప్రయుక్తి..... ...(ఆ. ర ఆ. 3౮). భా. ఆదరోక్తి

[బా. క్రి. 3శి మొ. 3ఉ-౧౩సూ.] భావార్థక టప్రత్యయము. డుప్రత్యయ మగుచు.

ధనం డుపచ్చవిల్లుడుసుం గ్రవ్యాఁడాఁపంబుల్ । .. ..(శది. శి ఆ. ౧౦౬). ఉ. అంబుజమిత్తుఁ డంబురులవాంతరితుఁ డగఁడుం దనీయ । జంబు జర్జ్జరంబులకు శక్యమె కప్పఁగ.....(ఆది. 2 ఆ. ౨౨౧) ('ఆగఁడున్ = అయినమాత్ర ముచ నని యర్థము. కాన నిగి యానలక్ష్మ్యనెఁ కాక యున్నఁ జేవమూలకు సైతము బోధి చుసు. క.. . ...'అచ్యుతుఁడు పూజితుఁ డగుఁడున్ । 'జమున జగత్ప్రీత యమఁ । బూజితుఁడయి త్వప్తిబొందుఁడు బుజ్యసస్యన్ (సభా. ౨ ఆ. ౨౧ ప). (పూజితుఁ డగుఁడున్ = పూజితుఁ డయినంతమాత్రమున). సగ్గ్యక్రమనందును 'చ' శబ్దయోగ మందఁ భావార్థశబ్ద మిట్లాకృత ర్థమును చోఁపఁగుటఁ గలదు. "క్లో. విషా లుప్త ప్రతి. త్తిపిస్తిత్తు । కుఁ బారదై ర్ఘ్యంనఁ గిస్థిం చతత్ । వశిష్ఠధేనుశ్ప యన్నవృత్తూ కథా । ప్రతిప్రభా మా దన్నఁ బ్రథ రంగిరి"(రఘు. 3 స్ప.౪౦ శ్లో). "ద్వాపకాల మీలు సూడకో". (మల్లినాథ. కృతి) స్థిగచ్ఛదృశేష=మీమాద వస్థిత్తమ్ము సీల్పు నోఁగనే నంది కివుఁబడె నని యర్థము ('ఁడెబ్బ తగలడమ్ము పడీఁ బోయిరి" అ మాపుకిఁ బోనైతఁ డు). సగా రయిపడ్డ ములను బ శీలింక "ఆనంతర్ఘ్యబుగ సు స్థానంబు ప్రాణాఁ ఁబిలి" (కా. క్రియా. ౪౭ సూ). అని ప్రత్యేకి చి సూత్రంచుట పొరపాటు. (మూ. ా. ఉ. ప. ౧౩౭ పేప. ౧౧౧ పేప). 'ఉఁడున్ = నాఁడున్ - అనఁడున్' అనుఁ నిలోని 'ఁడు'వర్ణ ముసైతము భావార్థక 'డు' వర్ణకమ్ముఁ 'ము' శబ్దంప్రాఁమై యొనాఁతర్థమును బోధించుచున్నదని యెఱుంగునది. క.....రుతపం బేఁ । బోడఁగొదవ నుపపుఁజు నమ్మిధోముఖ విప్రులో (ఆ. ఆ ఆ. ౧౪౭ ప). సోమయాఁడ్ర యోగములు. ఉ..... వేసుం । బ్రాఁపుమ లియప్పుడిటు ప్రంగడు ఁ టుయు బోఁవ జూచి..... (విరా.ఆశ్వ.౧౯ఆ). కం. వీయుఁ నుఁ బోఁపఁచుఁ ప్రైఁ కుఁ డాయుఁ చునద్వ్యత్థిం దఱుముఁ గుఁ డఁడి సేసెన్ । మా ఁ సుతుఁడు రథములఁ నీరు । పేయోటి రథి-థ్యసూత పితెఱఁగుఁ గాన్ (విరా. 3 ఆ. ౨౧3) క. బుఁడేఁ గుఁ లేమి విరా । ట్టుం డాస్థశనూఁడు బొగడుఁ బెన్ దిర్వదు దో । స్దండత్త .... .. (విరా.శి ఆ. 3౦౮). (యతిస్థానగతములు నాల్గు) క.....తో । డ్రాఁ బన్నని విదురుఁ బనుచు ఁ దుమఁ జని యత డున్. (శాంతి. 3ఆ. ౪౦౧).చ.....బె । ట్టుగఁ డిఁగంబులం దిసుము డున్ (భీష్మ. ౨ ఆ. 33౧). ఉ.....సా । టోఁతి డ్డిగి వే కివిఁబు డున్ (ద్రోణ. ౨ ఆ ౨౫). ఇట్లు'సు'శబ్దముతోఁగూడియే భావార్థక 'డు'ప్రత్యయము లఱుచుగఁ బ్రయుక్త మగుచఁడుఁ. కేవలభావార్థక 'డు' ప్రత్యయ ప్రయోగమువ యి సుదాహరించినరీతి నరుదుగ నుండును. నన్నిచోడ కుమారసంభవమునమాత్రము ముద్రగసం

స్కృ ర్థ భావార్థ 'డు' ప్రత్యయములను దఱుచుగా నిల్పుచువచ్చెను. చ. వడిఁ ద్రిద శాలినోర్చు డొకవాఁడి బీరము.....(నన్నె. కు. ౧౦ ఆ. ౫౧౬). "ఓర్చుటొక వాఁడిబీరము" అన్నను ఱతి లేదుగదా.

నుళ్ధయోగమునం దానంతర్యాదర్థ విశేషములు దోఁచుట నిత్యము కాదు. చ. ఘటుగతి నా శిని ప్రవరు భావు దోఁపఁ బీడితంబు నే। యుటయునుగాక త్రుంచె ధను వుగ్రకృపాణము వైచి... .....(ద్రోణ. ర ఆ. 3౮).

ప్రతిక్రియమికార్థాది:—ప్రతిక్రియమ్ = సర్వథాతు సాధారణముగా, అడా న్తత్వమ్ = అడప్రత్యయాంతత్వము భావార్థమున వినఁబడుచున్నది (వ్యవహార మున) గాని, ప్రతీతఁతు = కవిప్రయోగములందట్లు ప్రసిద్ధముగా ననఁగాఁ దఱు చుగా, నగీయతే = వచింపఁబడలేదు. అలంతిథాతువులుమాత్రమే కవిప్రయోగము లందు 'అడ' ప్రత్యయాంతభావార్థకములు గన్పట్టుచున్నవని తాత్పర్యము. అడ ప్రత్యయాంతము నపుంసకసరుము. ట ప్రత్యయాంతము - డు ప్రత్యయాంతమును స్త్రీలింగసరుములు - ట ప్రత్యయసమాన న్యాయమున నివి తత్సమధాతువుల పఱుని నైతము నిలుచును. ఉదా:—రక్షించడము - పోషించడము - రక్షింపు - బోధింపు. మొ. కేరుఁ - కేరుడు - కేఁడము. మొ. క్వచిత్ = ఒకానొకప్పుడు, ఇంప్వన్త కామ్ = భావార్థకమగు 'ఇంపు' ప్రత్యయాంతమును - కేచిత్ = కొందఱు, ఊచిరే= వచించిరి - మే = నాకు, రుచిఁ, నహీ = అది రుచింపకున్నది. ఉదా:—కాణింపు - రక్షింపు - ఆరగింపు - మొ. అడ ప్రత్యయాంతములు సయితము ప్రయోగార్హా ములు గావనియె కవిశిరోభూషణమున వ్రాయఁబడెను "అందడము - పొందడము - విడువడము - నిలువడము - వినఁబడము ఇత్యాదయోఽడాన్తాఃశిబ్దాఃప్రతీయన్తే సర్వత్ర. తథాపి తత్ర గానం నసంభవతి-తేషాం గ్రామ్యత్వాన్న ప్రయోగార్హాతే త్యర్థః!....." (ఆహో. 32౫). ఆహోబలఱతి యిట్లుగ 'అడ' ప్రత్యయాంత ములనెల్ల నిరాకరించుట సరికాదు. అడ ప్రత్యయాంతములు కొన్నిటికిఁ గని ప్రయోగములు గలవు. కవిప్రయుక్తముల సాధుత్వము నిర్వివాదమునక తీరదు గదా! ఆ-వె. అనిన భాష్టికాడులను కురువృద్ధుల। నాత్మజనకుఁ గృష్ణు నాదరింప। కతఁడు రాజసమున నప్పుడు దిగ్గన । లేచి పోయె సంచలించెఁ గొలువు. తే-గీ. అతని వెనుకన కర్ణుండు ననుజ గణము । శకునియును వారి పొందైన జనపతులును । బోయి రమ్మెయిఁ జని యొక్క ప్రోవు గట్టి। వేఱు యంతంత నుండిరి గోఱడమున (ఉదో ర్య.3. ఆ. 323-32ర ప.)(గోఱడము = ప్రాఁకూల్యము). "గోఱడము. వి. ౧ క్రోధము. గోఁము. ౨ క్రౌర్యము. 3 ప్రఁకూలవచనము" (సూ. రా. ని). ఈ

కోశమున 'కోఱు' ధాతువు వేర్కొనఁబడలేదు. ఈ భారతపద్యము కోశద్వయము నందును జూపఁబడలేదు. పరిశీలింపఁగా "కోఱు = ప్రతిఘటించు" అను ధాతువు నంగీకరింపవలయునని తోఁచుచున్నది. క్రోడాడు ధాతుపర్యాయ మనుచుఁ గోరి డు ధాతువు గోశద్వయమునందును జూపఁబడియున్నది. అందలి శేషమును (లఘువు) నిర్ణయించు ప్రామాణికప్రయోగము కన్పట్టదు. "క్రొత్తాడు" ధాతువు నఁగీకరించుటే యుక్తుని తోఁచెడిని. దంష్ట్రార్థక 'కోఱ' శబ్దము సర్వసమ్మతమేకదా. క. ఈసడముులుఁ గోఱడములు। గాసఁబీరలు సైన కట్టి డిపల్కులో (కావ్యాలం. ఉల్లా. ౨౨). ఉ. నావుము నవ్వుటాల కనినం బవనాత్మజ యింత యేటికిన్। గేవల యోధవే పరుల కిట్టిసముల్ దలపోయ కిమ్మెయిం। జావడమైనఁ జూచి యిది చందము గాదని యంటి గాక..... . (ఉదో. 3 ఆ. ౬౧ ప). (చావడము = చచ్చుటఁ నిస్తేజముగుట) వ్యవహారమున నిది చచ్చుబుఱుఁ బర్యాయమై థాకాళముగా వాడఁబడుచున్నది. కాని, శబ్దకల్పాకరమునందును సూ. రా. నిఘంటుపునందును సీశబ్దమె చూపఁబడలేదు. అవుధాతువునుండి 'కావుట' అని యేర్పడినట్లు చచ్చుధాతువు నుండి 'చావడము' అని యేర్పడుటలో విరోధము కన్పట్టదు. చ. . సిద్ధము కావు లెఱింగి..... (ఆది. ౧ ఆ. ౧౩౮). చావటము - రావటము - పోవటము మున్నగురీతిని సర్వత్రాతు సాధారణముగ గోదావర్యాది మండలములందును, చావడము - రావడము - పోవఁడము మున్నగురీతిని సర్వత్రాతు సాధారణముగా విశాఖపట్టణాది మండలములందును నాగరక జనవ్యావహారికభాషలోఁ బ్రయోగములు గన్పట్టుచున్నవి.

"కేరడము - వి (✓కేర) .....పరిహాసము.. .. గీ. తప్పు గల భర్త నెమ్మోల సొత్పాపిసఘనితి। కేరడము లాడు సతి మధ్యధీర. .... (నర. ఆ ఆ.౨౯) .....సీ.....। అద్దేవు మమ్మని నద్దిరా యెటుమాతు, నినక కేరడ మెన్నఁడలనరించె (ఉ. హరి. ౫ ఆ ౮౨). .....సీ.....గీ. మువ్వురను గెర డము సేయ నవ్విధంబు। సైపలేక.....(హరి. పూ.౧ ఆ. ౧౭౭ ప)." (సూ. రా. ని). సీ.....పెలుచదనంబులు ప్రేలడములు। .....। కేడంబులు పాళగింపులు కిల్బిష క్రీడనంబులు నడకించువగలు। .....తే-గీ.....ఇవి యాదియైన। దుర్గుణంబుల ప్రోవులు.....। వారకాంతలఁ దడవిన వచ్చుఁ గీడు (పాండు. 3 ఆ. ౮3 ప). 'కేడము - ప్రేలడము' అను నడప్రత్యయాంతకులే కాక "పాళగింపులు" (= ఒడలు చాఁచుటలు) అను నిష్పాంతమును బ్రయుక్తమయ్యెను. (పాళగిఁపుశబ్దమును దానికి మూల మనఁదగు 'పాళగించు' ధాతువును

శబ్దరత్నాకరమున లేవు. "సీ. తపఃచేయాపులు నెల్రాన్నడంబులం బ్రోచు (నెలత్రావడము = వెన్నెలపుల్లు = చంద్రుడు) (హం. న. ర ఆ. ర3). 'మోర త్రిప్పడమ్ము లలరం గేళి కరుణించు' (పార్వతీ. శ ఆ)."అని గాణపతవిరచితమునం జూపబడెను గాన, సూ.రా. సిద్ధాంతమువు "త్రిప్పటను"అను రూపమును అంగీకరింపబడెను. "త్రిప్పడము" అనునది చూపబడలేదు. పై పార్వతీపరిణయపద్యము 'డ' కారమును నిర్వహింపఁజాలదు. ఇట్లన్వయములు కేవల ప్రాచీనగ్రంథములం దగపడవు. "ఆరగింపు = ఆరగింత - వి. (ఆరగించు) భోజనము.....గీ. వైష్ణవ నమస్కారమునకు సభ్యకి ఆరగింపు సేయంచి కాని భుజింప నొల్లఁ డు.. .. ...(పర. ర ఆ. ౧౯౯)." (సూ. రా. సి). "అడ్డగింపు - వి. (ఆడ్డగించు) అడ్డగించుట. సీ. అడ్డగింపులకు లోనైరి మిరత్తులు..... (ఉ. రా. ౧ ఆ. ౨౫౫). తాటింపు - వి. (ఆతాటించు).....సీ. కళిఁగపిఱుఁ డాకలతాటి పులకనులు చేరనాంతి కుమద హితుఁడు (పి. శకు. ౧ ఆ. ౬౯). (కనులు = కందం)." (సూ. రా. సి).

కేచిన్నాన్తాచ్చేతి :-౧౩౫ III విషయమునఁదును విస్తర. ఈ౧౦ విషయమునఁదును నీకారికి వివరింపఁబడెను.'కేచిన్నాన్తాచ్ఛ్రుగ్వ్యేద్వ్యష్టిరాత్ష్టి మూచిరే' అని యీకారిక రెండు సూత్రములుగా విభజింపఁబడెను. కేచిత్ =కొందఱు, నాన్తాచ్ఛ =నలయ్యాదిపరక నుజ్వ్యస్తమునుండియు భావార్థము దోఁచునని తలంతురు. గుర్వాదేఁద్వ్యష్టిరాత్ =గుర్వాదిర మాదినిగల ద్వ్యష్టిరాత్ = రెండక్షరములుగలయట్టి నాన్తాత్ =నుజ్వ్యంతమునకుఁ బరమగ, ష్టక్ =ష్ట'అను పంచమీవిభక్తికి ప్రత్యయమును మాత్రము, ఊచిరే=సెల్చువారినిఁగా వచించిరి. 'వ్యశిరేకాదౌ భావిని చాత్ సాత్తను సూత్రముచొప్పున (౧౧౩ పుట)నాదిశబ్దముహిమించే భావార్థమున 'అత్వము' రాఁగా 'లజ్జాధృ.....అశ్యే ద్రుతప్రకృతయః' అనుచొప్పున నయ్యాది ద్రుతప్రకృతకమగుటచే నది నాంతక్రియ యగిచున్నది. చేయ+వలయును=చేయ+అ+న్+వలయు = చేయవలయన్ = చేయుట వలయునని యర్థము. భావార్థకమగుటచే 'చేయట' మున్నగువానివలెనే యిదియును ('చేయ' అనునదియు) ప్రాతిపదికమనియు సందర్భయోగ్య సుబ్విభక్తినందునుగాన 'చేయవలయన్' అనుచోటి 'చేయన్' అనునది ప్రథమాంతమనియుఁ దలంపరాదు. అట్లైనచో 'పట్టి' విభక్తినిఁ బ్రత్యేకముగా విధింపవలసిన ప్రసక్తియుండదుగదా. కాన 'గుర్వాదేర్ద్వ్యష్టిరాత్ ష్టక్ మూచిరే' అను 'ష్టట్' విధాయక సూత్రసామర్థ్యమున నీనాంతక్రియ ష్టట్తరవిభక్తి యోగయోగ్యముగాక నిపాతరూపమైయుండుననియుఁ గేవలపదత్వసిద్ధికయి దనిపైని స్త్రీసమత్వాంగీకారమున సుప్రత్యయముసిల్చి లోపించుననియు

[బా. క్రి. 3శి మొ. 3ఒ-ంఒశూ.]'అన్' ప్రత్యయాంతములపై 'పట్టి'మాత్రమునిల్చును

నంతమాత్రమున దానికిఁ బ్రథమాంతత్వసిద్ధియు కర్తృత్వము కల్గునేరదనియు గ్రహింపవలయును (చూ. ర్ఒ I విభ. ంగ్ I విభ). వలయుఁ - కూఁపున్ - తగున్ - అగున్ - కూడదు - తగదు - మున్నగునవి వలయ్యాదులు. ఈ నాంత క్రియలట్టివానితో నన్వయింపను, ద్వ్యర్థకరకములు గుర్వర్థకాదికములు నగు నీనాంతములమీఁద 'పట్టి' విభక్తికమాత్రము కవిప్రయోగము లుండుటచే నది (పట్టి) నిల్చునని యెఱుంగునది. ఉదా:—చేయున్+పట్టి = చేయఁబట్టి = చేయుటం బట్టి యని యర్థము. ప్రాచీన కవిప్రయోగములనుబట్టి ద్వ్యర్థకరక క్రియలకు మాత్రమే యని వచింపఁబడెనుగాని త్వర్థకరాది ధాతుజుల భావార్థకాంతముల మీఁదఁ బట్టి నిల్చుటకుఁ గాలక్రమమునఁ బ్రయుక్తరుగుచువచ్చెను. ఉదా:విడువఁబట్టి చదువఁబట్టి - మొ. వలయ్యాదియోగమునకుఁ బ్రయోగములు:—క. లోకో చ్ఛేకముఁ గర్త్మ । వ్యాకులతముఁగాక యుండవలయుఁ బ్కై సు । ల్లోకా..... (శాంతి. ఒ ఆ. ఒంఒ) ఆ.వె. అఘ మీఁదబుద్ధి యతిలోకమఁటయుఁ । దెలిసి కొనఁగ నాఁడు వలయుఁనట్టి । ధర్మకోటి నీవ తరఁగ జెప్ప వినవల । యుటయుఁ జెప్పె నంబుజోదరుండు (శాంతి. ంఒ ఆ. ంఒం)పట్టి:—క. గతవిద్వేషుండు ధర్మసంపన్నుండు గల్గంబట్టి యిట్లాట దు । ర్గతికిం దప్పిరి (ఆర. ఒ ఆ. ఒం). తే-గీ. ఈవ్రగల్గంగఁబట్టి గా కిందువదన (కాశీ. 3 ఆ. ర్ర). (విస్తర. ఒశిం విభ).

టవర్ణకంబు భావంబునం దగు. 3శి.

భావబునఁగా ధాత్వర్థంబు. వండుట - పండుట. విడుట - కడుట.

కజివర్ణకంబు పురార్థయోగంబున విభాషను భావంబు నం దగు. 3ఒ.

పండకమినుపు = వండుటకుమునుపు=చేయకమునుపు= చేయుటకుమునుపు - ముందు - మున్ను - తొల్లి.

బాలవ్యాకరణ వివరణము

వలయ్యాదిక్రియలకుం గర్తృకు భావంబునందు నుజీయగు. ంఒశి.

3ంగ I విషయము. వలయ్యాదిక్రియలకుం గర్తృ భూతక్రియావృత్తి యగు ధాతువునకు నుజివర్ణకంబగు. వాఁడు చూడ వలయు - వారలు చూడఁగావలయు - నీవు చూడ వలయు - మీరు చూడవల యు - నేను జూడవలయు - మేము చూడవలయు - భునము చూడవలయు.

వలయును - వలదు - కూడును - కూడదు - చెల్లును - చెల్లదు - తగును - తగదు - ఇత్యాదులు వలయ్యా దులు.

సంజీవని. 3౦౯ I విష:—"భావ-పుని-.....భూ భుజో-సాధ్యరూపే సిద్ధరూపే వా క్రియారూపే ధాతో రర్థే....." (శబ్దస్తో) అనుచొప్పున స్వత స్సిద్ధఫలకమగునట్టికాని, ఫలమును సాధించునట్టికాని వ్యాపారము భావమనిపించు కొనును. సిద్ధరూపవ్యాపారమునకు:—వర్షము కురిసెను. సాధ్యరూప:—దేవ దత్తుడు వంటకమును వండెను. కురిసెను = కురియుట సంభవించెను - వండెను = వంటయును వ్యాపారమును జేసెను. ఇట్టి వ్యాపారము స్వరూపముగాఁగల ధాత్వ ర్థము ట ప్రత్యయముచే ద్యోత్యమగునని యర్థము.

"భావశబ్దము ణిజంతంబైన భూధాతువుకంటె..... ..అచ్ ప్రత్యయము రాఁగా నిష్పన్నమైనది.....కాఁబట్టి ప్రేరణార్థక ణిజంతంబైన భావశబ్దంబునకు 'కావించుట' అని యర్థంబగును....."'కావించుట చేయుట' అనునవి పర్యాయ పదంబులు..... ..ఉదా:—వండుట వంటచేయుట. 'నడచుట' అనఁగా నుత్తర దేశసంయోగమును జేయుట..... ఫలంబులు భిన్నంబులైయుండునుగాని వ్యాపారంబుమాత్రము సర్వధాతువులకు సామాన్యార్థంబే యగును." (బా. గు. ప్ర. 3౮౭-3౮౮ పు. ద్వి. ముద్ర). ఈవ్రాతయెల్ల సాధ్యరూపవ్యాపారమున సందర్భపడునేకాని "వర్షము కురిసెను - చీకటి క్రమ్మెను" మున్నగు సిద్ధరూప వ్యాపారస్థలములందు సందర్భపడనేరదు. పేటికావ్యాఖ్యాత బా. గు. ప్ర. వ్యాఖ్యావిషయముల నెక్కించుటలో "పండుట యనఁ బండఁజేయుట, యనియు- వినుటయన వినునట్లొనర్చుటయనియు నర్థము లూహించునది" (బా. సా. వే. రం౫౫ పుట). అని యిట్లు 'పండుట - వినుట' అనువానికిఁ బ్రేరణార్థములను భ్రామాదిక ముగ వ్యాఖ్యానించెను. ఇట్టి పొరపాటు గుస్తార్థప్రకాశికాకర్త చేయలేదు. పండుటయనఁగా ఫలించుట యర్థముగాని "పండఁజేయుట" కాదు. 'వినుట'యనఁగా వినునట్లుచేయుట కాదు.

3౬ సూ. వ్యాఖ్య:—ముందు - మున్ను - మునుపు - తొల్లి - మున్నగు నవి పురార్థకములని సూరియె వివరించెను. అట్టివానితో నన్వయము కల్గునపుడు భావార్థమునందు ధాతువునకు "కజి" వర్ణకంబు విభాషనగునని యర్థము 'కజి' వర్ణ కము జోడ్తుగాన ధాతువుకుది 'ఉత్తు'నకు 'అ త్వము'కల్గును (బా. క్రి. ౨౦ సూ). వండు+అ+క = వండకమునుపు = వండుటకు ముందనియర్థము. భావార్థకము

[బా. క్రి. 3వ మొ. 3౬-౧౨౨ సూ.] బా.సా.పే. అపవ్యాఖ్య, సూరికిసరికాదు.

పర్యంతమయిదో పురార్థకములతో నన్వయించుట సంభవించును. కాన "వండక మునుపు" అనుదానిలోని 'వండక' శబ్దమునకు "వండుటకు" అనియే యర్థము. వేటికావ్యాఖ్యాత "వంటచేయుటకుముందు వంటచేయకుండుటయె యుండెడిఁగానఁ బురార్థకముల యోగమున వ్యతిరేకరూ ప్రయోగమె తోఁచుట సహజము. వండకమునుపు" (బా. సా. పే. ౪౦౫-౪౦౬ పుటలు). అని యిట్లు కేవలము పొరపాటుగా వ్రాసెను. 'వండక మునుపు' అనుచానిలోని 'వండక' శబ్దము భావార్థ కమేకాని వ్యతిరేకార్థకముకాదు. ఈ సూత్రమునందలి 'కజి' భావార్థమున విధింపఁబడెనేకాని భావవ్యతిరేకమున విధింపఁబడలేదు. పురార్థకశబ్దముతో నన్వ యించినపిదప వ్యతిరేకార్థ స్ఫూర్తి గల్గిన గల్గనగునుగాని పురార్థకశబ్దము వేఱె నిల్చి యుండఁగా భాత్వర్థమునకు వ్యతిరేకార్థస్ఫూర్తి యెట్లుకల్గును? వేటికావ్యాఖ్యాత వ్రాసిన పైరీతిగల వ్రాత ప్రామాదికము. మఱియు నీ పురార్థకయోగ ప్రయో గములందలి 'కజి' ని భావార్థకముగాఁ బ్రత్యేకించి సూరివిధించుట సరికాదనియు నట్టిప్రయోగములు మూర్ధాంతరమున సమర్థించుట యనఁగా నట్టి ప్రయోగముల లోని 'కజి'ని వ్యతిరేకక్త్వార్థక 'కజి' గానె యంగీకరించి యయ్యది 'ఉండు' అను నథ్యాహార్య ధాతుజన్యశేషణముతో నన్వయించునట్లు సమన్వయించికొని సమర్థిం చుట యుక్తమనియుఁ దోచెడిని. ఇట్టి యభిప్రాయము కలవాఁడగుటచేతనే కావలయు నథర్వణాచార్యుఁడు వేఱుగ దీని నుపదేశింపఁడయ్యె. అథర్వణా చార్యుఁడేకాక ప్రాచీనులెవ్వరును నిట్లు సూత్రపద్ధతి నుపదేశింపలేదు. నాతలంచిన రీతిని 'ఉండు' ధాతుజన్యశేషణాదికము నథ్యాహారముచేయుటయె (వ్యతిరేకక్త్వార్థ మున కిట్టిరీతినె సమానకర్తృకత్వము కుదురును. 3౧౧-3౧౨ విష.) కవిసమ్మతమని యీ క్రింది సోమయాజి ప్రభృతుల ప్రయోగములు నిర్ణయింపఁజాలియున్నవి. చ. తునుముదు నెల్లి సైంధవునిఁ దోయజమిత్రుఁడు గ్రుంకకుండు ము । న్న నర వరేణ్య.....(ద్రోణ. ౨ ఆ. ౨౨౧). ఉ. పొన్నలు పూచెఁ బొన్నలొగిఁ బూవకముందఱఁ బూచె గోఁగు లా । పొన్నలుఁ గొండగోఁగులును బూవకముం దఱఁ బూచె బూరుపుల్ । పొన్నలు గొండగోఁగులును బూకపులున్ మొగిఁ బూవకుండఁగా । మున్న వసంబునం గలయ మోదుకు లొప్పగఁ బూచె నామునిన్.

(నన్ని. కు. ౪ ఆ. ౪౪౭ ప). మహాకవు లీరీతిగా 'ఉండు' ధాతుజన్యశేషణాదికమును వీడియుఁ బ్రయోగించుటచే. గావలయుఁ దర్వాతి మహాకవు లెల్ల నట్లె ప్రయో గింపసాగిరి. అట్లు 'ఉండు' ధాతుజన్యశేషణాదికము నథ్యాహార్యముగాఁ దలఁచి కవులు దానిఁ బ్రయోగింపలేనని గ్రహింపక సూరి యీ భావార్థక 'కజి' వర్ణకమును

సూత్రించెనని తోఁచుచున్నది. 'ఉండు' శబ్దమును వీడిన ప్రయోగములు:— తే-గీ. వారు గానక ముందఱి తేరు దోలు । కొని రయంబునఁ బుత్రకరుగుటయ నీతి (విరా. ౪ ఆ. ౬౪). ద్వి. పుట్టక యట మున్న పుట్టె మచ్చింత (బసవ. ౧ ఆ. ౧౯౨). సీ. పొడిదగ్గు కంఠంబు పొరిపుచ్చకయ మున్న తల ప్రకంపంబు పొందకయ మున్న । బొమలు కన్నులమీఁదఁ బొదివి వ్రాలకమున్న పొర నేత్రముల కడ్డు చొరకమున్న । శ్రుతిపుటంబుల శక్తి సుగి పోవకమున్న వెఱు లానన మునఁ బర్వకయ మున్న । హృదయంబులోఁ జేర పదను దప్పకమున్న గాత్రంబు శిథిలంబు గాకమున్న । గీ. పండ్లు వేర్వాసి కదలు చూపకయ మున్న । కాకి కడకంటిపైఁ జూపు రాకమున్న । కాలు సేయూడు తఱియంద కదలవలయుఁ । దీర్ఘనేవకు దేహ మస్థిరముగాన (కాశీ. 3 ఆ. ౨౪ప). ఉ. కూఁకటివేఁటితోఁ గుడులుఁకూడకమున్న కుచప్రరోహముల్ । పోఁకల తోడి సామ్యమును బొందకమున్న నితంబ సీమకున్ । వ్రేఁదన బొకింత ప్రభవింపకమున్న ప్రసూనబాణుఁడ । త్రొక్కలఁ బెట్టఁ దానఱవసామెత బాలికకై ఏటాలికిన్ (కళా. ౧ ఆ. ౩౬ప). ఉ.....ఇనుండు పశ్చిమాం । భోనిధిలోనఁ గ్రుంగ కయ మున్న రయంబున హవ్యవాహనా (భుజచ. ౨ ఆ. ౭౬).

౧౩౨ సూ. వ్యాఖ్య:—(౨౬3I వివ. చూడు.) బా. క్రియా. ౪౦ సూత్ర మున నుపదేశింపఁబడు 'నఁజి' తుమర్థక మగునట్లు జేసి యట్టి కాదర్థార్థక నఁజ్ప్రత్యయము వలయ్వాదులకుఁ గర్తయై యన్వయింపనేరను. కావునఁ బ్రకృతిసూత్రముచే నట్లు కర్తయై నిల్చుట కర్థమగు భావార్థకము సాధింపఁబడుచున్నది. ఈ సూత్రముచే నుపదేశింపఁబడిన భావార్థక నఁజ్ప్రత్యయ వలయ్వాదిక్రియలకుఁ గర్తయగు చుండును. (చూ. ౨౬3 I వివ). నఁజి జీర్ణిగాన బా. క్రియా. ౪౦ సూ. చొప్పున థాతుప్రత్యయ యకార మకారములగును. ఉదా:— చేయు+అ+పు+ వలయును = చేయవలయును = చేయుటవలయునని యర్థము. చేయుట యాన శ్యకమని పర్యవసితార్థము. ఈ నఁజ్ప్రత్యయముతో జంటగా వలయ్వాదులు ప్రయోగింపఁబడుట తఱుచయ్యెను నిది భావార్థకము వ్యాప్తము నగుటంజేసి వలయ్వాదులకుఁ దర్వాత సయితము ప్రయుక్తమగుచుండును. తర్వాతనె యవ్యవహితముగ నుండవలసినఁ బ్రయుక్తియు లేదు. సందర్భయోగ్యముగ వాక్యములోని స్థలాంతర మందును బ్రయుక్తము కావచ్చును. వలయ్వాదిక్రియలయందలి యాఖ్యాతముచే సీకర్త యభిహితమగును గాన నియ్యది ప్రథమాంత మనఁదగును. "కర్తయగు భావంబునందు నఁజియగు" నని సూత్రించుటచే నిది కర్తగనే యుండునను నియమ మేర్పడుచుండుటంజేసి దీనిపయి నితరవిభక్తులు నిల్వనేరవు. ఈ నఁజ్ప్రత్యయము ప్రథ

[బా. క్రి. 3౫ మొ. 3౬-౧౨౩ సూ.] భట్టారకుండిట్టియొడల షష్ఠీని ప్రయోగించును.

మైకవచనముగనె యుండును. ఇది స్త్రీసముగాన దీనిపై 'సు' ప్రత్యయము నిల్చి లోపించునని సూరిపక్షముండుదును ప్రక్రియ నెన్నవచ్చును. (బా. తత్స. ౫౭ సూ. ౧౬౧ I విమ). ఉదా:—నీ వీపనిం జేయువలయును. ఇటం 'జేయున్' అనుదానికిం గర్తయగు 'నీవు' అనుచోం ప్రథమ వచ్చెను. (సూ. ౨౬ 3 I ప. బా. కార. 3౨ సూ) (ప్రౌఢ. క్రియా. ౨౭ సూ. చూడుం). చేయుట వలయును - చేయుట వలదు- చదువుట కూడును - చదువుట కూడదు మున్నగురీతిని భావార్థక ప్రథమత్వము నరయునది. ఇట్లు వర్తమానాదులకుం గర్తయగు భావార్థమునందు ధాతువునకు 'నుఁజి' సంయుతము ప్రాయికముగా నగును. ఉదా:—నీవు చేయుట వలయును = నీవు చేయువలయును. 'చేయు+నుఁజి వలయును.' అనుచోం బా. క్రి. ౨౦ సూత్రము చొప్పున నుఁజి పరక ధాతూకారమునకు 'అ'త్వము "రాఁగా చేయసు+వలయును = చేయువలయు" ననియుగును. బా. సంధి. ౧౮ సూత్రము చొప్పున ద్రుతసంధిలో ద్రుతలోపము వచ్చెనని యొఱుంగునది. సూరిపక్షమునందలి సంశ్లేషరూపము చేయన్వలయునని యుండును. నజ్యంతమునకుం బరముగా బా. క్రి. ౧౧౫-౧౧౬ సూత్రములచొప్పున 'బాహుళికముగా - 'కాను-కను' శబ్దము లనుప్రయుక్తము కాఁగా, 'చేయఁగావలయు, చేయఁగవలయు' అను రూపములు సిద్ధించును. ఈనుజి జీత్తుగాన బా. క్రి. ౧౬ సూత్రముచొప్పున నుత్తగుచున్నది, కాఁబట్టి యిది పరమగునపుడు బా. క్రి. ౬౧ సూత్రముచేత చూచుధాతువునకు 'చూడు'అను నాదేశము గల్గునుగాన - వాడు చూడవలయును-వారు చూడఁగావలయును మున్నగురూపములు సిద్ధించును. నీవు చూడవలయును మేము చూడఁగావలయును మున్నగురీతి నియ్యని మూఁడుపురుష ములందును నొక్కరీతినే యుండుటను సూరి యుదాహరించెను. ఇట్లె వాఁడు చూడ వలదు-వారు చూడవలదు - నీవుచూడవలదు - నీవుచూడఁగూడును - మీరుచూడఁ గూడదు - వాఁడుచూడఁ జెల్లును- మేముచూడఁజెల్లదు - నీవుచూడఁదగును-వాఁడు చూడఁదగదు - మున్నగురూపముల నెఱుంగునది. ఇత్యాదులు వలయ్యాదు లను నాదిశబ్దముచేత "అగును - కాదు - వచ్చును - రాదు - చను - పోలు" మున్నగు వానిని సంయుతము గ్రహింపవలెను. నీవుచేయనగును - వారుచదువఁగాదు - మీరు చూడవచ్చును - నేనుజూడరాదు - మొ. 'నికీపని చేయవలయును' అనురీతి షష్ఠీని భట్టారకుఁ డిట్టియొడలఁ బ్రయోగించుచుండును. వలయ్యాదులు సాధారణముగాఁ దద్ధర్మార్థక ప్రథమపురుషైకవచనమున నుండును. 'వలనెను' అనురీతిని భూతార్థక ప్రథమైకవచనమును గలదు. అసమాపకముగాఁ బ్రయుక్తమగునపుడు 'ట' ప్రత్య యాంతముగను 'న' ప్రత్యయాంతాది ధాతుజవిశేషణముగను గన్పట్టును. తే-గీ.

శ్రుతము నరునిఁ బరిజ్ఞానయుతునిఁ జేయు । .....కాన శ్రుతవంతుఁ డగుట వలయు" (ఆను. ౫ ఆ. ౧౮౮). అనురీతిని "వలయు" అనుదానికిఁ గర్తృభావార్థకమె యగుట సహజము. ఇట్టి భావార్థక 'ట' ప్రత్యయమునకుఁ బర్యాయముగ "ను" బ్యంతము ప్రయోగింపఁబడునని ప్రకృతసూత్రార్థము. తే-గీ. బలసి సీపుత్త్రులెల్ల నొండొరులతోడ । నెట్లొడంబడియుండుదు రట్లచేయ । వలయు..... (సభా. ౨ ఆ. ౧౩౧). 'వలయు' అనునది ముంపునిల్చుటకు:—క. వెలయ విధిదృష్టనయ మున । వలయుఁ బరాక్రమము నేయు వసుధేశ్వర య । గ్గలకును బుద్ధియుఁ గడఁ కయుఁ । గల పురుషుల కిదియ చూవె కర్తవ్య మిలన్ (సభా. ౧ ఆ. ౧౩౧). వాక్య మున నెచ్చటనేని యుండుట కుదా:—క. పితృసంకల్పము నేయఁగ । సుతుల కవశ్య మును వలయు.....(సభా ౧ ఆ. ౯౪). క. అనఘా మద్విషనిహతుల కగు నే బ్రదుకిన్ (ఆది. ౨ ఆ. ౯౯౦). ఆ-వె. కాన యింక వేఁడఁ గాదు నాకు (సభా. ౨ ఆ. ౨౬3). చ.....ఇంక బలుకన్ వలసెన్.....(సభా. ౨ ఆ. ౨౪). ఇంక నాకుఁ బల్కుట వలసెనని యర్థము. సూరి ప్రథమాంతములను మాత్ర మె యుదాహరించినను నంతటను నన్నయ భావార్థక క్రియకుఁ గర్తయగుదాని ప్రథమాంతము నభ్యాహార్యముఁజేసి యద్దాని షష్ఠ్యంతము వలయ్వాదులతో నన్వ యించురీతిగఁ బ్రయోగించుచుండును. అట్లని యట్టికర్తకుఁ బ్రథమాంతప్రయో గము లేదనరాదు. తిక్కనాదులు ద్వివిధముగను బ్రయోగించుచువచ్చిరి. ప్రథకు:— ఉ.....దైవము తోడ్పడన్వలయు. (ఉద్యో. 3 ఆ. 23). క..... నాకు నీ వేమియుఁ జె । ప్పను వలవదు సంజయ (ద్రోణ. ౧ ఆ. ౯౪). క. వినవలయు వాని నెల్లను । జననాయక మిటి వీవు.....(ఆశ్వ. ౧ ఆ. ౮ప). వలయు థాతు వీసందర్భమున 'ట'వర్ణకాంతమగ నయితము ప్రయుక్తమగును. ఆ-వె. అనఘు సీదు బుద్ధి యలిలోక మగటయుఁ । తెలిసికొనఁగ నాకు వలయునట్టి । ధర్మకోటి సీవ తగఁజెప్ప వినవల । యుట్టయుఁ జెప్పె నంబుజోదరుండు (శాంతి. ౨ ఆ. ౧౬౧). క. లోకోచ్ఛేదముఁ గర్మ । వ్యాకులతయుఁ గాక యుండ వలయుటకై సు । శ్లోకా.....(శాంతి. ౬ ఆ. ౨౭౮). వలయును - వలదు - కూడును - కూడదు - చెల్లును - చెల్లదు - తగును - తగదు. ఇత్యాదులు వలయ్వాదులని సూరి యుదాహరించెను. ఆవిశేషబ్దముచే, వలవదు - వచ్చును - చనును - రాదు - కాదు - అగును - పోలును - మున్నగువాని నెన్నుకొనవచ్చును. మఱికొన్ని ప్రయోగములు:— క. చనునె యధర్మదూషితం । బున నిట్టులు పాండురాజపుత్త్రులఁ బ్రభులన్ । వనఁ గతులఁ జేయ దురోర్వి । ధన ధృతరాష్ట్రులకు విగతదయహృదయులకున్ (ఆర. ౧ ఆ.

3 ప). మ.....మహోగ్ర కాననాం। తరముల నుండఱుండ నతిదారుణ దుర్మృగసంగమంబుసం। బొరయక యుండఁగా మునకుఁ బోలు నమందమనఃప్రియం బుగాన్. (ఆర. ౧ ఆ. ౨౮౭). ఆ-వె. ఆతఁ డెవ్వఁడొక్కొ యమ్మహాత్మునిఁ గనుం। గొనఁగఁ గొఁగిలింప వినయమొప్ప। నగ్ఘ్యపాద్యవిధుల నర్చింప భక్తి సం। యుక్తి నెపుడు గొలిచియుండ వలయు. ఇట్టులొక్క వలయ్వాదిథాతువుతో ననేక నుజ్యంతము లన్వయించుటయు సమ్మతమె. ఉ..... ...దైవము తోడ్పడన్ వలయు (ఉద్యో. 3 ఆ. ౭3). ఇంకు నుజ్యంతక్రియయొక్క కర్త ప్రథమాంతము. సంశ్లేష సంధియుఁగలదు. (౨౬3 I వివ. బా. క్రి. 3ఓ సూ). చ.....ఎట్టులైనఁ జం। పన తగు (భీష్మ. 3 ఆ 3౧౦). (చంపన తగు = చంపుటయే తగును). సీ. అనిన మరుత్తుఁ డయ్యమర గురుండు నాయాగంబు నడపుట కాత్మరోసి। రాకున్న సంవర్తుఁ బ్రార్థించి తెచ్చితి నింక నట్టులు నేయ నెట్లు వచ్చు.....(అశ్వ. ౧ ఆ. ౯౦). (అట్టులు సంవర్తుని విడుచుటలు) ('అట్టులు నేయ కెట్లు' అను ముద్రణము తప్పు. అనన్వితము. నాయొద్దనున్న తాళపత్రమాతృకలు రెంటను 'చేయ నెట్లు' అనియె యున్నది.) ఇందలి వచ్చుథాతువున కాగమన మర్థము కాదు. "వచ్చున్ = తగును = వలనుపడును" అని యర్థము. ఇట్లె వలయ్వాదులలోని 'రాదు' అనుదానికిని 'వలనుపడదు - తగదు' అనియె యర్థము. తే-గీ. తేఱిచూడను రాకున్క కెల్ల మధిప (శల్య. ౧ ఆ. ౪౮). చ.....తప మాచరించి నిగమాధ్యయనం బొనరించి కానరా। దనఘ మదీయ దివ్యపరమాకృతి (భీష్మ. ౧ ఆ. ౨౨౦). ఆ-వె. అగ్ని శిఖయుఁ బోలె నంటను డాయను। జూడరాని యట్టి శుద్ధచరిత్ర. (ఆర. ౨ ఆ. ౯౧) (చూడరాని=చూచుట వలనుపడని) క. నరుఁడును సాత్యకియు వృకో। దరుఁడును మనసేనఁ గలఁ చెరకు సైంధవుఁ జే। రిరి నీకుఁ దగునె నరునిం। జొరనిచ్చితయేని వారిఁ జొరనీ ననఘా. (ద్రోణ. ౪ ఆ. ౧౬3). (చొరనీన్+చొరనిచ్చుట, తగునె). క. వెగడొంది యిట్లు పలుకఁగ। నగునే పగతురు ప్రమోద మందఁగ.....(విరా. ౪ ఆ. ౬౬). తే.....। అనెడు సప్తవ్యసనములఁ జనదు తగుల (ఉద్యో. ౨ ఆ. ౪౪). క. ఖోరోదకవృత్తి మనము। వారలునుం గలసి బ్రదుక వలదే నెమ్మిన్ (ఉద్యో. ౧ ఆ. ౨౬3). మ. మన కీకుండఁగ వచ్చునే.....(ఉద్యో. ౧ ఆ. ౨౬౬). ఆ-వె. కాన యింక వేఁడఁ గాదు నాకుఁ (సభా. ౨ ఆ. ౨౬3). సీ.....ఆ-వె. కాన గాలము నేమనఁ గాదు తండ్రి (శాంతి. ౪ ఆ. ౨3). ఆ-వె. నమ్మదగనివారి నమ్మక యున్నది। తగినవారి నైనఁ దద్ధ నమ్మి। యుండఁదగదు.....(శాంతి. 3 ఆ. ౨3౯). మ. తలఁపం గూడునె యింతలేసి దొర లీ దైన్యంబు (ఉద్యో. 3 ఆ. ౯౫).

చ. ఆకలిన తారకాసముదయంబుల నెన్నను సర్వవేద భా । స్త్రముల యశేష పారము ముదంబునఁ బొందసు బుద్ధిభావాం వి । క్రమమున దుర్గమార్థజలగౌరవ భారత భారతీ సము । ద్రము దరిఁజొంగ నీఁదను విధాతృసృష్టైనను నేఁగఁబోలునే (ఆది. ౧ ఆ. ౧౬). నేఁగఁబోలునే = నేర్చుట పోలునే = నేర్చుట నీలుఁడునా. ఇందలి 'ఎన్నన్ - పొందన్ - ఈఁదన్' అనుఁవి తుమున్నర్థకములెకాని భావార్థక ములుకావు. "ఎన్నుటకును - పొందుటకును - ఈఁదటకును - నేర్చుట" అని యర్థమగుటంజేసియు భావార్థక నుజ్యంతము చతుర్థ్యర్థక షష్ట్యంతమునుట సమ్మతేను కామించేసియుఁ 'తుమ్' ప్రత్యయము తాదర్థ్యార్థకమగుటచే నట్టి షష్ట్యర్థక నుజ్యం తములు తుమున్నర్థకములనుట యుక్తుగఁటంజేసియు నవి భావార్థక నుజ్యంతములు కానేర వనఁదగును. ఇట్లై యీ క్రింది ప్రయోగములందలి నుజ్యంతము లు భావా ర్థకములు కావనియుఁ దుమున్నర్థకములనియు గ్రహింపఁదగును. అ-వె..... । ఏమిసేయనేర్తు రిందకులుఁడ. (సభా. ౨ ఆ. 3౧3) (చేయనేర్తురు = చేయుటకు నేర్తురు = చేయుఁటకు నేర్తురు). సీ.... . కుక్క । లిఖకుఁభదశేన మహిష్ఠ నిష్ఠు రనఖ ముఖుఁడగు హాటిఁబోఁద మొఱిగిఁదేమి. ఆ వె. నేయనోపు..... (సభా. ౨ ఆ 3౮) (చేయనోపున్ = చేయుటకు సమర్థముగును). సీ..... ఆ-వె..... ౨ । ట్లయినఁగాని చాలవతనిఁ బొగడ (సభా. ౨ ఆ. ౪౧). ఇట్టి యెడల నొకొక్కఁకప్పుడు తాదర్థ్య చతుర్థ్యర్థక షష్ఠియే ప్రయోగింపఁబడుటయుఁ గలదు. చ..... ...ఁకరలోకనాథ్యముల్ । గనుటకు నేఁ రిక్కడి సుఖంబులు..... .....(ఆర. ౪ ఆ. ౧౭౬). ఇట్లై శక్తార్థకాది యోగముండిను దాదర్థ్య చతుర్థ్యర్థ షష్ఠీస్థానముందే దుమున్నర్థక నుజి నెన్నఁదగును గాని భావార్థక నుజి నెన్నరాదు. క.....బ్రాహ్మణులకుఁగా । క.....ఱిరుల కలవియె.....(ఆర. ౪ ఆ. ౧౩౫). దీనిచొప్పననె నుజ్యంతమును దుమున్నర్థకమె యని యెన్ననగును. క. మున సేనల నొక్కెత్తునఁ । గొనఁదలచి కడంగి వచ్చు గురుపుత్త్రుని మా । రొక్కన దృష్ట ద్యుమ్ముని గా । వను శక్తుఁడె నీకు నిచటివారికి నధిపా. (ద్రోణ. ౫ ఆ 3౫౫ ప). చ. విశ్వసం । హారు నఱ కెత్తిపోయి కలహంబున నోర్వఁగ నీయలంతియే (నన్ని. కు. ౪ ఆ. ౪3౭). మ...విశ్వసం । హారు వర్తించు మహోవ్రతోపహతి సేయం బూన నీప్రాప్తియే (నన్ని. కు. ౪ ఆ ౪33). ఉ. చావఁగ నేయు నెవ్వఁడును జాలఁడు (భీష్మ. 3 ఆ. 3౧3). ఉ. వింతయె కామశక్తి యుడివింపఁగ శక్తుఁడె యెట్టివారికిన్ (ఆది. ౭ ఆ. ౫౯ ప). వలయ్యాదుల కర్థవిశేషములందుఁ బృథక్ ప్రయోగమును బ్రథమపురుషైకవచనాదీతర స్థలప్రయోగములును గలవు. క. సరసనత్యద్భుతనిక్రు!

పరిణతి సూడఁ గనుదోయి పదివేల్ వలయున్ (కర్ణ. 3 ఆ. 203) (చూడు. శ. ర. వలయుశబ్దము). ఆ-వె. ఇట్టి వర్తనముల నెప్పుడు పాండవులకుఁ । దగిలి ప్రీతిసేయఁ దగితిఁ గాని (ఆర. 2 ఆ. 30ఓ) (ఇచట 'చేయన్' అనునది భావార్థకము కాదు. తుదుర్థక సఙ్ఞాంతము. ఉ. నా భుజవీర్య విక్రమగుణంబులకుం దగుచున్న యీ ధను । ర్లాభము (సభా- 1 ఆ. 1ఓ2) పర్యవృత్తము - కొడుకులపల్కు వినికూడదు నాక దురాత్ముఁడై (ఆది. 6 ఆ. 230). క. తగునిది తగదని యెవలో। వగవక.....(ఆది 1 ఆ. 22 ప). క.....నీకు దురాగ్రహ మగునే (ఉద్యో. 3 ఆ. 330). (అగునే = తగునా!)

నన్నయ. 310 విషయము

భవేత్కఃస్త్రీగమా న్నాద్ను । ఉత్వం తస్మిన్ పరే భవేత్ । క్త్వార్థే చ వ్యతిరేకార్థే । థాతోస్తత్రైవ మి ర్భవేత్. (విక్ర. క్రియా. 21 కారి. అహో. 2102 పుట).

కల్పతరువు. 310 విష:—భవేత్క ఇత్యాది పూర్వార్థమునకు 310 విషయమున వ్యాఖ్య చేయఁబడెను. కవర్ణక ప్రస్తావమున వ్యతిరేకక్త్వార్థక 'క' ప్రత్యయమును గట్టి వ్యతిరేకార్థక ప్రస్తావమున వ్యతిరేకభావార్థక 'మి' ప్రత్యయమును నుపదేశింపఁబడుచున్నవి. వ్యతిరేకార్థే క్త్వార్థే చ=వ్యతిరేక క్త్వార్థమున, థాతోఃక= థాతువునకు, కః = 'క' ప్రత్యయ మగును - చళ్బర్బరుహిరుచే బూర్వార్థకునుండి 'కః' అనునది యాకృష్ట మగుచున్నది. "వ్యతిరేకాదౌ భావిని చాత్ స్యాత్" అను చొప్పున థాతువుతుదిని "అత్వము" నిల్చును. ఉదా:—చేయు+అ+క = చేయక= 'అకృత్వా' అని యర్థము. తత్రైవ = ఆ వ్యతిరేకార్థమునందె, థాతోఃక = థాతువు నకు, స్వార్థే = థాత్వర్థమునందు, మిఃక = 'మి' ప్రత్యయము, భవేత్ = అగును. 'స్వార్థే' అనునది 'నాద్నుఃకపర్మకఃస్యాత్ । స్వార్థే' అను మూలభూతచింతామణి సూత్రమునుండి యను వృత్తరుగుచున్నది. "థాతోస్స్వార్థే వ్యతిరేకార్థే"అనఁగా వ్యతిరేకవిశిష్ట థాత్వర్థమునం దనున్వయము లభించుచున్నది. వ్యతిరేక విశిష్టభావార్థమున థాతువుతుదిని 'మి' ప్రత్యయము నిల్చునని పర్యవసితమగుచున్నది. "వ్యతిరేకాదౌ భావిని చాత్ స్యాత్" అను చింతామణిసూత్రముచొప్పున థాతువు తుదిని 'మి' ప్రత్యయమునకుఁ బూర్వమున 'అత్వము' నిల్చును. ఉదా:—చేయు+అ+మి = చేయమి = 'చేయకుండుట - చేయకపోవుట' అనియర్థము. ఇట్లె - వండమి - చదువమి - తినమి- మొ. వ్యతిరేకక్త్వార్థము ముందు విస్తరింపఁబడును. (విష. 310). ఆంధ్రశబ్దచింతామణి "పునరాగమఃక్రియాణామ్" అనుసూత్రముచే

సాధించురూపములనే యథర్వణుఁ డిట్లు వివరించెను. (చిం. వి. ప. ౧౧౧ విష).

ప్రయోగములు:—క. సమరవిముఖత్వమును రణ । విముఖులఁ జంపుటయు శరణు వేఁడిన రక్షిం । పమియును యాదవవంశో । త్తములం దివి గలవె చెప్పు దారుక తనకూ (ఆర. ౧ ఆ. ౧౭౦). (రక్షింపమి = రక్షింపకుండుట 'రక్షించుట' అను దానికి వ్యతిరేకార్థము. 'మి' ప్రాసస్థలగతము). క.....తనవా । క్యము లంఘింపమికిఁ బ్రస । న్నమనస్కుండై.....(ఆర. 3 ఆ. ౧౪3). సీ. త్రేతాగ్ని లెల్లను దేజరిల్లమిఁ జేసి.....(ఆది. ౧ ఆ. ౧౪౧). క. తమిమించంపలయు నొకఁ డెయ్యుఁగమి నేమే నన్నంతఁ గటకటఁబడి.....(విరా. ౪ ఆ. ౨౨౫) ('మి' ప్రాస స్థానగతము). క. ...వైత్యాన్వయ । మృత్యువయై యెసఁగు నొప్పమికి మితిగలదే. (హరివం. పూ. భా. ౪ ఆ. ౧౬3) (మి. యతిస్థానగతము) క. తమిమించువారిఁ గని చా । లమి వెట్టుదు రైననుం దలంప ననూన । తమయ కడు మెఱయు.....

...(ఉద్యో. ౨ ఆ. ౪౦).

బాలవ్యా. వ్యతిరేకభావంబున మిజియగు. 32.

౩౧౦ I విషయము. వ్యతిరేక విశిష్టక్రియాభిధాయి ధాతువునకు మిజి యగు - వండమి - పండమి.

సంజీవని. 3౧౦ I విష:—వ్యతిరేకభావార్థమునఁగా వ్యతిరేకముతోఁగూడిన ధాత్వర్థము. ఈవిషయమునె సూరి వివరించుచున్నాఁడు. వ్యతిరేకముతోఁ గూడిన వ్యాపారమును దెల్పు ధాతువునకు మిజిప్రత్యయ మగునని యర్థము. మిజి జీత్తు గాన బా. క్రియా. ౩౦ సూత్రముచొప్పున ధాతూకారమున కాదేశముగా 'అ' కారమువచ్చును. వండు+అ+మి = వండమి = వండకుండుట. ఇట్లె - పండు+అ+మి = పండమి = పండకుండుట. కల్పతరువున దీనికిఁ గనిప్రయోగములు యతిప్రాస స్థానగతములు చూపఁబడెను.

వన్నయా. క్త్వాభూతితోయోః క్రియాన్త స్యేత్. (ఆం. చిం.

౩౧౧ విషయము. క్రియా. ౬ కారి. అహో. ౪౭౪ పు).

కల్పతరువు. 3౧౧ విష:—౨౯౬ విషయమున నీసూత్రము వ్యాఖ్యాత మయ్యెను. క్త్వార్థరుందును భూతార్థరుందును క్రియ తుదిని 'ఇ' వర్ణకము నిల్చు నని యర్థము. క్త్వార్థరుందనఁగా సంస్కృతమున "క్త్వా" ప్రత్యయము వచ్చునర్థము నందని యర్థము. "33౨౦. సమానకర్తృకయోఃపూర్వకాలే (3-౪-౨౧) సమాన కర్తృకయోఃధాత్వర్థయోఃపూర్వకాలే విద్యమానాద్ధాతోఃక్త్వాస్యాత్. భుక్త్వా వ్రజతి, ద్వివచన మతన్త్రమ్. భుక్త్వా పీత్వా-వ్రజతి....." (సి. కౌ. ఉత్తర

కృదన్త) ఒకక ర్త యనేక వ్యాపారములను జేయునపు డందలి తుది వ్యాపారమునకుఁ బూర్వమందు జరపిన క్రియలను దెలుపుధాతువులకుదిని సంస్కృతమున "క్త్వా" ప్రత్యయము వచ్చును - లెల్లున 'ఇ' ప్రత్యయ మగును. భుక్త్వా వ్రజతి = భుజించి వెళ్ళుచున్నాఁడు. "సమానక ర్తృకయోఃపూర్వకాలే" అనుచోటి ద్వివచనము లెక్కించునది కాదు. భుజించి త్రాగి వెళ్ళుచున్నాఁ డనియు నిట్లు క్త్వా ప్రత్యయ మనేకధాతువులకు రావచ్చును.

ఇట్లు పాణినీయమునఁ జెప్పఁబడియున్నను నిందులకు విరుద్ధముగు ప్రయోగములు మహాకవుల కావ్యములందుఁ గన్పట్టుచున్నవి. "శ్లో. అనుభవతి కచీస్థం సాధ్వసాచీముఖాభి । ర్న సహ సహచరీభి ర్నన్దనాన్ద ముచైర్లబ్ధ్వేతి మతి రుదయాసీ త్పతీణాఁ ప్రేక్ష్య భైమీం।విపినభువి సఖీ స్సార్థ మాబద్ధఖేలామ్" (నైష. అపర్ణ. ౧౦౯ శ్లో.) ఉద్యానమునఁ జెలులతోఁగూడి క్రీడించు దమయంతిని జూచి భ్రుతాచి మున్నగు నప్సరసలతోఁగూడి నందనవనమునఁ గ్రీడించు శచి కిట్టి యానందము గల్గ లేదను బుద్ధి హంస కుదయించెనని పై శ్లోకమున కర్థము. ఇందు 'దమయంతిని జూచి హంసకు బుద్ధి యుదయించెను వాక్యమున భిన్నకర్తృకత్వమునందును 'క్త్వా' ప్రత్యయము వచ్చుట సంభవించి యున్నది. చూచుటనుఁ గర్త హంస; ఉదయించుటకుఁ గర్త బుద్ధి. ఇట్టియెడల 'స్థితస్య=ఉన్నట్టి' అను పద మథ్యాహృత మగుచున్నదనియు దమయంతిని జూచి యున్నట్టి హంసకు బుద్ధి యుదయించె నని యన్వయించినచో వ్యాకరణవిరోధము తొలంగుననియుఁ బండితులు సమర్థించుచున్నారు. అట్టి యన్వయమునఁ 'దమయంతిని జూచియున్నట్టి' అనుచోఁ జూచుటకును నుండుటకును గర్త హంస యొక్కటే యగునుగాన సమానకర్తృకత్వమునకు భంగము లేదని తాత్పర్యము. "ప్రేక్ష్యేతి క్త్వా ప్రత్యయాన్తస్య అనన్తర క్రియయాసమానకర్తృత్వనియమాత్ స్థితస్యేతి పతీణా ఇత్యస్య విశేషణ మథ్యాహార్యమ్" (జీవానన్దవ్యాఖ్య). "ఏకకర్తృకత్వా భావాత్ క్త్వా ప్రత్యయానుపపత్తౌ స్థితస్యేత్యథ్యాహార్యమితి" (ప్రేమచంద్రన్యాయరత్న విరచింతాన్యయబోధినీవ్యాఖ్య) "అత్ర క్రియాణామేక కర్తృత్వ ఏవక్త్వాచ్ స్యాత్ -తేన గురా గతే శిష్యో భుఙ్క్తే ఇత్యాదౌ న స్యాత్ -కిన్తు పుత్రం దృష్ట్వా సుఖం భవతి - శత్రుం దృష్ట్వా దుఃఖం భవతీత్యాదౌ స్థితస్యేత్యథ్యాహారా దేకకర్తృకత్వే క్త్వాచ్" (ముగ్ధ. ౧౧౬౬ సూ. దుర్గాదాసవ్యాఖ్య). ఇట్టి ప్రయోగములు సంస్కృతమున ననేకములు గలవు. శ్లో. యద్దృష్ట్వా నాఽపరం దృశ్యం।యం జ్ఞాత్వా న పునర్భవఃయజ్జ్ఞాత్వా నాఽపరం జ్ఞేయం । తద్ బ్రహ్మేత్యవధారయేత్ (శ్రీమచ్ఛంకర భగవత్పాదకృతాత్మ

బోధము. ౫౫ శ్లో.) 'యద్ - జ్ఞాత్వా స్థితస్య అపరం దృశ్యం న భవతి' అనురీతి నిందును 'స్థితస్య' అనుదాని యథ్యాహార మావశ్యకమె. ఇట్లె నోరు తెఱచికొని పరుండెను మున్నగుచోటులయందు సమానక ర్తృక క్రియలలోని పూర్వకాలి కత్వము వివక్షౌధీనమునియు గ్రహింపవలయును. "యద్యపి కంసపతనాన్తరమేవ ఋషత్కారో భవతి తథాపి ఋషదితి కృత్వా కంసః పతతి ఇత్యాదౌ ఋషత్కారస్య పూర్వకాల వివక్షయా క్త్వాచ్ స్యాత్. వీవం ముఖం వ్యాదాయ ని ద్రాతీత్యాది" (ముగ్ధ. ౧౧౬౬ సూ. దుర్గా. వ్యాఖ్య.)

పయి నుదాహరించిన యుద్దేశముతోనే కావలయు నీక్రిందిరీతి నాంధ్రకుహా కవులును ప్రయోగించియున్నారు. క. అనుచారిరుద్దనుఁడు చ। క్రము గ్రక్కు న నేయ రాహుకంఠము దెగి దే। హము ధరణిఁ బడియె.....(ఆది. ౨ ఆ. ౧౯) ఇచట 'కంఠము దెగియున్న దేహము' అనురీతిని 'ఉన్న' (స్థితస్య) అను పద మథ్యా హార్యము తెగుటకు నుండుటకును గర్తకంఠమె యగుటచే సమానక ర్తృకత్వము సిద్ధించుచున్నది. సీ. ఈవెండ్రుకలు పట్టి యీడ్చిన యాచేయి.....రూ। పతి యున్నఁ గని యుడు కాఱుఁగాక.....(ఉద్యో. 3 ఆ. ౧౧౭). ఇచట "కని = చూ దియున్న నాకు" అని యన్వయము. 'నాకున్' అనునది యెట్లు నథ్యాహార్యము కావలసినదె. సమానక ర్తృకత్వసిద్ధికయి 'ఉన్న' (స్థితస్య) అనునది యథ్యాహా ర్యము. "ఆ-వె.....అత్తఱి నాకల। కల మెఱింగి కీచక వ్రజంబు "చ. కడు వెస వచ్చి రూపఱిన కాయము నున్న తెఱంగుఁ జూచి బి। ట్టడలు మనంబునం గదిరి హా యనువారును.....పలవించువారునై (విరా. 3 ఆ. ౫౫ ప.) ఇచట 'కదిరి= కదిరియుండన్' అని యన్వయముగాన 'ఉండన్' అనునది యథ్యాహార్యము. సీ.....భీము గదాహతి భూమిఁ గూలి। యాతనిచేత సర్వాంగంబులందును, గలుగు క్రొన్నెత్తురు కాంక్షఁ ద్రావఁ। బడి మఱి తెగటారి పడి యున్న వాఁడు దు ర్భాషనుఁ డీతఁడు.....(స్త్రీ...౨ ఆ. ౫౫ ప). ఇచట "త్రావఁబడి యుండఁగా" అని యర్థముగాన 'ఉండన్' అను పద మథ్యాహార్యము. ఇట్లె యంతటను నథ్యా హారముచేసి యేకక ర్తృకత్వమును ఘటింపఁజేయవలయును. ద్విపద. ఎనయంగ నారూఢు నేబదియేండ్లుసనియె నీ విట వచ్చి సంయమివర్య (బసవ. 3 ఆ. ౧౧౫౯) సీ. వెఱపులు పై కొని.....కామ మలరి.....చింతలు విజృంభించి..... ...విముగ్ధతలు బలసి.....ఎ-గీ. గోవిందునిఁ దగిలిరి.....గోపకాంతలు... .....(హరి. పూర్వ. ౮ ఆ. ౧౮౮ ప). ఇట క్త్వార్థకము లన్నిటిచోటులందును 'ఉండన్' అనునదియె యథ్యాహార్యము.

సమానాశ్రయంబులం బూర్వకాలంబునం దిగ్ధకం బగు. 3ఆ.

బాలవ్యాకరణ వివరణము. ఏకాశ్రయంబులగు క్రియలలోపల నెయ్యది పూర్వకాలికంబగుం దద్వాచియగు ధాతువున కివర్ణకంబగు.

3౧౧ I విషయము. ఇదియొ క్త్వార్థంబు నాఁబడు, వండి - పండి - విని - కని. సమానకర్తృకంబు లనక సమానాశ్రయంబు లనుటం జేసి చైత్రునిచేత మైత్రుండు కొట్టఁబడి మడిసె నిత్యాది సిద్ధంబయ్యె.

సంజీవని. 3౧౧ I విష:—సమానాశ్రయంబు లనఁగా నేకాశ్రయంబులని సూరియే వివరించెను. ఒకకర్త నాశ్రయించియున్న క్రియలలోఁ బూర్వకాలమును బోధించుధాతులకు 'ఇ' ప్రత్యయము వచ్చునని యర్థము. ఉదా:—రాముఁ డన్నమును వండి దాని భుజించి కొంతసేపు విశ్రమించి వచ్చెను. అనుచో 'అన్నమును వండుట భుజించుట విశ్రమించుట' అను క్రియలు మూఁడును వచ్చుటకుఁ బూర్వకాలికములె. నాలుగుక్రియలకును రాముఁడే కర్త. నాలుగుక్రియలను రామునే యాశ్రయించియున్నవి. ఇదియొ క్త్వార్థక మనఁగా నీ 'ఇ' ప్రత్యయమె క్త్వార్థక మని వ్యవహరింపఁబడుచున్న దని తాత్పర్యము. క్త్వార్థకమనఁగా సంస్కృతమునందలి క్త్వాప్రత్యయమయొక్క యర్థము గలదనిభావము. పాణినీయమున "సమానకర్తృకయోఃపూర్వకాలే" అని చెప్పఁబడియున్నను గట్టుచెప్పుట యాంధ్రమహాకవిప్రయోగానుకూలము కాదనియు సమానాశ్రయముల కని తెలుఁగునఁ జెప్పికొనుట యావశ్యకమనియు సూరి "సమానకర్తృకంబు లనక సమానాశ్రయంబులనుటంజేసి చైత్రునిచేత మైత్రుండు కొట్టఁబడి మడిసె నిత్యాది సిద్ధంబయ్యె" అను వాక్యముచే విశదపఱిచెను. సూరి యుదాహరించిన వాక్యమునఁ గొట్టుటకుఁ గర్త చైత్రుఁడు, మడియుటకుఁ గర్త మైత్రుఁడు. ఇట్లీవాక్యమున "కొట్టుట, మడియుట" అను రెండుక్రియలను విభిన్నకర్తృకములగుటంజేసి సంస్కృతపద్ధతిని క్త్వాప్రత్యయము రాఁజాలదనియుఁ దాను జెప్పినరీతిని, "కొట్టంబడుట యను క్రియాఫలమును మడియుటయు మైత్రునొక్కనినే యాశ్రయించి యుండుటచే నవి సమానాశ్రితములగుటం జేసి క్త్వాప్రత్యయము వచ్చుట కవకాశము కల్గెననియు సూరి యాశయము. "సంస్కృతంబులోఁ నీ వాక్యంబు తెలుంగనందువలెఁ గ్త్వార్థకంబుతోఁ బఠింప వలను పడదు. 'చైత్రేణ హతో మైత్రో మమార' అని కిర్మార్థకిక్త ప్రత్యయాంతంబుతోఁ రచింపఁబడును. భాషల శైలిఁ జేసి వాక్యంబులు తాత్పర్యంబులో నేకంభైనను

రచనంజేసి భిన్నంబు లగును" (బా. గు. ప్ర. 330 పుట; ద్వి. ము.) అని గుప్తార్థ ప్రకాశికా వ్యాఖ్యాత వివరించెను. ఈ వివరణము బా. సా. వే. వ్యాఖ్యాత స్వీకరించి యొక్కించెను. బాలవ్యాకర్తగాని తద్వ్యాఖ్యాతలుగాని వెరుకఁ గల్ప తరువులో (3౧౧ విష.) జూపఁబడినరీతిని సంస్కృతముంచును నిట్టియెడల క్త్వాప్రత్య యముతోడి ప్రయోగము సమ్మతమెయని గ్రహింపరైరి. మఱియుఁ జైత్రునిచేతఁ గొట్టఁబడఁగా మైత్రుండు పడిసె ననురీతిని సమానాశ్రయంబులం బూర్వకాలంబు నందు భావలక్షణార్థక నిజవచ్చుటయుఁ బ్రసిద్ధమెయగుటఁజేసి (బా. క్రి. రం సూ) సూరిలక్షణ మతివ్యాప్తమగుచున్నది. అట్లై చైత్రునిచేతఁ గొట్టఁబడుటచే మైత్రుండు పడిసె ననురీతిని భావార్థక ట ప్రత్యయఘటితస్థలములందు నద్దాని కతివ్యాప్తి దుర్వారమగుచున్నది. కావున నేకకర్తృకత్వదళమును వీడరాదు. ఈవిషయమునే దుర్గాదాసపండితుఁ డీక్రిందిరీతిని వక్కాణించెను "అత్ర క్రియా ణా మేకకర్తృకత్వే వీవక్త్వాచ్ స్యాత్. తేన గురొా గతే శిష్యో భుఙ్క్తే- ఇత్యాదౌ నస్యాత్." (ముగ్ధబోధ వ్యాకరణము. ౧౧౬౬ సూ. వ్యా.) ఇంతియకాక సూరి సూత్రము "రావుంకంతము దెగి దేహము ధరణిఁ బడియెఁ" (ఆది. 3 ఆ. ౧౯). మున్నగు ప్రయోగములం దవ్యాప్తమును నగుచుండుటచేతఁ బ్రౌఢవ్యాకరణకర్త "ఓగ్యాకచో భూతార్థ కాసనూపక క్రియ హేత్వర్థకంబు నగు" (ప్రౌఢ. క్రియా. ౧౫౬ సూ.) అని సూత్రించి "రావుంకంతము దెగి....." మున్నగు నుదాహృతులను జూపెను. దేహము ధరణిఁ బడుటకుఁ గంతము తెగుట హేతువగుచున్నది గాన "తెగి" అనుచోట "ఇ" ప్రత్యయము హేత్వర్థమున వచ్చెనని కాత్పర్యము. ఇట్టి స్థలములుసైతము వెరుకఁ బ్రాసిన (3౧౧ విష.) ముగ్ధబోధవ్యాఖ్యాత ప్రాఁతచొప్పున కంతము 'తెగియున్న దేహము ధరణిఁ బడియె' అనురీతిని 'ఉన్న' శబ్దాధ్యాహారముచే సమర్థితముగుచున్నది. ఇది యిట్లుండఁగాఁ ద్రిలింగలక్షణశేష సూత్రముసైత మంతటను గార్యకారి కాలేదు. వెరుక నుదాహరించిన (3౧౧ విష) ప్రయోగములు కొన్నిటిలో హేత్వర్థకత్వముసైతము కానరాదు. "ద్విపద. ఎసయంగ నార్నూఱు నేఁబది యేండ్లు । నసియొ నీ విట వచ్చి సంయమివర్య" (బసవ. 3 ఆ. ౧౧౫౯). ఇట సంయమివర్యుఁడు వచ్చుటచేత నార్నూఱు నేఁబదియేండ్లు సనలేదుగదా. ఇట్లె యచటి తిక్కయజ్వప్రయోగమునందును హేత్వర్థకత్వము కుదురుపడలేదు. సీ.....భీము గదాహతి భూమిఁ గూలి । యాతనిచేత సర్వాం గంబులందును, గలుగు క్రొన్నెత్తురు కాంక్షఁ ద్రావఁబడి మఱి తెగటారి పడియున్న వాఁడు దు, శ్శాసనుఁ డీతఁడు.....(స్త్రీ. 3 ఆ. ౫౫౬ ప.) ఇందు "కూలుట,

[బా. క్రి. 3వ సూ.] ఉండు ధాతుజరూపాధ్యాహారమున నర్థవిశేషసంగ్రహము.

తెగటారుట, పండియుండుట" అను క్రియలకుఁ గర్త దుశ్శాసనుఁడు త్రాగుటకుఁ గర్త భీముఁడు. పానక్రియాఫలాశ్రయము రక్తము గుటచే సరూపాశ్రయత్వమును లేదు. దుశ్శాసనుఁడు భీముగదాహతిచేఁ గూలి పడియున్న వాఁడని చెప్పఁబడుటచే, బడియుండుటకు రక్తము త్రాగఁబడుట హేతువు కానేరదు. గదాహతి చేఁబడి యున్నపిమ్మటనే యాతనిరక్తము భీమునిచేఁ ద్రాగబడెను. ఇచటఁయితము, "భీమునిచే రక్తము త్రాగఁబడి యుండఁగాఁ దెగటారి పడియున్న వాఁడు దుశ్శాస నుండు" అనురీతిని 'ఉండఁగా' అనుదాని యధ్యాహారమునే సమానకర్తృకత్వము సుఘటిత మగుచున్నది. త్రాగుటకును నుండుటకును గర్త భీముఁడనియు, గూలుట కును దెగటారుటకును బడియుండుటకును గర్త దుశ్శాసనుండును నగుటచేత సమాన కర్తృకత్వము కుదురుపడుచున్నది. ఇట్లుండు ధాతురూపాధ్యాహారముచే "సమానకర్తృకయోఃపూర్వకాలే" అను పాణినీయసూత్రంబలి క్త్వాప్రత్యయలక్ష ణము నిర్బాధ మగుచున్నదనియు సంస్కృతభాషారీతిని బాగుగఁ జూచికొనక సూరి ప్రభృతులు చేసిన సవరణములు సరికావనియు గ్రహింపవలెను. ఇట్లె "క్త్వార్థకంబు కొన్నియెడల విశేషార్థకంబు నగు. (గాణ. క్రియా. 302 సూ.) ఉదా:—ఇచటి కిమ్మునివరేణ్యుఁ। డేతేర దొరకొని యొన్ని యో నాళ్ళయ్యె.....కళా. 3 ఆ. 30. (దొరకొని = మొదలుకొనుట).....మఱి యిట్టపేగి యొఱుంగవు (పేగి= పేగుట) (కళా. 3 ఆ. 178).....అనుభవించి యొఱుంగ (అనుభంవి = అనుభ వించుట) పిలిచి పుచ్చనలయు (ఉషో. 1 ఆ 32). (పిలిచి = పిలుచుటకు)....." అనుగాణపత వివరణకర్త చూపిన ప్రయోగములుసంగతము "పేగియొఱుంగవు = పేగియుండుట యొఱుంగవు" అనురీతినె యుండుధాతుజ రూపాధ్యాహారముచేతనె సమర్థితములు కానోపును.

సంస్కృతమున "సమానే ఒనఖ్ పూర్వే క్త్వో ల్యప్ (8-1-32) అవ్యయ పూర్వపదే ఒనఖ్ సమానే క్త్వో ల్య బాదేశః స్యాత్. తుక్ - ప్రకృత్య (నిపీయ మొ.) అనఖ్కిమ్ - అకృత్వా....." (సి. కౌ. 333వ సూ.) అనుచొప్పున క్త్వాప్రత్యయస్థానమున ల్యప్పు వచ్చుటయుఁ గలదు. కావున నీ 'ఇ' ప్రత్యయ మును "ల్యబర్థక" మనియు వ్యవహరింపనగును. "గ్రహించి = గృహీత్వా - సంగ్రహించి = సంగృహ్య" అని యిట్లవ్యయపూర్వకత్వమున సంస్కృతమునఁ గల్గుభేదము తెలుంగున గల్గదు.

"మిక్కిలు. దే. అ - క్రి. విశే - అతిశయించు" (శ-ర). అనుచొప్పున "మిక్కిలు ధాతు క్త్వార్థకరూపము 'మిక్కిలి' యగును. క. తలఁదలతోఁ దాటిం

చినఁ । దల మీఁఅన్ గాలు గాలు దాటించిన మి । క్కిలు.....(ఉ. హరి. ఉ ఆ. శ. ర). అట్లయినను "మిక్కిలి = అధికమైనది" అనురీతిని విశేషణమును గలదు. క. గ్రక్కున నొక్కట నడఁగెను। మిక్కిలి చేతులును వాని మిక్కిలి కన్నుల్ (సభా. ౨ ఆ. ౫౭ ప). క. పాండవుల విభవ మది యా । ఖండలు విభవంబుకంటెఁ గడు మిక్కిలియై । .....(భా. ౨ ఆ. ౧౦౪). నీ.....ధేనువు మిక్కిలి మానవులకు (అశ్వ. ౨ ఆ. ౧౬౧). ద్విపద. కరమర్థి మిక్కిలి కన్నిచ్చుటకును (బసవ. ౪ ఆ. ౩౦౮.) (మిక్కిలి కన్ను = ఈశుని మూఁడవకన్ను)

"ఎత్తుకొని=ఎత్తుక=ఎత్తుకు"అనురీతి నను ప్రయుక్తమగు కొనుధాతువు క్త్వార్థక రూపము 'క-కు' అను నాకారములతో నర్వాచీనకవులచేఁ బ్రయుక్తమగుచున్నది. నన్నయాధర్వణీయ సమ్మతిగాని భారతాది ప్రాచీన మహాకవిప్రయోగసమ్మతిగాని యట్టిదానికిఁ గానరాదు. "శబ్దరత్నాకరములోని 'చీకిలించు' అనే శబ్దము క్రింద కాశీఖండములోని 'చీఁలించుక యుండు' అనేపద్యము నుదాహరించినారు....., కాని వ్రాతప్రతులలో 'చీకిలించుకొనియుండు' అనియున్నది" (బాలక. ౧౭౯ పు). ఆముక్తమాల్యదాదులలోని 'పట్టుక - పట్టుకు' అనురూపములు పెక్కు బాలకవిశేరణ్వమున నుదాహరింపఁబడెను (౧౮3 మొ. ౧౯౦ పుటలు) కాని- '(పట్టు) క' - అనియో ? '(పట్టు) కు' అనియో నిర్ణయింపఁజాలు యతిస్థానగత ప్రయోగ మొక్కటేని చూపఁబడలేదు. వాడుకలో 'పట్టుకు - తీసుకు' అనురీతి నుకారము వినఁబడుచున్నది.

నన్నయా	భవేత్కఃస్త్రీసమా న్నామ్ని । ఉత్వం తస్మిన్ పరే
ధర్వణీయము.	భవేత్ । క్త్వార్థే చ వ్యతిరేకార్థే । (నిరు. క్రియా
౩౧౭ విషయము.	౨౧ కారి. ఆహో ౫౦౭ పుట.)

కల్పతరువు. ౩౧౭ విష: ఈకారికలకు 3౧౦ విషయమున వ్యాఖ్యచేయఁబడెను. వ్యతిరేకార్థే క్త్వార్థేచ = వ్యతిరేక క్త్వార్థమునందును, కఃక ప్రత్యయము, భవేత్=అగును. 'వ్యతిరేకాదౌ భావిని చాత్ స్యాత్' అను చొప్పున (౭౯ఓ విష.) ధాతువుతుదిని 'అ త్వము' నిల్చును. చేయు+అ+క = చేయక = 'అకృత్వా' అని యర్థము. "పునరాగమః క్రియాణామ్" అను సాంధ్రశబ్ద చింతామణి సూత్రమున సాధింపఁబడు రూపములనే యిట్లధర్వణుఁడు విశేదీకరించుచు వచ్చెను. (చిం. వి. ప. ౧౧౧ విష.) ఇది క్త్వార్థమునకు వ్యతిరేకమాత్ర మే యగుటఁజేసి యిందును సమాన కర్తృకత్వాదినియమము లావశ్యకములే యని యెఱుంగునది. ఉదా:—వాఁడు చదువక చెడెను. చదువుటకును జెడుటకును 'వాఁడు' అనునదే కర్త. అట్టి యేకర్తృక

క్రియలలోఁ బూర్వకాలికమును చదువుటను దెల్పు చదువుధాతువునకు 'క' ప్రత్యయము వ్యతిరేకార్థమున వచ్చెను. ప్రయోగములు:—క. సకలఱ త్రిభయుంకరు। నకు భార్హద్రథికి నని మొనన్ మూర్ఛానానో। పక వలియం భాఱఁడె యీ। ముకుందుఁడు భయాతిరేకమునఁ బది మూఱుల్ (రభా. 3 ఆ. 8౬ ప. భట్టారక ప్రయోగము-ప్రాసగతము). సీ. వినవమ్మ తృణముష్టిఁ గొనివాఁడు వీచుఁడు, నంబగ్ని యుదయించి యతనివంటిలయురు నంతకు నింధనము లపేక్షింపక యుడుగక ముడుచు నుండు మఱియు (ఆర. 3 ఆ. ౧౯౭) ఆ-వె-చదువకయును నాకు సర్వవేదంబులు। సర్వశాస్త్రములును సంభవిల్ల। వలయు నని తలంచి వదలక నిష్ఠతో। నుగ్రతపముఁ జేయుచున్నవాఁడ (ఆర. 3 ఆ. ౩౫౮). ఈపద్యమునందు, చదువకుండుటకు నస్మదర్థకమగు నేను (యవక్రీతుఁడు) కర్త. సంభవిల్లుటకు సర్వవేదములు శాస్త్రములును కర్తలు. ఇట్లు సమానకర్తృకత్వము లేదు. కావున "చదువకయున్న నాకు సర్వవేదములు సంభవిల్లవలయు" అనురీతిని 'ఉన్న' అను దాని యథ్యాహార మావశ్యకము. ఇట్లెయంతటను నెఱుఁగునది, (3౦౯-3౦౯ I విష.). ఇట్టియెడల సూరిగారి సమానాశ్రయత్వముగాని ప్రౌఢవ్యాకర్త హేత్వర్థముగాని సమర్థింపఁ జాలవు గదా. 'వారక - ఉఱక, వారని - ఉఱఁడు' మున్నగురీతిని "వారు - ఉఱు" ధాతువులకు వ్యతిరేకార్థకత్వముండె ప్రయోగము మహాకవిసమ్మతము. క. అడవికిఁ బువ్వులు దేరఁగ। వడి నరిగిన కచునిఁ జంపి వారక దనుజుల్। (ఆది. 3 ఆ. ౧౧౪). క. కడు నసుర క్షియు నేర్పును। గడఁకయుఁ గలవారి సుఱక కడవఁగ నెగ్గుల్। నొడి వెడు విభీకశూన్యలఁకడ నుండెడు నంతకంటె: గష్టము గలదే (ఆది. 3 ఆ. ౧౪౯). చ. ఉఱఁడు సురేంద్రు నైన బలియుండు హిడింబుఁడు..... (ఆది. ౬ ఆ. ౧౯౫. ఉఱఁడు - ఉఱుధాతువ్యతిరేక ప్రథమపురుషైకవచనము). క. వారని యలజడి పడియెడు। వారల చూ యేడుగడయు వారికి నధిపా (ఉద్యో. 3 ఆ. 8౬. వారని వ్యతిరేకార్థకవిశేషణము). "ఉఱు...స-క్రి-లఱ్ఱ్యపెట్టు.....(దీనికి వ్యతిరేకము నంద ప్రయోగము కానఁబడుచున్నది" (శ-ర). "వారు...వై-అ-క్రి-ఉడుగు... (దీనికి వ్యతిరేకక్వార్థమందును, వ్యతిరేకార్థక విశేషణమునందును మాత్రము ప్రయోగములు కానఁబడెడి)" (శ-ర).

భాలవ్యా. కజి వ్యతిరేక క్వార్థంబునం దగు. ౬౯

౩౧౭ I విష. వండక - పండక - కొట్టక - తిట్టక.

సంజీవని - 3౧౭ I విష:—కజి జీత్తుగాన భా. క్రియా. ౩౦ సూత్రము చొప్పున ధాతువుతుది 'ఉ' కారమునకు 'అ' కారాదేశమగును. వండు+అ+క = వండక. ఇట్లె తక్కినరూపముల రూపసాధనప్రక్రియ నరయునది.

వ్యతిరేకాదౌ భావిని చాత్ స్యాత్. (ఆం. చిం.
నన్నయాథర్వ క్రియా. ఓ కారి. అహో. ౪౭3 పుట).
3౧3 విష. తుమున్నర్థక నాన్తేన । మి సమాసః క్వచి ద్భవేత్
(విక్ర. క్రియా. ౨౨ కారి. అహో. ౫౧౨ పు.)

కల్పతరువు. 3౧3 విష:—పైచింతామణి సూత్రమునకు ౨౯౬ విషయమున వ్యాఖ్య చేయఁబడెను. వ్యతిరేకాదర్థక క్రియారూపములందును భవిష్యదర్థక క్రియలందును ధాతువుతుదిని 'అత్వము' నిల్చునని యర్థము. కావున నాదిశబ్ద గ్రాహ్యములగు తుమర్థ భావలక్షణార్థములందును ధాతువు తుదిని 'అత్వము నిల్చును. అన్యే ద్రుతప్రకృతయ ఇత్యాదిసూత్రముచే నది ద్రుతప్రకృతిక మగును ఉదా:—చదువు+అ+న్ = చదువన్ = చదువుట నిమిత్తము. చదువఁగన్. వాఁడు చదువ వచ్చెను = వాఁడు చదవుటకొఱకు వచ్చెను (చూ. 3౦౯ I విష). వాఁడు చదువ నేను వింటిని=వాఁడు చదువఁగా నేను వింటిని=వాఁడు చదువఁగ నేను వింటిని అహోబలపతియు నీరూపములు నిట్లె సాధించెను. "వ్యతిరేకాదర్థేచ అస్త్యనుబన్ధే పరేచ క్రియాన్త్యవర్ణ స్యాకారాదేశ: స్యాత్. ఘటింపఁడు-ఘటింపింపఁడు. చేయుం పక-ఆదిశబ్దేన ఘటింపలేఁడు - ఘటింపరాఁడు - ఘటింపవచ్చు - ఘటింపనయ్యె - ఘటింపఁగన్ - ఇత్యాది స్థా: - (తుమూదర్థా:). నన్ను వర్తిలఁజేసెన్ - నన్ను ఘటింపఁజేసెన్ ఇత్యాది ణిజర్థవివరణవాక్యమ్. నా । రాయణభట్టు వాజ్ఞ్యధు రంధరుఁడున్.....నిర్వహింపఁగన్ (ఆది. ౧ ఆ. ౨౫ ప.) ఇత్యాదయ స్సన్నర్థా దయశ్చ గ్రాహ్యా:...అకథితాన్వా ద్రుతప్రకృతికకార్యమ్" (అహో. ౪౭3 పు). సంస్కృతమునందలి 'తుమున్' ప్రత్యయముయొక్క యర్థమునందును, భావలక్షణార్థమునందును 'అస్' ప్రత్యయ మగునని తాత్పర్యము. భావలక్షణార్థ మిచ్చటకు వివరింపఁబడెను. (౨౫3 విష.) అన్యక్రియకు లక్షణభూతంబగు క్రియ భావ లక్షణం బనఁబడునని సూరియు నిట వివరించును. ఇంక తుమున్నర్థము వివరింపఁబడు చున్నది. "తుమున్ ణ్వులౌ క్రియాయాం క్రియార్థాయామ్ (3-3-౧౦). క్రియార్థాయాం క్రియాయాం ముపపదే భవిష్యదర్థే ధాతో రేతౌ స్త:-మాన్తకావా దవ్యయత్వమ్. కృష్ణం ద్రష్టుం యాతి. కృష్ణం దర్శకో యాతి....." (సి. కౌ. ఉత్తరకృత్ 3౧౨౫). క్రియాంతరము ప్రయోజనముగాఁగల క్రియ యుపపదమయి యుండఁగా నని యర్థము. "క్రియోద్దేశ్యభూత క్రియావృత్తి ధాతో రుపపదే ఇత్యర్థ:.....కృష్ణకర్మక భవిష్య ద్దర్శనార్థం యాన మిత్యర్థ:. అత్ర యాతీత్యుప పదమ్"(బాలమ.-వ్యా). దర్శనక్రియ కుద్దేశ్యము యానము 'యాతి' అనునది యుప

పదము. యాసము కృష్ణకర్తృకభవిష్యద్గర్భనాశ్యమని యర్థము. ఇట్టి తుమర్థమందుఁ దెల్గున 'అన్' ప్రత్యయ మగును. కృష్ణు దర్శింప నేఁగుచున్నాఁడు. (దర్శించు+అన్= దర్శించన్ = దర్శింపన్) = కృష్ణుఁ జూడ నేఁగుచున్నాఁడు. 'ఏఁగుచున్నాఁడు' అను నది యుపపదము. 'తిన వాంఛించుచున్నాఁడు' మున్నగు నిచ్ఛార్థక ధాతువు లుప పదము లగునప్పుడు 'ఇచ్ఛ భోజన విషయక మగుచుగాని భోజనప్రయోజనికము కాదు. క్రియాంతర ప్రయోజనికత్వము లేదు. అట్లయినను నచట "తుమ్" ప్రత్య యము వచ్చునుగాన నెల్లెడలను వర్తించునట్లు సూత్రించుచున్నాఁడు."సమానకర్తృ కేషు తుమున్ (3-3-౧౫౮). అక్రియార్థోపపదార్థ మేతత్. ఇచ్ఛార్థే ష్వేకకర్తృ కేషూపపదేషు ధాతో స్తుమున్ స్యాత్. ఇచ్ఛతి భోక్తుమ్....." (సి. కౌ. 3౧౭౬ సూ). "అత్ర ఇచ్ఛతి తుమ్యుపపదార్థస్య ఇచ్ఛాయాఃభోజనోద్దేశ్యత్వా భావేపి తుమున్" (బాలమ. వ్యా). "పాణిన్యాదౌ ఇచ్ఛార్థేషు ధాతుషు ఉప పదేషు ఏకకర్తృకత్వ మభిహితమ్. (పా. 3-3-౧౫౮). ప్రౌఢమనోరమాదౌతు ఏకకర్తృత్వాభావే క్రియార్థాయాఃక్రియాఃఆసంభవాత్ సర్వత్రైవ తుమున్ ప్రయోగే ఏకకర్తృకత్వ ముక్తమ్" (గిరిశచంద్రవిద్యారత్నకృత (టిప్పణి) ముగ్ధ. వ్యా. ౧౧౬౪ సూ). "తాదర్థ్యే చతుమ్ ధోఃఁ. (వృత్తి) (ధాతోఃఁ) చతుమ్ స్యాత్ తాదర్థ్యే, కృష్ణం ద్రష్టుం యాతి." (ముగ్ధ. వ్యా. ౧౧౬౪ సూ). "యస్య ధాతో రర్థఃఅన్యథాత్వేర్థస్య ప్రయోజనం భవతి తస్మా ద్ధాతో ర్భావే భవిష్య త్కాలే చతుమ్ స్యా దితర్థఃఁ...అత్ర క్రియయో రేకకర్తృత్వే సత్యేవ చతుమ్ స్యాత్. తేన విప్ర మన్నం భోక్తుం నిమన్త్రయతే ఇతి నస్యాత్ - అన్నభోజనాయ విప్రం నిమన్త్రయతే ఇత్యేవ స్యాత్" (దుర్గా. వ్యా.). తాదర్థ్యార్థమునఁ గ్రియల కేకకర్తృ కత్వమందు 'తుమ్' ప్రత్యయ మగునని యర్థము. ఇట్టియెడల 'తుమ్' ప్రత్యయ మును దాదర్థ్యచతుర్థియుఁ బాక్షికముగ రావచ్చును. కృష్ణుఁడు భుజింప నేఁగు చున్నాఁడు=కృష్ణుఁడు భోజనముకొఱ కేఁగుచున్నాఁడు. భుజించుటకును నేఁగుటకును కృష్ణుఁడే కర్త. సంస్కృతమున నిట్టినియమ మున్నను దెలుంగున లేదు. "కృష్ణుఁడు విప్రుని నన్నమును భుజింప నిమంత్రించుచున్నాఁడు" అని యి ట్లేకకర్తృకత్వా భావమందును "తుమర్థ"మగు 'అన్' ప్రత్యయము తెలుఁగున రావచ్చును. ఇట్టి యేకకర్తృకత్వాభావము తుమున్నంత క్రియలతో సీక్రింకిరీతిగల వ్యతిరేకార్థక సంక్షేపవాక్యము లన్వయించు పట్టులందుఁ గన్పట్టుచున్నది. ఈవిషయము నధర్వ ణుఁడు వివరించుచున్నాఁడు.

తుమున్నర్థక నాస్తేనేత్యాదిఃతుమున్నర్థకనాస్తేన = తుమర్థకమగు 'అన్' ప్రత్యయము తుదిని గలశబ్దముతో, మిసమూసఃఁ = వ్యతిరేకార్థక సంక్షేపవాక్య

మదుగుట, క్వచిత్ = కొన్నియెడల, భవేత్ = అగును. 'మి' ప్రత్యయము వ్యతిరేకభావార్థకము. (చూ. 3౧౦ విష.). సమాసశబ్దమునకు సంక్షేపార్థమును గలదు. కాన మిసమాస మనఁగా వ్యతిరేకసంక్షేపము. "సమాస. ధు. (సమ్. అస్. భుజ్) సంక్షేపే - సకుత్థనే - సమూహారే - వ్యాకరణోక్తే ద్వ్యాదిపదానా మేకపదతాసం పాదకే....." (శబ్దస్తో). ఉదా:—క.....థారుణీప్రజ। కొక నిమిషం బయినఁ బ్రకృతి నుండఁగ లావే (ఆది. ర ఆ. 3౮౯). (ఉండుటకుఁ బ్రజ కర్త. లా వే = లావుగలదా' అనుచో, లావుకర్త). ప్రకృతి నుండఁగన్=ప్రకృతితోనుండు టకు, లావే = శక్తిగలదా; ఉండదని యర్థము. ఇట్టివి వెక్కుఁగలవు. నీ..... విభ్రీ నలుకయు విధికృతంబు। ఆ వె. గ్రహ్మతాంప లావె..... (ఆది. ౮ ఆ. ౧౬౧) తరువోజ .....కర్మవిపాకంబుఁ గడవనంగ, లావె (ఆది. ౬ ఆ. 3౫౦). క..... విధికృతము కడవనేఁగఁ లావే (ఆది. ౮ ఆ. 3౦౪). ఉ.....వారలన్। లావె రణంబులో మన కలంఘ్యబలాఢ్యుల నింక నోర్వఁగా. (సభా. 3 ఆ. ౨౭ 3). క. అవ నీతల సామ్రాజ్యో। త్సవమునకును యోగ్యమైన సతి ద్రౌపది పాం। డవ ధర్మపత్ని నీకం। తవమానము సేయ నేమి యనపాశ్రయయే (సభా. 3 ఆ. ౨౦ 3). తర్వాతి కవుల్లును బ్రయోగించిరి. ద్వి. నెట్టన శరణుల నిలుకడ లరసి। పట్టి చూడంగ నీప్రాప్తియే చెపుకు (బసవ. ర ఆ. ౨౯౧). (బసవ. 2 ఆ. ౫౦). ము..... విశ్వాసం। హారు వర్తించు మహావ్రతోపహతి సేయం బూన నీప్రాప్తియే (నన్ని. కు. ర ఆ. ర33). చ.....విశ్వాసం। హారు నుఱి కెత్తిపోయి కలహాంబున నోర్వఁగ నీ యలంతియే (నన్ని. కు. ర ఆ. ర3౭). క.....గురుపుత్రుని మూ। ర్ధాన ధృష్టద్యుమ్ననిఁ గా। వను శక్యమె నీకు నిచటివారికి నధిపా (ద్రోణ. ౫ ఆ. 3౫౫ ప). ఉ. వింతయొ కాము శక్తి యుడివింపఁగ శక్యమె యొట్టివారి కిన్ (ఆది. 2 ఆ. ౫౯). అహోబలపండితుఁడు 'తుమున్నర్థక నాన్తేనేత్యాది సూత్రమునకు వేఱునిధముగ వ్యాఖ్య చేసెను. కవిజనమండన గాణపతవివరణా దులు దానినె యనుసరించెను.గాణ. క్రి.ర౧ర కా.౮౧ ప) "ఘటింపమి-చేయమి... సమానే 'నానేరమి' ఇత్యాది. 'తుమున్నర్థకనాన్తేనమి సమూనః క్వచి ద్భవేత్ 'ఇత్యుక్తత్వాత్ వానిఁ జూడఁజాలమి ఇత్యాదిసిద్ధమ్. వానిఁ జూపోపమి ఇత్యాదిరూప సిద్ధిస్తు 'క్వచి ద్రూఢ్యాషి సాధుత్వం। దృశ్యతే కవిభాషితే' ఇత్యుక్తే ర్జ్ఞేయా" (అహో. ౫౧౨ ప). ఇది సరికాదు. "చూడన్ = చూచుటకు, చాలమి = సమర్థముకాకుండుట" అని యిట్లు వయిరేతి గలవాని కర్థరుగుటంజేసి యే కార్థీభావ రూపసామర్థ్యము లేమింజేసియు మఱి యే సమాసలక్షణములను లేమింజేసియు

నట్టివి సమాసము లనిపించుకొనవు. అవి వ్యస్తపదములు. "చూపోపు. ద్వ. అ. క్రి. చూడసహించు. క.....భూపాలుఁడు ధనము గలుగు పురుషుల సిరిఁ దాఁ। జూపోపక కొనఁదగదు. (శాంతి. ౨ ఆ. 3౯౬ శ. ర)" అని యిట్లు కోశములం దిది శబ్దరత్నవముగాఁ జూపఁబడినది. ఒక్క మి ప్రత్యయముతోనేకాక వ్యతిరేకార్థకము లన్నిటితోను దీనికి. ప్రయోగములు గలవు (చూ. సూ. రా.ని). కొన్నియెడల మి సమాసమనఁగా వ్యతిరేకసంక్షేపవాక్యము లేకున్నను భిన్నకర్తృక స్థలములందుఁ దుమున్ప్రత్యయము వచ్చుట కలదు. ఆ-వె. కరుణతోడ నాకు వరము ప్రసాదింప। బుద్ధియేని లోకపూజితుండు మనునిభుండు ధర్మతనయుండు దాస్యంబు। వలనఁ బాయువలయు వసుమతీశ. (సభా. ౨ ఆ. ౨౫౯), 'వరము ప్రసాదింపన్' అనుటకు నీవు కర్త. 'బుద్ధియేని = బుద్ధికల్గునేని' అనుచో బుద్ధికర్త.

చదువఁజేసెన్ మున్నగుప్రేరణార్థక స్థలములందును 'చదువన్' మున్నగువి తమర్థకము లేయని యెన్ననగును. ఇవియు భిన్నకర్తృకస్థలగత తుమ్ వర్ణకస్థలములె చ. మదగజఁడఁగించి భూపతి సమాజము నెల్లను నిన్నుఁ గొల్వఁజేయుఁడు ననిపూని... (ఉద్యో. 3ఆ. ౨౮౦ప.) చ...భీష్ముని నెసఁకొల్పి నేనలకు ముఖ్యుఁడ వీవని యఁబ్బఁ జేసి...ఉద్యో. ౪ఆ. ౨౦౭ ప.). 'చైత్రుఁడు మైత్రునిఁ జదువఁజేసెను' = చైత్రుఁడు మైత్రునిఁ జదివించెను.' అనుచో 'చదువన్' అనుదానికి మైత్రుఁడు కర్త. "చేసెను= ప్రేరించెను = ప్రేరణముచేసెను" అనుదానికిఁ జైత్రుఁడు కర్త. ఇట్టిచోటులు భావ లక్షణార్థస్థలములు కానేరవు. (చూ. ౨౫3 విష).

వలయ్యాదిప్రయోగము గల భావార్థమందును వ్యతిరేకార్థాదౌ భావినిచేత్యాది ప్రకృతసూత్రముచే నాదిశబ్దగ్రహిమంజేసి 'అత్వము' వచ్చును. ఇది పదాన్తస్థల మగుటచే అన్యే ద్రుతప్రకృతయ ఇత్యాదిచొప్పున ద్రుతప్రకృతిక మగును. చేయు+ అ+న్+వలయున్ = చేయవలయున్ = చేయుట వలయునని యర్థము. ఈవిషయ మే కేచి న్నాన్తాచ్చేత్యాది సూత్రమున ననువదింపఁబడెను. (చూ. 3౦౯ విష.) తే-గీ. ఒలసి నీపుత్త్రులెల్ల నొండొరులతోడ। నెట్లొడంబడి యుండుదు రట్ల చేయ। వలయు...(సభా. ౨ ఆ. ౧3౧), క. వెలయ విధిదృష్టనయమున। వలయుఁ బరాక్రమము నేయ వసుధేశ్వర.....(సభా. ౧ ఆ. ౧3౧). ఈవిషయమున విపుల ప్రయోగప్రదర్శన పూర్వకముగ వెనుక వివరింపఁబడెను. (3౦౯ I విష).

కర్తార్థమందును భవిష్యదర్థమందును నీ 'అ' త్వము కల్గును. వానిలోనిది పదమధ్యగత మగుటంజేసి "అన్యే ద్రుతప్రకృతయః" అనుచొప్పున ద్రుతప్రకృతి కత్వము కల్గదు. పునరాగమః క్రియూణా మిత్యాదిచే నకారవర్ణాగమము కల్గును.

(౯౯౬ పుట). "సర్వత్ర అకళాక్ష్వాద్యుత్ప్రకృతికకార్యమ్" అను నహోబలపతి యభిప్రాయము సరికాదు (అహో. ౪౭3 పు. ౯౯౬ పుట.). చేయు+అ+న్+పడు = చేయఁబడు మొ. చాలుధాతుజన్యము 'అన్' ప్రత్యయాంతము విశేషణముగఁ గన్పట్టుచున్నది. క. కాలవదినంబు పతిమృతి।కాలంబని మది నెఱింగి కడునిష్ఠమెయిం। జాల థరంబుగఁ బూనెన్ । బాల త్రిరాత్రోపవాస పరమవ్రతమున్ (ఆర.౭ఆ.౨౦౦) లే-నీ.....ఇది చాల నబల దీని । కలుగఁజనదు (ఆది. ౬ ఆ.౨౨౦) 'ఇది బాల యబల' అని పాఠాంతరము వావిళ్ళవారి ముద్రణమునఁ జూపఁబడెను. నాయొద్దనున్న తాళపత్రమూతృకలయందును 'బాల' అని యున్నది. ద్విపద-చాల మే లండ్రు సజ్జన విరోధంబు (హరి ౭ ఆ. ౭౮౬ ప). ళా-చాలన్ గౌరవమొంద...(హరి. పూ. ౬ ఆ. ౧౮౭).

బాలవ్యాకరణ వివరణము. 3౧3 I విషయము.

తుమర్థ భావలక్షణంబులందు నజి యగు. ౪౦. భావలక్షణంబు నా నన్యక్రియకు లక్షణభూతంబగు క్రియ. తుమర్థంబందును భావలక్షణంబునఁదును నజి వర్ణకంబగు. తుమర్థంబు-చైత్రుండు వండను బోయెను. పాకక్రియార్థము పోయె ననియర్థము. భావలక్షణము-చైత్రుండు వండ నతిథి వచ్చెను. ఇచట వండుట లక్షణము. వచ్చుట లక్ష్యము. (3౦౯ I విషయమున బా. క్రి. ౧౨౨ సూత్ర ముదాహరింపఁబడెను.)

సంజీవని. 3౧3 I విష:—తుమర్థ మఁదనఁగాఁ దాదర్థ్యార్థమునందును భావలక్షణార్థమం దనఁగా సతిసప్తమ్యాద్యర్థము నందును 'నజి' వర్ణక మగును. చైత్రుండు వండను బోయెనని తుమర్థోదాహరణము. చైత్రుండు వండుట కొఱకుఁ బోయెనను తాదర్థ్యచతుర్థీఘటిత వాక్యమె పై తుమర్థ ఘటితవాక్యమునకుఁ బర్యాయము. చైత్రుండు వండ నతిథివచ్చె ననునది భావలక్షణార్థోదాహరణము. 'చైత్రే పచతి సతి అతిథి రాజగామ'అనురీతిని సంస్కృతమున నుండు దానికి సరిగఁ జైత్రుఁడు వండుచుండ నతిథి వచ్చెనని తెల్లువాక్యము ప్రయుక్తమగును. (చూ. ౨౫3 వివ.) భావమనఁగా "క్రియ"యని యర్థము. ఏవ్యాపారముచేత వ్యాపారాంతరము లక్షిత మగునో యనఁగఁ దెల్పఁబడునో యట్టి వ్యాపారమును దెల్పు ధాతువుపైని భావలక్షణార్థక 'నజి' వర్ణకము నిల్చునని తాత్పర్యము. అతిథి వచ్చుట చైత్రుఁడు వండు కాలమం దనియర్థము. చైత్రునిచే వండఁబడుచుండఁగా నతిథి వచ్చెననునది కర్తార్థమునందలి యుదాహృతి.

3౦౯ I విషయమున 'తు'శబ్దార్థోదాహృతులు చూపఁబడెను. అందే భావలక్షణార్థక నుబ్బుదాహరణములను విపులముగఁ జూపఁబడెను. ము. అతులోర్వీ సురముఖ్య మంత్రవంతనూహాత్మ్యంబునన్ వాసవచ్యుతుఁడై ముందరతఱుకుఁదురువిషాస్పల్ ద్రూల వాతాశ్యరయోద్ధతి నుద్ధూతవినర్థితాయత బృహద్భావాగ్నివోలెన్ విచేష్టితుఁడై మేఘ పథంబునం దిరుగుచుండెన్ విస్తితుల్‌గా జనుల్ (ఆది. ౨ ఆ. ౩౪ ప) సీ. ఈతని వృద్ధని యొఱఁగి పూజించితే వసుదేవుఁ డుండంగ వసుధతీశ । ఋత్విజుండని విచారించి పూజించితే ద్వైపాయనుం డుండ ధర్మ్యు క్తి । నాచార్యుఁడని వినయమునఁ బూజించితే కృతమతుల్ ద్రోణుండుఁ గృపుఁడు నుండ।...(సభా. ౨ ఆ.౧౧౫.) ఇట్టివి యనంతముగాఁ గలవు. ఇట్టివాని యందెల్ల సూరి యుపదేశించిన లక్ష్యలక్షణ భాపము నుపచరింపఁజేసికొనవలయును.

నన్నయా చు రితి క్రియా పదానాంసర్వేషాం వర్తమానకాలే
౩౧౪ ఐష. స్యాత్ (ఆ. చిం. హలం. ౧౧ కారి. అహో ౪౦౫ పుట.)

కల్పతరువు. ౩౧౪ విష:— ఈకారిక కీవఱకు ఱాఁ విషయమున వ్యాఖ్య చేయఁబడెను. ఎల్లవిధములగు క్రియాపదములకును వర్తమానకాలార్థమున 'చు'వర్ణము చేరును. "సర్వేషా"మ్మనుదాని మహిమచే వర్తమానార్థకవిధేయ విశేషణాభిన్న సమూపక క్రియారూపములందును వర్తమానార్థక ధాతుజవిశేషణము లందును వర్తమానార్థక లాక్షణికావ్యయములందును నీ 'చు'వర్ణము నిల్చునని యర్థము, 'వసతి రనుబన్ధకః స్యా దన్యత్ర లడర్థో వివక్షితస్తత్ర' అని యిట్లు 'లట్టు' యొక్క యర్థము వివక్షిత మగునపుడె 'ఉండు' ధాతుజరూపము లనుబంధముగా నిల్చుననుటచేత వర్తమానార్థక లాక్షణికావ్యయమునందు "ఉండు"ధాతుజరూపాను బంధము నిలువనేరదు. వర్తమానార్థక సమూపక క్రియయందును లడర్థకమి యగు శతృప్రత్యయార్థ విశేషణముసందును మాత్రమె 'ఉండు' ధాతుజరూప మను బంధముగా నిల్చును. సంస్కృతమందలి శతృప్రత్యయాంతము విధేయ విశేషణమె యగుచుఁ గ్రియతోనె యన్వయించునని సంస్కృతవ్యాకరణపండితుల యాశయము (చూ. ౩౧౫ II విష). 'గుణవంతులగుచున్న కొడుకులు గలవాఁడు..... (ఆది. ౮ ఆ. ౨౫). చ. అలఘులు కృష్ణపార్థులు మహోత్సులు యాదవకౌరవాన్వయం । బులు వెలిగించుచున్న నృపపూజ్యులు.....(ఆది. ౮ ఆ. ౨౮౭) మున్నగుప్రయోగము లట్టియాశయమును విరోధించుచున్నవి. కావునఁ దెలుంగున లడర్థకమగు శతృంతము నామాన్వయియె యనకతీరదు. తెలుంగునందలి 'చు'వర్ణాంత లాక్షణికావ్యయమువంటి రూపము సంస్కృతమున లేనేలేదు. 'వచ్చుచున్న

వాఁడు'-అనుదానిని బంధావణిపక్షమున వర్తమానార్థక సమాపక క్రియ, లేదా వర్తమానార్థక విధేయవిశేషణము ననవచ్చును. 'చదువుచున్న పాఠము' అనుదానిలోని 'చదువుచున్న' అనునది వర్తమానార్థక విశేషణము. "వాఁడు చదువుచుం బోవుచున్నాఁడు.అనుదానిలోని"చదువుచు"అనునది వర్తమానార్థక లాక్షణికావ్యయము. (చూ.3౧౪IIవిష). సూరి.'చు'వర్ణమును లడ్రూపసాధనమున వర్తమానార్థద్యోతకముగా విధింపక "ఉపపదంబునకు లట్టుపరంబగునపు డున్నానుబంధంబగు. ౧౩. ఉన్న శబ్దంబు పరంబగునప్పుడు చువర్ణకంబగు. ౧౪" అని (బాల. క్రియా.) యథమార్గమున విధించుకొన్నవాఁడయ్యెను. చువర్ణకము వర్తమానార్థకమునియు దానికిఁ బరముగా "ఉండు" ధాతురూపము నిల్చుననియుఁ బ్రక్రియఁజూపుట యుక్తముగదా.

చువర్ణకంబు ద్రుతాంతంబు క్రియాన్వయంబున
బాలవ్యా. శేత్రర్థంబునం దగు. ర 3.
3౧౪ I విష. చూచుచుం బోవుచున్నాఁడు. చూచుచుం బోయెను-
చూచుచుం బోవఁగలఁడు.

సంజీవని. 3౧౪ I విష:—'చువర్ణకంబు ద్రుతాంతంబు అనఁగా'చున్' ప్రత్యయము శేత్రర్థమునం దనఁగా వర్తమానార్థమునఁ గ్రియాన్వయము గల్గు చుండఁగా ధాతువున కగునని యర్థము. 'చూచుచున్'అనుపదము 'పోవుచున్నాఁడు' అను క్రియతో నన్వయించుచున్నది. ఇట్లె యంతటను నెఱుంగునది. "పోయెను - పోవఁగలఁడు" అను క్రియలు వరుసగా భూతార్థమును భావ్యర్థమును బోధించుచున్నను బోవునప్పటి వరనక్రియ వర్తమానకాలిక మగుటలో విరోధము లేదని సూరి యాశయము నెన్నునది. (విస్తర) (చూ.3౧౪ IIవిష.) బా. క్రి. ౧౪ సూత్రముచే విధింపఁబడిన చువర్ణకము 'ఉన్న' శబ్దపరకత్వమున వచ్చును. ప్రకృత

విస్తర. 3౧౪ I విష:—పయిసూరి యాశయము సరికాదు. "చూచుం బోయెను." మున్నగుచోటులందలి 'చు' వర్ణకము వర్తమానార్థకము కాదు. ప్రధాన క్రియ యనఁగా సమాపక్రియ భూతార్థకముగు నపుడావాక్యములోని గౌణక్రియ యనఁగా దానితో నన్వయించు నసమాపక్రియయు భూతార్థకమె యగుననుట వైయాకరణ సంప్రదాయము. "ధాతుసంబన్ధే ప్రత్యయాః (3-ర-౧). ధాత్వర్థానాం సంబన్ధే యత్ర కాలే ప్రత్యయా ఉక్తా స్తతో ఽన్యత్రాపి స్యుః. తిఙన్తవాచ్య క్రియాయాః ప్రాధాన్యాత్తదనురోధేన గుణభూత క్రియావాచిభ్యః ప్రత్యయాః వసన్ దదర్శ-భూతే ఽట్. అతీతవాసక ర్తృకం దర్శన మర్థః..."(సి. కౌ. తిఙన్త సూ.). "వసన్దదర్శేత్యత్ర లడాదేశః శేతృప్రత్యయో భూతకాలే ఇతి సిద్ధం భవతి" (బాలమ. వ్యాఖ్య).

సూత్రమున విధింపబడిన 'చు' వర్ణకమునకు 'ఉన్న' శబ్దపరకత్వ ముండదు-మఱియు నది 'చు' వర్ణకము. ఇది 'చుఁ' వర్ణకము. ఇది క్రియాన్వయి. అది క్రియతో నన్వ యింపదు.

బాలవ్యా. ఆనంతర్యంబున డు వర్ణకంబు ద్రుతాంతం బగు. ౪౫
3౧౪ II విష జాబిలి తోఁ తెంచుడుం గువలయంబులు వికసిల్లె.

సంజీవని. 3౧౪ II విష:—ఆనంతర్యము—అంతర మునఁగా నెడము - అది లేనిది 'అనంతరము' దాని భావార్థకరూపము - ఆనంతర్యము = వెంటనె-తోడ్తో. జాబిలి తోఁ తెంచుడున్=చంద్రుఁ డుదయింపఁగానే = ఉదయించినతోడనే, కువల యంబులు వికసిల్లెను=కలువలు వికసించెను. దీని ప్రయోగమునఁ గార్యకారణ భావ ముండునని బా. గు. ప్ర. వ్యాఖ్యాత వ్రాయఁగా. బా. సాపే. వ్యాఖ్యలో నది యొక్కింపఁబడెను. (బా. గు. ప్ర. 333 పు. ద్వి. ము) (బా. సా. పే. ౪౧౨ పు). సూరి యిచ్చిన యుదాహృతియందుఁ గార్య కారణభావము గుదిరినను నది సార్వత్రి కము గాదు. ఉ. ఆంబుజమిత్రుఁ డంబుధి లవాంతరితుండగుడుం దదీయతేజంబు జగజ్జనంబులకు శక్యమె కప్పఁగ.....(ఆది. 2ఆ.౨౧) (ఇచట-అగుడున్=అయినంత మాత్రముచే ననియర్థము) కానట్టిది యానంతర్యమునే కాక యర్థవిశేషములను బోధించునని యొఱుంగనగును.

సూరి యిట్లు సూత్రించుట సరికాదనియు నిందలి 'డు' అనునది భావార్థక మనియు 'ట' ప్రత్యయము వంటిదె యనియు 'ట' ప్రత్యయమునైతము 'చా'ర్థకమగు 'ఉను' శబ్దముతోఁగూడి యానంతర్యమును బోధించుననియు 3౦౯ విషయమున విపులముగా విమర్శితమయ్యెను.

భూకార్థానాం తు నఃక్రియాణాం స్యాత్ (ఆం.చిం.
నన్నయభ ౧౨ కా. అహో. ౪౦౫ పు).
థర్వణీయము. క్వచి న్నవర్ణో డే ర్లోపఃక్వచి డ్డోశ్చ తథా భవేత్।
3౧౫ విషయము. క్వచి త్తదర్థే డ యుగం।క్వచి న్నస్యేచ్ఛ లోపవాన్
(నిక్ష. హలం. 2 కారి. అహో. ౪౦౮ పు).

కల్పతరువు. 3౧౫ విష:—భూకార్థానాం క్రియాణామ్ = భూకార్థక క్రియలకు, నఃన వర్ణకము, స్యాత్ = అగును. భూకార్థకముల కని సామాన్య ముగా బహువచనమున నిర్దేశించుటచేత, భూకార్థక క్రియాజన్య విశేషణము లందును, చేదాద్యర్థక లాక్షణికావ్యయములందును నీ 'న'వర్ణకము వచ్చును. క్త్వా భూతదోఃక్రియాంత్య స్యేత్తనుచోప్తున (౪౯౬ విష) నీ నవర్ణకమునకుఁ బూర్వ

ముగ 'ఇ'త్వము కలుగును. అస్యే ద్రుతప్రకృతయ ఇత్యాది సూత్రముచొప్పున నిది ద్రుతప్రకృతిక మగును.

సంస్కృతమున "చేత్ = యది" అనుశబ్దములు వాడునప్పుడు గల్గెడియర్థ మందును, 'అపి' అనునది వాడునప్పటి యర్థమందును, నింకను భూతార్థమందలి భావలక్షణార్థమునందును క్తవదర్థమందును (భూతార్థకవిశేషణార్థమునందు) నీరీతి గల 'ఇనన్' అను ప్రత్యయము నిల్చును. చేదర్థమునఁ గార్యకారణభావము భాసిల్లును. చేదర్థవ్యవహారమునఁ క్రియాద్వయమును భావ్యర్థకములె యై యుండుట సహజము. అట్లయినను గార్యభూతక్రియాపేక్షఁ చేఁ గారణభూతక్రియ పూర్వకాలికమై యుండునుగాన నట్టిది భూతకాలిక క్రియగ సైతము ప్రయోగింపఁబడును. ఈవిషయమునే సూరి "చేదర్థయోగంబున లృట్టునకు లిట్టగు. (బాల. క్రి. ౧౧౯ సూ). భూతార్థకములపై నప్యర్థము నిల్చునపుడును 'నన్ = ఇనన్' ప్రత్యయము వచ్చును. చేదర్థ:—చ.....ఉత్తమద్విజులు పూజ్యులు వారల కెగ్గు సేసినం । జెడు నిహమందుఁ బరంబు.....(ఆది. ౧ ఆ. ౧౩౯). అప్యర్థయోగమునకు:—చ. ఆడిచినఁ దిట్టిన న్మతి మహాపరుషంబులు వల్కి యల్కతోఁ । బొడిచిన నుత్తమద్విజులు పూజ్యులు (ఆది. ౧ ఆ. ౧౩౯). భావలక్షణ:—క. అనినవిని రోమహర్షణ। తనయుండు (ఆది. ౧ ఆ. ౭౬). వండిన యన్నము. ఇది భూతార్థకవిశేషణము. ఇట్టివానిని ధాత్వర్థవిశేషణములు క్రియాజన్యవిశేషణములు నని వ్యవహరింతురు. నవర్ణకము క్రియాజన్యవిశేషణమగునప్పటి వ్యాకరణకార్యవిశేషము లీవఱకు వివరింపఁబడెను (౩౭౮-౩౭౯ విష). పయి నుదాహరించిన నాల్గువిధముల రూపములును భూతార్థకములె. మహాకవి ప్రయోగములనుబట్టి నాల్గువిధములుగాఁ జూపఁబడినవి.

క్వచి దిత్యాది:—చింతామణి యం దాచ్ఛికక్రియల రూపసాధన ప్రక్రియ యుపదేశింపఁబడలేదు. అత్వాది తత్సమానా మివేత్యాది సూత్రముచొప్పునఁ దత్సరు క్రియారూపసాధన విధులచే యథాసంభవముగ నాచ్ఛికక్రియల రూపములను సాధించుకొనుచు యథావసరముగ వర్ణలోపాగమాదేశములను గల్పించుకొనుచుండవలయునని "వర్ణాగమో విశేష:; పురుషే ష్వర్థేషు చాపి వచనేషు" అను గ్రంథాంతసూత్రము వక్కాణించుచున్నది. అట్టివర్ణలోపాగమాదేశాదివిధులు కొన్నిటి నధర్వణుఁ డుపదేశించుచున్నాఁడు:—నవర్ణే=భూతార్థక విశేషణాదుల 'న' వర్ణకము పరమగుచుండఁగా, క్వచిత్ = ఒకానొకప్పుడు, డే ర్లోపఃలోపము = పూర్వస్థిత డి వర్ణమునకు లోపము సంభవించును. క్వచిత్ =ఒకప్పుడు, డోళ్చ=పూర్వస్థిత 'డు'

వర్ణమునకును లోపము కల్గును. క్వచిత్=ఒకానొకప్పుడు, తదన్యే = ఆనవర్ణకాంతశబ్ద మందు, ఉయుగమ్=ద్వితీయ ఉవర్ణము చూపట్టును. క్వచిత్ = ఒకానొకప్పుడు, నస్య-ఇచ్ఛ=నవర్ణము మీది 'ఇ' వర్ణము, లోపవాన్ = లోపము కలదగును. ఉదా:— డిలోపము:—ఉండినన్ = ఉం+నన్=ఉన్నన్ (నకారపరకానుస్వారము నకారముగఁ బరిణమించెనని యెఱుంగునది) = ఉండినచోన్ (చేదర్థకము). ఉండినప్పటికిని (అప్యర్థకము). వాఁడున్నన్ వీఁడు వెడలెను (భావలక్షణార్థకము). ఉన్నవాఁడు (వర్తమానార్థక విశేషణము). ఇది భూతార్థకమె కావలసియున్నను వర్ణ లోపాది వికార మందినదిగాన నన్నయాది మహాకవులు దీనిని వర్తమానార్థకముగా వాడిరి. 'ఉండినవాఁడు' అనునది భూతార్థక విశేషణము. పూర్వక్షణమున ముగిసినది భూతము. ఈక్షణమున నున్నచో నది వర్తమానకాలిక మగును. "వహతి రనుబన్ధకః స్యా,దన్యత్ర లడర్థో వివక్షితస్తత్ర" (అ-౬-నిష.) అనుచొప్పున నితరధాతువుల వర్తమానార్థకరూపములందు 'ఉండు' ధాతు వనుబంధముగా నుండునుగాన వర్తమానార్థక విశేషణరూప మొప్పున్న మగునపుడు ధాతువు తుదిని,"చురితి క్రియాపదానా" మిత్యాది చొప్పున (అ-౬ నిష.) చువర్ణపూర్వకమయి యా'ఉన్న'శబ్దము నిల్చి యాయాధాతువుల వర్తమానార్థక విశేషణరూపము లేర్పడును. ఉదా:— చదువు+చు+ఉన్న = చదువుచున్న పాఠము. ఇట్లె నన్నయాది మహాకవులెల్ల వర్తమానార్థక విశేషణములందు నియతముగ 'ఉన్న' అను నీరూపమునే ప్రయోగించుచు వచ్చుటంజేసి (అ-౬ నిష. ౧౪ పుట) 'ఉండిన' అనుదాని రూపాంతరమె యయ్యి 'ఉన్న' అనునది వర్తమానార్థక విశేషణమె యని విశదమగుచున్నది. (అ-౬-అ-౯ నిష.) 'ఉన్న' అనుదానికి భూతార్థకత్వమునఁ బ్రయోగములు లేవు. డు లోపమునకు:—ఉండునె=ఉన్నె. (ఇందును నకారపరకానుస్వారము నకారముగఁ బరిణమించెనని యెఱుంగునది.) క. పరిపూర్ణములై । కరమొప్పుచున్నె చెఱువులు... (సభా. ౧ ఆ. ౪౩) సీ. దుర్జనయోధవరులఁకడ నుండకున్నది కరుణ యార్జవము... నిల్వునది, శత్రుషడ్వర్గ జయ మందునది. (ఆది. 3 ఆ. ౨౦౬) ఉండకున్నది = ఉండకుండునది) ఉ.....మేలుగాఁ బడసి యాళ్ళను నున్నది.....(ఆది. ౬ ఆ. ౨౭౦) (ఉన్నది=ఉండునది). ఆ-వె. నమ్మఁ దగనివారి నమ్మక యున్నది।...(శాంతి. 3ఆ.౨౩౯) (ఉన్నది=ఉండునది). గీ. కాని లెరువున నడుచుచున్నేని గురుని । నైన శాసింపఁగాఁ దగు.....(శాంతి. 3 ఆ. ౨౭౫) (ఉన్నేని=ఉండునేని) సీ.....రహస్యంబుగాక । యున్నేనిఁ జెప్పవే యన్న నద్దేవుండు (ఆను ౪ ఆ. ౪౨౨). డయుగమునకు:—పడినన్=పడ్డన్=పడ్డచోన్ (చేదర్థకము). పడినప్పటికిని (అప్యర్థకము). నీపుపడ్డన్ వాఁడు

వెడలెను (భావలక్షణార్థకము). పడ్డవాఁడు=పగముసేయంబడ్డ మిన్నేఱు (నైష.) (భూతార్థక విశేషణము) ఇక్లి-ఇడిసిన్=ఇడ్డిన్, చెడిసిన్=చెడ్డిన్, మొ. దీర్ఘముమీఁద నిట్టిరూపము కల్గనేరదు. 'నన్యేచ్చ లోపవాన్' అనుచోటి చ శబ్దపు మహిమచే "తగిసిన్=తగ్గిన్" అనియు నుండునని యొఱుంగునది. నకారోపరి గతేకారలోపము నకు:—విసినిన్ = విన్నిన్. విన్నిన్ = విసినిచోన్ (చేదర్థకము). విన్నప్పటికిని (అప్యర్థకము; నీవు విన్నిన్ వాఁడు పల్కెను. భావలక్షణార్థకము). విన్న వాఁడు=భూతార్థక విశేషణము. ఇక్లి=అసు-కసు-కొసు-తిసు-చసు-మొ. దీర్ఘపూర్వక స్థలములలో 'ఇ' లోపముఁ రాదు. ఉదా:—మానిసిన్-ఱూసిసిన్-మొ. (విస్తర) ప్రయోగములు:—చ. అడిచినఁ దిట్టినన్ మఱి మహాపరుషంబులు వల్కి యల్కతోఁబొడిచిన నుత్తమ ద్విజులు పూజ్యులు వారల కెగ్గుసేసినన్ । జెపు నిహముం బరంబు.....(ఆది. ౧ ఆ. ౧3౯). అడిచినన్ = అడిచినప్పటికిని, తిట్టినన్ = తిట్టినప్పటికిని, పొడిచినన్= పొడిచినప్పటికిని, ఇవి 'అప్యర్థకములు'. ఎగ్గుచేసినన్ = కీడుచేసినచోన్, కీడుచేసిన యెడల. ఇది చేదర్థకము. చ. అవని విదీర్ణమైనను హిమాద్రి చలింపఁటగల్గినన్ మహా। ర్ణవజలమింకినం దివసనాథుఁడు.....తేజమేడినన్ । ..... । కువలయనాథ నీకు నొకకుత్సితభావము గల్గనేర్చునే ( ). ఇంక భావలక్షణార్థ మునకు:—క. అనిన విని రోమహర్షణ । తనయుండు.....(ఆది. ౧ ఆ 2౬). అనినన్ = అనఁగా,విని. ఉ.....పయోధి రిక్తమై । నందిమి కూర్మకర్పటక నక్ర.....కాలకేయులు బయల్పడి తోఁచిరి. (ఆర. 3 ఆ. 3౯). (నన్. యతి ప్రాసస్థానగతము). క.....భారతీకన్యక నా । కీ నర్హుఁడ వగుదనినన్ । భూనా

విస్తర. 3౧౫ వివ:—ఇయి యథర్వణకారికలోని పూర్వార్ధమును సూరి సంగ్రహింపమిచే ద్రిలింగలక్షణశేషమున సంగ్రహింపఁబడెను. "ఓకా నొకచోఁ దద్ధర్మార్థకంబులగు 'ఉండు - చసు - చేరుకొసులు ప్రశ్నార్థకైకారపర కంబు లగునపుడు వానికడ యచ్చులకు లోపంబు విభాషనగు. అగుచో 'ఉండు' డకారంబునకు నకారంబగు. (ఉండులోని సున్న స్థిర నకారపరకత్వంబున లోపించు నని చెప్పరుఅచెను. 'వేసఁగి = వేసని' ఇత్యాదులలో నరసున్న లోపించుచున్నది గదా). 'చేరుకొను' అనఁగా నను ప్రయుక్తంబగు కొనుధాతువని యర్థము. ఉదా:—క.....పురుషార్థంబునకు హోని పుట్టక యున్నే (భార. విరా.౧ ఆ). ఉ.....మునీంద్ర నీకుఁ జన్నే నళినాక్షులందు మది నిల్వఁగ (భార. ఆది. ౮ ఆ). ఉ.....అపాతమున్ భయమున్ దొరకొన్నె నాకు పుత్త్రులకున్ (భార. సభా. ౨ ఆ). పటిమున ఉండునే. మొ." (ప్రౌఢ. క్రియా. ౨ సూ).

యనుపల్కు చిత్తమున కింపగుడున్ (నిర్వ. ౧ ఆ.). ఉ...ఇది యెయ్యెడ నెమ్మెయిఁ బుట్టెనన్నను...తండ్రి కిట్లనున్ (నిర్వ. ౨ ఆ. ౨౪). (అన్ననున్ = అనఁగాన్ - భావలక్షణ). క. తనచేతి పుష్పములఁ జ । ల్లిన నంతటఁ జెదరి యవి యళి ప్రకరనిషే । వన మెప్ప.....(ఆర. 3 ఆ. ౧౦౯). 'ఇనన్' 'ఇ' యతిస్థాన గతము ప్రాణియతి). క. దయమాలి పోవ నేటికి । ..... । ప్రియ మెసఁగ బ్రదుకు బ్రదుకం । డయిసను మతి పోవరాదె యని చెప్పుటయున్ (శాంతి. 3 ఆ. 323). బ్రదుకండైనన్ = బ్రదుకనిచోన్ (ఇది వ్యతిరేకచేదాద్యర్థకము.

సంస్కృతమునఁ జేదర్థము నప్యర్థము భావలక్షణార్థమును నిచ్చు నిట్టిప్రత్యయములేదు. భూతార్థక విశేషణరూపములును (౩౧౪ II విభ). (క్త - క్తవతు ప్రత్యయాంతములు) వర్తమానార్థక విశేషణరూపములు (శతృ. శానచ్ ప్రత్యయాంతములు) మాత్రము సంస్కృతమునఁ గలవు, సంస్కృతమున నిట్టి చేదాద్యర్థక ప్రత్యయము లేమిం జేసియే యట్టియర్థము సుప్తిజంతపదములపైని (ధాతుజనిశేషణములపైని సమాక క్రియలపైని) "చేత్ = యది, అపి" మున్నగుశబ్దములను జేర్చి చేదర్థమును నప్యర్థమును సంపాదించికొందురు. ఇంక సతిసప్తమ్యాదులచే ననఁగా భావలక్షణార్థక సప్తమ్యాదులచేఁ దెనుఁగులోని భావలక్షణార్థక ప్రత్యయముల యర్థమును సంస్కృతమున సంపాదించుకొందురు. పై సంప్రదాయముచొప్పుననే నన్నయాది మహాకవులును దెనుఁగున నీచేదాద్యర్థక ప్రత్యయార్థములను 'ఏనిన్' మున్నగుశబ్దములను జేర్చి నిర్వహింపసాగిరి. ఇని సుబంతములపయిని సమాప్తము నిల్చును. తే-గీ. హితములగు నాదువచసంబు లిపుడు వినని। వాఁడవై తేని నప్పుడు వారు వడిరి । వీరు వడిరను ఫలుక్కులు విందుగాక । శకుని కర్ణదుశ్శాసనుల్ సమ్మతింప (ఉద్యో. ౨ ఆ. ౧౫౫). (వినని వాఁడవై తేనిన్ = విన నప్పటికిని, వ్యతిరేకముసందలి యప్యర్థకము) చేదాద్యర్థాతిశయ ద్యోతనమునకయి యిట్టియెడల 'చా'ర్థకమును నున్ శబ్దమునైతము చెరుచుండును. క. ఆయిరువురు నొకతలయై । యాయోధన మునకు నడచునట్టిద యేనిన్।వేయేల మనము కాదెదు।రై యేఁ డైఁ దాఁక హరు నకైనను వశమే (ఉద్యో. ౨ ఆ. ౧౫౧). క. సారథియు రథియునై యొక । తేరం గృష్ణు లతిఘోంఘేజస్సార । స్కారతఁ దోఁచిన నైనను । ధీరత వాటించి చూచి తెలి సెదవు బలే (ఉద్యో. ౨ ఆ. ౧౫౭). (తోఁచినైనన్ = తోఁచినచో నైనను) = కొన్నియెడల సముచ్చితస్థలములందును 'చా'ర్థకశబ్దము నిల్వకుండుటయుఁ గలదు. క. వినినఁ జిందించిన వాసినఁ। గొసియాడిన దురితపీడకుం దొలఁగి (శాంతి. 3 ఆ. 3౮౭), (చూ. ౮౪ I విభ). ఏనాద్యశబ్దముఁతోఁ జేదాద్యర్థ నిర్వహణము:—ఇందు

'నాఁడు' శబ్దము థాతుజనిశేషణాముమీఁదను 'ఏని' స్థిజంతములమీఁగను నిల్పుస. క. గుఱుతొని కార్యకార్యము। లెఱుఁగక దుశ్చరితుఁడై యపితుఁడగునేనిన్। మఱవక గురునైనను జను। లెఱుఁగఁగ శాసించునది మహీశుఁడు బుద్ధిన్ (ఆది. ౬ ఆ. ౧౦౩) (అగునేనిన్ = అయినన్ = అగుచోన్) (స్యాచ్ఛేత్) (గురునైననున్ = గురుసనైనప్పటికిని). ఉ.....అట్లు కానినాఁ। డేల గృహస్థవృత్తి..... (ఆది. ౬ ఆ. ౨౭౦). (కానినాఁడు = కానిచో). సీ..... । నేఁడు పోవని నాఁడు నిష్ఫలం బిష్టమా, యత్నమంతయు.....(ఆది. ౧ ఆ. ౧౧౫). (పోవని నాఁడు = పోవనిచో). క. కడుఁ గ్రూరుఁడవయి నృపతుల। విమువనినాఁ డాఁడి బాండ వేయులు..... । విడిపింతురు.....(సభా. ౧ ఆ. ౧౯౪). ఉ..... ప్రొద్దును బోయెఁ గ చుఁడునేనియున్ । రాఁడు వనంబులోన మృగరాట్సప పన్నగ బాధ నొందెనో (ఆది. 3 ఆ. ౧౧౨). (కచుండునేనియున్ = కచుండన్ననో రాఁడు). క. తనయెఱిఁగిన యర్థం బొరుఁ। డనఁగా యిది యెట్లు చెప్ప మునియడిగినఁ జె। ప్పని నాఁడును సత్యముఁ జె । ప్పినాఁడును ఘోరనరకపంకమునఁ బడున్ (ఆది. ౧ ఆ. ౧౩౭). ఇట్లగుటచే "మహద్బహు కర్తృక క్రియకు నేకవచనంబు విభావనము. ఉదా:—క. తనయెఱిఁగిన యర్థం బొరుఁ। డనఁగా యిది యెట్లు....." (ప్రౌఢ. క్రియా. ౬సూ). అను త్రిలింగలక్షణసూత్రము నిరాధార మగుటంజేసి యగ్రాహ్య మని గ్రహింపవలయును. ఉ. ఇంతులగోష్ఠి నున్న యతఁ డెంత వివేకము గల్గినేని య । త్యంత మదాభిభూతుఁడగు (ఆది. ౭ ఆ. ౫౯). వచనము. నాకు సంజీవని పని సేయదయ్యెనేని నాచేత నుపదేశంబు గొన్నవారికిఁ బని సేయుంగాక..... (ఆది. 3 ఆ. ౧3౭). చ. ఇతనికిఁ గూర్చరేని ధన మిత్తురుగాక (సభా. ౫ ఆ. ౧౦). తే-గీ. కడఁగి సమబుద్ధి వీనికిఁ గల్గినేనిఁ। గాదు శాపఫలం బట్లుగాక బుద్ధి। హీనుఁడై గర్వితుం డగునేని శాప। మవ్యవాహఫలంబు వీఁ డనుభవించు (ఆర. ౧ ఆ. ౧౦3) (చూ. చెదర్థయోగంబున లృట్టునకు లిట్టగు. బా. క్రి. ౧౧౯ సూ). క. ధర్మసుత, థార్తరాష్ట్రి ల। థార్మికులై పెఱిగిరేనిఁ దడయక విధిచే । నిర్మూలితు లగుదురు.....(ఆర. ౫ ఆ. 3౧౪). ఆ-వె. నాకు విపితభథఙ్గం బిది యిప్పటిఁ బూని కావ సీకు బుద్ధియేని । .....(ఆర. 3 ఆ. ౫3౪). (బుద్ధియేనిన్ = బుద్ధి కల్గి నచోన్.) ఏసశబ్దమిచోట నిట్టియెడల 'ఏమి'శబ్దమును దిక్కాన యొకచోఁ బ్రయోగించెను. ఆ-వె. ఎచట మెలఁగెనేమి యెట్లుండెనేమి దా । నేమి సేసెనేమి యెల్ల సంగ । ములను విడిచెఁ గుడుపువలన నియతి గల్గు । యతికి మోక్షవీథి యాట పట్టు (ఆను. ౫ ఆ. ౪3 ప). (ఎచటమెలఁగెనేమి = ఎచట మెలఁగిననేమి ? మొ). ఇందు 'ఏని'శబ్దమును నిల్పినచో నన్వయము కుదురదు.

చేదర్థంబునందు, వృత్తంబగు భావలక్షణంబునందు
న వర్ణకంబు ద్రుతాంతం బగు. ౪౧.

బాలవ్యాకరణ వివరణము. వానలు కురిసినం బంటలు పండును, వాఁడు రమ్మనినఁ బోయితిని.

3౧౫ I విషయము. చేదర్థయోగంబున లృట్టునకు లిట్టగు. ౧౧౯.
ఆ ఋషీశ్వరుండు వచ్చెనా ఫలించుఁ గార్యములు.
వాఁడు జేపు వచ్చెనేని నీవు కార్యంబు దొరఁకొనుము.

సంజీవని. 3౧౫ I విష:—౪౧ సూ. వ్యాఖ్య:—సూరిపక్షమున ద్రుతము 'ను' స్వరూపము. చేదర్థంబునందు, = 'చేత్' అనెడి సంస్కృతశబ్దముయొక్క యర్థము దును, వృత్తంబగు భావలక్షణంబునందఁ=భూతకార్థకమగు భావలక్షణార్థంబునందును 'నను' అనెడి ద్రుతాంత న వర్ణక మగునని యర్థము. "చేదర్థంబునం దున్నట్టి భావలక్షణంబునందు ద్రుతాంతంబైన న ప్రత్యయంబు వచ్చును"(బా.గు.ప్ర. 333 పుట. ద్వి. ము) అని ప్రామాదికముగా గుప్తార్థప్రకాశికార్త వ్యాఖ్య చేసెను. సప్తమ్యంతములగు రెండు ప్రత్యేకపదములతో సూత్రింది రెండిటికిని వేర్వేఱ వరుసగా రెండుదాహరణములు చూపిన సూరిసూత్రమున కిట్లుగ నేకార్థవిశేషణ సమాసముగ నన్వయించుట గ్రంథకృదభిప్రేతము కాదనుటకు సందేహములేదు. మఱియు రెండిటికిని సైక్యము దర్శటము. భావలక్షణార్థమునందుఁ జేదర్థమెట్లు వర్తించును,'వాఁడు రమ్మనినఁ నేఁ బోయితిని'అనుచో యదర్థ(చేదర్థ)మునకుఁ బ్రసక్తియే లేమఁగదా.మఱియుఁ జేదర్థము వర్తించునపుడు కార్యభూతక్రియ నియతముగా భావ్యర్థకమయి యుండును. 'పోయితిని' అను భూతార్థ మెట్లు పొసఁగును? కావున ' వానలు గురిసినం బంటలు పండును' అనునది మాత్రమె చేదర్థకమున కుదాహరణము కానోపును. పోవుటకు రమ్మనుట లక్షణ మగుటంజేసి 'వాఁడు రమ్మనినన్.....'ఇత్యాదికము భావలక్షణోదాహరణము. (సూ. 3౧3-3౧3 I విష). 'వానలు కురిసినన్.....' అను వాక్యమునకు సైతము చేదర్థమును విడిచి "వానలు కురిసినన్ = వానలు కురియఁగా" అని యర్థముచేసినచో నదియు భావలక్షణోదాహరణమె యగును. కాని సూరి 'చేదర్థమునం'దని వక్కాణించుటచే"వానలు కురిసినన్=వర్షములుకురిసినచోన్= వర్షములు కురిసినయెడలన్ (వర్షపతనం స్యాద్యది - వర్షపతనం స్యాచ్చేత్). అని చేదర్థకథన మావశ్యకమై యున్నది. భావలక్షణార్థమున నట్టి చేదర్థమునకుఁ బ్రసక్తి లేదు. పేటికావ్యాఖ్యాతయు నీ బా. గు. ప్ర. వ్యాఖ్య సరికోదనియె వ్రాసెను. బాలకవివిశేరణకర్త యీ బా. గు. ప్ర. వ్యాఖ్య ననుసరించుటచేఁ గావలయు

"చిన్నయ సూరికి ఇది (పి?) చేదర్థకములని తోఁచి ఉండును. 'వాఁడు రమ్మనిన నేఁ బోయితిని' అనే వాక్యమున సంస్కృతమందుగాని ఇంగ్లీషునందుగాని అనువది స్తే చేదర్థకము ప్రయోజ్యమా?" (బాలక. ౨౧౮ పు). అని వ్రాయుట తటస్థించెను. పాపము! వా రనుకొన్నట్లు సూరికిని దోఁచలేదే? సూరి యీవాక్యమును చేదర్థ మున కుదాహరింపలేదే. దీనిని భావలక్షణ నవర్ణకమునకుమాత్రమె సూరి యుదా హరించెను. శరణ్యకర్త యింకను సాహసముగా నన్నయవాడుకలో నీ 'నన్ = ఇనన్' ప్రత్యయమునకుఁ జేదర్థమే లేదని వ్రాసెను. "తెలుఁగులో చేదాద్యర్థక ముగా నన్నయాదులు సమాపక్రియాద్యుపమునకు 'ఏని' చేర్చేవారు. నేను జేసితి నేని....." (బాలక. ౨౧౭ పుట). "చిన్నయసూరి మొదలయినలాక్షణికులు ఈరూపములు ఉపేక్షించినారు. బాలవ్యాకరణము (క్రియా). సూ. ౪౧ లో కురిసినన్ - రమ్మనినన్ - మొ. రూపములు చేదర్థకములని ఉన్నది. గాని కావు....." (బాలక. ౨౧౮ పు). వీనిలో 'రమ్మనినన్' అనునది చేదర్థకముగా సూరిచే నుదాహరింపఁబడలేదని పైని వివరించియున్నాను. 'కురిసినన్' అనునది చేదర్థక ముగా నుదాహరింపఁబడెను. "వానలు కురిసినం బంటలు పండును (బా. క్రి. ౪౧ సూ). 'రమ్మనినన్' అనునదియు నీక్రిందిరీతిని వాడినచోఁ జేదర్థకము కావచ్చును. 'నీవు రమ్మనిన నిటకు నే వచ్చెదను' (నీవురమ్మనినన్ = నీవురమ్మన్న చో). 'నన్' ప్రత్యయము చేదర్థకముగా నన్నయచే వాడఁబడలేదను వీరియభిప్రాయము పరిశీలన రాహిత్య కృతము. చ.....ఉత్తమద్విజులు పూజ్యులు వారల కెగ్గు సేసినం। జెడు నిహమ్ము బరంబు.....(ఆది. ౧ ఆ. ౧౩౯). ఉ.....భారతియు భా।రత్య మురాపగోఘము నిరంతరసంతత పుణ్యసంపదన్। నత్యభివృద్ధి నేయు వినినం గొని యాడిన నెల్ల వారికిన్ (ఆది. ౧ ఆ. ౭౩) తే-గీ. అమ్మహాశ్వంబు ధవళ దేహాంబునందు। నల్లగలిగిన నీవిష్ణు నాకు దాసి। వగుము మఱియందు నల్లలేఁ యయ్యెనేని। నీకు నే దాసి నగుదుఁ బన్నిదము సఱిము (ఆది. ౩ ఆ. ౩౫ ప). సోమయాజియు బహుళ ముగఁ బ్రయోగించెను. ఉ. అక్కట భీముఁడైన మునయర్జుఁడైనను మాద్రిపుత్త్రు లం। దొక్కరుఁడైన నీఁగఱు నుక్కడఁగింపరె యొక్క ప్రెల్లిడిన్ (ఉద్యో. ౧ ఆ. ౨౮౭) (అయినన్ = ఐనన్ = ఉండినన్ = ఉండినచోన్.) "అగు...౧౮ ఉండు" (సూ. రా. నీ.). 'ఐనన్' అనుచో 'ఏని' శబ్దము నిల్పుదుమనుటకు వలనుపడదు. అట్టి యెడ 'ఉండు' అనునర్థము రానేరదు. ఉ.....ఆ। తండును నేము నైన విబుధ ప్రకరంబును మాకు నడ్డమే (శాంతి. ౧ ఆ. ౧౮). క. వినినం బఱించిన వ్రాసినం। గొనియాడిన దురితతీవకుం దోలఁగి (శాంతి. 3 ఆ. 3౮౭).

సంస్కృతమందలి 'చేత్ = యది' అనువానికిఁ దెల్లుగ 'ఏన్యా'దులు పర్యాయములు. ఇవి సమూపక్రియాపదములపై నిల్చి చేదర్థకము లగును. అట్లు ప్రయోగింపరాదని సూరిప్రభృతులు చెప్పలేదు. "చిన్నయసూరి మొదలయిన లాక్షణికులు ఈరూపములు ఉపేక్షించినారు (బాలక. ౩౧౫)." అని శరణ్యాకర్తవ్రాయుట సాహసము. "చేదర్థయోగంబున లృట్టునకు లిట్టగు. ఆబుషీశ్వరుండు వచ్చినా ఫలించుఁగార్యముల్. వాఁడు తేపు వచ్చిన్నీ నీవు కార్యంబు దొరఁకొనుము"(బా. క్రియా. ౧౧౯ సూ). అని యిట్లు సూరి యుద్ఘోషించుచుండఁగా సాతఁడు సమూపక్రియా ప్రయోగ ముపేక్షించెనని వ్రాయుట సరికాదు. ఇంత వారే యిట్లువ్రాసిన నింక వెనుదీయునేల? యని వేటి కావ్యాఖ్యాతయు నిట్లు శరణ్యాంగ్రథమును స్వీకరించెను. "నన్నయకాలమున నిట్టిది (నన్ = ఇనన్) చేదర్థకమై ప్రయుక్తమై నట్లగపడదు. సమూపక్రియారూపముల కేని పదముఁ గూర్చి చేదర్థమును సూచించుట గాననగును.....కాన నీ నవన్నకరూపసాధన ప్రక్రియ 'చేస్తే - చెప్పితే' అను నవీనవ్యావహారికరూప సంస్కారమునుబట్టి యేర్పడిన దనఁదగును" (బా. సా. పే. ౪౧౧ పుట).

ఈచేదర్థము నర్వాచీనులు 'చోన్ - (చోటన్) - ఎడన్ - ఎడలన్' అను రూపములను భూకార్థకవిశేషణమునకుఁ జేర్చినరూపములతోఁ దెల్పుచున్నారు. వాఁడుచెప్పినన్ నేనువత్తును = వాఁడుచెప్పినచో నేను వత్తును. ఇట్లె 'చెప్పినయెడ - చెప్పినయెడలన్' అనువానిని సయితము చేర్చి యాధునికరూపముల నెన్నునది. "ఇప్పుడు గ్రాంథికభాషలో తరుభావములు తెలియఁజేసేవారు చేదర్థకముగా 'చో - ఎడ' ప్రయోగిస్తున్నారు. నన్నయ వీటిని ఏ అర్థకుందువాడెనో తెలియదు కాఁబోలు....." (బాలక. ౩౧౯ పు). అని శరణ్యాకర్తగారు వ్రాయుట సరి కాదు. నన్నయవాడుకలకు విలక్షణముగ నెన్నెన్నిపండితకవి సమ్మతములై యాధునికకావ్యములలో వాడఁబడలేదు. అంతమాత్రమున నింత గొప్పవిషయమును వారికిఁ దెలియ దనవలెనా! వీరియూహాపరుఁ జూడ నొకచరిత్ర స్మరణాతిథి యగుచున్నది "శ్రీజగన్నాథమున నొకపండితుఁడు మట్టియాకుల విస్తరి కుట్టుచుండెనఁట. అంత నొకమన్మథుఁడు పండా బ్రాహ్మణుఁడు వచ్చి 'స్వామి వటపత్రశాయి కదా. ఇచట మట్టియాకుల విస్తరిపై భుజింపనగునా' అనెనఁట. అంతట నాపండితుఁడు "మీరవతారములనే భుజింతురే! "స్వామి పరుండు వటపత్రమున భుజింపరాదా?" అని పల్కెనఁట." "చెప్పినచోన్ - చెప్పినయెడన్" మున్నగుపండితకవి సమ్మతరూపములు "చెప్తే - చెబితే - చెప్పితే - వస్తే - వొస్తే - ఒస్తే - వాడొస్తే

నేనొస్తాను" అనురీతిగల "భాషాదేవి చాలాకాలము కష్టపడికనిన" (బాలక. ౨౧౭ పుట) రూపములవంటివి కాకపోయినా? ఈ 'తే' ప్రత్యయపుచరిత్రము మిక్కిలి వింతైనది. "నీవుచెప్పితివేని = నీవుచెప్పితేని = నీవుచెప్పితేన్ = నీవుచెప్పితే" అని యిట్లు ముధ్యమపురుషైకవచనమందు మాత్రమిది వైయాకరణసమ్మతమై యుండును. తక్కిన పురుషవచనములలో నెందును దీనికి శబ్దసిద్ధమగు సాధుత్వము లేదు. ఎల్ల పురుషములందు నెల్లవచనములందును దీనికిఁ బండితవ్యవహారమందును బ్రసిద్ధివెలసి యున్నది. ఇట్లె అప్యర్థకము వ్యవహారమున "ఎంత చెప్పినా వినఁడు - ఎంతచెప్పి నను వినఁడు" మున్నగురీతిని వెలసియున్నది.

౧౧౯ సూ. వ్యాఖ్య:—చేదర్థయోగంబునన్ = చేదర్థము దోఁచునపుడు లృట్టునకు భవిష్యదర్థక సమాపక్రియచోట భూతార్థకసమాపక్రియ నిలుచును. ఉదా:—ఆ ఋషీశ్వరుండు వచ్చెనా కార్యములు ఫలించును = ఆ ఋషీశ్వరుండు భావిని వచ్చునేని కార్యము లాపిపప ఫలించునని యర్థము. ఇందు రెండుభావ్యర్థక ములలో నైనను ఫలించునను దానియపేక్షచే 'వచ్చుట' పూర్వభావి గావునఁ జేదర్థ ప్రయోగమునఁ బూర్వక్రియ లిడంతముగా నుండుట విరుద్ధముకాదు. సూరి యిట్టి లిడంతత్వము నిత్యమని సూత్రించుట సరికాదు. రెండుక్రియలును భావ్యర్థకము లైనం గావచ్చును. గీ. కడఁగి సముబుద్ధి వీనికిఁ గల్గెనేని। కాదు శాపఫలం బట్లు గాక బుద్ధి। హీనుఁడై గర్వితుండగునేని శాపఁ। హవ్యవాహాఫలంబు వీఁ డనుభవించు (ఆర. ౧ ఆ. ౧౦౩). ఇట్టియెడలఁ జేదర్థకప్రత్యయము నిల్చినను నిలువవచ్చును. ఆ ఋషీశ్వరుండువచ్చినం గార్యంబులు ఫలించును. వాఁడు తేపువచ్చినం గార్యం బునకు నీవు దొరఁగొనుము. మొ. చ. ఇతనికిఁ గూర్తురేని ధన మిత్తురుగాక (సభా. ౨ ఆ. ౧౦). ఇతనికిఁ గూర్చినం ధనమిత్తురుగాకయని యూహఁ జెప్పవగును. అప్యర్థము నందును నిట్టి సమాపక్రియా ప్రయోగములు గలవు. "నీవచనంబున సంజీవని నాకుఁ బనిసేయదయ్యెనేని నాచేత నుపదేశంబు గొన్నవారికిఁ బనిసేయుఁగాక (ఆది. 3 ఆ. ౧3౨ వచనము). తే-గీ. వనమునందుఁ బండ్రెండు సంవత్సరంబు। లుండ నేర్చితి మేనియు నొరులెఱుంగ। కుండ నజ్ఞాతచర్య యందొక్కదివస। మైన నుండంగ నేర మెట్లనిన వినుము (ఆర. ౧ ఆ. ౨౬౫). ఉ. ఇంతుల గోష్ఠి నున్న యతఁ డెంతవివేకము గల్గెనేని య। త్యంత మదాభిభూతుఁడగు.....(ఆది. ౭ ఆ. ౫౯). "కొన్ని యెడలఁ ద్వరికార్థసూచకంబయి భావిని భూతంబు చూపట్టిడి. ఉదా:—కావచ్చె సుదర్శనాయుధుఁడు (భాగ. ౧౦ స్కం. పూ.) మొ." (ప్రౌఢ. క్రి. ౭ సూ). చ. ఇదె ప్రళయాగ్నివోలె.....వాయుసారథి జవంబునఁ దా నిట వచ్చె.....

...(ఆది. ౮ ఆ. 30౫). తా.....కాంతారనివాస ఖిన్నమతి నస్మత్సేనపై వీడె వ। చ్చెం గుంతీసుతవధ్యమండు. (విరా. ర ఆ. ౬౫).

ఉన్న - కలజి - నవర్ణకంబులు భవ ద్భావి శతృక్తవ దర్థంబులం దగు. ర్ఱఒ.

బాలవ్యాకరణ వివరణము. 3౧౫ II విషయము.

ఉన్న వర్ణకంబు వర్తమానార్థక శత్రర్థంబునం దగు - కలజి వర్ణకంబు భవిష్యద్దర్థక శత్రర్థంబునం దగు-నవర్ణకంబు క్తవదర్థంబునం దగు. ఇవి సత్వాభిధానంబునం దగునని యొఱుంగునది. సుబంతవాచ్యంబు సత్వంబు నాఁబడు. వండుచున్నవాఁడు - వండఁగలవాఁడు - వండినవాఁడు.

సంజీవని. 3౧౫ II విష:—"ద్వద్వాన్యే శ్రూయమూనాः సర్వత్ర సంబధ్యతే" అనుచొప్పున 'శతృ' అనునది ద్వంద్వఘటితపదములు రెండిటికిఁ గడను సంబంధించును. కాన 'భవ ద్భావి శతృ' అవఁగా 'భవచ్ఛతృ - భావిశతృ' అని యర్థము. 'భవత్' అనునది భూతాదివర్తమాన శత్రంతరూపము. కావున 'భవత్' అనుదానిచే వర్తమానార్థకత్వము చెప్పఁబడును. అట్లగుటంజేసి 'భవచ్ఛతృ' అనఁగా వర్తమానార్థక శతృప్రత్యయమని యర్థము. 'భావిశతృ' అనఁగా భవిష్యద్దర్థక శతృప్రత్యయమని యర్థము. కావున, వర్తమానార్థక శతృప్రత్యయార్థమున 'ఉన్న' ప్రత్యయమును, భవిష్యద్దర్థక శతృప్రత్యయార్థమున 'కలజి' ప్రత్యయమును సంస్కృతమునందలి క్తవతు ప్రత్యయము నర్థంబున ననఁగా భూతార్థమున 'న'వర్ణకంబును నగునని సూత్రార్థము. ఈవిషయమునె "ఉన్నవర్ణకంబు" మున్నగువాక్యముచే సూచి వివరించెను. ఉదా:—వండుచున్నవాఁడు - వండఁగలవాఁడు - వండినవాఁడు. వర్తమాన శత్రర్థమున 'ఉన్న'వర్ణకము వచ్చునపుడు, "ఉన్నశబ్దంబు పరంబగునపుడు చువర్ణకంబగు" (బా. క్రి. ౧౮ సూ). అనుచొప్పున ధాతువుతుదిని 'చు'వర్ణకము నిల్పును. "ధాతుజనితశేషణంబులకు విభక్తి వివక్షించునపుడు తచ్ఛబ్దం బనుప్రయుక్తంబగు" (బా. సమా. ౯ సూ). అనుచొప్పున 'వాఁడు' అనునది యనుప్రయుక్తమగును. కాఁగా 'వండు+చు+ఉన్న+వాఁడు = వండుచున్నవాఁడు' అనురూపము వర్తమాన శత్రర్థమునందు సిద్ధించును. భావిశత్రర్థమునఁ బ్రకృతిసూత్రముచే 'కలజి' ప్రత్యయంబు రాఁగా 'కలజి' జిత్తుగాన 'జీత్తు పరంబగునపుడుత్వంబున కత్వంబగు' (బా. క్రి. ౩౦ సూ). అనుచొప్పున ధాతువు తుది 'ఉ'కారమున కత్వమును, 'కలజిపదము బులు పరంబగునపుడు నుగాగమంబగు' (బా. క్రి. ౩౧ సూ). అనుచొప్పున నుగా

గమంబును వచ్చును. పై నుదాహరించినరీతిని బా. సమా. ౯ సూత్రముచొప్పున 'వాఁడు' శబ్ద మనుప్రయుక్తమగును. కాఁగా 'వండు+అ+ను+కల+వాఁడు = వండఁగలవాఁడు' అను రూపము భావిశత్రర్థమున సిద్ధించును. భూతార్థమునఁ బ్రకృతసూత్రంబుచే, 'న'వర్ణకము రాఁగా "భూతంబునం దిగాగమంబగు"(బా. క్రి. ౧౭ సూ). అనుచొప్పున 'ఇ'గాగమం బగును. పైరీతినె బా. సమా. ౯ సూత్రము చొప్పున 'వాఁడు' అను తచ్ఛబ్ద మనుప్రయుక్త మగును. కాన 'వండు+ఇ+న+ వాఁడు = వండినవాఁడు' అను రూపము క్తవదర్థంబునం దనఁగా భూతార్థమున సిద్ధించును. సత్వ మనఁగా ద్రవ్యము. ఇవి=ఈ ధాతుజవిశేషణములు, సత్వాభిధానంబునం దనఁగా ద్రవ్యమును బోధించునపుడె యగుననియు, సత్వమునఁగా సుబంతవాచ్య మనియు, సూరి వివరించెను. ఈధాతుజవిశేషములు నామాకాంక్షములె యగునని తాత్పర్యము. అనఁగా నీప్రత్యయములు తుదిని గలశబ్దములు విశేషణములె యగుచు విశేష్యభూత సుబంతమునె యాకాంక్షించునని పర్యవసిత మగుచున్నది. "క్తక్తవతూ నిష్ఠా (౧-౧-౨౬) ఏతౌ నిష్ఠా సంజ్ఞౌ స్తః." (సి. కౌ. కృదన్త. 3౦౧౭ సూ). "నిష్ఠా. (3-౨-౧౦౨) భూతార్థవృత్తే ర్ధాతోః నిష్ఠా స్యాత్. (నిష్ఠా = క్త - క్తవతు)"(సి. కౌ. కృదంత. 3౦౧3 సూ). అను పాణినిసూత్రములచొప్పున 'క్తవతు' ప్రత్యయము భూతార్థకమని విశదమగుచున్నది. "విష్ణు ర్విశ్వం కృతవాన్ (= విష్ణువు ప్రపంచమును జేసినవాఁడు) అని యిట్లు క్తవదంత ముదాహరింపఁబడెను. (సి. కౌ. కృదంత. 3౦౧3 సూ.) "వర్తమానే లట్. (3-౨-౧౨3) వర్తమానక్రియావృత్తే ర్ధాతోర్లట్ స్యాత్." (సి. కౌ. భ్వాది. ౩౧౫౧ సూ). "లట శ్శత్రౌ శానచావ ప్రథమాసమానాధికరణే (3-౨ ౧౨౪). అప్రథమాన్తేన సామానాధికరణ్యే సతి తత్కర్తృకః.....పచన్తం చైత్రం పశ్య" (వండుచున్న చైత్రుని జూడుము)" (సి. కౌ. కృదన్త 3౧౦౦ సూ). "వర్తమానే లట్" ఇతి పూర్వసూత్రవిహితస్యైవ ఏతౌ శతృశానచౌ...పచన్త మితి, పాకానుకూలవ్యాపారాశ్రయ మిత్యర్థః. 'క్రియా. ప్రధాన మాఖ్యాతేన్. సత్వప్రధానాని నామాని, ఇతిసిద్ధాన్తాత్ " (బాలమ. వ్యా). అను పాణినిసూత్రములచొప్పున వర్తమానశత్రుప్రత్యయము నెఱుంగునది. ఈ సందర్భమునుబట్టి "పచత్ - పచన్ - చైత్రః = వండుచున్న చైత్రుఁడు" అనుట పాణిని సమ్మతము కాదని (ప్రథమాసామానాధికరణ్య మున్నదిగాన) చెప్పవలసి యున్నది, కాని "లడిత్యనువర్తమానే పునర్లడ్ గ్రహణ మధికవిధానార్థమ్. తేన ప్రథమాసామానాధికరణ్యే ఒపి క్వచిత్ - సన్ (సత్. శత్రంతము) బ్రాహ్మణః (= ఉన్న బ్రాహ్మణుఁడు)" (సి. కౌ. కృదన్త. 3౧౦౧ సూ. వివరణము). అను భట్టోజీ

[బా. క్రి. రఓ సూ.] ప్రథమాసామానాధికరణ్యశతృ సంస్కృతకవిప్రయోగములు:

జిదీక్షితులవారి వృత్తిచొప్పున నట్టి యనుపపత్తి లేదు. ప్రయోగములు:— "శ్లో. తథాపి జిహ్మ స్య భవజ్జిగీషయా । తనోతి తుభ్యం గుణ సంపదా యశః। సమున్నయన్ భూతి మనార్యసంగమా । ద్వయం విరోధోపి సమం మహాత్మభిః (భారవి). శ్లో. స్మర త్యదో దాశరథి ర్భవన్ భవా । నముం వనాన్తా ద్వని తాపహారిణమ్ । .....(మాఘము) శ్లో. శ్రీయఃపతి శ్శ్రీమతి శాసితుం జగ । జగన్ని వాసో వసుదేవసద్మని । వసన్ దద ర్శావతర న్త మమ్బరా । ద్ధిరణ్మ గర్భాజ్ఞ భువం మునిం హరిః (మాఘము. ౧ స. ౧) (I శ్లో:—సుః - దుర్యోధనః భూతింసమున్నయన్ = ఐశ్వర్యము నభివృద్ధిచేయుచున్న వాడై, యశః - తనోతి. II శ్లో. భవాన్=నీవు, దాశరథిః=భవన్=దశరథపుత్రుడవగుచున్న వాడవై. III శ్లో. జగన్ని వాసః=కృష్ణుడు, వసుదేవసద్మని=వసుదేవునింట, వసన్=వసించుచున్న వాడై) "శా. శ్రీవాణీగిరిజా శ్చిరాయ దధతో వక్షో ముఖాఙ్గేషు యే..." అని భట్టూ రకుడును ప్రయోగించెను. "యే = ఏ త్రిమూర్తులు, శ్రీవాణీగిరిజాః = లక్ష్మీసర స్వతీపార్వతులను, వక్షోముఖాఙ్గేషు = వక్షమున, ముఖమున, నర్ధాంగమున, దధతః = ధరించుచున్న వారగుచున్నారో" అని యర్థమునెన్నునది. భట్టోజీపండి తులు "క్వచిత్" అని చెప్పిరేకాని సంస్కృతమున నిట్టివి వెక్కుగలవు.

"తౌఅత్ (3-౨-౧౨౭) తౌ శతృశానచౌ 'అత్' సఞ్జ్ఞౌ స్తః" (సి. కౌ. కృదన్త. 3౧౦౬ సూ). "లృట స్ద్వా. (3-3-౧౪) వ్యవస్థిత విభాషేయమ్.....ప్రథ మాసామానాధికరణ్యే ఒపి క్వచిత్ - కరిష్యతీతి కరిష్యన్." (సి. కౌ. కృదన్త. 3౧౦౭ సూ). "ఇదంచ 'లృట్ శేషేచ' ఇతి భవిష్యదధికారవిహితే లృట్యేవ ప్రవర్తతే....." (బాలమ. వ్యా). అను పాణినిసూత్రములచే భవిష్యచ్ఛతృ ప్రత్యయము నెలుంగునది.

పయిరీతిని వర్తమానార్థక శతృ - శానచ్ ప్రత్యయములును భావ్యర్థక శతృ శానచ్ ప్రత్యయములును బ్రథమాసామానాధికరణ్యమునందును వచ్చుట సమ్మత మగుటచేతనే వోపదేవుడు 'అప్రథమా సమానాధికరణే' అను పాణినీయ దళము నుపేక్షించెను. "కిమఃత్ శతృశానౌ" (ముగ్ధ. క్రియా. ౧౧౦౦ సూ). (కిం = వర్త మాన - పరస్మైపద - మ = ఆత్మనేపద - ముగ్ధబోధసంజ్ఞలు). "వర్తమాన కాలే కర్తరి పరస్మైపదిభ్యః శతృ-ఆత్మనే పదిభ్యః శానః - ఉభయ పదిభ్యో ద్వయం స్యాత్ - ఏవం వర్తమానే కర్మణి సకర్మకేభ్యః, భావే త్వకర్మకేభ్యః శానః స్యాత్ ఇత్యర్థః" (ఇయం ముగ్ధబోధ సూత్రపు దుర్గాదాసవ్యాఖ్య) తెనుఁగున ధాతువులకుఁ దిజ్వీభక్తులు చేరుటలో పరస్మైపదాత్మనేపదాభేదములులేవు గాన నంతటను

'శత్రర్థము' అనుదానినే వర్తమానార్థముగా నాంధ్రవైయాకరణులు వ్యవహరింతురు.

ఈశతృప్రత్యయము విషయమున సంస్కృతాంధ్రపండితుల కింకను జాలభేదముగలదు.

'దుష్కార్యమును జేయుచున్న పురుషుఁడు నింద్యుఁడగును.' అనురీతిని "దుష్కార్యం కుర్వన్ పురుషః నిన్ద్యో భవతి" అని యిట్లుద్దేశ్యకోటిలోని దగుచు 'కుర్వన్' అనునది పురుషశబ్దమునకు విశేషణముగట సంస్కృత సంప్రదాయము కాదు. 'దుష్కార్యమును జేయుచుఁ బురుషుఁడు నింద్యుఁడగును' అనురీతిని "చేయుచున్" (బా. క్రియా. ౪3 సూ). అని యిట్లు లాక్షణికావ్యయముగాఁ బ్రయోగింపఁబడుటయు సంస్కృతసంప్రదాయముకాదు. 'చేయుచున్' మున్నగువానివంటి లాక్షణికావ్యయరూపములే సంస్కృతమున లేవు. 'పురుషః దుష్కార్యం కుర్వన్ నిన్ద్యో భవతి' అనురీతిని "కుర్వన్" అనునది పురుషశబ్దమునకు విధేయవిశేషణముగాఁ బ్రయోగింపఁబడుట సంస్కృతసంప్రదాయము. "పురుషుఁడు దుష్కార్యముఁ జేయుచున్నవాఁడు నింద్యుఁడగును. పురుషుఁడు దుష్కార్యమును జేయుచున్న వాఁడయి నింద్యుఁడగును" అనువాక్యములు పయిసంస్కృతవాక్యమునకు సరియై యుండును. ఇట్టి విధేయవిశేషణస్థలములందు సాధారణముగ శత్రర్థక చువర్ణక ప్రయోగమె లేల్లునఁ బ్రచురమైయున్నది. సీ. నిజగృహీయుండలప్రజఁ బ్రీతిఁ బెంచుచుఁ బరమండలఁబుల ధరణిపతుల। నదిమి కప్పంబుల ముదముతోఁ గొనుచును, ఒలమి నీయని భూమివలయపతుల। నుక్కడఁగించుచు దిక్కులఁ దనయాజ్ఞ, వెలిఁగించుచును విప్రకులమునెల్ల। బ్రోచుచు శరణన్నఁ గాచుచు భీతుల, నగ్రజన్ములకు ననుగ్రహమునఁ। ఆ-వె. జారుతెఱఁ బ్రహాగ్రహారంబులిచ్చుచు। దేవభోగముల మహావిభూతిఁ। దనరఁజేయు చిట్లు మనుమార్గుఁడగు పిష్ణు। వర్థనుండు వంశవర్ధనుండు. (ఆది. ౧ ఆ. ౭) ఇందలి 'పెంచుచున్ - గొనుచున్' మున్నగు లాక్షణికావ్యయ శత్రర్థక చువర్ణకస్థలములందెల్ల సంస్కృతమున శత్రంతరూపములనే విధేయ విశేషణములనుగాఁ బ్రయోగింపవలసినదే కాని యాభాషయం దీలాక్షణికావ్యయ రూపమే లేదుగదా. శ్లో. లతాకుఞ్జం గఞ్జన్ మదవదలిపుఞ్జం చపలయన్। సమాలిఙ్గన్నఙ్గం ద్రుతతర మనఙ్గం ప్రబలయన్। మరు న్మన్దం మన్ద దళిత మరవిన్దం తరళయన్। దిశో బృన్దం పిన్దన్ కిరతి మకరన్దం దిశిదిశి. (సాహిత్యదర్పణ) లతాకుంజములందు ధ్వనించుచుఁ దుమ్మెదలఁ జలింపఁజేయుచు నంగము నాలింగించుచు మదనునిఁ బ్రబలఁజేయుచు వికసించిన పద్మమును గదల్చుచుఁ బుప్పొడినిందుచు

మారుతము, మెల్ల మెల్లగా మకరందము సంతటను జల్లుచున్నదని యర్థము. 'గుజ్జన్' మున్నగునవెల్ల శ్రీ త్రంతవిశేషణములె.

ఇట్టి లాక్షణికావ్యయ శ్రీ త్రర్థక చువర్ణకాంతస్థలములలోఁ దద్ధర్మార్థక విధేయ (తద్ధర్మక్రియలకు వర్తమానార్థబోధము సంతతము విరుద్ధముకామిం జేసి) విశేషణములవాడుక యగపడుచున్నది. అయ్యూదంకుఁడు.....ఒక్కరుండ చనువాఁడెదుర.....ఒక్క దివ్యపురుషుఁ గని (ఆది. ౧ ఆ. ౯౪ వచ). ఇట్టియెడల "ఉదంకుఁడు చనుచు నెదుర దివ్యపురుషుఁ గని"అనురీతిని బ్రయోగించుటే తఱుచు. (ఉదఙ్కుఃగచ్ఛన్ పురతఃదివ్యపురుషమపశ్యత్). "ఉదంకుఁడు సంతోషించి చనువాఁ డెదుర నొక్కజలాశయంబుగని (ఆది. ౧ ఆ. ౧౦౨) ఇట్లుచ్చటచ్చటఁ గన్పట్టును.

ఈసూత్రములోని భూతార్థక విశేషణరూపమందలి 'న'వర్ణకమును, వర్తమానార్థక విశేషణరూపములోని 'ఉన్న' వర్ణకరూప 'న'వర్ణకమును, బా. క్రియా. ౪౧-౫౭ సూత్రములచే సిద్ధించు చేదాద్యర్థక రూపములందలి 'న్' ప్రత్యయమును, బా. క్రియా. ౧౩-౧౪-౧౫ సూత్రములచేతను, బా. క్రియా. ౫౬ సూత్రముచేతను సాధింపఁబడు 'ఉన్నాఁడు - ఉన్నారు - ఉన్నవాఁడు - ఉన్నవారు' మున్నగురూపములందలి "ఉన్న" అనుదాని 'న'వర్ణమును నన్నయాధర్వణీయమునందలి "భూతార్థానాం తు నః క్రియాణాం స్యాత్" (ఆం. చిం) "క్వచిన్న వర్ణే డేర్లోపః....." (విక్ర.) (౩౧౫ విప) అను సూత్రములచే సిద్ధింపు నవర్ణకమునకు భిన్నములు కావు. 'ఉండిన' అను భూతార్థక విశేషణమునందలి 'డి' వర్ణమునకు లోపముగల్గగా నేర్పడు 'ఉన్న' అను విశేషణము వర్తమానార్థకముగా మహాకవిప్రయోగానురోధమున నంగీకరింపవలెనని యీవఱకే వ్రాయఁబడెను. (౩౧౫ విప) అట్లె "వసతి రనుబంధకః స్యాదితాద్యాది సూత్రముచొప్పున 'ఉండు' ధాతు భిన్నములగు ధాతువులనుండి వర్తమానార్థక విశేషణములను సాధించునపుడును నాయాధాతువులకు "చు"వర్ణపూర్వకముగ నీవర్తమానార్థకముగు 'ఉండు' ధాతుజ విశేషణరూపమైన 'ఉన్న' అనునది చేరుననియు నీవఱకే (౩౧౫ విప) వ్రాయఁబడెను. అట్లె యితరధాతువుల వర్తమానార్థక సమాపక్రియలను సాధించునపుడు "వసతి రనుబన్ధకః స్యాదితాద్యాది సూత్రముచొప్పున నాయాధాతువులకుండు ధాతురూపములు చువర్ణపూర్వకములై చేరుననియు నీవఱకే వ్రాయఁబడెను. (౪౯ విప). సూరి యీసందర్భమున మార్గాంతరమును ద్రొక్కుటచేత నసహజములగు బా. క్రి. రఓ-౫౬-౧౩-౧౪ ౧౫ సూత్రములలోని విధులచొప్పునఁ బ్రక్రియ నడుపవలసినవాఁడయ్యెను. (చూ. బా. క్రియా. ౫౬ సూ. ౩౧౫ III విప).

ఉన్న కలజి - నవర్ణకంబుల ప్రయోగములు:— ఉన్న:— చ. అల మున కృష్ణపార్థుఁ డహోత్సులు యాదవకౌరవాన్వయం । బులఁ వెలిఁగించుచున్న నృపపూజ్యులు వీరల.....(ఆది. ౪ ఆ. ౨౮౭). చ.....ఇట్లు గతగర్వము నన్ మగధేశ్వరుండు నిశ్చయమతి నున్నవాఁడు (సభా. ౧ ఆ. ౧౬౧). 'ఉన్నవాఁడు' అనునది చింతామణిపద్ధతిని 'ఉండిన' అనుదానిలోని 'డి' లోపముచే నేర్పడిక వి ప్రయోగానుసారముగ వర్తమానకాలవాచక మయ్యెను. బాలవ్యాకరణపద్ధతినఁ బ్రకృతసూత్రముచే 'ఉన్న' ప్రత్యయము వర్తమానార్థమునఁగాఁగా నుండుధాతువు బా. క్రి. ౫౬ సూత్రముచే లోపించుటఁజేసి యేర్పడిన 'ఉండు' ధాతువు యొక్క వర్తమానార్థక విశేషణరూపము "ఉన్న" అగును. ఆ - వె. నేఁడు పుష్యాదినము నెమ్మితో రోహిణీ । యుక్తుఁడై శశాంకుఁ డున్నవాఁడు. (ఆది. ౭ ఆ. ౨౮౭). తే-గీ. అయ్య యేము నీపితరుల మధికనిష్ఠ । బ్రహ్మచారివై నీవు తపంబు సేయు । చున్నవాఁడవు ..... (ఆర. ౨ ఆ. ౩౨౫). (చూ. ౯౯౬ విష) ఇట్లు వెక్కుచోట్ల నిది వర్తమానార్థకమె యని నిస్సంశయముగాఁ దోఁచుచున్నను గొన్నియెడల దీనికి (ఉన్నయనుదానికి) భూతార్థకత్వమును గలదేమో యను సందేహము బొడమఁజుఁడును. సీ.....। గుణవంతులగుచున్న కొడుకులు గలవాఁడు పాంచాలుఁ డేల యప్పాండుసుతుల । వినయసంపన్నుల విడుచువాఁడగు..... (ఆది. ౪ ఆ. ౨౫౫). ఇందుఁ గొడుకులు గుణవంతులగుట నేటికిని నున్నదనఁదగును గాన నిందు భూతార్థకత్వము గలదని భ్రమింపరాదు. తే-గీ. పురమువెలి మూఁడహోరాత్రములు వసించి । యున్న నలుపాలి కెవ్వరు నోడి రరుగ।(ఆర.౨ఆ. ౬౬) జను లరుగ నోడుగమయమునకు సైతము నలుఁడు పురము వెలినున్న వాఁడె కావున నిచట భూతార్థము చెప్పక తీరదని వచింపరాదు. ఈవర్తమానాద్యర్థము లాపేక్షిక ములు-సాపేక్షికములును. కావున "అరుగ నోడిరి"న్నది భూతార్థకమె యైనను నట్లు రుగ నోడునపు డుండుట వర్తమానార్థకముగ వివక్షింపఁబడుట విరుద్ధము కానేరదు. మహాకవిప్రయోగములలో - 'ఉండిన' అనునది భూతార్థకముగఁ బ్రస్తుతింపఁబడుట యుండుటచేతను గొన్నిప్రయోగములందు 'ఉన్న' అనునది వర్తమానార్థకమేయ గుట నిస్సందేహమైయుండుటచేతను బైరీతిగలచోటులందలి 'ఉన్న' అనునదియుఁ బైరీతిని వర్తమానార్థకమే యనుట యుక్తము. కలజి భావ్యర్థకమగుటకు:— తే-గీ. ఈతఁ డొడ్డిన ధనరాశు లెవ్వియైనఁ । బోఁడిగా నీకు నీఁగలవాఁడ నేను (సభా. ౨ ఆ. ౧౩౪) మ.....ఆరంగల దీపము ట్లుతఁడు మండుఁగాక యే నార్చెదన్ (కర్ణ.౩ ఆ. ౪౯) ఇట్టివి ౯౯౬-౩౦౧ విషయములలో విపులముగా

నువాహారింపఁబడెను. "ఈఁగల+వాఁడు+ అ+ను = ఈఁగలవాఁడను" అనురీతి నిట్టి వానిని విధేయ విశేషణములుగా నెన్నవలయును. 'చేయనున్న వాఁడు - వండనున్న వాఁడు' మున్నగునవియు భావ్యర్థక విశేషణరూపములే యనఁదగును. (చూ. ౩౯౬ విష). భూతార్థక నవర్ణకము:—క. తనయెఱిఁగిన యర్థంబు..... (ఆది. ౧ ఆ. ౧౩౭). చ.....దానము చేసినతత్ఫలంబు (ఆది. ౧ ఆ. ౧౫). చ. అనయము పుట్టె జూచమున యప్పుడ యొంతయుఁ జిచ్చువెట్టి కా। ల్చినయది నీయుపేక్షయ వశీకృతచిత్తుఁడు ధర్మసూతి.....(ఉపో. ౩ ఆ. ౧౪ ప).

ఉన్నశబ్దంబు పరంబగునపు డుండు ధాతువునకు లోపంబగు. ౫౬.

బాలవ్యాకరణ వివరణము. ప్ర - ఉన్నాఁడు - ఉన్నారు, ఉన్నది - ఉన్నవి, ము - ఉన్నావు - ఉన్నారు, ఉ - ఉన్నాను - ఉన్నాము.

౩౧౫ III విష. ఉన్న వాఁడు.

చేదాదర్థ్యర్థనాంతంబైన యుండును ఉన్నాదేశంబు విభాషనగు. ౫౭.

ఉన్నను - ఉండినను.

సందేహని. ౩౧౫ III విష:—౫౬ సూ. వ్యాఖ్య:—ఉన్నశబ్దంబు = I- బాల. క్రియా. ౧౩ సూత్రముచే విధింపఁబడిన "ఉన్న" అనెడి యనుబంధము, II - బా. క్రియా. ౪౬ సూత్రముచే విధింపఁబడిన 'ఉన్న' అనెడి భవచ్ఛత్రర్థక (వర్తమానార్థక విశేషణ) ప్రత్యయము. ఇట్టియర్థములు లభించుటకే సూరి దీనిని 'ఉన్నశబ్దము' అని వ్యవహరించెను. ఇట్లు బా. క్రి. సూ. ౧౪ సూత్రమునందును బా. క్రియా. ౧౪ సూత్రమునందును రెండుస్థలము లందును 'చు' వర్ణప్రశ్లేషయై "ఉన్నశబ్దంబు నఁబరంబగునపుడు 'చు' వర్ణంబగు" నని యుపదేశించెను. అట్లె ప్రకృతసూత్రమునందును "ఉన్నా"ను బంధము పరంబగునపుడును భవచ్ఛత్రర్థకంబగు 'ఉన్న' ప్రత్యయంబు పరంబగునపుడును 'ఉండు' ధాతువు లోపించునని యర్థము లభించుచున్నది. ఉ దా:—ఉండు+లట్ = ఉండు+చు+ఉన్న+ను = ఉన్నాను. ఇటఁ బ్రకృతసూత్రముచే 'ఉండు'ధాతువు లోపించుటచే దానితుదిని నిల్వవలసిన 'చు'వర్ణమును లోపించినది. ఏతత్సూత్రన్యాయమున 'ఉన్న' అనెడి యనుబంధముసయితము (బా. క్రియా. ౧౩ సూ). లోపింప వలసియేయున్నను నేతత్సూత్రవిధాన సామర్థ్యమున నట్టిలోపము కలుగదని సూరి యాశయము. బా. క్రియా. ౧౫ సూత్రముచొప్పున ది వీతరంబగు 'డుఱ్ఱు' పరమగుటచే 'ఉ'న్నాను బంధము తుది 'అ' కారమునకు దీర్ఘము రాఁగా 'ఉన్నాను' అను

రూపము సిద్ధించినది. ఇట్లె తక్కిన వర్తమానార్థక పురుషవచనరూపములను సాధించునది. పయిరీతిని భవచ్ఛత్రర్థకమునందు 'ఉండు' ధాతువునకు బా. క్రియా. ౨౬ సూత్రమునొప్పున 'ఉన్న' ప్రత్యయమును బా. క్రియా. ౧౪ సూత్రమునొప్పున 'చు'వర్ణకమును బా. సమా. ౯ సూత్రమునొప్పునఁ దచ్ఛబ్దాసు ప్రయోగమును గల్గఁగా "ఉండు+చు+ఉన్న+వాఁడు = ఉండుచున్నవాఁడు" అని యేర్పడవలసి యుండఁగాఁ బ్రకృతసూత్రముచే 'ఉండు' ధాతువును దానినిజేరవలసిన 'చు'వర్ణకమును లోపింపఁగా 'ఉన్నవాఁడు' అను రూపమేర్పడును. బా. క్రియా. ౧౧౭ సూత్రమునొప్పునఁ దచ్ఛబ్దవకారము పాఱీకముగా లోపింపఁగా 'ఉన్నాఁడు' అను రూపమేర్పడు నిట్లు సాధింపఁబడుటంజేసి యిది యుండు ధాతుభవచ్ఛత్రర్థక విశేషణరూపమని యెన్నవలయును. పయిరీతిని బ్రథమపురుషైకవచన 'డు' ప్రత్యయమునునిల్పి సాధించిన 'ఉన్నాఁడు' అను రూపమును వర్తమానార్థక ప్రథమపురుషైకవచనమునుగా నెన్నవలయును. "ఉన్నవాఁడు = ఉన్నాఁడు" అను భవచ్ఛత్రర్థక విశేషణరూపములనుండి బా. కార. ౩౩-౩౪ సూత్రములనొప్పున 'ఉన్నవాఁడను = ఉన్నాఁడను' అను విధేయవిశేషణరూపములను సాధింపనగును. 'ఉన్నాఁడను' అనుదానిలోని 'డ'వర్ణలోపముగల్గిన "ఉన్నాను" మున్నగురూపములు ప్రాచీన మహాకవిసమ్మతములు కామింజేసి నన్నయాధర్వణీయము సాధింపలేదు. "ఉన్నాను - ఉన్నాము - ఉన్నావు" అను రూపములను నన్నయగారికున్నను దిక్కైనయైనఁ బ్రయోగింపలేదు. అట్లగుటంజేసి వానిని ప్రాచీనాంధ్రభాషాస్వరూపమును నిరూపింపఁదలఁచిన సూరిసాధించుట యుక్తముకాదు. వాని నర్వాచీనమహాకవులు ప్రయోగించి యుండుటచేఁ గవి యుగ్రాహ్యములనరాదు. కావున వానిసి ద్ధార్థకర్త సాధించుటయుచితము. (చూ. ౩౯౯ విమ. విస్తర. ౩౯౯ విమ).

సహజరుగు చింతామణిసూత్రము ననుసరించి లడర్థము వివక్షితమగునపుడు 'ఉండు' ధాతురూపము లితరధాతువుల కనుబంధములగుననియు 'ఉండిన' అనుదానిలోని 'డి'వర్ణలోపమున 'ఉన్న'శబ్దమేర్పడెననియు నట్టి వికృతిచే దానిభూతార్థము పోయి వర్తమానార్థము గల్గెననియుఁ నట్లగుటచేతనే దానికి మరల లడర్థమున వస త్యనుబంధము మక్కరలేదయ్యెననియుఁ బ్రయోగానురోధమునఁ బ్రక్రియను చూపకుండుటచే సూరి 'ఉన్న' అనునది యేదో శబ్దవిశేషమునట్లు సమాపక క్రియారూపములలో ననుబంధముగాను వర్తమానార్థక విశేషణప్రత్యయముగాను వచ్చుననియు నది పరమగునపుడు 'ఉండు'ధాతువే లోపించుననియు నిట్లసహజముగాఁ బ్రక్రియాకల్పనము చేసికొనవలసివచ్చెను. ఎక్కువసంఖ్యగల సూత్రముల నుపదేశింపవలసి

వచ్చెను. అట్లె 'ఉండినన్' అను చేదాద్యర్థకమునకు 'ఉన్నన్' అనునది పాఠీకముగ నాదేశమగునని వేఱొకసూత్రము నుపదేశింపవలసెను.

౫౭ సూ. వ్యాఖ్య:—చేదాద్యర్థకమగు 'నను' ప్రత్యయము (బా. క్రి. ౪౧ సూ). 'ఉండు' ధాతువుపై నిలువఁగా "ఉండు+ఇ+నను = ఉండినను" అని యేర్పడును. బా. క్రి. ౧౭ సూత్రముచొప్పున 'ఇ'గాగమము వచ్చెనని యెఱుంగునది. అట్టి 'నను' అనెడి ప్రత్యయములో బూర్వభాగమగు 'న' అనుదానితోఁ గూడిన 'ఉండు' ధాతువునకు 'ఉన్న' అను నాదేశమును బ్రకృతసూత్రము విధించుచున్నది. అట్టి యాదేశము 'ను' అను ద్రుతముతోఁగూడి 'ఉన్న ను' అనురూపము నందుచున్నది. ఉండినను = ఉన్నను = ఉన్నయెడల, ఉన్నప్పటికిని. మొ. ప్రయోగములు - చేదర్థ:— చ. దొరకొనునే ఫలంబు తఱితోఁ దగు వర్షము లేక యున్న..... (ఉద్యో. 3 ఆ. ౮౩ ప). క. కడుఁ బెద్దకాల .....। ఒడఁబడి యిందెంతకాల మున్నను మనక య్యెడు లాభమేమి.....(ఆది. 2 ఆ. ౨౯). 'ఉన్నన్+ఐనన్ = ఉన్ననైనన్'. అభ్యర్థ:— ఆ వె. ఎచటనున్ననైన నెల్లప్పుడును నిన్నుఁ। గన్నులారఁ జూడఁ గాంచుఁ గాన (ఆర. 2 ఆ. 3౮౦ ప).

	పడ్వాదుల న వర్ణకంబున కత్వంబును గడమల్లునకు
బాలవ్యా.	ద్విత్వంబును విభాషనగు. ౫౧.
3౧౫ IV విష	పడ్డ - పడిన - పడ్డను - పడినను. పడు - ఇడు - చెడు -
	తగు - అను - కను - కొను - తిను - మను - వినుచను - ఇవి పడ్వాదులు-

సంజీవని. 3౧౫ IV విష:—'క్వచి త్తదర్థే డయుగంక్వచి న్న స్యేచ్ఛ లోపవాన్' అను నర్థర్చమునకు వివరణ మీసూత్రము - పడ్వాదుల న వర్ణకం బనఁగాఁ బడ్వాదులపై నిల్చిన భూతార్థకవిశేషణ 'న' ప్రత్యయము (బా. క్రి. ౪౬ సూ), చేదాద్యర్థక ద్రుతాంత న ప్రత్యయము (బా. క్రి. ౪౧ సూ) నని యర్థము. పడ్వాదులలోని 'పడు' అనునది, పతనార్థక ప్రాప్త్యర్థక పడు ధాతువును, గర్హార్థమున వచ్చు పడు బ్యనుబంధము నని యెఱుంగునది. ఉదా:— క్తవదర్థకమగు 'న' ప్రత్యయమును, బా. క్రియా. ౧౭ సూత్రముచొప్పున 'ఇ'గాగమమును - బతనాద్యర్థక పడుధాతువుపై నిల్వఁగా 'పడు+ఇ+న = పడిన' అని యేర్పడును. ప్రకృతసూత్రముచే నందలి 'న' ప్రత్యయమునకు 'అ' అను నాదేశమును డకారమునకు ద్విత్వమును రాఁగా 'పడ్డి+అ' అని నిల్చును. బా. సంధి. ౧౧ సూత్రముచొప్పున నిత్యమగు

పపదాదిస్వరసంధి జరుగఁగా 'పడ్డ' అను భూతార్థక విశేషణమేర్పడును. ప్రకృత సూత్రవిధి వైభాషికమగుటంజేసి 'అత్వద్విత్వములు' రానిపక్షమున 'పడిన' అను రూపమే నిల్చును. పతనార్థ:—చెట్టునుండి పడినవాఁడు - చెట్టునుండి పడ్డవాఁడు. ప్రాప్తార్థ:—భయపడినరాముఁడు-భయపడ్డరాముఁడు-కర్తార్థక పడు ప్రత్యనుబంధ:—రామునిచేఁ జంపఁబడిన రావణుఁడు - రామునిచేఁ జంపఁబడ్డ రావణుఁడు. 'పడిన వాఁడు' అనుచో బా. క్రి. ౧౧౭ సూత్రముచొప్పునఁ దచ్ఛబ్ద వకారము లోపింపఁగా "పడినాఁడు" అని సిద్ధించును. ప్రకృతసూత్రముచే నిందు 'అత్వద్విత్వములు' కల్గఁగా 'పడ్డాఁడు' అనురూపము జనించును - లేదా 'పడ్డవాఁడు' అనుదానిలోని 'అ'త్వము నవర్ణకస్థానీయమగుటంజేసి దానిపైనున్న తచ్ఛబ్ద వకారము బా. క్రి. ౧౧౭ సూత్రముచొప్పున లోపించుటచే 'పడ్డాఁడు' అను రూపము సిద్ధించునన్నను ననవచ్చును. ఇట్లె 'చెడు' మున్నగువానినుండియు 'చెడినవాఁడు = చెడ్డవాఁడు = చెడ్డాఁడు' మున్నగురూపముల సరళమునది. ఈరీతినే చేదాద్యర్థక మగు 'నను' ప్రత్యయముగల రూపములందును. "పడినను = పడినన్ = పడ్డను = పడ్డన్" = మున్నగునవి సిద్ధించునని యెఱుంగునది. ఇట్లె నువర్ణాంతములగు 'అను - వినుఁ' మున్నగు ధాతువులందును 'అత్వద్విత్వములు' రాఁగా 'అనినన్ = అన్నన్, అనినవాఁడు=అన్నవాఁడు=అనినాఁడు=అన్నాఁడు' మున్నగురూపములు సిద్ధించును. ప్రకృతసూత్రమునందలి విభాష వ్యవస్థిత విభాష యగుటచేతను దీనికి మూలమగు "క్వచి న్న స్యేచ్ఛ లోపవాన్" అను వికృతివివేకకారికలోని క్వచి చ్ఛబ్ద మహిమ చేతను దీర్ఘపూర్వకస్థలములం దీ 'అత్వ-ద్విత్వములు' కల్గవేరవని గ్రహింపనగును. ఉ. పాడినన్ - మూసినన్ - ఊనినన్ - మొ. మూలమునలేని "తగు" ధాతువును గవి జనమండనమునుండి సంగ్రహించి (విక్ర. హాలం. ౭ కా. వ్యా). సూరి పడ్వాదులలోఁ జేర్చెనుగాని 'తగ్గని - చంపఁదగ్గవాఁడు' మున్నగు వ్యవహారములలో నిట్టిరూపము లగపడుచున్న వేకాని మహాకవిప్రయోగములం దిట్టివి కన్పట్టలేదు. 'తగినన్' అను చేదర్థకమునకు 'తగ్గన్' అను రూపాంతరము వ్యవహారమునందుసైతము వినఁబడలేదు. కావునఁ బ్రాచీనాంధ్రభాషా స్వరూపప్రదర్శన తత్పరుఁడగు సూరి 'తగు'ధాతువును'పడ్వా'దులలోఁ జేర్చుట సరికాదు. కాన 'తగినవాఁడు'అను రూపంబునకు 'తగ్గవాఁడు' అను రూపాంతరముండునుగాని 'తగ్గాఁడు' అనునది యనభిధానంబుననుండదు" (బా.గు.ప్ర. ౩౮౪ పు. ద్వి. ము. బా. సా. పే. ౮౩౫ పుట). అనువ్యాఖ్యలును నిరాధారములె. బా. సంధి. ౮౬ సూత్రమునఁ బేర్కొనఁబడిన పడ్వాదులు, వేఱు. ప్రకృతసూత్రములోని(బా-క్రి-౫౧ సూ)పడ్వాదులు వేఱు. కాన

నిందొకచోట నాగణములలోని థాత్వంతరమును గణాదిగా వచించుట యుక్తము. ప్రయోగములు:—సీ.....విప్రకులమునెల్లఁ । బ్రోచుచు శరణన్నఁ గాచుచు భీతుల.....(ఆది. ౧ ఆ. ౭ ప). చ. అనుజుఁడు పడ్డ శంఖుఁడు.....(భీష్మ. ౧ ఆ. ౨౮౬). ఉ.....పతి లేఁడనఁబడ్డ కాంత.....(కర్ణ. 3 ఆ. ౨౭౪). సీ. పేద వడ్డాఁడవు ప్రియజనంబును బరి, వారంబులేదు.....(శాంతి. ౪ ఆ. ౪౧౨). శా. కింకందా నొకరుండు గెల్చు కడిమిం గీర్తింపఁబడ్డాఁడు (హరి. ఉ. భా. ౫ ఆ. ౧౨౭). చ. తన ముసుపడ్డ బన్నములు.....(ఉద్యో. 3 ఆ. ౧౦౨). సీ. తనయులఁ గన్నాఁడు తన్నెల్లవారును వినుతింప మన్నాఁడు దన మనమున (శాంతి. ౬ ఆ. ౫౪౭). (మన్నాఁడు = మనినాఁడు) చ.....కిన్క మాను మన్ను వచనవృత్తి నాదగు మన్ననంబున.....(అశ్వ. ౪ ఆ. ౬). కం. కొన్ని.....వెసం । జన్న వెనుకొనుటయున్ మీ । యున్నెడ కేనపుడు.....(విరా. ౨ ఆ. ౧౭౪). సీ.....ద్రుపద । తనయ గాననమునఁ గొని చన్ననాఁడ కాఁ । దెగినాఁడు గాదె (స్త్రీ. ౨ ఆ. ౯౫). మ.....ఏ । గతిఁ జన్నం జననిచ్చెఁ గాని.....(శాంతి. ౧ ఆ. ౪౬). సీ.....తే-గీ. అన్న రేంద్ర చంద్రుండును జన్నవాఁడ (శాంతి. ౧ ఆ. ౨౪౨). ద్విపద. ఎత్తికొన్నాఁ డిక నిటమీఁద నెంత (బస-౫ ఆ. 3౬3). శా. ఆదిం గాధి తనూజుచే సగము నేయంబడ్డ మిన్నేఱు (శృం. నై. ౨ ఆ. ౪౧).

నన్నయ డోస్తు భేదకకాపి స్యా । దితి కేషాంచి దీరణా (విశ్వ. 3౧౬ విషయము. క్రియా. ౧౦ కా. అహో. ౪౮౭ పు).

కల్పతరువు. 3౧౬ విషఃనన్నయ డు ప్రత్యయాంత తత్సమ థాతురూపములు బ్రయోగింపఁడు.ఆథర్వణు డద్దాని నుపదేశించుచున్నాడు."తద్ధర్మప్రథమే స్యాకాండు డివర్ణాచ నాన్తకౌ । డోస్తు భేదకకాఽపి స్యాత్ ....."అనుకారికలోని(౨౯౬ I విష)యుత్తరార్థము ప్రకృతసూత్రమై యున్నది.కాన 'డోస్తు' అనుదానికి 'ఆ డు డి వర్ణకములలో నొకటగు 'డున్' అను ప్రత్యయమున కనియర్థము, భేదకకాఽపి = విశేషణత్వమునైతము, స్యాత్ =అగును. నాన్తములగు డు డి వర్ణకములు తద్ధర్మార్థక ప్రథమపురుషమున వచ్చుటేకాక యందలి 'డున్' అనునది తద్ధర్మార్థక విశేషణమగుటయుఁ గలదని యర్థము. ఇతి = ఇట్లని, కేషాంచిదీరణా = కొందఱిపలుకు గలదు. కేషాంచి త్తనుటచేత నిది రాకుండుటయు ననఁగాఁ దద్ధర్మ ప్రథమపురుషైకవచనమువంటి (చదవున్ మొ) యాకారముతో నీ విశేషణము నిల్చుట నైతము గలదను నర్థము లభించుచున్నది. చింతామణిచొప్పునఁ బునరాగమ

సూత్రముచే "ఉ" ప్రత్యయము వచ్చి తద్ధర్మార్థక విశేషణరూప మేర్పడనగును గాన నట్టియెడల నిట్టి 'డు' ప్రత్యయాంతరూపమును బాహీకముగ నిల్చునని కాత్స ర్యము (చూ. 3గఒ విప. చిం. వి. ప. ౧౧౧ విప). డుడ్యాదివర్ణే భూకార్థే। చాపీక్యాది సూత్రముచొప్పున (3గఒ I విప). డువర్ణకము పరమగునపుడు 'ఎ'త్వము కల్గును. "అన్యే ద్రుతప్రకృతయః....." అనుచొప్పున నెట్టును నిది ద్రుతప్రకృతిక మగును. అట్టి ద్రుతమునె "డు డి వర్ణాచ నాన్తకౌ" అను వాక్య ముతో నధర్వణుఁ డనువదించెను. "రక్షించున్+వాఁడు=రక్షించువాడు" అనియుఁ బ్రకృతసూత్రముచే 'డు' ప్రత్యయమును 'ఎ'త్వమును రాఁగా "రక్షించు+ఎ+ డున్+వాఁడు = రక్షించెడువాఁడు" అనియు రూపద్వయము సిద్ధించును. తద్ధర్మ ప్రథమపురుషైకవచనమున వచ్చు 'డు - డి' వర్ణకములలో నొకటగు 'డు' అను దానిని మాత్ర మె యధర్వణుఁడు 'డోస్తు' అని వక్కాణించుటచే 'డి' ప్రత్యయ మధర్వణసమ్మతము కాదని విశదమగుచున్నది. క.....వ్ర। స్నెడు రవమును దిగ్వలయము। గడుఁగొని.....(ఆది. ౨ ఆ. ౨౧౬). క.....ఇంటెంత కాలమున్నను మనక। యెయ్యెడు లాభమేమి.....(ఆది. ౭ ఆ. ౨౯). క. కడఁగి మదీయాస్త్రము లని। యెడు పటుమంత్రముల.....(ఆది. ౭ ఆ. ౧౯3). క.....చె। ప్పెడువారుఁ గాక నీకున్। మడవక.....(సభా. ౨ ఆ. ౧౯౦(ఇట్లు నన్నయప్రయోగములలో బ్రాసస్థలగతము 'డు' వర్ణకమె యని యధర్వణ వచనమునుబట్టి నిర్ణయింపనగును. 'డి' వర్ణకస్థితిని నిర్వహింపఁజాలు ప్రయోగము లభింపలేదు. కాని యీక్రింది సోమయాజి ప్రయోగములచే 'డి' వర్ణకము సయితము - గ్రాహ్యమె యనకతీరదు. క.....ద్రౌపది। నట్టులు పఱిచెడిదె. (ఉద్యో. ౧ ఆ. 3౪౪). క. నీ యట్టివాఁడు నిస్సీ। పోయెడిదే యిట్లు పోకు పోకు మనుడు.....(విరా. ౫౫ ఆ. ౨౦౬) ఇచట 'డు' ప్రత్యయమును నిల్పి సవరించిరిచో "నస్యాత్తద్ధర్మోక్తః" (౭3-౯౫ I విప), అనుచొప్పున "పఱిచెడు నదె - పోయెడునదె" అని రూఢము లేర్పడి ఛందోభంగము కావలసివచ్చును. కాన నచట 'డి' ప్రత్యయమె నిల్చినదనియు "శబ్దా త్త చ్ఛబ్దాతః" అనుచొప్పున (౧౦౭ విప. ౧౦౭ I విప). "పఱిచెడిది - పోయెడిది" అను రూపములె కవి ప్రయుక్తములనియు (నిర్ణయింపక తప్పదు. ఇట్టిప్రయోగము లింకను గలవు. క. పనిఁ గొనఁదలఁచిన నేలెడి। దనుమానము గలిగెనేని నరిగెద నధిపా (విరా. ౧ ఆ. ౭౭౦). క. ద్విరదము లొరగెడివియు నె। త్తురు.....కూలెడివి.....పడియెడివి .....పొరలెడివి (భీష్మ. ౨ ఆ. ౨౧3). ఉ. చెప్పెడిదేమి నాకుఁగల జీవన

మంతయు నీకుఁగూర్చి.....(వసు. ౨ ఆ. ౧౩౦). డు డి ప్రత్యయములు రాక కేవలము 'ఉ' ప్రత్యయముతో నిల్చురూపముల ప్రయోగములు:—ఉ.....ధాత్రిఁ బరిభ్రమించు బలదర్పపరాక్రమ.....(ఆది. ౧ ఆ. ౧౦౨ ప). క. శరణనినవారిఁ గరుణా । కరులయి రక్షించు పురుషకార్యాన్వితులే.....(ఆది. ౧ ఆ. ౧౩౭). చ.....గొంతి ముద్దుసే । యుఁగొడుకు మేను లేత దన యుల్లము మెత్తన.....(విరా. ౧ ఆ. ౬౨).

తృవర్ణ కార్థంబునం దెడి యెడు వన్నియ లగు.౪౪.

బాలవ్యాకరణ వివరణము. ప్రహరించెడివాఁడు - ప్రహరించెడువాఁడు- ప్రహర్త యని యర్థము.

౩౧౬ I విషయము. వానికి లోపంబు బహుళంబుగా నగు. ౪౫.

ప్రహరించువాఁడు - ప్రహర్తయని యర్థము.

సంజీవని. ౩౧౬ I విష:—౪౪ సూ. వ్యాఖ్య:—తృవర్ణ కార్థంబునన్ = సంస్కృతవ్యాకరణమునఁ బ్రసిద్ధముగు 'తృచ్' ప్రత్యయముయొక్క యర్థమునందు, ఎడి యెడు వన్నియలు = 'ఎడి - ఎడు' అను ప్రత్యయములు, అగును = ('వన్నియ' అనునది వర్ణకశబ్దభవము.) ధాతువుతుదిని నిల్చును. ప్రథమ ద్వితీయ ముద్రణము లందు సయాత మెడి యెడు వన్నియలనియె యున్నది.

ప్రహరించు + ఎడి + వాఁడు = ప్రహరించెడివాఁడు. ప్రహరించు+ఎడు+ వాఁడు = ప్రహరించెడువాఁడు. రెండుదాహృతులందులను బా. సమా. ౯ సూత్రము చొప్పునఁ దచ్ఛబ్దము 'వాఁడు' అనునది యనుప్రయుక్తమయ్యెను. ఇట్లే ప్రహరించు + ఎడి + అది = ప్రహరించెడిది. ఇట బా. సంధి. ౪౫ సూత్రము చొప్పున ననుప్రయుక్తుడగు 'అది' శబ్దముయొక్క 'అ' కారము నిత్యముగా లోపించెను. ప్రహరించు+ఎడు+అది = ప్రహరించెడుఁది. ఇట బా. సంధి. ౪౫ సూత్రముచొప్పున 'అది' శబ్దముయొక్క 'అ' కారమునకు లోపాభావము నిత్యకుని యెఱుంగునది. 'ప్రహరించువాఁడు' అనఁగా ప్రహరించుటకుఁ గర్తయనఁగా ప్రహరించుటయను వ్యాపారము చేయువాఁడని యర్థము. ఇట్టి యభిప్రాయముతోనే సూరిగారు కర్తృకృతృచ్ ప్రత్యయాంత సంస్కృతశబ్దమును 'ప్రహర్త' అనుదానిని బర్యాయముగాఁ జూపిరి.

"ణ్వుల్ తృచౌ (3-౧-౧33) ధాతో రేతౌ స్తః.....కర్తర్థే....." (సి.కౌ. కృదంత. ౪౮౯ సూ.) "అనయోర్వర్తమానకాలా దన్యత్ర న ప్రయోగ

ఇతి భావ్యమ్" (బాలమ. వ్యాఖ్య.) త్రర్థములకుఁ దెలుఁగున నిట్టి నియమ మున్నట్లు కన్పట్టదు. క. కడుఁ బెద్దకాల ముండితి । మొడఁబడి యిందె తకాల మున్నను మున క । య్యెడు లాభమేమి....." (ఆది. 2 ఆ. 1ద) కావునను యధర్వణుఁడు తద్ధర్మాద్యర్థముల 'డు' ప్రత్యయమును విధించినవాఁడయ్యెను - కానఁ దద్ధర్మాద్యర్థ ములలో వర్తమానార్థమును బరిగణింపఁబడుటచేత వర్తమానార్థకస్థలములం దీ ప్రత్యయములు వచ్చినను రావచ్చును. సంస్కృతమునందు సైతము తృచ్ ప్రత్య యము తద్ధర్మాద్యర్థములయందును వచ్చునని చెప్పఁబడియున్నది. "తచ్ఛీల తద్ధర్మ తత్సాధు కారిణ్యపి కర్తరి తృన్స్యాత్. అధికంతు ప్రవిష్టం నతు తద్ధాని రితి న్యాయాత్" (ముగ్ధ. వ్యా. 1ద0 సూ. దుర్గాదాసవ్యాఖ్య). "అహ్రో కృత్య తృచశ్చ (3-3-1౮ద)" (సి. కౌ. 3౮3౫ సూ.) "యోగ్యే కర్తరి గమ్యే కృత్యాః-తృచ్ - లిఙ్ చేత్యర్థః" (బాలమ. వ్యా.) "వోఢు మర్హో వోఢా = (వహింపఁదగిన వాఁడు) (సి. కౌ. 3౮1౫ సూ. వివరణము) ఇట్లు పాణినీయులును వచించి యున్నారు.

1౫౫ సూ. వ్యాఖ్య:—వానికి లోపంబు బహుళంబుగా నగు ననఁగా నట్టి "ఎడి - ఎడు" అను ప్రత్యయములకు బహుళముగా లోపఁబు కలుగునని యర్థము. 'ప్రహరించెడువాఁడు' అనుదానిలో 'ఎడు' లోపింపఁగా 'ప్రహరించువాఁడు' అని యేర్పడును. ఎడి లోపించినను నిట్టి రూపమె నిల్చును. తచ్ఛబ్దానుప్రయోగము లేనపుడు ప్రహరించు రాముఁడు ప్రహరించెడు రాముఁడు. మొ. తద్ధర్మాద్యర్థ బోధక విశేషణ ప్రయుక్తవాక్యమునఁ గాలనిర్ణాయక శబ్దవిశేష ప్రయోగము లేనపు డయ్యది కాలత్రయమునందును నైచ్ఛికముగ వర్తించునను విషయము నీక్రింది రీతిని బ్రౌఢవ్యాకర్త సూత్రించెను. "తద్ధర్మార్థక విశేషణం బసహాయతం త్రికాల వాచి యగు. ఉదా:—సీ. వారి యనువయించు । సితకృష్ణతంతు రాజితతంత్రయది. (ఆది. ౧ ఆ. ౧౧ద ప). (అనువయించు = అనువయించుచున్న = నేయుచున్న) వ. నానేర్చువిధంబున. (నేర్చు = నేర్చిన) (భార. ఆది. ౧ ఆ.) నాఁడుప్రయాసము లూరక పోకయుండ (కళా. ౫ ఆ.) (ఁడు = పడిన). ఆ-వె. ద్రుపదు వీటిలోన దొమ్మికయ్యము లేఁచెఁ । బసులఁ బట్టె విరటు పట్టణమున । మఱియు నెన్ని లేవు మార్తాండతనయుండు । తొడరి మనకుఁ జేయు దుండగములు (జైమి. ౧ ఆ.) (చేయు = చేసిన). సీ. జనమేజయుని చేయు సర్పయాగమునకు (ఆది. 3 ఆ. ౧3౧) (చేయు = చేయఁగల)." (ప్రౌఢ-క్రియా-౧ సూ)

సన్నయ. ప్రతిషేధవాచినాం నిః (ఆం. చి. హాలం. ౧౨ కా. 3౧౭ విషయము. అహో. ౪౦౫ పుట).

కల్పతరువు. 3౧౭ విష:—ప్రతిషేధవాచినామ్ = వ్యతిరేక తద్ధర్మార్థక విశేషణవాచక క్రియలకు, నిః = ని ప్రత్యయ మగును. "వ్యతిరే కాదౌ ధాతవి చాత్ స్యాత్" అను చొప్పున ని ప్రత్యయ పరకత్వమున ధాతువుతుదిని 'అ'త్వము నిల్చును. చదువు+అ+ని+వాఁడు = చదువనివాఁడు. ఇట్లె చదువనిది (చదువు+అ+ని+అది). మొదలగురూపములు సిద్ధించును. చదువనిపాఠము - చదువని చైత్రుఁడు - మొ. ౨౭౮ విషయముచొప్పున, 'అన్నముతినని విస్తరి' మున్నగు కర్మధారయాభాసరూపములును గ్రహింపనగును.

ప్రయోగములు:—క. ధర లబ్ధుల మ్రుచ్చులఁ గూ। ర్పని వారలఁ బగఱ వలనివ్వారల ధృతి చా। లని వారల దుర్జనులం। బనుపవుగా రాచకార్యభారము దాల్పన్ (సభా. ౧ ఆ. ౪౧) ('ని' ప్రాసగతము). క. దనుజాహిత సీ కాహన। మున నెదిరి మహోగ్రదహనమునఁ బడియును గా। లని మిడితలో లె నతికో। పనుఁడు జరాసంధుఁ డెట్లు బ్రదుకఁగ నేర్చున్ (సభా. ౧ ఆ. ౧33). ('ని' ప్రాసగతము). క. తన యితఁడగినయర్థం బొరుఁడనఘా యిదియొట్టు చెప్పు మునియడిగినఁ జె। ప్పని నాఁడును సత్యము చె। ప్పనినాఁడును ఘోరనరకపంకమునఁ బడున్ (ఆది. ౧ ఆ. ౧32). ('ని' ప్రాసగతము). సీ..... । నేఁడు పోవనినాఁడు నిష్ఫలం బిమ్మహా। యత్నమంతయు ననియధికచింత। (ఆది. ౧ ఆ. ౧౧౫). ఇట్టి 'ని' ప్రత్యయార్థమును వ్యతిరేక సమాపక క్రియతో ఘటించుటయుఁ గలదు. చ..... శరంబులన్ సురా। సురులకుఁ గట్టరాదవుట.....(భాస్క. సుందర. ౪32 ప). (కట్టరాదవుట=కట్టరానిదగుటచేత)

బాలవ్యాకరణ వ్యతిరేక తృవర్ణ కార్థంబున నిజీయుగు. ౪౭.

వివరణము. వండనివాఁడు. ఎడి ప్రభృతివర్ణ కాంతంబు లేఁడును

3౧౭ I విషయము. ధాతుజవిశేషణంబు లని ప్రాచీనులు వ్యవహరింతురు.

సంజీవని. 3౧౭ I విష:—తృవర్ణ కార్థము లేవఱకు వినరింపఁబడెను. వాని వ్యతిరేక మర్థ మగునపుడు నివర్ణక మగునని యర్థము. వండనివాఁడు = పచన వ్యాపారము జరపనివాఁడు. (వండు+అ+ని+వాఁడు.). బా. క్రియా. ౩౦ సూత్రముచొప్పున ధాతువుతుదిని 'అ'త్వము నిల్చును. ప్రకృతసూత్రముచే 'ని' వర్ణకమువచ్చును. బా. సమా. ౯ సూత్రముచొప్పున తచ్ఛబ్దాను ప్రయోగము గల్గును. విభక్తి విపరిణమింపఁబడినపుడు - వండని రాముఁడు - వండనియన్నము - మొ.

వంపు + ఎ = వంచ + ఎ = వంచయతి. బా. సంధి. ర౫ సూత్రముచేఁ బ్రత్యయ 'అది' శబ్దాకారలోపము పాక్షికముగ నయ్యెనని యెఱుంగునది. ఎడి ప్రభృతి వర్ణకాంతంబులు:—బాల. క్రియా ర౮-ర౫ సూత్రములచే విధింపఁబడిన త్రర్థకములగు 'రక్షించెడి - రక్షించెడు - రక్షించు' అనురీతివి మూఁడును, బా. క్రి. ర౬ సూత్రముచే విధింపఁబడిన 'రక్షించుచున్న - రక్షింపఁగల - రక్షించిన' అనురీతివి మూఁడును, బా. క్రి. ర౭ సూత్రముచే విధింపఁబడిన 'రక్షింపని' అనురీతి దొకటియుఁ గలిసి—ఏడును ధాతుజన్యవిశేషణంబులని వ్యవహరింపఁబడుననుచు సూరి వివరించెను. ధాతుజన్యవిశేషణములనఁగా ధాతువునుండిపుట్టిన విశేషణములని యర్థము. ఇట్లు వీనిని క్రియాజన్యవిశేషణములనియు వాడుదురు. ఇవి నామపదములతో నన్వయించు నవిగాన వీనిని నామాకాంక్షా ఒసమాపకములనియు వ్యవహరింతురు. ఏతత్సమాన న్యాయమున 'క్త్వార్థకము - వ్యతిరేకక్త్వార్థకము - శతృ-తు-మానంతర్య-చే దాద్యర్థకములును నవెడి యాఱు'ను క్రియాపదముతోనె యన్వయించునుగాన వానిని క్రియాకాంక్షాఒసమాపకములని వాడుదురు.

లఃకర్మణిచ భావే చాకర్మకేభ్యః. (3-ర-౬౯)లకారాః

సన్నయా ఽకర్మకేభ్యః కర్మణి, కర్తరిచ, స్యురకర్మకేభ్యో భావే

ధర్వణీయము. కర్తరిచ (సి. కౌ. భ్వాది. ౩౧౫౩ సూ.)

3వ విషయము. అకర్మణ స్సకర్మత్వమకర్మత్వం స కర్మణాం(క్రియా. ౧౧ కారి. అహో. ర౯౧ పు.)

కల్పతరువు. 3వ విషః—అనుక్త మన్య శబ్దానుశాసనవ త్తనున్యాయము రీతి నధర్వణుఁడు వచించిన "త దనుక్తస్య కార్యస్య । వక్తాభవతి పాణినిః" (౧ V విష. విక్ర. సంజ్ఞా. ౬ కారి). అను సూత్రముచేఁ బ్రత్యయ లడాదులగు సమాపక క్రియాప్రత్యయములు సకర్మధాతువులకుఁ గర్తృస్థముందును గర్మస్థముందును నగును. అకర్మకధాతువులకుఁ గర్తృస్థముందును భావార్థముందును నగు నను పాణిన్యుక్తవిషయ మిచట మూలముగఁ జూపఁబడెను. అకర్మకధాతువులకుఁ గర్మాగ్రకత్వము లేదు. తెల్గున భావార్థక సమాపక క్రియలకుఁ బ్రయోగమే లేదు. సంస్కృతమున నకర్మక క్రియలకు భావార్థమున లడాదులు వచ్చును. అవి వచ్చునపుడు ప్రథమపురుషైక వచనముందుమాత్రమె వానికిఁ బ్రయోగముండును. అకర్మకధాతువులకుమాత్రమె భావార్థమున నట్లు వచ్చును. "భావో - భావనా = ఉత్పాదనా - క్రియా .....యుష్మదస్మద్భ్యాం సామానాధికరణ్యాఒభావా త్ప్రథమపురుషః. తిఙ్వాచ్యభావనాయా అసత్వరూపత్వేన ద్వికాద్యా ద్యప్రతీతే ర్న ద్విత్వవచనాది. కిం త్వేక

వచనమేన. తస్యాత్పర్థికత్వేన సంఖ్యావచేష్టత్వాత్ .....త్వయా, మయా, అన్యైశ్చ భూయతే." "సత్వం ద్రవ్యం లిఙ్గసంఖ్యాన్వయయోగ్యమ్" (బాలబో. వ్యాఖ్య. సి. కౌ. ౩౫౫ సూ.) (నీచేతను నాచేతను నితరులచేతను గాఁబడును తెల్లునఁ బ్రయోగము చూపఁబడుటయ్యె గత్యంతరములేక 'గాఁబడును' అను వప శబ్దము (వ్యావహారికము) వాడఁబడెను. అకర్మకధాతువులకు "పడు" జ్యను బంధము బా. క్రియా. ౪౯ సూత్రముచే రానేరదు. సకర్మకములకు భావార్థకత్వము లేనపుడు పచనము = పాకము = వండుట - వంట మున్నగు భావార్థక రూపములకు పాధుశ్వాపెట్లని శంకింపరాదు. తిఙ్గుల కనఁగా సమాపక క్రియలకుఁ జెప్పిన నిషేధము కృత్తులకుఁ జెల్లనేరదు. కానఁ దెల్లునందును సకర్మకములకుఁ గర్తృకర్మార్థములందును సకర్మకములకుఁ గర్మర్థకభావార్థములందును భావార్థక ట ప్రత్యయాదికృత్తులు వచ్చుట నిర్బాధము. ఇచటి కర్తృత్వ మాభాసరూపము. (చూడు. ౩౬౫ II విష.) "అకర్మకా ధ్రాతో రేవ భావే కర్మాది (తిబాది) విభక్తయః స్యుః. నతు సకర్మకాత్. కృత్ప్రత్యయాస్తు సకర్మకాదకర్మకాచ్చ భావే స్యుః - తేన కాం దిశం గన్తవ్యమ్, సభాంవాన ప్రవేష్టవ్యమ్ చాత్రేణ గ్రంథస్య పాఠః - శిశోర్మ్రియత ఇతి కర్మాది." (ముగ్ధ. ౯౫౫ సూ. దుర్గాదాసవ్యాఖ్య). ఇట్లైనచో కృత్తులకు భావార్థక ట ప్రత్యయాదులు సమాపక్రియా ప్రకరణమునఁ జెప్పఁబడనేల యని శంకింపరాదు. ట ప్రత్యయాదికృత్తులు తక్కిన కృత్తులవలెఁగాక ప్రతిధాతువునకును వచ్చును. ఘటితము 'ట' ప్రత్యయాద్యన్తములందుఁ దక్కిన కృదంతములందువలెఁ గాక నియతముగాఁ క్రియార్థకనఁగా వ్యాపారరూపార్థకు స్ఫురించుచునే యుండును. తక్కిన కృదంతములందట్లు వ్యాపారార్థము భాసిల్లదు. చేయ+ఇ = చేయి = హస్తము - ఎండు+అ = ఎండ = సూర్యాతపము. (౩౦౯ వి.)

లః కర్మణీత్యాదిః—లకారాః = లడాది లకారము లనఁగా సమాపక్రియా ప్రత్యయములు, సకర్మకేభ్యః = సకర్మకధాతువులకంటె బరముగా, కర్మణి - కర్తరిచ = కర్తార్థమందును కర్మర్థమందును స్యుః = అగును. అకర్మకేభ్యః = అకర్మక ధాతువులకంటెఁ బరముగ, భావే, కర్తరిచ = భావార్థమందును కర్మర్థమునందును నగును. రామః రావణం హన్తి = రామేణ రావణోహన్యతే. త్వం భవసి - త్వయా భూయతే. సంస్కృతమునందు సైతము భావార్థమున నన్నిటను బ్రథమపురుషైక వచనముమాత్రమె నిల్చునని వైని వివరింపఁబడెను. తెల్లున భావార్థక సమాపక క్రియాప్రయోగమె సమ్మతముకాదు. ఉదా:—రాముఁడు రావణుని జంపును. రామునిచే రావణుఁడు చంపఁబడును - నీ వుంటివి - మొ. "నీచే నుండఁబడెను"

అని చెప్పినట్లు బ్రయోగింపరాదు. ఇట్లై నీచేత రాఁబడెను - నీచేతఁ గాఁబడెను మున్నగునని యసాధువులు.

అకర్మణ ఇత్యాదిః—అకర్మణః = అకర్మక ధాతువునకు, సకర్మత్వమ్ = కర్తా కాంక్షగల్గుటయు, సకర్మణః = సకర్మకధాతువునకు, అకర్మత్వమ్ = కర్తాకాంక్షారాహిత్యమును, మహాకవిప్రయోగములందుఁ గన్పట్టుచున్నది. వివక్షావశమునఁగాని, ధాతువుయొక్క యర్థమందు మార్పుగల్గుట మున్నగు కారణములచేతఁగాని యట్టి వైపరీత్యము గల్గును. ఉదాహరణమునకు:—కన్ను మూయకు నాకున్ (ఆర. ౧ ఆ. ౩౭౦ పు.). జయతు జయ త్వార్యః = ఆర్యుఁడు సర్వోత్కృష్టమున వర్తించుఁగాక. వాఁడు రిపులను జయించెను. (విస్తర.) ఇట 'జి' ధాత్వర్థపు మార్పునలన సకర్మక మకర్మక మగుచున్నది. 'హితా న్న యః సంశ్రయతే స కిం ప్రభుః = హితమునుండి యెవఁడు విరఁడో వాఁడు చెడ్డ ప్రభువు' (గాణ. 330 పు. ఇట కర్మత్వము వివక్షింపఁబడలేదు. అపాదానము వివక్షిత మయ్యెను. రామునకు నచ్చుకొంచి - రాముని

విస్తర. 3వ విషఃయహోబలపతి 'జి' ధాతు వకర్మకమనుచు "క్వచి దకర్మణస్య కర్తృత్వమ్ - జయించె రిపుల....." (అహో. ర౯౧ పుట). అని యిట్లు వ్రాయుట సరికాదు. "జి - జయే - భ్వా - పర - సకర్మక - అనిట్ - జయతి - అజైషీత్" (శబ్దస్తో) అనుచొప్పున 'జి' ధాతువు సకర్మకమె. "స జయత్యరిపార్థసార్థకీ। కృతనామా కిల భీమభూపతిః" (నైష. ౩ సర్గ.) ఇత్యాదులం దగ్ధభేదమున నది యకర్మకముగా వాడఁబడును. గాణపత వివరణకర్త సంస్కృతమున నకర్మకము చెప్పిన సకర్మకమగునని యర్థముచేసెను. అదియు సరికాదు. ఉత్కర్షప్రాప్తి ర్థక మగునపుడు 'జి' ధాతువు సంస్కృతాంధ్రములు రెంటను సకర్మకమె. "శత్రులను జయించెను" అను రీతిగల స్థలములం దది సంస్కృతాంధ్రములు రెంటను సకర్మకమె. సత్కర్మము పాపమును హరించును. ఇఁ డుద్యానవనమున విహరించెను. ఉప సర్గవశమున నిట మృథాత్వర్థము మాఱుటచే సకర్మక మకర్మక మయ్యెను. అహోబలపతి "క్వచి దర్థవిశేషే సకర్మకత్వం చింతింతు రాము న్వెఱుపు - క్వచి దరవిశేషే ఆకర్మకత్వం చింతిల్లె దేల యిప్పుడు" (అహో. ర౯౧ పు). అని యుదాహరించుట సరికాదు. "ధాతు ర్నా ర్థవైచ్ఛ లోపో ణ్యర్థే యో వర్తతే పరే తస్మిన్" అను చింతామణిచొప్పునఁ దెలుఁగున "చింతించు" ప్రేరణార్థకము. 'చింతిల్లు' అప్రేరణార్థక మనఁగా స్వార్థికము. గాణపత వివరణకర్తయు నీయహోబల పండితమార్గమునె యనుసరించెను (గాణ. క్రియా. 3౮౫ కారి. ౫౧ పద్య. వివరణము). "చిత - స్మృతౌ. చు ఉభ. సక....." (శబ్దస్తో).

నమస్కరించి. (౨౮౫ I ౪౫). "వేఁటఁ బోయి రి (భార. ఆర. ౬ ఆ). అవ్విభుఁడు పాల మేఁగెను. (వి. భు. ౭ ఆ) ..... చ. అడవికి వేఁటకైయరిగి (పాండు. ౫ ఆ)" (ప్రౌఢ. కార. ౧౩ సూ. వివ). (విస్తర. I ౨౮౮ I వివ). ఇట నకర్మకమగు 'ఏగు' ధాతువు సకర్మకముగ వాడఁబడెను. అకర్మకముల పట్టిక ౨౩౬ వివయమున వివరింపఁబడెను. కొన్ని సకర్మకము లకర్మకము లగునని సంస్కృత వైయాకరణులును వచించిరి. "తథాచ - గేయాచన్ద్రిః - ధాతో రర్థాన్తరే వృత్తే - ర్థాన్తర్థే నోపసంగ్రహాత్ । ప్రసిద్ధే రవివక్షితః । కర్మణోఽకర్మకా క్రియేతి. ధాత్వర్థేన సహ కర్మణ ఉపసంగ్రహా దిత్యర్థః. క్రమే ణోదాహరణాన్తి:—నదీ వహతి - ఋతమితీత్యర్థః. అధ్యయతి వ్యాఖ్యాన్తి:. భవతి ఘటః - ఆహతే జనః - తపస్యతి మునిః" (ముగ్ధ. ౯౩౨ సూ. దుర్గా. వ్యాఖ్య).

లకారాదులు సకర్మకంబులకుం గర్తృకర్మంబులందును

బాలవ్యా. లాతికిం గర్తయందు నగు. రూ.

౩౧౯ I విషయము. సకర్మకంబు నాఁ గర్మాకాంక్షోత్థాపకంబు. అకర్మకం బునాఁ గర్మాకాంక్షోనుత్థాపకంబు.

సంజీవని. ౩౧౯ I విష:—లకారాదులు 'లట్టు - లిట్టు - మున్నగు సమాపక క్రియా ప్రత్యయములును, నాదిశబ్దముచే - భావార్థకాదులనఁగా - "ట" ప్రత్యయము మున్నగు (బా. క్రి. ౩౫ సూ. మొ. ౪౩ సూ. వ). నసమాపక్రియా ప్రత్యయములును బా. క్రి. ౧౪౨ సూత్రముచే విధింపఁబడిన భావార్థక నజి ప్రత్యయమును సకర్మకధాతువులకుఁ గర్తృకర్మార్థమునందును, గర్మార్థమునందునువచ్చును. అకర్మకధాతువులకుఁ గర్తృకర్మార్థమందుమాత్రము వచ్చును. అకర్మకక్రియలకుఁ గర్మార్థక ప్రయోగము లేదు. కర్మాకాంక్షోత్థాపక మనఁగాఁ గర్మాకాంక్షను బుట్టించునది. కర్మాకాంక్షోనుత్థాపక మనఁగాఁ గర్మాకాంక్షను బుట్టింపనిది. ఆకాంక్ష యనఁగా 'కోరిక'. అన్వయయోగ్యతకై పదము పదాంతరమును గోరఁట. "ఆకాఙ్క్షా. స్త్రీ. (ఆ+కాఙ్క్ష్+అఙ్). ..... న్యాయమతే వాక్యార్థజ్ఞాన హేతౌ. యత్పదం వినా యత్పద స్యానన్వయస్తత్పదే తత్పదవత్త్వ రూపే సంబన్ధే....." (శబ్దస్తో). "ఆకాఙ్క్షా-స్త్రీ.....వాక్యార్థజ్ఞాన హేతౌ పదస్య పదాన్తర వ్యతిరేక ప్రయుక్తా న్వయాభావే. ఆకాఙ్క్షా హితం వాక్యం న ప్రమాణమ్. యథా గౌ రశ్వో పురుషో హస్తీతి న ప్రమాణ మాకాఙ్క్షావిరహాత్. న్యాయమతే యత్పదశ్రుతే యత్పదా న్వయబోధో నభవతి తత్పదే తత్పద వత్తేతి. ప్రతీతి పర్యవసాన విరహ ఇత్యాల ఙ్కారికాః" (శబ్దా. చిం). 'రాముఁడు రావణునిఁ జంపెను' అనువాక్యమునఁ జంపె

నసుఁపదము 'రావణునిన్' అను కర్మపదము నన్వయబోధమునకయి యాకాంక్షించు చున్న దనఁగాఁ గోరుచున్నది. కానఁ గర్మము నాకాంక్షించుచున్న 'చంపెను' అను నది సకర్మకము. 'రాముఁడు వచ్చెను' అనునపు డిట్టి యాకాంక్ష 'వచ్చెను' అను దానికి లేదు గాన నది యకర్మకము. ఉదా:—సకర్మకమునకుఁ గర్తృార్థమున లకార ములు వచ్చుటకు:—రాముఁడు పాఠమును జదివెను. రాముఁడు పాఠమును జదువు చున్నాఁడు. రాముఁడు పాఠమును జదువఁగలడు-రాముఁడు పాఠమును జదువును - రాముఁడు పాఠమును జదువఁడు. రాముఁడా పాఠమును జదువును. రాముఁడా పాఠమును జదువకుము - మొ. సకర్మకమునకుఁ గర్తార్థమున లకారములు వచ్చు టకు:—రామునిచేఁ బాఠము చదువఁబడెను - రామునిచేఁ బాఠము చదువఁబడు చున్నది. రామునిచేఁ బాఠము చదువఁబడఁగలదు. రామునిచేఁ బాఠము చదువఁ బడును. రామునిచేఁ బాఠము చదువఁబడదు. ఓదేవా నాచేఁ గొలువఁబడుము. ఓదేవా నాచేఁ గొలువఁబడకుము - మొ. అకర్మకమునకుఁ గర్తృార్థమున లకార ములు వచ్చుటకు:—రాముఁడువచ్చెను - రాముఁడు వచ్చుచున్నాఁడు - రాముఁడు రాఁగలఁడు - రాముఁడు వచ్చును - రాముఁడు రాఁడు - రామా రమ్ము - రామా రాకుము - మొ. అసమాపక క్రియ లనఁగా వాక్యసమాప్తిని జేయఁజాలని క్రియలు. ఉదా:—'బాలుఁడు పాఠమునుజదువుట యింపుగానున్నది' ఈవాక్యము 'చదువుట' అనుదానితో ముగియలేదు. చదువుట యెట్లున్నదో తెలుపునట్టి యింపుగా నున్న దనునది లేనిచో నన్వయము సమకూడలేదు. వాక్యము ముగియలేదు. కావున 'చదువుట' అనునది యసమాపకక్రియ. ఇట్లె "బాలుఁడు పాఠమును జదివి నిద్రిం చెను. బాలుఁడు చదువుచున్న పాఠము పెద్దది." మున్నగు వాక్యములలోను "చదివి - చదువుచున్న" మున్నగువి యసమాపకక్రియలు. ఇట్టి క్రియలయందలి 'ట - ఇ - చున్న' మున్నగు ప్రత్యయములుసంతతము సకర్మకములకుఁ గర్తృార్థము నందును గర్తార్థమునందును వచ్చును. అకర్మకములకుఁ గర్తృార్థమునందు మాత్రము వచ్చును. ఉదా:—రాముఁడు రావణుని జంపుట లోకహిత మయ్యెను. రామునిచే రావణుఁడు చంపఁబడుట లోకహిత మయ్యెను - రాముఁ డడవి కేఁగుట లోకహిత మయ్యెను - మొ. పయివాక్యములలో మొదటివాక్యమున 'చంపుట' అనుదాని లోని 'ట' ప్రత్యయము కర్తృార్థక మగుటచేతనే 'రాముఁడు' అను కర్తృపదము కర్తృార్థక తృతీయాంతము కాదయ్యెను. ఇంకఁ బ్రాతిపదికార్థక ప్రథమాంత మయ్యెను. భావార్థకములందలి కర్తృకర్మత్వ మాభాసరూపము (చూ. 4వ II విభ). (చూడు. బా.కారక. 3వ సూ. 4వ 3 I విభ) బా. క్రియా. 7వ

సూత్రముచొప్పున వచ్చు భావార్థక నిజికి నుదాహృతులు:—నీవు పాఠమును జదువవలెను - నీచేఁ బాఠము చదువఁబడవలెను. ఇవి సకర్మకోదాహృతులు - 'రాముఁడు రావలయును' అనునది యకర్మకోదాహరణము. 'రాఁబడవలయును' అనురీతి రూపము లసాధువులు.

సంస్కృతమున ధాతువులనుండి యర్థవిశేషబోధక ప్రత్యయముల చేరికచేత నసేకములగు ధాత్వంతరము లేర్పడును. "సనాద్యన్తా ధాతవః. (3-౧-3౨). సనాదయః కమే ర్ణిజన్తాః ప్రత్యయాః అన్తే యేషాంతే ధాతుసంజ్ఞాః స్యుః. ధాతుత్వాల్లఁడాదయః" (సి. కౌ. ౩౩౦౪ సూ.) "శ్లౌ. ౫౯ క్నఁచ్ క్రామ్యఁచ్ - క్నఁజ్ క్నఁమో ఽథా ఽ। చారక్విఁబ్ ణిజ్ యజాం తథా। యఁగాయ ఈయఁజ్ ణిజ్ చేతి। ద్వావథాఽమీ సనాదయః" (బాలమ. వ్యా. సన్న న్త - జిగీషతి (జయింపఁ గోరుచున్నాఁడు) ణిజ న్త - కారయతి (చేయించుచున్నాఁడు). యజ న్త - జేగీయతే (అత్యంతము మాటి మాటికిఁ గీర్తించుచున్నాఁడు). ఆచారక్విప్ - విజయతి (అర్జునునిఁబోలె నాదరించుచున్నాఁడు). యగ న్త - క్రియతే = (చేయఁబడుచున్నది).

ఇట్లు తెల్లునందును నొక్కొక్క ధాతువునుండి పెక్కు ధాతువు లేర్పడి లడాదుల నందుచుండును. ఉదా:—చదువుధాతువు—ఆత్మనేపదార్థమున ధాతువునకు 'కొను' అనునది చేరును. చదువుకొనెను. ప్రేరణార్థమున ధాతువునకు 'ఇంచు' మున్నగునవి చేరును. చదివించెను. కర్తార్థమున ధాతువునకు 'పడు' అనునది చేరును. చదువఁబడెను. ప్రేరణాత్మనేపదార్థకము - చదివించుకొనెను. ప్రేరణకర్తార్థకము. చదివింపఁబడెను. ప్రేరణాత్మనేపదకర్తార్థకము - చదివించికొనఁబడెను. మొ. ఇందు ప్రేరణార్థకరూపములు 3౩౬ VI విషయమునందును నాత్మనేపదార్థకరూపములు 3౩౧ I విషయమునందును నిరూపింపఁబడును. ప్రకృతమునఁ గర్తార్థకరూపములు నిరూపింపఁబడుచున్నవి.

సన్నయా. కర్మణ్యనుబన్ధః స్యాత్। తత్ప్రతిధాతుః కర్తృవచ్చ తద్విధయః. (ఆం. చిం. క్రియా. ౧౬ కా. అహో. ౫౦౨ పుట).

కల్పతరువు. 3౧౯ విషః—కర్మణి - కర్తార్థకత్వమునందు ధాతువునకు, పతిధాతుః = 'పడు' అనునది, అనబన్ధః స్యాత్ = అనుబంధముగాఁ దుదిని నిల్చును. తద్విధయః = ఆకర్తార్థకత్వమందలి వ్యాకరణవిధానములు, కర్తృవచ్చ = కర్తృస్థమందువలెనే, యగును. పదానుబంధము పరమగునపుడును "వ్యతిరేకాదౌ భావినిచాత్ స్యాత్" అను సూత్రమునందలి యాదిశబ్దముచేత 'అత్యమును' "పునరా

గమః క్రియాగణా"మ్మను దానిచొప్పున నకారాగమమును నగును. (అష్ట-3గ3 విప). చదువు+అ+న్+పడు =చదువఁబడు. దీనినుండి కర్తృగ్ధకుఁదువలెనె - చదువఁబడెన్ - చదువఁబడున్ - చదువఁబడుచున్నది, మొదలగు సమాపక క్రియారూపములను, చదువఁబడుట - చదువఁబడమి - చదువఁబడన్ - చదువఁబడి - చదువఁబడక - చదువఁబడుచున్ - చదువఁబడినన్ - మున్నగు నసమాపక్రియారూపములను సాధింపనగును. ఇట్లె చదువఁబడవలయును మున్నగు వలయ్యాదియోగ భావార్థక నజ్యంతరూపములను గర్మార్థమున సాధించుకొననగును. అకర్మకధాతువు లకుఁ గర్మార్థకత్వము లేదు. "రమణీ సీకితమున మూకు రాఁబడె నిటకున్ ఇత్యాదౌ పడుధాతోర్ఘటక్రియాత్వమేవ, యథా మూకు రానయ్యెన్-పోనయ్యెన్ ఇత్యాదౌ భ్వాది ధాతూనామ్" (అహో. 3గ0 పు) అని కవిశిరోభూషణమున సుదాహరింపఁబడెను. మూకు రాఁబడె ననఁగా మూకువచ్చుట సంభవించెనని యర్థము గాన నట్టిప్రయోగమున 'పడు'ధాతువు కర్మార్థకము కాదనియు ఘటనార్థకమనియుఁ బయి కవిశిరోభూషణపంక్తులకుఁ దాత్పర్యము. రాఁబడె ననుచోటి 'రాన్' అనునది వచ్చు ధాతు భావార్థకరూపమునియు నచటి పడుధాతువు వలయ్యాదులలోనిదనియు గ్రహింపవలయును (భా. క్రి. గ3వ సూ). సూరి స్వార్థికములని వివరించిన (భా. క్రియా. గంద సూ) చొరఁబడు - నిలువఁబడు - కూడఁబడు మున్నగుచోటు లందలి 'పడు' ధాతువునైతమిట్టిదే యనుట యుక్తము. చొరఁబడెను = చొచ్చుట సంభవించెను - మొ. సకర్మకధాతువులందును నిట్టి ఘటనార్థకత్వము కల్పించుచున్నది. క.....అన్య ని। న్నాదఁబు జనంబులకు నిన్నంబడ కుండన్ (ప్రభా.గ అ. 3వ-3ప) ఇట్టి ప్రయోగములయెడలఁ బయిరీతిని ఘటనార్థకత్వము సంగీకరింపవలసినదే(వినన్=వినుట పడకుండన్=సంభవించకుండ)."అత్ర తృతీయా పఞ్చమీచ విధక్తీ సమ్మతే ఙిథే ఇత్యధర్వణ వచనాత్ విధక్తిద్వయమ్. మూచే ఘటింపఁబడియెన్, మూఁది ఘటింపఁబడియె నిత" (అహో. 3గ0 పు). అను సహోబలపంక్తులచొప్పునఁ గర్మార్థక ప్రయోగస్థలము లందుఁ గర్తకుఁ దృతీయ రాకుండుటయు పఞ్చమి వచ్చుటయు సమ్మతమని భ్రమింప రాదు. అహోబలుఁడు చూపిన కర్మార్థకోదాహృతి వాక్యద్వయమును సేకరితిదికాదు. (అ3ర వివ. దీని విస్తరమును జూచుచుండు). 'మూకది ఘటింపఁబడియె' అనుదానిలోని పడుధాతువు ఘటనార్థకము. తక్కినవాక్యములోనిది కర్మార్థకము. పడుధాతు ప్రబంధమునఁ బ్రయోగింపఁబడుట కిర్మార్థక ప్రయోగమందమాత్రమె యని యహోబలుఁడు వచించెను. "అనుబంధకత్వేతు సీచే రావింపఁబడితివిం. ఇటీయాఁమ్" (అహో. 3గ0 పు.) వచ్చుధాతు వకర్మకమె యైనను ప్రేరణార్థమున

నది సకర్మకమగును గానట్టియెడల నది కర్తృక ప్రయోగయోగ్యమై పక్షమున
థము నొందుచున్నదని తాత్పర్యము.

కర్తృకర్మక ప్రయోగము లెయ్యెడనును సహజము కాదనియు నది సంస్కృతభాషా
వాసనచే లభించెననియు నట్టిప్రయోగము భారతమున లేదనియు· గొందఱాధు
నికులు వచింతురు. అది సరికాదు. భారతముండె కర్తృకర్మకప్రయోగములు పెక్కు
గలవు:—"కొన్ని చోట్ల నుచితముగా నున్నను బెక్కుచోట్లఁ గర్తృకర్మకప్ర యోగము
శ్రావ్యము గాదు. ఉదా:—నన్నయార్యునిచే భారతము లెనిఁగింపఁబడియె. ఇది
శ్రావ్యముగునుగాని నాచే భారతము చదువఁబడినది. నేను వానిచేఁ జూడఁబడితిని.
మొదలగుప్రయోగములు శ్రావ్యము గావు" (ఆం. భా. అ. కా. ౮ సూ. ౧౮3
పు. తృ. ము.) ఉదాహృతవాక్యములందలి శ్రావ్యతకు నశ్రావ్యతకును వినిగమక
మేమియుఁ గానరాదు. ఈక్రింది ప్రయోగములను జూచునపు డిట్టి వాక్యములు
సత్యవిదూరములని తోఁచకమానదు. సీ.....ఆ-వె. దానములను బహువిధ
క్రతుహుత జప । బ్రహ్మచర్యములను బడయఁబడిన పుణ్యాఫలము.....(ఆది.
౧ ఆ. ౭౧). క. తనయుండు దల్లిదండ్రులు । పనిచినపని సేయఁడేని పలుకెడలోఁ
జే । కొనఁడేని వాఁడు తనయుం । డనఁబడునే పితృధనమున కర్హుం డగునే (ఆది. 3
ఆ. ౯౯.) క. పురుషులచే ధర్మస్థితిఁ । బరిగ్రహింపంగఁబడిన భార్యలకు.....
(ఆది. ౫౫ ఆ. ౮౭). తే-గీ. భర్తచేత నియోగింపఁబడక సతికి । వెడ్డియును జేయఁగాఁ
దగ దెద్దియైన । భర్తచేత నియోగింపఁబడినదానిఁ । జేయకునికి దోషంబని చెప్పె
మనువు. (ఆది. ౫౫ ఆ. ౮౮). క. పిలువంగఁబడక సభలకు । బిలిమిం జని.....
(ఆది. ౬ ఆ. 3౬). ము.....గర్వముం దాల్చువాఁ । డనఘా సత్సభలందు
మెచ్చఁబడునే హాస్యాస్పదీభూతుఁడై (ఆది. ౭ ఆ. ౫౦ ప). క.....। ధారుణి
నట్టి యపూర్వ సభారచనలు వినఁగఁ జూడఁ బడ వెవ్వరిచేన్. (సభా. ౨ ఆ. ౧3౯)
క. పరమసుఖోపాయంబునఁ । బరసంపద సేకొనంగఁబడునేని.....(సభా.
౨ ఆ. ౧౮౨) (యతిస్థల). క. బలవద్ధ్యూతార్థముగాఁ । బిలువంబడిరి మగుడనగునె
.....(సభా. ౨ ఆ. ౧౭౨). తే. ప్రేరులట్లు నివర్తింపఁబడి (యతిస్థలగతము).
(ఆర. ౧ ఆ. ౯). చ. తడయక ఘోరదర్శన సుదగ్ధపావకుచే దహింపఁగాఁ । బడి
పరమేశ్వరోగ్రశరపావక దగ్ధపురత్రయాభమై । యొకరి ధరి త్రిమూఁదఁ బడియెం జెడి
సాంభకంబు.....(ఆర. ౧ ఆ. ౧౯౨) (ప్రాసగతము). 'కాన్ - కన్' అనునవి
పైరీతిని కర్తృకర్మకములందలి సుక్కునకుఁ దర్వాతనైత మనుప్రయుక్తములు కన్ప
ట్టును. (బా. క్రియా. ౧౧౫-౧౧౬ సూ.) క. గురుముఖమునఁ బడయక దు ।

మ్మగతపమునఁజేసి పడయుఁగాఁబడు విద్యల్ (ఆర. 3 ఆ. ౩౫౬ ప). (కా నసునది యతిస్థలగతము). క.....త్రిశూలా । కారములై పంకజములు కానంగఁ బడున్. (ఆర. ౨ ఆ. ౩౫౭ ప). తే-గీ.....పట్టు । వడియె నలుచేత విడువంగఁ బడిన హంప (ఆర. ౨ ఆ. ౧౭). క. దుస్తరయగు నీ । పదుమూఁడవయేఁడు గడవఁ బడుట యరిది.....ఉన్నో. ౧ ఆ.౯ ప). ఉ.....పతి లేఁడనఁబడ్డ కాంత .....(కర్ణ. 3 ఆ. ౨౭౮ ప). క. వినఁ జూడం బడునం దె । ల్లను..... (శాంతి. ౬ ఆ ౨౮౫). ఇట్లు రెండుమూఁడిటికి నొక్కటే పడ్వనుబంధము నిల్పం బడుటయుఁ గలదు. ఆ-వె. దానఁజేసి మీరు నేనును బ్రయ్యోఁ బా । పంబు లేక వెడల బడితిమి.....(ప్రయ్యా+ఉను = ప్రయ్యును). (మౌస. ౧ ఆ. ౨౧౧). ఇందు 'వెడలు' ధాతు వకర్మకముగాన దానికిఁ గర్తార్థకత్వము దుష్టముకావున "వెడలన్+వెడలునట్లుగా, పడితిమి = ఇటఁబడినారము." అని యర్థముచేసికొనవల యును. సీ.....తే-గీ.....। విడువు మీశునకము దీని విడువఁబడుట । నాకలోకసౌఖ్యంబు నొనర్పు నీకు (మహా. ౧ ఆ. ౫౫). ఇట "నీవు దీనియొక్క విడుచుట"=అను కర్మార్థమునకు సరియగు "నీచేఁ దీనియొక్క విడువఁబడుట" అను కర్తార్థమందుఁ గర్మ మనివక్షితమై యట శేషషష్ఠి వివక్షితమయ్యెనని యెఱుంగునది. వివక్షావశమునఁ గదా కారకములు సంభవించును. ఆ-వె.....రాజుఁ బెద్ద దొరలుఁ । జీర లొలుకఁబడిరి.....(విరా. ౫ ఆ. ౨౨౨). "రాజును బెద్దదొర లను జీరలను నొలిచిరిమి" అనునది దీనికర్తృకర్తృకవాక్యము. ఇందు గర్మములు రెండును సభిహితములై ప్రథమాంతములయ్యెను సంస్కృతమున నిట్లుకాదు. ముఖ్యకర్మము కొన్నిధాతువులందును గౌణకర్మము కొన్నిధాతువులందును దిజ్జుచేఁ జెప్పఁబడును. "గౌణే కర్మణి దుహ్యాదేః। ప్రధానే నీహృ కృష్వహామ్ । బుద్ధి భక్ష్యార్థయోశ్శబ్ద । కర్మణాంచ నిజేచ్ఛయా ! ప్రయోజ్యకర్మణ్యన్యేషాం । అన్యాన్యానాం లాదయో మతాఃగౌర్దుహ్యతే పయఃగోవులను గొల్లనిచేఁ బిదుకఁబడెను.) అజా గ్రామం నీయతేగొల్లనిచే మేక గ్రామమును బొందింపఁబడెను) ....." (సి కౌ. భావకర్మ తిఙ్ ప్రకరణము. ౩౭౬౫ సూత్రముతరువాత. ౧౦౯౦-౧౦౯౫ వార్తి).

బాలవ్యాకరణ పడు జ్ఞానబంధంబు కర్మంబునం దగు. ౯౯.

వివరణము. కొట్టఁబడుచున్నాఁడు - కొట్టఁబడుచున్నది. కొట్టఁ

౩౯౯ I విష. బడుట - కొట్టఁబడనివాఁడు.

సంజ్ఞని. 3౧౯ I విష:—కర్తార్థమునందు ధాతువులకు "పడుజి" అనెడి యనుబంధము వచ్చును. బా. క్రియా. ౩౦ సూత్రముచొప్పున 'జి'వర్ణ మిత్తుగాఁ

గల 'పడుజి' పరమగునపుడు ధాతువుతుది 'ఉ'కారమున కత్వము వచ్చును. బా. క్రి. ౨౧ సూత్రముచొప్పున 'పడుజి' పరమగునపుడు ధాతువునకు నుగాగమమును ద్రుతకార్యములు నగును. (సూ. ౨౯౬ విప). ఉదా:—కొట్టు+అ+ను+పడు = కొట్టఁబడుచున్నాఁడు. అనుపత్కర్తృకత్వమునఁ గొట్టఁబడుచున్నది - కర్మార్థ ప్రయోగమునందును భావార్థకాదులు వచ్చును - కొట్టఁబడుట - కొట్టఁబడనివాఁడు- మొ. బా. క్రియా. ౪౮ సూత్రమునందలి లకారాదులనెడి యాదిశబ్దముచే భావార్థకాదులును కర్మార్థమునఁ బ్రయోజ్యము లెయని సూచవించియె యున్నాఁడు. భావార్థకాదులలో మొదటిదగు 'ట' ప్రత్యయమును దుదిదగు 'నిజి'యును సూచిచే నుదాహరింపఁబడెనుగాని కర్మార్థమున బా. క్రియా. ౧౨౨ సూత్రముచొప్పున వచ్చు 'నఁజి'యుఁ బ్రయోజ్యము కానోపును. ఉదా:—కొట్టఁబడవలయును - కొట్టఁబడనగును - మొ. "ఈసూత్రముచే సాధ్యములగు క్రియారూపములనెల్ల నుజ్జంతములమీఁదఁ గల్గిన యాయా పడుధాతురూపములుగ నిరూపింప నవకాశ మగపడుచుండుటను నది భాషాసహజమార్గముగఁ దోఁచుచుండుటను వీనిని వేఱుగ సాధింప సూత్రించుట యనావశ్యక మనఁదగును..." (బా. సా. వే. ౪౧౯ పు). అన్నివ్రాసి వేటికాకర్త మరల 'కర్మార్థము నజ్జంతముచే రాదేమోయని సంశో చించెను. కాని యనుశాసనకర్త తుమున్నంతరూపములనుండియే యీకర్మార్థకరూప ములు మున్నగు వెక్కువిధములగు క్రియలరూపములను సాధించెను:—"సకర్మ కముల తుమున్నంతరూపములపైఁ గర్మార్థకుందు 'పడు' అనుప్రయుక్తమగును. ౪౪.....నాచే నన్నము తినఁబడెను' అని.....ప్రయోగింపరాదు" (ఆం. భా. అ. క్రియా. ౪౪ సూ). "కొన్ని తుమున్నంతరూపములపై భావార్థమందు 'పడు' చేరును. ౪౬. అది కనఁబడదు. నీమాట నాకు వినఁబడదు....." (ఆం. భా. అ. క్రి. ౪౬ సూ). "తుమున్నర్థకావ్యయములమీఁది 'ఇమ్ము' నకు 'ఈ' వైకల్పికముగ నగును. ౧౩౮. చేయనీ - చేయనిమ్ము" (ఆం. భా. అ. క్రియా. ౧౩౮ సూ). మొ. ఈవిషయము చాలవింతగ నున్నది. తుమున్నర్థకరూపమునై "పడు" అనునది యనుప్రయుక్తమగునపుడు తుమర్థమె కల్గునుగాని కర్మార్థకత్వ మెట్లు సంభ వించును? 'పడు' అను ననుప్రయుక్తశబ్దముతోఁ గూడిన తుమర్థకమునై మరల లడాదుల ప్రత్యయము లెట్లు నిల్చును. అవి ధాతువునై నిల్చునేకాని తుమర్థక పదము పయిఁ నిలువనేరవుగదా? అట్లై తుమర్థకమునైఁ బడు శబ్దము చేరుటచే భావార్థ మెట్లు లభించును? భావ మనఁగా ధాత్వర్థముగదా? తుమర్థకమునుండి యట్టియర్థ మెట్లు పొసంగును? అట్లై - 'చేయనిమ్ము' అనుదానినుండి వీరిరచనచొప్పున

"చేయుటనిమిత్త మిమ్ము" అను ననిష్టార్థము గల్గదా ? ఇంతియకాక "నాచే నన్నము తినఁబడెను" అను కర్మార్థకరూపము నేల ప్రయోగింపరాదు ?

లఘ్వోకాఽర పూర్వ। క్రియాన్తిమ స్యానయోర్భవే
ది ద్వా. (ఆం. చిం. క్రియా. ౧౨ కారి. అహో. ౪౮౮ పు).

నన్నయ భర్వణీయము. న ప్రాద్యవ్యయ సంబన్ధ । స్తన్నిషేధే ప్రయోజకః. (విక్ర. క్రియా. ౧౦ కారి. అహో. ౪౮౮ పు).

3.౭౦ విషయము. ఇత్ స్యా దూఙ్భవఞ్చేత్తు । దేశ్యే తూభయతో భవేత్ । యఃస్యా ద్దేశ్యక్రియాన్తేతు । భూత ఏకత్వవాచకే । ఇతఏవ పర స్య స్యా । ది ర్భవే న్నన్తకాత్ పరః (విక్ర. క్రి. ౪-౫ కారి. అహో. ౧౫౧-౪౭౫ పు).

కల్పతరువు. 3.౭౦ విష:—వీనిలో లఘ్వోకాఽ రేత్యాదికారికలు "ఇంచు గాగమ" విధులను బ్రదర్శించినపిమ్మటను, "ఇత్ స్యా" దిత్యాదికారికలు భూతకాలిక ప్రథమపురుషైకవచన రూపసాధన సందర్భమునందును నిల్పఁదగినవయ్యీను నీ గ్రంథము బాలవ్యాకరణ సూత్రముల వరుస ననుసరించి సందర్భపఱుచుచుఁదుటం జేసి యిచట నిల్పఁబడినవి.

అనయఃఅయ్ పరిణతి లేనట్టియు, (యాంతములు కానట్టి యన నగును) లఘుఃలఘునగునట్టియు (విస్తర. I. 30, IV విష). ఏకాఽర=ఏకాచ్ఛబ్దమగునట్టియు, పూర్వక్రియా = సమాసోత్తరపదము కానట్టియు, ధాతువుయొక్క, అన్తిమస్య = తుదియఽరమునకుఁ బరముగా నించుగాగమము నిల్చి యున్నపుడు, ఇద్వా=హ్రస్వమగు 'ఇ'కారము వికల్పముగా నగును. ఉదా:—నచ్+ఇ+ఞించు = వచియించు - మొ. ఇదాగమ విధానసామర్థ్యముచేత నిట నపదాదిస్వరసంధి. (౭౫ విష) వర్తిల్ల నేరదు. ఆంధ్రశబ్దచింతామణి - అందును క్రియాపరిచ్ఛేదము - తత్సమక్రియా రూపముల సాధించుటకె ముఖ్యముగ నుపదేశింపఁబడుటంజేసియు సంస్కృతధాతువులు తత్సమములుగఁ దెల్లునఁ జేరుట కించుగాగమము నిత్యముగాఁ జేరవలయుటం జేసియు నిందు "ఇంచుగాగమ పరకత్వమున" అని వేఱుగఁ జెప్పఁబడనక్కఱ లేదయ్యెను.

"అనయఃఁ" అనుటచే "శయియించు జయియించు" మున్నగు ననిష్టరూపములు జనింపనేరవు. 'లఘు' అనుటచేత "యాచించు రక్షించు" మున్నగుచోట్ల

'ఇదాగమము' రానేరదు. 'యాచియించు' మున్నగు నసిష్టరూపములు కల్గనేరవు. 'ఏకాక్షర' అనుటచేత 'అర్థించు శయనించు' మున్నగుచోటులందు 'అర్థియించు శయనియించు' మున్నగు నసిష్టరూపములు సంభవింపనేరవు. క. అసమ స్తలఘు ద్వ్యక్షర । లసితములగు తత్సమంబులం జెప్పెడిచోఁ । బొసఁగు నియఁచుటయున్ గ్రియ । లసదృశ, యించుటయె క్రియల నగుఁ బెఱయెడలన్. క. వరియించుటయు వరించుట । తిరముగ నుతియించుటయు నుతించుట బలిమిన్ । బరు భంజించుటయును సం । హరించుటయు వరుసతో నుదాహరణంబుల్. (ఆం. భూ. ౧౫౧-౧౫౨). ఇట్లు కేతన ద్వ్యక్షర ధాతువులకును, 'ఇదాగమము'ను వచించినను "వరించుట, నుతించుట" అనువానిని లక్ష్యములుగ నొసఁగుటచేత నేకాచ్-ధాతువులే యుద్దేశింపఁబడెనని విశదమగుచున్నది. 'వరించు' అనునది 'వృ' ధాతురూపము. 'నుతించు' అనునది "ను" ధాతురూపము కాని చింతామణియితమున 'నుతి' అనునది యుపకృతి సంజ్ఞగల ధాతుపగుటచేత నేకాచ్కము కానేరదు. కేతన నాఁటి కిట్టిధాతువులకును 'ఇదాగమము రాఁదొడంగెను. ఇట్టి వాసనచేతనే కొన్ని నన్నయగద్యములలో 'స్తుతియించు' అనునది ముద్రణసంస్కర్తృ ప్రభృతులచే. బ్రకీర్తమయి యున్నది. ".....హరిహర హిరణ్యగర్భపద్మో మావాణీపతుల స్తుతియించి....." (ఆది. ౧ ఆ. ౨ గద్యము). నాగపతులనెల్ల స్తుతియించి (ఆది. ౧ ఆ. ౧౧౮ గద్యము) ధర్మరాజు ధర్మనిత్యతను స్తుతియించి (సభా. ౨ ఆ. ౨ గద్య). 'నుతి - స్తుతి' మున్నగునవి యుపకృతిత్వమున ద్వ్యక్షరకములె యైనను 'ను - స్తు' మున్నగు ధాతువు లేకాక్షరకములె కాన వీనికి సయితము 'ఇ'దాగమము వచ్చుట చింతామణి సమ్మతమె యనరాదాయని శంకింపఁబడినదు. ఆపక్షమున 'పోష' మొదలగునవి యుపకృతిత్వమున గుర్వక్షరకములె యైనను 'పుష్' మున్నగుధాతువులు లఘ్వక్షరకములె యగుటచేత నట్టివానికిని "ఇ"దాగమము వచ్చుటచే 'పోషియించు' మున్నగు నసశబ్దములును చింతామణిసమ్మతములె యనవలసివచ్చునుగదా. కేతన వచించినట్లు నుతియించు మున్నగువానికి ఖారతేతర గ్రంథములందుఁ బ్రయోగములు కన్పట్టుచున్నవి. లయగ్రాహి. కాలధరు నుజ్జ్వల కపాలధరు సన్నిశిత శూలధరు నీశ్వరు దయాళు నుతియింతున్. (నన్ని. కు. ౨ ఆ. ౩౨). ఇట్లే సందర్భమున నయిదు పద్యములతుది నీప్రయోగము మకుటముగాఁ బ్రయుక్తమయి యున్నది. ద్వి. స్తుతియింపఁ గనుఁగొనఁ జొప్పడె నేఁడు (బసవ. ౧ ఆ. ౬౦౫ ప). "నుతి (యి)ంచు. సం. స. క్రి. పొగడు.....నీ. రతి నైపుణముచూచి నుతియించువిధమున.....(వరాహ. ౪ ఆ. ౧౬౨ ప.)" (సూ. రా. ని).

వచ్ - ఘుట్ (వచించు, ఘుటించు) మున్నగువానిలోని - వ - ఘు - మున్నగు నవి వ్యంజనపరకములగుటచేత (చూ. వి స్త. I. 3౦ IV విభ). గురువు లనఁదగి యున్నను సంస్కృత సంప్రదాయముచొప్పున నవి లఘువు లనుటయొ యుక్తము. వచ్ - ఘుట్ - మున్నగు సంస్కృతధాతువులందలి గురుత్వ లఘుత్వములను సంస్కృత సంప్రదాయముచొప్పున నిర్ణయించుటయొ యుక్తముగదా.

లఘ్వోకాఁ రేఫాద్యధికారసూత్రమున "పూర్వక్రియా" అనుటచేత సంస్కరించు మున్నగుచోటులందు సంస్కరియించు మున్నగు ననిష్టరూపములు సంభవింపనేరవు. ఈయభిప్రాయముతోనే కేతన 'సంహరించుట' అను ప్రత్యుదాహరణము నొసంగెను.

అథర్వణుని సవరణము:—ప్రాక్ష్యవ్యయ సంబన్ధః = ప్ర - ప్రతి - మొదలగు నవ్యయముల సంబంధము, తన్నిషేధే=పూర్వక్రియేతి నన్నుఁ సూత్రనియమముచే నగు 'ఇదాగమ' నిషేధమునందు, నప్రయోజకః = ప్రయోజకముకాదు, ఉదాహ:— ఉత్తరియించు - ప్రతివసియించు - సంభరియించు - మొ. ఇట్టి ప్రయోగములు భారతమునఁ గన్పట్టలేదు. కవిజనమండనకర్త యీక్రింది యహోబలపండితీయ గ్రంథమును జూచి "ఉత్తరియించు" అను నొక్కకవిప్రయోగమే కలదని భ్రమించి కావలయును సీప్రకృతాధర్వణకారికను విడిచికొని "ఉదిత్యవ్యయ సంబన్ధ। స్తన్నిషేధే ప్రయోజకః" అనుపాఠము నంగీకరించి యుదాహరించెను. "న ప్రాద్యవ్యయ సంబన్ధ। స్తన్నిషేధే ప్రయోజక ఇత్యథర్వణవచనాత్ విఘుటియించు నిత్యాదీని రూపాణి నిర్బాధాని, ఏతేన 'చదలేఱు పాఱెను జాడ యుత్తరియించి' ఇత్యాదీని శ్రీనాథాది కవీనాం వచనాని ప్రామాణికా నీత్యవగన్తవ్యమ్" (అహో. ౮౮౭ పు). ప్రాద్యవ్యయ సమాసమందలి 'ఇదాగమ'మునకుఁ బ్రయోగములు:—ప్రతివసియించు (కాశీ. ౭ ఆ. ౧౮). గీ. భక్తిసంభరియింతు రో పద్మబంధు.....(కాశీ 3 ఆ. ౧౭౮ పు). క. పారావారంబుతోడఁ బ్రతిఘటియించెన్ (శృం. నై. ౪ ఆ. ౯ ప).

బాలసరస్వతీ యాహోబలపండితీయములందు లఘ్వోకాఁ రేఫాద్యధి చింతామణికారికకు వేఱువిధముగ వ్యాఖ్య చేయఁబడెను. "అనయః = అయ్ పరిణతిలేని, లఘ్వోకాఁర పూర్వక్రియా స్తిరుస్య = లఘువైన యేకాఁరము పూర్వముందుఁ గల, క్రియయొక్కతుదను, ఇత్ =ఇకారము, వా = వికల్పమున వచ్చును" (బాలస. క్రియా. ౧౭ కారి. టీక).

"లఘు ఏకాఁరం పూర్వం యస్యాన్తి మాఁరా త్తస్తా దయన్త క్రియా వర్జితాత్ క్రియాపదా దిత్వం వాస్యాత్" (అహో. ౮౮౭ పు).

పయిరీతిగల వ్యాఖ్యల పఱమునఁ గ్రియ యుత్తరపదము కారాదను నియమము తప్పిపోవునుగాన "న ప్రాద్యవ్యయసంబధ ఇత్యాద్యధర్వణ కారికకుఁ బ్రసక్తియే లేకపోవును కావున నాచేసినవ్యాఖ్యయె యధర్వణ సమ్మత మనఁదగును. క. అసమస్త లఘు ద్వ్యక్షర । లసితములగు తత్సమంబులం జెప్పెడిచోఁ । బాసఁగు ని యించుటయున్ గ్రియ। లసశృళ, యించుటయె క్రియల నగుఁ బెఱయొడలన్ (ఆం. భూ. ౧౫౧౧ ప). అని యిట్లు ప్రాచీనుఁడగు కేతనయు సమాసఘటిత క్రియలలో 'ఇదాగమము' రాదనియె వచించెను. ఈపఱమున నీక్రింది నన్నయ ప్రయోగము విరోధించుచున్నది. సీ. పత్నితోఁ దన పరిభ్రమియించుటయు నప్డు దలఁది శోకించి .....(ఆర. ౩ ఆ. ౭౭ ప). ఇట్టిప్రయోగము నన్నయభారత భాగమందే కాక విశాలమగు తిక్కనభారతభాగమందునై తము మఱొక్కటి గన్పట్టమించేసియు నధర్వణాధ్యనుజ్ఞంజేసియుఁ బయి చింతామణ్యాంధ్రభాషా భూషణముల వచన ములంజేసియుఁ బయి నన్నయసీసమున "పత్నితోఁ దనదగు భ్రమియించుటయు" అని నన్నయప్రయుక్తపాఠమై యుండునని విశ్వసింపనగును. లక్ష్మీకాఱ్ఱర పూర్వక్రియేత్యాది చింతామణికారికకు బాలసరస్వతీ యూహాబలపఁడితీయ వ్యాఖ్యల చొప్పున నర్థమునంగీకరించినచోఁ బయి నన్నయసీసము విరోధింపనేరదు కాని ప్రాచీనులగు నన్నయాధర్వణ కేతనల యభిప్రాయమునకు విలక్షణముగా నిట్టియర్థము చేయఁటకుఁ బయి నన్నయ సీసప్రయోగ మంత బలవత్తరమైనది కాదు. అధర్వణుని నాఁటికి కల్గినమార్పులొక్క వాసనచే నర్వాచీను లట్టి "పరిభ్రమియించు" అనుపాఠమును బ్రక్షిప్తము చేసియుందు రనఁదగును. కేతన ద్వి స్వరధాతువులందును 'ఇయించుట' అనురూప ముండునని చెప్పినను నట్టియునికి తత్సమక్రియల యందే యని వచించెను. దేశ్యద్విస్వరధాతువుల కట్టిరూపము కన్పట్టదు. సూరి 'నగియించు' అను రూపమును సాధించెనేకాని యట్టిరూపమును నిర్వహింపఁజాలు మహాకవి ప్రయోగము కన్పట్టలేదు. సూ. రా. నిఘంటువునందును నట్టిరూపము చూపఁబడెనేకాని దానిని నిర్వహించు ప్రయోగము చూపఁబడలేదు. క.....। అప్పుడు నగుపించె నచటి యబలాజనమున్' (విరా. ౮ ఆ. 3౯). అను పద్యము టిప్పణమున 'నగియించె' అనెడి పాఠాంతరము చూపఁబడెను. కాళిపత్రమాతృక లందునై తము 'నగుపించె' అను పాఠమె చూపట్టుచున్నది. సూ. రా. నిఘంటువునందును "నగుపించె" అను పాఠమె యాసందర్భమున నుదాహరింపఁబడెను। "ఉ. ఎంతకు నేర రంత తెగియించినవా రది యున్న దేకదా" (శుక. ౮ ఆ. ౩౨ ప). అను నర్వాచీన సామాన్యకవిప్రయోగము సూ. రా. నిఘంటువున "తెగి(యి)ంచు"

శబ్దమునొద్దఁ జూపఁబడెను. ము. నిరవద్య స్థిరభక్తితోడననుఁగానీ శంభుఁగానీ రమే। శ్వరుఁగానీ గుఱియించి యెవ్వరఁట యీసార స్తవంబుం జపిం। తురు..... (కాశీ 3 ఆ. 3 ప). ఇందు 'గుఱియించి' అని కవిప్రయుక్తపాఠ మనఁదగును.

పయిరీతిని దేశ్యద్విస్వరధాతువులందు 'ఇయ' డాగమమును నిర్వహించు మహాకవిప్రయోగములు లభింపమిం జేసి సూరి "గురువిరహితంబులయి యయాం తంబులయిన యేకస్వర ద్విస్వరంబుల యించు గ్వక్రంబుల కియుడాగమంబు విభాష నగు" అను సూత్రమునకు 'నగియించు' అను నుదాహృతి నొసంగుట సరికాదని చెప్పకతీరకున్నది.

లఘ్వోకాత్ రేత్యాదికిఁ బ్రయోగములు:—చ.....వీని నశేషధారు ణీ। శ్వర నికరాపరాధు నతిసాహసికున్ వధియించి.....(సభా. ౧ ఆ. ౨౦౨ ప). సీ.....ప్రమత్తు। లయి యున్న వారల నదయుఁడై వధియించె..... (సభా. ౨ ఆ. ౬౫). చ.....మానధనాఢ్యుఁడైన భూ। పతి సహియింప నోపునె సపత్నుల వృద్ధియు నాత్మహానియున్. (సభా. ౨ ఆ. ౯౨). క. తమియించు వలయు నొకఁ డెఱుఁ। గమి నేమే నన్న.....(విరా. ౪ ఆ.౨౫౫). క. భ్రమి యించుతురు జను లతిదు। ర్గమగిరి.....(ఆర. ౪ ఆ. 3౦౨ ప). సీ. కొల నక్క జంబుగ నలుఁగుల మొన ఘటి, యించి యమ్ముల దానికిల్లు గట్టి (ద్రోణ. 3 ఆ, ౧౬౨ ప). (యతిస్థలము). క్రిక్కిఱియించుచున్ (విరా. ౫ ఆ. ౨౦౫). (క్రిక్కిఱియు+ ఇంచు). ఇది లక్ష్యముకానేరదు.

ఇత్‌స్యాదికార్యాది:—'ప్రథమైక సై్మ ద్భవేచ్చ భూతార్థే' అనుదానిని వివ రించుచుఁ బ్రథమపురుషైకవచనమున వచ్చు 'ఏ'త్వముసయితము 'ఇ'దాగమపూర్వక మగుచు దేశ్యక్రియలం దుండునని చెప్పెడిసందర్భములోని దీసూత్రము. భూతార్థ క్రియలందు నిల్చు నీ 'ఇ'దాగమము వేఱు. లఘ్వోకాత్ రేతి సూత్రసిద్ధమగు 'ఇ' దాగమము వేఱు. ఇట్టి విభిన్నవిషయకములను సూరి కలుపుటచే నిట్లిచట రెండిటిని జోడింపవలసెను. 'భూతభవాంత్యేతు=భూతార్థక ప్రథమపురుష భవాంవచనమునందు మాత్రమె, ఇత్‌స్యాత్ = సంస్కృతధాతువు తుదిని 'ఇదాగమము' నిల్చును. ఇట్ల నుటచేతఁ బ్రథమపురుషైకవచనమున నియ్యది నిలువనేరదని విశదపడుచున్నది. "క్త్వా భూతయోః క్రియాన్తస్యే"త్తను దానివెంటనె "ప్రథమైకవచనలోపః" అని ప్రథమపురుషైకవచనలోపము విధింపఁబడుచున్నదిగాన నద్దానినుండి ప్రథమపురుష మునకే యీయథర్వణుని సవరణమని గ్రహింపవలయును. కావున "రఱించితివి - రఱించితిరి - రఱించితినిన్ - రఱించితిమి" మున్నగు మధ్యమోత్తర పురుషైక

వచన బహువచనములలో "ఇ నాగమము" వచ్చుట నిర్బాధకముగుచున్నది. ఉదా:— రక్షించు+తిప్ = రక్షించు+ఎ+న్ = రక్షించెన్. ప్రథమైకవచనలోప ఇకార్యాది సూత్రముచే "తిప్పునకు" లోపమును బ్రకృతాధర్వణసూత్రముచే "ఇదాగమ" నిషేధమును, "ప్రథమైక సైన్యే ద్ధ్వే" దికార్యాదిచే "ఎ"త్వమును వచ్చెనని యొఱుంగు నది. రక్షించు+ఇ+రు = రక్షించిరి. భూతాదుకాం పరేషా మి దితి సూత్రముచేఁ దుది "ఉ"కార మికార మయ్యెను. రక్షించు+ఇ+తి+వు = రక్షించితివి. రక్షించితిరి - రక్షించితినిన్ - రక్షించితిమి - మొ. దేశ్యేతు = దేశ్యక్రియలయందన్ననో, ఉభయతో భవేత్ = ప్రథమపురుషైకవచన బహువచనములు రెండిటను "క్త్వా భూతయో క్రియాన్త స్యేదితి సూత్రోక్తమగు 'ఇదాగమము' తక్కిన పురుషము లందువలెనె వచ్చును. ఇట్లు భూతకాలిక ప్రథమపురుషైకవచనమునందును "ఇదా గమము"వచ్చుట యుత్తరసూత్రమగు "ఇ ద్ధ్వే స్నాంతకాత్ పరః" అనుచొప్పున వర్ణాంత క్రియలకును దదుపలక్షితములగు 'డు'వర్ణాంత 'ము'వర్ణాంతాదులకును సూత్రమె యగునని గ్రహింపవలయును. (కనియెన్ - పడియెన్ - మొ) ఇట్లనుటచే దక్కిన దేశ్యక్రియల ప్రథమపురుషైకవచనమున రానేరదని గ్రహింపవలెను. (గెలుచు+ఎ+న్ = గెలిచెన్ - మొ.) భూత ఏకత్వవాచకే దేశ్యక్రియాన్తేతు = భూతకాలిక ప్రథమపురుషైకవచనమునందు దేశ్యక్రియలతుదిని, అనఁగా 'ఇ'దాగమముమీఁదివచ్చు దేశ్యక్రియల భూతార్థప్రథమ పురుషైకవచనమునందని యర్థము. యః స్యాత్ = "య"అనునది, వచ్చును. సః=ఆయవర్ణము, ఇతః పరమేవ స్యాత్ =అట్టి 'ఇదాగమము నకుఁ బరముండే నిల్చును. ఇత్ = ఆ 'ఇ'దాగమము, నాన్తకాత్ =నువర్ణాంతధాతువు లకుఁ బరముగా సూత్రమె భూతకాలిక ప్రథమపురుషైకవచనమునందు, వచ్చును. 'నాన్తకాత్పరః' అనునది 'డు'వర్ణాంతాదులకును నుపలక్షణమగుచున్నది. కాన మహా కవిప్రయోగానుసారముగా, డువర్ణాంతధాతువులకును, మువర్ణాంతధాతువులకును 'ను' వర్ణాంతములకువలెనె పయిఁకార్యము లగుననియు, నువర్ణాంతాదులు లఘు ద్వ్యక్షరధాతువులె యట్టికార్యముల నందుననియుఁ దద్ధర్మార్థక్రియలందును 'ఎ' వర్ణ మాదిగాఁగల ప్రత్యయము పరమగునపుడును పైకార్యములు గల్గుననియు నెఱుంగు నది. ఉదా:—కను+ఇ+య+ఎ+న్ = కనియెన్. పడు+ఇ+య+ఎ+న్ = పడియెన్. తగు+ఇ+య+ఎ+న్ = తగియెన్. ఇట్లె - వినియెన్ - చెడియెన్ - మొ. తే-గీ..... వీడుఁబోనియె నవ్వాసవుండు (శాంతి. ర ఆ. 3౮౭). క. అనవుడు ననిమిషపతి యో। యనువున నీశాంతి నీకు నగపడియె మహా । జనపూజ్య చెప్పవే నా । కని యడిగిన నిట్టులనియె నతఁడాతనితో (శాంతి. ర ఆ. 3౮౭ప). ఇట్టు శబ్దప్రల్లవాదులలోని

ద్విస్వరధాతువులకును 'ఇ'దాగమము వచ్చునని యొఱుంగునది. తే-గీ..... దివ్య । పదవి యో వర్తనమునఁ జొప్పడియె నీకు. (ఆను. ౪ ఆ. 3౫౬). క..... మూర్ఛ మునుఁగుచుం బడియె ధరన్ (ఆను. ౩ ఆ. ౪౪౮). క..... । చనియె .....(ఆను. ౫ ఆ. 3౦౯). ఇట్టిని వెక్కుఁగలవు. ఇట్లె తద్ధర్మక్రియలందును బ్రక్రియ నడపవలయును. కను+ఇ+య+ఎడున్ = కనియెడున్; కను+ఇ+య+ఎ+ద+న్ = కనియెదన్; కను+ఇ+య+ఎ+డు+వాడు = కనియెడువాఁడు - మొ.

పై ప్రక్రియలో స్వరసంధి చేయనపుడు "యశ్రుతి మార్యా" ఇత్యాది సూత్రముచే సంహితలో యకార మెట్లును నిల్చుచుండఁగా నథర్వణాచార్యుఁడు "యః పాయా"దిత్యాది సూత్రముచే య వర్ణాగమము నేల పునరుక్తముగ విధింప వలయునని శంకింపరాదు. పదస్థలము లన్నిటను నపదాదిస్వరసంధి (౭౫-౭౫ I విప), నిత్యముగా వచ్చినచో "కను+ఇ+ఎ+న్ = కనెన్' ' మున్నగు ననిష్టరూపముల ప్రాప్తియు, "కనియెన్ - పడియెన్ - తగియెన్ - కనియెడున్ - కనియెదన్ - కనియెడువాడు" మున్నగు సాధురూపములు సిద్ధింపకుండుటయు సంభవించును. ఇట్లగుటచేత "అచోఽచి హ్రస్వచి ల్లోపో । బహులం స్యా త్ప్రయోగతః ఇతి ఎకారలోపః-'చనెన్' ఇత్యాది" (అహో. ౧౫౧ పుట), అనురీతిని "చనెన్ - వినెన్ - కనెన్" మున్నగు రూపముల నభోబలపతి సాధించుట నన్నయాథర్వణ సమ్మతముకాదని విశదమగు చున్నది. 'చనెన్ - వినెన్ - కనెన్' అనురీతిగలరూపములు నన్నయభారతభాగము నం దెచ్చటను లేవు. తరువాతి కవు లట్టిరూపములను బ్రయోగించిరి. కాని సూరి యట్టిరూపముల నేల సంగ్రహింపఁడయ్యెనో ! ప్రౌఢవ్యాకర్తయైన నేల సంగ్ర హింపలేదో తెలియకున్నది.

"కనియె ననవలసిన భూతాదర్థక్రియాపదైకవచనంబునందు వర్ణలోపము చేసి కనెనఁట యని గ్రామ్యపదముగా వాగనుశాసనులు ప్రయోగించినారు..... ఆదిపర్వమునందు. క. వనకన్యకయఁట నేఁటఁ । వనమున గాంధర్వమున వివాహం బఁట నం । దనుఁ గనెనఁట భుజచితినఁట । వినఁగూడునె యిట్టిభంగి విపరీతోక్తుల్" (అప్పక. ౧ ఆ. ౧౫౯-౧౩౦). అని యప్పకవి వ్రాసెను. "ఈపద్యము ('వనకన్యక యట.....' అనుకందము) పినవీరభద్రుని శృంగారశాకుంతలమునందుఁ గనఁ బడునుగాని (చూ. పు. ౯౫ శృం. శా) ఆదిపర్వమునందుఁ గనఁబడదు." అని యప్పకవీయముద్రణ సంస్కర్తలు టిప్పణమున వ్రాసిరి. నన్నయభారతములోని యాదిపర్వ చతుర్థాశ్వాసమందలి శకుంతల వృత్తాంతము సందర్భమున నిట్లున్నది. ఏనెట నీవెట సుతుఁడెట । యే నెన్నఁడుఁ దొల్లిచూచి యెఱుఁగను నిన్నున్ ।

మానిను లసత్యవచనలు। నా నిట్టు లసత్యభాషణం బుచితంబే (ఆది. ౪ ఆ. ౧౦౦ ప). దీని టిప్పణమున ముద్రణకర్తలు "వనకన్యకయంట నేనట వనమున గాంధర్వమున వివాహంబట నం। దనుఁ గనెనట మఱి" అని వ్రాసిరి. ఈపద్యమాని పర్వమున నున్నదని అప్పకవి వ్రాసియున్నాఁడు. అయిన చో నిచ్చోన యుండఁబోలు" అని వ్రాసిరి. అహోబలపండితుఁడీయప్పకవివాక్యములను విమర్శించుచు నీక్రిందిరీతిని వ్రాసెను. "అప్పకవినాపి 'వినెన్-కనెన్ - చనెన్' ఇత్యాదిశబ్దానాం గ్రామ్యత్వేఽపి మహాకవిప్రయోగరూఢత్వా న్నాధమత్వ మిత్యుక్తమ్ - తన్న - చనె నిత్యాది శబ్దానాం శాస్త్రపూర్వత్వేన అదర్శనక్రియాస్వితి సూత్ర ఉక్తత్వాత్. 'నం। దనుఁ గనెనట మఱి' నిత్యాది ప్రయోగా దాచార్య స్యాపేక్షాదర్శన ప్రయోగో పీష్టవర" (అహో. ౧౭౭ పుట). కవిశిరోభూషణములోని పయి తుదివాక్యమునుబట్టి "వనకన్యకయంట" మున్నగు కందపద్యము భారతాదిపర్వములోనిదని యహోబలపండితుఁడును నంగీకరించుచున్నాఁడు. కనెన్ - వినెన్ - చనెన్ మున్నగురూపములు నన్నయాధర్వణ సమ్మతములుకావని యప్పకవి వచింపఁగా దానిని నిరసించుచు అహోబలపండితుఁ డీక్రింది రీతిని 'అదర్శనక్రియాస్వి' త్యాది సూత్రవ్యాఖ్యానసందర్భమున నట్టిరూపములకు వ్యాకరణరూఢత్వమును వివరించెను. "చనియొన్ - కనియెన్ - ఇత్యాదుదాహరణమ్ - తత్ర క్రియాయాం క్త్వాభూతయోః క్రియాన్తస్యే దితీత్వమ్. వర్ణాగమోవిశేష ఇతి యత్వమ్. ప్రథమైక స్యై దభవేచ్చ భూతార్థే ఇతి ఎత్వమ్. చనెన్-వినెన్ - కనెన్ ఇత్యాది క్రియాప్రయోగోఽపి ప్రబన్ధేషు వర్తతే. తత్ర 'ఏదన్తతాచ నామ్నా। మున్యతరస్యా మియాన్తానా మితిసూత్రం నప్రవర్తతే. నామ్నా మితి నామమాత్రస్యైవ గ్రహణాత్. కింతు వికృతి వివేకసూత్రేణ తన్నిర్వాహః. యఃస్యా ద్దేశ్యే క్రియాన్తేతు। భూత ఏకత్వవాచక ఇతి యఃఽ. ఇత్ స్యా ద్భూత బహుత్వేపి। దేశ్యే తూభయతో భవేదితి ఇత్వమ్. డుడ్యాదివర్ణే భూతార్థే। చాపి తస్యై దభవే త్సదా ఇతి ఎత్వమ్. చనియెన్ - కనియెన్ - వినియెన్ - ఇత్యాది. ఇయాన్తా స్సాధవ శ్శబ్దాఃఽ। క్వచి దేదన్తతాపివా ఇతివా ఎత్వమ్. అచోఽచి కుత్ర చి ల్లోపో। బహుళం స్యాత్ ప్రయోగతఃఽ। ఇతి ఎకారలోపఃఽ. చనెన్ ఇత్యాది" (అహో. ౧౫౦-౧౫౧ పు). "కనియొన్" మున్నగువానిలోని "ఇయ" అనుభాగమునకు "ఎత్వము" చేయఁగా "కనెన్" అను రూప మేర్పడునని యొకమార్గము నహోబలపతి చూపెను. ఈమార్గమున "ఏదన్తతాచ నామ్నా"మిత్యాది చింతామణిసూత్రమున నామ్నామ్తనియుండుటచే నది వర్తిల్లనేరదనియు "ఇయాన్తాస్సాధవ శ్శబ్దాఃఽ।

క్వచి దేవ స్తకాపిచ" అను సధర్మణవచనముచే "కనియెన్ = కనెన్" అను రెండు రూపములు సాధువులగునని యు సహోబలపతి యాశేయము. అనఁగా "కను+ఇ+ య+ఎ+న్ =" అను ప్రక్రియలో "ఇయాన్తా స్సాధవ ఇత్యాదిచే 'ఇయ' అను భాగమునకు, "ఎత్వము" రాఁగా "కను+ఎ+ఎన్" అని యేర్పడునని యు 'అచోఽచీ' త్యాది సూత్రముచే మొదటి "ఎ"వర్ణము లోపింపఁగా "కనెన్" అను రూప మే ర్పడునని యు సహోబలపతి యాశేయము. కానఁ బై యహోబలపతి తుదివాక్య ములో "ఇకారలోపః" అనునది ముద్రణప్రమాదమని యు నచట "ఎకారలోపః" అనియె యుండవలయు ననుతలంపుతో నట్లు దిద్దినది పై నుదాహరింపఁబడెనని యు గ్రహింపనగును. అట్లు సవరింపనిచో నచటి గ్రంథము సముచిత మె కానేరదు. ఇట్టి యచ్చుతప్పును జూచికొనకయె గాణపత వివరక ర్త "చనెన్ (చని+ఎన్)" అని (గాణ. క్రియా. 3౫౪ కారి. ౫౦ పు) 'ఇ'కారమునె చూపి ప్రక్రియ నడపుటకేవ లము భ్రాంతిమూలకము. "ఇయను" "ఎకారము" వచ్చునపు డింకను "ఇ"కార మెచట నున్నదని తలంచెనో తెలియకున్నది.

అనెన్ - చనెన్ - కనెన్ మున్నగురీతిగల రూపములు భారతమునందును నరు దుగఁ గన్పట్టుచున్నవందురుగాని కవిప్రయు క్తములని విశ్వసింపఁదగిన యతిస్థాన ఘటి తములు కన్పట్టలేదు. క. సురసారథి ననుఁగానక । హరినందన యెందుఁ బోయి తనెఁ గడుభీతిన్ (ఆర. ర ఆ. ౬౯ నన్నయభాగము). "ఎందుఁ బోయెఁ తనియెన్ భీతిన్" అని తాళపత్రమాతృకలో నున్నది. క.....ముదం । బున వచ్చితి ననె జనకుని । మన మానందరస పూర్ణమయతం బొందన్ (ఆను. ౫ ఆ. ౪౬౫ పు). 'ముదం । బున వచ్చితి ననియె జనకు । మనము.....' అని తాళపత్రమాతృకలో నున్నది. చ. నడప ఁదాల్మి యగ్నియయి నావదనంబున నిగ్గిమించి యె । క్కుడు వడి పద్మగర్భకడకుం జనె నమ్మహితుండు మున్నథుం । గొడుకుగఁ బంచి....." (ఆను. ర ఆ. ర౦౨). "చ..... ఎ । క్కుడు వడి పద్మగర్భకడకుం జన నమ్మహితుండు మున్నథుం। గొడుకుగఁ బంచి....." అని తాటాకుమాతృకలోనున్నది. అర్వాచీన కవి గ్రంథముల నివి థాశాళముగా వెలయుచున్నవి. వెనుక నుదాహరింపఁబడిన "క. వన కన్యక యఁట నేనఁట । వనమున గాంధర్వమున వివాహంబఁటనం । దనుఁ గనెనఁట యఱచితినఁట । వినఁగూడునె యట్టిభంగి వివరీతోక్తుల్" (పినవీర. శృం. శా. ౯౫ పుట). అనుపద్యము శృంగారశాకుంతలమున నిర్వివాదముగా వెలయుచున్నది.

తద్ధర్మాదర్థ క్రియలందును వక్రపరకర్తృకున వచ్చు "ఇ"దాగమమునకుఁ బ్రయోగము లు:—చ. ఎడపక యర్ఘ్య మిచ్చుతున కిచ్చితి మిచ్చినదాని కిందొడం।

బడమని దుర్జనత్వమునఁ బల్కెడువారల మస్తకంబుపై । నిడియెద నంచుఁ దాఁ జరా మెత్తె సభన్ సహదేవుఁ డట్టిచో । .....(సభా. ౨ ఆ. ౩౦ ప). క. కడఁగి మదీయాస్త్రము లని । యెడు పటుమంత్రముల నిప్పు డీ నృపురిపులన్ । కడిఁది విసా వాల దర్పం । బుడిగించెదఁ దొలఁగి చూచుచుండుఁడు మీరల్ (ఆది. ౭ ఆ. ౧౯౩ ప). (యతిప్రాసస్థలగతము). సీ..... । భూనాథుఁ డనియెడు బుద్ధిఁ బూజింతే .....(సభా. ౨ ఆ. ౧౧ ప). క.....తగియెడు । వరు రోయుచునుండె సుతకు వైదర్భుండున్ (ఆర. ౨ ఆ. ౩౭౭). సీ..... ధ్వనివఫేనవితతుల, నగి యెడునదివోలె.....(ఆర. ౩ ఆ. ౩౮ ప). క. ఇల నగ్ధరాత్రమును సం । ధ్యలు రెండును భూతయక్షదానవ గంధ । ర్వుల త్రిస్మరియెడు ప్రొద్దులు । వెలయఁగ నింప వనిచరులు వెఱతురు నడవన్ (ఆది. ౭ ఆ. ౩౮). ('గంధ । ర్వులు స్రుస్మరియెడు ప్రొద్దులు' అని పాఠాంతరము). వ. ఇవ్వేళలయందుఁ స్రుస్మరియెడువారి నెంత బల వంతులనైనను.....(ఆది. ౭ ఆ. ౩౯ గద్యము). 'స్రుస్మరు - త్రిస్మరు' అను నవి లఘురుంతమములు కావు. ద్విస్వరకములును గావు. ఇట్టివానిని వాఙ్మయవ్యవస్థా వాచిత్వమున సంగ్రహింపవలయును. క.....అధికం । బునఁ దగియెడు దాన మెద్ది యన్నిటిలోనన్ (ఆను. ౨ ఆ. ౩౮౮ ప). క. కవదొనలును గాండీవము । నవల నిడం బనుపు మంద రరదము డిగు మీ । ను విదప డిగియెద.....(శల్య. ౨ ఆ. ౩౩౩). మొ.

"లఘుపూర్వ నకారాన్త । క్త్వార్థోఽరి భవేచ్చ యః । భూకార్థ సైకవచనే। ప్రథమాయా వితిరితః॥ క్త్వేత్వ స్యేత్వంచ రిత్వంచ । స్తో భూతే ప్రథమాద్వయోః ....." మున్నగు కారికలు కవిజనాంజన టీకోదాహృతము లనుచు నాథర్వణ ములుగా నారాయణీయవ్యాకర్త లెల్లించుట యవివర్మమూలకము. ఆకారికలు కేవలము ప్రక్షిప్తములు - పునరుక్తిదూషితములు - సంప్రదాయవిరుద్ధములు. క్త్వార్థకరూపము సై యకారము నిల్చి సమాపక్రియ యగుట కేవల మసంభవము గదా.

గరుడవిరహితంబులయి యయాంతంబులయిన యేకస్వర
ద్విస్వరంబుల యించు గ్వక్రంబుల కియుడాగమంబు
విభావనగు. ౫౦.
ఏకస్వరధాతు ద్విస్వర ధాతువుల మీఁది యించు గ్వ
క్రంబుల కియుడాగమంబు విభావనగు. గురుమంతం
బగు ధాతువునకును యాంతంబగు ధాతువునకును

బాలవ్యాకరణ వివరణము.

మీఁదియించు గ్వక్రంబుల కియుడాగమంబు రాదు. భుజ్ - ఇఁయ్ - ఇంచు = భుజియించు - పక్షంబున - భుజించు. గుణ - ఇయ్ - ఇంచు = గుణియించు - గుణించు. ఇంచు గ్వ్యవధానంబునం జేసి సంస్కృత

3.౭౦ I విషయము. ధాతువులు వక్రపరకంబులు లేవని యెఱుంగునది. యాచ్ - అర్థ - ఇత్యాదులు గుణమంతంబులు. వ్యయ - ఇది మొదలంతము. యాచించు - అర్థించు - వ్యయించు. బి - ఇంచు - అనుచో నిత్యంబగుటంజేసి యియుడాగమంబు రాఁగా యాంతంబగుటంజేసి యియుడాగమంబు లేదని యెఱుంగునది. కృతాకృత ప్రసంగి నిత్యంబు నాఁబడు. నగు - ఇయ్ - ఇంచు = నగియించు - నగించు. నగు - ఇయ్ - ఎను = నగియెను - నగెను. పడు - ఇయ్ - ఎను = పడియెను - పడెను. ఇత్యాదులెఱుంగునది.

సంజీవని. 3.౭౦ I విష:—'ఏకస్వర ద్విస్వరంబుల' అనుదానికి 'ఏకస్వరధాతు ద్విస్వరధాతువుల మీఁది' అని వివరించుటచేత నుపసర్గముచే నధికసంఖ్యాకస్వరవంత మయినను ఱతిలేదనియు ధాతుమాత్ర మేకస్వరకముద్విస్వరకమునైయుండినం జాలు ననియునర్థముచేయనగునుగాని సూరి మాటవిషయమును వివరించి యుదాహరింపలేదు. కాన 'ఇ'ంచుగాగమయోగమున ధాతువున కధికసంఖ్యాక స్వరవత్త్వము గల్గినను ఱతిలేదని మాత్రమె సూరి యుద్దేశించియుండునని తోఁచుచున్నది. గురుత్వ లఘుత్వ వివరణము 3.౦ IV విషయమునఁ జేయఁబడియున్నది. ఆంధ్రలాక్షణిక మహాకవి సంప్రదాయముచొప్పున వ్యంజనపరకము గురుపేయైనను సంస్కృతచ్ఛందస్సంప్రదాయమున "తత్ - వచ్" మున్నగువానిలోని 'త-వ' మున్నగునవి లఘువులె యగుచున్నవి. ఇచట సంస్కృతధాతుగత వర్ణ గౌరవలాఘవములు పరిశీలింపవలయును గావున సంస్కృత సంప్రదాయ మవలంబింపఁబడెనని తోఁచెడిని. సంస్కృతమందు మాత్రము "సర్వవ్యాపీ సర్వధారీ । ఖాతిభాసయతేఖిలమ్" మున్నగు స్థలములందు చరణము తుదినున్న 'ల' మున్నగునవి గురువులు కావాయని శంకించికొనరాదు. అచటిగురుత్వము వ్యంజనపరకత్వమునఁ గల్గలేదనియుఁ బాదాంతస్థితిచేఁ గల్గెననియు సంస్కృతచ్ఛందసికుల యాశయము. యాఁతత్త్వము ధాతువునకు సహజమైనను వ్యాకరణకార్య జన్యమైనను నియుడాగమప్రతిబంధక మగునని యెఱుంగునది.

వ్యయ్ - శయ్ - మున్నగుధాతువులలోని యకారము సహజము. జి - జయ్ నీ - నయ్ - మున్నగువానిలోనిది వ్యాకరణకార్యజన్యము. "ఇంచుక్కు" స్వార్థిక మైనను ప్రేరణార్థకమైనను నియుడాగమనిమిత్తమె కాఁగలదు. వక్రమనఁగా "ఏ - వే - ఒ - ఓ" అను స్వరములలో నొకటియని యర్థముకాని యిచటఁ బ్రయోగానుసారముగా "ఏ" అనునదిమాత్రమె యుద్దేశింపఁబడెనని యెఱుంగునది. "ణియట్టు" టిత్తు గాన నించు గ్వక్రములకుఁ బూర్వాగమ మగును. అనఁగా "ఇయ్+ఇంచు = ఇయించు, ఇయ్+ఎన్ = ఇయెన్" అనురీతి నేర్పడునని భావము. ఏకస్వరద్విస్వరంబుల యించు గ్వక్రంబులకనుచోఁ గ్రమాన్వయమునెన్నరాదనియు నేకస్వరము లఁించు గ్వక్రములలో నేది పరమైయున్నను ద్విస్వరములకును నించు గ్వక్రములలో నేది పరమైయున్నను నియుడాగముం బగుననియే సూరి యుద్దేశించెనని "నగియించు - నగించు, నగియెను - నగెను" అనునాతని యుదాహరణములె విశదీకరించుచున్నవి. అట్లయినను నేకస్వర ద్విస్వర సంస్కృతధాతువులకుమాత్ర మించుక్కు పరమగునపుడును ద్విస్వరములగు నలంతియాచ్ఛిక ధాతువులకు మాత్రము వక్రము పరమగునపుడును నియుడాగమము వచ్చుట ప్రయోగదృష్టమగుచున్నది. ఏకస్వరాచ్ఛికధాతువులు లేనేలేవు. సంస్కృత ధాతువుల కించు గ్వ్యవధానముచే వక్రపరకత్వము సంభవింపనేరదు. ద్విస్వరాచ్ఛిక ధాతువులమీఁది యించుక్కున కియుడాగమ ప్రయోగము కానంబడదని ముందు విశదీకరింపఁబడును. సంస్కృత ధాతువుల కించు గ్వ్యవధానంబున వక్రపరకత్వము సంభవమని సూరియు 'ఇంచు గ్వ్యవధానంబునఁజేసి' కార్యాదివాక్యముచే వివరించెను. 'భుజ్' అనునది యేకస్వర సంస్కృతధాతువు. కాన 'భుజ్+ణియ్+ఇంచు = భుజియించు - భుజించు' అను రూపద్వయము లభించును. "గుణ" అనునది "అదంత" మగు సంస్కృతధాతువు కావున నది ద్విస్వరధాతువుగా నుదాహరింపఁబడినది. "గుణయతి" మున్నగు సంస్కృతరూపములలో దాని "అదంతత్వము" ప్రసిద్ధమై యున్నది. "గుణ+ఇయ్+ఇంచు" అనుచో నపదాదిస్వరసంధి. (౭౫-౭౫ 1 విస). కల్గఁగా "గుణియించు-గుణించు" అను రూపద్వయము కల్గును. 'అర్థ' అనుదానిలో నిది వర్గచతుర్థ ధకారము కాదనియే తోఁచుచున్నది. వర్గచతుర్థ ధకారము గల 'అర్ధ' శబ్దము ధాతువుకాకున్నను "అర్థించు=సగముచేయు" అను నామధాతువు కలదు. వర్గద్వితీయమగు థకారముతోడిది "అర్థక్ఞ్ యాచనే" (కవికల్పద్రుమము) అను ధాతువే కలదు. బాలవ్యాకరణ ముద్రణములలో వర్గద్వితీయ ఘటిత రూపమే కన్పటుచున్నది. "యాచ్ - అర్థ" అనుధాతువులు గురుమంతములగుట

చేత వానికి "ఇయుట్టు" రానేరదని సూరియె యుదాహరించెను. ఇచ్లె 'వ్యయించు' అనునది యాంతమగుటచే 'ఇయుట్టు' రాదు. యాచించు - అర్థించు - వ్యయించు. మొ. 'జి' ధాతువునకు 'బా. క్రి. ౬౮ సూత్రముచొప్పున 'అయుక్కు' రాగా 'జయ్' అని యేర్పడును. అయ్యది యాంతమగుటచే 'ఇయుట్టు' రానేరదుగాన 'జయించు' అని మాత్రమె యేర్పడును. "అయుక్కు - ఇయుట్టు" అను రెండిటిలో "అయుక్కు" పరశాస్త్రము నిత్యశాస్త్రము నగుటచేత నట్టి "అ" యుగాగమమును ముందుగఁ జేయవలసెను. పరశాస్త్రమగుటచేతనే 'అ' యుగాగమము ముందుగఁ జేయఁదగు ననుచు "పరనిత్యాన్తరఙ్గాపవాదానా ముత్తరోత్తరం బలీయః" అను చొప్పున వచింపవలసియుండఁగా "జి+ఇంచు అనుచో నిత్యంబగుటంజేసి....." అను వాక్యముచే సూరి నిత్యత్వమువఱకుఁ బోనేలయని శంకించుకొని గుప్తార్థప్రకాశికాకర్త "ద్వి ర్బద్ధం సుబద్ధం భవతి" అను న్యాయము నాశ్రయించి దార్ఢ్యాతిశయార్థముగా సూరి నిత్యత్వపర్యం తానుధావనము చేసెనని విస్తరించి వ్రాసెను (బా. గు. ప్ర. 3౮౧ పుట. ద్వి. ము). కృతాకృత ప్రసంగి నిత్యంబు నాఁబడు ననఁగా, నియుడాగమముచేసినను జేయకున్నను నయుగాగమము వచ్చుటకుఁ బ్రతిబంధములేదు. అయుగాగమము చేసినచో నియుడాగమము రానేరదు. కాన నయుగాగమము నిత్య మనిపించుకొనును. ఒక్కచో సంభవించువిధులు రెండిటిలో నేది చేసినను జేయకున్నను రెండవది ప్రసక్తమగునో యది నిత్యమనిపించుకొనునని యర్థము. సూరి "నగియించు - నగించు" అని యుదాహరించెనేకాని 'నగియించు' అను రీతి గల కవిప్రయోగము కన్పట్టలేదు. ఇంచు ప్వరకత్వమున నాచ్చికధాతువుల కియుడాగమము వచ్చుటకుఁ బ్రామాణిక ప్రబలప్రయోగము మృగ్యము. "నగించు - నగుపించు" అను రూపములుమాత్రమె ప్రయోగదృష్టము లగుచున్నవని కల్పతరువులో వివరింపఁబడెను. సూరి నగు ధాతువునకు "నగియించు నగించు." అను రూపములను జూపియు "పడు" ధాతువున కట్లు చూపకుండుట కొఱంత యనుకొని కావలయును బా. సా. పే. వ్యాఖ్యాత "నగించు - పడించు అను నియుడాగమము గలుగని రూపములకుఁ గ్రమముగ నవ్వించుట - పడఁజేయుట యర్థము లనియు నెఱుంగునది" (బా. పా. పే. ౮౮3 పుట). అని ప్రామాదికముగా వ్రాసెను. పడు ధాతుప్రేరణరూపము బా. క్రి. ౮౮-౮3 సూత్రములచొప్పున "పఱుచు - పెలుపరించు - వెలువఱించు" మున్నగురీతి నేర్పడుననియు "పడించు-పడియించు" అనురూపములు సాధువులు కావనియు స్మరింపకుండుట శోచనీయము. ఆచ్చిక ద్విస్వరధాతువులకు వక్రపరకత్వమున "నగియెను = నగెను. పడియెను =

పడెను" అను సూరి యుదాహృతులు నిర్బాధములు. సూరి యుదాహరింపలేదు గాని వ్యక్తపరకము లనుటచే "నగియెదను - నగియెడిని - నగియెడువాఁడు" మున్నగు పాఠికములను నియుడాగమ ఘటితరూపములు బాలవ్యాకరణ పఠనమునందును సంగ్రహింపఁబడుచున్నవని గ్రహింపనగును. "చను - తగు - అఱు" మున్నగు కొన్ని యాచ్ఛికధాతువులకు 'చనించు - తగించు అఱించు' మున్నగు ప్రేరణరూపములు కన్పట్టలేదు గాన నట్టివానికి "ఇయుట్టు" వచ్చునా? రాదా? యని చర్చింప వలసిన ప్రసక్తియే లేదు.

నన్నయ 3౭౧ విషయము. చో ర్ఆత్మనే పదేర్థే। గృహ్ణోతా। వాగమస్య వేత్త్వం స్యాత్! (ఆం. చిం. క్రి. ౧౩ కారి. అహో. రూఢి పు).

కల్పతరువు. 3౭౧ విష:—ఆత్మనే పదేఽర్థే = ఆత్మనే పదార్థముగల, గృహ్ణోతే = కొను ధాతువు పరముగుచుండఁగా, ఆగమస్య = ఇంచుగాగమము యొక్క, చోఃచువర్ణమునకు, వా = వికల్పముగా, ఇత్త్వమ్ = ఇదాగమము, స్యాత్ = అగును. ఏతత్సూత్రార్థ స్వారస్యముచేతనే యాత్మనేపదార్థమునఁ దెల్పున "కొను" ధాతువు, ధాతువుకుదిని నిల్చు ననునర్థము జ్ఞాపితమగుచున్నది. క్రియాఫలము కర్తను బొందు నర్థమున నాత్మనేపదము ప్రయుక్తమగునని భావము. "స్వరితఞితఃకర్త్రభిప్రాయే క్రియాఫలే. (౧-3-౭౨) స్వరితేతో ఞితశ్చ ధాతో రాత్మనేపదం స్యాత్ కర్తృగామిని క్రియాఫలే" (సి. కౌ. ౨౧౫౮ సూ). దీని బాలమనోరమావ్యాఖ్య:—"కర్తృగామి నీతి - ఏవంచ హోతా యాజ్యయా యజతీత్యాదౌ యాగఫలస్య స్వర్గస్య యజమానగామిత్వేన హోతృగామిత్వాభావాత్ నాత్మనేపదమ్. తథా చైతనేన యజ్ఞదత్తభృతఃదేవదత్తఃపచతీత్యత్ర పాకఫలస్య భోజనస్య పక్తృగామిత్వాభావాత్ నాత్మనేపదమ్. దక్షిణాదిలాభస్తు నఫలమ్. లోకతో వేదతోవా యదుద్దేశేన క్రియాప్రవృత్తిఃతస్యైవాత్ర క్రియాఫలశబ్దేన వివక్షితత్వాత్ (౩౫౫-౩౫౬ విషయములలోఁ జెప్పఁబడినరీతి నిచటి ఫలశబ్దార్థము నెన్నరాదు) కర్తృగామి ఫలక క్రియావృత్తేర్ధాతో రిత్యర్థఃఆత్మనేపదంతు ధాత్వర్థఫలస్య కర్తృగామిత్వం ద్యోతయతి". "దేవదత్తుఁడు పచించుకొనెన్" అనుచో పచనక్రియాఫలమగు భోజనము కర్తయగు దేవదత్తునకె యనునర్థము లభించుచున్నదిగాన నది యాత్మనేపదార్థక మనఁబడును. దేవదత్తుఁడు పచించుచున్నాఁడనుచో నట్టియర్థము రానేరదుగాన నది యాత్మనేపదార్థక మనఁబడదు. కాని యట్టిదానిని సంస్కృతములందువలెఁ బరస్మైపదార్థకమనుట తెల్గుసంప్రదాయము

కాదు. సంస్కృతమున నాత్మనేపదార్థ ద్యోతనముచేయు తిఙ్ ప్రత్యయములు వేఱుఱీతిగను పరస్మైపదార్థ ద్యోతనముచేయు తిఙ్ ప్రత్యయములు వేఱుఱీతిగను నుండును. తెల్గున నట్టిపద్ధతియే లేదు. ఆత్మనేపదార్థకత్వమున ధాతువు తుదిని "కొను" ధాతువు నిల్చుట మాత్రమే తెలుఁగుసంప్రదాయము. ఉభయపదములలోఁ క్రియాఫలము కర్తృగామియగునపుడే యాత్మనేపద మనెడి పాణినీయుల నియమము సంస్కృతకవులచేఁ బాటింపఁబడలేదు. "అకరో దచిరేశ్వరః శీతో । ద్విషదారభ్య ఫలాని భస్మసాదితిరఘుః - తనోతి కుభ్రం గుణసంపదాయకైః (భారవి) ఇత్యాదౌ ఫలవత్కర్తరి పరస్మైపదమ్. ఫలం విశ్వోపకారాయ । ధత్తే పర్వణి పర్వణీతి. కమల వనోద్ఘాటనం కుర్వతే యే (సూర్యస్య రశ్మయః) ఇత్యాదౌ అఫలవత్కర్తర్యాత్మనేపదమ్" (ముగ్ధ. ౯౧౯ సూ. దుర్గా. వ్యా). ఇంచుగాగమ 'చు'వర్ణకమున కని చెప్పుటచేత స్వార్థేంచుకుక్ చువర్ణమునకేకాక ప్రేరణేంచుకుక్‌చువర్ణకమునకును 'ఇ' త్వముకల్గును - వాఁడు తన్ను రక్షించికొనుచున్న వాఁడు - రక్షించుకొను చున్న వాఁడు. (ఇది స్వార్థేంచు గుదాహృతి). వాఁడు రక్షింపించికొనుచున్న వాఁడు. రక్షింపించుకొనుచున్న వాఁడు. (ఇది ప్రేరణేంచు గుదాహృతి). అత్యాది తత్సమానామివ దేశ్యానామ్యనుచొప్పున నాచ్చికధాతువుల యించుకుక్ చువర్ణమునకును 'ఇ' త్వము పాక్షికముగాఁ గల్గును. ఉదా:—వండించికొనెన్ - వండించుకొనెన్ - మొ. ఆచ్చికధాతువులకుఁ బ్రేరణమున నించుకేకాక చుగాగమమును వచ్చును కావున నద్దానికిని 'ఇ' త్వము వచ్చును - మాన్పుకొనెన్ - మాన్పికొనెన్. - మొ. సూత్రములోని వా శబ్దము వ్యవస్థావాచి యగుటచేత నించుగాగమ చువర్ణకమునకే కాక యాచ్చికధాతుమాత్రము తుదిని సైత మాత్మనేపదార్థమున 'కొను' ధాతువు నిల్చుటయు నట్టి ధాతువునకును "కొను" పరకర్తృమున బహుళముగా "ఇ" త్వము కల్గుటయుఁ గలదు. ఉదా:—వండుకొనెన్ - వండికొనెన్ - గెల్చికొనెన్ - గెల్చుకొనెన్ - మొ. బహుళమనుటచే యాంతధాతువులయందు సకారాదేశ మగుటయు నట్టియెడల 'ఇ' త్వము నిత్యముగా నగుటయుఁ గలదు. ఉదా:—చేసికొనెన్ - వ్రాసికొనెన్ - మొ.

"ఇంచు గభాఙపి - నేర్చుకొని - నేర్చికొని, అందుకొని - అందికొని, ఇత్యాదావిత్వం భవత్యేవ. అత్యాది తత్సమానా మిత్యుక్తేః. అత ఏవ - నగియించెన్ - తెగియించెన్ - ముగియించెన్ - ఇత్యాదిరూపమపి సమంజసమితి ధ్యేయమ్" (అహో. ౪౯౦ పుట). అహోబలపతి యిట్లుగ నాత్మనేపదార్థక ధాతువిషయమగు "ఇ" త్వవిధాయక శాస్త్రమునుండి యించు కర్తరకత్వమునందలి

[బా. క్రి. ౫౩-౫౩-౧౦౯ సూ.] ఇత్వము రాని యతిస్థానగతములు ప్రాచీనము లేవు.

'ఇ' త్వమును సాధించుట కేవలము ససంగత మనందగును. మఱియు "నగియించు - తెగియించు - ముగియించు" అనురీతిగల రూపములు కవిత్రయసమ్మతములు కావని యీవఱకె వివరింపబడెను (3౨౦-3౨౦ I విష. చూ).

ప్రయోగములు:—చ.....ప । ట్టికొనుటఁ గోరి తివ్విధము డైప్పర మెంతయు.....(ద్రోణ. ౧ ఆ. ౧౦౯ ప). సీ.....। చిత్తంబు దీనిఁ బుచ్చి కొని నిన్ను (అశ్వ. ౪ ఆ. ౨౩౭). సీ.....గీ. అచ్చటికి వచ్చి కృత్తిక లార్వ్వ రును ము । దీయ పుత్త్రకుఁ డనుచు నెత్తికొని రనఘు (ఆను. 3 ఆ. ౧౫౦). (మూఁడిటియందును 'ఇ' త్వము యతిస్థానగతము. ఇత్వము రాని యతిస్థానగత ప్రయోగము లభింపలేదు). ఆ-వె. .....తప్పించు । కొను తెఱఁగెఱింగికొనుట మేలు (శాంతి. ౨ ఆ. ౨౨౨). వ.....కుండలంబులు.....మద్వచనంబున వాని నిప్పించుకొమ్ము (ఆది. ౧ ఆ. ౯౬ వచనము) (ఇప్పించుకొమ్ము = ఇచ్చునట్లుచేసి కొమ్ము = పుచ్చుకొమ్ము) ఆ-వె. అతని నాశ్రయించి యవ్వెర విప్పించి । కొనిన మేలు పొందు ననియె.....(శాంతి. 3 ఆ. ౧3౫౫ ప). (ఇప్పించికొను = పుచ్చుకొను = పొందు). క. అనిన విని యెఱిఁగికొని.....(విరా. ౪ ఆ. ౯౨ ప). (ఎఱిఁగికొని = తెలిసికొని). కొన్నియెడల 'కొను' శబ్దప్రయోగము లేకున్నను నాత్మనే పదార్థము భాసిల్లును. ".....సగరుం డనురాజు..... ..... క. దక్షమఖక్షయకరు.....ప్ర । త్యక్షము గావించె ను గ్రతపమున వేర్మిన్ (ఆర. 3 ఆ ౮౨. ౮౯). (ప్రత్యక్షముగావించెను = ప్రత్యక్షము గావించికొనెను). సీ. జను లొక్కతఱిఁ దొల్చి సమయంబు దమలోనఁ । జేసి.....దుర్జను నందఱును గూడి శాసించువారుగా.....(శాంతి. ౨ ఆ. ౨౫౭). (చేసి = చేసికొని). అకర్మకధాతువుల కాత్మనేపద ప్రయోగము తెల్లున లేదు. (బా. క్రి. ౧౨౮ సూ. విపృతి). కవిప్రయోగములం దట్టిధాతువుల తుదిని గొను ధాత్వనుప్రయోగము చూపఁబెట్టనేని యది స్వార్థికమె కాని యాత్మనేపదార్థకము కాదని యెఱుంగునది. ఉదా:—పండెను = పరుండెను. పండుకొనెను = పరుండెను. మొ.

క్రియాఫలంబు కర్తృగామి యగుచోఁ గొనుధాతు వనుప్రయుక్తం బగు. ౫౨.

బాలవ్యాకరణ వివరణము. ఇదియె యాత్మనేపదార్థంబని వ్యవహరింతురు. వండు కొనుచున్నాఁడు.

3౨౧ I విషయము. కొనుధాతువు పరఁబగునపు డిగాగమంబు బహుళం బుగా నగు. ౫3.

వండికొనియె - వండుకొనియె. బహుళం బగుటచే
యాంగంబునకు ని [illegible] . చేసికొనియె.
పడుజికొను లొ[illegible] చో స్వార్థంబునందరు ప్రయు
క్తంబు లగు. ౧౦౯.
చొచ్చు - చొరఁబడు, నిలుచు - నిలువఁబడు, కూడు -
కూడఁబడు, పండు - పండుకొను.

సంజీవని. 3-౫౧ I విషఁ:—౫౨ సూ:—క్రియాఫలంబు = క్రియాప్రవృత్తి ఫలము, కర్తృగామియగుచో = కర్తను జెందునపుడు ధాతువునకు 'కొను' ధాతువును ప్రయుక్తమగునని యర్థము. ఇట్టి స్థితిగల ధాతువునే యాత్మనేపదార్థకమందురని సూరివివరణమున కభిప్రాయము. ఉదా:—'దేవదత్తుఁడు వండుకొనెను' అనుచో దేవదత్తుని పచనక్రియాప్రవృత్తిఫల మగునట్టి వంటకపుభోజనము కర్తయగు దేవదత్తునకే యనునర్థము లభించుచున్నది. ఇట్లె సంస్కృతమున నుభయపది ధాతువులకు ఫలవత్ కర్తృకత్వముసఁదే యాత్మనేపద ప్రత్యయయోగము కల్గునని పాణినీయుల సిద్ధాంతము. 'దేవదత్తుఁడు వండెను' అనునపుడు పైరీతిగల యర్థవిశేషము లభింపనేరదు.

౫౩ సూ:—కొనుధాతువు పరంబగునపుడు = ఆత్మనే పదార్థకత్వమునందలి కొనుధాతువు పరంబగునపుడు ధాతువునకు బహుళముగా 'ఇ'గాగమం బగును. ఈయాగమము కిత్తుగాన ధాతువుతుదిని నిల్చును. ఉదా:—వండు+ఇ+కొను = వండికొను - వండికొనియె - ఇగాగమాభావపక్షమున:—వండుకొనియె. బహుళ మగుటచేత యకారాంతధాతువులకు 'ఇ'గాగమము నిత్యముగా వచ్చునని సూరిగారు వివరించిరి. చేయు+ఇ+కొను = చేసికొను - చేసికొనియె. 'చేసుకొనియె' అనురీతిగల 'ఇ'గాగమాభావరూపము సాధువుకాదని తాత్పర్యము. "చేసికొనియె" అనునపు డుత్తరసూత్రముచే (బా. క్రి. ౫౭ సూ). యాకు నిత్య సకారాదేశము కల్గెనని యెఱుంగునది. ఆత్మనేపదార్థక కొనుధాతువు పరమగునపు డనుటచేత "పండుకొను - " మున్నగుచోటులం దిగాగమము రానేరదని యెఱుంగునది. "యువర్ణాంతములకు ఇకారాదేశము (ఆదేశముకాదు. ఆగమము). నిత్యమని చిన్నయసూరి చెప్పెనుగాని పూర్వగ్రంథములందు ఉకారముతోడి రూపములు గనవచ్చుచున్నవి. (ప్ర. సూ. ౨౭)". (ఆం. భా. అ. క్రి. ౫౩. సూ). అని యనుశాసనకర్తగారు వ్రాసిరికాని 'ప్రయోగవిశేష ప్రకరణమునందలి ౨౭ సూత్రములోని ప్రయోగములలో నొక్కటేని ప్రాచీనప్రామాణిక కవిప్రయో

గము కాదు. సీ. బలుతోలు కుళ్ళాయి పై నిస్పగొల్సును, జుట్టి జందెంబు వేస్తుకొని విల్లు । .....(రంగ. చం). క. ఆసవమును గడువడిగాఁ । బ్రోసుకొని యచటికిఁ దాఁ బ్రమదమున వచ్చెన్ (కవిజన చకోరచంద్రోదయము. ర ఆ. శి3). ఇట్టి ప్రయోగములు చూపఁబడెను. ఇందును నీరెండవ ప్రయోగమువంటివానిలోఁ 'పోసికొని' అనురీతిని గవిప్రయోగించె నన్నను ననవచ్చును. ఇకారపరకత్వమున ధాతువు తుదియాకు సకారమువచ్చుటకు మహాకవిప్రయోగములు కన్పట్టుచున్నవి. సీ. వేసవివడగాలి నోసిన లేదీఁగ, క్రొక్కాఱుఁగని మువ్వ మెక్కనట్లు (నన్ని. కుమా. 2 ఆ. గా3 ప). (నోయు = నొచ్చు). క. నోసినడెందము పగులఁగ । నాసతి..... .....(భాస్క. సుంద. ఆశ్వ ప). ఉకారపరకత్వమున యాకు సకారాదేశము వచ్చుటకుఁ బ్రామాణిక ప్రాచీన మహాకవిప్రయోగము లుపలబ్ధము కాలేదు. "బవంళ మనుట యీసకారాదేశము - ట - సు - పరమగునపుడుగూడఁ బూర్వకావ్యములఁ గనవచ్చుచున్నదసుటకు." (ఆం. భా. అ. క్రి. శి3 సూ. వివృతి) అనియు ననుశాసనకర్తగారువ్రాసిరి. కాని యందులకును ప్రామాణిక పూర్వకావ్య ప్రయోగమును జూపలేదు. "సుందరుఁ డింపుతోడఁ గలసుం బలసూదన భోగ భాగ్యుఁడై (ద్రౌపదీపరిణయము - అల్లమరాజు రామకృష్ణకవి). ఉ. వ్రాసుటకుం జతుర్భుజవిలాసము పూనిన వేల్పు సత్కృపో ల్లాస మెలర్పఁ బ్రోచు శుభలక్షణు... .....(రాజరాజాభిషేకము. అంగర నృసింహకవి. శి00 పు). (ఆం. భా. అ ప్రయోగవిశేష ప్రకరణము. 32 సూ)." అనునవి మొదలగు సామాన్య కవిప్రయోగములు మాత్రమే చూపఁబడినవి. ప్రయోగసంచయ సంపాదకులగు కళాప్రపూర్ణ గిడుగు వేంకటరామమూర్తిపంతులుగారిట్టి ప్రయోగము లెల్ల నుత్తరాంధ్రకవులవె యని యీక్రిందిరీతిని వ్రాసిరి (చూ. బాలకవిశిక్షణ్యము. 300 పుటమీఁదిది యాఱు పంక్తులు). "యుకారాంతక్రియలకు ఉత్తరాంధ్రములో ఇట్టిరూపములు వీర్పడ్డవి. గాని ప్రాచీనాంధ్రకుందు లేవు" (బాలశి. 3శ్వం పు). "తెలుసును మొ. నవి అసాధువులని విడిచిపెట్టరాదు. ఇవి ఇ మమించుగా 300 సంవత్సరములయి వాడుకలో నెలకొనియున్నవి" (బాలశి. 3శ్వం b). అసివ్రాసిరి. ఇట్టివానిని సూరి సంగ్రహింపకుండుట వింతకాదుగదా. ఇట్టివానిని బ్రౌఢగ్రాంథికదోషమని సంగ్రహింపఁడయ్యెను.

"అనుప్రయుక్తమై ఒకానొక ధాతువు కార్థకిరూపము నకు - కు - అనునవి వైకల్పికముగా నా రూపమున కంత్యమందున్న అకారము ఇకారము కాదు. ఉదా:—ఎత్తుక - ఎత్తుకు. ఎత్తుకొసి - ఎత్తుకొసి, తీసుక - తీసుకు, లేపు

కొని - తీసికొని, మొ. చండగతినేగి యాడ్చుకు రండిప్పుడు కడఁగి (మార్క. వ్రాతప్రతి). ఉత్తరస్య కొనో స్థాతోఃకం బుధాఃకేచి దూచిరే (హరికా)చేసుక-చదువుక - మొదలగురూపము లెల్లెడఁ గలవు. చిన్నయసూరి యనుశాసనము చేయకున్నను ఇవి దుష్టములుకావు" (ఆం. భా. అ. క్రి. 3౮ సూ). ప్రయోగ సంచయకర్తగారును (బాలకవిశోరణ్యము. ౨౦౦ పుట. మొదటి యాఱుసంక్తులు చూచునది). కళాప్రపూర్ణ గిడుగు వేంకటరామమూర్తిపంతులుగారు 'కొ'అను దానిని సంయుతము చేర్చియున్నారు "అనుబంధముగా ఉండే 'కొని'..... ఉచ్చారణలో బలములేనిదై అందులోని అంత్యవర్ణమైన 'ని' లోపించడమేకాక, కవర్ణము పైనున్న అచ్చుకూడా అస్పష్టముగానో వివిధముగానో ఉంటుంది. అందుచేత, పట్టుకొ పోయెను - పట్టుకు పోయెను - పట్టుకపోయెను.....అనే రూపములు వినఁబడుతున్నవి" (బాలక. ౧౭౮ పుట). ఈసందర్భమున వీరు నలువది ప్రయోగములకుఁ బైఁగాఁ జూపెనిగాని యొక్కటైన 'కొ - కు - క' అను వానిలో నొకటిని నిర్ణయింపఁజాలు యతి ప్రాసాదిగతము కాదు. ఈప్రయోగములలోఁ గొన్ని ప్రామాణికకవుల ప్రయోగములున్నవి గావున వీనిని సూచికాకున్నను బ్రౌఢవ్యాకర్తయేని సంగ్రహింపకుండుటకుఁ గారణము తోఁపకున్నది. ఇట్టి ప్రయోగములు ప్రాచీన ప్రామాణికకవులవి కాకుండుటచే సూరి యుపేక్షించిన నుపేక్షించుఁగాక. "ఈరూపములు కవిత్రయమువారి గ్రంథములలో మాకు కనబడలేదు..... .....పిల్లలమర్రి పినవీరభద్రుని కాలమునకును ఈసంగ్రహరూపములు కవులు తరుచుగా వాడినట్లు కనఁబడదు.....శబ్దరత్నాకరములో 'చీకిలించు' అనేశబ్దము క్రింద కాశీఖండములోని 'చీకిలించుక యుండు' అనేపద్యము ఉదాహరించినారు. అచ్చుప్రతులలో ఈపాఠమే కనబడుతున్నది, గాని వ్రాతప్రతులలో 'చీకిలించుకొని యుండు' అని ఉన్నది....." (బాలక. ౧౭౮-౧౭౯ పు) అనివ్రాసి శరణ్య కర్తగారీక్రింది పెక్కు ప్రయోగములను జూపిరి. బా. గు. ప్ర. వ్యాఖ్యాదులందును బెక్కుప్రయోగములు చూపఁబడెను. (బా. గు. ప్ర. 3౮౬ పు. ద్వి. ము). (నారా. గాణ- క్రి. 3౯౧ కారి. ౫౭ ప. 332 పు). క. సొరిది తఁకారము గూడుక । సరి నేఁబది యయ్యె వర్ణసంఖ్య ధరిత్రిన్ (అనంతచందో) ఉత్కలిక. అరద మెక్కుక వూని పురికి వచ్చినవాని (అప్పక. ౮ ఆ. 3౧౬). క.....పొల్లటకా । రము పెట్టుక సంధిఁ జెందుఁ బ్రాణముతోడన్ (అప్పక. ౫ ఆ. ౯౧ ప). క. చండగతి నేఁగి యాడ్చుక । రండిప్పుడు.....(మార్క. ం. 3౫౮పు). ము..... । అరయంగా మెడఁ బెట్టు కొయ్యఁ దిరుగన్ హారంబులే భామినుల్ (శకుంత

౮౦ పు). ఉ. అందుక యుగ్రతుండమున.....(తా రాశ్వాంక. ౫ ఆ. 3౧). ఉ.....। పట్టుక వచ్చి మట్టేకడఁ బ్రాణముఁ దీసెఁగదయ్య భాస్కరా (భాస్కర శతకము). క. తప్పించుక తిరుగువాఁడు ధన్యుఁడు సుమతీ (సుమ). ఉ..... వి। శ్రాంతుని నన్నుఁ గావలు దిసంతులు గొట్టుచు మోచు కేగుచోన్ (ఆము.ఉఆ. ౮౪). ఉ. మించినవేడ్క రక్కసులు మోసలు దీటుచు దిక్కుడుంగముల్ । చించుక పాఅ సార్చుచు (కాళ. మూ. ౨ ఆ. ౧౫౫). ఉ. ఉక్కున వాని తేరు దివి కుప్పర మెత్తుక పోవ నేసినన్ (జైమిని. ౫ ఆ. ౬౨ పు). సీ..... క్రింద నంటుక సంత రించుకొనియెు (హర. ౨ ఆ ౧౧౫ పు) ఇట్టి ప్రయోగములందెల్ల 'క' అనుచో 'చున్'అనెడి శత్రర్థక చువర్ణకము కవిప్రయుక్తమైయుండఁగా వ్యావహారికవాసనచే లేఖకాదు లీరూపమును బ్రవేశించిరా యని యాలోచింపనలసి యున్నది. (నిస్తర.) కాని యనేకస్థలములందు విస్తరించియున్న యీప్రయోగము కవిప్రయుక్తమె యనుట విశ్వసనీయమై యున్నది. ప్రాచీనకవుల గ్రంథములలో సందేహానిర్ణాయక యతిప్రాసాదిస్థలగత ప్రయోగములు లేమించేసి యర్వాచీనగ్రంథములలో "కొన్ - కొ - కు - క - కన్" అని వివిధగతుల నీసంగ్రహరూపములు కన్పట్టుచున్నవి. క. ఇచ్చిన మచ్చికఁ బుచ్చుక । యచ్చెలి మెచ్చుచు మునీంద్రుఁ డొదలఁ దాల్చెన్ (దళా. ర౫ పు). చ.. .....పొమ్మనినఁ దర్లిరి పుత్రిని వెంటఁబెట్టుకన్ (పట్టాభి. ౨ ఆ. ర౫ పు). ఉ. క్రోధము గల్గి చెల్లెలిని గొబ్బునఁ బుత్రిని వెంటఁ

విస్తర. 3౨౧ । విమ:—హరికారికావళిక ర్త ప్రకీర్ణపరిచ్ఛేదాంతమున "సర్వత్ర న ద్రుతఃక్వార్థేఽన్యతిరేకేతు వాభవేత్ । ఉత్తరస్య కొనో ర్థాతోఃకం బుధాఃకేచి దూచిరే. ఓర్వకనుండె - ఓర్వకుండె ఊరడక నడవిలో వేఁటాడె - ఊరడక కడవిలో వేఁటాడె....." (బా. గు. ప్ర. ౫౬౭ పుట. ద్వి. ము). అని చేర్చెను. బాలవ్యాకరణ ముత్తరగ్రంథమగుటచేత దీనిని సమ్మతింపక విడిచెనని, బా. గు. ప్ర. కర్త పదునాల్గవ యుక్తిచూసి చర్చించెను. (బా. గు. ప్ర. ప్రకీర్ణ. ౫3౧ పు. ద్వి. ము). ఇదియు మిక్కిలి బలహీనమైన యుక్తియె. ప్రౌఢవ్యాకర్త యేని సమ్మతింపని పదిరెండువిషయములను భారతాది ప్రాచీనమహాకవిసమ్మతి లేమించేసి సూరి యుపేక్షింపఁగా హరికారికావళీకర్త సూరిగ్రంథమును సంస్కృతీకరించునపుడు చేర్చెనని యేల చెప్పరాదు? హరికారికావళికర్త క్రొత్తగాఁ జేర్చుట చేతనే పైకారికక్రిందఁ గవిప్రయోగములను సంగతము చూపవలసినవాడయ్యెను. అందలి భారతప్రయోగము "ఊరడక నడవిలో" అనునది ద్రుతప్రకృతికతా నిర్వాహకము కాఁజాలదని యీవఱకె విమర్శిత మయ్యెను (విస్తర. ౪౭ II విమ).

బెట్టుకన్ । బాధలు.....(శశిరే. ౪3 పు). సీ. సకలంబు నాక్రమించుక నొక్క-రూపమై... .(శ్రీ. ప్ర. వేం. వి. ౬౪పు). బాలక. ౧౮3-౧౯౦ పు) (పైప్రయోగములలో 'కన్' అనుచో 'కొన్' అనుదానిని శిరణ్యకర్తగారునిల్చి యుదాహరించిన లెస్సయైయుండు శిరణ్యమున నుదాహరింపబడిన ప్రయోగములలో నొకరెండు ప్రాసగతములుగలవు. క. అకటకటాయను పారుఁ జు । ట్టుక చుట్టుక తిరుగు భ్రమ నిటునటును మదిలో । .....(పిడపర్తి. సోమన. బపన. ౧౧౮ పు). క. ఒకతెవలె నాడి యాడిం । చుకొనుటనే యిరుగుపొరుగు చూచెకొకో యూ । ప్పను జప్పకు గానను జూ । చుక నడుమఁగవలేఁ గులీన శుకసల్లాపల్ (నిరంకు. ౨ ఆ. ౫౮ పు). ఇట్లుగ ననుప్రయుక్తకొను ధాతుపరకర్తృమున 'ఇ'త్వముగాని ప్రయోగము ప్రాచీన ప్రామాణికగ్రంథములలోనిది లభింపలేదు.

ఆత్మనేపదార్థక చరిత్రమును బ్రదర్శించుటలో బాలకవి శిరణ్య కర్తగారు ధాతువుల క్వాస్వర్థకరూపములపైని "కొను" ధాతువు నిల్చుచువచ్చె ననియు నట్టి క్వాస్వర్థకరూపములు ప్రాచీనకాలమున 'ఇ' ప్రత్యయరూపమునునేకాక 'ఉ' ప్రత్యయరూపమున సయితము వెలయుచుండెడివనియుఁ దమిళ కన్నడభాషల సామ్యమును జూపుచు వివరించి యట్టి చరిత్రనుబట్టియె యనుప్రయుక్త కొనుధాతుపరకర్తృమున 'ఇ'త్వము బాహుళికమని వైయాకరణులు చెప్పుచున్నారనియు నిస్తరించి వ్రాసిరి. 'కొను' ధాత్వనుబంధము ధాతువుపై నిల్చుటచే నాత్మనేపదార్థబోధము కల్గునుగాని క్వాస్వర్థకముపై నిల్చుటచే నెట్లగల్గును? "క్వాస్వర్థకరూపములు అరవములోను కన్నడములోను,కొండాము(కొనియాడు)అనే తెలుగుభాషలోని క్రియారూపములోను తరుచుగా ఉకారాంతముగానే ఉండడంచేత 'కొని'అనుబంధమునకు పూర్వమందున్న క్రియారూపములు ఉకారాంతములయినా అవి క్వాస్వర్థకరూపములే అనిన్ని" (బాలక. ౧౮౨ పు). "పట్టుకొని - చేసికొని మొదలయినరూపములలో అనుబంధముగా ఉన్న కొనికి పూర్వమందుండే క్రియారూపము వాస్తవముగా క్వాస్వర్థకరూపము.....పట్టుకొని - వండుకొని - తెచ్చుకొని - మొదలైనరూపములలో పట్టు - వండు - తెచ్చు - మొదలైన క్రియారూపములు క్వాస్వర్థకములంటే నేటి తెల్గువారికి వింతగా తోచకమానదు. కాని సజాతీయమైన కన్నడభాషలోను అరవభాషలోను ఉకారాంతముగా ఉన్న క్వాస్వర్థకరూపములు మాచినయెడల ప్రాచీనాంధ్రములోకూడా క్వాస్వర్థకములు ఉకారాంతముగానే ఉండియుండవచ్చునని తోచకమానదు. కన్నడభాషలో.....కొత్తు (ఇచ్చి) ఈసు (ఈని) కొండు (కొని) బందు (వచ్చి).....ఇకారాంత క్వాస్వర్థకరూపములు.....చాలా

తక్కువగా ఉన్నవి. అగి (అయి) వోగి (పోయి). అరవములో వందు (వచ్చి)సెయ్దు (చేసి)....." (బాలక. గురం గురగు పు). ఈవ్రాత సరికాదు. తమిళ కన్నడ ములను నెఱింగి వ్రాసినది కాదు. భూతార్థబోధకమగు ద(త)కారము గాని 'ళ'కారముగాని చేరకయే "పట్టు - తెచ్చు" మున్నగునవి భూతార్థకక్త్వా ప్రత్యయార్థము నెట్లొసంగఁగల్గును? తమిళ కన్నడములలోని భూతార్థక క్త్వార్థమున 'దు' అనునదియు దాని పరిణామములగు 'తు' మున్నగునవియుఁ బ్రత్యయములు తఱుచుగాను, 'ళ' ప్రత్యయ మరుసుగాను వచ్చును. అట్టి 'దు' ప్రత్యయముమీఁద మఱికొన్ని ప్రత్యయములు నిల్చి భూతార్థక సమాపక క్రియ లేర్పడును. అట్టి 'దు' ప్రత్యయములోని 'ఉ'కార ముచ్చారణార్థముచేరినది. తెల్గున నన్నో క్త్వార్థమున 'ళ' ప్రత్యయము మాత్రమె నిల్చును. భూతార్థక సమాపక క్రియలలో 'ళ' 'ది' అనునవి రెండును నిల్చును. కావునఁ దమిళ కన్నడ ములలోఁగాని తెల్గునఁగాని ద(త)కారముతోఁగూడకయే 'ఉ'కారమాత్రముతోఁ గూడిన క్రియారూపము క్త్వార్థకమగుననుట కేవలము భ్రాంతిమూలకము.

కాల్డువెల్లుదొరగారి ద్రావిడవ్యాకరణము మొదటిముద్రణము 1856 పుట 3 పేరాలోని గ్రంథకునకుఁ దెలుఁగుతాత్పర్యము:—"I. కన్నడభూత కాలము - కన్నడమునఁ బ్రాయికముగ ధాతువునకు శ్రుతి సుఖార్థమై 'దు' అను 'ఉ'కారాంతరూపమునందిన 'ద'కారమును జేర్చుటవలన సహజముగ భూతకాల మేర్పడుచున్నది. దకారమేళనమున క్త్వార్థమేర్పడుచున్నది. ఉదా:—కన్నడ - ఇళిదు (దిగి) నుడిదు (పలికి). ఈరూపములకుఁ బురుషబోధక ప్రత్యయములను జేర్చుటవలన భూతార్థక సమాపక క్రియ లేర్పడును. ఉదా:—కన్న - ఇళిదెను (దిగితిని) నుడిది (నీవు చెప్పితివి).....వీనియందుకలుగు వ్యత్యాసమెల్ల దకార పరిణామమును సంబంధించినదిమాత్రమె. కాఁగా 'ద'కారము 'త'కారముగుటయుఁ గలదు. ఉదా:—అతీతను (ఎగిరెను). తమిళమున దీనికి సరియగురూపము 'అతీన్దాన్' అనునది. కొన్నియెడల భూతార్థక దకారము ధాతువు తుదిహల్లుతోఁ గలిసి "ద్ద"అనియు "త్త" అనియు మాఱును. ఉదా:—ఇద్దను (ఉండెను).....దీనికి సరి యగు తమిళరూపము'ఇరున్దాన్'అనునది. ఎళుమ=ఎద్దు(లేచి). దీనికి సరియగు తమిళ రూపము "ఎఴున్దు" అనునది.....". పయిసందర్భమునుబట్టి దకారయోగములేని 'ఉ'కారాంత క్రియారూపము క్త్వాంతమనుట శబ్దచరిత్ర సంప్రదాయవిరుద్ధమని విశదముగుచున్నది. అది యట్లుండఁగాఁ బ్రాచీనశబ్ద చరిత్రమునుబట్టి "తీసుకొని - చేసుకొని" మున్నగు నాధునికరూపము లేర్పడెననుట మఱియు నసంభవము.

ప్రాచీనశబ్దచరిత్రము ననుసరించి యేర్పడినరూపములు ప్రాచీనకవిప్రయోగములలో మచ్చునకేని లేకుండఁగా నట్టి చరిత్రశాస్త్రగంథమునైన నాఘ్రాణింపని పదునేనవ శతాబ్దపుఁ గవులగ్రంథములలో నవతరించెననుట మఱియు నసంభవముగదా! ఈయనుప్రయుక్త కొను ధాతువునకు (ముత్తుపరంబగునపుడు). "కో" అను నాదేశమువచ్చునని మున్నుందు సూరిగారు వివరింతురు. (బా. క్రి. ౬౦ సూ).

౧౦౯ సూ. వ్యాఖ్య:—పడుజ్ఞానుబంధమును 'కొను' ధాత్వను ప్రయోగ మును స్వార్థమునం దగుట ప్రయోగదృష్టరుగుచున్నదని తాత్పర్యము. చొచ్చు నిలుచు - మున్నగుధాతువు లకర్మకములగుటచేత వానికిఁ గర్త్రార్థకత్వము దుర్ఘటము గాన "చొరఁబడు - నిలఁబడు" మున్నగుస్థలములలోని "పడు" అనునది కర్త్రార్థ కము కాదనియు స్వార్థమందె నిల్చినదనియుఁ దాత్పర్యము (చూడు. 3౧౯ విష). అట్లె "పండు = నిద్రించు" అను ధాతువుసయిత మకర్మకమె కావున నాత్మనే పదా ర్థకము కానేరదు. (బా. క్రి. ౧౩౪ సూ.). మఱియు "పండుకొను = పండు = నిద్రించు" అను ధాతువులోని "కొను" ధాతువున కర్థవిశేషము లేమించేసి యది స్వార్థికమె (ధాత్వర్థమాత్రబోధకమె) యనుట స్పష్టము. పడుజ్ఞానుబంధము విషయ మివలఁకు 3౧౯ విషయమున వివరింపఁబడెను ముందు (బా. క్రియా. ౧౩౭ సూత్రము) వలయాదిసూత్రమునొద్ద నింకను విమర్శింపఁబడును. 'చొచ్చు+ పడు' అనుచో, బా. క్రి. ౪౯ సూత్రముచొప్పునఁ గర్త్రార్థముందు 'పడుజి' రాఁగా, బా. క్రి. ౨౦-౨౧ సూత్రములచొప్పున 'అ'త్వము నుగాగమమును రాఁగా బా. క్రి. ౯౧ సూత్రముచొప్పున 'చొ' ర్వాదేశమును ద్రుతకార్యములును రాఁగా "చొరు+అ+ను+పడు = చొరఁబడు" అను రూపమేర్పడును. ఇట్లె తక్కినరూప ముల ప్రక్రియను నరయునది. "పండుకొను" అనుచో నాత్మనేపదార్థకము కామిం చేసి 'ఇ'త్వముకాదని యెఱుంగునది. 'చేకొను - పైకొను - మేలుకొను - ఇయ్యకొను - ఆఁకొను' మున్నగుచోటులందలి కొనుధాతు వాత్మనే పదార్థకము కాదు, స్వార్థికమును గాదు. ఇంక బా. క్రి. ౧౧౮ సూత్రముచొప్పున నేర్పడిన శబ్దపల్లవ ములోని యుత్తరావయవమని గ్రహింపవలెను.

	అత్వాది తత్సమానా। మివ దేశ్యానాం క్రియాపదా
పన్నయా-	నాంచ। వర్ణాగమో విశేషః। పురుషే ష్వర్థేషు చాపి
ధర్వణీయము.	వచనేషు, (ఆం. చిం. క్రియా. ౧౭ కారి. అహో.
3౭౭ విషయము.	౫౮౨-౫౮3 పు).

భాషేయ మమితా తత్ర । దేశ్యాచిత్ర స్వభావయుక్ ।
తచ్చిత్ర తానుమన్తవ్యా । పూజ్యపాద సుభాషితే.
(విక్ర. క్రియా. 3౬ కారి. అహో. శేం3 పు).
భూయసీ దేశ్య శబ్దేషు । లోపవర్ణాగమశ్రుతిగ. (విక్ర.
అజం. ౯౪ కారి. అహో. 32౨).
తత్తత్పదం పరిగ్రాహ్యం । యదన్య తన్మహృదయే హి
తమ్ (విక్ర. అజం. ౯3 కారి. అహో. 32౧ పు).

కల్పతరువు. 3౨౨ విష:—వీనిలో, 'అత్వా'దీత్యాదికి ౨౯౬ విషయము నందును, 'భాషేయ'మిత్యాదికి, 'తచ్చిత్ర'తే'త్యాదికిని, ౨౨ I విష. ౨౨౧ వి. ౨౨౨ విషయమునందును 'భూయసీ'త్యాదికి' ౨౨ I. ౨౧౯-౨౨౧-౨౨3-౨౨౨ విషయములందును, 'తత్తత్ప'దమిత్యాదికి. ౨౨ I. ౨33 V - ౨౨౨ విషయము లందును వ్యాఖ్యచేయబడెను. ఆంధ్రశబ్దచింతామణి క్రియాపరిచ్ఛేదమున శబ్ద శాసను డు సంస్కృత సమక్రియారూపసాధన ప్రక్రియను "వ్యతిరేకాదౌ భావిని చాత్ స్యాదిత్యాది సూత్రములచే వివరించి యట్టి సూత్రములనెల్ల నాచ్చిక క్రియల విషయమున యథాసంభవముగా నుపయోగించుకొనవలయునని యుపదేశించి యట్టి యాచ్చిక క్రియల రూపములం దసంతములగు వర్ణాదేశాది వికారములు గల్గును గాన నట్టి కార్యవిశేషలనెల్ల మహాకవిప్రయోగానుసారముగాఁ గల్పించుకొన వలయుననుచు వర్ణాగమో విశేష ఇత్యాదిసూత్రము నుపదేశించినవాఁడయ్యెను.

వర్ణాగమ ఇత్యాది:—పురుషేషు=ఉత్తమపురుషాదులందును, వచనేషు = ఏక త్వాదివచనములందును, అర్థేషు చాపి = తద్ధర్మాద్యర్థములందును. వర్ణాగమ: = (ఇది యాదేశాదులకును నుపలక్షణము) వర్ణాగమ వర్ణాదేశాదికార్యములు, విశేష: = చింతామణిలోఁ జెప్పఁబడిన సామాన్యవిధులకు విశేషవిధులగుచు వర్తిల్లును. ఈవిషయములనే భాషేయ మమితా తత్రేత్యాద్యర్ధరక్షణకారికలు విస్తరించి చెప్పుచున్నవి. కాని యట్టికార్యజాతము నంతగాఁ బ్రత్యేకించి ద్వితీయాచార్యుఁడును వివరింపడయ్యె. బాలవ్యాకరణమున నట్టికార్యములు కొన్ని వివరింపఁబడినవి. అట్టివిషయములనెల్ల బాలవ్యాకరణాదులనుండి గ్రహింపనగును.

ఇకారవక్రంబు లుక్తంబులందలిని పరంబులగుచో
బాలవ్యా. యాకు సకారంబగు. శేష.
3౨౨ I విష. చేయు - చేసిరి - చేసి - చేసికొను - చేసెను - చేసెడిని - ఇత్యాదులెఱుంగునది.

సంజీవని. 3.3.1 I విష:—కల్పతరువులో 3.3.1 విషయమునఁ జెప్పఁబడిన సీతిగా సూత్రిగాను వివరించిన యాచ్ఛిక క్రియారూపసాధనవిషయక విధులలోఁ నిది యొకటి:—ఉక్తంబులందలివి = బాలవ్యాకరణమున నీసూత్రమునకుఁ జెప్పఁబడిన ప్రత్యయాగమాదేశాదుల మొదటనున్న ఇద్వక్రంబులు = ఇకారమును 'ఎ - ఏ' లును (ఇకారసాహచర్యమునఁ బాలవ్యనులుగాని 'ఒ - ఓ'లకు గ్రహణములేదని యొన్నునది), బరంబులగునపుడు పూర్వస్థితథాతువు తుదినున్న యకారమునకు సకారాదేశంబగును. ఉదా:—చేయు+ఇ+రి = చేసిరి. ఇందలి 'ఇ' అనునది బా. క్రి. ౧౭ సూత్రమున విధింపఁబడిన "ఇ"గాగమము. చేయు+ ఇ = చేసి. ఇందలి 'ఇ' అనునది బా. క్రి. 3౮ సూత్రమున విధింపఁబడిన 'ఇ' ప్రత్యయము. చేయు+ ఇ+కొను = చేసికొను. ఇందలి 'ఇ' అనునది బా. క్రి. ౫3 సూత్రమున విధింపఁబడిన 'ఇ'గాగమము. చేయు+ఎ+ను = చేసెను. ఇందలి 'ఎ' అనునది బా. క్రి. ౧౬ సూత్రమున విధింపఁబడిన డుజ్జున కాదేశమైనది. చేయు+ఎడి+ని = చేసెడిని. ఇందలి 'ఎ' అనునది బా. క్రి. ౨3 సూత్రమున విధింపఁబడిన "ఎడి" గాగమ సంబంధమైనది. ఆదిశబ్దముచే బా. క్రియా. ౧౭-౨3-౨౬-౪౪ సూత్రములచే సాధింపఁబడిన చేసినవాఁడు - చేసినఁ - చేసెడును (తద్ధర్మార్థక) - చేసెదను - చేసెడున్ - (ఆశీరర్థక) చేసెడివాఁడు - చేసెడువాఁడు మున్నగుచోటులందును సకారాదేశంబగునని యొన్నునది. ఉక్తంబులందలివి యనుటచేతఁ బ్రకృతసూత్రమునకుఁ దర్వాత బా. క్రియా. ౭౦ సూత్రమున విధింపఁబడిన ప్రేరణేంచుగాగమ సంబంధి యగు 'ఇ'కారము పరమగునపుడు సకారాదేశము రానేరదు. ఉదా:—చేయు+ ఇంచు = చేయించు - వ్రాయించు - మొ. ఇట్లె - అరయు+ఇక = అరయిక (బా. కృ. ౧౨ సూ) అలయు+ఇక = అలయిక. చేయు+ ఇ = (బా. కృ. ౨౨ సూ). చేయి. మున్నగుచోటులందును సకారాదేశము యాకుఁ గలుగదని యొఱుంగనగును.

ప్రయోగములు:—క.....చే। సీతి వారలకిట్లు నికృతి సేయుట లగ్గే(సభా. ౨ ఆ. ౧౮౬ ప). క. డొ। ర్జిత్తుఁడయి దానిచుట్టు విడిసైన్ (ఆర. ౧ ఆ. ౧౫౧). క. చే స్మరికొంచుఁ బొడువఁగ। డాసినఁ దద్భుజము తోడ.....(ఆది. ౬ ఆ. ౨౦౬ ప). క. చేసె నఘము తత్ఫలము। జేసేతం గుడిచెఁగాని శిశువునెడన్ నా। చేసిన క్రౌర్యములే దేఁ। జేసితి మాఱొండుగీడు సెందదు నన్నున్ (శాంతి. 3 ఆ. ౨౫౧). శా. చేసేతం బృథివీశు లందికొనఁగా శ్రీ పుణ్యతోయంబులం। జేసెన్ మజ్జన.....(నిర్వ. ౧ ఆ. ౨౬). సీ. వేసవి వడగాలి నోసినలేఁ దీఁగ క్రొక్కారుఁగని మవ్వ మెక్కునట్లు (సన్ని. కు. ౭ ఆ. ౮౭ ప). (నోయు+ఇన = నోసిన).

క. నోసిన డెందము పగులఁగ । నాసతి.....(భాస్క. సుంద. ౩౭౪). (పై ప్రయోగములెల్ల యతిప్రాసగతములు).

వన్నయా శత్రర్థే తూత శ్చా, నో స్తస్య స్యాచ్చ పూర్ణబిన్దురపి

3౭3 విషయము. (ఆం. చిం. సంధి. 3 కారి. అవో. ౧౯౫-౧౯౬ పు).

కల్పతరువు. 3౭3 విష:—దీనికీవఱకు ౨౧౦ X విషయమున వ్యాఖ్యచేయఁబడెను.

చువర్ణకంబు పరంబగునపు డన్వాదుల కుత్వలోపంబె

బాలవ్యా. ని నుష్ఠానంబున బిందువేని విభాష నగు.౫౫.

3౭3 I విషయము. అన్నున్నాఁడు - అంచున్నాఁడు - అనుచున్నాఁడు - అన్నును - అంచును - అనుచును. అను - కను - కొను - తిను - మను - విను. ఇవి యన్వాదులు.

సంజీవని. 3౭3 I విష:—దీని కీవఱకె ౨౧౦ XI విషయమున వ్యాఖ్య చేయఁబడెను. సూత్రములో "చువర్ణకము" అనుటచేత బా. క్రి. ౧౪ సూత్రమున విధింపఁబడిన 'చు'వర్ణకమును, బా. క్రి. ౪3 సూత్రమున విధింపఁబడిన 'చున్' వర్ణకమును గ్రహింపఁబడుచున్నవి. కావుననె సూరి 'అంచును - అంచున్నాఁడు.' అను ద్వివిధములగు నుదాహృతుల నిచ్చెను. చింతామణిపఱ్ఱమున నిట్టి ద్వైవిధ్యము లేదు. "చురితి క్రియాపదానాం సర్వేషాం వర్తమానకాలే స్యాత్" (౫౬-3౧౪ విష). అని యంసు విధింపఁబడెను. ఆ-వె. అంచుఁ బ్రీతిఁ గౌఁగిలించుకొనియె (సభా. ౨ ఆ. ౬౯౧ పు). శా. ప్రాంచద్భూషణ.....పై । యంచుల్.....శ్రీహరి । యంచున్.....పొ । మ్మంచుం ద్రోచె..... (మను. ౨ ఆ. ౬౮ పు). మున్నగు ప్రయోగములు ౨౧౦ X విషయమునఁ జూపఁబడెను.

బాలవ్యాకరణసుందరి యీసందర్భములోని "౫౬. ఉన్నశబ్దంబు పరంబగునపుడు....." "౫౭. చేదాద్యర్థనాంతంబయిన యుండునకు....." అను సూత్రము లీనఱకు 3౧౫ III విషయమున నుదాహరింపఁబడినవి. అచటనె వీనికి వ్యాఖ్య చేయఁబడెను.

టవర్ణకః క్రియాన్తే స్యా । ద్భావార్థే సాసమాస

వన్నయాధర్వ యోగాః । పూర్వస్య న వికారో నో । స్తస్మిన్ లోపశ్చ

3౭౪ విషయము. కస్యచిత్. (విశ్వ. క్రియా. ౧౯-3౦ కారి. అవో. ౪౯౯ పు).

నా త్పరస్య భవేద్దస్య। డాదేశో వా రు వర్ణకే(విక్ర్మ. క్రియా. 3 ర కారి. అహో. 2౦౨-2౧౧ పు). అన్యేషాంచ ప్రయోగమహితానామ్. (ఆం. చిం. ౧3 కా. సంధి. అహో. 232).

కల్పతరువు. 3 ఆ వి:—పయిఁ కారికలలో "టవర్ణకః.....కస్యచిత్" అను కారిక కీవఱకె 3౦౯ విషయమున వ్యాఖ్య చేయఁబడెను. అన్యేషాంచేత్యాదికి ౨౧౦ X విషయమున వ్యాఖ్య చేయఁబడెను. వికృతివివేకకర్త మార్చిన 'ఉవర్ణకః క్రియాన్తే స్యా'త్తను పాఠము సరికాదనియు 3౦౯ విషయమునందె విమర్శింపఁబడెను. "పూర్వస్య న వికారో నోఁ" అనుచొప్పున 'అంట-వింట - తింట - ప్రభృతులు నన్నయాభర్వాఁసమ్మతములు కాకున్నను దిక్కున శ్రీనాథాది మహాకవులచే నంగీకృతములయి థాకాళముగాఁ బ్రయోగింపఁబడి యుండుటచేత సూరి యట్టివాని నిట సంగ్రహించుచున్నాఁడు. (బా. క్రి. 2౮ 2౯ సూ) "తస్మిన్ లోపశ్చ కస్య చి"త్తనుటచేత "ఉండుట = ఉంట, మునుట = మంట, పండుట = పంట" మొదలగునవి సర్వసమ్మతములగుటచే వానినిసయితము సూత్రిగా రిచట నుపదేశించుచున్నారు. (బా. క్రి. 2౮-2౯ సూ).

నాత్ పరస్యేత్యాదిఃరువర్ణకే = రువర్ణక పరకత్వమున, నాత్ పరస్య - దస్య = అను - కను - విను మున్నగు థాతుప్రులలోని నకారమునకంశెఁ బరమైన దకారమునకు, డాదేశఃడకారాదేశము, వా = వికల్పముగా నగును. అనుదురు మున్నగు 'ను'వర్ణాంత థాతురూపములలోని నకార దకారములకు నడుమ నున్న 'ఉ' కారము 'నాత్పరస్యేతి విధానసామర్థ్యమునఁగాని "అన్యేషాంచ ప్రయోగమహితానామ్" అనుచొప్పునఁగాని (౨౧౦ X విష) వికల్పముగాలోపించును. అందలి నకారము నిండుసున్నవైకల్పికముగ నగును. ఉ. అండ్రు. అండ్రు. డాదేశాభావపక్షమున నెల్లెడలను "అన్యేషాంచే"త్యాది సూత్రముచేతనే (౨౧౦ X విష). పాఠశేషోల్లోపము కల్గుచుండును. తే-గీ. అమర లోకనివాసుల యండ్రు విబుధు। లాకురు ఱొత్రవాసుల.....(ఆర. 3 ఆ. 3౯). తే గీ. ఎఱుఁగు మెల్లధర్మములకు నెండుఁబెద్ద। యండ్రు సత్యంబు ధర్మజ్ఞులైన మునులు. (ఆది. ర ఆ. ౯౬ ప). చ.....నీ। కరుణయ వేచి మండ్రు (ఆది. 3 ఆ. ర౭). ఉల్లోపము కల్గఁగా మిగిలిన నకారము నెఱసున్న యగుటకును దానివాఁది దకారము డకారమగుటకును బ్రాసగత నన్నయప్రయోగము లభింపలేదుగాని భాషాస్వభావమునుబట్టి యట్టి లుప్తోకారక నకారము నెఱసున్న యగునని యొన్ననగును. ప్రాసగతములు

కామింజేసి పైచోట్ల డాదేశము నన్నయ ప్రయుక్తమని నిర్ణయింపఁరాదు గాని "నాత్పరస్య భవే ద్దస్య। డాదేశో వా 'ద'వర్ణకే" అను నథర్వణవచనమునుబట్టి డాదేశమును నన్నయ ప్రయోగించెనని యథర్వణుఁడు విశ్వసించె ననుటలో సందేహములేదు. దువర్ణక పరకత్వముండే కాక తిజ్ ప్రత్యయమెద్ది పరమైనను 'దు - తి' వర్ణకములకు ముందున్న 'ను'వర్ణకముఁ చోట వికల్పముగా నెఱసున్నను భట్టారకుఁడు ప్రయోగించెనని యీ క్రింది ప్రయోగములచే విశదమగుచున్నది. ముతేయు నట్టి యెడల నున్న బిందువుఁబోఁది 'తి' వర్ణకము నిత్యముగా 'టి' వర్ణ మగుననియు విశద మగుచున్నది. ఉ.....బ్రోవంలై యెదిరి చత్తురో ముందరో మానవేశ్వ రా (ఆది. ౮ ఆ. ౪౬ ప). చ.....ఉ। త్పలదళనేత్ర విందుఁ, యపత్యము మేలని (ఆది. ౫౫ ఆ. ౯౦). క.....మీ మహాగుణుఁలు ని। త్యము విందు నారద.....(ఆది. ౭ ఆ. ౫౬). ముత్థ్యాతిరము.....। ఆతత తేజోధికుండు నా విందును. (ఆర. ౩ ఆ. 3౩౦). ఆ-వె.....ఆరెంటిఁ జే। కొందురయ్య యెట్టి కుమతులైన (ఆది. 3 ఆ. ౧౯3). క. మంటి హరు దేహ మంటం। గంటి నుమాధీశు నసురకంటకు హరు ము। క్కంటిఁ గఱకంటుఁ జూడం। గంటిఁ గృతా స్థుండ నైతిఁ గడుఁ బుణ్యమునన్ (ఆర. ౧ ఆ. 33౪).

తిక్కయజ్వ పయి నన్నయాథర్వణ సమ్మతరూపముల తుల్యన్యాయమున దువర్ణకేతరవర్ణక పరకత్వముండును 'దు' వర్ణక 'ద'కారమునకు డాదేశమును వికల్పముగాఁ బ్రయోగించెను. అట్లె 'ఉండు' ధాతువునందును "దు"వర్ణక పరకత్వమునఁ బాతీక 'దు'వర్ణలోపమును (టవర్ణక పరకత్వమునందువలెనె చూ 3౦౯ విప). నట్టియెడల నిల్చు నెఱసున్నమీఁది 'దు'వర్ణక దకారమునకుఁ బాతీక డాదేశమును సోపయోగి ప్రయోగించెను. ముతేఁ నన్నయ ప్రయోగించినరీతినే యీసందర్భ ములోని నువర్ణాంతధాతులందలి నెఱసున్నమీఁది 'తి'వర్ణక తకారమునకు 'ట'త్వ మును దిక్కనాదులును నిత్యముగానే ప్రయోగించిరి.

భట్టారకుఁ డెచ్చటను "ఉండు" ధాతు 'దు'వర్ణమును "దు - తి" వర్ణక పరకత్వమున లోపింపఁజేసి యెంతమాత్రమును బ్రయోగింపలేదు. "ఉండుమును - ఉండితిని" అనురీతినే ప్రయోగించుచువచ్చెను. అట్లె దువర్ణకేతర పరకత్వమున 'దు'వర్ణకమునకు డత్వమును సైతము నన్నయ ప్రయోగింపలేదు. ఆ 'కొందును' మున్నగువానికిఁ బర్యాయముగ 'ఆకొందును' అనురీతి ప్రయోగము నన్నయ భారతభాగమున మచ్చునకేని లేదు.

ప్రయోగములు:—ఉ. ఎండకు వాన కోర్చి తనయిల్లు ప్రవాసపుఁజోటు నాక యాఁ। కొండ్లు నలంగితి న్నిదురకుం దతీ దప్పె.....అనక.....(విరా. ౧

ఆ. ౧౩౫). (ఆఁకలి+కొందున్ = ఆఁ కొందున్). గిడుగువారు సంస్కరించిన యప్పకవీయ ముద్రణమున నీపద్యము "థ = ధ. ద = ధ" మున్నగువానివంటి వర్ణప్రాస సందర్భమున "ఆఁ కొంటి నలంగితిన్" అను పాఠముతో నుదాహరించుట యవిమర్శసమూలకము. తాళపత్ర మాతృకలలో నిట 'ఆఁ। కొందు' అని ప్రాసభంగముతో లేఖక ప్రమాదమునఁ బడియున్నది. క. గాండీవధన్వ నాహవ। పాండిత్యముఁ దలఁప సతని భండనమున మా। ర్కొండునని యొకఁడు గడఁగుటఁ। గొండం గని తగరు దాఁకఁ గోరుట గాదే (ఉద్యో. ౧౨ ఆ. ౩౩౭). క. దండము గాపాయంబును। ముండితయుఁ గముండలుప్రసు మోఁకొమొఁగ వె। ట్లుండేని లింగ ములకు న। ఖండజ్ఞాన ప్రదత్వకలనము గలదే (శాంతి. ౬ ఆ. ౧౭౮). తే-గీ. విండు నారాయణ పరాయణుండు పాత। కములు గెలిచి వెలుంగుఁ జుకాదు తన్ను। నాశ్ర యించినవారికి సతులమైన। వెలుఁగు నొసఁగంగఁ జాలుట వేధచేత. (ఆను. ౪ ఆ. ౩౭౪ప). ('వేధచేత' అనుచో 'వేదచరిత' అని తాళపత్ర మాతృకలు). క. కృతా। ర్థుండనయి పెంపుతేజముఁ। గండును (సౌప్తి. ౧ ఆ. ౫౮). సీ.....ఆ-వె,.. .....స్వదేశవర్తులమై చూచి। కొండ మెల్లపనియు ఁండు వేగ (మౌస. ౧ ఆ. ౧౭౩). చ. అనుటయుఁ గ్రీడి యిట్టులను నాద్రుపదాత్మజు జన్మ మాపగా। తన యవథార్థ మం డ్రదియుఁ దప్పదతండును వాని నేయఁడో!ను నతని నేయుచందమున నూల్కొని యన్యుల నేయుచుండు, వాఁడనితర వధ్యకాయుఁడగు నాయనఁ దాఁ బడనేయు నుగ్రతన్ (భీష్మ. 3 ఆ. 3౧౧ ప). (నేను ఏయుచుండున్ = ఏయుచుండు దును.) ఇచట - ఏను = అగ్గునుఁడు. వాఁడు = శిఖండి. ఆయన = భీష్ముఁడు. వావిళ్ళ వారి ముద్రణమున 'ఏయుచుండు' అనియె యున్నది. ఇట 'ఏయుచుండువాఁడన్' అనుపాఠము నంగీకరించినచో భీష్ము డితర వధ్యకాయుఁ డనవలసివచ్చును. 'ఏయు చుండున్' అను పాఠము తాళపత్ర మాతృకాగతమగుటచే నది గ్రాహ్యమని బాల కవిశేఖరణ్య కర్తగారి యాశయము (బాలక. 2౫ పు. టిప్పణము). ఆపక్షము నందును "ఉండును" అను రూపమునుండియేకదా 'ఉండును' (నేను) అనుదాని డత్వమును సాధించికొనవలయును. సీ.....। ఉండురు విదుర యుయుత్సు సంజయులు (ఆశ్ర. ౧ ఆ. 3 ప). (ఉండు రన్నను తప్పులేదు). (విస్తర.)

విస్తర. 3 వి ప:—ఇట్టియెడలనెల్ల "ఉండు" డులోపముగల్గిన 'ఉందును' మున్నగురూపముల నంగీకరించినపిమ్మటనేకదా యందలి సున్నమీఁది 'ద'వర్ణమునకు డత్వము గల్గునని చెప్పవలయును. అండును - విండును మున్నగుచోటులలో "నా త్పరస్య భవే ద్దస్య। డాదేశో వా 'రు'వర్ణకే' అనుదాని సమాననాయమునసే

కదా సున్నమీఁది 'దా'కు 'డా'వచ్చె నవలక్షణమును. 'ఉందురు' మున్నగు పర్యాయ రూపముల స్థితియుఁ బయిప్రక్రియకు మూల మనఁదగును. సోమయాజి 'ఉందురు - ఉండురు' అను ద్వివిధరూపములను వాడిన ప్రయోగములు కల్పతరువునఁ జూపఁ బడెను. రంగనాథరామాయణమున నట్టివి ప్రాసస్థలమునఁ గలవు. ద్విపద. ఉండురే యందఁకై యుగ్రభావమున। సంజేహ మేటికి సోమి త్రి యిటకు। (రంగనా. కిష్కిం. ౩౫౪ పు. యూ. ము). అందు పైగంధర్వ లచ్చగల్ సురలు। నుందు రాచోటుల నోడక వెదకి (రంగనా. కిష్కిం. ౩౫౯ పు. యూ. ము). ప్రాసేతరములగు పెక్కు చోటులందు రంగనాథరామాయణమున 'ఉందురు' అనునది చూపట్టుచున్నది. ఇట్టిస్థితిలో బాలకవి శరణ్యకర్తగా రీక్రిందిరీతి వ్రాయుట (ఎవరుచూతురని ?) మిక్కిలి సాహసము. "పీటిలో విశేష మేమి టంటే-నన్నయకాలము మొదలుకొని మూడు నాలుగువందల సంవత్సరములవరకు 'ఉందును - ఉందుము - ఉందువు - ఉందురు' అనేరూపములు కవు లెవరూ వాడలేదు....." (బాలక. ౭౫ పుట). ప్రాచీనగ్రంథముల ముద్రణములలో 'ఉందును'అనురూప మెచ్చటనైనఁ బడియుండి నచో నది సరికాదనియు నచట 'నేను ఉండును' అనురీతినే సరియగుపాఠమని యెన్నఁ దగుననియు నీక్రిందిరీతిని నొక్కి వక్కాణించినారు. "అచ్చుపు స్తకములలో తప్పి దారి ఎక్కడనయినా కొత్తరూపము కనబడితే తాటాకుపుస్తకాలలో ఆపాఠము అట్లా ఉండదనే మాకు నమ్మకము. మేము లెస్సగా పరిశీలించి మరీ చెప్పుతున్నాము" దీని టిప్పణము:—"అచ్చుభారతము భీష్మ III 3౧౧ లో 'ఏయుచుందు వ్రాత ప్రతిలో 'వీయుచుండు' శాంతి. V ౧౮౧ లో 'ఉందు' వ్రాతప్రతిలో 'ఉండు' ఇట్లె తక్కినచోట్ల" (బాలక. ౭౫ పుట).

బాలకవి శరణ్యకర్తగాను స్థలాంతరమున 'ఉను' ధాతువు నంగీకరించి యీ క్రిందిరీతిని వ్రాసిరి. "నన్నయతిక్కనలు అక్కడక్కడ 'ఉన్నే' అనేరూపము వాడి నారు. ఏమిరూపము ఇది ? ప్రశ్నార్థకమైన ఏకారము తీసివేస్తే 'ఉన్ను' నిలు చును. ఇది 'ఉనును' యొక్క వికారము. తద్ధర్మార్థక ప్రథమపురుషైకవచనము. ధాతువు 'ఉను' కావలెను. వినుట - తినుట వంటిది. ఉనుదును - ఉనుదుము, ఉనుదువు - ఉనుదురు. ఉనును - ఉనుమరు - తద్ధర్మ, ఉనితిని - ఉనితిమి, ఉనితివి - ఉనితిరి, ఉనెను (?) ఉనిరి (?) భూత, ఉనుచు - ప్రేరణ - ఉనికి (కృదం)" (బాలక. ౭౪-౭౫ పు). ఇట్లు 'ఉను' ధాతువునే అంగీకరించునపుడు "ఉనుదురు = ఉందురు" అను రూపములు "నా త్వరస్య భవేద్దస్య। డాదేశో వ్యాపి వర్ణకే" అను ప్రకృతాధర్వణ కారికచొప్పున పాతీకమగు 'ఉందురు' అనురూప మధర్వణసమ్మతమే యనకతీరదే! 'ఉందురు' ప్రాచీనరూపము కాదని వీరెట్లు చెప్పనగును ?

సీ.....తమ్ములందఱు, సుఖ ముండురే నీదు సఖులు సుఖులె (ఆశ్వ. ౨ ఆ. ౪౭). ఇట 'సుఖకుండురే' అని కాని 'సుఖముండురే' అని కాని పఠింపనగును. నన్నయ యిట్టి 'ఉండు' ధాతు 'డు' లోపము నెచ్చటను ప్రయోగింపఁడు. ఉండు ధాతుభావార్థకరూపమును 'ఉంట' అను 'డు' లోపముతోఁ బ్రాసస్థలమున సోమయాజి ప్రయోగించెనేకాని నన్నయ యెచ్చటను ప్రయోగింపలేదు. (౩౦౯ విష. చూ). క. హరియును గీరీటియును.....చలుపుచుండుదు రంద। య్యిరువురు నేకాత్ములు.....(సభా. ౨ ఆ. ౧౧౨ ప). తే.గీ.....। త్రిదశులకు బాధ సేయుచుండుదురు వారు।.....(ఆర. ౪ ఆ. ౫౫ నన్నయదె) (ప్రాసయతిగతము). క. నాయొద్ద నుండుదేనియ। దీయ రథాశ్వములకు.....(ఆర. ౨ ఆ. ౧౩౧ ప). ఇట్లె "ఉంటిని" మున్నగురూపములను నన్నయ ప్రయోగింపఁడు. 'ఉండితినిన్' అనురీతినే ప్రయోగించును. క. మీ రిందుల కందఱుఁ జను। దేరఁగ నే నంద యుండితిని సభఁ జూడన్।.....(సభా. ౨ ఆ. ౧౩౯). క. కడుఁ బెద్దకాల ముండితి। మొడఁబడి.....(ఆది. ౭ ఆ. ౬౯). తిక్కనాదు లిట్టియెడల 'ఉంటిని - ఉండితిని' అనురీతిని ద్వివిధముగాను ప్రయోగింతురని నేటి పెక్కుపండితుల యాశయము. సీ.....తే-గీ. ఆడ కుండితి భీష్ముండు నస్త్రగురుఁడు .....(ఆశ్వ. ౧ ఆ. ౨౧), తే-గీ.....శోక। వనధిఁ దేలుచు నుంటి విశ్వనటఁ గంటి।.....(ఆశ్వ. ౧ ఆ. ౩౧ తాళపత్ర మాత్మక) తేలుచునుండితివ్వనట(వావిళ్ల వారిప్రతి). సీ. నీవరయంగ సుఖావాప్తి గొఱంత లేకుంటినిఁ జనవును..... (ఆశ్వ. ౧ ఆ. ౨౫. కాటూకుప్రతి) 'లేకుండితి' వావిళ్ళవారి ముద్రణము. 'ఉంటిని' అనుదాని 'టి'వర్ణము ప్రాసస్థానగత మయియున్న ప్రయోగము తిక్కనభారతభాగ మందును గన్పట్టలేదు.నువర్ణాంత ధాతువులందుఁ బ్రాత్రమె యట్టివానిని సోమయాజి ప్రాసస్థలములందుఁ బ్రయోగించెను. క. వింటే.....। కంటే.....। అంటం గట్ట దగునే (ఆను. ౧ ఆ. ౨౮). ఉ.....ఈ । వంటలవాసిచేసిన యవార్యపరాక్రమ మొండుచోటులం। గంటిమె వింటిమే .....(విరా. 3 ఆ. ౨౨౯).క. మంటల .....ఆ। కొంటిం గంటే.....(ఉ. హరి. 3 ఆ. ౧3౨). ఉండుధాతు 'డు'లోపము చేయని రూపమును దిక్కయజ్వ ప్రాసమునఁ బ్రయోగించెను. క. ఒండొరులకు రక్షకులై । యుండుదు రట్లుండ.....(శాంతి. ౨ ఆ. ౨౦౦). క. అని మునిపతి.....ఆతని। వినితిమి యీక నొకటి వినఁగ వేడుక యనుచున్. (నిర్వ. ౭ ఆ. ౬౭ ప). ఉ. ఉండితిరే సహింపఁ గని యున్న విధంబున నుండ కిప్పుడీ। కొండుకవాని నమ్మి.....(నన్ని. ౧౦ ఆ. ౫౩౮). గీ.....అతనిఁ । జంపి

కా కేనయోధ్యకుఁ జనితినేని । (భాస్క. యుద్ధ. ౯౮౮ ప). ద్విపద. వండినఁ దిన నెట్టివారైన శిశువు। లుండంగఁ దార కైకొందుఁగే యిట్లు (బసవ. ౪ ఆ. ౯౬౭). దీర్ఘపూర్వక నువర్ణాంత ధాతువులకును 'చను' మున్నగు ధాతువులకును 'ను' స్థాన మున బిందువుగాని 'చు-తి' వర్ణకములకు 'డు-టి' అను నాదేశములుగాని రానేరవు. చనితిని - ఆనితిని - పూనితిని - మానితిని. చనుదును - చనుదుము - పూనుదును - పూనుదుము మొ.

బాలవ్యాకరణ వివరణము. తి - దు - టలు పరంబులగునపు డన్వాదుల 'ను' స్థానం బున సున్నయు నుండు డు లోపంబును విభాషనగు. ౫౮౮.

౩౭౪ I విషయము అందురు - అంట, ఉందురు - ఉంట, పఱిందున అనుదురు - అనుట, ఉండుదురు - ఉండుట - ఇత్యాది.

సంజీవని. ౩౭౪ I విష:—'అను - కను - కొను - తిను - మను - వినుఁ' ఇవి యన్వాదులని సూరి బా. క్రియా. ౫౫ సూత్రపు వివరణమున వ్రాసియున్నాఁడు. బా. క్రి. ౧౮ సూత్రముచే విధింపఁబడిన 'తి'వర్ణకమును, బా. క్రి. ౩౫ సూత్ర మున విధింపఁబడిన 'దు'వర్ణకమును, బా. క్రి. ౩౫ సూత్రమున విధింపఁబడిన 'ట'వర్ణకమును బరం బగునపుడు 'అను' మొదలగు ధాతువులతుది 'ను'వర్ణముచోటఁ బూర్ణబిందువు నిల్పును. అట్లై 'ఉండు' ధాతు 'డు' వర్ణము లోపించును. పైవాని లోని 'దు'వర్ణకమె, బా. క్రి. ౩౦ సూత్రముచొప్పున 'ద' వర్ణకముగఁ బరిణ మించును గాన నయ్యది పరమగునపుడును పైకార్యములు గల్గునని యెఱుంగునది. అట్వాదిగణము పరిశగణ మగుటంజేసి 'చను - పూను' మున్నగు ధాతువులందుఁ బయికార్యములు జరుగునా యని సందేహింప నక్కఱలేదు. కల్పతరువున నుదాహరించిన ప్రయోగములచొప్పున నేతత్సూత్రత్రయీ (౫౮-౫౯-౬౩ సూ). సాధిత రూపములన్నిఁటుఁ బ్రాచీనములే యని గ్రహింపవలయును.

'అను+ము+పు' అనుచోఁ బ్రకృతసూత్రముచే దువర్ణక పరకత్వమునఁ బూర్ణానుస్వారము నిల్వఁగా 'అందురు' అనురూపము సిద్ధించుచున్నది. ఇట్లె 'అను+ట' అనుచో భావార్థక 'ట'వర్ణక పరకత్వమున ధాతువుతుది నువర్ణకము చోట నెఱుసున్నసిల్వఁగా 'అంట' అనురూపము లభించుచున్నది. ఇట్లె 'దు - ట' వర్ణకములు పరమగునపుడు 'ఉండు' ధాతువునకు 'డు' వర్ణలోపము కల్గఁగా "ఉందురు, ఉంట" అను రూపము లేర్పడును. ఇట్లె తక్కిన 'అందును - అందుము - ఉందును - ఉందుము' మున్నగురూపములను సాధించుకొనఁగలను. ఈసూత్ర

ముచే వచ్చు నెఱసున్న వైభాషికము గాన నయ్యది రానిపక్షమున 'అనుదురు - అనుట - ఉండుదురు - ఉండుట' మున్నగురూపములు నిల్చును. 'తి'వర్ణకము పర మగునపుడు కార్యవిశేషము సుత్తరసూత్రమున విధింపవలసియుండుటంజేసి యిట నుదాహరింపలేదు.

ఇట బిందువుమీఁది త ద ల కు నిత్య వైకల్పికంబు
బాలవ్యా. లయి ట డ లగు. ౫౯.

3.3ర II విషయము. అంటివి - అనితివి, అఁడురు - అందురు, ఉంటివి - ఉండితివి, ఉండురు - ఉందురు.

సంజీవని. 3.3ర II విష:—ఇట = పూర్వసూత్రముచేత సిద్ధించిన, బిందువు మీఁది = పూర్ణబిందువునకుఁ బరముగా నిల్చిన, త - దలకు = తకార దకారములకు, నిత్య వైకల్పికంబులయి = వరుసగా నొకట నిత్యముగను, నొకట వైకల్పికముగను, 'ట - డ' లగున్ = 'టకార, డకారము' లగును. నెఱసున్నమీఁది తకా రమునకు 'ట'కారము నిత్యముగా నగుననియుఁ నట్టి నెఱసున్నమీఁది దకారమునకు వైకల్పికముగా డకారమగుననియుఁ దాత్పర్యము. డకారాదేశము పాక్షికము గాన డత్వాభావపక్షమందలి యథాస్థిత దకారమునకుఁ బూర్వసూత్రమున నుదా హృతు లీయఁబడెను. ప్రకృతసూత్రములోని "ఇట" అను శబ్దపు స్వారస్యముచేఁ బూర్వసూత్రముచే విధింపఁబడిన నెఱసున్నమీఁదమాత్రమె యిట్టి 'ట - డ' ల యాదేశము కల్గు ననుఁ నర్థము నెన్నునది. కాపుర "పంతము, అందము" మున్నగు చోటులం దిట్టి 'ట - డ' ల యాదేశము కల్గునేరదని గ్రహింపవలెను. "బిందువు సోకున నీమూర్పు జరుగుట సహజమనుట సరళాదేశాది ద్రుతకార్య ప్రక్రియంబట్టి విశదంబ" (బా. సా. పే. ర33 పుట). ఈ వేటిక వ్రాత సరికాదు. ఇచటి 'ట-డ'ల యాదేశము సరళాదేశమువంటిది కాదు. పరుషమగు (బిందుపూర్వక) తకారము చోట (బిందుపూర్వక) పరుష టకారమే నిల్చుచున్నది. అట్లె సరళమగు దకారము చోట సరళమే యగు డకారము నిల్చుచున్నది. ఱతీయము "పంతము - అందము" మున్నగుచోట్ల సున్న సోకున నిట్టి యాదేశము రానేరదు గాన నిది కేవలము సహ జముకానేరదు. ఉదా:—'అను+తి+ని' = అనుచోఁ బూర్వసూత్రముచొప్పున 'ను' వర్ణముచోట నెఱసున్న నిల్వఁగా 'అంతిని' అను రూప మేర్పడును.అందలి సున్న మీఁది తకారరూపహలంత్యమునకు టకారాదేశము రాఁగా "అం+త్+ని=అం+ ట్+ని=అంటివి" అను రూపమేర్పడెను. సూత్రములోని త ద ల కనఁగా 'తకార దకారము' లనెడి హలంత్యములకు 'ట - డ' లగు ననఁగా "టకార-డకారము" లనెడి

హలంశేము లా దేశేము లగునని తాత్పర్యము. "త ద లు - ట డ లు" అను స్థలముల లోని 'అ' కార ముచ్చారణార్థకమని యొఱుంగనగును. పూర్వసూత్రముఁ చొప్పున నెఱసున్న వచ్చుట వైభాషిక మగుటంజేసి సున్న రానిపక్షమునఁ బ్రకృతసూత్రము నకుఁ బ్రసక్తియే యుండదుగాన 'అనితిపి' అనురూపమే యథాస్థితముగా నిల్చి పోవునని భావము. పాక్షికమగు నెఱసున్న వచ్చినపిమ్మట 'ట' కారాదేశము నిత్యము గాన 'అఁటిని' అను రూపముమాత్రము సిద్ధించును. డకారాదేశము వైభాషికముగాన 'అండురు. అండురు' అను రూపద్వయము లభించును. నెఱసున్నయే రానిపక్షమున రెంటను యథాస్థితముగా 'అనితిని - అనుదురు' అను రూపములె నిల్చిపోవును.

రువర్ణకంబు పరంబగునపుడు సున్నమొఁది త - ద - డ -
బాలవ్యా ల యుత్వంబునకు లోపంబు విభాషనగు. ఓ౩.
౩౩ర III విష పోషింత్రు - పోషింతురు, కొంద్రు - కొందురు -
కొండ్రు - కొండురు.

సుబోధని. ౩౩ర III విష:—ప్రథమ మధ్యమ పురుష బహువచన 'రు' ప్రత్యయంబు పరంబగునపుడు పూర్వస్థితములగు 'తు - దు - డు' అనువానిమొఁది 'ఉ' కారము వైకల్పికముగా లోపించునని సూత్రార్థము. త - ద - డల యుత్వమనఁగా తకార దకార డకారములమొఁద నున్న 'ఉ'కారం బని యర్థము. ఈ బాలవ్యాకరణసూత్రము 'అన్యేషాంచ ప్రయోగ మహితానామ్' అను చింతామణిసూత్రమునకు వివరణము. ౩౧౦ X విష మమున వ్రాయఁబడెను. ప్రయోగ ములును జూపఁబడెను. సీ.....తే-గీ. కొండ్రు భూపతి లేకున్న మండ్రె జనము। లధిప (శాంతి. ౨ ఆ, ౩౫౫). ఇందు 'కొండ్రు - మండ్రు' అని వరించినను తీతిలేదు. ఆ-వె. తగిలి జరయు రుజయు దైవశంబున। నయ్యెనేని వాని నసుభవింత్రు। గాఁ.....(ఆది. 3 ఆ. ౧౯౩). గీ. "ఉందు రందురు కందురు కొందు రనఁగ। మందు రెంతురు తగ భుజియింతు రనఁగఁ। దగు క్రియలమొఁది రేఫలు దాఁపలిదెస। యక్కరముతోడ శ్లిష్టమై యలరు నభవ. (౧౩౦). ఉందురు:— గీ. మమ్ము రక్షింది తని యేల మాటి మాటి। కభినుతింపంగ దక్షవాటాధినాథ। తల్లిదండ్రులు రక్షింపఁ దలఁప కుండె। (విస్తర). ప్రజల భీమేశ ఒహువిధోప

విస్తర. ౩౩ర III విష:—ఇందు "తలఁపకుండ్రి" అని ముద్రణ ప్రమాదమున సర్వలక్షణసార సంగ్రహమునఁ బడియున్నది. దానినిజూచియే కాఁబోలును నధునాతన లాక్షణికులెల్ల "ఉండ్రి" అని శ్రీనాథుఁడు ప్రయోగించెనని వ్రాయ

ద్రవములు। (౧౩౧). (భీమఖండము). అందుఁగ:—కీ. వట మండ్రు గొందఱు వట మేని యూడలు...(౧౩౨) (కవికర్ణరసాయనము). అనుభవింతురు:— ఆ-వె. తగిలి .....అనుభవింత్రు। .....(౧౩3) (ఆదిపర్వము). తే-గీ. బలముగలవానిఁ బలువురు బలవిహీను। లొక్కఁ డైన కూడి నిర్జింప నుత్సహింత్రు। మధువుఁ గొన నుత్స హించిన మనుజుఁబట్టి। కుట్టి నిర్జించు మధుకరగములము నట్లు (౧౩౪) (అరణ్య పర్వము)." (సర్వ్వల. ౧ ఆ. ౩౯ పుట). బా. ప్రకీ. ౧౭-౧౮ సూత్రములు విభక్తి ప్రత్యయ పరకత్వమునందలి స్వరలోపమును విధించునవి కావింజేసి (౨౧౦ X) సూరి యీట నీసూత్రము నుపదేశించినవాఁడయ్యెను.

	ముజ్జు పరంబగు నపుడు కో శబ్దంబు కొనునకు బహు
బాలవ్యాకరణ	శంబుగా నగు. ౬౦.
వివృతి	బహుశం బనుటచేత దీనికి నొకానొకచో నతిచా ర
3.3.4 విషయము	బని యెఱుంగునది.

సాగిరి. తిమ్మకవి యీపద్యమును 'ఉండుము = ఉండుఁడు' అనుగాని కుదాహరించు చున్నానని వ్రాసినవ్రాతను సైతము చాటింపఁగాఁ బూర్వ పూర్వ లుదాహరించిన ప్రయోగములను స్వీకరించుచుఁ దలకిందులుపెట్టి లక్షణ గ్రంథములను వ్రాయుట యలవాటగుటచే నట్టి ప్రమాదములు ప్రబలుచున్నవి. "ఉండ్రియనుటకుఁ తల్లిదండ్రులు రక్షింపుదలఁకుండ్రి. భీమ." (ఆం. భా. అ. ౧౦౦ సూ. వివృతి. ౩౬౩ పు. తృ. మ). "పఱియచ్చు యెడఁ బ్రయోగ। విధ మెఱుఁగఁదగున్" "(అన్యేషాంచ ప్రయోగమహితానామ్) అనుటచే (ఇకారము నకును లోపము గల్గును. మమ్ము రక్షింతు వని యేల మాటిమాటి। కభినుతింపఁగ దక్షవాటాధినాథ। తల్లిదండ్రుల రక్షింపఁ దలంపకుండ్రి. ఇను నీ భీమఖండ ప్రయోగము నిర్దుష్టము." (నా రా. గాం. ౩౯౮ కారి, ౬౩ పద్య. క్రియా. ౩౪౭ పుట). ఈగాణపత వివరణకర్త 'తల్లిదండ్రుల' అనిదిద్ది యపథారణార్థక శబ్దమును బొనిపి యచటి గ్రంథకర్తద్విపక్షితాత్పర్యము నడఁగింప యత్నించెను. "ఈశ్వరుఁడా నీవు రక్షించుచున్నావని మాటిమాటికి శ్లాఘింపనేల? తల్లిదండ్రులు బిడ్డల రక్షింప కుందురా. ఈశుఁడు తండ్రివలె రక్షించునని భావము." అనునది గ్రంథకర్త ద్విపక్షితాత్పర్యము. "నీవు రక్షింతు వని తలఁచి తల్లిదండ్రులె రక్షింపకుండిరి" అను నపాత్పర్యము నీతఁడు బలపఱిచెను. బా. గు. ప్ర. వ్యాఖ్యలో ప్రథమ ద్వితీయ ముద్రణములు రెంటను "ఉండ్రి" అనియె పడియున్నది. కాని పై వారివలె నీతఁడు బయలుపడలేదు.

ముజ్జు పరంబగునపుడు దీర్ఘంబునకు హ్రాస్వంబును
మువర్ణకంబునకు మూముడియు నగు. ౬౧.
కొమ్ము - కొనుము, కొండు - కొనుడు.

సంజీవని. 3౨౫ విషు:—3౨౨ విషయమునఁ జూపఁబడిన భాష్యేయ మమితా తత్రేత్యా ద్యధర్వణాకారికలను వివరించుచు సూరి బాలవ్యాకరణమున ననేకము లగు నాచ్చిక్యక్రియారూపనిశేషములను వివరించెను. అట్టినానిలో నిది యొక విషయము. 'ము - డుజ్' అనెడి ప్రార్థనాదర్శక మధ్యమపురుష ప్రత్యయముల ప్రత్యాహారమే 'ముజ్' అనునది యని చెప్పిన జాలును. అట్లయినను సూరి యట్టి విషయమునె బా. క్రి. 3౧ సూత్రమున "మధ్యరుషు డుజ్జులు ముజ్జునాఁబడు" అని స్పష్టార్థముగా వచించెను. అట్టి ముజ్జు పరంబగునవ్వడు 'కొను' ధాతువునకు 'కో'అను నాదేశంబు బహుళంబుగా నగునని సూత్రార్థము. బహుళ మనుటచేత 'కో'అను నాదేశమున కతిచారంబును గలదని సూరియె వివరించెను. అతిచార మనఁగా నతివ్యాప్తియని యర్థము. (వి సర). "అలఙ్యే లఙణ ప్రవృత్తి రతి వ్యాప్తిః" అని యతివ్యాప్తిశబ్దమున కర్థము. అనఁగా ముజ్జు పరమగునపుడేకాక తదితరములగు వ్యతిరేకార్థకాది ప్రత్యయములు పరమగునపుడును 'కో' అను నా దేశము క్వాచిత్కముగాఁ గల్గునని యభిప్రాయము. ఉదా:—కొను+ము = కొనుము. ఇటఁ బ్రకృతసూత్రము చొప్పున 'కో+ము' అని యేర్పడఁగా 'ము'వర్ణ కమునకు మూముడియు 'కో' ఆనుదానికి హ్రాస్వమును నుత్తరసూత్రము చొప్పునఁ గల్గఁగా "కొమ్ము" అను పాఠీకరూపము సిద్ధించును. ఇట్లె 'కొను+డుజ్.=కొనుడు' అనుచోట పరమైతము 'కో+డుజ్'అని ప్రకృతసూత్రము చొప్పున నేర్పడఁగా నుత్తర సూత్రము చొప్పున 'కో' అనుదానికి హ్రాస్వము కల్గఁగా 'కొ+డుజ్'అని యేర్పడును. జిత్తు బిందుపూర్వంబు నను (బా. తత్స. ౧౯ సూ). చొప్పున బిందువు రాఁగా 'కొండు' అనురూపము సిద్ధించును. బా. సంధి. ౨౨ సూత్రము చొప్పున నుడితొలి హ్రాస్వమువిూఁదిది గాన 'కొండు' అను పార్థబిందుకరూపము కల్గనేరదు. ఇట్లె యాత్మనేపదార్థకస్థలములందును, శబ్దప్రల్లవస్థలములందును "చదివికొనుము =

విస్తర. 3౨౫ విషు:—జ్యోతిళ్శాస్త్ర ప్రసిద్ధమగు కుజాదిగ్రహ పంచకము నకుఁ గల్గు శీఘ్రగమన మర్థమని బా. గు. ప్ర. వ్యాఖ్యలో (బా. గు. ప్ర. 3౫3 పు. ద్వి. ము.) విస్తరింపఁబడెను. కాని యట్టియర్థ మిచటఁ బొసఁగియుండలేదు. "అతిచారః. పుం - అతిశయేన చారః - అతిక్రమ్య వా చారః - అతిశయితగమనే జ్యోతిళ్శాస్త్ర ప్రసిద్ధే మఙ్గలాది గ్రహవిశ్వకస్య.....(శబ్దస్తో).

చదివికొమ్ము - చదివికొనుఁడు = చదివికొండు, కైకొనుము = కైకొమ్ము - కైకొనుఁడు = కైకొండు" మున్నగురూపములు నేర్పడును. "కో" అనునాదేశమున కతిచారము గల్గునపుడు - చదివికోఁగలఁడు - (చదివికొనఁగలఁడు) చదివికోఁడు (చదివికొనఁడు) - చదివికోన్ (చదివికొనన్) మున్నగురూపములు మహాకవి ప్రయోగానుసారముగ గ్రాహ్యములగును. కవిత్రయము వారిభారతమునం దెచ్చటను నీ "కో" అనునాదేశపు రూపములు చూపట్టలేదు. "మతుదిరాజ్యంబు సగంబు గొన్నడవియందుం బేరువంచించియున్.....(ఉద్యో. 3 ఆ. 82)" అనుపద్యమున ముద్రితపుస్తకములలో "తుదిరాజ్యమ్ము సగమ్ము గొమ్మడవియందున్" అనుపాఠమే కన్పట్టుచున్నది. పొమ్ము - రమ్ము మున్నగువాని సామ్యమునను శబ్దాలంకారోత్సుకత్వమునను నిట్టి పాఠమేర్పడెనని విశ్వసింపనగును. 'కో' అనునాదేశమును ముఖ్యపరముగునపుడుసైతము భారతకవులు ప్రయోగించిరని విశ్వసింపఁదగిన ప్రాసాదిస్థలగత ప్రయోగ మొక్కటేని లభింపలేదు. నన్నయాధర్వణీయమున నట్టి విధానమును లేదు. భారతేతరకవుల కావ్యములలో మాత్రమే యట్టిప్రయోగములు చూపట్టుచున్నవి. నారాయణీయాంధ్రవ్యాకరణమునఁగవిజనాంజనములోనిదనుచు నీక్రిందికారిక యాంధ్రీకరింపఁబడినది. '3ఆ.గృహ్ణాతే వికృతౌ యత్ర । ప్రతిషేధవిశేషణే । లుఙ్నకారస్య కో ర్ధిష్ణుస్తత్రోక్తం పూర్వసూరిభిః. = క. కొనుక్రియ వ్యతిరేక వి శే । షణమగు నెడఁ దొంటిబుధులు సాధ్వి మణి, చాఁ । పును బొనరించి కొకారం । బునకున్, దుదిలిపికి లోపముం బొనరింతుర్ (నారా. క్రియా. 36 ప). బాలవ్యాకరణ ప్రసిద్ధమగు 'ముత్తు'నంచెల్ల నీకార్య మార్షంచీన కవులగ్రంథములలోఁ గన్పట్టుచున్నది. భారతమునం దెచ్చటను లేదు. ఇట్టిస్థితిలో నధర్వణునివంటివాఁడు ముఖ్యపరకర్తృకమందైన విధింపక వ్యతిరేక విశేషణస్థలమందుసూత్రము విధించుననని విశ్వసింపఁదగి యుండలేదుగాన నీకారిక ప్రక్షిప్తమనుటలో సందియము లేదు. "కొనుధాతువునకును, 36చే నాత్మనే పదార్థమున నైన 'కొను' అనుదానికిని 'కో'అనునది బహుళముగా నాదేశమగునని సూత్రార్థము" (బా. సా. పే. 838 పుట). ఇట్లనుటచేత, కైకొమ్ము - చేకొమ్ము - కైకొండు - చేకొండు - మున్నగుచోట్ల రాదను నపార్థము గల్గదా? సూరి 'కొను, నకు' అని చెప్పియుండఁగా నిట్టివ్యాఖ్య యర్హమగునా? "కాని యాయతిచారము మాత్ర మనుప్రయుక్తమగు కొనునకేగాని సహజమగు కొను ధాతువునకుఁ గాదని గ్రహించుఁది" (బా. సా. పే. 838 పు). ఇది సరికాదని విశదమగునట్లు గాణపతవివరణమున నీక్రిందిరీతి నున్నది "ఇది వ్యస్తముగను బ్రయో

గింపఁబడినది. 'కాముం జీరికిఁ గోక క్రోధము నహంకారంబు' (హరవిలా. ౪ ఆ. 3౨) 'జవ్వనం బిచ్చి ముదిమి కోఁ జాల మనుచు' (విష్ణు. ౬ ఆ. ౧౭౭ ప)." (గాణ. క్రియా. 3౯౨ కారి శీర్ష ప. వివరణము). ఉ. కొండని వేడ్క-తోఁ బసిఁడికొండ ధనార్థులకెల్లఁ బంచి యీ। కుండుట (నైష. ౧ ఆ. శీ౧. సూ. రా. ని. 'కొను' శబ్దమునొద్ద. శీ౦శీప్ర). తే॥ మనసు మ్రుచ్చిలి సొచ్చిన మత్తికాఁడు। వీఁడు గొమ్మని చేసాచి వెలఁది యప్పుడు। (ఉ. హరి. శీ ఆ. ౧౪౯ ప). దీనినిబట్టి-మునర్లక లోపమునఁ గలిగిన "అదిగో - అదిగో మున్న గు కళాపూర్ణోదయాది ప్రయోగ ములను (౩౧శీ II విష. చూ) 'కోఁ' ఆదేశమునకుఁ బ్రమాణములె యగు చున్నవి. (౧౦౯ విష. చూ). ఇంకను ప్రయోగములు:—ద్విపద. కర్మంబు త్రాళ్ళు దాఁ గట్టుకోఁ దగునె (బసవ. ౧ ఆ. ౪3శీ). ద్వి. అదిగో మ్మనుచుఁ జల్ల నందందు నెగయు। సదమలోదక కణజాల మంతయును (బసవ. ౪ ఆ. ౨౪౦). ద్వి. ఱిప్పుకో రాజ్యంబు తప్పేమి యనుఁడు (బసవ. శీ ఆ. ౮౦ ప). ద్వి. అదిగో మహారాజ యంతటఁ బోక (బసవ. ౭ ఆ. ౧౮).ద్వి.నీవ కో విషములు దేవున కిచ్చి। చావకున్నను దత్ప్రసాదంబు మీర। చేకొండు (బసవ. ౭ ఆ. శీ౯౭). "గీ. వాని మార్పునఁ బెరొక్కని మానవతియు। (శృం. నైష. ౧ ఆ. ౬౨). ము..... నిమేషవ్యాప్తిఁ గైకోని దృక్। సరసీజస్ముులు.....(శృం. నైష. శీ ఆ. ౧౮౨) ఏను బ్రార్థింపఁ గైకోక యిట్టివాని (కళా. ౪ ఆ. ౪౯)..... శా.....తలపై నెక్కించుకో జాహ్నవీ (విజయ). పయోధి లోఁతు గైకో నెరుఁగొల్వెనో (పాండు. 3 ఆ. ౧౪౪)....., ఇట్టివి పెక్కు-ప్రయోగములు గాణపతవివరణమునఁ జూపఁబడినవి.

కొనుధాతువునకు వ్యతిరేక ప్రాగ్ధనార్థక ము డుజ్జులు పరమగునపుడిట్టి "కోఁ" అనునాదేశము కల్గనేరదు. ఉదా:—కొనకుము - కొనకుఁడు - చేకొనకుము - చేకొనకుఁడు - చదివికొనకుము - చదివికొనకుఁడు - మొ. "కోకుము" మున్నగు నవి సాధువులు కానేరవని యొఱుఁగునది. అట్టి ప్రయోగములును లేవు.

౬౧ సూ. వ్యాఖ్య:—ము డుజ్జులు పరంబులగునపుడు పూర్వసూత్రోక్త ముగు 'కోఁ' అనుదాని దీర్ఘమునకు హ్రస్వమును 'ము'వర్ణకమునకు మాముడియు నగునని యర్థము. ఉదా:—కొను+ము – కో+ము = కొమ్ము. కో+డుజ్ = కొ+ డుజ్ = కొండు. 'కోఁ' అనునాదేశము రానిపక్షమున, 'కొనుము - కొనుఁడు' అగును. బాల. సమా. ౧3 సూత్రముచొప్పున ద్విరుక్తకార పరకత్వమున హ్రస్వము సిద్ధించునుగాని 'డుజ్జు' పరంబగునపుడు హ్రస్వము వచ్చుట కీసూత్ర

మావశ్యక మగుటచే మువర్ణక పరకత్వమునందలి హ్రస్వవిధాన మనువాదమని యెఱుంగునది. 'ము డుజ్జు' లలో 'డుజ్' పరకత్వమునందుమాత్ర మే హ్రస్వము వచ్చు ననునది మొదలగు నపార్థకులు కల్గకుండుటకై యట్టియనువాదమును నావశ్యక మే యనఁదగును.

కొనుధాతువును సంబంధించు రూపసాధనప్రక్రియయుఁ దద్విషయక మహా కవిప్రయోగములును పూర్వసూత్ర వ్యాఖ్యలో విస్తరింపఁబడెను. ఇంకఁ బ్రకృత సూత్రము రమ్ము - రంసు, పొమ్ము - పొందు, తెమ్ము - తెందు, కమ్ము - కందు, లెమ్ము - లెందు మున్నగు పెక్కుస్థలములకు సాధకమైయున్నది. అట్టి యుప యోగ మాయావిషయముల సందర్భమునఁ బ్రదర్శింపఁబడును.

ఉపకృతి పరిణతి సంవృతి। భేదా స్త్రివిధా క్రియా పుష ణ్యాదిః। ఉపకృతి రథ భూ జ్యాదిః। పరిణతి రన్యా తు రఙ్ఙి వస్యాదిః. స్యా దుపకృతిః కృదన్తా। సా పరిణతి రయ వ రన్వితైవ భవేత్। సంవృతి రవా కారా।జ్ఞేయం త్రివిధాసు చ క్రియా స్వేవమ్। (ఆం-చిం-క్రి-౧-౨ సూ.) (అహో. ర౫౭-ర౫౮ పు).

సన్నయా స్యా త్సంవృతే రుపకృతే। రప్యభేదః క్వచి న్మతః। స యథా శాస్త్ర మున్నేయ। స్సా శబ్దజ్ఞాన దక్షిణైః (విక్ర. క్రి. ౧ కా. అహో. ర౬౬).

ధర్వణీయము. 3 ఉ వి.

యథాప్రసిద్ధి ధాతూనాం। ప్రయోగ స్సమ్మతో భవేత్। ఏవోప పదభాజః స్యు।స్సాధవో భ్వాదయః క్రియాః (విక్ర. క్రి. ౨ కా. అహో. ర౬౮).

భవతి క్రియాపదానాం।త్రివిధానా మించు గాగమో ఙేశ్చ (ఆం. చిం. క్రి. ౫ కారి. అహో. ర౬౨).

కేచిత్తు ణిచ మిచ్ఛన్తి।ధాతో రే వాశ్రుతాగమాత్ (విక్ర. క్రి. ౧౪ కా. అహో. ర౯3 పు).

అన్యస్తా చ్ఛాతో। ర్ధాతుత్వ వివక్షయైవ భవ తీంచుక్ (ఆం. చిం. క్రి. ౭ కా. అహో. ర౭౭ పు).

పుగాదిక విశేషస్య। సంగ్రహోపి క్వచి న్మతః (విక్ర. క్రి. 3 కా. అహో. ర౬౮ పు).

కల్పతరువు. 3 ఉ వి:—ఉపకృతి - పరిణతి - సంవృతి-భేదాత్ = ఉపకృతి= ఉపకృతియు, పరిణతి=పరిణతియు, సంవృతి = సంవృతియు ననెడి, భేదాత్ = భేదము

వలన, క్రియా = సంస్కృత సమధాతువు, త్రివిధా = మూఁడువిధములుగలది యగుచున్నది. పుషణ్వాదిః = పుష - ణు - మొదలుగాఁగల ధాతువు, ఉపకృతిః = ఉపకృతియను సంజ్ఞగలది. అభ = పిమ్మట, భూ - జ్ఞ్యాదిః = భూ - జి మొదలుగాఁగల ధాతువు, పరిణతిః = పరిణతి సంజ్ఞగలది. రజ్జి వస్యాదిః = రజ్జి - వస్ మొదలుగాఁగలది (చూ. వి స్త. II ౨౯౬) అస్మాత్ = తక్కిన సంవృతి యను [illegible] యగును. ఉపకృతిః = ప్ర [illegible] కృదంతా = కృత్ ప్రత్యయాంత [illegible] యా [illegible] యాకారము గలది, [illegible] సంజ్ఞగా "భూ" ప్రభృతిధాతువు, అ [illegible] = 'ణయ్ - వి' ఆర్' ఆనువానిలో నొకదాని పరిణామముతో గూడినదై యగును. సంవృతిః = సంవృతి సంజ్ఞగలధాతువు, అహతాకారా = ఆకారమందు మార్పు లేనిదగుచు ననఁగా సంస్కృతధాతు పాఠమున నుపదేశింపఁబడిన యాకారము గలదే యగుఁగాక, దత్సమధాతువుగా నేర్పడునని యర్థము. త్రివిధాసు = మూఁడువిధములగు ధాతువులందును, వినమ్ = ఈవిధముగు వ్యవస్థ, జ్ఞేయమ్ = తెలియఁదగినది. బాలసరస్వత్యాహోబలపండితులును దదనుయాయి కవిజనమండన నారాయణీయకారాదులును, కృత్ప్రత్యయాన్తములగు రూపములే (ప్రాతిపదికములే) యుపకృతి ధాతువులుగ నేర్పడునని వ్యాఖ్యానించిరి. ఇది సరికాదు. ప్రాతిపదికములు ధాతువులెట్లగునుఁ? ప్రాతిపదికములపై సుప్పులు నిల్చునేకాని తిఙ్లులు నిలువనేరవుగదా. కావున సుబంత ప్రక్రియా సందర్భమున సంస్కృత జంత ప్రాతిపదికములే తత్సమ ప్రాతిపదికములుగ నేర్పడుననియు హలంత ప్రాతిపదికములు ప్రథమైకవచనాన్తాది సదృశ రూపమునఁ దత్సమత్వ విషయమున నేర్పడుననియు నుపదేశించినట్లే (౧౬౬ విషయ) యీపట్టున సయితము సంవృతులు సంస్కృతధాతు పాఠోపదిష్టధాతువులే తత్సమధాతువులుగ నేర్పడుననియు నుపకృతులు కృదంత ప్రాతిపదికములవంటి యాకారముతోఁ దత్సమధాతువులుగ నేర్పడుననియుఁ జింతామణికర్త యుపదేశించె ననుట విశ్వసనీయమై యుండునుగదా. "ఉపకృతిక్రియా కృత్ప్రత్యయాన్తా స్యాత్.....సంవృతిక్రియా.....ఉపదేశకాలే యత్ స్వరూపం తేనైవ తిష్ఠతీత్యర్థః" (అవో. ౪౫౮ పు). "ఏవంచ సంజ్ఞాత్రయ మున్వర్థకమ్ - ఉప = సమీపే - అన్తే ఇత్యర్థః, కృతిః = కృత్ ప్రత్యయవిధానం యస్యాః సా=ఉపకృతిః, అయాదన్తత్వేన పరిణమత ఇతి పరిణతిః.....సమ్యక్ వృతిః = వరణం నైయత్యేన స్వరూపస్య ప్రాప్తి ర్యస్యాః సేతి....." (అవో. ౪౬౩ పుట). ఇట్టి వివరణము సరికాదనియుఁ గృదంత ప్రాతిపదికమువంటి యాకారముతో నుపకృతిధాతు

వేర్పడుననియుఁ జెప్పుటయె యుక్తము. పరిశీలింపఁగా నట్టియర్థము వాచ్యముగ నట్లు "స్యాదుపకృతిః కృదన్తాభా పరిణతి రయవరన్వితైవ భవేత్" అనునది (కృదన్తాఁభా = కృదంత ప్రతిపదికమువంటిది = కృదన్త+ఆభా) గ్రంథకృత్సమ్మతము కాఁ జాలదు. అందు "సా" అనునది నిరర్థకముగను గన్పట్టుచున్నది.

కృత్సంజ్ఞాత్యయములు ధాతువునకుఁ బరమగునపుడు సంభవించు మార్పులలో నీక్రిందిది ప్రధానమై యున్నది. "పుగన్త లఘూపధస్యచ. (౭-3-౮౬) పుగన్తస్య లఘూపధస్య చాఙ్గస్య ఇకః గుణః స్యాత్ - సార్వధాతు కార్ధధాతుకయోః." (సి. కౌ. భ్వాది. ౨౧౮౯ సూ). అను సూత్రముచొప్పున ధాతుపుయొక్క యుపధాభూతములయి యున్న లఘువులగు "ఇ - ఉ - ఋ" అను నచ్చులకు గుణాదేశ మగుట కృత్సంజ్ఞాత్యయ పరకత్వమందు సంభవించును. "అదేఙ్ గుణః. (౧-౧-౩) అత్ - ఏఙ్ చ గుణ సంజ్ఞాః స్యాత్" (సి. కౌ. సంజ్ఞా. ౧౩ సూ). "ఉరణ్ రపరః. (౧-౧-౫౧) ఋ ఇతి త్రింశత స్సంజ్ఞేత్యుక్తమ్. తత్స్థానేయోఽణ్ సరపర స్సన్నేవ ప్రవర్తతే. తత్రాన్తరతమ్యాత్ కృష్ణర్థి రిత్యత్ర (ఋకారవిషయమున) అర్. తవల్కార ఇత్యత్ర (ఌకారవిషయమున) అల్....." (సి. కౌ. అచ్ సంధి. ౭౦ సూ) అను సూత్రములచొప్పున 'ఇ' కారమునకు 'ఏ' కారము, 'ఉ' కారము [illegible] 'ఋ' కారమునకు 'అర్' అదేశములు గుణాదేశములుగ [illegible] ఉదా:— [illegible] - భ్రూష్+ఏ - భ్రూష్+అల్ - భ్రూష్+అ - భ్రూష్ + [illegible] = భ్రూష్ + [illegible] = భ్రూషే ధృష్+సుప్ = ధృష్+ఏ = ధృష్ - ఎఱు. ఇట్లు కృదన్తపూర్వపదమంటే యీకారమే తెల్లునను సూత్రితధాతు వవలంబించుటయు గాన వీనిపై "భవతి క్రియాపదానాం । త్రివిధానా మించు గాగమః" అను చింతామణి సూత్రముచొప్పున స్వార్థేంచుక్కు నిల్వఁగా 'పోషించు - ద్వేషించు - ధర్షించు' అను రూపములేర్పడును. (విస్తర I). కృత్సంజ్ఞాత్యయము పరమగునపుడు 'ఇ - ఈ,

---

విస్తర I 3వ విషఁ:—ఘుషాన్త పోషాది కృదంత శబ్దములు పోషణాది శబ్దములవలె సుప్రసిద్ధములు గాకున్నను వ్యాకరణసిద్ధములగునట్టి కృదంతరూపములవంటి వానిని సుపకృతిధాతువులుగ నెన్నఁగునని విశదపఱుచుటకై సుప్రసిద్ధ కృదంతశబ్దములు పరశ్శతము లున్నను 'పుష' ధాతు కృదన్త పోషశబ్ద సదృశరూపముపకృతి కానోపునని గ్రంథకర్త వచించెను. అట్లె 'నుతి' శబ్దమె గ్రాహ్యమనియు 'నవించు' అనునది గ్రాహ్యము కాదనియు విశదపఱుచుటకై ను ధాతువుపకృతి యని యుపదేశించెను.

ఉ - ఊ, ఋ - ౠ' అను సచ్చులు తుదినిగల ధాతువులతుదిని 'అయ్ - అవ్ - అర్'అను పరిణామము గల్గును. అట్టి పరిణామము నందు నట్టిధాతువులె పరిణతిసంజ్ఞ గలవని యెఱుంగునది. "సాన్వర్థాతు కార్థధాతుకయోఃఁ. (ఽ-3-ంర) అనయోఃఁ పరయోఁ రిగన్త స్యాఙ్గస్య గుణఃఁ స్యాత్." (సి. కౌ. భ్వాది. ఎంఓం సూ). అను సూత్రముచొప్పున ధాతువుతుదినున్న 'ఇ - ఈ, ఉ - ఊ, ఋ - ౠ' అనుస్వరము లకుఁ గృత్ ప్రత్యయపరకత్వమున గుణాదేశ మగును. అనఁగా నట్టి 'ఇ - ఈ' లకు 'ఏ' అనియు, 'ఉ - ఊ' లకు 'ఓ' అనియు, 'ఋ - ౠ' లకు 'ఆర్' అనియు నాదేశములగును. అట్టి 'ఏ - ఓ - ఆర్' అనువాని కజాదికృత్ ప్రత్యయము పరమగునపు డీక్రింవిరీతిగల స్వాగసంధి ఘల్గును. "ఏచోఽయవాయాఁపఁ. (ఓ-ం-ఽర) ఏఃక్రమాత్ 'అయ్ - అవ్ - ఆయ్ - ఆవ్' ఏతే స్యు ర్వచి." (సి. కౌ. అచ్ స్ధి ఓం సూ). ఏ - ఓ - ఐ - ఔ లకు సచ్చుపరమగుచుండఁగా 'అయ్ - అవ్ - ఆయ్ - ఆవ్' అసునవి యాదేశములగునని యర్థము. దీనిచొప్పున ధాతువుతుది నున్న 'ఇ - ఈ' లకాదేశముఁగవచ్చిన 'ఏ' కారమునకు 'అయ్' అను నాకార మొప్పదును, ధాతువుతుదినున్న 'ఉ - ఊ' లకాదేశముగా వచ్చిన 'ఓ' కారమునకు 'అవ్' అను నాకారము గల్గును. ధాతువుతుదినున్న 'ఋ - ౠ'ల కాదేశముగా 'ఆర్' అనునదియే నిల్చును. ఇట్టి ప్రక్రియచొప్పున సిద్ధించిన 'అయ్ - అవ్ - ఆర్' అను పరిణామములుగల సంస్కృతధాతువులె పరిణతిసంజ్ఞగలవని యెఱుంగునది. ఇవి కృదన్తములు కావు. కృత్ప్రత్యయయోగ సందర్భమునందుఁ గల్గు పరిణామములతోఁ గూడు సంస్కృతధాతుమాత్రములె. వీనిపైని స్వార్థికముఁగ నించుగాగమము నిల్చును. ఉదా:—('జయ - పు - జి - భావే - అచ్' శబ్దస్తో). జి = జయ్+ఞించు = జయించు; ('అనుభవ - పు - అను+భూ+అప్' శబ్దస్తో) అనుభూ = అనుభవ్ + ఞించు = అనుభవించు; (తరి. (రీ) స్త్రీ. త్యా+ఞ+(వాజీష్) - శబ్దస్తో) త్యా - తర్+ ఞించు = తరించు. మొ. "ణుస్తుతౌ - ణు = ను+అన (ల్యుట్) = నో+ అన = నవ్+అన = నవన." అనుచొప్పున 'ను' ధాతువునుండి "ను = నో = నవ్+ ఞించు = నవించు" అను పరిణతిధాతురూపము కల్గనేరదు. "పుష ణ్వాది ర్యుపకృతిఃఁ" అను చింతామణిసూత్రముచే నయ్యది కి ప్రత్యయాంతముగు కృదంత ప్రాతిపది కమువంటి యాకారముతోనె తత్సదృధాతువగుచు 'ఞించు'గాగమము నెనయునని యెన్ననగును. "స్త్రియాం క్తిన్. (3-3-ఓర) స్త్రీలిఙ్గే భావాదౌ క్తిన్ స్యాత్ - ఘుఘ్నోఽపవాదఃఁ.....కృతిఃఁ....."(సి. కౌ. 3ఽ2.ఽ సూ). ఈ క్తిన్ ప్రత్యయము పరమగునపుడు లఘువులు నుపధాభూతములు నగు 'ఇ - ఉ - ఋ' అను

వానికి గుణమురాదు. అట్లై థాతువుతుదినున్న 'ఇ - ఈ - ఉ - ఊ, ఋ - ౠ' అనువానికిని గుణము రాదు. "క్ఙ్కితిచ. ¡ (౧-౧-౫). గిత్ - కిత్ - జిన్నిమి త్తే ఇగ్లక్షణే గుణవృద్ధీ నస్తః" (సి. కౌ. భ్వాది. ౩౯౧౭ సూ). దీనిచొప్పున - నుతి - కృతి - భూతి - మున్నగుచోటులందు గుణాదేశము రాదని యెఱుంగునది. అట్లగుటనే 'నుతించు' మున్నగు నుపకృతిథాతురూపములు సిద్ధించుచున్నవి.

స్యా త్సంవృతే రితాద్యాదిః—సంవృతేః = సంవృతిథాతువునకును, ఉపకృతేః= ఉపకృతిథాతువునకును, అభేదోపి = భేదము లేకుండుటయు, సాత్ = కొన్నియెడల సంభవించును. సః = ఆయభేదము, సౌశబ్దికజ్ఞాన దక్షిణైః = సుశబ్దజ్ఞానమందు దాక్షిణ్య మనఁగా సమర్థత గలవారిచేత, యథాశాస్త్రం=సంస్కృ ¡ వాఙ్మ యశాస్త్ర మునుసారముగా, ఉన్నేయః = తెలిసికొనఁదగినది. ఉదా—'నినాదము నినదము' మున్నగు ద్విరూప కృదంతరూపములును బ్రసిద్ధములయి యున్నవి. అట్టియెడల 'నినదించు' అనునది యుపకృతియు, సంవృతియుఁగా నోపును. "నద్" (ణద అవ్యక్తే శబ్దే) అను థాతువుయొక్క కృదంతరూపము 'నినద' అని యేర్పడును - దానివంటి యాకారముగల 'నినద' అను నుపకృతిథాతువుపై నించుగాగమము చేరఁగా నుపదాది స్వరసంధి నిత్యముగాన (౭౫ విష.) "నినదించు" అను నుపకృతిథాతు వేర్పడును. 'నద్' అనుథాతువునందు మార్పేమియు లేమించేసి యది సంవృతి యనిపించుకొనునుగాన "ని+నద్+ఇంచు = నినదించు" అను సంవృతి థాతురూప మేర్పడును. ఇట్లుపకృతి సంవృతి థాతువుల కభేదము నరయునది. ఈ సూత్ర ముపలక్షణమగుటంజేసి యుపకృతి పరిణతులకును గొన్నియెడల భేదము లేకపోవచ్చునని యెఱుంగనగును. "ప్రభవ.....ప్ర+భూ - భావే అప్ = ఐశ్వర్యాదికమే జన్మనిచ" (శబ్దసో) అనిచొప్పున 'ప్రభవ' శబ్దము కృదంతము గలదు. దానివంటి యాకారముగల 'ప్రభవ' అను నుపకృతిథాతువునుండి "ప్రభవ+ఇంచు= ప్రభవించు" అను నుపకృతిథాతు వేర్పడనగును. 'ప్ర+భూ' అనుథాతువు "ప్ర+భో = ప్రభవ్" అను పరిణామమందునుగాన 'అవ్' పరిణతిగల 'ప్రభవ్' అను పరిణతిథాతువుపై నించుగాగమము చేరఁగా 'ప్రభవ్+ఇంచు = ప్రభవించు' అను పరిణత థాతు వేర్పడును. ఇట్లు కొన్నియెడల నుపకృతి పరిణతథాతువుల కును నభేదము సంభవించుచుండునని యెఱుంగునది. పయివిషయముల నపోహల పడఁకితుఁ డిక్కిటరీలిని వ్రాసెను.

"నినాదాద్యా వికారాంతా శ్శబ్దా నామలిఙ్గానుశాసనోక్తాః, ఆస్థావాస్థ వద్గ్రాహ్యోపగ్రహా ప్రమాద ప్రమాదాద్యాః, నిత్యాణా.. ¡ నిత్యాణా

[బా.క్రి.ఓ3-౭౦-౧౨౧సూ.]ఉపకృత్యాదులు ప్రయోగానుసారముగ నిగ్రాహ్యములు

దయళ్చాత్ర విజ్ఞేయాః." "స్యాత్సంవృతే రుపకృతే। రప్యభేదః క్వచిన్మతః। స యథాశాస్త్ర మున్నేయ। స్సాశిబ్ధ్యజ్ఞాన దఙ్నిష్ఠైః" (అహో.।రఓఓ పు). "ప్రసవ్ - ఇత్యాదౌ పరిణ త్యుపకృతోర్య రభేదో విజ్ఞేయః" (అహో. రఓఓ పుట). "ఆగ్ర హాదిషు సంవృత్యు పకృతోర్య రభిన్నరూపం జ్ఞేయమ్" (అహో. రఓ౭ పు).

యథాప్రసిద్ధీతిః—యథాప్రసిద్ధి = కవిప్రయోగప్రసిద్ధి నతిక్రమింపకుండు నట్లుగ, ధాతూనామ్ = ఉపకృత్యాది త్రివిధధాతువులయొక్కయు, ప్రయోగః = ప్రయోగము, సమ్మతః = సమ్మతమైనది, భవేత్ = అగును. అసంఖ్యేయులగు కృదం తములు సంస్కృతభాషలో వెలయుచున్నవనుచు నట్టి కృదంత సదృశములకెల్ల నించుగాగమము చేర్చి ప్రయోగింపనగుననికాని యట్లె పరిణతి సువృతు లనుచు నాయాధాతువులను యథేచ్ఛగుగ బ్రయోగింపనగుననికాని తలంపరాదు. మహా కవు లేయేధాతువుల నేయేయాకారములతోఁ బ్రయోగింతురో యట్టిరూపములతో మాత్రమె ప్రయోగింపవలయునని తాత్పర్యము. 'ను' ధాతువును బరిణతిగఁ బ్రయోగింపరాదనియు నుపకృతిగా మాత్రమె ప్రయోగింపవలయుననియు సీవ అకు వ్రాయఁబడెను. ఇట్లె, 'రమ్' (క్రీడాయామ్) ధాతువుయొక్క 'క' ప్రత్య యాంత కృదంతమగు 'రామ'శబ్దమువంటి రూపముపయి నించుగాగమమును నిల్పి 'రామించు' అని యుపకృతిగాఁ బ్రయోగింపరాదు. ఇంక నద్ధానిని 'రమించు' అనెడి సంవృతిరూపముతోనె కవిప్రయోగానుసారముగఁ బ్రయోగింపనగును. 'శీఙ్' (శయనే) అను ధాతువున కుపకృతిగాను బరిణతిగాను బ్రయోగములు వెలయుచుండుటచే ద్వివిధప్రయోగములును సాధువులని తలంపవలయును. శీ = శే = శయ్+ఇంచు = శయించు. (ఇది పరిణతిధాతురూపము,)।శీ+అన (ల్యుట్) = శే+అన = శయ్+అన=శయన+ఇంచు = శయనించు, (ఇది యుపకృతిధాతురూపము,) దీనిని నామధాతువుగా సూరివ్రాయుట (బా. క్రి. ఓ౫ సూ) సరికాదు. "శయ నమ్ - న - శయ్యాయామ్ - నిద్రాయామ్-శీఙో భావే ల్యుట్....." (శబ్ద. చిం) అనుచొప్పున శయనశబ్దము కృదన్తము గాన తత్సదృశధాతువు 'ఉపకృతి' యనఁదగును. నామధాతువు కానేరదు. (3.౫౬ III విమ). కవిపరోక్షానుమానము నం దుపకృత్యాదులు మిక్కిలి విపులముగా నుదాహరింపఁబడెను. "సంస్తుతిం - ప్రస్తుతిం. (స్తుఞ్ స్తుతౌ). అనుమతిం - సమ్మతిం - (మన ఙవబోధనే). సంతోషిం - సంతోసిల్లుచున్నాఁడు ఇత ప్రాకృత సముం రూపము-ఔన్స ఇతి సాదేశాత్. సంతసింప ఇతి సంస్కృతభవమ్. (తుషతుష్లౌ). రోషిం (రుష రోషే).....” అని యాదిగా ననేకములగు నుపకృతిధాతువులు చూపఁబడెను. (అహో. రఓర-రఓ౫ పు).

ఇట్లు చూపుటలో "స్తుతిం - రోషిం" మున్నగురీతిని ధాతువులతుదిని 'ఇం' అను దానిఁ జేర్చియే యహోబలపండితుఁ డుదాహరించెను. అట్లె సంవృతిధాతువుల నన్ని టిని 'ఇం' అనుదానిని జేర్చియే యుదాహరించెను. పరిణతిధాతులకు మాత్ర మట్లు చేర్చుక 'ఱియ్' మున్నగురీతి నుదాహరించెను. దీనినిబట్టి 'ఇంచు' అనుదానిలోని పూర్వభాగముమాత్రము సంజ్ఞాపాభిప్రాయముననఁ జేర్చెననియుఁ, బరిణతులందు సంస్కృత ప్రకృతులకంటెఁ గొంతవైలక్షణ్య (అయ్. అవ్. అర్. పరిణామము) ముండుటచే వానికి 'ఇం' అని చేర్చుకున్నను భేదము తెలియునని వానికిఁ జేర్పలేదనియుఁ దోఁచుచున్నది. ఉపకృతి సంవృతుల కట్లు చేర్పనిచో నవి సంస్కృత ప్రకృతులె (ప్రాతిపదిక. ధాతు) యను భ్రాంతి కల్గునని తలంచియుండును. "ఱియ్-(ఱీ - ఱియే) పరాయ్ (జి జయే) సంశ్రియ్ (శ్రి-శ్రయే)" అనురీతిని ననేకము లగు పరిణతిధాతువులు చూపఁబడెను. (అహో. ర౬౬). "అర్థిం - (అర్థ యాచ్ఞా యామ్) ఖచిం (ఖచ. బన్ధనే)" అనురీతిని రెండు-సంవృతిధాతువులు చూపఁ బడెను. (అహో. ర౬౭ పు). ఇట్లుదాహరించుటలోఁ గొన్ని పొరపాటు లున్నట్టు కన్పట్టుచున్నది. "వచిం (వచ సంభాషే) ప్రణమిల్లుచున్ (ణము ప్రహ్వత్వే శబ్దే). అనువర్తిం - వర్తిం (వృత్ వర్తనే) చుమ్బిం (చుబి. చుమ్బనే)" అనురీతిగలవి కొన్ని యుపకృతిధాతువుల పట్టికలో నుదాహృతములయ్యెను. "వచ - ప్రణమ - అనువర్త - చుమ్బ" మున్నగు కృదంతశబ్దములు కేవలము నప్రసిద్ధములు. కోశము లందు లేవు. ఇట్టివానిని సంవృతిధాతుపట్టికలోఁ జేర్చుట యుక్తమని తోఁచెడిని. "ఆగ్రహాదిషు సంవృ త్యుపకృతోక్తి రభిన్నం రూపమ్" (అహో. ర౬౭ పు) అను రీతిని బహువానివిషయమునందును నుపకృతుల పట్టికలో వ్రాయనైనలేదు. "ప్రజ్వ లిం సంవృతిరూపంవా" (అహో. ర౬౮ పు). అనురీతి నుపకృతుల పట్టికలోఁ గొన్నిటియొద్దమాత్రమే వ్రాయఁబడెను. మఱియు 'ప్రజ్వల' అను కృదంతశబ్ద మప్రసిద్ధ మగుటచే దీనిని గేవలసంవృతిగానే యుదాహరించుట యుక్త మనఁదగును.

ఏవోపపదేక్యాదిః—భ్వాదయః క్రియాః = 'భూ - కృ - సృ' మున్నగు కొన్నిధాతువులు, ఉపపద భావివ = ఉపపద సమాసగతములయి యున్నపుడు మాత్రమె, సాధవః = కెలుఁగునఁ దత్సమములై ప్రయోగార్హములగును. ఇట్లు నుటచేత 'భవించు - కరించు - సరించు' మున్నగురీతి నియ్యవి రఙ్ఞించు, పోషించు మున్నగువానివలెఁ గేవలరూపముతోఁ ప్రయోగార్హములు కానేరవని భావము. ఇంక నట్టి కతిపయధాతువులు, గతిసమాసగతములగుచునే కెలుఁగునఁ బ్రయోగార్హము లగునని యెఱుఁగునది. ప్రకృతసూత్రములోని 'ఉపపద' శబ్దము గతి

[బా. క్రి. ఓ3 మొ. 20 వ. గతిసమాసముండె వాడుక.

సంజ్ఞాశబ్దపరమని యొఱుంగునది. (విస్తర II). ఉపపదశబ్దమునకు వ్యాకరణ ప్రసిద్ధ మగు "తత్రోపపదం సప్తమీస్థమ్ (3-1-92)" (సి. కౌ. తత్పు. 217 సూ.) అను సూత్రమునఁ జెప్పఁబడిన యర్థమేకాక వైరితి నర్థముచేయుటకును బ్రమాణము గలదు "ఉపపదమ్ - న - పదస్య సమీపపదే - సమీపోచ్చారితే పదే - వ్యావర్త కే యథానామోత్తరే శర్వవర్తాది - లేశే - సమభివ్యాహృత స్వార్థపోషక పదే యథా ప్రహారాదౌ స్వాది - ఉపోచ్చారితం పదమ్" (శబ్దా. చిం). సంస్కృత వ్యాకరణమున గతిసంజ్ఞయు దాని సమాసము విషయమును సీక్రిందిరీతిని సూత్రింపఁబడెను.

"ఉపసర్గాః క్రియాయోగే (1-4-59). గతిశ్చ (1-4-60). ప్రాదయః క్రియాయోగే ఉపసర్గ సంజ్ఞా గతి సంజ్ఞాశ్చ స్యుఃః - ప్ర - పరా-అప - సమ్ - అను - అవ - నిస్ - నిర్ - దుస్ - దుర్ - వి - ఆఙ్ - ని - అధి - అపి - అతి - సు - ఉత్ - అభి - ప్రతి - పరి - ఉప - ఏతే ప్రాదయః". (సి. కౌ. సంజ్ఞా. 33-33 సూ). (విస్తర III). "కుగతిప్రాదయః (2-2-18). ఏతే సుబర్థేన నిత్యం సమస్యన్తే".

విస్తర. II 3ఒఓ వి:—"తత్రోపపదం సప్తమీస్థమ్ (3-1-92) సప్తమ్యన్తే పదే 'కర్మణి'—(సూ. 3-1-93) ఇత్యాదౌ వాచ్యత్వేన స్థితం కుమ్భాది తద్వాచకం పద ముపపద సంజ్ఞం స్యాత్ - తస్మింశ్చ సత్యేన వహ్న్యాదయాః ప్రత్యయాః స్యుఃన్." (సి. కౌ. తత్పు. 217 సూ). "ఉపపద - న.....వ్యాకరణే ప్రత్యయా నిధాయక సూత్రే సప్తమ్యన్తపదేన సద్దిశ్యమానే పదే (చ యథా - కర్మణ్ ఇత్యాదౌ కర్మణీతి సప్తమ్యన్తం పదమ్ అణ్ ప్రత్యయవిధానే ఉపపదమ్" (శబ్దస్తో). (కుంభం కరోతీత్యాది స్థలములందు కుంభాదిపదము లుపపద సంజ్ఞగలవి). గతిసంజ్ఞాకములును నుపపదములు కావచ్చును. "వస్తుతస్తు (వ్యాకృత్యాశబ్దస్థలే) ఆజ్ఞో భూ శబ్దే నోపపద సమాసః. 'ఆతశ్చోపసర్గే' 'ఇకి సమీ నిర్దేశాత్ - వేస్తు ఆఙ్భూ శబ్దేన గతిసమాస ఇతి" (బాలమ. వ్యా. ఉపపదమఞ్జుల సూత్ర (217 సూ). వ్యాఖ్యా.) మఱియు సప్తమీనిర్దేశస్థలములందెల్ల నిట్టి యుపపదము స్థితి సంభవిం పదు. "ధఃకర్మణి ప్రుక్. భువోభావే. ఇత్యాదౌ సప్తమ్యన్త మగ్నినిర్దేశకమేవ, వ్యాఖ్యానాదితి భామ్య కైయటాదివ స్పష్టమ్" (బాలమ. తత్రోపపద మిత్యాది సూత్ర (217 సూ.) వ్యాఖ్య). ఇట్లగుటచేతనే యుపపదశబ్దమునకుఁ బైరితిని శబ్దార్థచింతామణ్యుక్తరీతి నర్థము చేయఁబడెను.

విస్తర. III 3ఒఓ విమ:—"ఉపసర్గ బలా ద్ధాతూనా మనేకార్థత్వమ్. తదుక్త మభియుక్తైఃః—ఉపసర్గేణ ధాత్వర్థో । బలా దన్యఃప్రతీయతే । ప్రహారాహార సం

(సి. కౌ. తత్పు. 2౮౧ సూ). (విస్తర IV).....“గతిశ్చ (౨3 సూ). ఇత్థం సువ్యుత్పాదనే. ఊర్కృతి చ్వి డాచశ్చ. (౧-౪-౬౧). ఏతే క్రియాయోగే గతి సంజ్ఞాః స్యుః - ఊరీకృత్య (ఊరీకరించు = అంగీకరించు) శుక్లీకృత్య (శుక్లీకరించు = తెల్లనిదిగాఁజేయు) పటపటాకృత్య (పటపటాకరించు = పటపటయను శబ్దము చేయు).....ఊరీ - ఊరీ - ఆనిన్ - ఆదరాఁదరయోగాః సదసతీ (౧-౪ 3) భస్మీకృత్య (పస్మీకరించు) [illegible].....భస్మీ[illegible]మ్ (౧-౪-౬౪) అలం [illegible] (౧-౪-[illegible] పురస్కృత్య (పురస్కరించు, [illegible] (౧-౪-[illegible]) తిరోభూయ. విభూష్యతి. (౧-౪-2౩) తిరస్కృత్య (తిరస్కరించు, సాక్షాత్పృతీచ (౧-౪-2౪) కృఞో వా గతి సంజ్ఞాని స్యుః. చ్వ్యర్థ ఇతి వాచ్యమ్ (వా. ౧౧౪౩) సాక్షాత్కృత్య సాక్షాత్కృత్వా”. (సి. కౌ. తత్పు. 2౬౧ మొ. 22౫ వ. సూ). “సాక్షాత్ - ప్రాదుస్ - సముస్”. మొ. ప్రారంభించు - సమాప్తంచేయు - మొ.

పయిరీతిని గతిసంజ్ఞగలవానితో సమసించియున్న పుడే భూ. కృ. సృ మున్నగు ధాతువులకుఁ దెల్లనఁ దత్సదృరూప ప్రయోగము గల్గును. వీనికి వ్యస్తముగఁ బ్రయోగమగుటలేదు. భవించు - కరించు - సరించు మున్నగునవి యసాధువులు.

హార। విహార పరిహారవత్. ఇతి - కైశ్చి త్తూపసర్గసంబన్ధ మనవేక్ష్యైవ ధాతూనా మనేకార్థత్వ ముక్తమ్ - క్రియావాచిత్వ మాఖ్యాతుం। ప్రసిద్ధార్థాః ప్రదర్శితః। ప్రయోగతో ఽనుమన్తవ్యా। అనేకార్థా హి ధాతవ ఇతి. అతఏవ పాదౌ కుర్వితాద్యౌ వ్యాకరణ భాష్యే కరోతే ర్నానార్థకత్వం ప్రదర్శితమ్” (అహో. రఉ౨ పు).

విస్తర. IV 3౩౬ వివ:—‘కుగతిప్రాదయః’ అను సూత్రమున యోగ విభాగముచేసి యర్థమును గ్రహింపవలయును. ‘కుప్రాదయః - గతిః’ అని రెండు సూత్రములనుగా విభజింపవలయును. “కుప్రాదయః - ఇతి, గతిః ఇతిచ యోగో విభజ్యతే. కుప్రాదయః సుబన్తేన సమస్యన్తే. గతిస్తు సమర్థేన సమస్యతే. అతి బన్తశ్చ సమాస ఇతి వ్యాఖ్యేయమితి యావత్ ..... గతికార కోపపదానాం కృదన్తైస్సహ సుబుత్పత్తేః ప్రాక్ సమాసో వక్తవ్యః.....గతిసమాస ముదాహరతి - వ్యాహ్వీతి - వ్యాజిహ్వీతీతి వ్యాహ్వీః - వ్యాఙ్ పూర్వాత్ హ్వీధాతోః ‘అతశ్చోపసర్గే’ ఇతికః.....ఆజోహ్వీశబ్దేన గతిసమాసః. ఆహ్వీశబ్దేన వేః గతి సమాసః.” (సి. కౌ. బాలమ. వ్యా. ఉపపద మతిఙ్ఞితి సూత్ర (2౮౩ సూ) వ్యాఖ్య).

చింతామణిసూత్రములోని "భ్వాదయః" అనుదానికి "భ్వాదయ్యాదీ జుహోత్యాదీ। ర్దివాది స్వ్యాది రేవచ। తుదాదిశ్చ రుధాదిశ్చ। తన క్ర్యాది చురాదయః" అను దానిలోఁ జెప్పఁబడిన భ్వాదిగణమని యర్థముచేయరాదు. 'భూ - సృ' అనునవి భ్వాదులలోనివి. 'కృ' అనునది తన్వాదులలోనిది. (నూసత్తాయామ్ - సృగతౌ డుకృఞ్ కరణే).

భవతి క్రియాపదానా మిత్యాది:—త్రివిధానామ్ = ఉపక్రమ్యాదులను మూఁడువిధములైన, క్రియాపదానామ్ = ధాతువులకును, ఇంచుగాగమః = 'ఇంచుక్' అనెడి యాగమము, భవతి = అగును. ణేశ్చ = ణిజర్థమునకును నఁగాఁ బ్రేరణార్థమునను ధాతువునకు 'ఇంచుక్' అనెడిది యగును 'పోష - భవ్ - వస్ -' మున్నగు త్రివిధములగు ధాతువులపైని "ఇంచుక్" అనునది యాగమముగ నిల్చును. ఇది స్వార్థమందే వచ్చునుగాన నిది చేరుటవలన నర్థవిశేష మేమియుఁ గల్గదు. ఇట్టి స్వార్థేంచుక్కు చేరినపిమ్మటనే వానిపయిని 'తిఙ్లు' నిల్చును. ఇంకఁ బ్రేరణార్థమున నెల్లధాతువులకును నఁగా నించుగాగమాంతములగు సుపక్రమ్యాది ధాతువులకును నించుగంతములగు నంగలాదిధాతువులకును నించుగంతములగు నామధాతువులకును వండు మున్నగు నాచ్చికధాతువులకును 'ఇంచుక్' అనునది వేఱె నిల్చును. ఇది యగ్రవంతముగాన దీనిని బ్రత్యయమనియుఁ వ్యవహరింపవచ్చును. కిత్త్వగుచు వర్ణవృద్ధిరూపమునఁ జేరుటచే దీని నాగమమని వ్యవహరించుటలో విరోధములేదు. కిత్తుగాన నంత్యావయవముగ నిల్చును. ఉదా:—పోష+ఇంచు = పోషించు - అను+భవ్+ఇంచు = అనుభవించు, వస్+ఇంచు = వసించు. ఇట్టి ధాతువులపై లడాదుల కాచేషములగు తిఙ్లులు నిల్చి సమాపక్రియలును, టాది ప్రత్యయములు నిల్చి యసమాపక్రియలును నేర్పడును. పయిరీతిగల యించుగా గమాంత ధాతువులకును 'వండు' మున్నగు నాచ్చికధాతువులకును మఱిని బ్రేర ణార్థమున 'ఇంచు' అనునది నిల్చినపిదప దానిపైఁ దిఙ్లులును 'టా'ది ప్రత్యయము లును నిల్చుటచేఁ బ్రేరణార్థకములగు సమాపకాసమాపక్రియ లేర్పడును. వాక్య సమాప్తిని జేయు క్రియలు సమాపకములు. వాక్యసమాప్తిని జేయఁజాలనివి యసమాపక క్రియలు. ఉదా:—పోషించెన్ - అనుభవించెన్ - వసించెన్. పోషించుచున్న వాఁడు - అనుభవించుచున్న వాఁడు - వసించుచున్న వాఁడు - మొ. ణిజంతములకు:—పోషింపించెన్ - అనుభవింపించెన్ - వసింపించెన్ - చవివించెన్ - వండించెన్ - మొ. వీనిరూపసాధన ప్రక్రియ ముందు విశదీకరింపఁబడును.

సంస్కృతవ్యాకరణమునఁ బ్రేరణార్థమందు 'ణిచ్' అను ప్రత్యయము విధింపఁ బడెను. కాన "ణేశ్చ" అనుదానికిఁ బ్రేరణార్థమునకని వ్యాఖ్యచేయఁబడెను.

"తత్ప్రయోజకో హేతుశ్చ. (౧-౪-౫౫) కర్తుః ప్రయోజకో హేతుసంజ్ఞః - కర్మసంజ్ఞశ్చ స్యాత్" "హేతుమతిచ. (3-౧ ౨౬) ప్రయోజకవ్యాపారే ప్రేష ణాదౌ వాచ్యే ధాతోః 'ణిచ్' స్యాత్ - భవన్తం ప్రేరయతి = భావయతి....." (సి. కౌ. ణిచ్ ప్ర. ౨౫౭-౨౫౭ సూ). "తస్య కర్తుః ప్రయోజకః ప్రవ ర్తయితా = తత్ప్రేరకః.....భవన్తమితిః—దేవదత్తో యజ్ఞం భవతి - తం ప్రేర యతి యాజకః ఇత్యాద్యర్థే భూధాత్వర్థస్య భవనస్య ముఖ్యకర్తా యజ్ఞ - తస్య యజ్ఞభవనే ప్రవర్తయితా యాజకాదిః ప్రయోజకః....." (బాలమ. వ్యా). 'రాముడు వనవాసమును జేసెను' అనుటలో రాముడు కర్త. 'కైక రాము నిచే వనవాసమును జేయించెన్' అనునపుడు రాముని వనవాసము చేయుటను ప్రేరించినది కైక కావున వనవాసకరణమునందు రాముడు ముఖ్యకర్త. ప్రయోజ్య కర్తయనిన సనవచ్చును. కైక ప్రయోజకకర్త.

కేచిత్తు ణిచ మిత్యాదిః—కేచిత్తు = కొందఱు, అస్మద్భాగమాత్ = ఇంచుగా మమును జేర్చినట్టియే, ధాతోః = ధాతువునుండి, ణిచమ్ = ణిజ్భాగమును, ఇచ్ఛన్తి = తలంచుచున్నారు. ఉదాః—కురిచు = కురిపించు, మెఱయు = మెఱయఁ జేయు, ఆఁగు = ఆఁగునట్లు చేయు - మ. క.....శితశర । పరంపరలు గురి సెనుగ్రబంధురగతులన్ (విరా. ౫ ఆ. ౧౮౫). ఆ-వె..... । కలయఁ బెరసి నపుడు కలితనంబు । మెఱి గుదుగు.....(విరా. ౪ ఆ. ౨౨3). మెఱయు = మెఱయించు. క. దవ్వుల వితోసిఁ బొసలు । నవ్వుదురలె మేలుమేలు నసు సాఁగకు .....(ఆఁగు = ఆఁచు) (విరా. ౪ ఆ. ౭౧). గీ. కుసుమబాణుని బాణముల్ గూడ నైదు । కరఁగి నేరిమి మాటించి కరువు గట్టి (కరఁగి = కరఁగించి) (విరా. ౨ ఆ. ౨౭). "కరఁగు తలఁగు మెఱయూఁదు లంతర్భావిత ప్రేరణంబులు" (ప్రౌఢ. క్రి. 3౪ సూ).

అన్యస్మా చ్చాధాతో రిత్యాదిః—అధాతోః=ధాతువు కానట్టి, అన్యస్మాత్ + చ = ఇతరశబ్దమునకంటెను, ధాతుత్వ విగమిష్యైన = ధాతువుగా వివక్షించుట చేతనే, ఇంచ్ = ఇంచుగాగమము, భవతి = అగుచున్నది. ఈయించుకు సంజ్ఞత మాత్ర విశేషబోధకము మాత్రమే. స్వార్థమందే యనఁగా సామాన్యమునుబట్టి యర్థ ముగా వివక్షించిన యర్థమందే యగును. ఇదియు 'కిత్తే' గాన ధాతువుగా వివ క్షింపఁబడిన శబ్దమునకుం దుదినే నిల్చును. ఇది యిట్లు స్వార్థిక మనఁగా నప్రేరణ ధాతువే యగునుగాన దీనిపైని ప్రేరణేంచుకు సిలువవచ్చును. ఉదాః—కరుణా + ఇంచు = కరుణించు (౭౫-౭౫ I విషయములచొప్పున నిత్యముగు నపదాది స్వర

సంధియయ్యెను. ఇట్లె యంతటను గ్రహింపనగును). పల్లవ+ఇంచు = పల్లవించు - మొ. అంగలార్చ్యాచ్చిక శబ్దములపయిని సంజ్ఞా మీరితిని 'ఇంచుక్కు' చేర్చి ధాతువుగా నెన్నవగును. ఉదా:—అంగలించు. అప్పగించు. మొ. "కరుణ - పుం - (కృ+ఉన) కరుణాభ్యో రసభేదే.....దీసే - అనాధే - దుఃస్థితే - కరుణావతిచ-త్రి. దయాయామ్ - స్త్రీ - టాప్" (శబ్దస్తో). ఇంచు దమూర్థక కరుణాశబ్దముపై నే ధాతుత్వ వివక్ష చేసి యించుగాగమము చేర్చుటచే 'కరుణించు' అను నామధాతు వేర్పడెననుట యుక్తము. పైనుదాహరించిన వ్యుత్పత్తివొప్పనఁ గరుణాశబ్దము కృదంతమె యగుటచే దీని సుప్రతిగా నేల యంగీకరింపరాదని శంకింపఁజనదు. ధాత్వర్థస్ఫురణ విదూరములగు కృదంతములగుబట్టి యుపకృతిత్వ మంగీకరించుట సంప్రదాయముకాదు. 'కరుణించు' అనుధాతువుండుఁ గృతాత్వోద్భానము లేదు గదా. భట్టారకుని నామధాతూపదేశమే పయిరీతిగల సంప్రదాయమునకు స్ఫోరకమగుచున్నది.

పల్లవశబ్దము:—"పల్లనఃపు - న - కిసలయే.....పల్లవితే - సంపదాదిత్వాత్ క్విప్. (వార్తి) ఏల్ - లూ మతే ఇతి, లవఃలూష్. బ్లూవోరప్ (3-3-182). ఏల్ చాసౌ లవశ్చేతి పల్లవః....." (శబ్దా. చిం). అనువొప్పన నియ్యది సమాసమగుటంజేసి యుపకృత్యాగి. త్రివిధధాతువులలోఁ జేరదన నగును. కావున 'పల్లవ' అను నామముపై 'అన్యస్మా చ్చాధాతో రిజ్ వ్యక్తి ప్రకృతి సూత్రముచే ధాతుత్వ వివక్షఁజేసి యించుగాగమము చేఁగా 'పల్లవ+ఇంచు = పల్లవించు' అను నామధాతు వేర్పడును. (వి సం. 1) "అన్యస్మా దధాతోశ్చ

విస్తరి V 3వ పిపః—"ఇంచు(1).....అ. క్రి. ం ఇంచగు..... స. క్రి. అభిలషించు....." (శ. ర) అనుచొప్పన 'ఇంచు' ధాతువే "ఇంచు" గాగమము నకు మూలమా? యని యాలోచింపవలసియున్నది. "ఇంచు (2) అస. (కి. ఇచ. ఇసు. త. ఇక్కు. పూర్వశాసనములు కొన్నిటిలో.....'ఇంచు' నకు బదులుగా 'ఇచ్చు' కనఁబడుచున్నది. 'అందిచ్చు (1)' అనుచోటఁగూడ ఈరూపమే కనఁబడుచున్నది.....మొదట నిది 'ఇచ్చు' అనురూపముగానుండి పిదప 'ఇంచు' గా మాఱియుండునని యూహా పోషముచున్నది.....)" (సూ. రా. ని). 'ఇచ్చు' పూర్వరూప మనుటకుఁ దగిన బలమగు నిదర్శనములు మాపలేదు. "ఇంచు" నుండి 'ఇచ్చు' జనించుట సహజము. (వై. పా. 3ఓర విమ). పరిశీలింప నిట్టిసామ్యము ఘుణాక్షరన్యాయముగఁ గల్గుచున్నదనియు నిది హాస్యమగు కాగనియుఁ దోఁచెడిని. 'ఇచ్చు' నకు మూలము 'ఈ' అనునది. 'ఇంచు' నకు మూలము 'ఇన్ = మాధుర్యము.' అనునది.

ధాతుత్వ వివక్షయైన ఇంచుగాగమోభవతి - తత్ర - అస్తమ్ - అహమ్ - అంతర్ - ఇత్యాదయ్యవ్యయానాం సుఖ - కరుణా - వర్ష - మత్సర - పల్లవాదీనాం సుబంత తత్సమానాంచ ఉదాహరణస్యమ్. అస్తమించె నిత్యాదిరూపమ్. ఉరవడి - ఇను మడి - ముమ్మడి తురగలి - చెంగలి - తొలుకరి - తల్లడ ఇత్యాదిదేశ్య శబ్దానామపి ఏవమ్మాత్రే, క్లే వేచు గంతవ్యమ్.....అప్పగించె నతనిన్ ఇత్యాదీని తద్భవ శబ్దరూపా ణ్యత్రోదాహరణ మితి ద్దిక్ష్యమ్" (అహో. ౪౭౭-౪౭౮ పు). అని కవిశిరోభూషణుచున సుదాహరింపబడెను. పై నుదాహరించినరీతిని "కరుణా-పల్లవ" అనువానిని 'ఉరవడి' త్యాదిశబ్దములను నామధాతువు లనుటలో వివాదములేదు. శక్తినవాని విషయము విమర్శింపబడుచున్నది. "అస్తమ్ - అస్త - (అస+తమి) నాశే - అదర్శనేచ." "ఆహమ్ - అన్త - (ఆహ+అను) అహాభ్యా రాత్థే....." "అన్తర్ - అవ్య - అన్+తుడాగమశ్చ. మధ్యే....." (శబ్దస్తో) "అమే స్తుట్చ" (సి. కౌ. ఉణాది. 23౮ సూ.) "అను గత్యాదివిషు - అస్తా దరన్ సాత్ - తస్మి తుడాగమశ్చ" (బాలమ). వర్ష:—"స్యా త్యా వది హని కమి కాషిభ్యః సుః" (సి. కౌ. ఉణాది. 3౮౭ సూ.) "వ్యా వరణే.....పేభ్యః స ప్రత్యయ ఇత్యర్థః - వర్షమితి:—ప్రత్యయావయవత్వాత్ షత్వమ్" (బాలమ). (అహోబలపతి 'వర్షిల' అను నుపకృతి నుదాహరించి యిట నామధాతు పనుట వింత). మత్సర:—"కృ ధూమా దిభ్యః కిత్. శాహాంళ్ళా న్న షత్వమ్.....మత్సరః ....." (సి. కౌ. ఉణాది. 3౫3 సూ). "మత్స్రః - పు. మాత్సర్యే..... మాదన్యతి పరకృచ్ఛ్రే - వదీ హర్షే - కృ ధూమాదిభ్యః కితి సుః" (శబ్దా. చిం). అనుచొప్పున 'అస్తమ్ - అహమ్ - అన్తర్ - వర్ష - మత్సర' అనుశబ్దములు "ఉణా" ద్యంతములు గాన నవి కృదంతములు కామించి యుపకృతిధాతువులు కానేరవు. పరిణతి సంవృతులనుటకు బ్రసక్తియే లేమగదా. 'అస్తమ్ - అహమ్' అనువానిని సాధించు 'ఉణాది' సూత్రములు లేకున్నను "సజ్ఞాసు ధాతురూపాణి। ప్రత్యయాశ్చ తతఃపరే। కార్యా ద్విద్యా దనూబన్ధ। మేత చ్ఛాస్త్ర ముణాదిషు" (సి. కౌ. ఉత్తరకృత్. 3౧౬౯ సూత్రమునొద్ద). అను భట్టోజీచొప్పున శబ్దస్తోమ మహా నిధిలోశమున నట్టివి కల్పింపబడుటలో ననుపపత్తి లేదు. "కానిచేమాని (ఉణాది) సూత్రాణి శాకటాయనమునిని ప్రణీతాని. నతు పాణినా ప్రణీతాని.....ఉణాది ప్రత్యయాన్తాః శబ్దాః పాణినిమతే అవ్యుత్పన్నా ఏవ.....ఉణాదయో వ్యవ్యుత్పన్నాని ప్రాతిపదికా నీతి భాష్యే ఉక్తమ్" (బాలమ. సి. కౌ ఉణాది. ౧ సూ). పయిరీతి నుణాది ప్రత్యయాంతములు 'అన్యస్తా చ్ఛాతాతో రిత్యాది ప్రకృత

సూత్రమునకు విషయములని యహోబలపండితుడు తలంచి యుండును. ఇక 'సుఖ' శబ్దము "సుఖమ్ - న.....శోభనాని పరిపుష్టాని, ఖా నీంద్రియాణి యేన తత్." (శబ్దా. చిం.) అనుచొప్పున సమాసమగుటచే నయ్యది యుపకృత్యాది భేదత్రయమునఁ జేరదని యహోబలపం డుద్దేశించి యుండును. ఇట్లే 'దుఃఖ' శబ్దమునైతము "దుఃఖమ్ - న.....కష్టాని ఖా నీంద్రియా ణ్యస్మిన్" (శబ్దా. చిం.) అనుచొప్పున సమాసమై యనఁదగునుగాన నదియుఁ బ్రకృతసూత్రమున కుదాహృతి కానోపును. అట్లైన నహోబలపండితుఁడే సంవృతిథాతూదాహరణ పట్టికలో "దుఃఖం - దుఃఖ తిక్కృతౌ.....సుఖం.....సుఖ తిక్కృతౌ" (అహో. 2ఓ2 పు). అని యుదాహరించుటయెట్లు పొసఁగునని శంకింపరాదు. 'సుఖ - దుఃఖ' అనుథాతువులను గలవుగాన 'సుఖించు - దుఃఖించు' అనువానిని సంవృతులని చెప్పుటలోను విరోధము లేదు. మఱి యీ నీక్రింకిరితిగల ప్రక్రియ చొప్పున 'సుఖ - దుఃఖ' శబ్దములు కృదంతములును గల నఁదగునుగానఁ దన్నదృశ రూపము లుపకృతిథాతువు లగు నన్నను నవచ్చును "సుఖమ్ - న.....యద్వా - సుఖయతీతి (సుఖమ్) సుఖదుఃఖ తిక్క్రియాయామ్. చురాదిః - పచాద్యచ్" "దుఃఖమ్ - న.....యద్వా - దుఃఖయతీతి దుఃఖమ్ - సుఖదుఃఖ తిక్క్రియా యామ్ - చురాదిః - పచాద్యచ్" (శబ్దా. చిం). "నన్ది గ్రహి పచాదిభ్యో ల్యుణిన్యచః. (3-ం-ం3ర), "నన్ద్యాదే ర్ల్యుణ్ణిన్యౌ - గ్రహ్యాదే ర్ణినిః - పచాదేరచ్ - స్యాత్ ....." (సి. కౌ. కృదన్త. 3ర్ఓ పు).

పయిరీతి నహోబలపండితుఁ డుద్దేశించి యుదాహరించిన భట్టారకుఁడు పాణినిసాధించిన కృదంత సదృశరూపములె యుపకృతులని వచింప లేదుగదా. థాతువుపైని 'తిఙ్' భిన్న ప్రత్యయము నిల్చుటచే నేర్పడిన నామమెల్లఁ గృదన్తమె యనఁదగి యుండునుగాన నట్టి యుణాద్యంత ప్రాతిపదిక సదృశరూపములును నుప కృతులెయని భట్టారకహృదయమై యుండునని తోఁచుచున్నది. పాణినిమునియొక్క "ఉణాదయో బహులమ్ (3-3-ం) (సి. కౌ. 3ం౯ సూ) అను సూత్రమునకు విస్తరమె శాకటాయనమునిచే నుణాదులు విపులముగాఁ బ్రదర్శింపఁబడినంత మాత్రమున నట్టి యుణాద్యంత సదృశము లుపకృతులు కానేరవనుట యుక్తము గాదని తోఁచెడిని. ఈవున 'ఇంచుక్కు' చేరిన థాతువునందు మూలథాత్వర్థభానము లేకుండువానిని నామథాతువులుగ నంగీకరింపనగుననుటయె యుక్తమని యెఱుంగ నగును. సంస్కృతమునందును నామథాతువులు గలవు. "సుప ఆత్మనః క్యచ్ (3-ం-ం) ఇషి కర్మణః ఏషితృ సంబన్ధినః సుబన్తా దిచ్ఛాయా మర్థే క్యచ్ ప్రత్యయో

వాస్యాత్ - ధాత్వవయశ్చా త్సు బ్లుక్." "కృచిచ (2-ర-33) అస్య ఈత్ స్యాత్ - ఆత్మనః పుత్ర మిచ్ఛతి పుత్రీయతి... ....." (సి. కౌ. నామ. ఎఒ2-ఎఒశిర సూ). "పుత్రీయతీతి:—కృచి - పుత్ర +య - ఇతిస్థితే - ఈత్వే 'పుత్రీయ' ఇతి ధాతోఃలడాది రిత్యర్థః" (బాలమ). అసుబొప్పన "పుత్రీయి" మున్నగు ధాతువులనుండి "పుత్రీయించు" మొదలగు తత్సన్నిధాతువులను గ్రహించు సంప్రదాయము తెలుంగునలేదు. ఇట్లె "బిగిషించు - కారయించు" మున్నగురీతిగల సన్ - ణిజంతాది ధాతువులకును దెలుంగునం బ్రయోగము లేదు. "రక్షయతి" మున్నగు ణిజంతముల యర్థమును "రక్షింపించుచున్నాడు - రక్షింపఁజేయుచున్నాడు" మున్నగురీతిని ణిజర్థకములగు నించుగాగమాదులచే సంపాదించుకొనుటయే తెలుఁగు సంప్రదాయము. అట్లయిన "పుగాగమముతోఁ గూడిన సంస్కృత ణిజంతధాతువు ప్రయోగమరుదుగఁ గలదని యథర్వణుఁ డీక్రిందిరీతిని సూత్రించెను.

పుగాదికేత్యాది:—పుగాదిక విశేషస్య = పుగాగమాదికముతోఁ గూడిన రూపవిశేషముయొక్క సంగ్రహోఽపి = సంగ్రహణం సమ్మతము, క్వచి న్మతః = క్వాచిత్కముగా సమ్మతమగును. ఉదా:—స్థాపించు - స్థాధాతుప్రేరణరూపము. యథాప్రసిద్ధీతి సూత్రముచొప్పునఁ గేవల స్థా-జ్ఞా - మున్నగువానికి ప్రయోగము లేదు. "ప్రస్థాపించు = చక్కఁగా స్థాపనముచేయు" (శే - ర). సంస్కృతధాతువులలోఁ జురాదులకు స్వార్థమందును ధాతుసూత్రమునకును ప్రేరణమందును ణిచ్చు వచ్చును. అట్టి ణిచ్చుపరమగునపుడు పుగాగమ మాకారాంతధాతువుల కగును. అట్టి పుగాగమముతోడి ధాతువు తెల్లునఁ దత్సనుధాతువుగా నిల్చునని పైయథర్వణ వచనమునకుఁ దత్పర్యము. "అర్తి హ్రీ ల్లీ రీ క్ష్ణూయీ ఙ్ఘ్నూ యూ స్తౌం పుగ్లౌ (2-3-36) వీపాం పుక్ స్యాత్ ణౌ." (సి. కౌ. చురాది. ఎఒ2ం సూ). "అర్తి - హ్రీ - ల్లీ - రీ - క్ష్ణూయీ - ఙ్ఘ్నూయీ - ఆత్ - వీపాం ద్వ్యాద్యాత్ పఫీ." (బాలమ) (సూ. ఎఒ2ం). "ఆర్పయతి - హ్రేపయతి - ల్లేపయతి - రేపయతి - యలోపః - క్ష్ణోపయతి - ఙ్ఘ్నోపయతి - స్థాపయతి" (సి. కౌ. ణిచ్. ప్ర. ఎఒశిర2 సూత్రమునొద్ద). "ఆర్పయతి ఋధాతో రుదాహరణమ్. (ఋగతౌ)..... హ్రేపయతీతి 'హ్రీలజ్జాయామ్' ఇత్యస్యరూపమ్. ల్లేపయతీతి - ల్లీవిశరణే ఇత్యస్యరూపమ్. రేపయతీతి - రీక్ష్ణుయే ఇత్యస్యోదాహరణమ్ - క్ష్ణూయీశబ్దే - ఇత్యస్య క్ష్ణోపయ తీత్యుదాహరిష్యన్.....ఙ్ఘ్నూపయతీతి - ఙ్ఘ్నూయీ విధూననే..... .....ఆదత్తస్యోదాహరతి - స్థాపయతీతి....." (బాలమ). పయివానిలోఁ గొన్నిటికి "యథాప్రసిద్ధీత్యాది దర్థధర్వణకారికచొప్పునఁ బ్రయోగప్రసిద్ధి లేనందునఁ

దెల్లునఁ బ్రవేశము లేదు. 'అర్పించు - స్థాపించు - ప్రస్థాపించు - విజ్ఞాపించు - ఆజ్ఞాపించు' మున్నగువానికి సూత్రము ప్రయోగప్రసిద్ధి చూపట్టుచున్నది.

"క్వచిద్ధేతుయు క్తాత్ ధాతో ర్ణ్యిణమ్. ప్రస్థాపించె రాజన్యులన్. అర్థవేదయో రాపు గ్వక్తవ్యః. అర్థం కరో త్యాచష్టేవా అర్థాపయతీతి పాణినీయమ్. అర్థాపిం - ఉత్థాపిం - అధ్యాపిం." (అమో. రఓ పు). 'అర్థాపయతి' అనునది నామధాతువు. అమోబలపతి 'అర్థాపిం' అని సంస్కృతధాతువుగా నుదాహరించెనే కాని 'అర్థాపించెను' మున్నగువానికిఁ దెల్లునఁ బ్రయోగము కనఁబట్టదు. కాన నీసంగతమున "అర్థ వేదయో రాపు గ్వక్తవ్యః" (సి. కౌ. నామధా. ఓఓ2 సూత్రముకొద్ద. ం2ఓ2 వార్తిక). అనుదాని నుదాహరించుట యనావశ్యకము.

సంస్కృతంబున కంగలాదుల కించు కగు. ఓ3.

సంస్కృతధాతువుల కంగలాదుల కించుగాగమం బగు.

బాలవ్యా. పదించు - వచించు - త్యజించు - భజించు - అంగ
3ఓఓ I విష లించు. 'అంగల - అడక - ఆరగ - ఆవుల - ఉంక -
ఉగ్గడ - ఓసర - కార - గాల - జాడ - తిలక -
తులక - పంక - పరక - పలవ - అప్ప - ఒప్ప - ఆల -
ఇత్యాదు లంగలాదులు.

సంజీవని. 3ఓఓ I విష:— ఈసంబంధమున సూత్రనన్న యాంధ్రవ్యాకరణీయ మార్గము నుజ్జగించి పూర్వాపరమునఁ బ్రక్రియను నడపుచున్నాఁడు. సంస్కృతధాతువు నకును 'అంగల'దాన్యాదిక ధాతువులకును 'ఇంచు'గాగము మగునని సూత్రార్థము. ఇంచుకున్ కిత్తుగాన నట్టి ధాతువుల కంతావయవముగా నిల్చును. "పచ్ - పాకే" మున్నగువాని కించుకున్ చేరఁగా "పచ్+ఇంచు = పచించు" మున్నగు తత్సరు ధాతువు లేర్పడునని సూరియాశయము. (విస్తర.) ఈతనిమతమున నుపక్రత్యాది

విస్తర. 3ఓఓ I విష:— "ఈ యించు గాగమ యుక్తంబయిన 'ధరించు' ఇత్యాది ధాతువులందు నించుగాగము సంబంధి యికారంబుగాని యట్టి యికార యుక్త మల్లుగాని యితిగా నుండవచ్చును ..... కాన సప్పకవి వచనం బొప్పఁ దగినది కాదు....." (బా. గు. వ్ర. 3ఓఓ పుట. ద్వి. ము). అని యిట్లు గుప్తార్థ ప్రకాశికాకర్త విస్తరించి వ్రాసెను. 'ధరించు' మున్నగుచోటులం దించుగాగ మేకారంబునకు స్వరయతి నిల్పుట భారతాది ప్రాచీనకవి సమ్మతము కామించేసి యప్పకవి యొప్పలేదు. అట్టి యాతనిపద్ధతిని నిరసించుట యుక్తముకాదుగదా. మఱియు నీసందర్భమున నప్పకవీయములోని 'అభిన్నయతి - అభేదయతి' అనువానికిఁ

భేదములు లేవు. సూరి యుదాహరించిన నాల్గు తత్సమధాతువులును చింతామణి మతములో సంస్కృతిధాతువు లగుచున్నవి. పరిణతి ధాతువులను సంగ్రహించుట కయి బా. క్రి. ఒక సూత్రమును నుపకృతిధాతువులను సంగ్రహించుటకు బా. క్రి. ఒఒ మున్నగు సూత్రములను నుపదేశించినవాఁడయ్యెను. అట్టి ఒఒ మున్నగు సూత్రములచేత నుతించు - స్తుతించు - శయనించు - ఆలాపించు - ఆహారించు - సంతాపించు - ఆపాదించు - ప్రసాదించు - సంపాదించు - ఉత్పాదిల్లు - నివారించు - సంభావించు - అనురాగిల్లు - విచారించు - సంమానించు - మాయించు - పారించు - థ్యానించు - ఆచ్ఛాదించు - జీర్ణించు - ఆఘూర్ణించు - మొదలగు పరశ్శతములగు నుపకృతిధాతువులు సూరిపథమున సంగ్రహింపఁబడవయ్యె. అట్లగుటంజేసియే "నిర్జి నామంబుల కయ్యగాగమంబు గలుగదు" (బా. క్రి. ఒశి సూ) అని సూత్రించి "నుతించు-స్తుతించు ఈజ్ఞాపకంబుచేతనే నామంబులకు ధాతుత్వ వినష్టయం దించు గాగమం బగునని యొయ్యుఁగునది. శయనించు - పయనించు." అని వివరించుకొను నవస్థ సూరికి సంభవించెను. ఏమో యలంతిధాతువులు జ్ఞాపకసిద్ధములనుట యుక్తముగాని పరశ్శతములగు ధాతువుల నట్లు సంగ్రహించుట యుక్తమా? మఱియు నిట్లు ప్రాతిపదికములనెల్ల నిట్లు సంగ్రహించుకొనునపు డింకద్వేషించు మున్నగువానికై బా. క్రి. ఒఒ సూత్రము నుపదేశించుట సిద్ధసాధనమె యగుచున్నదికాదా? మఱియు నీతఁడిట్లు నామధాతువులను సృజించుట కారభించుటంజేసి కరుణాది కృదంతములనుండి 'కరుణించు' మున్నగు ధాతువులను 'పల్లవాది సమాసములనుండి 'పల్లవించు' మున్నగు ధాతువులను 'కృత్తద్ధిత సమాసాశ్చ' (౧-౩-౪౬) (సి. కౌ. ౧౭౯ సూ) అనుచొప్పున నామత్వము ననఁగాఁ బ్రాతిపదికత్వమును సంపాదించి సంగ్రహించుకొను నవస్థయు దుర్వారమగుచున్నది. ఇంతియ కాక "అంగలా" దులో 'గాల'మున్నగు వానితోపాటుగ 'పయన'మున్నగు వానిని జేర్చుకొనుటచే "పయనించు" మున్నగు ధాతువులు సిద్ధించుచుండఁగా నట్టి వానిని సైతము జ్ఞాపకసిద్ధములనుచు సంగ్రహించుకొనుదినుక్కు నేల పడెనో తెలియకున్నది.

గలభేదమును దెలిసికొనంజాలకయు "కాకుస్థ్యకయతి యనఁదగు। ....." అను ననంతుని పద్యములోని యుదాహృతులను సరిగ నర్థముచేసికొనఁజాలకయు నన్న కవి యట్టిపద్యము నభేదయతి కెట్లుదాహరించెనో గ్రహింపఁజాలకయు నీగుప్తార్థ ప్రకాశికాకర్త యప్పకవిని నిరసించుట—"బధిర శ్రవణంబునొద్దఁ బట్టిన శంఖ ధ్మానంబును స్మరింపఁజేయుచున్నది." (బా. గు. ప్ర. 3౫౭ పు). అని నిరసించుట యెంతయు శోచనీయము. అప్రస క్తమగుటచే నిట నద్దానిని విస్తరించి చూపలేదు.

శబ్దరత్నాకరాది కోశములలో "అంగలించు" అనుధాతు వుదాహరింపఁ బడలేదు. "అంగలార్చు" మున్నగువానినిబట్టి 'అంగలించు = దుఃఖించు' అను ధాతువు గ్రాహ్యము కానోపునని సూరి యుద్దేశించియుండును. శబ్దరత్నాకరాది కోశములలో 'అంగవించు' అనుధాతు వుదాహృతమైయున్నది. "అంగవించు - చే - అ - క్రి. ఉత్సహించు.....స - క్రి - అతిక్రమించు, సీ. ఈఱుణాజిత పద్మనితని నేక్రమమున, విఱుతపద్మము లంగవింపఁజాలు. (నై. ౫ ఆ. ౧౮౫ ప). (అంగలించు అని కొన్ని ప్రతులయందున్నది. ఆపాఠము శ్రుతికి విరుద్ధము .....)"(శ-ర).ఈశబ్దరత్నాకరపు ధోరణినిబట్టియు'అంగలించు'అనుధాతువుదాహరింపఁబడకుండుటంబట్టియు "అంగలాడు" లనుటకు బదులుగా "అంగవాడు లనఁదగునని శబ్దరత్నాకరకర్త తలంచినట్లు తోఁచెడిని. సీ. మొనలావులించి వాసన సల్లఁ బసిఁగొని, లేఁదేఁటిగము లేఁగులింపకుండ (నన్ని. కు. 3 ఆ. ౩౫౧). ఈపద్యభాగము సూ. రా. నిఘంటువున 'ఆవులించు' శబ్దమునొద్ద నుదాహరింపఁబడెనేఁగాని 'ఏఁగులించు' ధాతువె యుంకుఁ జూపఁబడలేదు. 'ఏఁగులించు' అనునది యపశబ్దమని తోఁచెడిని. ఇది సంస్కృత ప్రకృతి ప్రకృతిని తోఁచెడిని. 'ఏఁగులించు' అనునది యేకోశమునను లేదు, 'లేఁత' అను విశేషణము 'తేఁటు'ల కసంగతము. కాన "వే దేఁటిగము లంగవింపకుండ" అని కవిప్రయుక్తసారసుని తోఁచుచున్నది. అంగవించు = ఉత్సహించు = వచ్చు. గాల-తిలక మున్నగువానిని ధాతువ్యనుటకంటె "గాలము-తిలకము" మున్నగు నామములనుండియె 'గాలించు-తిలకించు' మున్నగు ధాతువుల సంగ్రహించుకొనుట యుక్తమునిఁ దోఁచుచున్నది. 'అడకించు' అనుదానికి 'అడకము' అను నామము కన్పట్టుచున్నది. "అడకము - చే - బి౯ - లోపల నడఁగినది, అంతర్భాగము. ద్వి. సామాన్యేంద్ర బృందము మాయలెల్ల । హరిమాయలోపల నడకములో....." (విష్ణు. పు. ౧ ఆ). (శ. ర). ఆరగ = ఆరఁగించు = ఆహరించు = తిను. "ఆరగించు = భుజించు, త్రాగు - ఆహారః" (వై. దీ). ఆవుల = ఆవులించు = జృంభించు. సూ. రా. నిఘంటువున 'ఆవలించు' అను ధాతువునైత ముదాహరింపఁబడెనుగాని "ఉత్వాత్వ" నిర్ణాయక మతిస్థానగత ప్రయోగము లభింపలేదు. ఆంధ్రభాషార్ణవకోశమె 'ఆవలించు' అను 'అ'కార ఘటితరూపమున కాధారము. జృంభించునప్పటి శబ్దమునియొక్క యనుకరణమె 'ఆవుల' శబ్దమని తోఁచెడిని. అట్టి 'ఆవులింత' లో 'అ'కారశ్రుతి యనుభవ విషయమునియుఁ దోఁచుచున్నది. ఉంక = ఉంకించు = లాల్చించు, వూను. ఉగ్గడ = ఉగ్గడించు = ఉద్ఘాటించు. "ఉగ్గడించు= శబ్దించు, స్తుతించు - ఉద్ఘాటనమ్" (వై. దీ). ఓపర = ఓపరించు = తొలఁగఁజేయు,

విడుచు. "ఓసరిల్లు - ఓసరు = ఒదుఁగు - అపసరణ" (వై. దీ). కార = కారించు. "కారించు సం - స - క్రి. బాధించు - పీడించు." (సూ. రా. ని). ఇట్లగుటచే నిది యాచ్ఛికధాతువుగా సంగలాదులలో నుదాహరింపఁబడుట ప్రమాదమని తోఁచెడిని. "కారణ - న.....కృష్ హింసాయామ్ - స్వార్థేణిచ్ - భావే ల్యుట్ - వధే.....కృషాఙ్ హింసాయామ్ - ణిచ్ - యుచ్ - టాప్ - కారణా - యాతనాయామ్ - స్త్రీ." (శబ్దస్తో). "కారికా - స్త్రీ.....యాత నాయామ్." (శబ్దస్తో) అనుచొప్పున "కారించు" అనునది సంస్కృత సమధాతు వనఁ దగును. "కాఙీయ = తీవ్రవేదనా - కారికా" (వై. దీ). అనుచొప్పున కారికా శబ్దభవమగు కాఙీయశబ్దము గన్పట్టుచున్నది. కాని "కాఙించు = పీడించు" అనుధాతువు కోశములలోఁ జూపఁబడలేదు. గాల:—సంస్కృతమందలి "గల భక్షణే - స్రావే" "గల క్షారణ" (భ్వాది. చురాది. శబ్దస్తో) అనుచొప్పున గల ధాతువు దీనికి మూలము కానోపును. దీనినుండి పుట్టిన కృదంతరూపములు కంఠార్థక గల శబ్దము మున్నగు నవ శబ్దస్తోమ మహాధిప్రభృతి ప్రసిద్ధ సంస్కృతకోశములలోఁ గన్పట్టుచున్నవి. అన్నాదిమము కంరమునుండి జాఱునుగాన నట్టి శబ్దములు సయుక్థము లగుచున్నవి. ఱాఁతోఁగూడిన బియ్యమును నీటిలోఁబోసి తొలను జార్చి బియ్యము తీయుటకు "గాలించుట" అను పదము వాడుకలోఁ బ్రసిద్ధమయి యున్నది. ఇట్టి యర్థమునుండియే "గాలించుట=వెదకుట" అను నర్థము గౌణముగా నేర్పడియుండ నగును. ఈయర్థమునకుఁ గవిప్రయోగములు గన్పట్టుచున్నవి. దీని ననుసరించియే గాలశబ్దము 'బడిశ'మను (మత్స్యబంధనము) గౌణార్థమునఁదుఁ బ్రసిద్ధమయ్యెనని తోఁచెడిని. ఈయర్థమునకును గవిప్రయోగములు చూపట్ట చున్నవి. దీని ననుసరించి 'నూతిలోని చేదను దీయు'ను'నుపకరణము'అనునర్థమును దీనికి వాడుకలోఁ బ్రసిద్ధమయ్యెనని తోఁచెడిని. ఇట్టి యర్థవికృతులు పెక్కులున్నను నాకారము దించుకేని మార్పు చూపట్టమిం జేసి 'గాలము' అనుశబ్దమునుగాని 'గాలించు' అనుధాతువును గాని వైకృతమనుట కవకాశము లేకున్నది. ఇంక వానిని దత్సమములనియే చెప్పక తీరకున్నది. ఈ యభిప్రాయమునకు హస్తావలంబముగా "కేశవమిశ్రుని నానార్థార్ణవ సంక్షేపమను కోశములోనిదనెడి సూ. రా. నిఘంటువునందలి యీ క్రింది వ్రాత గన్పట్టుచున్నది. "గాలము - సం - వి - అ - పుం - ని గళనము. ఆ ముదనము ఉమ్మెత్త. న. ని ఉమ్మెత్తకాయ. ఆ బడిశము - గాలము. (కేశ-ని)" ఇట్లుదాహరించియు సూ. రా. నిఘంటుకారులు -'గాలము - గాలించు' అనుశబ్దముల నాచ్ఛికములనుగా నుదాహరించుట వింతగానున్నది. శబ్దరత్నాకరమున నివి దేశ్యము

లుగా నుదాహరింపఁబడుటయె యీ సూ. రా. నిఘంటువు వ్రాతకు మూలమయ్యె నని తోఁచుచున్నది. గాలము = గాలాము శబ్దమునుసూత్రము వైకృతమునుగాఁ జూపి 'గాలించు' శబ్దము నట్లుచూపక సూ. రా. నిఘంటుకారు లాచ్ఛికముగా జూపుట నరయఁగా వారును దీనిని చేశ్యమని తలంచిరనియె విశ్వసింపనగును. సూ. రా. నిఘంటుకారులు తద్భవక్రియలను "ఉగ్గడించు - స - క్రి. (సం. ఉద్ఘుట్ .....)" అనురీతిని వైకృతములను జూపుచువచ్చుటచేఁ బైరీతిని వ్రాయవలసెను. "ఉద్ఘాటించు-ఘం-స-క్రి....."అనురీతిఁ దత్సమములను జూపుచుందురు. "గాలము దే-వి. చేపలను బట్టుటకు ఉక్కుకమ్మితో వంకరగాఁ జేసిన సాధనము, బడిశము....." (శే-ర). "గాలము = గాలాము. వి. (సం. గాలమ్. క. తుగ్గాళ్). ఁ చేపలను బట్టుటకు ఉక్కుకమ్మితో వంకరగాఁ జేసిన సాధనము, బడిశము.....ఁ సూతి లోని చేఁద మున్నగునవి తీయుట కుపయోగించు సాధనము (వాడుక)" సూ. రా. ని). "గాలించు - దే - స - క్రి ఁ బియ్యము లోనగువానిని సీళ్లలో పోసి ఱాళ్లు లేక శోధించు ఁ వెదకు....." (శే. ర). సూ. రా. నిఘంటువునఁ బైశబ్ద రత్నాకర విషయములె స్వీకరింపఁబడినవి. ఇంక వీని నాచ్ఛికములనుటకుఁ గొన్ని కారణములు గన్పట్టుచున్నవి. "గాలకాఁడు - దే - వి - (గాలము+కాఁడు) చేపలను బట్టువాఁడు - కైవర్తుఁడు. సీ.....గీ..... । ఆమిషము గాలకాని కెట్లట్ల.....(ఆను. ౫ ఆ. ౨౫౬)" (శే-ర) దీనినెల్ల స్వీకరించి సూ. రా. నిఘంటుకారులు "గాలగాఁడు"అని మాత్రమునూర్చి యుదాహరించిరి. ఈ తిక్కన ప్రయోగమునుబట్టి 'కా' ప్రత్యయాంత గాల శబ్ద మాచ్ఛిక మనవలసియున్నది. (అ-ఁ విష. చూ). "గాలాము - దే - వి. గాలమునొక్క రూపాంతరము. సీ. వాలారుగోరు పెన్ గాలాము సేసె నే, జేజే హిరణ్యాక్ష శికుకనుఁ గకు...(పాండు. ౫ ఆ. ౧౩౭)" (శికుక = మత్స్యవిశేష). (శే-ర) ఈవిషయములె సూ. రా. నిఘంటువునందును నుదాహరింపఁబడెను. "ఏతము = ఏతాము, లాతము = లాతాము, బొండ్లము = బొండ్లాము, గోతము = గోతాము." (బా. ప్రకీ. ౧౫ సూ. చూ). అనువానివలెనె యియ్యది యు నాచ్ఛికము కానోపు ననవలసియున్నది. పై పాండు రంగ మాహాత్మ్య పద్యమునఁ దీర్ఘమధ్యగాలాము శబ్ద మంగీకరింపవలసిన ప్రసక్తి యగపడదు. తగణమువలెనే భగణము సైతము సీసగణమెకదా. ఇంక సోమయాజి ప్రయోగములోని 'గాలకాఁడు' అనుచోట 'కా' ప్రత్యయము తత్సమములపై సైతము నిల్చునన్న పక్షమున నద్దాని కాచ్ఛికత్వము నంగీకరింపక తీరదనరాదు గదా. సూ. రా. నిఘంటుకారు లుదాహరించిన కువలయాశ్వచరిత్ర పద్యము

సైతము సరియగు ప్రమాణము కాఁజేయఁ. క. చాలఁ గుఱుగంటి మడుఁగుల । గాలాపు స్వోటలాడఁగా దొరికి బ । ల్మీలు.....(భువల. 3 ఆ 61వ). ఇందును "గాలఁపు స్వోటలాడఁగా" అ । వివిప్రయుక్తపాఠ మునఁదగును గదా. పయిన దర్శింపఁబడిన 'గాల' అనుధాతు బాచ్చికములకు సంగలాదులలోఁ బరింపఁబడుట సరిగాదని తోఁచుచున్నది. జాడ:—"చాడించు - చే - స - క్రి. ని కంపమొందించఁజేయు, ఇగిడ్డలు సీళ్ళలో వెసి జటు సిటు పొర్లించి యొత్తు" (శ.ర). తిలక:—"తిలకించు. చే - అ - క్రి. ని ప్రకాశించు.....ఆ స - క్రి - చూచు .....చూచు ర్థము ఆదిపురుల ప్రయోగములందు కానఁబడును." (శ.ర.) సూ రా. నిఘంటువునందును సిది యాచ్చికముగనే చూపఁబడెను. "తిలక - పు - (తిల+క్వన్. తిల ఇవార్థే ఖార్థే వా.....స్వనామఖ్యాతే నాసాదౌ థార్థే చన్దనాది విశేషకే - పు - న. ప్రథానే - ల్ల. రఘువంశాలలల ....." (శబ్దస్తో) అను నర్థములుగల తిలకశబ్దమా యిది యిరు లోకములోని ఎంగలసీమలున్నది. తిలకముచే ముఖము ప్రకాశించును. బొట్టును నిడుదనించి చూచి పెట్టుకొందుము. వెనుకకుఁ దిరిగియున్నవారు తిల ముగల ముఖభాగము లేపుటయె చూచుటలో సంభవించును. తుల :—"తులకించు-దే-అ - క్రి. ప్రకాశించు....." (శ. ర). పంక:—"పంకించు.....వై - అ - క్రి - చలించు" (శ. ర). "కంపించు = కంపించు - కమ్పుఁ" (వై. దీ.) (వ్యుత్పత్త్యయ విక్ళృప్తి). పరిక:—"పరికించు = పరీక్షించు - పరీక్షా" (వై. దీ.). పలవ:—"పలవించు = వై - అ - క్రి - పలవరించు....." (శ.ర). 'ప్రలాపించు' అను దాని వికృతరూప మునఁదగి యుండుటచే నిదియుఁ దద్భవ ధాతువె యనఁదగినను. ఒప్ప. ఒప్ప:—'అప్పించు - ఒప్పించు' అను నవియు 'అర్పించు' అనుదాని వైకృతరూపములె యనఁగనును గాని "అప్పించు" అను ధాతువు కోశములం దుదాహరింపఁబడలేదు. "ఒప్పించు, ఒప్పగించు (అప్పించు = ఇచ్చు).....క.....। ఒప్పించిన సిట్టు గట్టు నొఅవలుగా.....(వి గా. ర ఆ. 3ఓ)" (సూ. రా. ని). ఆల:—"ఆలించు = ఆలఙ్కించు (విను) = ఆలఙ్కమ్" (వై. దీ). ఇత్యాదులనుబట్టి "ఉఱవడి - ఇసుమడి - ముమ్మడి (తురగలి) చెంగలి - తొలుకరి - తెల్లడ ఇత్యాది" (అమో. ర2ఓ పు). మున్నగునవియు సంగలాదుల లోనివే యని యొఱుంగునది.

ప్రయోగములు:—క. గర్వించి పటికి తగు, నీ । గర్వము భుజవీర్యమును బ్రకాశంబుగ నీ । పర్వతవివరము తెర్చి వి । గర్వింపుము చూత మనిన గోత్రభిదుండున్ (ఆది. ఓ ఆ. 3ఓ8). "విగుర్వించు - దే - స - క్రి. (విఱుచు + విఱుచు =

విగుర్వించు) చక్కగావిఱుచు. క. గర్వించి పలికితిని....." (శ. ర). ఇట్లు దీనిని దేశ్యమనుట ప్రామాదికము. "గుర్వ్వర్థమే గర్వ్వ మొదే" (కవికల్పద్రుమము). అనుచొప్పున 'గర్వ్వ' అను సంస్కృతధాతువు గలదుగాన 'విగుర్వించు' అనునది సంవృతిధాతుదే యనఁదగును. క. తనకుం దోడ్పడి యని నొ । చ్చినవానింగాంచి కడఁగి చేష్టింపక యున్న.....(భాంతి. ఆ. ర.ఆ ప). క. నా చేహంబునఁ బుట్టిన। యావిసుతున్ విసుగ నెట్టులఁ నాత్మజులం । గాదనక ఘాతించు దయా దూరులు గలరె యిట్టు లన నీకగునే (ఆర. ం ఆ. ఓ3). క..... । ఘాతింపఁగ .....(హరి. పూ. ం ఆ. ం). శా. ఆరూఢోరగవైరియైన శతపత్రాతుం బ్రవీఱించి.....(ఉ. హరి. ఓ ఆ. ంఆఓ). ద్వి. ఱట్టిద కాక యహంకరించి నను (బస. ర ఆ. ఓఓం). క. కొనియాడి కథింతు నీదు కోరిక యలరన్ (హరి. ఉ. భా. ఓ ఆ. ం). అధ్యక్షించున్ (కాశీ. ం ఆ. ంర ప). ఆహారి చు. (కాశీ. ఆ ఆ. ం). (నై. ం ఆ. ంఆ3). అహంకరించు (జైమి. ఆ ఆ. ర3). సీ....అత్మ యంబున బ్రహ్మాండ మాస్వదించు (కాశీ. ఓ ఆ. ం). (ఓ ఆ. 3ఓ). కం. క్రతు పరులు నన్న సగ సం । స్తుతించి ఫలముందఁ గంద్రు.....(అశ్వ. 3 ఆ. ర ం ప). గీ. అమరపతిఁ దొట్టి వేల్పుల నవమతించె (ఆర. ర ఆ. ర ం ం ప). చ..... ధర్మసుస్థిత మతినైతి నన్ననుమతింపు గుణాకర పోయి వచ్చెదన్ (ఆర. ఆ. ంరర). శా.....రాత్రియా । నచ్చో నెప్డు శయించు (శాంతి. ఆ ఆ. ఆ33). సీ..... ఆ-వె. బ్రహ్మచర్యమునకుఁ బరమాయు వుపవాస । ములకుఁ జిత్తశుద్ధి, ఫలజలంబు । లాహారించి (ఆహారించి = తిని) యునికి కాధిరాజ్యము పత్రి । భక్షితకు దివంబు ఫలము లధిప (ఆను. ం ఆ. ంర3). ద్వి. శ్రీరమ్యముగ నలంకారింపఁ బంచి (బసవ. ఆ ఆ. ఆ2). శా. చండావాతమునం దటద్రుమము లుచ్చాటించి.....। డిం డీరాంతర వీచులం బెనుప నుడ్డీనించె.....(హరి. పూ. ఓ ఆ. ం ంఓ). క..... .....శౌర్యాది గణో । జ్జ్వలులు విశేషించి మదీ । యులు మీరొక (హరి. ఉ. భా. ం ం ఆ. ఆ33). క.....భూతే । శ్వరు వినుతించి సమా ప్తిం । చిరి.....(హరి. పూ. భా. ఓ ఆ. 2 ం). అంగలార్చులకు:—అంగలశబ్దవిషమున నీవఱి కుదాహరింపఁబడెను. "ఆరగించు - ఓరరించు - ఉగ్గడించు - పంకించు - ఖరికించు - పలవించు - అప్పించు - ఒప్పించు - ఆలించు" అనునవి వైకృతధాతువులనియు 'కారించు - గాలించు - తిలకించు' అనునవి తత్సమధాతువులె యనియు నీవఱి కెవ రింపఁబడెను. చ. వినయను డగ్గఱున్ సయిఁపఁ కెంతయు (హరి. పూ. ం ఆ. ం2 ం ప). (సహించు—వికృతులు - సయించు=సయిఁచు = సైఁచు). ద్వి. అవతారు వేద వేదాం

తావగమ్య । అవథారు విన్నపం బాశ్రితసులభ (బసవ. ౨ ఆ. ౫౯౫). (అవధరించు—వికృతి—అవథారు. దీనిని 'అవదారు' అని యంగీకరించుటుచితము. 'థా' అను మహాప్రాణము ప్రాసఘటితముగఁ బ్రయోగములందుఁ గన్పట్టలేదు. కాని లాక్షణికులెల్ల దీనిని వర్గచతుర్థముతోనె యుదాహరింతురు. "అవథారు దేవి ఇతిరూపమ్. అవధరింపుము ఇతి తదర్థః" (అహో. ర౬౯ పు). "అవథారు - వై-గ్రా-ని. వినుము. (దీనిని వర్గ తృతీయయుక్తముగాఁ జెప్పవచ్చునుగాని ప్రయోగములయందంతట నిశ్లేయున్నది)." (శ. ర). (అట్టి ప్రయోగములను జూపలేదు). "అవథారు - అవ్య. (సం. అవథారయ. క. అవధారు). అవధరింపుము - వినుము..... సీ. అవథారు దేవ మథ్యాహ్న సంధ్యావేళ.....(నైష. ౮ ఆ. ౬౧౩ ఆ. ౧౩౦. ఉ. రా. ర ఆ. ౩౮౨)....." (సూ. రా. ని). క.....కదిసి ననున్ గడిమిన్ । మానుప దిక్కు గలిగినన్ । రాని మ్రొలుగింపు మీ మొనం గలవారిన్ (కర్ణ. 3 ఆ. ౩౧౩ ప). (ఎలుఁగు = కంఠధ్వని - పిలుచు). సీ. ఇనుఁ డున్న దెస నుండి యెలుఁగింపఁ దొడఁగెఁ బక్షులు.....(ఆర. ౬ ఆ. ౧౯౪). మొ. "అడకము - దే - విణ - అంతర్భావము - లోపల నణఁగినది. ద్వి. నానామాయారేంద్ర బృందము మాయలెల్ల । హరి మాయలోపల నడకమల్" (విష్ణు. పు. ౧ ఆ). (శ. ర). క. ముసురుకొను జర భరంబున । నసు రుసురై యున్న మమ్ము నడకించితి.....(మనుచ. ర ఆ. ౭౪ ప). "ఉంకు - దే - అ - క్రి. ఎగురు. గీ. నీర మంచిన సొరకాయ యొగసినట్లు । ..... । ఉంకు చెండు విధంబున..... డాఁటె నిట్టే. (ఉ. హరి. ర ఆ. ౩౨ ప). దీనినిబట్టి. 'ఉంక' అనుటకంటె 'ఉంకు' అనుట యుక్తుని తోఁచెడి.

ఇ - ఉ - బుల కించుక్కు పరంబగునపు డయు గవు గ
రుక్కులగు. ౬౪.

బాలవ్యా
3వ II విష. జి - జయించు, నీ - నయించు, ద్రు - ద్రవించు, లూ - లవించు, ధృ - ధరించు, తృ్వా - తరించు.

సంజీవని. 3వ II విష:—ఆయుక్+అవుక్+అరుక్ = అయు గవు గరుక్కులు. ఇ - ఉ - బుల కనఁగా "ఇ - ఉ - బు" అనునవి తుదినిగల ధాతువుల కించుక్కు పరంబగునపుడు వరుసగా "అయుక్కు - అవుక్కు - అరుక్కు" అనునవి యాగమంబు లగునని యర్థము. అయుగాదులు కిత్తులుగాన ధాతువున కంతాగమము లగును. 'ఇ - ఉ - బు' అనునవి తపర కరణము లేకుండ నిర్దేశింపఁబడినవి గాన వాని దీర్ఘములు తుదినిగల ధాతువులకును నంతాగమము లగునను నర్థము

లభించును గావున నించుకుఁ బరంబగునపుడు 'ఇ - ఈ' లు తుదినిగల ధాతువులకు 'అయ్' అనునదియు, 'ఉ - ఊ' లు తుదినిగల ధాతువులకు 'అవ్' అనునదియు, 'ఋ - ౠ' లు తుదినిగల ధాతువులకు 'అర్' అనునది యును నంకాగమములగు నని సూత్రార్థము. "అయవర న్వితైవ భవే" త్తను చింతామణి యుపదేశించిన 'అయవర్' పరిణతి ప్రక్రియయే యిందు సూత్రింపఁబడెనని యెఱుంగునది. ఉపక్రమ్యతుల కృత్ ప్రత్యయ పరకత్వమునందు ధాతువు తుది స్వరమునకు వచ్చు గుణమును దర్వాత నగు 'అయ్' మున్నగు సంధికార్యములును నిట్లు నిర్వహింపఁబడెను. ఇంక లఘూపధంబులకగు గుణాదేశ మెట్లును బా. క్రి. ఒఒ సూత్రమున నుపదేశించుచునే యున్నాఁడు. ఇట్లు మార్గాంతరమును ద్రొక్కుటచే· గల్గిన లోపములను 3౨౬ I విషయమునఁ గొన్నిటిని జూపియే యున్నాను. ఇంకను 'యథాప్రసిద్ధి ధాతూనాం । ప్రయోగః సమ్మతో భవే' త్తను రీతిని సూత్రి వచింపమిఁజేసి ప్రకృత సూత్రము చొప్పున 'ను' మున్నగు ధాతువులనుండి "నవించు" మున్నగు ధాతువులు సాధువులై యను నపసిద్ధాంతము దుర్వారమై యగుచున్నది. మఱియు, బా. క్రి. ఒళి సూత్రము - 'నిర్జి నామంబుల కయుగాగమంబు గలుగదు' - మున్నగు సూత్రములనుపదేశించుకొను ప్రక్రియా గౌరవమును గల్గుచున్నది. ఉదా:—'జి' ఇది 'ఇ' కారాంత ధాతువు - దీనికి 'అయ్' అను నాగమము రాఁగా 'జి+అయ్+ఞించు' అని యగును. 2ళి విషయము చొప్పున నిత్యముగు నపవాది స్వరసంధి కల్గఁగా 'జయ్+ఞించు = జయించు' అను తత్సరు ధాతురూప మేర్పడును. ఇట్లే - 'నీ+ఞించు = నీ+అయ్+ఞించు = నయించు' అను ధాతురూప మేర్పడును. ద్రు - ద్రవించు, లూ - లవించు, ధృ - ధరించు, త్వ్రా - తరించు - మొ. అనుభవించు - సంభవించు మున్నగు చోటులందును నిట్టి రీతినే రూపసిద్ధి నెన్నునది.

నిర్జి నామంబుల కయు గాగమంబు గలుగదు. ఒళి.
బాలవ్యా. నిర్జికి నామధాతువుల కయుగాగమంబు గలుగదు.
3౨౬ III ౫౫ నిర్జించు - నుతించు - స్తుతించు. ఈ జ్ఞాపకంబుచేతనే నామంబులకు ధాతుత్వ వివక్షయం దించు గాగమం బగునని యెఱుంగునది. శయనించు - పయనించు.

సంజీవని. 3౨౬ III విష:—నిర్జి యనఁగా 'నిర్' అనునది పూర్వమందుఁగల జి ధాతువు, నామంబనఁగాఁ బ్రాతిపదికము. "నామము లనఁగా ధాతువులనుండి గలిగిన నామవాచకములు" (బా. సా. పే. ర3ర పు). అను నిర్వచనము సరికాదు. ఇది యింగ్లీషు సంపర్కమున వచ్చిన శబ్దము. నామవాచకమునఁగాఁ బేరిని దెల్పునది.

వేరును దెల్పునవి మాత్రమేకాక విశేషణ సర్వనా మావ్యయములెల్ల నామములే ప్రాతిపదికములేకదా. నిర్ పూర్వక 'జి' ధాతువును 'నుతి - స్తుతి' మున్నగు నామ ధాతువులను 'ఇ' వర్ణాంత ధాతువులైనను వాని కించుగాగమము పరమగునపుడు 'అయుక్' అనునది రాదని సూత్రార్థము. ఉదా:—నిర్జించు - నుతించు - స్తుతించు - మొ. 'నిర్జయించు - నుతయించు' మున్నగు ననిష్టరూపములు గల్గనేరవని తాత్పర్యము. భా. శ్రీమాన్నా భయ మప్రమాదమున నిర్జించున్ దృఢస్వాంతు డై (శాంతి. ౫ ఆ. ౧౧౬). ఉ.....పరురంబుగోన ని । ర్జింతునకాక యంచు వికసిల్లె.....(ఆర. ౬ ఆ. ౫౦).

బా. క్రి. ౬3 సూత్రముచొప్పున సంస్కృతధాతువులకును నంగలాద్యాచ్చిక ధాతువులకును మాత్రమే యించుగాగమము విధింపబడుటంజేసి 'నుతి - స్తుతి' మున్నగు సంస్కృతనామముల కించుగాగమప్రాప్తియే లేకున్నను నట్టివానికి ధాతువులకు విధింపవలసిన యాంగాగము నిషేధము వచింపబడుటంజేసి నామములకును ధాతుత్వ వివక్ష చేయనగు నను నర్థ మీ సూత్రముచే జ్ఞాపకవిషయ మగుచున్నది. కావున నామంబులకును ధాతుత్వ వివక్ష చేసి ధాతువులకువచ్చు కార్యములను ఘటింపవగునని "ఈజ్ఞాపకంబుచేతనే....." ఇత్యాదినాక్యముచే సూరి వివరించినవాడయ్యెను. ఏనిచే - 'నుతి - స్తుతి' అను 'ఇ' వర్ణాంతధాతువులేకాక పెక్కు నామములు ధాతువులగుచున్నవని విశదపఱుచుట కుదాహరణాంతరము లియ్యఁబడుచున్నవి శీ - ధాతు ల్యుడంత రూపమగు 'శయన' శబ్దమునుండి 'శయనించు' అను నాము ధాతు చేర్పడుచున్నది. సూరి 'పయనించు' అనుదానిని నామధాతువుగా నుదాహరించుట సరికాదని తోఁచెడిని. 'అడకము - తిలకము' మున్నగు నాచ్చిక శబ్దములనువలెనె ప్రయాణశబ్దభవమగు 'పయనము' అనుదానిని సయితము 'అంగలాదుల' లోఁ జేర్చి సాధించుకొనుట యుక్తము అనన్యగతిక స్థలములందు మాత్రమె నామములకు ధాతుత్వ వివక్షచే ధాతుత్వమును జ్ఞాపకసిద్ధముగా నంగీకరించుట యుక్తముగదా. కాన నిట సంస్కృతనామములకువలెనె యాచ్చికనామములకు ధాతుత్వ వివక్ష చేసికొని కొన్ని యగతికములగు "ఎదురు+చు = ఎదురుచు - చిగురు+చు = చిగురుచు" మున్నగు రీతిని 'చుగాగమము' (బా. క్రి. ౭3 సూ) చేర్చిన ధాతువులను సాధించుకొనుట యావశ్యకము. (బాల. ప్రకీ. ౨౦ సూ. చూడుము.)

సంస్కృతంబునకు లఘూపధంబున కించుకు పరంబగు
నపుడు గుణంబగు. ౬౬.

3.౩౬ IV విష. బాలవ్యా.

ఆ - ఏ - ఓ - ఈ మూడును గుణంబులు నాబడు. ఋష్టానికంబను గుణంబు రపరంబయిన యుండు. సంస్కృత ధాతూపధలకు ఇ - ఉ - ఋ - అనువానికి సొరిదిని ఏ - ఓ - అర్ - అనునవి యించుక్కు పరం బగునపు డగునని యొఱుంగునది. ఛిద్ - ఛేదించు, భిద్ - భేదించు, ఘుష్ - ఘోషించు, పుష్ - పోషించు, వృష్ - వర్షించు, హృష్ - హర్షించు.

సంజీవని. 3.౩౬ IV విష:—ఇంచుక్కు పరమగునపుడు లఘూపధంబగు సంస్కృతధాతువు నుపధయగు స్వరంబునకు గుణాదేశం బగునని సూత్రార్థము. బా. క్రియా. ౧ సూత్రమగు. 'ధాతువునకు' అనునది యనువృత్తికాగా దానికి ధాతూ పధలకని యర్థముచేయుచు సూరియే 'సంస్కృత ధాతూపధలకు' ఇత్యాదివాక్య ముచ విపరించెను, సొరిది ననగా వరుసగానని యర్థము. కాన 'ఇ'కారమునకు 'ఏ' కారము 'ఉ' కారమునకు 'ఓ' కారము 'ఋ' కారమునకు 'అర్' అనునదియు నాదేశంబులగునని యొఱుంగునది. గుణాదేశస్వరూపము కల్పతరువున 3.౩౬ విష యమున విశదీకరింపబడెను. ఆవిషయమునే సూరియు 'అ - ఏ - ఓ' ఇత్యాదివాక్యమున వివరించెను. ఉపధ యనగా "అలో ఽన్త్యా త్పూర్వ ఉపధా" (౧-౧-౬౫). "అన్త్యాదలః పూర్వో వర్ణ ఉపధాసంజ్ఞః స్యాత్" (సి. కౌ. అజం. ౩౮౯ సూ) అనుచొప్పునం దుదివర్ణమునకు ముందటి యక్షర ముపధ యనం బడును. ఉదా:—'ఛిద్' మున్నగు సంస్కృతధాతువులు లఘూపధంబులు. తుది వర్ణమగు దకారమునకు ముందఅనున్న ఛకారముమీఁది 'ఇ'కారము 'ఛిద్' ధాతు వులోని యుపధాక్షరము - సంస్కృతమునఁ బొల్లు హల్లు పరమయియున్నను పూర్వ స్వరము గురువు కావేరదనియు నది లఘువే యనియు నీవఱకు (విస్తర. I. 3o IV విష) విశదీకరింపఁబడెను. కావున నట్టి 'ఛి' వర్ణముమీఁది 'ఇ'కారమునకు 'ఏ'అను గుణాదేశము రాఁగా 'ఛే' అగును. ఛిద్+ఇంచు = ఛేదించు. ఇట్లె "భిద్+ఇంచు= భేదించు, ఘుష్+ఇంచు = ఘోషించు, పుష్+ఇంచు = పోషించు, వృష్+ఇంచు = వర్ష్+ఇంచు = వర్షించు, హృష్+ఇంచు = హర్షించు." అనువాని ప్రక్రియ నరయు నది. 'పీడ్ - భూష్' మున్నగునవి లఘూపదంబులు కామించేసి గుణాదేశంబు రాదు. పీడించు - భూషించు - మొ. ఉపసర్గములతోఁ గూడినను నిట్టిరూపములు గల్గును. ఆమోదించు - సమ్మోదించు - మొ. సంతాపించు మున్నగు నుపధృతు లకు వెనుకఁజెప్పిన (బా. క్రి. ఓఓ సూ) జ్ఞాపక శాస్త్రపద్ధతియొ గతియని సూరి పథమున నెఱుంగునది.

సృశికి గుణంబు విభావ నగు. ఓ.

స్పర్శించు = స్పృశించు.

లిఖ భుజ రుచ కృశంబులకు గుణంబులేదు. ఓ.

బాలవ్యాకరణ వివరణము. లిఖించు - భుజించు - రుచించు - కృశించు. కుచ ధాతువునకు గుణంబు లేదని యొకండు వక్కాణించె నది

3.అ V విషయము. గ్రాహ్యంబు గాదు.

సృజికి నిర్మితిని గుణంబులేదు. ఓ.

చతుర్ముఖుండు ప్రజలను సృజించె. అతండు విషయం బుల విసర్జించె.

సంజీవని. 3.అ V విష:—ఈ సూత్రంబులకు గుణం బెల్లయెడలను గన్పట్ట కుండుటచేఁ గల్లు దొన్ని విశేషములను సూరి మూఁడుసూత్రములతో వివరించెను. 'స్పృశ్ +ఇంచు' అనుచో గుణంబు వైకల్పికంబు - స్పృశించు - స్పర్శించు. లిఖ - భుజ - రుచ - కృశ ధాతువులకు గుణము రాదు. లిఖ్+ఇంచు = లిఖించు, భుజ్+ ఇంచు = భుజించు, రుచ్+ఇంచు = రుచించు, కృశ్+ఇంచు = కృశించు. బా. క్రి. ఓఓ సూత్రముచొప్పున వీనికి గుణంబు వచ్చిన "లేఖించు - భోజించు - రోచించు - కర్శించు" అను నపశబ్దములు గల్లునుగాన నట్టివాని నీసూత్రముచే సూరి నివారించెను. సృజ్ ధాతువునకు నిర్మించు అనునది యర్థముగనపుడు గుణంబు లేదు. సృజ్+ఇంచు=సృజించు = సృష్టిచేయు. క. ఏవిధి సృజించు లోకము! లే వాఁడు... (శాంతి. ఓఆ. రు.అ ప). 'వి' అనుదానితోఁ గూడునపుడు దానికి విడుచుట యను నర్థముకల్గును. వి+సృజ్+ఇంచు=వి+సర్జ్+ఇంచు=విసర్జించు=విడుచు. సం+కుచ్+ ఇంచు=సంకోచ్ + ఇంచు=సంకోచించు=వెనుదీయు. గుణాభావముతోడి రూపమును శబ్దశాస్త్రకారమున నుదాహరింపఁబడెను. ఈధాతువునకు బా. క్రి. ౧౭౧ సూత్రము చొప్పునఁ బ్రత్యేక ప్రయోగములేదు. "సంకుచించు-సం-అ-క్రి - సంకోచమునందు. ఎ.గీ. సుందరత్వమునకుఁ జోటిచ్చి తా సంకుచించె ననఁగఁ గడుఁ గృశించె నడుము (కవికర్ణ. ౧ ఆ)." (శ. ర). "సంకోచించు - సం - అ - క్రి - సంకోచమునొందు" (శ. ర). సూరివివరింపలేదుగాని, సంపూర్వక కుచ ధాతువునకుఁగూడ "ముణిఁగిపోవు" అను నర్థమున గుణంబు రాదనియు 'వెనుదీయు' అను నర్థమున గుణంబు వచ్చుననియుఁ జెప్పుట యుక్తమని తోఁచెడిని.

బాలవ్యా. సర్వంబునకుం బ్రేరణంబునం దించు క్కాగు. ౭౦.

3.అ VI విష. పచింపించు - వచింపించు - ఆవ్రలింపించు - వండించు - పండించు.

సంజీవని. 3౭౬ VI విష:—సర్వంబునకున్ = సర్వవిధములగు ధాతువులకును ప్రేరణార్థబుపం దించు గాగమం బగునని యర్థము. సర్వవిధములనుటచేత స్వార్థేం చు గాగమముతోఁ గూడిన సంస్కృతధాతువులకును, స్వార్థేంచు గాగమముతోఁ గూడిన యంగలాదులకును జదువు-వండు మున్నగు నాచ్చికధాతువులకును ప్రేరణార్థ మున నించుగాగమం బగునని తాత్పర్యము. ధాత్వర్థీభూత వ్యాపారము నొరు జకుపునట్లు వేఱొకరు ప్రేరించుట ప్రేరణార్థ మనఁబడును. వచ్+ఞించు = వచించు-స్వార్థేంచు గాగమ యుక్తరూపము. రాముఁడు సత్యమును వచించెను. కైక రాముని సత్యమును వచింపించెను. రాముఁడు సత్యము వచించునట్లు కైక ప్రేరించె నని యర్థము. 'వచించు+ఞించు' అనుచో బాల. క్రి. ౮౭ సూత్రమువలన ప్రేరణేంచు ప్రకరణత్వమున స్వార్థేంచుక్ చకారమునకు "ప" కారాదేశము రాఁగా "వచింపు+ఞించు = వచింపించు" అనురూపము సిద్ధించును. ఇట్లె - పచింపించు - రచింపించు - మొ. 'ఆవుల' అను ధాతువునకు బా. క్రి. ౬3 సూత్రమువలన నంగలాది స్వార్థేంచుక్కు రాఁగా "ఆవులించు" అని యేర్పడును. దానిపైన ప్రే రణేంచుక్కు సిల్చునపుడు స్వార్థేంచు ప్రకారమునకు 'ప' కారాదేశము రాఁగా 'ఆవు లింపించు" అను రూప మేర్పడును. ఇట్లె 'ఆరగింపించు' మున్నగు రూపములను సాధించుకొనునది. 'వండు - పండు' మున్నగు నాచ్చికధాతువులపైని ప్రేరణార్థ మున 'ఞించుక్కు' నిలువఁగా. వండించు - పండించు - మొదలగురూపములు గల్గును. ఆప్రేరణార్థంబునందలి కర్త కర్మంబగును. రాముఁడు పాఠమును జదివెను-గురువు రాముని పాఠమును జదివించెను. భరతుఁడు రాజ్యము నేలెను. రాముఁడు భరతునిచే రాజ్యము నేలించెను మున్నగుచోటులందుఁ గల్గు కారకవిభక్తుల విష యము ౨౩౬-౨౩౭ విషయములందు విస్తరింపఁబడెనుగాన నిట ప్రాయలేదు. "తత్ర తృతీయా షష్ఠీచ। విభక్తీ కర్మతే ఉభే" అను సధర్వణకారిక ప్రేరణార్థవిషయ కమై యనియుఁ గర్మార్థవిషయకముగాఁ గవిశిరోభూషణాదులలో వ్రాయఁబడుట సరికాదనియు 3౧౯ విషయమునందును - విస్తర. ౨౩౭ విషయమునందును వి శదీకరింపఁబడెను. సంస్కృతవ్యాకరణమునఁ ప్రేరణార్థమున ణిచ్ ప్రత్యయము విధింపఁబడెను (చూ. 3౭౬ విష). కానఁ ప్రేరణార్థమును ణిజ్ధాతుసనియు వ్యవహా రింతురు. ప్రేరణార్థక ధాతుప్రయోగ విశేషములు సవిస్తరముగ ౨3౬ విషయ ముల ప్రదర్శింపఁబడెను. అంత-త ప్రేరణార్థక ధాతుప్రయోగములుసైత ముద టనె చూపఁబడెను. ఞించుగాగమము చేకొన్నను ప్రేరణార్థమును సైతము తెలుపు ధాతు వంతర్గత ప్రేరణార్థక మనఁబడును. క.....శిత శిర। ఏం

పరలు గురిసె నుగ్రబంధుర గతులన్ (విరా. ౫ ఆ. ౧౪౫). (కురిసెన్ = కురియించెన్ = కురియునట్లు చేసెను). ఆ-వె..... । కలయఁ బెరసినపుడు కలితనంబు । మెఱయుదురు.....(విరా. ౪ ఆ. ౩౩). (మెఱయుదురు = మెఱయింతురు). సుబ్యంతముపైని 'చేయు' ధాతువు నిల్చి ప్రేరణార్థమును బోధించును. చ. మద మడఁగించి భూపతిసమాజము నెల్లను నిన్నుఁ గొల్వఁజే । యుదునని వూని..... (ఉద్యో. 3 ఆ. ౨౮౦ ప). మొ.

అగతికంబు లగుభ్వాదులకింను యోగంబు లేదు.
౧౩౧. భూ-సృ - కృ - రేక్ - లోక్ - లోచ-పచి-లప -
ఇత్యాదులకు గతివిరహితంబులగు ధాతువుల కీభాషం
బ్రయోగంబు లేదు. ప్ర - పరా - అప - సమ్ - అను -
అవ - నిస్ - నిర్ - దుస్ - దుర్ - వి - ఆఙ్ - ని -
బాలవ్యా. అధి - అపి - అతి - సు - ఉత్ - అభి - ప్రతి - పరి -
3వ VII విష. ఉప - ఊరీ ప్రభృతులును సాఙ్గాత్ ప్రభృతులును
గతిసంజ్ఞాకంబులు. ప్రాదు లిరువదిరెండు నుపసర్గంబులు
నాఁబడు. ప్రభవించు - ఆవిర్భవించు - ప్రసరించు -
సంస్కరించు - భస్మీకరించు - సాఙ్గాత్కరించు - అతి
రేకించు - ఆలోకించు - ప్రపంచించు - ప్రలపించు -
ఇత్యాదు లార్య ప్రయోగంబుల నెఱుంగునది.

సంజీవని. 3వ VII విష:—అగతికంబులగు = గతిసంజ్ఞగల ప్రాదులతోఁ గూడని భూ. సృ. కృ. మొదలగు ధాతువుల కాంధ్రభాషయందుఁ బ్రయోగము లేదు. ఈ సూత్రములోని భ్వాదులు సంస్కృతవ్యాకరణ ప్రసిద్ధములగు భ్వాదులు కావు. భ్వాద్యదాదీత్యాది దశవిధ గణ ధాతువులలోనివి వెక్కు-ధాతువులు ప్రాదుల కూడిక లేనిచోఁ దెల్లునఁ బ్రయోగార్హములు కావని తాత్పర్యము. "ప్రాదులును ఊరి ప్రభృతులును సాఙ్గాత్ ప్రభృతులును గతిసంజ్ఞాకంబులు" అను సూరివాక్యము సరికాదు. ప్రాదులును 'ఊరీ-సాఙ్గాత్' ప్రభృతులును క్రియాయోగ మునసనఁగా క్రియతోడి సమాసమున గతిసంజ్ఞ గలవగునని చెప్పుట యుక్తము. ఊరి ప్రభృతులును సాఙ్గాత్ ప్రభృతులును వాని సమాసవిధులును 3వ కల్ప తరువున విస్తరింపఁబడెను. (విస్తర. 1). "ప్రభవించు - ప్రసరించు - సంస్కరించు -

---

విస్తర. 1 3వ VII విష:—సూరి ప్రాదు లిరువదిరెండిటిని జూపి యవియు "ఊరి" ప్రభృతులును సాఙ్గాత్ప్రభృతులును గతిసంజ్ఞాకంబులని వచించి కొన్ని

'అతిరేకించు - ఆలోకించు - సంస్కరించు - ప్రపంచించు - ప్రలపించు' అనునవి 'ప్ర-శమ్ - అతి - ఆ' అను ప్రాదులతో సమసించిన 'భూ - సృ - కృ' మున్నగు ధాతువుల కుదాహృతులు. "ఆవిర్భవించు - సాక్షాత్కరించు" అనునవి "ఊరి - సాక్షాత్పృభృతులతో సమసించిన "భూ - కృ" అను ధాతువుల కుదాహృతులు. ఆవిశ్శబ్ద మూ రీప్రభృతులలోనిది. ప్రాదుల కుపసర్గసంజ్ఞ ప్రసక్తానుప్రసక్తముగఁ జెప్పఁబడినదెకాని యిఁట దాని కావశ్యకత లేదు.

ప్ర+భూ - ప్రభవ్+ఞించు = ప్రభవించు = (పుట్టు) (భూ సత్తాయామ్). ("ఊరీ = ఊరరీ అవ్య. అఙ్గీకృతౌ" శబ్దా. చిం). ఊరీకరించు = అంగీకరించు.

ప్రాదులతోను, "ఊరీ - సాక్షా" తృప్రభృతులతోను సమసించిన ధాతువుల సుదాహరించి యుండఁగా గుప్తార్థప్రకాశికాకర్త ప్రాదులకు గతిసంజ్ఞను సూరి విధింప లేదనియు నుపసర్గసంజ్ఞను మాత్రమె విధించెననియు నర్థముచేసికొని యీ క్రింది రీతిని భ్రామాదికముగా వ్రాసెను. "మూలవాక్యంబునందు సూరిప్రభృతులకును సాక్షా తృప్రభృతులకును గతిసంజ్ఞయున్నట్లును ప్రాదులకు నుపసర్గసంజ్ఞ మాత్రమె యున్నట్లును విభజింపఁబడినరీతిని దోఁచుచున్నది. ఇచ్చట యుపసర్గశబ్దంబు గతి సంజ్ఞకుంగూడ నుపలక్షణంబు లేదా యీవాక్యంబునకు నీరీతిగా నన్వయించికొన వలయు....." (బా. గు. ప్ర. ౪౧౪ పు. ద్వి. ము). అని యీరీతిగా వ్రాసి యేదో యపమార్గమున నట్టియర్థము సంపాదించుటకుఁ గొంతగ్రంథమును వ్రాసెను. ఇటఁ బ్రాదుల కనావశ్యకముగు నుపసర్గసంజ్ఞ నుపదేశించి యత్యావశ్యకముగు గతి సంజ్ఞ నుపదేశింపకుండుటకు సూరి యున్మత్తుఁడు కాఁడుగదా ? "గతివిరహితంబులగు ధాతువుల కీభాషం బ్రయోగంబు లేదు" అని వ్రాసినవెంటనె "ప్ర - పరా....." మున్నగు నిరువదిరెండు ప్రాదులను సూరి యేల వ్రాసెనని గుప్తార్థప్రకాశికాకర్త తలంచెనో ? ఆశబ్దముల కచట నన్వయ సంబంధ మేగుని తలంచెనో ? పిదప నుదాహృతుల నిచ్చుటలో "ప్రభవించు - ప్రసరించు - సంస్కరించు" మొదలగు ప్రాదులతోఁ గూడిన భూ-సృ మున్నగువాని నేల చూపెనని తలంచెనో ? తెలియకున్నది. ఇట ననావశ్యకముగు నుపసర్గసంజ్ఞ వానికిఁ గలదని చెప్పుటకై ప్రాదుల నుదాహరించెనని ప్రకాశికాకర్త చెప్ప సాహసించునేమో ? అట్లయిన "ఊరి ప్రభృతులకును సాక్షా తృప్రభృతులకును గతిసంజ్ఞ నుపదేశించినపిదప నుపసర్గసంజ్ఞను వచించు సందర్భమున వానిని సూరి వేరొకాని యుండఁడా ? ఇంతకును సూరి "ప్ర - పరా....." మున్నగు నిరువదిరెండు ప్రాదులను వ్రాసి "ఈవి ప్రాదులు" అనియైన వ్రాయలేదే! ఆశబ్దముల కచట దేనితో సంబంధము గలదని గుప్తార్థప్రకాశికాకారుఁడు భ్రాంతి నందెనో తెలియకున్నది.

ఆవిర్భవించు = ప్రభవించు = పుట్టు. ప్ర+సృ = ప్ర+సర్+ఇంచు = ప్రసరించు = వ్యాపించు (సృ = గతౌ). సమ్+కృ = సమ్+కర్=సమ్+స్+కర్+ఇంచు = సంస్కరించు = చక్కఁజేయు. (కృఞ్ = కరణే). భస్మన్+కృ = భస్మ+చ్వి+కర్+ఇంచు = భస్మీకరించు = భస్మముగాఁజేయు. సాఙ్కాత్+కర్+ఇంచు = సాఙ్కాత్కరించు = ప్రత్యక్షముగు. అతి+రిచ్+ఘుఞ్ = అతిరేక+ఇంచు = అతిరేకించు = అతిశయించు. (రిచ = సంపర్కే - వియోగేచ). "అతిరేక - పు. (అతి+రిచ్+ఘుఞ్) అతిశయే - భేదే - ప్రాధాన్యే - ఆధిక్యేచ" (శబ్దస్తో) అనుచొప్పున "అతిరేకించు" అనునది "రిచ్" ధాతుఁబంధి యనుట యుక్తము. సూరి 'రేకృ' ధాతు సంబంధిగా నుదాహరించుట సరికాదని తోఁచెడిని. "రేకృ శఙ్కాయామ్" అను ధాతువునకు సంబంధి యున్నచో బ్రసిద్ధముగు 'అతిశయించు' అనెడి యర్థము సంగతము కానేరదు. "రేక - పు.....(రేక+అచ్) శఙ్కాయామ్ - నీచే - భేకేచ - (రేక+అ) సన్దేహే - స్త్రీ - టాప్" (శబ్దస్తో) అని రేకధాతుజ శబ్దార్థములు వెలయఁచున్నవి. ఆ+లోక+ఇంచు = ఆలోకించు = చూచు (లోకృ = దర్శనే). ఆ+లోచ+ఇంచు = ఆలోచించు = ఆలోచనముచేయు (లోచ దీప్తౌ) (లోచ దర్శనే). ప్ర+పచి+ఇంచు = ప్రపంచించు = విస్తరించు. (పచి వ్యక్తీకరణే). ప్ర+లప+ఇంచు = ప్రలపించు = జల్పించు - పలపించు (లప = కథనే). "ఇత్యాదు లార్ష ప్రయోగంబుల నెఱుంగునది" అనుటచేత గతిసంజ్ఞగల ప్రాదులతో సమసించిన ధాతువుల ప్రయోగము నార్ష ప్రయోగంబుల ననఁగా మహాకవి ప్రయోగముల ననుసరించి తెలిసికొనవలయునని తాత్పర్యము. ఈసూత్రముచేతనే "యథాప్రసిద్ధి ధాతూనాం। ప్రయోగస్సమ్మతో భవేత్" అను (3-అ పిష). నధర్వణకారికార్థమును సంగ్రహించుటకు బా. గు. ప్ర. కర్త యత్నించెను. కాని యీసూత్రము గతిసంజ్ఞగల ప్రాదులతో ఁగూడి ప్రయోగింపఁబడు ధాతువులను బ్రసంగించునదగుటచే నిందలి సూరివాక్య మట్టిధాతువుల విషయమునే వచింపఁగల్లునుగాని సంస్కృత ధాతువులెల్లఁ దెల్లున యిథేచ్ఛముగా బా. క్రి. 3-అ సూత్రములచొప్పునఁ బ్రయోగింపరాదనియు మహాకవి ప్రయోగానుసారముగా మాత్రమె సంస్కృత ధాతువులను దెల్లున వ్యవహరింపవలయుననియు నుపదేశించుచున్న "యథాప్రసిద్ధి ధాతూనాం। ప్రయోగస్సమ్మతో భవే" త్తనెడి యధర్వణ కారికయర్థమును సంగ్రహింపఁజాలదు. (వి సర). 11

విస్తర. 11 3-అ VII విష:—"ఈ సూత్రస్థమైన యగతికశబ్దమున కేకశేషముగాని లేక యావృత్తిగాని చేయవలయును. ఇపుడు గతిసంజ్ఞావిరహితములయిన భ్వాదులకు నిందుఁ బ్రయోగములేదన్న యొకయర్థమేకాక యగతికంబు లనఁగా

నశరణంబులు=కవిప్రయోగ శరణములుకాని భ్వాదులకు నీభావయందుఁ బ్రయోగంబులేదన్న యర్థాంతరమును నగును. కవిప్రయోగము లుండెనేని గతిసంజ్ఞా శబ్దగహితంబులైనను పాధువని ద్వితీయార్థ కాత్పర్యము. కనుకనే జయించు - ఈక్షించు - భ్రమించు - స్మరించు - హరించు - బోధించు - రక్షించు - ఇత్యాదులు రక్షితంబులయ్యె." (బా. గు. ప్ర. ౪౧౫ పు. ద్వి. ము). ఈవాక్యముల నరయఁగా "అగతికంబులగు భ్వాదులకనెడి ప్రక్నతసూత్రము (బా. క్రి. ౧౩౧ సూ) సంస్కృతధాతువులెల్ల గతిసంజ్ఞగల ప్రాదులతోఁ గూడినపుడే తెలుపఁ బ్రయోగార్హములగుననియు నిందలి భ్వాదులనునది సంస్కృత ధాతువులన్నిటిని దెలుపు ననియు గుప్తాగప్రకాశికాకర్త యపార్థముచేసికొనెనని స్పష్టపడుచున్నది. ఇది కేవలము భ్రాంతిమూలకము. సంస్కృతధాతువులెల్ల సాధారణముగాఁ దెల్గున నించుకుతోఁగూడి ప్రయోగార్హము లగుననియు కేవలకొన్ని మాత్రమె భూ - నృ - కృ - మున్నగునవి గతిసంజ్ఞగల ప్రాదులతోఁ గూడినంగాని ప్రయోగార్హములు గానేరవనియు నట్టి ప్రాదులతోఁగూడినను గూడకున్నను గొన్ని (ఉద్. భక్షణే. తనువి స్తృతౌ. కమ = కాన్తౌ. ఊధ = బుభుక్షాయామ్. పా = పానే - దా = దానే. ధా = ధారణే - మొ). తెల్గునఁ బ్రయోగార్హములె కావనియు (అనుబంధము) నట్టి విశేషములు మహాకవిప్రయోగ వేద్యములనియు నీయనకు బోధపడలేదు. బా. సా. పే. వ్యాఖ్యాతను సీ బా. గు. ప్ర. వ్యాఖ్యాతృ భ్రాంతి కొంత యావేశించిన దయ్యెను. "ప్రాదు లిపసర్గలు రెండు నుపసర్గములును నాఁబడు ననుటంజేసి వానికి గత్యుపపర్గస-జ్ఞలు రెండును గలవని యర్థము గ్రహింప వలెను. నాఁబడునను పదమునకు ముందటిసకుచ్చయ ను వర్ణము స్థిరము పరముగ లోపించెనుగాన నద్దాని నూఁతగఁ గొని....." (బా. సా. పే. ౪౧౫ పు.) మొదలగు నసంగత ప్రసంగము లట్టి భ్రాంతిచేతనే చేయఁబడిన వాఁడయ్యెను.

అనుబంధ. విస్తర. II 3౬౬ VII విమ:—'గమ్' ధాతువునకుఁ బ్రత్యేక ప్రయోగమున నించుగాగమయోగము భారతాది గ్రంథములలోఁ జూపట్టలేదు. కాని సోమనారాధ్యాదులు ప్రయోగించిరి. ద్విపద. గమియింపరానట్టి గమకంబు వాఁడు । గమియించువారికిఁ గడసూపువాఁడు. (బసవ. ౬ ఆ. ౪౦౨ ప). క.....శీ । తనగంబు గమించి షడా । నన జన్మస్థాన.....(భాస్క. బాలకాం. 3౫౭ ప). ఉ.....త్రిపథంబుల నిట్లు గమించెఁ గాన..... । .....త్రిపథగావ్యాయై.....(భాస్క. బాలకాం. ౪౫౯). సూ. రా. నిఘంటువున నీశబ్దము చూపఁబడెను.

రఞ్జతి ఘుట్యాదీనాం । బిన్దో ర్లోపస్తాపి లా వుభౌ
భవతః.(ఆం. చిం. క్రి. ౧3 కా. అహో. ర౯౦ పు).

నన్నయ తత్రోభయోర్భవేదే కో।లకార ఇతి కేచన (విక్ర.
ధర్వణీయము. క్రి. ౧3 కా. అహో. ర౯౩ పు).

3.82 విషయము. నతు ణౌ భవేచ్చ లోపో । ణ్యర్థే యో వర్తతే పరే
తస్మిన్ (ఆం. చిం. క్రి. ౧౮ కా అహో. ర౯3 పు).
తదన్తానాం క్వచి వైకల్యం స్యా । చ్ఛబ్దభేక్తిర్హి కా
దృశీ (విక్ర. క్రి. ౧౧ కా. అహో. ర౯౧ పు).

కల్పతరువు. 3.82 విష:—రఞ్జతీత్యాదిః—రఞ్జతి ఘుట్యాదీనామ్ = "రఞ్జ్ ఘుట్" మున్నగు ధాతువులయొక్క, బిన్దోః - చస్యాపి = బిందుపూర్వక చవర్ణమున కనఁగా "ఞించు" అనుదానిలోని 'ంచ్' అను భాగమునకు, లా - ఉభౌ = రెండు లకారము లాదేశములుగ, భవతః = అగును. కావున నించుగాగమ పరిశిష్టభాగ ముతో లడ్విత్వము కూడఁగా "ఞ+ల్+ఉ=ఞిల్లు" అని యేర్పడును. "రఞ్జ్+ ఞించు = రంజిల్లు = అను రాగిల్లు. ఘుట్+ఞించు = ఘుటిల్లు = కలుగు = సంభవించు" అను రీతిని రూపము లేర్పడును. 'రంజించు = రంజిల్లఁజేయు; ఘుటించు = ఘుటిల్లఁజేయు.' ఇవి ణిజంతములు ముందు సాధింపఁబడును. ("రన్జ రాగే..... ఆసక్తౌ - అక. భ్వాది.....రజతి.....ఘుటచేష్టాయామ్ - భ్వాది - ఆత్మ - అక.....ఘుటతే". శబ్దస్తో).

తత్రేత్యాదిః—తత్ర - ఉభయోః = ఆరెండు లకారములలో, ఏకో లకారః = ఒక లకారముమాత్రమె, భవేత్ = అగుననఁగా నిల్పుటయుఁ గలదని, కేచన = కొందఱు చెప్పుదురు. ఇది వైకల్పికమని భావము. 'ఉదా:—రంజిల్లు = రంజిలు, కంపిల్లు = కంపిలు - మొ.

నతు ణా విత్యాదిః—నతుణౌ = ప్రేరణార్థకేంచుకు పరమగునపుడు స్వార్థేంచు గ్భాగమునకు లకారద్వయాదేశము రాదు. మఱియుఁ బ్రేరణేంచు గాగ మునకును లకారద్వయాదేశము రాదు. ణ్యర్థే యః వర్తతే = ప్రేరణార్థమందు వర్తిల్లునట్టి యే యించుకు గలదో, తస్మిన్ పరే=అది పరమగుచుండఁగా, భవేచ్చ లోపః=స్వార్థేంచుకు నకు లోపమునైతము కల్గును. "రంజిల్లించు - రంజించించు - రంజింపించు" మున్నగు ననిష్టరూపములు కల్గనేరవని తాత్పర్యము. ఉదా:—రాజు జనులను రంజించుచున్నాఁడు = రాజు జనులను రంజిల్లఁజేయుచున్నాఁడు = రాజు జనుల ననురాగపడునట్లు చేయుచున్నాఁడని యర్థము. ఇట్టిరెండల, రాజు నద్భుత

వర్తనముచే జనులె స్వయముగా ననురాగపడుచున్నారను నర్థమున, ననఁగాఁ గర్మమునందుఁ గర్తృత్వ వివక్ష గల్గునపుడు, (దీనినె సంస్కృత వైయాకరణులు కర్మకర్త యని వ్యవహరింతురు) కొన్నియెడల ధాతుస్వారస్యంచు గాగమమునకు 'ఇల్లు' అనునది యాదేశమగునని ఫలితార్థము. ఇక్కె రాముఁడు శివధనువును భేదించెను (భేదిల్లఁజేసెను). దీని కర్మకర్తృత్వమున - "శివధనువు స్వయముగ భేదిల్లెను." అనినిల్చును. ("బాలస్యభావ సులభేన కుతూహలేన। కృష్టం ధను ర్భగవతో వృషభధ్వజస్య। తత్రానుషఙ్గిక మమజ్ఞళ మీదృశంకు। సంవృత్త మత్ర న మయా గణితస్త్వ మూసీః" అనర్ఘరాఘవము ర అం.) ఇట్టియెడల ధాతువు స్వయముగా సకర్మకమె యయిననను నకర్మకముగ నేర్పడుచుండును. ఈవిషయమును సంబంధించిన సంస్కృత వ్యాకరణవిషయము లిట నుదాహరింపబడుచున్నవి.

"కర్మవ త్కర్మణా తుల్యక్రియః. (3-౧-౮౭) కర్మస్థయా క్రియయా తుల్యక్రియః కర్తా కర్మవత్ స్యాత్.....కర్తు రభిహితత్వాత్ ప్రథమా - పచ్యతే ఓదనః - భిద్యతే కాష్టమ్ = (కట్టి భేదిల్లుచున్నది).....(సి. కౌ. కర్మకర్తృ. ౩౭౬౬ సూ.)."

"ధవత్ ధఘోఽఙే.....క్రియమాణంతు యత్ కర్మ। స్వయమేవ ప్రసిద్ధ్యతి। సుకరైః సైవ స్నిగ్ధైః కర్తుః। కర్మకర్తేతి తద్విదుః" (ముగ్ధ. ౬-౩౭ సూ). దీని దుర్గాదాసవ్యాఖ్యః—"కర్మస్థ భావధాతూనామేవ కర్మణాం కర్తృత్వవివక్షా. యథా - పచ్యతే ఓదనః స్వయమేవ, భిద్యతే కాష్ఠం స్వయమేవేత్యాది. ఆతిదేశిక మనిత్య మితిన్యాయాత్ కర్మస్థ భావధాతూనాం న స్యాదితి బోధ్యమ్. తేన భాద్యతే ఓదనః స్వయమేవ-గమ్యతే గ్రామః స్వయమేవ-ఇత్యాది న స్యాత్. తథాచ కర్మస్థ పచతే ర్భావః। కర్మస్థాశ్చ భిదాదయః। బుధస్తు భావః కర్తృస్థః। కర్తృస్థాశ్చ గమాదయ ఇతి ప్రాహుఃు. పచతే ర్భావ స్తణ్డులాదీనాం విక్లిత్తి స్తణ్డులాదిష్వేవ భవతి నతు పాకకర్తరి. ఏవం భినత్త్యాదే ర్భావః భేదాదిః కాష్ఠాదిష్వేవ నతు భేదాది కర్తరి. బుధే ర్భావో జ్ఞానం శిష్యేష్వేవ నతు గ్రన్థాదౌ. ఏవం గమాదీనాం భావః పాదచలనాది ర్గమనాది కర్తృస్థోవ నతు గ్రామాదా వితర్థర్థః"- దీనినిబట్టి సంస్కృత మున సకర్మక ధాతువులందే కర్మకర్తృత్వము గల్గునని తేలుచున్నది. 'రన్జ్-ఘుట్' మున్నగు నకర్మకముల యించుగ్భావమునకే లకార ద్వయాదేశము నన్నయచే విధింపబడెనుగాన వాని ప్రేరణార్థకత్వమందలి కర్మమునుబట్టి వానియందుఁ గర్మ కర్తృత్వమును బింటామణికర్త వివక్షించెనని తలంపవలెను.

పయిరీతినె తెల్లునందును సకర్మ కాకర్మకములకుఁ గర్తస్థభావధాతువులకు 'భిద్' మున్నగువానికే లకారద్వయాదేశము గల్గును. కర్తృస్థభావములకు బుధా

దులకు రానేరదు. రాజు జనులను రంజించుచున్నాడనఁగా రాజు జనులను రంజిల్లఁ జేయుచున్నాడు. రంజథాతుభావమును రంజనము జనులయందే యుండుటగాన రంజథాతువు కర్తృస్థభావ మనఁబడును. కావున "జనులు స్వయముగ రంజిల్లుచున్నారు" అని యగును. ఇట్లె రాముఁడు కట్టిని భేదించుచున్నాడనఁగాఁ గట్టిని భేదిల్లఁ జేయుచున్నాడనఁగా విఱుచుచున్నాడని యర్థము. ఇట 'భిద్' అనుదాని భావమును భేదమనఁగా విఱుగుట కర్మమగు కట్టియందే యుండుటగాని రాముని యందుండనేరదుగాన 'భిద్' ధాతువు కర్తృస్థభావ మనిపించుకొనును. కావుననే దాని యించ్ గ్యాగమమునకు లకారద్వయాదేశము గల్గును. కట్టి స్వయముగా భేదిల్లుచున్నది యను రూపము గల్గును. గంగ సముద్రమును సంగమించుచున్నది. ఇట సంపూర్వక గమిధాతుభావ మనఁగా సంగమము కర్తృభూతమగు గంగయం దుండును గాని సముద్రమం దుండునదికాదు గాన నది కర్తృస్థ భావధాతు వనఁబడుటగాఁ బట్టి దానియందు లకారద్వయాదేశము గల్గ దనఁగా "సముద్రము స్వయముగా సంగమిల్లుచున్నది" అను ననిష్టరూపము కల్గనేరదు. ఇట్టి వాడుకల పోలికలు సంస్కృతాంధ్రముల యత్యంత ప్రాచీన నిరూఢసంబంధమును విశ్వసింపఁజేయుచున్నవి.

తద్వతా మిత్యాదిః—తద్వతామ్ = అట్టి "ఇంచు - ఇల్లు" అనునవి గల ధాతువులకు, క్వచిత్ = ఒకానొకప్పుడు, ఐక్యం స్యాత్ = అభిన్నార్థ బోధకత్వమును గల్గును. అనఁగా నించుగాగమ ఘటితరూపము ప్రేరణార్థము నియ్యక "ఇల్లు" అను దానితోఁ గూడునప్పటి యర్థమునే యనఁగా స్వార్థమునే బోధించుటయుఁ బహాకవి ప్రయోగములందఁ గన్పట్టుచున్నదని తాత్పర్యము. ఇట్టి నియమభంగము నన్నయ భారతభాగమున యఁ ప్రాసఘటితములకు మాత్ర గానిస్థలములందుఁ గన్పట్టలేదు. "ఇంచు - ఇల్లు" అను రెండిటిలోడను నొక్కధాతువే పర్యాయముగాఁ గూడుటయు (వర్తిల్లు - వర్తించు) రెండురూపములలో 'ఇల్లు' అనుదానితోఁ గూడినది యకర్మకమగుచు స్వార్థమునే బోధించుటయు 'ఇంచు' అనుదానితోఁ గూడినది స్వార్థమును ప్రేరణార్థమును వేర్వేఱుగా నిచ్చుటయుఁ గలదు. మఱియుఁ గొన్ని ధాతువులకు స్వార్థమునందు 'ఇల్లు' అనునది నిల్చుటయు దానికి ప్రేరణార్థబోధకమగు 'ఇంచు' చేరకయే యుండుటయుఁ గలదు. మార్కొల్లు (ద్రోణ. 3 ఆ. 32ర). ఇట్టివెల్ల మహాకవి ప్రయోగములనుబట్టి తెలిసికొనవగును. 'ఇల్లు' అనుదానితోఁ గూడిన దెప్పఁడును సకర్మకము కానేరదు.

ప్రయోగములు:—(1) స్వార్థమున 'ఇల్లు' ప్రేరణార్థమున 'ఇంచు' వచ్చు స్థలములు:—క. వల్లెయని రాజనందను। లెల్లరు సముకట్టి రథము లెక్కి దిశల్ భే।

దిల్లగ గర్జిల్లి నిశా। తోల్లసిత కృపాణ కార్ముకోద్యోకరులై (ఆది. ౬ ఆ. ౬౫ ప). క. తనసుతులు పాండుసుతులని। మనమున భేదింప కతిముంజప భావం। బున నొక్కరూపకా చే। కొనియుండెన్...(ఆది. ౫౬ ఆ. ౧౬౨ ప). మ. ఇది యెట్లున్ సమకూర దెన్నరికి ము స్నిల్లు మోపెట్టఁబో। లదు మోపెట్టియు నంతరిక్షమున నాలక్ష్యంబు భేదింపఁగా। నది బ్రహ్మాండలకైన నిం దలవి గాదంచున్ విచారించి ని। ర్మదులై కొందఱు రాజు లేగిరి నిజక్షోమార్గముల్ చూచుచున్. (ఆది. ౭ ఆ. ౧౭౮). పై వానిలో 'భేదిల్లు' అనుచోటి లక్షణద్వయాభేదము (స్వార్థపరము) ప్రాసగతము. 'భేదించు' అను లుప్తస్వార్థేంచుగ్రూపము ప్రేరణార్థకము ప్రాసగతము కాకున్నను నర్థసందర్భమునుబట్టి మార్పరానిదై యున్నది. ఇట్టి చింతామణి నియమమును భంగించు ప్రయోగములు నన్నయభారతప్రాగమున యతిప్రాసస్థల ఘటిత ములై కవిప్రయుక్తములని విశ్వసింపఁదగినవి కన్పట్టలేదు. ఆట్టినియమమును సవరించిన యథర్వణకారిక కుదాహృతులు.— సీ. సమథాద్రయం దనిమిషపతి ప్రచ్ఛన్న సంచరణమున వర్తించుటయును. (విరా. ౧ ఆ. ౫౯). ఉ.....పు। త్తెంచెద సౌమ్యి నొక్కరు మదీయ మనోగతి వారిఁ గూడి ప। ర్తించు తెఱంగు గైకొనుట తెల్లము కౌరవజాతి కెంతయున్ (ఉద్యో. ౧ ఆ. ౨౫౬). ఉ. అంచిత..... ఎ। క్కించి.....। సంచయ.....వ। ర్తించుచు.....(ఆను. ౨ ఆ. ౪౫౬ ప). తే-గీ.....మందడీల। కెల్ల నూఱట యగుచు వర్తిల్ల నేర్చు (విరా. ౧ ఆ. ౬౫). క.....ఇట్లు నొలిచి వ। ర్తిల్లెడు తెఱంగులెంతయుఁ। దెల్లము సేసితిరి బ్రదికితిమి మీకరుణన్ (విరా. ౧ ఆ. ౧౪౨ ప). ఇటు సోదాహరణముగా 'ఇల్లు+ఇంచు' అనువాని కర్థభేదము లేకుండఁ బ్రయోగించియు నన్నయోపదిష్ట పద్ధతిని ప్రేరణార్థకముగా సైతము "వర్తించు" అనుదానిని ప్రయోగించెను. సీ. పదపడి విప్రులు పథముదప్పి.....। అధ్వరాదిక సత్క్రియల్ ప్రవర్తింపకి..... (శాంతి. ౨ ఆ. ౮౯ ప). (కందము - "ప్రవర్తింపక = ప్రవర్తిల్లఁజేయిక" అని యర్థము చేయక తీరదుగదా). నన్నయఁ యీ ధాతువును 'ఇల్లు'తోఁ గూడినపుడు స్వార్థకముగాను 'ఇంచు'తోఁ గూడినపుడు ప్రేరణార్థకముగాను దనచేసిన నియమము చొప్పుననే ప్రయోగించెను. తరువోజ.....। వరుసన తమతమ వర్ణధర్మముల వర్తిల్లుదురు గడవక దండనీతి। .....(ఆ.. ౬ ఆ. ౧౦౬). సీ. కడఁగి యత్యుత్తమ శ్రీత్యంచరితేఁబునందఁ వర్తిలుసంటి (?).....(ఆభా. ౧ ఆ. ౧౮౯) పై రెండుస్థలములందును 'వర్తించుఁ' అని కొని 'వర్తిల్లుఁ' అని కాని దిద్దనగుననరాదు. నన్నయ యొచ్చటను "దా చోస్లిక్ తడ్తర్తే" "టస్తుమ్ ఓ తిరో

దోఃస్థాత్" అనెడి తన నియమములను మీఱలేదు. అనఁగా "చువర్ణంబుతోడ దుద్ధకారమునకు 'త'కారము చేయని ప్రయోగమును (బా. క్రి. ౧౦౯ సూ) జేసి యుండలేదు. ఇంక 'వర్తించు' అనుదానిని ప్రేరణార్థకునకే నన్నయ ప్రయోగించుచున్నచ్చెను. "పాండవపరాజయ దహనంబుఁ దనరూఢకటాక్ష వీక్షణ వచనంబులం బ్రవర్తించుచున్నదాని....." (సభా. ౨ ఆ. ౨౨౦ గద్య). (ప్రవర్తించుచున్నదానిన్ = ప్రవర్తిల్లఁజేయుచున్నదానిని). "శకుని కైతవం బెఱింగియుం బాపదూ్యతంబుఁ బ్రవర్తించి యధర్మ ప్రవృత్తుండ వైతివి" (సభా. ౨ ఆ. ౨౨3 గద్య). ఇట్లే "ప్రకాశిల్లు" అను స్వార్థంచుక్కు చోటఁ ప్రేరణార్థకమగు 'ఇంచు'క్కునునిల్పి 'ఇల్లు' అనుదానికి లోపమును స్థలాంతరములయిందు నన్నయ ప్రయోగించెను. "ఆపర్ణాదువలన ని న్నెఱింగినదానన్నై ని న్నిట రావించు నుపాయంబు దలంచి యెల్లి దమయంతీ ద్వితీయ స్వయంవరంబగునని ఋతుపర్ణునందుఁ బ్రకాశింపు సుదేవుండను బ్రాహ్మణుం బుత్తెంచితి" (ఆర. ౨ ఆ. ౨౧3 గద్య). (ప్రకాశింపన్ = ప్రకాశిల్లఁజేయన్). "ఋతుపర్ణుండు భావాంకుం జూచి నాకు దమయంతీ ద్వితీయ స్వయంవరంబు జూడ నొక్కనాఁటన విదర్భకుం బోవలయు. నీయశ్వనైపుణ్యంబుఁ బ్రకాశింపు మనిన....." (ఆర. ౨. ఆ. ౧౬౪). (ప్రకాశింపుము = ప్రకాశిల్లఁజేయుము.) చ. అతులతపంబునఁ వరుణుఁ డస్తునిచే బహుపుణ్య కర్ముఁ । స్థితిఁ బ్రభవింపఁగాఁ బడిన దివ్యమునీంద్రుఁడు...(ఆది. ౪ ఆ. ౧౫౭). (ప్రభవింపఁగాఁ బడిన = ప్రభవిల్లఁజేయఁబడిన). తే-గీ. పౌరులట్లు నివర్తింపఁబడి.....(ధర్మ సుతుఁజేత).....(ఆర. ౧ ఆ. ౯). (నివర్తింపఁబడి = నివర్తిల్లఁజేయఁబడి). సీ. రోదసీకుహరంబు రుచిరాంశుతతిఁజేసి యర్కుండు వెలిఁగించునట్లు, లమృత । సందోహ నిష్యంద చంద్రికఁజేసి శీ,తాంశుఁ డానందించునట్లు సకల । జనులకుఁ దన దైన సదమలద్యుతిఁజేసి తనరంగఁ దేజంబుఁ దనపుదాన । చేయుచునున్న సత్సేవ్యుండు పుండరీకాక్షుండు కృష్ణుఁడు.....(సభా. ౨ ఆ. ౬ప). (ఆనందించు = సంతోసిల్లఁజేయు). ఇట్టిధాతువు నంతర్భావిత ప్రేరణార్థకమనుట సుకరమని (చూ. 3.౭౬ విమ) తోఁచునుగాని సంస్కృత సమధాతువులందు "కేచిత్తు ణిచ మిచ్ఛన్తీ" త్యాద్యాచ్ఛిక ధాతుమాత్ర విషయకమగు నంతర్భావిత ప్రేరణార్థము నంగీకరించుట యుక్తముకాదని పయిరీతిని వ్యాయఁబడెను.

తిక్కన పయిరీతిని నన్నయపద్ధతి నుల్లఁఘించుటచేతను నధర్వణుఁడును 'ఇల్లు - ఇంచు' అనువాని కభేదమును సూత్రించుటచేతను గావలయు లేఖక పాఠక ముద్రణ సంస్కర్తృ ప్రభృతులు నియమములీడి యథేష్టముగా సంకటను దుడిచి

నన్నయభారత భాగమందును 'ఇల్లు - ఇంచు' అనువానిని బర్హ్యయములుగా నిల్పు చున్నారు. ము.....నాకద్విషన్మస్తక । ప్రతతుల్ ఘోరరణంబునం బడియె భూభాగంబు కంపింపఁగా. (ఆది. ౨ ఆ. ౨౪ వావిళ్ళవారిముద్ర). ఇచట 'కంపిల్లఁగా' అని నన్నయ ప్రయోగించియుండును. ఆయనమతమున "కంపించు = కంపిల్లఁజేయు" అనియె ప్రయోగింపవలయును. 'కంపిల్లు' అనునర్థమున 'కంపించు' అని ప్రయోగించుట నథర్వణ తిక్కనాదు లంగీకరించిరిగాని నన్నయ సమ్మతింపలేదు. క. ముంచినఁ జప్పుడు విని కం । పించు శరీరములు.....(నన్నిచో. ౯ ఆ. 3౮). చ.....వీఁ । డనికిఁ గడంగినప్పుడు సురాసురముఖ్యులు తల్లడింతు రి । ఘను నతికాయుఁడండ్రు.....(భాస్క. యు. ౧౦౩౦ ప). ఇట భాస్కరుఁడు 'తల్లడిల్లుదురు' అనునర్థమున 'తల్లడింతురు' అని ప్రయోగించెను. సీ. ధర్మతనూజుండు ధర్మవు దప్పిన ధరణీతలంబెల్లఁ దల్లడిల్లు (సభా. ౨ ఆ. ౨౩౪). ఇట్లని నన్నయపద్ధతి ననుసరించిన ప్రయోగములు తిక్కనాదుల గ్రంథములలో లేకపోలేదు. ఉ..... అందుఁ బో । రొల్ల నఁగరా దచటి కూరక పోవఁగరాదు నేర్పు సం । ధిల్లఁగ దీనిఁ బాపికొను దీసుప మెట్టిది యొక్కొ దైవమా. (విరా. ౨ ఆ. ౯౧). సీ..... బాణ మవ్వీరవరుఁడు । గైకొని బ్రహ్మాస్త్రకలిత మంత్రాభియుక్తంబుగా నొనరించి కార్ముకమున । సంధించి జగములు జయపెట్టఁ జెచ్చెరఁ, దివిచి యేయుటయును దీవ్ర భంగి । .....(ఆర. ౭ ఆ. ౧౫౧ ప). (సంధించు = సంధిల్లఁజేయు). క..... ...ఈ । పురుషులు గూడిన సృష్టికి । వెరవగునది సంఘటిలదు వేర్పడిరేనిన్ (శాంతి. ౫౫ ఆ. ౬౧). క.....ఈ । యితిహాసము శ్రుతమైనఁ బ । ఠితమైనను నెఱియ సంఘటించును లక్ష్మిన్ (శాంతి. ౫౫ ఆ. ౧౬ ప). (సంఘటించు = సంఘటిల్లఁజేయును). తే-గీ. అఖలసిద్ధులు నఱచేత నావహిల్లు (శాంతి. 3 ఆ. ౪౧౫). తే-గీ..... .....ప్రతిముఁ గావించికొని యందుఁ బరము నావ । హించి పూజావిశేషంబు లెల్లఁ జేసి (ద్రోణ. ౫౫ ఆ. ౪౧౬). (ఆవహించు = ఆవహిల్లఁజేయు). (కర్ణ. ౧ ఆ. ౧౭౮, కర్ణ. 3 ఆ. ౪౭, ఆను. ౨ ఆ. ౬౯). ఈయర్థమునందు 'ఆవాహించు' అనియు నన్ని చోడకవి ప్రయోగించెను. శా.....ఆవేల్పు, నం, । దావాహించిన మీఁదనెవ్వరికి డాయ ముట్టఁగా వచ్చునే (నన్ని. కు. ౯ ఆ. ౫౫3 సూ. రా. ని). క..... .....తనరాగంబునఁ ద్రిజగము । ననురాగిల్లెనొ జగంబు ననురాగముతో । ననులాగిల్లెనొ తా మతఁ । డయ జగములతోఁ చంద్రుఁ డనురాగిల్లెన్ (నన్ని. కు. ౮ ఆ. ౧౦౯). సూ. రా. నిఘంటువున "అనురాగించు = అనురాగము చూపు" అనుదానికి భీష్మ. ౧ ఆ. ౧౭౦ వచన ముదాహరింపఁబడెను. 'ఇల్లు' అనుదానితోఁ

గూడిన కొన్నిరూపములకుఁ బ్రేరణార్థ కేంచుగంతరూపములు గానరావు. కం.....తెల్లముగ.....మూ । ద్ధిల్లె నరుఁడు బంధులెల్లఁ జేష్టలు దక్కన్ [ద్రోణ. ౨ ఆ. ౨౭౪). ఉ. తెల్లనిజోడు వెట్టుకొని.....శో । భిల్లుచు నుండ శంఖుఁడు విభీషణశంఖనినాద మొప్పఁగన్ (విరా. 3 ఆ. ౧౪౯). శా. విల్లుం గేతువు.....శో । భిల్లన్ నైచిన శక్తియుం దునిమి.....(భీష్మ. 3 ఆ. 3౯౧). (శల్య. ౧ ఆ. ౧౭౬, ౧33). 'శోభించు = శోభిల్లఁజేయు' అనురీతిని ప్రాచీన మహాకావ్యములందుఁ బ్రయోగము లభింపలేదు. "శోభించు - సం - అ - క్ - ప్రకాశించు - (శోభిల్లు)" (శ. ర). శబ్దరత్నాకరకర్త యిట్లుదాహరించెనే కాని ప్రయోగములను జూపలేదు. మఱియు వ్యావహారికస్థితి ననుసరించి 'శోభించు' అనుదానికి "శోభిల్లు" అను రూపాంతరమును జూపెను.'శోభించు = శోభిల్లఁజేయు' అను నర్థమును బడవనైనలేదు.

బాలవ్యా 3.౭౭. I విషయము.

రంజాదుల యించుక్ప్రకారంబునకు సబిందుకంబున కవ్వే రణంబున ద్విరుక్త లకారం బగు. ౭౧.

రంజిల్లు - భాసిల్లు - వర్ధిల్లు - విలసిల్లు - రాజిల్లు - ఈ యాదేశ ప్రయోగంబున భిదాదు లకర్మకంబు లగు - భేదిల్లు - కంపిల్లు - సంధిల్లు.

ఇంచుక్కు పరంబగునపుడు రంజాదుల యించుక్కునకు లోపంబగు. ౭౨.

లాదేశంబున కపవాదంబు. రంజించు - భేదించు - సంధించు.

సంజీవని. 3.౭౭ I విష:—సబిందుకంబునకు = బిందువుతోఁగూడిన, రంజాదుల యించుక్ప్రకారంబునకు=రంజ మున్నగు కొన్ని ధాతులవులకు బా. క్రియా.౬3 సూత్రముచేసగు నించుక్కుయొక్క చకారరూప హల్లునకు, అ వ్వేరణంబునక్ = వ్వేరణార్థము లేనపుడు, ద్విరుక్త లకారం బాదేశం బగును. ఉదా:—రంజ్+ఇంచు= రంజ్+ఇ+ల్ల్+ఉ = రంజిల్లు. ఇట్లే భాసిల్లు మున్నగువాని ప్రక్రియను సైత మరయనది. అవ్వేరణంబున ననుటచే ప్రేరణార్థకేంచుగ్భాగమునకు ద్విరుక్త లాదేశము గల్గదు. ఇంకఁ గేవల స్వార్థేంచు గ్భాగమునకు మాత్రమె ద్విరుక్త లకారాదేశము గల్గును. "ఈ యాదేశ ప్రయోగంబున భిదాదు లకర్మకంబు లగు" అనువాక్యముచే భిదాదులు సకర్మకంబులయ్యు నీ లకారాదేశముతోఁ గూడునపు డవియు నకర్మకంబులె యగు ననునర్థము లభించుచున్నది. అట్టి భిదాదులలో 'కంప' ధాతువు నుదా

వారించుట సరికాదని తోఁచుచున్నది. "కప - చలనే, భ్వాది.....అకర్మక..... కమ్పతే....." (శబ్దస్తో) "ఈద్విరుక్త లకారమునంజేసి సకర్మకములును నకర్మక ములగు ననుటంజేసి య ట్లకర్మకములు గాదగువానికే యీ యాగమం బగుననియు నట్లయ్యిను - వర్షించు - ఉదయించు - అస్తమించు మొదలగు నకర్మకములకుఁ గాదనియు.....గ్రహింపవలయును" (బా. సా. పే. 1ర3 పు). ఈవాక్యము పరస్పర విరుద్ధార్థములు గల్గి యున్నది. మఱియు నీయాగమ మనుట పొసఁగి యుండ లేదు. ఈ ద్విరుక్త లకారవిధి యాగమ రూపము గాదు, ఆదేశరూపము. "అ ట్లకర్మకంబులు గాఁదగువానికే" యనుటచేత సకర్మకము లయియుండి యా దేశ మొందగ మున నకర్మకములు గాఁదగువానికే యీ యాదేశమగునను నర్థము లభించుచున్నది. కాఁగా "అట్లయ్యిను" అనుటచేత 'సకర్మకములకే రాఁదగియున్నప్పటికిని' అను నర్థము లభించుచున్నది. అట్టిమొఱ "వర్షించు" మున్నగు నకర్మకములకు రాకుం డుటలో వింతయేమున్నది? ఇందు 'అట్లయ్యిను' అను హేతువాక్య మెట్లు పొసంగును?

పరిశీలింపఁగా నకర్మకముల కీద్విరుక్త లకారాదేశము రాదనిచెప్పుట గ్రంథ కృదాశయము కాదని చెప్పకతీరదు. "భాస్ - వృధ్ - లస్ - రాజ్ - కమ్ప్" అనునవి యకర్మక ధాతువులేకదా. అట్లగుటచేత లకారద్వయాదేశ ఘటిత రూపములెల్ల నకర్మకములేకాని సకర్మకములు కానేరవనుటసూత్రము నిర్వివాదము. అకర్మకము లకర్మకములుగానే నిల్చును. సకర్మకములుసైత మీయాదేశ మొందగ మున నకర్మకములగునని సూరి వివరణమునకుఁ దాత్పర్యము. సంపూర్వక 'థా' ధాతువునుండి "సమ్+థా+ఇంచు = సమ్+థా + ఇ + ల్ల్ + ఉ = సంధిల్లు" అని సాధించుకొనఁదగి యుండఁగా నొందలు 'సంధి' అను నామధాతువు నిటఁ జూపుట యుక్తముకాదు. "సంధిల్లు - సంధిశబ్దము నామవాచకము - దీనికి ధాతుత్వవివక్ష యందు నఱువదియైదవ సూత్రంబుచే నించుక్కు రాఁగా 'సంధించు' అయ్యె....." (బా. గు. ప్ర. ద్వి. ము. 3ఓ3 సూ). "సంధిల్లు:—ఓఁ సూత్రజ్ఞాపకముం బట్టి సంధియను నామవాచకమునకు స్వార్థము ధాతుత్వవివక్ష యందించుక్కు రాఁగా సంధించనురూప మేర్పడి యీవిధిచే నిత్యముగ ద్విరుక్తలకారాదేశమగుట సంధిల్లుననురూపముగల్గె" (బా. సా. పే. 1ర3 పు). బా. క్రి. ఓ3 సూత్రము చొప్పున సంస్కృతధాతువునుండి తత్సరుధాతువును సాధించుటకు వీలులేనియప్పుడు గదా, బా. క్రి. ఓఁ సూత్రపు వివరణముచొప్పున జ్ఞాపకసిద్ధముగ సాధించుకొన వలసియుండును. సూరి 'సంధిలు' మున్నగు లుప్తైక లకారకరూపము నుదాహా

రింపకుండుట వింత. బా. ప్ర. ౮ సూత్రముచొప్పున నాకృతిగణమగు నక్కటాదుల పట్టికలోనైనఁ జేర్చి యుదాహరింపఁదగ్గియ్యె. "తత్రోభయోర్భవేదేకో। లకార ఇతి కేచన" (3.౭౭ విమ). అని యధర్వణుఁడు వచించెను. కం.....అది సంధు టిలదు వేర్పడిరేనిన్ (శాంతి. ౫ ఆ. ౬౧). ఆ-వె. అనఘ విషమమైనయట్టి కార్యంబు పా।టిలినఁజూచి పెద్దవలచియైన (ఆను. ౨ ఆ. ౩౧ ప్రాసగతము). మొ.

౭౨ సూ. వ్యాఖ్య:—'ఇంచుక్కు' పరంబగునపుడనఁగాఁ బ్రేరణేంచుగాగ మము పరంబగునపుడు, రంజాదుల యించుక్కునకనఁగా, రంజాదుల స్వార్థేంచుక్కునకు, లోపంబగునని యర్థము. ప్రేరణేంచు ప్రకరకత్వమున రంజాదుల స్వార్థేంచుగ్మాగమునకు ద్వారుక్త లకారాదేశము పూర్వసూత్రముచేత (బా. క్రి. ౭౧ సూ), సిద్ధించుచుండఁగా దాని కపవాదముగాఁ బ్రకృతసూత్రముచేత లోపము విధింపఁబడినదని గ్రహింపవలెను. ఈవిషయమునే సూరి 'లాదేశంబున కపవాదంబు' అను వాక్యముచే వివరించెను. దీని కుదాహరించుటలో సూరి పూర్వసూత్రములోని యుదాహృతులలో (బా. క్రి. ౭౧ సూ). మూఁడిటినిమాత్రమె గ్రహించి వాని వీఁది స్వార్థేంచుక్కునకుమాత్రమె లోపమును రంజించు - భేదించు - సంధించు - అని చూపుటనరయఁగా "భాసిల్లు-వర్ధిల్లు - విలసిల్లు - రాజిల్లు కంపిల్లు" అను నొఱ వడినవానియం దీవిధి వర్తిల్లనేరదని తలంచినట్లై యగపడుచున్నది. వానియం దీవిధిని వర్తిల్లఁజేసినచో "భాసించు (భాసిల్లఁజేయు,) వర్ధించు (వర్ధిల్లఁజేయు) విలసిల్లు (విలసింపఁజేయు) రాజించు (రాజిల్లఁజేయు) కంపించు (కంపిల్లఁజేయు) అనురూపము లుప్పతిల్లవలసియుండును. అట్టి పేర్ణాధ్వరూపములు ప్రాచీన మహాకావ్యములందుఁ జూపట్టలేదు. కావున నీ ౭౧-౭౨ సూత్రములు మహాకవి ప్రయోగానుసారముగ వర్తిల్లుచుండునని గ్రహింపవలయును. నన్నయేతరుల కావ్యములలో 'కంపించు' మున్నగునవి 'కంపిల్లు' మున్నగువానికిఁ బర్యాయము లుగా సైతము ప్రయోగింప బడియున్నవి. కం.....ముంచినఁ జప్పుడువిని.....కం। పించు శరీరములు (నన్ని. కు. ౯ ఆ. 3౭౮). మొ. ఈవిషయమునె 'తద్వతామిత్యా ద్యధర్వణాకారిక విశదీకరించుచున్నది. (3.౭౭ విమ). అట్టి యుదాహృతులును నందు విస్తరించి చూపఁబడెను.

వర్ణాగమో విశేషఃపురుషే ప్యర్థేషు చాపి వచనేషు
(ఆం. చిం క్రి. ౧౭ కారి. అహో. ౫౮౭ పు).
వచనే పురుషేచార్థే । లోపవర్ణాగమాదయః। (మో
ముతఃపాఠాఃవిక్ర. క్రి. 3౫ కా. అహో. ౫౧3 పు).

భాషేయ మమితా తత్ర । దేశ్యా చిత్ర స్వభావయుక్
తచ్చిత్ర తానుమన్తవ్యా । పూజ్యపాద సుభాషితే.
(విక్ర్య. క్రియా. 3౬ కారి. అహో. పి౧3 పు).
తత్త్వ మదం పరిగ్రాహ్యం । యద్య త్తన్మాదయే హితమ్ । భూయసీ దేశ్యశబ్దేషు । లోపవర్ణాగమశ్రుతిః
(విక్ర్య. అజం. ౯3-౯౮ కా. అహో. 3౭౧-3౭౨ పు).

వస్తుతః ధర్వణీయము. 3౭౮ విషయము.

కల్పతరువు. 3౭౮ విషయం:—పయివానిలో మొదటి రెండు కారికలు తప్పఁ దక్కినవానికెల్ల 3౭౨ విషయమున వ్యాఖ్య చేయఁబడెను.

వర్ణాగము ఇత్యాది:—చింతామణికర్త క్రియాపరిచ్ఛేదమునఁ దత్సన్నక్రియల ప్రక్రియను మాత్రము "వ్యతిరేకాదౌ భావినిచాత్ స్యాత్" మున్నగు సూత్రములతో నుపదేశించి యాచ్ఛికక్రియల రూపసాధనమును "అత్యాది తత్సమానా మిన దేశ్యానా"మిత్యా దర్థగర్భముచేఁ దత్సన్నక్రియా కార్యాతిదేశమున నుపదేశించెను. అతి విస్తృతమగు నాచ్ఛికక్రియా రూపసాధన మట్టి తత్సన్నక్రియా కార్యాతిదేశమున సాధ్యము కాదని తలఁచి "వర్ణాగము" ఇత్యా దర్థగర్భమును సూత్రించుచున్నాఁడు. పురుషేషు = ఉత్తమ మధ్యమ ప్రథమపురుషములందును, వచనేషు = ఏకవచన బహువచనములందును, అర్థేషుచాపి = (తద్ధర్మాదర్థము లందును) ప్రేరణాదర్థ విశేషములందును, విశేషః - వర్ణాగమాః = చు - పు - మొద లగు వర్ణవిశేషాగమములును నగునని యర్థము. ఇందలి యాగమశబ్దము వర్ణలోప వర్ణాదేశాదులకును నుపలక్షణము. ఈవిషయమునే "వచనే పురుషేచేత్యాదర్థ ధర్వణకారిక సవరించుచున్నది. వచనే = ఏకత్వాదివచనమందును, పురుషే = ప్రథమాది పురుషమునందును, అర్థే = ప్రేరణాత్మనే పదాదర్థ విశేషమందును, లోప వర్ణాగమాదయః = వర్ణాగమ వర్ణలోప వర్ణాదేశాదులు గల్గును. అట్టి వర్ణలోపాగమాదేశాదు లనంతము లగుటచే వివరింప శక్యముగాదనియు మహాకవిప్రయోగములనుబట్టి తెలిసికొనవలసిన దేయనియు "భాషేయ మమితే"త్యాది కారికలచే విశదీకరించెను. అట్టి కారికల కీవఱకు 3౭౨ విషయమున వ్యాఖ్య చేయఁబడెను. అథర్వణుఁ డిట్లు సంక్షేపించిన వర్ణాగమాదుల నీక్రిందిరీతిని బాలవ్యాకరణమున సూరి కొంతవఱ'కు వివరించుచున్నాఁడు.

చుగాగమం బాచ్ఛికంబున కసంయుక్త నలడరాంతం
బునకుం ప్రేరణంబున బహుళంబుగా నగు. 23.
వూను - వూనుచు - వూనించు, తేలు - తేలుచు -

తేలించు. మగుడు - మగుడుచు - మగ్గిడించు.
బాలవ్యా. కుదురు - కుదురుచు - కుదిరించు. వినుఁ - వినుచు
3 వ I విషయము. వఱ్ఱ్యమాణంబు ప్రుగాగమంబు - వినిపించు. బావా
ళకంబుచేఁ గొన్నింటికిఁ జుగాగమంబు లేదు. అను -
అనిపించు. తినుఁ - తినిపించు కనుఁ - కనిపించు.
దీని యత్వంబునకు - దీర్ఘంబు నగు - కానిపించు

సంజీవని. 3 వ. I విష:—మాలంతరసంయోగము తుదినిలేనట్టియు 'న - ల - డ - ర' అనువానిలోనిది దేనిఁ దుదిని గల్గునట్టియు నచ్చులేలుఁగు ధాతువునకుఁ బ్రేరణార్థమునందు 'చుక్' అను నాగమము బహుళముగా నగునని యర్థము. ఇట్లాది ప్రేరణేంచుక్కును బహుళముగా బాధించి నిల్పును. "ఆచ్చికమనుటంజేసి సంస్కృత ధాతువులకుఁ బ్రేరణమున నించుక్కేగాని చుగాగమము గాదు" (బా. సా. వే. శరశి పు). అనుట సరికాదు. సంస్కృతధాతువులెల్లఁ నించు గాగమాంతము లయి యుండియే ప్రేరణప్రత్యయము నంచుచుండునుగాన నవి యసంయుక్తనలడ రాంతములు కానేరవుగావున వానికి 'చుక్కు' సంభవింపనేరదు. కాని సంస్కృత సమములగు ధాతువులలోఁ గొన్నిటితుదిని 'ఇల్లు' అను స్వార్థికము నిల్చుటగలదుగాన 'ఆచ్చికంబునకు' అనుదళము సార్థకమగుచున్నది. లేనిచో 'పాటిల్లు' మున్నగు ధాతువులకుఁ బ్రేరణ 'చుక్కు' ప్రసక్తము కావలసివచ్చును. ఈసూత్రముందలి చుక్కు కిత్తుగాన ధాతువున కంతాగమముగ నిల్పును. బహుళమనుటచే 'చుక్కు' రానిపక్షమున బా. క్రి. 20 సూత్రముచొప్పునఁ బ్రేరణమున 'ఇంచు' గాగమమే యగును. ఉదా:—నాంతములకు:—పూరు+చు = పూరుచు - పూరించు, లాంతములకు:—తేలు+చు = తేలుచు - తేలించు, డాంతములకు:—మగుడు+చు=మగుడుచు - మగిడించు, బా. క్రి. 21 సూత్రముచొప్పున 'గు' అనుదానిమీఁది 'ఉ' కార మికారమగునని సూరియాశయము. రాంతములకు:—కుదురు+చు = కుదురుచు - కుదిరించు, ఇందును 'కుదిరించు' అనుచో 'రు' అనుదానిమీఁది 'ఉ'కారమునకు బా. క్రి. 21 సూత్రముచొప్పున 'ఇ'త్వము కలిగెనని సూరితాత్పర్యము. నన్నయాధర్వణీయము దేశ్యక్రియారూపసాధనము సువిస్తరముగాఁ జేయకున్నను "చౌ రేరుపధాత్మనశ్చలు గ్వా స్యా" త్తను సూత్రజ్ఞాపకముచేతఁ బ్రేరణార్థమునవచ్చెడి యీ చుగాగమము చింతామణి కర్త్రభిప్రేతమే యని యెఱుంగునది. (చూ. 210 X విప). బా. క్రి. 22 సూత్రముచొప్పునఁ బైనుదాహరించిన రూపములలో నుత్వలోపము కల్గఁగా 'పూస్చు - తేల్చు - మగుడ్చు - కుదుర్చు' అను రూపములు కల్గును. అందు

'పూన్చు' అనుదానికి 'పూంచు' అనురూపాంతరమును గల్గును. (ఆం౦ XI విష. చూడు). (ఆం౦ X విష. చూ). బా. ప్రకీ. ౧౭ సూత్రము ప్రత్యయాగమాది పరకత్వమునఁ బ్రవర్తించునది కామించేసి దానిచే సుత్వలోపము కల్గు ననరాదు. (3ఆర III విష. ఆం౦ X విష. ఆం౦ XI విష. చూచునది). నాంతమగు వినుధాతువునకు 'చుక్కు' చేరఁగా 'వినుచు' అను రూపమేర్పడును చుక్కు-కానిపక్షంబున నించుక్కు నిల్చునపుడు బా. క్రి. 2ఆ సూత్రముచొప్పున 'పుగాగమము రాఁగా 'వినిపించు' అను రూపమేర్పడునని "వక్ష్యమాణంబు పుగాగమంబు" అను వాక్యముచే సూరిగారే వివరించిరి. అను - తిను - కను మున్నగువానికి "చుక్కు" వచ్చుట కవి సంప్రదాయసిద్ధము కామించేసి యట్టివానికి 'చుక్కు' రాదనుచు సూరి 'బాహుళకంబుచే.....' అనువాక్యముతో విశదీకరించెను. (విస్తర.) బాహుళకమునఁగా బహుళత్వము = బాహుళ్యము. బా. క్రి. 2ఆ సూత్రముచే 'పుక్కు' రాఁగా నేర్పడెడి 'కనిపించు' అనుదానిలోని 'క'కారముమినాఁది 'అ'కారమునకు దీర్ఘంబును గల్గునని సూరియే వివరించి 'కానిపించు' అనియు నుదాహరించెను. 'కాంచు' అనునదియుఁ గనుధాతు ప్రేరణరూపమే యని తోఁచుచున్నది. "కను (దీనికి - కానన్ - కానక - కానమి - కానని - కానఁడు - నున్నగు విశేషరూపములుకూడ సిద్ధించును.) స. క్రి. ౧ చూచు.....సీ. కాననే కాననలలోన లోకోత్తరు, నని మ్రానిమ్రానికిఁ గరిగి యరిగి (ఆర. ఆ ఆ. 4ర ప)..." అను సూ. రా. నిఘంటువుచొప్పునఁ గనుధాతు 'క'కారముమినాఁది 'అ'కారమునకు దీర్ఘము వెక్కుచోటులందుఁ గన్పట్టుచున్నది. కావున 'కను+చు = కాను+చు = కాంచు' అనురీతినిబ్రేరణరూపము నంగీకరించుట (బా. క్రి. 22) యుక్తమనితోఁచెడిని. శబ్దరత్నాకరమున

విస్తర. 3ఆర. 1 విషయము:—పయిరీతిని సూరి. 'వినుచు - వినిపించు' అను రూపముల నుదాహరించి 'అను - తిను - కను' అనువానికి 'చుక్కు' రాదని మాత్రమె వచించియుండఁగాఁ బేటికావ్యాఖ్యాత యీ క్రిందిరీతిని వ్రాయుట యెంతయు వింతగా నున్నది. "బహుళమనుటంజేసి యను - కను - తిను - వినుమొదలగు నాచ్చికధాతువు లసంయుక్తనాంతంబులయ్యిన బ్రేరణమున 20 చే నించుగాగమమునే గాని చుగాగమము నీవిధిచే నందఁజాలవనియు.....అభిప్రాయము" (బా. సా. పే. 4ర4శ పుట). సూత్రములోని సూరివివరణమునైన సరిగాఁ జూచి కొనక వ్యాఖ్య పయిరీతిని వ్రాయుట (వినుధా - చేర్చుట) యెంతయు శోచనీయము. చ. గొనకొని.....దివ్యవాణీదా । వినిచె ధరాధినాథునకు.....(ఆది. 4 ఆ. ౧౦౫). అని భట్టారకుండె 'వినుచు' అనురూపముం బ్రయోగించెను.

'కానిపించు - కనిపించు' మున్నగునవి ప్రేరణార్థకములని తెలియునట్లు 'ప్రే' అని గుఱుతించినట్లు 'కాంచు' అనుదానియొద్ద "ప్రే" అని వ్రాయఁబడ లేదు. "కాంచు - దే - స - క్రి. ౧ చూచు....." "కానిపించు - దే.....ప్రే - కనఁజేయు" (శ. ర). కవిప్రయోగములందు 'కాంచు' అనునది 'చూచు' అనునర్థము కలదిగఁ గన్పట్టుచున్నదిగాని యట్టియెడలఁ బ్రేరణక ర్తను వేఱుగ నిల్పుటలేదు. అట్లయినను నట్టిచోటులందు "కను+చు = కానుచు = కాన్చు = కాంచు" అను ప్రక్రియచొప్పునఁ బ్రేరణరూప మగపడుచున్నది. కావున 'రాముఁడుఁ గృష్ణునిఁ గాంచెను' అనుచో "రాముఁడు తన్నుఁ గృష్ణుఁడు గాంచు నట్లుచేసెను" అనురీతిని వేఱొనిధమగు ప్రేరణము నెన్ననగును. ఉ...దివంబునఁ । వెలయఁగ సాదువాదములు విన్చె..... (సభా. ౨ ఆ. 3౧). ఉ..... మహామధురధ్వని వించె వానికిన్ (ఆర. ౧ ఆ. ౨౨౭ ప.) అని యిట్టి వేఱొనిధమగు ప్రేరణముసైతము భట్టారక సమ్మతమయి యున్నది. "సాధు సాధు" అను దేవతాదుల పల్కులు తమ్ము సభ్యులను వినిపించెనని యర్థము. దేవదత్తుఁడు రామునకు, 'కృష్ణునిఁ జూపెను' అను ప్రేరణమునఁ బ్రయోజకక ర్త ప్రయోజ్యక ర్తను ప్రేరించుట భాసిల్లును. "రాముఁడు కృష్ణుని గాంచెను" అను నీప్రేరణమునఁ గ ర్తయగుఁ రాముఁడే కర్మమగు కృష్ణునిఁ (తన్నుఁజూచునట్లు) ప్రేరించుట భాసిల్లుచున్నది. అట్లగుటఁ జేసియే సామాన్య ప్రేరణార్థకరూపములగు 'కనిపించు = కానిపించు' మున్నగునవి "గోచరించు = ప్రత్యక్షమగు" అను నర్థము గలవిగా నర్వాచీనకావ్యములలోఁ గన్పట్టుచున్నవి. రామునకుఁ గృష్ణుఁడు గనిపించెను = కానిపించెను. వేఱొనిధమగు నీప్రేరణమునందలి "కాంచు" అనురూపము "చూచు" అనునర్థము గలదిగ వాడుక కెక్కెను. 'రామునిచే మిథిల కనఁబడెను = చూడఁబడెను' అను కర్మార్థకవాక్యమున "రామునకు మిథిల కనఁబడెను = గోచరించెను = ప్రత్యక్షమయ్యెను" అను నర్థ పరిణామము గల్గలేదా.

పరిణీతిని 'కాంచు' అనెడిదానిలోఁ బ్రేరణార్థమగు 'చుక్కు' వెలయు చుండుటచేతనె యట్టి చకారము, మత్వరకత్వమున (మత్తు సూచేరిసిన సంజ్ఞ బా. క్రి. ౮౬ సూ). 'ప'కారముగఁ బరిణమించుచున్నది. తే-గీ. నీవుధర్మజుపాలికి నెమ్మి నరుగు । మతఁడు పేరోలగంబున్న యవసరమునఁ । గాన్పు మతనికి..... (ఉద్యో. ౧ ఆ. ౨౭౦ ప). (కాన్పుము = ఆయనకు నిన్నుఁ జూపుము). ఇట్లగుటచేతనే 'కాంచు - వాంచు - వూంచు' మున్నగు దీర్ఘపూర్వక పూర్ణబిందు పులు ప్రత్యేక విధానమున విరుద్ధములు కావనియు గ్రహింపనగును.

చువర్ణము కొన్నిధాతువులం దావయవికముగాఁ గన్పట్టుచున్నది. ఉదా:—అదుగుచు = చలించు - ఇది 'అదుగు ప్రేరణరూపమునకాదు. (30 V విషయముననిది 'చొరే'రిత్యాదికి వివరణమనుచుఁ బ్రేరణార్థకమని వ్రాయఁ బడెను.). (చూ. 3వ III వి.) అదురు ధాతువు కోశములందు చూపఁ బడినదిగాని యది 'అదరు = చలించు' అనుధాతువుయొక్క స్వాశక్తి (Vowel hormony) జన్యమగు వ్యావహారికరూపమేకాని కవిసమ్మతము కాదు. అది ఉకారమధ్యమని నిర్వహించు ప్రయోగములు లేవు. 'అద్రుచు - అద్రువన్' అనురూపములనుబట్టి 'అదురుచు' ధాతువు నంగీకరింపక తీరదు. అదురు ధాతువు గలదనుచు దాని 'ఉకార'మధ్యతను నిర్వహించుటకు శబ్దరత్నాకరమున నీక్రింది ప్రయోగ మీయఁబడెను. క. అదువదురే పగదాయకుఁ। జెదురుదురే ధైర్య మెడలి జీవితవాంఛ।ముదురుదురే మూలల నరి। కెదురుసురే కాక శూలె లెచ్చోనయినన్ (చంద్రభానుచరిత్రము). ఇందలి ప్రక్రమభంగము నోర్వని సము తయేకదా యుకారమధ్యతను నిర్వహింపనలయును. రెండవచరణమున భ్రమించి శబ్దరత్నాకరకర్త 'చెదురుసురే' అనుపాఠము చూపెనేకాని 'చెదురు' ధాతువే లేదు. 'చెదరు' అను ధాతువుమాత్రమె శబ్దరత్నాకరమునఁ జూపఁబడినది. ఇట్టి యసంగతిని గనిపెట్టి సూ. రా. నిఘంటుకర్తలు 'చెదురు' ధాతువునుసైతము చూపి దాని నిర్వాహమునకును బైచంద్రభాను చరిత్రపద్యమునే యించుకేని సంశోచింపక యుదాహరించినవారైరి. ఇట్టి ప్రమాణములు వ్యాకరణ నియమపరిశీలన విషయ మున గ్రహింపఁదగినవి కావుగదా.

పయిరీతిని 'అదురుచు' అనునది యొక ప్రత్యేకధాతువనియు 'అదురు' ధాతు ప్రేరణరూపము కాదనియు నీక్రింది ప్రయోగములలోని దాని యప్రేరణార్థమె బోధించుచున్నది. ము. ధరణీచక్రము దిద్దిరం దిరిగె మార్తాండుండు కుంఠీ భవ। త్కిరణుం డయ్యె దిశావితానము వడంకెన్ మి న్నదిర్చెన్.....(ద్రోణ. శి ఆ. 322). ఆ-వె. కురిసెఁ బుష్పవృష్టి సురదుందుభి ధ్వనుల్ । చెలఁగె సకలభువన వలయ మద్రువ (ఆది. శి ఆ. 1వ్ర ప).

'అద్రువన్' మున్నగురీతినున్న ప్రయోగములలోని వత్వము (బా. క్రి. 22 సూ). ప్రామాదికమనియు 'అద్రుచన్' అనియే యుండనఁగుననియుఁ దలంచి కావలయును సూరి (అందలి వత్వమును నిర్వహించు ప్రసాదిగత ప్రయోగము కానరాదు) 'అదురుచు' ధాతువులోని 'చు'అనునది "ఎద్రుచు - విద్రుచు - పద్రుచు" అనువాయందువలెనె ప్రేరణార్థక (బా. క్రి. 23 సూ) "చుక్కో" యనుచు

"చుక్పరక రువర్ణంబునకు ముంగటి దువర్ణంబు నుత్వంబునకు లోపంబు విభాషనగు. అగుచోఁ దత్పూర్వంబు గురువు గాదు. అదురుచు=అద్రుచు, ఎదురుచు = ఎద్రుచు, పదురుచు = పద్రుచు" (బా. ప్రకీ. ౨౦ సూ). అని (సూరి) సూత్రించినవాఁడ యియ్యను. తదను రోధంబున నేనును 3o V విషయమునఁ దత్సూత్రమున కల్లె వ్యాఖ్యానము చేసితిని. కాని 'అద్రుచు - అదుర్పు' అనువాని కవిప్రయోగము లలోఁ ప్రేరణార్థభానము తోపనున్నది. శబ్దరత్నాకరకర్తయు, సూ. రా. నిఘంటు కారులును 'అద్రువన్' అనుచోటి "వత్వము" కవిసమ్మతమె యనుతలంపున 'అదురుము'ధాతువులోని "చు"వర్ణము ప్రేరణార్థకము కాదనియు నావయవికమే యనియు 'అదురుచు' అనునది 'అదురు' ధాతువు రూపాంతరమె యనియు నట్లగుటచే 'అద్రువన్' అనుచోటి "వత్వము" నిర్బాధమనియు నభిప్రాయపడిరి. "అదురుచు - దే - అ - క్రి - అదురుయొక్క రూపాంతరము. (రూ. అదుర్చు)....." (శ. ర). "అదురుము (ర్చు)=అద్రుచు (౭అదురు) అ - క్రి - చలించు-వడంకు" (సూ. రా. ని). పయినివ్రాసినరీతిని విరి యదురుధాతువు కవిప్రయుక్తము కాదుగదా. మఱియు 'చు'వర్ణ మర్థవిశేషశూన్యమై యావయవికమే యగునపు డింక వ్యావహారికము నిరాధారము నవఁదగు 'అదురు' ధాతువు సంగీకరింపనేల? కవిప్రయోగానురోధమున 'అదురుచు' అను ధాతువునుమాత్రమె యంగీకరించుట యుక్తముకాదా? ప్రసంగవశమున నిట 'ఎద్రుచు - పద్రుచు - విద్రుచు' అనునవి విమర్శింపఁబడుచున్నవి. సంస్కృతనామములకు ధాతుత్వ వివక్షయందు 'ఇంచు' గాగమముచేరుననట్లే యాచ్ఛికనామములకు ధాతుత్వ వివక్షయందు 'చు'గాగమముచేరుననని (బా. క్రి. ౬౫౫ సూ). (చూ. 3వ III విష.) వ్యాఖ్య చేసికొనఁగనుగాన 'ఎదురు=విరోధి' అను నామమునకు స్వార్థమున 'చుక్కు' చేరఁగా 'ఎద్రుచు' అను ధాతు వేర్పడును. క. పదపడి దుస్తరమగు నీ। పదమూఁడవయేఁడు కడవఁబడఁట యరిదిత। మ్మెదురెఱుఁగ మికై యాపద। లొదవిన సైరించి రిట్టి యునికియుఁ గలదే (ఉదో. ౧ ఆ ౯). ఈరీతిని 'ఎదురు' అనునామమును "అంగలాడులలోఁ" జేర్చినచో (బా. క్రి. ౬౩ సూ). 'ఎదిరించు' అనురూపము సిద్ధించును. 'ఎదురు - ఎదురుచు - ఎదిరించు' అనునవి యప్రేరణార్థక పర్యాయరూపములె యగుచున్నవి. కాన 'ఎద్రుచు - ఎదిరించు' అనువానిలోనిది యాగమ చకారమగుటంజేసి 'ఎదురుపన్ - ఎదిరింపన్' అనియొ రూపములు కల్గును. 'ఎద్రువన్' అనురూపము కల్గనేరదు. "విదురు = విదులు = రాలు" అనుధాతువునకుఁ ప్రేరణరూపము 'విదురుచు' అగుచున్నది. అట్లె "పదురు = త్వరపడు" అనుదాని ప్రేరణరూపము 'పద్రుచు' అగును. కాన వానినుండియు

'విద్రుపన్ - పద్రుపన్' అనురూపములే సుజ్ఞంతములు కల్లునుగాని 'విద్రువన్ - పద్రువన్' అను నసిష్టరూపములు కల్లనేరవు. కం. ఎదురుపలేరైరి కురుసుతులేం ద్రుండు వారున్ (కర్ణ. 3 ఆ. 185). చ. దిశలద్రువంజెలంగ.....(విరా. 3 ఆ. 137)· "అదుర్చు - అద్రుచు - అద్రువన్ - అన్నట్లె ఎదుర్చు - ఎద్రుచు - ఎద్రువన్ అన వచ్చునో అనరాదో ఎవరు సాహసించిచెప్పగలరు?" (బాలక. 28 పు). ఈశరణ్యా కర్తగారి సందేహమును బైరీతిగల నన్నయ తిక్కన ప్రయోగములే తీర్చివని గదా.

"ఎదురు అనేది నన్నయకాలమందు క్రియ. ఎదిరితిని ఎదిరితిని అనేరూప ములు అప్పుడు వాడుకలో ఉండేవి. ఎప్పుడురూఢినదో తెలియదుగాని ఎదు ర్చున్ను దానినుండివచ్చిన ఎదిర్చితిని - ఎదిర్చితివి - ఎదుర్చును మొదలయిన రూపము లున్ను కొన్ని గ్రంథములందున్నవి....." (బాలక. 24-26 పు). అని యిట్లు శరణ్యాకర్తగారు సరిగాఁ జూచికొనకయె సాహసించి వ్రాసిరి. నన్నయయే రెండిటిని ప్రయోగించెను. క. ఎఱుకని యెఱుఁగక నిన్నున్ । మఱుకువ నెదిరితిని..... (ఆర. 1 ఆ. 3-4 పు). చ. అనిలజనంబురం బఱుమ నస్మ దనాగ మెదిర్చి క్రమ్మ ఱిం । చిన పరికాఁడపోలె.....(ఆది. 8 ఆ. 30). తిక్కనాదులు నిట్లె వ్యవ హరించిరి. ఆ-వె. ఆనఘు నీకెదిర్చి యని నేఁ వాఁడనై (భీష్మ. 1 ఆ. 115). క..... । ఎదురుపలేరైరి కురుసుతులేం ద్రుండు వారున్ (కర్ణ. 3 ఆ. 185 పు). చ.....వా । నికి నెదురంగ శక్యమగునే (ఆర 11 ఆ. 344). సీ. గర్వంబు మెఱయ శిఖండి యశ్వత్థామ । నెదిరిన నాతండు మద మెలర్ప (భీష్మ. 1 ఆ. 211). చ. ఇరువురు సీలసీకద నిభేషిణ లించిన వేడ్కతోఁ బర । స్పర మెదిరించి..... (నైష. 3 ఆ. 82 సూ. రా. ని). "పఱచుసుండి పఱవక వచ్చునా? శబ్దరత్నాకర ములో 'పఱపు' శబ్దమునకు 'పఱపఁజేయు' అని వ్యుత్పత్తిచెప్పిన సీతారామా చార్యులవారి మతమున పఱచునుండి పఱవక రావచ్చునని తోలినది. గాని కవిప్రయో గములు కనఁబడవు.....కిడుదుగ్భరంబుగాన్ బఱుపకుమయ్యా. (ఆర. 8 ఆ.). అకల్మషులం బఱపంగఁ బాడియే (ఉద్యో. 1). ఈప్రయోగాలు తాము చూచి నిఘంటువులో గనబరచి యుండిన్ని సీతారామచార్యులవారు పఱపఁజేయు అని ఎట్లు వ్రాయగలిగినారో తెలియదు" (బాలక. 185 పు). ఈవ్రాత యపరి శీలనమూలకము. పఱచుశబ్దము "పరుగెత్తు = పాఱు" అనునర్థమున నప్రేరణార్థక ముగాన సందలి యావయవిక 'చ'కారమునకు వత్వము వచ్చుటలో విప్రతిపత్తియే లేదు. అందులకుఁ బ్రయోగము లేదనుట సాహసము. ఉ.....వారణ।

వ్రాతము లుజ్జగించి పఱుపంగఁ దొడంగిరి.....(హరివం. పూర్వభా. 3 ఆ. ౧౨౬ ప). ఈ 'పఱుచు' అను నకర్మక క్రియయొక్క ప్రేరణరూపమగు 'పఱుపు' అను ధాతువునకు 'పఱువఁజేయు' అని యర్థము వ్రాయుటలో శబ్దశాస్త్రకరకర్తచేసిన యపరాధమేమియు లేదు. బాలకవి శరణ్యకర్త యిట వింతగ భ్రాంతిపడి వైరీతిని వ్రాసెను. 'పఱుచు' ధాతురూపాంతరమగు 'పఱచు' ధాతువు పడుధాతుప్రేరణరూపమగునపు డందలి 'చు'వర్ణము ప్రేరణార్థకముగాన నావయవికము కానేరదు. కావున నద్దాని నుదాహరించుటలో "పఱుపకుమయ్య - పఱుపంగఁబాడియే" అను పత్వఘటిత రూపముల నుదాహరించెను. అదియే యుక్తము. పఱుపు ధాత్వర్థమగు 'పఱువఁజేయు' శబ్దములోని పఱుచు ప్రేరణార్థకము కాదు. స్వార్థికము. కావున నట్టియవయవిక చకారమునకు వత్వము ప్రాస్త్యసమ్మతము. ఒక్కరూపమే ఘుణాజ్ఝరన్యాయమునఁ బ్రేరణా ప్రేరణార్థకమగుటచే శరణ్యకర్త నిట్లు వంచించినదని యెఱుంగునది.

'పరుగెత్తు' అనునర్థముగల 'పఱచు' శబ్దమునందువలెనె అదురుచు-అద్రుచు - మోచు - గెలుచు - నిలుచు - పిలుచు మున్నగు ధాతువులందెల్ల నావయవిక చకారము గలదు గాన ముత్పరకత్వమున దానికి (బా. క్రి. ౮౮ సూ) వత్వము గల్గుచుండును. వెనుకవ్రాసినరీతిని 'ఎదురు' అను నామమునుండి 'ఎదురుచు' అను నామధాతు వేర్పడినట్లె (బా. క్రి. ౬౫ సూ) చిగురు - చిగురుచు, చెమరు - చెమరుచు, ఇగురు - ఇగురుచు, తలిరు - తలిరించు, మున్నగు నామధాతువు లేర్పడును గాన వాని స్వార్థికరూపములలోని యాగమచకారము ముత్పరకత్వమున 'ప'త్వఘటితమై చిగుర్పన్ - చెమర్పన్ - మున్నగురీతిని వెలయుచుండును. మఱియు నట్టి నామము లంగలాదులలోని వగుటంజేసి (బా. క్రి. ౬౩ సూ) చిగిరించు - చిగిరింపన్ - మున్నగురూపములునైతము వెలయుచుండును.

ప్రకృతసూత్రములోని బహుళశబ్ద మహిమచేఁ గొన్ని యాచ్ఛికధాతువులకు స్వార్థమందును 'చు'గాగమముపచ్చుట కన్పట్టుచున్నది. ఉదా:—తనరు+చు = తనరుచు = తనర్చు. "తనరు - అ - క్రి. ౧ అతిశయించు.....క..... హాలాయుధుండు సనుదెంచిన నె । మ్మనము తెలివొందె మూఁపులు । తనరె మొగం బలరె నీదు తనయున కధిపా. (శల్య. ౨ ఆ. ౨౨౧). చ. కనుఁగొని కోపవేగమునఁ గన్నుల నిప్పులు రాల సంగముల్ । దనరఁగ పాంద్రఘర్మ సలిలంబులు గ్రమ్మ..... (విరా. ౨ ఆ. ౧౩౩)" (సూ. రా. ని). "తనరుచు (ర్చు) = తనరు. అ - క్రి - (తనరు+చు - స్వార్థము). ౧ పొంగు - అతిశయించు - అధికమగు. చ. బొదలల్కన్ ముడివడ్డ రౌద్రరస ముప్పొంగన్ దనర్పన్ భుజా । గ్రము.....

(ఉద్యో. 3 ఆ. 107). మానిని - వీచి తనర్చి తలిర్చిన క్రోవుల.....(ఆది. 2 ఆ. 30). స్వార్థికమయ్యు నిది యాగమచకారమె యగుటచేత ముత్పరకత్వమున 'ప' త్వమె కల్లుచుండును వత్వముగానేరదు (బా. క్రి. 22 సూ).

ప్రయోగములు: ఉ. గొనకొని వీడు నీకును శకుంతలకుం బ్రియనంద నుండు...శకుంతల సత్యము పల్కె...అని దివ్యవాణి దా। వినిచె ధరాధినాథు నకు.....(ఆది. 2 ఆ. 103). క.....అవనీశ్వర మా। తనిఁ బూన్చి.....(సభా. 1 ఆ. 112). సీ.....ద్వారకాపురిఁ గాల్చె (సభా. 3 ఆ. 64). చ. ఇతనికిఁ గూర్చరేని ధనమిత్తు రభీష్టములైన కార్యముల్ । మతి నొనరింతు రిష్టుఁడని మంతురు గాక.....(సభా. 3 ఆ. 10 ప). తరల.....చె। చ్చెర పెళామామా వీరి కిచ్చటఁ జిత్తశాంతి యొనర్పవే. (సభా. 3 ఆ. 34). (ఒనరు. వ్రే. ఒనరుచు = ఒనర్చు). ఉ.....ధర్మసందనుఁడు క్రమ్మఱిచెఁ యదువీర కోటముల్ (ఆర. 3 ఆ. 120). చ.....దివంబునన్ । వెలయఁగ సాధువాదములు విన్పె..... ...(సభా. 3 ఆ. 30). ("సాధు సాధు" అనెడి దేవతాదుల వాక్యములు, విన్పెన్= తమ్ము వినునట్లు చేసెను ("వినఁబడెను = శ్రుతిగోచరమయ్యెను" అని తాత్పర్యము). మ.....ఈవచ్చు ను। న్మద వీరావళికిం భుజావిభవ విన్యాసంబు కాన్పించి మాన్పెద గర్వంబు మురల్పెదం బసుల నాచేఁ జిక్కఁగా జెమ్మియిన్ (విరా. 2 ఆ. 36). మా.....ఆ। దరమున వారినేరు ముచితంబుగ నారసి వెండి కాన్పవిరా। (ఉద్యో. 1 ఆ. 36). ఉ. స్రోవది బంధురంబయిన క్రొమ్మడి గ్రమ్మున వీడ్చి (విడ్చి) వెండ్రుకల్ । దా వంచేతఁ బూసి (ఉద్యో. 3 ఆ. 107). తే-గీ.....అన్న చేంద్ర । నతఁడ కాన్పించు మనల రయమునఁ బోవ । వలయు.....(శల్య. 3 ఆ. 37). ఉ.....అవక్రచరిత్రుఁడు దానవేశ్వరుం । జెచ్చెరఁ గానుపించె... .....(నిర్వ. 2 ఆ. 36). ఉ. పెంచితి ధర్మమార్గమునఁ బ్రీతి యొనర్చుచు ధారుణీ ప్రజఁ । మించి త్వదీకయాగముల సూనుగ దక్షిణ లిచ్చి విప్రులఁ । నించితి సజ్జన స్తుతుల నిర్మలమైన యశంబు దిక్కులఁ । సంచితపుణ్య సర్వగుణసంపద నెవ్వరు నీసమానులే. (ఆది. 3 ఆ. 203). (మసు - మసుచు = మంచు) (బా. క్రి. 22 సూ. చూ). సీ. మొగి విచ్చు పసిఁడిగేదఁగి తేకు గమి మించు విశదచ్ఛదమ్ముల విడ్రిచి విడ్రిచి (పాండు. 2 ఆ). బిట్టుదూలి నల్దిక్కులఁ గూల గాత్రము విదిర్చె (రా. యు. కాం) (శ. ర). చ. ఎడ్రిచిన కాలపాశమున నీగతి నీయుదిఁ గ్రోధ వల్లికం । బడ్రిచినవారు మన్నిశిత బాణపరంపరు వైవ మిగ్గురుల్ । విడ్రుపఁగఁ దత్ప లంబుల చవిం జరితార్థులుగా శరీరపుం । జిడ్రుపలు చేరుఁ దత్సతుల చేతులఁ గాక

కులంబు వాతులన్ (ఉ. హరి. ౪ ఆ. ౧౦౯). ఎద్రుచులోని చుక్కు-స్వార్థికము. విద్రుచులోనిది ప్రేరణార్థకము.

బాలవ్యా అట్లు పుగాగమంబును మూన్వాదుల కగు. ౭౪.

3-వ II విష. మూను - మూనుపు - మూనుచు. మును - మునుపు - మునుచు. బాహ్యళికంబున దీని కించుక్కులేదు.

సంజీవని. 3-వ II విషః—అట్లు.....ప్రేరణంబున బహ్యళింబుగా మూన్వాదులకు 'పు'గాగమంబును నగునని యర్థము. మూన్వాదుల కనుటచేత "ఆచ్ఛికంబులకు - అసంయుక్తనలడరాంతములకు" అను వానిని బూర్వసూత్రము నుండి గ్రహింప నక్కఱ లేదయ్యెను. 'పుగాగమంబును' అనుచోటి 'ను'శబ్దముచే "చు"గాగమము పూర్వసూత్రముచొప్పున నెట్లును గల్గునను నర్థము లభించుచున్నది. మూను - మూనుపు - మూనుచు. ౭౩ సూత్రముచొప్పున 'మానించు' అనియు నగును (చూ. బా. క్రి. ౭౮ సూ). మునుధాతువునకు. 'మునుపు - మునుచు' అని మాత్రమె యగును. 'మునించు' అనురూపము సిద్ధింపనేరదనుచు 'బాహ్యళికంబున దీని కించుక్కులేదు' అని సూరి వివరించెను. మేల్కను - మేల్కనుపు= మేలుకనుపు. మేలొక్కాను - మేలొక్కాలుపు = మేలుకొలుపు. వీనికి "పు"గాగమంబు నిత్యమగుట బాహ్యళమనుటచేతనే యని యొఱుంగునది. శబ్దరత్నాకరమున "మానించు" అను ధాతువు చూపఁబడలేదు. కాని "మానుచు" ధాతువున కర్థము వ్రాయునపుడు- 'మానఁజేయు - మానించు' అని వ్రాయఁబడెను. క. వినను నిప్పటిదుఃఖము। మానింపఁగ మనకు నొండు మందెయ్యది.....(కర్ణ. 3 ఆ. ౧౪౦). మ. అని మేపస్థితి మాన్పె బిత్తరపు చూపస్వేదతాపృత్తి మా। న్పె నవస్వేద సమృద్ధి బోధకళ మాన్పెఁ మోహవిభ్రాంతి.....(మనుచ. ౨ ఆ. 33). క. అని తనుఁ గౌశికమని మే। ల్కనుపంగా లేచి.....(భాస్క. బాల. 33-వ ప).

చు ప్పువర్ణంబులు పరంబులగునపు డిత్వంబున కుత్వం బగు. ౭౫.

అట్లు చు ప్పుగాగమంబు లడంగ్వాది మాయ్వాదుల కగు నగుచో వాని కడ్వాలు లోపించు. ౭౬.

అడఁగు - అడఁచు - అడఁగించు. మాయు - మాపు - మాయించు. అడఁగు - కరఁగు - కలఁగు - నలఁగు - ఇత్యాదు లడంగ్వాదులు. మాయు - ఉడుగు - కడగు - కుడుచు - బిగియు - ఇత్యాదులు మాయ్వా

బాలవ్యాకరణ వివరణము. 3-వ III విభ

దులు. ఆఁగు ప్రభృతు లుభయగణంబులు. భావాం భకంబునందేసి కొన్నింటి కించు క్పు క్పుగాగమంబులు మూఁడును, గొన్నింటి కందు యథాసంభవముగా రెండును, గొన్నింటి కొక్కటియు నగునని యెఱుంగు నది. ఆఁగు - ఆఁచు - ఆఁపు - ఆఁగించు. రేఁగు - రేఁచు - రేఁపు - రేఁగించు. పాయు - పాచు - పాపు. విఱుగు - విఱుచు, చూచు - చూపు, నేరుచు - నేరుపు, మేయు - మేపు, లేచు - లేపు, కలియు - కలుపు, తడియు - తడుపు, తెలియు - తెలుపు. ఇత్యాదు లెఱుంగునది.

సంజీవని. 3-వ III విభ:—2౫ సూ:—చు క్పువర్ణంబు లనఁగా బా. క్రి. 23-2౪ సూత్రములచే విధింపఁబడిన "చు - పు" అను ప్రేరణార్థక ప్రత్యయములు పరములగునపు డిత్వంబున కనఁగా నవ్యవహిత పూర్వస్థితములగు 'ష'కారమునకు 'ఱ' త్వ మూచేశ మగునని యర్థము. అవ్యవహిత పూర్వస్థితమును వ్యాఖ్యచే 'బిగియు - బిగుచు' మున్నగు చోటులందు "బుగుచు" మున్నగు ననిష్టరూపములు కల్గనేరవు.

2౬ సూ. వ్యాఖ్య:—అట్లు = ప్రేరణంబున వచ్చు చుక్ - పుగాగమంబుల లోని 'చుక్కు' 'అ'డంగ్వాదులకును 'పుక్కు' మూయ్వాదులకును బహుళముగా నగును. అట్లగుచో నా రెండుగణములకును దుదివర్ణము లోపించును. అడం గ్వాదులు న ల డ రాంతములు కానక్క-అ లేకుండుటయు రెండిటికిని నంత్యవర్ణ లోపము కల్గుటయు నేతత్ సూత్రారంభమునందలి విశేషము. అడఁగు మున్నగువా నికి 'చుక్కు'ను దదభావపక్షమున 'ఇంచుక్కును' (బా. క్రి. 20 సూ) మూయు మున్నగువానికి 'పుక్కును' దదభావపక్షమున 'ఇంచుక్కును' వచ్చుటయు 'చు క్పు క్కులు' వచ్చునపు డంత్యవర్ణములు లోపించుటయు వరుసగా నుదాహరింపఁబడెను.

సూత్రమున నడంగ్వాది మూయ్వాదుల యంత్యవర్ణములకు లోపము చెప్పనలసెనుగాన సూరి "తుదివ్రాలు" అని ప్రయోగించెను. తుదివ్రా లనఁగా 'తుది యక్షరము లు" అని యర్థము. (బా. ఆచ్చి. 2౧ సూ. 2౦వ-2౦వ I విభ). పేటికావ్యాఖ్యాత యీవిషయమును స్మరింపక 'వ్రాలు' అనుదాని నేకవచనస్థలము లందుఁ బ్రయోగించుట పొరపాటు. "అడఁగు+చు:—చుక్కుపరముగా గువర్ణము తుదివ్రాలు లోపింప నడఁచని రూపమగును.....'మూయు+పు = మూపు' అని కడ వ్రాలు లోపింపఁగా నీరూపమేర్పడెను" (బా. సా. పే. 8౪౭ పు)

ఇంకను వింతగా "కడవ్రాలునకు" (బా. సా. పే. 8౪8 పు). (కడవ్రాలకు అనవల యును) అనియుఁ బ్రయోగించెను. బహుత్వమునందు నగాగమ మగుట యత్యంత చరము. బహుత్వమునఁ బ్రాయికముగా లట్టు నిల్చుచుండునుగాన సూరి "మువర్ణ కంబు పరంబగునపు డుకార ముకారంబులకు నగాగమంబగు" (బా. తత్స. 3.3 సూ). అని సూత్రించెనేకాని యేకవచనముఁ గుఁ వక్కాణింపఁడయ్యె. లుప్రత్య యముమీఁద "నఃకౌ" అను చొప్పున "కుప్రత్యయము పరమగుట యెట్లు ఘటిల్లునని వేటికావ్యాఖ్యాత తలంచెనో తెలియకున్నది.

సూరి బిగియు ధాతువును మూడవాదులలోఁ జరించుట ప్రామాదికము. బిగియుధాతు ప్రేరణరూపము 'బిగుచు' అగునుగాన నది యడంగ్వాదులలోని దన వలయును. 'బిగుపు' అను బిగియుధాతు కృదంతరూపమును స్మరించి యిట్లు భ్రమించెనా యని యాలోచింపవలసి యున్నది. వేటికాక, "బిగియు+చు=బిగుపు" (బా. సా. పే. 8౪౬ పు. క్రియా. 2౫ సూ. వ్యాఖ్య). అని వ్రాయుట మిక్కిలి వింతగా నున్నది. "బిగుచు - దే - ప్రే - బిగియఁజేయు" "బిగుపు - దే - వి - బిగము" "బిగుతు - దే - విణ - వదులుకానిది" (శ. ర).

ఆఁగుప్రభృతు లుభయగణంబులను సూరివాక్యముచే 'ఆఁగు' మున్నగు వానికి 'చుక్కును - పుక్కును' బహుళముగా నగుననియు నట్టి చుక్కుపుక్కులు పర మగునపు డాఁగుప్రభృతులకును సంత్యవర్ణలోపము గల్గునని యిది విశదమగుచున్నది.

భావాంళకంబునంజేసికార్థాది సూరివాక్యముచే నీసూత్రమున బహుళ శబ్దము నుపదేశింపకున్నను 23 సూత్రముసుండి యనుగా బహుళశబ్ద మునువృత్త మగుచున్నదని విశదమగుచున్నది. అక్కారణమున 'ఖంచుక్ - చుక్ - పుగా గమములు' మూఁడును యథాసంభవముగాఁ బ్రయోగానుసారమున ధాతువుల కగు చుండునని గ్రహింపవలయును. అనఁగా గొన్నిటి కించుక్పు క్కుగాగమములు మూఁడును గొన్నింటి కండలివి రెండును గొన్నిటి కొక్కటియు నగునని భావాంళ కంబునం జేసికార్థాదివాక్యముచే సూరియే వినరించెను. 'ఆఁగు - ఆఁచు - ఆఁపు - ఆఁగించు. రేఁగు - రేఁచు - రేఁపు - రేఁగించు' అనునని "కొన్నింటికి మూఁడును" అనుట కుదాహరణము. "ఆఁగు" అనునది యంతర్భావిత ప్రేరణార్థకమగుటచే దానికిని 'ఆఁగించు' అనుస్థితిముగలదు. "పాయు - పాచు - పాపు" అనునవి "కొన్నింటియందు యథాసంభవముగా రెండును"అనుట కుదాహరణము. "విఱుగు-విఱుచు" అనునది "కొన్నింటి కొక్కటియు" అనుట కుదాహరణము. చూచు -

[బా.క్రి.2౫౫-2౬సూ.] 'సూ-రా-ని' ప్రేరణేంచుక్కుపై స్వార్థేంచుక్కు సరికాదు.

చూపు మున్నగునని యాఅు ధాతువులు సంయుతము "కొన్నింటి కొక్కటియు" అను దానికే యుదాహరణమని సూరియాశేయ మనఁదగును. కాని 'చూపించు' మున్నగు రీతిని వానిలోఁ గొన్నింటికి స్వార్థేంచుగాగరు ఘటితరూపములును బ్రసిద్ధమై యున్నవి. 'చూచు - నేరుచు - లేచు' అనుధాతువులపైని స్వార్థేంచుక్కు నిల్పి నను 'చూపించు - నేరిపించు - లేపించు' (బా. క్రి. ౮౭ సూ). అనురూపములు సిద్ధింపవచ్చును. కాని శబ్దరత్నాకరమున నిట్టిరూపములు చూపఁబడలేదు. అదొక ప్రమాణమనియుఁ జెప్పఁజాలము. 'రేఁగించు' అనునదియు శబ్దరత్నాకరమునఁ జూపఁబడలేదు. సూ. రా. నిఘంటువున "తెలిపించు" అనునది స్వార్థేంచుగంత ముగఁ జూపఁబడినది. "తెలిపించు - స - క్రి. (తెలుపు+ఇంచు - స్వార్థము). ౧ తెలియఁబఱచు - ఎఱిఁగించు - ప. అది తమ కుచూరులఁ బిలిచి తెలిపించిన వాగ లిట్లనిరి. (కళా. ౬ ఆ. ౧౫౧). ౨ మేలుకొలుపు - లేపు. ఉ. కొందలపాటునన్ మనము గుందినఁ గంటికి నిద్రరాక నే। నం దెలిపించి యప్డు పయసంబుఁ దైత్య విభుండు వోవ.....(నిర్వ. ౬ ఆ. ౮౦). 3 తెలియఁబఱచు - ప్రకటించు - ద్విపద. లీలమైఁ దెలిపించు లేజవ్వనముల। నోలి నినోదించుచున్న యంగనల (రంగ. రా ఉ. ౮౭ పొ. ౨౬ ప). ౪ తెలుపు+ఇంచు - (ప్రేరణమున). తెలుపునట్లు చేయు - ఎఱుకపఱిపించు. (వ్యవ) వానిచే ఆతని కావార్త తెలిపించితిని" (సూ. రా. ని). "చూపించు - స క్రి. (చూపు+ఇంచు - స్వార్థమున) చూపు - కనఁబఱచు. (బ్రౌ. వా). (వ్యవ). వాఁడు మచ్చునకై కొన్ని కాగితములు చూపించి నాఁడు" (సూ. రా. ని). ఇట్లాచ్చిళ్ళ ప్రేరణరూపములపై స్వార్థేముగాగముము వచ్చుట శాస్త్రవిరుద్ధము. నిర్హేతుకము. పయి కవిప్రయోగములలోని "తెలిపించు" అనురీతి చోటులందు 'తెలుపునట్లు చేసెను' అనురీతినిఁ బ్రేరణపై ప్రేరణేంచుక్కునే శాస్త్రసమ్మతముగ సందర్భపఱచుకొనవగును. (సేనం దెలిపించి=సేననుగూర్చి తెలుపునట్లుచేసి-మొ).

ప్రయోగములు:—తరల, తనుణి ద్రౌపది యిట్లు పాండవ ధార్తరాష్ట్రుల లైన భీ। కర పరస్పర కోపవేగము గ్రన్నఁ బాచి.....(సభా. ౨ ఆ. ౩౬౮) (పాయు - పాచు). తే గీ.....విప్పి। కడుపు ప్రచ్చుచు వెలువడి క్రాఁచె విప్పి (ఆర. ౨ ఆ. ౩౨3). (క్రాఁచు = క్రాఁగఁజేయు). ఎ-గీ.....ఎట్టివారి నైన। గ్రాఁచుఁ దఱుణంబ గర్వంబు.....(ఆర. 3 ఆ. ౩౬౦). ఆ-వె..... ఎగచి యెగచి యందు నెగయ కుండఁగ నొక్క। హంస.....(ఆర. ౨ ఆ. ౧౨). ('ఎగచు - ఎగుచు' అను రూపద్వయము కోశములంగలదు. వానిలోని స్వరమును

నిర్ణయించు ప్రయోగము లభింపలేదు. ఎగయుధాతువునుబట్టి 'ఎగచు' సమూల మనఁదగు). చ.....ని । నొడఁబడ నిష్టుఁడైకఱపి.....(సభా. ౨ ఆ. ౯). (కఱచు కఱపు). క.....స । తాఁకరంబులఁ దనిపి వారి (ఆర. ౩ ఆ.౧౩౯). (తనియు తనుపు). ఉ.....భీష్మ మహోగ్ర మెట్టడం । గించెనొకో శిఖండి యను కృత్రిమవాయువు.....(భీష్మ. ౧ ఆ. ౫౨). గీ. అది ప్రసిద్ధము విను తృష్ణ యడఁచి కర్మ । వృత్తి విడిచి..... ...(శాంతి. ౧ ఆ. ౧౪౦). చ. కౌరవసేన రూపు మా । పుట యవలీల నాకు ననుఁ బొల్లుగఁ జేయుట నీకుఁ బాడియే (భీష్మ. ౨ ఆ. ౧౬౧). క. వంచనయును మాయయు మా । యించి పరాక్రాంతి (ఆర. ౪ ఆ. ౮౬.) మ ..... మందర మంబుధిం గలఁచు దర్పం బొప్ప.. .. .. (భీష్మ. 3 ఆ. ౧౫). క. దవ్వుల వితఱిగినఁ బొరుఁలు । నవ్వుదురఁటె మేలు మేలు నను సాఁగకు..... (విరా. ౪ ఆ. ౭౧). శా.....కలంచునే సతుల మాయల్ ధీరచిత్తంబులన్ (మనుచ. ౨ ఆ. ౬౮). సీ.....యతినైన గుండె జల్లనఁ గలంప (ఆము. ౧ ఆ. ౫౯) అని యిట్లు 'కలఁచు' ధాతువు 'మదనవికారముచే క్షోభింపఁజేయు' అనునర్థ మునుసైతము గల్గియున్నది. కాని "చ.. ..... నీవు తన్నుఁ గ । ల్పిన నొరుఁ దాను గల్పి చను చేడియ గల్గినఁ జూపు తెచ్చెదన్ (నన్ని. కు. ౪ ఆ. 3౯ ప). మున్నగుచోటులందు 'కలఁచు' ధాతురూపము గాదనియుఁ గలుచు ధాతురూప మనియుఁ గావునసై యట ముత్పరకత్వమున వత్వము గల్గుననియు నందలి చకార మాగమాది సంబంధికాక యావయవికమె యగుచున్నదనియు గ్రహింపవలెను. చ. కలుచుట దోసమే మగలఁ గల్వక యాండురు తొల్లి యాండురఁ । గలుతురె (నన్ని. కు. ౪ ఆ. ౧౫౧). "కలుచు (ల్పు) స - క్రి - మోహించు - వలచు." (సూ. రా. ని).

నన్నయా క్వచి ద్బిందు ర్నినౌ దృష్టాఃl క్వచి త్తేషు న నూ మతౌ.
3 వ IV విష. (విక్ర. అజం. ౯౦ కారి. అహో, 3౬౯ పు).

కల్పతరు. 3 వ IV విష:—"శత్రర్థే తూత శ్చాఽనో స్తస్య స్థాచ్చ వూర్ణ బిన్దురపి" (అగం X విష) అను చింతామణిసూత్రము సందర్భమున లుప్తస్వరక నకారవిధి ప్రస్తావమున నుపదేశింపఁబడిన సూత్ర మియ్యది. క్వచిత్ = ప్రేరణార్థక స్థలములలోఁ గొన్నియెడల, బిన్దుః = లుప్తస్వర నకారస్థానమున బిందువును స్వర లోపాభావపక్షమున, ని, నౌ = నివర్ణ - వ్యంజన నకారములును, దృష్టాఃl = కనఁ బడుచున్నవి. క్వచిత్ = కొన్నిరూపములలో, తేషు = వానిలో "ని న"ల చోట ననఁగా నివర్ణ నకారములచోట 'న నూ' మతౌ=నువర్ణ నకారములు సమ్మతములగు

చున్నవి. అనఁగా భూతార్థకరూపములలో 'ని'వర్ణమును దద్ధర్మాద్యర్థక వర్తమానార్థక ప్రభృతులలో 'ను'వర్ణమును నిల్చుననియు స్వరలోపపక్షమున నంతటను బొల్లు నకారమును బిందువును బర్యాయముగా నిల్చుననియు నర్థము. ఉదా:— పూంచెన్ - పూన్చెన్ - పూనిచెన్ - పూంచున్ - పూన్చున్ - పూనుచున్ - పూంచుచున్నవాఁడు - పూన్చుచున్నవాఁడు - పూనుచుచున్నవాఁడు - పూన్పఁగలఁడు - పూన్పఁడు - మొ. అహోబలపండితుఁడును జూలవఱి కిట్లే యర్థముచేసి కొన్నను నిందలి యుత్తరార్థమునకు వ్యాఖ్యచేయమి నరయఁగా నాతనికి దాని సందర్భము సరిగఁ గుదురుపడలేదని తోఁచును, కావుననే దానిపాఠము కొంత సవరింపవలసివచ్చెను. "క్వచి ద్బిన్దు ర్నినౌ దృష్టాఃక్వచి త్తే చ న నీ మతా।....బిన్దుఃపూర్ణబిన్దుఃపూనిచెన్ - పూన్చెన్ - పూంచెన్ ఇతిరూపత్రయమ్, పూఁచెనితి రూపం త్వ ప్రామాణికమేవ. దీక్షాచ్ఛే త్తృణ ఖిడ్డ ఏన స ఇత్యుక్తేః. దీక్షా త్వరస్యాను స్వార సోభథయ విధత్వాజ్జీకార విరోధాత్-అతఏవ ముద్దరాజు రామభద్రకవినా. క. పూంచె న్మంచె న్మన్చె న। టంచుఁ బ్రయోగింపఁజెల్లు నమరశ్రేణిక। మంచి మనోరథనికరము।పూంచె రమాధిపుఁడు భక్తపోషకుఁ డనఁగన్. ఇతిలక్షణ ముక్త్వా క. కాంచన మాలాలంకృత। చంచత్తనులీల మెఱయ జవనాశ్వములం। బూంచిన రథమున మణిమయ! పంచాననకేతు వెత్తె బంధురభంగిన్ - (కవిజన సంజీవని. ప్రథమతరంగము. 8౫-8౬ ప). (వావిళ్ళవారి ముద్రణమునఁ బైలక్షణ పద్యాది చరణము "పూంచెం బూనిచెఁ బూన్చె న। టంచు....." అని యున్నది). ఇతి తిక్కయజ్వపచన ముదాహృతమ్. 'మనిచెన్ - మంచెన్ - మన్చెన్-ఇతి రూపత్రయమ్" (అహో. 3౬౯-330).

ఇంచుక్ = చుక్ - పుగాగమ పరకత్వమున నాచ్చికథాతువులందుఁ గలుగు వర్ణాగమ వర్ణలోప వర్ణాదేశాది వికారములలో నీయొక్కటిసూత్రమె పైరీతిని బ్రసక్తానుప్రసక్తముగ నధర్వణునిచే నుపదేశింపఁబడెను. ఇంకను నిట్టివి యనేకములు గలవు. అట్టివానినెల్ల "వర్ణాగమో విశేషః....." "వచనే పురుషే చార్థే.....భాషేయ మమితా తత్ర....." ఇత్యాద్యథర్వణ వచనముల చొప్పున (3౬౮ విమ) మహాకవి ప్రయోగానుసారముగ గ్రహింపవలెను. అట్టివానిలోఁ గొన్నిటిని సూరి యీక్రిందిరీతిని వివరించుచున్నాఁడు.

ఇంచుక్ - చుక్ - పుగాగమంబులు పరంబులగునపు
డాగమాదేశలోపంబులు పెక్కుదెఱంగులం గానం
బడియెడి. 22.

అగు - కావించు. వచ్చు - రావించు - రప్పించు. విన్నపము - విన్నవించు మోఁకాలు - మోఁకరించు. కేక - కేకరించు. పలవ - పలవరించు - పలవించు. ఆల - ఆలకించు - ఆలించు. వ్రక్క - వ్రక్కలించు. నొచ్చు - నొంచు - నొప్పించు. ఉండు - ఉనుచు - ఉంచు. డిగు - డించు - డిగించు. పెరుగు - పెనుచు - పెంచు. తుసుగు - త్రుంచు. మునుఁగు - ముంచు - మునుచు. మొగుడు - మొగుడుచు - మొగుచు - మోడుచు - మొగిడించు. చొచ్చు - చొనుపు - చొప్పించు. చిమఁగు - చించు - చిమపు. త్రెగు - త్రెంచు - త్రెంపు. తిరుగు - త్రిప్పు. చచ్చు - చంపు. నిలుచు - నిలుపరించు - నిలుపు. కొను - కొలుపు. పోవు - పుచ్చు - పనుచు - పంచు - పనుపు - పంపు - అనుచు - అంచు - అనుపు - అంపు. అను ప్రయుక్తం బగు పోవునకుం బుచ్చుమాత్రంబగు. మోసపోవు - మోసపుచ్చు. ఇత్యాదులు లెఱుంగునది.

సంజీవని. 3-వ V విష:—(వ్యా॥ XI వి. దీని లక్షు వ్యాఖ్యకలదు). అగు+ఇంచు = కావించు = అగుపట్లుచేయు. వచ్చు+ఇంచు = రావించు = వచ్చునట్లు చేయు. ఇవి 'అగు - వచ్చు' ధాతువులకు బా. క్రి. 20 సూత్రముచొప్పునఁ ప్రేరణించు ప్రకర్తృముఁ గలుగు వికారములు విన్నపము - ఇది అంగలాదుల లోనిది. కాన స్వార్థంచు ప్రకర్తృమున 'పాపు' వకారాదేశము. విన్నపము+ఇంచు = విన్నవించు = విన్నపముచేయు. విన్నవించు - ఆలించు - పలవించు మున్నగు నుదాహృతులనుబట్టి ప్రేరణించు ప్రకర్తృమునకే కాక స్వార్థంచు ప్రకర్తృమునందును నాచ్చికధాతువులకుఁ గొన్నిమొడల నాగమాదేశలోపాది వికారములు గల్గునను సూరియాశయము విశదమగుచున్నది. మోఁకాలు - మోఁకరించు. ఇంచు 'కేకరించు' అనుదానియందువలెనె లేపముగలదని సూరి యుదాహరించెను. కాని శబ్దరత్నాకరకర్త యీక్రింది యుత్తరహరివంశ ప్రయోగమునుబట్టి యిందు శకటము నంగీకరించి యుదాహరించెను. "మోకఱించు - దే - అ - క్రి-మోఁకాళ్లు నేల కాన, ముందఱి కొఱగు." "మోఁకఱిల్లఁబడు. ద్వ - అ - క్రి. (మోకఱిల్లన్+పడు) మోఁకఱిల్లు. తే-గీ.....తత్త । త్తించి పొండ్రుఁడు ధర మోఁకఱిల్లఁ

బడఁగ (ఉ. హరి. 3 ఆ. 4౫)" "మోఁకారించు - దే - అ - క్రి - మోకఱించు యొక్క రూపాంతరము" (శ. ర). దీనినిబట్టియు 'మోఁకఱించు' అనుదానిలోని శకటము విశ్వసనీయము కాకున్నది. ఇందలి 'ఇంచు' గాగమమును స్వార్థికమె యగుచున్నది. కేక+ఇంచు = కేకరించు. "కేకరించు - ఉభ - దే - అ - క్రి. ౧ కేకలుపెట్టు.....సం - స - క్రి - కటాక్షించు" "కేక - ఉభ - దే - వి - పెద్ద కూఁత - సం - ఆ - స్త్రీ. నెమ్మిలికూఁత" (శ. ర). ఇట్లు శబ్దరత్నాకరకర్త దేశ్యము 'కేక' శబ్దమునె వీనికి మూలముగ నంగీకరించెను. "కేరించు - సం - అ - క్రి - కడగన్ను పెట్టు" అనుచొప్పున "కేరించు" తత్సమధాతువుగ నంగీకరించునపు డయ్యది "కేకరము - సం - ని - అ - వి" అను శబ్దమునుండి యేర్పడెననియు నద్దానికి "పెద్దకూఁతకూఁత" అనునర్థము లేదనియు నెఱుంగునది. పలవ+ఇంచు = పలవించు = పలఱించు = ప్రలపించు. ఆల+ఇంచు = ఆలకించు = ఆలించు = వినుట. వ్రక్క+ఇంచు = వ్రక్కలించు = భేదించు=వ్రక్కలుచేయు. ఈమూఁడును నంగ లాది గణములోని వగుటనే వీని కించు గాగమము స్వార్థకుం దయ్యెనని యెఱుంగునది. 'ఆల - పలవ' అనువానిని సూరిగారు 'అంగలా'దులలోఁ బరించియు నున్నారు. (శౌ. క్రి. 43 సూ). 'ఆలకించు' అనునది "ఆలఱించు" అనుదాని వైకృతమనియు 'పలవించు' అనునది 'ప్రలాపించు' అనుదాని వికృతియనియు నెన్నునది. నొచ్చు+ఇంచు = నొంచు = నొప్పించు. 'నొప్పించు' అనుచో 'పత్వము' బా. క్రి. 82 సూత్రముచేఁ గల్గెను. ఇందలి "నొంచు" అను రూపము చుగాగమాంత మనఁబడును. ఇంకంత్యలోపమేకాక బింద్వాగమమును నయ్యెను. ఇట్టి ధాతువులకెల్ల బా. క్రి. 84 సూత్రముచే "చుక్కు"గాగమములు వచ్చుననియు, అవి వచ్చునపు డాసూత్రమునఁ జెప్పఁబడిన యంత్యలోపము కొన్నిటి కగుననియుఁ గొన్నిటి కంత్యలోపమేకాక ప్రకృతిసూత్రముచొప్పున నాగమాదేశలోపాదులు పెక్కువిధములు గల్గుననియు నెఱుంగునది. అట్టి యాగమాదేశలోపములను యథాసంభవముగా బుద్ధిమంతులు సులభనుఁగా నూహింపనగుననియు గ్రహింప వలెను.

ఉండు+చు = (అంత్యలోపము) ఉంచు, బిందువుగల నువర్ణాదేశము - ఉనుచు. డిగు+ఇంచు = డిగించు (బా. క్రి. 20 సూ). డిగు+చు = అంత్యలోప బింద్వాగమములు - డించు. పెఱగు+చు = అంత్యలోపము - రువర్ణమునకు నువర్ణాదేశమున - 'పెనుచు' అనియు బిందాదేశమున - 'పెంచు' అనియు రూపసిద్ధి గల్గును. ఈధాతువు సబిందుకముగ శబ్దరత్నాకరమున నీక్రింది ప్రయో

గముచొప్పున నుదాహరింపఁబడెను. "పెరుఁగు - దే - అ - క్రి. ౧ వర్ధిల్లు. క. అనఘ యుదాలస కడుపున । జనియించియు యోగిరూత చనుగుడిచి పెరిం । గిన తనయు లితర.....(మార్క్ం. 3 ఆ). ౨ ఎదుగు. గీ. వింధ్య యుదగ్రాద్రి మూర్ధ్నికి వి విధతార । కములు మొలపూసలుగఁ బెరుంగ యదిఁ దలఁచె (పాండు. ౫ ఆ)....." (శ. ర). తునుగు+చు = త్రుంచు. అంత్యవర్ణలోపము నువర్ణముచో బింద్వాదేశమును 'తు' అనుదానికి రేఫాగమమును రాఁగా 'త్రుంచు' అయ్యెను. బాలవ్యాకరణ ప్రథమ ద్వితీయ ముద్రణములలోనిందు ఖండబిందువులేదు. తర్వాతి ముద్రణములలో నందు బిందువు ప్రక్షిప్తమయ్యెను. ఇందుకు మూలము శబ్దరత్నాకరాదులే యని తోఁచెడిని. "తునుఁగు - దే - అ - క్రి. ఖండితరుగు. క. స్రుక్కి తునింగిన కాళ్ళును । తెక్కిలు.....(అచ్చ. అర. కాం." (శ. ర). సూ రా. నిఘంటువునందును నీ తిమ్మకవి ప్రయోగమె బిందుస్థితి కాధారముగ నెక్కింపఁబడెను. తిమ్మకవి ప్రయోగమును బ్రమాణీకరింది యిట్లు సవరించుట సరికాదని తోఁచెడిని. బా. గు. ప్ర. వ్యాఖ్యాత బిందువును నిల్పలేదు. పేటికావ్యాఖ్యాత సచింపక ముగ నుదాహరించెను. సూ. రా. నిఘంటువున 'తునుచు' అనురూపము సంయుక్తముదాహృత మయ్యెను. "తునుచు - స - క్రి. (✓ తునుఁగు). త్రుంచు - ముక్కలుచేయు. సీ. అనుకువెన్నెలఁ దాల్చి తునిచి నేవెలుచేసి వెన్నెలపాలను జొన్నొనర్చి (యయా. ౨ ఆ. ౮౪ ప). మునుఁగు+చు = మునుచు - ముంచు. మొగుడు+చు = మొగుడుచు - మొగుచు - మోడుచు. మొగుడు+ఇంచు = మొగిడించు. చొచ్చు+పు = చొపుపు. చొచ్చు+ఇంచు = చొప్పించు బా. క్రి. ౮౭ సూ. చొప్పున చకారద్వయమునకు 'పకార' ద్వయము. ఇత్యాది మాయ్యాదియగుటచేఁ బ్రేరణమున 'పు'గాగమము వచ్చెను. చినుఁగు+చు = చించు. చినుఁగు+పు = చింపు. ఇత్యాది "ఆఁగు" ప్రభృతులలోని దగుటచే. "చుక్కును, పుక్కును" వచ్చి యంత్యలోపంబును 'ను'వర్ణకస్థానమున బింద్వాదేశమును రాఁగా రూపద్వయము గల్గెను. త్రెగు+చు = త్రెంచు - త్రెంపు. పైరీతినె 'ఆఁగు' ప్రభృతులలోఁ జేర్చి యంత్యలోప బింద్వాగమముల నరయునది. తిరుగు+పు = త్రిప్పు. చచ్చు+పు = చంపు. మాయ్యాదులలోఁజేర్చి లోపాదికార్యముల సూపించునది. నిలుచు+పు = నిలుపు. నిలుచు+ఇంచు = నిలువరించు - దీనిని 'ఆఁగు' ప్రభృతులలోఁజేర్చి 'చుక్ పుక్కు' లనుజేర్చి లోపాదికము సూపించునది. కొను+పు = కొలుపు. మాయ్యాదుల లోనిదిగాన 'పుగాగము' నంత్యలోపము రాఁగా లువర్ణ మాగమమయ్యెను. క. అలిగి దళార్ణాధీశుఁడు । కొలిపెను భగదత్తుమీఁదఁ గ్రూర

గజము.....(భీష్మ. 3 ఆ. ౧౫౧). మ.....అ । గ్గలికం దార్కొని తీవ్ర బాణతతి యాకాశంబునం జీకటుల్ । గొలుపన్ నిల్చి పెనంగి.....(హరి. ఉ. భా. 3 ఆ. ౧౧౦). ఇచట "గొలుపు = పురిగొలుపు - గొలుపు = పుట్టించు" అను రీతి నర్థకుల నెన్నుకొనది. "గొను = వెలకుఁదీయు" అనునర్థము గలదాని ప్రేరణ మున "గొనిపించు" అనురూపము ప్రసిద్ధమయి యున్నది. శబ్దపల్లవాది స్థలము లందు - "పురిగొలుపు" మున్నగురీతిని 'పు'వర్ణకము మాత్రమె యగును. పోవు+చు = పుచ్చు - పనుచు - పంచు - అనుచు - అంచు. పోవు+పు = పనుపు - పంపు - అనుపు - అంపు. లోపాగమాదేశము లూహ్యములు. అను ప్రయుక్తం బగునపు డొక్క 'పుచ్చు' అనురూపము మాత్రమె యగునని సూరిగారే వివరించి యుదాహరించిరి. మోసపోవు+చు = మోసపుచ్చు.

పోవుధాతు ప్రేరణరూపములుగా సూరిచే నుదాహరింపఁబడిన యీరూప ముల విషయమున నభిప్రాయభేదములు గలవు. 'పోవు+చు = పుచ్చు' అనుచోటి లోపాదేశాగమాది వికారములు కొంత సుసంభవము లనఁదగును గాని "అనుచు-పనుచు" మున్నగునవి పోవుధాతు ప్రేరణరూపము లనుట విశ్వసనీయముగ నుండ లేదు. అర్థము సరిపడినను రూపము పోవు ధాతువును సంబంధించి యుండలేదు. కావుననే శబ్దరత్నాకరకర్త పుచ్చు అనుదానికి మాత్రమె 'పోఁజేయు' అను నర్థ ముసు జూపెను. తరలము.....చెచ్చెరఁ ధరణీశులఁ । విడిచి పుచ్చుమ (సభా. ౧ ఆ. ౧౯3). "పుచ్చు - దే - అ - క్రి - పుప్పిపట్టు, వ్రే, పోఁజేయు....." (శ. ర). 'పనుచు' అనునది ప్రేరణరూపమని యాతఁడు తలంపలేదు. ఇది యొక ప్రత్యేక సకర్మక క్రియ యని యాతఁడు తలంచెను. ఇయ్యది. 'పంచు-పనుపు - పంపు' అనువానికి మూలరూపము కానోపును. ఈతనిపక్షమున 'పనుపన్' మున్నగుచోటులందు 'పనువన్' మున్నగు ననిష్టరూపములు సంభవింపవలసి వచ్చుసుగాన 'పని' అనునామమునుండని స్వార్థిక 'చు' ప్రత్యయము చేరుటచే 'పనుచు' (తనరు. తనర్చు. 3వ I విషయము.) అనుధాతు వేర్పడెననియు నక్కారణమున 'పనుచు' ప్రభృతులనుండి 'పనుపన్' మున్నగు పత్వ ఘటితరూపములు సుసంభవము లగుచున్నవనియు గ్రహింపనగును. ఇది యంతర్భావిత ప్రేరణార్థకమగుచు 'ఆజ్ఞా పించు-పోవఁజేయు' అను నర్థముల నిచ్చు ననఁదగును.

ఇంక 'అంచు-అనుపు - అంపు' అనువానికి మొదటి రూపమనఁదగు 'అనుచు' అనునది 'అరుగు' ధాతుప్రేరణరూపమని శబ్దరత్నాకరకర్త తలంచినట్లున్నది "అనుచు-దే - వ్రే - అరుగఁజేయు పుచ్చు.....(ఇది పెరుఁగుధాతువు వంటిది)" (శ.ర).

దీనిని బట్టి పెరుగుధాతువునుండి 'పెనుచు' అను ప్రేరణరూప మేర్పడినట్లె 'అరుగు' ధాతువునుండి 'అనుచు' అను ప్రేరణరూప మేర్పడెననుట యుక్తమని శబ్దశాస్త్రకర్తలంచెనని యూహింపనగును. కాని యీపదమున కెంకి 'ఆజ్ఞాపించు' అను నర్థము సహజముకాదని తలంచి కావలయునను సూ. గ్రం. 'ఘంటుకారు లీసూత్రము నుపేక్షించిరి. ఇంకను ప్రేరణార్థకమగు. 'పనుచు' అనుదాని యూకారశకారము లోపింపగా (ఆం VI VII విష.) 'అనుచు' అను రూపమేర్పడెనని వీరు తలంచిట్లు తోచుచున్నది. "అనుచు = అంచు, అనుపు - అన్పు - అంపు - ప - క్రి - (√పనుచు) ని పోవునట్లుచేయు - పుచ్చు. క. అవనిని సత్త్వవతికి జెప్పిన కార్యము వసుపు నంబు బెంపుగ వృద్ధాం। గనలం దోడుగ నప్పుడ। పనిచి యనిచితిని జనంబు ప్రస్తుతినేమెన్ (ఉద్యో. ర ఆ. ౨౭౬). (ఆయము పనుచున = ఆజ్ఞాపించి యాజ్ఞాపూర్వకంగా - వృద్ధాం గనలను దోడుగఁ బోఁజేసి యాయంబు పోఁజేసితి నని యర్థము)." (సూ. రా.ని).

ప్రయోగములు:—సీ.....విదురుఁడు మొగము చాయ। నిడి తల వాంచి త న్నెఱుఁగక దుఃఖతుఁడై యుండె..... (సభా. ౨ ఆ. ౧౯౨). చ మతి నొనరింతు రిష్టుఁ డని మంతుయుగాక.....(సభా. ౨ ఆ. ౧౧). (మను - మంచు). క. బలహీను లైనవారలు। బలవంతుల నొంచు నపుడు బహుమామూలుల ..... (సభా. ౨ ఆ. ౧౭౦). చ.....సొబలుండు ని। న్నొడిచె దురోదరంబున (సభా. ౨ ఆ. ౨౧౪). ఆ-వె. జలజనాభు పగతు జంభకుం డనువాని। భూరి బలుని పుత్త్రుఁ బోరిలోన। నొడిచి..... ...(సభా. ౧ ఆ. ౨౪౭). (ఓడు ధాతు ప్రేరణము - ఓడుచు - ఓడించు) ఆ-వె. కరము భక్తి మ్రొక్కి కరములు మొగిచి యి। ట్లనియె (ఆర. ౧ ఆ. ౨౯౨). (మొగుడు. ప్రే. మొగుచు) క. దేవతలకు నపకారముఁ। గావించిన (ఆర. ౧ ఆ. ౩౭౬). (అగు. ప్రే. కావించు). క..... ...నా। నావిషయాధీశ్వరులను। రావించెం దత్స్వయంవర భాగ్యమునన్ (ఆర. ౨ ఆ. ౨౮). (వచ్చు - ప్రే. రావించు). క. కాంచన మూలాలంకృత। చంచత్తను లీల మెఱయు జనసాశ్వములం। బూంచి రథంబున.....(విరా. ర ఆ. ౫౫). (పూను. ప్రే. పూనుచు. పూన్చు. పూంచు). క. కసి యనుమతుఁడై యందఱు। ననుపగ మున్ననలు వడసి యరిగెం బ్రీతిన్ (ఉద్యో. ౧ ఆ. ౬౧). చ.....ఖండు విల్లు గై। కొనియెడు సందునన్ నినిచెఁ గ్రూరశరంబు లుఁబునందు..... (విరా. ౫ ఆ. ౧౭౬). (నిండు+చు=నినుచు = నించు). క.....పైఁడింబుం। డనిఁ గర్ణుని నోర్చుఁ। బనుత మతని నతనికిన్ (ద్రోణ. ౫ ఆ. ౧౯౨). (పనుచు = ఆజ్ఞాపించు - పనుచుదము - పనుతము). సీ....., జనముల సుగతికి నునుతు

రధిప (ఆను. 3 ఆ. 333). (ఉండు - ఉనుచుదురు - ఉనుతురు = ఉంతురు), తే-గీ.....సేన నరుఁడు । నొంపఁగా నిట్టు లొ్వారికిం దగునె (భీష్మ. 3 ఆ. 2వం). ఉ..... । స్తొంబిర గొపు సొంపుగ గనుంగొన యొప్పున..... విల్ । ద్రుంచి తురంగవక్త్రములు.....మేలు కొ । ప్పించిర దేరితోడ.....(ద్రోణ. 3 ఆ. 2ర). చ.....గా । ను దొలి్లన్న వాఁడతని నొంపక .....(నిర్వ. 6 ఆ. 036). ఆ-వె. చూప ముదిం పలుచు దొపు సూచితె..... (భీష్మ. 3 ఆ. 2వర). చ .....మే । పసికి డిగింపఁగాఁ గొని (హరి. పూ. 3 ఆ. వం). చ.....సే-। ఎగిచెర వజ్రముం జమునిఁ పాలిఁ నన్నరినాథు వేగమే । యనుచుట కింత యొల్లగమె యాతతధీ మునుయాజ్ఞ యహరయన్. (అశ్వ. 0 ఆ. వం). ఉ..... ఈతం । బంచితి నైన్న ముక్తముగఁ బార్థివ యిట్లని పల్కి తత్తణిన్ (శాంతి. 3 ఆ. 43వ). ఆ-వె. భూరిభుజుండు గానె పోయెనో నీ వెట । యొని పుచ్చితో నిజేచ్ఛ నతని । .....(ఆర. 3 ఆ. 32వ). "అనుచు - దే - ప్రే - 0 అరుగఁజేయు - పుచ్చు - ఆ - వె.....విజయలక్ష్మిఁ జేకొని రమ్మనిఁయధిపుఁ డనిచి పుచ్చ నరేంద్రు వొ్యూహ. (నిర్వ 6ఆ-0వం ప). 3 ఆజ్ఞాపించు చ.....నే । బటిచెర వజ్రముం జమునిఁ పాలికి నన్నరపాలు వేగమే । యనుచుట.....(అశ్వ. 0 ఆ. వం)" (శ. ర). 'పుచ్చు' అనునర్థమునకు నిర్వచనోత్తర రామాయణపద్యము నుదాహరింపుట సరికాదని తోఁచెఁ. అందు "అనిచి= ఆజ్ఞాపించి, పుచ్చున్ = పోవఁజేయుఁగా" అని యర్థముచేయుట యుక్తముని తోఁచుచున్నది. అక్లె యాజ్ఞాపించనేఁ యర్థమున కిశ్వమేధ పర్వపద్యము నుదాహరించుటయు సరికాదని తోఁచెఁ. అందు వజ్రమును ప్రస్థాపించెన నని యర్థముచేయుటయె సుసంగతమై యుండును.

అన్యాపదేశ కించుక్కు పరంగుకపుడు 'పు'గాగముం

బాలవ్యా. బగు. మానుసకు విభాష నగు. 2వ.

3వ VIవిభ అనిపించు. అను - కను - తిను - విను. మానిపించు - మానించు.

సంజీవని. 3వ VI విభ:—అను మున్నగు ధాతువులకు ప్రేరణేంచుక్కు పరమగునపుడు 'పు'గాగమము వచ్చును. ధాతువుతుదిని 'పు' అనునది నిల్చునని యర్థము. మాను ధాతువునకు 'పు'గాగమము వైకల్పికముగా నగును. మాను ధాతు వన్యాదులలోనిది కాదు. దానికి 'పు'గాగమము వైభాషిక మనుటచే నిది యప్రాప్తవిభాష యని యొఱుంగునది. ఉదా:—అను+ఇంచు = అను+పు+

ఇంచు = అనిపించు. అను - తిను - కనులకు 'చు' గాగమము రాదని బా. క్రి. 23 సూత్రపు వివరణమున సూరియే వచించెను. వినునకు 'వినుచు - వించు' అను రూపాంతరములు గలవనియు నం దుదాహరించెను. ప్రకృతసూత్రముచే "విను+ఇంచు = విను+పు+ఇంచు = వినిపించు" అను రూపాంతరమును గల్గును. సూరి బా. క్రి. 414 సూత్రమునందును 'అన్వాదులను' బేర్కొనెను. ఆసూత్రపు వివరణమునందు 'కొను - మను' అనునవి చుటి రెండుధాతువు లన్వాదులుగఁ బరిపఁబడినవి. ఈసూత్రములోని 'అన్వాదుల'లో' వానిని సూరి యుజ్జగించెను. కాన వానికి 'పు'గాగమమే కాక 'ఇంచుక్కు'ను రాదనియే సూరి తలంచినట్లు తోఁచుచున్నది. బా. క్రి. 27 సూత్రపు విస్తృతిలో 'మను' ధాతువున కించుక్కు లేదనియు 'మనుచు - మనుపు' అని మాత్రమె యుండుననియు సూరి కంరోక్తముగనే వచించెను. శబ్దారత్నాకరమున 'మనించు - మనిపించు - కొనించు - కొనిపించు' అను రూపములు చూపఁబడలేదు. సూ. రా. నిఘంటు విప్పటికి నకారాది శబ్దములవఱకు మాత్రమె ప్రకటితమయి యున్నది. అందు 'కొనిపించు' అనునది చూపఁబడెను. కాని దానికొక వ్యాసవాక్య ప్రయోగముమాత్రము చూపఁబడెను "కొనిపించు - స - క్రి - (√కొను) కొనఁజేయు. (విలువకు పుచ్చుకొనఁజేయు). ఉదా:—మగనిచే ఆమె జరీచీర కొనిపించినది" (సూ. రా. ని). ఇంకదీనిప్రేరణము "కొలుపు" (బా. క్రి. 22 సూ) అని మాత్రమె కవిసమ్మతము. విను+పు+ఇంచు = వినిపించు. బా. క్రి. 23-22 సూత్రములచొప్పున 'వినుచు - వించు' అను రూపములును గల్గును. కను+పు+ఇంచు = కనిపించు - కానిపించు (చూ. బా. క్రి. 23 సూ). (విస్తర.). తిను+పు+ఇంచు = తినిపించు - మాను+

విస్తర. 3-ఆ VI విష:—"కనిపించు - వినిపించును రూపములు ప్రేరణార్థకములుగా వ్యవహారమున నేఁడు వినఁబడ్డి - యథార్హముగా నాయాగణంబులం జేర్చి యాయాధాని కాయారూపంబుల సంపాదించుటది. వీని సంతర్భావిత ప్రేరణార్థకములుగఁ బ్రయోగములంబట్టి గ్రహింపఁదగును." (బా. సా. వే. 414 పుట). 'కనిపించు - వినిపించు' అనువానికి వ్యవహారమున 'గోచరించు - వినఁబడు' అనునర్థములు ప్రసిద్ధములగుటచే నీపేటికావాక్య మనర్థకమయి యున్నది. కాన నివి యప్రేరణార్థకములుగా వ్యవహారమున వినఁబడ్డినని పేటికావ్యాఖ్యాత వ్రాసి యుండుననియు నచ్చుతప్పున 'ప్రేరణార్థకములుగ' అని పడియుండుననియుఁ దోఁచెడిని. ఈపట్టుమున నివి యంతర్భావిత ప్రేరణార్థకము లని వచించుట కేవలము సయుక్తము. "కరఁగు = కరిఁగించు" అనరీతి నించుక్కుచేరకయే ప్రేరణార్థము నిచ్చువాని సంతర్భావిత ప్రేరణార్థకము లనుట సంప్రదాయము.

పు+ఇంచు = మానిపించు - మానించు - మానుచు - మాన్చు - మానుపు - మాన్పు (చూ. బా. క్రి. 2ర సూ). చనుధాతువునకు 'చనఁజేయు' అని మాత్రమె ప్రేరణార్థకరూపము. క. అప్పుడు నగుపించె నచటి యబలాజనమున్ (వి కా. ర ఆ. 3ఈ). ఇంచు ప్రేరకత్వమున 'నగు' ధాతువునకు 'ప్ప'గాగమము వచ్చునని కల్పించికొన నగును. (చూ 3.౨౦ విష)

అడ్డాదుల కించుక్కు పరంబగునప్పుడు గుగాగమం బగు నప్పాదులకు విభాషనగు. 2ఈ.

బాలవ్యా 3.౨౮ VII విష

అడ్డము - అడ్డగించు. అడ్డము - ఓర - చిత్తము - పంతము - పెల్ల - బోర - మట్టము - మేళము-ఇత్యాదులడ్డాదులు. అప్ప - అప్పగించు - అప్పించు. అప్ప - ఒప్ప - పల్లము - కోపము - ఇవి యప్పాదులు.

సంజీవని. 3.౨౮ VII విష:—అడ్డాదులు నప్పాదులును బా. క్రి. ౬3 సూత్రములోని 'అంగలాదులలో'నివని గ్రహింపనగును. "అప్ప - ఒప్ప అనునవి యంగలాదులలో సూరిచే జూపఁబడియు నున్నవి. ఆసూత్రముచే వీనికి స్వార్థమున "ఇంచుక్కు"రాఁగాఁ బ్రకృత సూత్రము 22 సూత్రపు వివరణముగా "గుగాగమము" వచ్చునని యొఱుఁగునది. అడ్డము మున్నగువాని విభక్తిచేరని ప్రాతిపదికములె "ఇంచుక్కు"నకుఁ బ్రకృతులని యొఱుఁగునది. ఈవిషయమును "అడక - గాల - తిలక" అనువాని సంగలాదులలోఁ బఠించిన సూరివివరణమె విశదీకరించుచున్నది. అట్లె యిందును అడ్డాదులని సూరివచించుటయుఁ దద్విషయమును స్పష్టపఱుచుచున్నది. కావునఁ దత్తచ్ఛబ్దముల స్వస్వరూపజ్ఞానమునకై సూరి 'అడ్డము - చిత్తము - పంతము - మట్టము - మేళము - పల్లము - కోపము' అని వచించినను 'అడ్డ - చిత్త - పంత - మట్ట - మేళ - పల్ల - కోప' అనునవే యీ స్వార్థేంచుక్ప్రత్యయమునకుఁ బ్రకృతులని గ్రహింపవలయును. ఉదా:—అడ్డ+ము+ఇంచు అడ్డగించు = 'అడ్డు' అను నాచ్చికధాతువును 'అడ్డగించు' అను నర్థము గలది వెలయుచున్నది. 'పెల్ల - బోర' అనువానికి రంజాదులకువలెనె (బా. క్రి. 2ఈ-2౨) "పెల్లగిల్లు = పెల్లగిలు - బోరగిల్లు = బోరగిలు" అను స్వార్థేంచు రూపములును, "పెల్లగించు-బోరగించు" అనెడితదీయ ప్రేరణరూపములును సాధించుకొనవలయును. కోపమును బొందునది = 'కోపగ' అనియు, చిత్తమును బొందునది = "చిత్తగ" అనియు మేళమును బొందునది 'మేళగ' అనియు సంస్కృతశబ్దములను గ్రహించి వానిపైని "అన్యస్తా చ్చాఽథాతో రిత్యాది సూత్రముచొప్పున

(చూ. 3వ విష. 3వ III విష) ధాతుత్వ విషయే "ఇంచుక్కు"ను జేర్చి "చిత్త గించు - మేళగించు - కోపగించు" అను రూపములను సంపాదించికొనుట యుక్తము. అందు 'మేళగించు' అనుదాని తద్భవరూపము 'మేళవించు' అనుదానిని సంగ్రహించుకొనవలయును. కాని సూరి యుపదేశించినట్లు 'కోప - చిత్త - మేళ' అను సంస్కృతశబ్దములపై నించుక్కు నిల్చునపుడాచ్చిక మాత్ర విషయ మనఁదగు 'గు'గాగమము చేయుట యుక్తము కాదు. అట్లగుటంజేసి యడ్డాదులలోని చిత్త - మేళ - శబ్దములను నప్పాదులలోని కోపశబ్దమును బ్రత్యాఖ్యేయములని యొన్న నగును. అప్పాదులలోని 'అప్ప - ఒప్ప' అనునని తద్భవధాతువులని యంగలాది వ్యాఖ్యాసందర్భమున వ్యాఖ్యాతబడెను. అందలి పల్ల శబ్దముసైతము వైకృతమె. "పల్లము - గుట్టము లోనగువాని విఁడి గంత - పలాణమ్" (వైకృతదీపిక). పలాణశబ్దము శబ్దస్తోమ మహానిధిలోఁ జూపఁబడలేదు. శబ్దార్థచింతామణి కోశ మున "పయాణమ్" అని యుదాహరింపఁబడెను. 'పల్యయనమ్' అనునది యీ రెండు ప్రామాణిక కోశములంగను గఁదు. కావున వైకృతదీపికలో "పలాణమ్" అని ప్రకృతిని జూపుట సరికాదని తోఁచెడిని. ప్రయోగములు:—"ఓవగించు - ఓరగిల్లు" రెండును స్వార్థేచు గంతరూపములె. ("ఓరసించు - స - క్రి. (√ ఓర) తప్పుకొను....." "ఓరసిల్లు (లు). ఓరిల్లు అ. క్రి. (√ ఓర. సం. అపస్పృ. ప్రా. ఓసర అపసరిల్లు - తోలఁగు....." (సూ. రా. ని). ఇట్లు "ఓరసించు - ఓరసిల్లు" అనియు రూపములు గలవు. తే గీ. చేది పాంచాలకేకయు లాదిగాఁగ । గల్లు భూపాలకోటి మొగ్గరములెల్లఁ । గలఁగఁ దిరుగుడువడ నోర్వఁ గిలఁగఁ బెల్ల । గిల్లఁ దల్లడపడ రణక్రీడ సల్పె (భీష్మ. ౧ ఆ. అఁటా ప). ద్విపద. బోరన నెగయుచుఁ బొంగుచుఁ గొమ్ము । లోరగించుచు మలయుచు వంగికొనుచు (బసవ. ౫ ఆ. రఁటం శంక్రి) "పెల్లగిఁచు - చే - ప్రే. పెల్లగిలఁజేయు - ఉన్మూలించు" (శ-ర). క. అని కలు ద్రావుట యొవ్వరి । కిని గాదని పలికి పంతగించుచు .....(యయా. 3 ఆ. శ. ర). చ. ఱితమున ముక్కులం జెవులఁ గన్నుల నొల్కెడు రక్త మంగ మూప్లుతముగఁజేయుఁగా నతఁడు బోరగిలం బడియొ ధరణ .....(శల్య. ౧ ఆ. తిరు). "బోరగించు - గే - ప్రే - బోరగిల్లఁజేయు" (శ. ర). భా..... .....ళ భా తాయాన వాతాహతా । లోల త్తంత్రుల మేళగింపఁ గదవే లోలాత్మీ నేకాత్మీక (ఉషసుచు. 3 ఆ. ౫౭). "మేళవించు - వై..... తే-గీ. వీరశృంగారములు మేళవించినట్టి । చెలువమున.....(వైజ. ౫ ఆ. శ. ర). ఉ. వావిరి కన్నీరు మృగనాభిరసంబున మేళవించి" (వై. 3 ఆ. శ. ర). గీ.....

ఆరయంగ యుద్ధంబు గాదందుఁ బుట్టు । క్రీడు మేలేమియును బిత్తగింపకుండు(ఆశ్వ. ౧ ఆ. ౧౧౬). ఉ. ఏసను బిత్తగింపు ద్రుపదాత్మజ నాసభ నట్లుచేసినన్ (ఉద్యో. 3 ఆ. 2౫ ప). 'కోపగించు - కోపగిల్లు' అను రెండును స్వార్థేంచుగంతములుగనె సూ. రా. నిఘంటువున నుదాహరింపఁబడెను. ఆ-వె. కొడుకుపాటుచూచి కోపించి కాళింగ । పతి.....(భీష్మ. ౨ ఆ. ౬౫). 'కోపగించు' అనుదానికిఁ బ్రాచీన కవిప్రయోగము లభింపలేదు.

ఆడోడు కూడుల డకారంబునకుం జొక్కుపరంబగు

బాలవ్యా. నపుడు రేఫంబగు. ౮౦.

3తరా VIII విష. ఆడు - ఆరుచు - ఆడించు. ఓడు - ఓరుచు - ఓడించు.

కూడు - కూరుచు - కూడించు.

సంజీవని. 3తరా VIII విష:—ఆడు = తడుపు = స్నానకూడు, మాట లాడు - ఆటలాడు. ఓడు = అపజయపడు. కూడు = పొందు. ప్రేరణార్థకమగు చుక్కు (బా. క్రి. ౭3 సూ) పరంబగునపుడు 'ఆడు - ఓడు - కూడు' అను ధాతువుల డకారమునకు రేఫాదేశ మగును. ఆడు+చు = ఆరుచు = స్నానమాడించు = తడుపు - ఆటలాడించు - మాటలాడించు. ఓడు+చు = ఒరుచు = ఓడించు = పరాజయముండించు. కూడు+చు = కూరుచు = కూడునట్లుచేయు. ఈ విషయము కొంత పరిశీలింపవలసియున్నది.

ఆడుధాతు ప్రేరణరూపములలో డకారము నిల్పినది "ఆడించు" అనునది మాత్రమె గలదు. "ఆడుచు" మున్నగురూపములు లేవు. "ఆర్చు = ఆడించు" అనురూపములు గలవుగాన "ఆడుధాతు డకారంబునకు రేఫాదేశము చేయుట యుక్తమె. క. నేర్పరి పెక్కువిధంబుల । నార్పఁగ బొమ్మలు గడంగి యాడెడు చందం । బేర్పడఁ గాన్పము.....(శాంతి. ౧ ఆ. ౨౨3). చ. ముదిరుది నుండ నీసుతుండు మిత్రులు సొబలు జూచ మార్చి..... ..(ఉద్యో. 3 ఆ. ౨౨౦). అనురీతిని 'ఆటలాడు' అనుసర్థమునందు ప్రేరణరేఫాదేశము నిర్వివాదమనఁదగును. అట్లె - సీ. కెంగేలు కేలితోఁ గీలించి నెమ్మ్యంపు మాటలఁ దగు మఱుమాట లార్చు। (విరా. ౨ ఆ. 3౧౦). (ఆర్చును = మాటలాడించును). అనుచొప్పున "మాటలా డించు" అనుసర్థమునందును ప్రేరణరేఫాదేశ మంగీకరింపఁ దగినదే యనఁదగును. కాని "ఆఱుచు = ఆఱుచు = ఆర్చు = బొబ్బరించు" అను వేఱొకధాతువు గలదు. అయినను "ఆడు" ధాతుప్రేరణరూపమగు 'ఆర్చు' అనునది పెద్దకేకలు వేయుట యనుసర్థమునఁ బ్రయోగింపఁబడదు గానఁ దద్విషయము శంకాస్పదము కాదు.

క. విఱిచి వధియించి యార్చెన్ । వఱలఁగ భీముండు భువనవలయుం బద్రువన్ (సభా. ౧ ఆ. ౨౧౭).ఆర్చు=బొబ్బరించు ప్రేరణార్థకముకాదు. మ. జలకం బార్చెల తాంగి యోర్తు..... (పారి. ౩ ఆ. ౧౧). సీ. నీహార సలిలంబు నించి కాంచన కలశముల మజ్జన మార్పఁ జనవు లేదు. (వరాహా. ౭ ఆ. ౪౮ సూ. రా. ని). 'ఆర్పన్' అనురీతిని 'స్నానమాడించు' అను నర్థముఁ బ్రాచీనవి ప్రయోగములు లభింపలేదు. కాని 'సీటితోఁ దడుపు' అనుయర్థమున భట్టారకప్రయోగములే చూపట్టుచున్నవి. సీ.....ఆ-వె. ఎఱుక గల మహాత్ముఁ డెఱుక యన్ జలములఁ నార్చుఁ గ్రోధమను మహానలంబు (ఆర. ౧ ఆ. ౨౨౨). తరల.....వీరు గృష్ణుండ వీఁడు భీముఁడు వాఁడు గఁ।న్వఁడి భవత్కృతదారుణం బను వహ్ని నార్పఁ గ నున్న య । క్కడిఁది వీరులు.....(సభా. ౧ ఆ. ౧౯3). ఈసందర్భమున నొకవిషయ మాలోచింపఁ దగియున్నది. "ఆఱు = చల్లగాలిచే దానియంతట నది చల్లాఱు." అనుసర్థమునఁగల 'ఆఱు' ధాతు ప్రేరణరూపము 'ఆర్పు' ధాతు ప్రేరణరూపమునకు సన్నిహితముగాఁ దోఁచును. సీ.....ఆ-వె. ఇంద్రియములఁ నెల్ల నివురుంగఁజేయుచు । నడరు శోకవహ్ని యార్ఱనేర । దింద్రసదన నేరె నేయు (భీష్మ. ౧ ఆ. ౧౯3). ఇట్టియెడల 'ఆర్పు = సీటితోఁదడుపు' అనుసర్థమునకు మూలమగు నాడు ధాతువు చెల్లనేరదు గాన భేదమును గ్రహింపఁగలను.

ఓడుధాతు ప్రేరణరూపములగు "ఓపించు=ఓరుచు=ఓర్చు" అనువాని యర్థమును "ఓర్చు = స - క్రి. సహించు" అనుధాతువు నిర్వహింపఁజాలి యున్నది. కావున "ఓడు" ధాతు డకారమునకు రేఫాదేశము చేయఁ జేలయని శఁకింపవలసి యున్నది. ఆ-వె. పరశురాముఁ డొండె హరుఁడొండె నరుఁడొండె । గాక యెఱులు గలరె కర్ణ నోర్వ । బలిమి భీముఁడొండె బలజేష్ఠుఁడొండె గాఁ । కొరులు నరులు శల్యు నోర్వఁగలరె. (ఆది. ౭ అ. ౨౦3). క.....నను మార్కొనంగఁ బురుషుల నుర్విం । గానఁ గిరీటికి నొక్కని । కే నోర్వ నతండు శరము లెక్కుడెలుఁగొన్ (ఉద్యో. ౪ ఆ. ౧౪౯). (ఇటఁ గిరీటిని నొక్కని నే నోర్వనని కవిప్రయుక్త వన్నుఁ తిలేదు). ఇట్టియెడలఁ గల వత్వముచే నివి యప్రేరణరూపములనుట యుక్తము. ఇట్టి ప్రయోగములను సూ. రా. నిఘంటుకారులు "ఓర్చు (రుచు) ఓడించు - స - క్రి. (√ ఓడు) ఓడఁజేయు, జయించు" అనుదానికి లక్ష్యములనుగా నుదాహరించుట యుక్తముకాదు. వత్వముతోనె యుదాహరించుట మఱియు వింత(చూ. ఎగచు సూ.రా.ని).ఇట్టియెడల జయింపఁ జాలననుదానివలెనెసహింపఁజాలననుసర్థమును సుసంగతమె యననగును. సీ. సురసమూహంబుతో సురరాజు నోడించి ఖాండవం

చెక్కుటి కాల్పుచున్న।వీరున కఖిలాధ్వికృతవసుంధరఁ గల రాజుల నోర్చి పరాక్రమ
మున। .....(ఆర. ౧ ఆ. 32ఴ). ఇట్టియెడల రాజులనోర్చె సహించెననుట
గ్రంథకృదభిప్రేతము కాదు. సుసంగతమును గాదు. ఓడించె ననునర్థమె సందర్భశుద్ధి
గల్గియుండును. క. ఆరంభరహితుఁ బొందునె।యూరయ సంపదలు హీనుఁ డయ్యును
బురుషుం । డారంభశీలుఁడయి యక్ష । ణారంభుల నోర్చు నెంత యధికుల నైనన్
(సభా. ౧ ఆ. ౧౨3). ఇట్టియెడల "ఓర్చు=సహించు" అనునది యర్థవంతమె కాదు.
ఇంక "ఓడించు = హీనుఁడఁజేయు" అని యర్థము చెప్పక తీరదు. కావున నిట్టిప్రయో
గములను సంగ్రహించుటకయి "ఓడు" ధాతు డకారముసకుఁ బ్రేరణార్థక చుక్పర
కత్వమున రేఫాదేశ ముపదేశించుట యత్యావశ్యకము. ఇట్టిచోటులందు ముత్పర
కత్వమున నత్వను రాదు. పత్వమె యొల్లును. ఇందులకు బాధక ప్రయోగములులేవు.
శత్రురాజుల నోరుపగలఁడను రితినే ప్రయోగింపఁదగును. క.....ము । మ్మా
రసమెత్తి కీడ్పఱిచి యింతలు నేసినదాన నీమది। గూరిన నొవ్వు సొంపునను గోపము
పెంపునఁగాదె యారయన్ (ఉద్యో. 3 ఆ. 8ఴ). క. వారని సంక్లేశంబుల। గూరు
నరుఁడు దానిఁ జేయఁగొనకొంఁడె బుధుల్. (శాంతి. ౬ ఆ. ౨ఴ౩ ప). అను సోమ
యాజి ప్రాస్థగిత ప్రయోగములచొప్పునఁ బ్రేరణముం దేకాక యన్నియర్థము
లందును 'కూడు' ధాతువునకుఁ బర్యాయముగ 'హరు' ధాతువు వెలయుచున్న
దనుఁటలో సందియము లేదు. కావున "ఆడోడు కూడుల....." (బా. క్రి.
౮౦ సూ.) అను ప్రకృతసూత్రమున "కూడు" ధాతువును బ్రత్యాఖ్యానము
చేయుట యుక్తము. "ఆడోడు కూడుల" అనెడి సిద్ధద్వంద్వమున నాచ్చికపర
రూపసంధిని దొలఁగించుటయుఁ గర్తవ్యమె. ఇవి స్త్రీగములు కామింజేసి
యాచ్చికద్వంద్వమునుట పొసఁగదు.

బాలవ్యా. చెడుసకుం జొప్పుగాగమంబులును డాక లఘురేఫంబు
3ఴ౨ IX విష నగు. ౮౧.

చెఱుచు - చెఱుపు.

సంజీవని:—3ఴ౨ IX విష:—బా. క్రి. 23 సూత్రముచొప్పున డాంత
ముగు చెడుధాతువునకు "చుక్కు" ను, 8౨ సూత్రముచొప్పున 'పుక్కు' ను రాఁగా
చెడుధాతు డకారవ్యంజనమునకు శకటరేఫాదేశం బగునని యర్థము. ఉదా:—
'చెడ్+ఉ+చు = చెల్+ఉ+చు = చెఱుచు. చెడ్+ఉ+పు = చెల్+ఉ+పు =
చెఱుపు. రెండిటికిని 'చడఁజేయు' అని యర్థము. ఇట్లనుటచేత "చెడించు" అను
ప్రేరణించు గాగమాంతరూపము దీనికి లేదని విశదముగుచున్నది.

శబ్దరత్నాకరమున "చెఱచు - చెఱపు - చెఱుచు - చెఱుపు" అను నాల్గు రూపములు చూపఁబడెను. 'ఱ' కారమధ్యము కొందఱ మతమునియు 'ఱ' కార మధ్యము కొందఱ మతమునియు వ్రాయఁబడెను, సూ. రా. నిఘంటువందు 'చెఱచు' అనురూపమునుమాత్రము చూపఁబడలేదు. కాని "చెఱపు - చెఱుచు - చెఱుపు" అనువాని వివరించుటలో నయిదుచోటులందుఁ 'చెఱచు' శబ్దము వాడఁబడెను. ఉకారమధ్యతనుగాని 'ఱ' కారమధ్యతనుగాని 'చు' వర్ణమునుగాని 'పు' వర్ణమును గాని నిర్ణయించు ప్రయోగ మేకోశమునందును జూపఁబడలేదు. శకటమును నిర్ణయించు ప్రయోగము చూపఁబడెను. "నీ.....ఎట్లేగి వానితపము చెఱుపఁ బనిచె। .....(ఆది. శి ఆ. ౧౮౫). 'చెర్చె' అనియుఁ గలదు. ద్విపద. యజ్ఞే శుఁడేనిఁ గ్రియాదక్షు దక్షు। యజ్ఞ మేటికిఁ జెర్చె (గంటికా. వాద. ౨౦౫ పా. సూ. రా. ని).

చెడుశబ్దమూలకమగుటంజేసియు 'ఱ' కారమధ్యతను నిర్వహింపఁజాలు ప్రయోగము లేమించేసియు సూరిగారిమతముచొప్పున 'ఉ' కారమధ్యముమాత్ర మెయంగీకరించుట లెస్స.

బాలవ్యాకరణ వివరణము. 3వ X విష.

పడునకుం జక్కును డా కలఘురేఫంబు నగు. ౮౩.

పఱుచు.

శబ్దచల్లణంబగు పడుస కించుక్కు విభాషనగు నగుచో డాకు లఘురేఫం బగు. ౮3.

వెలువడు - వెలువరించు - వెలువఱుచు - చొప్పడు - చొప్పరించు - చొప్పఱుచు.

సంజీవని. 3వ X విష:— బా. క్రి. 23 సూత్రమ చొప్పున 'పడు' ధాతువునకుఁ బ్రేరణంబున 'చుక్కు' రాఁగా దాని డకారవ్యంజనమునకు శకటరేఫాదేశ మగునని యర్థము. ఉదా:—పడ్+ఉ+చు = పట్+ఉ+చు = పఱుచు = పొందఁ జేయు. పతనార్థకమగు 'పడు' ధాతువునకు "వీనుఁగును గోతిలోఁ బఱిచెను" అను అనురీతిప్రయోగము కన్పట్టదు. "వీనుఁగును గోతిలోఁ బడఁజేసెను" అనియె వాడఁబడుట గలదు. కాని బాణమును ఱుదునట్లు చేసె ననుచో "బాణమును బఱి చెను" అను రీతి ప్రయోగములు కన్పట్టును. 'పఱుపు పయిని దుప్పటి పఱిచెను' అను రీతిని బతనార్థమందు 'పఱుచు' అను ప్రేరణరూపము కొన్నియెడలఁ గన్పట్టుచున్నది. ఇట్లు 'తడఁబడు' అనుదాని ప్రేరణమునందును 'తడఁబఱిచి' అను 'ఱ' కార మధ్య రూపము కవిప్రయుక్తమై యున్నది. క. గంగీతకళలఁ జెలఁగు కు। రంగాతి బెడం

గులం గరంగుట తప్పో । భంగించి యితరకాంతఁ దొ । ఱంగుట తప్పో తడంబఱచి పురుషులకున్ (కళా. 2 ఆ. ౭౫౮ శ. ర. పఱచు - తొఱఁగు శబ్దములయొద్ద) ఈయర్థ మున 'పఱపు' అనురూపమును గన్పట్టుచున్నది. 'శరశతంబు పఱపెను'అనురీతి ప్రయోగములు గలవు. ప్రకృతసూత్రముచొప్పున "పొంక" అను నర్థముగల 'పడు' ధాతువునకుఁ బ్రేరణార్థమున 'పఱుచు'అను 'ఉ' కార మధ్యధాతువు వేఁపడుచున్నది. పఱుచు= పొందించు - బాధలనొందించు. ౩. నెట్టగ సభలో వేఱుగ । కట్టెదుర నరాతితనము గా కెంతయు వా । రెట్టితులువలో ద్రౌపది । గట్టుల పఱిచెడిదె జూద మూడరె యెందున్ (ఉద్యో. ౧ ఆ. 3౮౮). శబ్దరత్నాకరకర్త యిట్టివ్యవస్థను జేయలేదు. ప్రేరణార్థకములగు 'పఱచు = పఱుచు' అనునవి పర్యాయములని తలఁచి యీ క్రింది రీతిని వ్రాసెను. "ప్రేరణార్థకమైన పఱచు ఒకన్యాయమునుబట్టి ఉకారమధ్యముగా నుండవలసి యున్నను వ్రాతిప్రతులయం దంతట తఱచుగా అకారమధ్యముగా నుండుటవల్లను ఒక ప్రామాణికవి ప్రయోగమున (పెంగళిసూరన కళాపూర్ణోదయ మున. తడంబఱచి యతియందు కానఁబడుటవల్లను ఇట్లకారమధ్యముగానును వ్రాయఁబడియెను" (శ. ర. 'పఱచు' శబ్దము). 'పఱుపంగ'అని 'ఉ'కారమధ్య ముగా వాపిళ్ళవారి ముద్రణమున నున్నదాని నీతఁడు సవరించి "పఱపంగ" అని యిట్లుదాహరించెను "పఱచు - యు - దే.....వై. ప్రే.....3 పాటు పడఁజేయు. అకల్మషాలం బఱపంగఁ బొడియే. (భార. ఉద్యో. ౧ ఆ)." (శ. ర). శబ్దరత్నాకరకర్త దీనితోపాటుగ నిచ్చిన యితరోదాహృతులు పతనార్థక పడు ధాతు రూపము లనఁదగును. "పఱచు - యు - దే.....ప్రే. ౧ పడఁజేయు. చ..... .....కడు దుర్భవంబునన్ । ఒఱపకుమయ్య..... ...(భార. ఆరణ్య. ౫౫ ఆ). ౨ దుప్పటి లోనగువాని ఱచు....." (శ. ర). పయిసుదాహరించిన యారణ్య పర్వ పద్యమున "దుష్టసీచజన్మమునఁ బడఁద్రోయకుమయ్య యని యర్థముగాన నదియుఁ బతనార్థకమె యనఁదగును "ఆ.వె.....క్రవ్యాద జన్తుండ । వగుము మీఁద ననియె ననిన నేను. చ. ఎఱుఁగక తప్పనేసితి సహింపఁగదే కడుదుర్భవంబు నన్ । ఒఱపకుమయ్య నావుడుఁ గృపన్.....(ఆర. ౫౫ ఆ. ౧33-౧3౮ ప). ఇట్లు శబ్దరత్నాకరకర్త "పఱచు - పఱుచు. పఱపు - పఱుపు" అను ప్రేరణరూపములను వ్యవస్థారహితముగఁ గలగాయపులగముగ నుదాహరించెను. "పఱచు - యు - దే - ప్రే - పఱవఁజేయు.....3 ప్రయోగించు. దివ్యశరంబులు ద్రోణుతేరి పైఁ ఱపు కిరీటి. (భార. ద్రోణ. ౧ ఆ)." (శ. ర). "పఱుచు - దే - ప్రే. ౧ పడఁ

జేయు. న. పదంబులు విఱిచియు - పార్శ్వంబు లగలఁ జెఱిచియుఁ గజంబులం బఱిచియు గాత్రంబుల నుఱిచియు. (భాగ. ౬ స్క౦). ఆ దుప్పటిలోనగువానిఁ బఱిచు ....." (శ. ర). "ఱుఱుపు. దే - ప్రే - ౧ పడఁజేయు - పాటుపడఁజేయు... ....." (శ. ర).

౮౩ సూ. వ్యాఖ్య:—శబ్దపల్లవంబగు పడునకు=బా. క్రి. ౧౧౮ సూత్రము చొప్పున శబ్దపల్లవముగ కేర్పఱి శబ్దమునఁ గు త్వగావయవమైయున్న పడుధాతువునకుఁ బ్రేరణంబున బా. క్రి. ౭౩ సూత్రముచొప్పున 'చు'గాగమంబును "ఇం"చుగాగమంబును నగును. అందు "చుక్కు-"వచ్చుసూత్రము పూర్వసూత్రము (బా. క్రి. ౮౭ సూ). చొప్పున డకారవ్యంజనమునకు శకటరేఫాదేశం బగును. వెలి+పడు+చు = వెలువఱుచు. ఇంక నించుక్కు వచ్చినపు డట్టి పడు ధాతువ్యంజన డకారంబునకు లఘురేఫాదేశం బగును. ఉదా:—వెలువడ్+ఉ+ఇంచు = వెలువర్+ఉ+ఇంచు = వెలువరించు = వెలుపలికిఁ బడునట్లుచేయు. "వెలుఁగు+పడు అను నీరెండుధాతువులును గలిసి వెల్లడియను విలక్షణార్థమును బోధించును" (బా. సా. వే. ౮౫౩ పు) అను వేటికవివరణము సరికాదు. వెలువడుశబ్దమునకు వెల్లడియనుసర్థము సరికాదు. "వెలువడు - ద్వ - అ - క్రి - (వెలి+పడు) ౧ బయలుపడు, నూతిలో వెలువడఁ గోమలిం దిగిచె (భార. ఆది. 3 ఆ). ౨ బయలుదేఱు - వెలువడియె నశేషరాజ్య విభవచ్యుతుఁడై (భార. ఆర. ౨ ఆ).. ....." (శ. ర). "చొప్పడు - ద్వ - అ - క్రి. (చొప్పు+పడు). కలుగు. ఉ.....పే। రుక్కునఁ బోరినన్ సుగతి యొందెఁ జయంబును నొందెఁ జొప్పడన్ (భార. శల్య. ౧ ఆ)." (శ. ర). చొప్పడ్+ఉ+ఇంచు = చొప్పర్+ఉ+ఇంచు - చొప్పరించు = కలుగఁజేయు. ప్రయోగములు:— సీ.....। సీయట్లు క్రూరులై నృపతులఁ జెఱఁబెట్టి పసువరించుచుఁ బశుపతి నుమేశు। వరదుఁ బూజించినవారును గలరె. (సభా. ౧ ఆ. ౧౮౯), క. తనయుఁ బసువఱిచి తద్వపఁ। గొని వేల్చినఁ జూచి.....(ఆర. 3 ఆ. ౩౧౫), (పసువరించు = పసువఱుచు = యజ్ఞపశుత్వమును బొందించు = యజ్ఞపశువుగాఁజేయు), సీ.....తే-గీ. ధారుణీ సురముఖ్య లధ్వరములందుఁ। బసువరింపరె పశువులఁ బరమ పుణ్యగతులు గలుగవె...(ఆర. ౫ ఆ. ౫౫), పైస్థలములందెల్ల 'పశువరించు - పశువఱుచు' అని శవర్ణమై భారతమున ముద్రింతమైయున్నది. శబ్దరత్నాకరమున 'స'వర్ణముతోఁగాని 'శ'వర్ణముతోఁగాని యీశబ్దమే చూపఁబడలేదు. ఇది 'భయపడు' మున్నగువానివంటిది గాదు. ఇయ్యది శబ్దపల్లవము. సాధారణముగా శబ్దపల్లవావయవము లాచ్చికశబ్దములై యుయుండుట సంప్రదాయము. ఱఁయు నందలి

వాదేశము - లోపాదేశము - సర్వవిశేషము మున్నగునవి మిశ్రశ్లేషములందు సంభవించునవి కావు. అందలి వాదేశము గ స డ ద వా దేశము కాదు. శబ్దపల్లవములందుఁ గల్గు నాదేశ విశేషము. "పసువు+పసు+ఇంచు = పసువరించు = పసువఱుచు" అని యాచ్చికశబ్దరూపముగ సంగీకరించుటకు యుక్తమనితోఁచెడిని. ఉ. పాలితదుర్మయుండు శిశుపాలుఁడు బాలుఁడు వీనిలీల భూ । పాలక సీకుఁ బట్టుపఱుపన్ (సభా. ౨ ఆ ౨౨). (పట్టుపఱుపు. ప్రే. పట్టువఱుచు). ము త్తరోకిల. ఈ వికర్ణుఁడు బాలుఁడయ్యును సోఁపరించి యథావిధిన్ । చేవఱుంత్రియపోలె ధర్మువుఁ దెల్పె నీతఁబుద్ధి మీఁ । రేవగింపక చేకొనుఁడి యెల్ల యందును ధర్మ స । ద్భావ మొక్కని కేర్పరింపఁగ బ్రహ్మకైనను బోలునే (సభా. ౨ ఆ. ౨3౬). (ఏర్పడు. ప్రే. ఏర్పరించు). శ.....అదియె । ల్లను నేర్పరించి.....(విరా. ౧ ఆ. ౬౫). మ.....దర్పంబు సొం పేర్పరిం । చుటకుం జొచ్చిన.....(కర్ణ. ౧ ఆ. ౮౬). తే గీ. ఎట్టులంటేని వినుఁడి యేర్పరింతు (ఆను. ౫ ఆ. ౫౭). ఆ వె. వృద్ధు కొడుకులపలుకు విని క్రూరుఁడై పాఁ । బుద్ధిఁ జేసి మిమ్ము భూశుఁబు । వెలువఱించి రాజ్యవిభవంబు గొని । .....(ఆర. ౧ ఆ ౩౦౮). (వెలి+పడు+ఇంచు= వెలువరించు). ఉ. పాండవసైన్యముల్ నెఱరి పాతెకుఁ గర్ణుఁచేత నొచ్చి యు । ద్దండత నీదుశౌర్యమును దర్పము నేర్పడ నిల్వరింపుమీ । (ద్రోణ. ౫ ఆ. ౨౨). (నిలుచు+పడు = నిల్వడు. నిలుపు+పడు = నిల్వడు. నిల్వడు = నిలువడు - ప్రే - నిలువరించు - నిల్వరించు = పాఱిపోకుండ నిలుచునట్లు చేయు). కోశములందిది వేఱు రీతిని వివరింపఁబడెను. "నిలువరము - చే - విణ - స్థిరమైనది." "నిల్వరించు - చే - అ - క్రి. చలింపకనిలుచు. ఆ-వె. వీఁడె వచ్చుచున్న వాఁడు పార్థుఁడు మున । మేమి సేయువార మీవు దక్క । నోడలు నిలువరింప నోపనువారలె । యోటులేక తాఁకి యోర్వవలదె (భార. విరా. ౫ ఆ). అం. ప్రే. చలింపకనిలుపు.....౨ నిలుపు ....." (శ. ర). ఇది యిట్లు "అకర్మక క్రియ"యనియు సంతర్భావిత ప్రేరణార్థకమనియుఁ జెప్పుట సరికాదు. ఓరులు నిలువరింప నోపెడువారె=ఇతరులు సేనలను బాఱిపోకుండ నిలుపుటకు శక్తులా యని యర్థము. అంతియుకాని "అర్జునుతో నెదిర్చి నిల్చుట కోపెడువా రెవరని యర్థముకాదు. సూ. రా. సీఘంటుకారులు దీని సంతర్భావిత ప్రేరణార్థక మనఁ సకర్మక క్రియగానె యంగీకరించిరి. అకర్మక క్రియ కేదో చంద్రాగద చరిత్రమనెఁ యర్వాచీన గ్రంథమునుండి ప్రయోగమును జూపిరి. కాని యిది 'నిలువడు' అను శబ్దపల్లవపు ప్రేరణరూపమని వ్రాయలేదు. "నిలువ (ల్వ) రించు. స. క్రి. (√ నిలువరము) ౧ నిరోధించు - ఆఁపు....." (సూ. రా.

ని). ('నిలువరము' శబ్దమునకుఁ బ్రాచీన కవిప్రయోగములు సూ. రా. నిఘంటువునఁ జూపఁబడ లేదు). "నిల్వరించు - దే - అ - క్రి. అం - ప్రే. నిలువరించుయొక్క రూపాంతరము. చలిఁపక నిలుచుటకుఁ:—క.....పాం। డవయోధులు నిల్వరించుటకుఁ జాలక ఱి। చ్చవడిన.....(భీష్మ. ౨ ఆ. ౨౮౧)." (శ. ర). ఇందును బాండవయోధులు తమసేనలను నిల్వరించుటకుఁ జాలక ఱిచ్చవడిరని సకర్మకముగానె యర్థము నెన్నఁగును. క.....। భగదత్తుఁడు మత్తగజముఁ బఱపి యతని నా। శుగముల బొదివిన.....(భీష్మ. ౨ ఆ. ౨౩౮).....క. కవిసి బలము జంపఁగఁ బాం। డవయోధులు నిల్వరించుటకుఁ జాలక.....(భీష్మ. ౨ ఆ. ౨౮౧). అనియున్న యీసందర్భమున "బలముల నిల్చునట్లుచేయఁ జాలకి" యని యర్థముచేయుటయె సుసంగతమై యుండుఁగదా.

నన్నయా ణిజన్తాఽపి కేచిత్తు। ణిచ మాహుఃరనీశ్వరాఃవిక్ర.
3-వ విభ. క్రియా. ౧౩ కా. అహో. ౪౯3 పు).

కల్పతరువు. 3-వ విభ:—కేచిత్తు = కొందఱు, అనీశ్వరాఃస్వతంత్రులగు మహాకవులు, ణిజన్తాదపి = ప్రేరణార్థక ధాతువుకంటెఁ బరముగానైతము, ణిచమ్ = మఱొక ప్రేరణార్థక ప్రత్యయమును, ఆహుఃప్రయోగింతురు. "అనీశ్వరాఃస్వతన్త్రాఃఁ" అనుసూత్రస్వారస్యముచే నట్టిప్రయోగము లరుదని వ్యక్తమగుచున్నది. ణిజన్తాత్తనుటచేతఁ బ్రేరణించుకుఁ బయిని ప్రేరణించుకుఁ నిల్వరాదనియు స్వార్థంచుకుఁ మీఁదఁ ప్రేరణించుకుఁ నిలువవచ్చుననియు మఱికుఁ ప్రేరణార్థకములగు 'చుక్కుగాగమముల'మీఁదఁ ప్రేరణించుకుఁ నరుదుగ నిల్పనగుననియు వ్యాఖ్యానము చేయనగును. ఉదా:—రఱించు+ఇంచు = రఱించు (బా. క్రి. ౮౭ సూత్రముచే స్వార్థంచు క్ప్రత్యయమునకు 'ప'త్వం బయ్యెనని యెఱుంగునది) చచ్చు - వే్ - చంపు - మరల వే్రణార్థము - చంపించు - రాజు భటులచే మృగములను జంపించెను. ఈశ్వరుఁడు రాజుచే జనులను రఱించుచున్నాఁడు. మఱి. "వివాహా మొనర్పు మొప్పంగ నిత్యా ద్యాచాకో్ క్తిషు సకర్మ కేషు ఒనర్పింపుము ఇత్యాదిరూపం క్వచి త్సాధు. ప్రయోగస్తు న ప్రాయుఃప్రబన్ధేషు దృశ్యతే." (అహో. ౪౯3 పు). అని యిట్లహోబలపతి దీనికిఁ బ్రయోగ మరుదని వచించెను. అట్లయినను నధర్వణాంగీకృతిచే దీని ప్రయోగము సాధువే యనఁదగును.

ప్రేరణంబునం దించుక్కుమీఁద నించుక్కు లేదు. చార.

బాలవ్యా. ఇ టనుటంజేసి ప్రేరణార్థంబయిన యితరాగమంబు
3-వ I విభ. మీఁదం ప్రేరణార్థించు గాగమం బగునని యెఱుంగు

నది. నొచ్చు - నొంచు - నొంపించు. చచ్చు - చంపు - చంపించు.

సంజీవని. 329 I విష:—ప్రేరణంబునం దించుక్కుమీఁద నించుక్కు లేద నుటంజేసి యించు గ్భిన్నములగు ప్రేరణార్థక చుగాగమ ఫుగాగమములమీఁదఁ ప్రేరణార్థ కేంచుగాగమము నిల్వవచ్చుననియుఁ ప్రేరణేతర స్వార్థేంచుగంతము మీఁదఁ ప్రేరణార్థ కేంచుగాగమము నిల్వవచ్చుననియు నర్థము లభించుచున్నది. చదువు - ప్రే - చదివించు. దీని ప్రే. 'చదివింపించు' అను రీతిరూపము లుండనేరవని తాత్పర్యము. 'పఠించు' అనునది స్వార్థేంచుగంతము గాన దానిపైఁ ప్రేరణేంచుక్కు నిలిచి 'పఠింపించు' మున్నగురీతిని దత్సమధాతురూపములు సాధువులే యగునని యొఱుంగునది. 'చచ్చు - ప్రే - చంపు - వే - చంపించు' అనురీతిని ప్రేరణార్థక చు క్కుక్కులమీఁద సైతము పునఃప్రేరణవివక్షయం దించుగాగమము నిల్వవచ్చు ననియు నెఱుంగునది.

ఇత్వంబుగాని యెత్వంబుగాని కూడుచో నాద్యం
బాలవ్యాకరణ బయిన యుత్వంబున కిత్వం బగు. ౨౫.
వివరణము. నిగుడు - నిగిడి - నిగిడె. మగుడు - మగిడి - మగిడె.
330 విషయము. ఉడుగు - ఉడిగి - ఉడిగె. మునుఁగు - మునిఁగి - మునిఁగె.

సంజీవని. 330 విష:—ధాతువుపైని 'ఇ - ఎ' అనునవిగాని యవి యాది యందుఁగల ప్రత్యయాదికముగాని నిల్చునపుడట్టి ధాతువుయొక్క శబ్దాదిగతమగు 'ఉ' కారము తప్పఁ దక్కిన 'ఉ'కారములు 'ఇ'కారములగునని యర్థము. ఉదా:— నిగుడుధాతువుపైని క్త్వార్థకారము నిల్వఁగా 'నిగుడు+ఇ' అనుచో 'నిగిడి' అని యేర్పడును. ఇందుఁ బదాదితరమగు గకారముమీఁది 'ఉ'కార మికార మయ్యెనని యొఱుంగునది. ఇట్లె 'నిగుడు' అను ధాతువుపైని భూతార్థక ప్రథమైకవచనము 'ఎను' అనునది (బా. క్రి. ౧౬ సూ) నిల్వఁగా 'నిగుడు+ఎను = నిగిడెను' అనుచో ఎకారముమూలమున గకారముమీఁది 'ఉ'కార మికారమయ్యెను. ఇట్లె తక్కిన వానియందును బ్రక్రియ నెన్ననగును. 'నిగుడు+ఇంచు = నిగిడించు' అని యిట్లిం చుక్కు నిల్చునపుడు సైత మసాదిస్థితోకార మికార మయ్యెను. ఇట్టిస్థితికి బా. క్రి. 23 సూత్రము మున్నగుసూత్రముల వివరణోదాహరణములలోని - మగిడించు - కుదిరించు - వినిపించు - కనిపించు మున్నగునవెల్ల లక్ష్యములే యని యొఱుంగునది. ఇట్లె పురిటిల్లు - (పురుడు,) చదివెదను - చదివితిని - మొదలగుననినైతము దీనికే లక్ష్య

ములగుచున్నవని యెఱుంగునది. అనాదన్యంబయిన యుత్వంబున కనుటంజేసి కుడిరించు - కుడిపించు మున్నగుచోట్ల శబ్దాదినున్న కకారముదీఁది 'ఉ'కారమున కికారము రానేరదు. అట్లె కుదిరెను - కుడిచి మున్నగుచోటులందును 'క'కారము దీఁది 'ఉ'కారమున కికారము రానేరదు.

ఈసూత్రము సార్వత్రిక మనుటకుఁ బ్రామాణిక ప్రాచీన వైయాకర ణాంగీకారముగాని యిట్టి యిత్వమును నిర్వహించు యతిస్థలఘుటిత ప్రాచీన ప్రామాణిక కవిప్రయోగముగాని లభింపలేదు. ఇంతియకాక దీనికి విరుద్ధముగు ప్రాచీన మహాకవి ప్రయుక్త యతిస్థానఘటిత ప్రయోగమునైతము కన్పట్టుచున్నది. సీ. ఆలోన గదవూన్చి యభ్రమాతంగంబు క్రుంభపీఠంబు పగుల్చి యసుర (హరి. పూర్వ. ర ఆ. ౧౫౯). శబ్దరత్నాకరమున "పురుటియాలు - పురుటిల్లు - పురుడించు" అనురీతిని బ్రకృతసూత్ర విరుద్ధరూపములు కొన్ని యుదాహృతములైయున్నవి. తాళపత్ర మాతృకలందును నిట్టిరూపములు కన్పట్టుచున్నవి. పయిసందర్భమునుబట్టి యిది బహుశిథిలమనుట యుక్తము.

సన్నయా. అనుబన్ధ ప్రార్థనయోో, ర్ణో వ్యతిరేకాదికేచ చోోఃపఃస్యాత్ (ఆం. చిం. క్రి. ౫ కా. అహో. ర౬3 పు)

330 విషయము.

కల్పతరువు. 330 విషఃఅనుబన్ధప్రార్థనయోోఃఅస్తి రనుబన్ధఃస్యాదిత్యాదిచే విధింపఁబడిన (చూ. ౯౯౬ విష) 'కలుగు థాతురూపమును ననుబంధమును, గర్మణ్యనుబంధఃస్యాదిత్యాదిచే విధింపఁబడిన (చూ. 3౧౯ విష) పడు థాత్వనుబంధమును, బ్రార్థనాదన్యర్థక ప్రత్యయములును (30౫ విష) బరమగు చుండఁగాను, ణో = ప్రేరణార్థకమగు 'ఇంచుక్కు' (చూ. 3౨౬ విష) పరమగు చుండఁగాను, వ్యతిరేకాదికేచ=వ్యతిరేకాదౌ భావిని చాత్ స్యాదితి సూత్రముచే విధింపఁబడిన (చూ. ౯౯౬ విష) (303 II. 302-3౧౦-3౧౭-3౧3-3౧2 వల యున్నది. విష. చూడు) 'అత్తు' మున్నగునవి పరమగుచుండఁగాను, చోోఃఇంచుగాదుల చకారమునకు, పఃస్యాత్=పకారాదేశమగును. ణిచ్చనఁగాఁ బ్రేరణార్థకము. అది పరమగునపుడు, థాత్వవయవ చకారమునకును, "ఇంచుక్కు - చుక్కు" అనువాని చకారమునకును 'పకారాదేశము నిత్యముగా నగును. ద్విత్వచకారమునకు ద్విత్వపకారమగును. తక్కిన యనుబంధప్రార్థన పరకత్వమందును వ్యతిరేకాది పరకత్వమందును 'ఇంచుక్కు - చుక్కు' అనువాని చకారమునకుమాత్రమే పకారాదేశమగును. థాత్వవయవ చకారమునకు 'పకారాదేశము రాదు. అంతేకాక థాత్వవయవ చకారమునకు వకారాదేశమగును. ప్రేరణార్థకస్థలములు ప్రస్తు

తము లగుటంజేసి యవి పరమగుచుండఁగా వచ్చు పత్వము ముందుగ నుదాహరింపఁ బడుచున్నది. ఉదా:—ధాతుసహజ చకారమునకు:—ఉదా:—గెలుచు-గెలుచ్ + ఉ+ఇంచు = గెలుప్+ఉ+ఇంచు = గెలుపించు, బా. క్రి. ౮౫ సూత్రముచొప్పున 'ఇ'త్వము రాఁగా "గెలిపించు" అనురూపము సిద్ధించుచున్నది. ఇట్లె - వలచు (ప్రే) వలపించు, పిలుచు - (ప్రే) - పిలిపించు. ద్విరుక్త చకారమునకు బహుళముగ ద్విరుక్త పకార మగును. మెచ్చు (ప్రే) మెప్పించు - మెచ్చించు. ఇచ్చు - (ప్రే) - ఇప్పించు. తెచ్చు - (ప్రే) - తెప్పించు. చొచ్చు - (ప్రే) - చొప్పించు = చొనుపు. పోచ్చునకుఁ బత్వము ప్రయోగదృష్టము కాలేదు. పోచ్చు-(ప్రే)-పోచ్చించు. చచ్చుధాతు ప్రేరణరూపము - చంపు. (బా. క్రి. ౭౭). వచ్చు - (ప్రే) - రావించు-రప్పించు (బా. క్రి. ౭౭). నొచ్చు - (ప్రే) - నొంచు - నొప్పించు - మొ. ఇంచుక్ చకారమునకు:—రక్షించు - (ప్రే) - రక్షింపించు. పోషించు - (ప్రే) - పోషింపించు. వసించు - ప్రే - వసింపించు - మొ. చుక్ చకారమునకు:—మనుచు - (ప్రే) - మనిపించు. అణచు - (ప్రే) - అణచించు. విఱుచు - (ప్రే) - విఱిచించు. ఉంచు - (ప్రే) - ఉంపించు. దంచు - (ప్రే) - దంపించు (దనుగు ధాతువు). మొ.

అనుబంధాదులు పరమగునపుడు చకారమునకుఁ బకారాదేశము గల్గుట కుదాహరణములు:—రక్షింపఁగలవాఁడు - రక్షింపఁబడియెన్ - రక్షింపుము - రక్షింపుఁడు - రక్షింపఁడు - రక్షింపమి - రక్షింపక - రక్షింపని - రక్షింపవలయున్ - మొ. 'అనుబంధ' అనుటచే 'ఉండు' ధాత్వనుబంధ పరకత్వముండును 'ప'త్వము గల్గుననుచుఁ గవిశిరోభూషణకర్త, "వర్తమానార్థ వివక్షాయా వసతి రనుబంధకః - ఇంచుగాగమః-పాదేశః-చురితి క్రియాపదానామితి చుః - వ్యతిరేకార్థే ల్యుటి లటీత్యాది సూత్రేణ డుజ్. అనుక్తస్యాయేన సాసునాసికోచ్చారణం జిత్-నుతింపుచున్నాఁడు - పోషింపుచున్నాఁడు" (అహో. ౮౬3 పుట). అని యిట్లు వివరించెను ఇది సరికాదు. భారతాది ప్రాచీనప్రబంధములందుఁగాని తుదికి శ్రీనాథకవి పితామహా గ్రంథములందుఁగాని యట్టి పత్వము వచ్చిన ప్రయోగములు లేవు. మఱియు "సుతించు+చు+ఉన్నవాఁడు" అనుచో వర్తమానార్థక చువర్ణక వ్యవధానమున ధాతువుయొక్కయించుక్కున కనుబంధపరకత్వము లేమించేసి చింతామణిసూత్రముచొప్పున సైతము పత్వము రానేరదు. కావున నహోబలపతి చింతామణిసూత్రముల కుదాహరణముగా "నుతింపుచున్నాఁడు - పోషింపుచున్నాఁడు" అను పత్వమును జూపుట సరికాదు. అట్లె చింతామణిచొప్పునఁ దచ్ఛబ్దవకారలోపము గల్గినరూపములు సిద్ధింప

నేరవుగాన "నుతించుచున్నవాఁడు" అని చింతామణిపఱిమున నుదాహరింపవలెను గాని 'నుతింపుచున్నాఁడు' అని యుదాహరింపరాదు. ఇంతియకాక "సానునాసికోచ్చారణ ంజిత్" అను ప్రాకృత వ్యాకరణసూత్రము చొప్పున జిత్తగు డుజ్జులోని 'డు' అనుదానిమీఁది 'ఉ'కారము సానునాసికము కావలయునుగాని 'డు'వర్ణకము నకుఁ బూర్వస్వరము సానునాసికము కానేరదు. (చూ. ౧౨౭ విష). కాన నట్టి ప్రాకృత వ్యాకరణసూత్రముఁజే డజ్జు ఁందు పూర్వక మనునను కవిశిరోభూషణ వ్యాఖ్యయు సరికాదు. ఇంక ౧౨౭ విషముచొప్పున జిత్తు ఁందుపూర్వక మనునని గ్రహింపవలయును.

పయిరీతిని నన్నయాధర్వణీయమునకును బ్రాచీన మహాకవిప్రయోగముల నును "నుతింపుచున్న వాఁడు - నుతింపుచున్నాఁడు" మున్నగుచోటులందలి పత్వము సమ్మతము కాకున్నను మధ్యకాలపు మహాకవుల ప్రయోగములం దట్టి పత్వము కన్పట్టుచుండుటంజేసి యట్టిరూపములు నేఁ డసాధువులనరాదు. కావునసే త్రిలింగ లక్షణశేషకర్త యీ క్రిందిరీతిని సూత్రించి కవిప్రయోగముల నుదాహరించెను. "పకారంబు కొన్నియెడల శత్రర్థక చువర్ణకంబునంమఁ గానంబడెఁ. ఉదా:— చ. మోవిమోవిఁ జే । రుపుచును.....(కళా. ౭ ఆ). ఉ.....గ । ర్జింపుచు.....(జై. ౩ ఆ). మొ." (ప్రౌఢ. క్రి. ౧౭ సూ). చ. కపటపు నిద్ర వోవుతఱిఁ గౌఁగిట నానుచు మోవి మోవిఁ జే । రుపుచును గొన్ని రాత్రులు వరుం దనియించె లతాంగి.....(కళా. ౭ ఆ. ౧౬౨). ఉ. కంపిత దిగ్విభాగముగఁ గాసిలి వచ్చిన నన్నొకింత వీ । క్షింపఁడు సైన్యముల్ సరకుసేయఁడు సింహకిశోరవృత్తి గ । ర్జింపుచునున్న వాఁడు మది మృత్యుభయంబు.....(జైమి. ౩ ఆ. ౪౬ ప). ఇట్లు పింగళ సూరనార్యుఁడును బిల్లలపట్టి పన వీరభద్రుఁడును వర్తమానార్థక చువర్ణక పరకత్వమునందును "ఇంచుక్ - చు" గాగమముల చకారమునకు "ప" కారాదేశమును బ్రాసస్థల ఖచితముగాఁ బ్రయోగించియుండుటంజేసి "చేరుచు+చు+ఉన్నాఁడు = చేరుపుచున్నాఁడు. గర్జించు+చు+ఉన్నాఁడు = గర్జింపుచున్నాఁడు" అను వర్తమానార్థక రూపములు సుసాధములగుచున్నవిగదా. ప్రాచీనమహాకవిప్రయోగములు లేమిఁజేసి సూరి యీపత్వమును సంగ్రహింపఁడయ్యె. తదనంతరమున నియ్యది సాధువేయను నిశ్చయ మహాబల పత్యాదుల మనసున నాటికొనియుండుటచేఁ గవిశిరోభూషణమునఁ జింతామణికిని నట్టిరూపములు సమ్మతములని ప్రామాదికముగా నమాబలపతిచే వ్యాఖ్యచేయఁబడెను. పెక్కుభారత ముద్రణములలో నీ చువర్ణక పరక

[బా. క్రి. రఉ మొ. రా సూ.] నేటిముద్రణ సంస్కర్తల ప్రామాదికసంస్కరణము.

చకారమునకు 'ప'త్వము గల రూపములు ప్రతీప్తము చేయఁబడినవి. కాని భార తాదులలోని యిట్టిపత్వ మొంతమాత్రమును గవిప్రయుక్తము గాదనుటకు సంచే హాము లేదు. క. చంచుల.....అనురా । గించుచు.....(నిర్వ. ఉ ఆ. ర2 ప). క. పాంచాలురుఁ బాండవులు ను । దంచిత గర్వమున ననికిఁ దఱిమి యొడలు మం । డించుచు నుండఁగ.....(ద్రోణ. ళి ఆ. 3ళి). ఉ. ఇంచుక యేనియున్.....దుఃఖ । ఖించుచునుండఁ జూచితి సకిల్బిషచిత్తున కింతపెద్దయే (అశ్వ ర ఆ. ర3). ఇట్లు తిక్కనకాలమునకు సయిత మిట్టి పత్వము కవిసమ్మతము కాలేదు. భాస్కరుఁడు సయిత మీ పత్వమును ప్రయోగింపలేదు. క. నీచేసిన..... । వీచుచునున్న ది పున్నము । వీచులచేఁ బొంగు జలధి విధమున నీచా(భాస్క. కిష్కిం. రఎర). ఉ. వంచన సీత నేల కొని వచ్చితి.....భ । ర్తించుచుఁ గాలఁ దాఁచి నిరసింపఁగఁ బంచె సభాంతరంబునన్ (భాస్కర. యుద్ధ. ర౬౬ ప). ఇట్లు పైకి మహాకవులు ప్రాసస్థానములందుఁ బత్వాభావమునె ప్రయోగించిరి. పాల్కురికి సోమనారాధ్యుఁడును నిట్లె ప్రాసస్థానములందు వర్తమానార్థక చువర్ణక పరకముగు "ఇంచుక్" చకారమునకుఁ బత్వాభావమునె ప్రయోగించెను. ద్వి. అంచు వెండియుఁ బ్రస్తుతించుచు శంభు" (బసవ. ఆ ఆ. ఒ3ర). "ద్వి. శుభకార్యమాచ రించుచు నొక్కనాఁడు (బసవ. ర ఆ. ర3ళి). ఇట్టి సోమనారాధ్యుని యభిప్రాయ మును జూచికొనక యర్వాచీన కవిప్రయోగసిద్ధ 'పత్వ' వాసనావాసితులయి బసవ పురాణముద్రణ సంస్కర్తగారు యతిప్రాసేతరస్థలములం దెన్నెన్ని చోటులం దీ పత్వమును ప్రతీపించినారు. ద్వి. అని యెల్ల వారును నంకింపుచుండ (బసవ. ఁ ఆ. ఒఁఁ ప). ద్వి. శివున కర్పింపుచు శివశివ యనుచు । నవధానవంతుఁడై యూరగింపు చును. (బసవ. ర ఆ. ఒరర ప). ద్వి. నిక్కుచు నీల్గుచు నక్కిలింపుచును । జొ క్కుచుఁ సోలుచుఁ జక్కిలింపుచును (బసవ. ర ఆ. ఒ౯ం). ద్వి. మురియుచు గుని యుచు మఱియింపుచును (బసవ. ర ఆ. ఒ౯ఒ). ద్వి. కర మురు క్తిమై గొఁగిలింపు చును । నరు దొందఁ బొత్తుల నారగింపుచును (బసవ. ర ఆ. ఒ౯రా). ఇటొక్క పుటలోఁ బెక్కుచోటుల నీపత్వమునే నిల్పుట నరయఁగా వీరియ్యది యహోబలపతి వలెనె నిత్యనుతియు భావించిరా యని తోఁచుచున్నది. వ్యావహారికశబ్ద ప్రయోగ కుతూహలియగు (ఒ3 III వివ. చూడు) రంగనాథుఁడు ప్రాచీనుఁడయ్యు నీపత్వ మును ప్రయోగించెను. ద్వి. వెడలి కాననముల వేఁటలు సల్పి । పుడమియంతయుఁ జరింపుచుఁ జాల బడలి (రంగ. బాల. ఁళి3ళి ప. యూ. ము). పెక్కుర ముద్రణ సంస్కర్త లీ పత్వమును ననేక ప్రాచీనగ్రంథములలోఁ బ్రతీప్తము చేయు చున్నారు.

ప్రేరణేంచు ప్పరకత్వమునందలి పత్వమునకుఁ బ్రయోగములు:—సహజ చకారమునకు:—సీ. మొగిజరా సంధుచే నగృహీతు లయియున్న, పృథివీపతుల విడిపించి చెఱలు (సభా ౧ ఆ. ౨౧౫). (యతిస్థానగతము). క. కోపమున గంగ మడువునఁ। ద్రోపించె సుయోధనుఁడు దురితకరుండై (ఆది. ౫ ఆ. ౧౭౧). (ప్రాస గతము) తరల. వగవనేటికి నింకనైనను వారలం బిలిపించి.....(సభా. ౨ ఆ. 3౧3). సీ.....। పెడతలపట్టి త్రోపించె వరుణుఁ। డు (ఆను. ౫ ఆ. 3౮౫). ద్వి. బిజ్జలునకు వినిపింపంగ నతఁడు (బన. ౬ ఆ. ౫౮3). ద్విరుక్త చకారమునకు:—తే-గీ. పుట్ట గ్రొప్పించి యా రెంటి పాలుపుఁ గాన। కుడిగి వచ్చితి. (ఆర. 3 ఆ. ౧౭౯). క. తెప్పించి తోడుగు మీవని। యొప్పించిన.....(విరా. ౪ ఆ. 3౯) (ప్రాసగతము). ద్వి. రప్పించి కన్నులు పుప్పించె నంత (పుచ్చు = పెఱుకు - శ. ర). సీ.....వ్రేల్మిడిఁ జాణూరు విఱిచి లోకముల మెచ్చించిన యూజగజ్జెట్టి యితఁడె (ఉదో. 3 ఆ. ౧౭౫). సీ.....। శివునితోఁ బెనఁగి మెచ్చించె నతని (కర్ణ. ౧ ఆ. ౨౧౧). సీ.....సంగరంబు తే. గీ. చేసి యింద్రాదిసురుల మెచ్చించి వారిఁ। కృతిథియై చని (స్త్రీ. ౧ ఆ. ౧౦౫). "మెప్పించునకు" నట్లు యతిప్రాసగత ప్రయోగము లంభింపలేదు.

ముజ్జీత్తులు ముత్తునాఁబడు. ౮౬.

ప్రేరణేంచుక్కు పరంబరిం బగునపుడు పకారంబు చకారంబున కగు. ౮౭.

బాలవ్యాకరణ

వివరణము.

330 I విషయము.

పచించు - పచింపించు. వచించు - వచింపించు. పిలుచు- పిలిపించు. వలచు - వలపించు. పత్వంబు హెచ్చునకుం గలుగదు. మెచ్చునకు విభావనగు. హెచ్చించు. మెప్పించు - మెచ్చించు.

సంజీవని. 330 I విష:—చింతామణిలోఁ జెప్పఁబడిన యనుబంధాదులనెల్ల సంగ్రహించుటకై వాని నన్నిటిని సూరి జీత్తులనుగా నుపదేశించి యట్టి జీత్తులకు 'ముత్తు' అను సంజ్ఞ నుపదేశించుచున్నాఁడు. బా. క్రి. ౬౯ సూత్రముచే విధింపఁ బడిన ప్రార్థనాద్యర్థక ము డుజ్జులను జీత్తులనుగా విధింపమించేసి వానికిని ముత్తను సంజ్ఞగలదని నేఱ వచించెను. ముజ్జనఁగా 'ము - డు'జ్జులు. 'ము - డుజ్' అనువాని ప్రత్యాహారమె 'ముజ్' అని వ్యవహరింపఁబడెను. (బా. క్రి. 3౧ సూ. చూచునది). 'జీత్తు' అనఁగా 'జి' అనునది యిద్వర్ణముగాఁ గలది. పత్వమునకు నిమిత్తము లయిన యనుబంధాదులకెల్ల 'జి' అనుదాని నిత్తుగాఁ జేర్చి సూరి బాలవ్యాకరణ

క్రియాపరిచ్ఛేదమునందు "లజి (౭ సూ) కలజి (౧౯ సూ) కుజి (౩౨ సూ) వుజి రుజి (౩౪ సూ) కజి (౩౬-౩౯ సూ). మిజి (౩౭ సూ) నుజి (౪౦-౧౩౨ సూ) నిజి (౪౭ సూ)" అని వానిని విధించెను. ఇయ్యవి (జి+ఇత్) జీత్తులు. బా. తత్స. ౨౨ సూత్రము మున్నగువానియందు విధింపఁబడిన డుజాదులు (డ్+ఇత్) జిత్తులు వీనికి భిన్నములని యెఱుంగునది. ప్రాగ్థశాదర్థక ము - డుజ్జులును జీత్తులును ముత్తు లనుచు సంగ్రహార్థము సూరి మున్నుందు వ్యవహరించుచుండును. 'ముడు (డ్) జీత్' అనువాని ప్రత్యాహారమువంటిదే యీ 'ముత్' అను సంజ్ఞ యని సూరిహృదయము సూచింపనగును. కాని 'జీత్' అనుదానిలోని 'త్' అనునది 'ఇత్' అనుశబ్దమునొక్క యవయవమేకాని యది 'ఇద్వర్ణము' కాఁజేసి దానిని ప్రత్యాహారమనుట పొసఁగనేరదు. (విస్తర. I. పే II విష).

ఇందు "జి" అనునది యిద్వర్ణముగా నిల్పరాదనునది మొదలగు బా. గు. ప్ర. వ్యాఖ్యాత యూహాపము సరికాదని యీవఱకె విమర్శితమయ్యెను. (౧౨౭. విస్తర. I. ౧౨౭ విష).

౨౭ సూ. వ్యాఖ్య:—ప్రేరణేంచుక్కు పరంబగునపుడు ముందున్న చకార మునకు 'ప'కారాదేశ మగును. ఆమందున్న చకారము ధాతువునకు సహజమైనను 'ఇంచుక్ - చుక్' అను నాగమముల సంబంధిత్వమైనను దానికి 'ప'కారాదేశ మగునని యెన్నవలయును. ప్రేరణేంచుక్కు పరమగునపు డనుటచేత స్వార్థేంచుక్కు పరమగునపు డిట్టి పకారాదేశము రానేరదు. 'పచ్+ఇంచు' అనుచో 'పచించు' అనియె యగునుగాని 'పపించు' అని కానేరదని యెఱుంగునది. ఆగమాన్య చకారముల పత్వమును సూరి యుపాహరించుచున్నాఁడు. ఇంచుక్ చకారమునకు:— పచించు = పచించ్+ఉ+ఇంచు = పచింప్+ఉ+ఇంచు = పచింపించు. ఇక్లై - వచించు - వచింపించు. సహజచకారమునకు:—పిలుచు+ఇంచు = పిలిపించు. వలచు+ఇంచు = వలపించు. హేచ్చునకుఁ బత్వంబు గలుగదు. హెచ్చు - హెచ్చించు. 'హెచ్పించు' అని కానేరదు. మెచ్చునకు విభాషనగు:— మెచ్చించు - మెచ్పించు. ఇట్లుదాహరించెనె కాని 'మెచ్పించు' అనుపత్వమునకు భారతమున యతిప్రాసగత ప్రయోగము లభింపలేదు. 'మెచ్పించు' అని ప్రసిద్ధమును వాడుక గలదు.

	ఆగమాన్య చకారంబుల కద్విరుక్తంబులకు ముత్తు
బాలవ్యా.	పరంబగునపుడు ప-వ లగు. రూ.
330 II విష	ఆగముంబు - పచింపఁడు - పచింపుము. అడఁపఁడు - అడఁపుము. అన్యము - పిలువఁడు - పిలువుము.

సంజీవని. 330 II విష:—ఆగమ = ఇంచుగాగమము - చుగాగమమును. అన్య = ధాతు సహజసిద్ధ మగునది. ముత్తు పరంబగునపుడు (బా. క్రి. ౮౬ సూ) ద్విరుక్తము కానట్టి "ఇంచుక్ - చుక్" అనువాని చకారమునకు 'ప'కారాదేశము నిత్యముగా నగును. ముత్తుపరంబగునపుడు ద్విరుక్తము కాని ధాతుసహజ చకారము నకు వకారాదేశము నిత్యముగా నగును. ఉదా:—ఇంచుక్కనకు:—పచ్+ఇంచు (బా. క్రి. ౬3 సూ) = పచించు+లజీ = పచింప్+ఉ+అ+డుజ్ = పచింపఁడు (బా. క్రి. ౩౦ సూ). పచించు+ము (బా. క్రి. ౨౯ సూ). పచింప్+ఉ+ము = పచింపుము. చుక్కనకు:—అడఁగు - ప్రే - అడఁచు (బా. క్రి. ?౬ సూ). అడఁచు= లజీ = అడఁప్+ఉ+అ+డు = అడఁపఁడు (బా. క్రి. ౨౦ సూ). అడఁచు+ము = అడఁపుము. ఆగమేతర చకారమునకు:—పిలుచు+లజీ = పిలుప్+ఉ+అ+డుజ్ = పిలువఁడు. పిలుచు+ము = పిలువ్+ఉ+ము = పిలువుము. ఇట్టి పకారాదేశ నిత్యత భారతాది ప్రాచీనకవుల గ్రంథములందె కన్పట్టుచున్నది. కావుననె త్రిలింగ లక్షణ శేషకర్త "కవిప్రయోగేతర ప్రయోగంబులం గొన్నియెడల నన్ ప్రత్యయా దులు పరంబులగునపుడు పకారం బించు క్కకారంబునకేనిఁ గానంబడదు. ఉదా:— క.....ఎవ్వారినిఁ బో । రించని తీణమొక్కటియుఁ దరింపఁగ వశే మే (కళా. ౩ ఆ). క.....డొ । హించ నొక నాల్గుగడియల । సంచారము వలయు..... (కళా. 3 ఆ). అపి శబ్దార్థముచే-చ.....అంగన భీతులకెల్ల భీతిఁ దీ । ర్చుము వెసఁబొమ్ము నమ్ము మనుచుం గదలెన్ (కళా. ౬ ఆ). మొ." (ప్రౌఢ. క్రి. ౧౬ సూ). ద్వి. కార్చిచ్చునైనను గరువలినైన । నార్పను మార్పను శాతఁడే నేర్చు (రంగ. ౯౯౧ పు. యూ. ము). ద్వి. పట్టున.....తీర్పను జాలి కొలువ (రంగ. ౧౦ పు. యూ. ము). ద్వి. పట్టి నా కనుభవింపక పోవదనియు (రంగ. ౧౩౬ పు. యూ. ము). నన్నయాధర్వణీయ పఠనమున "ఆనుబన్ధ ప్రార్థనయొ" రిత్యాదిసూత్రముచే (330 విష) నాగమ చకారమునకు 'ప'కారాదేశముమూత్రమె నిత్యముగ విధింపఁబడెను. ఆగమేతర చకారమునకు ముత్పరకత్వమునందలి నిత్యపకారాదేశము 3౨౦ విషయమునందలి "వర్ణాగమో విశేషః.....భూయసీదేశ్యే శబ్దేషు....." మున్నగు సూత్రములచొప్పున సంపాదించికొనవలసినదే. ప్రయోగములు:—ఆగమ చకారమునకు:—క: దివిజాధిప నీకెఱిగిం । పవలసె నీయాజ్ఞ నాకుఁ బడయఁగవలసెన్ (ఆది. ౨ ఆ. ౧౧౨). క. ధనవృద్ధుల మ్రుచ్చులఁ గూ । ర్చునివారలఁ బగఱవలనివారల ధృతిచా । లనివారల.....(సభా. ౧ ఆ. ౪౧). (కూడు - ప్రే - కూర్చు. కూఁకు - ప్రే - కూర్చు). క. పంపం దగుఁ దగదని

శం । కింపక నీ కిష్టమయిన కృత్యముల నియో । గింపుము నన్ను.....(సభా. ౧ ఆ. ౨౮ ప). ఆ-వె. పెంపుమెఱసి నిర్వహింపవలయు (సభా. ౧ ఆ. ౨౮౭). ఉ.....భూ । పాలక నీకు పట్టుపఱుపన్.....(సభా. ౨ ఆ. ౨౨). గీ. పాపశౌర్యవ్యులకు సహింపంగనేల. (ఆర. ౧ ఆ. ౨౧౯). సీ....., పాపంగ నోపక యేపుటడవి (ఆర. ౧ ఆ. ౨౯౪ ప). (పాయు - ప్రే - పాచు). అన్యచకార మునకు:—ఉ. వ్యాపవనందనుండు గుడువ్రం గుడువం బటు మారు కాహతిం । జేసి .....(ఆది. ౫ ఆ. ౨౨౮ ప). క.....అ । జేయుపరాక్రముఁడు దీనిఁ జేకొని కావన్. (సభా. ౨ ఆ. 32). ఆ-వె. వానిబుద్ధి నెగడవలవదు..... (సభా. ౨ ఆ. ౧౫౦). ఉ.....విషాదవేదనం । గావఁగ లేక.....(ఉద్యో. 3 ఆ. ౧౧౪). చ. వలవదు వీనియింటఁ గుడువన్.....(ఆర. ౨ ఆ. 3౪౪). సీ....., క్షావ్రము కృప దేవదేవ మమ్ము (ఆను. ౫ ఆ. 3౮౯). చ. వరుణుఁడు పద్మగర్భుఁ గొలువం జనియెన్ (నిర్వ. ౫ ఆ. ౯౨). ద్విపద. సర్వజ్ఞ నెట్టన శరణుల రాక । కోర్వఁగ నెమ్మియి నోపుదే యనిన (బసవ. ౭ ఆ. ౭౫౯). క. పూవని కావని తరువులు । లే వమ్మని యాశ్రమమున.....(భాస్క. కిష్కిం. ౭౨౬ ప). ద్విరుక్త చకారమునకుఁ బవలు రామికి:—క.....పుత్త్రుఁడు బల ద । ర్పోద్ధతుఁడై మెచ్చుఁ డసుఁ । బద్ధంబులె కాని వినఁడు పలికిన పలుకుల్ (ఆర. ౧ ఆ. 3౮౮). శా.....రాజు మె । చ్చుం గేలిగతి యుల్లసిల్లఁ జని యశ్వత్థామ..... (భీష్మ. ౨ అ. 3౦౪). తే-గీ. త్రోచిపుచ్చుంగఁ దగునయ్య సీచవృత్తి (ఉద్యో. ౪ ఆ. 3౦౨). ఆగమచకారమునకు ద్విత్వ మసంభవము. సహాజచకారము ద్విరుక్తమై యున్నపుడిట్లు 'వ'త్వము రాదని సూరి వచించెనుగాని "నొచ్చు"నకు వత్వ మిక్రింది తిక్కనప్రయోగమునఁ గన్పట్టుచున్నది. గీ. నొవ్వఁ బలుకుదు సభలోనఁ జివ్వ కొల్ల । కేను గురుపతిఁ జూచి సహించి పోదు. (ఉద్యో. ౪ ఆ. ౨3౮). సూరి దీనిని వేఱు మార్గమున సంగ్రహించెను. "చావు నోవులు చచ్చు నొచ్చుల కగు" (బా. క్రి. ౯౪ సూ). "డాయేలాదులం దొలియచ్చుమీఁది హల్లునకు ద్విర్వచనం బొండె నగు" (బా. ప్రకీ. ౬ సూ). "ద్విరుక్తంబగు హల్లు పరంబగునపు డాచ్చికంబగు దీర్ఘంబునకు హ్రస్వం బగు" (బా. సమా. ౧3 సూ). అను సూత్రములచొప్పున "నొచ్చు" ధాతువునకు "నోవు" అను నాదేశమును నట్టి వకారమునకు ద్విత్వమును ద్విత్వ పరకదీర్ఘమునకు హ్రస్వమును రాఁగా. "నొచ్చు+నుజి = నోవు+అ+న్ = నోవ్వు+అ+న్ = నొవ్వు+అ+న్ = నొవ్వన్" అను రూపము బాలవ్యాకరణముచొప్పున సుసాధ మగుచున్నది. ఇంక వచ్చునకు 'రా' చొచ్చునకు 'చొరు' (బా. క్రి. ౯౧

సూ.) ఇచ్చువనకు 'ఈ' (బా. క్రి. ౯౩ సూ.) తెచ్చువనకు 'తే - తేరు' (బా. క్రి. ౯౩ సూ.) చచ్చువనకు 'చావు' (బా. క్రి. ౯౮ సూ.) అను నాదేశములు వచ్చును గాన వానిచోటఁ బ్రకృతసూత్రముచొప్పున వకారాదేశము వచ్చుటకుఁ బ్రస క్తియే కలుగదు. "ఇచ్చు - ఇవ్వక" మున్నగునవి యసాధువులనియెు సూరి యాశయము. రంగనాథరామాయణమున "ద్వి. త్రైవ్వి రాలుచు నెడత్రైవ్వని తలలు। గ్రువ్వని వేరులై కొమరొప్ప....." (రంగ. యుద్ధ. ౬౦౯ పు. ౧౦పం క్తి. యూ. ము.) అని ప్రయుక్తమయ్యెను. ఈగ్రంథమున నిట్టి యసాధువులు పెక్కుగలవు. త్రైచ్చు ధాతు వే కోశమందును లేదు. ఇచ్చు - 'ఇవ్వక' అనియు నిందుఁ గలదు (రంగ. బాల. ౮ పు. ౯ పం. వావిళ్ళ. ము). (చూ. ౬౩ III వివ). గ్రుచ్చు - గ్రుచ్చక - పుర్రిచ్చు - పుర్రిచ్చక - హొచ్చు - హొచ్చక - మెచ్చు - మెచ్చక - పుచ్చు - (పంపు) పుచ్చక - మున్నగురీతిని ద్విరుక్త చకారస్థలములందెల్లఁ బశ్చాద్భావమె సాధువని సూరియాశయము. ఈవిషయము నిర్వహించుటకు "శా.....రాజు మె। చ్చుం గేలిగతి యుల్లసిల్లఁ జని యశ్వత్థామ" (భీష్మ. ౨ ఆ. ౩౦౪.) అను ప్రయో గముమాత్రము యతిస్థానగతము ప్రమాణమై యున్నది. ఇట్టి సూరిమార్గము నరయక యో యరసియు సమ్మతింపక యో పయి నుదాహరించిన తిక్కనగారి "నొవ్వఁ బలుకుదు సభలోనఁ జివ్వకొల్ల। క" అను సుదోగ్యపర్వ పద్యమును మూలముగాఁ గొనియో కోశకారు లిర్వురును 'గ్రుచ్చు' మున్నగుధాతువుల వర్త్యఘటితరూప ముల నుదాహరించి యున్నారు. శబ్దరత్నాకరమున:—చ.....మూఁడు మూఁడు శితకాండములం దగ గ్రువ్వ నేసినన్. (భాగ. ౪ స్కం). (గ్రుచ్చు శబ్దమునొద్ద). సీ...సొమ్ము, కొలఁది యెవ్వరికి వాక్రువ్వ రాదు (విక్ర. ౫ ఆ. వాక్రుచ్చుశబ్దము). సూ. రా. నిఘంటువున "గ్రుచ్చు" శబ్దమునొద్ద:—శా.....కృతవర్త్ముండు.....। నారాచంబులు పెక్కులొక్క మొగి మేనం గ్రువ్వ మూర్ఛిల్లె.....(కర్ణ. ౧ ఆ. ౧౬౫ పు.) అనురీతిని పెక్కుస్థలములు వకారాదేశఘటితము లుదాహరింపఁబడెను. వీనిలో నొక్కటేనియుఁ గవిప్రయుక్తుని విశ్వసింపఁదగిన యతిప్రాసస్థల ఖచితము కాదు. వావిళ్ళవారి ముద్రణమున నిట 'గ్రువ్వ' అనుచో 'గప్ప' అను పాఠాం తరము వెలయుచున్నది. ఉదోగ్యపర్వములోని "చ. పుడమిజనంబులెల్ల నినుఁ బ్రువ్వఁగఁ దిట్టఁగ వించు" (ఉదోగ్య. ౨ఆ.౧౦.) అనుచోట వావిళ్ళవారి ముద్రణమున "పుర్రివ్వఁగ" అనియున్నది. కాని యిట 'బ్రుయ్యఁగ' అని కవిప్రయుక్తము కావచ్చు ననఁదగును. "బ్రుయ్యి - దే - అ - క్రి - నశించు. ఆ-వె. దానఁజేసి మీరు నేనును బ్రుయ్యఁ బా। పంబులేక కైడఁ బడితిమి" (మాస. ౧ ఆ. ౩౦౧). (శ. ర.)

చ.....పాండురాజ నం । దనతతిఁ బ్రువ్వఁ దిట్టరె.....(శల్య. ౨ ఆ. 3౮౫). (వావిళ్ళవారి ముద్రణము). ఇచట "పాండురాజ నం । దనతతి బ్రుంగఁ దిట్టరె (లేదా) బ్రుయ్యఁదిట్టరె" అని కవిప్రయుక్తమున నోపును. "బ్రుంగు - దే-అ - క్రి. వూఁడు. ఆ-వె. అశ్వ సుభటతతుల యంగఖండంబులు । రుధిర కర్దమ ముగ బ్రుంగి యున్న । .....(భార. ద్రోణ. ౧ ఆ).....". (శ. ర). 'తివ్వున్' అనునది ద్విరుక్త చకారస్థలము కాదు. 'తిగుచు = తివుచు' (బా. ఆచ్చి. ౨౭ సూ.) అను ధాతువు నభ్యంతరరూపము 'తివువన్' అనియుఁ గా నోపును. ఇట నుచ్చారణస్వభావ సులభముగా నోష్ఠ్య వకారద్వయ మధ్యగతముగు 'ఉ' కారము పాఱికముగా లోపించుటచేత 'తివ్వన్' అనియు నొకవకారము లోపింపఁగా 'తివన్' అనియు రూపము లేర్పడును. ఈవిషయమునె ప్రౌఢవ్యాకర్త యిట్లు వచించెను. "తిగుచు ధాతువు నన్నంతరూపములు తివ్వఁ దివ ననియు. ఉదా:—క. ఎవ్వరికిని మోపెట్టను । దివ్వను శిక్యంబు గాని దృఢకాష్ఠకమున్ ।.....(అది. ౭ ఆ. ౨౬ ప). కొప్పు వట్టి తివం బోవ (కళా. 3 ఆ)." (ప్రౌఢ. క్రియా. ౨౦ సూ). మత్త .....పాశసం । బద్ధుఁజేసి జముండు తివ్వఁగ (స్త్రీ. ౧ ఆ. ౪౧). మ..... వాసుకుఁ గ । వ్వము త్రాడై గిరి సుట్టఁబాచె వడిఁ దివ్వం బంచె దేవాసురౌఘము (నన్ని. కు. ౨ ఆ. ౧౭౨).

తిక్కనసంయుతము తన విశాలభారతభాగమున నొక్కటనైన నీ 'ప - వ' ల యా దేశము నుపేక్షింపలేదు. ఉ. సంపద దక్కి్ంుండఁగ నశక్తులనం జను మమ్ము బిల్చి పూఁజింపఁగ నంతె బోలె.....మ । న్నింపఁడ.....రి త్తఁ గా । రింపక మూను మా తని.....(ఉద్యో. ౧ ఆ. 3౧౪). శా. పెంపేదన్.....విచా । రింపన్... సా । ధింపన్.....శం । కింపం ఒట్టొకొ.....(ఉద్యో. 3 ఆ. ౧౦3). తే-గీ. నేర్పు వాటించి కార్యంబు తీర్పవలయు (ఉద్యో. ౧ ఆ. ౫౪). సీ.....కొఁగిలింపఁగ భీముఁ డును నీవుఁ బరమహర్ష । మున....., పరిరంభణం బొనర్పంగ నరుఁడు । ..... (ఉద్యో. 3 ఆ. 3౫3). (ఒనరు. ప్రే. ఒనర్చు = ఒనరఁజేయు). సీ.....॥గీ॥..... విశ్ర । మింపుఁ డంతకు మతి రండు సొంపు సూప (శల్య. ౨ ఆ. ౬౪). (శాంతి. ౧ ఆ. ౧౬-౪ ఆ. 3౭౦-౫ ఆ. ౬౯౨). ఈవిషయమునఁ గొన్ని వివాదస్థలము లును గలవు. 'విడుచు' ధాతువు విడు = 'వీడు' ధాతువుల ప్రేరణార్థమున భారత ములో వాడఁబడినది. ఉ. ద్రోవది బాంధురంబయిన క్రొమ్ముడి గ్రమ్మున విడ్చి వెండ్రు కల । దావలచేతఁ బూని..... (ఉద్యో. 3 ఆ. ౧౧౪). క. తదీయానూన బంధ పీడిత।లైన శ్రుతుల విడిచి తెచ్చి యజునకు నిచ్చెన్ (శాంతి.౬ఆ.౪౨౬). ఇట్టి విడుచు

ధాతువు ముత్పరకత్వమున 'విడుపన్ - విడుపక' అనురీతినె పత్వఘుటితమయియే యుండును. అర్వాచీనులు "విడుచు = త్యజించు" అనురీతిని విడుధాత్వర్థమునందే వ్యవహరించిరి. (విడుచు = తన్ను విడునట్లు చేయు = త్యజించు.). శబ్దరత్నాకరకర్త "విడుచు - దే - ప్రే. విడునట్లు చేయు - విమోచనముచేయు" అని వ్రాసెను. విమోచనముచేయుటకును విడఁజేయుటకును గొంతభేదముగలదు, 'రాముఁడయోధ్యను విడిచెను' అనుచోట 'వీడఁజేయు' అనుయర్థములేదు. శబ్దరత్నాకరకర్త 'విడి' శబ్దమున కర్థమువ్రాయు సందర్భమున "విడి.....నిఱ - విడువఁబడినది" అని విడుచుధాతువు నిట్లు 'త్యజించు - వీడు' అను నర్థమునందె వాడెనుగాని విడుధాతుప్రేరణమున వాడలేదు. కావునసే 'విడుపన్' అనుపత్వ ఘుటితరూపము విరుద్ధము కాదయ్యెను. ఇట్టి యర్థన్యత్యాసము గల్గుటచేతనే 'విడుపన్' అనునది వ్యవహారవాసనచే శ్రుతికటువుగా వినంబడును.

విఱుగు ధాతుప్రేరణరూపము 'విఱుచు' అగును. ముత్పరకత్వమున "విఱుపన్ - విఱుపక" అనురీతిని 'ప'త్వఘుటితరూపములు సాధువులగును. కాని 'ఇచ్చు' ధాతువునకు 'ఇప్పక' అనియుఁ గురి ముధాతువునకు 'కురపక' అనియు వ్యవహారవాసనచే శ్రుతిహితముగా వినఁబడుచున్నట్లె 'విఱుగు - విఱుపక' అను పత్వఘుటిత రూపము వ్యవహారవాసనచేత శ్రుతిహితముగా వినంబడును. ఇట్లె 'ఆ-వె..... రాజుఁ బెద్దదొరలుఁజీర లొలునఁబడిరి.....(విరా. శి ఆ. ౨౨౨)' అని ముద్రణములు వెలయుచున్నవి. "ఒలుచు - దే - ప్రే - ఒలియఁజేయు - తోలూడ్చు....." (శ.ర). అనుచోప్పున 'ఒలుచు' ధాతువు ప్రేరణార్థకము. "క..... పవనజుఁ డదయుండై వీఁపు లొలియ నందఱ నీడ్చున్ (ఆది. శి ఆ. ౧౬౬)." అను రీతిని 'ఒలియు' ధాతువు భారతప్రసిద్ధము. కావున దీని ప్రేరణరూపము ముత్పరకత్వమున 'ఒలుపఁబడిరి' అనియే యుండనగును. 'ఒలువఁబడిరి' అను ముద్రణము సరికాదని తోఁచెడిని. ఎగయు ధాతుప్రేరణము 'ఎగచు' అనునది. 3వా III విషయమున సుదాహరింపఁబడెను. అయ్యది ముత్పరకత్వమున 'ఎగపన్' అని పత్వఘుటితముగానె యుండునని తోఁచుచున్నది. సూ. రా. నిఘంటుకారులు 'ఎగచు = ఎగుచు' అనువాని సాంకర్యమునుగూర్చి విమర్శించి "ఎగయుయొక్క ప్రేరణమగు 'ఎగచు'నకు 'ఎగవన్' అనురూపము సిద్ధించుటయుఁ దింత్యము. చూ. ఎగుచు" అని వ్రాసిరి. ఎగుచు శబ్దమును వివరించు సందర్భమునఁ బెక్కుచోట్ల 'ఎగువన్' అను పత్వఘుటిరూపమును ముద్రించిరి. అందొక్కటీని కవిప్రయుక్తమని విశ్వసింపఁదగిన యతిప్రాసఖచిత ప్రయోగముకాదు. ఇందు వకారాదేశము వచ్చు

నసుట కాథారమేమో ? తెలియకున్నది. తాలిమి మున్నగు జన్యశబ్దములనుబట్టి "సహించు = ఓర్చు" అను నర్థముగల "తాలు" ధాతు వంగీకార్యమునియు నద్దాని ప్రేరణరూపము 'తాలుచు' ధాతువనియు దానికి 'ధరించు = వహించు' అను నర్థములు (సహింపఁజేయు = ఓర్వఁజేయు) ప్రసిద్ధముగుట విరుద్ధముకాదనియు గ్రహింప వలయును. కావుననే చ.....ఈ వియ ! త్తలమను కంబమొక్కటియ తాల్పఁగ సుస్థిరమై.....(సభా. ౧ ఆ. ౭౯) మున్నగు పత్వఘటితరూప ములు ముత్పరకత్వమున సంగతములగుచున్నవని యొఱుంగనగును.

పయిరీతినె చువర్ణక విధానసందర్భమునఁ (బా. క్రి. 23 సూ) గొన్ని ధాతు వుల విషయ మిం గ్రంథమున విమర్శితమయ్యెను. 'అదరుచు' ధాతువులోని 'చు'వర్ణ కము ధాతువునకు సహజమనియు 'ఎద్రుచు' మున్నగువాని చువర్ణక మాగమ చకారమనియు వ్రాయఁబడెనుగాన ముత్పరకత్వమున'అద్రువన్-ఎమరుపన్-నిద్రుపన్' మున్నగురూపములు సంగతము లగుచున్నవి. ఇట్లె యచట ననేకధాతువులలోని యాగమాన్య చకారములు నిరూపింపఁబడినవి. దానినిబట్టి వానివాని పత్వ వత్వ ములు గ్రహింపనగును.

బాలవ్యాకరణ ఖండబిందువుమీఁది సిద్ధచకారమునకు ముత్తుపరంబగు
వివరణము. నపుడు పకారంబు ప్రాయికంబుగా నగును. రూ.
330 III విష. తలఁపక - త్రేఁపక - తోఁపక - వీఁచునకు వైభాషికంబు-
వీఁపక - వీఁచక - నోఁచునకుం గలుగదు. నోఁచక.

సంజీవని. 330 III విష:—ఖండబిందుపూర్వకమగు ధాతుసహజ చకార మునకు ముత్తుపరమగునపుడు పకారాదేశంబు తఱుగా నగును. బా. సంజ్ఞా. ౧౬ సూత్రముచొప్పున (౫౦. I విష. ౫౨ విష) స్థిరపరకబిందువు తెల్గున నిల్వనేరదు గానఁ బూర్వసూత్రముచొప్పున ఖండబిందు పూర్వకసిద్ధ చకారమునకు 'వ'కారా దేశము గల్గనేరదు. కావున బా. గు. ప్రక ర్త 'అర్థానుస్వారముమీఁది సిద్ధ చకారము రూ సూత్రాంశమున వకారము రాక యీసూత్రమునఁ బకారంబే వచ్చునని పూర్వవిధికి నపవాదము" అని వ్రాయుట యవిమర్శమూలకము. పై సందర్భమునుబట్టి ముత్పరకత్వమున "తలఁచక - త్రేఁచక - తోఁచక - వీఁచక - నోఁచక-సైఁచక" అనురీతిని 'పత్వవత్వములు' లేనిరూపములె నిల్వవలసియుండఁగా నీసూత్రముచేత 'ప్రాయిక పకారాదేశము విధింపఁబడెను. ప్రాయికమనుటచేత నెచ్చటనేని రాకున్న రాకపోవచ్చునుగాని సాధారణముగా 'ప'త్వము కల్గుచునే యుండునను నర్థము లభించుచున్నది. అట్టి ప్రాయిక్రగహణముచేతనే వీఁచునకు

వైకల్పికమనియు నోఁచునకుఁ గల్గనేరదనియు సూరి వివరించినవాఁడయ్యెను. అట్టి వివరణమును నిర్వహింపఁజాలు ప్రయోగములు నాకుభారతాది ప్రాచీనప్రబంధములలో లభింపలేదు. ఉదా:—తలఁచ్+అ+క = తలఁప్+అ+క = తలఁపక. ఇట్లే తక్కినవాని ప్రక్రియ నరయునది. త్రోఁపక (ఉద్ధారింపక). తోఁపక. వీఁపక = (పీడింపక = బాధపెట్టక) వీఁచక. నోఁచక (నోము నోమక).

ప్రయోగములు:—చ.....ఇట్టు లేఁ। ప్ర నగునె యైన నీదయిన ప్రం పెదఁ గైకొని చేయువాఁడ.....(విరా. ౨ ఆ ౨౬3 ప). భా. ఆతన్వంగి యనంగ ధూంకరణవ జ్జ్వాముక్త చూతాస్త్ర ని।ర్ఘాతం బోర్వక తమ్ములంచుఁ దటిసీ గరైభక సంజాత కం। జాతవ్రాతము మాటుఁజొంద నవి యేఁచన్ సాగె ముస్తున్నుగా। జ్ఞాతి శ్వే దనలేన కిమ్మనెడి వాచారూఢి సత్యమ్ముగా. (వసు. 3 ఆ. ౧౦౧). క. కవలన్ సమయించుట తలఁ। ప్ర వృథాస్ఫురణంబుగాదె పరబలభేదీ (కర్ణ. ౨ ఆ. 3౯3). చ.....బం। ధుర తరవారివాహములు తోయజ బాంధవుఁ గప్పు చాడ్పు దోఁ। ప్ర రయముమైఁ గడంగి యవి వైకొని యవ్విభుతోఁ బెనంగఁగాఁ. (శల్య. ౧ ఆ. 33శి). ఉ.....క్రూరవిచేష్టిత విభ్రమంబు దోఁ। ప్ర చ్ఛురుమాడుఁ బ్రౌఢ బలభాసిత భూరిభుజా విహారుఁడై (సౌప్తి. ౧ ఆ. ౧౭శి). (చూ. భర V విమ). 'తోఁచు - తోఁతెంచు' శబ్దములలో ఖండబిందువులేదని శరణ్యకర్తగారు సాహసముగాఁ బ్రసంగించిరి (బాలక. శ. ౧౬౮-౧౬౯ పుటలు). ఇం దర సున్నయే లేనిచో 'తోవన్' మున్నగు నసిష్టరూపములు వక్కారాదేశఘటితములు దుర్వారము లగును గదా. ఉ..... । డాఁచినసొమ్ము చేరె నిచటన్ మదిఁగోరని సత్యభామకున్ । నోఁచినవారి సొమ్ములవి నోఁచనివారికి వచ్చునే ధరన్ (ఉ. హరి. ౧ ఆ. ౧౬౮).

దౌ చోర్లుక్ తద్ధర్తే. (ఆం. చిం. క్రియా. ౧౦ కా.
సన్నయా. అహో. ౪౮౦ పు).
33వ విషయము. బిన్దుపరసవర్ణకారో దోస్స్యాత్ (ఆం. చిం. క్రియా. ౧౧ కారి. అహో. ౪౮3 పుట).

కల్పతరువు. 33వ విష:—తద్ధర్తృకార్థక క్రియయందు, దౌ = దువర్ణకము పరమగుచుండఁగా, చోఃి = ముందున్న 'చు'వర్ణమునకు - ఇంచు కుచ్చుకుల చువర్ణమునకును ధాతుసహజ చువర్ణమునకును, లుక్ = లోపము కల్గును. అట్టియెడ నిల్చియుండెడి, బిన్దుపరస్య దోఃి = ఖండపూర్ణానన్యతర బిందువునకుఁ బరముగానున్న దు'వర్ణక (ముందుబిందువు లేకున్నను చులోపము గల్గినఁ జాలును గెలుతును)

దకారవ్యంజనమునకు, తకారః - ప్యాత్ = తకారాదేశము నిత్యముగా నగును. ఉదా:—రఞ్జించు+దు+నున్ = రఞ్జిం+ద్+ఉ+నున్ = రఞ్జిం+త్+ఉ+నున్ = రఞ్జింతునున్; అణఁచు+దు+నున్ = అణఁ+ద్+ఉ+నున్ = అణఁ+త్+ఉ+నున్ = అణఁతునున్. గెలుచు+దు+నున్ = గెలు+ద్+ఉ+నున్ = గెలు+త్+ఉ+నున్ = గెలుతునున్. నన్నయాధర్వణపక్షమున నీ తాదేశము నిత్యమయి వర్తిల్లును. ఆంధ్రశబ్దచింతామణి తత్సంక్రియామాత్ర సాధన ప్రవణమగుటఁజేసియుఁ దత్సంక్రియలతుది నించుక్కు నియతముగా నుండఁదగుటఁజేసియు 'బిందుపరస్య' అను దళము నిల్పఁబడెను. అరయనరయ నట్టి బిందుశబ్దమునకు ఖండబిందు పరముగా సంజ్ఞత మర్థముచేయుట చింతామణి కర్త్రభిప్రేతము కాదనియె చెప్పనగునుగాని, "అత్వాది తత్సమానామివ దేశ్యానాం క్రియాపదానాంచ" అను చింతామణ్యాది దేశము నాశ్రయించి యథారంభవముగా బిందు వుండఁదగుననుచు వ్యాఖ్య చేయఁ బడెనని యొఱుంగునది. అట్లని 'దు'వర్ణక దకారమున కెల్లయెడలను 'త'కారాదేశము వచ్చునని తలంపరాదు. పూర్వస్థిత 'చు'వర్ణలోపము గల్గునప్పుడు పరిశిష్టమయి యున్న 'దు'వర్ణక దకారమునకుమాత్ర మే తకారాదేశము నిత్యముగా నగునని యొఱుంగునది. ఉదా:—గెలుచు+దు+నున్ = గెలుతునున్. ఇట్టి వ్యాఖ్యచే 'చంపుదురు' మున్నగుచోటులందు 'చంపుతురు' మున్నగు ననిష్టరూపములు గల్గ నేరవని యొప్పునది. ఉదా:—నీ.....॥ఆ-వె॥.....నీ । కేమి కీడొనర్చి రెట్టిపాటి । సాహసికులో వారిఁ జంపుదు నొంపుదు । భంగపఱుతు నిమువఱుతుఁ జెఱుతు (విరా. ౨ ఆ. ౧౫౬).

ప్రయోగములు:—ఞించుక్కు-మీఁది దకారమునకు:— క..... నివేదిం । త్తురు దల్లికిఁ గరము భక్తితో వినయమునన్ (ఆది. ౬ ఆ. ౨౮౦). మత్తకోకిల.....ప్రతిపక్షవీరుల నేమ ని । ర్జింతు మెవ్వరు మాకు మీదయఁ జేసి మార్కొనునంత య । త్యంతవీరులు లేరు భూవిదిత ప్రతాప బలోన్నతిన్. (ఆర. 3 ఆ. 3౫3). చుక్కు-మీఁది దకారమునకును థాతు నహజ చువర్ణముమీఁది దకారమునకును:—చ. ఇతనికిఁ గూర్చరేని ధన మిత్తు రభీష్టములైన కార్యముల్ । మతి నొనరింతు రిష్టుఁడని మంతురుగాక.....(సభా. ౨ ఆ. ౧౦ ప). క..... తృష్ణఁ బాతురు సుమతుల్. (ఆర. ౧ ఆ. ౨౫). (పాయు. ప్రే. పాచు+దురు = పాతురు). అక్కర.....పదుండ్రఁ బోలెడు సుకుల నూర్వురఁ బడయంగ వలతొ । .....వలతొ । .....వలతొ..... । .....వలతొ.....(ఆర. ౨ ఆ. 3౫౧). థాతువు తుదిని ద్విరుక్త చకారమున్నచో దానికి లోప కలిగి దువర్ణ

దకారమునకు ద్విరుక్త తకారాదేశ మగును. క.....అసద్భాషు నీ। కొడుకని యీతని నెంతయు। నెడ మడుగుగఁ జూపఁ దెత్తె యిందఱు నగఁగాన్ (ఆది. ర ఆ. ౧౦౧). (తెచ్చు+దు+వు+ఎ = తెత్తువె = తెత్తె). బా. క్రి. 30 సూత్రము చొప్పున 'అ'త్వము చేసినను నీ తకారాదేశము జరపనగును. ఉ.....ఇతనిం జని చూతము యంచు.....చూచిరి.....వృకోదరు నెల్ల వారలున్ (ఆది. ౬ ఆ. 30౯). తిక్కయజ్వయు నీతీరుననే ప్రయోగించి యున్నాఁడు. ఉ. ఎత్తునఁ గొందుఁ గౌరవుల నెల్లను మార్కొని తేని గోవులం। దెత్తు మువారూ ర్తమాత్రమున .....(విరా. ర ఆ. ౯). ఉ. అంతలునేసి పోవిడిచి యక్కట సంజయు చేతఁ జెప్పి పు। త్తెంతురె యిట్టి యూరట.....(ఉద్యో. 3 ఆ. ౧౦౧). క..... ...ముఖ। వ్రాతంబు ముఖములుఁ బెడఁ। భ్రాతురు దుర్మార్గ కర్మపరులై విఫుల్. (ఆర. ర ఆ. ౨౯). (పెడఁబాయు. ప్రే. పెడఁబాచు). శా.....ఇ। త్తుం గాంతేయుల కిమ్మహీవలయముం దుర్దాంత చంచద్భుజా। .....(భీష్మ. ౨ ఆ. ౧౫3). క. పోయి మనము వత్త మెల్లి ప్రొద్దున ననికిన్ (భీష్మ. ౨ ఆ. ౨౫౭). క. మన మంతకు వేఱొకది। క్కున నడతము.....ద్రోణ. ౫౫ ఆ. ౨౦౦). క. తెత్తముగాక నరేంద్ర మ। రుత్త కలితమైన దానరూపము.....(అశ్వ. 3 ఆ. ౧3౮).

బాలవ్యాకరణ వివరణము. 33వ I విష.

ఆగమ చకారంబునకు నెఱసున్న యిఁడి దానికి దుక్కు పరంబగునపుడు పకారంబు విభాషనగు. ౯౦.

ఆకర్ణింపుదురు - దంపుదురు - చింపుదురు. పత్వంబు రానిపక్షంబున వక్ష్యమాణ తాదేశంబు-ఆకర్ణింతురు-దంతురు - చింతురు.

చువర్ణంబుతోడ దుగ్ధకారంబు తకారంబగు. ౧౦౮.

నిలుతురు - పిలుతురు - అడఁతురు - కడతురు - చింతురు - పెంతురు - పచింతురు - వచింతురు. చేతురు - కోతురిత్యాదు లసాధువులని యెఱుంగునది.

సంజీవని. 33వ I విష:—ఇంచుక్ - చుక్కుల చకార మాగమ చకారము. పూర్ణానుస్వార పూర్వకమగు నాగమ చకారంబునకు దుగాగమము (బా. క్రి. ౨౨ సూ) పరంబగునపుడు వైకల్పికముగా 'ప'కారాదేశం బగును. పక్షంబున వక్ష్యమాణ తాదేశ మగునని సూరిగారే వివరింతురు. ఉదా:—ఆకర్ణించు+దు+రు = ఆకర్ణింపుదురు. దంచు+దు+రు = దంపుదురు. చించు+దు+రు = చింపుదురు. ఆక

ర్ణించు - బా. క్రి. ౬3 సూత్రముచొప్పున వచ్చిన ఇంచుక్కు. దంగు - ప్రే - దంచు - చినుఁగు - ప్రే - చించు - బా - క్రి. ౭౬-౭౭ సూ - చొప్పున వచ్చిన ప్రేరణార్థక చుక్కు. పత్వాభావపక్షమున వర్ణ్యమాణం బనఁగా బా. క్రి. ౧౦౮ సూత్రమునఁ జెప్పఁబడిన తాదేశంబు రాఁగా - ఆకర్ణిం+చుదు+రు = ఆకర్ణింతురు. చిం+చుదు+రు = చింతురు. దం+చుదు+రు = దంతురు. ౧౦౮ సూత్రమున 'చుదు' అనుదానికి 'తు' అనునది యాదేశమగును. ఈ తాదేశవిధియందు 'చు'వర్ణమునకు ముందు ఖండముఁగాని పూర్ణముగాని యుండ నక్కఱలేదు. ఉన్నను బాధకము కాదు. బిందువులేమి కుదా:—గెలుతురు - పిలుతురు - మొ. నన్నయాధర్వణీయమునం దీ తాదేశము నిత్యముగ వర్తిల్లును. పాదేశవిధిలో నెఱసున్నమీఁది దాని కనుటచేత "తలఁపుదురు - అణఁపుదురు" మున్నగురూపములు సమ్మతము కావనియు "తలంపుదురు - అణంపుదురు" అనికాని "తలంతురు - అణంతురు" అనికాని సాధువులనియు నెఱసున్న లేనపుడు "తలఁతురు - అణఁతురు" అనియే యుండవలెననియు సూరియాశయము నెన్ననగును. 'ఆకర్ణింపుదురు' అను సూరిగారి యుదాహృతి నరయఁగా "క..... । ఆకర్ణింపుదుము పెద్ద లతిహర్షమునన్. (భాగ ౮ స్కంధ. ౩౧ ప)" అను భాగవతపద్యమును మూలముగా నెన్నికొ యని యాలోచింపనగును. ఈసూరిపద్ధతి నన్నయాధర్వణ సమ్మతము కాదు. కావుననె "ఆకర్ణింపుదురు పెద్ద లతిహర్షమునన్ ఇత్యాదౌ ఆకర్ణింతురు మహత్తు లతిహర్షమునన్ ఇత్యాదిపాఠ ఏవ సాధుఃఁ" (అహో. ౮౮3 ప). అని యిట్లహో బలపతి సాహసముగా భాగవతపద్యమును దిద్దరుటకైను. కాని పదుకాల్గవ శతాబ్దమున కిట్టిప్రయోగము సమ్మతి కెక్కెననుట యుక్తము. క. తుద బహువచనము నకు నిం । పుదురును నింతురును నయ్యెఁ బుడమియొడల నిం । చుదురును గలుగుఁ బ్రయోగా । స్పదములు దేశీయసరణిఁ జనుఁ దెలియుంగన్ (౧౬౮ పద్య). సీ. శ్రీనిశ్వభూపతి చేయించుఁ గ్రతువులు, సేవింపుదురు తదాశ్రితులు సురలఁ । బండంగ సింద్రుండు పరగించు వానలు, హాలికుల్ పరఁగింతు రర్థచయము । నెసఁగించు ధర శ్రీల నేపారుఁ దద్వృత్తి, వరభటు లెఱిఁగించుదురు జయంబు । వెలయించు కీర్తి యవ్విధి నెలయింపుదు, రర్థు లెల్లెడఁ బ్రతాపాతిశయము । .....(౧౬౧ కావ్యాలం. ౯ ఉల్లా). ఇట్లు ప్రథమపురుష బహువచనమందు మాత్రమె 'పుదురు అనుదానిని బహునాల్గవ శతాబ్దాదివాఁడగు విన్నకోట పెద్దన యుదాహరించెను. సూరిసూత్ర మన్ననో 'ఆకర్ణింపుదును - ఆకర్ణింపుదుము' మున్నగురూపములనెల్ల సంగ్రహించుచున్నది.

పయిసందర్భమునుబట్టి నన్నయభారతభాగమునందలి 'పుదురు' పాఠము ముద్రణసంస్కర్తృకృత ప్రక్షిప్తమని గ్రహింపవలెను. "ఆక్కర. ఏమేము మున్ను పూజింపుదుము రుద్రు నిం దని వేడ్క (ఆర. ౩ ఆ. ౩౫౬). (వావిళ్ళవారిముద్రణము. శ్రీవిక్రమదేవవర్మ మహారాజావారి ముద్రణమందును నిట్లేయున్నది). "ఏమేము మున్ను పూజింతుము రుద్రు నిం దంచు వేడ్క" అని నాయొద్ద నున్న తాళపత్రమాతృకలు రెండిటియందును నున్నది. ఆంధ్రవిశ్వకళాపరిషత్పుస్తక భాండాగార తాళపత్రమాతృకలు మూఁడియందును 'పూజింతుము' అను పాఠమె వెలయుచున్నది. తాళపత్ర మాతృకలలోని నన్నయగారి యక్కరను నప్పకవీయ లక్షణమునకు సరిపెట్టుటలో ముద్రణసంస్కర్తలు నేడు సాధువుగా సమ్మత మగుచున్న యీ 'పుదురు' పాఠమును నన్నయభారతభాగమునఁ బ్రక్షిప్తముచేసి రనుటలో సందియము లేదు.

"నన్నయగారికాలములో 'చుదురు' రూపములూ లేవు. పుదురు రూపములూ లేవు. సాధ్యమైనంత శ్రద్ధతో మేము వెదకగా వెదకగా అరణ్యపర్వము రెండవ యాశ్వాసములో ౩౫౫ పద్యమందు 'ఏమేముమున్ను పూజింపుదుము రుద్రు నిం దని వేడ్క' అని మధ్యాక్కర ప్రథమచరణములో 'పూజింపుదుము' అన్న 'పుదురు' రూపము ఒక్కటినూత్రమే మాకంటఁ బడ్డది. మధ్యాక్కర నన్నయ వీలక్షణము చొప్పున వ్రాసినాఁడో ఇదివరకు ఎవరికి లెస్సగా తెలియదు. కొన్ని మధ్యాక్కరలు లేఖకులు, కొన్ని పరిష్కర్తలు తారుమారుచేసినారని మేము నిశ్చయముగా చెప్పగలము. మావద్దనున్న ఒక వ్రాత పుస్తకములో (50b) ఈపద్యము ప్రథమచరణము 'ఏమేము మున్ను పూజింతుము రుద్రు నిందనుచు వేడ్క' అనిన్ని మఱియొకదానిలో (73b) 'ఏమేము మున్ను పూజింతుము రుద్రుని నిందును వేడ్క' అనిన్ని ఉన్నది. మఱికొన్నిటిలోకూడా 'పూజింతుము' అనేపాఠమే ఉన్నది. తిక్కన కాలములోనైనా పుదురు రూపములు కావ్యభాషలోనికి వచ్చినవో లేదో ఇంకా మేము సిద్ధాంతము చేయలేము; బహుళా రాలేదు. మల్లయ మనషివరాహ పురాణము వ్రాసిననాటికి మాత్రము గ్రాంథికభాషలో ఉన్నవి. అవి ఈ గ్రంథమందు అనేకపద్యములలో కనబడ్డవి. గాని యతిస్థానమందు దువర్ణముగలవి మాఁడుసూత్రము ఇక్కడ ఉదాహరిస్తున్నాము. సీ.....గీ..... । రూప మునునైన తనువు లార్యులు వచింపు । దురు వరుస మూఁడటంచు నందుల నధర్మ । .....(౭ ఆ. ౧౧౦). గీ..... । భూనిలింపో త్తములు యజింపుదురు బ్రహ్మ । .....(౧౦ ఆ. ౭౬ ప). సీ....., తొడవులు ధరియింపుదురు

దివిజులు. (గం ఆ. గగద). తెనాలిరామలింగకవికూడా వీటిని వాడినాడు. (చూ. పాండురంగ మాహాత్మ్యము. సుఖంపుదురు. ఆ ఆ. గశక. వసియింపుదురు. ఆ ఆ. ఆఆశ ప. నుతియింపుదురు. ళి ఆ. ఆదద ప. మినర్పుదురు. ళి ఆ. ఆద్ద ప. ఇంకా మరిగొందరు ఈరూపము ప్రయోగించినారు." (బాలకవిశరణ్యము. ద3-దశ పు). ఇట్లు కీర్తిశేషులగు కళాప్రపూర్ణ గిడుగు వేంకటరామమూర్తి పంతులవారు వ్రాసియున్నారు. కాని వీరి 'పుదురు' రూపము తిక్కన భారతభాగములో వేయలేదను టకేల సంశోచించిరో తెలియకున్నది. తిక్కనయేకాదు. ఎట్లాపైగడసైత మీ రూపములను భారతమున వ్యవహరింపలేదు. కవిత్రయమువారేకాదు. నాచన సోమనాథుడు-శ్రీనాథుడు - కవిసార్వభౌముడు మున్నగువారుసైతము "చుదురు" రూపమునేకాక "పుదురు" రూపమునుసయితము వ్యవహరింపలేదు. బాలకవి శరణ్యకర్తగారు "చుదురు" రూపము విషయమున నెవరెవరో కుప్పనకవిగారు మున్నగు నేటివారి ప్రయోగములుచూపి పదిపుటలు వ్రాసిరేకాని యతిప్రాసాది స్థల ఖచితమగు నొక్కప్రయోగమునయినఁ జూపఁజాలరైరి. (చూ. బాలక. ఒళి మొ. ళళి పుటలు). సీ పుత్రులఁ గోలోప్పోయి భూరిశోకంబున, వసటఁ బొందుచు విప్రవరులు చాల। ఏరాజు రాజ్యము దేని వసించుదు। రా రాజు దలపోయ నవని మీఁద (భాగవ. గం స్కంధ. ఉ. భా. గఆ3 ప). అనుదానిని జూపి దానిని దిద్దుటకెవరో యెంతో ప్రయాసపడిరని వ్రాసిరి. కాని యచట 'వసింపుదు ! రారాజు' అని కాని "వసించెద । రా రాజు' అని కాని కవిప్రయుక్త మనుటలో తప్పు యేమున్నది. "ఆకర్ణింపుదురు" అను భాగవతప్రయోగమును సూరి యంగీకరింపలేదా? విన్నకోట పెద్దరాజు సమ్మతించెనేకాని యాతనికిముందు వెన్కల ప్రామాణిక కవీంద్రులెవ్వరును సీ 'చుదురు' రూపమును ప్రయోగించిరనుటకుఁ గవిప్రయుక్త మని విశ్వసింపఁదగిన ప్రామాణికప్రయోగము లేదు.

గంగ సూ. వ్యాఖ్య:—చువర్ణంబుతోడ దుద్ధకారంబు తకారంబుగు నవఁగా 'చుదు' అనుదానిలోని 'చుద్' అను భాగమునకు 'త' కారవ్యంజన మాదేశమగునని యర్థము. ఉదా:—నిలుచుద్ +ఉ+రు = నిలుత్ +ఉ+రు = నిలుతురు, పిలుచుద్ + ఉ+రు = పిలుత్ +ఉ+రు = పిలుతురు. అడఁచుద్ +ఉ+రు = అడఁత్ +ఉ+రు = అడఁతురు - పచించుద్ +ఉ+రు = పచిత్ +ఉ+రు = పచిఁతురు. ఇట్లె తక్కినవాని ప్రక్రియనుసైత మురయుంపది. "చేయుదురు - కోయుదురు" మున్నగురూపము లందు ధాతువు యవర్ణాంత మగుటచే 'చుద' అనునదే లేమించేసి కాదేశమునకుఁ బ్రసక్తి లేదు. కావున "చేయుదురు - కోయుదురు" అనియే యుండవలయుననియు,

'చేతురు - కోతురు' అనునవి వ్యావహారికరూపములు నసాధువులు ననియు సూరి వివరణమునకుఁ దాత్పర్యము. ప్రయోగములు:—ఉ. ఈయవనీశ్వర..... । చేయుదె. (సభా. ౨ ఆ. ౧౫). చ.....వాయుసారథి జవంబునఁ దానిట వచ్చె నేమిసే । యుదు సుతులార యీబిలకు నొయ్యన పోయి చొడండు దీనిఁ గ । వ్వెద ఘనపాంశు జాలముల.....(ఆది. ౪ ఆ. ౩౦౪). క.....పద్మ్భ । త్యులకును సత్కార మర్థితోఁజేయుదె.....(సభా. ౧ ఆ. ౩౯). క..... స । త్కృతినేయుదె కృత మెఱిఁగెదు । పతియె.....(సభా. ౧ ఆ. ౪౬). సూరి యాంధ్రశబ్దచింతామణిని కవిత్రయమువారిని బ్రాయికముగాఁ బ్రమాణీకరించికొనుచు వ్రాయుచుండునుగానఁ బయిరీతిని యుపవర్ణబుతోడ దుగ్ధకారంబునకు 'త'కారాదేశంబు వచ్చుటను నిరసించివాఁడయ్యెను. కాని యిట్టిరూపములు ప్రాచీన ప్రబంధములందు లేకున్నను మధ్యకవుల గ్రంథములం దరుదుగాను నర్వాచీనకవుల గ్రంథములందుఁ దటుచుగాను బ్రయుక్తములయి యున్నవి. బాలకవి శరణ్యకర్తగారిది సంకుచేసికొని గొప్పగా విజృంభించి రమారమి యేఁబదిపుటల యుపన్యాసము నీశబ్దముల విషయమున వ్రాసిరి. ఊరకే యెన్నో మాపిరిగాని ప్రాచీనాంధ్రలక్షణ ప్రామాణ్యమును జూపలేరైరి. పారావారమువలె నత్యంత విశాలమైన భారతమున లేఖకముద్రాపకాది ప్రమాదమునం బడిన రెండు మూఁడు ప్రయోగములను మాత్రమె చూపఁగల్గిరి. ఆస్థలములందుఁ దాళపత్రమూతృకలలో 'చేతురు - కోతురు' వంటి తాదేశ ప్రయోగములు లేవు. "క విషనిధి కుక్షి న సంఖ్యము । నిషాదగణ ముండి థారుణీప్రజకుఁ గడున్ । విషమును సేతురు వారి, ని । మిషమున భక్షించి చసు మిత్రవిభూతి (ఆది. ౨ ఆ. ౫౬)." అనితంజావూరి సరస్వతీ నిలయమందలి 27 నెంబరు పుస్తకమున నున్నదని శరణ్యకర్తగారు వ్రాసిరి. కాని వావిళ్ళవారి ముద్రమున "విషమును జేయుదాని, ని । మిషమున....." (ఆది. ౨ ఆ. ౫౯ ప). అనియె యున్నది. నాయొద్దనున్న తాళపత్రమాతృకలు రెండిటిలోను "విషమంబునేయువారి, ని । మిషమున" అనియున్నది. "కుడిచినచోటికిఁ గూర్పఁ వెపుడు." (సభా. ౨ ఆ. ౧౮౮). "కుడిచినచోటికిఁ గొఱత సేతు" అను పాఠాంతరముగలదని వావిళ్ళవారి ముద్రణమునఁ గలదని శరణ్యకర్తగారు వ్రాసిరి. సత్యమేకాని నాయొద్దనున్న తాళపత్రమాతృకలో "కుడిచినచోటికి కుఱుచ తలఁతు" అనియున్నది.

ఇంకఁ దిక్కనభారత భాగమునందలి ప్రయోగములు:—(౧) "కుప్తార్థ ప్రకాశికలో నుదాహృతములు. తిక్కన విరాట. ౨ ఆ. ౨౮౧ పద్యము మూడో

పాదము. మ. నా । కులతం బొందెడు నప్డు మంటపము సంక్షోభింపఁగాఁ జేతు. అని ఉన్నదని శ్రీతిరుపతి వేంకటేశ్వరులుకూడా తిక్కన దీప్రయోగ మున్న దన్నారు" (భాలక. ౮౮ పు). అట్లున్నదని చెప్పినవారు గొప్పవారే కాని పద్యము నరసినచో నట 'చేతున్' అనునది సందర్భించి యుండలేదు. భీముఁడు ద్రౌపదితోఁ బలికిన వాక్య మిది. మ. బలియుం డా సౌబగుండు భావభవదర్ప భ్రాంతుఁ డైవచ్చి ని । శ్చల సర్వాం గత నున్న నన్నరసి నీచందంబు గాకున్న నా । కులతం బొందెడునప్డు మండపము సంక్షోభింపఁగా లేతుఁ గ । ట్టలుకం చెబ్బులి గోల వ్రేసినటు లుగ్రాకార మేపారఁగాన్. క. ఎఱిఁగి పిఱుపనిన వెసఁ బై । కుఱుకుదు.....(నిరా. ౫ ఆ ౫౧౧-౫౨౫ ప. వావిళ్ళ). "లేతున్" అనుచో 'ఏతున్' అను పాఠాంతరము చూపఁబడెను. (ఏతున్ = విజృంభించెదను. లేవా, పెచ్చుపెఱిఁగెదను). ఈపాఠములే సరియనఁ దగును. ద్రౌపది కామిచే, సింహబలుఁ డాకులతఁ బొందునపుడు భీముని వ్యాపార మును దేనినేని జెప్పకయే "మండపము సంక్షోభింపఁజేతును - వాఁడు పిఱుపనఁగా నుఱుకుదును" అనుట సందర్భింపనేరదుగదా.

(౭) "కర్ణపర్వము. ౧ ఆ. ౨౬౬ లో "దయసేతువుగాక" అని ఆనందముద్రణ ములో నున్నది. గాని ఫుట అడుగున 'దయసేసెదవు' అని పాఠాంతరమున్నది." (భాలక. ౮౮ పు). ఇదియొక వచనము - తాళపత్ర మాతృకలోనిట "దయసేసెదవు గాక" అనియె యున్నది.

(3) ఉ. నీతి దొఱంగి కార్యముల నెట్టన యాగ్రహవృత్తిఁ జేసినం । బ్రీతిగ సిద్ధిఁ బొందినను భీతియుఁ గుత్సయు బుట్టు భూజనుల్ । వేతురు చేటుసేతలు ఫలింపక తక్కిన మున్న వచ్చు న । క్కాతురకాస్పదంబులగు నాపద లిద్ధవివేకవైభవా (సౌప్తి. ౧ ఆ, 3౫ వావిళ్ళము). నీతినివిడిచి నిద్రాపరవశులఁ జంపఁబోరాదని యశ్వత్థామకుఁ గృపాచార్యుఁడు బోధచేయు సందర్భములోని దీపద్యము. "నీతి దప్పి యెవ్వఁడేని కార్యముచేసినచో నది ఫలించినను లోకనింద గల్గును. జనులును పీడింతురు. ఇంక నట్టిచేటు కార్యము ఫలింపకే పోయినచో మొదటనే యాపదలు గల్గును" అని దీని తాత్పర్యము. ఈపద్యమున 'వేతురు' అనుచో 'చేతురె' అను నపపాఠము కనఁబడినట్లును (అక్కారణమునసే) నద్దానియర్థము బోధపడనట్లును నీ క్రిందిరీతిని శరణ్యకర్తగారు వ్రాసిరి ".....చేతురె చేటుసేతలు ఫలింపక .....అని తాటాకుపుస్తకములో నున్నది. అచ్చులో చేతురుకు బదులుగా వేతురు అనియున్నది. అర్థమేమో?" (భాలక. ౮౮ పు).

(౮) "౧ ఆ. ౧౬ ప.....తిక్కన నిర్వచనోత్తర రామాయణము. అలతి యలతి తునియల గా । పాళగూర్చినట్లు లమరం బేతున్. అని ఒక తాటాకుల

పుస్తకములో ఉన్నది. మరొక తాటాకుపుస్తకములో అలతితునియల గా। హళ సంధించిన విధంబు నమరగ వలయున్ . అని ఉన్నది." (బాలక. ౮౯ పు). పయి సందర్భమునుబట్టి తిక్కనయు "చేతురు" అనురీతిని 'తా'దేశప్రయోగము చేయ లేదనియె గ్రహింపనగును. పయిరీతిని యువర్ణాంత ధాతువుల తాదేశప్రయోగము ప్రాచీన ప్రబంధములలో లేదని శరణ్యకర్తగారి మనస్సాక్షి బోధించుట చేతనే "ఈరూపముగా కొత్తగా భాషలో దూరిన గ్రామ్యము కాదనిన్ని ప్రాచీనులు తరుచుగా వాడిఉండకపొయినా అయిదువందల సంవత్సరములయి నిస్సందేహముగా కవులు వాడుచున్నారనిన్ని రుజువుచేయగలము" (బాలక. ౮౯ పుట). అని వ్రాసిరి. అర్వాచీన కవిప్రయోగములు పెక్కుచూపిరి. (బాలక. ౧౦౧ మొ. ౧౧౧ పుటలు). "ఉ. కొండలు పిండి నేతుమె.....(అచ్చ. రా. ౭వ పు). .....చ.....కన్నియ నెన్నడు ప్రోడఁ జేతునో (కవికర్ణ. 3 ఆ. ౫౫). .....సీ. నుతులు నేకు నెపుడు నతులిత.....(కృష్ణరాయవిజయము ౧ ఆ. ౧౦).....క. ధరలో వినరె యహింసా। పరమో ధర్మ యనియించుఁ బ్రాణివధను సే।తురె యకట యజ్ఞవిధియని। యరయఁగ నది యజ్ఞవిధియొ యొగుఁ దింతింపన్ (దశా. 3ర౫). .....క..... తత్సం। హరణముఁ జేతువు శక్తిన్.....(వరా. ౬ ఆ. ౧౨౪ప).....”ఇట్లగుటచేఁ బ్రాచీనగ్రాంథికాంధ్రభాషా స్వరూప నిరూపణమె ప్రాయికముగాఁ జేయుచున్న సూరి యిట్టిరూపములను సంగ్రహింపకున్నను బ్రౌఢవ్యాకరణకర్తయేని వీనిని సంగ్రహింపకుండుట యుక్తముకాదు.

దేశ్యక్రియల రూపసాధనమునె నన్నయ యుపేక్షించెను. అధర్వణుఁడు సైతము మిక్కిలి యల్పముగా వివరించి "భాషేయ మమికా తత్ర। దేశ్యా చిత్ర స్వభావయుక్। తచ్చిత్ర తాను మస్తవ్యా। పూజ్యపాద సుభాషితే....." అనురీతిని సంక్షేపించెను. (3వ విష). అట్టిస్థితిలో సూరిగారు ప్రాచీన గ్రాంథికాంధ్రభాషలోని పరశ్శతములగు క్రియలరూపములను ప్రయోగసమ్మతముగా సంగ్రహించి చూపిరి. తర్వాత వెలసిన యాంధ్రవ్యాకరణములెల్ల బాలవ్యాకరణ విషయములనె సంగ్రహించికొని యలంతిమార్పులుచేయుచు వేర్వేఱు గ్రంథములను వ్రాసికొనిరి. ఇట్లగుటచేత సూరియొడల నాంధ్రపండితలోకము కృతజ్ఞమై యుండనగునుగాని నిరసింపరాదు. ఇంతయేల నాగమాన్య చకారములకుఁ గల్గు ఏత్వ వత్వములను నిరూపించు సందర్భమునఁ బ్రాచీనలాక్షణికులెంత తేల్చి వేసిరో తుదికిఁ బెద్దిరాజును నవ్యుఁడగు కూచిమంచి తిమ్మకవియు నెట్లు ప్రాచీనాశయ

ముల గ్రహింపలేక యెట్లు ప్రమాదపడిరో సూరి యెంతసరిగా నిరూపించెనో యూరయుఁడు.

క. ఉట పరపదములె క్రియలగు చుట లొక్కెడ యుటలు పుటలు చుట్టంబులఁ ద్రో । చుట త్రోయుట యనఁ జుటలున్ । బుటలును నగు సంస్కృతంబు పొందినచోటన్ (ఆం. భూ. ౧౪౮ ప). క. పుటచేత నైన నొరుఁ బం । పుట, చుటచే నైన నొరులఁ బుత్తెంచుట, చే । యుట యుటచే నగునని యూ । పటుమతియగు నూత్నదండి ప్రకటము సేసెన్ (ఆం భూ. ౧౪౯ ప). ఇట్టి కేతనపద్యముల తాత్పర్యమును సరిగ గ్రహింపక విన్నకోట పెద్దిరా జీక్రిందిరీతిని బ్రాకూడికముగ వచించెను. క. కోపింపుట కోపించుట । కాపించుట పసుల నొప్పఁ గాపింపుట నా । నే పారు నిట్టిపలుకులు । లోపుగ బహుళములు జగతిలో నెఱు గఁదగున్ (కావ్యాలం. ౯ ఉల్లా. ౧౬౬ ప). క. "కావింపుట కావించుట । భావింపుట మతియు దీని భావించుటనం । గా వెలయుఁ గృతులఁ దుహిన । గ్రావసుతా ప్రాణనాథ ప్రమథసనాథా "కావింపుట సులభమే. కావించుటకు:—ఉ. మంచిగ.....పు । త్తెంచిన.....భ । ఱించుచు.....యూ । రించుచు.....(శ్రీనాథునివారవి). ఉ. చంచలనేత్ర.....వీ । ఱించఁగఁ 'దోఁచు లేనగవు.....(ఆము క్త). శా.....దువా । ఱించ బచ్చన వ్రాత లూడిపడు.....। చంచద్వాహములు.....(కాకమాని. బహుళాశ్వ). ఉ.....నంచనఁ జేసి.....ధూళిగా । వించఁడె పిండిపిండిగను.....కీరీటరత్నముల్ । దంచఁడె ఘోర సీర ముసలంబులు.....(విజయవిలాసము) మత్తకోకిల. పంచసాయక.....కూడి వ । ర్తించరాదని.....(రుక్మాంగద)" (సర్వలఘు. ౧ ఆ. ౨౦౫ మొ. ౨౧౨ ప). విన్నకోట పెద్దిరాజువాడిన - కోపింపుట - కాపింపుట' అనునవియుఁ దిమ్మకవి వాడిన 'కావింపుట - భావింపుట' అనునవియుఁ గేవలము నపళ్బములు. భావార్థక టవర్ణక పరకత్వమున నించు కుచ్చుల చకారమునకు 'ప'త్వము కవిసమ్మత మనుట సరికాదు.

	అగు - వచ్చు - చొచ్చు - చూచులకు ముత్తు పరం
బాలవ్యాకరణ	బగునపుడు. కా - రా - చొరు - చూడు లగు. ౯౧.
వివరణము.	అగు - కాఁడు - కమ్ము. వచ్చు - రాఁడు - రమ్ము.
333 విషయము.	చొచ్చు - చొరఁడు - చొరుము. చూచు-చూడఁడు-చూడుము.

సంజీవని. 333 విష:—ముజ్జీత్తులు పరంబగునపుడు 'అగు' ప్రభృతులకు వరుసగా 'కా' ప్రభృతు లాదేశములగునని యర్థము. "యథాసంఖ్య మనుదేశః సమా

నామ్ (౧-3 ౧౦) (సి. కౌ. ౧౩౮ సూ)." అను సూత్రము నుపదేశించిన కారణ మున ద్వంద్వగత పదార్థముల సాహిత్యము నుపేక్షించి క్రమాన్వయమును గ్రహింప వలయును. కావున ముక్తుపరంబగునపుడు 'అగు' ధాతువునకు 'కా'దేశమును, వచ్చుధాతువునకు 'రా'దేశమును, 'చొచ్చు' ధాతువునకు 'చొరు' అనునాదేశ మును 'చూచు' ధాతువునకు 'చూడు' అను నాదేశమును నిత్యముగా నగునను నర్థము లభించుచున్నది. బా. క్రి. ౮౮ సూత్రముచొప్పున 'వచ్చు - చొచ్చు ధాతువులు ద్విరుక్త సహజ చకారఘటితము లగుటంజేసి వాని చకారమునకు వత్వము రానేరదు. మఱియు వచ్చునకు రాదేశము కవిసమ్మతమై యున్నది. చూచుధాతువునకు వత్వము కవిప్రయోగ సమ్మతముకాదు. డత్వము సమ్ముఖ మగుట బయి రీతిని 'కారా' - దేశాదులు విధింపఁబడెను. ఇట్లు ముం దింకను గొన్ని ముత్పరక విశేషవిధు లుపదేశింపఁబడును. ఇచ్చునకు 'ఈ' (౯౩ సూ) లెచ్చు నకు 'లే-లేరు'లు, (౯3 సూ) చచ్చు - నొచ్చులకు 'చావు - నోవులు' (౯౪ సూ) విధింపఁబడును. ప్రకృతసూత్రమున కుదాహృతులు:—అగు+లజి (బా. క్రి. 2 సూ). = అగు+డుజ్ = కా+ఁడు = కాఁడు. లజి జిత్తు గాన దాని యాదేశములగు డుజాదులు కుత్తు లగుచున్నవి. డుజ్జు జిత్తుగాన బిందుపూర్వక మగుచున్నది. దీర్ఘముమీఁదిది గానఁ బూర్ణము లేదు. అగు+లూట్ = (బా. క్రి. ౬ సూ) అగు+ము = (బా. క్రి. ౨౯ సూ. చొప్పున ము డుజ్జు లగును) కా+ము = (బా. క్రి. ౮౬ సూ. ముజ్జు ము త్తగుచున్నది.) క+మ్ము=(బా. క్రి. ౬౧ సూ.) కమ్ము. అగు+ డుజ్ = కా+ఁడు = క+ండు = కండు. (బా. క్రి. ౬౧ సూత్రముచొప్పున లూణ్మా ర్థ్యము డుజ్జు పరమగునపుడు 'కా' అనుదానికి హ్రస్వము రాఁగా నుడి తొలి హ్రస్వము మీఁదిదగుటచే బా. సంధి. ౩౭సూ. చొప్పున ఖండము నిల్వక పూర్ణము నిల్పెను). ఇట్లె వచ్చునకు రాదేశాదుల ప్రక్రియ నరయునది. రాఁడు - రండు. చొచ్చు+లజి = చొరు+డుజ్ = చొరు+అ+ఁడు=(బా. క్రి. ౩౦ సూ.) చొరఁడు. చొచ్చు+ము = చొరుము. చొచ్చు+డుజ్ (లూణ్మార్థ్యడుజ్) చొరుఁడు. ఇట్లె చూచుధాతునకు చూడు మున్నగు నాదేశాదుల ప్రక్రియ నరయునది. చూడఁడు-చూడుము - చూడుఁడు. ఈ 'చూడుము - చూడుఁడు' అను లూణ్మార్థ్య శబ్ద ముల రూపాంతరములె (౩౦౮ II విష. చూడునది) యగు "చుమ్ము - చూమీ - చూ - చూవె - చువ్వో - చుండు - చుఁడీ - చూరె" అనునవియును గవి ప్రయుక్తము లగుచున్నవి. ఇట్లె 'రమ్ము' అనుదానిమూలమున 'రా - ర - రార - రారా' అను రూపము (౩౦౮ III విష. చూచునది) లుప్పతిల్లుచున్నవని యెఱుం

గునది. పయిరీతినె కాదేళాదులు ముత్సంజ్ఞగల ప్రత్యయము లెల్లఁ బరమగు నపుడు సంభవించుచుండునని యెఱుంగనగును. ఉదా:—కన్ - కాన్ - రాన్ - చొరన్ - చూడన్ - (నుజ్యంతములు) కాక - కామి - కాని - రాక - రామి - రాని - చొరక - చొరమి - చొరని - చూడక - చూడమి - చూడని - మొ. ప్రయోగములు:— చ.....సంగరము చేతకు సారథి గమ్ము గమ్ము నీ । వకు టుచితంబె..... (విరా. ౪ ఆ. 3౫). క. కలనికి రాఁడు నదీసుతు । పలుకులకుం గనలి..... (ద్రోణ. ౧ ఆ. ౫౦). (రాఁడు = రాలేదు). చ.....నీవనికిఁ బోయిన నద్దె స రాను.....(ద్రోణ. ౧ ఆ. ౫౨). ఉ. వాఁడి మయూఖముల్ గలుగువాఁడు .....కచుండు నేనియున్ । రాఁడు వనంబులోన.....(ఆది. 3 ఆ. ౧౧౨). (ప్రాసగతము). క.....శుకచం । చు విలూనముగాక యొక్క చూతఫలంబు .....(సభా. ౧ ఆ. ౧౪3). క..... । ఘనతరతనుదీప్తి లొప్పఁగా వచ్చి వడిన్ (సభా. ౧ ఆ. ౨౧౭) (యతిస్థానగతము). క..... । కావున రావల వ దింకఁ గార్యార్థినివై (ఆర. ౨ ఆ. ౨౦౧). తే. కానినాఁ డిట్టికాంతి యే కాంత లందు (సభా. ౨ ఆ. ౧౬౦). తే-గీ..... । చులుక నద్వారమునఁ బ్రోలు చొరఁగ నగునె (సభా. ౧ ఆ. ౧౪౨). క.....నీకుఁ దగునె నరునిం । జొర నిచ్చితయేని వారిఁ జొరనీ వనఘా (ద్రోణ. ౪ ఆ. ౧౬3). క. అక్కొడుకు నబ్జ నాభుం । డక్కజముగ నెత్తికొనుఁడు నందఱు జూడన్ (సభా. ౨ ఆ. ౫౭). చ.....సాత్వతిఁ దన మేనయ త్తెను ముదంబునఁ జూడఁగఁ గోరి..... (సభా. ౨ ఆ. ౫౫). శా. చూడం బోదు గజాపనీత కటఖర్జూ భూర్జఖర్జూర లీ । లా డోలా.....(ఉ. హరి. ౨ అ. ౮౯ ప్రాసగతము). శా. ఓరీ దానవధూ ర్త నీదు వచనో దోష్కగంబు లెక్కొఁగె రా । రా రా యింకిట నేమి సేసెదవురా (ఉ. హరి. ౬ ఆ. ౨౧౦). ఉ. ఏమిర కర్ణ భీము నటు లేటికిఁ దిట్టితి (ద్రోణ. ౪ ఆ. ౨౮౨). "బ్ర-శ్రీ. శ్రీపాద కృష్ణమూ ర్తిశా స్త్రులవారు తము కొ త్తభారతములో..... చొరి - చొరినన్ - చొరిన - చొఱతిని (బుడిఱాసుండీ) మొదలయిన వింత విచిత్ర రూపములు కల్పించి తము భారతములో వాడినారు - చూడండి:—..... .....ఉ.. ..... । పోటరు లెల్లరుం జొఱఁగఁ బోలినచోటిది గాని పిల్వఁగా । నేటికిఁ బోటరిం జొఱతి నే నిది ధర్మవు కాదె చూడఁగన్ (శ్రీకృష్ణభార. ౭ ఆ. ౭౨ ప). సీ. వారుఁడను నోరి యీగిరి గహ్వరము తెచ్చి; చొరి రమ్ము నాహారి చొచ్చియందు (౯ ఆ. ౨౭౨) .....ఇట్లు పెక్కుస్థలములు చూపఁబడెను" (బాలక. ౨౧ పు). నేటి మహాకవులు - కవిసార్వభౌములు - కళా ప్రపూర్ణులు నిట్లు ప్రయోగించుట వింత!.

ఇచ్చునకు సర్వంబున కీయగు. ౯౭.

బాలవ్యా. ఇచ్చు - ఈడు - ఇమ్ము. ఈయ యను నాదేశంబు
33వ విషయము నొకానొకచోఁ గానంబడియెడి; బలిమి నీయని భూమి వలయపతుల.

సంజీవని. 33వ విష:—సర్వంబునకు - ఇచ్చునకు = ఇచ్చుధాతువున కంతటికిని, 'ఈ'యగు = ఈయను నాదేశంబు నిత్యముగా ముత్తు పరంబగునపు డగునని యర్థము. ఇచ్చు+లజీ = ఈ+డుజ్ = ఈడు. ఇచ్చు+ము (ముజ్జు లోనిది)=ఈ+ము = ఇమ్ము (బా. క్రి. ౬౧ సూ). ఇచ్చు+డుజ్ (ముజ్జులోనిది) = ఈ+ఁడు = ఇండు. (బా. క్రి. ౬౧ సూ. సంధి. ౩౭ సూ. చొప్పున ఖండబిందు పూర్వకత్వము లేదు). నీ..... బలిమి నీయని భూమివలయపతుల (ఆది. ౧ ఆ. ౭ ప). అను భట్టాకప్రయోగము చొప్పున 'ఇచ్చు' ధాతువునకు జీత్పరకత్వమున "ఈయ" అను నాదేశమును జూపట్టుచున్నది. ఇచ్చు+నిజీ = (బా. క్రి. ౪౭ సూ) ఈయని. 'ఈని' అనునది యొట్లును సిద్ధించునని యొఱుంగునది. ఊయేలాదు లాకృతిగణం బగుట చేత నందు (బా ప్రకీ. ౬ సూ) 'ఈయ' అనుదానినిజేర్చి 'య' అనుదానికి ద్విత్వము చేసి, బా. ఆచ్చి. ౧౩ సూత్రముచొప్పున 'ఈ' అనుదానికి హ్రస్వముచేయఁగా "ఇయ్యి" అను రూపము సిద్ధించును. కావున - ఇయ్యుఁడు = ఈయఁడు = ఈఁడు, ఇయ్యని = ఈయని = ఈని, ఇయ్యక = ఈయక = ఈక, ఇయ్యమి = ఈయమి = ఈమి, ముజ్జు పరమగునపు డిట్టి యాదేశము చూపట్టలేదు. కాన "ఈయము - ఇయ్యము, ఈయఁడు - ఇయ్యుఁడు" అను ప్రార్థనాద్యర్థక లూప్రూపములు సాధువులు కానేరవు. 'ఇమ్ము - ఇండు' అని మాత్రమె ప్రార్థనాద్యర్థక లూప్రూపములు గలుగునని యొఱుంగునది. జీత్పరకత్వమున 'ఈయ' అను నాదేశము గల్గునపుటం జేసి యట్ట "ఈయము = ఇయ్యము, ఈయుఁడు = ఇయ్యుఁడు" అనునవి వ్యతిరేకార్థక లజీరూపములన్నచో సమ్మతముఁ లె యగును. జీత్తు పరమగునపు డనుటచే "ఈయకుము - ఇయ్యకుము - ఈయకుఁడు - ఇయ్యకుఁడు" అను వ్యతిరేక ప్రార్థనాద్యర్థక రూపములు (బా. క్రి. ౩౭ సూ) గల్గవచ్చును. భట్టాకప్రయుక్తము 'ఈయని' అనుదానినిబట్టి యిట్లు సుస్థిరముగ వ్యాఖ్యచేయఁబడెనుగాని యట్టి ప్రయోగాంతరములు ప్రాచీన మహాకవుల గ్రంథములందు లభింపలేదు. కావుననే కదా సూరి "ఒకానొకచోఁ" అని వచించినవాఁ డయ్యెను. "ఇచ్చే ముత్తుపరంబగునపు డంతటను "ఈ" అనునది సర్వాదేశమగుట యూహ్యము. "ఈయ" అను నాదేశము ముత్తుసంజ్ఞ గలిగిన యెల్లస్థలములం బ్రసక్తముగామి నొకానొకచో నని

వ్యాఖ్యకర్త వివరించుట గలిగెనని గ్రహించునది" (బా. సా. పే. ౪౬౧ పు). అంతటను సర్వాదేశ మగుట యూహ్యమునేల ? అనుపదమందే "ఎల్లస్థలములం బ్రసక్తముగాని" అని వ్రాయనేల ?

"ఇయ్య = ఈయ. ఇయ్యఁగలఁడు - ఇయ్యఁడు - ఇయ్యక - ఇయ్యన్ - మొ. ఉ.....వీనుఁగునిచ్చి యంకుళం । బియ్యక కయ్య మాడఁ దగునే నను సీగతి నేఁచఁ బాడియే (శశిబిందుచరిత్రము). క. ఇయ్యఁగ నిప్పింపంగల । యయ్య లకేకాక మీస మందఱకేలా ? (కవి చౌ. శ. ౧౮)." (సూ. రా. ని). "ఈయ = ఈ (ప్రార్థనాదర్శార్థకుందు మాత్ర మే 'ఈయ' అను నాదేశము రాదు.) ఉదా:— ఈయఁగలఁడు - ఈయఁడు - ఈయని - ఈయక - ఈయన్ - మొ. సీ. బలిమి సీయని భూమి వలయపతుల (భార. ఆది. ౧ ఆ. ౭). క.....ఈయక. (భుక. ౫ ఆ. ౩౨). మ.....ఈయఁగ.....(ఇందు. 3 ఆ. ౧౪)." (సూ. రా. ని). "ఇచ్చు. స. క్రి.....గీ. చెలువునకు నియ్యఁగోరు నచ్చిగఁరుఁబోఁడి (దశా. 3 ఆ. ౧౭).....గీ. నిన్నుఁజూచు నహల్యకు నెనరు లేదె । హృదయ మియ్యదు పతి భీతి నింతెకాక. (దళా. ౭ ఆ. ౧-౧౦౨)." (సూ. రా. ని). ఇట్టి యర్వాచీన కవిప్రయోగములు పెక్కు వెలయుచున్నవి కాని 'ఈయ - ఇయ్య' అనువానికిఁ బయి నన్నయప్రయోగముతప్పఁ బ్రాచీన మహాకవి ప్రయోగాంతరము లభింపలేదు. 'ఇచ్ఛె 'ఈవుతన్' అనునది "ఇచ్చు"ధాతువు నాశీర్లక్ ఊధ్రూప ముగఁ బేర్కొనఁబడుచున్నది "ఈవుత. ద్రు. ఇచ్చుధాతువుయొక్క ఆశీర్లక్ రూపము. 'ఇచ్ఛుతన్' అనుదానికి రూపాంతరము. చ.....సరస్వతీశ్వరుఁ డుదారత మాకుఁ జిరాయు వీవుతన్ (ఉ. రా. ౧ ఆ. ౫)." (సూ. రా. ని). ఇందు 'ఇచ్ఛుతన్' అనియె కవిప్రయుక్తమేమో ? 'ఈవుతన్' అనుచోటి వుకారమును నిర్వహించు ప్రాసాదిఘటిత ప్రాచీన మహాకవి ప్రయోగము లభింపలేదు. "ఈని = త్యాగము" అను కృదంతరూపము కన్పట్టుచున్నది.

గాణపత వివరణకర్త "ఇచ్ఛునకు - ఇయ్య - ఈయ - ఇవ్వ అనియు రూపంబులు గానంబడియెడి." (గాణ. క్రియా. 332 సూ. వ్యాఖ్య). అని వ్రాసియాక్రింది ప్రయోగములను జూపెను. "దేవర వివరంబు తెరువరి, తలవరి యెవ్వరు నివ్వరు నవ్వరనఁగ. (అప్ప. ౨ ఆ. ౧౯౬ రేఫాట్ఠర సీసమాల) 'దాన మివ్వరు' అని వివరణములో నుండుటచేఁ గావలయు గాణపత వివరణకర్త దీని నిచ్చు ధాతురూపముగా విశ్వసించెను. కాని కొన్ని ప్రతులలో 'నొవ్వరు' అసియున్నది. ఆ ప్రతులలో 'దానము' అనునదిలేదు. కాన నిది యప్పకవి సమ్మతించె ననుటకు బలమగు

నుదాహృతి కాదు. ఇవ్వఁ డవ్వల నీకసేమి అవ్వఁపలుక (రంగరా. ౨). ఇది ప్రామాణికకవి ప్రయోగముకాదు. ద్వివ్వనరాశి లోనయివ్వక క్రొవ్వుటయును (రంగ. రా. బాల. ౮ పొరట). ఈపద్యపాదము వావిళ్ళవారి ముద్రణమునఁ గలదు. యూనివర్సిటీ ముద్రణమున నిది చూపఁబడలేదు. రంగనాథరామాయణ కవి ప్రయోగించిన వ్యావహారిక శబ్దములలో నిది యొకటి యని యీవఱకు వ్రాయఁబడెను. (చూ. విస్తర. III. ౬3. III విష). మఱియు 'ఇవ్వక - ఇవ్వని - ఇవ్వరు' మున్నగు వకార ఘటిత ప్రయోగములు మఱియే ప్రామాణికకవి గ్రంథములందును లభింపలేదు.

'ఈ' అనునాదేశమునకుఁ బ్రయోగములు:—గీ. ఇమ్ము నీ హోమధేనువు నెమ్మితోడ (ఆది. ౭ ఆ. ౧౦౧). (ప్రాసగతము). క. కరుణించి యిండు నాకుం। బురోహితునిగాఁగ.....(ఆది. ౧ ఆ. ౮౮). సీ.....కూఁతులఁ గన్న ఫలము దగిన। వరులకు సద్ధర్మచరితుల కీ గాన్పకాదె.....(ఆది. ౭ ఆ. ౮౭ ప). తే-గీ. ఈతఁడొడ్డిన ధనరాసు లెవ్వియైనఁ। బోఁడిగా నీకు నీఁగలవాఁడ నేను (సభా. ౨ ఆ. ౧౭౪). క. అని పలుకుచున్న నృపనఁ।బరుసునకు మఱుమాట యీక కామరస నిభా। నన.....(ఆది. ౭ ఆ. ౭౭ ప). ఆ-వె. ఎఱఁగి యొఱఁగి దీని నెట్లోఁగ నగు..... । ఈనినాఁడు శాప మిచ్చు.. .....(ఆర. ౨ ఆ. 330. ఉ.....తండ్రి పా। లీరని తెంపుసేసి పయిఁ నెత్తిన నెత్తిరిగాక ద్రోహమే. (ఉద్యో. ౧ ఆ. 3౪౧). ఈను - ఈవు మున్నగుచోట్ల బా. తత్స. ౨౬ సూత్రము చొప్పున రావలసిన 'ఇ'త్వము బా. తత్స. ౨౭ సూత్రముచే వారింపఁబడును. కాన 'ఈని - ఈవి' అని కానేరవు. క. దేవా.....ఈవే భక్త పరతంత్ర యేర్పడఁ గరుణన్ (శాంతి. ౪ ఆ. ౨౧౦). ము. .....ననుఁగానీ శంభుఁగానీ రమే। శ్వరుఁగానీ గుఱియించి యివ్వరఁట (కాళీ-౨ ఆ. ౮ ప). 'కానిమ్ము' అను దానిలోని ప్రార్థనాద్యర్థక మధ్యమ పురుషైకవచన ప్రత్యయము 'ము' అనునది బా. సంధి. ౪౭ సూత్రముచొప్పున లోపించునపుడు ముపవర్ణక నిమిత్తకముఁ గాఁగా వచ్చిన మాము డియుఁ బూర్వస్వర హ్రస్వతయుఁ (బా. క్రి. ౬౧ సూ. చూ) బోఁగా 'ఈ' అను నది నిల్చుటచే 'కానీ' శబ్ద మేర్పడును (చూ. ప్రౌఢ. సంధి. ౨3 సూ). కాన్+ఇచ్చు+ము = కాన్+ఈ+ము = కానిమ్ము. వీనిమూలమున 'కాని' అనునది జనించె ననియు నందలి దీర్ఘము హ్రస్వమగుటకు విధానము లేమిఁజేసి యది (కాని) యవ్యయమనఁబడుచున్నదనియు దానిమూలరూపమగు కానీశబ్దమును నవ్యయమే యనఁదగు ననియుఁ గోశకర్తలు వ్రాయుచున్నారు. "కానీ. అవ్య. (√ అగు - కాన్+ఈ. ఇది ప్రార్థనాద్యర్థక క్రియయైనను క్రమముగా అవ్యయముగా మాఱినది.) ౧. కానిమ్ము

(అంగీకారమును దెలుపును)..... ౨ కాని. వికల్పమును దెలుపును....." (సూ. రా. ని) వికల్పము, అంగీకారము మున్నగు నర్థములను దెల్పుటచేత సూత్రము వీనిని గోళకారు లవ్యయములని తలంచిరి.

బాలవ్యా తే తేరులు తెచ్చున కగు. ౯౩.

33౫ విష. తెచ్చు - తేఁడు - తేరఁడు - తెమ్ము - తేరుము.

సంజీవని. 33౫ విష:—తెచ్చు ధాతువునకు ముత్తుపరమగునపుడు 'తే-తేరు' అనునవి నిత్యముగా నాదేశము లగును. ఉదా:—తెచ్చు+లజి = తెచ్చు+డుజ్ = తేరు+ఁడు = తేరఁడు (బా. క్రి. ౨౦ సూ. చొప్పున 'ఉ' త్వ్యమునకు 'అ' త్వ్యము). తెచ్చు+లజి = తెచ్చు+డుజ్ = తే+ఁడు = తేఁడు. తెచ్చు+లూట్ = తెచ్చు+ము = తే+ము = తెమ్ము (బా. క్రి. ౬౧ సూత్రముచొప్పున హ్రాస్వద్విత్వములు). తెచ్చు+లూట్ = తెచ్చు+ము = తేరు+ము = తేరుము. 'తెమ్ము' అనుచో బా. సంధి. ౮౭ సూత్రముచొప్పున 'ము' లోపము గల్గుపక్షమున 'తే' అను రూపాంతర మేర్పడును. ఇట్లె తెచ్చు+లూట్ = తెచ్చు+డుజ్ = తే+ఁడు = తెండు (బాల. క్రి. ౬౧ సూత్రముచొప్పున హ్రస్వము రాఁగా నుడి తొలి హ్రస్వముమీ ద నరసున్న నిల్వదు) (బా. సంధి. ౨౨ సూ). తెచ్చు+లూట్ = తేరు+డుజ్ = తేరుఁడు = తేరుండు - ఇట్లె, తేన్ - తేఁరన్ - తేఁగలఁడు - తేరఁగలఁడు. తేఁబడెన్ - తేరఁబడెన్ - తే వలయున్ - తేరవలయున్ - తేరక = తేక - తేరమి = తేమి. తేరనివాఁడు = తేని వాఁడు - మొ.

ప్రయోగములు:—క. కావున మృతసంజీవనిఁ । ద్రేవలయున్ శుక్రవలన ధృతి వడసి.....(ఆది. ౨ ఆ. ౧౦౫). తే-గీ.....గంగఁ । దేరఁ గడఁగె వీరుండు భగీరథుండు. (ఆర. 3 ఆ. ౭౬). ఉ. సారథిఁ జూచి నీవు రభసంబునఁ బూన్పుము ఘోటకంబులం । దేరఁ దదీయ వర్మము లతిస్ఫుటబంధము గాఁగఁ బెట్టు .....(విరా. 3 ఆ. ౧౪౪). క.....జపవిధి । నాచెప్పిన సుఖము తేదు నరకముఁ దెచ్చున్ (శాంతి. ౪ ఆ. ౧3౧). క. తేరక యుండఁగఁ జేయన్ । దేరంగాఁ బొలియు విధి యధీనంబులు గా । కారయ వి త్తంబులు.....(శాంతి. ౪ ఆ. 3౭3).

చావు నోవులు చచ్చు నొచ్చుల కగు. ౯౪.

చచ్చు - చావఁడు - చావుము. నొచ్చు - నోవఁడు

బాలవ్యా. నోవుము. వశ్యమాణంబు ద్విత్వంబు - నొవ్వఁడు.

33౬ విష. జీత్తు పరంబగునపుడు వాని పువర్ణంబు విభాషను లోపించు, ౯౫.

చాక - చావక. చాకుము - చావకుము. నోక - నోవక. నోకుము - నోవకుము.

సంజీవని. 33క. విష:—ధరసూ. వ్యాఖ్య:—ముత్తు పరంబగునపుడు, చచ్చు ధాతువునకు 'చావు' అనియు, నొచ్చుధాతువునకు 'నోవు' అనియు నాదేశములగు నని యర్థము. బా. క్రి. లా సూత్రముచొప్పున వీని ద్విరుక్త చకారమునకు వత్వము రాదు. ఇంక 'చచ్చున్ - నొచ్చున్' మున్నగు ననిష్టరూపము లుప్పతిల్ల వలసి యుండఁగాఁ బయిరీతిని మహాకవి ప్రయోగసమ్మతరూపములు సిద్ధించునట్లు సూరిచే సూత్రింపఁబడెను. ఇట్లె గతసూత్రములందును విశేషవిధు లుపదేశింపఁ బడెనని యెఱుంగునది. ఉదా:—చచ్చు+లజి = చావు+డుజ్ = చావు+అ+డు = (లజి జీత్తుగాన 'ఉ'త్వమునకు 'అ'త్వము వచ్చెను) చావఁడు. చచ్చు+లూట్ = చచ్చు+ము = చావుము. ఇట్లె నొచ్చు ధాతురూపములగు 'నోవఁడు - నోవుము' అను రూపముల సాధింపనగును. వర్త్యమాణంబు ద్విత్వం బనఁగా; బా. ప్రకీ. ఒ సూత్రముచొప్పున 'నోవు' అనునది "డుయేలా"దులలోఁ బరింపఁబడుటంజేసి హ్రస్వ ద్విత్వములు కల్గఁగా నోవఁడు = నొవ్వఁడు. నోవక = నొవ్వక. మున్నగురూప ములు సిద్ధించునని తాత్పర్యము. ఉదా:—చ.....మేనయుఁబొంది పాత్రుఁ జా। వవికుఁ దె వంతపెంపున నవారణ సీయెదురన్.....(ఆశ్వా. 3 ఆ. ౧౭౭), క. సేవకులరైన దానికి। నోవకుఁడీ మీరు లక్ష్యమునోవృత్తులరై (ఉద్యో.౧ ఆ. ౨౦౮ప). తే-గీ. నొవ్వఁ బలుకుదు సభలోనఁ బిన్న। కొల్ల కేను గురుపతిఁ జూచి సహింపఁ బోదు (ఉద్యో. ౪ ఆ. ౨౩౮). 'నొచ్చు' అనునర్థముగల "నోయు" ధాతువును గలదు. క. ఆయాసపడుట కనుఁగొని। నోయుదు ననుఁ బాసి యిటు సనుట తగ వగునే (శాంతి. 3 ఆ. 330). సీ. క్రొవ్విన తొవకంటెఁ గోమలంబగు మోముఁ దే యెండ ముట్టిన నోయుఁ దద్ధ (నన్ని. కు. ౬ ఆ. ౬30).

ధాళి సూ. వ్యా:—చచ్చు - నొచ్చుల కాదేశములగు చావు - నోవుల వువర్ణము జీత్పరకత్వమున వైకల్పికముగ లోపించునని యర్థము. జీత్తు పరమగు నపు డనుటచేత వువర్ణలోపము ముఱ్ఱు పరమగునపుడు కలుగదని తాత్పర్యము. ఉదా:—చాక = చావక. నోక = నోవక. ముఱ్ఱు పరమైయున్నను వ్యతిరేక ప్రార్థ నమున వచ్చు 'కుజి' నడుము నిల్చునపుడు కుజి జీత్తుగాన 'వు'వర్ణలోపము కల్గునని విశేదపఱుచుచు సూరి 'చాకుము - చావకుము. నోకుము = నోవకుము' అని యుదాహరించెను. ఉదా:—క. నాలుగుదిశలం దావ। జ్వాలావళి గవిసె మ్రుంది చానోప మహీ। పాలక.....(ఆర. ౨ ఆ. ౧౨౭). క. చాకుండ మున్న యొక

పరి । నా కాతనితోడ భండనము లేదయ్యెన్ (విరా. 3 ఆ. ౧౧౯). స్మర్థర..... చా। కుండం బోకుండఁ గౌరవ్యులకు వశమై బిట్టుల్కి మూర్ఛిల్లకుండన్. (ఉద్యో. ౧ ఆ. 3౭3). క.....ఉదాత్తరణమునం। జా నేర్చువాని చనియెము। మానిత గతి.....(స్త్రీ. ౧ ఆ. ౧౧౧). క. నో నేసి సూతు హాయ సుఁ। కానముఁ జంపు టయు.....(భీష్మ. ౩ ఆ. ౧౯౦). ఉ. ఆ యబలాలలాము భవదాస్యము వేడుకతోడఁ జూచి పు । ష్పాయుధుచేత నోఁ బడియె.....(దశకు. ౧౦ ఆ. ౪౩ ప. సూ. రా. ని). (నోఁబడియెన్ = నొప్పి ననుభవించె). ఈప్రయోగమంత యుక్తముగా నగపడదు. నోన్ = నొచ్చునట్లుగా, పడియెన్ = బాధపడెనని కాని నొచ్చుటపడియెనని కాని యెట్టెటో సమర్థించుకొనవలెను.

అగున కను కనులకు ముజ్జీత్తులు పరంబులగునపుడు
కా నా కానలు విభాషనగు. ౯౬.

బాలవ్యా. 332 విష. అపదాద్ధ సూత్రముచే గాకు వకారంబు. వట్కృ మాణం బౌత్వంబు. కమ్ము - అగుము - అవుము - బొమ్ము. కండు - అగుఁడు - అవుఁడు - బొఁడు. నాఁడు - అనఁడు - కానఁడు - కనఁడు.

సంజీవని. 332 విష:—యథా సంఖ్యాన్వయము చొప్పున నీసూత్రము మూఁడు వాక్యములుగాఁ జేసికొనవలయును. ౧:—అగు ధాతువునకు ముజ్జు పరంబగునపుడు కాదేశము విభాషనగును. బా. క్రి. ౯౧ సూత్రముచే ముత్వరకత్వ మున 'కా'దేశము నిత్య మగుచుండఁగా ముత్తులోనిదగు ముజ్జు పరమగునపు డది విభాష నగునని, నిత్యప్రాప్తికి వైభాషికత్వము దీనిచే విధింపఁబడెనని యెఱుంగునది. ౨:—అను ధాతువునకు జీత్తుపరంబగునపుడు 'నా' అను నాదేశము విభాష నగు ననునది రెండవవాక్యము. ఇయ్యది యప్రాప్తవిభాష. 3:—కను ధాతువునకు జీత్తు పరంబగునపుడు 'కాన' అను నాదేశము విభాష నగు ననునది మూఁడవవాక్యము. ఇదియు నప్రాప్తవిభాషయె. వై సందర్భమునుబట్టి 'అగు' ధాతువునకు జీత్తు పర మగునపుడు బా. క్రి. ౯౧ సూత్రముచొప్పునఁ కాదేశము నిత్యమనియు, 'అను' ధాతువునకును, 'కను' ధాతువునకును ముజ్జు పరంబగునపుడు 'నా - కాన' అను నాదేశములు గల్గ నేరవనియు విశదమగుచున్నది. ఈసూత్రమును సరిగా గ్రహింపఁ జాలక హరికారి కావలీకర్త దీనిని గీర్వాణించుటలో నీక్రిందిరీతిని బ్రమాదపడెను. "ము త్యగో రను కనోశ్చ । కా - నా - కానా భవన్తి వా" (హరి. క్రియా. ౯౬ కారి). ప్రకృత బాలవ్యాకరణ సూత్రములోని 'ముజ్జీత్తులు పరంబగునపుడు' అనునది

సూరి వ్యర్థముగా విభజించి వచించెననియు, ముజ్జీత్తులకు ముత్సంజ్ఞ గలదు గాన ముజ్జీత్తు లనుచో 'ముత్తు' అని చెప్పుట యుక్తమనియుఁ దలంచి హరికారికావళీకర్త యిట్లుగ నపార్థము చేసికొనెను. ఇట్టి ప్రామాదిక భాషాంతరీకరణముచేత 'అగు' ధాతువునకు జీత్తు పరమగునపుడు సైతము కాదేశము వైకల్పికముగానే యగు ననియు 'అను - కను'లకు, 'నా - కాన' అనునని ముజ్జు పరమగునపుడుసైతము వైకల్పికముగా నాదేశము లగుననియు నపార్థము లుప్పతిల్లుచున్నవి. ఇట్లగుటచేత "వచ్మో శ్చాచో రగో శ్చాచ్మో।ర శ్చాడుఃకా చ్చారు ర్మతి" (హరి. క్రియా. 3వ కా). అను కారికలోని 'అగోఃశ - కా - ముతి' అనుచొప్పున 'అగునకు ముత్పర కత్వమున 'కా'దేశము నిత్యమనియుఁ బ్రకృతసూత్రముచొప్పున 'అగునకు ముత్పర కత్వమున 'కా'దేశము వికల్పమనియు నున్మత్త వచనములవలెఁ బరస్పర విరుద్ధార్థక విధానము లుప్పతిల్లుచున్నవి. అట్లె హరికారికాపఱమున 'అగన్ - అవన్ - అగఁడు - అవఁడు' అను ననిష్టరూపములును "నమ్ము - నండు, కానము, కానఁడు" అను లూణ్మధ్యము పురుషమునందలి యనిష్టరూపములును దుర్వారములగు చున్నవి.

ప్రకృతసూత్రమునకు సూరిగారు వివఱించిన మూఁడువాక్యముల విధుల కును నుదాహరణంబులు:—అగు+లూట్ = కా+ము = కమ్ము. (చూ. బా. క్రి. ౯౧ సూ). కాదేశా భావపఱమున, 'అగుము' అనునది నిల్చును. బా. ఆచ్ఛి. ౨౭ సూత్రముచొప్పున (అపదాద్యంబయి యసంయుక్తంబయిన గకారంబునకు వకారంబు విభాషనగు) 'అగుము' అనుదానిలోని గకారమునకు వకారాదేశము కాఁగా 'అవుము' అను పాఠీకరూపమును నేర్పడును. బా. క్రి. ౧౦3 సూత్రము చొప్పున (ఆచ్ఛికంబులం దయి యవులకు వక్రతమంబులు బహుళంబుగా నగు) 'అవుము' అనుదానిలోని 'అవు' అను భాగమునకు "ఔ" అనునది యాదేశము కాఁగా 'ఔము' అను రూప మేర్పడుచున్నది. ఈవిషయములనే సూరి "అపదాద్య సూత్రముచే....." అను వాక్యమున వివరించెను. 'అగు+లూట్ = కా+ఁడు = కండు' (బా. క్రి. ౬౧ సూ. చూ) అని యిట్లు లూణ్మధ్యము పురుష బహు వచనరూపము ప్రకృతసూత్రమున వైభాషికమగుచున్నది. ఇది బా. క్రి. ౯౧ సూత్రముచే నిత్యమయి యుండఁగాఁ బ్రకృతసూత్రముచే వైకల్పికత్వము నొందు చున్నది. కావున 'కండు' అనుదానికి 'అగుఁడు' అనియు రూపాంతర ముండవచ్చు నని విశదమగుచున్నది. 'అగుఁడు' అనుదానికిఁ (బా. ఆచ్ఛి. ౨౭ సూ. బా. క్రి. ౧౦3 సూ) చెరితినె 'అవుఁడు - ఔఁడు' అను రూపాంతరములును గల్గుచున్నవి.

"అను+లజి = నా+డుజ్ = నాడు" అనురీతిని జీత్వరకత్వమున 'అను' ధాతువు నుండి పాక్షికరూపములు ప్రకృతసూత్రముచే లభించును. నాదేశాభావపక్షమున 'అను+లజి = అను+డుజ్ = అనడు' అను రీతిగల రూపములును నిల్చును. ఇట్లె - నాన్ = అనన్, నాఁబడున్ = అనఁబడున్, నాఁగలఁడు = అనఁగలఁడు, నారు = అనరు. మొదలగు జీత్వరకరూపములెల్ల సిద్ధించును. 'కను+లజి = కాన+డుజ్ = కానడు.' అనురీతిని జీత్వరక కనుధాతు పాక్షికరూపము లేర్పడును. కానాదేశాభావపక్షమున "కను+లజి = కను+డుజ్ = కనడు" అనురీతిగల రూపములు సంభవము నిల్చును. అను - కనులకు జీత్వరకత్వమున మాత్రమె 'నా - కానా' దేశములు వైభాషికములుగా విధింపఁబడుటంజేసి ముఖ్యు పరమునుపుడు 'నమ్ము - నండు - కానము - కానఁడు' మున్నగు నసిష్టరూపములు గల్గనేరవు. ప్రయోగములు:— తే-గీ.. .....నీవిప్డు నాకు దాసి। వగుము మతియందు నల్ల లేదయ్యె నేని। ....(ఆది. ౨ ఆ. 3౨). క..... । ఉదిత క్రోధుండ వగుమ యొక్కించుక । .....(ఆర. ౧ ఆ. ౨౨౦; సీ.....ఆ వె. .... । ఆత్మరూపథరుల రగుఁడని పరిదేవ । నంబు సేసె.....(ఆర. ౨ ఆ. ౫౯). క. జ్ఞానమున మాన యజ్ఞము । నా నయథార్థంబు లివియు.....(ఆర. 3 ఆ. ౨౨౭). (నాన్ (అనన్)+అయథార్థంబులు). వసంతతి. ఈబాలు నెత్తుకొని యింటికిఁ జన్న నన్నున్ । నాబంధు లందఱు మునంబున నేమి నారె (ఆది. ౫ ఆ. ౨౯). (నారె = అనరె. 'అనారె' అనునది యపశబ్దము. ముద్రణ సంస్కర్త భ్రాంతికృత ప్రక్షిప్తము). పద్మక. కొడుకుపల్కు విని కూడదు నాక దురాత్ముఁడై । .....(ఆది. ౬ ఆ. ౨౩౦). (నాక = అనక). చ.....ఉత్తరుం । డని నొకరుండు నాకుము బృహన్నల సారథి గాన గెల్చు.....(విరా. ౫ ఆ. ౨3౫). నాకుము = అనకుము. కుజి జీక్తుగాన 'నా'దేశము వచ్చెనని యొఱుంగునది. క.....ఇది గూ । డదు నార.....(ఉదో్య. 3 ఆ. ౧౯౦). (నార = అనర = అననేలేదు). క.....ధర్మజుఁ । డెమ్మెయివాఁ డొక్కొ నారె యీ యున్నజగుల్ (ద్రోణ. ర ఆ. ౧3౦). (నారె = అనరె). శా. ఓ నారాయణ..... । ఓ నావే భవ బంధ ముల్ చెఱుపవే.....(ఉ. హరి. ౨ ఆ. ౧౨౯). (నావే = అనవే). ద్వి... .. ..మిామాట బొంకు!న్న రాదు గాక యే న్నాటఁ బొల్లగునే (బసవ. ర ఆ. ౬౦౮). చ.....ధర్మసూతి మె । త్తని పులి యొల్లవారలు నధర్మము నీపయిఁ బెట్టునంతకున్ । వినఁడును గానఁడున్ బిదప నీకు నాకు మరల్పవచ్చునే (ఉదో్య. ౨ ఆ. ౧౪). శా. దేవా విన్నప మస్మదీయ మిది యర్థిం బుత్త్రులం గానఁ దో । డ్తో వారిన్ (హరి. ఉ. భా. ౫ ఆ. ౫౭ ప).

నేరుచునకు లి డ్లాట్టులు ముత్తుం బరం బగునపుడు రు
బాలవ్యా. చు లకు లోపంబు బహుళంబుగా నగు. ౯౭.
33వ విష. నేచెను - నేరిచెను. నేచును - నేరుచును. నేరఁడు - నేరువఁడు.

సంజీవని. 33వ విష:—నేరుచు ధాతువునకు లి డ్లాట్టులు పరంబు లగునపుడందలి 'రు'వర్ణము బహుళముగా లోపించుననియు నద్దానికి ముత్తు పరం బగునపుడు దాని తుది 'చు'వర్ణంబునకు లోపంబు బహుళముగా నగుననియు నర్థము. 'చు'వర్ణ లోపాభావపక్షమున గెలుచు మున్నగువానికివలెనె ముత్పరకత్వమునందు దీని తుది సిద్ధచకారమునకు 'వ'త్వము కల్గును. బహుళగ్రహణముచే 'నేచుకొను' మున్నగు రూపములు గల్గునని సూరి యాశయము కాఁబోలును. కాని యట్టియెడల 'రు'వర్ణలోపము భారతాది ప్రాచీనగ్రంథములలోఁ గానరాదు. క. నీచేఁ దా నా ద్యంతము। నేచుకొనంగలరు .....(వరాహ. ౧౨ ఆ. ౭౭ ప. సూ. రా. ని). ఇట్లె యిందలి లిట్టు భూతార్థక (క్తవదర్థక) న ప్రత్యయమునకు సుపలక్షణ మునఁ దగును. క. కాచికొనివచ్చి తగ నా। నేచిన యట్లచట నచట నిలిపితి మని నా। థా చేటును భంగంబును। నై చిత్తము శోకమునకు నగ్గంబయ్యెన్ (మాస. ౧ ఆ. ౩౧౫). దీనినిజూచి కావలయుఁ గేతన క్త్వార్థక రూపమందును 'రు'వర్ణలోపమును ప్రయోగించెను. ఉ. నేచియు నేరకుండియును ..... । త్రోచు..... (వసుకు. 3 ఆ. ౧౪౦). (ప్రాసగతము). నేరుచు+లిట్ = నేచు+డుజ్ = నేచు+ఎను = నేచెను (బా. క్రి ౧౬ సూ). రు లోపాభావపక్షమున 'నేరిచెను' అనియె నిల్చును. బా. క్రి. ౮౫ సూత్రముచొప్పున 'రు'వర్ణముమీఁది 'ఉ'కారము 'ఇ'కారమయ్యెను. నేరుచు+లాట్ = నేచు+డుజ్ = నేచు+ము = నేచును (బా. క్రి. ౧౬ సూ). ముత్పరకత్వమున:—నేరుచు+లజి = నేరు+డుజ్ = నేరఁడు (బా. క్రి. ౩౦ సూ. చొప్పున రువర్ణోకార మకార మయ్యెను. చువర్ణలోపాభావపక్ష మున 'నేరువఁడు' అగును. నేరుచు+లజి = నేరువు+డుజ్ = నేరువఁడు. బా. క్రి. ౮౮ సూత్రముచే 'చు'వర్ణ చకారము వకార మయ్యెను, బా. క్రి. ౩౦ సూత్రము చొప్పున వకారము మీఁది 'ఉ'కారము 'అ'కారమయ్యెను. ఇట్లె - నేరన్ = నేరువన్ (నుజి) నేరక = నేరువక, నేరమి = నేరువమి - మొదలగురూపములను సాధించుకొనునది. ప్రయోగములు:—సీ. నిలిపెఁ దా నిది పతి నేరమి యో దైవ, వై పరీత్యం బైన వనరఁదగునె (సభా. ౨ ఆ. ౨౭౮). చ.....భారత భారతీ సకు। ద్రముఁ దతీయంగ నీదను విధాతృనకైనను నేరఁబోలునే (ఆది. ౧ ఆ. ౧౯). ఉ. నేరక

చేర నొక్కనిన నీఱుగఁ జేయు...(శాంతి. ౧ ఆ. ౯3. ప్రాసగతము). క. దూ్యత క్రీడకుఁ గొండొక । నేతున్.....(విరా. ౧ ఆ. ౧౯౬). (నేరుచు+దు+ను = నేచు+దు+ను = నేతున్. బా. క్రి. ౧౦౮ సూత్రముచొప్పున 'చుదు' అనుచానికి 'తు'వచ్చును) చువర్ణలోపాభావపక్షమున - నేరుతును - నేరుతురు = నేర్తురు, మొదలగురూపములు గల్గును. క. నేరిమిమాటలన తీర నేర్తురె చెప్పుమా (ఉద్యో. ౧ ఆ. 3౪౦). ఇట్లె లిట్టునందు 'రు'వర్ణలోపాభావపక్షమున 'నేరిచెన్ - నేర్చెన్' మున్న గురూపములు నిల్చును. ఉ.....ఈ । పట్టున నేము మారయఁగఁ బంచుట కెట్టులు నేర్చెఁ గ్రమ్మఱన్ (ఉద్యో. ౧ ఆ. 3౪౭).

బాలవ్యాకరణ పోవునకు దుఁ జుత్తులు ముడ్డుం బరఁబులగునపుడు
వివరణము. వులోపంబుం బొంద పదలును విభాష నగు. ౯౮.
33౯ విష. పోదరు - పోవుదురు. పోఁడు - పోవఁడు. పోవుము.
పొదము - పదము - పొమ్ము.

సంజీవని. 33౯ విష:—దుకు్క (బా. క్రి. ౩౩ సూ) గాని ముత్తుగాని పరఁబగుచోఁ బోవృథాతువుకుది 'వు'వర్ణము లోపించును. ముడ్డు పరంబగునపుడు పైవిధిచొప్పున 'వు'లోపమును, 'పొద' అని కాని 'పద' అని కాని యాదేశమును బర్యాయంబుగ నగును. దుకు్క-పరం బగునపుడు:—పోదురు = పోవుదురు. ప్రథమ పురుషైకవచనమున దుకు్క-రాదుగాన వులోపము లేదు. ఉదా:—వాఁడు పోవును. ముత్పరకత్వమున:—పోఁడు = పోవఁడు. పోవు+లఁజి = పో+ఁడు = పోఁడు - వులోపాభావపక్షమున బా. క్రి. ౩౦ సూత్రముచొప్పున 'అ'త్వము రాఁగా 'పోవఁడు' అని యేర్పడును. ముడ్డు పరమగునపుడు:—పోవు+లూట్ = పోవు + ము = పోవుము, వులోపము గల్గునపుడు బా. క్రి. ౬౧ సూత్రముచొప్పున ముపవర్ణకమునకు ప్రాప్తాప్తత్వములు రాఁగా, 'పొమ్ము' అనురూపము సిద్ధించును. పొద పదలాదేశ మగునపుడు 'పొదము - పదము' అనురూపము లేర్పడును. ఇట్లె లూ్యర్థమున డుడ్డు పరమగునపుడును, "పోవుఁడు - పొండు - పదఁడు-పొదఁడు" అను రూపములు సిద్ధించును.

ఇట 'పొదము - పదము' అనువానిని "పోవుము - పొమ్ము" అనువానికిఁ బర్యాయములనుగా నుదాహరించుట సరికాదని 30౬ విషయమున విశదీకరింపఁ బడెను. "పోవుము - పొమ్ము" అనువానికి 'నీవు పోవలె'నని మాత్ర మే యర్థము. 'పొదము - పదము' అనువానికి 'నీవుపొమ్ము-నీవెంట, నేనును వత్తును' అని యర్థము. ఉభయకర్తృక ప్రార్థనాదర్థక రూపమగు 'పోవుదము' (బా. క్రి. 30 సూ)

అనురూపమందును వ్యులోపము చూపట్టుచున్నది. క..... । దనుజుల శోధించి చంపుధరు యిరువురమున్ (ఉద్యో. 3 ఆ. 2ఓ౫) ఇట్టివి యుభయ కర్తృక ప్రార్థనాద్యర్థకము లనఁబడును. ఇట్టిక్రియకుఁ గర్త యుభయార్థకమగు 'మనము' శబ్దము. ఇది బహువచనాంతము. 'పొదము - పదము' అనువాని యందును 'అ'త్వము చూపట్టుచున్నను నవిగాని 'పొదఁడు - పదఁడు' అనునవిగాని 'పోవుదము' అనెడి యుభకర్తృక ప్రార్థనాద్యర్థకోత్తరు పురుష బహువచన రూప మునకుఁ బర్యాయములు కానేరవు. 'పదము పొదము' అనునవి మధ్యమ పురు షైకవచనములు 'పదఁడు - పొదఁడు' అనునవి మధ్యమపురుష బహువచనాంత ములు. ఇవి యుభయకర్తృకములు కావు. యుష్మత్కర్తృకములు. అందలి అ'త్వమునుహిమచే నస్మదర్థ సాహిత్యము వ్యక్తమగుటమాత్రమె విశేషము. పదఁడు - పొదఁడు' అనువాని సామ్యమున 'పోవుదండు - పోదండు - చూతండు,' మున్నగురూపములను సోమనారాధ్య ప్రభృతులు ప్రయోగించిరి. "పొదఁడు - పదఁడు - పోవుదండు - పోదండు" అనువానికి 'పొదము - పదము' అను నేక వచనరూపము లున్నటులు చూతండు - వెదకుదండు మున్నగువాని కేకవచన రూపము లెచ్చట నెవ్వరును బ్రయోగించి యుండలేదు. (చూ. 3౦౬ విమ).

ప్రయోగములు:—క. మేదిని నిలుతురె క్రమమునఁ । బోదరుగా కెల్ల జనులుఁ బోవు తెరువునన్ (ద్రోణ. ౨ ఆ. 2ఓ౮). నీ.....ఆ-వె..... ఉగ్రభావ । మేల నీకు వలసె నెటు వోదు నింకెట్లు (ఆర. ౨ ఆ. ౮౨ప). చ... మనకున్ ధన మిచ్చునేని ని । మ్ములఁ గొని పోద మిప్పుడని.....(ఆరణ్య. ౨ ఆ. 3౮౮ ప). క. అతుల తపోవీర్య బలో । న్నతిఁ బోదము గంధమాదనంబునకు.....(ఆర. 3 ఆ. ౨౮౮). చ. జలరుహానాథ రమ్యగిరిసాను వనంబుల వేఁట క. పోవలయు నడ్డపడియెడు । దీవస మెదఁగలఁగెనేని (విరా. 3 ఆ. ౧3౮). క.....నీ విమ్మాట లుడిగి పొదపొ దమునికిన్ (కర్ణ-౨ ఆ ౮౮). క. పదపదఁడంచు దిశలు గ । క్కదలఁగ నిర్వ. ౬ ఆ. ౯౨).

దుక్కు పరమగునప్పటివలెనె తివర్ణకము పరమగునపుడును 'పోవు' ధాతువు తుది 'వు'వర్ణమునకుఁ బాతీకలోపము నర్వాచీనకవులు ప్రయోగించిరి "మ. అన భాభ్రవ్యుఁడు నిట్లు తప్ప దన నాహా కూటి మాత్రంబునన్ । మనమే యమ్ముడు పోతి మో యితెనికిం బాపంబు గాదంచు....." (వరాహ. ౧౦ ఆ. 3౭ ప). "తివర్ణకము పరమగునపుడు పోయి యివర్ణము వైకల్పికముగా లోపించును. ఉదా:—పోతివి -

పోయితివి. పోతిరి - పోయితిరి. పోతిని - పోయితిని. పోతిమి - పోయితిమి. బుద్ధి। పుట్టదో నే నెటు పోతి ననియె (బసవ. 3 ఆ. ౧౮౮). ౬. సీతాశాము సుతా విడి। పోతే సుకుమార - (లంకా.) చ. కటకట మోసపోతిగదె కిన్నులు మూయ మటన్న. (సానం.) (ఆం. భా. అ. క్రియా. 2౫ సూ)." బసవపురాణమునందలి తృతీయాశ్వాసమున ౧౮౮ పద్యమునం బై ప్రయోగము కానరాదు. ఉడాహృత పద్యభాగమున ఛందోభంగము. అందలి 'పోతి' అనుచో 'పోయితి' అని సవరించినచో ఛందోభంగము వారించును. ప్రాచీన మహాప్రబంధములం దిట్టి రూపములు చూపట్టలేదు. "కొంద తాధునిక కవులుపోతివి - పోతిరి యిత్యాదిరూపంబులు వర్ణహీనంబులుగా తను కబ్బంబులం బ్రయోగించెరు. అయ్యది యతిపాహసంబు. చ..... .।అక్కడి కేలపోయితి మహా గుణభూషణుం గోలుపోయితిన్ (ద్రోణ. ౨ ఆ. ౨౮౦). చ. పలుకునె యిట్లు గొంతి విని బయ్యెర పోయితి మింత..... (ఉద్యో. ౪ ఆ. ౨౨)." (బా. గు. ప్ర. క్రియా. ౯౯ సూ. వ్యా. 3౮౪-3౮౫ పు. ద్వి. ము).

అగు పోవు కడ వ్రాల కిద్వక్రంబులు పరంబు లగు నపుడు యకారంబగు. ౯౯.

బాలవ్యాకరణ వివరణము: వక్ష్యమాణం బైత్వంబు. అయి = ఐ. అయిరి = ఐరి. పోయి - పోయిరి - పోయెను - పోయెడు.

3౪౦ విషయము. అగునకు వక్రంబు గూడుచో దీర్ఘంబగు. ౧౦౦.

వక్ష్యమాణంబు ద్వితీయం బు. ఆయెను - అయ్యెను. ఆయెడు - అయ్యెడు.

సంజీవని. 3౪౦ విష:—౯౯ సూ. వ్యాఖ్య:—అగు ధాతువు యొక్కయు నందలి గకారమునకు వకారాదేశముగల్గి (బా. ఆశ్వ. ౨౭ సూ). 'అవు' ధాతువు యొక్కయు 'పోవు' ధాతువుయొక్కయు తుది యుకారమునకు (గకార వకారములకు) 'ఇ'కారాది ప్రత్యయముగాని 'ఎ'కారాది ప్రత్యయముగాని పరమగునపుడు నిత్యముగా యకారాదేశ మగును. ఉదా:—అగు+ఇ = అయ్+ఉ+ఇ = అయి. దీనికి బాల.క్రియా. ౧౦3 సూత్రముచొప్పున "ఐ" ఆదేశము వైకల్పికముగా రాగా 'ఐ' అను నగు ధాత్వంత రూప మేర్పడును. అగు+ఇ+ (బా. క్రి. ౧౭ సూ) రు= (బా. తత్స. ౩౬ సూత్రముచొప్పున 'రు'వర్ణకోత్వమున కిత్వము) అయ్+ఉ+ఇ+రి = అయిరి. బా. క్రి. ౧౦3 సూత్రముచొప్పున 'అయి' అనుభాగమున కై కారాదేశముకాగా. 'ఐరి' అనురూప మేర్పడును. పోవు+ఇ = పోయ్+ఉ+ఇ = పోయి. పోవు+ఇరి = పోయిరి. పోవు+ఎను = పోయెను. పోవు+ఎడును = పోయెడును.

౧౦౦ సూ॥ వ్యాఖ్య:—అగుధాతువున్న 'ఏ'కారము నిల్చునపుడు 'అగు' ధాత్వకారమునకు దీర్ఘం బగును. అగు+ఎను = ఆయ్+ఉ+ఎను = ఆయ్+ఉ+ఎను = ఆయెను. బా. ప్ర. ౬ సూత్రము చొప్పున యకారమునకు ద్విత్వము రాగా "ఆయ్+య్+ఉ+ఎను" అని యేర్పడును. ఈవిషయమునే "వడ్డీమూణంబు....." అను వార్తికముతో సూరి పొందించెను. బా. సూ॥. ౧౩ సూత్రము చొప్పున 'ఆ' అనునది హ్రస్వము కాగా 'అయ్యె' అనురూపము సిద్ధించును. ఇట్లై - అగు+ఎడను = ఆయెడను = అయ్యెడను, ఆయెనను - అయ్యెదను - మున్నగు రూపములను సాధించుకొనవచ్చును. ప్రయోగములు:—కి.....ఎఱుంగ నాకర్థిత్వం। బయినది నలుగురు తొట్రుకు। లగు మోక్షణ మెట్లు సర్వజ్ఞాననిధీ (ఆది. ౮ ఆ. ౨౯౪) చ ఆయ నమీ హీ డో పనిశ్చనట్లు నిఖిలిత పతితిక్వయుం। డయిన ఖగేంద్రునట్లు... (సభా. ౧ ఆ. ౯౬౧). ప..... భగుంకరం। బయి యదుపృష్ణి భోజకుకుదాంధక వాహినీనియు గలంగె ని। ర్దయశర ..... (సభా. ౨ ఆ. 33). కి. తయిన్ని పోషింపాలేకిం। బోయి కడుం చెడ్డదవ్వు పోయిన యట్లు। (ఆది. ౧ ఆ. ౧౧౭). ఆ-వె. కిలఁడై యిపి పిన గఁ గడు నపూర్వం బయ్యె। .....(సభా. ౨ ఆ. ౨౮౮). చ..... ..అనంతుఁడు మాకుఁ బ్రసన్నుఁడయ్యె డున్ (ఆది. ౧ ఆ. ౧౦౫-౧౦౬-౧౧౭). క. అయ్యెడ భేచరులకు వెఱఁ। గయ్యెడు చందమున నట్టి యవసరమున బల్। కయ్యము గుమిసిబలముతో। నయ్యె యుధిష్ఠిర బలోచ్చయంబున కధిపం. (ద్రోణ. 3 ఆ 3౩౭). చ। యిట్లు మారుఁ డేసి। యొక్కనొ యిద్దఱఁగెడేగి మడుకు నె ఱుంగంబుట ..... (సభా ౫ ఆ. ౨౩౬). ఉ. అక్కడి కేల పోయితి మహా గుణభూషణుఁ గోలుపోయితిన్ (ద్రోణ. ౨ ఆ. ౨౪౦). చ..... ఎంత పిన్నపొ। యితనదినెంత ఎంత గల కీయదు వీరులు నేల చాల ధీ। రతఁ దరిలించి చిత్తముల రాజెవరన్న ముకరి యిట్లనున్ (ఉ. హరి. ౬ ఆ. ౪ ప). ఉ. ఆయవసీ సురాసురచయంబు ..... జీవములో। పోయిరి కొంద ఱోడి చెడిపోయిరి.....(నన్ని. కు. ౨ ఆ. ౨౦౧).

నన్నయా క్వచిదన్యస్య చాన్యస్య। లోపో దీర్ఘశ్చ కుత్రచిత్
౩౪౧ విష. (విక్ర. అజం. ౯౦ కారి. అహో. 3౬౫ పు).

కల్పతరువు. 3౪౧ విష:—ఈకారికకు ౨౧౦ VI విషయమున వ్యాఖ్య చేయఁబడెను. "మొగసాల = మోమల.....మొగము = మోము..... చా నేసెన్ = చావ నెసెన్, నోవ నాడెన్=నో నాడెన్, మ తాకు = మటివకు,..... నెర్తురు ఇత్యత్ర రేఫలోపే సేతురు ఇతి ప్రయోగోపి కవిసమ్మతః." (అహో. 3౬౭

పు). అను సహోబల వ్యాఖ్యచొప్పున చావు నోవుల పువర్ణలోపమును నేరుచు థాతు రు చు వర్ణలోపము మున్నగునవి క్వచి దన్యత్ర స్యేత్యాది ప్రకృతసూత్రము నకు లక్ష్యము లనవచ్చును. తిక్కన చచ్చు - నొచ్చులకు చావు - నోవులగుట మున్నగునవెల్ల "వర్ణాగమో విశేషః.....భాషేయ మమితా..... ..భూయసీ దేశ్యాశబ్దేషు ..... .మున్నగు 3ఆ విషయపు సూత్రములకు లక్ష్యములని గ్రహింపనలెను. అట్లై "పిలుచు మొదలగు వానికి" కీత్యాది సూరిసూత్రము నకు (౧౦౧ సూ) "క్వచిదన్యత్ర" స్యేత్యాది ప్రకృత కారిక మూలమని గ్రహింపవలయును. ప్ర యోగములు:—తే-గీ. పంచ పనిగొని కడిమిమైఁ బగఱ గెలుము (విరా. ౪ ఆ. ౪౩). తే-గీ. నీకు నే దాసి నగుదు పన్నిదము సఱి ('అు' పాఠా) మా. (ఆది. ౨ ఆ. ౩౨). ఏ. అనుపమ సత్త్వవిస్ఫురణ నాఁపిమాట మఱొకు మున్న నీ। యనుజుల నల్లఁగడ్డ మజ్జుగఁ జేతసు నమ్మతించితిన్ (ఉద్యో. ౪ ఆ. ౭౦). ఇట్టి తిక్కయజ్వ రి ప్రయోగము వనేకు లనుసరించిరి దీనిపద. నమ్మి పోకు దము సుమ్ము ఁ ఱొకు। కుమ్ము బ 3 ఆ. ౪౦౭). గ. అనుదఁగ నెప్పుడు మఱొకు మయ్య మకుందా (హరి. ఉ. బౌ. ౯ ఆ ౨౫౫). ఉ. బొంధర మిల్ల బ్రోద్దుఁ దలఁపందగు నాత్మ మఱొకొ ఁుంక (భాస్క. యుద్ధ. ౧౭౭ ప). క. పిలువుఁడు తడ యక కన్నని। బలికిఁబళారి యనఁడు (ద్రోణ. ౧ ఆ. ౭౧) క. అలయక తలఁ చితిఁ గాకిటు। నిలుమీ నీగణగుణేశ నిజయుగునేనన్ (ఉద్యో. ౪ ఆ. ౩౧౩). చ. పిలుపిలు మొ ఁ దటోగన్ప్ర పీవిటు (ద్రోణ. 3 ఆ. ౫౭ప) ఉ. బుద్ధులు చెప్పు చెల్ల నటు పోవిడు మెమ్మెయిన్నైన . ..(విరా. ౨ ఆ. ౭౬). తే-గీ. వేల్పురా యిందుముఖి నాని వెఱకు చెప్పు. (కాశీ. ౪ ఆ. ౨౨౭.) తే-గీ. వెఱకు మని లస్తుఖంబున నెఱుకుతేని. (కాశీ. ౫ ఆ. ౭౧.) వెఱకుండుఁడు. (కాశీ. ౫ ఆ ౩౧౦) ద్విపద. తోల తోలఁ డను చును ద్రోణ కిడ్డంబు। పిలిచి వాచఱవక నిలు నిలుఁ డనుచు. (బస. ౫ ఆ. ౫౭౨.) సీ. కిట్టంగఁ దొడఁ బూయఁ బెట్టఁ గొఱఁతలేక... .....(నిర్వ. ౧ ఆ. 3౮ ప.) (తొడన్ = తొడ గు థాతు నుబ్ధ్యంతరూపము.)

పిలుచు మొదలగువానికి మిత్తి పరంబగునపుడు కడ
వ్రాయి బహుళంబుగ లోపించు. ౧౦౧.

బాలవ్యా. పిలఁడు - పిలువఁడు. పిలుము - పిలువుము. లేచునకు
3౪౧ I విష ముజ్జు పరంబగునపుడు చు లోపంబగు. లెమ్ము -
లెండు. పిలుచు - పిలుచు - తలఁగు - ఇత్యాదులు.

సంజీవని. 3౪౧ I విష:—పిలుచు మొదలగు థాతువులకు ముజ్జిత్తులు పరంబులగునపుడు వాని తుదియక్షరము బహుళముగా లోపించును. పిలుచు+

లజీ = పిలు+డుజ్ = పిలఁడు. లజీ జీత్తుగాన నది పరమగుచుండఁగా చువర్ణము లోపించును. మిగిలిన 'పిలు' అనుదాని తుది 'ఉ' కారము (బా. క్రి. ౩౦ సూ.) 'అ' కార మయ్యెనని యెఱుంగునది. దాని తుదివర్ణము లోపింపని పక్షమందు (పిలుచు+లజీ = పిలుచ్+ఉ+డుజ్ = పిలువఁడు.) 'అ'త్వ - వత్వములు రాఁగా "పిలువఁడు" అనురూపము సిద్ధించును. ఇట్లె పిలుచు+లూట్ = పిలు+ము = పిలుము. ధాతువు తుది 'చు' వర్ణము లోపింపని పక్షమున బా - క్రి - ౨౨ సూత్రము చొప్పున 'చు' వర్ణ చకారము వకారముకాఁగా 'పిలువుము' అను రూప మేర్పడును. ఇట్లె 'నిలుచు' ధాతువునుండి నిలఁడు = నిలువఁడు, నిలుము = నిలువుము, మొదలగు రూపములును 'తలఁగు' ధాతువునుండి తలఁడు = తలఁగఁడు. తలము = తలఁగుము మొదలగు రూపములును సిద్ధించును. "లేచు ధాతువునకు ముజ్జు పరంబగునపుడు చు లోపంబగు. లెమ్ము - లెండు" అని సూరి వివరించుటచే నద్దానికి జీత్తు పరంబగునపు డంత్యవర్ణలోపము రాదని తాత్పర్యము. ఉదా:—లేచు+లజీ = లేచు+డుజ్ = లేఁచఁడు, దీనికి 'లేఁచు' అనుపర్యాయ రూపము గలుగదని యెఱుంగునది. బహుళగ్రహణ మహిమచే నిట్టి యర్థవిశేషము లభించునని సూరియాశయము కానోపును. తిమ్మకవి యీసూరి వ్రాతకు విలక్షణముగా వివరించెను. "ఆ-వె. లేవ నెత్తుటంకుఁ జూపక యుండుట । వెఱవ కుండుటయును మఱవకుంట । నొవ్వనేయు టనెడు నుడువులఁ గల వకా । రమ్ము లోపమొందు రాజపుకుట. లే నెత్తన్:—ము. తనతో నల్గిన వాని పాదములమీఁ దన్ వ్రాల లే నెత్త నో । య్యనఁ బాళ్ళాత్మ నిజాన్య తస్తుఖములం దనోన్యమొక్కప్డు చుం । బన ఒబ్బంగఁ జతుస్సుఖత్వమొ ఫలింపం జొక్కు పద్మాసనుం । డు.....(కవులపక్షము. సర్వల. ౧ ఆ. ౧౭౨-౧౭౩.) జీత్తు పరంబగునపుడు లేచు ధాతు తుదివర్ణము లోపించునన్నచో "లేఁడు - లేచు." నుఁన్నగు లజీ రూపము లుప్పతిల్లవలసి యుండును. ఇట్టి రూపములు ప్రాచీనుల వాఙ్మయములందుఁ గన్పట్టలేదు. (చూ. విస్తర. III. ౭౧ I విష.) (ఈతిమ్మకవి యుదాహృతిని గాణపత వివరణకర్త స్వీకరించెను. గాణ. 3ర౫౫ పుట.). సూరి యుదాహరించిన 'లెమ్ము - లెండు' అనువాని ప్రక్రియ నీక్రిందిరీతి నరయఁబడు. 'లేచు+లూట్ = లే+ము' అనుచోఁ బా - క్రి - ౬౧ సూత్రము చొప్పున దీర్ఘమునకు హ్రస్వమును 'ము' వర్ణకమునకు మూమాడియాఁ గల్గఁగా 'లెమ్ము' అనురూపము సిద్ధించును. ఇట్లె "లేచు+లూట్ = లే+డుజ్" అనుచోటను బా - క్రి - ౬౧ సూత్రముచేతనే దీర్ఘమునకు హ్రస్వము రాఁగా "లెండు" అనురూపము లభించును. నుడి తొలి

హ్రస్వము మీఁదిదిగాన (బా. సంధి. ౩౨ సూ.) "లెఁడు" అను ఖండబిందు ఘటిత మగు ననిష్టరూపము గలుగనేరదు. ఈయంత్యవర్ణలోపమును సూరకవియు నీక్రింది రీతిని వచించెను. క. నిలువుము పిలువుము కొలువుము। గెలువుము విడువు మనఁగాఁ దగిన బహుళోద్బం। బులకుం దృతీయవర్ణము। తొలఁగిన దోషంబులేదు తుహినాంశుధరా. (కవిసం. ప్రథమతరం. ౧౧౪ ప. ౭౧ లక్షణము.)

"కవిసంశయ విచ్ఛేదాది గ్రంథకర్తల యభిప్రాయమునం జేసి యీపిలుచు ప్రభృతిగణంబులో నన్ని ధాతువులును చువర్ణాంతములే గ్రహింపఁదగినట్లు ధ్వనించు నని కొంద ఱందురు. కాని బాలవ్యాకరణపుస్తకంబులు కొన్నిటిలోఁ 'దలఁగు'ను కొన్నిటిలోఁ'దలఁచు'ను ముద్రింపఁబడియె.....సుధీమణులు శోధింతురుగాక" (బా. గు. ప్ర. క్రియా. ౧౦౧ సూ. వ్యాఖ్య.) అని గుప్తార్థప్రకాశికలో వ్రాయఁ బడెను. దీనిని బేటీకావ్యాఖ్యాత స్వీకరించెను. (బా. సా. పే. క్రియా. ౧౦౧ సూ. వ్యా.) ఉభయులును బా - సంధి - ౧౩ సూత్రము నుదాహృతులలోని 'మీరు తలఁడు' అనుచోఁ బఱిరీతినే వ్రాసిరి. పేటికాకర్త బా-గు - ప్ర - వ్యాఖ్యా నెక్కించుటకన్న విశేషమేమియుఁ బరిశీలింపలేదు గాని యింకను దృఢముగా "తలఁడనునది సూరిమతమున తలఁచు - తలఁగు ధాతువుల మధ్యమప్రయోగబహుళవచన రూపములలో నేదియన్నను బాధలేదు." అని వ్రాసెను. (బా. సా. పే. సంధి. ౧౩ సూ. వ్యా.) గుప్తార్థప్రకాశికాకర్త "కొన్నిటిలోఁ 'దలఁచును' ముద్రింపఁబడియెనని వ్రాసేనేకాని బాలవ్యాకరణ ముద్రణములలో నా చూచిశంతవఱకే పుస్తకము దును సూరి యుదాహరించిన పిలుచు ప్రభృతులలో 'తలఁచు' అనునదిలేదు. 'తలఁగు' అనునదే యున్నది. ఒక్కగుప్తార్థప్రకాశికా వ్యాఖ్యాతమాత్రము కొన్ని పుస్తకములలో నిట్లు కొన్నిపుస్తకములలో నట్లు గలదని వ్రాసితినిగదా యని తలంచికావలయును నీసూత్రపు వివరణమున సూరి చూపిన పిలుచు ప్రభృతులలో 'తలఁచు' అనుదాని నిల్పి 'తలఁగు' అనుదానిని దొలఁగించెను. (బా. గు ప్ర. 3రూ పు.) తుదికి సూరి జీవితకాలమున ముద్రితము, ప్రథమముద్రణమునందును దానికిఁ గేవలము సరియగు ద్వితీయముద్రణమునందును 'తలఁగు' అనునదే యున్నది గాని 'తలఁచు' అనునది లేదు. 'తలఁడు' అని ప్రయోగించిన యీక్రింది మహాకవి ప్రయోగములందెల్ల 'తొలఁగుఁడు' అనునర్థమే సందర్భపడును గాని "తలంపుఁడు" అనునర్థము సందర్భపడదు. వేయేల తలఁచు ధాతు 'చు' లోపమునకుఁ బ్రయోగ మొక్కఁటేని లేదని దృఢముగాఁ జెప్పనగును. స్వవాదానుకూల్యమునకై గుప్తార్థ ప్రకాశికాకర్త "తలఁడు తలండనిన కతిపయకవుల గద్యంబుల యందలి ప్రయోగం

బులు మాత్ర మర్థసందర్భమునుబట్టి తలఁగునకు సాధకంబగునుగాని తలఁచునకుఁ సాధకంబుగాఁ గనంబడుచుండలేదు." (భా.గు.ప్ర.౨౭౬ పుట. ప్ర.ము; 3రూ పు. ద్వి. ముద్ర.)అని వ్రాసిన వ్రాత సత్యముకాదు. పద్యములందె యట్టి ప్రయోగములుగలవు. "తలఁగు(వు)=తలుఁగు. అ - క్రి - (దీనికిఁ బ్రార్థనాద్యర్థమందు 'తలఁగు (వు)ము, తలము. తలఁగు(వు)ఁడు, తలఁడు' అనురూపములును ఈయర్థము ననే యాఁమ్రేడితమున 'తలతల, తలతలము, తలతలఁడు, తలఁడు-తలడు' అనురూప ములును సిద్ధించును.) తొలఁగు - ఆపసరిల్లు.....చ.....మువ్వపుఁ దీఁగె లాగి పు।వ్వు లొరులు గోయ నింకఁ దలవుండని యొప్పుగ జంకె సేయుచున్. (నిర్వ. ౮ ఆ. 3౪.) క. లలిత కమనీయ మహిమల। నెలనాగయు సఖులు గలిసి యేతేరఁగ ముం। గల నడిది కంచుకులునుం। దలతల మునఁ బతియుఁ జతురతరముగ నడచెన్. (నిర్వ. ౮ ఆ. ౬౪.) (యతిప్రాసస్థానగతము - తిక్కనప్రయోగము.) క. వలరాజు దండు వెడలఁగ। బలములు నియమించు సైన్యపతు లెసఁ గెసరఁ। తలతలఁడను నెలుఁగుల। క్రియఁ గలకల నెలుఁగిచ్చె నెల్ల కడ రాచిలుకల్. (పి. శకుం. ౨ ఆ. ౧3౧.) (తలతలఁడు = ముందఱకు నడువ్వుఁడు అనిభావము.) క. తలతలమను వజ్రంబులఁ। దలతలమను నీమ రదనతతి. (సారం. ౨ ఆ. ౨౨౨.) (రదనములు వజ్రములను దలతలఁ డనుచున్నవి.) చ. తలతల మంచివాఁడవుగదా గురుపుత్త్రుఁడ వంచు నిన్ను నోఁ। బలుకక యున్న.....(భోజరా. ౪ ఆ. ౨౨౬.) క. వల్లవ బాలకులని మన। మల్లవరులు పెనఁగి నేఁడు మడిసిరి వీరల్ । బల్లిదులు తలఁడు తలఁడని। చెల్లా చెదరైరి పాఱి చిక్కిన మల్లుల్. (భాగ. ౧౦ స్క్రం. పూ. భా. ౧3౬౭.)" (సూ. రా. ని.) ఇందుదాహరించిన ప్రయోగపరంపరలో నొక్కటనైన "తలఁచు" ధాతువు సందర్భపడనేరదుగదా. 3౪౧ విషయపు గల్పతరువులో నుదాహరింపఁబడిన, తలఁగు - తలవు - తొలఁగు - తొడుగు మున్నగు చువర్ణాంతే తర స్థలములందును నంతవర్ణలోపము ప్రయోగప్రసిద్ధమై యుండుటను జూచినొక గుప్తార్థప్రకాశికావ్యాఖ్యాత త్రొక్కిన యీమార్గము కేవలము నపరిశీలన మూలక మనుటలో సందేహములేదు.

లాఁతిచో సహితము, కాదేళాదులు కానంబడియెడి.

బాలవ్యా. ౧౦౨.

3౪౨ ఏమ. కావుతను - కాతను. అగుట - కావుట. అగుడును - కావుడును. కానను - కావునను. అనుడును - అన వుడును - నావుడును. ఇత్యాదులెఱుంగునది.

సంజీవని. 3ర౩ విష:—లాఁతిచో సహితమనఁగా ముత్తుపరముందు లేకు న్నను దదితర ప్రత్యయాదులు పరములై యున్నపుడును 'కా'దేశాదు లనఁగా బా. క్రి ౯౧ సూత్రము మొదలుకొని చెప్పఁబడిన కాదేశాదులు కా - రా - చొరు - చూడు - ఈ - లే - లేరు - చావు - చా - నోవు - నో - నా - కాన - మొదలగు నాదేశములు మున్నగునని మహాకవి ప్రయోగములందుఁ జూపట్టుచున్నవిగాన నట్టివాని నట్టి మహా కవి ప్రయోగానుసారముగా గ్రహింపవలెనని తాత్పర్యము. ఉదా:—కావుతను:— అగుథాతువునకు జిత్తు పరమగునపుడు నిత్యముగాను ముజ్జుపరమగునపుడు వైకల్పిక ముగాను 'కా' దేశము విధింపఁబడెను. (బా. క్రి. ౯౧-౯౬ సూ). అట్టి 'కా'దేశమును దానితోపాటు "వు" అనునదియు నట్టి ముత్తునకు భిన్నమైన యాశీరాద్యర్థక ద్రుతాంత'త' ప్రత్యయము (బా. క్రి. ౩౬ సూ) పరమగునపుడును వచ్చెనని యెఱుంగునది. అందు 'వు' అనునది రాక కేవల 'కా'దేశముమాత్రము వచ్చినచో 'కాతన్' అను రూపమేర్పడును. అట్లె ముజ్జుపరమగునప్పటివలెనె భావార్థక ట ప్రత్యయము (బా. క్రి. 3౫ సూ) (ముత్తుకానిది) పరమగునపుడును వైకల్పికముగాఁ కాదేశమును, 'వు' అనునదియు వచ్చుటచేత 'అగుట - కావుట' అను రూపము లేర్పడును. ఆరీతిగనె (బా. క్రి. ర౩ సూ) యానంతర్యార్థక 'డు' ప్రత్యయము పరమగునపుడును 'కా'దేశమును 'వు' అనునదియు వైకల్పికముగా వచ్చుటచేత 'అగుడును - కావు డును' అను రూపములేర్పడును. ఇట్లు సూరి యుదాహరించెనేకాని 'కావుడున్' అనుదానికిఁ బ్రాచీన కవిప్రయోగము లభింపలేదు. పయిరీతినే 'అగు' ధాతువునకు భావలక్షణార్థక ద్రుతాంత 'న' ప్రత్యయము (ముత్తుకానిది) పరమగునపుడును 'కా' దేశమును 'వు' అనునదియు వచ్చుటంజేసి 'కావునను' అను రూప మేర్పడుచున్నది. అందు 'వు' అనునది పాఱిపోయి రానపుడు 'కానన్' అను రూపమేర్పడుచున్నది. ఈరీతి నేర్పడిన 'కానను' అనునది భారితమునఁ బ్రయుక్తముకాలేదు. 'కాన్+అ' అనురీతి నేర్పడిన కళయగు 'కాన' శబ్దముమాత్రమె తిక్కయజ్వచేఁ బ్రయోగింపఁ బడెను. (విస్తర. III 8ర IV). మ. ధృతరాష్ట్రుండును బుత్త్రులు స్వనము గుంటి సందనుల్ సింహాముల్ । మతి నూహింప నసింహమైన వనమున్ మర్దింతు రెందున్ వనా । వృత వృత్తంబులుగాని సింహములకున్ వేగంబ చేటొందుఁ గా । న తగం బొందుట కార్యమీ యుభయమున్ సంతుష్టిమై నున్కికిన్ (ఉద్యో. ౧ ఆ. 3౫ర). అర్వాచీనకవులు పైరీతి నేర్పడిన ద్రుతప్రకృతిక 'కానన్' శబ్దమునే ప్రయోగింతురు. పయిరీతి నున్న భారతపఠనసమర్థనము నరయక సూ. రా. నిఘంటుకారు లీక్రిందిరీతిని వ్రాసిరి. "కాన. అవ్య. ద్రు. కావున. (√ అగు. ఇది 'కావునన్' అనుదానిలోని

'వు'లోపింపఁగా మిగిలినరూపము. కాని భారతమునందలి యొక నిర్ధారక ప్రయోగములో కళగాఁ గాన్పించుచున్నది.) కాఁబట్టి. కనుక. మ.....అటుగానన్ మానిగాఁ డారయన్ (చంద్రా. 3 ఆ. ౧౧౫ వ). క.....। రసభావా ద్యుపనిబద్ధరసములు గానన్ (నరస. శి ఆ. ౩౩౦ వ). మ.....కా। నతగంబొందుట కార్య మిూయుభయమున్ సంతుష్టిమై నున్కికిన్ (ఉదో్య. ౧ ఆ. 3౫౮)." (సూ. రా. ని). అనుథాతువున కానంతర్యార్థక ద్రుతాంత 'ము' ప్రత్యయము (బా. క్రి. ౪౨ సూ) (జీత్తుకానిది) పరంబగునపుడును 'గా' దేశము 'వు' అనుపదియు రాఁగా 'నావుడున్' అను రూపమేర్పడుచున్నది. సూత్రములోని 'కాదేశాదులు' అను నాదిశబ్ద గ్రహణముచేఁ బైరూపములలో 'వు' అనునది వచ్చెనని యెఱుంగునది. అట్లై 'అను' థాతువున కానంతర్యార్థక డుప్రత్యయము పరమగునపుడును 'వు' అనునది 'నా' దేశసహితముగను 'నా దేశ' విరహితముగను వచ్చునని యెన్నునది. కానని 'అనుడున్' అనుదానికి 'నావుడున్ - అనవుడున్' అనునవి పర్యాయములుగ నేర్పడుచున్నవని తెలియనగును. అఁటు 'అనవుడున్' అనునపుడు 'అనథాతు సువర్ణమున కత్వమును సూత్రగతాది శబ్దమహిమచేతనే కల్గెనని యెఱుంగునది. ఇట్లాదులనుటచే, కావించు - కావించు మున్నగు చోటులందును రా. కా. ప్రభృత్యాదేశాదులు వచ్చెనని గ్రహించునది. ప్రయోగములు:—క. దేవతల కప్రియంబులు। గావింది మనుష్య లధముగతు లగుమరిలన్ । గావున వారి కభీష్టము గావింపుము నన్నుఁ బ్రీతిఁ గావుము తరుణీ (ఆర. ౫ ఆ. ౫౦ వ). క. వనవాస పరిక్లేశం। బున కోపదు కుంతదేవి భోజాత్మజ గా। వున నాగ్నేయమున నుండెడు। .....(సభా. ౨ ఆ. ౨౮౧ వ). 'కాస' అనుదానికిఁ బ్రయోగములు మిూఁదఁ జూపఁబడెను. (ఇంకను. ఆది. శి ఆ. ౮౧ సభా. ౨ ఆ. ౧౮౫ సభా. ౨ ఆ. ౨౬3 మొ). చ. అనుటయుఁ గంకుఁ డిట్లనియొ నక్కడ వచ్చి సుశర్మ యోడెఁ గా। వున నిట వీరికిన్ జయ మవున్ వెఱ పేటికి నీకు నుత్తరుం। డని నొకరుండు సాహసము బృహన్నల సారథి గాన గెల్చు న। య్యనిమిషకోటినైన నతఁ డద్భుత విక్రమ జృంభణంబునన్ (విరా. శి ఆ. ౨3౫). క. జీవుఁడు మత్స్యమవేతుఁడు। గావు లెఱుఁగవలయు (శాంతి. ౬ ఆ. 3౮౫). చ. చెడు నిహముం బరంబు నిది సిద్ధము గావులెఱింగి.....(ఆది. ౧ ఆ. ౧3౯). (ఆది. ౮ ఆ. ౨౮౭). ఉ. నావుడు నమ్మృగేంద్రుఁడు మనంబున రోయుచు నేను లంఘియిం। గావుడు వానితోడి తమకం బది లంఘియగాదు (నిర్వ. ౬ ఆ. ౭౨). ఇంపలి 'కావుడు' అనుచోట 'కావుట' అన్నను ఱీతిలేదుగాన నిది 'డు' ప్రత్యయ నిర్ణాయకము కాఁజాలదు. క. నీవుం

డుము నాకడ నిం। దీవర దళనేత్ర నీపతిని రోయఁగ భూ। దేవోత్తములం బంచెద। నావుడు నిట్లనియె భీమనందన నెమ్మిన్ (ఆ. ౨ ఆ. ౧౨౦). క. అనవుడు నట్టుల చేయుదు। నని పెరుఁగుట యుడిగి వింధ్య మతి వినయముతో (ఆర. 3 ఆ. ౯౯). క. అనవుడు రాముండిటు విని మహోక్రోధమునన్ (ఆర. 3 ఆ. ౧౪౭). ద్విపద మును వెల్ల వేగియుఁదినికి చాబిడ్డఁ, గనిన చందంబయ్యె బసవ. ౭ ఆ. 3౧౦). (చాబిడ్డ = కడుపులోఁ జచ్చినబిడ్డ). క. అతిముఖి చాపరువు వాతె యల్లటు వడియెన్ (మనుచ. ౪ ఆ. ౪౫). (చాపరువు = చావుసకుఁ దెగించిన పరుగు).

బాలవ్యా. వాయి రవు రఞ్జకక్రతమా. (ఆం. చిం. అజం. ౧౬ కా. 3౪3 విమ అహో. 3౨౧ పు.).

కల్పతరువు. 3౪3 విమ:—అయిః = 'అయి' అనునదియు, అవుః = 'అవు' అనునదియు, వా = వైకల్పికముగా, వక్రతమా = 'ఐ - ఔ'లు, అగుచున్నవి. 'అయి' అనునది 'ఐ' గాను, 'అవు'అనునది 'ఔ'గాను బరిణతి నందు నని తాత్పర్యము. 'ఐ ఔ'లు విశ్లిష్టావయవములగు సంధ్యక్షరములు. (౧౪ విమ.) (అయి = అఇ = ఐ, అవు = అఉ = ఔ) కావున వీని యుచ్చారణమునుబట్టియే యీపరిణామము సహజమని తోఁచుచున్నది. ఫట్టారకుఁడు స్థానాద్యేళ నిర్దేశము చేయకయె యుప దేశించుటం జేసి 'అయి' అనుదానికి 'ఐ' అనునదియు, 'ఐ' అనుదానికి 'అయి' అను నదియు, 'అవు' అనుదానికి 'ఔ' అనునదియు, 'ఔ' అనుదానికి 'అవు' అనునదియు నాదేశము లగునను నర్థము లభించుచున్నది. అందు 'అయి - అవు' అనువానికి 'ఐ - ఔ' అనునవి వరుసగా నాదేశములగుట తఱుచయియు విపరీతస్థితి యరుదనియు గ్రహింపవలయును. 'అయి - అవు' మున్నగు శబ్దములకే కాక సకూనపదములోని యట్టి ఖండములకును, బహురీతిగ నాదేశములగుట కవిప్రయోగసమ్మతమని గ్రహింప నగును.ఉదా:—అగు ధాతు క్ష్వాస్థ్యరూపము 'అయి' అనునది. అగుధాతు గకారము వకారము కాఁగా (బా. ఆధ్వి. ౨౭ సూ.) 'అవు' అనుధాతువే యేర్పడును. అట్టి వానికిఁ బ్రకృతసూత్రముచేత వక్రతమాదేశము రాఁగా 'ఐ-ఔ' అనురూపము లేర్పడును. ఘనుఁడయి వచ్చెను = ఘనుఁడై వచ్చెను. అగు = అవు = ఔ, అగుట = అవుట = ఔట. అయిన = ఐన. అయిరి = ఐరి. అయితివి = ఐతివి. అయితిరి = ఐతిరి. అయితిని = ఐతిని. అయితిమి = ఐతిమి. అవుచున్న = ఔచున్న. అవు = ఔ. అవుచున్ = ఔచున్. అవుచున్ = ఔచున్. శబ్దఖండములందు:—కయివారము= కైవారము. సయించు = సైఁచు. సయితము = సైతము. అయిదు = ఐదు. కయిదువు = కైదువు. కయిత = కైత. దయివాలు = దైవాలు. రవుతు = రౌతు.

చవుతి = చౌతి. చవుకము = చౌకము. గవుసెన = గౌసెన. తవులు = తౌలు. నవు = నౌ. సవురు = సౌరు. కవును = కౌను. జవుకు = జౌకు. దవ్వు = దవు = దౌ. మొ. విపరీతస్థితికి:—కై = కయి. కైక = కయిక. వైవము = (వైఅము = వైయము) దయ్యము. యావనము = (జావనము = జవ్వనము) జవ్వనము. మొ. ప్రయోగములు:—క.....ఎఱుంగ నా కర్తిత్వం। బయినది నలుగురు శార్ఙ్గకు। లయు మోహిణి మెట్లు నిర్మలజ్ఞాన నిధీ. (ఆది. ౪ ఆ. ౨౯ర.) ఉ.....అశేష రా।జావలిలోన నత్యధికులైన సపత్నుల పేర్మిం జూచి యేఁ। జూవె సహింప నోపక కృశుండ వివర్ణుండ నైతి నెంతయున్. (సభా. ౨ ఆ. ౧౧ర.) ఉ..... ను। గ్గెరుధిరంబులో మునుఁగ నానిన యేనిక పిండు పఱ్ఱుల్. (ద్రోణ. ౧ ఆ. ౨౩.) క.....సంశ ప్తకు లె। ల్లి రొకొ యాతని పరాక్రమాతిశయమునన్. (ద్రోణ. ౧ ఆ. 3౦౯.) క.....।రే నిద్రించుఁ బ్రభాతం। బైనన్ మేల్కాని..... .....(ఆను. ౧ ఆ. 3౨౨.) క. ప్రియభక్తుండవు.....భక్తుం। డయి వర్తిం తా మిభుకడ। ..... (ఆను. ౧ ఆ. 3ర౭.) అవు = ఔ:—క. కవదొనలును గాండీవము। నవల నిడం బనుష ముంద రరదము డిగు మే। ను విదప డిగియొద శుభకర। మువునివ్విధ మట్లు సేయు మునుడు నతండున్. (శల్య. ౨ ఆ. 333.) క. అనవుడు నందఱు నోఁగా। కని సంతస మంద నధిపుఁ డభిషేకించెన్. (ఉద్యో. ౪ ఆ. ౧౪౧.) ము. ఎనయన్ లోకగురుప్రశ స్తిగల నీ యిల్లాల నైకాంత వ। ర్తనలం బర్వుచు నుర్వి మానవతులన్ ధన్యస్థితి న్మించి యొ। ప్పిన నన్నర్హా మె యిట్లనందనుల యాభీలా ర్తి పాల్సేత పా। వన మౌనీశ్వర యింతకంటె నయళోవాదంబులే దెన్నఁగన్. (రాఘు. ౧ ఆ. ౪౯.) (నీ+ఇల్లాలను+వి) (భారశార్థము) లాలన+ఏకాంత (రామాయణార్థ) చ.....అట్టి క। ర్ణున కయి నీకు నేటికి మనోవ్యథ.....(శాంతి. ౧ ఆ. 3౯.) క. నైకా నీ వూనినపని। నై కా నై కందినట్టి.....(అచ్చ. రా. అయో. ౯౪.) ము. దయ నా యాడినమాటఁ గైకొనవు.....(ఉద్యో. ౪ ఆ. ౪౭.) ఉ. వూత మెఱుంగులుం బరురువూప బెడంగులు చూపునట్టివా। కైతలు..... (కవిపితా - ఉత్పలమాలిక) (కవిత = కయిత = కైత) ఉ. కయ్యము.....నా। దయ్యము నెత్తి కోలు.....(ఉద్యో. 3 ఆ. ౬౭.) వైవమ్ = (వైయమ్ = దయ్యము) సీ. ఎలజవ్వనంబున విలసనమును, (ఆది. 3 ఆ. ౨౭.) (యావనము = జావనము (దొవువంటిది) = జవ్వనము.) ఉ. నావుఱు.....దొ। దొవుల నిల్పి. (శై. ౨ ఆ. ౫౧.) ము.....।దవులం బాతెన బట్టి కెద్చిరి.....(ఉ. హరి. ౧ ఆ. ౬3.) సీ. అన్నువ కొఁదీఁగ యందంబు మది నిల్పు. (ఆది. 3 ఆ. 3౮.)

ఆచ్ఛికంబులం దయి యవులకు వక్రతయంబులు బహు
బాలవ్యా. ళంబుగా నగు. ౧౦3.
3౪3 I విష. అయిదు = ఐదు. అయిరేని = ఐరేని. అవుడు = ఔడు.
గవుసెన = గౌసెన.

సంజీవని. 3౪3 I విష:—'అయి' అనుశబ్దమునకుఁ గాని యట్టి శబ్దభాగ మునకుఁ గాని 'ఐ' అనునదియు, 'అవు' అనుశబ్దమునకుఁ గాని యట్టి శబ్దభాగ మునకుఁ గాని 'ఔ' అనునదియు బహుళముగా నాదేశము లగునని తాత్పర్యము. బహుళగ్రహణముచే 'ఐ-ఔ' లకుఁ గ్వాచిత్కముగా 'అయి-అవు' అనునవి వరు సగా నగుగని గ్రహింపవలయును. 'ఆచ్ఛికంబులందు' అనుటచేత సంస్కృతసమ ములం దిట్టి మార్పు కలుగనేరదని తాత్పర్యము. ఉదా:—దయిత (ప్రియురాలు.). దైత్యుఁడు (రాక్షసుఁడు.) భవుకము (మంగళము) కవులు (కవీంద్రులు) కైకయి (కైక.) మొ. సూరి యుదాహృతుల కర్థములు. ఐదు = పంచసంఖ్య. ఐరేని = బచ్చెనపని చేసిన పెండ్లికుండలు. అవుడు = పెదవి క్రిందిచోటు. గవుసెన = వీపై మొదలగువాని మీఁది యొఱ.

ప్రాకృతమునందును నిట్టి మార్పు గలదు. "దైత్యాదిష్వ్ఞి. (౧ పరి. 3౬ సూ.) దైత్యః = దఇచ్చో" (ప్రాకృతప్ర.) "పౌరాది ష్వఉ. (౧ పరి. ౪౭ సూ.) పౌరః = పఉరో," (ప్రాకృతప్ర.)

బహుళగ్రహణముచేఁ గొన్నియొడల నియ్యది వర్తిల్లక పోవచ్చును. 'తగు= తవు మాటలు' అనుచో "తౌమాటలు" అనురీతి ప్రయోగములు చూపట్టలేదు. 'అయి యవు'లను ద్వంద్వమునందలి యకారాగమము సాధువుకాదని తోఁచెడిని.

కలుగున కస్తగ్రర్థంబునందు లట్టు పరంబగునపుడు కల
యగు. ౧౦౪.
బాలవ్యాకరణ ప్ర. కలఁడు - కలరు - కలదు - కలవు. మ. కలవు -
వివరణము. కలరు. ఉ. కలసు - కలము.
3౪౪ విషయము. త్వర్థంబునం గలాదేశంబు విభాష నగు. ౧౦౫.
ఎడి యొడులకు లోపం బిట నిత్యంబు. కలవాఁడు -
కలుగువాఁడు.

సంజీవని. 3౪౪ విష:—కలుగుధాతువునకుఁ బ్రాప్తగ్రర్థము సంతతము గలదు గాన నట్టియర్థమున 'కల' అను నాదేశము రాదనియు "అస్తగ్రర్థమునందు" మాత్రమె కలాదేశంబు లట్టు పరంబగునపుడు వచ్చుననియు సూరి యాశయము నెఱుంగునది

లిట్టు మున్నగువానియందు "కలిగెను - కలుగును" మున్నగురూపములె య స్థార్థమునందు సయితము కల్గునుగాని కలాదేశంబు రాదు. కలుగు+లట్ = కల+లట్ = కల+డుడ్ = కలఁడు బా. క్రి. ౧౩ సూత్రమున 'ఉదంతంబునకు' అని చెప్పుటం జేసి 'కల' అను నదంతంబునకు 'ఉన్నానుబంధము'ను బా. క్రి. ౧౪ సూత్రము చొప్పున 'చు'వర్ణకంబును రానేరవుగాన 'కలచున్నాఁడు' మున్నగు ననిష్టరూపములు కల్గనేరవు. సీ... .....ఆ-వె. ఇది వడిఁ । గలదు మనసుకంచె గాడ్పుకంచె (ఆది. ౧ ఆ. ౧౧౫). ఇట 'కలాదేశము' నచ్చుటచేఁ ఉన్నానుబంధము, 'చు'వర్ణకము, 'ది'వర్ణకమును రాఁబయ్యెను. కలదు=లిగియున్నదని యర్థము. ఇదియుఁ బ్రాప్తార్థక లడ్రూపమె యనఁదగును. ప్రాప్తి ప్రభృత్యర్థములందును సూరి విధింపకున్నను 'కలాదేశము' చూపట్టుచున్నది. శ. ముగఁటిమిఁ గలఁ డసియొడు న। మ్మిగఁ జూచుచు నుండు విషము మ్రింగినయేనిన్ (ఉద్యో. ౧ ఆ. 3౧౫). (ముగఁటిమిని గలవాఁడని యర్థము. సీ.....ఆ-వె. కరుణఁ గలుగుమమ్మ కమలనేత్ర (ఆది. ౮ ఆ. ౪). ఇట్లు కలుగుధాతువునకుఁ బ్రాప్తార్థమును నన్నయయె ప్రయోగించెను. లట్ పర కత్వమున 'కలాదేశము' నిత్యమగుటంజేసి 'ధనలాభము కలుగుచున్నది' మున్నగు నెడల 'కలుగుచున్+ఉన్నది' అనురీతిని రూపసాధనమును జేసికొనవలయును. ప్రాప్తార్థక ప్రయోగములు:—క.....జ్ఞానము । గలఁడేనిన్ భాలుఁడైనఁ గడువృద్ధుఁ మహీన్ (ఆర. 3 ఆ. ౨౪౮). సీ.....ఆ-వె. తల్లి పనిచె నని యధర్మువు నేయంగ । నగునె యొయ్యక గలరె మగువలెందు (ఆది. ౩ ఆ. 3౪). క. అమితంబగు మితాతపము మ । హిమ యొయ్యఁగక చుట్లు చేసె నిది దీని సహిం । పుము దయమైన్యనిరో । ధము వాపుము యొయ్యక గలరె తరుణులు ధరణిన్ (ఆర. 3 ఆ. ౧౪౧). ఉ. పాడియు సత్యముం గలరు పాండు తనూజులు.....(భీష్మ. ౩ ఆ. ౨౬౦). సీ.....యుహిత విభవ । ఖని యగు శిశుపాలతనయుండు దోర్దర్ప ధుర్యుండు ధృష్టకేతుండు సమర తే-గీ. లంపటుండు శిఖండియు లావు లెంపు । గలరు నీయెడ నసుర క్తి గలరు సాలఁ । బెంపుగల రుక్కుమట్టిన లెంపుగలరు । కోరి పతులుగఁ జేయు మహీ హీణులకు (ఉద్యో. ౪ ఆ. ౧౦౯). సీ.....వల్మీక మాత్ర పర్వతము నెత్తి । కొని లావు గలఁడు వీఁడన నేడు దివసంబు, లునికి (సభా. ౩ ఆ. ౪౧). (చూ. ౩౧౦ VIII విష). (కలవాఁడు = కలఁడు - తచ్ఛబ్ద వాలోపము). పయిప్రయోగములనుబట్టి య స్థార్థ మాత్రముండె కలాదేశ మనుసూరిసూత్రము సరికాదు. కలాదేశ విషయమున నీవఱకు ఱఁట విషయము నందును ౩౧౦ VIII విషయమునందును 3౦౧ విషయమునందును ప్రయోగములు విపులముగాఁ జూపఁబడియున్నవి.

ప్రాప్తార్థక సకర్మక కలుగు ధాతురూపములగు "కలవాఁడను - కలవారము - కలవాఁడవు - కలవారరు - కలవాఁడు - కలవారు - కలఁడు (= కలవాఁడు) కలరు (= కలవారు)" అనురూపములు నన్నయ సమ్మతములు. అప్రాప్తార్థక కలుగుధాతు రూపములగు "కలఁడు - కలరు - అదికలదు - అనికలవు (అమహత్కృష్ణ)" అను రూపములును నన్నయ ప్రయుక్తములు గలవు. కాని "కలను - కలము - కలవు (నీవు)" అనురూపములు నన్నయభారతభాగమునఁ గన్పట్టలేదు. అట్టివి తిక్కనామల గ్రంథములలోఁ గన్పట్టుచున్నవి. అట్టి 'కలను - కలము - కలవు' అను వానికిఁ బ్రాప్తార్థకత్వము లేదు. "కలఁడు కలరు" మున్నగువాని సాహచర్యపు భ్రమచే ముద్రణసంస్కర్తలట్టి వానికిని ప్రాప్తార్థకత్వమును బలుచోటులందుఁ బ్రతీప్తము గావించి యున్నారు. క. నేరుపు గలనసుచు నహం। కారంబున మిడిసి పడితి. (హరి. వూ. భా. ౫ ఆ. ౩౮౭.) ఇందు 'కల నసుచు' అనుచో 'కల దనుచు' అనియే కవి ప్రయుక్తపాఠ మనందగును. ప్రాచీనకవులు 'కలవాఁడను' మున్నగు ప్రాప్తార్థక 'కలుగు'ధాతుజన్య సకర్మక రూపములలోఁ దచ్ఛబ్దవకార లోప వాకార లోపము లను బ్రయోగింతురే కాని డకార రేఫ లోపములు గల 'కలను - కలము - కలవు' అనురూపములను బ్రయోగింతురనుట విశ్వసింపఁదగినది కాదు. అట్టివి ప్రయోగించి రను నమ్మకమును గలిగించు ప్రబలప్రయోగము లు చూపట్టలేదు. కావుననే ఆ-వె. ఒలిమఖుండ దయయుఁ గలవేని. (ఆర. 3 ఆ. 333.) అనుచో "దయయుఁ గల దేని"అనియే నన్నయ ప్రయుక్త మనఁదగునని వెనుక వ్రాయఁబడెను. (౨౯౬ విప.). ఇక్లై 'ఎల్లవారికంటె నెలుక గలవు' (ఆర. 3 ఆ. 322.) అనుచోటను సైతము "ఎలుకగలదు" అనునదె కవిప్రయుక్త మనఁదగునని వ్రాయఁబడెను. (౨౯౬ విమ.). ఇక్లై 'బీరము గలవేని' (ఆర. ౧ ఆ. 30౯.) అనుచో సైతము 'బీరము గలదేని' అని కవిప్రయుక్త మనఁదగును ఆ-వె. కరుణ గలవు మమ్ము గారవంబున సుఖా। స్వి తులఁజేసి తనఘ. (ద్రోణ. ౫ ఆ. ౨౭౦.) కరుణగలవేని. (శాంతి. 3 ఆ. 300.) ఆ వె. భక్తి గలవు. (శాంతి. ౯ ఆ. ౨౬౯.) భక్తి పెంపుగలవు. (ఆను. ౫ ఆ ౯౬౭.) మున్నగు స్థలములందెల్లఁ బయిరీతినె 'కలదు' అనునదియె కవిప్రయుక్తమనియు'వు' వర్ణక పాఠములు ప్రతీప్తఁ గలనియు గ్రహింపఁ దగలేను. ఇంక 'కలాఁడు' మున్నగు వాని వంటిని సాహచర్యపు భ్రమచేఁ బ్రయుక్తము లయ్యెనా యని యాలోచింపఁ దగిన 'కలాను - కలాము కలావు - కలాదు' మున్నగురూపములును బ్రాచీనప్రామా ణికమహాకవి సమ్మతములు గావని యీఁ అంకె వివరీకరింపఁబడెను. (౩౦౧ విమ.). అప్రాప్తార్థ కాకర్మక కలుగు ధాతురూపములు 'కలఁడు-కలరు-కలదు - కలవు - కలను-

కలము - కలవు. (నీవు) కలకు' అనునవి ప్రత్యేకముగాఁ బ్రయోగింపఁబడును. అందును "కలను - కలము - (నీవు) - కలవు = అనువానికి నన్నయ ప్రయోగములు చూపట్టలేదు. తక్కినవాని ప్రయోగములు. 3౦౧ విషయమునఁ జూడఁదగును.

౧౦౫ సూ. వ్యాఖ్య:—త్రర్థంబునన్=తృచ్ ప్రత్యయార్థమందు. సంస్కృతమున, "తృచ్" ప్రత్యయము కర్త్రర్థకము. 'కలవాఁడు' అనునది వర్తమానార్థక విశేషణ మన్నను ననవచ్చును. పూర్వసూత్రమునుండి యస్తి అర్థమునంచని యను వృత్తి కల్గును గాన నస్త్యర్థక కల్గు ధాతువునకు లట్టు పరమగునపుడు నిత్యముగాఁ గలాదేశ మగుననియు "త్రర్థమునఁదు వికల్పముగఁ గలాదేశ మగుననియు సూరి తాత్పర్యము. ఉదా:—కలవాఁడు - కలుగువాఁడు. బా. క్రి. ౪౪ సూత్రము చొప్పున 'తృ'వర్ణకార్థంబున వచ్చెడి "ఎడి - ఎడు" అనునవి బా. క్రి. ౪౫ సూత్రములోని బహుళగ్రహణముచే 'కలుగు' ధాతుస్థలమున నిత్యనుగా లోపించునని "ఎడి యెడులకు లోపం బిట నిత్యంబు" అను సూరి వివరణమునకుఁ దాత్పర్యము. సిద్ధద్వంద్వము గాన 'ఎడ్యెడు'ల కని వచించుట యుక్తము. క.....ఏ। ర్పడ జగములు గ్రమ్మఁగ గలి। గెడు నప్పుడు సూచెదవు వికృతి రహితుఁడవై (ఆర. ౪ ఆ. ౨32). అను రీతిగల ప్రయోగము విరోధించుచున్నది. "ఎడి యెడులకు లోపం బిట నిత్యంబు" అనుచోటి 'ఇట' శబ్దంబునకు "కల" అనుదానిపట్టునసే యని యర్థము చేయుట మన్న సూరి "కలిగెడువాఁడు-కలిగెడివాఁడు" అని యుదాహరింపక 'కలుగువాఁడు' అని మాత్రమె యుదాహరించెను. క.....కడపెకఁ। గరము నియతి నింకఁ గలుగుకాలము వత్తా (ఆశ్వ. ౧ ఆ, ౧౭౨). సీ. గుణవంతులగుచున్న కొడుకులు గలవాఁడు (ఆది. ౮ ఆ. ౩౫). సీ.....దైవసుపదగలవారలఁ బాండవవరులనేమి। (ఆది. ౮ ఆ. ౨౧). క. బలహీను లయినవారలు। బలవంతుల నొడుచునపుడు బహుమాయల న। చ్చలమునఁ జేయుట యిందును। గలయదియ జయంబ కాదె కర్తవ్య మిలన్ (సభా. ౩ ఆ. ౧౭౦ ప). ఉ. వాఁడి మయూఖముల్ గలుగువాఁ డపరాంబుధిఁ గ్రుంకె (ఆది. 3 ఆ. ౧౧౩). ప్రాస్త్యర్థక కలుగుధాతువును నిట్టి త్రర్థకరూపములతోఁ బ్రయోగదృష్టగుచున్నది. చ.....భూప్రజఁ గాతు న న్వని। శ్చిత దృఢబుద్ధి గల్గుము (శాంతి. ౩ ఆ. ౩౫3). క. తిరమైన నడవడిం గల। పరిణత చిత్తుండు (శాంతి. ౫౫ ఆ. ౧౫౯).

	అస్త్యర్థంబునకు లజి - మి - క - ని - వడి - వర్ణ
బాలవ్యాకరణ	కంబులు పరంబులగునపుడు లే యగు. ౧౦౬.
వివరణము.	ప్ర - లేఁడు - లేరు - లేదు - లేవు. ము. లేవు -
3౪౫ విషయము.	లేరు. ఉ. లేను - లేము - లేమి - లేక - లేని - లేవడి.

సంజీవని. 3౪౫ విష:— అస్తార్థంబునకున్=అస్తార్థకమగు కలుగు ధాతువునకు (పూర్వతర సూత్రమునుండి 'కలుగునకు' అని యనువృత్తి యగును. లజిప్రభృతి వ్యతిరేకార్థక ప్రత్యయములు పరమగునపుడు 'లే'అనునది సర్వాదేశం బగునని యర్థము. అస్తార్థంబున కనుటచేతఁ బ్రాప్తార్థకంబగు కలుగుధాతువునకు 'లే' అను నాదేశము కాదని సూరి యాశయము. ఉదా:--కలఁగు+లజి=లే+డుజ్=లేఁడు.(బా. క్రి. 2 సూత్రముచే లజి విధింప బడెను). ఇట్లే రు ప్రత్యయాదులు పరమగునపుడును బ్రక్రియ నెఱుంగునది. బా. క్రి. 32 సూత్రముచే మిజియు, 3౯ సూత్రము చేత 'కజి'యు ౪౭ సూత్రముచేత సిజియు, బా. కృ. ౨౨ సూత్రముచేత వడి ప్రత్యయమును విధింపఁబడుచుగాన నాయీప్రత్యయములు పరమగునపుడు కలుగు ధాతువునకు 'లే' అను సర్వాదేశము కలుగునని తెలిసికొని ప్రక్రియ నడపునది. సూరి యస్తార్థకమునకు మాత్రమె యని వచించెనుగాని ప్రాప్తార్థ వ్యతిరేకము నందును సామర్థ్యార్థ వ్యతిరేకమునందును నీయాదేశము కవిప్రయుక్తమగుచున్నది. ప్రయోగములు:—అస్తార్థ వ్యతిరేకము:—ఉ.....సంపద గల్గియు దానికిం దగన్ । సంతతి లేమిఁజేసి యది సర్వము హేయమ కాతలంచి.....(సభా. ౧ ఆ ౧౪౧). క. మాయండు లేని గుణములు । మీ యనురాగమునఁజేసి మిగిలి వెలింగెన్ (ఆర. ౧ ఆ. ౮) ప్రాప్తార్థ వ్యతిరేకము:—క. ధృతరాష్ట్రుండును బుత్త్రులు । ..... । మతి లేరై రింక నేటిమాటలు మనకున్ (భీష్మ. 3 ఆ. ౨౨౭). (లేరు = లేనివారు). వ.....తోలంగి పోవ లావు లేరైరి.....(ఆశ్వ. ౨ ఆ. ౧౫౨). సామర్థ్యార్థ వ్యతిరేకము:—ఆ-వె. మన బలంబునందు మంచి మగల్ సాల । గలిగి యాబలంబు గెలువ లేమి । దైవకృతము గాదె.....(భీష్మ. ౨ ఆ. 3౫౨). కీ. నిలువరింపఁగ లేక తఁడుటయును (ద్రోణ. ౫ ఆ. 3౨౮). సకర్మక కలుగు ధాతురూపములగు 'కలసు-కలము - కలవు' అనువానిని నన్నయ తిక్కనలు ప్రయోగింపనట్లు వాని వ్యతిరేకరూపములగు 'ఎఱుక లేనె - నిలుపు లేవ' అనురీతి వానిని బ్రయోగింప రనియు నవి ముద్రణములందున్నచోఁ బ్రతీప్తము లనియు నెన్న నగును. ఆ-వె. అంతయెఱుక లేనె (ఆర. ౧ ఆ. ౨3౧). (లేనె=లేనిదానానా!) ఇట "అంత యెఱుక లేదె" అని కవిప్రయుక్త పాఠ మనఁదగును. తే-గీ.....నీవును మున్ను వోలె । నిలువరింపంగఁ దగియెడు నిలుపు లేవ.....(ద్రోణ. ౫ ఆ. 3౨౬). "ఇటనీకును..... । .....నిలుపు లేద" అనియె కవిప్రయుక్త పాఠ మనఁదగును. అస్తార్థ వ్యతిరేకమున "లేను - లేము - లేవు - లేరు" మున్నగునవి ప్రాచీనులచే యథారాళముగాఁ బ్రయోగింపఁబడును. క. భూవరులెల్ల నొక్కట । ద్రోవ

దిక్కై తొడరి యతనితోఁ బెనఁగి కడుం। జేర సెడి పోవునప్పుడు। నీ వచ్చుటఁ గలవో లేవో నిక్కము చెపుమా (విరా. ర ఆ. ౩౧౧). లేవడికి సుగాహ్యాతులు:— చ.....లే। వడి యగు నీచకాంతయెడ వారక యాసలు పాఁగ నిట్లు పె। క్కొడ లను.....(శాంతి. 3 ఆ. ౧౬౭). బా. గు. ప్ర. వ్యాఖ్యలో 'లేవడి' అనుదానికి భారతేతర ప్రయోగములు చూపఁబడి యున్నవి. ఉ. లేవడియైన భుక్తి గొని లేవడిగం బడ దకలింతయునిన్ (పాండు. ర ఆ. మొ. (బా. గు. ప్ర. 3ర్ర పు. ద్వి. ము).

వ్యతిరేకంబుగంబు వలచున కొల్ల విభాష నగు. ౧౧౭.

బాలవ్యాకరణ ప్ర. - ఒల్లఁడు - ఒల్లరు. ఒల్లది - ఒల్లవు - ము.
వివరణము. ఒల్లవు - ఒల్లరు. ఉ. ఒల్లను - ఒల్లము. ఒల్లమి -
3రఓ విషయము. ఒల్లక ఒల్లని. పఱుంబున వలనఁ డిత్యాది. ఒల్లమి కొల్లఁబాటని ప్రయోగంబులు గానంబడియెడి.

సంజీవని. 3రఓ విషఁ:—వ్యతిరేకార్థము వాచ్యముగునప్పుడు 'వలచు' ధాతువునకు వైకల్పికముగా 'ఒల్ల' అను సర్వాదేశ మగునని యర్థము. "వలచు. యు. దే. అ. క్రి. వాసనగొట్టు....., గమగమ వలచు చొక్కపు జవాది. (స్వా. ౩ ఆ). వై. స - క్రి. కోరు - దాని విపఁగ వలతు. (భార. ఆది. 3 ఆ). ౩ కామించు." (శ. ర). "వలచు = కోరు - వల్గ్" (వై దీ). "వల - వల్ల - సంవరణే - సంచర ణేచ" (సి. కౌ. తత్వబోధినీ సహిత. 3౫౩ పు) అను ధాతువునుండి వలచు ధాతువు జనించినదని వైకృత దీపికాకారుని యూహయిము. 'కోరు - కామించు' అను నర్థములుగల వలచు ధాతువునకు వ్యతిరేకార్థము వాచ్యముగునప్పుడు 'ఒల్ల' అను సాదేశము వైకల్పికముగ నగునని యొఱుంగనది. ఉదా:—వలచు = లజి = ఒల్ల+డుజ్ = ఒల్లఁడు. ఇట్లె తక్కినవాని ప్రక్రియ నరయునది. ఒల్లాదేశము రాని పక్షమున వలచు+లజి (బా. క్రి. 2 సూ). వలచు+డుజ్ = వలవఁడు. బా. క్రి. ర్ర సూత్రము చొప్పున వలచుధాతు సిద్ధ చకారమునకు వకారాదేశము వచ్చెను. మఱియు బా. క్రి. ౨౦ సూత్రముచొప్పున 'వలచు' అనుదానిలోని 'ఉ'కార మకార మయ్యెను. బా. క్రి. 32-3ఓ-ర్ర సూత్రములచే విధింపఁబడిన 'మిజి - కజి - సిజ్' అను వ్యతిరేకార్థక ప్రత్యయములు విధింపఁబడెనని స్మరించునది. ఒల్లఁడు = వలవఁడు = కోరఁడు - కామింపఁడు - మున్నగురీతిని సూరి యుదాహరించినవాని యర్థముల నెన్నునది. ఒల్లమి = వలవమి = కోర కుండుట - కామింపకుండుట. ఇందు 'ఒల్లమి' అనుదానికిఁ బర్యాయముగా

'ఒల్లఁబాటు' అనియుఁ బ్రయోగములు కస్పట్టుచున్నవని సూరి వివరణమునకుఁ దాత్పర్యము. "ఒల్లఁబాటు. ద్వి. వి (ఒల్లమి+పాటు) అపేక్ష లేమి. ఒల్లమి - విణ - అపేక్షింపఁబడనిది. గీ. ప్రాణములు నర్థములు నొల్లఁబాటు నేసి (భీష్మ. ౧ ఆ). (శ. ర). "ఒల్లఁబాటు - వి. (త. ఒల్లామై). (ఒల్లమి+పాటు అని శ. ర) ఒల్లమి - అపేక్షింపమి - ఉపేక్ష - నిరసనము.....విణ - అనపేక్షితము - ఉపేక్షితము. సీ. యాగాది దుర్లభంబైన దేవత్వంబు నీ కొల్ల-బాటయ్యె నేఁడు సూడ. (నైష. ౪ఆ. ౭౪)." (సూ - రా-ని). పుంఖితోశీముఖచోప్పునఁ ఒల్లఁబాటు శబ్దలోని పూర్వాన్వయ వము 'ఒల్లమి' శబ్దమునిఁ తేలుచున్నది. కాని యిఁదలి పూర్వాన్వయవరుఁ ద్రుతాంత మగు 'ఒల్లన్' అను భావార్థక నిపాత మనుట యుక్తమని యందలి ద్రుతకార్యము లనుబట్టి తోఁచుచున్నది. (౯౦ I విష. విస్తర) ప్రయోగములు:—ఆ-వె. ఎల్లవారు నెఱుఁగ నొల్లని ధర్మువు ! ఱేల నీకుఁ జెప్ప నేల వలసె ! (సభా. ౨ ఆ. ౨౭౨). సీ.....ఆ-వె. పూజ్యులైనవాఁ బూజింప నొల్లక ! భీష్ము పసుపుఁజేసి చేల వయితి (సభా. ౧ ఆ. ౧౧), చ. పలవదు వీనిఁయింటఁ గుమువన్ మనకున్ (ఆర. ౨ ఆ. ౩౪౪). క. కావున రావలవ దింకఁ గార్యార్థినివై (ఆర. ౨ ఆ. ౨౦౧). ఉ..... నిను నుగ్గలి నేయఁగ నొల్ల నా పయిం ! గ్రొవ్వెసలార నీవు.....(భీష్మ. 3 ఆ. ౩౨౨). ఆ-వె .. .. ..జయిం డు వట్టికొన్న ! వాని నైనఁ గావ వలతుఁ వలచిన ! నొల్లకున్న నెట్టులొకొ యియుంగ. (ద్రోణ. ౨ ఆ. ౨౯౦). ఉ. ఒల్లరు రాజు దేవు లును నొడ్డులు రాచిన చందనంబు మే ! నెల్ల (విరా. ౨ ఆ. ౨౨౦). ఉ. ఒళ్ళొక వేళఁ బద్మముఖు లొల్లమి సేయుచుఁ .....(మను. 3 ఆ.) ము .. .. నేఁడును నుల్లంబున నొల్లఁబా టొలసె నెట్లుం బూని యిమ్మేపయిన్ (హరి. ఉ. భా. ౫ ఆ. ౧౮౨. సూ. రా. ని). "ఒల్లమి కొల్లఁబాటని ప్రయోగంబులు గానంబడి యొడి" అనెడి సూరివాక్యమును విమర్శించురీతిగ గుప్తార్థప్రకాశికాకర్త యిట్లిందిరీతిని వ్రాసెను. "ఇట నొల్లమియొక్క యర్థముకంటె విశేషంబు గలదు. ఒల్లమి = అపేక్ష లేమి. ఒల్లఁబాటు = అపేక్షింపఁబడనిది. అని కర్తార్థము" (బా. గు. ప్ర. 3౯౯ పు. ద్వి. ము.) గుప్తార్థప్రకాశికాకర్త పాటు శబ్దముబట్టి భ్రమించి కావల యును 'ఒల్లఁబాటు' అనునది కర్తార్థకమని వ్రాసెను. దీని కుదాహరించిన పద్యము:—తే-గీ. ఎవ్వరికిఁ గాఁగ ధరణీయు నెల్ల సుఖముఁ గోరెదము వార లందఱు వీరె వచ్చి ప్రాణములు నర్థములు నొల్లఁబాటు నేసి ! కయ్యమునఁ జావ నఱుముట గంటిగాదె (భీష్మ. ౧ ఆ. ౧౮౨ ప) ఇందుఁ బ్రాణములను నర్థములను 'నొల్లఁబాటు = ఒల్లమి' చేసి యున్నారను రీతిని గర్తృర్థము వెలయుచుండఁగాఁ గర్తార్థమని గుప్తార్థప్రకాశికా

కర్త యొట్లు భ్రమించెనో తెలియకున్నది. "వూయు = వూచు, కాయు = కాచు, వైచు = వేయు," అను రీతిని గొన్ని చాంతధాతువులు యాంతములుగా సంయి తము ప్రయోగింపఁబడుట గలదు. అట్లె వలచు ధాతు యాంతరూపము 'వలయు' అని యేర్పడెనా? యని యాలోచింపవలసి యున్నది. కాని వీనికిఁ గొంత భేదము గన్పట్టుచున్నది. 'వలచు = కోరు - కామించు'. అనుచొప్పున వలచు సకర్మకము. 'వలయు = ఇష్టపడు'. అనురీతిని 'వలయు' అనునది యకర్మకము. ఇతీయు వలయు ధాతువు నూన్య క్రియ.భూత తద్దర్థ వ్యతిరేకార్థములలోఁ గొన్ని పురుషవచనములలో మాత్రమె ప్రయోగము కన్పట్టుచున్నది. వలచు ధాతువు పూర్ణక్రియ. ఎల్ల పురుషవచనములందును ప్రయుక్తమగును. కాని వలయు ధాతు వ్యతిరేకార్థక రూపమగు 'వలదు' అనునదియు వలచు ధాతు వ్యతిరేకార్థక రూప మగు "వలవదు" అనునదియుఁ ప్రయోగములందుఁ బర్యాయములుగఁ జూపట్టు చున్నవి. చ. వలవదు వీనియింటఁ గడుపన్ మనకున్.....(ఆర. 3 ఆ. 3రర). క .....। కావున రా వలవ దింకఁ గార్యార్థినివై (ఆర. 3 ఆ. 3౦౧). చ. వల దని యొంతసెప్పిన వాఁడివై కడు వేగపాటుమైఁ। బలుఁబు నెల్లెడం దొడరఁ బాతెదు.....(విరా. 3 ఆ. 3౬౦). తే-గీ ....నీవ నుక్తాహివి గాఁగ వలదు. (ఉద్యో. 3 ఆ. ౪౧). పై ప్రయోగములలో 'వలవదు' అనునది వలచు ధాతురూపమె యయ్యు నవినశ్చిత కర్తృకమై యకర్తృకముగ 'వలదు' అను వల యాది క్రియకుఁ బర్యాయ మనఁదగిన రీతిని (బా. క్రి. ౧౩౨) ప్రయుక్త మయ్యెను. శబ్దరత్నాకరమున వలయు శబ్దమునుఁ గ్రింద "ఇది వలయునా? వలవదు" అని యిట్లుదాహరింపఁబడెను "వ్యతిరేకార్థక మువర్ణకంబు పరంబగుచో వలయు 'యు'వర్ణంబునకు లోపంబగు. ఉదా:—వలదు .....వలదునకు, వల్దు - వద్దు అని రూపాంతరములు గలవు" (గణ. 3౫౦ సూ. క్రియా). ఇట్లు 'వలదు' రూపము గాఁగపతవివరణమున సాధింపఁబడెను.

భూ గమి క్రియయో రస్తే। ఘటకాభ్యా మిరుచ్యతే।
ఉభయత్రాపి భవతి। రశ్యాతు వ్యతిరేకిణీ। అన్యా
భ్యాం ప్యర్థ ఘటకా। స్యాన్య దనేకార్థకాపిచ। క్వచి
ఽస్మయా దర్థవిశేషస్య। వివక్షాపి న దుష్యతి। క్వచి దర్థ విశే
థర్వణీయము. షేచ। రూఢ్యా విశ్రాన్తి రుచ్యతే। క్వచి ద్రూఢ్యాపి
3రఁ విషయము. సాధుత్వం। దృశ్యతే కవిభాషితే (అహో. ౫౦౨).
అన్వయస్యాపి గమ్యత్వం। రూఢళ బ్దేషు కుత్రచిత్।

క్వచి దర్థవిశేషేతు । పున రర్థ సమూగమః । పున
ర్నిష్ఠారణాదన్యాత్ । క్వచిదిష్టో న వర్ణకాత్ (విగ్రహ).
క్రియా. ౩౩ మొ. ౩౬). (అహో. ౫౦౩ ౫౦౫ పుటలు).

కల్పతరువు. 3౪౭ విషఃఃః

గాచేత నుపదేశంబుఁ గొన్నవారికిఁ బనిచేయుంగాక.....(ఆది. 3 ఆ. ం3ఎ. వచనము.) సీ .....నాథలుకుల కెవ్వరుఁ బ్రతివచనం బేల పలుకరైరి. (సభా. 3 ఆ. 2ర్ర). సీ... .....ఆ-వె .. .. ..వగలిది రేయిది । యని యొలుంగనైతి మన ములోన. (ఆర. ం ఆ. ంరా). చ .. ..తద్విరహితమ్మగు కామ్యక మొప్ప దయ్యెడిన్ (ఆర. 3 ఆ. ఈ). క ....కారణ మిది । యగునని యేర్పఱుప నేరనయ్యెద నెట్లున్ (విరా. ఫి ఆ. 30ఓ) ఆ-వె .. ..రాజరాజు పీనుంగుఁ గన్నారఁ । గాఁగ బడయ మైలిమేఁ కృష్ణ (ఉద్యో. 3 ఆ ంం2) తే-గీ. కాన నీఁ జాలనయ్యెద వీని నేను (ఆర. 2 ఆ. 3ఓర). చ. నిను నొక యఱమాత్రుఁడుగ నే మది నమ్మఁగ నేరనయ్యెదన్ (ఆర. 2 ఆ. రఓం). చ..... ..చెప్పఁగ నిప్పు డు నేరనయ్యెదన్ (ద్రోణ. ం ఆ. 3ఓఈ). ఉ నమ్మఁగ నేరనయ్యెద వినం గడు నక్కఁజ ముట్టులేల.....(ద్రోణ. 2 ఆ. రఓ). తే-గీ. అం దెవ్వఁడేనియు మీకు నెగ్గ । లాచరింపనివాఁడు లేఁడయ్యెనయ్య (స్త్రీ. ం ఆ. ం2ం) తే గీ.....కొంద తెలుగఁ జాల । రయ్యెదరు సూడు..... (స్త్రీ. 3 ఆ. 23). సీ .... తే-గీ. బుద్ధి గైకొనదయ్యెడు సిద్ధముఖ్య (శాంతి. ం ఆ ఓ). సీ .....పెంపు సుతు వెలయఁంపదయ్యె (శాంతి. ం ఆ. ంఓ). చ..... ఆ । హవమున కొల్ల నయ్యెద (అశ్వ ర ఆ 2). చ... . ..కానన । మ్మెద దశకంధరుం డిచట నెచ్చట లేఁడు (నిర్వ. ఓ ఆ. ం30). సీ ..... .తే గీ .... ..అది విన్నవింపఁగ నైతి నిప్పు । డు (హరి. ఉ. భా. ర ఆ. ంఈ).

అన్వయశ్చేతి:—ఆన్వయాభ్యాపి=మతిశొన్ని ధాతువులు సైతము, అర్థఘటకాఁ= అర్థవిశేష ఘటకములగుట గలదు, అనేకార్థతాపిచ = ఒక్కొకటి యనేకార్థములు గల దగుటయుఁ గలదు. ఉదా:—చేయవలయును - చేయరాదు - చేయవలదు - చేయఁగూడదు. ఈరీతిగ వలయాద్యులు నుజ్యతములమీఁద నిల్చునపు డా నుజ్యం తము భావార్థక మగును. ఇట్లె చేయఁదగును - రఱీంపఁదగును - మొ. సముద్రము దాటఁగలఁడు - దాఁటలేఁడు - దాట శక్తుఁడు - దాఁటఁజాలఁడు - దాఁటవచ్చును - దాఁటఁజాలును - మున్నగురీతిని గొన్నియెడల సామర్థ్యాద్యర్థ విశేషములు బోధ్య ములగును. సంపూర్ణము కావచ్చును, ఆచేసు పండఁబాతెను - పండవచ్చెను- ఎండఁబాతెను - చేయఁబోయెను - వ్రాయఁబోయెను. ఇట్లు కొన్ని చోట్ల నారంభ, సిద్ధ ప్రాయతాద్యర్థములు బోధ్యము లగును. ఒనరఁజేయుఁను-చదువఁజేసెను. వ్రాయఁ జేసెను. మున్నగుచోటులందుఁ ప్రేరణార్థము వాచ్యమగును. చదువఁజూచెను- వ్రాయఁజూచెను మొదలగుస్థలములందు యత్నాద్యర్థములు బోధ్యములగును.

చేయవలయును మున్నగు చోటులందలి నుజి భావార్థకమని యీవఱకు వివరింపఁ బడెను. (30౯-30౯ I విభ). చెప్పకపోతిని = చెప్పవైతిని. చెప్పకపోఁడు = చెప్పను. రాకపోఁడు = వచ్చును. లేకపోదు = ఉండును. చేయకపోయెన్ = చేయఁడయ్యెను. ఇట్టి జంటశబ్దములు వివిధము లర్థనిశేష ఘటకము లగునని యొఱుంగునది. తెలుగు ధాతుప్రేరణ రూపసమవాదము తెంచుధాతువు కొన్ని ధాతుపులపయిని నిల్చి యర్థనిశేష ఘటక మగును ఈ జంటశబ్దములు దాగమా దేశలోపాదికమును గవిప్రయోగానుసారముగ నెన్ననగును. తెచ్చునకు వలెనె యీతెంచు ధాతువు నకును ముత్పరకత్వమున 'తే - తేరు' లగును. ఉదా:—తాఁకుదెంచు - నెగయుదెంచు . అగుదెంచు - చొత్తెంచు (చొచ్చు+తెంచు) వీతెంచు (వీచు+తెంచు) నడతెంచు (నడచు+తెంచు) పుత్తెంచు (పుచ్చు+తెంచు) తోఁతెంచు (తోఁచు+తెంచు) తోఁతేఁక్-తోఁతేరన్ మొ. ఇట్టియొడల నున్న "తెంచు" అనునది స్వార్థఘటకమె యనఁదగును. వీతెంచు (వీఁగు+తెంచు). వీఁగుదెంచు - చనుదెంచు. అరుగుదెంచు - అరుదెంచు - మున్నగుచోటులం దీగత్యర్థము లాగమనార్థకము లగుచున్నవి. వీతేరన్ = రాఁగా. వీతేఁక్ = రాఁగా - మొ. కద - కదవు - కదన్న - కదవన్న - కదే - మున్నగునవి నజ్యంతాదులపై నిల్చునపుడు ప్రార్థనాద్యర్థములు బోధ్యము లగును. ఉదా:—రఱింపఁ గదన్న - రఱింపఁ గదవమ్మ - రఱింపఁ గదవయ్యా - రఱింపఁగదే - రఱింపవుగదా - రఱింపవుగద - మొ. (సూ. 30౯ IV. V విభ)

స్వాదనేకార్థతాఽపిచ:—"కాని కాక యో రన్వయే బహవో రూప (అర్థ) విశేషా దృశ్యన్తే. పోయెంగాక - పోఁగుత్తునే - నీ విచ్చినంగాక కల్గునే .....వచ్చిన వచ్చుగాక - పోయినఁ బోవుఁగాక .. .. ." (అహో. ౫౦౮ పుట). వాఁడు వచ్చెనుగాని ప్రయోజనము లేదు. దానినిగాని దీనినిగాని నాకిమ్ము, నీవు వచ్చినం గాని కార్యము నెఱవేఱదు - మొ.

క్వచిత్.....విషయ:—క్వచిత్ = ఒకప్పుడు, అర్థనిశేషస్య = అర్థవిశేషమునొక్క, విషయాపి = విషయమయ, న దుష్యతి = దోషముకాదు. ఉదా:—"అతఁడుపోక యిదికాదు. అతఁడు రాక యిది కూడదు. అతఁడు వినక చదువఁడితఁడు ఇత్యాదౌ పోకున్నన్ - రాకున్నన్ ఇత్యాదయర్థస్య విషయో క్రియతే." (అహో. ౫౦౮ పుట). 'పోక - రాక' మున్నగు చోటులందు 'ఉన్నన్' మొదలగు రీతి నధ్యాహారముచేసికొని సమన్వయించికొనవలయును. నీవు రాకుండు మున్న=నీవు రాక మున్న (30౯ I విభ). ఇట్లు 'ఉన్నన్' ఉండు, మున్నగువాని యర్థమునకు విషయ మగల్గునని తాత్పర్యము.

క్వచి దర్థ విశేష ఇత్యాదిః—క్వచిత్ = ఒకానొకచోట అర్థవిశేషేతు=అర్థ విశేషమునందును, రూఢ్యా = ప్రసిద్ధిచేత, విశ్రాన్తిరుచ్యతే = అర్థవిశ్రాంతి గల్గును. ఉదాః—చదలు కానుపు (గాలి), గాలి మేసరి (పాము), నీటిపుట్టువు (అగ్ని) ఖించు విలుకాఁడు=తియ్య విలుకాఁడు=(ఖున్నథుఁడు) - మొ. సంస్కృతమునఁ బంకజాది శబ్దములు యోగరూఢము లయినట్లు యిట్టిని కవిసమ్మతము లగునని తాత్పర్యము. వ్యుత్పత్త్యర్థ మర్థ్వాయి యున్నది యౌగికార్థము. అవయవార్థ సూచ్ఛ్రి గలది యౌగికము. ఉదాః—కర్త = చేయువాఁడు. పాచకుఁడ = వండువాఁడు. కేవల ప్రసిద్ధిచేఁ జెల్లునర్థము రూఢి. ఉదాః—గోవు. (గచ్ఛతీతి గౌః) యౌగికార్థము కుదురుపడియుండఁడు పెక్కిటిలో నొకట రూఢ మగునది యోగరూఢి ఉదాః—పంకజము (పంక = బురదయందు, జ = పుట్టునది).

క్వచి ద్రూఢ్యా పీత్యాది = క్వచిత్ - కొన్నియెడల, కవిభాషితే = కవి ప్రయోగమునందు, రూఢ్యాపి = కేవల కవిప్రయోగ ప్రసిద్ధిచేత సాధుత్వము, దృశ్యతే=కనఁబడుచున్నది. ప్రకృతిప్రత్యయ విభాగము కుదురుపడని స్థలములందుఁ గవిప్రయోగ ప్రసిద్ధి గల్గునపు డట్టి కవిప్రయోగ ప్రసిద్ధిచేతనే సాధుత్వము నరయు నది. ఉదాః—అవథారు = అవధరింపుము. రూఢశబ్దములు క్వాచిత్కములనియీ కారికకుఁ దాత్పర్యము కాదు. "చూపోపమి ఇత్యాది రూపసిద్ధిస్తు 'క్వచిద్రూఢ్యాపి సాధుత్వం దృశ్యతే కవిభాషితే' ఇత్యుక్తే ర్జ్ఞేయం" (ప్రహో. ౫౧౩ పు) ఇది సరి యగు నుదాహృతిఁగ గన్పట్టదు. "చూపు+ఓపు = చూపోపు = చూడసహించు" అను శబ్దవల్లన నవయవార్థకలిత మగుచున్నది. "చూపోపు ద్వ - అ - క్రి - (చూపు+ఓపు) చూడసహించు... .....న్యతరైకమనందే కీనికిఁ బ్రయోగములు కానఁబడుచున్నవి)." (శ. ర).

అన్వయస్యాపీతి:—కుత్రచిత్ = కొన్నియెడల, రూఢశబ్దేపి = ప్రసిద్ధార్థక శబ్దముల ప్రయోగమున, అన్వయస్య గమ్యత్వమపి=అన్వయము గమ్యమగుటయుఁ గలదు. ఉదాః—చ. వలదని యెంతచెప్పినను వావిగివై .....(విరా. ౩ ఆ. ౨౬౦). 'నీవు తత్తఱపడి పైపాటు చేయువలదసి' అను నన్వయము గమ్యమగు చున్నది. "కొన్నియెడలఁ గర్తృ కర్మ క్రియా లధ్యాహార్యంబు లగు. ఉదాః— .....నన్నుఁజూచి నగరె (జనులు కర్తృ అధ్యాహార్యము)" మొ. (ప్రౌఢ. వాక్య. ౧౪ సూ). "క్రియాన్వయ వాక్యంబులు కొన్ని వ్యంగ్యార్థద్యోతకంబు లగును .....ఉదాః—వాఁడు వచ్చునేని (లేక) వాఁడువచ్చిన వీఁడు వచ్చును. వాఁడు వచ్చునేని (లేక) వాఁడువచ్చిన వీఁడుకాఁడు వీనికి వ్యంగ్యార్థములు: వాఁడు

రాడేని వీడురాడు - వాడు రాడేని వీడువచ్చును....." (ప్రౌఢ. వాక్య. ౯ సూ.) "అతనినింగాని నుతింపము. అతనికిఁగాక శక్యమా మాకు.....ఇత్యాది వా వన్వయమ్ము గిమ్మత్వమ్. అతని నుతింతుముగాని యన్యుల నుతింపము....." (అహో. ౫౦౫ పు).

క్వచిదర్థ విశేషేతు । పునరర్థ సమాగమ ఇతి:—క్వచిత్ = ఒకానొకప్పుడు అర్థవిశేషేతు = అర్థవిశేషము(ం)బు, పునరర్థ సమాగమః = మరల నట్టియర్థము యొక్క ప్రయోగము కలుగుచున్నది. అట్టి ప్రయోగమున, క్వచిత్ = ఒకప్పుడు నిర్ధారణాదర్శనాత్ = 'ఏ'శబ్దాదర్థంబుకఁ బఱు బరముగాను, క్వచిత్ = ఒకానొకప్పుడు, నవర్ణకాత్ = నవర్ణకాంత శబ్దమునకంటెఁ బరముగాను, ఇష్టః = సమ్మతమగును. ఉక్తార్థ పునరుక్తి గల్గునని యర్థము. ఉదా—"చేయనేచేసెన్.....రానేవచ్చెన్. పోనేపోఁగా. చేసెనా చేయును (లేదా) చేయనేచేయుఁడు. వచ్చెనా వచ్చున్ (లేదా రానేరాఁడు) ।" నవర్ణకముకంటెఁ:—"చేసినఁ జేయున్.....అయినంగానిమ్ము. వచ్చిన రానిమ్ము - వచ్చిన రానీ - ఇత్యాద్యి రూపాణ్యపి సాధూని క్వచి దర్థ విశేషేతు।పునరర్థ సమాగమ।।క్వచి న్నిర్ధారణాదర్శనా। తక్వచి దిష్టో నవర్ణకాత్ - ఇత్యధర్వణ వచనాత్ - పునరర్థ సమాగమః - పున ర్థాత్వర్థ సంగతి రిత్యర్థః." (అహో. ౫౦౫ పుట) పైవిషయములలోఁ గొన్నిటిని, మఱికొన్ని విశేషములను సూరి వివరించెను. సూరి విడిచినవానిని త్రిలింగలక్షణ (బాలవ్యాకరణ శేష మనఁదగు) శేషకర్త కొన్నిటిని వివరించెను.

పడఁజి కొను లొకానొకచో స్వార్థంబునం దసుప్రయు

బాలవ్యా. క్తంబు లగు. ౧౯౯.

3౪౭ I విప చొచ్చు - చొరఁబడు, నిలుచు - నిలువఁబడు, కూడు - కూడఁబడు, పండు = పండుకొను.

సంజీవని. 3౪౭ I విప:—(వి. 3౭౧ I చూ). బా. క్రి. ౪౯ సూత్రము చేత 'పడు' జ్యనుబంధము కర్తార్థమునందు ధాతువున కగుననియు, బా. క్రి. ౫౨ సూత్రముచే నాత్మనే పదార్థమున ధాతువునకు 'కొను' అనునది యనుప్రయుక్తమగుననియుఁ జెప్పఁబడెను. కాని యవి కొన్నియెడల ధాతువును స్వార్థమునందే చేరుచుండుట కవిప్రయోగ దృష్టమగుటచే నట్టివిషయము ప్రకృతసూత్రముచే సంగ్రహింపఁబడెను. "చొరఁబడు" అనువానికి 'చొచ్చు' అనియే యర్థముగాని విశేషార్థ మేమియు లేదని సూరిగారె "చొచ్చు = చొరఁబడు" మున్నగురీతి నుదాహరించిరి. చొచ్చు+పడఁజి = చొరఁబడు. 'పడఁజి' జీత్తుగాన ముత్తగుటంజేసి

యది పరమగుచుండఁగా బా. క్రి. ౬౧ సూత్రముచొప్పున 'చొచ్చు' ధాతువునకు 'చొరు' అనునది సర్వాదేశ మయ్యెననియు బా. క్రి. ౩౦ సూత్రముచొప్పున "ఊ" త్వమునకు 'అ' త్వమును బా. క్రి. ౨౧ సూత్రముచొప్పున నుగాగమముసు ద్రుతకార్యములును గలుగఁగా 'చొరఁబడు' అను రూపము సిద్ధించెననియు నెఱుం గునది. 'నిలుచు+పడుజి' అనుచో బా. క్రి. ౮౮ సూత్రముచొప్పున నిలుచు ధాతు సిద్ధ చకారమునకు వకారాదేశమును బా. క్రి. ౩౦-౨౧ సూత్రములచే 'ఉ' త్వ నుగాగమములును ద్రుతకార్యములును గలుగఁగా 'నిలువఁబడు' అను రూపము సిద్ధించును. ఇట్లె యంతటను రూపసాధన ప్రక్రియ నరయునది. పడు+ కొను = పడుకొను. ఇట సాత్మనే పదార్థము లేమింజేసి. బా. క్రి. ౫౩ సూత్ర ములోని బహుళ గ్రహణముచే 'ఆ'గాగమము రాదని యెఱుఁగునది. ప్రయోగ ములు:—గీ. రథంబు । మీఁదఁ గూర్చుండఁబడియెఁ జేయూఁదికొనుచు (భీష్మ. ౧ ఆ. ౧౮౮) (కూర్చుండఁబడియె = కూరుచుండె). క.....ఇ । ప్పట్టణమున మెలఁగి చూడఁబడదే యనఘా (హరి. పూ. ౮ ఆ. ౨౦౪). (చూడఁబడదే = చూడ వలదా). "క. ఇ త్తెఱఁగున సభలోపలఁ । ద త్తఱమునఁ గూడఁబడిన దర్పిత సామం । తో త్తములలోన.....(ఉ. రా. ౫ ఆ). ఆ-వె. జాము పండుకొనెడి జాణ యేది. (విజ)....." (బా. గు. ప్ర. ౪౦౦ పు. ద్వి. ము). (జాము+అ జాముపండు). కొన్నివిషయము లీక్రింపరీతిని ప్రౌఢవ్యాకర్త సంగ్రహించెను.

ప్రౌఢవ్యాకరణ వివరణము. 3౪౭ II విషయము.

అన్నంత క్రియ చేయు యోగంబునం ప్రేరణార్థకం బగు.

ఉదా:—చొక్కుచుఁ జొక్కఁజేయుచు. (కళా. ౭ ఆ). ఉ. కేళీవ్రుఁ డవ్వీరాట్తనువ్రుఁ గృష్ణసమాఖ్యి వహింపఁజేసెనో. (కళా. ౮ ఆ). మొ. (చొక్కఁ జేయు = చొక్కించు. ఇట్లుంతటఁ నెఱుంగునది). (ప్రౌఢ. క్రి. ౧౮).

సంజీవని. 3౪౭ II విష:—అన్నంత క్రియ యనఁగా నుజ్జ్యంతక్రియ. చొక్కఁజేయు = చొక్కునట్లుచేయు = చొక్కించు. భారతప్రయోగములు:— ముద మడఁగించి భూపతి సమాజము నెల్లను నిన్నుఁ గొల్వఁజే । యుదు నని పూని (ఉద్యో. 3 ఆ. ౨౮౦). చ. భీ । ష్ముని నెనకొల్ప సేనలకు ముఖ్యుఁడ వీవని యుబ్బఁ జేసి (ఉద్యో. ౪ ఆ. ౨౦౭). క. నానాస్త్ర శస్త్రచయబడబానలముం గవియఁ జేసి యత్యుగ్రత నే । నేనాళ్ళన యప్పాండవ । సేనాసాగరము నివురఁ జేయుదు

నధిపా (ఉద్యో. ౪ ఆ. ౪౧౬). మ.....నీమనోగ్రంథి యడంగఁజేయ నెన కంబునఁ బూనినవారు (ఆర. ౪ ఆ. ౧౬౦). ఉ. భూమిపు చిత్త మూతురతఁ బొం దఁగఁజేయుటకంటె.....(ఆర. ౭ ఆ. ౧౪). క. వినుత ప్రజ్ఞాబాణం। బున మోహన బాణళక్తి పోఁజేసిన.....(భీష్మ. ౨ ఆ. 3౭౬). క. కాననమున కేగఁజేసి (ద్రోణ. ౫౫ ఆ. ౪౪).

ప్రౌఢవ్యాకరణ వివరణము. 3౪౭ III విష.

వ్యాపారోస్తుఖత్వంబున నన్నంత క్రియలకుఁ బాఱు ధాతువనుప్రయుక్తం బగు. ౧౯.

ఉదా:—సీ. పయిఁ బరామరిక చొప్పడమిఁ బాఠము తప్పి, పండఁబాఱిన పాల మెండఁబాఱె (స్వా.3 ఆ). మొ. (ప్రౌఢ. క్రి. ౧౯ సూ)

సంజీవని. 3౪౭ III విష:—వ్యాపారోస్తుఖత్వంబునన్ = ఒకపనియొక్క యారభించుటయందు. ఎండఁబాఱెన్ = ఎండ నారంభించెను. పండఁబాఱిన = పండుట కారంభించిన. ఆ-వె. ద్రుమ్మరంపు కేఁడు తుది సేరఁబాఱె..... (విరా. 3 ఆ. ౧3౧).

ఇట్లు నుజ్యంతమునకు 'ఉండు - పోవు - కలుగు' మున్నగునవి యను ప్రయుక్తములగునపుడును నర్థవిశేషకులు గల్గును. ఆ-వె. చక్రధరుఁడు పాఱి చ మర నున్నాఁడు మి। మ్రింగ (ఉ. హరి. ౪ ఆ. ౬౨). (భావ్యర్థము). ద్వి. ఎత్తి కొన్నాఁ డింక నిటమీఁద నెంతె। యొత్తికో నున్నాఁడో (బసవ. ౫౫ ఆ. 3౬3). (చూ ౨౯౬ విష).

బాలవ్యాకరణ వివరణము. 3౪౭ IV విష.

తెంచుధాతువగ్వాదుల కనుప్రయుక్తంబగు, నగుచో నుత్వంబుపయిని దాని తకారంబు దకారం బగు. ౧౧౦.

అగుదెంచు - నెగయుదెంచు - పోవుదెంచు. అగు - నెగయు - పోవు - చొచ్చు - పుచ్చు - తోఁచు - నడచు - పఱచు - మొలచు - వీచు - ఇత్యాదులు.

అభ్యాగతి నరుగ్వాదుల కయ్యాది యనుప్రయుక్తం బగు, నగుచో గువర్ణంబు విభాషను లోపించు. ౧౧౧.

అరుదెంచు - అరుగుదెంచు. ఏతెంచు - ఏగుదెంచు - చనుదెంచు.

అయ్యది పరంబగునప్పుడు చువర్ణంబు లోపించు.౧౧౩.
చొచ్చు - చొత్తెంచు. పుచ్చు - పుత్తెంచు. తోఁచు - తోఁతెంచు.
అద్దానికి ముత్తుపరం బగునప్పుడు తే-తేరులగు. ౧౧౩.
అగుచేఁడు - అగుదేరఁడు. అగుదెమ్ము - అగుదేరము.

సంజీవని. 3వ IV విష:—'అగు' మొదలయిన ధాతువులతుదిని 'తెంచు' ధాతు వనుప్రయుక్తమగును. ఉ కారముమీఁది తెంచుధాతు తకారము దకార మగును. ఉదా:—అగు+తెంచు = అగుదెంచు = అయిపోవు = గతించు = కావచ్చు = గతించుటకు సమీపించు. ఇట్లిందును నించుక యర్థవిశేషము వెలయు చుండుటచే నీ 'తెంచు' ధాతు వనుప్రయుక్తమనుటకంటె నర్థవిశేష ఘటకమను టయె యుక్తము. ముథ్యార్థకరము - ఏనేఁడు లగుదెంచె నగ్గజంబు డేగి యింత కేతెంచు। .....(ఆర. ర ఆ. 3) (అగుదేంచు కావచ్చెను). చ. తడ వగు దెంచె జన్మికిఁ బ్రదక్షిణ వృత్తిగఁ దేరు వోవని। మ్ము.....(నిరా. ర ఆ ౧౭౧) (తడవయిపోయినది). ఉ. అంత సహోదరహ్రద్దుదయం బగుదెంచి (నిర్వ. ౬ ఆ. ౮౭). (సూ. రా. సి). (ఉదితుఁడైవచ్చెను). ఉ.....। సారబలుండు సూది ముసిళాదినంబులు వోవుదెంచె నం। భోరుహా మిత్రుఁడస్తగిరిఁ బొందెడు నంచు .....(ఆది. ౩ ఆ ౧౯౯) (పోవుదెంచె = సమీపించావచ్చెను). "నెగయు దెంచు = (నెగయు+తెంచు. స్వార్థకము) జలాదులనుండి పైకి లేచు - తేలు. ఆ-వె. బంధనంబు లెల్లఁ బాయుడు భీముండు। నీరిలోనుండి నెగయుదెంచె।"(భార. ఆది. ౫౫ ఆ. ౧౯3 ప. సూ. రా. ని). (నెగయుదెంచె=లేచివచ్చెను) (శబ్దరత్నాకరకర్తయు "సూ. రా. ని"నిఘంటుకారులు నిట్లె తెంచు స్వార్థికమె యనుము సంతటను వ్రాసిరి.) చొచ్చు+తెంచు = చొత్తెంచు. బా క్రి. ౧౧౩ సూ. చొప్పున 'చు'వర్ణలోపము రాఁగా. 'చొచ్+తెంచు' అగును. తదలు చకారముతో సాధించునప్పుడు తెల్లు నందు 'చకార'ద్వయ మేర్పడును. ఇయ్యది మహాకవి ప్రయోగసమ్మతము. ఆ-వె. ఇ త్త మెల్లభంగి నిత్తన్వి నని తగ। నాఁది...(ఇచ్చు+దము). (సర్వ. 3 ఆ. ౧౧౭). (ప్రాస గతము). (విస్తర). తే-గీ...శిఖండియు వీటికే గు। దెంచి నిజమందిరంబు సొత్తెంచి

విస్తర. 3వ IV విష:—బా. గు. ప్ర. వ్యాఖ్యాత యిట్టిరూపము బా. సంధి. 3౯ సూత్రముచే సాధించుకొనవలెనని వ్రాసెను. "బా. సంధి. పరి. 3౯ సూత్రముచేతనే 'చొత్తెంచు - పుత్తెంచు' ఇత్యాదులందుఁ దకారద్విత్వంబువోలె

తల్లి । దండ్రులను మ్రొక్కి.....(ఉద్యో. ౪ ఆ 3౯) (చొ త్తెంచి = చొచ్చి కొనివచ్చి). ఇట్లె 'పు త్తెంచు' అనురూపమును సాధించుకొనునది. పు త్తెంచు = పంపివేయు. (ఆర. ౨ ఆ. ౪౫. ఆర. ౧ ఆ ౫౫). నడు+తెంచు = నడ తెంచు = వచ్చు. ఉ. దంతిఘటల్ మహోగ్ర సముదగ్రతతో నడ తేర.....(కర్ణ. ౧ ఆ. ౭౫). నడ తేరన్ = రాఁగా బా. క్రి. ౧౧3 సూత్రము చొప్పున ముత్పరకత్వ ముస 'తెంచు'నకు "తే-తేరు"లగును. బా. క్రి. ౧౧౨ సూత్రముచొప్పున నడుచు ధాతు 'చు'వర్ణలోపము గల్గెనని యొఱుంగునది. తోఁచు+తెంచు = తోఁ తెంచు = కనవచ్చు - వచ్చు - మొ. బా. క్రి. ౧౧౨ సూత్రముచొప్పున 'తోఁచు' చువర్ణము లోపించును. సీ. నీలజీమూతంబు లీల నాక్షేపించి నల్లనై తోఁ తెంచు నల్ల గృహాము (ఆది. ౬ ఆ. ౨౧౧). (తోఁ తెంచు = కనవచ్చు). క. కేతన కపిధ్వజంబై । తోఁ తేరఁగ.....నచ్చు వీరుని గంటే (కర్ణ. 3 ఆ. ౧౭౮ ప). ఈపదవ్యుత్పత్తిని బట్టి కావలయు సూ. రా. నిఘంటుకారులు 'తోఁ తెంచు' అని దీనిని నిర్బిందుకముగా నుదాహరించిరి. సోమయాజి స్థలాంతరములందు ఖండాఖండ ప్రాపణమును బ్రయోగించినవాఁడగుటంజేసి 'తోఁచు' నిర్బిందుక మనుట కిదియొక ప్రమాణము కానేరదు. (చూ. విస్తర. ౪౮ V విప). మఱియు ఉ. క్రూరవిచేష్టిత విభ్రమంబు దోఁ । పన్నురు మాడుఁ బ్రౌఢబలభాసిత భూరిభుజా విహారుఁడై । .....(సౌప్తి ౧ ఆ ౧౭౫ ప) మున్నగు తిక్కయజ్వ ప్రయోగములందలి 'ప'త్వముసహిత (సైఁచు - సైఁడన్) మందలి ఖండబిందస్థితిని (చూ. బా. క్రి. ౮౯ సూ) నిర్ణయించుచున్నది. (చూ. 330 III విప). పఱచు+తెంచు = పఱ తెంచు. బా. క్రి. ౧౧౨ సూత్రము చొప్పున "పఱచు" ధాతు 'చు'వర్ణలోపము. పఱ తెంచు = పఱుగిడినచ్చు.

నాదవ్యుత్పత్తిరశేషంబై 'చు' ద్విత్వంబునకు లోపంబగునుగాన ప్రకృత చువర్ణలోప విధాయకసూత్రంబు గ్రియాపరిచ్ఛేదమునందు ననవసరమని యందురేని యట్లన వలదు. నడ తెంచు (నడచు+తెంచు).....ఇత్యాదులందు.....సూత్రారంభ బవశ్యకర్తవ్యంబు. ఈసూత్రంబు లేఁచో 'పొ త్తెంచు' వోలె..... 'న త్తెంచు' ఇత్యాద్యసిష్టరూపంబులు.....గావఁ సినచ్చును." (బా. క్రి. ౧౧౨ సూ. వ్యాఖ్య). ఇట్లు వ్రాసెనేకాని "పొ త్తె చు" వోలె 'న త్తెంచు' కాకుండుటకు వినిగమకమును జూపలేదు. కావున బా. సంధి. 3౯ సూత్రము సమాస స్థలమాత్ర విషయకమని యట్లగుటచేతనే యవ్యుత్పత్తిరశేషసంధిసిద్ధతిని విడిచి కొని సూరి యిట్లు 'చు'వర్ణలోపమును వేఱుగ విధించికొనెననియు వచించుట యుక్తమునఁదగును.

క.....ఒక మొసలి చూడ్కి కి నగోచరమై । పటు తెంచి కుంభసంభవు । చిటు తొడ వడిఁ బట్టికొనియె శిష్యులు చెదరన్ (ఆది. ౫ ఆ. ౫౬౬). మొలచు+తెంచు = మొలతెంచు = మొలచి పైకిఁ జూడనగు. వీచు+తెంచు = వీచుచువచ్చు. పడు+తెంచు = పడుదెంచు = పడివచ్చు. క. చల్లని దఱిఁగూరుత । మల్లన వీతెంచెఁ దగిలి యాలలనా ధ । మిల్ల కుసుమాంగకాగ స । మ్మల్లసన సుగంధి యగుచు మునివరుమీఁదన్ (ఆది. ౪ ఆ. ౪౦). సీ. విస్మృత కేశాంబరుం డయి సౌంభకంబు వలనఁ । బడుదెంచు వసుదేవు.....(ఆ. ౧ ఆ ౯౯౧).

౧౧౧ సూ:—అభ్యాగతి = వచ్చుట. 'పోవు' అను నర్థముగల 'అరుగు' మున్నగుధాతువులకు 'తెంచు' ధాతు వనుప్రయుక్తముగునపుడు పూర్వస్థిత 'గు'వర్ణము వైకల్పికముగ లోపించుటయు నాజుట యాగమనార్థక మగుటయు సూచనమని తాత్పర్యము. ఉదా:—అరుగు+తెంచు = అరుగుదెంచు = అరుదెంచు = వచ్చు (అరుగు = పోవు). గుణవర్ణమునకు బాహుళకలోపమును, 'ఉ'కారముమీఁది తెంచు తకారమునకు రెండుపఱ్ఱులందును 'ద'కారమును (బా. క్రి. ౧౧౦ సూ) గల్గెనని యెఱుఁగునది. ఏగు+తెంచు = ఏగుదెంచు = ఏతెంచు = వచ్చు. వైకల్పిక గు వర్ణలోపము. 'ఏతెంచు' అనుచో ను కారముమీఁదిది కామిం జేసి తెంచుధాతు తకారము దకారము గాలేదు. 'ఏగు' సూరిమతమున నిర్బిందుకము. చను+తెంచు = చనుదెంచు = వచ్చు. అర్వాచీనులు వీని నాగమనార్థముండె కాక 'పోవు' అను గమనార్థమునందును బ్రయోగించి యున్నారు. ద్వివిధ ప్రయోగములు నిటఁ జూపఁబడుచున్నవి:—వ.....ప్రభాసతీర్థబునం బండ్రెండు దినంబులు పంచాగ్ని మధ్యంబునం బవనాఁబు భక్షకుండై ధర్మజుండు దపంబునేసిన. ఆ-వె. దానినెఱిఁగి రాము దామోదరులు వృష్ణి । వరులతోఁడఁ బ్రీతి నరుగుదెంచి । కనిరి.....పాండుసుతుల..... ..(ఆర. 3 ఆ. ౧౫౯). "క. సమయం బరుదెంచె దొంటి చందము గలదే (విరా. ౪ ఆ. ౧౯3). క. చంచలలోచన యెందరు। దెంచెకొ ననుఁ గానలేక.....(రసిక. ౬ ఆ. ౪౪. జైమి. ౪ ఆ. ౧౩౩)." (సూ. రా. ని). ద్వి. అనుచు సహోదర యగు నాగమాంబ। యును దాను నచోట్ల నుండఁ గాదనుచు।నరుదెంచె మఱి ఫణిహారి యింటికిని (బభ్రు. ౧ ఆ. ౫౦3 ౫౦౪) ఏగుదెంచు = ఏతెంచు. చ. అమితబలుండు వైరిమాయుండు.....జయదగ్ని మహాముసీంద్రు నా । శ్రమమున కేగుదెంచె.....(ఆర. 3 ఆ. ౧౪౫). సీ..... । మగుడింపఁగా దప్పరులఁజేరి విమరుఁ బుత్తెంచె గాకున్న నేతేరఁ డితఁడు । (ఆరణ్య ౧ ఆ. ౫౫). "ఏగుదెంచు.....ఏ వెడలు = పోవు.....

చం.....భీకుసేనుఁ డా । గ్రహముఁనఁ జూచి కన్నులెదురన్ వృషకేతుని పాటుఁ గాంచి యా।యపిఁతుల నెల్ల డించి సవనాశ్వముతోఁ బురి కేఁగుదెంచి య। మ్మహిపతిఁ గాంచి యాతని క్రమం బపు డేమని విన్నవించెదన్ (శై. భా. ౨ ఆ. ౭౩).'' (సూ. రా. ని.). చనుదెంచు:—క రా । నేరరుగావున నిట చను । దేరక నిలువుండ యిమ్ము దేవ పథంబుల్ (ఆశ్వ. ౫౫ ఆ. ౬౨). క. మీరిందుల కందఱుఁ జను । దేరఁగ నేనంద ఱుండితిని సభ చూడన్ । (సభా. ౨ ఆ. ౧౩౯). తరవోజ..... నిన్ను వడిఁ దోడుకొని పోవ వచ్చితి నిపుడ। చనుదెమ్ము కౌరవేశ్వరు కడ కనిన... (సభా. ౨ ఆ. ౨౦౭). తరల - ఇది కుబేరవనంబు దీనికి నెవ్వరుం జనుదేర నో। డుదురు నీ విట వచ్చి.....(అరణ్య. 3 ఆ. 3౬౧). ''చనుదెంచు.....౨ పోవు .....చ. పర్వతుండు దాఁ । దివురుట యొప్పు మింట జనుదేరఁగ (నైష. 3 ఆ ర ప).' (సూ. రా. ని). అరుగుదెంచు మున్నగువాని కిట్టి గమనార్థకత్వము భారత ప్రయోగములందుఁ జూపట్టదు.

౧౧౭ సూ. వ్యాఖ్య:—అయ్యది పరం బగునపుడు 'చు'వర్ణంబు లోపించు:— అయ్యది = ఆ 'తెంచు' ధాతువు పరంబగునపుడు పూర్వస్థిత ధాత్వంతగత 'చు' వర్ణంబు లోపించును. ఉదా:—తోఁచు+తెంచు = తోఁతెంచు = ఉదయించు = కనఁబడు - చొచ్చు+తెంచు = చొచ్+తెంచు = చొత్తెంచు. పుచ్చు+తెంచు = పుచ్+తెంచు = పుత్తెంచు. ఇట్లె నడతెంచు (నడచు+తెంచు) పఱతెంచు (పఱచు+ తెంచు) మొ.

౧౧౩ సూ. వ్యాఖ్య:—అద్దానికి ముత్తు పరంబగునపుడు-తే - తేరులగును. ఉదా:—పుత్తెంచు+నజీ = పుత్తేన్ = పుత్తేరన్. 'తెంచు' ధాతువునకుఁ బ్రకృత సూత్రముచేత 'తే' అను నాదేశము కాఁగా ''పుత్తేన్'' అనురూపము సిద్ధించును. అట్లె ప్రకృత సూత్రముచేత 'తేరు' అను నాదేశముకాఁగా 'పుత్తేరు' అను రూప మేర్పడును. నుజి జీత్తుగాన 'తేరు' అనుదాని తుది 'ఉ'కారమునకు 'అ'కారా దేశము కాఁగా 'పుత్తేరన్' అనురూపము సిద్ధించును. సూరి యుదాహృతుల ప్రక్రియ:—అగు+తెంచు+లజీ = అగుదెంచు+డుజ్ = (బాల. క్రి. ౧౧౦ సూ. చొప్పున నుకారము మీఁది తకారము దకార మయ్యెను). ప్రకృత సూత్రముచే 'తెంచు' ధాతువునకు 'తే' అను నాదేశము రాఁగా, బా. తత్స. ౧౯ సూత్రము చొప్పున 'డు'వర్ణకము బింబపూర్వకము కాఁగా 'అగుదేఁడు' అనురూపము సిద్ధిం చును. ముజ్జులోని డుజ్జు పామయినచో వేఱువిధమగు రూపము సిద్ధించును. అగుదెంచు+లూట్ = అగుదెంచు+డుజ్ = (బా. క్రి. ౬ సూత్రముచే లూట్టును-

భా. క్రి. ౨౯ సూత్రముచే డుజ్జును నయ్యెను) ప్రకృతసూత్రముచే 'తే' అను నది యాదేశముకాఁగా "అగుదే+డుజ్" అని యగును. భా. క్రి. ౬౧ సూత్ర ముచే హ్రస్వము కల్గఁగా 'అగుదె+డుజ్' అని యేర్పడును. భా. తత్స. ౧౯ సూత్రముచొప్పున జిత్తు బిందుపూర్వకిము కాఁగా భా. సంధి. ౨౨ సూత్రము చొప్పున ఖండము నిషిద్ధమగుటచే 'అగుదెండు' అనురూపము సిద్ధించును. అగు దెంచు+లజీ=అగుదెంచు+డుజ్=అగుదేరఁడు, (ప్రకృతసూత్రముచే 'తేరు' అను నా దేశము రాఁగా భా. క్రి. ౨౦ సూత్రముచొప్పున 'ఉ'త్వమునకు 'అ'త్వము కల్గెను). అగుదెంచు+లూట్ = అగుదెంచు+ము = అగుదే+ము = అగుదెమ్ము. (భా. క్రి. ౬౧ సూత్రముచే 'తే' అను దీర్ఘమునకు హ్రస్వమును మువర్ణకమునకు మాముడియు వచ్చెను). అగుదెంచు+లూట్ = అగుదెంచు+ ము = అగుదేరము (ప్రకృత సూత్రముచే 'ఱెంచు' ధాతువునకు 'తేరు' అనునది యాదేశమయ్యెను). ప్రయో గములు:—క. వీరలు.....చను । దేరక నిలువుండ యివియు దేవకథంబుల్. (ఆది. ౫౫ ఆ. ౬౮ ప). క. మీ రింపుల కందముఁ జను । దేరఁగ.....(సభా. ౨ ఆ. ౧౩). (ప్రాసగతములు). సీ.....విదురుఁ బు । త్తెంచెఁ గాకున్న నేతేరఁ డితఁడు (ఆర. ౧ ఆ. ౫౫). తరలము. ఇది కుబేరవనంబు దీనికి నెవ్వరుం జనుదేర నో । డుదురు.....(ఆర. 3 ఆ. 3౬౦). తరువోజ. చనుదెమ్ము కారవేశ్వరు కడ కనిన.....(సభా. ౨ ఆ. ౨౦౭). చ.....క్ర । చ్చుఱు మునివర్గవాహనుఁడవై చనుదెమ్మను మంతఁ దీతెడున్ (ఉద్యో. ౧౪. ౧౭౬). క. ఒక మార్గంబున రా మయుఁ । డొక కన్నెయుఁ దాను నచట నొయ్యన చనుదే । నకు టిలశాంతో దాత్త । ప్రకృతి యగుట... .....(నిర్వ. ౪ ఆ. 3 ప).

భూతంబున లజీకి లిడంతంబగు నగుధాతు వనుప్రయు క్తంబగు. ౧౧౪.

బాలవ్యా. 3౪౭ V విష. వాఁడు రాఁడయ్యెను - వారు రారయిరి. అది రాద యొయ్యెను - అవి రావయొయ్యెను. నీవు రావయితివి - మీరు రారయితిరి. నేను రానయితిని - మేము రా మయితిమి.

సంజీవని. 3౪౭ V విష:—భూతార్థకుందలి వ్యతిరేకార్థము వాచ్యముగు నపుడు లజ్యంత క్రియపైని లిడంతమగు 'అగు' ధాతురూప మనుప్రయుక్తం బగును. లజ్యంత క్రియ యే పురుషమున నే వచనమునఁ బ్రయుక్తమగునో లిడంత మైన యగుధాతువును నాపురుషమున నావచనమునందె నిల్చును. లజ్యంత

క్రియనుఁ గర్త మహా త్తాయెనా లిడం తాగు ధాతురూపమును మహత్కర్తృకమె యగును. అది యమహత్కర్తృకమాయెనా నిదియు నమహత్కర్తృకమె యగును. ఈవిషయములను విశదీకరించు సూరి యుదాహృతులు:—ఉదా:—వాఁడు రాఁడయ్యెను - వారు రారయిరి. అది రాదయ్యెను - అవి రావయ్యెను. నీవు రావయితివి - మీరు రారయితిరి. నేను రానయితిని - మేము రామయితిమి. ఆ స్త్రీ రాదయ్యెను - ఆ స్త్రీలు రారైరి. - వచ్చు + లజి (బా. క్రి. 2 సూ.) = వచ్చు+డుజ్ (బా. క్రి. ౮ సూ.). (బా. క్రి. ౯౧ సూత్రముచేఁ బ్పున రాదేశము) = రాఁడు. అగు+లిట్ (బా. క్రి. 3 సూ.). అగు+డుజ్ (బా. క్రి. ౮ సూ.) అగు+ఎను (బా. క్రి. ౧౬ సూ) అయు+ఎను (బా. క్రి. ౯౯ సూ.) ఆయు+ఎను (బా. క్రి. ౧౦౦.) ఆయెను=అయ్యెను. (బా. ప్రకీ ౬ సూ.బా. సమా. ౧3 సూ. ద్వితీయ హ్రస్వములు.) ఇట్లె శక్తినవాని రూపసాధన ప్రక్రియ నరయునది. సూరి ప్రకృతసూత్రంబున "భూతంబున - లజికి" అని వచించెనే కాని తద్ధర్మాదర్శనము లందును లజికి లాడంతంబగు నగుధాతు వనుప్రయుక్తం బగుటయుఁ గలదు. ఉదా:—వృష్టి లేదగును - నేను రానయ్యెదను - దీని నేను నమ్మనేరనయ్యెదను. వాఁడు రాఁడయ్యె ననఁగా వాఁడు రానివాఁడయ్యె ననియు, నేను రానయ్యెద ననఁగా నేను రానివాఁడనయ్యెదననియు నర్థముల నెన్నునది. డ్వాది ప్రత్యయములు పురుషబోధక సర్వనామశబ్దసంబంధులె యను శబ్దతత్వచరిత్రము నిటఁ బరిశీలించునది. ప్రయోగములు 3౪2 విషయపుఁ గల్పతరువున 'భూగమిక్రియాయోరిత్యాదికారికావ్యాఖ్యలో విరివిగాఁ జూపఁబడెను. అట్లగుటచే నిట మరలఁ బునరుక్తముగఁ జూపలేదు.

నుజ్యంతంబగు నగు ధాతువు క్రియావిశేషణంబుల
కనుప్రయుక్తం బగు; నుజికి విభాష నగు. ౧౧౫.
కాను అనునది నుజ్యంతంబగు నగు ధాతువు రూపంబు.
బాలవ్యా. దానికి హ్రస్వంబు విభాషనగు. ౧౧౬.
3౪౭ VI విష. లెస్సగాను - లెస్సగను. న్యాయ్యముగాను - న్యాయ్యముగను. ఇట సరళంబు నిత్యంబు. చూడఁగాను - చూడఁగను - చూడను. ఇట స్వత్వంబులేదు

సంజీవని. 3౪2 VI విష:—'కాను' అనునది యగు ధాతు నుజ్యంతరూపమని సూరియే వివరించెను. 'అగు+నుజి' అనునపుడు బా - క్రి - ౯౧ సూత్రము చొప్పున నగు ధాతునకు 'కా' దేశము రాఁగా 'కాను' అనురూప మేర్పడునని

యొఱుంగునది. ఆట్టి కాను శబ్దము నిత్యముగాఁ క్రియావిశేషణముల కను ప్రయుక్తమగుననియు నజ్యంతి క్రియారూపములకు విభాషగా ననుప్రయుక్త మగుననియు ౧౧౫ సూత్రమునకుఁ దాత్పర్యము. 'దానికి' అను ౧౧౬ సూత్రము లోని తచ్ఛబ్దమునకు 'నట్టి యను ప్రయుక్త 'కాను' శబ్దమున' కని యర్థము. ఆట్టి యనుప్రయుక్తమగు 'కాను' శబ్దమునకు వికల్పముగా హ్రస్వం బగునని ౧౧౬ సూత్రమునకుఁ దాత్పర్యము. ఇట్లు 'దానికి' అను దాని స్వారస్యముచేత 'కాన్+పట్టి = కాఁబట్టి' మున్నగుస్థలములందలి 'కాను' శబ్దమునకుఁ బాఠీక హ్రస్వము రానేరదని యొఱుంగనగును. 'ఁబట్టి' మున్నగు ననిష్టరూపములు కల్గ నేరవని తాత్పర్యము. ఉదా:—"లెస్స+కాను = లెస్సగాను = లెస్సగను, న్యాయ్యము+కాను = న్యాయ్యముగాను = న్యాయముగను" అనునవి క్రియావిశేషణముల 'కాను' శబ్దానుప్రయోగోదాహరణములు. లెస్సగాఁ బల్కెను. న్యాయ్యముగాఁ బలికెను మున్నగు వాక్యములలో 'లెస్సగా - న్యాయ్యముగా' అనుపదములు తత్తత్క్రియానిష్ఠ విశేషముచే ప్రకృతనగుటంజేసి క్రియావిశేషణము లనఁ బడుచున్నవి. క్రియానిర్దిష్టవిశేషవాచకము క్రియావిశేషణ మనఁ బరిచయింపఁబడును. న్యాయ్యముగాఁ బలికె ననునపుడు పలుకుటలోని న్యాయ్యతను దెలుపుచుండుట చేత 'న్యాయ్యము' అనునది క్రియావిశేషణ మగుచున్నది. ఈ క్రింద వివరింపఁబడు రీతి నిట్టియెడల 'కాను'శబ్ద మనుప్రయుక్త మనుట సరికా దనవచ్చును గాని కొన్ని యెడల నిరర్థకముగా 'కాను - కిను' శబ్దము లనుప్రయుక్తమగుట లేకపోలేదు. క. పిలువంగఁ బడక సభలకు. (ఆది. ౬ ఆ. 3౬.) క.....థారుణి నట్టి యపూర్వ స | భా రచనలు వినఁగఁ జూడఁ బడ వెవ్వరిచేన్ (ఎభా. ౭ ఆ. ౧3౯.) (చూ. 3౧౯ వి౸.) క.....ను | మ్మర తపమునఁజేసి పడయఁగాఁబడు విద్యల్. (ఆర. 3 ఆ. ౭౫౬.) (యతిస్థానగతము.)

'కాను' శబ్దము క్రియావిశేషణస్థలముల ననుప్రయుక్తమగునని చెప్పెనే కాని యిట్టి 'కాను' శబ్దమునకు వాక్యమున నన్వయము సుసంగతముగఁ గన్పట్టు చుండుటంజేసి యిది యనుప్రయుక్తమన నక్కఱలేదని యొన్ననగును. విశేషణ మును క్రియలకు విశేషణము లగునపు డవ్యయ విశేష్యతా వివక్షచే బ్రకృతమాం తములగుచు నగు ధాతుజ రూపమగు 'కాను' శబ్దముతో నన్వయించుననియు నట్టి 'కాను' శబ్దము క్రియతో నన్వయించుననియు గ్రహింపనగును. (చూ. ప్రౌఢ. శబ్ద. ౮-౧౭ సూ.) ఇది తళుకుగ మెఱయుచున్నది-తళు కగునట్లు మెఱయుచున్నది. ఇట నీ 'కాను' శబ్దముందలి 'నుఁజి' భావలక్షణార్థకమని యొన్ననగును. ఇట్లివి ప్రకృత

మాంతము లగుటచేతనే యీవిశేషణముల మిగాది 'కాను - కను' శబ్దముల 'క' కారము బా - సంధి-౧౩ సూత్రము చొప్పున నిత్యముగా "గ" కారమగుచున్నది. ఈవిషయమునె సూరి 'ఇట సరళంబు నిత్యంబు' అను వాక్యముచే వివరించెను. సూరి పక్షమున 'గ - స - డ - ద - వా దేశము బహుళ మగుటంజేసి బహుళాభిష్టలంబుగా నిత్యమై వచ్చునని యెన్నవలెను. ఇట స్వత్వంబులేదు:—'చూడనుగన్' మున్నగు రూపములు లేవని భావము. తెల్ల - నల్ల - లెస్స మున్నగువానికి విశేషణత్వమె కాక విశేష్యత్వమును గలదు. "లెస్స-దే - వి - ఱేనుము.....ణి - ఱేము యుక్తము....." (శ-ర). "నల్ల = నల. చి..... ౧ నలుపు. గీ. అమ్మవా శ్వంబు ధవళ చేహాంబునందు । నల్ల గలిగిన.....(ఆది. ౩ ఆ. 3౨.). న్యాయము విశేష్యము. న్యాయ్యము విశేషణము. "న్యాయ్యమ్. త్రి. న్యాయలభ్ధే..... న్యాయ్యా దనపేతమ్ - ధర్మ్యశబ్దార్థ న్యాయ్యా దనపేత ఇతియత్ ....." (శబ్దా. చిం) "న్యాయముగానున్నది యని యేళ యకారముతోఁ బలుకుట యవిచారిత రమణీయము. ఇచ్చట నేకయకారముతో నున్న న్యాయశబ్దము విశేష్యమే కాని క్రియావిశేషణము గానేరదు....." (బా. గు ప్ర. క్రియా. ౧౧౬ సూ. వ్యాఖ్య. ౪౦౬ పు. ద్వి. ము.) 'న్యాయము' అను విశేష్యము 'కాను' శబ్దముతో నన్వయించుటలో నవిచారిత రమణీయత యేమి కలదో తెలియకున్నది. "ఒక్కచో ద్వితీయాంతవిధేయ విశేషణంబునకుం బ్రథరుయు నగు. ఉదా:—ఉ. ఎవ్వనిం । బ్రాకటధర్మతత్వవిదు బ్రాహ్మణముఖ్యుఁ బురోహితుండుగాఁ జేసొనువారము.....(ఆది. ౭ ఆ. ౧౫౬) (ప్రౌఢ. కార. ౩౪ సూ.). ఇట ద్వితీయాంత విశేష్య మునకు విశేషణ మయ్యె "పురోహితుండు" అనునది విధేయ విశేషణ మగుచుఁ గ్రియతో నన్వయించునపుడు ప్రథమాంత మగుచున్నది కాదా? (ప్రౌఢ. శబ్ద. ౮-౧౨ సూ). సంస్కృతభాషలోఁ గ్రియావిశేషణములు ద్వితీయాంతములై యుండు నను సంప్రదాయము గలదు. "తత్ప్రత్యనపూర్వ మిహ లోమ కూలమ్. (౪-౪-౩౮.) ద్వితీయాన్తా దస్తా ద్వ్యర్థతే ఇత్యస్మిన్నర్థే తకప్రత్యాత్. క్రియావిశేషణత్వా ద్ద్వితీయా - ప్రతీపం వర్తతే = ప్రాతీపికః (ప్రతికూలం యథా తథా వర్తతే ప్రాతీపికః = ప్రతికూలముగ = ప్రతికూలమగునట్లుగ వర్తించుచున్నాఁడు) ....." (సి. కౌ. ౧౫౭౮ సూ. తద్ధిత.) "ప్రతీపం వర్తతే ఇత్యాది వక్ష్య మాణ విగ్రహేషు వర్తతే రకర్మకత్వా త్తత్ర తం ద్వితీయే త్యత ఆహ - క్రియా విశేషణత్వాదితి. ఇదంచ కారక నిరూపణే నిరూపితమ్. 'క్రియావిశేషణానాం ప్రథమా న్తత్వ మేవ' ఇతి తు శబ్దేన్దుశేఖరే" (బాలమనోరమావ్యాఖ్య.). "లెస్స

గాను జనివె ఇత్యాది వాక్యములందు.....సంస్కృతభాషలోమాత్రము.....అకర్మక ధాతు క్రియావిశేషణంబులు సయితము ద్వితీయాంతములై యగునని భాషాపరిపాటి విశేషము. వీవిధ క్తియు నిరూపింప శక్యముకానిచో సామాన్యముగాఁ బ్రాతిపదికార్థముందు ప్రథమావిభక్తియే న్యాయ్యంబు గాన "లెస్స" అను ప్రథమావిభక్తిఁబెఁ బరమైన కాను శబ్ద కకారంబునకు సుధి - - ౧౩ సూత్రంబున నిత్యముగా సంళ గకారంబై వైరూపము సిద్ధించె" (బా గు ప్ర. ౪౦౬ పు.ద్వి.ము.)పయిరీతిని క్రియావిశేషస్థలములందు 'కాను'శబ్దమును ప్రయుక్తమునుట సరియని తోఁపకున్నది. కాని "నుజికి విభాషనగు" అను సూరివాక్యమును "దానికి హ్రస్వంబు విభాషనగు"అను ౧౧౬ సూత్రమును బ్రయోగసమ్మతము లయియున్నవి.

'చూడఁగాను=చూడఁగను=చూడను' అని సూరి యుదాహరించెను. ఇట్లు తుమున్నా ద్యర్థక 'నుజికే' కాక బా క్రి. ౧౭౨ సూత్రమున విధింపఁబడిన వలయ్యాది క్రియాపరకత్వమున వచ్చు నుజీకిని 'కాను - కను' శబ్దము లనుప్రయుక్తములగుచున్నవి. ఇంతియకాక కర్తార్థముందును (బా. క్రియా. ౨౧ సూ). (చూ. 3౧౯ విష.) భావ్యర్థముందును విధింపఁబడిన నుక్కునకుఁ బరముగా సయితము 'కాను - కను' శబ్దములనుప్రయుక్తములగుట కవి ప్రయోగదృష్ట మగుచున్నది. ప్రయోగములు:—

క్రియావిశేషణములకు:—క.....ఆతని। పుట్టిన విధ మెట్లు చెప్పు పాలు పుగ నాకున్ (సభా. ౧ ఆ. ౧3౪). చ.....మూ। నుగ నెడ నిశ్చయించె.....(ఆది. 2 ఆ. ౬౯). (ప్రాసగతము). చ. కనకగిరిం బ్రదక్షిణముగ్రా శశి భాస్కర తారకాగణం। బనవరతంబుఁ ద్రిమ్మరు.....(ఆర. ౪ ఆ. 3౮). (యతిస్థానగతము). ఉ. కావున నీకు నప్రియముఁ గౌరవరాజునకుం బ్రియంబునుం। గా విధి మెచ్చ బాహుబలగర్వ మఖర్వముగాఁగ లక్ష్మికిం। జేయముఁ గీర్తి కున్నత విజృంభణముం గలుగన్ ముకుంద గాం। డీవులఁ దాఁకి గెల్చెదఁ గడింది మగంటిమి యుల్లసిల్లఁగన్ (కర్ణ. ౨ ఆ. ౧౦౫). ఇందు వివిధములను కానుశబ్ద ప్రయోగములు గలవు. 'విధమెచ్చన్ - విజృంభణము కిలుగన్' అను చోటులందలి నుజ్యంతములు కాను శబ్దానుప్రయోగము లేకుండఁ బ్రయోగింపఁబడినవి. 'ఉల్లసిల్లఁగన్' అనుచోటి నుజ్యంతము కానుశబ్దానుప్రయోగకలితమై ప్రయోగింపఁబడెను. ఇట దీర్ఘమునకు హ్రస్వమును గలిగెను. ఈ ద్వివిధ ప్రయోగములును నతిప్రచురములై యంతటను వెలయుచుండును. కాని వీని కంతగాఁ బ్రయోగములఁ జూప నక్కఱలేదు. 'బాహాబల గర్వ మఖర్వముగా' అనుచో 'అఖర్వముగా' అను

విధేయ విశేషణము 'కాను' శబ్దాన్వితమగుచుఁ బ్రయుక్తమయ్యెను. ఇంక "నీకు నప్రియ (నీకు శల్యునకు) మును గౌరవరాజునకుం బ్రియంబును 'కాన్' ముకుంద గాండీవులఁ దాఁకి గెల్చెదను" అను వాక్యమున "అప్రియంబుగాను, ప్రియంబుగాను" అనునవి క్రియావిశేషణములు. 'గెల్చెదన్' అను క్రియకు విశేషణములు. చార్థక ను శబ్దముచే నొక్కచోఁ బ్రయుక్తయినను 'కాన్' అను శబ్దము రెండు క్రియావిశేషణములతోను నన్వయించుచున్నది. కొన్నియెడలఁ గ్రియావిశేషణములు 'కాను - కన్' అనునవి లేకుండఁగనుఁ బ్రయుక్తములగును. "క్రియా విధేయ విశేషణంబుల మీఁది యగు థాకుర్వన కన్నంతమునకు లోపంబు విభాషనగు. ఉదా:—క్రియావిశేషణములకు:—పెల్లు దొరఁగు నెత్తురునై (భార. భీష్మ. ౧ ఆ). క. సౌందర్య విలాసాదుల। యందునె తగులువడి యితర మరయని మగవా। రుం దఱుచు గలర.....(కళా) క. తెల్లము నాకెఱిఁగింపుఁడు। ..... (విష్ణు. ౩ ఆ). విధేయ విశేషణములకు:—క. లవణంబు కప్పు రుడుగును। (ఉ. హరి. ౪ ఆ). తగునస్తువు లప్పన మంపువారు (కళా. ౮ ఆ). వరునిప్రేమ నడుము తెరువాటు గొట్టె. (కళా. ౭ ఆ). చ.....భవ। జ్జనకుఁ బరీక్షితుం భుజ గజాల్తుఁ డసహ్య విషోగ్ర ధూమకే। తన హతిఁజేసి చేసె నతిదాంతుఁ గృతాంత నికేతనాతిథిన్. (ఆశ్వ. ౧ ఆ). పఱుమున - పెల్లుగఁ దొరఁగు - కప్పుమగ నడుగుము - కృతాంతనికేత నాతిథిగ. మొ. మత్రులుగా నొనరించితె (సభా. ౧ ఆ). మొ. (ఇది 'కాను' శబ్దస్థితి కుదాహరణము)." (ప్రౌఢ. క్రియా. ౨౭ సూ). భవ జ్జనకుని కృతాంత నికేతనాథిగఁ జేసె నను మొదలగుచోటులందు 'కృతాంత నికేతనా తిథి' శబ్దము 'జనకున్' అనుదానికి విశేషణముగుచు వాక్యములో విధేయకోటి నధి రోహించుచున్నది గాన నది విధేయ విశేషణమని ప్రౌఢవ్యాకర్త యూహయము. కాని యట్టి విధేయ విశేషణము క్రియతో నన్వయించుచున్నది గాన "ఏట్లుచేసెను? కృతాంత నికేతనాతిథి యగునట్లు చేసెను?" అనురీతిని జేయుటలోని విశేషమును సైత మయ్యది తెల్పుచున్నది గావున నది క్రియావిశేషణములలో నంతర్భూతమె యని తలఁచి కావలయును సూరి వేఱుగ వచింపలేదు. "నీ జనకుని కృతాంత నికేతనా తిథిని జేసెను" అనురీతిని ద్వికర్మకముగా నిటఁ గొంద ఱన్వయింతురు. అట్లయినను 'కాను' శబ్దాన్వయము లేకుండఁగా సైతము విధేయ విశేషణములును క్రియా విశేషణములును క్రియతో నన్వయించుట లేకపోలేదు. ఉ..... పాపకారులకుఁ బాయు నవశ్యము నర్థధర్మముల్ (సభా. ౩ ఆ. ౧౩౬). అవశ్యముగాఁ బాయునని కానుశబ్ద ప్రయోగమున నుండును. 'అవశ్యముగా' అనునది

క్రియావిశేషణము. ఉ. నీవు పాండవులు నెప్పటియట్ల.....ఏలుచున్ని.....(సభా. 3 ఆ. 183ప). (ఎప్పటియట్లుగ). ఇట్టివి పెక్కు పైని జూపఁబడినవి. చ. కనకగిరిం బ్రదక్షిణముగా శశిభాస్కర కారకాగణం। బనవరతంబు ద్రిమ్మరు (ఆర. 5 ఆ. 3ర). ఇందు 'ప్రదక్షిణముగా . అనవరతంబు ద్రిమ్మరును' అని యిట్లు 'కాను' శబ్ద సహితముగాను 'కాను' శబ్ద రహితముగాను క్రియావిశేషణములు ప్రయోగింపఁబడును. విధేయ విశేషణములు:—మ.....మేఘుఁడంబునం దిరుగుచుండెన్ విస్తిర్ణుల్ గా జనుల్ (ఆది. 3 ఆ. 313ర). విస్తీర్ణులనునది విధేయ విశేషణము. సీ. అసిచర్మ కౌశలం బరయుంగఁ జూపెడువారును.....లక్ష్యము లేయువారు.....దక్షతఁ బ్రకటించువారును.....గదా కుశలత్వ మెఱిఁగించువారును గా నిట్లు.....ఆ-వె.....పాండవ ధృతరాష్ట్రసుకులు... తమతమవిద్యలు మెఱసిరి..... (ఆది. 6 ఆ. 183 ప). మెఱసిరి = మెఱయించిరి). ఇందుఁ జూపెడువారు మున్నగునవెల్ల విధేయ విశేషములే యగుచు "కాను" శబ్దముతో నన్వయించుచున్నవి. ఉ.....వ్రకా। ధీవతఁ బెండ యన్న మును ధేనువుమాత్రముఁ బాలు పానముం ! గా నియతిన్ వసింది బహు కామ్య ఫలంబుల.....(ఆను. 3 ఆ. 16 ప). రొన్ని క్రియావిశేషణ ప్రయోగ ములు:—ము. సుతువాఁడై.....వే। గ తెరం బాఱకు.....(ఉద్యో. 3 ఆ 33) ఇచట 'వేగ = వేగగా = వేగముగా' అని యర్థము. ఇట్లు 'వేగ' అను నది క్రియావిశేషణ మగుటచేతనే యిచట గ సడదవా దేశము రాదయ్యెను. (చూ. 2ర IV విష. తుదిపుట). క. కీచకుని యింట..... । వే చని యిచటికిఁ గొనిర। మ్మా చూతము.....(విరా. 3 ఆ. 22 ప). ఇచటి 'వే'శబ్దమునకు 'వే+కన్ = వేగన్' అని క్రియావిశేషణపరముగనె యర్థము నెన్నవలెను. ఇట్లగుటనే యిచటను గ సడదవా దేశము రాలేదు. చ. విక్రితపు చావు చంపమది వేడుక పుట్టి.....(విరా. 3 ఆ. 3133 ప). (విక్రితపుచావు = విక్రితపుచావు గన్) ఇచటి క్రియావిశేషణము కాను శబ్ద విరహితముగఁ బ్రయుక్తమయ్యెను. ఉ. వారలు పూనినట్లు వనవాసము సల్పిరి వీరు వేది త। మ్మారయఁగా బయల్పడని యట్లుగ నుండెడు వత్సరంబునుం। జేరువ చేరువల్ గడచె.....(విరా. 3 ఆ. 103). 'పూనినట్ల = పూనినట్లుగనె' కాను శబ్దవిరహితమగు క్రియావిశేషణ ప్రయోగము. "బయల్పడనియట్లుగ" కాను శబ్దసహిత క్రియావిశేషణ ప్రయోగము. "చేరువ చేరువల్ గడచె" చేరువ చేరువలుగాఁ గడచిపోయినది. ఇది కాను శబ్దలోపయిత క్రియావిశేషణ ప్రయోగము. ఇట్టివె యటకొన్ని:—కం.....

మునం । బునఁ బొంగి యనుజ సహితము । చని.....(నిర్వ. ౨ ఆ. ౮౧). ద్విపద. ఆలలనకు నతఁ డష్టాంగ మెరఁగి । (బసవ. ౬ ఆ. ౭౩).

కొన్ని ధ్వన్యనుకరణాది శబ్దస్థలములందు 'అను' ధాతు విరహితముగాఁ బ్రయోగించుట యు నట్టియెడల నట్టి యనుకరణశబ్దములు క్రియావిశేషణములుగా 'పాఱిక' కాను శబ్దప్రయోగసహితముగాఁ బ్రయోగింపఁబడుటయుఁ గలదు. వడ వడ జరుదగ్గి సూతి వడఁకెఁ. (౧ మా. ౪ ఆ.) సీ. వేపనిఁ గణకణవేఁగు చట్రాతిపై (నిర్వ. ౩ ఆ. ౬౩). ఇట్టియెడల 'వడవడగా' జరుదగ్గి సూతి వడఁకె ననియు 'కణ కణగా' వేఁగు చట్రాతిపై ననియు వీనిని క్రియావిశేషణములుగా నెన్నఁగూడని యీక్రింది ప్రయోగము నిశదీకరించుచున్నది. మ.....హరియుం భుగుల్ భుగులుగాఁ గ్రక్కెన్ వెస న్నెత్తుకుల్. (ఉ. హరి. ౪ ఆ. ౨౩౧.) "సీ. అడుగుఁడు సీకుఁగా నని నేఁటొక్కటి దక్కంగ.....(భీష్మ. ౧ ఆ. ౧౫౭.) కం..... సీమానసమునఁ గృప గలిమిఁ గాన్. (స్త్రీ. ౧ ఆ. ౮౭.)" అనురీతి ప్రయోగములును గలవు. కాను శబ్దమునకుఁ బరముగా 'కల' మున్నగువాని యథ్యాహారమును గవిప్రయోగ దృష్ట మగుచున్నది. (చూ. 30ఎ I విమ.) క. నీచెప్పెడు పెద్దలు ద్రో। ణాచార్యుఁడు మొదలు గాఁగ ననిఁ గొల్లని వా। రై చన్న। (ఉద్యో. ౨ ఆ. ౨౫౦ ప) (ద్రోణాచార్యుఁడు మొదలుగాఁగన్ = మొదలుగాఁగలవాఁడు.) మత్త కోకిలము. అంబుధీశుఁడు లోనుగా సుర లస్మదాకృతు లుర్వి..... ..(ఆర. ౪ ఆ. ౨౬౨.) (అంబుధీశుఁడు లోనుగాన్ = వరుణుఁడు లోనగు)

"ఒకానొకచో నన్నంతమగు నగు ధాతువు దీర్ఘంబునకు భావ్యర్థంబున నున్న పరంబగునపుడు హ్రస్వమును గానంబడియెడి. ఉదా:—క. తరుణీ యేరికిఁ జెల్లునె । యరయఁగ నేమింతవార మనుకొన నిదిగోఁ । బిరుదీ కు గనున్నది తాఁ । గర మద్భుతమైన సవతి కయ్యముచేతన్. (కనున్నది = కానున్నది యని యర్థము. పిరుదీఁకు కర్ర.) (కళా. ౧ ఆ.). ఉ.....నీకు నాథుఁడు గనున్న మహీమవాఁ నా నృపాలు నా । కెప్పుడు చూడఁగాఁ గలుగు. (నాథుఁడు గనున్న=నాథుఁడు కా నున్న యని యర్థము.) (కళా. ౫ ఆ.) మొ సూరి యనుప్రయుక్తరుగు 'కాను' శబ్ద దీర్ఘమునకే హ్రస్వము వచ్చునని సూత్రింపఁగా దానిని సామాన్య విధిగ నెన్ని త్రిలింగలక్షణశేషకర్త యనుప్రయుక్తము కాని స్థలముందును హ్రస్వము గల్గుట గలదని యొక విశేషమును సూత్రించెను. అట్లు సూత్రించుటలోఁ దనకు లభించిన కళాపూర్ణోదయ ప్రయోగవ్యాయమునందె వర్తిల్లునట్లుగ ననుగమమును గల్పించెను గాని పింగళ సూరన యట్లు ప్రయోగించుటకు మూలమా యనఁదగు స్థలాంతరము

లందును గ్వాచిత్కముగా నట్టి హ్రస్వము గవి బ్రహ్మాదిగ్రంథములందుఁ జూపట్టు చున్నది. క. తనయింటఁ గలుగు నన్నము । మును దేవతలకు నివేద్యముగఁ జేసి ప్రణా । ము నియము సహిత సకుర్వణ । మునఁ గృతకృత్యుఁడు గవలఁగుఁ బురుషుం డనఘూ. (ఆను. ర ఆ. ౩౬ ప) (కవలయును = కావలయును). సీ. అనుపమ ముక్త్యంగ నాధీశుఁడు గఁగోరు నతఁడేల కుజనుల సకుల కొఱఁగు. (నన్ని. ఉ. ౬ ఆ. ౭౨౩). (కఁగోరు = కాఁగోరు). ద్విపద. నీకుఁ । దాఁ బ్రథాని గఁదగు ధరణీశ యనిన. (బహు. ౩ ఆ. ౧౦.) కాను బ్రథాని 'శదగును' అని కాని 'ప్రథానిగ నుండఁ దగును' అని కాని యర్థము చేయక తీరదు. గీ. నాఁ ధ్రంబు సప్త కంఠ స్వరములు । మూఁడు సత్యంత గంభీరములు గవలయు. (కాశీ. ర ఆ. ౩౬ ప.)

బాలవ్యా ఉన్న కల నవర్ణకఁబుల మీఁది తచ్ఛబ్ద వకారంబునకు
3౪౨ VII విష. లోపంబు విభాష నగు. ౬౧౭.

సంజీవని. 3౪౨ VII విష:—ఈసూత్రమున కీవఱకు ౩౧౦ IX విషయ మున వ్యాఖ్యచేయఁబడెను. ౩౧౦ VIII విషయము నైత (ఇందె ప్రయోగములు చూపఁబడినవి.) మీవిషయమునఁ జూడఁదగును. చేయుచున్నవాఁడు = చేయు చున్నాఁడు. చేయఁగలవాఁడు = చేయఁగలఁడు. చేసినవాఁడు = చేసినాఁడు మున్నగునవి జంటపదములె యగుటచే నీసందర్భమున వివరింపఁబడెను.

బాలవ్యా. వలయ్యాది క్రియలకుఁ గర్తయగు భావంబునందు
3౪౩ VIII విష. నుజి యగు. ౧౨౨.

సంజీవని. 3౪౨ VIII విష:—ఈసూత్రమున కీవఱకు 3౦౯ I విషయమున వ్యాఖ్యచేయఁబడెను. 3౦౯ విషయము సంక్షేపము చూడఁదగును. ఇదియు జంట పదములె యగుటచే నిటఁ బ్రదర్శింపఁబడెను.

క్రియాః ప్రసిద్ధా బహవ । శ్శబ్ద పల్లవ సంజ్ఞికాః ।
శబ్దశక్త్యా పరిప్రాప్త । స్సర్వ స్తార్థోఽపి గృహ్యతే.
(విక్ర. క్రియా. ౩౯-౩౨ కా. అహో. ౫౦౧ విష)
ప్రథమాయా ద్వితీయాయా । స్సంబన్ధ స్తత్ర సమ్మతః.

వస్తుయా. తయోర్విధి ర్వ్యతిరేకయోగం । తత్సామా ధ్యైక్యకృతా
ధర్మణీయము. దపి । క్రియాయా ఉపచారః స్యా । త్ప్రథమాపద
3౪౨ విషయము. సంగతౌ । అకర్మకత్వం ప్రాయ స్సాక్ష । త్సర్వ త్రో భయ
సమ్మతిః । క్వచి ద్ద్విధ క్తి వైచిత్ర్యం । దృశ్యతే కవి
భాషితే । క్వచి న్నైవ వికారః స్యా । ద్రూఢత్వా

చ్ఛబ్ద ఽల్లవే। కేచి చ్ఛబ్దవిశేషాః స్యుఃక్రియాయోగే
ప్రయుక్తాస్త్వితాఃక్రియాః। (విక్ర. క్రి. 30-3౧-3౨-33 కా.
అహో. ౫౦౮-౫౦౯-౫౧౦ పు.)

కల్పతరువు. 3రవ వివ:—శబ్దపల్లవ సంజ్ఞితాఃక్రియాఃశబ్దపల్లవము లను సంజ్ఞగల, బహవఃక్రియాఃఅనేకములయిన జంట శబ్దములను క్రియలు, ప్రసిద్ధాఃకవి ప్రయోగములందుఁ బ్రసిద్ధములయి యున్నవి. పల్లవ మనఁగాఁ జిగురు. రెండు దళము లేకీభవించి పల్లవముగా సంకురించినట్లు రెండుశబ్దములు కలిసి యొక శబ్ద ముగ నేర్పడుటచే నట్టిది శబ్దపల్లవ మనిపించుకొనును. పల్లవమునంటి శబ్దమని తాత్పర్యము. ఇట్టి వ్యుత్పత్తినిబట్టియు బాలవ్యాకరణ ప్రౌఢవ్యాకరణాదులను బట్టియు శబ్దపల్లవ పూర్వావయవము నామమే కా నక్క-అ లేదనియు ధాతువైనను గావచ్చుననియు నుత్తరావయవము మాత్రము ధాతువె యై యుండవలయు ననియుఁ దోఁచుచున్నది. శబ్దపల్లవసంబంధోపదిష్టములగు నీయుధర్వా కారికలను బట్టియు వీనికి వ్రాయఁబడిన కవిశిరోభూషణ వివరణోదాహరణములను బట్టియు శబ్దపల్లవధాతు పూర్వావయవము సుబంతమె యై యుండవలయుననియు నయ్యది ప్రథమాంతముగఁ గాని ద్వితీయాంతముగాఁ గాని యుండుట సమ్మతమనియు విశద మగుచున్నది. ఆక్లే యహోబలపండితుఁడు శబ్దపల్లవములుగా నుదాహరించిన వెక్కు ధాతువులలో నొక్కటైనను ధాతు పూర్వావయవము కానరాదు. ఎల్ల యుదాహృతులును సుబంత పూర్వావయవములు గానె యున్నవి. అట్లయినను విక్రమ వివేక టీకాకర్త యహోబలపతినే యనుసరించి కవిశిరోభూషణములోని సుబంత పూర్వావయవ ధాతువులను మాత్రమె శబ్దపల్లవములనుగా నుదాహరించియు శబ్దపల్లవవివరణమున "ధాత్వాదుల కనుప్రయుక్తంబులై విలక్షణార్థాభిధాయకంబులగు నసాధుధాతువులు శబ్దపల్లవము లనిపించుకొనును" (విక్ర. 30 కారి. టీక.) (౧౬౯ పు.) అని వ్రాసెను. ఈవ్యుత్పత్తిత్రిణీ సీతారామకవి పెట్టిన భిక్షమె బాలవ్యాకరణ కర్తృప్రభృతులగు తరువాతివారి కెల్ల గతి యయ్యెను. బాలవ్యాకరణాదులందె కాక నన్నయాధర్వణీయ వివరణములు నాంధ్రయణీ యాంధ్రవ్యాకరణ గాణపతివివరణములందును నట్టి విక్రమ వివేక టీకా వాక్యమె విస్తరింపఁబడెను. "ధాత్వాదులకు ధాతువు లనుప్రయుక్తంబులయి విలక్షణార్థాభిధాయకంబులగు నీయవి శబ్దపల్లవంబులు నాఁబడు" (బా. క్రి. ౧౧౮.) అని సూత్రించి సూరి కవిశిరోభూషణోదాహరణములను జాలవఱకు విడిచి "హరు నుండు.....ఱఁగొను" మున్నగు మార్గాంతరానుకూలోదాహరణముల

నొసంగెను. ఆది శబ్దముచే నవ్యయమును నిల్వగను. 'కొనిపోవు' అని సూరి యుదాహరించెను. ఆట్టి సూరి మార్గమునే తర్వాతివారెల్ల ననుసరింపసాగిరి. నన్న యాధర్వణీయాంధ్రీకరణ నారాయణీయ గాణపతవివరణము సయిత మీమాగ్గము ననె పోవుట వీత. 'గీ. సంగతిమెయి వైకృతమొ తత్సమమొ యైన। ప్రథమకు ద్వితీ యకు నిట సంబంధమొదవు' (నారా. క్రి. ర౦౫ కారి. ౭౫ ప.) అని మూలముం డఁగా దాని వివరణ మీక్రిందిరీతిని వ్రాయుట సరియా? "ధాతువులు ధాత్వా దుల కను ప్రయుక్తంబులయి విలక్షణార్థాభిధాయకంబులగు నయ్యని శబ్దపల్లంబులు నాఁబడు. పల్లవశబ్దమున కిట లక్షణచే సంతార్థకత్వము. శబ్దపల్లవము లనఁగాఁ గ్రియానామపదములకుఁ జివర రాఁగా నేర్పడినని యని వ్యుత్పత్త్యర్థము" ఈతుది వాక్యమున కర్థమేమో? యది పూర్వవాక్యముతో నెట్లు సందర్భపడునో తెలియ కున్నది. "గీ. శబ్దపల్లవ క్రియ లౌపచారికార్థ। మగుట నవయవార్థ విహీనమై యెసంగు।....." (నారా. క్రియా. ర౦౬ కారి. ౭౩ ప.) శబ్దపల్లవక్రియ లవయవార్థ విహీనము లగునఁట! మీఁవ నుపాహరించిన "క్రియాయా ఉపచారఃస్యాత్" అను నథర్వణ సూత్రమును దాని కవిశిరోభూషణ వివరణమును వీరి కెట్టి యర్థము నిచ్చినవో తెలియకున్నది? "ఔపచారికార్థంబు = లాక్షణికార్థము. వ్యుత్పత్త్యర్థరహితమైయుండి సమస్తముగ నొక విలక్షణార్థమును దెలుపుచుండునని భావము" (గాణ. ర౦౬ కారి. ౭౩ పద్యపు వివరణము). ఇట్లు సూరి యర్థమును స్వీకరించుట కేల యత్నించిరో తెలియకున్నది. "క్రియాయా ఉపచారఃస్యాత్ ప్రథమాపదసంగతౌ" అని యథర్వణుఁడు శబ్దపల్లవ ధాతువుయొక్క పూర్వావ యవము ప్రథమాంత మగునపుడు మాత్ర మె యుత్తరావయవము క్రియ యర్థము కర్తయం దౌపచారిక మగునని చెప్పుచుండఁగా నెల్లవిధములగు శబ్దపల్లవ క్రియ లును నవయవార్థ విహీనములగునని వచించుటకు వీరెట్లు గడంగిరో తెలియకున్నది. ఈసందర్భమున వీరికెల్ల మార్గదర్శకుఁడగు విశ్వనాథ వివేక టీకాకర్త కీక్రింది కవిశిరో భూషణఖండ్ కి సరిగా నర్థము కాలేదని తోఁచుచున్నది. "ఆధేయనిష్ఠ క్రియాయా ఆధార ఆరోపణ ముపచార ఇత్యుచ్యతే" (అహో. ౫౦౮ పు.) "ఆధేయక్రియకు నాధార క్రియయం దారోప ముపచారమనుట" (విక్ర. టీక. 3౧ కా. ౧౬౯ పు.) "తా - క్రియకు నుపచారము ప్రథమావిభక్తితోఁ గూడుకొనినదగు చుండఁగాఁ దఱుచుగా నకర్మకత్వ మగును." (విక్ర. 3౧ కా. తాత్పర్యము. ౧౭౦ పుట.)

3౭౮ విషయమున వచింపఁబడినట్లుగ నాంధ్రభాష యనంతమును బిత్ర స్వభావములతోఁ గూడినదియు నయియున్నది. "భాషేయ మమిశా తత్ర। దేశా

చిత్ర స్వభావయుక్ । తచ్చిత్ర కానుమస్తవ్యా । పూజ్యపాద సుభాషితే..... భూయసీ దేశ్యశబ్దేషు । లోపవర్ణాగమ శ్రుతిః" (3౮౮ విమ) అను చొప్పునఁ దెల్లున విశేషార్థము గల్గునపుడును నొక్కొకచో నర్థవిశేష ముంతగా లేనపుడును గొన్నిశబ్దముల మేళనము ప్రసిద్ధమై వివిధములగు లోపాదేశాదులతో నానాకస్థలము లందుఁ జూపట్టుచున్నది. అట్లు మేళగించిన శబ్దముల గుదిని (మొ త్తమును)శబ్ద పల్లవ మనుట ప్రామాణికుల యాశయముకాదు (3౮౭-3౮౭ I మొ. 3౮౭ VI విమ). శబ్దపల్లవపంజ్ఞ సంస్కృతాది వ్యాకరణములం దెందును గన్పట్టదు. భట్టారకుఁడును వాడలేదు. ఈపంజ్ఞ నధర్వణాచార్యుఁడె మొదట వచించెనని తోఁచుచున్నది. పయిసందర్భమునుబట్టి - చదువుచుండు - చదువఁగల్గు - చదువఁబడు - చదువుకొను - మొదలగు ధాతువులును, బా. క్రి. ౧౦౯ సూత్రముమొదలు ౧౧౭ సూత్రము వఱకు వివరింప బడిన వివిధములగు శబ్దముల జంటలుగాఁగుండు ధాతువులును నింకను వివిధములగు శబ్దముల జంటలును శబ్దపల్లవము లనఁబడుట సంప్రదాయము కాదు. (చూ. 3౮౭ 3౮౭ I మొ. 3౮౭ VI). జంటశబ్దములలోఁ బూర్వావయవము సుంతముగాను నుత్తరావయవము ధాతువుగాను నుండు రూపములుసూత్రమె శబ్దరల్లవములని యధర్వణుఁడనిచే నుపదేశింపఁబడినట్లు కన్పట్టుచున్నది. ధాతువులు నవ్యయములుకు బూర్వావయవములుగా నున్నవి శబ్దపల్లవము లనుట యధర్వణసమ్మతమని యూహింప వివరణముచేతనె తోఁచనేరదు. కాలక్రమమున నర్వాచీనులు నధర్వణోపదిష్ట వివరణమునకు భిన్నములగువానిని సైతమునఁగా ధాత్వాదులు పూర్వావయవముగాను ధాతుమాత్ర ముత్తరావయవము గాను నుండునవెల్ల శబ్దపల్లవములె యని వ్యవహరింపసాగిరి. అందును నొకరీతి లేదు. ఒక్కొక్క రొక్కొక్క రీతిని వ్యవహరించియున్నారు. తుదికి బాలవ్యాకరణ ప్రౌఢవ్యాకరణములకైనను నైకరూప్యము కానరాదు. బా. క్రి. ౧౦౯ మొదలు ౧౧౭ వఱకుగల సూత్రములందు నిలువఁబడు - పండుకొను - అరుదెంచు - ఆరుదెంచు - (రాఁడయ్యెను) రాఁడగు - లెస్సయగు (లెస్సగ) వండుచుండు - వండఁగల్గు మున్నగు వివిధములగు జంటశబ్దములతోడి ధాతువులు ప్రసంగింపబడెనేకాని యవి శబ్దపల్లవములని వచింపఁబడలేదు. అధర్వణుఁడు తలంపని యొక నూతన లక్షణము వికృతివివేకానుసారి సూరిచే నుద్దేశింపఁబడినట్లు విశదపరుచుచున్నది. అట్టి జంటశబ్దముల ధాతువులలోఁ బూర్వోత్తరావయవశబ్దముల యర్థమునకన్నఁ దన్మి శ్రణ శబ్దపల్లవ ధాత్వర్థమందు వైలక్షణ్య ముండనలయునని సూరియుఁ దదను యాయులను దలంచినట్లు బా. క్రి. ౧౧౮ సూత్రము మున్నగువానివలన స్పష్ట

కడుచున్నది. కాని ముందు వివరింపబోవు రీతిని వారిచ్చిన యుదాహృతులం దట్టి యర్థ వైలక్షణ్యము నియతముగాఁ జూపట్టకున్నది. (3రవ I విష). ప్రౌఢ వ్యాకరణకర్త యట్టి జంటశబ్దముల ధాతువులను గొన్నిటిని శబ్దపల్లవములనియుఁ గొన్నిటిని ద్వ్యవయవ క్రియలనియు నీక్రిందిరీతిని వ్యవహరించెను. "శబ్దపల్లవ క్రియలును ద్వ్యవయవ క్రియలును సహూహ్యంబులయి పునర్గృహీతంబులగుచోఁ దత్పూర్వావయవంబులకు లోపంబు విభాషనగు. ఉదా:—ఆ లకారంగిఁ దో। డొకని చనుదెమ్ము తేవనువు కూడనిపక్షముఁగంను (భోజ. 3 ఆ). ఇలకుం దినికిం జననిచ్చ నిచ్చి యేనని వెసనార్చు.....(భాస్క. ఆర. కాం. 3ఆ). పక్షమున - చనుదే - చన నిచ్చి - మొ." (ప్రౌఢ. క్రియా. 3శి సూ) ఇందు 'చనుదెమ్ము' అనునది శబ్దపల్లవక్రియయనియు "చననిచ్చు" అనునది ద్వ్యవయవ క్రియయనియుఁ నుదాహరింపబడెను. 'చనుదెమ్ము' అనునది శబ్దపల్లవ క్రియయనుట సూరికి సమ్మతముకాదు (చూ. బా. క్రి. ౧౧౧ సూ). సూరిశబ్దపల్లవముల నుదాహరించుటలో 'చనుదెంచు' మున్నగు పూర్వసాధిత రూపములలో నొక్కటినేని చూపలేదు. 'చనుదెంచు' మున్నగురూపములను ౧౦౯ మొదలు ౧౧౭ వఱకుఁగల సూత్రములతో వేఱుగ నిరూపించి తద్భిన్నములగు శబ్దపల్లవములను వేఱుగ నుపదేశించెను. (బా. క్రి. ౧౧౮).

శబ్దశక్త్యేతి:—శబ్దశక్త్యా = శబ్దమునకుఁగల యర్థబోధకతా శక్తిచేత, పరిప్రాప్తః = సంభవించినట్టి, అర్థః = అర్థమై, సర్వత్ర = అంతటను, గృహ్యతేపి = గ్రహింపఁబడును. "శబ్దశక్తిమహిమ్నా యో ఽర్థః ప్రాప్త శ్శాస్త్రమాత్రే తాదృశ ఏవార్థః ప్రామాణికైర్గృహ్యతే, వివక్షితార్థ ప్రతిపాదనాక్షమం పదం నప్రయోజ్యమిత్యర్థః." (అహో. ౫౧౦ పు). శబ్దము నుచ్చరించినతోడనె యొకానొక యర్థమును స్ఫురింపఁజేయు నీశక్తిని శబ్దశక్తి యనఁబడును. "శక్తిగ్రహ - పుం. శివే. కార్తికేయే - శబ్దశక్తిజ్ఞానే - అస్తాత్పదా దయ మర్థో బోద్ధవ్య ఇతీశ్వరేచ్ఛా శక్తితి తార్కికాః. తద్జ్ఞానంతు వ్యాకరణాదిభ్యః - అత ఏవ శక్తి గ్రహం వ్యాకరణోపమాన। కోపాప్తవాక్యా ద్వ్యవహారతశ్చ। వాక్యస్య శేషా ద్వివృతే ర్వదన్తి। సాన్నిధ్యత స్సిద్ధపదస్య వృద్ధా ఇతి ప్రాహ్చుః" (శబ్దా. చిం). ('వ్యవహారతశ్చ' అనఁగా లోకవ్యవహారమునుండియుఁ గవిప్రబంధ వ్యవహారమునుండియు శబ్దశక్తి గ్రాహ్య మగునని తాత్పర్యము). ఇయ్యరీతిని శబ్దపల్లవముల యర్థము కవి వ్యవహారజ్ఞేయమని యెఱుంగునది. అర్థము మహాకవిప్రయోగముల మూలమునఁ దెలిసికొన్నట్లె వాని సంధియందలి వర్ణలోప వర్ణాదేశ ప్రభృతులు సైతము ప్రయోగవేద్యము లని యొన్నది.

ప్రథమాయా ఇత్యాదిః—ప్రథమాయాః = ప్రథమావిభక్తియొక్కయు, ద్వితీయాయాః = ద్వితీయావిభక్తియొక్కయు, సంబన్ధః=అన్వయము, తత్ర = ఆశబ్ద పల్లవము లజ్జాట ఱాదు, సమ్మతః = సమ్మతమగును తదాహుః=ఆజ్జాట శబ్దములయొక్క, విధిః=విధానము, తత్సమూత్=తత్సరుశబ్దమునకంటె: బరుగునట్లు గాఁగాని, వైకృతా దపి = ఆచ్చికశబ్దమునకంటె బరుగునట్లుగాని, యథాయోగమ్=యథాప్రయోగ ముగా ధాతువు నిల్పుట సమ్మతమగును. ప్రథమాపద సంగతౌ=శబ్దపల్లవపు జాట లోని పూర్వపదము ప్రథమాంతరుగునపుడు, క్రియాయాగాఃఉత్తరశబ్దమును క్రియ యొక్కయర్థము, ఉపచారఃస్యాత్=ఆధారభూతకర్తయం దౌపచారికముగా వర్తి ల్లును. ఇట్లు ప్రథమాంతము పూర్వపదమగునపుడు, ప్రాయఃతఱుచుగ, అకర్మకత్వం స్యాత్ = ఆశబ్దపల్లవ క్రియ కకర్మకత్వము సంభవించును. 'ప్రాయఃఁ అనుటచే నపుడుగ సకర్మకత్వమును గల్గనచ్చును. పరత్ర = అందలి పూర్వపదము ద్వితీయాంత మగునపుడు, ఉభయసమ్మతిఃసకర్మక త్వాకర్మకత్వములు రెండిటికిని సమ్మతి గల్గును. ఉదాహరణము:—పూర్వావయవము ప్రథమాంతమగునపుడు:—రూపఱు = రూపుచెడు= నశించు; పెంపఱు = పెంపుచెడు = క్షీణించు = నశించు. 'వాఁడు రూపఱెను' అనుచో రూప మాధేయము, 'వాఁడు' అను తత్పదార్థ మాధారము. ఈవాక్యము నందు నశించినది యాధేయభూతమగు రూపమే యయినను నట్టి నశించుట యాధార భూత తత్పదార్థము (వానియంకు) దుపచరిత మగుచున్నదని గ్రహింపవలయును. ఇట్లె యంతట నెఱుంగునది. 'రూపఱు' అనుదానిలోని పూర్వావయవము తత్స మము. 'పెంపఱు' అనుదానిలోని పూర్వావయవ మాచ్చికము. రూపఱు పెంపఱు మున్నగు ప్రథమాపద సంగతిగల శబ్దపల్లవము లకర్మకము లగుచున్నవి. ప్రాయశ్శబ్దముచే గ్వాచిత్కముగా సకర్మకత్వమును గలదు. "అలఘుభుజా నను వివాహమగుదే యనినన్" (ఆది. 3 ఆ. ౧౬౩). ఇట 'వివాహమగు' అనునది సకర్మక మగు శబ్దపల్లవధాతువు ఇం దనునట్టిది యనఁగా జరుగునట్టిది వివాహము. అట్టి 'అగుట' అనునది కర్తయగు యయాతి నౌపచారికముగా నాశ్రయించుచున్నది. శబ్దపల్లవ పూర్వావయవము ద్వితీయాంతమగుట కుదాహరణము:—చిందులాడు = నాట్యమాడు = నర్తించు. 'చిందులన్ = చిందులు+ఆడు = చిందులాడు' అను శబ్దపల్లవమునందలి పూర్వావయవము 'చిందులన్ = చిందులు' అనునది ప్రథ మాంతమైయైనను నది ద్వితీయార్థకము. ఇది యకర్మకతోద్వాహారణము. ఇంక ద్వితీయాంతము పూర్వావయవ మగునప్పటి సకర్మకతోద్వాహరణము:—'ఆమె వానిఁ జెట్టపట్టెను' అనుచో 'చెట్ట' యనఁగా నడ్డిబొఁది భాగము. లేదా

వాస్తము. ఇట 'చెట్టన్ = చెట్ట' అనునది ప్రథమాంతమైనను ద్వితీయార్థకము. సకర్మకధాతువు.

పయిరీతినె యీకారికల కహళోబలపండితుఁ డర్థముచేసెను. "అకర్మకత్వం ప్రాయః సాన్ని దిత్యస్య పూర్వత్రాన్వయః. పరత్ర = ద్వితీయా సంబన్ధస్థల ఇత్యర్థః. అత్రాధేయ నిష్ఠక్రియాయా ఆధారే ఆరోప ఉపచార ఇత్యున్నీయతే. పెంపెక్కు చున్నాఁడు..... దెరచెడి - దిక్కుచెడి - పదనెక్కి - లావతి - పెంపతి - బలమతి.....సొంపారి - పెంపారి..... ...ఇత్యాదిరూపాణి ప్రథమాసంబన్ధ ఉదాహరణమ్. ప్రాయోగ్రహణాత్ క్వచిత్ సకర్మకత్వమపి.....అలఘు భుజానను వివాహమగుదే యనినన్ ఇత్యాదివచన మాచార్యస్య.....చిందులు ద్రొక్కి - నాట్యమాడి - గ్రొక్కులాడి.....విజయంచేసినతఁడు ..... ఏతాదృశాని రూపాణి ద్వితీయాసంబన్ధ అకర్మకత్వ ఉదాహరణమ్. అతని మార్కొని - వీడ్కొని - చేకొని.....చెట్టపట్టి.....ఇత్యాదీని బహూన్యుదాహరణాని సకర్మకత్వే." (అహో. ౫౦౨-౫౦౬ పు).

ప్రయోగములు:— తే-గీ పథ్యమును పల్కు ప్రియులందు బలిమినైనఁ । బలుకవలయు మోమోడక.....(సభా. ౨ ఆ. ౯౯౨). క. సుందరిఁ బాంచాలేంద్ర సు । తం దోడ్కొని రమ్ము.....(సభా. ౨ ఆ. ౨౧౧). చ..... నిన్ననుం । బుడమిని దమ్ముఁ గోల్పడిరి పొ ల్లి భవత్పతుల్నైన పాండవుల్. (సభా. ౨ ఆ. ౨౧౪). క. సాహసమున యుద్యావ్ము గ । దాహతి దుర్యోధనాదులగు రిపుల జగ । ద్దోహులఁ జంపుదు నత్ను । గ్రాహవమున హరిహరాదు లడ్డంబైనన్ (సభా. ౨ ఆ. ౨౯౫). క. పోయెద నీవును విజయము । చేయుము యందులకుఁ జెలిమి సేయుము నాతోన్ (ఆర. 3 ఆ. ౯౯). క. నాకారణమున బుత్వీజుఁ । డేకాంతము నరకగతికి నేఁగెడు వానిం । దోకొని పోయెద నని శుభ । లోకంబున కరిగెఁ ద్రిదశ లోకస్తుతుఁడై (ఆర. 3 ఆ. ౨౨౦). మొ.

క్వచి ద్విభక్తీత్యాది:— క్వచిత్ = శబ్దపల్లవ క్రియలలోఁ గొన్నియెడల, విభక్తి వైచిత్ర్యమ్ = వివిధ విభక్తులు నిల్చెడి వైచిత్రి, సప్తమ్యాదులచోటఁ బ్రథమనిల్పు వైచిత్రి మొదలగునది, కవిభాషితే = కవిప్రయోగములందు, దృశ్యతే= కనఁబడుచున్నది. ఉదా:— "నిన్ను దానిం బెండ్లిచేసెదన్. నీకు దానికిఁ బెండ్లి చేసెదన్. ఇద్దఱికుఁ బెండ్లియగున్ ఇత్యాదౌ విభక్తి వైచిత్ర్యం ప్రామాణిక ప్రయోగతో వగన్తవ్యమ్." (అహో. ౫౧౦-౫౧౧ పు). క. సైపడు నాపద సైఁచిన భూపాలా.....(భాస్క. ఆరణ్య. శ. ర).

క్వచి న్నైవేత్యాదిః—క్వచిత్ = ఒకప్పుడు, రూఢత్వాత్ = కవిప్రయోగ ప్రసిద్ధమగుటచేత, శబ్దపల్లవే = శబ్దపల్లవక్రియయందు, వికారః నైవ స్యాత్, గ స డ ద వా దేశాది వికారమును గలుగదు. ఉదా:—"చేతోని ఇత్యాదౌ న 'గ' కాది వర్ణవికారః క్వచిన్నైవ వికారః స్యా। ద్రూఢత్వా చ్ఛబ్దపల్లవ ఇతి తస్యై వోక్తేః" (అహో. ౫౧౯ పు). శబ్దపల్లవ పూర్వావయవము ప్రథమాంతము ద్వితీయార్థక ప్రథమాంతము, క్వచిద్వ్యర్థ కై వైచిత్ర్యమ్మును బొప్పున సప్తమ్యాద్యర్థక ప్రథమాంతము కానోపును గాన "గ స డ ద వాఃస్యుః ప్రథమామాత్రా" దిత్యాది బొప్పున నిత్యముగా రా వలసిన గ స డ ద వా దేశ వికారమునైతము రాకుండుట గలదని తాత్పర్యము. క.....వాని। దోకొనిపోయెదనని శుభ। లోకంబున కరిగెఁ ద్రిదశలోకస్తుతుఁడై (ఆర. 3 ఆ. ౨౩౦). (ప్రాసగతము). (చూ 2ర IV విమ). ఉ. ప్రాకట ధర్మతత్వవిదు బ్రాహ్మణముఖ్యుఁ బురోహితుండుగాఁ। జేకొనువారము.....(ఆది. 2 ఆ. ౧౫౫). ఉ.....పాండవుల్। నేపడిరేని చంప నఱచేయక చెప్పెద సవ్యసాచి పైఁ। గోపముపెద్ద.....(ఉద్యో. ౪ ఆ. ౬౮). క.....। పైపడు నాపద సైఁచిన। భూపాలా.....(భాస్క. ఆర. ౨ ఆ. శ. ర). గీ. కైకొనుము దీని నని యిచ్చి నాకవనిత। .....(నైష. 3 ఆ. ౧౨౦). (2ర IV విమ).

కేచి చ్ఛబ్ద విశేషా ఇత్యాదిః—కేచిత్ = కొన్ని, శబ్దవిశేషాః = విశేషశబ్దములు, క్రియాయోగే = క్రియతోఁ గూడినపుడు, ద్రుతాన్వితాః = ద్రుతాగము యుక్తములు, స్యుః = అగుచున్నవి. ఉదా:—"వెలవెలఁ బోయి - విన్నఁబోయి - ఒడబడి - తడఁబడి. ఇత్యాద్యకం చోభయత్రాపి గ్రాహ్యమ్ - కేచి చ్ఛబ్ద విశేషాః స్యుః। క్రియాయోగే ద్రుతాన్వితా ఇత్యుక్తేః. ఒల్లంబాటు ఇత్యత్ర ఒల్ల నితి వ్యతిరేకాద్గో దేశ్యశబ్ద ఇతిబోధ్యః" (అహో. ౫౧౦ పు). (చూ. ౯౦ I విమ. ౨౨౩ I విమ). ప్రయోగములు:—చ. తడఁబడె దివ్యబాణముల తంత్రము మంత్రము దప్పెడున్। .....(భీష్మ 3 ఆ. 3౫౧. క. చెంగట సుద్దాతలఁగూ। డం, గించిన్నాత్రమును దడంబడక సము। త్తుంగస్వరములు.....(వరాహ ర ఆ ౯3 సూ. రా. ని). ఆ-వె. జగతి నాఁడుఁదనము మగతనమును దడం। బఱుచుకొనుండి యెంత నెఱుఁగబడదు (కళా. ౫ ఆ. ౯౨). ము.....వెల్వెలఁ బాఱె దీపకళిక వ్రాతంబు ళాతోదకి (రుక్మాం. 3 ఆ. ౫౬). క. ఒసఁగు నెడఁ గసరు గర్జిలు। నొసఁగి యొసగి వెల్లఁబాఱు ఁనొగి నీకణిన్। విసువక యొసగఁగ నేర్చునె।యసహ్యగతి నంబువాహ మాబళవరసా (కావ్యాలంకార సంగ్రహము.

ఆ. శ. ర.). ఇంకను ననేకవిధములగు వర్ణలోప వర్ణాదేశాదికార్యములు శబ్దపల్లవములందుఁ గల్గును. "భూయసీ దేశ్యశబ్దేషు। లోపవర్ణాగమ శ్రుతి"రిత్యాద్యధర్వణకారికలె యందులకు మూలమని యెఱుఁగునది. (3రూ విష). ఉదా:— తలఁపు+పోయు = తలపోయు - ఆకలి+గొను = ఆఁగొను. అలవ్+పడు = అలవడు. ఆపట+పోవు = ఆపోవు. విజయము+చేయు = విజయంచేయు - చొప్పు+పడు – చొప్పడు - మొ.

థాత్వాదులకు థాతువు లనుప్రయుక్తంబు లయి విలక్షణార్థాభిధాయకంబు లగు నీయని శబ్దపల్లవంబులు నాఁబడు. ౧౧రూ.

బాలవ్యాకరణ వివరణము. 3రూ I విషయము.

కూరుచుండు - నిలుచుండు - పరుండు - పన్నుండు - ఆగొను - ఊఁగొను - ఱుమ్మగొను - ఇమ్మగొను - రగొంకను - త్రెగొంకను - మేఁగొను - మయిగొను - మేలుగొను - మేలుకను - మేలుకాంచు - అలవడు - వీరుపడు - చొప్పడు - వెలువఱు - తలపోయు - వాసపోయు - ఆపోవు - గొంపోవు - గొనిపోవు - విజయంచేయు - కయిమ్రాలు - తూపాడుచు ఇత్యాదులు శబ్దపల్లవంబులు.

సంజీవని. 3రూ I విష:— థాత్వాదులకు = థాతువులు మున్నగువానికి, థాతువు లనుప్రయుక్తంబు లయి యసుటచే శబ్దపల్లవముల యుత్తరావయవము మాత్రము థాతువై యుండవలయుననియుఁ బూర్వావయవము థాతువుగాని థాతుభిన్నముగు శబ్దాంతరముగాని కావచ్చునని యీ విశదపఱుచుచున్నది. ఇంక నిట్టి శబ్దముల జుట్ట విలక్షణార్థాభి ధాయకము నగు ననఁగా నవయవభూత శబ్దద్వయపు మేళనమువలన వానియర్థమునకు భిన్నమగు నొక విలక్షణమగు నర్థము దానిచే వాచ్యమగునని యర్థము. శబ్దపల్లవ థాతువులలోని పూర్వావయవము థాతువు కావచ్చుననుటను స్థాపించు ప్రాచీన ప్రామాణిక వచనప్రమాణము కానరాదు. ఇంక నవయవ భూతశబ్ద ద్వయాత్మకమన్న భిన్నమగు విలక్షణార్థము కలుగవలె ననుటయు నిరాధారమె. ఈ రెండు విషయములను విస్తృతి వివేక టీకావాక్యము నూతగాఁగొని సూరి కల్పింపఁగా నర్వాచీనులెల్లఁ దన్మార్గానుయాయు లగుచు వచ్చిరి. అట్లనుసరించుటలో నైత మొకవిధ మేలదు. ఎవరికిఁ దోఁచినరీతిని వారు వాయుఁచువచ్చిరి. కూరుచు+ఉండు = కూర్చుండు. కాళ్ళు మున్నగువానిని

గూరుచుచు (కూడఁ దీసికొనుచు) నుండుట యని యర్థ మునఁదగను. కూరుచుండు టలో సధఃకాయమును గూడఁ దీసికొనుట సంభవించు ననువది యనుభవసిద్ధము. ఇట్టి యర్థ మువయు శబ్దార్థమేళారూపమె యనఁదగునుగాని తద్విలక్షణమగు వేఱొక యర్థ మనుట సరికాదు. 'కూరుచు' అనునది 'కూఁచు' ధాతువుయొక్కకాని, 'కూరు' ధాతువుయొక్కకాని ప్రేరణరూపము. కూఁచు+చు = కూరుచు. (బా. క్రి. ౮౦ సూ). "కూరుచుఁ - దే, అ - క్రి ప్రియుఁడు, ప్రే - కూఁపఁబెట్టు (రూ - కూర్చు) ....." (శ. ర). బా. గు. వ్యా. వ్యాఖ్యాత పయిరీతిని 'కూరుచుండు' అను దానిలోని పూర్వావయము ప్రేరణార్థకము గు 'కూరుచు' అసుధాతువని తలంచినచో శబ్దకల్పద్రుపము దర్థవైలక్షణ్యమును బొగడఁగఁ జూపఁబడదని తలంచి కావలయు 'ప్రియుఁడు' అను నర్థముగల యకర్మకధాతువు దానిలోని పూర్వావయమవ మునియు "కూరుచుండు - దే - అ - క్రి. (కూరిచి+ఉండు) ఆసీనుఁడగు 'నడచుచుఁ గూరుచుండుచును' (కాశీ. ౫ ఆ)... .. .." (శ. ర). అను శబ్దరత్నాకరమును స్వీకరించి కావలయును నంగలి పూర్వావయము "కూరిచి' అను క్త్వార్థకావ్యయమనియు నీక్రిందిరీతిని వ్రాసెను. 'కూరుచుండు (కూరిచి+ఉండు). కేవల కూరుచు ధాతువు నకు. బ్రియఁడుట యర్థము. క్రియాంతర మేళనానంతరమందు కూరుచుఁడు = ఆసీనుఁడగుట యని యర్థము నిలఁపిణమయ్యె. నడచుచుఁ గూరుచుండుమును. (కాశీ. ౫ ఆ)" (బా. గు. ప్ర. ౮౯ పు ద్వి. మ). "ధాత్వాదులకు = క్రియలు మొదలైనవానికి (ఆసీశబ్దముచే నామవాచకములు గ్రహింపఁబడును), ధాతువులు = క్రియలు, జతఁ అుపఁబడినచో శబ్దద్వయ మేళనంబునఁదుఁ బూర్వమందున్న యర్థము కంటె నితరార్థము బోధించుచున్నవై యయ్యది వ్యాకరణ పరిభాషఁజేసి శబ్దపల్లవంబులనంబడు." (బా. గు. ప్ర. ౮౯ పు. ద్వ. మ). అని తాను నిర్వచించిన శబ్దపల్లవ లక్షణమునందలి యితరార్థమును బోధించుటను బయిరీతిని బాగుగఁ బ్రదర్శించెను. ఈ ప్రకాశికా వ్యాఖ్యాత శబ్దపల్లవ పూర్వావయవము ధాతువు గాని నామముకాని కావలయుననెడి తమ నిరూపణమును విడిచిపెట్టి శబ్దరత్నాకరానురోధమునఁ గావలయును క్త్వార్థక సంధినిసైతము తెచ్చిపెట్టుకొని 'కూరిచి' అనునది పూర్వావయవమనుచుఁ జూపను. బా. సా. పే. వ్యాఖ్యాత యీప్రకాశికా వ్యాఖ్యావిషయమునెల్లఁ బూర్ణముగాఁ దనగ్రంథమున నెక్కించియుండుటచే దానిని గ్రంథవిస్తరభీతి నిట వేఱుగఁజూపలేదు. (బా. సా. పే. ౮౯ పు). అనుశాసనకర్త 'కూరిచి' శబ్దమును సంగ్రహించుకొనుటకుఁ గావలయు ధాత్వాదుల కనుచోటి యాదిశబ్ద మవ్యయములకును బోధకమగునని యిట్లు వ్రాసెను.

"ధాతునామావ్యయముల తుదజేరి కొన్నిధాతువు లర్థాంతరములను దెల్పును. అవియే శబ్దవల్లవము లనఁబడును. ఉదా:—కొంపోవు - వీర్పుడు - ఆపోవు - తల పోయు - వెలువడు - పారిపోవుడు - నిలుచుండు....." (ఆం. భా. అ. క్రియా. ౪౭ సూ. ౨౪౭ పు. తృ. ము). 'కొనిపోవు' అను సూత్రియుదాహృతియు నీమార్గమె సూత్రికిని సమ్మతమని సూచించుచున్నది. నారాయణీయ గ్రాణపతి వివరణకర్త యెల్లగ్రంథముల విషయములను సంగ్రహించు కోర్కితో మొగట సహాయబల పండితీ యోదాహృతులనెల్లఁజూపి తుదిని సూత్రిప్రభృతుల యుదాహృతులను సైతము చూపుటలో 'పారిపోవుచుండు' అనుదానిని సైత ముదాహరించి దాని విభాగమును శబ్దకల్పాకరాదుల రీతినె "నిలిచి+ఉండు" అనియె సూచెను.

రెండవ యుదాహరణమును 'నిలుచుండు' అనుచోట, బా. గు. ప్ర. వ్యాఖ్యాత "పారిపోవుచుండు" అనుస్థానమున ప్రక్కిన యపపూర్ణమును వీడి వేఱొక యపమార్గమున శబ్దవల్లవమునందలి యవయవార్థ వైలక్షణ్యమును జూపఁ గడంగెను. "నిలుచుండు (నిలిచి+ఉండు) = నిలఁబడియుండు, కేవల నిలుచు ధాతువునకు (౧) నిలఁబడు, (౨) ప్రతిష్ఠితమగు. (3) ఉండు. (౪) వేషించు. (౫) అడ్డపడు అనిన, యనేకార్థములు గలవు. క్రియాంతరము మేళగించినప్పుట 'నిలుచుండు' శబ్దమునకు నిలఁబడుట యొక్కటియే యర్థమయి తక్కుంగల యర్థములు స్ఫురింపవని తెలియనగు. నిలుచు శబ్దార్థమైన నిలబడుట 'నిలుచుండు' అన్న ధాతు మిశ్రితమునకును నర్థమై నిల్పినను తక్కిన 'ప్రతిష్ఠితమగు' ఇత్యాద్యర్థము లీశబ్దంబునకు శబ్దవల్లవ తాత్పర్యస్థయందు స్ఫురింపకు డుటయె విలక్షణార్థాభిధాయకత్వమని తెలియఁదగిన. ఇట్లే తక్కినధాతు పుంజమును సొంపర్మంబున విలక్షణార్థబోధకత్వ మూహింపవలయును." (బా. గు. ప్ర. ౪౧౦ పు. ద్వి. ము). ఈసమర్థనము కేవల మసంగతమగుగాన 'విలక్షణార్థాభిధాయకత్వ"మున్నది కేవలము వాఙ్మిక్రియని సవర్ధించుచున్న దనఁదగును. 'నిలుచు = నిలుచుండు' అనునవి రెండును తుల్యార్థకములనుటలో సందియము లేదు. మఱియు 'నిలుచు' అనుదానికిఁ గల యితరార్థములెల్ల 'నిలుచుండు' అనుదానికి లేకుండుట "నిలుచు = నిలఁబడు. నిలుచుండు = నిలఁబడు" అనువాని విలక్షణార్థకత్వమును స్థాపించుననుట కేవలము నసంగతములై యున్నవి. శబ్దవల్లవము యర్థము వాని యవయవ భూతశబ్దములలో నొకదానిదె యైయుండి నుండును. లేదా రెండిటి మేళనమునఁ గల్గుదగు నుచితమగు నర్థమేని కానోపును. ఇది యర్థవైలక్షణ్య మనిపించుకొనదు. అయ్యది శబ్దమేళనమునఁ గల్గు నుచితమయిన పరిణామమె యనఁదగును.

ఇట్టిమొడల "కూరుచు+ఉండు = కూరుచుండు, నిలుచు+ఉండు = నిలుచుండు" అనురీతిని ఛేదము సంగీకరించుటయె యుక్తము. ధాతుద్వయ మేళనమున నట్టి యర్థ ముప్పతిల్లె ననుటయె సమంజసము "నిలిచి+ఉండు = నిలుచుండు" అనురీతిని ఛేదించునపు డట్టి వ్యస్తపదములనుండియే యచటి వివక్షితార్థము సిద్ధించునుగాన వానినొక పదముగా నెన్ని శబ్దపల్లవత్వము సంగీకరింపఁబలసిన ప్రసక్తియే లేదు. "ఆఁకలి+కొను = ఆఁకొను" మున్నగు చోటులందలి లోపాదేశాదికము "ఆవు+తోఁక = ఆదోఁక" మున్నగు స్థలములందువలెనె వానివాని వృత్తియందుఁ గల్గఁ దగినదే కాన నఁదులకై శబ్దపల్లవత్వము సంగీకరింపఁబలసిన ప్రసక్తిలేదు. 'ఆదోక' మున్నగునవియు శబ్దపల్లవములె యన్నచో సింక ధాతుపుల విషయమునమాత్రము శబ్దపల్లవత్వమును నిరూపించుట సరికాదుగదా. "భూమేయ మమిత్రా తత్ర । దేశ్యా చిత్ర స్వభావయుక్ । ..... । భూయసీ దేశ్యశబ్దేషు లోపవర్ణాగమ శ్రుతిః" (చూ. 3౨౨ విప). అని యధర్వణుఁడు వచించియే యున్నాఁడు.

సూరిగారి తక్కిన యుదాహృతుల వివరణము:—పరుండు - పన్నుండు:— "పరుండు. దే. అ. క్రి. (గడి+ఉండు)....." (శ. ర). "పన్నుండు - దే - అ - క్రి. శయనించు - పరుండు" (శ. ర). 'పడు+ఉండు' అనునదే రెండిటికిని ఛేదమనుట యుక్తము. క్ష్వార్థకేకార సంధి నంగీకరించుట సరికాదు. పేటికావ్యాఖ్యాత "పన్ను+ఉండు = పన్నుండు" అని ఛేదము చూపెను. కాని 'పన్ను' శబ్దము శయనార్థక శబ్దపల్లవములోని పూర్వావయవమనుట సుసంగతముగా లేదు. "పన్ను. దే. అక్రి. ౧ యుద్ధమునకు సిద్ధపడు.....ఆ కలుగు.....అం. ప్రే. ౧ సిద్ధపఱుచు.....ఆ కలుగఁజేయు.....స క్రి. ఏర్పఱుచు..... ఆ చేయు.....వి. కప్పము, విణ ఒప్పు....." (శ. ర). ఆఁకొను:— "ఆఁకొను. దే. అ. క్రి. (ఆకలి+కొను) ఆఁకలిఁగొందు" (శ. ర). ఈకొను = ఈయకొను = ఇయ్యకొను. వీనికి 'అంగీకరించు' అనునర్థము నిచ్చెనేకాని శబ్దరత్నాకర కర్త పదచ్ఛేదము చూపలేదు. "ఈయకొను = (ఈయ = అపేక్ష+కొను) అంగీకరించుట" (బా. గు. ప్ర. ౪౧౦ పు. ద్వి. ము). అని ప్రకాశికా వ్యాఖ్యాత వ్రాసెను. "ఇచ్చు+కొను = ఈకొను, అంగీకరించు. ఇట నిచ్చున కీయనునది యాదేశము. ఈయ యాదేశమైన నీయకొను....." (బా. సా. పే. ౪౨౧ పు). అని పేటికావ్యాఖ్యాత వ్రాసెను. ఈరెండను సరికావు. "ఇయ్య - అవ్య. (తు. ఇయ్యె). అంగీకారమును దెలుపును. మధ్వా. ఒనర నాసుతునకు భార్యవగు మున్న నొడఁబడి యియ్య యనియె (భార. ఆది. ౪ ఆ. ౧౪౧). క. చక్కనగు మనిన

రక్కసు । డక్కజముగఁ బెఁగి యియ్యఁ యగు నిప్పుడు నీ । యుక్కును బీరముఁ జూచెద (భార. ఆది. ౬ ఆ. ౫౦౩)." (సూ-రా-ని) రొక్కొను:—"రొక్కొను - దే - అ-క్రి. ౧ పర్థిల్లు...ఉ. చక్కెరవింటిరాజు నగచాపునితో (శిశు) నెదిరించి పడ్డ నాఁ డెక్కడ నుండి తీవు పథుఁ డెక్కడ నుండెఁ.....ఇపుడాతఁ డదృష్టరేఖచే। రొక్కొని క్రమ్మఱం బ్రదికి రాఁ జనవర్ణించారు గా శశీ (విజ. 3 ఆ).....(రొక్కొను గొక్కొ రూపాంతరము). రొక్కొను. దే. అ. క్రి. (రోక+కొను) ౧ పర్థిల్లు....." (శ. ర). ఈనిమయములనే ప్రకాశికా - వేటికా వ్యాఖ్యాతలు స్వీకరించిరి. త్రెక్కొనఁ: "త్రెక్కొనఁ. దే. స. క్రి. ౧ చెలుఁగు.....౨ చంపు. ఉ. అక్కట తండ్రిలేని మము నమ్మెయిఁ బెంచిన తాత నిమ్మెయిం। ద్రెక్కొనఁ గా దతండు సముద్భిభూజా.....(భీష్మ. 3 ఆ)....."(శ. ర). దీనినిబట్టి 'త్రెంచ+కొను' అనురీతి నిట ఛేదము సంగీకరింపనగునని విశదముఁ గుచున్నది. మేకొను = మయికొను. శబ్దరత్నాకరమున 'మయికొను = మైకొను = మెయికొను = మేకొను' అను నాల్గును దుల్యముగా 'సమ్మతించు' మున్నగు నర్థములు గలనిగఁ జూపఁబడినవి. "మైకొను. దే. అ. క్రి. సమ్మతించు, ఇయ్యకొను. (మొదటి రూపము మయికొను." (శ. ర). "ఇందొక్కరుఁడైన కేశవు హితోక్తికి మేకొనఁ డయ్యె (ఉద్యో. ౪ ఆ)" (శ. ర. మేకొను). 'మయి - మై - మెయి - మే' శబ్దములకుఁ దుల్యముగా 'పార్శ్వము' అను నర్థముగలదు. 'మయి+కొను' అను దానికిఁ బార్శ్వమును గొనుట యనఁగా సమ్మతిని గొనుట యను నర్థము సంభవించెనని తోఁచెడిని. "మేకొను (మే = శరీరము)+కొను = సమ్మతించు....." (బా. గు. ప్ర. ౪౧౦ పు). అనునది యంత సరియని తోఁచకున్నది. మేలుకొను = మేలుకను = మేలుకాంచు:—ఈ యూఁడిటికిని శబ్దరత్నాకరమున 'నిద్ర దెలియు' అనునర్థము తుల్యముగనే చూపఁబడెను "మేలుకొను - దే. అ. క్రి. నిద్ర దెలియు .. .." (శ. ర). జాగ్రదవస్థలో నుండుట మేలు = శుభ మని యాశబ్దముల జంట కర్థము నరయునది. "మేలుకిను. దే. అ. క్రి.....క. అనిలసుతుఁ డంత టన మే । లక్కని నీల్గుడు. ఆది. ౫౫ ఆ." (శ. ర). అలవడు: "అలవడు. అ. క్రి. (అలవు+పడు) ౧ అభ్యస్తమగు - అబ్బు. చ. నృపనయ మవిద్యకుం దగిన నే ర్పల వడ్డది. కొంతకొంత. (విరా. ౧ ఆ. ౧౯౭).....౨ శక్యమగు - సాధ్యమగు ....." (సూ. రా. ని). "అలవు. దే. వి. ౧ పరిశ్రమము.....౨ బలము ....." (శ. ర). 'అభ్యాసముచే వశపడు - శక్తికిలోఁబడు' అనురీతి నీశబ్ద పల్లవమున కర్థమునెన్నుచున్నది. ఏమపడు:—దీని పూర్వావయవ మనఁదగు 'ఏపు' శబ్ద

మునకు "ఎద్దులను గట్టి దున్నుటకు సిద్ధపఱిచిన నాఁగలి - నొప్పి" అను వర్థములు కోశములందుఁ జూప బడినని. ఇని 'ఏఱుపడు - ఏర్పడు' అను శబ్దములకుఁ గల వేఱుపడు - స్పష్టపడు - మున్నగు వర్థములతో నెంతమాత్రము సందర్భపడవు. క.....మహాభారత బం। ధ నిరూపితార్థ మేర్పడఁ। దెనుఁగున రచియింపు మధిక ధీయు క్తిమెయిన్ (ఆది. ౧ ఆ. ౧౬). నీ డూరు మూల మేర్పడఁగ నయ్యో విద వలువ। దొలఁగె.....(ఆది. ౪ ఆ. ౧౨౨). ఇట్లగుటచేత నీశబ్దపల్లవము లోని పూర్వావయవము "ఏఱు"శబ్దమునకు లఘురేఫము ప్రకృతిపతిత మనియుఁ దోఁచుచున్నది. "ఏఱు - న. క్రి. ౧ (క్రిందినుండి గింజలు మున్నగు చిన్నవస్తువు లను) ఒకటొకటిగా ఎత్తు. నీ. తారు నలువుకుఁ జని తృణాధాన్య మల్ప। మేఱికొని వత్తు రాఁకలి దీఱకుండు. (భార. ఆశ్వ. ౪ ఆ. ౨౨౦).....౨ (కావలసిన వానిని) ఎన్ను - ఎంచు - గణించు....." (సూ. రా. ని). అలఘు రేఫము హలంతర సంయుక్తమగునపుడు లఘురేఫ మగుట సమ్మతమెకదా. (శి I విమ. శి III విమ). కాని సూ. రా. నిఘంటుకారులు "ఏఱుపడు = ఏర్పడు" అని యుదాహరింపక "ఏఱుప (ర్ప) డు. అ. క్రి. ౧ వేఱుపడు - వేఱుగాఁ గనఁబడు. నీ. ఏఱుపడి నాల్గు పొఁజులై యొప్పుడెస్సు। డుర, దురంబరుచున్న వానకుఁ జూది (రామా. ౪ ఆ. ౯౦)....." (సూ. రా. ని). అని లఘురేఫముతో నుదాహరించుట వింతగ నున్నది. శబ్దకల్పాకరమందును నిట్లేయున్నది. గుప్తార్థ ప్రకాశికా వ్యాఖ్యాతయుఁ బేటికావ్యాఖ్యాతయు "ఏర్చు+పడు" అని విభాగము చూపిరి. కాని 'ఏర్చు' శబ్దము సయితము "ఏఱు" శబ్దసంబంధి యనియొ సూ. రా. నిఘంటు కారులు వ్రాసిరి. "ఏర్చు - స - క్రి. (√ ఏఱు) (కావలసినదానిని) వేఱు - ఎన్ను .....౨ విభజించు.....౪ నిర్మించు - ఏర్పఱుచు.....౫ (పూర్వాహ ముగా) పన్ను....." (సూ. రా. ని). పయిసందర్భము నరయఁగా 'ఏఱు పడు' అని శకటముతోడి రూపము నంగీకరించుటకాని, పైన దాహరించిన "ఏఱు - స - క్రి. (క్రిందినుండి గింజలు మున్నగు చిన్నవస్తువులను) ఒకటొంటిగా ఎత్తు..." అను ధాతువులోనిది లఘురేఫమేయనియుఁ దిక్కనరేఫస్వయ మైత్రిచేసినవాఁడే కానఁ బయి యశ్వమేధ పర్వప్రయోగము శాఖకము కానేరదనియుఁ జెప్పుటకాని, యావశ్యక మనకతీరదు. చొప్పడు:—"చొప్పడు - ద్వ. అ - క్రి. (చొప్ప+పడు). ౧ సరిపడు. ౨ కలుగు. ఉ.....పే। రుక్కనఁ బోరినన్ సుగతి యొందెఁ జయం బును నొందెఁ బొప్పడున్. (భా. శల్య. ౧ ఆ.)" (శ-ర) "చొప్పడు - అ - క్రి. (చొప్ప+పడు) ..... ౨ (నిద్ర మొ.) వచ్చు. క. అప్పటినుండియు.....।

చొప్పడ దించుకయు నిద్ర శుద్ధనిచారా. (ఉదో్. 3 ఆ. 17).” (సూ. రా. ని.) “చొప్పు. దే. వి. 1 జాడ. 2 మార్గము. 3 విధము.)” (శే-ర). వెలువడు: “వెలువడు. ద్వ. అ - క్రి. (వెలి+పడు) 1 బయలుపడు. చ.....నూతిలో। వెలువడఁ గోమలిం దిగిచె. (ఆది. 3 ఆ. 178.)” (శే-ర). తలపోయు:—“తలపోయు= తలఁచు. అ - క్రి. (తలఁపు+పోయు) (శే-ర). 1 యుక్తాయుక్త విచారణచేయు.....క. నాతోఁ దలపోయక రో। షాతురతం బ్రతినవట్టితి.....(ద్రోణ. 3 ఆ. 30). వాసపోయు:—“వాసపోయు. దే. అ - క్రి. వాసాలు పఱుపు. సీ. వాస పోసెఁజోట వాసనగలవాస మేసె వాసము కొక్కఁ డింతె యుఁపిం పు. (రాజవాహన విజయము. 3 ఆ.)” (శే-ర) “వాసము ఉభ - దే - వి - ఇంటికివిూఁద పఱవెడు పట్టె.....” (శే-ర). గుప్తాభ్యుదయప్రకాశికాకర్త ప్రథరు ద్వితీయ ముద్రణ ములు రెంటను ‘వాపోయు’ అని మూలోదాహరణమందును “వాపోవు (వాయి పోవు.) వీఁప్పు.....” అని వ్యాఖ్యా సందర్భరుందును బ్రామాణికముగా వ్రాసెను. (ప్ర. ము. 253-254 పుటలు. ద్వి. ము. 180-181 పుటలు). దీని నుండి యొత్తి వ్రాయు నలవాటుగల పేటికావ్యాఖ్యాత “వాయి+పోవు = వాపోవు ఇట యివర్ణలోపము - ఏఁప్పు.” (బా. సా. వే. 178-179 పు) అని వ్రాసెను. మూలమును జూపునపుడు ‘వాసపోయు’ అని వ్రాసెను. బాలవ్యాకరణ పుస్తకములందెల్ల (ప్రథరు ద్వితీయ ముద్రణములందు సయితము) “వాసపోయు” అనియె యున్నది. దీనికి భారతమునఁ బ్రయోగములేదు. ఆపోవు:—“ఆపోవు. అ - క్రి. (ఆపట+పోవు అని శే-ర) తృప్తిగొందు. క. శ్రీపతి కడు నెయ్యంబున। నాపోవక పార్థునొద్ద నారాత్రి గ్రయా। లాపములఁ దగిలి యుండెన్. (ఆది. 5 ఆ. 182.) (ఉదో్. 3 ఆ 3వ.)” (సూ. రా. ని.). కొంపోవు = కొనిపోవు:—“కొనిపోవు = కొంపోవు. స - క్రి. (కొని+పోవు) అపహరించు - తీసికొనిపోవు. క. నాచిన్ని ముద్దుకూఁతురు। నాచక్కని తల్లి వీథి నడయాడఁగ న। న్నీచు కొనిపోయెఁ.....(రాజశేఖరచరిత్ర. 3 ఆ. 30.) క. చంపినఁ జంపు నన్నటు। గొంపోకుండినను జాలు.....। కొంపోయిన... (ప్రభా. 3 ఆ. 173).” (సూ. రా. ని) ఈశబ్దపల్లవమును భారతప్రయోగము లభింపలేదు. వీని నుదాహరించుటచేత సూరి సూత్రములోని ‘థాత్వాదులకు’ అనుచోటి యాదిశబ్దముచేత శబ్దరత్నవ పూర్వాన్వయనము క్ష్వేడ్యాదికమును గావచ్చునని సూరి తలంచినట్లు విశదమగుచున్నది విజయంచేయు:—“విజయం చేయు. మి. అ - క్రి. (విజయము+చేయు) వచ్చు. వ. దివ్యబోధమునీయుండైన

యమ్మహోత్సుండు విజయంచేయుటయు. (భార. ఆర. ౩ ఆ.) ..... (విజయము చేయు యొక్క రూ. చూ-విజయము చేయు)" (శ.ర) "విజయము చేయు. మి. అ-క్రి. వచ్చు. ఉగ్రసేనుని విజయము చేయు టనుడు. (హరి. ఉ. ౫ ఆ.) ము. విజయం చేయుఁడు నావుడున్ మునులు పృథ్వీనాథ.....(నిర్వ. ౭ ఆ. ౧౩౫ ప.)" (సూ-రా-ని) కయివ్రాలు:—"కయివా (వ్రా) లు=కైవాలు. వంగు - ఒఱగు.....చ..... .....క్రిం। దికిఁ గయివ్రాలు సైన్యుల నిర్మలధార.....(ఆము. ర ఆ. ౨౧)" (సూ. రా. ని). "కైవా (వ్రా) లు. కైవాలు అ - క్రి. వంగు - ఒఱగు..... గీ. ప్రాయ మింతకు మిగులఁ గైవ్రాలకుండ. (కాశీ. ౧ ఆ. ౭.) ....." (సూ. రా. ని.). తూఁపొడుచు:—"తూఁపొడుచు (గ్వు) అ - క్రి. స - క్రి. (√తూ) ౧ తూ తూ యనుచు) ఉమియు. వ. అచ్చటి భూరజంబు వుచ్చి పిడిచి వైచి తూ పొడిచిరి. (హరి. పూ. ౫ ఆ. ౧౮౯.) ....." (సూ. రా. ని). ఇత్యాదులు శబ్దపల్లవంబు లను నాదిశబ్దముచేత 'అందు+ఇచ్చు = అందిచ్చు' (౭౨ । విమ. చూ.) "పశు+పడు+ఇంచు = పశువరించు, వెలువరించు - చొప్పరించు (చూ. ౩౨౪ X విమ. బా. క్రి. ౮౩ సూ). మున్నగువాని నెన్నునది.

త్రిలింగలక్షణశేషమున నీశబ్దపల్లవముల విషయమునఁ జూపఁబడిన విశేషముల నిటఁ జూపుచున్నాను. "శబ్దపల్లవక్రియలు రొన్ని ద్విరుక్తంబులగుచో నుత్తరపదంబు పూర్వాన్వయసంబంధము లోపంబు విభావనగు. ఉదా:—సీ..... రయమ్మునఁ దునిమి తూఁటాడి యాడి. (భార. విరా. ౫ ఆ). సీ .....విందులం చర్థిఁ బిల్వఁగ నడయాడి యాడి (హరి. పూ ౫ ఆ). పోరాడి యాడి చెల్లొదవె నేని (హరి. పూ. ౭ ఆ).....వా డడిచి యడిచి (కాశీ. ౫ ఆ). సీ..... గుఱుతులు మడిఁ బాదుకొలిపి కొలిపి (కాళా. ర ఆ).....కుది తలపోసి పోసి (పర. ౩ ఆ). పక్షమున తూఁటూడి తూఁటూడి - మొ" (ప్రౌఢ. క్రియా. ౨౮ సూ).

"శబ్దపల్లవక్రియలును ద్వ్యవయన క్రియలును సమూహంబులయి పునర్భ్రమీహితంబు లగుచోఁ దత్పూర్వాన్వయసంబంధములకు లోపంబు విభావనగు. ఉదా:— చ.....ఆలతాంగిఁ దో । డ్కొని చనుదెమ్ము తేనువు గూడనిపక్షమునందు (భో. 3 ఆ.). ఇలకుం దివికిం జనరిచ్చు నిచ్చి యేనని వెసనార్చు. (భాస్క. ఆర. కాం. ౩ ఆ) పక్షమున - చనుదేన్ - చననిచ్చి - మొ." (ప్రౌఢ. క్రియా. ౨౫ సూ)

బాలవ్యాకరణ చేదర్థయోగంబున లృట్టుసకు లిట్టగు. ౧౧౯.

వివరణము. ఆ ఋషీశ్వరుండు వచ్చెనా ఫలించుఁ గార్యములో.

వికర్ష విషయము. వాఁడు జోపురచ్చెనేని నీవు కార్యంబు దొరకొనుము.

సంజీవని. 3వ విష:—ఈసూత్రమునకు 3౧౫ I విషయమున వ్యాఖ్య చేయఁబడెను.

బాలవ్యాకరణ వివరణము. 3౫౦ విష.

ఆత్మార్థం బభిహితంబగుచోఁ దల్లింగ సంఖ్యాభిధాయి వచనంబు ధాతు విశేషణంబుల కగు. ౧౩౦.

రాముఁడు రావణుం బరిమార్చి సీతయుం దాను సౌమిత్రి సహితంబుగం బుష్పకారూఢుండయ్యె సాకేతంబున కేతెంచె.

సంజీవని. 3౫౦ విష:—సంస్కృతమునందలి యాత్మశబ్దప్రయోగమును తెలుంగున 'తా' శబ్దము. తాశబ్దప్రథమాది రూపములు - తాను - తానుం తారు. తన్నున్ - తమ్మున్ - మొదలగునవి. అభిహితంబగుచో ననఁగా నాఖ్యాతముచేతఁ జెప్పఁబడినపుడని యర్థము. (సూ. కార. ౨3వ విష). ఆత్మార్థ మాఖ్యాతముచేఁ జెప్పఁ బడినపుడు, క్రియయు విశేషణములును దానికి సరియగు లింగవచనములనె యందు నని యర్థము. అనఁగా నాత్మశబ్దవాచ్య కర్తతోపాటుగ నితరపదార్థము లును గర్తలై యాఖ్యాతముచేఁ జెప్పఁబడిను దత్తత్కర్తలచేఁ గ్రియకుఁ గల్గ వలసిన (బా. కార. ౧౯ సూ) బహుత్వాదికము క్రియకుఁ గల్గక యాత్మపదార్థ కర్తృసుకూల లింగవచనములు మాత్రమె క్రియకుఁ గల్గునని తాత్పర్యము. ఉదా:- "రాముఁడు తానును సీతయు సాకేతమున కేతెంచె." అను వాక్యమున నేతెంచె నను క్రియమీఁది లిట్టుచే నాత్మార్థక రాముఁడను కర్తయు సీతయను కర్తయుఁ జెప్పఁబడుచున్నను సీతయను కర్తచే సముచ్చితమగుటఁ గల్గవలసిన (సూ. ౨౫౯ విష) బహుత్వము క్రియకుఁ గల్గక తాను శబ్దార్థమగు 'రాముఁడు' అను కర్తయొక్క యేకవచనమును మహత్త్వరూపలింగమును మాత్రమె "ఏతెంచెన్" అను క్రియయందుఁ గల్గెనని యెఱుంగనగును. తాను శబ్దార్థమె యభిహితము కాన పుడు "రాముఁడు సీతయు నేతెంచిరి" అను బహుత్వమే క్రియయందు వర్తిల్లునని యెన్నునది. ఇట్లె సీత తానును జెలులును నుద్యానమున విహరించుచున్నది. మున్నగు స్థలములందు నభిహితాత్మార్థక కర్తృలింగ వచనములు మాత్రము క్రియ యందు నిల్చుట నరయునది. సూరి యుదాహరించిన వాక్యమున నట్టి 'రాముఁడు' అను మహత్త్వమును నేకవచనమును విశేషణమగు పుష్పకారూఢుఁ డనుదాని యందును నిల్చెను. పయిసందర్భమునుబట్టి "అభిహితము = చెప్పఁబడుట = వాక్య మునఁ బ్రయుక్తమగుట" (బా. సా. పే. ౯౮౯ పుట). "వాక్యమున నాత్మార్థక మగు తాను శబ్దము ప్రయోగింపఁబడియున్నపుడు కర్తృబహుత్వ మగురి యున్నను

నాకర్తలకుఁ జెందిన విశేషణములును క్రియలును దాను శబ్దమునే ప్రథానముగా నాశ్రయించిన లింగవచనముల నంచునని సూత్రాభిప్రాయము" (బా. పా. పే ౮౮3 పు). అను పేటికావివరణము సరికాదని విశదముచున్నది. ఉదా:—"రాముఁడును లక్ష్మణుఁడును హనుమంతుఁడు తాను సేవించుచుండఁగా సాకేతమునకు సీతతో నేఁగిరి." అనువాక్యమునఁ దాను శబ్దప్రయోగమున్నను దదనుకూల లింగవచన ములు సమూపక్రియకు సంభవింపనేరవుగదా.

"కొన్నియెడల సహార్థంబున యుష్మదస్మ దాత్మార్థంబు లభిహితంబులగుచో ధాతువునకును విశేషణంబునకును దల్లింగవచనంబులు విభాషనగు" (నా రా. గాణ. క్రియా. 32౬ సూ). అని యిట్లు గాణపత వివరణకర్త ప్రౌఢవ్యాకరణములోని క్రియాపరిచ్ఛేదమందలి 3౬ సూత్రమును స్వీకరించి దానితోపాటుగఁ బ్రకృతబాల వ్యాకరణ విధికిని వైభాషికత్వమును సూత్రించెను. "ఒకానొకచో సహార్థంబున యుష్మదస్మదర్థంబు లభిహితంబులగునపుడు క్రియలు తత్కర్తృకంబులు విభాష నగు" ఉదా:— విప్రకులుండ వెల్వమము వేగము నీవును నీ నిషాదియున్ (భార. ఆది. ౩ ఆ) క. మనకాప్తుఁడు ..... అ। తనిఁ బొందిన బ్రదుకు దీవ్రఁ దమ్ములు సుతులున్ (భా. ఉద్యో. ౩ ఆ). నేను నాసేనయు దాడివెల్లెద విశృంఖలన్ (హరి. ఉ. 3 ఆ. 5౪.)..... ...పఱమున - మోహాంధుండు భీష్ముండు గే। శవ నీవుం గడఁగుండు. (భార. సభా. ౩ ఆ)..." (ప్రౌఢ. క్రియా. 3౬ సూ). అనురీతిని యుష్మదస్మదర్థంబు లభిహితంబు లగునపు డిట్టివిధికి వైభాషికత్వమున్నను నాత్మార్థ మభిహితంబగునపు డీవిధికి భారత మున వైభాషికత్వము కానరాదు. గాణపతవివరణకర్త యట్లాత్మార్థాభిహితత్వపక్ష మునకు వైభాషికత్వమును సూత్రించెనేకాని యట్టి కవిప్రయోగములను జూప లేదు. "సీతయుం దాను బుష్పకారూఢులై సాకేతంబున కేతెంచిరి." అని సూరి వాక్యమునకే తలఁపుపు పెట్టి యుదాహరించెను. సూరిసూత్రమునకుఁ బ్రయోగ ములు:—నీ.....ధర్మతనయుఁ। డనుజులుఁ దానును జనుదెంచె..... (ఆది. ౮ ఆ. ౬3) క. త్రిదశాధినాథ సదృశుఁడు। త్రిదశాలయమునకు మాత్రి దేవియుఁ దానున్। ముద మొనరఁ గరిగె నేటికిఁ। బదియేడగు నాఁడు దురిత బంధ చ్యుతుఁడై (ఆది. ౫౫ ఆ. ౧౫౮). క. అంబుజలోచన.....విహరించుచుండె సఖులుం దానున్ (ఆది. ౮ ఆ. ౮3). క. ఖలుఁడై ధృతరాష్ట్రుఁడు పు। త్రులు దానును గూడి మమ్ము.....లాక్కొ। నిలయంబున నునిచె.....(ఆది. ౬ ఆ. ౧౮౧.) చ.....పాత్యత కుజరుఁ డేఁగె భక్తి వా। తని సనిచెన్ యుధిష్ఠి

రుఁడు దమ్ములు దానును బాదచారియై (సభా. ౨ ఆ ౮౮ ప). ఉ..... సభఁ బార్థివ ముఖ్యుఁడు ధర్మజుండు.....సహోదరవీరులు దానుఁ జూచి ల। శ్రీ ధరమూ ర్తి యెంత ఱును మెచ్చె మనంబునఁ దద్విభూతికిన్ (సభా. ౨ ఆ. ౧౬౭). క. నృపవరుఁ డనుజులుఁ దానును। ద్రుపద తనూజయుఁ బ్రియంబుతో నరిగెన్ హా। స్తిపురంబునకు.....(సభా. ౨ ఆ. ౨౭౫). క .. ..కువలయ రాజ్య। శ్రీ మునఁజేఁ గొని కౌరవుఁ।డేరుని తలఁచు నొకొబుద్ధి నిష్టులుఁ దానున్ (ఆర. ౧ ఆ. ౨౩౮). క. భీమ ప్రస్థాపిత యయి। కోమలి దదుయంతి పుత్రకులుఁ దానును ల।క్ష్మీ ముహిరు వెలుఁగుచుండఁగఁ। దామరస దళాక్షి వచ్చెఁ దన పతికడకున్ (ఆర. ౨ ఆ. ౨౭౯). క..... । తమ్ముండును దాను నతిముదంబున నుండున్ । ..... (ఆర. ౨ ఆ. ౩౪౧). క..... । ధర్మపత్నులుఁ దానున్ । గడుపంతస పడ కరిగెన్ । దడయక సగరుండు మునుడి తరపురముననున్ (ఆర. 3 ఆ. ౫౨). క. అను జులు దానును మునిళా । సనమున నవ్వేది యొక్క సరుధికనీర్యం । బున నొప్పె... ...(ఆర. 3 ఆ. ౧౭3). తరల - ఉనితతేజుఁడు గ్రీడ లాడుచు నుండు నింతులుఁ దాను స। మ్మదముతోడఁ గుబేరు డు .....(ఆర. 3 ఆ. 3౬౦). ఇట్లు నన్నియ యంతటను నిత్యముగానె ప్రయోగించెను. తిక్కనయు నిట్లె:—ఉ..... ధర్మజుఁడు.....సన్నుతి కెక్కఁడుఁ దానుఁ దమ్ములున్ (ఉద్యో. ౧ ఆ. ౨౧౦). క. సుయో। ధనుఁడు ప్రియోక్తులఁ దగువా । రును దానును వారిబోదరుం గొని యాడెన్ (ఉద్యో. 3 ఆ. ౨౮౬). తే.గీ. అనినఁ దానును మంత్రులు నవ్విభుండు । సులభఁ గొనియాడె నాఁడెల్ల.....(శాంతి. ౬ ఆ. ౨౨౦). మ..... పదాతుల్ సాత్యకి స్ఫారదో । స్స్ఫురణన్ మ్రగ్గుట కెట్లు దాను ననుజుల్ శోకిం చెనో యక్కటా (ద్రోణ. ౮ ఆ. ౨౦). (ఖండ "శోకించిరో," అని పాఠాం). ఇట్లు తిక్కన కవితలోఁ గొన్నియెడలఁ బాఠాంతరములు గలవు. ప్రతీప్తము లేమో? యుష్మదస్మ దర్థము లభీహితంబు లగునప్పటి వై భాషికతకు:—విరాటుఁడు ధర్మసంద నుఁజూచి. చ. ధరణీయుఁ బట్టణంబు హాయదంతి రథంబులు గోవులున్ భటో । త్కరము సమాత్యవర్గమును గాఁగల రాజ్య మితండ యేలు ని । ర్భరమున నేను బుత్రులును బంధులుఁ దమ్ములుఁ గొల్చియుండెదన్ । .....(విరా. ౫ ఆ. 3౮౨). క. వీనును సాదళమును ద్రుప । దానీకవిరాటసైన్య యాదవబల సం । తానముల తోడఁ బెనఁగెదఁ । బూనుఁడు మీరెల్లఁ బాండుపుత్రుల గెలువన్ (భీష్మ. 3 ఆ. ౧౭౧). క.....వజ్రము సీవును బిడి । కిటి కాఁతున నొఱగు దేసు కినిసితినేనిన్ (శాంతి. ౪ ఆ. 3౯౨). బహుత్వమునకు:—ఉ. వినుఁడీనాదు ప్రతిజ్ఞ నీవు నిఖలో

ర్వీనాథులున్.....(ద్రోణ. ౨ ఆ. ౨౭౭). చ.....నసుఁ జూడుఁడు సీవును వాసుదేవుఁడున్ (కర్ణ. 3 ఆ. ౫౦).

అగతికంబులకు భ్వాదుల కిందుఁ బ్రయోగంబు లేదు.

బాలవ్యా. ౧౭౧.

3౫౧ పుట. భూ. సృ - కృ - రేకృ - లోకృ - శోచ - పచి - లప ఇత్యాదులకు గతివిరహితంబులగు ధాతువుల కీ భాషం బ్రయోగంబు లేదు.....

సంజీవని. 3౫౧ విషఁ:—ఈసూత్రమున కీవఱకు 3౭౬ VII విషయమున వ్యాఖ్య చేయఁబడెను.

వలయ్వాది క్రియలకుం గర్తృభూత క్రియావృత్తి

బాలవ్యా. యకు ధాతువునకు నజీ వర్ణకం బగు. ౧౭౨.

3౫౨ విషయము. వాఁడు చూడవలయు. వారలు చూడఁగా వలయు .....

సంజీవని. 3౫౨ విషఁ:—ఈసూత్రమున కీవఱకు 3౮౯ I. ౨౬3 I. విషయములందు వ్యాఖ్య చేయఁబడెను.

గతి బుద్ధి ప్రత్యవసానార్థ శబ్దకర్మ కాకర్మకంబుల కప్రేరణంబునం గర్త యగువది ప్రేరణంబునం గర్మం బగు. ౧౭3.

పొందు మొదలయినవి గత్యర్థకంబులు. తెలియు మొదలయినవి బుద్ధ్యర్థకంబులు. తిను మొదలయినవి ప్రత్యవసానార్థకంబులు. వినుచెప్పు చదువు మొదలయినవి శబ్దకర్మంబులు.....

బాలవ్యాకరణ వివరణము. 3౫3 విష. అనభిహితకర్త కొకానొకచో షష్ఠి బహుళంబుగా నగు. ౧౭౪.

రాముఁడు మిథిలం గనియె. రామునకు మిథిల గనం బడియె.....

సంజీవని. 3౫3 విషఁ:—వీనిలో ౧౭3 సూత్రమున కీవఱకు ౨3౬ I విషయమున వ్యాఖ్యచేయఁబడెను. ౧౭౪ సూత్రమునకు ౨౩౭ I విషయమున వ్యాఖ్య చేయఁబడెను. ఈ రెండుసూత్రములకు (౧౭3-౧౭౪) వెనుక వ్యాఖ్య చేయు నపుడు ధాతువులకు స్వరూప ప్రేరణాత్మనేపద కర్మార్థములందుఁగల్గు సూక్ష్మ విషయం

చిన రూపవిశేషములకు వ్యాఖ్యానము చేయఁబడలేదు. అయ్యది యిట సవిస్తర ముగఁ జూపఁబడుచున్నది:—సకర్మక ధాతువులకుఁ గొను పదప్రయోగబంధములు చేర వచ్చును గాన నేదియుఁ జేరని స్వరూపము ౧+'కొను' చేరినది ౧+పడు చేరినది ౧+కొను పడులు రెండు చేరినది ౧=౪ రూపము లగును. ఇట్లే యట్టిస్వరూపములపైఁ ప్రేరణప్రత్యయము నిల్చునది ౧+వానిపైని 'కొను' చేరినది ౧+పడు చేరినది ౧+రెండును చేరినది ౧ = ౪ రూపములగును. ఇట్లు స్వరూపభేదములు ౪ +ప్రేరణ రూపభేదములు ౪ కలిపి యొనిమిదివిధముల ధాతువులు సకర్మకముల కేర్పడుననియు బా. క్రి. ౫౩ సూత్రముచొప్పున నాత్మనేపదార్థమున "కొను" ధాతు వను ప్రయుక్త మయినపిదపనే దానిపైని గర్త్రర్థమున బా. క్రి. ౪౯ సూ. చొప్పున 'పడు' ప్రయోజ్యబంధము చేరునేకాని విపరీతముగా ననఁగా 'పడు' ప్రయోజ్యబంధముచేరిన పై నాత్మనే పదార్థమున 'కొను'ధాతు వనుప్రయుక్తము కానేరదనియు నట్టి యర్థ విశేషములచే వేర్వేఱ నేర్పడిన ధాతువులనుండి లడాది సమాపక క్రియారూపము లును భావార్థకాద్యసమాపక క్రియారూపములును జనించుననియు సూత్రికారి "సక ర్మకంబులకు స్వరూప....." అను వివరణమునకుఁ దాత్పర్యము. అట్టి యొనిమిది ధాతులను వేర్వేఱ జాతికొక్కటిచొప్పున సుదాహరించుచున్నాఁడు. 1. కర్త్రర్థకము:—మైత్రుఁడు వంటకమును వండెను 'వండెను' అనుచోటి యాఖ్యాతము లిట్టుచేఁ గర్త యభిహితమగుచున్నది. కాన నీక్రియ కర్త్రర్థకమని తాత్పర్యము. 2. ఆత్మనేపద కర్త్రర్థకము:—మైత్రుఁడు వంటకమును వండుకొనియెను. ఇందాత్మనే పదార్థమున 'కొను' ధాతు వనుప్రయుక్త మయ్యెను. 3. కర్మార్థకము:—మైత్రుని చేత వంటకము వండఁబడియెను. ఇందుఁ గర్మార్థమున 'పడు' ప్రయోజ్యబంధము చేరెను. 'వండఁబడియెను' అనుచోటి యాఖ్యాతముచేఁ గర్మంబగు వంటక మభిహిత మయ్యెనుగాన వంటకశబ్దముపై ద్వితీయ నిలువక ప్రథమ నిల్చెను. మైత్రుఁడనభి హితకర్త యగుటంజేసి మైత్రశబ్దముపైఁ దృతీయ నిల్చెను. 4. ఆత్మనేపద కర్మార్థ కము:—మైత్రునిచేత వంటకము వండుకొనఁబడియెను. ఆత్మనేపదకర్మార్థక మగుట చేత 'కొను - పడు'బులు రెండును జేరినవి. 5. ప్రేరణకర్త్రర్థకము:—చైత్రుఁడు మైత్రునిచేత వంటకమును వండించెను. ఇందుఁ ప్రేరణకర్త యనఁగాఁ ప్రయోజ్యకర్త చైత్రుఁడు. అప్రేరణకర్తయగు మైత్రుని వంటకమును జేయునట్లు ప్రేరించినవాఁడు. అట్టి ప్రేరణకర్తృత్వము 'వండించెను'అనుచోటి యాఖ్యాతమగు లిట్టుచే నభిహిత మగుటచేత దద్వాచకముపైఁ దృతీయ నిలువ దయ్యెను. ఇంకఁ బ్రాతిపదికార్థప్రథమయె నిలిచెను. ఇంక నందలి యప్రేరణకర్త మైత్రుఁడు

ఆఖ్యాతముచేత నభిహితము కాలేదుగాన నట్టి యనభిహిత కర్మవాచకము తృతీయాంతమయ్యెను. ఈవాక్యమునందలి వండుధాతువు పా. క్రి. ౧౭౩ సూత్రముచొప్పున గతి బుద్ధి ప్రత్యవసానార్థ శబ్దకర్మ కాకర్మకములలో నెద్దియుఁ గామింజేసి యప్రేరణకర్త కనఁగాఁ బ్రయోజ్యకర్తకుఁ గర్మత్వము సంభవింప దయ్యెను. 6. ప్రేరణాత్మనేపద కర్తృకము:—చైత్రుఁడు మైత్రునిచేత వంటకమును వండించుకొనియెను, అయిదవ యుదాహృతిలో లేని యాత్మనేపదార్థకత్వమిందు విశేషముగాన నిందు 'కొను' ధాతువును ప్రయుక్తం బయ్యె. 7. ప్రేరణ కర్తృకము:—చైత్రునిచేత మైత్రునిచేత వంటకము వండింపఁబడియెను. ఇందు 'వండించు'ను ప్రేరణార్థకముపైని కర్తృకర్మత్వమున 'పడు' వ్యుత్పత్తిబంధము నిల్చెను. 'వండింపఁబడియెను' అనుచోటి యాఖ్యాతముచేత వంటక మను కర్మ యభిహిత మగుటంజేసి యభిహిత కర్మవాచకముపై ద్వితీయ నిల్వక ప్రాతిపదికార్థ ప్రథమ నిల్చెను. ఇంకఁ బ్రేరణకర్త చైత్రుఁడు - అప్రేరణకర్త=ప్రయోజ్యకర్త మైత్రుఁడు. ద్వివిధకర్తృత్వములు నాఖ్యాతముచే నభిహితములె యగుటంజేసి యట్టి యనభిహితకర్తృవాచకములు రెండును దృతీయాంతములయ్యెను. 8. ప్రేరణాత్మనేపద కర్తృకము:—చైత్రునిచేత మైత్రునిచేత వంటకము వండించుకొనఁబడియెను. ఈ రెండవ యుదాహృతిలో లేని యాత్మనేపదార్థకత్వము విశేషమగుటంజేసి 'కొను' ధాతువును ప్రయుక్తమగుటయె దానికన్న విశేషమని యెఱుఁగునది.

౧౭౪ సూ. వ్యాఖ్యలోని 'అకర్మకంబుల' కిత్యాది:—అకర్మకంబులకుఁ గర్తృకర్తృత్వమును నాత్మనేపదార్థకత్వమును (ఆత్మనేపదమునందుఁ గ్రియాఫలము కర్తృగామి కావలసియుండును. ధాత్వర్థ ఫలాశ్రయమగు కర్మమే లేనిది యకర్మకముగదా) నసంభవములగుటంజేసి "కొను - పడులు" సంభవింపవు. కావున నకర్మకత్వమున ధాతుస్వరూపము మాత్రమె ప్రయోగింపఁబడును. పా. క్రి ౧౭౩ సూత్రముచొప్పున నకర్మక ధాతువుపైని ప్రేరణార్థక ప్రత్యయము నిల్చినపు డప్రేరణకర్త కర్మంబగును గాన నది సకర్మకమగును. అక్కారణమున నాత్మనేపదార్థకత్వమును గర్తృకర్తృత్వమును నద్దానికి సుసంభవములగుటంజేసి యట్టిధాతువుపైని 'కొను' నిల్చుటయు 'పడు' నిల్చుటయు 'కొను పడు'లు నిల్చుటయు సంభవించును. కాఁబట్టి కేవల ప్రేరణరూపమును 'కొను పడు'ల మూలమునఁ గల్గురూపత్రయమును గలిసి నాలుగువిధములగు ధాతురూపము లీప్రేరణార్థమున సంభవించును, అట్లగుటంజేసి యకర్మకముల కప్రేరణమునందలి యొక్కటేవిధమగు రూపమును ప్రేరణమునందలి రూపచతుష్టయమును గలిపి యైదువిధములగు రూపము లేర్పడును.

ఈవిషయమునే మరి "అకర్మకంబున కప్రేరణంబునం" దిత్యాదివాక్యముచే వివరించెను. అట్టి రూపపంచకమును వరుసగా "మైత్రుండు మునియయెను" మున్నగు వాక్యములతో నుదాహరించెను. వీనియందలి కారక విశేషములను బైనుదాహరించిన సకర్మకోదాహృతులందువలెనె గ్రహింపవలయును.

వెండియుం బ్రేరణాంబునం దిత్యాదిః—వెండియుం బ్రేరణంబునం దించుగాగమంబు గలిగినచో = ప్రేరణార్థకములగు చుక్కతోఁగాని పుక్కతోఁగాని కూడిన ధాతువుపై మరలఁ బ్రేరణార్థము వివక్షితమగుచో, బా. క్రి. 3ర సూత్రముచొప్పున "ఇంచు"క్కు నిలువవచ్చుగాన నట్టియెడల సకర్మక ధాతువునకు స్వరూపమున నాల్గువిధములును బ్రథమప్రేరణమున నాల్గువిధములును బునఃప్రేరణార్థేంచుగ్యోగమున మఱి నాల్గువిధములును గలిపి పండ్రెండు విధములగు ధాతురూపభేదము లేర్పడును. అకర్మక ధాతువునకు స్వరూపమున నొక్కవిధమును బ్రథమప్రేరణమున నాల్గువిధములును బునఃప్రేరణమున మఱి నాల్గువిధములును గలిపి తొమ్మిదివిధములగు రూపభేదము లేర్పడును. అట్టి తొమ్మిదివిధములిటఁ జూపఁబడుచున్నవిః—తడియుధాతు వకర్మకము. (౧) కర్తృకము. వస్త్రము తడిసెను (ఇది స్వరూపము). ఇంకఁ బ్రథమప్రేరణముఃలు—(౨) ప్రేరణ కర్తృకము - రాముఁడు వస్త్రమును దడిపెను. (3) ప్రేరణాత్మనేపదకర్తృకము - రాముఁడు వస్త్రమును దడిపికొనెను. (౪) ప్రేరణకర్మార్థకము - రామునిచే వస్త్రము తడుపఁబడెను. (౫) ప్రేరణాత్మనేపదకర్మార్థకము - రామునిచే వస్త్రము తడిపికొనఁబడెను. ఇంకఁ బునఃప్రేరణముఃలు—(౬) పునఃప్రేరణకర్తృకము - రాముఁడు రజకునిచే వస్త్రమును దడిపించెను. (౭) పునఃప్రేరణాత్మనేపదకర్తృకము - రాముఁడు రజకునిచే వస్త్రమును దడిపించికొనెను. (౮) పునఃప్రేరణకర్మార్థకము - రామునిచే రజకునిచే వస్త్రము తడిపింపఁబడెను. (౯) పునఃప్రేరణాత్మనేపదకర్మార్థకము - రామునిచే రజకునిచే వస్త్రము తడిపించికొనఁబడెను. సకర్మక ధాతువునకును నిట్లె పండ్రెండు రూపభేదములను గ్రహింపఁబడును.

ఇది క్రియాపరిచ్ఛేదము = ఇంతటితోఁ గ్రియాపరిచ్ఛేదము ముగిసెనని యర్థము.

ఆంధ్రవ్యాకరణసంహితా సర్వస్వము

కృదంతపరిచ్ఛేదము

ఆంధ్రశబ్ద చింతామణియందుఁ గృదంత పరిచ్ఛేద మనునది వేఱ సూత్రింపఁ బడలేదు. బాలవ్యాకరణమునఁ గృదంతపరిచ్ఛేదము వేఱుగ వివరింపఁబడినది. అట్లయినను సమూపక్రియా ప్రత్యయములవలెనె ప్రతిధాతువుపైని నిల్చునట్టియు ధాత్వర్థభానమును మాపనట్టియు భావార్థకాదులగు 'ట' ప్రత్యయాదులు నన్నయా ధర్వణీయమునందును బాలవ్యాకరణమునందును గ్రియాపరిచ్ఛేదముననె యుపదేశింపఁబడెను. అయ్యవి కృత్ప్రత్యయములె యనఁదగినుగాని తక్కిన కృత్ప్రత్యయములకన్న నవి విభిన్న విషయకములు. (చూ. 30ఓ-30ఓ I విష). అట్టి విభిన్న విషయకములగు కృత్తులలో నొక్కటేని చింతామణిలో నుపదేశింపఁబడలేదు. అయ్యవి మహాకవిప్రయోగములవలనఁ దెలిసికొనఁదగినవె యని తలంచి దిక్ప్రదర్శకమును, దత్సమశబ్ద నిరూపణప్రధానమును నగు చింతామణియందు భట్టారకుఁడు వచింపక శిష్టపరంపరా సంప్రదాయమువలన గ్రహింపవలయు ననుచు "ప్రవాహినీ దేశ్యా" (చూ. ౫౯ విష) అనియు, "ప్రాకృత భవ సంస్కృతభవ । సంస్కృతవత్ ప్రాకృతభవ వికృతి భవాః । వ్యతిరిక్తా భూయాంసో । వ్యతిరిక్తా స్సంప్రదాయతో వేద్యాః" (చూ. ౧౮౮ విష) అనియు నుపదేశించెను. అథర్వణాచార్యుఁడును నట్టి యాచ్ఛికభాషా వ్యుత్పత్తుల విషయమును వివరింపక "అజన్యజన్యభేదేన । శబ్దాః స్యు ర్ద్వికృతా మతాః । జన్యాంతర్గత శబ్దానాంభూయసీ స్యా ద్విచిత్రతా" (చూ. ౧౮౮ విష). అని మాత్రము వివరించెను. ఆచ్ఛికశబ్దములు వ్యుత్పన్నములును నవ్యుత్పన్నములును అని రెండువిధములనియు నవ్యుత్పన్నముల విషయము దుర్జ్ఞేయమనియు వ్యుత్పన్నములును ననంతములుగా నుండుననియు వచించి వానిని గొన్నిటినైన విస్తరింపక యీ క్రిందిరీతి నుపదేశించెను.

నన్నయా	అన్యేచ బహవో దేశ్యా । వర్ణకా అర్థభేదకాః । క్వచి
థర్వణీయము	దన్యస్యస్య లోపః స్యా । త్క్వచి ద్వర్ణాగమో మతేః.
౫౫౫ విషయము.	(విక్ర. అజం. ౫౨-౫3 కారి. అహో. 3౨ పు).

కల్పతరువు. 3౫౫ విష:—ఈకారికకు ౨౧౭ I విషయమున ౩౭౧-౯౦-౯౯౫ విషయములందును, వ్యాఖ్య చేయఁబడెను.

అనంతములగు "అ - ళ"-(ఎండ - చేయి - అలుక) మున్నగు ప్రత్యయములు ధాతువులపయిని నిల్చునపుడు వర్ణలోప వర్ణాదేశ వర్ణాగమాదిరూపమగు మిక్కిలి విస్తృతమైన వైచిత్రి వెలయుచుండుటచే నదియు శిష్టజనవ్యవహారైకవేద్యమే యని వచించి విరమించెను. స్థలాంతరములందును దేశ్యశబ్దములందలి వర్ణాగమాది వైచిత్రి మహాకవిప్రయోగవేద్యమే యని వచించెను.

నన్నయ భర్వణీయము. 3౫౫ విషయము.

భాషేయ మమితా తత్ర । దేశ్యా చిత్రస్వభావయుక్ ।
తచ్చిత్ర తానుసన్తవ్యా । పూజ్యపాద సుభాషితే
(విక్ర. క్రియా. 3౬ కారి. అహో. ౫౧౩ పుట).
తత్తత్పదం పరిగ్రాహ్యం । యద్య త్సహృదయే
హితమ్. (విక్ర. అజం. ౯3 కారి. అహో. 3౭౧ పు).
యథాశాస్త్రం యథాశక్తి । యథాశ్రోత్రానురఞ్జ
నమ్ । యథాప్రసిద్ధి సర్వత్ర । శబ్దానాం కల్పనా మతా।
(విక్ర. క్రియా. ౧౭ కా. అహో. ౪౯౧ పు).

కల్పతరువు. 3౫౫ విష:—వీనిలో భాషేయ మిత్యాదికారికకు "౨౨ I విష. ౨౨౧ వి. ౨౨౨ విష." అను విషయములందు వ్యాఖ్యచేయఁబడెను. తత్తత్పదమిత్యా ద్యర్థర్చమునకు '౨౨ I - ౨౨౨' అనువిషయములందు వ్యాఖ్య చేయఁబడెను.

యథాశాస్త్రమిత్యాది:—యథాశాస్త్రమ్ = వ్యాకరణశాస్త్రబద్ధతుల నతిక్రమింపకుండునట్లుగను, యథాశక్తి = సంకేతితార్థ బోధనమున శబ్దశక్తి నతిక్రమింపకుండునట్లుగను, యథాశ్రోత్రానురంజనమ్ = మహాకవిపండితరుచి నతిక్రమింపకుండునట్లుగను, యథాప్రసిద్ధి=ఆంధ్రమహాకావ్యన్యాయవ్యవహారరూఢి నతిక్రమింపకుండునట్లుగను, శబ్దానాం కల్పనా = ఆద్యిశబ్ద కల్పన మనఁగాఁ బ్రకృతి ప్రత్యయాది కల్పనముచేయుట, మతా = సమ్మతమైనది. అనంతములగు కృదంతము లంతటను శైలీతిని మహాకవిప్రయోగానుసారముగఁ జెలియవలెనని తాత్పర్యము. ఉభర్వణాచార్యుఁ డిట్లు వచించుట యొకకొఱంతయని తలంపరాదు, కృత్ప్రత్యయములను భాషిని వచించినను ననేకము లుండిపోఁగా శాకటాయనుఁ డుణాదులనుచుఁ జెక్కిటిని వివరించెను. అట్లయినను బూర్తి కామించేసి శ్రీభట్టోజీ దీక్షితు లిట్లు వివరించిరి. "ఉణాదయో బహులమ్. (3-3-౧) ఏతే వర్తమానే సంజ్ఞాయాంచ బహులం స్యుః.

కేచిదవిహితా అపూర్వాహ్యుః. "సంజ్ఞాసు ధాతురూపాణి। ప్రత్యయాశ్చ తతఃపరే। కార్యా ద్విద్యా దనూబన్ధ। మేత చ్ఛాస్త్ర ముణాదిషు (భాష్యమ్)." 'కృవాపాజి మిస్వదిసాధ్యశూభ్య ఉణ్" ఇత్యాదిసూత్రాణితు శాకటాయన ప్రణీతాని. అసైవ బహుళగ్రహణస్య ప్రవఞ్చ ఇత్యర్థః" (బాలమ) (సి కౌ. 3౧౬౯ సూ). "కృతో యే యత్ర విహితా। స్తత్ర నూనం భవన్తి తే। కృద్ధోఽక భావ ఇత్యుక్తే। రన్యత్రాపి ప్రయోగతః. తథాహి:—కృత్తద్ధిత సమాసానా। మభిధానం నియామకమ్। లక్షణం త్వనభిజ్ఞానాం। తదభిజ్ఞానసూచకమ్" (ముగ్ధ. వ్యా. ౧౧౮3 సూ. వివరణము) "యేకృతః - యత్ర = యేష్వర్థేషు, విహితా స్తే, తత్ర = తేషు, నూనమ్ = నిశ్చితం భవన్తి. ప్రయోగతః = మహాకవిప్రయోగానుసారేణ, అన్యత్రాపి స్యుః - తత్ర హేతు మాహ - కృద్ధోఽక భావ ఇతివచనాత్. ఉదాహరణం తత్తైవ ద్రష్టవ్యమ్. నకేవల మహ మేనం బ్రవీమి. ప్రాఞ్చోప్యేవ మాహుః. ఇత్యత ఆహ. కృత్తద్ధిత సమాసానామితి." (ముగ్ధ. ౧౧౮3 సూ. దుర్గాదాసవ్యాఖ్య). "కృద్ధోఽక భావే - వక్ష్యమాణాః త్యాః (ప్రత్యయాః) కృత్సంజ్ఞాః స్యాత్ - సచ ధోః (ధాతోః) పరాః స్యాత్ -సచ కే, (కారకే) భావేచ స్యాత్." (ముగ్ధ. ౬౬౫ సూ). "సచ (కృత్ ప్రత్యయాః) ధాతువిశేషా ద్విహితోఽపి ప్రయోగానుసారా దన్యత్రాపి స్యాత్.....ఏవ మర్థ విశేషే విహితోఽపి కృత్ ప్రయోగానుసారా దర్థాంతరేఽపి స్యాత్.....అతఏవ కృద్ధోఽక భావ ఇత్యుక్తే। రన్యత్రాపి ప్రయోగత ఇతి స్వయం వక్ష్యతి." (ముగ్ధ ౬౬౫ సూ. దుర్గాదాసవ్యాఖ్య) అని యిట్లు కృత్తద్ధిత సమాసములను జెప్పుట దిక్ప్రదర్శనమాత్ర మే యని యెఱుంగనగును.

సూరిసైతము కృదంతపరిచ్ఛేదము నుపదేశించెనేకాని యలంతిగ నుపదేశించి తుపకి "ఇత్యాదులు మహాజనవ్యవహారంబుల నెఱుంగునది." అనియె వచింపవలసిన వాడయ్యెను. వెనుకనుపయితెనూ దేశ్యము త్రిలింగదేశవ్యవహార సిద్ధమునియే వచించెను. (౬౧-౬౧ I విమ). సూరి యొక యిరువదిరెండు సూత్రములతోఁ గృత్తులను దిక్ ప్రదర్శనముగా వివరించెను. పిదఁప బ్రౌఢవ్యాకర్తయు మఱి కొన్నిటిని జూపెను. అవెల్ల నిటఁ బ్రదర్శింపఁ బడుచున్నవి. అర్థవిశేషములనుబట్టి యొక్కొక ధాతువుపై ననేకకృత్తులు నిలువవచ్చును. ఉదా:—కాయము. బా-కృ. ౫ సూత్రము చొప్పున తజ్ వర్ణకము:—కాయత. బా. కృ ౨౨ సూ. చొప్పున కాయము+ఇ = కాయి. ఇట్లు కానుక - కానిక - కానుపు. (చూ. బా. కృ. 3 సూ). మొ.

కృత్తుల కర్థంబులు యథావ్యవహారంబుగ గ్రాహ్యం
బులు. ౧.

బాలవ్యాకరణ వివరణము. 3ఋృ I విష.

ధాతువునకు విహితంబగు డుఙ్భిన్న ప్రత్యయంబు కృత్తు నాఁబడు. కృత్తులకు వఙ్మూలాణంబులకు భావ కర్మ కర్త్రాదర్థంబులు మహాజన వ్యవహారాను సారముగా నెఱుంగునది. ఆఁక=బంధనము. మొలక = నవోద్భిదము. ఏలిక = పాలకుఁడు. కోరిక = వాంఛయు - వాంఛితంబును. మూఁక = సంఘము. ఆడిక = నింద. ఓడిక = స్తోతస్సు.

సంజీవని. 3ఋృ I విష:—సంస్కృతవ్యాకరణమున "కృదతిఙ్. (3-౧-౯3) సన్నిహితే ధాత్వధికారే తిఙ్భిన్నాః ప్రత్యయాః కృత్ సంజ్ఞాః స్యాత్." (సి. కౌ. 3౭౮ సూ). "సన్నిహితే ధాత్వధికారే ఇతి - తేన ణిజాది నిగాసు" (బాలమనో రమా వ్యాఖ్య). అని యిట్లు కృత్సంజ్ఞాస్వరూపము నిరూపింపఁబడెను. దీనినె చాల వఱ కనుసరించి సూత్రి "ధాతువునకు విహితంబగు డుఙ్ భిన్న ప్రత్యయంబు కృత్తు నాఁబడు" అని వివరించెను. ఈ వాక్యమున-బట్టి "ధాతువునకు" అనెడి బా. క్రి. ౧ సూత్రము క్రియాపరిచ్ఛేదమునందెకాక యీకృదంత పరిచ్ఛేదమునందును నధికారసూత్రముగా సూరిచే నుద్దేశింపఁబడెనని విదితమగుచున్నది. "లకారంబు నకు డు - ఙ్రు - వు - రు - ను - ముఙ్లుగు" (బా. క్రి ౮ సూ.) అనుసూత్రమున నుపదేశింపఁబడిన. "డుఙ్ - రు - వు - రు - ను - ముఙ్" అను ప్రత్యయముల ప్రథమాక్షర మిందలి "డుఙ్" అనుదానిచే నుద్దేశింపఁబడినది. పాణినిముని "తిఙ్" భిన్న ప్రత్యయము కృత్తనఁగా నీత డు "ఉఙ్" భిన్నప్రత్యయము కృత్తని వచించెను. కాని పాణినీయములోని ణిచ్చు మున్నగునవి ధాత్వధికారములోనివి కాకుండుటంజేసి వానికిఁ బాణినీయమున "కృ"త్సంజ్ఞ యతివ్యాప్తము కాదయ్యెను. బాలవ్యాకరణసుసందన్నలో ణిచ్చు మున్నగునవెల్ల ధాత్వధికారము లోనివే యగుటంజేసి వానికెల్ల 'కృ"త్సంజ్ఞ గలదని చెప్పవలసివచ్చుచున్నది. అట్లు చెప్పినచో నట్టివానికిఁ బ్రాతిపదికత్వము గల్గి తదంతములపై సుప్పులు నిల్వ వలసివచ్చును. ఇంక నీ కృదంతపరిచ్ఛేదములోని ధాత్వధికారస్థములగు ప్రత్య యములుమాత్ర మె కృత్తు లందమన్న - భావార్థకాదులగు "ట" ప్రత్యయాదులకు 'కృ" త్సంజ్ఞ లేకపోవలసివచ్చును. అట్లు లేనిచో దదంతములు ప్రాతిపదికములు కామింజేసి వానిపై సుప్పులు నిల్వకపోవలసివచ్చును. ఇట్టిచిక్కును వారించుకొను టకే సూరిగారు 'ఇంచు'గాదులను బ్రత్యయములని వచింపలేదందురు.

మీఁద వివరించినట్లె కృత్తులయర్థములు మహాజనవ్యవహారానుసారంబుగ నెఱుఁగనగునని సూరి వివరించెను. "యథా వ్యవహారంబుగ = మహాజన వ్యవహారానుసారముగా" అను సూరివాక్యములకు బా. సా. పే. వ్యాఖ్య యీక్రిందిరీతి వివరణము వ్రాసెను. "ఇది గ్రాంథికభాషకు వ్యాకృతియగుట నిందలి వ్యవహార శబ్దము కవివ్యవహారబోధక మనుట కర్హముగాన గ్రాంథికపుఁ బ్రయోగముల నను సరించి కృత్ప్రత్యయము లేయే యర్థముల నైనవియుఁ దెలియనగునని భావము తేలెడిఁగాని వానికెల్లను బ్రయోగములు వాఙ్మయమునందుఁ జూపఁ దగినవగుటను, మహాజన వ్యవహారానుసారముగా వీనిని గవీశ్వరులు ప్రయోగించుట యనాదిసిద్ధ మగుటను గృత్తుల యర్థములు మహాజన వ్యవహారానుసారముగా నెఱుంగునదని వివరించెనని లోఁచెడి" (బా. సా. పే ౪౯౬ పు). ఇది సరికాదు. కృత్తులేకాక యేవ్యాకరణవిషయమైఁను శిష్టజన వ్యవహారమునుండి మహాకవు లాదరించినదే యగును. మహాజన వ్యవహారమెల్ల నెందును సాధువు కాదు. అందుండి మహాకవు లేర్పిఱచినదియు దానిని మహాకవులు సవరించి యాదరించినదియు మాత్రమె సాధువు కానోపును. కావున సూరివాక్యములలోని మహాజనవ్యవహార మనఁగా మహాకవివ్యవహారమె యని తలంపనగును. భావకర్తృ కర్తాదర్థంబు లనుచోటి యాదిశబ్దముచేఁ గర్మకర్తృకరణాదికారకములు మున్నగునవి సైతము గ్రహింపఁ బడుచున్నవి. భావమనఁగా ధాత్వర్థము. కృద్విషయమున సిద్ధావస్థాపన్నము:— "భావః పు.....సాధ్యరూపే సిద్ధరూపే వాక్రియారూపే ధాతో రర్థే....." (శబ్దస్తో). "తత్ర క్రియాసామాన్యం భావపదార్థః - తిఙ్వాచ్యం లిఙ్గసంఖ్యాన్వయాఽయోగ్యం సాధ్యావస్థాపన్నమ్, కృద్వాచ్యంతు లిఙ్గసంఖ్యాన్వయయోగ్యం సిద్ధావస్థాపన్నమ్, 'కృదభిహితో భావో ద్రవ్యవత్ ప్రకాశతే' ఇతి భాష్యాదితి" (సి. కౌ. 3౧౮౪ సూ. బాలమనోరమావ్యాఖ్య). "ద్రవ్య. న.....వ్యాకరణోక్తే లిఙ్గసంఖ్యాన్వయిని పదార్థే....." (శబ్దస్తో). లిఙ్గుచే వాచ్యమగుభావము కర్తృసాధ్యమయి యుండునుగాన దానికి లింగసంఖ్యాన్వయయోగ్యతె యుండదు. కృత్ప్రత్యయవాచ్యమగు భావము ద్రవ్యమువలెనె లింగ సంఖ్యాన్వయయోగ్యమగుచు సిద్ధావస్థ నందియుండు క్రియాసామాన్యము. కర్తృ కర్మకారకాదుల కర్థవిశేషమును గారకపరిచ్ఛేదమునఁ జూపఁబడెను. భావార్థక కృత్తుల యుదాహృతులు: ఆక = బంధనము, ఓరిక = వాంఛ, ఆడిక = నింద, కర్త్రర్థకోదాహృతులు:— మొలక = నవోద్భిదము, మూఁక = సంఘము, వేలిక = పాలకుండు, ఓడిక = స్రోతస్సు. కర్మార్థకోదాహృతి:— ఓరిక = వాంఛితము.

'ఆఁక - మొలక' అను రెండును "కవర్ణకం బలుగ్వాదుల కగు" అనెడి బా. కృ. 3 సూత్రముచేతనే సాధ్యము లగుచున్నవి. ఆట్లయినను "ఆఁక" అనునది (ఆఁగు+క) 'ఆఁగు' ధాతువుపై భావార్థక 'క' ప్రత్యయము నిల్పుటచే సిద్ధించును. 'మొలక' అనునది 'మొలచు' ధాతువుపైని కర్తృర్థక 'క' ప్రత్యయము నిల్పుటచేత సిద్ధించును. 'ఆఁక' అనుదానికి 'ఆఁగుట' అనుభావ (ధాత్వర్థక్రియ) మర్థము కాన నిచటి కప్రత్యయము భావార్థకము. 'మొలక' అనుదానికి 'మొలచునది' అని యర్థము కాన నిచటి 'క' ప్రత్యయము కర్తృర్థకము. మొలక=(నవోద్భిదము) మొలచునది = మొలచుట యను వ్యాపారమునకుఁ గర్త. ఇట్లె యంతటను గృత్తుల యర్థములను గ్రహింపవలయును. 'కోరు' ధాతువుపై బా. కృ. ౧౨ సూత్రముచొప్పున 'ఇక' ప్రత్యయము నిల్చినది. 'వానికి విద్యయందుఁ గోరిక కలదు' అనుచో 'కోరిక' శబ్దము భావార్థకమగు 'ఇక' ప్రత్యయముతోఁ గూడినదనఁదగును. "వానికి దేవుఁడు కోరికల నిచ్చెను" అనుచోటి కోరికశబ్దము కర్త్రర్థకమగు "ఇక" ప్రత్యయాంత మనఁదగును. "కోరికలను = కోరఁబడినవానిని" అని యర్థరుగుటచే నిట 'ఇక' ప్రత్యయము కర్త్రర్థకమని యెఱుంగునది. ఇట్లె యొక్క ధాతువుపై నొక్కఱొక ప్రత్యయము నిల్చినపుడును సందర్భనశేషమున నట్టికృత్తున కర్థములు భిన్నముగానుండుటను సమంజసమరయునది. సూరిగా రుదాహరించినవాని యర్థములు:—ఆఁగు+క (బా. కృ. 3 సూ). = ఆఁక = ఆఁగుట - భావార్థకము - మొలచు+క (బా. కృ. 3 సూ). = మొలక = మొలచునది - కర్తృర్థకము. ఏలు+క (బా. కృ. ౧౨ సూ) = ఏలిక = ఏలువాఁడు - కర్తృర్థకము. కోరు+ఇక (బా. కృ. ౧౨ సూ), = కోరిక = కోరుట = వాంఛ - భావార్థకము. కోరఁబడినది = వాంఛితము - కర్త్రర్థకము. మూఁగు+క (బా. కృ. 3 సూ). = మూఁక = మూఁగునది - కర్తృర్థకము. ఆడు+ఇక (బా. కృ. ౧౨ సూ). = ఆడిక = ఆడుట = నిందలాడుట = నింద - భావార్థకము. ఓడు+ఇక (బా. కృ. ౧౨ సూ). = ఓడిక = ఓడునది = పాఱునది = ప్రవహించునది = ప్రవాహము = స్రోతస్సు - కర్తృర్థకము. కొన్నిటికిఁ బ్రయోగములు:— "ఆ క. వి. (√ఆఁగు) నిరోధము.....గీ. ఆఁకలేక యెవ్వాని జలాశయమున । మండు వేసవియందును మనుజకోటి । యవబృథ స్నాన పానంబు లాచరించు (భా-ర. ఆను. ౩ ఆ. 3౮౬ సూ. రా. ని)." (ఎవ్వాని జలాశయమున = ఎవఁడు త్రవ్వించిన చెఱువున. అవబృథశబ్దము = యజ్ఞాంగభూతస్నానార్థకమైయైన నిట స్నాన మాత్రార్థమున సోమయాజిచేఁ బ్రయుక్తమయ్యెను). "మొలక - వై - వి - ౧ అంకురము - ౨ అంకురితబీజము. వ. చతురవాలికుఁడు సల్లు పరువంపు మొలకల

చెలువున.....(భార. విరా. ౫౫ ఆ. ౬౦ గద్యము. శ. ర)." "మూఁక. దే - వి - ౧ సమూహము.....సీ. మూఁకల విరిఁగించి వీఁక నాచార్యాది యోధుల నెల్లను నొక్కఁ దెసకు। వెలిచి.....(భార. ద్రోణ. ౨ ఆ శ. ర)." "ఆడిక. వి. (√ఆడు).....౨ నింద - అపవాదము. సీ. కువలయంబు దినంబుఁ గూల్చు నాడిక.....(వసు. ౧ ఆ. ౧౦౭ ప)." (సూ. రా. ని.) "ఓడిక - వి. (√ఓడు .....) ప్రవాహము. క.....। ఓడికలయి పువ్వో దేనె లుకలఁగ నొప్పెన్. (హరి వూ. ౨ ఆ. ౧౧౭)." (సూ. రా. ని).

ఇటం గృత్కృగ తపవేములు పరంబులగునపుడు క గ
బాలవ్యాకరణ చ య వలకు లోపంబగు. ౩.
వివృతి కృత్సంబంధులగు కాదులు పరంబులగునపుడు థాతువు
౩౫౬ విషయము నంతంబులగు క గ చ య వలకు లోఁబగు.
మీఁది లఱ్ఱ్యంబులం జూడంబడు.

సంజీవని. ౩౫౬ విష:—ఇటన్ = ఈ కృదంతపరిచ్ఛేదమునందలి, కృత్ = కృత్ప్రత్యయములయొక్క, "క - గ - త - ప - వ - ఇములు = పరంబులగునపుడు కృత్ప్రత్యయముల మొదటనున్న - 'క - గ - త - ప - వ' అను హల్లులలో నేది పరమైనను, 'ఇమి' (బా. కృ. ర సూ). ప్రత్యయము పరమైనను, థాతువుతుదినున్న, క - గ - చ - య - ప - వలకున్ = "క - గ - చ - య - వ" అనువాని లో నే హల్లునకైనను దానిమీఁది స్వరముతోఁగూడ, లోపంబగు = లోపము కల్గును. క్రియాపరిచ్ఛేదాధినున్న 'థాతువునకు' అనువది క్రియాపరిచ్ఛేదాంతము వఱకేకాక కృదంత పరిచ్ఛేదాంతమువఱకును నధికార సూత్రమగుటచే నిందును ననువృత్తమగును గావునే సూరి యీసూత్రపు వివరణమునఁ థాతువు నంతంబులగు క - గ - చ - య - వలకు లోపంబగునని వివరించెను. "మీఁది లఱ్ఱ్యంబులం జూడంబడున్" అనఁగా. "కవర్ణకం బలుగ్వాదుల కగు" (బా. కృ. ర సూ). అనునది మొదలగు సూత్రముల లఱ్ఱ్యములలో నిట్టి కాదులలోపము చూడ నగునుగాని నిందు వేఱుగ నుదాహరింపఁబడలేదని తాత్పర్యము. వెనుకటి సూత్రమున నుదాహరింపఁబడిన 'ఆ క' మున్నగు లఱ్ఱ్యములఁదును నిట్టిలోపము సంభవించియే యున్నది. "ఆఁగు+క" అనుచో 'గు' వర్ణలోపము రాఁగా 'ఆఁక' అని యయ్యెను. 'మొలచు+క' అనుచో 'చు'వర్ణలోపము రాఁగా "మొలక" అని యేర్పడెను. 'మూఁగు+క' అనుచో 'గు'వర్ణలోపము కల్గఁగా 'మూక' అని యేర్పడెను. ఇట్లె యఁతటను 'కా'దుల లోపము నరయునది. 'ఇటన్' అను సూత్రస్థ

దళముచే వ్యతిరేకాదర్థములందు వచ్చు 'కజి' అను కృత్ప్రత్యయ కకారపరకత్వ మున "కాదులకు" లోపము రాదు. ఉదా:—కలుగు+కజి = కలుగక. మొ.

కవర్ణకం బలుగ్వాదుల కగు. 3.

అలుగు - అలుక. ఆఁగు - ఆఁక. ఎఱుఁగు - ఎఱుక. ఇట బిందులోపంబు. ఇట్లు గొన్నింట గ్రహించునది. కడఁగు - కడఁక. కలఁగు - కలఁక. కాఁగు - కాఁక. తునుఁగు - తునుక. నడచు - నడక. నలఁగు - నలఁక. పోవు - పోక. మడఁగు - మడఁక. మలఁగు - మలక. మునుఁగు - మునుక. మూఁగు - మూఁక. మొలచు - మొలక. వచ్చునకు రా - రాక. వంగు - వంక. వీఁగు - వీఁక ఇక - క - పులు పరంబులగు నపుడు కనునకు దీర్ఘంబగు - కానుక. కినియు - ముదియుల కుత్వంబు నగఁ-కినియు-కినుక. ముదియు - ముదుక. ఇత్యాదు లలుగ్వాదులు.

బాలవ్యాకరణ వివరణము. 3౫౭ విషయము.

సంజీవని. 3౫౭ విష:—"అలుగు" మొదలగు ధాతువులకు భావాదర్థము లందు 'క' ప్రత్యయ మగునని యర్థము. సూరి యుదాహరించిన 'అలుగు' ప్రభృతులలో "నడచు - పోవు - మొలచు - వచ్చు - కను - కినియు - ముదియు" అనునవి తప్పఁ దక్కిన ధాతువులెల్ల 'గు'వర్ణాంతములె - వానికి 'క' ప్రత్యయము పరమగునపుడు, ధాతువు తుదినున్న 'గు'వర్ణము బా. కృ. ఏ సూత్రముచొప్పున లోపింపఁగా "అలుగు+క = అలు+క = అలుక" అనురీతిని రూపము లేర్పడును. 'క' ప్రత్యయ ककారము పరుషముగఁటచే నది పరమగునపుడు బా. సంజ్ఞా. ౧౬ సూత్రముచొప్పున (౫౦-౫౧ I విష) ధాతువునందలి బిందువు నిలుచుట కర్వాత కలముగాన సాధారణముగా నట్టిబిందువు లోపింపదు. ఉదా:—వంగు - వంక. ఆఁగు - ఆఁక. కడఁగు - కడఁక. కలఁగు - కలఁక. కాఁగు - కాఁక. నలఁగు - నలఁక. మడఁగు - మడఁక. మలఁగు - మలఁక. మూఁగు - మూఁక. మొ. "ఎఱుఁగు - ఎఱుక - ఇట బిందులోపంబు ఇట్లు గొన్నింట గ్రహించునది" అను సూరిగారి విషరణము చొప్పున 'ఎఱుక' మున్నగువానియందు ఖండము నిలువక లోపించుటయుఁ గలదని యెఱుంగనగును. ఉదా:—తునుఁగు - తునుక. మునుఁగు - మునక - మొ. బాలవ్యాకరణ ప్రథమ ద్వితీయ ముద్రణములందును దర్వాతి పెక్కుముద్రణములందును 'మలఁగు - మలక' అనియె యుదాహరింపఁబడి

యున్నది. కాని పేటికావ్యాఖ్యాత 'మలఁగు - మలఁక' అని సబిందుకముగ నుదాహరించెను. కొన్ని బాలవ్యాకరణ పుస్తకములందును నట్టి సబిందుకరూపము చూపట్టుచున్నది. బా. గు. ప్ర. వ్యాఖ్యలోఁ బ్రథము ద్వితీయముద్రణములు రెంటను "మలఁక - మలక - ఇట్లు అర్ధబిందుసహితమును బిందురహితమును నయిన రెండుశబ్దములును 'మలఁగు' వలన నైనరూపములె" (బా. గు. ప్ర. 3౧౦ పు) అని వ్రాయఁబడియున్నది. కాని 'మూకుడు - తురక' అను నర్థములుగల నిర్బిందుకమలకశబ్దము 'మలఁగు' ధాతుజన్యమని విశ్వసింపఁదగి యుండలేదు. బాలవ్యాకరణ ప్రథము ద్వితీయముద్రణములలో నిర్బిందుకముగాఁ బఠట ప్రామాదికమని తోఁచుచున్నది. "మలఁక - దే - వి - ౧ చిక్కు.....౨ చుట్టు - పాప తరిత్రాటి మలంకల (కాశీ. ౫ ఆ. శ. ర)." అను రీతిగల ప్రయోగములచే నిది సబిందుకమనియే విశ్వసింపఁదగియున్నది. "మొలచు+క = మొలక. నడచు+ క = నడక" అను చోటులందు 'క' ప్రత్యయ పరకత్వమున 'చు'వర్ణమునకును, "కినియు+క = కినుక. ముదియు+క = ముదుక" అను చోటులందు 'క' ప్రత్యయ పరకత్వమున 'యు'వర్ణమునకును, బా. కృ. ౨ సూత్రముచేత లోపము సంభవించెనని యెఱుంగునది. అంతియ కాక "కినియు+క = కిని+క = కిసు+క = కినుక. ముదియు+క = ముది+క = ముదు+క = ముదుక" అనురీతిని ధాతువులోని - 'ని - ది' అనువాని మీఁది 'ఇ'కారమునకు 'ఉ'కారాదేశమును నయ్యెనని "కినియు ముదియుల కుత్వంబు నగు" అని సూత్రికారే వివరించిరి. 'వచ్చు+క = రా+క = రాక' అనుచో వచ్చు ధాతువునకు రాదేశము క ప్రత్యయ పరకత్వమునందుసంభవించుట గల్గు నని (చూ. బా. క్రి. ౯౧ సూ). "వచ్చునకు రా" అనుచు సూరియే వివరించెను. "కసు+క = కాసు+క = కానుక" అనుచో 'క' ప్రత్యయ పరకత్వమున 'కసు' ధాతు 'క' కారముమీఁది స్వరము దీర్ఘమగుననుచు సూరి "ఇక - క - పులు పరంబులగు నప్పుడు కసునకు దీర్ఘంబగు" అను వాక్యముచే విశదపఱిచెను. క ప్రత్యయ పరకత్వమందేకాక - "ఇక - (బా. కృ. ౧౨ సూ) పు (బా. కృ. ౧౧ సూ)" అనునవి పరమగునప్పుడును నిట్టి దీర్ఘము కల్గునని సూరివివరణమునకుఁ దాత్పర్యము. ఉదా:—కసు+ఇక = కాసు+ఇక = కానిక. కసు+పు = కాసు+పు = కానుపు. అర్థములు:—అలుక = కోపము = అలుగుట. (భావార్థకము). ఆఁక = నిరోధము (భావార్థకము). ఎఱుక = పరిచయము = ఎఱుఁగుట (భావార్థకము). "జ్ఞానము - సోదె - గుఱుతు - జ్యోతిశ్శాస్త్రమును అర్థమగునప్పుడు కరణార్థముందు (సాధనార్థముందు) కవర్ణక మనవలెను, దీనిచేతను యుక్తాయుక్తములు మొదలైనవి

తెలియఁబఱుచని వ్యుత్పత్తి చెప్పందగును. యుక్తాయుక్త వివేకమునకు జ్ఞానము సాధనముగదా. పరోక్షమైనసంగతి తెలియుటకు సోదె సాధనము (కరణము). వస్తునిర్ణయంబునకు గుఱుతు సాధనము. ఆగతానాగతములు తెలియుటకు జ్యోతిశ్శాస్త్రము సాధనము. సాధనములైన జ్ఞానాదులను తెలుపుచున్నందున నెఱుకశబ్దము కరణార్థకము." (బా. గు. ప్ర. ౮3౨ పు. ద్వి. ము). కడఁక = పూనిక = కడఁగుట. (భావార్థకము). కలఁక = సంక్షోభము - కాలుష్యము - కలఁగుట (భావార్థకము). కాఁక = తాపము - కాఁగుట (భావార్థకము). తునుక = ఖండము - ముక్క - (తునిఁగినది - కర్మార్థకము). నడక = గమనము - నడచుట (భావార్థకము). నలఁక = నలఁకువ = నలఁగుట (భావార్థకము). పోక = గమనము - పోవుట (భావార్థకము). మడక = మడఁచువస్త్రము (బాగుగ మడుఁగునది - కర్మార్థకము). మలఁక = మెలిక (భావార్థకము). మునుక = మునుఁగుట (భావార్థకము). మూఁక = సంఘము (మూఁగునది - కర్మార్థకము). మొలక = అంకురము - నవోద్భిదము (మొలచునది - కర్మార్థకము). రాక = ఆగమనము - వచ్చుట (భావార్థకము.) వంక = వంకర (వంగునది - కర్మార్థకము). వీఁక = విజృంభణము - ఓడుట (భావార్థకము). కానుక = కానిక - (ఉపాయనము - దాతలచే శ్రద్ధతోఁ జూడఁబడునది. లేదా గొప్పగాఁ జూడఁబడునది). (లేదా - గౌరవముగఁ బొందఁబడునది. కర్మార్థకము). కినుక = కోపము - కినియుట (భావార్థకము). ముదుక = వృద్ధుఁడు ముదిసినవాఁడు - ముదిసినది (కర్మార్థకము).

కృత్ప్రత్యయములకు మిక్కిలి యధికముగా సూరి యుదాహృతుల నిచ్చుట చేత వానికెల్లఁ బ్రయోగములు చూపఁ గతిని స్తరమగుననియు, నొక్కొక రూపమున కనేకార్థము లుండుటచే వానికెల్ల నుదాహృతుల నిచ్చినచో నింకను గతి విస్తృతియగుననియు నట్టి ప్రయోగములు శబ్దరత్నాకర సూర్యరాయాంధ్ర నిఘంటువులందు విపులముగా నుదాహరింపఁబడి యుండుటచే వానినే మరల నెక్కింపనేల యనియు నీపరిచ్ఛేదమునఁ బ్రయోగప్రదర్శనము సంక్షేపింపఁబడియె. కేవలము చూపఁదగినవని తోఁచినవి మాత్రమె చూపఁబడును. ప్రయోగములు:— ఉ.....ఉద్భటుం । డై నెగసెన్ సమీరసుతు నల్కకుఁ బ్రాఁకినట్లు వీఁకతో (భార. విరా. ౨ ఆ. 3౫౦). క. ఎఱుక గలవారి చరితలు । గఱచుచు..... (భార. ఆది. 3. ఆ. ౨౦3). గీ. రాజునకుఁ గీడుపుట్టెడు రాజ్య ముడఁగు । ననుచు నెఱుక చెప్పెడు జ్యోతిషాధములను । .....(విజ్ఞా. ప్రా. ౧32 సూ. రా. ని). సీ,.....పాంచాలతనూజపంచకముఁ గోలు (తే-గీ.) పోకఁజేసియు గెల్పు గెల్పుగ

మదీయ । బుద్ధి గైకొనదయ్యెడు.....(శాంతి. ౧ ఆ. ౬). ఉ. వీను సుమాలి కూఁతుర మునీశ్వర మిమ్మిటఁ దండ్రి పంపునన్ । గానఁగ రాకయుంచు..... (నిర్వ. 3 ఆ. ౫౦). ఆ-వె. ఎచటనుండి రాక యెవ్వరి సుత వేమి (నిర్వ. 3 ఆ. ౪౯ ప). చ.....గాయకా । ది పరిజనంబుతోఁ జని తదీయసమీపుఁడు దన్నుఁ గానరా । క పగిది వీచినం గొలువు గైకొని యిం పెద నాదరించుచున్ (నిర్వ. ౮ ఆ. ౩౪). (రాకయొక్క పగిది = రాక పగిది). ఇత్యాదు లడంగ్వాదులనుటచే నీయం డంగ్వాదు లాకృతిగణము. ఇదియె యనేల? ఈ కృత్తుల సూత్రములెల్ల నాకృతి గణవిషయకములె.

ఇమివర్ణకంబు కలుగ్వాదుల కగు. ౪.

బాలవ్యా. కలుగు - కలిమి. ఓరుచు - ఓరిమి. కూరుచు - కూరిమి.
3౫౮ విషయము నేరుచు - నేరిమి. వేలుచు - వేలిమి. బడియు - బడిమి. బ్రదుకు - బ్రదిమి. ఒడ్డు - ఒడ్డిమి. తాలు - తాలిమి.

సందేహ. 3౫౮ విష:—కలుగు మొదలగు ధాతువులకు భావాదర్థార్థము లందు 'ఇమి' ప్రత్యయమగు నని యర్థము. సూరి యుదాహరించిన కలుగు ప్రభృ తులలో 'ఒడ్డు' 'తాలు' ధాతువులు తప్పఁ దక్కిన యన్నిటికిని బా. కృ. ౩ సూత్రమఁ చొప్పున నంత్యవర్ణలోపము కలుగఁగా బా. సంధి. ౧౧ సూత్రము చొప్పున నపదాది స్వరసంధి నిత్యముగా వర్తిల్ల "కలుగు+ఇమి = కలు+ఇమి = కలిమి" మున్నగురూపము లేర్పడును. 'కలుగు' అనుదాని తుది 'గు'వర్ణమును, 'ఓరుచు - కూరుచు - నేరుచు - వేలుచు' అనువానితుది 'చు'వర్ణమును, 'బడియు' అనుదానితుది 'యు'వర్ణమును, 'బ్రదుకు' అనుదానితుది 'కు'వర్ణమును 'ఇమి' ప్రత్యయపరకత్వమున బా. కృ. ౩ సూత్రముచే లోపించెనని యెఱుంగునది. బాలవ్యాకరణ ప్రథము ద్వితీయముద్రణములందు సైతము 'తాలు - తాలిమి' అనియె యున్నది. 'ఓర్చు - సహించు' అను నర్థముగల 'తాలు' అనునది లఘు లకారయుక్త ధాతువే యని సూరి తలంచియుండును. కోశములందు "తాళు స - క్రి. సహించు - ఓర్చు.....అ - క్రి. (క - తాళు - త - తాళ్). ఆగు - నిదానించియుండు....." (సూ. రా. ని). అని తాళుధాతువు ద్రావిడమూర్ధన్య ళకారయుక్తముగా నుదాహృతమైయున్నది. ల ళ లకు యతి ప్రాసమైత్రి లాక్షణిక సమ్మతమగుటచేతఁ గవిప్రయోగములనుబట్టి యిట సందేహ నిర్ణయము చేయుటకు శక్యము కాకున్నది. 'తాళు' ధాతువునకు భారతమందుఁ

ప్రయోగము లభింపలేదు. సూ. రా. నిఘంటుకారులు తాలిమిశబ్దము 'తాలుచు' ధాతువునుండి యేర్పడినదనుచు నిట్లు వ్రాసిరి. "తాలిమి - (ల్మి) వి. (√ తాలుచు - త. తాళ్మై). ఓర్మి - ఒర్పు". (సూ. రా. ని). తాలుచు ధాతువు తుది 'చు' వర్ణము 'ఇమి' ప్రత్యయ పరకత్వమున బా. కృ. ౨ సూత్రముచొప్పున లోపించి "అపదాది నిత్యసంధి" కల్గఁగా 'తాలిమి' అను రూప మేర్పడనగును. తాలుచు - ధాతువును తాలిమిశబ్దమును భారతప్రయుక్తములై యున్నవి. ఈ సందర్భమును బట్టి "తాళు అని ధాతువుగా నున్నపు డలఘు లకారముతో నుండును. ఈ కారము కృదంతత్వావస్థయందు లఘు లకారమయి 'తాలిమి' అగు" (బా. గు. ప్ర. ౪౩౪ పు. ద్వి. ము) అనెడి గుప్తార్థప్రకాశికా కల్పనము సరికా దనఁదగును.

కలుగు+ఇమి = కలిమి - కలుగుట - భావార్థకము. "కలిమి - భావార్థకమైనచోఁ గలియుట యర్థము. 'ఇట్టి మహిమకలిమికిఁ గత మెయ్యది' (భా. ఆర. ౪ ఆ.)" (బా. గు. ప్ర. ప్ర. ము. 3౧౧ పు. ద్వి. ము. ౪33 పు). అనెడి గుప్తార్థప్రకాశిక వ్రాత ప్రమాదపతిత మనఁదగును. 'కలియు' అను ధాతువు నుండియుఁ బ్రకృతిసూత్రముచే 'కలిమి' అను రూపమును సాధింపనగునుగాని యట్టిది సూరిచే నుదాహరింపఁబడలేదు. కలిమిశబ్దమునకు 'కలియు' ధాత్వర్థమునఁ ప్రయోగమును జూపట్టను. కలుగు+ఇమి = కలిమి = సంపద. అధికరణార్థకము. దీనియందు (సంపదయందు) సుఖాదికము గలుగునని వ్యుత్పత్తి నరయునది. ఓరిమి = సహనము (భావార్థకము). కూరిమి = ప్రేమము - స్నేహము. (కరణార్థకము - దీనిచేతఁ బ్రీతిని గూర్చునని వ్యుత్పత్తి నెన్నునది). నేరిమి = చతురత = నేర్పుట (భావార్థకము). వేలిమి = వ్యాపారము = వేల్చుట (భావార్థకము). బాలవ్యాకరణ ప్రథమ ద్వితీయముద్రణములందును దర్వాతి ముద్రణములన్నిటియందును "వ్రేలుచు = వ్రేలిమి" అనియేయున్నది. "బా - గు - ప్ర. బా - సా - వే." వ్యాఖ్యాతలును 'వ్రేలుచు - వ్రేలిమి' అనియె నిల్పిరి, కాని "వ్యాపారము చేయు" అను నర్థముగలది 'వేలుచు' ధాతువెకాని "వ్రేలుచు" ధాతువుకాదు. "వేలుచు - దే. స - క్రి. వ్యాపారాన్వయందు నేయి మొదలగువాని సమర్పించు. (రూ - వేల్చు) ....." (శ-ర). "వ్రేలుచు - దే - వ్రే. వ్రేలఁజేయు. (రూ - వ్రేల్చు)..... ....౨ కడుగు." (శ-ర). 'వ్రేలిమి' అనెడు వకారరేఫ సంయుక్తరూపమే శోశము లందులేదు. బడిమి = (దృష్టి దోషాపరిహారార్థము) దిగఁదుడుచుట (భావార్థకము). "బడిమి - దే - వి - ౧ బడియుట. ౨ చక్రాకారభ్రమణము. 'ద్వి - పురిచుట్టు బడిమిగాఁ ద్రిప్పి'. (పారంగధరచరిత్రము - ద్విపద. భా. ౭ శంభు

కవి) 3 భూతబలి." (శ-ర). "బడియు. దే. స. క్రి. (దృష్టిదోష పరిహారార్థము) దిగఁదీయు. నై. 3 ఆ" (శ. ర). చక్రాకార భ్రమణ మను నర్థమునుబట్టియె 'బడియు' ధాతువునకు 'దిగఁదుడుచుట' అను నర్థముగల్గెనని తోఁచెడిని. ఉప్పు - కాల్చినమిరపకాయలు - ఉసుపుమెకుకులు - ములకాకులు ('ములగ' అందురు) దృష్టిదోషము తగిలినవానిచుట్టును ద్రిప్పి వీథిలో పాఱవేయుదురు లేదా యీ వస్తువులను ప్రొయ్యిలోవేసి కాల్తురు. "దిగఁదుడుచు. దే. స-క్రి. (దిగన్+తుడుచు) (దృష్టి దోషము మొదలైనవానికి ఉప్పు మిరపకాయ లోనగువాని) చుట్టివేయు." (శ. ర). బ్రదిమి = జీవనము = బ్రదుకుట (భావార్థకము). ఒడ్డిమి = పందెములో నొడ్డిన ధనాదికము. (కర్మార్థకము. పందెమునం దొడ్డఁబడినది). "ఒడ్డిమి. దే. వి. ఒడ్డు - పందెము. 'వ' ఆళికుని యాఁడి యుధిష్ఠిరుం డొడ్డిన యొడ్డిమి యిల్లగెలుచుచు వచ్చె (భార. ఉదోగ్య. ౧ ఆ. ౨౨ గద్యము)." (శ. ర). ఇట్లు సూరియు శేబ్దరత్నాకరకర్తయు వచించి యుండఁగా దీనిని సూ. రా. నిఘంటుకారు లుజ్జగించుటకుఁ గారణము తెలియకున్నది. తాలిమి = ఓర్మి - సహనము. (తాలు ధాతుజన్య మనుపఱుచున భావార్థకము. తాలుచు ధాతుజన్యమనుపఱుచున నధికరణార్థకము. దీనియందు స్థైర్యము తాల్చునని వ్యుత్పత్తి నరయఁదగును.)

ప్రయోగములు:—క. కలిమియ చుట్టలఁ జేర్చుం । గలిమియ చెలులను ఘటించు.....(భార. శాంతి. ౧ ఆ. ౫౧). ఉ. ప్రాయము కల్మి నొక్కటన భవ్యధృతిన్ మహనీయశీలతన్ । .....వృద్ధు డవు గావె.....(ద్రోణ. ౧ ఆ. ౬౮ ప). గీ. తాల్మి పుణ్యలోట యడఁకువ తగవు మెలపు । (విరా. ౨ ఆ. 3 ప). క.....ఉ । త్తమరూపము గోరువారు తాల్తురు దానిన్ (ఉదోగ్య. ౨ ఆ. ౮౦ ప). తే-గీ. బ్రహ్మలోకంబు కాశికి బడిసివాటు (కాశీ. ౭ ఆ. శ. ర). ఉ.....భీష్ముఁడను సాగరముం గడవంగ నీఁదఁగా । నేరిమి యెట్లొకో కలుగనేర్చె శిఖండికి నేమి సేయుదున్ (భీష్మ. ౧ ఆ. ౫౮).

బాలవ్యాకరణ వివరణము. 3 ౫౯ విషయము.

తజ్వర్ణకంబు చేయ్యాదుల కగు. ౫.

చేయు - చేత. అలయు - అలత. కూయు - కూత. కోయు - కోత. గీయు - గీత. నేయు - నేత. పూయు - పూత. పోయు - పోత. మూయు - మూత. మేయు - మేత. మ్రోయు - మ్రోత. రోయు - రోత. లాయు - లాత. వ్రాయు - వ్రాత. వ్రేయు - వ్రేత.

సంజీవని. 3వ్ర విష:—చేయు ప్రభృతి ధాతువులకు భావాదర్థార్థకుఁలందు తఙ్ ప్రత్యయమగు ననియర్థము. ప్రాయికముగా 'యు' నన్నంత ధాతువుల కీ ప్రత్యయమువచ్చు ననఁదగును. డాయు - దాఁకు - కలయు - కలిసికొను - కాయు - పాయు - మాయు - మున్నగు ధాతువులం దీప్రత్యయము చూపట్టకుండఁజేసి యు వర్ణాంతములకని సూత్రించుటకు వలనుపడదయ్యె. తెల్గు జిత్తుగాన బా తత్సం. ౧౯ సూత్రముచొప్పున బిందుపూర్వకం బగు. 'అలంత - అలంత' మున్నగు రీతిని హ్రస్వముమీఁద ఖండపూర్ణములు రెండును నిల్చును. తఙ్వర్ణక పరకత్వమున బా. కృ. ౫ సూత్రముచొప్పున ధాతువు తుది నన్న 'యు' వర్ణము లోపించును. ఉదా:—చేయు+తఙ్ = చే+తఙ్ = చేత. ఇట్లె యంతటను బ్రక్రియ నరయునది పెక్కుచోట్ల నీప్రత్యయము టప్రత్యయమువలెనె (బా. క్రి. 3వ్ర సూ) భావార్థమందు వచ్చుటయు వ్యాపారార్థము మాయని రీతి నర్థము నిచ్చుటయు భావార్థకాదులలోఁ జేరి కర్తకుఁ బ్రథమాంతత్వమును ఘటించు టయుఁ జూపట్టుచున్నను "చేత = కృత్యము = పని. వ్రేత = దెబ్బ. గీత = రేఖ. మూత = మూయు పనిముట్టు = మూకుడులో నగునది. మేత = గడ్డి మొదలగు పశువుల యాహారము." మున్నగు స్థలములయందు భావార్థభిన్నము లగు నర్థవిశేషములు దీనికి వెలయుచుండుటచేతను సర్వక్రియా సాధారణము కాకుండుటచేతను నిది భావార్థక 'ట'ప్రత్యయమువంటిది కాదనియుఁ గ్రియాప్రకరణమున నుపదేశింపఁదగినది కాదనియు నెఱుంగునది.

చేత = చేయుట (భావా). చేత = పని = కృత్యము. (కర్త్రర్థకము - చేయుఁబడునది). అలంత = అలత = అలయుట. (భావా). కూత = కూయుట-(భావా). కూత = మొఱ - (కర్మ - కూయఁబడునది). కోత = కోయుట (భావా). గీత = రేఖ - గీటు (కర్మ - గీయఁబడునది). నేత = నేయుట (భావా). పూత = చంద నాదిచర్చ - (కర్మ - పూయఁబడునది). పోత = పోయుట - (భావా). మూత = మూయుట (భావా). మూత = మూసెడు పనిముట్టు - మూకుడులోనగునది (కర్త్రర్థకము - బిందెలు మున్నగువానిని మూయునది). మేత = మేయుట (భావా). మేత = పశ్వాద్యాహారము (కర్మ. మేయఁబడునది). మ్రోత = ధ్వని (కర్మ. మ్రోయఁబడునది). రోత = జుగుప్స. రోయుట (భావా). రోతలు = ఓట్లు - (కర్మ. రోయఁబడునవి). లాత = ఉద్రేకించుట (భావా). వ్రాత = వ్రాయుట (భావా). వ్రాత = లేఖనము (కర్మ. వ్రాయఁబడునది). వ్రేత = వ్రేయుట (భావా). వ్రేత = దెబ్బ (కర్మ. వ్రేయఁబడునది). "వ్రేత - వ్రేయు

టయు, కార్యకారణాభేదోపచారంబుచేత వ్రేయుటవలన (కలిగిన)దెబ్బయు నర్థ ములు. క. ఆసూర్యభానుఁ డీక్రియ । వ్రేసిన యప్పరిధి దనుజవిభుఁ డధిక బలో । ల్లాసమునఁ బుచ్చుకొని పొడి। చేసె నసుర లార్య నతని శిర మొక వ్రేతన్ (నిర్వ) ర ఆ) (దెబ్బచేత) భావార్థక ప్రత్యయమైనను సీయర్థమందు (గార్యము కారణ మంతో నభిన్నమన్న బుద్ధిచేత నిటు ప్రయోగింపఁబడియె" (బా గు. ప్ర. 3౧౨ పు). ఈరీతిగ "గీత (గీయఁబడునది, అనిన కర్మార్థమందు (దజ్ఞ్యకమ ; గీటు అర్థము)" (బా. గు. ప్ర. 3౧౨ పు). అసుచో నేల వ్రాయఁడయ్యెనో? గీయుట చేతనే కదా 'గీత=గీటు' వీర్పడును. ప్రయోగములు:—ఉ. కావున మేలుసేయఁదె జగజ్జనకోటికి రాజునాజ్ఞమై। 'బోవుట' యూతనిం దగినపూజలఁ దృప్తునిఁజేత,.... (శాంతి. ౨ ఆ. ౨౬౦). "లాయు...గ. లయ కాలోగ్రపతంగబింబము క్రియఁ లాయుఁ యదీయోగ్ర.....చక్రంబు.....(హరి. ఉ. ౭ ఆ). "(శ. ర).

కువ వర్ణకం బడంగ్వాదుల కగు. ఒ.

బాలవ్యాకరణ అడఁగు - అడఁకువ. ఎఱుఁగు - ఎఱుకువ. కలఁగు - కలఁకువ. నలఁగు - నలఁకువ. వెనఁగు - వెనఁకువ. పొలయు - పొలకువ. మఱుఁగు - మఱుకువ. మెలఁగు - మెలకువ. లోఁగు - లోఁకువ. వేగు - వేకువ.

వివరణము

3౬౦ విషయము

సంజీవని. 3౬౦ విష:—అడఁగు ప్రభృతిధాతువులకు భావార్థకములందు. 'కువ' అను ప్రత్యయమగునని యర్థము. అడఁగ్వాదులకెల్ల 'కువ' ప్రత్యయ పరకత్వమున బా. కృ. ఒ సూత్రముచొప్పున ధాతువుల తుదినున్న 'గు - యు - చు' అనువర్ణములు లోపింపఁగా 'అడఁకువ - పొలకువ - మఱుకువ' మున్నగు రూపములేర్పడును. 'ఎఱుఁగు' ధాతువునందుసూత్రము క ప్రత్యయపరకత్వ మందువలెనె (ఎఱుఁగు+క = ఎఱుగ) కువ ప్రత్యయ పరకత్వమందును బిందు సహిత 'గు'వర్ణము లోపింపను. ఎఱుఁగు+కువ = ఎఱుకువ. ఇది నిర్బిందుకము. తక్కిన 'అడఁగు - కలఁగు' మున్నగు ధాతువులందలి సిద్ధబిందువు లోపింపక నిల్చును. ఉదా:—అడంకువ - అడఁకువ. కలంకువ - కలకువ. వెనంకువ - వెనఁకువ - మొ. వేగు మున్నగు నిర్బిందుకములు కువ ప్రత్యయయోగమందును నిర్బిందుకములుగనే యుండును. ఉదా:—వేగు+కువ = వేకువ మొ.

అడఁకువ = నమ్రత = ఆడఁగియుండుట - అణఁకువ - రూపాంతరము (భావా). ఎఱుకువ = తెలివి. (కరణా. దీనిచేతఁ దెలియఁబడును). (ఎఱుక. భావా). కలఁకువ = సంక్షోభము = కలఁక = కలఁత. (భావా). నలంకువ = నలఁగుట (భావా).

నలఁకువ = ఆపద వ్యాధి - (దీనిచే నలత (శ్రమ) కలుగును - కరణా) పెనఁకువ = పెనఁగుట = పెనఁగులాట - (భావా). పెనఁకువ = యుద్ధము (అధికరణార్థకము. దీనియందుఁ బెనఁగఁ లాడుదురు). పొలకువ = జాడ = పోబడి. (భావా). "పొలకువ- దీనియందు సంచరింతురన్న వ్యుత్పత్తిని - మార్గము. ఇత్యాద్యర్థములందు నధికరణార్థకము" (బా. గు. ప్ర. ర3౬ పు. ద్వి. ము). మఱుకువ = అజ్ఞానము. (కరణా. దీనిచే మఱుపు గల్గును). క. ఎఱుకని యెఱుఁగక మిమ్మున్ । మఱుకువ మారొక్కన్న తప్పు మఱువుఁడు.....(ఆర. ౧ ఆ. 3౨౬). (శ. ర). మెలఁకువ = వర్తనము - జాగరూకతతోడి వర్తనము (భావా). "మెలఁగు - దే - అ - క్రి. ౧ వర్తించు .....౨ జాగరూకతతోవర్తించు....." (శ. ర). మెలఁకువ = మేలు కొనుట (అధికరణా - దీనియందు మెలఁగుదురు). లోఁకువ = లొంగుట = లోఁగుట (భావా). "లోఁకువ - దే - విణ - అధీనము" (శ. ర). అనెడి శబ్దరత్నాకరమును బట్టి కావలయును బా. గు. ప్ర. వ్యాఖ్యాత "లోఁకువ - అడఁగునది. ఇత్యాది విశేషణార్థమునఁ గర్తృర్థమందుఁ బ్రత్యయము. విశేష్యంబగుచో భావార్థకము". (బా. గు. ప్ర. ర3౬ పు. ద్వి. ము). అని వ్రాసెను. కాని 'లోఁకువ' అనుదానికి 'లోఁగువాఁడు - లోఁగునది' అను విశేషణపదార్థము ప్రసిద్ధముకాదు. వేకువ = ప్రాతఃకాలము. (అధికర. "ఈకాలమందు వేగును = దెల్లవాఱును." అని వ్యుత్పత్త్యర్థము నరయునది).

ప్రయోగములు:—క.....వి । చ్చలనిడి భోగింపక వే । డ్కలు సలుపఁగవలయు భటుఁ డడంకువతోడన్. (విరా. ౧ ఆ. ౧౪౦). క. కాన యవశ్యము పెనఁకువ । గాని యుపాయమున.....(డిండ్మ్ 3 ఆ. ౧౯). "పొలకువ - దే - వి - జాడ - పోబడి. సీ. పొలకువ గనుఁగొన్నఁ బోవు దయ్యంబుల విసరముల్ భీతిచే విస్తరిల్లి. (హంస 3 ఆ)." (శ. ర).

టవర్ణకం బాడ్వాదుల కగు నగుచో నంత లోపం బగు. 2.

బాలవ్యాకరణ వివరణము. 3౬౧ విషయము.

ఆడు - ఆట. ఊరు - ఊట. ఊఁబుడు - ఊట. వీఁకరు - వీఁకట. ఓడు - ఓట. తివురు - తివుట. తేరు - తేట. త్రిమ్మరు - త్రిమ్మట. పండు - పంట. పాడు - పాట. మండు - మంట. వండు - వంట. వేసఱు - వేసట. అనుప్రయుక్తంబయిన యాట శబ్దంబు ప్రాయికంబుగాఁ గ్లీబప్రయోగంబగు. కోలాటము - పోరాటము. మండ్రాటము. ఇత్యాదులు.

సంజీవని. 3౬౧ విష. ఆదు - మొదలగు ధాతువులకు 'ట'వర్ణకంబు భావా
ద్యర్థములం దగును. అట్లగునపుడు ధాతువు తుదియచ్చురము (స్వరసహిత వ్యంజ
నము) లోపించును. "పండు+ట = పంట" మున్నగు చోటులందు 'డు'వర్ణము
లోపించిన 'ట'ప్రత్యయము సైతము బిందుపూర్వకమగుట కర్హమగునదేకాన
(బా. సంజ్ఞా. ౧౬ సూ.) నచటిబిందువు లోపింపదు. బా. కృ. 2 సూత్రము
చొప్పున "క-గ-చ-య-వ"అనునవి మాత్రమె లోపించును. ప్రకృతసూత్రపు ట
ప్రత్యయము పరమగునపు డన్ననో ధాతువు తుది నేయచ్చురమున్నను నది
లోపించునని యిట్లుండగునది బా. కృ. 3౫ సూత్రపు టప్రత్యయము పరమగునపు
డిట్టి లోపము కలుగదు ఉదా - ఆడు+ట = ఆడుట. ఆకృతిగణముగాన చెడుట =
చెట్టి మొ. (సభా. 3 ఆ. 3౧3).

ఆట = ఆడుట = క్రీడ. (భావా). ఊట = ఊరిన ద్రవము. (కర్త్రు - ఊరు
నది). ఊఱట = ఊఱడిల్లుట. విశ్రామము. (భావా). ఊఱట = సహాయుఁడు -
ఊఱడించునది. విశ్రాంతి నిచ్చువది. (కర్త్రు) - ఊఱట గల్గించువాఁడు). గీ. మాటి
మాటికిఁ బరికించి మందడీల। కెల్ల నూఱట యగుచు వర్తిల్ల నేర్తు (విరా. ౧ ఆ. ౯౫).
వీఁకట = ఆవేశ. (భావా). ఓట = పరాజయము = ఓడుట. (భావా). ('ఓటము'
అను నపుంసకలింగసమరూపమును గలదు. 'ఓటమి = ఓటు' అనురూపములును
గలవు). తివుట = కాంక్ష = తివురుట. (భావా). తేట = తేఱిన ద్రవపదార్థము.
(కర్త్రు - మీఁదికిఁ దేఱునది). త్రిమ్మట = పర్యటనము = త్రిమ్మరుట. (భావా).
పంట = పండుట. (భావా). పాట = గానము. (కర్త్రు. పాడఁబడినది). మంట=జ్వాల.
(కర్త్రు - మండునది). వంట = వండుట. (భావా). వేసట = విసుగు శ్రమము.
(భావా).

ఆడుధాతు కృదంతరూపమగు 'ఆట' శబ్దము స్త్రీలసమే యయినను నది
మఱొకశబ్దమున కనుప్రయుక్తమగునపుడు నపుంసకలింగసము మగు ననఁగా 'ము'
ప్రత్యయముతోఁ గూడి యుండును. కోలాటము=హల్లీసక మనెడి క్రీడ (భావా).
"కోలాట(ము). వి. (కోల+ఆట. త. కోలాట్టం). హల్లీసకము. స్త్రీలు చేతికోలలతో
కాళము వేయుచు పాడుచు చుట్టును తిరిగి ఆడెడు ఒకవిధమగు ఆట.....వ.
మోహనాంగు లపారశృంగారంబులు నెఱపుచు కోలాట లాడ (లక్ష్మీవిలాసము.)"
(సూ. రా. ని). పోరాటము = యుద్ధము - (భావా) (సూ- ప్రాయికమనుటచే
కోలాట - పోరాట మున్నగు రూపములును గలవని యిట్లుండగునది). "పోరాట.
దే-వి (పోరాడుట). ౧ కలహము ౨ యుద్ధము. తే. గీ. అవినీతుఁడైన। యా

సుయో-ధనుతోడి పోరాట దక్కి (ఉద్యో. 3 ఆ).....(భూ. పోరాటము) - యుద్ధము=గు. నీరాట వనాటులకుం। బోరాటం బెట్లు గలిగెఁ బురుషో త్తముచే। నారాటు మెట్లు చూచెను। .....(భాగ. ౮ స్కం).....'' (శ. ర). శా. నీటి పో। రాటు సోటగుపాటుఁ జూపుట కరణ్యాటంబు వాచాట్యమై (భాగ. ౪ స్కం ౫౭, ('నిటి। పోరాట నోట్లటి'అని పాఠాంతరము). సీ. అడరి పోరాటకు నదనె వచ్చో.....(భీష్మ. ౧ ఆ. ౧౫౪). ము.....నీచి త్తంబు పోరాటకుం। బొరయే నిశ్చటికిం దొలంగి (శల్య. ౨ ఆ. ౪౪). ఇట్లు ''పోరాటము - పోరాట'' అను ద్వివిధరూపములును గన్పట్టుచున్నవి. ద్వి. అనుర క్తిఁ గొని యాట కదినీవె సాటి (బృం. 3 ఆ. 3౮౭). క.....మిష్టుం గొనియా। టకు నాతడు మనసు చేడ్వఁడం బింతెల్లన్. (శాంతి. ౧ ఆ. ౧౭). చ.....మా। ధవుగొని యాటులం గమ కృతంబులకుఁ మెఱుఁగిడ్డ యట్లుగాన్. (అశ్వ. ౪ ఆ. ౧౭౪). ఇట్లు 'కొనియాట' అనిమాత్రమె మాపట్టుచున్నది. శా..... రిపులం జెం డాట సూచింపఁగా. (ఉ. హరి. ౬ ఆ. ౬౭). ఇట్లగుటచేత ''కోలాట - పోరాట-మండ్రాట అనురీతిని మవర్ణక విరహితమై యాటశబ్దము వ్యుత్పన్నమందువలె నుండ దని యొఱుంగునది.'' (బా-సా-పే-౫౦౦ పుట) అను వేఱిక వ్యాఖ్య యపరిశీలన మూలక మనఁదగును. ''దీన వ్యుత్పన్నమున నిది(ట) నిత్యముగ స్త్రీసమంబై యగు ననుట తెల్లము'' (బా-సా-పే-౫౦౦ పుట) అను వాక్యమును సరికాదు. 'ఓటకు (కొలుపు) కూటమ 'మన్నగు రూపములు చూపట్టుచున్నవి. ''ఒటము = ఓట. వి.....'' (సూ. రా. ని) ''కూటకు.....క.....మశిదామక। ములు గట్టు డు పెద్దకూటమున సొంపారన్. (భార. ఉద్యో. 3 ఆ. ౧౫౭). (భావార్థ). మండ్రాటము = సంతాపము. (భావా) ''మండ్రాడుట = మండ్రాటము. దే. వి. సంతాపము. శా. పండ్రేడులు నీగతిం జనఁగ జంభద్వేషి ముఖ్యామరుల్। మండ్రాటం బిడియేల చెప్పుదము కామధ్వంసికిన్.....(ఉ. హరి. ౨ ఆ). ఇత్యాదులనుటచే సీ యాడ్వాదు లాకృతిగణము. సూరి యిట్లు కొన్ని సూత్రముల యొద్ద వ్రాయకున్నను నీకృత్ప్రత్యయముల గణములెల్ల నాకృతిగణములె.

బాలవ్యాకరణ వివరణము ౩౬౭ విషయము

టు వర్ణకంబు పడ్వాదుల కగు, నగుచో నవి యాద్య
తీరశేషంబులయి దీర్ఘంబు నొందు. ర.

పడు - పాటు. చెడు - చేటు. అడుచు - ఆటు. కఱుచు - కాటు. పాడుచు - పోటు. వయిచు - వాటు. వీయు - వీటు. ఓడు - ఓటు. వ్రేయు - వ్రేటు.

సంజీవని. 3౬౨ విషఁ:—పడు ప్రభృతిధాతువులకు భావాదర్థములందు 'టు' ప్రత్యయం బగు. అది పరమగునపుడు ధాతువు తొలియచ్చు మీఁదిహల్లంబు లెల్ల లోపించును. ఆతొలియచ్చు హ్రస్వంబగునేని యది దీర్ఘంబగున. పడు+టు= ప+టు = పాటు. కఱచు+టు = క+టు = కా+టు = కాటు. (బాలవ్యాకరణ ప్రథము ద్వితీయ ముద్రణములందును 'కఱచు'అని 'ఱు'కారమధ్యముగానె పడి యున్నది. అయ్యది పొరపాటు. "రెండిటికి మించిన వర్ణములు గలవాని విషయ మునసే యాదర్థకరశేషంబగు నను విధానము పార్థకంబగునని యెఱుంగునది. రెండువర్ణములు గలవానికి ఒ. చే అంతిమవర్ణలోపము సిద్ధముగాన నవ్వాని విషయమున దీర్ఘవిధానమే యావశ్యక మిగును." (బా - సా - పే. ౫౦ పుట.) ఈపేటికాపంక్తులు కేవలము నజాగ్రత్తగా వ్రాయఁబడినవి. ఈసూత్రను వివరణ మున సూరి యుదాహరించిన ద్వ్యక్షరధాతువులు డు వర్ణాంతములును, 'ఏ ఱు - వ్రే యు'అనువియునై యున్నవి. వీని తుదినున్న 'డు'వర్ణముగాని 'యు'వర్ణము గాని బా. కృ. ఆ సూత్రముచే లోపింపనేరదు. ఈ రెండవసూత్రము కృత్ - క - గ - త - ప - వేములు పరమగునపుడుమాత్రమే క గ చ య వలకు మాత్రమే లోపమును విధించుచున్నది. క - గ - త - ప - వేములలోనిది 'టు'వ ర్ణకము కాదు. 'డు'వర్ణము "క గ చ య వలలోనిదియును గాదు. ఈ ఆ సూత్ర మంతిమవర్ణ లోప విధాయకము గాదు. ఎంతచూచికొనకుండ నీవ్యాఖ్య వ్రాయఁ బడెనో తెలియకున్నది. పాటు = పడుట. (భావా). పాటు = ఆపద. (అధికర - దీనియందుఁ బడుదు రనఁగా శ్రమపడుదు రని వ్యుత్పత్త్యర్థము). చేటు = చెడుట. (భావా). చేటు = ఆపద. (అధికర - దీనియందుఁ జెడువారు). ఆటు = ఆడుపు. హాటి. (భావా). కాటు = కఱచుట. (భావా). "కఱచు = ఆభక్షసించు" అను ధాతువున కీ "టు" ప్రత్యయము రాదు. అట్టి ధాతువునకు 'కఱపు'అనునవ కృంత రూపమగును. పోటు = పొడుచుట. (భావా). వాటు = వ్రేచుట. (భావా). ఏటు = ఏయుట. బాణప్రయోగము. (భావా). (ఏఱు = బాణాదులను ప్రయోగించు). ఓటు = ఓడుట. (భావా). వ్రేటు - వ్రేయుట - వాటి - (వ్రేయ = నఱుకు - కొట్టు. వేయు - వ్రేచు). "వేటు - దే - వి - వ్రేటుయొక్క రూపాంత రము. (అదురువేటు - కూతవేటు మొ.)" (శ. ర.) ఈ శబ్దరత్నాకరమునుబట్టి కావలయు గుప్తార్థప్రకాశికాకర్త యిట్లు వ్రాసెను. "వ్రేటు—దీనికి రూపాంతరము వేటు. కొట్టు - నఱుకు - అర్థము. వేయువలన వేటు అను రూపం బయినదని చెప్పఁ గూడదు. అపుడు విశేషం బర్థముగాంగాని కొట్టుట యర్థము కాకపోవలసివచ్చును'

(బా. గు. ప్ర. ర 3ర ప్ర). ఇది సరికాదు. శబ్దరత్నాకర కర్త యిచ్చిన లక్ష్యములు 'అదురువేటు - కూతవేటు.' అనునవి నఱకుట యర్థముగల స్థలములు కావుగదా. "వేటు" శబ్దమునకు నఱకుట యర్థమును నిర్ణయించు ప్రయోగమును గుప్తార్థప్రకాశికార్త చూపలేదు. శబ్దరత్నాకరమున వ్రేటు శబ్దరూపాంతరము 'వేటు'అని వ్రాయఁబడుటయు దానికి 'అదురువేటు - కూతవేటు'అని లక్ష్యము లీయఁబడుటయుఁ బొసఁగియుండలేదు. పరిశీలింపఁగా వేయుధాతుజమే 'వేటు' శబ్దమని తోఁచెడిని.

ప్రయోగములు:—చ. కినుకకుఁ జాల కెంతయును గీడ్పడి నా పడుపాటు లెల్ల.....(విరా. 3 ఆ. ౧౮౬). సీ. దాసత్వ మొంది యదల్పులఁ దిట్టుల నాటులఁ బడుచుండుఁట్టి నీచులు (ఆను. ౫ ఆ. ౧౦౭). ఉ. వీటుల మ్రొగ్గువారిఁ గని యించుక కొంకక యర్థమెంపునన్ । బోటుల వాతఁ బోవు భటపుంగవులఁ బ్రమది మెచ్చుచుఁ బడిఁ । వ్రేటులఁ గ్రీడసల్చి పృథివింబడు వీరులఁ ద్రొక్కికొంచు నె । చ్చోటులనైన నగ్గలికఁ జొత్తురు నెత్తురు వట్టునేయుచున్. (విరా. 3 ఆ. ౧౬౪). ఉ. ఎల్లధనంబు నోటువడి తిందు కులేశ్వర.....(సభా. 3 ఆ. ౧౯౪ ప).

బాలవ్యాకరణ పవర్ణకంబు తిరియ్వాదుల కగు. ౯.

వివరణము. తిరియు - తిరిపము. కలియున కత్వంబు నగు. కల

3౬3 విషయము. పము. పొలయు - పొలపము. మురియు - మురి పము. సొలయు - సొలపము. వలియు - వలిపము.

సంజీవని. 3౬3 విషఁ:—తిరియు మున్నగుధాతువులకు భావాదర్థము లందు పవర్ణకంబగునని యర్థము. అచ్లేర్పడిన తిరిపాదిశబ్దములెల్ల నపుంసకలింగ పమములె యగును. తిరియు+ప = తిరి+ప = తిరిపము. బా. కృ. 3 సూత్రము చొప్పున 'ప'వర్ణక పరత్వమున ధాతువుతుది 'యు'వర్ణము లోపించెనని యొఱుంగు నది. తిరిపాది కృదంతములకు బా. ఆచ్చి. 3 సూత్రమునఁ గ్లీబమత్వమునంజేసి బా. తత్స. 3౯ సూత్రముచొప్పున 'ము'వర్ణకము రాఁగా. 'తిరిపము' మున్నగు రూపములు సిద్ధించును. కలియుధాతువునందలి 'లి'వర్ణముమీఁది 'ఇ'కారమునకు 'ప'వర్ణక పరకత్వమున 'అ'కారాదేశమగు ననుచు సూరిగారే 'కలియు నకత్వంబు నగు' అని వివరించిరి. దీనినిబట్టి కలియుధాతువునకుఁ బర్యాయముగు "కలయు" ధాతువు సూరిగారికి స్మృతి గోచరము కాలేదా యని యాలోచింపవలసి యున్నది. "కలయు" ధాతువునకు 'ప'వర్ణకమగునపుడు 'అ'త్వవిధానమును విశేషవిధిగఁ బేర్కొన నక్కఱలేదు. శబ్దరత్నాకరకర్త 'కలపు' అను ప్రేరణార్థక ధాతువునుండి

యిది యుత్వన్న మైనదని తలంచినట్లు తోఁచును. "కలపము - దే - వి - గ కలపుట" (శ. ర). "కలపము - వి (√కలపు త. కలప్పు) కలపుట. సీ. సచ్చందనముకంటెఁ జందనంబునఁ గలపంబుఁ జేసిన కప్పురంబుఁగంటె (పి శకుం ర-గరఓ) (కలపంబు చేయు = కలపు)....." (సూ. రా. ని). అని యిట్లు స్పష్టముగా 'కలపు' ధాతువునుండియే యేర్పడినట్లు సూ. రా. నిఘంటువున వ్రాయఁబడెను. ఈపక్షమున "కలపు+ప+ము" అనుచో ధాతువుతుది 'పు'వర్ణము లోపించుటకు విధానము లేఁపోవును. బా. కృ. ఈ సూత్రమున "క - గ - చ - య - వ" లకు మాత్రమే కదా లోపము విధింపఁబడెను. "కిలయు ధాతువును దిరియ్వాదిగణములో భావించి నందున 'కలపము' అను రూపంబు సులభంబైనను కిలియు ధాతువులవలనంగూడ నట్టి రూపంబు సిద్ధించుటకై యత్వంబు విధింపఁబడియె." (బా. గు. ప్ర. రకర పు). అని గుప్తార్థప్రకాశికలో వ్రాయఁబడెను. కాని యీ 'ప'వర్ణక మెల్ల ధాతువుల పయిని నిలువవలసిన ప్రసక్తిలేదుగదా.

తిరిపము = భిక్షము. (భావా). తిరిప = తిరిపఁడు = భిక్షించువాఁడు (కర్త్రర్థ). తిరియువాఁడు = తిరిపముచేయువాఁడు - తిరిపరి - తిరిపకాఁడు' పర్యాయరూపములు). "తిరిపము - దే - వి - భిక్షము.....విణ - భిక్షుకుఁడు. సీ. కడఁదిరిపంబునై కాంతయు నీవును దేశంబులందెల్లఁ దిరిగి తిరిగి (కవిక. శి ఆ. గఇ). (వృత్తియందు మువర్ణలోపము. ఎ-గీ. తిరిపజోగి దగునె దేవుఁడనఁగ. (వీర. గ ఆ. గ3శి)." (శ. ర). గుప్తార్థప్రకాశికా వ్యాఖ్యాతయు సూ. రా. ని. కారులును సీ శబ్దరత్నాకర విషయములనే స్వీకరించిరి. పరిశీలింపఁగా "తిరిపము" అను మువర్ణ కాంతరూపమునకు భిక్షుకుఁడను నర్థము సరికాదని తోఁచుచున్నది. ఉదాహృతకవిప్రయోగము లచట "తిరిపము" అను రూపమును నిర్ణయింపఁజాలి యుండలేదు. "కడఁ దిరిపంబునై కాంతయు నీవును" అను కవికర్ణరసాయన ప్రయోగమున "కడఁ దిరిపండనై కాంతయు నీవును"అని కవిప్రయుక్తపాఠమై యుండు ననఁదగును. సూ. రా. నిఘంటువున "తిరిపము=భిక్షుకుఁడు" అనుదానికిమఱొక శ్రీనాథుని చాటు పద్య ముదాహరింపఁబడెను. "క. సిరి గలుగు రాచకొమరుఁడు । తరుణులఁ బదివేల మందిఁ దగుఁ బెండ్లాడఁగ । దిరిపమున కిద్ద తాండ్రా । పరమేశా గంగ విడుము పార్వతిచాలున్. (శ్రీనాథుని చాటువు. చాటుపద్యమణిమంజరి. ఇ భా)." (సూ. రా. ని. తిరిపము శబ్దమునొద్ద). ఇందు భిక్షమున కిద్దలు భార్య లేలాయని యర్థము చేయనగును. లేదా 'తిరిపనికి నిద్ద తాండ్రా' అని కవిప్రయుక్తపాఠమనఁదగును. కలపము = యఱకిర్దమము = లేపనద్రవ్యవిశేషము=ఱిమళద్రవ్యములను జేర్చి కల

పినచందనము. (అధికరణార్థకి. పరిమళద్రవ్యములు దీనియందుఁ గలిగియును లేదా కలయును) (పరిమళద్రవ్యముతోఁ గలపఁబడినది యని యర్థముచేసినచోఁ గర్తార్థకము). సీ. కలపంబు లక్షివగంధంబులుగఁ గూర్చి తరవున నలదుదు ననవు గాఁగ (విరా. ౧ ఆ. ౧౦౫). పొలపము = హ్యాపనము - (పొలఁయు = వ్యాపించు) (భాషా). మురిపము=నడకయందలి కులుకు. (భాషా). ('మురిపెము' అను పర్యాయరూపమును గలదు). సొలపము = పారవశ్యము. (భాషా). శబ్దకల్పతరువున "సొలయు = మూర్ఛిల్లు" "సొలపు = పారవశ్యము" అను శబ్దములు గలవుగాని 'సొలపము' అను శబ్దము లేదు. వలిపము = సన్నముగా నుండు వస్త్రము. (కర్ణ. వలియనది. వలియు = సన్నగిల్లు). సీ. సునుఁదీఁగఁ బోలికి గొనని సీ మైదీఁగె మురిపంబు డెందంబు మయలుకొ ల్పె (ఆను. ౧ ఆ. శ్లో). ఉ. భీతిలి యుండె సిగ్గు మురిపెంబును మోహము జేయు చూపు (భాగ. ౧౧ స్కం). (శ్లో. ర).

తవర్ణకం బావులించు లోనగువాని కగు. ౧౦.

బాలవ్యాకరణ విషరణము. 3కర విషయము.

ఆవులించు - ఆవులింత. ఇగిలించు - ఇగిలింత. ఓకిలించు - ఓకిలింత. కుళ్ళగించు - కుళ్ళగింత. కుసిలించు - కుసిలింత. కొక్కరించు - కొక్కరింత. కొప్పరించు - కొప్పరింత. గిలిగించు - గిలిగింత. ఇత్యాదులెఱుంగునది.

సంజీవని. 3కర విషయము:—ఆవులించు మున్నగుధాతువులకు భావార్థంబున 'త' ప్రత్యయంబగును. బా. క్రియా. ౬౩ సూత్రముచొప్పున 'ఆవుల' మున్నగు వానిపయిని స్వార్థమున "ఇంచు"గాగమము నిలువఁగా "ఆవులించు" మున్నగు నాచ్చికధాతువు లేర్పడును. ప్రకృతసూత్రముచే భావార్థమున వానిపై "త" ప్రత్యయము నిలువఁగా "ఆవులింత" మున్నగు కృదంతరూపము లేర్పడును. 'ఆవులించు+త' అనుచోట బా. క్రి. ౨ సూత్రముచొప్పున "త"వర్ణక పరకత్వమున ధాతువుతుదినున్న "చు"వర్ణము లోపించును. ఉదా:—ఆవులించు+త = ఆవులిం+త = ఆవులింత. వ్యుత్పత్తిమున "ఆవు" అనుశబ్దము పిలువఁబడును. కాని "ఆవులించు" అనునది యనుకరణధాతువనఁదగును. ఈ త ప్రత్యయము భావార్థమందుఁ గతిచిద్ధాతువులకుఁ బరముగామాత్రము నిలుచును. దీనికి ముందుసైతము బిందువు గన్పట్టుచున్నది. (ఆవులింత. అప్పగింత. ఒప్పగింత. మొ). కాని యట్టి బిందువు ధాత్వవయవములోనిది. సాధారణముగా నిది 'ఇంచు' గంతధాతువుల మీదనే నిలుచును. "ఈదు - ఈఁత. కిలఁచు - కిలఁత. మడఁచు-మడఁత" అనురీతి

గల యించు గంతములుగాని యలంతిధాతువులయిం నీ ప్రత్యయము నిల్చుటగలదు. ధాతువుకునుండు 'చు'వర్ణాదికము లోపించినను నీ 'త' ప్రత్యయము పరమగు నపుడును బా. సంజ్ఞా. ౧౬ సూత్రముచొప్పున బిందువు నిలుచుటకు యోగ్యత గలదుగానఁ బూర్వస్థితధాత్వవయవరూపబిందువు లోపింపనేరదు. ఉదా:— ఆవులించు+త = ఆవులిం+త = ఆవులింత. ఇట్లె తక్కినవాని రూపముల ప్రక్రియను స్వీకరించుకొనునది. ఆవులింత = జృంభము. (ఆవులింత, పర్యాయపదము) (భావా). ఆ౨. ఆవులింత తుమ్ము హుంకారంబు నిద్దుర । నాఁబు గుక్షుత స్వనములు గా ౫ (విరా. ౧ ఆ. ౧32). ఇగిలింత = పంట్లు కనఁబడునట్లు నోటి నించుక తెఱుచుట. (భావా). ఓకిలింత = పిత్తవ్యాధి మొదలగువానివలన 'ఓక్' అనెడి ధ్వనితోఁ గడుపులోనిది నోటికి వచ్చుట (భావా). ('ఓకరింత' అనియుఁగలదు). కుళ్ళింత = ఫలాదు లెక్కువకాలము నిల్వఁగాఁ చెడఁగొట్టుట (భావా). ఈశబ్దము కోశ ద్వయమునందును జేరలేదు. "ప్రళ్ళింత" అనునది దీని పర్యాయము. కుసిలింత= అత్యాస్తిచే ఖేదపడుట. (భావా). కొక్కరింత = కొక్కరించుట - పరిహాసము చేయుట - చెదరించుట - కోతులు వెక్కిరించుట. (భావా). "ద్వి. కొనచెవుల్ తోకిం చించి కొక్కరించుచును. (గంగాథా. సుంద. ౩౭౪ పాఠ. ౫౬ పం. సూ. రా. ని) (వానరవర్ణనము). "ద్వి. మోకాళ్ళ దొడలును ముడివర్చుకొనుచుఁ । గూఁకటి గిలుపుచుఁ గొక్కరించుచును (పండితా. పర్వ. 320 పా) (నట వర్ణనము). కొప్పరింత - విజృంభణము - అతిశయము (భావా). కొప్పరించు.....న..... కొప్పరించిచూ.....ఆవలించిచూఁ గదలించిచూ (ఉ. హరి. ౪ ఆ. ౨౫౬). (సూ. రా. ని). గిలిగింత = చక్కిలిగింత = (భావా) అవ్యక్తకర స్పర్శముచేతఁ గలిగెడు చంక మొదలైన యంగముల సంక్షోభము (చక్కిలి=చంకిలి = చంక.) "చక్కిలిగింత = ద్వ - వి - (చక్కిలి+గిలిగింత)" (శ. ర). నీ.....ఁ సరసిజాక్షీ । యేను శైక్కిలి గిలిగింత లిడుటఁ దలఁతె (నైష. ౪ ఆ. ౮౬). (గిలిగిలింత, పర్యాయ పదము). ఇదియు నాకృతిగణమె. ఈదు - ఈత = ఈఁదుట (భావా). సీ. శచికీత గఱపుచుఁ జదలేట సురరాజు (మను. ౨ ఆ ౧౧). కలఁగు - కలత = క్షోభము. (భావా). మడఁగు - మడత = వస్త్రపు మడత. (కర్త్రు. బాహుళా మడంగు (వంగు) నది). ఇయ్యాది శబ్దరత్నాకరమున నిర్బింధకముగఁ జూపఁబడుట చింత్యము. "మడఁగు = వంగు. మడుఁగు = వంగు - పరిశుద్ధి" అనునవి శబ్దరత్నాకరమందు సబిందుకములుగానే చూపఁబడినవి.

ప్రసన్నార్కంబు మాయ్వాడుల కగు. ౧౧.

మూఁగు - మూపు. మేయు - మేపు. అడుచు -

బాలవ్యాకరణ వివరణము.

అడుపు ఇంచు - ఇంపు. ఏంచు - ఏంపు. ఏచు - ఏపు. కను - కానుపు. కాచు - కాపు. చూచు - చూపు. తలంచు - తలంపు. తోంచు - తోంపు. త్రేంచు-త్రేపు. 3౬౫ విషయము త్రోచు - త్రోపు. పూంచు - పూంపు. పెనుచు - పెనుపు. పొలుచు - పొలపు. ప్రోచు - ప్రోపు. మెచ్చు - మెప్పు. మోచు - మోపు. వలచు - వలపు. వాచు - వాపు. ఇత్యాదులు మూయాద్యాదులు.

సంజీవని. 3౬౫ విష:—'మాయు' మున్నగుధాతువులకు భావాద్యర్థం బుల 'పు'ప్రత్యయం బగును. 'మాయు+పు'అని యుండఁగా, బా. కృ. ౨ సూత్రము చొప్పున 'యు'వర్ణము లోపించుటచేత "మాపు" అను రూప మేర్పడును, ఇట్లె 'అడుచు' మున్నగు ధాతువులకు 'పు'ప్రత్యయము పరము కాఁగా. "అడుచు+పు" మున్నగు రూప మేర్పడును. బా. కృ. ౨ సూత్రముచొప్పున 'చు'వర్ణము లోపిం పఁగా "అడుపు" మున్నగు రూపములు సిద్ధించును. సూరి యుచాహరించినవానిలో 'కను'ధాతువు తప్పఁ దక్కినవెల్ల 'యు - చు' అనువానిలో నొకటి తుదిని గలవే కాన వాని యు చులకు "పు"వర్ణక పరకత్వమునఁ బైరీతిని లోపంబు గల్గుటచేఁ గృదంతరూపము లేర్పడును. బా. కృ. 3 సూత్రము వివరణమున వ్రాయఁబడిన రీతిని 'పు'వర్ణక పరకత్వమున 'కను'ధాతువు కవర్ణమునకు దీర్ఘము కలుగఁగా "కానుపు"అను రూప మేర్పడును. "ఇంచు - ఏంచు. తలంచు - తోంచు. త్రేంచు-పూంచు"అను వానిలోని తుది 'చు'వర్ణము పువర్ణక పరకత్వమున లోపించినను బా. సంజ్ఞా. ౧౬ సూత్రముచొప్పున నీ పువర్ణకమునకుఁ బూర్వమున నైతము బిందువు నిలువనగును గాన వానిబిందువు నిర్బాధముగా నిల్చును. ఉదా:— ఇంపు - ఏంపు. తలంపు - తోంపు. త్రేంపు - పూంపు. ఇత్యాదు లనుటచేత మాయ్యాదికమును నాకృతిగణమె. మెచ్చుధాతువునకు 'పు'వర్ణకపరకత్వమునఁ దుదినున్న చకారద్వయము లోపించుటచేత నచటి 'పు'వర్ణకమునకు ద్విత్వము సంభవించెనని యెఱుంగునది.

మాపు = మాయుట = ముతోకి = మైల (భావా). మాపు = రాత్రి. (అధికర - దీనియందు మాలిన్య మునఁగాఁ జీకటి క్రమ్మును. లేదా దీనియందుఁ జాతుష ప్రపంచము మాసిపోవు ననఁగా నగపడదు. "విశ్వం చాతుష మస్త మస్తి హితమః కైవల్యమ్" (అనర్ఘరాఘవము). "రాత్రి లైవ్వితప్రపంచము సుషుప్తివళంబున నీకాలమందు నశించును. అనఁగా నైనందిన ప్రళయము దీని యందు జరుగును."

(బా. గు. ప్ర. ౪౪౦ పు). "మనసో మీలనం నిద్రా" అనుచొప్పున నిద్రావళంబున ఘటపటాదులకుఁ బ్రళయము బొత్తిగా న సంభవము గాన రాత్రియందు ద్వైతప్రపంచము నళించు ననుట సరికాదు. మేపు = మేత (భావా). మేపు = పళ్ళాద్యాహారము (కర్తృ - మేయఁబడునది). అడుపు = దెబ్బ. (అణుపు రూపాంతరము) (భావా). ఇంపు - ఇష్టము - రుచించుట. (భావా). వీఁపు = పీడ. (భావా). ఏపు - విజృంభణము - అభివృద్ధి. (భావా). కానుపు=౧. ప్రసవము, ౨. వీక్షణము. (భావా). కాపు = ౧. కాయలుకాచుట, ౨. రఱీంచుట. (భావా). కాపు=రఱీంచువాఁడు. (కర్తృ - కాచువాఁడు). చూపు = వీక్షణము. (భావా). తలఁపు = తలఁచుట. (భావా). తలఁపు = ఇచ్ఛ. (కర్తృస్థ. తలంపఁబడునది). తోఁపు = తలఁపు. సీ. తోఁచు తోఁపులనెల్లఁ దోర్తోడ దుల్చి నిరాలంబనుండైన యతఁ డొకండు (ఆశ్వ. ౧ ఆ. ౨౦౫). త్రేపు = ఉద్గారము = త్రేనుపు. (భావా). త్రోపు = త్రోయుట. (భావా). పూ పు = బండి కెక్కసు పూన్చిన పూఁపు. పూనిక. (భావా). పెనుపు = పెంచుట. (భావా. పెరుఁగు - ప్రేరణ - పెనుచు). పొలుపు = ఒప్పు - పొలుచుట (భావా). ప్రోపు = ప్రోచుట - పోషణము (భావా). మెప్పు=మెచ్చుట=శ్లాఘ (భావా). మోపు = గడ్డిలోనగువాని పెద్దకట్ట. (కర్మార్థ. మోయఁబడునది). వలపు = వాసన - కోరిక. (కర్మార్థ. వలవఁబడునది). వాపు = ఉబ్బు - ఉబ్బరించుట. (భావా). బాలవ్యాకరణ ప్రథమ ద్వితీయముద్రణములందుసైత మిది నిర్బిందుకము గానే చూఁపబడినది. ఇట్టి నిర్బిందుకరూపముగాని దీనికి మూలమగు 'వాచు' ధాతువుగాని శబ్దరత్నాకరమున నుదాహరింపఁబడలేదు. 'మోము వాచినది.' అను రీతి నిది ధారాళముగ వ్యవహరింపఁబడుచున్నది. "వాచు. వై. అ-క్రి. వీఁకరు. ఉ.....ఏము సైతము్ । వాఁచినవారి యట్ల గరువంబునఁ గన్గొనుచుంటి మవ్విభున్ (వి. పు. ౬ ఆ.) ౨ ఊఁదు." (శ. ర.) అనునదిమాత్ర ముదాహరింపఁబడియున్నది.

"రఱీంపు = రఱీణము" మున్నగురీతిని భావార్థకములుఁ దత్సమాదిరూపములు సైతము పున్నన్నకాంతములు (ఇంప్వంతములు) గలవని కేచిన్మతముగా నథర్వణుఁడు వచించెను. "క్వచి దింప్వన్తకాం కేచి । దూచిరే నహి మే రుచిః" (౩౦౯-౩౦౯ I విష్ణు. చూడుఁడు). ఉదా:—రఱీంపు. బోధింపు. పోషింపు. ఆరగింపు మేళగింపు. మొ.

ప్రయోగములు:—క.....మిమ్ము ధృతరాష్ట్రుఁడు పెం । పునఁ బూజిం చెం గావునఁ । జనదింకను.....(సభా. ౩ ఆ. ౨౭౭). క. ఇమ్ముల ధర్మజుతో

జూఁదమ్మాడఁగఁ గాన్న నాకు ధరణీశ్వర య। జ్ఞమ్ము.....(భా. ౨ ఆ. ౧3౮) సీ..... ఆ-వె..... । బ్రాహ్మణులకుఁ బ్రియము పాయక చేయుంగఁ। గాన్న నూవె పుణ్యాకర్మఫలము (ఆది. ౬ ఆ. ౨౮౬) క. అనఘు యనుఁ బోమ మునఁ దోఁ। పును బ్రతిలోమమున లయమును పొందుటఁ బుట్టును..... (ఆను. ౪ ఆ. ౧౮౪). సీ. తోఁచు తోఁపులనెల్లఁ దోడ్తో నడంచి..... (అశ్వ. ౧ ఆ. ౨౮౨). చ.....నీ । నిలుపును భార్గ చాలుట యు నేఁడు గదా.....(ద్రోణ ౨ ఆ. 3౫౫). క. నిరముగ వేల్పులఁ జే దు। మ్మఁగతప మున.....(ఆర. ౧ ఆ. 3౮౬). (వేలుచు హోరుముచేయు, వేల్వఁబడుదురు గాన వేల్పులు). సీ.....శకటంబు త్రోపును జరణనిహతి (భా. ౨ ఆ ౪౧).

ఇక వర్ణకం బంజ్వాదుల కగు. ౧౨

అంజి - అంజిక. అమరు - అమరిక. అరయు - అర

చాలవ్యాకరణ యిక. అలయు - అలయిక. ఆడు - ఆడిక. ఓడు -

వివరణము ఓడిక. ఓపు - ఓపిక. కను - కానిక. కూడు - కూడిక.

3౬౬ విషయము కోరు - కోరిక. పొందు - పొందిక. పోలు - పోలిక.

తూను తూఁగునకగు - తూనిక. ఇత్యాదు లం

జ్వాదులు.

సంజీవని. 3౬౬ విష:—అంజి ప్రభృతిధాతులకు భావాదర్థములందు 'ఇక' ప్రత్యయ మగును. అపదాది స్వరనిర్మపంధి కలుఁగగా 'అంజి+ఇక = అంజిక' మున్న గురూపము లేర్పడును. బా. కృ. 3 సూత్రపు వివరణముచొప్పున 'ఇక' ప్రత్యయ పరకత్వమున 'కను' ధాతువునకు 'కాను' ఆదేశము కాఁగా "కను+ఇక= కాను+ఇక=కానిక"అను రూప మేర్పడును. ఇట్లె ప్రకృతసూత్రములోని వివరణము చొప్పున "ఇక" ప్రత్యయపరకత్వమున "తూఁగు" ధాతువునకు "తూను"అను నాదేశము రాఁగా "తూఁగు+ఇక=తూను+ఇక = తూనిక"అను రూప మేర్పడును. అంజిక = భయము. (భావా). అమరిక = ఒప్పిదము. (భావా). అరయిక = అ యుట. (భావా). అలయిక = అలయుట = శ్రమము. (భావా). ఆడిక - నింద. (భావా). ఓడిక = ప్రవాహము. (కర్త్ర - ప్రవహించునది). ఓపిక = శక్తి = ఓపుట. (భావా). కానిక = కానుక = ఉపాయనము. (కర్త్రా. దాతలచే గౌరవముగాఁ జూడఁ బడునది. లేదా - గౌరవము పొందఁబడునది). కూడిక = కూడుట. (భావా). కోరిక = వాంఛితము. (కర్త్రా - కోరఁబడునది). పొందిక = చేరిక. (భావా). పోలిక = పోలుట. (భావా). తూనిక = తూఁచుట. (భావా - వ్రీ). (లేదా అధి

కర. దీనియందు సరిగా తూఁగును) ఇత్యాదు లనుట నీ యంజ్వాదిక మాకృతి గణము.

అప్పాదులకు నజీ యగు. ౧౩.

బాలవ్యాకరణ అప్ప - అప్పన. ఉజ్జ - ఉజ్జన. ఒప్ప - ఒప్పన. గట్ట-
వివరణము. గట్టన. గడ - గడన. దట్ట - దట్టన. దీవ - దీవన.
౩౬౭ విషయము పాట = పాటన. మున్న = మున్నన. వీచు = వీవన.

సంజీవని. ౩౬౭ విష:—అప్ప - మున్నగు ధాతువులపుఁని భావాదర్థము లందు 'నజీ'అను ప్రత్యయము నిల్చును. 'జీ' అనునది యిద్వర్ణము. కావున 'నజీ' పరమగునపుడు బా. క్రియా. ౩౦ సూత్రముచొప్పునఁ బూర్వస్థితమగు ధాతువు తుదిని 'ఉ' కార మున్న చో నది 'అ' కారమగును. మఱియు బా. క్రి. ౮౬ సూత్రము చొప్పున 'నజీ' ప్రత్యయము 'ముత్' సంజ్ఞగలది గావున నయ్యది పరమగుచుండగాఁ బా. క్రి. ౮౮ సూత్రముచొప్పున 'వీచు' మున్నగుధాతువుల తుదినున్న సిద్ధ 'చ' కారము వకారమగును. ఉదా:—వీచు+నజీ = వీవు+నజీ = వీవ+న = వీవన = విసనకఱ్ఱ = వ్యజనము. 'అప్ప' మున్నగుధాతువుల తుది నుకారముగాని చకార ముగాని లేమిఁజేసి వానియందుఁ బై కార్యములకుఁ బ్రసక్తిలేదు. 'అప్ప' మున్నగు ధాతువులు బా. క్రియా. ౬౩ సూత్రమునఁ జేర్కొనఁబడిన 'అంగ'లాదులలోని వగుటంజేసి వానికి స్వార్థమున 'ఇంచు' గాగమమును బా. క్రి. ౭౯ సూ. చొప్పున 'గు'గాగమమును వచ్చును. కాన సూరి సూత్ర రచనమునుబట్టియు నుదాహృతు లనుబట్టియు నట్టి 'ఇంచు' గాగము పాక్షిక గుగాగమములు నజీ ప్రత్యయపరకత్వ మున రావని కాని వచ్చి లోపించునని కాని వ్యాఖ్య చేసికొనవలయును. 'అప్ప' మున్నగునవియు ధాతువులే యగుటచేత వానిపైని 'నజీ' విధానము నిర్బాధము.

'అప్పన - ఒప్పన - ఉజ్జన - గట్టన - గడన - మున్నన'అను శబ్దములు "అర్పణా"ది ల్యుడంత సంస్కృత శబ్దభవములగుటచేత వీనిలోని 'న' అనునది యాచ్ఛికకృత్ప్రత్యయమనుట సరికాదని తోఁచుచున్నది. దట్టన - దీవన - పాటన - వీవనాది శబ్దసామ్యమున సూరిభ్రమించి యట్టిప్రకృతి ప్రత్యయవిభాగముచేసె ననఁదగును.

అప్పన:—"అప్పనము = అప్పన. వి. (సం. అర్పణం. అర్పణా. కి. అప్పన.) ౧. అప్పగింత, ౨. ఒప్పనము....." (సూ. రా. సి). ఇట్టి సూ. రా. నిఘంటూ దాహృతినిబట్టి యిది సంస్కృతభవమనుట స్పష్టము. "అప్ప+నజీ = అప్పన = అర్పణము. (భావా)"అని సూరి యాశయము. ఉజ్జన:—"ఉజ్జనము. వి. (సం.

ఉజ్ఝనమ్). త్యజించుట. విడుచుట" (సూ. రా. ని). అను కోశముచొప్పున "ఉజ్జనము" శబ్దము సంస్కృతభవ మనఁదగును. శబ్దరత్నాకరమందును, సూ. రా. నిఘంటువునందును "ఉజ్జన"అనెడి 'ము'వర్ణక విరహితరూపము చూపఁ బడలేదు. "ఉజ్జన - ఉజ్జనము = విడుపు = ఉజ్ఝనమ్" (వై-దీ) అని వైకృత దీపికలో 'ఉజ్జన' అనునది సైతము 'ఉజ్ఝన' శబ్దభవముగాఁ జూపఁబడినది. "ఉజ్జ్+నజి = ఉజ్జన = విడుచుట (భావా)" అని సూరి యాశయము. ఒప్పన: — "ఒప్పన = ఒప్పనము." (సూ. రా. ని). "ఒప్పనము = అప్పనము. వి. అర్పణము" (సూ. రా. ని). ఇట్లు సూ. రా. నిఘంటువున వ్రాయఁబడెనేకాని 'ఒప్పన' శబ్దము "అర్పణ" శబ్దభవమని వ్రాయఁబడలేదు. శబ్దరత్నాకరమున 'ఒప్పనము' అనునది మాత్రమె చూపఁబడెనుగాని 'ఒప్పన'అను స్త్రీలింగరూపము చూపఁబడలేదు. కాని "ఒప్పన = ఒప్పనము = ఒప్పగించుట = అర్పణమ్" (వై-దీ)అని వైకృతదీపికయందు 'ఒప్పన'అనునది యర్పణ శబ్దభవమునియు స్త్రీలింగరూపము సైతముగలదని వ్రాయఁబడెను. "ఒప్ప+నజి = ఒప్పన = అర్పణము. (భావా)"అని సూరి యాశయము. కట్టన: — "కట్టన-వి. (సం. ఘట్టనా) కట్టించుట." (సూ. రా. ని) "కట్టన. వై. వి. కట్టించుట. (గురుకపోసి కట్టనచేసినాఁడు)" (శ. ర). రెండు కోశములందును "కట్టనము"అను నపుంసకలింగ సమరూపము చూపఁబడలేదు. "కట్ట+నజి = కట్టన = కట్టించుట. (భావా)"అని సూరి యాశయము). కడన: — "కడన[1] = వి. (√ కడించు[1]. సం. ఘటనా). సంపాదనము. ఆర్జనము" (సూ. రా. ని). "కడన[2]. వి. (√ కడించు. సం. గణనా) ౧. ఎన్నిక - లెక్క" (సూ. రా. ని). 'కడనము'అను రూపము కోశద్వయమునందును లేదు. "కడ+నజి = కడన = ఆర్జనము. ఎన్నిక" (భావా)అని సూరి యాశయము. మున్నన: — "మున్నన. వై. వి. ౧ సమ్మానము" (శ. ర). "మున్నన = సన్మానము = మాననమ్" (వై. దీ). 'మున్ననము'అని యే కోశ మందును లేదు. "మున్న+నజి = మున్నన = సమ్మానము. (భావా)"అని సూరి యాశయము. ఇంతవఱకుఁ జూపఁబడిన 'అప్పన' మున్నగు శబ్దములెల్ల సూరి పడిన ప్రామాదికాశయముచొప్పున నాచ్చిక కృదంతములుగఁ జూపఁబడినను నివి సంస్కృత శబ్దభవములసుటయె యుక్తము. ఇంక నిర్బాధములగు నజి ప్రత్యయాంతములు చూపఁబడుచున్నవి. దట్టన: — "దట్టన. వి. (√ దట్టించు) అదలుపు - అదలించుట." (సూ. రా. ని). దట్ట+నజి = దట్టన. (భావా). దీవన: — "దీవన = దీవెన. వి. (√ దీవించు) ఆశీర్వాదము" (సూ. రా. ని). దీవ+నజి = దీవన. (భావా). పాటన: — పాట+నజి = పాటన = ఆదరణము (భావా).

వీవన:—వీచు+నజి = వీవు+నజి = వీవ+న = వీవన = తాళవృంతము = విసనకఱ్ఱ. (కర్ణ. గాలిని వీచునది).

ప్రయోగములు:—క. విని యతనిం దనపై నిడు । కొని యేగి నియమికిఁ దగని ఘోరార్తి యొన । ర్చినవాఁడ మీకు దండ్యుఁడ । ననితనుఁ దెలుపుచును వారి కర్పనసేసెన్. (రాఘు. ౧ ఆ. ౩౮., ఆ. వె. మనుజ భక్తుఁ డిదియ తనకు నప్పన ముగా । నొరులవలని బాధ వొరయకుండ । దీనిఁ గాచుచుండు..... (ఆది. ౬ ఆ. ౩౬౯). ఈపదమున "అప్పన" మనఁగా "పన్ను = కరము". కాఁబట్టి కర్తార్థక మనఁదగును. రాజున కర్పింప బడున దని వ్యుత్పత్త్యర్థ మెన్నవలయును. సీ. సంధ్యాభినందనశ్రేష్ఠ యుజ్జనసేయు గీతవాద్య వినోదకేళీదగులు (కాశీ. ౪ ఆ. ౭౧). (సూ. రా. ని). సీ. ఒఱ గత్తి పెఱకి నీ కొప్పన మిడె యంచు సత్తికిఁ గత్తి చెయ్యొత్తి మ్రొక్కి. (కళా. 3 ఆ. ౧౧౯ శే. ర). క. అనుజులు దానును ముని శా । సనమున నవ్వేది యొక్కి సమధిక వీర్యం । బున నొప్పె బ్రాహ్మణుల దీ । వన లెసఁగఁగ ధర్మసుతుఁడు వాసవలీలన్. (ఆశ్వ. 3 ఆ. ౧౩3). సీ. ధ్వజము వాహనము దీవనయు నాదిగఁ బెక్కురూపులై గరుడుఁ డారూఢిఁ గొల్వ (కళా. ౮ ఆ.) (శే. ర).

బడి యేల్వాదుల కగు. ౧౪.

బాలవ్యాకరణ వివృతి ఏలుబడి - కట్టుబడి - కనుబడి - కొనుబడి - గిట్టుబడి - 3౬౮ విషయము. చెల్లుబడి - చేరుబడి - తగులఁబడి - తీఱుబడి - పెట్టు బడి - పోబడి - మ్రొక్కుబడి - వచ్చుబడి - సాగుబడి.

సంజీవని. 3౬౮ విష:—ఏలు ప్రభృతిధాతువులకు భావాదర్థములందు 'బడి' ప్రత్యయం బగును. పోవుధాతు వు వర్ణము బడిప్రత్యయపరకత్వమున నిత్య ముగా లోపించును. ఉదా:—పోవు + బడి = పోబడి. సూరి తెలుపకున్నను ఏల్వాదులు సైత మాకృతిగణమె. ఇంతయేల ? కృత్ప్రకరణమునందలి గణము లెల్ల నాకృతిగణములె యనఁదగును. కావున "రాబడి - దే - వి - వచ్చేబడి. ఆయము" (శే. ర). మొదలగు చోటులందును 'బడి' ప్రత్యయ మగునని యొఱుంగునది.

ఏలుబడి = ఏలుట. (ఏలు = పరిపాలించు) (ఏల్బడి. రూ). (భావా). కట్టుబడి:—"కట్టుబడి. వి. (√ కట్ట). సేవచేయుటకయి భృత్యులు మున్నగు వారికి శాశ్వతముగా నిచ్చు మాన్యము..... భూమిమీఁదఁ జెల్లింపఁదగిన యొకవిధమైన పన్ను. (శ్రోత్రియము). ఇది వాడుకలోని యర్థము." (సూ. రా. ని). కట్టు+బడి = కట్టుబడి. (కట్టు = ఇచ్చు - చెల్లించు). (కర్మ. కట్టఁబడున దనఁగాఁ

జెల్లింపఁబడునది). "కనుబడి. దే-వి. ఉత్పత్తి" (శ. ర). కనుబడి. (భావా). (కను = పొందు) "కనుబడి. వి. (√ కను). ౧ రాబడి. సీ. ఒకచాయఁ గరణకుల్ సకల దేశంబుల కనుబడి కవిలెలు వినికి సేయ (భోజసుతా. ౧ ఆ. ౧౦౪)."(సూ. రా. ని). (కర్త్రా. రాజులచేఁ గనఁబడున దనఁగాఁ బొందఁబడునది). కొనుబడి = కొనుట (కొను = వెలకుఁదీసుకొను). (భావా) "గిట్టుబడి. వి. (గిట్టు[2]+బడి). అనుకూలమునందలి లాభము. (శ. ర)" (సూ. రా. ని). సూ. రా. నిఘంటువున శబ్దరత్నాకరము నందలి దనుచు నిట్టియర్థము వ్రాయఁబడెనుగాని యిది ధాత్వర్థమునకు సరిపడలేదు. "గిట్టు[3]. అ. క్రి. చాలు. ఉదా:—కూలి గిట్టినచో ఈపనిచేయుము. గిట్టనిచో మానుకొనుము. ౨ అనుకూలమగు - ఇష్టరుగు - సరిపడు. ఉదా:—ఆనీళ్ళు నాకుఁ గిట్టలేదు....." (సూ. రా. ని). కావున 'ఆనుకూల్యము'అని యర్థము చేయనగును. (భావార్థకము). చెల్లుబడి = అధికారముచెల్లుట - అధికారము సాగుట. (చెల్లు = అధికారముసాగు - మాటచెల్లు). మాటచెల్లుబడియగుట. (భావా) చేరుబడి = చేరువు = సమీపము. (చేరు = సమీపించు. ధాత్వర్థము). (కర్త్రర్థకము. సమీపించుట దని వ్యుత్పత్త్యర్థము.) "తగులుబడి=వి. (√ తగులు) వ్యయము - వెచ్చము. (శ. ర. బ్రౌ). తగులుపాటు" (సూ. రా. ని). (భావా). తీఱుబడి = తీఱుపాటు - అవకాశము. (తీఱు. అ. క్రి. అవకాశము గలుగు - వీలుపడు.) (భావా). పెట్టుబడి:—"పెట్టుబడి = దేనికేని వెచ్చమునకై మొదటఁ బెట్టిన ధనము" (శ. ర). (పెట్టు = ఇచ్చు). పెట్టు+బడి = పెట్టుబడి. (కర్త్రర్థకము. ఏదేని వ్యాపారమున ముందుగాఁ బెట్టఁబడునది). పోబడి = పోవుట (భావా). పోవుధాతువు లోపము. మ్రొక్కుబడి = మ్రొక్కుకొనుట = దేవతా ప్రార్థన. (అధికరణార్థకము. దీనియందు ధనాదికముతో మ్రొక్కుదురు). "వచ్చుబడి. దే. వి. ధనాగమము = ఆయతి" (శ. ర). (కర్త్రర్థ. ఇతరులనుండి వచ్చునది. రాబడి. రూ.) "సాగుబడి దే. వి. పైరుపెట్టుట. కృషి....." (శ. ర). సాగుబడి = సాగుబడి. (సాగు. దే. అ. క్రి.....యత్నించు శ. ర). (అధికర - దీనియందు యత్నింతురు). ఈ ప్రత్యయమునకు భారతప్రయోగము లభింపలేదు.

బాలవ్యాకరణ ప్రకృతిగడ చేర్పాదుల కగు. ౧౫౫

3క్రి విషయము. చేరుగడ - తిరుగడ - తీఱుగడ - తేఱుగడ - త్రేగడ - మనుగడ - విడుగడ - వీడుగడ.

సంజ్ఞవని. 3క్రి విష:—చేరు ప్రభృతిధాతువులకు భావాద్యర్థంబులందు 'గడ' ప్రత్యయం బగు. తిరుగు. మున్నగుధాతువులకు 'గడ'ప్రత్యయ పరకత్వ

మున దుదినున్న 'గు' మున్నగువానికి బా. కృ. ౨ సూత్రముచే లోపము కల్గును. ఉదా:—తిరుగు+గడ = తిరుగడ.

చేరు+గడ = చేరుగడ = సమీపము. (కర్తృస్థ - సమీపించునది. చేరు = సమీపించు). చేరుగడ = శరణము = దిక్కు. (కర్తృ. ఆర్తులచేఁ బొందఁబడును. చేరు=ప్రాంకు). తిరుగడ:—"తిరుగడ. ద్వ్య. వి. (తిరుగు+గడ) యుఱి పెట్టినగొబ్బము." (శ. ర). (కర్తృ - మఱిచేతఁ దిరుగునది). తీఱుగడ:—"తీఱుగడ. దే. వి. ౧. ముగియిక..... ౨ తీఱిక" (శ. ర). (భావా. తీఱు = ముగియు - ముగింపు. అవకాశము) తేఱుగడ:—"తేఱుగడ. దే. వి. ౧. ముగియిక, ౨. తెలివిడి" (శ. ర). (భావా. తేఱు - ముగియు - తేటపడు). త్రేగడ:—ఈశబ్ద కోశ ద్వ్యయమునందును జూపఁబడలేదు త్రేగడ - త్రేనుపు - ఉద్గారము. (భావా. త్రేచు = ఉద్గారించు.) (ఇందు 'గు'లోపము బిందులోపము నయ్యెను). మనుగడ:- "మనుగడ దే. వి. జీవనము. ౨ జీవనోపాయము" (శ. ర). (భావా. మనుట జీవించు-జీవించుట) (కరణా, దీనిచేత జీవింతురు). విడుగడ=వీడుగడ:—"విడుగడ. దే. వి. విడుపు - విడుదల....." (శ. ర). (వీడుగడ శబ్దరత్నాకరమునఁ జూపఁబడ లేదు) (భావార్థ).

ప్రయోగములు:—క. వారలక యేల మాధవ । కౌరవులకు మతీతు నీ జగంబుల కెల్లం । జేరుగడ నీవ...(ఉద్యో. 3 ఆ. ౨౦౨) "తీఱుగడ...నేడు సంగ్రామమునకుఁ దీఱుగడ యగుఁగాకని. (భీష్మ. ౨ ఆ.)" (శ. ర) క. పనులయెడ మేలు గాంచిన । మనుగడ యగ్గలముచేసి మన్నింపుకుం. (భార. ఆశ్ర. ౧ ఆ. శ. ర). జవకానుమతంబున నా బలారికిన్ । విడుగడ చేసె" (నిర్వ. ౭ ఆ. శ. ర).

బాలవ్యాకరణము+ ఇకి కోర్వాదులకగు. ౧౬.

320 విషయము కోరికి - వ్రూనికి - పోలికి - మనికి - వినికి - చూపు చూచుట కగు - చూడికి.

సంజీవని. 320 విష:—కోరు మున్నగుధాతువులకు భావాదర్థంబులందు 'ఇకి' ప్రత్యయంబగును. ఇకి ప్రత్యయగరకత్వమున 'చూచు'ధాతువునకు 'చూడు' అను నాదేశమగునని సూత్రిగారే వివరించిరి. ఈకృదంతగణము లాకృతిగణములు గాన "ఉనికి - కానికి" మున్నగువానిని నెన్నునది. సీ. ఉత్సంగతలమున నుగ్రవిషో రగం బున్నట్లు నీవు మాయొద్ద నునికి (సభా. ౨ ఆ. ౧౮౮) చ.....మహా పురుషులకన్న కాన్కి యనపోహము (నన్ని. కు. ౬ ఆ. ౮౨౧) (కాన్కి=చూపు). కోరు+ఇకి = కోరికి = ఇచ్ఛ (భావా. కోరు = ఇచ్ఛించు). "కోరికి. దే. వి.

ఇచ్చు. చ.....ఇ ల్లెఱుంగు లో । రి...కిఁ గతమేమి పాండవుల గెల్చి" (భార. ద్రోణ. ౧ ఆ. శ ర) పూనికి = పూనిక. పూను + ఇకి = పూనికి. (భావా). పోలిక:—పోలు+ఇకి = పోలికి = పోలిక = సారూప్యము. పోలు = సరిపోలు. (భావా) "క. పెనుఁ బొంపి లోపలను బ్బం । గినధేనువు నెక్కు పోలికిని శల్యుం డ। మ్మొనఁ దన భుజబలమునఁ గలఁ । గని యట్లుగ నిలిపె శౌర్యగర్వము మెఱయన్" (శల్య. ౧ ఆ. శ. ర). మను+ఇకి = మనికి జీవించుట (భావా. మను - జీవించు). మనికి - వాసస్థానము. (అధికరణా - దీనియందు మనుమరని వ్యుత్పత్తి). విను+ఇకి = వినికి - వినుట. (భావా) చూచు+ఇకి - చూపు+ఇకి - చూడికి = చూపు (భావా) "చూడికి - వై - వి. చూపు - వీక్షణము" (శ. ర). చూచుధాతువు "సూచ వైశేష్యే" (శబ్దస్తోభ) అను సంస్కృత ధాతువునుండి యేర్పడెనని శబ్ద రత్నాకరాశయము. "చూచు - కను - సూ" (వై-దీ). క...చూ । డుకుల తెఱఁ గెడ పొందు దెలివెడుఁ గంటిరే.....(విరా. ౨ ఆ. ౨౦౦).

వ్యవర్ణకంబు మర్యాదుల కగు. ౧౭.

బాలవ్యాకరణ వివృతి మను - మనువు. కాచు - కావు. కొలుచు-కొలువు.
320 విషయము. చచ్చు - చావు. తడయు - తడవు. నిలుచు - నిలువు.
నొచ్చు - నోవు. పూచు - పూవు. ప్రచ్చు - ప్రవ్వు.

సంజీవని. 320 విష:—మను మొదలగుధాతువులకు భావాదర్థములందు 'వు' ప్రత్యయంబగును. కాచు - కొలుచు మున్నగుధాతువుల తుది 'చు'వర్ణము వుప్రత్యయ పరకత్వమున బా. కృ. ౨ సూత్రముచొప్పున లోపించును. ఉదా:— కాచు+వు = కావు. కొలుచు+వు = కొలువు. నిలుచు+వు = నిలువు. పూచు+వు= పూవు మొ. ఇట్లె "తడయు+వు = తడవు" అనుచో బా. కృ. ౨ సూత్రము చేతనే 'యు'వర్ణమును లోపించెను. "చచ్చు+వు = చావు. నొచ్చు+వు = నోవు" అను స్థలములందు 'చ్చు' అనెడి ద్విత్వఘటిత చువర్ణము లోపించుటచే: బూర్వా క్షర గౌరవమునకు భంగము లేకుండఁ బూర్వాచ్చునకు దీర్ఘముకల్గెను. "ప్రచ్చు+వు= ప్రవ్వు"అనుచో ద్విత్వఘటిత 'చు'వర్ణను లోపించుటచే ద్విత్వఘటిత వుప్రత్యయము నిల్చెను. కృసంతగణము లాకృతిగణములు గాన 'పుట్టువు' మున్నగువాని నెన్నునది. క.....త్త్రియకులంబుఁ బుట్టిం కిటఁ బు । ట్టువు కాకుండెడు... (ఆశ్వ. ౧. ౨౮౪) (పుట్టు. థా).

మను+వు = మనువు = జీవనము, మగనివరించుట. (భావా. మను (థా) = జీవించు). ఎ-గీ.....దుఃఖ । మునకొ సుఖమునకొ నరులమనువు చెపుము

(మార్క్. ౫౫ ఆ. శ. ర). కాచు+వు = కావు. "కావు.² వి. ౧.....(ట).....పిల్లలకు రక్షార్థము పెట్టు తిలకము." (సూ. రా. ని). (కర్తృకము. దృష్టి దోషాదికమునుండి కాచునది. కాచు = (ధా) రక్షించు.) కొలుచు+వు = కొలువు = సేవ - కొలుచుట. (భావా). చచ్చు+వ్ర = చావు = మరణము (భావా). తడయు+వ్ర = తడవు = జాగు (భావా). తడయు = ఆలస్యముచేయు "క.....। త్రాప్ర మనన్ రాదె యింకఁ దడవేమిటికిన్. (భార. ఉద్యో. ర ఆ. ౧౯౫). నిలుచు+వు = నిలువు = నిలుచుట. (భావా) సీ.నావివేకమున నానం డింపఁ గనిన యఁగన యొట్లు నిలువునఁ గ్రాఁగకుండు. (విరా.౨ఆ.౩౩౫) నొచ్చు+వు =నోవు = నొవ్వు=నొప్పి = వేదన = బాధ. క. కౌరవపాండవులం దె। వ్వారలకుం జావు నోవు వచ్చిన.....(డిండి. 3 ఆ. శ. ర). క. చావును నోవును మున యో। ధావళికిఁ గెలుపు నుబ్బు.....(భీష్మ. ౨ ఆ. ౧౯౯). పూచు+వు = పూవు - పువ్వు = పుష్పము. (కర్తృ. వ్యుత్పాదులచేఁ బూయఁబడును.) వ్రీచ్చు+వు= ప్రువ్వు = పురుగు = కీటకము. (కరణార్థకము. దీనిచేతఁ బ్రుచ్చును = దీనిచేఁ బుప్పి పట్టును). ఇచ్చెల్లి తొడరువు. మొ. ఆ.వె. తొడర వలయునట్టి తొడరువు గావించి। కొనిరి.....(శల్య. ౧ ఆ. 3౯౯) తొడరు (ధా) = యత్నించు.

అవర్ణకంబు గీఱ్వాదుల కగు. ౧౮.

బాలవ్యాకరణ వివృతి గీఱ - డూఁగ - ఎండ - కాయ - చదియ - తునియ-
3౭౨ విషయమ. పరియ - పాయ - పిసుచ - మీట - ముడియ -
వరద - వ్రయ్య.

సంజీవని. 3౭౨ విష:—బాలవ్యాకరణ ప్రథము ద్వితీయముద్రణములందు సయితము గీఱ్వాదులకనియొ పాఠము వెలయుచున్నది. శకట మన్య వాల్లుతో సంయుక్తమగునపుడు లఘురేఫము కావలయును. (చూ. ౫౯౮ III విష) (వై-పా. ౪౨౧-౪౨౨ విష). కాని 'గీఱు'అను నాచ్చికశబ్దమును సంస్కృతముగా ననుకరించునపుడు యణాదేశరూప సంస్కృతసంధిలో వాలంతర సంయుక్తమయ్యెను గాన శకటము నిల్చుటయె యుక్తుని సూరి తలంచియుండును. ఇచ్చెల్లి యుత్తర సూత్రమందును "మాఱ్వాదులనియు, ఆఱ్వాదులనియు" సూరి ప్రయోగించెను.

గీఱు ప్రభృతిధాతువులకు భావాద్యర్థమందు 'అ' ప్రత్యయమగును. గీఱు+అ = గీఱ = గీత = రేఖ. (భావా. గీఱు = గోభ్ము మున్నగు వానితో గీయు.) డూఁదు+అ = డూఁద = ఉబ్బుట. (భావా. డూఁదు (ధా) = ఉబ్బు.

పైకుబుకు). ఎండు+అ = ఎండ = ఆతపము. (కర్త్ర - ఎండించునది. ఎండు = నిర్ద్రవమగు. అంతర్భావిత ప్రేరణార్థము - ఎండించు). ఆ-వె. వచ్చి రెండకన్ను వానకన్నును నెఱుం । గని పురంధ్రిలెల్ల.....అక్కుఱు వృద్ధుఁ జూడ (ఆశ్వ. ౧.ఆ. ౧౪3 ప). కాయ+అ = కాయ = శిలాటువు. (కాయు. థా) (కర్త్రా-చెట్టుచేఁ గాయఁబడినది) "శా. కాయం బొచ్చి రసాఁమ్రముల్..... ...(బ్యాత్రింశిక. 2 ఆ. ౧౩). చదియు+అ = చదియ = నలఁగుడు. (భావా). (చదియు - (థా) = నలఁగు.) సీ. పదఘట్టనంబులఁ జదిసి తూలు । సుఱుము గాఁగ.....,.....(ఆది. ౬ ఆ. ౧౬౦). తునియు+అ = తునియ = ముక్క = ఖండము. (కర్త్ర - తునిసినది). "తునియ = తునుఁగు. అ. క్రి. ౧. భిన్నమగు - లెస్సు - ఖండితమగు - విఱుగు" (సూ. రా. ని). తే.గీ. దివిజయతి సీకుసిచ్చిన తీవ్రశక్తి । చేతఁ గవ్వడి పడునని చూతువేని । వాసుదేవునిచే నది వ్రయ్య లయ్యెఁ । దుని యలయ్యను బొడి యయ్యెఁ దొరఁగు ధరణి (ఉద్యో. ౨ ఆ. ౨౭౨). పరియు+అ = పరియ = బీట-బ్రద్ద. (భావా). "పరియు - అ - క్రి..... 3. మీఁదిభాగము సారహీనమై చెక్కలువాసి రాలు..... ద్వి. మురిసినశక్తులు ముద్గరంబులును । బిసిన పరిఘులఁ బట్టిసంబులును (భాస్క - యుద్ధ)" (శ. ర). పాయు+అ = పాయ = చీలిక - నదిలోనుండి చీలిపాతినది (కర్త్ర - ఒకవస్తువునుండి చీలి దానిని బాయున దనఁగా విడుచునది). పిడుచు+అ = పిడుచ - అన్నములోనగు వానిమద్ద (కర్త్రా-పిడువఁబడినది. పిడుచు = పిండు - అఱచేతితో నదుము.) మీటు+అ = మీట = ఏతము మున్నగువానిలోని కీల. (కర్త్ర - మీటునది - చిమ్మునది). ముడియు+అ = ముడియ = మూట. (కర్త్రా - ముడువఁబడినది) (ముడిచు - ముడిపడు. శబ్దరత్నాకరమున ముడుచుధాతువు చూప బడినది. 'ముడుచు = దే.స-క్రి. ముడివేయు'అని వ్రాయఁబడెను). వదరు+అ = వదర - వదరుఁబోతు = ప్రేలరి. (కర్త్ర - వదరువాఁడు. వదరు (థా) = ప్రేలు). వ్రయ్యు+అ = వ్రయ్య = వ్రక్క = ఖండము. (కర్త్ర - వ్రయ్యునది. వ్రయ్యు (థా) = బ్రద్దలగు). "వ్రయ్యలయ్యను." (ఉద్యో. ౨ ఆ. ౨౭౨ ప.)

అక వర్ణకంబు మాత్ర్వాదుల కగు. ౧౯.

బాలవ్యాకరణ వివరణము. 323 విషయము.

మూఅు - మూఅకము. అమ్ము - అమ్మకము. అఁపు - అంపకము. పంచు - పంపు - పంపకము. వండు - డకారంబు టకారంబగు - వంటకము. త్రోము - త్రోమకము. అద్దు - అద్దకము.

సంజీవని. 323 విష:— పైసూత్రపు వివరణమున వ్రాయఁబడినరీతినై "మాత్వాదు"లనుచోటి శబ్దస్థితి సాధువగుచున్నది. మాఱు మున్నగుధాతు వులకు భావాదర్థములందు 'అక' ప్రత్యయమగును. 'పంచు - పంపు - పంపకము' అనుటచే 'అక' ప్రత్యయపరకత్వమున 'పంచు'ధాతు చకారము పకార మగునని సూరియాశయమును వర్ణింపనగును. "వండు+అకము = వంటు+అకము = వంట కము"అని యిట్లుగ 'అక'ప్రత్యయపరకత్వమున వండుధాతు డకారము టకార మగునని సూరియె విశదముగ వివరించెను. "త్రోము - త్రోమకము"అని బాల వ్యాకరణ గ్రంథము ద్వితీయముద్రణములందును లేఖసంయుక్త తకారమే పడి యున్నది. శబ్దరత్నాకరమున 'తోము - తోమకము'అను లేఖసంయోగ రహిత శబ్దములుమాత్రమె యుదాహరింపఁబడినవి. ఇది చూచి కావలయు బా. గు. ప్ర. వ్యాఖ్యాత "మూలంబునఁ గ్రావడి ముద్రణప్రమాదమూలకంబు" (బా. గు. ప్ర. ౪౪౫ పుట)అని వ్రాసెను. సూ. రా. నిఘంటువున "త్రోము = తోము. స. క్రి. ముఱికిపోవునట్లు రుద్దు"అనుచు లేఖసంయుక్త తకారఘటితరూపము నైతము చూపఁబడెను. కాని యందులకుఁ బ్రమాణముగాఁ జూపఁబడిన యీ క్రిందిప్రయోగ మట్టిలేఖసంయోగమును నిర్ణయింపఁ జాలియుండలేదు. "నీ. చంద్ర బింబము కాంతి సవరించి యా లేమ మోమును నునుపుగాఁ ద్రోమి రొక్కొ ! (భోజరా. 3 ఆ. ౨౭౪ ప) (ని. ని. పా. తోమి రొక్కొ-ముద్రి)." (సూ. రా. నీ). 'తోము'అనుదాని తకారము విశ్రమస్థానగతమై కన్పట్టుచున్నది. "ఉ. తోయము లాడుచో నొడలు తోమెడు కూర్మికి.....(ఉ. రా. ౧ ఆ ౩౦౦ ప)." (సూ. రా. ని. 'తోము' ధాతువునొద్ద). ఈ'అక'ప్రత్యయాంతములెల్ల నపుంసక లింగ సముములగును గాన నివి 'ము' ప్రత్యయాంతములగుచుఁ బ్రయుక్తము లగును. ఉదా:— మాఱుఅకము - అమ్మకము. మొ.

మాఱు+అక = మాఱుఅకము = మాఱుపు = వినిమయము. (భావా). అమ్ము+అక = అమ్మకము = విక్రయము = అమ్మట (భావా). అంపు+అక=అపకము = అంపుట = ప్రేషణము (భావా). (పోవుధాతు ప్రేరణరూపము 'అంపు'). పంచు+ అక = పంపు+అక = పంపకము = విభజించుట. (భావా. పంచు (ధా) = విభజించు) పోవుధాతు ప్రేరణరూపమగు 'పంపు'ధాతువు పైని 'అక' ప్రత్యయము నిల్చి నపుడును 'పంపకము' అని యేర్పడును. అట్టియెడల 'పంపకము' అనఁగా 'పంపుట'అని యర్థము. కావుననె సూరి 'పంచు - పంపు' అను రెండుధాతువుల నుండియు 'పంపకము' అనునది యేర్పడునని వ్రాసెను. పంచుధాతువులోని 'చు'

అనునది 'అక' ప్రత్యయపరకత్వమున 'పు' అనునదిగా మాఱునని యొఱుంగునది. వండు+అక = వంట+అక = వంటకము = అన్నము - వండినపదార్థము. (కర్తృ-వండఁబడునది.) త్రోము+అక = త్రోకుకము = తోముట = మాలిన్యము పోవునట్లు రుద్దుట. (భావా - శబ్దరత్నాకరమున లేఖసంయోగ మంగీకరింపఁబడలేదు). "తోమకము - చే - వి. తోముట. వ. 'పిడుక గొఱపంపుఁ దోమకంబునం బుట పుటనై' (ఆము. ౪ ఆ)" (శ. ర). అద్దు+అక = అద్దకము = వస్త్రమునకు వేయు రంగు. (కర్తృ - వస్త్రమందు 'అద్దఁబడినది'-అద్దు - (ధా) రంగు నంటించు = రంగు వేయు).

ప్రయోగములు:—క..... । కోరినవంటకములు నా । నేరిమిఁ దగ నెఱపి కొలుతు నిశ్చలభక్తిన్ (విరా. ౧ ఆ ౨౧౯). (ఉద్యో. 3 ఆ. ౨౩౦. ద్రోణ. ౩ ఆ. ౩౦౬).

బాలవ్యాకరణ వివరణము. ౩౭౪ విషయము.

డువర్ణకం బాత్వాదుల కగు, నగు నపుసు పకారంబు చయుల కగు. ౨౦.

ఆఱు - ఆఱుడు. అమ్ము - అమ్ముడు, అల్లు - అల్లుడు. ఎక్కు - ఎక్కుడు. కుమ్ము - కుమ్ముడు. చోపు - చోపుడు. త్రొక్కు - త్రొక్కుడు. త్రోచు - త్రోపుడు. దంచు - దంపుడు - దాఁచు - దాఁపుడు. దిగు - దిగుడు. దోఁచు - దోఁపుడు. పెంచు - పెంపుడు - పేఁపుడు. ప్రాకు - ప్రాకుడు. మూయు - మూపుడు. రాచు - రాపుడు. ఇత్యాదులు.

సంజీవని. ౩౭౪ విష:—ఆఱు మొదలగుధాతువులకు భావాదర్థములందు డుప్రత్యయ మగును. అట్లది యగునపుడు ధాతువు తుదినున్న 'చ-య'లకు 'ప'కారాదేశమగును. ఉదా:—తోచు+డు = తోపు+డు = తోపుడు. త్రోచు ధాతుపర్యాయము త్రోయుధాతువు కలదు. దానిపై 'డు'ప్రత్యయము నిల్చినను 'య'కారమునకు 'ప'కార మాదేశము కాఁగా 'తోపుడు' అనియే రూప మేర్పడును. ఇట్లె దంచు - దాఁచు - దోఁచు - పెంచు - రాచుధాతువుల చకార మునకును మూయుధాతు యకారమునకును 'డు'ప్రత్యయపరకత్వమున 'ప'కారాదేశము రాఁగా 'దంపుడు - దాఁపుడు - దోఁపుడు - పెంపుడు - రాపుడు - మూపుడు'అను రూపము లేర్పడును.

"పెంచు - పెంపుడు - ప్రేంపుడు" అని సూత్రి యుపహరించుటచే "ప్రేంపుడు"అనునది కు "పెంచు"ధాతు జన్యమెయుని గుప్తార్థప్రకాశికలో నీక్రింది రీతిని వ్రాయఁబడెను. "పెంచు - పెంపుడు - ప్రేంపుడు - పెంచుధాతువునకే డువర్ణకంబు పరంబగునపుడు "ప్రేంచు" ఆదేశంబై ప్రకృతసూత్రమ్మునన్ చకారంబునకుఁ బకారంబగు. కర్మార్థక ప్రత్యయము - పెంచువాఁడు = వర్ధిల్లఁ జేయువాఁడు - అధికుఁడని ఫలితార్థము" (బా. గు. ప్ర. 2ర౬ పుట). ప్రేంపుడు శబ్దమునకు మూలమనఁదగు ధాతువు లేకుండుటచే నిట్లు వ్రాయవలసెను. పెంచు ధాతువు పెరుఁగుధాతు ప్రేరణార్థకము. ప్రేంపుడుశబ్దముగ కధికుఁడని కోశములలో నర్థము వ్రాయఁబడెను. ఆదాదులను చోటి శకటస్థితిని బా. కృ. 1వ సూత్రపు వ్యాఖ్య యందువలెనె సమర్థించుకొనవలెను.

ఆఱు+డు - ఆఱుడు = ఆఱుట = నిర్ధారముగుట. (భావా. 'ఆఱుడు' శబ్దము, కోశములలోఁ జూపఁబడలేదు). అమ్ము+డు = అమ్ముడు = అమ్ముట = అమ్మకము. (భావా). అల్లు+డు అల్లుడు = అల్లుకొనుట = అల్లిక. (భావా). ఇది నిర్బంధకమగుటచే "అల్లు+వాఁడు - అల్లుడు" అనుదానికంటె భిన్నమైనది. "అల్లుడు. వి. (∠అల్లు) ౧ అల్లిక. (శ. ర) ౨ ఉపఘ్నము - ప్రాఁకు (చి-ని = చిన్నయసూరి నిఘంటువు)" (సూ. రా. సి) ఈ వ్రాతనుబట్టి సూరి యిచటి 'అల్లుడు'శబ్దమునకుఁ ప్రాఁకు'అను నర్థమునే యుద్దేశించియుండు ననఁదగును. కాన నట్టియర్థమున నీ 'డు'ప్రత్యయ మధికరణార్థక మనఁదగును. లతాదికము దీనియందల్లుకొనునని వ్యుత్పత్త్యర్థము నెన్ననగును. ఎక్కు+డు = ఎక్కుడు = ఎక్కుట (భావా). ఎక్కుడు = వాహనము. (అధికర - దీనియందు ఎక్కుదురు). "ఉ. ఎక్కుడివారొకో గరుఁడు డెక్కుడుగాఁ గలవారు.(ఉ. హరి. ౬ ఆ. 32 ప)" (శ. ర). క్రమ్ము+డు = "క్రుమ్ముడు దే. వి. (కొమ్ముల) పొదుపు" (శ. ర). (భావా). చోపు+డు = "చోపుడు. వై. వి. కలత. గీ. కలయఁజోపుడు వెట్టింపఁ గరియుఁ గిరియు । .....మొదలగు మొకములు కలఁక దొలఁకఁ । జెదరి.....(ఉ. రా. ౨ ఆ)" (శ. ర). (భావార్థకము). తొక్కు+డు = "తొక్కుడు. దే. వి. ౧. ఆపద....." (శ. ర) (భావా). తోర్చు+డు "తోర్పుడు. దే. వి. ౧ తోర్పు....." (శ. ర) = (భావా). దంచు+డు = "దంపుడు. దే. వి. దంచుట = దంపు" (శ. ర) (భావా). దాఁచు+డు = "దాఁపుడు. దే. వి. దాఁచుట - గోపనము" (శ. ర) (భావా). దిగు+డు = "దిగుడు. దే. వి. ఆనతము = పల్లమైనది....." (శ. ర). (కర్త్రర్థ - దిగి

యుండునది). దోఁచు+డు = "దోఁపుడు. దే. వి. ఁ దోఁచుకొనుట ఁ గొల్ల" (శ. ర). (భావా). పెంచు+డు = "పెంపుడు. దే. విణ - పెంపఁబడినది. (పెంపుడు చిలుక)" (శ. ర). (కర్తృ - పెంప బడినది). పెంచు+డు = "ప్రేఁపుడు. దే. విణ - అధికుఁడు. క. సన్న పువారల నధిపతి । మన్నించినఁ బ్రేఁపుడైన మంత్రికి బ్రదు కే । మున్నది ? మునుమున్న యతఁడు । సన్నకుఁ న్నచటు వాసి చనకున్నఁ జెడున్ (రంచ. సారా. ఁ ఆ)" (శ. ర) (కర్తృర్థకము - జనులను బెంచువాఁడని వ్యుత్పత్త్యర్థము నెన్నునది) ప్రాఁకు+డు - "ప్రాఁకుడు. దే. వి. ఁ ప్రాఁకుట, ఁ పాఁచి." (శ. ర). (భావా). మాయు+డు - "మాపుడు. దే. వి. మైల - పుటుచ. మాపుడు పుట్టంబు. (భార. విరా. ఁ ఆ)" (శ. ర). (భావా). రాచు+డు= "రాపుడు. దే. వి. రాచుట" (శ. ర). (భావా).

బాలవ్యాకరణము ఉవర్ణకం బడుకాదుల కగు. ౨౧.

౩౭౫ సూ. అడుకు - అఁటు - ఒప్పు - ఓఁటుగు - ఒరఁగు.

సంజీవని. ౩౭౫ విభ:—అడుకు మున్నగుధాతువులకు భావాదర్థంబులందు 'ఉ' ప్రత్యయం బగును. అడుకు+ఉ = అడుకు = దొంతి. (కర్తృ - దొంతిగ నిల్పఁబడినది). "అడుకు(లు) వడ్లు నానఁబోసి వేచి కొట్టినవి. ఈ యర్థమందు నిత్య బహువచనాంతము. ఉ. అడుకులు దిన్న ట్లగునే.....(ద్రోణ. ర ఆ)" (బా. గు. ప్ర. ర౮౬-ర౮౭ పుట) అని గుప్తార్థప్రకాశికలో వ్రాయఁబడెను. దీనినే పేటికావ్యాఖ్యాత "అటుకులను వ్యావహారికపదము నర్థమున నీధాతురూపము నిత్యబహువచనాంతముగఁ జూపట్టెఁ" (బా. సా. పే ౫౦౫ పుట). అని వ్రాసెను. కాని చిపిటములనెడి యీయర్థము ధాత్వర్థమును సంబంధించి యుండలేదు కావున నీయర్థము సూరిచే నుద్దేశింపఁబడి యుండ దననగును. "అడుకు - దే - స - క్రి. దొంతిగనిడు. వి. ఁ దొంతి. ౨. బ. వడ్లునానఁబోసి వేచి కొట్టినవి. చిపిటములు. క. అడుకులుదిన్న ట్లగునే...(భార. ద్రోణ. ర ఆ)" (శ. ర). "అడుకు - స. క్రి. (క - అడుకు - త - అడుక్కు). దొంతిగానిడు. వి. (క - అడక) దొంతి. (శ. ర)." "అడుకులు = అటుకులు. వి. బ. చిపిటములు. పృథుకములు. (నానఁబోసి వేఁచి కొట్టిన వడ్లు) క. అడుకులు దిన్నట్లగునే.....(భార. ద్రోణ. ర ఆ. ౮౯)" (సూ. రా. ని). అంటు+ఉ = అంటు = అంటుట = స్పర్శము. (భావా). అంటు = (మూసిడి) అంటు. (కర్తృ - ముట్టుకచెట్టుకొమ్మ నంటికొన్నది). మైల - అశౌచము. (అపాదానార్థకము - అంటుటవల్ల గల్గినది). ఒప్ప+ఉ = ఒప్పు=ఒప్పిదము. (భావా). ఓటుగు+ఉ = ఓటుగు = ఓటుగుట (భావా). "మూలములో నుకార

మధ్యమము ప్రామాదికము" (బా. సు ప్ర. ౪౪౭ పు) అని బా. సు. ప్ర. వ్యాఖ్య యందు వ్రాయఁబడెను. శా. సా. వే. వ్యాఖ్యకుఁ బద్ధానినే వ్రాసెను శ. ర. సూ. రా. నిఘంటువులు రెండిటి యందును 'ఒఱగు' అను 'అ'కారయుక్తమే చూపఁ బడెను. కాని యొక్క ప్రయోగమైనను 'అ'కారమును నిల్పి యతిస్థానప్రయోగము చూపఁబడలేదు. ఒప గు+ఉ = ఒపఁగు = ఈ-బహుళీకరణము (కర్తృార్థ - ఒపఁగఁబడునది). ఆకృతిగణము. చదువు+ఉ = చదువు. అడలు+ఉ = అడలు = దుఃఖము. అని కడు నడలుగఁ బలికిన (సభా. ౭ ఆ. ౧౩౧). పలుకు+ఉ=పలుకు = మాట (సభా. ౭ ఆ. ౧౯౧). ఒడ్డు+ఉ = ఒడ్డు = పందెము. సీ.....నలు వుగఁ గౌరవేంద్రుఁ। డొకొక్క యొడ్డున కొడ్డి.....(సభా. ౭ ఆ. ౧౯౬). కఱచు - ప్రేర - కఱపు+ఉ - కఱపు - బోధనము. సీ. కర్ణగాంధారుల కఱపుల విని (సభా. ౭ ఆ. 3౧3) ఎఱుఁగు+ఉ ఎఱుకు - సోదెచెప్పువాఁడు (కర్తృ-'కీర్తుఁడు' అను నర్థము దీని గౌణ మని తలంచుట యుక్తము. "ఎఱుకుదే.వి. ౧. కీర్తుఁడు .....(ఎఱుకు అనఁగా వ్యతిరేకలక్షణచే ఎఱుఁగనివాఁడు మూఢుఁడు అని వ్యుత్పత్త్యర్థము.)" (శ. ర). పుట్టు+ఉ = పుట్టు - జన్మము. ఉ.....నా। పుట్టు గృహార్థతం బొరసె.....(విరా. ౧ ఆ. ౨౭). హెచ్చు+ఉ=హెచ్చు = ఆధిక్యము. ఉ.....। హెచ్చుగుఁ గుందగుఁ.....(ఉదో. 3 ఆ. ౮౫). ఉబ్బు+ఉ=ఉబ్బు. క. చావును నోవును మన యో। ధావళికిన్ గెలుపు నుబ్బు నావలికిని.....(భీష్మ. ౭ ఆ. ౧౯౯). చెప్ప+ఉ - చెప్ప = చెప్పినమాట। నా చెప్పు సేయు (నన్ని. కు. ౭ ఆ. ౮౭౧). కుడుచు+ఉ = కూఁపు = అన్నము. మొ.

వడిప్రభృతు లి ల్లెఱుంగునది. ౩౭.

వడి:—కొలువడి - గెలువడి - నడవడి. వ్యతిరేకం బున - లేవడి. వి:—తనివి - తెలివి - విరివి. అవు:—తగవు - నగవు - ఉడుపు. ఇ:—చేయి - వాయి. కలి:—కనుకలి - వినుకలి. ఇత్యాదులు మహాజన వ్యవహారంబుల నెఱుంగునది. ఇది కృదంత పరిచ్ఛేదము.

బాలవ్యాకరణ వివృతి 3౭౬ విషయము.

సంజీవని. 3౭౬ విష:—వడిప్రభృతి ప్రత్యయము లనఁగా - వడి - వి - అవు - ఇ - కలి మొదలగు ప్రత్యయములు, ఇట్లు - ఈ క్రింద వివరించినరీతి నెఱుంగునది. అనఁగా 'వడి'ప్రత్యయము కొలుచుప్రభృతులకును, 'వి'ప్రత్యయము తనియు ప్రభృతిధాతులకును, 'అవు' ప్రత్యయము 'తగు' మున్నగు

ధాతువులకును, 'ఖ'ప్రత్యయము, చేయు మొదలగు ధాతువులకును 'కలి'వర్ణకము కను ప్రభృతిధాతువులకును భావాదర్థంబులం దగునని తాత్పర్యము. "ఇత్యాదులు మహాజనవ్యవహారంబుల నెఱుంగునది" అనుటచేత మీఁదఁజెప్పిన కృత్ప్రత్యయములు దిఙ్మాత్రదర్శనముగా మాత్రము చెప్పఁబడినవనియు మహాకవి ప్రయోగములనుబట్టి లక్కిన కృత్ప్రత్యయప్రపంచము నెఱుంగవలెననియుఁ దాత్పర్యము. ఇందును 'వడి - వి'అను ప్రత్యయములు పరమగునపుడు బా. కృ. ౨ సూత్రము చొప్పున కాదులకు లోపము కల్గునని యెఱుంగునది. ఉదా:—కొలుచు+వడి-కొలువడి = కొలువడి. గెలుచు+వడి=గెలు+వడి = గెలువడి. నడచు+వడి = నడ+వడి= నడవడి. తనియు+వి = తని+వి = తనివి. తెలియు+వి = తెలి+వి = తెలివి. విరియు+వి = విరి+వి = విరివి. మొ.

కొలుచు+వడి = కొలువడి. "కొలువడి. దే. వి. (కొలుచు+వడి) కొలత. (భావా). గెలుచు+వడి. "గెలువడి. వి. (గెలుచు+వడి - త - కెలిప్పు) జయము - గెలుపు. గీ.. ...జయము । గెల్పు గెలువడి గెలువము గెలు పనఁదగు..... (ఆం. భా. ౨ ఆ. ౨౨౩)." (సూ. రా. ని). (భావా) శబ్దరత్నాకరమున నీశబ్దము చూపఁబడలేదు. నడచు+వడి. "నడవడి. దే. వి. (√నడ). గమనము - నడక." (సూ. రా. ని). (భావా). క. నడవడి యను మున్నీటిం । గడవం బెట్టంగ నోడ కరణిం దగి.....(ఉద్యో. ౨ ఆ. ౩౯). బా. క్రి. ౧౦౬ సూత్రము చొప్పున వడిప్రత్యయపరకత్వమున (వ్యతిరేకంబున) 'లే' అనునది యస్త్యర్థక కలుగుధాతువున కాదేశంబగును గాన లే+వడి. "లేవడి. దే. వి. లేమి....." (శ. ర). (వ్యతిరేకభావార్థకము). విరియు+వి. "విరివి. దే. వి. విస్తృతి..... ....." (శ. ర). (భావా) "విరియు. దే. అ. క్రి - "వికసించు..... ర చెదరు..... ఉ ఉప్పొంగు" (శ. ర) అను నర్థములచే విస్తృతి యను నర్థము కల్గుట యుక్తమే యనఁదగును. తనియు+వి. "తనివి. దే. వి. ఆపోక - తృప్తి" (శ. ర) (భావా). తెలియు+వి = తెలివి - వివేకము - జ్ఞానము - (కరణా - దీనిచే= వివేకముచే సర్వమును దెలియును). తగు+కవు. "తగవు. దే. వి. ౧ తగుట. క. కడునమ్మి యునికియును నె । క్కుడు నమ్మమియును సుశీల కుశలత కా దె । య్యొడ నైనను బుద్ధి సొనిపి । తడవి గనుంగొనఁగ వలయుఁ దగవు తగమియున్. (శాంతి. ౨ ఆ. ౧౮౭)..... ర. పెం డ్లప్పుడు పెండ్లికూఁతునకుఁ దల్లిదండ్రు లిచ్చెడు బహుమానము." (శ. ర). బహుమాన మర్థమైనప్రయుడు కర్తృకము. తగియుండుమన దని వ్యుత్పత్త్యర్థము. తగవు = అభియోగమునందలి తీర్పు. (అధికర - దీనియందు

తగునట్లు తీర్మానము జరగును.). మో. నగు+అవు = నగవు = నవ్వుట - హాసము (భావా). ఉఱు+అవు. "ఉఱవు = వై-వి. ౧. ఔచిత్యము" (శ. ర). (భావా) "ఉఱు. యు-వై-అ-క్రి. ౧. శ్రేష్ఠమగు, ౨. తగు....." (శ. ర). చేయు+ఇ= చేయి (కర్త్రర్థ. పనులను జేయునది). వ్రాయు+ఇ = వ్రాయి = అక్షరము. (కర్తృ - వ్రాయఁబడునది.) కను + కలి - కనుకలి - చూపు. విను + కలి =వినుకలి = వినికి (భావా). "కనుకలి. వి. (కను+కలి) చూపు - దృష్టి. చ. వినుకలిచేతనే విరహవేదన నామది యింత వర్ధిలెన్ । గనుకలి నట్లు చిత్రఫలకంబునఁ గాంచిన యింతి .....(ప్రభా. 3 ఆ. ౨౫)" (సూ. రా. ని). విను+కలి. "వినుకలి. దే. వి - వినికి. ఆకర్ణనము. చ. దీని విన్నయవ్వినుకలి (హరి. ఉ. 3 ఆ)". (శ. ర).

ఇక్కృదులు మహాజనవ్యవహారంబుల నెఱుంగునది యన్నచొప్పున మఱి కొన్ని కృత్ప్రత్యయములను త్రిలింగలక్షణ శేషకర్త వివరించెను. అని యిచటఁ బ్రదర్శింపఁబడుచున్నవి. "౧. డయ్యి దయ్యి నొచ్చు పుచ్చుల కివర్ణకంబగు. అగుచో వానికడ హల్లులు పకారంబులగు. ఉదా:—డప్పి-దప్పి - నొప్పి పుప్పి". డయ్యి+ఇ=డప్పు+ఇ=డప్పి. "డప్పి దే. వి. దప్పియొక్క రూపాంతరము. (శ్రమమునకు. వ. నీవు కడుదూరంబు వచ్చి డస్సితి. ఇంక మరలుట లెస్స. అనిపలికిన నప్పతివ్రత యిట్లనియె. తే-గీ. నాకు డప్పి యొక్కడిది.....(భార. ఆర. 2 ఆ. ౨3౯ ౨౪౦)" (శ. ర). "ఆ వె..... । డ్డప్పే దీర్చికొని కడ్డంగు మునిన (భా - రా. యుద్ధ - ౨౫౧ - హరి-పూ. ౨ ఆ. ౪౪)." (సూ. రా. ని. డప్పి శబ్దము నొగ్గ). (భావార్థకము). దయ్యి+ఇ. "దప్పి = డప్పి - దప్పిక. వి. (√దయ్యి) గ్లాని - శ్రమ. క. పాండవబల మల్పంబై । యుండం గృష్ణుఁడు ధనంజయుండును దప్పిం । బొడువడఁగ.....(శల్య. ౧. ఆ. 3౦౯) ..... ౨ నీరువట్టు - దప్పి - పిపాస. ఉ.....సలిలంబు దప్పి వోఁ । దాఁగిన వారికి..... (నైష. ౨ ఆ. ౮౧)" (సూ. రా. ని) (భావార్థకము). నొచ్చు+ఇ = నొప్పు+ఇ = నొప్పి. (భావా). "క. అప్పాండవ మధ్యమునకు। ..... । నొప్పి పరిహరించి దయ గనుంగొను మునినన్ (జై. 2ఆ. ౧౧2)" (శ. ర. నొప్పిశబ్ద). పుచ్చు+ఇ = పుప్పు+ఇ - పుప్పి = పుచ్చుట (భావా). "౨ సూ:—రాచున కిడి వర్ణకం బగు. ఉదా:—రాయిడి - రాపు" గ్రంథకర్త వచింపనున్నను నీ త్రిలింగలక్షణశేషము బాలవ్యాకరణమునకు శేషగ్రంథమె యనఁదగును గాన "రాచు+ఇడి" అనుచో బా. కృ. ౨ సూత్రముచొప్పున "రాచు" అనుదాని తుది 'చు'వర్ణము లోపించెనని యొన్నగును. బా. కృ. ౨ సూత్రమున 'ఇడి'వర్ణకపరకత్వమున లోపము చెప్పఁ

బడకున్నను 'ఇమి'వర్ణకపరకత్వమున లోపము చెప్పఁబడుటంజేసియు 'ఇడి - ఇమి' అను రెండును 'ఇ'వర్ణాదులై యగుటంజేసియు నట్టి వర్ణలోప మీ సూత్రముచే రావచ్చునని త్రిలింగలక్షణశేషకర్త తలంచియుండును. ప్రౌఢ. కృ ర సూత్రము నొద్ద "కాఁచు+పురము = కాఁపురము" మున్నగుస్థలములందు బా. కృ. ఆ సూత్రమును త్రిలింగలక్షణశేషకర్త యుపయోగించుకొనుటయె పై విషయమునకు నిదర్శనము. ఇట్లె ప్రౌఢ. కృ. ౬-౭ సూత్రముల యుదాహృతులందును బా. కృ. ఆ సూత్ర ముపయోగించుకొనఁబడెను. "రాచున కిడి వర్ణకంబు నగు" అనుచోటి చాగ్గక 'ను' శబ్దముచేత బా. కృ. ౧౧ సూత్రముచొప్పున 'పు'వర్ణకము సైతము రావచ్చునను తలంపున 'రాపు' అను రూపాంతరమును నుదాహరింపఁబడెను. ప్రౌఢవ్యాకర్త యుదాహరింప మఱచెనేమోకాని బా. కృ. ౨౦ సూత్రము చొప్పున 'డు'వర్ణకమును రావచ్చును. ఉదా:—రాచు+డు = రాపుడు. సూరియుఁ బ్రౌఢవ్యాకర్తయుఁ జెప్పలేదుగాని 'రాపిడి' అనురూపమును గలదు. ఇట 'ఇడి' ప్రత్యయపరకత్వమున 'రాచు'ధాతు చకారము పకార మగునని సూత్రించుకొన వలసియుండును. రాచు - రాయిడి = ఒత్తిడి; రాచు - రాపిడి - రాపు-రాపుడు= ఒరయిక (భావార్థకములు). "3 సూ ఈ ర్ఱుబ్బు కంపు దువ్వు వడ్డించుల కెన వర్ణకం బగు; అగుచో 'ఈర్ఱు-ఉబ్బుల' చకార బకారములు పకారంబు లగు. వడ్డించు నించు లుప్తం బగు. ఉదా:—ఈర్వెన - ఉప్పెన - కండెన - దువ్వెన - వడ్డెన" ఎన వర్ణకపరకత్వమున 'ఈర్ఱులోని' చకారము పకారమగును. ఉబ్బులోని బకార ద్వయమును 'ప'కారద్వయ మగును. "వడ్డించు" ధాతువులోని 'ఇంచు' అను భాగము లోపించును. ఉదా:—ఈర్ఱు+ఎన = ఈర్పు+ఎన = ఈర్వెన = ఈళ్ల నీర్వెడి దువ్వెన. (కర్తృ - ఈరుల నీర్చునది) "ఈరు = దే - వి - వేసుగ్రుడ్డు. లీఱ....." "ఈరుచు దే. స. క్రి. (ఈర్వెసతో ఈళ్ళను) ఈఱ్ఱు - (రూ ఈర్ఱు)." (శ. ర). ఉబ్బు+ఎన = ఉప్పు+ఎన = ఉప్పెన - సముద్రాదికము పొంగు. (అధికర - దీనియందు సముద్రాదుల జల ముబ్బును). కండు+ఎన - కండెన = బండి యిరుసునకుఁ బూసెడి మసి. (కరణార్థ - దీనిచేత బండి యిరుసు కండును = నల్లఁ బడును.). దువ్వు+ఎన = దువ్వెన = కంకతిక = కేశప్రసాధని. (కర్మార్థకము - తల చిక్కును దువ్వునది). వడ్డించు+ఎన = వడ్డెన = భోజ్యపదార్థములను భోజన పాత్రమందు పెట్టుట (భావా) "ర. పురవర్ణకంబు కాఁచు దాఁచు దాయ్వాదుల కగు. ఉదా:—కాఁపురము - దాఁపురము - దాపురము. మొ." కాఁచు+ పురము = కాఁ+పురము = కాఁపురము = కాఁపు = సంసారము. (కర్మార్థకము -

కాఁగఁజేయునది. సంసారము జనులను కాఁగఁజేయుట ప్రసిద్ధము) కరఁగు ప్రేరణ రూపమగు 'క్రాఁచు = కాఁచు' ధాతువు సబిందుకము-కాఁపురము శబ్దము సబిందుకము. కాన "కాచు = రక్షించు" ధాతువు "కాఁపు - కాఁపురము" మున్నగు వానికి మూలము కానేరదు. "కాఁపురము. వి. ($\sqrt{}$కాఁపు^{2}) ౧. నివాసము..... ..... ౨. సంసారము....." (సూ. రా. ని) "కాఁపు^{2} - వి - కాఁపురము - నివాసము....." (సూ. రా. ని). ఈ సూ. రా. నిఘంటు వ్రాతల నరయఁగా "కాఁపు" అను విశేష్యమునుండి స్వార్థిక పుర ప్రత్యయాంతమగు "కాఁపురము" అగునది యేర్పడెనని తేలుచున్నది. ఈపక్షమున నిది తద్ధి తాంత మగును గాని కృదంతము కానేరదు. ప్రౌఢవ్యాకర్త పయిరీతిని 'కాఁచు' ధాతువు నుండి 'కాఁపురము' అను కృదంత మేర్పడెనని సూత్రించెను. "కాఁచు దే. ప్రే. కాఁగఁజేయు" అనురీతిని మూ ర్తమె సబిందుక 'కాఁచు' ధాతువు కోశద్వయమునం దును జూపఁబడియున్నది. దాఁచు+పురము = దాఁపురము = దాఁచుట. (భావా). దాయు+పురము = దాపురము = పొందుట కనువయినది (కర్త్ర - సమీపించునది. పొందుటకు వీలుగ నున్నదని యర్థము). "౫ సూ. ఎక్కు దిగులకుం ప్రేరణార్థం బున మతివర్ణకం బగు. అగుచో 'ఎగు' ఎక్కున కాదేశం బగు. ఉదా:—ఎగుమతి - దిగుమతి. ఇట్లు ఎగువ.". "ఎగుమతి. దే. వి. ఓడకు సరకు లెక్కించుట" (శ. ర). "దిగుమతి. దే. వి. (ఓడలోనున్న సరకును రేవునందు) దించుట" (శ. ర). (భావార్థకములు). 'ఇట్లు = ఇక్లె' అనుటచేత ఎక్కు ధాతువునుండి 'ఎగువ' అను కృదంతమును గల్గును. ఎక్కు + = ఎగువ = మీఁది భాగము. "౬ సూ. వువర్ణకం బులియ్వాదుల కగు. ఉదా:—ఉలివు. మొ". ఉలియు+వు = ఉలివు = మ్రోత. (భావా.) "ఉలిచు. దే-అ-క్రి.....౨ మ్రోయు" (శ. ర). "౭ సూ. కాచు - వీచులకు వలి వర్ణకంబగు ఉ గా:— కావలి - వీవలి." కాచు+వలి = "కావలి. దే. వి. రక్షణము....." (శ. ర). వీచు+వలి = "వీవలి. దే. వి. గాలి - వాయువు ....." (శ. ర) (కర్త్రర్థకము - వీచునది యని వ్యుత్పత్త్యర్థము). గాణపత సూత్ర వివరణకర్త మఱికొన్ని కృత్తులను జేర్చెను. "ఓడగు ప్రభృతుల కిలి యగు. (౫౧౦ సూ). ఓడగిలి - పొక్కిలి - చెక్కిలి. మొ" "౫౧౫. సూ. వ వర్ణకంబు తెగ్వాదుల కగు. ఉదా:— తెగువ - ఎగువ" "౫౨౦ సూ అరుగ్వాదులకు దల యగు. ఉదా:— అరుగుదల. మొ" "౫౨౧. సూ. వచ్చు పోవు నిలుచులకు కడ యగు. ఉదా:— రాకడ - పోకడ - నిలుకడ" "తెలివిడి = తెలియు+విడి . తిరుగు+కలి = తిరుగలి. మొ."

ఇంకను ననంతములు కృత్ప్రత్యయములు గలవు. 'కొను' ధాతుకృందంతము. 'కోలు' అనునది - పొగడికొను - పొగడికోలు = పొగడికొనుట. ఆ-వె. అన్యకీర్తనంబు సన్యనిందయుఁ దన్నుఁ । బరఁగఁ బొగడికోలు ప్రబ్బికోలు । సాపగా తనూజ యార్యవృత్తములు గా । వనిరి వీని నాద్యులైన మునులు (సభా. ౩ ఆ. ౪౯) (ప్రబ్బికొను - ప్రబ్బికోలు=అతిశయించికొనుట). విల్చికొను - విల్చికోలు = వెలకుఁగొనుట. ఉ.....ఒక నక్కనిచ్చి సిం।హాస్యుల విల్చికోలు అదె.....(సభా. ౩ ఆ. ౧౮౧). ఉక్కు+ఇవము = ఉక్కివము సీ. గాండీవ మూదిగాఁగల యాయుధావళు । లుక్కివంబున నప్పు డొడిచికొనఁగ । మఱచిన వాఁడు.....(ఆర. ౧ ఆ. ౫౫ ప.) "అలుగు - అలుగుల - అలుగులము = ౧. సలఁగుడు, ౨. బాధ" (శ. ర). చ. అలుగుల మంది యందుల మృగావళియున్ విహగంబులున్ భయా । కుల గతిఁ బొంది (ఆర. ౧ ఆ. ౩౦౧). కుడుచు - కూడు= అన్నము. పన్ను - పసి. విడుచు - విడుగడ - విడుగర - విడుదల - విడుపు. మొ. కృ త్తద్ధితములను సాకల్యముగ వివరించు శక్తిగలవారికిని శక్యము కాదు. ఈ భాగములు తెల్లుగ మిక్కిలి యలంతిగనున్నవి. సంస్కృతమున పాణినీయమునుఁ డుణాదుల విస్తరించి యుపదేశించినరీతిగఁ దెల్లుగ వీనికి వేఱు గ్రంథముగ విస్తరించుట యత్యావశ్యకము.

ఇది కృదంతపరిచ్ఛేదము, ఇది = ఇంతతో ముగిసినది.

ఆంధ్రవ్యాకరణసంహితా సర్వస్వము

ప్రకీర్ణక పరిచ్ఛేదము

పదాద్యంబులు ఋ ౠ వర్ణంబులు ర ల తుల్యంబులు. ౧.

బాలవ్యాకరణ వివరణము. 322 విషయము

అతఁడు ఋషి - ఇట సంధిలేదు. ఆఋషి - ఇట యడాగమములేదు. వచ్చెఋషి - వచ్చెన్ ఋషి - వచ్చెను ఋషి - ఇట ద్రుతమునకు లోప సంశ్లేష స్వత్వములు.

సంజీవని. 322 విష:—ప్రకీర్ణక = "ప్రకీర్ణ - న. (ప్ర+కృ+భావే క్త). చామరే - భిన్నజాతీయానాం మిశ్రణే చ—.....స్వార్థేక్ ....." (శబ్దస్తో) అను కోశము చొప్పున బాలవ్యాకరణములోని వివిధప్రకరణములను సంబంధించిన మిశ్రవిషయము లీ పరిచ్ఛేదమున వివరింపఁబడునని గ్రహింపవలయును.

పదాది నున్నట్టి - ఋ - ౠ వర్ణములు ర ల లవంటివగు ననఁగా ఋకారము రేఫమువంటిదియు ౠకారము లకారమువంటిదియు నగునని యర్థము. రలలు పరమగునపు డెట్టి సంధికార్యాదులు సంభవించునో యట్టి కార్యములె ఋ - ౠవర్ణ పరకత్వముందును సంభవించునని గ్రహింపవలయును. ఈవిషయము 'ఋకారం చ విసర్జనీయశ్చ వికృత్యధర్వణీయారికచే ధ్వనితఁడగుచున్నది. (చూడు 3౨౦ విష.). "అతఁడు+ఋషి" అనుచో స్వరపరకత్వమున నిత్యముగా రావలసిన పరరూపసంధి సంభవింపక రేఫరూప హల్పరకత్వ మందువలెనె నిల్చెను. "అతఁడు ఋషి-ఇట సంధిలేదు" అను సూరి వివరణమున కిదియె తాత్పర్యము. (చూ. ౬౫ II విష). 'ఆ ఋషి - ఇట యడాగమములేదు' అను సూరి వివరణముచే బా. సంధి. 3 సూత్రము చొప్పున (౬౭-౬౮ I విష) రావలసిన యకారాగమము ఋ ౠ వర్ణపరకత్వము రాదని భావము. 'ఆ+ఋషి=ఆ+య్ఋషి=ఆయ్ఋషి' అనురీతి ననిష్టరూపమును కల్గనేరవని తాత్పర్యము. "వచ్+ఋషి = వచ్చె ఋషి - వచ్+ఋషి వచ్చెను ఋషి" అనుచో రేఫ లకారరూపము హల్పరకత్వముందువలెనె బా. సంధి. ౧౨

సూత్రము చొప్పున (౮౧-౮౧ I - ౮౧ II విమ) ద్రుతలోపమును ద్రుతమునకు 'ను' స్వరూపమును ద్రుతమునకు నకారవ్యంజన రూపస్థితియుఁ గల్గునని సూరియె వివరించెను. (మూ. ౮౧ II విమ.). సంస్కృతభాషయందును బువర్ణ పరకత్వమున సంధిలేకుండుట గలదఁ. "బుత్యకః - (ఋ-౧-౧౪౮). బుతి పరేఽకః ప్రాగ్వత్ - బ్రహ్మబుషిః - బ్రహ్మర్షిః.....సమానేఽన్యయం ప్రకృతిభావః - సప్త బుషీణామ్-సప్తర్షీణామ్." (బాలమనోరమా వ్యాఖ్య "బ్రహ్మా బుషి రితిస్థితే ఆకారస్య హ్రస్వః - ప్రకృతిభావశ్చ. తతశ్చ 'ఆద్గుణ' ఇతి రపరః అకారోన భవతి.") (సి. కౌ. ౯౨ సూ).

ప్రయోగములు:—రుథ్యాశ్మరము. ఇలఁ బ్రసిద్ధుఁడు బుత్తుపర్ణుఁ డనెడు మహీశుఁడు డిక్కొన్నాఁడు । కుఁజుండు.....(ఆము. ౨ ఆ. ౧౪౯ ప), క. ఆ బుషి కుమారు కట్టిన । చీరలు.....(ఆము. 3 ఆ. ౧౨౪ ప.) చ. ద్విజవరులం గమారుల నతిప్రియదర్శనులైనవారి, బు । గ్యజుష పదక్రమంబులు క్రియఁ గుణియించుచు.....(ఆది. ౨ ఆ. ౧౯౬.) క. గోరథమును బుష భము వై । హారము బుషిగిరియుఁ బైత్యకాద్రియు..... (సభా. ౧ ఆ. ౧౭౫). మత్తకోకిలము. స్నాతకుండును బుత్విజుండును సద్గురుండును నిష్టుఁడున్ । ..... (సభా. ౨ ఆ. ౮). ఉ. ..... । వీవిఁ నీఁగువాఁడ బుఁమెయ్యడియేనియు వేఁడుఁ డిచ్చెదన్ (విరా. 3 ఆ. ౨౩3). చ. ..... నన్నుఁ బెం । చిన గరువంపుఁ దండ్రులకుఁ బిత్త మెలర్ప బుఁబుఁబు దీర్చెదన్ (ద్రోణ. ౨ ఆ. ౫౦. ప.) ..... జొన్నలు గొన్న బుఁబుఁబు సీగుదున్ (నన్ని. కు. ౧౧ ఆ. ౬౦౮). మ. కరయుగ్మం బున బుశ్యమూకమును.....(భాస్క. రా. కిష్కిం. ౮౨3. ప). 'వచ్చెనృషి' అను సూరిపఱపు సంశ్లేష ప్రయోగ మగపడదు.

ఆచ్చికపదంబులం దుత్తమంబులగు రు - లు - డు-ల
ముందటి యేత్వంబునకు హ్రస్వంబు విభాష నగు. ౩.

బాలవ్యాకరణ వివృతి. 32వ విషయము.

నల్లేరు - నల్లెరు, పల్లేరు - పల్లెరు, పెన్నేరు - పెన్నెరు, మానేరు - మానెరు, ఆడేలు - ఆడెలు, కుందేలు - కుందెలు, తోఁడేలు-తోఁడెలు, నాఁగేలు-నాఁగెలు, నేరేడు, నేరెడు, మారేడు - మారెడు, పూరేడు - పూరెడు, తంగేడు - తంగెడు.

సంజీవని. 32వ విష:—ఉత్తమబులకు = మూడక్షరములకుఁ (అక్షరము= అచ్చు. చూ. ౧౫౬ విష్ణు) దక్కువకాని యక్షరములుగల సమానపదముల తుది

నున్న - 'రు - లు - డు' అనువానిలో దేనికయినను బూర్వమందున్న 'ఏ' కార మునకు నైకల్పికముగా హ్రస్వం బగును. ఇట్టివిధి యూచ్ఛికపదములందు మాత్రమే సంభవించును. (౧౫౧ - ౧౫౧ I వివ. చూచునది). ఉదా:—'నల్లేరు' శబ్దము మూడక్షరములుగల యూచ్ఛికశబ్దము. అందలి తుది 'రు' అనునది 'ఉత్తమబహు పదాంత్య 'రు' వర్ణము. అద్దానికిఁ బూర్వమందున్న 'ఏ' అనుదానికి హ్రస్వము రాఁగా "నల్లెరు" అను రూప మేర్పడుచున్నది. ఇట్లె యంతటను నరయునది.సమాన పద మనుటచే "మిన్ను+ఏఱు = మిన్నేఱు" అనుచో "మిన్నెఱు" అని కాఁజేరదు. "నల్లేరు-దే. వి. ఱికదినుసు తీఁగ - వజ్రవల్లి" (శ. ర.) "పల్లేరు = పల్లెరు - దే వి పలంకష" (శ - ర). "పెన్నేరు = పెన్నెరు - దే. వి. అశ్వగంధ" (శ. ర). "మానేరు = మానెరు - దే. వి. ఎక్కడుఁ దీఁగ - జ్యోతిష్మతి" (శ-ర). "ఆడేలు = ఆడెలు - దే - వి - పక్షివిశేషము - శకారి" (శ - ర). క. బకమై యుండెద వని కౌ। శికు నతఁడు శపించె విని వశిష్ఠునకుం గౌ। శికుఁడును నాడే లగు మని। ప్రకట క్రోధమున నిచ్చెం బ్రతిశాపంబున్. (భూర్కం - ౨ ఆ. ౮). (సూ. రా.). "కుందేలు = కుందెలు - వి - ఔ. (చూ - కుందేటికొమ్ము) శశము - చెవులపిల్లి. (ఉ. ..... వంటయిల్। కుందెలు సొచ్చి.....(ఆది. ౬ ఆ. ౧౩౬)." (సూ. రా. ని). "తోఁడేలు = తోఁడెలు - దే - వి - ఔ. (అడవి కుక్క). క. .....అధిపుఁడై పట్టిరి బె। బ్బులి మహిమ మెలుఁగుఁ గిటి తోఁ। డెలు మొదలగువానిఁ గొన్నిటిని వేటకరుల్ (భనుచ. ౪ ఆ. ౫౦). క. ఇవి తోఁడేలుల భంగిన్। గవియు.....(శాంతి. 3 ఆ. ౪౩3)." (సూ. రా - ని). "నాఁగేలు= నాఁగెలు = నాఁగలి - వి - ఔ - తే. గీ. అన్యకుల డింది ముఖవర్ణ మభిలషించి। కూడె నాఁగెలు సంపంగి కోమలాంగి నాస యనఁ బించె.....(చం. ద్రా. ౪ ఆ ౧౧౯). ....." (సూ - రా - ని). సూ - రా - నిఘంటకారులు వీని వైకృతముగా నంగీకరింపలేదు - "నాఁగలి = నాఁగేలు = నాఁగెలు - దున్నెడు సాధనము - లాఙ్గలమ్" (వై. దీ). "నేరేడు = నేరెడు = వి - ఔ. జంబూవృక్షము. ఉ. అన్నేరెడు స్రుగ్విమలమున.....(మార్క. ౪ ఆ. ౧౪౪).....గీ. నేరె లేటి యసల్ దెచ్చి.....(భనుచ. ౨ ఆ. 3౬)." (సూ. రా. ని). "మారేడు = మారెడు - వై - వి - బిల్వము. రగడ - మారేటికిఁ బలు మారేటికిఁ జవ..... (య. ౪ ఆ.)" (శ. ర). "మారేడు = మారెడు ఒకానొకచెట్టు - మాలూరఃు" (వై - దీ). "పూరేడు = పూరెడు = పక్షివిశేషము" (శ - ర). "తంగేడు = తంగెడు = దే. వి. గోశ్రేణి" (శ - ర). వ..... ఱుటిపాటునం గంటికిం

బ్రియుండై తెంగేటి జుంటి చందంబునం గొంటుఁదనం బెఱుంగక కుఱుంగట నున్న యమ్మహీసురవరకుమారు..... (మనుచ. ౨ ఆ. ౬౧ వచనము). చ..... ఉ। త్తరగతిలాభవైభవము తంగెటిజున్నుగఁ జేయు గోవులు. (ఆను. 3 ఆ. ౪౬). సీ. కెలఁకుల నున్న తంగెటి జున్ను గృహామేధి.....(మనుచ. ౧ ఆ. ౬౬ ప). నల్లేరు ప్రభృతులాకృతిగణము.

నన్నయా డోలాభూషోత్తరీయాణి। వినైత్వం నాస్తి మధ్యమే

౩౭వ విషయము. (వికృ - సంజ్ఞా ౨౩ కారి - అహో ౧౫౩ పు).

కల్పతరువు. ౩౭వ విష:—ఈకారికకు ౫౩ విషయమున వ్యాఖ్యచేయఁబడెను. "డోలార్థకమగు 'ఉయ్యెల' శబ్దమును, భూషార్థకమగు 'తాయెతు' శబ్దమును, నుత్తరీయార్థకమగు 'పయ్యెద' శబ్దమును దక్కఁ దక్కిన యే సమానపద మధ్యమునందును 'ఏ' కారయుక్త యకారము లేదు." అని ప్రకృతకారిక కర్థము. "ఇయ్యాది - యకారము మీఁద అత్వ మెచట నిల్చునో? ఎత్వ మెచట నిల్చునో?" అను విషయములను వివరించు ప్రసంగమున వచింపఁబడెను. పయిని వ్రాసిన యర్థ మునుబట్టి "ఉయ్యెల - పయ్యెద - తాయెతు" అనువాని నడుమ 'ఏ' త్వము గల దని యర్థము లభించుచున్నను వీనిలోని "ఉయ్యెల - పయ్యెద" అనువాని నడుమఁ బాఠీకముగా 'అ' కారము సైతము ండిన నుండవచ్చు ననునర్థమునకు బాధ కలుగ నేరదు.

ముద్దరాజు రామ నాప్పకవి కవ్యాదుల కధర్వణకారికలు సాకల్యముగా లభిం పలేదు గాని మఱికొన్ని కారికలతోపాటుగ నీ ప్రకృతకారికయు లభించుటచేఁ గావలయు వారిక్రిందటి నీ విషయమునఁ బ్రసంగించిరి. తే. గీ. తాయెతును నుయ్యెలయుఁ బయ్యెదయును దక్కఁగలుగ దెవ్వంబు మధ్య యకారములకు।... (కవిజనసంజీవ. ౧ తరం. ౧౧౭ ప.) తే-గీ.ధరణి నుయ్యెల పయ్యెద తాయెతులను। గల యకారంబులకు వక్ష్యములు నిజంబు। ముద్దరాజు రామున వాని మాఁటిని బదిల మధ్యయాలని చెప్పె నిమ్మాట మిథ్య. ౧౭౯. తే-గీ. ఊచు నెల కాకగుటచేత నుయ్యెలయ్యెఁ। బయిని నెఱ కున్కి వక్రోక్తిఁ బయ్యెదయ్యెఁ। తల్లి కాపునకై కట్టఁ దగిన సరులు। తేలఁ బల్కఁగఁ దాయెతు ల్దేశ్యమునను. ౧౮౫.(అప్పకవ.౨ ఆ) పయి సందర్భమునుబట్టి చూడఁగా డోలేశ్యాద్యధర్వణకారిక ముద్దరాజు రామనకు మూ త్రమే లభింపఁగా నాతఁ డయ్యాది యాధర్వణ మని చెప్పక యావిషయమును దాను వచించినట్లుగ నాంధ్రీకరించెననియు నవ్విషయమును రామనయె వచించె ననుతలంపున నప్పకవి కూచిమంచి తిమ్మకవి మున్నగువారి క్రిందిరీతి నద్ధానిని విమర్శించి రనియుఁ దోఁచుచున్నది.

ఏలాశబ్దము హేలాశబ్దభవ మనియు నందలి'ఏ'కారము కాకు స్వరమగుటచే హ్రస్వము కాఁగా 'ఎల'శబ్ద మేర్పడె ననియు, "ఱూచు+ఎల=ఱూయెల = ఱుయ్యెల" అనురీతిని రూపసిద్ధి కల్గె ననియు, నక్కారణమున ' ఱుయ్యెల' శబ్ద మఖండశబ్దము కామింజేసి యందలి ' ఎత్వము ' సమానపద మధ్యగతముగా ముద్దరాజు రామన పల్కుట సరికా దనియు నప్పకవి విమర్శమున కభిప్రాయ మెన్నఁబడి. అట్లె "ఎద+పయి=పయియెద=పయ్యెద=ఎదపై ననఁగా రొమ్ముపై నుండునది"అనురీతి వక్రసమాస మున ననఁగా నుత్తరపదము పూర్వపదముగా నిల్చిన సమాసమున 'పయ్యెద' శబ్ద మేర్పడుటంజేసి యందలి యకారముబాఁది 'ఏ' త్వము సమానపదమధ్యగతమని రామనకవి వచించుట సరికాదని 'పయ్యెద' శబ్దవిషయనఁజేసిన యప్పకవి విమర్శ మున కభిప్రాయము. ఇట్లె తాయి యనఁగాఁ దల్లియనియుఁ దల్లికట్టిన 'ఎత్తు=రక్షా బంధము' "తాయి + ఎత్తు = తాయెత్తు" అని యేర్పడుననియు నందలి "త్తు" అను దానిలోని ద్విత్వము దేలఁగా 'తాయెతు' శబ్ద మేర్పడుననియు నక్కారణమున "తాయెతు" శబ్దగత యకారముబాఁది 'ఏ' త్వము సమానపదగతమని కవిజనసం జీవనీకర్త వచించుట సరికాదనియు నప్పకవి విమర్శమునకుఁ దాత్పర్యము.

పయి మూఁడు స్థలములయందును నప్పకవి చేసిన శబ్దముల విఱుపు సరియే యని తోఁచుచున్నను దావన్మాత్రముచేత నవి సమానపదములు కావని చెప్పుట యుక్తము కాదు. అప్పకవి చెప్పిన 'ఎల' శబ్దముకాని 'ఎతు' శబ్దము కాని పృథక్ ప్రయోగార్హములగు నర్థవచ్ఛబ్దములు కావు. అయ్యవి యే కోశము నందును జూపఁబడలేదు. 'పయ్యెద' అనుచోటి వక్రసమాసము తెల్లుఁగ నేవలను నప్రసిద్ధము మఱియు నచట యకారద్విత్వరూపసిద్ధి సాధువుకాదు. ఇట్టివి వ్యుత్పత్తి లన్నచోఁ గృత్తద్ధితాంతాదులును సమానపదములు కావన వలసి వచ్చుఁగదా. కృత్తద్ధిత ప్రత్యయములును నొకప్పుడర్థవచ్ఛబ్దములెఁదా. మఱియు "ఱుయ్యెల=శయ్యాల = పయ్యెద" మున్నగు 'అకార' మధ్యశబ్దములు మహాకవి ప్రయుక్తములయి వెలయుచుండుటంజేసి పయి పదచ్ఛేదము సరికాదనియు వాని సమానపదత్వము సమ్మతింపఁదగినదే యనియుఁ జెప్పనగును.

ఇట్లగుటచేతనే యప్పకవి విమర్శము నంతను బరిశీలించినవాఁడేయయ్యు సూరి"ఱూయేల-పయ్యెద-తాయెతులం ద్రిక్క నామంబులందు యాకుం దాలవ్యవక్ర యోగంబు లేదు" (బా. ప్ర. 3 సూ) మున్నగు సూత్రములు నాల్గిటి నుపదేశించెను. అప్రసిద్ధమగు 'ఎల' శబ్దముతోఁ గూడియుండు 'ఱుయ్యెల'శబ్దమును విడిచి ప్రసిద్ధమగు 'ఏల' శబ్దముతోఁ గూడియున్న "ఱూయేల" శబ్దమును జేర్చి పైరీతిని

సూత్రించెను. "ఏల.....వై. వి.....వి. బ. శ్వంగారపుఁ బాట-ఏలలుపాడుచు ....." (శ.ర). అని యిట్లు హేలాశబ్దభవముగా సంగీకరించినను 'ఏల' శబ్దమునకు 'పాటలు'అర్థముగుటచేత డోలార్థకముగు 'ఊయేల'శబ్దమునం దద్దానికి సంగతి యసంభవ మని సూరి తలంచి యుండును. పయిరీతి నర్థముఁ వ్రాసియు శబ్దరత్నాకరకర్త "ఊయేల ద్వ-వి. (ఊఁచు+ఏల) ఉయ్యాల" (శ. ర) అని యప్పకవీయపద్ధతి ననుసరించి వ్రాయుట శబ్దరత్నాకరకోశ బహుకర్తృకతా యాథార్థ్యమును వెల్లడించుచున్నది. "వ. హేలాశబ్దమునకు తద్భవము ఏల. అది కుఱుచకాకు చేయఁగా హ్రస్వముగాఁ బలికిన 'ఎల' అయినది. ఊఁచెడి 'ఎల' కనుక 'ఉయ్యెల' (పదాదిగతముగు 'ఏ' కారము కాకు వగు కేమి? దానికి హ్రస్వమెట్లు) (అప్పక. వి ఆ. గద్య) అను నప్పకవీయపు తెలివిడినిబట్టి యీస్థలమునంగలి - "హేలా = ఏల = ఎల" శబ్దము విలాసార్థక మని యీపట్టుమువారు చెప్పవలసియుండునుగదా. "ఊఁచునట్టిపాటలు" అనునపుడు డోలార్థము సంభవింపనేరదుగదా. కావునను సూ. రా. నిఘుంటుకారులు "ఊయేల" అను శబ్దమునొద్ద 'ఉయ్యాల' మున్నగు పెక్కురూపాంతరములను జూపియు, 'ఉయల' మొదలగు కర్ణాటశబ్దసామ్యమును, 'ఊచల - ఉంచల' మున్నగు తమిళశబ్దముల పోల్కిని జూపియు 'ఊఁచు+ఏల' అను ఛేదమును స్వయుక్తముగా వచింపఁజాలక "ఊఁచు+ఏల" అని ప్రాచీనుల వ్యుత్పత్తి" (సూ. రా. ని) అని వ్రాసిరి.

పయిరీతినున్న శబ్దరత్నాకరము నాధారముగాఁగొని భా. గు. ప్ర. కర్త యాక్రిందిరీతిని వ్రాయుట సరికాదనకతీరదు. "శబ్దరత్నాకరమందు 'ఊయేల' శబ్దమునొద్ద 'ఊఁచు+ఏల' అని యసమంజసార్థము చూపఁబడినది. ఇట్టి వాస్తవార్థంబును బరిశీలింపక సూరిగారు 'తే-గీ. కాయితమును సుయ్యోలయుఁ బయ్యెదయును దక్కఁ। గలుగ దెత్వంబు మధ్య యకారమునకు.' అనిన కవిలోక (జన?) సంజీవని ననుసరించి యేకపదంబులన్న భ్రమమూలంబున నీ సూత్రము రచించె (సూరిగారు రచించె) నని యొఱుంగుదురు" (భా. గు. ప్ర. ప్రకీ. 3 సూ. వ్యాఖ్య. 1913 పుట ద్వి. ము).

ఇట్లగుటచేతనే కావలయుఁ గూచిమంచి తిమ్మకవి పయినుదాహరించిన యప్పకవీయసూత్రము నుపేక్షించి యాశబ్దములు "ఒకార" మధ్యముగా సమ్మతము మహాకవి ప్రయోగదృష్టము లగుచుండుటఁజేసి ముద్దరాజు రామన చెప్పినది సరికాదని మార్గాంతరమున విమర్శించెను. "తే-గీ. కాయితమును సుయ్యోలయుఁ బయ్యెద యను నెడలఁ। గలుగ దత్వంబు మధ్య యకారమునకు। ననుచు మును ముద్దరాజు

రామన వచించెఁ। గాని యశ్వంబుఁ గృతులందుఁ గలదు శర్వ (సర్వల. ౧ ఆ. ౧౯౦ ప. 3౬ పుట)." అని విమర్శించి "ఉయ్యోల ఉయ్యాల, పయ్యోద - పయ్యద" అను ద్వివిధరూపములకును బ్రయోగములను జూపెను. "తాయతు" ఆను 'అ' కార మధ్యస్థితికిఁ బ్రయోగములు లేవు. "ఉయ్యాల - పయ్యద" అను "అకార" మధ్యస్థితి లేదని ముద్దరాజు రామన పర్యవసించుఁగాని దానికి మూలమగు నధర్వణుని "ట్రోలే" త్యాదికారియందుఁగాని చెప్పఁబడియుండలేదు. ఈ మూఁడిటియందుఁ దప్ప మఱెచ్చటను మధ్య యకారముపయి 'ఎత్వము' లేదనిమాత్ర మే యూహించెండు వచనములందును వచింపఁబడెను. అంతమాత్రమున మధ్య యకారముపైని 'అత్వ ము' లేదను నర్థము రానేరదు. కావున నీ తిమ్మకవి విమర్శనమునకుఁ బ్రస క్తియే లేదు.

ప్రయోగములు:—ఎకారమధ్యతకు-చ-నలుఁడు విమోహారజ్జులఁ బెనంగి గతాగతకారియైన యు। యొయ్యలయునుఁబోలె నూఁపడక యెంతయుఁ బ్రొద్దు వినిశ్చి తాత్ముఁడై (ఆర.౨ ఆ. ౭౯) సీ.....ప, యొయ్యదలోని గుబ్బ పాలిండ్లు మెఱయ (యయా, సర్వల.౧ ఆ. ౧౯3 ప). ఎ గీ. ఇమ్ముగా మేల్పుసిండి తాయెతులు మొల్ల। విరిసరుల్ దట్టముగఁ జుట్టి కెసిఁ ట్టు (౧ సి.౧ ఆ. శ.ర). అత్వమధ్యతకు:—సీ. ఔఁదలఁ జదలేటి లేఁదరఁగలు బొలుఁ, డగుచందమాను నుయ్యాల లూఁప(హరి. పూ.౬ ఆ. 3౮ శ. ర). ఒ....ఉ। య్యాలనూఁపుచుఁ బెరుపఁ దొడఁగె నా వరశిశువున్ (కళా. ౬ ఆ. ౧౯3). సీ. యాన వేగమునఁ బయ్యద కొంగు సడలిన.....(హో.౮ ఆ. శ. ర). తాయి శబ్ద మే ప్రాచీనకావ్యములందుఁ జూపట్టదు.

డాయేల - పయ్యోద - తాయెతులం ద్రిళ్ళ నామంబు లందు యాకుం డాలవ్వ వక్రయోగంబు లేదు. 3. స్పష్టము.

డాయేల-యూయాలల చాపుల నొండొంటికి గుఱుచ యొండె నగు. ర.

బాలవ్యాకరణ వివరణము. 3౭౯ | విష. ఉయ్యోల - ఉయ్యాల - ఉయ్యాల.

పయ్యోద - పయ్యద. శి.

డాయేలాదులం దొలియచ్చు విూఁది హల్లునకు ద్విర్వ చనం బొండె నగు. ఓ.

ఉయ్యోల - డాయేల. డాయేల - డాయెల - డాయాల

ఊయల - ఆయె - ఏలిదము - ఓయ - ఓయూ రము - కోపు (ధనుర్గ్రము) - జాజర - తీనియ - తీయము - తేప (ప్లవము) తేయ - తోయలి - దీవియ - నూవు - నోవి - నోవు - పూవు - పేయ - మోక (అంకు రము) మోటిక - మోవు - వీయము. ఇత్యాదు లూ యేలాదులు.

సంజీవని. 3 8 ఈ 1 విష:— 3 సూ. వ్యా:—ఈసూత్రము విషయమున నప్పకవి, కూచిమంచి తిమ్మకవి చేసిన యూహాపములు 3 8 ఈ విషయమునఁ గల్పతరు వులో విమర్శితము లయ్యెను.

త్రిక్క్ = తక్క్. "త్రిక్క్[2] = తక్క్. అవ్య - ద్రు. (√ త్రిక్కు) వినార్థకము." (సూ. రా. ని). "ఏ డైతోఁ కంరతాలు" (సి. కౌ. ౧౦ సూ. వివృతి). అనుచొప్పున 'ఏ'కారము కాలవ్య మనఁదగును. "ఎ ఏ ఒ ఓలు వక్రములు" (బా. సంజ్ఞా. ౩ సూ. వివరణము). అనుచొప్పున ఎ - ఏ - లకు వక్రసంజ్ఞగలదు. కావునఁ దాలవ్యవక్రము లనఁగా "ఎ - ఏ"లు. ఊయేలశబ్దము 'ఉయ్యెల' మున్నగువానికి మూలమగుటంజేసి యయ్యదియె యిందు గ్రహింపఁబడెను. అచ్చాంధ్రభాషాగత ప్రాతిపదికములలో "ఊయేల - పయ్యెద - తాయెతు" అను నీమూఁటియందుమాత్రమె శబ్దమధ్యగత యకారముపైని 'ఎ - ఏ'లు నిల్చుట గలదనియు మఱే యే ప్రాతిపదికమునందును మధ్యయకారముపైని 'ఎ - ఏ'లు నిల్చుట లేదనియు సూత్రార్థము. 'స్పష్టము' అనఁగా నీసూత్రము నర్థము స్పష్టము గాన దీనికి వేఱుగ వివరణమును దాను వ్రాయలేదని యర్థము. 'ఊయేల-పయ్యెద' అనువాని రూపాంతరములను వివరింపందలఁచి సూరి వీనిలోని 'ఎత్వము' మొదటి రూపమని విశదపఱచుటకై పై యథర్వణసూత్రము నిట్లు ముందుగా వివరించెను.

౪ సూ. వ్యాఖ్య:—ఒండొంటికి = ఒకొక్కటికి. కుఱుచ = హ్రస్వము. ఒండెఁ = వికల్పముగా. 'ఊయేల - ఊయూల' అను రెండుశబ్దములందును నొక్కొక్క దీర్ఘమున కొకొక్కసారి హ్రస్వమగునని యర్థము. "ఉయెల - ఉయల" అనురీతిని రెండు దీర్ఘములకును నొక్కసారి హ్రస్వము కానేరదని తాత్పర్యము. ఉదా:—ఉయేల. (మొదటి దీర్ఘమునకు హ్రస్వమువచ్చెను). ఊయెల (ద్వితీయాఽర్ధదీర్ఘము కుఱుచ యయ్యెను). ఊయేల (ఒకదానికిని హ్రస్వము కాలేదు. ఇట్లె 'ఊయూల' శబ్దమునకును రూపత్రయము నుదాహరించుచున్నాఁడు:—ఉయూల - ఊయల - ఊయూల. "వక్ష్యమాణంబు యద్వి

త్వంబు" అనఁగా బా. ప్రకీ. ౬ సూత్రముచొప్పున "ఊయేల - ఊయెల, ఉయూల. ఊయుల" అను నాల్గుశబ్దములందును ద్వితీయాహ్రస్వములోని 'య'కారమునకు ద్విత్వము గల్గఁగా. బా. సమా. ౧3 సూత్రముచొప్పున ద్విత్వపూర్వదీర్ఘమునకు హ్రస్వముకల్గుటచేత వరుసగా 'ఉయ్యేల - ఉయ్యెల - ఉయ్యూల - ఉయ్యుల' అను నాల్గురూపములును సిద్ధించును బా. ప్రకీ. ౬ సూత్రముచేఁ గల్గు ద్విత్వము పాక్షికమగుటంజేసి ద్వితీయాభావపక్షమున 'ఊయేల - ఊయెల - ఊయూల - ఊయుల'అను నాల్గురూపములును యథాస్థితముగ నిల్చును. ద్విత్వప్రసక్తియేలేని 'ఉయేల - ఉయూల' అను రెండును యథాస్థితముగనే నిల్చును. ఈ రెండు శబ్దంబులును బా. ప్రకీ. ౬ సూత్రమునందలి "ఊయేలా"దిగణమునఁ బఠింపఁబడలేదుగాన వీనిలోని ద్వితీయహ్రస్వంబునకు ద్విత్వప్రసక్తి లేదయ్యెను. ఇట్లివి పదివిధముల రూపము లేర్పడును. ఈ పదిరూపములును గోళద్వయమునందును జూపఁబడినవి. వీనిలో నాఱిటికిమాత్రమె సూ. రా. నిఘంటువునందుఁ బ్రయోగములు చూపఁబడెను. 'ఉయేల-ఉయ్యూల - ఊయేల.ఊయుల-ఊయూల' అను నైదిటికిని బ్రయోగములు చూపఁబడలేదు. తక్కిన యైదిటికిఁజూపిన ప్రయోగములలో నొకటి భారతప్రయోగము. మఱొకటి హరివంశప్రయోగము. ఉయ్యూల. సీ. నిలువు టద్దములు గంటల యుయ్యాలలు హంసతూలికా పాన్పులు దోమతెరలు. (పోడశ. కుమారచరిత్రము. 3 ఆ. శ. ర) ఇందు "గంటల యుయేలలు - గంటల యుయ్యెలలు - గంటల యుయ్యూలలు" అను వానిలో నేది కవి ప్రయుక్తమన్నను తప్తి కానరాదు. ఉయ్యూల:—గీ. అనుపమంబగు పసీఁడి యుయ్యూలఁ గుమారు। నునిచి (పద్మ. ౧౦ ఆ ౫౯). క.....ఁడు । య్యూల నూఁపుచుఁ బెరుపఁ దొడఁగె నా వరశిశువున్. (భా. ౬ ఆ. ౧౯3). (సూ. రా. ని) ఈ రెండు ప్రయోగములందును 'ఉయ్యూల' అనుచోట 'ఊయుల'అని కవిప్రయుక్తమున్నను ననపచ్చును. ఉయ్యెల:— చ.....గతా గతకారియైన యు । య్యెలయునుబోలె నూఁ డకయెంతయుఁ బ్రొద్దు.....(భార. ఆర. ౨ ఆ. 2ర). ఇందును "ఊయెలయును బోలె"అని కవిప్రయుక్తమున్నను బాధలేదు. ఉయ్యూల:— సీ. పొందలఁ జదలేటి లేదరఁగలు బాలుఁ డగు చందమాఁ నుయ్యూల లూఁప (హరి. పూ. ౬ ఆ. 3ర). ఇందును "ఊయూల - ఉయూల"అను వానిలో నేది కవి ప్రయుక్తమన్నను నన వచ్చును. ఇట్లే దీని యితరప్రయోగములును బరివృత్తిపహములే యైయున్నవి. ఊయెల:— గీ.....మంచి । నేయాటకుఁ బంపు సపఁజి యూయెలలును (అచ్చ. రా. ఆరణ్య. ౫౯ ప.) ఇందును 'ఊయల' అని కవిప్రయుక్తమున్నను తప్తిలేదు.

ఈ సూ. వ్యా:—'పయ్యోద' అనుదానికి 'పయ్యద' అనియు రూపాంతరము కవిప్రయోగ దృష్టమగుచున్నదని తాత్పర్యము. తాలవ్య యకారముపిఁది "ఎత్వము"చోట "అత్వ" ముచ్చారణ సౌలభ్యాపేక్షచే సుసంభవ మగుచుండు ననుటకుఁ బూర్వసూత్రములోని "ఢూయాలా"ది శబ్దములును బ్రకృతసూత్రము లోని "పయ్యద"శబ్దమును నిదర్శనములగుచున్నవి. పయ్యద. సీ. యానవేగమునఁ బయ్యదకొంగు సడలిన.....(హోడశ కుమారచరిత్రము. ౨. ఆ. శ. ర) పయ్యోద:— సీ.....బిలుఁగు ప। యోదలోన గుబ్బపాలిండ్లు మెఱయఁ (యయా సర్వల. ౧ ఆ. ౧౯3).

ఉ సూ. వ్యాఖ్య:—ఢూయేల మొదలగు నాచ్చికశబ్దంబుల ద్వితీయాక్షర మందలి హల్లునకు ద్విర్వచన మనఁగా ద్విత్వము వైకల్పికముగా (ఖండెక్ వికల్పార్థ కము) నగును. తొలియచ్చుమీఁది హల్లున కనుటచేతఁ బదాదినిర్ణ మచ్చైనను (ఢూయేల = ఉయ్యాల) హల్లైనను (ఖోపు = కొప్పు) నీవిధి వర్తిల్లు నని విశదపఱుచున్నది. 'ఢూయేల - ఢూయెల - ఢూయాల - ఢూయల' అనువాని యుదాహృతులును వానిప్రయోగములును సీవఱకుఁ బ్రదర్శితములయ్యెను. (3వ I విష. ౪ సూ. వ్యాఖ్య). ఆయె:—ఇది "అగు = అవు" ధాతువుయొక్క భూతార్థక ప్రథమ పురుషైకవచనము. 'అవు+డుజ్' అనుచో. బా. క్రియా. ౧౬ సూ. చొప్పున లిట్టు డుజ్జున కెను వర్ణకము రాఁగా 'అవు+ఎను' అని యగును. బా. క్రియా. ౯౯ సూత్రముచొప్పున నవు ధాతువు తుది వర్ణమునకు యకారాదేశము రాఁగా "అయు+ఎను అయెను" అని యగును. బా. క్రియా. ౧౦౦ సూ. చొప్పున 'అయెను' అనుచోటి 'అ'కారమునకు దీర్ఘము కలుగఁగా "ఆయెను" అగును. ప్రకృతసూత్రముచేత నందలి 'యె' అనునది పాఠ్యికముగా ద్విరుక్త మగుటయు నట్టియెడల బా. సమా. ౧3 సూత్రముచేత ద్వితీయపరక దీర్ఘము హ్రస్వమగుటయు సంభవింపఁగా "అయ్యెను" అనురూప మేర్పడును. ద్వికారాభావపక్షమున యథాస్థితముగ "ఆయెను" అనురూపమే నిల్చియుండును. ప్రకృత సూత్రపు గణమున 'ఆయెను' అని పఠింపక "ఆయె"అని పఠించుటచేత బా. క్రియా. ౨3 సూత్రముచొప్పున వచ్చు 'ఎద-ఎడున్-ఎడిన్' అనునవి పరమగు నపు డేర్పడెడి 'ఆయెదను - ఆయెడును - ఆయెడిని' అను రూపములందును, బా. క్రి. ౪౪ సూత్రముచొప్పున వచ్చెడి 'ఎడు - ఎడి' అనునవి పరమగునపు డేర్పడెడి "ఆయెడు-ఆయెడి" అను త్రర్థక విశేషణములందును గల "ఆయె" అను పూర్వభాగ ముక్తమగుటంజేసి యట్టి యెడలను దొలియచ్చుమీఁది హల్లగు 'యె'

అనుదానికి నైకల్పిక ద్విత్వమును బా. సవూ. ౧౩ సూత్రము చొప్పున ద్విత్వము నకు ముందటి దీర్ఘమునకు హ్రస్వమును రాగా. "ఆయెదను - అయ్యెదను ఆయెదము - అయ్యెదము." మున్నగు రూపములును 'ఆయెడున్ - అయ్యెడున్. ఆయెడిన్ = అయ్యెడిన్.' మున్నగురూపములును 'ఆయెడువాఁడు = అయ్యెడువాఁడు. ఆయెడివాఁడు - అయ్యెడివాఁడు.' మున్నగు రూపములును సిద్ధించును. (చూడు. 3౪౦ విష). క. అయ్యెడ భేదరులకు వెఱఁ । గయ్యెడు చందమున నట్టి యవసరమున బల్ । కయ్యము గురుని బలముతో । నయ్యె యుధిష్ఠురు బలోచ్చయంబున కధిపా. (ద్రోణ. 3 ఆ. ౨౩౭). చ.....అనంతుఁడు మాకుఁ బ్రసన్నుఁ డయ్యెడున్' (ఆది. ౧ ఆ. ౧౦౫ - ౧౦౬ - ౧౦౭). మొ. 'ఏలిదము' = (చులుకఁదనము) అనుచోఁ దొలియచ్చువిఁాది హల్లగు లకారమునకు బాఁకీక ద్విత్వము కలుగఁగా బా. సవూ. ౧౩ సూత్రముచేత ద్విత్వపరకదీర్ఘము నకు హ్రస్వము కల్గుటచేత "ఏలిదము = (ఏల్లిదము) = ఎల్లిదము" అను రూపద్వయము సిద్ధించును. ఇట్లె తక్కిన యున్ని యుదాహృతులందును బ్రక్రియ నరయఁబడి. క. బాలుఁడని నమ్మి రిపుతో । నేలిదమునఁ గలసి యునికి యిది కార్యమె ..... (ఆది. ౬ ఆ. ౧౧౬. ప.) గీ. ఎల్లిదంబుగఁ దలఁచుచు నిట్టులనియె. (విరా. ౫ ఆ. 3౧౭. సూ. రా. ని) సూ. రా. నిఘంటువునఁ బెక్కు ప్రయోగములు చూపఁబడెను గాని ల ద్విత్వము ప్రాసఘటితముగా నొక్కటనైన లభింపదయ్యె. 'ఓయు' శబ్ద మే కోశమునందును గానరాదు. కాని "ఓయన = ఒయ్యన = ఒయ్యి" అనుశబ్దములుమాత్రము "శ-ర, సూ. రా." నిఘంటువులు రెంటను జూపఁబడినవి. "ఓయన = ఒయ్యన - అవ్వ - ద్రు. తిన్నగా - ఋజువుగా - క. ఈ యగ్ని దేవుఁ డసురకు । నోయనఁ జెప్పుటయు విని మహోగ్రాకృతితో । .....(ఆది. ౧ ఆ. ౧౩3) ఒయ్యి = మెల్లఁగా. గీ. ఒయ్యఁ దలయంపి దిక్కున నొదిగి యుండె (హరి. ఉ. ౨ ఆ. ౧౩౬). ఒయ్యన = మెల్లగా. క.....బలంబే । ర్పడ విల్లు వంప నోపక । యుడిగిరి నృపసుతులు గొంద ఱొయ్యన లజ్జన్. (ఆది. ౭ ఆ. ౧౭౫). ఓయారము=ఒయ్యారము=విలాసము. క. ఆయంగన క్రేఁగన్నుల । యోయారపుఁ గలికి చూపు టురులం బడినన్. (విక్ర. ౫ ఆ. ౧౭౦.) (సూ. రా. ని). సీ. హారముల్ మెఱయ నొయ్యారంబులుగ గ్రుచ్చి ..... (విరా. ౧ ఆ. ౧౦౭). కోపు = కొప్పు = ధనుర్గ్రము. జాజర = జజ్జర = మోసము=వంచన. తీనియ = తిన్నియ = వేపిక=ఆరుగు. తేప = తెప్ప= ప్లవము. క. ఆపత్సముద్రమగ్నం । బై పోయెడు నస్మదన్వయము పెంపెసఁగన్ । దేవ యయి కడఁదెట్టిన । నీ పూర్వచరిత్ర కీర్తనీయము తల్లీ (ఆర. ౭ ఆ. ౨౭3)

ఉ. కోపము సంహరింపు యదుకుంజర పాండవకోటి కెల్లనుం। దేపవు గావె (భీష్మ. ౨ ఆ. ౧౬౦) తేమ = తెమ్మ = ఆర్ద్రత = తడి. తోయలి = తొయ్యలి = స్త్రీ = ఆడుది. దీవియ = దివ్వియ = దీపము. నూవు = నువ్వు = తిలసస్యము. క. నూవుం బువ్వును సంపెగ। పూవు గెలిచి.....(శశిబిందుచరిత్రము. శ-గ). నోవి = నొవ్వి = నొప్పి = వేదన. ఉ. తై వ్వెడు గంటులం గురువు దేరెడు నెత్తురు రాకమున్న నే। నొవ్వియు నేవికారము మనోగతిఁ జెందకమున్న.....(భాస్కర. రా. యుద్ధ. ౨౧౪౫ ప). నోవు=నొవ్వు = వేదన = బాధ. క. చావును నోవును మనయో। థావళికిన్.....(భీష్మ ౨ ఆ. ౧౯౯) పూవు = పువ్వు = పుష్పము. పేయ = పెయ్య = పశుపత్సము దూడ. మోక = మొక్క = అంకురము=మొలక. మోటిక = మొట్టిక = "మొటిక = దే. వి. ౧ మొలక....." (శ-ర). మోవు = మొవ్వు = "తాటిచెట్టు లోనగువా నియందు పుట్టెడు ముడుత వీడని లేత ఆకు మొలక." (శ-గ). వీయము = వియ్యము = "వై వాహికసంబంధము" (శ. ర). డొయేలాదిక మాకృతిగణము.

ఆకారంబు క్రింది ఆకారంబునకుం దుది నులుల క్రింది నలలకు లోపంబు బహుళంబుగ నగు. ౭.
అక్కటాదుల జడ్డకు లోపంబు విభాష నగు. ౮.
జడ్డక్కరంబుతోఁ బదాదిస్వరంబు గూడుచో జడ్డకు లోపంబు లేదు. ౯.

బాలవ్యాకరణ వివరణము. హోదులయు నీలుగులోనగువాని తొలి హల్లునకు లోపంబు బహుళంబుగ నగు. ౧౦.

3వ విషయము. ఆరాటాదులం బ్రథమేతర దీర్ఘంబునకు హ్రస్వంబు విభాష నగ. ౧౧.

ఆరాటము - ఆరటము. ఆరాటము - కవ్వాజేతి - కేళామాళి - కోమారుఁడు - కొమారిత - గంబూరము - పెండారము - బంగారము - ఓయారము - వీటకాటము - సంతోసము.

సంజీవని. 3వ విష:—వీనిలో ౭-వ-౯ సూత్రములకు ౨౧౦ V విషయమున వ్యాఖ్య చేయఁబడెను. ౧౦ సూత్రమునకు ౨౧౦ VII విషయమున వ్యాఖ్య చేయఁబడెను.

౧౧ సూ. వ్యాఖ్య:—ఆరాటము మొదలగు నాచ్చిక శబ్దముల ప్రథమేతర దీర్ఘంబున కనఁగాఁ దొలియచ్చు తప్పఁ దక్కిన యచ్చుల దీర్ఘమునకు వైకల్పిక

ముగా హ్రస్వం బగునని యర్థము. ఉదా:—ఆరాటము = ఆరటము=పరితాపము-సంతాపము. తే-గీ. ఎగ్గతంబునఁ దాను గారగ్గిఁ గాలె। నటె యనాథయై దీనికి నంత రంగ। మలదురక తల్లడిల్లక యూరటమున। నుడుక కలమటఁ బడక యెట్లుండుఁ జెప్పుమ. (ఆశ్వ. ౩ ఆ. ౧౬3). క.....। ఆరాటమెట్లు మానెను। ఘోరాటవి లోన భద్రగుంజరమునకున్. (భాగ. ౮ స్కం. ౧౯). 'ఆరట' అని రూపాంతరమును గలదు. ప్రథమేతరదీర్ఘము లొక శబ్దమున నేకాధికము లున్నచో నన్నిటికినిగాని పర్యాయముగాఁగాని హ్రస్వము వచ్చును. కేళాకూళి=కేళకులి = కేళాకులి = కేళకూళి. శబ్దరత్నాకరమున "కేళాకుళి" అను రూపము చూపఁబడలేదు. సూ. రా. నిఘంటువున నదియుఁ జూపఁబడెను. బొ. ప్రకీ. ౧౩ సూత్రముచొప్పున వీని తొలి దీర్ఘమునకును హ్రస్వము రాఁగా "కెళకులి - కెళాకులి - కెళాకూళి" అను రూపములు ప్రయోగదృష్టము లగుచున్నవని శబ్దరత్నాకరమునను, సూ. రా. నిఘంటువునను జూపఁబడెను. సూరి వీనిలోని కెళాకూళిశబ్దమును మాత్రమే యుత్తర సూత్రమునఁ జూపెను. ఇవెల్ల "ఖేలాకూలమ్" అను సంస్కృత శబ్దమునుండి జనించినవని శబ్దరత్నాకరమునందును వైకృతదీపికయందును వ్రాయఁబడెను. సూ. రా. నిఘంటువున నివి సంస్కృతభవములుగఁ జూపఁబడలేదు. ఇంక దేశ్యములుగఁ జూపఁబడినవి. ఈ శబ్దమునకు "క్రీడా సరస్సు" అని యర్థము. "ఖేల. సం. వి. ఆ. స్త్రీ. క్రీడ - ఆట" అనియు "కూలము. సం. వి. అ. న.....3 తటాకము - చెఱువు" అనియు సూ. రా. నిఘంటువున నుదాహరింపఁబడి యున్నవి. వీనిని వైకృతము లనుటకుమాత్ర మిఁకొకవిధ మంగీకరింపరైరి. సీ. కుక్కుటేశ్వరు కేళకూళి నుద్భవమైన మణికర్ణిక నొనర్చి మజ్జనంబు (భీమ. 3 ఆ. ౧౮౯ సూ. రా. ని). తే-గీ. కావితమ్మి కెళాకూళి దండ నొప్ప। గొప్ప పన్నీటికాల్వకు నుప్పరిగకు। నతుల జలసూత్ర మిడినట్టి యద్భుతంబుఁ। గాంచి రాజన్యమూర్ధన్యకన్యఁ బొగడె (రాజవాహనవిజయము. 3 ఆ. ౨౧ సూ. రా. ని) శా. అకప్రంపు టనంటి మూఁక నడిచాయన్ మించు పన్నీటి కే। కాకూళిం దిలకించి.....(ఉ. రా ర ఆ. ౧౬౬ సూ. రా. ని). విస్తరభీతిని వీయన్నింటి ప్రయోగములను గోశములనుండి యెత్తి చూపలేదు. కక్కూతి = కక్కుతి = లోభము. శబ్దరత్నాకరమున "కక్కూతి" అను దీర్ఘభుటితరూపమే చూపఁబడలేదు. "క. వల దిటువలెఁ గక్కూతి। పలుకులు పలుకంగ...(పారం. ౩ ఆ. ౧౯౯.) ద్వి. కడుపు కక్కూర్తికిఁ గర్మకాండంబు। .....(ప్రభులిం. ౧-౫-పొరట. ౨౧ కం.)....." (సూ.రా. ని). క. పొ దొందని పలుకులు పలు। కం దగునే యెుండి యకట కక్కుతి మిగులన్,

(హరి. 3 ఆ. ౨32). చ. కిఱుకులఁ బెట్టి వీరి నడకించి తొలంగెద మన్న నట్టి క।కక్కు ఆతిథ్యు కాని దైవ మనుకూలము గాదు. (జై. భా. ౬ ఆ. ౨3౪). కొమారుఁడు = కొమరుఁడు=కొడుకు. కొమారిత = కొమరిత. నీ.....అతను నాగాచమైన । రాచకొమరితఁ బాంచాలిఁ జూచునపుడు । (పాంచా. ౨ ఆ, 3౧). గంబూరము = గంబురము=కర్పూరము. (గంబుర - గంబురా - గంబూర అనికూ రూపాంతరములు గలవు). నీ. మొత్తమై కూరు తాయత్తమై గంబూర; మెగయ.....(వసు. ౧ ఆ. ౧౪౧ (సూ. రా. ని). ఉ.....తెలిగంబుర వెన్నెలలోని తేట యొ। య్యారపుఁ దొంకి.....కులకాంత..... (శుక. ౧ ఆ ౬౪. సూ. రా. ని). పెండారము = పెండరము = అందె - (గండ పెండారము). నీ. కడుమించు డాకాలి గండపెండారంబు..... (య. ౪ ఆ.) నీ. పాసఁగ నొదలల హొన్నొబ్బిడికంబులు వూని డాకాల గండపెండర మురుర్చి (అచ్చ. రా. యుద్ధ) (శ. ర) (గండపెండెరము - గండపెండేరము - గండపెండెము - గండపెండియము - రూపాంతరములు గలవు.) నీ. బిరుదైన గండపెండేరంబునకు నీవె తగుదని తాన పాదమునఁ దొడిగె (అల్లసాని పెద్దన చాటువు). బంగారము = బంగరము. (రూ - బంగారు - బంగరు - బంగరువు). బేహారము = బేహరము = (వ్యవహార శబ్దభవము.) వాణిజ్యము. ఉత్తరసూత్రముచేఁ బదాది దీర్ఘమునకు హ్రస్వము రాఁగా - బెహారము. (రూ. బేరము). ఎ-నీ. అధిప కృషి సేయుటయును బేహార మాడు । టయును గోరక్షఁ గావించుటయును మొదలు । గాఁగ బ్రదికెడు తెరువులు గాసి గావె (భార. శాంతి. ౨ ఆ. శ. ర). క. పెక్కుం డొక్కటియై తా । రొక్క బెహారంబు నాచుచుండఁగ.....(విజ్ఞా. ప్రా. కాం. శ. ర). వీటతాటము = వీటతటము - తాటుమాటు. నీ. కేతనంబుల వీటతాటంబుచేసి (కర్ణ. ౧ ఆ. శ. ర). ఉత్తరసూత్రముచేఁ బదాదిదీర్ఘము హ్రస్వము కాఁగా - విటతాటము = విటతటము. (రూ. వీటతాటనము - విటతాటనము) నీ. మండిత ధ్వజదండమండలంబులు గిట్టి విటతాటనంబుగ వితీచి విజీచి (భార. విరా. ౫ ఆ). నీ. తరువు లెల్లెడ విటతాటంబులై కూలె (భాగ. 3 స్క.)" (శ. ర). ("మామిడులు విటతటముగా తాచిన"వను వాడుక యీ ప్రాంతమునఁ గలదు. సంతోసము = సంతొసము. ఆకాటూదు లాకృతిగణము.

ఓయూరాదులం దొలి దీర్ఘంబునకు హ్రస్వంబు

బాలవ్యాకరణ విభాషనము. ౧౨.

వివరణము. ఓయూరము - ఒయారము. ఓయారము - కేళాకూళి-

3౮౧ విప. కోలె - గూఢారము - గోరువంకపక్షి - జోహారు -

నీలుగు - పేడ - జోహారము - (దీర్ఘమధ్యంబు)
మూటు - మూలుగు - మోటుకు - వీటకాటము - వీడి
యము - ఇత్యాదులు.

సంజీవని. 3౮౧ విషు:—ఓయూరము మున్నగు నాచ్చికశబ్దముల శబ్దాది దీర్ఘమునకు వైకల్పికముగా హ్రస్వం బగును. పేడ శబ్దాదిదీర్ఘము హ్రస్వము కాఁగాఁ బదాది హ్రస్వముమీఁద ఖండబిందు వుండనేరదు గాన నది పూర్ణముగాఁ బరిణమించును. పేడ = పె+ఁ+డ = పెండ = పశువుల మలము.

ఓయూరము = ఒయూరము = విలాసము - (రూ. ఒయ్యూరము. బా. ప్రకీ. ౬ సూత్రముచే యూకు ద్విత్వమును బా. సమా. ౧3 సూత్రముచే 'ఓ' అను దానికి హ్రస్వమును వచ్చును). సీ. హారముల్ మెఱయ నొయ్యూరంబులుగ గ్రుచ్చి యందంద వింతగా నలవరించు. (విరా. ౧ ఆ. ౧౦ ౭. ఒయ్యూరంబులుగ = మనోజ్ఞముగ). క. ఆయంగన క్రేఁగన్నుల। యోయూరపుఁ గలికి చూపు టురులం బడినన్.....(విక్ర. ౫ ఆ. ౧౭౧. సూ. రా. ని). కేళాకూళి = కెళాకూళి = క్రీడాసరస్సు. దీని రూపాంతరములు ప్రయోగములును బూర్వసూత్రమునఁ జూపఁబడెను. కోలె = కొలె. "కొలె = కోలె. అవ్య. ద్రు. మొదలుకొని. కా.....ఆ। రామక్షోణికిఁ బన్న నాఁటఁ గొలె నిద్రాసౌఖ్యముల్ మానినాఁ। డేమో యంచు.....(వసు. ౪ ఆ. ౭౬). సీ. జననుత దానివత్సంబు సిన్నటఁ గోలె నుడుగక యఱచుచు (ఆపా. రా. ఆ. ౧౧౮) గూడారము = గుడారము. (రూ - గూడారు - గుడారు) = పట కుటీరము. బట్టతో నేర్పఱిచినయిల్లు. మ.....దంష్ట్రాంకు రా। గ్రమునన్ థారుణి యొంటి కంబము గుడారంబై తగన్.....(చంద్రా. ౧ ఆ. ౭౬). ద్విపద. గూడారములు దెరల్ గొల్లెన ల్వన్ని। వేలముల్ దప్పక విడిసె నుత్సుకత। (పండితా. పర్వ. 3౫౦. పా. నన్ని కు. ౧౧-౬౦౦. సూ. రా. ని). గోరువంకపఱీ = గొరువంకపఱీ = శారిక = గోర = గోరంకువు శబ్దభవము. (రూ - గోరంక - గోర. గోర్వంక - గోరవంక - గొరవంక. సూ. రా. ని). అప్పకవి దీనిని శకటయుక్తమనుట చింత్యమని తిమ్మకవి నిరసించెను. క. గొరువంక యాసమూఁటల। మరువంకఁ దలంపు గలిగె.....(విక్ర. ౭ ఆ. ౮౯. యయా. ౫ ఆ. ౭౮). మ. శరసంధానము..... । గొరువంకల్ మొఱపెట్టి నట్లు గుణముల్ ఘూకింప.....(మను. ౪ ఆ.) జోహారు = జోహారు = నమస్కారము. (రూ - జోహారువు - జోహారువు). గీ. ధనపతి భ్రాతృకుల దేవ తకు జోహారు। నత మృడాదిక సుమన్సనకు నమస్సు (ఆము. ౬ ఆ. ౯౯

సూ. రా. ని). సీ. జోహారు మదగజ ద్రోహాగ్ర హావహ గ్రాహచ్ఛి దాహ వోత్సాహ సీకు (ఉ. రా. ౧ ఆ. 3౨౨. సూ. రా. ని). నీలుగు = నిలుగు = ఒడలు విఱుచుకొనుట—చచ్చు. క. అనిల సుతుం డంతన మే। ల్కొని నీల్గుచు నతని వజ్రఘనకాయముఁ బొం। దిన లతికాజాలము లె। ల్లను ద్రెస్సె మృణాలబాలలతికలు పోలెన్. (ఆది. ౫ ఆ. ౧౭౨). క. బలదేవు మేను సోకిన। వెలివిడిచే వేకి సఱచి విటకాటముగా। నిలుగుటతో ముఱుగుటతో। నలమటతో నావులింత లంతంతకుఁగాన్. (ఉ. హరి. ౬ ఆ. ౭౭). "పేఁడ = పెండ = గోమయము. (రూ - పెండ)" (శ. ర) బేహారము = బెహారము=వాణిజ్యము. 'బేహారము' అను దాని మొదటి దీర్ఘమునకు హ్రస్వము రారాదని చూపుట కీయోయూరాదిగణములో నిది 'దీర్ఘమధ్యంబు' అని సూరి వివరించెను. బేహారము మున్నగు రూపాంతరములును బ్రయోగములును బూర్వసూత్రపు వ్యాఖ్యలోఁ జూపఁబడెను. మాఱు = మఱు = తడవ. "మఱు చే-వి. వృత్తి మందు మఱుగు - మఱుప - మారు శబ్దముల కాదేశరూపము (మఱుఁడు - మఱునాఁడు - మఱుమాట. మొ). మ. గదతోడక గదచుట్టి రాఁదిగుచుచుక గండోప్ప లఘించి మా। ఱు దెసఁ గైకొనుచుఁ గడంగి పలుమాఱుఁ వాఁకుచున్. (శల్య. ౨ ఆ. శ. ర)." క.....పాండుతనయుల బల మే। ర్తెఱ తఱుఁగక పెనఁగుట పలు। మఱు నాడెద వకట! యేమి మాయయొ తలఁపన్. (భీష్మ 3 ఆ. శ. ర). "మూలుగు = ములుగు = "నొప్పివలని బాధచే నోకవిధముగా ధ్వనించు....."(శ. ర). నిలుగు శబ్దోదాహరణ సందర్భమున "నిలుగుటతో ములుగుటతో"అను ప్రయోగము మీఁదఁ జూపఁబడెను. "మోఱుకు = మొఱుకు = మూర్ఖుఁడు - (మూర్ఖశబ్ద భవము - రూ - మోఱుకుఁడు - మొఱుకుఁడు). ఉ.....పెన్। మోఱుకు భంగి మాంసములు ముక్కు-నబంటిగ మ్రింగుచుండ" (భో. ౧ ఆ. శ. ర). వీట కాటము = విటకాటము = కాఱుమూఱు. దీని రూపాంతరములును బ్రయోగములును బూర్వసూత్రమునఁ జూపఁబడెను. వీడియము = విడియము = తాంబూలము. (రూ - విడెము - వీడ్యము - విడియ. వీటికాశబ్దభవము). ఓయూరాదికమును నాకృతిగణమె.

ఏకాదులకు మువర్ణకంబు పరంబగునప్పుడు దీర్ఘంబు

బాలవ్యాకరణ విభావనము. ౧౫.

వివరణము. ఏఁతము = ఏఁకాము. ఏతము - కళ్ళము - గాలము -

శిక్షా విషయము. గుడ్డము - గోణము - గోతము - జూజము-జొంజము -

జోతము - తణగము బొండ్లము - మండము - లా
తము - వీణము - ఇత్యాదులు.

సంజీవని. తర్వాత విషయం:—ఏతము మున్నగు శబ్దములలోని మువర్ణకమునకు ముందటి 'అ' కారము వైకల్పికముగా దీర్ఘంబగును. ఉదా:—"ఏతము = ఏతాము = తలము = యన్త్రమ్" (వై. దీ). యన్త్రశబ్దభవ మనుట విశ్వసనీయమై యుండుటచే నిందు ఖండబాగుస్థితి యింగీకరింపఁదగును. అట్లయినను సూరి దీనిని నిర్బంధకముగా నుదాహరించెను. వైకృతదీర్ఘ శబ్దరత్నాకరము లేక కల్పకమునైనను శబ్దరత్నాకరమున నిది నిర్బంధకముగాఁ బ్రమాదమునఁ బడియున్న (ఏతము - ఉభ - వై. వి.....ఆరఘుట్టము. శ-క.) దీనిఁబట్టియు సూరి దీనిని నిర్బంధకముగా నుదాహరించుటనుబట్టియుఁ దదన్వాతి వైయాకరణులెల్ల దీనిని నిర్బంధకముగానె యుదాహరించిరి. సూ. రా. నిఘంటు కర్తలు దీనిని యంత్రశబ్ద భవమని యుదాహరించియు నిర్బంధకముగా వ్రాయుట వింతగా నున్నది "ఏతము= ఏతాము - వి. (సం. యన్త్రమ్)....." (సూ. రా. ని). శబ్దతత్త్వజ్ఞాన్త్రజ్ఞుల మనుచుఁ గొందఱు దీనిని సంబంధించిన శబ్దములు తమిళకన్నడాదులలో వెలయుచుండుటం జేసి యిది సంస్కృతభవము కాదనియు దేశ్యమునియుఁ జెప్పవత్తురు. అట్టి యభిప్రాయము కేవలము నవివేకకృతము. తమిళ కన్నడాదులలోమాత్రము సంస్కృతభవములు లేవా? విస్తర V. ౬౧ I విషయమునఁ దమిళాదులను సంస్కృతభవపూరిత మనే యను విషయము సప్రమాణముగా నిరూపింపఁబడినది గావున నిట మరలఁ జూపలేదు. పరిశీలింపఁగా, సూ. రా. నిఘంటుకారులు 'ఏతము' శబ్దమునకుఁ దమిళులు చెప్పెడి దీని వ్యుత్పత్తిని విని భ్రమించి స్వవచన వ్యాఘాతముగా దీనిని నిర్బంధవుగా నుదాహరించిరా యని యూహింపవలసియున్నది. తమి - ఏట్టుమ్ = (ఏట్రుమ్.) మల - ఏత్తమ్. క. ఏతం. తెలుఁగు - ఏతము = ఏతాము. తమిళ కన్నడములలో 'ఏఱు = ఆరోహించు' అను ధాతువు గలదు. "ఏఱు+త్ +అమ్ - ఏట్టుమ్= (ఏట్రుమ్) = మనుజులు దీనినెక్కి నీరు తోడుదురు" అని తమిళులు దీనికి వ్యుత్పత్తి చెప్పుదురు. ఇట్లు స్వసంబంధి ద్రావిడభాషలలో దీనియందు సున్నగాని దానికి మూలమగు ననునాసికముగాని లేమించేసి తెల్గునందును దీనిలో బిందువుండనేరదని యొకయుక్తి కల్పట్టుచున్నది. ఇది వ్యుత్పత్త్యాభాసము కావచ్చును. యన్త్రశబ్దము లోని సంయుక్తరేఫము మూలమున "ఏట్టుమ్=(ఏట్రుమ్)" అను తద్భవము తమిళమునను వెలసియుండవచ్చును. (౧) మఱియు సంబంధి ద్రావిడపదములలోని యనునాసికములేకాక ద్వితీయము సైతము తెల్గులోని బిందువునకు మూలముగ నుండుట

ప్రచురమైయున్నది. (ఆ) ఇంతియ కాక ద్రావిడభాషాభేదములలో నొకట సబిందుక ముగ నున్నను వేఱొకట ననునాసికమేని లేకుంటయు బ్రచురముయి యున్నది (వై. పా. 3౫౫-3౫౬ విష).

ఎ. తెల్గు.	తమిళము.	ఏ. తెలుఁగు.	తమిళము.
ఈఁటె	ఈట్టి	అలుఁగు	అలకు (బాణాగ్రము)
ఊఁదు	ఊత్తు	కడిఁది	కడిదు
కలఁగు	కలక్కు	కుఱుగలి	కుఱుగు
కోఁట	కోట్టై	చూఁడు	చూడు
తాఁకు	తాక్కు	తోఁక	తోకై
తోఁట	తోట్టమ్	పాఁచి	పాచి
గీఁత	కీట్టు, (కీట్టు ప్రా)	పులుఁగు	పులుగు
పోఁక	పాక్కు (పూగ - సం)	మఱుఁగు	మఱుకు (సంతాపించు)
వ్రాఁత	వరైత్తల్	మీఁదు	మీదు
		మునుఁగు	ముయి(ఱు)గు
		మోఁదు	మోదు

"కళ్లము = కళ్లాము = ధాన్యమునూర్చెడుచోటు. (ఖలశబ్దభవము). క. మిను కళ్ళము కారలు చి । క్కినగింజలు.....(వరాహ. ర ఆ. ౧౮౫ ప)." (సూ. రా. ని). గాలము = గాలాము = చేపలను బట్టుసాధనము = బడి శెము. ఉ.....విను మీను లోలతన్ । గ్రక్కున నామిషంబు చవి గాలము మ్రింగిన చాడ్పు సూవె.....(ఉదో్య. ఆ ఆ. ౫౩). సీ. వాలారు గోరు మే ల్గా లాము సేసె నే జేజే హిరణ్యాసు శిశుకమునకు (పాండు. ఆ ఆ. ౧౩౭). గుడ్డ్రు గుడ్డాము "గుడ్డము = దే. వి. చేను....." (శ-ర). బండికెద్దులను జూచునపుడు బండి నెత్తిపట్టెడి యుపకరణమునిని వ్యవహారమునఁ గలదు. "గోణము = గోణాము= కౌపీనము (రూ. గోవణము - కౌపీన శబ్దభవము). సీ. బంగారు వ్రాత చెఱంగుల గోణాము, గళమున రుద్రాక్ష కంఠమాల (కాళ. ౧ ఆ. ౩౦)" (సూ. రా. ని.) "గోతము = గోతాము = అల్పగోణీవిశేషము = ఒకవిధమైన చిన్న గోనె. సీ..... "అసిమి గోతము సంచి యన నల్పగోణీ విశేషములో గొఱలు.....(ఆం. భా. ఆ ఆ. ౨౬౬)." (సూ. రా. ని). "జాజము (జాజాము) దే. వి. పాలికలయందుఁ బోసిన నవధాన్యముల సారు. (చూ - జాజాము)" (శ-ర). "గీ. శర్వరీ చంద్ర పరిణయ సము చితాంకు । రార్పణక్రియలందు వియద్విభాగ । పాలికలఁ దోఁచు క్రొత్త జాజాల మొలక । లనఁగఁ దారక లొండొండ నంకురించె (కవిక. ర ఆ." (శ-ర). సూ. రా. నిఘంటువున నిట్లు 'జాజము' అను నేకవచనరూపములు చూపఁబడలేదు. "జాజాలు

వి - బ - శుభకర్మములందు అంకురోత్పత్తికై పాలికలయందు పోసిన నవధాన్యములు....." (సూ. రా. ని). అని చూపఁబడెను. "జొంజము = జొంజాము = జొంజుఱుకట్ట. వి. ౧ దీపావళి పండుగునాఁటి రాత్రి బాలురు కాల్చి త్రిప్పెడు తెల్లు విడువలి లోనగువాని నిడుపాటి సన్నకట్ట. ౨ కాష్టదీపిక" (సూ. రా. ని) "జోతము = జోతాము = నమస్కారము (రూ జోత)" సూ. రా. ని). "తణగము = తణగాము = ఎద్దు మీఁదనుంచి నీళ్ళు తెచ్చెడి తోలుసంచి - పక్కాలి (రూ. తడగము)....." (సూ. రా. ని). "బొండ్లకు = బొండ్లాము = (రూ. బొండలము. పెంకాయమీఁది బొసిక) సీ. ఎళనీటి బొండలంబులువోలె మెదడెల్ల జుట్టి వైచిన డొల్లు పుట్టెగములు.....(ఆము ౬ ఆ). చ. అరుణంపుబొండ్లముల నారికెడంబులు (ఆము. ౧ ఆ)." (శ-ర). "మండము = మండాము = చేఁపలను బొడుచు చిల్లకోల" (శ-ర) "లాతము = లాతాము = సన్నాళ్ళసులు చేతఁ బట్టెడు దండము. సీ. కకపాలకేదారకటకముద్రితపాణిఁ గుఱుచలాతాముతోఁ గూర్చి పట్టిని (స్వా ౧ ఆ.)" (శ-ర) వీణము = వీణాము = సన్నవస్త్రము - వలిపము - అంశుకము. క. పన్నీట జలక మాడెను। నున్నని వీణాము గట్టెను విరులు దుఱిమెన్। సన్నముగ నలఁదెఁ గస్తురి। జున్నుల ముత్యాల బన్నసరములు దాల్చెన్ (జై. 3 ఆ)" (శ-ర). ఇత్యాదు లనఁగా 'వీ-తా' దు లాకృతిగణ మని యర్థము.

సన్నయూ	క్వచి త్తో దఃక్వచి డ్డో ణో। దృష్టో దస్తు క్వచి
ర్థన్యణీయము.	చ్ఛ్రుతిః। (విక్ర. అజం. ౯౧ కారి. అహో 3౬౯ పు).
3ర3 విషయము	కేచిత్తు వైకృతా శ్శబ్దా। డాదిత్వేనైవ సాధవః।
	(విక్ర. అజం. ౬3 కారి. అహో. 3౫౭ పు).

కల్పతరువు. 3ర3 విమ:—క్వచిత్ = ఒకానొకప్పుడు, దఃశకారము, తఃతకార మగును. ఉదా:—ఉదుకు = ఉతుకు, బ్రదుకు = బ్రతుకు, పిదుకు = పితుకు, మొ. క్వచిత్ = ఒకప్పుడు డఃడకారము, ణఃణకారముగ, దృష్టఃచూడఁబడును. ఉదా:—వడఁకు = వణఁకు, అడఁగు=అణఁగు, నాఁడెము = నాఁణెము. పోఁడిమి=పోణిమి. మొ. క్వచిత్ =క్వాచిత్కముగా, దస్తుశ్రుతిఃద డలకుఁ బరస్పరము మార్పు గల్గును. ఉదా:—ఎడ=ఎడ, కదుకొను = కడుకొను, దిగు = డిగు, దక్కు=డక్కు, దగ్గఱు = డగ్గఱు, దంచనము = డంచనము, దిమ్మరి = డిమ్మరి. దాఁగు = డాఁగు, దొప్ప = డొప్ప, దొంగ = డొంగ, దంపు = డంపు, దెందము = డెందము. మొ. కేచిత్తు వైకృతా శ్శబ్దాఃకొన్ని వికృతిశబ్దము లన్ననో, డాదిత్వేనైవ=డకార మాదియందుఁ గలిగియే, సాధవఃసాధువు లగుచున్నవి. ణకారము శబ్దాది నెట్లును

నుండదు. కావునఁ గొన్ని డకారాదిశబ్దములకు దకార మాదిగాఁగల పర్యాయరూపము లుండనేరవని యీకారికకుఁ దాత్పర్యము. ఉదా:—డెబ్బది, డాలు=కాంతి, డేగ, డయ్యు మొ. కొన్నిట 'డ' కారము ణకారముగా మాఱి దనుచు నహోబలపతి 'డస్తు ('దుస్తు' ఎట్లును తప్పే) క్వచి' త్తను పాఠము నంగీకరించెను. కాని 'క్వచి ద్డో ణః,' అనుచోటి క్వచి చ్ఛబ్దముచేతనే యట్టి యర్థము లభించును గాన నది పునరుక్తి యగును. దడల మార్పును వచించుచున్న 'దస్తు' అను నా పవరించిపపాఠ మెగ్రంథకృదభిప్రేత మనఁదగును. అహోబలపతి "డాదిత్వేనైవ" అనుసూత్రమునకు వివరణము వ్రాయనే లేదు. ఇంక "డాసి డాపల నిత్యాది" (అహో 3వ పు). అని రెండుదాహృతులను మాత్ర మిచ్చెను. ఇట్లుదాహరించుటలో నాతని భావ మేమో తెలియకున్నది. రెండిటికిని "ద'కారాదులకు పర్యాయరూపములు ప్రసిద్ధములై యున్నవి. "దాయు = డాయు.....స. క్రి. చేరు - సమీపించు. గీ .....తా నడు గడుగునకును। దడఁబడి పడుచుఁ బార్వతీ న్తాయ వచ్చి। .....(వరాహ. 4 ఆ. 18). ఉ. తక్కుల యాలవాలములు దాయుదురే తరుణీజనంబులున్. (విక్ర. 3 ఆ. 47)" (సూ. రా. ని) "దాపల. దే. వి. డాపల....." (శ-ర.) "దాపల = డాపల. వి. పొ. ఎడమువైపు....." (సూ. రా. ని). "క్వచి త్తో ద ఇత్యాదిని నహోబపతి యిట్లు వివరించెను. "వెదకెన్ - కదికెన్ - చదికిలఁబడియెన్ - పిదికెన్ - ఉదికెన్ - ఇత్యాదౌ వెతకె నిత్యాదీని తకారేణాపి రూపాణి, పోడిమి-ఊరవడి - నాఁడెము ఇత్యత్ర, పోణిమి - ఇత్యాది రూపాణి ణకారేణాపి సిద్ధాని. పడఁతుక - పడఁకు - పడుక - కడిమి మ్రాను - కడఁక - వేఁడుకొనెన్ - పువ్వుఁబోఁడి ఇత్యాదౌ డకారవీవ, న ణకార ఇతి జ్ఞేయమ్" (అహో. 3ఖ-320 పు). దతల పర్యాయస్థితిలో దకారఘటితరూపములు ప్రాచీనకవులనుటకు సందియము లేదు. అహోబలపతి యుదాహరించినవానిలో "కదుకు" శబ్ద మేకోశమునను లేదు. కతుకు శబ్దము సూ. రా. నిఘంటువున నుదాహరింపఁబడినది గాని దాని కకారాది త్వమును నిర్వహించు ప్రాసగత ప్రయోగము చూపఁబడలేదు. ఇంక "గతుకు = గదుకు = ఎంగిలితిను" అనునని కోశద్వయమునందును నుదాహరింపఁబడెను. క.... ...బంధుల గురులక్ । వెదకి వధియించు సాఖ్యం। బదియేటికి...(ఉదో్యో. 1 ఆ, 33వ). చ. అతఁడు మహాప్రసాదమని యత్తోలి వాకిలి చొచ్చి యచ్చటన్ । వెతకి .....(ఉ. రా. 8 ఆ. శ-ర). చ.....పాండవవీరుఁడు రాజు మేన బె। ట్టిదమగు బాణ మొక్కటి వడింగొని తూఱఁగ నేయఁ దేరిపైఁ। చదికిలఁబడ్డ మూర్ఛ...(భీష్మ. 3 ఆ. 180). "చతికిలఁబడు" అను తకార ఘటితత్వమునకుఁ బ్రాసప్రయోగము

లభింపలేదు. చ...త్రాట ము। న్నుదికిన శాటి వ్రేల నది నొక్కటఁ గ్రుంకిడి వత్తు రెందఱో। వదలక.....(ఆము. ౧ ఆ. ౮3). ఎ-సీ. ఇద్ధరాదోర్ధ్వి గ్రేపుల నెలమిఁ జేర్చి। పితికికొనుఁ డని పనిచె సప్తతము మిగుల (హరి. పూ. ౧ ఆ). ఇట్లు కవిప్ర యోగసిద్ధము కోశప్రసిద్ధము విశేషించి యధర్వణాచార్యోపదిష్టము నగు నీ 'ద త' లమార్పును సూరి యుపేక్షించుట చింత్యము.

డ ణ ల మార్పు సర్వసమ్మతమె. 'నాఁడెము' శబ్దమునందలి ఖండమును నిర్వహించు ప్రమాణములేమిం జేసి సూ. రా. నిఘంటుకారు లుదాహరిం పలేదు. శబ్దరత్నాకరమున నిది సార్థబిందుకమని వ్రాసిరి. సూరియు దీనిని సబిందుక ముగానె యుదాహరించెను. చ. యజనము దానకర్మమును.....సంగరంబునన్ । విజిత విభీతిమై నురవణించుటయున్ నృపధర్మముల్.....(శాంతి. ౨ ఆ. ౨౨౪) ఉ. వాఁడిమయూఖముల్.....। పోఁడిగ వేల్వఁగాఁబడియెు..... (ఆది. 3 ఆ. ౧౧౨). క. వేఁడికొని కృపణులై కను। పోఁడిమి యదియేల?.....(ఉద్యో 3 ఆ. ౧౯2). "పోణి, దే-వి. విణ. పోఁడియొక్క రూపాంతము. ఎ-సీ. మేటి రతులకు సురతాణి మించుఁబోణి (శశాం. ౪ ఆ. శ-ర.)" "పోణిమి - దే - వి. పోఁడియొక్క రూపాంతరము. సౌందర్యమునకు సీ. పికవాణి యగువాణి పృథువేణిఁ గల పోణిమిని జాణతనమున మించనాడి (రాజ. ౧ ఆ.) ఉప్పునకు. ఉ. ప్రాణముతోడనుండి బహు భంగులఁ బుణ్యము లాచరించియుం। బోణిమిగాఁగ మోక్షమును బొందుట దుర్ల భము.....(దుష్మాం. ౫ ఆ). విధమునకు:—క. ప్రాణేశ్వరుండు గడు ని। ర్వ్రాణతనున్నాఁ డిదేమి తన కన్నులకున్ । రాణింపరొ యితనికి మగ। పోణి మియే లేదొ యనుచుఁ బొక్కుచు మదిలోన్. (శుక. ౧ ఆ)" (శ-ర) పయిరీతి నున్నఁ పోఁడి - పోణి - పోఁడిమి - పోణిమి' శబ్దముల సంబంధము నరసినపుడు కవిశిరోభూషణమునఁ బైని వ్రాయఁబడిరీతిని 'పువ్వుఁబోఁడి' శబ్దమునందలి డకారము ణకారముగ మాఱుదని జెప్పుట సరికాదని గ్రహింపనగును. మఱియు "క్వచి ద్డో ణో ర్ధృష్టః" అనుటచేతనే డకారముచోట ణకారా దేశము వచ్చుట క్వాచిత్కమనియు డాకు ణా రాకుండుట పెక్కుచోట్లఁ గలద నియు నర్థము లభించుచుండఁగా నట్టి యర్థమునె వచించెడి "డస్తు క్వచి చ్ఛ్రితః" (డకారమె కొన్నిచోట్ల నిల్చును.) అను పురుషోత్తమ నధర్వణుఁ డుపదేశించి యుండఁ డనుట నిశ్చయము. కావున "దస్తు క్వచిచ్ఛ్రితః" అనియె యచట నధర్వణోక్త పాఠమనియు "డుస్తు - డస్తు" అను కవిశిరోభూషణపాఠము లేఖన ముద్రణాది ప్రమాదకృతమనియుఁ జెప్పుటకు సందియము లేదు. 'పువ్వుబోణి' అను ణత్వఘటిత

రూపము లేదన్నట్లే యవహోబలపతి 'కణఁక - పణఁకు' అను ణకారఘటితరూపములు లేవని వ్రాయుటయు సరికాదు. ద్విపద. పణిహోరులను బిల్వఁ బంచి యాఁకణమె। కణఁకతోఁ గల్యాణకటకంబునందు (పండితా. దీపో. వ౧ పొ. నీలా. ౧-ర్ద. సూ. రా. ని). "పణఁకు - దే - వి. పడఁకుయొక్క రూపాంతరము" (శ-ర). ఇంక ద డ లకుఁ బ్రయోగములు:—"ఎడ. యు.....నై-వి. హృదయము . చ. ఎడఁబొడి వోని వేడుకల యే డ్తెఱసొంపున నంతకంత కె। క్కుడగు మదంబువేర్మి.....(నిర్వ. ౮ ఆ. ౭3 ప. శ-ర). "కదుకొను - ఆ. క్రి.....అతిశయించు. (సీత) చ. కదుకొని వేఁడి బొమ్మలు గ్రమ్మి పయింబయిఁ బర్వి భీతిమై। నదరుచు.....భాస్క. యుద్ధ. ౨3౮ఓ ప)" (సూ. రా. ని). కి.....। కడుకొని మాయ ట్లిడుములఁ। బడిన నరులు గలరె యెయిలు పరమముసీంద్రా. (ఆర. ౨ ఆ. ౮ ప). ఉ. దగ్గఱ మేదినీ పరివృఢ ప్రవరుఁడు (నై. ౮ ఆ, ౧౦౮). క. దగ్గఱ చనుదెంచి రాఁము తమ్ముని కర ముస్. (భాస్క.ఆర ౨ ఆ. 3౭౮). ఉ. డక్కెను రాజ్య మంచు నకటా యిటు తమ్ముని భాగ మిమ్మాక.....(ఉదో్. ౨ ఆ. ౫౨). "దెందము = డెందము. హృదయము = మనస్సు. ఉ.....విపు్ మాత్రుఁగా । దెందమునం దలంచితివొ దెప్పర మప్పని.....(దళా. ౨ ఆ. ౨౯.)" (సూ. రా. ని). "డంచు = దంచు. (√ - డంగు) స. క్రి. (ధాన్యాదులు రోఁకటితో) నలఁగఁగొట్టు.....సీ. పిండి పీఁచంబుగాఁ బృథివీధరంబులు డంతునే కాలదండమున నభవ. (కాశీ. ౭ ఆ. ౭౯)." (సూ. రా. ని) "డొంగ = దొంగ. వి. (√ డొంగు) చోరుఁడు - తస్కరుఁడు. గీ. డొంగవలె వచ్చి యిచ్చట డొంగి నా వ। దేమయా .....(వైజ ర ఆ. 3౬)" (సూ. రా. ని). "డొప్ప. దే. వి. దొప్పయొక్క రూపాంతరము. ఎ-గీ. డొప్పచెవులును గొగ్గిపండులును గలిగి (నైష. ౭ ఆ. ౯3) దంచన. దే. వి. పెద్దపిరంగి. ద్విపద. దంచనగుండ్లచేఁ దాఁకించి కడిమి । ముంచిన.....(రంగనా. యుద్ధ)" (శ-ర). సీ. డంచనంబులుఁ దద్దడంబులు నె త్తించి (ఉ. హరి. ౨ ఆ. ౯౨). ఈ డంచనశబ్దము (శ. ర-సూ. రా. ని.) రెండుకోశములందును సంగ్రహింపఁబడలేదు. క. పవనజుఁ డొక్కఁడె పెఱపాం । డ్రవులును సాత్యకియు హరియు డ్రాఁతురె యుగ్రా। హవమునఁ బ్రాణము.....(ద్రోణ. ర ఆ. ౨౦౮). చ.....పుచ్చికొం । టయును మదర్థముం గొనుట డాఁపక చెప్పితి నిక్క మింతయున్ (ఆను. ౫ ఆ. ౬ ప). "డాఁగు.....ళా. డాఁగెం బల్వాల పంకసీము బకజాలత్ర స్త పారీవముల్ (పారి ర ఆ. ౨౦)." (సూ. రా. ని). "చ.....కు । ద్ధనతర రాజ్యసంపదలు దాఁచక సర్వము నీకు నిచ్చితిన్. (హరిశ్చ. 3 ఆ)." (శ-ర). "దించు. దే. క్రి. దిగఁజేయు. ఎ-గీ.

తెగువ నాగ్రహబుద్ధియు దింపవైతి (భాస్క. యుద్ధ.)" (శ.ర). క.....బె।ట్టిద ముగఁ బెనఁగిరి చలంబు డింపక కడిమిన్. (విగా. ౩ ఆ. 3౪౮). 'త్రిమ్మరి = డిమ్మరి' అను వింతప్రయోగములు గలవు. "√త్రిమ్మరి. విణ. (త్రిమ్మరు) మిక్కిలి తిరుగువాఁడు.....ఉ. తెల్లరుఁగాఁగ గంధవహా త్రిమ్మరి వోట యెఱుంగరే జనుల్ (ఇందు. ౪ ఆ. ౫౭)" (సూ. రా. ని) క. వనితల పురుషులయెడఁ బు।ట్టిన యది వెల్లివిరి సేత డిమ్మరితనమె।ట్టి నికృష్టుండైనను.....(శాంతి. ౬ ఆ. ౨౦౮). సూ. రా. నిఘంటువున "డిమ్మరి = దిమ్మరి. విణ" అని వ్రాయఁబడెనేకాని దిమ్మరి శబ్దము చూపఁబడలేదు.

అడం గ్వాదుల డాకు ణకారంబు విభాష నగు. ౧౩.

అడఁగు = అణఁగు. అడఁగు - కడఁగు - చిల్లాడము - తడగము - నాఁడెము - పోఁడి - మిడుఁగు - వడఁకు - మిడుగుఱు - ఇత్యాదుల డంగ్వాదులు.

దక్కు-లోనగువాని దాకు డకారంబు విభాష నగు. ౧౪.

బాలవ్యాకరణ వివరణము. ౩౮౪ విష.

దక్కు - డక్కు. దక్కు - దగ్గఱు - దాఁగు - దాలి - దిగు - డిగ్గియ - దూయు - దెందము - దెప్పరము - దెప్ప - దొంగ - దొప్ప - ఇత్యాదులు.

జూదాదుల దాకు జకారంబు విభాష నగు. ౧౫.

జూదము = జూజము. అవుదు - జవాది - జాది - జాదు - విరవాది.

సంజీవని. ౩౮౪ విష:—౧౩ సూ. వ్యాఖ్య:—అడంగ్వాదులలోని డకారమునకు వైకల్పికముగా ణకారాదేశమగును. అడఁగు = అణఁగు = నమ్రమగు - తగ్గు - ఉపశమిల్లు. కడఁగు = కణఁగు = యత్నించు. "చిల్లాడము = చిల్లాణము = వక్రశీర్షము = ఖాకు. క. భిల్లుఁ డొకఁడు.....వైఁబడు పులి..... బెడిదపుఁ। జిల్లాణము కొలఁది గ్రుచ్చి చీరెం గేరెన్. (చంద్రా. ౩ ఆ. ౮౯)" (సూ. రా. ని). "తడగము = తణగము=ఎద్దువిరాఁదనుంచి నీళ్ళు తెచ్చెడి తోలుసంచి. పక్కాలి. ద్విపద. ఒడలి చీర నెఱుంగ కుదరంబు పెద్ద। తడగంబు గతిఁ దోఁప... (ద్వి. హరిశ్చం. ఉ. ౧౯౫౬ పు.)" (సూ. రా. ని). (రూ. తడగాము) "నాఁడెము- (ఇది సబిందుకముగ శ. ర. నిఘంటువునఁ జూపఁబడెను.) నాఁకెము = ౧. శ్రేష్ఠమైనది. ౨. శుద్ధ దీనారము. (ముద్రింపఁబడిన రాగి వెండి బంగారముల బిల్ల అని. శ. ర)."

(సూ. రా. ని). "మిడుఁగు దే-వి. మిణుఁగు = మిడుఁగుఱుఁ బురుగు. "మింట మిడుఁగుల్ దట్టంబుగాఁ బర్వ్. భాగ. ౧౦. స్కం. ఉ. (దీనికిఁ బ్రయోగాంతరము కానఁబడదు)" (శ. ర). "వడఁకు = వణఁకు = కంపించు - కంపము. క. గణపాదని హతిచేతను । వణఁకి గిరుల్ తరులతోడ వసుధం బడియెన్. (వీర. ౪ ఆ.)" (శ. ర). "మిడుఁగురు దే-వి. మిణుఁగురు ౧. అగ్నికణము..... ౨. మిణుఁగురుఱుఁ బురుగు." (శ. ర).

౧౪ సూ. వ్యాఖ్య:—దక్కు మొదలగు శబ్దముల దకారమునకు వైకల్పికముగ డకారాదేశంబగును. ఉదా:—దక్కు = డక్కు = లభించు - వశమగు. "దగ్గఱు = డగ్గఱు = సమీపించు. గీ. దగ్గఱె ముహూర్తవేళ యో దశరథేంద్ర (రామా. ౪ ఆ. ౧౧౪)." (సూ. రా. ని). "డగ్గఱ = దగ్గఱ..... (సమీపస్థలము) ఉ. డగ్గఱ నేదినీ పరిసృష్ట ప్రవరుఁడు.....(నై. ౮ ఆ. ౧౦౨)" (సూ. రా. ని). డాఁగు = డాఁగు = మఱుఁగుపడు. తిరోహితమగు. "డాకలి = డాకలి. దే - వి. (డాయి+కలు) కాఁచి పాగఁగొట్టెడు ఇసుము బంగారు లోనగు వానికి డోఁతగా క్రింద నుంచెడు ఇసుప ముద్ర లోనగునది = నిధూతిక. 'డాకటి మీఁదఁ బెట్టి బెడిదంబుగ సంపెటవేయ' (రత్నపరీక్ష)" (శ. ర) (రూ - డాగలి). బా. గు. ప్రవ్యాఖ్యాకర్తయు బా - సా - పే వ్యాఖ్యాతయు దీనిని సఖండముగా నుదాహరించిరి. "డాఁగు - డాకలి - దిగు....." (బా - గు - ప్ర. ద్వి-ము. ౪౬౫ పుట). (బా - సా - పే. ౫౧౬ పుట). బాలవ్యాకరణ ప్రథమ ద్వితీయ ముద్రణములందును తర్వాతఁ గొన్ని ముద్రణములందును "డాకలి" అని యిది నిర్బిందువుగానే చూపఁబడెను. "డాకలి = డాకలి - డాకల్లు² - డాగలి - వి - బొ. (డాయి+కలు². శ. ర). (డాఁకలి అని. చి. ని)". (సూ. రా. ని). ఈ సూ. రా. నిఘంటు వివరణమునుబట్టి (చి. ని = చిన్నయసూరి నిఘంటువు. వ్రాతది) చిన్నయసూరి తన నిఘంటువున దీనిని సబిందుకముగా వ్రాసియుఁ దర్వాతఁ దన యా యభిప్రాయమును మార్చుకొని బాలవ్యాకరణమున నిట్లు నిర్బిందుకముగా దీని నుదాహరించెనని గ్రహింపనగును. గుప్తార్థ ప్రకాశికావ్యాఖ్యాత చిన్నయ సూరి నిఘంటువును జూచి కావలయు నాతఁడు మార్చుకొన్న విషయమును వివేకింపక దీనిని సబిందుకముగా నుదాహరించెనా యని యాలోచింపవలసియున్నది. గుప్తార్థ ప్రకాశికకుఁ దర్వాతి బాలవ్యాకరణ ముద్రణములలో నిది సబిందుకముగానె యుదాహరింపఁబడుచున్నది. బా. గు. ప్ర. వ్యాఖ్యను స్వీకరించి వ్రాయుట బా - సా - పే. వ్యాఖ్యాత కలవాటె కదా. దిగు = డిగు = అవరోహించు.

(రూ - దిగ్గు = డిగ్గు). చ. డిగకుఁడు వాహనంబులు కడ్డిందిగంటిమి గోలుపోవ .....(ద్రోణ. 3 ఆ. 3౮౧ ప). దిగ్గి(గి)ను = డిగ్గి ను=డిగియు. వి. (√దిగ్గు1). (సం. దీర్ఘికా. ప్రా. దిఘి ఆ.) నడబావి. ఉ. దిగ్గిను నంచతూఁడుగొని తీరవ నేకుపు వంక మీఁదుగా । ..... (ఆము. ౫ ఆ ౧౩౨). గీ. దేవ నిర్మితమైనట్టి దిగ్గియఁ గని । దిగ్గి యగణితవిభవముల్ తేజరిలఁగ (సారంగ. ౧ ఆ. ౧౧౨)". (సూ. రా. ని). (మూలమున గణమును బఱించునపుడు. 'డిగ్గియ' అని పడుట ముద్రణ ప్రమాదకృతము). "దూయు = డూయు = దుయ్యు = డుయ్యు - స. క్రి. ౧ (ఓఱసుండి కత్తి)లాగు - పైకితీయు..... 3 (చింత మొదలగు చెట్ల ఆకులను గుప్పిటిపట్టులతో ఒక్కసారిగా కోయు. ళా. దూయంబొచ్చె మరుండు లేఁజిగురు గత్తుల్.....(నిరం. ౨ ఆ. ౧౦3)." (సూ. రా. ని). దెందము = డొందము = హృదయము. "దెప్పరము = డెప్పరము. వి - ఆపద. ఆధిక్యము - దుష్టవచనము - అధికము. ఉ. దిగ్గన వచ్చె శంకరుఁడు దెప్పరమైన వడిం జెనుర్చు చున్. (హర. ౧ ఆ. ౨౧) చ. పరమ పతివ్రతన్.....దె । ప్పరములు వల్కఁగాఁ।దగునె...(సభా. ౨ ఆ. ౨౫౫)" (సూ. రా. ని). చ...బె । ట్టి దుఁడగు కారవేంద్రునకు డెప్పర మయ్యెడు భంగిఁ జేర్చెదన్. (ద్రోణ. ౨ ఆ. ౧౧) దెప్పు= డెప్పు = నిందించు = మర్మోద్ఘాటనముచేయు. దొంగ = డొంగ = చోరుఁడు. దొప్ప = డొప్ప = దొన్నె. పత్రచషకము.

౨౧ సూ. వ్యాఖ్య:—జూదము మొదలగు శబ్దముల దకారమునకు జకారాదేశ మగును. ఈవిషయము నథర్వణుఁడు వచింపలేదు. సూత్రిగా రుపదేశించినది. జూదము = జూజము = ద్యూత శబ్దభవము. "తే. గీ. దొమ్మరుల వీడొ పల్లి కూటమ్మొ మయిల । సంతొ బె స్తల సాలొ జూజుంపుగట్టొ । రచ్చకొట్టంబొ తన మందిరంబు సీకు । (బవాం. ౫ ఆ. ౩౦౬)" (సూ. రా. ని). క. జూద్రపు సిరి యాస పడం । గాదని విపురుండు సెప్పఁగా.....(ఉద్యో. ౧ ఆ. 3౧౬). "అవుసు = అవుజు = బురద పంకము. జలయంత్ర దీర్ఘిక. నీటికాలువ. వలిమించు క్రొమ్మంచు టాదు లీది యీఁది (మనుచ. 3 ఆ. ౨౮)" (సూ. రా. ని). జేవాది = జేవాజి = (జేవ్వాది = జేవ్వాజి. రూ) జవాది శబ్దభవము. "శ్లో. జవాదిసీలం సుస్నిగ్ధ । మీషత్పీతం సుగన్ధిదమ్. (రా. ని. చందనాది వర్గువ్ర. ౭౨.) క. అగురు సితాభ్రజవాదీ । మృగమద చందన హిమాంబు మిళితంబై.....(రసిక. ౧ ఆ. ౭3) ....." (సూ. రా. ని. జవాదిశబ్దమునొద్ద). "జోది = జోజి = వి. (సం. జాతిః. ప్రా - క - జాడి.) జాజి - జాతిలత - జాతిపుష్పము.....

ఉ. జాదలు సూదులంచు దెలిచల్వలు చిల్వ లటంచుఁ గప్రపున్ । వేదులు.....
(అహల్యా. 3 ఆ. 63) "జోది = జోది. వి. జాతిలత - జాతిపుష్పము.....
క. జాజుల పొట్లము విప్పిన । యోజఁ గవిత్వంబు వెలయకుండిన సభలన్ । బూదిం
తురె.....(రుక్మా. పీఠి. 36)." "జాదు = జాజు - రక్తవర్ణము. ఎఱుపురంగు.
గైరికాదిధాతువు. పొడిమగఁ జాంచు కొడిగె నంటిన జాతి, రేజోతి జాగోడ
జాజుటాకు (ఘటికా. 3 ఆ. 66)" (సూ. రా. ని. జోజో శబ్దమునొద్ద). విరవాది =
విరవాజి = విరజోజి = నవమూలిక. "విరవాజి. ద్వ-వి. విరజాఁబియొక్క రూపాం
తరము. రగడ. మితిలేనితేనె నామెతఁజెసె విరవాది । యితర లతికల మురగి యేగు
నది వరవాది. (స్వా. 3 ఆ.)" (శ. ర.)

బా - ప్రకీ - లోని. 66 సూత్రమునకు 310 III విషయమునందును 62-63-64-30 సూత్రములకు 310 XI విషయమునందును, 33 సూత్రమునకు 307 I విషయమునందును, 33 సూత్రంబునకు 30 IV విషయమునందును, 36 - 39 సూత్రంబులకు 36 VII విషయమునందును మూలోదాహృతియు వ్యాఖ్యానము జేయఁబడెను.

ఇది ప్రకీర్ణకపరిచ్ఛేదము

శ్లో. శ్రీస్తనాశ్లిష్ట కస్తూరీ । కుఙ్కుమాంకితతోరసే ।
పఙ్కజాక్షాయ నాథాయ । వేంకటేశాయ మఙ్గళమ్.

వ్యాఖ్య:—దీనిచే సూరి గ్రంథాంత మంగళాచరణమును జేయుచున్నాఁడు. అర్థము, స్పష్టము. ఇంతతోఁ బ్రకీర్ణపరిచ్ఛేదము ముగిసెనని యర్థము.

బాలప్రకీర్ణక-39 సూత్రంబున "తక్కుంగల విశేషంబుల నార్యవ్యవహారంబులం దెలియుట శ్రేయంబు" అని సూరిగా రుపదేశించిరి. కావునఁ బ్రౌఢ వ్యాకరణములోని వాక్య పరిచ్ఛేదపు విశేషవిషయములను మఱికొన్ని వింత వాక్యముల విశేషములను నిట విశదపఱుచుచున్న వాఁడను.

వాక్యం స్యా దోగ్యతాకాంక్షా । ఽసత్తియుక్తఃపదోచ్చయః (సాహి- ద. 3 పరి 8 కా).
యోగ్యతా పదార్థానాం పరస్పరసంబన్ధే బాధాభావః.
సాహిత్యదర్పణము. పదోచ్చయస్య ఏతదభావేపి వాక్యత్వే వహ్నినా
36వ విషయము. సిఞ్చతీత్యపి వాక్యం స్యాత్. ఆకాంక్షా ప్రతీతి
పర్యవసాన విరహః - స చ శ్రోతు ర్జిజ్ఞాసాస్వరూపః.

నిరాకాంక్షస్య వాక్యత్వే గౌ ర్వాహ్వీ పురుషో హస్తీ త్యాదీనామపి వాక్యత్వం స్యాత్. ఆసత్తి ర్బుద్ధ్యవిచ్ఛేదః బుద్ధి విచ్ఛేదేపి వాక్యత్వే ఇదానీ ముచ్చరితస్య దేవదత్తశబ్దస్య దినాన్తరోచ్చరితేన గచ్ఛతీతి పదేన సంగతిః స్యాత్.

కల్పతరువు. 3వ శి విషయము:—సర్వజ్ఞపంక్తులలె ప్రౌఢవ్యాకరణమున నీ క్రింది రీతిని సంగ్రహింపబడెను. "౧. సూ. వాక్యము నా యోగ్యతాకాంక్షాసహితం బగు నర్థము గల యాసత్తి యుక్తమగు పద సముదాయంబు. యోగ్యత యనఁగాఁ బదార్థములకుఁ బరస్పర సంబంధంబునందు బాధ గలుగకుండుట. ఆకాంక్ష యనఁగా నిలుపుదల లేక పయింబయిఁ బోయెడి పదార్థములమీఁది యాదరము. అది వినువారికిఁ దెలిసికొనవలయు ననెడి యపేక్షారూప మయినది. ఆసత్తి యనఁగాఁ బదము లచేరిక....." (ప్రౌఢ. వాక్య. ౧ సూ) వాక్యగత పదములకు యోగ్యతలేనిచో "అగ్నిచేఁ దడుపుచున్నాఁడు" అనురీతి గలవానికిని వాక్యత్వము కల్గవలసి వచ్చును. ఆకాంక్ష లేనిచో "గోవు - అశ్వము - పురుషుఁడు - గజము" అనురీతి పదసముదాయము వాక్యమునిపించుకొనవలసివచ్చును. ఆసత్తిలేనిచో నిపుడు పల్కిన దేవదత్తుడనుశబ్దము దినాంతరమునఁ బల్కిన 'వెళ్లుచున్నాఁడు' అను శబ్దముతో నన్వయింపవలసి వచ్చును.

వాచకమనియు లక్షకమనియు వ్యంజకమనియుఁ బదములు మూఁడువిధములు. వానియర్థములు వరుసఁగా వాచ్యము - లక్ష్యము - వ్యంగ్యము నని మూఁడువిధములు. వాచకాది త్రితయమునందు వరుసగా "అభిధ - లక్షణ - వ్యంజ" అని మూఁడు శక్తులు గలవు. వాచకశబ్దమునుండి యభిధాశక్తిచేఁ దోఁచు నర్థము వాచ్యార్థ మనఁబడును. అట్లె - లక్షకశబ్దమునుండి దానియందలి లక్షణాశక్తిచేఁ గల్గు నర్థము లక్ష్యార్థ మనఁబడును. ఈరీతినె వ్యంజకశబ్దమునుండి దాని యందలి వ్యంజనాశక్తిచేఁ దోఁచు నర్థము వ్యంగ్యార్థ మనిపించుకొనును వ్యాకరణకోశవ్యవహారాదులచేతను ప్రకరణాదులచేతను వాచ్యార్థము బోధ్య మగును. ఉదా:—రాముఁడు సీతను పెండ్లాడెను. మొ. ఈ వాచ్యార్థమును ముఖ్యార్థమనియుఁ బెప్పనగును. ఇట్టి వాచ్యార్థము చెప్పినచో బాధ కల్గునపుడు దానిని సంబంధించిన యబాధితమగు నర్థము లక్ష్యార్థ మనిపించుకొనును. (గఙ్గాయాం ఘోషః)= "గంగయందు గొల్లపల్లె గలదు." అను వాక్యమున వాచ్యార్థముచొప్పున గంగాప్రవాహములో గొల్లపల్లె యుండుట యసంభవ మనెడి యనుపపత్తి గల్గి ముఖ్యార్థ

ర్థము బాధిత మగుచున్నది. అట్టియెడ గంగయం దనుశబ్దమునకు గంగాతీరమందనను నబాధితార్థమును జెప్పవలయును. అట్టియెడ గంగయం దను దాని వాచ్యార్థము గంగాప్రవాహము. అట్టి యర్థము గంగయం దను శబ్దము నందలి యభిధాశక్తిచే వాచ్య మగుచున్నది. కావున నాశబ్దము వాచకము. ఇంక నచట గంగయం దనుశబ్ద మునకుఁ జెప్పిన గంగాతీరము దను నర్థము లక్ష్యార్థము. ఆ శబ్దమునందలి లక్షణా శక్తిచే నట్టి యర్థము లభించుచున్నది గాన నా శబ్ద మాయర్థమునకు లక్షకము. ఇట్టి లక్ష్యార్థము నపేక్షించురీతిగా నేల ప్రయోగింపవలెనని శంకింపరాదు. ఇట్టి యర్థము చెప్పరాపు డా గొల్లపల్లె గంగ కత్యంతసమీపస్థమై యున్నదనియు నక్కా రణమున నది శీతత్వ పావనత్వములతో నలరుచున్నదనియు నర్థములు వ్యంగ్య ములగుచున్నవి. వ్యంగ్యార్థము నిచ్చు శబ్దములు వ్యంజకములు. అట్టి వ్యంజకశబ్ద ములందలి వ్యంజనాశక్తిచే దోఁచు నర్థము వ్యంగ్యార్థ మనిపించుకొనును.

రాఘవ పాండవీయాది ద్వ్యర్థి కావ్యములందలి రెండర్థములును శ్లేషార్థ ములె. అందొకటియు వ్యంగ్యము కానేరదు. రెండర్థములును నుద్దిష్టములె యగు టచేత స్ఫురణ విషయమున నవి సమానబలము గల్గి యుండును. వ్యంగ్యార్థ మట్టిది కాదు. ప్రకరణాదివశమున నొకయర్థము వాచ్యమైనపిదపఁ దోఁచునది వ్యంగ్యా ర్థము. ఒక రాజును వర్ణించునపుడు రాజపరమగు నర్థమే కాక యందు విష్ణ్వాదిపర మగు నర్థాంతరమును నున్నయెడల నందు రాజ పరార్థము ప్రకరణవశమున ముందుగాఁదోఁచును గాన నది వాచ్యార్థము. తర్వాత స్ఫురించు విష్ణ్వాది పర మగు నర్థము వ్యంగ్యార్థము.

ప్ర యోగ:—అట్టియెడఁ గద్రునయు వినతయు.....డిద్యానవనంబునుం బోలె బహు విద్వజ్జనలక్షణాలంకృతంబైనవాని, నాటక ప్రయోగంబుఁబోలె ఘన రస పాత్రశోభితరంగ రమ్యంబైనదాని దివంబునుంబోలె నపిమకరధరితంబైన దాని.....మహోదధిం గనిరి. (ఆది. ౨ ఆ. ౭౭ గద్యము). ఇందు మహోదధి యుద్యానవనమువలెను నాటక ప్రయోగంబువలెను దివమువలెను నున్నదని యుపమించుటలో సమానధర్మములగు విశేషణములు మహోదధి పరముగాను నుద్యానవనాది పరముగాను నర్థద్వయము గలవగుచున్నవి. అట్టి శబ్దశ్లేషముతో నొప్పు నర్థద్వయమును వాచ్యార్థములె యనఁదగును. స్ఫురణవిషయమున ద్వివిధ ములగు నర్థములున సమానబలము గలవె యగుటచే నందొకయర్థము వాచ్యము వేఱొకటి వ్యంగ్యము ననుటకు వలనుపడదు. సముద్రపరమగు నర్థము ప్రకృత మును, నుద్యానవనాది పరార్థము లప్రకృతములు నగుటచేత నిందుఁ బ్రకృతాప్ర

కృత శ్లేష మనఁగా నుభయశ్లేష మండరు. ఉపమాశ్లేషాలంకారముల కేక వాచకాను ప్రవేశ సంకరమని కొందఱు యాశయము. శ్లేషోపమల కంగాంగిభావసంకరమని మఱికొంద ఱాలంకారికుల యాశయము. ఇట్లు వ్యంగ్యమునకును శ్లేషమునకును నంతటను భేదము నరయునది.

కల్పతరువు. 3రా. విమ:—"విషయబోధకము వాక్యము". "ఉద్దేశ్య విధేయభిన్నంబు విషయంబు." (ప్రౌఢ. వాక్య. ౫. సూ.) అని సూత్రించి త్రిలింగ లక్షణశేషకర్త యీక్రిందిరీతిని వివరించెను. "విషయ ముద్దేశ్యవిధేయములతోఁ గూడినది. అనఁగా విషయమునం దుద్దేశ్యము విధేయము నని రెండు గలవని యర్థము. ఉద్దేశించి చెప్పఁదగినది యుద్దేశ్యము. మీఁదఁ దెలియఁదగినది విధేయము. ఉద్దేశ్యము వక్తృశ్రోతల కుభయులకును దెలిఁయును. విధేయము వక్తకు మాత్రము తెలియును." (ప్రౌఢ. వాక్య. ఓ. సూ. వివరణము.) ఉదా:—'పర్వతము వహ్నిమంతము' అనుచోఁ బర్వత ముద్దేశ్యము. 'వహ్నిమంతము' అనునది విధేయము. పర్వతము వక్తృశ్రోతల కిద్దఱికిని దెలిసినది. అందు వహ్నిగలదనుట వక్త చెప్పువఱకును శ్రోతకుఁ దెలియదు. మహాత్ముఁడగు రాముఁడు దుర్మార్గుఁడగు రావణుని వధించెను' అనుచో 'మహాత్ముఁడగు రాముఁడు' అనునది యుద్దేశ్యము. "దుష్టుఁడగు రావణుని వధించెను" అను భాగము విధేయాంశము. "నీవు రానేల" అనుచో - నీవురాన్ = నీవు వచ్చుట = ఉద్దేశ్యము, ఏల విధేయము. ఇట్లె వాక్యమును రెండుభాగములుగ విభాగించుకొనవలెను.

"అనేక కర్తృక క్రియకు సమీప కర్తయొక్క లింగవచనంబు లగు. ఉదా:—క. ఏవాని బంధుమిత్రులు । జీవధనంబులును డప్పిఁ జెందుదు రృశునిం । గా వాని నెన్నఁగాఁ దగు । .....(భార. శాంతి. ౧ ఆ. ౫౩ ప). క. సుర గంధర్వ ప్రభృతులు । ధరణీ శైలాపగాబ్ధి ధాత్రీజాదల్ । నరవర నీకేయపకృతి । నరయఁగఁ గావించె. (భాస్క - రా. ఆర-కాం. ౨ ఆ). తదసేనలు వారును విశ్రమించిరి. (ఉ. హరి. ర ఆ) వ. భూతంబులు దేవాసురులు వినాశగతులు కారె. (భాస్క - రా. ఆర - కాం. ౨ ఆ) మొ." (ప్రౌఢ-వాక్య. ౧౫ సూ. వివృతి). లిక్క యజ్వ స్థలాంతరమునందును నిట్టి ప్రయోగమును జేసెను. తే. గీ. ధరణియును ఋక్షములుఁ బరాశరుఁడు గోస । మూహాములు వత్సములు గౌతముండుఁ గపులుఁ । దోయధియు నింత పుణ్యంబు సేయునే జ । నంబు భాగ్యంబు నభివర్ణనమునఁ కెక్కె (శాంతి. ౨. ఆ. ౯౨. ప.) ఇందుఁ గర్తృబహుత్వ మున్నను గర్తలలో మహాద్యాచకము లున్నను సమీపకర్తృవాచకమగు "తోయధి" అను దానికి

సరిగనె క్రియయొక్క లింగవచనములు ప్రయుక్తములయినవని యెఱుంగునది. కర్తృవాచకము లెల్లఁ బ్రథమపురుషమునం దున్నపుడే యీసూత్రము వర్తిల్లును. అస్మ ద్యుష్మ దన్యతరము కర్తలలో నున్నపుడు భా. కార. 3క సూత్రముచొప్పున నట్టి యుష్మ దస్మ త్కర్తృకత్వమున కనుకూలమగనె క్రియ ప్రయుక్తము కావల యును. విశేషములు 3౫౦ విషయమున వివరింపఁబడెను. పునరుక్తమగునని యిట మరల వివరింపఁబడలేదు.

కల్పతరువు. 3వ౭. విష:—ప్రకృతులు పదత్వము నంది వాక్యమునఁ బ్రయుక్తములు కావలయును. "అపదం న ప్రయుఞ్జీత" "న కేవలా ప్రకృతిః ప్రయోక్తవ్యా, నాపి ప్రత్యయాః" అను నభియుక్తోక్తుల చొప్పున వాక్యమందు పదములు మాత్రమె ప్రయోగార్హము లగును. కావుననే కదా "వాక్యం స్యా దోగ్యతాకాం క్షాసత్తి యుక్తః పదోచ్చయాః" అను వాక్యలక్షణము వెలయుచున్నది.

వాక్యమునందలి పదము లన్వయయోగ్యతగు వరుసతో నుండుటయె సహజము. కాని ఛందోనురోధమునఁ బద్యములందు వాక్య గత పదములు ప్రకృతార్థ ప్రకాశభంగము కాకుండ వ్యత్యస్తముగా నుండుటయు దుష్టము కాదు. ఈవిషయమునే ౬౬౫ విషయమున "వ్యవధానం చ సాధు స్యా దిత్యాదివచనము వక్ష్యమాణించుచున్నది. అట్లె యేపద్యమున కాపద్యమునందె యన్వయ పరిసమాప్తి యగుచుండుట యనుకూలమెకాని ఛందోనురోధమున ననేక పద్యములం దేకాన్వయముండుటయు దుష్టము కాదని ౬౬౫ విషయమునందె "క్వచిత్ కులక సంబన్ధో। ప్యత్ర నాపిత కృద్భవేత్" అను చొప్పున నధర్వణుఁ డుపదేశించి యున్నాఁడు. ఇవ్విషయములో వాక్య పరిచ్ఛేదమునందె యుండఁ దగినవయ్యును గారక పరిచ్ఛేదముందలి ప్రసక్తిచే ౬౬౫ విషయమున వివరింపఁబడినవి. కాన ౬౬౫ - ౬౬౫ I విషయములెల్ల నిచట ముందుగాఁ బరిశీలింపవలయును. ఈ ౬౬౫ విషయమునందె వాక్యమునం దావశ్యకములగు పదములు కొన్ని గమ్యమానములగుచు నప్రయుక్తములు కావచ్చుననియు నట్టివి యథార్థాహృతము లగుటయుఁ బ్రయోగదృష్టము లగుచున్నదనియు విశదీకరింపఁబడెను.

కల్పతరు. 3వ౮ విష:—ఆచార్యదండి కావ్యాదర్శమునందుఁ గవితారీతికిఁ బ్రాణము లనఁదగు కావ్యగుణముల నుపదేశించుట మూలముగాఁ గొని వాక్య స్వరూపమును నిరూపించి యున్నాఁడు. "శ్లేషః ప్రసాదః సమతా। మాధుర్యం సుకుమారతా । అర్థవ్యక్తి రుదారత్వ । మోజః కాన్తి సమాధయః." (కావ్యా. ౧ పరి. ౪౧.) అని ప్రాణదశకమును వివరించెను. ౧. శ్లేషము = వాక్య

గత పదబంధము శైథిల్యము లేనిదయి యుండవలయును. 3. ప్రసాదము=శుష్కేంధనము చుర చుర నంటుకొను నట్లు సంకేతిత సుప్రసిద్ధ పద ఘటితమై వాక్యము సులభార్థ బోధకమై యుండవలయును. గౌడీరీతిలో నిట్టి నియమము లేదు. (చూ. ౧ IX. విమ. ౧ X. విమ). 3. సమత - పదబంధమందును నర్థవిషయను నందును బ్రక్రమ భంగాది వైషమ్య ముండ రాదు. ౪. మాధుర్యము = వాక్యార్థము రసప్రచురమై యుండవలయును. మధురం రసవద్వాచి। వస్తుస్థ్యపి రసస్థితిః। యేన మాద్యన్తి కవయః। మధుసేవ మధువ్రతాః" (కావ్యా. ౧ పరి. శి౧.) ౫. సుకుమారత=పదబంధ ముచ్చారణ సౌకుమార్యము గలిగి నుండవలయును. రౌద్రాది రస సందర్భములం దిట్టి నియమ ముండ రాదని గౌడుల యాశయము. ౬. అర్థవ్యక్తి = వివక్షితార్థబోధన హేతువుగ వాక్యగతపదము లన్యూనానతిరిక్తముగ నుండవలయును. ౭. ఉదారత = వివక్షితార్థ ప్రకాశనమునఁ బ్రౌఢిరు యుండవలయును. ౮. ఓజము = దీర్ఘసమాసములు - గాఢబంధము - రౌద్రాది రస సందర్భమున నుండవలయును. ఇట్టి రచన గద్యమునందె యుండనగును గాని పద్యములం దుండ రాదనియు రౌద్రాదులం దర్థదీప్తి యుండుట యుక్తమనియు వైదర్భుల యాశయము. గద్యపద్యములు రెంటను నర్థదీప్తియు గాఢబంధ దీర్ఘసమాసములును నుండవలెనని గౌడుల యాశయము. ఉదా:—అర్థదీప్తి - మృదుబంధము:— క. తడఁబడ నేసియు వైచియుఁ। బొడిచియు వివిధాస్త్ర శస్త్రముల నుద్ధతులై। కడుకొని యుద్ధము సేసిరి। గడిమి మెయిఁ బిబుధవరులు గరుడునితోడన్. (ఆది. ౨ ఆ. ౬౫). ఖా. కర్ణుండుఁ బిజయుండు నొండొరులఁ జుల్కఁ దాకి చాపంబు లా। కర్ణాంతంబులుగా వడిం దిగిచి యుగ్రక్రోధులై యేసి రా। పూర్ణం బయ్యెఁ దదీయబాణ తతినంభోభృత్పథంబెల్ల నా। స్తీర్ణంబయ్యె ధరిత్రియెల్ల నవిసెఁ దిక్చక్రమెల్ల న్వడిన్. (ఆది. ౭ ఆ. ౧౯౮). మొ.

౯. కాంతి:—అసంభవాతిశయోక్తి కాకుండ సంభావ్యము లగు నతిశయోక్తు లుండవలయును. ఈవిషయమును నాచార్యదండి యిట్లింది రీతిని వివరించెను. "కాన్తం సర్వజగద్గ్రాహ్యం। లోకీకా స్థానతిక్రమాత్.....
.....అనయో రనవద్యత్వే। స్తనయో ర్జృమ్భమాణయోః। అవకాశో నపర్యాప్త। స్తవభావాం లతాన్తరే। ఇతి సంభావ్య మేవైతత్। విశేషాఖ్యాన సంస్కృతమ్। కాన్తంభవతి సర్వస్య। లోకయాత్రానువర్తినః।.....
అల్పం నిర్మిత మాకాశే। మనాలోచ్యైవ వేధసా। ఇద మేవంవిధం భావి। భవత్యాః

స్తన జృంభణమ్ । ఇద మత్యుక్తి రిత్యుక్త । మేత ద్గ్రాడోపలాలితమ్." (కావ్యా దర్శము. ౧ పరి. వాశి. ౮౭-౮౮. ౯౧-౯౨-శ్లో). అసంభవముశాని యతిశయోక్తియే సర్వాలంకారమూల మని యాలంకారికుల యాశయము. "కస్మా త్ప్రతిశయ స్యోక్తి । రిత్యనవ్యర్థ విచారణాత్ । ప్రాయే ణామీ అలఙ్కారా । భిన్నా నాతిశ యోక్తిః." (కావ్యానర్గ వ్యాఖ్య. ౨౨౦ కారి. వ్యా). లోకసీమానువర్తి యగు నతిశయోక్త్యలంకారము దండ్యాచార్యుడీ క్రిందిరీతిని బ్రశంసించెను. "వివక్షా యా విశేషస్య । లోకసీమానువర్తినీ । అసా వతిశయోక్తిః స్యా । ద లఙ్కారో త్తమా యథా । .....అలఙ్కా రాన్తరాణా మ । ప్యేక మూహ్యః పరాయమ్ । వాగీశ మహితా ముక్తి । మిమా మతిశయాహ్వయామ్. (కావ్యాద. ౨ పరి. అతిశయోక్తి చక్రము. ౨౧౪-౨౨౦ శ్లో).

౧౦. సమాధిః—వ్యంగ్య ప్రయోజనికములగు గౌణోక్తులు విలసిల్ల వలయును. ఉదా:—చ. అతిరుచి రాగతుండయిన యాతనికిన్ హృదయ ప్రమో ద మా ! తతముగ నవ్వనంబున లతాలలనల్ మృగులానిలాపవ । ర్జిత కుసుమా ష్టకాఖ్యలు సేయలువెట్టిన యట్టి రైరి సం । పత దలినీనినాదమృగుభాషల దీనన లొప్ప నిచ్చుచున్. (ఆశ్వా. ౪ ఆ. ౧౭). (శాకుంతలా పరిగ్రహము సంభవింపనున్న సందర్భమునందలి దుష్యంత తపోవన ప్రవేశమును వర్ణించు నీపద్యరత్నమున కిదియె సాటి). ఇంకలి లతలయందలి లలనాధర్మ వర్ణనము గౌణవృత్తి నాశ్రయించి యున్నది. అర్థాచీనపద్ధతి:—సీ. గగన కల్లోలినీ కల్లోలమాలికా హాల్లీసకములతో నవధులించి । చరమ సంధ్యాకాల సంపుల్ల మల్లికా స్తబక పంక్తులతోడ సరసమాడి । శరదాగమారంభ సంపూర్ణ పూర్ణిమా , విమల చంద్రికలతో వియ్యమంది । బిసరు హాసన వధూపృథుపయోధర భారహారపల్లరులతో ననఁగి పెనఁగి । తే-గీ. వెలయు నెవ్వాని యభిరామ విమలకీర్తి । .....(నైష-ఆశ్వా. ౩౭ ప).

కల్పతరు. 3వ విమ:—కావ్యపద్ధతికి ముఖ్యప్రాణుగు నర్థవ్యక్తి గుణ మత్కావ్యవశక్యము గానఁ బునరుక్తులును వ్యర్థపదములు నపుష్టార్థములును గావ్య మునం దెంతమాత్రమును నుండరాదు. అట్లయిననను ఛందో యతిప్రాసానురోధ మున నట్టివి సహృదయచేత స్వుఖావహమగు రీతిని నిల్పఁదగునని యథర్వణుఁ డీక్రిందిరీతిని వివరించుచున్నాఁడు.

నన్వసూ అపుష్టార్థోపి సాధుః స్యా । ద్యది చేత స్సుఖావహః
థర్వణీయము. (విక్ర. అజం. ౯౪ కా. అవో. ౩౭౨ పుట.)
3వ విషయము. ఉక్తస్య పునరుక్తిః స్యా । త్క్వచి ద్గ్రాహ్యార్థ ప్రదర్శనే.

(విక్ర. అహో. ర్ఘర పుట.) ప్రసిద్ధా స్యా ద్విశేషస్య। పునరుక్తి ర్న దోషకృత్. (విక్ర. క్రియా. 3ర కా. అహో. ౫౧౧ పుట).

కల్పతరువు. 3ర్ఘ విష:—అపుష్టార్థోఽపి = అర్థపోషణములేని శబ్దముల ప్రయోగము సైతము, చేతస్సుఖాసహోయది = పండితకవీంద్రుల హృదయమునకు సుఖావహముగఁ దోఁచునపుడు, సాధుఃస్యాత్ = ప్రయోగార్హమే యగును. ఇచటఁ అపుష్టార్థ మనుగది, ద్వితీయ పునరుక్తులకు నుపలక్షణము.

ఉ. శారదరాత్రు లుజ్జ్వల లసత్తరతారక హారపంక్తులం। జారుతరంబులయ్యె వికసన్నవకైరవ గంధబంధురో। దారసమీర సోదరముఁ దాల్చి సుధాంశుని కీర్యమాణ క। ర్పూరపరాగ పాండురుచి పూరములం బరిపూరితంబులై (ఆర. ర ఆ.'౧౪౫) ఇందుఁ దారకల విశేషణములలో 'ఉజ్జ్వల' అనునది చాలియుండును గాన 'లసత్తర' అను విశేషణశబ్దము భట్టారకహితమై పునరుక్తముగఁ బ్రయోగింపఁబడెను. అట్లె గంధబంధురోదార సమీర మనునపుడు "ఉదార" శబ్దము సత్కవిచేతో హితమగుచుఁ బునరుక్తముగఁ ప్రయోగింపఁబడెను. ఉక్తార్థ దృఢీకరణార్థకమగు పునరుక్తి దోషమే కాదని వచించుచున్నాఁడు.

ఉక్తస్యోక్తార్థాదిః—క్వచిత్ = ఒకానొకప్పుడు, ఉక్తస్య = చెప్పఁబడినదానికి, దార్ఢ్యప్రదర్శనే = పుష్టిని జూపుటవిషయమున, పునరుక్తిఃస్యాత్ = పునరుక్తి సమ్మతమెయ్యగును. (చూడుఁ. 3ర్ఘ3. విష). వెనుక నుదాహరించిన "శారద రాత్రులు....." అనుపద్యమునంచలి, 'నవ' శబ్దము దీని నుదాహరణ మున నోపును. "వికసన్నవకైరవగంధ" అనునపుడు వికసించుచున్న కైరవముల గంధము నూతనమని వేఱె చెప్పనక్కఱలేదు. అట్లయినను దాని నవ్యతను దృఢీకరించుటకై 'నవ' శబ్దమును బ్రయోగించుట యుక్తమే యని తాత్పర్యము. ఈకారిక యాంధ్ర వ్యాఖ్యానమని యహోబలపతి యనలేదు.

ప్రసిద్ధావిత్యాదిః—విశేషస్య = క్రియచేత నుక్తమే యైన యర్థవిశేషము యొక్క, పునరుక్తిః = పునఃకథనము, ప్రసిద్ధా పండితకవి వ్యవహార ప్రసిద్ధమగు చుండఁగా, నదోషకృత్ = దుష్టము కాదు. అహోబల పండితుఁడీకారిక కిట్లు వివరణము వ్రాసెను. "విశేషస్య క్రియోపాత్తస్య విశేషస్యేత్యర్థః. తరువు పూవులు పూచెన్ - కాయలుగాచెన్ - పండ్లు పండెన్ - పల్కులు పల్కెన్ - దూఁబులు దూఁతెన్ - నోములు నోచెన్ - ఇత్యాది ప్రసిద్ధదేశ్యపద నిర్వాహార్థోయం విధిరితి జ్ఞాపయితుం ప్రసిద్ధా వితి గ్రహణమ్, వాగనుశాసనేనా ప్యఙ్గీకృత ఏవాయం పక్ష:.

"పల్కులు పల్కునది - నా పల్కున పల్కు ఇత్యాది వచనాత్ జ్ఞాపకాత్..... జగాద మధురాం వాచం। విశదాక్షరశాలినీమ్। వాచ మూచే సుధాధారా। మధురాం మధుసూదనః....." (అహో. 2౧౧ పు). "మ. తలఁపం బొప్పడి యొప్పె నప్పుడు....." (రాఘవ. ౧. ఆ. ౯. ప). ఇత్యాద్యాకారే ణాపుస్తార్థ పదానాం క్వచిత్ ప్రయోగ స్సాధుః" (అహో. 32౨. పుట.) "ఉక్తస్య పునరుక్తి రిత్యాది కవీంబలపతి భట్టారక సూత్రార్థ పునరుక్తి నీక్రిందిరీతి నుదాహరించెను. "పర్యాప్తో మన్నతేతు సంకేతః. (వ్యాఖ్య):—పర్యాప్తః పూర్ణః సుప్రసిద్ధ ఇతి యావత్. మన్నతేతు సంకేతః పర్యాప్తో భవతి. యత్సంకేతితం శిష్ట ప్రయోగా రూఢంచ పదం త త్పర్యాయోజ్య మిత్య త్రాస్తాక మభినివేశః...ఇత్యనేనై వోక్తో ప్యర్థః 'ఇహతు ప్రవ్యాహార్యం। సంకేతిత సుప్రసిద్ధమేవ పద'మితి. (చూ. ౧. IX విష). పునరుచ్యతే దార్ఢ్యార్థమ్. ఉక్తస్య పున రుక్తి స్సాస్యా। తత్ర్వచి ద్దార్ఢ్యా ప్రదర్శనే ఇతి." (అహో. ౪౯౪ పు). ఇంకను ననేకస్థలములందుఁ బునరుక్తులు ప్రసిద్ధములై యున్నవి. (చూడు. 3౪౭ విష). చంద్రుని నగుమోము తామరసికుల్. (రాఘవ. ౨ ఆ. ౯ ప.) "నెత్తమ్ముల తమ్ములైన కనుదమ్ములు" మున్నగు నర్థపునరుక్తులును గవి ప్రయోగ దృష్టము లగుచున్నవి. (చూడు. ౨౭౪ విష).

ద్వ్యర్థిపదమ్ములందు సఖండాఖండపదమేళనము సాధువనియు నట్లు ప్రశ్నార్థక స్వరమేళనమును గల్గుట గలదనియు నథర్వణుఁడు వివరించుచున్నాఁడు.

వస్తుతః శ్లేషే సఖణ్డ నిర్బిన్ద్వో। శ్లేషనం కుత్రచి న్మతమ్।
థర్వణీయము. ప్రశ్నార్థకస్య చాన్యస్య। స్వరయోః శ్లిష్టతా
3౯౦ విషయము. మతా. (విశ్వ - సంధి. ౨౨. కా. అహో. ౨౧౪.)

కల్పతరువు. 3౯౦. విష:—శ్లేషే = శ్లిష్టార్థసంఘటన సందర్భమున, సఖణ్డ నిర్బిన్ద్వోః = సార్థబిందు నిర్బిందుక శబ్దద్వయ సంమేళనము, కుత్రచిత్ = కొన్నియెడల, మతమ్=సమ్మతమగును. ఇది సఖండాఖండప్రసాదులకును నుపలక్షణ మగును. ఉదా:—ము. ఒప్పెసఁగు రూఢాపూర్వసతీ్ర్తితోన్. (రాఘు. 3 ఆ. ౧౫ ప.(ఒప్పెన్+సగురు+ఊఢ+అపూర్వసతీ్ర్తితోన్ (భార). ఒప్ప+ఎసఁగు+రూఢ + అపూర్వసతీ్ర్తితోన్ (రామా.)

ప్రశ్నార్థకస్య = ప్రశ్నార్థర్థకమైనట్టి కాక్వాది స్వరము, అన్యస్య = తద్భిన్న స్వరము ననెడి, స్వరయోః = స్వరములకు, శ్లిష్టతా = మేళనము, మతా = సమ్మతమగును. ఉదా:—మ.....మానిత్యకృతేష్టసిద్ధితఁ దిరంబై పోయె దేదీప్య మాన నిరూఢిన్. (రాఘవ. ౨ ఆ. ౯౬). మానిత్య కృత = సన్నాశిత్యకృతమగు,

ఇష్టసిద్ధితన్ = సుభద్రను వరించుటచే - దేదీప్యమానసిరూఢిన్ - పోయిన్. (భార.) మానిత్వ=నిరుత్తరత్వముచే=మూకత్వముచే, కృతేష్టసిద్ధితన్=నాదాడి తప్పించుకొనుటచేత, తిరగబై=బ్రదికినవాఁడవై, పోయిదే - (రామా) (పరశురాముఁడు రాముని గూర్చి పలికిన వాక్యము). ఈ సూత్రములు రెండును సాధర్వణము లని యహోబలపండితుఁడు వచింపలేదు. "శ్లేషే సఖణ్డ నిర్బిద్వో। శ్లేషనం కుత్రచి న్మతమ్। ప్రత్యాన్నార్థకస్య చాన్యస్య। స్వరయోః శ్లిష్టతా మతేతిః-అనఘు శ్రీధరణీశుఁడొప్పె సఁగు రూఢాపూర్వ సత్కీర్తితోన్. వేడుకగా వరించితి ఖ్యాతిగా దేవర న్నాన్యయము- ఇత్యాది రూపాణి నిర్బాధాని." (అహో. 3౧౮ పు). అట్లయినను నిది యవిరుద్ధ మగుటచే నిటఁ జేర్చఁబడెను. ప్రక్షిప్తకారికలు పెక్కు కవిజనాంజనాదులలో నుదాహృతము లయియున్నవి. అట్టివెల్లఁ బరస్పర విరుద్ధతాది దుష్టము లగుటచే వాని నువేక్షించి యిందుఁ జేర్పలేదు. నారాయణీయాంధ్ర వ్యాకరణమున నాంధ్రీకరింపఁబడెను. అహోబలపండితుఁడు కంఠోక్తముగా సాధర్వణము లని వచించిన కారికలుమాత్రమె వికృతి వివేకగతములని విశ్వసించి వానినే మాత్రమె సంగ్రహించితిని.

నన్నయా అన్యేషాం చ ద్విరుక్తే స్యు। ర్బహు లోపాగమా
3౯౦. I విషయము. మతాః. (విక్ర-అజం ౮౧ కారి. అహో. 3౬౧ పు.)

కల్పతరువు. 3౯౦ I విషః—ఈ కారికకీవఱకు 2౪ విషయమందును ౧౦౨ విషయమందును వ్యాఖ్య చేయఁబడెను. స్వయ మర్థకములను గొన్నిటి నహోబలపతి వివరించెను. "తారుదారె - తమరు దమరె - తమకుఁ దామె - తనకుఁ దనక-తనకుఁ దాన - తమకుఁ దమకె - తము తమక - వారు వారె - వారికి వారికె - వారివారె ఇత్యాది. తనంతం దాను - తమంతం దాము - ఇత్యాదావంత శబ్దస్య పరిమాణవాచినః ప్రయోగః" (అహో. 3౬౧ పుట). ఇట్టివానిని సైతము "అన్యేషాంచే" త్యాదర్థ ధర్వణకారిక చేతనే సంగ్రహింపనగును.

అన్యేషాం చేత్యాదిః—అన్యేషాం చ = కాంతి శబ్దాదులకె (౧౦౨ విష.) కాక మఱికొన్ని జాతులయొక్కయు, ద్విరుక్తే = ద్విరుక్తియందు, బహు లోపాగమాః = అనేకవిధములైన లోపాగమాదేశాదివికారములు పెక్కు, మతాః స్యుః = సమ్మతము లగుచున్నవి. ఉదాః—తనకుఁదానె. వనిత తనంతఁ దా వలచి వచ్చిన (మనుచ. ౨ ఆ.) మొ. ప్రయోగః—చ. మానిని కిం దనుఁదాన కాచికో। లొదవినదానఁ జేసి (ఉద్యో. ౧ ఆ. 3౮౮). ఉత్సాహ.....ఖర్వరం। దమక మేది తమక తమక తనిసి రాహావంబునన్. (ఆర. 2 ఆ. 2౬.) క. సమరక్రీడన లీలం।

ద్రమకుఁగమక తనిసి మరలి తనుతనుఁ యావా। సములకు సరిగి.....(భీష్మ. ౨ ఆ. 3౮౨). ఉ.....తద్గణాధిపులఁ గాంచుచు మీఁదికి మీఁదఁ బ్రాణములో। పోయిరి (నన్నె-కు. ౨ ఆ. ౨౦౧). (పోయిరి = కోల్పోయిరి). (విస్తర)

ఏవాద్యవ్యయ సమూహార్థ। మేత్వ గుత్వంచ దృశ్యతే। వై పుల్యవాచకత్వేన। వేపు శబ్ద విధీయతే. (విక్ర) - అజం. ౭౮. అహో. 3౫౯. పు. విక్ర - అజం. ౭౦. కా. అహో. 3౫౮ పు.)

నన్నయా భర్వణీయము. 3వ II విషయము

సయితాది పదానాం స్యా। త్క్రియాభేదకతా యది। సు స న్తస్యే విష్టం స్యాత్। స్యా త్తృతీయా న్త తాపి చ। క్వచి ల్లుప్తక శబ్దస్య। ప్రయోగశ్చ హితా వహాః. (విక్ర. అజం. ౭౯-౮౦. కారి. అహో 3౫౯.)

కల్పతరువు. 3వ. II విష:—ఏవావ్యయేత్యాది కారికకు ౨౧౦ విషయ మున వాఖ్య చేయఁబడెను. 'ఏ - వే - అ' అను నవ్యయ శబ్దము లవధారణార్థకము

విస్తరము. 3వ I విష:—౧౦౭ "సద్యుతం బుత శబ్దంబు తన తను పూర్వ కంబు స్వయమర్థకం బగు. ఉదా:—తనయంత-తనంత-తయంత-తమంత. చ. వనిత తనంతఁ దా వలచి వచ్చిన చుల్కన గాదె యేరికిన్. (మనుచ. ౨. ఆ.) మొ ౧౦౮. షష్ఠ్యంత త చేత ద్యుష్మ దస్మ దాత్మ శబ్దపూర్వకంబులగు ప్రథమాంత తదాది శబ్దం బు లవధారణార్థకాంతంబులు తఱుచుగ స్వయ మర్థకంబు లగు ఉదా:—వానికి వాఁడె - వీనికి వీఁడె - నీకు నీవె-నాకు నేనె - తనకుఁ దానె - వారికి వారె - మొ. తఱుచుగ ననుటచే, తనుదాన తారుదారె. ఇత్యాదులు గ్రాహ్యంబులు. తనుఁదాన తోరగిన. (మనుచ. ౨ ఆ.) తనుదా నావూర్ణప్రభల వెలయు. (పర. ౧ ఆ.) మొ. ౧౦౯. కొన్నియెడల షష్ఠ్యంత తదాదిశబ్ద పూర్వకంబులు గాకయు నవి స్వయమర్థ కంబులగు. (అవి=త చేత ద్యుష్మ దస్మ దాత్మశబ్దములు). ఉదా:—వాఁడే వచ్చెను= వాఁడు తనంత వచ్చెననుట." (ప్రౌఢ - శబ్ద). ఇచట వాఁడై వచ్చె ననువిధమునఁ బ్రయోగములు కిన్పట్టును. క.....శమము తానై కలుగున్. (శాంతి. ౧. ఆ. ౬౯). మ.....దై। త్యగణోన్మర్దనుఁ డా జగార్దనుఁడు తానై మానసీయో న్నతిన్. (హరి. ఉ - భా. ౪ ఆ. 3 ప). (ఇది యతిస్థానఘటితము.)

"షష్ఠ్యంత త చేత ద్యుష్మ దస్మ దాత్మశబ్దపూర్వకం బంతట శబ్దంబు పృథ గర్థకం బగు. ఉదా:—వానియంతట వాఁడున్నాఁడు." (ప్రౌఢ. శబ్ద. ౧౧౦. సూ.)

లని యర్థము. ఉదా:—ఇప్పుడె వచ్చెను. ఇప్పుడేవచ్చెను. ఇప్పుడ వచ్చెను. మొ. వేరు శబ్దా=వేరుశబ్దము, వైపులల్యవాచకత్వేన = 'విపులమైన' అను నర్థము గలదిగ, విధీయతే = చెప్పబడుచున్నది. ఉదా:—వేరు+ఉరము = వేరురము. వేరన్న - వేరమ్మ - వేరుళాస్త్రి. మొ. క. వేరనియెడు శబ్దం బే। పారం దెనుఁగులకు మొదల నధికతఁ దెలుపుక। బేరాఁకలి వేరామని। వేగాముదపాను లనఁగఁ బేరిం పనఁగన్. (ఆం. భూ. ౧౨౬ ప.) సయితాదిపదానామ్ = "సయితము (సహిత శబ్దభవము) సైతము" అను పదములకు, క్రియాభేదకతా యది = క్రియా విశేషణత్వమున, సుస్ - అస్-అన్తత్వమ్ = ప్రథమాంతత్వము - ద్వితీయాంతత్వమును (సు-ఔ.జస్, అమ్ - ఔ - శస్). ఇష్టం స్యాత్ = సమ్మతమగును. తృతీయాన్తతాపిచ = తృతీయాన్తత్వము సైతము, స్యాత్ =సమ్మతమగును. ఉదా:—అది సైతము = అదియు, దానిని సైతము, దానితో సైతము మొ. నేటి వాడుకలో దానికి సైతము మున్నగురీతి నెల్ల విభక్తులను వాడఁబడుచున్నవి. సయితాది పదములు సముచ్చయార్థకములై యధేష్టముగా వాడఁబడుచున్నవి. క్వచిత్ = ఒకానొకచో, లక్షక శబ్దస్య = లక్ష్యార్థమును దెల్పు శబ్దముయొక్క- ప్రయోగశ్చ = ప్రయోగము సైతము, హితావహః = సమ్మతమగుచున్నది. (3రాశి విష. చూ). ఉదా:—అదే పదివేలు = అదే చాలు నని యర్థము. దశసహస్రరూప వాచ్యార్థము ప్రసక్తము కాదు. ప్రయోగములు - అవధారణార్థకములు:—శా.....పోయిన। ల్లే పోని త్తురు గాన నిన్నతఁడు జాలిం బెట్టెడుం జూడుమీ (ఉద్యో. 3 ఆ. ౮౫.) శా. ఇం। తే పోతమ్ము 'గపిధ్వజ ప్రభలె యంధీభూతులం జేయవే. (ఉద్యో. ౧ ఆ. 3౭౧). క.....పర్వం। బ కడు న్నేలనఁగ శాంతిపర్వము వెలయున్. (ఆది. ౧ ఆ. ౫౮). ము. .....కా। న తగం బొందుట కార్య మీ యుభయమున్ సంతుష్టి మై నున్కికిన్. (ఉద్యో. ౧ ఆ. 3౫౮.) శా...వీఁడె వ। చ్చెం గుంతీసుతయుధ్యమండు. (విరా. ౮ ఆ. ౯౫).సయితాదులు:—"తమ్ములు భూమిజాత సయితమ్ముగ నుండెడు రామునొల్చెదన్." "నన్ను సయితమ్ము విడిచె ననరపతాలి" "తమ్ములతో సయితమ్ముగ" "సైత శబ్ద స్సహిత శబ్దాన్నిష్పన్నః తేన సయితమ్ముగ నితి ప్రయోగోపి సాధుః." (అహో. 3౫౯.) లక్షకశబ్దము:—"చాలు పదివేలు వచ్చె నో జలజభయన ఇత్యాదౌ లక్షకత్వమ్" (అహో. 3౫౯).సైవానిలోఁగవి శిరోభూషణమున 'సహిత' శబ్దము గలదు. సహిత శబ్దమునకు సంస్కృతమున నిట్టి యర్థము లేదు. అథర్వణుఁడాచ్ఛికశబ్దముల వివరించు సందర్భమున నీకారికనుపదేశించెను. సూరియు నీ కవి శిరోభూషణస్థితిని జూచియే కావలయుఁ దఱుచుగా సహితశబ్దమును వాఁడెను.

"లాతిచో సహితము" (బాల - సంధి ౫౦ సూ. క్రియా. ౧౩3 సూ.) ఇట్లు నేటి వారు వీని నెల్ల విభక్తులచోటను వాడుదురు. ప్రాచీనకావ్యములలో వీనికిఁ బ్రయోగములు లభింప లేదు.

నన్నయా. క్వచి త్సాదృశ్య శబ్దస్య । తదుత్కర్షే వ్యవస్థితిః.
3వ III విష. (విక్ర. అజం. ౮3 కారి. అహో. 3౬౮ పుట.)

కల్పతరువు. 3వ III విష:—క్వచిత్ = ఒకానొకప్పుడు, సాదృశ్యశబ్దస్య= ఉపమానవాచకములగు వంటి - అట్టి మున్నగువానికి, తదుత్కర్షే = ఉపమానము యొక్క యుత్కర్షాతిశయార్థమందు, వ్యవస్థితిః = ఉనికి గలదు. ఉదా:—ధర్మజుని వంటివాఁడసత్య మాడెను. ఇచటి వంటిశబ్దము ధర్మజుని సత్యవాచితోత్కర్షమును దెల్పును. నీయట్టి పుణ్యాత్మకుల్ గలరే. (భాగ) క. విమల తపోవిభవంబునఁ గమలజునట్టిండు. (ఆది. ౫ ఆ. ౨౨౦ ప.)

ప్రకృత్యుక్తిప్రకారేణ । రచనా రసరంజనీ । అనాదృత్యాపి శబ్దస్య।కల్పనా క్వచి దిష్యతే (విక్ర. అజం. ౧౧౪ - ౯౫ కా. అహో. 3౭౧ - 3౫3 పు.)

నన్నయా ధ్వరణీయము 3వ IV విష. లోకోక్తీనాం భవే దోష్మగో । యది స్యా చ్ఛ్రీతిర ఞ్జనమ్. (విక్ర. అజం. ౮౨ కారి. అహో. 3౬౭ పు.)
భవే దత్రాపి శబ్దస్య । క్వచి దోష్మగేన సాధుతా । భవేత్ క్వచి దయోగేన । క్వచిత్తు వచనశ్రుతేః । తత్ తత్పదం పరిగ్రాహ్యమ్ । యదస్య తన్మహాదయే హితమ్. (విక్ర. అజం. ౯౨ - ౯3 కా. అహో. 3౭౧ పు.)

కల్పతరువు. 3వ IV విష:—ప్రకృత్యుక్తి ప్రకారేణ = సంస్కృత కావ్యములలోని శబ్దములందలి రీతులచొప్పున, రచనా = శబ్దరచనము, రసరఞ్జనీ = రసవంతముగానుండును. ఉదా:—వాగ్దేవి = మాటల తొగకంటి, ఇల్లె - జగడం పుటోరెంపు జడదాదినాడెంపుఁ బాటల కెద నుబ్బు బల్లిదుండ = కలహాశనుని స్తుతుల కుబ్బువాఁడు = విష్ణువు మొ. అనాదృత్యాపి శబ్దస్య కల్పనా = సంస్కృత మునఁ బ్రసిద్ధిలేనిరీతిని శబ్దఘటన చేయుటయు, క్వచి దిష్యతే = ఒకప్పుడు సమ్మతము గును. ఉదా:—తుంటవిల్తుఁడ, చెఱకు విలుకాఁడు, తీయవిల్తుఁడు మొ. ఇట్టి శబ్ద రచనము సంస్కృతానుకారి కాదు. ఆంధ్రకవు లిట్లుగ నాచ్చికశబ్దరచనము చేయుటయే కాక తత్సమ శబ్దరచనమును జేయుటయుఁ గలదు. కా...ఆ । హా వుట్టింపదె

యిట్టు ధన్వినకు నయ్యజ్ఞాఁకి నీఁడించినన్. (పినవీర. శకుం. ౨ ఆ. ౧౪౫). ఇట్టి శబ్ద ములు సంస్కృత కోశములలో లేవు. సంస్కృత కావ్యములందును నిట్టిశబ్ద రచ నలులేవు - మఱొక విశేషము:—ఖండశబ్దపర్యాయమగు 'తుంట' శబ్దమున కిట్టు శబ్దార్థము సైతము గలదని శబ్దరత్నాకర, సూ. రా. నిఘంటువులలో వ్రాయఁ బడెను. వీరు తుంటరిస మనుటకుఁ జెఱుకురస మను నర్థమును నంగీకరింతురు కాఁ బోలును?

లోకోక్తినామ్ = లోకవ్యవహారమున నున్న కొన్ని వాక్యములకును, యది స్యాత్ - శ్రుతి రజ్ఞనమ్=పండితకవీంద్ర శ్రుతిహితమగునేని, యోగఃప్రయో గము, భవేత్ = అగును. ఉదా:— "అమ్మకచెల్ల - అమ్మచెల్ల - నీవెట్టి బంగా రయ్యెక్.....ఇత్యాద్యా లోకోక్తయః." (అహో. 3౬౨ పు.) 'నీవెట్టి బంగారు గాను' మున్నగులోకోక్తులలో 'కాను' అనుదానికి 'అగుఁగాక' అను నర్థము వచ్చుట కవకాశము లేకున్నను కవి సమ్మత లోకోక్తిగాన సాధువే యనఁదగును.

అత్ర = ఈ యాంధ్రభాషయందు, శబ్దస్యాపి = సు శబ్దమునకు సైతము, క్వచిత్ = ఒకప్పుడు, యోగేన సాధుతా = శబ్దాంతరముతోడి సమాసమందే సాధు త్వము భవేత్ = సమ్మతమగును. ఉదా:— "నును గాళ్ళు - మిాఁగాళ్ళు. ఇత్యా దీనాం శబ్దాంతరయోగే శ్యంగారే సాధుతా" (అహో. 328 పు). క్వచిత్ = ఒక ప్పుడు, అయోగేన = వ్యస్తతయందును, సాధుతా = సాధుత్వము భవతి = సమ్మత మగును. "న్రేళ్ళు చిదిమియుఁ, గాళ్ళు నఱికియు నిత్యాదీనా మయోగే రౌద్రాదా సాధుతా." (అహో. 328 పుట.) క్వచిత్తు = ఒకప్పుడు, వచనశ్రుతేః = శ్రుతి హితమగు బహుత్వాది వచన విశేషప్రయోగమున సాధుత్వము సమ్మతమగును. ఉదా:—"ఏం డ్లికిలించుచుండె - ఇత్యాదీనాం బహువచన శ్రవణేన బీభత్సాదౌ సాధుతా." (అహో. 328 పు.) ఆలంకారికులు సంస్కృతమున "కటి గల్లా" దులనువలెనె తెల్గునందును గొన్ని చుల్కని పదములను "కాళ్లు" మున్నగు వాని నాలంకారిక గ్రామ్యమనెడి యనిత్యదోషమునకు లక్ష్యములనుగాఁ గొందఱు దలంచుటంజేసి యట్టివాఁకి సైత మాయా రసములందలి ప్రయోగౌచి తినిఁబట్టి వానికి గ్రామ్యత లేదని యథర్వణుఁడు వచించెనని తోచుచున్నది. తే-గీ. రణము వర్ణించుచో వీరరసమునందు। యుద్ధపంచకమునఁ దిక్కనొజ్జ సారెఁ। గాళ్ళ టంచు రచించుట గాంచి కవులు। చెప్పికొనిరి మిాఁగాళ్ళని చెలఁగి కృతుల." (అప్పక. ౧ ఆ. ౧౮౯ ప.) సీ. మదిరాక్షి చెవులు తొమ్మిది లెక్క లనరాదు ముద్దియ కనులు దమ్ము లనరాదు। శుకవాణి బుగ్గలు ముకురంబు లనరాదు చెలిపండ్లు మల్లె

మొగ్గ లనరాదు। గజయాన చనులు బంగరుకుండ లనరాదు సతిబొడ్డు సుడిని మెచ్చు దనరాదు। సరసిజానన మడ్డి సైకతం బనరాదు।హరి మధ్య కా ళ్ళిగు ళ్ళనఁగ రాదు. "తే-గీ. క్రమత వీనికి వీనులు కన్నదోయి। చెక్కులును బలువరుసలు నిక్కుఁ జన్ను। గవయుఁ బొక్కిలి పిఱుదు చొక్కంపుటడుగు। లనుచు మునువాడి రవియు చేకొనఁగవలయు. (అప్పకవి. ౧ ఆ. ౧౧౨) కాని యిటియు నిత్యనోషమగుటచేఁ బయి నియమములు లేకున్నను గొన్ని ప్రయుక్తమగుచున్నవి. క... । మిక్కిలి చేతులును వాని మిక్కిలి కన్నుల్. (సభా. ౨ ఆ. ౫౭ ప.) మొ తత్తత్పదమ్మనుకారిక లగు। విషయమున వ్యాఖ్యాతము.

కల్పతరువు. 3కా౧ విష:—కొన్ని వింతప్రయోగములు:—3కరి విషయమునఁ బెక్కువిధములగు విశేషార్థ ఘటకప్రయోగములు చూపఁబడినవి. అందలి యర్థ విశేషము లరయునది.

కల్పతరువు. 3కా౨ విష:—3౧౩ విషయమున "తుము న్నర్థక శాస్త్రేన మిసమాసః క్వచి ద్భవేత్" అనుచొప్పున వింతలగు పెక్కు సంక్షేపవాక్యములు ప్రదర్శింపఁబడెను. పునరుక్తి భీతి నట్టివాని నిట మరలఁ జూలలేదు.

కల్పతరువు. 3కా3 విష:—అర్థదార్ఢ్యమునకై యవధారణార్థ కావ్యయ పునరుక్తి:—క. కురుసేనగదా గెలుచుట। కిరము భరం బర్జు సునకు గాండీవమునం। బెరిఁగిన యమ్ముల మంటల। దరికొని తెగఁ గాల్చునట్టి గయు యగఁజుమ్మీ (ఉద్యో. ౨ ఆ. ౯౯౭). ద్వి. పరమ తత్వామృతం బయ చక్కఁబాలు। గురుపద ధ్యాన విస్ఫురణయ వెన్న. (బసవ. ౧ ఆ. ౧౯౯). "ర - ఒక యక్షరము. డే - అప. ౧ నీచ మిత్రోద్దేశములయందు ఉద్దేశ్యవాచకమునకు వికల్పంబున అంతాగమంబగును..." (శ-ర.). ఇది "రిమ్ము = రా=ర" అనురీతి గల పదమే యనఁదగును. దీని వాడుకలలోని వింతలు:—చ.....స। త్వరముగ.....తప్ప సుమ్మురయని.....(ద్రోణ. ౫ ఆ. ౩౫౪). చ...తం। డి యమును చందమై తెగితిరే శినివీరుఁడ యంచు నేయుడున్। .....(కర్ణ. 3 ఆ. ౧౮౮.) (తెగితివిర+ఏ = తెగితిరే). ఇట్టి ప్రయోగములను బట్టి యిది యుద్దేశ్యవాచకమున కంతాగము మును శబ్దరత్నాకరము సరికాదుగదా. ఇట్లిది యుష్మదర్థకాన్విత మయిఁయొ నిల్చును.

కల్పతరువు. 3కా౪ విష:—అగు ధాతు నుస్యంతరూపములగు "కాన్ = కన్" అనువాని వాడుకలను గూర్చి। 3కరి VI విషయమునఁ గొన్ని విశేషములు చూడఁబడెను. ఇయ్యది పెక్కుచోట్ల కొక్కటియె ప్రయోగింపఁబడుటయుఁ గలదు. మత్తకోకిల.....ఉర్వి పా। దంబు లన్ని ముఖంబు సూర్యసుధాకరుల్ నయనంబు

లీ। యంబరంబు శిరంబుగా నిటు లద్భుతాకృతి నుండెదన్. (ఆరణ్య. ర ఆ ౩౬౮). క. వీనిది యంతయు నెఱుఁగుదుఁ। గాన వృథా శోకవహ్నిఁ గాలమికిని నీ। మానస మునఁ గృపగలిమికిఁ। గా కొడితివి దేవగుహ్యాగతి కుఁ దెలిపితిన్. (స్త్రీ. ౧ ఆ. ౮౭ ప). ఇట్టి స్థితి కుతోన్నిశబ్దములకును గలను. మ.....భూ। రితరారాతి బలంబులం బొదవి మూర్చిల్లన్ విథేదిల్లఁ గం। పితచేష్టల్ దురటిల్ల విహ్వాల దశ్ భీతిల్లఁ జేసెన్ వెసన్. (హరి. పూ. ర ఆ. ౧౩౫). చ. అనఘ మనుష్యులంకు వసు థావరుఁడున్ జతుర్విధంబులం। దను గృహమేధి ధర్మమును దుర్ధరు దైవత దైత్యకోటియం। దనుపను సత్వ వైభవ సమగ్రుఁడు నింద్రుఁడు వోలె..... (హరి. ఉత్త. ౧౦ ఆ. ౩౫౦.)

కల్పతరువు. 3౯౫ విష:—అను థాతు క్ష్వార్థకమును 'అయి' శబ్దము 'కలిగి' మున్నగునర్థముల నిచ్చును. చ.....భూర్భికుటియం దశనోష్మపీడనం। బును నయి యున్న వాఁడ నిల భుత్త్రుఁడు.....(ఆర. ౬ ఆ ౨౦౯). (అయి = కలిగి) క..... ఎ। ట్టినికన్నులు నై.....ఒరంమపుట్టె.....(శాంతి. ౩ ఆ. ౨౧౬). మ. అగ్ని నుఁడు గాండీవంబు మోపెట్టఁ గృ। ష్ణుని పారథ్యము నై జగత్త్రితయ సంక్షోభం బు గాకుండు నే (ఉద్యో ౧ ఆ ౨౬౬). ఉ.....ఆతండును నేము నైన విబుధ ప్రకరంబును మాకు నడ్డమే. (శాంతి. ౧ ఆ. ౧౩). (ఇందలి - 'ఐనన్' అనుదానికి నేకీభవించినచో నని యర్థము).

కల్పతరువు. 3౯౬ విష:—శత్రర్థక చువర్ణకస్థలములందుఁ దద్ధర్మార్థక విధేయవిశేషణములను వాఁడుటయుఁ గలదు. (చూ. 3౧౫ II విష). ఉ దా:— అయ్యుదంకుండు.....ఒక్కరుండ చనువాఁ డెదుర.....ఒక్క దివ్యపురుషుం గని.....(ఆది. ౧ ఆ. ౮౪ వ.) ఇట్టియెడల "ఉదంకుఁడు చనుచు నెదుర దివ్య పురుషుం గని" అనురీతిని వాడుట సామాన్యపద్ధతి. సంస్కృతపద్ధతి ననుసరించి భట్టారకుఁ డట్టి విశేషపద్ధతిగల వాక్యవిన్యాసము సారంభించె ననఁదగును. "ఉదఙ్కఃగచ్ఛన్ పురతః దివ్యపురుష మపశ్యత్." అనుచోటి 'గచ్ఛన్' అనుదానికిఁ దెలుంగున 'చనుచున్' అనియు 'చనువాఁడు' అనియు నర్థములు విలసిల్లునుగదా. తిక్కయజ్వయుఁ బయి నన్నయ పద్ధతి నరుదుగ వాడెను. "వ. అతండు (శాంతి. 3 ఆ. 33౮.)...తే గీ. అరుగుచుండువాఁ డొకచో దవానలంబు। గట్టెదిరి కాననం బెల్లమట్టి మండ। సంప్రమోదిత చిత్తుఁడై చక్కఁ జొచ్చి...(శాంతి. 3 ఆ. 3౪౦).

కల్పతరువు. 3౯౭ విష:—వ్యస్తరూపకమున నారోపితవస్తువాచకము తోనే సమస్తరూపకవిశేషణము లన్వయించును. ఉ. వీరరసాంబుపూరమును విస్తృత

బాహుమహోగ్రసత్త్వముం। జారు గదాధ్వజాచల విశాలము నంబక జాల వీచికా। స్థారము నైన భీష్ముఁడను సాగరముం గడవంగ నీఁదఁగా। నేరిమి యొట్లొకో కలుగ నేర్చె శిఖండికి నేమి సేయుదున్. (భీష్మ. ౧ ఆ. ౫౪). దీని కనుసృతిగా నన్నెచోడుఁ డీక్రిందిరీతిని వర్ణించెను. మ. అలిధమ్మిల్ల మృణాలహస్తఁ గమనీయావర్తనాభిక మహోత్పలగంధిం గలహంస యాన విల సద్బంధూకరక్తోష్ఠ నుత్పలనేత్రం గమలాస్య నంగజరసాంభఃపూరఁ గల్పార్వతిఁ। జలజావాసముఁ బొచ్చి యాడక మనో జాతానలం బాఱునే. (నన్ని. కు. ౬ ఆ. ౮౨వ ప.) పార్వతీజలజావాస మనెడు ముద్రణ మవిమర్శనకృతము. సోమయాజి వ్యస్తరూపకమునందలి యారోపితవస్తు వాచకమునకు విశేషణములుగ సమస్తరూపకములను ఘటింపఁగా నన్నిచోడకవి ప్రకృత వస్తువాచకమునకు సమస్తరూపకములు విశేషణములగునట్లు ఘటించెను. ఈపద్యమున అళులవంటి ధమ్మిల్లముగలది మున్నగురీతి నుపమారూపకపద బహు ప్రీవాంశల నెన్నునది. ఈపద్యమున నళాద్యాదులను బద్ధాకరసంబంధులుగ నుపచరింపఁ జేసికొనవలసియుండురు. తక్కిన రచనమున నిట్టిచిక్కు లేదు.

వన్నయాధర్వణీయము. అనిర్దశితాయాం భాషాణాం। శ్లేషో యోగశ్చ
3వ విషయము. సమ్మతః (వికృ). అజం. ౬౬ కా. అహో. 32౫ పు).

కల్పతరువు. 3వ విషఁ—అనిర్దశితాయామ్ = మహాకవి ప్రయోగసమ్మతిచే నింద్యముకానపుడు, భాషాణామ్ = వివిధభాషల పదములకు, శ్లేషః = వాక్యము దన్వయమును, యోగశ్చ = సమాసమును, సమ్మతః = సమ్మతమగును.

విస్తర. ౧౧౩ II విషయమునందు సంస్కృతపదములు నిరనుకృతికముగాఁ దెల్గు వాక్యమునఁ బ్రయోగించుట భారత సమ్మతముకాదని విశదీకరింపఁబడెను. క్వాచిత్కముగా భారతేతరములందు "వినానుకరణం కేచి దాద్యశబ్దం ప్రయుఞ్జతే" అను నథర్వణోక్తిచొప్పున నిరనుకృతికముగ శుద్ధసంస్కృత విభక్త్యంత ముల ప్రయోగము కన్పట్టుచున్నది. వృథా శపింతురే (మనుచ. ౪ ఆ.) క..... ఆనం। దకాననమునందు సర్వదా సిద్ధించున్. (కాశీ. ౭ ఆ.) మహాకవి ప్రయుక్తము లగుటచే ననింద్యములగు నిట్టి యలంతిష్ఠలములందుఁ దప్ప మఱెచ్చటను మణిప్రవాళరీతిగల వాక్యములు ప్రయోజ్యములుకావని యెఱుంగునది. మలయాళ భాషలో మణిప్రవాళరీతి సమ్మతమై యుండుటచే నట్టిరీతిగల వాక్యములు తెల్గున ప్రయోజ్యములు కావని దృఢీకరించుటకయి యీ యథర్వణకారిక వేఱుగ నుపదేశింపఁబడెను. "యోగశ్చ సమస్తేన పదానాం సంబన్ధః మిఁటఁ గంటిఁ గలకంఠి శళాంక మిత్యాది." (అహో. 32౫ పు.) ఇచట "శళాంకమ్" అనునది సంస్కృత

ద్వితీయైక వచనాంతపదము తెనుఁగు వాక్యమున నన్వితముగుచున్నదని యహోబల పతి యుదాహరించెను. కాని యిట్టిది మహాకవిగ్రంథములం దెచ్చటను గన్పట్టలేదు గాన నిది నింద్యమే యగుటచేత నిది యిటటి యభ్యర్వణకారికకు లక్ష్య మనఁదగదు. "జయజయమంగళసంగతరూపా" మున్నగు నాచన సోమనాథాది ప్రయుక్తములగు జయాది శుద్ధ సంస్కృతవిభక్త్యంతపదముల ప్రయోగమువాత్రమె కవి ప్రయుక్తముగుటచే ననింద్యమై సమ్మత మగునని యొన్నది. ఈ విషయము "విశానుకరణ మిత్యాదికి బునరుక్తమే (చూ ౧౧౨ విష) యనఁదగి యున్నను మలయాళవాజ్మయ ప్రసిద్ధముగు మణిప్రవాళరీతి యథేచ్ఛముగాఁ బ్రయోజ్యముకాదని దృఢీకరించుట కయి" ఉక్తస్య పునరుక్తిః స్యా త్తక్వచి ద్దార్ఢ్యప్రదర్శనే." (చూ. 3౮౯ విష.) అను సూత్రమున నిది మురల నుపదేశింపఁబడెనని యొఱుంగునది.

కల్పతరువు. 3౯౯ విష:—కొన్ని వింతలగు వాక్యవిశేషము లీక్రిందఁ జూపఁబడుచున్నవి:—కం...హా। రాము గుణధాము యని యని। భూమీశ్వరుఁ డసు వియోగముం బ్రాపించెన్. (ఆర. ౬ ఆ. 3౦౫). (అని పలికి యని పలికి యని యర్థముకాదు. అని పలికి పలికి యని యర్థము). గీ. అనఘు లింతకు వత్తురు వినుత బలులు (ఆరణ్య. ౬ ఆ. ౧౫౮). (ఇంతకున్ = ఇప్పుడే). క. వినుతమగు లోకరీచన। మున నన్ను విరించుఁ డండ్రు...(శాంతి. ౬ ఆ. ౪3౮). ఉ. దా। మోదరుఁ జెప్పెఁ బూజ్యుఁడని (సభా. ౨ ఆ. ౧౮). క.....సామిత్రిఁ గనుం। గొని జనకత నయ సుమ్మా। యని పలుమఱు నప్పగించి...(భాస్క. రా. ఆర. ౨ ఆ. ౪౫౬ ప.) (జనకతనయను జాగ్రత్తతోఁ గాచి యుండుమూ యని యప్పగించె నని యర్థము). క. మీ యనుగతి మాకు నభిప్రాయము.....(ఆర. ౧ ఆ. ౮ ప.) (మీరు మాతో వచ్చుట మాకు సమ్మతమె). ఆ. వె.....ఇతని నియోగంబు। మునకుఁ జేయ కునికి మానుషంబె. (ఆర.౧ ఆ. ౫౫.) మత్తకో. ఇంతయుం గపినాథ నీకిది యేమిపెద్ద.....(ఆర. 3 ఆ. 3౫3). (ఇదెల్ల నీకొక గొప్పకార్యమా? చుల్కఁగాఁ జేయు దువని యర్థము). ఆ. వె. ఇంకనైన నన్ను నేల యాలింపవు. (ఆర. ౨ ఆ. ౮౮). (ననుఁ గుఱించి నేఁ బెట్టుచున్న మొఱ నేల యాలింప వని యర్థము). శా. ఈ పాండిత్యము నీకుఁ దక్క మఱి యెందేఁ గంటిమే. (మను. ౨ ఆ.) (నీయందుఁదప్ప మఱి యెందేఁ గంటిమేయని నిల్వలేదు). వ..... కొందుక యయ్యాను దపోమహిమ నెవ్వరికంటెఁ బెద్దయైనవాని నుపయాజు నుపాసించి యిట్లనియె. (ఆది. ౭ ఆ. ౮). (ఎవ్వరికంటెన్ = అందఱికంటెను = ఎల్లవారికంటెను). నీ.....ఒకొక్కనింటఁ దానొక్కఁ యేఁడు. (ఆది.౮ ఆ. ౧౧౫) ('ఒకొక్కని యింట నొకొక్కఁ యేఁడు'

అనలేదు) క. వృద్ధులొక లక్ష యున్నను। బుద్ధియె యెవ్వరికి వారిఁ బూజింపంగా। నిర్ధరణీశులలో నుఁ। వృద్ధని పూజింతిమి త్రివిక్రము భక్తిన్. (సభా. ఎ ఆ. ఎ2). ఆ. వె కరుణతోడ నాకు వరము ప్రసాదింప। బుద్ధిసేని లోకపూజితుండు। మను నిభుండు ధర్మతనయుండు దాస్యంబు। వలనఁ బాయువలయు వసుమతీశ. (సభా. ఎ ఆ. ఎశీఈ.) సీ.....ఆ. వె. నాకుఁ బుత్రివై పితాకికిఁ బత్నివై। మిథునచరితఁ దగిలి మీఁగు లోక। జననచములకు బీజశక్తులై యుండంగ। వరముఁ గరుణ నొసఁగ వలయు దేవ. (నన్ని. కు ఁ ఆ. 2ం.) సీ. నీకంటె హరి బుద్ధి లేకయే నిజనేత్రకమలంబు పూన్చి చక్రంబు వడసెఁబరమేష్ఠి నీకంటెఁ బరవిడియే శిర మొప్పించి నిత్యుఁడై యున్నవాఁడు। (పరవు = గౌరవము. పరవిడి = గౌరవము లేనివాఁడు). మఖువుండు నీకంటె మురులై యొ క్రతుతతి నర్పించి దేవేంద్రుఁడై వెలిఁగెనిఖిల దేవావలి నీకంటె నవివేకు లయి యె సేవించి భోగాత్ములై రి। .....(నన్ని. కు. ఎ ఆ. ఁఈరప.) సీ. ఒక విప్రుఁ డలిగి పయోనిధి జలము లపేయములుగాఁగ శపింపఁ డెట్లు (ఆర. శి ఆ. ఁఈ.) (శపింపఁడెట్లు = శపింపలేదా). క. వరదములగు కల్పలతాం। తరములొ విషమాస్త్ర నిశితకోరకవిశిఖో। త్కరము లనఁ గరజములు సుం। దరి కగు నరుణోత్పలాగ్రదళముల పోలెన్. (నన్ని. కు. 3 ఆ. 3ం3). క. జననీజనకులును సుహృ। జ్జనులును దెగునపుడు గావఁజనమి దెలియుదే। ధనములు వారల కంటెనె। మనుజేశ్వర పగపు వాని మగిడించునొకో. (శాంతి. 3 ఆ ఎఈ.) వ. అయ్యిద్దఱుఁ జేరనరిగి.....ప్రణామంబు లాచరించి కృష్ణుండు ప్రాంజలియై యతని కిట్లనియె. (హరి. ఉ. భా. ఁ ఆ. 3ర.) (ఆయిద్దఱులో నొకఁడగు కృష్ణు డిట్లనియె నని యర్థము.) వింత వింతైన యవధారణార్థక ప్రయోగములు శాకువులు మహాకవి ప్రయోగములనుండి గ్రహింపవలయును. క. వదలక నీకోర్కి తీర్ప వలయున యెట్లున్. (ఆర. ఓ ఆ. ఎశిఓ.) క. ఉడుగక యే మహితమునఁ బలి। కెడు వారము నీవు హితవు క్రియ గొనఁగాఁ బ। ల్కెడు వాఁడవు మాకంటెను। గడు హితుఁడవు నీవ కావె కౌరవ్యులకున్. (ఆది. ఴ ఆ. ర ం.) ఉ. ఈవును జూచి తట్టి సభ నేని వినంబడ దే యుగంబునన్। .....వ్యక్రియం బడసె నయ్య మహాత్ముఁడు దాన నేమి సం। భావిత భాగ్యుఁ డయ్యెనుఁ బ్రభాకర తేజుఁడు ధర్మజుం డిలన్. (సభా. ఎ ఆ. ఁశీ.) 'ఏమి' అనుదానియందు నిల్చిన శాకువుచేతను సంభావిత భాగ్యవత్తాతిశయవాచక మగు 'అయ్యెన్+నున్' అనుచోటి 'ను' శబ్దముచేతను నర్థవిశేషస్ఫూర్తి గలుగుచున్నది. ఉ. ధర్మత। త్వమ్ములు పాండవేయులను దానును గాని యెలుంగ రట్లె. (సభా. ఎ ఆ. 3ఈ).

కల్పతరువు ౪౧౦ విష:—యత్త చ్ఛబ్దాన్వయస్థలములలో యచ్ఛబ్ద ఘటిత వాక్యమునందలి క్రియ భావ్యర్థకమయి యుండఁదగి యున్నను నట్టి క్రియ తచ్ఛబ్ద ఘటితవాక్యక్రియకు భూతమెయ్యెను గాన దానిని భూతార్థకముగాఁ బ్రయోగిం చుటయుఁ గలదు. భావ్యర్థమును దద్ధర్మాదులలోనిదే కాన నట్టియెడలఁ దద్ధర్మాదర్థక క్రియను నిల్పుటయు సహజమె. ఉదా:—ఈయంత్రంబున నీ వెయ్యేని నొక్కవేల్పు నారాధించి తవ్వేల్పు నీ కోరినయట్టి పుత్త్రకుల నిచ్చు. (ఆది. ౫ ఆ. ౧౮ గద్య). ఇట నీ వేవేల్పునేని యారాధింతువేని యావేల్పు నీకోరిన పుత్త్రకుల నిచ్చు ననుట సహజము. వ. విదురుండు ధృతరాష్ట్రున కిట్లనియె. సీ . . . . । ద్రోణగాంగే యులు దురితవిదూరులు ని న్నెద్ది గఱపిరి నెమ్మితోడ । దానిన చేయుట ధర్మవు... (ఆది. ౮ ఆ. ౪౩ వ. ౪3). ఆ. వె. ఇందు లక్ష్య మెవ్వఁ డేసె నాతని వరి । యింపు నెమ్మితోడ నిందువదన. (అది. ౭ ఆ. ౧౭౨) సీ.....కములాఁడి యెవ్వరి యింటఁ దానుండె నంయ్యింటివలనఁ । బెఱవారు చనకుండ..... (ఆది. ౮ ఆ. ౧౧౫). చ.....నీ గురువుఁ బొ ల్తి తగం గొని యాడుమెట్లు సె । ప్పె నటుల భక్తిమై నడవు పెంపెసలారఁగ .....(విరా. ౧ ఆ. ౨౫౨.) క. మన సంవాదం బెవ్వరు । వినిరి నియతి నజ్ఞులకు విభవము కల్గు.....(ఆను.౫ ఆ. 3౦౮). చ.....ఎ ।వ్వరి దెఱఁ గాంచి తెక్కుడుగ వారి నుతింపుము...(కర్ణ. ౨ ఆ. ౨౮). సీ.....ఎ-గీ. అచ్యుతుండు । నెట్లు దనకు రుచించెఁ దా నట్లు సేయు (ద్రోణ. ౫ ఆ. 32౯.) గీ... ఆ హింసడిభకు లే నాఁటి నేది । నడపి రదె చెల్లుఁగాక. (ఉ. హరి. ౪ ఆ. ౧౦3.) గీ. వాఁడు చేసిన ధర్మంబు వానిం గాంచు. (కాశీ. ౨ ఆ. ౧౦౭) (ఎవఁడు చేసిన ధర్మము వానిని గాంచునని యర్థము.) తద్ధర్మము నిల్పుటయుదు:—తే-గీ. ఇప్పురంబు జయింపంగ నెవ్వరేని । వత్తు రుద్ధతులయి శత్రువరులు వారు ।.....నిర్ధృష్టులై విహీను లవునట్లుగా.....(సభా. ౧ ఆ. ౨౫౭). యత్తచ్ఛబ్దాన్వయంబు సంస్కృతమందువలెఁ బ్రచురముగాకున్నను దెలుంగునను బ్రయుక్తమగు చున్నది. క. ఏయది హృద్య మపూర్వం । బేయది; యెద్దాని వినిన నెఱుక సమగ్రం । బేయుండు నఘనిబర్హ్ణ । యేయది యక్కథయ వినఁగనిష్టము మాకున్. (ఆది. ౧ ఆ. 3౦ ప.) తిక్కయజ్వయు నీరీతిని వాడియున్నాఁడు. ఉ.....ఖాండవం । బే తెలివొంది కాల్చితి మహేంద్రుఁడు నివ్వెఱ గంది యుండఁగా । నా తెలి వాత్త నూల్కొలిపి.....(కర్ణ. 3 ఆ. ౨౯౨.) "ఖాండవమును గాల్చిన తెలివి నాత్తనూల్కొలిపి" అని వాడుట తెలుంగు సామాన్యపద్ధతి. అట్లె నన్నయ పద్యమందును "హృద్యము నపూర్వము నఘనిబర్హ్ణము నగు కథయ

వినఁగ నిష్ట మని వాడుట సాధారణపద్ధతి. ఉదా:—సీ. కమనీయ ధర్మార్థకాములకు నత్యంత సాధనంబైనదాని। వేడ్క-తోఁ దవిలి తన్ వినుచున్న వారల కభిమత శుభకరం బైనదాని। రాజుల కఖలభూరాజ్యాభివృద్ధి నిత్యాభ్యుదయ ప్రదం బయినదాని। వాఙ్మనఃకాయ ప్రవర్తితానేక జన్మాఘనిబర్హణంబయిన దాని. ఆ. వె. సత్యవాక్పరిబంధశత సహస్రశ్లోక। సంఖ్య మైనదాని సర్వలోక। పూజ్య మైనదాని బుధమత వ్యాసము। హోమని ప్రణీత మైనదాని. (ఆది. 3 ఆ. ౯.) చ. వినుత పరాక్రములు ధృత వివేకులు సత్య సమన్వితులు యశో। ధనులు కృతజ్ఞు లుత్త ములు ధర్మపరుల్ శరణాగతానుకం। పను లనఁగాఁ బ్రసిద్ధులగు భారతవీరుల సద్గు ణానుకీ। ర్తనముల నొప్పుదాని విదితంబగుదాని సభాంతరంబులన్. (ఆది. 3 ఆ. ౧౦). శా. ఆయుష్యం బితిహాసవస్తుసముదాయం బైహికామ్ముష్మిక। శ్రేయఃప్రాప్తి నిమిత్త ముత్తమ సభాసేవ్యంబు లోకాగమ। న్యాయైక కాంత గృహంబు నాఁబరఁగి నానా వేదవేదాంతవి। ద్యాయుక్తం బగుదానిఁ జెప్పఁ దొడఁగెం దద్భారతాఖ్యాన మున్. (ఆది. 3 ఆ. ౧౧).

గద్య ము

ఇది శ్రీవత్స సగోత్ర పవిత్ర శ్రీమద్వేంకటాంబాముఖలింగేశ్వరశాస్త్రి జ్యేష్ఠపుత్ర శ్రీమచ్చిన్తామణ్యుపాఖ్య షడ్దర్శనీపారంగత నారాయణాఖ్య పండితకవీంద్ర కమనీచయానంద గురుప్రకాండ పాదపద్మమధుకర
వివిధప్రబంధ శాస్త్రగ్రంథ విదుర్మన వీరసింహమంజరీప్రబంధ
వైయాకరణ పారిజాత సుమ సదర్పితాంధ్రవాగ్దైవత కౌత్స
సమూఖ్యఖండకావ్యపతిత్వబంధు రాంధ్రపారస్థత పరి
షద్బహూకృత వ్యాకరణోపాధ్యా యాంధ్ర విశ్వ
కళాపరిష్కృతాకృత కళా ప్రపూర్ణ బిరుద
భూషిత వజ్ఝుల చినసీతారామస్వామిశాస్త్రి
విరచి తాంధ్రవ్యాకరణసంహితా
సర్వస్వమునందుఁ గారకసమాసతద్ధిత
క్రియాకృత్పరిష్కీర్ణక పరిచ్ఛేదముల
ద్వితీయభాగము.

శ్రీ ర స్తు.

గురుదేవతా నమస్కారము

శ్లో. వేదాన్తాద్వైతసిద్ధాన్త । దేశికం జనకం భజే,
కావ్యనాటకసాహిత్య । విద్యాచార్యం విపశ్చితమ్. ౧

శ్లో. గీర్వాణాన్ధ్రిచ్ఛన్దో । వ్యాకర ణాలంక్రియేడ్య శాస్త్రాణామ్,
ఆచార్యం నారాయణ । పణ్డితవర్యం నమామి సద్భక్త్యా. ౨

శ్లో. స్కన్ధత్రయాత్మకజ్యోతి। శ్శాస్త్రాచార్యం భజే సదా,
చినవేఙ్కటసిద్ధాన్తి । మత్కనిష్ఠపితామహామ్. 3

శ్లో. దీపికాన్త న్యాయగురుం । పీసపాటికులోద్భవమ్,
తర్కశాస్త్రప్రవక్తారం । వన్దే శ్రీవేఙ్కటేశ్వరమ్. ౪

శ్లో. ముక్తావళీ శ్రీవిశిష్టా । ద్వైతసిద్ధాన్తదేశికమ్,
వన్దే నడాధూర్యనన్తా । శ్వారు విద్యా మహోదధిమ్. ౫

———

ముఖ్యములగు తప్పొప్పుల పట్టిక

పుట.	పం్క్తి.	తప్పు.	ఒప్పు.
౯౭౭	౨౦	ధాతువువలె నీఁబడిన	ధాతువులె యీఁబడిన
,,	౨౩	ద్వితీయము	ద్వితీయయం
౯౮౪	౩౧	లన వర్ణకము	పలన వర్ణకము
౧౦౦౮	౨౯	ఏమి నేయ	లేమి నేయ
౧౦౪౦	౧	షష్టి	షష్ఠి
౧౦౬౮	౧	మాశ్లేషము	యాశ్లేషము
౧౦౭౧	౬	బహువచనమునకు	బహుపచనములకు
,,	౨౮	స్త్రీ సమవిశేషణ	స్త్రీసమ విశేషణ
౧౦౭౨	౮	మొ.	అందమగు నేసుంగులు మొ.
౧౦౭౫	౧	సూరికవి	సూరకవి
౧౦౭౯	౧౦	సము/జ్జలుఁడు	సము/జ్జ్వలుఁడు
౧౦౮౪	౧౫	అని భేదము	అని ఛేదము
౧౦౮౫	౬	కేశవార్జున కృతి (నీ)	కేశవార్జున కృతి (న్)
౧౦౯౪	౧౪	వార లిట్టి	వార రిట్టి
౧౧౧౬	౧	సమాసకము సమాస	సమాసకము. సమాస
౧౧౨౦	౨౦	ప్రాయః. సూపప్రతి ఉన్నత్తగర్జ సూపస్యలేఖః	ప్రాయః. సూపస్యలేఖః
౧౧౩౬	౨౭	(నన్నె.	(నన్ని.
౧౧౪౩	౨	సమీపే' యే సతఉపదశాఃి	సమీపే యే స న్తి త ఉపదశాఃి'
౧౧౪౪	౧౭	ఘటింత	ఘటిత
౧౧౪౭	౧	ఆనజ్జు	ఆనజ్జు
,,	౬	ఆనజ్జు	ఆనజ్జు
౧౧౫౦	౪	మాతృష్వస	మాతృష్వస
౧౧౫౬	౧	ధారయాసిత్యాదిసె	ధారయా విత్యాదిసె
౧౧౫౮	౯	సాధువుకాదు.	సాధువుకాదు. (చూ తరఒ I విమ. ౧౦౧౭ పుట.)
౧౧౬౧ ౧౧౬౩ ౧౧౬౫ ౧౧౬౭	౧	సమా 3 సూ	సమా ౨౫ సూ
౧౧౮౭	౧	'జనుపకార'	'జనుపనార'
౧౧౮౫	౧౯	శ్లోకార్త	శోకార్త

పుట.	పంక్తి	తప్పు.	ఒప్పు.
౧౧౯౬	౬	మధ్యా	మధ్య
౧౧౯౮	౨౩	ములు ఇది తుదికి	ములు తుదిని
౧౨౦౨	౧	కర్మధారయమునందున	కర్మధారయమునందు
౧౨౧౩	౨౦	అక్ష్ణాంబునక్	అక్ష్ణంబునక్
౧౨౨౯	౨౫	నిరుదెరుఁ	నిరుదేరుఁ
,,	౨౭	బొందవె	బొందవే
౧౨౪౨	౧౨	క్వత్తులు	కృత్తులు
౧౨౪౫	౧	స్థానీకము	స్థానికము
౧౨౪౭	౩	స్పష్టము. కా	స్పష్టము కాన
,,	౧౬	ద్వద్దార్థ	ద్వద్వార్థ
౧౨౬౩	౨౭	లోపించినట్లు	లోపించినట్లు
,,	,	కనఁబడు	కనఁబడును.
౧౨౭౩	౧	శబ్దములు	శబ్దముల
౧౨౭౫	౧	ధర్మ	ధర్మి
౧౨౮౮	౧	నియనురా	నియమరా
౧౩౦౮	౧	యధర్వణ	యాథర్వణ
,,	౩౧	తద్ధిత	తద్ధిత
౧౩౧౦	౧	సంధికి	సందిలి
౧౩౧౨	౧౧	కీర్తుల్	కీర్తుల్
౧౩౧౬	౨౪	ఉ ఆ ౧౪౧ ప)"	ఉ ఆ ౧౪౧ ప)" (శ-ర)
౧౩౨౬	౧౫	రనబంధక	రనుబన్ధక
,,	౨౪	సెల్లధాతుపులను	సెల్లధాతువులకును
౧౩౩౭	౧౧	రక్షింపక	"రక్షింపక
౧౩౪౪	౨౦	విశేషం	విశేష
౧౩౫౧	౯	క్రియుత్తమరుష	క్రియ యుత్తమపురుష
౧౩౫౨	౯	అది-వి.	అవి-వి.
౧౩౬౦	౧౦	క్వత్యా స్తవ్యాదయః	కృత్యా స్తవ్యాదయః
౧౩౬౪	౫	ఈమంత్రంబునని	ఈమంత్రంబున నీ
౧౩౭౧	౧	'దు' దాగమ	'దు' గాగమ
౧౩౭౪	౭	వ్రాబసరి.	వ్రాసిరి.
౧౪౦౦	౯	క్వచి"న్నత్తను	క్వచి న్న త్తు" ను
౧౪౨౩	౭	"మ. బళిరా	మ. బళిరా
౧౪౨౫	౧	ఆర్యాచీకవి	ఆర్యాచీనకవి
౧౪౨౯	౧	౩౭-౧౨౨	౩౬ ౧౨౨

పుట.	పం క్తి.	తప్పు.	ఒప్పు.
౧౪౩౧	౧	౩౭-౧౫౫	౩౬-౧౫౫
౧౪౪౧	౧	సూరికి సరికాదు	సూరివిధి సరికాదు
౧౪౫౪	౧	ఎత్తుకు—ఎత్తుకు	ఎత్తుక—ఎత్తుకు
౧౪౫౫	౧	ధాత్వధ్యాహారము	ధాత్వధ్యాహారము
౧౪౬౦	౧	'బాలక్	'చాలస్
౧౪౮౨	౨౭	కాన 'తగిన	కాన ''తగిన
౧౪౮౪	౨౮	(నిర్ణియింపక	నిర్ణయింపక
౧౫౧౩	౧	ప్రాచీనము లేవు	ప్రాచీనములు లేవు
౧౫౧౩	౨౩	విప్పతి).	వివృతి)
౧౫౧౮	౪	నిల్చి	నిల్వి
౧౫౬౧	౧	వనరాదు.	వనవలెను.
౧౫౬౯	౨౬	కర్నృష్వేవ	కర్నృష్వేవ
౧౫౮౫	౪	కల్లుచుండును.	కల్లుచుండును.
౧౫౮౭	౧	అగుప్రభృతి	ఆగుప్రభృతి
౧౫౯౫	౨౦	ఆనునది	అనునది
౧౬౦౫	౧౪	మున.తడంబఱిచి	మున) తడంబఱిచి
౧౬౦౮	౧౦	సందర్భనన	సందర్భమున
,,	౧౧	జాలక'' యని	జాలక'' అని
౧౬౧౯	౧	ర౬ మొ.	ర౬ మొ.
౧౬౨౨	౧	'తలఁచు'	'తోఁచు'
౧౬౩౩	౧	'చొటి-చొరితిని'	చొరి-చొటితిని'
౧౬౩౪	౨౧	ప్రార్థనాద్యక	ప్రార్థనాద్యర్థక
౧౭౧౧	౧౮	క-గ-చ-య-ప-వలకుఁ	క-గ-చ-య-వలకుఁ
౧౭౩౬	౧	సాద్యక్షర	సాద్యక్షర
౧౭౩౮	౧	ప్రిభృతుల	ప్రభృతుల
౧౭౪౧	౧	ఆత్వాదుల	ఆత్వాదుల
౧౭౬౭	౧౩	పట్టిని	పట్టి
౧౭౬౬	౧	తమిలు	తమిట్
౧౭౬౮	౧	౩౮౨. వి.	౩౮౩. వి.
౧౭౭౫	౨	పురుషోహాస్తీ	పురుషో హాస్తీ
౧౭౮౫	౧	సైహితాది	సైతాది
౧౭౯౩	౧౪	బొల్లి	బొల్లి